ఈనాడు
అల్లూరి సీతారామరాజు

బుధవారం 10 డిసెంబరు 2025

మన్యంలో మంచు వర్షం

పాడేరు పట్టణం,న్యూస్‌టుడే: జిల్లాలో మూడు రోజుల పాటు మంచు వర్షంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం పాడేరులో 6.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రం నాలుగు గంటల నుంచి వీస్తున్న చలిగాలులకు మన్యంవాసులు వణుకుతున్నారు. ఉదయం పది గంటలైనా పొగ మంచు దట్టంగా కురుస్తోంది. వ్యవసాయ పనులకు వేళ్లే గిరిజనులు చలిమంటలతో ఉపశమనం పొందుతున్నారు. జనవరి చివరి వరకు ఉష్ణోగ్రతలు క్రమేపీ తగ్గుతూ చలిగాలులు వీచే అవకాశం ఉందని కాఫీ బోర్డు పరిశోధన అధికారులు తెలిపారు.

కొనసాగుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. అరకులోయలో మంగళవారం 4.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయినట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. జి.మాడుగుల 5.5, డుంబ్రిగుడ 5.7, ముంచంగిపుట్టు 5.9 చింతపల్లి 6, పాడేరు 6.7 పెదబయలు 7.1 కొయ్యూరు 10.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు.

డీఈవో బ్రహ్మాజీరావు బదిలీ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావును పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన స్థానంలో విజయనగరం జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో సీనియర్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. రెండు, మూడు రోజుల్లో ఆయన విధుల్లో చేరనున్నారు. మూడేళ్ల కిందట డీఈవోగా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మాజీరావు జిల్లాలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల మెరుగుకు టీఏఆర్ఎల్ ప్రోగ్రాం అమలు చేశారు.

గోదావరి వరద బాధితులకు నష్టపరిహారం

ఈనాడు డిజిటల్, పాడేరు: జిల్లాలోని ఇటీవల వచ్చిన గోదావరి వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు పరిహారం మంజూరుకు సంబంధించి ప్రభుత్వం మంగళవారం పరిపాలన అనుమతులు ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గోదావరి వరదలు సంభవించాయి. దీంట్లో ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని దెబ్బతిన్న ఇళ్లతోపాటు బాధితులకు, సహాయ కేంద్రాల్లోని ఆశ్రయం పొందినవారికి నేరుగా ఖాతాల్లో పరిహారం జమ చేయనుంది. వరదకు 27,778 ఇళ్లు ముంపునకు గురవ్వగా.. వారికి 25 కేజీల బియ్యం, వంట నూనె లీటర్, కేజీ చొప్పున పప్పు, ఉల్లిపాయలు, బంగాళదుంపల కోసం నిధులు విడుదల చేసింది. వరదలో పూర్తిగా నీటమునిగిన 24,745 ఇళ్లకు రూ. 3 వేల చొప్పున రూ.7.42 కోట్లు, వరద ధాటికి దెబ్బతిన్న 299 ఇళ్లకు రూ. 10 వేల చొప్పున రూ. 29.90 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

గుడిసపై 'ప్రైవేట్' దోపిడీ!

సొంత వాహనాలు అనుమతించని అటవీ అధికారులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే

మారేడుమిల్లి పర్యాటక ప్రాంతంలో అధికారులు తీసుకున్న నిర్ణయంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పుల్లంగి పంచాయతీ పరిధిలోని గుడిస కొండకు వచ్చే వారిని ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు అధిక ధరలతో దోపిడీ చేస్తున్నారు.

గుడిస కొండపైకి వంపులు తిరుగుతూ ఉన్న రహదారి

మారేడుమిల్లి ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాల్లో ప్రముఖమైనది పుల్లంగి పంచాయతీ పరిధిలోని 'గుడిస' కొండ. వంపులు తిరుగుతూ ఉండే రహదారిపై కొండపైకి సాగే ప్రయాణమే ఇక్కడ ఓ మధురానుభూతి. కొండపై కనీసం ఒక్క చెట్టు కూడా లేకుండా విశాలమైన ప్రదేశం.. చుట్టూ పచ్చని కొండలు, లోయలు ప్రత్యేక ఆకర్షణ. తెల్లవారుజామున కొండపై నుంచి సూర్యోదయం (ఉదయించే సూర్యుడు) చూడటం మరచిపోలేని జ్ఞాపకం. ఇటువంటి ప్రత్యేకతలతో ఈ ప్రదేశం విశేషంగా ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో నిత్యం అనేకమంది కొండపైకి వెళ్లడానికి మొగ్గు చూపుతున్నారు.

★ గుడిస కొండపై రాత్రిపూట అనుమతి లేకపోవడంతో కొందరు ట్రావెల్స్ నిర్వాహకులు పర్యాటకులను మారేడుమిల్లిలో కొండవాగుల పక్కన టెంట్లు వేసి, తెల్లవారుజామున గుడిస కొండపైకి తీసుకుని వెళ్తుంటారు. ట్రావెల్స్ వాహనాలు వెళ్లగా లేనిది తమ వాహనాలను ఎందుకు అడ్డుకుంటున్నారంటూ పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు.

ఇక్కడే వారికి సమస్యలు ఎదురవుతున్నాయి. గతంలో కొండపైకి పర్యాటకుల సొంత వాహనాలను అనుమతించేవారు. అటవీశాఖ ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ బేస్డ్ ఎకో-టూరిజం'లో భాగంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలు, పర్యాటకుల నుంచి నిర్దేశించిన టికెట్లు వసూలు చేసి పంపించేవారు. కొంతకాలం నుంచి కొండపైకి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని, వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేదంటూ అటవీశాఖ అధికారులు సొంత వాహనాలపై నిషేధం విధించారు. కొండపైకి కేవలం ప్రైవేట్ (ట్రావెల్స్) వాహనాలను మాత్రమే అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో కుటుంబాలతో సహ ఇక్కడికి వచ్చే వారు కొండపైకి వెళ్లాలంటే విధిగా వీరిని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదనుగా ప్యాకేజీల పేరుతో వారాంత ఇష్టానుసారంగా కిరాయి వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నారు. కొండపైకి కొండపైకి వెళ్లకుండానే వెనుదిరుగుతున్నారు.

★ మారేడుమిల్లి అటవీశాఖ రేంజ్ అధికారి ఆజాద్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

రానున్న ఐదేళ్లలో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు

చింతపల్లి, న్యూస్‌టుడే: రానున్న ఐదేళ్లలో జిల్లాలో మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు విస్తరణకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోందని, ఇందుకోసం రూ. 222 కోట్ల నిధులు కేటాయించినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ అన్నారు. చింతపల్లిలో ఐటీడీఏ మాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకో కాఫీ పల్పింగ్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. చింతపల్లిలో పరిశ్రమ నిర్మాణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే సుమారు 2.50 లక్షల ఎకరాల్లో కాఫీ తోటలున్నాయన్నారు. మరో 75 వేల ఎకరాల్లో తోటల పునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు. ఈ ఏడాది చింతపల్లి పరిశ్రమ ద్వారా 1600 మెట్రిక్ టన్నుల కాఫీ పండ్ల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ తెలిపారు. కేజీ గ్రేడ్ -1 రకం కాఫీ పండ్లకు రూ. 70, గ్రేడ్-2 రకానికి రూ. 60 ధర చెల్లిస్తున్నామన్నారు. కాఫీ క్రయ విక్రయాల్లో గిరిజనులు వ్యాపారులు, దళారుల మాటలు నమ్మి మోసపోకుండా అధికార యంత్రాంగం రైతులకు అవగాహన కల్పించాలని ఎం.ఎం.నాయక్ అధికారులకు సూచించారు. ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు, కాఫీ ఏడీ బొంజుబాబు, మ్యాక్స్ అధ్యక్షుడు సింహాచలం, సభ్యులు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రబీ సాగుకు అనుకూల రకాలివే

అనకాపల్లి, న్యూస్‌టుడే: రబీ సాగు చేసే రైతులు అనువైన రకాలను ఎంపిక చేసుకోవాలని పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుంద రావు తెలిపారు. పరిశోధన కేంద్రంలో మంగళవారం వాతావరణ ఆధారిత సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరిలో ఎంటీయూ 1121, 1153, 1156, 1293, ఎన్‌ఎల్‌ఆర్ 3238, బీపీటీ 2411 రకాలు రబీ సాగుకు అనుకూలమన్నారు. వరి కోతలు కోసే రెండు, మూడు రోజుల ముందు పొలంలో తేమ ఉంటే జనుము వేసుకోవాలన్నారు.

జనవరి నాటికి తాజంగి మ్యూజియం నిర్మాణం

రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నాయక్

చింతపల్లి, న్యూస్‌టుడే: తాజంగిలో స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులను వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. చింతపల్లి మండలంలో మంగళవారం ఆయన పర్యటించారు. తాజంగి మ్యూజియం నిర్మాణ పనులను ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజతో కలిసి పరిశీలించారు. హాట్‌బజార్, రెస్టారెంట్, యాంఫీ థియేటర్ వంటి విభాగాలను పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. మిగిలి ఉన్న పనులు ఇంకా పూర్తిచేయాల్సిన నిర్మాణాలను సత్వరమే పూర్తిచేయాలన్నారు. పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఐటీడీఏ పీఓను ఆదేశించారు. ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా అధికారులంతా సమన్వయంతో వ్యవహరించి సకాలంలో నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. స్వదేశీ దర్శన్‌లో జిల్లాలోని అరకు, లంబసింగి, తాజంగి వంటి ప్రాంతాలను పర్యాటకపరంగా అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. పర్యాటక అభివృద్ధిలో గిరిజన యువతను భాగస్వాములను చేయడం ద్వారా వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయన్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలన్నింటినీ కలుపుతూ ప్రత్యేకంగా జాతీయ రహదారి (516-ఈ) నిర్మాణం పూర్తి కావస్తుండటం వల్ల దేశం, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం పెరుగుతుందన్నారు. గిరిజన సంక్షేమ ముఖ్య ఇంజినీరు (ఈఎన్‌సీ) వసంత, ఏపీఓ వెంకటేశ్వరరావు, ఈఈ డేవిడ్ రాజు, డీఈఈ రఘునందనరాజు, ఏఈ యాదకిశోర్ పాల్గొన్నారు.

తాజంగిలో అధికారులకు సూచనలు ఇస్తున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నాయక్, చిత్రంలో ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ వసంత తదితరులు

శీతాకాలం.. ఆరోగ్యం పదిలం!

పాడేరు, న్యూస్‌టుడే

పాడేరుకు చెందిన శ్రీహరి ఆరో తరగతి చదువుతున్నాడు. మూడు రోజుల కిందట తీవ్రమైన జలుబు, తలనొప్పితో బాధపడుతుండగా సమీపంలో ఉన్న ప్రాంతీయ ఆసుపత్రికి తల్లిదండ్రులు తీసుకువెళ్లి చూపించారు. స్థానిక వైద్యులు పరీక్షించి శ్వాస సక్రమంగా అందడం లేదని గుర్తించారు. చలికాలం ప్రారంభమైంది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రస్తుతం మైదాన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 28 నుంచి 20 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. అదే మన్యంలో పగలు 23 డిగ్రీలు ఉంటే రాత్రి 10 డిగ్రీల వరకు పడిపోతోంది.

శీతల వాతావరణం కారణంగా ఎక్కువగా పిల్లలు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాడేరు జిల్లా ఆసుపత్రిలో రోజూ 80 నుంచి వంద మంది చిన్నారులు ఆరోగ్య సమస్యలతో వస్తుంటే.. ఇందులో 40 నుంచి 60 మంది జలుబు, దగ్గు, ఊపిరి తీసుకునేందుకు ఇబ్బంది పడేవారు ఉంటున్నారు.

మన్యంలో సాయంత్రం 5 గంటలు దాటేసరికి చలి వణికించేస్తోంది. పొగమంచు కూడా దట్టంగా పడుతోంది. ఉదయం ఎనిమిది గంటలు అవుతున్నా వాహనాలు లైట్ల వెలుగులోనే ప్రయాణాన్ని సాగించాల్సి వస్తోంది. పిల్లలు మాస్క్ వేసుకుని, స్వెట్టర్లు ధరించి పుస్తకాల సంచులు భుజానికెత్తుకుని ట్యూషన్లకు వెళుతున్నారు. సాయంకాలం చీకటిపడ్డాక గానీ ఇల్లు చేరడం లేదు. పరీక్షలు దగ్గరకు వచ్చేస్తుండడంతో సాయంత్రం అదనపు తరగతులు, ట్యూషన్ సెంటర్లకు హాజరవుతున్నారు. చలిలో తిరుగుతున్న అనేక మంది విద్యార్థులు జలుబు, రొంప, శ్వాసకోశ వ్యాధుల బారినపడే సమయమిది. విద్యార్థుల వస్త్రధారణ, ఆహారం, జీవనశైలి విషయంలో అటు పాఠశాలల యాజమాన్యాలు, ఇటు తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

★ జిల్లాలో మొత్తం 3,314 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరు నెలల నుంచి మూడేళ్ల చిన్నారులు 15,633 మంది ఉండగా.. మూడు నుంచి ఆరేళ్ల లోపు పిల్లలు 17,853 మంది ఉన్నారు. వీరి విషయంలో మరింత జాగ్రత్త వహించాలి.

★ పాడేరు జిల్లా ఆసుపత్రిలో వారం రోజుల్లో సుమారు 582 మంది జలుబు, దగ్గు, రొంప, శ్వాస సంబంధిత వ్యాధుల బారినపడినట్టు వైద్యులు చెబుతున్నారు.

మాస్కులు వేసుకోవడం మేలు

చలికాలం పిల్లల్లో జలుబు, శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా వస్తాయి. ముందు జాగ్రత్తగా మాస్కులు ధరించడం మేలు. చలికి వీలైనంత దూరంగా ఉండాలి. ఒక వేళ అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే మంకీక్యాప్ ధరించాలి.

– రామరాజ్యం, చిన్న పిల్లల వైద్యుడు

చలి బారి నుంచి తప్పించాలి

ప్రభుత్వ, ప్రైవేటు పదో తరగతి పిల్లలకు మాత్రమే ఉదయం, సాయంత్రం వేళ గంటల పాటు అదనంగా తరగతులు నిర్వహించాలని మార్గదర్శకాలు ఉన్నాయి. పిల్లలను చలిబారి నుంచి తప్పించాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యాలపై ఉంది. – ఎం.జాన్, ఎంఈఓ

స్కాన్ చేస్తే దారి చూపుతుంది

అనంతగిరి, న్యూస్‌టుడే : విద్యా వ్యవస్థలో ఇప్పటికే సమూల మార్పులు తీసుకుని వచ్చింది కూటమి ప్రభుత్వం. పదో తరగతి విద్యార్థుల కోసం తాజాగా వంద రోజుల ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టింది. గతంలో ఒక్కో పాఠశాలకు ఒక్కో ప్రణాళిక ఉండేది. ఈ ఏడాది అన్ని పాఠశాలలకు ఓ ప్రణాళిక రూపొందించి అమలుకు ఆదేశాలిచ్చింది. పబ్లిక్ పరీక్షలు అంటే అందరూ ముందుగా పరీక్షా కేంద్రం ఎక్కడనే అడుగుతారు. జంబ్లింగ్ విధానంలో పరీక్షా కేంద్రం ఎక్కడ వస్తుందో.. అది ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉండేది. తొలి రోజు పరీక్షకు సకాలంలో చేరుకునేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు. ఇటువంటి సమస్యలకు చెక్ పెడుతూ.. పరీక్షా కేంద్రానికి సులువుగా చేరుకునేలా వాటి వివరాలతో హాల్ టికెట్‌పై విద్యాశాఖ క్యూఆర్ కోడ్ ముద్రించనుంది. ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఆ శాఖ కమిషనర్ విజయరామరాజు వెల్లడించారు. హాల్ టికెట్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రానికి ఎలా చేరుకోవాలో దారి చూపుతుంది.

కనకమహాలక్ష్మి పూజా సమయం కుదింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం తొలి గంటలో (బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత), సాయంత్రం వేళల్లో నిర్వహించే పూజా సమయాన్ని కుదించనున్నారు. కలెక్టర్, సీపీ ఆదేశాల మేరకు వచ్చే గురువారం నుంచి 30 నిమిషాల చొప్పున తగ్గించనున్నారు. అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాల దృష్ట్యా నూతన విధానం అమల్లోకి తీసుకొస్తున్నామని ఈఓ శోభారాణి మంగళవారం తెలిపారు.

గిరిజన సంక్షేమ డీడీకి షోకాజ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (డీడీ) రుక్మాంగదయ్యకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మంగళవారం షోకాజ్ నోటీసును జారీ చేశారు. నాలుగు రోజుల కిందట పీఓ అనుమతి లేకుండా రంపచోడవరం సహాయ గిరిజన సంక్షేమాధికారిగా శంభుడును నియమిస్తూ డీడీ ఉత్తర్వులిచ్చారు. దీనిపై ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి సోమవారం పీఓను కలసి ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా గోకవరంలో పోస్టు మెట్రిక్ బాలుర వసతిగృహంలో వార్డెన్‌గా పనిచేస్తున్న శంభుడును ఎలా నియమిస్తారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం పీఓ షోకాజ్ నోటీసు జారీ చేశారు.

విధులకు రాని ఇద్దరు ఉపాధ్యాయులకు

పాడేరు పట్టణం/ముంచంగిపుట్టు: నాలుగు నెలలుగా విధులకు రాని ఎంటీఎస్ (మినిమం టైం స్కేల్) ఉపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖ కొరడా ఝుళిపించింది. గైర్హాజరవుతున్న మిమ్మల్ని విధుల్లో ఎందుకు కొనసాగించాలో 48 గంటల్లో సంజాయిషీ ఇవ్వాలని మంగళవారం వారికి షోకాజ్ జారీ చేశారు. ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం, ఎర్లోయిపుట్ ఎంపీపీఎస్ పాఠశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రామకుమార్, వెంకటరావు విధులకు హాజరుకావడం లేదు. దీనిపై గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల విద్యాశాఖాధికారి విచారణ జరిపి వీరి జీతాలు నిలిపివేశారు. అయినా వీరు విధులకు రాకపోవడంతో వీరిద్దరిపై జిల్లా విద్యాశాఖాధికారికి నివేదించారు. డీఈఓ విచారణలోనూ ఇదే విషయం తేలడంతో షోకాజ్ జారీ చేశారు.

మన్యంలో మావోయిస్టుల బ్యానర్

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రధాన రహదారి అయిన మాకవరం పంచాయతీ కుమ్మిపుట్టు గ్రామానికి సమీపంలో రహదారి పక్కన మంగళవారం చెట్టుపై మావోయిస్టుల బ్యానరు దర్శనమిచ్చింది. పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ఇటీవల మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మడకంరాజ్‌లకు నివాళి అర్పిస్తున్నట్లు ఈ బ్యానర్‌పై రాసి ఉంది. పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో ఈ బ్యానరు దర్శనమివ్వడం ఈ ప్రాంతంలో మళ్లీ మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. అయితే ఈ బ్యానరు ఏ దళానికి చెందిన వారు కట్టినట్లు వెల్లడి కాలేదు.

కుమ్మిపుట్టు సమీపంలో మావోయిస్టు అనుకూల బ్యానర్

ప్రయాణం.. ప్రమాదం అంచున!

ప్రయాణికుల ప్రాణాలను హరించే నిర్లక్ష్యం కళ్లముందు కనిపిస్తున్నా అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అచ్యుతాపురం మండలం హరిపాలెం వద్ద పాతయేరుపై కొత్త వంతెన నిర్మించి గతంలో ఉండే వంతెనను రెండు రోజుల క్రితం తొలగించారు. కొత్త వంతెనపై ఒకవైపు మాత్రమే రక్షణ ఏర్పాట్లు ఉన్నాయి. మరోవైపు ఇనుప చువ్వలతో ఇలా వదిలేశారు.

– అచ్యుతాపురం, న్యూస్‌టుడే

చెరకు బోదెలు తవ్వేందుకూ ఓ యంత్రం



అనకాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో చెరకు పంటపై పరిశోధనలు చేస్తున్న అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి మరో గౌరవం దక్కింది. చెరకు సాగులో బోదెలు తీసేందుకు ఉపయోగించే యంత్రాన్ని ఇక్కడ వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించారు. దీనికి పేటెంట్ హక్కు లభించింది. దీనికి సంబంధించిన వివరాలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు బి.ఆదిలక్ష్మి 'న్యూస్‌టుడే'కి వివరించారు.

✦ చెరకు సాగులో బోదెలు చాలా ప్రధానం. చెరకు పంటకు వీటి ద్వారానే నీరు అందిస్తారు. చెరకు సాగు చేసే ముందు భూమిని బాగా కలియదున్నాలి. తర్వాత బోదెలు తీసుకుని విత్తనం ముచ్చులు నాటుకోవాలి. గతంలో పశువుల సహాయంతో కర్రతో చేసిన నాగలి ద్వారా బోదెలు తీసేవారు. ఇప్పుడు పశువుల వాడకం బాగా తగ్గింది. దుక్కులన్నీ దాదాపుగా ట్రాక్టరుతోనే చేస్తున్నారు. కానీ బోదెలు చేసేందుకు సరైన పరికరం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. కూలీలలోనే బోదెలు తీస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఒక యంత్రాన్ని రూపొందించారు. దీని ఖరీదు రూ. 20 వేలు. ట్రాక్టరుకు అనుసంధానం చేస్తే పనిచేస్తుంది. ఎకరా భూమిలో ఇద్దరు కూలీలు బోదెలు తీసేందుకు ఆరు గంటల సమయం పడుతుంది. అదే యంత్రంతో చేస్తే కేవలం అరగంటలో పూర్తి చేయవచ్చు. దీనివల్ల సమయం ఆదా కావడమే కాకుండా సాగు ఖర్చు తగ్గుతుంది.

టూరిస్ట్ పోలీస్‌స్టేషన్ ప్రారంభానికి సిద్ధం

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలో నూతనంగా టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైంది. అరకులోయలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో నూతన భవన నిర్మాణానికి పనులు ప్రారంభించారు. పనులు సగం వరకు వచ్చాక వైకాపా ప్రభుత్వం కొలువుదీరి ఈ పనులు నిలుపుదల చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. దీని నిర్మాణానికి సుమారు రూ. కోటి వరకు వ్యయం చేశారు. దీనికి టూరిస్ట్ పోలీస్ స్టేషన్‌గా నామకరణం చేయనున్నట్లు పోలీస్‌వర్గాలు తెలిపాయి.

అరకులోయలోని పోలీస్‌స్టేషన్ భవనం

సాస్కీ నిధులతో గ్రామీణ రహదారుల అభివృద్ధి

ఈనాడు డిజిటల్, పాడేరు: గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత దారుణంగా ఉన్న రహదారులకు మంచిరోజులు వచ్చాయి. సాస్కీ పథకంలో భాగంగా జిల్లాలోని 8 అధ్వాన దారులను రూ. 35.52 కోట్లతో 66.53 కి.మీ. మేర అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో.. అరకులోయ మండలంలోని దోడిపుట్టు నుంచి పనస వరకు 6.06 కి.మీ., హుకుంపేట మండలంలోని వీపీ ఆర్‌బీ రోడ్డు నుంచి పాములాయి వరకు 17.19 కి.మీ., పాడేరు మండలంలోని పి.కొండపల్లి నుంచి దుమ్మపట్టు వరకు 4.40 కి.మీ., గూడెంకొత్తవీధి మండలంలోని అసరాడ నుంచి దేవరాపల్లి వరకు 4.39 కి.మీ, చింతపల్లి మండలంలోని లోతుగడ్డ నుంచి కోరుకొండ వరకు 17.25 కి.మీ., ఎటపాక మండలంలోని మాధవరావుపేట నుంచి జి.దేవరాపల్లి వరకు 10.32 కి.మీ., దేవీపట్నం మండలంలోని ఇందుకూరు నుంచి కొత్తవీధి వరకు 4 కి.మీ., అడ్డతీగల నుంచి దన్యంపాలెం నుంచి మెట్లపాలెం వరకు 2.88 కి.మీ. రహదారి నిర్మించనున్నారు.

★అనకాపల్లి జిల్లాకు సంబంధించి కశింకోట మండల పరిధిలోని 16వ జాతీయ రహదారి నుంచి పడమటమ్మ లోవ వరకు 5.62 కి.మీ., బీఎన్ రోడ్డు నుంచి శరభవరం 5.87 కి.మీ., బీఎన్‌రోడ్డు నుంచి కె.కొత్తకోట వరకు 5.59 కి.మీ., అనంతగిరి మండలంలోని పినకోట నుంచి చీడికాడ మండలం కోనాం వరకు 12.35 కి.మీ. మేర ముఖ్య రహదారులకు మోక్షం లభించనుంది.

నేటి నుంచి 'టెట్' పరీక్షలు

12 కేంద్రాల్లో నిర్వహణకు ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నేటి నుంచి 21వ తేదీ వరకు జరిగే ఉపాధ్యాయ అర్హత పరీక్షకు (టెట్) 12 కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్టు డీఈఓ ప్రేమకుమార్ తెలిపారు. విశాఖ జిల్లాలో 11 కేంద్రాలు, అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో ఓ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం ఆయన టెట్ నిర్వహణపై కలెక్టరేట్‌లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్షించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఈఓ ప్రేమకుమార్

అనంతరం డీఈఓ మాట్లాడుతూ..." ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులతో కలిపి 26,248 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. కేంద్రాల్లో నిరంతరం విద్యుత్తు సరఫరా, తాగునీరు ఉండేలా చర్యలు చేపట్టాం. అభ్యర్థులకు అవసరమైన ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంచుతాం. పర్యవేక్షణకు అధికారులను నియమించాం. డీఈఓ కార్యాలయంలో హెల్ప్‌డెస్కు (ఫోన్ నెంబర్లు 91772 92969, 96185 84051, 83285 24861) ఏర్పాటు చేశాం" అన్నారు. సమావేశంలో ఏడీ జి.గోపికృష్ణ, ఆర్ఐఓ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈఓ సోమేశ్వరరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

WANTED
ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ కంపెనీ వారి చింతూరు, భద్రాచలం బ్రాంచీలలో పనిచేయుటకు
★ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్
★ బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్
కావలెను.
శ్రీ సత్య ఫైనాన్స్ కార్పొరేషన్
85006 44978
88863 33600

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, ... ప్రక్కనటున్న LUCID బిల్డింగ్, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగి ఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/-
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE Ec WAY CLASSIFIEDS
పుట్టిన రోజు శుభాకాంక్షలు
పెళ్లి శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
ఈనాడు క్లాసిఫైడ్స్
అంత్యక్రియలు
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

ఆవకాయ.. ఈ పేరు చెబితే నోరూరనివారు ఉండరు. అందునా హరిపాలెం తీపి ఆవకాయ అంటే రుచే వేరు.. లొట్టలేసుకుంటూ తింటారు. అందుకే ఇక్కడ తయారైన పచ్చడి రుచి అండమాన్ వరకు వ్యాపించింది.

మన తీపి ఆవకాయ.. మహారుచి!

హరిపాలెం నుంచి అండమాన్ వరకు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలేనికి చెందిన దాడి ఆదియ్య 50 ఏళ్ల క్రితం బర్మా నుంచి స్వగ్రామానికి తిరిగివచ్చి స్థిరపడ్డారు. ఈయనే మొదట గ్రామంలో ఆవకాయ తయారీ ప్రారంభించి 30 ఏళ్లపాటు కొనసాగించారు. ఈయనను చూసి ప్రేరణ పొందిన గ్రామంలోని ఇంకొందరు పచ్చడి తయారీకి ఉత్సాహం చూపారు. ఇప్పుడు ఈ గ్రామంలో 250 కుటుంబాలు ఆవకాయ తయారీతో ఉపాధి పొందుతున్నాయి. గ్రామంలో ఏ ఇంట చూసినా ఆవకాయ డ్రమ్ములే కనిపిస్తాయి.



■ ఈ ప్రాంతానికి చెందినవారు ఉపాధి నిమిత్తం, వివాహానంతరం దుబాయి, సింగపూర్, మలేసియా, అమెరికాల్లో స్థిరపడ్డారు. వారు ఇక్కడకు వచ్చినప్పుడల్లా తప్పకుండా ఆవకాయ వెంట తీసుకెళ్తుంటారు. ఈ గ్రామానికి చెందిన పలువురు మహిళలు అండమాన్ దీవుల్లో కొన్నినెలల పాటు ఉపాధి నిమిత్తం నివాసం ఉంటారు. ఆ సమయంలో పచ్చడి తయారు చేసి తీసుకెళ్లి అక్కడ విక్రయిస్తుంటారు. ఇలా ప్రతి ఏటా రూ. 60 లక్షల ఖరీదు చేసే ఆవకాయ తయారు చేసి విక్రయిస్తున్నారు. ఏడాదికి రూ. 1. 20 కోట్ల వరకు టర్నోవర్ చేస్తున్నారు.

ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు అండమాన్, ఒడిశాలోని కటక్, పూరి, కర్ణాటకకూ హరిపాలెం ఆవకాయ ఎగుమతి అవుతుంది. ప్రభుత్వం నుంచి రాయితీలు, వడ్డీలేని రుణాలు అందితే తీపి ఆవకాయను హరిపాలెం బ్రాండ్‌గా మార్కెటింగ్ చేస్తామని స్థానిక మహిళలు చెబుతున్నారు.

కాఫీ ప్రాజెక్టు అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్, కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు, న్యూస్‌టుడే: భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కాఫీ సాగు విస్తరణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి (జీసీసీ) ఎం.ఎం.నాయక్ ఆదేశించారు. చింతపల్లి మండలం లంబసింగిలో నిర్మాణంలోనున్న అల్లూరి సీతారామరాజు మ్యూజియంను పరిశీలించిన ఆయన పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఏటా పది వేల కాఫీ మొక్కలు నాటేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నీడనిచ్చే స్విలర్ ఓక్ మొక్కలను నర్సరీలో పెంచి రైతులకు పంపిణీ చేయాలన్నారు. కాఫీ సేకరణకు సంబంధించిన ప్రణాళికలేంటని సమావేశానికి వర్చువల్‌గా హాజరైన (జీసీసీ) ఎండీ కల్పనాకుమారిని అడిగి తెలుసుకున్నారు. కాఫీ కొనుగోళ్లలో జీసీసీ లక్ష్యం చేరుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఆదర్శ రైతులను బోర్డు డైరెక్టర్లుగా తీసుకోవడంపై వచ్చే ఏడాది నుంచి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ, ఏపీఓ వెంకటేశ్వరరావు, సహాయ కలెక్టర్ సాహిత్, కాఫీ బోర్డు ఉప సంచాలకులు మురళీధర్‌రావు, కాఫీ ఎస్ఎల్ఓ రమేష్, జిల్లా ఉద్యాన అధికారి బాలకర్ణ, పీహెచ్ఓ రాజశేఖరం, కాఫీ బోర్డు సహాయ డైరెక్టర్ బొంజయ్య, కాఫీ లైజన్ వర్కర్లు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర భజన, కోలాటం పోటీలకు దరఖాస్తుల స్వీకరణ

కొయ్యూరు: ఉత్తరాంధ్ర భజన, కోలాటం పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ధానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డి.వి.డి.ప్రసాద్ చెప్పారు. ఈ పోటీలకు సంబంధించిన గోడప్రతులను మంగళవారం ఆవిష్కరించారు. మండల స్థాయి పోటీల్లో విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ప్రసాద్ చెప్పారు. సీఐ శ్రీనివాసరావు, భాజపా మండల అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి పద్మరాజు, వీహెచ్‌పీ జిల్లా ప్రతినిధి మల్లిబాబు, ఎస్ఎస్ఎఫ్ మండల ప్రచారక్ శ్రీను, ఆదివాసీ అర్చక సేవా సంఘ గౌరవ అధ్యక్షుడు శివయ్య పాల్గొన్నారు.

ఆటలో మేటిగా.. వైకల్యంలోనూ దీటుగా!

అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న గణేష్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

పుట్టుకతోనే వైకల్యం. కానీ అధైర్యపడలేదు. పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేశాడు. తనకు నచ్చిన వాలీబాల్ క్రీడలో నిరంతరం సాధన చేస్తూ లక్ష్యాలను సాధిస్తున్నారు. ఎస్.రాయవరానికి చెందిన పారా వాలీబాల్ క్రీడాకారుడు అన్నం గణేష్. నిత్యం సాధన చేస్తూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

సిట్టింగ్ వాలీబాల్ ఆడుతున్న గణేష్

గణేష్‌ది సాధారణ మధ్యతరగతి కుటుంబం. తల్లిదండ్రులు.. అర్జునరావు, మణి. ఇద్దరూ వ్యవసాయ కూలీలే. గణేష్‌కు పుట్టుకతోనే కుడికాలికి పోలియో సోకింది. ఇతడి ప్రాథమిక, ఉన్నత విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్తి చేశారు. చిన్నతనం నుంచి క్రీడలపై ఆసక్తి ఉండటంతో పాఠశాల స్థాయి నుంచి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీల్లో రాణించేవారు. క్రికెట్, వాలీబాల్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. అన్ని క్రీడలు ఆడటం కష్టమని భావించి.. వాలీబాల్‌ను ఎంచుకుని సాధన ప్రారంభించారు. ఎలమంచిలి డిగ్రీ కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడు పోలిరెడ్డి తర్ఫీదులో వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం జాతీయ, అంతర్జాతీయ, పారా ఒలింపిక్స్ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు.

ఇవీ సాధించిన విజయాలు

- 2025 అక్టోబర్ 12 నుంచి 18 వరకు అమెరికాలో జరిగిన వరల్డ్ పారా సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించారు.
- 2024 మే 28 నుంచి జూన్ 4 వరకు చైనాలోని యువాంగ్‌లో జరిగిన బీచ్‌వాలీబాల్‌లో భారత్ తరపున పాల్గొన్నాడు. ఇందులో రజతం గెలిచారు.
- రాజస్థాన్‌లోని జైపూర్‌లో 2024 మార్చిలో జరిగిన 12వ సిట్టింగ్ వాలీబాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నాలుగోస్థానం.
- తమిళనాడులోని తంజావూరులో 2023లో 11వ సిట్టింగ్ వాలీబాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగోస్థానం.
- విజయవాడలోని విట్ యూనివర్సిటీలో గతేడాది జరిగిన పారా వాలీబాల్ జాతీయ జట్టుకు ఎంపికయ్యారు.

సహకరిస్తే మరిన్ని పతకాలు సాధిస్తా..

పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లాలంటే రవాణా ఖర్చులకు కూడా వెతుక్కోవాల్సి వస్తోంది. ఇంట్లో ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోవడంతో కొన్నాళ్లు విశాఖ డెయిరీలో పని చేశా. బౌన్సర్‌గానూ అప్పుడప్పుడు వెళ్తున్నా. ప్రస్తుతం స్వయంగానే సాధన చేస్తున్నాను. ప్రభుత్వం, దాతలు ఆర్థికంగా సాయం చేస్తే.. పోటీల్లో రాణిస్తాను. పారా వాలీబాల్ పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శనతో క్రీడా విభాగంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది నా కోరిక.

– అన్నం గణేష్

త్వరితగతిన ఓటర్ల మ్యాపింగ్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో సహాయ కలెక్టర్ సాహిత్, ఇన్‌ఛార్జి ఆర్డీవో లోకేశ్వరరావు, డీఆర్వో అంబేడ్కర్

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఓటర్ల మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే సహాయక అధికారులతో మాట్లాడారు. రీసర్వే సమయంలో ప్రభుత్వ భూములా, డి పట్టా భూములా అన్నది పరిశీలించాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందేందుకు సంబంధిత పత్రాలు లబ్ధిదారులకు అందజేయడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు స్మరణ్‌రాజ్, శుభమ్ నొఖ్వాల్, సహాయ కలెక్టర్ సాహిత్, ఇన్‌ఛార్జి ఆర్డీవో లోకేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి అంబేడ్కర్ పాల్గొన్నారు.

ప్రమాద హేతువుగా క్వారీ కొండ మలుపు

దేవీపట్నం మండలం కొత్త అంగుళూరు పునరావాస కాలనీ సమీపంలోని క్వారీ కొండ వద్ద మలుపు ప్రమాదకరంగా తయారైంది. ఇటీవల గండిపోశమ్మ అమ్మవారి దర్శనం చేసుకుని వ్యానులో తిరిగి వస్తున్న వారు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా పది మందికిపైగా గాయపడ్డారు. రాష్ట్రం నలుమూలల నుంచి గండిపోశమ్మ అమ్మవారి ఆలయానికి, పాపికొండల విహారయాత్రకు అధిక సంఖ్యలో ఈ దారిలోనే పోశమ్మగండికి వస్తుంటారు. ప్రమాదాల నివారణకు క్వారీ కొండ మలుపు వద్ద తుప్పలను తొలగించడంతోపాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, దేవీపట్నం

క్వారీ కొండ వద్ద ప్రమాదకర మలుపు

ఏడాదిలోగా వసతులు కల్పిస్తాం

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితుల కాలనీల్లోనే పునరావాసం, ఏడాదిలోగా వసతులు కల్పిస్తామని చింతూరు ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో శుభం నొఖ్వాల్ చెప్పారు. కూనవరంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో నిర్వాసితుల అనుమానాలను నివృత్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాసం కల్పిస్తామని, మూడు రకాల పునరావాసంలో ఏది కావాలో మీరే ఎంచుకోవచ్చన్నారు. ఇంటి విలువ మొత్తం బ్యాంకు ఖాతాలకు జమవుతుందని, రెండు నెల్లో పునరావాస కాలనీల్లో స్థలాలను పట్టాలుగా విడగొట్టి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. కాలనీల సమీపంలోనే ఉపాధి చూపేందుకు ప్రభుత్వం రెండు కర్మాగారాలను ఏర్పాటు చేయనుందని చెప్పారు. ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా పది మంది సభ్యుల బృందం కూనవరంలో పర్యటించనుందని పేర్కొన్నారు. నిర్వాసితులు పూర్తిచేసిన ధ్రువపత్రాలను రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. తహసీల్దారు ద్వారకేశ్, ఎంపీడీవో జగన్నాథం, ఎస్సై లతశ్రీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఆర్ఐ రామకృష్ణ

కొత్తపల్లిలో పునరావాసం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వడ్డిగూడెం గ్రామస్థుల్లో కొందరు కోరినట్లు గోకవరం మండలం కొత్తపల్లిలో పునరావాసం కల్పించనున్నట్లు ఆర్ఐ రామకృష్ణ చెప్పారు. వడ్డిగూడెం గ్రామసభలో మాట్లాడుతూ.. పునరావాసానికి సంబంధించి మూడు ఐచ్ఛికాల్లో ఒకటి ఎంచుకోవాలని సూచించారు. అనంతరం నిర్వాసితుల నుంచి అంగీకార పత్రాలు తీసుకున్నారు. సర్పంచి నర్సమ్మ, వీఆర్వో గంగాభవాని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించేది లేదు : పీవో

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ సూచించారు. సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. బోదులూరు పీహెచ్‌సీని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది ఎందరున్నారు, సమాచారమందిస్తున్నదెవరని ఆరా తీశారు. పీహెచ్‌సీ పరిధిలోని గర్భిణులను గుర్తించి వారికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఆరోగ్య భవనాన్ని పరిశీలించారు.

బోదులూరు పీహెచ్‌సీ తనిఖీ చేస్తున్న ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

వెదురుతో అభివృద్ధి: గిరిజనులంతా వెదురు పెంపకం చేపడితే ఆర్థికంగా వృద్ధి చెందవచ్చని పీవో స్మరణ్ రాజ్ అన్నారు. మారేడుమిల్లి పంచాయతీ మద్దులూరులోని వెదురు ప్లాంటేషన్‌ను సందర్శించారు. గిరిజన రైతులతో మాట్లాడుతూ.. ఎంత విస్తీర్ణంలో వెదురు సాగు చేస్తున్నారు, ఎన్ని సంవత్సరాలకు దిగుబడికి వస్తుందని ఆరా తీశారు.

వెటరన్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ

పతకం అందుకుంటున్న మత్స్యకొండ

హుకుంపేట, న్యూస్‌టుడే: పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే వయసుతో పనిలేకుండా రాణించవచ్చని మత్స్యకొండ (55) నిరూపించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 7వ సీనియర్ సిటిజన్ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో జావెలిన్ త్రోలో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం, డిస్కస్ త్రోలో మూడో నిలిచారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం

హుకుంపేట, న్యూస్‌టుడే: ప్రమాదకర ప్రయాణాల నివారణ, వాహనాలు కండిషన్‌లో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) సాయిరమేష్ చెప్పారు. హుకుంపేట - పాడేరు మధ్య రాకపోకలు సాగించే జీపులు, వాహనాలను మంగళవారం తనిఖీ చేశారు. రికార్డుల్లేకుండా, పరిమితికి మించి ప్రయాణికులతో రాకపోకలు సాగించే వాహనాలపై కేసులు నమోదు చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డుల్లేని 12 వాహనాలను గుర్తించి రూ. 80,330 చలానా రాశారు. కండిషన్‌లో లేని మూడు జీపులను సీజ్ చేసి పాడేరు ఆర్టీసీ డిపోకు తరలించారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎంవీఐ సాయిరమేష్

ఏయూలో 'జెన్-జెడ్' తపాలా కార్యాలయం ప్రారంభం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే తొలిసారి జెన్-జెడ్ తపాలా కార్యాలయాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, తపాలాశాఖ పోస్ట్‌మాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్ ఈ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఇందులో ఆధునిక, సంప్రదాయ తపాలా సేవలను సమన్వయం చేస్తూ డిజిటల్-ఫ్రెండ్లీ కౌంటర్లు, వేగవంతమైన పార్సిల్ సేవలు, విద్యార్థి కేంద్రిత పరిష్కారాలు, మెరుగైన సేవలు అందిస్తారు. వీసీ మాట్లాడుతూ థీసెస్, ప్రాజెక్టులు సిద్ధం చేసే విద్యార్థులు, కెరీర్ అభివృద్ధికి ఆలోచనలను పంచుకునేవారికి ఇది ఎంతో మేలు చేస్తుందన్నారు. తపాలాశాఖ పోస్ట్‌మాస్టర్ జనరల్ మాట్లాడుతూ భారత తపాల వ్యవస్థ ఆవిష్కరణలకు కట్టుబడి ఉందని, విద్యార్థులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఏయూలో ఎం.బి.ఎ. చదువుతున్న 20మంది విద్యార్థులకు ఇక్కడ అప్రెంటిస్‌షిప్ ఇవ్వనున్నట్లు ఏయూ వర్గాలు తెలిపాయి.

నకిలీ డాక్యుమెంట్లతో భూ విక్రయం.. ఇద్దరి అరెస్టు

మునగపాక, న్యూస్‌టుడే: తప్పుడు మరణ, కుటుంబ ధ్రువపత్రాలు సృష్టించి నకిలీ డాక్యుమెంట్లతో భూ విక్రయానికి సిద్ధమైన ఇద్దరిని మంగళవారం అరెస్టు చేశామని ఎస్సై ప్రసాదరావు తెలిపారు. విశాఖ నగరంలోని గొల్లల ఎండాడకు చెందిన దౌర్ల అనూరాధ, స్థిరాస్తి వ్యాపారి తగరపువలన కొండపేటకు చెందిన తూము రాజాతో కలిసి మధురవాడలోని విలువైన భూమికి నకిలీ డాక్యుమెంట్లు చూపించి విక్రయించి సొమ్ము కాజేయడానికి పన్నాగం పన్నారు. అనురాధ తల్లిదండ్రులు మృతి చెందినట్లు చోడవరం మండలం తిమ్మన్నపాలెంలో మరణ ధ్రువపత్రాలు పొందారు. తనకు కుటుంబసభ్యులు ఎవరూ లేరని మునగపాక రెవెన్యూ కార్యాలయంలో ధ్రువపత్రం తీసుకున్నారు. భూ విక్రయానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విక్రయించడానికి ప్రయత్నించారు. తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌కు సిద్ధమవుతున్న తరుణంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు దర్యాప్తు చేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన అనూరాధ, రాజాను అరెస్ట్ చేశామన్నారు. వీరికి మరో తొమ్మిది మంది సహకరించారని, వారిని త్వరలో అదుపులోకి తీసుకొంటామని ఎస్సై తెలిపారు.

JOBS

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులకు పేషంట్స్కి, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

గర్భిణులకు పోషకాహారం

నర్సీపట్నం అర్బన్: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆసుపత్రిలో వందమంది గర్భిణులకు మంగళవారం పోషకాహారం పంపిణీ చేశారు. సత్యసాయి భక్తులు నాయుడు బాబు, కమల పోషకాహార కిట్లను సమకూర్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII OF 1951 క్రింద ఏర్పాటు చేయబడింది.

ISO విశాఖపట్నం బ్రాంచ్, # 52-14-77/1, కొత్త రేసపువానిపాలెం, బుల్లయ్య కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530013. ఫోన్ : 0891-2747661 & 94908 24955, ఇ-మెయిల్ : vizag@apsfc.com APSFC

డిమాండ్ నోటీసు

టు,

1. ఋణగ్రహీత : (i) M/s. Averx డ్రగ్స్ Pvt. Ltd, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామినేని నాగశేఖర్, రిజిస్టర్డ్ ఆఫీస్ & యూనిట్ అవరణ చిరునామా: ప్లాట్ నెం. 27A31A & 27A32, APIIC ఇండస్ట్రియల్ పార్క్, లాలం కోడూరు గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా-531061.

2. డైరెక్టర్లు/ష్యూరిటీలు/హామీదారులు/చట్టపరమైన వారసులు:

(i) శ్రీమతి బుర్రా ఉమారాణి, భర్త : శ్రీ బి. వెంకటేశ్వరరావు, నివాస ఫ్లాట్ నెం.జి2, శ్రీ నిలయం, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి సగర్, కాకినాడ-533003.

(ii) శ్రీమతి తిరుపతి ధనలక్ష్మి, భర్త : శ్రీ టి. అమృతరావు, నివాస ఫ్లాట్ నెం.302, స్కై ఆదిత్య అపార్ట్‌మెంట్స్, సందీపని నగర్, గీతం కాలేజ్ రోడ్, ఎండాడ, విశాఖపట్నం-530045.

(iii) శ్రీ KVNS గోపాల రాజు, తండ్రి : శ్రీ వెంకట రామరాజు, డి.నెం.16-48, కొప్పులవారి వీధి, చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా-534460.

(iv) శ్రీ రామినేని నాగశేఖర్, తండ్రి : శ్రీ ఆర్. సూర్యనారాయణ, హెచ్ నెం.1-71, బ్రాహ్మణ కోడూరు, పొన్నూరు, గుంటూరు జిల్లా-522214.

(v) శ్రీమతి నాగిరెడ్డి ఆదిలక్ష్మి, భర్త : శ్రీ ఎన్. రామ కృష్ణారావు (లేటు), నివాస డి.నెం.70-3-48/4, ఫ్లాట్ నెం.1A, శ్రీ హ్యాపీ హైట్స్, విద్యానగర్-1, రమణయ్యపేట, కాకినాడ-533005.

(vi) శ్రీమతి N.S.S.R. ధనలక్ష్మి, భర్త : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), కుమారి ఎస్. మణి భావన, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), శ్రీ N.V.V.సత్య సాయి, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), ఫ్లాట్ నెం.24, ప్రతిభ స్కూల్ దగ్గర, సాయి అభిలాష్ నగర్, సామర్లకోట, కాకినాడ జిల్లా-533440.

డియర్ సర్/మేడమ్,

మీకు, M/s. Averx డ్రగ్స్ Pvt.Ltd కు మంజూరు చేసిన టెర్మ్ లోన్ రూ.535.00 లక్షలు & అదనపు టెర్మ్ లోన్ రూ.213.00 లక్షలు (మొత్తం రూ.748.00 లక్షలు) టెర్మ్ లోన్ ను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు APSFC తో ఋణ ఒప్పందం యొక్క నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారు మరియు తేదీ.30.11.2024 న ఖాతా NPA గా పేర్కొనబడినది. తేదీ.30.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,97,89,541/- (మూడు కోట్ల తొంభై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే). SFC చట్టం, 1951 లోని సెక్షన్ 29 ప్రకారం APSFC తేదీ.23.10.2025 న డిమాండ్ నోటీసును జారీ చేయబడినది. కొరియర్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఎక్నాలెడ్జ్‌మెంట్‌తో పంపిన నోటీసు ఈ క్రింది వ్యాఖ్యలతో డెలివరీ కాకుండా తిరిగి వచ్చినది. "చిరునామాలో వ్యక్తి లేనందున".

SFCs చట్టం 1951 యొక్క సెక్షన్ 29 ప్రకారం పైన పేర్కొన్న యూనిట్ మీద చర్యలు తీసుకుంటుందని APSFC తెలియపరచడమైనది మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన మొత్తం ఋణం, తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలెను, లేని యెడల SFCs చట్టం 1951లోని సెక్షన్ 29 ప్రకారం APSFC దిగువ పేర్కొన్న యూనిట్ యొక్క ఆస్తులపై తగిన చర్యలు తీసుకోబడుతుంది.

మార్ట్‌గేజ్ / హైపోథికేటెడ్ ఆస్తులు యొక్క వివరములు

1) అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, లాలం కోడూరు గ్రామం, APIIC ఇండస్ట్రియల్ పార్క్, సర్వే నెం. 77P, ప్లాట్ నెం.27A31A & 27A32 వద్ద సర్వే నెం.77P నందు విస్తీర్ణం 4050 చ.మీ.లు లేదా 4843.80 చ.గ.లులోని యూనిట్ భూమి మరియు భవనములు కలవు. ఛార్జ్ యొక్క స్వభావం : ఫ్రీహోల్డ్ మార్ట్‌గేజ్

2) ప్లాంట్ అండ్ మెషినరీ : ప్లాంట్ అండ్ మెషినరీ. ఛార్జ్ యొక్క స్వభావం : హైపోథికేషన్

సలహాలు దిగువ తెలుపబడినవి :

1) మరిన్ని వివరాల కొరకు పోస్టల్ అధికారులు మీకు పంపిన ఒరిజినల్ నోటీసు/కవర్‌ను దిగువ సంతకందారు నుండి సేకరించి, పూర్తి వివరాల కొరకు దరఖాస్తు చేసుకోవలెను మరియు

2) SFC చట్టం క్రింద తదుపరి చర్యలను నివారించడానికి పైన పేర్కొన్న నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు వడ్డీ మరియు ఖర్చులు మొదలైన వాటితో సహా మిగిలిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెను.

తేదీ : 10.12.2025 సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్

ప్రదేశం : విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

కరుణకుమారికి సత్కారం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: టీ-20 అంధ బాలల క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచిత వంట్ల మామిడికి చెందిన కరుణకుమారిని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేకంగా సత్కరించారు. వంట్లమామిడి పాఠశాలలో ఏర్పాటైన కార్యక్రమానికి ఎంఈవోలు జాన్, సరస్వతిదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రతిభకు వైకల్యం అడ్డురాదని కరుణకుమారి నిరూపించారన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కరుణకుమారి కుటుంబాన్ని సత్కరిస్తున్న ఎంఈవో జాన్, ఉద్యోగులు

విద్యుత్తు తీగల చోరీ

ఎటపాక, న్యూస్‌టుడే: పొలాలకు నీరందించేందుకు గోదావరి ఒడ్డున రైతులు ఏర్పాటు చేసుకున్న మోటార్లకు సంబంధించి విద్యుత్తు తీగలు చోరీకి గురవుతున్నాయి. గౌరిదేవిపేట, రాచగొంపల్లి గ్రామాల పరిధిలో సోమవారం రాత్రి 20 మోటార్ల తీగలను అపహరించుకుపోయారు. తీగ విలువ రూ.లక్ష వరకు ఉంటుందని బాధిత రైతులు వాపోయారు. వారం రోజుల కిందట నెల్లిపాకలో, మూడు రోజుల కిందట చోడవరంలో 10 మోటార్ల నుంచి తీగలు చోరీకి గురయ్యాయని పేర్కొన్నారు.

14న నేవీ మారథాన్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో ఈనెల 14న విశాఖ బీచ్‌రోడ్డులో నేవీ మారథాన్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లో నౌకాదళం, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మారథాన్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమానికి 17 దేశాల నుంచి 17,500 మంది ఔత్సాహికులు హాజరవుతారని, ఆసక్తి ఉన్నవారంతా పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆర్కే బీచ్ వద్ద ప్రారంభమై, తీరం వెంబడి రహదారిలో సాగే మారథాన్ 42, 21, 10, 5 కిలోమీటర్ల విభాగాల్లో ఉంటుందన్నారు. వెయ్యి మంది ప్రభుత్వ సిబ్బంది, 2 వేల మంది వాలంటీర్లు సేవలు అందిస్తారన్నారు. సమావేశంలో నౌకాదళం అధికారులు టీఆర్ఎస్.కుమార్, వినోద్‌తివారీ, కిశోర్, నరేష్, ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

13న ఏయూ పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం వేవ్స్-2025 ఈనెల 13న నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కె.వి.వి. రావు తెలిపారు. ఏయూ అలుమ్ని జీఎంఆర్ సెమినార్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం మహిళా సాధికారిత థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యురాలు, ఇన్ఫోసిస్ వ్యవస్థాపక సభ్యులు సుధా నారాయణమూర్తి హాజరవుతారన్నారు. విశ్వవిద్యాలయం వందేళ్ల వేడుకలను జరుపుకొంటున్న సమయంలో ఈ కార్యక్రమం మరింత ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఏయూ అలుమ్ని వ్యవస్థాపక అధ్యక్షులు గ్రంధి మల్లికార్జునరావు తదితరులు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి 10వేల మంది పూర్వ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ ఆరోజు ఉదయం ఏయూలోని ప్రతి విభాగంలో పూర్వవిద్యార్థులతో ఆత్మీయ సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా వేవ్స్-2025 వివరాలతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ కె.కుమార్ రాజ, జనరల్ కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్, సభ్యులు డాక్టర్ ఎస్.కె.ఇ.అప్పారావు, ఆచార్య బి.మోహన్ వెంకటరామ్, వై.వి.అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసరావు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం నర్సీపట్నం తాలూకా సహాయ కార్యదర్శిగా ఏఎల్‌పురం పంచాయతీ కార్యదర్శి, గొలుగొండ డిప్యూటీ ఎంపీడీవో (ఈవోఆర్డీ) కె.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, పలు పంచాయతీల కార్యదర్శులు మంగళవారం ఆయన్ను సన్మానించారు.

లోక్‌అదాలత్‌లో ట్రాఫిక్ చలానా కేసుల పరిష్కారం

నర్సీపట్నం: ట్రాఫిక్ చలానా కేసులను ఈ నెల 13న, చేపట్టనున్న లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని స్థానిక సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) పి.షియాజ్‌ఖాన్ తెలిపారు. పోలీసు అధికారులతో మంగళవారం జరిగిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు ప్రకారం పెండింగ్‌లోని అన్ని ట్రాఫిక్ చలానా కేసులను తగిన రుసుంతో లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకునేందుకు వెసులబాటు కల్పించారన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విస్తృత ప్రచారంతో అందరికీ దీనిపై అవగాహన కల్పించాలని పోలీసులకు సూచించారు. న్యాయమూర్తులు రోహిత్, శ్రీభరణి, సీఐ గఫూర్, ఎస్సైలు పాల్గొన్నారు.

స్క్రబ్‌టైఫస్‌పై ముందుజాగ్రత్త చర్యలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ముందుజాగ్రత్త చర్యలు, అప్రమత్తంపై చైతన్య సదస్సులకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఈ వ్యాధి తీవ్రత లేనప్పటికీ నర్సీపట్నం డివిజన్‌లో అవగాహన కార్యక్రమాలతోపాటు జ్వరాల కేసులను నిశితంగా పరిశీలించేలా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో గతేడాది 42 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం దేవరాపల్లి, చౌడువాడల్లో రెండు అనుమానిత కేసులు రాగా చికిత్స అందించారు. జ్వరాలన్నీ స్క్రబ్ టైఫస్ కానప్పటికీ ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లోనూ.. ముఖ్యంగా జ్వరాల కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి, వైద్యులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖాధికారి వీరజ్యోతి చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలు మండలం అడుగుల పుట్టు పంచాయతీ సంపంగి పుట్టు-తమరాడ మధ్యలో ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. బంగారుమెట్ట పంచాయతీ బాదిపుట్టు గ్రామానికి చెందిన **పాంగి మహేష్** (23) సోమవారం రాత్రి పెదబయలు నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళుతున్నాడు. సంపంగిపుట్టు - తమరాడ మధ్యలో అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా పడడంతో మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి కావడంతో ఎవరికీ సమాచారం అందలేదు. మంగళవారం దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొగమంచుతో కారు బోల్తా

హుకుంపేట, న్యూస్‌టుడే: పొగమంచు, అతివేగం కారణంగా ఓ కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటన కొట్నాపల్లి సమీపంలో మంగళవారం ఉదయం జరిగింది. పాడేరు నుంచి అరకులోయ వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గోతిలో పడింది. కారులో ఉన్న వారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

గోతిలో పడిన కారును బయటకు తీస్తున్న క్రేన్

అడవిదున్న దాడిలో ఉపాధ్యాయుడికి గాయాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: పాఠశాల నుంచి బైక్‌పై ఇంటికి వస్తున్న ఉపాధ్యాయుడు అడవిదున్న దాడిలో గాయపడ్డారు. ఈ ఘటన కొయ్యూరు మండలం చింతవానిపాలెం సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం బూదరాళ్ల పంచాయతీ కునుకూరు పాఠశాలలో పనిచేస్తున్నారు. విధులు ముగిసిన తర్వాత బైక్ తిరిగి వస్తుండగా అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన అడవిదున్న రోడ్డును దాటుతూ ఆయనను ఢీకొట్టింది. కింద పడటంతో సుబ్రహ్మణ్యం తలకు గాయమైంది. వెనుక వస్తున్న వారు పెద్దగా కేకలు వేయడంతో అడవిదున్న అటవీప్రాంతంలోకి వెళ్లిపోయింది.

గాయపడిన ఉపాధ్యాయుడు (బ్యాగు పట్టుకున్న వ్యక్తి)

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

మెనూ ప్రకారం భోజనం అందించండి

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక కేజీబీవీ, రంపచోడవరం, బందపల్లి గిరిజన సంక్షేమ బాలికల, బాలుర ఆశ్రమోన్నత పాఠశాలల వసతి గృహాలను మంగళవారం సందర్శించారు. కేజీబీవీలో పిల్లలకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. రికార్డులు తనిఖీచేసి ప్రిన్సిపల్ సంతోషినికి పలు సూచనలు చేశారు. స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో నిల్వ ఉంచిన కూరగాయలు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు జాన్సీరాణి, వార్డెన్ మార్గరేట్‌కు పలు సూచనలు చేశారు. బందపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలపై పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఏటీడబ్ల్యూవో శంభుడు, ఉపాధ్యాయులు ఆదిరెడ్డి, కరుణవిలాస్‌తో మాట్లాడారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో కూరగాయలను పరిశీలిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

సమస్యలపై వినతి : గురుకుల విద్యాలయాల్లో ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బోధనేతర ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, జిల్లా అధ్యక్షుడు సూర్యారావు, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులతో కలిసి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

సొంతింటికి దరఖాస్తుల వెల్లువ

అనంతగిరి, న్యూస్‌టుడే

సొంతిల్లు ప్రతి ఒక్కరి కల. పేద, మధ్య తరగతి కుటుంబాలకు దన్నుగా నిలిచి గృహ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందిస్తున్నాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0లో ఇళ్ల మంజూరుకు దరఖాస్తు గడువు ఈ నెల 4వ తేదీతో ముగిసింది. దరఖాస్తులు వెల్లువెత్తడంతో అధికారులు సర్వే పూర్తి చేసి మండలాల వారీగా జాబితాలను సిద్ధం చేసి కలెక్టరేట్‌కు పంపడంలో నిమగ్నమయ్యారు.

వైకాపా ప్రభుత్వ హయాంలో ఇళ్లున్న వారికే స్థలాలు, ఇళ్లు మంజూరు చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. జగనన్న కాలనీల పేరిట అప్పట్లో ఇచ్చిన గృహాల్లో ఇప్పటికీ చాలా వరకు పూర్తికాలేదు. వీటన్నింటినీ పరిశీలించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులకే ఇళ్ల మంజూరుకు చర్యలు చేపట్టాయి.

ఇందులో భాగంగా ముందుగానే సర్వే చేయించి అర్హులను గుర్తించి వారితోనే ఇళ్ల మంజూరుకు దరఖాస్తులు చేయించారు. దరఖాస్తు చేసిన వారందరికీ దశల వారీగా గృహాలు మంజూరుకానున్నాయి. సొంతంగా స్థలం ఉండి ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి క్షేత్రస్థాయి పరిశీలన ఇప్పటికే పూర్తికాగా, స్థలం లేని వారి నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనా తాజాగా పూర్తయింది.

సర్వే చేస్తున్న పీడీ బాబూనాయక్, సిబ్బంది

★ ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.1.2 లక్షలు మంజూరు చేయనుంది. మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు, ఉపాధి హామీ పథకం కింద రూ.27 వేలు విడుదల చేస్తారు. కూటమి ప్రభుత్వం పీవీటీజీలకు అదనంగా రూ.లక్ష, నాన్ పీవీటీజీలకు రూ.75 వేల చొప్పున ఇవ్వనుందని హౌసింగ్ పీడీ బాబూనాయక్ చెప్పారు.

డివిజన్ల వారీగా దరఖాస్తులు ఇలా..	
పాడేరు	57,688
రంపచోడవరం	12,670
చింతూరు	4,641

చింతపల్లి డిగ్రీ కళాశాలలో నేడు, రేపు జాతీయ సెమినార్

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక డిగ్రీ కళాశాలలో ఈ నెల 10, 11, తేదీల్లో డిజిటల్ ఎడ్యుకేషన్‌పై మూడో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ విజయభారతి మంగళవారం తెలిపారు. పీఎం ఉషా పథకంలో రెండు రోజులపాటు ఈ సెమినార్ నిర్వహిస్తామని, వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో విశ్రాంత ఆచార్యులు డాక్టర్ శర్మ, వీఎస్ వెలూరి, కర్నూల్ కేవీఆర్ ప్రభుత్వ కళాశాల గణితం అధ్యాపకులు డాక్టర్ సునీత, సైకాలజీ అధ్యాపకులు డాక్టర్ పరిమళదేవి హాజరవుతున్నారన్నారు. గిరి యువత, విద్యార్థులు సెమినార్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అ వీ ఇ వీ

ఎన్టీఆర్ ట్రస్టు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఎంతగానో కృషి చేస్తోందని, ఆయా సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 13న మారేడుమిల్లిలోని సత్యసాయి సేవా కేంద్రం వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. రాష్ట్ర తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పల్లాల రాజ్‌కుమార్‌రెడ్డి దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మంగళవారం బొజ్జిరెడ్డికి అందించారు. కోండ్ల విజయ్‌సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటోతో నూర్చేస్తాం

కొలంతోపాటు మన్యంలో గిరిజన రైతులూ మారుతున్నారు. గతంలో వరి నూర్పిళ్లకు ఎద్దులను వినియోగించేవారు. ప్రస్తుతం ట్రాక్టర్లను వాడుతున్నారు. చిన్న చిన్న రైతులు ట్రాక్టర్లకు బదులు ఆటోలను వరి నూర్పిళ్లకు వినియోగిస్తున్నారు. హుకుంపేట, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో కొద్ది రోజులుగా వరి నూర్పిళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

– పాడేరు, న్యూస్‌టుడే

రహదారి ఇలా... ప్రయాణం ఎలా?

పాడేరు-డుడుమ రహదారిపై గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. పెదబయలు మండలం సంపంగిపుట్టు నుంచి ముంచంగిపుట్టు మండలంలోని కుజబంగి వరకు రహదారి విస్తరించిన అధికారులు ఆరుచోట్ల విస్తరణను వదిలేశారు. సంపంగిపుట్టు, తమరాడ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించి, రోడ్డు మరమ్మతులు వదిలేశారు. మలుపు వద్ద రోడ్డును విస్తరించక వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి విస్తరించాలని, గుంతలను పూడ్చాలని, ముంచంగిపుట్టు, డుడుమ, జోలాపుట్టు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

సంపంగిపుట్టు వద్ద రాళ్లు తేలిన రోడ్డు

శిథిల క్వార్టర్ల తొలగింపు

మారేడుమిల్లిలో శిథిలస్థితికి చేరి ప్రమాదకరంగా మారిన మండల పరిషత్ క్వార్టర్లు తొలగించి, వాటి ప్రదేశంలో కొత్త భవనాలు నిర్మించడానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. మండల వ్యవస్థ ఏర్పాటు కాక పూర్వం మారేడుమిల్లి సమితిగా ఉండేది. అప్పట్లోనే ఇక్కడ పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల కోసం ప్రభుత్వం క్వార్టర్లు నిర్మించింది. కాలక్రమంలో నిర్వహణ లోపంతో పూర్తిగా శిథిలస్థితికి చేరాయి. ప్రస్తుతం అవి నివాసాలకు అనుకూలంగా లేకపోవడంతో సిబ్బంది ఎవరూ నివాసం ఉండటంలేదు. కొందరు బయటి వ్యక్తులు అనధికారికంగా నివాసాలు ఏర్పరచుకోవడంతో ఎప్పుడు, ఎటువంటి ప్రమాదం జరుగుతుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై ఈ నెల అయిదున 'ఈనాడు'లో 'శిథిల క్వార్టర్లలో అనధికార నివాసాలు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించారు. ఈ శిథిల క్వార్టర్లను తొలగించి, వాటి ప్రదేశంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన భవనాలు నిర్మించడానికి చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా క్వార్టర్ల తొలగింపు పనులు ప్రారంభించారు.

– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

శిథిలస్థితికి చేరిన మండల పరిషత్తు క్వార్టర్లు తొలగిస్తున్న పొక్లెయిన్

స.హ.చట్టం.. ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం

పాడేరు, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రమని జిల్లా సహకార అధికారి రామకృష్ణంరాజు చెప్పారు. స.హ. చట్టం 20వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన సమాచారం పొందవచ్చన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ, పౌర సమాచార అధికారి మరిడయ్య, సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈశ్వరరావు మృతి తెదేపాకు తీరని లోటు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ కార్యకర్త ఈశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి తీరని లోటని చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరభన్న దొర, సంకాడ గ్రామకమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు అన్నారు. అసరాడ గ్రామానికి చెందిన ఈశ్వరరావు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. గ్రామంలో మంగళవారం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెదేపా నాయకులు నూకరాజు, శ్రీరాములు, సింహాచలం, సోమవరాజు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసరాల వితరణ

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: తెల్లవారిగూడెం, గొల్లగూడెం, కొత్తపేట, కుంజవారిగూడెం, కుందులూరు, గుల్లేటివాడ గ్రామాల్లో వరద బాధితులకు ఏఎస్‌డీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసరాల కిట్ల పంపిణీ జరిగింది. సంస్థ సభ్యులు జ్యోతి, రవి, ముత్యాలరావు, హరిబాబు పాల్గొన్నారు.

21 అమరవీరుల సభ

చింతూరు, న్యూస్‌టుడే: చింతూరులో ఈ నెల 21న అమరవీరుల సభ నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి కిరణ్ చెప్పారు. స్థానికంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో మట్లాడుతూ.. మన్యంలో కార్మికుల పక్షాన ఎర్రజెండా పట్టుకుని చేసిన పోరాటంలో అనేక మంది నాయకులు అమరులయ్యారన్నారు. వారిని స్మరించుకునేందుకు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సురేశ్, రాంబాబు, రాజయ్య, లక్ష్మణ్, సుబ్బారావు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ధాన్యం ఆరబెట్టొద్దు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగి పోలీసు స్టేషన్ పరిధిలో వరి ధాన్యాన్ని ఆరబెట్టే రైతులకు ఎస్సై పలు సూచనలు చేశారు. జాతీయ రహదారిపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దన్నారు. రాకపోకలు సాగించే క్రమంలో వాహనచోదకులు ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముందని పేర్కొన్నారు.

పొర్లు దండాలతో యాత్ర

చింతూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ హిందూత్వం, దేశభక్తితో ఉండాలని కాంక్షిస్తూ సాధువు ఉపేంద్ర దాస్ వినూత్నంగా యాత్ర చేస్తున్నారు. గంగోత్రి నుంచి పొర్లు దండాలు చేస్తూ రామేశ్వరం వెళ్తున్నట్లు చెప్పారు. చింతూరు సమీపంలో జాతీయ రహదారిపై పొర్లు దండాలు చేస్తూ కనిపించారు.

సందడిగా వన సమారాధన

పెదబయలు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం వన సమారాధన ఏర్పాటైంది. విద్యార్థులు సినిమా పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. థింసా నృత్యంతో ఆకట్టుకున్నారు.

ఆశ్రమ పాఠశాలలకు ఆర్వో ప్లాంట్ల మంజూరు

కొయ్యూరు, న్యూస్‌టుడే: మండలంలోని 8 ఆశ్రమ పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లు మంజూరయ్యాయని ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ చెప్పారు. వై.ఎన్.పాకలు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. మెనూ అమలు, విద్యా ప్రమాణాలపై విద్యార్థినులతో మాట్లాడి తెలుసుకున్నారు. మంప, కొయ్యూరు-1, మఠంభీమవరం, పి.మాకవరం, రావణాపల్లి, రాజేంద్రపాలెం, వై.ఎన్.పాకలు, మర్రిపాలెం పోస్ట్‌మెట్రిక్ వసతి గృహానికి ఆర్వో ప్లాంట్లు మంజూరయ్యాయన్నారు. ఒక్కో ప్లాంట్‌కు రూ.2.75 లక్షల చొప్పున ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు 74 మరుగుదొడ్లు, 70 స్నానపు గదులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

బాలికలతో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్

ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే వేడుక

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డేను వేడుకగా నిర్వహించారు. ప్రిన్సిపల్ భరత్‌కుమార్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రథమ సంవత్సర విద్యార్థులకు సీనియర్లు సాదరంగా స్వాగతం పలికారు. ఈ వేడుక విద్యార్థుల మధ్య సత్సంబంధాలు ఏర్పడేలా చేస్తాయన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రామరాజు, ప్రిన్సిపల్ చలపతిరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్యాలతో సందడి చేస్తున్న విద్యార్థులు

హుకుంపేట గ్రంథాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాలయ కార్యదర్శి కుమార్

డిజిటల్ గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గ్రంథాలయాలను డిజిటల్ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజు చెప్పారు. డుంబ్రిగుడ శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. యువత, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయ ఉద్యోగుల సంఘ నాయకులు ఆనందరావు, రమణ, గ్రంథాలయాధికారిని సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: గ్రంథాలయాలకు వచ్చే పాఠకుల సంఖ్య పెరిగేందుకు చర్యలు చేపట్టాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ సూచించారు. స్థానిక గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. సిబ్బంది ఆనంద్, రమణ, సత్యవతి పాల్గొన్నారు.

గండిపోశమ్మకు క్షీరాభిషేకం

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపునకు గురయ్యే గండిపోశమ్మ ఆలయానికి ఇటీవల కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో అమ్మవారికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పి.గొందూరు, పోశమ్మగండి గ్రామస్థులు కొండపై అమ్మవారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఏటా గోదావరి వరదలతో నాలుగు నెలలకుపైగా అమ్మవారి ఆలయం ముంపులో ఉండటంతో దర్శనాలు నిలిచిపోతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం గండిపోశమ్మ అమ్మవారి ఆలయ సంరక్షణ పనులకు రూ.207 కోట్ల మంజూరుకు ఆమోదం తెలపడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు.

అమ్మవారికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

యూటీఎఫ్ కార్యవర్గ ఎన్నిక

రంపచోడవరం, న్యూస్‌టుడే: మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికలు మంగళవారం స్థానిక యూటీఎఫ్ భవనంలో నిర్వహించారు. యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడిగా టీఎన్ ఆచారి, అధ్యక్షుడిగా సనాతనబాబు, ప్రధాన కార్యదర్శిగా వెంగళరావు ఎన్నికయ్యారు. వీరితోపాటు సహాధ్యక్షులుగా అనిల్ బాబు, మహిళా అధ్యక్షురాలుగా సత్యవేణి, కోశాధికారిగా లింగన్న, కుటుంబ సంక్షేమ కార్యదర్శిగా రాజు, పత్రిక కార్యదర్శిగా పకీరుదొర, కార్యదర్శులుగా ఆదివిష్ణు, వెంకటలక్ష్మి, వెంకటేశ్వర్లు, రామకృష్ణదొర, మండల ఆడిట్ కమిటీ ప్రతినిధిగా వీరబాబులను ఎన్నుకున్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

రోజూ పోషకాహారం తీసుకోండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా రోజూ పోషకాహారం తీసుకోవాలని డీసీహెచ్ఎస్, చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిటెండెంట్ నీలవేణి సూచించారు. ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ప్రధానమంత్రి సురక్ష మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 70 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు, అల్ట్రా స్కానింగ్ నిర్వహించారు. తొమ్మిది నెలల్లో ఒక్కసారైనా స్కానింగ్ చేయించుకోవాలన్నారు. ప్రసవ సమయానికి పది రోజుల ముందుగానే జనన నిరీక్షణ కేంద్రానికి రావాలని కోరారు. నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ నీలవేణి

ఉన్ని దుస్తులు ధరించండి

సీలేరు, న్యూస్‌టుడే: దుప్పిలవాడ పంచాయతీ ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామమైన బూసుకొండలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటైంది. సీలేరు పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకుడు ఎన్.త్రినాథ్ 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసు మాట్లాడుతూ.. చలి నుంచి రక్షణ కోసం ఉన్ని దుస్తులు ధరించాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరి

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు అన్నారు. మంగళవారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఇటీవల కాలంలో గిరిజన విద్యార్థులు రక్తహీనత సికిల్‌సెల్ ఎనీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. కూటమి నాయకులు ఈశ్వరరావు, వసుపరి శ్రీను, దేపురు పండు పాల్గొన్నారు.

చింతపల్లి జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న దేవదాసు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన స్థాయి మెరుగుపరచాలని మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి అన్నారు.

కించాయిపుట్టులో..

కించాయిపుట్టులో మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను ఆయన పరిశీలించారు. తరల్, ఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని బోదులూరు కూడలిలో నిర్మించిన బస్‌షెల్టరు నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ శాఖల పర్యవేక్షణ లోపించడంతో ఆక్రమణలకు గురవుతోంది..– రమణారెడ్డి, మారేడుమిల్లి. ✓: ఈ బస్‌షెల్టరును వినియోగంలోకి తీసుకుని రావడానికి అవసరమైన చర్యలు చేపడతాం. – బాలాజీ, తహసీల్దారు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని బోదులూరు కూడలిలో నిర్మించిన బస్‌షెల్టరు నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ శాఖల పర్యవేక్షణ లోపించడంతో ఆక్రమణలకు గురవుతోంది..– రమణారెడ్డి, మారేడుమిల్లి. ✓: ఈ బస్‌షెల్టరును వినియోగంలోకి తీసుకుని రావడానికి అవసరమైన చర్యలు చేపడతాం. – బాలాజీ, తహసీల్దారు

ప్రధాన రహదారిలో గుంతలకు మరమ్మతులు

స్పందనకు వందనం

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ఐటీడీఏ పీవో బంగ్లా నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ప్రధాన రహదారిలో పడిన గుంతలకు ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులను చేపట్టారు. ఈ రహదారి దుస్థితిపై 'ఈనాడు'లో 'మేమున్నాం...మీకు తోడుగా' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. దీనిపై ఆర్అండ్‌బీ డీఈ భవాని, జేఈ ప్రదీప్ స్పందించి మరమ్మతులను చేపట్టారు.

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ నుంచి విశాఖపట్నం వెళ్లే మార్గంలోని ఎన్టీఆర్ మైదానం వారధి వద్ద ప్రమాదకరంగా ఏర్పడిన గొయ్యిని అధికారుల పూడ్పించారు. 'ఈనాడు'లో ఈనెల 2న 'తూతూమంత్రంగా మరమ్మతు పనులు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

శ్రమదానంతో తుప్పల తొలగింపు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగి ప్రమాదాలకు కారణమవుతున్న తుప్పలను గిరిజనులు శ్రమదానంతో తొలగించారు. రింతాడ పంచాయతీ కడుగుల కూడలి నుంచి వంచుల పంచాయతీ కొడిసింగి వరకు సుమారు మూడు కిలోమీటర్ల రహదారికి ఇరువైపులా తుప్పలు పెరిగిపోయాయి. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రతీరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక గిరిజనులు మంగళవారం శ్రమదానంతో ఈ తుప్పలు తొలగించారు. వారితోపాటు స్థానిక కూటమి నాయకులు ముర్ల భూపతి, గెమ్మెలి సత్యనారాయణ పాల్గొన్నారు.

సీలేరు, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌ను పరిసరాల శుభ్రతే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు సీఆర్పీఎఫ్ కమాండెంట్ కేఎన్ కృష్ణన్ చెప్పారు. స్థానిక రామాలయ కూడలి, గాంధీ బొమ్మ సెంటర్, శివాలయం కూడలిలో సిబ్బందితో మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. వ్యర్థాలను తొలగించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల అనర్థాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

తుప్పలను తొలగిస్తున్న గిరిజనులు

శివాలయం వద్ద పరిసరాలు శుభ్రం చేస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు

పెసా చట్టంపై అవగాహన పెంచండి

మాట్లాడుతున్న ఈటీసీ ఉప ప్రిన్సిపల్ రమణ

సామర్లకోట, న్యూస్‌టుడే: గిరిజన జిల్లాల్లోని అన్ని మండలాల్లో ప్రజలకు పెసా చట్టంపై అవగాహన పెంచాలని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటీసీ) ఉప ప్రిన్సిపల్ జి.రమణ కోరారు. కాకినాడ జిల్లా సామర్లకోటలోని ఈటీసీలో మంగళవారం ఏజెన్సీ ప్రాంతాల ఎంపీడీవోలకు పెసా చట్టంపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ చట్టం ప్రకారం పరిపాలన జరిగేలా అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. త్వరలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంవోటీలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. 24న జాతీయ పెసా దినోత్సవం విశాఖపట్నంలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల, శిక్షణ కోఆర్డినేటర్ చిన్నబ్బులు, ఫ్యాకల్టీ నిహారిక, రాజశ్రీ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర పరిశీలన తర్వాతే మీటర్ల మంజూరు

చింతపల్లి, న్యూస్‌టుడే: గృహ వినియోగదారులకు విద్యుత్తు మీటర్లను సమగ్ర పరిశీలన తర్వాతే మంజూరు చేయాలని తహసీల్దారు శంకరరావు సూచించారు. విద్యుత్తు ఏఈ ప్రభాకరరావుతో మంగళవారం సమావేశమయ్యారు. చింతపల్లిలో కొందరు రెవెన్యూ, ఆర్అండ్‌బీ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతూ విద్యుత్తు మీటర్లకు దరఖాస్తు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మీటర్ల మంజూరు విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, పునఃపరిశీలన తర్వాతే మంజూరు చేయాలని సూచించారు. మండలంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. మండలంలో 78 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటి పరిధిలోని ఓటర్లందరినీ ప్రత్యేక యాప్ ద్వారా మ్యాపింగ్ చేయాలన్నారు.

ఏఈఈతో మాట్లాడుతున్న తహసీల్దారు శంకరరావు

ఆశ్రమాల్లో క్రమం తప్పకుండా మెనూ అమలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో రోజువారీ మెనూ క్రమం తప్పకుండా అమలు చేయాలని ఏటీడబ్ల్యూవో జయ నాగలక్ష్మి అన్నారు. స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాల-1ను మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పది విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. మెనూలో నాణ్యత పాటించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు రామరాజుపడాల్, వార్డెన్ శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి

ఉపాధ్యాయులకు బోధనేతర పనులొద్దు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించడంతోపాటు పే కమిషన్ ఏర్పాటు చేయాలని యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొలగాని శ్రీను, కానెం శ్రీను డిమాండు చేశారు. మండల విద్యావనరుల కేంద్రంలో యూటీఎఫ్ మండల సమావేశం మంగళవారం జరిగింది. ఉద్యోగులకు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. బోధనేతర కార్యక్రమాలను ఉపాధ్యాయులకు అప్పగించవద్దన్నారు. ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలన్నారు. ఈ నెల 18న జిల్లా కేంద్రం పాడేరులో చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. యూటీఎఫ్ ప్రతినిధులు రమేష్‌బాబు, లోవరాజు, రాంబాబు, లక్ష్మీప్రసన్న, విజయకుమారి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై సమావేశమైన యూటీఎఫ్ ప్రతినిధులు

(c) eenadu

మూడో కన్ను.. భద్రతకు దన్ను

గన్నవరం నుంచి మంగళగిరి వెళ్లే వెస్ట్ బైపాస్ రహదారి నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో విభాగినులపై నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. సీడ్‌యాక్సెస్ రహదారి పైనుంచి వెళ్లే వంతెనపై సోలార్‌తో పనిచేసేలా వీటిని అమరుస్తున్నారు. దీనివల్ల రహదారిపై నిరంతర పర్యవేక్షణతో పాటు మరింత భద్రంగా ప్రయాణం సాగుతుంది.
- ఈనాడు, అమరావతి

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' రేపు

గుంటూరులోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ

ఈనాడు - అమరావతి: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో గురువారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

రోజుకు 5 మిలియన్ యూనిట్ల తగ్గుదల

కొద్ది నెలల కిందట వరకు ఏసీ నడవక పోతే ఉండలేమని ప్రజలు భావించేలా మారిన వాతావరణ పరిస్థితులు.. ఇప్పుడు ఫ్యాన్ కూడా వేయడం లేదు. చలి ప్రభావం వల్ల విద్యుత్తు వినియోగం స్పష్టంగా కనిపించింది. ఈ ఏడాది మండు వేసవిలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో రోజు వారి విద్యుత్తు వినియోగం 22 మిలియన్ యూనిట్లుగా నమోదు కాగా.. ప్రస్తుతం 17 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. రోజుకు 5 మిలియన్ యూనిట్లు తగ్గిపోయింది. ఏసీలు, కూలర్ల వాడకం నిలిచిపోవడం, ఫ్యాన్ల వాడకం తగ్గిపోవడమే కారణాలని విద్యుత్తు విభాగ అధికారులు విశ్లేషిస్తున్నారు. ఫిబ్రవరి నెల 15వ తేదీ వరకు కొనసాగుతుందని భావిస్తున్నారు.
- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఏడేళ్లుగా ఏడిపిస్తున్నారు

- తెనాలి జిల్లా ఆసుపత్రిలో కొండెక్కిన సీటీ స్కాన్ సేవలు
- రోగులు గుంటూరుకు రిఫర్; ఇక్కడా మరమ్మతుల కష్టం

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

తెనాలిలో మూలకు చేరిన యంత్రం

ఏడేళ్లుగా ఏడుపే మిగిలింది. తెనాలి జిల్లా ఆస్పత్రిలో కొండెక్కిన సీటీస్కాన్ సేవలు తిరిగి వినియోగంలోకి రావడం కలగానే మారింది. సమస్య పరిష్కరిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇస్తున్నా క్షేత్రస్థాయిలో రోగులకు ఉపశమనం లభించడం లేదు. పైపెచ్చు ఈ ప్రభావం గుంటూరు జీజీహెచ్‌పై పడుతోంది. అక్కడి రేడియాలజీ విభాగాలు అవస్థ పడుతున్నాయి.

★ గుంటూరు జిల్లాలో బోధనాస్పత్రిగా జీజీహెచ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆరు జిల్లాల నుంచి నిత్యం 5వేల మందికి పైగా రోగులు ఇక్కడికి చికిత్స కోసం వస్తుంటారు. ఈ ప్రాంతంలో జీజీహెచ్ తర్వాత తెనాలి జిల్లా ఆస్పత్రి ప్రజారోగ్యంలో ప్రధాన భూమిక పోషిస్తోంది. ఇక్కడ కీలక సౌకర్యాలు కొరవడడం ఇబ్బందికరంగా మారింది. ఏడేళ్లుగా తెనాలి ఆస్పత్రిలో సీటీస్కాన్ సేవలు నిలిచిపోయాయి. ఏడాది కిందట ప్రజాప్రతినిధుల సమీక్షలో ఇది చర్చకు రాగా యుద్ధప్రాతిపదికన వినియోగంలోకి తెస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదు.

జీజీహెచ్‌పై తీవ్ర ఒత్తిడి

తెనాలి ఆస్పత్రిలో సీటీస్కాన్ లేకపోవడంతో ఆ ప్రభావం గుంటూరు జీజీహెచ్‌పై తీవ్రంగా పడుతోంది. ఇక్కడ రేడియాలజీ విభాగంలో రోజువారీగా రోగుల పరీక్షలు, ఫలితాలతోనే ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. తెనాలి ఆస్పత్రి నుంచి ఇక్కడికి రెఫర్ చేస్తుండడంతో నిర్వహణ కష్టతరమైంది. ఓ దశలో జీజీహెచ్‌లోని సీటీస్కాన్లు, ఎక్స్‌రే యూనిట్లు తరచూ మొరాయిస్తుండడం గమనార్హం. ఇవి పాతవి కావడం, రోగుల సంఖ్య పెరుగుతుండడం, వాటికి అవసరమైన ఏసీలు, ఇతర అనుబంధ సేవలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పొన్నూరు, కొల్లిపర సీహెచ్‌సీల్లో ఈ సేవలు లేకపోగా.. అక్కడి నుంచీ జీజీహెచ్‌కే వస్తుండడం ప్రస్తావనార్హం.

ఉన్నవీ వాడుకోరాయె..

తెనాలి జిల్లా ఆస్పత్రిలో ఈఎన్‌టీ విభాగానికి వచ్చిన ముఖ్య పరికరాలను వినియోగించుకోవడంలోనూ నిర్లిప్తత నెలకొంటోంది. రోగులకు అనువుగా ఉండేలా కొన్ని సౌండ్ ప్రూఫ్ పరికరాలు ఇక్కడికి తెప్పించారు. ఆ మేరకు గుత్తేదారుకు బిల్లుల చెల్లింపులూ జరిగాయి. వాటిని ఏర్పాటు చేయడానికి ఐదేళ్లు గడుస్తున్నా అడుగులు పడడం లేదు. దీంతో అట్టపెట్టెల్లో మూలుగుతున్నాయి.

త్వరలోనే పరిష్కరిస్తాం:

- సౌభాగ్యవాణి, ఆస్పత్రి సూపరింటెండెంట్

సీటీస్కాన్ యంత్ర సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది. ఈఎన్‌టీ పరికరాలు వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

కళా నైపుణ్యం.. ఆకట్టే అభినయం

చిత్రలేఖనం పోటీలో విద్యార్థిని

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో యువజనోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం రెండో రోజు విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆలోచింపజేసే నాటికలు, ఏకపాత్రాభినయాలతో కదం తొక్కారు. స్పాట్ పెయింటింగ్, క్విజ్, సంగీత పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గుంటూరు జేకేసీ కళాశాల విద్యార్థుల నేటి భారతం, ప్రస్థానం ఆసక్తిని రేకెత్తించింది. విజ్ఞాన్ విద్యార్థుల 'గాంధారి', ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల 'బలహీనత' నాటికలు అలరించాయి. సైన్స్ విద్యార్థులు విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిపై నాటిక ప్రదర్శించారు. ఏఎన్‌యూ ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులు 'బ్రహ్మ చేసిన మట్టి మనుషులు' స్కిట్ ఆకట్టుకుంది. పాశ్చాత్య నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, జానపద కళారూపాలతో పలువురు సందడి చేశారు. కోలాటం, హరిత సందేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధానంగా యువతలో జాతీయ సమైక్యత, మత సామరస్యం, ధైర్యం, సాహసం లాంటి స్కిట్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు.

నవ్వులు పూయించిన విద్యార్థుల స్కిట్

ప్రత్యేకం.. చతుర్ముఖ బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం

చేబ్రోలులోని పురాతన ఆలయం

శివలింగం

దక్షిణ భారతదేశంలోనే చేబ్రోలులోని శ్రీ చతుర్ముఖ బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది. దీనిని 17-18 శతాబ్దాల్లో రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు నిర్మించారు. ఆ కాలంలో దొంగలు దారి కాచి దోపిడీలకు పాల్పడేవారు. బాధితులంతా వారి ఆగడాల్ని కట్టడి చేయాలని రాజుకు మొరపెట్టుకున్నారు. దోపిడీలను ఆపాలని రాజా వాసిరెడ్డి దొంగలకు వర్తమానం పంపారు. దానిని వారు ధిక్కరించి దోపిడీలు ముమ్మరం చేశారు. దీంతో దారి దోపిడీలకు పాల్పడేవారికి అన్నదానం చేస్తున్నట్లు పిలిచి అన్నంలో విషమిచ్చి శిక్షించారు. దీనిపై తీవ్ర మనోవేదనకు గురైన రాజు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని భావించారు. వేద పండితుల సూచన మేరకు అన్నం పరబ్రహ్మ స్వరూపం కనుక బ్రహ్మదేవుడికి కోనేరులో విశిష్టమైన రీతిలో దేవాలయాన్ని నిర్మించారు. పద్మంలో లింగాకారానికి నాలుగు దిక్కులా చతుర్ముఖ బ్రహ్మ ఆకృతి నిర్మించి సుందరంగా ఆలయాన్ని నిర్మించారు. బ్రహ్మదేవునికి దేవాలయము నిర్మించకూడదని శాపం వల్ల బ్రహ్మ దృష్టి బయటకు రాకుండా ఉండేందుకు అష్టదిగ్బంధంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతుంటారు. దేవస్థానానికి తూర్పున చంద్రమౌళీశ్వరస్వామి, పడమరన సహస్ర లింగేశ్వరస్వామి, ఉత్తరాన వేణుగోపాలస్వామి, దక్షిణాన భూసమేత రంగనాథస్వామి ఆలయాలు, నాలుగు దిక్కులా నలుగురు అమ్మవార్ల దేవాలయాలతో అష్ట దిగ్బంధన చేసి బ్రహ్మదేవుని సేవించేలా ఏర్పాట్లు చేశారు. ఎంతో విశిష్టత కలిగిన బ్రహ్మదేవుని ఆలయాన్ని దర్శించేందుకు నిత్యం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి విచ్చేసి స్వామివారికి పూజలు చేస్తుంటారు. గుంటూరు బస్టాండు నుంచి 15 కి.మీ దూరంలోని ఆలయానికి ఆటోలు, జీపుల ద్వారా చేరుకోవచ్చు.
- న్యూస్‌టుడే, పట్నంబజారు

కొత్త మిర్చి పెరిగిందోయ్..!

గుంటూరు మిర్చియార్డుకు నూతన మిర్చి రాక రోజురోజుకీ పెరుగుతోంది. మంగళవారం 54 వేలకు పైగా బస్తాలు వచ్చాయి. ఇటీవల కాలంలో ఈ స్థాయిలో సరకు రావడం ఇదే ప్రథమం. కర్నూలు జిల్లా నుంచి కొత్త మిర్చి వస్తోంది. తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్, ఆర్మూర్ రకాల మిర్చి బస్తాలను రైతులు యార్డుకు తరలిస్తున్నారు. గత వారంతో పోలిస్తే ఈ వారం యార్డుకు వచ్చే నూతన మిర్చి పెరిగింది. గతంలో రోజుకు 3,000 బస్తాలు రాగా.. ఇటీవల 9,000 బస్తాలకు పైగానే యార్డుకు వస్తున్నాయి. మంగళవారం 54,735 బస్తాలు యార్డుకు రాగా.. అందులో 51,571 బస్తాలు విక్రయాలు జరిగాయి. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో 12,489 బస్తాలు నిల్వ ఉన్నాయి.
- న్యూస్‌టుడే, మిర్చియార్డు

బీఎస్సీ(ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్‌లో.. ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్ 12న

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని గుంటూరు కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో బీఎస్సీ (ఆనర్స్) కోర్సులో ప్రవేశాలకు ఈనెల 12న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వర్సిటీ డీన్ పి.సాంబశివరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపీసీ, ఎంపీసీ, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక డిప్లొమా కోర్సులు ఉత్తీర్ణులైన బాలురు, బాలికలు అర్హులన్నారు. నీట్, ఏపీ-ఈఏపీసీఈటీతో సంబంధం లేకుండానే నేరుగా ప్రవేశాలు పొందొచ్చన్నారు. బాలురు, బాలికలకు వేర్వేరుగా వసతి సదుపాయం ఉందన్నారు. నాలుగేళ్ల డిగ్రీ కోర్సులో చేరి పీహెచ్‌డీ వరకు అభ్యసించవచ్చన్నారు. ఈ కోర్సు చేసిన వారికి ప్రైవేటు రంగంతో పాటు ప్రభుత్వ శాఖల్లో పలు ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు.

మార్కెట్‌లో గలీజుదారులు

తెనాలి మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మాగాంధీ మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్‌లో వంద దుకాణాల లీజుదారులు పుష్కరకాలంగా అధికారులకు కనిపించడం లేదట. పట్టణంలో ప్రధాన కూడలిలో రూ.7.92 కోట్లతో మార్కెట్ కాంప్లెక్స్ నిర్మించి 2012లో ప్రారంభించారు. గుడ్‌విల్, అద్దె చెల్లించడానికి అంగీకరించిన పాటదారులు కాంప్లెక్స్‌లోని 157 షాపులు వేలంలో దక్కించుకున్నారు. వీరిలో కొందరు గుడ్‌విల్‌లో కొంత, అద్దె బకాయి పడ్డారు. ఈ బకాయిలను క్రమం తప్పకుండా వసూలు చేయడంలో మున్సిపల్ అధికారులు అలసత్వం వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో 2013 నుంచి రావాల్సిన బకాయిలు రూ.కోట్లలో పేరుకుపోయాయి. సుమారు వంద షాపులకు సంబంధించి లీజుదారులు కనిపించలేదని అద్దె దుకాణాల గోడలకు బకాయిల వివరాలు లేని నోటీసులు అంటించి మున్సిపల్ సిబ్బంది చేతులు దులిపేసుకుంటున్నారు. సాధారణంగా ఇంటి పన్ను సకాలంలో చెల్లించని వారికి నోటీసులు ఇచ్చి అప్పటికీ స్పందించకపోతే ఆస్తులు జప్తు చేసే మున్సిపల్ అధికారులు ఇక్కడ 12 ఏళ్లు అద్దె కట్టకుండా ఉన్న షాపులను స్వాధీనం చేసుకోకుండా ఉదాసీనంగా ఉండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
-ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే తెనాలి (కొత్తపేట)

దొంగల దారుణాలు దాగలేదు..!

- డీసీసీబీ అక్రమార్కులపై క్రిమినల్ కేసులు
- మాజీ ఛైర్మన్, నాటి పాలకవర్గం, సీఈవోపైనా నమోదు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రైతులకు అండగా నిలిచి.. వారికి మేలు చేయాల్సిన సహకార బ్యాంకు ఛైర్మన్, పాలకవర్గం, అధికారులు.. ఇష్టానుసారంగా బినామీల పేరుతో రూ.కోట్లలో రుణాలు పొందారు. అక్రమాలు ఎవరికీ తెలియవనుకున్నారు.. అయితే దారుణాలు ఎక్కువకాలం దాగలేదు. నల్లపాడు సహకార బ్యాంకు పరిధిలో జరిగిన అవకతవకలు ఒక్కొక్కటిగా బయటకొచ్చాయి. గత ప్రభుత్వ హయాంలోనే అక్రమాలు బయటపడినా అధికారం అండతో విచారణను తొక్కిపెట్టారు. నేడు కూటమి ప్రభుత్వం రావడంతో.. అక్రమార్కులపై కఠిన చర్యలకు ఉపక్రమించింది. విచారణ నివేదిక ఆధారంగా చర్యలు చేపడుతోంది. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు ఛైర్మన్‌గా వ్యవహరించిన రాతంశెట్టి సీతారామాంజనేయులుతో పాటుగా అప్పటి పాలకవర్గ సభ్యులు, నాటి బ్యాంకు సీఈవోపైనా క్రిమినల్ కేసు నమోదు చేయాలని సూచిస్తూ సహకారశాఖ అధికారులు పోలీసులకు సూచించడంతో పోలీసులు సెక్షన్ 120బి, 420, 409 కింద కేసు నమోదు చేశారు.

☆ నల్లపాడు డీసీసీబీ బ్రాంచి మేనేజర్ డి.అరుణకుమారి, అప్పుడు సీఈవోగా పనిచేసిన టి.కృష్ణవేణి, అప్రైజర్ వై.ఈశ్వరప్రసాద్, అప్పటి బ్యాంకు ఛైర్మన్ సీతారామాంజనేయులు, సభ్యులుగా ఎన్.రామయ్య, కె.హరిబాబు, వి.కోటేశ్వరమ్మ, పి.వెంకటేశ్వర్లు, డి.గోవింద్‌నాయక్, వి.ఏడుకొండలు, కె.శివనవీన్‌ల పైనా కేసు నమోదు చేయాలని సహకార శాఖ డివిజనల్ అధికారి ఉత్తర్వులు ఇచ్చారు.

అక్రమాలు రూ.22.25 కోట్లు..

గుంటూరు నల్లపాడు సహకార బ్యాంకు బ్రాంచి పరిధిలో 12 శీతల గోదాముల్లో బినామీ పేర్లతో ప్లెడ్జ్ రుణాలు రూ.13.15 కోట్లు, డీఆర్‌డీఏ పరిధిలోని స్వయం సహాయక సంఘాల పేర్లతో రూ.1.41 కోట్లు, మెప్మా పరిధిలోని సంఘాల పేర్లతో రూ.6.05 కోట్లు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు వ్యక్తిగత రుణాల పేరుతో రూ.1.26 కోట్లు, నిబంధనలకు విరుద్ధంగా టర్మ్ రుణాలు రూ.36 లక్షలు మొత్తంగా రూ.22.25 కోట్లు అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలింది. 51 విచారణ పూర్తవడంతో గుంటూరు డివిజన్ సహకార అధికారి ఆధ్వర్యంలో సర్‌ఛార్జి విచారణకు కలెక్టర్ ఆదేశించిన నేపథ్యంలో విచారణ ప్రక్రియ కొనసాగుతోంది.

నూతన డీఈవోగా సలీంబాషా నియామకం

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ అధికారిణి సీవీ రేణుకను ప్రకాశం జిల్లాకు బదిలీ చేస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జిల్లాకు నూతన డీఈవోగా షేక్ సలీంబాషాను నియమించారు. ఆయన గోపన్నపాలెం ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. తర్వాత డైట్ కళాశాల అధ్యాపకుడిగా, ప్రిన్సిపల్‌గా సేవలందించారు. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా డీఎస్ఈవోగా చేస్తూ గుంటూరుకు బదిలీపై వస్తున్నారు. డీఈవోగా సీవీ రేణుక హయాంలో మెగా డీఎస్సీ సజావుగా నిర్వహించి నూతన ఉపాధ్యాయులకు నియామకాలు పూర్తి చేశారు.

తెనాలిలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి జిల్లా ఆసుపత్రికి స్క్రబ్ టైఫస్ జ్వరం అనుమానిత లక్షణాలతో వచ్చిన నలుగురులో ముగ్గురికి వైద్యుల సూచనల మేరకు రక్తపరీక్షలు నిర్వహించగా.. అంగలకుదురుకు చెందిన ఒక మహిళకు పాజిటివ్ వచ్చినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. ఆమె సురక్షితంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మరొకరికి బుధవారం రక్త పరీక్షలు చేయనున్నట్లు వివరించారు.

పల్లె రహదారులకు మహర్దశ

- 49 పనులకు రూ.83.90 కోట్లు మంజూరు
- తెనాలి నియోజకవర్గానికే 34.88 కోట్లు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే

జిల్లాలోని గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. మొత్తం 49 పనులకు 136.923 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణాలకు రూ.83.90 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ రూరల్ రోడ్ల స్ట్రెంథనింగ్ ప్రాజెక్టు (ఏపీఆర్ఆర్ఎస్‌పీ) కింద నిధులు మంజూరయ్యాయి. వీటిలోనూ అధికంగా తెనాలి నియోజకవర్గంలోని 27 రోడ్లకు సంబంధించి రూ.34.88 కోట్లు కేటాయించడం గమనార్హం.

కూటమి హయాంలో ప్రాధాన్యం ఇలా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల బాగుకు ప్రాధాన్యం ఇచ్చింది. వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారులు దారుణంగా దెబ్బతిన్నా మరమ్మతులు కూడా చేయని దుస్థితి. దాంతో కూటమి ప్రభుత్వం దశలవారీగా రోడ్ల మరమ్మతులు చేస్తామని ప్రకటించింది. మొదటి దశలో కొన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులను బాగు చేసేందుకు నిర్ణయించి అమలు చేశారు. ఇప్పుడు గ్రామీణ రహదారులను బాగు చేయనున్నారు.

★ సోమసుందరపాలెం నుంచి అత్తోట కేవీపాలెం వరకు 10.77 కిలోమీటర్ల రహదారికి రూ.6.61 కోట్లు మంజూరయ్యాయి.

★ మంగళగిరి నియోజకవర్గంలో 9 పనులకు రూ.13.49 కోట్లు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 5 పనులకు రూ.8.46 కోట్లు, తాడికొండ నియోజకవర్గంలో 3 పనులకు రూ.10.96 కోట్లు, పొన్నూరు నియోజకవర్గంలో 5 పనులకు రూ.10.76 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేశారు.

★ తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం గుంటూరు-నరసరావుపేట రహదారి వరగాని వరకు 11.8 కిలోమీటర్ల రోడ్డుకు రూ.7.61 కోట్లు మంజూరు చేశారు.

వైకాపా నేతల.. కబ్జా పర్వం

న్యూస్‌టుడే, గుంటూరు నగరం

వైకాపా నేతల అక్రమాలు, దౌర్జన్యాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు అడ్డగోలుగా ప్రభుత్వ, ప్రైవేటు భూములను దోచుకున్నారు. అదేమని ప్రశ్నించిన వారిపై దాడులు చేసి అక్రమ కేసులు మోపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైకాపా నేతల కబ్జాల పర్వం ఇప్పటికీ కొనసాగుతోంది. పీజీఆర్ఎస్‌కు వచ్చిన రెండు ఫిర్యాదులే ఇందుకు నిదర్శనం.

ఇతరుల స్థలం ఆక్రమించిన జీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్.. జీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు అలియాస్ లాలుపురం రాము తమ స్థలం కబ్జా చేసి అదేమని ప్రశ్నిస్తే దాడి చేసి గాయపర్చారని పట్టాభిపురానికి చెందిన బాధితుడు ఉప్పు శంకరరావు జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నడవలేని స్థితిలో ఉన్న ఆయన కుమారుడి సాయంతో పోలీసు కార్యాలయానికి వచ్చి వైకాపా నేత లాలుపురం రాముపై ఫిర్యాదు చేశారు. ఉప్పు శంకరరావు 2011లో లాల్‌పురం గ్రామంలో 324-ఏ సర్వే నంబరులో 13 సెంట్లు స్థలం కొనుగోలు చేశారు. అదే సర్వే నంబరులో రాతంశెట్టి సీతారామాంజనేయులు అలియాస్ లాలుపురం రాము, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 32 సెంట్లు స్థలం కొనుగోలు చేశారు. వారి స్థలంతో పాటు మరికొందరి స్థలాలు ఆక్రమించి 75 సెంట్లకు ప్రహరీ నిర్మించారు. దీనిపై శంకరరావు వెళ్లి అదేమని ప్రశ్నించగా అతనిపై దాడి చేశారు. వైకాపా నేత నుంచి తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, తగిన రక్షణ కల్పించాలని శంకరరావు పోలీసులను కోరారు.

లింకు రోడ్డు స్థలంలో వైకాపా ఎంపీటీసీ పాగా.. వైకాపా నేత, మేడికొండూరు ఎంపీటీసీ సభ్యుడు మదమంచి శ్రీనివాస్, మరికొందరు లింకు రోడ్డు స్థలం ఆక్రమించారని పేరేచర్లకి చెందిన గడ్డం శ్రీనివాసరావు పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పేరేచర్ల నుంచి దాసుపాలెం వెళ్లే రోడ్డు 34 అడుగులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 20 అడుగులకు కుంచించుకుపోయింది. ఆక్రమణలపై శ్రీనివాసరావు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి సర్వే చేయాలని కోరారు. దీంతో ఆగ్రహించిన ఎంపీటీసీ సభ్యుడు, అతని అనుచరులు శ్రీనివాసరావుపై దాడికి యత్నించారు. మరోసారి ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరించారు. దీంతో భయపడిన ఆయన మేడికొండూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. స్థానికంగా పోలీసులు స్పందించకపోవడంతో జిల్లా ఎస్పీని కలిసి ఎంపీటీసీ నుంచి రక్షణ కల్పించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII OF 1951 క్రింద ఏర్పాటు చేయబడింది.
విశాఖపట్నం బ్రాంచ్, # 52-14-77/1, కొత్త రేసపువానిపాలెం, బుల్లయ్య కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530013. ఫోన్ : 0891-2747661 & 94908 24955, ఇ-మెయిల్ : vizag@apsfc.com

డిమాండ్ నోటీసు

టు,
1. ఋణగ్రహీత : (i) M/s. Averx డ్రగ్స్ Pvt. Ltd, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామినేని నాగేశ్వర్, రిజిస్టర్డ్ ఆఫీస్ & యూనిట్ అపరణ చిరునామా : ప్లాట్ నెం. 27A31A & 27A32, APIIC ఇండస్ట్రియల్ పార్క్, లాలం కోడూరు గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా-531061.
2. డైరెక్టర్లు/షూరిటీలు/హామీదారులు/చట్టపరమైన వారసులు:
(i) శ్రీమతి బుర్రా ఉమారాణి, భర్త : శ్రీ బి. వెంకటేశ్వరరావు, నివాస ఫ్లాట్ నెం.జి2, శ్రీ నిలయం, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ-533003.
(ii) శ్రీమతి తిరుపతి ధనలక్ష్మి, భర్త : శ్రీ టి. అమృతరావు, నివాస ఫ్లాట్ నెం.302, స్కై ఆదిత్య అపార్ట్‌మెంట్స్, నందిపిని నగర్, గీతం కాలేజ్ రోడ్, ఎండాడ, విశాఖపట్నం-530045.
(iii) శ్రీ KVNS గోపాల రాజు, తండ్రి : శ్రీ వెంకట రామరాజు, డి.నెం.16-48, కొప్పులవారి వీధి, చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా-534460.
(iv) శ్రీ రామినేని నాగేశ్వర్, తండ్రి : శ్రీ ఆర్. సూర్యనారాయణ, హెచ్ నెం.1-71, బ్రాహ్మణ కోడూరు, పొన్నూరు, గుంటూరు జిల్లా-522214.
(v) శ్రీమతి నాగిరెడ్డి ఆదిలక్ష్మి, భర్త : శ్రీ ఎన్. రామ కృష్ణారావు (లేటు), నివాస డి.నెం.70-3-48/4, ఫ్లాట్ నెం.1A, శ్రీ హ్యాపీ హైట్స్, విద్యానగర్-1, రమణయ్యపేట, కాకినాడ-533005.
(vi) శ్రీమతి N.S.S.R. ధనలక్ష్మి, భర్త : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), కుమారి ఎస్. మణి భావన, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), శ్రీ N.V.V.సత్య సాయి, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), ఫ్లాట్ నెం.24, ప్రతిభ స్కూల్ దగ్గర, సాయి అభిలాష్ నగర్, సామర్లకోట, కాకినాడ జిల్లా-533440.

డియర్ సర్/మేడమ్,

మీకు, M/s. Averx డ్రగ్స్ Pvt.Ltd కు మంజూరు చేసిన టర్మ్ లోన్ రూ.535.00 లక్షలు & అదనపు టర్మ్ లోన్ రూ.213.00 లక్షలు (మొత్తం రూ.748.00 లక్షలు) టర్మ్ లోన్ ను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు APSFC తో రుణ ఒప్పందం యొక్క నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారు మరియు తేది.30.11.2024 న ఖాతా NPA గా పేర్కొనబడినది. తేది.30.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,97,89,541/- (మూడు కోట్ల తొంభై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే). SFC చట్టం, 1951 లోని సెక్షన్ 29 ప్రకారం APSFC తేది.23.10.2025 న డిమాండ్ నోటీసును జారీ చేయబడినది. కొరియర్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఎక్నాలెడ్జ్‌మెంట్‌తో పంపిన నోటీసు ఈ క్రింది వ్యాఖ్యలతో డెలివరీ కాకుండా తిరిగి వచ్చినది. "చిరునామాలో వ్యక్తి లేనందున".

SFCs చట్టం 1951 యొక్క సెక్షన్ 29 ప్రకారం పైన పేర్కొన్న యూనిట్ మీద చర్యలు తీసుకుంటుందని APSFC తెలియపరచడమైనది మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన మొత్తం ఋణం, తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలెను, లేని యెడల SFCs చట్టం 1951లోని సెక్షన్ 29 ప్రకారం APSFC దిగువ పేర్కొన్న యూనిట్ యొక్క ఆస్తులపై తగిన చర్యలు తీసుకోబడుతుంది.

మార్ట్‌గేజ్డ్ / హైపోథికేటెడ్ ఆస్తులు యొక్క వివరములు

1) అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, లాలం కోడూరు గ్రామం, APIIC ఇండస్ట్రియల్ పార్క్, సర్వే నెం. 77P, ప్లాట్ నెం.27A31A & 27A32 వద్ద సర్వే నెం.77P నందు విస్తీర్ణం 4050 చ॥మీ॥లు లేదా 4843.80 చ॥గ॥లులోని యూనిట్ భూమి మరియు భవనములు కలవు. ఛార్జ్ యొక్క స్వభావం : ఫ్రీహోల్డ్ మార్ట్‌గేజ్
2) ప్లాంట్ అండ్ మెషినరీ : ప్లాంట్ అండ్ మెషినరీ. ఛార్జ్ యొక్క స్వభావం : హైపోథికేషన్

సలహాలు దిగువ తెలుపబడినవి :
1) మరిన్ని వివరాల కొరకు పోస్టల్ అధికారులు మీకు పంపిన ఒరిజినల్ నోటీసు/కవర్‌ను దిగువ సంతకందారు నుండి సేకరించి, పూర్తి వివరాల కొరకు దరఖాస్తు చేసుకోవలెను మరియు
2) SFC చట్టం క్రింద తదుపరి చర్యలను నివారించడానికి పైన పేర్కొన్న నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు వడ్డీ మరియు ఖర్చులు మొదలైన వాటితో సహా మిగిలిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెను.

తేది : 10.12.2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

నేటి నుంచి ఏపీ టెట్

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్) జిల్లాలోని ఐదు కేంద్రాల్లో బుధవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు జరగనుందని డీఈవో రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సెషన్లలో పరీక్ష ఉంటుందని ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని తెలిపారు.

రాష్ట్రానికి అన్నపూర్ణ

రైతన్నల అక్షయపాత్ర

నాగార్జునసాగర్‌కు శంకుస్థాపన చేసి నేటితో 70 ఏళ్లు

న్యూస్‌టుడే, విజయపురిసౌత్

నాగార్జున సాగర్‌కు శంకుస్థాపన జరిగి బుధవారానికి 70 ఏళ్లు అయింది. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబరు 10న ప్రాజెక్టు పనులకు భూమిపూజ చేశారు. 'ఇక్కడ నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణానికి పునాది రాయి వేయడాన్ని పవిత్ర కార్యంగా భావిస్తున్నా. ఇది నవ భారత మానవతా మందిరానికి పునాది. దేశమంతటా నిర్మించబోయే మరెన్నో ఆధునిక దేవాలయాలకిది సంకేతం" అని నెహ్రూ ప్రకటించారు.

నాగార్జునసాగర్ విశిష్టత.. రాతి కట్టడాల్లో ప్రపంచంలోనే మొదటిస్థానం, జలాశయ విస్తీర్ణంలో ప్రపంచంలోనే మూడోస్థానంలో నిలిచింది. 1970 నాటికి డ్యాం పూర్తిస్థాయిలో నిర్మించగా 1974లో రేడియల్ క్రస్టుగేట్లు అమర్చారు. నాటి నుంచి నేటి వరకూ రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 22 లక్షల ఎకరాలకు నీరందిస్తూ సస్యశ్యామలంగా మార్చింది. వేలాది గ్రామాలు, పరిశ్రమలకు వెలుగులు నింపింది. కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఆంధ్రరాష్ట్ర అన్నపూర్ణగా ప్రఖ్యాతి గాంచింది. డ్యాం నిర్మాణానికి రూ.132.69 కోట్లు ఖర్చు చేశారు.



శంకుస్థాపన చేస్తున్న తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ

భళారే.. కళా వైభవం

బాల గోపాలం.. భావి దీపాలం!

ఉత్సాహంగా బాలోత్సవం

ఉట్టిపడిన చిత్రరాజసం

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

చిట్టి గుండెలు సందడి చేసే సంబరమొచ్చింది.. చిన్నారుల్లో కళా, సృజన, నైపుణ్యాలు కనువిందు చేసే పండగొచ్చింది. శాస్త్రీయ నాట్య కళారూపాలు, హుషారెత్తించే జానపద నృత్య రీతులు ప్రదర్శించే వేడుక కొలువుదీరింది. వైవిధ్య కళారూపాలకు జవసత్వాలు తెచ్చే జాతర వెలుగులీనింది. దేశభక్తిని పసి మనసుల్లో పదిలం చేసే పర్వదినం వచ్చేసింది. మొత్తమ్మీద బడికెళ్లే బుడుగులను పిడుగుల్లా చూపే బాలోత్సవం వచ్చేసింది. పీబీ సిద్ధార్థ కళాశాలలో మంగళవారం మొదలైన ఈ సంబరం గురువారం వరకు కొనసాగనుంది. మొదటి రోజు కళలు, సృజన మేళవింపుగా సాగిన చిన్నారుల ప్రదర్శనలు ఔరా అనిపించాయి. మట్టిబొమ్మల తయారీ పోటీ ప్రకృతిని ప్రేమించాలనే ప్రేరణ కల్పించేలా సాగింది. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదాన్ని ప్రతిబింబించింది. రచన, వ్యక్తీకరణ సామర్థ్యం పెంచే వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో చిన్నారులు భళా అన్పించారు. లఘు నాటికల ప్రదర్శనల్లో చిన్నారులు హావభావాలతో కట్టి పడేశారు. దేశభక్తి, అభ్యుదయ గీతాలాపనలు, ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచే పత్రికా పఠనంతో వైవిధ్య పోటీలకు స్థానం కల్పించారు. దేశ చరిత్ర, వారసత్వ సంపదలు ప్రతిబింబించేలా వినూత్న వేషధారణలతో చేసిన ప్రదర్శన (ఫ్యాషన్ షో) కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మరిన్ని చిత్రాలు.. www.eenadu.net లో చూడవచ్చు

ఈనాడు, అమరావతి - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

అమరావతిలో సామాజిక, పర్యావరణ భద్రతా చర్యలపై ఆరా

అధికారులతో చర్చిస్తున్న ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల బృందం సభ్యులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధుల బృందం మంగళవారం ఉదయం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఎ.భార్గవ తేజ, అధికారులతో సమావేశమయ్యారు. గత ఐదు రోజులుగా ఆ బృందం రాజధానిలో పర్యటిస్తోంది. సేఫ్ గార్డ్స్, సామాజిక పర్యావరణ రక్షణ చర్యల అమలు, గ్రీవెన్స్ మెకానిజం, సోషల్ ఆడిట్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలో క్షేత్ర స్థాయిలో అమలు కావాల్సిన కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ యాక్షన్ ప్లాన్ అమలు, అదేవిధంగా అమరావతిలో భూమిలేని పేదల సంక్షేమం కోసం ఏపీ సీఆర్డీఏ అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను భార్గవతేజ వివరించారు. అమరావతి నిర్మాణ పనుల వద్ద తీసుకుంటున్న భద్రత చర్యలు, ట్రాఫిక్ సమస్యలు, కార్మికుల పనితీరుపై బ్యాంకుల బృందం సభ్యులు చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్, పీఎంసీ, పీఎంయూ, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రైతులతో మంత్రి నారాయణ సమావేశం నేడు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే స్టేషన్, రైల్వే లైన్లు, స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రెండో దశలో భూ సమీకరణ చేపట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ రాజధాని ల్యాండ్ పూలింగ్‌పై ఉదయం 8 గంటలకు రైతులతో సమావేశం నిర్వహించనున్నారు.

ఆర్.ఓ.సి.నెం:87/2022/ఎ1. పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి. తేది: 09-12-2025.

బహిరంగ వేలము నోటీసు

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించిన బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది.17-12-2025 బుధవారం ఉదయం గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు గారి వారి ఆధ్వర్యములో గాని వారిచే ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

క్ర. నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	షాపు నెం.	ప్రారంభ ధరావత్తు (రూ.)	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ
1	డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	27	10,000/-	1,00,000/-
2	సూర్యదేవర లక్ష్మీనారాయణ మున్సిపల్ మినీ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ (రావి చెట్టు దగ్గర)	3	10,000/-	1,00,000/-
3	శ్రీ మాదవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	4	10,000/-	1,00,000/-
4	శ్రీ మాదవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	5	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధృవ పత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు, తెనాలి పురపాలక సంఘము

రాజధాని ప్రాజెక్టులకు అవసరం మేరకు భూ సేకరణ

సీతానగరం వద్ద గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

తుళ్లూరు, తాడేపల్లి, న్యూస్‌టుడే: 'ప్రస్తుతం అమరావతి నిర్మాణంలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే స్టేషన్, రైల్వే లైన్లు, స్పోర్ట్స్ సిటీ కోసం భూ సమీకరణ చేస్తున్నాం. ఇవి కాక వేరే ప్రాజెక్టులు చేపట్టే సమయంలో వాటి అవసరం మేరకు సీఎం చంద్రబాబుతో చర్చించి ఆయన సూచనల మేరకు భూ సమీకరణ చేస్తాం' అని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. మంగళవారం అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) ఛైర్‌పర్సన్ డి.లక్ష్మీపార్థసారథి, సీఆర్డీఏ, ఇంజినీర్లతో కలిసి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులు, ఈ-3 రోడ్డు మంగళగిరి-విజయవాడ రహదారిలో కలిపేలా నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనులు, వివిధ జోన్లలో కొనసాగుతున్న రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

మేం ఇళ్లు కట్టుకుంటున్నాం.. రైతులకూ అనుమతులిస్తాం..

రాజధాని 29 గ్రామాల్లో మొత్తం 13 జోన్లుగా విభజించి రైతులకు అభివృద్ధి చేసి ఇవ్వాల్సిన ప్లాట్లతో లేఅవుట్‌లు ఏర్పాటు చేస్తున్నామని, రూ.23,645 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, తాను రాజధానిలో గృహాలు నిర్మించుకుంటున్నామని.. రైతులు కూడా తమ ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకోవాలంటే అనుమతులు ఇస్తామని చెప్పారు. డ్రెయిన్లు, విద్యుత్, ఇంటర్నెట్ సదుపాయాల ఏర్పాటు, ఎస్టీపీల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

స్టీల్ బ్రిడ్జి పూర్తయితే.. నేరుగా రాజధాని చేరుకోవచ్చు..

ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి సెంటర్‌కు మధ్యలో సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానం చేసేలా చేపట్టిన స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఫిబ్రవరి 15 నాటికి ఇవి పూర్తయితే అసలు కరకట్టతో సంబంధం లేకుండా నేరుగా రాజధానికి చేరుకోవచ్చని చెప్పారు. సంక్రాంతి తర్వాత విజయవాడ పశ్చిమ బైపాస్‌ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రాజధాని ప్లాట్లపై బ్యాంకులు రుణాలు ఇచ్చే అంశంపై ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. రైతులకు కేటాయించిన 61,753 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేశామని, ఇంకా 2128 మంది రైతులకు చెందిన 7668 ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని మంత్రి తెలిపారు. లంక భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామన్నారు. సీఆర్డీఏ ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాలకృష్ణారెడ్డి, ఏడీసీఎల్ చీఫ్ ఇంజినీర్ ధనుంజయ్, ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రోగిపై వైద్యుడి దాడి..!

గుంటూరు జీజీహెచ్‌లో ఘటన

ఈనాడు, అమరావతి: చికిత్స కోసం వచ్చిన ఓ రోగిపై వైద్యుడు దాడి చేసిన ఘటన గుంటూరు జీజీహెచ్‌లో కలకలం సృష్టించింది. దీనిపై రోగి కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయ్యప్ప మాలధారణలో ఉన్న ఓ వ్యక్తి వెరికోస్ వెయిన్స్ చికిత్స కోసం మంగళవారం జీజీహెచ్‌కు వచ్చారు. జనరల్ సర్జరీ ఓపీ విభాగం వద్ద ఉన్న ఆయన.. తన సమస్యను వివరించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వైద్యుడు ఆ వ్యక్తి చెంప చెళ్లుమనిపించాడు. ఆ అనూహ్య పరిణామంతో ఆయన నిశ్చేష్టుడైపోగా.. కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు కొట్టారో చెప్పాలంటూ పట్టుబట్టారు. దీంతో వివాదం నెలకొనగా భారీగా జనం గుమిగూడారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ఇరుపక్షాలను పిలిచి మాట్లాడారు. తాను కొట్టలేదని వైద్యుడు చెప్పగా, కొట్టారని బాధిత వ్యక్తి కుటుంబీకులు వివరించడంతో వాదులాట జరిగింది. సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించినా స్పష్టత రాలేదు. ఈ క్రమంలోనే పోలీసులు జీజీహెచ్ వద్దకు చేరుకుని విచారించారు. చివరకు అధికారులు వైద్యుడితో బాధితుడికి క్షమాపణ చెప్పించడంతో వివాదం సద్దుమణిగింది.

NOTICE

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL

O.S.No. 207 of 2022

Between:

Sunkireddy Madhu Latha
Rep. by her General Power of Attorney Holder, S. Pandu Ranga Reddy ...Plaintiff

And

P. Chitta Reddy and others ...Defendants

To,

1. Suda Kalyan Chakravarthi, S/o.Ramachandra Rao, Aged about 35 years, Occ: Employee, R/o: Flat No.503, Raavi Residency, 4th Line, At Agraharam, Guntur, Guntur District. **(Defendant No. 48)**

2.Ikkurthi Gayathri, W/o.Janaki Ramaiah, Aged about 30 years, Occ: Employee R/o: Flat No.503, Raavi Residency, 4th Line, At Agraharam, Guntur, Guntur District. **(Defendant No. 49)**

...Defendants No.'s 48 and 49

Please take notice that, Plaintiff filed the above suit for Declaration of title, recovery of possession against P.Chitta Reddy and 73 others, directing them (Defendants) to deliver the physical possession of suit schedule "B" property to the plaintiff by demolishing the structures raised in the same and also for declaration to declare the registered sale deeds all at S.R.O, Quthubullapur in respect of Flats in **"Silver Heights Apartments"** situated at Sy No.238 of Mallampet Village, Dundigal Gandimaisamma Mandal, Medchal- Malkajgiri District, Telangana State as null and void and not binding on the plaintiff and direct the concerned S.R.O to record the same. And you are the above mentioned Defendants No.'s 48 and 49 are required to appearance personally or through Advocate/ Advocates on 24-12-2025 at 10:30 A.M. in the above O.S No. 207 of 2022 before the Hon'ble Additional Senior Judge, M.M. District at Medchal failing which the matter will be decided on merits.

//By order of the court//

K.NAGA PRASAD. Advocate & Associates,
O/o: Plot No.7 N/P, H. No. 11-11-189, Road No.2, Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad-102.
Cell No. **9866750710**

యువ ఆవిష్కర్తలదే భవిష్యత్తు

విజేతగా నిలిచిన బృందంతో అతిథులు, కళాశాల ప్రతినిధులు

వట్టిచెరుకూరు, గుంటూరు నగరం, న్యూస్‌టుడే: డిజిటల్ యుగంలో యువ ఆవిష్కర్తలదే భవిష్యత్తు అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ ఛైర్మన్ డాక్టర్ కె.మధుమూర్తి అన్నారు. వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో 36 గంటల జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 ముగింపు సందర్భంగా మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా పలు కళాశాలల నుంచి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. పరిశోధనలు దేశ అభివృద్ధికి దోహదం చేయాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు కిట్స్ కళాశాల కృషి చేయడం అభినందనీయమన్నారు. కళాశాల ఛైర్మన్ కోయ సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో హ్యాకథాన్ జరిపేందుకు అవకాశం ఇచ్చిన సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఏపీసీటీఈ సమన్వయకర్త ఆదిత్య సాయి స్వరూప్, ఏపీ ఎస్ఎస్‌డీసీ ఈడీ అనిల్ కుమార్, కళాశాల కార్యదర్శి శేఖర్, బాబు, డైరెక్టర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 13 రాష్ట్రాలకు చెందిన 25 టీంలు పాల్గొన్నాయి. హెరిటేజ్, కల్చర్, స్మార్ట్ ఎడ్యుకేషన్ విభాగాల్లో ఐదు రకాల సమస్యలు ఇవ్వగా.. వాటికి ఉత్తమ పరిష్కారాలు చూపిన ఐదు టీంలను విజేతలుగా ప్రకటించారు.

జనవరి 30 నుంచి మెడ్ ఫ్యూషన్ ఎగ్జిబిషన్

గోడపత్రిక ఆవిష్కరణలో సూపరింటెండెంట్ రమణ

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో నిర్వహించనున్న మెడ్ ఫ్యూషన్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ మాట్లాడుతూ.. 30 ఏళ్ల తర్వాత మళ్లీ మెడికల్ ఎగ్జిబిషన్ నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది జనవరి 30న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ప్రారంభించాలన్న లక్ష్యంతో కళాశాల పరిపాలన కమిటీ సన్నాహాలు చేస్తోందన్నారు. ఎగ్జిబిషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వారికి ఉపయోగపడే ఆరోగ్య సమాచారం, అవగాహన ప్రదర్శనలు ఉండాలన్నారు. ఎగ్జిబిషన్‌కు గుంటూరు వైద్య కళాశాల మెడ్ ఫ్యూషన్ అనే నామకరణం చేసిందన్నారు. డాక్టర్ కరణం రాజారామ్ ఎగ్జిబిషన్‌కు రూ.లక్ష విరాళం ప్రకటించి ప్రిన్సిపల్‌కు అందజేశారు. డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India — A Government of India Undertaking

నల్లపాడు బ్రాంచి, డి.నెం.1-70, వేణుగోపాలస్వామి గుడి రోడ్డు, నల్లపాడు,గుంటూరు-522005. ఫోన్:0863-2596216, Email Id: ubin0819255@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లపాడు బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహహామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి నిర్మాణాత్మక స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము ది.31-10-2025 నాటికి రూ.26,30,287.44 పై॥ (అక్షరాల ఇరవైఆరు లక్షల ముప్పై వేల రెండు వందల ఎనభైఏడు రూపాయలు మరియు పైసలు నలభై నాలుగు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లపాడు బ్రాంచి వారిచే ఇ-వేలం" ద్వారా ది.30-12-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత(లు)/సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1.శ్రీ పల్లపోతు హనుమంతరావు, తండ్రి: పల్లపోతు కాశీ విశ్వనాథం, ఫ్లాట్ నెం.513, 4వ అంతస్తు, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్, వాసవి నగర్, గుంటూరు-522001, 2. శ్రీమతి పల్లపోతు నాగమల్లేశ్వరి, భర్త: శ్రీ పల్లపోతు హనుమంతరావు, ఫ్లాట్ నెం.513, 4వ అంతస్తు, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్, వాసవి నగర్, గుంటూరు-522001.. రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావత్తు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. బిడ్డర్లు దిగువ పేర్కొన్న విధంగా బిడ్ పెంపుదల యొక్క గుణిజాలతో తమ ఆఫర్లను తెలియజేస్తారు. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ ఎ : గుంటూరు జిల్లా, పెద్దకాకాని సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా లోని, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం.4 నందు మొత్తం ఎ.12.80 సెంట్లలోని 2986.66 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలము మరియు అందులో నిర్మించిన "బొమ్మరిల్లు@వాసవి నగర్" అనుపేరుగల అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 30 అడుగులు వెడల్పు రోడ్డు; దక్షిణం : ఆర్.టి.సి. ఎంప్లాయిస్ కాలనికి చెందిన ఆస్తి, పడమర : 30 అ॥ల వెడల్పుగల రోడ్డు; ఉత్తరం : దంతాల తాతారావుకు చెందిన ఆస్తి, ఈ హద్దుల మధ్యగల 2986.66 చ॥గ॥లు లేదా 2497.24 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని "బొమ్మరిల్లు @ వాసవినగర్" అపార్ట్‌మెంట్.

షెడ్యూల్ బి : పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి నందలి 2986.66 చ॥గ॥ల విస్తీర్ణములోని "బొమ్మరిల్లు@ వాసవి నగర్" అనుపేరుగల అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులో అవిభాజ్యపు, అనిర్దేశ్యపు మరియు విభజించుటకు వీలులేని వాటా 42.1/2 చ॥గ॥లు లేదా 35.54 చ॥మీ॥ల విస్తీర్ణములో 1050 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియా మరియు కారు పార్కింగ్ ఏరియా కలుపుకొని) గల రెండు బెడ్‌రూమ్‌లు గల ఫ్లాట్ నెం.513కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము; దక్షిణం: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.514 మధ్యగల శూన్యాకాశము, పడమర: ఉమ్మడి వరండా; ఉత్తరం: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.512 మధ్యగల శూన్యాకాశము. ఈ హద్దుల మధ్యగల "బొమ్మరిల్లు@ వాసవి నగర్" అపార్ట్‌మెంట్ నందు 4వ అంతస్తులో ఒక ఫ్లాట్ నెం.513 అందులోని హక్కులు, స్టిల్ట్ ఫ్లోర్ లోని కారు పార్కింగ్ హక్కు, అనుభక్తపు హక్కులు కలుపుకొని, పార్కింగ్ మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో కలుపుకొని ఆస్తి.

రిజర్వుధర : రూ.24,91,000/- ధరావత్తు సొమ్ము : రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల : రూ.25,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం : గుంటూరు, తేది : 09-12-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లపాడు బ్రాంచి, గుంటూరు.

SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెళ్ఫసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix - IV -A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

రిజర్వు ధర : రూ.1,47,00,000/- ధరావత్తు : రూ.14,70,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేదీ : 29-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం : తేదీ:10-12-2025 నుండి 28-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com ... support.baanknet@psballiance.com ... [illegible]

తేదీ: 09-12-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రమదోపిడీని అంతం చేసేందుకు పోరాటం

మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శి పీకే షాహి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: శ్రామిక వర్గ రాజ్యాన్ని స్థాపించడం కోసం శ్రమ దోపిడీని అంతం చేసేందుకు కార్మికవర్గం పోరాటం కొనసాగించాలని ఏఐఎఫ్‌టీయూ జాతీయ కార్యదర్శి పీకే షాహి అన్నారు. ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభల్లో భాగంగా మంగళవారం అరండల్‌పేటలోని వైన్ డీలర్స్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు. కార్మికవర్గపు కర్తవ్యం కేవలం వేతనాల పెంపు కోసం మాత్రమే పోరాడడం కాదని, శ్రామిక రాజ్య స్థాపన కోసం రాజకీయ చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక పోకడలను నిలువరించేందుకు కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, రైతు వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేయాలని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగ పద్ధతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానించింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడిగా గణేష్‌పాండా, కార్యదర్శిగా కిషోర్‌బాబు, కోశాధికారిగా స్వామి, వివిధ జిల్లాలకు చెందిన 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు విజయ, పీడీఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, జనసాహితి రాష్ట్ర అధ్యక్షుడు దివికుమార్, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధం కావాలి

కలెక్టరేట్: రాజధాని కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధం కావాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో కలెక్టర్ మంగళవారం సమావేశమయ్యారు. ల్యాండ్‌పూలింగ్‌కు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలన్నారు. పూలింగ్ నిబంధనలు రైతులకు తెలియజేయాలన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామసభల వివరాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, ఆర్డీవో కె.శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

91.9FM Vijayawada Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

ఉభయగోదావరి జిల్లాల్లో: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 152, 168 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబీ కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

గుంటూరు JKC కాలేజి రోడ్డు, ఓరియన్‌హోటల్ ప్రక్కన "సరయు అపార్ట్‌మెంట్" 2వ ఫ్లోర్-1050SFT W/F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 95811 37952.

మాచర్ల, శ్రీశైలం రోడ్, అఖిల టవర్స్ 3ఫ్లోర్‌లో 1250 చ.అ.ల ఫ్లాట్ SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వు ధర : 25లక్షలు 99663 93649.

PLOT FOR SALE

CHUTTUGUNTA

గుంటూరు, చిలకలూరిపేట రోడ్డు, చుట్టుగుంట ... 200 గ॥ స్థలం అమ్మకం. 85550 55155.

GENERAL

ప్రైడ్ ప్రొజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆ 9959645468

గుంటూరు, పేరేచర్ల NRI గాకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Panini Granites Pvt. Ltd., Guntur - Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts, 2. Marketing & Blocks Marking, 3. Quality Supervisor. Eligibility: Any Graduate, 0-3 years experience. Salary: Rs.15,000 - Rs.25,000. Send CV to: contact@paninigranites.com, Contact: 8008511287

experienced billing and insurance clerks for hospital in Guntur . Fwd ur resume whats up 62815 06491.

Wanted Nursery, Telugu (II-VII) Class) and Biology (X Class) Teacher. Contact immediately. Guntur. Ph : 99123 77669.

గుంటూరు, లక్ష్మీపురం నందు క్రొత్తగా ప్రారంభించిన బోటిక్ నందు పనిచేయుటకు Sitching వర్క్ వచ్చిన లేడీస్ కావలెను. 80192 08772.

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను . 77310 66066

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.

SHO కు MLT, DMLT,BSc - MLT, ANM, GNM లు కావలెను. జీతం 8-10 వేలు. సంప్ర: SHO, 2/1 బ్రాడీపేట, గుంటూరు. ✆: 98483 91212.

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

అనుభవము వున్న సేల్స్ మెన్, హెల్పర్ కావలెను JK జ్యువెలర్స్ ,4/2 బ్రాడీపేట, గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత . 97035 36692.

గుంటూరులోగల కాలేజి నందు పనిచేయుటకు 35సంవత్సరాల పైబడిన లేడి వార్డెన్ మరియు వంట చేయుటకు హెల్పర్లు కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 81224 61164.

గుంటూరులోని పెట్రోల్ బంకులో పనిచేయుటకు పంపు బాయ్స్ & స్టాఫ్ కావలెను. Gntలోకల్ వారికి ప్రాధాన్యత ✆ 99495 24208.

మంగళగిరిలో కొత్తగా ప్రారంభించిన భారత పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. ఫోన్ : 98495 82369.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

SECURITY GUARDS

సెక్యూరిటిగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758 / 63012 23697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

• తెనాలి • పొన్నూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలిలోని ఇస్లాంపేట మసీదు రోడ్డులో మురుగు కాలువల్లో పారుదల లేదు. దోమలు అధికంగా ఉన్నాయి. **- మస్తాన్, రాఘవరావు, స్థానికుడు.** ✔ చర్యలు తీసుకుంటాం. ? తెనాలిలోని రామలింగేశ్వరపేట తోటవారి వీధిలో నిర్వహణ లేని ఖాళీ స్థలంలో పిచ్చి చెట్లు, పొదలు పెరిగి వాటిల్లో పాములు, పురుగులు చేరి ఇళ్లలోకి వస్తున్నాయి. **- భాస్కరరావు, స్థానికుడు.** ✔ సంబంధిత స్థల యజమానితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. **- పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్** ? పాత పొన్నూరులో వీధి దీపం వెలగడం లేదు. మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. **- పి.నాగరాజు, స్థానికుడు** ✔ దీపానికి మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు .** ? పొన్నూరు పరిధిలోని 18వ వార్డులో రెండు రోజులుగా చెత్త తొలగించలేదు. **- డి.లక్ష్మీనారాయణ, 18వ వార్డు.** ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

★ తెనాలి పట్టణ షరాఫ్‌బజార్-ఉప్పు బజార్ మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు ఈ నెల 9న మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారులకు తెలియచేయగా మరమ్మతులు చేయించారు. 'మేమున్నాం... మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పొన్నూరు పరిధి విద్యానగర్‌లోని మురుగు కాలువలో పేరుకున్న వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులతో తీయించారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

స్పందనకు వందనం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

పెదకాకాని, న్యూస్‌టుడే : పెదకాకాని తెదేపా కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొననున్నారు. మండల పరిధిలోని ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ నాయకులు కోరారు.

సెమీ క్రిస్మస్ వేడుక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని స్టార్‌ను ప్రారంభించి కేక్ కోశారు. నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం నిలుపుదల

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ నాలుగో వార్డు అడుసుమల్లి వారి వీధిలోని ఓ యజమాని ప్లాను లేకుండా మూడో అంతస్తు నిర్మాణ సామగ్రిని మంగళవారం పట్టణ ప్రణాళికా అధికారులు, సిబ్బంది తొలగించారు. ప్లాను తీసుకుని నిర్మించాలని సదరు యజమానికి సూచించారు. ప్లాను లేకుండా నిర్మిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1200
అత్యల్పం: 800
సగటు: 1000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

రుణం చెల్లింపుల సొమ్ము స్వాహా

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

తెనాలి పురపాలక సంఘం మెప్మా విభాగ పరిధిలోని సిరివెన్నెల స్వయం సహాయ సంఘం గ్రూపు సభ్యులు సకాలంలో చెల్లించిన రుణం స్వాహా చేశారు. సభ్యులకు రుణం ఇప్పించి సకాలంలో చెల్లింపులు చేసేలా చూడాల్సిన ఆర్పీ, సీవోలు, సీఎంఎం బాధ్యతను విస్మరించడమే దీనికి కారణమని తెలుస్తుంది. ఇంత జరిగినా మెప్మా పీడీ కింది స్థాయి ఉద్యోగిపై చర్యలు తీసుకుని సరిపుచ్చడంపై ఏంటని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

ఇదీ జరిగింది

తెనాలి పురపాలక సంఘం ఆరో వార్డులో తదితరులు 2018లో ఎస్‌హెచ్‌జీ గ్రూపుగా ఏర్పడ్డారు. వీరికి 2022లో మెప్మా అధికారులు మూడో విడతగా రూ.15 లక్షలు రుణం ఇప్పించారు. రుణం ఇప్పించినందుకు సభ్యుల నుంచి కొంత నగదు వసూలు చేశారు.

ఇదే అదనుగా సిరివెన్నెల గ్రూపు సభ్యులు దశలవారీ జమ చేయమని ఇచ్చిన రుణం సొమ్మును గ్రూప్ లీడర్లు ఇద్దరు సొంతానికి వాడుకున్నారు. దీనికి తోడు ఫోర్జరీ సంతకాలతో 2023-25 మధ్య సుమారు మరో రూ.5 లక్షలు సీసీ లోన్ కింద తీసుకున్నారు.

మెప్మా విభాగ కార్యాలయం నడుస్తున్న మహిళా మండలి భవనం

★ రుణం చెల్లించాలని సభ్యులకు బ్యాంకు అధికారులు ఇచ్చిన నోటీసులతో సభ్యులు కంగుతిన్నారు. ఇద్దరు లీడర్లు స్వాహా చేసిన సొమ్మును ఇప్పించాలని సభ్యులు వాపోతున్నారు. ఇప్పటికే దీనిపై కలెక్టర్, సబ్ కలెక్టర్‌ను కలిసినట్లు సభ్యులు పేర్కొన్నారు.

★ ఈ విషయమై సీఎంఎం విజయకుమారి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. రుణాల స్వాహాపై విచారణ చేస్తున్నామని.. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తాగునీటి పైపులైన్‌కు లీకు

పొన్నూరు పట్టణ పరిధి నిడుబ్రోలు పీబీఎన్ కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారిలో తాగునీటి పైపులైన్‌కు లీకు ఏర్పడి నీరంతా వృథాగా పోతుంది. అధికారులు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

వాహన తనిఖీలు

తెనాలి టౌన్: ఎస్పీ ఆదేశాల మేరకు తెనాలిలో పోలీసులు మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు విజువల్ పోలీసింగ్ నిర్వహించారు. రద్దీ కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్, కళాశాలల ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి.. వాహనాలను తనిఖీ చేశారు.

తెనాలి క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: డి.శారదా సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలోని థైరో మేట్స్ తెనాలి క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం చినరావూరులో నిర్వహించిన క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒక మహిళ అనారోగ్యం ప్రభావం ఆ కుటుంబం పై పడుతుందని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ శారద, డాక్టర్ బి.భరణి, విశ్రాంత ప్రిన్సిపల్ గుత్తా వెంకటరత్నం పాల్గొని మాట్లాడారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీధర్

రూ.8.25 లక్షల ఉపకార వేతనాలు అందజేత

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మానవ సేవ మాధవ సేవ అన్న సూత్రాన్ని నమ్ముతూ కామసాని శంకరుడు సమాజం పట్ల బాధ్యతను చాటుకున్నారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బోసురోడ్డులోని ధర్మశత్రంలో నిర్వహించిన శంకరుని 109వ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 5, 6, 7 తరగతుల పేద పిల్లలకు రూ. 3వేలు.. 8, 9, 10 చదువుతున్న వారికి రూ.5వేలు.. వేద పాఠశాల విద్యార్థులకు రూ.4 వేలు చొప్పున సుమారు రూ.8.25 లక్షల చెక్కులను ఎమ్మెల్సీ, ధర్మకర్త శరత్‌బాబు పంపిణీ చేశారు. బాపట్ల జిల్లా అమృతలూరు మండలం గోవాడ గోశాలలోని గోవులకు దత్తత రూ.1లక్ష చెక్కు గోశాల ఈవో శివారెడ్డికి అందించారు. అనంతరం పేదలకు వస్త్రాలు, అన్నదానం చేశారు.

చెక్కులు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ధర్మకర్త శరత్‌బాబు

అవగాహన పెంపొందించుకోవాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దోమల వల్ల వచ్చే వ్యాధులు, నివారణ చర్యలు గురించి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా మలేరియా అధికారి డి.మురళీకృష్ణ సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఆయన మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మలేరియా, ఫైలేరియా అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశాలతో కలసి పలు వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించి, కరపత్రాలు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ సుబ్బరాయుడు

తప్పిన ప్రమాదం!

వహాబ్ రోడ్డులోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ మార్గంలో ఉన్న విద్యుత్తు నియంత్రిక మంగళవారం ఉదయం పక్కకు వాలిపోయింది. పక్కన ఉన్న గోడ మీద వాలింది. గోడ లేక పోయినా.. అటు వైపు కాకుండా రోడ్డు మీదకు వాలినా ప్రమాదం జరిగేదని స్థానికులు చెబుతున్నారు. నియంత్రిక పగిలిపోవడంతో పాటు దానికి అనుసంధానంగా ఉన్న హై టెన్షన్ తీగలు తెగిపడేవి. కాలువ వెంబడి నియంత్రికతో ఉన్న పిల్లర్ కింద మట్టి క్రమంగా కిందకు జారిన క్రమంలో పిల్లర్ కూడా కాలువ వైపు జారిపోయి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న విద్యుత్తు అధికారులు, సిబ్బంది సత్వరం విద్యుత్తు సరఫరా నిలిపివేసి, మరమ్మతులు చేపట్టారు. కొత్త పిల్లర్‌ను ఏర్పాటు చేసి నియంత్రికను తిరిగి పునాదులు వేసి మరమ్మతులు పూర్తి చేశారు. సాయంత్రానికి తిరిగి పూర్వ స్థితికి చేర్చారు, సరఫరాను పునరుద్ధరించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్.**

వాలిపోయి ఇలా..

పిల్లర్ ఏర్పాటు అనంతరం

నైపుణ్యాల సాధన అవసరం

అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికతతో ఉద్యోగాల తీరు మారుతుందని, అందుకు అనుగుణంగా నైపుణ్యాలను సాధిస్తేనే ఉపాధి పరంగా ముందడుగు పడుతుందని అధ్యాపకుడు సయ్యద్ హుజుల్ హుస్సేన్ పేర్కొన్నారు. తెనాలి ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో పది రోజులుగా నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు, కంప్యూటర్ విభాగ హెచ్‌వోడీ వేదాంతం శ్రీసాధ, అధ్యాపకులు పర్యవేక్షించారు. విద్యార్థులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

మాట్లాడుతున్న అధ్యాపకుడు

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన కల్పించాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ జ్వరాలు, నివారణ చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆయన మంగళవారం యూపీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్‌ఎంలకు వేర్వేరుగా పురపాలక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ జ్వరాలకు మందులు అందుబాటులో ఉన్నాయని ఆందోళన వద్దని, అనుమానిత లక్షణాలు ఉంటే సమీపంలోని యూపీహెచ్‌సీల వైద్యులను సంప్రదించాలని చెప్పారు. ఏఎన్ఎంలు ఇంటింటి సర్వేలో జర్వ పీడితులను, అనుమానితులను గుర్తించి వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎంహెచ్‌వో ఏసుబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ రామ అప్పలనాయుడు, హాజరైన ఉద్యోగులు

సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుక

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారీసుపేట పార్టీ కార్యాలయంలో కేకు కోశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చందు సాంబశివుడు, పొన్నూరు నాగ సూర్య శశిధరరావు, శివకుమార్, రమేష్, స్టీవెన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి సాంబశివుడు, నాయకులు

అద్దె భవనాల్లో రోగుల అవస్థలు

తెనాలి పురపాలక సంఘం పరిధిలోని అద్దె భవనాల్లో నడుస్తున్న యూపీహెచ్‌సీలకు వచ్చిన రోగులకు చికిత్స అందించడానికి ఇచ్చిన వైద్య పరికరాలు నాలుగేళ్ల నుంచి మూలన పడేశారు. అప్పటి నుంచి వైద్య పరీక్షలకు వచ్చిన జ్వర పీడితులు, గర్భిణులు, బాలింతలు కూర్చోడానికి సరిపోనూ సామగ్రి లేదు. నీరసంగా ఉన్న రోగికి సెలైన్ పెట్టడానికి, ఈసీజీ తీద్దామన్నా, ఇంజక్షన్ చేద్దామన్నా ప్రత్యేక గది లేదు. ప్రస్తుతం అన్నీ ఇరుకు గదుల్లో చేస్తున్నారు. కేంద్రం కొత్త యూపీహెచ్‌సీ భవనానికి రూ.80 లక్షల వంతున ఐదు భవనాలకు ఇచ్చింది. వీటిలో నిర్మించిన మూడు భవనాల్లో రెండు పగుళ్లు ఇచ్చాయి. మరో రెండు నిర్మాణంలో ఉన్నాయి. వీటికి ఇచ్చిన వైద్య పరికరాలు నందులపేట, సాలిపేట యూపీహెచ్‌సీల్లో మూలన పడేశారు. మున్సిపల్ అధికారుల నిర్వాకం వల్ల అద్దె భవనాలకు ఏటా లక్షల్లో అద్దె చెల్లిస్తున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

సాలిపేట యూపీహెచ్‌సీలో మూలన పడకలు

సుల్తానాబాదులో పైకప్పు, గోడకు మధ్య పూడ్చని ఖాళీ

రైతులు ధాన్యం తక్కువ ధరకు విక్రయించొద్దు

పెదకాకాని, న్యూస్‌టుడే : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఏడీఏ ముళ్లపూడి పద్మావతి తెలిపారు. పెదకాకానిలోని ధాన్యపు కల్లాలను ఆమె మంగళవారం పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయం- 4లో నిర్వహించిన ధాత్రి మాత బచావో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని 'పంట అవశేషాల యాజమాన్యం నేల ఆరోగ్య పరిరక్షణ' కరపత్రాలు విడుదల చేశారు. ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో రమణకుమార్, ఆర్‌ఎస్‌కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యంలోని తేమ శాతం పరిశీలిస్తున్న పద్మావతి, పక్కన రమణకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే : అన్నదాతలు రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించుకుని మద్దతు ధర పొందాలని ఏవో రాజవరపు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు, వెల్లలూరు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరి నూర్పిళ్లు చేసిన తర్వాత ధాన్యాన్ని ఆరబెట్టి 17 శాతం తేమ శాతం ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని, భూసారం తగ్గిపోతుందని చెప్పారు. ఏఈవో శ్రీకాంత్, సిబ్బంది భావన, సురేష్, భానురేఖ తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకోని.. ప్రమాదాలు ఆపండి

పట్టణంలోని ప్రధాన కాలువలపై నిర్మించిన కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. పలు చోట్ల కుంగిపోవడంతో పాటు లోపలి ఇనుప సువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. దీంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ఏమాత్రం ఏమరు పాటుగా ఉన్నా.. ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రద్దీ కూడళ్లు గంగానమ్మపేట, కొత్తపేట ప్రాంతాల్లోనూ ఇదే తీరు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

రోడ్డు ఇలా... రాకపోకలెలా?

కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాల- ఈద్గా మీదుగా సాగే ఉడా కాలనీ రహదారి ఇది.. ఇలా పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం వందల సంఖ్యలో వాహన చోదకులు రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డు ఇలా తయారవ్వడంతో స్థానికులు, వాహనచోదకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

పంట వ్యర్థాలు కాల్చితే నష్టం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పంట వ్యర్థాలు కాల్చితే నేలకు నష్టమని సహాయ వ్యవసాయ సంచాలకుడు ఆర్.విజయబాబు తెలిపారు. మండలంలోని పెదరావూరులో మంగళవారం ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

మాట్లాడుతున్న విజయబాబు

వీరికి ప్రభుత్వం మారలేదేమో..!

ప్రభుత్వం మారినా అధికారులు గుర్తించ లేదు. కొల్లిపర రైతు సేవా కేంద్రం-2లో గత ప్రభుత్వం ప్రకటనలు, గోడప్రతులు ఇప్పటికీ తొలగించలేదు. పలుమార్లు జిల్లా స్థాయి అధికారులు సేవా కేంద్రంలో సమావేశాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధాన్యం కొనుగోలుకు చేసిన కృషిని క్షేత్రస్థాయి సిబ్బంది పరిగణలోకి తీసుకోలేదు. ధాన్యం కొనుగోలు, నమూనాల సేకరణ, చెల్లింపుల కోసం నిత్యం రైతుల సందర్శనతో కార్యాలయంలో రద్దీ పెరిగింది. ఇప్పటికీ పాత చిత్రాలే కార్యాలయంలో ఉండడం అధికారుల పని తీరుకు దర్పణం పడుతోంది. **- న్యూస్‌టుడే, కొల్లిపర**

PASSPORT LOST

I, BHATTU VENKATA RAMANAMMA W/o RAVINDRABABU R/o D.No. 7-149b, Angalakuduru, Tenali mandal, Guntur District, Andhra Pradesh., **i have lost my original passport bearing No: R4562918, while travelling in an auto-rickshaw on 10-10-2025.,** i have searched thoroughly but could not locate it. If anyone finds it please inform the above address Or **call on 98496 30547**

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, మునిపల్లె గ్రామ కాపురస్తురాలు ప్రస్తుతం కేరళ రాష్ట్రం, తిరువనంతపురం నివాసి గోగినేని శారద, భర్త తలశిల ప్రసాదరావు ఇచ్చు పేపరు ప్రకటన. మా అత్తగారు (లేటు) తలశిల శీతారావమ్మ, భర్త సుబ్బారావు గారి పేరిట రిజిష్టరు దఖలు దస్తావేజు నెం. 743/1956. నా తండ్రి గోగినేని సుబ్బారావు, s/o. వీరయ్య గారి పేరిట (1) రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం. 308/1973, (2) రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం. 309/1973. నా పేరిట (గోగినేని శారద, డా/o.సుబ్బారావు) గల రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం. 309/1973

ది.25-11-2025న పై తెల్పిన దస్తావేజులు (మా అత్తగారి పేరిట రిజిష్టరు దఖలు దస్తావేజు-1, నా తండ్రి పేరిట రిజిష్టరు విక్రయ దస్తావేజులు - 2, నా పేరిట విక్రయ దస్తావేజు - 1 వెరశి మొత్తం 4 దస్తావేజులు) ఫోటోస్టాట్ కాపీలు అవసరమై నేను మా మునిపల్లె గ్రామమునకు వచ్చి వరిజనల్ దస్తావేజులు తీసుకొని అచ్చట నుండి ఆటోలో మునిపల్లె గ్రామము నుండి పొన్నూరు పట్టణములోని ఫోటోస్టాట్ సెంటర్కు వెళ్ళుచుండగా మార్గం మద్యలో పచ్చలతాడిపర్రు గ్రామమునకు వచ్చేసరికి చూసుకొనగా కన్పించలేదు. ఎవరికైనా దొరికినచో ఈక్రింది నెంబరుకు తెలుపగలరు.

సెల్: 94403 56020.

పాఠశాల హెచ్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్త మధ్య అంతర్గత పోరు

వెనిగండ్ల(పెదకాకాని), న్యూస్‌టుడే : పాఠశాల హెచ్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్త మధ్య అంతర్గత పోరు తారాస్థాయికి చేరింది. వెనిగండ్లలోని ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గేటు తెరిచి ఉండటంతో కుక్కలు, మేకలు లోపలికి వస్తున్నాయని ప్రధానోపాధ్యాయుడు తాళం వేశారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రం లోపల ఉన్న బాలింతలు, పిల్లలు గేటు వద్ద ఆగిపోయారు. అంగన్‌వాడీ కార్యకర్త వద్ద తాళం చెవి ఉన్నా తీయలేదు. స్థానికులు రక్షణ గోడ దూకి హెచ్‌ఎంతో మాట్లాడి తాళం తీయించారు. దీనిపై హెచ్‌ఎం జయరాజ్ మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణంలో అవెన్యూ ప్లాంటేషన్ ఉంది. అంగన్‌వాడీకి వచ్చే వారు వెళ్లేటప్పుడు గేటు వేయకపోవడంతో నిత్యం మేకలు వచ్చి మొక్కలను పాడు చేస్తున్నాయి. గేటు వేయాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త అరుణ మాట్లాడుతూ బడిలో తూర్పు వైపునకు వెళ్లేందుకు గేటు ఉన్నా అటుగా నడకదారి లేదని, పక్క స్థలం వ్యక్తి గేటుకు బోల్టు వేసి బిగించారు. దీంతో పాఠశాల ఉత్తరం వైపు ఉన్న గేటు ద్వారా రాకపోకలు సాగించాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీకి రాకపోకలు సాగించేందుకు మార్గం చూపాలని కోరారు.

గేటుకు తాళం వేయడంతో పాఠశాల లోపల ఉన్న మహిళలు

కళాశాలల్లో క్రీడలు ప్రోత్సహించాలి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు క్రీడలను ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సూచించారు. ఏఎన్‌యూలో నిర్వహిస్తున్న అంతర కళాశాలల బాస్కెట్‌బాల్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రథమ, ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల రెండో స్థానం, ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ఏఎన్‌యూ కృషి చేస్తోందని తెలిపారు. విజయం సాధించినప్పుడు పొంగిపోవడం, ఓడితే కుంగిపోవడం ఆటలకు వర్తించదని చెప్పారు. గెలుపోటములు సహజమని.... వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. ఈ నెల 24 నుంచి 28 వరకు ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ విశ్వవిద్యాలయాల పోటీలో పాల్గొనే ఏఎన్‌యూ జట్టును ప్రకటించారు. మొత్తం 12 మందిని ఎంపిక చేసినట్లు ఆర్గనైజర్ వినోద్ వెల్లడించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి కళాశాలకు బహుమతి అందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

పురుగు మందు తాగి బాలిక బలవన్మరణం

పొన్నూరు: బాలిక పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఇది. అర్బన్ పోలీసుల కథనం మేరకు.. పాత పొన్నూరుకు చెందిన ఓ బాలిక, బాలుడు కొంతకాలంగా సహ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో మనస్తాపానికి గురైన బాలిక మంగళవారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్.వీరనాయక్ తెలిపారు.

పొంచి ఉన్న ఆపద

మండలంలోని వెనిగండ్ల సుందరయ్య కాలనీ నుంచి అగతవరప్పాడుకు వెళ్లే ప్రధాన రోడ్డు వెంబడి ఉన్న విద్యుత్తు స్తంభం వాలిపోయి ప్రమాదకరంగా మారింది. స్థానికులు ఈ సమస్యను పలుమార్లు విద్యుత్తు శాఖ సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెదకాకాని**

25వ వర్ధంతి

వైద్య వృత్తిలో రాణించి ఎందరికో అసమాన సేవలందించిన మహనీయులు, ఆంధ్రా యూనివర్శిటీ సిండికేట్ మెంబర్, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించిన సేవాతత్పరులు..

25వ వర్ధంతి వేళ మిమ్ములను స్మరించుకుంటూ... ఇదే మా ఘన నివాళి...

కీ॥శే॥ డాక్టర్ కొడాలి వీరయ్య గారు

మాజీ శాసనసభ్యులు, మరణం: 10-12-2000

భార్య: కీ॥శే॥ స్వరాజ్యలక్ష్మి

కుమారుడు: డా॥ అశోక్‌బాబు - విజయలక్ష్మి

కుమార్తెలు: కోగంటి విజయలక్ష్మి - క్షీర సాగర్, మైనేని రాగిణి - వీరబాబు, వేగే సుచేత - డా॥ రామకృష్ణ

మనుమలు, మనుమరాళ్ళు, మునిమనుమలు, మునిమనుమరాళ్ళు మరియు బంధుమిత్రులు

సంస్మరణ సభ: ఈరోజు సాయంత్రం 4.00 గంటలకు తెనాలి బోస్‌రోడ్‌లోని IMA హాల్ నందు జరుగును.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

స్తంభాలు సరిచేశారు..!

ఈనాడు కథనానికి స్పందన

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మండలం దామరపల్లి గ్రామ శివారు పంట కాలువలో విద్యుత్తు స్తంభాలు ఒరిగాయి. ఆ మార్గంలో ప్రయాణించే వాహనచోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సమస్యపై 'కూలితే ప్రమాదమే' శీర్షికతో 'ఈనాడు'లో ఈ నెల 9న కథనం ప్రచురితమైంది. స్పందించిన తాడికొండ విద్యుత్‌శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావు జేసీబీ సహాయంతో ఐదు స్తంభాలను సరిచేయించారు.

వరుస చోరీలతో బెంబేలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాలలో దొంగతనాలు పెరుగుతున్నాయి. విద్యుత్తు మోటార్, చేతి పంపులు చోరీ చేస్తున్నారు. ప్రధానంగా నెల రోజుల వ్యవధిలో ఐదు చోట్ల చేతిపంపులు విరగ్గొట్టి తీసుకెళ్లారు. రాణాకు దగ్గరగా ఉండే జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు అపహరించారు. ఇక్కడే ఒకసారి విద్యుత్తు మోటారు తీసుకెళ్లారు. స్కూలులో రెండుసార్లు పంపు విరగ్గొట్టి తీసుకెళుతున్న దృశ్యాలు సీసీ కెమెరా ఫుటేజీలో నిక్షిప్తమయ్యాయి. మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు హెచ్‌ఎం శోభాదేవి తెలిపారు. రాత్రి వేళల్లో పోలీసు నిఘా కొరవడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక బ్రాహ్మణబజారులో లక్షలాది రూపాయల విలువైన బంగారం చోరీ చేసినా నేటికీ నిందితుల ఆచూకీ లేదు.

మహిళలకు అండగా మంత్రి లోకేశ్

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న తెలుగు మహిళా నాయకులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో 30మంది మహిళలకు మంగళవారం తెలుగు మహిళా నాయకులు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 'స్త్రీశక్తి సంక్షేమం' పేరుతో మహిళలకు ఉచితంగా కుట్టులో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధికి సహకరిస్తున్నారు. ఇప్పటి వరకు 75 బృందాలకు శిక్షణ ఇచ్చారు. మంగళగిరి పట్టణ, గ్రామీణ మండలంలోని మహిళలకు తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో వీటిని అందజేశారు. తెలుగు మహిళా నాయకులు ఆరుద్ర భూలక్ష్మి, తమ్మిశెట్టి జానకీదేవి, మంచికలపూడి వైష్ణవి, వింజమూరి ఆశాబాల, ఇండ్ల రజని, లక్ష్మీసామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ పోటీలు

డ్రా తీస్తున్న తెదేపా నాయకులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు పురస్కరించుకుని మంగళగిరిలో తెదేపా ఆధ్వర్యాన ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21 వరకు ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ పోటీలు నిర్వహణకు నాయకులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళగిరి తెదేపా కార్యాలయంలో మంగళవారం నమోదు చేసుకున్న 128 జట్లకు మొదటి రౌండ్ డ్రా తీశారు. విజేతలుగా నిలిచిన తొలి మూడు జట్లకు రూ.3 లక్షలు, రూ.2 లక్షలు, రూ.లక్ష చొప్పున నగదు పురస్కారాలు అందించనున్నారు. మ్యాచ్‌లు నారా లోకేశ్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

పెట్టుబడి రాయితీ తక్షణమే విడుదల చేయాలి

ఆందోళన చేస్తున్న పారిశ్రామిక వేత్తలకు మద్దతు తెలుపుతున్న అజయ్‌కుమార్ తదితరులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను రోడ్డు పాలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవన్ వద్ద ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు పెట్టుబడి రాయితీ వందశాతం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన ఆందోళన మంగళవారం నాటికి ఆరో రోజుకు చేరింది. తీసుకున్న రుణాలకు బ్యాంక్ రికవరీలు, డీఆర్టీ కేసులు తక్షణమే నిలిపివేయాలని కోరారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు లక్షల రూపాయల పన్నుల రూపంలో తాము చెల్లిస్తున్నామని తెలిపారు. తమ ఆందోళనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంపై నిలదీశారు. ఆందోళనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్‌తోపాటు హైకోర్టు న్యాయవాది జడా శ్రావణకుమార్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ముఖ్యమంత్రి స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కొంతమంది పారిశ్రామికవేత్తలు అర్ధనగ్నంగా ఆందోళనలో పాల్గొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు సత్యనారాయణమ్మ, నాగలక్ష్మీమేరి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 6,7 తేదీలలో అనకాపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి థాంగ్‌టా యుద్ధక్రీడ పోటీల్లో ఎనిమిదో తరగతి విద్యార్థి పి.జాన్‌సైదా రజత పతకం సాధించినట్లు హెచ్‌ఎం సాంబయ్య తెలిపారు. పి.డి. సుజాత, ఉపాధ్యాయులను మంగళవారం ఆయన అభినందించారు.

అందని నీరు.. ఇదేం తీరు..?

మండలంలోని భీమినేనివారిపాలెంలో తాగు నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలో పేరేచర్ల - కొండమోడు రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కన అక్కడక్కడ సిమెంట్ తూములు తొలగించారు. దీంతో నీరు సరఫరా అయ్యే పైపులైను దెబ్బతిని జలం నేలపాలవుతోంది. శివారు గృహాలకు నీరు అందక గత మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు పలు మార్లు విన్నవించినా ప్రయోజనం లేదని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు కలగజేసుకుని తాగు నీటి పైపులు బాగు చేసి నీరు అందేలా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

\- న్యూస్‌టుడే, మేడికొండూరు

గోతులు.. వెతలు

మేడికొండూరు - పేరేచర్ల మధ్య ప్రధాన రహదారిలో అక్కడక్కడా గుంతలు పడ్డాయి. అవి రాత్రిళ్లు కనిపించడం లేదు. తప్పించబోయే క్రమంలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పుతున్నాయి. చోదకులు కింద పడుతున్నారు. గుంటూరు నుంచి హైదరాబాదు వెళ్లే వాహనాలతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. తక్షణమే సంబంధిత అధికారులు కలగజేసుకుని గుంతలు పూడ్చాలని చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మేడికొండూరు

ప్రశ్నపత్రాల బుక్‌లెట్ వితరణ

బుక్‌లెట్‌లతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెదపాలెం(దుగ్గిరాల): పెదపాలెంలోని వాసిరెడ్డి వెంకటప్పయ్యగార్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పరాశరం శ్రీనివాసరావు విద్యార్థులకు అండగా నిలిచారు. పదో తరగతి విద్యార్థులందరికీ యూటీఎఫ్ రూపొందించిన నమూనా ప్రశ్నపత్రాల బుక్‌లెట్‌లను ఉచితంగా అందజేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: వరగాని ఎస్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేక్‌ను కోసి పంచిపెట్టారు. వక్తలు మాట్లాడుతూ విద్యతోపాటు విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎంఈవోలు రమేష్ బాబు, జాకబ్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు అజరయ్య, రామారావు, ఆనందరాం తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న విద్యార్థులు

ఉపాధి పనుల లక్ష్యం చేరుకోవాలి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద పంట కుంటలు, ఇంకుడు గుంతలు లక్ష్యం మేరకు నిర్మాణం జరిగేలా చూడాలని ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన క్షేత్ర సహాయకులు సమావేశంలో ఆమె మాట్లాడారు. 2026-27 సంవత్సరానికి 1.90 లక్షలు పనిదినాలు నిర్వహించాలని ఇందుకు అనుగుణంగా గ్రామాలలో పనులను గుర్తించాలని పేర్కొన్నారు. ఏపీవో సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో ఏపీటీఎఫ్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా షేక్ కబీర్ దాస్, గౌరవ సలహాదారుగా జె.కమల ప్రసాద్, అధ్యక్షుడిగా సయ్యద్ జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా టి. భాస్కర్‌లు ఎన్నికైనట్లు ఆ సంఘం గుంటూరు జోన్ కన్వీనర్ నాగశివనారాయణ తెలిపారు.

చిక్కుముడి వీడేలా.. చింత తీరేలా..

నిషేధిత జాబితా భూముల సమస్యపై ప్రభుత్వం దృష్టి

మేడికొండూరు, ఫిరంగిపురం గ్రామీణం, తుళ్లూరు, న్యూస్‌టుడే

మేడికొండూరులో వివరాలు సేకరిస్తున్న దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత జాబితా (22ఏ) భూమి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు కలిసి అనుభవదారుల హక్కు పత్రాలు పరిశీలన చేస్తున్నారు. పూర్వం ఆ శాఖకు చెందిన ఆలయాల్లో పని చేసిన సర్వీసుదారులకు భూములు కేటాయించారు. కాలక్రమేణా వాటిని క్రయ విక్రయాలు చేశారు. కొనుగోలు చేసిన వారు రిజిస్ట్రేషన్లు చేయించుకోగా... రెవెన్యూ శాఖ ద్వారా పొలం పట్టాదారు పుస్తకాలు మంజూరు అయ్యాయి. ఆయా భూములు అన్యాక్రాంతం అయ్యాయని దేవాదాయ శాఖ అధికారులు కలగజేసుకుని 2013లో నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో సమస్య తలెత్తింది. కారణంతో ఆయా భూములు అమ్ముకోవాలన్నా, కొనుక్కోవాలన్నా సమస్యగా మారింది. ఎప్పుడో కొనుక్కున్నాం అప్పటి నుంచి పంటలు పండించుకుంటున్నాం.. సదరు భూములు ఇప్పుడు నిషేధిత జాబితాలో చేర్చడం ఏంటని అనుభవదారులు ఆవేక్షిస్తున్నారు. ఆడ పిల్లలకు పెళ్లిళ్ల సమయంలో కట్నంగా ఇచ్చాం వారికి ఏమి సమాధానం చెప్పాలని కొంత మంది వాపోతున్నారు. బ్యాంకులో రుణం కూడా మంజూరు చేయడం లేదని మరి కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా భూమి సమస్యలు గురించి అధికారులు చుట్టూ ఏళ్లుగా తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతుందని అనుభవదారులు గగ్గోలు పెడుతున్నారు. దీంతో ప్రభుత్వం కలగజేసుకుంది. అధికారులు ద్వారా ముందుగా అనుభవదారులు హక్కు పత్రాలు పరిశీలన చేస్తోంది. దేవాదాయశాఖకు, ఇటు అనుభవదారులకు ఇద్దరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నామని ఆ శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమ భూమి సమస్య ఎప్పటికీ పరిష్కారం అవుతుందోనని అనుభవదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ★ తుళ్లూరు మండలంలో 22 రెవెన్యూ గ్రామాలకు 18 సీఆర్డీఏ పరిధిలోకి వెళ్లాయి. మిగిలిన మూడు గ్రామాల పరిధిలో దేవస్థానాల భూమి 524.59 సెంట్లు ఉంది.

తాడికొండ నియోజకవర్గంలో ఇలా..

మండలం	గ్రామాలు	భూమి (ఎకరాల్లో..)
మేడికొండూరు	04	114.46
ఫిరంగిపురం	05	93.06

11న నిరుద్యోగులకు ముఖాముఖీ

పెదనందిపాడు: పెదనందిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు డీఆర్‌డీఏ, సీడాప్, నైపుణ్యాల విభాగం ఆధ్వర్యంలో శిక్షణ నిమిత్తం ముఖాముఖీ నిర్వహించనున్నట్లు జేసీవో వీరాస్వామి తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైనా, ఫెయిల్ అయినా అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు. క్యాంపులో ఎంపిక చేసిన వారికి 3 నెలల పాటు శిక్షణ, అనంతరం ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తారన్నారు.

దురుసు ప్రవర్తనపై కేసు

గుంటూరు: మహిళా పోలీసును వ్యక్తిగతంగా విమర్శిస్తూ మాట్లాడిన తెదేపా మాజీ ఎంపీపీపై మంగళవారం సాయంత్రం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని డోకిపర్రు గ్రామ సచివాలయం వద్దకు అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మొక్కల సుబ్బారావు వెళ్లారు. ఆ సమయంలో మహిళా పోలీసు సుధతో దురుసుగా మాట్లాడుతూ ఆమెను వ్యక్తిగతంగా విమర్శించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

పాఠశాలను పరిశీలిస్తున్న రంజిత్‌బాషా, అధికారులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కోసం లిఖితపూర్వకంగా తెలియజేస్తే సమకూర్చుతామని పాఠశాల విద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ కమిషనర్ రంజిత్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం ఆయన నిడమర్రులోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఉపాధ్యాయులను ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్తు వంటి సదుపాయాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు.

పంట అవశేషాల దహనంతో అనర్థాలు

రైతులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న పద్మావతి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: పంట అవశేషాలను దహనం చేయడం వల్ల అనేక అనర్థాలకు దారి తీస్తుందని జిల్లా వ్యవసాయాధికారి పద్మావతి అన్నారు. పెదవడ్లపూడిలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శైలజారాణి పాల్గొని మాట్లాడారు. పంట అవశేషాల యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఏడీఏ తోటకూర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్ కాపలాదారుల సమస్యలు పరిష్కరించండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: అటవీశాఖలో తాత్కాలిక పద్ధతిపై పనిచేస్తున్న ప్లాంటేషన్ కాపలాదారుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకయ్య, సుధాకర్‌లు కోరారు. ఈ మేరకు మంగళగిరిలోని అరణ్యభవన్‌లోని అటవీశాఖ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్‌ను కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. రెగ్యులర్‌గా పనిచేస్తున్న వారికి రూ.27546 వేతనం ఇస్తుంటే..తమకు రూ.17,522 మాత్రమే వేతనం అందజేస్తున్నారని వివరించారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

సంచార జాతులకు చేయూత

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద గుడారాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న సంచార జాతుల కుటుంబాలకు విన్సెంట్ డీపాల్ సొసైటీ ఆధ్వర్యాన మలేరియా సబ్ యూనిట్ అధికారులు మంగళవారం దోమ తెరలు పంపిణీ చేశారు. మలేరియా అధికారి సుధీర్‌కుమార్, సూపర్‌వైజర్ కొల్లి శంకరరావు, మాగంటి కుమార్‌రాజా, కిరణ్, సందీప్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న శంకరరావు, నాయకులు

బీసీలకు జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కేటాయించాలి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: స్థానిక సంస్థలు, చట్టసభలలో ఓబీసీలకు జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కేటాయించే బిల్లును కేంద్రంలోని పాలక, ప్రతిపక్ష నాయకులు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఈ నెల 15, 16 తేదీల్లో చేపట్టే 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహించి పార్లమెంటు ముట్టడి చేపడుతున్నట్లు వెల్లడించారు. మంగళగిరిలోని ఆ సంఘ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ 15న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా, 16న పార్లమెంటు ముట్టడి, ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కోలా అశోక్, మేకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో ఉండలేక.. వీధిలో నిలువలేక..

నీరుకొండ గ్రామంలో పలు సమస్యలు వేధిస్తున్నాయి. ఇక్కడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో ప్రధాన రహదారిపై మురుగునీరు తిష్ఠ వేస్తోంది. డ్రైనేజీలో పిచ్చి చెట్లు, చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన, దోమలు వ్యాపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఆరు బయట సేదతీరుదామంటే దోమలు నరకం చూపిస్తున్నాయి. కాలానుగుణ వ్యాధుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు. ఇక్కడ హోటళ్లు నిర్వహించేవారు వ్యర్థాలను యార్డుకు తరలించకుండా రోడ్ల వెంబడి వేయడంతో అవి డ్రెయిన్లలోకి చేరుతున్నాయని వారు చెబుతున్నారు. ఎస్సీ కాలనీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మురుగునీరు రోడ్డుపైకి వచ్చి ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి.

* అంబేడ్కర్ కాలనీ 2వ లైనులో ఉన్న విద్యుత్తు స్తంభానికి ఉన్న ఫ్యూజు బాక్సుకు మూత లేదు. పైగా ఇది చేతికందేంత ఎత్తులో ఉంది. చిన్నపిల్లలు ఆడుకుంటూ అక్కడికి వెళ్తున్నారని, వారిని నిరంతరం పర్యవేక్షించాల్సి వస్తోందని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి బాక్సుకు రక్షణ కవచం ఏర్పాటు చేయడంతోపాటు కిందకి వేలాడుతున్న వైర్లను సరిచేయించాలని వారు కోరుతున్నారు.

గడ్డి, వ్యర్థాలతో పూడిపోయిన డ్రెయిన్

అంబేడ్కర్ కాలనీ సమీపంలో రక్షణలేని ఫ్యూజ్ బాక్స్

\- న్యూస్‌టుడే, మంగళగిరి గ్రామీణం

గండం గట్టెక్కితేనే.. ఇంటి మెట్టెక్కేది..!

పొన్నెకల్లు గ్రామ శివారు చప్టా దుస్థితి

తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ శివారు ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న లోలెవెల్ చప్టా శిథిలమైంది. దీనిపై ఉన్న రోడ్డు కొట్టుకుపోయి రాకపోకలు కష్టంగా మారాయి. రక్షణ గోడలు లేవు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఆదమరచి వాహనం అదుపుతప్పితే మురుగు కాలువలో పడటం ఖాయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఫిరంగిపురం నుంచి తాళ్లూరు వెళ్లే దారిలో..

ఫిరంగిపురం నుంచి తాళ్లూరు వెళ్లే రోడ్డులో విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోని చప్టా ప్రమాదకరంగా కుంగిపోయింది. నిత్యం వాహనాల రాకపోకలతో ఈ మార్గం ఎంతో రద్దీగా ఉంటుంది. రోడ్డు కుంగిన ప్రాంతంలో రాళ్లను స్థానికులు హెచ్చరికగా ఏర్పాటు చేసినప్పటికీ రాత్రి వేళల్లో వీటిని వాహనదారులు గుర్తించే పరిస్థితి లేదు. సంబంధిత అధికారులు స్పందించి బాగుచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, తాడికొండ, ఫిరంగిపురం

తోటివారికి సాయం చేయాలి

ఫిరంగిపురం: ప్రతి ఒక్కరూ తోటివారికి సాయం చేసి మానవత్వం చాటాలని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఫిరంగిపురం ఎంపీడీవో వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని 25 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనులకు సాయం చేస్తే పుణ్య ఫలం లభిస్తుందని, మూడు చక్రాల సైకిళ్లు సమకూర్చిన దాత జొన్నలగడ్డ కిరణ్‌ను ఆయన అభినందించారు. ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం తనకు ఆనందంగా ఉందని దాత కిరణ్ అన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు, ప్రకాష్, సతీష్, కోటేశ్వరరావు, థామస్, ఎంఆర్‌వో ప్రసాదరావు, ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, దాత

మాతాశిశు సంరక్షణకు మెరుగైన సేవలందించండి

వట్టిచెరుకూరు: మాతా శిశు సంరక్షణకు కిల్కారి ఫోన్ కాల్స్ సేవలు అందించాలని ప్రోగ్రాం అధికారి రాజు అన్నారు. కాట్రపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో గర్భిణుల వివరాలు నమోదు చేయాలన్నారు. పోషకాహారం, ఆరోగ్యం తదితర అంశాలను కిల్కారి ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. వైద్యురాలు దివ్య శ్రీ, సీహెచ్‌వో విజయ సుశీల పాల్గొన్నారు.

సాయి నామ సంకీర్తన నేడు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలని కోరుతూ బుధవారం మందడంలోని అంకమ్మ తల్లి మందిరం ప్రాంగణంలో శిర్డీ సాయిబాబా ధ్యాన మందిర భక్త బృందం ఆధ్వర్యంలో సాయి నామ సంకీర్తన నిర్వహించనున్నారు. రాజధాని రైతులు, రైతు కూలీలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: ఏటీఎంలో చోరీకి యత్నించిన సంఘటన మంగళవారం వేకువజామున చోటుచేసుకుంది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఆల్ఫా కేఫ్ సమీపంలో ఉన్న బ్యాంకు ఏటీఎంలోకి ఓ యువకుడు ప్రవేశించి మిషన్ పగలగొట్టేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో అటుగా జనం రావడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఎస్‌బీఐ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, తెదేపా నాయకులు

అంగన్‌వాడీలు ప్రీస్కూళ్లుగా ఉపయోగపడాలి

కాకుమాను, గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఆయన కొత్త ఆయాలుగా నియమితులైన ఏడుగురికి, ఏడబ్ల్యూహెచ్‌కు నియామక పత్రాలు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని 226 మంది కార్యకర్తలకు ఆయన 226 చరవాణులు పంపిణీ చేశారు. కేంద్రాలు ప్రీస్కూళ్లగా ఉపయోగపడాలన్నారు. తెదేపా తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టిన్‌బాబు, కల్లూరి శ్రీనివాసు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రగతికి ఆర్థిక అక్షరాస్యత కీలకం

గుంటూరురూరల్: దేశం ఆర్థికంగా బలపడాలంటే యువతకు ఆర్థిక అక్షరాస్యత అత్యంత కీలకమని ఎంయూవీఈఎస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ విజయ్‌కుమార్ అన్నారు. ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై రెండు రోజులు జరగనున్న కార్యశాలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు స్టాక్ మార్కెట్‌పై అవగాహన, రిస్క్ అనాలిసిస్, ఫండ్ మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్స్ తదితర అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, రవీంద్ర, శ్రీనివాసరావు, శ్రీకృష్ణ, బాలనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యశాలను ప్రారంభిస్తున్న అతిథులు, కళాశాల ప్రతినిధులు

'మాకు న్యాయం చేయండి'

తాడికొండ, న్యూస్‌టుడే: తక్కువ ధరకే అన్ని వసతులు ఉన్న ప్లాట్లు ఇప్పిస్తానని తమను మోసం చేసిన నిడుముక్కల గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి జంజనం కోటేశ్వరరావు (జేకేఆర్)పై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు నిడుముక్కలలో మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రూ.కోట్లలో తాము నష్టపోయామని, తమకు న్యాయం చేయాలని ప్లకార్డులు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ధర్నా చేస్తున్న ఆందోళనకారులు

(c) eenadu

గుంటూరు తూర్పు

వృక్షాల్ని తొలగించిన అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు బాలాజీనగర్ జీరో లైనులో రోడ్లపై కుప్పలుగా పేరుకున్న వృక్షాల్ని మంగళవారం అధికారులు తొలగించారు. ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన పేరుకుపోతున్న వృక్షాలు కథనానికి అధికారులు స్పందించారు. ఈ ప్రాంతంలో రోడ్లపైకి చేరిన వృక్షాల్ని తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లారు. ఐకమత్యంతో బాలాజీనగర్ పరిసర ప్రాంతాల్లోని గృహస్థులు తమ ఇళ్లలోని వృక్షాల్ని రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్‌లో పోయాలని అధికారులు సూచించారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 37, వంగ 20, బెండ 42, పచ్చిమిర్చి 39, కాకర 45, కారెట్ 40, క్యాబేజీ 24, బీర 35, దొండ 29, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 48, దోస 28, పొట్ల 37, చామదుంప 28, మునగ 10, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 35, కీర 30, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 54, సొర 13, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM 94406 38515, 80085 73097

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ★ గాంధీనగర్ మూడోలైన్ సైడు కాలువల్లో పూడికలు పేరుకుని దుర్గంధం వ్యాపిస్తోందని, దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని స్థానికులు మోహన్‌రెడ్డి 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిని పంపి పూడికలు తీయించారు.

★ పట్టాభిపురం ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు రెండు రోజులుగా అలాగే ఉండడం వల్ల దుర్వాసన వస్తోందని స్థానికులు రంగారావు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయడంతో చెత్త కుప్పలు తొలగించారు.

అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాలు నేడు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరులోని రంగాబొమ్మ సెంటర్‌లో శ్రీ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఈ నెల 10న అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అన్నం వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా 10వ తేదీ ఉదయం 7.30 గంటలకు గణపతిపూజ, రాత్రి 7గంటలకు 5 మండపాలు, 11 రకాల అభిషేకాలతో అయ్యప్ప పడిపూజ, 18 కలశాలతో పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

శరవేగంగా ఆర్వోబీ పనులు

న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ (గుంటూరు)

నందివెలుగు రోడ్డులో వంతెన నిర్మాణం

కూటమి ప్రభుత్వం వచ్చాక నగరంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. జీఎంసీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతుండగా మరోవైపు ఆర్వోబీ పనులు సాగుతున్నాయి. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవతో పనులు ముందుకు సాగుతున్నాయి. నందివెలుగు రోడ్డు నుంచి జాతీయ రహదారి వైపు వెళ్లే వాహనాల ఇబ్బందులు తప్పనున్నాయి. ఇది పూర్తయితే నందివెలుగు, తెనాలి, జాతీయ రహదారి వైపు వెళ్లే ఇక్కడ లెవల్ క్రాసింగ్ వద్ద ఇబ్బందులు తప్పనున్నాయి.

ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

గతంలో అప్రోచ్ రోడ్డును నాటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బురద రోడ్డుపైనే రాకపోకలు సాగించాల్సి వచ్చేది. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం కావాల్సి ఉన్న ప్రాంతం వరకు సీసీ రహదారి నిర్మాణం చేయడంతో ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తీరాయి. ఇక ట్రాఫిక్ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం దిశగా ఆర్వోబీ పనులు కూడా వేగవంతంగా చేసి పూర్తి చేస్తున్నారు.

వైకాపా పాలనలో ఆగిపోయి..

2018లో రైల్వేశాఖ రూ.6.18 కోట్లు, తెదేపా ప్రభుత్వం రూ.10.82 కోట్లతో చేపట్టిన ఈ పనులు 2021లోగా పూర్తి కావాల్సి ఉంది. తర్వాత వైకాపా ప్రభుత్వం వచ్చాక పెండింగ్ బిల్లులు రూ.8 కోట్లు చెల్లించకపోవడంతో ఐదేళ్లు పనులు నిలిచిపోయి ప్రజలు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం రాగానే కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్‌లు చొరవ తీసుకొని ప్రాజెక్టు వివరాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రాజెక్టు పూర్తికి రూ.36.91 కోట్లు చెల్లించేందుకు కేంద్ర రైల్వేశాఖ నుంచి అనుమతి ఇది. జులైలో పనులు ప్రారంభించారు. ఇప్పటికే రైల్వే గేటు వద్ద ప్రాంతంలో పైభాగం పనులు పూర్తయ్యాయి.

తెదేపా కార్యకర్తలకు అండగా ఉంటాం

పాడె మోస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ పేర్కొన్నారు. 51వ డివిజన్‌కు చెందిన షేక్ రఫీ తల్లి జానీబీ మృతి చెందడంతో ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో భాగంగా ఎమ్మెల్యే నసీర్ పాడె మోశారు. అనారోగ్యానికి గురైన పాటిబండ్ల బలరాం తల్లిని పరామర్శించారు. కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెదేపాకు కార్యకర్తలే పునాదులు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలు భుజస్కంధాలపై నిలుపుకొని పార్టీని కాపాడారు. కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేసి రూ.5లక్షలు అందిస్తున్నామన్నారు.

అనధికార వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: కొల్లికెరాజు హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వద్ద మంగళవారం ఉదయం కమిషనర్ పులి శ్రీనివాసులు పర్యటించి వ్యాపారాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. కొండరు మార్కెట్‌లో రహదారుల పక్కగా అనధికారికంగా వ్యాపారాలు చేస్తుండడం గమనించి వెంటనే వారిని ఖాళీ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కొండరు వ్యాపారులు తమకు జీవనోపాధి ఇదేనని.. సమయం ఇవ్వాలని కమిషనర్‌తో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. మార్కెట్‌లో దుకాణాలను పొడవుగా ఏర్పాటు చేసుకోవడం వలన ఇబ్బంది కలిగించిన నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై వ్యాపారాలు చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పొరుగు జిల్లాల నుంచి వచ్చే వారు తక్షణం రహదారులపై వ్యాపారాలు చేస్తున్నారని, కూరగాయల వాహనాలతో జీఎంసీ కార్యాలయం వద్దకు తరలించారు. ప్రతి రోజు రాత్రి జీఎంసీ పట్టణ ప్రణాళిక, రెవెన్యూ అధికారులు అనధికార వ్యాపారాలు జరగకుండా పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

పట్టుతప్పితే ఎవరు బాధ్యులు

పాఠశాలలకు సెలవు వస్తే నల్లచెరువు సమీపంలో ఉన్న చిన్నారులంతా అక్కడున్న ట్యాంకు ఆవరణలోకి వస్తుంటారు. చేపలు పట్టేందుకు ఫెన్సింగ్‌కు వేలాడుతూ కనిపించారు. ఏమాత్రం పట్టుతప్పినా వారు నీళ్లలో పడే ప్రమాదం పొంచి ఉంది. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసిన అధికారులు ఒక్కచోట మాత్రం వదిలేశారు. అక్కడ గేటు ఏర్పాటు చేసి తాళం వేస్తే ప్రమాదాలకు తావుండదు. - **గుంటూరు నగరం, న్యూస్‌టుడే**

విద్యార్థినుల చైతన్య కార్యక్రమాలు అభినందనీయం

ఎన్ఎస్ఎస్ శిబిరానికి వెళ్తున్న విద్యార్థినులతో అధ్యాపకులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా విద్యార్థినులు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఐవరీ ప్రిన్సిపల్ కె.ఎం.ఎస్.శైలజారాణి అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 23వ డివిజన్ గుండారావుపేట చెక్కబజారు, జెండా చెట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. శిబిరం ఈనెల 15 వరకు జరుగుతుందని పేర్కొన్నారు. శిబిరంలో భాగంగా స్థానికంగా ఉన్న సమస్యలపై పరిశీలించి పరిష్కరించేందుకు దృష్టి సారించనున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారిణి ధాత్రికుమారి, తెలుగు అధ్యాపకులు వి.భవాని, పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించం

కాల్వలు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే సంబంధిత గుత్తేదారులు, అధికారులపై చర్యలు ఉంటాయని కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం కమిషనర్ పరమాయకుంట, విజయవాడ రోడ్డులో పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ రహదారులు, కాల్వల నిర్మాణ పనులు జరిగే ప్రాంతాల్లో కార్యదర్శులు, ఏఈలు ఉండి పక్కాగా పర్యవేక్షించాలన్నారు. ఎస్ఈలు వారికి కేటాయించిన ట్రాక్టర్లలో రహదారుల పక్కన ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో డీఈఈలు కల్యాణరావు, హనీఫ్, ఆర్వో సాధిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

★ పర్యటనలో భాగంగా కమిషనర్ చుట్టుగుంట వద్ద అన్నక్యాంటీన్‌ను పరిశీలించారు. భోజనం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

క్రమశిక్షణే ఉన్నత స్థాయికి చేర్చుతుంది

గుంటూరు విద్య: ప్రతి విద్యార్థి చక్కగా చదువుకోవడంతో పాటు, ఎటువంటి ఆటంకాలు ఎదురైనా క్రమశిక్షణతో ఉంటే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమొక్రటిక్, ఎస్ఆర్ విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో ప్రేరణ కల్పిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి అప్సా డెమొక్రటిక్ జిల్లా అధ్యక్షుడు చిన్నం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి సాధినేని శ్రీనివాసరావు, ఎస్ఆర్ విద్యా సంస్థల రాష్ట్ర జీఎం రాజేంద్రప్రసాద్, డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ నిమ్మగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌పై అవగాహనతో ఉండాలి

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అక్రమ భవనాల క్రమబద్ధీకరణ పథకం(బీపీఎస్), అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్), ప్రకటనల బోర్డులు, హోర్డింగులపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలపై అందరూ అవగాహనతో ఉండాలని కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. మంగళవారం కౌన్సిల్ హాల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీపీఎస్ కింద నగరంలో 1985 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీలోపు జీఎంసీ నుంచి అనుమతి లేకుండా, అనుమతి పొంది ప్లానుకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. ఇప్పటికే వార్డు సచివాలయాల వారీగా కార్యదర్శులు ఇంటింటి సర్వేలు చేస్తున్నామన్నారు. నగరంలో 1145 అనధికార భవనాలను గుర్తించి నోటీసులు ఇచ్చామని తెలిపారు. క్రమబద్ధీకరించుకోని వాటిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బీపీఎస్ ద్వారా దరఖాస్తు చేసిన భవనాలను గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలించాలని తెలిపారు. హోర్డింగులు ఏర్పాటు చేసే భవనాల నిర్మాణ పటుత్వ ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలు, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్లు అంటించరాదని, బ్యానర్లు నిషేధమని, ఏమైనా బ్యానర్లు ఏర్పాటు చేస్తే చలానాలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భారీగా అపరాధ రుసుం విధించనున్నట్లు చెప్పారు.

ఆన్‌లైన్‌లో అభ్యర్థుల తుది జాబితా

పట్నంబజారు, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లా టీబీ అధికారి, గుంటూరు జిల్లాలోని ఎన్‌హెచ్‌ఎం-ఎన్‌టీఈపీ స్కీంలో ఖాళీగా ఉన్న పోస్టుల నియామక నోటిఫికేషన్ సెంటర్‌ను అనుసరించి అభ్యర్థుల తుది జాబితాను ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి, గుంటూరు జిల్లా కార్యాలయంలో ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు రావాలని పేర్కొన్నారు.

జాతీయ కాన్ఫరెన్స్‌లో జీఎంసీ విద్యార్థుల ప్రతిభ

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో జరిగిన ఫార్మకాలజీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గుంటూరు వైద్య కళాశాల పీజీ, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తమ పరిశోధనలతో ప్రతిభ చాటి బహుమతులు సాధించారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి తదితరులు విజేతలను అభినందించారు. పీజీ విద్యార్థి మనికందన్ పరిశోధనకు మొదటి బహుమతి, రెసిడెంట్ డాక్టర్ జహీర్ పరిశోధనకు యువ శాస్త్రవేత్త అవార్డు, ఎంబీబీఎస్ విద్యార్థిని దేదీప్య జాతీయ స్థాయిలో బహుమతి అందుకున్నారు. ఫార్మకాలజీ విభాగాధిపతి సాల్మన్ రాజు, అడ్మిన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పట్నంబజారు, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం డీఎస్పీ పాతగుంటూరు పోలీసుస్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌లో పెండింగులో ఉన్న కేసుల్ని పూర్తి చేయాలన్నారు. ప్రజల భద్రత, సమస్యల పరిష్కారంలో పోలీసులు ముందుండాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. స్టేషన్‌లో ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయని సీఐ వెంకటప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి

కేక్ కోస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈశ్వరరావు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు సోనియాగాంధీ అహర్నిశలు కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాజీవ్‌గాంధీభవన్‌లో ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సునీల్, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణకు విజిబుల్ పోలీసింగ్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతూ ఎస్పీ ఇచ్చిన ఆదేశాల మేరకు పలు కూడళ్లలో పోలీసు అధికారులు పరిశీలించారు. విద్యాసంస్థల పరిసరాల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ అరికట్టేందుకు, మహిళలు, బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. జిల్లాలోని రౌడీషీటర్లు, గంజాయి కేసుల నిందితులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

అంతా మా ఇష్టం.. ఇలానే చేస్తాం

గోడలకు, డివైడర్లకు రంగులేస్తే మాకేంటి మేం ఇంతే. మా ఇష్టం వచ్చినట్లు ఆక్రమిస్తాం అన్న రీతిన వ్యవహరిస్తున్నారు కొందరు. గాంధీ పార్కును కోట్ల నిధులతో సుందరీకరణ చేశారు. దాని వెనక వైపునున్న గోడలపైన పలు రకాల బొమ్మలు వేశారు. కానీ సమీపంలోని వ్యాపారులు సొంత ఆస్తులుగా వాటిని ఆక్రమిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణలో మెరుగైన ర్యాంకు సాధించేందుకు గుంటూరును పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు ఇలా చేయడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గుంటూరు నగరం**

జీజీహెచ్‌లో వైద్య సేవలు ఆదర్శం కావాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో వైద్యసేవలు అందరికీ ఆదర్శం కావాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో మంగళవారం జీజీహెచ్, గనులు భూగర్భ శాఖలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి ఎంతో ఖ్యాతి ఉందని, అటువంటి ఆసుపత్రిలో పనిచేయడం గొప్ప అనుభూతి ఇస్తుందన్నారు. అయితే ఇటీవల వైద్య సేవలపై పలు ఆరోపణలు రావడం బాధాకరమని పేర్కొన్నారు. ఆసుపత్రి పేరు, ప్రఖ్యాతులు ఇనుమడింపజేసేందుకు ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. రాత్రి సమయాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం, సరైన సమయంలో వైద్యం అందకపోవడం, అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వంటి ఆరోపణలు వస్తున్నాయన్నారు. పూర్తి స్థాయిలో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. స్క్రబ్ టైఫస్ జ్వరాల పట్ల ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

★ జిల్లాలో ఎక్కడా గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరగరాదని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. జిల్లాలోని క్వారీలకు సంబంధించి సంపూర్ణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అక్రమంగా రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

★ ఉమ్మడి గుంటూరు జిల్లాలో డైరెక్టర్ సెకండరీ హెల్త్‌లో ఔట్ సోర్సింగ్ విధానంలో వివిధ వైద్య ఆరోగ్య కేంద్రాల్లో భర్తీ చేయనున్న ఉద్యోగాలకు వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం అభ్యర్థుల తుది జాబితా రూపొందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు.

స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు

పట్నంబజారు, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధి ఒక జూనోటిక్ వ్యాధి అని, దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శరీరంపై నల్ల మచ్చలతో కూడిన దద్దు, జ్వరం, తలనొప్పి, వణుకు, కండరాల నొప్పులు ఈ వ్యాధి లక్షణాలని ఆమె తెలిపారు. శ్వాస సంబంధిత వ్యాధులకు దారి తీస్తుందన్నారు. వ్యాధి నిర్ధారణ రక్త పరీక్ష జీజీహెచ్‌లో మాత్రమే అందుబాటులో ఉందని, దీనిని గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చన్నారు.

నత్తనడకన అభివృద్ధి పనులు

పాత గుంటూరు మాచిరాజు వారి వీధిలో రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులు లేమి సాకుతో అధికారులు వాయిదాల పద్ధతిలో రహదారి నిర్మాణ పనులు చేస్తున్నారు. మార్గం మధ్యలో డస్ట్ పోసి వదిలివేయడంతో నివాసితులు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు అవస్థలకు గురవుతున్నారు. ఆయా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ప్రయోజనం లేదని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

21న చిన్నారులకు పల్స్ పోలియో

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంపై మంగళవారం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా ప్రచార పోస్టర్లు. కరపత్రాలు, ర్యాలీలు, తదితర కార్యక్రమాల ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలన్నారు. డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఎ.శ్రావణబాబు, డీసీఎంహెచ్‌వో రంగారావు, అడిషనల్ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, డీఈవో సి.వి. రేణుక తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కల్పించాలి

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు పద్మావతి

గోరంట్ల, న్యూస్‌టుడే: రసాయన పద్ధతుల్లో సాగు చేస్తున్న రైతుల్లోనూ ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగించే ప్రయత్నం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి అన్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్‌లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం మంగళవారం మొదలైంది. వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ పీడీ జి.వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ప్రగతికి ఆర్థిక అక్షరాస్యత కీలకం

జ్యోతి వెలిగించి కార్యశాలను ప్రారంభిస్తున్న అతిథులు, కళాశాల ప్రతినిధులు

గుంటూరురూరల్: దేశం ఆర్థికంగా బలపడాలంటే యువతకు ఆర్థిక అక్షరాస్యత అత్యంత కీలకమని ఎంయూవీఈఎస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ విజయ్‌కుమార్ అన్నారు. ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై రెండు రోజులు జరగనున్న కార్యశాలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు స్టాక్ మార్కెట్‌పై అవగాహన, రిస్క్ అనాలిసిస్, ఫండ్ మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్స్ తదితర అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, రవీంద్ర, శ్రీనివాసరావు, శ్రీకృష్ణ బాలనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి రోటరీ యువజన మాసోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం: గుంటూరు రోటరీ క్లబ్ 3150 ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి రోటరీ యువజన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు నంబూరు కృష్ణమూర్తి తెలిపారు. విద్యానగర్‌లోని రోటరీ భవన్‌లో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు క్రీడ, సాంస్కృతిక, వైజ్ఞానిక తదితర రంగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అర్హులన్నారు. తొలి రోజున ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభోత్సవ సభ జరుగుతుందన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India — A Government of India Undertaking

పట్టాభిపురం బ్రాంచి (04251)
డి.నెం.3-29-60ఎ, 2వ లైను, కృష్ణనగర్, గుంటూరు
Email: ubin0804258@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

రిజర్వుధర (రూ.): 86,28,000/- | ధరావత్తు ధర (రూ.): రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల : రూ.90,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.com /https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం : గుంటూరు, తేది : 09-12-2025 | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్, గుంటూరు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

19 వేల బంగారు కుటుంబాలు గుర్తింపు

అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పీ-4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను ఎంపిక చేసి.. వారి అభివృద్ధికి మార్గదర్శుల్ని గుర్తిస్తున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంలో సుమారు 19 వేల బంగారు కుటుంబాలను గుర్తించగా.. అందులో ఇప్పటికే 11 వేల కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 11న 21వ డివిజన్ కృష్ణబాబు కాలనీలో వికాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 700కు పైగా బంగారు కుటుంబాలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. వైద్య పరంగా ఆ ప్రాంతాన్ని వికాస్ ఆసుపత్రి మార్గదర్శిగా దత్తత తీసుకుందన్నారు.

మహిళల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

పట్టాభిపురం: మహిళల సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఆమె మహిళా గ్రీవెన్స్ నిర్వహించారు. పింఛన్లు, ఈవ్‌టీజింగ్, ఉద్యోగాల కల్పన, వీధిలైట్లు వెలగకపోవడం, మంచినీరు సక్రమంగా రావడం లేదని పలువురు అర్జీల ద్వారా ఎమ్మెల్యేకు విన్నవించారు. అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

చెత్త తొలగింపు: కంకరగుంట వంతెన కింద అంకమ్మనగర్ దగ్గర చెత్తతో కూడిన వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బంది సాయంతో వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

? యేసుభక్తనగర్ కాలువల్లో మురుగు ముందుకు కదలకపోవడంతో దోమల బెడద ఎక్కువైంది. దోమల మందు పిచికారి చేయించాలి. - **స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో మురుగు తొలగించి దోమల మందు పిచికారి చేయిస్తాం. **-నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

సాంకేతిక నైపుణ్యాలతో ఉజ్వల భవిత

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ప్రిన్సిపల్ ఎం.విజయలక్ష్మి పేర్కొన్నారు. బ్రాడీపేటలోని మాజేటి గురువయ్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో టి.బాలయేసు (జూనియర్ ఇంటర్), ఎన్.మోహనకృష్ణ (ఇంటర్) టి.తేజస్విని (సీనియర్ ఇంటర్) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయలక్ష్మి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ విజయలక్ష్మి

సాహితీ సేవ.. సృజనకు తోవ..

లలిత కళా ఉత్సవాలు నేడు

పట్టాభిపురం, న్యూస్‌టుడే

చిన్నారుల్లో లలిత కళల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు.. వారిలో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీసేందుకు ఏటా బాలల లలిత కళా ఉత్సవాల పేరుతో పోటీలు నిర్వహించి పురస్కారాలు అందజేస్తున్నారు శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ నన్నపనేని మంగాదేవి. సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం, సృజనాత్మక కథా రచనా పోటీలు నిర్వహిస్తూ.. బాలల్లో నైతిక విలువలతో కూడిన స్ఫూర్తిని రగిలించేందుకు కృషి చేస్తున్నారు. ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించే బాలసాహిత్య స్రష్టలు, మహిళా సాహితీవేత్తలు, దివ్యాంగులలోనే అసమాన ప్రతిభ కనబర్చిన బాలలకు పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తున్నారు. ఈనెల 10న 28వ లలిత కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

చిత్రలేఖన పోటీల్లో నిమగ్నమైన విద్యార్థులు

న్నారు. బాలకుటీర్ పూర్వ విద్యార్థిని కర్నూలు దేవీ చైతన్య చిత్రలేఖనంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి అకస్మికంగా మృతి చెందారు. దేవీ చైతన్య పేరిట చిత్రలేఖనంలో ఏటా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి లేఖ, కథా రచనల పోటీలు నిర్వహిస్తున్నారు.

బాలలపై అమిత ప్రేమ

బాలకుటీర్ వ్యవస్థాపకుల్లో ఒకరైన గిరిగె ప్రభావతి బాలలన్నా.. లలిత కళలన్నా అమితమైన ప్రేమ. సంగీతమంటే ఎనలేని ప్రీతి. 1994, డిసెంబరులో డాక్టర్ మంగాదేవి ఆమెతో కలిసి బాలల లలిత కళా ఉత్సవాన్ని నిర్వహించి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. మరుసటి ఏడాదే డిసెంబరు 10న ప్రభావతి కన్నుమూశారు. ఆమె మధుర స్మృతిగా ఏటా బాలల లలిత కళా ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

పురస్కారాలు ఇలా..

* వ్యక్తిత్వ రూపకల్పనలో ఉత్తమ సాహిత్యం ప్రధాన భూమిక పోషిస్తుందని డాక్టర్ మంగాదేవి విశ్వాసం. ఈ క్రమంలోనే బాలసాహిత్య స్రష్టలు, సాహితీవేత్తలను ప్రోత్సహించేందుకు 1994లో మంగాదేవి బాలసాహిత్య పురస్కారాన్ని నెలకొల్పారు. ఈ ఏడాది పురస్కారాన్ని విశాల రాజేశ్వర శర్మకు అందిస్తున్నారు.
* డాక్టర్ మంగాదేవి ప్రముఖ రచయిత్రి మాలతీ చందూర్‌తో ఉన్న ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా సాహిత్య రంగంలో విశేష సేవలందిస్తున్న మహిళలకు 2013 నుంచి మాలతీ ప్రమదా సాహితీ పురస్కారం అందిస్తున్నారు. ఈ ఏడాది అవార్డును వెనిగండ్ల పద్మజ అందుకుంటున్నారు.
* బాలల్లో సృజనాత్మకత వికసింపజేయడానికి ప్రొఫెసర్ కొండేపూడి లాలిత్య స్మృతిగా బాలకుటీర్ ప్రతిభా పరిశీలన పురస్కారాన్ని 1994లో నెలకొల్పారు. ఈ ఏడాది కంచాల వైష్ణవిశ్రీ దక్కించుకుంది.

ఉన్నతంగా తీర్చిదిద్దాలని

బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ లలిత కళా ఉత్సవాల నిర్వహణ లక్ష్యం. మానవీయ, నైతిక విలువలను పెంపొందించి ఉన్నత వ్యక్తిత్వాన్ని వారికి అలవర్చేందుకు ఉత్తమ సాహిత్యం ప్రధాన పాత్ర పోషిస్తుందని నా నమ్మకం. అందుకే చిత్రలేఖనం, సంగీతం, సాహిత్యం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నాం. వీటిలో వందలాది మంది బాలలు పాలు పంచుకోవడం ఆనందంగా ఉంది. - డాక్టర్ నన్నపనేని మంగాదేవి

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.లో): టమాట 35, వంగ 27, బెండ 35, పచ్చిమిర్చి 42, కాకర 45, బీర 55, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజీ 24, క్యారెట్ 38, దొండ 30, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 44, దోస 28, సొర 24, పొట్ల 34, అరటికాయ 10, పెద్దచిక్కుడు 58, చామదుంప 24, మునగ 10, బీట్‌రూట్ 34, కీరదోసకాయ 34, బీన్స్ 84, క్యాప్సికమ్ 69, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 115. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌పై అవగాహనతో ఉండాలి

నగరపాలకసంస్థ: ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అక్రమ భవనాల క్రమబద్ధీకరణ పథకం(బీపీఎస్), అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్), ప్రకటనల బోర్డులు, హోర్డింగులపై ప్రజలకు అవగాహన కల్పించేలా మార్గదర్శకాలపై అందరూ అవగాహనతో ఉండాలని కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. మంగళవారం కౌన్సిల్ హాలులో ఆయన మాట్లాడారు. బీపీఎస్ కింద నగరంలో 1985 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీలోపు జీఎంసీ నుంచి అనుమతి లేకుండా, అనుమతి పొంది ప్లానుకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. వార్డు సచివాలయాల వారీగా కార్యదర్శులు ఇంటింటి సర్వేలు చేస్తున్నామన్నారు. నగరంలో 1145 అనధికార భవనాలను గుర్తించి నోటీసులు ఇచ్చామని తెలిపారు.

21న చిన్నారులకు పల్స్ పోలియో

కలెక్టరేట్: జిల్లాలో ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంపై మంగళవారం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా ప్రచారం నిర్వహించాలన్నారు. డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఎ.శ్రావణబాబు, డీఎంహెచ్‌వో రంగారావు, అడిషనల్ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, డీఈవో సి.వి.రేణుక పాల్గొన్నారు.

క్రమశిక్షణే ఉన్నత స్థాయికి చేర్చుతుంది

గుంటూరు విద్య: ప్రతి విద్యార్థి చక్కగా చదువుకోవడంతో పాటు, ఎటువంటి ఆటంకాలు ఎదురైనా క్రమశిక్షణతో ఉంటే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమొక్రటిక్, ఎస్ఆర్ విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో ప్రేరణ కల్పిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆప్సా డెమొక్రటిక్ జిల్లా అధ్యక్షుడు చిన్నం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి నాదెండ్ల శ్రీనివాసరావు, ఎస్ఆర్ విద్యా సంస్థల రాష్ట్ర జీఎం రాజేంద్రప్రసాద్, డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ నిమ్మగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కల్పించాలి

మాట్లాడుతున్న సంయుక్త సంచాలకులు పద్మావతి

గోరంట్ల, న్యూస్‌టుడే: రసాయన పదార్థాల్లో సాగు చేస్తున్న రైతుల్లో ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగించే ప్రయత్నం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి అన్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్‌లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం మంగళవారం మొదలైంది. వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ పీడీ జి.వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ రాజశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతర ప్రయత్నం విజయానికి సోపానం

గుంటూరు సాంస్కృతికం: నిరంతర ప్రయత్నం విజయానికి సోపానమని సుప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రవచనకర్త మల్లాది కైలాసనాథ్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై మంగళవారం రాత్రి క్షీర సాగర మధనంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. మల్లాది కైలాసనాథ్ మాట్లాడుతూ యువత తప్పక చదవాల్సిన కథ ఈ క్షీర సాగర మధన ఘట్టమన్నారు.

బారికేడ్లు పెడితే సరా.. గుంత పూడ్చరా...

నిత్యం రద్దీగా ఉండే కలెక్టర్ బంగ్లా రోడ్డులోని మలుపు ప్రాంతంలో పైపు లైనుకు కొన్ని రోజుల కిందట గుంతను తవ్వి మరమ్మతులు చేపట్టారు. అనంతరం ఆ గుంత పూడ్చకుండా బారికేడ్లు పెట్టి వదిలేశారు. ప్రధాన రహదారి కావడంతో మలుపు వద్ద ఉన్న బారికేడ్లను ఆనుకుని ఉన్న గుంతను చూసి వాహనచోదకులు ఒక్కసారిగా కంగారుపడుతూ వాహనాన్ని పక్కకు తిప్పుతున్నారు.

పలు మార్లు వాహనాలు అదుపుతప్పి పడిపోయిన సందర్భాలున్నాయి. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గోరంట్ల**

ఎట్టకేలకు రోడ్డేశారు

బ్రాడీపేట 4వ లైనులో రోడ్డును కొంత దూరం నిర్మించారు. మిగిలిన రోడ్డును పట్టించుకోకపోవడంతో ఆ ప్రాంత స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తయినా రోజుల తరబడి పనులు ప్రారంభించలేదు. దీనిపై 'ఈనాడు'లో వరుసగా చిత్ర కథనాలు ప్రచురితం కావడంతో స్పందించిన నగరపాలక సంస్థ అధికారులు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

ప్రస్తుతం ఈ మార్గం అందుబాటులోకి వచ్చి ప్రయాణం సాఫీగా సాగుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, గోరంట్ల**

వైభవంగా సీతారాముల కల్యాణం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీరామనామ క్షేత్రంలో 99వ రామకోటి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా మంగళవారం అఖండ హరినామ సంకీర్తనలు, శ్రీహరి కృష్ణమాచార్యులు, ఆలయ ప్రధానార్చకుడు రామాచారి నిర్వహణలో సీతారామ కల్యాణం జరిగింది. తొలుత స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్తలు రాగం వెంకట లీలాసుందరి, బెల్లంకొండ మస్తాన్‌రావు దంపతులు తదితరులు కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కన్యాదానం, శుభముహూర్తం, మాంగల్య పూజతో కల్యాణం జరిగింది. సాయంత్రం కల్యాణమూర్తులకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమాలను అక్కిశెట్టి బాబూరావు, పబ్బిశెట్టి రామకృష్ణ పర్యవేక్షించారు.

జీజీహెచ్‌లో వైద్య సేవలు ఆదర్శం కావాలి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో వైద్య సేవలు అందరికీ ఆదర్శం కావాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో మంగళవారం జీజీహెచ్, గనులు భూగర్భ శాఖలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి ఎంతో ఖ్యాతి ఉందని, అటువంటి ఆసుపత్రిలో పని చేయడం గొప్ప అనుభూతి ఇస్తుందన్నారు. అయితే ఇటీవల వైద్య సేవలపై పలు ఆరోపణలు రావడం బాధాకరమని పేర్కొన్నారు. ఆసుపత్రి పేరు, ప్రఖ్యాతులు ఇనుమడింపజేసేందుకు ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. రాత్రి సమయాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం, సరైన సమయంలో వైద్యం అందకపోవడం, అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వంటి ఆరోపణలు వస్తున్నాయన్నారు. పూర్తి స్థాయిలో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. స్క్రబ్ టైఫస్ జ్వరాల పట్ల ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

★ జిల్లాలో ఎక్కడా గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరగరాదని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. జిల్లాలోని క్వారీలకు సంబంధించి సంపూర్ణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అక్రమంగా రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

★ ఉమ్మడి గుంటూరు జిల్లాలో డైరెక్టర్ సెకండరీ హెల్త్‌లో ఔట్ సోర్సింగ్ విధానంలో వివిధ వైద్య ఆరోగ్య కేంద్రాల్లో భర్తీ చేయనున్న ఉద్యోగాలకు వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం అభ్యర్థుల తుది జాబితా రూపొందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు.

క్రీడాకారులకు ప్రోత్సాహంతో పతకాల సాధన

గెలుపొందిన విద్యార్థులతో పాటిబండ్ల విష్ణువర్ధన్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల విద్యార్థులు పలు క్రీడా పోటీల్లో రాణించి పతకాలు సాధిస్తున్నారని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల కార్యదర్శి విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ఇటీవల ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన 23వ మెగా ఈవెంట్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కర్రసాము కేటగిరీలో తమ విద్యార్థులు 8 బంగారు, ఆరు రజత, ఒక కాంస్య పతకం సాధించారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ దుర్గాశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల చైతన్య కార్యక్రమాలు అభినందనీయం

ఎన్ఎస్ఎస్ శిబిరానికి వెళ్తున్న విద్యార్థినులతో అధ్యాపకులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా విద్యార్థినులు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.ఎం.ఎస్.శైలజారాణి అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 23వ డివిజన్ గుండారావుపేట చెక్కబజారు, జెండా చెట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. శిబిరం ఈనెల 15 వరకు జరుగుతుందని పేర్కొన్నారు. శిబిరంలో భాగంగా స్థానికంగా ఉన్న సమస్యలపై పరిశీలించి పరిష్కరించేందుకు దృష్టి సారించనున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారిణి ధాత్రికుమారి, తెలుగు అధ్యాపకులు వి.భవాని, పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణకు విజిబుల్ పోలీసింగ్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతూ ఎస్పీ ఇచ్చిన ఆదేశాల మేరకు పలు కూడళ్లలో పోలీసు అధికారులు పరిశీలించారు. విద్యా సంస్థల పరిసరాల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ అరికట్టేందుకు, మహిళలు, బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

చెట్ల కొమ్మల్ని నరికేసి.. రోడ్డుపై వదిలేసి..

పట్టాభిపురం, న్యూస్‌టుడే: చెట్ల కొమ్మల్ని నరికేసి.. వదిలేయడమే పనిగా పెట్టుకున్నారు విద్యుత్తు శాఖ సిబ్బంది. కటింగ్.. లిఫ్టింగ్ పద్ధతిని అవలంబించడం లేదు. ఎప్పుడు నరికేసిన చెట్ల కొమ్మల్ని అప్పుడే తొలగిస్తే పారిశుద్ధ్య సమస్యలు తలెత్తవు. కృష్ణనగర్ తొమ్మిదో లైనులో చెట్ల కొమ్మల్ని నరికేసి వదిలేయడం వల్ల ఎండిపోయాయి. దీంతో ఆ రహదారిపై రాకపోకలు సాగించే వాహనచోదకుల కళ్లల్లో దుమ్ము, ధూళి పడి ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి వీటిని తొలగించడం తలకు మించిన భారంగా పరిణమిస్తుంది. నరికేసిన చెట్ల కొమ్మల్ని తొలగించాలంటే ట్రాక్టర్లు కావాలి. అవి సరిపడా లేకపోవడంతో రోజుల తరబడి అంతే వదిలేస్తున్నారు. ఆ పని అసలు తమది కాదని, కటింగ్ చేసిన విద్యుత్తు శాఖ కాంట్రాక్టరే వాటిని తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బంది అంటున్నారు.

14 నుంచి రోటరీ యువజన మాసోత్సవాలు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కృష్ణమూర్తి తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు రోటరీ క్లబ్ 3150 ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి రోటరీ యువజన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు నంబూరు కృష్ణమూర్తి తెలిపారు. విద్యానగర్‌లోని రోటరీ భవన్‌లో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు క్రీడ, సాంస్కృతిక, వైజ్ఞానిక తదితర రంగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అర్హులన్నారు. తొలి రోజున ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభోత్సవ సభ జరుగుతుందని, చివరి రోజున జేకేసీ కళాశాలలో జరిగే సభలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారన్నారు. సమావేశంలో కార్యదర్శి కనమర్లపూడి రవికిరణ్, ముప్పవరపు వెంకట సత్యనారాయణ, గార్లపాటి కిరణ్, బ్రహ్మ, యలమంచిలి వేణుగోపాల్, అనిల్, హరనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సమాచార పత్రాలు, గోడపత్రికలను కృష్ణమూర్తి తదితరులు ఆవిష్కరించారు.

మరాఠాల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో 8 లక్షల మంది మరాఠా ప్రజలున్నారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మరాఠ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మరాఠా వెంకట్ సోమాజీ కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సమస్యలు తెలియజేస్తూ వినతిపత్రం అందించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాలు పొందే విషయంలో మరాఠాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సంఘీయులను ఓబీసీలో చేర్చాలని, తిరుపతిలో రెండెకరాల్లో మరాఠా ధర్మశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించామన్నారు. సంఘ నాయకులు వసంతరావు జాదవ్, దీపక్ పవార్, సాయిరాజ్ పాల్గొన్నారు.

15న డీసీసీబీ మహాజన సభ

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మహాజన సభ ఈ నెల 15వ తేదీన జరగనుంది. బ్రాడీపేటలోని బ్యాంకు పరిపాలన కార్యాలయంలో బోర్డు సమావేశం బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. పలు అంశాలపై చర్చించారు.

చైతన్యకు వైకాపా నాయకుల పరామర్శ

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లా జైలులో ఉన్న వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యను ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైకాపా నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈసందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఆందోళన చేపట్టిన నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని, ప్రభుత్వం దిగివచ్చే వరకు రాజీ లేని పోరాటానికి సిద్ధమన్నారు. కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా, పార్టీ సీఈసీ సభ్యుడు మందపాటి శేషగిరిరావు, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, షేక్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరుకు దివ్యాంగుల జాబితా రూపొందించండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: దివ్యాంగులకు గృహాలు మంజూరు చేసేందుకు అర్హుల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో దివ్యాంగులకు గృహాలపై కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హుల జాబితాలో.. వారి ఆధార్ చిరునామా, జాబ్ కార్డు తదితర వివరాలు పరిశీలించాలన్నారు. అవసరమైతే ఆధార్ చిరునామా మార్పు చేయాల్సి ఉంటుందని, అందుకు వారి సంసిద్ధతను తెలుసుకోవాలని సూచించారు. జిల్లాకు చెందిన వారిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్‌ఛార్జి అధికారి డి.దుర్గాబాయి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 91 దరఖాస్తులు అందగా.. వాటిలో జిల్లాలో ఆధార్ కలిగిన వారు 72 మంది ఉన్నారని, 19 మంది ఇతర జిల్లాల వారని తెలిపారు. ఇవి కాకుండా మరో 12 దరఖాస్తులు అందాయని, అందిన మొత్తం దరఖాస్తుల వివరాలు పూర్తిగా పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ నెల 11న సమావేశాన్ని నిర్వహించి పూర్తి స్థాయిలో పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, గృహ నిర్మాణ సంస్థ అధికారి జె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రగతికి ఆర్థిక అక్షరాస్యత కీలకం

జ్యోతి వెలిగించి కార్యశాలను ప్రారంభిస్తున్న అతిథులు, కళాశాల ప్రతినిధులు

గుంటూరురూరల్: దేశం ఆర్థికంగా బలపడాలంటే యువతకు ఆర్థిక అక్షరాస్యత అత్యంత కీలకమని ఎంయూవీఈఎస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ విజయ్‌కుమార్ అన్నారు. ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై రెండు రోజులు జరగనున్న కార్యశాలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు స్టాక్ మార్కెట్‌పై అవగాహన, రిస్క్ అనాలిసిస్, ఫండ్ మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్స్ తదితర అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, రవీంద్ర, శ్రీనివాసరావు, శ్రీకృష్ణ, బాలనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉద్యోగులు

గోరంట్ల: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని బ్రాంచిలపై జరుగుతున్న 51 విచారణపై బ్యాంకు ఉద్యోగులు కొందరు మంగళవారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌ను కలిశారు. సహకార బ్యాంకుపై ఏర్పాటు చేసిన హౌస్ కమిటీలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బ్యాంకులో జరుగుతున్న విచారణలను అవకతవకలు జరిగిన బ్రాంచిల్లో మాత్రమే చేపట్టాలని కోరారు. మిగిలిన వాటిలో లావాదేవీలు యథావిధిగా జరగాలంటే విచారణను నిలుపుదల చేయించాలని కోరారు.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India
పట్టాభిపురం బ్రాంచి (04251)
డి.నెం.3-29-60ఎ, 2వ లైను, కృష్ణనగర్, గుంటూరు
Email: ubin0804258@unionbankofindia.bank

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద ...

[illegible]

రిజర్వుధర (రూ.): 86,28,000/- | ధరావత్తు ధర (రూ.): రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల: రూ.90,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరముల కొరకు దయచేసి బ్యాంకు సంబంధించిన లింక్ www.unionbankofindia.com /https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం: గుంటూరు, తేదీ: 09-12-2025 | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్, గుంటూరు.

జగన్మాత సేవకు.. సర్వం సిద్ధం

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పూర్తి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు మంగళవారం తుది దశకు చేరుకున్నాయి. రెండు రోజుల్లో దీక్షల విరమణ ప్రారంభం కానుంది. సుమారు ఆరు లక్షల మంది దీక్షాదారులు ఈనెల 11 నుంచి 15 వరకు గిరి ప్రదక్షిణ చేస్తారని అంచనా. దుర్గమ్మకు ఇరుముడి సమర్పించిన అనంతరం మాల విరమణ చేస్తారు. ✦ మూడు చోట్ల హోమగుండాలను ఏర్పాటు చేశారు. సీతమ్మ వారి పాదాల సెంటరు సమీపంలోని మాట్ల వద్ద జల్లు స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ✦ కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి నుంచి క్యూలైన్ ఏర్పాట్లు పనులు జరుగుతున్నాయి. గిరిప్రదక్షిణ మార్గంలో రోడ్లపై గోతులకు కార్పొరేషన్ సిబ్బంది తాత్కాలిక మరమ్మతు పనులు ముమ్మరం చేశారు. ✦ దేవస్థానం అధికారులు నూతన ప్రసాదాల పోటు, కౌంటర్ల ఏర్పాటు, అన్నప్రసాద తయారీ కేంద్రం వినియోగంలోకి తీసుకొచ్చారు. అర్జున వీధిలోని రేకుల షెడ్డులో తయారు చేసిన లడ్డు ప్రసాదాలను ఆరబెట్టిన తరువాత కౌంటర్లకు పంపేందుకు ఏర్పాట్లు చేశారు. ✦ సీతమ్మవారి పాదాల సెంటరు వద్ద తాత్కాలిక కేశఖండన శాల పనులు జరుగుతున్నాయి. ఇక్కడి ఘాట్ వద్ద స్నానం చేసి భక్తులు గిరిప్రదక్షిణ ప్రారంభిస్తారు. భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లను గిరిప్రదక్షిణ మార్గంలో ఏర్పాటు చేశారు. ✦ పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, సీపీ రాజశేఖరబాబు అధికారులకు పలు సూచనలు చేశారు.

మల్లికార్జున మండపం సమీపంలో ఏర్పాట్లు

✦ నగరానికి భవానీ దీక్ష విరమణ శోభను తీసుకొచ్చే స్వాగత ద్వారాలను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. ఈ విషయమై ఛైర్మన్ రాధాకృష్ణను సంప్రదించగా.. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో దసరా ఉత్సవాల తరహాలో విజయవంతం చేస్తామని తెలిపారు. ఉత్సవాలు ప్రారంభించే నాటికి స్వాగత ద్వారాలు కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

బాల గోపాలం.. భావి దీపాలం!

భళారే.. కళా వైభవం

ఉట్టిపడిన చిత్రరాజం

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

ప్రకృతికి ప్రణామం... మట్టి ప్రతిమల తయారీ..

ఉత్సాహంగా బాలోత్సవం
వెల్లివిరిసిన చిన్నారుల సృజన

చిట్టి గుండెలు సందడి చేసే సంబరమొచ్చింది.. చిన్నారుల్లో కళ, సృజన, నైపుణ్యాలు కనువిందు చేసే పండగొచ్చింది. శాస్త్రీయ నాట్య కళారూపాలు, హస్తకళల్లోని జానపద నృత్య రీతులు ప్రదర్శించే వేదిక కొలువుదీరింది. వైవిధ్య కళారూపాల జనపదాలు తెచ్చే జాతర వెలుగులీనింది. దేశభక్తిని పసి మనసుల్లో పదిలం చేసే పర్వదినం వచ్చేసింది. మొత్తమ్మీద బడికెళ్లే బుడుగులను మిడుగుల్లా చూపే బాలోత్సవం వచ్చేసింది. పీబీ సిద్ధార్థ కళాశాలలో మంగళవారం మొదలైన ఈ సంబరం గురువారం వరకు కొనసాగనుంది. మొదటి రోజు కళలు, సృజన మేళవింపుగా సాగిన చిన్నారుల ప్రదర్శనలు ఔరా అనిపించాయి. మట్టిబొమ్మల తయారీ పోటీ ప్రకృతిని ప్రేమించాలనే ప్రేరణ కల్పించేలా సాగింది. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదాన్ని ప్రతిబింబించింది. రచన, వ్యక్తీకరణ సామర్థ్యం పెంచే వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో చిన్నారులు భళా అనిపించారు. లఘు నాటికల ప్రదర్శనల్లో చిన్నారులు హావభావాలతో కట్టిపడేశారు. దేశ భక్తి, అభ్యుదయ గీతాలాపనలు, ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచే పత్రిక పఠనంతో వైవిధ్య పోటీలకు స్థానం కల్పించారు. దేశ చరిత్ర, వారసత్వ సంపదలు ప్రతిబింబించేలా విభిన్న వేషధారణలతో చేసిన ప్రదర్శన (ఫ్యాషన్ షో) కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

- ఈనాడు, అమరావతి
- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

మరిన్ని చిత్రాలు.. www.eenadu.net లో చూడవచ్చు

ఓటేయొచ్చు..

మీ ఇంటి సమీపంలోనే..!

ఉమ్మడి కృష్ణాలో కొత్తగా 202 పోలింగ్ కేంద్రాలు

ప్రజల్లో చైతన్యం పెరగడంతో గతం కంటే ఎక్కువగా ఓటేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి పోలింగ్ కేంద్రాల వద్ద బారులే బారులు. ఎక్కువ మంది ఓటర్లకు... తక్కువ పోలింగ్ కేంద్రాలు ఉండటమే.. కారణమని గుర్తించిన ఎన్నికల సంఘం వాటి సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తోంది. ఆ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

పోలింగ్ కేంద్రాలు

	పాతవి	కొత్తవి
గన్నవరం	307	20
పెనమలూరు	305	14
గుడివాడ	230	21
పెడన	217	02
మచిలీపట్నం	205	16
అవనిగడ్డ	267	00
పామర్రు	238	00

కేంద్రానికి 1,200 మందే..

గతంలో ఒక్కో కేంద్రానికి సుమారు 1,400 మంది ఓటర్లు ఉండగా.. ఆ సంఖ్యను ఇప్పుడు 1200లకు పరిమితం చేయనుంది. ఈమేరకు కృష్ణా జిల్లాలో 73, ఎన్టీఆర్‌లో 129 పోలింగ్ కేంద్రాలు అదనంగా ఏర్పాటు కానున్నాయి. కృష్ణాలో 1,769 ఉండగా.. ఆ సంఖ్య 1,842కు పెరగనుంది. ఎన్టీఆర్‌లో 1,792 ఉండగా 1,921కి పెరగనున్నాయి.

ఏ జిల్లాలో ఎంతమంది ఓటర్లు...

కృష్ణాలో ప్రస్తుతం 15,45,357 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 17,06,983 మంది ఓటర్లు ఉన్నారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతుండటంతో ఈ సంఖ్య మరింత పెరగనుంది.

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

న్యాయపీఠంపై స్నేహసౌరభం

జిల్లా న్యాయమూర్తిగా ఎంపికైన బండ్ల స్నేహ

ఘంటసాల, న్యూస్‌టుడే

"విద్య ద్వారా మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ చాటుతూ సమాజంలో గుర్తింపు పొందుతున్నారు. ఆ కోవకే చెందుతారు ఘంటసాల మండలం చిట్టూర్పునకు చెందిన సీనియర్ న్యాయవాది బండ్ల సాంబ శివరావు-లక్ష్మీకాంతమ్మ దంపతుల కుమార్తె బండ్ల స్నేహ.." ఉన్నత విద్యను అభ్యసించి ఓ పక్క అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తూ మరోపక్క పోటీ పరీక్షలకు ఇంటి వద్ద సన్నద్ధమై అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. జిల్లా జడ్జిగా ఆమె ఎంపికై ఆదర్శంగా నిలిచారు. ఈమె.. ఘంటసాల ప్రముఖులు వేమూరి ప్రసాద్-ఎంపీపీ రజనీకుమారి కోడలు. స్నేహ, ఆమె భర్త నవీన్ న్యాయవాద వృత్తిలోనే ఉన్నారు. స్నేహ తండ్రి సాంబశివరావు వద్ద జూనియర్ లాయర్లుగా ఆరేళ్లు పనిచేశారు. స్నేహ ఐదేళ్లుగా బందరు కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ● **ఇంతింతై...** ఆమె విజయవాడలోని 'సంవిధ విద్యాపీఠ్' పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. ఇంటర్, డిగ్రీ కూడా విజయవాడలోనే అభ్యసించారు. చెన్నైలో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తిచేశారు. ● ఆపై 2014లో విజయవాడ సిద్ధార్థ లా కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ లా డిగ్రీలో కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో అత్యుత్తమ మార్కులు సాధించి బంగారు పతకం సాధించారు. ● 2017లో జూనియర్ సివిల్ జడ్జి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మౌఖిక పరీక్షలకు హాజరైనా ఎంపిక కాలేదు. ● అప్పటి నుంచి న్యాయమూర్తి కావాలనే ఆకాంక్షతో పోటీ పరీక్షలకు ఇంటి వద్దే శ్రమించారు. ● 2020లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా ఎంపికయ్యారు. ● ఇటీవల జిల్లా జడ్జీల రాత పరీక్షలు రాసి.. జిల్లా న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. ఆమెను ప్రముఖులు అభినందించారు. ● జిల్లా న్యాయమూర్తిగా... చట్టపరమైన అంశాలపై హుందాగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తిస్తానని స్నేహ 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

ఘంటసాలలో బండ్ల స్నేహకు సత్కారం

పల్లె ప్రగతికి.. రాచబాట!

ఉమ్మడి జిల్లాకు రూ.129.62 కోట్లు

– ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

కూటమి సర్కారు పల్లె ప్రగతికి రాచబాట వేయనుంది. వైకాపా ఐదేళ్ల పాలనలో తట్టెడు మట్టి పోయక అధ్వానంగా తయారైన గ్రామీణ దారులకు పునరుత్తేజం తెచ్చేందుకు పచ్చజెండా ఊపింది. సాస్కీ పథకంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 80 రహదారులను అభివృద్ధి చేయనున్నారు. 240.5 కిలోమీటర్లకు రూ.129.62 కోట్ల నిధులు కేటాయిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రహదారుల జాబితా ప్రభుత్వ ఆమోదం రాగానే టెండర్ల ప్రక్రియ మొదలవుతుంది.

★ **బందరులోనే అధికం:** ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంత 11 నియోజకవర్గాలకు నిధులు కేటాయించారు. అత్యధికంగా బందరు నియోజకవర్గంలో 11 రహదారులు 29 కిలోమీటర్లు మేర నిర్మించేందుకు రూ.19.27 కోట్లు కేటాయించారు. అత్యల్పంగా నందిగామలో 16 కిమీ మేర నాలుగు దారులు వేసేందుకు రూ.9.25 కోట్లు కేటాయించారు. ● **ఎంపీ హర్షం:** గ్రామీణ రహదారులను బాగుచేసేందుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు బందరు ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు తెలిపారు.

కేటాయింపుల వివరాలు ఇలా...

నియోజకవర్గం	పనులు	కి.మీ	రూ.కోట్లు
అవనిగడ్డ	6	35.23	14.57
గన్నవరం	9	23.111	10.84
గుడివాడ	7	19.111	10.7
బందరు	11	29.110	19.27
పామర్రు	9	18.117	10.49
పెడన	6	17.198	9.37
పెనమలూరు	9	21.167	12.01

జిల్లా	పనులు	కి.మీ	రూ.కోట్లు
కృష్ణా	57	165.2	87.25
ఎన్టీఆర్	23	80.3	42.37

లయోలా.. సంబరాల హేల

విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల 72వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. ఫ్యాషన్ షో, డప్పు వాయిద్యాలు, వివిధ సంస్కృత అంశాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

తేమతో పంట.. తెమలక తంటా..!

వరుస తుపాన్లతో వరి రైతులకు ఈ ఏడాది ఇబ్బందులు తప్పలేదు. అన్నింటిని తట్టుకుని ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రహదారులన్నీ కల్లాల మాదిరి కనిపిస్తున్నాయి. వర్షాల కారణంగా పైరు నేలవాలడంతో తేమ శాతం తగ్గించేందుకు విజయవాడ-అవనిగడ్డ కరకట్ట మార్గంలో పెద్ద ఎత్తున ధాన్యం ఆరబోశారు. దీంతో కిలోమీటర్ల మేర ఆ దృశ్యాలే కనిపిస్తున్నాయి. రాత్రివేళ విపరీతంగా మంచు కురుస్తుండటంతో తేమ శాతం తగ్గేందుకు ఎక్కువ రోజుల సమయం పడుతుందోనని చెబుతున్నారు. అసలే ఒక వరుస మార్గం కావడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నా.. రైతుల కష్టం చూసి అటుగా వెళ్లే వారు అయ్యో అంటున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని కర్షకులు కోరుతున్నారు. – ఈనాడు, కృష్ణా

జిల్లా విద్యాశాఖాధికారిగా యూవీ సుబ్బారావు

మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా యూవీ సుబ్బారావు నియమితులయ్యారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన డీఈవోల బదిలీల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా డీఈవోగా ఉన్న సుబ్బారావును కృష్ణా జిల్లాకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత డీఈవో పీవీజే రామారావును పల్నాడు జిల్లాకు బదిలీ చేయడంతో పాటు బోయపాలెం డైట్ కళాశాల ప్రిన్సిపల్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ ఆర్టీసీ డిపోల నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ఇంద్ర ఏసీ సర్వీస్, ఏసీ నైట్ రైడర్ సర్వీసుల్లో 10శాతం రాయితీ కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ నుంచి హైదరాబాద్ వైపునకు, హైదరాబాద్ నుంచి మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడకు నడిచే ఏసీ బస్సుల్లో రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఆయా సర్వీసులను ఉపయోగించుకోవచ్చన్నారు. ప్రయాణికులు అడ్వాన్స్ రిజర్వేషన్ ద్వారా, డ్రైవర్ వద్ద టికెట్ తీసుకున్నా రాయితీ వర్తిస్తుందన్నారు.

రాజధాని ప్రాజెక్టులకు అవసరం మేరకు భూసేకరణ

తుళ్లూరు, తాడేపల్లి, న్యూస్‌టుడే: 'ప్రస్తుతం అమరావతి నిర్మాణంలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే స్టేషన్, రైల్వే లైన్లు, స్పోర్ట్స్ సిటీ కోసం భూ సమీకరణ చేస్తున్నాం. ఇవి కాక వేరే ప్రాజెక్టులు చేపట్టే సమయంలో వాటి అవసరం మేరకు సీఎం చంద్రబాబుతో చర్చించి ఆయన సూచనల మేరకు భూ సమీకరణ చేస్తాం' అని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. మంగళవారం అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) ఛైర్‌పర్సన్ డి.లక్ష్మీపార్థసారథి, సీఆర్డీఏ, ఇంజినీర్లతో కలిసి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులు, ఈ-3 రోడ్డు మంగళగిరి-విజయవాడ రహదారిలో కలిపేలా నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనులు, వివిధ జోన్లలో కొనసాగుతున్న రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

రైతులకూ అనుమతులిస్తాం.. రాజధాని 29 గ్రామాల్లో మొత్తం 13 జోన్లుగా విభజించి రైతులకు అభివృద్ధి చేసి ఇవ్వాల్సిన ప్లాట్లతో లేఔట్‌లు ఏర్పాటు చేస్తున్నామని, రూ.23,645 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, తాను రాజధానిలో గృహాలు నిర్మించుకుంటున్నామని.. రైతులు కూడా తమ ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకోవాలంటే అనుమతులు ఇస్తామని చెప్పారు. డ్రెయిన్లు, విద్యుత్, ఇంటర్‌నెట్ సదుపాయాల ఏర్పాటు, ఎస్టీపీల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

సీతానగరం వద్ద గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

సామాజిక.. పర్యావరణ భద్రతా చర్యలపై ఆరా

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధుల బృందం మంగళవారం ఉదయం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ, అధికారులతో సమావేశమయ్యారు. గత అయిదు రోజులుగా ఆ బృందం రాజధానిలో పర్యటిస్తోంది. సేఫ్ గార్డెన్స్, సామాజిక పర్యావరణ రక్షణ చర్యల అమలు, గ్రీవెన్స్ మెకానిజం, సోషల్ ఆడిట్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాల్లో క్షేత్ర స్థాయిలో అమలు కావాల్సిన కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ యాక్షన్ ప్లాన్ అమలు, అదేవిధంగా అమరావతిలో భూమి లేని పేదల సంక్షేమం కోసం ఏపీ సీఆర్డీఏ అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను భార్గవతేజ వివరించారు. అమరావతి నిర్మాణ పనుల వద్ద తీసుకుంటున్న భద్రత చర్యలు, ట్రాఫిక్ సమస్యలు, కార్మికులకు వసతి సౌకర్యాలపై బ్యాంకుల బృందం సభ్యులు చర్చించి పలు సూచనలు చేశారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

ఎలక్ట్రిక్ లోకో షెడ్.. రైల్వేకు వెన్నెముక

విజయవాడలోనే ఇంజిన్ల మరమ్మతులు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

రైలు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలు చేర్చడంలో ఇంజిన్ల పాత్ర కీలకం. నిర్వహణ లోపంతో మార్గమధ్యలో ఏమైనా జరిగితే భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుంది. అలాంటి ఇంజిన్ల నిర్వహణను విజయవాడలో చేపడుతున్నారు. అదే 'ఎలక్ట్రిక్ లోకో షెడ్' (ఈఎల్ఎస్). ✦ వన్‌టౌన్ పాల ఫ్యాక్టరీ సమీపంలో దీన్ని ఏర్పాటు చేశారు. దక్షిణ మధ్య రైల్వేలోనే ప్రసిద్ధిగాంచిన ఈ లోకో షెడ్డులో నిత్యం రైలు ఇంజిన్లను సిబ్బంది మరమ్మతులు చేస్తారు. 1981లో 100 లోకోమోటివ్(రైలు ఇంజిన్ల) నిర్వహణకు రూ.2.40 కోట్లతో నిర్మించారు. మొత్తం 1.28 లక్షల చదరపు మీటర్ల వైశాల్యం గల అతిపెద్ద లోకో షెడ్డు ఇది. ✦ 1980 సంవత్సరంలో రైళ్లు ఎక్కువగా బొగ్గు, డీజిల్ ఇంజిన్లతో నడిచేవి. అనంతరం ఎలక్ట్రిక్ ఇంజిన్లు వచ్చాయి. నిర్వహణ పనుల్లో భాగంగా రైలు విజయవాడకు చేరుకోగానే ఇంజిన్లను లోకో షెడ్డుకు తరలిస్తారు. అక్కడ వివిధ విభాగాల అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ✦ ఒక్కో రైలు ఇంజిన్ మరమ్మతులు చేయడానికి సుమారు రెండు రోజుల సమయం పడుతుంది. ప్రస్తుతం 300లకు పైగా ఇంజిన్లకు మరమ్మతులు చేస్తున్నారు. ఇక్కడ అత్యాధునిక ఇంజిన్లకు సైతం నిర్వహణ చేస్తారు. ఇంజిన్ బట్టి ఇన్ని లక్షల కిలోమీటర్లు తిరిగిన తర్వాత, 60 రోజుల నుంచి నిర్వహణ చేయాల్సి ఉంటుంది. ✦ ప్రస్తుతం అత్యాధునిక సాంకేతికత సహాయంతో సీనియర్ డీఈఈ మునిరెడ్డి పర్యవేక్షణలో డీఈఈ ఎన్.గురు శ్రీనివాస్ సారథ్యంలో ఇంజిన్ల నిర్వహణ పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మరమ్మతుల అనంతరం అధికారులు పరిశీలించిన తర్వాత బయటకు పంపుతారు.

ఇంజిన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

★ సిబ్బంది : 600 మంది
★ కాంట్రాక్ట్ : 125 మంది
★ ఇంజిన్లు : సుమారు 300 (విజయవాడ డివిజన్‌వి)

మానసిక వికాసంతో మేటి విజయాలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: బాలికలు మానసికంగా దృఢంగా ఉండి, ధైర్యంగా ముందుకు సాగాలని సమగ్ర శిక్షా ఏపీసీ కుముదినీసింగ్ అన్నారు. మంగళవారం నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఆత్మరక్షణ విధానాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా 184 పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జీసీడీవో జి.సీతామహాలక్ష్మి, సెక్టోరల్ అధికారులు పద్మజ, ఏడుకొండలు, హెచ్ఎం వెంకటేశ్వరరావు, శిక్షకురాలు జె.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను పరిశీలిస్తున్న కుముదినీసింగ్

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచాలి

మాట్లాడుతున్న మంత్రి అనిత, పక్కన ఛైర్మన్ రాధాకృష్ణ, సీపీ రాజశేఖరబాబు, కమిషనర్ ధ్యానచంద్ర, ఈవో శీనానాయక్, ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచేలా ఉండాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. భవానీ దీక్షల విరమణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా మంత్రి అనిత ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులతో సమావేశం అయ్యారు. సీసీ కెమెరాలతో క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది ఏవిధంగా పర్యవేక్షిస్తున్నారో సీపీ రాజశేఖరబాబు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా గిరిప్రదక్షిణ మార్గం, మాడ, క్యూలైన్లలో ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. దసరా వేడుకల నిర్వహణ విధంగా భవానీ దీక్షల విరమణ కూడా విజయవంతానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అనంతరం ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను మంత్రి అనిత దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డీసీపీ షిరీన్‌బేగం, ఏసీపీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల భద్రతకు ప్రాధాన్యం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది భక్తులు తరలి వచ్చే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు. ఈనెల 11 నుంచి 15 వరకు శ్రీదుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహించే భవానీదీక్షల విరమణ ఏర్పాట్లను ఈవో శీనానాయక్, డీసీపీ షిరీన్ బేగంలతో కలిసి సీపీ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. జల్లుస్నాన పాయింట్లు, హోమ గుండాలు, ప్రసాదాల కౌంటర్ల వద్ద, గిరిప్రదక్షిణ మార్గంలో తొక్కిసలాటలకు తావు లేకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలకు తావు లేకుండా అధికారుల సూచనలను వాహన చోదకులు పాటించాలని సూచించారు. మోడల్ గెస్ట్ హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి క్షేత్రస్థాయి పరిస్థితిని సీసీ కెమెరాల్లో వీక్షించడంతో పాటు సమస్యలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీలు దుర్గారావు, పవన్ కుమార్, రామచంద్రరావు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి

క్రిస్మస్ ఆరాధనలో శామ్యూల్ జవహర్, ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజా

గుడివాడ, న్యూస్‌టుడే: దళితులు, అణగారిన వర్గాలకు విద్య ఓ ఆయుధం అని విద్యతోనే అసమానతలు రూపుమాపి అభివృద్ధిని సొంతం చేసుకోవచ్చని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సంఘ కార్యాలయం వద్ద మంగళవారం రాత్రి జరిగిన గుడివాడ మిలాప్ ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. స్థానిక ఏజీఎస్ జీఎస్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల ఆటలు, సాంస్కృతిక అంశాల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శివరామ్ అధ్యక్షత వహించారు. పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాలోని 44 పాఠశాలల నుంచి 1,250 మంది విద్యార్థులు తరలివచ్చారు. విజేతలకు రూ.2.60 లక్షల నగదు బహుమతులు అందించనున్నారు. కళాశాల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, డైరెక్టర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

నాణ్యమైన విద్యుత్తు సరఫరానే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ చిరంజీవి

గుడివాడ, న్యూస్‌టుడే: జిల్లాలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందని కృష్ణా జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ వీవీ చిరంజీవి పేర్కొన్నారు. స్థానిక వీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యుత్ శాఖ గుడివాడ డివిజన్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సిబ్బంది లైన్లను నిరంతరం మరమ్మతులు చేయడం ద్వారా అంతరాయం తగ్గించాలన్నారు. వ్యవసాయ సర్వీసులు, గృహాల సర్వీసుల తీగెలను వేర్వేరు చేయాలన్నారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం కింద గుడివాడ డివిజన్‌లో 1000 సర్వీసులకు సోలార్ ప్లేట్లను అమర్చామన్నారు. అధిక లోడు క్రమబద్ధీకరణకు ఈ నెల 31లోగా గృహ సర్వీసుల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డీఈఈ జి.బి.శ్రీనివాసరావు, మచిలీపట్నం ఈఈ టెక్నికల్ పి.విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.లలో)
[illegible]

ఓపెన్ డ్రెయిన్‌లో పడి యువకుడి మృతి

విజయవాడ: శిఖామణి సెంటర్‌కు చెందిన దర్శిపర్ల రమేష్ (34) ఫిట్టర్ లిఫ్టర్ సహాయంతో జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మంగళవారం సూర్యారావుపేట గోపాలరెడ్డిరోడ్ బస్టాపు వెనుక ఓపెన్‌డ్రెయిన్‌లో రమేష్ మృతదేహం పడి ఉండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd
Email: Vijayawada@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699
స్వాధీనత ప్రకటన
[illegible]
తేదీ: 09-12-2025 సం/- అధీకృత అధికారి
స్థలము: విజయవాడ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఆలోచింపజేసేలా... ఆకట్టుకునేలా

వినూత్నంగా ఫ్యాషన్ షో

జిరాఫీ వేషధారణలో..

ఫ్యాన్సీ డ్రస్ పోటీలు అనగానే వివిధ రకాల ఆధునిక వస్త్రాలు ధరించి పోటీల్లో పాల్గొంటారు. కానీ విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన అమరావతి బాలోత్సవంలో మాత్రం.. విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శనలు చేసి ఆహూతులను, తోటి విద్యార్థులు, న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. జాతీయ చిహ్నాలు, నెమలి, కలువపువ్వులు, రాజ ముద్ర అయిన మూడు సింహాలు ధరించి ఓ విద్యార్థిని దేశభక్తి చాటుకుంది. ఝాన్సీ లక్ష్మీభాయి వేషధారణలో ధరించి వీరత్వాన్ని చాటుకుంది. వివిధ రకాల చిరుధాన్యాలనే వస్త్రంగా ధరించి ఓ విద్యార్థి ఆకట్టుకున్నారు. ఆకుపచ్చని రంగుల కాగితాలను ధరించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఓ చిన్నారి సూచించింది. వివిధ శుభ కార్యాలకు ఇచ్చే పుష్పలనే వస్త్రంగా ధరించి ప్రదర్శించింది ఓ బాలిక. శ్రీకృష్ణుడు, వ్యోమగామి, అన్నదాత, జిరాఫీ ఇలా వివిధ రకాల ప్రదర్శనలిస్తూ ఆకట్టుకున్నారు. **- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

పుష్పగుచ్ఛంలా వస్త్రాలు ధరించిన బాలిక

చిన్నారి నృత్యం

కాగిత పూలతో..

మయూరంలా..

చిరుధాన్యాలతో..

కాంతారా..

రాణి రుద్రమదేవి..

బాలల పండగ.. తాతయ్యకు కనుల పండగ

నృత్య ప్రదర్శనలు తిలకిస్తున్న భీమవరపు సుబ్బారెడ్డి

పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కని వేదిక బాలోత్సవం. ఇది నిజంగానే పిల్లలకే కాదు.. వృద్ధులకూ పండగే. విజయవాడ మొగల్‌రాజపురం పీబీ సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలకు చెందిన 18 మండలాల నుంచి 200కు పైగా పాఠశాలల్లో ఉన్న 12 వేలమందికి పైగా చిన్నారులు తమ ఆటపాటలు, ప్రతిభ, చిత్రలేఖనంలో సృజన చాటేందుకు బాలోత్సవ్ నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 9, 10, 11 మూడు రోజులు నిర్వహించే బాలోత్సవంలో చిన్నారుల ప్రదర్శనలు ఆటలు, పాటలు చూసి ఆనందించాలని కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు నుంచి భీమవరపు సుబ్బారెడ్డి వచ్చారు. 88 ఏళ్ల వయసులో కూడా ఆయన వ్యవసాయం చేస్తున్నారు. 6వ తరగతి వరకు చదివారు. అయినా దాదాపు 3 వేలకు పైగా పుస్తకాలు చదివానని.. రైతు సమస్యలు, సైన్స్ సంబంధించి ఎక్కువ పుస్తకాలు చదివానని, ఇంట్లో 1300కు పైగా పుస్తకాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఉంగుటూరులో నిర్మిస్తున్న మానుకొండ సూర్యావతి స్మారక భవనానికి బీరువా కొని, తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వాలని అనుకుంటున్నానని చెప్పారు. చిన్నారుల మధ్యలో మూడు రోజులు గడపడం ఆనందాన్ని అందిస్తుందని భావోద్వేగంతో తెలిపారు. **- ఈనాడు, అమరావతి**

సంప్రదాయ వైద్య విధానాలపై గుడివాడలో గ్లోబల్ సమ్మిట్

గుడివాడ, న్యూస్‌టుడే: హోమియో వైద్యంతో అన్ని రకాల వ్యాధులను నయం చేయవచ్చునని, గుడివాడ ప్రాంతీయ హోమియో పరిశోధనా సంస్థ (ఆర్ఆర్ఐ) ఉత్తమ సేవలందించి దేశంలోనే 3వ స్థానంలో నిలిచిందని సహాయ సంచాలకులు కిషన్ బానోత్ పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 19 వరకూ సంప్రదాయ వైద్య విధానాలపై భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందన్నారు. ఈసదస్సులో గుడివాడ ఆర్ఆర్ఐ 5 పరిశోధనా పత్రాలు సమర్పిస్తుందన్నారు. గుడివాడ పట్టణంలోని ఈ ఆర్ఆర్ఐలో జాతీయ స్థాయిలో పరిశోధనలు చేస్తున్నామన్నారు. కీళ్ల వాతం, కీళ్లనొప్పుల చికిత్సలో దేశంలోనే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తింపు పొందిందన్నారు.

మాట్లాడుతున్న కిషన్ బానోత్, తదితరులు

ఇక్కడ డ్రగ్ ప్రూవింగ్ (నూతన ఔషధాల నిర్ధారణ), క్లినికల్ వెరిఫికేషన్ (చికిత్స పరిశీలన), చర్మవ్యాధులు, పిల్లల్లో అంధత్వ నివారణ.. ఇలా పలు అంశాలపై చేసిన పరిశోధనల్ని సదస్సులో సమర్పిస్తామన్నారు. స్క్రబ్ టైఫస్‌కు హోమియోలో పూర్తి వైద్యం ఉందన్నారు. ఎవరికైనా అనుమానం ఉంటే వెంటనే ఆర్ఆర్ఐను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్య శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజశేఖర్, డాక్టర్ బృంద, కన్సల్టెంటు డాక్టర్ ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సహకార, ఆర్థిక వ్యవస్థలపై అవగాహన అవసరం

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాంజీ చెప్పారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం, ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సహకార వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపకులపతి మాట్లాడుతూ.. ప్రపంచంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తరుణంలో.. సహకార, ఆర్థిక వ్యవస్థల గురించి విద్యార్థులు, యువత తెలుసుకోవాలన్నారు. సహకార వ్యవస్థ ద్వారా అనేక ప్రయోజనాలున్నాయన్నారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. సహకార సంఘాల ద్వారా నిరుపేద వర్గాలకు దక్కే ఆర్థిక ప్రయోజనాలను తెలియజేశారు. కామర్స్ విభాగం అధిపతి ఎం.శ్రావణి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో బ్యాంక్ ఈడీ రామకృష్ణారావు, డైరెక్టర్లు అంజయ్య, కోటేశ్వరరావు, విశ్వవిద్యాలయ రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు తదితరులు అంతర్జాతీయ సహకార సంవత్సర నిర్వహణ ప్రాధాన్యంపై ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లోగోను ఆవిష్కరించారు.

లోగోను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి ఆచార్య రాంజీ, రెక్టార్ బసవేశ్వరరావు తదితరులు

దంత వైద్య శిబిరంలో 15 వేల మందికి సేవలు

చిన్నఅవుటపల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా గన్నవరం మండలం చిన్న అవుటపల్లిలోని డా.సుధా, నాగేశ్వరరావు దంత వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు తెలిపారు. పదిరోజుల పాటు నిర్వహించిన ఈ శిబిరానికి ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి దాదాపు 15 వేల మంది రోగులు తరలివచ్చారని చెప్పారు. రోజుకు వెయ్యి మందికిపైగా ఓపీ వచ్చినప్పటికీ మెరుగైన సేవలందించిన వైద్యులను మంగళవారం అభినందించారు. అకాడమీ ప్రోత్సాహంతో క్యాప్, ఫిక్స్‌డ్ పళ్లు, ఇతర సేవలను రాయితీతో అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కన్వీనర్ సాయి, ఏవో మధుసూదనరావు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవాల్ని విజయవంతం చేయాలి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ వేడుకలు ఈనెల 16, 17, 18 తేదీలలో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర విద్యామంత్రి నారా లోకేశ్ పాల్గొంటారని కళాశాల వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస్ తెలిపారు. కళాశాల 75 వసంతాల స్తూపాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, నూతన భవనాన్ని సినీ హీరో అక్కినేని నాగార్జున ప్రారంభిస్తారని చెప్పారు. నూతన విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోర్సులను జనవరి నుంచి ప్రారంభిస్తామని కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు తెలిపారు. పూర్వ విద్యార్థులు పాల్గొని వజ్రోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కె.ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్.పీజేఎస్.కుమార్, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, పుణుకొల్లు రాజభూషణరావు, కొల్లి రమణ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బీఎస్ఎస్.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల వజ్రోత్సవ కమిటీ నాయకులు

యువకుడి అనుమానాస్పద మృతి

రవికుమార్

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ మండలం శేరీ దింటకుర్రులో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మరణించాడని గుడివాడ రూరల్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నందిగం ఆదాం కుమారుడు రవికుమార్ (24) మూడేళ్ల క్రితం ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. ఈక్రమంలో ఈనెల 4వ తేదీ ఉదయం కడుపులో నొప్పితో బాధపడుతూ విషం సేవించాడని అతడి భార్య సమాచారం ఇచ్చింది. దీంతో అతడిని పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. దీంతో చికిత్స పొందుతూ రవికుమార్ ఈనెల 8న మృతి చెందాడు. మృతుని తండ్రి ఆదాం ఫిర్యాదు మేరకు ఎస్.ఐ చంటిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంజయ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ 11కు వాయిదా

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖ, సీఐడీలో పనిచేసిన సమయంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు వచ్చింది. తదుపరి విచారణ నిమిత్తం ఈనెల 11వ తేదీకి వాయిదా వేశారు. ఇదే కేసులో నిందితుడు కొండలరావు (ఏ4) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను బుధవారానికి కోర్టు వాయిదా వేసింది.

మద్యం కేసులో అనిల్ చోఖ్రా, చాణక్య..

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితులు అనిల్ చోఖ్రా, చాణక్యలు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. సిట్‌ను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను న్యాయాధికారి ఈనెల 11కు వాయిదా వేశారు. ★ తమకు జైలులో అదనపు వసతుల కల్పనకు అనుమతించాలని అనిల్ చోఖ్రా, వెంకటేష్ నాయుడు వేసిన పిటిషన్లపై మంగళవారం కోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణ కోసం గురువారానికి వాయిదా వేశారు. ★ సిట్ అధికారులు సీజ్ చేసిన తమ కారును విడుదల చేయాలని ఇస్పాత్ సంస్థ వేసిన పిటిషన్‌పై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. తీర్పును ఈనెల 16న వెల్లడించనున్నట్లు న్యాయాధికారి వెల్లడించారు. ★ తన బెయిల్ ఆంక్షలను సడలించాలని బాలాజీ గోవిందప్ప దాఖలు చేసిన పిటిషన్‌పై సిట్ కౌంటర్ వేసేందుకు 11కి వాయిదా పడింది.

నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితులకు కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. మంగళవారంతో నిందితులకు రిమాండ్ గడువు ముగియనున్న నేపథ్యంలో విజయవాడ, నెల్లూరు కారాగారాల నుంచి వర్చువల్ విధానంలో న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. అద్దేపల్లి జనార్దనరావు, జగన్మోహన్‌రావు, వైకాపా నేత జోగి రమేష్, రాము సహా మొత్తం 18 మంది నిందితులకు ఈనెల 18 వరకు రిమాండ్‌ను న్యాయాధికారి పొడిగించారు.

విజయ్‌భాస్కర్‌రెడ్డికి షరతులతో బెయిల్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: సామాజిక మాధ్యమాల్లో మహిళలు, న్యాయమూర్తులు, కూటమి నేతలపై అసభ్యకర పోస్టులు పెట్టిన మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసేందుకు వెళ్లగా.. వారిపై దాడిచేసిన కేసులోనూ షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. నిందితుడు విజయ్‌భాస్కర్‌రెడ్డికి అసభ్యకర పోస్టుల కేసులో గత నెల 29న షరతులతో కూడిన బెయిల్ వచ్చింది. పోలీసులపై దాడికేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండటంతో బయటకు వచ్చే అవకాశం లేకపోయింది.. ఈ కేసులోనూ బెయిల్ ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌పై ఈ నెల 3న ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును 9 తేదీకీ వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మంగళవారం విజయ్‌భాస్కర్‌రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు ఇచ్చారు. కోర్టు అనుమతి లేకుండా దేశం దాటిపోరాదు. మూడు నెలలు లేదా.. ఛార్జిషీట్ వేసేంత వరకు ఏది ముందైతే అది.. అప్పటి వరకు ప్రతి శనివారం పెనమలూరు ఠాణాలో హాజరుకావాలి. రూ.10వేలు చొప్పున రెండు పూచీకత్తులు వంటి షరతులతో బెయిల్ మంజూరైంది.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
In As is Where is Condition 2017 Model Hyundai Creta Crdi Sx Car Reg No: AP 16DX 2277. Sundaram Finance Ltd, VJA. ✆ 94409 09725, 0866 -2471171.

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

PEOPLE CARE
OLD AGE HOME
గాయిత్రి గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

REAL ESTATE
FLAT FOR SALE
2450 Sft. 3 BHK Each Floor single flat, P&T Colony, Phase 3, Patamata High School backside, VJA. ✆ 76888 86666, 94948 31631

PLOT FOR SALE
ప్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆99596 45468

LEASE
ఏలూరు GNT రోడ్ పవరుపేట స్టేషన్‌రోడ్ ఈస్ట్‌ఫేస్ G+1 2200 SFT బిల్డింగ్ ఏకంగా, విడిగా గానీ లీజుకు ఇవ్వబడును. ✆ 98484 88055.

TO LET
COMMERCIAL
పటమట బందరురోడ్డు ఫేస్ గోల్డెన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోరునందు 11x26 కొ.గల షాపు ఆఫీసులకు/ షాపులకు అద్దెకు. ✆ 98669 75877, 93962 03890
విజయవాడ రైల్వేస్టేషన్‌కి అతి దగ్గరలో పుర్జానందంపేట, పింగళిస్వామి వీధిలో గోడౌన్ అద్దెకు కలదు. 14వేలు అద్దె, 4 నెలలు అడ్వాన్స్ ✆ 98669 11041

JOBS
విజయవాడ, ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ లీడర్స్‌కి స్వాగతం. మంచి కమీషన్ & శాలరీ ఇవ్వబడును. ఫోన్: 91335 74455.
విజయవాడ ఆటో నగర్ లోని ప్రముఖ టైర్ల షాప్ నందు కంప్యూటర్ నాలెడ్జి గల Tally అకౌంటెంట్ (Male) కావలెను. వ :35సం "లోపు. 96423 85343.
Sr.Sales Officer Required for Oxyrich Water Bottles Krishna Dist, Guntur. 2-5 yrs of Beverage / FMCG ✆ 99632 44411.
ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.
ప్రముఖ సుజన ఏజెన్సీ నందు పని చేయుటకు గూడ్స్ఆపీ ఆటో డైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. గిరిస్ట్రీట్ S.N పురం, VJA. ✆ 98483 61888.
విజన్ ఆటోమొబైల్స్ అపె ఆటోషోరూము NTR జిల్లా విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5 సం|| అనుభవము ఉన్న * 1.సేల్స్‌మేనేజరు - 5 *2. సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్-18 *3.సేల్స్ టీంలీడర్స్-10 *4. అకౌంటెంట్లు-1 టాలీ అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం|| అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను. *5.సేల్స్ రిసెప్షనిస్ట్-5 *6.సర్వీసు మేనేజరు (డిప్లమో/ITI)-2 *7.సర్వీసు సూపర్‌వైజర్లు-5 (డిప్లమో/ITI) పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును. సం/- మొబైల్/ వాట్సప్‌నెం: 77999 09050/ 77999 09066
డెలివరీ బాయ్స్, ఆఫీస్ బాయ్స్/ గర్ల్స్ & ఆటో డ్రైవర్ కావలెను. ITI కాలేజి దగ్గర, రమేష్ హస్పిటల్ రోడ్, విజయవాడ. ✆ 92466 33459.
విజయగౌతమ ల్యాండ్ ప్రోపర్టీస్ (రియల్ ఎస్టేట్) గాంధీనగర్ ఆఫీసు నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు ఇంటర్ చదివిన లేడీ కావలెను. ✆ 98492 21955.
గవర్నర్‌పేట రామమందిరం రోడ్‌లో నవభారత్ A/M నందు పనిచేయుటకు టాలీలో అనుభవంకల అకౌంటెంట్ కావలెను. ✆ 94403 42389/ 80081 23141
నూతనముగా ప్రారంభించిన ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్ స్టేట్, సెంట్రల్ ఎంప్లాయీస్, బ్యాంకర్స్ ఆడిటర్స్ కావలెను. ✆ 99120 24720

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

● మచిలీపట్నం ● పెడన

రహదారుల నాణ్యత పరిశీలన

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కూడూరులో జడ్పీ నిధులు రూ.35 లక్షలతో నిర్మించిన తొమ్మిది రహదారులను క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు మంగళవారం పరిశీలించారు. నాణ్యత పరీక్ష కోసం నమూనాలను ప్రయోగశాలకు తీసుకెళ్లారు. పరిశీలనలో మచిలీపట్నం క్వాలిటీ కంట్రోల్ ఏఈ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు ఆసుపత్రిలో నారాయణసేవ

గూడూరు,న్యూస్‌టుడే: గూడూరు సామాజిక ఆసుపత్రిలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం నారాయణసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన గర్భిణులు, బాలింతలు, రోగులకు భోజనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారు కూరగాయల ధరలు

టమాట 37, వంగ 20, బెండ 42, పచ్చిమిర్చి 44, కాకర 37, క్యాబేజీ 24, క్యారెట్ 42, దొండ 31, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 48, దోస 30, సొర 25, 20, అరటికాయ 7,8, చిక్కుళ్లు 47, బీర 42, చామదుంప 26, మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 40, కీరదోస 32, బీన్స్ 90, క్యాప్సికం 72, అలసందలు 45, చిలకడదుంప 40, కొత్తిమీర 17/08, పుదీనా 15/05 బుధవారం రైతుబజారుకు సెలవు, గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: రివాల్వర్ రీటా, **మినీరేవతి:** ప్రేమంటే, **సిరి కృష్ణ:** రాజు వెడ్స్ రాంబాయి, **సిరి వెంకట్:** ఆంధ్రా కింగ్ తాలూకా

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

★ నగరంలోని జవ్వారుపేటలో రహదారి పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి పరిష్కరించారు.

★ నగరంలోని సుకర్లాబాదలో అంతర్గత డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోయి.. మురుగు పారడం లేదు. ఈ సమస్యను ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

-మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల నిర్వహణ పనుల నిమిత్తం సంగమూడి, కొమాళ్లపూడి, కొమాళ్లపూడి పాటిమీద గ్రామాల్లో బుధవారం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు శాఖ ఏఈ జి.గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బకాయిలు వసూలయ్యేనా.. లక్ష్యం నెరవేరేనా?

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ఆర్థిక సంవత్సరం ముగింపు గడువు సమీపిస్తుండటంతో నగరపాలక సంస్థ అధికారులు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏళ్ల తరబడి బకాయిలు చెల్లించని వారికి నోటీసులు జారీ చేస్తున్నారు. అలాగే మిగిలిన వారి నుంచి కూడా సకాలంలో వసూలు చేసి నిర్దేశిత లక్ష్యం సాధించేందుకు యంత్రాంగం సన్నద్ధమైంది.

★ నగరంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల బకాయిలు ఏటా పెరగడం తప్ప.. పూర్తిస్థాయిలో వసూలు మాత్రం జరగడం లేదు. ఆయా కార్యాలయాల అధికారులు బడ్జెట్ విడుదల కావాల్సి ఉందని చెప్పడంతో నగరపాలక సంస్థ ఉద్యోగులు కూడా పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల బకాయిలూ అలాగే ఉన్నాయి.

విభాగం	అసెస్‌మెంట్లు	వసూలు చేయాల్సింది (రూ.)	ఇప్పటి వరకు చేసింది (రూ.)
ప్రైవేటు	49,822	21,83,24,181	8,54,89,053
రాష్ట్ర ప్రభుత్వం	256	8,97,05,758	27,98,462
కేంద్ర ప్రభుత్వం	87	1,51,78,737	17,64,454
ఖాళీ స్థలాలు	3,326	7,42,65,151	1,19,28,444

నగరపాలక సంస్థ కార్యాలయం

డిమాండ్ రూ.39.74 కోట్లు..
వసూలైంది రూ.10.19కోట్లు

డివిజన్ల వారీగా సచివాలయ ఉద్యోగులతో పన్ను వసూళ్లు చేసేలా చర్యలు చేపట్టారు. ఇందు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు కూడా నిర్వహించాలని నిర్ణయించారు. వారంతా తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి పన్నులు చెల్లించాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్నారు. నగరంలోని 50 డివిజన్ల పరిధిలో రూ.39.74కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ప్రస్తుతం రూ.10.19 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగారు. ఇంకా రూ.29 కోట్లకు పైగా వసూలు చేయాల్సి ఉంది. ఖాళీ స్థలాల పన్నులు బకాయిలు కూడా ఎక్కువ ఉండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మార్చిలోపు నూరుశాతం వసూలు చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఎప్పటికప్పుడు పాత బకాయిలు అలాగే ఉండటంతో ఏటా లక్ష్యం కూడా పెరిగిపోతోంది. ఈ ఏడాది ఏమేరకు లక్ష్యం పూర్తి చేస్తారో చూడాలి.

అందరూ సహకరించాలి

పన్నుల వసూళ్లపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలు జారీ చేస్తున్నాం. ఎవరికి వారు బాధ్యతగా పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రస్తుతం నోటీసులు జారీ చేస్తున్నాం. స్పందించకపోతే ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా జప్తు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. **-సమ్మెట వెంకటేష్, నగరపాలకసంస్థ రెవెన్యూ అధికారి**

జ్వరాలపై ఇంటింటి సర్వే

డీటీపాలెంలో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

పెడన, న్యూస్‌టుడే: పెడన డీటీపాలెంలో స్క్రబ్ టైఫస్ కేసు వెలుగుచూసిన నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ అప్రమత్తమైంది. ఆశాఖ మచిలీపట్నం యూనిట్ అధికారి పామర్తి మురళి మంగళవారం పెడనలో పర్యటించారు. వ్యాధి సోకిన బాలుడి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధితుడి ఇంటి పరిసరాల్లో జ్వర సర్వే చేపడతామని చెప్పారు. ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులను విస్తృతం చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరికిశోర్‌కు సూచించారు.

సీతనపల్లి (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సీతనపల్లి పంచాయతీ అడ్డపర్ర గ్రామంలో మంగళవారం వైద్యాధికారి సాయిసందీప్ ఆధ్వర్యంలో జ్వరాలపై సర్వే చేశారు. సర్వే చేపట్టారు. ఇటీవల ఈ గ్రామంలోని అడ్డపర్రకుంటకు చెందిన ఓ మహిళకు స్క్రబ్ టైఫస్ నిర్ధారణ అయినట్లు వైద్యుడు తెలిపారు. ఆమె మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో సర్వే చేస్తున్నట్లు చెప్పారు.

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

ప్రదర్శనలో యూటీఎఫ్ నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించాలనడం సరికాదని యూటీఎఫ్ నాయకులు అన్నారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సాయంత్రం నగరంలోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి, డీఆర్వో కె.చంద్రశేఖరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించాల్సి రావడంతో వారంతా ఆందోళన చెందుతున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే విన్నవించినట్లు పేర్కొన్నారు. నాయకులు ఎండీ షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, జె.లెనిన్‌బాబు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు..అన్నసమారాధన

మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే: నగరంలోని పలు దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరాసుపేట సువర్చలాసమేత ఆంజనేయస్వామి ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. భక్తులు హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి, ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చెమ్మనగిరిపేటలో అయ్యప్పస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు.

ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి

ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

ఉపన్యసించి.. ప్రతిభ చూపి!

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చిలకలపూడి పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్వరరావు అన్నారు. 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎండీ సమీర్(9వ తరగతి), కె.కుశల్‌చంద్ర(9వ తరగతి), ఎన్ఎస్ శరణ్య(8వతరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు యూవీ కృష్ణమూర్తి, పి.సుబ్రహ్మణ్యం, కె.జ్యోతి తదితరులు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు అభినందన

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ కుటుంబరావు, అధ్యాపకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని హిందూ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కుటుంబరావు అన్నారు. కళాశాలలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ చాటారు. మంగళవారం కళాశాలలో వారందరికీ బహుమతులు అందజేసి, అభినందించారు. విద్యార్థిని ఎ.అంజలి ఎన్‌సీసీ విభాగంలో యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంకు అర్హత సాధించి, తన ప్రత్యేకత చాటుకుంది. మరో విద్యార్థి ఎం.గ్రహీత్ సౌత్‌జోన్ కర్రసాము పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి వెండి పతకం దక్కించుకున్నాడు. అధ్యాపకులు ఆర్.వసంత లక్ష్మి, జి.నాగలక్ష్మి, ఏవీ సుబ్బారావు, ఎం.చెన్నకేశవ తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని దక్షిణ మండల తహసీల్దార్ మధుసూదనరావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన సంవత్సరాల్లో ఓటర్ల జాబితాను సరిపోల్చడంతో పాటు మార్పులు, చేర్పులు కోసం ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అంశాలపై సమీక్షించి, పలు సూచనలు చేశారు. నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ గోపాలరావు, రెవెన్యూ ఉద్యోగులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు వినతి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీల అభివృద్ధికి అని విధాలా సహకరించాలని కోరుతూ మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు.. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ జి.విజయ సునీతకు వినతిపత్రం అందజేశారు. రైతు బంధు పథకం అమలు, లింకు రోడ్లు, ఆదాయాన్ని బట్టి కమిటీలకు గ్రేడుల పెంపు, ఉపయోగంలో లేని గోదాములను ప్రజల అవసరాల నిమిత్తం కల్యాణ మండపాలుగా మార్చాలని కోరారు.

శ్రీకొండలమ్మ హుండీ ఆదాయం రూ.16.58 లక్షలు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని ప్రసిద్ధ వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థాన హుండీ ఆదాయాలను మంగళవారం లెక్కించారు. 45 రోజులకు మొత్తం రూ.16.58 లక్షల నగదు, 920 మిల్లీగ్రాముల బంగారం, 125 గ్రాముల వెండి వచ్చినట్లు ఈవో కొండలరావు వెల్లడించారు. పర్యవేక్షణాధికారిణి అరుణ, ఆలయ ఛైర్మన్ ఈడే మోహన్, సభ్యులు తూము రాజ్యలక్ష్మి, నూతులపాటి లక్ష్మీపావని, ముంగం ఆంజనేయులు, పెన్నేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గొయ్యి.. చూసి అడుగెయ్యి!

నగరంలోని చిలకలపూడి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో ప్రధాన రహదారి పక్కన ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. పైపులైన్ లీకుల మరమ్మతుల నిమిత్తం తవ్విన గుంతను పూడ్చకుండా వదిలేశారు. ఎప్పటి నుంచో ఇలాగే ఉంటున్నా ఎవరూ పట్టించుకోక పోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాకపోకలతో రద్దీగా ఉండే రహదారి నిర్వహణ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున.. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. **- మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే**

దారంతా దారుణాలే..

పెడన మండలంలోని మరిగుంట నుంచి ఉప్పలకలవగుంట మీదుగా చెన్నూరు వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా హయాంలోనే ఈ రోడ్డు నిర్మించాలని మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో క్రమేపీ ఆయా ప్రాంతాల్లో ఉన్న గుంతలు అగాధాల్లా తయారయ్యాయి. ప్రస్తుతం ఈ మార్గంలో వెళ్లాలంటేనే ప్రయాణికులు హడలిపోతున్నారు. వర్షం వస్తే ఆర్టీసీ బస్సులు రావడానికి కూడా ఇబ్బందికరంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అయినా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. **- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే**

'సంతృప్తికరంగా లయన్స్ సేవా యజ్ఞం'

మాట్లాడుతున్న లయన్స్ జిల్లా గవర్నర్ ఆంజనేయులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు): జిల్లాలో లయన్స్ సేవా యజ్ఞం సంతృప్తికరంగా సాగుతోందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వీవీపీఎస్ ఆంజనేయులు తెలిపారు. అక్టోబరు 2 నుంచి 2026 జనవరి 10 వరకు జిల్లాలో 107 క్లబ్‌ల ద్వారా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం మచిలీపట్నం క్లబ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద రోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా రోజూ అన్నదాన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లక్ష మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షురాలు పంచపర్వాల హిమబిందు మాట్లాడుతూ లయన్స్ గవర్నర్ నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తామని చెప్పారు. అనంతరం చిలకలపూడి పాండురంగస్వామి ఆలయంలో మొక్కలు నాటారు. అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. లయన్స్ విజన్‌కేర్ ఛైర్మన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో జగన్నాథపురం బిగ్రేడ్ స్కూల్‌లో 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, జి.రామబ్రహ్మం, పి.ప్రభాకర్, ఉమామహేశ్వరరావు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి

నానిని సన్మానిస్తున్న లక్ష్మణరావు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: బుద్దాలపాలెం గ్రామ అభివృద్ధికి సహకరించాలని పీఏసీఎస్ అధ్యక్షుడు కొక్కు లక్ష్మణరావు.. మచిలీపట్నం ఏఎంసీ ఛైర్మన్ కుంచె నానిని కోరారు. మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో నానిని లక్ష్మణరావు సత్కరించారు. ఈ సందర్భంగా బుద్దాలపాలెంలో నెలకొన్న సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు.

వీధి కుక్కలను నియంత్రించండి

భాస్కరపురం(మచిలీపట్నం): వీధి కుక్కలను నియంత్రించి చిన్నారులను కాపాడాలని బ్రహ్మపురం వాసులు కోరుతున్నారు. రెండు రోజుల క్రితం కలెక్టరేట్ రోడ్ పక్కవీధిలో ఆడుకుంటున్న ఇద్దరు బాలురను వీధి కుక్కలు కరిచాయి. ఈ నేపథ్యంలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సమీపంలోని పెంపుడు కుక్క వీధిలోకి రావడంతో పాటు బాలురను గాయపరచిందని వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేటి నుంచి టెట్ పరీక్షలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 10 నుంచి 20 వరకు నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈవో-2 వైవీ హరనాథ్ తెలిపారు. రోజూ రెండు షిఫ్టుల్లో ఉదయం 9.30 నుంచి 1 గంట వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న దాత శ్రీనివాస్

పల్లెపాలెం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గరగ శ్రీనివాస్ ఆర్థికసాయంతో యూటీఎఫ్ విద్యా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా దాతకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీ ప్రసాద్, సూర్యప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పైడమ్మకు భక్తుల జేజేలు

అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పెడన, న్యూస్‌టుడే: పెడన గ్రామ దేవత పైడమ్మ ఉత్సవాలు మంగళవారం ఆరో రోజుకు చేరాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రభలతో తీసుకొచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల 10వ రోజైన ఈ నెల 13న అమ్మవారి తెప్పోత్సవం ఆలయం వెనుక ఉన్న చెరువులో నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు, ఆలయ ఈవో వెంకట కృష్ణారావు, కౌన్సిలర్ కటకం ప్రసాద్ తదితరులు మంగళవారం సమీక్షించారు. చెరువులో పెరిగిన తూడు తొలగించాలని కమిషనర్ ఆదేశించారు.

ఆహార కమిషన్ సభ్యుడి ఆకస్మిక తనిఖీలు

బల్లిపర్రు గురుకులంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కృష్ణకిరణ్

పెడన, గ్రామీణ, కృత్తివెన్ను, బంటుమిల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జక్కంపూడి కృష్ణకిరణ్ మంగళవారం పెడన నియోజకవర్గంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కృత్తివెన్ను మండలం లక్ష్మీపురంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉదయం 10 గంటలు దాటినా చిన్నారులకు పాలు, గుడ్లు ఇవ్వక పోవడాన్ని ప్రశ్నించారు. అనంతరం గ్రామంలో రేషన్ దుకాణాన్ని తనిఖీచేసి సరకుల నిల్వలను పరిశీలించారు. అనంతరం సంగమూడి ఉన్నత పాఠశాలకు వెళ్లారు. అక్కడి విద్యార్థులకు చీటీలు ఇచ్చి మధ్యాహ్న భోజన పథకం అమలుపై అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. అన్నం ఉడకటం లేదని పురుగులు ఉంటున్నాయని వెల్లడికావడంతో ఎంఈవో 1, 2లు ముబీనాభాను, ప్రసాదరావులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బంటుమిల్లి మండలం పెందుర్రు జడ్పీ పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజన నాణ్యతపై ఫిర్యాదు చేశారు. పెడన మండలం బల్లిపర్రు డా.అంబేడ్కర్ గురుకులం విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు. మెస్ నిర్వహణ, పరిశుభ్రతను పరిశీలించారు. కూరగాయల నాణ్యత లేమిపై వైస్ ప్రిన్సిపల్ హెబ్సీబానును వివరణ కోరారు. పర్యటనలో మచిలీపట్నం డీవైఈవో శేఖర్ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎంఈవో వైవీ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమి సర్వే

బంటుమిల్లి, న్యూస్‌టుడే: పెదతుమ్మిడిలో పార్వతీసమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయ భూమిని మండల సర్వే అధికారులు మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు, గ్రామస్థులు, ఆలయ నిర్వాహకుల సమక్షంలో సర్వే చేశారు. ఆలయానికి చెందిన భూమి పెదతుమ్మిడి సర్వే నంబర్ 643/1లో 60 సెంట్లు కలిసి ఉంది. ఈవిషయమై దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అధికారులు సర్వే చేశారు. దీనిపై ఇన్‌ఛార్జి తహసీల్దార్ కాగిత వన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సర్వే నివేదికను ఆశాఖ అధికారులకు పంపిస్తామని చెప్పారు. ఆలయ ఛైర్మన్ మట్టా విజయలక్ష్మీ నాగబాబు, మండల సర్వేయర్ దాసు, దేవాదాయ శాఖ అధికారులు లక్ష్మీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూమిని రక్షిద్దాం.. సారాన్ని కాపాడదాం

పెడన, న్యూస్‌టుడే: కాలుష్యం బారి నుంచి భూమిని కాపాడాల్సిన బాధ్యత బాలలపై ఉందని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి రమణి అన్నారు. బల్లిపర్రులోని డా.అంబేడ్కర్ బాలికల గురుకులంలో మంగళవారం విద్యార్థినులకు భూసార పరీక్షలు, భూమి పరిరక్షణపై అవగాహన కల్పించారు. కొన్ని ప్రాథమిక పరీక్షల ద్వారా భూసారాన్ని గుర్తించవచ్చని పేర్కొన్నారు. భూమి కాలుష్య రహితంగా ఉన్నపుడే ఆరోగ్య భారత్ సాధ్యపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ కె.శ్రీనివాసరావు, ఏవోలు పద్మజారాణి, సజ్జా జెన్నీ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో బాలలతో అధికారులు

మంత్రి ఆనం దృష్టికి రిజిస్ట్రేషన్ సమస్య

మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

పెడన, న్యూస్‌టుడే: పెడనలో సర్వే నం.594/1లో దీర్ఘకాలంగా ఉన్న రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కోరారు. మంత్రిని విజయవాడలో మంగళవారం కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సర్వే నంబరులో అగస్త్యేశ్వరస్వామికి చెందిన భూములున్నట్లు ప్రభుత్వ రికార్డుల్లో నమోదైందని, వాస్తవానికి ఆప్రాంతంలోని 30.87 ఎకరాల విస్తీర్ణంలో అనాదిగా 1100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని చెప్పారు. రికార్డుల్లో నమోదు కావడంతో దీర్ఘకాలంగా రిజిస్ట్రేషన్లు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సమస్యను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తిచేశారు. మండలంలోని కొప్పల్లిలో వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి రూ.80లక్షల నిధులు విడుదల చేసినందుకు మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లోని తుక్కు పక్కదారి!

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా మచిలీపట్నంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసే క్రమంలో పాత సామగ్రిని కొందరు మున్సిపల్ అధికారులు అమ్మేసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఖజానా శాఖ కార్యాలయంలో పనికిరాని కుర్చీలు, బల్లలు ఇతర వస్తువులను నగరపాలక సంస్థ వెహికల్ డిపోకు తరలించాల్సి ఉంది. ఇందులో రూ.లక్షకు పైగా విలువ చేసే స్క్రాప్‌ను కొందరు తుక్కు దుకాణంలో అక్రమంగా విక్రయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

పాడి రైతుల సంక్షేమానికి చర్యలు

పశువుల దాణా పంపిణీ చేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి చినవెంకటేశ్వర్లు

పెడన, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా.సీహెచ్ చినవెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక వెటర్నరీ ఆసుపత్రిలో పాడి రైతులకు మంగళవారం రాయితీపై పశు దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 కిలోల దాణా ధర రూ.1110 కాగా.. 50 శాతం రాయితీపై రూ.555లకే రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వెటర్నరీ ఏడీ డా.కె.బాబూరావు వీఏఎస్ డా.అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించి.. సమస్య పరిష్కరించి..

పోలీసుల బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు

మల్లంపూడి (బంటుమిల్లి): మండలంలోని మల్లంపూడిలో నెలకొన్న మురుగు బోదె సమస్యను పోలీసుల బందోబస్తు, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో పరిష్కరించారు. వర్షం కురిసినప్పుడు స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూల్ ప్రాంగణంలోకి భారీగా నీరు వచ్చి చేరుతుంది. ఆ నీరు బయటకు వెళ్లే మురుగు బోదెను స్థానికులు పలువురు ఆక్రమించడంతో పాటు పూడ్చివేశారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా మంగళవారం బందరు రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగించి మురుగు బోదెలో పూడిక తీయించారు. తహసీల్దార్ కాగిత పూర్ణ చంద్రరావు, ఆర్ఐ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మాహత్యయత్నం

మురుగు బోదె సమస్య పరిష్కరించి అధికారులు వెనుదిరిగిన కొంత సమయానికి స్థానికుడు జల్లా త్రిమూర్తులు అనే వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. తన కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో అధికారులు.. తన ఇంటి నుంచి నేరుగా మురుగు బోదె తవ్వించకుండా సమీపంలో ఉన్న కూటమి నాయకుల ఇళ్లలోని మురుగు కూడా వెళ్లేలా తవ్వించారని ఆరోపించాడు. పురుగుల మందు తాగిన అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం 108వాహనంలో మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడాపోటీలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడాపోటీలు మంగళవారం నిర్వహించారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం మండల స్థాయి క్రికెట్ జట్టును ఎంపిక చేశారు. ఆర్. జగదీష్, బి.నాగరాజు, పి.వెంకటేశ్వరరావు, కె. వెంకటరత్నం, జి.జయరాజు, కె.శ్రీనివాసరావు, పి.రాజేష్, జి.యేసుబాబు, ఐ.గోవర్ధన్‌రావు, పి.భరత్, డి.సతీష్, రవికుమార్, కె.వి.రామారావు, బలరామకృష్ణ తుది జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెల 13 నుంచి గుడివాడ ఎన్టీఆర్ మైదానంలో నిర్వహించే డివిజన్‌స్థాయి పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుంది.

బాలోత్సవాన్ని విజయవంతం చేయండి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పిల్లల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు, అభిరుచులు, జ్ఞానతృష్ణను ప్రోత్సహించేందుకు ఈ నెల 12న నిర్వహిస్తున్న గన్నవరం బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ ప్రతినిధులు గన్నె వెంకట్రావు, హెచ్‌ఎం పార్వతి కోరారు. గన్నవరం బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సాంస్కృతిక, విజ్ఞాన, అకడమిక్, ఇతర విభాగాల్లో 33 అంశాలపై నిర్వహించే పోటీలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు బాలోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

❖ యనమలకుదురు మార్కండేయనగర్‌లో కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

❖ యనమలకుదురు ఇందిరానగర్, వినాయకనగర్ ప్రాంతాల్లో పూడికతీత పనులు జరగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ సిబ్బందిని పంపి పనులు చేయించారు. - **యనమలకుదురు, న్యూస్‌టుడే**

కిల్కారీ.. అమ్మకు ఉపకారి

కంకిపాడు, న్యూస్‌టుడే:

మాతాశిశు మరణాల రేటును కనిష్ఠస్థాయికి తగ్గించడం, ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కిల్కారీ' (చిన్నారి చిరునవ్వు) ప్రక్రియ పెనమలూరు నియోజకవర్గంలో చురుగ్గా కొనసాగుతోంది. ప్రధానంగా గర్భిణులు, బాలింతలకు సెల్‌ఫోన్ ద్వారా సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పథకాలకు సంబంధించిన వివరాలను వాయిస్ కమాండ్ రూపంలో అందిస్తున్నారు. ఈ కార్యక్రమం అమల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు స్థానిక వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులతో కలసి గ్రామాల్లో పర్యటిస్తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా గర్భిణులు 1604 మంది ఉండగా బాలింతలు 1729 మంది ఉన్నారు.

కంకిపాడులో గర్భిణికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

అమలు ఇలా..

బృందం క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతల సెల్‌ఫోన్లలో 'కిల్కారీ' పేరుతో '911600103660' నంబరును 'సేవ్' చేస్తారు. ఏడాదిపాటు నెలకోమారు ఎంచుకున్న భాషలో 'వాయిస్' మెసేజ్ వస్తుంది. గర్భధారణ దశ నుంచి బిడ్డ ఏడాది వయసు వచ్చే వరకు ఆరోగ్య సలహాలు అందుతాయి. జంక్, అనుమానిత కాల్‌గా భావించకుండా సందేశాన్ని స్వీకరించాలి.

★ జాతీయ ఆరోగ్య మిషన్ అనుసంధానంతో 'కిల్కారీ' సేవలు పూర్తి ఉచితంగా లభిస్తాయి.

★ స్థానిక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల సాయంతోనూ గర్భధారణ/బిడ్డ పుట్టిన తేదీలతో 'కిల్కారీ'ని సెల్‌ఫోన్‌లో పొందుపరచుకోవచ్చు.

★ నమోదు చేసుకున్న సెల్‌ఫోన్ నంబరు నుంచి '14423'కి ఫోన్ చేసి 'కిల్కారీ' సేవలు పొందవచ్చు. 'కిల్కారీ' కాల్‌ను ఏదైనా కారణంతో స్వీకరించనప్పుడు కూడా '14423'కి ఫోను చేసి సందేశాన్ని మరోసారి స్వీకరించవచ్చు. ఒకసారి విన్నా అర్థంకాని పక్షంలో ఇదే నంబరుకు ఫోను చేయడం ద్వారా తిరిగి 'వాయిస్' మెసేజ్ వస్తుంది.

★ బాలింతలకు ఏడాది వరకు సందేశాలు వస్తాయి.

★ ఇవన్నీ రికార్డ్ చేసినవి కావడంతో సందేహాలను నేరుగా నివృత్తి చేసుకునే అవకాశం లేదు. స్థానిక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా అదనపు సమాచారం పొందవచ్చు.

వేర్వేరుగా సందేశాలు

- రాజు, 'కిల్కారీ' పీవో, కంకిపాడు క్లస్టర్

పిండం దశ, బిడ్డ వయసుకు అనుగుణంగా గర్భిణులు, బాలింతలకు వేర్వేరుగా 'కిల్కారీ' సందేశాలు వస్తాయి. డాక్టర్ అనిత పేరుతో సరళమైన పదాలతో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే విధంగా భాష ఉంటుంది. అన్ని అంశాలపై ఉపయుక్తమైన సూచనలు అందుతాయి. తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యంతో ప్రారంభించిన ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి.

చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

వ్యవసాయశాఖ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోళ్లు చేపడతామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం పురుషోత్తపట్నంలోని రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తేమశాతం వ్యత్యాసాలను ఆరా తీశారు. కోత మిషన్‌తో కోసిన పంటలో తేమశాతం అధికంగా ఉంటుందని.. ఎక్కువగా ఆరబెట్టాలంటూ రైతులకు సూచించారు. ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్ వెంకటశివయ్య, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

బాలికల వసతిగృహం తనిఖీ: గన్నవరం మండలం దావాజీగూడెం బాలికల వసతిగృహాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం తనిఖీ చేశారు. వసతిగృహంలో అమలు చేస్తున్న మెనూను పరిశీలించారు. నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

యువత సేవాభావం అలవర్చుకోవాలి

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. వి.శ్రీహరిబాబు అన్నారు. ఉంగుటూరు మండలం ఎన్. అప్పారావుపేటలో ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శంకర్ నేత్రాలయం వైద్య బృందంతో కలిసి ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు అందజేశారు. అంతకుముందు మత్తు పదార్థాలకు బానిస కావొద్దంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మద్దూరు (కంకిపాడు) : గంగూరులోని ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కంకిపాడు మండలం మద్దూరులో 'కాలుష్యం'పై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వారంపాటు నిర్వహించే శిబిరంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించనున్నట్లు పీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించండి

కానూరు, న్యూస్‌టుడే: తాడిగడప పురపాలికలోని అన్ని సర్కిళ్లలో బందరురోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను ఎవరికి వారు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ షేక్‌నజీర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజులుగా పురపాలిక, రెవెన్యూ, పోలీసులతో కలిసి ఆక్రమణల తొలగింపు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించే సమయంలో జరిగే ఆస్తి నష్టానికి పురపాలిక సంఘం బాధ్యత వహించదని స్పష్టం చేశారు.

12న అనఘాష్టమి వ్రతం

గండిగుంట(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంటలోని గణపతి సచ్చిదానంద జ్ఞాన బోధన సభ, దత్త దేవాలయంలో ఈ నెల 12న అనఘాష్టమి వ్రతాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు వ్రతం ప్రారంభమవుతుందని, భక్తులు హాజరుకావాలని కోరారు.

స్వయం ఉపాధిపై మహిళలకు శిక్షణ

శిక్షణ పొందిన మహిళలతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్రొద్దుటూరు(కంకిపాడు), న్యూస్‌టుడే: కానూరులోని పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం గత కొన్ని రోజులుగా ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్న సేవా శిబిరాల్లో భాగంగా మంగళవారం వంద మంది డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధిపై శిక్షణ ఇచ్చారు. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన అవసరాన్ని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ శివబాలాజీ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు ధర్మకోనేరు చెరువు వద్ద నిర్మిస్తున్న శ్రీహరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయానికి హనుమాన్‌జంక్షన్‌కు చెందిన మద్దుల నాగరాజు, లక్ష్మీ దంపతులు రూ. 50,116 విరాళంగా అందజేశారు. మంగళవారం ఆలయ నిర్మాణకర్తలు గూడపాటి రత్నశేఖర్, కొల్లి వెంకట్రావు, తుమ్మల నారాయణరావు, కాకుల శ్రీనుకు ఈ మొత్తాన్ని అందించారు.

విరాళం అందిస్తున్న నాగరాజు

23 మంది బాధితులకు పట్టాలు అందజేత

పట్టాలు అందుకున్న వారితో ఎమ్మెల్యే బోడే ప్రసాద్, తెదేపా నేతలు

పెనమలూరు, న్యూస్‌టుడే: కానూరులో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా నివాసాలు కోల్పోయిన 23 మంది బాధితులకు తాడిగడపలో పునరావాస స్థలాలు కేటాయించారు. ఈ మేరకు సంబంధిత పట్టాలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మంగళవారం తన కార్యాలయంలో అందజేశారు. అభివృద్ధికి సహకరించిన వీరికి కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దారు గోపాలకృష్ణ, తెదేపా నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్, అంగిరేకుల మురళి, సంగెపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలి

పోరంకి, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే వినతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. పోరంకిలోని ద్వారకా రెసిడెన్సీలో మంగళవారం కలెక్టర్ డీకె బాలాజీ ఆధ్వర్యంలో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉయ్యూరు డివిజన్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తాడిగడప పురపాలికలో మౌలిక వసుతులు కల్పించడం, అమృత్-2 పథకం ద్వారా కుళాయిలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆదేశాలతో పెనమలూరు నియోజకవర్గంలో విజన్ యాక్షన్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. డీఎస్పీ సీహెచ్.శ్రీనివాస్, ఆర్డీవో హెలా షారోన్, కమిషనర్ షేక్‌నజీర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై విద్యుత్తు స్తంభాలతో ఇబ్బందులు

పటమట, న్యూస్‌టుడే : బెంజ్‌సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని.. వాటిని తొలగించాలని ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్ గౌడ్ అన్నారు. మంగళవారం బెంజ్‌సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాలను విద్యుత్తు అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డును వెడల్పు చేసినా స్తంభాలు వదిలేశారని.. దీంతో డ్రైనేజీ నుంచి మూడు నుంచి నాలుగు అడుగుల వరకు స్తంభాలు రోడ్డుపై ఉన్నాయని చెప్పారు. ఫలితంగా ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని, వీటిని తొలగిస్తే ఇంకో నాలుగు అడుగుల రోడ్డు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి సంతోష చంద్రిక సూచించారు. మంగళవారం మండలంలోని ఉప్పులూరు పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మొత్తం 34 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 22, 23న ఇంటింటా పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

మురుగు ముందుకు కదలదు..

మండల కేంద్రమైన బాపులపాడులో మురుగు కాల్వల నిర్వహణ అధ్వానంగా మారింది. ఎప్పటికప్పుడు పూడిక తీయిస్తున్నామంటూ రూ.వేలకు వేలు బిల్లులు పెడుతున్న అధికార యంత్రాంగం.. ఆచరణలోకి వచ్చేసరికి మురుగు సక్రమంగా పారేలా కాల్వల్ని బాగు చేయడంలో విఫలమవుతుంది. ప్రధాన డ్రైనేజీలతో సహా అంతర్గత కాల్వలన్నీ ఎప్పుడు చూసినా గడ్డి, పొదలు, మట్టితో మేట వేసుకుపోయి కనిపిస్తున్నాయి. దీంతో చిన్నపాటి వర్షానికే పొంగిపొర్లుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పూర్తిస్థాయిలో పూడికతీత పనులు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బాపులపాడు ఉన్నత పాఠశాల వద్ద గడ్డితో పూడుకుపోయిన ప్రధాన డ్రైనేజీ

- **హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే**

దూరం తగ్గుతుందని.. ప్రాణాలతో ఆటలు

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నా.. కొందరు పెడచెవిన పెడుతున్నారు. ఉయ్యూరు వద్ద జాతీయ రహదారిపై కనిపించిన ఈ చిత్రమే అందుకు సాక్ష్యంగా నిలుస్తోంది. రోడ్డు దాటడానికి యూటర్న్ వద్దకు వెళ్లలేక ఇలా డివైడర్‌పై చెక్కలు పెట్టి మరీ అవతలివైపు రాకపోకలు సాగిస్తున్నారు. కాస్త దూరం తగ్గుతుందని ఇలాంటి ప్రయత్నాలు చేస్తే వారితో పాటు ఇతర వాహనదారుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.

- **ఈనాడు, కృష్ణా**

చెట్ల నరికివేత కనిపించడం లేదా?

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడు పోలీసుస్టేషన్ కోసం నూతన భవనాన్ని నిర్మించడం ప్రారంభించిన నాటి నుంచి దాని చుట్టుపక్కనున్న పెద్ద వృక్షాలను విడతల వారీగా తొలగిస్తుండటంపై పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఆరు నెలల క్రితం భవన నిర్మాణం మొదలుపెట్టినప్పుడు 40 ఏళ్ల వయసున్న నిద్రగన్నేరు చెట్టు నరికివేశారు. ఆ సమయంలోనే విమర్శలు వెల్లువెత్తగా.. సోమవారం మరో రెండు చెట్లను నరికివేయడం చర్చనీయాంశమైంది. సాధారణంగా దుకాణాల ఎదుట ఉన్న చిన్న చెట్లను తొలగిస్తేనే వాటిపై ఫిర్యాదులు చేసి, సంజాయిషీలు అడిగే పంచాయతీ, రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులకు పోలీసుస్టేషన్ ముందున్న చెట్ల నరికివేత కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

మార్కెట్ యార్డు సమస్యలపై వినతి

డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ధనయ్య

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడులోని పెనమలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు పరిధిలోని సమస్యలు పరిష్కరించాలంటూ వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ విజయసునీతకు పెనమలూరు ఏఎంసీ అధ్యక్షుడు అన్నే ధనయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం గుంటూరులో కమిషనర్‌ను కలిసిన ఆయన వినతిపత్రం అందజేశారు. యార్డులోని గోదాముల అభివృద్ధి, పౌరసరఫరాలశాఖ నుంచి రావాల్సిన బకాయిలపై చర్చించారు.

మెకానిక్‌ల నూతన కార్యవర్గం ఎన్నిక

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు ఏరియా టూవీలర్స్ మెకానిక్‌ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అక్బర్‌బాషా, కార్యదర్శిగా టి.నాగరాజు, గౌరవ అధ్యక్షుడిగా ఎం. జగన్నాథం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అక్బర్‌బాషా మాట్లాడుతూ.. మెకానిక్‌ల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మురళి, జిల్లా కమిటీ సభ్యుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సంక్షిప్త సమాచారం

చంద్రకాంత్‌కు అండగా ఉంటాం: దయాల రాజేశ్వరరావు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: విజయ డెయిరీలో ఉద్యోగిగా పనిచేస్తున్న బాపులపాడు మండలం రేమల్లె గ్రామ తెదేపా అధ్యక్షుడు కొల్లూరి చంద్రకాంత్‌కు అండగా ఉంటామని రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు తెలిపారు. మంగళవారం రేమల్లెలో పర్యటించి పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. కొందరు నేతలు సామాజిక మాధ్యమాల్లో చంద్రకాంత్‌పై విమర్శలు చేయడం తగదని, అందరూ పార్టీ వ్యక్తులే కాబట్టి అంతర్గతంగా చర్చించుకుందామంటూ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు మూల్పూరి కల్యాణి హనుమాన్‌జంక్షన్‌లో విలేకర్లతో మాట్లాడారు. దురుద్దేశంతోనే చంద్రకాంత్‌ను దూరప్రాంతానికి బదిలీ చేశారని ఆరోపించారు. ఈ బదిలీని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

యనమలకుదురు, న్యూస్‌టుడే: యనమలకుదురు పరిధిలోని లంబాడిపేట, మార్కండేయనగర్, హరిజనవాడ, భగత్‌సింగ్‌నగర్‌లోని ఆరులైన్ల ప్రాంతాల్లో బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తామని ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం

కాటూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే మధ్యాహ్న భోజనం పథకానికి సన్నబియ్యం సరఫరా చేయడం వల్ల భోజనం చేసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి అన్నారు. కాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు.

మట్టిపాత్రల తయారీపై అవగాహన

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: నో బ్యాగ్ డే సందర్భంగా వేలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం మట్టిపాత్రల తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేతివృత్తుల ప్రాముఖ్యత గురించి వివరించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వైస్ ప్రిన్సిపల్ ఆదినారాయణ తెలిపారు.

గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ విశ్వకవి పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు రెండో రోజైన మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి వేదికపై సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ వేషధారణల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల నిర్వాకులు కొమ్మినేని అనిత, ముఖర్జీ దంపతులు పర్యవేక్షించారు.

భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. హనుమాన్‌జంక్షన్‌కు చెందిన నూలు నరసింహరావు ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కానూరు, న్యూస్‌టుడే: జేఎన్టీయూ కాకినాడ అంతర్ కళాశాలల యోగా పోటీల్లో తమ విద్యార్థులు దుర్గాజగదీష్ ద్వితీయస్థానం, జి.వసుంధర తృతీయ స్థానాల్లో నిలిచి ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యారని పీవీపీసిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు.

పోస్టాఫీస్ ఎదుట బాధితుల ఆందోళన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రెక్కాడితే గానీ డొక్కాడని తాము చెమటోడ్చి సంపాదించిన సొమ్మును పోస్టుమాస్టర్, పోస్టుమ్యాన్ దోచుకున్నారని.. తమకు న్యాయం చేయాలని ఉంగుటూరు పోస్టాఫీస్‌లో డిపాజిట్ బాధితులు మంగళవారం ఆందోళన చేపట్టారు. సుమారు 2 వేల మంది డిపాజిట్‌దారులకు సంబంధించిన ఎఫ్‌డీ, సేవింగ్స్, ఇతర పథకాలకు సంబంధించిన నగదును నకిలీ స్టాంప్‌లు, పాస్‌పుస్తకాలతో కాజేశారని ఆరోపించారు. సత్వరమే నగదు చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉంగుటూరు స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు

వాలీబాల్ జట్టుకు ఎంపిక

నున్న, న్యూస్‌టుడే: నున్న విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బీపీఈడీ విద్యార్థి వి.సాయిబాబు సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ పురుషుల వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు కాకినాడ జేఎన్టీయూలో ఈ పోటీలు జరగనున్నాయి. విద్యార్థిని మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి నరెడ్ల సత్యనారాయణరెడ్డి, బీపీఇడీ కళాశాల ప్రిన్సిపల్ బి.ఉదయ్‌కుమార్ మంగళవారం అభినందించారు.

పాస్‌పోర్ట్ పోయినది

వింత ప్రేమ్‌కుమార్‌రెడ్డి, తేలప్రోలు, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పాస్‌పోర్ట్ నెం: A5899404 తేలప్రోలులో జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి తెలియజేయగలరు.

✆ 95508 60490

సమాజంలో ప్రతి ఒక్కరికి మానవత్వం ఉండాలి

పటమట: అనాథ బాలికలు విద్య అభ్యసించేందుకు తరగతి గదుల నిర్మాణానికి రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ నిధులు సేకరరించడం అభినందనీయమని హోంమంత్రి అనిత అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి మానవత్వం ఉండాలన్నారు. మంగళవారం గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణ మండపంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ ఆధ్వర్యంలో కోదాడ సమీపంలోని మేళ్లచెరువు మహాత్మాగాంధీ కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి నిధుల సేకరణ నిమిత్తం డీ 3 కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి అనిత హాజరై మట్లాడారు.

డిజిటల్ సేవలతో మరింత మేలు

అవగాహన కల్పిస్తున్న జోసెఫ్ సుందరం

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: వ్యవసాయంలో డిజిటల్ విధానాలకు అలవాటు పడటం ద్వారా మెరుగైన సేవలు, సలహాలు పొందవచ్చని మండల ఉద్యానాధికారి చందు జోసెఫ్ సుందరం తెలిపారు. రైతులకు వాతావరణ సమాచారం, తెగుళ్ల నివారణ, మార్కెట్ సదుపాయం వంటి సేవలందించేందుకు వీలుగా డిజిటల్ గ్రీన్ ట్రస్టు, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో 'ఫార్మర్ చాట్' అనే యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీనిపై రెండు రోజులుగా మండల వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రేమల్లెలో జరిగిన సదస్సులో డిజిటల్ గ్రీన్ ప్రతినిధి కమలాకర్‌తో కలిసి రైతులకు యాప్ పనితీరు, ఉపయోగాలు వివరించారు.

శ్రీకృష్ణ మందిర వార్షికోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రంగన్నగూడెంలోని శ్రీకృష్ణ మందిరం నాలుగో వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజల అనంతరం కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, ఎన్నారై, దాత తుమ్మల రాంబాబు, సర్పంచి కసుకుర్తి రంగామణి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు బలరామ్, పాపారావు, గంగరాజు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న గోపాలకృష్ణ, రాంబాబు తదితరులు

ఇండియన్ బ్యాంక్ Indian Bank

ఇండియన్ బ్యాంక్, జోనల్ కార్యాలయం, ప్రథమ అంతస్తు, 26-25-25, N.R.P.రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-520003. 9440806781/7000485559

పోరంకి లో అతీను ప్రాంగణం కొరకు టెండర్ల ఆహ్వాన నోటీసు

[illegible] 1200 చదరపు అడుగుల నుండి 1500 చదరపు అడుగుల [illegible] 10.12.2025 నుండి 30.12.2025 వరకు [illegible] 30.12.2025 [illegible] https://indianbank.bank.in [illegible]

సం/- జోనల్ మేనేజర్

గుడివాడ

• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

లోకేశ్‌తో భేటీ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా నాయకుడు బొబ్బా గోవర్ధన్ మంగళవారం రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌తో అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో భేటీ అయ్యారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

యూరియా అవసరమైన రైతులకే ఇవ్వండి

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో యూరియా మొక్కజొన్న తదితర అత్యవసరమైన పంటలకు మాత్రమే ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి బి.సురేష్ బాబు నాయక్ సూచించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో మంగళవారం రబీ సీజన్‌లో ఎరువుల పంపిణీపై విక్రయదారులకు సమావేశం నిర్వహించారు.

విద్యార్థినులకు అవగాహన

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థిని, బాలిక, యువతులు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లపై కనీస అవగాహన కలిగి ఉండాలని ఎస్.ఐ సత్యనారాయణ పేర్కొన్నారు. కౌతవరం జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు శక్తి టీం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన 112, 1930, శక్తియాప్‌లపై అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న ఎస్.ఐ సత్యనారాయణ

ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తా

గుడివాడ, న్యూస్‌టుడే: ఎన్నికలలో గుడివాడ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక గౌరీశంకరపురంలోని టాక్సీ స్టాండు పక్కన ఉన్న ప్రధాన రహదారి పనులను మంగళవారం ప్రారంభించారు. దీన్ని రూ.99 లక్షలతో నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో ప్రధానంగా అవసరమై రోడ్లు, డ్రెయినేజీలను ప్రాధాన్యతా క్రమంలో చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎంఈ ఏఎస్ఎన్.ప్రసాద్, జనసేన నేత బూరగడ్డ శ్రీకాంత్, ఏఎంసీ ఛైర్మన్ రవికుమార్, పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, డాక్టర్ గొర్జి సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగ పోటీలకు పురిటిగడ్డ విద్యార్థులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం పురిటిగడ్డ జడ్పీహైస్కూల్ ప్లస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ -2026లో పాల్గొంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు కె.బి.ఎన్.శర్మ తెలిపారు. ఇటీవల ఉయ్యూరులో నిర్వహించిన యోగా పోటీలలో విద్యార్థులు ప్రత్తిపాటి హర్షిత, ప్రత్తిపాటి మనోజ్, అవుటుపల్లి ప్రదీప్, శుద్ధపల్లి వెంకట జగన్నాథశర్మలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అనంతపురంలో ఈనెల 12, 13, 14వ తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన యోగా మాస్టర్ మేడేపల్లి నాగరాజును అభినందించారు.

విద్యార్థులతో హెచ్‌ఎం కె.బి.ఎన్.శర్మ, నాగరాజు

డోకిపర్రు-నిడుమోలు రహదారికి మోక్షం

పీ4 విధానంలో మేఘా సంస్థ చొరవ

డోకిపర్రు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే

కౌతవరం నుంచి డోకిపర్రు, నిడుమోలు మీదుగా ఐలూరు వద్ద విజయవాడ కరకట్ట వద్దకు చేరే కేఎన్ఐ రహదారి పరిధిలో గుడ్లవల్లేరు, పామర్రు, మొవ్వ, తోట్లవల్లూరు మండలాలు ఉన్నాయి. పూర్తిగా ధ్వంసమైన ఈ రహదారి అభివృద్ధికి 2020లో ₹29 కోట్లు మంజూరు కాగా 2021 ఫిబ్రవరి నెలాఖరులో పనులు చేపట్టి జూన్‌లో మొదటి దశ జీఎస్బీ లేయర్ వేశారు. తర్వాత మళ్ళీ 2023 సెప్టెంబరులో రెండో లేయర్ జీఎస్బీ వేసి గుత్తేదారుడు నిధులు రాక పనులు నిలిపివేశాడు. ఇంకా కేవలం తారు(బీటీ) మాత్రమే వేయాల్సి ఉండగా ఆగిపోయింది. దీంతో రెండేళ్లుగా ఈ రహదారి అత్యంత దారుణంగా మారింది. గత నెలలో డోకిపర్రుకు చెందిన మేఘా సంస్థ యాజమాన్యం ముందుకు వచ్చి పీ4 విధానంలో డోకిపర్రు నుంచి కౌతవరం చెక్‌పోస్టు వరకూ జీఎస్బీ పరిచి రోలర్లతో తొక్కి చదును చేశారు. వెంటవెంటనే తుపాన్లు, వర్షాలు వచ్చి ఆగిపోగా, ప్రస్తుతం కొన్ని రోజులుగా డోకిపర్రు నుంచి కౌతవరం చెక్‌పోస్టు వరకూ బీటీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం పెసర మిల్లి వరకూ బీటీ వేశారు. రైతులు ధాన్యం రహదారిపై ఆరబెట్టుకుంటుండటంతో పనులు ఆలస్యమవుతున్నాయి. గుత్తేదారు పనులు ఆపివేశాడని, చేసిన మేరకే బిల్లులు చెల్లించాల్సి ఉందని, ప్రస్తుతం మేఘా సంస్థ పనులు చేస్తోందని ఆర్అండ్‌బీ అధికారులు పేర్కొంటున్నారు.

బీటీ వేసిన రోడ్డు

పర్యవేక్షణ లేక బుక్ కీపర్ల దందా

అవనిగడ్డ, న్యూస్‌టుడే

డీఆర్‌డీఏ కార్యాలయాల్లో ఏరియా కోఆర్డినేటర్ పోస్టు (ఏసీ) రద్దుతో నియోజకవర్గ స్థాయిలో పర్యవేక్షణ కుంటుపడి బుక్ కీపర్లు నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నా గుర్తించే పరిస్థితి కరువైందని డ్వాక్రా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. సుమారు 6 నెలల క్రితం ఈ పోస్టును రద్దుచేసి, జిల్లాలో ఉన్న వారిని ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాల్లో నియమించారు. గతంలో ఏరియా కోఆర్డినేటర్లు వారానికి ఒక రోజు డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన రుణాలు, రికవరీలపై సమీక్షలు నిర్వహించేవారు. బకాయిలు ఉన్న గ్రామాలకు సి.సి (కమ్యూనిటీ కోఆర్డినేటర్)లు వెళ్లి వసూలు చేసేవారు. ప్రస్తుతం ఏసీ పోస్టు లేకపోవడంతో రెండు/మూడు నెలలకు గాని జరిగిన అవకతవకలు బయటకు రావడం లేదు. దీంతో పెద్దఎత్తున నిధులు గల్లంతవుతున్నాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అవనిగడ్డలో వెలుగు కార్యాలయం

బయటకు వచ్చింది 2 ఘటనలే..

ప్రస్తుతం అవనిగడ్డలో ఒక బుక్ కీపర్ మూడు గ్రూపుల సభ్యులు బ్యాంకులో జమచేయమని ఇచ్చిన రూ.14 లక్షలతో ఉడాయించింది. కోడూరు మండలం, హంసలదీవిలో ఒక బుక్ కీపర్ సంఘంలో ఉన్న నిధులు రూ.10.70 లక్షలు దుర్వినియోగానికి పాల్పడినట్లు సభ్యులు ఫిర్యాదు చేశారు. ఇలా మిగిలిన మండలాల్లో పరిస్థితి ఏమిటన్న దానిపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకా ఎన్ని బయటకు వస్తాయోనని డ్వాక్రా సభ్యులు భయపడుతున్నారు. బుక్ కీపర్లు అపహరించిన నిధులు ఎవరు రికవరీ చేస్తారు, వాటి వలన సభ్యులకు వచ్చే నష్టం గురించి చర్చ జరుగుతోంది. దీనివలన తమ భవిష్యత్ ఏమిటని ఆలోచనలో పడ్డారు. రికవరీ అయ్యేవరకు తమకు కొత్త రుణాలు వచ్చే పరిస్థితి ఉండదని భయపడుతున్నారు.

మాట్లాడుతున్న దుర్గానాయుడు. పక్కన నారిమణి, కాపు వికాస నాయకులు

పామర్రు సీఐపై చర్యలకు డిమాండ్

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: చిరుశ్రీ మదర్ థెరెసా చారిటబుల్ ట్రస్టు ద్వారా జనసేన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తనపై పామర్రు సీఐ వి.శుభాకర్ కక్షపూరితంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని ట్రస్టు వ్యవస్థాపకుడు దుర్గానాయుడు ఆరోపించారు. మంగళవారం ఆయన విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 2023 సంవత్సరంలో సీఐ తనపై రేప్ కేసు పెట్టారని.. ఆ సమయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తనను కాపాడారని చెప్పారు. తన భార్యపైనా అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సేవా కార్యక్రమాల గురించి ప్రభుత్వం ట్రస్టుకు స్థలం కూడా కేటాయించిందని గుర్తు చేశారు. 18ఏళ్లుగా సేవలు అందిస్తున్న దుర్గానాయుడుపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కాపు వికాస సంఘం అధ్యక్షుడు అమ్మ శ్రీనివాస్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సీఐపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మద్దినేని నారిమణి, కాపు వికాస నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ సభల గోడపత్రిక ఆవిష్కరణ

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభల గోడపత్రికలను మంగళవారం మొవ్వలో ఆవిష్కరించారు. జిల్లా నేతలు ఒడుగు గంగాధర వరప్రసాద్, కొడాలి శ్రీనివాసరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, శీలం కాటయ్య, శీలం నారాయణరావు పాల్గొన్నారు.

రహదారి వెంట ఆక్రమణలు తొలగించండి

తోట్లవల్లూరు: మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో పీహెచ్‌సీకి వెళ్లే రహదారి వెంట ఆక్రమణలను తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టరు పీజీఆర్ ఎస్‌లో ఫిర్యాదు చేశామని మాజీ సర్పంచి నేని దశరథరామయ్య, గన్నే రవి కుమార్ తెలిపారు. ఆక్రమణల విషయమై కార్యదర్శి శ్రీనివాసరావు వివరణ కోరగా ఆక్రమణదారులకు గతంలో కార్యదర్శి రవి ఆధ్వర్యంలో మూడు నోటీసులు ఇచ్చామని, వారిలో ఒకరు కోర్టు స్టే కాపీ ఉందని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. వారి పత్రాలను న్యాయ సలహాకు పంపించామని, వారి నుంచి వివరాలు రాగానే తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

పీహెచ్‌సీకి వెళ్లే రహదారి

ఆధునిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు వినియోగించాలి

పామర్రు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అభివృద్ధి వైపు పయనించాలని అస్సెస్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ రోసి థామస్ అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన రోబోటిక్ సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఏఐ సాంకేతికత ఎగ్జిబిషన్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రధానోపాధ్యాయినులు సదాస్టియాన్, పుష్ప, నాగవెంకటసాయి, సజీత్ షేక్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: నందివాడ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం నందివాడలోని కే కన్వెన్షన్ హాల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కోశారు. బూరగడ్డ శ్రీకాంత్, చాట్లగడ్డ రవికుమార్, జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మంటసాల, న్యూస్‌టుడే: మంటసాలలో గిల్గాలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ బెంజిమెన్ ఆధ్వర్యంలో కేక్ కోసి విశ్వాసులకు పంపిణీ చేశారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. పాస్టర్లు కాపూరి దేవమణి దనరాజు, దైవప్రకాశ్, విశ్వాసులు పాల్గొన్నారు. కోడూరు, లంకపల్లి, శ్రీకాకుళం తదితర గ్రామాలలోని చర్చిలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వేడుకల్లో ఎమ్మెల్యే రాము, తదితరులు

వంతెనకు తాత్కాలిక మరమ్మతులు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని పాములపాడు గ్రామంలో దోసపాడు చానల్‌పై ఉన్న వంతెన ఇటీవల భారీ వాహనాలు వెళ్లడంతో కుప్పకూలిపోవడంతో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా స్పందించి తాత్కాలిక మరమ్మతుల కోసం ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయించారు. పనులను మంగళవారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పరిశీలించారు. త్వరలోనే వంతెన శాశ్వత నిర్మాణం కోసం రూ.5 కోట్లు ప్రభుత్వం విడుదల చేసే విధంగా చేస్తానని చెప్పారు. తేదేపా మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, తహసీల్దారు శ్రీనునాయక్, కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

స్వామి ఆదాయం రూ.8.45లక్షలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం మంగళవారం భక్తులతో కళకళలాడింది. 13వేల మంది భక్తులు స్వామిని కొలిచారు. వివిధ సేవల రూపేణా రూ.8.45లక్షల ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

ఆలయంలో భక్తులు

శ్రీకొండలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని ప్రసిద్ధ వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థాన హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 45 రోజులకు మొత్తం రూ.16.58 లక్షల నగదు, 920 మిల్లీగ్రాముల బంగారం, 125 గ్రాముల వెండి వచ్చినట్లు ఈవో కొండలరావు వెల్లడించారు. పర్యవేక్షణాధికారిణి అరుణ, ఆలయ ఛైర్మన్ ఈడే మోహన్, సభ్యులు తుమ్మ రాజ్యలక్ష్మి, నూతలపాటి లక్ష్మీపావని, ముంగం అంజనేయులు, పెన్నేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నాగాయలంకలో ప్రజాదర్బార్

నాగాయలంక, న్యూస్‌టుడే: ప్రజా దర్బార్ నాగాయలంక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కేఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు సమస్యలపై వినతులు అందజేయవచ్చని తెలిపారు.

శిథిల వంతెనపై తప్పని ప్రయాణం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

అవనిగడ్డ మండలంలోని మోదుమూడి వద్ద తూర్పు కాలువపై రాకపోకల కోసం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. రెయిలింగ్స్, వంతెన అడుగు భాగాన సిమెంటు పెచ్చులూడిపోయింది. ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. 90 దశకంలో నిర్మించిన ఈ వంతెనకు ఇప్పటి వరకు ఎటువంటి మరమ్మతులు చేయించలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మోదుమూడి, అశ్వారావుపాలెం గ్రామస్థులు ప్రతిరోజూ ఈ వంతెనపై ప్రయాణాలు సాగిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఇరు గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేయించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

వంతెన రెయిలింగ్ విరిగి ఇలా ఒరిగి..

షాదీఖానా నిర్మిస్తాం

గుడివాడలో ముస్లింల షాదీఖానా నిర్మాణంలో ఉన్న అడ్డంకులను తొలగించి వీలైంత త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఇటీవల ఈనాడులో ప్రచురితమైన కథనానికి స్పందించి స్థానిక నైజాంపేటలోని నిర్మాణాన్ని మంగళవారం మైనారిటీ నేతలతో కలిసి పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న అడ్డంకులను గూర్చి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను ఫోనులో అడిగి తెలుసుకున్నారు. 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన భవన నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి త్వరలో అమలు చేస్తామన్నారు. అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి అబ్దుల్ రబ్బానీ, మైనారిటీ నేతలు షేక్ ఇబ్రహీం, షేక్ జానీ, సయ్యద్ జబీన్, షేక్ మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.

– గుడివాడ, గుడివాడ (సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

మొక్కలను తొలగిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు

పశువైద్యశాల భవన నిర్మాణానికి ప్రతిపాదనలు

ఈనాడు కథనానికి స్పందన

అవనిగడ్డ మండలం వేకనూరులో 'పశువైద్యశాల భవన నిర్మాణం ఎండమావేనా?' అన్న శీర్షికన ఈనాడు ప్రచురించిన కథనానికి జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎన్‌సీహెచ్ నరసింహులు మంగళవారం స్పందించారు. గ్రామంలోని రైతు సేవాకేంద్రంలో ఒక గదిలో పశువైద్యశాల ఏర్పాటు చేసినది వాస్తవమేనని తెలిపారు. భవన నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని, నిధులు మంజూరైన తక్షణమే భవన పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

– అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

మోడల్ టెస్ట్ పేపర్లను అందజేస్తున్న వెంకట్రామయ్య

చినముత్తేవిలో..

విద్యార్థులకు టెస్ట్ పేపర్ల అందజేత

పెనమకూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: పెనమకూరు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ వారు తయారు చేసిన పదవ తరగతి న్యూ మోడల్ టెస్ట్ పేపర్లను మాజీ ఎంఈవో పామర్తి వెంకట్రామయ్య, ధనలక్ష్మి దంపతుల సౌజన్యంతో మంగళవారం 71 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎం నాగేశ్వరరావు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చినముత్తేవి(కూచిపూడి) : స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకి దేవనబోయిన శ్రీనివాసరావు, సుభాషిణి దంపతులు మంగళవారం యూటీఎఫ్ స్టడీమెటీరియల్ ఉచితంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు పామర్తి శ్రీనివాసరావు, యుటీఎఫ్ నాయకులు కనగాల బ్రహ్మం, పాగోలు రమేష్, మత్తి రత్నగిరి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార సంస్థల నికర ఆదాయం పెంపే లక్ష్యం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మత్స్యకార రైతు ఉత్పత్తిదారు సంస్థల నికర ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. నాగాయలంక మండలం సంగమేశ్వరానికి చెందిన మెరైన్ ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని బిక్షంకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ మంజూరుచేసిన రూ.2.54 లక్షల ఆర్థిక సహాయం చెక్‌ను ఆయన పంపిణీ చేశారు. కొక్కిలిగడ్డ నాగరాజు, మత్స్యశాఖ ఏడీ ప్రతిభ, ఎఫ్‌డీవో వానపల్లి సత్యనారాయణ, నాయుడు సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.


మత్స్యకార సొసైటీకి చెక్ అందిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ఇంటి పన్ను పేరులో మార్పులకు దరఖాస్తు చేసుకోండి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పురపాలక సంఘంలోని గృహ యజమానులు వారి ఇంటి పన్ను పేరులోగల మార్పులను, డోరు నెంబరులో ఉన్న తప్పులను సరిచేయడానికి సచివాలయాల పరిధిలో అవకాశం ఇవ్వడం జరిగిందని కమిషనర్ సింహాద్రి మనోహర్ తెలిపారు. గృహ యజమానులు దరఖాస్తు చేసుకోగానే పురపాలక రెవెన్యూ అధికారులు పరిశీలించి కమిషనర్ ఆమోదం పొందాక మార్పులు చేస్తారన్నారు. ఈ పన్ను మార్పునకు ఆస్తి విలువలో 1 శాతం పన్ను చెల్లించాలన్నారు. ఇకనుంచి పురపాలక సంఘంలో జరిగే ప్రతీ ఆస్తి లావాదేవీలో ఆటోమ్యుటేషన్ అనగా.. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఇంటి పన్ను పేరు మార్పు జరుగుతుందని ప్రజలు గుర్తించాలన్నారు.

చల్లపల్లిలో మద్యం దుకాణాల తనిఖీ

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలోని పలు మద్యం దుకాణాలను మంగళవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వరమ్మ తనిఖీ చేశారు. మద్యం దుకాణాల్లో రిజిస్టర్లను పరిశీలించి, బ్రాండ్ల రకాలు, వాటి కోడ్‌లను తనిఖీ చేశారు. సమయాలు పాటిస్తూ రికార్డుల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

ఓ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వరమ్మ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రహదారుల అభివృద్ధికి రూ.14.57 కోట్లు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో 35 కి.మీ.రహదారుల అభివృద్ధికి రూ.14.57 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. నాగాయలంక మండలం, సొర్లగొంది ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి బర్రంకుల రోడ్డు 4.5 కి.మీ.అభివృద్ధికి రూ.2.50 కోట్లు, కోడూరు మండలం ఉల్లిపాలెం నుంచి సాలెంపాలెం వయా వేణుగోపాలపురం రోడ్డు 7.8 కి.మీ. అభివృద్ధికి రూ.2.48 కోట్లు మంజూరయ్యాయన్నారు. కోడూరు నుంచి విశ్వనాథపల్లి వయా నరసింహపురం రోడ్డు 7.3 కి.మీ. అభివృద్ధికి రూ.3.80 కోట్లు, రామకృష్ణాపురం నుంచి పాత ఉపకాలి రోడ్డు 3.11 కి.మీ.అభివృద్ధికి రూ.1.71 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కాజ నుంచి ఘంటసాల వయా మల్లంపల్లి రోడ్డు 8.5 కి.మీ.అభివృద్ధికి రూ.1.98 కోట్లు, కొడాలి నుంచి శ్రీకాకుళం వయా గోగినేనిపాలెం రోడ్డు 3.8 కి.మీ. అభివృద్ధికి రూ.2.10 కోట్లు ఇచ్చినట్లు వివరించారు.

'స్వచ్ఛ చల్లపల్లి'కి రాజ్యసభ ఎంపీ నిధుల కేటాయింపు

చల్లపల్లి, న్యూస్‌టుడే: రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీ రచయిత కె.వి.విజయేంద్రప్రసాద్ స్వచ్ఛ సుందర చల్లపల్లికి తన రాజ్యసభ నిధుల ద్వారా సహకారం అందించినట్లు స్వచ్ఛచల్లపల్లి రథసారథి డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛ చల్లపల్లి గురించి తెలుసుకున్న ఆయన గతంలో తనవంతు సాయమందిస్తానని హామీ ఇవ్వగా, తన రాజ్యసభ నిధుల నుంచి రూ.50లక్షలు కేటాయించారన్నారు. వాటిలో రూ.19లక్షలు హిందూ శ్మశానవాటికలో రహదారి నిర్మాణానికి కేటాయించగా, ఈ పనులను మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పైడిపాముల స్వప్న, బొప్పన శ్రీనివాసరావు, వేముల శేషగిరిరావు పాల్గొన్నారు.

సీసీ రహదారి పనులు ప్రారంభిస్తున్న సర్పంచి కృష్ణకుమారి

చరవాణి వినియోగంపై విద్యార్థుల ప్రతిజ్ఞ

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: చరవాణి అధిక వినియోగం వలన కలిగే దుష్పరిణామాలను, నష్టాలను లక్ష్య స్కూలు కరస్పాండెంట్ వి.నాగరాజు వివరించారు. అనవసరంగా చరవాణి వినియోగించమని విద్యార్థులతో మంగళవారం ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ లక్ష్మీపతి పాల్గొన్నారు.

కూడలిలో రద్దీ నియంత్రణ చర్యలేవీ?

మంటాడ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: మంటాడ కూడలిలో ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా రద్దీ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ప్రజలు కోరుతున్నారు. మచిలీపట్నం-విజయవాడ ప్రధాన రహదారిలో ఉన్న మంటాడ కూడలి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో వివిధ వాహనాలు, ఆటోలతో అమితమైన రద్దీగా ఉంటోంది. కూడలిలో రోడ్డుకు ఇరుపక్కలా ఉన్న మార్జిన్లు దుకాణదారుల ఆక్రమణలతో కుచించుకుపోయాయి. ప్రయాణికులు రోడ్డుపైనే నిల్చోవలసివస్తోంది. అక్కడ రక్షక భటుడ్ని నియమించాలని జనం కోరుతున్నారు.

రూ.3లక్షలతో డ్రైనేజీ నిర్మాణం

బొడ్డపాడు(తోట్లవల్లూరు): మండలంలోని బొడ్డపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.3లక్షలు నిధులు రాగా మంగళవారం గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ పనులు ప్రారంభించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్బారావు, కార్యదర్శి రమాదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడువెంకటరత్నం పాల్గొన్నారు.

నాగాయలంక సర్పంచి, కార్యదర్శిలకు సత్కారం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: నాగాయలంక గ్రామ పంచాయతీ ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందడం అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సర్పంచి కైతేపల్లి అంకాలు, కార్యదర్శి పవన్‌కుమార్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా వారిని ఎమ్మెల్యే సత్కరించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తతో ఆదాయాన్ని సమకూర్చుకోవాలి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సేకరించిన తడిపొడి చెత్తతో పంచాయితీకి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని ఎంపీడీవో జె.విమాదేవి అన్నారు. మండలంలోని భూషణగుళ్ల గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు.

కరాటేలో ఏఎన్ఎం విద్యార్థుల ప్రతిభ

పామర్రు, న్యూస్‌టుడే: ఈనెల 7న గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన 23వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక ఏఎన్ఎం ఆంగ్లమాధ్యమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ అండర్-14 కరాటే బాలుర, బాలికల విభాగంలో డీవీ కార్తీక్, సీహెచ్ షణ్ముఖ్, టి.మణికంఠలు ప్రథమ స్థానం సాధించారన్నారు. మరికొందరు వివిధ విభాగాల్లో ప్రతిభ చాటారని తెలిపారు.

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

పామర్రు గ్రామీణం: అధిక ప్రమాదం ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధతో సేవలు అందించాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ యుగంధర్ సిబ్బందికి సూచించారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్(పీఎంఎస్ఎంఏ) రోజును పురస్కరించుకుని మండలంలోని నిమ్మకూరు పీహెచ్‌సీలో గర్భవతులకు అందిస్తున్న వైద్య సేవల్ని పరిశీలించారు. వైద్యులు డాక్టర్ కోట చరణ్‌తేజ్ పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ యుగంధర్

సచివాలయ ఉద్యోగులపై మండిపాటు

అవనిగడ్డగ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఏర్పడిన సచివాలయ వ్యవస్థ గాడి తప్పుతోందని అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేకాధికారి పెనుమూడి సాయిబాబు మండిపడ్డారు. అవనిగడ్డ మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశంలో సచివాలయం ఉద్యోగుల పనితీరుపై సాయిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన లేదన్నారు. పనితీరు మెరుగు పరచుకోవాలని సూచించారు. తహసీల్దారు కె.నాగ మల్లేశ్వరరావు, ఎంఈఓ-2 అన్నపరెడ్డి పిచ్చయ్య, ఉద్యానశాఖ అధికారి ఎన్.రమేష్, డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాయిబాబు

ఫిట్‌నెస్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే : 13ఏళ్లు దాటిన వాహనాలపై ఫిట్‌నెస్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని గుడివాడ ఆటోనగర్ లారీ ఓనర్ల సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సరుకు రవాణా వాహనాల యజమానులపై పెనుభారం పడుతుందన్నారు. కార్యక్రమంలో లారీ ఓనర్ల సంఘం కార్యదర్శి గోళ్ల శివ, రాయపురెడ్డి ప్రసాద్, ఆవుల రఘు, అడ్డాల నాని, సాయిన నాగరాజు, దిలీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లారీ ఓనర్ల సంఘం నేతలు

(c) eenadu

జగన్మాత సేవకు.. సర్వం సిద్ధం

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పూర్తి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు మంగళవారం తుది దశకు చేరుకున్నాయి. రెండు రోజుల్లో దీక్షల విరమణ ప్రారంభం కానుంది. సుమారు ఆరు లక్షల మంది దీక్షాధారులు ఈనెల 11 నుంచి 15 వరకు గిరి ప్రదక్షిణ చేస్తారని అంచనా. దుర్గమ్మకు ఇరుముడి సమర్పించిన అనంతరం మాల విరమణ చేస్తారు. ✦ మూడు చోట్ల హోమగుండాలను ఏర్పాటు చేశారు. సీతమ్మ వారి పాదాల సెంటరు సమీపంలోని ఘాట్ల వద్ద జల్లు స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ✦ కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి నుంచి క్యూలైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. గిరిప్రదక్షిణ మార్గంలో రోడ్లపై గోతులకు కార్పొరేషన్ సిబ్బంది తాత్కాలిక మరమ్మతు పనులు ముమ్మరం చేశారు. ✦ దేవస్థానం అధికారులు నూతన ప్రసాదాల పోటు, కౌంటర్ల ఏర్పాటు, అన్నప్రసాద తయారీ కేంద్రం వినియోగంలోకి తీసుకొచ్చారు. అర్జున వీధిలోని రేకుల షెడ్డులో తయారు చేసిన లడ్డు ప్రసాదాలను ఆరబెట్టిన తరువాత కౌంటర్లకు పంపేందుకు ఏర్పాట్లు చేశారు. ✦ సీతమ్మవారి పాదాల సెంటరు వద్ద తాత్కాలిక కేశఖండన శాల పనులు జరుగుతున్నాయి. ఇక్కడ ఘాట్ వద్ద స్నానం చేసి భక్తులు గిరిప్రదక్షిణ ప్రారంభిస్తారు. భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లను గిరిప్రదక్షిణ మార్గంలో ఏర్పాటు చేశారు. ✦ పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, సీపీ రాజశేఖరబాబు అధికారులకు పలు సూచనలు చేశారు.

మల్లికార్జున మండపం సమీపంలో ఏర్పాట్లు

✦ నగరానికి భవానీ దీక్షల విరమణ శోభను తీసుకొచ్చే స్వాగత ద్వారాలను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. ఈ విషయమై ఛైర్మన్ రాధాకృష్ణను సంప్రదించగా.. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో దసరా ఉత్సవాల తరహాలో విజయవంతం చేస్తారని తెలిపారు. ఉత్సవాలు ప్రారంభించే నాటికి స్వాగత ద్వారాలు కూడా ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

బాల గోపాలం.. భావి దీపాలం!

ఉత్సాహంగా బాలోత్సవం
వెల్లివిరిసిన చిన్నారుల సృజన

భళారే.. కళా వైభవం

ఉట్టిపడిన చిత్రరాజం

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

ప్రకృతికి ప్రణామం... మట్టి ప్రతిమల తయారీ..

చిట్టి గుండెలు సందడి చేసే సంబరమొచ్చింది.. చిన్నారుల్లో కళ, సృజన, నైపుణ్యాలు కనువిందు చేసే పండగొచ్చింది. శాస్త్రీయ నాట్య కళారూపాలు, హుషారెత్తించే జానపద నృత్య రీతులు ప్రదర్శించే వేడుక కొలువుదీరింది. వైవిధ్య కళారూపాలకు జవసత్వాలు తెచ్చే జాతర వెలుగులీనింది. దేశభక్తిని పసి మనసుల్లో పదిలం చేసే పర్వదినం వచ్చేసింది. మొత్తమ్మీద బడికెళ్లే బుడుగులను పిడుగులుగా చూపే బాలోత్సవం వచ్చేసింది. సిద్ధార్థ కళాశాలలో మంగళవారం మొదలైన ఈ సంబరం గురువారం వరకు కొనసాగనుంది. మొదటి రోజు కళలు, సృజన మేళవింపుగా సాగిన చిన్నారుల ప్రదర్శనలు ఔరా అనిపించాయి. మట్టిబొమ్మల తయారీ పోటీ ప్రకృతిని ప్రేమించాలనే ప్రేరణ కల్పించేలా సాగింది. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదాన్ని ప్రతిబింబించింది. రచన, వ్యక్తీకరణ సామర్థ్యం పెంచే వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో చిన్నారులు భళా అన్పించారు. లఘు నాటికల ప్రదర్శనల్లో చిన్నారులు హావభావాలతో కట్టి పడేశారు. దేశభక్తి, ఆధ్యాత్మిక గీతాలాపనలు, ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచే ప్రతిభ పఠనంతో వైవిధ్య పోటీలకు స్థానం కల్పించారు. దేశ చరిత్ర, వారసత్వ సంపదలు ప్రతిబింబించేలా విస్తృత వేషధారణలతో చేసిన ప్రదర్శన (ఫ్యాషన్ షో) కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈనాడు, అమరావతి
- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

మరిన్ని చిత్రాలు.. www.eenadu.net లో చూడవచ్చు

ఓటేయొచ్చు..

మీ ఇంటి సమీపంలోనే..!

ఉమ్మడి కృష్ణాలో కొత్తగా 202 పోలింగ్ కేంద్రాలు

ప్రజల్లో చైతన్యం పెరగడంతో గతం కంటే ఎక్కువగా ఓటేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి పోలింగ్ కేంద్రాల వద్ద బారులే బారులు. ఎక్కువ మంది ఓటర్లకు... తక్కువ పోలింగ్ కేంద్రాలు ఉండటమే.. కారణమని గుర్తించిన ఎన్నికల సంఘం వాటి సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తోంది. ఆ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

పోలింగ్ కేంద్రాలు

	పాతవి	కొత్తవి
తూర్పు	298	23
మధ్య (నగరం)	267	51
పశ్చిమ	253	01
మైలవరం	296	27
తిరువూరు	234	12
నందిగామ	222	12
జగ్గయ్యపేట	222	03

కేంద్రానికి 1,200 మందే..

గతంలో ఒక్కో కేంద్రానికి సుమారు 1,400 మంది ఓటర్లు ఉండగా.. ఆ సంఖ్యను ఇప్పుడు 1200లకు పరిమితం చేయనుంది. ఈమేరకు కృష్ణా జిల్లాలో 73, ఎన్టీఆర్‌లో 129 పోలింగ్ కేంద్రాలు అదనంగా ఏర్పాటు కానున్నాయి. కృష్ణాలో 1,769 ఉండగా.. ఆ సంఖ్య 1,842కు పెరగనుంది. ఎన్టీఆర్‌లో 1,792 ఉండగా 1,921కి పెరగనున్నాయి.

ఏ జిల్లాలో ఎంతమంది ఓటర్లు...

కృష్ణాలో ప్రస్తుతం 15,45,357 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 17,06,983 మంది ఓటర్లు ఉన్నారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతుండటంతో ఈ సంఖ్య మరింత పెరగనుంది.

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

న్యాయపీఠంపై స్నేహసౌరభం

జిల్లా న్యాయమూర్తిగా ఎంపికైన బండ్ల స్నేహ

ఘంటసాల, న్యూస్‌టుడే

"విద్య ద్వారా మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ చాటుతూ సమాజంలో గుర్తింపు పొందుతున్నారు. ఆ కోవకే చెందుతారు ఘంటసాల మండలం చిట్టూర్పునకు చెందిన సీనియర్ న్యాయవాది బండ్ల సాంబశివరావు-లక్ష్మీకాంతమ్మ దంపతుల కుమార్తె బండ్ల స్నేహ.." ఉన్నత విద్యను అభ్యసించి ఓ పక్క అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తూ మరోపక్క పోటీ పరీక్షలకు ఇంటి వద్ద సన్నద్ధమై అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. జిల్లా జడ్జిగా ఆమె ఎంపికై ఆదర్శంగా నిలిచారు. ఈమె.. ఘంటసాల ప్రముఖులు వేమూరి ప్రసాద్-ఎంపీపీ రజనీకుమారి కోడలు. స్నేహ, ఆమె భర్త నవీన్ న్యాయవాద వృత్తిలోనే ఉన్నారు. స్నేహ తండ్రి సాంబశివరావు వద్ద జూనియర్ లాయర్లుగా ఆరేళ్లు పనిచేశారు. స్నేహ ఐదేళ్లుగా బందరు కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ● **ఇంతింతై...** ఆమె విజయవాడలోని 'సంవిధ విద్యాపీఠ్' పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. ఇంటర్, డిగ్రీ కూడా విజయవాడలోనే అభ్యసించారు. చెన్నైలో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తిచేశారు. ● ఆపై 2014లో విజయవాడ సిద్ధార్థ లా కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ లా డిగ్రీలో కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో అత్యుత్తమ మార్కులు సాధించి బంగారు పతకం సాధించారు. ● 2017లో జూనియర్ సివిల్ జడ్జి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మౌఖిక పరీక్షలకు హాజరైనా ఎంపిక కాలేదు. ● అప్పటి నుంచి న్యాయమూర్తి కావాలనే ఆకాంక్షతో పోటీ పరీక్షలకు ఇంటి వద్దే శ్రమించారు. ● 2020లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా ఎంపికయ్యారు. ● ఇటీవల జిల్లా జడ్జీల రాత పరీక్షలు రాసి.. జిల్లా న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. ఆమెను ప్రముఖులు అభినందించారు. ● జిల్లా న్యాయమూర్తిగా... చట్టపరమైన అంశాలపై హుందాగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తిస్తానని స్నేహ 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

ఘంటసాలలో బండ్ల స్నేహకు సత్కారం

పల్లె ప్రగతికి.. రాచబాట!

ఉమ్మడి జిల్లాకు రూ.129.62 కోట్లు

ఈనాడు, అమరావతి

కూటమి సర్కారు పల్లె ప్రగతికి రాచబాట వేయనుంది. వైకాపా ఐదేళ్ల పాలనలో తట్టెడు మట్టి పోయక అధ్వానంగా తయారైన గ్రామీణ దారులకు పునరుత్తేజం తెచ్చేందుకు పచ్చజెండా ఊపింది. సాస్కీ పథకంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 80 రహదారులను అభివృద్ధి చేయనున్నారు. 240.5 కిలోమీటర్లకు రూ.129.62 కోట్ల నిధులు కేటాయిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రహదారుల జాబితా ప్రభుత్వ ఆమోదం రాగానే టెండర్ల ప్రక్రియ మొదలవుతుంది.

★ **బందరులోనే అధికం:** ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంత 11 నియోజకవర్గాలకు నిధులు కేటాయించారు. అత్యధికంగా బందరు నియోజకవర్గంలో 11 రహదారులు 29 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు రూ.19.27 కోట్లు కేటాయించారు. అత్యల్పంగా నందిగామలో 16 కిమీ మేర నాలుగు దారులు వేసేందుకు రూ.9.25 కోట్లు కేటాయించారు.

జిల్లా	పనులు	కి.మీ	రూ.కోట్లు
కృష్ణా	57	165.2	87.25
ఎన్టీఆర్	23	80.3	42.37

కేటాయింపుల వివరాలు ఇలా...

నియోజకవర్గం	పనులు	కి.మీ	రూ.కోట్లు
జగ్గయ్యపేట	6	23.000	11.47
మైలవరం	6	20.149	11.22
నందిగామ	4	16.259	9.25
తిరువూరు	7	18.042	10.43

ఎంపీ బాలశౌరి హర్షం

జిల్లాలో గ్రామీణ రహదారులను బాగుచేసేందుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు బందరు ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు తెలిపారు.

లయోలా.. సంబరాల హేల

విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల 72వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. ఫ్యాషన్ షో, డప్పు వాయిద్యాలు, వివిధ సంస్కృత అంశాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

బాలల సంరక్షణ కేంద్రాల్లో వైద్య శిబిరాలు

రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాల్లో తనిఖీ చేయడంతో పాటు, వైద్య శిబిరాలు నిర్వహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్, జేసీ ఎస్.ఇలక్కియా సంబంధిత అధికారులను ఆదేశించారు. జువైనల్ జస్టిస్ నిబంధనల మేరకు ఏర్పాటైన జిల్లా స్థాయి తనిఖీ కమిటీ సమావేశాన్ని మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఆధార్ లేని బాలలకు వాటిని కల్పించడం, చిన్నారులను పాఠశాలల్లో చేర్పించడం తదితరాలపై చర్చించారు. ఆయా సంరక్షణ కేంద్రాలకు తుది రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు జ్యోతి, మాధవి, రాఘవరావు, ఫ్రాన్సిస్ తంబి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our VIJAYAWADA Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT N	40	12,500	5,00,000
TT B	30	5,000	1,50,000
TT X	30	20,000	6,00,000

Please Contact Branch Manager Mr. K. KRISHNA MOHAN, for further details.
Mobile No. 80082-23481, Landline: 0866-2433270, 2432870

స్మార్ట్ కార్డులు ఇంకా తీసుకోలేదా?

మిగిలిపోయిన 40 వేల కార్డులు

చిట్టినగర్, న్యూస్‌టుడే

✧ ఎన్టీఆర్ జిల్లా కార్డులు: 5,87,046
✧ పంపిణీ చేసినవి: 5,46,716
✧ పంపిణీ చేయాల్సినవి: 40,330

రేషన్ పంపిణీలో అక్రమాల కట్టడికి కూటమి ప్రభుత్వం మూడు నెలల క్రితం స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలుత సచివాలయాల ద్వారా ప్రజలకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసినా, అనంతరం వాటిని చౌకధరల దుకాణదారులు అందిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా చాలా మంది స్మార్ట్ కార్డులు తీసుకోలేదు. మిగిలిపోయిన కార్డులన్నీ త్వరలోనే ప్రభుత్వానికి సరెండర్ చేయనున్నారు. కార్డులపై సెల్‌ఫోన్ నంబర్లు లేకపోవడం, ప్రస్తుతం కార్డులో ఉన్న చిరునామాల్లో వారు లేకపోవడంతో లబ్ధిదారులను గుర్తించడం కష్టమవుతోంది.

పాత వాటితోనూ అందడంతో.. వైకాపా హయాంలో ఇచ్చిన రేషన్‌కార్డు నంబరు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ కార్డు నంబరు ఒక్కటే. పాతకార్డు నంబరు, ఆధార్ కార్డు నంబరుతో ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతంలో బియ్యం, పంచదార తీసుకుంటున్నారు. అందుకే స్మార్ట్ కార్డు తీసుకోవడంలో అశ్రద్ధ వహిస్తున్నారనే అభిప్రాయం వినిపిస్తోంది.

డీలర్ల వద్ద అందుబాటులో ఉంచాం

- పాపారావు, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి

లబ్ధిదారులు ఎక్కడ ఉన్నప్పటికీ రేషన్ కార్డులో ఉన్న చిరునామాకు వచ్చి ఆయా ప్రాంతంలోని డీలరు వద్ద స్మార్ట్ కార్డు తీసుకోవాలి. కార్డుల పంపిణీలో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంది. వీలైనంత వరకు మిగిలిన కార్డులను పూర్తిస్థాయిలో అందజేసేలా కసరత్తు చేస్తున్నాం.

తొలి బడి.. తడబడి!

★ తుది దశలో ఆగిన అంగన్వాడీ భవనాలు

"మేమండీ.. అసంపూర్తిగా మిగిలిన అంగన్వాడీ కేంద్రాలం. బడికెళ్లేలా చిన్నారులను తీర్చిదిద్దే తొలి బడులం.. బుడుగులకు బువ్వపెట్టి పోషకాహారం అందించే పోషక ఆలయాలం.. ఇంత ప్రాధాన్యం ఉన్న మమ్మల్ని చివరి దాకా తీసుకొచ్చి ఇలా అనాథల్లా వదిలేస్తారా.. కాస్త మా వైపు చూడరూ.. కాసింత నిధులిస్తే మెరుగులద్దుకుంటాం.. దశాబ్దాలు సేవలందిస్తాం. ప్రస్తుతం చెల్లిస్తున్న అద్దె భారాన్నీ తగ్గిస్తాం.."

ఇదీ... ఏ.కొండూరు మండలం రామచంద్రపురం.. వాటర్‌ట్యాంకు బజార్‌లో అసంపూర్తి అంగన్వాడీ కేంద్రం. 2018-19లో నిర్మాణం చేపట్టగా.. అప్పుడే దాదాపు కొలిక్కి వచ్చింది. కిటికీలు, తలుపులు, ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ చేస్తే సమకూరుతుంది. ఏడేళ్లలో ఈ చిన్న పనులనూ చేయలేదు. ఇదే ఊళ్లో బీసీ కాలనీలో ఒక, కోమటికుంటలో మరో భవనం దుస్థితీ ఇంతే.

ప్రభుత్వం	భవనాల మంజూరు	మొదలు కానివి	అసంపూర్తి	పూర్తి
2014-19 (తెదేపా)	113	54	40	18
2019-24(వైకాపా)	83	00	82	01

కాస్త ఖర్చు పెడితే చాలు..

తెదేపా, వైకాపా పాలనలో 196 అంగన్‌వాడీ భవనాలు మంజూరవగా... కేవలం 19 భవనాలే కట్టారు. ★ 122 భవనాలు అసంపూర్తిగానే ఉన్నాయి. దాదాపు 70 శాతం భవనాలకు శ్లాబ్, గోడలు కట్టేశారు. తలుపులు, కిటికీలు, ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ వంటి తుది దశ పనులే ఉన్నాయి. ★ ఒక్కో భవనానికి రూ.2-5 లక్షలు వెచ్చిస్తే చాలు. ★ ప్రస్తుతం ఇరుకు, రేకుల షెడ్లలో మగ్గుతున్న చిన్నారులు గాలి పీల్చుకుంటున్నారు. ★ 2014-19 మధ్యలో కట్టిన భవనాలను వైకాపా గాలికొదిలేసింది. ★ వైకాపా ఏలుబడిలో చేపట్టినవీ... గత పాలనలో కొలిక్కి రాని వాటిని.. చక్కదిద్దే బాధ్యత కూటమి సర్కారు తీసుకోవాలి. ★ భవనాల పూర్తికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం.. మంజూరవగానే పనులు చేపడతామని ఐసీడీఎస్ పీడీ రుక్సానా తెలిపారు.

- ఈనాడు, అమరావతి

తుది దశలో..

కంచికచర్లలో వైకాపా ప్రభుత్వ పాలనలో చేపట్టిన అంగన్వాడీ భవనం తుది దశ వరకూ వచ్చి ఆగింది. ఇదే ఆవరణలో మరో భవనమూ ఇలానే నిలిచింది. తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్, ప్లాస్టింగ్ చేస్తే భవనం సిద్ధమవుతుంది. అవేవీ చేయకుండా గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసింది. ఈ ప్రభుత్వమూ కొలిక్కి తేలేదు.

డీఈవోగా చంద్రకళ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా డీఈవోగా ఉన్న యు.వి.సుబ్బారావును కృష్ణా జిల్లాకు డీఈవోగా బదిలీ చేశారు. ఈ స్థానంలో గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ కళాశాల ప్రిన్సిపల్, పల్నాడు డీఈవో ఎల్.చంద్రకళ బదిలీపై రానున్నారు. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రకళకు కృష్ణా జిల్లా అంగలూరు డైట్ కళాశాల ప్రిన్సిపల్‌గా, ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెథసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ సాయి నిఖిల్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ పెదపాటి శ్రీనివాస్, తండ్రి : శ్రీ పెదపాటి సత్యనారాయణ, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీమతి పెదపాటి శిరీష, భర్త: శ్రీ పెదపాటి శ్రీనివాస్, డోర్ నెం. 8-3-24, పాలవారి వీధి, గాంధీ నగర్, కాకినాడ - 533004. వేరొక చిరునామా: శ్రీ రామ్మూర్తి సుకృతి, ఆర్.ఎస్.నెం.123/1, గుణదల, విజయవాడ-520010, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. హామీదారులు: 1. శ్రీ పెదపాటి శ్రీనివాస్, తండ్రి : శ్రీ పెదపాటి సత్యనారాయణ, డోర్ నెం.9-5-3, సాయి సదన్, పాలవారి వీధి, గాంధీ నగర్, కాకినాడ - 533004, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీమతి పెదపాటి శిరీష, భర్త : శ్రీ పెదపాటి శ్రీనివాస్, డోర్ నెం.9-5-3, సాయి సదన్, పాలవారి వీధి, గాంధీ నగర్, కాకినాడ - 533004, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3. శ్రీమతి సూరి అంజలి, భర్త : శ్రీ సూరి యల్లయ్య, విల్లా నెం.11, శ్రీ రామ్మూర్తి సుకృతి, ఆర్.ఎస్.నెం.123/1, గుణదల, విజయవాడ - 520010, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 4. శ్రీమతి వేమినేని శ్రీలక్ష్మి, భర్త : శ్రీ కుర్రా శ్రీనివాసన్ కిషోర్, తండ్రి : శ్రీ వేమినేని శ్రీ రామ్మూర్తి, విల్లా నెం.11, శ్రీ రామ్మూర్తి సుకృతి, ఆర్.ఎస్.నెం.123/1, గుణదల, విజయవాడ - 520010, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు డిమాండ్ నోటీసు తేది.08-04-2025 ప్రకారం తేది.07-04-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,59,09,875/- (అక్షరాల మూడు కోట్ల యాభై తొమ్మిది లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.08.04.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతి స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై తేది: 29-12-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఒరిజినల్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ తేది.19.02.2019 నాటి డాక్యుమెంట్ నెం.2044/2019, రిజిస్టర్డు రెక్టిఫికేషన్ డీడ్ తేది.26.04.2019 నాటి డాక్యుమెంట్ నెం.3463/2019 ప్రకారం 1. మెస్సర్స్ సాయి నిఖిల్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ పెదపాటి శ్రీనివాస్, తండ్రి : సత్యనారాయణ, 2. శ్రీమతి సూరి అంజలి, భర్త : యల్లయ్య, 3. శ్రీమతి వేమినేని శ్రీలక్ష్మి, భర్త : శ్రీ కుర్రా శ్రీనివాసన్ కిషోర్ గార్లచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఫ్లాట్ నెం.16: విజయవాడ, గుణదల సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధి, విజయవాడ సిటీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గుణదల, ఆర్.ఎస్.నెం.123/1 లోని 193.88 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా భూమి విస్తీర్ణంతో, 2700 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, ప్రతిపాదిత క్రింది, మొదటి, రెండవ అంతస్తులతో కూడిన "ఎస్ఆర్ఎమ్ సుకృతి" (ట్రిపులెక్స్ విల్లా (అసంపూరిత) యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : 30 అ॥ల రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం, పడమర : 30 అ॥ల రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నెం.17.

రిజర్వు ధర : రూ.1,47,00,000/- ధరావత్తు : రూ.14,70,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేదీ : 29-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:10-12-2025 నుండి 28-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 09-12-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచాలి

మాట్లాడుతున్న మంత్రి అనిత, పక్కన ఛైర్మన్ రాధాకృష్ణ, సీపీ రాజశేఖరబాబు, కమిషనర్ ధ్యానచంద్ర, ఈవో శీనానాయక్, ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచేలా ఉండాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అధికారులను దిశానిర్దేశం చేశారు. భవానీ దీక్షల విరమణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా మంత్రి అనిత ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులతో సమావేశం అయ్యారు. సీసీ కెమెరాలతో క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది ఏవిధంగా పర్యవేక్షిస్తున్నారో సీపీ రాజశేఖరబాబు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా గిరిప్రదక్షిణ మార్గం, మెట్లు, క్యూలైన్లలో ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. దసరా వేడుకల నిర్వహించిన విధంగా భవానీ దీక్షల విరమణ కూడా విజయవంతానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అనంతరం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను మంత్రి అనిత దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో దర్శనం చేయించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డీసీపీ షిరీన్ బేగం, ఏడీసీపీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూపాయల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 158, 169 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

భక్తుల భద్రతకు ప్రాధాన్యం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది దీక్షాధారులు తరలి వచ్చే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రతా ఏర్పాట్లు చేస్తామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు. ఈనెల 11 నుంచి 15 వరకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహించే భవానీదీక్షల విరమణ ఏర్పాట్లను ఈవో శీనానాయక్, డీసీపీ షిరీన్ బేగంలతో కలిసి సీపీ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ముఖ్యమైన పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదాల కౌంటర్ల వద్ద, గిరి ప్రదక్షిణ మార్గంలో తొక్కిసలాటకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలకు తావు లేకుండా అధికారుల సూచనలను వాహన చోదకులు పాటించాలని సూచించారు. మోడల్ గెస్ట్ హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి క్షేత్రస్థాయి పరిస్థితిని సీసీ కెమెరాల్లో వీక్షించడంతో పాటు సమస్యలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీలు దుర్గారావు, పవన్‌కుమార్, రామచంద్రరావు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
O.S.No. 207 of 2022

Between:
Sunkireddy Madhu Latha
Rep. by her General Power of Attorney Holder, S. Pandu Ranga Reddy ...Plaintiff
And
P. Chitta Reddy and others ...Defendants
To,
1. PenumalaVidyadhar, S/o. Chowdary, Aged about 38 years, Occ: Employee, R/o: 17-04-61/2, David Street, Near New Maseed, Pezzonipet, Vijayawada, Andhrapradesh. **(Defendant No.19)**
...**Defendant No.19**

Please take notice that, Plaintiff filed the above suit for Declaration of title, recovery of possession against P.Chitta Reddy and 73 others, directing them (Defendants) to deliver the physical possession of suit schedule "B" property to the plaintiff by demolishing the structures raised in the same and also for declaration to declare the registered sale deeds all at S.R.O. Quthubullapur in respect of Flats in **"Silver Heights Apartments"** situated at Sy No.238 of Mallampet Village, Dundigal Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District, Telangana state as null and void and not binding on the plaintiff and direct the concerned S.R.O to record the same. And you are the above mentioned Defendant No.19 and are required to appearance personally or through Advocate/ Advocates on 24-12-2025 at 10:30 A.M. in the above O.S No. 207 of 2022 before the Hon'ble Additional Senior Judge, M.M. District at Medchal failing which the matter will be decided on merits.

//By order of the court//
K.NAGA PRASAD. Advocate & Associates,
O/o: Plot No.7 N/P, H. No. 11-11-189, Road No.2, Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad-102.
Cell No. **9866750710**

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, అలాస్కా కాంప్లెక్స్, డోర్ నెం. 40-9-54, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్, కళా నగర్, పటమట, బెంజ్ సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 520010. ఫోన్: 0866-2474781, 2481731, 7625079119
Email: Vijayawada@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**, యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.36,69,343/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల నలభై మూడు రుపాయిలు మాత్రమే)** మరియు పూర్తి చెల్లింపుపరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు **శ్రీమతి జానకి రామా కంభంపాటి (దరఖాస్తుదారు)** మరియు **శ్రీ రామాంజనేయులు కంభంపాటి (సహ దరఖాస్తుదారు)**, వారిని కోరుతూ **దీ. 03-10-2025** తేదిన డిమాండ్ నోటిసు జారీచేశారు.

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.09-12-2025**న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకున్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా బకాయి **రూ.36,69,343/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల నలభై మూడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు:
కృష్ణా జిల్లా, నున్న సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధి, విజయవాడ రూరల్ మండలం, పాతపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.యస్ నెం.237/2ఎలో మొత్తం 254.0 చ॥గ॥ లేదా 212 చ॥మీ॥ల స్థలం మరియు నిర్మించబడుతున ఆర్‌సిసి రూఫ్డ్ జి+1 బిల్డింగ్‌తో కలిపి ఈ దిగువ హద్దులలో : **తూర్పు** : 12 అడుగుల వెడల్పు జాయింట్ దారి, **పడమర**: పూనూరు హైమావతి గారి ఆస్తి, **ఉత్తరం** : సున్నాల వెంకయ్య గారి ఆస్తి, **దక్షిణం** : ఇనకల లక్ష్మి గారి ఆస్తి

తేది : 09-12-2025 సం/- అధీకృత అధికారి
స్థలము : విజయవాడ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు, విజయవాడ నందు
E.P.No: 91/2024 in D.R.No: 395/2018

Between:
M/s. మార్గదర్శి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అడయార్ బ్రాంచ్, చెన్నై- 600 020. ... **డిక్రీ హోల్డర్**
Vs
M/s. ఎస్.ఎం.ఎస్. కంప్యూటర్ హౌస్ మరియు ఇతరులు ...**Judgement Debtor's**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా.. సదరు పైన తెలిపిన ఇ.పి.లో డిహెచ్ఆర్ M/s. మార్గదర్శి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అడయార్ బ్రాంచ్, చెన్నై- 600 020 వారు Judgement Debtors అయిన JDR No's. 2 & 3 నుండి రావాల్సిన బాకీ బాపతు రూ.41,17,131/-లు (ఇ.పి. వేసిన తేదీ నుండి వడ్డీ మరియు కోర్టు ఖర్చులు లెక్కించవలయును) రాబట్టుట కొరకు JDR No. 2 అయిన పబ్బిరెడ్డి శ్రీనివాసరావు గారి యొక్క సంపూర్ణ హక్కు భుక్తములలో ఉన్నటువంటి దిగువ తెలిపిన షెడ్యూల్ స్థిరాస్తి విజయవాడలో ఉన్న గవర్నర్‌పేట గోపాలరెడ్డి రోడ్డు నందు డోర్.నెం. 27-23-171/1 లో ఉన్న షాప్‌ను మరియు Jdr.No.3 అయిన ధూళిపాళ్ల శేషగిరిరావు గారి యొక్క సంపూర్ణ హక్కు భుక్తములలో ఉన్నటువంటి దిగువ తెలిపిన షెడ్యూల్ స్థిరాస్తి విజయవాడలో ఉన్న "వినాయక విహార్" నందు Flat No TF-2 తేదీ 29-12-2025 ఉదయం 10.30 ని॥ లగాయతు సదరు పైన తెలిపిన కోర్టువారి సమక్షంలో ఈ దిగువ తెలిపిన ఆస్తిని వేలం వేయబడును. కావున కొనుగోలు చేయదలచిన. వారు వేలంలో పాట పాడుకొనవచ్చును మిగతా వివరాలకు పై కోర్టు వారి నజరతు వద్ద గానీ లేదా డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది వద్ద గానీ పొందగలరు.

వేలం వేయు షెడ్యూల్ స్థిరాస్తి వివరములు

Item No.1(Jdr.No.2): The property of Jdr.2 for an extent of 60 Sq. Yards. But as per the amendment basing on the EC and sale papers the property is an extent of 66 Sq. yards. The Amina in his endorsement he mentioned that extent of the property as mentioned in the petition and sale papers by the petitioner and there is no measurements of the property taken by the Amina. Hence the extent of property ie., 66 Sq. Yards attached by the Amina earlier that was rectifying the extent from 60 Sq. Yards to 66 Sq. yards. Hence this court proceeded in the settlement of terms. The following terms are settled for sale an extent of 66 Sq. yards Krishna District, Vijayawada District, Registrar Office, under Vijayawada West Sub Registrar Office, Vijayawada Municipal Corporation Area, Vijayawada Town, Governorpet, Gopala Reddy Road, Municipal Ward No.27, Revenue Ward No.10, Block No.5, Survey No.206, Assessment No. 20303, Old Door No. 27-23-60, New Door No. 27-23-171/1, Measuring an extent of 66 Sq. yards or 55.184 Sq. mts and builtup ground floor 594 Sq. feet and First floor 594 Sq. feet total 1188 Sq. feet and **bounded on the: East:** Paparaju Hanumand Rao Land Joint Wall, **West:** Paparaju Krishnamurthy Land Joint Wall, **South:** Paparaju Sri Ramachandra Murthy Land Wall, **North:** Gopala Reddy Road (Municipal Road) Counsel for Dhr., filed E.C. from 01-05-1996 to 10-11-2025.

DHR Value : Rs **20,00,000/-**, **Ameena Value:** Rs **60,00,000/-**
Present Market Value: Rs.**80,78,400/-**

Item No.2 (Jdr.No.3): Schedule A: Krishna District, Previously Vijayawada Sub-Registrar Office, presently Vijayawada West Sub- Registrar Office, Vijayawada Presently Patamata, Sub- Registration District from 01-05-1995 onwards, S.S M., Public School Road, Sri Venkateswara Swamy Temple side road, West village, Survey No.64/6 and Re survey No.64/7, Block No.671. Municipal Ward No.32-C, measuring an extent of 1,023 Sq. yards or 855.26Sq. mts and 1/22 undivided share of 46.5 Sq.yards or 38.88 Sq.mts and **bounded on: East:** Municipal Corporation Road, **West:** Changandi Patti Koteswara Rao and Samy Leti Nariah Land, **South:** Nalluri Nagendra Babu and Shaik Janni Land, **North:** Municipal Corporation Road.

Schedule B: Flat known as Vinayaka Vihar Apartment, old door number 67-1-1, New Door No.67-1-36/2, bearing Flat No.2, 3rd floor, Sri Venkateswara Swamy Temple side Road, Vijayawada, with plinth area 775 S.Ft., including common area 70 Sq. feet and car parking 50 Sq. ft., Old Assessment No.32630, New Assessment No.261153 and steps, lift, Sanitary and electrical fittings including and bounded on the **East:** Flat No.4 and 3rd Floor, **West:** Open to sky, **South:** Steps and Corridor, **North:** Open to sky.

DHR Value : Rs **10,00,000/-**, **Ameena Value:** Rs **34,11,100/-**
Present Market Value : Rs **40,00,000/-**, **Proclaim for sale on: 29.12.2025.**

(కోర్టు వారి అనుమతితో)
Sunkara Rajendra Prasad, Kalathoti Kranthi Kumar, Advocates
(డి.హెచ్.ఆర్ తరఫు న్యాయవాదులు)
D.No:33-14-2A, Kadiyala Vari Street, Seetharamapuram,
Vijayawada- 520 002. Cell No's: 98481 27375, 94922 69849, 80085 38750.

ఆలోచింపజేసేలా... ఆకట్టుకునేలా

వినూత్నంగా ఫ్యాషన్ షో

పుష్పగుచ్ఛాల వస్త్రాలు ధరించిన బాలిక

చిన్నారి నృత్యం

కాగిత పూలతో..

మయూరంలా..

చిరుధాన్యాలతో..



జిరాఫీ వేషధారణలో..

ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు అనగానే వివిధ రకాల ఆధునిక వస్త్రాలు ధరించి పోటీలో పాల్గొంటారు. కానీ విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన అమరావతి బాలోత్సవంలో మాత్రం.. విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శనలు చేసి ఆహూతులను, న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. జాతీయ చిహ్నాలు, నెమలి, కలువపువ్వులు, రాజ ముద్ర అయిన మూడు సింహాలను ధరించి ఓ విద్యార్థిని దేశభక్తి చాటుకుంది. యూనిఫాం లక్షణాల వేషధారణలో ధరించి వీరత్వాన్ని చాటుకుంది. వివిధ రకాల చిరుధాన్యాలతో వస్త్రం ధరించి ఓ విద్యార్థి ఆకట్టుకున్నారు. ఆకుపచ్చని రంగుల కాగితాలను ధరించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఓ చిన్నారి సూచించింది. వివిధ శుభ కార్యాలకు ఇచ్చే పువ్వులతో వస్త్రం ధరించి ప్రదర్శించింది ఓ బాలిక. శ్రీకృష్ణుడు, ఝాన్సీలక్ష్మి, అన్నమాచార్య, జిరాఫీ ఇలా వివిధ రకాల ప్రదర్శనలిచ్చి ఆకట్టుకున్నారు.
- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

కాంతారా..

రాణి రుద్రమదేవి..

బాలల పండగ.. తాతయ్యకు కనుల పండగ

నృత్య ప్రదర్శనలు తిలకిస్తున్న బీమవరపు సుబ్బారెడ్డి

పిల్లల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కని వేదిక బాలోత్సవం. ఇది నిజంగానే పిల్లలకే కాదు.. వృద్ధులకూ పండగే. విజయవాడ మొగల్రాజపురం పీబీ సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలకు చెందిన 18 మండలాల నుంచి 200కు పైగా పాఠశాలల్లో ఉన్న 12 వేలమందికి పైగా చిన్నారుల ఆటపాటలు, ప్రతిభ, చిత్రలేఖనంలో సృజన చాటేందుకు బాలోత్సవ్ నిర్వహిస్తున్నారు. డిసెంబరు 9, 10, 11 మూడు రోజులు నిర్వహించే బాలోత్సవంలో చిన్నారుల ప్రదర్శనలు ఆటలు, పాటలు చూసి ఆనందించాలని కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు నుంచి బీమవరపు సుబ్బారెడ్డి వచ్చారు. 88 ఏళ్ల వయసులో కూడా ఆయన వ్యవసాయం చేస్తున్నారు. 6వ తరగతి వరకు చదివారు. అయినా దాదాపు 3 వేలకు పైగా పుస్తకాలు చదివానని.. రైతు సమస్యలు, సైన్స్ సంబంధించి ఎక్కువ పుస్తకాలు చదువుతానని, ఇంట్లో 1300కు పైగా పుస్తకాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఉంగుటూరులో నిర్మిస్తున్న మానుకొండ సూర్యావతి స్మారక భవనానికి వీటిని, తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వాలని అనుకుంటున్నానని చెప్పారు. చిన్నారుల మధ్యలో మూడు రోజులు గడపడం ఆనందాన్ని అందిస్తుందని భావోద్వేగంతో తెలిపారు. - ఈనాడు, అమరావతి

పారిశ్రామికాభివృద్ధి.. ఉపాధి అవకాశాలే లక్ష్యం

మాట్లాడుతున్న పొట్లూరి భాస్కరరావు, పక్కన రాజశేఖర్, సుబ్బారావు తదితరులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు అన్నారు. విజయవాడ ఎంజీరోడ్డులోని కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 14 వరకు ఏపీ ఛాంబర్స్ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని ఎస్.ఎస్.కన్వెన్షన్‌లో బిజినెస్ ఎక్స్‌పో- 2025 నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రంగాలకు చెందిన 160 స్టాళ్లను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. కేవలం వ్యాపారాత్మక ప్రదర్శనే కాకుండా ఆరు కీలక రంగాల్లో సదస్సులు నిర్వహిస్తూ, ఇందులో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిపుణులను ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్రంలో తయారీ రంగం వృద్ధికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంఖ్యను పెంచేందుకు సమగ్రమైన విధానాల అమలుపై సదస్సులో చర్చ ఉంటుందని పేర్కొన్నారు. 2024- 2029 కాలానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 4.0, ఎంఎస్ఎంఈ వ్యవస్థాపక అభివృద్ధి పాలసీ 4.0పై ఔత్సాహికుల్లో మరింత అవగాహన కలిగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ఉపాధ్యక్షుడు బి.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రావూరి సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి గుర్జీత్ సింగ్ సాహ్ని, మహిళా విభాగం ఛైర్‌పర్సన్ డాక్టర్ మమత రాయపాటి, రాధిక, డి.అపర్ణ, కె.లక్ష్మీనారాయణ, ఎ.సత్యనారాయణ, బి.ఫణిచంద్ర, సుమ అట్లూరి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న ఏపీ వికాస అమరావతి మహాసభ

కమిషనర్ ధ్యానచంద్రకు మొక్క అందజేస్తున్న బొప్పరాజు, పక్కన పలిశెట్టి, నాగేశ్వరరావు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఏపీ వికాస అమరావతి రాష్ట్ర మహాసభను 2026, ఫిబ్రవరి 5న విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో నిర్వహించనున్నారు. ఈమేరకు అనుమతి కోరుతూ.. వీఎంసీ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్రను ఏపీ వికాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు మంగళవారం విన్నవించారు. మున్సిపల్ ఉద్యోగుల అవసరాల కోసం ప్రావిడెంట్ ఫండ్ రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని, ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, బదిలీలను కౌన్సెలింగ్ విధానంలో నిర్వహించి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ సహాధ్యక్షుడు శివరామప్రసాద్, ఉపాధ్యక్షుడు కృష్ణచైతన్యరావు, వీఎంసీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సురేంద్రబాబు, ఉపాధ్యక్షులు మూర్తి, బి.సీత, టి.అరుణ, ఎస్.కరుణ, ట్రెజరర్ ఆరోగ్య, అసోసియేషన్ నాయకులు డి.వెంకటేశ్వర్లు, సాయి, పారిశుద్ధ్య సేవల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

14న జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఎన్నిక

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 14వ తేదీ ఆదివారం నగరంలోని రెవెన్యూ భవన్‌లో జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారి బి.పుల్లయ్య తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రక్రియ ప్రారంభమవుతుంది. పోటీ అనివార్యమైతే సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజున ఫలితాల ప్రకటన, ప్రమాణ స్వీకారం ఉంటాయని ఆయన వివరించారు.

గుండెలు పిండే వేదన..!

గంటల వ్యవధిలోనే దంపతుల మృత్యువాత

అజయ్ కుమార్, నాగలక్ష్మి (పాత చిత్రం)

అనాథలుగా మిగిలిన చిన్నారులు

విజయవాడ (అజిత్‌సింగ్‌నగర్), న్యూస్‌టుడే : భర్త చనిపోయిన గంటల వ్యవధిలోనే.. భార్య మృత్యువాత పడిన ఘటన విజయవాడలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల మేరకు.. దోనేపూడి అజయ్ కుమార్ (40), నాగలక్ష్మి (35) దంపతులు విజయవాడ, వాంబే కాలనీలోని ఏ-బ్లాక్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి 9వ తరగతి చదువుతున్న సంపత్ కుమార్, ఆరో తరగతి చదువుతున్న శంకర్ అనే పిల్లలు ఉన్నారు. భర్త క్యాటరింగ్ పనులు, వంట మేస్త్రిగాను పని చేస్తుంటారు. నాగలక్ష్మి పెరాలసిస్‌తో బాధపడుతూ ఇంటి వద్దే ఉంటున్నారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో తనకు ఛాతిలో నొప్పి ఉందని భార్యకు చెప్పారు. వెంటనే 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ యజమాని మృత్యువాత పడడంతో భార్య ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. విషాదంలో మునిగిపోయారు. సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు. శ్మశాన వాటిక నుంచి బంధువులు సాయంత్రం 5.30 గంటల సమయంలో ఇంటికి వచ్చేలోపు నాగలక్ష్మి విగత జీవిగా కనిపించారు. 108 వాహనానికి సమాచారం ఇవ్వగా.. సిబ్బంది వచ్చి పరిశీలించారు. తీవ్ర దుఃఖం.. బీపీ స్థాయిలు పడిపోవడంతో.. గుండెపోటు వచ్చి ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. గంటల వ్యవధిలో భార్యభర్తలు గుండెపోటుతో మృతిచెందడంతో వాంబే కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి. బంధువులు శోకసంద్రంలో మునిగారు. ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగలడం.. స్థానికులను కలచివేసింది. దిక్కుతోచని స్థితిలో ఉన్న చిన్నారుల ఆర్తనాదాలు కంటతడి పెట్టించింది. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ప్రజలు, బంధువులు వేడుకుంటున్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు.

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

పటమట, న్యూస్‌టుడే : పెళ్లి చేసుకుంటానని మభ్యపెట్టి 16 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ విజయవాడ పోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవానీ మంగళవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కాలనీకి చెందిన ఓ బాలిక (16) ఇంటి వద్దే ఉండేది. ఈ క్రమంలో మారుతీనగర్‌కు చెందిన మెడేపల్లి సాయికుమార్ ఆమెను పెళ్లి చేసుకుంటానని మభ్య పెట్టాడు. 2021 జూలై 23న బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుణదల సమీపంలోని ఓ హోటల్ రూమ్‌కు తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక నీరసంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ప్రశ్నించగా జరిగిన విషయం తెలిపింది. దీంతో వారు మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో సాయిపై నేరం రుజువు కావడంతో పోక్సో చట్ట ప్రకారం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం రాజేశ్వరరావు వాదించారు.

ఓపెన్ డ్రెయిన్‌లో పడి యువకుడి మృతి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ఓపెన్ డ్రెయిన్‌లో పడి ఓ యువకుడు మృతి చెందినట్లు సూర్యారావుపేట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. శిఖామణి సెంటర్‌కు చెందిన దర్శినపు రమేష్ (34) గత 5 సంవత్సరాలుగా ఫిట్స్, లివర్ సమస్యతో బాధపడుతున్నారు. సోమవారం రాత్రి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మంగళవారం సూర్యారావుపేట గోపాలరెడ్డిలోని బస్టాపు వెనుక ఓపెన్‌డ్రెయిన్‌లో రమేష్ మృతదేహం ఉందని లాజర్ అనే వ్యక్తి గుర్తించారు. ఈ విషయాన్ని మృతుడి సోదరుడు రాజేష్‌కు సమాచారం అందించారు. ఆయన హుటాహుటీన వచ్చి.. సోదరుడిని గుర్తించి, సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు అనుమానాస్పదమృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంజయ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ 11కు వాయిదా

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖ, సీఐడీలో పనిచేసిన సమయంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు వచ్చింది. తదుపరి విచారణ నిమిత్తం ఈనెల 11వ తేదీకి వాయిదా వేశారు. ఇదే కేసులో నిందితుడు కొండలరావు (ఏ4) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను బుధవారానికి కోర్టు వాయిదా వేసింది.

మద్యం కేసులో అనిల్ చోఖ్రా, చాణక్య..

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితులు అనిల్ చోఖ్రా, చాణక్యలు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. సిట్‌ను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను న్యాయాధికారి ఈనెల 11కు వాయిదా వేశారు. ★ తమకు జైలులో అదనపు వసతుల కల్పనకు అనుమతించాలని అనిల్ చోఖ్రా, వెంకటేష్ నాయుడు వేసిన పిటిషన్లపై మంగళవారం కోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణ కోసం గురువారానికి వాయిదా వేశారు. ★ సిట్ అధికారులు సీజ్ చేసిన తమ కారును విడుదల చేయాలని ఇస్పాత్ సంస్థ వేసిన పిటిషన్‌పై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. తీర్పును ఈనెల 16న వెల్లడించనున్నట్లు న్యాయాధికారి వెల్లడించారు. ★ తన బెయిల్ ఆంక్షలను సడలించాలని బాలాజీ గోవిందప్ప దాఖలు చేసిన పిటిషన్‌పై సిట్ కౌంటర్ వేసేందుకు 11కి వాయిదా పడింది.

నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితులకు కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. మంగళవారంతో నిందితులకు రిమాండ్ గడువు ముగియనున్న నేపథ్యంలో విజయవాడ, నెల్లూరు కారాగారాల నుంచి వర్చువల్ విధానంలో న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. అద్దేపల్లి జనార్దనరావు, జగన్మోహన్‌రావు, వైకాపా నేత జోగి రమేష్, రాము సహా మొత్తం 18 మంది నిందితులకు ఈనెల 18 వరకు రిమాండ్‌ను న్యాయాధికారి పొడిగించారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
In As is Where is Condition 2017 Model Hyundai Creta Crdi Sx Car Reg No: AP 16DX 2277. Sundaram Finance Ltd, VJA. ✆ 94409 09725, 0866 -2471171.

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

PEOPLE CARE
OLD AGE HOME
గాయిత్రి గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

REAL ESTATE
FLAT FOR SALE
2450 Sft. 3 BHK Each Floor single flat, P&T Colony, Phase 3, Patamata High School backside, VJA. ✆ 76888 86666, 94948 31631

PLOT FOR SALE
ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ॥ 21500/- Hyma Prasad ✆99596 45468

LEASE
ఏలూరు GNT రోడ్ పవరుపేట స్టేషన్‌రోడ్ ఈస్ట్‌ఫేస్ G+1 2200 SFT బిల్డింగ్ ఏకంగా, విడిగా గానీ లీజుకు ఇవ్వబడును. ✆ 98484 88055.

TO LET
COMMERCIAL
పటమట బందరురోడ్డు ఫేస్ గోల్డెన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోరునందు 11x26 కా.గల షాపు ఆఫీసులకు/ షాపులకు అద్దెకు. ✆ 98669 75877, 93962 03890
విజయవాడ రైల్వేస్టేషన్‌కి అతి దగ్గరలో పూర్ణానందంపేట, పింగళిస్వామి వీధిలో గోడౌన్ అద్దెకు కలదు. 14వేలు అద్దె. 4 నెలలు అడ్వాన్స్ ✆ 98669 11041

JOBS
విజయవాడ, ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ లీడర్స్‌కి స్వాగతం. మంచి కమీషన్ & శాలరీ ఇవ్వబడును. ఫోన్: 91335 74455.
విజయవాడ ఆటో నగర్ లోని ప్రముఖ టైర్ల షాప్ నందు కంప్యూటర్ నాలెడ్జి గల Tally అకౌంటెంట్ (Male) కావలెను. వ:35సం "లోపు. 96423 85343.
Sr.Sales Officer Required for Oxyrich Water Bottles Krishna Dist, Guntur. 2-5 yrs of Beverage / FMCG ✆ 99632 44411.
ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులకు పేషంట్స్‌కు, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.
ప్రముఖ సుజన ఏజెన్సీ నందు పని చేయుటకు గూడ్స్‌ఆటో ఆటో డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. గిరిస్ట్రీట్ S.N పురం, VJA. ✆ 98483 61888.

విజన్ ఆటోమొబైల్స్ అపె ఆటోషోరూము NTR జిల్లా విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5 సం॥ అనుభవము ఉన్న * 1.సేల్స్‌మేనేజరు - 5 *2. సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్-18 *3.సేల్స్ టీంలీడర్స్-10 *4. అకౌంటెంట్లు-1 టాలీ అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం॥ అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను. *5.సేల్స్ రిసెప్షనిస్ట్- 5 *6.సర్వీసు మేనేజరు (డిప్లమో/ITI)-2 *7.సర్వీసు సూపర్‌వైజర్లు-5 (డిప్లమో/ITI) పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును. సం/- మొబైల్/ వాట్సప్‌నెం: 77999 09050/ 77999 09066
డెలివరీ బాయ్స్, ఆఫీస్ బాయ్స్/ గర్ల్స్ & ఆటో డ్రైవర్ కావలెను. ITI కాలేజ దగ్గర, రమేష్ హస్పిటల్ రోడ్, విజయవాడ. ✆ 92466 33459.
విజయగౌతమ ల్యాండ్ ప్రోపర్టీస్ (రియల్ ఎస్టేట్) గాంధీనగర్ ఆఫీసు నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు ఇంటర్ చదివిన లేడీ కావలెను. ✆ 98492 21955.
గవర్నర్‌పేట రామమందిరం రోడ్‌లో నవభారత్ A/M నందు పనిచేయుటకు టాలీలో అనుభవంకల అకౌంటెంట్ కావలెను. ✆ 94403 42389/ 80081 23141
నూతనముగా ప్రారంభించిన ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్ స్టేట్, సెంట్రల్ ఎంప్లాయీస్, బ్యాంకర్స్ ఆడిటర్స్ కావలెను. ✆ 99120 24720

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : అవినీతి లేని భవిష్యత్తు కోసం విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని రెడ్డిగూడెం ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాగులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ సమాఖ్య ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి, ప్రకాష్, సుబ్బారెడ్డి, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన దుస్తుల పంపిణీ

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండలంలోని కొండపర్వ(హెచ్.వి.వి) మండల పరిషత్ పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు గుంటూరు జిల్లా విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు వేమూరి ఆనందజ్యోతి నూతన దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం టి.యాకోబ్, ఉపాధ్యాయులు కె. నరసింహారావు, డి.బాలు, పి.సుధారాణి పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుక

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు, గంపలగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో మంగళవారం ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు వై.రామకృష్ణ, బి.ప్రభాకరావు, పి.శ్రీనివాసరావు, జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో కేకు కోస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం

★ మూలపాడు క్యాటిల్ పాస్‌వేకు ఇరువైపుల చెత్త చెదారంతో దుర్వాసన వస్తోందని స్థానికులు సమస్యను 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్‌కు తెలిపారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులతో సమస్యను పరిష్కరించారు.
సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

★ తిరువూరు 1వ వార్డులోని మురుగు కాలువల్లో మట్టి, చెత్త పేరుకున్నాయని స్థానికుడు శ్రీధర్‌బాబు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన శానిటరీ అధికారి పారిశుద్ధ్య కార్మికులను పంపించి కాలువలను శుభ్రం చేయించారు. ★ తిరువూరు 5వ వార్డులోని డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకున్నాయని, దీంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని స్థానికుడు దిలీప్ 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రెయిన్లను శుభ్రం చేయించారు. ★ తిరువూరు 2వ వార్డులోని డ్రెయిన్లలో మురుగు పేరుకుందని, దీనికి తోడు దోమలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికుడు మస్తాన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ పారిశుద్ధ్య కార్మికులను పంపి దోమల మందు పిచికారీ చేయించారు. – న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

★ నరసాపురం గ్రామంలోని ప్రధాన రహదారిపై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని గ్రామస్థులు పంచాయతీ అధికారులకు తెలిపారు. ఈవో జి.స్వాతి స్పందించి యంత్రం సహాయంతో గోతులను సరి చేయించి పూడ్చించి సమస్య పరిష్కరించారు. – విస్సన్నపేట

★ జి.కొండూరు- గొల్లగూడెం వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న విద్యుత్తు నియంత్రిక తక్కువ ఎత్తులో ఉందని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. దీనిపై విద్యుత్తు శాఖ సహాయక ఇంజినీర్ షఫీ స్పందించారు. లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, సిబ్బందితో నియంత్రికను వేరే స్థలంలోకి మార్చి ఎత్తు పెంచడంతో సమస్య పరిష్కారమైంది. – న్యూస్‌టుడే, జి.కొండూరు

నిబంధనలకు తూట్లు.. కొనుగోలుదారులకు పాట్లు

జి.కొండూరు, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంది. ఇదే అదనుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మధ్యవర్తులు ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్నారు. గతేడాది మండలంలో 15 వెంచర్లు ఉండగా ప్రస్తుతం 40కి పైగా పెరిగాయి. వీటిలో ఏ ఒక్క లేఅవుట్‌కు సీఆర్‌డీఏ అనుమతులు లేవని స్థానికులు వాపోతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి లేఅవుట్లు ఏర్పాటు చేసి అమాయకులను మోసం చేసి అందిన కాడికి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఒక వెంచర్‌కు ప్లాన్ మార్చి ఒకే ప్లాటును ఇద్దరికి విక్రయించడం, అగ్రిమెంటుతోనే వేరొకరికి అమ్మి నగదు తీసుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు.

జి.కొండూరు శివారులో వివాదంలో నిలిచిన వెంచరు

అగ్రిమెంట్లతోనే సరి..

రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల నుంచి భూమి కొనుగోలు చేసి అడ్డదారుల్లో వాటిని వ్యవసాయేతర భూమిగా మార్చి గజాల్లో రాళ్లు పాతేసి అమ్ముకోవడం ఒక మార్గం. ఇది కాక రైతు నుంచి అగ్రిమెంటు చేసుకున్న భూమిని లాభం చూసుకుని తాను రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఎక్కువ మొత్తానికి వేరొకరికి విక్రయించి లాభం పొందుతున్నారు. అసలైతే ముందుగా అగ్రిమెంటు చేసుకున్న వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకుని, వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయాలి కానీ అగ్రిమెంటు చేసుకున్న వ్యక్తి ఆ పని చేయకుండా నేరుగా కొనుగోలుదారుకు రిజిస్ట్రేషన్ చేయడంతో ప్రభుత్వాదాయానికి గండి పడుతోంది.

రెండు సార్లు రిజిస్ట్రేషన్ చేస్తూ..

వెంచర్ నిర్మాణం చేపట్టిన తర్వాత అభివృద్ధి నోచుకోక పోవడంతో దాని ప్లాన్ మార్చి మరో సారి అమ్మకం చేపట్టడంతో కొనుగోలుదారులు నష్టపోతున్నారు. గతంలో పంచాయతీ అనుమతితో ప్లాట్లను నిర్మించిన చోట విక్రయించిన అనంతరం ఏళ్ల తరబడి ఆ ప్రదేశం అభివృద్ధి నోచుకోక పోవడంతో మరలా ప్లాన్ మార్చి వెంచర్ నిర్మాణం చేపట్టి ఒకే ప్లాటును ఇరువురికి అమ్మి మోసానికి పాల్పడుతున్నారు. దీంతో ఒక ప్లాటును కొనుగోలు చేసిన ఇరువురు వ్యక్తులు కోర్టులు, స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సీఆర్‌డీఏ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో కొనుగోలుదారులు నష్టపోతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

రెండు రిజిస్ట్రేషన్లు చేసిన ఫిర్యాదులు తమ దృష్టికి రాలేదు. అలా వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమ వెంచర్ల విషయం గురించి సీఆర్‌డీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. తక్షణమే చర్యలు చేపడతామని కోరతాం.
– చాట్ల వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్

పారిశుద్ధ్యం మెరుగుపరచండి

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి షాబుఖారీ దర్గాకు వెళ్లే రహదారి, దర్గా పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు, ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నంను కోరారు. ఈ నెల 29 నుంచి ప్రారంభంకానున్న దర్గా ఉరుసు నేపథ్యంలో దర్గా, మసీదు ప్రాంగణాలను చిట్టిబాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులను గమనించారు. శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏఈ మౌర్యకి తెలిపారు. దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు, పురపాలిక అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అదనపు ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

జి.కొండూరు, న్యూస్‌టుడే : జి.కొండూరు పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎస్సై- 2గా ఆర్.గిరిజామణి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్సై కె.సతీష్ కుమార్ విధులు నిర్వహిస్తుండగా ఆమె అదనపు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

గిరిజామణి

దివ్యాంగులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంద్రధనస్సు పేరుతో ఏడు వరాలను ప్రకటించారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సేవా సంస్థలు వివిధ కార్యక్రమాలను ఇబ్రహీంపట్నంలో మంగళవారం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శారీరకంగా, మానసికంగా పరిమితులు ఎదుర్కొంటున్న దివ్యాంగుల ప్రతిభ, పట్టుదల, నిబద్ధత అసాధారణంగా ఉంటుందని చెప్పారు. వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అన్నారు. అందుకే ప్రభుత్వం ఏడు రకాల ప్రోత్సాహకాలను వీరికి ప్రకటించిందన్నారు. అనంతరం కేకు కోసి వారికి పంపిణీ చేశారు. వికలాంగ పోరాట సమితి, ది అక్షర వికలాంగుల సేవా సంఘ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి అభినందనీయం

గంపలగూడెం, న్యూస్‌టుడే : ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి పెట్టుబడులు తెచ్చేందుకు, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కొత్త కంపెనీలు ఏర్పాటుకు చేస్తున్న కృషి అభినందనీయమని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. అలాగే ప్రధాని మోదీ చేపట్టిన వికసిత్ భారత్- 2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు తెలుగు రాష్ట్రాలు, ప్రజలు కీలకంగా ఉంటారన్నారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో మంగళవారం జరిగిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'లో కొలికపూడి పాల్గొన్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్కతో మాట్లాడారు.

భట్టివిక్రమార్కతో తిరువూరు శాసనసభ్యుడు శ్రీనివాసరావు

సమన్వయంతో మండలాభివృద్ధికి చర్యలు

జి.కొండూరు, న్యూస్‌టుడే : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో మండలాభివృద్ధికి పాటు పడుదామని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల నిమిత్తం రూ.32 లక్షలు మండల పరిషత్ నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అనంతరం మండలంలో పూర్తి అయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పి.నవ్యశ్రీ, ఎంపీడీవో బీవీ.రామకృష్ణ నాయక్, తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న లక్ష్మీతిరుపతమ్మ, పక్కన అధికారులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ నాయక్

సదస్సులో మాట్లాడుతున్న హనుమంతరావు

పాడి పశువుల పెంపకంపై అవగాహన

గొల్లపూడి, న్యూస్‌టుడే : పాడి పశువుల పెంపకంపై రైతులు అవగాహన పెంచుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు ఎం.హనుమంతరావు పేర్కొన్నారు. కొత్తూరు తాడేపల్లిలో లాభసాటి పాడి పశువుల పెంపకంపై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజయవాడ డివిజన్ డీడీ కె.చంద్రశేఖర్, ఏడీలు సునంద, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టేస్తున్నారు... తరలిస్తున్నారు

గ్రామాల్లో కనుమరుగవుతున్న పచ్చదనం

విస్సన్నపేట, న్యూస్‌టుడే

పచ్చని చెట్లను కొందరు నిలువునా నరుకుతున్నారు. టన్నుల కొద్దీ కలపను లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విస్సన్నపేట- సత్తుపల్లి రోడ్డులో ఏళ్ల తరబడి ప్రజలకు నీడనిస్తున్న భారీ వృక్షాలను లాభాపేక్షతో కొంతమంది గుత్తేదారులు, మిల్లర్లు కొట్టేశారు. వాల్టా చట్టాలను తుంగలో తొక్కి పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. యథేచ్ఛగా చెట్లను కూల్చి లారీల్లో విస్సన్నపేట, చాట్రాయి మండలాల నుంచి సుదూర ప్రాంతాలకు, సరిహద్దు రాష్ట్రాలకు తరలిస్తున్నారని, దీంతో రహదారులపై గుంతలు పడి అధ్వానంగా మారుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ రోడ్ల వెంబడి ప్రయాణించాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణాన్ని కాపాడే చెట్లను కాపాడాలని, చట్టాలను ఉల్లంఘిస్తూ వీటిని నరికే వారిపై చర్యలు తీసుకోవాలని పౌరులు కోరుతున్నారు.

విస్సన్నపేట- సత్తుపల్లి రోడ్డు వెంట కలప దుంగలు

బాధ్యులపై చర్యలు తీసుకోండి

మానవాళి నేడు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య భూమి మీద పచ్చదనం తగ్గిపోవడం. పచ్చని చెట్లను నరకడంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతినడంతో పాటు ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకోవాల్సి వస్తోంది. అనధికారికంగా చెట్లు నరుకుతున్న అక్రమదారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.
– బోట్ల శివ సత్యనారాయణ, సామాజికవేత్త

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బస్తా కాటా వేస్తున్న మురళీ, వెంకటేశ్వర్లు తదితరులు

జి.కొండూరు: రైతులు దళారుల మోసానికి గురికాకుండా కూటమి ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెవుటూరు పీఏసీఎస్ అధ్యక్షుడు మురళీ కోరారు. మంగళవారం చెవుటూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, సూరిబాబు, వీఆర్వో కృపారావు, రైతులు పాల్గొన్నారు.

నిబంధనలు సడలించాలని వినతి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : ధాన్యం తేమశాతం నిబంధనలను సడలించి, మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమందరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరు మంగళవారం మూలపాడు, కొటికలపూడి గ్రామాల్లో పర్యటించి ధాన్యం విక్రయాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మూలపాడులో ధాన్యం పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

బంగారం దుకాణాల్లో తనిఖీలు

మైలవరం: స్థానిక నూజివీడు రోడ్డులోని పలు బంగారం విక్రయ దుకాణాల్లో సెంట్రల్ జీఎస్టీ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. పన్నుల చెల్లింపులు, లావాదేవీలకు సంబంధించి పలు దుకాణాలపై ఫిర్యాదుల నేపథ్యంలో సూపరింటెండెంట్ స్థాయి అధికారుల బృందం రెండు దుకాణాల్లో పరిశీలించారు. వారి లావాదేవీలు, జీఎస్టీ చెల్లింపులపై ప్రశ్నించి, పలు రికార్డులను వారితో పాటు తీసుకెళ్లారు. గుర్తించిన లోపాలకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని, గుంటూరులోని తమ కార్యాలయానికి రావాలని సూచించినట్లు తెలిసింది.

రబీ పంటల్లో సస్యరక్షణ చర్యలు అవసరం

మాట్లాడుతున్న ఏడీఏ మోనీష

మైలవరం, న్యూస్‌టుడే : రబీలో సాగు చేస్తున్న మొక్కజొన్న, వరి పంటల్లో సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ పి.మోనీష సూచించారు. మంగళవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మొక్కజొన్నలో వచ్చే కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను తెలిపారు. స్థానిక ఏడీఏ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అందని రైతులకు త్వరలోనే ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఏవో సంధ్యారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకట నారాయణ, రైతులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పంట వ్యర్థాలను పొలంలో తగలపెట్టరాదని మండల ఏవో డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం నరుకుళ్లపాడు, రాఘవాపురం గ్రామ సచివాలయాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొలంలో వ్యర్థాలను కలియ దున్నడం వల్ల ఎరువుగా ఉపయోగ పడుతుందని చెప్పారు. రైతులు రబీలో ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో అన్నసంతర్పణ ప్రారంభం

గొల్లపూడి: గొల్లపూడిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మాలధారణ చేసిన భక్తులకు అన్నసంతర్పణ చేయడం అభినందనీయమని ఆధ్యాత్మికవేత్త వేముల హజరత్తయ్య గుప్తా పేర్కొన్నారు. గొల్లపూడిలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్నసంతర్పణను హజరత్తయ్య గుప్తా దంపతులు మంగళవారం ప్రారంభించారు. ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, నాయకులు రామకృష్ణ, సత్యప్రసాద్, రమేష్, దిలీప్ పాల్గొన్నారు.

క్రీడల్లో ఎల్బీఆర్‌సీఈ విద్యార్థులకు పతకాలు

మైలవరం, న్యూస్‌టుడే : కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాలతో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, సత్తా చాటి పతకాలు సాధించారు. విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో జరిగిన పోటీల్లో పురుషుల విభాగంలో వాలీబాల్, షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం, 100 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. అప్పారావు తెలిపారు. స్త్రీల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, కబడ్డీ, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం పొందారని వివరించారు. ఈ మేరకు ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన మంగళవారం అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ అప్పారావు

ముగిసిన ఆటల పోటీలు

త్రోబాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు

విస్సన్నపేట: నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండ్రోజులుగా జరుగుతున్న మండల స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు మంగళవారం ముగిశాయి. త్వరలో డివిజన్ స్థాయి క్రీడలను ఇదే పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఎంఈవో- 1, 2లు శంకరరావు, సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎం.రమేష్, హెచ్.ఎం. శోభాలత తెలిపారు.

ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించండి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : డీఎస్సీ- 2025 ఉపాధ్యాయులకు జీతాలు త్వరగా చెల్లించాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ యూటీఎఫ్ నాయకులు మంగళవారం రెడ్డిగూడెం మండల ఎంఈవో-1, 2 పీవీ.నరసింహారావు, పి.రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. నాగలక్ష్మి, ప్రకాష్, శ్రీనివాసరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నరసింహారావు, రమేష్ బాబులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పారిశుద్ధ్య కార్మికులకు భరోసా ఇవ్వాలి

కొండపల్లి, న్యూస్‌టుడే : పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటరత్నంకు మంగళవారం వినతిపత్రం అందించారు. సీఐటీయూ నాయకుడు మహేష్ మాట్లాడుతూ పురపాలికలో 12 మంది కార్మికులు రిటైర్ అవ్వగా, ముగ్గురు మరణించారని తెలిపారు. వీరి స్థానంలో ఆయా కుటుంబ సభ్యులకు పని కల్పించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లు చేయాలన్నారు. నవీన్, అప్పారావు, దేవుళ్లు, నాగు, నాని, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటరత్నంకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

ఆర్లపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని ఆర్లపాడు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో టి.సరస్వతి మంగళవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, దస్త్రాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇంటింటా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. గ్రామంలో మురుగు, వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న సరస్వతి

విత్తన, విద్యుత్తు బిల్లులతో రైతాంగానికి అన్యాయం

మైలవరం, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విత్తన, విద్యుత్తు బిల్లులతో రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మంగళవారం మండలంలోని పాత చంద్రగూడెంలో ఆయా బిల్లుల ప్రతులను దహనం చేశారు. కొత్త బిల్లులతో కార్పొరేట్, ప్రైవేటు వారికే అనుకూలమన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్‌లోన్ సెంటర్-II (RACPC II)`21017, డోర్ నెం. 54-15-1/బి
యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వరనగర్, విజయవాడ-52008.

స్వాధీనతా ప్రకటన
RULE - 8(1) మరియు (2) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఇట్టం-2002 , (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-II (RACPC - II) - 21017, డోర్ నెం. 54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వరనగర్, విజయవాడ-520008 యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము తేది. 28-08-2025 నాటికి బకాయి మొత్తం రూ॥ 23,71,061.00 (అక్షరములా ఇరవై మూడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) చెల్లించవలసిన వడ్డీ + ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీత : 1) శ్రీమతి మద్దూరు శైలజ, భర్త : శ్రీ మద్దూరు రాజశేఖర్ రెడ్డి (2) శ్రీ మద్దూరు రాజశేఖర్ రెడ్డి, తండ్రి : శ్రీ వెంకటరామిరెడ్డి, క్వా నెం. యఫ్-7, విటిపియస్ ఇబ్రహీంపట్నం-521456, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు డోర్ నెం. 23-16, ఫ్లాట్ నెం.8, గోల్డ్ బ్లాక్, నాల్గవ (చివరి) అంతస్తు, సాయి నివాస్ రెసిడెన్సీ, గొల్లపూడి-521225, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు డి.నెం. 18-3-28, 1వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-520003, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ A/c. No.62280924893 – Home Loan.వీరిని కోరుతూ ది. 04-09-2025 వ తేదీన డిమాండ్ నోటీసు జారీచేయటమైనది మరియు తేది. 14-09-2025న పత్రికా ప్రకటన జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "8"తో చదువుకోవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని ఈ రోజున దిగువ సంతకందారు ది.04-12-2025న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదు, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఛార్జీకి అనగా తేది. 28-08-2025 నాటికి బకాయి మొత్తం రూ॥ 23,71,061.00 (అక్షరములా ఇరవై మూడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) చెల్లించవలసిన వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీత/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత / హామీదారు మరియు హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్ (8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా పెట్టిన గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు :
కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామం, గొల్లపూడి గ్రామ పంచాయితీ పరిధి, సర్వే నెం. 188/1, డోర్ నెం. 23-16 లోని సాయి నివాస్ రెసిడెన్సీ, తాడంకి వెంచర్స్, గోల్డ్ బ్లాక్, 4వ అంతస్తు (చివరిది), ఫ్లాట్ నెం.8, మొత్తం విస్తీర్ణం 5600 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 40 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి రూఫ్డ్ భవనము 1) శ్రీ మద్దూరు రాజశేఖర్ రెడ్డి, తండ్రి : వెంకట రామిరెడ్డి, 2) శ్రీమతి మద్దూరు శైలజ, భర్త : రాజశేఖర్‌రెడ్డి గార్లకు చెందిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2541/2013, తేది. 04-05-2013, ఇబ్రహీంపట్నం యస్ఆర్ఓ. అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు : యస్ సాంబశివరావు మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం : రోడ్డు, పడమర : ఆర్ రామాయమ్మ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం : పంట కాలువ. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఉమ్మడి వరండా, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
ఈ హద్దుల మధ్య గల ఫ్లాట్ యొక్క ప్లింత్ ఏరియా 1020 చ॥అడుగులు, కామన్ ఏరియా 170 చ॥అడుగులు, కారు పార్కింగ్ 100 చ॥ అడుగులతోపాటు అన్ని ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, ఉమ్మడి హక్కులు, ఉమ్మడి సౌకర్యాలు, మెట్లు, లిఫ్ట్, వాటర్, డ్రైనేజి అన్ని హక్కులతో.

స్థలం : విజయవాడ
తేది. : 04-12-2025
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్‌లోన్ సెంటర్-II (RACPC II)`21017, డోర్ నెం. 54-15-1/బి
యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వరనగర్, విజయవాడ-52008.

స్వాధీనతా ప్రకటన
RULE - 8(1) మరియు (2) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఇట్టం-2002 , (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-II (RACPC - II) - 21017, డోర్ నెం. 54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వరనగర్, విజయవాడ-520008 యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము తేది. 22-08-2025 నాటికి బకాయి మొత్తం రూ॥ 50,30,265.00 (అక్షరములా యాభై లక్షల ముప్పై వేల రెండు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించవలసిన వడ్డీ + ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీత : 1) శ్రీ మద్దా నాగరాజు, తండ్రి : శ్రీ మద్దా ఇశ్రాయేల్, 2) శ్రీమతి మద్దా విజయ, భర్త : శ్రీ మద్దా నాగరాజు,హెచ్.నెం. 21-52, క్రిస్టియన్ వీధి, ధర్మపురం అగ్రహారం, పాత చర్చి దగ్గర రోడ్, ఆకివీడు-534235, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు హెచ్ నెం. 21-60/3, క్రిస్టియన్ వీధి, ధర్మపురం అగ్రహారం, పాత చర్చి దగ్గర రోడ్, ఆకివీడు-534 235, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు ఫ్లాట్ నెం. 507-ఎ, బ్లాక్ ఎ, సాయి దుర్గా ఎన్‌క్లేవ్, సమీప డోర్ నెం. 4-134/2, గొల్లపూడి గ్రామ పంచాయితీ, యన్‌టిఆర్ జిల్లా-521225. A/c. No.37877847547- Home Loan, 37884562255 – Suraksha Loan వీరిని కోరుతూ ది. 22-08-2025 వ తేదీన డిమాండ్ నోటీసు జారీచేయటమైనది మరియు తేది. 14-09-2025న పత్రికా ప్రకటన జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "8"తో చదువుకోవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని ఈ రోజున దిగువ సంతకందారు ది.04-12-2025న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదు, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఛార్జీకి అనగా తేది. 22-08-2025 నాటికి బకాయి మొత్తం రూ॥ 50,30,265.00 (అక్షరములా యాభై లక్షల ముప్పై వేల రెండు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించవలసిన వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీత/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత / హామీదారు మరియు హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్ (8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా పెట్టిన గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు :
షెడ్యూల్-ఎ : ఐటమ్ నెం. 1 : యన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డోర్ నెం. 4-134/2, ఆర్‌యస్ నెం. 558 లోని 4506.53 చ॥గ॥ల విస్తీర్ణం యొక్క హద్దులు : తూర్పు : ఐటమ్ నెం. 2 యొక్క ఆస్తి మరియు రావూరి హరిప్రసాద్ మరియు ఇతరులు, దక్షిణం : వడ్లమూడి వెంకయ్య యొక్క ఆస్తి, పడమర : పంచాయితీకి గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తి, ఉత్తరం : దేవినేని కోటేశ్వరరావు యొక్క ఆస్తి.
ఐటమ్ నెం. 2 : యన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డోర్ నెం. 4-134/2, ఆర్‌యస్ నెం. 559/2ఎ లోని 192.05 చ॥గ॥ల విస్తీర్ణం యొక్క హద్దులు : తూర్పు : 33 అడుగుల వెడల్పు గల రోడ్డు-33.9 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం. 11 యొక్క ఆస్తి-50.6 అడుగులు, పడమర : ఐటమ్ నెం.1 యొక్క ఆస్తి-33.9 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.9 యొక్క ఆస్తి-52.2 అడుగులు.
ఐటమ్ నెం.1 మరియు 2 యొక్క మొత్తం విస్తీర్ణం 4506.53+192.5 = 4699.04 చ॥గ॥లు యొక్క అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు ఉమ్మడి భాగము 40 చ॥గ॥ల స్థలం.
షెడ్యూలు-బి : షెడ్యూల్ ఎ లోని 4699.04 చ॥గ॥లు లేక 3929 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన సాయి దుర్గా ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం. 507, ఎ-బ్లాక్, 4వ అంతస్తు, ప్లింత్ ఏరియా 944 చ॥అడుగులు కామన్ ఏరియా 236 చ॥అడుగులు మరియు కారు పార్కింగ్ మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా 150 చ॥అడుగులతో పాటు అన్ని హక్కులు. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఉమ్మడి వరండా, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

స్థలం : విజయవాడ
తేది. : 04-12-2025
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

ఉత్సాహంగా క్రీడోత్సవం

క్రీడాకారులతో కృష్ణపవన్ యూత్

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సోమవారం ప్రారంభమైన 14వ వార్షిక క్రీడోత్సవాలు రెండో రోజు ఉత్సాహంగా సాగాయి. కృష్ణపవన్ యూత్ ప్రతినిధులు క్రీడోత్సవాలను పర్యవేక్షిస్తూ క్రీడాకారులను ఉత్సాహపరుస్తారు. బుధవారం ఫైనల్స్ జరుగనున్నాయి.

మిక్ కళాశాల, రతన్ టాటా ఇన్నొవేషన్ ఒప్పందం

పత్రాలు మార్చుకుంటున్న కళాశాల, కంపెనీ ప్రతినిధులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : ఆధునిక సాంకేతిక శిక్షణలు, ఆవిష్కరణలు, నూతన సంస్థల పోషణ, పరిశ్రమల ఆధారిత ప్రాజెక్టులు, శిక్షణ కార్యక్రమాలు వంటి అంశాలపై సంయుక్తంగా ముందుకు వెళ్లేందుకు మిక్ ఇంజినీరింగ్ కళాశాల, రతన్ టాటా ఇన్నొవేషన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. టి.వంశీ కిరణ్ తెలిపారు. సంస్థ ప్రతినిధులతో మంగళవారం కళాశాలలో అవగాహన పత్రాలను మార్చుకున్నారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో ఉపాధ్యాయులు హనుమంతరావు, ఉమాకాంత్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదోతరగతి విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాఠశాల విద్యార్థులు కె. ప్రశాంత్‌కుమార్ (ఎనిమిదో తరగతి), సీహెచ్ నవ్య (తొమ్మిదో తరగతి), ఎస్కే సుహానా (తొమ్మిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానోపాధ్యాయిని పి. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యానాల హనుమంతరావు, ఐ. ఉమాకాంత్, ఫిజికల్ డైరెక్టర్ నాగబాబు పాల్గొన్నారు.

వరి రైతుల్లో కలవరం

ఆర్ఎస్‌కేలు, మిల్లుల్లో తేమ వ్యత్యాసం ✦ అధికంగా ఉంటే క్వింటాకు రూ.22 తగ్గింపు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో రైతులు మద్దతు ధర పొందలేక పోతున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లులకు తరలిస్తున్నారు. నిర్దేశించిన తేమ శాతం కంటే ఎక్కువ ఉండటంతో అన్నదాతలు నష్టపోతున్నారు. కొన్నిచోట్ల గోనె సంచుల కొరత ఉంది.

✦ నియోజకవర్గంలో 7044 హెక్టార్లలో వరి పంట సాగుచేశారు. అధిక వర్షాలతో కోతదశలో పంట నేలవాలింది. యంత్రాలతో నూర్పిడి చేయించి కల్లాల్లో ధాన్యాన్ని ఆర బెట్టి కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాధారణ రకం ధాన్యం క్వింటా రూ. 2,369, 'ఎ' గ్రేడ్ రకం రూ. 2,389 మద్దతు ధరకు మిల్లర్లు కొనాలి. ఆర్ఎస్‌కేలకు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని సిబ్బంది తీసుకువచ్చి తేమశాతం పరిశీలించారు. నిబంధనల ప్రకారం ధాన్యంలో తేమశాతం 17లోపు ఉండాలి. 17 కన్నా ఎక్కువ ఉంటే అదనంగా ఒక్కో శాతానికి క్వింటాకు రూ. 22 ధర తగ్గిస్తున్నారు. రెండు శాతం అధికంగా ఉంటే క్వింటాకు రూ. 44 తగ్గిస్తున్నారు.

మాగల్లు సొసైటీ వద్ద ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న సొసైటీ సిబ్బంది

దీంతో కర్షకులు మద్దతు ధర కోల్పోతున్నారు.

✦ నందిగామ మండలంలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 119 మంది రైతుల నుంచి 1743 టన్నుల ధాన్యాన్ని సేకరించారు. 2167 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని షెడ్యూల్ చేశారు. మాగల్లు ఆర్ఎస్‌కే ద్వారా 924 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నారు. ఇక్కడ గోనె సంచుల కొరత ఉందని.. తెప్పించాలని సొసైటీ సిబ్బంది అడిగారు. దీనిపై మండల వ్యవసాయాధికారి గింజుపల్లి నాగేశ్వరరావును అడగగా.. ధాన్యాన్ని బాగా ఆరబెట్టాక రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. గోనె సంచుల కొరత లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కొనుగోళ్లు ముమ్మరంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రహదారుల అభివృద్ధికి రూ.8.70 కోట్లు

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ. 8.70 కోట్లు మంజూరయ్యాయని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మూడు మండలాల పరిధిలోని రహదారులకు నిధులు కేటాయిస్తూ జీవో జారీ చేసినట్లు మంగళవారం తెలిపారు. చందర్లపాడు మండలంలో చందర్లపాడు- తుర్లపాడు రోడ్డుకు రూ. 3.84 కోట్లు, నందిగామ మండలంలో అడవిరావులపాడు రోడ్డు నుంచి చెరుకుంపాలెం వరకు రహదారి నిర్మాణానికి రూ. 3.71 కోట్లు, వీరులపాడు మండలంలో నరసింహారావుపాలెం రోడ్డుకు రూ. 1.15 కోట్లు మంజూరు చేశారని అన్నారు. రహదారులు అధ్వానంగా ఉండటంతో రాకపోకలకు ప్రజలు, రైతులు, కూలీలు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిని సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నిధులు మంజూరు చేయడంపై ఆమె కృతజ్ఞతలు చెప్పారు.

నందిగామ గ్రామీణం : మండలంలోని తొర్రగుడిపాడు- దాములూరు పంచాయతీరాజ్ రహదారి అభివృద్ధికి రూ. 55 లక్షలు మంజూరు చేశారు. కిలోమీటరు పొడవున్న రహదారికి ఎట్టకేలకు నిధులు మంజూరు చేయడంతో సర్పంచి చెరుకూరి సాంబశివరావు, సొసైటీ అధ్యక్షుడు చెరుకూరి సాంబశివరావు మంగళవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా పోలీసులకు సత్కారం

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ, ఎస్సైలు, పోలీసుల సర్వీస్ రిజిస్టర్లను అప్‌డేట్ చేసిన మహిళా పోలీసులను సీఐ వైవీవీఎల్ నాయుడు సత్కరించారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గృహ మంజూరు పత్రాలు ఇస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం- 2.0లో భాగంగా పేదల ఇంటి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక బాబు జగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో మంగళవారం నియోజకవర్గంలో పథకం కింద అర్హత సాధించిన వారికి గృహాల మంజూరు పత్రాలను ఆమె పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు లబ్ధిదారులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఆమె మాట్లాడుతూ కేంద్రం రూ. 1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రూ. 27 వేలు, ఐహెచ్‌హెచ్ఎల్ కింద రూ. 12 వేలు చొప్పున గ్రామాల్లో రూ. 2.50 లక్షలు, పట్టణాల్లో రూ. 2.89 లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, యార్డు ఛైర్మన్ కోగంటి సత్యనారాయణ బాబు, ఎన్నెస్పీ ఎడమ కాల్వ ప్రాజెక్ట్ ఛైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రూ.84 కోట్లతో పేట పైపులైన్ల పునరుద్ధరణ

సర్వే బృందంతో ఎమ్మెల్యే తాతయ్య, రాఘవేంద్ర

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణ మౌలిక వసతుల పథకాల నిధుల ద్వారా జగ్గయ్యపేటకి కేటాయించిన రూ. 84 కోట్లతో పట్టణ పైపులైన్ వ్యవస్థను సమూలంగా పునరుద్ధరించే బృహత్ కార్యక్రమం త్వరలోనే సాకారం కాబోతుందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. ఇప్పటికే పట్టణానికి పుష్కలంగా అందుతున్న కృష్ణా జలాలను ఈ కొత్త పంపిణీ వ్యవస్థ ద్వారా విస్తరించి పట్టణ ప్రజలకు మరో అర్ధ శతాబ్ది వరకు డోకా లేకుండా ఈ కార్యక్రమం అమలవుతుందని చెప్పారు. పట్టణ పైపులైన్ వ్యవస్థ ఏర్పాటుపై యూఐడీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వే బృందాన్ని ఆయన మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో పాటు పురపాలక సంఘం పంపింగ్ హౌస్ వద్ద కలిసి సమీక్షించారు. వచ్చే సంక్రాంతి నాటికి పనులు ప్రారంభించేలా చూస్తున్నామని, త్వరగా పూర్తయితే నీటి కొరత లేకుండా రక్షిత నీరు అందుతుందన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే బృహత్ ప్రణాళిక రూపొందిందని, ఇప్పుడు దానికంటే మరింత మెరుగైన వ్యవస్థ రాబోతుందని చెప్పారు. నాణ్యతలో రాజీ పడకుండా రక్షితనీటి వ్యవస్థను ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేస్తామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో ఈ నిధులు తమ హయాంలో కార్యరూపంలోకి రావడం సంతోషంగా ఉందని చెప్పారు. 95 కి.మీ. మేర నిర్మించబోయే పైపులైన్ల ద్వారా 6,000 కొత్త నీటి కుళాయిల మంజూరుకు వెంటనే మంజూరు లభిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, యూఐడీఎఫ్ ఇంజినీరింగ్ బృందం ఈఈ వెంకటేశ్వరావు, మున్సిపల్ డీఈ శివకోటేశ్వరరావు, ఏఈ హనుమంతరావు, కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా చప్టా

రామన్నపేట, నందిగామ రోడ్డులోని లక్ష్మీపురం సమీపంలో వాగుపై చప్టా ప్రమాదకరంగా ఉంది. దీనికి ఇరువైపులా రక్షణ గోడలు లేవు. రోజు వందలాది వాహనాలు ఈ మార్గాన రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రివేళ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చప్టాపై రక్షణ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

-చందర్లపాడు, న్యూస్‌టుడే

సిమెంటు రహదారి విస్తరణ

కమ్మవారిపాలెంలో విస్తరించిన రహదారి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని కమ్మవారిపాలెంలో కొత్తగా సిమెంటు రహదారిని విస్తరించారు. రూ. 17 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పోస్టాఫీసు నుంచి శివాలయం వరకు రహదారిని సిమెంటు రోడ్డుగా అభివృద్ధి చేశారు. ప్రధాన రహదారిని అభివృద్ధి చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డుపైకి వరద రాకుండా చర్యలు

నందిగామ, న్యూస్‌టుడే: మండలంలో విజయవాడ రోడ్డు పక్కన భారీ డ్రెయిన్ శరవేగంగా నిర్మిస్తున్నారు. స్థానిక మార్కెట్టు యార్డు వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు విజయవాడ- హైదరాబాద్ మార్గం గతంలో ఎన్‌హెచ్ఏఐ కింద ఉంది. నందిగామ పక్కనే బైపాస్ రోడ్డు నిర్మించారు. అనంతరం ఆ రహదారిని ఆర్ అండ్‌బీ శాఖకు అప్పగించారు. గతంలో హైవే కింద ఉన్నప్పుడు రెండున్నర దశాబ్దాల క్రితం చిన్న డ్రెయిన్ నిర్మించారు. కాలక్రమంలో ఇది పూర్తిగా శిథిలమై మురుగు, వరద నీరు పారక కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై నీరు రావడంతో చెరువును తలపిస్తుంది. దీనివల్ల వాహన చోదకులు, స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీ నిధులతో డ్రెయిన్ నిర్మాణానికి రూ. 66 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో పల్లకి లాడ్జి నుంచి పాత బస్టాండ్ వరకు నిర్మాణం చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భక్తులకు అన్నప్రసాదం వితరణ

పుష్పాలంకరణలో భక్తాంజనేయ స్వామి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ శివారు అనాసాగరంలో భక్తాంజనేయస్వామికి మంగళవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. దాతల సౌజన్యంతో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. రైతుపేట కుమారక్షేత్రంలో అర్చకుడు చివలూరి లక్ష్మణాచార్యులు మహాగణపతి, కుమారస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి పుష్పాలతో అలంకరణ చేశారు. మహిళలు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

✦ స్థానిక మెయిన్‌రోడ్డులో వీధి దీపాలు వెలగట్లేదని సోమవారం స్థానికులు పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే కార్మికులతో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయించారు. ✦ ఆర్అండ్‌బీ రహదారి వెంట పరిసరాలు అధ్వానంగా మారాయని సోమవారం స్థానికులు పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలను తీయించి బ్లీచింగ్ చల్లించారు. ✦ ఐతవరంలో జాతీయ రహదారి పక్కన చెత్తతో అసౌకర్యంగా ఉందని స్థానికులు పంచాయతీ కార్యదర్శి జీవన జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె జేసీబీతో చెత్తకుప్పలు తొలగింపజేశారు. - నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సత్తా

ప్రతిభ చూపిన వారితో ప్రధానోపాధ్యాయుడు, పీడీ తదితరులు

గని ఆత్కూరు (కంచికచర్ల), న్యూస్‌టుడే : అనకాపల్లిలో ఈ నెల 6, 7న నిర్వహించిన రాష్ట్ర స్థాయి థాంగ్-టా ఎస్‌జీఎఫ్ క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు గని ఆత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. ఓంకార్ తెలిపారు. పోటీలకు పాఠశాల నుంచి ఏడుగురు పాల్గొనగా, ఎస్‌కె. ఖాటిజా (10వ తరగతి), ఎస్‌కె. సోని (9వ తరగతి) రజత, సీహెచ్ లక్ష్మణుడు (8వ తరగతి) కంచు పతకాలు సాధించినట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. పీడీ పి. మోహనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో ప్రతిభ

విద్యార్థి శ్రీనిశ్చయ్‌తో ప్రిన్సిపల్ వంశీ కిరణ్, పీడీ శౌరయ్య

కంచికచర్ల : నవంబరు 22 నుంచి డిసెంబరు 5 వరకు గుంటూరులో నిర్వహించిన బెస్ట్ స్పోర్ట్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటులో తమ కళాశాలలో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న శ్రీనిశ్చయ్ అత్యధిక పరుగులు సాధించి బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా అవార్డు సాధించాడని మిక్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. టి. వంశీ కిరణ్ తెలిపారు. టోర్నమెంటులో 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచి, ద్విచక్ర వాహనాన్ని బహుమతిగా పొందాడని అన్నారు. మంగళవారం విద్యార్థిని అభినందించారు. పీడీ నిమ్మగడ్డ శౌరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మహిళకు స్క్రబ్ టైఫస్ నిర్ధారణ

దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

రంగాపురం (వీరులపాడు), న్యూస్‌టుడే : మండల పరిధి రంగాపురానికి చెందిన బి. దేవి జ్వర లక్షణాలతో ఈ నెల 02న నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. రెండు రోజుల చికిత్స అనంతరం స్క్రబ్ టైఫస్ లక్షణాలు ఉన్నాయన్న అనుమానంతో వైద్యులు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి ఆమెను తరలించారు. ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించాక 07న ఆమెకు స్క్రబ్ టైఫస్‌గా వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుత ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆరోగ్య శాఖ, పంచాయతీ అధికారులు గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

స్వచ్ఛతా సేవా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్కూల్ నేషనల్ ఎడ్యుకేషన్, హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన స్వచ్ఛత సేవా పోటీల్లో పాల్గొన్న సేతురామమ్మల్ విద్యామందిర్ (ఎస్ఎస్ఆర్‌వీఎం) విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ప్రతిభ చూపారు. మొత్తం 250 మంది విద్యార్థుల్లో 39 మంది స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వగా.. వారిలో నలుగురు 90 శాతానికి పైగా మార్కులు సాధించి జాతీయ ట్రోఫీ, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థి బృందాన్ని ఎంసీఎల్ అధ్యక్షుడు ఆశిష్ శ్రీవత్సవ ప్రశంసించారు. వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందించి వారికి శిక్షకులుగా నిలిచిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫరూక్ మహమ్మద్, ప్రిన్సిపల్ నారాయణలు పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలోనూ ఇదే ప్రతిభ చూపాలని శుభాకాంక్షలు తెలిపారు.

విజేతలతో పాఠశాల యాజమాన్యం

ఫైలేరియా నిర్ధారణకు రక్త పరీక్షలు

మాగల్లులో రక్త పరీక్షలు చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని మాగల్లులో మంగళవారం రాత్రి ఫైలేరియా నిర్ధారణకు ఆరోగ్య కార్యకర్తలు రక్త పరీక్షలు నిర్వహించారు. గోళ్లమూడి పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏఎన్ఎం నరేంద్ర పాపాయి, ఆశా కార్యకర్తలు 150 మందికి రక్త పరీక్షలు చేశారు.

ఉద్యోగం రావడం లేదని యువకుడి బలవన్మరణం

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు పరిధి లింగగూడెం వాసి మురుకుట్ల గోపినాథ్(33) నెల క్రితం కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలోని అడ్డగుట్టలోని ఓ వసతిగృహంలో చేరాడు. గతంలో చేస్తున్న ఉద్యోగం కోల్పోయాడు. అప్పటి నుంచి ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాడు. మరో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి గదిలో ఉంటున్న మరో యువకుడు విధుల నుంచి వచ్చి గది తలుపు కొట్టగా స్పందన లేదు. తలుపులు పగలకొట్టి చూసేసరికి గోపినాథ్ ఉరివేసుకొని కనిపించాడు. వసతిగృహం యజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహన్ని స్వాధీనం చేసుకుని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మంగళవారం శవపరీక్ష అనంతరం మృతదేహన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

మధ్యంతర భృతి విడుదల చేయాలి

ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పీఆర్సీ కమిటీ నియమించి, 29 శాతం మధ్యంతర భృతిని విడుదల చేసేలా చూడాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య అన్నారు. టీచర్స్ కోపరేటివ్ భవనంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఆర్జిత సెలవులు, డీఏ బకాయిలను తక్షణమే చెల్లించి 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ మెమో నంబర్ 57 ప్రకారం పింఛను అందేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర విధుల నుంచి విముక్తిని కలిగించాలన్నారు.

నూతన కార్యవర్గ ఎన్నిక: జగ్గయ్యపేట మండల కమిటీకి నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా గొర్రెపాటి ముక్తేశ్వరావు, అల్లిక నరసింహారావులు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా వి.వి.సుబ్బారావు, ఇతర ప్రతినిధులుగా జీవీఎస్‌హెచ్ శేఖర్, బి. భాగ్యలక్ష్మి, వి. దుర్గాప్రసాద్, ఎండీ మునీర్‌బాషా, ఎం. దేవదానం, కె. వెంకటరత్నం, బి. ప్రసాద్, జి. నెహెమ్యా, ఎ. కవితారాణి, టి.వి. సుజాత, ఎస్‌వీ నిర్మల, పి. శ్రీదేవి, విజయలక్ష్మి, గంగాధరరావు, నాయక్‌లు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా పలువురు ఎన్నికయ్యారు.

జగ్గయ్యపేట: ప్రభుత్వ ఉపాధ్యాయులను సెలవు దినాల్లో కూడా పనిచేసే విధంగా మోపుతున్న భారాన్ని తగ్గించాలని ఎస్టీయూ జిల్లా సంఘ అధ్యక్షుడు టీవీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. జగ్గయ్యపేటలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోధనేతర పనులతో ఉపాధ్యాయులు తమ సమర్థతను, నైపుణ్యాలను కోల్పోయి, వృత్తికి న్యాయం చేయలేని పరిస్థితి తలెత్తుతుందన్నారు. ఎస్ఎస్‌సీ 100 రోజులు కార్యాచరణలో ఉపాధ్యాయుల్ని బాధ్యుల్ని చేయడం వల్ల మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. పీఎఫ్, ఆర్జిత సెలవుల విషయంలో బకాయిలు తక్షణం ప్రకటించాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం. శ్రీహరి, మండల అధ్యక్షుడు రాజేంద్ర, కార్యదర్శి సైదా తదితరులు పాల్గొన్నారు.

మైదానం బాగుకు ఆర్థిక సాయం

జయంతి (వీరులపాడు): క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జయంతి పాఠశాల పూర్వ విద్యార్థి గూడూరు కోటిరెడ్డి రూ. 16 వేలను మంగళవారం బహూకరించారు. స్థానిక ఎంపీపీ పాఠశాల-2 విద్యార్థులకు రూ. 6 వేలు విలువైన క్రీడా పరికరాలు, క్రీడా ప్రాంగణం మరమ్మతులకు రూ. 10 వేలను ప్రధానోపాధ్యాయిని మాధవీలతకు అందజేశారు.

అవీ ఇవీ

నందిగామ ఎస్సైగా మహతి

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ ఎస్సై-2 గా మహతి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మంగళవారం స్థానిక సీఐ వైవీవీఎల్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు తీసుకున్నారు. ఇదే స్టేషన్‌లో శిక్షణ ఎస్సైగా ఆమె కొంతకాలం విధులు నిర్వహించారు.

కంచికచర్ల : కంచికచర్ల ఎస్సై-2గా జి. నాని నరేందర్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

ఆంగ్ల రచయిత జాన్ మిల్టన్‌కు నివాళి

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక గ్రంథాలయంలో ఆంగ్ల రచయిత జాన్ మిల్టన్ 417వ జయంతి ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయన చిత్రపటానికి విశ్రాంత అధ్యాపకుడు బి. భానుప్రకాష్, గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆంగ్ల రచయిత షేక్‌స్పియర్ తర్వాత తన రచనలతో మిల్టన్ అంతటి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు పట్టించుకోరా?

కంచికచర్ల, న్యూస్‌టుడే : పండిన పంటలను అమ్ముకోలేని స్థితిలో రాష్ట్ర రైతులు ఉన్నారని వైకాపా మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు అన్నారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు, రైతులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమే కానీ, క్వింటా పత్తి కూడా కొనలేదని విమర్శించారు. యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న రైతులు, యార్డు వద్దకు రాగానే నిబంధనలతో విసిగిపోయి తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లులకు తరలుతున్న పత్తి

సీసీఐ ద్వారా సాగని కొనుగోళ్లు

మాగల్లులో లారీకు పత్తిని లోడ్ చేస్తున్న కార్మికులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : సీసీఐ ద్వారా పత్తిని కొనక దళారులు తక్కువ ధరకు కొని జిన్నింగ్ మిల్లులకు తరలిస్తున్నారు. సీసీఐ క్వింటా రూ. 8,110 మద్దతు ధరకు పత్తిని కొనాలి. ఈ ప్రాంతంలో కొనుగోలు కేంద్రం ఉన్నా రైతుల స్లాట్లు బుక్ చేయకపోవడం, పత్తిని కొనుగోలు కేంద్రాన్ని తీసుకెళ్లినా బయ్యర్లు నాణ్యత లేదని తిరస్కరించడంతో దిక్కుతోచని రైతులు దళారులు అడిగిన ధరకు విక్రయిస్తున్నారు. దళారులపై మార్కెటింగ్, రెవెన్యూ శాఖల పర్యవేక్షణ లేక గ్రామాల్లో రైతుల వద్ద క్వింటా రూ. 5 వేలతో కొంటున్నారు. ఈ పత్తిని తెలంగాణలోని ఖమ్మం సమీపంలోని జిన్నింగ్ మిల్లులకు తరలించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మొంథా తుపాను ధాటికి పంట నష్టపోయిన రైతులు ఒక్కసారిగా పత్తిని తీయించి ట్రాక్టర్లతో దున్నించారు. పెట్టుబడి ఖర్చులు రాక, ఉన్న పత్తిని కొనేవారు లేక వీరి పరిస్థితి దయనీయంగా మారింది. కొన్ని గ్రామాల్లో రైతులు ఇళ్లల్లో పత్తిని నిల్వచేసి కొనేవారు లేరని ఆవేదన చెందుతున్నారు. సీసీఐ నిబంధనలు సడలించి ఉన్న పత్తిని కొనాలని కర్షకులు కోరుతున్నారు.

డాక్యుమెంటు పోయినది

జొన్నలగడ్డ రాంబాబు, S/o రామకృష్ణ, వెంకటాపురం, పెనుగంచిప్రోలు మండలం, NTR జిల్లా. డాక్యుమెంట్ నెంబర్ 4809/2007 RS No: 54/2B య. 1-44 సెంట్లు సంబంధించి డాక్యుమెంట్ వెంకటాపురం నుండి పెనుగంచిప్రోలు బైకు మీద వెళుతుండగా జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

సెల్: 90100 32394

డాక్యుమెంట్ పోయినది

మా క్లయింటు శ్రీ సెంట్రల్ బ్యాంకు, కంచికచర్ల వారి నుండి సంజాయిషీ పొంది ఈ ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

మా క్లయింటు శ్రీ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి వారి యందు శ్రీ భీమవరపు వెంకటేశ్వరరావు గారు హౌసింగ్ లోను నిమిత్తం తనఖా చేసియున్న ఒరిజినల్ రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం: 3014/14 దస్తావేజు ది. 17-10-2025 తారీఖున కనబడుటలేదని మా క్లయింటు బ్యాంకు వారు గుర్తించినారు. కావున ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల ఏడురోజుల లోపు మా క్లయింట్ బ్యాంకు వారికి గాని లేదా ఈ దిగువ చిరునామాకు అందజేయగలరని కోరుకుంటూ... ఇట్లు:

V.సత్యనారాయణ మూర్తి
V.V.L.N.పూర్ణేష్
అడ్వకేట్స్, నందిగామ
Ph: 94907 12907
తేది:09-12-2025
నందిగామ

మహారాజశ్రీ 5వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 16/2025 O.S.1095/21
Between:
DHR: Marella Prasad
and
JDR: Thotapalli Nageswara Rao
S/o.Ramulu, Record Assistant, EMP No.0402528. Z.P.High School, Chintalapadu Village, Chadralapadu Mandal, NTR District, A.P.

పై నెంబరు E.P. లో పైన తెలిపిన JDR కు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఆర్డరు 21 రూల్ 48 నోటీసులు కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున వలన సదరు పైన తెలిపిన JDR పై కోర్టు వారి ఎదుట ది.29-12-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు వున్న ఎడల తెలియ పర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియ చేయడమైనది.

ఇట్లు
మెర్ల సూర్యనారాయణ
మల్లంపల్లి సర్వేశ్వరరావు, అడ్వకేట్స్,
గాంధీనగర్, కాకినాడ.
కాకినాడ
ది.10-12-2025
సెల్: 98482 65645

విజయవాడ తూర్పు

సమాజంలో ప్రతి ఒక్కరికి మానవత్వం ఉండాలి

జ్యోతి వెలిగిస్తున్న మంత్రి అనిత, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ తదితరులు

పటమట, న్యూస్‌టుడే : పేద, అనాథ బాలికలు విద్య అభ్యసించేందుకు తరగతి గదుల నిర్మాణానికి రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ నిధుల సేకరణ చేపట్టడం అభినందనీయ మని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క రికి మానవత్వం ఉండాలని పేర్కొన్నారు. మంగళవారం గురునానక్ కాలనీలోని ఎన్‌ఏసీ కల్యాణ మండపంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ ఆధ్వర్యంలో తెలంగాణలోని కోదాడ సమీపంలోని మేళ్లచెరువు మహాత్మాగాంధీ కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో ఆరు తరగతి గదుల నిర్మాణానికి రూ.45 లక్షల నిధుల సేకరణ నిమిత్తం డీ 3 కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి అనిత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండాలని, చట్టాలను సక్ర మంగా వాడుకుంటే నేరాలు తగ్గుతాయని సూచిం చారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ లేడీస్ సర్కిల్‌ను ఆదర్శంగా తీసు కుని ప్రతి ఒక్కరూ సమాజానికి సహకారం అందించాలని కోరారు.

★ విజయవాడ లేడీస్ సర్కిల్ ఛైర్మన్ అలేఖ్య కాట్రగడ్డ మాట్లాడుతూ మేళ్లచెరువు కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులంతా చెట్ల కింద చదువుకుంటున్నారని తెలిపారు. దీంతో ఆరు తర గతి గదుల నిర్మాణానికి రూ.45 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసి.. డీ3 కార్యక్రమం ద్వారా నిధుల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. రౌండ్ టేబుల్ సభ్యులు మోహన్ కాట్రగడ్డ, చందన, శైలజ నవీన్, శాంతి, లేడీస్ సర్కిల్ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నీటి పరీక్షలు చేయండి

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో నిత్యం నీటి పరీక్షలు చేయా లని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరు రోడ్డు, పున్నమిఘాట్, కృష్ణవేణిఘాట్, భవానీఘాట్ ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని గుర్తించేందుకు నిత్యం అన్ని ప్రాంతాల్లోనూ నీటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలి పారు. ఇందిరాగాంధీ మున్సిపల్ క్రీడా ప్రాంగణం వద్ద మరుగుదొడ్లకు సంబంధించిన పనులను వేగంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. భవానీ దీక్షల విరమణకు వచ్చే భక్తు లకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయా లని చెప్పారు. తాత్కాలిక మరుగుదొడ్లు నిర్దేశిత ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు అందించేందుకు ఏడు స్టాక్ పాయింట్లు, 84 పంపిణీ కేంద్రాలను అందుబా టులో ఉంచి, కంపెనీలు సరఫరా చేసిన తాగునీ టిని మాత్రమే అందించాలని సూచించారు. అధి కారులు రమ్యకీర్తన, అర్జునరావు, సత్యకుమారి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

కౌన్సిల్ ప్రతిపాదనలపై సమీక్ష

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కౌన్సిల్లో సభ్యులు ఆమోదించిన ప్రతిపాదనలు అమ లుకు బాధ్యులైన అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. ప్రధాన కార్యా లయంలో కౌన్సిల్ ఎజెండాలోని అంశాలపై బాధ్యులైన అధికారులతో బుధవారం ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాభి వృద్ధి ప్రతిపాదనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆయా ప్రతిపాదనలపై సభ్యుల సందేహాలను సభలో నివృత్తి చేయాలని, తగిన వివరాలు అందించాలని తెలిపారు. ప్రశ్నావళితో పాటు అనుబంధ ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చేందుకు అనువుగా పూర్తి వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. అన్ని డివిజన్లలోని అభివృద్ధి ప్రతిపాదనలపై సమాచారాన్ని ముందుగానే ఉంచుకో వాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతాల వారి అభివృద్ధి, మౌలిక వసతులు, సదుపాయాలపై అధికా రులకు ఆయన సూచనలు చేశారు. అన్ని విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

బాధితులకు సరకులు అందజేత

కృష్ణలంక, న్యూస్‌టుడే : కృష్ణలంక 20వ డివిజన్ రణదివేనగర్‌లో సంభవిం చిన అగ్ని ప్రమాదంలో బాధితులను తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ మంగళవారం పరామర్శించి నిత్యావసర సరకులు, దుప్పట్లు, చీరలు అందజేశారు. కాగా సోమవారం బాధి తులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పరా మర్శించి సొంత డబ్బు రూ.15 వేలు అందించారు. క్రాంతి మాట్లాడుతూ ఆప త్సమయ సమయంలో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా పేర్కొ న్నారు. డివిజన్ తెదేపా అధ్యక్షుడు గల్లా శ్రీనివాస్, మోటేపల్లి చిన్నా, గుండు శ్రీను, పొనమేలు లక్ష్మి, బండారు కుమారి, వన్నెంరెడ్డి రాధ, పోడూరు పవన్, నాయకులు పాల్గొన్నారు.

అంశాలు సాధారణం.. పాలకుల వైఖరి భిన్నం

నేడు కౌన్సిల్ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నారు. ప్రధాన, అదనపు ఎజెండా కింద 177 అంశాలు చర్చకు ప్రవేశ పెడుతున్నారు. అందులో అత్యధికం సాధారణ ప్రతిపాద నలే కాగా, టేబుల్ అంశాలుగా 88 కె కింద మరిన్ని ప్రవేశ పెట్టేందుకు నిర్ణ యించారు. రాష్ట్రంలోని పలు వైద్య కళా శాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రతిపా దన, న్యాయస్థానం పరిధిలోని వివాదా స్పద విద్యాధరపురం ఇళ్ల కూల్చివేత అంశాలను చర్చకు తెచ్చేందుకు యత్నిస్తు న్నారు. వైకాపా మాజీ ప్రజాప్రతినిధుల ప్రోద్బలంతో వాటిని చర్చకు ప్రవేశపెడు తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

✱ నాయకుల విగ్రహాల ఏర్పాటు, వీధి పేర్లకు కార్పొరేటర్ల కుటుంబ సభ్యుల పేర్లు వంటి ప్రతిపాదనలు ఆమోదానికి తెస్తున్నారు. అధికార, విపక్ష సభ్యులు, అధికారులు ప్రవేశ పెట్టే అత్యధిక ప్రతి పాదనలు చర్చకు రానుండగా, పలు ప్రతి పాదనలు, పాలకుల వైఖరిని విపక్షాలు వ్యతిరేకించనున్నారు. సాధారణ నిధులు, ఉద్యోగ, కార్మికుల సమస్యలు, పేదల ఇళ్ల కేటాయింపులో జాప్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబట్టడంలో పాలకుల వైఫల్యం అంశాలను సీపీఎం, విపక్ష సభ్యులు ప్రస్తావించనున్నారు.

చర్చకు ప్రతిపాదనలు

వర్షపునీటి పారుదల వ్యవస్థను అందు బాటులోకి తెచ్చేందుకు రూ.600 కోట్లతో కూడిన డీపీఆర్ ప్రతిపాదన ఆమోదానికి పెడుతున్నారు. రూ.150 కోట్లు తన వాటాగా నగరపాలక సంస్థ భరించేలా ప్రతిపాదన తెస్తున్నారు.

✱ 10 కల్యాణ మండపాలు, 18 సామాజిక భవనాలు, 2 కర్మల భవనా లను ఈ- వేలంలో అద్దెకిచ్చే ప్రతిపాదన తెస్తున్నారు. వాటిపై వచ్చే ఆదాయాన్ని కార్పొరేషన్‌కు సక్రమంగా జమ చేసేలా అధికారులతో పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రతిపాదన ప్రవేశ పెడు తున్నారు.

✱ గుంతలు పూడ్చే యంత్రాన్ని రూ. 1.48 కోట్ల ఎన్‌సీఏపీ నిధులతో కొనుగో లుకు జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ అను మతించగా, ఆ యంత్రాన్ని ఐదేళ్ల పాటు పర్యవేక్షించేందుకు ఏడాదికి రూ.9,52,999 సాధారణ నిధులు చెల్లించే ప్రతిపాదన తెస్తున్నారు.

✱ ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో విజ్ఞానయాత్ర పేరిట కార్పొరేటర్లు పలు ప్రాంతాల్లో పర్యటించారు అందుకు రూ. 60,28,173 ఖర్చు చేయగా, మేయర్ ముందస్తు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు కౌన్సిల్ ర్యాటిఫికేషన్ కోసం ప్రవేశ పెడు తున్నారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలి

వేదిక వద్దకు వస్తున్న ముఖ్య అతిథి జి.కొండలరావు, ఫాదర్ సురేష్, శ్రీనివాసరెడ్డి, ఫాదర్ రెక్స్, ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, ఫాదర్ జాన్ రెక్టర్, సహాయ భాస్కరన్ తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విద్యా ర్థులు శ్రద్ధగా చదివి లక్ష్యాలను పూర్తి చేయ డంతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆలిండియా రేడియో మాజీ డైరె క్టర్ జి.కొండలరావు అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల 72వ వ్యవస్థాపక దినో త్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను చద వడం అలవాటుగా మార్చుకోవాలని, దీని వల్ల విజ్ఞానం, మానసిక వికాసం కలుగు తుందని సూచించారు. సెల్‌ఫోన్ మోజు తో వాహనాలు నడపవద్దని సూచిం చారు. కళాశాల ప్రిన్సిపల్ మెల్కియోర్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుని ఉన్నత స్థానానికి వెళ్లా రని చెప్పారు. కరస్పాండెంట్ రెక్స్ ఏంజెల్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, సురేష్, డీన్లు శుభ, ఫ్రాన్సిస్ జెనియర్ తదిత రులు పాల్గొన్నారు.

అలరించిన బృంద నృత్యం

అలరించిన సాంస్కృతిక ప్రద ర్శనలు : కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్ర దాయాలను తెలియజేసేలా ప్రదర్శనలు నిర్వ హించారు. ఫుట్‌బాల్ కోర్టును గ్రామీణ ప్రాంతంగా మార్చేశారు. విద్యార్థులు 40 రకాల ఆహార స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వివిధ రుచులతో నోరూరించారు. ఫ్యాషన్ షో, డప్పు వాయిద్యాలు, వివిధ సంస్కృత అంశాల్లో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు.

సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో..

భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా శివలలిత

భవానీపురం: భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్య దర్శిగా విజయవాడ నగరానికి చెందిన చోరగుడి శివలలిత నియమితులయ్యారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం కల్పించగా అందులో ఆమె ఒకరు. సింగ్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఆమె భాజపాలో కౌన్సెల్లర్గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు నాయకులు అభి నందించారు. ఓబీసీ మోర్చాలో అవకాశం కల్పిం చిన భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీని వాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో భాజపా బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పటమట, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు వారి కోసం ప్రత్యే కంగా ఏడు వరాలు ప్రకటించారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో వీర వసంత దివ్యాం గుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభి షేకం నిర్వహించారు. సభ్యులు పరమేశ్వరరావు, నూర్‌అహ్మద్, ఎలిషా, ఆంజనేయులు, బేబీ సరోజ, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలతో సామర్థ్యాలు మెరుగు

విజేతలతో డీఈవో సుబ్బారావు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : వివిధ స్థాయిల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల సామర్థ్యాలు మెరుగవుతాయని డీఈవో యు. వి.సుబ్బారావు అన్నారు. విజ్ఞానభారతి, విభా, అప్‌కాస్ట్ సైన్స్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల కౌశల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలకు మంగళవారం ఎంజీరోడ్డులోని కార్యాలయంలో డీఈవో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. కార్య క్రమంలో డీసీఈబీ పిచ్చేశ్వరరావు, జిల్లా కౌశల్ సమన్వయకర్త బి.వి. పద్మ, సహాయ సమన్వయకర్త ప్రసాద్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో రాష్ట్ర జీడీపీ పెంచుతాం

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రామ్మోహన్

గుణదల (పటమట) : ప్రజలకు సంక్షేమ పథకాలను అంద జేస్తూ రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో పయ నింపజేస్తున్న, రాష్ట్ర జీడీపీని 18 శాతానికి పెంచేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. వైకాపా పాలనలో 6 శాతం ఉన్న జీడీపీ సీఎం చంద్రబాబు తనకు ఉన్న పాలనానుభవం, సమర్థతతో 11.8 శాతానికి పెంచారని ఆయన తెలిపారు. మంగళవారం 2వ డివిజన్ గుణదల పడవల రేవు ప్రాంతంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటించారు. స్థానికుల్ని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్‌లో రూ.30 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ, రోడ్లు, మెట్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక 2వ డివిజన్‌లోనే సుమారు రూ.7 కోట్ల నిధులతో పనులు పూర్తి చేశామని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు గాబ్రియేల్, వీఎంసీ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్, నాయకులు నవనీతం సాంబశివరావు, ముత్యాల కృష్ణ, గల్లా రవి, ముత్యాల కృష్ణ, సుగసాని కృష్ణ ప్రసాద్, గద్దె రమేష్, కొండపాటి శ్రీకృష్ణ, నాగుల్ మీరా పాల్గొన్నారు.

పెద్దేశ్వర్ హెల్త్‌కేర్‌లో అరుదైన శస్త్రచికిత్సలు

డాక్టర్ పవన్‌కుమార్‌ను అభినందిస్తున్న వైద్యులు పెద్దేశ్వరరావు, ఆకాశ్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సూర్యారావుపే టలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటరు ఈ.ఎన్.టి. విభాగం ఆధ్వర్యంలో రెండు అరుదైన శస్త్రచికి త్సలు చేసినట్లు ఆసుపత్రి ఎండీ డాక్టర్ పల్లెం పెద్దే శ్వరరావు, సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం వెల్లడిం చారు. మంగళవారం వారు ఆసుపత్రిలో విలేకరు లతో మాట్లాడారు. ఛాతి భాగంలో గుండె వరకు థైరాయిడ్ వ్యాపించిన 89 ఏళ్ల వృద్ధురాలికి విజ యవంతంగా శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు. మరో కేసులో ఒక పేషెంట్‌కు తలకు 1 సెంటీమీ టరు డిఫెక్ట్ ఉండడంతో.. బ్రెయిన్ ఫ్లూయిడ్ లీకై ముక్కు వరకు వ్యాపించిందని తెలిపారు. సాధార ణంగా నాలుగైదు మిల్లీ మీటర్లు మాత్రమే డిఫెక్ట్ ఉంటుందని చెప్పారు. అత్యంత అధునాతన ఎండోస్కోపీ విధానంలో సర్జరీ చేసి ఈ హైరిస్క్ కేసు సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. ఈ తరహా సర్జరీ విజయవాడ ప్రాంతంలో ఇదే మొట్టమొదటి సారి అని తెలిపారు. హైదరాబాద్ లోని పలు పెద్ద ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయ డానికి నిరాకరించగా.. ఈ కేసులను తాము ప్రతి ష్ఠాత్మకంగా తీసుకున్నట్లు చెప్పారు. అత్యంత అరు దైన శస్త్రచికిత్సలను ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పవన్‌కు మార్ చేశారని ఆయన్ని అభినందించారు.

రాష్ట్రస్థాయిలో వైద్య విద్యార్థినుల విజయాలు

విద్యార్థులు సాధించిన ప్రశంసా పత్రాలు చూపి అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఏడుకొండలరావు తదితరులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అనేక విజయాలు సాధిస్తున్నారని ప్రిన్సిపల్ డా. ఎ.ఏడుకొండలరావు మంగళవారం వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ...తిరుప తిలో ఈనెల 6, 7 తేదీల్లో 44వ రాష్ట్రస్థాయి చర్మవ్యాధి నిపుణుల సదస్సు (క్యాటికాన్)లో తమ కళాశాల డెర్మటాలజీ విభాగం పీజీ విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి రాణించా రని తెలిపారు. విభాగాధిపతి డా.టి.వాణి సారథ్యంలో ముగ్గురు విద్యార్థులు తమ పరి శోధన పత్రాలను సమర్పించారని చెప్పారు. డా.అశ్వని రాష్ట్రస్థాయిలో మొదటి, డా.జి. వర్ధిని రితిక అరుదైన కేసు రిపోర్ట్‌కు మొదటి బహుమతులు, డా.పి.నేహ క్విజ్ పోటీలో బహుమతి సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. ఏవీ రావు వారిని అభినందించారు.

పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ

కార్మికురాలికి వస్త్రాలు పంపిణీ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, ప్రజారోగ్య విభాగం అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహి స్తున్న కార్మికులకు మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ప్రజారోగ్య విభాగం అధికారులతో కలిసి ప్రధాన కార్యాలయంలో బుధవారం వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ నగర పరిశుభ్రతకు కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పలు అవార్డులు రావడానికి కార్మికుల శ్రమ, కృషి కారణమని కొనియాడారు. నగరపా లక సంస్థ పరిధిలోని కార్మికులందరికీ వస్త్రాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ఎంఆర్ఐ పని చేయక అవస్థలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : విజయ వాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎంఆర్ఐ వైద్య పరి కరం మంగళవారం పని చేయలేదు. ఆ విభాగం లో యంత్రం ఉన్న గదిలో ఏసీ స్పార్క్‌లు మర మ్మతులకు గురయ్యాయి. దీంతో మధ్యాహ్నం వరకు రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. సర్వీస్ నిమిత్తం యంత్రాన్ని నిలిపివేయడంతో రోగులు ఆ విభాగం ముందు వరుస కట్టారు. సాయంత్రా నికి పునరుద్ధరించారు. కాకపోతే పదుల సంఖ్యలో స్కాన్ తీయించుకోవాల్సిన రోగులను నేడు (బుధవారం) రమ్మనడంతో వారంతా నిరా శగా వెనుదిరిగారు. ఉన్నది ఒక్కటే యంత్రం కావడంతో నెలలో కనీసం ఐదు రోజులకు పైగా మరమ్మతులకు గురవుతోందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మరో యంత్రాన్ని ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలి

ఆందోళన చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

పున్నమ్మతోట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంజీరోడ్డులోని డీఈవో కార్యాలయం ముందు మంగళవారం ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహిం చారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీటీఈ నిబంధనలను సవరణ చేయ డంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్ర మంలో జిల్లా సహాయధ్యక్షురాలు పి.లీల, జిల్లా కార్యదర్శి డి. హరిప్రసాద్, బి.రెడ్‌స్టార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

కరెన్సీనగర్ : విద్యుత్తు లైన్ల మరమ్మతుల వల్ల బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కనకదుర్గ నగర్, కామినేని నగర్, గణేశ్ నగర్, రామచంద్రనగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నామని ఈఈ పి.హరిబాబు తెలి పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పొదుపు సంఘాల మహిళలకు శిక్షణ

ఫినాయిల్ తయారీలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు

పటమట, న్యూస్‌టుడే : కేశినేని ఫౌండే షన్ ఆధ్వ ర్యంలో హైద రాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీపీ ఆర్, ఎన్‌డీడీఐ సంస్థల్లో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఎన్టీఆర్ జిల్లాలోని ఎస్ హెచ్‌జీ మహిళలు సద్వినియోగం చేసుకుంటు న్నారు. డిసెంబర్ 8వ నుంచి 12 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో రెండో రోజు మంగళవారం ఎన్ఐఆర్‌డీలో ఫినా యిల్, హ్యాండ్‌వాష్, చేతి ఉత్పత్తులు, ఫ్రేమ్స్ డిజైన్స్ తదితర విభాగాల్లో మహిళలు శిక్షణ తీసుకుంటున్నా రని ఎంపీ శివనాథ్ తెలిపారు.

సమాజానికి పారిశ్రామిక నాయకత్వం కీలకం

రామారావుకు జ్ఞాపిక అందిస్తున్న ప్రిన్సిపల్ శరవణకుమార్

చిట్టినగర్, న్యూస్‌టుడే: సమాజానికి పారిశ్రామిక నాయకత్వం ఎంతో కీలకమని ఎన్ఎస్ఐసీ విజయవాడ కేంద్రం చీఫ్ మేనేజర్ ఆర్.జె. ఎస్.వి.రామారావు సూచిం చారు. పొట్టి శ్రీరాములు చల వాది మల్లికార్జునరావు ఇంజినీ రింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో మంగళవారం 'లీడర్‌షిప్ గైడింగ్ టీమ్స్, టూవార్డ్స్ విజనరీ గోల్స్' అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో వ్యాపారాలు, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ ధోరణులు, స్టార్టప్ ఎకో సిస్టమ్ వంటి అంశాల వృద్ధికి ఇలాంటి సద స్సులు తోడ్పాటు అందిస్తాయని అన్నారు. యువత వీటిపై మరింత దృష్టి సారించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. కళాశాల అధ్యక్ష, కార్యద ర్శులు చలవాది మల్లికార్జునరావు, చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ.. జాతీయ సదస్సుకు దేశవ్యాప్తంగా అధ్యాపకులు, పరిశోధకులు పత్ర సమర్పణ చేశారని వివరించారు. సదస్సులో కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపల్ ఎస్. శరవణకుమార్, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ వర్సిటీ వాలీబాల్ పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు

ఎంపికైన జట్టుతో కోచ్, మేనేజర్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కాకినాడలోని జేఎన్‌టీయూలో ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించే దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయాల పురు షుల వాలీబాల్ పోటీలో పాల్గొనే కృష్ణా వర్సిటీ జట్టును వర్సిటీ జట్టు ఎంపిక కమిటీ ఛైర్మన్, శాతవాహన కళాశాల ప్రిన్సిపల్ ఎం.బ్రహ్మయ్య తెలిపారు. ఈ జట్టుకు మేనేజరుగా బీసీహెచ్ సంగీత రావు, కోచ్‌గా జి.రఘునాథ్ వ్యవహరిస్తా రని పేర్కొన్నారు. జట్టులో జి.వెంకటేష్, యు. మనోజ్‌కుమార్ (ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), కె.పూర్ణ సాయి, ఐ.సాగ ర్‌బాబు (వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కైక లూరు), ఎస్.నాగరాజు, టి.సాయి భరత్‌కుమార్ (వికాస్ వ్యాయామ విద్య కళాశాల, నున్న), పి. హాఫీ, ఎం.జాన్ వెస్లీ (డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం), పి.మోహిత్ నాయుడు (శాతవాహన కళాశాల), జి.మహేష్ బాబు (కృష్ణా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల, మచి లీపట్నం), వి.మహేష్ ఈశ్వర్ (పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల), వై.మణికంఠ (ఆంధ్రా లయోలా కళాశాల) ఎంపికయ్యారు.

ఆదివారం వస్తే హడలే..

రైతుబజారులో చరవాణి దొంగలు

పటమట, న్యూస్‌టుడే

కూరగాయలు కొంటున్న వినియోగదారులు

పటమటకు చెందిన బాలాజీ గత నెలలో ఆదివారం కూరగాయలు కొనేందుకు పటమట రైతు బజారుకు వెళ్లాడు. వెళ్లిన 5 నిమిషా లకు చొక్కా జేబులో పెట్టిన చరవాణి కనిపించలేదు. దీంతో పట మట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

★ ఈ నెల 7న (ఆదివారం) సనత్ నగర్‌కు చెందిన అల్లా ఉద్దీన్ కూరగాయలు కొనేందుకు పటమట రైతు బజారుకు వచ్చాడు. కొద్ది సేపటి తర్వాత చూస్తే ఫోన్ మాయమైంది.

★ పటమట రైతు బజారులో ఆదివారం రోజు కూరగాయలు కొనాలంటే వినియోగదారులు వణికిపోతున్నారు. ఆదివారం సుమారు 2 నుంచి 3 చరవాణులు చోరీలకు గురికావడంతో బెంబే లెత్తుతున్నారు. సులువుగా ఫోన్లు చోరీ చేయడం, వాటిని అమ్మడం లాభసాటిగా మారడంతో పాత నేరస్థుల, జేబుదొంగలు ఇదే మార్గం ఎంచుకుంటున్నారు. దీనికోసం ఏకంగా ముఠాలు పని చేస్తున్నా యనే ఆరోపణలు ఉన్నాయి. ★ ఆదివారం ఉదయం 7 గంటలకే నేరగాళ్లు పటమట రైతు బజారుకు చేరుకుంటున్నారు. లోపల తిరు గుతూ పరిశీలిస్తారు. వృద్ధులతో పాటు కంగారుగా, అజాగ్రత్తగా ఉన్న వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని వారి చరవాణులు చోరీ చేస్తున్నారు. చోరీ చేసిన వాటిని సీఈఐఆర్ ట్రాకింగ్‌తో పోలీ సులు పట్టుకుంటారేమోనని కొంతమంది సిమ్‌లు వేయకుండా విడి భాగాలను ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో అమ్మేస్తున్నారు.

గస్తీ ఏర్పాటు చేస్తే మేలు: ఆదివారం సెలవు కావడంతో పటమట రైతు బజారులో రద్దీ ఎక్కువగా ఉంటుంది. సుమారు 3 వేలమం దికి పైగా వినియోగదారులు వస్తారు. ఆదివారం రోజున పోలీసు సిబ్బందిని కేటాయిస్తే నేరగాళ్లు భయపడతారు. దీంతో పాటు పాత నేరస్థులు, జేబుదొంగలు ఫొటోలను రైతు బజారు వద్ద ప్రదర్శిస్తే వినియోగదారులు అప్రమత్తమవుతారు.

రోడ్డుపై విద్యుత్తు స్తంభాలు తొలగిస్తే ప్రయోజనం

విద్యుత్తు అధికారులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్

పటమట, న్యూస్‌టుడే : బెంజ్‌సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నా యని.. వాటిని తొలగించాలని ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్ గౌడ్ అన్నారు. మంగళవారం బెంజ్‌స ర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాలను విద్యుత్తు అధికారు లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డును వెడల్పు చేసినా స్తంభాలు వదిలేశారని.. దీంతో డ్రైనేజీ నుంచి మూడు నుంచి నాలుగు అడుగుల వరకు స్తంభాలు రోడ్డుపై ఉన్నాయని చెప్పారు. ఫలి తంగా ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని, వీటిని తొలగిస్తే ఇంకో నాలుగు అడుగుల రోడ్డు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. దీనిపై విద్యుత్తు అధికారులు స్పందిస్తూ స్తంభా లను తొలగించేందుకు వీఎంసీ కమిషనర్‌కు లెటర్ పెట్టామని.. అనుమతులు రాగానే తొల గిస్తామని తెలిపారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రవికు మార్, రామారావు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

కార్మికులకు దుస్తులు అందిస్తున్న శ్రీధర్, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం 42వ డివిజన్‌లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులను భవానీపురంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయ కార్యదర్శి శ్రీధర్, కూటమి నాయకులు సన్మానించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడ నగరపాలక సంస్థకు 4వ స్థానం లభించిన నేపథ్యంలో ఎమ్మెల్యే సుజనాచౌదరి ఆదేశాల మేరకు కార్మికులకు సన్మానించి దుస్తులు అందించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, మాజీ కార్పొరేటర్లు రామయ్య, నాగేశ్వరరావు, నాయకులు తిరుపతి అనూష, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? భవానీపురం హెచ్‌బీ కాలనీలో పిచ్చి మొక్కలు భారీగా పెరిగి దోమల బెడద అధికంగా ఉంది. **- భాస్కర్, స్థానికుడు.** ✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- బ్రహ్మయ్య, స్థానిక శానిటరీ అధికారి** ? విద్యాధరపురం పున్నమిఘాట్ పక్కనే ఉన్న లోటస్ అపార్టుమెంట్ల వద్ద చెత్త తీయడం లేదు. **- కనకమహాలక్ష్మి, స్థానికురాలు** ✔ చెత్త తరలిస్తాం. **- వి.శ్రీనివాసరావు, స్థానిక శానిటరీ అధికారి - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

స్పందనకు వందనం

✤ పాతబస్తీ పూల బావి వీధిలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు. ✤ వినాయక ఆలయం స్వీట్‌మ్యాజిక్ పక్కన రోడ్డుపై చెత్త పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తరలించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్‌కు చెందిన వి.గీతకు ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో ఎల్‌ఓసీ మంజూరైంది. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆమెకు వైద్యం నిమిత్తం మంజూరైన రూ.4.11 లక్షల ఎల్‌ఓసీని భవానీపురంలోని కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు మంగళవారం అందజేశారు.

సాంకేతిక లోపమా.. అధికారుల నిర్లక్ష్యమా..!

పని చేయని ట్రాఫిక్ సిగ్నళ్లు ● వాహనదారులకు తప్పని ఇబ్బందులు

స్వాతి సెంటర్ వద్ద పని చేయని సిగ్నళ్లు

రోడ్డుకు మరమ్మతులు

... పశ్చిమ పేజీలో 'ఎత్తుగా పోశారు.. అవస్థలు తెచ్చారు' చిత్ర వార్త ప్రచురితమైంది. దీనికి ఇంజినీరింగ్ విభాగం ఏఈ మార్క్ స్పందించారు. ఎత్తుగా ఉన్న కంకర తొలగించి బీటీ రోడ్డు వేశారు. వాహనచోదకులు, పాదచారులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

మరుగుదొడ్ల ఏర్పాటు

చిట్టినగర్: భవానీ భక్తుల సౌకర్యార్థం ఇంద్రకీలాద్రి గిరి చుట్టూ మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ నేప...

కార్యాలయం వద్ద..

కౌన్సిల్ ప్రతిపాదనలపై సమీక్ష

... ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాభివృద్ధి ప్రతిపాదనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆయా ప్రతిపాదనలపై సభ్యుల సందేహాలను సభలో నివృత్తి చేయాలని, తగిన వివరాలు అందించాలని తెలిపారు. ప్రశ్నావళితో పాటు అనుబంధ ప్రశ్నలకు సరైన సమాధానాలు ఉంచుకోవాలని అన్నారు. అన్ని డివిజన్లలోని అభివృద్ధి ప్రతిపాదనలపై సమాచారాన్ని ముందుగానే ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతాల వారి అభివృద్ధి, మౌలిక వసతులు, సదుపాయాలపై అధికారులకు ఆయన సూచనలు చేశారు. అన్ని విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై సిబ్బందికి శిక్షణ

... రిణి డా.ఎం.సుహాసిని సూచించారు. మంగళవారం నగరంలోని ఓపీహెచ్‌సీలో పల్స్ పోలియోపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అప్పుడే జన్మించిన శిశువు నుంచి అయిదేళ్ల వయస్సు గల చిన్నారులకు రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయించాలని చెప్పారు. 22, 23వ తేదీల్లో ఇంటింటికి తిరిగి పల్స్‌పోలియో వేయించని తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి శరత్‌బాబు, పల్స్ పోలియో నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా శివలలిత

భవానీపురం, న్యూస్‌టుడే: భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా విజయవాడ నగరానికి చెందిన చోరగుడి శివలలిత నియమితులయ్యారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం కల్పించగా అందులో ఆమె ఒకరు. సింగ్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఆమె భాజపాలో కొన్నేళ్లుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు కూటమి నాయకులు అభినందించారు. ఓబీసీ మోర్చాలో అవకాశం కల్పించిన భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో భాజపా బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరికి మానవత్వం ఉండాలి

జ్యోతి వెలిగిస్తున్న మంత్రి అనిత, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ తదితరులు

పటమట, న్యూస్‌టుడే : పేద, అనాథ బాలికలు విద్య అభ్యసించేందుకు తరగతి గదుల నిర్మాణానికి రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ నిధుల సేకరణ చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి మానవత్వం ఉండాలని పేర్కొన్నారు. మంగళవారం గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణ మండపంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ ఆధ్వర్యంలో తెలంగాణలోని కోదాడ సమీపంలోని మేళ్లచెరువు మహాత్మా గాంధీ కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో ఆరు తరగతి గదుల నిర్మాణానికి రూ.45 లక్షల నిధుల సేకరణ నిమిత్తం డీ 3 కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి అనిత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండాలని, చట్టాలను సక్రమంగా వినియోగించుకుంటే నేరాలు తగ్గుతాయని సూచించారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ లేడీస్ సర్కిల్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజానికి సహకారం అందించాలని కోరారు. ● విజయవాడ లేడీస్ సర్కిల్ ఛైర్మన్ అలేఖ్య కాట్రగడ్డ మాట్లాడుతూ మేళ్లచెరువు కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులంతా చెట్ల కింద చదువుకుంటున్నారని తెలిపారు. దీంతో ఆరు తరగతి గదుల నిర్మాణానికి రూ.45 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసి.. డీ3 కార్యక్రమం ద్వారా నిధుల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. రౌండ్ టేబుల్ సభ్యులు మోహన్ కాట్రగడ్డ, చందన, శైలజ నవీన్, శాంతి, లేడీస్ సర్కిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

మాట్లాడుతున్న హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా, పక్కన సమన్వయకర్తలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: హజ్ యాత్రికులు తప్పనిసరిగా క్యాంప్‌లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ బాషా తెలిపారు. 2026లో హజ్ యాత్ర చేసే వారి కోసం వన్‌టౌన్‌లోని ముసాఫిర్ ఖానాలో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలు విజయవంతంగా హజ్ యాత్ర పూర్తి చేసేందుకు బ్యాచ్‌కు 150 మంది చొప్పున యాత్రికులను ఎంపిక చేసి సమన్వయ కర్తల పర్యవేక్షణలో పంపుతుందన్నారు. అందరికి ఆరోగ్య పరీక్షలు పూర్తయిన తర్వాత మాత్రమే యాత్రకు అనుమతిస్తారన్నారు. సురక్షితంగా యాత్ర పూర్తి చేసి క్షేమంగా ఇళ్లు చేరే వరకు ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేస్తుందన్నారు. యాత్రికులు అధికారులు, సమన్వయ కర్తలకు సహకరించాలని కోరారు.

భాజపా బలోపేతానికి కృషి

సత్కారం అందుకున్న పట్నాయక్‌తో పాటు వాకర్స్, షటిలర్స్, యోగా సాధకులు తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: భాజపా బలోపేతానికి కృషి చేయడం వల్లనే అధిష్ఠానం గుర్తించి బలివాడ శివకుమార్ పట్నాయక్‌కు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారని ఆ పార్టీ జిల్లా కోశాధికారి, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు అవ్వారు బుల్లబ్బాయి పేర్కొన్నారు. మంగళవారం కేఎల్‌రావు పార్కులో పట్నాయక్‌ను అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్, హ్యాపీ వాకర్స్ క్లబ్, శ్రీరామాంజనేయ యోగా సేవా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 30 ఏళ్లకు పైగా భాజపా నాయకుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, కార్యదర్శి గుగ్గిలం విజయ్‌కుమార్, జగుపిళ్ల శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. అనంతరం వాకర్స్, షటిల్ క్రీడాకారులు, యోగా సాధకులు ఆయన్ను సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలు అసోసియేషన్ల ప్రతినిధులు బీరం శ్రీనివాసరావు, బెల్లం వెంకటేశ్వరరావు ఆల్ఫ్రెడ్, యోగా గురువు జి.సుబ్బారావు, పోతిన రమేష్, మహదేవు రాంబాబు, ఓబేశ్వరరావు, కస్తూరి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠాత్మక విజయాలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అనేక విజయాలు సాధిస్తున్నారని ప్రిన్సిపల్ డా.ఎ.ఏడుకొండలరావు మంగళవారం వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ... తిరుపతిలో ఈనెల 6, 7 తేదీల్లో 44వ రాష్ట్రస్థాయి చర్మవ్యాధి నిపుణుల సదస్సు (క్యాటికాన్)లో తమ కళాశాల డెర్మటాలజీ విభాగం పీజీ విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి రాణించారని తెలిపారు. విభాగాధిపతి డా.టి.వాణి సారథ్యంలో ముగ్గురు విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను సమర్పించారని చెప్పారు. డా.అశ్విని రాష్ట్రస్థాయిలో మొదటి, డా.జి.వర్ధిని రితిక అరుదైన కేసు రిపోర్ట్‌కు మొదటి బహుమతులు, డా.పి.నేహ క్విజ్ పోటీలో బహుమతి సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా.ఏవీ రావు వారిని అభినందించారు.

సమాజానికి పారిశ్రామిక నాయకత్వం కీలకం

రామారావుకు జ్ఞాపిక అందిస్తున్న ప్రిన్సిపల్ శరవణకుమార్

చిట్టినగర్, న్యూస్‌టుడే: సమాజానికి పారిశ్రామిక నాయకత్వం ఎంతో కీలకమని ఎన్ఎస్ఐసీ విజయవాడ కేంద్రం చీఫ్ మేనేజర్ ఆర్.జె.ఎస్.వి.రామారావు సూచించారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో మంగళవారం 'లీడర్‌షిప్ గైడింగ్ టీమ్స్ టువార్డ్స్ విజనరీ గోల్స్' అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో వ్యాపారాలు, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ ధోరణులు, స్టార్టప్ ఎకో సిస్టమ్ వంటి అంశాల వృద్ధికి ఇలాంటి సదస్సులు తోడ్పాటు అందిస్తాయని అన్నారు. యువత వీటిపై మరింత దృష్టి సారించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ.. జాతీయ సదస్సుకు దేశవ్యాప్తంగా అధ్యాపకులు, పరిశోధకులు పత్ర సమర్పణ చేశారని వివరించారు. సదస్సులో కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ



కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, ప్రజారోగ్య విభాగం అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ప్రజారోగ్య విభాగం అధికారులతో కలిసి ప్రధాన కార్యాలయంలో బుధవారం వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పలు అవార్డులు రావడానికి కార్మికుల శ్రమ, కృషి కారణమని కొనియాడారు. నగరపాలక సంస్థ పరిధిలోని కార్మికులందరికీ వస్త్రాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రమణశ్రీ, వేదికపై లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ నాగేశ్వరరావు, అధ్యాపకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే లక్ష్యానికి అనుగుణంగా కృషి చేస్తే ఉన్నత స్థానానికి చేరతారని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గంపా నాగేశ్వరరావు అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం గాంధీజీ మహిళా కళాశాల, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జీవితంలో విజయం సాధించిన ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తారన్నారు. డాక్టర్ శ్రావణి విద్యార్థినులు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు భాస్కరరావు, ఉపేంద్ర, కోటిరెడ్డి, ప్రసాద్, కళాశాల కమిటీ వైస్ ఛైర్మన్ కొత్తమాసు వెంకటపిచ్చయ్య, కరస్పాండెంట్ కాంతారావు, ప్రిన్సిపల్ రమణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైల బాధ్యతల స్వీకరణ

సీఐ చిన కొండలరావుకు పూల మొక్క ఇస్తున్న ఎస్సైలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేట పోలీస్‌స్టేషన్‌కు నలుగురు నూతన ఎస్సైలను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు నియామకం చేసినట్లు సీఐ చిన కొండలరావు తెలిపారు. శిక్షణ పొందిన అనంతరం సీపీ ఉత్తర్వుల మేరకు ఇద్దరు పురుషులతో పాటుగా ఇద్దరు మహిళా ఎస్సైలు మంగళవారం బాధ్యతలు స్వీకరించినట్లు చెప్పారు. వి.భారతి సెక్టర్-1 (వించిపేట, గొల్లపాలెంగట్టు, టైలర్‌పేట, పంజాసెంటర్, మైజర్‌పేట), కె.ఉమామహేశ్వరరెడ్డి సెక్టర్-2 (ఆంజనేయవాగు, కొత్తపేట, కోమలవిలాస్‌సెంటర్, బ్రాహ్మణవీధి, చేపలమార్కెట్, రైల్వే వెస్ట్ బుకింగ్), కె.రుణ సెక్టర్-3 (చిట్టినగర్, పాతరాజరాజేశ్వరీపేట, కేఎల్‌రావునగర్, లంబాడీపేట, భీమనవారిపేట, పాల ఫ్యాక్టరీ), జి.నవీన్ సెక్టర్-4 (గ్రామీణ ప్రాంతం, వైఎస్ఆర్ కాలనీ, పైపుల రోడ్డు) బాధ్యతలు అప్పగించినట్లు సీఐ తెలిపారు. నేర విభాగం ఎస్సై రాజా నరేంద్ర బదిలీ కావడంతో ఆ స్థానం పద్మారావు ఎస్సైకు అప్పగించగా.. విజయవాడ గ్రామీణ మిగతా ప్రాంతాలు ఎస్సై హరిప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలి

అలరించిన బృంద నృత్యం, సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో..

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విద్యార్థులు శ్రద్ధగా చదివి లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ జి.కొండలరావు అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల 72వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా ప్రదర్శనలు నిర్వహించారు. ఫ్యాషన్ షో, డప్పు వాయిద్యాలు, వివిధ సంస్కృత అంశాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కనకదుర్గానగర్ విక్రయదారులను ఆదుకోండి

వెండింగ్ కమిటీ సభ్యుడు మారుతీరావుకు వినతిపత్రం ఇస్తున్న వీధి విక్రయదారులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కనకదుర్గానగర్ సమీపంలో పూజా ద్రవ్యాలు, పటాలు విక్రయించే వీధి వ్యాపారులను ఆదుకోవాలని కోరుతూ విజయవాడ టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు మారుతీరావుకు మంగళవారం వీధి విక్రయదారులు వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్ల నుంచి వ్యాపారాలు చేస్తున్న తమను అమ్ముకోవడానికి వీలులేదని దుర్గగుడి అధికారులు నిషేధం విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర వీధి వ్యాపారుల తరహాలో తమకు కూడా భక్తులకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేని ప్రాంతాన్ని చూపించాలని కోరారు. తమను ఉన్నతాధికారులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అంశాలు సాధారణం.. పాలకుల వైఖరి భిన్నం

నేడు కౌన్సిల్ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, వన్‌టౌన్, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నారు. ప్రధాన, అదనపు ఎజెండా కింద 177 అంశాలు చర్చకు ప్రవేశ పెడుతున్నారు. అందులో అత్యధికం సాధారణ ప్రతిపాదనలే కాగా, టేబుల్ అంశాలుగా 88 కే కింద మరిన్ని ప్రవేశ పెట్టేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని పలు వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రతిపాదన, న్యాయస్థానం పరిధిలోని వివాదాస్పద విద్యాధరపురం ఇళ్ల కూల్చివేత అంశాలను చర్చకు తెచ్చేందుకు యత్నిస్తున్నారు. వైకాపా మాజీ ప్రజాప్రతినిధుల ప్రోద్బలంతో వాటిని చర్చకు ప్రవేశపెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

✱ నాయకుల విగ్రహాల ఏర్పాటు, వీధి పేర్లకు కార్పొరేటర్ల కుటుంబ సభ్యుల పేర్లు వంటి ప్రతిపాదనలను ఆమోదానికి తెస్తున్నారు. అధికార, విపక్ష సభ్యులు, అధికారులు ప్రవేశ పెట్టే అత్యధిక ప్రతిపాదనలు చర్చకు రానుండగా, పలు ప్రతిపాదనలు, పాలకుల వైఖరిని విపక్షాలు వ్యతిరేకించనున్నారు. సాధారణ నిధులు, ఉద్యోగ, కార్మికుల సమస్యలు, పేదల ఇళ్ల కేటాయింపులో జాప్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబట్టడంలో పాలకుల వైఫల్యం అంశాలను సీపీఎం, విపక్ష సభ్యులు ప్రస్తావించనున్నారు.

చర్చకు ప్రతిపాదనలు

వర్షపునీటి పారుదల వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు రూ.600 కోట్లతో కూడిన డీపీఆర్ ప్రతిపాదన ఆమోదానికి పెడుతున్నారు. రూ.150 కోట్లు తన వాటాగా నగరపాలక సంస్థ భరించేలా ప్రతిపాదన తెస్తున్నారు.

✱ 10 కల్యాణ మండపాలు, 18 సామాజిక భవనాలు, 2 కర్మల భవనాలను ఈ- వేలంలో అద్దెకిచ్చే ప్రతిపాదన తెస్తున్నారు. వాటిపై వచ్చే ఆదాయాన్ని కార్పొరేషన్‌కు సక్రమంగా జమ చేసేలా అధికారులతో పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రతిపాదన ప్రవేశ పెడుతున్నారు.

✱ గుంతలు పూడ్చే యంత్రాన్ని రూ.1.48 కోట్ల ఎన్‌సీఏపీ నిధులతో కొనుగోలుకు జిల్లాస్థాయి పర్యవేక్ష కమిటీ అనుమతించగా, ఆ యంత్రాన్ని ఐదేళ్ల పాటు పర్యవేక్షించేందుకు ఏడాదికి రూ.9,52,999 సాధారణ నిధులు చెల్లించే ప్రతిపాదన తెస్తున్నారు.

✱ ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో విజ్ఞానయాత్ర పేరిట కార్పొరేటర్లు పలు ప్రాంతాల్లో పర్యటించారు అందుకు రూ.60,28,173 ఖర్చు చేయగా, మేయర్ ముందస్తు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు కౌన్సిల్ ర్యాటిఫికేషన్ కోసం ప్రవేశ పెడుతున్నారు.

(c) eenadu

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

స్పందనకు వందనం

పాయకాపురం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రభ కాలనీ విందు హోటల్ పక్క వీధిలో మురుగు కాలువలో పూడిక పేరుకుపోయింది. స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. పారిశుద్ధ్య అధికారులు స్పందించి.. కార్మికులతో పూడిక తీయించారు.

❖ ప్రకాష్‌నగర్‌లోని చేపల మార్కెట్ వ్యర్థాలన్నీ రోడ్డు పైనే వేస్తున్నారని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు తెలియజేశారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. కార్మికులతో చెత్తను తీయించారు

? వాంబేకాలనీ సీ-1 బ్లాక్ ఆరో అపార్ట్‌మెంట్ వద్ద కొందరు భవన నిర్మాణ సామగ్రి వేస్తున్నారు. అలాగే గుర్తుతెలియని వ్యక్తులు తోపుడు బండ్లు, సైకిళ్లు, ద్విచక్ర వాహనాలు తీసుకొచ్చి ఇక్కడే పెడుతున్నారు. **- నిర్మల, స్థానికురాలు**

✔ తగిన చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, స్థానిక శానిటరీ అధికారి**

? డిస్నీసిబార్ ల్యాండ్‌లో రాత్రివేళ ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. **- రోహిత్, స్థానికుడు**

✔ ఆయా ప్రాంతాల్లో పోలీసు నిఘా ఏర్పాటు చేస్తాం. – కృష్ణమోహన్, సీఐ, నున్న **- న్యూస్‌టుడే, పాయకాపురం**

వంకాయలు-20/30, టమాటా-36, బెండ-42, పచ్చిమిర్చి-44, కాకర-36, బీర-42/48, క్యాలీ ఫ్లవర్-25, క్యాబేజీ-24, క్యారెట్-42, దొండ-30, బంగాళదుంప-29, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-48, దోస-30, సొర-25/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-24, అల్లం-80, మునగ-20/18, ఆకు కూరలు (కట్ట)-3, కంద-40, బీట్ రూట్-40, కీరదోస-32, బీన్స్-80/90, క్యాప్సికమ్-72, చింతకాయలు-60, నిమ్మ (డజను)-24/18, పచ్చిమామిడి-20/15 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **– ఎన్టీఆర్ కలెక్టరేట్**

శిరస్త్రాణం.. రక్షణ కవచం

గాంధీనగర్, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహన చోదకులకు శిరస్త్రాణం.. ఒక రక్షణ కవచమని మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు అన్నారు. నగర సీపీ రాజశేఖబాబు ఆదేశాల మేరకు మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సత్యనారాయణపురంలో చోదకులకు ఆయన అవగాహన కల్పించారు.

జానపద ప్రదర్శనలకు స్పందన

విజయవాడ సాంస్కృతికం: ఇటీవల దిల్లీలోని ఆంధ్ర భవనంలో నిర్వహించిన జానపద, కూచిపూడి సాంస్కృతిక ప్రదర్శనలకు చక్కని స్పందన లభించిందని తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టి బాబు తెలిపారు. గాంధీనగర్‌లోని కౌతాపూర్ణానంద కళావేదికలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. సహకరించిన ఆది లీల ఫౌండేషన్ అధ్యక్షుడు ఆదినారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.వెంకటపతి, కె.వెంకటరెడ్డి, ఆర్.మంగరాజు, జి.ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుసంధాన దారులు అధ్వానం

ప్రమాదాలబారిన చోదకులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

అజిత్‌సింగ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో అంతర్గత రహదారుల అనుసంధానాలు (అప్రోచ్‌లు) అధ్వానంగా మారాయి. అజిత్‌సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరి పేటలో రోడ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్నాయి. పలు చోట్ల ఛిద్రం అవడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి వేళ గుంతలు, ఎత్తు పల్లాలు కనిపించక చోదకులు కింద పడుతున్నారు. గాయాలతో ఆసుపత్రి పాలవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న సమస్యలని అధికారులు నిర్లక్ష్యం వహించకుండా.. తక్షణ చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని అభిప్రాయపడుతున్నారు.

డాబా కొట్లు ఎక్సెల్ ప్లాంట్ సమీపంలో ఛిద్రమైన అప్రోచ్

గుంతలో పడ్డాను

మేం న్యూరాజరాజేశ్వరి పేటలో ఉంటాం. నగరంలో ఉద్యోగం చేస్తుంటాను. రోజూ ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తుంటాను. స్థానిక బుడమేరు వంతెన దిగిన తర్వాత కూడలిలో చప్టా వద్ద గుంతలు ఏర్పడ్డాయి. అందులో పడి.. ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టాను. ఇద్దరికీ గాయాలయ్యాయి. ఇలాంటివి చిన్న సమస్యలుగా కనిపిస్తుంటాయి. కానీ ప్రమాదాలు జరిగాక పెద్దగా కనిపిస్తుంటాయి. ఇలాంటి వాటిపై అధికారులు దృష్టి పెట్టాలి. **- హరిబాబు, స్థానికుడు**

కాలు విరిగింది...

డాబా కొట్లు సెంటర్ ఎక్సెల్ ప్లాంట్ రోడ్డు సమీపంలో ఉంటాను. నగరంలోని దుస్తుల దుకాణంలో పనిచేస్తుంటాను. ఉదయం విధులకు వెళ్లి తిరిగి రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వస్తుంటాను. ఆరు నెలల కిందట.. మా వీధిలో అప్రోచ్ విరిగి గుంతలా మారింది. రాత్రివేళ చీకట్లో అది కనిపించక ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. సైడు కాల్వలో పడడంతో నా కాలు విరిగింది. సుమారు నాలుగు నెలలపాటు ఇంటి వద్దే ఉన్నాను. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాను. **- షేక్ నిజాముద్దీన్, స్థానికుడు**

సమస్యాత్మక డివిజన్‌లు : 57, 58, 59, 60 | ఛిద్రమైన అప్రోచ్‌లు : సుమారు 20 | కావాల్సిన వ్యయం : సుమారు. 20 లక్షలు

కౌన్సిల్ ప్రతిపాదనలపై సమీక్ష

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కౌన్సిల్లో సభ్యులు ఆమోదించిన ప్రతిపాదనల అమలుకు బాధ్యులైన అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ ఎజెండాలోని అంశాలపై బాధ్యులైన అధికారులతో బుధవారం ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాభివృద్ధి ప్రతిపాదనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆయా ప్రతిపాదనలపై సభ్యుల సందేహాలను సభలో నివృత్తి చేయాలని, తగిన వివరాలు అందించాలని తెలిపారు. ప్రశ్నావళితో పాటు అనుబంధ ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చేందుకు అనువుగా పూర్తి వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. అన్ని డివిజన్లలోని అభివృద్ధి ప్రతిపాదనలపై సమాచారాన్ని ముందుగానే ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతాల వారి అభివృద్ధి, మౌలిక వసతులు, సదుపాయాలపై అధికారులకు ఆయన సూచనలు చేశారు. అన్ని విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

విస్తృతంగా సేవా కార్యక్రమాలు

న్యూస్‌టుడే బృందం : పేదలకు మంచి చేయాలనే ఉద్దేశంతో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ బండ్లు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఆయన కుమారుడు, తెదేపా యువ నాయకుడు సిద్ధార్థ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించారు. అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో పీ-4 పథకంలో భాగంగా చిరు వ్యాపారులకు 10 తోపుడు బండ్లు, ఇద్దరికి బ్యాటరీ ట్రై సైకిళ్లు అందజేశారు. ❖ వాంబేకాలనీలో అమ్మ ప్రేమ ఆదరణ వృద్ధాశ్రమంలో బొండా జన్మదిన అన్నదానం చేశారు. 60వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కంచి దుర్గ శేఖర్, ఆధ్వర్యంలో జెవర్ సూర్య, ఇన్‌ఛార్జి మద్దేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ❖ కేఎల్ దుర్గారావు ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో పేదలకు భోజనం పంపిణీ చేశారు. 64వ డివిజన్ కార్పొరేటర్ రవికుమార్, హర్షసాయి, బాబు, తేళ్ల భవానీ తదితరులు కేకులు కోశారు. ❖ మాచవరంలో శ్రీదాసాంజనేయస్వామి వారిని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు చేశారు. ❖ 26వ డివిజన్‌లో వల్లభనేని సతీష్, తోట పాండుల ఆధ్వర్యంలో కేక్ కోసి నాయకులు, కార్యకర్తలు పంచారు.

తోపుడు బండ్లు, ట్రై సైకిల్ అందిస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, సిద్ధార్థ

మర్యాదపూర్వక కలయిక

పాయకాపురం, న్యూస్‌టుడే : ఇటీవల వివిధ స్టేషన్లలో శిక్షణ పొందిన పలువురికి నున్న పోలీసు స్టేషన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఎస్సైలు ఆర్.మధుశ్రీ, బి.సోనియా, ఎమ్.శివకుమార్‌లు మంగళవారం సీఐ కృష్ణమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనకు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఐ.. వారికి పలు సూచనలు చేశారు.

సీఐ కృష్ణమోహన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సోనియా, మధుశ్రీ, శివకుమార్

ప్రకృతి వ్యవసాయానికే మొగ్గు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : సాగులో రసాయన విధానాలు అవలంబిస్తున్న రైతులు సహజ సిద్ధమైన ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (డీఏవో) విజయకుమారి విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 5 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.శంకర్ నాయక్ నేతృత్వంలో నగరంలోని ఏపీఏపీఎల్ భవనంలో మంగళవారం ప్రారంభించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీసీఎన్ఎఫ్ ఛైర్మన్ విజయకుమార్ (విశ్రాంత ఐఏఎస్), రైతు సాధికార సంస్థ సీనియర్ సలహాదారు రాయుడు తదితరులు వర్చువల్ విధానంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఉద్యానాధికారి వేణు మాధవ్, ఆర్మీస్ అరుణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి బాలాజీకుమార్, పక్కన శంకర్ నాయక్ తదితరులు

14న శ్రీనివాస కల్యాణం

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఈ నెల 14న కందుకూరి కల్యాణ మండపంలో స్నేహలయ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.వెంకటరెడ్డి, చిలుకోటి మురళీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తిరుమల దేవస్థానం ఆగమ పండితుడు నారాయణం తనూజ విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. విజయనగరం జిల్లాకు చెందిన గంగాధరంభట్ల రాధాకుమారి బృందం.. స్వామి వారి కీర్తనలు ఆలపిస్తారని తెలిపారు. లోక కల్యాణార్థం గత దశాబ్దంగా ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.

ఎంఆర్ఐ పని చేయక అవస్థలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎంఆర్ఐ వైద్య పరికరం మంగళవారం పని చేయలేదు. యంత్రం ఉన్న గదిలో ఏసీ స్పార్క్‌లు మరమ్మతులకు గురయ్యాయి. మధ్యాహ్నం వరకు రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. సర్వీస్ నిమిత్తం యంత్రాన్ని నిలిపివేయడంతో రోగులు వరుస కట్టారు. సాయంత్రానికి పునరుద్ధరించారు. స్కాన్ తీయించుకోవాల్సిన రోగులను నేడు (బుధవారం) రమ్మనడంతో వారంతా నిరాశగా వెనుదిరిగారు.

పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ప్రజారోగ్య విభాగం అధికారులతో కలిసి ప్రధాన కార్యాలయంలో బుధవారం వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పలు అవార్డులు రావడానికి కార్మికుల శ్రమ, కృషి కారణమని కొనియాడారు. నగరపాలక సంస్థ పరిధిలోని కార్మికులందరికీ వస్త్రాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, ప్రజారోగ్య విభాగం అధికారులు

అక్రమ రవాణా బాధితులకు పునరావాసం కల్పించాలి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : అక్రమ రవాణాకు గురైన బాధిత మహిళలకు ప్రభుత్వం పునరావాసం కల్పించాలని 'విముక్తి' సంస్థ కార్యదర్శి శాంతి కోరారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం గాంధీనగర్‌లోని ఒక హోటల్‌లో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి అక్రమ రవాణా బాధితులకు నిర్దిష్టమైన పునరావాసం, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సమాజంలో గౌరవంగా జీవించేలా ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ.. 2019 నుంచి 2023 జూన్ వరకు రాష్ట్రంలో 21 స్వధార్ హౌమ్స్, ఐదు ఉజ్వల హౌమ్స్‌లో 2,737 మంది బాధితులను చేర్చినట్లు తెలిపారు. వీరిలో 80 శాతం మందికి పునరావాసం, ఇళ్ల స్థలాల కేటాయింపు, రేషన్ కార్డులు వంటివి అందలేదని వివరించారు. సంయుక్త కార్యదర్శి దుర్గ మాట్లాడుతూ.. 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యాంటీ ట్రాఫికింగ్ పాలసీని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సభ్యురాలు అనూష, ఎస్.పవన్‌కుమార్, వి.భాస్కర్, మెహరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాంతి

రద్దీ దారిలో వాహనాల బారులు

నిత్యం రద్దీగా ఉండే కేదారేశ్వరపేట ప్రధాన రోడ్డుపైనే కొందరు వ్యాపారులు నిర్వహిస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పండ్ల ఎగుమతులు, దిగుమతులు చేస్తున్నారు. ప్రభాస్ కళాశాల నుంచి ఎర్రకట్ట వరకు రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. వన్‌టౌన్ నుంచి టూ టౌన్‌కు ఇటుగానే వెళుతుంటారు. ఇదే రహదారిలో విద్యాసంస్థలు ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సైతం అవస్థలు పడుతున్నారు. లారీలు, భారీ వాహనాలు పండ్ల మార్కెట్ వద్ద సీకే రెడ్డి రోడ్డు ప్రధాన ముఖద్వారం నుంచి రాకపోకలు సాగించాల్సి ఉంది. కానీ మెయిన్ లైన్‌లోనే నిలుపుతున్నారు. గతంలో ఇటువైపుగా లారీలు రాకుండా గడ్డర్లు ఏర్పాటు చేయగా వ్యాపారులు తొలగించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నిలపకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కేదారేశ్వరపేట**

మలుపులో ముప్పు

చుట్టుగుంట కూడలిలో బి.ఎస్.ఎన్.ఎల్. భవన్ మలుపు వద్ద ఓపెన్ డ్రెయిన్ ప్రమాదకరంగా ఉంది. ఓపెన్ డ్రెయిన్‌పై దిమ్మెలు లేక ఖాళీగా ఉంది. దుర్గాపురం వైపు నుంచి వచ్చే చోదకులు ఇక్కడ మలుపు తిరిగి కారల్ మార్క్స్ రోడ్డులోకి వెళతారు. ఎవరైనా అజాగ్రత్తగా ఉన్నా.. డ్రెయిన్‌లో పడిపోయే అవకాశం ఉంది. రాత్రి వేళ ఒకింత చీకటిగా ఉంటుంది. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే డ్రెయిన్‌పై దిమ్మెలు వేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సూర్యారావుపేట**

గుంతల వీధి..!

రాజీవ్‌నగర్ 20-72 ఫ్లాట్స్ రోడ్డులోని అంతర్గత వీధులన్నీ గుంతలమయంగా మారాయి. గత ఏడాది యూజీడీ పనులు నిమిత్తం వాటిని తవ్వి వదిలేశారు. దీనివల్ల రాకపోకల సమయంలో చోదకులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరమ్మతులు చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పాయకాపురం**

చెత్త తరలించరూ..

అజిత్‌సింగ్‌నగర్ రామ్‌నగర్ కాలనీలో చెత్త సేకరణలో పారిశుద్ధ్య కార్మికులు జాప్యం చేస్తున్నారు. డంపర్ బిన్నులు నిండిపోయి ఉండడంతో.. చెత్త ఎక్కడ వేయాలో ప్రజలకు అర్థంకాని పరిస్థితి. కింద పడేస్తుండడంతో.. కుక్కలు చిందర వందర చేస్తున్నాయి. నిల్వలు పేరుకుపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని, అనారోగం బారిన పడతామని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ప్రతి రోజూ చెత్త తరలించేలా చూడాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

'నెహ్రూపై మోదీ వ్యాఖ్యలు అభ్యంతరకరం'

విజయవాడ (గవర్నర్‌పేట): దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై ప్రస్తుత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల పేర్కొన్నారు. ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను, దేశ చరిత్రను తీవ్రంగా అవమానించినట్లేనని మంగళవారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో భాజపా పూర్వీకులు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఏనాడైనా వందే మాతరం ఉచ్చరించారా? అని ప్రశ్నించారు. జాతీయ పతాకానికి ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడైనా సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్‌ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై మూడు రంగుల జెండా ఎగిరిందా? అని నిలదీశారు. జాతీయగీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. స్వాతంత్రోద్యమ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తున్నారని విమర్శించారు. విభజించు పాలించు సిద్ధాంతాలను మళ్లీ ఆచరిస్తున్న మోదీ మరో అభినవ బ్రిటీషర్ అని షర్మిల పేర్కొన్నారు.

నిత్యం నీటి పరీక్షలు చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలో నిత్యం నీటి పరీక్షలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరు రోడ్డు, పున్నమిఘాట్, కృష్ణవేణిఘాట్, భవానీఘాట్ ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని గుర్తించేందుకు నిత్యం అన్ని ప్రాంతాల్లోనూ నీటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ క్రీడా ప్రాంగణం వద్ద మరుగుదొడ్లకు సంబంధించిన పనులను వేగంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. భవానీ దీక్షల విరమణకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. తాత్కాలిక మరుగుదొడ్లు నిర్దేశిత ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగు నీరు అందించేందుకు ఏడు స్టాక్ పాయింట్లు, 84 పంపిణీ కేంద్రాలను అందుబాటులో ఉంచి, కంపెనీలు సరఫరా చేసిన తాగునీటిని మాత్రమే అందించాలని సూచించారు. రమ్యకీర్తన, అర్జునరావు, సత్యకుమారి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

31 నుంచి సీఐటీయూ మహాసభలు

మధురానగర్, న్యూస్‌టుడే : ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మిక హక్కులు, సంక్షేమం, దేశీయ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకు పోరాటం చేస్తున్నట్లు సీఐటీయూ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు పేర్కొన్నారు. విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు నిర్వహించే అఖిల భారతీయ 18వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. దీనికి సంబంధించిన గోడపత్రికలను మంగళవారం దుర్గాపురంలోని కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జనవరి 4న భారీ ప్రదర్శన, ఆర్‌కే బీచ్‌లో బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. వేలాదిగా కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి.. కార్మికులను కట్టు బానిసలుగా చేయాలని కేంద్రం చూస్తోందన్నారు. గత 11 సంవత్సరాలుగా జీఎస్టీ పేరుతో రూ. లక్షల కోట్లు గుంజుకున్న కేంద్రం.. ఇప్పుడు కొంత తగ్గించి గొప్ప మేలు చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని, లేదంటే పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ సెంట్రల్ సిటీ నాయకులు ఎం.సీతారాములు, వై.సుబ్బారావు, ఎం.బాబూరావు, బి.గోవిందు, ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న దుర్గారావు, సీతారాములు తదితరులు

పెద్దేశ్వర్ హెల్త్‌కేర్‌లో అరుదైన శస్త్రచికిత్సలు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటరు ఈ.ఎన్.టి. విభాగం ఆధ్వర్యంలో రెండు అరుదైన శస్త్రచికిత్సలు చేసినట్లు ఆసుపత్రి ఎండీ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం వెల్లడించారు. మంగళవారం వారు ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడారు. ఛాతి భాగంలో గుండె వరకు థైరాయిడ్ వ్యాపించిన 89 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతంగా శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు. మరో కేసులో ఒక పేషెంట్‌కు తలకు 1 సెంటీ మీటరు డిఫెక్ట్ ఉండడంతో.. బ్రెయిన్ ఫ్లూయిడ్ లీకై ముక్కు వరకు వ్యాపించిందని తెలిపారు. సాధారణంగా నాలుగైదు మిల్లీ మీటర్లు మాత్రమే డిఫెక్ట్ ఉంటుందని చెప్పారు. అత్యంత అధునాతన ఎండోస్కోపీ విధానంలో సర్జరీ చేసి ఈ హైరిస్క్ కేసు సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. ఈ తరహా సర్జరీ విజయవాడ ప్రాంతంలో ఇదే మొట్టమొదటి సారి అని తెలిపారు. హైదరాబాద్‌లోని పలు పెద్ద ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయడానికి నిరాకరించగా.. ఈ కేసులను తాము ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు చెప్పారు. అత్యంత అరుదైన శస్త్రచికిత్సలను ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పవన్‌కుమార్ చేశారని ఆయన్ని అభినందించారు.

డాక్టర్ పవన్‌కుమార్‌ను అభినందిస్తున్న వైద్యులు పెద్దేశ్వరరావు, ఆకాశ్

పామర్రు సీఐపై చర్యలకు డిమాండ్

విజయవాడ(గాంధీనగర్): చిరుశ్రీ మదర్ థెరెసా ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తనపై పామర్రు సీఐ వి.శుభాకర్ కక్షపూరితంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని ట్రస్టు వ్యవస్థాపకుడు మద్దినేని దుర్గానాయుడు ఆరోపించారు. మంగళవారం ఆయన విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 2023 సంవత్సరంలో సీఐ తనపై రేప్ కేసు పెట్టారని.. ఆ సమయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను కాపాడారని చెప్పారు. తన భార్యపైనా అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సేవా కార్యక్రమాలు గుర్తించి ప్రభుత్వం ట్రస్టుకు స్థలం కూడా కేటాయించిందని గుర్తు చేశారు. 18ఏళ్లుగా సేవలు అందిస్తున్న దుర్గానాయుడిపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని కాపు ఐకాస అధ్యక్షుడు అమ్మ శ్రీనివాస్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సీఐపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మద్దినేని నారీమణి, కాపు ఐకాస నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుర్గానాయుడు. పక్కన నారీమణి, కాపు ఐకాస నాయకులు

అంశాలు సాధారణం.. పాలకుల వైఖరి భిన్నం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నారు. ప్రధాన, అదనపు ఎజెండా కింద 177 అంశాలు చర్చకు ప్రవేశ పెడుతున్నారు. అందులో అత్యధికం సాధారణ ప్రతిపాదనలే కాగా, టేబుల్ అంశాలుగా 88 కి కింద మరిన్ని ప్రవేశ పెట్టేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని పలు వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రతిపాదన, న్యాయ స్థానం పరిధిలోని వివాదాస్పద విద్యాధరపురం ఇళ్ల కూల్చివేత అంశాలను చర్చకు తెచ్చేందుకు యత్నిస్తున్నారు. వైకాపా మాజీ ప్రజాప్రతినిధుల ప్రోద్బలంతో వాటిని చర్చకు ప్రవేశపెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

★ నాయకుల విగ్రహాల ఏర్పాటు, వీధి పేర్లకు కార్పొరేటర్ల కుటుంబ సభ్యుల పేర్లు వంటి ప్రతిపాదనలు ఆమోదానికి తెస్తున్నారు. అధికార, విపక్ష సభ్యులు, అధికారులు ప్రవేశ పెట్టే అత్యధిక ప్రతిపాదనలు చర్చకు రానుండగా, పలు ప్రతిపాదనలు, పాలకుల వైఖరిని విపక్షాలు వ్యతిరేకించనున్నారు. సాధారణ నిధులు, ఉద్యోగ, కార్మికుల సమస్యలు, పేదల ఇళ్ల కేటాయింపులో జాప్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబట్టడంలో పాలకుల వైఫల్యం అంశాలను సీపీఎం, విపక్ష సభ్యులు ప్రస్తావించనున్నారు.

కౌన్సిల్ సమావేశం నేడు

చర్చకు ప్రతిపాదనలు

వర్షపునీటి పారుదల వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు రూ. 600 కోట్లతో కూడిన డీపీఆర్ ప్రతిపాదన ఆమోదానికి పెడుతున్నారు. రూ. 150 కోట్లు తన వాటాగా నగరపాలక సంస్థ భరించేలా ప్రతిపాదన తెస్తున్నారు.

★ 10 కల్యాణ మండపాలు, 18 సామాజిక భవనాలు, 2 కర్మల భవనాలను ఈ- వేలంలో అద్దెకిచ్చే ప్రతిపాదన తెస్తున్నారు. వాటిపై వచ్చే ఆదాయాన్ని కార్పొరేషన్‌కు సక్రమంగా జమ చేసేలా అధికారులతో పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రతిపాదన ప్రవేశ పెడుతున్నారు.

★ గుంతలు పూడ్చే యంత్రాన్ని రూ. 1.48 కోట్ల ఎన్‌సీఏపీ నిధులతో కొనుగోలుకు జిల్లాస్థాయి పర్యవేక్షక కమిటీ అనుమతించగా, ఆ యంత్రాన్ని ఐదేళ్ల పాటు పర్యవేక్షించేందుకు ఏడాదికి రూ. 9,52,999 సాధారణ నిధులు చెల్లించే ప్రతిపాదన తెస్తున్నారు.

★ ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో విజ్ఞానయాత్ర పేరిట కార్పొరేటర్లు పలు ప్రాంతాల్లో పర్యటించారు. అందుకు రూ. 60,28,173 ఖర్చు చేయగా, మేయర్ ముందస్తు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు కౌన్సిల్ ర్యాటిఫికేషన్ కోసం ప్రవేశ పెడుతున్నారు.

పేదలకు చేయూత

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీటర్ జోసఫ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మంగళవారం న్యూరాజరాజేశ్వరి పేటలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం బ్లాకుల వద్ద కేకు కోశారు. 200 మందికి చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ అన్సారీ, కోఆర్డినేటర్ మీసాల రాజేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షురాలు జులేఖ, నగర ప్రధాన కార్యదర్శి సుభాష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కండెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌పేట: ఆంధ్రరత్నభవన్‌లో కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ, వి.గురునాథం, నరహరిశెట్టి నరసింహారావు తదితరులు కేకు కోశారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. షేక్ ఖుర్షీదా తదితరులు పాల్గొన్నారు.


వృద్ధురాలికి చీర అందిస్తున్న జోసఫ్, జులేఖ తదితరులు

(c) eenadu

ఈనాడు అనకాపల్లి

ఆవకాయ.. ఈ పేరు చెబితే నోరూరనివారు ఉండరు. అందునా హరిపాలెం తీపి ఆవకాయ అంటే రుచే వేరు. లొట్టలేసుకుంటూ తింటారు. అందుకే ఇక్కడ తయారైన పచ్చడి రుచి అండమాన్ వరకు వ్యాపించింది.

మన తీపి ఆవకాయ.. మహారుచి!

హరిపాలెం నుంచి అండమాన్ వరకు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెంకు చెందిన దాడి ఆదియ్య 50 ఏళ్ల క్రితం బర్మా నుంచి స్వగ్రామానికి తిరిగివచ్చి స్థిరపడ్డారు. ఈయనే మొదట గ్రామంలో ఆవకాయ తయారీ ప్రారంభించి 30 ఏళ్లపాటు కొనసాగించారు. ఈయనను చూసి ప్రేరణ పొందిన గ్రామంలోని ఇంకొందరు పచ్చడి తయారీకి ఉపక్రమించారు. ఇప్పుడు ఈ గ్రామంలో 250 కుటుంబాలు ఆవకాయ తయారీతో ఉపాధి పొందుతున్నాయి. గ్రామంలో ఏ ఇంట చూసినా ఆవకాయ ఘుమఘుమలే కనిపిస్తాయి.

■ ఈ ప్రాంతానికి చెందినవారు ఉపాధి నిమిత్తం, వివాహానంతరం దుబాయ్, సింగపూర్, మలేసియా, అమెరికాల్లో స్థిరపడ్డారు. వారు ఇక్కడకు వచ్చినప్పుడల్లా తప్పకుండా ఆవకాయ వెంట తీసుకెళ్తుంటారు. ఈ గ్రామానికి చెందిన పలువురు మహిళలు అండమాన్ దీవుల్లో కొన్నినెలల పాటు ఉపాధి నిమిత్తం నివాసం ఉంటారు. ఆ సమయంలో పచ్చడి తయారు చేసి తీసుకెళ్లి అక్కడ విక్రయిస్తారు. ఇలా ప్రతి ఏటా రూ. 60 లక్షల ఖరీదు చేసే ఆవకాయ తయారు చేసి విక్రయిస్తూ ఏడాదికి రూ. 1.20 కోట్ల వరకు టర్నోవర్ చేస్తున్నారు.

■ ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు అండమాన్, ఒడిశాలోని కటక్, పూరి, కర్ణాటకకూ హరిపాలెం ఆవకాయ ఎగుమతి అవుతుంది. ప్రభుత్వం నుంచి రాయితీలు, వడ్డీలేని రుణాలు అందితే తీపి ఆవకాయకు హరిపాలెంను బ్రాండ్‌గా మార్చుతామని స్థానిక మహిళలు చెబుతున్నారు.

అక్కడే నాటుతారు.. ఆనక నరుకుతారు!

కె.బి. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కొండకోట-బంగారుమెట్ట (కె.బి.) రహదారి పక్కన ఉపాధిహామీ పథకం కింద ఇప్పటికే రెండుసార్లు మొక్కలు నాటారు. ఇందుకోసం రూ. లక్షలు ఖర్చు చేశారు. చెట్టు ఏపుగా పెరిగిన తర్వాత విద్యుత్తు సిబ్బంది వాటిని పూర్తిగా నరికేసి మోడు చేశారు. సామాజిక అటవీ సిబ్బంది మళ్లీ అదే తీగల కింద తాజాగా మొక్కలు నాటారు. రాజాం వెదుళ్లగెడ్డ వంతెన దగ్గర నుంచి కొండ్రం వరకు 4 కి.మీ. పరిధిలో చోడవరం రేంజ్, అక్కడ నుంచి అనకాపల్లి వరకు 8కి.మీ. పరిధిలో అనకాపల్లి రేంజ్ సామాజిక అటవీ విభాగం అధికారులు మొక్కలు నాటుతున్నారు.

గ్రావెల్ దందా.. ఆపేదుందా?

ఈనాడు డిజిటల్, అనకాపల్లి న్యూస్‌టుడే, సబ్బవరం

'ఒక గ్రావెల్ లారీ బయటకు వెళ్లిందంటే.. రూ. 8 వేలు. అదే కొన్నిలారీలు ఒక రాత్రంతా నడిస్తే.. రూ. లక్షల వ్యాపారం. అలా వచ్చిన ఆదాయంలో కొంత ముడుపులు చెల్లించేస్తే.. అక్రమ వ్యాపారానికి అడ్డుండదు. కేసులూ ఉండవు''.. ఇదీ సబ్బవరం మండలంలో గ్రావెల్ అక్రమార్కులు అనుసరిస్తున్న పంథా.

సబ్బవరం మండలం అంటే.. గ్రావెల్ దందాకు అడ్డాగా మారింది. నిన్న, మొన్నటి వరకు గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు సాగించిన వారు ఇప్పుడు బరితెగించారు. స్థానిక నేతలు, కొంతమంది రెవెన్యూ అధికారుల పేరుతో బహిరంగంగా తవ్వేస్తున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసినా.. రెవెన్యూ అధికారులు అడపాదడపా తనిఖీలతో మమ అనిపించేస్తున్నారు.

సూదికొండ సర్వే నం.286 నుంచి గ్రావెల్ తవ్వేసిన క్వారీ

▲ విశాఖ నగరం శివారులో లేఅవుట్ల అభివృద్ధితో గ్రావెల్‌కు డిమాండ్ ఏర్పడింది. దీంతో అక్రమార్కుల కన్ను సబ్బవరం మండలంలో కొండవాలు ప్రాంతంపై పడింది. గంగవరం, వెదుళ్లనరవ, నంగినారపాడు, అసకాపల్లి, రాయపురఅగ్రహారం, గాలిభీమవరం, ఒమ్మివానిపాలెం, రైవాడకాలువ -నల్లకొండ మధ్య అటవీ భూమిని ఆనుకొని తవ్వకాలు చేస్తున్నారు.

▲ గతంలో వైకాపాలో చక్రం తిప్పినవారే ఇప్పుడు అధికార పార్టీ నేతలతో జట్టుకట్టారు. ఇంతవరకు ట్రాక్టర్లతో తరలించినవారు ఇప్పుడు ఏకంగా భారీ లారీలతో తరలించేసి సొమ్ము చేసుకుంటున్నారు.

▲ ఇటీవల అంతకాపల్లి శివారు రైవాడ కాలువ-నల్లకొండ మధ్య అటవీ భూమిని ఆనుకుని గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా చేస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు సమాచారం ఉన్నా.. చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

▲ సూది కొండ సర్వే నం. 286లోని వంగలి వెళ్లే రహదారిలో కేజీబీవీ-పెదగరువు మధ్య తవ్వకాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆరిపాక నుంచి నల్లరేగులపాలెం వెళ్లే రహదారిలో నల్లరేగుల పాలెం అటవీ భూమినీ కొల్లగొట్టేస్తున్నారు.

తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తాం.. సబ్బవరం మండలంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించాం. చర్యలు కూడా చేపడుతున్నాం. రెవెన్యూ అధికారులను ఎప్పటికప్పుడు వెళ్లి పరిశీలించేలా పర్యవేక్షిస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా సహజ వనరులను కొల్లగొడితే కఠిన చర్యలు తప్పవు. పోలీసులకు కూడా చెప్పి నిఘా పటిష్ఠం చేస్తాం.
– శ్రీనివాస్, మైనింగ్ ఏడీ, అనకాపల్లి

బోదెలు తవ్వేందుకూ ఓ యంత్రం

అనకాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో చెరకు పంటపై పరిశోధనలు చేస్తున్న అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి మరో గౌరవం దక్కింది. చెరకు సాగులో బోదెలు తీసేందుకు ఉపయోగించే యంత్రాన్ని ఇక్కడ వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించారు. దీనికి పేటెంట్ హక్కు లభించింది. దీనికి సంబంధించిన వివరాలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు బి.ఆదిలక్ష్మి 'న్యూస్‌టుడే'కి వివరించారు.

✦ చెరకు సాగులో బోదెలు చాలా ప్రధానం. చెరకు పంటకు వీటి ద్వారానే నీరు అందిస్తారు. చెరకు సాగు చేసే ముందు భూమిని బాగా కలియదున్నాలి. తర్వాత బోదెలు తీసుకుని విత్తనం ముచ్చులు నాటుకోవాలి. గతంలో పశువుల సహాయంతో కర్రతో చేసిన నాగలి ద్వారా బోదెలు తీసేవారు. ఇప్పుడు పశువుల వాడకం బాగా తగ్గింది. దుక్కులన్నీ దాదాపుగా ట్రాక్టరుతోనే చేస్తున్నారు. కానీ బోదెలు చేసేందుకు సరైన పరికరం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. కూలీలలోనే బోదెలు తీస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఒక యంత్రాన్ని రూపొందించారు. దీని ఖరీదు రూ. 20 వేలు. ట్రాక్టరుకు అనుసంధానం చేస్తే పనిచేస్తుంది. ఎకరా భూమిలో ఇద్దరు కూలీలు బోదెలు తీసేందుకు ఆరు గంటల సమయం పడుతుంది. అదే యంత్రంతో చేస్తే కేవలం అరగంటలో పూర్తి చేయవచ్చు. దీని వల్ల సమయం ఆదా కావడమే కాకుండా సాగు ఖర్చు తగ్గుతుంది.

కలపకు జీవం.. కళకు గౌరవం

ఏటికొప్పాక కళాకారుడికి జాతీయ పురస్కారం

ఈనాడు డిజిటల్ అనకాపల్లి, ఎలమంచిలి, న్యూస్‌టుడే

సొంత ఇల్లు లేదు. అద్దెకు తీసుకున్న చిన్న షెడ్‌లో ఉంటూ లక్కబొమ్మలు తయారు చేసే ఓ యువ కళాకారుడు. హస్తకళ ప్రాచుర్యం పెంచాలని.. గత వైభవాన్ని తీసుకురావాలనే సంకల్పంతో అహరహం శ్రమించాడు. అంకుడు కర్రపై బొమ్మలు చెక్కుతూనే తన ఆలోచనలకూ పదును పెట్టాడు. బొమ్మలను మరింత అందంగా తీర్చిదిద్దాడు. ఏటికొప్పాక కీర్తి ప్రతిష్ఠలను దిల్లీ స్థాయికి తీసుకెళ్లాడు. ఏటికొప్పాక యువ హస్తకళాకారుడు గొర్స సంతోష్ కుమార్ అత్యున్నతమైన శిల్పగురు పురస్కారాన్ని మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందుకున్నాడు.

గణతంత్ర వేడుకలకు సంతోష్ తయారు చేసిన లక్కబొమ్మల శకటం నమూనా బొమ్మ

సంతోష్ కుమార్ ఏడో తరగతి వరకూ చదువుకున్నారు. భార్య భారతి, పిల్లలు రిషి, రక్షితతో కలిసి చిన్న రేకుల షెడ్డులో ఉంటూ లక్కబొమ్మలు తయారు చేసి ఉపాధి పొందుతున్నారు. ఇలా సాగిపోతున్న ఈయనకు వినూత్నంగా ఏదైనా చేయాలన్న ఆలోచన వచ్చి గణతంత్ర వేడుకలకు దిల్లీలో ఏర్పాటు చేసే శకటానికి లక్కబొమ్మ డిజైన్ చేసి పంపించగా.. గతేడాది గణతంత్ర వేడుకల్లో ఈ శకటం మనరాష్ట్రానికి మూడో బహుమతి తెచ్చిపెట్టింది. అంతటితో ఆయన ఆగలేదు. ఏదైనా బొమ్మ తయారుచేసి జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలనే ఆలోచన వచ్చింది. దసరా పండగకు ఇళ్లల్లో పెట్టే బొమ్మల కొలువును తలపించేలా బొమ్మను తయారు చేశారు. అత్యున్నతమైన శిల్పగురు పురస్కారానికి పంపగా అవార్డుకు ఎంపికైంది.

గ్రామానికే గుర్తింపు ... కొవిడ్ సమయంలో లక్కబొమ్మలకు డిమాండ్ పూర్తిగా పడిపోయింది. ఈ కళ అంతరించిపోతుందన్న భయం నెలకొంది. అలా జరగకుండా ఉండాలంటే జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు రావాలని భావించా! అందుకే వినూత్నంగా ఆలోచించి ఈ బొమ్మలను తయారు చేశా. ప్రజల్లో మార్పు వచ్చింది. జనం మళ్లీ ఈ బొమ్మలవైపు చూస్తున్నారు. సీమంతాలు, పెళ్లిళ్లు, పుట్టినరోజులకు ఈ బొమ్మలను బహుమతిగా ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. ఈ అవార్డు మా గ్రామానికి వచ్చిందిగా భావిస్తున్నా. – సంతోష్‌కుమార్

స్క్రబ్‌టైఫస్‌పై ముందుజాగ్రత్త చర్యలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ముందుజాగ్రత్త చర్యలు, అప్రమత్తంపై చైతన్య సదస్సులకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఈ వ్యాధి తీవ్రత లేనప్పటికీ నర్సీపట్నం డివిజన్‌లో అవగాహన కార్యక్రమాలతోపాటు జ్వరాల కేసులను నిశితంగా పరిశీలించేలా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో గతేడాది 42 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం దేవరాపల్లి, చౌడువాడల్లో రెండు అనుమానిత కేసులు రాగా చికిత్స అందించారు. జ్వరాలన్నీ స్క్రబ్ టైఫస్ కానప్పటికీ ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

శతశాతం ఉత్తీర్ణతకు కార్యాచరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా విద్యార్థులు పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాలో వసతి గృహాల అధికారులు, ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వసతిగృహాల్లో విద్యార్థులు అందరూ పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. 100 రోజుల కార్యాచరణ పక్కాగా అమలు చేయాలన్నారు. సెలవులకు ఇంటికి వెళ్లిన వసతి గృహ విద్యార్థులను తక్షణమే వెనక్కి తీసుకురావాలన్నారు. పబ్లిక్ పరీక్షలు ముగిసే వరకు అందరూ వసతి గృహాల్లో ఉండాలన్నారు. వీరి రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు.

రబీ సాగుకు అనువైన రకాలివే..

అనకాపల్లి, న్యూస్‌టుడే: రబీ సాగు చేసే రైతులు అనువైన రకాలను ఎంపిక చేసుకోవాలని పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుందరావు తెలిపారు. పరిశోధన కేంద్రంలో మంగళవారం వాతావరణ ఆధారిత సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరిలో ఎంటీయూ 1121, 1153, 1156, 1293, ఎన్ఎల్ఆర్ 3238, బీపీటి 2411 రకాలు రబీ సాగుకు అనుకూలమన్నారు. వరి కోతలు కోసే రెండు, మూడు రోజుల ముందు పొలంలో తేమ ఉంటే జనుము వేసుకోవాలన్నారు. ఎటువంటి నీటి తడులు లేకుండా కేవలం మంచుతోనే పంట చేతికి వస్తుందన్నారు. జనుములో ఎస్‌యూఐఎన్-037, 053, జెఆర్‌జె-610 రకాలు అనుకూలమన్నారు. వరి కోతలు కోసే రైతులు అపరాలతో పాటు దుక్కి లేకుండా మొక్కజొన్న సాగు చేయవచ్చని వివరించారు.

బాల్యానికి చిక్కుముళ్లు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

■ చోడవరంలో పదోతరగతి చదువుతున్న బాలికను 22 ఏళ్ల యువకుడికి ఇచ్చి వివాహం చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు వివాహాన్ని ఆపారు. మాకవరపాలెం, బుచ్చెయ్యపేట ప్రాంతాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలికలకు వివాహాలు చేస్తుండడంతో వీటిని కూడా నిలిపివేశారు.

ఆడపిల్లను భారంగా భావించి చిన్నవయస్సులో వివాహాలు చేస్తున్నారు. వీటిని అరికట్టేందుకు గతనెల 27 నుంచి జనవరి 8 వరకు వందరోజుల ప్రణాళిక రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతి, ఇంటర్ చదువుతున్న బాలికలకు వివాహాలు చేస్తున్నారు. దీనివల్ల చిన్న వయస్సులోనే గర్భం దాల్చుతున్నారు. ప్రసవానంతరం అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆడపిల్లల చదువు, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. ఉచిత విద్యను అందిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. వీటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి బాల్యవివాహాలు అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నా చాలామందిలో మార్పు రావడం లేదు. ఫలితంగా బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టడంపై 100 రోజుల ప్రణాళికను ప్రభుత్వం రూపొందించి ప్రచారం చేస్తున్నారు.

★ గిరిజనులు అధికంగా ఉన్న మన్యం సమీప ప్రాంతాల్లోనూ నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా 18 సంవత్సరాలు రాకముందే అమ్మాయిలకు పెళ్లి చేస్తున్నారు. వీరు చిన్న వయసులోనే గర్భం దాల్చడంతో అనేక ఆరోగ్యపరమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.



గ్రామ కమిటీల ఏర్పాటు... బాల్య వివాహాలను అరికట్టేలా జిల్లాలో 11 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేశాం. వీరితో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. 100 రోజుల ప్రణాళికలో భాగంగా పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు, మతపెద్దలతో సమావేశాలు, గ్రామస్థాయి నాయకులు, సంబంధిత సిబ్బందితో సమావేశాలు నిర్వహిస్తాం. బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. సమాచారం ఇస్తే చర్యలు వెంటనే ఆపేలా చర్యలు తీసుకుంటాం. – రమేశ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి

ఆటలో మేటిగా.. వైకల్యంలోనూ ధీటుగా!

అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న గణేష్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

పుట్టుకతోనే వైకల్యం. కానీ అధైర్యపడలేదు. పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేశాడు. తనకు నచ్చిన వాలీబాల్ క్రీడలో నిరంతరం సాధన చేస్తూ లక్ష్యాలను సాధిస్తున్నారు. ఎస్.రాయవరానికి చెందిన పారా వాలీబాల్ క్రీడాకారుడు అన్నం గణేష్. నిత్యం సాధన చేస్తూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

గణేష్‌ది సాధారణ మధ్యతరగతి కుటుంబం. తల్లిదండ్రులు.. అర్జునరావు, మణి. ఇద్దరూ వ్యవసాయ కూలీలే. గణేష్‌కు పుట్టుకతోనే కుడికాలికి పోలియో సోకింది. ఇతడి ప్రాథమిక, ఉన్నత విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్తి చేశారు. చిన్నతనం నుంచి క్రీడలపై ఆసక్తి ఉండటంతో పాఠశాల స్థాయి నుంచి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీల్లో రాణించేవారు. క్రికెట్, వాలీబాల్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. అన్ని క్రీడలు ఆడటం కష్టమని భావించి.. వాలీబాల్‌ను ఎంచుకుని సాధన ప్రారంభించారు. ఎలమంచిలి డిగ్రీ కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడు పోలిరెడ్డి తర్ఫీదులో వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం జాతీయ, అంతర్జాతీయ, పారా ఒలింపిక్స్ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు.

సిట్టింగ్ వాలీబాల్ ఆడుతున్న గణేష్

ఇవీ సాధించిన విజయాలు

- 2025 అక్టోబర్ 12 నుంచి 18 వరకు అమెరికాలో జరిగిన వరల్డ్ పారా సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్‌లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు.
- 2024 మే 28 నుంచి జూన్ 4 వరకు చైనాలోని యువాంగ్‌లో జరిగిన బీచ్‌వాలీబాల్‌లో భారత్ తరఫున పాల్గొన్నాడు. ఇందులో రజతం గెలిచారు.
- రాజస్థాన్‌లోని జైపూర్‌లో 2024 మార్చిలో జరిగిన 12వ సిట్టింగ్ వాలీబాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నాలుగోస్థానం.
- తమిళనాడులోని తంజావూరులో 2023లో 11వ సిట్టింగ్ వాలీబాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగోస్థానం.
- విజయవాడలోని విట్ యూనివర్సిటీలో గతేడాది జరిగిన పారా వాలీబాల్ జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు.

సహకరిస్తే మరిన్ని పతకాలు సాధిస్తా.. పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లాలంటే రవాణా ఖర్చులకు కూడా వెతుక్కోవాల్సి వస్తోంది. ఇంట్లో ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోవడంతో కొన్నాళ్లు విశాఖ డెయిరీలో పని చేశా. బౌన్సర్‌గానూ అప్పుడప్పుడు వెళ్తున్నా. ప్రస్తుతం స్వయంగానే సాధన చేస్తున్నాను. ప్రభుత్వం, దాతలు ఆర్థికంగా సాయం చేస్తే.. మరిన్ని పోటీల్లో రాణిస్తాను. పారా వాలీబాల్ పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శనతో క్రీడా విభాగంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది నా కోరిక.
– అన్నం గణేష్

సాస్కీ నిధులతో గ్రామీణ రోడ్ల అభివృద్ధి

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: సాస్కీ పథకంలో భాగంగా జిల్లాలో రూ. 101.79 కోట్లతో గ్రామీణ రహదారులను 208.49 కి.మీ. మేర అభివృద్ధి చేయనున్నారు. కశింకోట మండల పరిధిలోని 16వ జాతీయ రహదారి నుంచి పడమటమ్మలోవ వరకు 5.62 కి.మీ., బీఎన్ రోడ్డు నుంచి శరభవరం 5.87 కి.మీ., బీఎన్‌రోడ్డు నుంచి కె.కొత్తకోట వరకు 5.59 కి.మీ., పినకోట నుంచి చీడికాడ మండలం కోనాం వరకు 12.35 కి.మీ. మేర రహదారులకు మోక్షం లభించనుంది.

మీరూ.. మోదీతో మాట్లాడతారా?

జనవరి 11 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం

చీడికాడ, న్యూస్‌టుడే: బాలబాలికలు ప్రధానమంత్రి మోదీతో నేరుగా మాట్లాడే సువర్ణావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. విద్యార్థుల్లో పరీక్షలపట్ల ఉన్న భయం, ఒత్తిడిని తగ్గించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు జాతీయస్థాయిలో 'పరీక్ష పే చర్చ' కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తున్నారు. ఇప్పుడు తొమ్మిదో విడత జనవరి 2026లో జరగనుంది. విద్యార్థులు తమ ప్రశ్నలు, సందేహాలు, అనుభవాలు, పరీక్షల సంసిద్ధతకు సంబంధించిన అభిప్రాయాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సమర్పించవచ్చు. పరీక్షల సీజన్ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో సన్నద్ధం కావాల్సిన విధానం, విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం, వారి భవిష్యత్తు లక్ష్యాలు తదితర అంశాలపై ఈ కార్యక్రమం జరుగుతుంది.

▮ ప్రశ్న గరిష్ఠంగా 500 అక్షరాల్లోపు ఉండాలి.
▮ రిజిస్ట్రేషన్‌కు innovateindia1.mygov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.
▮ అనంతరం పార్టిసిపేట్ బటన్‌పై క్లిక్‌చేసి విద్యార్థి - టీచర్ - తల్లిదండ్రులు అనే ఆప్షన్ ఎంచుకోవాలి.
▮ మొబైల్ లేదా ఈ-మెయిల్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు నమోదు చేయాలి.

➡ ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అవకాశం ఉంది.

▮ అక్కడ ఇచ్చే చిన్న బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వాలి.
▮ పాల్గొన్న వారందరికీ ప్రశంసాపత్రాలు లభిస్తాయి. విజేతలకు ప్రధానితో నేరుగా మాట్లాడే అవకాశం, ప్రశంసాపత్రాలు, ఎగ్జామ్ వారియర్ కిట్లు బహుమతిగా లభిస్తాయి.
▮ 2026 జనవరి 11 వరకు రిజిస్ట్రేషన్‌కు గడువు ఉంది.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
రూ. 7,500/- విలువచేసే పరీక్షలు కేవలం 3,500/-
9393752255, 9393122525

ఇంకొన్ని రోజులు జల'తాండవం'!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

అనకాపల్లి, కాకినాడ జిల్లాల పరిధిలో ఆరు మండలాల్లోని 77 గ్రామాల్లో 51,465 ఎకరాల ఆయకట్టుకు తాండవ జలాశయ నుంచి మరో వారంపాటు సాగునీరు విడుదల చేయాలని జలవనరుల శాఖ అధికారులు నిర్ణయించారు. జలాశయం నుంచి ఏటా ఖరీఫ్‌లో 120 రోజులపాటు సాగునీరిస్తుంటారు. ఈ నెల పదో తేదీతో ఆ గడువు ముగిసింది. ఆలస్యంగా నాట్లు వేశామని, మరి కొద్దిరోజులు నీరివ్వాలని కాకినాడ జిల్లా కేఈ చిన్నయ్యపాలెం, ఇందుగుబిల్లి, బీహెచ్ కోట, అనకాపల్లి జిల్లాలోని కోటవురట్ల ప్రాంతాల రైతుల నుంచి విజ్ఞాపనలు రావడంతో అధికారులు పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఎడమ ప్రధాన కాలువకు 450 క్యూసెక్కులు, కుడి ప్రధాన కాలువకు 80 క్యూసెక్కులు, నదికి 35 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.

అనకాపల్లి జిల్లాలో ఆయకట్టు:	34,518 ఎకరాలు
కాకినాడ జిల్లాలో ఆయకట్టు:	16,947 ఎకరాలు
పూర్తినీటి నిల్వ సామర్థ్యం:	4400 ఎంసీఎఫ్‌టీలు
ఎడమ కాలువ పొడవు:	19.80 కి.మీ.
కుడి కాలువ పొడవు:	15.40 కి.మీ.



తాండవ ప్రధాన కాలువలో ప్రవహిస్తున్న నీరు

జనవరి నుంచి పనులు... జలాశయం కాలువల మరమ్మతుకు కూటమి ప్రభుత్వం నిధులిచ్చింది. నర్సీపట్నం నియోజకవర్గానికి రూ.1.71 కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గానికి రూ.1.66 కోట్లు, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గానికి రూ. 22 లక్షలు, తుని నియోజకవర్గానికి రూ.61.37 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో సూపర్ పాసేజ్‌లు, సైఫన్లు, యూటీలు, మదుంల మరమ్మతు 57 చోట్ల చేపట్టాలని నిర్ణయించారు. ఖరీఫ్‌కు ముందు రూ.2 కోట్లతో అత్యవసరమైన 32 చోట్ల పనులు పూర్తి చేశారు. మిగతా పనులు జనవరి నుంచి చేపట్టనున్నట్లు ప్రాజెక్టు డీఈఈ అనూరాధ పేర్కొన్నారు.

వ్యర్థాలకు రూపం

ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో వ్యర్థాలతో అలంకరణ చేశారు. మినీ పార్కులా రూపుదిద్దారు. పాత టైర్లు కత్తిరించి వాటికి రంగులు వేసి వీటిలో మొక్కలు పెంచుతున్నారు. ప్లాస్టిక్ సీసాలకు ఆకర్షణీయమైన రంగులు వేశారు. వ్యర్థాలకు చక్కని రూపాన్ని ఇచ్చి కార్యాలయం వద్ద ఆహ్లాద వాతావరణం కల్పించారు. పారిశుద్ధ్య కార్యదర్శి రమణ ఆలోచనతో వీటిని తీర్చిదిద్దారని కమిషనర్ ప్రసాదరాజు చెప్పారు.
- ఎలమంచిలి, న్యూస్‌టుడే

ప్రమాదం అంచున ప్రయాణం..!

ప్రయాణికుల ప్రాణాలను హరించే నిర్లక్ష్యం కళ్లముందు కనిపిస్తున్నా అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అచ్యుతాపురం మండలం హరిపాలెం వద్ద పాతయేరుపై కొత్త వంతెన నిర్మించి గతంలో ఉండే వంతెనను రెండు రోజుల క్రితం తొలగించారు. కొత్త వంతెనపై ఒకవైపు మాత్రమే రక్షణ ఏర్పాట్లు ఉన్నాయి. మరోవైపు ఇనుప చువ్వలతో ఇలా వదిలేశారు.
– అచ్యుతాపురం, న్యూస్‌టుడే

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విద్యార్థుల సత్తా

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అక్కిరెడ్డిపాలెం పంచాయతీ శివారు తారకరామా కాలనీ జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా చాటారు. నరసరావుపేటలో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో విశాఖ జిల్లా తరఫున వెళ్లిన జట్టులో పాఠశాలకు చెందిన అక్కిరెడ్డి రేష్మా (పదో తరగతి), కర్రి తనూజ (9వ తరగతి) సత్తాచాటి మూడో స్థానం సాధించడంలో కీలకంగా వ్యవహరించారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయిని నాగమణి అభినందించారు. మరిన్ని పతకాలు సాధించాలన్నారు.

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల సుధాకర్, పీఈటీ నాగమణి

పది, ఇంటర్‌లో సత్ఫలితాల సాధనే లక్ష్యం: కలెక్టర్

నక్కపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు పది, ఇంటర్ పరీక్షల్లో సత్ఫలితాలు సాధించాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆకాంక్షించారు. నక్కపల్లి కస్తూర్బా విద్యాలయాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. మెనూ ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సిబ్బంది పనితీరు, బోధనా విషయాలపై ప్రశ్నించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి లక్ష్యాలను తెలుసుకుని ఇందుకోసం ఇప్పటినుంచే ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్ చందనాడ, డి.ఎల్‌పురం ప్రాంతాల్లో పర్యటించి కారిడార్ పనులు పరిశీలించారు. పెదబోదుగల్లంలో పునరావాస కాలనీ పనులను చూసి మరింత వేగం పెంచాలని ఆదేశించారు. విద్యుత్తు, తాగునీరు, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులకు లక్ష్యాలు నిర్దేశించారు. నక్కపల్లిలో డిగ్రీ కళాశాలకు స్థల పరిశీలన చేశారు. తెదేపా నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు తదితరులు మాట్లాడుతూ నిర్వాసితులు తమ ఇళ్లను ఖాళీ చేయడానికి మరికొంత గడువు ఇప్పించాలని ఆమెను కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీఓ వీవీ రమణ, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త పి.అప్పారావు, తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తి, సర్పంచులు సురేష్, శ్రీను, ఫాతి మున్నీసా పాల్గొన్నారు.

నక్కపల్లి కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

విరాళాలు అందించండి:

కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశ రక్షణలో ప్రాణాలర్పించిన, విధి నిర్వహణలో గాయపడిన మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ విరాళాలు అందించాలని కలెక్టర్ కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా సైనిక సంక్షేమ వింగ్ కమాండర్ చంద్రశేఖర్, మాజీ సైనికుల సమక్షంలో కలెక్టర్ జెండా, గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో సైనిక సంక్షేమ భవన నిర్మాణానికి 70 సెంట్లు, 9 మంది యుద్ధవీరులకు 300 గజాల స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సూపరింటెండెంట్ కృష్ణారావు, జిల్లా సైనిక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అగ్గాల హనుమంతరావు పాల్గొన్నారు.

కొరత తీరేలా..

కేజీబీవీల్లో గ్రంథాలయం, ల్యాబ్‌లు, కంప్యూటర్ గదుల నిర్మాణం

నక్కపల్లి, దేవరాపల్లి, న్యూస్‌టుడే: కస్తూర్బా విద్యాలయాల్లో (కేజీబీవీ) అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. విద్యార్థులకు ఎంతో అవసరమైన ల్యాబ్‌లు, కంప్యూటర్ తదితర విభాగాలకు సంబంధించిన నిర్మాణాలు చురుగ్గా చేపడుతున్నారు. తద్వారా త్వరలోనే ఆయా ఇబ్బందులు తీరనున్నాయి.

చీడికాడలో గ్రంథాలయ భవనం

నిర్మాణాలు ఇలా.. విభాగం	గదులు	నిధులు రూ. కోట్లలో
జీవశాస్త్రం ల్యాబ్	12	2.77
రసాయన ల్యాబ్	10	2.31
భౌతికశాస్త్రం ల్యాబ్	9	2.07
కంప్యూటర్	17	3.14
గ్రంథాలయాలు	11	2.54
క్రాఫ్	2	37లక్షలు

జిల్లాలో నక్కపల్లి, కోటవురట్ల, ఎస్.రాయవరం, నర్సీపట్నం, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక, చోడవరం, గొలుగొండ, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం, చీడికాడ, కె.కోటపాడు ఇలా మొత్తం 20 కేజీబీవీలు నడుస్తున్నాయి. వీటిలో బాలికలకు ఆరు నుంచి ఇంటర్ వరకు తరగతులు బోధిస్తున్నారు. భోజనం, వసతి అన్నీ ఉంటాయి. కూటమి ప్రభుత్వం ఈ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతోపాటు బోధనపరమైన ఇబ్బందులు తీర్చేలా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే ల్యాబ్‌లు, కంప్యూటర్, క్రాఫ్ట్, గ్రంథాలయ విభాగాల కోసం ప్రత్యేకంగా గదుల నిర్మిస్తున్నారు. నూతన గదులు అందుబాటులోకి రాగానే ప్రయోగాలు చేయడానికి, ఇతర విభాగాలకు అనువైన స్థలం ఉంటుంది. ప్రస్తుతం వీటి నిర్మాణాల్లో కొన్ని తుది దశకు చేరుకున్నాయి. ఇలా జిల్లావ్యాప్తంగా రూ. 13 కోట్లకుపైగా వెచ్చించి 61 గదులు నిర్మిస్తున్నారు. ఇందులో కంప్యూటర్, క్రాఫ్ట్ ఒక్కో గది నిర్మాణానికి రూ. 18.5 లక్షలు, గ్రంథాలయం, ప్రయోగశాల ఒక్కో గదికి రూ. 23.10 లక్షల చొప్పున కేటాయించారు.

త్వరలోనే అందుబాటు లోకి..



ప్రస్తుతం పనులన్నీ వేగంగా సాగుతున్నాయి. నిధులకు ఇబ్బంది లేదు. జిల్లా వ్యాప్తంగా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం. త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. – నరసింహారావు, ఈఈ, సమగ్రశిక్షా

సామాజిక భద్రత కల్పించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సిబ్బందికి సామాజిక భద్రత కల్పించాలని కార్మికశాఖ ఉప ప్రాంతీయ సహాయ సంచాలకులు వై.శ్యాంప్రసాద్ తెలిపారు. అనకాపల్లిలో ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020కి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. రిజిస్టర్ కాని వారు డిసెంబరు 30లోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ యాక్ట్ LXIII OF 1951 క్రింద స్థాపించబడినది)
విశాఖపట్నం బ్రాంచ్, # 52-14-77/1, కొత్త రేసువానిపాలెం, ఉల్లాస్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530013. ఫోన్: 0891-2747661 & 94908 24955, ఈ-మెయిల్: vizag@apsfc.com

డిమాండ్ నోటీసు

కు,
1. ఋణగ్రహీత: (i) M/s. Averx డ్రగ్స్ Pvt. Ltd, ప్రాతినిధ్యం వహిస్తున్న వారి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామినేని నాగశేఖర్, రిజిస్టర్డ్ ఆఫీస్ & యూనిట్ వద్ద చిరునామా: ప్లాట్ నెం. 27A31A & 27A32, APIIC ఇండస్ట్రియల్ పార్క్, లాలం కోడూరు గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా-531061.
2. డైరెక్టర్లు/భాగస్వాములు/హామీదారులు/చట్టపరమైన వారసులు:
(i) శ్రీమతి బుద్ధా అపురూప, భర్త: శ్రీ బి. వెంకటేశ్వరరావు, నివాస ప్లాట్ నెం.82, శ్రీ నిలయం, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ-533003.
(ii) శ్రీమతి అనుమల ధనలక్ష్మి, భర్త: శ్రీ టి. అప్పారావు, నివాస ప్లాట్ నెం.302, ... అపార్ట్‌మెంట్స్, ..., విశాఖపట్నం-530045.
(iii) శ్రీ KVNS గోపాల రావు, తండ్రి: శ్రీ ..., డి.నెం.16-48, ..., చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా-534460.
(iv) శ్రీ రామినేని నాగశేఖర్, తండ్రి: శ్రీ ఆర్. సూర్యనారాయణ, హెచ్ నెం.1-71, బ్రాహ్మణ కోడూరు, పొన్నూరు, గుంటూరు జిల్లా-522214.
(v) శ్రీమతి నాగిరెడ్డి ఆదిలక్ష్మి, భర్త: శ్రీ ఎన్. రామ కృష్ణారావు (లేటు), నివాస డి.నెం.70-3-48/4, ఫ్లాట్ నెం.1A, శ్రీ హ్యాపీ హైట్స్, విద్యానగర్-1, రమణయ్యపేట, కాకినాడ-533005.
(vi) శ్రీమతి N.S.S.R. ధనలక్ష్మి, భర్త: శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), కుమారి ఎన్. మణి భావన, తండ్రి: శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), శ్రీ N.V.V.సత్య సాయి, తండ్రి: శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), ఫ్లాట్ నెం.24, ప్రతిభ స్కూల్ దగ్గర, సాయి అభిలాష్ నగర్, సామర్లకోట, కాకినాడ జిల్లా-533440.

డియర్ సర్/మేడమ్,

మీకు, M/s. Averx డ్రగ్స్ Pvt.Ltd కు మంజూరు చేసిన టెర్మ్ లోన్ రూ.535.00 లక్షలు & అదనపు టెర్మ్ లోన్ రూ.213.00 లక్షలు (మొత్తం రూ.748.00 లక్షలు) టర్మ్ లోన్ ను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు APSFC తో రుణ ఒప్పందం యొక్క నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారు మరియు తేది.30.11.2024 న ఖాతా NPA గా పేర్కొనబడినది. తేది.30.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,97,89,541/- (మూడు కోట్ల తొంభై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే). SFC చట్టం, 1951 లోని సెక్షన్ 29 ప్రకారం APSFC తేది.23.10.2025 న డిమాండ్ నోటీసును జారీ చేయబడినది. కొరియర్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఎక్నాలెడ్జ్‌మెంట్‌తో పంపిన నోటీసు ఈ క్రింది వ్యాఖ్యలతో డెలివరీ కాకుండా తిరిగి వచ్చినది. "చిరునామాలో వ్యక్తి లేనందున".

SFCs చట్టం 1951 యొక్క సెక్షన్ 29 ప్రకారం పైన పేర్కొన్న యూనిట్ మీద చర్యలు తీసుకుంటుందని APSFC తెలియపరచడమైనది మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన మొత్తం ఋణం, తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలెను, లేని యెడల SFCs చట్టం 1951లోని సెక్షన్ 29 ప్రకారం APSFC దిగువ పేర్కొన్న యూనిట్ యొక్క ఆస్తులపై తగిన చర్యలు తీసుకోబడుతుంది.

మార్ట్‌గేజ్ / హైపోథికేటెడ్ ఆస్తులు యొక్క వివరములు

1) అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, లాలం కోడూరు గ్రామం, APIIC ఇండస్ట్రియల్ పార్క్, సర్వే నెం. 77P, ప్లాట్ నెం.27A31A & 27A32 వద్ద సర్వే నెం.77P నందు విస్తీర్ణం 4050 చ॥మీ॥లు లేదా 4843.80 చ॥గ॥లులోని యూనిట్ భూమి మరియు భవనములు కలవు. ఛార్జ్ యొక్క స్వభావం: ఫ్రీహోల్డ్ మార్ట్‌గేజ్
2) ప్లాంట్ అండ్ మెషినరీ: ప్లాంట్ అండ్ మెషినరీ. ఛార్జ్ యొక్క స్వభావం: హైపోథికేషన్

సలహాలు దిగువ తెలుపబడినవి:

1) మరిన్ని వివరాల కొరకు పోస్టల్ అధికారులు మీకు పంపిన ఒరిజినల్ నోటీసు/కవర్‌ను దిగువ సంతకందారు నుండి సేకరించి, పూర్తి వివరాల కొరకు దరఖాస్తు చేసుకోవలెను మరియు
2) SFC చట్టం క్రింద తదుపరి చర్యలను నివారించడానికి పైన పేర్కొన్న నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు వడ్డీ మరియు ఖర్చులు మొదలైన వాటితో సహా మిగిలిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెను.

తేది : 10.12.2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

చట్టబద్ధమైన దత్తతే మేలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హైమావతి అన్నారు. కార్యాలయంలో సమావేశ హాలులో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ నెల వయసు నుంచి 18 ఏళ్లలోపు వరకు పిల్లలను దత్తత తీసుకునే వీలుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని చట్టబద్ధంగా దత్తత కార్యక్రమాన్ని చేపట్టేలా అవకాశం కల్పించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా దత్తత తీసుకుంటే నేరమన్నారు. వివరాలకు అంగన్‌వాడీ, ఆరోగ్యకేంద్రాలు, జిల్లాలోని దత్తత కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. సమావేశంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వైద్య శాఖాధికారి హైమావతి

12 మంది ప్రయాణికులకు గాయాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కొత్తూరు నర్సింగరావుపేట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 12 మందికి గాయాలయ్యాయి. వాల్తేరు డిపో బస్సు విశాఖపట్నం నుంచి ఎలమంచిలికి వెళ్తోంది. కేఎన్‌ఆర్‌పేట వద్ద ముందు వెళ్తున్న లారీకి గేదెలు అడ్డంగా రావడంతో బ్రేక్ వేశాడు. దీని వెనక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఇదే సమయంలో వెనక నుంచి వచ్చిన మరో లారీ బస్సు వెనక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 12 మందికి గాయాలయ్యాయి. డ్రైవర్ సన్యాసిరావుకు తీవ్ర గాయాలవ్వడంతో కేజీహెచ్‌కు తరలించారు. ప్రయాణికుల్లో ఒకరైన గర్భిణికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ఎన్టీఆర్ ఆసుపత్రిలో వీరికి చికిత్స అందించి ఇళ్లకు పంపించారు. ఎమ్మెల్యే కొణతాల సూచనలతోమ చికిత్స పొందుతున్న ప్రయాణికులకు జనసేన నాయకులు ఆళ్ల రామచంద్రరావు, పీలా నాగ శ్రీనివాసరావు, మంగా ఈశ్వర్, నాగేశ్వరరావు పరామర్శించి వైద్యసేవలపై ఆరా తీశారు. సంఘటనా స్థలంలో ట్రాఫిక్‌ను పోలీసులు సరిచేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై రవికుమార్ తెలిపారు.

కొత్తూరు నర్సింగరావుపేట వద్ద ప్రమాదానికి గురైన బస్సును క్రేన్‌తో తొలగిస్తున్న పోలీసులు

ఆరుగురు పదో తరగతి విద్యార్థులు అదృశ్యం

గాలిస్తున్న పోలీసు బృందాలు

ఈనాడు డిజిటల్ అనకాపల్లి, న్యూస్‌టుడే, ఎలమంచిలి, రాంబిల్లి: వసతి గృహంలో ఉంటూ.. ఓ చారిటబుల్ ట్రస్ట్‌లో విద్యాభ్యాసం చేస్తున్న ఆరుగురు పదో తరగతి విద్యార్థులు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన రాంబిల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. రాంబిల్లి ఎస్సై సీహెచ్.నర్సింగరావు తెలిపిన వివరాల ప్రకారం.. రాంబిల్లి మండలంలోని భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ) ఆశ్రమ పాఠశాలలో దేశంశెట్టి జశ్వంత్ (అచ్యుతాపురం మండలం మడుతూరు), మడగల హిమతేజ (రాంబిల్లి మండలం మర్రిపాలెం), శిరికెట్టి భరత్ (కొత్తచిన్నపాలెం, విశాఖపట్నం), లక్ష్మణరావు (రోలుగుంట మండలం బలిజపాలెం), వరుణ్ (మాకవరపాలెం మండలం జి.కోడూరు), ఉమ్మిడి రాజారావు (ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం) చదువుతున్నారు. వీరు సరిగా చదవడం లేదని.. కౌన్సెలింగ్ ఇవ్వాలని పాఠశాల యాజమాన్యం భావించింది. కుటుంబ సభ్యులను పిలిపించి మందలిస్తారని భయపడి ఆరుగురు విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం భోజన సమయం తరవాత పాఠశాల నుంచి పారిపోయారు. సాయంత్రానికీ రాలేదు. దీంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించినా ఫలితం లేకపోయింది. ప్రిన్సిపల్ రాత్రి 9 గంటల సమయంలో రాంబిల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల అదృశ్యంపై ఫిర్యాదు చేశారు. పోలీసులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. విద్యార్థులు కొందరు అనకాపల్లి రైల్వేస్టేషన్ నుంచి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్లు సమాచారం. ఎస్పీ ఆదేశాల మేరకు నాలుగు పోలీసు బృందాలు వీరి కోసం గాలిస్తున్నాయి. అనకాపల్లి, ఎలమంచిలి రైల్వేస్టేషన్లలో తనిఖీలు చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం తెలియడంతో రాంబిల్లి పోలీస్ స్టేషన్‌కు భారీగా చేరుకుని ఆందోళన చేస్తున్నారు.

జశ్వంత్ హిమతేజ భరత్
లక్ష్మణరావు వరుణ్ రాజారావు

స్టీల్‌ప్లాంట్ భూముల పరిశీలన

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి జపాన్ ప్రతినిధులు మంగళవారం పర్యటించారు. వీరు కాగిత మీదుగా పాటి మీద, మూలపర్ర, డీఎల్‌పురం ప్రాంతాల్లో తిరిగారు. ప్రభుత్వం వీరికి కేటాయించిన భూములను పరిశీలించడంతోపాటు ఇక్కడ జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులు చూశారు. దీంతోపాటు పటం ద్వారా భూముల సరిహద్దు ప్రాంతాలు, ఇందులో తమ ముఖ్య కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. వీరి వెంట ఎస్సై కె.సన్ని బాబు సిబ్బంది ఉన్నారు.

భూములు పరిశీలిస్తున్న ప్రతినిధులు

స్టేజీ ప్రోగ్రాంలకు అనుమతులు తప్పనిసరి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పండగల్లో ఏర్పాటుచేసే స్టేజీ ప్రోగ్రాంలకు నిబంధనలు పాటించాలని డీఎస్పీ శ్రావణి తెలిపారు. నిర్వాహకులు రాత్రి 10.30 గంటలకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రతి కార్యక్రమం వద్ద సీసీ టీవీ ఏర్పాటు చేయాలన్నారు. స్టేజీ ముందుకు వీక్షకులు రాకుండా రింగ్ ఏర్పాటుచేయాలని తెలిపారు. ఆర్‌అండ్‌బీ, అగ్నిమాపకశాఖ, విద్యుత్తు అధికారుల అనుమతులు తీసుకోవాలని సూచించారు.

రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా

ఎస్పీ తుహిన్ సిన్హా

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, సంబంధిత సిబ్బందికీ కఠినమైన ఆదేశాలు జారీ చేశామని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఎస్.రాయవరం పోలీస్‌స్టేషన్, నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయాలను మంగళవారం ఆయన వార్షిక తనిఖీ చేశారు. ఇక్కడి గదులను, సీసీ కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. రికార్డులు పరిశీలించి, సిబ్బందిని పనితీరును తెలుసుకున్నారు. కేసుల నమోదు, పరిష్కారం తదితర అంశాల్లో గతేడాది కంటే మెరుగైన ఫలితాలు ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదుల లేకుండా క్రమశిక్షణతో పనిచేయాలని, హోంమంత్రి సొంత నియోజకవర్గంలో పనిచేస్తున్న మీరంతా మరింత బాధ్యతగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించాలని సచివాలయ మహిళా పోలీసులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట జాతీయ రహదారిపై ఎక్కువగా గంజాయి తరలిస్తూ పట్టుబడుతున్నారన్నారు. ఎక్కడికక్కడే తనిఖీలు నిర్వహిస్తున్నామని, సీసీ కెమెరాలు, డ్రోన్లతో వాహనాలు, వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే ఏడాది గంజాయి రవాణాను వంద శాతం అరికడతామని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు రామకృష్ణ, అప్పన్న, ఎస్సైలు విభీషణరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

Running Ladies Hostel for Rent with Furniture. Sankaramatham Area, Nr. GVMC High School, Vizag. Cont.: 9393454558.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

LAND FOR SALE
M/S. ANNADATA AGRO FARMS (P) LTD, # 8-2-293, 3rd Floor, Road No. 55, Jubilee Hills, Shaikpet, Hyderabad, Telangana - 500033 offered for sale at Visakhapatnam District, Seethammadhara Mandal, Visakhapatnam Village, TS. No. 78 Part approximately 1767 Sq.Yds @ BEST PRICE.
9642751129

PLOT FOR SALE

MADHURAWADA

275 Sq.Yds. West Facing VUDA Plot for Sale at Kommadi, Madhurawada. Contact Phone Number: 9966377799.

LEASE/ RENT

GENERAL

Rent / Lease 2000 Sft Commercial Space on 3rd Floor MVP Double Road, Close to Isukathota (Jn.) Genuine Parties. 9818509465.

JOBS

Wanted Chartered Certified Accountant or Chartered Accountant for BVK With 2Years Experience in Financial Accounting. Apply on or Before 14-12-2025. Mail: bvkvsp@gmail.com. Contact Phone Number: 90146 46936.

Urgently Required Marketing Staff for Fixed Salary. Age: 35–. Contact Phone Number: 9966145139.

Experienced Well Estd. Corporate Company for their Vizag Branch Ex-Serviceman. Best Opportunity for Manager Customer Care-2, Assistant Manager-2, Age: 35+, Exp. Ex-Service/Retd. Pvt. or Govt. Package: 6-8 Lack P.A. Contact: 8555968393, 7207744599.

సెక్యూరిటి గార్డ్స్ కావలెను
ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు
NIFS-PM PALEM, VIZAG
✆ 88855 14355 92997 52543

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్ M/F (200) కావలెను. జీ॥ 18-40K + Inc. Contact Ph: 9804454445, 9989360902.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ని, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ: 20k. ✆ 89776 39662,89776 39663.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు అపార్ట్‌మెంట్ హౌస్ ప్లాట్ సేల్స్ ప్రమోషన్ చేయుటకు అనుభవం గల యువకులు కావలెను. అచ్యుతపురం వైజాగ్. ✆ 9347756501.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

మా ఆఫీసులో పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ, టెలీకాలింగ్, రిసెప్షనిస్టు, సిస్టం ఆపరేటర్, సూపర్‌వైజర్స్ లాజిస్టిక్స్. ✆ 8341177761, 9063222817.

మీ ఆఫీస్/ఫ్యాక్టరీ కొరకు సెక్యూర్టీ, హౌస్‌కీపింగ్ స్టాఫ్ or కాంట్రాక్ట్ లేబర్ కొరకు. Contact Phone: 9603722786. www.arabia consultancyservices.com

కళానీలు & కౌంటర్ సేల్స్ మెన్స్ (Q: ఇంటర్/ డిగ్రీ వ॥ 30 సం॥లోప) కావలెను. భువనేశ్వరి పెయింట్స్ & హార్డ్‌వేర్ మర్రిపాలెం, వైజాగ్. ✆ 9703009555.

మణిరాజ్ ఎలక్ట్రోమొబైల్స్ షోరూం కొరకు సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్, వెల్డర్స్, ఎలక్ట్రికల్ వెహికల్ టెక్నీషియన్స్/పెట్రోల్ మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. 7780234274, 7997638005.

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ కావలెను. Qul: ఇంటర్/ డిగ్రీ. జీ॥ 8K, 9AM-6PM. Contact: 9848577745 / 9666694545.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. Contact Ph: 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వాడపల్లి దేవస్థాన ట్రస్టు బోర్డు నియామకం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఎప్పటినుంచో ఊరిస్తున్న డా. బీఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ట్రస్టుబోర్డు నియామకం ఎట్టకేలకు ఏర్పాటైంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు రావడంతో తెలంగాణకు, ఇతర నియోజకవర్గాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. సభ్యులను ప్రకటించకుండా ముందుగా సెప్టెంబరు 18న ఆత్రేయపురానికి చెందిన తెదేపా నేత ముదునూరి వెంకటరాజును ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. సభ్యులను కూడా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కాశా చాముండేశ్వరి, పెండెం కుమారి, సరెళ్ల సరిత, సలాది నాగేశ్వరరావు, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి చంద్రకుమారి, శిష్ఠా సూర్యకుటుంబరావు, చలుమూరి రాంబాబు(ఆచంట), గంగవరపు పద్మావతి(ఒంగోలు), కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్(పెద్దాపురం), పెండ్యాల భవాని (పాలకొల్లు), కొండపల్లి రామచంద్రరావు (వరంగల్, తెలంగాణ), దలిపర్తి శ్రీలక్ష్మి (పామర్రు), గోశాల అప్పలనరస (పాయకరావుపేట), ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా దేవస్థానం అర్చకుడు వాడపల్లి సుందర శేషావతారంను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువరించారు. పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎప్పుడు నిర్వహించాలనేది కసరత్తు చేస్తున్నారు. సంబంధిత మంత్రి రామనారాయణరెడ్డి సమక్షంలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు తురువోలు విద్యార్థి

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం తురువోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మేకల సంజయ్ రాష్ట్రస్థాయి కౌశల్ పరీక్ష పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించిన కౌశల్ పరీక్షలో ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారావు చెప్పారు. ఈ మేరకు సంజయ్‌ని ప్రధానోపాధ్యాయుడితోపాటు ఉపాధ్యాయులు జి.పి.ఎ.నాయుడు, సోమేశ్ అభినందించారు.

సంజయ్‌కు ప్రశంసా పత్రం అందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

నక్కపల్లి, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి హెటెరో ఛైర్మన్ బండి పార్థసారథి రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కంపెనీ సీఎస్‌ఆర్ ముఖ్య ప్రతినిధి ఎస్.సుధాకర్ వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు 1200 అభ్యసన సామగ్రి పుస్తకాలను, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఒక్కో పాఠశాల నుంచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 41 మంది విద్యార్థులకు రూ. 4 లక్షల ఉపకార వేతనాలను వేంపాడు ఉన్నత పాఠశాలలో కంపెనీ ముఖ్య ప్రతినిధులు కుళ్లాయ్‌రెడ్డి, సుబ్బారెడ్డి మంగళవారం అందజేశారు. ఎంఈఓలు కె.నరేశ్, ఆర్.నాగన్నదొర, సర్పంచి ఏడిద నూకరత్నం పాల్గొన్నారు.



పుస్తకాలు, నమూనా చెక్కులు అందిస్తున్న హెటెరో ప్రతినిధులు, నాయకులు

యాజమాన్య పద్ధతులతో భూసారం పెంపు

కోటవురట్ల, న్యూస్‌టుడే: భూసారం పెంపొందించడానికి మేలైన యాజమాన్య పద్ధతులు ఉపయోగించాలని జిల్లా వనరుల వ్యవసాయాధికారిణి తులసీరాణి రైతులను కోరారు. కోటవురట్ల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం రైతులతో సమావేశమయ్యారు. రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గుతూ వస్తోందన్నారు. అలా కాకుండా భూసారం పరిరక్షించుకోవాలంటే యాజమాన్య పద్ధతులు వినియోగించుకోవాలని కోరారు. భూ సారం తెలుసుకోవడానికి మట్టి నమూనాలను సేకరించి, వాటి ఫలితాలను రైతులకు తెలియజేస్తున్నామని చెప్పారు. మండల వ్యవసాయాధికారిణి సరోజిని, వ్యవసాయ విస్తరణాధికారి మధు, లీలా, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

మెరైన్ పోలీసులకు నైపుణ్యాలపై శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మెరైన్ పోలీసు స్టేషన్‌ల ఆధునికీకరణలో భాగంగా రుషికొండ కోస్టల్ సెక్యూరిటీ పోలీసు స్టేషన్‌లో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పర్యవేక్షణలో 33 మంది పోలీసు సిబ్బందికి కమ్యూనికేషన్ నైపుణ్యాలపై మొదటి విడతగా మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోస్టల్ పోలీస్‌స్టేషన్లకు అందజేసిన నూతన కమ్యూనికేషన్ సెట్లను ప్రత్యేకంగా ప్రదర్శించి పనితీరు, సాంకేతిక సామర్థ్యాలను వివరించారు. డీఐజీ గోపీనాథ్‌జెట్టి మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాల్లో అత్యవసర సమయాలు, విపత్తులు, నిఘా కార్యకలాపాల్లో సత్వర సమాచార మార్పిడి వంటి ముఖ్యాంశాల ఆవశ్యకతను తెలియజేశారు. మెరుగైన సమాచార వ్యవస్థ ద్వారా తీరాల భద్రతను పటిష్ఠం చేయడంలో మెరైన్ పోలీసులు కీలకపాత్ర వహించాలన్నారు. ఆయా విభాగాల ఎస్పీ జి.సూర్యకుమార్, అదనపు ఎస్పీ మధుసూదన్‌రావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఐజీ గోపీనాథ్ జెట్టి

నకిలీ డాక్యుమెంట్లతో భూ విక్రయం.. ఇద్దరి అరెస్టు

నిందితులతో ఎస్సై ప్రసాదరావు

మునగపాక, న్యూస్‌టుడే: తప్పుడు మరణ, కుటుంబ ధ్రువపత్రాలు సృష్టించి నకిలీ డాక్యుమెంట్లతో భూ విక్రయానికి సిద్ధమైన ఇద్దరిని మంగళవారం అరెస్టు చేశామని ఎస్సై ప్రసాదరావు తెలిపారు. విశాఖ నగరంలోని గొల్లల ఎండాడకు చెందిన దౌర్ల అనూరాధ, స్థిరాస్తి వ్యాపారి తగరపువలస కొండపేటకు చెందిన తూము రాజాతో కలిసి మధురవాడలోని విలువైన భూమికి నకిలీ డాక్యుమెంట్లు చూపించి విక్రయించి సొమ్ము కాజేయడానికి పన్నాగం పన్నారు. అనురాధ తల్లిదండ్రులు మృతి చెందినట్లు చోడవరం మండలం తిమ్మన్నపాలెంలో మరణ ధ్రువపత్రాలు పొందారు. తనకు కుటుంబసభ్యులు ఎవరూ లేరని మునగపాక రెవెన్యూ కార్యాలయంలో ధ్రువపత్రం తీసుకున్నారు. భూ విక్రయానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విక్రయించడానికి ప్రయత్నించారు. తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌కు సిద్ధమవుతున్న తరుణంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు దర్యాప్తు చేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన అనూరాధ, రాజాను అరెస్ట్ చేశామన్నారు. వీరికి మరో తొమ్మిది మంది సహకరించారని, వారిని త్వరలో అదుపులోకి తీసుకొంటామని ఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

అనకాపల్లి

● అనకాపల్లి ● ఎలమంచిలి ● పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: రాజు వెడ్స్ రాంబాయి, సత్యనారాయణ స్క్రీన్2: స్కూల్ లైఫ్, పర్తిసాయి: ప్రేమంటే, షిర్డిసాయి: అమర కావ్యం, రామచంద్ర: జనతాబార్, సత్యనారాయణ స్క్రీన్1: ఆంధ్ర కింగ్ తాలూకా, వెంకటేశ్వర: బిజినెస్ మేన్, అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ స్క్రీన్-1 ఆంధ్ర కింగ్ తాలూకా, స్క్రీన్-2: రివాల్వర్ రీటా

పాఠశాలకు బీరువా, కుర్చీల వితరణ

ఎస్.రాయవరం: రేవుపోలవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు మాజీ సర్పంచి చోడిపల్లి బంగారి బీరువా, కుర్చీలు వితరణ చేశారు. పాఠశాల సిబ్బందికి మంగళవారం గ్రామ పెద్దలతో కలిసి వీటిని అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. తెదేపా మాజీ మండల అధ్యక్షుడు వెంకటరాజు, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మాధవ, నాయకులు కొవిరి బంగారి, కొటయ్య, మాధవ, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

పాయకరావుపేట: మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు ఇసరపు పార్వతి అధ్యక్షతన సమావేం జరుగుతుందని చెప్పారు.

కోటవురట్ల: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీపీ అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

పేటలో సంతకాల సేకరణ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా పేట నియోజకవర్గంలో 55 వేల సంతకాలు సేకరించినట్లు వైకాపా నియోజవర్గ సమన్వయకర్త కంబాల జోగులు తెలిపారు. అడ్డురోడ్డులో మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. సేకరించిన సంతకాలను బుధవారం అనకాపల్లిలోని జిల్లా వైకాపా కార్యాలయంలో అందిస్తామని తెలిపారు. వైకాపా నాయకులు మధువర్మ, చిక్కాల రామారావు, శీరం నరసింహమూర్తి, చోడిపల్లి అప్పలరాజు, కర్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'మీ ఇళ్లకు తాళాలు వేస్తే ఊరుకుంటారా'?

మునగపాక, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆస్తులకు తాళాలు వేసే అధికారం ఎవరిచ్చారని ఎంపీడీఓ ఉషారాణి, ఏఎస్సై నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునగపాక సచివాలయ కేంద్రానికి ఆదివారం రాత్రి కొంతమంది యువకులు తాళాలు వేసిన సంగతి తెలిసిందే. మంగళవారం ఎంపీడీఓ, ఏఎస్సై ఈ కేంద్రాన్ని సందర్శించారు. తాళాలు వేసిన యువకులను పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇళ్లకు తాళాలువేస్తే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. మరొకసారి ఇలాంటి సమస్య తలెత్తితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిత్యావసరాల అందజేత

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అరట్లకోటలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధితులకు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరకులు, బియ్యం అందజేశారు. బాధితులకు ప్రభుత్వం తరపున సాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు కట్టా శ్రీను, మజ్జూరి నారాయణరావు, నాగు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్‌టైఫస్‌పై అప్రమత్తం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సుభాష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్కట్‌టైఫస్ వ్యాధిపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలనొప్పి, జర్వం, నొప్పులు, శరీరంపై దద్దుర్లు లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయవద్దన్నారు. పరిసరాల శుభ్రత పాటించాలని చెప్పారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, దడాల నెహ్రూ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న వైద్య సిబ్బంది

క్రీడల్లో రాణించి పతకాలు సాధించి..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ విద్యార్థులు సత్తాచాటుతున్నారు. జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చాటారు. షటిల్, వాలీబాల్ పోటీలలో విద్యార్థులు రాణించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని జవలి సాధన రాష్ట్రస్థాయి షటిల్ పోటీలకు ఎంపికై సత్తా చాటింది.

షటిల్ అంటే ఇష్టం

నాకు షటిల్ అంటే చాలా ఇష్టం. ఆరో తగరతి నుంచి సాధన చేస్తున్నాను. ఇటీవల నిర్వహించిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాను. ఇక్కడ నాకు తృతీయస్థానం వచ్చింది. రాబోయే రోజుల్లో మరింత సాధన చేసి మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందాలన్నది నా కోరిక. – జవలి సాధన, విద్యార్థిని

రాష్ట్రస్థాయిలో రాణిస్తా...

చదువుతో పాటే క్రీడల్లోను రాణించేలా సాధన చేస్తున్నాం. రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయిలో రాణించాలన్నదే మా కోరిక. గతంలో కంటే ప్రస్తుతం చదువుతోపాటు క్రీడలను నేర్పించడంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. – ఎం. హర్షవర్ధన్

వసతుల కల్పనతో ఆసక్తి

పాఠశాలలో క్రీడా సదుపాయాలు కల్పించడం వల్ల చాలామందిఆసక్తి చూపుతున్నారు. సాయంత్రం వేళలో వాలీబాల్, కబడ్డీ, షటిల్‌లో తర్ఫీదు అందిస్తున్నారు. వాలీబాల్ పోటీలో జిల్లాస్థాయికి ఎంపికయ్యాను. – ఆర్. దుర్గాప్రసాద్

వాలీబాల్ సాధనలో విద్యార్థులు

✦ పాఠశాలలో శిక్షణతో విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికై అక్కడా రాణించారు.

చేతిపంపుల చుట్టూ మురుగు

ప్రజలకు నీరందించే చేతిపంపుల వద్ద మురుగు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బోర్లు ఉన్నా వీటి వద్ద నీరుపోయే మార్గం, చప్టాల్లేక పారిశుద్ధ్య సమస్య వేధిస్తోంది. పలు గ్రామాల్లో ఇలాంటి పరిస్థితే నెలకొంది. చాలాచోట్ల బోర్లు నిర్మించినా చప్టాలు ఉండటంలేదు. దీంతో నీరు ఇక్కడే నిలిచిపోయి మురుగులా మారుతోంది. కొన్నిచోట్ల చప్టాలు నిర్మించినా కాలక్రమేణా దెబ్బతినడంతో ఇలాంటి చోట్ల ఇబ్బందులు తప్పడంలేదు. బిందెలు, బకెట్లు తీసుకుని వస్తున్న జనం మురుగులోనే వీటిని ఉంచి నీటిని పట్టుకుంటున్నారు. దీంతో నీరు కలుషితమవుతుందని జనం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉపమాక, నక్కపల్లి, రాజయ్యపేట తదితర గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. ఇక్కడ అవసరమైన నిర్మాణాలు చేయడంతో పాటు, నీరు పోయేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తే కష్టాలు తీరతాయి. – న్యూస్‌టుడే, నక్కపల్లి

ప్రభుత్వ పాఠశాల ఎదురుగా..

ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ. 11 కోట్లు: అనిత

నక్కపల్లి, న్యూస్‌టుడే: 'పేట' నియోజకవర్గంలో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ. 11 కోట్లు మంజూరైనట్లు హోంమంత్రి వంగలపూడి అనిత ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గానికి ఆరోగ్య వసతుల కల్పనలో భాగంగా నిధులు భారీగా కేటాయించారన్నారు. నాలుగు మండలాల పరిధిలోని 54 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, మరో రెండు సమితి ప్రజా ఆరోగ్య కేంద్ర యూనిట్లు కేటాయించారన్నారు. ఇవి త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు.

కోతదశలో ధాన్యం నేలపాలు

తుపాన్లను తట్టుకుని కోతకు వచ్చిన ఆర్‌జీఎల్ 2537 రకం వరి పైరుపై రెల్లరాల్చుపురుగు దాడి చేస్తోంది. ఈ కారణంగా ధాన్యం నేలపాలవుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మునగపాక మండలంలో 1,420 హెక్టార్లలో ఖరీఫ్‌లో వరిసాగు చేపట్టారు. వీటిలో వెయ్యి హెక్టార్లలో ఆర్‌జీఎల్ 2537 రకం వరి విత్తనాలు నాటారు. పంట ఆశాజనకంగా పండింది. వారం రోజుల్లో కోతలు కోయడానికి రైతులు సిద్ధమవుతున్న తరుణంలో ఈ పురుగు వ్యాపించి కంకెల రెమ్మలను కోత కోస్తోంది. పగలంతా వరి దుబ్బు మొదలుభాగంగా ఉండి రాత్రి సమయంలో కంకెపైకి వెళ్లి కోస్తాయని ఏఓ జ్యోత్స్నకుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, మునగపాక

వరి మడిలో పాయలుగా చేస్తున్న రైతు

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోండి

రాంబిల్లి, న్యూస్‌టుడే: బాధిత కుటుంబాలకు భరోసా కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు కల్పించే బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ సతీష్‌చంద్ర కోరారు. అప్పన్నపాలెం గ్రామానికి చెందిన లంకా రాజబాబు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో మంజూరైన రూ. 10 లక్షల బీమా చెక్కును మంగళవారం భార్య లంకా సంధ్యకు అందజేశారు. సీవ సీహెచ్. నరసింగరావు, బ్యాంకు ఏజీఎం కె.రవికృష్ణ, నోడల్ అధికారి మోహన్‌రెడ్డి, బ్యాంకు మేనేజరు డి. మహేష్ పాల్గొన్నారు.

నమూనా చెక్కు అందిస్తున్న బ్యాంకు అధికారులు

రహదారిపై మురుగు

కూండ్రం గ్రామంలోని ప్రధాన రహదారిలో మురుగు ప్రవాహంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాలువలే లేక ఈ పరిస్థితి ఎదురవుతోంది. అధికారులు ఇక్కడి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం

అందుబాటులోకి వ్యాధుల నిర్ధారణ ల్యాబ్

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఆధునిక వసతులతో కూడిన ల్యాబ్ పాయకరావుపేటలో అందుబాటులోకి రానుంది. సుమారు రూ.65 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రత్యేక భవనాన్ని పేట పీహెచ్‌సీ ఆవరణలో నిర్మించారు. నిధులు విడుదల కాక ఈ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో హోంమంత్రి అనిత జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులతో చర్చించి నిధులు విడుదల చేయించారు. త్వరలోనే దీన్ని ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తెస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే క్షయ, మలేరియా, డెంగీ వంటి వ్యాధులతోపాటు, సీజనల్, ప్రాణాంతక రోగాలు సోకే వారికి నిపుణులు నేరుగా ఇక్కడే పరీక్షలుచేసి నిర్ధారణచేసే సౌకర్యం ఉంటుంది. నక్కపల్లి, తుని, అనకాపల్లి ఆసుపత్రులకు రోగులను పరీక్షల నిమిత్తం పంపించేవారు. రోగులకు ఆర్థిక భారంతోపాటు అవస్థలు తీరనున్నాయి.

ప్రారంభానికి సిద్ధంగా పరీక్ష కేంద్రం

కష్టాలు తీరేదారేదీ?

జాతీయ రహదారి నుంచి సీతంపాలెం గ్రామానికి వెళ్లే దారిలో రెండు రైల్వే ట్రాక్‌లు ఉన్నాయి. ఇందులో ఒకటి అన్‌మేన్ లెవల్ క్రాసింగ్ కావడంతో మూడేళ్ల క్రితం రైల్వే అండర్ బ్రిడ్జిగా మార్పు చేశారు. మరొకటి మినీ వంతెన కాగా, దీనికింద నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు వంటి వాహనాలు మాత్రమే తిరుగుతున్నాయి. కాగా ఈ వంతెన సమీపంలో దాదాపు 50 మీటర్ల మేర రహదారి దారుణంగా దెబ్బతింది. ఇక్కడ నల్లపిక్క రాళ్లు తేలి, రోడ్డు మొత్తం గుంతలుపడింది. దీంతో ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల టైర్లు త్వరగా దెబ్బతినడంతో పాటు, మరమ్మతులకు గురవుతున్నాయి. రైల్వే అధికారులు ఈ ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నక్కపల్లి

సంక్షేమమే లక్ష్యం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో పాలన సాగిస్తున్నామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులకు, కార్యకర్తలకు లైన్‌కొత్తూరు సమీపాన వన సమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 18 నెలల్లో నియోజకవర్గ అభివృద్ధికి పనులు చేపట్టామన్నారు. అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. త్వరలోనే ఈఎస్‌ఐ ఆసుపత్రి ప్రారంభిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐకమత్యంతో ముందుకు వెళ్తే విజయం తథ్యమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి పేర్కొన్నారు. జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట సతీష్‌కుమార్, నాయకులు గొర్లె నానాజీ, బొద్దపు శ్రీను, ఎంపీపీ రాజాన శేషు, పల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

పి.తంగేడును పంచాయతీగా చేయరూ..

కోటవురట్ల, న్యూస్‌టుడే: తంగేడు పంచాయతీ శివారు పి.తంగేడును పంచాయతీ మార్పుచేయాలని ఆ గ్రామస్థులు అధికారులకు మంగళవారం వినతిపత్రం అందించారు. గ్రామ తెదేపా నేతలు అంకంరెడ్డి వెంకటరమణ, పైల శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు సభ్యులు సీతారామ్మూర్తి, రమణ తదితరులు గ్రామస్థులతో కలిసి, ఎంపీడీఓ చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీఓ కూర్మారావులను కలిశారు. గ్రామంలో సుమారు 1800 మంది జనభా ఉన్నారన్నారు. 880 ఓటర్లున్నారన్నారు. పదేళ్లుగా పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరినా వైకాపా నాయకుల ఒత్తిడి వల్ల అధికారులు పట్టించుకోలేదన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ సుంకర బాబ్జీ పాల్గొన్నారు.

ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

భక్తిశ్రద్ధలతో అమ్మవారి పండగలు

కశింకోట, న్యూస్‌టుడే: బయ్యవరంలో పాశాలమ్మ అమ్మవారి పండగ మంగళవారం నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఘటాలను ఊరేగించారు. తెదేపా నేత దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకున్నారు. తాళ్లపాలెంలో సోమాంబికకు ప్రత్యేక పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మునగపాక, ఎలమంచిలి గ్రామీణం, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వెంకటాపురంలో నీలకంఠేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. సర్పంచి సుందరపు తాతాజీ ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. సుందరపు కాసుల బాబు, లక్ష్మి దంపతులు, మహాలక్ష్మమ్మ ఆర్థిక సాయంతో వెయ్యి మందికి అన్న సమారాధన చేశారు. మర్రిబందలో అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

✦ ఈనెల 13న నాగులాపల్లి గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. ఈ ఉత్సవానికి సంబంధించిన గోడప్రతులను అచ్యుతాపురంలో ఆయన ఆవిష్కరించారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి యల్లపు వెంకట భాస్కరరావు, పెతకంశెట్టి రాజునాయుడు పాల్గొన్నారు.

వెంకన్న భక్తులకు సత్కారం

నక్కపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి నుంచి తిరుమలకు కాలినడకన వెళుతున్న వెంకన్న భక్తులను కాగితలో మంగళవారం సత్కరించారు. వీరు యాత్రగా వెళ్తున్న విషయం తెలుసుకున్న పోతంశెట్టి బాబ్జీ తన ఇంటికి ఆహ్వానించారు. యాత్ర ప్రధాన ప్రతినిధి పిల్లి సూర్యారావును సన్మానించారు. వీరికి విందు ఏర్పాటు చేశారు.

తాళ్లపాలెంలో సోమాంబిక

సేవ జీవితంలో భాగం కావాలి

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సేవా భావం విద్యార్థుల జీవితంలో భాగం కావాలని ఎంఈఓ రమేష్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని అరట్లకోటలో శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ చేపట్టారు. గ్రామంలో చెత్త, వ్యర్థాలు తొలగించారు. పరిసరాల శుభ్రత, ఆరోగ్య సూత్రాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సర్పంచి పి. అప్పలనర్స, నాయకులు కట్టా శ్రీను, తుమ్మల గణేష్, వెంకటేశ్వరరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడక, సీతపాలెం, కొండపాలెం, కడపాలెం, జాలారుపాలెం గ్రామాలకు బుధవారం విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారుల సహకరించాలని కోరారు.

విద్యార్థిని అదృశ్యం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన పదో తరగతి విద్యార్థిని అదృశ్యమైందని మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమె సోమవారం రాత్రి భవానీ దీక్షలో ఉన్న తన తమ్ముడి పూజ కోసం ధర్మవరం వెళ్లిందని, అప్పటి నుంచి వెతికినా కనిపించలేదని తెలిపారు. కేసు నమోదు చేస్తున్నామని ఎస్‌ఐ సావిత్రి చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

పాయకరావుపేట: సత్యవరంలోని తాండవ నదిపై వంతెనకు సమీపంలో కల్వర్టు కుంగిపోయింది. రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. – సత్యనారాయణ, గ్రామస్థుడు ✓: కల్వర్టుకు మరమ్మతులు చేయిస్తాం. – జాహ్నవి, ఏఈ

పాయకరావుపేట: డీసీసీబీ బ్యాంకు పక్కన కంటోన్మెంట్ వీధికి వెళ్లే దారిలో డ్రైనేజీ ప్రమాదకరంగా మారింది. – ఆర్. అప్పారావు, స్థానికుడు ✓: డ్రైనేజీకి మరమ్మతు చేయించి సిమెంట్ పలక ఏర్పాటు చేస్తాం. – కె.డేవిడ్, ఈవో

అనకాపల్లి: గవరపాలెం రచ్చరాళ్ల ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. – మళ్ల ఉషాసాగర్ ✓: పాడైన దీపాలను బాగు చేయిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

అనకాపల్లి పట్టణం: వేల్పులవీధిలోని సుజల స్రవంతి పథకం పనిచేయడం లేదు. – రమేశ్, అనకాపల్లి, ✓: సమస్యను పరిష్కరించేలా చూస్తాం. – చక్రవర్తి, జోనల్ కమిషనర్

ఎలమంచిలి: పట్టణంలో శేషుగెడ్డను చెత్తతో కప్పేస్తున్నారు. – ఎం.సతీష్‌కుమార్ ఎలమంచిలి, ✓: గెడ్డలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. – ప్రసాదరాజు, కమిషనర్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఇక్కడి సంతలో చేపలు, మాంసం వ్యర్థాలు అక్కడే పడేస్తున్నారు. – అమర్, అచ్యుతాపురం ✓: వ్యర్థాలతో ప్రజలకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకుంటాం. – శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

కశింకోట, న్యూస్‌టుడే: వెనుకబడిన విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చాలని ఉపవిద్యాశాఖాధికారి పి. అప్పారావు సూచించారు. నర్సింగబిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యాశక్తి కార్యక్రమాన్ని వీక్షించారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి శతశాతం ఉత్తీర్ణతకు ప్రణాళికపై ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని వివరించారు.

నర్సింగబిల్లి ఉన్నతపాఠశాలలో విద్యాశక్తి కార్యక్రమాన్ని తిలకిస్తున్న ఉపవిద్యాశాఖాధికారి అప్పారావు, విద్యార్థులు

భూసార పరీక్షలు చేయిస్తే మేలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని వ్యవసాయాధికారి పి. ఆదినారాయణ తెలిపారు. పాయకరావుపేట, నామవరంలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వీఏఏ వి. శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి): కూండ్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సహాయ జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం, ఏఓ రంగాచారి పాల్గొన్నారు.

నక్కపల్లి: గొడిచెర్ల, డొంకాడలలో రెల్లరాల్చు పురుగు ఉందని దీన్ని నియంత్రించుకోవాలని ఏఓ పేర్కొన్నారు. వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ ఏఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

రాంబిల్లి: కట్టుబోలు, మర్రిపాలెం గ్రామాల్లో పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిలో తెగుళ్ల నివారణపై ఏఓలు సి. సుమంత, పి. విజేత రైతులకు సూచనలు అందించారు.

ఎలమంచిలి గ్రామీణం: విద్యార్థి దశలోనే వ్యవసాయ ప్రాధాన్యం తెలుసుకోవాలని జిల్లా భూసార పరీక్ష వ్యవసాయ అధికారి మాధురి శరణ్య పేర్కొన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో 8, 9 తరగతి బాలికలకు భూసార సంరక్షణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఏవో మోహనరావు పాల్గొన్నారు.

పేటలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుక

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పాయకరావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యాన ఐక్య క్రిస్మస్ వేడుక నిర్వహించారు. ప్రార్థనలు చేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, నాటక అకాడమీ డైరెక్టర్ విలియంకేరీ, పెదిరెడ్డి శ్రీను, ఎం. నారాయణరావు, ఏడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో నష్టం

రాంబిల్లి, న్యూస్‌టుడే: కొత్తూరు, పంచదార్ల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లా బాలల సంరక్షణ విభాగం సామాజిక కార్యకర్త కె.ఎల్.వి. రమ్య అవగాహన కల్పించారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. హెచ్‌ఎం ఎం. రాధామాధవి, కె. ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మంచి వ్యక్తిత్వంతో సమాజవాదిగా క్రమశిక్షణతో నిబద్ధత గల జీవితం గడిపి మా అందరికీ కుటుంబ పెద్దగా తగు సూచనలు అందిస్తూ... కుటుంబాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమించారు. భగవంతుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ రంగాల పోలిపల్లి మాస్టారు గారు
(Retd. టీచర్, కొండమాస్టారు స్కూల్)
నాగులాపల్లి గ్రామం
మరణం: 27-11-2025

పెద్దకర్మ: తేది: 10-12-2025న బుధవారం నాగులాపల్లి గ్రామంలో వారి స్వగృహమునందు జరుగును

మేనకోడలు:
శ్రీమతి బత్తిన లక్ష్మి, విశాఖపట్నం

మేనల్లుళ్ళు
ఇళ్ళ సోమేశ్వరరావు, చోడవరం
ఇళ్ళ అప్పారావు, అనకాపల్లి
ఐ.ఆర్. గంగాధర్, న్యాయవాది-అనకాపల్లి
ఇళ్ళ వెంకటసత్యనారాయణ, మూలపేట
ఇళ్ళ సుబ్రహ్మణ్యం, అనకాపల్లి
ఇళ్ళ ఆదినూకేశ్వరరావు, అనకాపల్లి
ఇళ్ళ కనకదుర్గారావు, అనకాపల్లి

అక్రమ నిర్మాణం కూల్చివేత

అనకాపల్లి: నాయిళ్లవీధిలో అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్డును మంగళవారం అధికారులు కూల్చివేశారు. పట్టణ ప్రణాళికాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ అనుమతి లేకుండా నిర్మించే వాటిని కూల్చివేస్తామన్నారు.

కొమ్మల తొలగింపు

అనకాపల్లి: భీమునిగుమ్మంలో ఇళ్లపైకి వచ్చిన చెట్లు కొమ్మలను జీవీఎంసీ ఉద్యానశాఖ అధికారులు మంగళవారం తొలగించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వాటిని తొలగించారు.

కొనసాగిన రిలే దీక్షలు

కశింకోట: స్థానికులకు సిమెంట్ కర్మాగారంలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రామ్‌కో సిమెంట్ కర్మాగారం సమీపంలో మంగళవారం గ్రామస్థులు రెండోరోజు రిలేనిరాహార దీక్షలు కొనసాగించారు.

50వ జన్మదిన శుభాకాంక్షలు

"చెట్టు మీద కాయని చూసిన ప్రతీవారు దానిని కొట్టడానికి చేతిలో రాయి ఉంటే చాలు అనుకుంటారు. కానీ, రాయి ఉంటేనే సరిపోదు, గురి చూసి కొట్టగలిగే కెపాసిటీ ఉండాలి."

ఆ కెపాసిటీతోనే బ్యాంకింగ్ రంగంలో తన 25+ సంవత్సరాల అనుభవంతో వెలమ కొత్తూరు - తుని కేంద్రంగా కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో నూతన ఒరవడితో కస్టమర్ల సంపద వృద్ధి, నికర ఆర్థిక ప్రతిఫలాలను అందించే డిపాజిట్ ప్రొడక్ట్‌లను అమరావతి కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (క్వాజి బ్యాంకింగ్ మార్క్స్) ద్వారా అందిస్తూ, తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో మన అమరావతి క్వాజి బ్యాంకును తలమానికంగా నిలపడానికి కృషి చేస్తున్న మా CEO శ్రీ ఆది స్వరూప్ పట్నాయక్ గారికి

50వ జన్మదిన శుభాకాంక్షలు

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ & స్టాఫ్

GSTIN:37AAGAT6958D1Z3 BUDS DEPOSIT TAKER ID: DT1759902287520 LEI : 9845004B4E547A91U343

Amaravathi MMA Co-Operative Society Limited (Quasi Bank)
Regn.No.AMC/DCO/EGDT/2017/12, Dated : 18-08-2017
Regd. Office : Shanta-Devi Nilayam, Velama Kothuru (Vill/PO), Tuni Mandal, Kakinada Dist, Andhra Pradesh, Pin.533 401
Website : www.amaravathimmacs.com E-mail : customercareamaravathimmacs@gmail.com

Velama Kothuru Colony Cell: 9494866565 | Tuni Cell: 898 521 1234 | K.Perumallapuram Cell: 78427 05503 | Kotananduru Cell: 9347341023 | Vizianagaram Cell: 7386122321

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

చరవాణితో చికాకులెందుకు..

విజేతలకు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేస్తున్న చలపతి స్కూల్ ఇన్‌ఛార్జి ఆర్.విజయలక్ష్మి

చోడవరం, న్యూస్‌టుడే: చరవాణి వాడకం పెడదారి పడితే భవిష్యత్తు అంధకారమవుతుందని విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో పేర్కొన్నారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పోటీలు జరిగాయి. పట్టణంలోని చలపతి స్కూల్లో విద్యార్థుల జీవితాలపై మొబైల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. చలపతి స్కూల్లోని ఆర్.గాయత్రి, ఎస్.తేజశ్రీ, బి.మనీషానాయుడు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ఆర్.విజయలక్ష్మి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

తోటివారి ఉపన్యాసాలు వింటున్న చలపతి స్కూల్ విద్యార్థులు

శ్రీవిజ్ఞాన్ స్కూల్..: గాంధీగ్రామంలోని శ్రీవిజ్ఞాన్ స్కూల్లో నిర్వహించిన పోటీలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చరవాణి మితిమీరిన వాడకంతో ఎదురయ్యే అనర్థాలపై కె.కల్యాన, ఎస్.దేవికి, పి.జ్యోత్స్న అద్భుతంగా వివరించారు. విజేతలుగా నిలిచిన వీరికి ఉపాధ్యాయులు రాజు, ఆంజనేయులు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. న్యాయనిర్ణేతగా స్కూల్ సంచాలకుడు ఎంఎంకే రాజు వ్యవహరించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆత్మరక్షణ శిక్షణ తరగతులు

రోలుగుంట, న్యూస్‌టుడే: బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఆత్మరక్షణ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని కొవ్వూరు జడ్పీఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మజ పేర్కొన్నారు. బాలికల 'ఆత్మరక్షణ'పై ప్రత్యేక శిక్షణ తరగతులు మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్షకుడు మురళీకృష్ణ సారథ్యంలో లాంఛనంగా ప్రారంభమయ్యాయి.

కొవ్వూరు హైస్కూల్లో విద్యార్థినుల సాధన

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకృష్ణ ఏసీ1: రివాల్వర్ రీటా, జనతా బార్, స్కూల్ లైఫ్, రాజు వెడ్స్ రాంబాయి, ఏసీ 2: ది గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, నాట్ ఆల్ మూవీస్ ఆర్ ది సేమ్ డ్యూయల్, ఏసీ 3: ఆంధ్రా కింగ్ తాలూకా, ఏసీ 4: జూటోపియా, ఆంధ్రా కింగ్ తాలూకా, బంగార్రాజు: ప్రీ వెడ్డింగ్‌షో, రాజు: జింగిరి. **చోడవరం:** శ్రీసాయికృష్ణ: ఆంధ్రా కింగ్ తాలూకా సాయిలక్ష్మి: శివ, పూర్ణ: రాజు వెడ్స్ రాంబాయి

పల్లెదారుల్లో ప్రయాణం సాఫీగా..

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ వ్యవసాయాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) నిధులతో నియోజకవర్గంలోని పల్లెరోడ్లు బాగుపడుతున్నాయి. కొన్ని గ్రామాలకు కొత్తగా తారురోడ్ల నిర్మాణం, కొన్నిచోట్ల మరమ్మతు చేసి రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రూ.17.60కోట్ల ఖర్చుతో 14గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చినాటికి ఇవన్నీ పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలు గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి.

■ గొలుగొండ మండలం పీఎన్‌డీపాలెం నుంచి పప్పుశెట్టిపాలెం వరకు రూ.4.60కోట్లు ఖర్చు అంచనాతో 8.5 కి.మీ రోడ్డేస్తున్నారు. కల్వర్టుల నిర్మాణం పూర్తి కాగా రోడ్డుకు తారు వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. పెనురెడ్డి, అప్పన్నదొరపాలెం, కరకారం, అడ్డరోడ్, సుర్లేపాలెం ప్రాంతీయులకు రహదారి కష్టాలు ఒడ్డెక్కనున్నాయి. యర్రవరం-పప్పుశెట్టిపాలెం మధ్య ఎప్పుడైనా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురైతే కొత్తగా వేసిన రోడ్డు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడనుంది. గొలుగొండ నుంచి ధారమఠానికి 3కి.మీ రోడ్డు మరమ్మతు చేయడానికి రూ.90లక్షలు వెచ్చిస్తున్నారు. ధారమఠం శివాలయానికి, జలపాతానికి నిత్యం వందలాది మంది పర్యాటకులు వస్తుంటారు. జోగంపేట నుంచి సాలికమల్లవరం మధ్య మరమ్మతులకు రూ.75లక్షలు, ఊట్లపేట రోడ్డుకు రూ.50 లక్షలు, పోడుం-చిప్పలపాలెం మధ్య రూ.60లక్షలు వెచ్చించి అభివృద్ధి చేయనున్నారు.

■ నాతవరం మండలంలోని కొండలపైన మారుమూల గ్రామం అసనగిరి నుంచి పంచాయతీ కేంద్రమైన సుందరకోట వరకు రూ.2.5 కోట్లు ఖర్చుతో 2.7 కి.మీ తారురోడ్డు వేశారు. మరో 0.58 కి.మీ మేర పనులు జరగాల్సి ఉంది. దీనికి మరో రూ.70లక్షలు అవసరమని ప్రతిపాదించారు. అసనగిరి, కె.దడ్డుగుల ప్రాంతీయులు ఇప్పటి వరకు కాలిబాటలో రాకపోకలు సాగించాల్సి వచ్చేది. నాతవరం మండలం మాధవనగరం నుంచి కురువాడ వరకు పాడైన రోడ్డును బాగుచేస్తున్నారు. దీనికి రూ.1.35 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

గిడుతూరు-సుంకపూరు గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన తారురోడ్డు

■ మాకవరపాలెం మండలం గిడుతూరు-కోటవురట్ల మండలం సుంకపూరు మధ్య 1.3 కి.మీ మేర రూ.1.80 కోట్లు ఖర్చుతో కొత్తగా తారురోడ్డు నిర్మించారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులు తరలించుకోవడానికి ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. నర్సీపట్నం మండలం వేములపూడి నుంచి పెద ఉప్పరగూడెం వరకు పాడైన తారురోడ్డును ఆధునీకరించేందుకు రూ.60లక్షలు మంజూరయ్యాయి. సోమవారం ఎంపీటీసీ సభ్యుడు రామప్రసాద్ ఈ పనులు ప్రారంభించేందుకు కొబ్బరికాయ కొట్టారు. పంచాయతీరాజ్ ప్రాజెక్టు విభాగం డీఈఈ ఆర్.సత్యనారాయణ మాట్లాడుతూ దమ్ము చక్రాల కారణంగా పల్లెల్లో రోడ్లు పాడవుతున్నాయని వివరించారు. ట్రాక్టర్ యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

పేదవిద్యార్థులకు ఆర్థిక సాయం

రోలుగుంట, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు కారణంగా బుచ్చెంపేట గ్రామానికి ఇద్దరు చిన్నారులు విద్యకు దూరమవుతున్నారు. దీన్ని గుర్తించిన స్థానిక యువకులు వారికి ఆర్థికంగా చేయూతనిచ్చారు. యువకులు వంటాకుల శేఖర్, సబ్బవరపు లక్ష్మీనారాయణ, అనిమిరెడ్డి రమణ ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయం అందించడంతోపాటు అవసరమైన పుస్తకాలు ఇతర సామగ్రిని అందజేసి ఆదుకున్నారు.

కుక్కల దాడిలో ఆరుగురికి గాయాలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల దొర్ల వీధిలో మంగళవారం ఉదయం రోడ్డు మార్గం ద్వారా వెళుతున్న పలువురిపై కుక్కల దాడి చేశాయి. ఇందులో ఆరుగురు గాయాలపాలయ్యారు. స్థానికులు గాయపడిన వారిని వెంటనే మాడుగుల సీహెచ్‌సీకి తరలించి చికిత్స చేయించారు. తరచూ కుక్కల దాడిలో ప్రజలు గాయపడుతున్నందున సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పది విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక

మాకవరపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తోందని ఎంఈఓ మూర్తి చెప్పారు. గిడుతూరు జడ్పీ పాఠశాల, మోడల్ స్కూల్‌ను అకడమిక్ ఫోరం కమిటీ సభ్యులు మంగళవారం సందర్శించారు. ఉపాధ్యాయులు హ్యాండ్ బుక్స్, విద్యార్థుల రాత పుస్తకాలు, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, నోబ్యాగ్ డే కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు బాజ్జీరావు, సురేంద్ర, రాము, అప్పలాచార్యులు, బాలాజీ, సంతోషి పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనపై అవగాహన సదస్సు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య సభ్యులకు పేదరిక నిర్మూలనపై ఏపీఎం కరుణానిధి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విజన్ శిక్షణలో భాగంగా గ్రామాల్లో ప్రజల ఆరోగ్య స్థితిగతులు, చదువు, ఉపాధి అంశాలపై సాయంత్రం వరకు సదస్సు కొనసాగింది.

ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

రామిరెడ్డి పరదేశి

చీడికాడ, న్యూస్‌టుడే: జిల్లా ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఐ.వి.రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.పరదేశి, రాష్ట్ర కౌన్సిలర్‌గా పి.వి.జి.ఎన్.గంగాధర్, గౌరవ అధ్యక్షుడిగా ఆచంట రవి, మహిళా కన్వీనర్‌గా సీహెచ్.సునీత, ట్రెజరర్ అచ్యుతరావు, ఉపాధ్యక్షుడిగా ఉదయ్‌భాస్కర్, టి.రాజు, అసోసియేట్ అధ్యక్షులుగా తేటకల్లి భాస్కర్, డి.భీమరాజు, డి.ప్రేమకుమార్, కార్యదర్శులుగా జామి రమేశ్, కె.సూర్యప్రకాశ్, కె.వరహాలదొర, ఎస్.సూర్యనారాయణ, ఎస్.సత్యారావు, సురేశ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా విజయనగరం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు వై.అప్పారావు వ్యవహరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు కె.కోటపాడులో మంగళవారం జరిగాయి. కాంగ్రెస్ నాయకులు రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు వడ్డాది కోటి, మాజీ సర్పంచి తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పండాల కొండలరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఏసురాజు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు భీమరశెట్టి భవాని, పాతరపల్లి రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాడుగులలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పింఛన్లపై రభస

మాట్లాడుతున్న ఎంపీపీ మణికుమారి

గొలుగొండ, న్యూస్‌టుడే: పింఛన్ల వ్యవహారంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మణికుమారి, ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేద్దామన్నారు. తెదేపా, వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సామాజిక పింఛన్ల తొలగింపుపై పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని విపక్షం ఆరోపించగా, గత ప్రభుత్వం అనర్హులకు ప్రజాధనాన్ని దోచిపెట్టిందని అధికారపక్ష సభ్యులు పేర్కొన్నారు. వైస్ ఎంపీపీలు ఆదినారాయణ, నాగమణి, నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో ట్రాఫిక్ చలానా కేసుల పరిష్కారం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ చలానా కేసులను ఈ నెల 13న, చేపట్టనున్న లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని స్థానిక సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) పి.షియాజ్ ఖాన్ తెలిపారు. పోలీసు అధికారులతో మంగళవారం జరిగిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు ప్రకారం పెండింగ్‌లోని అన్ని ట్రాఫిక్ చలానా కేసులను తగిన రుసుంతో లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకునేందుకు వెసులుబాటు కల్పించారన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విస్తృత ప్రచారంతో అందరికీ దీనిపై అవగాహన కల్పించాలని పోలీసులకు సూచించారు. న్యాయమూర్తులు రోహిత్, శ్రీభరణి, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్, పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు సూచనలిస్తున్న న్యాయమూర్తి షియాజ్‌ఖాన్

గర్భిణులకు పోషకాహారం పంపిణీ

పోషకాహారం అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆసుపత్రిలో వంద మంది గర్భిణులకు మంగళవారం పోషకాహారం పంపిణీ చేశారు. సత్యసాయి భక్తులు నాయుడు బాబు, కమల పోషకాహార కిట్లను సమకూర్చారు. సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

58 మందికి ఉచిత వైద్య పరీక్షలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 58 మంది గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు జరిగాయి. దేవరాపల్లి ఆసుపత్రికి వచ్చిన 39 మందికి డా.పూజ్యమేఘన వైద్య సేవలందించగా, వేచలం ఆసుపత్రికి వచ్చిన 19 మందికి డా.శకుంతల వైద్యం చేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం తదితర అంశాలపై సీహెచ్‌ఓ ఆనంద్, హెచ్‌వీ నిర్మల వివరించారు.

ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షుడి నియామకం

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం నర్సీపట్నం తాలూకా సహాయ కార్యదర్శిగా ఏఎల్‌పురం పంచాయతీ కార్యదర్శి, గొలుగొండ డిప్యూటీ ఎంపీడీవో (ఈవోఆర్డీ) కె.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, పలు పంచాయతీల కార్యదర్శులు మంగళవారం ఆయన్ను సన్మానించారు. రోలుగుంట, నర్సీపట్నం, గొలుగొండ మండలాల పరిధిలో ఏఎల్‌పురం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు పదవి లభించడంపై హర్షం వ్యక్తం చేశారు.

శ్రీనివాసరావును అభినందిస్తున్న అధికారులు, పంచాయతీ కార్యదర్శులు

ఇలాగేనా బాలికలకు రక్షణ కల్పించేది

తల్లిదండ్రుల ఆందోళన

రావికమతం, న్యూస్‌టుడే: కోతి దాడిలో ఇద్దరు బాలికలు గాయపడటంతో 20మంది విద్యార్థినులు భయపడి ఇళ్లకు వెళ్లిపోయారు. గతంలోనూ ఇదే తరహాలో పిచ్చికుక్క బీభత్సం సృష్టించడంతో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు వసతిగృహం వద్దకు చేరుకొని ప్రశ్నించారు. బాలికల భద్రత గాలికొదిలేయడంపై వసతిగృహ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. తమ పిల్లలకు రక్షణ సరిగా లేదని వారిటి వెంటబెట్టుకొని ఇళ్లకు తీసుకెళతామన్నారు. వసతి గృహం పరిసరాలను పరిశీలించారు. లోపటి చెట్లపై కోతులు తిష్ఠవేశాయని, బాలికలపై దాడి చేస్తున్నాయని వాపోయారు. భయంతో పలువురు వారిపిల్లలను వసతి గృహం నుంచి తీసుకువెళ్లడానికి సిద్ధపడగా వార్డెన్ లలిత, సిబ్బంది వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉండగా మంగళవారం రావికమతం ఎస్ఐ రఘు వర్మ, విద్యాశాఖ అధికారులు లింగమూర్తి, బ్రహ్మాజీ వసతిగృహాన్ని సందర్శించారు. సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

వసతి గృహంలో రక్షణ చర్యలపై ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు

ఇళ్లకు వెళ్లిన 20మంది విద్యార్థినులు

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం ఎస్సీ బాలికల వసతి గృహంకు చెందిన ఇద్దరు బాలికలపై కోతులు దాడి చేసి గాయపర్చిన నేపథ్యంలో ఆ వసతి గృహానికి చెందిన 20 మంది బాలికలు సెలవు పెట్టి ఇళ్లకు వెళ్లిపోయారు. కోతుల బెడద నుంచి తమకు రక్షణ కల్పించిన తరువాతే కింతలి, చీమలపాడు తదితర గ్రామాలకు చెందిన బాలికలు ఇంటి నుంచి పాఠశాలకు వెళతామని చెప్పి వెళ్లినట్లు సిబ్బంది తెలిపారు.

క్రీడా సామగ్రి అందజేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం వారిని క్రీడల్లోనూ ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టింది. పాఠశాలలన్నింటికీ కొత్తగా క్రీడాసామగ్రి సమకూర్చింది. మండలంలోని 65పాఠశాలలు ఉన్నాయి. ఇందులో భాగంగా దిబ్బిడి క్లస్టర్ పరిధిలోని 15 పాఠశాలలకు మంగళవారం క్రీడా కిట్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యారావు, సీఆర్పీలు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిబ్బిడి క్లస్టర్ పాఠశాలలో క్రీడాకిట్లు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

ఉపాధి అవకాశాలపై శిక్షణ

విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన చేస్తున్న ఉపన్యాసకులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: సాగరం కాలనీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా శిబిరం 4వ రోజుకు చేరింది. విద్యార్థులు, యువతకు కళాశాల సీనియర్ అసిస్టెంట్ షేక్ సులేమాన్ నానాటికి పెరుగుతున్న సైబర్ సెక్యూరిటీపై వివరించారు. గణిత అధ్యాపకుడు వి.అప్పలనాయుడు యువతకు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధ్యాపకులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

నరక దారి..

చీడికాడ మండలంలోని కోనాం-బీఎన్ రోడ్డులోని ఖండివరం వద్ద తారురోడ్డు మళ్లీ పాడైంది. ఏడాది కిందట ఇక్కడ గోతులకు మరమ్మతు చేసినా కొద్ది రోజుల్లోనే సమస్య పునరావృతమైంది. దీంతో చోదకులకు ఇబ్బందులు తప్పడంలేదు. చీడికాడ, పాడేరు, హుకుంపేట, అనంతగిరి మండలాలకు చెందిన వందలాది మంది నిత్యం ప్రయాణించే ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతు చేయాలని కోరుతున్నారు. **– చీడికాడ, న్యూస్‌టుడే**

ప్రయాణికుల భద్రతే ముఖ్యం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ గఫూర్ ఆటో యజమానులు, డ్రైవర్లకు సూచించారు. వాసవీ కల్యాణ మండపంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. డ్రైవర్ సీటుకు ఇరువైపులా కూర్చునేందుకు ప్రయాణికులను అనుమతించవద్దన్నారు. పోలీసుల తనిఖీలో ఇలాంటివి గమనిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

వరహాపురం కాజ్‌వేకు గండం

చీడికాడ మండలం వరహాపురం- పెదగోగాడ పంచాయతీ రాజ్‌శాఖకు చెందిన ప్రధాన రోడ్డులో కొండగెడ్డపై కాజ్‌వే ప్రమాదకరంగా ఉంది. ఇటీవల వర్షాలకు కాజ్‌వే మధ్యలో శిథిలమై గుంత పడింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నవారు ఆందోళన చెందుతున్నారు. ఇది కొట్టుకుపోతే పెదగోగాడ, చెట్టుపల్లి, అర్జునగిరి, తురువోలు, వరహాపురం తదితర గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పవు. మరోవైపు ఈ రోడ్డునుంచే పెదగోగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పదుల సంఖ్యలో గ్రామాల రోగులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతు చేయాలని కోరుతున్నారు. **– చీడికాడ, న్యూస్‌టుడే**

గెడ్డపై కాజ్‌వే శిథిలమై ప్రమాదకరంగా ఇలా...

దేశసేవలో భాగస్వామ్యమే ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యం

అంకుపాలెం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మానవహారం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులను దేశ సేవలో భాగస్వాములను చేయడమే ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యమని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం డిప్యూటీ గ్రంథపాలకురాలు దమయంతి తెలిపారు. అంకుపాలెం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్-2 ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా మంగళవారం అవగాహన సదస్సు, ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, అధ్యాపకులు పిచ్చమ్మ, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: తోటి వారికి సాయపడటం, సమాజ సేవ వంటివి ఎంతో సంతృప్తినిస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు చెప్పారు. గొలుగొండ మండలం ఏటిగైరంపేటలో మంగళవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ నెల 14 వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. సేవా కార్యక్రమాలన్నీ అంకిత భావంతో కొనసాగించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి డిగ్రీ కళాశాలలో జాతీయ సెమినార్

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక డిగ్రీ కళాశాలలో ఈ నెల 10, 11, తేదీల్లో డిజిటల్ ఎడ్యుకేషన్‌పై మూడో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ విజయభారతి మంగళవారం తెలిపారు. పీఎం ఉషా పథకంలో రెండు రోజులపాటు ఈ సెమినార్ నిర్వహిస్తామని, వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో విశ్రాంత ఆచార్యులు డాక్టర్ శర్మ వీఎస్ వెలూరి, కర్నూలు కేవీఆర్ ప్రభుత్వ కళాశాల గణితం అధ్యాపకులు డాక్టర్ సునీత, సైకాలజీ అధ్యాపకులు డాక్టర్ పరిమళదేవి హాజరవుతున్నారన్నారు. గిరి యువత, విద్యార్థులు సెమినార్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: అంబేరుపురం గ్రామంలో బీఎన్‌రోడ్డు పక్కన ఉన్న కాలువలో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వ్యాపిస్తోంది. **– అప్పారావు, స్థానికుడు, ✓:** పక్కా డ్రైనేజీ లేకపోవడంతో మురుగు పారడంలేదు. పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగిస్తాం. **– ఈశ్వరమ్మ, సర్పంచి**

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: చింతపాకలో పంచాయతీ కార్యదర్శి పోస్టు ఖాళీగా ఉంది. ఇక్కడ పనిచేసే కార్యదర్శి పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయన స్థానం భర్తీ చేయకపోవడంతో సేవలకు ఇబ్బంది కలుగుతోంది. **– సంతోషి, చింతపాక గ్రామం, ✓:** పక్క పంచాయతీ కార్యదర్శికి అదనపు బాధ్యతలు అప్పగించాం. ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. **– కె.శివప్రసాదనారాయణ, ఎంపీడీఓ, బుచ్చెయ్యపేట**

వీధి దీపాల వెలుగులు

స్పందనకు వందనం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది గ్రామంలో పాతసినిమా హాల్ వద్ద వీధి దీపాలను పునరుద్ధరించారు. వారం రోజులుగా దీపాలు వెలగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు పంచాయతీ ఈవో లోవరాజు స్పందించి చర్యలు తీసుకున్నారు. ఆయన పర్యవేక్షణలో కొత్తగా వీధి దీపాల ఏర్పాటు పనులు చేయించారు.

మన్యంలో మంచు వర్షం

పాడేరు పట్టణం,న్యూస్‌టుడే: జిల్లాలో మూడు రోజుల పాటు మంచు వర్షంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం పాడేరులో 6.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రం నాలుగు గంటల నుంచి వీస్తున్న చలిగాలులకు మన్యంవాసులు వణుకుతున్నారు. ఉదయం పది గంటలైనా పొగమంచు దట్టంగా కురుస్తోంది. వ్యవసాయ పనులకు వెళ్లే గిరిజనులు చలిమంటలతో ఉపశమనం పొందుతున్నారు. జనవరి చివరి వరకు ఉష్ణోగ్రతలు క్రమేపీ తగ్గుతూ చలి గాలులు వీచే అవకాశం ఉందని కాఫీ బోర్డు పరిశోధన అధికారులు తెలిపారు.

కొనసాగుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు..: జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. అరకులోయలో మంగళవారం 4.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయినట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. జి.మాడుగుల 5.5, డుంబ్రిగుడ 5.7, ముంచంగిపుట్టు 5.9 చింతపల్లి 6, పాడేరు 6.7 పెదబయలు 7.1 కొయ్యూరు 10.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. **– న్యూస్‌టుడే, చింతపల్లి.**

పగలే విద్యుత్తు వెలుగులు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎం.కొత్తపల్లి గ్రామంలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. ప్రధాన రహదారి పక్కన స్తంభాలకు దీపాలు వెలుగుతూ విద్యుత్తు వృథా అవుతోంది. విద్యుత్తు దీపాల నిర్వహణ పంచాయతీ పాలకులు గాలికొదిలేశారు. వీటి పర్యవేక్షణ లేకపోవడంతో పగలు..రాత్రులు అనే తేడా లేకుండా విద్యుత్తు వృథాగా పోతోంది.

స.హ.చట్టం.. ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం

పాడేరు, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రమని జిల్లా సహకార అధికారి రామకృష్ణంరాజు చెప్పారు. స.హ. చట్టం 20వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన సమాచారం పొందవచ్చన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ, పౌర సమాచార అధికారి మరిడయ్య, సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ చికిత్సపై శిక్షణ

రావికమతం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహేష్ అధ్యక్షతన మంగళవారం రావికమతం, కొత్తకోట పీహెచ్‌సీల వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ సచివాలయం, విద్యాశాఖ అధికారులతో స్క్రబ్ టైఫస్ నివారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, నివారణపై వైద్యాధికారులు సురేఖ, నళిని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి సోకిన వారిలో తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, శరీరంపై దుద్దుర్లు, కండ్ల కలక, చర్మంపై లార్వా కుట్టిన చోట నల్లని మచ్చలు ఏర్పడతాయన్నారు. వ్యాధి సోకగానే చికిత్స ప్రారంభిస్తే ప్రమాదం తప్పుతుందన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వారు ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్లాలని సూచించారు.

కె.కోటపాడు: స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌడువాడ ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి రామ చైతన్య కోరారు. వైద్యాధికారిణి ప్రియాంక, విద్యాశాఖ, ఐసీడీఎస్, వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చోడవరం: స్క్రబ్ టైఫస్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని డా.భారతి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో టైఫస్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఎంపీడీఓ (ఇన్‌ఛార్జి) శాంతరాం, ఎంఈవో సింహాచలం, డిప్యూటీ ఎంపీడీఓ (జీడబ్ల్యూఎస్) సత్యనారాయణ, లోవరాజు, ఎంపీహెచ్‌వో రవి కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సురేఖ

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
రాజు వెడ్స్ రాంబాయి
స్క్రీన్-2 - **ఆంధ్ర కింగ్ తాలూకా**

రేపు కలపాకలో ఉచిత కంటి వైద్య శిబిరం

కలపాక(పరవాడ), న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం కలపాక రామాలయం వద్ద గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సీఎస్ఆర్ అధికారులు ప్రకాశరావు, శివమ్‌సింగ్ మంగళవారం తెలిపారు. శంకర్ ఫౌండేషన్‌కు చెందిన కంటి వైద్య నిపుణులు రోగులకు కంటి వైద్య పరీక్షలు చేస్తారని, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కోమటి వీధిలో వారం రోజులుగా చెత్త పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. **-పి.వెంకటేశ్, సబ్బవరం** ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

?: మల్లునాయుడుపాలెం ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. **-కొటాన రామునాయుడు, మల్లునాయుడుపాలెం** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. **-పి.ఆనందరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, సబ్బవరం**

వేపగుంట, న్యూస్‌టుడే: ?: నాయుడుతోట-మేహాద్రి రిజర్వాయరు రహదారిలో గోతులతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **-రాజేశ్వరరావు, నాయుడుతోట** ✓: ఈ రహదారి విస్తరణ విషయమై ప్రతిపాదనలున్నాయి. కొద్దిరోజుల్లో అభివృద్ధి చేస్తాం. **-శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్**

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం లంకెలపాలెం నుంచి అసకపల్లి వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. గుంతల వల్ల తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాం. **-నాగేశ్వరరావు, లంకెలపాలెం** ✓:మీప్రాంత రహదారిని త్వరలో అభివృద్ధి చేస్తాం. **-లలిత, ఏఈ, ఆర్అండ్‌బి**

ప్రతిభకు ఎన్టీపీసీ ప్రోత్సాహం...

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం ఏటా చదువులో రాణించే విద్యార్థులకు ఉపకారవేతనం, ప్రశంసాపత్రాలు అందించి ప్రోత్సహిస్తోంది. గతేడాది 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పది, ఇంటరు చదివి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి బాలికలు, దివ్యాంగులు తదితర కేటగిరీల్లో 61మందికి ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున మొత్తం రూ.1.83 లక్షలు సమకూర్చింది. ఈనెల 6వ తేదీన ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ సంబంధిత ఉపకారవేతనాలను అందించారు. ఈ సందర్భంగా పలువురి మనోగతం వారి మాటల్లోనే..

పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతేడాది ఇంటర్ బైపీసీ చదివి 959 మార్కులు సాధించా. పరవాడలో నివాసం ఉంటున్నాం. తండ్రి ఆనంద్ దువ్వాడలోని రెడ్డీస్ కంపెనీలో ఉద్యోగి. తల్లి దుర్గాదేవి గృహిణి. ఎన్టీపీసీ ఉత్కర్ష్ ఉపకారవేతనం పొందడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. అధ్యాపకుల ప్రోత్సాహం వల్ల గీతం కళాశాలలో బి.ఫార్మసీలో ఉచిత సీటు వచ్చింది. ప్రస్తుతం అక్కడ తొలి ఏడాది చదువుతున్నా. ఎన్టీపీసీ యాజమాన్యం పరవాడ కళాశాలకు భవనాలు, ల్యాబ్, ఫర్నీచర్ తదితర వసతులు సమకూర్చడం నా లాంటి విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం. **-మల్లెల తేజస్వి**

మాది లంకెలపాలెం. తండ్రి భూపతిరెడ్డి వెల్డర్. తల్లి తేజశ్వని కిరాణా దుకాణంలో కార్మికురాలు. స్థానిక జడ్పీ హైస్కూల్లో విద్య అభ్యసించి గతేడాది పది పరీక్షల్లో 586 మార్కులు సాధించా. ప్రస్తుతం నూజివీడు ట్రిపుల్ ఐటీలో చదువుతున్నా. ఎన్టీపీసీ ఉపకార వేతనం రూ.3వేలు అందుకోవడం ఆనందంగా ఉంది. ప్రతిభ గల పేద విద్యార్థులను ఎన్టీపీసీ ప్రోత్సహించడం వల్ల మున్ముందు మరింత కష్టపడి చదివి మరిన్ని ఉపకారవేతనాలు సాధిస్తా. ఈ ఉపకారవేతనాన్ని పుస్తకాలు తదితర విద్యా సామగ్రి కొనడానికి వినియోగిస్తా. **-కె.ప్రవీణ్‌కుమార్**

స్వగ్రామం చీమలాపల్లి. తండ్రి లక్ష్మణరావు తాపీమేస్త్రి. తల్లి లక్ష్మి బ్రాండెక్స్‌లో పని చేస్తున్నారు. పరవాడ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్య అభ్యసించి గతేడాది పదోతరగతి పరీక్షల్లో 585 మార్కులు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యా. ఎన్టీపీసీ యాజమాన్యం అందించిన ప్రోత్సాహంతో మున్ముందు చదువులో మరింత రాణిస్తా. **-మామిడి శివరంజనిదేవి**

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

ప్రచార గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో గుండు అప్పలరాజు, నిర్వాహకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు పేర్కొన్నారు. వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక మానసిక ఆరోగ్యంపై ప్రచార గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బాలివుడ్ నటి దీపికా పదుకొణెకు చెందిన లివ్ లవ్ లాఫ్ ఫౌండేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సంయుక్త ఆధ్వర్యంలో పెందుర్తి, ఆనందపురం, సింహాచలం ప్రాంతాల్లో మానసిక ఆరోగ్యంపై విస్తృత అవగాహన, ప్రచారం కల్పించేందుకు సన్నాహాలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, వాసవ్య మహిళా మండలి తరపున ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.రామారావు, కో-ఆర్డినేటర్ వై.గోపీచంద్, కౌన్సిలర్ మూర్తి, సూపర్‌వైజర్ హేమ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో శ్రీనివాసుడిని దర్శించుకున్న ఆయనకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేశారు. అధికారులు ప్రసాదం అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ అయితి సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర ప్రయాణం

దర్పణం

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ పారిశ్రామిక ప్రాంతంలో వ్యాన్‌లపై నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులతో పాటు కూలీలను తరలిస్తున్నారు. నిత్యం ఎన్టీపీసీ, ఫార్మాసిటీ తదితర వాటికి కార్మికులను పదుల సంఖ్యలో ఇలా ప్రమాదకరంగా తీసుకెళ్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఫుట్‌బాల్ పోటీల విజేత విశాఖ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాల బాలికల ఫుట్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో వైఎస్సార్ కడప జట్టుపై సత్తా చాటి విశాఖ జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డీఈవో ఎల్.చంద్రకళ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు.★ బాలికల విభాగంలో విశాఖ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.

బాలుర విభాగంలో విజేతగా నిలిచిన విశాఖ జట్టుకు కప్పు అందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

నేటి నుంచి గుత్తేదారుల ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ గుత్తేదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ బుధవారం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జీవీఎంసీ గుత్తేదారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సంజీవరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.400కోట్లకుపైగా బకాయిలు ఉన్నా... అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆందోళనలకు నిర్ణయించామని, అవసరమైతే టూల్ డౌన్ చేస్తామని పేర్కొన్నారు.

క్రీడోత్సాహం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానం వేదికగా సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మండలస్థాయి గ్రామీణ క్రీడా పోటీలు మంగళవారం జరిగాయి. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ ఈ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికి తీయడానికి ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులంతా చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం బాలుర, బాలికల విభాగాల్లో ఈ పోటీలు రసవత్తరంగా సాగాయి. సాయంత్రం విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు, హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎం.నాయుడు, పరిశీలకులు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ

విజేతలు వీరే

★ ఖోఖో బాలికల విభాగంలో తానాం గురుకులం, లంకెలపాలెం; బాలుర విభాగంలో లంకెలపాలెం, లేమర్తి పాఠశాలలు ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచాయి.

★ కబడ్డీ బాలికల విభాగంలో లంకెలపాలెం, తానాం గురుకులం; బాలుర విభాగంలో పెదముషిడివాడ, లంకెలపాలెం వరుస స్థానాల్లో విజయం సాధించాయి.

★ త్రోబాల్ బాలికల విభాగంలో పినమడక, పరవాడ పాఠశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.

★ వాలీబాల్ బాలుర విభాగంలో లంకెలపాలెం, పెదముషిడివాడ పాఠశాలలు వరుస స్థానాల్లో విజయం సాధించాయి

★ షాట్‌పుట్ బాలుర విభాగంలో కె.కార్తీక్ (పరవాడ), బాలికల విభాగంలో కె.దివ్య (తానాం గురుకులం), లాంగ్ జంప్ బాలుర విభాగంలో కె.కార్తీక్ (పరవాడ), బాలికల విభాగంలో జె.సంధ్య (లంకెలపాలెం), 800 మీటర్ల బాలుర పరుగు పోటీలో ఆర్.అఖిల్ (లంకెలపాలెం), బాలికల పోటీలో లలిత బోద్రా (ఇస్లాంపేట), 200 మీటర్ల బాలుర పరుగు పోటీలో సీహెచ్ చరణ్ తేజ (లంకెలపాలెం), బాలికల పోటీలో జె.సంధ్య (లంకెలపాలెం) ప్రథమ స్థానాల్లో నిలిచారు.

బాలికల కబడ్డీ పోటీలో...

★ 400 ఇంట్ 100 రిలే బాలికల విభాగంలో తానాం; బాలుర విభాగంలో లంకెలపాలెం ప్రథమస్థానాల్లో నిలిచాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో సత్ఫలితాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని అనకాపల్లి జిల్లా వ్యవసాయాధికారి ఎం.ఆశాదేవి అన్నారు. ఆమె పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం సబ్బవరం మండలం అమృతపురం గ్రామంలో పొలాలను పరిశీలించి మాట్లాడారు. రబీ సీజన్‌కు అవసరమైన విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం సేకరిస్తామని ఆమె తెలిపారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి సంబంధించిన ఫిర్యాదులుంటే మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలన్నారు. సబ్బవరం మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమృతపురంలో కూరగాయల సాగును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి తదితరులు

మహాసభల విజయవంతానికి పిలుపు

పరవాడ, న్యూస్‌టుడే: ఈనెల 31వ తేదీన జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు గనిశెట్టి సత్యనారాయణ తదితరులు కోరారు. ఈమేరకు పరవాడలో మంగళవారం సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు, ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ ప్రతినిధులు వెంకటలక్ష్మి, వరలక్ష్మి, ఉమా, రమాదేవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహనతోనే నేరాల నియంత్రణ

పరవాడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ అన్నారు. స్థానిక జేఎన్ ఫార్మాసిటీలోని వసుధ ఫార్మా కంపెనీలో మంగళవారం సైబర్‌నేరాలు, రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరస్థులు ఎప్పటికప్పుడు మోస పద్ధతులు మార్చుకుంటున్నారని ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారానే నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకరించాలన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు తప్పకుండా వినియోగించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. సీఐ మల్లికార్జునరావు, వసుధ కంపెనీ ప్రతినిధులు కె.వి.ఎస్.ఎన్.రాజు, దీప్‌సింగ్ ఉపాధ్యాయ, శ్రీనివాసరాజు, హర్ష, శర్మ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

కొండపై కన్నేశారు..

సబ్బవరం న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురం సచివాలయం పక్కనే ఉన్న కొండను కొంతమంది నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడి కొండను తవ్వేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రోడ్డుకు పడిన గుంతల పూడ్చివేత పేరిట భారీగా తవ్వేస్తూ రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతోనే ఇదంతా జరుగుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుని అక్రమ తవ్వకాలను నియంత్రించాలని కోరుతున్నారు.

అమృతపురంలో తవ్వేసిన చోట ఇలా..

లోపల వాహనాల పార్కింగ్ వల్ల ఎండలో వేచి ఉన్న ప్రయాణికులు

బస్‌షెల్టర్ ఉన్నా లేనట్లే..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఊటగెడ్డ కూడలిలోని బస్‌షెల్టర్ ద్విచక్ర వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారింది. ఇతర ప్రాంతాలకు, కంపెనీలకు బస్సులపై వెళ్లేవారు తమ ద్విచక్రవాహనాలను షెల్టరులోపల పార్కింగ్ చేయడంతో ప్రయాణికులు షెల్టర్ బయట ఎండలో వేచి ఉండాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అంగన్‌వాడీలకు, ఏఎన్ఎంలకు అవగాహన

మాట్లాడుతున్న ఎంపీడీవో పద్మజ

సబ్బవరం, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా ప్రజలను హడలెత్తిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని సబ్బవరం ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. ఈ మేరకు సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంబంధిత వ్యాధి లక్షణాలు వివరించి అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికైనా ఈ వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. సీడీపీవో లలితకుమారి, గుల్లేపల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తనయుడు రంగనాథ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులు మంగళవారం పరవాడ బీసీ కాలనీ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. మండల జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పంచకర్ల ప్రసాదు, సర్పంచి సిరపురపు అప్పలనాయుడు వీటిని విద్యార్థులకు అందజేశారు. అనంతరం పరవాడ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చింతకాయల ముత్యాలు, బొద్దపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

పుస్తకాలు అందజేస్తున్న కూటమి నాయకులు

బాల్య వివాహాలను అరికడదాం

సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో లలితకుమారి

సబ్బవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టి చిన్నారులకు బంగారు భవిష్యత్తు అందించాలని సబ్బవరం సీడీపీవో వి.లలితకుమారి అన్నారు. బాల్యవివాహాలపై ఈనెల 4 నుంచి ప్రారంభమైన అవగాహన కార్యక్రమాలు 100రోజులపాటు కొనసాగుతాయని అన్నారు. ఇందులో భాగంగా రావులమ్మపాలెం జెడ్పీహైస్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షకురాలు వై.ఇందిర, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీపురంలో శ్రీవిద్యా ఉపాసన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం దేవీపురంలో గడచిన నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీవిద్యా ఉపాసన శిక్షణ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన 22 మంది భక్తులు హాజరై శ్రీవిద్యా ఉపాసన సాధన చేస్తున్నారు. కళావాహన, కార్యసిద్ధి గణపతికి పంచామృతాభిషేకాలు, శ్రీసూక్త మహాలక్ష్మీ హోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీచక్రాన్ని పుష్పాలతో అలంకరించి జ్యోతులు వెలిగించారు. గురుమాత అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.రాధ, కందర్ప రమ భక్తులకు శిక్షణ ఇచ్చారు.

పూజల్లో పాల్గొన్న విదేశీ భక్తులు

చిన్నారి వైద్యానికి చేయూత

ఆర్థిక సాయం అందిస్తున్న బంగారమ్మతల్లి సేవా సమితి నిర్వాహకులు వెంకట్రావు తదితరులు

సబ్బవరం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం ఖండివరం గ్రామానికి చెందిన గేదెల రామునాయుడు కుమార్తె 18 నెలల వయసు గల లావణ్య అనారోగ్యంతో బాధపడుతోంది. వ్యాధి నయం కావడానికి రూ.లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో పేద కుటుంబం తల్లడిల్లింది. ఈ విషయం తెలుసుకున్న సబ్బవరం మండలం పెదనాయుడుపాలేనికి చెందిన బంగారు తల్లి సేవా సమితి ప్రతినిధి సింగంపల్లి వెంకటరావు, గాజువాక దయాల్‌నగర్‌కు చెందిన ఆర్క ఫౌండేషన్ ట్రస్టుకు చెందిన జయేంద్ర, రాము స్పందించారు. రూ.1,85,289 మొత్తాన్ని కారుణ్య తల్లిదండ్రులకు అందించారు. ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులు సత్యనారాయణ, నగేష్, ప్రవీణ్‌కుమార్, రవికుమార్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

సిరుల స్వామికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి మంగళవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.



పూజలందుకున్న స్వామి, అమ్మవార్లు

సంప్రదాయబద్ధంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు బి.సత్య శ్రీనివాస్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో అర్చకులు, సిబ్బంది అప్పన్న స్వామి ఆలయాన్ని నీటితో శుభ్రం చేశారు. పూజా సామగ్రి, పాత్రలను పరిశుభ్రం చేశారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నేపథ్యంలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు. కార్యక్రమం అనంతరం యథావిధిగా దర్శనాలు కల్పించారు.

ఎట్టకేలకు రహదారి పనులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం-వెంకన్నపాలెం మార్గం నుంచి సబ్బవరం-కొత్తవలస రోడ్డును కలుపుతూ గొట్టివాడ, అంతకాపల్లి, రావులమ్మపాలెం మీదుగా వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమైంది. ఈ రోడ్డు దుస్థితిపై గతంలో 'ఈనాడు'లో వెలువడిన కథనాలకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్పందించారు. రూ.1.96 కోట్లు మంజూరు చేయించి ఇటీవల రావులమ్మపాలెంలో జరిగిన 'మన పల్లె మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఈ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సకాలంలో పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఆ నిర్మాణ పనుల్లో భాగంగా తుప్పలు, ముళ్ల చెట్లు తొలగించే ప్రక్రియ ఆరంభించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రావులమ్మపాలెం మార్గంలో తుప్పలు తొలగిస్తున్న దృశ్యం

ఉరేసుకుని ఆటో డ్రైవర్ మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధురవాడ ఎన్టీఆర్ కాలనీలో ఓ ఆటోడ్రైవర్ ఉరి వేసుకుని మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. మిధిలాపురి వుడా కాలనీ దరి ఎన్టీఆర్ కాలనీలో ఆటో డ్రైవర్ కిల్లాన జయరాజ్ (29), భార్య సంధ్యారాణి, కుమారుడితో కలిసి నివాసముంటున్నాడు. చాలా కాలంగా వుడా కాలనీ ప్రధాన రహదారి పక్కన బడ్డీ పెట్టుకుని చికెన్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల జీవీఎంసీ యంత్రాంగం వుడా కాలనీలో బడ్డీలు తొలగించడంతో ఉపాధి కోల్పోయాడు. దీంతో కొద్ది రోజులుగా అద్దె ఆటో నడుపుతున్నా కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం వచ్చేది కాదు. ఇల్లు గడవడం కష్టతరంగా మారింది. డిగ్రీ పరీక్షలు రాసే నిమిత్తం అతని భార్య కొంత కాలంగా అక్కయ్యపాలెంలోని పుట్టింట్లో ఉంటోంది. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని జయరాజ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

21వ వర్ధంతి

పరవాడ పులిబిడ్డ, నియోజకవర్గ ప్రియతమనేత, అలుపెరగని రాజకీయ దురంధరులు, పరవాడ ప్రాంత చరితార్థ విశిష్ట నాయకులు, మాజీ శాసనసభ్యులు, మా భవితకు బంగారు బాటలు వేసిన శ్రీ పయిల అప్పలనాయుడు గారు పరమపదించి 21 సం॥లు గడిచినను మీ మధుర స్మృతులు మరువలేనివి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

స్వర్గీయ కీ॥శే॥ పయిల అప్పలనాయుడు గారు
(నాయుడుబాబు)
జననం 31-3-1946 | Ex. M.L.A., పరవాడ | మరణం 10-12-2004

భార్య: పయిల జయలక్ష్మి
మాజీ మండలాధ్యక్షురాలు

కుమారులు - కోడళ్లు: పయిల అప్పారావు B.E., EX. సర్పంచ్, పరవాడ - నీలిమ
పయిల శ్రీనివాసరావు B.Sc., B.L., - వెంకట పద్మలక్ష్మి
YSRCP రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల, పాయకరావుపేట పరిశీలకులు & MPTC, పరవాడ MPP., పరవాడ
కుమార్తె: రాజాన ప్రభావతి అల్లుడు: రాజాన రామారావు Dy. E.E. VMRDA (Rtd.)
మనుమలు, మనుమరాండ్రు : సాత్విక అక్షిత, యామిని జయసింధు, సాయి అప్పలనాయుడు, వినమ్ర వర్షిత, వినోద్ కుమార్, శ్వేత, హరీష్‌కుమార్, జ్యోతి
మునిమనుమలు : నిహాన్ష్‌రామ్, హిమాన్ష్ రామ్, దక్షిత్‌రామ్
మునిమనుమరాలు : దర్శిక శివాన్విప్రభ
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

'స్క్రబ్ టైఫస్' కలకలం

● సర్వజన ఆస్పత్రిలో ఇద్దరు బాధితులు
● అప్రమత్తమైన యంత్రాంగం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంత జిల్లాలో 'స్క్రబ్ టైఫస్' వ్యాధి కలకలం రేపుతోంది. ఇద్దరికి ఈ మహమ్మారి సోకినట్లు నిర్ధారణ అయింది. వీరిద్దరూ ప్రస్తుతం అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు ధ్రువీకరించారు. శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలానికి చెందిన ఓ గర్భిణి ప్రసవం నిమిత్తం రెండు రోజుల కిందట ఆస్పత్రి ప్రసూతి విభాగంలో చేరింది. జ్వర లక్షణాలు ఉండటంతో పరీక్షల తర్వాత పాజిటివ్ తేలింది. మరో వైపు.. రాయదుర్గం సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని తళ్లికెరకు చెందిన బాలిక జ్వర లక్షణాలతో ఆస్పత్రి మెడిసిన్ విభాగంలో చేర్పించారు. ఈ బాలిక రక్త నమూనాలు సేకరించి వైద్య కళాశాలలో పరీక్షించడంతో పాజిటివ్ ఉన్నట్లు ధ్రువీకరించారు. ఇద్దర్నీ ఈఎన్‌టీ విభాగంలోని ప్రత్యేక గదిలో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

కీలక వైద్యశాలల్లో హడావుడి..

రెండు రోజుల కిందట హిందూపురంలో ఓ మహిళ స్క్రబ్ టైఫస్ జ్వరం సోకినట్లు తేలింది. అక్కడ 13 మంది నమూనాలను పరీక్షించగా. . ఒకరికి పాజిటివ్ తేలింది. తాజాగా అనంత ఆస్పత్రిలో మరో ఇద్దరికి పాజిటివ్ తేలడంతో ఒక్కసారిగా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సర్వజన ఆస్పత్రిలో జ్వర బాధితులకు రక్త నమూనాలు తీసి వైద్యకళాశాల ప్రయోగశాలకు పంపారు. ఇదే క్రమంలో జిల్లాలోని కీలక ఆస్పత్రుల్లోనూ జ్వరపీడితులకు నమూనాలు తీసి పరీక్షించేందుకు సమాయత్తమయ్యారు. వ్యాధి లక్షణాలు ఎక్కడా ఉన్నా సత్వరమే సంబంధిత బాధితులను అనంత ఆస్పత్రికి సిఫార్సు చేయాలని ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. మరో వైపు.. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇస్తున్నారు.



శివమ్మ రూపొందించిన విష్ణుచరితం

మురిసిన నిమ్మలకుంట తోలుబొమ్మ

జాతీయ అవార్డు అందుకున్న కళాకారిణి శివమ్మ

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం నిమ్మలకుంట తోలుబొమ్మల కళాకారిణి దళవాయి శివమ్మ మంగళవారం దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక శిల్పగురు జాతీయ అవార్డు అందుకున్నారు. 2023 ఏడాదికిగాను శిల్పగురు అవార్డుకు ఆమె తోలుపై వేసిన విష్ణుచరితం పెయింటింగ్, రూపొందించిన విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మ ఎంపికైన విషయం తెలిసిందే. అయిదు దశాబ్దాలుగా తోలుబొమ్మల కళాకారిణిగా ఖ్యాతి పొందిన శివమ్మ ఎన్నో గొప్ప చిత్రాలు రూపొందించింది. గతంలో సూరజ్‌కుండ్ అంతర్జాతీయ క్రాఫ్ట్ మేళాలో 1300 మంది కళాకారులు పోటీపడగా ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ ఏడాది ఫిబ్రవరి 23న పరంపరాగత్ అవార్డును కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. శిల్పగురు జాతీయ అవార్డు రావడం నిమ్మలకుంట తోలుబొమ్మల కళాకారులకు దక్కిన గౌరవమని శివమ్మ పేర్కొన్నారు.

పట్టణ ప్రణాళిక.. అవినీతి మరక

● లంచాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆమోదముద్ర
● అనంత కార్పొరేషన్‌లో ఇదీ పరిస్థితి

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, అనంత నగరపాలక: కార్పొరేషన్‌లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తమ జేబులు నింపుకోవడం కోసం ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. లంచాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆమోదం తెలుపుతున్నారు. డబ్బులు ముట్టచెబితే చాలు అదనపు అంతస్తులు నిర్మించినా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. సెట్‌బ్యాక్ వదలకపోయినా సెట్ చేస్తున్నారు. వాణిజ్య భవనాలను రెసిడెన్షియల్‌గా మార్చేస్తున్నారు. పైసలిస్తే ఎన్ని ఉల్లంఘనలు ఉన్నా ఆమోదముద్ర వేసేస్తున్నారు. కమిషనర్లు, ఉన్నతాధికారులకు తెలిసినా కఠినంగా వ్యవహరించడం లేదనే అభిప్రాయం వెలువడుతోంది. కొందరు అధికారులు రాజకీయ నాయకుల కనుసన్నల్లో పని చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

● అనంత నగరంలో చాలాచోట్ల డ్రైనేజీల పైనే ప్రహరీలు నిర్మిస్తున్నారు. కనీసం ఆరడుగులు సెట్ బ్యాక్ వదలాల్సి ఉండగా.. ఏ ఒక్క నిర్మాణంలోనూ పాటించడం లేదు. అనుమతికి మించి అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు.

● రెసిడెన్షియల్ భవనానికి గజానికి రూ.6 వేలు, కమర్షియల్ భవనానికి రూ.21 వేలు చెల్లించాల్సి ఉంటుంది. చాలామంది రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ భవనాలు నిర్మిస్తున్నారు. అధికారులు డబ్బులు తీసుకుని ఆమోదం తెలుపుతున్నారు.

రెండో రోడ్డులోని ఈ భవనానికి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని వాణిజ్యపరంగా నిర్మిస్తున్నారు. సెట్ బ్యాక్ వదల్లేదు. ముందువైపు రోడ్డుకు 2 మీటర్ల గ్యాప్ వదలాల్సి ఉండగా 0.25 మీటర్లే ఉంది.

కొన్నింటికే అనుమతులు

నగరంలో ప్రస్తుతం 450 భవనాలు నిర్మాణ దశలో ఉండగా అందులో 400కు పైగానే నిబంధనలు ఉల్లంఘించి నిర్మిస్తున్నారు. ఉల్లంఘనులకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. డబ్బులు ముట్టజెప్పిన వారి జోలికి వెళ్లడం లేదు. ఉన్నతాధికారులకు నివేదికలు ఇవ్వడం కోసం మాత్రం తీరిగ్గా ఛార్జిషీట్లు దాఖలు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

నగరంలోని గుత్తి రోడ్డులో 14.15 సెంట్ల స్థలంలో చేపడుతున్న భవన నిర్మాణానికి సంబంధించి సెల్లార్‌కు అనుమతులు లేవు. పార్కింగ్‌కు స్థలం వదల్లేదు. సెట్‌బ్యాక్‌లోనూ నిబంధనలు ఉల్లంఘించారు. నోటీసులు ఇచ్చినా అక్రమ నిర్మాణం ఆగలేదు.

ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం...

- బాలస్వామి, నగర పాలక సంస్థ కమిషనర్

గతంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకుని ఉంటే బీపీఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాం. దరఖాస్తు చేసుకోకుండా ఉంటే భవనాలను కూల్చివేస్తాం. ఇప్పటికే నగరంలో 285 భవనాలకు ఛార్జిషీట్లు వేశాం. నిబంధనలు అతిక్రమించి నిర్మించిన వాటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబోతున్నాం. సిబ్బంది అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తప్పవు.

పట్టుబడిన నిందితులను చూపుతున్న సీఐ ప్రభాకర్, ఎస్సై సోమశేఖర్

రూ.లక్ష అసలుకు.. 3లక్షల నకిలీ నోట్లు

మార్పిడి ముఠా అరెస్ట్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: నకిలీనోట్ల ముఠాను అరెస్టు చేసినట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు తెలిపారు. కడప జిల్లాలోని తాళ్ల ప్రొద్దుటూరు, దామలూరుకు చెందిన బోడేపల్లి అంజి, ఓబులేసు మిత్రులు. నకిలీనోట్ల మార్పిడి గురించి రాజు ఓబులేసుకు తెలిపాడు. ఎవరైనా తెలిసిన వారుంటే రూ.లక్ష అసలు నోట్లు ఇస్తే, రూ.3 లక్షల నకిలీ నోట్లు ఇస్తానని చెప్పాడు. ఈ నేపథ్యంలో ఓబులేసు తనకు తెలిసిన తాడిపత్రి మండలం బోడాయపల్లికి చెందిన రాజకుళ్లాయప్ప, కడప జిల్లా కమలాపురం వాసి వీరాంజనేయరెడ్డిలను సంప్రదించాడు. గత నెల 18న బత్తలపల్లి మండలం సంజీవపురం సమీపంలోని కాటమయ్య కొండ వద్ద అందరూ కలిసి చర్చించుకున్నారు. అంజి, ఓబులేసు, రాజకుళ్లాయప్ప రూ.500 నకిలీనోట్లను వీరాంజనేయరెడ్డికి చూపించారు. వీటిని సులభంగా చలామణి చేయవచ్చని భావించిన వీరాంజనేయరెడ్డి రూ.3లక్షలు అసలు నోట్లు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. మరుసటి రోజు అదే ప్రాంతానికి అంజి తనకు తెలిసిన ఉప్పాలపాడు గ్రామవాసులు బాలు, హరితో రూ.9లక్షలు నకిలీనోట్లు పంపారు. వారు వీరాంజనేయరెడ్డికి అవి ఇచ్చి, అసలు నోట్లు రూ.3లక్షలు తీసుకొని వెళ్లిపోయారు. కొన్నిరోజుల తర్వాత వీరాంజనేయరెడ్డి నకిలీనోట్లు పరిశీలించి సరిగ్గా లేవంటూ అంజి, ఓబులేసు, రాజకుళ్లాయప్పకు ఫోన్ చేశాడు. తిరిగి అందరూ కలిసి బత్తలపల్లి మండలం వెంకటగారిపల్లి వద్ద 8వ తేదీన కలిశారు. నోట్ల విషయంగా గొడవపడ్డారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నకిలీనోట్ల ముఠా సభ్యులుగా తేల్చారు. వారి వద్దనున్న రూ.3లక్షల విలువైన నకిలీనోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు ఉన్నారని, త్వరలోనే పట్టుకుంటామన్నారు.

ఓటర్ల మ్యాపింగ్‌తో కుస్తీ!

అట్టడుగున అనంత, రాప్తాడు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఓటర్ల మ్యాపింగ్ క్షేత్ర స్థాయిలో బీఎల్‌ఓలను ముప్పతిప్పలు పెడుతోంది. 2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియతో క్షేత్ర సిబ్బంది కుస్తీ పడుతోంది. అప్పట్లో ఉన్న ఓటర్లు ఇప్పటికీ అక్కడే ఉన్నారా.. అప్పటి పిల్లలు ఓటర్లగా నమోదు అయ్యారా.. వారి ఇంటి పేరు ఒక్కటేనా.. తదితర వివరాలను సరిపోల్చుతూ 'బీఎల్‌ఓ యాప్'లో నమోదు చేయాలి. ఈ మ్యాపింగ్ ప్రక్రియ గందరగోళంగా నడుస్తోంది. అద్దె ఇళ్లల్లోని ఓటర్లు ఒకే చోట ఉండరు. ఇప్పటికి 23 ఏళ్లు గడిచాయి. చాలా మంది సొంత ఇళ్లను విక్రయించి ఉంటారు. అద్దె ఇళ్లల్లో ఉండే వారు వేరే ప్రాంతాల్లో ఉండొచ్చు. దీంతో సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు కొందరు బీఎల్‌ఓలు విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

34.39 శాతం పూర్తి

జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2002లో 15,36,900 మంది ఓటర్లు ఉంటే.. ఇపుడు 20,30,821 మంది ఉన్నారు. గడిచిన 23 ఏళ్ల కాలంలో 4,93,921 మంది పెరిగారు. ఇప్పటికి మ్యాపింగ్ 34.39 శాతం పూర్తి అయింది. 12 రోజుల క్రితం 31.04 శాతం ఉండేది. మొత్తం నియోజకవర్గాల్లో అనంత, రాప్తాడు అట్టడుగు స్థానాల్లో ఉన్నాయి. అనంత అర్బన్‌లో 18.14, రాప్తాడులో 28.06 శాతం పురోగతి మాత్రమే ఉన్నాయి. అత్యధికంగా కళ్యాణదుర్గం 43.3 శాతం ఓటర్లను మ్యాపింగ్ చేయడం విశేషం. తర్వాత స్థానాల్లో శింగనమల, తాడిపత్రి, గుంతకల్లు నిలిచాయి.

నిర్లక్ష్యంపై కన్నెర్ర

పురోగతి సాధనలో వెనుకపడిన అధికారులు, సిబ్బందిపై కలెక్టర్ ఆనంద్ కన్నెర్ర చేశారు. ఇప్పటికే పదుల సంఖ్యలో బీఎల్‌ఓ, సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఒక్క అనంత అర్బన్‌లో 20 మంది బీఎల్‌ఓ, 11 మంది సూపర్‌వైజర్లకు ఇచ్చారు. మరోవైపు రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని ఆరుగురు అధికారులకు కలెక్టర్ తాఖీదులు ఇచ్చారు. కనీసం 30 శాతం కూడా పురోగతి లేదంటూ అసంతృప్తి వెలిబుచ్చారు. తాఖీదులు అందుకున్న వారిలో.. అనంత గ్రామీణ ఎమ్పీడీఓ, తహసీల్దారు, సీకే పల్లి తహసీల్దారు, రాప్తాడు ఎమ్పీడీఓతోపాటు ఎన్నికల ఉప తహసీల్దారు, ఎన్నికల సీనియర్ సహాయకుడు ఉన్నారు. ఈనెల 15లోపు 30 శాతంపైగా పురోగతి సాధించకపోతే శాఖపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

బస్సులు భద్రమేనా.. బడికి చేర్చేనా!

తరచూ ప్రమాదాలు జరుగుతున్నా నిర్లక్ష్యం వీడని రవాణాశాఖ

● ఈ ఏడాది జులైలో కూడేరు సమీపంలో ఓ ప్రైవేటు పాఠశాల బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. స్టీరింగ్ రాడ్డు తెగిపోవడంతోనే ప్రమాదం జరిగింది. అదే బస్సుకు మరమ్మతులు చేసి తిప్పేస్తున్నారు.

● అదే నెలలోనే విడపనకల్లు మండలం పాల్తూరు నుంచి ఉరవకొండకు వస్తుండగా ఓ ప్రైవేటు స్కూల్‌కు చెందిన బస్సు అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది.

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, ఉరవకొండ: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజు వసూళ్లపై పెట్టిన శ్రద్ధ బస్సుల నిర్వహణపై ఉంచడం లేదు. బస్సులకు సామర్థ్య పరీక్షలు చేయించకుండానే తిప్పుతున్నారు. పర్యవేక్షించాల్సిన రవాణాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో 650 వరకు స్కూల్ బస్సులు తిరుగుతుండగా. . 380 బస్సులకే ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో 107 బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని అధికారులే గుర్తించారు. వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

● జిల్లాలోని పలు పాఠశాలల యాజమాన్యాలు కాలం చెల్లిన, కండీషన్‌లో లేని వాహనాలకు మరమ్మతులు చేయించి నడుపుతున్నారు. అలాంటి బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని రవాణాశాఖ అధికారులు చెబుతున్నా వాటిని రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ప్రతి వాహనాన్ని స్వయంగా పరీక్షించాల్సి ఉండగా.. ఒక్కో విద్యాసంస్థకు చెందిన బస్సుల్లో ఒకటి, రెండింటినీ మాత్రమే పరిశీలిస్తున్నారు.

● జిల్లాలో ప్రస్తుతం తిరుగుతున్న పలు ప్రైవేటు స్కూళ్ల బస్సుల్లో అత్యవసర ద్వారాలు, ఫైర్ అలారం, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స కిట్ ఉండటం లేదు. పలుచోట్ల అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడిపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేస్తాం

-వీర్రాజు, డీటీసీ, అనంతపురం

జిల్లాలో ఇప్పటివరకు 380 స్కూల్ బస్సులను తనిఖీ చేశాం. వాటికి ఫిట్‌నెస్ ఉంది. అత్యవసర ద్వారాలు, అగ్నిమాపక పరికరాలు లేకుండా ఉండటాన్ని గుర్తించాం. ఏర్పాటు చేసుకోవాలని యాజమాన్యాలకు సూచించాం. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే బస్సులను సీజ్ చేస్తాం.

రాళ్లగుట్టలో నిరసన తెలుపుతున్న బయన్నపేట గ్రామస్థులు

బయన్నపేట గుట్టలో అక్రమ తవ్వకాలు

స్థానికుల ఆందోళన

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని దయ్యాలకుంట గ్రామ పంచాయతీలోని బయన్నపేట రాళ్లగుట్టలో కొందరు అనుమతులు లేకున్నా అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్థులు ఆరోపించారు. మంగళవారం గుట్టలో అక్రమ తవ్వకాలపై నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో 150 వడ్డెర కుటుంబాలు 30 ఏళ్లుగా గుట్టలో రాళ్లు కొట్టుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. నెల్లూరు, హైదరాబాద్ చెందిన వ్యక్తులు భారీ యంత్రాలు తీసుకువచ్చి అనుమతులు లేకున్నా గుట్టలో గ్రానైట్ తవ్వుతున్నారన్నారు. స్థానికంగా ఉన్న గ్రామస్థులను గుట్టలోకి అనుమతించకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఎక్కడో ఉన్న బడా వ్యాపారులు ఇక్కడికి వచ్చి పెత్తనం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. 150 కుటుంబాల పొట్టకొడుతున్న వ్యాపారుల ఆగడాలను ప్రభుత్వ అధికారులు అడ్డుకోవాలన్నారు. లేకుంటే కలెక్టరు కార్యాలయం వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు శ్రీనివాసులు, రామంజి, పెద్దప్ప, ఈశ్వరయ్య, నరేష్, దినేష్, లక్ష్మీదేవి, సరస్వతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుంతలతో గొడవలు!

గుత్తి నుంచి గుంతకల్లుకు వెళ్లే రహదారి దారుణంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ భారీగా గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈక్రమంలో మంగళవారం గుత్తి చెరువు వద్ద ఓ లారీ గుంతలో ఇరుక్కుని వెనుక చక్రాల కట్టలు విరిగిపోయాయి. దీంతో రోడ్డు పక్కన ఉండిపోయింది. ఈ క్రమంలో రాకపోకలకు ఆటంకం కలిగింది. దీంతో అటు ఇటు వెళ్లే లారీలు ఎదురెదురుగా వచ్చి ఆగిపోయాయి. నువ్వు వెనక్కు వెళ్లు... నువ్వే పక్కకు తప్పుకో అంటూ లారీల చోదకులు గొడవపడ్డారు. దీంతో అరగంట పాటు రాకపోకలు స్తంభించిపోయాయి. చివరకు కొంతమంది వాహనదారులు సర్దిచెప్పడంతో లారీ చోదకులు శాంతించారు. వాహనాలు మెల్లగా కదిలాయి. ఈ పరిస్థితి నిత్యకృత్యంగా మారింది. ప్రయాణం నరకప్రాయంగా మారడంతోపాటు ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా రహదారిని బాగు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

-ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

గ్రామ ఆరోగ్య క్లినిక్ నిర్మాణాలకు నిధుల విడుదల

గుత్తి : జిల్లాలోని 31 మండలాల్లో అసంపూర్తిగా ఉన్న గ్రామ ఆరోగ్య క్లినిక్‌ల పూర్తికి కూటమి ప్రభుత్వం నిధులు ఇచ్చింది. జిల్లా మొత్తం మీద 63 భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. ఆయా గ్రామాల్లో రోగులకు మొండిగోడల మధ్యన వైద్యసేవలందిస్తుండగా గమనించిన ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఒక్కో భవనం పూర్తి చేయడానికి రూ.14 లక్షల వరకు కేటాయించింది. త్వరలోనే పనులు చేపడతామని పంచాయతీరాజ్ ఇంజినీర్లు తెలిపారు.

రక్తనిధి కేంద్రంలో నిపుణుల కొరత తీరేనా?

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి నిత్యం స్థానికులతోపాటు కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా వైద్యం కోసం వస్తుంటారు. ఇంత కీలకమైన వైద్యశాల రక్తనిధిలో నిపుణుల కొరత వేధిస్తోంది. మూడేళ్ల క్రితం రక్తనిధి ఏర్పాటు చేశారు. ఐదుగురు టెక్నీషియన్లకు గాను ఇద్దరే ఉన్నారు. ఒకరు సెలవులో వెళితే ఉన్న మరొకరు 24 గంటల పాటు విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీంతో సేవలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పూర్తి స్థాయిలో సిబ్బంది ఉంటే మెరుగైన సేవలు అందించడానికి సులభతరంగా ఉంటుంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

నేటి నుంచి టెట్ నిర్వహణ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) ఈ నెల 10 నుంచి జరగనున్నాయి. ఉమ్మడి అనంత జిల్లాలో ఏడు కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తం 17,100 మంది పరీక్షలు రాయనున్నారు. అనంతపురం సమీపంలోని అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో 3221 మంది, ఎస్‌ఆర్‌ఐటీలో 2371 మంది, ఎస్వీఐటీలో 1495, నేషనల్ కౌన్సిల్ పరీక్ష కేంద్రంలో 3400, గుత్తి గేట్స్ కళాశాలలో 1088, తాడిపత్రి సీవీ రామన్ కళాశాలలో 4321, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలలో 1204 మంది పరీక్షలు రాయనున్నారు.

నెట్టికంటయ్య హుండీ ఆదాయం రూ.1.07 కోట్లు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.1,07,33,695 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు వెల్లడించారు. గత 106 రోజులుగా భక్తుల సమర్పించిన కానుకలు లెక్కించగా ఒక కోటి పైగా ఆదాయం రావడం దేవస్థానం చరిత్రలో మొదటిసారి అని ఈవో తెలిపారు. అనంతపురం దేవదాయశాఖ అసిస్టెంటు కమిషనర్ సుధారాణి పర్యవేక్షణలో ఉదయం హుండీల్లోని కానుకల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆభరణాలు 000.24.200 గ్రాముల బంగారం, వెండి 1కిలో 450 గ్రాములు, విదేశీ కరెన్సీ 13 డాలర్లు, 5 దినార్లు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటేశ్వరుడు, ఆలయ ఇతర సిబ్బంది, సేవకులు, బ్యాంకు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

బాలికా..ఆత్మరక్షణ తెలుసుకో!

ప్రభుత్వ బడుల్లో కరాటేపై తర్ఫీదు

రాయదుర్గం కేజీబీవీలో కరాటేపై విద్యార్థినులకు శిక్షణ

ఉమ్మడి జిల్లాలో..
ఉన్నత పాఠశాలలు: 668
విద్యార్థినులు: 81,886

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

'ధైర్యం కోల్పోవద్దు.. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కొనే శక్తి మీలోనే ఉంది... ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.. సమస్యలను సవాళ్లుగా స్వీకరించి, విజయాన్ని సాధించాలి'. స్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో శిక్షకులు ఉమ్మడి అనంత జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు ధైర్యాన్ని నూరి పోస్తున్నారు. ఆత్మరక్షణ విద్య నేర్చుకోవడంతోపాటు చదువులోనూ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు ఎల్లవేళలా వెన్నంటి ఉండాలంటే వీలు కాదు. కనుక స్వీయ రక్షణకు చిన్నపాటి మెలకువలు నేర్చుకుంటే ప్రయోజనం ఉంటుంది. ఇందుకు 'రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ' పేరిట ఉమ్మడి జిల్లాలోని పాఠశాలల్లో కార్యక్రమాన్ని చేపట్టారు

స్వీయ రక్షణే ధ్యేయం..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ, కేజీబీవీలు, గురుకులాల్లో చదివే బాలికలకు సాయంత్రం పూట ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. తొలుత వ్యాయామంతో పాటు ఆపదలో ఉన్న సమయంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు, తమను తాము ఎలా రక్షించుకోవాలి.? సమయస్ఫూర్తితో భయపడకుండా ధైర్యంగా ప్రతిస్పందించడం ఎలా? దాడులను ప్రతిదాడితో అడ్డుకోవడం, ఎదుర్కోవడం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం తదితరాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

అందరికీ శిక్షణ ఇస్తున్నాం

- దేవరాజు, ఏపీసీ, జిల్లా సమగ్రశిక్షా అభియాన్, శ్రీసత్యసాయి

స్వీయ రక్షణతోపాటు యోగాసనాలపై అవగాహన కల్పిస్తున్నాం. నవంబరు నుంచి ఉమ్మడి జిల్లాలోని విద్యాలయాల్లో ప్రారంభించాం. సంక్రాంతి సెలవుల్లోగా ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

ఇద్దరు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ: ఎస్కేయూ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నిర్వహిస్తున్న 3, 5 సెమిస్టర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు. గుత్తి ఎం.ఎస్ కళాశాల, హిందీపురం బాలాజీ కళాశాలలో ఒక్కొకరిని డిబార్ చేశారు.

22 నుంచి పీజీ పరీక్షలు.. ఎస్కేయూలో పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 22 నుంచి ఆరంభమవుతాయని సంచాలకులు జీవీ రమణ తెలిపారు.

బి.ఫార్మసీ పరీక్ష ఫలితాల విడుదల

అనంతపురం విద్య: జేఎన్‌టీయూ పరిధిలో నవంబరు మాసంలో నిర్వహించిన బి.ఫార్మసీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పరీక్ష విభాగం సంచాలకులు నాగప్రసాద్‌నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శివకుమార్ ఫలితాలు విడుదల చేశారు. నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్, రెండో సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలు జేఎన్‌టీయూఏ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చన్నారు. పరీక్షల విభాగం అధికారులు శంకర్‌శేఖర్‌రాజు, శ్రీధర్, అంకారావు పాల్గొన్నారు.

పర్యాటకుల భద్రత ప్రశ్నార్థకం?

నిరుపయోగంగా పోలీస్ కేంద్రం

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షిలో పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి భద్రతే ప్రధాన లక్ష్యంగా గతంలో ఏర్పాటు చేసిన పర్యాటక పోలీస్ కేంద్రం నేడు ఆకతాయిల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా.. నిరుపయోగంగా మిగిలింది. ఏకశిలా నంది విగ్రహానికి 10 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభించిన తర్వాత ఎనిమిది నెలలు మాత్రమే సేవలందించింది. నాటి నుంచి దీన్ని వాడుకలోకి తీసుకు రాకపోవడమే గాక సిబ్బందిని కేటాయించకపోవడంతో లక్ష్యం నీరుగారినట్లైంది.

పర్యాటకుల భద్రతే లక్ష్యంగా గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 21 పర్యాటక కేంద్రాల్లో ఈ పోలీస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే లేపాక్షిలో 2023 ఫిబ్రవరి 14న అప్పటి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రంలో ఏఎస్సైతో పాటు నలుగురు పోలీసులు రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ భద్రత, సేవా భావంతో పనిచేసేవారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా క్షణాల్లో అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరించేవారు. ఇటువంటి సేవలందించిన కేంద్రం ఆకతాయిలకు అడ్డాగా మారిపోయింది. అంతేగాక కేంద్రం చుట్టూ మద్యం



లేపాక్షిలోని పర్యాటక పోలీస్ కేంద్రం

బాటిళ్లు తినుబండారాలతో పాటు చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వెదజల్లుతోంది. సుదూర ప్రాంతాల నుంచి ఆలయ సందర్శనకు వచ్చే పర్యాటకులకు నంది విగ్రహం చెంత ఉన్న పోలీస్ కేంద్రం దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. కూటమి ప్రభుత్వం దీన్ని పునః ప్రారంభించి పర్యాటకులకు మెరుగైన సేవలు అందించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై హిందూపురం గ్రామీణ మండల సీఐ జనార్దన్ మాట్లాడుతూ లేపాక్షి నంది విగ్రహం సమీపంలో నిరుపయోగంగా ఉన్న పర్యాటక పోలీస్ కేంద్రానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకులేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

13న జాతీయ మెగా లోక్‌అదాలత్

అనంతపురం (మూడో రోడ్డు), న్యూస్‌టుడే: జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సమావేశ మందిరంలో ఆయన పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తామన్నారు. ఇందులో ఆయా కోర్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరిస్తామన్నారు. పోలీసు అధికారులు తమ పరిధిలోని కేసులను కక్షిదారులతో మాట్లాడి లోక్ అదాలత్‌లో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాజీ కాదగిన క్రిమినల్ కేసులతో పాటు అన్ని సివిల్ కేసులు, మోటారు ప్రమాద భరిత కేసులు, ఎక్సైజ్ కేసులను కక్షిదారులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్, జూనియర్ సివిల్ జడ్జీలు బాలకోటేశ్వరరావు, హరిత, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ కే.శ్రీనివాసరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు (బుధవారం) ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవం. ఉదయం 6 గంటలకు సాధారణ దర్శనం. 7 నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు. 9 నుంచి మధ్యాహ్నం 1.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం.

11న సీపీఐ యోధులకు సత్కారం

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కోసం కష్టపడి ప్రాణాలు అర్పించిన, సేవలు అందించిన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఈ నెల 11న నిర్వహిస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున వెల్లడించారు. మంగళవారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో నిర్వహించిన అనంతపురం గ్రామీణ మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 11న నగరంలోని లలిత కళాపరిషత్తులో వందేళ్ల సీపీఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తూనే మత ఉన్మాద విధానాలను ఎండగట్టిందన్నారు.

'వైకాపా విధానాలు నచ్చకనే తెదేపాలో చేరాం'

రాంనగర్ (అనంతపురం), కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : ఐదేళ్లుగా వైకాపాలో విసుగు చెంది ఆ పార్టీకి రాజీనామా చేసి తెదేపాలో చేరానని మున్సిపల్ వైస్ ఛైర్మన్ జయం ఫణీంద్ర తెలిపారు. మంగళవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ తొలిసారి కౌన్సిల్ సమావేశానికి రావడంతో శాలువా వేసి గౌరవించినందుకు తనను రంగయ్య పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, ఇప్పుడు ఛైర్మన్ ఎన్నిక కావడంతో వేటు ఎత్తేసి మళ్లీ పార్టీలోకి ఆహ్వానించారన్నారు. రంగయ్యపై ఉన్న వ్యతిరేకతతోనే పార్టీ వీడానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కండువా వేసి తెదేపాలోకి ఆహ్వానించారు.

కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యుడు..

రామగిరి: రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికల నేపథ్యంలో కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల తెదేపాలో చేరనున్నట్లు ప్రకటన విడుదల చేశారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికకు పలుమార్లు ప్రకటన విడుదల కావడం వాయిదాపడటం తెలిసిందే. ఈ నెల 11న ఎంపీపీ ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కుంటిమద్ది వైకాపా ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల ఆ పార్టీకి షాక్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే పరిటాల సునీత నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అందుకే వైకాపాను వీడి తెదేపాలోకి చేరుతున్నట్లు సాయిలీల తెలిపారు.

తెగులు సోకిన మిరప పంట పరిశీలన

ఉరవకొండ, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో 'విల్ట్' సోకిన మిరప పంటను ఉరవకొండ డివిజన్ ఉద్యాన అధికారిణి యామిని మంగళవారం పరిశీలించారు. తెగులు సోకడంతో మిరప రైతులు పడుతున్న కష్టాలపై మంగళవారం 'ఈనాడు' ప్రధాన సంచికలో 'మిరప రైతుకు నిద్ర కరవే!' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. మిరప సాలల్లో చివరన అధికంగా నీరు నిలుస్తుండటం వల్ల వేరు కుళ్లి విల్ట్ సోకుతోందన్నారు. దీనిని రైతులు గుర్తించి సరిపడా నీటితో తడులు అందిస్తే దీని వ్యాప్తిని తగ్గించవచ్చన్నారు. అవకాశం ఉన్నవారు బిందు సేద్య విధానంలో నీటి తడులు పెట్టాలన్నారు. అలాగే 30 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్, 10 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటిలో కలిపి మొక్కల కింది భాగం తడిచేలా పిచికారీ చేసుకోవాలన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారిణి యామిని, ఇతర అధికారులు

షార్ట్‌సర్క్యూట్‌తో మహిళ సజీవ దహనం

బెళుగుప్ప, న్యూస్‌టుడే: కళ్లెదుటే సజీవ దహనం అవుతున్నా కట్టుకున్న భర్త, కన్నకొడుకు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు.!! గాఢ నిద్రలో ఉన్న సమయంలో షార్ట్‌సర్క్యూట్ సంభవించడంతో కొట్టంలో నిద్రిస్తున్న గంగమ్మ(52) సజీవ దహనమైన ఘటన గంగవరంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గంగమ్మ- నరసన్న దంపతులు ఐదేళ్లుగా గ్రామ సమీపంలోని పొలంలో కొట్టం నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. సోమవారం ఒక కొట్టంలో తండ్రీకొడుకులు, మరో కొట్టంలో గంగమ్మ నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి రెండు కొట్టాలకు మంటలు అంటుకున్నాయి. దీనిని గుర్తించి అప్రమత్తమైన తండ్రీకుమారులు బయటకు పరుగెత్తి.. మరో కొట్టంలో నిద్రించిన గంగమ్మను కాపాడేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయింది. గంగమ్మకు కంటిచూపు తక్కువగా ఉండటంతో బయటకు రాలేకపోయినట్లు వారు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ వివరించారు.

గంగమ్మ

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరి మృత్యువాత

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి జబీవుల్లా(42) మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బుక్కరాయసముద్రం పంచాయతీ అనంతసాగరం కాలనీకి చెందిన జబీవుల్లా సోమవారం సాయంత్రం కాలనీ శివారులో చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో మునిగి ప్రాణాలు వదిలాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించారు. మంగళవారం ఉదయం చెరువులో జబీవుల్లా మృతదేహం కనిపించడంతో స్థానికులు బుక్కరాయసముద్రం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

జబీవుల్లా

తోటి మిత్రుడినే హత్య చేశారు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : స్నేహితుల మధ్య జరిగిన గొడవలో మరో ఇద్దరు స్నేహితులు కలిసి సాయిచరణ్ (22) అనే యువకుడిని రాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు. ఈఘటన బుక్కరాయసముద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుక్కరాయసముద్రం పంచాయతీ వీరభద్ర కాలనీకి చెందిన సాయిచరణ్, ధనరాజ్ మంచి స్నేహితులు. తాడిపత్రి దగ్గర ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలుడితో కలిసి అనంతపురంలో కాయగూరల మార్కెట్‌లో హమాలీ పనులకు వెళ్తుండేవారు. ఈక్రమంలో పనుల దగ్గర బాలుడు, సాయిచరణ్ మధ్య వ్యక్తిగతంగా విభేదాలు తలెత్తాయి. గత బుధవారం 3న ముగ్గురు కలిసి అయ్యప్పమాల ధరించారు. శనివారం 6న తెల్లవారుజామున బుక్కరాసముద్రం గ్రామ సమీపంలో హెచ్ఎల్సీ కాలువ వద్ద ఉన్న వ్యవసాయ బావిలో స్నానం చేయడానికి వెళ్లారు. ఈక్రమంలో సాయిచరణ్, బాలుడి మధ్య మరోసారి గొడవ జరిగింది. ఆ సమయంలో బావిలో పడిపోయిన సాయిచరణ్‌పై బాలుడు బండరాళ్లతో తలపై దారుణంగా కొట్టి హత్య చేశాడు. దీంతో తలభాగం ఛిద్రమై బావిలోనే మునిగి ప్రాణాలు విడిచాడు. బాలుడు, ధనరాజ్ అక్కడి నుంచి పరారయ్యారు. బాలు స్వగ్రామానికి పారిపోగా, ధనరాజ్ వీరభద్ర కాలనీలోనే ఉంటున్నాడు. సోమవారం బాలుడు.. ధనరాజ్‌కు ఫోన్‌చేసి హత్య విషయం ఎవరికైనా చెబితే నిన్నుకూడా చంపుతానని బెదిరించాడు. దీంతో భయపడిపోయిన ధనరాజ్ హత్య జరిగిన విషయాన్ని సోమవారం రాత్రి తన తల్లిదండ్రులకు, స్థానిక సీపీఐ నాయకులకు తెలిపాడు. వారంతా కలిసి సీఐ పుల్లయ్యకు ఫిర్యాదు చేయడంతో హత్య జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. మంగళవారం తెల్లవారుజామున వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా సాయిచరణ్ మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని వెలికితీసి శవపరీక్షల నిమిత్తం అనంతపురం వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు పాల్పడిన నిందితులిద్దరూ పోలీసుల అదుపులోనే ఉన్నట్లు సమాచారం. ఇద్దర్నీ విచారిస్తున్నట్లు తెలిసింది. సీఐ పుల్లయ్య మాట్లాడుతూ హత్యకు సంబంధించి పూర్తి సమాచారం బుధవారం వెల్లడిస్తామని తెలిపారు.

సాయిచరణ్

పోలీసుల అదుపులో పప్పుసెనగల వ్యాపారి?

బెళుగుప్ప, న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా రైతుల ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న పప్పుసెనగల, దనియాల వ్యాపారి అన్నదాతలకు ఇవ్వాల్సిన సుమారు రూ.5 కోట్ల డబ్బులు చెల్లించకుండా తప్పించుకుని తిరుగుతుండగా బెళుగుప్ప పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. స్థానిక రైతులు, ప్రజల కథనం ప్రకారం... బెళుగుప్పకు చెందిన ఓ వ్యాపారి స్థానిక మండలంతోపాటు సమీపంలోని కణ్నేకల్లు, బళ్లారి, ఉరవకొండ, హిందూపురానికి చెందిన రైతుల పంట ఉత్పత్తులు పెద్దఎత్తున కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతూ కుటుంబాన్ని సైతం కర్ణాటకకు తరలించారు. కొన్నేళ్లుగా సదరు వ్యాపారి ప్రతిఏటా ఇలాగే మోసం చేస్తుండటంతో కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడి కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయం తెలియడంతో అంకంపల్లి, బెళుగుప్ప, నక్కలపల్లి, ఎర్రగుడి, శీర్పి, తగ్గుపర్తి, దుద్దేకుంట గ్రామాలతోపాటు, కణేకల్ మండలంలోని పలు ప్రాంతాల రైతులు వందల సంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. కేవలం బెళుగుప్ప మండలంలోనే సుమారు రూ.5 కోట్ల వరకు రైతులకు పంట ఉత్పత్తుల కొనుగోళ్ల డబ్బులు ఇవ్వాల్సి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

బాలిక ప్రసవం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): 15 ఏళ్ల బాలిక ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం... తాడిపత్రిలోని కిరాణ దుకాణంలో పని చేస్తున్న యువకుడు అదే ప్రాంతంలో ఉన్న మైనర్‌ను లోబరుచుకున్నాడు. మాయమాటలతో ఆ బాలికను మోసం చేశాడు. సదరు బాలిక గర్భం దాల్చింది. ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా స్థానికంగా పెద్దలు పంచాయితీ చేసినట్లు తెలిసింది. మొన్నీ మధ్యనే ఆ బాలికకు పురిటి నొప్పులు మొదలు కావడంతో స్థానిక ఆస్పత్రిలో చేర్పిస్తే విషయం బయటకు వస్తుందన్న ఉద్దేశంతో కళ్యాణదుర్గంలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. ఈనెల 2న బాలిక ప్రసవం అయింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో ఈనెల 5వ తేదీన అనంత సర్వజన ఆస్పత్రి ఆవరణలో ఉన్న సఖీ కేంద్ర సంరక్షణలో ఉంచారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బస్సులో వస్తాడు.. బైకుతో వెళ్తాడు

- అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు
- 42 ద్విచక్ర వాహనాల స్వాధీనం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనాల చోరీ కేసులో అనంతపురం జిల్లా రుద్రంపేట కక్కలపల్లెలోని చంద్రబాబునగర్‌కు చెందిన పోతుల జాన్‌ను కర్నూలు మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను డీఎస్పీ బాబూప్రసాద్, సీఐ శేషయ్య, ఎస్సై ఆశాలతో కలిసి మంగళవారం వెల్లడించారు. ఐటీఐ చదివిన పోతుల జాన్ ఎలక్ట్రీషియన్‌గా, శుభకార్యాల్లో డెకరేషన్ పనిచేసేవాడు. సరిగా పనిచేయకుండా బయట తిరిగేవాడు. సులువుగా డబ్బు సంపాదించేందుకు మూడేళ్ల కిందట బైకు చోరీలు మొదలుపెట్టాడు. తాడిపత్రి తదితర పట్టణాల్లో మారు తాళాలతో బైకులు అపహరించి కొన్ని రోజులపాటు రహస్య ప్రదేశంలో దాస్తాడు. ఆ తర్వాత తనఖా పెట్టడం.. లేకుంటే రూ.20 వేలు, రూ.30 వేలకు అమ్మేసి సొమ్ము చేసుకోవటం అలవాటుగా చేసుకున్నాడు. అనంతరం జిల్లా పరిధిలో ఎక్కువగా నేరాలు చేయకుండా తెలివిగా బస్సులో కర్నూలు వచ్చి ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశాల్లో మాటేసి అపహరించేవాడు. కర్నూలు ఆసుపత్రి ఆవరణ అనుకూలంగా ఉండటంతో ఎక్కువ దొంగతనాలు చేశాడు. బాధితుల ఫిర్యాదు తీసుకున్న కర్నూలు మూడో పట్టణ పోలీసులు సీసీ కెమెరాల పుటేజీ పరిశీలించి ఇతనే ఎక్కువసార్లు చోరీ చేసినట్లు గుర్తించారు. కర్నూలులో జాన్ అపహరించిన బైకును కొనుగోలు చేసిన వ్యక్తికి పోలీసులు ఇ-చలానా ద్వారా జరిమానా విధించడం.. అసలు యజమానికి సంక్షిప్త సమాచారం రావటంతో పోలీసులకు తీగ దొరికినట్లైంది. అతడిని విచారించటంతో జాన్ నేరచరిత్ర బయటపడింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించి 42 బైకులు రికవరీ చేశారు. అన్ని వాహనాలను పల్లెల్లోనే విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని పట్టుకుని పెద్దసంఖ్యలో వాహనాలు రికవరీ చేసినందుకుగాను సీఐ, ఎస్సైతోపాటు ఏఎస్సై గిడ్డయ్యగౌడ్, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, రంగారావు, చెంచన్న, కానిస్టేబుళ్లు శేఖర్, నాగరాజు, కిషోర్‌ను డీఎస్పీ అభినందించారు.

దివ్య ఎలక్ట్రానిక్స్ వారి 40వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఈ సందర్భంగా దివ్య కూలర్స్ వారి ప్రత్యేక తగ్గింపు
ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే
A Place that fulfills your wishes at best price
గత 40 సంవత్సరాలుగా మమ్ములను ఆదరించి, మా వ్యాపారాభివృద్ధికి సహకరిస్తున్న మా కస్టమర్లకు, సబ్ డీలర్లకు, ప్రజలకు, బంధుమిత్ర శ్రేయోభిలాషులకు మా ధన్యవాదములు.

ఎక్స్ఛేంజ్ ఆఫర్ కలదు
0% వడ్డీ సౌకర్యం కలదు
BAJAJ FINSERV
LLOYD Orient Havells LG Haier IFB
మినీ కూలర్ రూ॥ 2,590/-
మీడియం కూలర్ రూ॥ 2,990/-
Big కూలర్ రూ॥ 4,990/-
LLOYD AC పై 35% డిస్కౌంట్
అన్ని రకాల కంపెనీ కూలర్ల పై 30% వరకు డిస్కౌంట్
దివ్య ఎలక్ట్రానిక్స్
సాఫ్రూట్ కాంప్లెక్స్, శ్రీకంఠం సర్కిల్, అనంతపురము
సెల్: 9885341216, 9515777751

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/శాఖ): యాక్సిస్ బ్యాంక్, డి.నెం.40-581, రెండవ అంతస్తు, ఎస్వి కాంప్లెక్స్, కర్నూలు-518003, ఆంధ్రప్రదేశ్.
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, ఐటీ ఇండస్ట్రియల్ ఏరియా, ముగ్లాన్ రోడ్, ఐరోలి, నవీ ముంబాయి- 400708.
నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

షెడ్యూలు

[illegible]

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/శాఖ): యాక్సిస్ బ్యాంక్, డి.నెం.40-581, రెండవ అంతస్తు, ఎస్వి కాంప్లెక్స్, కర్నూలు-518003, ఆంధ్రప్రదేశ్.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన

[illegible]

షెడ్యూలు

[illegible]

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానము - కసాపురము
టెండరు ప్రకటన
ఆర్.సి.నెం.ఎ /57/2025, తేది: 09-12-2025
శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి నిత్యపూజలకు మరియు భక్తులకు విక్రయించుటకు గాను తేది: 01-01-2026 నుండి 31-12-2026 వరకు కొబ్బరి కాయలు సప్లయి చేయుటకు గాను తేది: 18-12-2025 న ఇ-టెండర్ మరియు సీల్డు టెండరు-కం-బహిరంగ వేలములు నిర్వహించబడుచున్నవి. కావున అర్హత ఆసక్తి గల వారు టెండరు నిబంధనలకు లోబడి పాల్గొనవచ్చును. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in ఫోన్ నెం. 9491000655 లేక కార్యాలయము పనివేళల యందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.
సం/- ఎమ్.విజయ రాజు, డిప్యూటీ కమిషనరు & కార్యనిర్వహణాధికారి

GOVT. MEDICAL COLLEGE :: ANANTHAPURAMU
TENDER NOTIFICATION NO. 01/2025

Sealed Tenders are invited form the reputed firms/ Authorized distributors for supply of the following items to the Govt. Medical College, Ananthapuramu.

Category.	Name of the Component	No. of items required	To be utilized in the Departments of
01	Chemicals & Re- Agents	355 (Items list enclosed in district website) or get from Govt. Medical College, Ananthapuramu office on working days as per Tender Schedule	All Non - Clinical Department at Govt., Medical College, Ananthapuramu

The Tender forms can be obtained from the office of the principal, Govt. Medical College, Ananthapuramu from 11-12-2025 from 10.30 AM to 22-12-2025 up to 03.00 PM on payment of Rs. 5000/- for each category by way of cash/ Demand Draft in favor'of Principal, Govt. Medical College Ananthapuramu. The tender details and other Terms and Conditions have been uploaded in the District office website www.ananthapuramu.ap.gov.in (Notices - Tenders).

Sd/ - Dr. M.Vijayasree, M.D., Addl. DME/Principal, Govt. Medical College, Ananthapuramu
Sd/ - Sri Shiv Narayan Sharma, I.A.S joint Collector & Chairman, District Purchase Committee, Ananthapuramu

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: 20/342, టీవీఎస్ షోరూమ్ పై అంతస్తు, 1వ అంతస్తు, బళ్ళారి రోడ్డు, గుంతకల్-515801.

(రూల్ 8 (1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడిందని సమాచారం. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు ది. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా అమలులోకి వచ్చేలా మార్చబడినది. ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్‌ను చూడగలరు) మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 [illegible]

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

[illegible]

తేది: 06-12-2025
ప్రదేశం: గుంతకల్
అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES
ఎటువంటి పెట్టుబడి లేకుండా మీఖాళీ సమయంలో మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయించుట ద్వారా ప్రతినెల అద్భుతమైన ఆదాయం పొందే వ్యాపార అవకాశం. ✆ 8317528192

REAL ESTATE
HOUSE FOR SALE
అనంతపురం సాక్షి Office Opposite ఉన్న రాజహంస స్వీట్‌హోమ్స్ నందు House No.28. స్థలం 3.85 Cents 1750 Sqft Construction 3 BHK Duplex House అమ్మబడును. ✆ : 9948266888

LAND FOR SALE
ATP జిల్లా ఆత్మకూరు హైవేకి దగ్గర 3 బోర్లుగల 11 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మబడును. Cell: 94408 23006/ 80085 38019.

WANTED
హిందూపూర్ చుట్టూ లేఅవుట్‌కు అనువైన 10 నుండి 15 ఎకరాల భూమి అవసరం. ✆ 9663614614

JOBS
Wanted Staff: Wanted Ex-Service Man at Kasepalli Toll Plaza. Contact: Sri Sai Enterprises, Anantapur Dist.,Cell: 9491449827

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ.20k. ✆ 89776 39662,89776 39663.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనంతపురం. ✆ 7075183999, 7075184999

MARKETING/ SALES
Urgent job for sales experience in Rice. Broker also. ✆ 9866180977

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు: 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాయదుర్గం
• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

ప్రకృతి వ్యవసాయంతో అనేక లాభాలు

పంటను పరిశీలిస్తున్న లక్ష్మానాయక్, ఇతర అధికారులు

విడపనకల్లు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో అనేక లాభాలు ఉన్నాయని, ప్రతి రైతు ఈ పద్ధతులతో సేద్యం చేసినట్లయితే ఆరోగ్యంతోపాటు ఆర్థిక లాభాలు ఉంటాయని ప్రకృతి వ్యవసాయ అధికారి లక్ష్మానాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఉండబండలో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన మిరప పంటను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ నవీన్‌కుమార్, ఆర్‌వైఎస్ఎస్ అధికారి నరేంద్రకుమార్, ధనుంజయ్య, ఎఫ్ఎంటీ వన్నూరప్ప, ఎల్3 సుబ్రమణ్యంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు

బొమ్మనహాళ్: ఉద్దేహాళ్‌కు చెందిన ఓ వ్యక్తి గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి ప్రభుత్వ స్థలాన్ని రిజిస్టర్ చేయించుకున్నట్లు ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి శివన్న బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామకంఠం స్థలానికి పట్టా తీసుకుని పంచాయతీకి కొంత మొత్తం చెల్లించినట్లు కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసిన రసీదు, పట్టాను జతపరిచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో స్థలాన్ని రిజిస్టర్ చేయించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఎస్సై నబిరసూల్ మాట్లాడుతూ ఉద్దేహాళ్ పంచాయతీ కార్యదర్శి నుంచి ఫిర్యాదు అందిందని, రిజిస్ట్రేషన్ సమయంలో సాక్షులు, పట్టా, గుత్త రసీదుతోపాటు ఇతర పత్రాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వార్డెన్లు అందుబాటులో ఉండాలి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: వార్డెన్లు వసతి గృహంలో అందుబాటులో ఉండి, విద్యార్థుల వసతులు పర్యవేక్షిస్తుండాలని ఆర్డీవో వసంతబాబు ఆదేశించారు. మంగళవారం రాత్రి దొడగట్ట రోడ్డులోని బాలిక-1, -2 వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వంటగదిని పరిశీలించి కుళ్లిన కూరగాయాలతోపాటు పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉండటాన్ని గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఎస్‌డబ్ల్యువో ఎప్పటికప్పుడు వసతి గృహాలను పరిశీలిస్తుండాలని ఆదేశించారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, డిటీ ఆంజనేయులు, విజిలెన్స్ కమిటీ సభ్యుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల్లో జూదం జోరు!

నగదు వేసి ఆడుతూ..

కళ్యాణదుర్గం గ్రామీణం, కుందుర్పి, కణేకల్లు, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం పోలీసు సబ్

● జేబులు నింపుకొంటున్న నిర్వాహకులు

డివిజన్ పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో చాలా గ్రామాలు కర్ణాటక సరిహద్దుల్లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో నిత్యం జూదం, మట్కా జోరుగా సాగుతోంది. కర్ణాటకలోని చెళ్లికెర, పరశురాంపురం, దావణగెరె,మొలకాల్మూరు, బళ్లారి, పావగడ నుంచి ఆంధ్రా సరిహద్దు గ్రామాల్లో కొన్ని విశాలమైన మైదానాలు, దట్టమైన అటవీ ప్రాంతాలు, చెరువులు, కాలువలు, వంకలు, వాగుల ప్రాంతాల్లో జూద నిర్వాహకులు స్థావరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయాచోట్ల జూదం, బిల్లాట, పావురాలు, కోడిపందేలు, మట్కా, నిమ్మకాలు, టెంకాలు విసరడం తదితరాల నిర్వహణతో నిత్యం రూ.లక్షల్లోనే లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ప్రత్యేక నిఘా పెట్టాం

డివిజన్‌లోని అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని గ్రామాల్లో ప్రత్యేక నిఘాతో జూద శిబిరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ వ్యసనాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే పలుచోట్ల దాడులు చేసి కొందరిని అరెస్టుచేశాం. నిర్వాహకులు ఎంతటివారైనా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం.

నివారణ అటూంచి.. వత్తాసు

గ్రామీణ ప్రాంతాల్లో జూదంతోపాటు ఇతక అసాంఘిక క్రీడలను నివారించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా రెండు నియోజకవర్గాల నాయకులు కర్ణాటక సరిహద్దు గ్రామాల్లోనే స్థావరాలు ఏర్పాటు చేయిస్తుండటం గమనార్హం. అటవీ, మైదాన ప్రాంతాల్లో విచ్చలవిడిగా జూదం జరుగుతోంది. జూద నిర్వాహకులు వేగులను (సమాచారం ఇచ్చే వ్యక్తులు) నియమించుకొని అప్రమత్తంగా ఉంటూ.. పోలీసులు వస్తున్నారనే సమాచారం తెలియగానే క్షణాల్లో పలాయనం చిత్తగిస్తున్నారు. అంతేకాకుండా ప్రతివారం సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్టచెబుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జూద ఆటకు సామాన్యులు, కూలీలు వెళ్తూ సంపాదించిన కూలి మొత్తాన్ని అక్కడే తగలేస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పలు మండలాల్లో వైకాపాకు చెందిన కొందరు అధికార పార్టీ నాయకులతో సయోధ్య కుదుర్చుకుని జూద శిబిరాలు ఏర్పాటు చేసి... ఆ మొత్తాలు పంచుకొంటుండటం గమనార్హం. అనుకోకుండా పోలీసులు దాడిచేస్తే నాయకులతో ఫోన్‌చేయించి కేసు లేకుండా ముగించేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండ మండలం తండా నుంచి రాచర్లకు వెళ్లే దారిలో కంపపెరగడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. వెంటనే తొలగించండి. **- రమేశ్, స్థానికుడు**

సమాధానం: దారిని పరిశీలించి ఉపాధి పథకంలో భాగంగా కంపను తొలగించే పనులు చేపడతాం. **- రవిప్రసాద్, ఎంపీడీవో, ఉరవకొండ**
- న్యూస్‌టుడే, ఉరవకొండ

సమస్య: అనంతపురం ప్రధాన రహదారిలో యూనియన్ బ్యాంకు సమీపంలో రోడ్డుపై పైపులైన్ లీకయి నీళ్లు వృథాగా పోతున్నాయి. తగు చర్యలు తీసుకోవాలి.
- బాలరాజు, కుమ్మరివీధి

పరిష్కారం: ప్రధానరోడ్డు కిందే పైపులైన్లు ఉండటంతో కొంత సమస్యగా మారింది. పరిశీలించి నీళ్లు లీకవకుండా చర్యలు తీసుకుంటాం.
-శ్రీకాంత్, డీఈ, - న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

చౌకబారు రాజకీయాలు మానుకోవాలి: అమిలినేని

రాంనగర్ (అనంతపురం), కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: 'ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో ప్రజలు నరకం చూశారు. మళ్లీ దాన్నే నియోజకవర్గంలో కొనసాగించాలని చూస్తున్నారు. నీ చౌకబారు రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారు. నీ ఆటలు ఇక సాగనివ్వను' అని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త రంగయ్యపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురంలోని ఆయన ఇంట్లో కళ్యాణదుర్గం మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా సమన్వయకర్త రంగయ్య తెదేపాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. హత్యలు చేయించాలని ఆలోచనలు చేస్తున్నారని, పోలీసులు ఇచ్చిన నోటీసులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉచిత వివాహాలకు సంబంధించి గోడ ప్రతులు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తదితరులు

శ్మశానవాటికకు భూమి కేటాయింపు

కళ్యాణదుర్గం గ్రామీణం: కళ్యాణదుర్గంలో వీరశైవ లింగాయతులకు శ్మశానవాటిక నిమిత్తం భూమిని కేటాయించినట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. మంగళవారం ప్రజా వేదికలో విరక్తిగవి మఠం పీఠాధిపతి కళ్యాణస్వామి, వీరశైవ లింగాయత్ సంఘం పెద్దలు ఎమ్మెల్యేను కలిశారు. విరక్తిగవి మఠానికి సంబంధించిన వందల ఎకరాల్లోని భూమి నుంచి 10 ఎకరాలు సర్వేచేసి లింగాయత్‌లకు కేటాయించాలని ఆర్డీవో వసంతబాబు, భాస్కర్‌లను ఎమ్మెల్యే తహసీల్దారు ఆదేశించారు. కర్ణాటకలోని ఈనెల 15, 16 తేదీల్లో జరిగే సుత్తూరు శ్రీక్షేత్ర మహోత్సవం, ఉచిత వివాహాలకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు మాత్రమే అనుమతి

మాట్లాడుతున్న ఆర్డీవో వసంతబాబు, పక్కన డీఎస్పీ రవిబాబు, కమిషనర్ వంశీకృష్ణభార్గవ

కళ్యాణదుర్గం: మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక నిమిత్తం ఈనెల 11న మున్సిపల్ కార్యాలయంలో జరిగే సమావేశానికి కేవలం కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు మాత్రమే రావాలని ఆర్డీవో, ఎన్నిక ప్రిసైడింగ్ అధికారి వసంతబాబు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో వసంతబాబు, డీఎస్పీ రవిబాబు పరిశీలించారు. ఎన్నికలు జరిగే కౌన్సిలింగ్ హాల్, పార్కింగ్ స్థలం, కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లు తదితరాలపై కమిషనర్ వంశీకృష్ణభార్గవతో చర్చించారు. మున్సిపల్ కార్యాలయ పరిధిలో బుధవారం నుంచి 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సుమారు 200 మీటర్ల దూరం వరకు సెక్యూరిటీ జోన్ ఏర్పాటు చేశామన్నారు. కౌన్సిలర్లు సెల్‌ఫోన్లను వెంట తీసుకురాకూడదని, హాల్‌లో చేతులు ఎత్తి ఛైర్మన్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైకాపా కపట నాటకానికి తెర!

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. వైకాపాలో ఉండి సేవలు అందించిన సీనియర్ నాయకుడు జయం ఫణీంద్రపై గతంలో అధిష్ఠానం అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో అనర్హత వేటు ఎత్తివేస్తున్నట్లు ప్రకటించి కపట రాజకీయ నాటకానికి తెరలేపింది. మరో అడుగు ముందుకేసి రాజకీయాన్ని వేడెక్కించే దిశగా మంగళవారం వైకాపా విప్ జారీ చేసింది. ఇది రాజకీయ లబ్ధి కోసమే అని గ్రహించిన ఫణీంద్ర మంగళవారం వైకాపాకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలోకి చేరడంతో నాటకానికి తెరపడింది. స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి మరింత సహకారిగా ఉండేందుకు తెదేపాలో చేరినట్లు ఫణీంద్ర వెల్లడించారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: గ్రామంలోని ప్రతి కుటుంబం పారిశుద్ధ్యం మెరుగు కార్యక్రమంలో పాలు పంచుకుంటూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని జడ్పీ ఉప సీఈవో వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన కూడేరు మండలం అరవకూరులో పారిశుద్ధ్య వ్యవస్థను పరిశీలించారు. వీధుల్లో తిరుగుతూ జనాన్ని చైతన్యం చేశారు. చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయరాదని సూచించారు. వాటిని చెత్త బుట్టలో వేసుకుని, ఇంటింటా చెత్త సేకరించే వారికి వాటిని అందించాలన్నారు. పంచాయతీ అధికారులు ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుళ్లాయిస్వామి, ఏపీవో పోలయ్య, తెదేపా నాయకుడు పుట్ట నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద మలుపు.. ఆపై పొదలు!

బ్రహ్మసముద్రం గ్రామ శివారు 43ఉడేగోళం రోడ్డులో రెండు ప్రాంతాల్లో మలుపుల వద్ద పెరిగిన కంప చెట్ల వల్ల ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాకపోకల సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. ఈ ప్రాంతంలోనే పలు వాహనాలు అదుపుతప్పుతున్నాయి. ర.భ అధికారులు స్పందించి కంపచెట్లు తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కణేకల్లు**

నిలిచిన పనులు.. ఇబ్బందుల్లో పిల్లలు

వజ్రకరూరు మండలం గూళ్యపాళ్యం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఇప్పటికే ఉన్న భవనం వర్షాలు వచ్చినప్పుడు కారుతుంది. దీంతో విద్యార్థులు, వారి పుస్తకాలు తడిసిపోతున్నాయి. దీంతో మూడేళ్ల కిందట 'నాడు- నేడు'లో కొత్త భవన నిర్మాణం ప్రారంభించినా... నేటికీ పూర్తి కాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, వజ్రకరూరు

కల్వర్టు ఎత్తు పెంచరూ...!

రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్‌లో జమ్మిచెట్టు నుంచి ఉర్దూ పాఠశాలకు వెళ్లే దారిలో మురుగు ప్రవహిస్తోంది. కల్వర్టు ఎత్తు లేకపోవడంతో అక్కడ మట్టిచేరి పూడుకుపోయింది. నీరు కింది నుంచి వెళ్లేందుకు వీలు లేకపోవడంతో దారిపైనే పారుతోంది. ఈ దారిలో రాకపోకలు కొనసాగించేందుకు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు కల్వర్టు ఎత్తు పెంచి మురుగు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కమిషనర్ దివాకర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కల్వర్టు ఎత్తు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం**

వంట గది లేక.. ఇక్కట్లు!

వజ్రకరూరు మండలం చిన్న హోతూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో వంటగది లేకపోవడంతో ఏజెన్సీ మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో 'నాడు- నేడు'లో ప్రారంభించిన భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. పైకప్పు ప్లాస్టింగ్ పనులు పూర్తిచేసి రెండేళ్లుగా అలాగే వదిలేశారు. అరకొర వసతుల మధ్య వంట చేయడానికి నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వంటగది నిర్మాణ పనులు పూర్తిచేయించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, వజ్రకరూరు

దారిలో గుంతలు.. తప్పని తిప్పలు

విడపనకల్లు మండల కేంద్రం మీదుగా అనంతపురం బళ్లారి 42వ జాతీయ రహదారిపై అక్కడక్కడ గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గంలో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనదారులు అదుపుతప్పి కిందపడి పడిపోతున్నారు. అధికారులు స్పందించి రహదారిపై ఉన్న గుంతలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విడపనకల్లు**

దస్త్రాల్లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం

అనుమానితులను విచారిస్తున్న సీఐ, ఎస్సైలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రత పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు డీఎస్పీ రవిబాబు మంగళవారం పేర్కొన్నారు. రెండు రోజులుగా పట్టణంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. దస్త్రాలు లేని 90 ద్విచక్రవాహనాలు, 22 ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం నిల్వ ఉంచిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం జయనగర్, భట్టువాని వీధి, కొత్త, పాత ఎస్సీ కాలనీలతోపాటు పలు ప్రాంతాల్లోని అనుమానితుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. కార్యక్రమంలో సీఐ హరినాథ్, ఎస్సై చిన్నరాయుడు, శిక్షణ ఎస్సై నరసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

శెట్టూరు: ములకలేడు, గొల్లపల్లి, పర్లచేడు పలు గ్రామాలు, పాఠశాలల్లో మంగళవారం సురక్షా వాహనం ద్వారా పోలీసులు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తియాప్, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, బాల్యవివాహాలు, డైల్ 100,112, 1098, 181 నెంబర్ల గురించి, సైబర్‌నేరాలు, డ్రగ్స్, రోడ్డు నియమాలు, తదితర అంశాలపై శక్తి టీం సభ్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఎస్సై నరసింహారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

జూద స్థావరంపై దాడి

బొమ్మనహాళ్: దర్గాహొన్నూరులో మంగళవారం ఓజూదస్థావరంపై పోలీసులు దాడులుచేసి రూ.39,500 నగదు, ముగ్గురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై నబిరసూల్ తెలిపారు.

సరిహద్దుల విషయంలో గొడవ

బెళుగుప్ప: బెళుగుప్పతండాకు చెందిన అన్నదమ్ములు శివనాయక్, చంద్రనాయక్‌ల మధ్య భూ తగాదాలు ఉన్నాయి. మంగళవారం అన్న కొడవలితో పొలంలో హల్‌చల్ చేసిన వీడియో వైరల్‌గా మారింది.

కాలువల విస్తరణకు కొలతలు

కుందుర్పి: కుందుర్పిలో దారి విస్తరణకు ఏఈఈ ఇంజనీరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం కొలతలు వేసి, మార్కింగ్ ఇచ్చారు. స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి, కేజీబీవీ పాఠశాల వరకూ రెండు వరుసలుగా విస్తరించి మురుగు కాలువల నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి లక్ష్మీశంకర్, ఈఓఆర్డీ రామాంజినేయులు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పన్ను వసూలు కేంద్రాల ఏర్పాటు

రాయదుర్గం: ప్రజల సౌకర్యార్థం పన్ను వసూలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఆర్ఐ హరిప్రసాద్‌లు మంగళవారం సూచించారు. ఇందిరమ్మ కాలనీలో పన్నుల వసూలుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కుక్కలకు కు.ని చికిత్సలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: వీధి కుక్కలకు కు.ని శస్త్ర చికిత్సల కోసం మంగళవారం మున్సిపల్ సిబ్బంది శ్రీకారం చుట్టారు. మొత్తం 80 కుక్కలను అనంతపురానికి తరలించినట్లుగా కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో మొత్తం 817 వీధి కుక్కలు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. ఒక్కో కుక్క శస్త్ర చికిత్సలకు రవాణా చార్జీలతో కలిపి రూ.1850 వరకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని కుక్కల నియంత్రణకు సుమారు రూ.15 లక్షల వరకు వెచ్చించనున్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

కంబదూరు: కొన్నేళ్లుగా శిథిలావస్థకు చేరిన విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. కొన్నేళ్ల నుంచి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను ఎట్టకేలకు తొలగించడంతో ప్రజలు అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికలలో విజయమే లక్ష్యం

కణేకల్లు, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని బూత్ పరిశీలకులు ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం కణేకల్లు క్రాసింగు ఆనంద రైసుమిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెదేపా మండల కన్వీనర్ వన్నారెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు లాలెప్ప, సుదర్శన, రమేష్, చంద్ర, చాంద్, అనిల్, జిలాన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై హర్షం

కణేకల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం మంగళవారం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆదర్శభారతి సొసైటీ సిబ్బంది మగళవారం ధాన్యం సంచులను తూకం వేశారు.

అవినీతిని ఎండగడతాం

రాయదుర్గం, న్యూస్‌టుడే: 'ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పనికీ లంచం ఇవ్వం, పనులెందుకు జరగవో చూస్తాం' అంటూ భారత్ ఐటీఐ విద్యార్థులు మంగళవారం శపథం చేశారు. జేఆర్ఎస్ కాలనీలోని ఐటీలో అంతర్జాతీయ అవినితి నిరోధక దినోత్సవాన్ని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకట రమణబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఉప ఎంపీడీవోగా సమీర్‌ఖాన్

బ్రహ్మసముద్రం: బ్రహ్మసముద్రం ఉప ఎంపీడీవోగా సమీర్‌ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. మండల అభివృద్ధికి తనవంతుగా పనిచేస్తానని నూతన ఉప ఎంపీడీవో తెలిపారు.

విద్యార్థులపై ఒత్తిడి తగ్గించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల పేరుతో విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరుగుతోంది. ఒత్తిడిని తగ్గించాలని పీఆర్‌టీయూ నాయకులు కోరారు.

దుర్గం వైకాపా సమన్వయకర్త రంగయ్యకు తాఖీదులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: బ్రహ్మసముద్రం మండలం యనకల్లుకు చెందిన ఆనంద్ కిందటి నెలలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోగా.. దీనిని హత్యగా చిత్రీకరించి, వర్గ ద్వేశాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త రంగయ్య ఇంటికి పోలీసులు డిసెంబరు 2న తాఖీదులు అతికించారు. ఆయన నుంచి సరైన స్పందన లేకపోవడంతో మళ్లీ 7న మరోసారి తాఖీదులు జారీ చేయగా.. దీనికీ రంగయ్య పూర్తి వివరణ ఇవ్వకుండా దాటవేస్తున్నట్లు పట్టణ సీఐ హరినాథ్ పేర్కొన్నారు. మంగళవారం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నాయకులతో పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరుకుని నోటీసు విషయం సీఐతో చర్చించారు.

కార్యాచరణ ప్రణాళిక పరిశీలన

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం బోడిసానిపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ తిమ్మప్ప సందర్శించారు. విద్యార్థులు తెలుగు, ఆంగ్లం, గణితంలో నైపుణ్యాభివృద్ధికి 75 రోజుల ప్రణాళికలో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. హెచ్ఎం మహబూబ్‌భాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు తరలిరండి

నినాదాలు చేస్తున్న కాపు రామచంద్రారెడ్డి, తదితరులు

కంబదూరు, శెట్టూరు, కుందుర్పి: అనంతపురంలో ఈనెల 12న ఏర్పాటు చేయనున్న మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు కంబదూరు మండల ప్రజలు తరలిరావాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజు, మండల అధ్యక్షుడు రామన్న, ఉపాధ్యక్షుడు మారెప్ప, గంగాధర, తిమ్మప్ప, తిమ్మారెడ్డి, ఆదినారాయణ పాల్గొన్నారు. ✤ విగ్రహావిష్కరణకు తరలిరావాలని శెట్టూరులో భాజపా మండల అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. భాజపా నాయకులు భోగి నంజుండరావు, అంజినేయులు, దేవరాజు, వెంకటరమణ, మల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. ✤ కుందుర్పిలో నిర్వహించిన భాజపా మండల కమిటీ సమావేశంలో రామచంద్రా రెడ్డి పాల్గొని మాట్లాడారు. కళ్యాణదుర్గం అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజ్, కోకన్వీనర్ గంగాధర, మండల అధ్యక్షుడు శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం

రాయదుర్గం గ్రామీణం: మల్లాపురం సమీపంలోని కొండల్లో వెలసిన విప్రమలై లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలోని విశ్వమాత ఆశ్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు రామమూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు.

నల్లలమ్మకు ప్రత్యేక పూజలు

కూడేరు(ఉరవకొండ): కూడేరులో నల్లలమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించి 41 రోజులైన సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం

డి.హీరేహాళ్: దొడగట్టలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు తెదేపా క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి గంగాధర రూ.10116 నగదును వాల్మీకి పెద్దలు నాగలాపురం నారాయణస్వామి, దొడగట్ట రామాంజినేయులుకు అందజేశారు.

'భరోసా ఇస్తే ఏదైనా సాధిస్తారు'


శిక్షణ పూర్తి చేసుకున్న బాలికలతో అధికారులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: బాలికలకు భరోసా ఇస్తే చదువుతోపాటు దేన్నైనా సాధించగలరని సీడీపీవో శ్రీదేవి, 1098 జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉరవకొండ కేజీబీవీలో బాలికలకు చట్టపరమైన అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో ఈశ్వరప్ప, కేజీబీవీ ప్రిన్సిపల్ ధనలక్ష్మి, ఐసీడీఎస్ సూపరవైజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: యూటీఎఫ్

మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవిందరాజులు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవిందరాజులు, మండల శాఖ అధ్యక్ష్య, కార్యదర్శులు పవన్ మురళి, ఆంజనేయులు కోరారు. మంగళవారం బొమ్మనహాళ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మండల యూటీఎఫ్ శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా రాఘువేంద్రరావు, మండల శాఖ అధ్యక్షుడిగా పవన్‌మురళి, ఉపాధ్యక్షులుగా వాణిశ్రీ, కట్టే బసప్ప, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, కోశాధికారిగా రవివర్మ తదితరులు ఎన్నికయ్యారు.

స్టడీ మెటీరియల్ వితరణ

కంబదూరు: ములకనూరు ఉన్నత పాఠశాలలో సుమారు 20 మంది విద్యార్థులకు యుటీఎఫ్ స్టడీ మెటీరియల్‌ను అధ్యాపకులు బాపూజీ మంగళవారం వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల పరమేశ్వరప్ప, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శెట్టూరు: శెట్టూరు మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 600 మంది విద్యార్థులకు యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మంచి మార్కులు సాధించాలని ఉపాధ్యాయులు సూచించారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

వెంకటసుబ్బయ్యకు నివాళి అర్పిస్తున్న కుటుంబ సభ్యులు

అమరవీరుడికి ఘన నివాళి

నార్పల, న్యూస్‌టుడే: అమరవీరుడు జవాన్ వెంకటసుబ్బయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య లీలావతి, కుటుంబ సభ్యులు నివాళి అర్పించారు. సరిగ్గా ఏడాది క్రితం సుబ్బయ్య కశ్మీరులో ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టి ప్రాణాలు కోల్పోయి 30 మంది జవాన్ల ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా ఆయన త్యాగం ఎప్పటికీ నిలిచి ఉంటుందని నార్పల ప్రజలు తెలిపారు.

నేత్రపర్వంగా నెట్టికంటయ్య ప్రాకారోత్సవం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రాకారోత్సవం మంగళవారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. భక్తులు స్వామివారి పల్లకీ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం ఆలయంలో అర్చకులు మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి ఆలయ ప్రాంగణంలో మేళతాళాలు, భక్తుల నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఈవో విజయరాజు, ఏఈవో వెంకటేశ్వర్లు, అర్చకులు పాల్గొన్నారు.

పల్లకీలో ఊరేగుతున్న ఆంజనేయస్వామి

మానవతా విలువలను కాపాడుకుందాం

గుంతకల్లు, న్యూస్‌టుడే: సమాజంలో పరస్పరం గౌరవించుకోవడం చాలా అవసరమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, విద్వాన్ సుస్వరం నాగరాజాచార్యులు అన్నారు. మంగళవారం పట్టణంలోని హనుమేశ్‌నగర్‌లో ఎస్ఎస్‌జీఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అడుగంటి పోతున్న మానవతా విలువలను కాపాడుకోవాలని, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. వేద పండితులు శ్రీకాంతశర్మ దాత్రిపుల, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు, బాలికలు భరతనాట్యాన్ని, కోలాటాన్ని ప్రదర్శించారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ రామమూర్తి, ఉపాధ్యక్షుడు బండారు రమేష్, కార్యదర్శి దామోదర్, కోశాధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం పదిలం

తాడిపత్రి, న్యూస్‌టుడే: క్రీడలు బాగా ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తలారి అరుణ, సెట్టి సుబ్బారావు అన్నారు. తాడిపత్రిలోని కస్తూర్బా జనరల్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టమైన ఆటను నిత్యం సాధన చేయాలని తెలిపారు. దీంతో ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉంటాయన్నారు.

భాగ్యనగర్ కాలనీకి..

పలు సమస్యలతో ప్రజలు సతమతం

భాగ్యమెప్పుడో!

మూలనపడ్డ శుద్ధజల పథకం

గుంతకల్లు, న్యూస్‌టుడే: శుద్ధజల పథకమే కాకుండా విన్నసీటి పథకం మూలనపడటంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీలో అతి పెద్ద కాలనీ అయిన భాగ్యనగర్‌లో పలు సమస్యలు వేధిస్తున్నాయి. కొన్ని నిర్మాణాలు పూర్తికాక, పూర్తి అయినవి ప్రజలకు ఉపయోగపడడంలేదు. జిమ్ కోసం కొనుగోలు చేసిన పరికరాలు పార్కులో ఏర్పాటు చేయకుండా ఉపరితల ట్యాంకు కింద వృథాగా పడేశారు. వివిధ కాలనీల ప్రజలు రాకపోకలు సాగి

స్తున్న రైల్వే మోరీలో మురుగు నీరు ప్రవహిస్తోంది. ఇక్కడ పేరుకుపోయే మట్టిని ప్రతిరోజు తొలగించక వాహన చోదకులు అదుపుతప్పి కింద పడుతున్నారు.

భాగ్యనగర్ వివరాలు
ఇళ్ల సంఖ్య 10 వేలు
జనాభా 40 వేలు

కాలనీ సమస్యలు

★ ప్రజలకు శుద్ధజలాన్ని అందించడానికి పది సంవత్సరాల కిందట నీటి ప్లాంటును ఏర్పాటు చేశారు. ఆపై అది రెండు సంవత్సరాల నుంచి మూలనపడింది. అధికారులు దీన్ని వినియోగంలోకి తేవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. చిన్న నీటి పథకానికి సంబంధించి విద్యుత్తు మోటారు పని చేయడంలేదు. దీన్ని మరమ్మతు చేయడంలో జాప్యం జరుగుతోంది.

★ పట్టణంలోని పార్కులో జిమ్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు మున్సిపల్ నిధులను ఖర్చు చేసి కొన్న పరికరాలు వృథాగా మారి తుప్పుపడుతున్నాయి.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- హరికృష్ణ, ఏఈ

శుద్ధజల, చిన్న నీటి పథకాల్ని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు చేపడతాం. జిమ్ పరికరాలను మున్సిపల్ పార్కుల్లో ఏర్పాటు చేస్తాం. రోడ్ల పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వానికి పంపిన ప్రణాళిక కింద నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషిచేస్తాం.

వివిధ కాలనీల విద్యార్థులతో పాటు ప్రజలు రాకపోకలు సాగించే సిమెంటు రోడ్డు పూర్తిగా శిథిలమయింది. ఇక్కడ కొత్త రోడ్డు ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. ఆర్అండ్‌బీ బంగ్లా, ఇతర కాలనీలకు వెళ్లే రోడ్డు విస్తరణ జరగక వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఈ పనులను చేపట్టి తమకు సౌకర్యాలు కలుగజేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా
గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో ట్రావెల్స్ బంగ్లా ప్రహరీ పక్కన స్థానికులు చెత్త, ఇతర వ్యర్థాలు పడేస్తున్నారు. - బాషా

సమాధానం: కార్మికులను పంపించి శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.
- వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, గుంతకల్లు పురపాలక సంఘం
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: కమలపాడు దారిలోని విద్యుత్తు కార్యాలయం వద్ద చెత్తా చెదారం నిండిపోయి దుర్వాసన వస్తోంది. - మల్లికార్జున, యాడికి

సమాధానం: కార్మికులను పంపి పరిశుభ్రం చేయిస్తాం.- శశికళ, డిప్యూటీ ఎంపీడీవో, యాడికి
- న్యూస్‌టుడే, యాడికి

‘రక్త పరీక్షల ల్యాబ్‌ను మార్చొద్దు’

ధర్నా చేస్తున్న ఐద్వా మహిళా సంఘం సభ్యులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: రక్త పరీక్షల ల్యాబ్‌ను కిందకే కొనసాగించాలని ఐద్వా మహిళా సంఘం సభ్యులు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఆసుపత్రిలో ల్యాబ్‌ను పైఅంతస్తుకు మార్పు చేయాలని ప్రయత్నం చేస్తుండటంతో ఐద్వా మహిళా సంఘం పట్టణ కమిటీ అధ్యక్షురాలు జ్యోతి, తదితర మహిళలు నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో పై అంతస్తుకి వెళ్లడానికి దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక భాగం ల్యాబ్‌ను కిందనే కొనసాగించాలని చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు సూపరింటెండెంట్ జయవర్ధన్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.

విద్యార్థులకు ఉపాధ్యాయుల చేయూత

విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఉపాధ్యాయులు

యాడికి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచాలని ఉపాధ్యాయులు దాతలుగా మారారు. ఓ వైపు చదివిస్తూ, మరో వైపు ఆర్థిక పరిస్థితిని గమనించి పలువురు విద్యార్థులకు మోడల్ పేపర్లను అందజేశారు. యాడికి జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఆంగ్ల ఉపాధ్యాయుడు, ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాసులు పది చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఐకాన్ కంపెనీ ద్వారా వచ్చిన స్టార్ మోర్ మోడల్ పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు ద్వారా అందించారు. మరో ఆంగ్ల ఉపాధ్యాయుడు రాజశేఖర్‌నాయుడు పాఠశాలకు ఉచితంగా 20 కుర్చీలను అందించారు.

బొందలవాడలో భాగవత సప్తాహ పఠనం

భాగవత సప్తాహ పఠనం ప్రారంభిస్తున్న వెంకటనరసానాయుడు

నార్పల, న్యూస్‌టుడే: హిందూ బంధు పుటంతా భాగవతాన్ని చదవడం ద్వారా జ్ఞానమార్గం దొరుకుతుందని తెదేపా జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు తెలిపారు. మంగళవారం బొందలవాడ ఆంజనేయస్వామి ఆలయంలో భాగవత సప్తాహ పఠన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారం రోజుల పాటు గ్రామంలో భాగవత సారాంశాన్ని ప్రజలకు వినిపిస్తామని నిర్వాహకులు వెంకటరమణ, కోసలరామయ్య తెలిపారు. భాగవతం మన సంస్కృతి సంప్రదాయాలను నిలపుతున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు జనార్దన్, నారాయణస్వామి, సుధాకర్, జయచంద్ర, సోమశేఖర్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

కబ్జా ఆరోపణలు అవాస్తవం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని చిరిదే కల్యాణమండపం ముందు ఉన్న ఎర్రవంక కాలువ కబ్జా చేశారని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి నిత్యం చెప్పున్నారని, వాటిని నిరూపించాలని తెదేపా కౌన్సిలర్ మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సంజీవనగర్‌లో ఉన్న జేసీ ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి కాలువ కోసం స్థానిక రైతులతో కేసులు వేశారని, కానీ వైకాపా ప్రభుత్వంలో కాలువను కుదించారని తెలిపారు. తెదేపా కౌన్సిలర్లు విజయ్‌కుమార్, షెక్షావలి, అరుణ, జింకా లక్ష్మీదేవి, జ్యోతి, రేష్మాపర్వీన్‌లు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : అస్మిత్ రెడ్డి

సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న జేసీ అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: సచివాలయాల్లో పని చేసే కార్యదర్శులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సజ్జలదిన్నె సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సమస్యలతో ప్రజలు వస్తుంటారని, వారిని కార్యాలయం చుట్టూ తిప్పుకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని, అలాగే మర్యాద పూర్వకంగా ఉండాలన్నారు. ఎవరైనా ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో?

ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సమస్య

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని బీసీ రోడ్డు ప్రధాన రహదారిలో నిత్యం బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రధాన ఎద్దులపల్లి రోడ్డు, ఎన్టీఆర్ కూడలి, యూనియన్ బ్యాంకు ప్రాంతాలు నిత్యం ప్రజల రాకపోకలతో కిటకిటలాడుతున్నాయి. దీనికి తోడు పార్కింగ్ స్థలం లేకపోవడంతో ద్విచక్ర వాహనాలు రోడ్డుపైనే ఉంచాల్సి వస్తోంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలల బస్సులు, విద్యార్థుల తాకిడితో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యుత్తు, విత్తన బిల్లులపై ఆందోళన

ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన విద్యుత్తు, విత్తన బిల్లులపై పెద్దవడుగూరులో మంగళవారం సీపీఎం నాయకులు ఆందోళన చేపట్టారు. మండల కార్యదర్శి దస్తగిరి, రైతు సంఘం నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, రాజేశ్, సోమశేఖర్‌రెడ్డి, సూర్యనారాయణగౌడ్, ఓబులేసు తదితరులు పాల్గొని నినాదాలు చేశారు. వెంటనే ఈ బిల్లులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

శ్మశాన వాటికల్లో సమస్యలు జాస్తి

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని చెర్లోపల్లి, ఊటకల్లు, బచ్చుపల్లి, తొండపాడు గ్రామాల్లో శ్మశాన వాటికల్లో ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా శ్మశాన వాటికలను పట్టించుకోవడం లేదు. అలాగే శ్మశాన వాటికల్లో నీటి సౌకర్యం లేదు. అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పూర్తికాదు.. ప్రమాదాలు ఆగవు!

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి నుంచి గుంతకల్లుకు వెళ్లే 67వ జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తిగా ఆగిపోయాయి. అలాగే రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారి పక్క వెంటనే పూర్తికాకపోవడంతో ఇప్పటి వరకు ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి రోడ్డు పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలంలోని చిన్న పొలమడ గ్రామంలో విజిలెన్సు అధికారులు భారీగా రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. పట్టణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో గంగాధర్ అనే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారని విజిలెన్సు అధికారులు దాడులు నిర్వహించారు. ఇందులో 50 కేజీలు ఉండే 180 రేషన్ బియ్యం ప్యాకెట్లను జప్తు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అందించి, తదుపరి చర్యల కోసం తమకు పంపించినట్లు ఆయన తెలిపారు. నిందితుడు గంగాధర్‌పై కేసు నమోదు చేసి, వాహనం జప్తు చేసినట్లు సీఐ వివరించారు.

జూద స్థావరంపై దాడులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: వెంకటంపల్లి గ్రామ కొండ గుట్టల్లో మంగళవారం గ్రామీణ పోలీసులు జూద స్థావరంపై మెరుపు దాడులు నిర్వహించారు. 20 మందిని అరెస్టు చేశారు. రూ.18,92,040 నగదు, 17 బైకులు, 24 చరవాణులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాస్ సమక్షంలో ఆయా వివరాలు వెల్లడించారు. వెంకటంపల్లి గ్రామ కొండగుట్టల్లో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్పీ ఆదేశాలతో గ్రామీణ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు రామచంద్రుడు, వెంకటస్వామి, సీఎస్సై గాయత్రి, జిల్లా స్పెషల్ పోలీసులు కలిసి దాడులు నిర్వహించారు. 20 మందిని పట్టుకుని భారీ నగదు, బైకులతో పాటు చరవాణులను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై రామచంద్రుడు తెలిపారు.

‘దళితుడిపై దాడి జరిగితే చర్యలేవీ?’

నార్పల, న్యూస్‌టుడే: దళితులపై దాడులు చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ జేఏసీ అధ్యక్షులు సాకేహరి పోలీసులను కోరారు. మంగళవారం దళిత సంఘాల నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి శిక్షణ ఎస్సై గౌతమ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్పలలో నెల రోజుల క్రితం 70 మంది కలిసి దళిత సామాజిక వర్గానికి చెందిన సూర్యనారాయణ అనే వ్యక్తిపై దాడిచేశారన్నారు. బాధితుడి కాలు, చెయ్యి విరిగినా న్యాయం జరగడం లేదన్నారు. ఎస్సై మాట్లాడుతూ ఈ ఘటనపై బాధితుడికి న్యాయం చేస్తామన్నారు. దళిత సంఘాల నాయకులు హనుమంతు, గంగయ్య, రాము, రమణ, మల్లికార్జున, రాజగోపాల్, రామాంజనేయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహించిన మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని గుంతకల్లు నియోజకవర్గం క్రీడాకారులు సత్తాచాటి జాతీయ పోటీలకు ఎంపికకావడంపట్ల తమకు చాలా గర్వంగా ఉందని తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి అన్నారు. మంగళవారం జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల అభినందన కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జరిగింది. జిల్లా నుంచి 12 మంది బాలబాలికలు జాతీయ పోటీలకు ఎంపికైతే ఇందులో 8 మంది గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన వారు ఉన్నందుకు వారిని సత్కరించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో 100, 400 మీటర్ల పరుగులో రాజేశ్ మొదటి స్థానం, 800 మీటర్ల పరుగులో వర్షిత, 1600 మీటర్ల పరుగులో ఇంద్రలేఖ ప్రథమ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రంగన్న, శివశంకర్, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు రామప్ప తదితరులు పాల్గొన్నారు.


ఎంపికైన వర్షిత, ఇంద్రలేఖను సత్కరిస్తున్న తెదేపా నాయకుడు నారాయణస్వామి

విద్యుత్తు ఉపకేంద్రం పనులు పూర్తిచేయండి

పామిడి: పట్టణంలోని టిడ్కో గృహాల పక్కన గత వైకాపా ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.1.50కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్తు ఉపకేంద్ర నిర్మాణాన్ని ప్రారంభించారు. కొన్నేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఉపకేంద్రం నుంచి విద్యుత్తు సరఫరా సరిగా అందకపోవడంతో నియంత్రికలు కాలిపోయేవి. పెరుగుతున్న జనాభా, విద్యుత్తు వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులు జరగక విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభం దశలోనే ఆగిపోయింది. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్తుశాఖ అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

అసంపూర్తిగా విద్యుత్తు ఉపకేంద్రం

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: గర్భిణులు ఆరోగ్యంగా ఉన్న సమయంలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, కొర్రపాడు, బుక్కరాయసముద్రం ప్రభుత్వ వైద్యులు ఇందిరా ప్రియదర్శిని, తేజస్వినిప్రసాద్ తెలిపారు. మంగళవారం రెండు వైద్యశాలల్లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హైరిస్కు గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు తదితర పరీక్షలు చేశారు. దాతలు శ్రీరామిరెడ్డి, హనుమంతరెడ్డి, కొండపాడులో బీమిరెడ్డి బాలనాగిరెడ్డి గర్భిణులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గర్భిణులకు ఆహారం అందిస్తున్న దాతలు, డాక్టర్లు

బాలికలకు సత్కారం

గుంతకల్లు పట్టణం: శ్రీకాకుళంలో రాష్ట్ర స్థాయి అండర్-19 విభాగం, క్రికెట్ టోర్నీలో అనంతపురం జట్టు విజేతగా నిలిచింది. తద్వారా గుంతకల్లుకు చెందిన ధనుంజయ, లీలా దుంపటెల కుమార్తెలు అమూల్య, నందిని జాతీయ జట్టు పోటీలకు ఎంపిక కావడంతో మంగళవారం పట్టణంలో త్యాగరాజస్వామి ఆలయంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బాలికలను, కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. టోర్నీకు వెళ్లడానికి ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం, రమేశ్‌బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

గార్లదిన్నె గ్రామీణం: రబీ సీజన్లో సాగుచేసిన ప్రతి పంటను రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కేశవాపురం, కొప్పలకొండ గ్రామాల్లో ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పొలాలకు ప్రతి మూడేళ్లకోసారి జింక్ సల్ఫేట్ వేసుకోవాలని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టడం వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, GUNTAKAL
O.S.No. 201/2023
Between:
Tammineni Eswaraiah ....Plaintiff
Vs
1. B.Mohan Rao,
2. Smt.Chakali Aruna ....Defendants
NOTICE TO DEFENDANT No:2
(వాదిరి సమాను / నోటీసు)
TO
Smt. Chakali Aruna W/o Chakali Sunkappa, Hindu, No. 20-21-A-19-A, Ganaga Nagar, Guntakal Town, Anantapur Dist.
V.Mallikarjuna (Arjun), Advocate, Guntakal/Adoni, Cell No: 9866040046

కళాశాలకు అండగా.. పూర్వ విద్యార్థులు ఉండగా

ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు

ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఆయా సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆర్థిక తోడ్పాటు అందించే విధంగా పూర్వపు విద్యార్థులు, కళాశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన అధ్యాపకులు కృషి చేస్తున్నారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. వారు అందించిన విరాళాలను అధికారులు బ్యాంకులో డిపాజిట్టు చేసి వాటిపై వచ్చే వడ్డీతో ఆయా సబ్జెక్టుల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ప్రతిసంవత్సరం రూ. 3వేలు చొప్పున అందిస్తున్నారు. దాతలు రూ.25 లక్షల వరకు విరాళాలను అందజేశారు.

అధిక మొత్తాలను అందజేసిన దాతలు

పూర్వపు విద్యార్థుల్లో విజయభాస్కర్, కృష్ణారావు, సత్యప్రసాద్, సయ్యద్ హమీద్, లక్ష్మి, నారాయణ రూ. లక్ష వంతున, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు రూ. 50 వేల వంతున, శంకరయ్య, కొండారెడ్డి రూ. 25 వేల వంతున, గణేశ్‌బాబు, సుబ్బనరసింహం, రాజేంద్రప్రసాద్, సంగారెడ్డి, లక్ష్మిదేవి, రవిశంకర్‌శర్మలు రూ. 20 వేల వంతున విరాళాలు అందజేశారు. మరి కొందరు వివిధ మొత్తాలను అందించారు. వివిధ సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ప్రతి సంవత్సరం నగదును అందజేస్తున్నారు. దీని ఫలితంగా విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి ప్రతిభను చూపుతున్నారు.

చెట్టనాథన్ దాతృత్వం

పూర్వపు విద్యార్థి చెట్టనాథన్ కళాశాలకు మంచి తోడ్పాటు అందిస్తున్నారు. ఆరు గదులను నిర్మించారు. 30 కంప్యూటర్లు, 246 డెస్కులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎనిమిది అల్మారాలు, ఒక పార్కును ఏర్పాటు చేశారు. ఇతను ఏటా కళాశాలకు రూ. 1.50 కోట్ల వరకు ఆర్థిక సాయం చేశారు. ఇంతే కాకుండా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా 6 వేల నోటు పుస్తకాలు అందిస్తున్నారు.

ప్రతిభావంతులను గుర్తించి నగదు అందజేస్తున్నాం

- లక్ష్మయ్య, ప్రధానాచార్యుడు

దాతలు అందించిన డబ్బుతో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 3 వేలు వంతున అందజేస్తున్నాం. దీన్ని ప్రతి సంవత్సరం దీనిని కొనసాగిస్తున్నాం. దాతలు అందించే డబ్బు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని కలుగజేస్తుంది. పూర్వపు విద్యార్థుల విరాళాలను అందజేస్తే స్వీకరిస్తాం. ఆ డబ్బును విద్యార్థుల కోసం ఉపయోగిస్తాం.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

నార్పల, న్యూస్‌టుడే: పురుగు మందులు, ఎరువులు, విత్తనాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తప్పవని ఏడీఏ రవి హెచ్చరించారు. మంగళవారం ఆయన నార్పలలో పురుగుల మందులు, ఎరువుల దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువులు మాత్రమే విక్రయించాలన్నారు. నకిలీ ఎరువులు విక్రయిస్తే దుకాణాల గుర్తింపు రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏవో చెన్నరెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

యాడికి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు తీవ్ర గాయాలపాలయ్యారు. మండలంలోని రాయలచెరువు ఎస్సీ కాలనీలో లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులు పనుల మీదుగా ద్విచక్ర వాహనంలో రోడ్డు మీదకు రాగానే మరో ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో తలకు బలమైన గాయమై క్షతగాత్రుడు కోమాలోకి వెళ్లాడు.

IIన మండల సర్వసభ్య సమావేశం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఈ నెల 11వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంఛార్జి ఎంపీడీవో సాధిక్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తమ పరిధిలోని ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
జోనల్ ఆఫీస్ హైదరాబాద్
#3-6-289, మొదటి అంతస్తు, కరిం మంజిల్, ఓల్డ్ ఎంఎల్‌ఏ క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029, ఫోన్:040-23287211/244/262
కొనుగోలు/అద్దెకు ఆహ్వానం
www.bankofbaroda.com
చివరి తేదీ: 23-12-2025
సం/-జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

అనంతపురం
• అనంతపురం • రాప్తాడు

జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

పోటీలకు ఎంపికైన ఉమర్‌ను అభినందిస్తున్న సిబ్బంది

రుద్రంపేట, న్యూస్‌టుడే : స్థానిక రుద్రంపేట పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఉమర్ జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రమేష్‌బాబు తెలిపారు. ఈనెల 24న తమిళనాడు ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో జరిగే జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడా ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆడేందుకు అర్హత సాధించడం కళాశాలకు గర్వకారణమన్నారు. మంగళవారం కళాశాలలో ఉమర్‌ను ఏఓ మనోహర్ రెడ్డి, పీడీ ధనుంజయ్య ప్రత్యేకంగా అభినందించారు.

రామగిరి: తమది మాటల ప్రభుత్వం కాదని.. పేదల్ని ఆదుకునే ప్రభుత్వమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురి బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 19 మందికి రూ.11.23 లక్షలు అందజేశారు.

పేదలకు కూటమి ప్రభుత్వం అండ

చెక్కులు అందుకున్న బాధితులతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

బాలుడు శివరామరాజుతో ఆస్పత్రి అధికారులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది

పదేళ్ల బాలుడికి పునర్జన్మ!

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అపస్మారక స్థితిలో ఆస్పత్రికి వచ్చిన పదేళ్ల బాలుడికి వైద్య సిబ్బంది పునర్జన్మ ప్రసాదించారు. మంగళవారం సర్వజన ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు ఆచార్య సుబ్రహ్మణ్యం, ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, చిన్నపిల్లల వైద్యనిపుణులు కలిసి ఆయా వివరాలు విలేకరులకు వెల్లడించారు. ఈనెల 3న పెద్దవడుగూరు మండలం కండ్ల గూడురుకు చెందిన 10 ఏళ్ల శివరామరాజు, 7ఏళ్ల తన తమ్ముడితో కలిసి తల్లివెంట పొలం దగ్గరకు వెళ్లారు. ఆ పొలం వద్దే ఇద్దరూ నిద్రించారు. అదే రోజు రాత్రి తమ్ముడికి విపరీతమైన కడుపునొప్పి వచ్చింది. ఆ ఏడేళ్ల బాలుడిని తీసుకుని తల్లి ఆస్పత్రికి బయలుదేరగా.. మార్గ మధ్యలోనే మృతి చెందాడు. ఈ ఘటన జరిగిన గంటలోపే 10 ఏళ్ల శివరామరాజు కూడా అదే లక్షణాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో హుటాహుటిన అనంత ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆ రోజు విధుల్లో ఉన్న వైద్యురాలు రాధిక కోమాలో ఉన్న ఆ బాలుడికి వెంటిలేటర్ వైద్య చికిత్స మొదలు పెట్టారు. లక్షణాలు, బాలుడి శరీర రంగును గమనించిన వైద్యురాలు పాముకాటు విరుగుడు మందు ఎక్కించారు. ఆ విభాగం అధిపతి ఆచార్య రవికుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ ప్రవీణ్‌దీన్‌కుమార్, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ సంజీవప్ప, తదితరుల పర్యవేక్షణలో నిరంతరం ఆ బాలుడి ఆరోగ్యంపై నిఘా ఉంచారు. నర్సింగ్ సిబ్బంది సైతం ప్రత్యేక శ్రద్ధ చూపారు. సమిష్టి కృషి ఫలితంగా ఆ బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. మంగళవారం డిశ్చార్జి చేశారు. ప్రాణాపాయ స్థితిలో వచ్చిన బాలుడిని కాపాడిన వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందిని ఆస్పత్రి అధికారులు అభినందించారు.

దుర్గం వైకాపా సమన్వయకర్త రంగయ్యకు తాఖీదులు

కళ్యాణదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: బ్రహ్మసముద్రం మండలం యనకల్లుకు చెందిన ఆనంద్ కిందటి నెలలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకొన్నారు. దీనిని హత్యగా చిత్రీకరించి, వర్గ ద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త రంగయ్య ఇంటికి పోలీసులు డిసెంబరు 2న తాఖీదులు అతికించారు. ఆయన నుంచి సరైన స్పందన లేకపోవడంతో మళ్లీ 7న మరోసారి తాఖీదులు జారీ చేయగా.. దీనికి రంగయ్య పూర్తి వివరణ ఇవ్వకుండా దాటవేస్తున్నట్లు పట్టణ సీఐ హరినాథ్ పేర్కొన్నారు. మంగళవారం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నాయకులతో పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరుకుని నోటీసు విషయం సీఐతో చర్చించారు.

జూనియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా నారాయణస్వామి

అనంతపురం విద్య: అనంతపురం జిల్లా జూనియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడుగా నారాయణస్వామి ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శిగా నాగరాజునాయక్‌ను ఎన్నుకున్నారు. ఆ రెండు పదవులు ఖాళీగా ఉన్నందున మంగళవారం ఎన్నుకున్నారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గంగ : **అమరకావ్యం,** గౌరి : **కాంత,** త్రివేణి : **దురంధర్** నీలిమ : **ది గర్ల్ ఫ్రెండ్,** ఎస్వీ సినిమా : **రాజు వెడ్స్ రాంబాయి,** శాంతి : **ఆంధ్రకింగ్ తాలూకా.**

ప్రచార ఆర్భాటాలు.. నిబంధనలకు తూట్లు!

విచ్చలవిడిగా ఫ్లెక్సీలు, హోర్డింగులు

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలో ఫ్లెక్సీలు, ప్రచార బోర్డులు ఏర్పాటులో నిబంధనలకు పాతర వేస్తున్నారు. అనుమతి లేనివే ఎక్కువగా ఉన్నాయి. ఒక్కోసారి అవి కింద పడి ప్రాణం మీదకు తెస్తున్నాయి. ప్రధానంగా ఎవరు పడితే వారు ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు, హోర్డింగులు, లాలిపప్స్ ఏర్పాటు చేస్తున్నారు. వీటి వల్ల వాహనదారుల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలకు ఆస్కారమవుతున్నాయి. అనుమతులు లేని వాటిని తొలగించాల్సి ఉన్నా రోజులు తరబడి నిబంధనలకు విరుద్ధంగా ఉంచుతున్నారు.

ఆదాయానికి గండి!

ప్రచారం కోసం ఏర్పాటు చేసుకొనే వాటికి కచ్చితంగా నగరపాలక అనుమతులు తీసుకోవాలి. ప్రచార బోర్డులను ఎన్ని రోజులు, ఎంత సైజు, ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో ఆ వివరాలు అన్నీ పొందుపరిచి నగరపాలక పట్టణ ప్రణాళిక అనుమతులు తీసుకోవాల్సి ఉంది. దరఖాస్తు పూరించి నగరపాలక కార్యాలయంలో సొమ్ము చెల్లించి లైసెన్సు పొందాల్సి ఉంది. ఓ వైపు రాజకీయ నేతల సిఫార్సులతో కొన్ని అంచెలకు మరుగుతూ మరికొన్నింటిని ఏర్పాటు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

పాతూరు మార్కెట్ సమీపంలో..

ప్రచార కూడళ్లు!

సప్తగిరి కూడలి, పాతూరు మార్కెట్, శ్రీకంఠం, రాంనగర్ ఉపరితల వంతెన, నడిమి వంక, గడియార స్తంభం కూడళ్లు నిత్యం ప్రచార ఫ్లెక్సీలతో నిండిపోతుంటాయి. వీటిని ప్రచార కూడళ్లుగా మార్చేశారు.

జాతీయ రహదారులే అడ్డా!

నగరంలోని తపోవనం వద్ద జాతీయ రహదారి ఉపరితల వంతెన ప్రారంభం అయితే రుద్రం పేట బైపాస్ దాటే వరకు ఉంటుంది. ఉపరితల వంతెనకు ఇనుప ఫ్రేంలు వేలాడదీసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. గాలి రాగానే అవి కింద పడుతున్నాయి. బళ్లారి బైపాస్ వద్ద ఉపరితల వంతెనకు ఏర్పాటు చేసిన ఇనుప ఫ్రేం గాలికి పైకి తిరిగి పడటంతో ఉపరితల వంతెన మీద ద్విచక్రవాహనంలో వెళుతున్న ఇద్దరు గాయపడ్డారు. భారీ వాహనాలు ఆ సమయంలో వచ్చి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేది. ఇదే తరహాలో కళ్యాణదుర్గం, రుద్రంపేట బైపాస్ కూడళ్ల వద్ద ఏర్పాటు చేస్తుంటారు.

నగరంలో ఇదీ పరిస్థితి

- శ్రీకంఠం కూడలి-గౌరి థియేటర్‌కు వెళ్లే మార్గంలో ప్రధాన రోడ్డులో ఓ వైకాపా నేత భారీ భవంతి ఉంది. పై భాగాన ఇనుప ఫ్రేం ఎప్పుడు ఊడి ఎవరి మీద పడుతుందో తెలియని పరిస్థితి ఉంది. నగరపాలక పట్టణ ప్రణాళిక యంత్రాంగం, సంబంధిత యజమాని పట్టించుకోవడం లేదు.
- త్రివేణి వంతెన నుంచి సూర్యనగర్ కూడలి వరకు లాలిపప్స్ ఏర్పాటు చేశారు. రోడ్డుకు సమీపంగా ఉండటంతో ఏమాత్రం అప్రమత్తంగా లేకుంటే అవి తగిలే పరిస్థితి నెలకొంది.

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య : రాంనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల వీధి రోడ్డంతా గుంతలపడి, గులకరాళ్లు తేలాయి. **- విష్ణువర్ధన్, స్థానికుడు**

సమస్య : రాంనగర్‌లోని జిల్లా రిజిస్టర్ కార్యాలయం వద్ద నాలుగురోడ్ల కూడలి ఉంది. ఇక్కడి రహదారులపై గుంతలు పడ్డాయి. **- చంద్రశేఖర్, రాంనగర్**

సమస్య : అనంతపురం గ్రామీణం ఎ.నారాయణపురం పంచాయతీ పరిధిలోని పాపంపేట మూడోక్రాస్ ఇప్పటికీ సీసీ రహదారి వేయలేదు.

సమస్య : అనంతపురం గ్రామీణం ఎ.నారాయణపురం పంచాయతీలోని మౌర్యఎస్టేట్‌లో కేవలం రెండు వీధుల్లో మట్టిదారులున్నాయి. **- సాయిప్రతాప్, స్థానికుడు**

సమాధానం : రాంనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల సీసీ రహదారి, జిల్లా రిజిస్టర్ కార్యాలయం వద్ద రహదారులను పరిశీలించి నిర్మాణాలకు చర్యలు తీసుకుంటాం. పాపంపేట, మౌర్య ఎస్టేట్‌లో సీసీ రహదారుల నిర్మాణానికి ఉన్నతాధికారులు నివేదికలు పంపి, తగు చర్యలు తీసుకుంటాం.

-పై ప్రశ్నలకు నగరపాలక కమిషనర్ బాలస్వామి, ఎ.నారాయణపురం పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి వెంకట్‌నాయుడు సమాధానమిచ్చారు.

–న్యూస్‌టుడే: రాంనగర్(అనంతపురం)

సమస్య : రాప్తాడు మండలం పంగల్ రోడ్డు ధర్మవరం వెళ్లే బస్ స్టాప్ వద్ద రోడ్డుపైన పైప్‌లైన్ పగిలి నీరు అంతా వృథాగా కాలువలోకి వెళ్తోంది. **-వెంకి, పంగల్‌రోడ్డు**

సమాధానం : పగిలిన పైప్‌లైన్ పరిశీలించి నీటి వృథా అరికడతాం. **-శమంతకమణి, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే :రాప్తాడు

ఒత్తిళ్లను అధిగమిస్తేనే మానసిక ప్రశాంతత

సదస్సులో ముఖ్యఅతిథి నెల్సన్‌ను సత్కరించిన ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : వివిధ రూపాల్లో వచ్చే ఒత్తిళ్లను ఎప్పటిపుడు అధిగమించినప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం వైద్య కళాశాలలో సుసైడ్ ప్రివెన్షన్ ఇండియా, డీఎంఈ, ఏపీ-అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్ ఆఫ్ ఇండియా సంయుక్త సారథ్యంలో వైద్య విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై సదస్సు జరిగింది. బెంగళూరుకు చెందిన ఎస్పీఐఎఫ్ సంస్థ డాక్టర్ నెల్సన్ వినోద్ మోసెస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు ఒత్తిడి వల్లే మానసిక భావోద్వేగాలకు లోనవుతున్నారు. ఇలాంటి వాటిని తొలి దశలోనే గుర్తించాలన్నారు. ఆస్పత్రి మానసిక వైద్య విభాగం అధిపతి ఆచార్య శారద, డాక్టర్ వరదరాజులు, రవికుమార్, హవీలా, శ్రీధర్, స్వాతి, లలితా భవాని, ఎల్లమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల హక్కులు కాలరాసేలా ఉత్తర్వులు'

అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యార్థుల హక్కులను కాలరాసేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం గత శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల హక్కుల కోసం విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు చేయడానికి ఉన్నాయన్నారు. విద్యా సంస్థల్లో సమస్యలు బయటకు రాకుండా అణగదొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తెచ్చిందని మండిపడ్డారు. జీవోను రద్దు పరచకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుళ్లాయిస్వామి, నరేశ్, గిరి, వీరేంద్ర, వేమన, సురేశ్, రామన్న, కేశవ, నరసింహ, అనిల్, హనుమంతు పాల్గొన్నారు.

రచయిత ఓబిరెడ్డి కన్నుమూత



డా. కాప ఓబిరెడ్డి

అనంత సాంస్కృతికం: నవనాథ చరిత్రపై పరిశోధన చేసిన ప్రముఖ రచయిత, కవి డా.కాప ఓబిరెడ్డి సోమవారం రాత్రి మృతిచెందారు. తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవాసంస్థ ఆవిర్భావం నుంచి ప్రధాన కార్యదర్శిగా సాహిత్య సేవలందించారు. బుధవారం ఉదయం 10.30కు స్థానిక సాయి డిగ్రీ కళాశాలలో డా. ఓబిరెడ్డి సంతాప సభ ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత, హేతువాది, సాహిత్యవేత్త డా. కట్టమంచి రామలింగారెడ్డి జయంతిని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు టీవిరెడ్డి పేర్కొన్నారు.

భాజపా ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడి నియామకం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: భాజపా ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా శివచరణ్‌ను నియమించారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ అతనికి నియామక ఉత్తర్వులు అందజేశారు. రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో అతన్ని పలువురు సత్కరించారు. భాజపా జిల్లా మాజీ కార్యదర్శి కొనకొండ్ల వెంకటేష్, ఎస్టీ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎం.కేశవ్‌నాయక్, జిల్లా ఎస్టీ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు చౌహాన్ రంజిత్‌నాయక్, సభ్యులు వెంకటేష్ నాయక్ తదితరులు అభినందించారు.

అనధికారిక నిర్మాణాలు కూల్చివేత

అనంత నగరపాలక: నగరంలోని పలు ప్రాంతాల్లో అనధికారికంగా కొత్తగా నిర్మాణాలు చేస్తున్న వాటిని కమిషనరు బాలస్వామి ఆదేశాల మేరకు కూల్చివేశారు. నగరంలోని హౌసింగ్ బోర్డు ప్రధాన రోడ్డులో భారీ షెడ్డు నిర్మిస్తుండగా మంగళవారం అధికారులు పరిశీలించారు.

హెచ్‌ఎల్‌సీలో ఉద్యోగి సస్పెన్షన్

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం, మద్యం తాగి విధులకు హాజరవుతున్నారన్న అభియోగంపై హెచ్చెల్సీ డివిజన్ సీనియర్ సహాయకుడు నూరుమహమ్మద్‌ను సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని మంగళవారం హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు వెల్లడించారు. ఉద్యోగికి అనేక దఫాలుగా హెచ్చరించినా మార్పు రానట్లు తెలుస్తోంది. ఈక్రమంలో విధిలేక విధుల నుంచి సస్పెండ్ చేశారు.

వాజ్‌పేయీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న భాజపా రాష్ట్ర, జిల్లా నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: రాజకీయ నైతిక విలువలకు భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ నిలువెత్తు నిదర్శనమని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో అమలు చేసిన నాలుగు వరుసల రహదారులు, సర్వశిక్ష అభియాన్, గ్రామీణ సడక్ యోజన, అంత్యోదయ లాంటి పథకాలు ప్రజలు ఎప్పటికీ మరువలేరని ఆయన వెల్లడించారు. మంగళవారం అటల్-మోదీ సుపరిపాలన యాత్రకు సంబంధించి గోడపత్రాలు ఆవిష్కరించారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ అటల్-మోదీ సుపరిపాలనపై యాత్రలో రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యాత్ర 11న ధర్మవరంలో ప్రారంభమై 25న అమరావతిలో ముగుస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ ఈ నెల 12న గుత్తిరోడ్డులో ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. భాజపా రాష్ట్ర అనుబంధ విభాగాల కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.ఆంజనేయులు, అశోక్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు జి.మహమ్మద్‌రఫీ, సీనియర్ నాయకులు ఎ.రామచంద్రయ్య, రత్నమయ్య, చక్రధర్‌యాదవ్, లలిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల పేరుతో విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరుగుతోంది. ఒత్తిడిని తగ్గించాలని పీఆర్‌టీయూ నాయకులు కోరారు. డీఈవో ప్రసాద్‌బాబుకి వినతి పత్రం సమర్పించారు. 100 రోజుల ప్రణాళికతో ఒత్తిడి పెంచడం సబబుకాదన్నారు. ప్రగతి సాధించాల్సిన సమయంలో మానసిక ఒత్తిడికి గురిచేస్తే విద్యార్థులు నష్టపోతారన్నారు. సెలవు రోజులో శిక్షణ తరగతులు మినహాయించాలన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిశుగృహ ఖాళీలకు సెలవు రోజుల్లోనూ దరఖాస్తుల స్వీకరణ

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశుగృహలో ఖాళీగా ఉన్న ఒప్పంద పోస్టుల భర్తీకి సెలవు రోజుల్లోనూ దరఖాస్తులు స్వీకరిస్తామని ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి పీడీ చల్లా లలిత పేర్కొన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఇదే నెల 14న తుది గడువుగా నిర్ణయించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈనెల 13న రెండో శనివారం, 14న ఆదివారం వచ్చినా సరే దరఖాస్తులు తీసుకుంటామన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఇవ్వడానికి ఎలాంటి ఆటంకం లేదన్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలు దాకా కార్యాలయం పని చేస్తుందన్నారు.

'సీమకు రూ.30 కోట్లు ఖర్చు చేయండి'

మాట్లాడుతున్న నారాయణ, శ్యాంప్రసాద్, రమణ

కమలానగర్, న్యూస్‌టుడే : రాయలసీమ ప్రాంతంలో రూ.30 కోట్లు ఖర్చు చేస్తే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తయి, ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షుడు రమణ పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ తిరుపతిలో జనవరి 24న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ప్రాంతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాజెక్టుల పర్యటన చేపట్టామన్నారు. అనంత జిల్లాకు వరదప్రదాయని అయిన హంద్రీనీవా ప్రాజెక్టును సందర్శించామన్నారు. నాలుగు జిల్లాల్లో 6,02,500 వేల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించటం ఈ ప్రాజెక్టు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం రూ.3850 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను వెడల్పు, రెండో దశ లైనింగ్ పనులు ఆలస్యమవుతోందన్నారు. అమరావతి అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ అంశాలపై తిరుపతి సదస్సులో ప్రస్తావించి పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కుమార్‌రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదినం

ఎస్కేయూ, న్యూస్‌టుడే : ప్రపంచంలో శక్తివంతమైన మహిళల్లో సోనియాగాంధీ ఒకరని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధికారప్రతినిధి పులిరాజు పేర్కొన్నారు. ఏఐసీసీ నేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఎస్కేయూ ముఖద్వారం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, శంకర్, భరత్, నాగేంద్ర, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

- కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇమాం, వాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

కనగానపల్లి, న్యూస్‌టుడే : మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కనగానపల్లి మండలంలోని తల్లిమడుగుల గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన శివ(30) కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. మద్యానికి, వ్యసనాలకు బానిసై పనులకు వెళ్లకుండా మిత్రులతో కలిసి జల్సాగా తిరిగేవాడు. మద్యం తాగొచ్చిన ప్రతిసారీ భార్య లక్ష్మీతో గొడవపడేవాడు. తాగడం మానుకొని పనులకు వెళ్లమని కుటుంబసభ్యులు పలుమార్లు చెప్పినా పట్టించుకొనేవాడు కాదు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మరోసారి గట్టిగా మందలించడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడరు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

సెక్యూరిటీ గార్డు అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. నగరంలోని బళ్లారి బైపాస్‌కు సమీపంలోని హైదర్‌వలి కాలనీకి చెందిన గుజ్జుల నాగరాజు సెక్యూరిటీగా పనిచేస్తున్నాడు. అతడు ఓ బ్యాంకుకు చెందిన క్రెడిట్ కార్డు ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నాడు. వాయిదాలు చెల్లించలేదు. దీంతో బకాయి కాస్తా రూ.3.50లక్షలకు చేరుకుంది. బ్యాంకు సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి ఒత్తిడి చేస్తుండటంతో మనస్తాపానికి గురయ్యాడు. మంగళవారం ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ గాయపడ్డాడు. నగరంలోని తపోవనం కూడలి వద్ద పంక్చర్ అయిన కారును రోడ్డు పక్కన నిలపడానికి వెళ్తుండగా, వెనుకగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో బోల్తా పడటంతో డ్రైవర్ గాయపడ్డాడు. గమనించిన స్థానికులు క్షతగాత్రున్ని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు.

కేంద్ర సహకార సమితి మంత్రిత్వశాఖ హిందీ సలహాదారుడిగా గైబువల్లీ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వంలో అమిత్‌షా నిర్వహించే కేంద్ర సహకార మంత్రిత్వశాఖ హిందీ సలహాదారుడిగా అనంతకు చెందిన ఎస్.గైబువల్లీ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం హిందీ సేవాసదన్ ప్రధాన కార్యదర్శిగా, హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. తెలుగురాష్ట్రాల్లో హిందీభాషా ప్రచారంలో విశేషమైన కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా పదవి దక్కింది. సమితికి అధ్యక్షుడిగా కేంద్రహోం మంత్రి అమిత్‌షా ఉన్నారు. సభ్యులుగా కేంద్ర సహాయమంత్రులు కిష్టపాల్ గుర్జర్, మురళీధర్ మోహల్, ముగ్గురు రాజ్యసభసభ్యులు, ముగ్గురు లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అనంత వాసికి ఈ పదవి దక్కడం విశేషం. తనను సలహాదారుడుగా నియమించినందుకు అమిత్‌షాకి ధన్యవాదాలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ఏపీపీ బుడేన్‌సాబ్

అదనపు పీపీను సత్కరిస్తున్న న్యాయవాదులు

అనంతపురం(లీగల్): కుటుంబ న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన బుడేన్‌సాబ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తొలుత డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామనాయక్‌ను కలిసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇటీవల అదనపు పీపీలుగా నియమితులైన, పి.నారాయణ, బుడేన్‌సాబ్‌లను తెదేపా న్యాయ విభాగం ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెదేపా న్యాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతినాయుడు, జిల్లా అధ్యక్షుడు లేపాక్షినాయుడులు మాట్లాడుతూ నారాయణ, బుడేన్‌సాబ్‌లు తెదేపా కార్యకర్తలకు న్యాయ సాయం చేశారన్నారు. న్యాయవాదులు ధర్మసింగ్‌నాయక్, సుదర్శన్, వీరాంజనేయులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రామగిరి ఎంపీపీ ఎన్నికను బహిష్కరిస్తున్నాం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : రామగిరి ఎంపీపీ ఎన్నికను బహిష్కరిస్తున్నామని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైకాపా జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు వైకాపా వైపు ఉన్నారన్నారు. ప్రజలకు ఏదో మేలు చేస్తారని పరిటాల సునీతను ప్రజలు గెలిపిస్తే ఏమి చేయలేదని విమర్శించారు.

ఎస్కేయూలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎస్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎస్ఎస్ఐ వర్సిటీ నాయకులు శాంతిరాజు, పవన్ ఇన్‌ఛార్జి వీసీ అనిత, రిజిస్ట్రార్ రమేష్‌బాబుకి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. బీఈడీ, న్యాయవిద్య కోర్సులకు తక్షణ ప్రవేశాలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల్లో చేరేందుకు తీసుకొనే రుసుం రూ.10వేల నుంచి తగ్గించాలన్నారు. టెట్ పరీక్షలు ఈ నెలలో జరుగుతున్నాయి. దీంతో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని కోరారు.

గుంతలు.. కళ్లప్పగింతలు!

అక్కడికి వెళ్లగానే హమ్మబాబోయ్ అనాల్సిందే. నగరంలోని నిత్యం రద్దీగా ఉండే కూడలి భారీ గుంతలతో ప్రజలు బెంబేలెత్తిస్తోంది. నగరంలోని త్రివేణి వంతెన, సూర్యనగర్ రోడ్డు వైపు నుంచి వచ్చే కూడలి ప్రమాదకరంగా మారింది. కూడలిలో గుంతలు ఉండటంతో అందులో దిగినా పక్కకు తిప్పినా ప్రమాదాలు తప్పవు. ఇంత దారుణంగా ఉన్నా కనీసం తాత్కాలికంగా వెట్‌మిక్స్ వేసి గుంతలను పూడ్చడం లేదు. ఆ మార్గంలో వెళ్లే అధికారులంతా కళ్లప్పగించి చూస్తున్నారే తప్ప బాగు చేస్తున్న పాపానపోలేదని జనం దుమ్మెత్తిపోస్తున్నారు. **-న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

స్మార్ట్ స్ట్రీట్లకు 500 మంది దరఖాస్తు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : నగరపాలక ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్మార్ట్ స్ట్రీట్లకు మంచి స్పందన లభించింది. ఈనెల 8వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. మొత్తం 500 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అర్హులైన వంద మందిని మాత్రమే ఎంపిక చేసి స్మార్ట్ బజార్లలో వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు.

12 నుంచి రాష్ట్రస్థాయి యోగా పోటీలు

అనంతపురం క్రీడలు: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ యోగా ఛాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 12వ తేదీ నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు ఎం.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మూడురోజుల పాటు పోటీలు పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. పోటీలకు సంబంధించి మంగళవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా జిల్లా ఆతిథ్యం ఇస్తున్న ఈ పోటీల్లో 10 నుంచి 14 ఏళ్లలోపు బాలికలు పాల్గొంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ, శాప్ గుర్తింపు పొందిన పోటీల్లో పాల్గొన్న వారికి పతకాలు, యోగ్యతా పత్రాలు అందజేస్తామన్నారు.

యూట్యూబర్‌పై చర్యలకు డిమాండ్

తపోవనం: అనంతపురంలో నగరంలో ఓ యూట్యూబర్ ఆగడాలు మితిమీరిపోతున్నాయని, పోలీసులు జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని సహకార అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జేఎల్ మురళీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అతనితో పాటు అనేక మంది బాధితులు కూడా మాట్లాడారు. తర్వాత బియ్యం వ్యాపారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేవాలయాల నుంచి సేకరించిన బియ్యాన్ని పీడీఎస్ బియ్యం అంటూ యూట్యూబర్ అడ్డుపడి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వాపోయాడు. యూట్యూబర్ చేస్తున్న అరాచకాల జాబితాను సాక్ష్యాలతో విలేకరుల చూపించారు.

(c) eenadu

సేదదీరు.. సాగర అందాలు ఆస్వాదించు..

వాడరేవు, రామాపురం తీర ప్రాంతాల్లో పర్యాటకులు సేద తీరేందుకు వీలుగా రిలాక్స్ కుర్చీలు ఏర్పాటు చేశారు. అందుకు కొంత రుసుం చెల్లించాలి. ప్రభుత్వ పరంగా వీటిని తీరంలో ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. స్థానికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో సర్కారు మత్స్యకారులకు అవకాశం కల్పించింది. దీంతో కొందరు వాటిని కొనుగోలు చేసి తీరంలో ఏర్పాటు చేయడంతో గంగపుత్రులతో పాటు స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరనుంది. **- న్యూస్‌టుడే, చీరాల అర్బన్**

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' రేపు

గుంటూరులోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ

ఈనాడు - అమరావతి: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో గురువారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

ఈనాడు బాపట్ల

బుధవారం డిసెంబరు 10, 2025

పారిశుద్ధ్యం మెరుగయ్యేలా.. ఆరోగ్యం బాగుండేలా

సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం

న్యూస్‌టుడే, నేతాజీనగర్ (రేపల్లె అర్బన్), చెరుకుపల్లి గ్రామీణ

సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి పనులు కల్పనపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో మరమ్మతులు, తాగునీటి సరఫరా, విద్యుత్తు వంటి సౌకర్యాలు మెరుగు పరిచేలా చర్యలు చేపట్టింది. తాజాగా ఎస్సీ వసతి గృహాల్లో పారిశుద్ధ్య సేవల విధానంలో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించేందుకు అనుమతిస్తూ జీవో జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1051 వసతి గృహాల్లో 1365 మంది నియామకానికి అనుమతి ఇచ్చారు. బీసీ వసతి గృహాల నుంచి జాబితా కావాలని ప్రభుత్వం నివేదిక కోరగా ఆ శాఖ అధికారులు నివేదిక పంపించారు. త్వరలో ఆ జీవో విడుదలయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

❖ జిల్లాలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ ఎస్సీ వసతి గృహాలు 25 ఉన్నాయి. వీటిలో 1753 మంది విద్యార్థులున్నారు. బీసీ వసతి గృహాలు 21 ఉండగా 1033 మంది ఉన్నారు. మరుగుదొడ్లు, స్నానాల గదులను ఇప్పటి వరకు అప్పుడప్పుడు బయట వ్యక్తులతో శుభ్రం చేయిస్తున్నారు. కొత్త విధానంతో పారిశుద్ధ్యం మెరుగుపడనుంది.

ఇదే మొదటిసారి.. వసతి గృహాల ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు జరగలేదు. కుక్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ మాత్రమే ఉన్నారు. ఈ ప్రభావం విద్యార్థుల ఆరోగ్యంపై పడేది. తొలిసారిగా పారిశుద్ధ్య కార్మికుల నియామకానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వసతి గృహంలో వంద మంది విద్యార్థులు ఉంటే ఒకరు, అంతకు మించి ఉంటే ఇద్దరు చొప్పున సిబ్బందిని నియమించనున్నారు. త్వరలో శానిటరీ సిబ్బంది నియామకాలు చేపడతామని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి రాజాదెబోరా చెప్పారు.

కలపను కొల్లగొడుతున్నారు!

అటవీ భూముల్లో అక్రమంగా చెట్లు నరికి రవాణా

న్యూస్‌టుడే, బాపట్ల : అటవీ భూముల్లోని చెట్లకు రక్షణ కరవైంది. సూర్యలంక సమీపం ముత్తాయపాలెం బీట్ పరిధిలోని అటవీ భూముల్లో కొందరు అక్రమార్కులు యంత్రాలతో యూకలిప్టస్ (జామాయిల్) చెట్లు కోయించి కలప తరలించుకుపోతున్నారు. ఓ ట్రాక్టర్‌లో కలప రవాణా చేస్తుండగా మంగళవారం అర్ధరాత్రి స్థానికులు గమనించి అడ్డుకున్నారు. అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పట్టుకున్నారు. అంతకుముందు ఆరు ట్రక్కుల కలప అక్రమంగా తరలినట్లు సమాచారం.



పట్టుబడిన కలప

❖ ముత్తాయపాలెం-ఎ, ముత్తాయపాలెం-బీ బీట్ల పరిధిలో నాలుగు వేల ఎకరాలకు పైగా అటవీ భూములు ఉన్నాయి. జీడిమామిడి చెట్లతో పాటు యూకలిప్టస్ ఇతర వృక్షాలు ఉన్నాయి. సామాజిక అటవీ అభివృద్ధి పథకం, గ్రామ వన సంరక్షణ సమితుల ఆధ్వర్యంలో యూకలిప్టస్, సర్వి చెట్లను అటవీశాఖ పెంచుతోంది. చెట్లు పెద్దవైన తర్వాత ఉన్నతాధికారుల అనుమతితో వేలం నిర్వహించి ఎక్కువ నగదు చెల్లించిన వారికి కలప తీసుకునే అవకాశం కల్పిస్తోంది. కలప విక్రయం ద్వారా వచ్చే ఆదాయం వన సంరక్షణ సమితులు, అటవీశాఖకు వెళ్తోంది.

గుర్తించని సిబ్బంది .. సూర్యలంక సమీపంలోని అడవిలో 53 చెట్లను యంత్రాలతో కోస్తుంటే అటవీశాఖ సిబ్బంది గుర్తించలేకపోయారు. ఆదర్శనగర్, సూర్యలంకలో నిత్యం జనసంచారం ఉంటుంది. అటవీ ప్రాంతంలో ఏం జరుగుతున్నా ఇట్టే తెలిసిపోతుంది. అటవీశాఖ గార్డులు పగలు అటవీ భూముల్లో తిరిగి పరిశీలించాల్సి ఉంది. అయినా సిబ్బంది కళ్లు కప్పి కలప మాఫియా చెట్లు నరికి తరలిస్తుండటంపై పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టుబడిన కలప రూ.లక్షల్లో ఉంటుంది. దీనిపై ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో వినోద్‌కుమార్‌ను సంప్రదించగా అటవీ భూముల్లో అక్రమంగా చెట్లు నరికి ట్రాక్టర్‌లో కలప తరలింపుపై కేసు నమోదు చేశామని, సమగ్ర విచారణ చేస్తున్నామని సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పల్లెలకు రవాణా వెలుగులు!

గుంటూరు ఆర్టీసీ రీజియన్‌లో 40 కొత్త బస్సులకు ప్రతిపాదన

ఈనాడు, అమరావతి

ప్రజావసరాలకు అనుగుణంగా అధికారులు 'పల్లె వెలుగు'లకు ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచడంపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా మరో 40 కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మార్చికల్లా మంజూరయ్యే అవకాశం ఉందని అంచనా. అవి వస్తే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో సేవలు మెరుగుపడనున్నాయి. గుంటూరు ఆర్టీసీ రీజియన్ పరిధిలో మొత్తం 5 డిపోలు ఉన్నాయి. ఇక్కడి నుంచి నిత్యం 1.20 లక్షల మంది ప్రయాణికులు, సరాసరి 1.45 లక్షల కిలోమీటర్ల మేర ప్రయాణిస్తుంటారు. బాపట్ల జిల్లాలో 4 డిపోల పరిధిలో 75 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. గుంటూరు నుంచి తెనాలి, పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, బాపట్ల జిల్లాలోని పర్చూరు మార్గాల్లో వెళ్లే ప్రయాణికుల సంఖ్య అధికం. ఇక్కడ బస్ పాస్ మీద ప్రయాణించే విద్యార్థులు ఎక్కువ. వారికి సరిపడా బస్సులు లేవు.

ఇదీ పరిస్థితి.. ప్రస్తుతం గుంటూరు రీజియన్‌లో మొత్తం 394 బస్సులు ఉన్నాయి. ఇందులో 299 ఆర్టీసీ బస్సులు కాగా.. 95 అద్దెవి. వీటిలో 231 పల్లెవెలుగు సర్వీసులు, 53 ఎక్స్‌ప్రెస్‌లు కాగా మిగతా వాటిలో అల్ట్రా పల్లెవెలుగు, సూపర్ లగ్జరీ తదితరాలున్నాయి.

అంచనాలు అప్పుడే.. గత ఆగస్టు 15న ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు సౌకర్యం పథకం ప్రారంభించింది. అప్పుడే మహిళా ప్రయాణికుల రద్దీ, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరో 40 బస్సులు కావాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందులో ఎక్కువగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులే ఉన్నాయి. మంగళగిరి, గుంటూరు-2 డిపోలకూ మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు కావాలని ప్రతిపాదించారు.

విక్రయానికి పంట.. తరలించేందుకు తంటా

న్యూస్‌టుడే, వేమూరు, అప్పికట్ల (బాపట్ల)

వేమూరు మండలం జంపనికి చెందిన కౌలు రైతు భాస్కరరావు ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాడు. గత నెల 25న యంత్రంతో నూర్పిడి చేసి ధాన్యాన్ని వారం రోజుల పాటు ఆరబెట్టాడు. పంటను ప్రభుత్వం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రంలో అమ్ముకుందామంటే జీపీఎస్ ఉన్న వాహనం అందుబాటులో లేదు. చేసేది లేక ధాన్యాన్ని గోతాలకు నింపి నిల్వ చేశాడు. ఇప్పటికీ జీపీఎస్ ఉన్న వాహనం దొరకలేదు. జిల్లాలో ఇలాంటి సమస్యతో వందల మంది రైతులు అవస్థలు పడుతున్నారు.

వ్యవసాయాధికారుల వివరాల ప్రకారం జిల్లాలో 1.18లక్షల హెక్టార్లలో వరిసాగైంది. 70 శాతంపైగా కౌలు రైతులున్నారు. వీరిలో చాలా మందికి సొంతంగా ట్రాక్టర్లు లేవు. ప్రస్తుతం ధాన్యం తరలించాలంటే రైతు వివరాల నమోదుతో పాటు జీపీఎస్ అమర్చిన ట్రాక్టర్‌తో పాటు, లైసెన్స్‌డ్ డ్రైవర్ వివరాలు అందించాలి. జీపీఎస్ అమర్చడానికి రూ.3,400 కట్టాలి. వాహన యజమానులు అంత మొత్తం ఎలా కడతామని జీపీఎస్ అమర్చుకోవడానికి ముందుకు రావడం లేదు. ఈ నిబంధన రైతులకు ఇబ్బందిగా మారింది. రైతులు లైసెన్స్ ఉన్న డ్రైవర్‌ను వెతుక్కుని ధాన్యం తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు జీపీఎస్‌తో సంబంధం లేకుండా పంట తరలించేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. దీనిపై జిల్లా వ్యవసాయాధికారి శివపార్వతి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, రైతులకు మేలు జరిగేలా చూస్తానన్నారు.

వేమూరు: రహదారి పక్కన ఆరబోసిన ధాన్యం

శ్రీశ్రీ స్ఫూర్తి.. సాహిత్యంలో ఘన కీర్తి

బాపట్ల జిల్లా నగరం గ్రామానికి చెందిన బొర్రా గోవర్ధన్ సాహిత్యరంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. శ్రీశ్రీ స్ఫూర్తితో 15 ఏళ్ల ప్రాయంలో రచనలు ప్రారంభించారు. ఆయన తొలి పుస్తకం గుండెమంట జన సాహితీ ద్వారా ప్రచురితమైంది. రవీంద్రనాథ్ ఠాగూర్ స్ఫూర్తితో స్వగ్రామంలో శాంతినికేతన్ పాఠశాల ప్రారంభించారు. చిన్నారులకు సులువుగా విజ్ఞానం అందించాలన్న సంకల్పంతో బాలసాహిత్యం వైపు అడుగులు వేశారు.



గ్రంథాలయంలో గోవర్ధన్

గణితం, ఖగోళం, భౌగోళిక, సైన్స్, వ్యవసాయం, ప్రముఖుల జీవిత చరిత్రలు, సామాజిక అంశాలపై పదుల సంఖ్యలో పుస్తకాలు రాశారు. మొదటితరం సైన్స్ రచయితగా పేరు తెచ్చుకున్నారు. విద్యతోనే వివేకం అన్న బుద్ధుని మాటలు గోవర్ధన్‌ను బుద్ధిజం బాటలో నడిపాయి. పాళీ భాష నేర్చుకుని బుద్ధిజంపై 45 పుస్తకాలు రాశారు. సొంత రచనలతో పాటు ప్రముఖుల రచనలను సేకరించి తన గ్రంథాలయంలో భద్రపరిచారు. అందులో సుమారు 10 వేలకు పైగా పుస్తకాలున్నాయి. అందుకు ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేశారు. సాహిత్యరంగంలో ఆయన కృషిని గుర్తించి ప్రభుత్వంతో పాటు పలు సాహితీ సంస్థలు పురస్కారాలతో గౌరవించాయి. ఇప్పటి వరకు 115 పుస్తకాలు రచించిన ఆయన 15 పురస్కారాలు అందుకున్నారు. పాళి, సంస్కృతం భాషలు నేర్చుకుని 50కిపైగా పుస్తకాలను తెలుగు భాషలోకి అనువదించినట్లు సాహితీవేత్త బొర్రా గోవర్ధన్ చెప్పారు. **- న్యూస్‌టుడే, నగరం**

పటిష్ఠంగా పురాతన భవనాలు

అద్దంకి పట్టణంలో బ్రిటీష్ కాలం నాటి భవనాలు నేటికీ పటిష్ఠంగా ఉన్నాయి. నేడు నాలుగు దశాబ్దాలు దాటకుండానే భవనాలు సామర్థ్యం కోల్పోతున్నాయి. అద్దంకి పట్టణానికి 1850 నాటికే తాలూకా ఉంది. అనుబంధంగా ఉప ఖజానా కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్, పోలీస్ స్టేషన్ ఒకేసారి నిర్మించారు. 1930లో కొరిశపాడులో ఆసుపత్రి భవనం నిర్మించారు. తాజాగా పోలీస్ స్టేషన్, రెవెన్యూ కార్యాలయాలు ఆధునిక భవనాల్లోకి మారాయి. ఆసుపత్రి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు మాత్రం పాత భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వైద్యశాల భవనంలో మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిపాలనా కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సేవలు యధావిధిగా కొనసాగుతున్నాయి. **- న్యూస్‌టుడే, అద్దంకి**

నాటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

తెలుగు రాష్ట్రాల అన్నపూర్ణ.. రైతన్నల అక్షయపాత్ర

న్యూస్‌టుడే, విజయపురిసౌత్

నాగార్జున సాగర్‌కు శంకుస్థాపన జరిగి నేటికి 70 ఏళ్లు అయింది. దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1955 డిసెంబరు 10న ప్రాజెక్టు పనులకు భూమిపూజ చేశారు. 'ఇక్కడ నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణానికి పునాది రాయి వేయడాన్ని పవిత్ర కార్యంగా భావిస్తున్నా. ఇది నవ భారత మానవతా మందిరానికి పునాది. దేశమంతటా నిర్మించబోయే మరెన్నో ఆధునిక దేవాలయాలకిది సంకేతం' అని నెహ్రూ ప్రకటించారు.

❖ 1956 నుంచి ప్రాజెక్టు పనులు ముమ్మరమయ్యాయి. 1967 ఆగస్టు 4న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కాలువలకు నీరు వదిలి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. 1970 నాటికి డ్యాం పూర్తిస్థాయిలో నిర్మించగా 1974 నాటికి రేడియల్ క్రస్టు గేట్లు అమర్చారు. నాటి నుంచి నేటి వరకూ రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 22 లక్షల ఎకరాలకు నీరందిస్తూ సస్యశ్యామలంగా మార్చింది. వేలాది గ్రామాలు, పరిశ్రమలకు వెలుగులు నింపింది. కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఆంధ్రరాష్ట్ర అన్నపూర్ణగా ప్రఖ్యాతి గాంచింది. సాగర్ డ్యాం నిర్మాణానికి ఖర్చు రూ.132.69 కోట్లు మాత్రమే.

నాగార్జునసాగర్ విశిష్టత.. ❖ రాతి కట్టడాల్లో ప్రపంచంలోనే మొదటి స్థానం ❖ జలాశయ విస్తీర్ణంలో ప్రపంచంలోనే మూడోస్థానం ❖ సాగర్ మొత్తం ఆనకట్ట పొడవు 1.59 కి.మీ. ❖ రాతి కట్టడం మొత్తం పొడవు 4,756 అడుగులు ❖ ఎడమ వైపు మట్టి కట్ట పొడవు 8,400 అడుగులు ❖ కుడి వైపు మట్టి కట్ట పొడవు 2,800 అడుగులు ❖ రేడియల్ క్రస్టుగేట్లు 26 ❖ గరిష్ట నీటి మట్టం 590 అడుగులు ❖ డెడ్‌స్టోరేజీ లెవల్ 490 అడుగులు ❖ సాగర్ వద్ద సముద్రమట్టం 246 అడుగులు ❖ స్పిల్‌వే వరకు డ్యాం ఎత్తు 546 అడుగులు ❖ రిజర్వాయర్ వైశాల్యం 110 చదరపు మైళ్లు.

కళ.. భళా

ఏకపాత్రాభినయం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం రెండో రోజు విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆలోచింపజేసే నాటికలు, ఏకపాత్రాభినాయలతో కదం తొక్కారు. స్పాట్ పెయింటింగ్‌లు, క్విజ్, సంగీత పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గుంటూరు జేకేసీ కళాశాల విద్యార్థుల నేటి భారతం, ప్రస్థానం, ఆసక్తిని రేకెత్తించింది. విజ్ఞాన్ విద్యార్థులు గాంధారి, ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల బలహీనత నాటికలు అలరించాయి. సైన్స్ విద్యార్థులు విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిపై నాటిక ప్రదర్శించారు. ఏఎన్‌యూ ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులు బ్రహ్మ చేసిన మట్టిమనుషులు స్కిట్ ఆకట్టుకుంది. -న్యూస్‌టుడే, ఏఎన్‌యూ

నాటికలో ఓ సన్నివేశం

బాలోత్సవ్ సందడి

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ నెల 11 వరకు నిర్వహించే అమరావతి బాలోత్సవం- పిల్లల పండగ మంగళవారం ప్రారంభమైంది. దీనికి వివిధ ప్రాంతాల నుంచి రావడంతో పీబీ సిద్ధార్థ కళాశాల మైదానం విద్యార్థులతో కిటకిటలాడింది. వేదికలపై శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలు చేసి హోరెత్తించారు. వ్యాసరచన, వక్తృత్వం, కథారచన, కార్టూనిస్ట్, అంతర్జాలంలో అన్వేషణ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. లఘు నాటికల్లో తమ నటనతో ఆహూతులను కదలనివ్వకుండా చేశారు. మట్టితో వివిధ కళాకృతులను అద్భుతంగా మలిచారు. విచిత్ర వేషధారణలో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. దేశభక్తి గీతాలు ఆలపించారు. పోటీల్లో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శనలు చేసి ఆహూతులను, తోటి విద్యార్థులు, న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, విజయవాడ**

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

వేడుక తిలకిస్తున్న బాలలు

భద్రతకు భరోసా.. సంక్షేమానికి ఆసరా

ఈ-శ్రమ్‌లో నమోదుకు కార్మిక శాఖ ప్రత్యేక డ్రైవ్

న్యూస్‌టుడే, బాపట్ల, నిజాంపట్నం

వివరాలు నమోదు చేయించుకుంటున్న కార్మికులు

అసంఘటిత రంగ కార్మికులకు జీవన భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన కార్మికులకు వివిధ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించనున్నాయి. నమోదుతో ప్రయోజనాలను గుర్తిస్తున్న కార్మికులు తమ వివరాల్ని పోర్టల్లో నమోదు చేయించుకునేందుకు ముందుకు వస్తున్నారు.

ఈ-శ్రమ్‌లో నమోదైన కార్మికుడికి రూ.2 లక్షల ఉచిత బీమా సౌకర్యం ఉంది. దేశంలో ఎక్కడైనా రేషన్ సరకులు తీసుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రమాదాల బారినపడి అంగవైకల్యం పొందితే వైకల్య శాతానికి అనుగుణంగా ఆర్థిక సాయం మంజూరు చేస్తారు. విపత్కర పరిస్థితుల్లో అండగా నిలుస్తారు.

❖ భవన నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు, ఆశా కార్యకర్తలు, ఇళ్లలో పనిచేసే కార్మికులు, మత్స్యకారులు, చేతి వృత్తుల వారు, ఉపాధి శ్రామికులు, వ్యవసాయ కూలీలు, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు, వస్త్ర దుకాణాలు, కిరాణా, చిల్లర దుకాణాలు, హోటళ్లు, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులందరూ నమోదు చేయించుకోవాలి.

ఈ-శ్రమ్ నమోదు ఇలా..

జిల్లా	కార్మికులు
పల్నాడు	1,27,820
బాపట్ల	1,87,221

ఎక్కడంటే.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఉచితంగా కార్మికులే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కార్మిక శాఖ కార్యాలయాలు, మీ-సేవ కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. ❖ ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదై ప్రభుత్వ ప్రయోజనాలన్నింటిని కార్మికులు అందుకోవాలని కార్మిక శాఖ డీసీ గాయత్రిదేవి కోరారు. ఏమైనా సందేహాలు, ఇతర సమస్యలేమైనా ఉంటే 9492555157 చరవాణి నంబరులో సంప్రదించాలని సూచించారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

సాస్కీ పథకం కింద జిల్లాకు రూ.82.27 కోట్లు మంజూరు

న్యూస్‌టుడే, కేబీపాలెం (బాపట్ల), కూచినపూడి (నిజాంపట్నం)

జిల్లాలో గ్రామీణ రహదారుల దశ మారనుంది. అత్యంత అధ్వానంగా ఉన్న రోడ్లకు మోక్షం లభించింది. సాస్కీ పథకంలో భాగంగా జిల్లాలో 150 కి.మీ.పొడవున 52 రహదారుల అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.82.27 కోట్లు మంజూరయ్యాయి. త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

వైకాపా ఐదేళ్ల పాలనలో పల్లె రహదారులు ఘోరంగా మారాయి. రోడ్లు దెబ్బతిని గుంతలు పడినా కనీస మరమ్మతులు లేవు. రోడ్డు ప్రమాదాలు పెరిగి మరణాలు సంభవించి మృత్యుమార్గాలుగా తయారయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశల వారీగా రహదారులను అభివృద్ధి చేస్తోంది. గతేడాది తొలుత ఆర్‌అండ్‌బీ రోడ్లకు మరమ్మతులు చేశారు. గోతులు పూడ్చి కొత్తగా తారు వేశారు. ఈ సారి పల్లె మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రం నుంచి తొలిసారిగా సాస్కీ నిధులు సాధించారు.

❖ ఆర్‌అండ్‌బీ రహదారుల నుంచి గ్రామాలను అనుసంధానం చేసే జడ్పీ రోడ్లు, ఎన్‌హెచ్ మార్గాల నుంచి పల్లెలను కలిపే పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్టీసీ బస్సులు తిరిగే మార్గాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు అధిక నిధులు కేటాయించారు. అద్దంకి నియోజకవర్గంలో 8, బాపట్ల నియోజకవర్గంలో 10, చీరాల నియోజకవర్గంలో 8, పర్చూరు నియోజకవర్గంలో 7, రేపల్లె నియోజకవర్గంలో 11,వేమూరు నియోజకవర్గంలో 8 రహదారులను నిర్మించటానికి ప్రతిపాదనలు రూపొందించి ఆమోదం తెలిపారు.

❖ రేపల్లె నుంచి మోళ్లగుంట వెళ్లే రోడ్డు గుంతలు పడి ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచాయి. ఈ రోడ్డు నిర్మాణంతో తిరిగి బస్సులు గ్రామానికి రానున్నాయి. కొరిశపాడు మండలం దైవాలరావూరు నుంచి పమిడిపాడు వెళ్లే రహదారి నిర్మాణానికి మోక్షం లభించింది. ఈ గ్రామాల నుంచి నాగులుప్పలపాడు మండలానికి రోజూ వెళ్లి వచ్చే వారికి సౌకర్యంగా ఉంటుంది. బాపట్ల మండలంలో ఎన్‌హెచ్ 216ఏ నుంచి కేబీపాలెం రోడ్డు అధ్వానంగా ఉండగా నిధులు కేటాయించటంతో కొత్తగా తారు వేస్తే జీబీసీ రోడ్డుకు వెళ్లే వాహనదారులకు మేలు కలగనుంది.

అధ్వానంగా నరసాయపాలెం రోడ్డు

భవనం ఒకటి.. శాఖలు మూడు

పిట్టలవానిపాలెం పంచాయతీ కార్యాలయ భవనంలో పంచాయతీ, సచివాలయం, రెవెన్యూ శాఖల అధికారులు విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ భవనం పనులు 80 శాతం వరకు పూర్తయ్యాయి. గుత్తేదారుడికి బిల్లులు కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. సుమారు నాలుగేళ్ల నుంచి మూడు శాఖల అధికారులు ఈ ఇరుకు భవనంలోనే విధులు నిర్వహిస్తుండటంతో పనులపై వచ్చే గ్రామస్థులకు నిలబడటానికి కూడా చోటు లేని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ఎంపీడీవో శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిని అధికారులకు తెలియజేశామని తెలిపారు. **- న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారిగా సింగ్ శ్రీనివాస్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిల్లా నూతన పాఠశాల విద్యాశాఖాధికారిగా సింగ్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం శ్రీనివాస్ మంగళగిరి సమీపంలోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ఐటీ విభాగంలో ఏడీగా పని చేస్తున్నారు. రెండ్రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

ధాన్యం కొనుగోలు చేసిన సిబ్బందికి అవార్డులు

బాపట్ల, కర్లపాలెం: రైతుల నుంచి అధికంగా ధాన్యం కొనుగోలు చేసిన ఆర్ఎస్‌కే సిబ్బంది, డీటీ, తహసీల్దారుకు గణతంత్ర దినోత్సవంలో అవార్డులు అందజేసి ప్రత్యేక సన్మానం చేస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాలు శాఖ, సంస్థ అధికారులతో కలెక్టరేట్లో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. రైతులు ధాన్యాన్ని ఆర్ఎస్‌కేలలో విక్రయించుకునేలా చైతన్యపరచాలన్నారు. ఆర్ఎస్‌కేల ద్వారా 4,329 మంది రైతుల నుంచి ఇప్పటి వరకు రూ.56 కోట్ల విలువైన 23,520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. రైతుల కోసం ఆర్ఎస్‌కేల్లో 10.63 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. డీఎస్‌వో జమీర్‌బాషా, డీఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు. కర్లపాలెంతో పాటు సమ్మెటవారిపాలెం, ఏట్రవారిపాలెం గ్రామాల్లో కలెక్టర్ వినోద్‌కుమార్ మంగళవారం పర్యటించారు. కూరగాయలు, చేపల మార్కెట్‌ను పరిశీలించి చిరు వ్యాపారులతో మాట్లాడారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

(c) eenadu

అనాథ పిల్లలకు మెరుగైన వైద్యం

ఎన్టీఆర్ హెల్త్ కార్డు అందజేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ హెల్త్‌కార్డుల ద్వారా అనాథ పిల్లలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు గృహాల్లోని అనాథ శిశువులకు ఎన్టీఆర్ హెల్త్‌కార్డులను కలెక్టర్ మంగళవారం అందజేశారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, పీడీ రాధామాధవి, డీపీసీయూవో పురుషోత్తం, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త ప్రవీణ్ పాల్గొన్నారు.

జిల్లాకు అదనంగా 341 మరుగుదొడ్లు

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను అధికారులు పెంచాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తి, నీటి పన్నులు బకాయిలు లేకుండా వసూలు చేయాలన్నారు. వాణిజ్య, ఇతర అవసరాలకు అద్దెకిచ్చిన భవనాల అద్దెలను సక్రమంగా వసూలు చేయాలన్నారు. ఆదర్శ గ్రామ యోజన కింద మంజూరైన రూ.80 లక్షల నిధులు జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. నీటి ట్యాంకులను శుభ్రం చేసి రోజూ తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని స్పష్టం చేశారు. కొల్లూరులో నీటి సరఫరా బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై డిప్యూటీ ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. జిల్లాలో సామాజిక మరుగుదొడ్లు 406 నిర్మించాల్సి ఉండగా కేవలం 97 మాత్రమే పూర్తి చేయటంపై ఆరా తీశారు. జిల్లాకు అదనంగా 341 సామాజిక మరుగుదొడ్లు మంజూరైనట్లు తెలిపారు. వాటిని సత్వరమే నిర్మించాలన్నారు. డీపీవో ప్రభాకరరావు, సర్వే శాఖ ఏడీ అల్తాఫ్, డ్వామా పీడీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తే విజేతలుగా..

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ప్రతిభ గుర్తించి ఏ రంగాల్లో ఆసక్తి ఉన్నారో గమనించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో విజేతలుగా నిలుస్తారని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. విద్యా రంగంపై అధికారులతో కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతి డిగ్రీ కళాశాలల ఎన్‌సీసీ తప్పనిసరిగా ఉండాలన్నారు. డీఈవో పురుషోత్తం, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమాధికారులు రాజాదిబోరా, అబ్బులు, శివలీల తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్‌ల నిర్మాణం

ప్రమాదాల నివారణే లక్ష్యం

రాజుపాలెం, డేగరమూడి, జొన్నతాళి (మార్టూరు), న్యూస్‌టుడే

చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై మార్టూరు మండలం రాజుపాలెం-డేగరమూడి, జొన్నతాళి కూడళ్లలో అండర్‌పాస్‌లు, సర్వీసు రోడ్డు నిర్మాణంతో పాటు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ కూడళ్ల వద్ద ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా అధికారులు రూ.83.55 కోట్లు మంజూరు చేశారు. టెండర్ దశ పూర్తి కావడంతో గుత్తేదారు ఇరు ప్రాంతాల్లో క్రాస్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌ల నిర్మాణాలు చేపట్టారు. గ్రానైట్ పరిశ్రమకు ప్రసిద్ధిగాంచిన మార్టూరు పట్టణానికి దక్షిణం, ఉత్తరం వైపు వీటిని నిర్మిస్తున్నారు. ఈ కూడళ్ల వద్ద అండర్‌పాస్‌లు లేక హైవేను అధిగమించే క్రమంలో తరచూ పలువురు ప్రమాదాల బారినపడి మృత్యువాతకు గురవుతుండగా క్షతగాత్రుల సంఖ్య ఎక్కువే. ఇవి పూర్తయితే ప్రమాదాలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జొన్నతాళి కూడలిలో అండర్‌పాస్‌కు అనుసంధానంగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు

సర్వీసు రోడ్డు, మరో రెండు వంతెనలు

రాజుపాలెం-డేగరమూడి కూడలికి సమీపంలో హైవే వెంట భారీ వాహనాలు నిలిపేందుకు పెద్ద విస్తీర్ణంలో ట్రక్కు పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లో ఆరు వరుసల రోడ్డును 10 వరుసలుగా విస్తరిస్తూ రోడ్డుకు తూర్పు, పడమర భాగాల్లో సర్వీసు రోడ్లను నూతనంగా నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగా అక్కడ ఉన్న వరద కాలువపై సర్వీస్ రోడ్డు నిర్మాణం తుది దశకు చేరింది. ఇరువైపులా ఉన్న రెండు వంతెనల శ్లాబు పూర్తయింది. సమాంతరంగా బీటీ రోడ్డు విస్తరణ పనులు సాగుతున్నాయి.

5.5, 4.5 మీటర్ల ఎత్తులో..

మార్టూరు పట్టణానికి ఉత్తర భాగాన ఉన్న డేగరమూడి-రాజుపాలెం కూడలి వద్ద హైవే అధికారులు భారీ వాహనాలు వెళ్లే అవకాశం కల్పిస్తూ అండర్‌పాస్ ఎత్తును 5.5 మీటర్లుగా నిర్ణయించారు. పర్చూరు-బల్లికురవ ర.భ రహదారి ఇక్కడే హైవేని దాటాల్సి ఉంది. అందుకోసం వాహనదారులు పడుతున్న ఇబ్బందులు, ప్రాణనష్టాన్ని గుర్తించిన అధికారులు బస్సు, లారీలు తిరిగేలా నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఫిల్లర్ల దశ పనులు సాగుతున్నాయి. జొన్నతాళి కూడలిలో వివిధ గ్రామాల ప్రజలు, వాహనాలు ఎక్స్‌ప్రెస్ హైవే ఆవలి వైపునకు చేరుకోవాలంటే ఇసుకదర్శి లేదా మార్టూరు వెళ్లాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 4.5 మీటర్ల ఎత్తున అండర్‌పాస్ నిర్మిస్తున్నారు. ఇది శ్లాబు పనులు పూర్తిచేసుకుంది. వీటిని అనుసంధానిస్తూ నిర్మించే రోడ్డు పనులు ఊపందుకున్నాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే ఒంగోలు-గుంటూరు మధ్య హైవేపై ట్రాఫిక్ సమస్య తొలగనుంది.

ఎన్నికైన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న గరటయ్య, సీతారామిరెడ్డి తదితరులు

ఖోఖో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రసాద్

జె.పంగులూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షుడిగా ఎంవీఎస్ఎస్ ప్రసాద్, కార్యదర్శిగా కంచేటి హనుమంతరావు, కోశాధికారిగా సాధు శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు మేకల సీతారామిరెడ్డి తెలిపారు. వీరు 2029 వరకు బాధ్యతలు నిర్వహిస్తారని చెప్పారు. రాష్ట్ర ఖోఖో సంఘం ఎన్నిక ఈ నెల 7న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరులో సంఘం రాష్ట్ర ఛైర్మన్ బాచిన చెంచు గరటయ్య అధ్యక్షతన జరిగినట్లు వెల్లడించారు. ఎన్నికల అధికారి సుంకర శ్రీనివాస్, పరిశీలకులు నూతి కృష్ణమూర్తి, సుగుణరావు, ఏలూరు డీఎస్‌డీవో అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

బాపట్ల టౌన్: జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఏపీ ఎస్ఏసీఎస్ జాయింట్ డైరెక్టర్ టి.మంజుల అన్నారు. పట్టణంలోని స్థానిక ఏరియా వైద్యశాలలో మంగళవారం నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిర్ధారించిన ప్రతి ఎయిడ్స్ కేసును ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. తద్వారా వారికి త్వరితగతిన వైద్యం అందించవచ్చన్నారు. అర్హత ఉన్న అందరికీ హెచ్ఐవీ పింఛనుకు నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ విజయమ్మ, లెప్రసీ ఎయిడ్స్ టీబీ అధికారి సోములు నాయక్, వైద్యశాల సూపరింటెండెంట్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాల ప్రగతికి నిధులు కేటాయించాలని వినతి

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల పార్లమెంట్ పరిధిలో క్రీడా మైదానాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర యువజన, క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయను ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కోరారు. కొత్త దిల్లీలో మంత్రిని ఎంపీ కలిసి బాపట్ల నెహ్రూ యువ కేంద్రానికి మానవ వనరులు, లాజిస్టికల్ మద్దతు అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేసి యువ వాలంటీర్ల సంఖ్యను పెంచాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో యువ నాయకత్వం, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

ఆర్.ఓ.సి.నెం:87/2022/ఎ1. పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి.
తేది: 09-12-2025.

బహిరంగ వేలము నోటీసు

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించిన బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది:17-12-2025 బుధవారం ఉదయం గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	షాపు నెం.	ప్రారంభ ధరావత్తు (రూ.)	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ
1	డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	27	10,000/-	1,00,000/-
2	సూర్యదేవర లక్ష్మీనారాయణ మున్సిపల్ మినీ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ (రావి చెట్టు దగ్గర)	3	10,000/-	1,00,000/-
3	శ్రీ మాధవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	4	10,000/-	1,00,000/-
4	శ్రీ మాధవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	5	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధృవ పత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు, తెనాలి పురపాలక సంఘము

మాట్లాడుతున్న సంస్థాగత నిర్మాణ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్

ఉపాధిపై దృష్టి సారించాలి

పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉపాధి కల్పనపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సంస్థాగత నిర్మాణ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.రవికుమార్ చెప్పారు. మంగళవారం స్థానిక మండల వెలుగు కార్యాలయంలో జాతీయ గ్రామీణ జీవనోపాధుల పథకం కింద గ్రామ సంఘాల పాలకమండలి(ఈసీ) సభ్యులకు నాలుగు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. పర్చూరు మోడల్ మండలంగా ఎంపికైందన్నారు. ఈసీ సభ్యులకు గ్రామాల్లో విద్య, వైద్యం, పరిశుభ్రత, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి శిక్షణ, జీవనోపాధులను ఎంపిక చేసే అంశాలపై అవగాహన కల్పించారు. ఏపీఎం కె.రామకృష్ణ, డీఎంజీ శ్రీనివాసరావు, సీసీలు విజయకుమార్, శ్రీనివాసమూర్తి, అకౌంటెంట్ బి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు క్రీడలను ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సూచించారు. ఏఎన్‌యూలో నిర్వహిస్తున్న అంతర కళాశాలల బాస్కెట్‌బాల్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రథమ, ఆర్వీఆర్ అండ్ జేసీ కళాశాల రెండో స్థానం, ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ఏఎన్‌యూ కృషి చేస్తోందని తెలిపారు. విజయం సాధించినపుడు పొంగిపోవడం, ఓడితే కుంగిపోవడం ఆటలకు వర్తించదని చెప్పారు. గెలుపోటములు సహజమని....వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. ఈ నెల 24 నుంచి 28 వరకు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ విశ్వవిద్యాలయాల పోటీలో పాల్గొనే ఏఎన్‌యూ జట్టును ప్రకటించారు. మొత్తం 12 మందిని ఎంపిక చేసినట్లు ఆర్గనైజర్ వినోద్ వెల్లడించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి కళాశాల జట్టుకు బహుమతి అందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్

ఉత్పత్తి రంగాలకు అధిక రుణాలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో ఉత్పత్తి రంగాలకు బ్యాంకర్లు అధిక ప్రాధాన్యం ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదిగేలా స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనను ప్రోత్సహించాలన్నారు. ఎంఎస్ఎంఈలకు పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు 2025-2026లో రూ.13,792.66 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యంగా కాగా ఇప్పటి వరకు రూ.8,315 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రాధాన్యం లేని రంగాలకు లక్ష్యానికి మించి 113.62 శాతం మేర రుణాలిచ్చినట్లు చెప్పారు. అన్ని రంగాలకు కలిపి రూ.15,820 కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 10,618 కోట్లు ఇచ్చినట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి రూ.12,080 కోట్లకు గాను రూ.7,416 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 32,479 పొదుపు సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. 10,957 సంఘాలకు రుణాలు మంజూరు చేయాల్సి ఉండగా కేవలం 3,979 సంఘాలకు రూ.604.02 కోట్ల రుణాలు మాత్రమే ఇవ్వటంపై ఆరా తీశారు. కౌలు రైతులకు రూ.వంద కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా కేవలం రూ.13.12 కోట్లు మాత్రమే విడుదల చేయటంపై బ్యాంకర్లను ప్రశ్నించారు. ఆర్బీఐ ఎల్డీవో అభిషేక్, ఎల్డీఎం శివకృష్ణ, నాబార్డు డీడీఎం రవికుమార్, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ మాధురి పాల్గొన్నారు.

సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి

బాపట్ల,న్యూస్‌టుడే: నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలు నిర్దేశిత రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెబ్‌ల్యాండ్‌లో తప్పులు, పొరపాట్లు సవరించేందుకు, ఐసీఆర్ఎస్ పోర్టల్‌లో పేర్లు తొలగించేందుకు, రెవెన్యూ రికార్డుల్లో భూస్వరూపాన్ని మార్పు చేయటానికి, భూమి సబ్ డివిజన్ కోసం నేరుగా సచివాలయానికి వెళ్లి రూ.50 నుంచి రూ.150 చెల్లిస్తే సరిపోతుందన్నారు. దరఖాస్తులు నేరుగా కలెక్టరేట్‌కు వస్తాయన్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగడం, ఇతరులను ఆశ్రయించరాదని పేర్కొన్నారు.

సకాలంలో విద్యుత్తు సేవలు.. లేకుంటే పరిహారం

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : విద్యుత్తు వినియోగదారులకు సకాలంలో సేవలు అందేలా చూసేందుకు ఒక్కో పనికి ఒక్కో గడువు విధించారు. ఈలోగా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలి. ఈ మేరకు పిట్టలవానిపాలెం విద్యుత్తు ఉపకేంద్రంలో పౌర సేవల సమయపాలన పట్టిక ఏర్పాటు చేశారు. అందులోని గడువు ప్రకారం సేవలు అందించాల్సి ఉంది. లేకుంటే సదరు వినియోగదారుడికి పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. సేవలను బట్టి రోజుకు రూ.100 నుంచి రూ.500 వరకు పరిహారం పొందొచ్చు.

విద్యుత్తు ఉప కేంద్రం

ఏ సేవకు ఎన్ని రోజుల్లో పరిష్కారం

సేవలు	రోజులు
కొత్త కనెక్షన్	3
కాలిపోయిన మీటరు మార్పిడి	7
వినియోగదారుడి కారణంగా మీటరు కాలిపోతే	7
విద్యుత్తు సరఫరా (ఎల్‌టీ)	7
11 కేవీ నుంచి సరఫరా	15
33 కేవీ నుంచి	30
అదనపు హెచ్‌టీసీ	45
యాజమాన్యం హక్కు బదిలీ	7
కేటగిరీ మార్పు	7
ఎల్‌టీ 1 ఫేజ్ నుంచి 3 ఫేజ్	30
ఎల్‌టీ నుంచి హెచ్‌టీకి	60

సేవలు	గడువు (గంటల్లో) పట్టణాల్లో	గ్రామాల్లో
సాధారణ ఫ్యూజ్ ఆఫ్ కాల్స్	4	12
ఓవర్ హెడ్ లైన్ బ్రేక్ డౌన్	6	24
ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యం	24	48
మీటరు ఫిర్యాదులు (రోజులు)	7	15

జిల్లెళ్లమూడిలో జాతీయ యోగాసన పోటీలు

డిసెంబరు 27 నుంచి 29 వరకు నిర్వహణ

పోటీల వేదిక పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, యోగా సంఘం ప్రతినిధులు

బాపట్ల.. న్యూస్‌టుడే: జిల్లెళ్లమూడి అమ్మ ఆలయ ప్రాంగణంలో ఈ నెల 27 నుంచి 29 వరకు జాతీయ యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక యోగా సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన మంగళవారం పర్యటించి పోటీల వేదిక, చేయాల్సిన ఏర్పాట్లు పరిశీలించారు. తొలుత అమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు తరలివస్తారన్నారు. వారికి మెరుగైన వసతి, బస, భోజన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మంత్రుల చేతుల మీదగా పోటీలు ప్రారంభిస్తామన్నారు. ఆంధ్ర యోగా సంఘం అధ్యక్షుడు కళ్లం హరినాథరెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, వైద్యులు సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

గుంటూరు JKC కాలేజి రోడ్డు, ఓరియన్‌హోటల్ ప్రక్కన "సరయు అపార్ట్‌మెంట్" 2వ ఫ్లోర్-1050SFT W/F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 95811 37952.

మాచర్ల, శ్రీశైలం రోడ్, అఖిల టవర్స్ 3ఫ్లోర్‌లో 1250 చ.అ.ల ఫ్లాట్ SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వు ధర : 25లక్షలు 99663 93649.

PLOT FOR SALE

CHUTTUGUNTA

గుంటూరు, చిలకలూరిపేట రోడ్డు, మిర్చియార్డ్, వినాయక స్వామి గుడి వెనుక, 200 చ"గ" సౌత్- నార్త్ ఫేస్ స్థలం అమ్మకం. 85550 55155.

GENERAL

ప్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆ 9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Panini Granites Pvt. Ltd., Guntur - Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts, 2. Marketing & Blocks Marking, 3. Quality Supervisor. Eligibility: Any Graduate, 0-3 years experience. Salary: Rs.15,000 - Rs.25,000. Send CV to: contact@paninigranites.com, Contact: 8008511287

experienced billing and insurance clerks for hospital in Guntur . Fwd ur resume whats up 62815 06491.

Wanted Nursery, Telugu (II-VII) Class) and Biology (X Class) Teacher. Contact immediately. Guntur. Ph : 99123 77669.

గుంటూరు, లక్ష్మీపురం నందు క్రొత్తగా ప్రారంభించిన బోటిక్ నందు పనిచేయుటకు Sitching వర్క్ వచ్చిన లేడీస్ కావలెను. 80192 08772.

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయింపుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను . 77310 66066

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ని, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.

SHO కు MLT, DMLT,BSc - MLT, ANM, GNM లు కావలెను. జీతం 8-10 వేలు. సంప్ర: SHO, 2/1 బ్రాడీపేట, గుంటూరు. ✆: 98483 91212.

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

అనుభవము వున్న సేల్స్ మెన్, హెల్పర్ కావలెను JK జ్యువెలర్స్ ,4/2 బ్రాడీపేట, గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత . 97035 36692.

గుంటూరులోగల కాలేజి నందు పనిచేయుటకు 35సంవత్సరాల పైబడిన లేడి వార్డెన్ మరియు వంట చేయుటకు హెల్పర్లు కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 81224 61164.

గుంటూరులోని పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంపు బాయ్స్ & స్టాఫ్ కావలెను. Gntలోకల్ వారికి ప్రాధాన్యత ✆ 99495 24208.

మంగళగిరిలో కొత్తగా ప్రారంభించిన భారత పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. ఫోన్ : 98495 82369.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDలు (10) కావలెను. 99920 82456.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758 / 63012 23697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలో చీలు రోడ్డు కూడలిలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. ఉసిరికాయల శివరామకృష్ణ(20) తండ్రి శ్రీనివాసరావుతో కలిసి చీలు రోడ్డు కూడలిలో అల్పాహార దుకాణం నడుపుతున్నాడు. పాత బస్టాండ్ నుంచి కర్లపాలెం రోడ్డుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అతడిని చీలు రోడ్డు కూడలిలో చీరాల నుంచి పొన్నూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. లారీ వెనక చక్రాలు యువకుడి మీదుగా వెళ్లటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక వస్తున్న లారీని గమనించకుండా కూడలి వద్ద యువకుడు వాహనంతో క్రాస్ చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. మృతదేహాన్ని ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొడుతుండగా సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యం

సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు

బాపట్ల, న్యూస్‌టుడే: భాజపా అందిస్తున్న సుపరిపాలనతో కోట్ల మంది ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు వచ్చాయని భాజపా జాతీయ ఐటీ విభాగ కన్వీనర్ ఇస్కా సునీల్ అన్నారు. భాజపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 11 నుంచి 25 వరకు అటల్-మోదీ సుపరిపాలన యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈనెల 16న యాత్ర జరుగుతుందన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు కొండముది బంగారుబాబు మాట్లాడుతూ అటల్ బిహారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పడమర బాపట్ల సమీపంలో ఎన్‌హెచ్ 216 ఏ బైపాస్ రోడ్డు కూడలిలో వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. యాత్ర గోడపత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, 152, 163 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఆర్టీసీ కండక్టర్‌కు అస్వస్థత

పుట్టావారిపాలెం (సంతమాగులూరు): ఆర్టీసీ బస్సులో విధుల్లో ఉన్న కండక్టర్ అస్వస్థతకు గురైన ఘటన పుట్టావారిపాలెం కూడలి వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వినుకొండ డిపోకు చెందిన ఏపీ 39డబ్ల్యూబీ 2919 ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు రాత్రి 8 గంటల సమయంలో వినుకొండ నుంచి ప్రయాణికులతో విజయవాడకు బయలుదేరింది. అందులో విధుల్లో ఉన్న కండక్టర్ యోహాన్ పుట్టావారిపాలెం కూడలి సమీపంలోకి రాగానే టికెట్లు కొడుతూ హఠాత్తుగా బస్సులో కింద పడిపోయారు. నోటి నుంచి నురగ, రక్తం రావడంతో ప్రయాణికులు ఆందోళన పడ్డారు. వారు ఆయనకు సపర్యలు చేసిన అనంతరం కొద్దిసేపటికి తేరుకున్నారు. అనంతరం 108 వాహనంలో నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నెల రోజులుగా జ్వరంతో బాధపడుతూ సెలవులో ఉన్న ఆయన నిబంధనల ప్రకారం తిరిగి మంగళవారం విధుల్లో చేరారు. కాగా, ఆ బస్సులోని ప్రయాణికులను కొందరిని వెనుక వస్తున్న అదే డిపోనకు చెందిన బస్సులో విజయవాడకు పంపించారు. మిగిలిన ప్రయాణికులు బస్సుల రాక కోసం కూడలిలో పడిగాపులు కాసిన తరువాత వెళ్లారు.

కండక్టర్ యోహాన్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

సీఎం సహాయనిధి మంజూరు పత్రం అందజేత

కొల్లూరు: ఇటీవల ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకున్న మొసలిపాడుకు చెందిన బోరుగడ్డ ఎస్తేరు రాణి కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం ఆమెకు మంజూరైన రూ.2,50,000 మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మంగళవారం లబ్ధిదారురాలి కుటుంబ సభ్యునికి అందజేశారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని బాపట్ల జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఝాన్సీ విమర్శించారు. రేపల్లె సీడీపీవో సుచిత్రకు మంగళవారం ఈ నెల 12న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొంటున్నామని వినతి పత్రం అందజేశారు.

బాపట్ల

• బాపట్ల • రేపల్లె • వేమూరు

కార్యకర్తలకు అండగా తెదేపా

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని నేత అనగాని శివప్రసాద్ అన్నారు. నగరం మండలం ఈదుపల్లికి చెందిన పాలెం పియా జీవిత ప్రమాదవశాత్తు మరణించారు. పార్టీ బీమా కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కు మృతురాలి భర్త నాగేశ్వరరావుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాసంలో మంగళవారం అందజేశారు.

బీమా చెక్కు అందజేస్తున్న అనగాని శివప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? చందోలు పంచాయతీ పరిధిలోని మదీనా వీధి ప్రాథమిక పాఠశాల ముందు కాలువలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - **కరీముల్లా, చందోలు**

✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - **సుజాత, గ్రామ కార్యదర్శి, చందోలు** –న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

? ప్రధాన రహదారి వెంబడి మల్లేశ్వర స్వామి ఆలయం వెనుక ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **శ్రీనివాసరావు, భట్టిప్రోలు**

✔ పంచాయతీ సిబ్బందితో మాట్లాడి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు.** –న్యూస్‌టుడే, భట్టిప్రోలు

మంచినీటి పంపునకు మరమ్మతులు

స్పందనకు వందనం

కొల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక గాంధీ నగర్‌లోని బొద్దులూరుపాడు రోడ్డులో పంచాయతీ వారు ఏర్పాటు చేసిన మంచినీటి పంపు కొద్ది రోజులుగా పని చేయక పోవడంతో స్థానికులకు నీటి కష్టాలు ఎదురయ్యాయి. సమస్యపై ఈనెల 8న ఈనాడు పత్రికలో మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి శంకర్రావు సిబ్బందితో పంపునకు మరమ్మతులు చేయించారు.

రబీ సాగులో విత్తన ఎంపికే ముఖ్యం

ఆరుంబాక (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: రబీ సాగులో ఆశించిన దిగుబడులు పొందాలంటే అన్నదాతలు సరైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని ఏడీఏ ఎ.లక్ష్మి సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కావూరు, ఆరుంబాక గ్రామాల్లో ఆమె పర్యటించారు. రైతులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. అపరాల సాగులో మినుము ఎల్‌బీజీ-932, 904, 884 రకాలు.. పెసర ఎల్‌జీజీ-460, ఐపీఎం 2-14, ఎల్‌జీజీ-607 రకాలను ఎంచుకోవాలని కోరారు. మినుము మాగాణి నేలల్లో ఎకరాకు 16 నుంచి 18 కిలోలు, పెసర ఎకరాకు 12 నుంచి 15 కిలోల చొప్పున విత్తన విత్తుకోవాలని సూచించారు. కిలో విత్తనానికి 2.5 గ్రాముల మాంకోజెబ్, కార్బెండిజిమ్ వంటి తెగుళ్ల మందులో ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ మందు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. దీని వల్ల విత్తిన 20రోజుల వరకు తెగుళ్లు, రసం పీల్చే పురుగుల బారి నుంచి పంటను రక్షించుకోవచ్చన్నారు. ఏవో ఫరూక్, కావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ మండవ తాతాజీ, ఏఈవోలు పాల్గొన్నారు.

కన్నేసి.. తవ్వేసి

యథేచ్ఛగా ఇసుక.. బుసక తరలింపు

న్యూస్‌టుడే, బాపట్ల, వేమూరు

తీర ప్రాంత నియోజకవర్గాల్లో ఇసుక.. బుసక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు నేతలు అసైన్డ్ భూములపై కన్నేసి యంత్రాలతో ఇష్టం వచ్చినట్టు తవ్వేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. వ్యవసాయ భూముల మధ్య భారీ గోతులు ఏర్పడి పర్యావరణ విధ్వంసం జరుగుతోంది. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. అక్రమ తవ్వకాలు అడ్డుకోలేని దుస్థితిలో అధికార యంత్రాంగం ఉంటోంది.

★ కృష్ణా నదిలో గనుల శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఇసుక తవ్వకాలు ఇంకా ప్రారంభం కాలేదు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని నదీ తీరంలో అనధికార తవ్వకాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయి.

★ పడమర బాపట్ల, వెదుళ్లపల్లి, కర్లపాలెం మండలం యాజలి పరిధిలో ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. ట్రాక్టర్లతో పాటు ఎడ్ల బండ్లలో ఇసుక తరలిస్తున్నారు. పంట భూముల మధ్య 15 నుంచి 20 అడుగుల తవ్వడం వల్ల పెద్ద పెద్ద గోతులు పడుతున్నాయి. అయినా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. అక్రమార్కులు స్థానిక రెవెన్యూ సిబ్బందిని తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయటానికి గనుల శాఖకు సిబ్బంది లేరు. ఆర్డీవో గ్లోరియా దృష్టికి తీసుకురాగా తమ పరిధిలో తవ్వకాలు సాగుతుంటే అధికారులను పంపించి విచారణ చేయించి చర్యలు తీసుకుంటామన్నారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోకి వచ్చే ఆక్రమ అధికారులకు సమాచారం ఇచ్చి అడ్డుకోనున్నట్లు తెలిపారు.

పిట్టలవానిపాలెం - చెరుకుపల్లి సరిహద్దులో యంత్రంతో తవ్వకాలు

వర్షాలు తగ్గటంతో భవన నిర్మాణ పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మెరక కోసం బుసకకు డిమాండ్ ఏర్పడింది. ఇదే అవకాశంగా తీసుకుని కొందరు నేతలు అసైన్డ్, చెరువు పోరంబోకు భూముల్లో కన్నేశారు. పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం సమీపంలో యంత్రాలతో బుసక తవ్వకాలు చేస్తున్నారు. చెరుకుపల్లి మండలం రాంబొట్లపాలెం పరిధిలో బాటి బుసక దిబ్బలను తవ్వేసి ట్రాక్టరుకు రూ.రెండు నుంచి రెండున్నర వేలకు విక్రయిస్తున్నారు. కట్టడాల నిర్మాణానికి వినియోగించే ట్రాక్టర్ ట్రక్కు ఇసుకకు రూ.నాలుగు వేలు వసూలు చేస్తున్నారు.

దివ్యాంగుల పింఛను అర్హత పునఃపరిశీలన

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గుళ్లపల్లి, ఆరుబాక, రాంబొట్లపాలెం గ్రామాలకు చెందిన 36 మంది దివ్యాంగుల పింఛను అర్హత పునః పరిశీలన బుధవారం బాపట్లలోని ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ తెలిపారు. సంబంధిత వ్యక్తులకు సచివాలయాల సంక్షేమ కార్యదర్శుల ద్వారా సమాచారం అందించామన్నారు. నోటీసులు అందుకొన్న వారు బాపట్ల ఏరియా ఆసుపత్రికి వెళ్లి తమ అర్హతలను పునఃపరిశీలన చేయించుకోవాలన్నారు.

పంట నూర్చుకెళ్లారని వృద్ధురాలి ఆవేదన

కొల్లూరు, న్యూస్‌టుడే: 'నా పొలంలోని వరి పంటను గుర్తు తెలియని వ్యక్తులు యంత్రంతో నూర్చుకుని పోయారు' అని ఓ వృద్ధురాలు బోరున విలపిస్తున్న సంఘటన చూపరులను కలచి వేసింది. వివరాల్లోకెళ్తే.. దోనేపూడికి చెందిన సూఆక్కి అనసూర్యమ్మ స్వగ్రామంలోని 55 సెంట్ల మాగాణి పొలంలో వరి పంట సాగు చేశారు. ఈ పంటను నూర్పిడి చేసేందుకు మంగళవారం వెళ్లి చూడగా అప్పటికే ఆ పంటను ఎవరో యంత్రంతో నూర్చుకుని ధాన్యం తరలించుకెళ్లినట్లు గమనించింది. తమ వెంటనే తహసీల్దారు వెంకటేశ్వర్లును ఆశ్రయించగా ఆయన తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులను ఆదేశించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఎఎస్సై కట్టా వెంకటేశ్వర్లు చెప్పారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై చంద్రావతి

హాజరైన విద్యార్థులు

ఆకతాయిలు ఏడిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను తప్ప ఎవరినీ నమ్మవద్దని ఎస్సై చంద్రావతి అన్నారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ సమీపంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్‌నేరాలు, మత్తుపదార్థాల కట్టడిపై అవగాహన కల్పించారు. ఆసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బ్యాడ్ టచ్ చేసేవారి గురించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పోలీసులకు చెప్పాలన్నారు. ఎవరైనా ప్రేమ పేరుతో వేధిస్తే డయల్ 112 నంబరు కాల్ చేసి తెలియజేయాలన్నారు. పాఠశాలకు వచ్చే సమయంలో మార్గమధ్యలో ఆకతాయిలు ఏడిపిస్తే ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటూ ఏకాగ్రతతో చదువుకొని అందరూ ప్రయోజకులు కావాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేసుకోవద్దన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.శివపార్వతి, ఉపాధ్యాయులు శ్రీవిద్య, పాతిమా, సాదిక్, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

ప్రతిభతో మెరిశారు.. బహుమతులు గెలిచారు

బాపట్ల, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో మంగళవారం కర్లపాలెం యాజలి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులు జయంత్ వెంకటరెడ్డి, ఉమా వరలక్ష్మి, సాయితేజారెడ్డి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల హెచ్‌ఎం సుగుణమణి, ఉపాధ్యాయుని మాధవీలత బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న హెచ్ఎం సుగుణమణి

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలి

బాపట్ల, బాపట్ల వెస్ట్: బాపట్ల వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. వైకాపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విధానానికి వ్యతిరేకంగా ప్రజల నుంచి కోటి సంతకాలు సేకరించామన్నారు. ఈ నెల 15న బాపట్ల నుంచి సంతకాల పత్రాలతో తాడేపల్లికి ప్రదర్శనగా వెళ్తామన్నారు.

ఉత్సాహంగా 5కే రన్ పోటీలు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: చంపాటి చిన సూరపరాజు సౌజన్యంతో సొసైటీ హైదరాబాద్ వారి సౌజన్యంతో పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కేవీఆర్.. కేవీఆర్.. ఎంకేఆర్ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషుల 5కే రన్‌లో విజయనగరం జిల్లాకు చెందిన ఎ.హరీష్ ప్రథమ స్థానం సాధించగా, హైదరాబాద్‌కు చెందిన కె.శివ, ఖాజీపాలెం గ్రామానికి చెందిన ప్రజ్ఞామనోహర్ వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.10 వేలు, రెండో స్థానం వారికి రూ.5 వేలు, మూడో స్థానం సాధించిన వారికి రూ.3 వేలు నగదుతో పాటు ధ్రువపత్రాలను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు మంతెన నరసరాజు అందజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ కృష్ణంరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్, పీడీ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నియోజకవర్గ పరిధిలోని ఉన్నత పాఠశాలల బాల, బాలికలకు 3కే, 2కే రన్ నిర్వహించారు.

విజేతకు నగదు, ధ్రువపత్రం అందజేస్తున్న నరసరాజు

బాలుర 3కే రన్ పోటీలో బాపట్లకు చెందిన జి.బాల సాయి మణిదీప్, చందోలుకు చెందిన షేక్ షఫీద్, బాపట్లకు చెందిన శ్రీను వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. బాలికల 2కే రన్‌లో ఖాజీపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన వాసంతి ప్రథమ స్థానం సాధించగా మారుప్రోలువారిపాలెనికి చెందిన బ్రహ్మశ్రీ, పాండురంగాపురం గ్రామానికి చెందిన హాసిని వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి కళాశాల ఉపాధ్యక్షుడు శివాజీరాజు బహుమతులు అందజేశారు.

నిర్లక్ష్యం ఎగబాకుతోంది

ప్రమాదం అని తెలిసినా పట్టించుకోవడం లేదని దుళిపూడి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుళిపూడి గ్రామంలోని రామమందిరం సమీపంలోని విద్యుత్తు స్తంభానికి తీగ మొక్కలు అల్లుకున్నాయి. పొరపాటున తీగ మొక్కలకు విద్యుత్తు సరఫరా అయితే పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్తుశాఖ అధికారులు తీగ మొక్కలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నగరం**

శిలాఫలకం వేసి.. రోడ్డు నిర్మించడం మరిచి

ఏలేటిపాలెం - దూళిపూడి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వడ్డాణంవారిపాలెం వరకు సీసీ రోడ్డు నిర్మించేందుకు 2019 ఫిబ్రవరిలో నాటి తెదేపా ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. సుమారు రూ.1.10 కోట్లతో రోడ్డు నిర్మించేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం సన్నాహాలు చేసింది. ఇంతలో ప్రభుత్వం మారడంతో రహదారి నిర్మాణానికి గ్రహణం పట్టింది. గత అయిదు సంవత్సరాల్లో రహదారి ఊసే లేదు. ప్రస్తుతం ఉన్న డొంక రోడ్డు ఇరుకుగా ఉండటంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి నాయకులు స్పందించి రోడ్డును నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నగరం**

శిథిల భవనాలతో ప్రమాదం

మండలంలోని భవనవారిపాలెం పంచాయతీ పరిధిలోని కొండిపాలెం రామాలయం పక్కన ఉన్న పాఠశాల భవనం, పెంకుటిల్లు శిథిలావస్థకు చేరాయి. పదేళ్ల క్రితం విద్యార్థులు లేకపోవడంతో ప్రాథమిక పాఠశాలను మూసివేశారు. తరగతి గదులు శిథిలావస్థకు చేరి పచ్చని తీగ మొక్కలు పెరిగి విష పురుగులు సంచరిస్తున్నాయి. స్థానికులు, ఆలయానికి వెళ్లే భక్తులు భయాందోళన చెందుతున్నారు. వెంటనే వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాల స్వీకరణ గడువు పెంపు

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘానికి రూపొందించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాల స్వీకరణ గడువును ప్రభుత్వం మరో నెల పొడిగించినట్లు కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ ఈ నెల 4తో అభ్యంతరాల స్వీకరణ గడువు పూర్తయిందన్నారు. ప్రజలు, వ్యాపార వర్గాలు, నేతల నుంచి వచ్చిన వినతుల మేరకు జనవరి నాలుగు వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు ఈ నెల 11న పురపాలక కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నిర్లక్ష్యమే కాటేస్తోంది

పాముకాటుకు నాటువైద్యంతో ప్రాణాపాయం

గణపవరం (కర్లపాలెం), న్యూస్‌టుడే

రైతు కుటుంబాల్లో పాముకాటు తీరని శోకం మిగుల్చుతోంది. పంటలను నాశనం చేసే ఎలుకలను తినేందుకు పాములు ఎక్కువగా పొలాల్లో సంచరిస్తుంటాయి. రైతులు పొలం పనుల్లో నిమగ్నమైన క్రమంలో పాముకాటుకు గురై పలువురు మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా ఘటన జరిగిన వెంటనే వైద్యం తీసుకోవడంలో ఆలస్యం కావడం, మరికొందరు నాటువైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పాముకాటుకు గురైన వారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

రెండు గాట్లు ఉంటే అనుమానించాలి

పాముకాటుకు గురైన వారు ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. పాములన్నీ విషపూరితం కాదు. కట్లపాము, నాగుపాము వంటివి ప్రమాదకరం. పాము కరిచిన చోట రెండు గాట్లు ఉంటే విష సర్పంగా భావించాలి. పాము కరిస్తే ఆందోళన, భయం దరిచేరకుండా మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలి. వెంటనే వైద్యం పొందాలి. కొన్ని పాములకు విషం ఉండదు. అయినా చాలామంది భయాందోళనకు గురై గుండెపోటుతో చనిపోతున్నారు. ఈ సీజన్లో పాములు కలుగులు నుంచి బయటకు వచ్చి సంచరిస్తుంటాయి. చీకటి పడిన తర్వాత పొలాల్లోకి వెళ్లే రైతులు తప్పనిసరిగా టార్చిలైటు, చేతికర్ర తీసుకెళ్లాలి. కర్రతో చప్పుడు చేసుకుంటూ వెళ్లడం మంచిది.

అందుబాటులో ఇంజెక్షన్లు

పాముకాటు చికిత్సకు సంబంధించిన ఇంజెక్షన్లు అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్నాయి. పాముకాటుకు గురైన వారు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలి. భయపడకుండా ధైర్యంగా ఉండాలి.

- విజయమ్మ, డీఎంహెచ్‌వో, బాపట్ల

డిప్యూటీ ఎంపీడీవోలకు సన్మానం

బాపట్ల టౌన్, బాపట్ల వెస్ట్ న్యూస్‌టుడే: సుదీర్ఘ కాలం మండలంలో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులుగా ప్రజలకు సేవలందించిన వారిని గుర్తించి ప్రభుత్వం పదోన్నతి కల్పించడం సంతోషమని ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి పొందిన పల్నాటి శ్రీరాములు, బి.వి.జనార్దనరాజు, బి.సుధాకర్, జె.మరియమ్మ, అబ్దుల్ జిలానీలను సన్మానించారు. ఎంపీడీవో బాబురావు, డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన వారిని సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, కార్యదర్శులు

రైతులకు న్యాయం చేయాలి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు డిమాండ్ చేశారు. అద్దేపల్లి బాడవ పొలాల్లోని ధాన్యాన్ని మంగళవారం రైతులతో కలిసి పరిశీలించారు. తేమశాతం పేరుతో రైతులను దళారీలు మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ద్వారా గిట్టుబాటు ధరను కల్పించి వారికి న్యాయం చేయాలని కోరారు.

గ్రంథాలయానికి సొంత భవనం ఏదీ?

ఏళ్లుగా ఇరుకు గదే దిక్కు

న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)

చందోలు గ్రంథాలయానికి సొంత భవనం లేక పాఠకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో ఎప్పుడో నిర్మించిన సామాజిక భవనాన్ని చాలా ఏళ్ల నుంచి గ్రంథాలయానికి వాడుకుంటున్నారు. ఇది కాస్త శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షాకాలంలో స్లాబు నుంచి నీరు కారుతోంది. ఇక్కడ పదివేలకు పైగా ఉన్న పుస్తకాలను భద్రపరచడానికి అనేక అవస్థలు పడాల్సి వస్తోంది. విజ్ఞాన కేంద్రంలోని కొన్ని పుస్తకాలు చెదలు పట్టాయి. ఇక్కడి గ్రంథాలయంలో పుస్తక పఠనం ద్వారా పలువురు ప్రభుత్వ కొలువులు సాధించారు. చందోలు వాసులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి రోజూ 50 మందికి పైగా వస్తుంటారు. ఎనిమిది వందలకు పైగా సభ్యులు ఉన్నారు. పదేళ్ల నుంచి గ్రంథాలయ భవనం నిర్మించాలని కోరుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. పది మంది కంటే ఎక్కువ మంది కూర్చోవడానికి వీలు లేని పరిస్థితి ఉంది. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు వచ్చిన వారికి స్థల ప్రభావం తీవ్ర ఇబ్బందిని కలిగిస్తోంది. దీంతో అనేక మంది పాఠకులు రావడం మానేస్తున్నారు. ఐదేళ్ల క్రితం డిజిటల్ గ్రంథాలయం అంటూ చెప్పడం మినహా చేసింది శూన్యమనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా కొత్త భవనం నిర్మించే దిశగా ఆలోచించాలని పాఠకులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రంథాలయాధికారి మస్తాన్‌రావు మాట్లాడుతూ కొత్త భవనం నిర్మాణం గురించి అధికారులకు ప్రతిపాదనలు పంపామని, దాతలు స్థలం ఇస్తే భవనం నిర్మిస్తామన్నారు.

శిథిలావస్థకు చేరిన భవనం

రెవెన్యూ సమస్యలు వేగంగా పరిష్కరించండి

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు వేగంగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పీ-4 కార్యాలయంలో తహసీల్దారు, పురపాలక కమిషనర్, వీఆర్వోలతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రజలు సమస్యలపై తనకు ఇచ్చిన అర్జీలను అధికారుల వద్దకు పంపుతాతున్నానని, వీటిపై వేగంగా విచారణ చేసి పరిష్కారం చూపాలన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా అధికారులు పని చేయాలని పేర్కొన్నారు. తహసీల్దారు సలీమా, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దారు, ఆర్వోలతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేగేశన

అన్నదాతల కలలను పండించేలా..



తీరంలో కోతదశకు చేరకున్న వరి చేలు స్వర్ణ శోభితంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. రెండు భీకర తుపానుల నుంచి బయట పడిన వరి పైర్లు రైతుల కలలను పండించనున్నాయి. గత వారం రోజులుగా వాతావరణం అనుకూలించడంతో కోతలు, నూర్పిడి పనుల్లో అన్నదాతలు మునిగి తేలుతున్నారు. – న్యూస్‌టుడే, నగరం

పరుగు పెడితే పతకమే

పాండురంగాపురం (బాపట్ల టౌన్) న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు. పాండురంగాపురం ఉన్నత పాఠశాలలో బాలికలు పరుగు పందెం పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. పాఠశాలలో క్రీడా ప్రాంగణం లేనప్పటికీ తమకున్న కొద్ది అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. నిత్యం వారు బాపట్ల వచ్చి పీఈటీ అద్దంకి మాలతి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటూ జిల్లా స్థాయిలో పలు పతకాలు సాధించారు.

జిల్లా స్థాయిలో మొదటి స్థానం: రక్షిత ,7వ తరగతి

రక్షిత 2025లో జిల్లా స్థాయిలో అండర్ 14 పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇదే ఏడాది గుంటూరు నాగార్జున వర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంది. గుంటూరులో జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్‌లో ద్వితీయస్థానంలో నిలిచింది. వినుకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది.

క్రాస్‌కంట్రీ పోటీల్లో ప్రతిభ: హాసిని, 7వ తరగతి

2025లో ఖాజీపాలెంలో జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి క్రాస్‌కంట్రీ 4కిమీ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇదే ఏడాది ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అక్కడ కూడా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. హర్యానాలో జరిగిన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌లో పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: 2030 నాటికి సమగ్రాభివృద్ధి సాధనకు అధికారులు, నాయకులు తమ వంతు పాత్ర పోషించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి పద్మావతి పేర్కొన్నారు. చీరాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డివిజన్ స్థాయిలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణపై 13 మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని గ్రామాల కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ ప్రారంభించారు. ఎంపీడీవోలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

వేటపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే సరైన లక్ష్యాలు ఎంచుకుని దానికి అనుగుణంగా విషయ సేకరణ చేయడంతో పాటు సమయ పాలన పాటించాలని ఒంగోలు రూడ్‌సెట్ డైరెక్టరు పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎంబీఏ విద్యార్థులకు మంగళవారం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రధానాచార్యుడు కె.జగదీష్‌బాబు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టరు ఇమ్మానియేల్, డాక్టరు ఎస్.చాంద్‌బాషా పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వరి ధాన్యాన్ని విక్రయించేలా రైతులు కృషి దృష్టి సారించాలని వ్యవసాయశాఖ రేపల్లె ఏవో మహేష్ అన్నారు. అరవపల్లి, నల్లూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

డాక్యుమెంట్ పోయినది

కొల్లి సాంబశివరావు S/o కుమారస్వామి డి.నెం.4-52, ఈపూరు గ్రామం, కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా వీరికి సంబంధించిన గుంటూరు ఆర్.ఓలో రిజిష్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం. 723/1990 ఈపూరు నుండి కొల్లూరుకు జిరాక్స్ నిమిత్తం ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యములో పోయినవి ఎవరికైన దొరికినచో క్రింది నెంబరుకు తెలుపగలరు.

సెల్: 70932 65721

25వ వర్ధంతి నివాళి



కీ॥శే॥ డా॥ కొడాలి వీరయ్య గారు
మాజీ శాసనసభ్యులు, వేమూరు

నీతి, నిజాయితీలకు మారుపేరు
నిష్కలంకులు, పేదల డాక్టర్
నేటి రాజకీయాలకు మార్గదర్శి
కీ॥శే॥ డా॥ కొడాలి వీరయ్య గారి
వర్ధంతి సందర్భంగా
స్మరించుకుంటూ...

మైనేని రత్నప్రసాద్ – Ex.MPP, అమృతలూరు
చవ్వాకుల రాఘవరావు – Ex.MPP, వేమూరు
భీమవరపు శ్రీనివాసరెడ్డి – Ex.MPP, చుండూరు
మెడబలిమి వాసుదేవరావు – ఈపూరు, కొల్లూరు మండలం

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

వాలీబాల్ కోర్టులో శివంగులు

దర్బార్‌రోడ్డు(చీరాల), న్యూస్‌టుడే: వాలీబాల్.. శారీరక దృఢత్వం, వేగం, నైపుణ్యం, సమయానుకూల స్పందన కలిస్తేనే ఈ క్రీడలో రాణిస్తారు. అటువంటిది దీనిలో ఇద్దరు బాలికలు సత్తాచాటుతున్నారు.. స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న వీరు చదువుతో పాటు ఆటలోనూ ప్రతిభ చూపుతున్నారు.

ఉద్యోగమే లక్ష్యంగా...

క్రీడల్లో రాణించి ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కారంచేడుకు చెందిన **టి.లిషిత** వాలీబాల్‌లో రాణిస్తోంది. ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న ఈమె ఇప్పటి వరకు రెండు జిల్లాస్థాయి పోటీలు, ఇటీవల చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంది. తండ్రి వ్యవసాయదారుడు కావడంతో తాను క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లక్ష్యం పెట్టుకుంది. కళాశాలలో అధ్యాపకుల ప్రోత్సాహంతో రాణిస్తోంది. ప్రతిరోజు ముమ్మర సాధన చేస్తోంది. భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించడంతో పాటు ఉన్నత ఉద్యోగం సాధించడం తన లక్ష్యమని చెబుతుంది.

దేశానికి ప్రాతినిధ్యం వహించాలని

దేశానికి ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా పిట్టువారిపాలేనికి చెందిన **పి.లావణ్యశ్రీ** వాలీబాల్‌లో దూసుకుపోతుంది. సీఈసీ మొదటి

సంవత్సరం చదువుతున్న ఈ బాలిక 8వ తరగతి నుంచి వాలీబాల్‌లో శిక్షణ పొందుతుంది. కోర్టులో దిగిందంటే చిరుతలా చెలరేగిపోతుంది. ఇప్పటి వరకు మూడు జిల్లా స్థాయి పోటీలు, రెండుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంది. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తోంది. ఈ విజయాలు ఆషామాషీగా లభించలేదు. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో తల్లితో పాటు అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటుంది. తాను ఉన్నత స్థానానికి చేరాలని, తన కుటుంబ పరిస్థితులు మార్చాలనే తపనతో నిరంతర శ్రమతో రాష్ట్రస్థాయి క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలనేది తన లక్ష్యమని చెబుతుంది

ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

పాపరాజుతోట(చీరాల), న్యూస్‌టుడే: రోటరీ యువజన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం 5వ తరగతి లోపు చదివే చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా జి.వర్ధిని, వి.విజయకుమారి వ్యవహరించారు. వలివేటి మురళీకృష్ణ, జాలాది కృష్ణమూర్తి, పుల్లయ్యనాయుడు, రామారావు, రమేష్, బాల వెంకటేశ్వరరావు, సుభాషిని, నళిని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం

చీరాల (గ్రామీణం), న్యూస్‌టుడే: 2030 నాటికి సమగ్రాభివృద్ధి సాధనకు అధికారులు, నాయకులు తమ వంతు పాత్ర పోషించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి పద్మావతి పేర్కొన్నారు. చీరాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డివిజన్ స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణపై 13 మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులకు రెండు రోజుల శిక్షణ ప్రారంభించారు. ఎంపీడీవోలు, సర్పంచులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

వేటపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే సరైన లక్ష్యాలు ఎంచుకొని దానికి అనుగుణంగా విషయ సేకరణ చేయడంతో పాటు సమయ పాలన పాటించాలని ఒంగోలు రూడ్‌సెట్ డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎంబీఏ విద్యార్థులకు మంగళవారం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రధానాచార్యుడు కె.జగదీష్‌బాబు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టరు ఇమ్మానియేల్, డాక్టరు ఎస్.చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఆశల వల.. చిక్కుకుంటే విలవిల

పెట్టుబడి యాప్‌లను నమ్మి మోసపోతున్న బాధితులు

చీరాల అర్బన్, వేటపాలెం న్యూస్‌టుడే

ఉమ్మడి ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన పలువురు పెట్టుబడి యాప్‌లో రూ.కోట్లు పెట్టి మోసపోయారు. తొలుత చెల్లించిన వారికి కొంతమేరకు తిరిగి వచ్చినా... చివరగా డబ్బులు కట్టిన వారికి జమ కాలేదు. దీంతో యాప్‌ను పరిచయం చేసిన వ్యక్తిని ప్రశ్నిద్దామనుకునే లోపు అతడు గ్రామం విడిచి వెళ్లిపోయాడు. అదే సమయంలో యాప్ సేవలు నిలిచిపోవడంతో వందల మంది బాధితులు అల్లాడిపోతున్నారు. ఈ ఘటన నాలుగు నెలల క్రితం వెలుగు చూసింది. అయినా నేటికి పెట్టుబడి పెట్టించిన వ్యక్తి ఆచూకీ లేకపోవడంతో వీరు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

❖ చీరాల ప్రాంతానికి చెందిన అనేక మంది వీటి బారిన పడినవారు ఉన్నారు. చివరకు ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు సైతం వీటిల్లో పెట్టుబడి పెట్టి చేతులు కాల్చుకున్నారు. పోయిన డబ్బు ఎలాగో పోయింది. ఎవరికైనా చెబితే ఉన్న పరువు పోతుందనే ఆలోచనలో చాలా మంది బయటకు చెప్పుకోవడానికి వెనుకాడుతున్నారు.

సైబర్ నేరగాళ్లు రోజుకొక రూపంలో ప్రజల సొమ్ము కొల్లగొట్టడానికి ఎత్తులు వేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో సందేశాలు పంపి, ఆశల వల విసురుతున్నారు. ప్రముఖ కంపెనీల పేరు చెప్పి యాప్‌లో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని, ప్రతిరోజు కొంత సొమ్ము మీ ఖాతాకు జమవుతుందని నమ్మిస్తున్నారు. తొలుత చెప్పినట్లు నమ్మించేందుకు పెట్టిన మొత్తానికి కొంత సొమ్ము వేస్తున్నారు. ఇది ఒకరి నుంచి మరొకరికి విస్తృతంగా వ్యాపించడంతో ఇంకొందరు పెట్టుబడి పెట్టడానికి ముందుకొస్తున్నారు. మరికొందరైతే ఎక్కువ పెడితే మరింత అధికంగా సంపాదించవచ్చనే ఉద్దేశంతో రూ.లక్షలు పెట్టడంతో దీన్ని అదనుగా చేసుకుని కేటుగాళ్లు యాప్‌లను నిలిపివేస్తున్నారు. దీంతో అవి పనిచేయకపోవడంతో ఎవరికి చెప్పాలో అర్థం కాక బాధితులు మిన్నకుండిపోతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ తరహా మోసాలు తరచూ వెలుగు చూస్తున్నాయి. ఫలితంగా పెట్టుబడి పెట్టిన వారు మానసిక వేదనకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చాలా మంది వీటిపై ఫిర్యాదు చేయడానికి ముందుకు రాక లోలోపల కుమిలిపోతున్నారు.

1930కి ఫిర్యాదు చేయాలి

సైబర్ నేరాలకు సంబంధించి ఎటువంటి మోసానికి గురైన బాధితులు తక్షణమే 1930కి ఫిర్యాదు చేయాలి. ఇలా చేయడంతో నేరగాళ్ల ఖాతాల్లో ఉన్న సొమ్మును ఫ్రీజ్ చేస్తారు. పెట్టుబడి యాప్‌లను నమ్మి ఎవరు మోసపోవద్దు. వీటిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ప్రస్తుతం డిజిటల్ అరెస్టులు, ఏపీకే ఫైల్స్ పంపుతున్నారు. ఇటువంటి వాటిని ఎవరు తెరవద్దు. అలా చేస్తే మీ ఖాతా వివరాలు వారికి చేరతాయి. ఫలితంగా ఖాతాలో ఉన్న నగదును డ్రా చేసుకుంటారు. ఇప్పటికే డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగిన మోసాలకు పాల్పడిన నేరస్థులను అరెస్టు చేశాం.

– మహ్మద్ మొయిన్, డీఎస్పీ, చీరాల

నిక్షయ యాప్‌లో నమోదు చేయండి

వైకుంఠపురం(చీరాల అర్బన్): ఈనెలాఖరులోపు నిక్షయ యాప్‌లో క్షయ రోగుల వివరాలతో పాటు 60 ఏళ్లు దాటిన చక్కెర, రక్తపోటుతో బాధపడే వారి వివరాలు నమోదు చేయాలని వైకుంఠపురం, పాపరాజుతోట, మరియమ్మపేట పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రణయ్, శిరీష, యాకోబులు పేర్కొన్నారు. ఆశా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా కేంద్రాల్లో మంగళవారం సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీహెచ్‌వో షేక్ రియాజ్, కె.శ్రీలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

అద్దంకి: విద్యార్థులు చిన్ననాటి నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అద్దంకి సీఐ సుబ్బరాజు సూచించారు. చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హోలీ ఫెయిత్ పాఠశాలలో విద్యార్థులకు మంచి, చెడు స్పర్శలు, శక్తి యాప్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. 100,112తో నంబర్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. ఎస్సై పీవీ నరసింహారావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? సర్వోదయ కాలనీకి వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయింది. పారిశుధ్య సిబ్బంది వారం రోజులకొకసారి శుభ్రం చేస్తున్నారు. దీని వల్ల దుర్వాసన వస్తోంది. **- నారాయణ, స్థానికుడు** ✔ వెంటనే సిబ్బందిని పంపి అక్కడ బాగుచేయిస్తా. **- బి.సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం** – న్యూస్‌టుడే, వేటపాలెం

? పెదగంజాం పరిధిలోని పల్లెపాలెంలో తూర్పు వైపు వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించండి. **- సుబ్బారావు, స్థానికుడు,** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తా. **- కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం** – న్యూస్‌టుడే, చినగంజాం

? చీరాల పట్టణం ముంతావారికూడలి నుంచి హైస్కూల్‌కు వెళ్లే రోడ్డులో డ్రైనేజీలో వ్యర్థాలు అడ్డుపడి తరచూ దుర్వాసన వస్తోంది. కాలువను బాగు చేసి సమస్యను పరిష్కరించాలి. **- చంద్రశేఖర్, స్థానికుడు** ✔ సిబ్బందితో వెంటనే కాలువలో వ్యర్థాలను తొలగిస్తాం. **- ప్రవీణ్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు, చీరాల పురపాలక సంఘం** – న్యూస్‌టుడే, చీరాల గ్రామీణం

? అమరావతి-అనంతపురం జాతీయ రహదారిలో పుట్టావారిపాలెం నుంచి వినుకొండ వెళ్లే మార్గంలో కామేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డు పక్కన స్థానిక వ్యాపార దుకాణదారులు వ్యర్థాలు, వాడేసిన కొబ్బరి బొండాలు పోస్తున్నారు. దుర్గంధభరితంగా మారుతోంది. చర్యలు చేపట్టాలి. **- స్థానికులు, పుట్టావారిపాలెం, కామేపల్లి** ✔ తక్షణం పరిశీలిస్తాం. రహదారి అంచున వేసిన వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- శివరామప్రసాద్, ఈవోఆర్డీ, సంతమాగులూరు** – న్యూస్‌టుడే, సంతమాగులూరు

? రాచపూడిలో బ్రహ్మంగారి దేవాలయం సమీపంలోని కాలువలో మురుగునీరు ముందుకు వెళ్లడంలేదు. సమస్యను పరిష్కరించగలరు. **- స్థానికులు, రాచపూడి** ✔ కాలువలో వెంటనే పూడిక తీయించేలా చర్యలు తీసుకుంటాం. **- నరేంద్ర, పంచాయతీ కార్యదర్శి, రాచపూడి** – న్యూస్‌టుడే మేదరమెట్ల

మెరుగైన వైద్యమే లక్ష్యం

పి.గుడిపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా అద్దంకి నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మందా ఆమోసు అన్నారు. కొరిశపాడు మండలం పి.గుడిపాడు గ్రామానికి చెందిన గాలి సురేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతనికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన రూ.1.25 లక్షల ఎల్‌వోసీని మంగళవారం అందించారు. నేతలు మందా ఆదాము, కందుకూరి సింగయ్య, అర్జున్ పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి రూ.21.66 కోట్లు మంజూరు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి నియోజకవర్గంలోని పలు పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి రూ.21.66 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. వివరాలు ఇలా.. ధైవాలరావూరు-పమిడిపాడు (వయా బొల్లవరప్పాడు) రూ.1.93 కోట్లు, ఎన్.ఆర్.టి.రోడ్డు నుంచి బొడ్డువానిపాలెం వరకు రూ.2.28 కోట్లు, మేదరమెట్ల-రాచపూడి రోడ్డు నుంచి పాతమద్రాసు రోడ్డు వరకు (వయా కృష్ణంరాజుపాలెం) రూ.1.60 కోట్లు, కొండమంజులూరు నుంచి కల్లంవారిపాలెం రూ.4.10 కోట్లు, ఉప్పుమాగులూరు నుంచి కొణిదెన(వయా గంగపాలెం)రూ.4.35 కోట్లు, బొమ్మనంపాడు నుంచి చెరువుకొమ్ముపాలెం రూ.2.91 కోట్లు, కాకానిపాలెం నుంచి బొమ్మనంపాడు రూ.3.25 కోట్లు, నాగులపాడు నుంచి కొంగపాడు డొంక వరకు రూ.1.24 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు.

ఉప్పుమాగులూరు-కొణిదెన రోడ్డులో గంగపాలెం వద్ద ఇలా..

పర్చూరుకు రూ.10 కోట్లు

పర్చూరు, మార్టూరు, యద్దనపూడి, కారంచేడు, చినగంజాం, ఇంకొల్లు, న్యూస్‌టుడే: పర్చూరు నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో ఏడు రహదారులకు రూ.10 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. యద్దనపూడి మండలంలోని ఎన్‌హెచ్ 5 నుంచి అనంతవరం వరకు రూ.2.20 కోట్లు, పర్చూరు మండలం చెరుకూరు ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి ఏదుబాడు రోడ్డు వరకు రూ.26 లక్షలు, ఎన్‌హెచ్ 16 నుంచి రాజుగారిపాలెం వరకు రూ.1.76కోట్లు, బొబ్బేపల్లి-రాజుగారిపాలెం వరకు రూ.77లక్షలు, స్వర్ణపాలెం- స్వర్ణ వరకు రూ.1.97కోట్లు, ఇంకొల్లు-కడవకుదురు ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి ముప్పాళ్ల, ఉప్పుగుండూరు వయా భీమవరం వరకు రూ.2.26కోట్లు, కడవకుదురు-చినగంజాం ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి మున్నంవారిపాలెం వరకు రూ.82లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు మంగళవారం రాత్రి తెలిపారు.

వైద్య శిబిరంలో 100 మందికి నేత్ర పరీక్షలు

ఇంకొల్లు: దివంగత రాష్ట్ర కాపు సంఘ నాయకుడు రంగుల వెంకటేశ్వర్లు పేరిట మంగళవారం ఇంకొల్లులో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సహకారంతో కారంచేడు వెంకటలక్ష్మి నేత్రాలయ వైద్య సిబ్బంది 100 మందికి పరీక్షలు చేశారు. 26 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. నిర్వాహకులు పి.జానకి రామారావు, డాక్టర్ వెంకట్, సిబ్బంది ఆంజనేయులు, నాగరాజు, రాధ, రాఘవరాజు, కృష్ణారావు, నాగేంద్రబాబు, శివనాగేశ్వరరావు, సాంబయ్య పాల్గొన్నారు.

పాఠ్యాంశ పోటీల్లో ప్రతిభ

సంతమాగులూరు, న్యూస్‌టుడే: పాఠ్యాంశ పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. స్పెల్‌బీలో భాగంగా మండల స్థాయిలో విద్యార్థులకు మంగళవారం పోటీలు నిర్వహించినట్లు ఎంఈవోలు వి.కోటేశ్వరరావు, దినేష్‌కుమార్ తెలిపారు. వీటిలో ప్రతిభ చూపిన వారికి జ్ఞాపికలు అందించినట్లు చెప్పారు.

సత్తా చాటిన విద్యార్థులతో నిర్వాహకులు

ఆ మార్గంలో వెళితే కొమ్మలు గీరుకుంటాయ్

టీటీడీ కల్యాణ మండపం దగ్గర నుంచి కుందేరు పక్కగా నల్లగాంధీ బొమ్మ రోడ్డులో ఇరువైపులా చిల్లచెట్లు దట్టంగా పెరిగాయి. దీంతోపాటు రహదారిపైకి రావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరమై వాహనాలపై వెళ్లే సమయంలో కొమ్మలు తగులుతున్నాయని చోదకులు వాపోతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి వాటిని తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, చీరాల అర్బన్**

రోడ్డుపైకి వచ్చిన చిల్లచెట్ల కొమ్మలు

నిలిచిన పనులు.. ప్రజలకు ఇబ్బందులు

పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారిపై నాగులపాలెం సమీపంలో రహదారి పనులు ముందుకు సాగకపోవడంతో వెతలు తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ మార్గంలో నాగులపాలెం వద్ద శ్రీవెంకటేశ్వర ఎత్తిపోతల పథకం సమీపంలో ఉప్పుటూరు వైపుతెనకు ఒకవైపు మార్గంలో పనులు నిలిచిపోయాయి. దీంతో ఆ గ్రామానికి వెళ్లే ప్రజలు నిలిచిన పనుల వద్ద ప్రమాదకరంగానే సుమారు 10 అడుగుల మేర ఇసుక, రాళ్ల మధ్యలో దిగి నడుస్తున్నారు. అధికారులు ఈ రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాగులపాలెం (పర్చూరు)**

ప్రమాదకరంగా రోడ్డు దిగుతున్న కూలీలు

ఆలేరు వాగుపై గండ్లు పూడ్చాలి

ఆలేరు వాగుపై ఏర్పడ్డ గండ్ల కారణంగా పొలాలు కోత పడటంతో పాటు కట్టలపై రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. గడిచిన రెండేళ్ల కాలంలో తుపానులు, అధిక వర్షాల సమయంలో వాగుకు పలుచోట్ల గండ్లు పడ్డాయి. గత సంవత్సరం పడ్డ గండ్లను అరకొరగా పూడ్చిన కారణంగా తిరిగి ఈ ఏడాది అదేచోట మళ్లీ గండ్లు పడ్డాయి. కారంచేడు మండలంలోని నాయుడువారిపాలెం, జరుబులవారిపాలెం, ఇంకొల్లు మండలంలో ఇంకొల్లు, హనుమోజిపాలెం పరిధిలో వాగు కట్టలకు, రహదారులకు గండ్లు పడ్డాయి. పలుచోట్ల పంట పొలాలకు గండ్లు పడి రైతులు నష్టపోయారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈలోగా గండ్లు పూడ్చి తాము మరోసారి నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇంకొల్లు**

హనుమోజిపాలెం వద్ద కోతకు గురైన పొలాలు

చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారి మనోజ్, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు

అతివలూ.. ఆర్థికంగా వృద్ధి చెందండి

సంతరావూరు (చినగంజాం), న్యూస్‌టుడే: బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంతరావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి, బ్యాంకు ఫీల్డ్ అధికారి మనోజ్ అన్నారు. సంతరావూరు యూనియన్ బ్యాంక్ వారు పది మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున లక్షపతి దీదీ పథకం కింద రూ.10 లక్షల చెక్కులను మంగళవారం అందజేశారు. మరో వ్యక్తి టెంటు హౌస్ ఏర్పాటుకు పీఎంఈజీపీ కింద రూ.15 లక్షలకు మంజూరు పత్రం అందించారు. ఏపీఎం జి.పెదసుబ్బారావు, మాధవి పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలు నిలుపుదల

అద్దంకి, న్యూస్‌టుడే: తిమ్మాయపాలెం చెరువులో అనుమతి లేకుండా జరుగుతున్న మట్టి తవ్వకాలను రెవెన్యూ అధికారులు మంగళవారం నిలుపుదల చేశారు. రెండు జేసీబీలు, అయిదు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని ఆర్టీసీ బస్టాండ్‌కు తరలించినట్లు వీఆర్వో శ్రీలక్ష్మి తెలిపారు.

పది విద్యార్థులకు అధ్యయన సామగ్రి

కడవకుదురు, పెదగంజాం (చినగంజాం): విద్యార్థులకు దాతల సాయంతో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన అధ్యయన సామగ్రి అందజేశారు. కడవకుదురులో దాత ఆర్‌ఎంపీ కట్టెబోయిన సుబ్బారావు, పెదగంజాంలో మట్టిగుంటకు చెందిన టీటీడీ విజిలెన్స్ ఉద్యోగి బండారుపల్లి సింగరబాబు మిత్ర బృందం ఆధ్వర్యంలో మంగళవారం వీటిని ఆయా పాఠశాలలో విద్యార్థులకు అందించారు. హెచ్‌ఎంలు కుర్రా రామారావు, నన్నపనేని రవి పాల్గొన్నారు.

అవీ ఇవీ

చెరువులో ప్రత్యేక క్లోరినేషన్

ఉప్పుటూరు(పర్చూరు), న్యూస్‌టుడే: గ్రామంలోని మంచినీటి చెరువులో మంగళవారం పంచాయతీ ఆధ్వర్యంలో హోమియో వైద్యుడు దాసరి చంద్రశేఖర్ బ్లీచింగ్ చల్లించి, ప్రత్యేక క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. తుపాను, వరదల కారణంగా చెరువులో నీరు రంగు మారి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

వృద్ధులకు రోటరీ చేయూత

నాగులపాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నాగులపాలెంలోని బృందావనం వృద్ధాశ్రమంలో వృద్ధులకు వెలగా శ్రీరాం జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని చార్వాణి ఆర్థిక సాయంతో పాదరక్షలు, గొడుగులు, వీల్‌ఛైర్ అందజేసినట్లు రోటరీ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ తెలిపారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు.

కుట్టుమిషను అందజేత

అద్దంకి: స్థానిక గుర్రాల కాలనీలోని సువార్త అనే మహిళకు తనవంతు సాయంగా రోటరీక్లబ్ సభ్యుడు పీఎల్‌వీ నరసింహారావు మంగళవారం కుట్టు మిషన్ అందజేశారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

ద్రోణాదుల (మార్టూరు): మండల పరిధి ద్రోణాదుల పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మంగళవారం రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎం.కోటేశ్వరరావు ఆర్థికసాయంతో వీటిని అందించినట్లు రోటరీ సభ్యులు తెలిపారు.

ఆశ్రమంలో దుప్పట్లు

మార్టూరు: స్థానిక వెంకయ్య ఆశ్రమంలోని వృద్ధులకు కావలిలో సీఐగా పనిచేస్తున్న ఎం.డి ఫిరోజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాలకు చెందిన దాతలు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు టి.శివరాజేష్ పాల్గొన్నారు

'కోటి సంతకాల సేకరణ విజయవంతం'

రామకృష్ణాపురం (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతమైనట్లు వైకాపా నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్ పేర్కొన్నారు. రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 61,458 సంతకాలు సేకరించినట్లు చెప్పారు.

నల్లబర్లీ పొగాకు సాగు చేపట్టొద్దు

వింజనంపాడు (యద్దనపూడి), న్యూస్‌టుడే: రైతులు నల్లబర్లీ పొగాకు సాగు చేపట్టవద్దని ఏవో కుమారి రైతులకు సూచించారు. మంగళవారం మండలంలో చిమటావారిపాలెం, వింజనంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు.

అపరాల సేద్యంతో ఫలసాయం

సూదివారిపాలెం (ఇంకొల్లు): అపరాల సాగుతో లాభాలు పొందవచ్చని వ్యవసాయాధికారిణి మేరమ్మ పేర్కొన్నారు. మంగళవారం నాగండ్ల, సూదివారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది ఆమె పాల్గొన్నారు.

వరిలో ఉల్లికోడు తెగులు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: వరిలో ఉల్లికోడు తెగులు నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వాడటంతో అరికట్టవచ్చని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని ఆరికట్లవారిపాలెం, ముప్పవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. వ్యవసాయ సహాయకుడు గోపికిరణ్ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటల పరిశీలన

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల మండలం బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాల్లో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలను వ్యవసాయాధికారులు మంగళవారం పొలం పిలుస్తోందిలో భాగంగా పరిశీలించారు. ఏవో పి.నిర్మలాదేవి మాట్లాడుతూ.. మండలంలోని ఈ పంటకు కాండం తొలిచే పురుగు ఆశించిందని తెలిపారు. నివారణకు ట్రైకోగ్రామ పత్రాలను ఎకరానికి ఏడు చొప్పున అమర్చుకోవాలని సూచించారు.

శనగలో బెట్ట నివారిద్దాం

బొమ్మనంపాడు(అద్దంకి), న్యూస్‌టుడే: శనగ పంటలో బెట్ట నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు. బొమ్మనంపాడులో రైతులు సాగు చేసిన శనగ పంటను మంగళవారం పరిశీలించారు. నాగులపాడు సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగంటి వెంకట్రామయ్య(బాబు) ఆధ్వర్యంలో సచివాలయం వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్‌సాయి, షేక్ మహబూబ్‌సుభాని, ఆత్మబ్లాక్ టెక్నాలజీ మేనేజరు శేషారావు పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణాల్లో తనిఖీలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: కోటపాడులో సోమవారం రాత్రి అక్రమ మద్యం విక్రయ దుకాణాలను సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి, స్థానిక మహిళలతో కలిసి తనిఖీ చేయగా మంగళవారం పత్రికల్లో ప్రచురితమైన వార్తలకు అద్దంకి ఎక్సైజ్ సీఐ భవానీ స్పందించారు. ఎస్సై హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని గొలుసు దుకాణాల్లో తనిఖీ చేశారు.

చలో విశాఖ గోడపత్రిక ఆవిష్కరణ

బల్లికురవ: ఈ నెల 31న నుంచి విశాఖపట్నంలో నిర్వహించబోయే సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఆశా దినోత్సవం సందర్భంగా గుంటుపల్లిలోని ప్రాథమిక వైద్యశాల వద్ద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చలో విశాఖ గోడ పత్రికను ఆవిష్కరించారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి కోరారు. మండలంలోని చందలూరులో మంగళవారం కౌలు రైతులతో ఆమె మాట్లాడారు. సీహెచ్.గంగయ్య, తల్లపనేని రామారావు, గుడిపాటి మల్లారెడ్డి, నాయిపాము ప్రభాకర్, జాన్ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

కారంచేడు, న్యూస్‌టుడే: తాను పెంచుకుంటున్న ఏడేళ్ల బాలిక ఈనెల 7వ తేదీ నుంచి కనిపించడం లేదని మంగళవారం కారంచేడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కొన్నేళ్ల క్రితం పర్చూరు బస్టాండ్‌లో పనిచేసే సమయంలో అక్కడ ఓ వ్యక్తి తమకు ఓ చిన్నపాపను పెంచుకోమని ఇచ్చాడని, తన పిల్లలతో సమానంగా పాపను చూసుకుంటున్నానని పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు.

బంగారు గొలుసు అప్పగింత

కారంచేడు: కారంచేడు పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి స్వర్ణ గ్రామానికి చెందిన ఓ మహిళకు తిరిగి బంగారు గొలుసును అందజేశారు. ఎస్సై ఖాదర్‌బాషా కథనం ప్రకారం.. స్వర్ణ గ్రామానికి చెందిన తిరుమలశెట్టి రాజ్యం తన ఇంట్లోని మంచంపై బంగారు గొలుసులు పెట్టగా కనిపించలేదంటూ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఈక్రమంలో ఇంటికి వెళ్లి వెతగ్గా దొరకడంతో ఆమెకు గొలుసు అందజేసినట్లు చెప్పారు.

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

మేదరమెట్ల: అదుపుతప్పి కారు బోల్తాపడటంతో ఇద్దరికి గాయాలైన సంఘటన కొరిశపాడు మండలం తిమ్మనపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. అరుణాచలం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు అదుపు తప్పడంతో బోల్తాపడింది. కారులో ముగ్గురు ఉండగా ఇద్దరు యువతులకు గాయాలయ్యాయి. వారిని 108లో మేదరమెట్లలోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

ఇసుక టిప్పర్ స్వాధీనం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: బాపట్ల నుంచి కొత్తపేట ప్రసాదునగరం మీదుగా ఇసుకను అక్రమంగా తీసుకెళుతున్న టిప్పర్‌ను రెండో పట్టణ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. టిప్పర్‌ని పోలీసుస్టేషన్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

బహిరంగ ప్రకటన

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, గోపాలపురం గ్రామ వాస్తవ్యురాలు శ్రీమతి రావిపాటి అనంతలక్ష్మి W/o హరిబాబు గారి సూచన మేరకు ఇందుమూలముగా, సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు వాస్తవ్యురాలు శ్రీమతి తాటికొండ పుణ్యవతి W/o జాలా వరప్రసాద్ మా క్లయింటు పేరున 10-07-2025 న దిగువ షెడ్యూలు ఆస్తిని గురించి స్టాంపు విక్రయ అగ్రిమెంటు వ్రాసియుండి దరిమిలా రిజిస్టరు చేయని కారణముగా, రిజిస్టరు విక్రయము చేయమని కోరుతూ ఒంగోలు అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో O.S.59/2025 నంబరున దావా దాఖలు చేసియున్నారు. దావా విలువలో వుండగానే పై వ్యక్తి షెడ్యూలు భూమిని అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నట్లుగా తెలిసినది. కావున ఎవరైనను పై వారితో షెడ్యూలు ఆస్తిని గురించి ఎటువంటి లావాదేవీలు జరిపినను చెల్లనేరవనియు దావాలో అంతిమ తీర్పునకు లోబడి యుండునని, మా క్లయింటు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురనియు తెలియజేయడమైనది. షెడ్యూలు: బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, కలవకూరు గ్రామ సర్వే నంబరు 369 లో AC 3-88 సెంట్లు భూమికి హద్దులు. తూర్పు: కోట పాపిరెడ్డి గారి భూమి. దక్షిణం: కోట ఓబుల్‌రెడ్డి వగైరాల భూమి. పడమర: జరుగు వెంకటేశ్వర్లు గారి భూమి. ఉత్తరం: డొంక.

ఇట్లు: S.V.మల్లిఖార్జునరావు, అడ్వకేట్, ఒంగోలు. Mobile No : 98482 40802

బహిరంగ ప్రకటన

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, గోపాలపురం గ్రామ వాస్తవ్యురాలు శ్రీమతి రావిపాటి అనంతలక్ష్మి, W/o. హరిబాబు గారి సూచన మేరకు ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మా క్లయింటు పేరున [illegible] గ్రామ వాస్తవ్యులు శ్రీ మద్దినేని [illegible], S/o. [illegible] 10-07-2025 న స్టాంపు విక్రయ అగ్రిమెంటు వ్రాసియుండి [illegible] కోర్టులో O.S. 22/2025 నంబరున దావా దాఖలు చేసియుండగా, దావా విలువలో వుండగానే పై వ్యక్తి షెడ్యూలు భూమిని అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నట్లుగా తెలిసినది. కావున ఎవరైనను పై వారితో షెడ్యూలు ఆస్తిని గురించి ఎటువంటి లావాదేవీలు జరిపినను చెల్లనేరవని [illegible]. షెడ్యూలు: బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, కలవకూరు రెవిన్యూ గ్రామ సర్వే నంబరు 341లో AC 3-88 సెంట్లు, స.నెం. 341/A1 లో AC 1-67 సెంట్లు, స.నెం 345లో AC 1-12 సెంట్లు, స.నెం.370/1లో AC 0-46 సెంట్లు, స.నెం 370/2 లో AC 1-70 సెంట్లు మొత్తం విస్తీర్ణం AC 8-83 సెంట్లు భూమికి హద్దులు. తూర్పు: మాగం రంగమ్మ వగైరాల భూమి, దక్షిణం: యర్రాకుల వెంకటేశ్వర్లు వగైరాల భూమి, పడమర: అగ్నిహోత్రపు గోవింద వగైరాల భూమి, ఉత్తరం: చావలి వెంకటేశ్వర్లు వగైరాల భూమి.

ఇట్లు: మోతుకూరి సుబాష్ బాబు, మద్దినేని గృహలక్ష్మి, న్యాయవాదులు, అద్దంకి

బహిరంగ ప్రకటన

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, గోపాలపురం గ్రామ వాస్తవ్యురాలు శ్రీమతి రావిపాటి అనంతలక్ష్మి W/o హరిబాబు గారి సూచన మేరకు ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా [illegible] గొల్లపూడి వెంకటేశ్వర్లు S/o జాలా కోటేశ్వరరావు మా క్లయింటు పేరున 10-07-2025న దిగువ షెడ్యూల్ ఆస్తిని గురించి స్టాంపు విక్రయ అగ్రిమెంటు వ్రాసియుండి దరిమిలా రిజిస్టరు చేయనందున రిజిస్టరు విక్రయము చేయమని కోరుతూ [illegible] కోర్టులో O.S.19/2025 నంబరున దావా దాఖలు చేసియుండగా దావా విలువలో వుండగానే పై వ్యక్తి షెడ్యూలు భూమిని అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నట్లుగా తెలిసినది. ఎవరైనను పై వారితో షెడ్యూలు ఆస్తిని గురించి ఎటువంటి లావాదేవీలు జరిపినను చెల్లనేరవనియు దావాలో అంతిమ తీర్పునకు లోబడియుండునని మా క్లయింటు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురనియు తెలియజేయడమైనది. షెడ్యూలు: బాపట్ల జిల్లా, అద్దంకి మండలం కలవకూరు రెవిన్యూ గ్రామ సర్వే నంబరు 341లో AC 0-92 సెంట్లు, సర్వే నంబరు 370/1 లో AC 0-75 సెంట్లు, సర్వే నంబరు 370/2 లో AC 0-60 సెంట్లు, మొత్తం విస్తీర్ణం AC 2-27 సెంట్లకు హద్దులు, తూర్పు: చావలి వెంకటేశ్వర్లు వగైరాల భూమి. దక్షిణం: కోట ఓబుల్ రెడ్డి వగైరాల భూమి. పడమర: కోట పాపిరెడ్డి వగైరాల భూమి. ఉత్తరం: డొంక.

ఇట్లు: మోతుకూరి సుబాష్ బాబు, మద్దినేని గృహలక్ష్మి, న్యాయవాదులు, అద్దంకి

ఈనాడు చిత్తూరు

బుధవారం డిసెంబరు 10, 2025 11

గంగల ప్రశస్తి.. శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో ఏడు గంగల జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమ్మవారికి ముక్కంటి ఆలయం తరఫున సారె సమర్పించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, సారెతో ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు.

☛ తిరుపతి నగరంలో ఓ దివ్యాంగుడు ఇనుప తుక్కు వ్యాపారం చేస్తున్నాడు. సరకు తమకే ఇవ్వాలని తుక్కు మాఫియా నుంచి ఒత్తిడి పెరిగింది. ఇతరులకు విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చేసేది లేక వారికే రూ.1.23 కోట్ల విలువైన తుక్కును విడతల వారీగా ఇచ్చారు. ఆ మొత్తం ఇప్పటివరకు అతడికి అందలేదు. తనలాంటి వారు చాలామంది ఉన్నారని, ఎవరికైనా చెబితే రావల్సిన మొత్తాన్ని ఇవ్వమని బెదిరిస్తున్నారని బాధితుడు వాపోయారు.

సరకు ఇస్తే సరి.. లేకుంటే గురి

☛ రూ.300 కోట్ల సీజీఎస్టీ రిటర్న్స్ స్వాహా

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఇనుప తుక్కు(స్క్రాప్) మాఫియా ఆగడాలకు అంతే లేకుండాపోయింది. వైకాపా పాలనలో రూ.300 కోట్లకు పైగా చేయని వ్యాపారాన్ని చేసినట్లు కాకి లెక్కలు చూపి సీజీఎస్టీ రిటర్న్స్‌ను స్వాహా చేసిన కుంభకోణం ఇటీవల వెలుగు చూసింది. అమాయకులకు రూ.10 వేలు ఇచ్చి వారి ధ్రువపత్రాలతో బోగస్ సంస్థలు సృష్టించి సీజీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేయించుకుని, వారికే తెలియకుండా పెద్దమొత్తంలో వ్యాపార లావాదేవీలు జరిగినట్లు చూపారు. రూ.కోట్లలో పన్ను చెల్లించాలని తాఖీదులు అందుకున్న వీధి వ్యాపారాలకు అప్పటిదాకా తమ పేరుతో ఓ సంస్థ ఉందని తెలియదు. ఈ దందా నాడు వైకాపా అండతో, నేడు అధికార పార్టీలోని కొందరి అండదండలతో సాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.

ఫిర్యాదు చేయని వైనం

తుక్కు వ్యాపార అక్రమాలు చిత్తూరు, తిరుపతి, పలమనేరు, శ్రీకాళహస్తి, గూడూరు, శ్రీసిటీ సర్కిళ్ల పరిధిలోనూ చోటుచేసుకున్నట్లు గుర్తించారు. చిత్తూరుకు చెందిన తుక్కు మాఫియా డాన్ పర్యవేక్షణలో ప్రత్యక్షంగా 30 మంది వరకూ ఈ తంతు నడిపారని, పరోక్షంగా 50 మందికి పైగా వారికి సహకరించినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

ఇతరులకు విక్రయిస్తే వాహనం సీజ్

ఈ మాఫియా ప్రభుత్వం ఏదైనా ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకుని, ఇనుము వ్యాపారం చేసే వారందరి నుంచి స్క్రాప్ కొనుగోలు చేస్తుంది. కొంత మొత్తాన్ని ఇచ్చి, మిగిలినది వారికి తోచినప్పుడు ఇస్తారు. అలా కాదని వేరెవరికైనా సరకు ఇస్తే వారి పలుకుబడితో ఆ వాహనాన్ని సీజ్ చేయించి జరిమానా వేయిస్తారు. ఏజెంట్లను నియమించి నిఘా పెడుతున్నారు. ఈ విషయమై జీఎస్టీ, సీజీఎస్టీ అధికారులను సంప్రదిస్తే సమాధానం దాటవేస్తున్నారే తప్ప, ఏం జరిగిందో నోరు విప్పడం లేదు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మార్కెటింగ్ శాఖలో విజిలెన్స్ బృందాల ఏర్పాటు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీల్లో చెక్‌పోస్టుల బలోపేతం, అక్రమాల నిరోధానికి జిల్లాలో రెండు విజిలెన్స్ బృందాలు నియమించామని మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు మంగళవారం తెలిపారు. ఏడీ పరమేశ్వరన్, చిత్తూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇందుమతి ఈ బృందాలకు సారథులుగా వ్యవహరిస్తారన్నారు. ఈ బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు.

పల్లె ప్రగతికి.. కూటమి బాటలు

- రూ.23.52 కోట్లతో ఆదర్శ గ్రామాల అభివృద్ధి
- వైకాపా హయాంలో రూ.50 లక్షలే ఖర్చు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: వైకాపా సర్కార్ పల్లెల ప్రగతి గాలికొదిలేసింది. ఆర్థిక సంఘ నిధులనూ దారి మళ్లించింది.. చివరకు గ్రామాల్లో బ్లీచింగ్‌కూ చిల్లిగవ్వ లేని దుస్థితి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు గాడిలో పెట్టింది.. ఆర్థిక సంఘ నిధులు సమర్థంగా వినియోగిస్తూనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన(పీఎంఏజీవై) కింద ఇస్తున్న నిధులు గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తోంది.. తదనుగుణంగా పల్లె ప్రగతి పరుగిడుతోంది.

చిత్తూరు జిల్లాలో పీఎంఏజీవైకు ఎంపికైన మండలాలు: 18
పంచాయతీలు: 66
పనులు: 437 పూర్తయినవి: 108
అంచనా వ్యయం: రూ.13.19 కోట్లు
ఇప్పటివరకు ఖర్చు: రూ.2.91 కోట్లు

ప్రతి గ్రామానికీ రూ.20 లక్షలు..

50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల జనాభా ఉన్న గ్రామాల్లో పీఎంఏజీవై నిధులు వెచ్చిస్తున్నారు. ఒక్కో పల్లెకు రూ.20 లక్షలు కేటాయించారు. ఇవి చాలకుంటే పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, జడ్పీ నిధుల నుంచీ విడుదల చేస్తున్నారు. సీసీరోడ్లు, తాగునీటి పైప్‌లైన్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పంచాయతీ భవనాల నిర్మాణం, విద్యుదీపాలు, ఆర్వో ప్లాంట్లు, శ్మశానవాటికల ఏర్పాటు, పాఠశాల, అంగన్‌వాడీలకు ప్రహరీలు నిర్మిస్తున్నారు. పల్లెల అవసరాలు ప్రాథమికంగా గుర్తించి ఆయా శాఖల ద్వారా పనులు చేయిస్తున్నారు.

ఎస్‌ఆర్‌పురం మండలం చిన్నతయ్యూరులో వేసిన బోరు

తరచూ సమీక్షలు..

రెండు జిల్లాల్లో రూ.23.52 కోట్లతో 118 ఆదర్శ గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. ఇద్దరు కలెక్టర్లు తరచూ సమీక్షిస్తూ తొలి విడత పనులు వేగంగా పూర్తిచేసి రెండు, మూడో విడతపై దృష్టి సారిస్తున్నారు. ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే జడ్పీ సీఈవో వెంటనే తెలియజేయాలని సూచించారు. మరోవైపు బిల్లులకూ ఇబ్బంది లేనందున గుత్తేదారులు సైతం వేగంగా పనులు చేపట్టారు.

జగన్ పాలనలో తొలి విడతా పూర్తికాక..

జగన్ పాలనలో తొలి విడతలో ఎంపికైన ఆదర్శ గ్రామాల్లోనూ అసంపూర్తి నిర్మాణాలు వెక్కిరిస్తున్నాయి. గతంలో చిత్తూరు జిల్లాలో కేవలం రూ.34 లక్షలు, తిరుపతిలో రూ.16 లక్షలు ఖర్చు చేశారు. ఎన్డీయే హయాంలో ఏడాదిన్నరలోనే చిత్తూరులో రూ.2.57 కోట్లు, తిరుపతిలో 1.40 కోట్లు వెచ్చించారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక కేంద్ర నిధులు గరిష్ఠంగా వినియోగిస్తున్నారు.

హస్త కళ.. విజయం

- అక్క స్ఫూర్తి.. సోదరి కీర్తి
- కలంకారీలో జాతీయ అవార్డు సొంతం

విజయలక్ష్మి వేసిన సంపూర్ణ రామాయణం కలంకారీ చిత్రం

శ్రీకాళహస్తి, వెంకటగిరి, న్యూస్‌టుడే: హస్తకళలకు కాణాచిగా శ్రీకాళహస్తి ఘన కీర్తిని పొందుతోంది. ఇక్కడి కళాకారులు జాతీయ స్థాయి అవార్డులతో కళకు మరింత ఖ్యాతిని తీసుకువస్తున్నారు. కేంద్ర జౌళిశాఖ, హస్తకళాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన పోటీల్లో శ్రీకాళహస్తిలో పుట్టి పెరిగిన విజయలక్ష్మి అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం వెంకటగిరికి చెందిన జగన్నాథంను వివాహం చేసుకుని అక్కడే ఉంటున్నారు. ఈమె కుంచె నుంచి జాలువారిన సంపూర్ణ రామాయణం హస్తకళా చిత్రానికి భారత ప్రభుత్వం జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. దిల్లీలో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 998

సోదరి సైతం..: కలంకారీ కళలో విజయలక్ష్మి సోదరి మునిరత్నమ్మ 2008లో జాతీయ అవార్డును అందుకున్నారు. సోదరి ఎలాగైనా జాతీయ స్థాయి అవార్డును అందుకోవాలన్న పట్టుదలతో ఆమె చేత సంపూర్ణ రామాయణం కలంకారీ చిత్రానికి జీవం పోయించింది. అవార్డు అందుకునేలోపు అనారోగ్యానికి గురైన మునిరత్నమ్మ వీరి కుటుంబానికి దూరమయ్యారు. అక్క ఇచ్చిన స్ఫూర్తితోనే ఈ అవార్డును దక్కించుకోగలిగినట్లు ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

తరతరాలుగా నమ్ముకున్నారు

విజయలక్ష్మి తండ్రి మునిరెడ్డి కలంకారీ కళను నమ్ముకున్నారు. ఈ వస్త్రాలకు ఆదరణలేని సమయంలోనే తమిళనాడు, హైదరాబాదు, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించారు. తండ్రి వారసత్వాన్ని కుమార్తెలతో పాటు కుమారుడు అదే రంగంలో తమకంటూ గుర్తింపును పొందారు. రామాయణ, మహాభారత, భాగవతాది ఇతిహాస ఘట్టాలకు కలంకారీ వస్త్రంపై చిత్రరూపంతో జీవం పోయడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.

గోవిందా.. మురుగా.. అనకనే

- మృత్యుఒడికి ముగ్గురు
- అతివేగానికి తోడైన మంచు
- మూడు కుటుంబాల్లో తీరని విషాదం

అరుణ్ కుమార్, సంతానం, శంకర సుబ్రహ్మణ్యం

నగరి, పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుమల వెళ్లి గోవిందా అని.. తిరుత్తణి చేరి మురుగా.. అని ఆయా దేవుళ్లను స్తుతించక ముందే వేర్వేరు కుటుంబాలకు చెందిన ముగ్గురు మృత్యుఒడికి చేరుకున్నారు. అప్పటిదాకా ఆనందంగా గడిపిన వారు క్షణాల్లో హైవేపై విగతజీవులుగా పడి ఉండటం తీవ్రంగా కలచివేసింది.

ప్రతి మంగళవారం తిరుత్తణికి..

తిరుత్తణిలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకోవడానికి తిరుచానూరుకు చెందిన మిత్రులు, శ్రీ పద్మావతీ దేవి ఆలయ పోటు కార్మికులు శంకర సుబ్రహ్మణ్యం, సంతానం తమ కారులో బయల్దేరారు. వీరిరువురు స్నేహితులు. ప్రతి మంగళవారం తిరుత్తణికి వెళ్తుంటారు. అదే క్రమంలో అభిషేకంలో పాల్గొనేందుకు బయల్దేరారు. అదే సమయంలో తమిళనాడులోని చెంగల్పట్టు సమీప మధురాంతకానికి చెందిన అరుణ్‌కుమార్ తన భార్య తమిళసెల్వి, మేనల్లుడు యశ్వంత్‌తో కలిసి కారులో తిరుమలకు వస్తున్నారు. నగరి పరిధిలో హైవే విస్తరణ పనులు జరుగుతుండటంతో ఒకే మార్గంలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. తడుకుపేట కేవీఆర్‌పురం వద్దకు రాగానే.. సుబ్రహ్మణ్యం, సంతానం ప్రయాణిస్తున్న కారు అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొనడంతో ఆ రెండూ నుజ్జునుజ్జయ్యాయి. వీరి కార్లు అతివేగంగా ఢీకొనడంతో అటు అరుణ్.. ఇటు సంతానం, సుబ్రహ్మణ్యం మృతి చెందారు.

భర్త చనిపోయిన విషయం తెలియక..

అరుణ్‌కుమార్ భార్య తమిళసెల్వి హృద్రోగ సమస్యలతో బాధపడుతుండటంతో భర్త మృతి విషయం ఆమెకు ఇంకా చెప్పలేదు. 'ఏమ్మా ఏ ఊరు నుంచి వస్తున్నారు? మీ చిరునామా ఏంటి?' అనే ప్రశ్నలకు ఆమె సమాధానం 'మా ఆయనకు ఫోన్ చేయండి చెబుతారంటూ' ఆమె చెప్పిన మాటలు ప్రతిఒక్కరి కళ్లు చెమర్చాయి. ముగ్గురి మృతిపట్ల రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

ఘటనా స్థలానికి ఎస్పీ

ప్రమాదం జరిగిన వెంటనే ఎస్పీ తుషార్ డూడి, డీఎస్పీ అజీజ్ వచ్చి పరిశీలించారు. అతివేగం వల్లే ఇలా జరిగి ఉండొచ్చని, ఆ సమయంలో మంచు అధికంగా ఉండటమూ మరో కారణం కావొచ్చని పోలీసులు నిర్ధారించారు. ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించే క్రమంలోనూ ప్రమాదం జరిగి ఉండొచ్చనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది.

దెబ్బతిన్న రోడ్లుకు రూ.76 కోట్లు

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: జిల్లాలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారుల మరమ్మతులకు రూ.76 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 71 పనుల ద్వారా 152.476 కి.మీ రోడ్లకు మోక్షం కలగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో జిల్లాలోని రహదారుల మరమ్మతులకు రూ.22 కోట్లు విడుదల చేసిన విషయం విదితమే.

రాతితో నిర్మించి.. కంచెతో కట్టి..!

బెంగళూరు నుంచి చెన్నై వరకు చిత్తూరు మీదుగా వెళ్లే ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంలో భాగంగా గుడిపాల సమీప ఆరు వరుసల రహదారిపై వంతెన నిర్మించారు. దీన్ని సిమెంట్‌తో కాకుండా రాతితో కట్టారు. వంతెన కింద మట్టి వేసి దాని చుట్టూ పెద్దపెద్ద రాళ్లు అమర్చారు. వర్షం కురిస్తే ఆ రాళ్లు జారిపోకుండా వంతెన పటిష్ఠంగా ఉండేందుకు ఇనుప కంచెతో బిగించారు. ఈ రాతి నిర్మాణంతో వంతెన అందంగా.. గట్టిగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. **-ఈనాడు, చిత్తూరు**

ఆనవాళ్లు దొరికాయ్.. చిరుతలున్నాయ్

☛ పూర్తయిన అటవీశాఖ జంతు గణన

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : జిల్లాలోని అడవుల్లో జంతు గణన పూర్తయింది. నాలుగేళ్లకోసారి అటవీ ప్రాంతంలోని జంతువులను లెక్కిస్తారు. ఈనెల 1 నుంచి 8వ తేదీ వరకు జంతు గణన చేశారు. గతంలో జంతువుల లెక్కను కాగితాల్లోనే నమోదు చేసేవారు. అందుకు భిన్నంగా ఈసారి ఆన్‌లైన్ విధానంలో లెక్కించారు.

చిరుత పులి పాద ముద్రలు

☛ **1764 కి.మీ సర్వే..** జిల్లాలోని అటవీ ప్రాంతంలో 1764 కి.మీ. పరిధిలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది కాలి నడకన తిరుగుతూ జంతువుల ఆనవాళ్లను పసిగట్టారు. ఐదు రోజుల పాటు పులులు, చిరుతలు, ఎలుగుబంట్లు, ఇతర మాంసాహార జంతువుల పాద ముద్రలను గుర్తించారు. జంతువుల పెంటికల్, పాదముద్రల చిత్రాలు తీసి ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. జిల్లాలో 1.95 లక్షల హెక్టార్ల అడవులు విస్తరించి ఉన్నాయి. ఇందులో 246 మంది సిబ్బంది పాల్గొన్నారు.

పశ్చిమలో చిరుతలు

పశ్చిమ విభాగం పరిధిలోని అడవుల్లో చిరుత పులులున్నట్లు వాటి పాదముద్రల ద్వారా గుర్తించారు. అరగొండ బీట్ పరిధిలోని శివకోనలో చిరుత ఆనవాళ్లను గుర్తించారు. వీటితో పాటు ఏనుగులు, జింకలు, కొండ చిలువలు, అడవి పందులు, దున్నలు, అడవిపిల్లి, గేదెలు, నెమళ్లు, చుక్కల దుప్పులు, ముళ్ల పందులు, నక్కలు, ముంగీసలు, వివిధ జాతులకు చెందిన పాములు ఉన్నట్లు తేలింది.

ఎవరు చెబితే మాకేంటి..?

- ముఖ్యమంత్రి ఆదేశించినా సీవోఈపై నిర్లక్ష్యం
- ఎక్సలెన్స్‌ను వేధిస్తోన్న ఉద్యోగుల కొరత

ప్రాంతం: కుప్పం
ప్రారంభం: 2019
విస్తీర్ణం: 22.05 ఎకరాలు
హరిత గృహాలు: 10 ఎకరాలు
ఏడాదికి నారుమొక్కల పెంపకం లక్ష్యం: 1.05 లక్షలు
గ్రాఫ్టింగ్(అంటుకట్టే) మొక్కల ఉత్పత్తి: 25 లక్షలు
ఏటా ఆదాయం: రూ.80 లక్షలు
లక్ష్యం: కొత్త పంటల ప్రయోగాత్మక సాగు, నాణ్యమైన నారు మొక్కల ఉత్పత్తి, రైతులకు శిక్షణ
సాగు చేసే పంటలు: చామంతి, బంతిపూలు, క్యాప్సికమ్, గుమ్మడి, జుక్కిని తదితర పంటలు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: ఎంతో ఉన్నతాశయంతో నాణ్యమైన ఉద్యాన పంట ఉత్పత్తులు, రైతులకు అధిక ఆదాయమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ)ను 2019లో ప్రారంభించారు. తరువాత ఐదేళ్ల వైకాపా పాలనలో దీన్ని పట్టించుకోలేదు. గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిసారించింది. సేవలు విస్తరించి రైతులకు లబ్ధి చేకూర్చే దిశగా పరుగులు తీయిస్తోంది.. ఇంతవరకు బాగానేఉన్నా.. ఉద్యోగులు, సిబ్బంది కొరత సీఈవోను తీవ్రంగా వేధిస్తోంది.

సీవోఈలో కూరగాయల నారు మొక్కల ఉత్పత్తి

ఊసేలేని నియామకాలు..

సీఎం చంద్రబాబు.. జనవరిలో కుప్పం పర్యటనలో ఉద్యాన పంటల సాగుపై రైతులతో మాట్లాడారు. తక్షణమే శాశ్వత ఉద్యోగులను నియమించి మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. 11 నెలలు కావస్తున్నా నేటికి నియామక ఊసేలేదు. డిప్యూటేషన్‌పై ఏడీ స్థాయి అధికారితో పాటు ఇద్దరు ఉద్యానశాఖ సహాయకులు మాత్రమే ఉన్నారు.

ఇతర రాష్ట్రాలకు సైతం..

ఇక్కడ నాణ్యమైన అధిక దిగుబడులనిచ్చే తెగుళ్లను తట్టుకునే టమాటా, వంగ, కాకర, బీర, సొర, గుమ్మడి మొక్కలతో పాటు గ్రాఫ్టింగ్ వెజిటబుల్ నారు మొక్కలను ఉత్పత్తి చేస్తారు. జిల్లాలోని రైతులకు రాయితీపై నారు మొక్కలు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు వీటిని ఎగుమతి చేస్తున్నారు. రాష్ట్రంలోనే మొదటగా కుప్పంలో సీవోఈను ఏర్పాటు చేయగా.. తాజాగా పల్నాడు జిల్లాలో మరో సీవోఈ ఏర్పాటైంది. ఉద్యోగాల నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 71,142 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.13 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

2026 సంవత్సరం క్యాలెండర్లు

మీ పేరుతో, సంస్థ పేరుతో, పార్టీ పేరుతో అందముగా ప్రింట్ చేయబడును. మా వద్ద 20"X30", 15"X20" సైజు సింగిల్ షీట్ క్యాలెండర్లు, 15"X10" అట్టతో డైలీషీట్ క్యాలెండర్లు, 12 పేజీలు తెలుగు పంచాంగం క్యాలెండర్లు, డైరీలు కూడా లభించును.

సంప్రదించండి: 70752 01801

విద్యార్థినిపై ఆటో డ్రైవర్ అత్యాచారం

నిందితుడిపై పోక్సో కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: డబ్బు సాయం చేస్తానని బాలికను నమ్మించి గదిలోకి తీసుకెళ్లి ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన ఘటన తిరుపతిలో జరిగింది. అలిపిరి పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. 'కర్నూలు జిల్లాకు చెందిన బాలిక (16) తిరుపతిలోని కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సమీపంలోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటోంది. రెండునెలల కిందట హాస్టల్ మారే క్రమంలో లగేజీ తరలించేందుకు దారిలో వెళ్తున్న ర్యాపిడో ఆటోను ఆపింది. అనంతరం ఛార్జీలను ఫోన్‌పే ద్వారా చెల్లించింది. ఆ నంబరు గుర్తు పెట్టుకున్న ఆటోడ్రైవర్ తరచూ బాలికతో మాట్లాడేవాడు. ఎక్కడికైనా వెళ్లాలన్నా.. ఏదైనా సాయం కావాలన్నా ఫోన్ చేయమని నమ్మించాడు. ఈనెల 2వ తేదీన డబ్బు సాయం చేస్తానని చెప్పి సమీప కూడలిలో ఆటోలో ఎక్కించుకుని ఓ గదికి తీసుకెళ్లాడు. అక్కడ అత్యాచారానికి పాల్పడిన అనంతరం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి తిరిగి హాస్టల్ వద్ద వదిలిపెట్టాడు. అనారోగ్యానికి గురైన బాలిక సోమవారం రాత్రి స్నేహితులతో కలిసి అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

MIOT HOSPITALS OUTREACH CLINIC TIRUPATI

MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి స్పెషలిస్టులు విచ్చేయుచున్నారు

@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి

డయాబెటిస్ & ఎండోక్రినాలజీ

రోగలక్షణాలు మరియు రుగ్మతలు: • మధుమేహ సమస్యలు • థైరాయిడ్ సమస్యలు • లిపిడ్ రుగ్మతలు • హైపర్ టెన్షన్ సమస్యలు • ఎదుగుదలకు సంబంధించిన రుగ్మతలు • ఇన్‌ఫెర్టిలిటీ (సంతానలేమి) • పాలీసిస్టిక్ ఒవారీ వ్యాధి (PCOD) • ఇతర నెలసరి రుగ్మతలు

Prof. Dr. S. Sridhar MD (Medicine), DM (Endocrinology), FRCP
HOD - Department of Diabetology & Endocrinology

ఆర్థోపెడిక్స్

మా క్లినిక్ దిగువ స్పెషాలిటీస్‌ని కవర్ చేస్తుంది:
• రూపవికృతిని సరి చేయడం (పీడియాట్రిక్ & యాక్సిడెంట్‌లు) • జాయింట్ రీప్లేస్‌మెంట్ (భుజాలు) • మోచేయి • తుంటి మరియు మోకాలు • వెన్ను మరియు స్పోర్ట్స్ మెడిసిన్

Dr. N. Akilesh Kumar MBBS, D.Ortho
Orthopaedic Surgeon

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

తేదీ మరియు సమయం: 13 డిసెంబర్ 2025 శనివారం (10am - 4pm) | కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/- | అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111, +91 70953 85333

*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com I www.miotinternational.com

(c) eenadu

రాజీమార్గం.. సత్వర న్యాయం

13న జాతీయ లోక్‌అదాలత్

న్యూస్‌టుడే, చిత్తూరు(న్యాయవిభాగం)

చిన్నచిన్న వివాదాలతో పలువురు నిత్యం కోర్టుల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతుంటారు.. డబ్బు, సమయం వృథాతో పాటు తీవ్రమైన ఒత్తిడికి లోనవు తుంటారు.. ప్రజలకు న్యాయసేవలు సులభంగా అందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడు తోంది.. అందులో ప్రధానమైనవి రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారం.. వీరికి జాతీయ లోక్‌అదాలత్ అండగా నిలుస్తోంది.. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కక్షిదారుల పరస్పర అంగీకారంతో వేలాది కేసులు పరిష్కారమ వుతున్నాయి..

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు జరి గిన మూడు జాతీయ లోక్ అదాలత్ ద్వారా 22,482 కేసులు పరిష్కరించారు.

ఎలాంటి కేసులంటే..

కుటుంబ తగాదాలు, భార్యాభ ర్తల గొడవలు, చెక్‌బౌన్స్, ఆస్తి గొడవలు, రహదారి ప్రమాదాలు, బీమా వివాదాలు, విద్యుత్తు చౌర్యం, ట్రాఫిక్ ఉల్లంఘనలు, బ్యాంకు రుణాల వివాదాలు, పెట్టీ కేసులు, పారిశ్రామిక యాజమాన్య వివాదాలతో పాటు రాజీకి అర్హ మైన క్రిమినల్ కేసులను ఈ అదా లత్‌లో పరిష్కరించనున్నారు.

- పోలీసు, రెవెన్యూ, బీమా సంస్థలు, బ్యాంకుల అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారు లతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, ఇతర న్యాయమూ ర్తులు సమావేశాలు నిర్వహిస్తూ కేసులు పరిష్కరించేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రతి రోజు ప్రీ- లోక్ అదాలత్ నిర్వహిస్తూ పలు కేసులు పరిష్కరిస్తున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది పరిష్కరించిన కేసుల వివరాలిలా..

అదాలత్ జరిగినది	పరిష్కరించినవి
మార్చి 08	8,317
జులై 05	6,582
సెప్టెంబరు 13	7,583

విస్తృత ప్రచారం..

ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఈ నెల 13న జాతీయ లోక్ అదా లత్ నిర్వహించను న్నారు. ఈ నేపథ్యంలో అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులు పరిష్కరించుకునేలా విస్తృత ప్రచా రంతో పాటు పోలీసు అధికారులు, కక్షిదా రులకు అవగాహన కల్పిస్తున్నారు. కేసులు రాజీమార్గంలో పరిష్కరించుకుంటే ఒన గూరే ప్రయోజనాలు తెలియజేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

కేసులను రాజీమా ర్గంలో సామరస్యపూర్వ కంగా పరిష్కరించుకోవడా నికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుంది. కక్షి దారులు రాజీ ధోరణి అవలంబిస్తే కేసుల నుంచి విముక్తి లభించి ఉపశమనం కలు గుతుంది. లోక్ అదాలత్ తీర్పు సుప్రీం కోర్టు తీర్పుతో సమానం. మరో అప్పీలు ఉండదు. కక్షిదారులు సద్వినియోగం చేసు కోవాలి. **-అరుణ సారిక, ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చిత్తూరు**

కొత్త ఏడాది.. మదనపల్లె నుంచే పాలన

ప్రభుత్వ కార్యాలయాలకు వేదిక కానున్న బీటీ కళాశాల ప్రాంగణం

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- మదనపల్లె గ్రామీణ, పుంగనూరు: కొత్తగా ఏర్పాటవుతున్న మదనపల్లె జిల్లా కార్యకలాపాలు నూతన సంవ త్సరం జనవరి 1 నుంచి ప్రారంభం కానున్నాయి.

కార్యాలయాలకు భవనాల పరిశీలన

ఈ మేరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన సంకేతాలందాయి. ఈలోపు ప్రభుత్వ కార్యాలయాలు ఎంపిక చేయాలంటూ ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ నిషాంత్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు.



అనువైన భవనాలు దొరకడం లేదు. వారం రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాల ఎంపిక చేసి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాల్సి ఉంది. జనవరి 26న గణతంత్ర వేడుకలు కొత్త జిల్లాలో జరగను న్నాయి. ఇందుకు బెంగ ళూరు రోడ్డులోని బీటీ కళా శాల మైదానంలో నిర్వహించవ చ్చనే అభిప్రాయానికి వచ్చారు.

ఇదిగో ఇక్కడే కలెక్టరేట్

ప్రాథమికంగా సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంగా ఎంపిక చేయనున్నారు. ఇటీవల ప్రారంభించిన డీఎల్ డీవో కార్యాలయానికి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని మార్చాలని భావిస్తున్నారు. ఇతర విభాగాల ఎంపికలకు కలెక్టర్‌తో పాటు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి కసరత్తు చేస్తున్నారు. బీటీ కళాశాలలో కొన్ని విభాగాలను, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశా లను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయా లకు తాత్కాలికంగా వినియోగించుకోవాలని భావి స్తున్నారు. ఇంకా అవసరమైన పక్షంలో ప్రైవేటు భవనాల కోసం ఆరా తీస్తున్నారు.

బీటీ కళాశాల మైదానంలో గణతంత్ర వేడుకలు

జిల్లా కేంద్రంలో దాదాపు 60 ప్రభుత్వ విభాగాలుం టాయి. వీటన్నింటికీ తాత్కా లిక కార్యాలయాలు అవసరం కాగా 50 శాతం వరకు ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయొచ్చనే అభిప్రాయానికి జిల్లా ఉన్నతాధికారులొచ్చారు. మిగిలిన వాటి కోసం ప్రైవేటు భవనాలను ఎంపిక చేయను న్నారు. ఎస్పీ కార్యాలయానికి

నాలుగు నియోజకవర్గాలతో జిల్లా

తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గా లతో మదనపల్లె జిల్లా ఏర్పాటవుతోంది. మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లు ఈ జిల్లాలో ఉండనున్నాయి. పుంగనూరు నియోజకవర్గానికి చెందిన రొంపిచెర్ల మండలం మదనపల్లె జిల్లాలో ఉండనుండగా రెవెన్యూ డివిజన్ మాత్రం చిత్తూరులో ఉంటోంది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్‌లోనూ పేర్కొన్నారు. పీలేరు రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పీలేరు సమీపంలోని రొంపిచెర్లను చిత్తూరు రెవెన్యూ డివిజన్‌లో ఉంచాలనే ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

డిప్యూటీ సీఎం ఫొటో మార్ఫింగ్‌పై ఫిర్యాదు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటో మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసిన వైకాపా అనుచరులపై చర్యలు తీసుకోవాలని జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, నాయకులు కోరారు. మంగళవారం శాంతి భద్రతల అద నపు ఎస్పీ రవి మనోహరాచారికి ఫిర్యాదుపత్రం అందజేశారు. పవన్ కల్యాణ్‌పై ఇష్టానుసారం పోస్టులు పెడితే ఊరుకోమని, వైకాపా సోషల్ మీడియా విభాగం హద్దులు దాటుతోందని మండిప డ్డారు. అనంతరం తూర్పు పోలీసులు కేసు నమోదు చేశారు.

వేగంగా విద్యుత్తు లైన్ల అభివృద్ధి పనులు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలో వేగంగా నూతన విద్యుత్తు లైన్ల అభివృద్ధి పనులు చేపట్టాలని ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్ ఆదేశించారు. స్థానిక ఎస్‌ఈ కార్యాలయంలో మంగళ వారం కన్‌స్ట్రక్షన్ విభాగ ఇంజినీర్లతో సమీక్షించారు.

నేటి నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ప్రారంభం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు 3, 5 సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మరోవైపు ఈ ఏడాది ఏప్రిల్ 23 నుంచి 30 వరకు నిర్వహించిన రెండు, నాలుగు సెమిస్టర్ల ఫలితాలు ఇంతవరకు ప్రకటించకపోవడంపై విద్యార్థులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయం ప్రారంభం

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వాసుపత్రి ప్రాంగ ణంలో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే జగన్మోహన్ మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యాలయాల్ని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులు

జనవరి 1 నుంచి పార్కింగ్ రుసుం వసూలు ఉండదు.. చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జనవరి ఒకటో తేదీ నుంచి పార్కింగ్ రుసుం వసూలు ఉండబో దని ఎమ్మెల్యే తెలిపారు. రోగులకు మధ్యాహ్న భోజన నాణ్యతను ఎమ్మెల్యే పరిశీలించారు.

నూతన డీఈవోగా రాజేంద్రప్రసాద్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లా నూతన విద్యాశాఖా ధికారిగా రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. ప్రస్తుత డీఈవో వరలక్ష్మిని కార్వేటినగరం డైట్ కళాశాల ప్రిన్సిప ల్‌గా బదిలీ చేస్తూ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్నారు. అనంత పురం జిల్లా బుక్కపట్నం డైట్ కళాశాల సీనియర్ అధ్యా పకులుగా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన గతంలో రాయచోటి డైట్ కళాశాల అధ్యాపకుడిగా పనిచేస్తూ రాయచోటి డీవైఈవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో నిధుల దుర్వినియోగం విషయమై ప్రభుత్వం ఆయన్ను విధుల నుంచి తాత్కాలికంగా తొలగించింది.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in, బ్రాంచ్ కార్యాలయము : పలమనేరు

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో** విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేదీ: 09.11.2022 వారి ఆదేశాలతో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం** చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిస్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.04.12.2025న** లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **ఎస్.షౌకత్,** తండ్రి బషీర్, డి.నెం.13-191, దండపల్లి, దర్గా దగ్గర, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408
2) **ఎస్.గులాబీ,** భర్త షౌకత్, డి.నెం.13-191, దండపల్లి, దర్గా దగ్గర, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408
3) **ఎస్.హయాత్,** తండ్రి బషీర్, డి.నెం.13-191, దండపల్లి, దర్గా దగ్గర, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: **రూ.29,82,388/-** (ఇరవై తొమ్మిది లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది:**25.08.2025** ఋణఖాతా నెం.**PLMNRTF2301310001**
రుణమొత్తం: **రూ.25,00,000/-** (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
స్వాధీనం చేసుకున్న తేది: **04.12.2025**

స్థిరాస్తుల వివరములు:-

చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్‌జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు టౌన్ & మున్సిపాలిటీ పలమనేరు గ్రామలెక్కదాఖలా వార్డునెం.13, దండపల్లి రెసిడెన్షియల్ ఏరియా సర్కారు మెట్ట సర్వేనెం.527లోని ప్లాటునెం.8. హద్దులు: తూర్పు: గోవిందప్ప స్థలాలు, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం:ప్లాటు నెం.9లోని సురేంద్రారెడ్డి స్థలం, దక్షిణం: ప్లాటునెం.7 లోని స్థలం. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.240మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25అ. లేదా 7.620మీ. వెరశి 1250 చ.అ. లేదా 138.88 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: పలమనేరు సం/- అధీకృత అధికారి,
తేది: 04.12.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

> ❖ పుత్తూరులోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో వంద మంది విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు రెండ్రోజులు ఆలస్యమైంది. వాస్తవానికి యూనివర్సిటీ పరీక్ష ఫీజు రూ.1,100. రెండ్రోజుల ఆలస్యానికి ఒక్కో విద్యార్థికి రూ.3 వేలు అపరాధంతో రూ.3 లక్షలు చెల్లించాల్సి వచ్చింది. ఇదంతా విద్యార్థులపై భారం పడుతుందని ఎస్వీయూ అధికారులకు కళాశాల యాజమాన్యం విన్న వించినా తాము చేసేదేమీ లేదని స్పష్టం చేయడం గమనార్హం.

> ❖ శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు కళాశాలలో 350 మంది డిగ్రీ చదువుతున్నారు. వారు పరీక్ష ఫీజు యూనివర్సిటీ నిర్ణయించిన సమయానికి కట్టలేదు. దీంతో వారి వద్ద యూనివర్సిటీ అధికారులు ముక్కు పిండి ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 వేలు చొప్పున రూ. 10.50 లక్షలు వసూలు చేశారు.

అమ్మో.. ఇవేం ఫీజులు

❖ విద్యార్థులపై పెనుభారం ❖ మసకబారుతున్న ఎస్వీయూ ప్రతిష్ఠ

పుత్తూరు, న్యూస్‌టుడే: ఫీజుల వ్యవహారంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అనుసరిస్తోన్న తీరు పలు కళాశాలలకు ఇబ్బందిగా మారింది. ఫీజులపై ప్రశ్నిస్తే వర్సిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బం దికి వేతనాలు ప్రభుత్వం ఇవ్వడం లేదని, ఈ ఫీజుల ద్వారా వేతనాలు ఇస్తున్నట్లు అధికారులు సెలవిస్తున్నారు. ఇక్కడ కొనసా గలేమంటూ వర్సిటీ పరిధిలోని పలు కళాశా లల యాజమాన్యాలు నాలుగు రోజుల క్రితం వీసీని కలిసి వినతిపత్రం అందజే శారు. ఫీజులు ఇలా వసూలు చేస్తే తాము జేఎన్‌టీయూకు వెళ్తామని, తమకు ఎన్‌వోసీ ఇవ్వాలని కోరారు. దీంతో తేరుకున్న వీసీ హడావుడిగా బుధవారం సమావేశం ఏర్పాటు చేసి ఆయా కళాశాలల యాజమా న్యాలు రావాలని కోరారు.

ఉమ్మడి జిల్లాలో ఎస్వీయూ పరిధిలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలు 18

జేఎన్‌టీయూలో నెలకే ఫలితాలు

జేఎన్‌టీయూ పరిధిలో పరీక్షలు ఫలి తాలు నెల రోజుల్లోనే వెలువడతాయి. అదే ఎస్వీయూ పరిధిలో ఏడాదైనా విడుదలవవు. విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు గొడవ చేస్తే గానీ ప్రకటిం చలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో అధికారులు ఎస్వీయూ ప్రతిష్ఠ మసకబారక ముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఫీజు	ఎస్వీయూ	జేఎన్‌టీయూ
అఫిలియేషన్	రూ.86 వేలు	రూ.25 వేలు
సెమిస్టర్ పరీక్షలు	రూ.4,200	రూ.750

✳ వీటికి తోడు ఎస్వీయూలో ఏటా 10 శాతం చొప్పున ఫీజు పెంచుతున్నారు.

ఇక్కడ ఖైదీలు పెట్రోలు నింపుతారు

ఖైదీలచే నిర్వహించే పెట్రోలు బంకు పలమనేరులో ప్రారంభానికి సిద్ధమవు తోంది. ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ బంకును ఏర్పాటు చేస్తు న్నారు. గతంలో ఇక్కడ సబ్‌జైలు ఉండేది. జైలు భవనాలు శిథిలావస్థకు చేర డంతో అధికారులు ఇక్కడున్న ఖైదీలను మదనపల్లెకు పంపారు. ఆ తర్వాత ఆ స్థలంలో పెట్రోలు బంకు ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఈనె లాఖరులోగా బంకు ప్రారంభోత్సవం చేపట్టనున్నట్లు మదనపల్లె సబ్‌జైలు అధి కారి లక్ష్మణరావు తెలిపారు. **- న్యూస్‌టుడే, పలమనేరు**

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే క్రిమినల్ చర్యలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహిం చినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన పీసీపీఎన్‌డీటీ చట్టం జిల్లా కమిటీ సమావే శంలో ఆయన మాట్లాడారు.

- 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ బుధవారం జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఉదయం 10.30 గంటలకు జరిగే సమీక్షలో ఆరోగ్య, విద్య ఇతర కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షిస్తారని పేర్కొన్నారు.

ఇండిగో విమానం రద్దు

రేణిగుంట, న్యూస్‌టుడే: ముంబై నుంచి హైదరాబాదు మీదగా రేణిగుంటకు ప్రతి రోజు రాత్రి రాకపోకలు సాగించే ఇండిగో విమానాన్ని సంస్థ అధికారులు రద్దు చేశారు. ఇండిగో సంక్షోభం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నా కొన్ని సర్వీ సులను రద్దు చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ సర్వీసును సోమవారం రద్దు చేశారు. మంగళవారం కూడా ఈ సర్వీసును రద్దు చేశారు.

భూ కాలుష్యాన్ని తగ్గిద్దాం

విద్యార్థులు భూకాలుష్య నివారణపై అవగాహన కలిగి ఉండాలని వ్యవ సాయశాఖ అధికారి అప్పోజీ పేర్కొన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠ శాలలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవ శ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. **- న్యూస్‌టుడే, వి.కోట**

గంగమ్మ ఆలయాభివృద్ధికి రూ.2.50 కోట్లు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సోదరిగా, తిరుపతివాసుల కొంగు బంగారమై విరాజుల్లుతున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి ఆలయ అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తితిదే నుంచి రూ.2.50 కోట్ల విడుదలకు అనుమతిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సెమిస్టర్ పరీక్ష ఫలితాల వెల్లడి

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ పరీక్షల విభాగం అధికారులు మంగళవారం పలు పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జనవరిలో నిర్వహించిన ఎంఏ, ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ ఫలితాలు వెల్లడిం చారు. ఇందులో ఎంఏ ఎకనామిక్స్ ఫిలాసఫీ, సోషియాలజీ, ఎమ్మె స్సీలో జియోగ్రఫీ, అప్లైడ్ స్టాటిస్టిక్స్, ఆంథ్రోపాలజీ, సైకాలజీ, కౌన్సె లింగ్ సైకాలజీ ఉన్నాయి. పీజీ ఎం.ఎల్.ఐ.ఎస్.సి. మొదటి సెమి స్టర్, రెండో సెమిస్టర్ ఫలితాలు వెల్లడించారు. దూరవిద్య విభా గంలో పీజీ డిప్లొమా ఇన్ ఐఆర్‌పీఎం పరీక్షలు ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించగా ఆ ఫలితాలతో పాటు బీఏ, బీకాం, బీఎస్సీ ఫలితాలు వెల్లడించారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ చూడాలని పేర్కొన్నారు.

కుప్పం, కాణిపాకం జాతీయ రహదారుల అనుసంధానం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కుప్పం, కాణిపాకం జాతీయ రహ దారులు అనుసంధానించనున్నామని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఎన్‌హెచ్‌ఏఐల కనెక్టి విటీ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా, రహదారుల అనుసంధానానికి అనుమతి వచ్చిందని చెప్పారు. ఈ నెల 15న టెండర్లు ఖరారు చేసి నిర్మాణ పనులు అప్పగించనున్నారని ఎంపీ పేర్కొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/శాఖ): యాక్సిస్ బ్యాంక్, డి.నెం.24-16, 17 & 18, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు, కడప - 516360

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిశూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. [illegible] శ్రీ Ch మధుసూదన్ & శ్రీమతి Ch హేమలత [illegible] 13.01.2026 [illegible]

రిజర్వు ధర (రూ.లలో)	రూ. 3,19,58,147/- [illegible]
ధరావతు (రూ.లలో)	రూ. 31,95,815/- [illegible]
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 25,000/- [illegible]
ధరావతు బిడ్ల దాఖలు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	12.01.2026 సా.5.00 గం.ల [illegible] యాక్సిస్ బ్యాంక్, డి.నెం.24-16, 17 & 18, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు, కడప - 516360 [illegible]
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం	13.01.2026 ఉ. 11.00 [illegible] https://axisbank.auctiontiger.net [illegible]

[illegible] https://www.axisbank.com/auction-retail [illegible] https://axisbank.auctiontiger.net [illegible]

తేది: 09-12-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: చిత్తూరు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

అంధ స్కేటర్ ప్రతిభ

ప్రశంసాపత్రాల అందజేత

వడమాలపేట, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలం ఎండీ పుత్తూ రుకు చెందిన హర్షవర్ధన్ మురారి హైవేపై తన 220 కిమీ మేర స్కేటింగ్ పూర్తిచేయడంతో పలు సంస్థల ప్రతినిధులు అతడిని అభినందించి ప్రశంసాపత్రాలు, రికార్డ్ తాలూకా పత్రాలు అంద జేశారు. పుట్టుకతో అంధుడైన ఈ బాలుడు సోమవారం కర్ణాటక సరిహద్దు నంగిలి నుంచి స్కేటింగ్ ప్రారంభించి అర్ధరాత్రి 2.30 గంటలకు వడమాలపేట మండలంలోని ఎస్వీపురం టోల్‌ప్లాజా వద్ద ముగించాడు. ఈ సందర్భంగా జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు, వండర్ బుక్ ఆఫ్ రికార్డు, వజ్ర వరల్డ్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు నరేంద్రరావు, అర్జున్‌కుమార్, హరిణి.. హర్షవర్ధన్‌ను అభినం దించి అవార్డులు అందజేశారు. కోచ్‌లు ప్రతాప్, ప్రేమనాథ్ తది తరులు పాల్గొన్నారు.

హర్షవర్ధన్‌కి అవార్డు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

మూడు బృందాలుగా గజరాజులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: యాదమరి మండలం లోని మాదిరెడ్డిపల్లె, ఎగువపాతపాళ్యం పరిసరాల్లో గత రెండ్రోజులుగా పంటలపై దాడులు చేసి గజరాజులు మంగళవారం మూడు బృందాలుగా విడిపోయాయని ఎఫ్ బీవో ప్రతాప్ తెలిపారు. 14 ఏనుగుల గుంపు బంగారు పాళ్యం మండలంలోని ఎద్దులవారిపల్లె అటవీ ప్రాంత సరి హద్దులోని పాతిబండ వద్ద ఉండటంతో ఆ ప్రాంత రైతు లను అప్రమత్తం చేశామన్నారు. పంటలపై దాడుల నివా రణకు ముగ్గురు ట్రాకర్లను నియమించామన్నారు. మరో రెండు ఏనుగులు, ఓ గున్న ఏనుగు రాగిమానుపెంట అటవీ ప్రాంతంలో ఉండటంతో అక్కడా ట్రాకర్లను నియ మించి బాణసంచా కాల్చి గజరాజులు పంటల వైపు రాకుండా చేశామన్నారు. మరో ఒంటరి ఏనుగు మాదిరెడ్డి పల్లె సమీప ఎగువ పాతపాళ్యం అటవీ ప్రాంతంలో ఉంద న్నారు. వీటిని తమిళనాడు వైపు మళ్లించేందుకు ప్రయత్ని స్తున్నామని పేర్కొన్నారు.

వృద్ధురాలిని కాపాడబోయి మృత్యు ఒడిలోకి

గుణశేఖర్

నారాయణవనం: అరుణానదిలో కొట్టుకుపోతున్న వృద్ధురాలిని కాపాడబోయిన వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటనలో ఇద్దరూ మృతి చెందారు. నారాయణవనం మండలంలో మంగళ వారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలం లోని తిరువట్యం ఎస్సీ కాలనీలో నాగరాణి మృతి చెందింది. మంగ ళవారం ఆమె దహన క్రియలకు నగరి మండలం గుండ్రాజుకుప్ప ముకు చెందిన గుణశేఖర్ అలియాస్ యాకూబ్(37) కుటుంబ సభ్యులు, బంధువులతో హాజరయ్యాడు. ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. అదే సమయంలో నారాయణ వనం రజక కాలనీకి చెందిన వృద్ధురాలు అంకమ్మ(72) తిరువట్యం కాజ్‌వే అరుణానది వద్ద దుస్తులు ఉతుకుతూ నదిలో పడిపోయింది. నీటిలో మునిగిపోతున్న అంకమ్మను కాపాడేందుకు నదిలోకి దూకిన గుణశేఖర్ కొద్ది దూరం ప్రవాహంలో ఈదుకుంటూ వెళ్లాడు. అతని ప్యాంటు ఊడిపోవడంతో ఈదలేక నీటిలో మునిగిపోయాడు. వెను కనే మోటార్ సైకిల్‌పై వస్తున్న గుణశేఖర్ తోడళ్లుడు, కళింమిట్టకు చెందిన చిన్నదొరై నదిలో దూకి అంకమ్మను బయటకు లాగారు. అప్పటికే అంకమ్మ మృతి చెందింది. బండరాళ్ల మధ్యలో ఇరుక్కు పోయిన గుణశేఖర్‌ను బయటకు తీసుకువచ్చారు. అప్ప టికే గుణశేఖర్ మృతి చెందినట్లు గుర్తించారు. ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆93812 87629.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి మెగాసిటీలో తక్కువ బడ్జెట్‌కే తూర్పుముఖం గల తుడా అప్రూవల్ ప్లాట్ తక్కువ ధరకు అందుబాటులో కలవు. ✆ 82470 75857, 94943 92069.

JOBS

Immediate Joining: Wanted 3 x Accountants (M Com/CA), 5 x Computer Operator (Any Degree), 4 x Hindi Voice (Any Degree), for YV Accounting Solutions at Tirupati. Call: 8019670067.

Wanted Managers/ Marketing Executives/ Receptionist/ Telecallers for a Reputed Company @ Tirupati. ✆ 9949622043.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

తిరుపతిలోని బిస్కెట్ కంపెనీలో పనిచేయుటకు క్యాషియర్స్ అర్హత: ఇంటర్/ డిగ్రీ & డెలివరీ బాయ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌కి లేడీస్ కావలెను. Age:25సం|| లోపల, అర్హత:10th క్లాస్ చదువులేకున్నా పర్వాలేదు. ✆ 99660 84429.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

తిరుపతిలో గవర్నమెంట్ సెక్టార్‌లో నడుపు ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ వర్క్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. Con: 95421 94369.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

రాష్ట్ర ఖోఖో సంఘం సంయుక్త కార్యదర్శిగా బాలాజీ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఖోఖో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా విశ్రాంత డీవైఈవో బాలాజీ ఎన్నికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఆదివారం జరిగిన సంఘం కార్యవర్గ సమావేశంలో సంయుక్త కార్యదర్శిగా బాలాజీని, కార్యవర్గ సభ్యుడిగా రాజేష్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

రేపు ఎంపీపీ ఎన్నిక

నిండ్ర, న్యూస్‌టుడే: నూతన ఎంపీపీ ఎన్నిక సమావేశం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఈ నెల 11న గురువారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ఎన్నికల అధికారి, నగరి ఆర్డీవో అనుపమ సమక్షంలో నిర్వహిస్తామని ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ తెలిపారు.

12న కార్తిక లక్ష దీపోత్సవం

పుత్తూరు: పట్టణంలోని శ్రీకామాక్షి సమేత శ్రీసదాశివేశ్వరాలయంలో ఈ నెల 12న సాయంత్రం 5.30గంటలకు లక్ష దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ పాలక మండలి, శివ సేవకులు మంగళవారం తెలిపారు.

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: ఎస్‌ఆర్‌కండ్రిగ గ్రామ పంచాయతీలోని తొట్టికండ్రిగ దళితవాడ వీధుల్లోని మురుగునీటి కాలువలు అధ్వానంగా ఉంది. -మురుగేష్, గ్రామస్థుడు

సమాధానం: గ్రామ వీధుల్లో మురుగు ఇప్పటికే తొలగింపజేశాం. వర్షపు నీరు నిలవకుండా చూస్తాం. -సుధాకర్, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, తవణంపల్లె: సమస్య: ఐరాల క్రాస్ దగ్గర ఆరగొండ వెళ్లే దారిలో చర్చి సమీప ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. - స్థానికుడు

సమాధానం: సమస్య త్వరగా పరిష్కరిస్తాం. - శారదేవి, ఏఈ, ట్రాన్స్‌కో, పైపల్లె

న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు: సమస్య: సుందరరాజపురం వద్ద విద్యుత్తు స్తంభం పిచ్చిమొక్కలతో ప్రమాదకరంగా ఉంది. -నరేష్, స్థానికుడు

సమాధానం: స్తంభానికి పాకిన పిచ్చిమొక్క తీగలు తొలగింపజేస్తాం. -మురళి, ట్రాన్స్‌కో పర్యవేక్షకులు

న్యూస్‌టుడే, వదమాలపేట: సమస్య: కోనేటిమంగళం గ్రామంలోని కాల్వలో చెత్తాచెదారం చేరి అధ్వానంగా ఉంది. -మురళి, గ్రామస్థుడు

సమాధానం: రెండ్రోజుల్లో కాల్వలు శుభ్రం చేయిస్తాం. -మోహన్‌రావు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: స్థానిక పంచాయతీ దళితవాడ గ్రామంలోని కాలువ అధ్వానంగా మారింది. -గ్రామస్థులు

పరిష్కారం: కాలువలో నిలిచిన బురద వెంటనే తొలగింపజేస్తాం. -సతీష్‌రాజు, ఎంపీడీవో

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: వళ్లియప్పనగర్‌లోని కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. - స్థానికులు

సమాధానం: కాలువల్లో పూడిక తొలగింపజేస్తాం. -లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ

నూతన పాలకవర్గ సభ్యులు

కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయ నూతన పాలకవర్గం

నగరి, న్యూస్‌టుడే: పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయ నూతన పాలక మండలి సభ్యులను నియమించారని కార్యదర్శి ఎం.శ్రీరామ్‌బాబు మంగళవారం తెలిపారు. పాలకమండలి గౌరవాధ్యక్షుడిగా రొక్కం బాలాజీ, అధ్యక్షుడిగా ఎస్.కె.బ్రహ్మానందం నియమితులయ్యారని చెప్పారు. ఉపాధ్యక్షుడిగా వి.సుబ్రహ్మణ్యం(బుజ్జి), కార్యదర్శిగా మాదాకం శ్రీరామ్‌బాబు, ఉప కార్యదర్శిగా ఎస్.రవికుమార్, కోశాధికారిగా కె.కోటేశ్వరరావు, మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారన్నారు. వీరితోపాటు.. ఆలయ సలహాదారులుగా డి.వి.శ్రీనివాసులు, కె.చంద్రబాబు, కె.విజయ్‌కుమార్‌ను నియమించారని పేర్కొన్నారు.

ఇక ఛాయ్ దుకాణాలు

• డ్వాక్రా మహిళలతో ఏర్పాటు • చిత్తూరులో ఐదు ప్రాంతాల్లో

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

ఛాయ్.. ఉదయం.. సాయంత్రం తీసుకోవడం భారతీయులకు అలవాటుగా మారింది. దీన్ని సేవించకుంటే మనసు ఆదోలా ఉంటుంది.. తాగితే కాస్త నూతనోత్సాహం.. ఏడాదికి భారత్‌లో ఛాయ్ దుకాణాల్లో రూ.30 వేల కోట్ల వ్యాపారం సాగుతుందని అంచనా.. ఇలాంటి లాభదాయకమైన వ్యాపారాన్ని డ్వాక్రా మహిళలకు నిర్వహించి వారికి ఆర్థిక స్వావలంబన కల్పించడానికి మెప్మా శ్రీకారం చుట్టింది.. చిత్తూరు నగరంలోనూ ఐదు ప్రాంతాల్లో మెప్మా ఆధ్వర్యంలో ఛాయ్ దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు.



మెప్మా లోగో ఛాయ్

18 రకాల పరిచయం..

దాదాపు 18 రకాల ఛాయ్‌ను నగర ప్రజలకు పరిచయం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో 1, పీసీఆర్ కూడలిలో 1, గిరింపేటలో 2, సీబీ రోడ్డులో 1, అమూల్ డెయిరీ ఎదురుగా ఈ ఛాయ్ రస్తాలు ఏర్పాటు చేయనున్నారు. మెప్మా సహకారంతో డ్వాక్రా మహిళలతో నిర్వహించడానికి ఇప్పటికే ఆరుగురు సభ్యులను ఎంపిక చేశారు. ఒక్కో సభ్యురాలికి రూ.6 లక్షల బ్యాంకు లింకేజీ రుణాన్ని మంజూరు చేయించనున్నారు. ఇటీవల కుప్పంలో నారా భువనేశ్వరి ఛాయ్ రస్తా ప్రారంభించారు. త్వరలో నగరంలోనూ ప్రారంభించ డానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. 10 అడుగుల వెడల్పు.. 15 అడుగుల పొడవు పరిమాణం కలిగిన కంటెయినర్‌తో ఆయా దుకాణాలు ఏర్పాటు చేస్తారు. రుచి, శుచి, నాణ్యతే ధ్యేయంగా వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. తక్కువ ధరకు టీ, కాఫీతో పాటు.. చిరుతిళ్ల(స్నాక్స్)ను దుకాణాల్లో అందుబాటులో పెట్టనున్నారు.

సభ్యులకు శిక్షణ..

ఎంపిక చేసిన సభ్యులకు రుణ సాయంతో పాటు వ్యాపారంలో రాణించేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. 12 నెలల్లో పెట్టుబడిని తిరిగి పొందడానికి అవసరమైన సహకారాన్ని మెప్మా అందించనుంది. ఫ్రాంచైజ్ ద్వారా ఛాయ్ రస్తా ఏర్పాటు చేసి మెనూ, బ్రాండ్, మార్కెటింగ్, సరఫరా వంటి లావాదేవీలు డిజిటల్ విధానంలో చేపడతారు. టీ, కాఫీ తయారీకి అధునాతన సాంకేతికతో యంత్రాలు వినియోగిస్తారు. డ్వాక్రా మహిళలకు స్థిరమైన ఆదాయమే లక్ష్యంగా ఛాయ్ రస్తాను నగరంలో ఐదు చోట్ల ప్రారంభించనున్నారు. మరోవైపు తక్కువ ధరకు ఆహారాన్ని అందించడానికి నగరంలో తృప్తి క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. నగర శివారులోని లక్ష్మయ్య కండ్రిగలో దీని నిర్వహణకు జ్యోతి అనే డ్వాక్రా సభ్యురాలిని ఎంపిక చేశారు. రూ.13.75 లక్షల బ్యాంకు రుణంతో ఆధునిక సొంత స్థలంలో దీన్ని త్వరలో ప్రారంభించనున్నారు.

ఆర్థికాభివృద్ధే లక్ష్యం..

డ్వాక్రా మహిళల జీవన విధానాన్ని ఆర్థికంగా మెరుగుపరచడానికి ఛాయ్ వ్యాపారాన్ని నిర్వహించే అవకాశం ప్రభుత్వం కల్పించింది. త్వరలో అన్ని వసతులతో ఈ దుకాణాలు నగరంలో ప్రారంభించనున్నాం.. డ్వాక్రా మహిళల్ని వ్యాపారాభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి ఇలాంటి ఆదాయ వనరులు సహకరిస్తాయి. -నరసింహ ప్రసాద్, కమిషనర్, నగరపాలక సంస్థ

పరిశ్రమల అభివృద్ధికి మంత్రి లోకేశ్ కృషి

పుత్తూరు, న్యూస్‌టుడే: ఏపీలో పరిశ్రమల అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్‌ను శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆయన కలిసి మాట్లాడారు. పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి లభిస్తుందని, తద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మారుతున్నాయన్నారు. మంత్రి లోకేశ్ అమెరికా పర్యటన సత్ఫలితాలు ఇస్తోందన్నారు.

మంత్రి లోకేశ్‌తో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

చవటగుంట సంతలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే థామస్

బాగా చదవాలి..

• విద్యార్థులతో కలెక్టర్ సుమిత్‌కుమార్

కీరమంద పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బండ్లదొడ్డి, కీరమంద, కొదలమడుగు గ్రామాల్లో కలెక్టర్ సుమిత్ కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు ధరణిప్రసాద్ నాయుడితో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. కీరమంద జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. విద్యార్థులు బాగా చదవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. బండ్లదొడ్డి ఎస్సీ కాలనీ వాసులు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని, కాలువలు, సీసీరోడ్లు అవసరమని విన్నవించారు. స్పందించిన కలెక్టర్.. ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీవో మహేష్‌ను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ కొదలమడుగులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. తెదేపా మండల అధ్యక్షుడు ధరణిప్రసాద్ నాయుడు, తహసీల్దార్ షబ్బీర్‌బాషా, డీటీ పురుషోత్తం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సేతుమాధవ్, కొదలమడుగు సర్పంచి మాలతీ ప్రతాప్, మాజీ సర్పంచి అప్పు, ఎంపీటీసీ మాజీ సభ్యులు శ్రీనివాసులు తెదేపా నాయకులు బాబు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: టిడ్కో గృహాలను ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకుండానే బ్యాంకు అధికారులు వారిని వేధించడం అన్యాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ ఆరోపించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం పార్టీ ముఖ్య నేతలు, టిడ్కో గృహాల లబ్ధిదారుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం పేదల నుంచి డిపాజిట్ తీసుకుందని, నేటికీ టిడ్కో గృహాల్ని కేటాయించలేదన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా సంబంధిత పేదల స్వగృహ కల సాకారం కాలేదన్నారు. బ్యాంకులు మాత్రం లబ్ధిదారులు నగదు చెల్లించలేదని నోటీసులు జారీ చేయడం దారుణమన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర చాటింపు

ప్రత్యేక అలంకరణలో బంగారమ్మ

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటినగరంలో గంగమ్మ జాతర చాటింపు కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. బంగారమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అలంకరించారు. మహిళలు ఆలయ ఆవరణలో పొంగళ్లు పెట్టి అంబిళ్లు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు గ్రామంలో జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై, ఉపాధ్యక్షుడు రంగనాథం మొదలియార్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం

వెదురుకుప్పం: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే థామస్ తెలిపారు. పచ్చికాపల్లం పంచాయతీ బొమ్మసంద్రంలో, నక్కలంపల్లె కాలనీల్లో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లు ప్రారంభించారు. కార్వేటినగరంలో నిర్వహించిన ప్రజాదర్బారులో స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. డ్వాక్రా సంఘాలకు మంజూరైన రుణాల చెక్కు అందజేశారు. చవటగుంట వారపు సంతలో క్రయవిక్రయ దారులతో మాట్లాడి కూరగాయలు కొనుగోలు చేశారు. తహసీల్దారు బాబు, ఏవో వనిత, ఏపీఎం ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌మురళి, శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌ విండో ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, నాయకులు బ్రహ్మారెడ్డి, చెంగల్రాయరెడ్డి, వెంకటేష్, నాదముని‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

యూరియా ఇప్పించరూ..

యూరియా కొరత దృష్ట్యా మండల రైతులకు నిత్యం తిప్పలు తప్పడం లేదు. విస్తారంగా వర్షాలు కురవడంతో పంటలు పండించడానికి చర్యలు చేపడుతున్న నేపథ్యంలో యూరియా దొరకడం లేదు. మండలంలోని వైఎస్‌గేట్ రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఎరువులు అందించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఐరాల

తొలగిన మురుగునీటి ఇబ్బందులు

ఈనాడు స్పందన

పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా నెల కొన్న మురుగునీటి సమస్యను అధికారులు పరిష్కరించారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో 'మురుగు నీటితో అవస్థలు' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఆ ప్రాంతంలో మురుగునీరు నిలవకుండా భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. -న్యూస్‌టుడే, పెనుమూరు

ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలి

మణినాయుడిని సత్కరిస్తున్న వైద్యులు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయ పాలక మండలి ఛైర్మన్ వి.మణినాయుడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఆయన ఛాంబర్‌లో కలిసి సత్కరించారు. ఆలయం తరఫున భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఛైర్మన్ వారికి సూచించగా వైద్యులు సానుకూలంగా స్పందించారు. వైద్యులు మోహన్‌రెడ్డి, మహేష్‌బాబు, వంశీ, శేఖర్, అశోక్, చైతన్య, మెడికల్ అసోసియేషన్ సభ్యులు చిట్టిబాబు, భాస్కర్‌నాయుడు, దేవా, రామ్‌గణేష్, జగదీష్ పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి పథకానికి విరాళం

నగరి, న్యూస్‌టుడే: మండలంలోని తడుకుపేటలో 20 మంది పేద బాలికలకు గీతారామన్ విరాళాలు అందించి, తపాల కార్యాలయంలో మంగళవారం ఖాతాలు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి పథకం ఖాతా కోసం తపాల కార్యాలయంలో రూ.5 వేలు నగదు అందించారు. తపాలా కార్యాలయ అసిస్టెంట్ కిషోర్, సిబ్బంది షర్మిల, పెరుమాళ్ పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి

గుడిపాల: స్త్రీలు గర్భం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి సంధ్య అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హైరిస్క్ గర్భిణులకు పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

వాహనాల ఫిట్‌నెస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

డీటీసీ మురళీమోహన్‌కు వినతి అందజేస్తున్న విజయబాబు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరులో వాహనాల ఫిట్‌నెస్ కేంద్రం ఏర్పాటు చేయాలని తిరుపతి డీటీసీ మురళీమోహన్‌ను మంగళవారం కలిసి వినతి అందజేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు తెలిపారు. పుత్తూరులో ఉండే వాహనాల ఫిట్‌నెస్ కేంద్రం బంగారుపాళ్యానికి తరలించారని, దాన్ని మళ్లీ ఇక్కడే ఏర్పాటు చేయాలని కోరానన్నారు. విషయాన్ని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి ఫోన్‌లో తెలియజేయగా ఆయన పుత్తూరులో ఏర్పాటుకు హామీ ఇచ్చారని, వర్కులు తీసుకోవాలని డీటీసీని కోరానని పేర్కొన్నారు.

అందరినీ ఆకర్షించేలా కూటమి పాలన

తవణంపల్లె, న్యూస్‌టుడే: అందరినీ ఆకర్షించేలా కూటమి పాలన సాగుతోందని తెదేపా సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ అన్నారు. వెంగంపల్లె, ఈచనేరి, గంగనాయుడుపల్లె, పల్లెచెరువు, ఒడ్డుపల్లె గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ ప్రాంతంలో వైకాపా ఓటు బ్యాంకు పెంచుకోవడానికి ఎలాంటి కార్యాచరణ అమలు చేయాలనే విషయాలను స్థానిక నాయకులతో చర్చించారు. తెదేపా మండల అధ్యక్షుడు పురుషోత్తమనాయుడు, ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ ఆమరేంద్రనాయుడు, దిలీప్, సునీల్‌కుమార్, సతీష్, కుమార్‌నాయుడు, ధనంజయనాయుడు, ప్రకాష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నగరి నుంచి చిత్తూరుకు బస్సులు నడపండి

పుత్తూరు, న్యూస్‌టుడే: నగరి నుంచి జిల్లా కేంద్రమైన చిత్తూరుకు ఆర్టీసీ బస్సులు నడపాలని నగరి అఖిలపక్షం నాయకులు మంగళవారం ఆర్టీసీ డీఎం మహేంద్రను కలిసి వినతి అందజేశారు. వారు మాట్లాడుతూ నగరి, నిండ్ర, విజయపురం మండలాల ప్రజలు చిత్తూరు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని డీఎం హామీ ఇచ్చారని నేతలు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి

తవణంపల్లె, న్యూస్‌టుడే: అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి కోరారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా పనులు.. జరగాల్సిన పనుల గురించి చర్చించారు. జడ్పీటీసీ సభ్యురాలు భారతి, ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, ఏపీవో బాల, వెటర్నరీ వైద్యాధికారి శ్రీధర్, మండల వైద్యాధికారిణి ప్రియాంక, ఎంఈవో హేమలత, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నాగరాజ నాయుడిని సత్కరిస్తున్న గ్రామస్థులు

కాణిపాకం బోర్డు సభ్యుడికి సత్కారం

పూతలపట్టు, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం బోర్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పోటుకునుకు చెందిన ఉత్తర నాగరాజ నాయుడిని గ్రామస్థులు మంగళవారం సత్కరించి కేక్ కోశారు. ఈ సందర్భంగా గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన సంజీవయ్య వైద్య ఖర్చుల కోసం రూ.5 వేలు వితరణ చేశారు. నాగరాజనాయుడు కుమారుడు ఎన్.ఆర్.శ్యాంసుందర్‌నాథ్ పుట్టినరోజు కేకు కోసి పంచి ఆపై అన్నదానం చేశారు. గ్రామస్థులు సుగుణమ్మ, హేమాద్రి నాయుడు, శ్యామల, సుబ్బరాజు, కవిత, రేఖ, తులసి, రాగమల్లిక, పుష్ప పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సమాజసేవ చేయాలి

గుడిపాల: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సమాజ సేవ, సహాయం చేసే గుణం, మంచి నైతిక విలువలు, ధైర్య సాహసాలు అలవర్చుకోవాలని సీఎస్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ లోకేష్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడ్రోజులు వసంతాపురం గ్రామాన్ని దత్తతకు తీసుకుని మంగళవారం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని సమర్థంగా పూర్తిచేసిన వాలంటీర్లను అభినందించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లోకనాథం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్ పాల్గొన్నారు.

సాధనతో జయించారు

• రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పతకాలు

న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)

కఠినమైన ఖోఖో క్రీడలో గ్రామీణ బాలుర సత్తా చాటారు.. సాధనతో నైపుణ్యం సాధించి పట్టుదలతో ప్రత్యర్థిని రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14, అండర్-17 టోర్నీల్లో పతకాలు సాధించారు. తమ ప్రతిభను చేసుకున్నారు. భవిష్యత్ పోటీల్లోనూ పతకాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న జిల్లాకు చెందిన ఆటగాళ్లు.

సాధనలో ఆటగాళ్లు

గుణశ్రీ భళా..



పట్టుదల, నిరంతర సాధనతో ఖోఖోలో సత్తా చాటింది గుణశ్రీ. జీడీనెల్లూరు మండలం మహదేవ మంగళం జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. గత మూడేళ్లుగా సాధన చేస్తోంది. అనకాపల్లిలో ఇటీవల నిర్వహించిన అండర్-14 రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. జాతీయ స్థాయిలో పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తోందీ బాలిక.

మహేష్.. శెభాష్..



మహేష్.. మహదేవ మంగళం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. వ్యాయామ పీఈటీల చొరవతో ఆటలో బాలుడి ప్రతిభను గుర్తించి శిక్షకులు ఖోఖోలో శిక్షణ ఇస్తున్నారు. అందులో చక్కటి ప్రావీణ్యం సాధించాడు మహేష్. రాష్ట్ర స్థాయి అండర్-14 టోర్నీలో రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఎన్నో పతకాలు సాధించడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

రజత చంద్రు..



చంద్రు.. మహదేవ మంగళం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఈ విద్యార్థి ఖోఖోపై ఎంతో ఆసక్తితో శిక్షణలో రాణిస్తున్నాడు. ఇటీవల నిర్వహించిన అండర్-17 ఖోఖో టోర్నీలో జిల్లాకు రజతాన్ని సాధించడంలో కీలకంగా వ్యవహరించాడు. జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడమే తన ఆశయమని చెబుతున్నాడు.

మెదవాడలో కొండచిలువ

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: మండలంలోని మెదవాడలో మంగళవారం కొండచిలువ వచ్చింది. దాన్ని చూసిన పశువుల కాపరులు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామ సమీపంలో కోళ్ల ఫారాలు ఎక్కువగా ఉండటంతో తరచూ కొండచిలువలు, పాములు ఎక్కువగా ఇక్కడకు వస్తున్నాయని, నివాసాల సమీపంలో సంచరిస్తుండటం వల్ల భయంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

స్టేషన్‌కు కుర్చీల వితరణ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్‌కు మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు పది కుర్చీలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను పోలీసులు అభినందించారు. సీఐ నిత్యబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుర్చీలు అందజేస్తున్న పార్థసారథి నాయుడు

'స్వార్థంతోనే మంత్రి రామ్మోహన్‌నాయుడిపై విమర్శలు'

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఇండిగో విమానాల సంక్షోభ విషయంలో కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడిపై స్వార్థంతో వైకాపా అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు చంద్రప్రకాష్, వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం

దేవరాజులు, అరుణ్‌కుమార్

ఐరాల, న్యూస్‌టుడే: మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా దేవరాజులు, ప్రధాన కార్యదర్శిగా అరుణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి రెడ్డెప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఐరాలలో ఎన్నికలు నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా మోహన్, అసోసియేట్ అధ్యక్షులుగా ప్రభాకర్, రాధిక, కోశాధికారిగా జనార్దన్, కార్యదర్శులుగా గుణశేఖర్, నాగరాజు, ప్రదీప్, సుధాకర్, వెంకటముని, మాధవరెడ్డి, మురగేశన్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా దేవరాజులు, అరుణ్‌కుమార్, సోమశేఖరనాయుడు, ఏకాంబరం, రమణప్ప, కేశవులు, లీలావతి, విజయలక్ష్మి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సరోజమ్మ, సభ్యులుగా శివప్రసాద్, హేమకుమార్, మహిళా కమిటీ కన్వీనర్‌గా రోజారాణి, సభ్యులుగా సమత, హేమలత, సీపీఎస్ కమిటీ కన్వీనర్‌గా గాయత్రి, సభ్యులుగా మహదేవ్, మురళీ యాదవ్‌ను ఎన్నుకున్నారు.

'దురాశ త్యజించాలి'

చిత్తూరు(క్రీడలు): దురాశను త్యజించినప్పుడే జీవితం ప్రశాంతంగా ఉంటుందని ప్రవచనకర్త రాధా మనోహర్ దాస్ అన్నారు. చిత్తూరు నారాయణి సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీతపై ప్రవచన కార్యక్రమం నగరంలోని కాళ్లక్షేత్రంలో మంగళవారం కొనసాగింది. ఆయన మాట్లాడుతూ ఉన్నంతలో తృప్తి పొందాలని, లేని వాటి కోసం ఆరాట పడితే కష్టాలు తప్పవన్నారు.

విద్యుత్తు నియంత్రిక చోరీ

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దిగువమాసపల్లికు చెందిన వెంకటేష్‌నాయుడి పొలంలోని విద్యుత్తు నియంత్రికను గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీ చేశారు. మంగళవారం ఉదయం గుర్తించి బీఎన్‌ఆర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

నేడు ఉచిత వైద్య శిబిరం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బెంగళూరు మహవీర్ జైన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కడా అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పలమనేరు ఏజీపీగా కట్టా జగదీష్‌కుమార్

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని జూనియర్, సీనియర్ కోర్టు ఏజీపీగా కట్టా జగదీష్‌కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం ఆ మేరకు ఉత్తర్వులను ఆయన అందుకున్నారు. పలమనేరు తెదేపా లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఉన్న ఆయన మరో 3 సంవత్సరాల పాటు ఈ పదవిలో ఉంటారు.

14న ఆయుర్వేద శిబిరం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని లయన్స్ సర్వీసు కేంద్రంలో ఈ నెల 14న ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు జయశంకర్ తెలిపారు. చిత్తూరు ఆయుర్వేదిక్ కళాశాల లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సోమవారం వివరించారు.

తెదేపా సమన్వయ కమిటీల సమావేశాలు

శాంతిపురం, న్యూస్‌టుడే: సొన్నేగానిపల్లె, కోనేరు కుప్పం, అబకలదొడ్డి, గుంజార్లపల్లె, మఠం, శివరామపురం, తుమ్మిశి, కడపల్లె తదితర పంచాయతీల్లో తెదేపా సమన్వయ కమిటీల సమావేశాలను మంగళవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో సంస్థాగత పటిష్ఠత, స్థానిక ఎన్నికలపై చర్చించారు.

ఎవరిని పిలవాలి..!

✦ కోతకు రాని కూలీలు
✦ వచ్చినా అంత ఇచ్చుకోలేని అన్నదాతలు

పలమనేరు, న్యూస్‌టుడే: వర్షాలకు వరి పంటను కాపాడుకోవడానికి రైతులు నానా తంటాలు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టాయి. వర్షాలతో పంట కొంత వరకు దెబ్బతిన్నా.. మిగిలిన పంటనైనా దక్కించుకోవాలని రైతులు ప్రయత్నిస్తున్నారు. కానీ పంటను ఇంటికి తేర్చడమే అన్నదాతలకు ఇబ్బందిగా మారింది. కోతకు కూలీలు రాకపోవడం వచ్చినా ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయడంతో ఆవేదన చెందుతున్నారు.

పలమనేరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో వరి సాగు చాలా తక్కువగా ఉంటుంది. నీటి వసతి లేకపోవడంతో రైతులు వరి కంటే ఇతర వాణిజ్య పంటలు పండిస్తారు. అందులో టమాటా ఎక్కువగా ఉంటుంది. దాంతో పాటే కొన్ని ప్రాంతాల్లో వరి సాగు చేస్తున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కోతలు మొదలు పెట్టారు.

వరి నూర్పిడి చేస్తున్న యంత్రం

వరి సాగు ఇలా (ఎకరాల్లో) ..

పలమనేరు	కుప్పం	పుంగనూరు
3000	600	2500

ఎకరాకు రూ.10 వేలు ఒప్పందం

వరి కోయడానికి ఇక్కడి కూలీలు నిరాకరిస్తుండటంతో ఇతర ప్రాంతాల కూలీలపై ఆధారపడాల్సి వస్తోంది. అలా వచ్చిన వారు ఎకరాకు రూ.10 వేలు ఇవ్వాలంటున్నారు. వచ్చే అరకొర దిగుబడిలో కోతలకే ఇంత కూలీలు ఇస్తే ఎలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యంత్రాలను తీసుకొచ్చినా...

నూర్పిడి యంత్రాల యజమానులు గతంలో కోత కోయడానికి గంటకు రూ.2 వేల నుంచి రూ.3వేలు వసూలు చేసేవారు. ఇప్పుడు పరిస్థితి తెలుసుకుని వారు కూడా గంటకు రూ.4 వేలు డిమాండు చేస్తున్నారు.

సుపరిపాలనకు కొత్త కొలువులు

ముఖాముఖిలో డీఎల్‌డీవో రామచంద్ర

పలమనేరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు సుపరిపాలన అందించడానికి ప్రభుత్వం తాజాగా ప్రతి రెవెన్యూ డివిజన్‌కు ఒక డీడీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే జిల్లాలో నూతన కార్యాలయాలను ఇటీవల ప్రారంభించారు. ప్రతి కార్యాలయానికి ఒక డివిజనల్ అభివృద్ధి అధికారిని(డీఎల్‌డీవో) నియమించారు. అంతే కాకుండా అన్ని మండలాల్లో ఒక డిప్యూటీ ఎంపీడీవో పోస్టు కూడా ఉంటుంది. వీరంతా గ్రామ పరిపాలన సులభతరం చేయనున్నారు. ఈ నూతన వ్యవస్థను పలమనేరు డీఎల్‌డీవో రామచంద్ర న్యూస్‌టుడే ముఖాముఖిలో వివరించారు.

పనుల్లో కలిసికట్టుగా

గ్రామ పరిపాలన, సేవలకు సంబంధించి సచివాలయాలు, పంచాయతీలు, ఉపాధి పథకం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు మా పరిధిలోకి వస్తాయి. అన్ని పనులు, సేవలు సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం. 206 పంచాయతీలు, 10 మండలాలు మా పరిధిలో ఉంటాయి. అభివృద్ధి పనుల్లో అధికారులు, సిబ్బందితో కలిసికట్టుగా సేవలు అందిస్తాం.

ప్రణాళికలు ఇలా..

డిప్యూటీ ఎంపీడీవో, ఎంపీడీవోలను సమన్వయం చేసుకుని పనులు సకాలంలో చేపట్టేలా చూస్తాం. ప్రజలకు జవాబుదారీగా ఉంటాం. పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తాం. ప్రణాళికలను డిప్యూటీ ఎంపీడీవో అనుమతిస్తారు. పంచాయతీకి విడుదలైన ప్రతి పైసా పారదర్శకంగా ఖర్చు పెట్టేలా చూస్తాం.

సంపద సృష్టి

చెత్త సంపద కేంద్రాలు సక్రమంగా పని చేసి సంపద సృష్టిస్తే గ్రామంతా బాగున్నట్లే. డివిజన్ పరిధిలోని చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై దృష్టి సారించాం. పంచాయతీ, 15వ ఆర్థిక సంఘ నిధులను వినియోగించి బాగు చేయిస్తాం.

సచివాలయాలను గాడిలో పెడతాం

డివిజన్ పరిధిలోని సచివాలయాల్లో సిబ్బంది ఉదయం 9.30 నుంచి 10.30 గంటలలోపు హాజరు వేయాలి. సాయంత్రం 5 వరకు అందుబాటులో ఉండాలి. విధుల నిమిత్తం క్షేత్రస్థాయికి వెళ్లాలంటే మూమెంట్ రిజిస్టర్‌పై సంతకం చేయాలి. వీఆర్వో, సర్వేయర్లు, సచివాలయాలకు వెళ్లి హాజరు వేయాలి.

బకాయిలు వసూలు

డివిజన్ పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఇంటి పన్నులు వసూలు సక్రమంగా ఉండేలా చూస్తాం. ప్రస్తుతం 206 పంచాయతీల్లో ప్రతి ఏటా రూ.7.48 కోట్లు వసూలు చేయాలి. ఈ పన్నులు కూడా క్రమపద్ధతిలో వసూలు చేయడానికి ప్రయత్నిస్తాం.

సమష్టి సహకారంతో ఆలయ నిర్మాణం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సి.బండపల్లెలో గ్రామస్థుల సమష్టి సహకారంతో నూతనంగా శ్రీకోదండరామాలయాన్ని నిర్మిస్తున్నట్లు స్థానికులు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆరు నెలల కిందట ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అంతరాలయ నిర్మాణం పూర్తి కావచ్చిన నేపథ్యంలో.. మహామండపం నిర్మాణం కోసం ఎదురుగా ఉన్న పురాతన ఆలయాన్ని తొలగించినట్లు స్థానిక ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొత్త మునెప్ప స్పష్టం చేశారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

కుప్పం పట్టణం: విద్యార్థి దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఉత్తమ మార్గాన్ని ఎంచుకోవాలని డీఎస్పీ పార్థసారథి సూచించారు. స్థానిక ప్రభుత్వ ఎంఎఫ్‌సీ జూనియర్ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ వాసుదేవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. గర్భిణులకు వైద్యాధికారి విజయ్‌చందర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. **రొంపిచెర్ల:** గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి దినేష్‌కుమార్ నాయక్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు.

బాధిత కుటుంబానికి బీమా సాయం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: నూలుకుంటకు చెందిన వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తెదేపాలో సభ్యత్వం తీసుకున్న వెంకటేష్ కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం చెక్కును ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజగోపాల్, సింగిల్ విండో ఛైర్మన్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సింగాపురంలో.. **కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే:** సింగారపురానికి చెందిన శివాజీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3.21 లక్షల చెక్కును తెదేపా మండల అధ్యక్షులు రాజగోపాల్ మంగళవారం అందించారు.

కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల

ఐక్యత భావంతో పని చేయండి

గుడుపల్లె, న్యూస్‌టుడే: పార్టీ శ్రేణులు ఐక్యత భావంతో పని చేసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. పొగురుపల్లెలో మంగళవారం పంచాయతీ అధ్యక్షుడు సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, క్లస్టర్ ఇన్‌ఛార్జి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో అతిథి గృహానికి భూమిపూజ

గుడుపల్లె: గుడుపల్లె మండలం గుత్తార్లపల్లె వద్ద పంచాయతీరాజ్ అతిథి గృహానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం మంగళవారం భూమి పూజ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: **సమస్య:** మండలంలోని కొండసముద్రంలో వీధిదీపాల నిర్వహణకు చర్యలు చేపట్టాలి. **- వెంకటేశు, కొండసముద్రం**

సమాధానం: గ్రామంలో వీధిదీపాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపడుతాం. **- సురేష్ బాబు, కార్యదర్శి**

పలమనేరు, న్యూస్‌టుడే: **సమస్య:** పట్టణంలోని లింగాయతి వీధిలో కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- వీరభద్ర**

సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేపడుతాం. **- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని తాలూకా కచ్చేరి వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధిలో మురుగు కాలువలు శుభ్రం చేశారు. వీధిలో పరిసరాలు అధ్వానంగా ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు శుభ్రత పనులు చేపట్టారు.

పెద్దఉప్పరపల్లెలో కాలువలు..

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దఉప్పరపల్లెలోని ఎస్సీకాలనీలో మురుగుకాలువలు అధ్వాన్నంగా ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి జగదీష్ మురుగు కాలువలు శుభ్రం చేయించేందుకు చొరవ తీసుకొన్నారు.

విద్యార్థులకు నైతిక విలువలు ముఖ్యం

కవాతును తిలకిస్తున్న రాజశేఖరరాజు

పలమనేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు నైతిక విలువలను పాటించాలని జిల్లా అదనపు ఎస్పీ రాజశేఖరరాజు అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని మదర్ థెరిసా జూనియర్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్-2025ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఏకాగ్రత, పట్టుదల ఉంటే తప్పకుండా అన్ని విజయాలు సొంతం చేసుకోగలరన్నారు. విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. కళాశాల ఛైర్మన్ సునీల్, కరస్పాండెంట్ రవీంద్రబాబు, ప్రిన్సిపల్ దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వరంలాంటి పథకాలు

మాట్లాడుతున్న సురేష్‌బాబు

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్ పథకాలు అనధికార లేఅవుట్లు, అక్రమ కట్టడాలు చేపట్టిన వారికి వరంలాంటివని పీకేఎం ఉడా ఛైర్మన్ డా.బీఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకాల కింద దరఖాస్తు చేసుకునే విధానం, మినహాయింపులు, క్రమబద్ధీకరణతో కలిగే లాభాలను అధికారులు, సిబ్బంది ప్రజలకు తెలపాలన్నారు. సమావేశంలో కమిషనరు మధుసూదనరెడ్డి, కుప్పం పుర ఛైర్మన్ సెల్వరాజ్, అధికారులు మహేష్, మధు, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్షల నిధులు.. లక్ష్యానికి దూరమై

పిల్లల సౌకర్యార్థం ఆరేళ్ల కిందట రూ.10లక్షలు ఖర్చు చేసి గుడుపల్లె మండలం బోయనపల్లె గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మించారు. అయితే నేటికీ ప్రారంభించకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా దర్శనమిస్తోంది. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సంగనపల్లె(గుడుపల్లె)

ప్రహరీ నిర్మించరూ..?

పుంగనూరు మండలం గూడూరుపల్లె ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పిచ్చిమొక్కలు, చెత్త, వ్యర్థాలు పాఠశాల స్థలంలో పేరుకుపోతున్నాయి. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో మ నటరాజరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల వెనుక భాగంలోని ఆవరణలో చెత్త, పిచ్చిమొక్కలు తొలగిస్తామని, అలాగే ప్రహరీ ఏర్పాటుకు చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ**

ట్రాఫిక్ పద్మవ్యూహంలో వి.కోట

వారాంతాల్లో సమస్య తీవ్రం

వి.కోట, న్యూస్‌టుడే: అంతరాష్ట్ర సరిహద్దు కూడలిలోని వి.కోట మండల కేంద్రంలో ట్రాఫిక్ పద్మవ్యూహంగా మారింది. దాదాపు రెండు కి.మీ దూరం ఉన్న లాంగ్ బజార్‌లో ఓ వైపు నుంచి మరో వైపు వెళ్లాలంటే నిమిషాల సమయం పడుతోంది. వారాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది.

స్తంభించిన ట్రాఫిక్

ఈ దారులు నిత్యం రద్దీగా..

మండలం మీదుగా మంగళూరు-విల్లాపురం, పలమనేరు-కృష్ణగిరి జాతీయ రహదారులు వెళ్తాయి. దీంతో పాటు బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే కూడా మండలం మీదుగా వెళ్తుంది. ఈ రహదారి ప్రస్తుతం బెంగళూరు సమీపంలోని వసకోట నుంచి వి.కోట సమీపంలోని సుందరపాళ్యం వరకు పూర్తయ్యింది. దీంతో ఈ మార్గాలు నిత్యం రద్దీగా ఉంటున్నాయి.

చర్యలు తీసుకుంటాం.. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య లేకుండా సిబ్బందితో చర్యలు తీసుకుంటున్నాం. వారాంతాల్లో వాహనాలు రద్దీ అధికంగా ఉన్న మాట వాస్తవమే. సమస్య నియంత్రణకు తక్షణ చర్యలు చేపడతాం. **- సీఐ సోమశేఖర్‌రెడ్డి**

పురుగు మందు తాగి వృద్ధుడి మృతి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి చెర్లోపల్లెకు చెందిన మునస్వామి(65) అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది రెండు రోజుల కిందట పురుగుల మందు తాగారు. గుర్తించిన కుటుంబ సభ్యులు తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ విశ్వనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

క్రైం కార్నర్

మహిళ మెడలో గొలుసు చోరీ

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: బస్సులో ప్రయాణిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ అయిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం గౌనివారిపల్లెకు చెందిన పద్మావతమ్మ తన చెల్లెలు నరసమ్మతో కలిసి పెద్దపంజాణిలోని గౌరీనగర్ గ్రామంలో ఉంటున్న తమ్ముడి ఇంటికి బస్సులో బయలుదేరారు. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండటంతో నిలబడి ఉండగా... ఓ మహిళ సీటు ఇచ్చి కూర్చోమన్నారు. ఈ క్రమంలో మత్తుమందు చల్లడంతో మైకం వచ్చిందని తర్వాత దిగి మెడలో చూసుకోగా గొలుసు కనిపించలేదని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో శంకర తెలిపారు.

ఇంట్లో నగలు, నగదు..

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని మార్లపల్లె సమీపంలోని జగనన్న కాలనీలో నివాసముంటున్న అంకాయమ్మ ఇంట్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇంటి తాళాలు పగులగొట్టి నగలు, నగదు సుమారు రూ.1.50 లక్షలు చోరీ చేసినట్లు ఆమె తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమణ పేర్కొన్నారు

రైతులకు ఉలవల పంపిణీ

బైరెడ్డిపల్లె: లక్కనపల్లె సచివాలయం వద్ద తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘుచంద్రగుప్తా ఆధ్వర్యంలో రైతులకు రాయితీ ఉలవలు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్, నాయకులు రెడ్డిప్రసాద్, మంజునాథ్ పాల్గొన్నారు. ● రామనపల్లెలో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

సోమల: పదో తరగతిలో ఉత్తమ పరీక్షా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో విజయకుమారి సూచించారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి ప్రత్యేక శిక్షణా తరగతులను పరిశీలించారు.

ప్రభుత్వాసుపత్రిలోనే శ్రేయస్కరం

కల్లూరు: తల్లి, నవజాత శిశువు ప్రాణభద్రతను కాపాడుకోవాలంటే ప్రతి గర్భిణి తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని పులిచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు వేణుగోపాల్ రెడ్డి, అపర్ణ సూచించారు.

మాట్లాడుతున్న ఎంఈవో-2 రాజారామ్

విద్యాస్థాయి పెంపొందించేలా బోధన

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఈవో-2 రాజారామ్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యా స్థాయిని, వారి ప్రగతిని ప్రత్యేక పట్టిక ద్వారా పరిశీలించాలన్నారు. వారి విద్యాస్థాయిని పెంపొందించేలా బోధన, అభ్యసన ప్రక్రియలో మార్పులు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధులు నిర్మూలిద్దాం

కల్లూరు, న్యూస్‌టుడే: పాడి రైతులు పశుపోషణలో తగు మెలకువలు పాటిస్తే గర్భకోశ వ్యాధులు సమూలంగా నిర్మూలించవచ్చని సోమల పశువైద్యశాల, సహాయకుడు డాక్టరు శ్రీనివాసులునాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని కావేటిగారిపల్లెలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం కింద, జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. కార్యక్రమంలో అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్టీయూ కార్యదర్శిగా ఇలియాజ్

వి.కోట, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు ఇలియాజ్‌ను జిల్లా ఎస్టీయూ కార్యవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు సభ్యులు తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా వి.కోటకు చెందిన జయప్ప, తారకనాథ్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యంలను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రజలు సహకరించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న కాలువలను కాంక్రీటు, బండలతో మూసేయకుండా ప్రజలు సహకరించాలని కమిషనరు మధుసూదనరెడ్డి కోరారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండు మార్గంలో కాలువలపై ఆక్రమణలను తొలగించారు. పారిశుద్ధ్యం మెరుగుకు ప్రజలు మరింత సహకరించాలని కోరారు.

గంగమ్మకు దీపారాధన

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక పెద్దచెరువు కట్టపై గంగమ్మకు మిట్టపల్లె గ్రామస్థులు మంగళవారం దీపారాధన చేశారు. కృష్ణాజలాలతో నిండి మొరవ ప్రవహిస్తున్న చెరువు కట్టపై గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, నాయకులు భువనచంద్రగౌడు, అరుణ్ పాల్గొన్నారు.

13న మండల సర్వసభ్య సమావేశం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అశ్విని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించనున్నట్లు, అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తప్పకహాజరు కావాలని కోరారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

శాంతిపురం, న్యూస్‌టుడే: రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులోనే రాయితీ ధరకు ఎరువుల విక్రయాన్ని కూటమి ప్రభుత్వం చేపడుతోందని తెదేపా మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ గోపాల్ పేర్కొన్నారు. శివరామపురం రైతు సేవా కేంద్రంలో ఎరువుల విక్రయాలను మంగళవారం ప్రారంభించారు. ఎరువుల పంపిణీలో సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పంచాయతీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, నాయకులు శేఖర్, చంద్ర, రాజేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాలను ప్రారంభిస్తున్న నాయకులు

పట్టుబడినా.. ఏమీ పట్టనట్టు..!

అధికారులు పట్టుకున్న అక్రమ గ్రానైట్ లారీలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: త్రిరాష్ట్ర కూడలి ప్రదేశమైన కుప్పం గ్రానైట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. గ్రానైట్ ఆధారిత పరిశ్రమలు కుప్పంలోనే కాకుండా సరిహద్దు ప్రాంతమైన తమిళనాడులోనూ వెలిశాయి. గ్రానైట్ పరిశ్రమలకు గ్రానైట్ దిమ్మెలు అవసరం కావడంతో కుప్పం ప్రాంతంలో అనుమతులు లేకుండా అక్రమ క్వారీలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఐదేళ్ల వైకాపా పాలనలో అక్రమ గ్రానైట్ వ్యాపారాలు చేసిన వారే మళ్లీ ఇప్పుడు అధికార అండతో గ్రానైట్‌ను సరిహద్దులు దాటిస్తున్నారు. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమ వ్యాపారం పర్యావరణ హానికరంగా మారుతోంది.

అడపా దడపా తనిఖీలు..

అడపా దడపా భూగర్భ గనుల శాఖాధికారులు తూతూ మంత్రంగా తనిఖీ చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కూడా దాడులు చేసి గ్రానైట్ దిమ్మెలతో వెళ్తున్న వాహనాలను పట్టుకున్న సందర్భాలున్నాయి. అయినా వ్యాపారులు అక్రమ గ్రానైట్‌ను రాష్ట్రాలు దాటిస్తున్నారు.

మూడు రోజుల కిందట సీజ్..

కుప్పం ప్రాంతంలో మూడు రోజుల కింద విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రెండు గ్రానైట్ లారీలు పట్టుకుని కుప్పం ఆర్టీసీ డిపోకు తరలించారు. అయితే ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఎందుకు ఉంచారు..? చర్యలు తీసుకున్నారా..? అనే విషయాలు తెలియాల్సి ఉంది. దీన్నిబట్టి చూస్తే అక్రమ గ్రానైట్ క్వారీల నియంత్రణ ఏ విధంగా చేస్తారో అర్థం చేసుకోవచ్చు.

చోరీతో ఆగిన బోరు నీరు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మాగాండ్లపల్లె పంచాయతీ ఏడూరులో రెండు నెలల కిందట రక్షిత మంచినీటి బోరు డ్రిల్ చేశారు. బోరు మోటారుకు అమర్చడానికి తెచ్చిపెట్టిన విద్యుత్తు కేబుల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. అప్పటి నుంచి నేటి వరకు రక్షిత మంచినీటి బోరు నిరుపయోగంగానే దర్శనమిస్తోంది. అధికారులు వ్యవసాయ బోరు నుంచి గ్రామంలోని సుమారు 80 కుటుంబాలకు తాగునీరు అందిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జాతీయస్థాయిలో సత్తాచాటాలి

పుంగనూరు: విద్యార్థులు క్రీడల్లో పాల్గొని జాతీయస్థాయిలో సత్తా చాటాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చెంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో చౌడేపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన కబడ్డీ క్రీడాకారిణి లిఖితను అభినందించారు. కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు తరపున ప్రథమ స్థానం సాధించడంతో అభినందించారు.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
బుధవారం డిసెంబరు 10, 2025

జజ్జనక జనారే.. ఊరంతా జాతరే..

కడియం మండలం వీరవరం గ్రామదేవత కొలువైన దుర్గాదేవి అమ్మవారి జాతర ప్రభవంగా జరుగుతోంది. ఈ అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగులు, విద్యుద్దీపాలతో అలంకరణలు అబ్బుర పరుస్తున్నాయి. 11 వరకు జాతర జరుగుతుందని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

- న్యూస్‌టుడే, కడియం

వాలీబాల్ పోరు చూద్దామా..!

నేటి నుంచి సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల టోర్నీ

గాంధీనగర్: జేఎన్‌టీయూకే క్రీడా మైదానంలో బుధవారం నుంచి ఈ నెల 14 వరకు సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. జేఎన్‌టీయూకేతో పాటు సూరంపాలెంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ మైదానాల్లోనూ పోటీలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.గణ వెంకటరెడ్డి నాయుడు(గణబాబు) టోర్నీని ప్రారంభిస్తారు. ఆరు రాష్ట్రాల నుంచి 138 యూనివర్సిటీలకు చెందిన 1960 మంది క్రీడాకారులు, 300 మంది మేనేజర్లు, కోచ్‌లు, 60 మంది మ్యాచ్ అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

చెప్పు కోండి.. చూద్దాం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

నంబరు లేని ద్విచక్ర వాహనం

అక్షరాలు, అంకెలు కలిపేశారు.. అంకెలను ఏబీసీడీ..లుగా మార్చేశారు. నంబరు స్థానంలో పేర్లు, చిత్రాలు కనిపిస్తాయి.. ఇదీ వాహనాల నంబరు ప్లేట్ల పరిస్థితి. నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్కరు ఒక్కోలా ఏర్పాటు చేసుకుని తిరిగేస్తున్నారు. మరికొందరైతే నంబరులేనివే నడిపేది. ప్లేట్లు లేకుండా, ఉన్నా.. అందులో నంబరు వేయకుండా సవారీ చేస్తున్నారు. జిల్లాలో ఇదే పరిస్థితి ఎక్కడ చూసినా కనిపిస్తోంది.

అర్థంకాని విధంగా వాహనాల నంబరు ప్లేట్లు

11 నెలల్లో 490 కేసులు

గుర్తించడం ఎలా...?

రవాణాశాఖ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నంబరు ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు వాహనం నంబరు లేకపోతే చోదకుడితోపాటు వాహనం మీద ఉండేవారిని గుర్తించేందుకు అవకాశం ఉండదు. అమలాపురం, రావులపాలెం, రామచంద్రపురం, మండపేట రవాణాశాఖ కార్యాలయాల పరిధిలో తనిఖీల్లో నంబరు ప్లేట్లు లేనివి ఎక్కువగా దర్శనమిస్తున్నాయి.

ఇవిగో నిబంధనలు

◆ రవాణేతర (నాన్ ట్రాన్స్‌పోర్ట్) వాహనాలకు తెలుపు రంగుపై నలుపు అక్షరాలు, విద్యుత్తు వాహనాలకు ఆకుపచ్చ రంగు ప్లేటుపై తెలుపు రంగు అక్షరాలతో నంబరు ఉండాలి. ◆ హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లపై వాహనానికి కేటాయించిన నంబరు, అక్షరాలు తప్ప మరేమీ రాయకూడదు. ◆ నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా విధిస్తారు.

11 నెలలు.. 490 కేసులు

జిల్లాలోని నాలుగు రవాణాశాఖ కార్యాలయాల పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు జరిపిన తనిఖీల్లో ద్విచక్ర, ఇతర వాహనాల నంబరు ప్లేట్లకు సంబంధించి 490 కేసులు నమోదు చేసి రూ. 8,70,000 జరిమానా విధించారు.

నిబంధనలు పాటించాలి

ద్విచక్ర వాహనాలతోపాటు కార్లు, ఇతర వాహనాలకు రవాణాశాఖ సూచించిన విధంగా నంబరు ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలి. లేదంటే జరిమానాలు విధించక తప్పదు. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు. **-దేవిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి**

ఇక రయ్.. రయ్..!

గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.130.79 కోట్లు మంజూరు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లాలో గ్రామీణ రహదారులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. పల్లెల నుంచి ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉన్న రోడ్లు ఛిద్రమై కొన్నేళ్లుగా రాకపోకలకు నరకం చూస్తున్నారు. వీటిని ఏఐఐబీ నిధులతో బాగు చేయాలని వైకాపా హయాంలో ప్రతిపాదనలు పెట్టినా అప్పటి ప్రభుత్వం నిధులు విదల్చలేదు. అప్పటి నుంచి ఆ మార్గాల్లో అవస్థలు తప్పడం లేదు.

సన్నవిల్లి- ఉప్పూడి పంచాయతీ రాజ్ రహదారి పరిస్థితి ఇదీ..

పల్లె పండగలో..

కూటమి అధికారంలోకి వచ్చాక పల్లెపండగ 1.0లో భాగంగా కొన్ని రహదారులను ఆధునికీకరించారు. కొన్ని గ్రామాల్లో ఇంకా అధ్వానంగా ఉన్నాయి. వీటి బాగుకు నిధులు విడుదల చేయాలని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో పల్లెపండగ 2.0లో భాగంగా రూ. 100 కోట్లు ప్రకటించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని మరో 30.79 కోట్లు అదనంగా కావాలని కోరడంతో.. ఆ మేరకు రూ. 130.79 కోట్లు మంజూరు చేశారు. దీంతో జిల్లాలో 186 కి. మీ. మేర గ్రామీణ రహదారులు ఆధునికీకరణకు నోచుకోనున్నాయి. రాష్ట్రంలో కోనసీమ ప్రాంతానికే ఎక్కువ మొత్తంలో నిధులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

రహదారులు, నిధుల (అంచనా) వివరాలు..

అమలాపురం	పి.గన్నవరం	కొత్తపేట	మండపేట	ముమ్మిడివరం	ఆర్.సి.పురం	రాజోలు
30.74 కి.మీ.	34.89	20.82	32.70	22.14	11.07	33.74
రూ.17.58 కోట్లు	0.63	14.93	22.76	24.86	6.25	23.78

నూతన రహదారులు

తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పాత రోడ్లను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో వెట్‌మిక్స్‌తో మొదట బలపరిచిన తరువాత దానిపై సింగిల్ లేయర్ బీటీ రహదారి నిర్మిస్తారు. ఈవిధంగా మొత్తం 186 కి. మీ. మేర రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు పీఆర్ డీఈఈ అన్యం రాంబాబు తెలిపారు. వీటికి అంచనాలు రూపొందించి త్వరలోనే టెండర్లు పిలుస్తామని పంచాయతీరాజ్ ఎస్ఈ కృష్ణారెడ్డి తెలిపారు.

కొన్ని కీలక రహదారులు ఇవీ..

✦ ఉప్పలగుప్తం మండలం పరిధి సన్నవిల్లి నుంచి కాట్రేనికోన మండలం ఉప్పూడి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. కొన్నాళ్లుగా వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని 5.7 కి.మీ. ఆధునికీకరించేందుకు రూ. 3.50 కోట్లు విడుదల చేశారు. ✦ పి.గన్నవరం పరిధిలో అవిడి నుంచి ముంగండ ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న రోడ్డు 2.67 కి.మీ. నిర్మాణానికి రూ. 1.95 కోట్లు విడుదల చేశారు. ✦ రావులపాలెం నుంచి వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఏటిగట్టు రోడ్డు 6 కిలోమీటర్లకు రూ. 7 కోట్లు మంజూరు చేశారు.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

'స్క్రబ్‌టైఫస్'పై అప్రమత్తత అవసరం

అమలాపురం కలెక్టరేట్: స్క్రబ్ టైఫస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వైద్యారోగ్య, పంచాయతీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురుగు కుడితే జ్వరం రావడంతో పాటు, తలనొప్పి, ఒళ్లునొప్పులు ఉంటున్నాయన్నారు. శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. కుట్టిన చోట నల్లమచ్చ ఏర్పడుతుందని తెలిపారు. సాధారణ యాంటీబయోటిక్ మందుల ద్వారా నివారించుకోవచ్చని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, శరీరం నిండుగా దుస్తులు ధరించాలన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి దుర్గారావుదొర, డీసీహెచ్ఎస్ కార్తీక్ పాల్గొన్నారు.

వరిని ఆక్రమించింది..!

పచ్చని మైదానంలా కనిపిస్తున్న ఈ చిత్రం కాట్రేనికోన మండలం వేట్లపాలెంలోని వరిచేను. ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతు నాట్లు వేయగా ముంపు సమస్య కారణంగా పంట పాడైంది. రోజుల తరబడి ముంపు తొలగక పిస్టియా చేరింది. చేను కనిపించకుండా పచ్చని తివాచీ పరిచినట్టుగా ఆక్రమించింది.

-న్యూస్‌టుడే, కాట్రేనికోన

బరువు పెరిగేలా.. బలంగా మారేలా

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

చిన్నారి ఎత్తు కొలుస్తున్న కార్యకర్త, సీడీపీవో

కొత్తపేట, రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల శారీరక, మానసికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వం సర్వే చేపట్టి వారి పరిస్థితిపై వివరాలు సేకరిస్తోంది. అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు ప్రతి చిన్నారిని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. రక్తహీనత, వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేకపోవడం తదితర లోపాలు గుర్తించి.. అధిగమించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. బలహీనంగా ఉన్న పిల్లలకు రోజువారి ఆహారం ఏమివ్వాలన్న దానిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైనవారికి వైద్యపరీక్షలు ఏర్పాటు చేస్తున్నారు.

సీమామ్‌తో ఫలితాలు

వయసుకు తగ్గ బరువు, ఎత్తులేనివారిని గమనించి ప్రభుత్వం సీమామ్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. చిన్నారులకు అదనపు పౌష్టికాహారం అందిస్తున్నారు. మరీ బలహీనంగా ఉన్నవారిని జిల్లాలోని పోషకాహార పునరావాస కేంద్రాలకు తరస్తున్నారు. 'సీమామ్'తో ఆశించిన ఫలితాలు వస్తున్నాయని మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ జిల్లా అధికారిణి కె. నాగమణి తెలిపారు.

జిల్లాలో ఇలా..

- 1726 అంగన్‌వాడీలు
- 57,780 సున్నా నుంచి అయిదు ఏళ్ల పిల్లలు
- 2,987 మంది వయసుకు తగ్గ బరువు లేనివారు
- 5,412 మంది ఎత్తు లేనివారు

సచివాలయ గది తలుపులకు అతికించిన లేఖ

సర్వే పేరిట.. సెలవట..!

అమలాపురం మండలం పేరూరు సచివాలయం-4 కార్యాలయం ఇది. ఇక్కడ సచివాలయ కార్యదర్శి, డిజిటల్, సంక్షేమ సహాయకులు విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం తలుపులు మూసివేశారు. వాట్సాప్ గవర్నెన్స్ డోర్ టు డోర్ సర్వేకు వెళ్తున్నామని తలుపులకు లేఖ అతికించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రామన్‌ను వివరణ కోరగా.. మరోసారి ఇలా జరగకుండా చూస్తామని పేర్కొన్నారు.

-న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

2 కేంద్రాలు.. 4,317 మంది

నేటి నుంచి టెట్ నిర్వహణ

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ విడత పోటీ తగ్గుముఖం పట్టింది. బుధవారం జిల్లాలోని రెండు కేంద్రాల్లో 4,317 మంది పరీక్ష రాయనున్నారు. డి.ఎడ్, బి.ఎడ్ అభ్యర్థులతో పాటు తొలిసారిగా ఇన్ సర్వీస్‌లోని ఉపాధ్యాయులూ ఈ పరీక్ష రాయనుండటంతో పోటీ ఎక్కువగా ఉంటుందని అంతా భావించారు. గతంలో రెండు టెట్‌లు నిర్వహించడం, కొంత మందికి మంచి మార్కులు రావడంతో వారు మళ్లీ రాసేందుకు ఆసక్తి చూపలేదు. మరోవైపు ఎక్కువ సమయం లేకపోవడంతో మరికొందరు వెనుకడుగు వేసినట్లు అభిప్రాయ పడుతున్నారు.

గతంలో సంఖ్య 7,230

కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి సారి గతేడాది అక్టోబరులో నిర్వహించిన టెట్‌కు జిల్లాలో 7230 మంది హాజరయ్యారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను తప్పని సరి చేశారు. టెట్ అర్హత సాధించాల్సిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు జిల్లాలో 4వేల మంది వరకు ఉన్నారు. వీరికి ఇంకా సమయం ఉండటంతో కొద్ది మంది మాత్రమే పోటీలో ఉన్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. అందుకే పోటీపడేవారు పెరగలేదని భావిస్తున్నారు.

కేంద్రాలివి..

టెట్ ఈ నెల 10 నుంచి 21వ తేదీ వరకు జరగనుంది. జిల్లాలోని భట్లపాలెం బీవీసీ, కాట్రేనికోనలోని శ్రీనివాస్ ఇంజినీరింగ్ కళాశాలల్లో రెండు షిఫ్ట్‌ల్లో పరీక్షలు జరగనున్నాయి.

నిమిషం ఆలస్యమైనా..

❖ అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్‌తో పాటుగా ఏదైనా గుర్తింపు కార్డు తీసుకు వెళ్లాలి. ❖ పరీక్ష సమయానికి 30 నిమిషాల ముందుగా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. ❖ పరీక్ష ప్రారంభమైన తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. ❖ వీహెచ్, పీహెచ్ అభ్యర్థులకు 50 నిమిషాల అదనపు సమయం ఇస్తారు. ❖ ఎలక్ట్రానిక్ వస్తువులను కేంద్రంలోకి అనుమతించరు.

ఏర్పాట్లు చేశాం..

టెట్ నిర్వహణ కేంద్రాల వద్ద అభ్యర్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాం. హాల్ టికెట్, నామినల్ రోల్ నంబరుల్లో తప్పులను సరిదిద్దేందుకు కేంద్రాల వద్ద డిపార్ట్‌మెంట్ అధికారులకు డాక్యుమెంట్ల జిరాక్స్ ప్రతులను అందించాల్సి ఉంటుంది.

-కె.మాధవి, డీఆర్వో

అరటి ధరహాసం

అంబాజీపేట అరటి మార్కెట్‌లో లావాదేవీలు

అంబాజీపేట: కోనసీమ జిల్లాలోని రావులపాలెం, అంబాజీపేట అరటిమార్కెట్‌లో అరటి గెలలు మంచి ధర పలుకుతుండటంతో రైతులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా డిసెంబరు మాసంలో అరటిగెలలకు పెద్దగా డిమాండు ఉండదు. కాని ఇటీవల వచ్చిన మొంథా తుపాను అరటితోటలు ధ్వంసం కావటంతో వీటికి డిమాండ్ ఏర్పడింది. నాణ్యత, పరిమాణం బాగున్న కర్పూర రకం అరటిగెల ఒక్కటి రూ. 200 నుంచి రూ. 250 పలుకుతోంది. చక్రకేళి రకం రూ. 300 నుంచి రూ. 400 వరకు ఉంది. అమృతపాణి గెల ఒక్కటి రూ. 250, పచ్చఅరటి రూ. 200 ధర పలుకుతున్నాయి.

జమీందారుగా మంత్రి సుభాష్

ఏలూరు జిల్లా పెదపాడులో మంగళవారం 'ఎవరది' సినిమా చిత్రీకరణ సందడి నెలకొంది. గ్రామంలోని పిన్నమనేని వీర రాఘవయ్య భవంతిలో నిర్వహించిన చిత్రీకరణలో మంత్రి వాసంశెట్టి సుభాష్ జమీందారు పాత్ర పోషించారు. సుభాష్‌తోపాటు మరికొందరు నటులపై సన్నివేశాలు చిత్రీకరించారు. పల్లెల్లో మూఢ నమ్మకాలు ప్రధానాంశంగా సాగుతున్న ఈ చిత్రానికి కథానాయకుడు జాలా అరవింద్ కాగా... జుత్తిగ వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. –ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే

అదే బరితెగింపు.. ఆగని ఇసుక తరలింపు

న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు

వశిష్ఠ నదీ తీరంలోని రీచ్‌లలో ఇసుక అక్రమ తరలింపులు అడ్డూఅదుపూ లేకుండా నిరాటంకంగా సాగిపోతున్నాయి. టాస్క్‌ఫోర్స్ అధికారులు కూడా చేతులెత్తేయడంతో అక్రమాలు ఇష్టారీతిన జరుగుతున్నాయి. రాజకీయ అండ చూసుకుని దళారులు దందాను కొనసాగిస్తున్నా ఉన్నతాధికారులు కూడా పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలించేస్తున్నారు.

సోంపల్లి ఇసుక రీచ్‌లో ట్రాక్టర్లు

రూ.లక్షల్లో అక్రమార్జన..

రాజోలు మండలం సోంపల్లి, మలికిపురం మండలం దిండి, సఖినేటిపల్లి రీచ్‌లలో రోజూ 70 వరకు ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా రవాణా అవుతోంది. నదిలోంచి గట్టుకు తెచ్చిన ఇసుకను తెల్లవారుజాము నుంచే ట్రాక్టర్లపై తరలించేస్తున్నారు. ఉదయం 11 గంటలకల్లా గుట్టుచప్పుడు కాకుండా అక్రమారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఆపై ఎవరైనా అక్కడికి వచ్చి పరిశీలించేసరికి ఇసుక రేణువు కూడా కనిపించనీయకుండా శుభ్రంగా ఊడ్చేస్తున్నారు. ప్రతి ట్రాక్టర్‌కు రూ. 450 చొప్పున వసూలు చేస్తున్నారు. ఒక్కో రీచ్ నుంచి రోజుకు రూ. 31,500 చొప్పున గత నెల రోజుల్లో ఈ రెండు రీచ్‌ల్లో రూ. 18. 90 లక్షల వరకు అక్రమార్జన చేసినట్లు సమాచారం. వీటిపై నిఘా వేసి అదుపు చేయాల్సిన అధికారులు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా మౌనం వహిస్తున్నారు. ఇసుకాసురులు స్థానికంగా పలువురికి తాయిలాలు పెట్టి తమకు ఏవిధమైన అడ్డు లేకుండా పరిస్థితులను చక్కదిద్దుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అధికారులు తనిఖీలు చేస్తే ఒకటి రెండ్రోజులు ఆగినట్టే ఆగి మళ్లీ విచ్చలవిడిగా తరలించేస్తుండడంతో అక్రమాలకు ఎక్కడా బ్రేకు పడడం లేదు.

సత్వర చర్యలు..

వశిష్ఠ నదీ తీరం నుంచి అక్రమంగా జరుగుతున్న తరలింపులపై నిఘా పెట్టాం. ఇక్కడ ఇసుక తీయడానికి అధికారికంగా ఏవిధమైన అనుమతులు లేవు. టాస్క్‌ఫోర్స్ ద్వారా ఎప్పటికప్పుడు దీనిపై పరిశీలన చేసి కేసులు నమోదు చేస్తాం. **- సీహెచ్ భాస్కర్, తహసీలారు, కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో, రాజోలు**



విశేష పుష్పాలంకరణలో జగన్మోహనుడు

ఉత్సవంలో పాల్గొన్న భక్తజనం

పవిత్రోత్సవ శోభతో జగన్మోహనుడు

ర్యాలి(ఆత్రేయపురం): ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవ స్వామివారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా ఆరంభమయ్యాయి. స్వామివారి నిత్య కైంకర్యాలల్లో భక్తులు, అర్చకుల వల్ల తెలిసీతెలియక జరిగే దోషాల నివారణార్థం నిర్వహించే ప్రాయశ్చిత క్రతువును పండితుడు శ్రీనివాసుల వెంకటాచార్యులు నేతృత్వంలో అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామి, అమ్మవార్లను పల్లకీలో పవిత్రోత్సవ మండపానికి తీసుకొచ్చి త్రయాహ్నిక దీక్షతో గోపూజ, ఋత్విక్‌వరుణ, దీక్షాధారణ, స్నపనం, అకల్మష హోమం, పుణ్యాహవాచనం, అంకురార్పణ, వాస్తుపూజ, శాంతి హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పులకించారు. దేవస్థానం ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి ఉత్సవ మూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించారు. ❖ బుధవారం విష్వక్షేనపూజ, స్నపన తిరుమంజనం, పవిత్రాల ఊరేగింపు, పంచశయ్యాధివాసం, మహాశాంతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పంట రుణాల పెంపునకు చర్యలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకుల నుంచి కల్పిస్తున్న రుణ పరిమితిని పెంచేందుకు ప్రతిపాదనలు పెడుతున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరటి, కొబ్బరి, మత్స్య పంటల రుణ పరిమితి పెంపును రాష్ట్ర స్థాయి కమిటీకి ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటిపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనుందన్నారు. నాబార్డ్, వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యాన పంటలకు పరిమితిపై సడలింపులు వచ్చే అవకాశం ఉందన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు, ఉద్యాన శాఖ అధికారి రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభల వేడుక.. వసతులే కీలక భూమిక

నేడు అధికారులు, నేతల సమన్వయ సమావేశం

అంబాజీపేట: కోనసీమలో సంక్రాంతి మరునాడు కనుమ రోజు నిర్వహించే అద్భుత వేడుక జగ్గన్నతోట ప్రభల ఉత్సవం. జనవరి 16న (శుక్రవారం) దీనిని నిర్వహించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సమ్మతించింది. జీవోతో పాటు ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాల్సి ఉందని రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి ఇటీవల వెల్లడించారు. ఈ ఉత్సవం నిర్వహణపై అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఎంపీ హరీష్‌మాథుర్, కొత్తపేట ఆర్డీవో పి. శ్రీకర్‌తో పాటు అధికారులు, నేతలు పాల్గొని తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వసతులు, సౌకర్యాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ వేళ ఎటువంటి చర్యలు చేపడితే బాగుంటుందో వివిధ రంగాల ప్రతినిధుల నుంచి సూచనలు వ్యక్తమవుతున్నాయి.

ఉత్సవానికి ఇలా చేస్తే..

✦ ప్రత్యేకాధికారిని నియమించాలి. ప్రభలు వచ్చే మార్గంలో తుప్పలు, డొంకలు తొలగించాలి. ✦ తాగు నీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పటిష్ఠ పారిశుద్ధ్య అవసరం. ✦ ప్రభలపై సినిమా, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదు ✦ ఎత్తయిన ప్రభలు రాకపోకలు సాగించే సమయంలో విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయాలి. ✦ ఉత్సవ వేళ మాంసం, మద్యం దుకాణాలను నిషేధించాలి ✦ జగ్గన్నతోట వద్ద ఎగువకౌశికను శుభ్రం చేసి...గట్లపై ఇసుక బస్తాలు వేయించాలి ✦ ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు అవసరం. ✦ ప్రభలు వచ్చి వెళ్లే సమయాల్లో తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా బందోబస్తు అవసరం. ✦ వైద్యశిబిరాలు విస్తృతంగా నిర్వహించాలి.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు

కాజులూరు: ఖరీఫ్ సీజన్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను కోనసీమ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయాధికారి విజయకుమార్ మంగళవారం సంయుక్తంగా తనిఖీ చేశారు. పల్లిపాలెంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర అందించాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పరీక్షలు, తూకం యంత్రాల పని తీరు, గోనె సంచుల లభ్యత తదితర అంశాలపై సమీక్షించారు. ధాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇబ్బందులు కలగకుండా కొనుగోలు జరుగుతోందని, మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె.రాంబాబు, వ్యవసాయాధికారి అశోక్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెట్టింది తిను.. అడగొద్దు మెను

మామిడికుదురు: మామిడికుదురులో 88 మంది విద్యార్థులుండే ప్రభుత్వ బాలుర వసతి గృహంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. విద్యార్థులకు పెడుతున్న భోజనాలకు సంబంధించి సోమవారం రాత్రి పరిశీలన చేయగా పలు సమస్యలు వెలుగుచూశాయి. ప్రస్తుతం హాస్టల్‌లో 76 మంది విద్యార్థులుండగా వారి కోసం వండిన కూర అరకొరగా ఉంది. ఒక్కో విద్యార్థికి చిన్న గరిటెడు మాత్రమే వేస్తున్నారు. మిగతా దానితో సరిపెడుతున్నారు. గుడ్డు కూడా కొంతమందికి తక్కువ వచ్చాయి. అదనంగా అవసరమైతే ఉండదంటూ చెత్త ఊడ్చుకుంటూ భోజనాలు పెడుతున్నారు. ఇక్కడ ఇద్దరు సిబ్బంది గాను ఒక్కరే ఉండడంతో విద్యార్థుల సాయంతో భోజనాలు వడ్డించారు. గత మూడేళ్లుగా సంక్షేమాధికారి ఇన్‌ఛార్జి కావడంతో అప్పుడప్పుడు వస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి సంక్షేమాధికారి ప్రవీణ్‌కుమార్‌ను వివరణ కోరగా విద్యార్థులకు సరిపడే విధంగా కూరలు వండేలా చర్యలు చేపడతామన్నారు. తాను నిర్వహించిన సమయాల్లో అన్నీ సక్రమంగా జరుగుతున్నట్లు చెప్పారు.

పెసా చట్టంపై గిరిజనుల్లో అవగాహన పెంచండి

సామర్లకోట, న్యూస్‌టుడే: గిరిజన జిల్లాల్లోని అన్ని మండలాల్లో ప్రజలకు పెసా చట్టంపై అవగాహన పెంచాలని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటీసీ) ఉప ప్రిన్సిపల్ జి.రమణ కోరారు. కాకినాడ జిల్లా సామర్లకోటలోని ఈటీసీలో మంగళవారం ఏజెన్సీ ప్రాంతాల ఎంపీడీవోలకు పెసా చట్టంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ చట్టం ప్రకారం పరిపాలన జరిగేలా అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. త్వరలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీటీసీలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. డిసెంబర్ 24న జాతీయ పెసా దినోత్సవం నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల, శిక్షణ కోఆర్డినేటర్ చిన్నబ్బులు, ఫ్యాకల్టీ నిహారిక, రాజశ్రీ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఈటీసీ ఉప ప్రిన్సిపల్ రమణ

సాంకేతిక పదం.. కొత్త పథం..

రాజానగరం, న్యూస్‌టుడే: భారతీయ భాషల్లో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాల అంశంపై నన్నయ విశ్వవిద్యాలయంలో కార్యశాల జరిగింది. సోమ, మంగళవారాలు జరిగిన కార్యశాలల్లో వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు, తెలుగు, హిందీ, సంస్కృత భాషల్లో పండితులు హాజరయ్యారు. నన్నయ నుంచి నేటివరకు తెలుగుభాష, పుట్టుక, శబ్దాలు, పదాలు, భాషాచరిత్ర, శబ్ద నిర్మాణ రీతులు, తెలుగుసాహిత్యం, శాస్త్ర గ్రంథాల్లో భాషాప్రయోగం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు 'న్యూస్‌టుడే'తో తమ అభిప్రాయాలు పంచుకున్నారు..

ఆలోచనల్లో ఏకరూపకత..



శాస్త్ర, సాంకేతిక విషయాల అనువాదం, కొత్త శబ్దాల నిర్మాణం జరగాలి. రాత, మాటలతో సమాచారాన్ని అందించడంలో ప్రామాణికత కోసం అన్ని భారతీయ భాషల్లోనూ ఏకరూప శబ్దాలు రావాలి. వీటితో పదాల గందరగోళం తగ్గి, దేశీయమైన ఆలోచనల్లో ఏకరూపకత వస్తుంది.

- ఆర్.ఎస్.సర్రాజు, భాషా నిపుణుడు, భారతీయ భాషాసమితి (దిల్లీ)

మాతృభాషే దేనికైనా పునాది..



మాతృభాష పునాది బలంగా ఉంటేనే వేరే భాషను నేర్చుకోగలం. ఏకరూప పదాలు ద్వారా శాస్త్రీయత ఉంటుంది. అంతర్జాతీయంగా గుర్తింపు, విద్యలో సరళత, అనువాదంలో కచ్చితత్వం ఉంటుంది. కమిషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ, భారతీయ భాషాసమితి, రాష్ట్రభాషా అకాడమీలు దీనిపై పనిచేస్తున్నాయి.

- తోటకూర ప్రసాద్, తానా సాహితీవేదిక అధ్యక్షుడు

ఒకే పదంతో ఎన్నో ప్రయోజనాలు..

ఉన్నత విద్యా వ్యవస్థలో సాంకేతిక పదజాలంలో ఏకరూప పదాలు లేకపోతే విద్యార్థులకు అర్థం కాదు. అన్ని భాషల్లో ఒకేలాంటి పదాలు ఉండటంతో వారు సులువుగా నేర్చుకోవచ్చు. అన్ని రాష్ట్రాల వారికి ఉపయోగం. వివిధ రంగాల నిపుణులు తమ సూచనలు, సలహాలు ఇవ్వాలి. వాటిని పరిగణనలోకి తీసుకుంటాం.

- కె.గిరిధరరావు, కోఆర్డినేటర్, భారతీయ భాషాసమితి

విరివిగా వినియోగం..

మనం కృత్రిమ మేధ యుగంలో ఉన్నాం. లెక్సాన్ అనే ప్లాట్‌ఫామ్ ద్వారా సాంకేతిక పదజాలాన్ని వినియోగించుకోవచ్చు. ఆ పదాలను భవిష్యత్తులో విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చాలి. ఏఐ ప్లాట్‌ఫామ్స్‌లో సైతం ఈ పదాలు ఉపయోగించేలా చూడటం ద్వారా ప్రాచుర్యంలోకి వస్తాయి.

- పేరిశెట్టి శ్రీనివాసరావు, దక్షిణభారత హిందీ ప్రచారసభ, పీజీ విభాగం

వంతెనకు సొబగులు

కాటన్ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జికి మరమ్మతులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద కాటన్ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జిపై నిరుపయోగంగా ఉన్న కట్టడాలను జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారులు మంగళవారం తొలగించారు. 15 సంవత్సరాల క్రితం పర్యాటక అందాల పేరుతో రోడ్డుబ్రిడ్జిపై వీటిని కొంతమేర నిర్మించారు. వీటి వల్ల ఎలాంటి అందం రాకపోగా ఇక్కడ రోడ్డు మార్గం వెడల్పు తగ్గిపోయింది. పైగా మందుబాబులకు అడ్డాగా మారడంతో రాత్రి సమయాల్లో ఇక్కడ తాగి సీసాలను పగులగొడుతున్నారు. ప్రధానంగా ఇక్కడ డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జి మరమ్మతు పనులకు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చొరవతో రూ.49.03 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో రోడ్డుబ్రిడ్జిపై ఎక్స్‌పాన్షన్ జాయింట్లు, వేరింగ్‌కోట్ ఏర్పాటు, కాలినడక బాటలో డ్యామేజైన రోడ్డుబ్రిడ్జి కాంక్రీట్ ఏర్పాటు, పాడైన స్థానే కొత్తవి ఏర్పాటు చేయడం వంటి పనులు చేస్తారు. ఇక్కడ నిరుపయోగంగా ఉన్న కట్టడాలపై గత నెల 4న 'తొలగిస్తారా వదిలేస్తారా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీంతో జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు స్పందించి పనులు చేపట్టారు.

కాటన్ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జిపై కట్టడాలను తొలగిస్తున్న యంత్రాలు

మరమ్మతులకు ఏర్పాట్లు..

మరమ్మతు పనులు చేపట్టేందుకు ఇప్పటికే గుత్తేదారుకు బాధ్యతలు అప్పగించారు. రోడ్డుబ్రిడ్జిపై ఎక్స్‌పాన్షన్ జాయింట్లలో ఉపయోగించే పరికరాలను తయారు చేస్తున్నారని జలవనరుల శాఖ ఏఈఈ బీహార్ రమేష్ బాబు తెలిపారు. అవి పూర్తయిన తరువాత డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జిపై ట్రాఫిక్ 42రోజులపాటు నిలిపివేయాల్సి ఉంటుంది. ఈ సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. మంగళవారం ఇక్కడ ఉన్న కట్టడాలను తొలగించామన్నారు. ఇరువైపులా ఆక్రమణలు కూడా తొలగించాలని తహసీల్దార్, ఎంపీడీవో తదితర అధికారులకు తెలియజేశామన్నారు.

సంక్రాంతికి ముందా, తరువాతా..?

డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జి మరమ్మతులు మొదలు పెట్టేందుకు ఇంకా తేదీ నిర్ణయించలేదు. సంక్రాంతికి ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. మరో పదిరోజుల్లో మొదలుపెట్టినా సంక్రాంతి నాటికి పూర్తికాదు. ఈ నేపథ్యంలో ముందే పనులు మొదలుపెట్టాలా...? లేక సంక్రాంతి వెళ్లిన తరువాత మొదలు పెట్టాలా...? అనేది నిర్ణయించలేదు.

13న ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 13న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీతాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 32 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తామన్నారు. కాకినాడ జిల్లాలో 12 కేంద్రాలు, తూర్పుగోదావరిలో 5, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 15 కేంద్రాల్లో 7,140 మంది విద్యార్థులు రాస్తారన్నారు. పరీక్ష ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందన్నారు. కేంద్రాలకు గంట ముందు విద్యార్థులు చేరుకోవాలన్నారు. హాల్‌టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 98499 26565, 97042 48269, 91006 78034, 94405 54832 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

అమలాపురంలో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు

రాజానగరం, న్యూస్‌టుడే: అమలాపురంలోని కిమ్స్ వైద్య విద్యాసంస్థల ప్రాంగణంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 28, మార్చి 1న ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఇంజినీరింగ్ విద్యలో తెలుగు సబ్జెక్ బోధన అవసరంపై సభలో తీర్మానించి, అమలు చేయాలని ఎమ్మెల్సీ సోమువీర్రాజు సూచించారు. రాజానగరంలోని జీజీయూలో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతి, గ్రామీణ జీవనశైలి, సంప్రదాయాలు మన సమాజానికి మూలాధారాలన్నారు. వీటిని తర్వాత తరాలకు అందించేందుకు ఇంజినీరింగ్‌లోనూ తెలుగును ఒక సబ్జెక్ట్‌గా బోధించాలన్నారు. మహా సభలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేశామని జీజీయూ కులపతి కె.వి.వి.సత్యనారాయణరాజు (చైతన్యరాజు) తెలిపారు. ధూళిపాల మహాదేవమణి మాట్లాడుతూ అవధానం సహ తెలుగు ప్రక్రియల్లో నిష్ణాతులను మహాసభలకు ఆహ్వానించాలని సూచించారు. సాహితీవేత్త ఎర్రాప్రగడ రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు మహాసభలను ఆధునిక ప్రమాణాలతో నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉపకులపతి యు.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, పి.వి.బి.సంజీవరావు, తరపట్ల సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు, రాజబాబు, ఎస్.జె.త్రినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జీజీయూ కులపతి చైతన్యరాజు, తదితరులు

ఇవీ ప్రత్యేకతలు.. ● మహాసభల ప్రధాన వేదికకు నందమూరి తారకరామారావుగా నామకరణం చేస్తామని, ఉప వేదికలకు ఆదికవి నన్నయ, శ్రీకృష్ణదేవరాయులు పేర్లు పెట్టనున్నారు. ● తెలుగు సాహిత్యం, కళలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వారిని ఆహ్వానించి సత్కరిస్తారు.

వాడపల్లి దేవస్థాన ట్రస్టుబోర్డు నియామకం

వివిధ నియోజకవర్గాలకు ప్రాధాన్యం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఎప్పటినుంచో ఊరిస్తున్న డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ట్రస్టుబోర్డు నియామకం ఎట్టకేలకు ఏర్పాటైంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు రావడంతో తెలంగాణకు, ఇతర నియోజకవర్గాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. సభ్యులను ప్రకటించకుండా ముందుగా సెప్టెంబరు 18న ఆత్రేయపురానికి చెందిన తెదేపా నేత ముదునూరి వెంకటరాజును ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. సభ్యులను కూడా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కాశా చాముండేశ్వరి, పెండెం కుమారి, సరెళ్ల సరిత, సలాది నాగేశ్వరరావు, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి చంద్రకుమారి, శిష్టా సూర్యకుటుంబరావు, చలుమూరి రాంబాబు(ఆచంట), గంగవరపు పద్మావతి(ఒంగోలు), కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్(పెద్దాపురం), పెండ్యాల భవాని(పాలకొల్లు), కొండపల్లి రామచంద్రరావు(వరంగల్, తెలంగాణ), దలిపర్తి శ్రీలక్ష్మి(పామర్రు), గోశాల అప్పలనరస(పాయకరావుపేట), ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవస్థానం అర్చకుడు వాడపల్లి సుందర శేషావతారంను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువరించారు. పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎప్పుడు నిర్వహించాలనేది కసరత్తు చేస్తున్నారు. సంబంధిత మంత్రి రామనారాయణరెడ్డి సమక్షంలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

టి.కె.ప్రసన్నమూర్తికి డాక్టర్ సంజీవరాయశర్మ అవార్డు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ ఏటా ప్రదానం చేసే డాక్టర్ సంజీవరాయశర్మ అవార్డును ఈ ఏడాది బెంగళూరుకు చెందిన టి.కె.ప్రసన్నమూర్తికి అందజేస్తామని అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. గణితంలో విశేష సామర్థ్యాలతో 43 ఏళ్లుగా విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్న సంజీవరాయశర్మ కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యలో ప్రమాణాలు పెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తున్నారని పేర్కొన్నారు. నేషనల్ టాయ్స్ ఫెయిర్ 2021కి టీంలీడర్‌గా వ్యవహరిస్తూ

గణిత శాస్త్రానికి సంబంధించి 40 వరకు ప్రదర్శనలు ఏర్పాటుచేశారని రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు కె.శ్రీకృష్ణసాయి, అకాడమీ సభ్యులు ఎం.నాగార్జున చెప్పారు. ఈనెల 21వ తేదీన వీఎస్ఎం కళాశాలలో జరిగే సభలో పురస్కారంతో పాటు రూ.15 వేల నగదు అందించి సత్కరిస్తామని వెల్లడించారు.

బడి బస్సు.. ఇలా నిర్వహించాలి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్ని సురక్షితంగా బడికి తీసుకెళ్లి, తీసుకొచ్చే బడి బస్సు నిబంధనల ప్రకారం ఎలా ఉండాలో చాలా మంది తల్లిదండ్రులకు తెలియడం లేదు. చిన్నారులకు భద్రత కొరవడుతోంది. బస్సుల నిర్వహణ, తనిఖీ, లోపాల సవరణ ప్రక్రియలో పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులు భాగం కావాలి.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..

● ప్రతి బస్సు ఏఐఎస్ 063 ప్రమాణాలు పాటించాలి. ● పసుపు రంగులో ఉండి, దానిపై స్కూల్ బస్సు లేదా ఆన్‌స్కూల్ డ్యూటీ అని స్పష్టంగా రాయాలి. ● అత్యవసర ద్వారాలు ఉండాలి. తలుపు తెరవగానే డ్రైవర్ వద్ద బజర్ మోగాలి. ● పుట్‌స్టెప్ భూమి నుంచి 300 మి.మీ కంటే ఎక్కువ ఎత్తులో ఉండకూడదు. ● కిటికీలకు గ్రిల్స్, బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు అమర్చాలి. 40 కి.మీ వేగం మించకుండా స్పీడ్ గవర్నర్స్ ఉండాలి. ● డ్రైవర్‌కు కనీసం ఐదు సంవత్సరాల అనుభవం ఉండాలి. సహాయకులు తప్పనిసరి, వారి వివరాలు ప్రదర్శించాలి. ● బస్సు నడుస్తున్నపుడు తలుపులు మూసి ఉండాలి. ● అన్ని ధ్రువపత్రాలు బస్సులో ఉండాలి. ● ఫిర్యాదు కోసం ఆర్టీవో, పోలీసుల నంబర్లు రాసి ప్రదర్శించాలి.

కేశవరం పీహెచ్‌సీ వైద్యాధికారిపై విచారణ

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలం కేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీహెచ్.రమ్యశ్రీ వ్యవహార శైలిపై డివిజనల్ వైద్యాధికారి ఎం.సుమలత మంగళవారం విచారణ చేపట్టారు. రమ్యశ్రీ వేధింపులకు గురిచేస్తున్నారని సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి లిఖితపూర్వకంగా ఇటీవల ఫిర్యాదు చేయడంతో విచారణ ప్రారంభించామని సుమలత తెలిపారు. ముందుగా వైద్యురాలిని కలిసి ఆమె వివరణ తీసుకున్నారు. అనంతరం ఏఎన్ఎం, ఆశాలు, సిబ్బందిని వేర్వేరుగా విచారణ చేశారు. మరోసారి పూర్తిస్థాయిలో విచారణ చేసిన అనంతరం నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు దొరకి అందిస్తానని ఆమె తెలిపారు.

విచారణ చేస్తున్న డివిజనల్ వైద్యాధికారి సుమలత

11న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మాదిగల సమైక్యతను చాటిచెప్పేందుకు ఈనెల 11న అమలాపురంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహిస్తామని ఏడిద గ్రామానికి చెందిన వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను తాడేపల్లి ఉద్దండరాయపాలెంలోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్‌తో కలిసి సమ్మేళనానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో వైకాపా ఇంటెలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కొడమంచిలి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నన్నయ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పురుషుల ఛాంపియన్‌షిప్ పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికలు మంగళవారం జరిగాయి. నాకౌట్ కం లీగ్ పద్ధతిలో జరిగిన పోటీలకు ఉభయగోదావరి జిల్లాల నుంచి 9 జట్లు రాగా లీగ్ దశకు ఐడియల్ కాకినాడ, రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాల, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీఆర్‌రెడ్డి ఏలూరు జట్లు చేరుకున్నాయి.

తుపాను బాధితులకు పరిహారం విడుదల

అల్లవరం, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో సంభవించిన వరదల ప్రభావానికి గురైన బాధితులకు ప్రభుత్వం పరిహారం విడుదల చేసింది. ఒక్కొక్క కుటుంబానికి రూ.3వేల చొప్పున అందించనున్నారు. జిల్లాలో 82 కుటుంబాలకు రూ.2.46 లక్షలు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మొత్తం బాధితుల బ్యాంకుల్లో డీబీటీ విధానంలో జమకానున్నట్ల అధికారులు తెలిపారు.

కొబ్బరి చిప్పలు.. అదిరేటి బొమ్మలు

అంబాజీపేట మండలం తొండవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు కొబ్బరిపీచు, చిప్పలతో అందమైన ఆకృతులను తయారు చేసి అబ్బురపరుస్తున్నారు. క్రాఫ్టు ఉపాధ్యాయిని పి.రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులు వీటిని రూపొందిస్తున్నారు. ఇళ్లలో అలంకార వస్తువులుగా వీటిని ఉపయోగించవచ్చని చిన్నారులు అంటున్నారు. **- న్యూస్‌టుడే, అంబాజీపేట**

స్వదేశానికి గల్ఫ్ బాధితురాలు

డీఆర్వో కె.మాధవిని కలిసిన మంగాదేవి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ సరైన ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న కె.మంగాదేవిని సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు డీఆర్వో కె.మాధవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. మామిడికుదురు మండలం పెదపట్నానికి చెందిన మంగాదేవి ఈ ఏడాది మార్చిలో ఏజెంట్ ద్వారా మస్కట్ దేశానికి ఉపాధి నిమిత్తం వెళ్లారు. అక్కడ సరైన ఉపాధి చూపకుండా ప్రతి పది రోజులకు పని చేసే ప్రాంతాలను మారుస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయాన్ని సంప్రదించారు. దీనిపై స్పందించిన అధికారులు భారత రాయబార కార్యాలయం అధికారులను సంప్రదించి ఆమెను సోమవారం సురక్షితంగా స్వగ్రామానికి తీసుకువచ్చారు. దీంతో ఆమె మంగళవారం డీఆర్వో కె.మాధవిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ముక్తేశ్వరం రేవు పరిసరాల్లో మొసలి సంచారం?

అయినవిల్లి, న్యూస్‌టుడే: ముక్తేశ్వరం రేవు సమీపంలోని పుంత రహదారి ఇటుకబట్టీల గుంతల్లో మొసలి సంచరిస్తున్నట్లు అక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరికి ఇటీవల మూడుసార్లు వచ్చిన వరదలకు ఎగువప్రాంతాల నుంచి వచ్చి ఉంటుందని, నీటి ప్రవాహం తగ్గాక ఎటూవెళ్లలేక ఇక్కడే ఉండిపోయినట్లు భావిస్తున్నారు. మంగళవారం చేపలు వేటకువెళ్లిన స్థానిక జాలర్లు మొసలిని చూశారని, రాత్రి సమయాల్లో సంచరిస్తున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి మొసలిని అటవీ ప్రాంతానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అయినవిల్లి లంక, వీరవల్లిపాలెం రైతులు కోరారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

విద్యార్థినిపై అత్యాచారం కేసులో.. ముగ్గురి అరెస్టు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తితో పాటు.. సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు మంగళవారం కోర్టులో హాజరుపర్చారు. కేసు వివరాలను ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్‌లో అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ వెల్లడించారు. గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కాట్రేనికోన మండలానికి చెందిన బాలికను ఆ ప్రాంతానికే చెందిన మోకా గిరిబాబు ఈ నెల 3న బయటకు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఆసుపత్రి తీసుకెళ్తానని చెప్పి.. ఓ లాడ్జిలో అత్యాచారానికి పాల్పడ్డాడు. ప్రిన్సిపల్ పి.శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. బాధిత బాలిక ఇచ్చిన వాంగ్మూలం మేరకు నిందితుడు గిరిబాబు, అతనికి సహకరించిన అర్చనాదేవి, లాడ్జిలో గుమస్తాగా పనిచేస్తున్న నాగవరపు వెంకటరమణను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు డీఎస్పీ వివరించారు. ముమ్మిడివరం సీఐ మోహన్‌కుమార్, ఎస్సై డి.జ్వాలాసాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారన్నారు.

మాట్లాడుతున్న అమలాపురం డీఎస్పీ ప్రసాద్. చిత్రంలో సీఐ మోహన్‌కుమార్, ఎస్సై జ్వాలాసాగర్

ప్రిన్సిపల్ సస్పెన్షన్.. ఉపాధ్యాయురాలి తొలగింపు

గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిని ఓ వ్యక్తి బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేసిన ఘటనపై అధికారులు ప్రిన్సిపల్, ఓ ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకున్నారు. ప్రిన్సిపల్ శారదను సస్పెండ్ చేస్తూ, ఔట్ సోర్సింగ్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న లోవకుమారిని తొలగిస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు గురుకుల పాఠశాలల పర్యవేక్షణ అధికారి రాజకుమారి తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీ సాయి గోల్డ్: తాకట్టులో ఉన్న బంగారం, ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆరోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 94933 38823

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. ఆయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

FLAT FOR SALE

KAKINADA CITY

W/F 750 Sft. Flat with Wood Work & Ceiling, Cost: 28 L in Vijay Towers, Nr. Sagar Public School, Seven Hills Rd, Kkd, ✆ 88852 00052.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ పేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 90329 88265.

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం మాధవరాయుడు పాలెం పరిధిలో పేపరుమిల్లు వెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయం, పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆ 7702691117.

JOBS

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada, Contact Cell: 79898 79447.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

★ టెలికాలర్స్ M/F ★కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. Opp: దానవాయిపేట మున్సిపల్ స్కూల్, రాజమండ్రి, జీతం: 12,000 to 25,000/-. ✆ 93461 45948.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డెలివరీ బాయ్స్ అర్జెంట్‌గా కావలెను. Exp. 1 year, 2 వీలర్ మస్ట్. Cont: అన్నపూర్ణ మెడికల్ ఏజెన్సీస్, కాకినాడ, ✆ 98494 71587.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పై॥ అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

గృహ నిర్మాణాల సర్వేపై సందేహాలున్నాయా?

'ఈనాడు' ఆధ్వర్యంలో మామిడికుదురు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ అయ్యప్ప నాయుడుతో ఫోన్ ఇన్ కార్యక్రమం జరుగనుంది. పక్కా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సర్వే వివరాలు, వాటి మార్గదర్శకాలు, ఇళ్ల నిర్మాణాలకు ఎన్ఓసీ పత్రాలు, పాత బిల్లుల పెండింగ్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు లబ్ధిదారులు వివరించాలి.

తేదీ: ఈ నెల 11(గురువారం) సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నంబరు: 97015 92766 – న్యూస్‌టుడే, మామిడికుదురు

హనుమకు అలంకరణ

ఆలమూరు: చింతలూరు రావిచెట్టు వద్ద అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి భక్తులు సమర్పించిన బ్రహ్మకమలాలను ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

మల్లమ్మ వార్షికోత్సవం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మల్లమ్మ అమ్మవారి 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అభిషేకం, ప్రత్యేక పూజ, హోమం, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు అర్చకులు పుల్లేటికుర్తి భాస్కర్ నేతృత్వంలో జరిగాయి. అన్నసమారాధన నిర్వహించారు.

క్రీడా దుస్తుల్లో విద్యార్థులు

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మాజీ సర్పంచి గొలుగూరి వెంకటరెడ్డి 60 మంది క్రీడాకారులకు వీటిని మంగళవారం అందించారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, సోమేష్, పీడీ రామారావు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత ప్రచారం

ఆలమూరు, న్యూస్‌టుడే: శరీరమే దేవాలయం అయితే ఆత్మను దేవుడిగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానమని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూజ్ఞానవేదిక సభ్యులు తెలిపారు. మంగళవారం వారు నర్సిపూడిలో త్రైత సిద్ధాంత ప్రచారం నిర్వహించారు. రాజమండ్రి హిందూజ్ఞానవేదిక అధ్యక్షుడు శేఖర్‌బాబు, మూర్తి, లక్ష్మి నారాయణ, లోహిత పాల్గొన్నారు.

ప్రక్షాళన ఊసే లేదు!

దయనీయంగా మురుగు కాలువలు

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

మురుగు కాలువల్లో వ్యర్థాలు, గుర్రపు డెక్క, తూడు, నాచు పేరుకుపోతున్నాయి. చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు నుంచి చెత్తను కాలువల్లో పడేయడంతోనే ఈ దుస్థితి ఏర్పడుతోంది. దీంతో మురుగు సజావుగా ముందుకు వెళ్లడం లేదు. వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో కట్టుంగ, ఆత్రేయపురం మీడియం, దేవరబంద-మురుక్కోడు, లొల్ల డ్రెయిన్లు చెత్తాచెదారాలతో నామరూపాల్లేకుండా తయారయ్యాయి. పలు చోట్ల ఆక్రమణలు కూడా పెరిగిపోవడంతో డ్రెయినేజీ వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల కూటమి ప్రభుత్వం లొల్ల, మెర్లపాలెం వద్ద సైఫన్ నిర్మాణాలు చేసింది. దీనికి సంబంధించిన డ్రెయిన్లలో కొంత మేర పూడికలు తీశారు.

లొల్ల వద్ద పూడికతో కాలువ

ఆక్రమణలతో కుంచించుకుపోతూ..

ఆత్రేయపురం మీడియం డ్రెయిన్ ఆక్రమణలతో పూర్తిగా కుంచించుకుపోయింది. రెండు సవంత్సరాల క్రితం వర్షపునీరు ముందుకు వెళ్లక పంట పొలాలు ముంపు బారిన పడ్డాయి. ఆ సమయంలో రైతులు పంట విరామం ప్రకటించి నిరసన కూడా వ్యక్తం చేశారు. అప్పట్లో డ్రెయిన్ వెంబడి ఉన్న ఆక్రమణలు తొలగించి వెడల్పు చేసేందుకు అధికారులు ఉపక్రమించారు. ఆక్రమణ దారులు రాజకీయ సిఫార్సులు తీసుకురావడంతో అధికారులు చేసేది ఏమీలేక మిన్నకుండిపోయారు. అప్పటి నుంచి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. వీటి ప్రక్షాళన ఊసే లేదు. ఆయా డ్రెయిన్లపై సుమారు 10వేల ఎకరాల పైబడి ఆధారపడి ఉన్నాయి. వీటిలో ముంపు నీరు అంతా వీటి ద్వారానే బయటకు రావాల్సి ఉంది. రానున్న సార్వా సమయం నాటికైనా ఆక్రమణలు, వ్యర్థాలు తొలగించాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యను సంబంధిత డ్రెయిన్ల ఏఈ వి.జయలక్ష్మి వద్ద ప్రస్తావించగా రైతులకు మురుగు, ముంపు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పంట నష్టాలపై అధికారుల పరిశీలన

కొబ్బరి తోటలను పరిశీలిస్తున్న అధికారులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఓఎన్జీసీ కార్యకలాపాల కారణంగా తమ పంటలకు నష్టాలు వాటిల్లాయని బాధిత రైతులు మొరపెట్టుకున్న నేపథ్యంలో అధికారులు పాశర్లపూడిలంకలో మంగళవారం పరిశీలించారు. అక్కడి కొబ్బరి, వరి పంటల నష్టాలను సంబంధిత ఉద్యాన, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు వివరాలను నమోదు చేశారు. నష్టాలపై సమగ్ర సర్వే చేపట్టారు.

డ్రెయిన్ నిర్మాణానికి భూమిపూజ

రాజోలు, న్యూస్‌టుడే: మండలంలోని చింతలపల్లి పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం నుంచి మార్కెట్ వరకు మంజూరైన భూగర్భ డ్రెయినేజ్ నిర్మాణానికి ఉప ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు, ఆలయ ప్రధాన అర్చకులు అయిలూరి సుబ్బారావు, సర్పంచి మట్టా ప్రసన్నకుమారి మంగళవారం భూమిపూజ చేశారు. మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు, పంచాయతీ నుంచి రూ.లక్ష కేటాయించి నిర్మాణం చేపట్టనున్నట్లు ఆనందరాజు తెలిపారు.

వాహనాలకు రూ.1.20 లక్షల జరిమానా

పి.గన్నవరం,న్యూస్‌టుడే: యర్రంశెట్టివారిపాలెం ఏటిగట్టు దిగువన గోదావరి నదీపాయలో అనుమతి లేకుండా బాటవేసేందుకు వచ్చిన రెండు టిప్పర్లు, రెండు జేసీబీలకు రూ.1.20 లక్షలు జరిమానా విధించినట్లు తహసీల్దార్ పి.శ్రీపల్లవి తెలిపారు. ఈ వాహనాలను ఈ నెల 5న రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటికి డబ్బులు కట్టకపోవటంతో డిమాండు నోటీసులు జారీచేస్తామని మంగళవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

స్పందనకు వందనం

పూడిక తీశారు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈతకోటలో డ్రెయిన్‌లలో పూడిక పేరుకుపోవడంతో మురుగు ముందుకు పారక దుర్వాసన వస్తోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి శర్మ వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపించి పూడిక తీయించారు.

రావులపాలెం పట్టణం: కొమరాజులంకలో డ్రెయిన్ పూడిక పోవడంతో మురుగు ముందుకు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

వీధి దీపాలు వెలిగాయి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురంలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదంటూ స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడు'గా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి శివప్రసాద్ వద్ద ప్రస్తావించగా స్పందించారు. లైన్లకు మరమ్మతులు చేయించి దీపాలు వేయించారు.

గజేంద్రుడు విగ్రహాన్ని ఏర్పాటుచేస్తాం: బండారు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించిన పినపోతు గజేంద్రుడు విగ్రహాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని శ్రీ కృష్ణదేవరాయ కల్యాణ మండపంలో మంగళవారం అగ్నికుల క్షత్రియల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో స్థలాన్ని ఏర్పాటు చేసి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. మత్స్యకార భృతి సాయాన్ని నూరుశాతం అందిస్తామన్నారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, మండల తెదేపా అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, జనసేన అధ్యక్షుడు తోట స్వామి, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

రాజోలు, న్యూస్‌టుడే: ఎస్సీ సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని దళిత చైతన్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాజోలులోని పలు వీధుల్లో బొడ్డపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మురళీకృష్ణ, శ్రీధర్, బుజ్జి, సురేష్, దాసు, శ్రీను పాల్గొన్నారు.

సంతకాల సేకరణ పూర్తి

అయినవిల్లి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు నిరసగా కోటి సంతకాల సేకరణలో భాగంగా పి.గన్నవరం నియోజకవర్గంలో 65 వేల సంతకాలు సేకరించినట్లు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డికి వీటిని అందిస్తామన్నారు.

సిద్ధివినాయక హుండీ ఆదాయం రూ.46.30 లక్షలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిద్ధివినాయకస్వామివారి ఆలయంలో మంగళవారం దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో హుండీలు తెరచి లెక్కింపు నిర్వహించారు. 91 రోజులకు రూ.46,30,239 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఏసీ సత్యనారాయణ రాజు తెలిపారు. బంగారం 4.2 గ్రాములు, వెండి 219 గ్రాములు, 20 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి వి.సత్యనారాయణ, తనిఖీదారు రామలింగేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నగదు లెక్కిస్తున్న సిబ్బంది

ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయాలు

ఆత్రేయపురం, పి.గన్నవరం, సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే విజయాలు అందుకోవచ్చని వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డీఈవో సలీంభాషా అన్నారు. మండల భవిత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. దివ్యాంగులపై జాలి చూపడం కన్నా వారిని అన్నివిధాలుగా ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. భవిత జిల్లా సమన్వయకర్త సత్యనారాయణ, ఎంఈవోలు పీవీ ప్రసాదరావు, అడపా సత్యనారాయణ, భవిత కేంద్రం ఉపాధ్యాయిని అరుణ, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ✦ పి.గన్నవరంలోని భవితకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవోలు కోన హెలీనా, సీహెచ్ వీరభద్రానందం చిన్నారులకు బహుమతులు అందించారు. జడ్పీఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.ఉమాదేవి, ఐ.ఇ.ఆర్.టి.లు ప్రియాంక, సంగీత పాల్గొన్నారు. ✦ భవిత కేంద్రాలు ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని సీఎంవో సుబ్రహ్మణ్యం అన్నారు. సఖినేటిపల్లి మండలంలోని వీవీమెరక భవిత కేంద్రంలో విద్యార్థులతో ఆయన కేకు కోయించారు. వివిధ రకాల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఎంఈవో కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరావు, సర్పంచి ఒగూరి రత్నకుమారి, హెచ్‌ఎం వరలక్ష్మి పాల్గొన్నారు.

దివ్యాంగులతో కేకు కోయిస్తున్న డీఈవో సలీం బాషా

పి.గన్నవరంలో బహుమతులు అందిస్తున్న ఎంఈవోలు హెలీనా, వీరభద్రానందం

సఖినేటిపల్లి: మాట్లాడుతున్న సీఎంవో సుబ్రహ్మణ్యం

ప్రహరీ.. మధ్యలోనే హరీ

మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని పండువారిపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం మధ్యలోనే ఆపేశారు. గత వైకాపా పాలనలో ఇక్కడి ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి నాడు-నేడు పథకంలో నిధులు కేటాయించి పనులు చేపట్టారు. నిధులు పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో ప్రహరీ పనులు నిలిచిపోయాయి. ఎంఈవో ఎం.ప్రకాష్‌ను వివరణ కోరగా నిధులకు ప్రతిపాదనలు తయారు చేసి పంపుతామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

పగలే వెలుగులు

సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపల్లిపాలెంలో విద్యుత్తు స్తంభాలపై ఉన్న దీపాలు పగటిపూట కూడా వెలుగుతున్నాయి. దీంతో ప్రజా ధనాన్ని వృథాగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి దీపాలు రాత్రి సమయంలోనే వెలిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తుశాఖ ఏఈ ప్రసాద్‌ను వివరణ కోరగా పంచాయతీ అధికారులకు తెలియజేసి నిర్వహణ సరిగా జరిగేలా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

దారి అధ్వానం.. ఎలా ప్రయాణం

ముక్తేశ్వరం కె.జగన్నాథపురం ప్రధాన రహదారిలో గుంతలు చెరువులను తలపించడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఈ రహదారి నిర్మాణానికి రెండు ప్యాకేజీలుగా రూ.3.20 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం టెండర్ల దశలో ఉందని, త్వరలో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని ర.భ.శాఖ జేఈ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

బురద తొలగదా?

మండలంలోని శివకోటి 18 ఎకరాల కాలనీలో ప్రాథమిక పాఠశాల-3కు వెళ్లే రహదారి బురదమయం అయ్యింది. దీంతో పాఠశాలకు వెళ్లే 30 మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు ముంపునీటిలోనే అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రోడ్డును నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో వెంకటేశ్వరరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

అసంపూర్తిగా దోబీఘాట్

అంబాజీపేట మండలంలోని గంగలకుర్రు పంచాయతీ పరిధిలోని చెరువుగట్టు వద్ద రజకుల కోసం నిర్మించిన దోబీఘాట్ భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. 2003లో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు చొరవతో ఈ భవనం నిర్మాణం చేపట్టారు. రెండు దశాబ్దాల పైబడి గడిచినప్పటికీ భవనం అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. ఈ భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించాలని గ్రామరజకులు కోరుతున్నారు. దీనిపై ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావును వివరణ కోరగా ప్రతిపాదనలు పంపుతామన్నారు.– న్యూస్‌టుడే, అంబాజీపేట

గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలోని ఉమన్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, రాయవేలూరు సి.ఎం.సి.అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఎబ్బీసైమన్, డిప్యూటీ సూపరెంటెండెంట్ డాక్టర్ బెట్టీ సైమన్ అన్నారు. అంబాజీపేటలోని లీజర్ స్మారక ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ ఐరీన్‌లీజర్ 99వ జయంతి సందర్భంగా స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో మంగళవారం ఉచిత మోగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే గిడ్డి ప్రారంభించారు. లీజర్ 1967లో అంబాజీపేటలో మహిళల ఆసుపత్రిని ప్రారంభించి, దాదాపు మూడు దశాబ్దాల పైబడి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించారన్నారు. ఈ శిబిరంలో 214 మంది రోగులకు 10 మంది వైద్యులు పరీక్షలు చేశారు. ఆసుపత్రి వైద్యుడు వినీత్, సీఈవో హెవార్డురాజ్, రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకే 'వాడవాడకు ఎమ్మెల్యే'

అయినవిల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేందుకు వాడవాడకు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పొట్టిలంక, కొండుకుదురు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. స్థానికులు సమస్యలను తెలియజేసి వినతిపత్రాలు అందించారు. ఇళ్లపట్టాల మంజూరు చేయాలని, గృహనిర్మాణ రుణాలు ఇప్పించాలని తదితర సమస్యలతో 140 మంది దరఖాస్తులు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, పోలిశెట్టి రాజేష్, సర్పంచులు కోనే మంగతాయారు, యేడిద దుర్గాప్రసాద్, తహసీల్దార్ విద్యాపతి, డీటీ శ్రీనివాస్, మండల తెదేపా అధ్యక్షుడు వస్కా శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి: బాబ్జి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడును లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేస్తున్న వైకాపా నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. మంత్రి రామ్మోహన్‌నాయుడుని కేంద్రంలో అందరూ ప్రశంసిస్తుంటే వైకాపా నాయకులు మాత్రం వక్ర బుద్ధితో మాట్లాడుతున్నారన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

మలికిపురం, న్యూస్‌టుడే: విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మలికిపురం మండల వ్యవసాయాధికారిణి సీహెచ్ రమ్యప్రియాంక అన్నారు. ఆత్మ ఆధ్వర్యంలో మండలంలోని బట్టేలంక ఉన్నత పాఠశాలలో పాఠశాల భూసార పరీక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మట్టి నమూనా సేకరణ, ప్రాముఖ్యత, ప్రాథమిక పోషకాలు, సూక్ష్మ పోషకాల గురించి వివరించారు. అంబాజీపేట కొబ్బరి పరిశోధనా కేంద్రం విశ్లేషకురాలు ఎం.శిరీష, ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి.హనుమంతరావు, ఏఈవో సుబ్బారాయుడు, వీహెచ్‌ఏ తిరుమాని రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మట్టి పరీక్షలపై వివరిస్తున్న ఏవో, వ్యవసాయ సిబ్బంది

ఆర్థిక లక్ష్యాలు సాధించడానికి శిక్షణ

మలికిపురం, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలు తమ కలల భవిష్యత్తును నిర్మించుకోడానికి ప్రభుత్వం అండగా ఉంటోందని ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి అన్నారు. మలికిపురం వెలుగు కార్యాలయంలో మంగళవారం జరిగిన విజన్ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా ఏర్పరచుకున్న లక్ష్యాలను అందుకోడానికి ఈ శిక్షణ తోడ్పడుతుందన్నారు. ఏపీఎం షేక్ సయీద్ మాట్లాడుతూ ఎన్ఆర్ఎల్ఎం, సెర్ప్, డీఆర్డీఏ ద్వారా అయిదేళ్ల ప్రణాళికలు రూపొందించుకోడానికి నాలుగు రోజుల ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు భవాని, సభ్యులు అశ్విని, దివ్య, కరుణ, ఎల్‌సీ శ్రీను, జోగారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటసత్యవాణి

ఎస్టీయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక

మామిడికుదురు, అంబాజీపేట, న్యూస్‌టుడే: ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడికుదురు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కారుపల్లి కల్యాణ్‌బాబు, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా కుడిపూడి హేమంత్ శివ కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ఆయన్ని పూలమాలతో సత్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాగరాజు, వీరరాఘవరావు, శ్రీరామ్ పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించాలి

ఆలమూరు, రాజోలు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల్లో మరణాల నివారణకు శిరస్త్రాణం ధరించడం తప్పనిసరని రావులపాలెం గ్రామీణ సీఐ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం ఎస్సై జి నరేష్‌తో కలిసి కొత్తూరు సెంటర్‌లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ● రాజోలులో శిరస్త్రాణాలు లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి రాజోలు సీఐ నరేష్‌కుమార్ అవగాహన కల్పించారు. పలువురు వాహనదారులతో శిరస్త్రాణాలు కొనిపించారు.

పంట్లు రాకపోకలపై అప్రమత్తంగా ఉండాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గోదావరి నదిపై రేవు దాటింపులకు వినియోగిస్తున్న పంట్లు, మర పడవలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల సఖినేటిపల్లి- నరసాపురం గోదావరి మధ్యలో పంటులో సాంకేతిక సమస్య తలెత్తి గోదావరి మధ్యలో నిలిచిపోయిన ఘటన నేపథ్యంలో అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటులకు ఎప్పటికప్పుడు సామర్థ్య పరీక్షలు నిర్వహించి అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సఖినేటిపల్లి వద్ద గోదావరి కొంత మేర ఉద్ధృతంగా ఉంటుందని, దాని ప్రకారం అక్కడ రేవు దాటింపులు చేయాలని సూచించారు. సమావేశంలో జేసీ నిశాంతి, ఆర్డీవో కె.మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మెరుగైన ఫలితాలకు కసరత్తు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు ఇంటర్ చదువు ఎంతో దోహదపడుతుంది. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ఇంటర్ బోర్డు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 50 రోజుల ప్రణాళిక అమలు చేస్తోంది. రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట ప్రాంతాల్లో నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 1,200 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి జనవరి 27వ నుంచి ప్రయోగ పరీక్షలు, ఫిబ్రవరి 23 నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయి.

ప్రత్యేక తరగతుల్లో రావులపాలెం కళాశాల విద్యార్థులు

ప్రత్యేక తరగతులు..

ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఫలితాల మెరుగుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థి ఉత్తీర్ణతతోపాటు మంచి మార్కులు సాధించే విధంగా కృషి చేస్తున్నాం.

సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్, రావులపాలెం

కార్యాచరణ ఇలా..

ఇంటర్ బోర్డు కార్యాచరణను ఆయా కళాశాల ప్రిన్సిపాళ్లు పర్యవేక్షిస్తున్నారు. గత సంవత్సరం వరకు ఉదయం 9:45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలు నడిచేవి. ఇప్పుడు అన్ని కళాశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు. ✦ 50 రోజుల ప్రణాళికలో భాగంగా రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాధారణ పాఠ్యాంశ బోధన ఉంటుంది. భోజన విరామం తర్వాత 1:20 నుంచి 5 గంటల వరకు పునశ్చరణ తరగతులు, సందేహాల నివృత్తికి కేటాయించారు. రోజువారీ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రయోగ పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా సన్నద్ధం చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సఖినేటిపల్లి బ్రాంచ్
అంతర్వేదిపాలెం (గ్రామం), సఖినేటిపల్లి (మండలం), డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా. ఫోన్ నెం.: 83568 04001

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/హామీదారు(లు) / తనఖాదారు(లు) : 1. శ్రీ పాతబళ్ల లక్ష్మీ నరసింహారావు, తండ్రి : సత్యనారాయణ, డి.నెం: 3-64 మెటకొడప, రామేశ్వరం, సఖినేటిపల్లి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా-533251. 2. శ్రీమతి పాతబళ్ల లక్ష్మి దీపిక, భర్త : పాతబళ్ల లక్ష్మీ నరసింహారావు, డి.నెం: 3-64 మెటకొడప, రామేశ్వరం, సఖినేటిపల్లి, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533251. హామీదారు(లు) : 3. శ్రీ. పోతురాజు మురళీ కృష్ణ, తండ్రి : సుబ్బారావు, 3-136/1 సఖినేటిపల్లి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా-533251

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సఖినేటిపల్లి బ్రాంచ్ వారికి మీకు చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సఖినేటిపల్లి బ్రాంచ్ వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.23.06.2025 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు నోటీసులో పేర్కొన్న బకాయి చెల్లించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6 / 8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తిని తేది.08.10.2025 న స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్‌కు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి
తూర్పు గోదావరి జిల్లా, సఖినేటిపల్లి మండలం, రామేశ్వరం గ్రామం, ఆర్.యస్.నెం.404/13, డి.నెం.3-64 వద్ద ఎ.0.24 సెంట్లు పూర్తి విస్తీర్ణంలో ఎ.0.06 1/2 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు రెసిడెన్షియల్ భవనము శ్రీ పాతబళ్ల లక్ష్మీ నరసింహారావు, తండ్రి : సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : బి.పెద్దిరాజు గారి భూమి, పడమర : అడబాల శ్రీనివాస్ గారి భూమి, ఉత్తరం : బళ్ళ విజయ సారధి గారి భూమి.

తేది : 29.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : సఖినేటిపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

పంట్లు రాకపోకలపై అప్రమత్తంగా ఉండాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గోదావరి నదిపై రేవు దాటింపులకు వినియోగిస్తున్న పంట్లు, మర పడవలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐలేపల్లి సఖినేటిపల్లి- నరసాపురం గోదావరి మధ్యలో పంటులో సాంకేతిక సమస్య తలెత్తి గోదావరి మధ్యలో నిలిచిపోయిన ఘటన నేపథ్యంలో అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటులకు ఎప్పటికప్పుడు సామర్థ్య పరీక్షలు నిర్వహించి అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సఖినేటి పల్లి వద్ద గోదావరి కొంత మేర ఉద్ధృతంగా ఉంటుందని, దాని ప్రకారం అక్కడ రేవు దాటింపులు చేయాలని సూచించారు. సమావేశంలో జేసీ నిశాంతి, ఆర్డీవో కె.మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు చర్యలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉప్పలగుప్తం మండలంలో ప్లాస్టిక్ ప్యాకేజీ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో పరిశ్రమలు, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉప్పలగుప్తంలో ఏర్పాటు చేయనున్న క్యాయర్ ఆధారిత ప్లాస్టిక్ ప్యాకేజీ కాంప్లెక్స్ జిల్లా వాసులకు ఇంక్యుబేషన్ సెంటర్‌గా మారుతుందన్నారు. 2026 జనవరి నుంచి ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొబ్బరి నుంచి పలు రకాల ఉత్పత్తులను తయారు చేస్తామన్నారు. కొబ్బరి వ్యర్థాలను రహదారుల నిర్మాణంలో వినియోగించడం ద్వారా వాటి జీవిత కాలం, నాణ్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జేసీ నిశాంతి, పరిశ్రమల శాఖ అధికారి రమణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సవాళ్లు ఎదుర్కొంటూ ముందుకు సాగాలి

వివిధ ప్రతిభావంతులకు పతకాలు అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు సవాళ్లను ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ ప్రతిభ చాటుతున్నారని కలెక్టర్ మహేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని వారికి సమాన అవకాశాలు, గౌరవం కల్పించాలని అధికారులను ఆదేశించారు. డీఆర్వో కె. మాధవి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

చొల్లంగిలో శిక్షణ ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు

సూచనలు చేస్తున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి వరప్రసాద్

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కోరింగ అభయారణ్యం లోని చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని శిక్షణ ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు మంగళవారం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ రాజమహేంద్రవరంలో 12, 13 బ్యాచ్‌ల ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు శిక్షణ పొందుతున్నారు. మంగళవారం చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ పలు అంశాలపై సూచనలు చేశారు. మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ, సముద్ర తాబేళ్ల పరిరక్షణ గురించి ఎఫ్‌బీవో కె.మహేష్ వివరించారు. అకాడమీ డైరెక్టర్ ఆర్. శ్రీనివాసరెడ్డి, సబ్ డీఎఫ్‌వో శ్రీరామారావు, డి.మహేష్‌బాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935	గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718	ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044	ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: ముబ్బర్‌పేటలో రోడ్డు చెత్తతో అపరిశుభ్రంగా ఉంది. దీనిని శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలి.
– సంతోషిణి, స్థానికురాలు

సమస్య: నల్లావీధికి వెళ్లే రహదారిపై చెత్త పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. వీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి.
– ఆనంద్, స్థానికుడు

సమస్య: భూపయ్యఅగ్రహారం శ్రీరామ్‌నగర్‌లో రహదారిపై కొన్ని రోజులుగా డ్రైన్ చెత్త వ్యర్థాలను పడవేశారు. దోమలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. - రవి, వ్యాపారి

సమస్య: అశోక్‌నగర్ రోడ్డుపై చెత్త పడేస్తున్నారు. ఆవులు చిందరవందర చేయడంతో దుర్వాసన వస్తుంది.
– రమేష్, వ్యాపారి

చిన్నారి చేతుల సృజన

పాఠశాలల విద్యార్థినులు తయారు చేసిన వివిధ కళాకృతులు

తయారు చేసిన కళాకృతులతో విద్యార్థినులు, క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

అమలాపురం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు నిత్యం కాగితాలు, వాడిపడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో అందమైన ఆకృతులు సృష్టించి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇక్కడి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రధాన ఉపాధ్యాయురాలు వి.విజయకుమారి, క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు వలవల దుర్గాభవాని ప్రోత్సాహంతో ఈ కళలలో ప్రతిభ చాటుతున్నారు. కుట్లు, అల్లికలు, రంగులు అద్దడంతో తీర్చిదిద్దిన పొందుతున్నారు. అందమైన బొమ్మలు గీస్తూ వివిధ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. వారు తయారు చేసిన ఆకృతులను పలు ప్రదర్శనల్లో సైతం ఉంచారు.

సొంతంగా చేస్తున్నా..

వాడి పారేసిన అగ్గిపెట్టెలను ఉపయోగించి గోడకు వేలాడే అందమైన వస్తువును తయారు చేశా. చదువుతో పాటు ఇటువంటివి నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఉద్యోగమే కాకుండా సొంతంగా ఉపాధి పొందవచ్చు.
– ఆర్ఎస్.గౌరి కృష్ణ, 7వ తరగతి, చల్లావారి వీధి

సెలవు రోజుల్లో సాధన

కొబ్బరి చిప్పలను ఉపయోగించి శివలింగాన్ని తయారు చేశా. మా ఉపాధ్యాయురాలు నేర్పించిన అల్లికలు, కుట్లు, చిత్రలేఖనం తదితర వాటిని శ్రద్ధగా నేర్చుకుంటున్నా. సెలవురోజుల్లో సాధన చేస్తూ సమయం సద్వినియోగం చేసుకుంటున్నా. - ఆకెళ్ల సుప్రజ, 7వ తరగతి, నారాయణపేట

పట్టు సాధిస్తున్నా..

పాత ఎక్స్‌రే ఫిల్మ్‌ను ఉపయోగించి పూల కుండీ, ఉలుతో చిలుక, పూలను తయారు చేశా. ఇంటిని ఆహ్లాదకరంగా ఉంచే గృహ అలంకరణ వస్తువులను తయారు చేస్తున్నా.
– శీలం లక్ష్మి అలేఖ్య, 9వ తరగతి, ఈదరపల్లి

దేశభక్తిని పెంచేలా..

మూడు అయినవిల్లి మండలం మాగాం గ్రామం. అట్టముక్కలు, ఉలుతో జాతీయ జెండా రూపొందించా. బడిలో నేర్పించే చేతి పనులు, వృత్తి విద్య ఉపాధి అంశాలపై శిక్షణ నాకు ఎంతగానో ఉపయోగపడుతోంది. అలంకరణ సామగ్రి తయారు చేస్తున్నా.
– అజ్జరపు స్వాతి, 9వ తరగతి

సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రకృతి విధానంలో సాగు చేసిన పంట ఉత్పత్తుల వల్ల ఆరోగ్యంతో పాటు, భూసారం పెరుగుతుందని కలెక్టర్ మహేష్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆత్రేయపురం మండలానికి చెందిన రైతులు ప్రకృతి విధానంలో సాగు చేసిన పంట ఉత్పత్తులను కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న పంటలు ప్రకృతి విపత్తులను సైతం తట్టుకుని నిలబడతాయన్నారు. ప్రకృతి విధానంలో సాగు చేసిన అరటి పండ్లు వారం రోజుల వరకు నిల్వ ఉంటున్నాయని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, రైతులు మానే రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ కలయికకు తరలి రావాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 2026 జనవరి 25న నిర్వహించే మాదిగల ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. పేరూరులో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కో ఇన్‌ఛార్జి డాన్‌సారీ మాదిగ మాట్లాడుతూ మాదిగలు ఆత్మీయ కలయికకు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సవరపు భైరవమూర్తి మాదిగ, నూతికట్టి సత్యనారాయణ, నేదునూరి రాజేష్, ఆకుమర్తి మోహన్, కొమర రాఘవ, ఐందవెల్లి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం నీడన.. లేజర్ షో

నిరుపయోగంగా పడిఉన్న లేజర్ షో యంత్రాలు

యానాం, న్యూస్‌టుడే: యానాం బోటాని కల్ గార్డెన్ సందర్శకులకు కనువిందు చేసేందుకు రూ.2 కోట్లకు పైగా కేంద్ర పర్యాటకాభివృద్ధి నిధులతో నిర్మించిన లేజర్ షో నిరుపయోగంగా మారింది. 2019లో అప్పటి సీఎం వి.నారాయణసామి సౌండ్ అండ్ లైటింగ్ లేజర్ షోను ప్రారంభించారు. ఆ ఏడాది ప్రజాఉత్సవాల తర్వాత కొంతకాలం సజావుగా పనిచేసిన లేజర్‌షో తర్వాత మూలకు చేరింది. కోరికలను చెందిన సంస్థ సహకారంతో దీనిని ఏర్పాటు చేశారు. యంత్ర సామగ్రిని బాగు చేయించి వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఈ ఏడాది యానాం ప్రజాపనులశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నలుగురు మారినా ఇంత వరకు పర్యాటక ప్రాజెక్టు గురించి పట్టించుకున్నవారే లేరు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని అమలాపురం ఎంపీ హరీష్ మాథుర్ బాలయోగి లోక్‌సభలో మంగళవారం కోరారు. జిల్లా ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్యసేవలు పొందేందుకు సరైన సదుపాయాలు లేవని, చికిత్స కోసం పక్క జిల్లాకు వెళ్తున్నారని తెలిపారు. జిల్లాలో ట్రామా, పాలీ ట్రామా, క్రిటికల్ కేర్ సెంటర్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి అయిదు రోజుల పాటు జరిగే సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. గొల్లవిల్లి అడితోటలో మంగళవారం మహాసభ గోడపత్రికలను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేవీ గంగారత్నం, సుబాషిణి, బాలవేణి, ధనలక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనం నడిపితే జరిమానా

తనిఖీ చేస్తున్న కోరింగ ఎస్సై సత్యనారాయణ

తాళ్లరేవు: మద్యం తాగి వాహనం నడిపితే జరిమానా తప్పదని కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ హెచ్చరించారు. పి.మల్లవరం చెక్ పోస్టు వద్ద మంగళవారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. యానాం నుంచి తాళ్లరేవు వైపు వెళ్లే వాహనదారులను పి.మల్లవరం చెక్ పోస్టు వద్ద తనిఖీ చేశారు. ఏఎస్సై మేడిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్రహ్మాజీకి డీటీవో అభినందన

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సూక్ష్మ వస్తువులు తయారు చేసే కళాకారుడు, స్వర్ణకారుడు తాళాబత్తుల బ్రహ్మాజీని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు అభినందించారు. అమలాపురంలోని కార్యాలయంలో బ్రహ్మాజీ మంగళవారం ఆయనను కలిశారు. సూక్ష్మ ఫ్యాన్, కుక్కర్, గ్యాస్‌స్టవ్ వంటివి తయారు చేసి కోనసీమ ప్రాంతానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావడం హర్షణీయమని అన్నారు.

పాఠశాల ఆవరణలో మేకలు

కాట్రేనికోన మండలం చిర్రయానం జడ్పీపాఠశాలలో పశువుల సంచారం ఎక్కువగా ఉంది. ఈ పాఠశాల ఆవరణలో కుక్కలు, మేకలు, ఆవులు సంచరిస్తున్నాయి. ఇక్కడ 191 మంది పిల్లలు ఉన్నారు. ఇదే ఆవరణలో 18 మంది పిల్లలతో అంగన్‌వాడీ కేంద్రం నడుపుతున్నారు. కుక్కలు, పశువులు పిల్లలు ఆడకునే, అన్నతినే సమయంలో దాడి చేసే అవకాశం ఉంది. కుక్కలు, పశువులతో పిల్లలకు ప్రమాదం పొంచి ఉంది. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

ముంపు దిగదు.. పంట పండదు

ఉప్పలగుప్తం మండలం చల్లపల్లిలో పలుచోట్ల ముంపు దిగే దారిలేక వరి రైతులు సాగుకు దూరమవుతున్నారు. గ్రామంలో రాచకోడు డ్రెయిన్‌లో గుర్రపు డెక్క, తూడు పెరిగిపోయి అధ్వానంగా మారింది. పొలాల్లోని నీరు ఎటూ కదలడం లేదు. రెండేళ్లు రైతులు నాట్లు వేయక పోవడంతో చేలు ఇలా బీడు భూములను తలపిస్తున్నాయి. డ్రెయిన్లను బాగుచేసి రైతులకు చేయూతనందించాలని పలువురు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

తవ్వేసి వదిలేశారు..!

అమలాపురం భోగరాజువీధి రహదారిలో మంచినీటి పైపులైన్ కోసం గుంతలు తవ్వి అధ్వానంగా వదిలివేశారు. గుంతల్లో మట్టి వేసి వదిలేయడంతో వర్షానికి మట్టి లోపలికి కుంగిపోయింది. పాదచారులు, వాహనచోదకులకు ప్రమాదం పొంచి ఉంది. ఈ సమస్యను మున్సిపల్ ఏఈ వెంకటేష్ వద్ద ప్రస్తావించగా.. త్వరలోనే మరమ్మతులు చేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

మలుపుల్లో సూచికలు ఏవీ..?

సిరిపల్లి- మునిపల్లి రహదారిలోని గొల్లవిల్లిలో పలుచోట్ల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మలుపుల్లో ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రంగరాజుకోడు, ఓఎన్జీసీ సెంటరు వద్ద, సన్నవిల్లి రహదారి మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

గాడిలంకలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకుంటున్న డీవైఈవో సూర్యప్రకాశం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు విద్యాశాఖ రూపొందించిన వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని అమలాపురం డీవైఈవో జి.సూర్యప్రకాశం సూచించారు. గాడిలంక జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి వంద రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు రివిజన్ టెస్ట్‌లు.. అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అమలాపురం డివిజన్‌లో ఇప్పటి వరకు 16 పాఠశాలలను సందర్శించి వంద రోజుల ప్రణాళికను పరిశీలించినట్లు చెప్పారు. చిన్నచిన్న పొరపాట్లు ఉన్నా.. వాటిని సరిదిద్ది ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్రెల ఉదయభాస్కర్ ఉన్నారు.

చేపల చెరువులో విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఆక్వాచెరువుల వద్ద పనిచేస్తుండగా విద్యుత్తు తీగలు తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన ఉప్పలగుప్తం మండలం ఎన.కొత్తపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. చల్లపల్లిలోని పర్రపేటకు చెందిన బి.వెంకట్రావు(38) ఎన్.కొత్తపల్లిలోని చెరువులో మంగళవారం రసాయన మందు చల్లుతుండగా విద్యుత్తు తీగలు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. మృతుడికి భార్య ప్రసన్న లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

గోదావరిలో పడి మత్స్యకారుడు..

కాట్రేనికోన: ప్రమాదవశాత్తూ గోదావరిలో మునిగి మత్స్యకారుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యంలోని కొత్తపాలేనికి చెందిన మేడా సత్యం(59) మరికొంతమందితో కలిసి సోమవారం రాత్రి బోటుపై గోదావరిలో చేపలవేటకు వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున చేపల వల లాగే క్రమంలో ప్రమాదవశాత్తు బోటుపై నుంచి జారి గోదావరిలో పడి మృతి చెందారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. అతని మృతితో కొత్తపాలెంలో విషాదఛాయలు అలముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అవినాష్ తెలిపారు.

ఎంఎల్‌హెచ్‌పీపై ఫిర్యాదు

అల్లవరం, న్యూస్‌టుడే: బోడసకుర్రు పంచాయతీ పరిధిలో సచివాలయం-1లో వైద్యారోగ్యశాఖలో ఎంఎల్‌హెచ్‌పీగా విధులు నిర్వహిస్తున్న విజయపై అంగన్‌వాడీ కార్యకర్త దొమ్మేటి కృష్ణవేణి మంగళవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దురుసుగా మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గోడిలంక పీహెచ్‌సీ వైద్యాధికారిణి వై.స్పందనను వివరణ కోరగా విషయం తన దృష్టికి వచ్చిందని, ఎంఎల్‌హెచ్‌పీని పిలిచి మాట్లాడినట్లు చెప్పారు.

పొగతో ప్రజల ఇక్కట్లు

ప్లాస్టిక్ వ్యర్థాల కుప్పలతో సమస్య

అమలాపురం డంపింగ్‌యార్డులో పొగలు

పగలూరాత్రీ తేడా లేకుండా పొగతో దుర్వాసన రావడంతో వాహన చోదకులు, స్థానికులు అవస్థలు పడుతున్నారు. అమలాపురం పట్టణంలో ఒక పక్క దుర్వాసన, మరో పక్క దట్టమైన పొగతో పట్టణ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇక్కడి డంపింగ్‌యార్డులోని వ్యర్థాల గుట్టలకు తరచూ నిప్పు పెట్టడంతో మంటలు ఎగిసి పడి పొగ వ్యాపిస్తోంది.

ఏ వీధిలో చూసినా అవే..

డంపింగ్‌యార్డు చుట్టూ ఉన్న మూడు వార్డుల ప్రజలు దుర్వాసన, పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని, తమ సమస్యలను పరిష్కరించాలంటూ మొరపెట్టుకున్నారు. డంపింగ్‌యార్డు పొగ కారణంగా దాని పక్కనే ఉన్న శ్మశానవాటికకు వెళ్లేందుకూ వీలులేని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు పట్టణం ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. వాటిని తరలించకుండా కొంతమంది మంటపెట్టడంతో పొగ దావనంలా వ్యాపిస్తోంది. రహదారుల పక్కన ప్లాస్టిక్ గ్లాసులను, వాటర్‌ప్యాకెట్‌లను దగ్ధం చేసేస్తున్నారు. వీధులు, రహదారుల వెంబడి పొగ నిండిపోయి జనం రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.
- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాట - 38, వంకాయలు నలుపు - 36, వంకాయలు తెలుపు - 30, బెండకాయలు - 60, పచ్చిమిర్చి - 45, కాకరకాయ - 45, బీరకాయలు - 58, కాలీఫ్లవర్ -26, క్యాబేజీ - 32, క్యారెట్ - 48, దొండకాయలు - 34, బంగాళదుంపలు - 25, ఉల్లిపాయలు - 18, 26, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 64, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 48, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 90, చిలకడదుంపలు - 45, గుమ్మడి -30, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు -75, నిమ్మకాయలు - 30, మామిడికాయ - 70.

ఒక్కొక్కటి చొప్పున... ఆనబకాయ - 22, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -15, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 15, కొబ్బరికాయ - 20.

ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయొద్దని ఆందోళన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం గురుకుల పాఠశాలలో బాలికపై అత్యాచార ఘటనకు సంబంధించి ప్రిన్సిపల్ శారద, గణిత ఉపాధ్యాయిని లోవకుమారి సస్పెన్షన్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థినులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. దీనికి ఎస్ఎంసీ సభ్యులు, పలువురు తల్లిదండ్రులు సంఘీభావం తెలిపారు. ప్రిన్సిపల్ శారద తమను బాగానే చూసుకుంటున్నారని అన్నారు. బాలికపై అత్యాచార ఘటనలో వీరి తప్పు లేకపోయినా సస్పెండ్ చేశారని నినాదాలు చేశారు. కొంతమంది గురుకుల పాఠశాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల పర్యవేక్షణ అధికారి రాజకుమారి ముమ్మిడివరం గురుకుల పాఠశాలకు వచ్చి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని రాజకుమారి హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆటో కార్మికులు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని పట్టణ సీఐ వీరబాబు సూచించారు. వాసర్లగార్డెన్స్‌లో ట్రాఫిక్ ఎస్సై ఏసుబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఆటోకార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించిన సమయంలో బాధితులకు తక్షణమే వైద్య సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల అందజేత

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాలకు ఫ్రెండ్లీ క్లబ్ సేవా సంస్థ తరపున 6 సీలింగ్ ఫ్యాన్లను మంగళవారం హెచ్ఎం రేకపల్లి అంబకు అందించారు. పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు. ఆకొండి నాగరవీంద్ర జోగయ్యశాస్త్రి, లక్ష్మీనారాయణమూర్తి, ఉమా మహేష్ శర్మ, గ్రంధి నానాజీ, గోపి, ఉషా కిరణ్, పవిత్రకుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమెప్పుడో..?

న్యూస్‌టుడే, కాట్రేనికోన

పాఠశాలల్లో ఆగిన నిర్మాణాలు

కాట్రేనికోన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన 'నాడు-నేడు' పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. అప్పట్లో అందుబాటులో భవనాలు తొలగించి కొత్త నిర్మాణాలు ప్రారంభించినా.. ఎక్కడికక్కడ సగంలో నిలిచిపోయాయి. ఉపాధ్యాయులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

ఆదిఆంధ్రాపేటలో సగంలో నిలిచిన టాయిలెట్ల నిర్మాణం

లైనుపేటలో పెచ్చులూడుతున్న భవనం

ఇదీ పరిస్థితి..

● పల్లంకుర్రులోని ఆది ఆంధ్రాపేటలో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్లు, వంటగది లేక విద్యార్థులు, ఉపాధ్యాయుడు ఇబ్బంది పడుతున్నారు. 'నాడు-నేడు'లో భాగంగా పాత టాయిలెట్లను తొలగించి కొత్తవాటి నిర్మాణం చేపట్టారు. అది సగంలో నిలిచింది. నిర్మాణానికి తెచ్చిన సామగ్రి పాఠశాలలో ఉంచారు.

● దొంతికుర్రులోని మర్లచెరువు ప్రాథమిక పాఠశాలలో 17 మంది చదువుకుంటున్నారు. తరగతులను టాటా సంస్థ భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ భవనంపై అంతస్తు స్లాబ్ పెచ్చులూడుతోంది. ఇక్కడి పిల్లలకు ఆర్వోప్లాంటు లేదు. కొళాయినీరు తాగుతున్నారు.

● లైనుపేట ప్రాథమిక పాఠశాలలో 17 మంది చదువుతున్నారు. ఈ పాఠశాల రెండో అంతస్తులో తరగతులు నిర్వహిస్తున్నారు. భవనం శిథిలస్థితికి చేరడంతో స్లాబ్, కారిడార్ భాగంలో పెచ్చులూడి ఇనుప ఊచలు బయటకు కనిపిస్తున్నాయి.

● కాట్రేనికోనలోని వెంకమ్మచెరువు ప్రాథమిక పాఠశాలలో సుమారు 30 మంది వరకు చదువుకుంటున్నారు. ఇక్కడ 'నాడు-నేడు'లో చేపట్టిన మరుగుదొడ్లు, వంటగది నిర్మాణం మధ్యలోనే నిలిచాయి. మధ్యాహ్న భోజన సిబ్బంది ఇంటి వద్ద భోజనాలు వండి తీసుకువస్తున్నారు. ఇక్కడ ఆర్వోప్లాంటును ఏర్పాటుచేయలేదు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ముమ్మిడివరం: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ముమ్మిడివరంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కోశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.ఉదయభాస్కరవర్మ, పెన్మత్స జగ్గప్పరాజు, వడ్డి నాగేశ్వరరావు, కాశి అచ్యుతరామయ్య, దివి వెంకన్నబాబు, జి.భాస్కరరావు, కె.బాలకృష్ణ, పి.ధర్మారావు పాల్గొన్నారు.

అమలాపురం పట్టణం: సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఆ పార్టీ నేతలు వేడుకలు నిర్వహించారు. గడియార స్తంభం ప్రాంగణంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకు కోసి అందరికి పంచారు. నియోజకవర్గ సమన్వయకర్త అయితాబత్తుల సుభాషిణి, వంటెద్దు బాబి, ముషిణి రామకృష్ణారావు, రవీంద్ర, అరిగెల శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

మొక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

పామర్రు: మొక్కజొన్న సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, సాగులో మెలుకువలు తెలుసుకుని అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి ఎ.సద్గురుమూర్తి అన్నారు. మండలంలోని శేరిలంకలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కె.గంగవరం మండలం శేరిలంక, సీతారామపురం లంక భూముల్లో మొక్కజొన్న పంట ఎక్కువగా సాగుచేస్తుంటారు. ఆయా రైతులకు ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో మెలకువలు నేర్పారు. కె.గంగవరంలో జరిగిన పొలంబడిలో మాట్లాడుతూ పంట వ్యర్థాలు చేనులో కుళ్లే పద్ధతులు గురించి వివరించారు. సర్పంచి కొండేపూడి భద్రరావు, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, కూటమి నాయకులు అర్జున్, సందీప్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి పూజలు

రాయవరం: రాయవరంలోని సువర్చలా సమేత భక్తాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గశిరమాస మంగళవారాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి పంచద్రవ్యాలతో అభిషేకాలు, నాగవళీదళార్చన, సింధూరపూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లోని ఆలయాల్లో పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

19న మంత్రి నారాయణ రాక

మండపేట: పట్టణంలోని గొల్లపుంతలో నిర్మించిన టిడ్కో 2వ ఫేజ్ గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఈనెల 19వ తేదీన మండపేట రానున్నట్లు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసినందుకు పునర్విభజన సబ్ కమిటీ సభ్యులుగా మంత్రి నారాయణతో పాటు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను అమరావతిలో కలిసి ధన్యవాదాలు తెలినట్లు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ : 80085 74192 ద్వారపూడి : 91543 96553

వీధి దీపాలు వెలిగాయి..

సమస్య: మండపేట మండలం ద్వారపూడి గ్రామం వేములపల్లి ఇందిరమ్మకాలనీ అయిదో వీధిలో రాత్రి సమయంలో దీపాలు వెలగడం లేదు.- కె.ప్రసాద్, ద్వారపూడి

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి దీపాలకు మరమ్మతులు చేయించారు. – న్యూస్‌టుడే, ద్వారపూడి

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

✦ ఏడాదిన్నర కాలంలో రూ.2.70 కోట్ల అభివృద్ధి పనులు ✦ ప్రతిపాదనల్లో మరో రూ.2.5 కోట్ల వర్కులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో విస్మరించిన అభివృద్ధి పనులపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఏడాదిన్నర కాలంలో పట్టణ పరిధిలో రూ.2.70 కోట్ల విలువైన పనులు చేపట్టి పూర్తిచేశారు. రామచంద్రపురంలోని 28 వార్డులు, 12 వార్డు సచివాలయాల పరిధిలో రూ.4 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టినా ఇప్పటివరకు రూ.2.7 కోట్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. వీటిలో 15 సిమెంట్ రోడ్లు, 5 మురుగుకాలువలు, పలు ప్రాంతాల్లో పైపులైన్ల పనులను పూర్తిచేశారు. రూ.కోటి నిధులు 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదల కాగా మిగిలిన రూ.1.7 కోట్లు పురపాలక సాధారణ నిధుల నుంచి వెచ్చించారు.

✦ ప్రస్తుతం పట్టణంలో రూ.7.5 లక్షల నిధులతో ప్రధానమైన కూడళ్లలో సింథటిక్ పూతతో వేగ నిరోధకాలు ఏర్పాటు చేస్తున్నారు. 28వ వార్డు శ్రీనగర్‌లో రూ.15 లక్షలు, చింతపల్లి సూరన్ననగర్‌లో రూ.16 లక్షలతో సిమెంట్‌రోడ్డు పనులు రెండు రోజుల క్రితమే పూర్తవగా 15వ వార్డులో రూ.11 లక్షలతో రోడ్డు నిర్మాణం మంగళవారంతో పూర్తయింది.

రూ.1.17 కోట్ల పనులకు టెండర్లు..

పలు వార్డుల్లో రూ.1.17 కోట్ల నిధులతో చేపట్టనున్న 37 పనులకు టెండర్ల ప్రక్రియ దాదాపు పూర్తయింది. ఆయా పనులను ప్రారంభించేందుకు పట్టణ ఇంజినీరింగ్ విభాగం అధికారులు సిద్ధమవుతున్నారు. మరో రూ.2.5 కోట్లతో 28 వార్డుల్లో మౌలిక వసతుల మెరుగుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు చెప్పారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

పట్టణంలోని 15వ వార్డులో నిర్మాణంలో ఉన్న సిమెంట్‌రోడ్డు

11న మాదిగల ఆత్మీయ కలయిక

అంగర, న్యూస్‌టుడే: కొంకాపల్లిలో ఈనెల 11న నిర్వహించే మాదిగల ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిప్పర సంపత రావు, తాతపూడి రాజేష్‌శర్మ పిలుపునిచ్చారు. మండలంలోని అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొమ్ము బాబూరావు, కాతేటి మీరాసాహెబ్, వేమగిరి దావీదు, చాపల నవీన్‌కుమార్, మందపల్లి అబ్బులు, రాగోలు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సుభాష్‌తో తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ భేటీ

రామచంద్రపురం: రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి (మండపేట) కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మంగళవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ పటిష్టానికి కృషిచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆమెకు సూచించారు. రామచంద్రపురం పట్టణంలో 2, 4 బూత్‌లకు ఆమెను పరిశీలకురాలుగా పార్టీ అధిష్ఠానం నియమించిన నేపథ్యంలో ఆయా బూత్‌ల పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కాశినాథ రామారావు, స్థానిక నాయకులు గడి గోవింద తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌తో సత్యవతి తదితరులు

జ్వర బాధితులకు నిరంతర వైద్య సేవలు

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం బాలాంత్రంలో జ్వరాలతో ఎక్కువ మంది బాధపడుతున్నారని, వారికి నిరంతరం వైద్య సేవలు అందించాలని కోనసీమ జిల్లా డీఎంహెచ్‌వో దుర్గారావు దొర ఆదేశించారు. మంగళవారం ఆయన బాలాంత్రంలో పర్యటించారు. గ్రామంలో 9 మందికి జ్వరాలు సోకిన నేపథ్యంలో ఆయన స్థానికులతో పాటు వైద్యాధికారులతో మాట్లాడారు. ప్రత్యేక వైద్య బృందం సభ్యులు డా.తిరుమలరావు, డా.అరుణకుమారి, డా.జావెల్లిన్, డా.పి.శ్రీనివాస్, డా.ఆర్.వి.ప్రతాప్, డా.శ్రీలక్ష్మితో కలిసి గ్రామంలోని 70 కుటుంబాలను కలిసి పరిస్థితి ఆరా తీశారు పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించారు.

బాలాంత్రంలో జ్వర పీడితులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

కోటిపల్లి-ముక్తేశ్వరం రేవు ప్రయాణాలకు ఏర్పాట్లు

పామర్రు: కోటిపల్లి నుంచి ముక్తేశ్వరం వరకు గోదావరి మధ్య రేవులో జరిగే పంటు ప్రయాణాలను పునరుద్ధరించడానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రేవులో రాకపోకలకు వీలైన పరిస్థితులపై ఎండీవో ఎస్.శ్రీనివాసరావు జలవనరుల శాఖ అధికారులకు లేఖ రాశారు. దీనిపై వారు అనుకూలంగా నివేదిక ఇవ్వడంతో రేవులో పంట్లను నెలాఖరు లోగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించుకున్నారు. దీనికి సంబంధించి పూర్తిస్థాయి అనుమతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ వారాంతంలోగా వచ్చే అవకాశాలు ఉండడంతో ముక్తేశ్వరం వైపు గోదావరి పాయలో తాత్కాలిక రహదారి నిర్మాణానికి ఏర్పాట్లు ప్రారంభించారు. పనుల్లో భాగంగా రోడ్డు వేయడానికి మంగళవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పప్పుల మసేను, వెంకన్న (శ్రీనుబాబు), గ్రామపెద్దలు పెమ్మాడి సత్తిబాబు, సాయిబాబా స్థానిక అధికారులు పాల్గొన్నారు.

కోటిపల్లి గోదావరి మధ్య పాయలో తాత్కాలిక రహదారికి భూమిపూజ

పాఠశాలలో డీవైఈవో తనిఖీ

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ద్వారపూడి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం రామచంద్రపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణమూర్తి తనిఖీచేశారు. వంద రోజుల ఉత్తమ ఫలితాల సాధనలో భాగంగా పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. డిజిటల్ తరగతి గదులను తనిఖీచేశారు. సిలబస్, రోజువారీ పరీక్షల తదితర అంశాలపై హెచ్‌ఎంను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషిచేయాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సవిలాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు ప్రభావతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యాంశాలపై విద్యార్థిని ప్రశ్నిస్తున్న డీవైఈవో రామలక్ష్మణమూర్తి

కాకినాడ జిల్లాలో విలీనం చేయండి

ఐకాస నాయకుల సంతకాల సేకరణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని అఖిలపక్ష ఐకాస నాయకులు డిమాండ్‌చేశారు. నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్‌తో మంగళవారం ద్రాక్షారామలోని బోస్ కూడలిలో సంతకాల సేకరణ, పోస్టుకార్డుల ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకాస కన్వీనరు మాగాపు అమ్మిరాజు, కోకన్వీనరు బత్తుల సిద్ధా ప్రసంగించారు. గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు ప్రస్తుత మంత్రి కూడా ప్రజా ప్రయోజనాలను బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. ఐదు నెలలుగా జరిగిన ఉద్యమంలో 52 పంచాయతీలు, రెండు మండల పరిషత్‌లు, రామచంద్రపురం మున్సిపాలిటీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అవమానకరమని పేర్కొన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ జిల్లా విషయంలో సుముఖత చూపకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రామచంద్రపురం, కె.గంగవరం మండలాలు కాకినాడ జిల్లాలో విలీనం చేయకపోవడం వల్ల దిక్కుతోచని స్థితి ఏర్పడుతుందని, ఈ రెండు మండలాల కోసం డివిజన్‌ను కొనసాగించడం కష్టంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచి కొత్తపల్లి అరుణ, జనసేన నాయకులు ముప్పనపల్లి గణేష్, ఆళ్ల సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు ఆళ్ల బుజ్జి, వీరు బండి, నల్లా బుచ్చిరాజు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మాలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో సంతకాలు, పోస్టుకార్డుల ఉద్యమంలో జేఏసీ నాయకులు

ఆదర్శమూర్తి జుత్తుగ వెంకన్న

అంగర: ప్రజాసేవలో తరించిన జుత్తుగ వెంకన్న జీవితం ఆదర్శనీయమని ఎంపీడీవో భానోజీరావు, ఎంఈవో తాతారావు పేర్కొన్నారు. మంగళవారం వెంకన్న వర్ధంతి సందర్భంగా కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాచరమట్టలులో జుత్తుగ వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మల్లికార్జునుడు ఆధ్వర్యంలో 40 మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కపిలేశ్వరపురం భవిత కేంద్రంలోని చిన్నారులకు విద్యా ఉపకరణాలు, పౌష్టికాహారం అందజేశారు. సీహెచ్‌సీలో గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. బలవరెడ్డి సత్తిబాబు, కమ్మ వెంకట్రావు, జుత్తుగ చిన్నవీర్రాజు, సత్యవరప్రసాద్, పలువురు కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న లారీలు స్వాధీనం

మండపేట: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న రెండు లారీలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి రామచంద్రపురం వైపు వెళుతున్న బియ్యం లారీలను తనిఖీచేయగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామని, ఒకో వాహనంలో 25 క్వింటాళ్ల చొప్పున 50 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు ఎస్సై రాము తెలిపారు.

వ్యర్థాల గుట్ట.. తరిగేదెట్టా..?

మండపేటలోని సంగంపుంత రోడ్డు డంపింగ్‌యార్డులో యంత్రం ద్వారా వ్యర్థాలు వేరు చేసే పనిలో భాగంగా మట్టి, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను గుట్టలుగా పోశారు. గుత్తేదారుకు 8,300 టన్నుల వరకు అనుమతి ఉండగా వ్యర్థాల గుట్ట మాత్రం అంతకు నాలుగు రెట్లు అధికంగా పోగయింది. మిగిలినది ఎప్పటికి పూర్తవుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇంతవరకు 4,300 టన్నులు వేరుచేసి వ్యర్థాలను గుంటూరు తరలించామని మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు చెప్పారు. మరో 26 వేల టన్నులు పేరుకుపోయాయని, మళ్లీ టెండరు ఖరారుచేసి మొత్తం శుభ్రం చేయిస్తామని ఆయన వివరించారు. – న్యూస్‌టుడే, మండపేట

సహకార ఉద్యోగుల ధర్నా

పామర్రు: ప్రభుత్వం జీవో 36 అమలుచేయాలని, హెచ్‌ఆర్ విధానం ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఆరోగ్య బీమా ఇవ్వాలని, సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలనే డిమాండ్లతో సహకార సంఘాల ఉద్యోగులు మంగళవారం ఆందోళన కొనసాగించారు. ఈ మేరకు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. కె.గంగవరం డీసీసీబీ బ్రాంచి ముందు చేపట్టిన ధర్నా అనంతరం సాయంత్రం డీసీసీబీ బ్రాంచి మేనేజర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. మండలవ్యాప్తంగా వివిధ సొసైటీల నుంచి ఉద్యోగులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో సహకార ఉద్యోగుల ధర్నా

విద్యార్థులకు నమూనా పరీక్ష పత్రాల పంపిణీ

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ద్వారపూడి మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 90 మందికి మోడల్ టెస్ట్ పేపర్ పుస్తకాలు అందించారు. సంస్థ ద్వారపూడి శాఖ సభ్యులను ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో సంస్థ విశాఖ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాస్, ద్వారపూడి శాఖ అధ్యక్షుడు పల్లా బాబు, సభ్యులు కోట లక్ష్మణ్, బి.అర్జున్, తలవర్తి రమేష్, ఆడబాల బుల్లబ్బు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలు కావాలి

పామర్రు, న్యూస్‌టుడే: మండల ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలని ఎంఈవో అలజంగి నాగరాజు కోరారు. మరో నాలుగు రోజుల్లో ప్రారంభమయ్యే ఉపాధ్యాయుల డివిజనల్ క్రికెట్ పోటీల్లో పాల్గొనే జట్టు సభ్యులు మంగళవారం పామర్రు క్రీడా మైదానంలో సాధన ప్రారంభించారు. క్రికెట్ కిట్టును ఎంఈవో అందించి మాట్లాడారు. పామర్రు క్లస్టర్ ఛైర్మన్ యర్రా ఈశ్వరుడు, కార్యదర్శి ఓదూరి వెంకటరమణ, మండల క్రీడా సమన్వయకర్త పి.సురేష్‌బాబు, పలువురు పీడీలు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందిస్తున్న ఎంఈవో నాగరాజు, క్లస్టర్ ఛైర్మన్ ఈశ్వరుడు

సింహాచలానికి పాదయాత్ర

మండపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు రాష్ట్రస్థాయిలో పదవి రావాలని మొక్కుకున్న తెదేపా నాయకులు మంగళవారం సింహాచలం దేవస్థానానికి పాదయాత్రగా మండపేట నుంచి బయలుదేరారు. తెదేపా సీనియర్ నాయకుడు వాకతిప్ప గ్రామానికి చెందిన అల్లూరి రామకృష్ణ చౌదరి, చెల్లూరు గ్రామ తెదేపా అధ్యక్షుడు చంద్రు రాజు, రాయవరం గ్రామ తెదేపా అధ్యక్షుడు ఉండవల్లి రాంబాబు, గుబ్బల శ్రీను తదితరులు స్వామివారి దీక్షచేపట్టి పాదయాత్ర ప్రారంభించారు. అంతకుముందు కలువపువ్వు సెంటరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావాలని, వేగుళ్ల అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలవాలని 2024 జూన్ 19వ తేదీన తిరుమలకు పాదయాత్రగా 18 రోజులు నడిచి మొక్కు చెల్లించారు. మరోసారి 2024 అక్టోబర్ 7వ తేదీన విజయవాడ కనకదుర్గ ఆలయానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పువ్వుల చిట్టిబాబుతో కలిసి 5 రోజులు, రాష్ట్రస్థాయి పదవి రావాలని కోరుతూ 2024 అక్టోబర్ 22 నుంచి 5 రోజుల పాటు అన్నవరం పాదయాత్ర నిర్వహించారు. యాత్రను వి.సాయికుమార్ ప్రారంభించగా దేవస్థానం ఛైర్మన్ వాకచర్ల గుప్తా, బలుసు శ్రీనివాసకుమార్, తదితరులు వీరికి వీడ్కోలు పలికారు.

యాత్రలో పాల్గొన్న రామకృష్ణ చౌదరి తదితరులు

మహిళా సాధికారత దిశగా పురోగతి

పామర్రు, న్యూస్‌టుడే: మహిళలంతా ఆర్థిక పురోగాభివృద్ధి దిశలో పయనిస్తూ సాధికారత సాధించాలని మాస్టర్ ట్రైనర్ ఎం.సామ్యేలు అన్నారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం కె.గంగవరంలో వీవోఏలకు విజన్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా ఒక రోజు శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యుల విధులు, నిర్వహించాల్సిన రికార్డులు, భవిష్యత్తులో వారు చేరుకోవాల్సిన లక్ష్యాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి.దుర్గాదేవి, నిర్వాహకుడు సూర్యనారాయణ, మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్ సామ్యేలు

స్త్రీశక్తి పథకం అమలులో సమస్యలు పరిష్కరించాలి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో స్త్రీశక్తి పథకం అమలులో భాగంగా మహిళా ప్రయాణికులకు ఎదురవుతున్న ఇబ్బందులు, సిబ్బందిపై పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తక్షణ పరిష్కారం చూపాలని కోరుతూ రామచంద్రపురం డిపోలో అన్ని కార్మిక సంఘాల కార్మికులు ఐకాసగా ఏర్పడి మంగళవారం డిపో గేటు ముందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యునైటెడ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఎస్.నారాయణ, రావులపాలెం డిపో బాధ్యులు చిన్నారావు, రామచంద్రపురం యూనియన్ కార్యదర్శి వరలక్ష్మి తదితరులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు ముందే ఆర్టీసీ అధికారులు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలు పరిశీలించి రాష్ట్రంలో బస్సుల సంఖ్య పెంచాలని నివేదికలు రూపొందించారన్నారు. బస్సులు పెంచకుండానే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. అన్ని బస్సులకు హైడ్రాలిక్ డోర్లు ఏర్పాటుచేసి మహిళలు ప్రమాదాలకు గురికాకుండా చూడాలన్నారు. మహిళలకు ఉచిత టికెట్లు, మిగిలిన వారికి రుసుంతో టికెట్లు ఇవ్వాల్సి రావడంతో పొరపాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ డిపో గేటు వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

గర్భిణులకు వైద్య పరీక్షలు

అంగర: గర్భిణులు తమ ఆరోగ్యం, వైద్య పరీక్షలపై పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలని వైద్యాధికారి డా.రత్నకుమారి సూచించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంగర పీహెచ్‌సీలో 20 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. డా.బి.అనంత రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ నానిబాబు, స్టాఫ్ నర్సు బంగారుపాప, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

రామచంద్రపురం: కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో ఈనెల 13, 14 తేదీల్లో డివిజన్‌స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు నిర్వహిస్తామని ఎంఈవో తాడి వీరరాఘవరెడ్డి చెప్పారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు జరుగుతాయన్నారు. రామచంద్రపురం, కె.గంగవరం, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాల నుంచి ఎంపికైన ఉపాధ్యాయులు పోటీల్లో పాల్గొంటారని డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ వివరించారు.

నేడు సంతకాల పత్రాలు తరలింపు

ద్రాక్షారామ: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో రామచంద్రపురం నియోజకవర్గంలో సేకరించిన పత్రాలను బుధవారం జిల్లా కార్యాలయానికి తరలిస్తామని వైకాపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ తెలిపారు.

ఎండుగడ్డికి నిప్పుతో ముప్పు

భూసారం కోల్పోతామంటున్న శాస్త్రవేత్తలు

వరి కోతల అనంతరం కొందరు రైతులు అవగాహన లేమితో వరిమోడులను దహనం చేస్తుండడంతో గ్రామాల్లో వాయు కాలుష్యం పెరుగుతోంది. భూసారానికి ముప్పు వాటిల్లుతోంది. కోతల అనంతరం వరి పొలాన్ని అలాగే వదిలేయాలని, లేదా కుళ్లిపోయేలా చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో 98 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. చాలా గ్రామాల్లో రైతులు మాసూళ్లు పూర్తయిన అనంతరం చేలల్లోనే మోడులను కాల్చేసే పద్ధతి కొనసాగిస్తున్నారు. గతంలో కూలీలతో కోయించేవారు. భూమికి దాదాపు 3 నుంచి 4 అంగుళాల ఎత్తులో కోయడంతో మోడులు తక్కువ ఎత్తులో ఉండేవి. ప్రస్తుతం కూలీల కొరతతో యంత్రాలతో కోస్తుండడంతో అడుగుకు పైగా ఎత్తులో వరి మోడులు ఉండిపోతున్నాయి. ఇవి కుళ్లేందుకు నెల వరకు సమయం పడుతుండడంతో కొందరు రైతులు నిప్పు పెట్టేందుకే మొగ్గు చూపుతున్నారు. – న్యూస్‌టుడే, రాయవరం, ద్రాక్షారామ

వెంటూరులో దహనమవుతున్న వరి మోడులు

ఇవీ అనర్థాలు..

● భూమి వేడెక్కి పంట దిగుబడికి అవసరమైన భాస్వరం, పొటాషియం, జింకు, నత్రజని తదితర మూలకాలు నశించిపోతాయి. ● నేలలోని శిలీంద్రాలు చనిపోతాయి. ● భూమికి అందాల్సిన సేంద్రియ, కార్బన్ అందకుండా పోతుంది. ● కార్బన్ డయాక్సైడ్ విడుదలై వాయు కాలుష్యంతో పర్యావరణానికి నష్టం వాటిల్లుతుంది. ● కాల్చడంతో ధరణికి మేలు చేసే వానపాములు, నత్తలు, పీతలు ఇతరత్రా మిత్ర పురుగులు చనిపోతాయి.

ఇలా చేస్తే అధిక దిగుబడులు..

ఎండుగడ్డిని కాల్చడం మంచిది కాదని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కోత కోశాక వారం రోజుల పాటు నీరు పెట్టాలి. తద్వారా భూమిలోని వేడి బయటకు వస్తుంది. అనంతరం సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల యూరియా చల్లాలి. దీంతో కొద్ది రోజులకు గడ్డి కుళ్లిపోతుంది. అనంతరం దమ్ము చేసుకోవాలి. దీనివల్ల అధిక దిగుబడి సాధ్యమని వ్యవసాయాధికారులు కేవీఎన్ రమేష్‌కుమార్, మణిదీప్ వివరించారు.

జజ్జనక జనారే.. ఊరంతా జాతరే..

కడియం మండలం వీరవరం గ్రామదేవతగా కొలువైన శ్రీదుర్గాదేవి అమ్మవారి జాతర వైభవంగా జరుగుతోంది. అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగ్‌లు, విద్యుద్దీపాల అలంకరణలు అబ్బురపరుస్తున్నాయి. 11 వరకు జాతర జరుగుతుందని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. - న్యూస్‌టుడే, కడియం

విభిన్నం.. విజయపథం

రాజమహేంద్రవరం దానవాయిపేటలోని ఎస్‌కేవీటీ కళాశాల ఆవరణలో విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు మంగళవారం నిర్వహించారు. ఉత్సాహంగా ఆటలాడి వారు స్ఫూర్తిదాతారు. - న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

పిల్లలూ.. ఆటలకు సిద్ధమా..!

రాజానగరం, న్యూస్‌టుడే: చదువుతో పాటు విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలో చదివే విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారిని ఉన్నతశ్రేణి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనేది సర్కారు లక్ష్యం. బడులు, అందుబాటులో ఉన్న ఆటస్థలం, క్రీడాసామగ్రి, తదితర వివరాలను గతంలో ప్రధానోపాధ్యాయుల ద్వారా సేకరించారు. ఆ మేరకు క్రీడా కిట్లు సరఫరా చేశారు. కేంద్రీకృత విధానంలో రాష్ట్ర స్థాయి నుంచే పాఠశాలల సముదాయాలకు అందిస్తున్నారు. అక్కడి నుంచి పాఠశాలలకు సంబంధిత సీఆర్పీల ద్వారా చేరేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే సగానికి పైగా పాఠశాలలకు కిట్లు చేరగా, మిగిలిన వాటికి చేరుతున్నాయన్నారు.

రాజానగరం: పాఠశాలకు చేరిన క్రీడా సామగ్రి

పాఠశాలలు	రాజమహేంద్రవరం	కొవ్వూరు
ప్రాథమిక	387	330
ప్రాథమికోన్నత	24	15
జడ్పీ ఉన్నత	138	93

అందులో ఏం ఉంటాయంటే..

36 రకాల ఆటలకు చెందిన 224 పరికరాలను ఒక కిట్టుగా అందిస్తున్నారు. అందులో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాల్‌బ్యాడ్మింటన్, బేస్‌బాల్, ఆర్చరీ, హైజంప్ పోల్స్, డిస్కస్ రబ్బర్, జావలిన్, షాట్‌పుట్, స్టెప్‌హర్డిల్స్, వేయింగ్‌మిషన్, బ్యాడ్మింటన్ కాక్స్, నెట్, షటిల్ రాకెట్స్, క్యారమ్‌బోర్డ్, చెస్, ఉడెన్, ఫైబర్ క్రికెట్‌బ్యాట్, ప్లాస్టిక్ స్టంప్స్ సెట్, సాఫ్ట్ టెన్నిస్‌బాల్స్, కబడ్డీకి చెందిన యాంకిల్‌క్యాప్స్, నీ క్యాప్స్, స్కిప్పింగ్ రోప్స్, టేబుల్ టెన్నిస్ రాకెట్, టెన్నికాయిట్ రింగ్స్, త్రోబాల్స్, నెట్, వాలీబాల్స్, నెట్, యోగా మ్యాట్స్ తదితరాలు ఉన్నాయి.

కాసుల వేటలో.. నాణ్యతకు తూట్లు..!

ఈనాడు పరిశీలన

గత పాలకుల నిర్వాకంతో నగరవాసులకు పాట్లు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

గత సార్వత్రిక ఎన్నికల వేళ ఓట్లు దండుకునేందుకు నగరంలో హడావిడిగా తలపెట్టిన పనులు కొత్త తంటాలు తెచ్చిపెడుతున్నాయి. ముందస్తు ఆలోచనలు లేకుండా చేసిన పనులు అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయి. వైకాపా శ్రేణులకు కమీషన్లు, గుత్తేదారులకు కాసుల వర్షం కురిపించిన ఈ పనులు నగరవాసులకు కష్టాలు మిగిల్చాయి.

జాంపేట ఉమారామలింగేశ్వర కల్యాణ మండపం వద్ద ఏ మాత్రం ప్రణాళిక లేకుండా రహదారి నిర్మించారు. ఒక వైపు కాలువలను వదిలేసినా, మరోవైపు కాలువలు పూర్తిగా కప్పేసి, పనులు చేపట్టారు. దీంతో వర్షం పడినా నీరంతా రోడ్డుపై నుంచి దిగువకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

నగరంలో గత అధికార పార్టీ నేత ఒత్తిడితో రోడ్ల నిర్మాణం చేపట్టారు. అర్బన్‌లో 14 కి.మీ మేర సుమారు రూ.9 కోట్లతో ఎండ్ టు ఎండ్ రోడ్లు వేశారు. రహదారుల చివరల్లో ట్రిక్స్ వేసి కప్పేశారు. కనీసం నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో అవన్నీ పాడైపోయాయి. కేవలం ఇసుకపైన ట్రిక్స్ వేసి వదిలేయడంతో అవి విడిపోయాయి. రోడ్డు కాలువలకు మధ్య మట్టితోపాటు మొక్కలు పెంచాలని పర్యావరణ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

నగర సుందరీకరణ పేరుతో పుష్కరఘాట్ వద్ద అభివృద్ధి పనులు ప్రారంభించారు. కలశ స్తూపం చుట్టూ రాళ్లు వేసి కప్పేశారు. రైల్వే బ్రిడ్జి కిందకు వర్షపు నీరు చేరుతోంది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ ఘాట్ వద్ద అభివృద్ధి పేరిట రూ 50 లక్షలు ఖర్చు చేయడం గమనార్హం.

దేవీచౌక్ నుంచి తుమ్మలావ రోడ్డు మీదుగా సీసీ రోడ్డు నిర్మించారు. ఒకవైపు మెయిన్ కాలువ శిథిలావస్థకు చేరింది. కోర్లమ్మ పేట వైపు ఉన్న కాలువ మొత్తం మూసుకుపోయింది. ప్రస్తుతం అక్కడ కాలువ మూసుకుపోవడంతో వర్షపు నీరు పూర్తిగా నిలిచిపోతోంది. సుమారు రూ.30 లక్షలకు పైగా ఈ పనులకు ఖర్చు చేశారు.

125 కి.మీ. రూ.72.39 కోట్లు..!

గ్రామీణ మార్గాలకు మహర్దశ

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం : జిల్లాలోని ఆయా నియోజవర్గాల పరిధిలో అత్యంత అధ్వానంగా ఉన్న గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. 'సాస్కీ' పథకంలో భాగంగా ఫేజ్-1 కింద రూ. 72.39 కోట్లతో సుమారు 125 కిలోమీటర్ల మేర 57 రహదారులు అభివృద్ధి చేయనున్నారు. దీనికి సంబంధించి పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అధ్వానంగా ఉన్న రహదారులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజినీరింగ్ అధికారులు గుర్తించి ప్రతిపాదనలు పంపించారు. టెండర్లు పిలిచి త్వరలో పనులు చేపట్టనున్నారు.

మండలం	నిధులు(రూ.కోట్లలో)
అనపర్తి	8.55
కడియం	7.87
రాజమహేంద్రవరం గ్రామీణం	1.3
సీతానగరం	7.96
రాజానగరం	6.27
కోరుకొండ	1.43
గోకవరం	0.55
చాగల్లు	4.24
ఉండ్రాజవరం	15.56
కొవ్వూరు	3.95
తాళ్లపూడి	1.38
పెరవలి	8.71
నిడదవోలు	4.62

వెనక్కి మళ్లిన సంద్రం..

కాకినాడ కుంభాభిషేకం చేపల రేవు వద్ద సముద్రం మంగళవారం దాదాపు 100 మీటర్ల పైగా వెనక్కి మళ్లింది. దీంతో మత్స్యకారులు చేపలతో ఉన్న తమ బోట్లను సముద్రం లోపల నిలిపి ఉంచి, అక్కడ నుంచి తట్టలు, బకెట్ల సాయంతో సరకును బురదలో నడుచుకుంటూ వచ్చి ఒడ్డుకు చేర్చారు. ఆటుపోట్లతో అప్పుడప్పుడు సంద్రం ఇలా వెనక్కి మళ్లుతుందని మత్స్యకారులు తెలిపారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

అరటి ధరహాసం

అంబాజీపేట: రావులపాలెం, అంబాజీపేట అరటిమార్కెట్‌లో అరటి గెలలు మంచి ధర పలుకుతున్నాయి. సాధారణంగా డిసెంబరులో వీటికి పెద్దగా డిమాండు ఉండదు. కానీ ఇటీవల వచ్చిన మొంథా తుపానుకు అరటితోటలు ధ్వంసం అయ్యాయి. దీంతో వీటికి డిమాండ్ ఏర్పడింది. కర్పూర రకం అరటిగెల ఒక్కటి రూ.200 నుంచి రూ.250 పలుకుతోంది. చక్రకేళి రకం రూ.300 నుంచి రూ.400 వరకు ఉంది. అమృతపాణి గెల ఒక్కటి రూ.250, పచ్చఅరటి రూ.200 ధర పలుకుతున్నాయి.

శిక్షణ.. ఉపాధికి నిచ్చెన..!

జ్యూట్‌బ్యాగుల తయారీలో తర్ఫీదుకు దరఖాస్తులు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా యువత, మహిళల ఆలోచనా విధానం మారుతోంది. రాజమహేంద్రవరం ఆల్కట్‌గార్డెన్స్‌లోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వీరికి బాసటగా నిలుస్తుంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంయుక్తంగా వివిధ కోర్సుల్లో స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

మరిన్ని వివరాలకు 0883 2420242, 9700765169

ఉమ్మడి జిల్లా నుంచి రావొచ్చు..

ఇప్పటివరకు దాదాపు 30 వేల మంది శిక్షణ పొంది బ్యాంకు రుణంతో స్వయం ఉపాధి పొందారని సంస్థ సంచాలకుడు శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం జ్యూట్‌బ్యాగ్ తయారీ శిక్షణ కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

స్వల్పకాలిక కోర్సులు..

● మహిళలకు జ్యూట్‌బ్యాగ్ తయారీ, టైలరింగ్, మగ్గం, ఫొటోగ్రఫీ నేర్పిస్తారు. ● పురుషులకు సెల్‌ఫోన్ రిపేర్, ఏసీ, రిఫ్రిజరేటర్, హౌస్‌వైరింగ్, కంప్యూటర్ టాలీ, డీటీపీ, సీసీ కెమెరా ఇన్‌స్టాలేషన్ నేర్పుతారు. ● వ్యక్తిత్వ వికాస తరగతులు, మార్కెటింగ్, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను వివరిస్తారు. ఈ సమయంలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తున్నారు. పూర్తయిన తర్వాత కేంద్రప్రభుత్వం, శిక్షణ సంస్థ నుంచి రెండు ధ్రువపత్రాలు ఇస్తారు. రుణసాయం అందిస్తారు.

పురోగతిని బట్టి రుణసాయం..

14 లేదా 30 రోజుల స్వల్పకాలిక కోర్సులలో శిక్షణ ఇస్తున్నాం. ఇక్కడ తర్ఫీదు పొందిన అభ్యర్థులు తమ గ్రామాల్లో స్వయం ఉపాధిలో రాణిస్తున్నారు. రుణ సదుపాయానికి సూచనలు చేస్తాం. దివ్యాంగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించాం. - శ్రీనివాసరావు, డైరెక్టర్

యువ ఆలోచనలు అద్భుతః..!

బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: యువత పారిశ్రామికవేత్తలుగా మారడానికి, ఇప్పటికే అంకురాలు ప్రారంభించిన వారు మరింత ఉన్నత ఆలోచనలతో ముందుకెళ్లడానికి బొమ్మూరులోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ వేదికయ్యింది. స్పార్క్ (స్పెషలైజ్డ్ ప్రోగ్రామ్ ఫర్ అడ్వాన్స్‌డ్ అండ్ రియల్‌టైమ్ నాలెడ్జ్) కార్యక్రమంలో పలువురు ఔత్సాహికులు పాల్గొన్నారు. కొత్త ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే విషయాలను ప్రాజెక్టు రూపంలో వివరించారు.

ఇంటర్నెట్ లేకున్నా సమాచారం..

గైట్ కళాశాలలో సీఎస్సీ మూడోఏడాది చదువుతున్నాం. మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం ఉండదు. నెట్ సౌకర్యం లేకపోయినా చరవాణి ద్వారా అడిగిన సమాచారం అందుబాటులో ఉండేందుకు 'పాకెట్ ఏఐ యాప్' రూపొందించాం. ముందుగా యాప్ డెవలప్‌మెంట్ కోర్సు నేర్చుకుని 6 నెలల్లో దీన్ని రూపొందించాం. విద్య, విజ్ఞానం, ఆరోగ్యం తదితరాలకు సంబంధించి ప్రశ్నలు అడిగితే సమాధానం ఇస్తుంది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులో ఉంటుంది. - ఎస్.పవన్‌కుమార్, ఎం.వెంకట్

నడిపించే సూట్..

పలువురు తీవ్ర ఆరోగ్య సమస్యలతో మంచానికి లేదా కుర్చీకి పరిమితం అవుతున్నారు. వారికి ప్రత్యేకంగా సూట్ తయారు చేస్తున్నాం. దానికి బ్లూటూత్, వైఫై ఏర్పాటు చేశాం. ప్లేస్టోర్ నుంచి సంబంధిత యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. చరవాణి ద్వారా కమాండ్ పంపితే శరీరంలో సమస్యగా ఉన్న భాగంలో సూట్ కదిలి, ఆ అవయవం కదులుతుంది. చరవాణితో ఎక్కడి నుంచైనా ఉపయోగించవచ్చు. ఇతర దేశాల్లో దీని ఖరీదు రూ.50 లక్షలు ఉంటే, మనదేశంలో దాదాపు రూ.80 లక్షల వరకు ఉంటుంది. - కె.సాయిపృథ్వీ, వి.అభిషేక్

వైర్ లేకుండానే ఈవీ ఛార్జింగ్

ద్విచక్రవాహనాలు, కార్లు ఛార్జింగ్ పెట్టాలంటే అడాప్టర్ ఉండాలి. అది లేకుండా వాహనాలకు ఛార్జింగ్ పెట్టడానికి ఎలక్ట్రిక్ వైర్‌లెస్ ఛార్జింగ్ తయారు చేస్తున్నాం. ఇందులో బండి కింద రిసీవర్ పరికరం పెడతాం. మరో ట్రాన్స్‌మీటర్ పరికరాన్ని నేలపై అమర్చి విద్యుత్తు బోర్డుకు అనుసంధానం చేస్తారు. రిసీవర్ కాయిల్‌పై వాహనం పెట్టగానే ఛార్జింగ్ ఎక్కుతుంది. తీయగానే దానంతట అదే ఆగిపోతుంది. దీంతో విద్యుత్తు వృధాకు అడ్డుకట్ట పడుతుంది. - పి.సత్యసాయి, ఎం.హర్ష, పి.పవన్, బి.మనోజ్

జలవనరుల శాఖ ఉద్యోగులపై చర్యలు

ధవళేశ్వరం: ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో 2016, 2017లో చేపట్టిన కాలువ మూసివేత పనులలో అవకతవకలపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి ఈఈ అప్పలనాయుడు, డీఈఈ పోచారావు, ఏఈలు శివకుమార్, అజీజ్, డ్రైనేజి సబ్ డివిజన్ డీఈఈ భానుబాబు, ఏఈఈ సుబ్బారావులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రబీ @ 60 వేల హెక్టార్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి జిల్లాలో 60 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించింది. దీనిలో 40 శాతం వెదజల్లే విధానం (బ్రాడ్‌కాస్టింగ్) ద్వారా సాగు చేసే అవకాశం ఉంది. మొత్తం విస్తీర్ణం 82 వేల హెక్టార్ల వరకు ఉండగా దీనిలో అధికంగా వరి సాగే ఉంది. మిగతాది ఆరుతడి పంటలైన మొక్కజొన్న, మినుము, పెసర, నువ్వుల సాగు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు రాజానగరం మండలంలో 70 హెక్టార్లలో రబీ వరినాట్లు వేశారు. రబీ సీజన్‌లో వరితోపాటు మిగతా పంటలకు కావాల్సిన ఎరువుల ప్రణాళిక కూడా సిద్ధం చేశామని వ్యవసాయ అధికారి మాధవరావు తెలిపారు. ఖరీఫ్ వరి సాగు 76,941 హెక్టార్లలో చేపట్టగా.. ఇప్పటి వరకు 68,469 హెక్టార్లలో కోతలు పూర్తయ్యాయి. ● రబీ సీజన్‌లో అన్ని పంటలకు కలిపి యూరియా, డీఏపీ, సూపర్ ఫాస్పేట్, కాంప్లెక్సు ఎరువులు మొత్తం 1,15,781 టన్నుల వరకు అవసరమవుతాయి. యూరియా, డీఏపీ, 39,392 టన్నులు ఇప్పటికే సరఫరా చేశారు.

పవిత్రోత్సవ శోభతో జగన్మోహనుడు



ర్యాలి(ఆత్రేయపురం): ప్రసిద్ధి గాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామివారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా ఆరంభమయ్యాయి. స్వామివారి నిత్య కైంకర్యాలల్లో భక్తులు, అర్చకుల వల్ల తెలిసీతెలియక జరిగే దోషాల నివారణార్థం నిర్వహించే ప్రాయశ్చిత క్రతువును పండితుడు శ్రీనివాసుల వెంకటాచార్యులు నేతృత్వంలో అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామి, అమ్మవార్లను పల్లకీలో పవిత్రోత్సవ మండపానికి తీసుకొచ్చి త్రయాహ్నిక దీక్షతో గోపూజ నిర్వహించారు.

ఖాతాల ఖతర్నాక్‌లు

సొమ్ముకు ఆశపడితే సైబర్ నేరాల్లో ఇరుక్కున్నట్లే

◗ ఎనిమిది నెలల క్రితం కాకినాడకు చెందిన లోవకృష్ణకు రుణం ఇప్పిస్తామంటూ కర్ణాటక బ్యాంకులో ఖాతా తెరిపించారు ఓ సైబర్ నేరగాడు. బ్యాంకు కిట్ తన దగ్గర దాచిపెట్టుకున్నాడు. ఆ ఖాతా నుంచి రూ.50 లక్షల లావాదేవీలు నిర్వహించాడు. దీంతో లోవకృష్ణ పోలీసులను ఆశ్రయించాడు.

◗ ఇటీవల విశాఖలోని ఎండాడ పోలీస్ స్టేషన్ పరిధిలో డిజిటల్ అరెస్టు పేరుతో ఓ మహిళ నుంచి రూ.8.5 లక్షలు వేరే ఖాతాలోకి జమచేయించారు. ఇందుకు ఉపయోగించిన ఖాతాలను సైబర్ ముఠాలోని నార్ని సతీష్‌చంద్ర(కాకినాడ), సత్యనారాయణ(సామర్లకోట) అందించారని గుర్తించి అరెస్టు చేశారు. ఆరు నెలల క్రితం కాకినాడ పోలీసులు పట్టుకున్న కేసులోనూ సతీష్‌చంద్ర నిందితుడే.

ఈనాడు, కాకినాడ: సైబర్ నేరగాళ్లు నిరుపేదలకు డబ్బు ఆశ చూపించి ప్రైవేటు బ్యాంకుల్లో ఖాతాలు తెరిపిస్తున్నారు. రూ.5 వేలు చేతిలో పెట్టి ఆ కిట్ పట్టుకుపోతారు. ఆ ఖాతాలతో రూ.కోట్ల లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఈ తరహా మోసాలకు మ్యూల్ అకౌంట్ అగ్రిగేటర్లుగా స్థానికులను నియమించుకుంటున్నారు. అమాయకులతో సేవింగ్, కరెంటు ఖాతాలు తెరిపించి వాటిని అప్పగిస్తే ఒక్కో ఖాతాకు వీరికి రూ.25 వేల నుంచి రూ.30 వేలు ఇస్తున్నారు. ఇదివరకు కాకినాడ, సామర్లకోటకు చెందిన ఆరుగురు పట్టుబడ్డారు. వీరు 55 మందితో ఖాతాలు తెరిపించి విదేశాల్లో ముఠాకు అమ్మేశారు. వారు రూ.8.5 కోట్ల లావాదేవీలు నడిపించారు. అందులో ఒకరు మళ్లీ విశాఖలో దొరికాడు.

గతంలో స్వాధీనం చేసుకున్న ఖాతా పుస్తకాల పరిశీలనలో ఎస్పీ

కనిపెట్టడం కష్టం..

బ్యాంకులో ఏ లావాదేవీ జరిగినా మన ఫోన్ నెంబర్‌కు సందేశం వస్తుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో ఓటీపీలు వస్తాయి. అందుకే ఈ ఖాతాలు తెరిపించే దొంగలు ముందుగానే ఆ సిమ్ కార్డులను పట్టుకుపోతారు. కొందరు ఖాతాదారుని చరవాణిలో ఏపీకే ఫైల్స్ ఇన్‌స్టాల్ చేసి ఓటీపీలు తమ మెయిళ్లు, చరవాణిలకు వచ్చేలా చేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు అవసరం..

● సైబర్ నేరాలు ఎక్కువగా బ్యాంకు కరెంటు ఖాతాల ద్వారానే జరుగుతాయి.

● ఖాతాలను అమ్ముకోవద్దు, అద్దెకు ఇవ్వవద్దు. వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు.

● తెలిసినవారైనా కరెంటు ఖాతా తెరుద్దామని వస్తే నమ్మకండి. మీ చరవాణి ఎస్ఎంఎస్ ఫార్వర్డ్ ఉందని తెలిస్తే సైబర్ నిపుణులకు చూపించి సరిచేయించుకోండి. సమీపంలో పోలీసులకూ సమాచారం ఇవ్వాలని ఎస్పీ బిందుమాధవ్ సూచించారు.

'టెట్'కు ఏర్పాట్లు పూర్తి : డీఆర్వో

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లా పరిధిలో టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి సీతారామమూర్తి తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో డీఆర్వో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 21 వరకు రోజూ రెండు విడతల్లో జరిగే ఆన్‌లైన్ పరీక్షలను రాజమహేంద్రవరం లూథర్‌గిరిలోని ఐయాన్ డిజిటల్ జోన్(ఐడీజడ్), రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీ, సమయానికి పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని, హాల్ టికెట్, ఆధారుకార్డు తెచ్చుకోవాలని సూచించారు.

ముంపు నివారణకు లైడార్ సర్వే

ఈనాడు, అమరావతి : గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతో పాటు డెల్టా ప్రాంతంలో ముంపు నివారణకు లైడార్ సర్వే చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రూ.13.4 కోట్లు మంజూరు చేశామని, గోదావరి ఆయకట్టు ప్రాంతంలో సాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని వెల్లడించారు. మంగళవారం ఆయన సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. గోదావరి జిల్లాల్లో ముంపు నివారణతో పాటు లాకులు, గేట్ల మరమ్మతులకు సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని ఆదేశించారు. జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా వ్యవస్థ అధికారులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

ఉత్సాహంగా నన్నయ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పురుషుల ఛాంపియన్‌షిప్ పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికలు మంగళవారం జరిగాయి. నాకౌట్ కం లీగ్ పద్ధతిలో జరిగిన పోటీలకు ఉభయగోదావరి జిల్లాల నుంచి 9 జట్లు రాగా లీగ్ దశకు ఐడియల్ కాకినాడ, రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాల, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీఆర్‌రెడ్డి ఏలూరు జట్లు చేరుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడతో బృంద స్ఫూర్తి, సహనాన్ని, నిర్ణయ సామర్థ్యాన్ని పెంచే తత్వం అలవరుతుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ తిరుపణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెజిస్ట్రార్ సూర్యనారాయణ మూర్తి, కేలం శ్రీనివాసరావు, శీరం గంగాధర్ పాల్గొన్నారు.

ఉద్యాన రంగంలో కొత్త అధ్యాయానికి నాంది

ఉద్యాన విశ్వవిద్యాలయం, బొమ్మూరు, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించే విధంగా కృషి చేపడుతున్నామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్టీఐహెచ్) సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిపై అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకున్నాయి. ఈ మేరకు ఉద్యాన వర్సిటీలో కలెక్టర్, వర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మంగళవారం ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో తూర్పుగోదావరి జిల్లాలో ఉద్యాన రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు. ఉద్యాన ఉత్పత్తులను వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేందుకు, వినియోగదారులకు అందించే విధానాలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విలువ ఆధారిత ఉత్పత్తులు రైతుల ఆదాయాన్ని పెంచుతాయన్నారు. వర్సిటీ డీఎపీ దనుంజయరావు, ఆర్టీఐహెచ్ నోడల్ అధికారి సూర్య ప్రకాశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవగాహన ఒప్పంద పత్రాలు ప్రదర్శిస్తున్న కలెక్టర్, రిజిస్ట్రార్ తదితరులు

పెసా చట్టంపై గిరిజనుల్లో అవగాహన పెంచండి

సామర్లకోట, న్యూస్‌టుడే: గిరిజన జిల్లాల్లోని అన్ని మండలాల్లో ప్రజలకు పెసా చట్టంపై అవగాహన పెంచాలని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటీసీ) ఉప ప్రిన్సిపల్ జి.రమణ కోరారు. కాకినాడ జిల్లా సామర్లకోటలోని ఈటీసీలో మంగళవారం ఏజెన్సీ ప్రాంతాల ఎంపీడీవోలకు పెసా చట్టంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ చట్టం ప్రకారం పరిపాలన జరిగేలా అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. త్వరలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంవోటీలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. డిసెంబర్ 24న జాతీయ పెసా దినోత్సవం విశాఖపట్నంలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల, శిక్షణ కోఆర్డినేటర్ చిన్నబ్బులు, ఫ్యాకల్టీ నిహారిక, రాజశ్రీ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఈటీసీ ఉప ప్రిన్సిపల్ రమణ

ముక్తేశ్వరం రేవు పరిసరాల్లో మొసలి?

అయినవిల్లి: ముక్తేశ్వరం రేవు సమీపంలోని పుంత రహదారి ఇటుకబట్టీల గుంతల్లో మొసలి సంచరిస్తున్నట్లు అక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరికి మూడుసార్లు వచ్చిన వరదలకు ఎగువప్రాంతాల నుంచి వచ్చి ఉంటుందని, నీటి ప్రవాహం తగ్గిన తర్వాత ఎటువెళ్లలేక ఇక్కడే ఉండిపోయినట్లు భావిస్తున్నారు. మంగళవారం చేపలు వేటకువెళ్లిన స్థానిక జాలర్లు మొసలిని చూశారని, రాత్రి సమయాల్లో సంచరిస్తున్నట్లు తెలిపారు.

సెలవుల్లోనూ మధ్యాహ్న భోజనం

వంద రోజుల ప్రణాళికలో భాగంగా పది విద్యార్థులకు అమలు

మార్చి 14 వరకు..

న్యూస్‌టుడే, తాళ్లపూడి, నిడదవోలు, కొవ్వూరు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మంచి ఉత్తీర్ణత సాధించేలా అదనపు తరగతులతోపాటు సెలవు రోజుల్లోనూ తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకుంటోంది. ఆ సమయంలో హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమకూర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది.

తాళ్లపూడిలో భోజనం వడ్డిస్తున్న పథకం నిర్వాహకులు

జిల్లాలో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల వివరాలిలా..	పాఠశాలలు	పదో తరగతి విద్యార్థులు
	193	12,444 మంది (ప్రభుత్వ, జడ్పీ, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలలు)

జిల్లా వ్యాప్తంగా వంద రోజుల ప్రణాళిక ఈనెల 6 నుంచి మొదలై మార్చి 14తేదీ వరకు అమలయ్యేలా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం నేర్చుకున్న పాఠ్యాంశాలపై సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పరీక్ష రాయాల్సి ఉంటుంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభ్యసన సామగ్రి, మాదిరి ప్రశ్నాపత్రాలను రూపొందించారు. ఏయే రోజుల్లో ఏ పాఠ్యాంశంపై తర్ఫీదు ఇవ్వాలో మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ ఏడాది క్రిస్మస్, సంక్రాంతి పండగ, గణతంత్ర దినోత్సవం, ఫేర్‌వెల్ డే, హోలీ పండగలను మినహాయించారు. మిగిలిన అన్ని సెలవు రోజుల్లోనూ ప్రభుత్వ బదుల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి విద్యార్థులకు సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయనున్నారు. ఆదివారాల్లో సోమవారం మెనూ, సెలవు రోజైన రెండో శనివారం కూడా యథావిధిగా మెనూ అమలు చేయనున్నారు. ఇలా 100 రోజుల ప్రణాళికలో 15 రోజుల సెలవు దినాల్లో మధ్యాహ్న భోజనం వడ్డించనున్నారు. పోషకాహార భద్రతను దృష్టిలో పెట్టుకుని మెనూలో పేర్కొన్న పదార్థాలు, పరిమాణం, నాణ్యత పాటించాలని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భోజన పథకం నిర్వాహకులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి, ఇతర వివరాలను దస్త్రాల్లో నమోదు చేయాలన్నారు. ఈ బాధ్యతలను ఆయా భోజన పథకం ఏజెన్సీలకు అప్పగించారు. సాధారణ రోజుల్లో ఇతర విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారు. సెలవు రోజుల్లో పదో తరగతి విద్యార్థులకు పక్కాగా మధ్యాహ్న భోజనం అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

సాంకేతిక పదం.. కొత్త పథం..

రాజానగరం, న్యూస్‌టుడే: భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం అంశంపై నన్నయ విశ్వవిద్యాలయంలో కార్యశాల జరిగింది. సోమ, మంగళవారాలు జరిగిన కార్యశాలలో వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు, తెలుగు, హిందీ, సంస్కృత భాషల పండితులు హాజరయ్యారు. నన్నయ నుంచి నేటివరకు తెలుగుభాష, పుట్టుక, శబ్దాలు, పదాలు, భాషాచరిత్ర, శబ్ద నిర్మాణ రీతులు, తెలుగుసాహిత్యం, శాస్త్ర గ్రంథాలలో భాషాప్రయోగం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు 'న్యూస్‌టుడే'తో తమ అభిప్రాయాలు పంచుకున్నారు..

ఆలోచనల్లో ఏకరూపకత..



శాస్త్ర, సాంకేతిక విషయాల అనువాదం, కొత్త శబ్దాల నిర్మాణం జరగాలి. రాత, మాటలతో సమాచారాన్ని అందించడంలో ప్రామాణికత కోసం అన్ని భారతీయ భాషల్లోనూ ఏకరూప శబ్దాలు రావాలి. వీటితో పదాల గందరగోళం తగ్గి, దేశీయమైన ఆలోచనల్లో ఏకరూపకత వస్తుంది.

- ఆర్.ఎస్.సర్రాజు, భాషా నిపుణుడు, భారతీయ భాషాసమితి (దిల్లీ)

మాతృభాషే దేనికైనా పునాది..



మాతృభాష పునాది బలంగా ఉంటేనే వేరే భాషను నేర్చుకోగలం. ఏకరూప పదజాలం ద్వారా శాస్త్రీయత ఉంటుంది. అంతర్జాతీయంగా గుర్తింపు, విద్యలో సరళత, అనువాదంలో కచ్చితత్వం ఉంటుంది. కమిషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ, భారతీయ భాషాసమితి, రాష్ట్రభాషా అకాడమీలు దీనిపై పనిచేస్తున్నాయి.

- తోటకూర ప్రసాద్, తానా సాహితీవేదిక అధ్యక్షుడు

ఒకే పదంతో ఎన్నో ప్రయోజనాలు..

ఉన్నత విద్యా వ్యవస్థలో సాంకేతిక పదజాలంలో ఏకరూప పదాలు లేకపోతే విద్యార్థులకు అర్థం కాదు. అన్ని భాషల్లో ఒకేలాంటి పదాలు ఉండటంతో వారు సులువుగా నేర్చుకోవచ్చు. అన్ని రాష్ట్రాల వారికి ఉపయోగం. వివిధ రంగాల నిపుణులు తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. వాటిని పరిగణనలోకి తీసుకుంటాం.

- కె.గిరిధరరావు, కోఆర్డినేటర్, భారతీయ భాషాసమితి

విరివిగా వినియోగం..

మనం కృత్రిమ మేధ యుగంలో ఉన్నాం. లెక్సన్ అనే ప్లాట్‌ఫామ్ ద్వారా సాంకేతిక పదజాలాన్ని వినియోగించుకోవచ్చు. ఆ పదాలను భవిష్యత్తులో విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చాలి. ఏఐ ప్లాట్‌ఫామ్స్‌లో సైతం ఈ పదాలు ఉపయోగించేలా చూడటం ద్వారా ప్రాచుర్యంలోకి వస్తాయి.

- పేరిశెట్టి శ్రీనివాసరావు, దక్షిణభారత హిందీ ప్రచారసభ, పీజీ విభాగం

అమలాపురంలో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు

రాజానగరం, న్యూస్‌టుడే: అమలాపురంలోని కిమ్స్ వైద్య విద్యాసంస్థల ప్రాంగణంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 28, మార్చి 1న ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఇంజినీరింగ్ విద్యలో తెలుగు సబ్జెక్ట్ బోధన అవసరంపై సభలో తీర్మానించి, అమలు చేయాలని ఎమ్మెల్సీ సోమువీర్రాజు సూచించారు. రాజానగరంలోని జీజీయూలో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతి, గ్రామీణ జీవనశైలి, సంప్రదాయాలు మన సమాజానికి మూలాధారాలన్నారు. వీటిని తర్వాత తరాలకు అందించేందుకు ఇంజినీరింగ్‌లోనూ తెలుగును ఒక సబ్జెక్ట్‌గా బోధించాలన్నారు. మహా సభలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేశామని జీజీయూ కులపతి కె.వి.వి.సత్యనారాయణరాజు (చైతన్యరాజు) తెలిపారు. ధూళిపాల మహాదేవమణి మాట్లాడుతూ అవధానం సహ తెలుగు ప్రక్రియల్లో నిష్ణాతులను మహాసభలకు ఆహ్వానించాలని సూచించారు. సాహితీవేత్త ఎర్రాప్రగడ రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు మహాసభలను ఆధునిక ప్రమాణాలతో నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉపకులపతి యు.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, పి.వి.బి.సంజీవరావు, తరపట్ల సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు, రాజబాబు, ఎస్.జె.త్రినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జీజీయూ కులపతి చైతన్యరాజు, తదితరులు

ఇవీ ప్రత్యేకతలు.. ● మహాసభల ప్రధాన వేదికకు నందమూరి తారకరామారావుగా నామకరణం చేస్తామని, ఉప వేదికలకు ఆదికవి నన్నయ, శ్రీకృష్ణదేవరాయలు పేర్లు పెట్టనున్నారు. ● తెలుగు సాహిత్యం, కళలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వారిని ఆహ్వానించి సత్కరిస్తారు.

వాడపల్లి దేవస్థాన ట్రస్టుబోర్డు నియామకం

వివిధ నియోజకవర్గాలకు ప్రాధాన్యం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఎప్పటినుంచో ఊరిస్తున్న డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ట్రస్టుబోర్డు నియామకం ఎట్టకేలకు ఏర్పాటైంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు రావడంతో తెలంగాణకు, ఇతర నియోజకవర్గాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. సభ్యులను ప్రకటించకుండా ముందుగా సెప్టెంబరు 18న ఆత్రేయపురానికి చెందిన తెదేపా నేత ముదునూరి వెంకటరాజును ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. సభ్యులను కూడా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కాశా చాముండేశ్వరి, పెండెం కుమారి, సరెళ్ల సరిత, సలాది నాగేశ్వరరావు, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, యల్లమిల్లి చంద్రకుమారి, శిష్టా సూర్యకుటుంబరావు, చలుమూరి రాంబాబు(ఆచంట), గంగవరపు పద్మావతి(ఒంగోలు), కొల్లబోయిన శ్రీనివాస్ యాదవ్(పెద్దాపురం), పెండ్యాల భవాని(పాలకొల్లు), కొండపల్లి రామచంద్రరావు(వరంగల్, తెలంగాణ), దలిపర్తి శ్రీలక్ష్మి(పామర్రు), గోశాల అప్పలనరస(పాయకరావుపేట), ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవస్థానం అర్చకుడు వాడపల్లి సుందర శేషావతారంను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువరించారు. పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎప్పుడు నిర్వహించాలనేది కసరత్తు చేస్తున్నారు. సంబంధిత మంత్రి రామనారాయణరెడ్డి సమక్షంలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

కేశవరం పీహెచ్‌సీ వైద్యాధికారిపై విచారణ

మండపేట గ్రామీణం: కేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీహెచ్.రమ్యశ్రీ వ్యవహార శైలిపై డివిజనల్ వైద్యాధికారి ఎం.సుమలత మంగళవారం విచారణ చేపట్టారు. రమ్యశ్రీ వేధింపులకు గురిచేస్తున్నారని సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి లిఖితపూర్వకంగా ఇటీవల ఫిర్యాదు చేయడంతో విచారణ ప్రారంభించామని సుమలత తెలిపారు. ముందుగా వైద్యురాలిని కలిసి ఆమె వివరణ తీసుకున్నారు. అనంతరం ఏఎన్ఎం, ఆశాలు, సిబ్బందిని వేర్వేరుగా విచారణ చేశారు. మరోసారి పూర్తిస్థాయిలో విచారణ చేసిన అనంతరం నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు దొరకి అందిస్తానని ఆమె తెలిపారు.

ANDHRA PRADESH STATE WAREHOUSING CORPORATION
(A GOVT. OF A.P.UNDERTAKING)
REGIONAL OFFICE::RAJAHMUNDRY
H.No.86-8-10/4, Flat No. F3 & F4, First Floor, Grandhi Plaza, Tilak Road, Rajahmundry - 533103
Email ID : rmapswcrjy@gmail.com
Tender No. SWC/B4/ H&T/KTK-IG & PRTP-IG/2025-26 Dated: 09-12-2025.
NOTICE INVITING TENDERS ON AD-HOC BASIS
Ad-hoc tenders are invited from the interested parties for appointment of Ad-hoc Handling & Transport Contractor at State Warehouse godown at Katakoteswaram (IG).
Sale of Tenders: APSWC, Regional Office, Rajahmundry from 10-12-25 to 12-12-25. For further details contact at the above office or by over Mobile No: 9849059571.
REGIONAL MANAGER

ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు పెరిగాయని, ప్రభుత్వం కల్పించిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) విధానంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ అన్నారు. నిడదవోలు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా ఊరు వెళ్తునప్పుడు పోలీసులకు సమాచారమిస్తే ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారన్నారు. చోరీకి ప్రయత్నిస్తే పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం వస్తుందన్నారు. పెరవలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ మధ్య రహదారి ప్రమాదాలు ఎక్కువవడంతో నిబంధనలకు విరుద్ధంగా వచ్చే వాహనాలను నిలువరించాలన్నారు. నిడదవోలు పట్టణంలో సీసీ కెమెరాలు ఇంకా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 30 కెమెరాలను పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేశారన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజమహేంద్రవరం, నిడదవోలు, కొవ్వూరు పట్టణాల్లో రాత్రిళ్లు పెట్రోలింగ్ పెంచడంతో దొంగతనాలు తగ్గాయన్నారు. ఆయన వెంట కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్, నిడదవోలు సీఐ తిలక్, ఎస్సైలు జగన్‌మోహనరావు, బాలాజీ సుందరరావు, వెంకటేశ్వరరావు, రవికుమార్, కల్పన ఉన్నారు.

గౌరవవందనం స్వీకరిస్తున్న ఎస్పీ నరసింహకిషోర్

వాసవీమాతకు చీర, సారె సమర్పణ

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని చిన్నకాశీరేవులో వేంచేసిఉన్న వాసవీమాతకు వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 102 రకాల పిండి వంటలతో చీర-సారె సమర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పచ్చిపులుసు ఆదినారాయణ, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ మండిపల్లి భాస్కరం, వనితా క్లబ్ అధ్యక్షురాలు గొల్లపూడి గాయత్రి, కార్యదర్శి శిరీష, కోశాధికారి ఉదయగిరి మణి తదితరులు పాల్గొన్నారు.

బడి బస్సు.. ఇలా నిర్వహించాలి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్ని సురక్షితంగా బడికి తీసుకెళ్లి, తీసుకొచ్చే బడి బస్సు నిబంధనల ప్రకారం ఎలా ఉండాలో చాలా మంది తల్లిదండ్రులకు తెలియడం లేదు. చిన్నారులకు భద్రత కొరవడుతోంది. బస్సుల నిర్వహణ, తనిఖీ, లోపాల సవరణ ప్రక్రియలో పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులు భాగం కావాలి.

మీ కోసం

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..

● ప్రతి బస్సు ఏఐఎస్ 063 ప్రమాణాలు పాటించాలి. ● పసుపు రంగులో ఉండి, దానిపై స్కూల్ బస్సు లేదా ఆన్‌స్కూల్ డ్యూటీ అని స్పష్టంగా రాయాలి. ● అత్యవసర ద్వారాలు ఉండాలి. తలుపు తెరవగానే డ్రైవర్ వద్ద బజర్ మోగాలి. ● ఫుట్‌స్టెప్ భూమి నుంచి 300 మి.మీ కంటే ఎక్కువ ఎత్తులో ఉండకూడదు. ● కిటికీలకు గ్రిల్స్, బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు అమర్చాలి. 40 కి.మీ వేగం మించకుండా స్పీడ్ గవర్నర్స్ ఉండాలి. ● డ్రైవర్‌కు కనీసం ఐదు సంవత్సరాల అనుభవం ఉండాలి. సహాయకులు తప్పనిసరి, వారి వివరాలు ప్రదర్శించాలి. ● బస్సు నడుస్తున్నపుడు తలుపులు మూసి ఉండాలి. ● అన్ని ధ్రువపత్రాలు బస్సులో ఉండాలి. ● ఫిర్యాదు కోసం ఆర్టీవో, పోలీసుల నంబర్లు రాసి ప్రదర్శించాలి.

13న ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

పెద్దాపురం: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 13న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీతాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 32 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తామన్నారు. కాకినాడ జిల్లాలో 12 కేంద్రాలు, తూర్పుగోదావరిలో 5, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 15 కేంద్రాల్లో 7,140 మంది విద్యార్థులు రాస్తారన్నారు. పరీక్ష ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందన్నారు. కేంద్రాలకు గంట ముందు విద్యార్థులు చేరుకోవాలన్నారు. హాల్‌టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 98499 26565, 97042 48269, 91006 78034, 94405 54832 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీ సాయి గోల్డ్: తాకట్టులో ఉన్న బంగారం, ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆరోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 94933 38823

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

FLAT FOR SALE

KAKINADA CITY

W/F 750 Sft. Flat with Wood Work & Ceiling, Cost: 28 L in Vijay Towers, Nr. Sagar Public School, Seven Hills Rd, Kkd, ✆ 88852 00052.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 90329 88265.

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం మాధవరాయుడు పాలెం పరిధిలో పేపరుమిల్లు వెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయం, పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆ 7702691117.

JOBS

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada, Contact Cell: 79898 79447.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ని, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

★ టెలికాలర్స్ M/F ★కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. Opp: దానవాయిపేట మున్సిపల్ స్కూల్, రాజమండ్రి. జీతం: 12,000 to 25,000/-. ✆ 93461 45948.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డెలివరీ బాయ్స్ అర్జెంట్‌గా కావలెను. Exp. 1 year, 2 వీలర్ మస్ట్. Cont: అన్నపూర్ణ మెడికల్ ఏజెన్సీస్, కాకినాడ, ✆ 98494 71587.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

పెండ్యాల కాలువకు సాగునీరు విడుదల

నిడదవోలు: పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఆయకట్టుకు సాగునీరు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు సాగునీరు విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో మోటార్లు సరిగ్గా పనిచేయక, నీటి విడుదల ఆలస్యమైందన్నారు. మరమ్మతుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని కోరుతూ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు నీటి సంఘం రాసిన లేఖను అందిచానన్నారు. దీనికి సుమారు రూ.7.50 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. ఈ విషయమై ఇప్పటికే కాడాతో మాట్లాడానని అనుమతి రావాల్సి ఉందన్నారు. రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేసిన మంత్రి దుర్గేష్

క్రీడోత్సాహంపై ని'బంధన'లు..!

శ్యామలాసెంటర్: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల ఫుట్‌బాల్ క్రీడా పోటీలు మంగళవారం రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాలలో నిర్వహించారు. కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల నుంచి నైజీరియా దేశానికి చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొనడానికి ఉత్సాహంగా వచ్చారు. ఒక జట్టులో ఇద్దరి కంటే ఎక్కువమంది విదేశీ విద్యార్థులు ఆడకూడదన్న నిబంధనతో వీరిని పోటీల నుంచి తొలగించారు. దీంతో వారంతా నిరాశగా వెనుదిరిగారు.

మద్యం మత్తులో గొడవ.. వ్యక్తి హత్య

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: తల్లిని దూషించాడని ఓ వ్యక్తిని చాకుతో పొడిచి హత్య చేసిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం కాకినాడలో చోటుచేసుకుంది. దీనిపై కాకినాడ మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం సమీపంలోని గోపాలపురానికి చెందిన కీర్తి సత్యనారాయణ(45) 15 ఏళ్ల కిందట కాకినాడ వచ్చారు. స్థానిక సంతచెరువు(ఎస్ఆర్‌కే సెంటర్) వద్ద చెప్పులు కుట్టుకుంటూ జీవిస్తున్నాడు. ఇక్కడే ఓ మహిళతో సహజీవనం చేస్తున్నాడు. దుమ్ములపేటకు చెందిన ఆటోడ్రైవర్ అత్తిలి రంగాతో సత్యనారాయణకు పరిచయం ఉంది. వీరిద్దరూ సోమవారం రాత్రి మద్యం తాగుతూ మత్తులో గొడవపడ్డారు. ఆ సమయంలో రంగా తల్లిని సత్యనారాయణ దూషించాడు. దీనిని మనస్సులో పెట్టుకుని మంగళవారం మధ్యాహ్నం చెప్పులు కుడుతున్న అతనికి వద్దకు రంగా వచ్చి అక్కడే చాకుతో గుండెల్లో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను స్థానికులు చికిత్సనిమిత్తం జీజీహెచ్‌లో చేర్చగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్, త్రీటౌన్ సీఐ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్ తదితరులు

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

రాజమహేంద్రవరం

వచ్చే నెల 19 నుంచి సూర్యారాధన ఉత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: మాఘ మాస దశమ వార్షికం జనవరి 19 నుంచి ఫిబ్రవరి 1 వరకు సూర్యారాధన పూర్వక మహాలక్ష్మి సహిత ఉచిత సౌభాగ్య కోటి కుంకుమార్చన కోలమూరు పద్మశ్రీ నగర్‌లో జరుగుతుందని వడలి మహాలక్ష్మి తెలిపారు. మంగళవారం ఉదయం స్వలక్షణ, యాగశాలకు భూమి పూజ చేశారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఉచిత కుంకుమార్చన ఉంటుందన్నారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాటా-30, వంకాయలు నలుపు-24/గులాబీ-32/తెలుపు-26/దొండ్లేరు-42, బెండ-50, కాకర-34, బీర పందిరి-54, దొండ-34, క్యారెట్-42, బీట్‌రూట్-40, గోరు చిక్కుడు-40, దోస-24, ఆనపకాయ-25/26, చిక్కుడు-54, పచ్చిమిర్చి-40/లావులు-38, బంగాళదుంపలు-22, ఉల్లిపాయలు-18

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక సుబ్బారావునగర్ కాలువల్లో పూడిక తొలగించడం లేదు. - లక్ష్మి

సమస్య: స్థానిక రాజేంద్రనగర్ కాలువల్లో పూడిక పేరుకుపోయింది. సిబ్బంది గించడం లేదు. - లత

సమాధానం: కాలువల ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటాం. - వినత్త, ఎంహెచ్‌వో - న్యూస్‌టుడే, టీనగర్

ఉత్సాహంగా ఉషా పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: బాలికల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ దోహదపడతాయని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు.

మోరంపూడిలోని విద్యుత్తు ఉద్యోగుల సంక్షేమ భవనంలో మహిళల ఉషా పోటీలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉషా క్రీడతో శరీరం పటుత్వంతోపాటు ఆత్మరక్షణ పొందవచ్చన్నారు. ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 24నుంచి 30 వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. మాజీ కార్పొరేటర్ ఉప్పాడ వాసు అధ్యర్యంలో జరిగిన పోటీలకు జిల్లా మార్షల్ ఆర్ట్స్ సంఘ కార్యదర్శి సుందర రావు, అధ్యక్షుడు ఎం.ఆదిశేషు, వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని తానా సాహితీ వేదిక అధ్యక్షుడు డా.తోటకూర ప్రసాద్ మంగళవారం సందర్శించారు. వర్సిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తెలుగు కీర్తి నలుదిశలా వ్యాపించడానికి ఎన్టీఆర్ చేసిన కృషిని కొనియాడారు. రానున్న రోజుల్లో కొత్త కోర్సులు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఎంఏ తెలుగు కోర్సు ప్రారంభమైనందుకు అభినందనలు తెలియజేశారు. దాతల సాయంతో వర్సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ప్రసాద్‌ను సన్మానిస్తున్న డీసీ మునిరత్నం నాయుడు

మార్గదర్శకాలు పాటించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత కాల ప్రమాణంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని రాజీ సున్నిత అన్నారు. కొవ్వూరు మండలం వేములూరులో 54వ రేషన్ దుకాణాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న సరకు నిల్వ, ఈ-పోస్ యంత్ర వినియోగం, దుకాణ పరిసరాలు, సరకుల పంపిణీ ప్రక్రియను ఆరా తీశారు. సేవలపై లబ్ధిదారులతో మాట్లాడారు. సరకుల పంపిణీ తీరును పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ 60 ఏళ్లు దాటిన వృద్ధుల ఇళ్లకు సరకులు అందించాలని డీలరుకు సూచించారు. నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి నెలా దుకాణాల తనిఖీ ప్రక్రియ చేపడతామన్నారు. కొవ్వూరు సీఎస్ డీటీ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

సాధన చేసి.. ప్రత్యేకత చాటి..!

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్: ఫుట్‌బాల్ క్రీడలో రాణించాలంటే చక్కని దేహదారుఢ్యం, చురుగ్గా ప్రత్యర్థుల నుంచి బంతిని తీసుకోవటం అన్నింటికి మించి మైదానంలో వేగంగా పరుగెత్తడం వంటి లక్షణాలు ఉండాలి. ఇలాంటి సవాళ్లతో కూడిన ఆటపై గ్రామీణ క్రీడాకారులు ప్రత్యేకత చాటుతున్నారు. దక్షిణ భారత ఫుట్‌బాల్ పోటీల్లో రాణిస్తూ గుర్తింపు పొందుతున్నారు.

యువ

ఎనిమిదేళ్లుగా తర్ఫీదు

నా పేరు ఎం.శ్రీనివాస్. ఎస్‌కేవీటీలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నా. ఎనిమిదేళ్లుగా సాధన చేస్తున్నా. 2023లో నన్నయ వర్సిటీ దక్షిణ భారత పోటీల్లో, 2024లో కేరళలో జరిగిన సౌత్ జోన్ పోటీల్లో ప్రతిభ చూపాను. రక్షణ రంగంలో ఉద్యోగం సాధించి దేశానికి సేవ చేయడమే నా లక్ష్యం.

క్రీడలంటే ఆసక్తి

నా పేరు ఎల్విస్. జాంబియా దేశం నుంచి రాజమహేంద్రవరం వచ్చా. బీఎస్సీ చదువుతున్నా. ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ క్రీడలంటే చాలా ఇష్టం. ఇక్కడ విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడటం చాలా ఆనందంగా ఉంది.

సీనియర్లను చూసి స్ఫూర్తి పొందా..

నా పేరు కందస తీష్. ఎస్‌కేవీటీలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నా. చదువుతూనే ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో సాధన చేస్తుంటాను. రెండేళ్ల కిందట నన్నయ వర్సిటీ సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొన్నా. సీనియర్ల ఆట చూసి చాలా నేర్చుకున్నా. పీడీలు మరింత తర్ఫీదునిచ్చారు. సైన్యంలో చేరి దేశానికి సేవలందించడమే లక్ష్యం.

ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఎనిమిదో తరగతి నుంచే ..



రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం చదువుతున్నా. పేరు కె.సత్య అజయ్ కుమార్. 8వ తరగతి నుంచే ఫుట్‌బాల్ ఆడుతున్నా. అండర్-17, 19 స్కూలు గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలకు రెండుసార్లు వెళ్లా. 2023లో సౌత్‌జోన్ ఆడాను. ఎన్‌సీసీలో ఏ, బీ సర్టిఫికెట్లు పొందాను. రక్షణ రంగంలో కొలువు సాధించడమే లక్ష్యం.

యువ పారిశ్రామిక వేత్తలతో మాట్లాడతున్న జేసీ మేఘాస్వరూప్

సరికొత్త ఆలోచనలకు హబ్ స్వాగతం

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లో స్పార్క్ (స్పెషలైజ్డ్ ప్రోగ్రామ్ ఫర్ అడ్వాన్స్‌డ్ అండ్ రియల్‌టైమ్ నాలెడ్జ్) కార్యక్రమాన్ని జేసీ మేఘాస్వరూప్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వన్ ఫ్యామిలి- వన్ ఎంట్రప్రెన్యూర్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువ పారిశ్రామికవేత్తల ఆలోచనలకు హబ్ స్వాగతిస్తుందన్నారు. స్పార్క్ ద్వారా మొదటి దశలో ఆలోచనలు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూడురోజులు జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాంతీయ అభివృద్ధితో పాటు జాతీయ పురోగతికి దోహద పడుతుందన్నారు. నోడల్ అధికారి టి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ సదస్సుల ముఖ్య ఉద్దేశం, హబ్ లక్ష్యాలను వివరించారు. మొదటి రోజు కార్యక్రమంలో కస్టమర్ సెగ్మెంట్, వాస్తవిక పరిష్కారాలపై బ్రెయిన్ స్టార్మింగ్ అంశాలపై చర్చించారు. సుమారు 120 మంది తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ హక్కులపై విఠల్‌కుమార్, ఐడియా జనరేషన్‌పై ఎడ్జ్‌వన్ సంస్థకు చెందిన శ్రీరామ్ మాట్లాడారు. తూర్పు, కోనసీమ జిల్లాల పారిశ్రామికవేత్తలు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి : రాహుల్‌మీనా

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చాల్సి ఉందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. మంగళవారం లాలాచెరువు పంచాయతీ పరిధిలో ఆయన పర్యటించారు. ఖాళీ స్థలాల మధ్య తుప్పలు పెరిగిపోవడంతో గమనించిన ఆయన తక్షణం సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. హౌసింగ్ బోర్డు కాలనీలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం స్పిన్నింగ్ మిల్ కాలనీలో చిల్డ్రన్స్ పార్కు సందర్శించారు. ఆట పరికరాలు పరిశీలించి, మరమ్మతులు చేయించాలన్నారు. ఎంహెచ్‌వో వినూత్న, డీఈ సత్యనారాయణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త నిల్వలను పరిశీలిస్తున్న కమిషనర్

త్వరలో ఫులే అంబేడ్కర్ భవనం పూర్తి

టి.నగర్, న్యూస్‌టుడే: గోదావరి గట్టుపై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పులే అంబేడ్కర్ భవనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం భవన నిర్మాణాలు పరిశీలించారు. అనంతరం మున్సిపల్ , ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రూ 2.5 కోట్లతో పనులు చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎంపీ పురందేశ్వరి సహకారంతో గత ఏడాది రూ 80 లక్షలు, ఈ ఏడాది రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేశారు.

పనుల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ఐటీఐ అభ్యర్థులకు అప్రెంటిస్ అవకాశాలు

ధవళేశ్వరం, మోరంపూడి: ధవళేశ్వరం ఐటిఐ ప్రభుత్వ కళాశాలలో ఐటిఐ ఉత్తీర్ణులైన వారికి వివిధ ప్రైవేట్ సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీహెచ్.సునీల్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఈనెల 24వ తేదీలోగా తమ ధ్రువపత్రాల కాపీలు, ఆధార్ సీడింగ్‌తో బ్యాంక్ ఖాతా వివరాలు, రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రముఖ సంస్థల్లో ఫిట్టర్, మోటార్ మెకానిక్‌ల భర్తీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కార్మికులకు ఇళ్లు కేటాయించండి

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ 20 ఏళ్ల కిందట మున్సిపల్ కాలనీ ఏర్పాటు చేశారని, ఆ తర్వాత మళ్లీ ఆ ప్రస్తావన లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రయత్నించాలని పేర్కొన్నారు. రెడ్డి రమణ, వెంకటేశ్వరరావు, శారద , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

21న రాజమహేంద్రవరంలో భాజపా బహిరంగ సభ

దేవీచౌక్, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11 నుంచి 25 వరకు అటల్-మోదీ సుపరిపాలన దినోత్సవ యాత్ర నిర్వహించనున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని జిల్లా భాజపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలు, సుపరిపాలన నేటి తరానికి గుర్తు చేసే విధంగా యాత్ర ఉంటుందన్నారు. 21వ తేదీ సాయంత్రం భారీ బహిరంగ సభ, వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ ఉంటాయన్నారు. సభా వేదిక, సమయం త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్సీ సోమువీర్రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భాజపా జిల్లా కోర్ కమిటీ, మండల అధ్యక్షులు, నూతనంగా నియమితులైన జిల్లా మోర్చా కమిటీలతో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర సమావేశమయ్యారు. మోర్చాల అధ్యక్షుల పరిచయ కార్యక్రమం అనంతరం ఈ నెల 21న రాజమహేంద్రవరంలో జరగనున్న సుపరిపాలన యాత్రపై చర్చించి దిశా నిర్దేశం చేశారు.

మాట్లాడుతున్న అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

స్తంభం.. భద్రత శూన్యం

రాజమహేంద్రవరం నగరంలోని కంబాలచెరువు జంక్షన్ నుంచి కోరుకొండ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో రామకృష్ణ మఠం సమీపంలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. నిత్యం వేలాది మంది ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి సమస్య స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కోటగుమ్మం

ప్రమాదకరంగా మార్గం

నగరంలో నిత్యం రద్దీగా ఉండే మార్గాల్లో ఒకటైన పేపరు మిల్లు నుంచి మల్లయ్యపేట, కాతేరుకు వెళ్లే మార్గంపై గుంత ప్రమాదకరంగా మారింది. నగరం మీదుగా విజయవాడ వైపు వెళ్లే బస్సులు, భారీ వాహనాలు నిత్యం ఇటు వైపు నుంచే ప్రయాణిస్తుంటాయి. రహదారికి మరమ్మతులు చేపట్టాలని చోదకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మంచినీటి వృథా పట్టదా..?

దానవాయిపేట పాత ఎన్.కె.వి పాఠశాల వీధిలో తాగునీటి కుళాయి దెబ్బ తిని నీరు వృథా అవుతోంది. నిత్యం ఉదయం, సాయంత్రం ఈ పరిస్థితి ఉంటోంది. ఈ ప్రాంతంలోని నివాసాలకు పూర్తి స్థాయిలో మంచినీరు అందడం లేదు. అధికారులు త్వరితగతిన స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

కాలువ పలక.. సరిగా లేక..!

నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ఒకటైన వి.ఎల్ పురం వీధుల్లో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చేపల బజారు మార్గంలో కాలువపై పలకలు సరిగా లేవు. ఈ మార్గంలో చేపల బజారు, రైతు బజారు ఉండటంతో నిత్యం కొనుగోలుదారులతో రద్దీగా ఉంటోంది. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

11న హుండీ ఆదాయం లెక్కింపు

రాజమహేంద్రవరం సాంస్కృతికం : కోటిలింగేశ్వరస్వామి దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపు ఈనెల 11న జరుగుతుందని కార్యనిర్వహణాధికారి ఆర్.లక్ష్మీబాయి తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

రైతు బజారు ఏర్పాటుకు సన్నాహాలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఆర్అండ్‌బీ కాలనీలో కొత్తగా రైతు బజారు ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాస్తవానికి గతంలో ఇక్కడ స్థానికులకు ఉపయుక్తంగా ఉండేలా రైతు బజారు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నా.. అమలు కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రణాళిక ముందుకెళ్లింది. ఆర్అండ్‌బీ కాలనీ, వాంబే కాలనీ, వడ్డీలపేట, రాజీవ్‌గాంధీ నగర్, ఇందిరా నగర్, గాదిరెడ్డి నగర్, మల్లయ్యపేట, లూథర్‌గిరి ప్రాంత ప్రజలకు రైతు బజారు ప్రయోజనంగా ఉంటుంది. గ్రామీణం పరిధిలో మల్లయ్యపేట, కాతేరు, ఆనంద్‌నగర్, మున్సిపల్ కాలనీ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది. దీని కోసం రూ 55 లక్షలు నిధులు కేటాయించారు. స్థల సేకరణ పూర్తి కావడంతో త్వరలో పనులు ప్రారంభించనున్నారు.

కేటాయించిన స్థలం ఇదే

మద్యం తాగేందుకు డబ్బు ఇవ్వలేదని ఆత్మహత్య

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మద్యం తాగేందుకు భార్య డబ్బులివ్వలేదని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నగరంలోని ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. జాంపేటలోని మదన్‌సింగ్‌పేటకు చెందిన మహ్మద్ అహీల్ (40) మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం ఉదయం మద్యం తాగేందుకు భార్య ఖైసర్ వద్ద డబ్బులు తీసుకున్నాడు. మళ్లీ మధ్యాహ్నం రెండు గంటలకు డబ్బులు అడగగా తన వద్ద లేవని చెప్పి ఆమె బంధువుల ఇంటికి వెళ్లారు. ఆమె తిరిగి వచ్చే లోపు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి అదృశ్యంపై కేసు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని బాలాజీపేటకు చెందిన వృద్ధురాలు పున్నమి ముత్యాలమ్మ (70) ఈ నెల 3 నుంచి కనిపించడం లేదని ఆమె మనవడు మంగళవారం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆందోళన

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రోడ్డు రవాణా వాహనాలకు సంబంధించి సామర్థ్య(ఫిట్‌నెస్) పరీక్షలు, ధ్రువపత్రం రుసుము పెంచుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు వెంటనే నిలువరించాలని రోడ్డు రవాణా వాహన రంగ ప్రతినిధులు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. వాహన రంగ ప్రతినిధులంతా ఏర్పాటైన ఐకాసా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వెలువరించిన నోటిఫికేషన్‌లో అంశాలను వ్యతిరేకిస్తూ నినదించారు. ఏపీ ట్యాక్సీ యజమానులు, డ్రైవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముచ్చకర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో డీటీవో సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వాహన సామర్థ్యం విషయంలో ప్రభుత్వేతర వ్యక్తులు, గుత్తేదారులకు అధికార విధులు చెలాయించడంపై అభ్యంతరం తెలిపారు. లారీ యజమానుల సంఘం ప్రతినిధి వీడీ శ్రీనివాస్, మినీ గూడ్స్ వ్యాన్ల సంఘం ప్రతినిధులు కోసూరి శ్రీనివాస్, బాక్కు ప్రసాద్, ట్యాక్సీ యజమానులు, డ్రైవర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు సప్పా అప్పారావు, పిల్లి రమణ, ఉప్పాడ రాఘవరెడ్డి, దాసరి అప్పలరెడ్డి, కడగల సూర్య అప్పారావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రవాణా వాహన రంగ ప్రతినిధులు

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు నగర వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గౌతమఘాట్ వద్ద వైభవంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముందుగా సరస్వతీఘాట్ నుంచి గౌతమఘాట్ వరకు వాయిద్య బృందాలతో కీర్తనలు ఆలపిస్తూ సంఘం కార్యాలయానికి చేరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాయిద్య కళాకారులు తమ ప్రతిభను కచేరీలతో ప్రదర్శించారు. ఉత్సవ కమిటీ సభ్యుడు పైడిరాజు మాట్లాడుతూ 19ఏళ్లుగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పది రోజుల్లో సంఘం నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

ఊరేగింపుగా వస్తున్న వాయిద్య కళాకారులు

ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

గోకవరం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ బారిన పడకుండా గ్రామీణ ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలని ఆర్ఆర్‌టీ నిపుణుల బృందం ప్రత్యేక వైద్యుడు దుర్గాప్రసాద్ సూచించారు. గోకవరం గ్రామంలోని రామన్నదొర వీధిలో మంగళవారం స్థానిక వైద్య సిబ్బందితో కలిసి వీరు పర్యటించారు. ఎవరైన జ్వరాల బారిన పడ్డారా అనే వివరాలను సేకరించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి నిఖిత, జిల్లా సర్వే లైన్స్ అధికారి డాక్టర్ రాజీవ్, హెల్త్ సూపర్‌వైజర్లు కె.సురేష్‌బాబు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనపై చర్యలేవీ?

కడియం, న్యూస్‌టుడే: పట్టణాల నుంచి పల్లెల్లోకి గంజాయి మహమ్మారి ప్రవేశిస్తున్నా పోలీసులు అడ్డుకట్ట వేయట్లేదని ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. కడియం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో రమేశ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సత్యప్రసాద్ అధ్యక్షత వహించారు. గంజాయి విక్రయాలు, వినియోగంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా, విత్తనాలు, రైతులకు అందుబాటులో ఉండట్లేదని, కడియం కూడలిలో వంతెన అవసరాన్ని గుర్తించడంతో పాటు విద్యుత్తు ఉపకేంద్రం తలపెట్టిన స్థలంపై మరోసారి అధికారులు పునరాలోచన చేయాలని ఎంపీటీసీ సభ్యుడు గిరజాల వీర్రాజు సూచించారు. సర్పంచికి ప్రోటోకాల్ పాటించాలని జేగురుపాడు సర్పంచి యాదల సతీశ్‌చంద్రస్టాలిన్ వివరించారు. పాములమెట్ట నిర్వాసితులకు తాగునీరు అందించేందుకు విద్యుత్తు అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇళ్ల స్థలాల అర్జీదారులకు జరుగుతున్న సర్వే అర్థరహితంగా మారిందని దామిరెడ్డిపల్లి సర్పంచి ముద్రగడ సత్యస్వరూప, జెమీ ఆరోపించారు. తహసీల్దారు సునీల్‌కుమార్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక ఆరు దశల్లో జరుగుతుందన్నారు. గ్రామాల్లో రహదారులు బాగో లేదని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచులు అన్నందేవుల చంటి, పద్మావతి, మోసిగంటి సత్యవతి, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యప్రసాద్

పాఠశాలకు సామగ్రి అందజేత

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : గౌతమఘాట్ రాజమహేంద్రవరం వర్తకుల స్వచ్ఛంధ సేవాసంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా జాంపేట బొమ్మన రామచంద్రరావు మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలకు అవసరమైన వస్తువులు అందించామని ట్రస్ట్ గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలిపారు. మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో రూ. 40వేల విలువచేసే వాటర్ ట్యాంక్, ఐరన్ రాక్స్, బీరువా, మెగా ఫోన్, కాలింగ్ బెల్ ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.శ్రీనివాస్‌కు ట్రస్ట్ ప్రతినిధులు అందించినట్లు చెప్పారు.

శ్యామలాసెంటర్ : విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకెళ్లాలని కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్సెస్ కమిషనర్, ఐఆర్ఎస్ అధికారి ఆనంద్‌కుమార్ అన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని పది ప్రభుత్వ పాఠశాలలకు ఆర్వో ప్లాంట్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌బి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను కమిషనర్ ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. డీఎస్ఈవో వాసుదేవరావు, డీఐ బి.దిలీప్‌కుమార్, ఎన్ఎస్‌బి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాద్రి, ఉపాధ్యాయులు ప్రసాద్, కల్పవల్లి, విశాలాక్షి, రమణారెడ్డి, రాజా మాధవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భారతీయ భాషా కార్యశాల

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం, భారతీయ భాషా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాల విజయవంతంగా పూర్తయ్యింది. మంగళవారం జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ కె.వి.స్వామి హాజరై మాట్లాడారు. విజయవంతంగా నిర్వహించడంలో వీసీ ఎస్.ప్రసన్నశ్రీ కృషి అభినందనీయమన్నారు. తానా సాహితీ వేదిక అధ్యక్షుడు డా.తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ విజ్ఞానాన్ని జర్మనీ తమ భాషలోకి అన్వయించుకుని, ప్రగతిపథంలో నడుస్తుందన్నారు. భారతీయ భాషాసమితి అకడమిక్స్ కోఆర్డినేటర్ డా.కె.గిరిధరరావు మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం-2020 ప్రకారం పాఠ్యపుస్తక నిర్మాణంలో ఏకరూప శాస్త్ర సాంకేతిక పదాలతో విద్యార్థులు సులువుగా నేర్చుకోవచ్చన్నారు. ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి మాట్లాడుతూ దీనిపై మరింత అధ్యయనం చేసేలా వర్సిటీకి ప్రత్యేక ప్రాజెక్టులు మంజూరు చేయాలని కోరారు. సమితి సీనియర్ నిపుణుడు ఆర్.ఎస్.సర్రాజు మాట్లాడుతూ నేడు వాడుకలో ఉన్న చాలా పదాలు సంస్కృతంలోనివే అన్నారు. సదస్సు కోఆర్డినేటర్ తలారి వాసు మాట్లాడారు.

CHANGE OF NAME

I. **THATAVARTHI PHANI VENKATA KRISHNA PRASAD,** S/o Veera Raghavulu, Age: 42 yrs, R/o Door No.12-24-5/8, Gokavaram Bus Stand, Rajahmundry Urban, East Godavari District, A.P. Pin: 533101. Now Changed My Name PVK PRASAD TATAVARTHI (Old Name) to **THATAVARTHI PHANI VENKATA KRISHNA PRASAD** (New Name). Henceforth I will be called as **THATAVARTHI PHANI VENKATA KRISHNA PRASAD** (New Name) for all Purpose.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

ఐటీఐ అభ్యర్థులకు అప్రెంటిస్ అవకాశాలు

ధవళేశ్వరం, మోరంపూడి: ధవళేశ్వరం ఐటీఐ ప్రభుత్వ కళాశాలలో ఐటీఐ ఉత్తీర్ణులైన వారికి వివిధ ప్రైవేట్ సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీహెచ్.సునీల్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఈనెల 24వ తేదీలోగా తమ ధ్రువపత్రాల కాపీలు, ఆధార్ సీడింగ్‌తో బ్యాంక్ ఖాతా వివరాలు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో కళాశాలకు వచ్చి నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రముఖ సంస్థల్లో ఫిట్టర్, మోటార్ మెకానిక్ల భర్తీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వచ్చే నెల 19 నుంచి సూర్యారాధన ఉత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం : మాఘ మాస దశమ వార్షికంగా జనవరి 19 నుంచి ఫిబ్రవరి 1 వరకు సూర్యారాధన పూర్వక మహాలక్ష్మి సహిత ఉచిత సౌభాగ్య కోటి కుంకుమార్చన కోలమూరు పద్మాక్షి నగర్‌లో జరుగుతుందని వడలి కుమార్‌శర్మ తెలిపారు. మంగళవారం ఉదయం స్థలశుద్ధి, యాగశాలకు రాట ముహూర్తం చేశారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఉచిత కుంకుమార్చన, సాయంత్రం 4 నుంచి 6.30గంటల వరకు మహాలక్ష్మీ ఆరాధన, విశేష హారతులు ఉంటాయని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

కొళాయి మార్చాలి

సమస్య: హుకుంపేట మూడు గుళ్ల వద్ద వీధి కొళాయి మూడు రోజుల నుంచి రావడం లేదు. ఆ వీధి చివరిలో పైపు నుంచి నీరు వృథాగా పోతుంది. – నారాయణ, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేయించి నీరు వచ్చేలా చర్యలు చేపడతాం. – కాశీ, గ్రామకార్యదర్శి, హుకుంపేట

– న్యూస్‌టుడే, హుకుంపేట

నల్లబజారులో రాయితీ సిలిండర్ వ్యాపారం

రాజమహేంద్రవరం గ్రామీణంలోని ఓ దుకాణంలో..

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: గృహావసరాలకు వినియోగించాల్సిన గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, టీదుకాణాలు, రెస్టారెంట్లలో వినియోగిస్తున్నారు. వాణిజ్య సిలిండర్ వినియోగించాల్సి ఉండగా ధర ఎక్కువగా ఉండడంతో గృహాల్లో వినియోగించే వాటిపైనే వ్యాపారులు మొగ్గుచూపుతున్నారు. అధికారులు అడపాదడపా దాడులకే పరిమితం అవుతున్నారు. పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడకపోవడంతో రాయితీ గ్యాస్ బండలు నల్లబజారుకు తరలిపోతున్నాయి.

అదనంగా రూ.300 వసూలు..

జిల్లావ్యాప్తంగా సుమారు 6.5లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. నెలకు 2.5 లక్షలకు పైగా సిలిండర్లు వినియోగిస్తున్నారు. కనెక్షన్లు ఉన్న అనేక కుటుంబాలు మూడునెలలకు ఒకసారి మాత్రమే గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. ఇటువంటి వారి వివరాలను సేకరించి, వారి పేరున బుక్ చేసుకొని నల్లబజారులో విక్రయిస్తున్నారు. ఒక సిలిండర్‌పై రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొందరు వ్యాపారులు డెలివరీ సిబ్బందిని మచ్చిక చేసుకుంటున్నారు. వారికి కొంత నగదు ఇచ్చి తమ అవసరాలకు వాడుకుంటున్నారు.

ధర ఎక్కువగా ఉండటంతో..

వ్యాపార అవసరాల నిమిత్తం గ్యాస్ కంపెనీలు ప్రత్యేకంగా వాణిజ్య బండలను సరఫరా చేస్తున్నాయి. 14.2 కిలోలు ఉండే సిలిండర్ రూ.894.50 కాగా 19 కిలోల కమర్షియల్ బండ రూ1763.50గా ఉంది. రెండింటి మధ్య తేడా రూ.800. దీంతో చాలామంది వ్యాపారులు ఎక్కువగా వీటి జోలికి వెళ్లట్లేదు. ఓ చిరు దుకాణంలో నెలకు ఆరు వినియోగిస్తే రూ.4,800 తేడా వస్తుంది. ఆ లెక్కన అన్ని దుకాణాల్లో పరిశీలిస్తే రూ.లక్షల్లో తేడా వస్తుంది.

ఏవీ తనిఖీలు..

రాజమహేంద్రవరం నగరం, గ్రామీణంలో 250కు పైగా హోటళ్లు, 400కు పైగా చిరుతిళ్లు విక్రయించే షాపులు ఉన్నాయి. ఇందులో చాలావాటిలో ఇళ్లల్లో ఉపయోగించే సిలిండర్లనే బహిరంగంగా వినియోగిస్తున్నారు. అధికారులు సైతం తనిఖీలు నిర్వహించట్లేదనే విమర్శలు ఉన్నాయి. దీనిపై ఎంఎస్‌వో వి.శాంతిప్రియను సంప్రదించగా నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం నేరమన్నారు. హోటళ్ల నిర్వాహకులు, దుకాణాదారులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఎక్కడైనా వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

సభాపతి అయ్యన్నపాత్రుడు రాక నేడు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అనపర్తిలో బుధవారం పర్యటించనున్నారు. పెదపర్తిలోని పార్వతీసమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న రుద్రయాగం, చండీయాగం, నవగ్రహ యాగాల్లో పాల్గొని పూజలు చేయనున్నారు.

ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

గోకవరం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ బారిన పడకుండా గ్రామీణ ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలని ఆర్‌ఆర్‌టీ నిపుణుల బృందం ప్రత్యేక వైద్యుడు దుర్గాప్రసాద్ సూచించారు. గోకవరం గ్రామంలోని రామన్నదొర వీధిలో మంగళవారం స్థానిక వైద్య సిబ్బందితో కలిసి వీరు పర్యటించారు. ఎవరైన జ్వరాల బారిన పడ్డారా అనే వివరాలను సేకరించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి నిఖిత, జిల్లా సర్వే లైన్స్ అధికారి డాక్టర్ రాజీవ్, హెల్త్ సూపర్‌వైజర్లు కె.సురేష్‌బాబు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాజ ఆరాధనోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి తితిదే కల్యాణమండపంలో శ్రీశారద సంగీత కళాసమితి ఆధ్వర్యంలో 27వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాసమితి అధ్యక్షుడు తమలంపూడి చినఆదిరెడ్డి తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను అనపర్తిలో మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జనవరి2 నుంచి 9వరకు ఎనిమిది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 2న గాత్ర, సంగీత కచేరి, 3న భక్తమార్కండేయ హరికథ, 4, 5 తేదీల్లో ఆదిశంకరులు- శ్రీశృంగేరీ శారదపీఠ వైభవంపై ప్రవచనాలు, 6, 7, 8, తేదీల్లోనూ ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి కొవ్వూరి రఘునాథరెడ్డి, కోశాధికారి నల్లమిల్లి వెంకటమునీశ్వరరెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, మారెళ్ల శ్రీకృష్ణఫణీంద్ర, కర్రి వెంకట రామారెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భారతీయ భాషా కార్యశాల

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం, భారతీయ భాషాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండురోజుల కార్యశాల విజయవంతంగా పూర్తయ్యింది. మంగళవారం జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ కె.వి.స్వామి హాజరై మాట్లాడారు. విజయవంతంగా నిర్వహించడంలో వీసీ ఎస్.ప్రసన్నశ్రీ కృషి అభినందనీయమన్నారు. తానా సాహితీ వేదిక అధ్యక్షుడు డా.తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ విజ్ఞానాన్ని జర్మనీ దేశం తమ భాషలోకి అన్వయించుకుని, ప్రగతిపథంలో నడుస్తుందన్నారు. భారతీయ భాషాసమితి అకడమిక్స్ కోఆర్డినేటర్ డా.కె.గిరిధరరావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం పాఠ్యపుస్తక నిర్మాణంలో ఏకరూప శాస్త్ర సాంకేతిక పదాలతో విద్యార్థులు సులువుగా నేర్చుకోవచ్చన్నారు. ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి మాట్లాడుతూ దీనిపై మరింత అధ్యయనం చేసేలా వర్సిటీకి ప్రత్యేక ప్రాజెక్టులు మంజూరు చేయాలని కోరారు. సమితి సీనియర్ నిపుణుడు ఆర్.ఎస్.సర్రాజు మాట్లాడుతూ నేడు వాడుకలో ఉన్న చాలా పదాలు సంస్కృతంలోనివే అన్నారు. సదస్సు కోఆర్డినేటర్ తలారి వాసు మాట్లాడారు. తెలుగు, హిందీ, సంస్కృత భాషల ప్రముఖులు, అతిథులను సన్మానించారు. ఓలేటి సత్యనారాయణ, వడ్డి విజయసారథి, పేరిశెట్టి శ్రీనివాసరావు, నిర్వాహణ కమిటీ సభ్యులు కె.వి.ఎన్.డి.వరప్రసాద్, పి.రాజశేఖర్, ఎన్.వి.ఎస్.నారాయణ, ఎం.రమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యశాలలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు ఇస్తున్న నిర్వాహకులు

సరికొత్త ఆలోచనలకు రతన్ హబ్ స్వాగతం

యువ పారిశ్రామిక వేత్తలతో జేసీ మేఘాస్వరూప్

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లో స్పార్క్ (స్పెషలైజ్డ్ ప్రోగ్రామ్ ఫర్ అడ్వాన్స్‌డ్ అండ్ రియల్‌టైమ్ నాలెడ్జ్) కార్యక్రమాన్ని జేసీ మేఘాస్వరూప్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువ పారిశ్రామికవేత్తల ఆలోచనలకు హబ్ స్వాగతిస్తుందన్నారు. స్పార్క్ ద్వారా మొదటి దశలో ఆలోచనలు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాంతీయ అభివృద్ధితో పాటు జాతీయ పురోగతికి దోహద పడుతుందన్నారు. నోడల్ అధికారి టి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ సదస్సుల ముఖ్య ఉద్దేశం, హబ్ లక్ష్యాలను వివరించారు. మొదటి రోజు కార్యక్రమంలో కస్టమర్ సెగ్మెంట్, వాస్తవిక పరిష్కారాలపై బ్రెయిన్ స్టార్మింగ్ అంశాలపై చర్చించారు. సుమారు 120 మంది తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ హక్కులపై విఠల్‌కుమార్, ఐడియా జనరేషన్‌పై ఎడ్జ్‌వన్ సంస్థకు చెందిన శ్రీరామ్ మాట్లాడారు. తూర్పు, కోనసీమ జిల్లాల పారిశ్రామికవేత్తలు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

శాఖల సమన్వయంతో మెరుగ్గా సేవలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది సమావేశమయ్యారు. మెడికల్ అధికారి దుర్గాదేవి మాట్లాడుతూ ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిపి నిర్వహించే పల్స్ పోలియో, గర్భిణులకు అందించే వివిధ టీకాల విషయంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని కోరారు.

బిక్కవోలు పీహెచ్‌సీ పరిశీలన

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీల్లో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాకార్యకర్తలు నిర్వహించే దస్త్రాలు పరిశీలించారు. మండలంలో జరుగుతున్న ఆరోగ్య కార్యకలాపాలు తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలు, ఇతరులకు ఆరోగ్యసూత్రాలు తెలపాలని సూచించారు. డా.శ్రీవల్లి, సత్యవతి, సంధ్యారాణి, రామకృష్ణ, అర్జున్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉషా పోటీలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే : బాలికల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ దోహదపడతాయని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మోరంపూడిలోని విద్యుత్తు ఉద్యోగుల ఫంక్షన్‌హాలులో మహిళల ఉషా పోటీలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉషా క్రీడతో శరీరం పటుత్వంతో పాటు ఆత్మరక్షణ పొందవచ్చన్నారు. ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 24నుంచి 30 వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు జిల్లా మార్షల్ ఆర్ట్స్ సంఘ కార్యదర్శి సుందరరావు, అధ్యక్షులు ఎం.ఆదిశేషు, వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : గౌతమఘాట్ రాజమహేంద్రవరం వర్తకుల స్వచ్ఛంద సేవాసంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా జాంపేట బొమ్మన రామచంద్రరావు మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలకు అవసరమైన వస్తువులు అందించామని ట్రస్ట్ గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలిపారు. మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో రూ.40వేల విలువచేసే వాటర్ ట్యాంక్, ఐరన్ రాక్స్, బీరువా, మెగా ఫోన్, కాలింగ్ బెల్ ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.శ్రీనివాస్‌కు ట్రస్ట్ ప్రతినిధులు అందించినట్లు చెప్పారు.

తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి

ప్రసాద్‌ను సన్మానిస్తున్న వీసీ మునిరత్నం నాయుడు

బొమ్మూరు: బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని తానా సాహితీ వేదిక అధ్యక్షుడు డా.తోటకూర ప్రసాద్ మంగళవారం సందర్శించారు. వర్సిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తెలుగు కీర్తి నలుదిశలా వ్యాపించడానికి ఎన్టీఆర్ చేసిన కృషిని కొనియాడారు. రానున్న రోజుల్లో కొత్త కోర్సులు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఎంఏ తెలుగు కోర్సు ప్రారంభమైనందుకు అభినందనలు తెలియజేశారు. దాతల సాయంతో వర్సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కాలసర్పదోష నివారణా పూజలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం కాలసర్పదోష నివారణా పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 207 మంది పూజలు చేయించుకున్నారు. భక్తులకు దేవస్థానం ఉచిత భోజన సౌకర్యం కల్పించింది.

మరమ్మతుల మాటేది?

నగరంలో నిత్యం రద్దీగా ఉండే మార్గాల్లో ఒకటైన పేపరు మిల్లు నుంచి మల్లయ్యపేట, కాతేరుకు వెళ్లే మార్గంపై గుంత ప్రమాదకరంగా మారింది. నగరం మీదుగా విజయవాడ వైపు వెళ్లే బస్సులు, భారీ వాహనాలు నిత్యం ఇటు వైపు నుంచే ప్రయాణిస్తుంటాయి. రహదారికి మరమ్మతులు చేపట్టాలని చోదకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

గుంతలతో చింతలు....

పిడింగొయ్యి పంచాయతీ కవలగొయ్యి గ్రామంలో ప్రధాన రహదారి భారీగుంతలు పడి రోడ్డు అధ్వానంగా మారింది. రాత్రి సమయంలో గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, వాటిని పూడ్చాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మోరంపూడి

స్తంభం..భద్రత శూన్యం

రాజమహేంద్రవరం నగరంలోని కంబాలచెరువు జంక్షన్ నుంచి కోరుకొండ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో రామకృష్ణ మఠం సమీపంలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. నిత్యం వేలాది మంది ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి సమస్య స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కోటగుమ్మం

మురుగునీటితో ఇక్కట్లు

పిడింగొయ్యి పంచాయతీ బుచ్చయ్యనగర్ ప్రధాన రహదారి పక్కనే మురుగునీరు రోడ్డుపైకి చేరుతుంది. సరైన మురుగు కాలువ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైకి వస్తుందన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు. వాహనాలు వెళ్లినప్పుడు పక్కవారిపై తుళ్లుతోందని అంటున్నారు. అధికారులు స్పందించి కాలువలను నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

క్రిస్మస్ వెలుగులు

వేమగిరిలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పశువుల పాకలో క్రీస్తు జననం కూర్పు ఆకట్టుకుంటోంది. నిలువెత్తు ఆకారంలో ప్రత్యేకంగా సిద్ధం చేసిన శాంతాక్లాజ్ చూడచక్కగా ఉంది. పలువురు వీటి వద్ద సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కడియం

పల్లెల అభివృద్ధికి సమైక్యంగా కృషి

వడిశలేరు(రంగంపేట): రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో చేపట్టిన సంక్షేమ-అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు మిగిలిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కూటమి నాయకులు కృషి చేయాలని జిల్లా తెదేపా ప్రధానకార్యదర్శి ఆళ్ల గోవిందు తెలిపారు. మంగళవారం రాత్రి రంగంపేట మండలం వడిశలేరులో మండల తెదేపా నాయకుల సమావేశం జరిగింది. ప్రతి పల్లెలోను సమస్యలను గుర్తించి వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకుందామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిద్దామని మండల తెదేపా అధ్యక్షుడు ఉద్దంద్రావు శ్రీనివాసరావు తెలిపారు. ఆత్మ కమిటీ ఛైర్మన్ ఎలుబండి సత్తిబాబు, తెదేపా నాయకులు మాచిన వెంకన్నదొర, ఉప్పలపాటి బుల్లిదొర, మద్దిపాటి సత్తిబాబు, కొమ్మన రాంబాబు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనపై చర్యలు ఏవి..?

పోలీసులతో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యప్రసాద్

కడియం, న్యూస్‌టుడే: పట్టణాల నుంచి పల్లెల్లోకి గంజాయి మహమ్మారి ప్రవేశిస్తున్నా పోలీసులు అడ్డుకట్ట వేయట్లేదని ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. కడియం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో రమేశ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సత్యప్రసాద్ అధ్యక్షత వహించారు. గంజాయి విక్రయాలు, వినియోగంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా, విత్తనాలు, రైతులకు అందుబాటులో ఉండట్లేదని, కడియం కూడలిలో వంతన అవసరాన్ని గుర్తించడంతో పాటు విద్యుత్తు ఉపకేంద్రం తలపెట్టిన స్థలంపై మరోసారి అధికారులు పునరాలోచన చేయాలని ఎంపీటీసీ సభ్యుడు గిరజాల వీర్రాజు సూచించారు. సర్పంచికి ప్రోటోకాల్ పాటించాలని జేగురుపాడు సర్పంచి యాదల సతీశ్‌చంద్రస్టాలిన్ వివరించారు. పాములమెట్ట నిర్వాసితులకు తాగునీరు అందించేందుకు విద్యుత్తు అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇళ్ల స్థలాల అర్జీదారులకు జరుగుతున్న సర్వే అర్థరహితంగా మారిందని దామిరెడ్డిపల్లి సర్పంచి ముద్రగడ సత్యస్వరూప, జెమీ ఆరోపించారు. తహసీల్దారు సునీల్‌కుమార్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక ఆరు దశల్లో జరుగుతుందన్నారు. గ్రామాల్లో రహదారులు బాగోలేదని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచులు అన్నందేవుల చంటి, పద్మావతి, మోసిగంటి సత్యవతి, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'అనవసర ఆరోపణలు సరికాదు'

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రంగాపురం కుడుముల చెరువు విషయంపై మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి అవాస్తవాలు మాట్లాడుతున్నారని కూటమి నాయకులు మండిపడ్డారు. ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనపర్తి కూటమి కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో నాయకులు కానాటి అప్పలస్వామి, జోషిబాబు, గౌరీశంకర్లు మాట్లాడారు. తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంతో పాటు, రైతుల కోసం చెరువులో పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. అక్కడ ఎలాంటి మట్టి దందా జరగట్లేదన్నారు. పూడిక తీసిన తర్వాత పంచాయతీకి రూ.24 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.

21న రాజమహేంద్రవరంలో భాజపా బహిరంగ సభ

దేవీచౌక్: మాజీ ప్రధాని వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా 11 నుంచి 25 వరకు అటల్-మోదీ సుపరిపాలన దినోత్సవ యాత్ర నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని జిల్లా భాజపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 21వ తేదీ సాయంత్రం భారీ బహిరంగ సభ, వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ ఉంటాయన్నారు. సభా వేదిక, సమయం త్వరలో తెలియజేస్తామన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్సీ సోమువీర్రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భాజపా జిల్లా కోర్‌కమిటీ, మండల అధ్యక్షులు, నూతనంగా నియమితులైన జిల్లా మోర్చా కమిటీలతో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర సమావేశమయ్యారు. మోర్చాల అధ్యక్షుల పరిచయ కార్యక్రమం అనంతరం ఈ నెల 21న రాజమహేంద్రవరంలో జరగనున్న సుపరిపాలన యాత్రపై చర్చించి దిశా నిర్దేశం చేశారు.

CHANGE OF NAME

I **Hota Venkata Satya Surya Veerabhadra Rao** S/o Sita Rama Sastry, D.No: 46-14-9, Danavaipeta, Opp. Cyber world, Rajahmundry, E.G.Dt, A.P., I have changed my Name from **Hota Veerabhadra Rao** (Old Name) to **Hota Venkata Satya Surya Veerabhadra Rao** (New Name). Henceforth I am being called **Hota Venkata Satya Surya Veerabhadra Rao** S/o Sita Rama Sastry, for all purposes.

గర్భిణులకు వైద్యపరీక్షలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పీఎంఎస్‌ఎంఏలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 25 మంది గర్భిణులకు పరీక్షలు చేసి, ముగ్గురికి హైరిస్కు ఉందని గుర్తించారు. ప్రతినెల క్రమం తప్పకుండా ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మిగిలిన వారికి పరీక్షలు చేసి, మందులు అందించారు. కాబోయే అమ్మకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలన్నారు. వైద్యాధికారి దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

మూడు దశల్లో 400 టన్నుల యూరియా పంపిణీ

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: రబీలో మూడు దఫాలుగా యూరియా పంపిణీ చేస్తామని అనపర్తి ఏడీఏ కృష్ణ, బిక్కవోలు ఏవో శామ్యూల్ జాన్ తెలిపారు. మంగళవారం వారు బిక్కవోలు సొసైటీకి వచ్చి స్టాకు పరిశీలించారు. అనంతరం అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. యూరియాకు ఎలాంటి కొరత లేదని తగినంత సరఫరా చేస్తామన్నారు. బిక్కవోలులో 3వేల ఎకరాల ఆయకట్టు ఉందని, దానికి 400 టన్నుల యూరియా అవసరమని, ఇప్పుడు 130 టన్నులు, పిలకల దశలో 130 టన్నులు, చిరుపొట్ట దశలో 140 టన్నులు ఇస్తామని వెల్లడించారు. వాస్తవంగా దమ్ముల్లో డీఏపీ వేయాలని, దాంతో భూమి ఎక్కువ సారవంతం అవుతుందన్నారు. బిక్కవోలు సొసైటీ వద్దకు ఒకేసారి రైతులు రావడంతో ఈపోస్ యంత్రం నెమ్మదించి ప్రక్రియ ఆలస్యం అవుతుందన్నారు. సొసైటీ అధ్యక్షుడు పాలచర్ల చిట్టిబాబు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రైల్వే పైవంతెన

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురం రైల్వే పైవంతెన, అప్రోచ్‌రోడ్డు అధ్వానంగా ఉన్నాయి. 2011-15 మధ్య నిర్మించారు. వేసిన మూడు నెలల నుంచే కొంచెంకొంచెంగా పాడవుతోంది. నాణ్యత తక్కువగా ఉన్న రాయి వేయడంతోనే ఇలా జరుగుతోందని, అప్రోచ్ మొత్తం తీసివేసి కొత్తది వేయాలని అప్పట్లో నిపుణులు సూచించారు. దీని కోసం 2018లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రూ.50 లక్షలు మంజూరు చేయించారు. ఆ తర్వాత ఎన్నికలు రావడం, సర్కారు మారడంతో నిధులు రద్దయ్యాయి. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. ఇక్కడ నిత్యం రద్దీగా ఉంటుంది. పరిశ్రమల వాహనాలు ఎక్కువగా తిరుగుతాయి. అధికారులు స్పందించి కనీస మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థిని మౌనికను అభినందిస్తున్న ప్రిన్సిపల్ పావని, తదితరులు

చాగల్లు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు చాగల్లు ఎస్వీఆర్‌కే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని జె. మౌనిక ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె.పి.పావని మంగళవారం తెలిపారు. ఈనెల 10 నుంచి రాజస్థాన్‌లో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటారన్నారు. విద్యార్థిని మౌనికను అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

ప్రజా సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

ఎల్‌వోసీ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

నల్లజర్ల: ప్రజా సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. దూబచర్లకు చెందిన ఎంపీటీసీ సభ్యుడు ఈడే శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.8 లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని మంగళవారం శ్రీను ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల శాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలు పాటించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత కాల ప్రమాణంలో నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. కొవ్వూరు మండలం వేములూరులో 54వ రేషన్ దుకాణాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న సరకు నిల్వ, ఈ-పోస్ యంత్ర వినియోగం, దుకాణ పనివేళలు, సరకుల పంపిణీ ప్రక్రియపై ఆరా తీశారు. సేవలపై లబ్ధిదారులతో మాట్లాడారు. సరకుల పంపిణీ తీరును పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ 60 ఏళ్లు దాటిన వృద్ధుల ఇళ్లకు సరకులు అందించాలని డీలరుకు సూచించారు. నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి నెలా దుకాణాల తనిఖీ ప్రక్రియ చేపడతామన్నారు. కొవ్వూరు సివిల్ డీటీ సునీత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పోస్ యంత్రం ద్వారా వేలిముద్ర వేసే ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో రాణి సుస్మిత

కలిసిరాని ఖరీఫ్

రబీపైనే రైతుల ఆశలు

ఎకరాకు 28 నుంచి 34 బస్తాలే..

న్యూస్‌టుడే, తాళ్లపూడి, కొవ్వూరు పట్టణం

ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు ముఖం చాటేయడం.. చివరిలో మొంథా, దిత్వా తుపానులు అతలాకుతలం చేశాయి. ఆ ప్రభావం దిగుబడిపై పడింది. గత సార్వాలో వచ్చిన స్థాయిలో ఈసారి దిగుబడి రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పంటకోత ప్రయోగాల్లోనూ ఇదే విషయం వెల్లడైంది. నష్టాలను పూడ్చుకునేందుకు రైతులు రబీపై ఆశలు పెట్టుకున్నారు. నారు మడులు చేయడంతోపాటు మోటారు బోర్లున్న చోట నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

తాళ్లపూడిలో సిద్ధం చేసిన నారుమడి

కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలో ఖరీఫ్‌లో ఆది నుంచి కష్టాలు ఎదురయ్యాయి. సరైన వర్షాలు లేక నాట్లు ఆలస్యంగా వేశారు. తర్వాత నుంచి తుపాన్ల ప్రభావంతో పైరు ఆశించిన విధంగా పెరగలేదు. చివరిలో మొంథా తుపాను తీవ్ర ప్రభావం చూపించింది. స్వల్పకాలిక రకాలు నేలకొరిగాయి. దీర్ఘకాలిక వరి రకాలపై పూత, పాలు పోసుకునే, గింజలు గట్టిపడే దశల్లోని ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. దుబ్బుకి రెండు మూడు గింజలు తప్ప, తాలుగా వచ్చాయి. స్వల్పకాలిక రకాలు నేలవాలిన దుబ్బులను కట్టలు కట్టలేక అలా ఉంచడంతో తెగుళ్లు ఆశించాయి. వాటిని యంత్రాలతో కోయడానికి ఎక్కువ సమయం పట్టింది. తర్వాత దిత్వా తుపాను ప్రభావంతో తేమ చూపించి మిల్లర్లు బస్తాకు కిలో లెక్కన తగ్గించి లెక్క కట్టారు. గత సార్వాలో వాతావరణం అనుకూలించడంతో దిగుబడి ఆశాజనకంగా ఉంది. సరాసరి ఎకరానికి 32 నుంచి 38 బస్తాల వచ్చాయి. ప్రస్తుతం సార్వాలో ఇప్పటి వరకు చేసిన పంటకోత ప్రయోగాల్లో ఏరియాలను బట్టి 28 నుంచి 34 బస్తాల దిగుబడి నమోదైంది. సరాసరి 31 బస్తాలు వచ్చింది. తుపాను ప్రభావం, యంత్రాల ఖర్చు తదితర కారణంగా ఆర్థికంగా కొంత ఇబ్బందులు ఎదురయ్యాయని పలువురు రైతులు చెబుతున్నారు. ప్రస్తుత రబీపైన రైతులు గంపెడాశ పెట్టుకున్నారు. ఇప్పటికే కాలువల ద్వారా సాగునీరును విడుదల చేశారు. దీంతో నారుమడులు సిద్ధం చేశారు. మోటారుబోర్లు ఉన్న చోట వారం రోజుల్లో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. డిసెంబరు నెలాఖరికి 80 శాతం నాట్లు పూర్తయ్యేలా వ్యవసాయాధికారులు చర్యలు చేపడుతున్నారు. సార్వా సీజన్లో ఎదురైన ఇబ్బందుల దృష్ట్యా ఎరువులను ఆయా సొసైటీలు, డీసీఎంఎస్‌లు, ప్రైవేటు దుకాణాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.

అయ్యప్పస్వామికి విశేష పూజలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మార్గశిర మాసం పురస్కరించుకుని మండలంలోని వేలివెన్నులో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, దీపారాధన, 18 మెట్లకు పూజలు, అభిషేకాలను మంగళవారం నిర్వహించారు. భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.

ముగిసిన హనుమ ఆలయ వార్షికోత్సవం

నల్లజర్ల, తాళ్లపూడి, న్యూస్‌టుడే: పోతవరం శివారు పోతిరెడ్డిపాలెం అడ్డరోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు మంగళవారంతో ముగిశాయి. వేడుకల సందర్భంగా 9 రోజుల పాటు స్వామివారికి వేద పండితులు సిందూరం, తమలపాకులతో అర్చనలు జరిపించారు. ● ప్రక్కిలంకలో హనుమత్ వ్రత మహోత్సవాల ముగింపు పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ నరసింహకిశోర్ అన్నారు. ఉండ్రాజవరం పోలీస్‌స్టేషన్‌ను ఆయన బృందంగా మంగళవారం సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా దస్త్రాలు పరిశీలించారు. వివిధ కేసుల పురోగతిని సమీక్షించి సూచనలిచ్చారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ జి.తిలక్, ఎస్సై డి.రవికుమార్, శిక్షణ ఎస్సై నవీన్‌కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.జయకర్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక సంస్థల్లో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి డిప్యూటీ తహసీల్దార్ అన్నపూర్ణకుమారికి వినతిపత్రం అందించారు. ఇప్పటికే పనిచేస్తున్న (ఇన్‌సర్వీస్) ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికలో ఆదివారాలు నిర్వహిస్తున్న తరగతులను నిలిపివేయాలని జయకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాస్, డి.మనోజ్‌కుమార్, సీహెచ్ మనోహర్, ఎన్.శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమామ్‌బాషా, ఆర్.సురేష్‌కుమార్, వివివర్మ, ఎ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద యూటీఎఫ్ నాయకుల నిరసన

ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం

నిడదవోలు: పట్టణంలోని మదనగోపాలస్వామి నూతన ధర్మకర్తల మండలి సభ్యులు మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షుడు తీర్థాల రామచంద్రరావు, సభ్యులతో దేవాదాయ ధర్మాదాయశాఖ తనిఖీదారు బీవీ లక్ష్మీనరసింహరావు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యనిర్వహణాధికారి నామా సూర్యప్రకాశరావు, పట్టణ తెదేపా, జనసేన, భాజపా అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, మొర్ల ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి నిధులివ్వాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరులో పుష్కరాల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా దేవాలయాల అభివృద్ధికి శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరులోని ఆలయాల అభివృద్ధికి రూ.22 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను గొల్లపూడిలోని దేవాదాయ కమిషనర్ కె.రామచంద్రమోహన్‌కు మంగళవారం ఆయన అందించి, నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. దేవాలయాల పునర్నిర్మాణం, ప్రహరీ, గదులు, కాటేజీలు, గాలి గోపురాలు, ప్రదక్షిణ మండపాలు, పైకప్పు పటిష్ఠం, విద్యుత్ పనులకోసం అంచనాలు తయారు చేశామన్నారు.

కమిషనర్‌కు ప్రతిపాదన పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

ఏరియా ఆసుపత్రి స్థాయి పెంచాలి..

జిల్లాలో ఏకైక 50 పడకల ఆసుపత్రిగా ఉన్న కొవ్వూరు సీహెచ్‌సీని ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు మంగళగిరిలోని వైద్య ఆరోగ్య శాఖ చీఫ్ ఇంజినీర్ (సీఈ) నెహ్రూను మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ద్విసభ్యకమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్దిపాటి శివరామకృష్ణ, తెదేపా పట్టణ నాయకుడు సూరపనేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని రావూరుపాడు, మలకపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలకు హైదరాబాద్‌కు చెందిన సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నీటిశుద్ధి పరికరం, కంప్యూటర్ ప్రింటర్, రెండు బీరువాలు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, విద్యావసరాల బలోపేతం, పర్యటన పెంపు, టీమ్ వర్క్, పబ్లిక్ తదితరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీటీసీ ఉపాధ్యక్షురాలు రేబపల్లి మంగామణి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ముత్యాలరావు, ఉపసర్పంచి రామకృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

తాళ్లపూడి: రెండేళ్లుగా గౌరవ వేతనమే ఇవ్వడం లేదని పలువురు ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ పోసిరాజు అధ్యక్షతన మంగళవారం జరిగింది. అరకొరగా అధికారులు హాజరయ్యారు. గౌరవ వేతనం ఇవ్వడం లేదని సభ్యులు ప్రస్తావించగా జడ్పీ సీఈవో దృష్టికి తీసుకెళతానని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. గ్రామస్థాయిలో జరిగే కార్యక్రమాలకు ప్రొటోకాల్ పాటించడం లేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ప్రజా సమస్యలు ప్రస్తావించకుండానే సమావేశం ముగిసింది. సభ్యుల అసంతృప్తి ఉండడంతో వచ్చేవారంలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

పెరవలి, న్యూస్‌టుడే: గర్భిణులు రక్తహీనత కలగకుండా తప్పక ఐరన్‌తో ఉండే తేలికైన ఆహారాన్ని తీసుకోవాలని తణుకు పట్టణానికి చెందిన వైద్యురాలు అమృత అన్నారు. పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా 28 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు చేసి అవసరమైన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు రాజనాల వరప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

గర్భిణితో మాట్లాడుతున్న వైద్యురాలు అమృత

'ప్రార్థనా మందిరాలపై దాడులు సరికాదు'

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: సనాతన ధర్మం, ఆచారాల పేరుతో క్రైస్తవ మందిరాలపై దాడులకు పాల్పడటం హేయమైన చర్యని క్రిస్టియన్ సేవా సంస్థ జాతీయ కన్వీనర్ బొంతా శ్యామ్ విక్టర్ మంగళవారం విమర్శించారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులో క్రైస్తవ మందిరంపై ఈనెల 7న కొందరు దాడి చేసి మూసివేశారన్నారు. దానిని తెరిపించి ప్రార్థనలు నిర్వహించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆత్మీయునికి అశ్రునివాళి

శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్లు | శ్రీనివాసా ట్రేడర్స్
యండపల్లి శేఖర్ | శ్రీ సూర్య రైస్‌మిల్లు
నందిని టెక్స్
లకంసాని వరప్రసాద్(చిన్నా), తాళ్లపూడి
కంకిపాటి సత్యసాయి ఫ్రెండ్ సర్కిల్
శ్రీ సాయి వెంకటేశ్వర రైస్‌మిల్లు కంకిపాటి వేణుగోపాలరావు కొండూరి ప్రసాదరావు, తాళ్లపూడి
శ్రీ వీరవెంకట సత్యనారాయణ రైస్‌మిల్లు ప్రో॥ గోకవరపు వెంకటరమేష్, తాళ్లపూడి
తాటికొండ సత్యనారాయణ కిరాణా & జనరల్ స్టోర్స్ ప్రో॥ తాటికొండ అమ్మిరాజు, తాళ్లపూడి
శ్రీ వెంకటరమణ ట్రేడర్స్ ప్రో॥ బయ్యన శ్యామసురేష్‌రంగబాబు, తాళ్లపూడి

ఒరిగిన ప్రమాదం

కొవ్వూరు మండలం వేములూరు దాటిన తర్వాత పశివేదల వెళ్లే మార్గంలో ఎల్‌టీ విద్యుత్తు సరఫరా అయ్యే స్తంభాలు పొలాల వైపు ఒరిగిపోతున్నాయి. పక్కనే కొత్త స్తంభాలతో లైను ఉంది. బాగా గాలి వీచి భారీ వర్షం కురిస్తే ఈ స్తంభాలు పడిపోతాయన్న భయం ప్రయాణికులు, స్థానిక రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ సమస్యను గ్రామీణ ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి స్తంభాలు, తీగలను సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

కల్వర్టు.. గుంతతో అవస్థలు

దేవరపల్లి నుంచి దుద్దుకూరు వెళ్లే మార్గంలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలోని ప్రధాన రోడ్డుపై పోలవరం కుడికాలువ కల్వర్టు వద్ద గుంత ఏర్పడింది. ఇది రోజురోజుకూ విస్తరిస్తూ ప్రమాదకరంగా మారుతోంది. రహదారికి కల్వర్టు మధ్య ఇటీవల కురిసిన వర్షాలతో మట్టి కొట్టుకుపోయి గుంత ఏర్పడింది. అయితే అక్కడ గుంత ఉందనే విషయం దగ్గరకు వచ్చే వరకు గుర్తించలేని పరిస్థితి నెలకొని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, గోపాలపురం

దుర్గంధభరితంగా రహదారి

మండల కేంద్రమైన పెరవలి జాతీయరహదారి పక్కనే చెత్త వేయడంతో పరిసరాలు అధ్వానంగా మారాయి. దీంతో రహదారిపై ప్రయాణించే వారితోపాటు బస్సులు ఎక్కే ప్రయాణికులు దుర్వాసన వల్ల ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై కార్యదర్శి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకుని వెళ్లగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

రెయిలింగ్ లేక సమస్య

మండలంలోని కంసాలిపాలెంలో వాటర్ ట్యాంకు మెట్లకు రెయిలింగ్ లేక ప్రమాదకరంగా ఉంది. సిబ్బంది నిత్యం వాటర్ ట్యాంక్ ఎక్కాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ట్యాంకు మెట్లకు రెయిలింగ్ నిర్మించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

పీఆర్సీని ప్రకటించి జీతాలు పెంచాలి

కొవ్వూరు పట్టణం: రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ ప్రకటించి, వేతనాలు పెంచాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు అన్నారు. కొవ్వూరు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పురపాలక కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లుకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ ఏడాది జులైలో ఇంజినీరింగు కార్మికులు పది రోజులు, పారిశుద్ధ్య కార్మికులు వారం రోజులు సమ్మె చేశారని, ఆ కాలానికి జీతాలు ఇచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులివ్వాలని సుందరబాబు కోరారు. పురపాలక కార్మికులకు తల్లికి వందనంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కల్పించాలన్నారు. నాయకులు ఎస్.వెంకటరమణ, ఎం.వరలక్ష్మి, పద్మ, శివశంకర్, ఆర్.అప్పారావు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి ఇస్తున్న సంఘ నాయకులు

వరకట్నం వేధింపులపై కేసు

చాగల్లు, న్యూస్‌టుడే: అదనపు కట్నం తీసుకురావాలని భర్త, కుటుంబ సభ్యులు తనను వేధిస్తున్నారని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం కొవ్వూరు మండలం సీతంపేటకు చెందిన ఐ.సుభాషిణికి అదే గ్రామానికి చెందిన ఐ.ఎస్.కుమార్‌తో మూడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. కుమార్‌తోపాటు అతని తల్లిదండ్రులు ఇటీవల అదనపు కట్నం తీసుకురావాలని తనను వేధిస్తున్నట్లు గ్రామీణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సుభాషిణి పేర్కొన్నారు.

ప్రమాదకరంగా వంతెన

మండలంలోని చివటం నుంచి తణుకు వెళ్లే రహదారిలో ప్రధాన మురుగు కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన కమ్మెలు తుప్పుపట్టి విరిగిపోవడంతో వాహనదారులు అదుపు తప్పి కాలువలో పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. కాల్దరి, సత్యవాడ, చిలకపాడు, కె.సావరం, వేలివెన్ను తదితర గ్రామాలకు ఈ వారధి మీదుగా నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. వంతెన పునర్నిర్మించాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని డ్రెయిన్‌శాఖ ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయా వెంకటపద్మావతి

పెరవలి, న్యూస్‌టుడే: బ్రేక్ ఫెయిలై.. అదుపుతప్పి ఏటిగట్టు పైనుంచి పాఠశాల బస్సు పది అడుగుల కిందికి పడిపోయిన ఘటనలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. ఇద్దరు విద్యార్థులు, పాఠశాల ఆయా మినహా పదిమంది పిల్లలు స్వల్ప గాయాలు, మిగిలిన వారు క్షేమంగా బయట పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రు జ్యోతి ఎడ్యుకేషనల్ అకాడమి (జ్యోతి కాన్వెంట్)కు చెందిన బస్సు మంగళవారం ఉదయం పెరవలి మండలం కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు గ్రామాలకు చెందిన విద్యార్థులను ఎక్కించుకుని తీపర్రు ఏటిగట్టు పైనుంచి వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో బస్సులో 40 మంది విద్యార్థులున్నారు. బస్సు ఒక్కసారిగా కాకుండా ఏటిగట్టు పైనుంచి జారుకుంటూ కిందపడడంతో ప్రమాద తీవ్రత కొంత తగ్గినట్లు స్థానికులు చెబుతునారు. స్వల్పగాయాలైన విద్యార్థులకు స్థానికులు పత్తిపాటి ప్రసాద్, ర్యాలి శ్రీనివాస్, గ్రామస్థులు సపర్యలు చేశారు. తీపర్రుకు చెందిన కామాడి నాగూర్ చెయ్యి గూడుకు, మల్లాడి క్రాంతికి గుండెలపైన, ఆయా ర్యాలి వెంకట పద్మావతి కాలికి గాయమైంది. వీరిని చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నారాయణకూ స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా తీసి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. తణుకు ప్రభుత్వాసుపత్రి వైద్యులతో చరవాణిలో మాట్లాడి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేశారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు

దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి బి.మౌనిక ఆధ్వర్యంలో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. లక్షణాలు, ఎలా వ్యాపిస్తుందనే విషయాలపై గ్రామీణులకు అవగాహన కల్పించారు. ఇళ్లలో ఎలుకలు, చుంచులు, పందికొక్కులు సంచారంతో ఈ వ్యాధి వస్తుందన్నారు. వాటిని ఇళ్లలో లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

కళాశాలకు కంప్యూటర్ బహూకరణ

నిడదవోలు: పట్టణంలోని మోడరన్ రూఫ్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని వెలగల శ్రీదుర్గ అనంతలక్ష్మి కంప్యూటర్‌ను బహుకరించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.గీతాంజలికి ఆమె అందించారు. ఆమె మాట్లాడుతూ తాను చదివిన కళాశాలకు కంప్యూటర్ అందించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.

కొత్త చరవాణులొచ్చాయి..

అంగన్‌వాడీ సిబ్బందికి త్వరలో అందజేత

గోపాలపురం, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, పర్యవేక్షకులకు ప్రభుత్వం త్వరలో కొత్త చరవాణులు అందించనుంది. గతంలో ఎప్పుడో ఇచ్చిన ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురయ్యాయి. వీటిని నాలుగు నెలల కిందట తిరిగి ఇచ్చేస్తూ ఆన్‌లైన్ సేవలు చేయలేమని కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. దీంతో ఈసారి ఖరీదైన 5జీ చరవాణులు పంపిణీ చేయనున్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో పంపిణీకి సిద్ధంగా..

అంగన్‌వాడీ విధులు చాలావరకు చరవాణులతోనే ముడిపడి ఉంటున్నాయి. పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్‌లు రోజూ వినియోగించాల్సిందే. చిన్నారుల హాజరు నుంచి టేక్ హోమ్ రేషన్ వరకు అన్ని వివరాలు ఆన్‌లైన్‌లో చరవాణి ద్వారానే నమోదు చేస్తున్నారు. గతంలో రెండుసార్లు మారిన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ప్రభుత్వం నుంచి ఫోన్లు అందుకున్నారు. ఈసారి ముచ్చటగా మూడోసారి అధునాతన సాంకేతికతో కూడిన ఫోన్లు అందుకోనున్నారు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్ల సమస్యలు తీరనున్నాయి.

డివిజన్ పరిధిలో 668 పంపిణీ..

కొవ్వూరు డివిజన్ పరిధిలోని గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల్లోని తొమ్మిది మండలాల్లో 668 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో పనిచేసే కార్యకర్తలు, 23 మంది సూపర్‌వైజర్లకు కలిపి 689 చరవాణులు అందించేందుకు ఆయా ఐసీడీఎస్ కార్యాలయాలకు ఇప్పటికే చేరవేశారు. ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 5జీ సామర్థ్యంపు ఫోన్లతో గతంలో ఎదురైన సమస్యలు పూర్తిగా తొలగనున్నాయి.

త్వరలో అందజేత..

డివిజన్ పరిధిలోని ఐసీడీఎస్ అన్ని కార్యాలయాలకు ఇప్పటికే నూతన చరవాణులు వచ్చాయి. వాటితో వారం రోజుల లోపు అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు ఫోన్లు పంపిణీ చేస్తాం. గతంలో పాత వాటితో పనులు సకాలంలో పూర్తవక సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్త ఫోన్లతో ఎలాంటి అడ్డంకులు ఉండవు. – ఎం.మమ్మీ, కె.నాగలక్ష్మి, సీడీపీవోలు, గోపాలపురం, కొవ్వూరు

భూముల సేద్యం కొరకు కౌలు హక్కునకు టెండరు-కం-బహిరంగ వేలం పాట ప్రకటన

ఈ దిగువ స్టేట్‌మెంట్ నందు చూపిన దేవస్థానముల భూములు సేద్యము చేసుకొను కౌలు హక్కు (01-01-2026) సం॥ నుండి (31-12-2028) సం॥ వరకు అనగా 3 సంవత్సరముల కాలపరిమితికి దేవాదాయశాఖ అధికారుల సమక్షములో భూముల సేద్యం కొరకు కౌలు హక్కునకు టెండరు కం-బహిరంగ వేలం పాట పెట్టబడును. వేలం పాటలో పాల్గొనువారు ఈ క్రింది స్టేట్‌మెంట్ నందు చూపిన ధరవత్తు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

వ నెం	దేవస్థానం పేరు	ఆర్.యస్ నెం.	విస్తీర్ణం య సెం.	ధరావతు	కౌలు కాల పరిమితి	సాల్వెన్సీ	సీల్డు టెండరు స్వీకరించు తేదీ, సమయం	వేలం పాట జరుగు ప్రదేశం, తేదీ, సమయం
1.	శ్రీమదనగోపాల స్వామివారి దేవస్థానం, తాళ్ళపూడి	384 పోచవరం	2.37	10,000/-	(01.01.2026) నుండి (31-12-2028) వరకు (3 సం॥లు)	50,000/-	22-12-2025 ఉదయం గం. 11.00	శ్రీ మదనగోపాల స్వామివారి దేవస్థానం, తాళ్ళపూడి ది. 22-12-2025 ఉదయం గం. 11.00

షరతులు: వేలం పాట షరతులు, ఇతర వివరములకు తాళ్ళపూడి నందు గల దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలలో కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవచ్చును.

గ్రామం: తాళ్ళపూడి, ది. 10-12-2025.

ఎన్.సూర్యప్రకాశరావు, సెల్ నెం. 94412 65809 కార్యనిర్వహణాధికారి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
రీజినల్ ఆఫీస్ : ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో-ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏదీ ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, ఆర్.ఆర్. పేట, ఏలూరు వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 30-12-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం : 30-12-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 29-12-2025 (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

నల్లజర్ల బ్రాంచి (23511), ఫోన్ నెం. 8928493768, ఇ-మెయిల్ : ubin0823511@unionbankofindia.bank

1 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ నందమూరి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. 308, మూడవ అంతస్తు, ధన రెసిడెన్సీ, నల్లజర్ల, పశ్చిమ గోదావరి – 534112. 2) శ్రీమతి నందమూరి కరుణ శ్రీదేవి, భర్త : శ్రీ నందమూరి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. 308, మూడవ అంతస్తు, ధన రెసిడెన్సీ, నల్లజర్ల, పశ్చిమ గోదావరి – 534112.
బకాయి మొత్తం : ది. 03-09-2022 నాటికి రూ. 11,47,117.37 (అక్షరాలా పదకొండు లక్షల నలభై ఏడు వేల నూట పదిహేడు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు
ఆస్తి వివరములు : శ్రీ నందమూరి శ్రీనివాసరావు గారి పేరిట పశ్చిమ గోదావరి జిల్లా – 534112, నల్లజర్ల పంచాయితీ, నల్లజర్ల గ్రామం, ఆర్.ఎస్.నెం. 300, డి.నెం. 3-23, ప్లాట్ నెం. 41 వద్ద మొత్తం 950 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త వాటా 26 చ॥గ॥ల స్థలముతో పాటు అందలి నిర్మించిన ధన రెసిడెన్సీ నందు మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 308కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్.
ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు : కారిడార్, పడమర : ఖాళీ స్థలము, ఉత్తరం : ఫ్లాట్ నెం. 306, దక్షిణం : ఖాళీ స్థలము. అపార్ట్‌మెంట్‌కి హద్దులు : తూర్పు : పల్లూరి సత్యనారాయణ గారి ప్లాట్ నెం. 42 కి చెందిన 113 అ॥ స్థలము, పడమర : రెడ్డి రామకృష్ణ మరియు పాకలపాటి సత్యనారాయణ గార్లకి చెందిన 115 అ॥ స్థలము, ఉత్తరం : పంచాయితీ రోడ్డు 75 అ॥, వల్లూరి ధనలక్ష్మీనారాయణ గారి స్థలము, దక్షిణం : నల్లూరి వెంకటపతి గారి కాంపౌండ్ గోడ 75 అ॥.
(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి భౌతిక (Physical) స్వాధీనంలో ఉన్నది)

రిజర్వు ధర : రూ. 13,40,000/- ధరావత్తు (10%) : రూ. 1,34,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 15,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం సంప్రదించవచ్చు.

తేది : 09-12-2025
ప్రదేశం : ఏలూరు

అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

వైద్యుడికి సైబర్ వల

రూ.82 లక్షలు మాయం

మైసూరు, న్యూస్‌టుడే : మీ బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో నగదు అక్రమంగా బదిలీ అవుతోంది. అశ్లీల వీడియోలు, చట్ట వ్యతిరేకమైన ప్రకటనలు మీ వాట్సప్ నుంచి ఇతరులకు వెళుతున్నాయని విజయనగరకు చెందిన వైద్యుడు రాజును కొందరు బెదిరించారు. మిమ్మల్ని అరెస్టు చేసేందుకు వస్తామని, ఆ లోగా నేరాన్ని అంగీకరించాలంటూ ఫోన్‌లో బెదిరించారు. డాక్టర్ రాజుకు ఉన్న బ్యాంకు ఖాతాలు, అందులోని నగదు వివరాలను తెలివిగా తెలుసుకున్నారు. మీపై కేసు లేకుండా చేయాలంటే నగదు చెల్లించాలని డిమాండ్ చేసి వివిధ ఖాతాలకు రూ. 82.10 లక్షల నగదును బదిలీ చేయించుకున్నారు. తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించిన బాధితుని ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వజ్రాల గనులకు ఆటంకాలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కొప్పళ, రాయచూరు జిల్లాలలోని అటవీ విభాగంలో భారీ ప్రమాణంలో బంగారం, అరుదైన ఖనిజాలను ఉన్నట్లు శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు. వాటిని తవ్వేందుకు వేసుకున్న దరఖాస్తులను అటవీశాఖ తోసిపుచ్చింది. గనులు, భూవిజ్ఞాన శాఖకు చెందిన అధికారులు, పరిశోధకులు 65 చోట్ల బంగారు, వజ్రం, కోలంబైట్- ట్యాటెంలైట్, మాంగనీస్, లిథియం, ప్లాటినం గ్రూపు లోహాలు, బాక్సైట్, కోబాల్ట్, నికెల్, సిల్లిమనైట్, క్రోమైట్, కంచు, టంగ్‌స్టన్, మెరిడియం, యురేనియం, కయానైట్, క్సెనోటైమ్ తదితరాలు ఉన్నాయని గుర్తించారు. కొప్పళ జిల్లా అమ్రాపుర బ్లాక్‌లో ప్రతి టన్ను ముడి ఖనిజానికి 14 గ్రాముల బంగారం వస్తుందని తెలుసుకున్నారు. హట్టి బంగారు గనుల్లో ప్రతి టన్నుకు 2.25 గ్రాములు మాత్రమే లభిస్తోంది. రాయచూరు జిల్లా అమరేశ్వరలో లిథియం ఉన్నట్లు గుర్తించారు. జమ్ము కశ్మీరు లోయ అనంతరం రాయచూరులోనే లిథియం నిక్షేపాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అటవీ సంరక్షణ ప్రాంతంలో ఖనిజాలను తవ్వేందుకు అనుమతులు ఇవ్వడం లేదని అధికారులు తెలిపారు.

హత్య చేసి.. సెల్ఫీ తీసి..

హాసన: గంజాయి తాగిన మత్తులో తన స్నేహితుడు కీర్తి (24)తో గొడవ పడిన ఉల్లాస్ అనే యువకుడు విపరీతంగా దాడి చేశాడు. కిందపడిన కీర్తిపై బండరాయి వేసి హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహం పక్కనే నిలబడి సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. వీరిద్దరూ నగర శివార్లలోని బిట్టగౌడనహళ్లి వద్ద గొడవ పడ్డారు. హత్య అనంతరం నిందితుడు పరారయ్యాడు. ఆ సెల్ఫీని మిత్రులకు పంపడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. దృశ్యాల ఆధారంగా పోలీసులు ఆ ప్రాంతాన్ని గుర్తించి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. హాసన గ్రామీణ ఠాణా పోలీసులు హంతకుని కోసం గాలింపు తీవ్రం చేశారు.

లోక్‌భవనగా మారిన ఫలకం ఇదిగో..

రూపుదాల్చిన లోక్‌భవన్

శివాజీనగర, న్యూస్‌టుడే : కేంద్ర హోంశాఖ ఇచ్చిన ఉత్తర్వులతో రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చారు. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఇచ్చిన ఆదేశాలతో రాజ్‌భవన్ వెలుపల ఉన్న ఫలకాన్ని మూడు భాషల్లో 'లోక్‌భవన్- కర్ణాటక'గా మార్చామని అధికారులు తెలిపారు. లోపల రాజ్‌భవన్ అని ఉన్న చోట్ల లోకభవన అని మార్చనున్నారు. తమ వెబ్‌సైట్‌లోనూ ఈ మార్పులు పూర్తి చేస్తున్నామని గవర్నర్ కార్యాలయం అధికారులు తెలిపారు. గేటుపై ఉన్న లాంఛనంలో రాజ్‌భవన్ అని ఉండగా, దాన్ని మార్చాలా, వద్దా అని అధికారులు యోచిస్తున్నారు.

రైతు గర్జన ప్రతిధ్వని

సభలో ప్రభుత్వ సాధనలు వివరిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ఈనాడు, బెళగావి : బెళగావి శీతాకాల సమావేశాలకు రైతుల ఆందోళన సెగ తాకింది. మంగళవారం బెళగావి జిల్లాలో డిసెంబరు మాసంలో రెండో అతి తక్కువ ఉష్ణోగ్రత (14 డిగ్రీలు) నమోదవటం, దేశంలోనే రెండో అతి పెద్ద త్రివర్ణ పతాకం ఆవిష్కరణ.. యాదృచ్ఛికమైనా ఇదే రోజున రైతులు తమ సమస్యను పరిష్కరించాలంటూ సువర్ణసౌధను చుట్టు ముట్టారు. భాజపా నేతృత్వంలో వేలాది రైతులు, ఆ పార్టీ కార్యకర్తలు రెండు కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం సువర్ణసౌధను చుట్టుముట్టారు. సభ లోపలా సమావేశం మొదలైన వెంటనే ఉత్తర కర్ణాటక సమస్యలపై చర్చకు అవకాశం కల్పించాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టారు. సభా నియమావళి ప్రకారం ప్రశ్నోత్తరాల తర్వాత అందుకు అవకాశం ఇస్తామని స్పీకర్ యూటీ ఖాదర్ హామీ ఇవ్వటంతో విపక్షాలు నెమ్మదించాయి. రెండో రోజూ సభకు సగానికి మించి సభ్యులు హాజరు కాకపోవటంతో రూ. కోట్లు వ్యయం చేసి నిర్వహించే సమావేశాలపై విమర్శల వాడి మరింత పెరిగింది.

చర్చల మధ్య రచ్చ

శీతాకాల సమావేశాల్లో అందరూ అంచనా వేసినట్లు.. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం, ఉత్తర కర్ణాటక సమస్యలు, శాంతి భద్రతలు తదితర అంశాలపై చర్చల వేడి ఇంకా మొదలు కాలేదు. సోమవారం నాటి సభా వ్యవహారాల సలహా సమితి సమావేశం (బీఏసీ)లో ఉత్తర కర్ణాటక సమస్యలపై తొలి వారంలోనే చర్చలకు అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం సభ మొదలు కాగానే ఆ చర్చలకు అవకాశం కల్పించాలని విపక్ష నేత ఆర్. అశోక్, బసవనగౌడ యత్నాళ్ పట్టుబట్టారు. నియమావళి ప్రకారమే వాయిదా తీర్మానాలకు అవకాశం ఇస్తామని స్పీకర్ సూచించటంతో ప్రశ్నోత్తరాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత ఉత్తర కర్ణాటక సమస్యలపై మాట్లాడే సందర్భంగా రైతుల గురించి మాట్లాడగానే ముఖ్యమంత్రి హావభావాలు మారిపోయి వేలకోట్లు ఇచ్చామని చెబుతుంటారని, సర్కారు వద్ద ఇచ్చేందుకు చిల్లి

లోపలా, బయటా అదే హోరు

గవ్వ కూడా లేదని యత్నాళ్ ఆరోపించారు. ఈ సమయంలోనే రెవెన్యూమంత్రి కృష్ణభైరేగౌడ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు సందర్భంగా 38 లక్షల మంది రైతులకు రూ. 2,245 కోట్ల పరిహారం చెల్లించామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవటంతో సభను వాయిదా వేశారు.

దిగువసభలో మాట్లాడుతున్న డీకే శివకుమార్. ఆయన ప్రసంగాన్ని ఆలకిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ముఖ్యమంత్రి హితవు

సభ్యులు అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా సభా గౌరవాన్ని కాపాడాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మనవి చేశారు. తాను ఏనాడూ సభా మర్యాదకు భంగం కలగకుండా ప్రవర్తించినట్లు గుర్తు చేశారు. విపక్ష సభ్యులు మాట్లాడుతున్న సమయంలో వారిని అడ్డుకోరాదంటూ పాలక సభ్యులకు సూచించారు. ఎప్పటికీ సభ్యులు మాట వినకపోతే అప్పుడు మాత్రమే స్పీకర్ అనుమతితో వారికి బదులివ్వాలన్నారు.

'గృహలక్ష్మి'పై రభస

కాలింగ్ అటెన్షన్ సందర్భంగా భాజపా సభ్యుడు మహేశ్.. గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు మార్చి, ఏప్రిల్‌తో పాటు మూడు నెలలుగా ఆర్థిక సాయం నిలిచిపోయిందని ప్రశ్నించారు. ఇందుకు బదులిచ్చిన మహిళా శిశు సంక్షేమ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్.. ఇప్పటి వరకు 23 కంతుల్లో రూ. 54 వేల కోట్ల సాయాన్ని 1.25 కోట్ల మంది మహిళలకు జమ చేశామని వివరించారు. ఈ పథకం విషయంలో ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. మూడు నెలలుగా మహిళల ఖాతాలకు నగదు చెల్లించకపోయేందుకు మీ వద్ద డబ్బు లేదా? అంటూ భాజపా సభ్యులు నిలదీయటంతో మంత్రి మహారాష్ట్రలో 'లడ్కి బహిన్' పథకం ఎందుకు ఆపేశారంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఉభయ సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగింది. రాష్ట్రానికి సంబంధించిన చర్చల్లో పొరుగు రాష్ట్రం గురించి ప్రస్తావన తేరాదంటూ భాజపా సభ్యులు నిలదీసినా రాష్ట్రం ఎన్ని సమస్యలున్నా ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి ప్రకటించారు.

రైతులతో కలిసి విధానసౌధ ముట్టడికి కదలిన భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర తదితరులు

సైబర్ నేరాల జోరు

ఈనాడు, బెళగావి : రాష్ట్రంలో సైబర్ నేరాల జోరు పెరుగుతోందని హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ సభకు వివరించారు. సభ్యులు సిమెంట్ మంజు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ గత మూడేళ్లలో 52 వేల సైబర్ కేసులు నమోదయ్యాయి. 2023లో 22,250 కేసుల్లో రూ. 880 కోట్లు నష్టపోగా ఇందులో రూ. 177 కోట్లు, 2024లో 28,478 కేసుల్లో రూ. 2,562 కోట్లు వంచనకు గురవ్వగా రూ. 323 కోట్లను రికవరీ చేశారు. ఈ ఏడాది 13 వేల కేసుల్లో రూ. 2,038 కోట్ల వంచన నమోదైనా రికవరీ రూ. 127 కోట్లు మాత్రమే చేయగలిగామన్నారు. సైబర్ నేరాల విచారణ కేంద్ర పరిధిలో ఉన్న కారణంగా ఇకపై రాష్ట్రమే సైబర్ నియంత్రణ కేంద్రాలను స్థాపించనున్నట్లు మంత్రి సభకు వివరించారు. ఇదే సమయంలో మరో ప్రశ్నకు బదులిస్తూ రాష్ట్రంలో 545 పీఎస్ఐ పోస్టుల నియామక ప్రక్రియ మొదలవగా మూడు నెలల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో వీరిని నియమిస్తామన్నారు. ఇందులో నేరాలు ఎక్కువగా నమోదయ్యే కరావళి ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. జైళ్లలో మొబైళ్ల వాడకాన్ని నిషేధించేందుకు జామర్లు వినియోగించినా పరిసర ప్రాంతాల వారికి సిగ్నల్ సమస్య రాకుండా చూస్తామని ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

పాత విధానంలోనే ఈ-ఖాతా

ఈనాడు, బెళగావి : రౌండ్ రాబిన్ విధానంపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇకపై పాత విధానంలోనే ఖాతాల బదిలీకి అవకాశం ఇస్తామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సభకు వివరించారు. భాజపా ఎమ్మెల్యే గోపాలయ్య అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఈ-ఖాతా కోసం జీబీఏ పరిధిలో 43,382 దరఖాస్తులు రాగా వీటిల్లో 31,274 దరఖాస్తులు పరిష్కరించామన్నారు. మిగిలిన వాటిని పాత విధానంతో పరిష్కరిస్తామన్నారు.

- భద్ర ఎగువ ప్రాజెక్టుకు కేంద్రం ప్రకటించిన రూ. 5,300 కోట్ల విడుదల కోసం అఖిల పక్ష బృందంతో ప్రధానిని భేటీ అవుతామని డీకే శివకుమార్ మరో ప్రశ్నకు బదులిస్తూ చెప్పారు. కేంద్రం బడ్జెట్‌లో ప్రకటించిన మొత్తాన్ని ఇవ్వకపోవటంతోనే ఈ ప్రాజెక్టు నిలిచిపోయినా ఆలస్యం కారణంగా 25 ఏళ్లలో ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 2,800 కోట్ల నుంచి రూ. 28 వేల కోట్లకు పెరిగింది. రాష్ట్రం ఈ వ్యయంలో కేవలం 10 శాతం బిల్లులు మాత్రమే విడుదల చేయగలదన్నారు. కృష్ణా ఎగువ ప్రాజెక్టు పథకంలో పునరావాసం కోసం రూ. 12,516 కోట్లు అవసరమని మరో ప్రశ్నకు బదులిస్తూ ప్రకటించారు.

సభ వాకిట భద్రత కట్టుదిట్టం

బెళగావి, న్యూస్‌టుడే : శీతాకాలం శాసనసభ సమావేశాలను అడ్డుకునేందుకు శివసేన, మహారాష్ట్ర ఏకీకరణ సమితి కార్యకర్తలు చేస్తున్న ప్రయత్నాలను కర్ణాటక రక్షణ వేదికె, ఇతర కన్నడ సంఘాలు అడ్డుకుంటున్నాయి. రైతులు, వేర్వేరు సంఘాలకు చెందిన నేతలు, కార్యకర్తలు సువర్ణ సౌధను ముట్టడిస్తామని ఇస్తున్న ప్రకటనలతో హోంశాఖ ఆరు వేల మందికి పైగా పోలీసులను కుందానగరిలో భద్రత కోసం రంగంలో దించింది. మహారాష్ట్ర సరిహద్దులు, సువర్ణసౌధకు వెళ్లే మార్గంలో ఎక్కువ మంది పోలీసులను నియమించారు. రాత్రింబవళ్లు దశల వారీగా వీరు విధులు నిర్వహిస్తున్నారు. ఏ మార్గంలో నుంచి అయినా ఆందోళనకారులు చొరబడకుండా, డేగ కళ్లతో నిఘా ముమ్మరం చేశారు. రైతులతో కలిసి భాజపా నాయకులు సువర్ణ సౌధ వరకు రాకుండా పోలీసులు, భద్రతా సిబ్బంది మంగళవారం విజయవంతంగా అడ్డుకున్నారు.

భద్రత కోసం మోహరించిన పోలీసులు

సువర్ణసౌధం.. త్రివర్ణ వైభవం!

పెద్ద జాతీయ పతాకాన్ని చూపిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర నేతలు

ఈనాడు, బెళగావి : కుందానగరి సువర్ణసౌధ ముంగిట దేశంలోనే రెండో అతిపెద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. శీతాకాల సమావేశాలు నిర్వహిస్తుండగా మంగళవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, విధానసభ స్పీకర్ యు.టి. ఖాదర్, ఇతర మంత్రులు ఈ భారీ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ బెళగావిలో నిర్వహించిన అఖిల భారతీయ కాంగ్రెస్ సమావేశానికి వందేళ్లు పూర్తయిన సందర్భానికి గుర్తుగా ఈ పతాకాన్ని ఆవిష్కరించారు. కలబురగి జిల్లా కమలాపుర గ్రామానికి చెందిన వినోద్ కుమార రేవప్ప బొమ్మణ్ణ కుటుంబ సభ్యులు ఈ పతాకాన్ని తయారు చేశారు. 75 అడుగుల పొడవు, 55 అడుగుల వెడల్పు కలిగిన ఈ పతాకం బరువు 650 కిలోలు. 125 మంది కార్మికులు ఖాదీ వస్త్రంతో తయారు చేశారు. 2021 అక్టోబరు 2న మహాత్మాగాంధీ 152వ జయంతి, 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీనగరలోని లెహ్ వ్యాలీలో ఏర్పాటు చేసిన 225 అడుగుల పొడవు, 150అడుగుల వెడల్పాటి జాతీయ పతాకం దేశంలో అతిపెద్ద ధ్వజంగా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.

సత్కారం అందుకున్న వినోదకుమార రేవప్ప బమ్మణ్ణవర, అతని కుటుంబ సభ్యులతో నేతలు

మండ్యకు రాష్ట్రపతి రాక

17న పర్యటనకు ఏర్పాట్లు

మండ్య, న్యూస్‌టుడే : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబరు 17న మండ్య నగరానికి రానున్నారు. సుత్తూరు మఠాధిపతి శివరాత్రి శివయోగి 1066వ జయంతిలో ఆమె పాల్గొంటారు. మండ్య జిల్లాధికారి డాక్టర్ కుమార్, మైసూరు దక్షిణ వలయం ఏడీజీపీ బోరలింగయ్య, ఇతర అధికారులు మారేహళ్లి వద్ద నిర్మించనున్న హెలిప్యాడ్‌ను మంగళవారం పరిశీలించారు. ఇక్కడ హరిత గదిని నిర్మించడం, అడ్డుగా ఉన్న స్తంభాలను పక్కకు తీయడం, హెలిప్యాడ్ వద్ద ఎగుడు దిగుడులు లేకుండా చేయడం తదితరాలపై అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. జయంతి కార్యక్రమాలు 22 వరకు కొనసాగనునాన్నాయి. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వివిధ పార్టీల నేతలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన సమయంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఇప్పటి నుంచి చర్యలు తీసుకుంటున్నామని జిల్లాధికారి డాక్టర్ కుమార్ తెలిపారు.

ట్వీట్‌లో తప్పు గుర్తించిన చెన్నరాజ్

బెళగావి, న్యూస్‌టుడే : 'సువర్ణసౌధలో జరుగుతున్న శాసనసభ సమావేశాలకు వస్తున్న ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు స్వాగతం' అంటూ ఎమ్మెల్సీ చెన్నరాజ్ హట్టిహళి ఒక ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ వైరల్ అయ్యేంత వరకు ఆయన దాన్ని గుర్తించలేదు. సన్నిహితులు చెప్పడంతో అప్పుడు దాన్ని ముఖ్యమంత్రి పదం ముందు ఉప అని చేర్పించారు. తాను ఉద్దేశపూర్వకంగా అలా ట్వీట్ చేయలేదని, టైపింగ్ మిస్టేక్ అని మంగళవారం వివరణ ఇచ్చారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్‌కు చెన్నరాజ్ స్వయానా సోదరుడు.

సైనిక చరితకు నిలువెత్తు దర్పణం

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : భారత సైన్యానికి చెందిన పురాతన సంస్థ 'ఆర్మీ సర్వీస్ కార్ప్స్' సెంటర్, కళాశాలలో 265వ వార్షికోత్సవాలను ఆచరించారు. భారత సైన్యానికి కావలసిన సైనికులకు శిక్షణ ఇచ్చేందుకు 1760లో దీన్ని పాత విమానాశ్రయం రోడ్డులో నెలకొల్పారు. స్వాతంత్ర్య పూర్వం ఇక్కడ శిక్షణ పొందిన నలుగురికి ప్రత్యేక సేవా పతకాలు, 25 మందికి మిలటరీ క్రాస్‌లు దక్కాయి. స్వాతంత్ర్యం అనంతరం తలా ఒకరికి పద్మభూషణ, పద్మశ్రీ, మహావీర చక్ర, 14 మందికి వీర చక్ర, ఐదుగురికి కీర్తి చక్ర, 24 మందికి శౌర్య చక్ర, 148 సేనా పతకాలు లభించాయి. యుద్ధ స్మారకం వద్ద ఈ కేంద్రం కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ జేకే గెరా పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ప్రారంభంలో గాడిదలు, గుర్రాలపై ఆయుధాలను తరలించేవారు. దానికి గుర్తుగా ప్రత్యేక స్మారకాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు.

బెంగళూరు ఏఎస్‌సీ కేంద్రంలో విగ్రహాలు

ధనలక్ష్మి పూజారికి సత్కార దండ

బెళగావి: బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఇటీవల నిర్వహించిన మహిళా కబడ్డీ ప్రపంచ కప్ పోటీల్లో బంగారు పతకాన్ని దక్కించుకున్న కర్ణాటక క్రీడాకారిణి ధనలక్ష్మి పూజారిని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అభినందించారు. తన కోచ్, కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆమె ముఖ్యమంత్రి, హోం మంత్రితో మాట్లాడారు. ప్రభుత్వం ఆమెకు ఇప్పటికే రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపేందుకు తాను బెళగావికి వచ్చానని ధనలక్ష్మి పూజారి వెల్లడించారు.

తల్లీ, కుమార్తె విషాదాంతం

బెంగళూరు (మహాలక్ష్మిలేఅవుట్) న్యూస్‌టుడే : గీజరు నుంచి గ్యాసు లీకై చాందిని (26) అనే మహిళతో పాటు ఆమె కుమార్తె యువి మరణించారు. గోవిందరాజనగరలో కుమార్తెకు స్నానం చేయిస్తున్న సమయంలో వారిద్దరూ స్పృహ తప్పి పడిపోయారు. బాధితులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా వారిద్దరూ మరణించారు. గోవిందరాజనగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బడి నుంచి కుమారుడ్ని భార్య ఎంతకూ తీసుకువెళ్లక పోవడంతో చాందిని భర్త ప్రవీణ్‌కు పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ఫోన్ చేశారు. ఆయన భార్యకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఇంటికి వచ్చి చూడగా, స్నానాల గదిలో భార్య, కుమార్తె ఇద్దరూ అపస్మారకంగా పడి ఉన్నారు.

నవ వివాహిత బలవన్మరణం

రామనగర: ప్రేమించి, మూడు నెలల కిందటే వివాహం చేసుకున్న శ్రుతి (18) అనే నవవివాహిత విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. కనకపుర తాలూకా కోడిహళ్లిలో రవి (20) అనే యువకుడ్ని ప్రేమించి వివాహం చేసుకుంది. చిన్న విషయానికే భర్తతో గొడవ పడి విషం తాగింది. ఆలస్యంగా ఆ విషయాన్ని గుర్తించిన రవి, చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే ఆమె ఆరోగ్యం వికటించి మరణించి చనిపోయిందని కోడిహళ్లి ఠాణా పోలీసులు మంగళవారం వెల్లడించారు.

కుప్పం గ్యాంగ్ సభ్యుడి అరెస్టు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : నగదుతో వెళ్లేవారి దృష్టి మరలించి, దొంగతనాలకు పాల్పడుతున్న రాజ అలియాస్ చిన్నకుమార (32)ను కృష్ణరాజపురం ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. కొద్ది రోజుల కిందట హొరమావు అగ్రహార పరిధి ప్రకాశ్ గార్డెన్ నివాసి సుధాకర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం డిక్కీ నుంచి సహచరులతో కలిసి రాజ రూ. 4.5 లక్షల నగదు కొట్టేశాడు. బాధితుని ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి తమిళనాడు తిరుచ్చి గాంధీనగరకు చెందిన నిందితుడ్ని అరెస్టు చేసి, రూ. 4 లక్షలు జప్తు చేసుకున్నారు.

గూడ్సు ఆటోలో రోగి తరలింపు

ఉడుపి, న్యూస్‌టుడే : విద్యావరలో అస్వస్థతకు గురైన ఒక రోగిని తరలించేందుకు అంబులెన్సు రాకపోవడంతో గూడ్సు ఆటోలోనే ఆసుపత్రికి తరలించారు. సుమారు రెండున్నర గంటల పాటు వేచి చూసినా అంబులెన్సు రాకపోవడంతో గూడ్సు ఆటోలో రోగిని మంచంతో సహా ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. గత ప్రాంతంలో అంబులెన్సులకు కొరత ఉందని, సమస్యను పరిష్కరించాలని రోగి తరపు బంధువు విశు శెట్టి డిమాండ్ చేశారు.

ఆచార్య.. బొమ్మల పాఠాలు!

అమెరికా వైద్య పుస్తకాల్లో ఉడుపి కళాకారుడి ప్రతిభ

ఉడుపి, న్యూస్‌టుడే : అమెరికాలోని టఫ్ట్స్ విశ్వవిద్యాలయంలో అనాటమీ విభాగం పాఠ్యపుస్తకాల్లో ఉడుపికి చెందిన చిత్రకారుడు పీఎన్ ఆచార్య (76) గీసిన చిత్రాలకు అవకాశం కల్పించారు. అక్కడి ఆచార్యుడు ఎంఎస్ఏ కుమార్ తాను రాసిన అనాటమీ పుస్తకానికి ఆచార్య గీసిన చిత్రాలనే వినియోగించుకున్నారు. పుత్తూరు గ్రామం కొండకోరికి చెందిన ఆచార్య మణిపాల విశ్వవిద్యాలయంలో చిత్రకారునిగా సేవలు అందించి పదవీ విరమణ చేశారు. ఆయన కర్ణాటక లలితకళా అకాడమీలో మాజీ సభ్యుడు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రైవేటు పరిశోధన విశ్వవిద్యాలయం అనాటమీ (శరీరశాస్త్రం) విభాగం రూపొందించిన గ్రంథం కోసం ఆయన వెయ్యికి పైగా చిత్రాలను గీసి ఇచ్చారు. వాటిలో ఎక్కువ చిత్రాలను ఆ గ్రంథంలో ప్రచురించారు. తమకు చిత్రాలు గీసి ఇవ్వాలని భారత్, ఆస్ట్రేలియా, ఈజిప్టుతో పాటు పలు దేశాలకు చెందిన చిత్రకారులను విశ్వవిద్యాలయం ఆహ్వానించింది. నమూనా చిత్రాలు పరిశీలించిన అనంతరం ఆచార్యకే పూర్తి బాధ్యత అప్పగించారు. ఆ గ్రంథం ఆరు ఎడిషన్‌లకు చిత్రాలు గీయగా, ఏడో ఎడిషన్‌కు చిత్రాలు పూర్తి చేస్తున్నారు. ఒక చిత్రాన్ని పూర్తి చేసేందుకు కనీసం నాలుగైదు గంటల సమయం పడుతుందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం నుంచి వచ్చే జిరాక్సు చిత్రాలను తాను నమూనాగా తీసుకుని జలవర్ణ చిత్రాలను ఆవిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. అవయవ నిర్మాణాలతో పాటు పిల్లి, గుర్రం, ఒంటె తదితర ప్రాణుల చిత్రాలను సమకూర్చారు. తనకు 20 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మొదటిసారి ఊరి ఆలయం గోడపై శివుని చిత్రాన్ని గీశానని ఆయన గతాన్ని గుర్తు చేసుకున్నారు. తన పేరును 'మణిపాల్' ఆచార్యులే సిఫార్సు చేశారని చెప్పారు. ఆయనకు ప్రభుత్వం రాజ్యోత్సవ పురస్కారాన్ని ప్రదానం చేయగా, పలు సంస్థలు, సంఘాల ప్రతినిధులు ఆయనకు పలు పురస్కారాలు అందించి, సత్కారాలు చేశారు.



అమెరికాలోని పాఠ్యపుస్తకంలో చిత్రాలు

పీఎన్ ఆచార్య.. గీసిన చిత్రాలివిగో..

వర్గీకరణలో శాస్త్రీయతకే ప్రాధాన్యం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల (ఎస్సీ) రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలూ చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. ఆయన మంగళవారం బెళగావిలో మంత్రులు, దళిత సంఘాల ప్రతినిధులతో ఈ అంశంపై ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కొందరు వ్యక్తులు, సంస్థలు ఈ వర్గీకరణను సవాల్ చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో అమలులో జాప్యం తప్పడం లేదన్నారు. న్యాయపరమైన ఆటంకాలేవీ లేకుండా చూడాలని, శాస్త్రీయరీతుల్లోనే ఈ వర్గీకరణ ఉండాలని సర్కారు న్యాయవాదులకు సూచించినట్లు చెప్పారు. మాదిగలు, చలవాదిలకు ఆరు శాతం చొప్పున, బోయ తదితర కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లను వర్తింప చేశామని గుర్తుచేశారు. సంచార కులాలు తమకు ప్రత్యేకంగా ఒక శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. సమావేశంలో మంత్రులు కె. హెచ్. మునియప్ప, డాక్టర్ మహదేవప్ప, శివరాజ్ తంగడిగి, దళిత సంఘాల నేతలు అబ్బణ్ణ, బసవరాజు కౌతాళ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల నేతలతో సమావేశమైన సిద్ధరామయ్య

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

పాలికె పద్దుపై ముందస్తు చర్చ

● ఆదాయం పెంచే ఆలోచనలపై సమాలోచనలు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె ఆవరణలోని శ్రీకృష్ణదేవరాయ సభాభవనంలో మంగళవారం నగర పాలికె బడ్జెట్‌పై సమీక్ష సమావేశం మేయర్ పూజారి గాదెప్ప అధ్యక్షతన నిర్వహించారు. అంబ్రాన్ సేవా సమితి అధ్యక్షుడు ఆర్.వెంకటరెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పన్నులను వసూలు చేయాలి. ప్రముఖులే రూ.లక్షల్లో పన్నులు చెల్లించాల్సి ఉంది. వాటిని ముందు వసూలు చేయాలని సలహా ఇచ్చారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా పాదచారులు వెళ్లడానికి నిర్మించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడంతో ట్రాఫిక్ సమస్య అవుతుంది. ఫుట్‌పాత్‌లను మొత్తం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. గత మేయర్ ముల్లంగి నందీశ్ ప్రతి బుధవారం ఆక్రమణలు తొలగింపునకు పూనుకునే వారు. కొన్ని రోజులు చేసి నిలిపివేశారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలని కోరారు. సామాజిక కార్యకర్త మేకల ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొళగల్లు వద్ద 297 ఎకరాలలో తాగునీటి చెరువు నిర్మించి, తాగునీటిని నిల్వ చేసుకుని నిత్యం నగరానికి సరఫరా చేయాలని కోరారు. బహిరంగ జిమ్‌లు దుస్థితికి చేరుకున్నాయి. వాటిని మరమ్మతులు చేసి స్థానిక ప్రజలకు అనుకూలం చేయాలని కోరారు. ఉలూరు సిద్ధేశ మాట్లాడుతూ పాలికె అనుమతి లేకుండా పాఠశాలలు ఇళ్లలో నిర్వహిస్తున్నారు. వాటి నుంచి పన్నులు వసూలు చేయాలని కోరారు. వేణుగోపాల్ మాట్లాడుతూ వార్డుల సమితులను ఏర్పాటు చేయాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న మేయర్ పూజారి గాదెప్ప, చిత్రంలో కమిషనర్ మంజునాథ, తదితరులు

సమావేశంలో సలహాలు ఇస్తున్న సామాజిక సేవా కార్యకర్త ఆర్.వెంకటరెడ్డి

పాత్రికేయులకు క్షేమ నిధి స్థాపించాలి: కర్ణాటక కార్యనిరత పత్రికర్తల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వీరభద్రగౌడ మాట్లాడుతూ రాష్ట్రంలో వేర్వేరు జిల్లాల్లో నగర పాలికె నుంచి కష్టాల్లో ఉన్న మాధ్యమ ప్రతినిధులను ఆదుకోవడానికి పాలికె రూ.50లక్షలతో పాత్రికేయుల క్షేమనిధిని ప్రారంభించాలని కోరారు.

2060 ప్రణాళిక ప్రకారం తాగునీటి సరఫరా

బళ్లారి నగర పాలికెలో పెరుగుతున్న జనాభా అనుగుణంగా 2060 నాటికి పెరిగే జనాభాను దృష్టిలో ఉంచుకుని 1.20లక్షల ఎంఎల్‌డీ తాగునీటిని సరఫరా చేయడానికి కేంద్రం నుంచి రూ.600 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కమిషనర్ మంజునాథ తెలిపారు. నగరంలో ప్రభుత్వ ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో స్వచ్ఛత కాపాడాలి. వీధి కుక్కల నియంత్రణ కోసం ఇప్పటికే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, రేబిస్ వ్యాక్సిన్లు వేస్తున్నామని పాలికె అధికారులు వివరించారు.

సలహాలతో అభివృద్ధి చేస్తాం

నగర పాలికె బడ్జెట్ ముందస్తు సమావేశంలో వివిధ వర్గాల వారు సూచనలు, సలహాలు ఇచ్చారు. మీ సలహాలతో నగర పాలికెలో స్వచ్ఛత, రహదారులు, తాగు నీరు, వీధి దీపాలు, ఇతర సౌకర్యాలు కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తాం. నగర ప్రజలు సహకరించాలని మేయర్ పూజారి గాదెప్ప కోరారు.

చకచకా క్రస్ట్‌గేటు తొలగింపు పనులు

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్రలో పాతబడిన క్రస్ట్‌గేట్ల తొలగింపు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ నెల 5 నుంచి గేట్ల బిగింపు ముందస్తు పనులు చేపట్టడం తెలిసిందే. మొదటి రోజు 18వ క్రస్ట్‌గేటు కొంత భాగాన్ని కోసి తీశారు. తాజాగా 20వ గేటు తొలగింపు పనులు జరిగాయి. 20 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పు ఉన్న క్రస్ట్ గేట్లు సుమారు 40 టన్నుల బరువు ఉన్నాయి. ప్రస్తుతం డ్యాంలో ఉన్న జలాలు కింది నుంచి గేట్లను సగం తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో పైనుంచి ఐదు అడుగుల మేర గేట్లను కోసుకుంటూ వస్తున్నారు. నీటి నిల్వలు పూర్తిగా తగ్గగానే పనులు త్వరగా పూర్తి చేయవచ్చని ఇప్పటి నుంచే గేట్ల పైభాగాన్ని కొంతమేరకు కోసి తొలగిస్తున్నారు. మంగళవారం తుంగభద్ర మండలి కార్యదర్శి ఒ.రామకృష్ణారెడ్డి, ఇంజినీర్లు పనులను పర్యవేక్షించారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులకు సూచించారు.

తుంగభద్రలో 20వ గేటు తొలగింపు పనులు పర్యవేక్షిస్తున్న మండలి కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఇంజినీర్లు

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

● రూ.23.15 లక్షల విలువైన అక్రమ నిల్వల గుర్తింపు

బళ్లారి, న్యూస్‌టుడే: కలబురగి విభాగ వ్యవసాయ విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలో బృందం మంగళవారం జిల్లాలోని వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగుల మందుల దుకాణాలు, గోదాములపై అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. దాడుల్లో అక్రమంగా సరకు నిల్వ చేసినట్లు గుర్తించి తాఖీదులు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం ఆయకట్టు కింద వరి, మొక్కజొన్న, జొన్న, కంది, శనగలు, ఉద్యానవన పంటలు పండిస్తున్నారు. రైతులు సాగు చేసే పంటలకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరఫరా చేస్తున్నారా? లేదా? అని పరిశీలించడానికి ఆకస్మికంగా దాడులు చేసినట్లు తెలిపారు. కొన్ని దుకాణాల్లో విక్రయిస్తున్న 12 రకాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపామన్నారు. నివేదిక వచ్చిన తర్వాత దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర వ్యవసాయ తనిఖీ అదనపు వ్యవసాయ డైరెక్టర్ బృందం నేతృత్వంలో గోదాములను తనిఖీ చేశారు. వివిధ గోదాముల్లో రూ.23.15 లక్షల విలువైన పురుగుమందులను అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. సరకును స్వాధీనం చేసుకుని దుకాణాలపై హైకోర్టులో కేసు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయశాఖాధికారి మృత్యుంజయ, ప్రవీణ్, శేఖప్ప, గర్జనప్ప, సౌమ్య, బసవరాజ్, సుష్మ, పాల్గొన్నారు.

ఎరువులు, పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

అట్టహాసంగా రథోత్సవం

మాన్వి, న్యూస్‌టుడే: స్థానిక కోనాపూరు పేటలో ఉన్న పట్టణ దేవత మారికాంబ దేవి అమ్మవారి జాతర, రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఒడి నింపే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. దేవికి విశేష అలంకరణ చేసి ఆలయంలో వివిధ ధార్మిక కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా ఆచరించారు. పల్లకిలో అమ్మవారిని ఊరేగించారు. స్వామీజీలు, పార్టీల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, సంస్థల ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

మారికాంబదేవి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఐదేళ్లలోపు బాలలందరికీ పోలియో చుక్కలు

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21న జాతీయ పల్స్ పోలియో దినోత్సవం రోజు ఐదేళ్లలోపు బాలలందరికీ పోలియో చుక్కలు వేయాలని, ఒక్కరు కూడా తప్పించుకోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి సూచించారు. పల్స్‌పోలియో సందర్భంగా మంగళవారం ఇక్కడ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన ముందస్తు సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలియో రహిత భారతావని కోసం కేంద్ర ప్రభుత్వమూ ఈ కార్యక్రమాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మొదటి రోజు కేంద్రాల్లో చుక్కలు వేయాలి, రెండు, మూడో రోజు ఇంటింటా వెళ్లి చుక్కలు వేయాలని సూచించారు. జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్లలోపు బాలల సంఖ్య 1,21,585 ఉండగా, 1040 పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. జడ్పీ అధికారి అన్నదానయ్య, వైద్యాధికారులు భాస్కర్, జంబయ్య పాల్గొన్నారు.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు సూచనలు ఇస్తున్న డీసీ కవితా మన్నికేరి

రూ.10కే 10 కట్టల కొత్తిమీర

ఈ చిత్రంలో రెండు చేతుల్లో కొత్తిమీర పట్టుకుని విక్రయిస్తున్న ఆమె పేరు సత్యమ్మ.. 50 ఏళ్లుగా కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తన జీవితంలో రూ.10కి 10 కట్టల కొత్తిమీర విక్రయించడం ఇదే తొలిసారి అని చెబుతున్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. కొత్తిమీర ధర మాత్రం తగ్గిపోవడం ఇదే మొదటి సారి అన్నారు. చలి పెరిగిపోవడంతో ఆకుకూరల దిగుబడి ఎక్కువై ఒక్కసారిగా ధరలు పడిపోయాయి. రైతులు 100 కట్టల కొత్తిమీర మోపును వ్యాపారులకు రూ.70 నుంచి రూ.80లకు విక్రయిస్తున్నారు. వ్యాపారులు కట్ట రూ.1కు విక్రయిస్తున్న దృశ్యాలు మంగళవారం బళ్లారి ఏపీఎంసీలో కనిపించాయి. మిగిలిన ఆకుకూరలు ధరలూ తగ్గిపోయాయి.

-బళ్లారి, న్యూస్‌టుడే

మార్కెట్‌లో కొత్తిమీర విక్రయిస్తున్న సత్యమ్మ

కన్యకా పరమేశ్వరీ సేవలో హంపీ పీఠాధిపతి

దువ్వూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైఎస్సార్ కడప జిల్లా దువ్వూరు మరకత వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని మంగళవారం హంపీ పీఠాధిపతి విరూపాక్ష వేద నారాయణ స్వామి సందర్శించారు. పీఠాధిపతికి దువ్వూరు ఆర్యవైశ్యులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. మరకత సహిత కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు లింగం పట్టాభిరామయ్య, అరవేటి సుబ్బారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతి విరూపాక్ష వేద నారాయణ స్వామి

ఆ ముగ్గురి మరణం.. నిగూఢమే

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాజధాని నగర పరిధి తావరకెరెకు చెందిన ఒకే కుటుంబ సభ్యులు.. మాదమ్మ (60), సుధ (35), మానీశ్ (14) అనే వారి మరణానికి సంబంధించి చిక్కుముడులు ఇంకా వీడలేదు. వీరు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారని భావిస్తుండగా.. ఇంట్లో విషానికి సంబంధించిన ఎటువంటి సీసాలు, పొట్లాలు, ఆహారం లభించలేదు. ఆదివారం ఉదయమే వారు తమిళనాడులోని ధర్మపురిలో ఒక ఆలయానికి వెళ్లి వచ్చారు. ఆలయంలో ఇచ్చిన ప్రసాదంలో విషం కలుపుకొని ఉంటారని సుద్దగుంటపాళ్య ఠాణా పోలీసులు అనుమానిస్తున్నారు. మరణోత్తర పరీక్షల నివేదిక కోసం వేచి చూస్తున్నామని డీసీపీ సారా ఫాతిమా తెలిపారు.

నేడు సర్వోన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి రాక

✦ ప్రత్యేక బృందంతో గనుల లీజుల పరిశీలన

కర్ణాటక - ఆంధ్రప్రదేశ్‌లోని గనులు

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఇనుప ఖనిజ గనులను సర్వోన్నత విశ్రాంత న్యాయమూర్తి సుధాంశు ధూలియా బుధవారం సరిహద్దులోని ఆంధ్రప్రదేశ్‌లోని గనులను పరిశీలించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మలపనగుడి అంతరగంగమ్మ కొండపై గనులను పరిశీలిస్తారు. ఓబుళాపురం గనులు లీజ్ దారులు సరిహద్దులను చెరిపేసి, 2.95 కిలోమీటర్ల పొడువు రహదారిని అటవీ సంరక్షణ చట్టం ప్రకారం అనుమతి పొందకుండా నిర్మించుకున్నారు. స్టేషన్ 8 దగ్గర నిర్మించేందుకు అనుమతి ఇచ్చినా స్టేషన్ 7 సమీపానికి మార్చారు. స్టేషన్ నం-10 వద్ద మరో రహదారిని నిర్మించి రాష్ట్ర సరిహద్దు దాటి కర్ణాటకలోని ఇతర గనుల లీజ్‌లోకి చొరబడి సుమారు 29.37 లక్షల మెట్రిక్ టన్నుల ఖనిజాన్ని రవాణా చేసినట్లు సర్వోన్నత న్యాయస్థానంలో సమర్పించారు. ఈ ప్రాంతాలను న్యాయమూర్తి పరిశీలించనున్నారు. 2022 ఆగస్టు 22న అమికస్ క్యూరీ నోటీసు పరిగణనలోకి తీసుకున్న తర్వాత లీజు ఇచ్చిన గనుల సరిహద్దులు, రిజర్వు ఫారెస్టు సరిహద్దులను ఖారారు చేయడానికి కమిటీ ఇప్పటికే పరిశీలించింది.

డ్రోన్ల సాయంతో సర్వే పూర్తి

కర్ణాటక - ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకాలోకి వచ్చే గనులను డ్రోన్ల సాయంతో సర్వే పూర్తి చేశారు. వాటిలో అంతరగంగమ్మ కొండ 68.50 హెక్టార్లు, సిద్ధాపురం పరిధిలోకి వచ్చే బీఐటీపీ కంపెనీ 27.12 హెక్టార్లు, వై.మహబలేశ్వరప్ప సన్స్ పేరు మీద ఉన్న 20.24 హెక్టార్లు, ఓఎంసీ-1 పేరు మీద ఉన్న 25.98 హెక్టార్లు, ఓఎంసీ-2లోని 39.50 హెక్టార్లలో గనుల సరిహద్దులను గుర్తించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది

ఓబుళాపురం అనుబంధ గనుల కంపెనీల అక్రమంగా రూ.884 కోట్ల విలువైన 29.37 లక్షల మెట్రిక్ టన్నుల ముడి ఇనుప ఖనిజం విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమంగా సంపాదించిన రూ.884 కోట్లు వసూలు చేయాలని గనుల లీజుదారుడు టపాల గణేష్ ప్రభుత్వానికి లేఖ రాసినా ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

నేడు తనిఖీలు : ఇప్పటికే డ్రోన్ల ద్వారా సర్వే పూర్తి చేసిన గనులను సర్వోన్నత న్యాయస్థానం మాజీ న్యాయమూర్తి సుధాంశు ధూలియా పరిశీలిస్తారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక అటవీ శాఖ, గనుల భూవిజ్ఞానశాఖాధికారులతో బళ్లారి నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకోనున్నారు.

నిరంతరం పోరాటం చేస్తున్నాం

ఆంధ్రప్రదేశ్‌లో గనుల లీజు పొంది. కర్ణాటకలోకి చొరబడి 29.37 లక్షల మెట్రిక్ టన్నుల ముడి ఇనుప ఖనిజం అక్రమంగా తరలించి రూ.884 కోట్లు అక్రమంగా సంపాదించారు. దీన్ని వసూలు చేయాలని ప్రభుత్వానికి లేఖ రాశాం. సరిహద్దులపై నిరంతర పోరాటం చేయడంతోనే గనుల లీజులను గుర్తించారు. నేడు సర్వోన్నత న్యాయస్థానం మాజీ న్యాయమూర్తి వస్తున్నారు. తమకు న్యాయం జరుగుతుందని నమ్మకం ఉంది. దీనిపై నిరంతరం పోరాటం చేస్తాం.

- టపాల గణేష్, గనుల లీజుదారుడు

EENADU Classifieds

BUSINESS SERVICES

ఎటువంటి పెట్టుబడి లేకుండా మీఖాళీ సమయంలో మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయించుట ద్వారా ప్రతినెల అద్భుతమైన ఆదాయం పొందే వ్యాపార అవకాశం. ✆ 8317528192

JOBS

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

MARKETING/ SALES

Urgent job for sales experience in Rice. Broker also. ✆ 9866180977

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

నిరసన ప్రదర్శన చేపట్టిన జిల్లా రైతు సంఘం ప్రతినిధులు

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ధర్నా

చెళ్లకెర (చిత్రదుర్గం): జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 2,400 చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ప్రతినిధులు పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో రైతులు వేల టన్నుల మొక్కజొన్న పండించారని, మార్కెట్‌లో క్వింటాల్ ధర రూ.1,600 కూడా పలకడం లేదన్నారు. రైతులు నిల్వ చేసుకోలేక చేతికి అందిన ధరలకు విక్రయించడంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతోందని వాపోయారు. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా దక్కడం లేదన్నారు. ప్రధాన కార్యదర్శి నిజలింగప్ప, కార్యదర్శి రామరెడ్డి, ప్రతినిధులు సురేశ్‌కుమార్, తిప్పేస్వామి, నిరంజనమూర్తి, సదాశివప్ప, కుమార్ పాల్గొన్నారు.

దోపిడీ కేసులో ముగ్గురు దోషులకు కారాగార శిక్ష

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: మొలకాల్మూరు తాలూకా హీరేహళ్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి ఇంటి తలుపులను పగుల కొట్టి రూ.6.52లక్షల నగదు, నగలు, చరవాణులను దోచుకొని పరారైన కేసులో అభియోగాలు నిర్ధారణ కావడంతో ముగ్గురు దోషులకు మొలకాల్మూరు కోర్టు తలా మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 50 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. శిక్షకు గురైన దోషులను రంగుల ప్రసాద్, శ్రీరాం విజయకుమార్, శివరాజ్‌గా తెలిపారు. 2024 జులై 9న అర్ధరాత్రి దుండగులు తిప్పేస్వామి ఇంటి తలుపులను పగులకొట్టి శ్రీనిధి, పుష్పలతను ఆయుధాలతో భయపెట్టారు. మొక్కజొన్నలు విక్రయించగా వచ్చిన నగదును బీరువాలో దాచి ఉంచగా ఆ సొమ్ము, బంగారు నగలు, చరవాణులను లాక్కొని పరారయ్యారు. తళకు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతప్ప కేసును విచారించి నిందితులపై అభియోగ పత్రాన్ని కోర్టుకు దాఖలు చేశారు. అభియోగాలు నిర్ధారణ కావడంతో దోషులకు కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

దోషులు రంగుల ప్రసాద్, శ్రీరాం విజయకుమార్, శివరాజ్

కౌర్‌కు పిచ్చాసుపత్రే దిక్కు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : కాంగ్రెస్ అధిష్ఠానానికి రూ.500 కోట్ల నగదు ఇచ్చే వారెవరైనా ముఖ్యమంత్రి పీఠం అందుకోవచ్చని పంజాబ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య చేసిన వ్యాఖ్యలను ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఖండించారు. నవజ్యోత్ కౌర్‌ను తక్షణమే పిచ్చాసుపత్రిలో చేర్పించాల్సిన సమయం ఆసన్నమైందని సలహా ఇచ్చారు. పంజాబ్‌లో 2027లో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా తన భర్త పేరును ప్రకటిస్తే ఆయన క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారని ఆమె పేర్కొన్నారు. కానీ ఏ పార్టీకీ ఇవ్వడానికి తమ వద్ద నగదు లేదని, అధికారం వస్తే పంజాబ్‌ను స్వర్ణ రాష్ట్రంగా మార్చుతామని ఆమె తెలిపారు. తాము పంజాబీల సంక్షేమం కోసమే మాట్లాడతామన్నారు. గత శనివారం గవర్నర్ గులాబ్ చంద్ కటారియాను ఆమె కలిసి మాట్లాడారు. పంజాబ్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలను డీకే శివకుమార్ ఖండించారు. విపరీత వ్యాఖ్యలు చేసిన కౌర్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

వైభవంగా గణేశ్, గాయత్రి రథోత్సవం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా బంగారిక్యాంపులో మంగళవారం గణేశ్, గాయత్రి రథోత్సవం ఘనంగా జరిగింది. కేవలం మహిళలే నిర్వహించే ఉత్సవంలో భాగంగా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ జయజయ ధ్వనుల మధ్య వారు తాళ్లను పట్టుకొని రథాన్ని లాగారు. క్యాంపులోని సిద్ధాశ్రమం, శ్రీఅన్నపూర్ణేశ్వరి జనసేవా కల్యాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో 12 ఏళ్లుగా ఆధ్యాత్మిక ప్రవచనం, గణేశ్, గాయత్రి రథోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడి గాయత్రీదేవి రథాన్ని మహిళలే లాగుతారు. ఈ నెల నాలుగు నుంచి ప్రవచన కార్యక్రమాలను ఆశ్రమం గురువులు సిద్ధరామేశ్వర శరణు, సదానంద శరణులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి వేడుకలకు వేంచేసిన శ్రీశైలం జగద్గురువు శ్రీమద్ గిరిరాజ సూర్య సింహాసనాదీశ్వర స్వామిని భక్తులు అడ్డపల్లకిలో ఘనంగా ఊరేగించారు. క్యాంపులో ఈ వేడుక అర్ధరాత్రి వరకూ జరిగింది.

అడ్డపల్లకిలో శ్రీశైల జగద్గురువు

పూర్ణకుంభాలతో వస్తున్న మహిళా భక్తులు

కాలువలకు యథావిధిగా నీటిని విడుదల చేయండి

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్ర నుంచి ఎల్లెల్సీ, హెచ్చెల్సీ కాలువలకు యథావిధిగా నీటిని విడుదల చేయాలి. కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల కోరికపత్రం (ఇండెంట్) ప్రకారమే ఆ రాష్ట్రాల వాటా జలాలను కాలువలకు విడుదల చేయాలని పర్యవేక్షక ఇంజినీర్లు సలహా ఇచ్చారు. మంగళవారం టీబీ డ్యాంలోని మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మూడు రాష్ట్రాల పర్యవేక్షక స్థాయి ఇంజినీర్ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో వారు మాట్లాడారు. మండలి పర్యవేక్షక ఇంజినీరు నారాయణ్ నాయక్ అధ్యక్షత వహించారు. నవంబరులో జరిగిన తుంగభద్ర నీటిపారుదల సలహా సమితి నిర్ణయాల మేరకు వచ్చే ఏడాది జనవరి 10 వరకూ కాలువలకు నీటిని విడుదల చేస్తామని నారాయణ్ నాయక్ తెలిపారు. తాగునీటిని ఇబ్బంది కాకుండా చూసుకోవాలని ఇంజినీర్లు సూచించారు. ఈ నెల 20 తరువాత తుంగభద్రకు కొత్త గేట్ల బిగింపు పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. మునిరాబాద్, యరమరాస్, కర్నూల్, అనంతపురం పర్యవేక్షక ఇంజినీర్లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

నాడోజ పురస్కార గ్రహీత వి.టి.కాళెకు సన్మానం

సండూరు (బళ్లారి), న్యూస్‌టుడే: ప్రముఖ చిత్ర కళాకారుడు, నాడోజ పురస్కార గ్రహీత వి.టి. కాళెను కర్ణాటక మరాఠా సముదాయం అభివృద్ధి మండలి అధ్యక్షుడు జి. హెచ్. మరియోజీవరావ్ సండూరులో సన్మానించారు. మండలి అధ్యక్షుడు మంగళవారం పట్టణంలోని ఎల్.బి.ఎస్. కాలనీలో నివాసముంటున్న డా.వి.టి.కాళె నివాసానికి చేరుకుని చర్చించారు. మరాఠా అభివృద్ధి కోసం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నాను. అందులో భాగంగానే సండూరు పట్టణంలో పర్యటించినట్లు చెప్పారు. వి.టి. కాళె సమాజానికి పెద్ద ఆస్తి, ఆరోగ్యంగా జీవనం సాగించాలని సూచించారు. వి.టి.కాళె సతీమణి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వి.టి.కాళెను సన్మానం చేస్తున్న మండలి అధ్యక్షుడు జి.హెచ్.మరియోజీవరావ్, తదితరులు

బాల్య వివాహాలను అరికట్టాలి

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చట్టపరమైన చర్యలను సమర్థంగా అమలు చేయాలని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ అధికారులకు గట్టిగా సూచించారు. జిల్లా నూతన సంకీర్ణ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో బాల్య వివాహ కేసులు పునరావృతమవుతున్నాయి. ఇది చట్టవిరుద్ధమన్నారు. బాల్య వివాహాలు చేస్తే వాటిపై తీసుకునే కఠిన, చట్టపరమైన చర్యలపై సంఘాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ మాట్లాడారు. బాల్య వివాహాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భం దాల్చిన స్త్రీలు 35 కిలోల బరువు మాత్రమే ఉండటం విచారకరమని సీఈవో తెలిపారు. దీనిపై స్పందించిన పాలనాధికారి జిల్లాలో ఉపవిభాగ డీఎస్పీలతో సమావేశం నిర్వహించి, పెళ్లిళ్లకు షామియానా ఉపకరణాలను, పంపిణీ చేసే వారితో పాటు సహా వివాహ వేడుకకు సంబంధించిన సమాచారాన్ని తనకు జిల్లా పాలనాధికారికి సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

సమావేశానికి హాజరైన వివిధశాఖాధికారులు

వసతి గృహాల్లో సహాయవాణి 1098 ఏర్పాటు చేయాలి

జిల్లాలో అన్ని వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫోన్ చేయడానికి స్మార్ట్ కార్డులను ఉపయోగించాలి. తల్లిదండ్రుల నంబరు మాత్రమే ఉండేలా చూడాలన్నారు. సహాయ వాణికి ఫోన్ చేయడానికి 1098 కూడా నమోదు చేయాలన్నారు. బాలికలు విద్యకు దూరంగా ఉంటే సంబంధించిన అధికారులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులను సంప్రదించిన వివరాలు సేకరించాలన్నారు. దీని ద్వారా విద్యార్థులు సమాచారం తెలుసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

మాట్లాడుతున్న డీసీ నాగేంద్ర ప్రసాద్, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమనిలకు సమాచారం ఇస్తున్న సీడీపీ నాగరాజు

ఫలితాల సాధనకు శ్రమించండి

జిల్లాలో పదోతరగతి ఫలితాలను పెంచడానికి ప్రతి పాఠశాలను పర్యవేక్షించడానికి జిల్లా స్థాయి అధికారులను నియమించాలి. ప్రతి అధికారి అత్యున్నత అధికారులు నెలకు రెండు సార్లు పాఠశాలను పర్యవేక్షించాలని జడ్పీ సీఈవో సుమైర్ ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో మార్పులు వచ్చే విధంగా శ్రమించాలన్నారు. వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి సమాచారాన్ని పంచుకోవాలని సీఈవో తెలిపారు. న్యాయమూర్తి రాజేష్ ఎన్. హొసమని, ఏఎస్పీ నవీన్‌కుమార్, అధికారులు రామకృష్ణ, సుభద్రతాదేవి, త్రివేణి పత్తార్, వివిధశాఖాధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

మాట్లాడుతున్న పంచమసాలి సముదాయ నాయకులు

నేడు బెళగావిలో మౌన ధర్నా

కారటగి: కూడలసంగమ పీఠాధిపతి నేతృత్వంలో బుధవారం బెళగావిలో మౌన ధర్నా జరుపుతున్నట్లు కూడల సంగమ పంచమసాలి పీఠ దాసోహ సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెన్నబసప్ప సుంకద, పంచమసాలి సముదాయ తాలూకా అధ్యక్షుడు బసవరాజ ఎత్తినమని తెలిపారు. కారటగిలో వారు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పంచమసాలి సముదాయాన్ని 2ఏ జాబితాలో చేర్చాలంటూ గతేడాది డిసెంబరులో విధానసభ సమావేశాల సమయంలో బెళగావిలో ధర్నా చేస్తుండగా పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ నల్లపట్టీలతో మౌన ధర్నా చేస్తామన్నారు.

ఉద్యోగ భద్రత కోసం ధర్నా

ధర్నా చేస్తున్న సంజీవని పథకం కార్యకర్తలు

గంగావతి: ఉద్యోగ భద్రత కల్పించాలని సంజీవని పథకం కార్యకర్తలు మంగళవారం కొప్పళలో ధర్నా చేశారు. తాము పదేళ్లుగా ఎన్ఆర్ఎల్ఎం పథకం కింద పనిచేస్తూ మహిళా సంఘాలను స్థాపించినట్లు చెప్పారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు శ్రమిస్తున్నామన్నారు. గృహాల్లో ఆర్థికంగా బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల స్థాపనలకు పొందుపరచుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో నమోదైన మహిళా సమాఖ్యల్లో ఉన్నం చేర్చాలన్నారు. రాష్ట్ర సంచాలకుడు జి. నాగరాజ్, జిల్లా సంచాలకులు గోస్‌సాబ్, అంజనమ్మ, శరణమ్మ, పల్లవి పాల్గొన్నారు.

సంకీర్ణ భవనమా.. సమస్యల చిరునామా

భద్రత కరవై.. నిర్వహణ లోపాలు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిలో నూతన జిల్లా పాలనాధికారి కార్యాలయ భవనం ప్రారంభోత్సవం జరిగి మూడేళ్లు గడిచినా.. మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం, ఉన్న వాటిని సరిగ్గా నిర్వహణ లేకపోవడంతో అధికారులు, సిబ్బంది, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బళ్లారి నగర నడిబొడ్డున డా.రాజ్‌కుమార్ రహదారిలో 17.13 ఎకరాల్లో ఉన్న నూతన భవనాన్ని కర్ణాటక హౌసింగ్ బోర్డు రూ.25 కోట్లతో నిర్మించింది. ప్రాంగణంలో తారు రహదారుల కోసం సుమారు రూ.5 కోట్లు వరకు ఖర్చు చేశారు.

14 ప్రభుత్వ కార్యాలయాలు

నూతన జిల్లా సంకీర్ణ భవనంలో 14 వివిధ ప్రభుత్వ కార్యాలయాలు కొలువుదీరాయి. ఈ భవనంలో జిల్లా పాలనాధికారి కార్యాలయంతో పాటు తహసీల్దార్ కార్యాలయమూ ఉంది. ముఖ్యమైన సమావేశాలు నిర్వహించడానికి ప్రత్యేక సభాభవనం కూడా ఉంది. ప్రభుత్వ శాఖల్లో ప్రజలకు మెరుగైన సేవలు చేయడానికి ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు.

అసౌకర్యాలకు నిలయంగా మారి..

జిల్లా సంకీర్ణ భవనం విశాలమైన ప్రదేశంలో ఉన్నా.. రాత్రి పూట ముగ్గురు హోంగార్డులు కాపలాగా ఉంటారు. భద్రత లేకపోవడంతో లిఫ్ట్ పరికరాలను దొంగిలించారు. భవనం మొత్తం ఎ, బి, సి బ్లాక్‌లకుగాను ఓ బ్లాక్‌లో మాత్రమే శుద్ధి తాగునీటి కేంద్రం ఉంది. సరైన పార్కింగ్ వ్యవస్థ లేకపోవడంతో వాహనాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. భవనం వెనుక విశాలమైన ప్రదేశం, చెట్లు ఉండటంతో పార్కింగ్‌కు ఉపయోగించుకోవచ్చు. ప్రజల కోసం కట్టించిన మరుగుదొడ్లు ఇప్పటికే దుస్థితికి చేరుకున్నాయి. వాటిని సరిగ్గా నిర్వహించడం లేదు. భవనం మొదటి, రెండో అంతస్తులను మాత్రమే శుభ్రం చేస్తున్నారు. మూడో అంతస్తును శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రంగా మారింది. ప్రతి నిత్యం వివిధ పనులపై వేలాది మంది వస్తున్న ఓ క్యాంటీన్ కూడా కనిపించడం లేదు. నందిని క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

నిర్వహణ లోపం

ప్రతి జిల్లాలో జిల్లా పరిపాలన భవనంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల నిర్వహణకు ఖర్చులు చెల్లిస్తున్నారు. రెవెన్యూ శాఖ అధికారులకు నిర్వహణ కోసం డబ్బు అందుతుంది. ఈ భవనం సరిగ్గా నిర్వహించడం లేదు. ప్రభుత్వ శాఖలు నిర్వహణకు ప్రతి నెలా డబ్బులు చెల్లిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం రూ.32లక్షలు చెల్లించాల్సి ఉంది. పదవీ పూర్వ శాఖ రూ.96 వేలు, దేవరాజ అరసు కార్పొరేషన్ రూ.2.94 లక్షలు చెల్లించాల్సి ఉంది.

నూతన జిల్లా సంకీర్ణ భవనం

లిఫ్ట్ లేక ఇబ్బందులు

నూతన జిల్లా సంకీర్ణ భవనంలో మూడు అంతస్తులు ఉన్నాయి. వెళ్లడానికి మూడు బ్లాక్‌లలో లిఫ్ట్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం ముందు ఉన్న లిఫ్ట్ మినహా మిగిలిన రెండింటిలో పరికరాలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. రెండు లిఫ్ట్‌లు ఐదు నెలలుగా పనిచేయడం లేదు. కార్యాలయాల్లో విధులు నిర్వహించే దివ్యాంగులు, అధికారులు, సిబ్బందులు పడుతున్నారు. సీసీ కెమేరాలు కనిపించలేదు. విశాలంగా భవనంలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తే అనుకూలంగా ఉంటుందని ఓ ఉన్నతాధికారి తెలిపారు. చుట్టుపక్కల మురికివార్డులు ఉండటం వల్ల హోంగార్డులు భద్రత చాలకపోవడంతో ఈ మధ్య దొంగతనాలు జరుగుతున్నాయని సిబ్బంది పేర్కొంటున్నారు.

మరమ్మతుల పాలైన లిఫ్ట్

ఆక్రమణలను తొలగించి రహదారి వేయండి

పురసభ అధికారి, అధ్యక్షుడికి వినతిపత్రం అందజేస్తున్న 14వ వార్డు ప్రజలు

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: పురసభ వ్యాప్తిలోని 14వ వార్డులో ఆక్రమణలను గుర్తించి కట్టడాలను తొలగించి సిమెంట్ రహదారి వేయించాలని స్థానిక ప్రజలు పురసభ అధ్యక్షుడు టి.శేఖర్, ముఖ్య అధికారి మంగళవారం వినతిపత్రం అందజేశారు. 14వ వార్డు సభ్యుడు నాగభూషణ మాట్లాడుతూ పట్టణంలో ఓ వ్యక్తి 4 ఎకరాలను ఎన్.ఎ. చేసి ఇంటి స్థలాలను విక్రయించారు. 1 నుంచి 41 ఇంటి స్థలాలను బళ్లారి-గెణికెహాళ్ ముఖ్య రహదారిని ఆక్రమించుకుని కట్టడాలు నిర్మించుకున్నారన్నారు. దీంతో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, అత్యవసర వాహనాలు రావడానికి ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. ఆక్రమ కట్టడాలను తొలగించి రహదారి వేయాలని కోరారు. దీనిపై జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకుని వెళ్లినట్లు వివరించారు. ప్రజాపనులశాఖ ఆధ్వర్యంలో రూ.66 లక్షలతో రహదారి వేయించడానికి ఎమ్మెల్యే గణేశ్ ఇప్పటికే భూమిపూజ చేసినట్లు తెలిపారు. పురసభ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

ఇంటింటికీ స్వదేశీ ఉద్యమం

ఇంటింటికీ స్వదేశీ స్టిక్కర్లను ప్రదర్శిస్తున్న మాజీ శాసనసభ్యుడు సోమలింగప్ప, నాయకులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ఇంటింటికీ స్వదేశీ, ఊరూరా స్వదేశీ, దేశం అంతా స్వదేశీ వస్తువులను ఉపయోగించి దేశం ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అందరూ ముందుకు రావాలని మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్. సోమలింగప్ప పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆత్మనిర్భర్ భారత్ సందేశంతో తెక్కెలకోటలో మంగళవారం భాజపా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వదేశంలో తయారైన వస్తువులను ఉపయోగిస్తే దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. అనంతరం స్టిక్కర్లను అంటించారు. తాలూకా అధ్యక్షుడు కుంట్నాళ్ మల్లికార్జున స్వామి, రైతు మోర్చా అధ్యక్షుడు శివరామగౌడ, యువ మోర్చా అధ్యక్షుడు ఎం.ఎస్.సిద్ధప్ప, ప్రధాన కార్యదర్శి గంగాధర పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నినాదాలు చేస్తున్న సీపీఎం కార్యదర్శి మండలి సభ్యుడు యు.బసవరాజు, కార్యకర్తలు

కురుగోడు(బళ్లారి) న్యూస్‌టుడే: కాంగ్రెస్, భాజపా ప్రభుత్వాలు పనికి తగిన వేతనం ఇవ్వకపోవడంతో కార్మికుల జీవనం కష్టంగా మారిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మండలి సభ్యుడు యు.బసవరాజ ఆరోపించారు. సీపీఎం ప్రచార ఆందోళనలో భాగంగా కురుగోడు పట్టణంలో మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాలకు మద్దతు ధర ఇవ్వాలి. కష్టపడి పనిచేసే కార్మికులకు మాసిక వేతనం రూ.20వేలు ఇవ్వాలి. రైతులు, కార్మికులు జీవన ప్రమాణం పెంచడానికి పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. పేదలు, శ్రీమంతులకు ఒకే విధంగా పన్ను విధానం ఉండకుండా, పేదలకు పన్నులు లేకుండా చేయాలన్నారు. అసంఘటిత కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మండలి సభ్యుడు వి.ఎస్.శివశంకర్ మాట్లాడారు. డిసెంబరు 21న బెంగళూరులో నిర్వహించే జనాందోళన ర్యాలీలో 13 డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు. సభ్యులు గాళి బసవరాజ, అమీన్‌సాబ్, శక్రప్ప, హులేప్ప, రామప్ప, ముందకప్ప, బసప్ప, మంజునాథ పాల్గొన్నారు.

విద్యార్థులకు భగవద్గీత బోధన అనవసరం

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాల పాఠ్యాంశాల్లో భగవద్గీత బోధనను పొందుపరచాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి కేంద్ర విద్యాశాఖ మంత్రికి ఉత్తరం రాయడం సమంజసం కాదని సీపీఎం తప్పుబట్టింది. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు ఆర్.భాస్కర్‌రెడ్డి, నాగరత్నమ్మ, బిసాటి మహేశ్ ఇక్కడ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యా రంగంలో కులాలు, మతాలు, ధర్మాల ప్రస్తావన ఉండకూడదని మన రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నారు. అయినప్పటికీ మంత్రి ఉత్తరం రాయడం వెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. మన రాష్ట్రం నుంచి ఎన్నికైన కుమారస్వామి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నాలు చేయాలి, ఇలా చిచ్చుపెట్టే ప్రయత్నాలను వీడాలని హితవు పలికారు. ఆయన ఉత్తరానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రాధాన్యత ఇవ్వకూడదని డిమాండ్ చేశారు.

ఇళ్ల స్థలాల కోసం ప్రదర్శన

కొప్పళలో ప్రదర్శన నిర్వహిస్తున్న వ్యవసాయ కూలీల సంఘం కార్యకర్తలు

గంగావతి,న్యూస్‌టుడే: కొప్పళ పట్టణంలో ఇళ్ల స్థలాలు లేనివారి జాబితా రూపొందించాలని వ్యవసాయ కూలీల సంఘం కోరింది. వారు మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించి నగరసభ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే పలువురు ఇళ్ల స్థలాల కోసం నగరసభకు దరఖాస్తులు పెట్టుకున్నారన్నారు. పలువురు కూలీలకు సొంత ఇళ్లు లేవన్నారు. ప్రభుత్వం కేవలం గ్యారంటీ పథకాలను ఇస్తే సరిపోదన్నారు. దరఖాస్తులు పెట్టుకున్న అందరినీ జాబితాలో చేర్చాలన్నారు. యల్లమ్మ డొళ్ళిన్, సుంకప్ప గదగ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని మెట్రి 110 కేవీ విద్యుత్తు ఉప కేంద్రంలో నిర్వహణ పనులతో బుధవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు ఉండదు. కేంద్రం పరిధి గోనాళు, మెట్రి, మావిన హళ్లి, దేవలాపుర తదితర గ్రామాల వినియోగదారులు సహకరించాలని జెస్కాం ఏఈఈ కె.శ్రీనివాస ప్రసాద్ కోరారు.

మానసిక దృఢచిత్తంతో పరీక్షలు ఎదుర్కోండి

మాట్లాడుతున్న డీహెచ్‌వో డాక్టర్ యల్లా రమేష్‌బాబు

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులు పరీక్షలను ఎదుర్కోవడానికి భయపడకూడదు. మానసికంగా దృఢంగా ఉండాలని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు సూచించారు. జిల్లా విద్యాశాఖ, జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్తంగా మంగళవారం స్థానిక సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాలను డీహెచ్‌వో సందర్శించి ఆరోగ్యం, మానసిక స్థితిపై విద్యార్థినులకు వివరించారు. పరీక్షలు మీ సామర్థ్యాన్ని పరీక్షించవు. అవి మీ దృఢ సంకల్పం, క్రమశిక్షణను పరీక్షిస్తాయని తెలిపారు. ఆత్మవిశ్వాసం, సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఒత్తిడి సాధారణం, ఆందోళనకు గురికాకుండా దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. కష్టపడి పనిచేస్తే మంచి ఫలితాలు పొందుతారు. ఇది మీ జీవితంలో చివరి పరీక్ష కాదు. మీరు ఏమి చేసినా.. మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. ప్రతి రోజు చదువుకోవాలని, గత పరీక్ష ప్రశ్నపత్రాలను పరిశీలించి పురోగతి సాధించాలన్నారు. జిల్లా క్షయ నిర్మూలన అధికారి డా.ఇంద్రాణి పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి. పరీక్షలను ఎలా రాయాలో క్షుణ్ణంగా వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు దేవదానమ్మ, విద్యాశాఖాధికారి ఖుర్షీదుబేగం, గిరీశ్, జగదీష్ పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థినులు

36,326 మంది బాలలకు చుక్కల మందు

సిరుగుప్ప: మాట్లాడుతున్న తాలూకా వైద్యాధికారి బసవరాజ్

సిరుగుప్ప, న్యూస్‌టుడే: తాలూకా వ్యాప్తంగా అయిదేళ్లలోపు చిన్నారులు 36,326 మంది ఉన్నారని, వంద శాతం పోలియో చుక్కలు వేసేందుకు అన్ని శాఖల అధికారులు కలిసి రావాలని తాలూకా వైద్యాధికారి డి.బసవరాజ్ పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన తాలూకా స్థాయి అధికారులు, ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 21 నుంచి 24 వరకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 21న 177 పోలింగ్ బూత్‌లలో ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారన్నారు. మరో మూడు రోజులపాటు ఇంటింటికీ వెళ్లడం, బస్సు ప్రయాణ ప్రాంగణాలు, వలస కూలీలు వద్దకు వెళ్లి మందు వేస్తారని పేర్కొన్నారు. తహసీల్దార్ గౌసియాబేగం మాట్లాడుతూ పోలియో అనేది పిల్లల పాలిట శాపం లాంటిది, దీని నియంత్రణ మన చేతుల్లో ఉందన్నారు. తాలూకా స్థాయి అధికారులు, ఆరోగ్య, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

తాలూకా స్థాయి పోటీలకు ఎంపిక

ప్రతిభా కారంజీ, కళోత్సవ పోటీల్లో విజేతలతో ఉపాధ్యాయులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి అక్షర జ్యోతి పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్యనారాయణ పేటె క్లస్టర్ ప్రతిభా కారంజీ, కళోత్సవ పోటీల్లో విజేతలుగా నిలిచి తాలూకా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ఆవరణలో మంగళవారం విజేత విద్యార్థులకు ప్రమాణ పత్రాలు అందించారు. చిత్ర కళ, భక్తి గీతాలు, కథ చెప్పడం, తదితర పోటీల్లో ఆరుగురు విద్యార్థులు ప్రథమ, ముగ్గురు ద్వితీయ, ఇద్దరు తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రతినిధి సంక్రాంతి వినయ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

శిష్య వేతనాలు చెల్లించాలని నిరసన

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: రాష్ట్రంలో భవన నిర్మాణానికి వసూలు చేస్తున్న సెస్సు నుంచి భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు శిష్య వేతనాలు చెల్లించడం లేదని, కార్మికుల వైద్య చికిత్స బిల్లులను మంజూరు చేయడం లేదని రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంజునాథ్ ఆరోపించారు. మంగళవారం ఇక్కడ భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరసన ప్రదర్శనలకు నేతృత్వం వహించి ఆయన మాట్లాడారు. మూడేళ్ల నుంచి భవన కార్మికుల సంక్షేమ మండలి నిధులు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. పథకాలకు రూ.4 వేల కోట్లు వ్యయం చేశారన్నారు. కార్మికులకు వారి పిల్లలకు సదుపాయాలను కల్పించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. కుమార్, కోశాధికారి ఈశ్వరప్ప, ఉపాధ్యక్షుడు గౌస్‌పీర్ పాల్గొన్నారు.

మహిళా విద్యతోనే సమాజాభివృద్ధి

మాట్లాడుతున్న ఏఐఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి

బళ్లారి, న్యూస్‌టుడే: మహిళల శిక్షణ కోసం శ్రమించిన బేగం రూకెయా పలువురికి ఆదర్శమని అఖిల భారత మహిళా సాంస్కృతిక సంఘటన (ఎ.ఐ.ఎం.ఎస్.ఎస్.) జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి విద్యార్థులకు సూచించారు. ఏఐఎంఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మహమ్మదియా బీఎడ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన బేగం రూకెయా 93వ వర్ధంతిని ప్రారంభించి మాట్లాడారు. బేగం మహిళల శిక్షణ కోసం శ్రమించారు. సమాజంలో పలు సవాళ్లను ఎదుర్కొన్నారు. మహిళల విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రచారం చేశారు. మహిళలకు అవగాహన కల్పించారని తెలిపారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా రాణించాలన్నారు. బేగం రూకెయా మహిళల శిక్షణ కోసమే కాకుండా మహిళల హక్కుల కోసం, ఆర్థిక అభివృద్ధి, స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. సంఘం కార్యదర్శి విజయలక్ష్మి బేగం రూకెయా జీవిత చరిత్ర, పోరాటలను వివరించారు. ప్రధాన ఆచార్యులు పార్వతి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన బీఎడ్ విద్యార్థినులు

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి

మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జీపీ అధ్యక్షురాలు లత, తదితరులు

కారటగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ప్రభుత్వ పంచ గ్యారంటీ పథకాల అనుష్టాన సమితి తాలూకా అధ్యక్షుడు దేవప్ప బావికట్టి అధికారులకు సూచించారు. తాలూకాలోని మర్లానహళ్లి వేంకటేశ్వర కల్యాణ మంటపంలో మంగళవారం జరిగిన తాలూకా స్థాయి పంచ గ్యారంటీ పథకాల ప్రగతి పరిశీలనా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యారంటీ పథకాల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం కళాశాల విద్యార్థుల అనుకూలం కోసం కారటగి నుంచి గంగావతికి బస్సులు నడపాలని మర్లానహళ్లి, శ్రీరామనగర్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చూడాలని ప్రజలు అధికారులను కోరారు. గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు నిడదవోలు లత, పంచ గ్యారంటీ పథకాల అనుష్టాన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజ అరళి, సోమనాథ దొడ్డమని, శకుంతల పాల్గొన్నారు.

యువతకు మార్గదర్శకం - యువ చింతన సమావేశం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ చిగురుపాటి వి.ఎస్.వి.ప్రసాద్

హుబ్బళ్లి (కారటగి), న్యూస్‌టుడే: పండిత పుట్టరాజ గవాయి కళా ప్రతిష్ఠాన ధార్వాడ నిర్వహించిన యువ చింతన సమావేశం యువతకు మార్గదర్శకమని హుబ్బళ్లి స్వర్ణ సమూహ సంస్థల అధిపతి డాక్టర్ వి.ఎస్.వి.ప్రసాద్ తెలిపారు. హుబ్బళ్లి సృజన రంగ మందిరంలో సోమ వారం రాత్రి జరిగిన రెండో యువ చింతన సమావేశం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత, కళాకారులు, వివిధ వృత్తుల్లో రాణించాలనుకునే వారికి ఈ సమావేశం ఎంతో దోహదపడుతుంది. హావేరి, కారవార, ధార్వాడ ప్రాంతాల్లో దాదాపు 5 వేల మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చి వారికి జీవితం గురించి తెలియజేసిందన్నారు. హుబ్బళ్లి - ధార్వాడ మహానగర పాలికె మేయర్ జ్యోతి పాటిల్ మాట్లాడుతూ సాంస్కృతిక రంగంలో యువత మనసు గెలిచి కళకు జీవం పోస్తున్న కత్తి మార్తాండప్ప బృందం సేవలు ప్రశంసనీయమన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన వారిని, ఆదర్శ దంపతులను సత్కరించారు. విశ్రాంత కేఏఎస్ అధికారి భీమసేనరావ్ శింధే యువ చింతన సమావేశ స్మరణ సంచికను విడుదల చేశారు. సునీల బాగేవాడి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠాన అధ్యక్షుడు ఎం.ఎస్.ఫరాస్, ఈరేశ్ అంచటగేరి, సవితా అమరశెట్టి, బషీర్ అహ్మద్ జాగిర్‌దార్, నాగేశ్ అణ్ణిగేరి, విజయలక్ష్మి శెట్టి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

09-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1620.94	1629.45
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	550	4,055
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	9,455	5,175
నీటి నిల్వ (టి.ఎం.సి)	63.998	92.016
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

కాలుష్యం వదిలే వాహనాలు వద్దు

వ్యాసరచన పోటీల్లో విజేతకు ప్రశంసాపత్రం అందిస్తున్న ఆర్టీవో ప్రభుస్వామి

గంగావతి,న్యూస్‌టుడే: అధికంగా పొగ వదిలే వాహనాలను వినియోగించరాదని కొప్పళ ఆర్టీవో ప్రభుస్వామి హిరేమఠ పేర్కొన్నారు. కొప్పళలో మంగళవారం జరిగిన వాయుకాలుష్య మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాహనాలు వదిలే హానికారక కార్బన్‌మోనాక్సైడ్, హైడ్రోకార్బన్, ఆక్సైడ్ ఆఫ్ నైట్రోజన్ ఉంటాయన్నారు. ఇవి ఆరోగ్యానికి హాని కలిగిస్తాయన్నారు. పర్యావరణ స్నేహ వాహనాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. బ్రేక్ ఇన్స్‌పెక్టర్లు జీఎం సురేశ్, విజేంద్ర డవళగి పాల్గొన్నారు.

మహిళా అభివృద్ధి మండలి నుంచి దరఖాస్తుల ఆహ్వానం

హొసపేటె, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర మహిళ అభివృద్ధి మండలి నుంచి 2025-26వ ఆర్థిక సంవత్సరానికి పలు పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఉపసంచాలకురాలు ఎస్.శ్వేతా ఒక ప్రటకనలో తెలిపారు. ఉద్యోగిని, చేతన, లింగత్వ అల్పసంఖ్యాకుల పునరావాస, ధనశ్రీ, దేవదాసీ పునరావాస పథకాల్లో ఆర్థిక సహాయానికి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆసక్తులు సమీపంలోని కర్ణాటక ఒన్, గ్రామ ఒన్ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 15లోగా దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు.

15న జిల్లాస్థాయి ప్రతిభా కారంజీ పోటీలు

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, ఉపాధ్యాయుల సంఘాలు సంయుక్తంగా 15న హొసపేటెలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల జిల్లాస్థాయి ప్రతిభా కారంజీ పోటీలను ఏర్పాటు చేశామని విద్యాశాఖ అధికారి వెంకటేశ్ రామచంద్రప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.పి.ప్రకాశ్‌నగర్‌లో ఉన్న మార్కండేశ్వర పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ప్రారంభిస్తారు. విద్యాశాఖ మంత్రి మధుబంగారప్ప, ఎంపీ తుకారామ్, ఎమ్మెల్యే గవియప్ప, తదితరులు పాల్గొంటున్నారని అందులో పేర్కొన్నారు.

(c) eenadu

మాటలే తూటాలు.. సమస్యలే అస్త్రాలు

సువర్ణసౌధ వెలుపల మంత్రులు, అధికారుల కార్ల వరుస

ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే సురేశ్ కుమార్

ఆవేశంగా.. మాట్లాడుతున్న మంత్రి ప్రియాంక్ ఖర్గే

పెద్దల సభలో స్వరం సవరించుకున్న మంత్రులు బోసురాజు, ఎంబీ పాటిల్

దిగువ సభలోకి ప్రవేశిస్తున్న సిద్ధరామయ్య

మాట్లాడుతున్న మంత్రి మహదేవప్ప

ప్రశ్నిస్తున్న బసనగౌడ పాటిల్ యత్నాళ్

మాట్లాడుతున్న మాగడి ఎమ్మెల్యే బాలకృష్ణ

మాజీ మంత్రి కేఎన్ రాజణ్ణ

విపక్ష నేత ఆర్.అశోక్ ప్రశ్నల వర్షం

చెలువరాయస్వామి వివరణపర్వం

ఎగువసభలో బీకే హరిప్రసాద్ ప్రసంగం

బెళగావి, న్యూస్‌టుడే : సువర్ణసౌధలో నిర్వహిస్తున్న శీతాకాలం శాసనసభ సమావేశాల్లో ఉభయ సభలు వాగ్వాదాలు, చర్చలతో వేడెక్కాయి. ప్రభుత్వం టిప్పు జయంతిని నిర్వహించేందుకు ప్రయత్నిస్తోందని విపక్ష నేత ఆర్.అశోక్ దుయ్యబట్టిన వేళ.. సభ వేడెక్కింది. ఉత్తర కర్ణాటక సమస్యలపైనే చర్చించాలని మరో ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్ డిమాండ్ చేశారు. బీదర్ సహకార చక్కెర పరిశ్రమ పునఃచేతనకు చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రి శివానంద పాటిల్ ఎగువసభలో హామీ ఇవ్వగా, పరిశ్రమల అభివృద్ధికి భూమి కొనుగోలు ప్రక్రియను మరింత సరళం చేస్తామని మంత్రి ఎంబీ పాటిల్ ఎగువ సభకు తెలిపారు. శాసనసభ సమావేశాల్లో ఉత్తర కర్ణాటక ప్రాంతానికి సంబంధించిన చర్చలకు ప్రతి ఒక్కరూ పెద్ద పీట వేయాలని మంత్రి సతీశ్ జార్కిహొళి కోరారు. దిగువ సభలో పలువురు, మంత్రులు, సభ్యులు ఎక్కువ సమయం ముచ్చట్లతో కాలం వెళ్లదీశారు. ఎగువ సభలో తలపాగాలు, కండువాలతో వచ్చిన భాజపా సభ్యులతో అధికార పార్టీ సభ్యులు కొంత సేపు వాగ్యుద్ధానికి దిగారు.

చీడపీడలపై సమీక్ష

వచ్చే జనవరి నుంచి కొబ్బరి పంటలకు సోకిన తెగుళ్లపై సమీక్ష చేపడుతున్నట్లు ఉద్యానవనాల శాఖ మంత్రి ఎస్.ఎస్.మల్లికార్జున వివరించారు. కాంగ్రెస్ సభ్యుడు మధు మాదేగౌడ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ జులైలో సమీక్ష చేపట్టాల్సి ఉందని, వర్షాలు కారణంగా వాయిదా పడిందన్నారు. చీడపీడల కారణంగా 3,24,250 హెక్టార్ల పంట దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. మైసూరు, తుమకూరు, హాసన, మండ్య, బెంగళూరు దక్షిణ, చిక్కమగళూరు, దావణగెరె జిల్లాల్లో సమస్య విపరీతంగా ఉందన్నారు.

- చిక్కనాయకనహళ్లి పురసభ పరిధిలో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి అమృత నగరోత్థాన పథకం కింద రూ.10 కోట్లు విడుదల చేసినట్లు నగరాభివృద్ధి శాఖమంత్రి భైరతి సురేష్ తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు రమేష్‌బాబు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ స్వచ్ఛభారత్ మిషన్ కింద చెత్త నిర్మూలన పథకాన్ని అమలులోకి తెచ్చినట్లు గుర్తు చేశారు.

ఎగువ సభలో రవి, చలువాది నారాయణ స్వామిలతో బోసురాజు, చెలువరాయస్వామి వాగ్యుద్ధం

పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్ర పారిశ్రామిక విధానం- 2025-30 సమగ్రాభివృద్ధి లక్ష్యంగా బెంగళూరు మినహా ఇతర వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు భారీ, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి ఎం.బి.పాటిల్ వెల్లడించారు. ఆయన మంగళవారం బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో భాజపా సభ్యుడు కేశవప్రసాద్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. అన్ని జిల్లాల్లో పారిశ్రామికవాడలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. కొత్తగా కర్ణాటక క్లీన్ మొబిలిటి విధానం-2025-30, కర్ణాటక ఏరోస్పేస్ డిఫెన్స్ విధానం-2022-27 ప్రస్తుతం అమలులో ఉన్నట్లు చెప్పారు. పారిశ్రామిక విధానాల అమలుకు ఆయా ప్రదేశాల్లో భూస్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తవిధానాల ప్రకారం 1888 పథకాలకు ఆమోదముద్ర వేశామని, అందుకు రూ.5,03,539 కోట్ల పెట్టుబడులు వస్తాయని, దానివల్ల 6,92,591 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ప్రస్తుతం 67 పథకాలు అమలులోకి రావడంతో 93,925 మందికి ఉపాధి దక్కిందన్నారు. మొత్తం పథకాలు అమలులోకి రావాలంటే ఐదేళ్ల సమయం పడుతుందన్నారు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	55
క్యారెట్-	70
బీరకాయలు-	55
క్యాబేజీ-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	80
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(మామూలు)-	20
వెల్లుల్లి-	140
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120
పండ్లు, ఫలాలు ధరలు	
వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

EENADU Classifieds

BUSINESS SERVICES

ఎటువంటి పెట్టుబడి లేకుండా మీఖాళీ సమయంలో మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయుంచుట ద్వారా ప్రతినెల అద్భుతమైన ఆదాయం పొందే వ్యాపార అవకాశం. ✆ 8317528192

JOBS

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 8977639662,89776 39663.

MARKETING/ SALES

Urgent job for sales experience in Rice. Broker also. ✆ 9866180977

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కౌర్‌కు పిచ్చాసుపత్రే దిక్కు

డీకే శివకుమార్ ఆగ్రహం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : కాంగ్రెస్ అధిష్ఠానానికి రూ.500 కోట్ల నగదు ఇచ్చే వారెవరైనా ముఖ్యమంత్రి పీఠం అందుకోవచ్చని పంజాబ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య చేసిన వ్యాఖ్యలను ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఖండించారు. నవజ్యోత్ కౌర్‌ను తక్షణమే పిచ్చాసుపత్రిలో చేర్పించాల్సిన సమయం ఆసన్నమైందని సలహా ఇచ్చారు. పంజాబ్‌లో 2027లో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా తన భర్త పేరును ప్రకటిస్తే ఆయన క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారని ఆమె పేర్కొన్నారు. కానీ ఏ పార్టీకీ ఇవ్వడానికి తమ వద్ద నగదు లేదని, అధికారం వస్తే పంజాబ్‌ను స్వర్ణ రాష్ట్రంగా మార్చుతామని ఆమె తెలిపారు. తాము పంజాబీల సంక్షేమం కోసమే మాట్లాడతామన్నారు. గత శనివారం గవర్నర్ గులాబ్ చంద్ కటారియాను ఆమె కలిసి మాట్లాడారు. పంజాబ్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలను డీకే శివకుమార్ ఖండించారు. విపరీత వ్యాఖ్యలు చేసిన కౌర్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

వినయ్‌కు జామీను నిరాకరణ

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : ధార్వాడ జిల్లా పంచాయతీ సభ్యుడు యోగేశ్ గౌడ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ కారాగారం పాలైన ఎమ్మెల్యే వినయ్ కులకర్ణికి బెయిలు ఇచ్చేందుకు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో సాక్షుల విచారణ కొనసాగుతోందని, ఆయనకు బెయిలు ఇస్తే మళ్లీ వారిపై ప్రభావాన్ని చూపించే ప్రమాదం ఉందని పోలీసుల తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. తొమ్మిదేళ్ల కిందటి హత్య కేసులో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు అవకాశం ఉండదని వినయ్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను న్యాయమూర్తి తోసిపుచ్చారు.

నీతి పాఠాలు చెప్పొద్దు: రాజణ్ణ

బెళగావి, న్యూస్‌టుడే : తనకు ఎవరూ నీతులు బోధించనవసరం లేదని మాజీ మంత్రి కేఎన్ రాజణ్ణ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రికి ఆప్తునిగా గుర్తింపు ఉన్న రాజణ్ణ త్వరలో భాజపాలో చేరతారని మాగడి ఎమ్మెల్యే బాలకృష్ణ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలను రాజణ్ణ తీవ్రంగా పరిగణించారు. తనకు ఎవరి సలహాలూ అవసరం లేదని, నీతులు బోధించవద్దని కరకుగా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో పుష్కరకాలంగా ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలు చేస్తూ వచ్చానని గుర్తు చేశారు. కొందరు చేసే వ్యాఖ్యలను పట్టించుకునే అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్‌కు అవకాశం ఇస్తే ఆయన మంత్రివర్గంలో తాను చేరనని గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటించారు.

హోరిహబ్బకు అనుమతి

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : జల్లికట్టు తరహాలో హోరిహబ్బ నిర్వహించేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతి మంజూరు చేసింది. దీపావళి సందర్భంగా హావేరి, హానగల్, హిరేకెరూరు, రాణెబెన్నూరు, బ్యాడగి, రట్టిహళ్లి, శికారిపుర, ఆనవట్టి, శిగ్గావ్, శివరసి, ముండగోడు, సవణూరు, దావణగెరె, హరిహర, హొన్నాళి, శివమొగ్గ ప్రాంతాల్లో హోరిహబ్బను ఆచరిస్తారు. దీనిపై పోలీసులు నిర్బంధం విధించడంతో వీటిని నిర్వహించే సంఘాలు, సంస్థల ప్రతినిధులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. షరతులను పాటిస్తూ ఈ క్రీడను నిర్వహించుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఇకపై హోరిహబ్బ నిర్వహించుకోవచ్చని జస్టిస్ ఎం నాగప్రసన్న ఆదేశాలు జారీ చేశారు.

కానరాని నేపాలీ దంపతుల జాడ

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : వైద్యురాలు, ఆమె కుటుంబ సభ్యులకు ఆహారంలో మత్తు మందు కలిపి, నిద్రలోకి జారుకున్న అనంతరం దొంగతనానికి పాల్పడి పరారైన నేపాలీ దంపతుల కోసం బ్యాడరహళ్లి ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు. భరత్‌నగరకు చెందిన డాక్టర్ లలిత కుమారి నివాసానికి పని వెతుక్కుంటూ నెల కిందటే ఆ నేపాలీలు వచ్చారని సమాచారం. తన ఇంటి ఆవరణలోని ఔట్ హౌస్‌లో వారు ఉండేందుకు ఆమె అనుమతించింది. ఇటీవల వైద్యురాలు, ఆమె భర్త, కుమారుడికి ఇచ్చిన ఆహారంలో మత్తు మందు కలిపారు. ఇంట్లో 55 గ్రాముల ఆభరణాలు, నగదు దొంగిలించి పరారయ్యారు. వైద్యురాలి ఫిర్యాదుతో నిందితుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

మాస్టారూ.. ఇంత కోపమా?

బెంగళూరు (రామమూర్తినగర) : పట్టరానంత కోపంతో ఏడో తరగతి చదువుతున్న ఓ బాలుడిని తీవ్రంగా కొట్టిన ఆరోపణలపై ఒక డ్రిల్ మాస్టారిని హుళిమావు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. చెంపలపై ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో అతని బుగ్గలు రెండూ వాచిపోయాయి. ఆసుపత్రిలో చికిత్స ఇప్పించి, అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు మాస్టారిని అరెస్టు చేశారు.

నగరంలో లారీలు మాయం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : నగరంలో గత నెల రోజుల్లో తమ లారీలు దొంగతనమయ్యాయని పది మంది వాహన యజమానులు ఆయా ఠాణాల్లో ఫిర్యాదు చేశారు. తమ పాతిక లారీలు, అందులోని సరకును దొంగిలించిన వారిని గుర్తించాలని ఫిర్యాదు చేసినా, ఇప్పటి వరకు నిందితులు దొరకలేదని ఆక్రోశించారు. లారీ యజమానులు, ఏజెంట్లను వంచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం ప్రతినిధి మహాబలేశ్వర్ డిమాండ్ చేశారు.

సువర్ణసౌధ ముట్టడికి విఫలయత్నం

వేదికపై నుంచి మాట్లాడుతున్న విజయేంద్ర

బెళగావి, న్యూస్‌టుడే : ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపిస్తూ భాజపా నేతృత్వంలో రైతులు, కూలీలు సువర్ణసౌధను ముట్టడించేందుకు విఫలయత్నం చేశారు. కుందానగరిలోని మాలిని మైదానంలో భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర, విపక్ష నేతలు అశోక్, చలువాది నారాయణ స్వామి, పార్టీ నాయకులు సీటీ రవి, రేణుకాస్వామి, విశ్వనాథ్ తదితరులు మంగళవారం ఈ ఆందోళన నిర్వహించారు. అక్కడే రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మొక్కజొన్న, చెరకుకు మద్దతు ధర ఇవ్వడం, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం, వరద నష్టం పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం మొండి చేయి చూపిస్తోందని విజయేంద్ర దుయ్యబట్టారు. సమావేశం అనంతరం చర్నాకోలు పట్టుకుని, తలకు పసుపు రంగు తలపాగా ధరించి, భుజంపై ఆకుపచ్చ కండువా వేసుకుని సువర్ణ సౌధ వైపు అడుగులు వేశారు. సువర్ణ సౌధ వరకు వారు చేరుకోక మునుపే పోలీసులు వారిని బంధించి, బస్సుల్లోకి ఎక్కించి, స్థానిక ఠాణాకు తరలించారు. బస్సుల్లో నుంచే ఆందోళనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొంత సమయం అనంతరం ఆందోళనకారులకు వ్యక్తిగత పూచీకత్తుపై స్టేషన్ బెయిలు ఇచ్చి విడిచి పెట్టారు.

ఎంపీ రేణుకాచార్యను అడ్డగిస్తున్న పోలీసు అధికారి

బస్సులో నుంచి నినాదాలు చేస్తున్న విజయేంద్ర

ప్రభుత్వ వ్యతిరేక చిత్రాలతో నిరసన ప్రదర్శనలో రైతులు

శివుడికి పట్టం తథ్యం: ఇక్బాల్

బెళగావి, న్యూస్‌టుడే : వచ్చే ఏడాది జనవరిలో ముఖ్యమంత్రిగా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బాధ్యతలు చేపడతారని రామనగర ఎమ్మెల్యే ఇక్బాల్ హుసేన్ వ్యాఖ్యానించారు. ఆయన బెళగావిలో విలేకరులతో మాట్లాడుతూ జనవరి 6 లేదా 9న శివకుమార్ ప్రమాణ స్వీకారం ఉంటుందని చెప్పారు. సిద్ధరామయ్యపై నాకు విపరీతమైన గౌరవం ఉందని, ముందుగా ఇచ్చిన హామీ ప్రకారం శివకుమార్‌కు పీఠాన్ని త్యాగం చేస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసిన తరువాతే అందరూ తన మాటను విశ్వసిస్తారని పేర్కొన్నారు. మరో వైపు తన సోదరునికి ముఖ్యమంత్రిగా అవకాశం లభిస్తుందని బమూల్ అధ్యక్షుడు డీకే సురేశ్ ధీమా వ్యక్తం చేశారు. తన తండ్రి పూర్తి కాలం అధికారంలో ఉంటారని ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్ర సిద్ధరామయ్య వ్యాఖ్యలను తాము పట్టించుకోమని సురేశ్ వ్యాఖ్యానించారు. యతీంద్ర వ్యాఖ్యలకు డీకే శివకుమార్ స్పందిస్తూ 'చాలా సంతోషం. మంచిది. కానీయండి. రాష్ట్రానికి మంచి జరగాలి..' అని వ్యాఖ్యానించారు.

ఆ ముగ్గురి మరణం.. నిగూఢమే

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాజధాని నగర పరిధి తావరకెరెకు చెందిన ఒకే కుటుంబ సభ్యులు.. మాదమ్మ (60), సుధ (35), మౌనీశ్ (14) అనే వారి మరణానికి సంబంధించి చిక్కుముడులు ఇంకా వీడలేదు. వీరు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారని భావిస్తుండగా.. ఇంట్లో విషానికి సంబంధించిన ఎటువంటి సీసాలు, పొట్లాలు, ఆహారం లభించలేదు. ఆదివారం ఉదయమే వారు తమిళనాడులోని ధర్మపురిలో ఒక ఆలయానికి వెళ్లి వచ్చారు. ఆలయంలో ఇచ్చిన ప్రసాదంలో విషం కలుపుకొని ఉంటారని సుద్దగుంటపాళ్య ఠాణా పోలీసులు అనుమానిస్తున్నారు. మరణోత్తర పరీక్షల నివేదిక కోసం వేచి చూస్తున్నామని డీసీపీ సారా ఫాతిమా తెలిపారు.

కూడళ్లు కిటకిట

మంత్రులు, ప్రముఖుల రాకపోకలు లేకపోయినా బెంగళూరు నగరంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగింది. మెట్రో రైళ్లు, బస్సుల్లో రద్దీ ఉండడంతో ఎక్కువ మంది సొంత వాహనాలను తీయడం, పలు ప్రాంతాలలో రహదారి విస్తరణ, వైట్‌ట్యాపింగ్ పనులు కొనసాగుతూ ఉండడంతో రద్దీ కొనసాగుతోందని ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ప్రధాన కూడళ్ల వద్ద వాహన రద్దీని తగ్గించేందుకు, అంబులెన్సులకు మార్గం ఇప్పించేందుకు ట్రాఫిక్ పోలీసులు శ్రమించారు.

-న్యూస్‌టుడే, గాంధీనగర

ఖరీదైన వాహనాలే లక్ష్యం

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : విలాసవంతమైన, ఖరీదైన వాహనాలే లక్ష్యంగా చేసుకుని దొంగతనానికి పాల్పడుతున్న అయూబ్ ఖాన్ (26) అనే యుకుకుడిని కుంబళగూడు ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. చంద్రా లేఅవుట్‌కు చెందిన నిందితుడి నుంచి రూ.3 లక్షల విలువైన నాలుగు బైకులు జప్తు చేసుకున్నారు. దొంగిలించిన ఒక వాహనాన్ని బ్యాటరాయనపుర టెంట్‌హౌస్ వద్ద విక్రయించే ప్రయత్నంలో దొరికిపోయారు. నిందితుని అరెస్టుతో కుంబళగోడు, హెచ్ఏఎల్, విజయనగర, బ్యాటరాయనపుర ఠాణాల పరిధిలో జరిగిన నాలుగు దొంగతనం కేసులు పరిష్కారం అయ్యాయని ఇన్‌స్పెక్టర్ మంజునాథ హూగార్ తెలిపారు.

హత్య కేసులో అరెస్టు

హావేరి, న్యూస్‌టుడే : రాణెబెన్నూరుకు చెందిన లలితా కరబసప్ప బ్యాడగి (42) అనే వ్యక్తిని హత్య చేసిన చంద్రప్ప శివలింగప్ప సణ్ణమల్లప్ప (36)ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఒక హోటల్‌లో వీరిద్దరూ పని చేసేవారు. భర్త మరణించిన అనంతరం లలిత ఒంటరిగా బాడుగ ఇంట్లో ఉండేది. ఆమెతో పరిచయం వివాహేతర సంబంధంగా మారింది. ఆమె మరో వ్యక్తితోనూ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో గత ఆదివారం చాకుతో ఆమె గొంతు కోసి హత్య చేసి పరారయ్యాడు. రాణెబెన్నూరు ఠాణా పోలీసులు గాలింపు పూర్తి చేసి హంతకుడ్ని అరెస్టు చేశారు.

పండ్ల వ్యాపారికి కటకటాలు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పగటి వేళల్లో పండ్ల వ్యాపారం చేసుకుంటూ, రాత్రుళ్లు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న పండ్ల వ్యాపారి మహ్మద్ తంజీమ్ (33)ను మహదేవపుర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. మైసూరుకు చెందిన నిందితుడు డీఆర్‌డీఓ టౌన్‌షిప్ నివాసి సుబీమన్ మ్యాథ్యూ నివాసంలో కొద్ది రోజుల కిందట దొంగతనానికి పాల్పడ్డాడు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి నిందితుడ్ని అరెస్టు చేశారు. అతని నుంచి రూ.29.40 లక్షల విలువైన 245 గ్రాముల ఆభరణాలను జప్తు చేసుకున్నారు.

చకచకా క్రస్ట్‌గేటు తొలగింపు పనులు

తుంగభద్రలో 20వ గేటు తొలగింపు పనులను పర్యవేక్షిస్తున్న మండలి కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఇంజినీర్లు

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్రలో పాతబడిన క్రస్ట్‌గేట్ల తొలగింపు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ నెల 5 నుంచి గేట్ల బిగింపు ముందస్తు పనులు చేపట్టడం తెలిసిందే. మొదటి రోజు 18వ క్రస్ట్‌గేటు కొంత భాగాన్ని కోసి తీశారు. తాజాగా 20వ గేటు తొలగింపు పనులు జరిగాయి. 20 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పు ఉన్న క్రస్ట్ గేట్లు సుమారు 40 టన్నుల బరువు ఉన్నాయి. ప్రస్తుతం డ్యాంలో నిల్వ ఉన్న జలాలు కింద నుంచి గేట్లను సగం తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో పైనుంచి ఐదు అడుగుల మేర గేట్లను కోసుకుంటూ వస్తున్నారు. నీటి నిల్వలు పూర్తిగా తగ్గగానే పనులు త్వరగా పూర్తిచేయవచ్చని ఇప్పటి నుంచే గేట్ల పైభాగాన్ని కొంతమేరకు కోసి తొలగిస్తున్నారు. మంగళవారం తుంగభద్ర మండలి కార్యదర్శి ఒ.రామకృష్ణారెడ్డి, ఇంజినీర్లు పనులను పర్యవేక్షించారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులకు సూచించారు.

తిరుమల దర్శనానికి ఎమ్మెల్యేల సాయం

మంత్రి రామలింగారెడ్డి

ఈనాడు, బెళగావి : తిరుమలలో శ్రీవారి దర్శనానికి ఇకపై కర్ణాటక ఎమ్మెల్యేల సిఫార్సులను పరిగణించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) యాజమాన్యానికి మనవి చేసినట్లు కర్ణాటక దేవాదాయశాఖ మంత్రి రామలింగారెడ్డి వెల్లడించారు. ఆయన బెళగావిలో నిర్వహిస్తున్న విధానసభ సమావేశాల్లో భాజపా ఎమ్మెల్యే ఎస్.ఆర్.విశ్వనాథ్ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఆంధ్ర, తెలంగాణా ఎమ్మెల్యేల మాదిరిగా కర్ణాటక ఎమ్మెల్యేల సిఫార్సు పత్రాలతో దర్శన సదుపాయాలు కల్పించాలని మనవి చేశామన్నారు. ఇదే సమయంలో తిరుమలలో నిర్మించిన కర్ణాటక భవన్‌లో 3స్టార్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ఈ గదుల నిర్వహణకు రూ.160 మాత్రమే వ్యయం చేస్తుండగా, ఈ మొత్తాన్ని రూ.300లకు పెంచి సదుపాయాలు మెరుగుపరుస్తామన్నారు. ఈ భవన్ నిర్మాణం నాసిరకంగా ఉండటంతో ఏడాదిలోగానే గదుల పైకప్పు పెచ్చులూడినట్లు విశ్వనాథ్ చేసిన ఆరోపణలను మంత్రి తోసిపుచ్చారు. ఇకపై భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్న మంత్రి.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, గవర్నర్‌లతో ఈ అంశంపై అవసరమైన రీతిలో చర్చించి ఈ సదుపాయాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

సహ సమాచారమివ్వని అధికారులకు జరిమానాలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి సకాలంలో సమాచారం ఇవ్వని అధికారులు డాక్టర్ కిరణ్, మధురాజ్‌లకు సమాచార హక్కు కమిషన్ జరిమానా విధించింది. బెళత్తూరు నివాసి వెంకటేశ్ దొమ్మసంద్ర గ్రామంలోని తమ భూమికి సంబంధించిన వివరాలు కోరుతూ ఆరేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. అప్పటి నుంచి వివరాలు ఇవ్వకపోవడంతో ఆయన ఇటీవల కమిషన్ ముందు ఫిర్యాదు చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసినా వారిద్దరూ స్పందించకపోవడంతో తలా రూ.25 వేలు జరిమానా విధిస్తూ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

అరుదైన రోబోటిక్ శస్త్రచికిత్స

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఇన్ఫెక్టివ్ ఎండోకార్డిటిస్, కోమోర్బిటీలతో హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్న ఒక మహిళకు (53) అత్యంత సంక్లిష్టమైన రోబోటిక్ డబుల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్‌ను బెంగళూరు అపోలో ఆసుపత్రి వైద్యులు పూర్తి చేశారు. ఆధునిక శ్రేణి డాక్టర్ జి.విన్సీ- సర్జికల్ వ్యవస్థను వినియోగించి ఈ తరహా శస్త్రచికిత్సను నిర్వహించినట్లు ఆసుపత్రిలోని రోబోటిక్ కార్డియాక్ సర్జరీ విభాగం జాతీయ డైరెక్టర్ డాక్టర్ సత్యకి నంబాల మంగళవారం ఇక్కడ తెలిపారు. అపోలో ప్రముఖులతో కలిసి ఆమె మాట్లాడుతూ తక్కువ కోతతో, పూర్తి కచ్చితత్వంతో రోబోటిక్ సర్జరీలను చేసే విధానాన్ని దేశంలో అతి తక్కువ ఆసుపత్రులు అనుసరిస్తున్నాయన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి మూడు రోజుల్లోనే ఇంటికి వెళ్లిందని తెలిపారు. హృద్రోగ సమస్యలతో పాటు రోగి ఆర్థరైటిస్, ఊబకాయం, థైరాయిడ్ తదితర సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ తరహా రోగికి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం తమ ఆసుపత్రి చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. సమావేశంలో సీఈఓ అక్షయ్, వైద్యుడు గిరీశ్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అపోలో వైద్యులు

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఇందిరా క్యాంటీన్లలో పాల ఉత్పత్తుల అమ్మకాలు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: నగరంలోని ఇందిరా క్యాంటీన్లలో కె.ఎం.ఎఫ్- నందిని ఉత్పత్తులు విక్రయించనున్నారు. క్యాంటీన్‌కు వచ్చే వ్యక్తులతో పాటు బయట వ్యక్తులకు పాలు పెరుగు నెయ్యి తదితర ఉత్పత్తులు అందుబాటులో ఉంచుతామని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. నష్టాల్లో ఉన్న ఇందిరా క్యాంటీన్లను గట్టు ఎక్కించేందుకు నూతన ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఇందిరాక్యాంటీన్‌కు వచ్చే ప్రజల సంఖ్య తక్కువ కావడంతో ఖాళీగా ఉన్నాయి. అందువల్ల వాటిల్లో నందిని ఉత్పత్తులు విక్రయించాలని తీర్మానించినట్లు తెలిపారు. ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉంచామని అనుమతి వచ్చిన వెంటనే అమ్మకాలు ప్రారంభిస్తామన్నారు.

పొలంలో చిరుత ఆటకట్టు

మైసూరు, న్యూస్‌టుడే: నాగరహొళె అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న నేరళె గ్రామంలోని ఓ చెరకు తోటలో చిరుత, రెండు పిల్లలు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. వన్యప్రాణులను గాలించేందుకు అధికారులు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. శివకుమార్ అనే రైతుకు చెందిన పొలంలో చిరుత, పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. గత నాలుగేళ్లుగా ఒక చిరుత తన పొలంలోకి వచ్చి పిల్లలను పెట్టి వెళ్తోందని శివకుమార్ చెప్పడంతో అధికారులు కంగుతిన్నారు. అది తనను ఏమీ చేయడం లేదని, ఒక మూల పిల్లలను పెట్టి, అది వెళ్లిపోయాక ఆయుక్త వెళ్లిపోతుందని చెప్పారు. అధికారులు కార్యాచరణ ప్రణాళిక చేసి చిరుత, దాని పిల్లలను పట్టుకుని నాగరహొళె అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారు.

హోసూరు కబుర్లు

ఘనంగా సోనియా జన్మదినోత్సవం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మురళీధరన్ నేతృత్వంలో అన్నదానం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

హోసూరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ 79వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వేడుకలను కార్యకర్తలు ఘనంగా ఆచరించారు. ఆమె దేశానికి అందించిన సేవలు, కుటుంబ త్యాగాల గురించి ప్రజలకు మాట్లాడారు. హోసూరు కార్పొరేషన్ పరిధిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ.మురళీధరన్ నేతృత్వంలో మంగళవారం గాంధీ విగ్రహం వద్ద ఉన్న వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె చిత్రపటం వద్ద కేకు కోసి పంచారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మహదేవన్, కిర్గిజ్‌గణేశ్, మహిళా విభాగం నాయకురాలు సరోజ, లలిత, రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అధినేతకు ఎంపీ శుభాకాంక్షలు

సోనియా నివాసానికి వెళ్లిన కృష్ణగిరి ఎంపీ గోపీనాథ్

హోసూరు,న్యూస్‌టుడే: తమ అధినేత్రి కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఢిల్లీ వెళ్లిన ఎంపీ కె.గోపీనాథ్ ఆమె నివాసానికి వెళ్లి స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. సోనియా కొద్ది సేపు తమిళనాడు రాజకీయ పరిస్థితి గురించి ఎంపీతో ముచ్చటించారు. రాష్ట్ర స్థితిగతుల గురించి ఆమెతో చర్చించినట్లు గోపీనాథ్ తెలిపారు. ఆయన వెంట తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సెల్వపెరుందగై ఉన్నారు.

తళి రోడ్డులో అభివృద్ధి పనులు

హోసూరు,న్యూస్‌టుడే: నగర పరిధిలో రూ.575 కోట్ల ఖర్చుతో 45 వార్డుల్లో భూగర్భ మురుగు కాలువ నిర్మాణం పనులు దశల వారీగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తళి రోడ్డులో వార్డు నెంబరు 37కు సంబంధించి టి.వి.ఎస్.నగరు శివారు మంజునాథ నగరు, సహాశివ నగరు, టాటా లే అవుట్ కాలనీల్లో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక కార్పొరేటరు, ట్యాక్స్ కమిటీ ఛైర్మన్ చెన్నీరప్ప నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు.

సందడిగా వైట్ కోట్ వితరణ

వేదికపై నూతన వైద్యులు

హోసూరు,న్యూస్‌టుడే: కృష్ణగిరి జాతీయ రహదారి ఎం.జి.ఆర్.నగర్‌లోని సెయింట్ పీటర్స్ వైద్య కళాశాల్లో వైట్ కోట్ వితరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్లమెంటు సభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.తంబిదురైకు చెందిన ఈ విద్యాలయంలో ఎం.బి.బి.ఎస్.చదువుకొంటున్న విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తంబిదురై విద్యాభ్యాసం తర్వాత వైద్య సేవలు అందించే అంశంపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ లాసియా తంబిదురై, ప్రిన్సిపల్ రాజాముత్తయ్య, ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. మాజీ ఎమ్మెల్యే మునివెంకటప్ప తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, డాక్టర్లు దీపక్ ఆనంద్ తదితరులు హాజరయ్యారు. విద్య, క్రీడల్లో విజేతలకు తంబిదురై బహుమతులు, పత్రాలను అందజేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

బాలతోటనపల్లి పూర్వ విద్యార్థులు

డెంకణీకోట న్యూస్‌టుడే: బాలతోటనపల్లి మహోన్నత పాఠశాలలో 2003, 2004లో 10వ తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం అపూర్వ రీతిలో కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయికలో అందరూ తమ కుటుంబాలు, పిల్లలు, చదువులు, ఉద్యోగాలు తదితరాల గురించి మాట్లాడుకున్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలప్ప, ఉపాధ్యాయులు వెంకటేశ్, రామచంద్ర, సత్యభామ, జయప్రకాశ్, శ్రీధర్ వారి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిషేధంపై ప్రతిజ్ఞ

శూలగిరి (డెంకణీకోట) న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టాలని మంగళవారం శూలగిరి బీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వక్తలు బాలలు చదవడానికే కాని కుటుంబ బాధ్యతల్లో పాలుపంచుకోవడానికి కాదన్నారు. బాలల రక్షణ, విద్యా, ఉద్యోగం మొదలగు అనేక రంగాలలో రాణించే వారిని వివాహం పేరిట కట్టిపడేయడం శాపం అని పేర్కొన్నారు. బాలల హక్కులను ప్రోత్సహించాలని, బాల్య వివాహాల నిషేధంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీడీఓ గోవిందరాజు, గ్రామ అభివృద్ధి సేవకురాలు ఆనంది, శిక్షకురాలు ఆయిషా, స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జలాలుద్దీన్, తమిళరసి, వెంకటేశన్ తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడూ అందుబాటులో ఉంటా..

రేషన్‌షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రన్

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల అత్యవసర వసతులు, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తళి ఎమ్మెల్యే రామచంద్రన్ అన్నారు. నేడు కెలమంగలం శివారు బోడిచిలప్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన రేషన్ షాపు భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘ కార్యదర్శి రమేశ్, ప్రత్యేక అధికారి, బీడీఓ శ్రీనివాసమూర్తి, మాజీ కౌన్సిలర్ జయరాం, సురేంద్రన్, యూనియన్ కార్యదర్శి కృష్ణప్ప, ఉప కార్యదర్శి సోము, మాజీ పంచాయతి అధ్యక్షుడు ఆంజి తదితరులు పాల్గొన్నారు.

ఒకినావా హ్యాట్రిక్ విజయాలు

ముళబాగిలు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో నిర్వహించిన జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో గెలిచిన కేజీఎఫ్‌కు చెందిన ఒకినావా విద్యసంస్థ విద్యార్థులు వరుసగా మూడోసారి ఛాంపియన్లుగా నిలిచారు. విజేతలను అభినందించిన కరాటే మాస్టర్ ఉలగనాథ్ మాట్లాడారు. విద్యార్థులు హ్యాట్రిక్ విజయాలు నమోదు చేయడం హర్షణీయమన్నారు. కరాటేతో పాటు వారు చదువులోనూ ముందంజలో ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో రాష్ట్ర క్రీడాకారుల ఆధిపత్యం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కేరళలోని త్రిశూర్‌లో జరిగిన దక్షిణ భారత అంతర్రాష్ట్ర ఖేలో ఇండియా మహిళల వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో కర్ణాటక క్రీడాకారిణులు ఓవర్‌ఆల్ ప్రశస్తి అందుకొన్నారు. దాంతో జాతీయస్థాయి పోటీలకు అర్హత పొందారు. కర్ణాటక జట్టు తరఫున పాల్గొన్న క్రీడాకారిణుల్లో ఆళ్వాస్‌కు చెందిన విద్యార్థులు రెండు బంగారు, రెండు రజత, మూడు కాంస్య పతకాలను సాధించారు. 48 కిలోల విభాగంలో శ్రావ్యా, 77+విభాగంలో పావని బంగారు పతకాలను గెలుచుకొన్నారు. 53 కిలోల విభాగంలో దీపిక, 58 కిలోల విభాగంలో కాంచన వెండిపతకాలను సాధించారు. 44 కిలోల గ్రూపులో పల్లవి, 63 కిలోల విభాగంలో హంసవేణి, 73 కిలోల గ్రూపులో మానస కాంస్య పతకాలను దక్కించుకున్నారు.

శరవేగంగా చెరువు నీటి శుద్ధీకరణ పనులు

సుజలాం..సుఫలాం

చెరువుకట్టపై చెత్త తీసివేస్తున్న సిబ్బంది

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు నిండుకుండల్లా మారాయి. ఆ వాన నీటి సంరక్షణలో భాగంగా చెత్త తొలగింపు పనులకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) శ్రీకారం చుట్టింది. వాననీటితో పాటు వస్తున్న ప్లాస్టిక్ కాగితాలు ఇతర వస్తువులను సిబ్బంది సేకరించే పనుల్లో నిమగ్నమయ్యారు. ప్లాస్టిక్ చెత్తతో పాటు గుర్రపు డెక్కలను తొలగించారు. చెరువులోకి నీరు ప్రవహించే కాలువల్లో పూడిక తొలగించడం మొదలు పెట్టారు. జేపీనగర, సారక్కి, పుట్టనహళ్లి, అమృతహళ్లి, హెబ్బాళ్, చెల్లఘట్ట, హలసూరు తదితర చెరువుల్లోకి వచ్చిన చెత్తను తొలగించే పనులను చేపట్టి వారంలోగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. చెరువుల్లోకి వచ్చే చెత్త వల్ల నీటి రంగు మారి ఆ ప్రభావం పరిసరాలపై పడుతోంది. తద్వారా దుర్వాసన వచ్చి చుట్టు పక్కల ప్రజలు నివసించలేని పరిస్థితులు వస్తాయి. భూగర్భజలాలు కూడా కలుషితం అవుతాయి. రానున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని శరవేగంగా చెరువుల శుద్ధీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

పుట్టనహళ్లి చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు

భూగర్భ జలాల వృద్ధి..

నీరు శుద్ధంగా ఉంటే భూగర్భజలాలు స్వచ్ఛంగా ఉంటాయి. దుర్వాసన రాదు. ఉత్తమ వాతావరణం నెలకొంటుంది. ప్రస్తుతం ఎంపిక చేసిన 12 చెరువుల్లో వాననీటితో పాటు వస్తున్న చెత్తను తొలగించేందుకు ప్రత్యేక సిబ్బంది బృందాలను ఏర్పాటు చేసినట్లు ప్రాధికార చెరువుల సంరక్షణ విభాగం అధికారులు తెలిపారు. సేకరించిన చెత్త మళ్లీ చెరువులోకి వెళ్లకుండా వెంటనే వాహనాల ద్వారా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. వర్షాలు కురుస్తుండడంతో ఆ నీళ్లు చెరువుల్లోకి ప్రవహిస్తున్నాయి. అవి స్వచ్ఛంగా ఉండేందుకు చర్యలు చేపట్టారు.

రాజాజీనగరలో ధార్మిక వేడుకలు

ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉమేశ్‌శెట్టి తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: రాజాజీనగర విధానసభా క్షేత్రంలో అభయ సేవా ఫౌండేషన్ తరఫున ఈనెల 19 నుంచి మూడు రోజుల పాటు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు ఎ.బి.ఉమేశ్‌శెట్టి తెలిపారు. క్షేత్రంలోని శ్రీరామమందిరం ఆటల మైదానంలో ఏర్పాటు చేస్తున్న ఈ వేడుకల సందర్భంగా ఉమేశ్ శెట్టి, వసంత్‌గిరియార్, అజిత్‌శెట్టి, రాఘవేంద్ర శెట్టి, ప్రవీణ్ సాక్షిమత్ వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మూడురోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో కలశారాధనం, నవదుర్గాదేవి నమస్కారం, గణపతిహోమం టాయన్నారు. నృత్యపోటీల్లో పులిడాన్స్, సేవా సంకల్ప ఊరేగింపు, జానపదజాతర, వీరగాసె, డోలు కుణిత, కంసాళే, తదితర వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఫుట్‌బాల్ పోటీల్లో మంగళూరు జట్టు గెలుపు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం నిర్వహిస్తున్న బీ డివిజన్ లీగ్ పోటీల్లో మంగళూరు క్లబ్ జట్టు 2-0 గోల్స్ తేడాతో రివైవ్ జట్టుపై విజయం సాధించింది మంగళవారం ఫుట్‌బాల్ సంఘం మైదానంలో జరిగిన ఈ పోటీలో విజేత జట్టు తరఫున హాపిస్ రెండు గోల్స్ సాధించాడు. ఏ డివిజన్ గ్రూపులో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో ఆర్‌డబ్ల్యూఎఫ్ జట్టు 2-0 స్కోరుతో బీటీఎం జట్టుపై గెలుపొందగా, మరో పోటీల్లో సైడ్ జట్టు 4-0 గోల్స్‌తో జవహర్ యూనియన్ పై, స్ట్రైకర్ జట్టు 1-0 గోల్స్ తేడాతో రూట్స్ జట్టుపై విజయం సాధించాయి.

మంజునాథస్వామిని దర్శించుకొన్న ధనలక్ష్మి

ధర్మాధికారి వీరేంద్రహెగ్గడే నుంచి ఆశీర్వాదం

కుటుంబసభ్యులతో వీరేంద్రహెగ్గడేను కలిసిన కబడ్డీ క్రీడాకారిణి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: పంచకప్ గెలిచిన భారత కబడ్డీ జట్టు సభ్యురాలు కర్ణాటకకు చెందిన ధనలక్ష్మి పూజారి ధర్మస్థల శ్రీమంజునాథస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ధర్మాధికారి డాక్టర్ వీరేంద్ర హెగ్గడెను కలిసిన ధనలక్ష్మి పూజారి ఆయన ఆశీర్వాదం పొందారు. ప్రపంచ కప్ కబడ్డీ పోటీల్లో పాల్గొని కర్ణాటక పేరును నిలబెట్టినందుకు లెక్కలేనన్ని ప్రశంసలు పొందింది. ఆమె సాధించిన ఘనత పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ వీరేంద్రహెగ్గడే వెన్నుతట్టి ప్రోత్సహించారు. క్రీడారంగంలో మరింత ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి పూజారి తండ్రి నారాయణ పూజారి, తల్లి శశికళ, కోచ్ సి.హెచ్.హంసవతి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

నకిలీ బంగారంతో తాకట్టు యత్నం

పోలీసులకు దొరికిన బెంగళూరు ముఠా

ఈనాడు, పుట్టపర్తి, గోరంట్ల, ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే : నకిలీ బంగారంతో బ్యాంకులో రుణం తీసుకోవాలని కొన్న ముఠా ఆటలు సాగలేదు. ఖరీదైన కారులో మంగళవారం ఆరుగురు సభ్యుల ముఠా బెంగళూరు నుంచి గోరంట్ల చేరుకున్నారు. ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా విడిపోయి వేర్వేరు బ్యాంకుల్లో రుణం పొందడానికి యత్నించారు. వారికి ఖాతాలు కూడా లేవు. అందుకే స్థానిక ఖాతాదారులను తీసుకుని బ్యాంకుల్లోకి ప్రవేశించారు. గతంలోనూ ఇదే తరహాలో మోసపోయిన అనుభవం ఉండడంతో గోరంట్ల బ్యాంకు సిబ్బంది తలుపులు మూసేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ బ్యాంకులో ముగ్గురు దొరికారు. అంతకుముందు మరో ముగ్గురు అదే కారులో ఓబుళదేవరచెరువుకు చేరుకున్నారు. పథకం ప్రకారం తమతో తెచ్చుకున్న నకిలీ బంగారంతో రుణం పొందేందుకు బ్యాంకులోకి సాయంత్రం వేళ ప్రవేశించారు. అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు అప్రమత్తమై గేట్లు మూసేశారు. విషయం పసిగట్టిన అందులోని ఇద్దరు పారిపోయారు. తొలుత గోరంట్లలో బ్యాంకులోకి వచ్చిన ముగ్గురు సభ్యుల ముఠా తాము తీసుకొచ్చిన 16 తులాల బంగారం బ్యాంకు సిబ్బందికి చూపించారు. అది నకిలీదిగా గుర్తించిన సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఓబుళదేవరచెరువులో గత నెల బెంగళూరుకు చెందిన కొందరు డబ్బు రువాపళ్లికి చెందిన ఓ రైతు ద్వారా వడ్డాణం కుదువ పెట్టించి రూ.30 లక్షలు రుణం పొందినట్లు తెలిసింది. మంగళవారం ఇదేమాదిరి 20 తులాల బంగారు ఆభరణాలు తీసుకొచ్చి రుణం కావాలని అడగడంతో బ్యాంకు సిబ్బంది జాగ్రత్త పడ్డారు. ప్రస్తుతం గోరంట్లలో ముగ్గురు, ఓబుళదేవరచెరువులో ఒకరు పోలీసు అదుపులో ఉన్నట్లు తెలిసింది. గతంలో చేసినవారు, ప్రస్తుతం వచ్చినవారు ఒకరేనా..అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. వీరికి సహకరిస్తున్న స్థానికులెవరు? అనే విషయంపైనా దర్యాప్తు జరుగుతున్నట్లు సమాచారం.

మిశ్రమ పంటలతో రైతులకు అదనపు ఆదాయం

పంటల దిగుబడిపై సమీక్ష సమావేశంలో నోడల్ అధికారి అజయ్ నాగభూషణ్ తదితరులు

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: జిల్లా రైతులు వ్యవసాయంలో మిశ్రమ పంటల విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని కేంద్ర సమాచార ప్రసార శాఖ కార్యదర్శి, ప్రధానమంత్రి ధన, ధాన్య, వ్యవసాయ పథకం రాష్ట్ర నోడల్ అధికారి అజయ్ నాగభూషన్ పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జిల్లాలో పంటల దిగుబడిపై నిర్వహించిన సమీక్ష సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో ప్రధానంగా పండే వేరుసెనగ, రాగులు, కందులు, తృణధాన్యాల దిగుబడులు ఆశాజనకంగా లేవన్నారు. ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడిని పెంచి రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పాలనాధికారి వెంకటేశ్, జడ్పీ ఈసీఓ డాక్టర్ ఆకాశ్, వ్యవసాయ శాఖ జేడీ మంజునాథ్, జిల్లా పారిశ్రామిక అభివృద్ధి కేంద్రం జేడీ ఆనంద్, జిల్లా ఉద్యానవన పంటల శాఖ జేడీ సవిత, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తక్షణ చర్యలకు చీఫ్ కమిషనర్ ఆదేశాలు

కస్తూరినగరలో మట్టి రోడ్డును పరిశీలిస్తున్న ముఖ్యాధికారి మహేశ్వరరావు తదితరులు

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: నగరంలోని కస్తూరినగర చుట్టుపక్కల ప్రదేశాల్లో అపరిశుభ్రత, అసంపూర్తిగా ఉన్న పనులను గమనించిన గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు కింద స్థాయి అధికారులపై మండిపడ్డారు. మంగళవారం ఆయన ఉన్నతాధికారులతో కలిసి ఆప్రాంతాన్ని సందర్శించారు. రైలు పట్టాల పక్కన ఏపుగా పెరిగిన మొక్కలు, చెత్త తొలగించకపోవడాన్ని నిలదీశారు. అక్కడ సాగుతున్న వంతెన నిర్మాణ పనులతో పాటు మెట్రో పనులను ఆయన పరిశీలించారు. లేఔట్‌కు సంచరించే మట్టి రహదారిని గురించి వాకబు చేశారు. రైలు పట్టాలు పక్కన ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలని, మొక్కలు తొలగించాలని అశుభ్రతను గురించి రైల్వేశాఖకు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. చెత్త వేసే వారిని గుర్తించి జరిమానా విధించి వసూలు చేయాలని తెలిపారు.

మాతాశిశు మరణాల కట్టడికి సమష్టి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాధికారి శుభాకల్యాణ్

తుమకూరు, న్యూస్‌టుడే: మాతాశిశు మరణాలు సున్నా శాతానికి వచ్చేలా సమష్టిగా కృషి చేద్దామని జిల్లాధికారి శుభాకల్యాణ్ సూచించారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో నిర్వహించిన వైద్య, ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. తుమకూరు జిల్లాలో 2025 ఏప్రిల్-నవంబరు వరకు ఆరుగురు తల్లులు, 176 మంది శిశువులు మృతి చెందడంపై జిల్లాధికారి ఘాటుగా స్పందించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు. మంచి నైపుణ్యం కలిగిన డాక్టర్లు జిల్లాలో ఉన్నప్పటికీ అధిక సంఖ్యలో శిశువులు మరణించడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో పెరుగుతున్న సిజేరియన్ కేసులను తగ్గించాలని 40 శాతం కన్నా ఎక్కువయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని వైద్యాధికారులను శుభాకల్యాణ్ హెచ్చరించారు. అదేవిధంగా గర్భిణులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులకు మొగ్గు చూపేలా సౌకర్యాలు కల్పించాలని జిల్లాధికారి నిర్దేశించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమాధికారి డాక్టర్ చంద్రశేఖర్ జిల్లా సర్జన్ డాక్టర్ అస్గర్‌బేగ్, మహానగర పాలికె ఆరోగ్యాధికారి డాక్టర్ యోగీష్ పలువురు ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

యువకులూ..దురలవాట్లకు బానిసలు కావొద్దు

విద్యార్థినులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

పావగడ, న్యూస్‌టుడే: యువకులు దురలవాట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని పట్టణ సీఐ ఎం.ఆర్.సురేశ్ తెలిపారు. ఆయన పట్టణంలోని ఎస్.ఎస్.కె.బయలు రంగమందిరంలో తుమకూరు, మధుగిరి, పావగడ పోలీసు శాఖ, ప్రభుత్వ కళాశాలల వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మత్తు రహిత తుమకూరు (నశముక్త తుమకూరు) జాగృతి కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు నేటి మొబైల్ ఫోన్లలో దొరికే టెక్నాలజీని తమ ఉత్తమ భవిష్యత్తుకు మాత్రమే ఉపయోగించాలని, సిగరెట్టు, మద్యపానం, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొని తల్లిదండ్రులకు విషాదాన్ని మిగల్చరాదన్నారు. ఈ సందర్భంగా ఇళ్లలో చోరీలు, వాహనాలు, బంగారు నగల చోరీలు, వాహన ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలి అనే అంశాల్ని లఘు చిత్రాల రూపంలో చూపించారు. కార్యక్రమంలో సీఐ గిరీశ్, ప్రభుత్వ పీయూ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణప్ప, శాంతి ఎస్.ఎస్.కె.కళాశాల ప్రిన్సిపల్ మనోజ్‌కుమార్, హరీశ్, ఎస్ఐ శివప్ప, పోలీసు సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విమానాశ్రయం ముట్టడికి ప్రయత్నం

ఠాణా వద్ద వాటాళ్ నాగరాజ్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఇండిగో విమానాలు రద్దు కావడం, ఇతర ఆపరేటర్లు ప్రయాణ ఛార్జీలను ఒక్కసారిగా పెంచడాన్ని ఖండిస్తూ కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ విమానాశ్రయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. కార్యకర్తలతో కలిసి విమానాశ్రయానికి వెళ్తున్న ఆయనను మార్గమధ్యంలోనే పోలీసులు అడ్డగించి అరెస్టు చేశారు. బాగలూరు సమీపంలో కారును అడ్డుకుని, వాటాళ్, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 50కు పైగా ఇండిగో విమాన సేవలు మంగళవారం రద్దయ్యాయి.

సిరూర్‌పార్క్ స్పోర్ట్స్ విజయభేరి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కర్ణాటక క్రికెట్ సంఘం మెట్రో షీల్డ్ కోసం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలో బి.శ్రీకాంత్-156 సాధించిన శతకంతో సిరూర్‌పార్క్ స్పోర్ట్స్ జట్టు వంద పరుగుల తేడాతో మాగడి క్రికెట్ క్లబ్ జట్టుపై విజయం సాధించింది. నగరంలోని వేర్వేరు మైదానాల్లో జరిగిన ఈ టోర్నమెంట్ తొలి పోటీలో మొదట బ్యాటింగ్ చేసిన సిరూర్‌పార్క్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7-347 పరుగుల దీటైన స్కోర్‌ను సాధించింది. 348 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మాగడి జట్టు 40.1 ఓవర్లలో 247 పరుగులకు పది వికెట్లను కోల్పోయి ఓటమి పాలైంది. మరొక పోటీలో జయనగర కోల్ట్స్ జట్టు 44 పరుగుల తేడాతో మాగడికు చెందిన ఎలెవెన్ బ్రదర్స్ క్రికెట్ జట్టు పై గెలుపొందింది.

ఆభరణాల చోరీ: సమగ్ర దర్యాప్తునకు డిమాండ్

ముళబాగిలు, న్యూస్‌టుడే: చింతామణి సంకెల్లహళ్లి కర్ణాటక గ్రామీణ బ్యాంక్ ఖాతాదారుల బంగారు ఆభరణాల కేసును సమగ్ర దర్యాప్తు చేయాలని దివంగత బ్యాంక్ మేనేజర్ లోక్‌నాథ్ భార్య శైలజ డిమాండ్ చేశారు. ఆమె కోలారులోని పాత్రికేయభవనంలో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. ఈ కేసులో నిందితుడు వైవీ నాగరాజ్‌ను మళ్లీ విచారణ చేయాలని కోరారు. 1992లో వినియోగదారులు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. అదే ఏడాది నవంబరు 29న తన భర్త నిరపరాధినంటూ డెత్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు మరోసారి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి అసలు దోషులను కటకటాల్లో పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

బస్సు నుంచి డీజిల్ చోరీ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: రాంపుర గ్రామం పెట్రోలు బంకు సమీపంలో నిలిపి ఉన్న బీఎంటీసీ బస్సు నుంచి కొందరు యువకులు డీజిల్ దొంగిలించారు. బస్సును నిలిపి టీ తాగేందుకు డ్రైవరు, కండక్టరు వెళ్లిన సమయంలో నిందితులు రూ. 11 వేల విలువైన 120 లీటర్ల డీజిల్‌ను దొంగిలించారని, సీసీ కెమెరా ఫుటేజీలో గుర్తించారు. డ్రైవరు ఫిర్యాదుతో ఆవలహళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఓ వైపు చలిపులి..మరో పక్క గ్రామసింహాలు

తళి రోడ్డు పబ్లిక్‌పార్క్ సమీపంలో కుక్కలు

బేరికె, న్యూస్‌టుడే: హోసూరు, శూలగిరి తాలూకాల్లో శునకాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ప్రతి గ్రామంలో నెలకు కనీసం 200 మంది వీధి కుక్కల కాటుకు గురవుతున్నారు. తళి రోడ్డులోని పబ్లిక్ పార్క్ సమీపంలోనూ కుక్కలు బాగా పెరిగిపోవడంతో జనం భయభ్రాంతులకు గురౌతున్నారు. వందలాది మంది కుటుంబసమేతంగా ఈ పార్క్‌కు వస్తుంటారు. సందర్శకులపై వీధి కుక్కలు యథేచ్ఛగా దాడులు చేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు కనీసం ఇళ్ల బయటకు రాలేని పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. బేరికె, అత్తిముగం, బాగలూరు, శూలగిరి తదితర గ్రామాల్లో పగలూ రాత్రి తేడా లేకుండా సంచరిస్తూ వాహనదారులు, పాదచారులను భయపెడుతున్నాయి. అసలే చలితీవ్రతకు గజగజ వణుకుతున్న జనం గ్రామ సింహాల బెడదతో బయటకు రావడానికే జంకుతున్నారు. నెలక్రితం బేరికె సమీపంలోని అత్తిముగం గ్రామంలో సుమారు 30కిపైగా వీధికుక్కలు ఇష్టారాజ్యాంగా తిరుగుతూ ఆరుబయట పెంచుకుంటున్న కోళ్లు, గొర్రెలపై దాడి చేశాయని స్థానికులు వాపోతున్నారు. బాగలూరు, బేరికె, అత్తిముగం తదితర పట్టణాల్లో మాంసం దుకాణాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ శునకాలు వ్యర్థాల కోసం తిరుగుతూ అటుగా వచ్చిన ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిని నియంత్రించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.

రాయితీ వినియోగానికి మరో మూడు రోజులే

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: మోటారు వాహన చట్టాలు ఉల్లంఘించి చెల్లించవలసిన జరిమానాల్లో సగం మాత్రమే చెల్లించే రాయితీ మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. నవంబరు 21 నుంచి మంగళవారం సాయంత్రం వరకు రూ. 16,63,15,100 జరిమానాగా వసూలయ్యాయి. మొత్తం 5,88,127 కేసులను రద్దు చేశారు. డిసెంబరు 12 అర్ధరాత్రి వరకు ఈ రాయితీ అందుబాటులో ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు.

క్విజ్ పోటీల్లో సహాన పాఠశాల ప్రథమం

విజేతలయిన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

పావగడ,న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో కోటగుడ్డ సహాన పాఠశాల విద్యార్థుల బృందం ప్రతిభ చాటారు. స్థానిక వి.ఎస్.పబ్లిక్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తాలూకా స్థాయి పోటీలు నిర్వహించారు. సహాన పాఠశాల విద్యార్థులు మెరుగ్గా రాణించి ప్రథమ స్థానంలో నిలిచి ప్రశంసాపత్రాలను అందుకొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల నిర్వాహకుడు ఎన్.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ఎస్.నరసింహప్ప, ఉపాధ్యాయులు జీనిష్, జిజో, లీలావతి, మమత, శ్వేత, మరియాలు అభినందించారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

కేంద్రమంత్రిని ఏకవచనంతో పిలవడం తగదు

రాయచూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఏక వచనంతో సంబోధించడం తగదని నగరసభ మాజీ అధ్యక్షురాలు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లలితా హితవు పలికారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపించారు. అగౌరవంగా మాట్లాడ్డం మనువాదమా, సిద్ధరామయ్య వాదమా, రాహుల్ వాదమా అని ప్రశ్నించారు. తాను గ్రామీణ భాషలో వ్యాఖ్యానించానని సీఎం సమర్థించుకోవడం సరికాదని.. గ్రామ భాషలో సోనియా, ప్రియాంకను ఉద్దేశించి మాట్లాడతారా? అని నిలదీశారు. ఉన్నత పదవిలో ఉన్న నిర్మలమ్మను చులకన చేసి మాట్లాడిన కాంగ్రెస్ సంస్కృతిని కర్ణాటక మహిళలు క్షమించబోరన్నారు.

మాటల్లో కాదు..చేతల్లో చూపండి

రాయచూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల సంఖ్య కనిష్ఠంగా ఉన్న పాఠశాలలను మూసి వేయమన్న విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప మాటల్లో కాకుండా.. చేతల్లో చూపాలని ఏఐడీఎస్‌ఓ జిల్లా కార్యదర్శి బసవరాజ్ ఓ ప్రకటనలో కోరారు. అతి తక్కువ హాజరు నమోదవుతున్న బడులను సమీపంలోని కర్ణాటక పబ్లిక్ స్కూళ్లలో విలీనం చేయాలని పాఠశాల విద్య, సాక్షరాస్యత శాఖలు అక్టోబరు 15న ఆదేశాలు వెలువరించిందని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని స్కూళ్లకు ఆదేశపత్రాలు అందాయని తెలిపారు. విలీనమంటే రద్దు చేయడమేనన్నారు. ఆ శాఖామంత్రి విలీనం చేయబోమని తాజాగా బెళగావి శీతాకాలపు సమావేశాల్లో ప్రకటించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తోందన్నారు. ఆ ఆదేశాల్ని రద్దు చేయించి మంత్రి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.

భూగర్భ జలాల నిర్వహణపై శిక్షణ

రాయచూరు, న్యూస్‌టుడే: భూగర్భ జలాల నిర్వహణపై చర్చించేందుకు బుధవారం వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల సభా భవనంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర జలశక్తి సచివాలయం, గంగా పునర్జీవన కేంద్రం, భూగర్భ జలమండలి (బెంగళూరు) సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. ప్రాంతీయ నిర్దేశకుడు జి.కృష్ణమూర్తి ప్రారంభిస్తారని, ఉపకులపతి డాక్టర్ ఎం.హనుమంతప్ప, వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల డీన్ అయ్యనగౌడరు, వ్యవసాయ విజ్ఞాన విస్తరణాధికారి కురుబర హాజరవుతారని అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతన్న కళ్లలో ఆనందం

అమాంతం ఊపందుకున్న ధాన్యం ధర

గంజ్‌లో వడ్ల రాసులు

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు ఏపీఎంసీ(గంజ్)లో సోనామసూరి వరి ధాన్యం గరిష్ఠ ధర పలికింది. ఈ ఏడాది సీజన్ మొదలయ్యాక.. తొలిసారిగా రైతులు క్వింటాలు రూ.3 వేలకుపైగా విక్రయించుకున్నారు. మార్కెట్ అధికారులు మంగళవారం ధరలను అధీకృతంగా వెల్లడించారు. మొత్తం 17,240 క్వింటాళ్ల విక్రయాలు జరిగాయి. కనిష్ఠంగా రూ.1965, గరిష్ఠంగా రూ.3091, మాదిరి రూ.2789కు విక్రయించారు. ఆరంభంలో రేటు లేదని అన్నదాతలు వాపోయారు. అక్టోబరు ఆరంభంలో తీసుకొచ్చిన వడ్లకు వర్తకులు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1422, గరిష్ఠ ధర రూ. 2382, మాదిరి ధర రూ. 2142 చెల్లించారు. కేంద్రం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 ఖరారు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన రేటుతో కొనేందుకు నవంబరు రెండో వారం ప్రారంభం వరకూ వ్యాపారులు ససేమిరా అన్నారు. ఎక్కువ మంది కనిష్ఠానికే అమ్ముకొని నష్టపోయారు. తుంగభద్ర కాల్వల పరిధిలో రెండో పంటకు నీరు ఇవ్వబోమని ప్రభుత్వం ప్రకటించడంతో ధాన్యం ధర ఊపందుకుంది. నవంబరు నుంచి ఆశాజనకమైన ధర కొనసాగుతోంది. రెండేళ్ల క్రితం ఒకే పంటతో రైతులు లాభపడ్డారు. బియ్యం ఎగుమతులకు డిమాండు లేకపోవడంతో ఎగబడి కొనుగోలు చేసిన మిల్లర్లు నష్టపోయారు.

ధాన్యపు రాసులతో నిండిన గంజ్

తుంగభద్ర, కృష్ణా నదుల, బోరుబావులు కింద పండించిన ఆర్ఎన్ఆర్, సోనామసూరి ధాన్యం గంజ్ మార్కెట్‌కు పోటెత్తోంది. 90 శాతం షెడ్లను వడ్లు ఆక్రమించుకున్నాయి. సంక్రాంతి వరకు పంటను తేనున్నారు. రైతులు 90 శాతం మిల్లర్లకు, 10 శాతం మార్కెట్‌లో అమ్ముకోవడం సహజం. ఇప్పటికే 70 శాతం పంటను విక్రయించుకున్నారు.

నిలకడగా బియ్యం ధర

ప్రస్తుతం మార్కెట్‌లో నాణ్యమైన బియ్యం గరిష్ఠ ధర క్వింటాల్ రూ. 5350కి విక్రయిస్తున్నారు. ధాన్యం ధర పెరిగినా.. మిల్లర్ల వద్ద గతేడాది వడ్లు ఉన్నందున బియ్యం రేటు నిలకడగా ఉంటుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

ఆర్ఎన్ఆర్‌కు రూ.2860 ధర ఇస్తున్నాం



జిల్లాలో అత్యధికంగా పండించే ఆర్ఎన్ఆర్ రకం క్వింటాలుకు రూ. 2860 చెల్లిస్తున్నాం. సోనాకు రూ. 2260 ఇస్తున్నాం. ఇక ధర పెరిగే పరిస్థితి లేదు. డిసెంబరు చివరికి దాదాపు పంటను అమ్ముకుంటారు. మార్కెట్‌లో గిట్టుబాటు ధర ఉండటం ముదావహం. **-బి.కొండయ్య (రైస్ మిల్లు యజమాని, రాయచూరు)**

వైభవంగా గణేశ్, గాయత్రి రథోత్సవం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా బంగారి క్యాంపులో మంగళవారం గణేశ్, గాయత్రి రథోత్సవం ఘనంగా జరిగింది. కేవలం మహిళలే నిర్వహించే ఉత్సవంలో భాగంగా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ జయ జయ ధ్వనులు కొడుతూ వారు తాళ్లను పట్టుకొని రథాన్ని లాగారు. క్యాంపులోని సిద్ధాశ్రమం, శ్రీఅన్నపూర్ణేశ్వరి జనసేవా కల్యాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో 12 ఏళ్లుగా ఆధ్యాత్మిక ప్రవచనం, గణేశ్, గాయత్రి రథోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడి గాయత్రీదేవి రథాన్ని మహిళలే లాగుతారు. ఈ నెల నాలుగు నుంచి ప్రవచన కార్యక్రమాలను ఆశ్రమం గురువులు సిద్ధరామేశ్వర శరణు, సదానంద శరణులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి వేడుకలకు వేంచేసిన శ్రీశైలం జగద్గురువు శ్రీమద్ గిరిరాజ సూర్య సింహాసనాదీశ్వర స్వామిని భక్తులు అడ్డపల్లకిలో ఘనంగా ఊరేగించారు. క్యాంపులో ఈ వేడుక అర్ధరాత్రి వరకూ జరిగింది.

అడ్డపల్లకిలో శ్రీశైల జగద్గురువు

ధ్రువీకరణ పత్రాల మంజూరులో మూడో స్థానం

రాయచూరు, న్యూస్‌టుడే: నాడ కచేరీల్లోని అటల్ జీ జన స్నేహ కేంద్రాల ద్వారా అక్టోబరులో వివిధ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయడంలో రాష్ట్రంలో రాయచూరు జిల్లాకు మూడో స్థానం లభించింది. మొత్తం 26,831 దరఖాస్తుల్లో 99.93 శాతాన్ని పరిష్కరించారు. లక్ష్యాన్ని సాధించిన జిల్లా పాలనాధికారి నీతీశ్‌ను రెవెన్యూ శాఖ కమిషనర్ ముల్లై ముహిలిన్ అభినందించారు. నాడ కచేరి అధికారులు, సిబ్బంది సహకారంతో ఇదే రీతిలో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

పాలనాధికారి నీతీశ్

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మాన్వి,న్యూస్‌టుడే: పట్టణంలోని 110/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ కారణంగా బుధవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపులకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. వినియోగదారులు సహకరించాల్సిందిగా జెస్కాం ఏఈఈ వైద్యనాథ్‌స్వామి ఈ మేరకు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

యరగేరా పరిధిలో..

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా యరగేరాలో బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తామని జెస్కాం గ్రామీణ విభాగం అధికారులు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. యరగేరా 110/11 కిలోవ్యాట్స్ ఉప కేంద్రం ఫీడర్స్‌కు సంబంధించి అత్యవసర పనుల నిమిత్తం స్తంభింప చేస్తున్నామన్నారు. విద్యుత్తు అంతరాయానికి సహకరించాలని గ్రామీణులను కోరారు.

బస్సు ఒరిగి.. కండక్టర్ మృతి

రాయచూరు, న్యూస్‌టుడే: దేవదుర్గ తాలూకాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పక్కకు ఒరిగిన దుర్ఘటనలో కండక్టర్ బసవరాజ్(36) దుర్మరణం చెందారు. 20 మందికి చిన్నపాటి గాయాలయ్యాయి. పలువురు విద్యార్థులు ఉన్నారు. దేవదుర్గ ఠాణా పోలీసులు వెల్లడించిన వివరాల.. మంగళవారం ఉదయం అంజల గ్రామం నుంచి దేవదుర్గకు వెళ్తున్న బస్సు అంచెసూగూరు కాల్వ వంతెన దాటుతుండగా ప్రమాదం సంభవించింది. సమీపంలోని రైతులు ఘటనా స్థలానికి చేరుకుని బస్సు అద్దాలను పగులకొట్టి ప్రయాణికులను రక్షించారు. తీవ్రంగా గాయపడిన కండక్టర్‌ను రాయచూరులోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స ఫలించక మృతి చెందారు. క్షతగాత్రులు దేవదుర్గ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఘటనా స్థలంలో రైతులు

మాస్టారూ.. ఇంత కోపమా?

బెంగళూరు (రామమూర్తినగర) : పట్టరానంత కోపంతో ఏడో తరగతి చదువుతున్న ఓ బాలుడిని తీవ్రంగా కొట్టిన ఆరోపణలపై ఒక డ్రిల్ మాస్టారిని హుళిమావు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. చెంపలపై ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో అతని బుగ్గలు రెండూ వాచిపోయాయి. ఆసుపత్రిలో చికిత్స ఇప్పించి, అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు మాస్టారిని అరెస్టు చేశారు.

నగరంలో లారీలు మాయం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : నగరంలో గత నెల రోజుల్లో తమ లారీలు దొంగతనమయ్యాయని పది మంది వాహన యజమానులు ఆయా ఠాణాల్లో ఫిర్యాదు చేశారు. తమ పాతిక లారీలు, అందులోని సరకును దొంగిలించిన వారిని గుర్తించాలని ఫిర్యాదు చేసినా, ఇప్పటి వరకు నిందితులు దొరకలేదని ఆక్రోశించారు. లారీ యజమానులు, ఏజెంట్లను వంచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం ప్రతినిధి మహాబలేశ్వర్ డిమాండ్ చేశారు.

అట్టహాసంగా జాతర

మాన్వి,న్యూస్‌టుడే: స్థానిక కోనాపూరు పేటలో ఉన్న పట్టణ దేవత మారికాంబ దేవి అమ్మవారి జాతర, రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఒడినింపే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. దేవికి విశేష అలంకరణ చేసి ఆలయంలో వివిధ ధార్మిక కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా ఆచరించారు. పల్లకిలో అమ్మవారిని ఊరేగించారు. స్వామీజీలు, పార్టీల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, సంస్థల ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

మారికాంబదేవి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

సహకార సంఘం.. భాజపా పరం

కేరింతలు కొడుతున్న అభ్యర్థుల మద్దతుదారులు

సిరివార,(మాన్వి): స్థానిక ప్రాథమిక కృషి పత్తిన సహకార సంఘానికి జరిగిన ఎన్నికల్లో భాజపా బలపర్చిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఏడుగురు బీజేపీ నుంచి ఎన్నిక కాగా కాంగ్రెస్ దళ్ పార్టీల నుంచి చెరో ఇద్దరు చొప్పున ఎన్నికయ్యారు. 718 మంది ఓటర్లకు గాను 662 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 119 ఓట్లు చెల్లుబాటు కాలేదని ఎన్నికల అధికారి వెల్లడించారు.

గెలుపొందిన అభ్యర్థులు

శివరాజగౌడ, యంకణ్ణ, దేవపుత్ర, మహ్మద్ వాహిద్, అడివేశప్ప, జ్ఞానప్ప, చన్నబసవ, ఆంజనేయ, పంపాపతి, సిద్ధమ్మ కరిబసవ, సిద్ధమ్మ రంగయ్య, ఎం. నాగరాజ్(రుణాలు తీసుకోని విభాగం)వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికయ్యారు.

కార్యకర్తల విజయోత్సవం

ప్రాథమిక సహకార సంఘానికి ఎన్నికైన అభ్యర్థుల మద్దతుదారులు పట్టణంలో భారీ ఎత్తున విజయోత్సవం నిర్వహించారు. రోడ్ల పైకొచ్చి రంగులు వేసుకున్నారు. అభ్యర్థుల్ని రంగులతో ముంచెత్తారు. పరస్పరం నోరు తీపి చేసుకున్నారు.

ప్రతిభకు గీటురాయి ప్రతిభాకారంజి

మాన్వి,న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించేందుకు ప్రతిభాకారంజి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తాలూకా వ్యాయామాధికారి మారుతి పేర్కొన్నారు. కాకతీయ పాఠశాల ఆవరణలో నిర్వహించిన 2025-26 మాన్వి వలయ స్థాయి ప్రతిభాకారంజి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు పాఠాలతో బాటు పాఠ్యేతర అంశాలు, విషయాల పట్ల కూడా దృష్టి సారించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిభాకారంజీ కార్యక్రమాన్ని విరివిగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది విద్యార్థులు తమ ప్రతిభను రాష్ట్రస్థాయిలో చాటారన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు గురువులు మార్గదర్శనం చేయాలన్నారు. విద్యార్థుల భరత నాట్యం, జానపద నత్యాలు, గీతాలు, చిత్రకళ, ముగ్గులు, క్లేఆర్ట్, ఏకపాత్రాభినయం, కవాలీ తదితర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేదికపై ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సంగమేష్ ముదోళ్, తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సురేష్ కురిడి, ప్రాథమికోన్నత పాఠశాల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్, కాకతీయ శిక్షణ సంస్థ కార్యదర్శి సుంకర శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు వీరభద్ర గౌడ, సయ్యద్ మత్వాలే, హంపణ్ణ చండూర్, హాలేశ్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తాలూకా వ్యాయామాధికారి మారుతి

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

09-12-2025 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1620.94	1629.45
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	550	4,055
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	9,455	5,175
నీటి నిల్వ (టి.ఎం.సి)	63.998	92.016

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

రాష్ట్రస్థాయి పోటీలకు మాన్వి విద్యార్థులు

మాన్వి,న్యూస్‌టుడే: విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో రాయచూరులోని శ్రీకృష్ణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ వేదిక్ గణితం పోటీల్లో మాన్వి విద్యార్థులు సత్తాచాటారు. స్థానిక స్టెప్పింగ్ స్టోన్ పాఠశాల విద్యార్థులు పోటీల్లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 1నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఎంపికయిన సూర్యప్రకాశ్, వినోద్‌కుమార్, అభయ్, రంగణ్ణ, అభినవ్, పంపనగౌడ, విస్మయ, రామచంద్రనాయక్, తనుషా, పూర్విక, సురేష్, సుమంత్, ఆశిష్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి ప్రతిభాస్ఫూర్తిని శిక్షణ సంస్థ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి అమరవాణీ అభినందించారు.

ప్రశంసాపత్రాలు చూపిస్తున్న విద్యార్థులు

విజయవంతంగా వైద్య శిబిరం

రాయచూరు, న్యూస్‌టుడే: నగరంలోని రామకృష్ణ గురుకుల పాఠశాలలో వృద్ధులకు నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. బీపీ, చక్కెర, ఇతర రక్త పరీక్షలు చేశారు. ఔషధాలను పంపిణీ చేశారు. వైద్యుడు ఎం.ఎస్.రామకృష్ణ నేతృత్వంలో ఆరోగ్య సిబ్బంది సేవలందించారు. ఒళ్లు, కాళ్ల నొప్పులకు మందులు వాడొద్దని, నిత్యం యోగా చేసి తగ్గించుకోవాలని వైద్యుడు సలహా ఇచ్చారు. బీపీ, షుగర్‌ను మూడు మాసాలకు ఒకసారి పరీక్షించుకోవాలని, ప్రతి రోజు తప్పకుండా మాత్రలు వేసుకోవాలని కోరారు. 50 మందికి పైగా రోగులు హాజరయ్యారు.

స.హ. సమాచారమివ్వని అధికారులకు జరిమానాలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి సకాలంలో సమాచారం ఇవ్వని అధికారులు డాక్టర్ కిరణ్, మధురాజ్‌లకు సమాచార హక్కు కమిషన్ జరిమానా విధించింది. బెళత్తూరు నివాసి వెంకటేశ్ దొమ్మసంద్ర గ్రామంలోని తమ భూమికి సంబంధించిన వివరాలు కోరుతూ ఆరేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. అప్పటి నుంచి వివరాలు ఇవ్వకపోవడంతో ఆయన ఇటీవల కమిషన్ ముందు ఫిర్యాదు చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసినా వారిద్దరూ స్పందించకపోవడంతో తలా రూ.25 వేలు జరిమానా విధిస్తూ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

రూ.10కే 10 కట్టల కొత్తిమీర

ఈ చిత్రంలో రెండు చేతుల్లో కొత్తిమీర పట్టుకుని విక్రయిస్తున్న ఆమె పేరు సత్యమ్మ.. 50 ఏళ్లుగా కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తన జీవితంలో రూ.10కి 10 కట్టల కొత్తిమీర విక్రయించడం ఇదే తొలిసారి అని చెబుతున్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. కొత్తిమీర ధర మాత్రం తగ్గిపోవడం ఇదే మొదటిసారన్నారు. చలి పెరిగిపోవడంతో ఆకుకూరల దిగుబడి ఎక్కువై ఒక్కసారిగా ధరలు పడిపోయాయి. రైతులు 100 కట్టల కొత్తిమీర పెట్టెను వ్యాపారులకు రూ.70 నుంచి రూ.80లకు విక్రయిస్తున్నారు. వ్యాపారులు కట్ట రూ.1కు విక్రయిస్తున్న దృశ్యాలు మంగళవారం బళ్లారి ఏపీఎంసీలో కనిపించాయి. మిగిలిన ఆకుకూరలు ధరలూ తగ్గిపోయాయి. **- న్యూస్‌టుడే బళ్లారి,**

మార్కెట్లో కొత్తిమీర విక్రయిస్తున్న సత్యమ్మ

అరుదైన రోబోటిక్ శస్త్రచికిత్స

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఇన్ఫెక్టివ్ ఎండోకార్డిటిస్, కోమోర్బిటీలతో హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్న ఒక మహిళకు (53) అత్యంత సంక్లిష్టమైన రోబోటిక్ డబుల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్‌ను బెంగళూరు అపోలో ఆసుపత్రి వైద్యులు పూర్తి చేశారు. ఆధునిక శ్రేణి డాక్టర్ జి.విన్సీ- సర్జికల్ వ్యవస్థను వినియోగించి ఈ తరహా శస్త్రచికిత్సను నిర్వహించినట్లు ఆసుపత్రిలోని రోబోటిక్ కార్డియాక్ సర్జరీ విభాగం జాతీయ డైరెక్టర్ డాక్టర్ సత్యకి నంబాల మంగళవారం ఇక్కడ తెలిపారు. అపోలో ప్రముఖులతో కలిసి ఆమె మాట్లాడుతూ తక్కువ కోతతో, పూర్తి కచ్చితత్వంతో రోబోటిక్ సర్జరీలను చేసే విధానాన్ని దేశంలో అతి తక్కువ ఆసుపత్రులు అనుసరిస్తున్నాయన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి మూడు రోజుల్లోనే ఇంటికి వెళ్లిందని తెలిపారు. హృద్రోగ సమస్యలతో పాటు రోగి ఆర్థరైటిస్, ఊబకాయం, థైరాయిడ్ తదితర సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ తరహా రోగికి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం తమ ఆసుపత్రి చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. సమావేశంలో సీఈఓ అక్షయ్, వైద్యుడు గిరీశ్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అపోలో వైద్యులు

మాటలే తూటాలు.. సమస్యలే అస్త్రాలు

సువర్ణసౌధ వెలుపల మంత్రులు, అధికారుల కార్ల వరుస

ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే సురేశ్ కుమార్

ఆవేశంగా.. మంత్రి ప్రియాంక్ ఖర్గే

పెద్దల సభలో స్వరం సవరించుకున్న మంత్రులు బోసురాజు, ఎంబీ పాటిల్

బెళగావి, న్యూస్‌టుడే : సువర్ణసౌధలో నిర్వహిస్తున్న శీతాకాలం శాసనసభ సమావేశాల్లో ఉభయ సభలు వాగ్వాదాలు, చర్చలతో వేడెక్కాయి. ప్రభుత్వం టిప్పు జయంతిని నిర్వహించేందుకు ప్రయత్నిస్తోందని విపక్ష నేత ఆర్.అశోక్ దుయ్యబట్టిన వేళ.. సభ వేడెక్కింది. ఉత్తర కర్ణాటక సమస్యలపైనే చర్చించాలని మరో ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్ డిమాండ్ చేశారు. బీదర్ సహకార చక్కెర పరిశ్రమ పునఃచేతనకు చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రి శివానంద పాటిల్ ఎగువసభలో హామీ ఇవ్వగా, పరిశ్రమల అభివృద్ధికి భూమి కొనుగోలు ప్రక్రియను మరింత సరళం చేస్తామని మంత్రి ఎంబీ పాటిల్ ఎగువ సభకు తెలిపారు. శాసనసభ సమావేశాల్లో ఉత్తర కర్ణాటక ప్రాంతానికి సంబంధించిన చర్చలకు ప్రతి ఒక్కరూ పెద్ద పీట వేయాలని మంత్రి సతీశ్ జార్కిహొళి కోరారు. దిగువ సభలో పలువురు, మంత్రులు, సభ్యులు ఎక్కువ సమయం ముచ్చట్లతో కాలం వెళ్లదీశారు. ఎగువ సభలో తలపాగాలు, కండువాలతో వచ్చిన భాజపా సభ్యులతో అధికార పార్టీ సభ్యులు కొంత సేపు వాగ్యుద్ధానికి దిగారు.



దిగువ సభలోకి ప్రవేశిస్తున్న సిద్ధరామయ్య

చీడపీడలపై సమీక్ష

వచ్చే జనవరి నుంచి కొబ్బరి పంటలకు సోకిన తెగుళ్లపై సమీక్ష చేపడుతున్నట్లు ఉద్యానవనాల శాఖ మంత్రి ఎస్.ఎస్.మల్లికార్జున వివరించారు. కాంగ్రెస్ సభ్యుడు మధు మాదేగౌడ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ జులైలో సమీక్ష చేపట్టాల్సి ఉందని, వర్షాలు కారణంగా వాయిదా పడిందన్నారు. చీడపీడల కారణంగా 3,24,250 హెక్టార్ల పంట దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. మైసూరు, తుమకూరు, హాసన, మండ్య, బెంగళూరు దక్షిణ, చిక్కమగళూరు, దావణగెరె జిల్లాల్లో సమస్య విపరీతంగా ఉందన్నారు.

● చిక్కనాయకనహళ్లి పురసభ పరిధిలో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి అమృత నగరోత్థాన పథకం కింద రూ.10 కోట్లు విడుదల చేసినట్లు నగరాభివృద్ధి శాఖమంత్రి భైరతి సురేష్ తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు రమేష్‌బాబు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ స్వచ్ఛభారత్ మిషన్ కింద చెత్త నిర్మూలన పథకాన్ని అమలులోకి తెచ్చినట్లు గుర్తు చేశారు.

ఎగువ సభలో రవి, చలువాది నారాయణ స్వామితో బోసురాజు, చెలువరాయస్వామి వాగ్యుద్ధం

పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్ర పారిశ్రామిక విధానం- 2025-30 సమగ్రాభివృద్ధి లక్ష్యంగా బెంగళూరు మినహా ఇతర వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు భారీ, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి ఎం.బి.పాటిల్ వెల్లడించారు. ఆయన మంగళవారం బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో భాజపా సభ్యుడు కేశవప్రసాద్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. అన్ని జిల్లాల్లో పారిశ్రామికవాడలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. కొత్తగా కర్ణాటక క్లీన్ మోబిలిటి విధానం-2025-30, కర్ణాటక ఏరోస్పేస్ డిఫెన్స్ విధానం-2022-27 ప్రస్తుతం అమలులో ఉన్నట్లు చెప్పారు. పారిశ్రామిక విధానాల అమలుకు ఆయా ప్రదేశాల్లో భూస్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తవిధానాల ప్రకారం 1888 పథకాలకు ఆమోదముద్ర వేశామని, అందుకు రూ. 5,03,539 కోట్ల పెట్టుబడులు వస్తాయని, దానివల్ల 6,92,591 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ప్రస్తుతం 67 పథకాలు అమలులోకి రావడంతో 93,925 మందికి ఉపాధి దక్కిందన్నారు. మొత్తం పథకాలు అమలులోకి రావాలంటే ఐదేళ్ల సమయం పడుతుందన్నారు

(c) eenadu

మాటిచ్చి...నెరవేర్చాం

● రైతుల సంక్షేమానికి కట్టుబడ్డాం: సీఎం

మహిళా రైతులకు చెక్కు అందజేస్తున్న సీఎం మోహన్, ఉప ముఖ్యమంత్రి సింగ్‌దేవ్, ఇతర మంత్రులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఎన్నికల వాగ్దానపత్రం (మేనిఫెస్టో)లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, హామీలు విస్మరించడం గత బిజద పాలనకే పరిమితమని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. సోమవారం రాత్రి భువనేశ్వర్‌లోని కృషిభవన్ ఆవరణలో ధాన్యం విక్రయించిన కొంతమంది రైతులకు సీఎం చెక్కులు అందజేశారు. గతంలో బిజద పాలకులు క్వింటాలు ధాన్యానికి రూ. 100లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇస్తామని చెప్పి విస్మరించిన వైనం దెప్పిపొడిచారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యం క్వింటాలుకు రూ.800లు రాయితీ ఇచ్చిందని, మద్దతు ధర (ఎంఎస్‌పీ) కలుపుకుని రూ.3,100లు ఇస్తున్నామన్నారు. పంట విక్రయించిన 48 గంటల్లోగా అన్నదాతల బ్యాంకు ఖాతాలకు డీబీటీ మాధ్యమంలో సొమ్ము జమవుతున్నట్లు తెలిపారు. ఖరీఫ్‌లో 19 లక్షల రైతు కుటుంబాల వారు పంట విక్రయానికి వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. సమృద్ధ ఒడిశాకు అన్నదాత వెన్నెముక అని, రైతు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, మంత్రులు సురేష్‌పూజారి (రెవెన్యూ, విపత్తుల నివారణ), కృష్ణచంద్ర పాత్ర్ (ఆహార, పౌరసరఫరా), ప్రదీప్ బలసామంత్ (సహకారం), ఇతర అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం విస్మరించారు

● నవీన్ పట్నాయక్

సభలో మాట్లాడుతున్న విపక్షనేత నవీన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: డబుల్ ఇంజిన్ పాలన ప్రచారానికే పరిమితమైందని, ప్రజా సంక్షేమాన్ని భాజపా పాలకులు పూర్తిగా విస్మరించారని విపక్షనేత నవీన్‌పట్నాయక్ విమర్శించారు. సోమవారం రాత్రి అదనపు బడ్జెట్ పద్దులు ఆమోదానికి ముందు ఆయన సభలో మాట్లాడారు. ఉచిత విద్యుత్తు, వృద్ధులు, వితంతువులకు రూ.3 వేల పింఛను, మత్స్యకారులకు ఆర్థిక సాయం గురించి ఎన్నికల సమయంలో చెప్పినవారు తర్వాత ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం కార్యాలయాలకు రంగులు, సున్నాలు వేయించడానికే ప్రాధాన్యమిచ్చిందని, సొంత ప్రచారం చేసుకుందని, సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమన్నారు.

స్వచ్ఛతకు పెద్దపీట వేశాం

● మంత్రి హరిచందన్

వేదికపై మంత్రి హరిచందన్, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తమ ప్రభుత్వం స్వచ్ఛతకు పెద్దపీట వేసిందని, జవాబుదారీగా అంతా విధులు నిర్వహిస్తున్నారని ప్రజా పనులు, న్యాయశాఖల మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. సోమవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో మంత్రి డాక్యుమెంట్ల ఆటోమేషన్ ఆన్‌లైన్ సేవల పోర్టల్ ప్రారంభించారు. న్యాయశాఖకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు అప్‌లోడ్ జరిగిందని, ప్రజలకిది ఉపయోగకారీ అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో న్యాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి మానస్‌రంజన్ బరిల్, సంచాలకుడు పవిత్రమోహన్ సామల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బరగఢ్‌లో అన్నదాతల ధర్నా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బరగఢ్‌లోని గొడొబాగ జాతీయ రహదారిలో మంగళవారం రైతులు ధాన్యం బస్తాలుంచి ధర్నా చేశారు. ఉదయం వారంతా మండీకి ధాన్యం తెచ్చారు. టోకెన్లున్న కొంతమంది అన్నదాతల నుంచి ధాన్యం తీసుకోలేదు. మరికొందరికి టోకెన్లు అందలేదు. మండీ వద్ద వేచి చూసిన వారంతా 53వ నంబరు రహదారిలో బస్తాలుంచి నిరసన తెలిపారు. బరగఢ్ సబ్‌కలెక్టర్ ప్రసన్నకుమార్ పాండే వారితో చర్చించారు. మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకుంటామన్న సబ్‌కలెక్టర్ ఆందోళన విరమించాలని కోరారు. మిల్లర్లతో మాట్లాడతామని, సమస్య పరిష్కరిస్తామని ప్రసన్నకుమార్ చెప్పారు. రైతులు ఇంకా ఆందోళన కొనసాగిస్తున్నారు.

రహదారిపై ధాన్యం బస్తాలతో రైతులు

ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న విపక్షనేత సభకెందుకు రారు?

● వ్యయ మంజూరీ బిల్లులపై జరిగిన చర్చలో సీఎం నిలదీత

శాసనసభలో మాట్లాడుతున్న సీఎం మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభలో విపక్షనేత కీలకమని, ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన అంశాలపై జరుగుతున్న చర్చలో పాల్గొనకపోవడం బాధ్యతారాహిత్యం కాదా అంటూ విపక్షనేతనుద్దేశించి ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి నిలదీశారు. సోమవారం రాత్రి అసెంబ్లీలో 2025-26 సప్లిమెంటరీకి సంబంధించి రూ.17,440 కోట్ల అదనపు బడ్జెట్ పద్దులపై కూలంకషంగా చర్చ జరిగింది. వ్యయ మంజూరీ బిల్లులు సభామోదం పొందాయి. దీనికి ముందుగా ఆర్థికశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న సీఎం మాట్లాడుతూ నువాపడ అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో ప్రచారానికి వెళ్లిన నవీన్ అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనకపోవడం ఏమిటని నిలదీశారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టులు పెట్టడం వరకే విపక్షనేత పరిమితం అవుతారా అంటూ ప్రశ్నించారు. పది రోజులుగా జరుగుతున్న సభా కార్యక్రమాల్లో ఎన్నిసార్లు పాల్గొన్నారో ఆయన విచక్షణకే వదిలిపెడుతున్నామన్నారు. సీఎం ప్రసంగానికి ముందుగా బిజద, కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల ప్రతి రూపాయి సద్వినియోగం చేయాలని, నిధులు సక్రమంగా వినియోగమయ్యేలా ప్రభుత్వ శాఖలు దృష్టి సారించాలన్నారు.

రూ.3.39 కోట్ల వ్యయం

తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల అధికార నివాసాల మరమ్మతులకు రూ. 3.39 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం చెప్పారు. ముఖ్యమంత్రి, మరో 15 మంది మంత్రుల వసతిగృహాల మరమ్మతులు పూర్తయ్యాయని మోహన్ సభలో ప్రకటించారు.

ఎందుకు తమిళ వ్యక్తిపై చర్యలు తీసుకోలేదు

మాట్లాడుతున్న రాణేంద్రప్రతాప్

పూరీ జగన్నాథుని రత్నభాండాగార రహస్య గది తాళం చెవి తమిళ రాష్ట్రానికి తరలించిన, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాళం చెవి మాయం చేసిన వ్యక్తిని కారాగారానికి తరలిస్తామన్న భాజపా పాలకులు ఎందుకు మౌనంగా ఉన్నారని బిజద నేత రాణేంద్రప్రతాప్ స్వయిన్ ప్రశ్నించారు. సోమవారం రాత్రి అదనపు బడ్జెట్ పద్దుల చర్చలో పాల్గొన్న స్వయిన్ పేరెత్తకుండా వి.కార్తికేయ పాండ్యన్ గురించి చెప్పారు. తమిళ వ్యక్తిపై సీబీఐ ద్వారా దర్యాప్తు చేయిస్తామన్న భాజపా నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని, ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదని, చర్యలకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. ఆరోపణలు చేయడం కాదని, అవి వాస్తవమని ఆధారాలు చూపిస్తేనే విశ్వసనీయత ఉంటుందన్నారు.

అమ్మా... మీ మనసు బంగారం

● నిజాయతీ చాటుకున్న మహిళలు

బాధితురాలికి హారాన్ని అందజేస్తున్న మహిళా రైతులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బంగారం ధర సామాన్యులకు అందనంత ఎత్తులో ఉంది. అందువల్ల సహజంగానే దానిపై మోజు ఎక్కువగా ఉంటుంది. బంగారం ఏ రూపంలో వచ్చినా వదులుకోవడానికి ఎక్కువమంది ఇష్టపడరు. అందుకు భిన్నంగా ముగ్గురు మహిళలు తమకు దొరికిన బంగారు ఆభరణాన్ని దాన్ని పోగొట్టుకున్న బాధితురాలికి అందజేసి తమ పెద్ద మనసు చాటుకున్నారు. గంజాం జిల్లా పాత్రపురం సమితిలో తురుబుడి పంచాయతీలోని కంటాఖాళి గ్రామంలో సోమవారం ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన సంతోష్ సాహు కుమార్తె భారతి సాహు రెండు నెలల కిందట పుట్టింటి నుంచి నీలాద్రిచంద్రపూర్‌లోని అత్తగారింటికి వెళుతున్న సమయంలో ఆమె ధరించిన సుమారు 40 గ్రాముల హారం మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయింది. దాని కోసం భారతి కుటుంబ సభ్యులు వివిధ చోట్ల వెతికినా దొరకలేదు. హారం దొరికిన వారికి రూ.50 వేలు నగదు పురస్కారం ఇస్తామని ఆమె కుటుంబ సభ్యులు ప్రకటించారు. సోమవారం గ్రామానికి చెందిన పబిత్ర గౌడ, లక్ష్మీ గౌడ, బిజి గౌడ పొలంలో వరి కోతలు చేస్తున్న సమయంలో అక్కడ బంగారు హారం వారికి దొరికింది. ముగ్గురు మహిళలు గ్రామానికి వచ్చి విషయాన్ని కొందరికి తెలియజేశారు. అది భారతి సాహు పోగొట్టుకున్న హారంగా నిర్ధారణ అయింది. అనంతరం వారు బాధితురాలికి దానిని అందజేశారు. ఆమె కుటుంబ సభ్యులు ప్రకటించిన రూ.50 వేల నగదు పురస్కారాన్ని తీసుకునేందుకు వారు సున్నితంగా తిరస్కరించారు. ఈ ముగ్గుర్నీ గ్రామస్థులు అభినందించారు.

కోణార్క్‌లో అర్బన్ ఫెయిర్-2025 ప్రారంభం

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ జిల్లాలోని కోణార్క్‌లో 'జాతీయ అర్బన్ ఫెయిర్-2025' (నేత వస్త్రాల ప్రదర్శన) సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి ప్రదీప్ బలసామంత్ సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, విదేశాల్లో రాష్ట్ర పట్టు, నేత వస్త్రాలు ఆదరణ పొందుతున్నాయని, నైపుణ్యం గల నేత కార్మికులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. సంబల్‌పూర్ వస్త్రాల విక్రయం పెరగడం హర్షణీయమన్నారు. కోణార్క్‌లో ప్రారంభమైన పట్టు, నేత వస్త్రాల ప్రదర్శన 7 రోజులపాటు జరగనుండగా, విక్రయాలు ఆశాజనకంగా ఉంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చేనేత శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి గుహపూనమ్ తపస్‌కుమారి, పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి ప్రదీప్, ఇతర అధికారులు

ప్రభుత్వానికి హైకోర్టు నోటీసు

భువనేశ్వర్‌లో కొనసాగుతున్న ఉపాధ్యాయుల ఆందోళన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వోద్యోగులు తరచూ ఆందోళనలు చేస్తుండటాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయస్థానంలో దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యం (పిల్)పై మంగళవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హరీష్ టాండన్ అధ్యక్షతన ధర్మాసనం విచారించింది. వారం రోజులుగా ప్రాథమిక ఉపాధ్యాయులు భువనేశ్వర్‌లోని గాంధీమార్గ్‌లో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని న్యాయస్థానం సీరియస్‌గా తీసుకుంది. దీనికి ముందుగా ఇతర ప్రభుత్వోద్యోగులూ రాజధానిలో ఆందోళనలు చేసిన విషయమై కోర్టు ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. వారి సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని వివరణ అడిగింది. వారం తర్వాత దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టనుంది. ప్రభుత్వోద్యోగులు ధర్నాలు, ఆందోళనలు చేయరాదని చట్టంలో స్పష్టంగా ఉందని, ఈ పరిస్థితిలో వారంతా సమ్మెలు చేయడం దురదృష్టకరమని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయస్థానం ఏకీభవించింది. భువనేశ్వర్‌లో వేలాదిమంది ఉపాధ్యాయుల ఆందోళన కొనసాగుతోంది. చలిగాలుల్లో నడిరోడ్డుపై రాత్రింబవళ్లు దీక్ష చేస్తున్నారు. ఈ నెల 3న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి ఐఏఎస్ రిటైర్డ్ అధికారి అశోక్ త్రిపాఠి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయులు, అధ్యాపకుల డిమాండ్లు పరిశీలించి 6 నెలల్లో ప్రభుత్వానికి కమిటీ నివేదిక సమర్పించనుంది. కమిటీపై విశ్వాసం లేని ఉపాధ్యాయులు ఆందోళన కొనసాగిస్తున్నారు.

నేటి నుంచి మహిళా మండలి వార్షికోత్సవాలు

శ్రీభూ సమేత శ్రీ సత్యనారాయణ స్వామి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం శుక్రవారోత్సవ మహిళా మండలి 65వ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. మూడు రోజులపాటు (ఈ నెల12 వరకూ) ప్రతిరోజు ఉదయం శ్రీభూ సమేత సత్యనారాయణ స్వామికి లక్ష తులసి దళాలతో అర్చనలు, సాయంత్రం శ్రీ మహాలక్ష్మీ దేవికి లక్ష కుంకుమ పూజలు జరుగుతాయని మండలి ప్రతినిధులు తెలిపారు.

సంక్షేమ పథకాలు అందిచ్చే 'ఆధార్' లేదు

కంసుల పామియా

రాధామణి

– న్యూస్‌టుడే, సిమిలిగుడ

నందపూర్ సమితిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్‌కార్డులు, ఓటర్ కార్డులు లేక ఇద్దరు గిరిజన మహిళలు పథకాలకు దూరమయ్యారు. నందపూర్ సమితిలో మారుమూల ప్రాంతం సంధక గ్రామపంచాయతీ పరిధి జంకర్‌గుడ గ్రామానికి చెందిన కంసుల పామియా(50), రాధామణి పామియా(58)లు మానసిక దివ్యాంగులు. ఇద్దరికి ఆధార్, ఓటర్ కార్డులు లేవు. దీంతో ఇద్దరికి రేషన్ కార్డుల్లో పేరు జత కాలేక పింఛన్లకు దూరమయ్యారు. గత ఎన్నికల్లో ఓటు హక్కును సైతం వినియోగించుకోలేకపోయారు. దీనిపై సర్పంచి రెల్లి సీసా పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. సరైన ఆధారాలు లేక కార్డులు మంజూరు చేయలేకపోతున్నారు. సబ్ కలెక్టర్ ప్రేమ్‌లాల్ హియాల్, సమితి అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ దొరల దృష్టికి ఈ సమస్యను 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా పీఈవో, సమితి సంక్షేమ అధికారులకు వీరి ఆధార్, ఓటర్ కార్డులు మంజూరు చేయించాలని ఆదేశించారు.

నౌపడా-గుణుపురం మధ్య రెండో రైల్వే లైను

గుణుపురం, న్యూస్‌టుడే: పురాతన నౌపడా-గుణుపురం రైల్వే లైనుకు మంచిరోజులు రానున్నాయి. ఈ లైను తెరువలి వరకు పొడిగింపునకు భూ సేకరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. త్వరలో నూతన లైను పనులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం నౌపడా-గుణుపురం లైనులో కేవలం పర్లాఖెముండి, గుణుపురంలో మాత్రమే సైడ్ క్రాసింగ్ లైను ఉండటంతో కొత్త రైళ్లు నడపడంలో సమస్యలు వస్తున్నాయి. దీంతో నౌపడా-గుణుపురం లైనులో ఆరు స్టేషన్లో సైడ్ క్రాసింగ్ లైన్లు వేస్తున్నట్లు విశాఖ డీఆర్ఎం కార్యాలయం ప్రకటించింది. వంశధార, కాశీనగర్, సీతాపూర్, పాతపట్నం, తెంబూరు, టెక్కలిలో రెండో లైను ఏర్పాటు కావడంతోపాటు కొన్ని స్టేషన్లో కాలినడక వంతెనలు ఏర్పాటు కానున్నాయి. దీంతో ఆంధ్రా-ఒడిశా ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. కొత్త రైళ్లు నడిచే అవకాశం ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీక్షేత్రంలో భారత్ క్రికెటర్ల పూజలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: భారత్ క్రికెటర్లు కొందరు మంగళవారం పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో పూజలు చేశారు. ఉదయం టీ ట్వంటీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సతీసమేతంగా రాగా, కోచ్ గౌతం గంభీర్, తిలక్‌వర్మ, వాషింగ్టన్ సుందర్, హార్దిక పాండ్యాలు స్వామి సన్నిధికి భువనేశ్వర్ నుంచి వచ్చారు. పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్‌సింగ్, ఇతర అధికారులు, సేవాయత్ వారికి స్వాగతం పలికారు. క్రీడాకారుల్ని దగ్గర నుంచి చూడటానికి ఆలయం ఆవరణలో యువకులు పోటీపడ్డారు. వారిని అదుపుచేయడానికి పోలీసులు ఇబ్బందులు పడ్డారు.

జగన్నాథుని సన్నిధిలో సూర్యకుమార్ యాదవ్, ఆయన భార్య, ఇతర క్రికెటర్లు

యువకుల ఉత్సాహం

సందడే సందడి

గంట మోగించి పోటీని ప్రారంభిస్తున్న సీఎం

కటక్‌లో మంగళవారం యువతీ, యువకుల్లో క్రికెట్ ఉత్సాహం కనిపించింది. నిర్ధారిత షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు బారాబటి స్టేడియం గేట్లు తెరిపించిన యంత్రాంగం ప్రేక్షకులకు అనుమతించింది. దీనికి ముందుగా మధ్యాహ్నం 2 గంటల నుంచే అభిమానుల కోలాహలం మొదలైంది. విచిత్ర వేషధారణలతో పలువురు వచ్చారు. టీం ఇండియా జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. తమ అభిమాన క్రికెట్ తారలు కటక్ రావడతో దూర ప్రాంతాల నుంచి అభిమానులొచ్చారు. పోలీసు యంత్రాంగం స్టేడియం లోపల, బయట గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా, ఇతర అధికారులు పర్యవేక్షించారు. సాయంత్రం ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ గంట కొట్టి పోటీని ప్రారంభించారు.

కొరియా గ్రామాల్లో మరోసారి వివాదం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర రాష్ట్రాల మధ్య వివాదాస్పద కొఠియా గ్రామాలకు సంబంధించి కొన్ని దశాబ్దాలుగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో కొఠియా గ్రామాలను సందర్శించే ఆంధ్రా అధికారులను తరచూ ఒడిశా అధికారులు అడ్డుకోవడంపై ఇక్కడి గిరిజనుల్లో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. సోమవారం సాయంత్రం కొంత మంది గిరిజన నాయకులు సమావేశమయ్యారు. పట్టు చెన్నూరు, పగని చెన్నూరు పంచాయతీల పరిధిలోని ఆరు గ్రామాల ప్రజలు ఇకపై ఒడిశా ప్రభుత్వం అమలు జరిపే పథకాలు సద్వినియోగం చేసుకోవద్దని తీర్మానించారు. ఒడిశా అధికారుల తీరుకు నిరసనగా హర్మండింగి కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వ ప్రతులను, డోల్లియంబ కూడలి వద్ద స్వాగత బోర్డు ధ్వంసం చేశారు. ఇదంతా ఆంధ్రా ఏజెంట్లు చేసిన పని అని పొట్టంగి సమితి అధికారులు ఆరోపిస్తున్నారు. దీంతో వివాదాస్పద గ్రామాలకు సంబంధించి మళ్లీ రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు రాజుకుంది.

డోల్లియంబ కూడలి వద్ద ఒడిశా స్వాగత బోర్డు ధ్వంసం

శాసనసభ నిరవధిక వాయిదా

రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రసంగంతో ఆరంభం

ఈసారి సమావేశాలు చివరి వరకు ప్రశాంతం

సభారంభంలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఇరువైపులా హరిబాబు, సురమాపాఢి (పాత చిత్రం)

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభ మంగళవారం మధ్యాహ్నం నిరవధికంగా వాయిదా పడింది. దీనికి ముందుగా సభా వ్యవహారాల శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ అదనపు బడ్జెట్ వ్యయమంజూరీ బిల్లులు ఆమోదం పొందిన నేపథ్యంలో చర్చకొచ్చే అంశాలు లేవని నిరవధిక వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులంతా ఆమోదించడంతో సభాపతి సురమాపాఢి కార్యక్రమాలు నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

29 రోజుల కొలువన్నారు

అసెంబ్లీ బిజినెస్ అడ్వయిజరీ సంఘం శీతాకాల సమావేశాలు 29 రోజులు జరుగుతాయని షెడ్యూల్ జారీ చేసింది. నవంబరు 27న సభ కొలువు దీరింది. ఈ నెల 31 వరకు కార్యక్రమాలు జరగాల్సి ఉండగా, 11 రోజులకే పరిమితమయ్యాయి. 18 రోజుల వ్యవధి మిగిలుండగా నిరవధిక వాయిదా పడింది.

హుందాగా సాగిన కార్యక్రమాలు

ప్రతిసారి అసెంబ్లీ సమావేశాల్లో కొనసాగే విపక్షాల ఆందోళనలు, పోడియం వద్ద పెనుగులాటలు ఈసారి కనిపించలేదు. సభా కార్యక్రమాల ఆరంభం రోజు అసెంబ్లీ చరిత్రలో తొలిసారిగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. సభలో గౌరవ సభ్యులు హుందాగా మెలగాలని, తమ బాధ్యతలు గుర్తించాలని, ప్రజలంతా చూస్తున్నారన్న విషయం విస్మరించరాదని హితబోధ చేశారు. అసెంబ్లీ గౌరవం, ఔన్నత్యం పెంచాలని పిలుపునిచ్చారు. దీంతో సభా కార్యక్రమాలు చివరి వరకు ప్రశాంతంగా జరిగాయి. ఎమ్మెల్యేలు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొని తమ నియోజకవర్గాల సమస్యలు ప్రస్తావించారు. విపక్షాలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలపై కూలంకషంగా చర్చ జరిగింది.

77.10 శాతం గ్రామాలకు మంచినీరు

మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల్లో సభ్యులు శారదా ప్రసన్నజెనా, గౌతం బుద్ధ దాస్ అడిగిన ప్రశ్నలకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మంచినీటి సరఫరాశాఖ మంత్రి రబినారాయణ నాయక్ సమాధానమిచ్చారు. ప్రస్తుతానికి 77.10 గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతోందని, 2026 మార్చిలోగా మరికొన్ని గ్రామాల్లో నీటిఎద్దడి తీరుతుందన్నారు. 15,420 మంచినీటి ప్రాజెక్టుల ద్వారా మంచినీరు సరఫరా అవుతోందన్నారు.

136 ఏనుగుల మృతి

సభలో మాట్లాడుతున్న మంత్రి ఖుంటియా

సభ్యులు అమర్‌నాయక్, ఉమాచరణ్ మల్లిక్ అడిగిన ప్రశ్నలకు అటవీ, పర్యావరణ, కార్మిక శాఖల మంత్రి గణేశ్‌రామ్‌సింగ్ ఖుంటియా సమాధానాలిచ్చారు. గడిచిన 18 నెలల్లో రాష్ట్రంలో 136 ఏనుగులు మృతిచెందాయన్నారు. విద్యుత్తు తీగలు, వేటగాళ్ల తూటాలు, వ్యాధులు ఇందుకు కారణమన్నారు. 92 మంది వేటగాళ్లను అరెస్టు చేశామన్నారు. మరో ప్రశ్నకు సమాధానంగా 166 ఎకరాల అటవీ స్థలాలు అన్యాక్రాంతం కాగా, 7,580 మందిపై కేసుల నమోదయ్యాయన్నారు. కబ్జా అయిన స్థలాలు స్వాధీనం దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలప మాఫియా ఆట కట్టించడానికి ప్రత్యేక స్క్వాడ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

518 మంది దుర్మరణం

గత అయిదేళ్లలో 518 మంది వలస కార్మికులు ఆయాచోట్ల వ్యాధులు, ఇతర ఇబ్బందుల వల్ల మృతి చెందారని మంత్రి ఖుంటియా చెప్పారు. ఎమ్మెల్యే భాస్కర్ ఘడై అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ ఆయా చోట్ల మృతిచెందిన వారిలో 395 పార్థివదేహాలు ప్రభుత్వ ఖర్చుతో రాష్ట్రానికి తెచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

పెరగనున్న ఎమ్మెల్యేల జీతాలు

పార్టీలకతీతంగా ఎమ్మెల్యేలంతా తమ జీతభత్యాలు, మాజీ సభ్యుల పింఛన్లు పెంచాలని కోరుతున్న సంగతి తెలిసిందే. ఇతర రాష్ట్రాల్లో వారికి జీతభత్యాలు ఎలా ఉన్నాయి, ఎంతమేరకు పెంచాలన్న దానిపై ప్రభుత్వం గతంలో సంఘాన్ని ఏర్పాటు చేసింది. అన్నికోణాల్లో పరిశీలించిన సంఘం ఇటీవల నివేదిక సమర్పించింది. దీన్ని ఆధారంగా చేసుకున్న ప్రభుత్వం ఎమ్మెల్యేలు, మంత్రులు, సభాపతి, ఉప సభాపతుల జీతభత్యాల పెరుగుదలకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టింది. ఇది సభామోదం పొందింది. దీన్ని సెలెక్ట్ కమిటీ పరిశీలనార్థం పంపించనున్నారు. త్వరలో జీతభత్యాలు పెరగనున్నాయి.

ప్రభుత్వాసుపత్రుల్లో ఆపరేషన్లు తక్కువ

ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే ప్రభుత్వాసుపత్రుల్లో సిజేరియన్ కేసులు తక్కువని ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ ఎమ్మెల్యే ఉమాచరణ్ మల్లిక్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసూతి సేవలకు ప్రాధాన్యమిచ్చామని, గర్భిణులకు అన్నిచోట్లా ఉచిత పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.

లక్ష్మణానంద హత్య కేసు ఏమైంది?

శాసనసభ శూన్యగంటలో ఎమ్మెల్యే ప్రకాశ్ సెఠి 2008లో కొంధమాల్ జిల్లాలోని జలేశపట ఆశ్రమంలో స్వామీ లక్ష్మణానంద సరస్వతి హత్య జరిగిందని, ఇంతవరకు నిందితులెవరన్నది స్పష్టం కాలేదన్నారు. కేసు దర్యాప్తు తప్పుదోవ పట్టినందున మళ్లీ సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

(c) eenadu

రామన్నగుడలో చౌయితి సంబరాలు ప్రారంభం

రాయగడ-గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా సాంస్కృతిక ఉత్సవం చౌయితి సమితి స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పాలుపాయి నది వద్ద గంగమ్మకు పూజలు, హారతి ఇచ్చి నదీజలాలను శోభాయాత్రగా తీసుకొని వచ్చి వేదికపై ఉంచారు. 12 పంచాయతీల నుంచి ప్రజలు, ప్రతినిధులు హాజరయ్యారు. స్థానిక కళాకారులను ప్రోత్సహించేందుకే ఈ ఉత్సవాలు చేస్తున్నట్లు ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ సీఈవో అక్షయ్‌కుమార్ ఖేముండో అన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు రవి శంకర్ గొమాంగో, తహసీల్దార్ ప్రాణకృష్ణ పాణిగ్రహి, బీడీవో ప్రద్యుమ్న మండల్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతుల్ని సత్కరించారు.

వేదికపై అతిథులు

భారత్‌మాల రహదారిపై గ్రామస్థుల నిరసన

నవరంగపూర్, న్యూస్‌టుడే: అండర్‌పాసేజీ నిర్మించాలని కోరుతూ నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి డెంగాగూడ పంచాయతీ సివునాగూడ, బాలియాగూడ, నువాగుడ గ్రామస్థులు మంగళవారం భారతమాల రహదారిపై రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ తపన్‌కుమార్ నాయక్, భారతమాల ప్రాజెక్టు ఇంజినీర్ అభిషేక్ శర్మ నచ్చజెప్పి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించి వెనుదిరిగారు. గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం భారతమాల రహదారి నిర్మాణం సమయంలో తమ పొలాలకు వెళ్లేందుకు అండర్‌పాసేజీ రహదారి నిర్మిస్తామని అధికారులు నమ్మబలికి మోసం చేశారని, దీంతో 7 కి.మీ చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.

పపదహండి రహదారిపై ఆందోళన చేస్తున్న స్థానికులు

వేటగాళ్ల ఉచ్చు నుంచి చిరుతను కాపాడిన అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వేటగాళ్లు అమర్చిన ఉచ్చులో చిక్కుకున్న చిరుతపులిని అటవీ అధికారులు కాపాడారు. అనుగుల్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి అటవీ అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొరటపట అటవీ సెక్షన్ సమీపాన సోమవారం రాత్రి అడవి పందుల కోసం వేటగాళ్లు అమర్చిన ఉచ్చులో చిరుత ఇరుక్కుంది. మంగళవారం ఉదయం చిరుత అరుపులు విన్న స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. డ్రోన్ సాయంతో అటవీ, పశువైద్య సిబ్బంది, నిపుణుల సహకారంతో చిరుతను గుర్తించి దానిని కాపాడి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

ఉచ్చులో చిక్కుకున్న చిరుత

అభిలాష్, ఐశ్వర్యాలకు భాజపా పదవులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర భాజపా యువమోర్చా(బీజేవైఎం) అధ్యక్షునిగా అభిలాష్ పండా, మహిళా మోర్చా(ఎంఎం) అధ్యక్షురాలిగా ఐశ్వర్యా బిశ్వాల్ నియమితులయ్యారు. భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ క్రియాశీలక నేతలకు మంగళవారం పదవులు కేటాయించారు. పార్టీ అనుబంధ సంఘాలకూ అధ్యక్షులను నియమించారు.

అభిలాష్ పండా

ఐశ్వర్యా బిశ్వాల్

అధ్యక్షుడు	సంఘం
● శుభ్రాంశమోహన్ పాఢి	కృషక్ మోర్చా
● కందేర స్వాయిన్	ఎస్టీ మోర్చా
● బయిధర్ మల్లిక్	ఎస్సీ మోర్చా
● ప్రద్యుమ్న నాయక్	ఓబీసీ మోర్చా
● గురీందర్ సింగ్	మైనార్టీ మోర్చా

జిల్లాల అధ్యక్షులు

పేరు	జిల్లా
● రంజన్‌కుమార్ పటేల్	సుందర్‌గఢ్
● సుజీత్‌కుమార్(రాజ్యసభ ఎంపీ)	కలహండి
● సుదీప్తకుమార్‌రాయ్	ఖుర్దా

● **కార్యాలయం కార్యదర్శులు:** దేవేంద్రకుమార్ నందో, జ్యోతిరంజన్ నాయక్‌లు భువనేశ్వర్ పార్టీ కార్యాలయం కార్యదర్శులుగా నియమితులయ్యారు. ఇదివరకు పార్టీ అధ్యక్షుడు భాజపా రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షుల వివరాలు వెల్లడించిన సంగతి తెలిసిందే.

క్రాంతికవి లక్ష్మీకాంతకు శ్రద్ధాంజలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, క్రాంతి కవి లక్ష్మీకాంత్ మహాపాత్ర్ రాష్ట్రానికి, సాహితీరంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గవర్నరు కంభంపాటి హరిబాబు మంగళవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. మరోవైపు శాసనసభ ఆవరణలో క్రాంతి కవి 137వ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుని విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్యఅతిథిగా సీఎం మోహన్ చరణ్ మాఝి మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో క్రియాశీలకంగా పాల్గొన్న లక్ష్మీకాంత్ ఆ తర్వాత పాఠక లోకానికి విలువైన గ్రంథాలు అందించారన్నారు. రాష్ట్ర గీతం 'వందే ఉత్కళ జననీ' రచనకర్తగా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రులు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడ, శాసనసభాపతి సురమాపాఢి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

లక్ష్మీకాంత విగ్రహం వద్ద సీఎం మోహన్ నివాళి

విజేతలకు బహుమతుల ప్రదానం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఎ) ఆధ్వర్యంలో నవంబరు 23న డీఎల్ఎస్ఎ, తాలూకా న్యాయ సేవా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించింది. స్థానిక సివిల్ కోర్టు ఆవరణలో జరిగిన ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 115 మంది విద్యార్థులు పాల్గొని చిత్రాలు గీశారు. ఈ పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. గంజాం జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో రీజనల్ జ్యుడిషియల్ అకాడమీ ఆవరణలోని శిక్షణా కేంద్రంలో కార్యక్రమం ఏర్పాటైంది. గంజాం జిల్లా, సెషన్స్ జడ్జి అశాంత కుమార్ దాస్ పాల్గొని విజేతలకు షీల్డ్‌లు, బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

విద్యార్థికి షీల్డ్ అందజేస్తున్న సెషన్స్ జడ్జి అశాంత కుమార్ దాస్. చిత్రంలో ఇతర జడ్జిలు

ప్రధాన ఆసుపత్రుల్లో 134 యంత్రాలు పనిచేయట్లేదు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య సేవలకు కీలకంగా ఉన్న మూడు ప్రధాన ఆసుపత్రుల్లో 134 వైద్య యంత్రాలు సాంకేతిక లోపంతో మూలకు చేరాయి. శాసనసభలో బాలిగూడ ఎమ్మెల్యే సోమవారం అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహలింగ్ సమాధానమిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. కటక్ ఎస్‌సీబీ ఆసుపత్రిలో 2,687 యంత్రాలు అందుబాటులో ఉండగా వీటిలో 93 పనిచేయడం లేదు. బ్రహ్మపుర ఎమ్కేసీజీ ఆసుపత్రిలో 1,403 యంత్రాలకుగాను 28 మూలన చేరగా బుర్లా వింసార్‌లో 896కి 13 యంత్రాలు పనిచేయట్లేదని పేర్కొన్నారు. ఐసీయూ, సీసీయూ, ఎస్ఎన్‌సీయూ, ట్రవుమా, కార్డియాలజీ, క్యాజువాలిటీ తదితర కీలక విభాగాల్లో యంత్రాలు పనిచేయకుండా ఉండటం గమనార్హం. భద్రక్ ఎమ్మెల్యే సీతాంశుశేఖర్ మహాపాత్ర్ అడిగిన మరో ప్రశ్నకు మంత్రి బదులిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 1,366 అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో 108 అంబులెన్స్‌లు 860 కాగా, జనని సురక్ష వాహనాలు(గర్భిణుల కోసం) 500 ఉన్నాయి. వీటితో పాటు నీటిలో రాకపోకల కోసం మరో 6 బోటు అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు.

మహిళలకు ఉత్కళ కంపెనీ ఉపాధి బాట

రాయగడ జిల్లా కాశీపూర్ సమితి అలాగే కలహండి జిల్లా తరుముల్ రాంపూర్ సమితిలో మారుమూల గ్రామీణ మహిళలకు అదిత్య బిర్లకి చెందిన ఉత్కళ అల్యూమిన, హిండల్‌కో ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. రెండు సమితుల్లో సుమారు 300 చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి వీటి ద్వారా పరోక్షంగా 248 మందికి ఉపాధినిస్తోంది. సేవారంగానికి సంబంధించి 134, తయారీ రంగంలో 70, వ్యాపార రంగంలో 97 పరిశ్రమలు ఏర్పాటు చేసింది. ఇతర రాష్ట్రాలకు వెళ్లిన మహిళలకు స్థానికంగా ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశమని పరిశ్రమ ప్రాజెక్టు అధికారి సమంతరాయ్ తెలిపారు. ప్రస్తుతం వారు నెలకు రూ. 14 వేలు నుంచి రూ.18 వేలు సంపాదిస్తున్నట్లు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, రాయగడ గ్రామీణం

వంట దినుసులు తయారు చేస్తున్న మహిళ

ఐఐటీలో ఐదు రోజులపాటు ఎస్ఐహెచ్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ ఐఐటీలో సోమవారం నుంచి ఐదు రోజులు సాగే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2025-హార్డ్‌వేర్ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే ప్రారంభమైంది. ఈ ఫినాలేలో అడ్మినిస్ట్రేషన్ కమల్ లోచన్ పాణిగ్రహి, టెక్నాలజీ స్టూడెంట్స్ జింఖానా అధ్యక్షుడు ఆచార్య జితేంద్ర మహాకుడ్ ప్రసంగించారు. క్యాంపస్‌లో పలు ఆవిష్కరలను పెంపొందించడంపై మాట్లాడారు.

మాట్లాడుతున్న జితేంద్ర మహాకుడ్

చెక్ డ్యామ్ మరమ్మతులకు అడుగులు

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా పద్మపురం సమితిలో లవుగూడ గ్రామం సమీపంలో ఉన్న దెసికాతోట చెక్ డ్యామ్‌ను మరమ్మతులు చేయించాలని ప్రాంతంలో రైతులు డిమాండ్ చేస్తున్నారు. అన్నదాతలందరూ కలిసి గతేడాది చందాలు వసూలు చేసి మరమ్మతులు చేయించుకున్నారు. ఈ సంవత్సరం తుపాన్ల కారణంగా చెక్ డ్యామ్ పూర్తిగా దెబ్బతినడంతో మరమ్మతులు చేయించాలని రైతులు ఇటీవల రాయగడ కలెక్టర్ అశుతోష్ కులకర్ణి, సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్ దుధాల్ దృష్టికి తీసుకుని వెళ్లారు. వారి ఆదేశా మేరకు మైనర్ ఇరిగేషన్ ఇంజినీర్ అలకారాణి సాహూ ఇతరులు దెసికాతోట చెక్ డ్యామ్‌ను పరిశీలించారు.

పెండింగులో 34,636 ఎన్‌బీడబ్ల్యూలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా 34,636 నాన్‌బెయిల్‌బుల్ వారెంట్లు(ఎన్‌బీడబ్ల్యూ) పెండింగ్‌లో ఉన్నట్లు ముఖ్యమంత్రి శాసనసభలో సోమవారం తెలియజేశారు. ఎమ్మెల్యే బిభూతి భూషణ్ బలబంతరాయ్ అడిగిన ప్రశ్నకు సీఎం లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. 2025 సెప్టెంబరు 30 నాటికి పెండింగులో ఉన్న వీటిలో అత్యధికంగా పూరీ జిల్లాలో 2,457 వారెంట్లు ఉన్నాయి. ఆ తరువాత స్థానాల్లో భద్రక్ 2,434, బాలేశ్వర్ 2,134, గంజాం 2,023, భువనేశ్వర్ అర్బన్ పోలీసు జిల్లా 1,956, కొరాపుట్ 1,829, కటక్ అర్బన్ 1,278, కేంద్రపడ 1,561 వారెంట్లతో ఉన్నాయి. ఎన్‌బీడబ్ల్యూ జారీ అయిన వారిని గుర్తించేందుకు పోలీసులు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. వీటికి సంబంధించి ఆయా నిందితులను అదుపులోకి తీసుకునేందుకు వివిధ జిల్లాల్లో పోలీసు ఆపరేషన్లు కొనసాగుతున్నాయన్నారు.

మా రామాయణమ్మ మందిర కమిటీ కార్యవర్గ ఎన్నిక

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కేంద్రం ఛత్రపురంవాసుల ఆరాధ్య దైవం మా రామాయణమ్మ మందిరం కమిటీ సర్వసభ్య సమావేశం సోమవారం రాత్రి జరిగింది. మందిరం ఆవరణలో బి.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మందిరం కమిటీ నూతన అధ్యక్షునిగా ఎస్.రామమోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె.చంద్రశేఖర రెడ్డి, ఎం.సమరేంద్ర సేనాపతి, సీహెచ్.దయానంద్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సీహెచ్.పూర్ణ కుమార్, కోశాధికారిగా ఎన్.ప్రభాకరరావు ఏకగ్రీవమయ్యారు. సలహాదారులుగా ఎ.రవణారావు, రబీంద్రనాథ్ సాహులను ఎంపిక చేశారు. వీరితోపాటు మరికొందర్ని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. మందిరం సమీపంలోని మా రామాయణమ్మ సౌభాగ్య కల్యాణ మండపం మొదటి అంతస్థులో ధ్యాన మందిరం నిర్మించాలన్నది లక్ష్యమని నూతన కార్యదర్శి బి.శ్రీనివాస్ మంగళవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

మా రామాయణమ్మ సన్నిధిలో కమిటీ నూతన కార్యవర్గం

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

నందపూర్ సమితికి చెందిన ఓ పాత్రికేయుడు అబ్దుల్ రాసీద్ ఖాన్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కొరాపుట్ జర్నలిస్ట్ ఆఫ్ యూనియన్(ఓయూజె) స్పందించి అబ్దుల్‌కు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. దీంతో స్పందించిన జిల్లా పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ రెడ్‌క్రాస్ నుంచి రూ.30 వేలు, సంఘం అధ్యక్షుడు శశధర్ రౌత్ నేతృత్వంలో నందపూర్ కో-ఆర్డినేటర్ తుషార్ మహంతి, లమతపుట్ కో-ఆర్డినేటర్ ప్రతాప్ నిమల్ తదితరులు మంగళవారం సత్ సిమిలి గ్రామానికి వెళ్లి అబ్దుల్‌కు రూ. 51 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.- సిమిలిగుడ, న్యూస్‌టుడే

బీఎస్ఎన్ఎల్ వాటా 15 శాతం మాత్రమే

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న వైర్‌లెస్ టెలికాం రంగంలో బీఎస్ఎన్ఎల్ వాటా 15 శాతంగా ఉందని సమాచార సాంకేతిక శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ అన్నారు. శాసనసభ సమావేశాల్లో అతాగఢ్ ఎమ్మెల్యే రణేంద్ర ప్రతాప్ స్వయి అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో అత్యధికంగా రిలయన్స్ జియో వాటా 47.54 శాతం కాగా, ఎయిర్‌టెల్ 33.77 శాతంతో తరువాత స్థానంలో ఉంది. బీఎస్ఎన్ఎల్ వాటా 15.58 శాతం నమోదు కాగా, వొడాఫోన్ ఐడియా నెట్‌వర్క్ 3.10 శాతంగా ఉన్నట్లు మంత్రి ముఖేష్ స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ సేవల కోసం ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి ప్రణాళికలు ప్రవేశపెట్టలేదని ఆయన వెల్లడించారు.

ముఖేష్ మహాలింగ

మండీల్లో ధాన్యం కొనుగోలుకు అనుమతివ్వాలి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సమితి జాముండా ప్రాంతానికి చెందిన రాణిలక్ష్మీభాయి మహిళా మహాసంఘం తరపున మంగళవారం సబ్‌కలెక్టర్ సస్యరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండీ నుంచి వరిని కొనుగోలు చేయడానికి అనుమతి పొందామని, ఇప్పుడు కొన్ని సంఘాలకు అనుమతులను రద్దు చేయడం సరికాదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ● మొక్కజొన్న, వరి మండీలు తెరవాలని కోరుతూ కొరాపుట్ జిల్లా వ్యవసాయ అభివృద్ధి మోర్చా ఎడిటర్ నరేంద్రకుమార్ ప్రధాన్ నేతృత్వంలో రైతులు పాలనాధికారి మనోజ్ సత్యవన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

రోజులు గడుస్తున్నా...ఖాళీగానే పడకలు

జయపురం పట్టణంలో నిరాశ్రయుల కోసం స్థానిక మహారాణిపేటలో ఉన్న సరోజనిభవన్‌లో పురపాలక గత 19 రోజుల కిందట 12 పడకలు ఏర్పాటు చేసింది. దీనిపై ఎలాంటి అవగాహన లేకపోవడంతో నిరాశ్రయులు నేటికీ దుకాణాల మెట్లు, గడపలపైనే నిద్రపోతున్నారు. పుర అధికారులు ప్రచారం కల్పిస్తే ప్రయోజనం ఉంటుందని స్థానికులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో చలి విస్తృతంగా పెరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని పురపాలక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జయపురం

ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్షలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా ఉన్నత మాధ్యమిక పాఠశాలలో ఫిజికల్ పరీక్షలు నిర్వహించామని పాఠశాల టీచర్ ఇన్‌ఛార్జ్ డా. క్రరి తారకేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యాయుడు ఎస్.కనకరాజు పర్యవేక్షణలో ఈ పరీక్షకు విద్యార్థులందరూ హాజరయ్యారని తెలిపారు.

13, 14 తేదీల్లో సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు సన్నాహాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా ఖరగ్‌పూర్ పట్టణంలోని మలంచా ప్రజాపతి ఘర్‌లో ఈ నెల 13, 14 తేదీల్లో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వి.శేషగిరిరావు తెలిపారు. ఇందులో భాగంగా 13వ తేదీ బస్టాండ్ నుంచి భారీ ర్యాలీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అగ్ర నాయకులు అమర్‌జీత్ కౌర్ పల్లబ్ బెనర్జీ, స్వప్న బెనర్జీ, భాను దేబ్ దత్త హాజరై ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారని తెలిపారు.

దుకాణాల తొలగింపు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని ప్రధాన రహదారుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నారు. స్థానిక కొత్తబస్టాండ్ రోడ్డులో ఇరువైపులా బీఈఎంసీ స్థలాన్ని ఆక్రమించుకుని ఉన్న దుకాణాలు, తోపుడు బళ్లను మంగళవారం బీఈఎంసీ అధికారులు తొలగించారు. కొమ్మాపల్లి నుంచి గేటుబజారు, అటు లుచ్చపుడా, బాబినిపూర్, ఎమ్కేసీజీ ఆసుపత్రి తదితరాల ప్రాంతాలకు ఆ రహదారి మీదుగా బస్సులు, ఆటోలు, మినీ వాహనాలు ఇతరత్రాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. దీనితో ఈ రహదారిలో ట్రాఫిక్ నిలిచి పోతూ అంతరాయం కలుగుతుండడంతో పోలీసులు నియంత్రిస్తుంటారు. మరోవైపు రోడ్లను ఆక్రమించుకుని తాత్కాలిక దుకాణాలు, తోపుడు బళ్లుండడంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని బీఈఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చర్యలు తీసుకున్నారు.

ఆటో అదుపు తప్పి చోదకుడి దుర్మరణం

జయపురం, న్యూస్‌టుడే: ఆటో అదుపుతప్పి చోదకుడు మృతిచెందిన ఘటన జయపురం సమితి బాలియా పంచాయతీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నువాపుట్ గ్రామానికి చెందిన రబిఖరా(20) సోమవారం రాత్రి ఆటో నడుపుతూ ఇంటికి వెళ్తుండగా అదుపు తప్పి వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రబికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆయనను జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మహిళ మృతదేహం లభ్యం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లా సంకరాయిల్ పోలీస్‌స్టేషన్ పరిధి కుల్టిగిరి ప్రాంతంలో మంగళవారం గుర్తుతెలియని మహిళ మృతదేహం స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. ఏనుగు దాడిలో ఆమె మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృత్యువాత

రాయగడ గ్రామీణం,న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి టికిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కలియపోడ ఘాట్‌లో ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఐఐసీ బిశ్వనందిన తెలిపిన వివరాల మేరకు.. సంకరాడ పంచాయతీ ఏ.డొంగశిలి గ్రామానికి చెందిన ప్రశాంత్ మాఝి(28) ఘాట్ ఎక్కుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటన తెలుసుకున్న బాధిత గ్రామస్థులు రహదారి దిగ్బంధించారు. పోలీసులు వాహన చోదకుడిని అదుపులోకి తీసుకున్నారు. యువకుడి మృతదేహాన్ని కాశీపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ఒకరు..

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా నందహండి సమితిలో విద్యుత్తు స్తంభం ఢీకొని దహన పంచాయతీ మరాలి గ్రామానికి చెందిన హరా గద్బ(24) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నవరంగపూర్‌లో కూలి పని చేసుకుని సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా నందహండి చౌక్ వద్ద వాహనం అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. రక్తపు మడుగుల్లో పడి ఉన్న ఆయనను స్థానికులు జిల్లా ప్రధానాసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని జింక మృతి: ఇద్దరికి తీవ్ర గాయాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా భంజనగర్ ఠాణా పరిధిలో దుర్గాప్రసాద్ మెయిన్ రోడ్డులోని సారాదేవి మందిరం సమీపాన మంగళవారం ద్విచక్ర వాహనం ఢీకొని ఓ జింక మృతిచెందింది. ఈ దుర్ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు అదుపుతప్పి రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరినీ పోలీసులు భంజనగర్‌లోని ఆసుపత్రిలో చేర్పించారు. మృతిచెందిన జింకను అటవీ శాఖ సిబ్బంది స్వాధీనం చేసుకుని భంజనగర్‌లోని పశువైద్య కేంద్రానికి పరీక్షకు తరలించారు. కొంధమాల్ జిల్లా జి.ఉదయగిరి ఠాణా పరిధిలోని మాళికపూర్ గ్రామానికి చెందిన సూరజ్ కుమార్ ప్రధాన్, గోకులానంద నాయక్ ద్విచక్ర వాహనంపై ఉదయం భంజనగర్‌వైపు వస్తుండగా, హఠాత్తుగా జింక రోడ్డుపైకి రావడంతో ఈ దుర్ఘటన సంభవించింది.

అమ్మ మందలించిందని బాలిక ఆత్మహత్యాయత్నం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: అమ్మ మందలించిందని ఓ బాలిక ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన గజపతి జిల్లా కాశీనగర్‌లో చోటుచేసుకుంది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ బాలిక సోమవారం రాత్రి తల్లితో గొడవ పడింది. మంగళవారం ఉదయం ఏమీ తినకుండా తల్లి దగ్గర నుంచి రూ. 100 తీసుకుని బడికి వెళ్లింది. అనంతరం పాఠశాలలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిందని తల్లి పేర్కొంది. వెంటనే ఆమెను జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మహిళ హత్య ఘటన.. 20 ఇళ్లకు నిప్పు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మహిళ హత్యకు సంబంధించి మల్కాన్‌గిరి జిల్లా కోరుకొండ సమితి మరివాడ పంచాయతీ ఎం.వి.26 గ్రామంలో గిరిజన సంఘం దాడి చేసిన ఘటనతో మంగళవారం బెంగాలీ తెగకు చెందిన సుమారు 30 వేల మంది కలెక్టర్ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. వాళ్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ సోమేశ్‌కుమార్ ఉపాధ్యాయ వారికి భరోసా కల్పించారు. మరోపక్క ఆదివాసీలు ఎం.వి.26 గ్రామంపై దాడి చేసి సుమారు 20 ఇళ్లకు పైగా నిప్పంటించారు. ఈ సంఘటనతో జిల్లా అధికారులు కొరాపుట్, రాయగడ, నవరంగపూర్ నుంచి పోలీసు బృందాన్ని మల్కాన్‌గిరికి పంపి అప్రమత్తం చేశారు. కటక్ ఐజీ, కొరాపుట్ డీఐజీ మల్కాన్‌గిరికి వచ్చి రెండు వర్గాల మధ్య శాంతి సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

దోపిడీ కేసులో ఆరుగురి అరెస్టు

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఓ దోపిడీ ముఠాను అరెస్టు చేయడంలో నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి మైదల్‌పూర్ పోలీసులు విజయం సాధించారని ఎస్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఏఎస్పీ ఆదిత్యసేన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మైదల్‌పూర్ ఠాణా పరిధిలో నీలాద్రిగూడ అటవీ పరిధిలో ఒక కారులో అనుమానాస్పదంగా ఏడుగురు దుండగులు కూర్చొని ఉండగా, అదే సమయంలో పోలీసులను చూసి ఓ వ్యక్తి కారు వదలి పరారయ్యాడు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకునివాహనంలో కత్తులు, నకిలీ బంగారు శంఖం, మాస్కులు ఉండటంతో మిగతా ఆరుగురిని అరెస్టు చేశారు. 8 చరవాణులు, రూ.14,320, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు డాబుగావ్ ఠాణా పరిధిలో చాటిగూడ గ్రామానికి చెందిన రామ్‌చలాన్, గోపాల్‌మాఝి, మాఝిగూడకు చెందిన అస్తుమాఝి, తిరుపతి బిందాణి, కొడింగ ఠాణా పరిధిలో ఆమ్‌గావ్‌కు చెందిన కృష్ణపణక, ఉమ్మర్‌కోట్ ఠాణా భీమగూడ గ్రామానికి చెందిన ఉమేష్‌రాజ్ భారతిగా గుర్తించారు.

రూ.10 లక్షలు కాజేసిన కేటుగాళ్లు

జయపురం, న్యూస్‌టుడే: ఆర్‌టీవో కార్యాలయం నుంచి ఏపీకే ఫైల్స్ పేరుతో వచ్చిన వాట్సప్ సందేశాలను తెరవడంతో జయపురానికి చెందిన ఇద్దరి ఖాతాల్లోంచి సైబర్ నేరగాళ్లు రూ.10 లక్షలు కాజేశారు. పట్టణానికి చెందిన సదానంద్ సామంత్రాయ్, కె.వెంకటేశ్‌లకు టంకువా పంచాయతీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఖాతాలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం ఆర్‌టీవో కార్యాలయం నుంచి సందేశాలు వచ్చాయి. అవి తెరవటంతో హ్యాకర్లు అదునుచూసి సదానంద్ ఖాతా నుంచి రూ.8.97 లక్షలు, వెంకటేశ్ వద్ద నుంచి రూ. 1.10 లక్షలు దోచుకున్నారు. సదానంద్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగి, అతని చికిత్స కోసం కూడబెట్టుకొని దాచుకున్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారని వాపోతున్నాడు. మంగళవారం ఇద్దరూ సైబర్ పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

విజిలెన్స్ వలలో ఏఎస్సై

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: స్థల వివాదం కేసుకు సంబంధించి ఓ చిన్న తమలపాకుల దుకాణం యజమాని నుంచి రూ.5 వేలు లంచం తీసుకుంటూ ఏఎస్సై విజిలెన్స్ అధికారులకు చిక్కారు. వారు తెలిపిన సమాచారం మేరకు.. జాజ్‌పూర్ టౌన్ స్టేషన్‌లో నందకిశోర్‌దాస్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. స్థల వివాదం కేసులో రూ.10 వేలు లంచం ఇవ్వాలంటూ దాస్ బాధితుడిని డిమాండ్ చేశారు. లంచం చెల్లించే స్థితిలో లేనని బాధితుడు వేడుకోగా, దీనిని రూ.5 వేలకు తగ్గించారు. దీంతో బాధితుడు విజిలెన్స్ అధికారులను ఆశ్రయించగా, లంచం తీసుకుంటుండగా సాహును అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన కటక్ విజిలెన్స్ పోలీసుస్టేషన్‌లో దాస్‌పై కేసు నమోదు కాగా, ఆయనకు చెందిన మూడు చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.

నందకిశోర్ దాస్

ఆందోళన బాటలో ఆదర్శ ఉపాధ్యాయులు

రాయగడ-గుణుపురం, న్యూస్‌టుడే: తమ 13 డిమాండ్లను తక్షణమే పరిశీలించాలని ఒడిశా ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. మంగళవారం గుణుపురం ఆదర్శ పాఠశాలకు తాళం వేసి ప్రధాన రహదారి పైప్లకార్డులతో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రికి ఎన్నిసార్లు చెప్పినా పరిష్కరించకపోవడంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు. పాఠశాలలు మూతపడటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

నిరసన ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు

బడనాల ప్రాజెక్టు నీటిని నిలిపివేయాలి

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా పద్మపురం సమితి కెందుగూడ బడనాల సాగునీటి సరఫరాను నిలిపివేయాలని పద్మపురం సమితి రైతులు కోరుతున్నారు. ఈ మేరకు జలవనరుల శాఖ అదనపు కార్యనిర్వాహక ఇంజినీర్ మురళీకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. బడనాల ప్రాజెక్టుతో పద్మపురం సమితిలో పదివేల హెక్టార్లలో ధాన్యం పంటకు సాగునీటి వసతి ఉంది. ప్రాజెక్టు నీటిని అవసరం ఉన్న సమయంలో కాకుండా ఇప్పుడు విడుదల చేయడంతో కోతకు సిద్ధంగా ఉన్న పంటను నష్టపోతామని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఇంజినీర్ తెలిపారు.

వచ్చేనెల 6న జోనల్‌స్థాయి కృషి మేళా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: వచ్చే నెల 6 నుంచి 10వ తేదీ వరకు గజపతి క్రీడా మైదానంలో నిర్వహించనున్న జోనల్ స్థాయి కృషి మేళాపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్, రెవెన్యూ ఏడీఎం మునీంద్రా అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజపతి జిల్లాతో పాటు గంజాం, రాయగడ, కొంధమాల్ జిల్లాల నుంచి వచ్చే వ్యవసాయ సామగ్రి, యంత్రాలను మేళాలో ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.ప్రకాశ్‌రావు, జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మునీంద్రా

EENADU Classifieds

JOBS

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

(c) eenadu

నిబంధనలకు పాతర..!

పూండి, పల్లిపూరు, నారాయణపురం ప్రాంతాల్లో ఉన్న జీడి కర్మాగారాలతోపాటు పూండిబస్టాండ్‌లో ఉన్న స్వీట్స్, బేకరీ ఇతర తయారీ పరిశ్రమల నుంచి కాలుష్యం చిమ్ముతోంది. ప్రస్తుతం జీడి కర్మాగారాల్లో రోస్టింగ్‌కు ఎక్కడా అనుమతులు లేవు. అయినా విచ్చలవిడిగా జీడి పిక్కలు కాల్చుతూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ సీతారామయ్యను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

బోరుమంటోంది..

మశాఖపురంలో బోరు మరమ్మతులకు గురై చాలా రోజులవుతోంది. బోరు కింద భాగంలో ఉన్న చప్టా శిథిలావస్థకు చేరింది. దీంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో కె. రామారావును వివరణ కోరగా సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కల్వర్టు కుంగింది..

మందస నుంచి చీపి వెళ్లే రహదారి ఇది. మార్గమధ్యలోని కల్వర్టు కుంగి రంధ్రం ఏర్పడింది. దగ్గరకు వెళ్లేంతవరకు అది కనిపించపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రూ.కోట్లతో రహదారిపై తారుపొర వేసి, కుంగిన కల్వర్టును వదిలేశారని ఆ ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు వచ్చాక పనులు ప్రారంభిస్తామని ఐటీడీఏ ఏఈ ఇబ్రహీం తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

శిథిలం.. భయం భయం..

ఘాటిముకుందపురంలో రక్షిత మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. ఓవర్ హెడ్ ట్యాంకు పైకి వెళ్లే మెట్లు ఊడి పడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి నూతన ట్యాంకు నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహన్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

పలకలు ధ్వంసం..

ఇచ్ఛాపురం పుర పరిధి దేవరవీధి ముఖద్వారంలోని కల్వర్టు శిథిలమైంది. ఏనాడో నిర్మించిన కల్వర్టుకు కనీస నిర్వహణ లేకపోవడంతో పలకలు ధ్వంసమయ్యాయి. వీధి నుంచి గొల్లవీధి, ఫకీరుపేటకు వెళ్లే క్రమంలో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. దీన్ని పుర కమిషనర్ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

లేగ దూడలతో ఆర్థిక స్థిరత్వం

లేగ దూడల ప్రదర్శనను ప్రారంభిస్తున్న సత్యప్రకాశ్

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: లేగ దూడల పెంపకంతో రైతులకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని జిల్లా పశుగణాభివృద్ధి ఉప సంచాలకుడు డా. సీహెచ్. సత్యప్రకాశ్ అన్నారు. మండపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగదూడల సంరక్షణలో మెలకువలు పాటించాలని సూచించారు. నట్టల నివారణ మందులు, కాలేయ టానిక్‌లు అందించారు. పాతిర్ల చంద్రేఖర్ రెడ్డి, నూకరాజు, పరమేశు, వల్లభరావు పాల్గొన్నారు.

గొలుసు దుకాణాల నిరోధానికి బైండోవర్లు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ఎక్సైజ్ పోలీస్ ఠాణా పరిధిలో గొలుసు దుకాణాలను నిరోధించేందుకు, సారా, అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు పాత ముద్దాయిలకు బైండోవర్ చేస్తున్నామని ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఇచ్ఛాపురం పరిధిలోని ఏడుగురు నిందితులను ఇచ్ఛాపురం తహసీల్దారు ఎన్.వెంకటరావు వద్ద మంగళవారం హాజరుపరిచారు. వీరికి బైండోవర్ ఇచ్చారు. ఇది ఏడాదిపాటు ఉంటుందని, తప్పుచేస్తే, రూ.లక్ష జరిమానాతోపాటు కేసు నమోదు చేస్తామని సీఐ వివరించారు.

బైండోవర్ చేస్తున్న తహసీల్దారు వెంకటరావు

నత్తనడక..!

ఇదీ.. దుస్థితి 2024లో మామిడిగుడ్డి, ముకుందాపురం వరకు మూడు కిలోమీటర్లు అభివృద్ధి చేయడానికి రూ.1.05 కోట్లు మంజూరయ్యాయి. రెండున్నర కిలోమీటర్ల వెట్ మిక్స్ వేసి వదిలేయడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

న్యూస్‌టుడే, మెళియాపుట్టి

పక్కా రహదారుల ప్రగతికి విఘ్నాలు. గిరిజన గ్రామాల్లో రోడ్లు నిర్మించాలని దశాబ్దాలుగా మొర పెట్టుకుంటున్నా అరణ్య రోదనగా మారుతోంది. కొన్నిచోట్ల నిధులు అందుబాటులో ఉన్నా పనులు ముందుకు సాగకపోవడం గమనార్హం.

మెళియాపుట్టి మండలం పెద్దపద్మాపురం కుమ్మిచెట్టు కూడలి నుంచి నౌపడా-మెళియాపుట్టి రోడ్డు (ఎన్‌హెచ్ రోడ్డు)

గిరిజన గ్రామాల్లో వేగం పుంజుకోని రోడ్డు పనులు

ఇదీ పరిస్థితి

- ఐటీడీఏ పరిధిలో సీతంపేట, పాతపట్నం, మందసలో 3 ఉప కార్యాలయాలున్నాయి. ఈఈ, ముగ్గురు డీఈఈలు, 12 మంది ఏఈలు ఉండాలి. ప్రస్తుతం ఈఈ, ఇద్దరు డీఈఈలు, ముగ్గురు ఏఈలు మాత్రమే ఉన్నారు.
- గతంలో ప్రతి ఏఈ కింద క్షేత్ర సహాయకుడు ఉండేవారు. ప్రస్తుతం లేకపోవడంతో ఇంజినీరింగ్ పనుల పర్యవేక్షణ కొరవడింది.
- పాతపట్నం ఉప కార్యాలయ పరిధిలో ఏఈ 5 నెలల కిందట సస్పెండయ్యారు. ఎఫ్‌ఏసీలో ఉన్న డీఈఈ 2 నెలలుగా సెలవులో ఉన్నారు. ప్రస్తుతం ఉప కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో పనుల్ని పట్టించుకునే వారు కరవయ్యారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

మార్చి నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో జాప్యం చోటుచేసుకుంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం.
– డీవీఆర్ఎం రాజు, డీఈఈ, ఐటీడీఏ, పాతపట్నం

ఎక్కడి పనులక్కడే..

- కూటమి ప్రభుత్వం 'పల్లె పండగ' పేరిట రహదారుల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించినా ఐటీడీఏ అధికారుల తీరుతో గిరిజన ప్రజలకు అవస్థలే మిగిలాయి.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.37.74 కోట్ల అంచనాతో 96 పనులు మంజూరు చేయగా 82 వివిధ దశల్లో ఉన్నాయి. 12 పూర్తి కాగా.. మరో 2 ప్రారంభం కాలేదు.
- మెళియాపుట్టి మండలంలో 46 పనులకు సంబంధించి రూ.11.74 కోట్లు మంజూరు చేసి ఏడాది గడిచినా ఎక్కడి పనులక్కడే ఉన్నాయి. నేలబొంతు ఆశ్రమ పాఠశాలలో అంతర్గత రహదారి పూర్తికాగా.. మిగిలినవి నడిచి వెళ్లడానికి వీలు లేకుండా మారాయి.

రైతేరాజు

ఆనప.. అనుకూలమైన పంట..!

సారవకోట, న్యూస్‌టుడే: పంటల మార్పిడి విధానం పాటించి అధిక దిగుబడులు సాధించి వచ్చని సారవకోట మండలంలోని తొగిరి గ్రామ రైతు రావాడ జనార్దన నిరూపించారు. ఆయన మార్గంలో గ్రామానికి చెందిన సుమారు 30 మంది రైతులు అదే పద్ధతిని అనుసరించి ఆనప, టమాట, బరబాటి, క్యాలీఫ్లవర్, వంగ, బెండ, మిరప వంటి కూరగాయలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం జనార్దన 50 సెంట్ల విస్తీర్ణంలో ఆనప సాగు చేసి ఏడాదికి మంచి ఆదాయం పొందుతున్నారు.

దిగుబడి: ఆనప సాగుకు సారవంతమైన తేలికపాటి నేలలు అనుకూలం. నరసన్నపేట, చల్లవానిపేట తదితర గ్రామాల్లోని వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మెట్ట భూముల్లో సాగుచేస్తారు. పొలంలో గెత్తం వేసి బాగా దుక్కిచేసి విత్తనాలు నాటుతారు. అవసరమైన తడులు అందించి యూరియా, డీఏపీ వంటి ఎరువులు వేస్తారు. గొప్పు తవ్వి కలుపు నివారిస్తారు. విత్తనాలు వేసిన 50 రోజుల నుంచి కాపు వస్తుంది. నాలుగు నెలల పాటు పంట చేతికందుతుంది. ఏడాదిలో రెండు సార్లు సాగుచేస్తారు. రెండు రోజులకు ఒకసారి కాయలు కోతచేసి విక్రయాలు చేస్తున్నారు. ఒక్కొక్క కాయ రూ.20 నుంచి రూ.40లకు విక్రయిస్తున్నారు.

50 సంవత్సరాలుగా.. గత 50 సంవత్సరాలుగా పంట మార్పిడి విధానం పాటించి 50 సెంట్ల విస్తీర్ణంలో ఆనప సాగు చేస్తున్నాను. విత్తనాలు నాటడం నుంచి పంట కోత పూర్తి కావడానికి 6 నెలలు పడుతుంది. ఏడాదికి రెండు పంటలు చేతికి అందుతాయి. 50 సెంట్లలో వేసిన పంటకు రూ.6వేలు వరకు ఖర్చవుతుంది. పెట్టుబడి మినహా ఒక పంటకు రూ.50వేలు చొప్పున, ఏడాదికి రూ.లక్ష ఆదాయం వస్తుంది.
- రావాడ జనార్దన, రైతు, (తొగిరి)

రబీలో చోడి మంచిదే..

గొర్రిబంద గ్రామ పరిధిలో సాగు చేసిన చోడి

సారవకోట, న్యూస్‌టుడే: రబీ పంటగా చోడి (రాగులు) సాగుకు ఇదే సమయమని ఏవో వెంకటరావు సూచించారు. పొలాన్ని దమ్ము చేసి వెద రూపంలో, నారు వేసి నాటుకోవచ్చునని పేర్కొన్నారు. డిసెంబర్‌లో నారు వేసి జనవరి మొదటి వారానికల్లా నాట్లు వేయాలన్నారు. అనువైన రకాలను ఎంచుకుంటే అధిక దిగుబడి సాధించ వచ్చన్నారు. ఈ ఏడాది వర్షాలు అనుకూలంగా ఉండటంతో చెరువులు, బావుల్లో నీరుంది. ఈ నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. వరి కోతకు వారం రోజుల ముందు పైపాటుగా ఎకరాకు 3 కిలోల విత్తనాలు వెద రూపంలో చల్లుకుంటే దుక్కి, నాట్లు వేసే ఖర్చు తగ్గుతుంది. వెద జల్లే ముందు ఒక రోజు విత్తనాన్ని నీటిలో నానబెట్టాలి. దమ్ము చేసి నాటే సమయంలో ఎకరాకు 30కిలోల డీఏపీ, 10 కిలోల పొటాష్ ఎరువు పైపాటుగా వేయాలి. నాటిన నెల రోజులకు 15కిలోల యూరియా వేసుకోవాలి. పీకపోటు ఆశిస్తే ఎసిఫేట్ 300గ్రా. 200 లీటర్ల నీటిలో, అగ్గితెగులు ఆశిస్తే 120గ్రా. ట్రైసైక్లోజోల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మేలు రకాలకు చెందినవి 110 నుంచి 125 రోజుల్లో పంట చేతికి అందుతుంది. 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. అదనపు సమాచారం కోసం రైతు సేవాకేంద్రాల్లో ఉండే వ్యవసాయ సహాయకులకు సంప్రదించాలన్నారు.

చేపల పెంపకంలో జాగ్రత్తలు

జలుమూరు, న్యూస్‌టుడే: చేపల పెంపకంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని మత్స్యశాఖ సహాయ సంచాలకులు టి.సంతోష్‌కుమార్ తెలిపారు. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు చేపల జీవక్రియలు, నీటి ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడం వల్ల చేపల పెరుగుదల తగ్గుతుంది. అలాంటి సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువుల్లో పెరిగిన నాచు, నీటి మొక్కలు ఎప్పటికప్పుడు తొలిగించాలి. మేత వృథా కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. సేంద్రియ ఎరువులు వాడకూడదు. వ్యవసాయ సున్నం ఎకరాకు పది కిలోలు వాడుకోవాలి. బ్యాక్టీరియా పెరగకుండా సానిటేజర్లు, పొటాషియం పర్మాంగనేట్ ఎకరాకు 500 గ్రాములు, 5 శాతం బోమిన్ ద్రావణం చెరువుల్లో వేయాలి. ఈ కాలంలో చేపకు పుండువ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వాటి నివారణకు దాణాతోపాటు యాంటీబయాటిక్ మందు ఇవ్వడంతో వ్యాధి నివారించవచ్చునని ఏడీ రైతులకు సూచించారు.

మామిడి తెగులుకు ఇదే నివారణ

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: జీడి మామిడి పంటల్లో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని ఆమదాలవలస కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్.వి.హరికుమార్ అన్నారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితుల వల్ల పంటలకు పలు రకాల పురుగులు, తెగుళ్లు ఆశించి నష్టపరిచాయని, జాగ్రత్తలు పాటిస్తే పంట ఆశాజనకంగా ఉంటాయన్నారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు ఇలా సమాధానం ఇచ్చారు.

ప్రశ్న: మామిడిలో ప్రస్తుతం ఆకు గూళ్లు, బూడిద తెగులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. నివారణకు చర్యలు తెలపండి.
-ఎస్.లక్ష్మణరావు,పెద్దసవలాపురం

సమాధానం: మామిడిలో బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ లేదా ప్రొపినేబ్ 2 గ్రాములు లేదా మైకొబ్యుటానిల్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి

ప్రశ్న: జీడి మామిడి పూత రావడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం పడుతున్న పొగ మంచు కారణంగా ప్రతి సంవత్సరం పూత ఎండిపోతోంది. దీని నివారణకు చర్యలు తెలపండి.
-ఎస్.రామారావు, పర్లాం

సమాధానం: పొగ మంచు తేమ కారణంగా పూత దశలో బ్లైట్ తెగులు సోకుతుంది. నివారణకు కార్బండిజమ్ 1 గ్రాము లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పూత విచ్చుకోక ముందే పూత కాడలకు పిచికారీ చేయాలి.

ప్రశ్న: టామాటా మొక్కలు ఎండిపోతున్నాయి నివారణకు చర్యలు తెలపండి.
- పి.సోమేశ్వరరావు, ఎల్.ఎన్.పేట

సమాధానం: బ్యాక్టీరియా, శిలీంద్రాల కారణంగా ఎండు తెగులు సోకే అవకాశం ఉంది. ఇలాంటి ఎండిపోతున్న మొక్కల నుంచి పక్క మొక్కలకు తెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలకు నీరు అందించేటప్పుడు తెగులు సోకే మొక్కల మొదళ్ల నుంచి నీరు వేరే మొక్కలకు చేరకుండా చూసుకోవాలి. నివారణకు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి కలిపి మొక్క మొదళ్ల వద్ద పోయాలి.

జామకు తెల్లసుడి గండం

జామ చెట్టులో తెల్లసుడి దోమ కనిపిస్తే వెంటనే కొమ్మలను కత్తిరించి లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనె కలిపి పిచికారీ చేయాలి. రాత్రి సమయంలో జిగురు పూసిన పసుపు రంగు డబ్బాలు లేదా జిగురు అట్టలను తెల్ల దోమ ఆశించిన మొక్కల వద్ద ఉంచితే తెల్లసుడి దోమ ను నివారించవచ్చు.
– న్యూస్‌టుడే, జలుమూరు

ఊరి వైపు.. డెప్పూరు ప్రజల చూపు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

డెప్పూరు గ్రామం చాలా కాలంగా కనీస సౌకర్యాలు లేక కొట్టుమిట్టాడుతోంది. గతంలో ఇక్కడ సుమారు 30పైగా కుటుంబాలు 120 మంది జనాభా ఉండేవారు. మౌలిక సదుపాయాల లేమితో ఒకరికొకరు ఊరు వీడి వలస వెళ్లారు. దీంతో చివరికి 4 కుటుంబాలే మిగిలాయి. అనంతరం గ్రామంలో ఆస్తులు, ఇతర అవసరాల కోసం గ్రామానికి తిరిగి రావాల్సిన అవసరం ఏర్పడింది. విధిలేని పరిస్థితుల్లో మౌలిక సౌకర్యాల సమస్య ఉన్నప్పటికీ అక్కడే జీవనోపాధి కొనసాగించుకుంటూ ఉంటున్నారు. ప్రస్తుతం 9 కుటుంబాలకు చెందిన 22 మంది నివసిస్తున్నారు.

★ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో తప్ప మిగిలిన సందర్భాల్లో ఇటుగా రాకపోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. దీంతో ప్రజలు మండపల్లి, జగన్నాథపురం, ఇచ్ఛాపురం, ఒడిశా రాష్ట్రంలోని హరిపురం ప్రాంతాలకు వెళ్లి ఉపాధి పొందుతున్నారు. స్వగ్రామం విడిచి పెట్టలేక, వలస వెళ్లినప్పటికీ ఇక్కడికొచ్చి కొంత కాలం ఉండి మరలా వెళ్తున్నారు.

అధ్వానంగా ఉన్న రహదారి

- దశాబ్దాలుగా వీడని సమస్యలతో గ్రామం ఖాళీ
- సౌకర్యాలు కల్పిస్తే వద్దామని చూస్తున్న గ్రామస్థులు

ఇదీ పరిస్థితి

డెప్పూరు గ్రామస్థులు విద్య, వైద్యం సదుపాయాలు కావాలంటే కనీసం 10 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. బాలకృష్ణాపురం నుంచి ప్రధాన రహదారి మీదుగా డెప్పూరు చేరుకోవాలంటే మట్టి రోడ్డే ఆధారం. ఈ మార్గంలో ఇరువైపులా పొదలు దట్టంగా పెరగడంతోపాటు విద్యుత్తు దీపాల సౌకర్యం లేకపోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.

గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ సరకులు అందించేది. ప్రస్తుతం సుమారు రెండున్నర కిలోమీటర్లు దాటితేగాని సరకులు అందుకునే అవకాశం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా మరోవైపు వృద్ధులకు ఇంటి వద్దకు తెచ్చి రేషన్ సరకులు అందజేయాల్సి ఉన్నప్పటికీ అది కూడా జరగకపోవడంతో ఇబ్బంది తప్పడం లేదు. గ్రామానికి చెందిన విద్యార్థులు 10 కిలోమీటర్ల పైగా కాలినడకన వెళ్లాల్సి రావడంతో వారి చదువులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయి.

మౌలిక సదుపాయాలైన రహదారులు, విద్యుత్తు సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించగలిగితే సొంతూరు విడిచి వెళ్లిన 30కి పైగా కుటుంబాలు తిరిగి స్వగ్రామానికి వచ్చే వీలుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడి ప్రజల పరిస్థితి, సమస్యలను 'న్యూస్‌టుడే' ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లగా.. డెప్పూరు సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

దాటింది శతాబ్దం.. చోద్యం చూస్తోంది యంత్రాంగం



రెండు రాష్ట్రాల ప్రజలు రాకపోకలు సాగించే అలికాం- బత్తిలి అంతర్రాష్ట్ర రహదారిపై కొత్తూరు మండలం కర్లెమ్మ సమీపంలో వంతెన నిర్మించి వందేళ్లు దాటింది. సుమారు 120 సంవత్సరాల కిందట నిర్మించారు. వారధి లోపలి భాగం బీటలు వారి, చుట్టూ పనికిరాని మొక్కలు బాగా పెరిగాయి. రక్షణ గోడ సైతం కూలిపోయింది. ప్రధాన మార్గంలో పరిస్థితి ఇలా ఉండటంపై ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై ఆర్‌అండ్‌బీ డీఈఈ సాగర్ మాట్లాడుతూ రూ.1.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు, శ్రీకాకుళం

O.S.74/2015

Between
బరాటం మురళి ..... వాది
And
పూణ్ణ నాగరాజు & అదర్స్ ... ప్రతివాదులు

నోటీసు

To
ఈపరి లావణ్య W/o అరవింద్
Flat No.203. F బ్లాక్, Z1టవర్స్
పార్క్, భువనేశ్వర్, ఒడిస్సా రాష్ట్రం

మీపై వాది దావా ఆస్థిపై డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు ఇన్‌జంక్షన్ ఆర్డర్ కోరుతూ దావా వేసియున్నారు. మీకు సమన్స్ బేటా పలుమార్లు కట్టిననూ మీరు సమన్లు తీసుకోకుండా తప్పించుకుంటున్నారు. పై దావా మీ హాజరు నిమిత్తం తేది 22-12-2025కి వాయిదా వేసియున్నారు. అందువలన మీరు తేది 22-12-2025న ఉదయం 10 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ తరఫున మీ వకీలుగారు గానీ హాజరుకావలెను. లేని యడల పై దావా మీ పరోక్షంన తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కంచరాన నాగభూషణరావు
Advocate
ఫ్రెండ్స్ కాలనీ, ప్లాట్ నెం–4, శ్రీకాకుళం
Cell: 9440149767.

నేరగాళ్ల ఉచ్చు.. అమాయకుల ఖాతాల్లో చిచ్చు..

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

జిల్లాలో సైబర్ నేరగాళ్లు కొత్త పంథా ఎంచుకుంటున్నారు.. చిన్నపాటి ఎరవేసి ఖాతా ఖాళీ చేస్తున్నారు. ఇందుకు కారణం కొందరి అత్యాశే.. సంబంధంలేని వ్యక్తులకు బ్యాంకు ఖాతాలను ఇచ్చి ఇరుక్కుంటున్నారు. పరోక్షంగా ఆయా నేరాల్లో భాగస్వాములవుతున్నారు. తద్వారా పోలీసు కేసుల్లో ఇరుక్కుని స్టేషన్లు, న్యాయస్థానాలు, జైళ్ల వరకు వెళ్లాల్సి వస్తోంది. ఇందులో అమాయకులు సైతం బలవుతున్నారు. ఈ తరహా మోసాలపై జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలో ఇప్పటికే అలాంటి వారి కోసం వేట మొదలైంది. నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలిచ్చి పరోక్షంగా సహకరిస్తున్న వారిపై నిఘా పెంచింది.

- నిస్తేజమైన ఖాతాలకు జీవం పోసి వినియోగం
- జిల్లాలో కొత్తరకం సైబర్ నేరాలు

దారి మళ్లిస్తున్నారిలా..

తొలుత ఎంచుకున్న బ్యాంకు ఖాతాలకు రూ.10, రూ.20 వేల వంతున వేర్వేరు వ్యక్తుల ఖాతాల నుంచి జమ చేస్తున్నారు. మీకు నగదు వచ్చిందా అంటూ ఫోన్ చేస్తున్నారు. వచ్చిందని చెబుతూ మీరెవరని అడిగితే లాటరీలో మీ నంబరుకు అవకాశం వచ్చిందని నమ్మబలుకుతున్నారు. అందుకే ఖాతాలో డబ్బులు జమ చేశామని, ఓటీపీ వస్తుంది చెప్పమంటున్నారు. వారి మాటలు విని ఓటీపీ చెబితే ఖాతాలో వారు వేసిన రూ.10 వేలతోపాటు మొత్తం ఖాళీ చేస్తున్నారు.

వినియోగంలో లేనివే లక్ష్యం..

● చాలాకాలంగా వినియోగంలో లేని ఖాతాలనే ఎంచుకుని లావాదేవీలు చేస్తున్నారు. అలా చేయడానికి బ్యాంకు సిబ్బందే పరోక్షంగా సహకరిస్తున్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా లావాదేవీలు జరపడానికి ఖాతాలను అద్దెకిస్తున్నారు. ఇందుకు కమీషన్ ముట్టజెబుతున్నారు. స్థానికంగా ఉన్న కొందరు ప్రలోభాలకు లొంగిపోవడంతో సైబర్ నేరగాళ్లు విదేశాలు, పక్క రాష్ట్రాల్లోనూ ఉండి భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థను దెబ్బతీస్తున్నారు.

● శ్రీకాకుళంలో నివాసముంటున్న విశ్రాంత ఉద్యోగి ఖాతా నుంచి రూ.2.70 లక్షలు ఆరు ఇతర ఖాతాలకు సైబర్ నేరగాళ్లు నగదు జమచేశారు. తిరిగి ఆయా ఖాతాల నుంచి నేరుగా నగదును దారి మళ్లించేశారు. రెండో పట్టణ పోలీసులను బాధిత విశ్రాంత ఉద్యోగి ఆశ్రయించారు. పోలీసుల విచారణలో తొలుత నగదు బదిలీ అయిన ఆరు ఖాతాలను గుర్తించి వారిని స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు. వారి ఖాతాల నుంచి అప్పటికే నగదును విదేశాల్లో ఉన్న మరో ఖాతాకు బదిలీ చేశారు. వారు మాత్రం ఇప్పుడు పోలీసు కేసును ఎదుర్కోవాల్సి వస్తోంది.

ఏడాది	నమోదైన కేసులు	పోయిన నగదు (రూ.కోట్లలో)
2024-25	16	9
2025-26	42	16.28

● ఇలాంటి కేసుల్లో విశాఖలో పదిమంది, తెలంగాణలో 84 మంది ఇప్పటికే అరెస్టయ్యారు. వీరంతా అత్యాశకు పోయి బ్యాంకు ఖాతాలను అద్దెకిచ్చిన వారే. మరికొందరి ఖాతాలను నేరుగా బ్యాంకు అధికారులే సైబరు నేరగాళ్లకు అప్పగించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

సహకరిస్తే కేసుల్లో.. సైబర్ నేరాల్లో విచారణ చేసిన సమయాల్లో నేరగాళ్ల కొత్త ఆలోచనలు, సాంకేతికత వినియోగం ఆశ్చర్యకరంగా ఉంటోంది. ఖాతాలను ఎట్టి పరిస్థితిలో ఎవరికీ ఇవ్వకూడదు. ఒక వేళ అనుమానాస్పద రీతిలో లావాదేవీలు జరుగుతున్నట్లు భావిస్తే 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. తెలిసి మౌనంగా ఉంటే నేరగాళ్లను ప్రోత్సహించినట్లే. – కె.వి.మహేశ్వరరెడ్డి, జిల్లా ఎస్పీ , శ్రీకాకుళం

ఉద్యమాల వీరుడు చెన్నపాటి

కంచిలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసిన ఉద్యమ వీరుడు చెన్నపాటి లక్ష్మయ్య అని యూటీఎఫ్ కంచిలి మండల నాయకులు నల్లాన రవి, లక్ష్మణరావు, మోహనరావు, సురేష్ పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

లక్ష్మయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

విజేతలకు అభినందన

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయిలో సోమవారం జరిగిన గ్రిగ్స్ పోటీల్లో కవిటి మండలం ఇద్దివానిపాలేనికి చెందిన జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు కబడ్డీ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయురాలు యు.సంతోషి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విజేతలను అభినందించారు. ఉపాధ్యాయులు బి.లక్ష్మణమూర్తి, విద్యాకమిటీ ఛైర్మన్ బి.శాంతమూర్తి పాల్గొన్నారు.



(c) eenadu

పుదుచ్చేరి ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోండి

ప్రసంగిస్తున్న టీవీకే అధ్యక్షుడు విజయ్

● డీఎంకేకు విజయ్ హితవు ● ఉప్పలం మైదానంలో బహిరంగసభ

తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ప్రభుత్వాన్ని చూసి తమిళనాడులో డీఎంకే పాలకులు నేర్చుకోవాలని నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు. కరూర్ తొక్కిసలాట ఘటన అనంతరం దాదాపు 72 రోజుల తర్వాత టీవీకే పుదుచ్చేరిలో రోడ్‌షో నిర్వహించేందుకు అనుమతి కోరగా పోలీసుశాఖ అంగీకరించలేదు. బహిరంగసభకు అనుమతి ఇవ్వడంతో మంగళవారం పుదుచ్చేరిలోని ఉప్పలం మైదానంలో ఏర్పాట్లు చేశారు. విజయ్ మాట్లాడుతూ.. తమిళనాడులోలానే 30ఏళ్లుగా తనని పుదుచ్చేరి ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. వారి కోసం గళాన్ని వినిపించడం తన కర్తవ్యం అన్నారు. పుదుచ్చేరిలో పాలన డీఎంకే ప్రభుత్వంలా కాదన్నారు. వేరే రాజకీయ పార్టీ నిర్వహించే కార్యక్రమమైనా వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి వివక్ష లేకుండా భద్రత అందిస్తోందన్నారు. పుదుచ్చేరిలోని పాలకపక్షం ఎన్నార్ కాంగ్రెస్ భాజపా కూటమిలో ఉన్నా కేంద్రప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర హోదా కావాలని పలుమార్లు తీర్మానం ఆమోదించి పంపినా ఇప్పటివరకు అంగీకరించలేదన్నారు. అభివృద్ధికి సహకరించలేదన్నారు. వేలసంఖ్యలో ఉన్న యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేందుకు చొరవ తీసుకోలేదని ఆరోపించారు. ఇక్కడికి ఒక్క ఐటీ కంపెనీ రప్పించాలనే ఆలోచనే లేదన్నారు. పుదుచ్చేరిలోని కారైక్కాల్, మహె, యానం ప్రాంతాల్లో అభివృద్ధి లేదన్నారు. ఈ పరిస్థితులు మారడానికి తాను అండగా నిలుస్తానని చెప్పారు. రానున్న పుదుచ్చేరి ఎన్నికల్లో టీవీకే జెండా ఎగురుతుందని తెలిపారు. నమ్మించి మోసం చేయడమే డీఎంకే పని అని, వారిని నమ్మొద్దని పుదుచ్చేరి ప్రజలకు సూచించారు.

తుపాకీతో వచ్చిన వ్యక్తి

బహిరంగసభకు ఓ వ్యక్తి తుపాకీతో విచ్చేశాడు. మెటల్ డిటెక్టర్ సోదాల్లో దానిని గుర్తించి ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో ఆయన్ను శివగంగై జిల్లాకు చెందిన డేవిడ్‌గా గుర్తించారు. టీవీకే నిర్వాహకుల్లో ఒకరి వ్యక్తిగత భద్రతా సిబ్బందిగా వెల్లడించాడు. తమిళనాడుకు చెందినవారికి అనుమతి లేదని చెప్పిన నేపథ్యంలో ఆయన తుపాకీతో ఎందుకు సభకు వచ్చాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పది నిమిషాల ముందే..

చెన్నై పనైయూర్‌లోని ఇంటి నుంచి ఉదయం 8గంటలకు విజయ్ కారులో ప్రయాణించి ప్రకటించిన సమయానికి కంటే 10 నిమిషాల ముందుగానే సభాస్థలికి చేరుకున్నారు. తెల్లవారుజామునే సభాప్రాంగణానికి జనం వేలాదిగా చేరుకున్నారు. 5వేల మందికి మాత్రమే క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతిచ్చారు. పాస్ లేనివారు పెద్దఎత్తున ప్రవేశద్వారం వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకోగా వాగ్వాదానికి దిగారు. పాస్ ఉన్నవాళ్లు విచ్చేయాలని, అధ్యక్షుడి పేరుకు కళంకం కలిగించేలా వ్యవహరించవద్దని పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్ సమాధానపరిచారు. తమను అనుమతించలేదంటూ కొందరు కార్యకర్తలు పశువుల మెడకు క్యూఆర్ కోడ్ తగిలించి సభ వద్దకు తీసుకెళ్లి పోలీసులతో వాగ్వాదం చేశారు.

మహిళా కార్యకర్త తలనీలాల సమర్పణ

పుదుచ్చేరిలోని ఉప్పలం మైదానంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకూడదని, పాలనలో మార్పు రావాలని, విజయ్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ పుదుచ్చేరికి చెందిన మహిళా కార్యకర్త తలనీలాలు సమర్పించారు. వాటిని అడయారులోని క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు దానంగా అందించనున్నట్లు ఆమె తెలిపారు.

పార్టీ అధికారంలోకి వస్తుంది..

మాట్లాడుతున్న బుస్సి ఆనంద్

పుదుచ్చేరిలో టీవీకే పాలన కచ్చితంగా వస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనందర్ తెలిపారు. వచ్చే ఏడాది విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధానకార్యదర్శి ఆదవ్ అర్జున మాట్లాడుతూ.. పుదుచ్చేరి పోలీసుశాఖ దేశానికే ఆదర్శంగా ఉంటోందన్నారు. ఇక్కడిలా విజయ్‌కు తమిళనాడులో భద్రత ఇవ్వలేదన్నారు. టీవీకే విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు.

లైవ్ వీక్షించిన సీఎం రంగసామి

విజయ్ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి రంగసామి తన మద్దతుదారులతో కలిసి ఓ బేకరీలో కూర్చొని టీ తాగుతూ లైవ్‌లో వీక్షించారు. ఆ దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. విజయ్, రంగసామి మధ్య మంచి స్నేహం ఉన్న విషయం తెలిసిందే. బహిరంగసభకు అనుమతి ఇవ్వడంతోపాటు భద్రత కల్పించిన రంగసామికి తన ప్రసంగంలో విజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

విజయ్‌తో భేటీలో తప్పేమీ లేదు

ప్రవీణ్ చక్రవర్తి

చెన్నై, న్యూస్‌టుడే: టీవీకే అధ్యక్షుడు విజయ్‌తో తాను భేటీ కావడంలో తప్పేమీ లేదని రాహుల్‌గాంధీ వ్యూహకర్త ప్రవీణ్ చక్రవర్తి తెలిపారు. ఇటీవల విజయ్‌తో ఆయన భేటీ కావడం రాజకీయ దుమారం రేపింది. వచ్చే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కూటమి ఏర్పాటు గురించి విజయ్‌తో ఆయన మంతనాలు జరుపుతున్నట్లు వార్తలు వినిపించాయి. వాటిపై తొలిసారిగా ఓ ఆంగ్ల వెబ్‌పోర్టల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రవీణ్ చక్రవర్తి స్పందించారు. ప్రతి భేటీకి వెనుక వ్యూహం ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఇడ్లీ, వడ, దోశె తినడం కోసం ఓ సాధారణ భేటీగా కూడా ఉండొచ్చన్నారు. సినిమాల గురించి మాట్లాడటానికి కూడా కలిసి ఉండొచ్చని తెలిపారు. ఆ పార్టీలో చేరే ఆలోచన కొంచెం కూడా తనకు లేదని తెలిపారు. విజయ్‌తో తాను భేటీ కావడం డీఎంకే కూటమిలో గందరగోళం సృష్టించిందని చెప్పడం సరి కాదన్నారు. కూటమిలో గందరగోళం ఏర్పడినట్లు కాంగ్రెస్ నుంచి ఎవరైనా చెప్పారా అని ప్రశ్నించారు. టీవీకే-కాంగ్రెస్ పొత్తు అంటూ మీడియా మాత్రం ప్రచారం చేస్తోందని వెల్లడించారు.

61 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ఆర్కేనగర్: తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులకు టీఎన్‌పీఎస్సీ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం 61 ఖాళీలున్నాయి. బీఎల్, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి బార్ కౌన్సిల్‌లో నమోదై ఉండాలి. క్రిమినల్ కోర్టుల్లో న్యాయవాదిగా కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలని ప్రకటనలో పేర్కొన్నారు. మూడు దశల్లో పరీక్షలు ఉంటుందని తెలిపారు. తొలుత తమిళ భాషా ప్రావీణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఉత్తీర్ణులకు ప్రిలిమినరీ పరీక్ష ఉంటుంది. ఇందులో అర్హత పొందిన వారు మెయిన్స్ రాయాలని, ప్రతిభావంతులను ఎంపిక చేస్తామన్నారు.

డీఎంకే కూటమికి ప్రజలు బుద్ధి చెబుతారు: నయినార్

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే-కాంగ్రెస్ కూటమి న్యాయ వ్యవస్థను బెదిరించేందుకు యత్నిస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... తమిళుల సాంస్కృతిక హక్కులను మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ తన తీర్పు ద్వారా సమర్థించారన్నారు. అందుకు వ్యతిరేకంగా ఆయన్ను పదవి నుంచి తొలగించే తీర్మానం డీఎంకే ఎంపీలు తీసుకురావడం సిగ్గుచేటని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రార్థనా హక్కును అణగదొక్కేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందన్నారు. ఈ కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

14న డీఎంకే యువజన విభాగ మహానాడు

తిరువణ్ణామలై: తిరువణ్ణామలైలో 14వ తేదీ డీఎంకే యువజన విభాగ మహానాడు జరుగనుంది. ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఉత్తర జిల్లాలకు చెందిన 91 శాసనసభ నియోజకవర్గాల నుంచి 1.31 లక్షల మంది నిర్వాహకులు పాల్గొననున్నారు.

వర్సిటీ విద్యలో అగ్రస్థానం

రాష్ట్రంలో వినూత్న విధానాలను మెచ్చుకున్న నీతి ఆయోగ్

ఈనాడు-చెన్నై

యూనివర్సిటీ స్థాయి చదువంటే కెరీర్‌కు బాటలు వేసే అత్యంత కీలకమైన అడుగు. ఈ గమనంలో రాష్ట్రంలోని ఉన్నత విద్యాశాఖ, వివిధ వర్సిటీలు అనుసరిస్తున్న వినూత్న విధానాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని నీతి ఆయోగ్ మెచ్చుకుంటోంది. ఇది కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్(రుసా)' లక్ష్యాలకు దగ్గరగా ఉన్నాయని చెబుతోంది. తాజాగా విడుదలైన నీతి ఆయోగ్ నివేదికలో ఈ విషయాలు స్పష్టమయ్యాయి. సుమారు 50 వినూత్న విధానాల్ని నీతిఆయోగ్ ఎంపిక చేసినట్లు అధికారులు వివరించారు.

క్షేత్రస్థాయిలో సాంకేతిక విషయాలపై అవగాహన పొందుతున్న అన్నా యూనివర్సిటీ విద్యార్థులు

సేంద్రియం వైపు 'సై'

వ్యవసాయం ఎంతో ప్రధానం. అందులోనూ సేంద్రియ పద్ధతుల్ని పెంపొందించేలా చేసే ప్రయత్నం మరింత ముఖ్యం. ఇలా ఈ రంగంలో కొత్తకొత్త పద్ధతుల్ని తెచ్చేందుకు కేంద్రం ఆసక్తి చేపడంతో రాష్ట్రంలోని ఆరు యూనివర్సిటీలు అందుకు తగ్గట్లు చురుగ్గా స్పందించాయి. అన్నా యూనివర్సిటీ, అన్నామలై, భారతీదాసన్, భారతీయార్, మదురై కామరాజర్, మద్రాస్ యూనివర్సిటీలు లోతైన పరిశోధనలు చేసి నివేదికలు ఇచ్చాయి.

బోధనలో చిత్తశుద్ధి

2022 గణాంకాల్ని నీతిఆయోగ్ పరిగణనలోకి తీసుకుంది. దేశంలోనే అత్యధికంగా తమిళనాడులో బోధనాసిబ్బంది 2లక్షల మంది ఉన్నట్లుగా తెలిపింది. ఇక్కడ సీనియర్, జూనియర్ బోధనాసిబ్బందిలో మంచి సమన్వయం ఉన్నట్లుగా వివరించింది. మరోవైపు విద్యార్థులకు తగ్గట్లు బోధనా సిబ్బంది నియమకాల్లోనూ రాష్ట్రం ముందుంది. జాతీయ సగటు 23మందికి ఒకరు ఉండగా, ఇక్కడ మాత్రం 14 మందికి ఒకరున్నారు.

టాప్-50లో..

యూనివర్సిటీలు 62 ఉన్నాయి. అక్రిడేటెడ్ యూనివర్సిటీలు రాష్ట్రంలో 76 శాతం ఉన్నాయి. టాప్-100లో 22 యూనివర్సిటీ లుండటం గమనించాల్సిన అంశం. ఒక్కో వర్సిటీకి సగటున 130 కాలేజీలు ఉండటంతో నీతిఆయోగ్ సంతృప్తి చెందింది. దేశంలోనే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఎస్సీయూ కేటగిరీలో అన్నాయూనివర్సిటీ ముందున్నట్లు గుర్తు చేశారు. ఇలా టాప్-50లో రాష్ట్రం నుంచే 10 ఉన్నాయి.

ఆకట్టుకున్నవి కొన్ని..

- రాష్ట్రంలో కొనసాగిస్తున్న వినూత్న పద్ధతుల ద్వారా ఉన్నత విద్యకు పెద్దఎత్తున పెట్టుబడులు పెరిగే అవకాశముందని నీతిఆయోగ్ సభ్యులు గ్రహించారు. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేవిగా ఉన్నట్లు గుర్తించారు.
- కళాశాలల్లో విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి(గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో-జీఈఆర్) బాగా పెరగడం శుభపరిణామమని అధికారులు వివరిస్తున్నారు. జాతీయ సగటు 28.4 శాతంగా ఉండగా, తమిళనాడు మాత్రం ఏకంగా 47శాతం సాధించింది. యువతులు పెద్దఎత్తున చదువుపై ఆసక్తి చూపడాన్ని నీతిఆయోగ్ గుర్తించింది.
- విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పెరగడం కేంద్రాన్ని ఆకర్షించిందని తెలిపారు. రాష్ట్రంలో వీలైనన్ని సాఫ్ట్‌స్కిల్ కేంద్రాల్ని ఏర్పాటుచేయడం, విదేశాల్లో చదివే అవకాశాల్ని పెంచడం వినూత్న విధానాల్లో ప్రత్యేకంగా ఉన్నాయన్నారు.
- చదువులో వెనకబడినవారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం మంచి మార్పుగా గుర్తించారన్నారు. కాలేజీల్లో విద్యార్థుల జ్ఞానాన్ని పెంచేందుకు చేపట్టే రీసెర్చి ప్రాజెక్టులు, మినీ ప్రాజెక్టులు చక్కటి మార్పులు తెస్తున్నాయని వివరించారు.
- రాష్ట్రంలోని యూనివర్సిటీలు, వ్యాపార వాణిజ్య సంస్థల మధ్య చక్కటి సమన్వయం తీసుకురావడంతో పాటు సమాజంలో అవసరమైన విద్యను, కోర్సుల్ని ఇవ్వడం ప్రత్యేకాంశమని తెలిపారు. విద్యార్థుల్లో వృద్ధి కోసం డిజిటల్ లైబ్రరీ వ్యవస్థల్ని తెచ్చినట్లుగా మారోమాటగా చెప్పారు.
- రాష్ట్రంలో ప్రత్యకంగా చేపడుతున్న చీఫ్ మినిస్టర్స్ రీసెర్చి ఫెలోషిప్(సీఎంఆర్ఎఫ్) పథకంపై నీతిఆయోగ్ అభినందనలు కురిపించింది. ఈ పథకం కింద తొలి రెండేళ్లలో నెలకు రూ.25వేలు, మూడో ఏట నెలకు రూ.28వేలు అందిస్తున్నారు. ఫలితంగా తమిళనాడు రీసెర్చి హబ్‌గా ఎదిగిందని కొనియాడారు.

లోగో ఆవిష్కరిస్తున్న మంత్రి అన్బిల్ మహేష్

జనవరి 16 నుంచి 18 వరకు చెన్నై అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన-2026 జనవరి 16 నుంచి 18 వరకు జరగనుందని పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ తెలిపారు. చెన్నై అన్నా సెంటినరీ లైబ్రరీలో మంగళవారం ప్రదర్శన లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కలైవానర్ అరంగంలో జరిగే పుస్తక ప్రదర్శనలో 100 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. తమిళ రచయితల రచనలను వందకుపైగా వివిధ భాషల్లోకి అనువదిస్తున్నారన్నారు. పాఠశాల విద్యాశాఖ చొరవతో పబ్లిక్ లైబ్రరీల డైరెక్టరేట్, తమిళనాడు పాఠ్యపుస్తకాల, విద్యాసంస్థ సంయుక్తంగా అంతర్జాతీయ పుస్తక ఉత్సవాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు.

17న తపాలా వినియోగదారుల సమావేశం

వడపళని, న్యూస్‌టుడే: తాంబరం పోస్టల్ డివిజన్‌లోని వినియోగదారుల సమస్యల పరిష్కార శిబిరాన్ని ఈ నెల 17వ తేదీ నిర్వహిస్తున్నట్లు తాంబరం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ ఎ.కమల్ బాషా ఓ ప్రకటన విడుదల చేశారు. తపాలా సేవల్లో సమస్యలు ఉంటే 12వ తేదీలోగా తమ కార్యాలయానికి పంపాలన్నారు.

అన్బుమణి వేరే పార్టీ పెట్టుకోవచ్చు: రామదాస్

సైదాపేట, న్యూస్‌టుడే: కావాలంటే అన్బుమణి వేరే పార్టీ పెట్టుకోవాలని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ స్పష్టం చేశారు. మంగళవారం విళుప్పురం జిల్లా తైలాపురం తోటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఇచ్చిన పత్రంలో తన సంతకం ఫోర్జరీ చేశారని ఆరోపించారు. 46ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడిన తన గురించి కళ్లు కనిపించటం లేదు, చెవులు వినిపించటం లేదని మాట్లాడటం సబబు కాదన్నారు. తన గురించి మాట్లాడేందుకు అన్బుమణికి అర్హత లేదన్నారు. ఇకపై తన పేరు, ఫొటోను ఆయన ఉపయోగించకూడదని పేర్కొన్నారు. కావాలంటే వేరే పార్టీ పెట్టుకోవచ్చని తెలిపారు. తాను స్థాపించిన పార్టీకి ఎవరూ హక్కు కోరడం కుదరదని చెప్పారు. పీఎంకేకు తానే వ్యవస్థాపకుడు, అధ్యక్షుడినని స్పష్టం చేశారు.

సాగునీటి కాలువ ఏర్పాటు చేయండి

ప్లకార్డులతో ర్యాలీగా వస్తున్న రైతులు

టీనగర్, న్యూస్‌టుడే: వైగై డ్యామ్ నుంచి వత్తలగుండు ఎళువనంపట్టి తదితర 18 గ్రామాలకు కాలువ ఏర్పాటు చేయాలని దిండుగల్ జిల్లా వత్తలగుండు ప్రాంతంలోని రైతులు డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ ఖేత్ మజ్దూర్ సంఘం ఆధ్వర్యంలో చెన్నైలో భారీ ర్యాలీ, ఆందోళన చేపట్టారు. రైతులు భారీగా పాల్గొని పలు డిమాండ్లతో ప్లకార్డులు ప్రదర్శించారు.

గవర్నర్‌కు వినతిపత్రం అందిస్తున్న హిందూ మున్నని ప్రతినిధులు

దేవాదాయశాఖ బిల్లు ఆమోదించొద్దు

చెన్నై, న్యూస్‌టుడే: హిందూ దేవాదాయ, ధర్మాదాయశాఖ నెరవేర్చిన బిల్లును ఆమోదించవద్దంటూ గవర్నర్ ఆర్.ఎన్.రవిని హిందూ మున్నని తరఫున కోరారు. గిండిలోని లోక్‌భవన్‌లో గవర్నర్‌ను హిందూ మున్నని రాష్ట్ర అధ్యక్షుడు కాడేశ్వర సుబ్రమణియం నేతృత్వంలోని హిందూ సంస్థల ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో.. ఆలయాలకు సొంతమైన భూములు, వాటి ఆర్థిక వనరుల నుంచి విద్యా సంస్థలు, సంగీత పాఠశాలలు, అర్చకుల పాఠశాలలు నిర్వహించడానికి అనువుగా అక్టోబరు 17న హిందూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ చట్టంలో కొన్ని సవరణలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని ఆలయాలను నాశనం చేసే ఉద్దేశంతో ఈ బిల్లు సిద్ధం చేశారని, ఆలయ నిధుల్లో అవినీతి జరిగేందుకు అవకాశం ఉందనే అనుమానం కలుగుతోందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు పలు సందర్భాల్లో ఆలయ భూములు, ఆస్తులు గురించి తీర్పులు, మార్గదర్శకాలు, విధివిధానాలు అందించిన నేపథ్యంలో వాటిని అతిక్రమించి బిల్లును నెరవేర్చడం అనుమానాలు కలిగిస్తోందని తెలిపారు.

న్యాయమూర్తికి వ్యతిరేకంగా లోక్‌సభ స్పీకర్‌కు వినతి

ఎంపీలతో మాట్లాడుతున్న ఓం బిర్లా

చెన్నై, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపై వివాదాస్పదమైన రాతి స్తంభంపై కార్తిక దీపం వెలిగించడానికి ఉత్తర్వులు జారీ చేసిన మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ జి.ఆర్.స్వామినాథన్‌ను పదవి నుంచి తొలగించేందుకు పార్లమెంట్‌లో తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ లోక్‌సభ స్పీకరు ఓం బిర్లాకు డీఎంకే ఎంపీలు వినతిపత్రం అందించారు. న్యాయమూర్తి తీరును డీఎంకే, మిత్రపక్షాలు విమర్శించడంతో పాటు ఆయన ఉత్తర్వులు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జి.ఆర్.స్వామినాథన్‌ను న్యాయమూర్తి పదవి నుంచి తొలగించేందుకు తీర్మానం నోటీసు కోసం పలువురు ఎంపీలు నుంచి డీఎంకే పార్లమెంట్ సభ్యులు సంతకాలు తీసుకున్నారు. వాటిని మంగళవారం లోక్‌సభ స్పీకర్‌కు డీఎంకే ఉప ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ కమిటీ అధ్యక్షురాలు కనిమొళి అందించారు. వెంట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల్లో ఒకరైన ప్రియాంక గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

తిరుప్పరంకుండ్రం కోర్టు ధిక్కరణ కేసులో ప్రధాన కార్యదర్శి హాజరవ్వాలి: మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న దీప స్తంభంలో కార్తిక దీపం వెలిగించేందుకు తగిన ఏర్పాట్లు చేయని అధికారులపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలన్న కేసు న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ ఎదుట మంగళవారం విచారణకు వచ్చింది. ప్రభుత్వం తరఫున.. అప్పీల్ కేసు ముగిసే వరకు వేచి ఉండాలని తెలిపారు. ఆలయాల్లో ఏం చేయాలో కోర్టు చెప్పలేదని, దేవస్థానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. శాంతి భద్రతలను పరిగణనలోకి తీసుకోవాలని, అప్పీల్ విచారణకు రానుండటంతో ఆ తర్వాత ఈ కేసును జాబితా చేయాలని తెలిపారు. తిరుప్పరంకుండ్రం కేసు దీపం వెలిగించే హక్కుకు సంబంధించింది మాత్రమే కాదని, ఆస్తి హక్కుతోనూ ముడిపడి ఉందని న్యాయమూర్తి తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు కేసు విచారణ వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. తదుపరి విచారణకు వచ్చినప్పుడు మధ్యంతర ఉత్తర్వులు పొందకపోతే వాయిదా వేయడం కుదరదని చెప్పారు. కోర్టు ధిక్కరణ కేసులో 17న ప్రధాన కార్యదర్శి, డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు.

డీఎంకే నిర్వాహకుడి ఇంట్లో కొనసాగిన సోదాలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే కార్యనిర్వాహకుడి నివాసంలో ఆదాయపు పన్ను అధికారులు వరుసగా నాలుగో రోజు సోదాలు కొనసాగించారు. తేని జిల్లా బోడినాయకనూర్‌లోని డీఎంకే రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు, బోడి అర్బన్ కౌన్సిల్ 29వ వార్డు కౌన్సిలర్ శంకర్ యాలకుల వ్యాపారం కూడా చేస్తున్నాడు. ఇతని భార్య రాజరాజేశ్వరి బోడినాయకనూర్ నగరపాలక సంస్థ అధ్యక్షురాలు. యాలకుల వ్యాపారంలో పన్ను ఎగవేత జరిగిందనే ఫిర్యాదు మేరకు ఆదాయపుపన్ను శాఖ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని శంకర్‌కు సమన్లు పంపారు. హాజరుకాకపోవడంతో ఆదాయపున పన్ను శాఖ అధికారులు శనివారం బోడిలోని ఆయన ఇంటికెళ్లి సోదాలు నిర్వహించారు. బోడి రైల్వే వంతెన వద్ద శంకర్‌కు చెందిన యాలకుల గోదాములోనూ తాళాలు పగలగొట్టి సోదాలు జరిపారు. ఆదాయపు పన్ను అధికారులతో పాటు 50మందికి పైగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), జీఎస్టీ అధికారులు కూడా సోదాల్లో పాల్గొన్నారు. శంకర్, భార్య రాజరాజేశ్వరి, కుమారుడు లోకేశ్ పరారయ్యారు. యాలకుల వ్యాపారంలో శంకర్‌కు సంబంధం ఉన్న వ్యక్తుల వద్ద కూడా అధికారులు విచారణ జరిపారు. రెండు రోజుల కిందట ఇంటికొచ్చిన రాజరాజేశ్వరి వద్ద ఆదాయపు పన్ను శాఖ అధికారులు దర్యాప్తు చేశారు. శంకర్ సోమవారం తన ఇంటికొచ్చి అధికారుల ఎదుట హాజరయ్యాడు. మంగళవారం ఉదయం వరకు విచారణ కొనసాగింది. రూ.కోట్లలో పన్ను ఎగవేశాడని, దర్యాప్తు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

స్క్వాష్ ప్రపంచ కప్ పోటీలు ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: స్క్వాష్ ప్రపంచ కప్-2025 పోటీలు మంగళవారం చెన్నైలో ప్రారంభమయ్యాయి. 14వ తేదీ వరకు కొనసాగనున్నాయి. తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్ నిర్వహిస్తున్న పోటీల్లో 12 దేశాలు పాల్గొంటున్నాయి. ట్రోఫీని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెన్నైలో ఆవిష్కరించారు. పలువురు అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ట్రోఫీని ఆవిష్కరిస్తున్న ఉదయనిధి స్టాలిన్

అన్నాడీఎంకేలో చేరిన సెంగోట్టైయన్ అన్న కుమారుడు

ఈపీఎస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కేకే సెల్వన్

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే బహిష్కృత నేత, టీవీకే ముఖ్య నాయకుడు సెంగోట్టైయన్ బంధువు సహా పలువురు అన్నాడీఎంకేలో చేరారు. సెంగోట్టైయన్ సొంత అన్న కుమారుడు, డీఎంకే ఈరోడు ఉత్తర జిల్లా పర్యావరణ విభాగ ఆర్గనైజర్, కుమారపాళెయం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ముఖ్యమంత్రి నేతృత్వంలోని వ్యాపారుల సంక్షేమ బోర్డు సభ్యుడైన కె.కె.సెల్వన్ డీఎంకే నుంచి వైదొలిగి అన్నాడీఎంకే తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు కుల్లంపాళెయం గ్రామం, గోబిశెట్టిపాళెయం తదితర పలు ప్రాంతాలకు చెందిన 50 మందికి పైగా చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని ఎడప్పాడి పళనిసామి నివాసంలో ఆయన సమక్షంలో కండువా కప్పుకున్నారు.

నేటి నుంచి డీఎంకే ఎన్నికల ప్రచారం

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే తరఫున 'ఎన్ వాక్కుచావడి వెట్రి వాక్కుచావడి' ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రారంభం కానుంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో 200 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ నిర్ణయించి ఆ మేరకు శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు. బుధవారం తేనాంపేటలో డివిజన్ కార్యదర్శి నేతృత్వంలో జరిగే సమావేశంలో స్టాలిన్ పాల్గొననున్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ పార్టీ నిర్వాహకులు, శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని, ఇంటింటికీ వెళ్లే బూత్ కమిటీల్లో మహిళలు తప్పనిసరిగా ఉండాలని స్టాలిన్ ఆదేశించారు.

ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



కేక్ కోస్తున్న సెల్వ పెరుంతగై

చెన్నై, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, జిల్లా పార్టీ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సత్యమూర్తిభవన్‌లో టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై నేతృత్వంలో భారీ కేకును కోశారు. సెంట్రల్ చెన్నై కాంగ్రెస్ కమిటీ తరఫున కాళికాంబాళ్ ఆలయంలో, దక్షిణ చెన్నై తూర్పు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున మైలాపూర్‌లోని శాంథోమ్ క్రైస్తవాలయం, న్యాయవాదుల విభాగం తరఫున అన్నాసాలై దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో సెల్వ పెరుంతగై తదితరులు పాల్గొన్నారు. నిరుపేదలు, విద్యార్థులు, మహిళలకు సంక్షేమ సహాయాలు అందించారు. వైద్య విభాగం తరఫున రక్తదానం, వైద్య శిబిరాలు నిర్వహించారు.

(c) eenadu

ఘనంగా పాసింగ్ అవుట్ పరేడ్

ప్రతిభ కనబరిచిన లెఫ్టినెంట్ నిభిల్‌కు ట్రోఫీ అందజేస్తున్న వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా అరక్కోణం సమీపం వెంకటేశపురం వద్ద నావల్ ఎయిర్ స్టేషన్ ఉన్నాయి. ఇక్కడ హెలికాప్టర్ శిక్షణ పాఠశాల కొనసాగుతోంది. హెచ్‌టీఎస్ హెలికాప్టర్ శిక్షణ 22 వారాలపాటు అందిస్తారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 16 మంది నావికాదళ పైలట్లకు మంగళవారం పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో తూర్పు నావికాదళ కమాండింగ్-ఇన్-చీఫ్, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ కవాతును తిలకించారు. శిక్షణ సమయంలో ప్రతిభ కనబర్చినవారికి గోల్డెన్ వింగ్స్ అవార్డులను అందజేశారు. ఓవరాల్ ప్రథమ స్థానంలో నిలిచిన లెఫ్టినెంట్ నిభిల్‌కు కేరళ గవర్నర్ ట్రోఫీ ప్రదానం చేశారు.

41 ఇండిగో విమాన సేవలు రద్దు

వడపళని, న్యూస్‌టుడే: ఎనిమిదో రోజైన మంగళవారం చెన్నై విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సినవి 23, రావాల్సినవి 18 కలిపి మొత్తం 41 ఇండిగో విమానాలు రద్దయ్యాయి. దీంతో విమానాశ్రయం ప్రయాణికులతో కిటకిటలాడింది. ప్రయాణికులు విమానాశ్రయానికి చేరుకునేందుకు ముందుగా ఆయా విమాన సంస్థల సేవలు నడుస్తున్నాయా? లేదా? సరి చూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

దిల్లీ సర్వీసుకు బాంబు బెదిరింపులు

ప్యారిస్: దిల్లీ నుంచి చెన్నైకి మంగళవారం ఉదయం 100మంది ప్రయాణికులతో ఓ ఇండిగో విమానం బయలుదేరింది. విమానం ఆకాశంలో ఉండగా అందులో బాంబు ఉన్నట్లు చెన్నై విమానాశ్రయానికి ఈ-మెయిల్ వచ్చింది. దీంతో విమానం అత్యవసరంగా చెన్నై విమానాశ్రయంలో ల్యాండైంది. వెంటనే బాంబు స్క్వాడ్ తనిఖీ చేపట్టింది. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.

దుబాయ్ విమానంలో యాంత్రిక లోపం

టీనగర్: చెన్నై విమానాశ్రయం నుంచి దుబాయ్ వెళ్లాల్సిన ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ విమానం 284 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో మంగళవారం రన్‌వేపై టేకాఫ్ అవుతుండగా ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. పైలట్ అప్రమత్తమై విమానాన్ని నిలిపేశారు. సమస్య సరిచేయలేక పోవడంతో సర్వీసును రద్దు చేశారు. ప్రయాణికులకు చెన్నైలోని పలు హోటళ్లలో బస ఏర్పాటు చేశారు. బుధవారం తెల్లవారుజామున 1.30 గంటలకు బయలుదేరుతుందని సంస్థ ప్రకటించింది.

నిండుకుండల్లా పుళల్, పూండి చెరువులు

పూండి చెరువు గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నై నగర తాగునీటి అవసరాలను పూండి, పుళల్, చోళవరం, చెంబరంబాక్కం, కన్ననేకోట్టై, వీరాణం చెరువులు తీరుస్తున్నాయి. వీటిల్లో 13.222 టీఎంసీల నీటిని నిల్వజేయవచ్చు. మంగళవారం 11.855 టీఎంసీల నీరుంది. ఇందులో పుళల్, పూండి చెరువులు పూర్తిగా నిండాయి. పూండి నుంచి 300 క్యూసెక్‌ల నీటిని దిగువకు కుశస్థలి నదిలోకి విడుదల చేస్తున్నారు. అదేవిధంగా పుళల్ చెరువు నుంచి 300 క్యూసెక్‌ల నీటిని దిగువకు వదులుతున్నారు.

పారా అథ్లెటిక్స్ పోటీలకు ప్రణాళిక

శిక్షణ పొందుతున్న మానసిక రోగులు

- న్యూస్‌టుడే, వడపళని

మతి స్థిమితం లేకుండా చికిత్సలు పొందుతున్న వారిలో మంచి మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. చెన్నై కీల్పాక్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్(ఐఎంహెచ్)' ఇందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రంగా మారింది. వచ్చే ఏడాది ప్రారంభంలో మేలక్కోట్టైయూరు, కాంచీపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో మతి స్థిమితం లేనివారు కూడా పాల్గొనేందుకు 18 మంది మేధో వైకల్యం ఉన్నవారికి శిక్షణ అందిస్తోంది. స్పోర్ట్స్ మెడికల్ ఆఫీసర్ (ఎస్ఎంఓ), కౌన్సెలర్, నర్సు, అటెండర్, ఫిజికల్ ట్రెయినర్ సహా పది మంది సభ్యులతో కూడిన బృందం శిక్షణ అందిస్తోంది. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యలో విరామం కల్పిస్తూ మూడు గంటలపాటు శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు రెండు ట్రాక్ ఈవెంట్‌లు (400 మీటర్లు, 1500 మీటర్లు), లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీల్లో పాల్గొననున్నారు.

శిక్షణలో రోగులు

ప్రోటీన్లతో కూడిన ఆహారం

అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే రోగులకు ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారు. పోటీలు దగ్గర పడుతుండటంతో ప్రతి రోజూ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియానికి తీసుకెళ్తున్నారు. సాధారణంగా బోర్డు మెనూకు నెల ముందు నుంచే అరటి పండ్లు, గుడ్లు, చికెన్ వంటివి అందిస్తామని ఎస్.సరళ చెబుతున్నారు. అయితే పోటీల్లో పాల్గొనే వారిలో కొందరు లాజిస్టికల్ సమస్యలు (కొన్ని రకాల సమస్యలు) కారణంగా తప్పుకుంటున్నారని, మేధో వైకల్యం ఒక రకమైన వైకల్యంగా గుర్తించడంతో, కమిషనరేట్ ఆఫ్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ నుంచి ప్రత్యేక వైకల్య ఐడీ (యూడీఐడీ) అవసరమన్నారు. ఇది రావడానికి కొన్ని సందర్భాల్లో సమయం తీసుకుంటుందని, ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనే వారికి ఆధార్ కార్డు లేదా తత్సమాన పత్రాలు అవసరపడతాయని, కావున దరఖాస్తులకు ఆలస్యమయ్యే అవకాశాలు కూడా ఉంటాయని మానసిక వైద్యుడు డాక్టర్ వెంకటేశ్ మదన్ పేర్కొంటున్నారు.

గతంలో విజేతలు ఉన్నారు

రోగులలో కొందరు గతంలో బహుళ జాతీయ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించారు. క్రీడలు సహజంగానే మానసిక స్థితిని మెరుగు పరుస్తాయని, తమ వద్ద చికిత్స పొందుతున్న రోగులు ఆందోళనలను ఎదుర్కోవడానికి సాయపడతాయని ఐఎంహెచ్ డైరెక్టర్, డాక్టర్ ఎం.మాలియప్పన్ పేర్కొన్నారు. యూఏ/యూఎక్స్ డిజైనర్ కావాలనుకున్న 23 ఏళ్ల యువకుడు మాట్లాడుతూ.. పరుగుతో తనకు ఆనందం కలుగుతుందని, కప్పుర్బూరులోని ప్రాథమిక వైద్యులను తెలుసుకుని సమయంలో తన దృష్టిని మెరుగు పరచుకోవడానికి సాయపడుతుందని చెబుతున్నారు. జాతీయ స్థాయి బోస్ చాంపియన్‌షిప్ పోటీల్లో వెండి పతకం సాధించిన 45 ఏళ్ల వ్యక్తి మాట్లాడుతూ.. 2027 చిలీలోని శాంటియాగోలో జరిగే స్పెషల్ ఒలింపిక్స్ వరల్డ్ సమ్మర్ గేమ్స్‌తో పాటు, పెద్ద ఈవెంట్లలో పాల్గొనేందుకు రాష్ట్ర క్రీడా పోటీలు ఉపయోగకరంగా ఉంటాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

దినచర్య ఇలా..

రోగులు దిన చర్యల్లో భాగంగా ఒక గంటపాటు వార్మప్, 45 నిమిషాలు కార్డియో, 75 నిమిషాలపాటు ప్రత్యేక డ్రిల్లులో పాల్గొంటారు. రాష్ట్ర, అంతర్జాతీయ లేదా పారా అథ్లెటిక్స్‌లో ఎంపిక కోసం శిక్షణ పొందుతున్న వారు అర్హత పొందే విధంగా శిక్షణ ఇస్తున్నారు. మేధో వైకల్యం ఉన్న పురుషులు 1.10 నిమిషాల్లో 400 మీటర్లు, 4.5 మీటర్ల కంటే ఎక్కువ దూరం లాంగ్ జంప్ చేయాలని శిక్షకుడు సామ్యూల్ పేర్కొన్నారు. మహిళలయితే 1.17 నిమిషాల్లో 400 మీటర్లు, 3.6 మీటర్ల కన్నా ఎక్కువ దూరం లాంగ్ జంప్ చేయాల్సి ఉంటుందన్నారు.

రామదాస్ చుట్టూ తిరుగుతున్న డీఎంకే దుష్టశక్తులు

అన్బుమణి

మహా దీపాన్ని దర్శించుకుంటున్న అన్బుమణి దంపతులు

మహాబలిపురం, న్యూస్‌టుడే: పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ చుట్టూ డీఎంకే దుష్టశక్తులు తిరుగుతున్నాయని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి విమర్శించారు. చెంగల్పట్టు జిల్లా మహాబలిపురం సమీపం పూంజేరిలో మంగళవారం జరిగిన పీఎంకే సమావేశంలో పాల్గొన్న ఆయన మట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలో తాము ఓ మెగా కూటమిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పీఎంకేలో సమస్యలకు డీఎంకే ప్రధాన కారణమని ఆరోపించారు. డీఎంకే వన్నియర్లు, షెడ్యూల్ కులాల ప్రజలను అణచివేయాలని చూసోందన్నారు. రామదాస్‌ను చిన్న పిల్లాడిలా మార్చేశారని, ప్రస్తుతం ఆయన వయసు 87ఏళ్లని, ఆయన చుట్టూ ఏం జరుగుతుందో ఆయనకు తెలియడం లేదన్నారు.

అరుణాచలేశ్వరుని దర్శనం

తిరువణ్ణామలై: అన్బుమణి.. ఆయన సతీమణి సౌమ్య, చెల్లెలు కవితా రామదాస్, చిన్న కుమార్తె సంజుత్రాతో కలిసి తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వరస్వామిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొండపై వెలుగుతున్న మహా దీపాన్ని దర్శించుకున్నారు.

కలెక్టర్ ప్రతాప్‌కు ముఖ్యమంత్రి ప్రశంసలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఆర్‌కే పేట సమీపంలోని బాలాపురం పంచాయతీ జలవనరుల సంరక్షణలో జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ఇందుకు సంబంధించిన పురస్కారాన్ని కలెక్టర్ ప్రతాప్ న్యూదిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేతుల మీదుగా ఇటీవల అందుకున్నారు. ఈ క్రమంలో కలెక్టర్ ప్రతాప్ ముఖ్యమంత్రి స్టాలిన్‌ను చెన్నై సచివాలయంలో సోమవారం సాయంత్రం కలిసి పురస్కారాన్ని చూపించి ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను కూడా కలిసి ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం, గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి గగన్‌దీప్‌సింగ్ బేడీ, పలువురు అధికారులు వెంట ఉన్నారు.

సీఎం స్టాలిన్‌కు ప్రశంసాపత్రం చూపుతున్న కలెక్టర్ ప్రతాప్

రాతి యుగపు పనిముట్లు లభ్యం

వెలుగుచూసిన రాతి పనిముట్లు

మహాబలిపురం, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా చెయ్యూర్‌లోని అన్నాదురై ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చరిత్ర విభాగ ప్రొఫెసర్ మదురైవీరన్ నేతృత్వంలో గత కొన్నేళ్లుగా చెంగల్పట్టు జిల్లాలో ప్రవహించే పాలార్ నది పరీవాహక ప్రాంతాల్లో పురావస్తు పరిశోధనలు జరుగుతున్నాయి. గతంలో పల్లవ, చోళరాజులు, ఇతర రాజుల కాలం నాటి నాణేలను కనుగొన్నారు. ప్రస్తుతం చెంగల్పట్టు జిల్లా కొండ ప్రాంతాల్లో రాతి యుగంనాటి ప్రజలు ఉపయోగించిన రాతి పనిముట్లను పాలారు నది పరీవాహక ప్రాంతంలో గుర్తించారు. దీని గురించి మదురైవీరన్ మాట్లాడుతూ.. పురావస్తు శాస్త్రవేత్త రాబర్ట్ ఫ్రూట్ 1863లో చెన్నై పల్లావరం ప్రాంతంలో చెర్ట్ రకానికి చెందిన రాతితో తయారు చేసిన పనిముట్లను కనుగొన్నారని తెలిపారు. ఇది నియోలిథిక్ కాలానికి ముందు రాతి యుగం మానవులు అక్కడ నివసించారని నిర్ధారించిందని వివరించారు. అప్పుడు కనుగొన్న రాతి పనిముట్లు 1.5 మిలియన్ సంవత్సరాల నాటివని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కనుగొన్న రాతి పనిముట్లలో క్లీవర్లు, స్క్రాపర్లు, చేతి గొడ్డలి వంటివి ఉన్నాయని తెలిపారు.

భవాని పట్టణ కార్యదర్శి మృతికి సీఎం సంతాపం

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే భవాని పట్టణ కార్యదర్శి నాగరాజన్ మృతికి పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం ప్రకటించారు. ఆయన తన ప్రకటనలో... గత నెల ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈరోడు వెళ్లినప్పుడు తనకు నాగరాజన్ ఘనస్వాగతం పలికారని గుర్తు చేసుకున్నారు. 25ఏళ్లు భవాని పట్టణ కార్యదర్శిగా సేవలందించిన ఆయనకు ఉత్తమ పట్టణ కార్యదర్శి పురస్కారాన్ని అందించడాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, ఈరోడు జిల్లాకు చెందిన పార్టీ కార్యకర్తలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నీలగిరి జిల్లాలో కొత్తగా మరో రెండు పంచాయతీ యూనియన్లు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలో ఊటీ, గూడలూర్ పంచాయతీ యూనియన్లను విభజించి కొత్తగా రెండు పంచాయతీ యూనియన్లను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకారం కుందా, బందలూర్‌లు కొత్త పంచాయతీ యూనియన్లుగా అవతరించాయి. 26 గ్రామాలతో కూడుకున్న ఊటీ పంచాయతీలో 12 గ్రామాలను విడదీసి కుందా పంచాయతీగా మార్చారు. అలాగే గూడలూర్ పంచాయతీ యూనియన్‌లోని కొన్ని గ్రామాలతో బందలూర్ పంచాయతీ యూనియన్‌ని రూపొందించారు.

పోలీసు కస్టడీలో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి రూ.3 లక్షల పరిహారం ఇవ్వాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: పోలీసు కస్టడీలో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి రూ.3 లక్షల పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి మానవహక్కుల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. తిరుప్పూర్‌కి చెందిన ఆరుముగం దాఖలు చేసిన పిటిషన్‌లో... 2011 ఏప్రిల్ 7వ తేదీ కృష్ణమూర్తి ఫిర్యాదు మేరకు తన కుమారుడు సతీష్‌కుమార్‌ని అవినాశిపాళెయం పోలీసులు దర్యాప్తు నిమిత్తం పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారని, అప్పుడు ఫిర్యాదుదారుడు కృష్ణమూర్తి దాడి చేయడంతో తన కుమారుడు మృతిచెందాడని తెలిపారు. ఇందుకు పోలీసుల నిర్లక్ష్యమే కారణమని, పోలీసులపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కేసు విచారించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్.. మృతిచెందిన సతీష్‌కుమార్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలు పరిహారం ఇవ్వాలని సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి

కమ్యూనిటీ హాలు వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శేఖర్‌బాబు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై కొళత్తూర్ జీకేఎం కాలనీ, జంబులింగం మెయిన్ రోడ్డులో చెన్నై మహానగర పాలకసంస్థ తరపున రూ.25.72 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పేరరిజ్ఞర్ అన్నా కమ్యూనిటీ హాలును ఈ నెల 18న ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆ పనులను మంగళవారం మంత్రి పి.కె.శేఖర్‌బాబు పరిశీలించారు. రాయపురం జోన్ 57వ డివిజన్‌లోని వాల్‌టాక్స్ రోడ్డులో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలు, బ్రాడ్‌వేలోని డేవిడ్‌సన్ వీధిలో మెట్రోవాటర్ బోర్డు తరపున నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకు పనులను కూడా పరిశీలించారు. వెంట తమిళనాడు విద్యుత్తు బోర్డు సీఎండీ డాక్టర్ రాధాకృష్ణన్, కార్పొరేషన్ కమిషనరు కుమరగురుభరన్ తదితరులు ఉన్నారు.

విక్టోరియా పబ్లిక్ హాలు పునరుద్ధరణ పనులు...

చెన్నై: చెన్నైలోని చారిత్రక విక్టోరియా పబ్లిక్ హాలును ప్రాచీనత దెబ్బతినకుండా పునరుద్ధరించే పనులను సింగార చెన్నై 2.0 పథకం కింద చెన్నై మహానగర పాలక సంస్థ రూ.32.62 కోట్ల వ్యయంతో చేపట్టింది. ప్రస్తుతం తుది దశకు చేరిన పనులను మేయర్ ప్రియ మంగళవారం పరిశీలించారు.

దేశాభివృద్ధే ఆర్‌ఎస్‌ఎస్ ప్రాథమిక సూత్రం

సైదాపేట, న్యూస్‌టుడే: దేశాభివృద్ధే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాథమిక సూత్రమని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని చెన్నై తిరువాణ్మియూరులో యువజన చర్చా కార్యక్రమం జరిగింది. మోహన్ భగవత్ మాట్లాడుతూ... దేశాభివృద్ధికే ఆర్‌ఎస్‌ఎస్ పని చేస్తోందని చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎవరూ పోటీ లేరన్నారు.

పలు రైళ్లు దారి మళ్లింపు

వడపళని, న్యూస్‌టుడే: తిరువనంతపురం డివిజన్‌లో జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లించినట్లు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది

● **22207** చెన్నై సెంట్రల్-తిరువనంతపురం సెంట్రల్ 12, 19 తేదీలు 16.00కు బయలుదేరే రైలు కొట్టయం మీదుగా వెళ్తుంది. ఎర్నాకులం, అళప్పుళాలో ఆగదు. ప్రయాణికుల కోసం ఎర్నాకులం టౌన్, కొట్టయం, చెంగనూరులో కాసేపు నిలుస్తుంది. ● **16128** గురువాయూరు-ఎగ్మూరు 10 నుంచి 13, 15 నుంచి 19, 21 నుంచి 23 వరకు 23.15కు బయలుదేరే రైలు కొట్టయం మార్గంగా నడుస్తుంది. ఎర్నాకులం జంక్షన్, చెర్తల, అళప్పుళా, హరిపాడ్‌లో ఆగదు. ప్రయాణికుల కోసం కొట్టయం, చెంగనస్సేరి, తిరువల్లా, చెంగనూరులో ఆగుతుంది.

● **ఆలస్యంగా నడిచేవి... 22638** మంగళూరు సెంట్రల్-చెన్నై సెంట్రల్ 11, 18 తేదీలు 23.45కు బయలుదేరే రైలు మార్గంలో 40 నిమిషాలు ఆలస్యంగా నడుస్తుంది. ● **22637** చెన్నై సెంట్రల్-మంగళూరు సెంట్రల్ 22న 13.25కు బయలుదేరే రైలు మార్గంలో 1.45 గంటలు, 23న నడిచే రైలు గంట ఆలస్యంగా నడుస్తుంది.

కనులపండువగా ఏకాంబరనాథుని కల్యాణోత్సవం

కల్యాణం నిర్వహిస్తున్న శివాచార్యులు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం ఏకాంబరనాథస్వామి ఆలయంలో సోమవారం మహా కుంభాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా ఏళవార్ కుళలి సమేత స్వామివారికి రాత్రి 9 గంటలకు ఉత్సవ మండపంలో కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం మాడ వీధుల్లో పంచమూర్తుల ఊరేగింపు జరిగింది. గత మూడేళ్లుగా ఊరేగింపు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

వైభవంగా సంకటహర చతుర్థి

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం, పరిసర ప్రాంతాల్లోని వినాయకుడి ఆలయాల్లో సోమవారం సాయంత్రం సంకటహర చతుర్థిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు.

వెండి కవచ అలంకరణలో సెల్వ వినాయకుడు

రైలు మార్గానికి రాక్ ఫెన్సింగ్‌తో రక్షణ

రాక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా తొప్పూర్ నుంచి శివాడి వరకు రైలు మార్గంలో వర్షాల సమయంలో కొండచరియలు జారి పడుతున్నందున ట్రాక్ దెబ్బతింటోంది. దీన్ని నివారించడానికి రాక్ ఫెన్సింగ్, బ్యారియర్‌లను ఏర్పాటు చేస్తున్నారు. సేలం నుంచి బెంగళూరుకు, ఉత్తరాది రాష్ట్రాలకు ధర్మపురి రైల్వే స్టేషన్ మీదుగా చాలా రైళ్లు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బెంగళూరు నుంచి ఓమలూర్ వరకు ట్రాక్‌లను బలోపేతం చేసే పనులు జరుగుతున్నాయి. అంతేకాకుండా పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు.

10, 11 తేదీల్లో 'కృత్రిమ మేధ'పై ప్రత్యేక సదస్సు

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్ సెంటర్ ఫర్ రెస్పాన్సిబుల్ ఏఐ (సీఈఆర్‌ఏఐ), వద్వాని స్కూల్ ఆఫ్ డాటా సైన్స్ అండ్ ఏఐ(డబ్ల్యూఎస్‌ఏఐ) ఆధ్వర్యంలో 'సేఫ్ అండ్ ట్రస్టెడ్ ఏఐ' అంశంపై 10, 11 తేదీలలో రెండు రోజుల సదస్సు జరగనుంది. 10వ తేదీ వేళచ్చేరి మెయిన్ రోడ్డు రాజ్‌భవన్ సమీపం 'పార్క్ హయత్'లో సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ టీఆర్‌బీ రాజా ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఐఐటీ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి, ఆచార్యులు బలరామన్ రవీంద్రన్‌లు ప్రసంగిస్తారు. 11వ తేదీ ఉదయం 9.30 గంటలకు జరిగే కార్యక్రమానికి ఐఐటీ ప్రాంగణంలోని ఐసీఎస్ఆర్ భవనంలోని టీటీజే ఆడిటోరియం వేదిక కానుంది. ఈ మేరకు ఐఐటీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

పొరునై మ్యూజియం నిర్మాణ పనులపై మంత్రుల సమీక్ష

మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రులు తంగం తెన్నరసు, కేఎన్ నెహ్రూ

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా పాళయంగోట్టయ్ తాలూకా కులవణిగర్ గ్రామంలో ప్రాతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పొరునై మ్యూజియం పనులను మంగళవారం మంత్రులు కేఎన్ నెహ్రూ, తంగం తెన్నరసు పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సుకుమార్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్దుల్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుత్తణి ఆలయంలో వేడుకల ఏర్పాట్లపై...

తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో డిసెంబరు 31న తిరుప్పడి (మెట్ల) ఉత్సవం, జనవరి 1వ తేదీ నూతన సంవత్సర వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలకు ఏర్పాట్లపై ఆలయ కావడి మండపంలో ఆర్డీవో కనిమొళి అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. డిసెంబరు 31వ తేదీ రాత్రి భక్తుల సౌకర్యార్థం ఆలయ ద్వారాలు తెరిచే ఉంటాయని ప్రకటించారు.

సిద్ధ వైద్య వర్సిటీకి ఆమోదం లభిస్తుంది

నియామక ఉత్తర్వులు అందిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సిద్ధ వైద్య వర్సిటీ ఏర్పాటుకు గవర్నర్ ఆమోదం ఇస్తారనే నమ్మకం ఉందని ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. చెన్నై తేనాంపేటలోని ప్రజారోగ్యం, రోగనిరోధక డైరెక్టరేట్ కార్యాలయంలో 405 ఏరియా హెల్త్ నర్సులకు, 117 మంది జిల్లా హెల్త్ సూపర్‌వైజర్లకు పదోన్నతి ఉత్తర్వులను మంత్రి అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజు నుంచి ఆరోగ్యశాఖలో 35,702 కొత్త నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సిద్ధ వైద్యం కావాలని రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తమిళుల సాంప్రదాయ సిద్ధ వైద్యాన్ని గవర్నర్ ఎందుకు ద్వేషిస్తున్నారో తెలియడం లేదన్నారు.

విదేశాల్లో వైద్యవిద్య చదివినవారికి రాష్ట్రంలో ట్రైనీ డాక్టర్ ఉద్యోగమివ్వాలి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తమిళనాడు వైద్య కళాశాలల్లోని ట్రైనీ డాక్టర్ సీట్లలో 20శాతం విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించిన గ్రాడ్యుయేట్లకు కేటాయించాలని సామాజిక సమానత్వ వైద్యుల సంఘం కోరింది. చెన్నై ప్రెస్ క్లబ్‌లో మంగళవారం సంఘం ప్రధానకార్యదర్శి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించిన గ్రాడ్యుయేట్లు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ట్రైనీ వైద్యులుగా శిక్షణ పొందేందుకు అనుమతించాలని తెలిపారు. విదేశాల్లో చదువుతున్న వైద్య విద్యార్థులకు సహాయం చేయడానికి, జాతీయ, రాష్ట్రస్థాయిలో కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న రవీంద్రనాథ్

అంగన్‌వాడీ ఉద్యోగుల రాస్తారోకో

ఆందోళనకారులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల ఉద్యోగులు, సహాయకుల సంఘం తరపున ఏడు డిమాండ్ల పరిష్కారానికి తమిళనాడులోని అన్ని జిల్లాల కేంద్రాల్లో మంగళవారం ఆందోళన జరిగింది. అందులో భాగంగా తిరుప్పూర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ఆందోళనలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. 1993లో విధుల్లో చేరిన వారికి వెంటనే పదోన్నతి కల్పించాలని, హైకోర్టు తీర్పు ప్రకారం పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు గ్రాట్యుటీ ఇవ్వాలని తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు. పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్ చేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరునిండ్రవూరు సబ్‌స్టేషన్లో మరమ్మతులు చేపట్టనున్న కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. ఆ మేరకు నెమిలిచ్చేరి, ప్రకాష్‌నగర్, బాలాజీనగర్, నడుకుత్తగై, సీటీహెచ్ రోడ్డు, ఇందిరానగర్, రాజాంకుప్పం, కొసవన్‌పాళ్యం, అరన్‌వాయల్, అరన్‌వాయల్‌కుప్పం, వేప్పంపట్టు, అయత్తూరు, పెరియార్‌నగర్, నాసిక్‌నగర్, పాక్కం, పుట్లూరు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

కాంచీపురం: కాంచీపురం సమీపం శిరుకావేరిపాక్కం, వైట్ గేట్ ప్రాంతాల్లో ఉన్న 230 కేవీ సబ్‌స్టేషన్లలో బుధవారం మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. ఆ మేరకు కీళ్‌అంబి, పల్లంబి, ఆటోనగర్, అరియపెరుంబాక్కం, పుదుపాక్కం, పెరియకరుంబూర్, సిరుకావేరిపాక్కం, కూరం, చిత్తేరిమేడు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

12న ఆళ్వార్‌పేటలో నృత్య ప్రదర్శన

వడపళని, న్యూస్‌టుడే: విభిన్న సామర్థ్యాలు కలిగిన కళాకారుల నృత్య ప్రదర్శన 'ఎఫ్ఐసీసీఐ ఎఫ్ఎల్‌వో' చెన్నై ఆధ్వర్యంలో 12వ తేదీ జరగనుంది. ఆళ్వార్‌పేట టీటీకే రోడ్డులోని నారద గాన సభ మినీ హాలులో ఆ రోజు మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు జరుగుతుందని నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'ఎఫ్ఐసీసీఐ ఎఫ్ఎల్‌వో' చెన్నై ఛైర్‌పర్సన్ నియాతి ఎ.మెహతా నేతృత్వంలో జరిగే కార్యక్రమంలో విభిన్న సామర్థ్యాలతో కూడిన 50 మందికి పైగా కళాకారులు పాల్గొని ప్రదర్శన ఇవ్వనున్నారు.

జాలరి వలలో చిక్కిన ఎలక్ట్రానిక్ పరికరాలు

వలలో చిక్కిన పరికరాలు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం పళవేర్కాడు అరంగంకుప్పానికి చెందిన ఈశ్వరన్ జాలరి. ఈయన మంగళవారం సముద్రంలో చేపలు పట్టేందుకు వల విసిరాడు. అందులో బ్యాటరీతో కూడిన పరికరాలు చిక్కాయి. వాటిని ఒడ్డుకు చేర్చాడు. పొన్నేరిలోని మత్స్యశాఖాధికారులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. పరికరాలను తిరుప్పాలైవనం పోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

నెల్లైయప్పర్ ఆలయంలో వృద్ధ దంపతులకు సన్మానం

టీనగర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించిన మేరకు 70ఏళ్లు నిండిన వృద్ధ దంపతులను సన్మానించే కార్యక్రమం హిందూ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా తిరునెల్వేలిలోని ప్రసిద్ధ నెల్లైయప్పర్ ఆలయంలో సోమవారం 50 మంది వృద్ధ దంపతులను దేవాదాయశాఖ అధికారులు సన్మానించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు చెల్లయ్యా, ఈవో వెంకటేశ్వరన్ తదితరులు దంపతులను శాలువాలతో గౌరవించి కొత్త దుస్తులతో కూడిన తాంబూలం అందజేశారు.

EENADU Classifieds
JOBS
ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషంట్స్‌ని, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ: 20k. ✆ 89776 39662, 89776 39663.

(c) eenadu

కార్యక్రమంలో చిత్రబృందం

ఎంజీఆర్‌లా నటించడానికి భయపడ్డా: కార్తి

చెన్నై, న్యూస్‌టుడే: స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మించి, నలన్ కుమారసామి దర్శకత్వం వహించిన చిత్రం 'వా వాత్తియార్'. కార్తి నటించిన ఈ చిత్రం 12న విడుదల కానున్న సందర్భంగా చెన్నైలో ముందస్తు విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నటి శిల్ప మాట్లాడుతూ... షాట్ చెప్పిన వెంటనే అక్కడ సత్యరాజ్ ఉండేవారని, ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. చిత్రంలోని క్యారెక్టరుకు కార్తి మాత్రమే సరిపోతారని పేర్కొన్నారు. స్టంట్ మాస్టర్ అనల్ అరసు మాట్లాడుతూ... సినిమాలో పలు ఆశ్చర్యాలు ఉన్నాయన్నారు. జి.ఎం.సుందర్ మాట్లాడుతూ... ఎంజీఆర్ బాడీ లాంగ్వేజ్, హావభావాలను కార్తి చక్కగా చేశారని కొనియాడారు. పల్లవి సింగ్ మాట్లాడుతూ... తన పాత్రలో స్వేచ్ఛగా నటించే అవకాశాన్ని దర్శకుడు కల్పించారని తెలిపారు. నటుడు ఆనంద్ రాజ్ మాట్లాడుతూ... ఈ చిత్రంలో తనకు ప్రత్యేక పాత్ర ఉందన్నారు. ఎంజీఆర్ ఉపయోగించిన కర్లకట్టె (ముగ్దర్)ను ఈ చిత్రం కోసం సత్యరాజ్ అందించి చిత్రీకరణ ముగిసిన తర్వాత వెనక్కు ఇవ్వాలని కోరారని తెలిపారు. అది చాలా బరువు ఉండేదని, అప్పుడే ఎంజీఆర్ బలమేంటో అర్థమైందని పేర్కొన్నారు. నటుడు సత్యరాజ్ మాట్లాడుతూ... ఎంజీఆర్ వీరాభిమానినైన తనను ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటింపజేశారని తెలిపారు. ఎంజీఆర్ కథాపాత్రలో కార్తి నటించడం సంతోషమన్నారు. నటి కృతి శెట్టి మాట్లాడుతూ... ఈ చిత్రం ద్వారా తమిళ ప్రేక్షకులకు పరిచయం కావడం సంతోషమన్నారు. ఇందులో డబుల్ షిఫ్టులో నటించానని, ఒకానొక సందర్భంలో సెట్‌లోనే నిద్రపోయానని గుర్తు చేసుకున్నారు. నటుడు కార్తి మాట్లాడుతూ... ఎంజీఆర్ పాత్రలో నటించడానికి భయపడ్డానని, కథలోకి వెళ్లిన తర్వాతే ఎంజీఆర్ విశ్వరూపం అర్థమైందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్, దర్శకుడు ఆర్.రవికుమార్, నిర్మాత జ్ఞానవేల్ రాజా, దర్శకుడు నలన్ కుమారసామి

జయలలితకు పడైయప్పను చూపించొద్దన్నారు

రజనీకాంత్

చెన్నై: కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో రజనీకాంత్, సౌందర్య, రమ్యకృష్ణ ప్రధానపాత్రల్లో నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'పడైయప్ప' 25ఏళ్ల తర్వాత 4కేలో ఈనెల 12న రీరిలీజ్ కానుంది. ఈ సందర్భంగా చిత్రం గురించి తన స్మృతులను రజనీకాంత్ పంచుకున్నారు. నీలాంబరి క్యారెక్టరు కోసం మొదట ఐశ్వర్యరాయ్‌ను అనుకున్నామని, అయితే ఆ పాత్ర ఆమెకు నచ్చలేదని తెలిపారు. తర్వాత రమ్యకృష్ణన్‌ను తనకు దర్శకుడు పరిచయం చేశారని, అర్ధమనస్సుతోనే అంగీకరించానని, సినిమా విడుదలైన తర్వాతే ఆ క్యారెక్టరుకు మంచి స్పందన వచ్చిందని పేర్కొన్నారు. తన తండ్రి పాత్రకు శివాజీ గణేశన్‌ను తీసుకోవాలని కోరానని, ఐదు రోజులు ఆయన చిత్రీకరణలో పాల్గొన్నారని తెలిపారు. 1996లో జయలలిత గురించి మాట్లాడానని, అప్పట్లో నిర్మాణంలో ఉన్న 'పడైయప్ప' చిత్రంలోని నీలాంబరి క్యారెక్టరుతో జయలలితకు సంబంధం ఉన్నట్లు ప్రచారం జరిగిందని తెలిపారు. చిత్రం విడుదలైన తర్వాత దానిని చూడాలని జయలలిత కోరారని, ఆమెకు చిత్రాన్ని చూపించడానికి కొందరు భయపడ్డారని పేర్కొన్నారు. తాను మాత్రం చిత్రం రీల్‌ను పోయెస్ గార్డెన్ నివాసానికి పంపానన్నారు. చిత్రాన్ని చూసి బాగుందని ఆమె చెప్పినట్లు తెలిసిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి కూడా చిత్రాన్ని చూసి అభినందించారని తెలిపారు. పొన్నియిన్ సెల్వన్ కథ తనకు బాగా నచ్చుతోందని, అందులో నందిని పాత్ర మరింత నచ్చుతోందని పేర్కొన్నారు. ఆ ప్రేరణతోనే 'పడైయప్ప' రూపొందిందని తెలిపారు. ఈ చిత్రాన్ని ఓటీటీ ప్లాట్‌ఫారంపై విడుదల చేయడంలేదని, థియేటర్లలోనే చూడాలని విజ్ఞప్తి చేశారు.

మొయ్ విరుందు టైటిల్ లుక్ విడుదల

చెన్నై: ఎస్కే ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమలకన్నన్ నిర్మిస్తున్న చిత్రానికి వర్ధమాన దర్శకుడు సి.ఆర్.మణికంఠన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విజయ్ టీవీ ఫేమ్ రక్షన్, ఆయిషా జంటగా నటిస్తుండగా 'వీడు' ఫేమ్ ఊర్వశి, అర్చనా ప్రధానపాత్రలో నటిస్తున్నారు. చిత్రానికి 'మొయ్ విరుందు' టైటిల్ ఖరారు చేసిన నేపథ్యంలో టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్లను చిత్ర బృందం విడుదల చేసింది. టైటిల్ గురించి దర్శకుడు మాట్లాడుతూ... పేరావూరణికి వెళ్లినప్పుడు 'మొయ్ విరుందు' (చదివింపుల విందు)ను చూశానని, కోట్లాది రూపాయల చదివింపులు వస్తాయనే విషయాన్ని నమ్మలేకపోయానని తెలిపారు. ఒక కుటుంబం మూడేళ్లకు ఒకసారి మాత్రమే మొయ్ విందు జరపడానికి సాధ్యపడుతోందని, ఆలోపు వారు తీసుకున్న చదివింపులను తిరిగి ఇచ్చేయాలని, దీని ద్వారా అందరికీ సహాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కథతోనే చిత్రం రూపొందిందని, టైటిల్ కూడా అదే పెట్టానని తెలిపారు. ఇది అందమైన ఫ్యామిలీ డ్రామా చిత్రమన్నారు.

నేడు రత్నకుమార్ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్ లుక్...



చెన్నై: 'మేయాద మాన్' చిత్రం ద్వారా 2017లో తమిళ సినిమాకు పరిచయమైన దర్శకుడు రత్నకుమార్ 'ఆడై', 'కులు కులు' వంటి సినిమాకు దర్శకత్వం వహించారు. ఆయన 'మాస్టర్', 'విక్రమ్', 'లియో' వంటి చిత్రాలకు స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు. ప్రస్తుతం ఆయన మరో చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని దర్శకుడు కార్తిక్ సుబ్బురాజ్‌కు చెందిన స్టోన్ బెంచ్, లోకేశ్ కనకరాజ్‌కు చెందిన జీస్క్వాడ్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. చిత్రం గురించి ఎలాంటి అధికారిక సమాచారం లేకుండానే చెన్నైలో చిత్రీకరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్రం ఫస్ట్‌లుక్, టైటిల్ లుక్‌ను బుధవారం విడుదల చేయనున్నట్లు దర్శకుడు తన 'ఎక్స్'లో కొత్త పోస్టరు ద్వారా వెల్లడించారు.

ఎన్నికల్లో నగదు పంపిణీ అడ్డుకోవడానికి చేపట్టిన చర్యలేంటి?: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికల్లో నగదు పంపిణీ అడ్డుకోవడానికి ఎన్నికల కమిషన్ చేపట్టిన చర్యలు టీవీకేకు తెలియజేయాలని కేంద్ర సమాచార కమిషన్‌ను మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. టీవీకే న్యాయవాదుల విభాగం చెన్నై జోన్ సంయుక్త సమన్వయకర్త ఆదిత్య షోలన్ దాఖలు చేసిన పిటిషన్‌లో... రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సమయంలో నగదు పంపిణీపై ఫిర్యాదు చేయడానికి టోల్‌ఫ్రీ నెంబరు, ఓటర్లకు నగదు పంపిణీ చేసిన పార్టీలు, అభ్యర్థులపై చేపట్టిన చర్యలపై సమాచార హక్కు చట్టం కింద కోరామన్నారు. రెండు ప్రశ్నలకు మాత్రమే ఎన్నికల కమిషన్ జవాబిచ్చినట్లు తెలిపారు. కేంద్ర సమాచార కమిషన్‌కు గత ఆగస్టులో అప్పీల్ చేశామని, ఇప్పటి వరకు పరిశీలించలేదన్నారు. పిటిషన్ విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం పిటిషనరు దాఖలు చేసిన అప్పీల్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, రెండు నెలల్లో నిర్ణయం తీసుకోకపోతే పిటిషనరు మళ్లీ కేసు వేయొచ్చని ఉత్తర్వులు ఇచ్చారు.

మెదగు నామ్ తమిళర్ కట్చి
రాష్ట్రంలో మరో కొత్త పార్టీ ఆవిర్భావం

మెదగు నామ్ తమిళర్ కట్చి నిర్వాహకులు

ప్యారిస్, న్యూస్‌టుడే: మెదగు నామ్ తమిళర్ కట్చి పేరిట రాష్ట్రంలో మరో కొత్త పార్టీ ప్రారంభమైంది. నామ్ తమిళర్ కట్చి(ఎన్టీకే) రామనాథపురం జిల్లా కార్యదర్శి ఇళంగో నేతృత్వంలో సోమవారం రామేశ్వరంలో సమావేశం జరిగింది. ఎన్టీకే రామనాథపురం శాసనసభ నిర్వాహకులందరూ పార్టీ నుంచి బయటికొచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం వారంతా కలిసి మెదగు నామ్ తమిళర్ కట్చి ప్రారంభించారు. ప్రధాన సమన్వయకర్తగా ఇళంగో, ప్రధాన కార్యదర్శిగా మారియప్పన్, కోశాధికారిగా ఖాదర్ ఎన్నికయ్యారు. ఇళంగో మాట్లాడుతూ ద్రావిడ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎన్టీకే వ్యవహరిస్తుందని భావించగా అలా జరగలేదని, ఆ పార్టీలో ప్రజాస్వామ్యం లేదని తెలిపారు. అవసరమైన ఆందోళనలు జరిపేందుకు ముందుకు రాలేదని, అభ్యర్థులుగా నియోజకవర్గంతో సంబంధం లేని ఇతర జిల్లాల వారిని ఎంపిక చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎన్టీకే నుంచి బయటికొచ్చి కొత్త పార్టీ ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

అనుమతి లేనిదే లోనికెళ్లకూడదు
టీవీకే సభలో కార్యకర్తలను అడ్డుకున్న పీఎస్ అధికారిణి ఇషా సింగ్

టీవీకే నిర్వాహకులను హెచ్చరిస్తున్న ఇషా సింగ్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: టీవీకే బహిరంగ సభలోకి అనుమతిలేని వారిని పంపేందుకు పార్టీ ప్రధానకార్యదర్శి బుస్సి ఆనంద్ ప్రయత్నించగా అక్కడ భద్రతా విధుల్లో ఉన్న ఐపీఎస్ అధికారిణి ఇషా సింగ్ అడ్డుకున్నారు. లోపలికి పంపాలని బుస్సి ఆనంద్ చెప్పడంతో ఆమె అంగీకరించలేదు. 'నేను ఏం చేయాలో మీరు చెప్పనక్కర్లేదు. మీ కారణంగా చాలా మంది చనిపోయారని' తెలిపి లోపలికి వెళ్తున్న కార్యకర్తలను ఆమె అడ్డుకున్నారు. ఆ వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఆమె ఎవరనే విషయం చర్చనీయాంశంగా మారింది.

అట్టడుగువర్గాల గొంతుకగా..

పుదుచ్చేరిలోని అవినీతి నిరోధకశాఖ ఎస్పీగా పనిచేసిన ఇషా సింగ్ రెండునెలల కిందట సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. మహారాష్ట్రలో జన్మించిన ఇషాసింగ్ తండ్రి, తాత కూడా ఐపీఎస్ అధికారులే. నేషనల్ లా స్కూల్‌లో చదివిన ఆమె బాంబే హైకోర్టులో న్యాయవాదిగా కూడా పనిచేశారు. ముఖ్యంగా సమాజంలో అట్టడుగువర్గాల గొంతుకగా నిలిచారు. 2020లో యూపీఎస్సీ పరీక్షకు హాజరై 191వ ర్యాంక్ సాధించి ఐపీఎస్‌కు ఎంపికయ్యారు.

వడపెరుంబాక్కం పైవంతెన వచ్చే వారం ప్రారంభం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నైలోని ఉత్తర వడపెరుంబాక్కం పైవంతెన వచ్చేవారం అందుబాటులోకి రానుంది. మణలి, మాధవరం ప్రాంతాలను కలిపే రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడానికి రూ.22 కోట్ల వ్యయ అంచనాతో 2020లో వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 2021 ఏప్రిల్‌కు పనులు పూర్తి కావాల్సి ఉండగా కరోనా లాక్‌డౌన్ కారణంగా భూసేకరణలో జాప్యం, డీశాలినేషన్ పైపులైన్ మార్చనున్నందున గడువు పొడిగించారు. దీనికితోడు వర్షాకాలంలో వరద ముంచెత్తడం, ప్రైవేట్ స్థలం స్వాధీనం విషయంలో చట్టపరమైన వివాదాల కారణంగా మరింత ఆలస్యమైంది.

'ఓఎంఆర్'లో ఎల్కాట్ రోడ్డు మూసివేత
షోలింగనల్లూర్‌లో వాహనాల రద్దీ

బారికేడ్లతో ఎల్కాట్ రోడ్డును మూసివేసిన దృశ్యం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా షోలింగనల్లూర్ ప్రాంతంలోని ఎల్కాట్ క్యాంపస్‌లో 50కి పైగా ఐటీ కంపెనీలు నడుస్తున్నాయి. ఈ మార్గంలో ప్రతిరోజూ 25వేలకు పైగా కార్లు, 30వేలకు పైగా ద్విచక్ర వాహనాలు, 2 వేలకు పైగా భారీ వాహనాలు తిరుగుతున్నాయి. ఇక్కడి ఐటీ కంపెనీలకు ఉద్యోగుల రాకపోకలకు ఓఎంఆర్, మేడవాక్కం అనే రెండు ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. అన్నాసాలై, పూనమల్లి, కోయంబేడు, గిండి, వేళచ్చేరి, మధ్య చెన్నై ప్రాంతాల నుంచి ఐటీ కంపెనీలకు వెళ్లే వాహనాలు ఓఎంఆర్ ద్వారా గుండా వెళతాయి. ఈ క్రమంలో ఓఎంఆర్ వద్ద ప్రవేశ ద్వారాన్ని 10 రోజుల క్రితం పోలీసులు మూసివేశారు. దీంతో షోలింగనల్లూర్, మేడవాక్కం రోడ్డుపై వాహన చోదకులు యూటర్న్ తీసుకుని సుమారు 5 కి.మీ. అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. దీని గురించి ఎల్కాట్ అధికారులు మాట్లాడుతూ.. ఓఎంఆర్‌లో ఉన్న రెండు ప్రవేశ ద్వారాల మధ్య 600 మీటర్ల పొడవు, 100 అడుగుల వెడల్పు రోడ్డు ఉందన్నారు. మెట్రో రైలు ప్రాజెక్టు పనులు జరుగుతున్నందున బయటి వాహనాలను అనుమతించడం లేదన్నారు. కొంతమంది ఆటోల్లో వచ్చి మద్యం సేవించడం, ప్రేమికులు బెదిరింపు దోపిడీలకు పాల్పడుతున్నారని తెలిపారు. కావున ఓఎంఆర్ ద్వారాన్ని మూసేసినట్లు వివరించారు. అయితే ఐటీ ఉద్యోగుల కోరిక మేరకు తాంబరం పోలీస్ కమిషనరేట్ సమాచారం ఇచ్చి ఎల్కాట్ ప్రవేశ ద్వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు వాహనాలను అనుమతించాలని నిర్ణయించామని తెలిపారు.

11 నుంచి ఈవీఎంల పనితీరు ధ్రువీకరణ

మహాబలిపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో చెంగల్పట్టు జిల్లాలో 11వ తేదీ నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పనితీరు ధ్రువీకరించే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ పనుల్లో 'బీహెచ్‌ఈఎల్'కు చెందిన 9 మంది ఇంజినీర్లు పాల్గొంటారు. ఇందుకోసం ఈవీఎంలు భద్రపరిచిన గోదాముల్లో ఆధునిక నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు.

గడనా జలాశయం నీటి విడుదల

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తెన్‌కాశి జిల్లా శివశైలం వద్ద ఉన్న గడనా జలాశయం నీటిని బుధవారం నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు విడుదల చేయనున్నారు. తద్వారా తెన్‌కాశి, తిరునెల్వేలి జిల్లాల్లోని 9,923 ఎకరాలకు లబ్ధి చేకూరనుంది.

పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి యూనియన్‌లో 49 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిల్లో సేకరించే ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసే కర్మాగారాన్ని గురవరాజుకండ్రిగలో ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు పంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళనకు దిగారు. బీడీవో చంద్రశేఖర్ వారితో చర్చలు జరిపి నిర్మాణ పనులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో శాంతించారు.

55వేల మందికి త్వరలో కొత్త రేషన్‌కార్డులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రేషన్‌కార్డుదారులకు రానున్న పొంగల్ పర్వదినానికి కానుక కిట్టు అందజేయనున్న నేపథ్యంలో కొత్తగా రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకున్నవారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తగిన ధ్రువీకరణపత్రాలతో కొత్త రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారికి నెలరోజుల్లో కార్డులు జారీ చేయాలి. కానీ, కొత్త కార్డుల పంపిణీలో జాప్యం జరుగుతోంది. రానున్న పొంగల్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 2.25 కోట్ల రేషన్‌కార్డులకు కానుక కిట్టు అందజేయనుంది. దీని గురించి సహకార, ఆహార శాఖాధికారి ఒకరు మాట్లాడుతూ... కొత్త కార్డుల కోసం సమర్పించిన 1.07 లక్షల దరఖాస్తుల పరిశీలన పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. అర్హతగల 55వేల మందికి త్వరలో అందజేస్తామని చెప్పారు. మిగిలిన వారికి ఈ నెలాఖరులోగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ముట్టుక్కాడు బోట్ హౌస్‌లో పర్యాటకుల సందడి

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా తిరుప్పోరూర్ యూనియన్ ఈస్ట్ కోస్ట్ రోడ్డులోని ముట్టుక్కాడు ప్రాంతంలో పర్యాటక శాఖ తరఫున బోట్ హౌస్ నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 3 నుంచి 6 అడుగుల లోతు వరకు నీళ్లున్నాయి. పలు రకాల 46 పడవలను పర్యాటకుల కోసం నడుపుతున్నారు. వారాంతపు రోజులు, సెలవు దినాల్లో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో మూడు రోజులు వరుస సెలవులు రావడంతో చెన్నై, శివారు ప్రాంతాల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి సందడి చేశారు.

అత్తపై కత్తితో దాడి చేసిన అల్లుడు అరెస్టు

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా దిశయన్‌విళై సమీపం కూడుతాళై ప్రాంతానికి చెందిన జాన్సన్, గౌరి దంపతులు. కుటుంబ కలహాలతో 2012లో ఇద్దరూ విడిపోయారు. గౌరి కరోనా సమయంలో మరణించింది. ఆమె కుమార్తెను తల్లి శాంతి పోషిస్తోంది. ప్రస్తుతం బాలిక పదో తరగతి చదువుతోంది. గౌరితో విడాకుల తర్వాత మరో పెళ్లి చేసుకున్న జాన్సన్ తూత్తుకుడిలో నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో తన కుమార్తెను చూడకుండా అత్త శాంతి అడ్డుకుంటుండటంతో జాన్సన్ ఆమెపై కోపంగా ఉన్నాడు. సోమవారం శాంతి దిశయన్‌విళై మార్కెట్టులో వెళ్తుండగా కత్తితో దాడి చేసి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన శాంతిని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు జాన్సన్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు.

పోక్సో కేసులో యువకుడు...

ఆర్కేనగర్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దంపతులు తిరుప్పూర్‌లోని ఓ బనియన్ కంపెనీలో పని చేస్తున్నారు. వీరి 15 ఏళ్ల కుమార్తె ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఇదిలా ఉండగా బాలికకు తిరుప్పూర్ కొంగు మెయిన్ రోడ్డుకు చెందిన సంజయ్‌కుమార్ (19) అనే యువకుడితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. తర్వాత ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించిన యువకుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక గర్భం దాల్చింది. విషయం తెలుసుకున్న ఆమె తల్లి కొంగునగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద సంజయ్‌కుమార్‌ని అరెస్ట్ చేశారు.

మహిళను లైంగికంగా వేధించిన వ్యక్తి...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పుళల్ ప్రాంతానికి చెందిన 47ఏళ్ల మహిళ కొళత్తూరులోని ఓ ప్రైవేటు సీటీ స్కాన్ కేంద్రానికి పరీక్షల నిమిత్తం మంగళవారం వెళ్లింది. అక్కడ ఈమెను కవిన్ అనే వ్యక్తి లైంగికంగా వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజమంగళం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేశారు.

23 సవర్ల నగల దోపిడీ కేసులో ముగ్గురు...

విల్లివాక్కం: కృష్ణగిరి జిల్లా బర్గూర్ సమీపం కల్లేత్తుప్పట్టికి చెందిన రైతు సుందరేశన్(55), మంజుల(50) దంపతులు. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీ వీరి ఇంట్లోకి చొరబడిన ముసుగు ధరించిన వ్యక్తులు భార్యాభర్తలపై దాడికి పాల్పడి 23 సవర్ల బంగారు నగలను దోచుకొని పారిపోయారు. ఘటనపై దర్యాప్తు చేసిన పోలీసులు పట్లపల్లి భారతిపురానికి చెందిన పశుపతి(31), అతని స్నేహితుడు శివకుమార్(31), మురుగన్(31)ను సోమవారం అరెస్ట్ చేశారు.

మోసానికి పాల్పడిన నిందితుడు...

మేఘనాథన్

రెడ్‌హిల్స్: చెన్నై మాధవరం మిల్క్ డిపో ప్రాంతానికి చెందిన విజయకుమార్‌కు పొన్నేరి సమీప వాయలూరులో 1241 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు ఉంది. ఇంటి పత్రాలను చెన్నై పులియంతోప్పునకు చెందిన యశోద వద్ద తాకట్టుపెట్టిన విజయకుమార్ రూ.3 లక్షలు అప్పు తీసుకున్నారు. ఆమె నకిలీ దస్త్రాలతో తన కుమారుడు మేఘనాథన్ పేరుపై ఇంటిని రిజిస్టర్ చేసుకుంది. మేఘనాథన్ ఆ ఇంటిని మరొకరికి విక్రయించాడు. ఇందుకు సంబంధించి విజయకుమార్ ఫిర్యాదుతో పొన్నేరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మేఘనాథన్‌ను మంగళవారం అరెస్టు చేశారు.

దైవ దర్శనానికి బయల్దేరి.. తిరిగిరాని లోకాలకు
రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

అరుణ్‌కుమార్ (పాతచిత్రం)

నగరి, న్యూస్‌టుడే: దైవ దర్శనానికి ప్రయాణమైన మూడు కుటుంబాలకు చెందిన ముగ్గురు దురదృష్టవశాత్తూ అతివేగానికి ప్రాణాలు కోల్పోయిన ఘటన చిత్తూరు జిల్లా తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై నగరి సరిహద్దు తడుకుపేట-వీకేఆర్‌పురం మధ్యలో మంగళవారం చోటుచేసుకుంది. తిరుపతి జిల్లా తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయ పోటులో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగి శంకర్ సుబ్రహ్మణ్యం(50), ఒప్పంద ఉద్యోగి సంతానం(42) మంగళవారం తమ కారులో తమిళనాడు రాష్ట్రం తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి దర్శనార్థం బయల్దేరారు. మరోవైపున చెన్నైలోని చెంగల్పట్టు జిల్లా మధుబాకానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్(46) తన భార్య తమిళసెల్వి(హెడ్ నర్సు), మేనల్లుడు యశ్వంత్‌తో కలిసి ఓ కారు మాట్లాడుకుని తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తున్నారు. నగరి పరిధిలో హైవే విస్తరణ పనులు జరుగుతుండటంతో ఒకే మార్గంలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. తడుకుపేట వద్దకు రాగానే.. సుబ్రహ్మణ్యం, సంతానం ప్రయాణిస్తున్న కారు అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొనడంతో ఆ రెండూ నుజ్జునుజ్జయ్యాయి. ఘటనా స్థలంలో సుబ్రహ్మణ్యం, సంతానం, తమిళనాడుకు చెందిన అరుణ్‌కుమార్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. అరుణ్‌కుమార్ భార్య తమిళశెల్వికి స్వల్పగాయాలు, మేనల్లుడు యశ్వంత్, డ్రైవర్ మదన్‌కు తీవ్ర గాయాలవడంతో తిరుపతి రుయాస్పత్రికి తరలించారు.

ఇంటి ప్రహరీని బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు...

ఆర్కేనగర్: తంజావూర్ జిల్లా పాపనాశం సమీపం వెప్పంగుళం గ్రామానికి చెందిన త్రిషేక్(17), అతని స్నేహితుడు ఉదారమంగళం గ్రామానికి చెందిన సంతోష్(17)తో కలిసి సోమవారం ద్విచక్ర వాహనంపై తిరుచ్చి జిల్లా లాల్‌కుడి నుంచి వెప్పంగుళానికి వస్తున్నారు. అర్ధరాత్రి పూండి మాతా ఆలయం ప్రాంతంలో వస్తుండగా వీరి వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న ఓ ఇంటి ప్రహరీని వేగంగా ఢీకొట్టింది. ప్రమాదంలో యువకులిద్దరు గాల్లోకి ఎగిరిపడి తీవ్రంగా గాయపడ్డారు. అర్ధరాత్రి కావడంతో వారిని ఎవరూ చూడలేదు. కాసేపటికి ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఏనుగు దాడిలో వృద్ధుడు...

ట్రిప్లికేన్: కోయంబత్తూరు జిల్లా వాల్‌పారై సమీపం కేరళ సరిహద్దు ప్రాంతమైన అతిరపల్లి వద్ద ఉన్న టీ దుకాణానికి బీలార్మళికి చెందిన సుబ్రన్(67) సోమవారం తెల్లవారుజామున వెళ్లారు. ఆ సమయంలో అడవి ఏనుగు దాడి చేయడంతో మృతిచెందాడు. అటవీశాఖ సిబ్బంది మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ఈ నేపథ్యంలో ఏనుగు దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ స్థానికులు సాలక్కుడి ఎమ్మెల్యే శనీశ్‌కుమార్ జోసెఫ్ నేతృత్వంలో అటవీశాఖ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. ప్రభుత్వ వాహనం, కార్యాలయ ఫర్నీచర్ ధ్వంసం చేశారు. తర్వాత త్రిస్సూర్ ఆర్డీవో అక్కడకు చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు.

వ్యాను కిందపడి బాలుడు...

కామేశ్వరన్ (పాతచిత్రం)

తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సమీపం నాబలూరు గ్రామానికి చెందిన కూలీ గణేశ్‌కుమార్, మణిమేఘల దంపతులు. ఇదిలా ఉండగా మంగళవారం మణిమేఘల తన మొదటి కుమారుడు ముగిలన్‌ను పాఠశాల వ్యాను ఎక్కించేందుకు వీధిలోకి తీసుకొచ్చింది. వ్యాను రాగానే ముగిలన్ ఎక్కి కూర్చున్నాడు. ఈలోగా మణిమేఘల చేతిలో ఉన్న రెండేళ్ల కుమారుడు కామేశ్వరన్ కిందకు దిగాడు. ఆడుకుంటూ వ్యాను చక్రం కిందకెళ్లాడు. డ్రైవరు వాహనాన్ని కదిలించడంతో చక్రం కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే డ్రైవరు వ్యాను దిగి పారిపోయాడు. ఘటనపై కనకమ్మసత్రం పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న డ్రైవరు కోసం గాలిస్తున్నారు.

విద్యుదాఘాతంతో కూలీ...

పళ్లిపట్టు: తిరువళ్లూరు జిల్లా ఆర్కే పేట సమీపం కొండాపురం గ్రామానికి చెందిన మునస్వామి(45) కూలీ. ఇతను గ్రామంలోని చిత్రకాళీ అమ్మన్ ఆలయంలో పూజలు చేస్తుంటారు. మంగళవారం ఆలయం వద్ద విద్యుత్ స్తంభానికి ఉన్న లైట్ స్విచ్ వేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. స్థానికులు వెంటనే శోళింగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో శిశువు...

ట్రిప్లికేన్: తిరుప్పూర్ జిల్లా పల్లడానికి చెందిన అనిల్ భార్య పూజ నెల క్రితం మగశిశువుకు జన్మనిచ్చింది. ఇదిలా ఉండగా పూజకు తీవ్రమైన తల, కాళ్లనొప్పులు వచ్చాయి. దీంతో గత నెల 28వ తేదీ కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. ఈనెల 7వ తేదీ రాత్రి శిశువుకు పాలిచ్చి నిద్రబుచ్చింది. సోమవారం ఉదయం చూడగా శిశువులో ఎలాంటి కదలికలు లేవు. వెంటనే వైద్యులు వచ్చి పరీక్షించగా మృతిచెందినట్లు తెలిసింది. సమాచారం మేరకు రేస్‌కోర్స్ పోలీసులు అక్కడకు చేరుకుని శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బస్సులో కుప్పకూలి ప్రయాణికుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం పాతకరికలవాక్కానికి చెందిన ఉమాపతి (39) సోమవారం రాత్రి రెడ్‌హిల్స్ వెళ్లే బస్సులో ఎక్కారు. నారావారికుప్పం సమీపంలో బస్సు వెళ్తుండగా ఉమాపతి స్పృహ కోల్పోయి కుప్పకూలి మృతి చెందారు. రెడ్‌హిల్స్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

ప్రేమ వ్యవహారంలో యువకుడి ఆత్మహత్య

మహాబలిపురం, న్యూస్‌టుడే: రామనాథపురం జిల్లా రామేశ్వరానికి చెందిన హారూన్ బాషా(22). డిప్లొమా ఇన్ ఫార్మసీ చదివాడు. ప్రస్తుతం పశ్చిమ తాంబరం పరిధిలోని గోకుల్ నగర్‌లో ఉన్న తన సోదరుడు బర్కత్‌తో కలిసి ఉంటూ 'నీట్' శిక్షణ పొందుతున్నాడు. ఈ క్రమంలో తనతో పాటు శిక్షణ పొందుతున్న సహానా అనే యువతితో ప్రేమలో పడ్డాడు. ఇదిలా ఉండగా ప్రేమికుల మధ్య వారం రోజులుగా గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం హారూన్ బాషా ఫోన్‌లో ప్రేయసితో మాట్లాడాడు. అప్పుడు మళ్లీ ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు తాను ఉంటున్న అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు తాంబరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. ఘటనపై తాంబరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రైలు కిందపడి వృద్ధుడు...

చంద్రశేఖర్ (పాతచిత్రం)

వేలూరు: తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి మున్సిపాలిటీలోని న్యూటౌన్ రైల్వే గేటు సమీపంలో రైలు పట్టాలపై ఓ వృద్ధుడి మృతదేహం పడి ఉన్నట్లు అందిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి ప్యాంటు జేబులో ఉన్న లేఖను పరిశీలించారు. అందులో.. తాను వాణియంబాడి చెట్టియప్పనూరుకు చెందిన విశ్రాంత ఉద్యోగి చంద్రశేఖర్(75) అని, పెళ్లి చేసుకోలేదని, తనకంటూ ఎవరూ లేరని, వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఉంది. అంత్యక్రియలకు అయ్యే ఖర్చుల నిమిత్తం రూ.25వేలు తన జేబులోనే ఉన్నాయని రాసి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

భవన నిర్మాణ కార్మికుడిని హత్య చేసిన తండ్రీకొడుకులు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపం సదుప్పేరి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ప్రేమ్‌కుమార్(34) కుటుంబానికి, అదే ప్రాంతానికి చెందిన కోటీశ్వరన్(54) కుటుంబానికి పాతకక్షలున్నాయి. ఇదిలా ఉండగా సోమవారం సాయంత్రం కోటీశ్వరన్, అతని కుమారుడు శక్తి(24) కలిసి ద్విచక్ర వాహనంపై కస్బా సమీపంలోని ఆర్ఎన్ పాలయం బజారుకు వెళ్లారు. అక్కడ వాహనాన్ని పార్కు చేసేందుకు స్థలం లేకపోవడంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రేమ్‌కుమార్ ద్విచక్ర వాహనాన్ని అక్కడి నుంచి తీయాలని హారన్ కొట్టారు. దీంతో ప్రేమ్‌కుమార్, కోటీశ్వరన్ మధ్య వాగ్వాదం జరిగింది. పరస్పరం దాడి చేసుకున్నారు. స్థానికులు సర్దిచెప్పడంతో వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రేమ్‌కుమార్ చెటుప్పేరి వద్దనున్న టీ దుకాణంలో ఉండగా అక్కడకు వచ్చిన కోటీశ్వరన్, అతని కుమారుడు మారణాయుధాలతో దాడికి యత్నించారు. తప్పించుకు పారిపోతున్న ప్రేమ్‌కుమార్‌ను వెంటాడి హత్య చేసి పారిపోయారు. వేలూరు సౌత్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి నిందితుల కోసం గాలిస్తున్నారు.

వాహనాల తనిఖీలో పాల్గొన్న ట్రాఫిక్ పోలీసును ఢీకొన్న కారు
కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో మృతి

ప్యారిస్: చెన్నై పళ్లికరణైలో సోమవారం రాత్రి ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్ మేఘనాథన్ వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు అటుగా వేగంగా వచ్చిన కారుని ఆపేందుకు ప్రయత్నించారు. కారు ఆగకపోవడంతో మేఘనాథన్ తన ద్విచక్ర వాహనంపై కారుని వెంబడించారు. ఈ క్రమంలో బైక్‌ను ఢీకొన్న కారు మేఘనాథన్‌ను కొంతదూరం ఈడ్చుకెళ్లింది. ప్రమాదంలో మేఘనాథన్ ఘటనా స్థలిలోనే మృతిచెందారు. పోలీసులు కారులో మద్యం మత్తులో ఉన్న సాయిరామ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ఐదుగురికి జీవిత కారాగార శిక్ష

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా హోసూర్ సమీపం మత్తగిరి వద్ద ఉన్న చొప్పట్టికి చెందిన తిమ్మరాయప్ప కుమారుడు మోహన్‌బాబు(25) ఇంజినీరింగ్ పూర్తి చేసి ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేశాడు. శ్రీ రామ్‌సేన (తమిళనాడు) హోసూర్ నగర కార్యదర్శిగా వ్యవహరించారు. 2021లో మోహన్‌బాబు ద్విచక్ర వాహనం, మురుగేశన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఇదిలా ఉండగా 2022 జనవరి 1వ తేదీ మోహన్‌బాబుపై మురుగేశన్ కుమారుడు తిలక్(23), అతని స్నేహితులు కత్తితో దాడి చేసి హత్య చేశారు. ఇందుకు సంబంధించి మత్తగిరి పోలీసులు తిలక్, భవన్(25), మూర్తి(23), సురేష్(23), అప్పు(22), హేమంత్‌కుమార్(22)ను అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటికి వచ్చిన తిలక్‌ని 2023 మే 12వ తేదీ పాతకక్షల కారణంగా కిరాయి ముఠా హతమార్చింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు హత్య కేసు సోమవారం హోసూర్ అదనపు జిల్లా బెంచ్ న్యాయమూర్తి సంతోష్ సమక్షంలో విచారణకు వచ్చింది. నేరం రుజువు కావడంతో భవన్, మూర్తి, సురేష్, అప్పు, హేమంత్ కుమార్‌లకు జీవిత కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ప్రేయసిని హత్య చేసిన ప్రియుడు

భారతి (పాతచిత్రం), నిందితుడు ఉదయశరణ్

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లా అస్తంబట్టి సమీపం సుబ్రహ్మణ్యపురానికి చెందిన భారతి(34) ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్. స్థానికంగా ట్యూషన్ సెంటర్ నడుపుతున్నారు. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తున్న ఉదయశరణ్(49), భారతి ప్రేమించుకుంటున్నారు. ఇదిలా ఉండగా వీరి మధ్య సోమవారం రాత్రి గొడవ జరిగింది. ఆగ్రహంతో ఉదయశరణ్ ఆమె ముఖాన్ని దిండుతో అదమడంతో స్పృహ కోల్పోయింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లడంతో పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ఉదయశరణ్‌ను అరెస్టు చేశారు.

ఆలయంలో చోరీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీపం పుదుపట్టులోని పొన్నియమ్మన్ ఆలయం అర్చకుడు సెల్వం మంగళవారం ఉదయం ఆలయానికి రాగా తాళం పగులగొట్టి ఉంది. లోపలకెళ్లి చూడగా అమ్మవారి మెడలోని 3 సవర్ల బంగారు నగలు, మూలస్థానంలోని అమ్మవారి కాంస్య విగ్రహం, హుండీలోని కానుకలు కనిపించలేదు. ఆయన ఫిర్యాదు మేరకు మప్పేడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, మొగల్తూరు, పాలకోడేరు, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే

వచ్చే సమస్యలు కొత్తవి కాదు.. పరిష్కరించ లేనంత పెద్దవి కావు. కానీ అర్జీదారుడు గ్రామ, మండల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పరిష్కారానికి నోచుకోవడం లేదు. గ్రామస్థాయిలో పరిష్కరించే అవకాశమున్నా కొందరు సిబ్బంది నిర్లక్ష్యం చేయడం, పైస్థాయిలో ఉందని చెప్పడం, మామూళ్లకు అలవాటు పడటంతో ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ సమస్యలకు చిక్కుముడులు వీడటం లేదు. ఫలితంగా కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

మ్యుటేషన్ కావడం లేదు

● ఆస్తుల పంపకంలో భాగంగా ఏడేళ్ల కిందట ఎనిమిదెకరాలు మా అబ్బాయికి రాశా. నాటి నుంచి మ్యుటేషన్ కోసం తిరుగుతూనే ఉన్నా. గ్రామసభల్లో అర్జీ పెట్టుకోవడంతో రెండున్నర ఎకరాలు మ్యుటేషన్ కాగా మిగిలింది కాలేదు. అధికారులను కలుస్తున్నా పట్టించుకోవడం లేదు.
- ఏ. కాశీ, దువ్వ

తిరిగి తిరిగి.. కాళ్లు అరిగి

రెవెన్యూ సమస్యలకు మోక్షమెప్పుడో

పశ్చిమ గోదావరిలో 2023 నుంచి పీజీఆర్ఎస్‌కు 11,330 అర్జీలు రాగా 8710, ఏలూరులో సుమారు 13 వేల అర్జీలకు 7900 పరిష్కారమైనట్లు అధికారులు చూపుతున్నారు. రీసర్వే, భూ సమస్యలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఇతర రెవెన్యూ సమస్యలు కొన్ని పరిష్కారం కాకపోయినా అయిపోయినట్లు సంక్షిప్త సమాచారం పంపి చేతులు దులుపుకొంటున్నారు.

కలెక్టరేట్‌లో అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలు

17 ఎకరాలు ఉందని వచ్చింది

● కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే మాకు 17 ఎకరాల భూమి ఉందంటూ ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సమస్య పరిష్కరించాలని గ్రామ, మండల కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం కాకపోవడంతో ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం పడలేదు.
- ముక్కు రాధ, కొప్పర్రు, నరసాపురం మండలం

గ్రామస్థాయిలో అవకాశమున్నా..

ఉమ్మడి జిల్లాలో గ్రామస్థాయిలో పరిష్కరించే అవకాశమున్న సమస్యలను సైతం సిబ్బంది చేయడం లేదు. దీనిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. గ్రామస్థాయిలో వచ్చిన సమస్యలను వీఆర్వో పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయికెళ్లి పరిష్కరించాలి. కానీ.. చాలా వరకు జరగడం లేదు. సమస్యలను పట్టించుకోకపోవడం, ఉమ్మడి కుటుంబానికి చెందిన ఆస్తిని ఒకరిద్దరికి అనుకూలంగా పట్టాదారు పుస్తకాలు మంజూరు చేయడంతో ఇటీవల ఓ వీఆర్వోను సస్పెండ్ చేశారు.

● తమ పాస్ పుస్తకంలో దొర్లిన తప్పులను సరిచేయాలని రెండు నెలలుగా వీఆర్వో చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని దువ్వకు చెందిన ఉండ్రాజవరపు మధురిమ, భీమవరం మండలంలోని ఓ గ్రామంలో తన పొలాన్ని మ్యుటేషన్ చేయాలని ఆర్నెళ్లుగా తిరుగుతున్నా వీఆర్వో ఖాళీ లేదంటున్నారని సత్యనారాయణ వాపోయారు.

ప్రత్యేక అలంకరణలో మద్ది ఆంజనేయస్వామి

వెళ్లండి.. అడవిలోనే ఇల్లండి

అయిదేళ్ల వైకాపా ఏలుబడిలో పేదలకిచ్చేవి కాలనీలు కావు.. ఊళ్లంటూ ఊదరగొట్టారు. చివరికి చేతులెత్తేశారు. ఏలూరు గ్రామీణ మండలం శ్రీపర్రులో ఆక్వా చెరువుల చెంత ఇచ్చిన ఇళ్ల స్థలాల దుస్థితి ఇదీ. ఇటీవల వర్షాలకు విద్యుత్తు స్తంభాలంత ఎత్తులో పిచ్చి మొక్కలు మొలిచి చిట్టడవిని తలపిస్తోంది. - ఈనాడు, ఏలూరు

సేవా వనిత.. డిజి లక్ష్మి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా ఎదగాలనేది సీఎం చంద్రబాబు సంకల్పం. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు డిజిటల్ సేవలు అందించి ఉద్యోగం.. ఎంతో కొంత సంపాదించాలనే ఉద్దేశంతో 'డిజి లక్ష్మి' పథకానికి శ్రీకారం చుట్టారు. జనవరి నుంచి సేవలు విస్తృతం కానున్నాయి.

జిల్లాకు ఒకటి చొప్పున ప్రయోగాత్మకంగా కామన్ సర్వీసు సెంటర్ (కియోస్క్)ను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఏలూరు, తణుకులో నెలకొల్పారు.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 353 మంది సభ్యులు సీఎస్సీ ఐడీలో జనరేట్ అయ్యారు. ఒక స్లమ్ లెవల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్)లో 30 నుంచి 35 వరకు స్వయం సహాయక సంఘాలు ఉంటాయి. ఒక ఎస్ఎల్ఎఫ్‌కు ఒక డిజి లక్ష్మిని ఎంపిక చేస్తారు. వీరు 250-300 ఇళ్ల పరిధిలో మీ-సేవా కేంద్రాల తరహాలో సేవలు అందజేస్తారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 170, ఏలూరు జిల్లాలో 183 కియోస్కో కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.

● విద్యుత్తు బిల్లు, ఆస్తి, నీటి పన్ను, రైలు, బస్సు సినిమా టికెట్లు, టెలిఫోన్ బిల్లు, ఈ-శ్రమ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీమా, పెట్టుబడులు, చెల్లింపులు, వృద్ధ సాయం, ఆరోగ్యం తదితర 250 రకాల సేవలు పొందే అవకాశం ఉంది. తద్వారా ప్రతి నెలా రూ.30 వేల వరకు ఆదాయం ఆర్జించే అవకాశం ఉంది. కియోస్క్, ప్రింటర్, పరికరాల కొనుగోలుకు రూ.2.92 లక్షలు బ్యాంకు రుణం ఇస్తారు. దాన్ని వాయిదాల్లో చెల్లించాలి.

'టెట్'కు పక్కా ఏర్పాట్లు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని జేసీ అభిషేక్ గౌడ ఆదేశించారు. సంబంధిత అధికారులతో మంగళవారం దూరవాణి సదస్సు నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు ఏలూరు సమీపంలోని వట్లూరులో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పించాలన్నారు. అభ్యర్థులు తమ సమస్యలు చెప్పుకొనేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. 90523 91111, 96036 57499 నంబర్లకు ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల వరకు ఫోన్ చేసి సమస్యలు చెప్పవచ్చని సూచించారు.

గంటన్నర ముందు చేరుకోవాలి

అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంటన్నర ముందు చేరుకోవాలని జేసీ తెలిపారు. ఉదయం 9.30 గంటల తర్వాత, మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌పై అభ్యర్థి ఫొటో లేకపోతే రెండు ఫొటోలు వెంటతెచ్చుకోవాలని తెలిపారు. తప్పులుంటే సంబంధిత పరీక్ష కేంద్రం విభాగాధికారికి తెలియజేయాలన్నారు. చరవాణులు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని స్పష్టం చేశారు. సమయం పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోనే ఉండాలని తెలియజేశారు.

తొలుత అతిక్రమణ.. ఆపై ఆక్రందన!

పట్టణ ప్రణాళిక నిబంధనలు పాటించని యజమానులు

● పట్టణ ప్రణాళిక నిబంధనలు పాటించకుండా జంగారెడ్డిగూడెంలో కట్టిన ఓ భవనంలో ఇటీవల ఓ ఆసుపత్రి ఏర్పాటైంది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేక భవనంలో నిర్వహిస్తున్న ఆసుపత్రికి ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం మంజూరు కాలేదు.

● పట్టణ నడిబొడ్డున అన్ని సదుపాయాలతో వాణిజ్య సముదాయం కట్టినా పట్టణ ప్రణాళిక నిబంధనలు అతిక్రమించడంతో నివాస అనుమతి రాలేదు. దీని వల్ల ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఈ భవనం అద్దెకు తీసుకునేందుకు వెనక్కి తగ్గింది. పక్కనే నిబంధనల ప్రకారం ఉన్న భవనంలో పెట్టడానికి ఒప్పందం చేసుకుంది.

● నిబంధనలు అతిక్రమించి సెల్లార్ కట్టడం వల్ల అధికారులు ఛార్జిషీట్లు దాఖలు చేయడంతో కోర్టు చుట్టూ తిరుగుతున్నారొక భవన యజమాని. రూ.లక్షల్లో అపరాధ రుసుం కట్టాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారు.

పడరాని పాట్లు

భవన యజమానులు సరైన అవగాహన లేక పట్టణ ప్రణాళిక విభాగంలో తీసుకున్న ప్లాన్ అప్రూవల్ ప్రకారం కట్టకుండా క్రమబద్ధీకరణల కోసం పాట్లు పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన కొందరు ఎల్‌టీపీలు, ఇంజినీర్లు సరైన మార్గదర్శనం చేయటం లేదు. దీని వల్ల రూ.లక్షలు, కోట్లు పెట్టి కట్టిన భవనాలు అక్రమ కట్టడాలుగా నిలుస్తున్నాయి. జంగారెడ్డిగూడెం లాంటి మెట్ట ప్రాంతంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. అతిక్రమణలకు అపరాధ రుసుం రూపంలో పెద్దఎత్తున చెల్లించాల్సి వస్తుండటంతో చాలా మంది తలలు పట్టుకుంటున్నారు.
- జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే

జంగారెడ్డిగూడెంలో నిబంధనలు అతిక్రమించి కట్టిన ఓ వాణిజ్య భవనం

గడిచిన నాలుగేళ్లలో...

ఏటా వందల సంఖ్యలో కొత్త ఇళ్లు కడుతున్నారు. గత నాలుగేళ్లలో జంగారెడ్డిగూడెంలో 1,335 ఇళ్లు, దుకాణాలు కట్టారు. ఇవి కాక అనుమతుల దశల్లో ఉన్నవి చాలానే ఉన్నాయి.

అదే లెక్కల్లో..

వేలల్లో కట్టడాలు కడుతుంటే వందల్లో అతిక్రమణలు ఉంటున్నాయి. పట్టణంలో ఇప్పటి వరకు 435 భవనాలు నిబంధనలు అతిక్రమించి కట్టినవి ఉన్నట్లుగా గుర్తించి పురపాలక అధికారులు నోటీసులు ఇచ్చారు. వీరంతా బీపీఎస్‌లో క్రమబద్ధీకరించుకోవాల్సిందే. లేకుంటే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది.

కోర్టులో.. తీవ్ర అతిక్రమణలు ఉన్న 80 భవనాలకు సుమారు రూ.4 కోట్ల వరకు పురపాలక సంఘం అపరాధ రుసుం విధించింది. పైగా ఇవే 80 కట్టడాలపై కోర్టులోను ఛార్జిషీట్లు దాఖలు చేశారు. దీంతో వీరంతా కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

అవగాహన కల్పిస్తున్నాం..

వందల్లో నిర్మాణ దారులు నిబంధనలు పాటించడం లేదు. మా సిబ్బంది మొత్తుకున్నా చాలా మంది పట్టించుకోవడం లేదు. తీరా అది అనధికారికమని తెలిశాక బాధపడుతున్నారు. దీనిపై మేము అవగాహన సదస్సులు పెడుతున్నామని పురపాలక కమిషనర్ కేవీ రమణ పేర్కొన్నారు.

పరేషన్ అవసరం లేదు

మండవల్లి, న్యూస్‌టుడే: ఒకప్పుడు కొత్త రేషన్‌కార్డు కావాలన్నా.. పిల్లల పేర్లు కలపాలన్నా.. కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరగాలి. ఈ ఇబ్బందులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది. డిజిటల్ సహాయకులకు బాధ్యతలను అప్పగించారు. జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో, జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్నవారికి జనవరిలో కొత్త రేషన్ కార్డులు అందిస్తారు.

కొత్తగా వివాహమైతే ఇలా..

కొత్తగా పెళ్లైన దంపతులు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో పెద్ద ప్రక్రియ ఉండేది. ముందుగా మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ వ్యవధిలో లబ్ధిని కోల్పోయేవారు. ఇకపై అటువంటి ఇబ్బందులు ఉండవు. భార్యాభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత రేషన్‌కార్డు, పెళ్లి ధ్రువపత్రం తీసుకుని సచివాలయానికి వెళ్తే ప్రభుత్వ వెబ్‌సైటులో మ్యారేజీ స్ప్లిట్ ఆప్షన్‌లో నమోదు చేస్తారు. వారికో నంబర్ కేటాయించి దాని ఆధారంగా ఈకేవైసీ చేస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడ నుంచి అనుమతి పొందగానే కార్డును మంజూరు చేస్తారు. ఇంతలో అత్తవారింట్లో రేషన్ అందజేస్తారు.

పిల్లల పేర్లు కలపాలంటే..

పిల్లల ఆధార్, జనన ధ్రువపత్రాలు, తల్లిదండ్రుల రేషన్ కార్డు వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపిస్తారు. వారు అనుమతించగానే కార్డులో పేర్లు కలుస్తాయి. పూర్తి వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తెలిపారు. కార్డులో చిరునామా మార్పులకు కూడా అవకాశం ఉందని చెప్పారు.

సక్షం.. ఇదిగో నిర్లక్ష్యానికి సాక్ష్యం

☛ ఉంగుటూరులోని 183వ నంబరు అంగన్‌వాడీ కేంద్రానికి పంపిణీ చేసిన నీటి శుద్ధి యంత్రం పని చేయట్లేదు. విద్యుత్తు కనెక్షన్ ఇస్తుంటే కేంద్రమంతా కరెంటు సరఫరా నిలిచిపోతోంది.

● భీమడోలు మండలం గుండుగొలనులోని 19వ నంబరు కేంద్రానికి ఇచ్చిన యంత్రం పని చేయట్లేదు. పోలసానిపల్లిలోని 14వ నంబరు కేంద్రానికిచ్చిన యంత్రం ఇంకా బిగించలేదు.

● కొయ్యలగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టులో 43 కేంద్రాలను 'సక్షం' పథకానికి ఎంపిక చేశారు. అన్ని కేంద్రాల్లో నీటి శుద్ధి యంత్రాలు బిగించారు. కానీ కనెక్షన్ ఇవ్వలేదు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి.

పరిశీలన

జిల్లాలో మొత్తం ప్రాజెక్టులు	10
అంగన్‌వాడీ కేంద్రాలు	2,255
సక్షంకు ఎంపికైనవి	855

ఉంగుటూరు, భీమడోలు, కొయ్యలగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: మాతాశిశు సంరక్షణలో ఎంతో కీలకమైన అంగన్‌వాడీ కేంద్రాల పురోగతికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా పిల్లల ఆరోగ్యం, మెరుగైన వసతులే లక్ష్యంగా కొన్ని కేంద్రాలను 'సక్షం' (స్టిమ్యులేటింగ్ అడ్వాన్స్‌డ్ నాలెడ్జ్ ఫర్ సస్టెయినబుల్ హెల్త్ మేనేజ్‌మెంట్)కు ఎంపిక చేసింది. ఈ కేంద్రాలకు పంపిణీ చేసిన నీటి శుద్ధి యంత్రాలు కొన్నిచోట్ల బిగించకపోవడం, పని చేయకపోవడంతో చిన్నారులకు సురక్షిత నీరు అందడం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది.

సక్షం పథకం కింద ఆయా కేంద్రాలకు నీటి శుద్ధి యంత్రాలను సరఫరా చేశారు. జిల్లాలో చాలా చోట్ల వీటిని బిగించలేదు. మరికొన్ని పని చేయకపోవడంతో మూలకు చేరాయి. పలు చోట్ల విద్యుత్తు సౌకర్యం కల్పించలేదు. దీంతో చిన్నారులు కుళాయి నీటిపైనే ఆధారపడుతున్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాలకు ట్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనిపై మాతా శిశు సంక్షేమ శాఖ పీడీ శారద మాట్లాడుతూ చింతలపూడి ఐసీడీఎస్ పరిధిలో గుత్తేదారులు నీటి శుద్ధి యంత్రాలను బిగిస్తున్నారని, త్వరలో మిగతా ప్రాంతాల్లో కూడా పూర్తి చేస్తారని చెప్పారు.

11న ఉద్యోగ మేళా

ఉంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉంగుటూరులోని విడిది కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి కరపత్రాలను ఎమ్మెల్యే ధర్మరాజు స్థానిక విడిది కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. పదో తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన వారు మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ఆ భారం మోయలేం

లారీ యజమానుల ఆవేదన 12లో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలనకు పరీక్షలు నిర్వహించే వరకు వేచి ఉండాల్సిన పనిలేకుండా ఎప్పటికప్పుడే తెలుసుకునేందుకు ప్రభుత్వం సరికొత్త విధానం అమల్లోకి తెచ్చింది. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని ఎంతమంది విద్యార్థులు అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి 'క్లికర్' విధానం ఇటీవల ప్రవేశపెట్టింది.

సాంకేతిక పరికరాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పాఠం అర్థమైందా.. అడుగుతోంది 'క్లికర్'

ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్, ఎంఐటీ విశ్వవిద్యాలయాలు, సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాల్లో అమలవుతున్న క్లికర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్ రెస్పాన్స్ విధానాన్ని సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టారు. పాఠం చెప్పి, దానిపై వీడియో చూపించి పిల్లల్ని ప్రశ్నలు అడుగుతారు. ప్రతి విద్యార్థీ తమ చేతిలో ఉన్న క్లికర్ పరికరంతో సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

విజయవంతమైతే అన్నింటా..

ఆయా పాఠశాలల్లో ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు సేకరించిన క్లికర్ ఆధారిత డేటా అంతా విశ్లేషిస్తారు. విద్యార్థులు తరచూ ఏ అంశంలో ఇబ్బంది పడుతున్నారో గుర్తిస్తారు. వెనుకబడిన వారికి హోమ్‌వర్క్ ఇస్తారు. లీప్ యాప్ ద్వారా దానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను తల్లిదండ్రులకు పంపిస్తారు. ఈ విధానం విజయవంతమైతే అన్ని ఉన్నత పాఠశాలల్లోనూ అమలు చేస్తామని సమగ్ర శిక్షా ఏలూరు ఏఎస్‌వో రామకృష్ణ, పశ్చిమగోదావరి ఏపీవో స్వామి తెలిపారు.

ఒక్కో జిల్లాకు రెండేసి ఎంపిక

రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో జిల్లాకు రెండేసి బడులు చొప్పున 52 పాఠశాలలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఆయా బడుల్లో 9వ తరగతి విద్యార్థులకు 'క్లికర్' సాంకేతిక పరికరాలను అందించారు. ఏలూరు జిల్లాలో లింగపాలెం మండలం ధర్మాజీగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల, దెందులూరు మండలం కొవ్వలి జడ్పీ ఉన్నత పాఠశాల ఉన్నాయి. ఒక్కో బడిలో 60 మందికి క్లికర్‌లు అందించారు.

బాలోత్సవ్ భళా

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ నెల 11 వరకు నిర్వహించే అమరావతి బాలోత్సవం- పిల్లల పండగ మంగళవారం ప్రారంభమైంది. దీనికి వివిధ ప్రాంతాల నుంచి రావడంతో పీబీ సిద్ధార్థ కళాశాల మైదానం విద్యార్థులతో కిటకిటలాడింది. వేదికలపై శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలు చేసి హోరెత్తించారు. వ్యాసరచన, వక్తృత్వం, కథారచన, కార్టూనిస్ట్, అంతర్జాలంలో అన్వేషణ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. లఘు నాటికల్లో తమ నటనతో ఆహూతులను కదలనివ్వకుండా చేశారు. మట్టితో వివిధ కళాకృతులను అద్భుతంగా మలిచారు. విచిత్ర వేషధారణలో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. దేశభక్తి గీతాలు ఆలపించారు. పోటీల్లో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శనలు చేసి ఆహూతులను, తోటి విద్యార్థులు, న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు.

జమీందారుగా మంత్రి సుభాష్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పెదపాడులో 'ఎవరది' సినిమా షూటింగ్ సందడి నెలకొంది. మెగా మూవీ క్రియేషన్స్ సమర్పణలో గ్రామంలోని పిన్నమనేని వీర రాఘవయ్య భవంతిలో మంగళవారం సినిమా చిత్రీకరణ జరిగింది. మంత్రి వాసంశెట్టి సుభాష్ జమీందారు పాత్ర పోషించారు. మంత్రితో పాటు మరి కొంత మంది నటులపై సన్నివేశాలు చిత్రీకరించారు. తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. పల్లెల్లో మూఢ నమ్మకాలు ప్రధానాంశంగా సాగుతున్న ఈ చిత్రానికి కథనాయకుడు జాలా అరవింద్ కాగా... జుత్తిగ వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు.

వరద బాధితులకు రూ.12.86 కోట్లు విడుదల

ఈనాడు, అమరావతి: ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో గోదావరి వరద కారణంగా ముంపు బారిన పడిన అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని కుటుంబాలకు సహాయంగా ప్రభుత్వం రూ.12.86 కోట్లు విడుదల చేసింది.

WANTED

పాలకొల్లులో ప్రముఖ బ్యాంకింగ్ సంస్థనందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ/యువకులు కావలెను.
Age: 18 సం॥ నుండి 50 సం॥లోపు
❖ సేల్స్ ఆఫీసర్స్ - 10 (M/F)
❖ సేల్స్ మేనేజర్స్ - 50 (M/F)
❖ బ్రాంచ్ మేనేజర్స్ - 2 (Any Financial Sector 3 Yrs. Exp.)
❖ కంప్యూటర్ ఆపరేటర్స్ - 5 (M/F)
Qul: 10th to డిగ్రీ
ఇంటర్వ్యూ: 12-12-2025 శుక్రవారం
SVB Quasi Banking..
D.No.37-4-11/A, కరణాల వారి వీధి, అబ్బాయి గారి హాస్పిటల్ దగ్గర, SBI ATM పాలకొల్లు W.G.Dt.
99668 62649

తేమ చూసేయ్.. తేరగా తీసేయ్

పరిశీలన మేస్త్రీలకు అప్పగింత

ఈనాడు-ఏలూరు

ఆరుగాలం కష్టించి వరి పండించిన రైతులు పంటను విక్రయించుకోవడానికి నానాపాట్లు పడుతున్నారు. ధాన్యంలో తేమ శాతం ఎంత ఉందో చూపించుకోవడానికి టెక్నికల్ అసిస్టెంట్ కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి. చాలా కేంద్రాల్లో వీరికి బదులు ముఠామేస్త్రీలు పరిశీలిస్తున్నారు. వారి దయపైనే పంట అమ్మకం ఉంది.

చింతలపూడి వద్ద ఓ కల్లంలో తేమ శాతం పరిశీలన

నిబంధనల ప్రకారం రైతుసేవా కేంద్రాల్లో ఉండే టెక్నికల్ అసిస్టెంట్ ధాన్యం కల్లాల వద్దకు వెళ్లి తేమ శాతం చూడాలి. ఇందుకు ప్రభుత్వం యంత్రాలిచ్చింది. అందులో నమూనా ధాన్యం పోస్తే ఎంత ఉందో తెలుస్తుంది. ఆర్ఎస్‌కేల వద్దకు రైతులు పట్టుకెళితే వారి కళ్ల ఎదుటే చూసి చెబుతారు. కానీ చాలా కొనుగోలు కేంద్రాల పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్‌కు బదులు ధాన్యం బస్తాలు లారీల్లోకి లోడు ఎత్తే వారు చూస్తున్నారు.

అదనంగా తూకం..

ఇప్పటికే లింగపాలెం మండలం యడవల్లిలో తేమ శాతం కొలిచే విషయంలో లోపాలు చోటుచేసుకున్నాయి. కొందరు సిబ్బంది డబ్బులు ఆశించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో పౌర సరఫరాలు, వ్యవసాయం, సహకార శాఖ అధికారులు ఏం జరిగిందో విచారణ చేస్తున్నారు. ఎక్కువ తేమ ఉందని రైతులను బెంబేలెత్తించి 40 కిలోల బస్తాకు 41.300 కిలోలు తీసుకుంటున్నారు. కిలో సంచి బరువు 400 నుంచి 450 గ్రాములు ఉంటుంది. అయినా ఎక్కువ తీసుకుంటున్నారు. మిగిలిన చోట్ల తేమశాతం లెక్కించే విషయంలో సిబ్బంది చేతివాటంపై ఆరోపణలు రావడంతో అధికారులు విచారణ నిర్వహించారు. రైతు సేవా కేంద్రాల్లో ఉండే టెక్నికల్ అసిస్టెంట్లు ఒక్కరే తేమశాతం చూడాలని ఇతరులు ఎవరూ దీన్ని లెక్కించకూడదని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలిపారు.

వారి చేతిలోనే రైతు బతుకు

టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చినా ఇప్పటికీ కొందరు తేమ శాతం లెక్కించటానికి ఇతరులపై ఆధారపడుతున్నారు. 17 శాతం ఉంటేనే కొనుగోలు చేయాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరబెట్టి తీసుకురావటం లేదా ఎక్కువ శాతానికి కొంత వరకు ధాన్యం పట్టుకుని చెల్లింపులు చేస్తారు. టెక్నికల్ అసిస్టెంట్లకు బదులు ఎవరుపడితే వారు వెళ్లి శాతాలు చూడటంపై ఉన్నతాధికారులే స్పందించాలి. పైగా కల్లాల వద్దకు పొద్దున్నే వెళ్లి రైతును పిలవకుండానే శాతాలు చూస్తున్నారు.

(c) eenadu

ఆ భారం మోయలేం

లారీల ఫిట్‌నెస్ ఫీజు పెంపుపై యజమానుల ఆవేదన

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: 15 ఏళ్లు దాటిన లారీలకు సామర్థ్య పరీక్షల నిర్వహణకు చెల్లించాల్సిన మొత్తాన్ని కేంద్రం భారీగా పెంచేసింది. అందులోనూ 12 ఏళ్లు దాటిన వాహనాలపై మరింత భారం మోపింది. దాని వల్ల ఏటా రూ.లక్షలు అదనపు భారం పడుతోందని లారీల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతగా నిలవాల్సిన ప్రత్యామ్నాయ ఇంత అన్యాయం చేయడం దారుణమని వాపోతున్నారు. దక్షిణ భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మంగళవారం అర్ధరాత్రి నుంచి లారీలు నిలిపివేయాలని నిర్ణయించగా.. తర్వాత వాయిదా వేశారు.

లారీ ఫిట్‌నెస్ ఫీజు చెల్లింపు వివరాలు (రూ.లలో)

వాహనాల రకం	పాత	కొత్తగా	ప్రస్తుతం
13-15 ఏళ్లు	1000	5,000	6,000
16-20 ఏళ్లు	1500	12,500	14,000
20 ఏళ్లు +	3000	25,000	28,000

ఉభయ జిల్లాల్లో లారీలు- 30,150

వాటిలో 12 ఏళ్లు పైబడినవి- 8,966

ఏటా పెరగనున్న ఆర్థిక భారం సుమారుగా- రూ.20.44 కోట్లు

కష్టంగా మారింది..

లారీల నిర్వహణ గతంలోనే బాగుండేది. రాను రాను కష్టంగా మారిపోయింది. కేంద్రం పెంచిన ఫీజులతో ఒక లారీకి ఏడాదికి రూ.35వేల భారం పడుతుంది. ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఉన్న లారీలు అమ్ముకుని ఇంటి వద్ద కూర్చోవాల్సిందే. - జి.నాగేశ్వరరావు, లారీల యజమాని, భీమవరం

కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి..



లక్షల మంది ఆధారపడి బతుకుతున్న రంగం ఇది. కనీస ఆలోచన లేకుండా కసరత్తు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఇలా వ్యవహరించడం సరైంది కాదు. ఇబ్బందులు తట్టుకోలేక గతం కంటే లారీల సంఖ్య బాగా తగ్గించేశాం. మా కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. - కె.వెంకటేశ్వరరావు, లారీల యజమాని, భీమవరం

ముహూర్తం కుదరడం లేదా?

ప్రారంభానికి నోచుకోని రైతు బజారు

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండిలోని రైతు బజారు నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. 2018లో అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ రూ.45 లక్షల అంచనాతో రైతు బజారు నిర్మాణ పనులు ప్రారంభించారు. 2019 నాటికి 50 శాతం నిర్మాణం పూర్తయ్యింది. సార్వత్రిక ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి. 2024లో మళ్లీ కామినేని ఎమ్మెల్యే అయ్యే వరకు దానిని పట్టించుకునే నాథుడే లేడు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన వరుస కథనాలకు స్పందనగా రూ.25.90 లక్షలు మంజూరు కావడంతో ఆరు నెలల కిందట నిర్మాణం పూర్తి చేశారు. కానీ అప్పటి నుంచి దీనిని ప్రారంభించలేదు. రైతు బజారు ప్రారంభిస్తే మండలంలోని 23 పంచాయతీల్లోని 30 వేల కుటుంబాలకు ఉపయుక్తంగా ఉంటుంది. దీనిపై మార్కెట్ యార్డు కార్యదర్శి ప్రసాద్ స్పందిస్తూ.. వీలైనంత త్వరగా దీనిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దాటితే ఏలూరు పడితే కొల్లేరు

మండవల్లి మండలం [illegible] సమీపంలోని వంతెన రక్షణగోడలు శిథిలమయ్యాయి. ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఏలూరు నుంచి కైకలూరు వెళ్లే ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏమాత్రం అదుపుతప్పినా కొల్లేరులో పడిపోయే ప్రమాదం ఉంది. -ఈనాడు, మండవల్లి

తీరంలో ఆలివ్‌రిడ్లే తాబేలు కళేబరం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు మండలం కేపీ పాలెంసౌత్‌లోని సముద్ర తీరానికి మంగళవారం ఆలివ్ రిడ్లే తాబేలు కళేబరం కొట్టుకు వచ్చింది. దీని బరువు 25 కిలోల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. పునరుత్పత్తి కాలంలో ఈ తాబేళ్లు సుదూర ప్రాంతాల నుంచి తీరానికి తరలివస్తుంటాయి. ఈ క్రమంలో కొన్ని సముద్రంలో వేసే వేటకు వినియోగించే సామగ్రి ప్రభావంతో గాయపడి, వలల్లో చిక్కుకుని మృత్యువాత పడుతుంటాయి.

నిత్యావసర సరకుల ధరలు నియంత్రించాలి: జేసీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అధికారులు పర్యవేక్షించాలని జేసీ అభిషేక్ గౌడ ఆదేశించారు. జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. అధ్యక్షతవహించిన జేసీ మాట్లాడుతూ ప్రకృతి సాగుద్వారా పండించిన కూరగాయల విక్రయానికి ప్రతి రైతు బజార్‌లో రెండేసి దుకాణాలు కేటాయించాలన్నారు. ఆహార పదార్థాలు, కూరగాయలకు రంగులు వేసి విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రైతు బజార్లలో నిర్దేశించిన ధరలకంటే ఎక్కువకు కూరగాయలు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా, ఉద్యాన శాఖ డీడీ పాజా నాయక్, మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ★ రైతు ఉత్పత్తిదారుల సంఘాల జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఉత్పత్తిదారుల సంఘాలు ప్రగతి సాధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ప్రగతి సాధిస్తున్న విధంగానే ఆయిల్‌పామ్, కొబ్బరి తోటల సాగును కూడా ప్రోత్సహించాలన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు తగిన ప్రాధాన్యమివ్వాలని సూచించారు. జిల్లా [illegible] బీమేశ్వరరావు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ విజయ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న అభిషేక్ గౌడ

తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ స్వరాజ్ సాధన సమితి నాయకుడు పోలవరపు హరికృష్ణ కోరారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏలూరులో జాతీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల్లో మాల, మాదిగల తర్వాత రెల్లి కులం వారికి రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయాలని కోరారు. దళిత వాడల్లో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 12 అంశాలతో కూడిన అజెండాను రూపొందించారు. మాజీ ఎమ్మెల్సీ రామ సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే ఎలీజా, పెరికె వరప్రసాదరావు, ఎం.జాన్‌గురునాథ్, బండి వెంకటేశ్వరరావు, వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరికృష్ణ

ఆశ్రమ పాఠశాలల్లో సంరక్షణ గాలికేనా!

● కె.ఆర్.పురం ఐటీడీఏ పరిధిలోని జీలుగుమిల్లి మండలంలోని ఓ ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని గర్భం దాల్చిన విషయం తాజాగా బయట పడింది. అధికారులు దానిని కప్పిపుచ్చేందుకు నానా తిప్పలు పడుతున్నారు. ఆ విద్యార్థిని రెండేళ్ల నుంచి వచ్చే వరకు గుర్తించ లేకపోవడం ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితికి అద్దం పడుతోంది.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జిల్లా మన్యంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల రక్షణ గాలిలో దీపంగా మారిందనడానికి జరుగుతున్న ఘటనలే రుజువు. కూటమి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. వసతి గృహాల సంరక్షకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యంతో కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. అనుకోని ఘటనలు జరిగిన సందర్భంలో కూడా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా కప్పిపుచ్చేందుకు యత్నిస్తున్నారు.

డొల్లతనం తేటతెల్లం..

ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చాలా చోట్ల పనిచేయటం లేదు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ప్రాథమిక వైద్య సేవల కోసం తెదేపా ప్రభుత్వంలో నియమించిన రెసిడెన్షియల్ ఏఎన్ఎంలను గత వైకాపా ప్రభుత్వం తిరిగి పునర్నియమించ వేయకుండా వదిలేసింది. దీంతో సమీప పీహెచ్‌సీలు, గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ప్రతి గురువారం ఆశ్రమ పాఠశాలలను సందర్శించి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాలు కూడా మొక్కుబడి తంతుగా మారింది.

అడిగే వారు లేకనే..

రెండేళ్ల కిందట ఆశ్రమ పాఠశాలల్లోకి ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా ఇతరులను ఎవరినీ అనుమతించకూడదని జస్టిస్ హైకోర్టు ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడి పోస్టు 2022 జూన్ నుంచి ఖాళీగా ఉండటంతో ఇన్‌ఛార్జులతో నెట్టుకొస్తున్నారు. గత ఏడాది సెప్టెంబరులో డీడీగా జగన్నాథరావు బాధ్యతలు చేపట్టారు. బుట్టాయగూడెం ఏటీడబ్ల్యూవో పోస్టులో మూడు నెలలుగా ఇన్‌ఛార్జి కొనసాగుతున్నారు. ఇక్కడ పనిచేసిన ఏటీడబ్ల్యూవో జీలుగుమిల్లి మండలానికి బదిలీ కావడంతో జీలుగుమిల్లి వసతిగృహం సంరక్షణాధికారి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ● 'సీసీ కెమెరాల మరమ్మతులు చేయిస్తున్నాం. సదుపాయాల మెరుగు చర్యలు తీసుకుంటున్నాం' అని డీడీ జగన్నాథరావు తెలిపారు.

మండలాలు: బుట్టాయగూడెం, పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి

	ఆశ్రమ పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
బాలురు	16	2,279
బాలికలు	13	3,007

ముంపు నివారణకు లైడార్ సర్వే

ఈనాడు, అమరావతి: గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతో పాటు డెల్టా ప్రాంతంలో ముంపు నివారణకు లైడార్ సర్వే చేపడుతున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇందుకోసం రూ.13.4 కోట్లు మంజూరు చేశామని, గోదావరి ఆయకట్టు ప్రాంతంలో సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. మంగళవారం ఆయన సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. గోదావరి జిల్లాల్లో ముంపు నివారణతో పాటు లాకులు, గేట్ల మరమ్మతులకు సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని ఆదేశించారు. 'గోదావరి డెల్టాకు నాటి ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడూ ఎవరూ చేయని ద్రోహం చేశారు. డెల్టా ఆధునికీకరణకు నిధులున్నా పనులు చేయకపోగా, సగంలో ఆగిన పనులను ముందుగా రద్దు చేసేసి ఆధునికీకరణ పనులకు సైంధవుడిలా అడ్డుపడ్డారు.' అని మంత్రి పేర్కొన్నారు. వెంటనే లైడార్ సర్వే పూర్తి చేసి డెల్టా ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సమగ్రంగా ఉద్యోగుల వివరాలు నమోదు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా పరిషత్ యాజమాన్యంలో పని చేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగులకు సంబంధించిన సేవా వివరాలను డిజిటల్ రూపంలో సమగ్రంగా నమోదు చేయనున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. జడ్పీ సమావేశ ప్రాంగణంలో ఉద్యోగులకు సంబంధించిన ఎస్ఆర్, ఇతర ప్రధాన పత్రాల పరిశీలన, సేవా వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ సేవా వివరాలు డిజిటల్ రూపంలో నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగులకు అనేక లబ్ధి చేకూరుతుందన్నారు. ఉద్యోగోన్నతులు, బదిలీలు, సీనియారిటీ జాబితాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో వేగవంతమైన, పారదర్శక నిర్ణయాలు తీసుకునేందుకు ఈ డేటా ఉపయోగపడుతుందన్నారు. జిల్లా పరిషత్ [illegible] ఇతర కీలక అధికారులు, పరిపాలనాధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

స.హ.చట్టంపై అవగాహన అవసరం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు(స.హ.) చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఏలూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స.హ. చట్టంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన రుసుము చెల్లిస్తే కోరిన దస్త్రాలు అర్జీదారులకు ఇవ్వాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించే వేలిముద్రలు, వీలునామా కాపీలు, జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ దస్త్రాలను ఇతరులకు ఇవ్వడం సాధ్యపడదన్నారు. దీనికి సంబంధించిన నకళ్లు కావాలంటే సివిల్ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, సదరు న్యాయస్థానం ఆదేశాల మేరకు సంబంధిత దస్త్రాలను న్యాయస్థానానికి దాఖలు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాల్లో నిర్వహించే రికార్డులు, వాటికి సంబంధించి సమాచారం ఆర్టీఐ పరిధిలోకి వచ్చే అంశాలను వివరించారు. సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు సుధాకర్, మర్గాని శ్రీనివాసరావు, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు

బెదిరింపు కాల్స్‌కు భయపడొద్దు: డీఈవో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో అవకతవకలు జరిగాయంటూ ఆహార తనిఖీ అధికారి పేరుతో నారాయణ అనే వ్యక్తి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడితే ఎంఈవోలు, హెచ్ఎంలు భయపడొద్దని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 70754 19890, 85956 52399 నంబర్లతో ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయన్నారు. ఇటువంటి ఫోన్లు వస్తే రికార్డు చేసుకొని ఎస్పీ కార్యాలయంలో నేరుగా లేదా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. బెదిరింపు కాల్స్ చేసేవారికి సొమ్ము చెల్లించవద్దన్నారు.

గర్భం దాల్చిన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని ఓ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థిని గర్భం దాల్చినట్లు తెలిసింది. బుట్టాయగూడెం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఈ బాలిక జీలుగుమిల్లి మండలంలో చదువుతున్నట్లు సమాచారం. ఆమె అనారోగ్యంతో ఉండటంతో సిబ్బందికి అనుమానం వచ్చి వైద్య పరీక్షలు చేయించారు. ప్రస్తుతం ఏడో నెల గర్భవతి నిర్ధరణ అయినట్లు చెబుతున్నారు. బాలికను మెరుగైన పరీక్షలు, వైద్యానికి జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఐటీడీఏ అధికారి ఆసుపత్రిని సందర్శించి బాలిక ఆరోగ్య స్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

దేవాదాయశాఖ ఆక్రమిత భూమి స్వాధీనం

దెందులూరు, న్యూస్‌టుడే: శ్రీరామవరంలోని సీతారామ స్వామి దేవస్థానానికి సంబంధించి ఆరు దశాబ్దాలుగా ఆక్రమణలో ఉన్న రూ.3.50 కోట్ల విలువ చేసే 5.735 ఎకరాల భూమిని కోర్టు ఉత్తర్వుల మేరకు దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన కామిరెడ్డి హరినాథబాబు, భాస్కరరావు ఆర్ఎస్ నం.171, 172లోని 3.735 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోట, రెండు ఎకరాల్లో ఖాళీ భూమిని ఆక్రమించారు. ఆ భూమిపై దేవస్థానం అధికారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పు మేరకు భూమిని స్వాధీనం చేసుకొని దేవాదాయ శాఖ జిల్లా అధికారి కూచిపూడి శ్రీనివాస్ సమక్షంలో ఆలయ ఈవో కలగర శ్రీనివాసరావుకు అప్పగించారు. దీంతో ఈ భూమిలోకి ఎవరు ప్రవేశించినా శిక్షార్హులని హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారులు ఎ.రవిశంకర్, కె.నాగేశ్వరరావు, ప్రకృతమ్మ, పి.వి. కృష్ణంరాజు, ఆలయ సిబ్బంది, రెవెన్యూ, పోలీసులు పాల్గొన్నారు.

భూమి వద్ద హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అధికారులు

జిల్లా అగ్నిమాపక అధికారి బాధ్యతల స్వీకరణ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: జిల్లా అగ్నిమాపక శాఖ అధికారిగా సీహెచ్.రత్నబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తోట శ్రీనివాసరావు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. రత్నబాబు గతంలో జిల్లా అగ్నిమాపక అధికారిగా పని చేశారు. ఆ సమయంలోనే ఆయన ప్రాంతీయ అగ్నిమాపక అధికారిగా ఉద్యోగోన్నతి పొందారు. దీంతో ఆయన ఆరు నెలల పాటు నాగపూర్‌లో శిక్షణకు వెళ్లారు. పూర్తి చేసుకున్న అనంతరం మళ్లీ ఇక్కడే విధుల్లో చేరారు. ఆయనకు త్వరలో ప్రాంతీయ అధికారిగా ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వనుంది. కొత్తగా విధుల్లో చేరిన ఆయన్ను అగ్నిమాపక జిల్లా సహాయక అధికారి రామకృష్ణ, సిబ్బంది అభినందించారు.

ఉద్యాన రంగంలో కొత్త అధ్యాయానికి నాంది

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్టీఐహెచ్) సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిపై అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకున్నాయి. ఈ మేరకు స్థానిక వర్సిటీలో కలెక్టర్, వర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మంగళవారం ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన వర్సిటీతో అవగాహన ఒప్పందం ద్వారా తూర్పు గోదావరి జిల్లా ఉద్యాన రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు. ఉద్యాన ఉత్పత్తులను వాణిజ్య పరంగా ఉత్పత్తి చేసేందుకు, వినియోగదారులకు అందించే విధానాలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విలువ ఆధారిత ఉత్పత్తులు రైతుల ఆదాయాన్ని పెంచి పెట్టుబడులు ఆకర్షిస్తాయన్నారు. అనంతరం ఉద్యాన కళాశాలలోని పంట కోత యాజమాన్య పరిశోధన స్థానం, విద్యార్థుల అభ్యాస పూర్వక విద్యాప్రమాణాలు, జీవన ఎరువులు తయారీ, కృషి విజ్ఞాన కేంద్రం, ఇంకుబేషన్ సెంటర్‌లను సందర్శించారు. వర్సిటీ డీఐపీ ధనుంజయరావు, ఆర్టీఐహెచ్ నోడల్ అధికారి సూర్య ప్రకాశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టెలికం నెట్‌వర్క్ నాణ్యత మూల్యాంకనం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు నగర, పరిసర ప్రాంతాల్లో నెట్‌వర్క్ నాణ్యతను 'ట్రాయ్' మూల్యాంకనం చేసిందని ప్రాంతీయ కార్యాలయం సలహాదారు బి.ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) ఈ ఏడాది నవంబరులో ఏలూరు నగరంలోని విస్తృత మార్గాలను కవర్ చేస్తూ ఏపీ లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియా పరిధిలో రాష్ట్రానికి సంబంధించిన స్వతంత్ర డ్రైవ్ టెస్ట్ నిర్వహించిందన్నారు. నవంబరు 11 నుంచి 13 వరకు ట్రాయ్ బృందాలు 348.6 కిలో మీటర్ల మేర 2జీ, 3జీ, 4జీ, 5జీ సాంకేతికతలపై పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. నర్సాపూర్, దగ్గులూరు, భీమవరం, పిప్పర, తాడేపల్లిగూడెం, గుండుగొలను, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, లింగపాలెం, విజయరాయి, దెందులూరు, పంగిడిగూడెం, కామవరపుకోట, కైకలూరు, కలిదిండి, మొగల్తూరు తదితర ప్రాంతాలను నెట్‌వర్క్ సేవల్లోకి చేర్చినట్లు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII OF 1951 క్రింద ఏర్పాటు చేయబడింది.

విశాఖపట్నం బ్రాంచ్, # 52-14-77/1, కొత్త రేసపువానిపాలెం, బుల్లయ్య కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530013. ఫోన్ : 0891-2747661 & 94908 24955, ఇ-మెయిల్ : vizag@apsfc.com

ISO APSFC

డిమాండ్ నోటీసు

టు,

1. ఋణగ్రహీత : (i) M/s. Averx డ్రగ్స్ Pvt. Ltd, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామినేని నాగశేఖర్, రిజిష్టర్డ్ ఆఫీస్ & యూనిట్ ఆవరణ చిరునామా : ప్లాట్ నెం. 27A31A & 27A32, APIIC ఇండస్ట్రియల్ పార్క్, లాలం కోడూరు గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా-531061.

2. డైరెక్టర్లు/ష్యూరిటీలు/హామీదారులు/చట్టపరమైన వారసులు:

(i) శ్రీమతి బుర్రా ఉమారాణి, భర్త : శ్రీ బి. వెంకటేశ్వరరావు, నివాస ఫ్లాట్ నెం.జి2, శ్రీ నిలయం, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ-533003.

(ii) శ్రీమతి తిరుపతి ధనలక్ష్మి, భర్త : శ్రీ టి. అమృతరావు, నివాస ఫ్లాట్ నెం.302, స్కై ఆదిత్య అపార్ట్‌మెంట్స్, సందీపిని నగర్, గీతం కాలేజ్ రోడ్, ఎండాడ, విశాఖపట్నం-530045.

(iii) శ్రీ KVNS గోపాల రాజు, తండ్రి : శ్రీ వెంకట రామరాజు, డి.నెం.16-48, కొప్పులవారి వీధి, చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా-534460.

(iv) శ్రీ రామినేని నాగశేఖర్, తండ్రి : శ్రీ ఆర్. సూర్యనారాయణ, హెచ్ నెం.1-71, బ్రాహ్మణ కోడూరు, పొన్నూరు, గుంటూరు జిల్లా-522214.

(v) శ్రీమతి నాగిరెడ్డి ఆదిలక్ష్మి, భర్త : శ్రీ ఎన్. రామ కృష్ణారావు (లేటు), నివాస డి.నెం.70-3-48/4, ఫ్లాట్ నెం.1A, శ్రీ హ్యాపీ హైట్స్, విద్యానగర్-1, రమణయ్యపేట, కాకినాడ-533005.

(vi) శ్రీమతి N.S.S.R. ధనలక్ష్మి, భర్త : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), కుమారి ఎన్. మణి భావన, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), శ్రీ N.V.V.సత్య సాయి, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), ఫ్లాట్ నెం.24, ప్రతిభ స్కూల్ దగ్గర, సాయి అభిలాష్ నగర్, సామర్లకోట, కాకినాడ జిల్లా-533440.

డియర్ సర్/మేడమ్,

మీకు, M/s. Averx డ్రగ్స్ Pvt.Ltd కు మంజూరు చేసిన టెర్మ్ లోన్ రూ.535.00 లక్షలు & అదనపు టెర్మ్ లోన్ రూ.213.00 లక్షలు (మొత్తం రూ.748.00 లక్షలు) టర్మ్ లోన్ ను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు APSFC తో రుణ ఒప్పందం యొక్క నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారు మరియు తేది.30.11.2024 న ఖాతా NPA గా పేర్కొనబడినది. తేది.30.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,97,89,541/- (మూడు కోట్ల తొంబై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే). SFC చట్టం, 1951 లోని సెక్షన్ 29 ప్రకారం APSFC తేది.23.10.2025 న డిమాండ్ నోటీసును జారీ చేయబడినది. కొరియర్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఎక్‌నాలెడ్జ్‌మెంట్‌తో పంపిన నోటీసు ఈ క్రింది వ్యాఖ్యలతో డెలివరీ కాకుండా తిరిగి వచ్చినది. "చిరునామాలో వ్యక్తి లేనందున".

SFCs చట్టం 1951 యొక్క సెక్షన్ 29 ప్రకారం పైన పేర్కొన్న యూనిట్ మీద చర్యలు తీసుకుంటుందని APSFC తెలియపరచడమైనది మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన మొత్తం ఋణం, తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలెను, లేని యెడల SFCs చట్టం 1951లోని సెక్షన్ 29 ప్రకారం APSFC దిగువ పేర్కొన్న యూనిట్ యొక్క ఆస్తులపై తగిన చర్యలు తీసుకోబడుతుంది.

మార్ట్‌గేజ్డ్ / హైపోథికేటెడ్ ఆస్తులు యొక్క వివరములు

1) అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, లాలం కోడూరు గ్రామం, APIIC ఇండస్ట్రియల్ పార్క్, సర్వే నెం. 77P, ప్లాట్ నెం.27A31A & 27A32 వద్ద సర్వే నెం.77P నందు విస్తీర్ణం 4050 చ॥మీ॥లు లేదా 4843.80 చ॥గ॥లులోని యూనిట్ భూమి మరియు భవనములు కలవు. ఛార్జ్ యొక్క స్వభావం : ఫ్రీహోల్డ్ మార్ట్‌గేజ్

2) ప్లాంట్ అండ్ మెషినరీ : ప్లాంట్ అండ్ మెషినరీ. ఛార్జ్ యొక్క స్వభావం : హైపోథికేషన్

సలహాలు దిగువ తెలుపబడినవి :

1) మరిన్ని వివరాల కొరకు పోస్టల్ అధికారులు మీకు పంపిన ఒరిజినల్ నోటీసు/కవర్‌ను దిగువ సంతకందారు నుండి సేకరించి, పూర్తి వివరాల కొరకు దరఖాస్తు చేసుకోవలెను మరియు

2) SFC చట్టం క్రింద తదుపరి చర్యలను నివారించడానికి పైన పేర్కొన్న నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు వడ్డీ మరియు ఖర్చులు మొదలైన వాటితో సహా మిగిలిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెను.

తేది : 10.12.2025

ప్రదేశం : విశాఖపట్నం

సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

గ్యాప్-2లో ఎగువన రాయి పరిచే పనులకు శ్రీకారం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన గ్యాప్-2లో 450 నుంచి 500 మీటర్ల మధ్యలో డయాఫ్రంవాల్‌కు ఎగువ భాగంలో రాయి పరిచే పనులను మంగళవారం ప్రారంభించారు. ముందుగా ఆ ప్రాంతంలో మేఘా ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు జలవనరులశాఖ అధికారులతో కలిసి పూజలు చేశారు. ఇప్పటికే గ్యాప్-2 దిగువ భాగంలో భూమిని పటిష్ఠ పరిచి రాళ్లు పరిచే పని జరుగుతుందని, ఎగువ భాగంలోను రాయి పరిచే పనులు చేపట్టినట్లు ఏజెన్సీ ప్రతినిధులు పేర్కొన్నారు. డయాఫ్రంవాల్ పర్యవేక్షణ ఈఈ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికతో పనులు జరుగుతున్నాయన్నారు. డయాఫ్రంవాల్‌కు ఇరువైపులా మట్టి నింపే పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈఈలు పి.వెంకటరమణ, ప్రేమ్‌చంద్, డీఈ అనిల్, మేఘా ఇంజినీరింగ్ సంస్థ జీఎం ఎ.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి అధికారుల గైర్హాజరు

సబ్‌కలెక్టర్ ఆగ్రహం

మాట్లాడుతున్న వినూత్న, పక్కన కృష్ణమూర్తి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సమయపాలన పాటించరు.. విధి నిర్వహణలో అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు.. మీపై చర్యలకు ఎందుకు సిఫార్సు చేయకూడదంటూ వివిధ శాఖల అధికారులపై నూజివీడు సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల శాఖ అధికారుల తీరును తప్పుపట్టారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో 'రసాయన కర్మాగారాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు'పై సంబంధిత కంపెనీల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కంపెనీ యాజమాన్యం కిందిస్థాయి ఉద్యోగులను పంపించారు. పలువురు పోలీసు అధికారులు, కొందరు ఎంపీడీవోలు తదితరులు గైర్హాజరయ్యారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సబ్‌కలెక్టరు ప్రకటించి తన కార్యాలయానికి వెళ్లిపోయారు. ప్లాంట్‌లో పరికరాలు, కార్మికులకు అందుతున్న సౌకర్యాలు, తీసుకున్న జాగ్రత్తలు తదితరాలపై ఈ సమావేశంలో చర్చించాల్సి ఉంది. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కర్రసాములో భగత్ సామ్రాట్‌కు స్వర్ణం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దెందులూరు మండలం వేగవరానికి చెందిన మోర్ల భగత్ సామ్రాట్ రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో సత్తా చాటి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. గుంటూరులో నిర్వహించిన ఏపీ సౌత్ జోన్ సేలాంబం ఛాంపియన్‌షిప్-2025లో ప్రథమస్థానం సాధించాడు. ఛాంపియన్‌షిప్ సాధించిన భగత్‌ను, కోచ్ వెంకన్నను పలువురు ప్రముఖులు అభినందించారు.

బంగారుపతకం సాధించిన భగత్, కోచ్ వెంకన్న

రూ.2.5 కోట్ల సీఎస్ఆర్ నిధులు మంజూరు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఏఐ ఆధారిత కంప్యూటర్ ప్రయోగశాలల ఏర్పాటు కోసం రూ.2.5 కోట్ల సీఎస్ఆర్ నిధులను ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ మంజూరు చేయించారని ఎంపీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ బడుల్లో వీటిని ఏర్పాటు చేయించనున్నారు. ఈ మేరకు అయ్యే ఖర్చును భరించేలా ఓఎన్‌జీసీతో మాట్లాడి ఒప్పించారని అందులో పేర్కొన్నారు. ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఆయా విద్యా సంస్థల్లో ఏఐ ఆధారిత ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, కైకలూరు, చింతలపూడి, బుట్టాయగూడెం, నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఏలూరు, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వచ్చే జనవరి నాటికి వాటిని ఏర్పాటు చేస్తారని తెలియజేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 158, 169 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.

REAL ESTATE

PLOT FOR SALE

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆9959645468

LEASE

ఏలూరు GNT రోడ్ పవరుపేట స్టేషన్‌రోడ్ ఈస్ట్‌ఫేస్ G+1 2200 SFT బిల్డింగ్ ఏకంగా, విడిగా గానీ లీజుకు ఇవ్వబడును. ✆ 98484 88055.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.50 పైగా తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

●ఏలూరు ●దెందులూరు ●ఉంగుటూరు

కోకో రైతులకు అవగాహన

కొండలరావుపాలెం(పెదవేగి) న్యూస్‌టుడే : కొండలరావు పాలెం, జగన్నాథపురంలోని కోకో రైతులకు నాణ్యతా ప్రమాణాలపై మంగళవారం అవగాహన కల్పించారు. సైంటిస్ట్ మాధవీలత, ఉద్యాన సహాయ సంచాలకులు కె.సంతోష్, ఎం. రత్నమాల పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్యాక్ హౌస్, సోలార్ కోకో డ్రయర్లు నిర్మించుకునేందుకు ఉద్యాన శాఖ ద్వారా రాయితీ ఇస్తున్నామని, కోకోలో ఎరువులు, చీడ పీడల యాజమాన్య పద్ధతులను వివరించారు.

జిల్లా పేరు మార్చాలని వినతి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా పేరును గోదావరి జిల్లా లేదా ఉత్తర గోదావరి జిల్లాగా మార్పు చేయాలని గోదావరి జిల్లా సాధన సమితి నాయకులు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, రాజాన సత్యనారాయణ, పీవీఎన్ చంద్రరావు, పాలపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ కళాశాల పరిశీలన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు వెంకట కృష్ణ మంగళవారం పరిశీలించారు. కళాశాల హాస్టల్ కోసం భవనాలు నిర్మించాలని కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే ప్రభాకర్ సాంఘిక సంక్షేమశాఖ అధికారులను సూచించారు. ఈ క్రమంలో వెంకటకృష్ణ ఇక్కడి వసతిగృహాల భవనాలు పరిశీలించారు. నివేదికను ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌కు పంపుతామని చెప్పారు. వెంకటకృష్ణను కళాశాల ప్రిన్సిపల్ నతానియేలు, అధ్యాపకులు, సిబ్బంది సన్మానించారు.

వెంకటకృష్ణను సన్మానించిన ప్రిన్సిపల్ నతానియేలు, అధ్యాపకులు, సిబ్బంది

మేధస్సు మెరిసి.. ప్రతిభ విరిసి

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో ఎస్‌పీడీబీటీ జూనియర్ కళాశాల ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌పీడీబీటీ జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వై.మైత్రి, కె.సంజన, జె.కుమారిలకు ప్రధానాచార్యుడు మూర్తి బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు ప్రేమ్‌కుమార్, డి.అంబేడ్కర్, డి.నానిబాబు, బి.లక్ష్మీకుమారి పర్యవేక్షించారు.

✦ స్థానిక నారాయణ పాఠశాలలో నిర్వహించిన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.సౌమ్య, బి.చరిత, ఎస్‌కే మన్నాలకు పాఠశాల డీన్ అనిల్‌కుమార్ బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని వి.హేమలత, అధ్యాపకుడు జి.దుర్గారావు పర్యవేక్షించారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు

మెరుగులు దిద్దుతూ.. మాయ చేస్తూ..

రహదారుల మరమ్మతుల్లో బయట పడుతున్న డొల్లతనం

న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ: రహదారుల మరమ్మతుల పేరుతో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తూ భారీ ఎత్తున నిధులు స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. పనుల్లో ప్రమాణాలు పాటించడంలేదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఇటీవల సోమవరప్పాడు రోడ్డులో నాసిరకం పనులను వీడియో కాల్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఇక్కడే కాదు జిల్లా కేంద్రం ఏలూరు నగరం, పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న మరమ్మతు పనులు కూడా మొక్కుబడిగా చేస్తూ మెరుగులు దిద్దుతూ మాయ చేస్తున్నారు.

✦ ఏలూరు నగర పరిసర ప్రాంతాల్లో రూ.10 లక్షలతో రహదారుల మరమ్మతులు చేశారు. గుంతలు పడిన చోట నల్ల మెటల్‌తో పూడ్చారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో రాళ్లు పైకిలేచాయి. దీని వల్ల ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. జిల్లాలో వార్షిక నిర్వహణ పేరుతో రూ. 3.60 కోట్లతో మరమ్మతులు కొనసాగుతున్నాయి. ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో కొన్నాళ్లకే దెబ్బతింటున్నాయి. ఎన్నిసార్లు గుంతలు పూడ్చినా పరిస్థితి మళ్లీ మొదటికొస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేక గుత్తేదారులు ఇష్టానుసారం పనులు చేస్తున్నారనే విమర్శలున్నాయి. కొన్ని చోట్ల మరమ్మతులు చేయకుండానే నిధులు పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రమాణాలు పాటించకపోయినా గుత్తేదారులకు అధికారులు బిల్లులు చెల్లించడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఈఈ కిశోర్‌బాబూజీ మాట్లాడుతూ నిబంధనలకనుగుణంగా పనులు చేయిస్తున్నామని చెప్పారు.

పెద్ద రైల్వే స్టేషన్ రోడ్డులో నాసిరకంగా పనులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

స్పందనకు వందనం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తంగెళ్లమూడి శివారు చెరువుగట్టు ప్రాంతంలో వీధి దీపం వెలగడం లేదని 'మేమున్నాం మీకు తోడుగా'లో మంగళవారం ప్రచురితమైంది. అధికారులు, సిబ్బంది స్పందించి మరమ్మతులు చేసి వీధి దీపం వెలిగించారు.

మరుగుదొడ్డికి తలుపుల ఏర్పాటు.. నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : చానమిల్లి తూర్పుపేటలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదొడ్డికి తలుపులు ఏర్పాటు చేశారు. 'తలుపుల్లేక... వెళ్లలేక' శీర్షికన ఆదివారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఎంఈవో-2 శేషగిరిరావు స్పందించారు. పిల్లల ఇబ్బందులను తొలగించినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

సురక్షితంగా.. శాంతియుతంగా జాతర

మాట్లాడుతున్న అచ్యుత అంబరీశ్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నగరంలోని తూర్పు, పడమర, దక్షిణ వీధుల్లో అమ్మవార్ల జాతరను శాంతియుతంగా.. సురక్షితంగా నిర్వహించుకోవాలని ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, డీఎస్పీ శ్రావణ్ కుమార్ నిర్వాహకులకు సూచించారు. జాతర నేపథ్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం అధికారులు, జాతర కమిటీ పెద్దలతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అంబరీశ్, డీఎస్పీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జాతరలకు సంబంధించి బౌండరీలు నిర్ధారించుకోవాలన్నారు. ఊరేగింపు సమయంలో రూటుమ్యాప్ తప్పనిసరిగా పోలీసులకు అందజేయాలని.. దానికనుగుణంగా ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూడాలన్నారు. అశ్లీల నృత్యాలు, మద్యం, జూదం వంటివి ఉండకూడదన్నారు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. స్థానిక అగ్రహారంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు తరగతులు నిర్వహించారంటూ సంఘ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్ ఆరోపించారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం పాఠశాల ఎదుట నిరసన ప్రదర్శించారు. సంఘ ప్రతినిధులు సిద్ధు, సాయి, వెంకట్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

అర్హులకు సంక్షేమ ఫలాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధితోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిద్దామని.. అందుకు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. అప్పనవీడులో మంగళవారం నిర్వహించిన పెదపాడు మండలం విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో చర్చించారు. తల్లికి వందనం పథకం సొమ్ములు జమ కాని తల్లుల వివరాలతో నివేదికలు సిద్ధం చేసి విద్యా శాఖ ఉన్నతాధికారులకు సమర్పించి సత్వరమే జమ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, డ్రెయిన్లే కాకుండా శ్మశానాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు నివేదికలు తయారు చేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి విజేతలకు అభినందన

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు మండలం గుండుగొలను గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో పతకాలు సాధించారు. గుండుగొలనులోని శ్రీవిద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థులు అనపర్తిలో జరిగిన అటల్‌జి ఏపీ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని వివిధ విభాగాల్లో 12 పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ జి.సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు అభినందించారు.

పతకాలు సాధించిన గుండుగొలను విద్యార్థులు

శ్మశానవాటిక ఏర్పాటుకు కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరులో క్రైస్తవుల శ్మశాన వాటిక ఏర్పాటుకు తగిన చర్యలు చేపడతానని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక పత్తేబాద మెజెస్ నగర్‌లోని తెలుగు బాప్టిస్ట్ సెంట్రల్ చర్చి ఆవరణలో మంగళవారం వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు, పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవుల శ్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

వంతెన పనులు త్వరగా పూర్తి చేయండి

వంతెన మరమ్మతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

గణపవరం, న్యూస్‌టుడే: గణపవరంలో వెంకయ్య వయ్యేరుపై ఉన్న బొబ్బిలి వంతెన మరమ్మతులను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మంగళవారం పరిశీలించారు. సుమారు రూ.20 లక్షలు సొంత నిధులు వెచ్చించి వంతెనకు మరమ్మతులు చేపట్టడంతో ఆయన స్వయంగా పరిశీలించి గుత్తేదారుకి పలు సూచనలు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుడ్ని ఆదేశించారు. సర్పంచి మూర అలంకారం, జనసేన నిడమర్రు, గణపవరం మండలాల అధ్యక్షులు నిమ్మల దొరబాబు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతే కూటమి ధ్యేయం.. నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : పల్లె ప్రగతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బువ్వనపల్లి గ్రామంలోని కొత్త కాలనీలో రూ.36 లక్షలతో సీసీ రోడ్డు, సచివాలయ సమీపాన రూ.25 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న సుపరిపాలనపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. నిమ్మల దొరబాబు, అలుమోలు అరుణ్, దానయ్య, సంకు శ్రీను పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్

స.హ. చట్టంపై అవగాహన పెంచుకోండి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం.. సామాజిక స్పృహ కలిగి ఉండడం ప్రతి పౌరుడి బాధ్యతని జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి(డీసీహెచ్ఎస్) బి.పాల్ సతీశ్‌కుమార్ అన్నారు. సమాచార హక్కు(స.హ.) చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్ మాట్లాడుతూ స.హ.చట్టం, దాని ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. డీసీహెచ్ఎస్ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ బేబి, అధికారులు కృష్ణంరాజు, మహీధర ఆచార్యులు పాల్గొన్నారు.

చదరంగంలో ప్రథమం

విజేతను అభినందిస్తున్న కోనేరు సిద్ధార్థ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థి కేవీ సాయి అయాన్ చదరంగంలో ప్రతిభ కనబరిచాడు. జంగారెడ్డిగూడెంలో ఈనెల 7న నిర్వహించిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలో అండర్-15 విభాగంలో ప్రథమ బహుమతి సాధించాడని ప్రధానోధ్యాయిని ఎస్.మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజేతను సిద్ధార్థ విద్యా సంస్థల కార్యనిర్వాహక సంచాలకుడు కోనేరు సిద్ధార్థ అభినందించారు.

ఘనంగా సెమీక్రిస్మస్

లక్ష్మీపురం(పెదవేగి) న్యూస్‌టుడే : ఏలూరు మన్నా చర్చ్ ఆధ్వర్యంలో వంగూరు శివారు లక్ష్మీపురం గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జ్యోతిరాజు వాక్యోపదేశం చేశారు. ప్రతి ఒక్కరు దీనుల పట్ల దయ, జాలి, కరుణ కలిగి ఉండడమే క్రిస్మస్ సందేశమన్నారు. అనంతరం క్రిస్మస్ కేకు కోసి, ప్రత్యేక గీతాలు ఆలపించారు.

అసలే మలుపు.. ఆపై గుంతలు

పెదవేగి మండలం రాట్నాలకుంట నుంచి పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీకి వెళ్లే ప్రధాన రహదారి మలుపులో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రాళ్లు పైకి తేలడంతో ఈ మార్గంలో ప్రయాణమంటే వాహనదారులు వణికిపోతున్నారు. మలుపుల వద్ద పిచ్చిమొక్కలు పెరగడంతో రోడ్డు కనిపించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు, అధికారులు స్పందించి పిచ్చి మొక్కలు తొలగించి, గుంతలు పూడ్చించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాట్నాలకుంట(పెదవేగి)**

రహదారిపై గోతులు పూడ్చారు

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పెదవేగి మండలంలోని పలు రహదారుల్లో గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గం తరచూ ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోయారు. దీంతో వంగూరు, జగన్నాథపురం గ్రామాల్లోని రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన భారీ గుంతలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ఆర్‌అండ్‌బీ అధికారులు సరి చేయించారు. ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవ్వకుండా కూటమి ప్రభుత్వం తీసుకొన్న శ్రద్ధకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, వంగూరు, జగన్నాథపురం(పెదవేగి)**

గంగానమ్మ సేవలో మంత్రి సుభాశ్

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు పడమర వీధి గంగానమ్మ జాతరలో భాగంగా మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి జాతర కమిటీ అధ్యక్షుడు చోడే బాలు స్వాగతం పలికి.. జాతర చారిత్రక వైభవాన్ని తెలియజేశారు. ఉదయం 1500 మంది భక్తులతో కోటి కుంకుమార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భారీ సంఖ్యలో భక్తుల రాకతో నగరంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

ల్యాప్‌టాప్ అందజేత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ముగ్గురు పేద విద్యార్థులకు యాంటినోరీ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.47 వేల విలువైన ల్యాప్‌టాప్‌ను మంగళవారం ఉచితంగా అందజేశారు. స్థానిక బీడీ కాలనీలోని సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివిన గణేశ్, నవ్య, పావని ప్రస్తుతం ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. వారికి ల్యాప్‌టాప్ అవసరమని కోరడంతో సొసైటీ ద్వారా అందించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ రౌడీషీటర్లను హెచ్చరించారు. వన్‌టౌన్ సర్కిల్ కార్యాలయం వద్ద ఆ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జాతరలు కొనసాగుతున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే సహించేదిలేదన్నారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ సరికాదు'

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని.. ఇందులో భాగంగానే బుధవారం నగరంలో వైకాపా శ్రేణులు, ప్రజలతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని ఆ పార్టీ ఏలూరు నియోజకవర్గ సమన్వయకర్త జయప్రకాశ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో వైకాపా శాసన మండలి సభ్యుడు వంక రవీంద్రనాథ్, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొంటారన్నారు.

ఆర్టీఐ దరఖాస్తుల్ని పరిష్కరించండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : సమాచార హక్కు(స.హ.) చట్టం కింద అందిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.ముక్కంటి తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో స.హ.చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం సమాచారం తెలుసుకోవడం పౌరుల హక్కు.. సమాచారం అందించడం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో అవగాహన ప్రదర్శన చేపట్టారు.

దాసాంజనేయుడికి బూరెలతో అలంకరణ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు నరసింహారావు పేటలోని కొత్త బస్టాండ్ సమీప దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం శ్రీరామభక్త హనుమాన్‌ను తమలపాకులు, బూరెలతో నేత్రపర్వంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ✦ సత్రంపాడులోని అంబికాదేవి అమ్మవారి ఆలయంలోని వీరాంజనేయ స్వామిని నేత్రపర్వంగా అలంకరించి సామూహిక నాగవల్లి దళార్చన శాస్త్రోక్తంగ నిర్వహించారు.

దత్త సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కృష్ణాంగాకార చతుర్దశి వ్రతంలో భాగంగా దొండపాడులోని దత్తనాథక్షేత్రంలో దత్త సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం పంచామృతాలతో అభిషేకించారు. అంగారక, సుబ్రహ్మణ్య ఆరాధనలు, స్వామికి విశేష అలంకరణ చేశారు. భక్తులు అంగారక, సుబ్రహ్మణ్య ఆరాధన శ్లోకం పఠించారు.

అప్పుడే బండెక్కి.. ప్రమాదం కొనితెచ్చి

గణపవరం, న్యూస్‌టుడే: గణపవరంలో పాఠశాల విద్యార్థులు ఇష్టానుసారంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. మితిమీరిన వేగంతో అపసవ్య దిశల్లో రహదారులపైకి వచ్చి సక్రమ మార్గంలో వెళ్లే వాహనాలను ఢీకొడుతూ వారిని గాయాలపాలు చేస్తున్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదనే నిబంధనలున్నప్పటికీ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పోలీసులు విఫలం కావడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమని పలువురు పేర్కొంటున్నారు. ప్రమాదాల నియంత్రణకు ప్రతీ పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయిలో పోలీసులు అవగాహన కల్పించాలని కోరుతున్నారు. దీనిపై నిడమర్రు సీఐ నక్కా రజినీ కుమార్ మాట్లాడుతూ బాలలకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు.

గణపవరం రహదారిలో మందలపర్రు వద్ద ప్రమాదకరంగా

బాల్య వివాహాలు నివారిద్దాం

ఆగడాలలంక(భీమడోలు), న్యూస్‌టుడే: సాంఘిక దురాచారమైన బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్పందించాలంటూ విద్యార్థులు భీమడోలు మండలం ఆగడాలలంక గ్రామంలో మంగళవారం ప్రదర్శన చేశారు. చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా భీమడోలు మండలం ఆగడాలలంకలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో ప్రదర్శన చేశారు. ప్రధానోపాధ్యాయిని తోట మీనాకుమారి, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త ఆర్.వినోదక్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కరాటేలో ప్రతిభ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక అమలోద్భవి పాఠశాలలో మూడో తరగతి విద్యార్థి ఎల్.సుహాన్ కరాటేలో ప్రతిభ కనబరిచాడు. అనపర్తిలో జరిగిన అటల్‌జీ ఏపీ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొని కాంస్య పతకాన్ని సాధించాడని ప్రధానోపాధ్యాయిని సిస్టర్ క్లారా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థితోపాటు అతడికి శిక్షణ ఇచ్చిన రెడ్డిని అభినందించారు.

సుహాన్

భర్త హింసిస్తున్నాడని కేసు

భీమడోలు, న్యూస్‌టుడే: తన భర్త అనుమానంతో శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని భీమడోలు ఎస్ఐ మదీనాబాషా తెలిపారు. సూరప్పగూడెం గ్రామానికి చెందిన నిర్మల వినీలాకు ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన నిర్మల సురేశ్‌తో పదిహేను సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు ఆడపిల్లలున్నారు. భర్త సురేశ్ తనను తరచూ కొడుతూ మానసికంగా వేధిస్తుండడంతో కొంత కాలం నుంచి అతడికి దూరంగా ఉంటున్నట్లు భార్య వినీల తన ఫిర్యాదులో పేర్కొంది. తనను తీవ్రంగా వేధించిన భర్తపై చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై గృహహింస చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్తు నియంత్రికలోని రాగి తీగ చోరీపై..

భీమడోలు, న్యూస్‌టుడే: పోలసానిపల్లి శివారు ఆంజనేయనగరంలోని వ్యవసాయ క్షేత్రంలో గల విద్యుత్తు నియంత్రికలోని రాగి తీగ చోరీపై కేసు నమోదు చేశామని ఎస్ఐ మదీనాబాషా తెలిపారు. ఏలూరుకు చెందిన వైద్యురాలు యర్రమిల్లి లక్ష్మీకామేశ్వరికి ఆంజనేయనగరంలో ఏడు ఎకరాల వ్యవసాయ క్షేత్రం ఉంది. అందులోని వ్యవసాయ బోరు వద్ద ఉన్న విద్యుత్తు నియంత్రికను డిసెంబర్ 7న గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని రాగి తీగను ఎత్తుకెళ్లినట్లు విద్యుత్తు శాఖ ఏఈ శివాజీ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అధ్యయన పుస్తకాల పంపిణీ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ఏఆర్‌డీజీకే నగరపాలక ఉన్నత పాఠశాలలో వంద మంది పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయిని ప్రసూన అందించిన రూ.8 వేల ఆర్థిక సాయంతో అధ్యయన పుస్తకాలను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కాంతిజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో కొట్లాట

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ట్రక్ షీట్ జారీ విషయంలో తలెత్తిన వివాదం కొట్లాటకు దారి తీసింది. కైకరం రైతు సేవా కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ శిరీష మంగళవారం ఓ రైతుకు ట్రక్ షీటు జారీ చేశారు. దీనిపై పలువురు రైతులు అభ్యంతరం తెలిపారు. తాము చాలా సేపటి నుంచి వేచి ఉన్నామని, మా కన్నా వెనుక వచ్చిన వారికి జారీ చేయడం ఏమిటని శిరీషను ప్రశ్నించారు. ఆమె సరైన సమాధానం చెప్పలేదు. అక్కడే టీఏగా పని చేస్తున్న రాజేశ్ రైతులకు మద్దతుగా మాట్లాడారు. వాగ్వాదం పెరగడంతో శిరీష తన సోదరుడికి సమాచారమిచ్చారు. అతడు ఆర్‌ఎస్‌కేకి రావడంతో గొడవ పెరిగి కొట్లాటకు దారి తీసింది. స్థానికులు, రైతులు సర్దిచెప్పడంతో గొడవ సద్దు మణిగింది.

నిరుపయోగంగా ఆర్వో ప్లాంటు

నారాయణపురంలోని మహాత్మా గాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకంలో భాగంగా సరఫరా చేసిన ఆర్వో ప్లాంటు సుమారు ఆరు నెలలుగా నిరుపయోగంగా మారింది. ఫిల్టర్లు మరమ్మతులకు గురికావడంతో ఇది పని చేయడం లేదు. కళాశాలలో 219 మంది విద్యార్థులున్నారు. ఇదే ప్రాంగణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దాత సమకూర్చిన ఆర్వో ప్లాంటు నుంచి ప్లాస్టిక్ టిన్నులతో తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. **- న్యూస్‌టుడే, నారాయణపురం (ఉంగుటూరు)**

పంట కాలువ తవ్వకం

నిడమర్రు, న్యూస్‌టుడే: పెదనింద్రకొలనులో పంట కాలువల తవ్వకం చేపట్టారు. కాలువలు ఆక్రమణలకు గురి కావడంతో శివారు వ్యవసాయ భూములకు నీరు అందడం లేదు. కాలువలను సర్వే చేసి స్తంభాలు ఏర్పాటు చేశారు. దీంతో ఆక్రమణలు పూర్తిగా తొలగుతున్నాయి. ఎకరానికి రూ.5 వేలు చొప్పున రైతులు చందాలు వేసుకుంటున్నారు. నీటి సంఘం అధ్యక్షుడు అయితం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇప్పటి వరకూ ఆక్రమణలకు గురైన కాలువలు విశాలంగా తయారవుతున్నాయి.

తవ్వుతున్న పంట కాలువ

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

నిడమర్రు, న్యూస్‌టుడే: మండలంలోని 6 గ్రామాలకు తాగునీటిని అందించే కొల్లేరు తాగునీటి ప్రాజెక్టు పైపులైనుకు మరమ్మతులు చేసి సరఫరా పునరుద్ధరించారు. పైపులైనుకు 4 చోట్ల లీకులు సరిచేశారు. ఈ లీకులకు మరమ్మతులు చేసేందుకు నీటి సరఫరా ఆపి వేశారు. మరమ్మతులు పూర్తి అయిన తర్వాత నీటిని వదిలారు.

దస్తావేజులు పోయినవి

చిలుకూరి శివప్రసాద్ S/o వెంకటేశ్వరరావు కూచింపూడి గ్రామము H.No.1-105 పెదవేగి మండలం. నా ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 5268/1980 నా ఒరిజినల్ దస్తావేజు తీసుకొని బ్యాంక్ లోన్ నిమిత్తం 8-12-2025న జిరాక్స్ నిమిత్తం పెదవేగి జిరాక్స్ సెంటర్‌కు నా ద్విచక్ర వాహనములో వెళ్ళుచుండగా మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. తిరిగి ఎంత వెదికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ అడ్రస్‌కు తెలియజేయగలరు

చిలుకూరి శివప్రసాద్ S/o వెంకటేశ్వరరావు
కూచింపూడి గ్రామము, పెదవేగి మండలం,
సెల్: 90142 59985

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

చిన్నారులూ.. జాగ్రత్త
చలికాలంలో వచ్చే వ్యాధులపై 11న 'ఈనాడు' ఫోన్‌ఇన్

ఫోన్ చేయాల్సిన చరవాణి నంబరు: 87126 40292
11.12.2025(గురువారం)
సమయం: ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, న్యూస్‌టుడే: ప్రస్తుత చలికాలంలో చిన్న పిల్లలకు వచ్చే జలుబు, శీతాకాలపు జాగ్రత్తలపై సందేహాలు నివృత్తి చేసి, సూచనలు ఇచ్చేందుకు పోలవరం సామాజిక ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం వైద్యుడు గుణశేఖర్ మడియార్ అంగీకరించారు. పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల ప్రజలు దిగువన ఇచ్చిన చరవాణి నంబరుకు ఫోన్ చేసి చిన్న పిల్లలకు సంబంధించిన ఆరోగ్యపరమైన సమస్యలపై వైద్యుడిని అడిగి సలహాలు, సూచనలు పొందవచ్చు.

నానో యూరియా, డీఏపీ వాడాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: నానో యూరియా, డీఏపీలను రైతులు వినియోగించాలని ఏవో ప్రదీప్‌కుమార్ అన్నారు. లింగపాలెం మండలం మడివర్ర గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ నానో యూరియా, డీఏపీలు వాడటం వల్ల రైతుకు ఖర్చు తగ్గటంతో పాటు పంటల దిగుబడి కూడా పెరుగుతుందని చెప్పారు.

నేడు మండల సమావేశం

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట మండల సర్వసభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు సమావేశ మందిరంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు.

ఆదుకోవయ్యా.. వీర హనుమ..

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. నాగవల్లి దళాలతో స్వామికి అర్చనలు చేశారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల ద్వారా రూ.2,20,160 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

గంగానమ్మకు వెండి శ్రీచక్రం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం గ్రామ దేవత గంగానమ్మకు రూ.1.20 లక్షల విలువైన 557 గ్రాములతో చేసిన వెండి శ్రీచక్రం, పీఠాన్ని పట్టణానికి చెందిన నల్లూరి రాంబాబు అందజేశారు. ఆలయ ఛైర్మన్ కంగర వీర్రాజు, కోశాధికారి చింతా నాగరాజులు మంగళవారం ఆలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనంతోపాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీచక్రం, పీఠం అందజేస్తున్న భక్తులు

నిధులు రావాలి.. నిర్మాణం సాగాలి
అసంపూర్తిగా పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం

పోలవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం పోలవరంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద సుమారు రూ.5.16 కోట్లతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు ఐదేళ్లుగా సా...గుతున్నాయి. 2022నాటికి మొదటి శ్లాబ్ వేసిన గుత్తేదారుకు రెండో శ్లాబ్ వేయడానికి మరో ఏడాది పట్టింది. అప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు రాక ఎన్నికల ముందు పనులు ఆపేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బిల్లులు చెల్లించడంతో రెండు నెలల కిందట పనులు మళ్లీ పట్టాలెక్కించింది. ప్రస్తుతం ప్లాస్టరింగ్, వైరింగ్ పనులు చేస్తున్నారు. మొత్తం మీద పూర్తవుతుందనుకుంటే వారం కిందట గుత్తేదారు మళ్లీ నిలిపివేయడం గమనార్హం.

నూతన భవనం ఇలా..

నిరుపయోగంగా పరికరాలు.. సామాజిక ఆరోగ్య కేంద్రంలో 13 పడకలున్నాయి. ఏడుగురు వైద్యులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం మత్తు, పిల్లల, దంత, సాధారణ వైద్యుడు ఉన్నారు. వీరు రోజుకొకరు వంతుల వారీ కాలం నెట్టుకొస్తున్నారు. రోగుల కోసం ప్రభుత్వం సమకూర్చిన పలు ఆధునిక వైద్య పరికరాలు వైద్యులు లేక నిరుపయోగంగా పడి ఉన్నాయి. వాటిని భద్రపరచడం సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఉన్న గదుల్లోనే వాటిని సర్దుతూ సేవలు చేయాల్సిన పరిస్థితి.

ఈఈ ఏమన్నారంటే.. భవన నిర్మాణం 2026 మే నాటికి పూర్తికావాల్సి ఉందని మెడికల్ హౌసింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈఈ రాజాబాబు తెలిపారు. నాబార్డు గ్రాంటు నిలిపేయడంతో గుత్తేదారుడికి బిల్లులు వచ్చే పరిస్థితి లేక పనులు నిలిచిపోయాయని చెప్పారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు వివిధ రకాల ఫ్లెక్సీలు, బ్యానర్లు కడుతున్నారు. అవి గాలికి ఊడిపోతూ.. ప్రమాదకరంగా మారుతున్నాయి. **- బాబు**

✔ విద్యుత్తు స్తంభాలకు ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగిస్తాం. ఇకపై స్తంభాలకు బ్యానర్లు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.**

చింతలపూడి, న్యూస్‌టుడే: ? ఎండపల్లి గ్రామంలో రహదారి పక్కన బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. **-సతీశ్, రాఘవాపురం.**

✔ బెల్ట్ దుకాణాలు ఏర్పాటు చేస్తే కేసులు పెడతాం. పరిశీలించి చర్యలు చేపడతాం. **- అశోక్, ఎక్సైజ్ సీఐ**

? పట్టణంలో బైపాస్ రహదారికి వెళ్లే మార్గంలో మురుగు వ్యర్థాలతో వాసన వస్తోంది. **-ప్రవీణ్, చింతలపూడి.**

✔ వ్యర్థాలను తొలగిస్తాం. **- రాంబాబు, కమిషనర్**

పోలవరం, న్యూస్‌టుడే: ? పోలవరంలోని ఆంజనేయ స్వామి గుడి రేవు చెత్తతో అధ్వానంగా ఉంది. కాలిబాట ప్రాంతంలో తుప్పలు చొచ్చుకు వస్తున్నాయి. **-రామారావు**

✔ సిబ్బందిని పంపి చెత్త తొలగించేందుకు ఏర్పాటు చేస్తాం. **- జి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి, పోలవరం**

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ? కొయ్యలగూడెంలో కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. ఏ వీధిలో చూసినా గుంపులుగా కనిపిస్తున్నాయి. **- కళింగ రవి, స్థానికుడు**

✔ కుక్కల బెడద లేకుండా చూస్తాం.- **జగదీశ్, పంచాయతీ కార్యదర్శి**

సామాజిక సేవ చేయండి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పనిచేస్తున్న పాస్టర్లు దైవ సేవతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత పాలు పంచుకోవాలని మండల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు పలివెల దావీద్ పిలుపునిచ్చారు. బుట్టాయగూడెంలో మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో క్రిస్మస్ కేక్ కోసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

గత ప్రభుత్వ వైఫల్యాలే అధికం: ఎమ్మెల్యే

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితుల సమస్యలకు గత ప్రభుత్వ వైఫల్యాలే కారణమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం రూ.5.5 కోట్లతో ప్రధాన రహదారి మరమ్మతు పనులను గుల్లవాయి మూడు రోడ్ల కూడలి వద్ద ప్రారంభించారు. వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, స్థానిక మండలాధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ, ర.భ శాఖ డీఈ హరికృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిర్రి బాలరాజు

గోనె సంచులు సిద్ధం
'ఈనాడు' కథనానికి స్పందన

చింతలపూడి ఆర్ఎస్‌కేలో ..

చింతలపూడి, న్యూస్‌టుడే: 'సరిపడా ఇవ్వరు.. సరిగానూ లేవు' శీర్షికతో మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వ్యవసాయశాఖ అధికారులు స్పందించారు. చింతలపూడి ఆర్ఎస్‌కేతోపాటు లింగపాలెం మండలం ఎడవల్లిలో రైతులకు గోనె సంచులను సిద్ధం చేశారు. కర్షకులకు ఇచ్చిన చిరిగిన గోనె సంచులను మార్చి కొత్తవి ఇచ్చారు. లింగపాలెం, చింతలపూడి మండలాల్లోని అన్ని ఆర్ఎస్‌కేలకు సంచులు సిద్ధం చేసినట్లు చింతలపూడి సబ్‌డివిజన్ ఏడీ సుబ్బారావు తెలిపారు.

పెద్దవాగు ప్రాజెక్టుకు మరమ్మతులు అవసరం

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: పెద్దవాగు ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ, సీపీఎం నాయకులు మంగళవారం జనవాణి కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతిపత్రం అందించారు. మేడేపల్లి, రామవరం పంచాయతీల్లో మంచినీటి సమస్య పరిష్కారాన్ని చూపాలని కోరారు.

దాసాంజనేయుడికి బూరెలతో అలంకరణ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు నరసింహారావు పేటలోని కొత్త బస్టాండ్ సమీప దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం శ్రీరామభక్త హనుమాన్‌ను తమలపాకులు, బూరెలతో నేత్రపర్వంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ✦ సత్రంపాడులోని అంబికాదేవి అమ్మవారి ఆలయంలోని వీరాంజనేయ స్వామిని నేత్రపర్వంగా అలంకరించి సామూహిక నాగవల్లి దళార్చన శాస్త్రోక్తంగ నిర్వహించారు.

రహదారి పనులు ప్రారంభం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం-జంగారెడ్డిగూడెం రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. బూసరాజుపల్లి శివారు కొత్త సింగన్నపల్లి కాలనీ నుంచి జంగారెడ్డిగూడెం బైపాస్ వరకు ఉపాధి హామీ పథకం కింద 5.8 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి రూ.4.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో చేపట్టిన పనులు ఏడు నెలలుగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో రాళ్లు లేచిపోయి, గోతులతో నిండి, దుమ్ము మయమై వాహనచోదకులు రాకపోకలకు పలు అవస్థలు పడుతున్నారు. రహదారి దుస్థితిపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. తారురోడ్డు నిర్మాణం పూర్తయితే రాకపోకలకు కష్టాలు తీరతాయి. చురుగ్గా పనులు పూర్తికి కృషి చేస్తున్నట్లు పంచాయతీరాజ్ మండల ఇన్‌ఛార్జి ఏఈ సత్యప్రకాశ్ తెలిపారు.

మాట్లాడుతున్న పాల్ సతీశ్

స.హ. చట్టంపై అవగాహన

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం.. సామాజిక స్పృహ కలిగి ఉండటం ప్రతి పౌరుడి బాధ్యతని జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి(డీసీహెచ్ఎస్) బి.పాల్ సతీశ్‌కుమార్ అన్నారు. స.హ.చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్ సతీశ్ మాట్లాడారు.

దూరవాణి కేంద్రంలో అగ్నిప్రమాదం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలోని బీఎస్ఎన్ఎల్‌కు చెందిన దూరవాణి కేంద్రంలో మంగళవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. కేంద్రం గదుల్లో నుంచి పొగలు రావడాన్ని గుర్తించి సిబ్బందికి సమాచారం ఇచ్చారు. జంగారెడ్డిగూడెం నుంచి సాంకేతిక సిబ్బంది వచ్చి తలుపులు తెరచి చూశారు. అప్పటికే కేంద్రంలోని విద్యుత్తు పరికరాలు, ఇతర సామగ్రి, వైరింగ్ కాలిపోయాయి. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. దీంతో కేంద్రం పరిధిలోని గ్రామాల్లో సంకేతాలు నిలిచిపోయి సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాయంత్రం వరకు సిబ్బంది మరమ్మతులు చేశారు.

టెస్టు పేపర్ల ఆవిష్కరణ

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి టెస్టు పేపర్లను ఎంఈవో జె.సురేశ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆకుమర్తి విక్టర్, సరంగుల రమేశ్, రాయపూడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము రేగుతోంది.. రాళ్లు తేలుతున్నాయ్

అధ్వానంగా శ్రీనివాసపురం రోడ్డు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: శ్రీనివాసపురం రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో రాకపోకలకు పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా డిగ్రీ కళాశాల నుంచి బైపాస్ వరకు సుమారు 200 మీటర్ల మేర రాళ్లు లేచిపోయి ఉన్నాయి. విపరీతమైన దుమ్ము ఉండటంతో వాహన దారుల ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ప్రధాన మార్గం కావడంతో పనులు సత్వరమే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రూ.1.40 కోట్లతో.. ఈ మార్గంలో సుమారు 1110 మీటర్ల దారిని తారు రోడ్డుగా పురపాలక నిధులు రూ.1.40 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. తొలుత ఈ రోడ్డును కబేళా నుంచి బైపాస్ వరకు 6 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని ప్రతిపాదించారు. తర్వాత నిత్యం రద్దీగా ఉండే మార్గం కావడంతో 7 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని భావించారు. ఈ మేరకు మార్పులు చేశారు. అయితే నిధులు 900 మీటర్ల రోడ్డుకే సరిపోయాయి. మిగిలిన 210 మీటర్ల రోడ్డుకు మరో రూ.25 లక్షలు అవసరం. ఈ నిధులు కూడా పురపాలక సంఘం మంజూరు చేసింది. అయితే గుత్తేదారు 900 మీటర్ల వరకు పనులు చేసి మిగిలినదాన్ని సగంలో ఆపారు. సాంకేతిక అనుమతులు వచ్చాక మిగిలిన పనులు చేస్తానని చెబుతున్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఈ నెలాఖరుకు.. 'శ్రీనివాసపురం రహదారికి మొత్తం రూ.1.65 కోట్లు వెచ్చిస్తాం. బైపాస్ వరకూ రోడ్డు వేయడానికి సాంకేతిక అనుమతులన్నీ వచ్చాయి. ఈ నెలాఖరు నాటికి పూర్తి రోడ్డు వేస్తాం' అని కమిషనర్ కేవీ రమణ పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా రోజూ రోడ్డు తడుపుతున్నారని తెలిపారు.

విపత్తి
తగ్గిన దిగుబడులతో అన్నదాత కుదేలు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: పుట్టిన చోటల్లా అప్పులు చేసి సాగు చేసిన పత్తి పంట వరుస తుపాన్ల కారణంగా దెబ్బతిని దిగుబడి తగ్గి అన్నదాతకు తీరని నష్టాలు మిగిల్చింది. ఎకరాకు రూ.30 నుంచి 40 వేల వరకు పెట్టుబడి పెట్టి తీరా పంట చేతికొస్తోందనుకునే తరుణంలో వాతావరణంలో ఒక్కసారిగా ఏర్పడిన మార్పులతో ఎందుకూ పనికి రాకుండా పోయింది. దీంతో తీవ్ర నష్టాలకు గురైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వందలాది మంది రైతులు గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మిన్నకుండిపోయారు.

దెబ్బతిన్న పంట.. రెండు మండలాల్లోని మేడేపల్లి, కమ్మరిగూడెం, కోయమాదారం, అల్లూరినగర్, పాతరెడ్డిగూడెం, బండ్లబోరు, దాచారం, అర్వాయిపల్లి, నెమలిపేట, గుండంబోరు తదితర గ్రామాల్లో రైతులు ఈ ఏడాది వేలాది ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. అయితే తొలినాళ్లలో ఓ మోస్తరుగా వర్షాలు కురిసి పంట ఆశాజనకంగా ఉండటంతో అప్పులు చేసి ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేశారు. అనంతరం పూత, కాయ దశలో ఉండగా, మొంథా, దిత్వా తుపాన్ల ప్రభావంతో పూత రాలిపోవడంతోపాటు కాయల్లో పుచ్చులు ఏర్పడ్డాయి. దీంతో ఎకరాకు 12 కింటాళ్ల దిగబడి వచ్చే చేలన్నీ కనీసం 5 కింటాళ్ల కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పండిన కొద్ది పంటనైనా అమ్ముకుని అప్పులు చెల్లిద్దామంటే కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ.8,100 కల్పించినా.. స్థానిక వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి కేవలం రూ.5 వేలకు కొనుగోలు చేస్తామనడంతో అటు పంటను తెగనమ్ముకోలేక.. ఇటు అప్పులు చెల్లించే పరిస్థితి లేక అన్నదాతలు దిగాలు చెందుతున్నారు.

బోరు వేశారు సరే.. నీళ్లు ఏవి..?

కామవరపుకోట, న్యూస్‌టుడే: సాగిపాడు పంచాయతీ చీపురుగూడెంలో తాగునీటి కోసం బోరు వేశారు. నీరు పుష్కలంగా వచ్చినా విద్యుత్తు కనెక్షన్ లేక నిరుపయోగంగా మారింది. దీంతో మంచి నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గతంలో వీరంపాలెం మెట్ట మీద బోరు నుంచి చీపురుగూడెం ఎస్సీ ఏరియా మంచి నీటి ట్యాంకుకు నీరు అందించేవారు. సక్రమంగా నీరు అందకపోవటంతో ఆరు నెలల కిందట పంచాయతీవారు నూతనంగా 450 అడుగుల బోరు వేయించారు. అయితే అప్పటి నుంచి దానికి అవసరమైన విద్యుత్తు సర్వీసు ఏర్పాటు చేయలేదు. బోరు, ట్యాంకు ఉండి కూడా విద్యుత్తు కనెక్షన్ లేక చీపురుగూడెం వాసులు నేటికీ నీటికి కష్టాలు తప్పడం లేదు. శుభ కార్యాలు జరిగితే ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందంటున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు విద్యుత్తు కనెక్షన్ ఇస్తామంటున్నారు. అయితే కనెక్షన్ వేయటానికి ప్రభుత్వానికి చెల్లించాలంటున్న రుసుము పంచాయతీ భరించలేనంత పెద్ద మొత్తంలో ఉందని సర్పంచి సుబ్బారావు తెలిపారు.

దారిలో గొయ్యి.. ప్రమాదమోయి..

కన్నాపురం సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సమీపంలో రహదారిపై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా ఉంది. పడమటి కాలువ నుంచి వరద నీరు వడిశెలవాని చెరువుకు చేరే బోదె తూర పగిలి గొయ్యి ఏర్పడిందని స్థానికులు తెలిపారు. వసతిగృహ విద్యార్థులు పాఠశాలకు ఇదే మార్గంలో వెళ్లాలి. బిల్లిమిల్లి, కోయరాజమండ్రి, మర్రిగూడెం, చంద్రాయగూడెం గిరిజన గ్రామాల ప్రజలు, రైతులు ఈ దారిలోనే నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో ప్రమాదాలను త్రుటిలో తప్పించుకున్న సందర్భాలు కోకొల్లలు. రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, అనుమతులు రాగానే సమస్య పరిష్కరిస్తామని పంచాయతీరాజ్ ఏఈ అంకిరెడ్డి తెలిపారు. **- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ**

సైకిల్ అందజేత

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : వాలీబాల్ క్రీడాకారిణులను ప్రోత్సహించడం అభినందనీయమని ఎస్‌డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత పీడీ ముదునూరి నరసింహరాజు అన్నారు. వాలీబాల్‌లో మూడు సార్లు నేషనల్స్ ఆడిన అక్కాచెల్లెళ్లు మాణికల సుధారాణి, మహాలక్ష్మిలకు పట్టణానికి చెందిన కొనకళ్ల లక్ష్మీనారాయణ స్థానిక అల్లూరి సీతారామరాజు పురపాలక పార్కులో మంగళవారం సుమారు రూ.6,500 విలువైన సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

తెదేపా నాయకుల సమక్షంలో కేక్ కోస్తున్న కిశోర్

ఘనంగా పుట్టిన రోజు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణ తెదేపా అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ పుట్టిన రోజు వేడుకలు పట్టణ తెదేపా కార్యాలయంలో మంగళవారం అట్టహాసంగా జరిగాయి. పార్టీ ముఖ్య నేతలు, శ్రేణుల సమక్షంలో కిశోర్ పుట్టిన రోజు కేక్ కోశారు. ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో సందడి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్రశేషు, ఏలూరు పార్లమెంట్ పరిధిలోని సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

4న జాతీయ మహా సభలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వచ్చే నెల 4న విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.నాగమణి కోరారు. బుట్టాయగూడెంలో ప్రచార గోడ పత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

మోదెలలో బీఎస్ఎన్ఎల్ టవర్

కుక్కునూరు, న్యూస్‌టుడే: దట్టమైన అటవీప్రాంతం, పాపికొండల అభయారణ్యం పరిధిలో ఉన్న మోదెల గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ మంజూరయింది. ఇటీవల ఆ గ్రామాన్ని జాతీయ ఎస్టీ కమిటీ సభ్యుడు సందర్శించారు. ఆ సందర్భంగా గ్రామస్థులు సమాచార వ్యవస్థ లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పటంతో, ఆయన సెల్‌టవర్ ఏర్పాటుకు ఆదేశించారు. అందులో భాగంగా అక్కడ టవర్ ఏర్పాటుకు అనుమతి ఇస్తూ బీఎస్ఎన్ఎల్ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ గ్రామం పాపికొండల అభయారణ్యంలో ఉన్నందున అటవీశాఖ అనుమతులు తప్పనిసరి. దీంతో ఆ శాఖ అభిప్రాయాన్ని కోరుతూ బీఎస్ఎన్ఎల్, అటవీశాఖకు లేఖ రాసింది. ఇందులో భాగంగా ఇటీవల కుక్కునూరు అటవీ రేంజి అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి, టవర్ ఏర్పాటు అవకాశాలపై పరిశీలన చేశారు. ప్రధానంగా పాపికొండల అభయారణ్యపరిధిలో ఆ గ్రామం ఉన్నందున ఇక్కడి పరిస్థితులను వివరిస్తూ, అటవీశాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తున్నట్లు కుక్కునూరు అటవీ రేంజి అధికారి కృష్ణకుమారి తెలిపారు.

టవర్ ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

సరకులతోపాటు తాగునీరు
లేఅవుట్ కాలనీల్లో తీరని కష్టాలు

టిన్నులో నీటిని చూపుతున్న నాగలక్ష్మి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఎల్ 4 లేఅవుట్ కాలనీలో నివాసం ఉంటున్న ఇళ్ల శ్రీనివాసరావు, నాగలక్ష్మి దంపతులు నిత్యం మోపెడ్‌పై సరకులతోపాటు టిన్నుల్లో నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ కాలనీలో నీరు సరఫరా అవుతున్నా తాగేందుకు పనికి రావడం లేదు. దీంతో ఇక్కడి వారు పట్టణం నుంచి టిన్ను నీళ్లు కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సి వస్తోంది. నాగలక్ష్మి, శ్రీనివాసరావులు పట్టణంలోని చింతల బజారులో చిన్న టిఫిన్ హోటల్ నిర్వహిస్తున్నారు. హోటల్ పూర్తయ్యాక మధ్యాహ్నం ఎల్4 లేవుట్‌లోని కాలనీకి భోజనానికి వెళ్లే సమయంలో ఇంటికి అవసరమైన సరకులతోపాటు మంచి నీళ్లు కూడా తీసుకెళ్తున్నారు. నిత్యం తమకు ఇది దినచర్యగా మారిందని చెబుతున్నారు. అక్కడ నివాసం ఉండే వారందరిదీ ఇదే పరిస్థితని చెప్పారు.

వ్యాయామ కళాశాల పరిశీలన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు వెంకట కృష్ణ మంగళవారం పరిశీలించారు. కళాశాల హాస్టల్ కోసం భవనాలు నిర్మించాలని కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే ప్రభాకర్ సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు సూచించారు. ఈ క్రమంలో వెంకటకృష్ణ ఇక్కడి భవనాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణను సన్మానించారు.

వెంకటకృష్ణను సన్మానించిన ప్రిన్సిపల్ నతానియేలు, అధ్యాపకులు, సిబ్బంది

సత్యసాయి తాగునీటి సరఫరా పునరుద్ధరణ

కామవరపుకోట, న్యూస్‌టుడే: గోదావరి జలాలను శుద్ధి చేసి మెట్ట ప్రాంత మండలాల ప్రజలకు సరఫరా చేసే నీటి పైపు లైను రెండు రోజుల కిందట కామవరపుకోట గుర్రాల చెరువు సమీపంలో దెబ్బతింది. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో స్థానిక సాయి పంపుహౌసు సిబ్బంది వెంటనే స్పందించారు. పైపులైనులో సాంకేతిక లోపాలను చక్కదిద్దారు. దీంతో కొద్ది రోజులుగా పలు గ్రామాలకు ఆగిన మంచి నీటి సరఫరా పునరుద్ధరించటం జరిగిందని సాంకేతిక నిపుణులు సురేశ్ తెలిపారు.

జూద శిబిరంపై దాడి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామ శివారులో నిర్వహిస్తున్న జూద శిబిరంపై లక్కవరం పోలీసులు మంగళవారం దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జబీర్ తెలిపారు. వీరివద్ద నుంచి రూ.7240 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

నాటుసారా స్థావరాలపై.. **చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:** చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ తెలిపారు. లింగపాలెం మండలానికి చెందిన బాబురావు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

PASSPORT MISSING
I, Kolaparthi Lakshmi, W/o Kolaparthi Krupavaram, C/o Manikanta Diagnostic Center, Benerjee Street, Near Government Hospital, Jangareddygudem Town and Mandal, Previously West Godavari District. I am residing in above address, recently i lost my passport with bearing no.W0518748 lost by me on 02-12-2025 while travelling from my house to Jangareddygudem Bus Stand. So if anybody finds it kindly inform to above address.
Ph : 99854 40030

యెహోవా భక్తుల మరణం ఆయన దృష్టికి విలువగలది. - కీర్తనలు 116:15
ఆదరణ కూడిక

కీ॥శే॥ బట్టు గాంధీ గారు
M.A., M.Ed., Retd. Head Master & ATWO, Polavaram
జననం: 15-06-1952
మరణం: 30-11-2025

స్నేహశీలి, నిగర్వి, కార్యసాధకుడు, కార్యనిర్వాహకుడు, నిర్మల హృదయుడు, శుద్ధమనస్కుడు, ఉపాధ్యాయవృత్తికే వన్నె తెచ్చి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా సమర్థవంతంగా సేవలందించిన మహోన్నత వ్యక్తి కీ॥శే॥ బట్టు గాంధీ గారి సేవలను స్మరించుకుంటూ... వారికి నివాళులు అర్పిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
కార్యక్రమం: ది.10-12-2025 బుధవారం బొమ్మూరు నవభారత్‌నగర్, రోడ్ నెం.10 లో మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

మిల్లర్లతో మాట్లాడుతున్న ఆర్డీవో అంబరీష్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆర్డీవో అమృత అంబరీష్ మిల్లర్లకు సూచించారు. వడాలి ఆర్‌ఎస్‌కే, పెయ్యేరు, వణుదుర్రు రైసు మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లను ఆయన పరిశీలించారు. సింగరాయపాలెం, పెదగొన్నూరు రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గోనెసంచులను పరిశీలించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా సకాలంలో మంచి గోనె సంచులు అందించాలన్నారు. తేమశాతం పేరిట ధరలో కోత విధించినా, ధాన్యం తీసుకున్నా తప్పవన్నారు. తహసీల్దార్ లతీఫ్ పాషా, ఏవో వేణుమాధవ్, ఆర్‌ఐ రాజశేఖర్, వీఆర్వోలు, వీపీఏలు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం

మాట్లాడుతున్న శ్రీలత

చాట్రాయి, న్యూస్‌టుడే: నాటుసారా అరికట్టాలనే ఉద్దేశంతో నవోదయం-2 ద్వారా తయారీదారులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని ఎక్సైజ్ ఉప కమిషనర్ బి.శ్రీలత తెలిపారు. చాట్రాయి మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'మార్పు' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నూరుశాతం నాటుసారా రహితంగా గ్రామాలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆవులయ్య, సహాయ కమిషనర్ కేవీఎన్.ప్రభ, డీఆర్‌డీఏ పీడీ అనిత, ఏజీఎం చెన్నకేశవులు, సీఐ మస్తానయ్య, ఎంపీడీవో బి.రాజు, మహిళలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు :73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి :90594 84862	ముదినేపల్లి: 8008574693

స్పందనకు సంతసం

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని గోనెపాడు ఎంపీపీ పాఠశాల పక్క వీధిలో పంచాయతీ వీధిదీపం కొన్నిరోజులుగా వెలగడం లేదని స్థానికుడు రాజేశ్ 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో కె.రవికుమార్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన కొత్తదీపం ఏర్పాటు చేయించారు.

చెత్త తొలగింపు.. ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం చెక్కపల్లి నుంచి లోపూడి వైపు వెళ్లే రహదారి పక్కన చెత్త వేస్తున్నారు. అటుగా వెళ్లే ప్రయాణికులకు దుర్వాసన వస్తోందని స్థానికుడు సత్తిబాబు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి సుజాత దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందించి చెత్తను తొలగింపజేశారు.

అవగాహన లేక.. నమోదుకు రాక

వృద్ధులకు చేరని సమాచారం

నూజివీడు, న్యూస్‌టుడే: వృద్ధాప్యం గౌరవంగా కొనసాగాలని 60 ఏళ్లు దాటిన వారికి కూటమి ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డులను మంజూరు చేస్తోంది. నూజివీడు నియోజకవర్గంలోని అన్ని గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. 58 ఏళ్ల వయసు నిండిన మహిళలు కూడా అర్హులే.

ఇప్పటికి 40 శాతమే..

అయితే ఈ కార్డులు పొందేందుకు అర్హత ఉన్నవారికి కార్డు ప్రయోజనాలపై అవగాహన లేక, ప్రచారం లేక, ప్రచారం కూడా అంతంత మాత్రంగా ఉండటంతో నమోదు ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. నూజివీడు నియోజకవర్గంలో వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న 36,723 మందితో పాటు 60 ఏళ్లు వయస్సు నిండిన మరో 20 వేల మంది వరకు ఈ కార్డులు పొందేందుకు అర్హులని అధికారులు పేర్కొంటున్నారు. సచివాలయం వారీగా నమోదు ప్రక్రియ 40 శాతానికి మించలేదని సచివాలయాల డిజిటల్ సహాయకులు చెబుతున్నారు

కార్డు నమూనా

ప్రయోజనాలు ఇవే...

సీనియర్ సిటిజన్ కార్డు ఉంటే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలన్నీ సులభంగా పొందవచ్చు. ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీల్లో 25 శాతం రాయితీ లభిస్తుంది. రైల్లో కింది బెర్తులు కేటాయిస్తారు. బ్యాంకింగ్, పోస్టాఫీసులలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ పొందడానికి ఈ కార్డు ఉపకరిస్తుంది. ఆసుపత్రుల్లో రుసుములో 10 శాతం రాయితీతో పాటు ప్రత్యేకంగా టోకెన్లు జారీ చేసి, పని త్వరగా పూర్తి చేస్తారు. ఈ కార్డుల మీద సంబంధిత వ్యక్తి బ్లడ్ గ్రూపు, అత్యవసర సందర్భాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు కూడా పొందుపరుస్తారు.

సద్వినియోగం చేసుకోండి..

సీనియర్ సిటిజన్ కార్డుతో వృద్ధులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. **- ఎంపీఎన్ సుందరి, డీఎల్పీవో, నూజివీడు.**

సుబ్రహ్మణ్యేశ్వరునికి అభిషేకాలు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు చిన్న చెరువుగట్టు సమీపంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న 40వ వార్షిక షష్ఠి మహోత్సవాలు మంగళవారం ముగిశాయి. వేకువజాము నుంచి అర్చకుల ఆధ్వర్యంలో స్వామికి పలు రకాల అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సహకారంతో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. భారీగా భక్తులు తరలివచ్చి పుట్టలో పాలు పోసి స్వామిని దర్శించుకున్నారు.

ఆదుకోవయ్యా.. వీర హనుమ..

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. నాగవల్లీ దళాలతో స్వామికి అర్చనలు చేశారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.2,20,160 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

దాసాంజనేయుడికి బూరెలతో అలంకరణ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు నరసింహారావు పేటలోని కొత్త బస్టాండ్ సమీప దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం శ్రీరామ భక్త హనుమాన్‌ను తమలపాకులు, బూరెలతో నేత్రపర్వంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ✦ సత్రంపాడులోని అంబికాదేవి అమ్మవారి ఆలయంలోని వీరాంజనేయ స్వామిని నేత్రపర్వంగా అలంకరించి సామూహిక నాగవల్లి దళార్చన శాస్త్రోక్తంగ నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మండలంలో, పట్టణ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతరాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మర్రిబంధం, పట్టణంలోని దానంతోట కేంద్రాల లోపల, బయట పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను ఆరా తీశారు. రికార్డుల్లో వ్యత్యాసాలు ఏమైనా ఉన్నాయోమోనని పరిశీలించారు. పిల్లల ఎత్తు, బరువు తూచి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు కేంద్రం నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. సూపర్‌వైజర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాలు దుర్వినియోగం చేస్తే చర్యలు

మాట్లాడుతున్న మేనేజర్ గోపినాథ్

ముసునూరు, న్యూస్‌టుడే: స్త్రీనిధి రుణాలను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని స్త్రీనిధి మేనేజర్ గోపినాథ్ అన్నారు. మంగళవారం ముసునూరు వెలుగు కార్యాలయంలో మండల జాగృతి మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని ఏపీఎం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గతేడాది పని చేసిన పాలకవర్గాన్ని తిరిగి మరొక సంవత్సరం కొనసాగించాలని తీర్మానం చేసినట్లు ఏపీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ అన్ని గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహించి, పుస్తక నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చూడాలన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు పాల్గొన్నారు.

మాలధారులకు వితరణ

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండి నుంచి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి కాలి నడకన వెళ్తున్న భక్తులకు ఆంధ్రా, తెలంగాణ రాధా, రంగా మిత్రమండలి అధ్యక్షుడు కాళ్లపాలెం బుజ్జి ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు, పాలు అందించారు. సర్పంచి సానా మీనా సరస్వతి, చినిమిల్లి ఏసు, గంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగించి.. బహుమతులు గెలిచి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

గెలుపొందిన వారితో వైస్ ప్రిన్సిపల్ జోజిబాబు తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమన్వయకర్తగా అధ్యాపకుడు టి.రమేశ్ వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా ఎస్.దేవహర్షిణి, హెచ్.చాందిని, ఎస్‌కే.కరిష్మా దక్కించుకున్నారు. విజేతలకు వైస్ ప్రిన్సిపల్ టి.జోజిబాబు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ శోభనాద్రి, ఉపాధ్యాయులు

'ఈనాడు' ఆధ్వర్యంలో నూజివీడు గౌతమి ఇంగ్లిషు మీడియం ఉన్నత పాఠశాలలో 'విద్యార్థులపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వరుసగా లావూరి ప్రేమ్‌కుమార్, వరికూటి నిహారిక, దానం అమృత నిలిచారు. న్యాయ నిర్ణేతగా ఉపాధ్యాయురాలు అనూష వ్యవహరించారు. విజేతలకు ప్రిన్సిపల్ ఇ.శోభనాద్రి బహుమతులు అందించారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

ముసునూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు అన్నారు. మంగళవారం ముసునూరు మండలం గుడిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, ప్రణాళికతో చదివితే పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పరిశీలించారు. వంద రోజుల ప్రణాళికను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.

ఒత్తిడిని అధిగమిస్తే ఉత్తమ ఫలితాలు

ముసునూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమిస్తేనే పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించగలరని ఎంపీపీ కొండా దుర్గాభవాని, ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం ముసునూరు మండలం రమణక్కపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన పుస్తకాలను ఎంపీపీ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు పంపిణీ చేశారు.

పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పోస్టరు ఆవిష్కరిస్తున్న విక్రమ్‌కిశోర్

స్వదేశీ వస్తువులనే వినియోగించాలి: భాజపా

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రజలంతా స్వదేశీ వస్తువులనే వినియోగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని భాజపా జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్‌కిశోర్ అన్నారు. కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకటరాంప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మ కూడలిలోని ఆయన కార్యాలయం వద్ద మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి 'ప్రతి ఇంటా స్వదేశీ-ఇంటింటా స్వదేశీ' పోస్టరును ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా స్వదేశీ వస్తువులు మాత్రమే క్రయ, విక్రయాలు చేయాలన్నారు. ఈమేరకు ప్రతి దుకాణం వద్ద ఈ గోడ పత్రాలను ప్రదర్శించాలన్నారు. ఇందులో భాజపా నాయకులు కోటప్రోలు కృష్ణ, జగన్‌మోహన్‌రావు, ఏసుబాబు, కల్యాణి, శ్యామలరాజ్‌గౌడ్, వెంకటేశ్వరరావు బీఎంఎస్ నాయకుడు యానాల బసవయ్య పాల్గొన్నారు.

బీజామృతంతో ప్రయోజనం

అల్లీనగరంలో విత్తన శుద్ధిచేస్తున్న రైతులు

మండవల్లి, న్యూస్‌టుడే: బీజామృతంతో ఎంతో ప్రయోజనం ఉందని యూనిట్ ఇన్‌ఛార్జి గౌతమ్ కుమార్ తెలిపారు. మండవల్లి మండలం అల్లీనగరంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంలో విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. గోఆధారిత ఎరువులు, పురుగు మందుల వల్ల రైతుకు, భూమికి ఎటువంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు. విత్తన శుద్ధిలో వీటిని వాడటంతో చీడపీడలు నశించి మొలకశాతం పెరుగుతుందని వివరించారు. ఇందులో మండల ఇన్‌ఛార్జి నాగవిజయ పలువురు రైతులు పాల్గన్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	అమరకావ్యం
సత్యనారాయణ మినీ	రాజు వెడ్స్ రాంబాయి
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలుకా
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	....
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	....
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	రాజు వెడ్స్ రాంబాయి
మాగంటి సినిమాస్	ఆంధ్రా కింగ్ తాలూకా
శ్రీవెంకటరమణ సినిమాస్	ప్రేమంటే
ముదినేపల్లి: పూర్ణిమ	ఆంధ్రా కింగ్ తాలూకా

ఏమనుకున్నారో.. ఎందుకేస్తున్నారో..

నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల వద్ద చెత్త

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం అయ్యవారి రుద్రవరంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల ముందే చెత్తను డంప్ చేస్తున్నారు. సంపద కేంద్రాలను వాడుకలోకి తీసుకువచ్చి సంపదను సృష్టించాలంటూ ప్రభుత్వ పెద్దలు ఎంత మొత్తుకున్నా గ్రామాల్లో మాత్రం మార్పురావడం లేదు. ఖాళీ స్థలాల్లో, ఊరికి దూరంగా చెత్తను వేశారంటే ఇబ్బంది లేదు.. కానీ ఏకంగా నిర్మాణంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం, రైతు సేవా కేంద్రాలను చెత్తతో మూసేస్తున్నారు. చెత్తను వేయడంతో పాటు అక్కడే నిప్పు పెట్టడంతో సమీప ఇళ్లలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై కార్యదర్శి సాయి ప్రదీప్‌ను వివరణ కోరగా చెత్తను అక్కడ వేయకుండా.. సంపద కేంద్రానికి తరలిస్తామని తెలిపారు.

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు-విజయవాడ ప్రధాన రహదారిలో ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు గ్రామం వద్ద మలుపు ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. తరచూ ఈ ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ డీఈ బాబూరావు తెలిపారు.

పుంత దారి.. పూర్తిగా పాడై

ఉనికిలి రోడ్డుపై మురుగు నీరు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం ఉనికిలి వెళ్లే పుంతరోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూలపేట, సుబ్బారావుపేట ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే ఇదే ప్రధాన దారి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చేపల చెరువుల నుంచి ఇష్టారాజ్యంగా నీటిని విడుదల చేయడంతో రోడ్డుపై పెద్దఎత్తున నిల్వ ఉండిపోయింది. దీంతో బురదమయంగా మారిన రోడ్డుపై ప్రయాణాలు ఎలా సాగించాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మించాలని అధికారులను ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోతున్నారు. దీనిపై కార్యదర్శి రాధికను సంప్రదించగా చెరువుల యజమానులకు నోటీసులు ఇచ్చి సమస్య పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.

మొరాయించిన ఆర్టీసీ బస్సు

సింహాద్రిపురం వద్ద నిలిచిన బస్సు

ముసునూరు, న్యూస్‌టుడే: గమ్యస్థానం చేర్చాల్సిన ఆర్టీసీ బస్సులు ఎక్కడబడితే అక్కడ మొరాయిస్తూ ఆగిపోతుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం ఉదయం నూజివీడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సింహాద్రిపురం, ముసునూరు, గోపవరం మీదుగా ఏలూరు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు మార్గం మధ్యలో సింహాద్రిపురం వచ్చేసరికి ఇంజిన్ సమస్యతో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. అందులో ఉన్న ప్రయాణికులు మరో బస్సు కోసం రెండు గంటల పాటు ఎదురుచూస్తూ అవస్థలు పడ్డారు. ఆర్టీసీ సిబ్బంది ఆలస్యంగా వచ్చిన మరో బస్సులో ప్రయాణికులను ఎక్కించి గమ్యస్థానాలకు పంపించారు. ఇటీవల గోపవరం వద్ద సాంకేతిక లోపంతో బస్సు నిలిచిపోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ మార్గంలో కండిషన్‌లో లేని బస్సులు నడుపుతుండటంతో తరచూ మొరాయిస్తున్నాయని చెబుతున్నారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

కైకలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పట్టుదలతో విద్యనభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కైకలూరు బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శైలజ సూచించారు. హిందీ ఉపాధ్యాయిని ఉప్పాల చరిత ఆమె అత్త వేమూరి కోటి భాస్కరమ్మ జ్ఞాపకార్థం రూ.10 వేల నగదును మంగళవారం హెచ్‌ఎంకు అందించారు. ఈ నగదును బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దీనిపై వచ్చే వడ్డీ నగదును ప్రతి ఏడాది పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాత చరితను సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

దాతల సహకారం అభినందనీయం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: 'మేము సైతం..మీకోసం' బృందం ద్వారా గత నాలుగు నెలలుగా నిరుపేద అభాగ్యులకు దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని ఆ సంస్థ వ్యవస్థాపకుడు మొవ్వా ఫణీంద్ర అన్నారు. మంగళవారం ముదినేపల్లిలోని గోన మాధవి, ఈశ్వరీ కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరకులు, బియ్యంను ఎన్‌హెచ్‌ఏఐ ఆర్‌ఈ గూడపాటి భానుప్రసాద్ ఆర్థిక వితరణతో అందించారు. మాజీ సర్పంచి భూపతి రవీంద్ర, పాగోలు విజయ్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

41 వేల సంతకాల సేకరణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా 41 వేల సంతకాలను సేకరించినట్లు నూజివీడు మాజీ ఎమ్మెల్యే ఎంవీ.ప్రతాప అప్పారావు తెలిపారు. మంగళవారం సాయంత్రం నూజివీడులో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. సంతకాలు చేసిన పత్రాలను ప్రదర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

భోజనం నాణ్యతగా లేకపోతే ఏజెన్సీ రద్దు

తనిఖీ చేస్తున్న పీరయ్య

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వంట ఏజెన్సీలకు కనీసం పులిహోర కలపడం కూడా చేతకావడం లేదు.. ఇదే పరిస్థితి కొనసాగితే వాటిని తొలగించాల్సి వస్తుందని నూజివీడు మున్సిపల్ కమిషనర్ కె.పీరయ్య స్పష్టం చేశారు. ఇటీవల మడుపల్లి తాతయ్య జూనియర్ కళాశాల విద్యార్థులు సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్నను కలిసి మధ్యాహ్న భోజనం బాగుండటం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆమె వెంటనే పౌరసరఫరాల శాఖ అధికారులను పంపించి తనిఖీ చేయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆ కళాశాలను కమిషనర్ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వంట చేయకుండా హైస్కూల్ నుంచి వండిన ఆహారపదార్థాలను ఆటోలో తీసుకురావడం గుర్తించారు. తక్కువ మంది విద్యార్థులు మాత్రమే భోజనం చేసినట్లు గమనించారు. మెనూలో ఇచ్చిన పులిహోర ముద్దగా ఉండటం, చట్నీలో ఉప్పు అధికంగా ఉండటం గమనించి నిర్వాహకులను నిలదీశారు. ఇదే పరిస్థితి మరోసారి పునరావృతమైతే ఏజెన్సీని రద్దు చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చూడాలని ప్రిన్సిపల్ పాతూరి తేజేంద్రను ఆదేశించారు.

గొంతెండుతున్నా పట్టదా..?

నాలుగు రోజులుగా తాగునీటికి అవస్థలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలో తాగునీటికి ప్రజలు అవస్థలు పడుతున్నారు. గత నాలుగు రోజులుగా వారికి తాగునీటి సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పశువుల ఆసుపత్రి, కొండకాలనీ, యాదవుల వీధి, సగర్ల వీధి ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసే వాటర్‌హెడ్ ట్యాంక్ మరమ్మతులకు గురవ్వడంతో ఈ సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మరమ్మతులు పూర్తి చేసి తాగునీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు తెలిపారు.

బాల్య వివాహంతో భవిత అంధకారం

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో చిన్నారుల భవిత అంధకారంగా మారుతోందని ప్రధానోపాధ్యాయిని పి.పుష్పలత, ఛైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సీహెచ్ ప్రభాకర్ తెలిపారు. ఛైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్(క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమంలో భాగంగా మంగళవారం ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన, నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లలకు పెళ్లి చేస్తే అనేక రుగ్మతలు, అనారోగ్య సమస్యలు జీవితాంతం వేధిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తుంటే 102, 1098 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ సీహెచ్ ప్రభాకర్, జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రవిబాబు, ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

12న జాబ్‌మేళా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళల కుటుంబంలో ఆన్‌లైన్ చేసుకున్న నిరుద్యోగ యువతీయువకులు 295 మందికి ఏలూరులోని సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాలలో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.పీరయ్య తెలిపారు. విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

వైద్య సేవలతో మేలు

చాట్రాయి, న్యూస్‌టుడే: నరేంద్రమోదీ జన్మదినం, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని చాట్రాయి మండలంలో అక్టోబరులో నిర్వహించిన వైద్య శిబిరాల్లో పాల్గొన్న వైద్య సిబ్బందికి చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిరు సత్కారాన్ని మంగళవారం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బుర్రి శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్యాధికారిణి విజయలక్ష్మి, వైద్యులు కె.శ్రీనివాసరెడ్డి, దుర్గాప్రసాద్, జ్యోతి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్రిస్మస్ ఆరాధన వేడుకలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొడాలి వినోద్ అన్నారు. కొర్రగుంటపాలెంలో మంగళవారం రాత్రి ఇమ్మానియేలు చర్చిలో పాస్టర్లు బందుల స్పర్జన్‌రాజు, విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కేకును కట్ చేశారు. పలువురు దైవ సందేశాన్ని అందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు, క్రిస్మస్ గీతాలాపనలు ఆకట్టుకున్నాయి.

కొవ్వొత్తులతో చిన్నారులు, మహిళలు

సొమ్మున్నా.. చేతులు రావడంలేదు

- దారుణంగా లంకదారులు
- ప్రయాణికులకు నరకం

మూలలంక-పెదలంక మార్గంలో తిరగబడిన ఆటో (పాతచిత్రం)

కలిదిండి, న్యూస్‌టుడే : వైకాపా ఏలుబడిలో ధ్వంసమైన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మోక్షం లభిస్తోంది. కొన్నిచోట్ల నిధులు మంజూరైనా పనులు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. మూలలంక - పెదలంక రోడ్డుదీ అదే పరిస్థితి. రూ.2కోట్లు నిధులున్నా.. నిర్మాణానికి నోచుకోవడం లేదు.

రూ.2 కోట్లు మంజూరు..

గుర్వాయిపాలెం నుంచి సంతోషపురం, అమరావతి, భాస్కరరావుపేట, మూలలంక మీదుగా పెదలంక వరకు సుమారు 15 కిలోమీటర్లు ఉంటుంది. ఈ మార్గంలో 20 వేలకు పైగా చేపలు, రొయ్యలు చెరువులు ఉండటంతో స్థానికులతో ఇతర గ్రామాలకు చెందిన రైతులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గుర్వాయిపాలెం నుంచి భాస్కరరావుపేట వరకు తొలుత కూటమి నేతలు, దాతల సాయంతో పెద్ద గుంతలు పూడ్చారు. తరవాత ప్రభుత్వ నిధులతో కొంతమేర బాగు చేశారు. భాస్కరరావుపేట నుంచి మూల లంక మీదుగా పెదలంక వెళ్లే మార్గం 4 కిలోమీటర్లు పూర్తిగా ధ్వంసమైంది. దీని నిర్మాణానికి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చొరవతో 8 నెలల కిందట రూ.2 కోట్లు మంజూరయ్యాయి. నేటికీ పనులు మొదలుపెట్టలేదు. వాహనాలు గుంతల్లో దిగబడి పోతుండటంతో ఎప్పటికప్పుడు రైతులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేసుకుంటున్నారు.

త్వరలో నిర్మాణం.. వర్షాల కారణంగా నిర్మాణంలో జాప్యం జరిగింది. ప్రస్తుతం కొండూరు-చినతాడినాడ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇది పూర్తి కాగానే మూలలంక-పెదలంక రహదారి నిర్మాణం చేపడతాం. **- అనిల్‌కుమార్, ఆర్‌అండ్‌బీ డీఈఈ**

మహారాజశ్రీ కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం. 30/2019 ఇన్ ఒ.యస్.నెం. 134/2010
బిట్వీన్:
రెడ్డి & రెడ్డి ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్, భీమవరం వారి తరపున మేనేజింగ్ పార్టనర్ గొలుగూరి శ్రీరామారెడ్డి ... డి.హెచ్.ఆర్.
మరియు
కొకా అయోధ్యరామారావు ... జె.డి.ఆర్.
పై నెంబరు ఇ.పి. బాకీ మరియు ఖర్చులు వగైరాల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారు ది. 29-12-2025వ తేదీన ఉదయం గం. 10.30 ని॥ల లగాయతూ శ్రీ కోర్టు వారి ఎదుట వేలం వేయబడును. కావలసినవారు వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. వేలం షరతులు శ్రీ కోర్టు వారి నుండి తెలుసుకొనవలెను.
Item No.2 షెడ్యూలు ఆస్తి వివరం: పూర్వం కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, కైకలూరు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా కలిదిండి మండలం, కలిదిండి గ్రామము నందు ఆర్.యస్.నెం. 781లో 72.6 చ॥గ॥ స్థలంనకు హద్దులు: **తూర్పు:** 2 గజముల వెడల్పు గల ఉమ్మడి దారి, **దక్షిణం:** కొకా వేణుగోపాల రావు గారి స్థలం, **పడమర:** కొకా వెంకటేశ్వరరావు గారి స్థలం, **ఉత్తరం:** కొకా శాంతాదేవి గారి భూమి, యీ హద్దుల మధ్యన 72.6 చ॥గ॥ స్థలంనకు అన్ని యీజుమెంటు హక్కులతో సహా
అమీనా విలువ: 3,50,000/-, డి.హెచ్.ఆర్. విలువ: 2,00,000/-
వేలం తేదీ: 29-12-2025
సం/- **బోడావుల ఇందిర,** అడ్వకేట్
(డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది)
కైకలూరు, సెల్: 93473 71099
కైకలూరు
ది. 09-12-2025

(c) eenadu

ఈనాడు
కాకినాడ
బుధవారం డిసెంబరు 10, 2025 | 11

వాలీబాల్ పోరు చూద్దామా..!
నేటి నుంచి సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నీ

సిద్ధమవుతున్న వీక్షకుల గ్యాలరీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకే క్రీడా మైదానంలో బుధవారం నుంచి ఈ నెల 14 వరకూ ఐదురోజుల పాటు సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. ఆయన మంగళవారం నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. జేఎన్‌టీయూకేతో పాటు సూరంపాలెంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ మైదానాల్లోనూ పోటీలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.గణ వెంకటరెడ్డి నాయుడు(గణబాబు) టోర్నీని ప్రారంభిస్తారన్నారు. దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి 138 యూనివర్సిటీలకు చెందిన 1960 మంది క్రీడాకారులు, 300 మంది మేనేజర్లు, కోచ్‌లు, 60 మంది మ్యాచ్ అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. రాత్రిపూట కూడా మ్యాచ్‌ల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. జేఎన్‌టీయూకే డైరెక్టర్లు ఎ.కృష్ణమోహన్, కె.రాము, కన్వీనర్ జి.శ్యామ్‌కుమార్, రెక్టార్ సుబ్బారావు, ఓఎస్డీ కోటేశ్వరరావు, జి.పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

పవిత్రోత్సవం.. జగన్మోహనం



ర్యాలి(ఆత్రేయపురం): ప్రసిద్ధి గాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామివారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా ఆరంభమయ్యాయి. పండితుడు శ్రీనివాసుల వెంకటాచార్యులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లను పల్లకీలో పవిత్రోత్సవ మండపానికి తీసుకొచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పులకించారు.

అల తరిగి.. సంద్రం వెనుదిరిగి

కాకినాడ కుంభాభిషేకం చేపల రేవు వద్ద సముద్రం మంగళవారం దాదాపు 100 మీటర్ల పైగా వెనక్కి మళ్లింది. దీంతో మత్స్యకారులు చేపలతో ఉన్న తమ బోట్లను సముద్రం లోపల నిలిపి ఉంచి, అక్కడ నుంచి తట్టలు, బకెట్ల సాయంతో సరకును బురదలో నడుచుకుంటూ వచ్చి ఒడ్డుకు చేర్చారు. సముద్రం ఆటుపోట్లతో అప్పుడప్పుడు ఇలా వెనక్కి మళ్లుతుందని మత్స్యకారులు తెలిపారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

బంధం.. బలపడేలా!
కాపురాలు నిలబెడుతున్న వన్‌స్టాప్ కేంద్రం

నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన ఓ మహిళ మూడేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకుంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. కొంత కాలంగా భర్తతో గొడవలు జరగడంతో ఈ ఏడాది జూన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు దంపతులను వన్ స్టాప్ సెంటర్‌కు పంపించారు. సిబ్బంది భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రస్తుతం వారు కలిసిమెలిసి ఉంటున్నారు.

ఓ యువతికి రెండేళ్ల కిందట వివాహమైంది. భర్తతో మనస్పర్థలతో విడిగా ఉంటోంది. తెలిసినవారు వన్‌స్టాప్ సెంటర్‌కు వెళ్లమని చెప్పారు. అక్కడి సిబ్బంది ముందు ఆమెతో, తరువాత భర్తతో మాట్లాడి కౌన్సెలింగ్ ఇచ్చారు. విడిపోదాం అనుకున్న ఆ జంట ప్రస్తుతం కలిసి జీవిస్తోంది.

ఇటీవల కాలంలో పలువురు దంపతులు చిన్న చిన్న కారణాలతోనే కాపురాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. పెళ్లిలో చేసుకున్న బాసలు.. కల్లలుగా మిగులుతున్నాయి. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. పెద్దలు వారికి సర్దిచెప్పేవారు. ప్రస్తుతం ఉద్యోగరీత్యా వేరే ప్రదేశాల్లో ఉండడం.. చిన్నచిన్న అపార్థాలు, మనస్పర్థలు వచ్చినా చెప్పేవారు లేకపోవడంతో ఏకంగా వైవాహిక బంధాన్ని వదులుకునేందుకు సిద్ధమవుతున్నారు. పోలీస్ స్టేషన్ వరకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి వారికి అవగాహన కల్పించడానికి సఖి వన్‌స్టాప్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. కాస్త సహనంతో కొద్దిపాటి సర్దుబాటుతో బంధాన్ని నిలబెట్టుకోవచ్చని వివరిస్తున్నాయి. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

ఈ ఏడాది ఇప్పటివరకు..
- మొత్తం ఫిర్యాదులు: 287
- పోలీసు సాయం: 14
- కౌన్సెలింగ్ ఇచ్చినవి: 105
- ఆశ్రయం కల్పించినవి: 107
- వైద్య సహాయం: 26
- న్యాయ సహాయం: 35

● కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ప్రాంగణంలో సఖి వన్ స్టాప్ సెంటర్ 24 గంటలూ అందుబాటులో ఉంటుంది.

24 గంటలూ అందుబాటులో

● ఈ కేంద్రంలో నిర్వాహకురాలితో పాటు సోషల్ కౌన్సిలర్, ఇద్దరు వర్కర్లు, పోలీసు, పారా మెడికల్ సిబ్బంది, న్యాయ, ఇతర సహాయకులు ఉంటారు.

● కుటుంబ కలహాల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న వారితో పాటు గృహహింస, బాల్యవివాహాలు, లైంగిక, వరకట్న వేధింపుల బాధితులు కూడా ఇక్కడ సంప్రదించవచ్చు. సిబ్బంది న్యాయ, వైద్య సహాయం అందిస్తారు. ● టోల్‌ఫ్రీ నంబర్లు 1098, 100, 112, 181లకు కూడా ఫిర్యాదు చేయొచ్చు.

సమస్యలను అధిగమించడంపై అవగాహన

బాధితులు సమస్యల్ని ఎలా పరిష్కరించుకోవాలనే దానిపై కౌన్సెలింగ్ ఇస్తున్నాం. ఉచితంగానే ఈ సేవలందిస్తాం. ఆర్థిక, కుటుంబ వ్యవహారాలపై అవగాహన కల్పిస్తున్నాం. బంధాలు విచ్ఛిన్నం కాకుండా బలపడేలా చేస్తున్నాం. - శైలజ, అడ్మిన్, వన్‌స్టాప్ సెంటర్, కాకినాడ

బడి భోజనానికి సెలవు లేదు!
పదోతరగతి విద్యార్థులకు ప్రయోజనం

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

పదో తరగతిలో నూరు శాతం ఫలితాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తోంది. ఇందుకోసం వంద రోజుల ప్రణాళికను ప్రకటించి అమలు చేస్తోంది. పరీక్షల వరకు ఇవి కొనసాగుతాయి. సెలవు దినాల్లోనూ తరగతులు నిర్వహిస్తారు. ఆ సమయంలో విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. బడిలోనే వడ్డించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

సాలిపేట నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న సిబ్బంది

20 వేల మందికి ప్రయోజనం

పది విద్యార్థులకు మార్చి 16వ తేదీ నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. వీరికి ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు పాఠశాలల్లో తరగతులు జరుగుతున్నాయి. సెలవు రోజుల్లో షెడ్యూలు మారనుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహిస్తారు. అటువంటి రోజుల్లో పిల్లలు ఆకలి బాధకు గురికాకుండా. ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకున్నారు. రెండో శనివారం, ఆదివారం, ఇతర సెలవు దినాల్లో మెనూ ప్రకారం భోజనాన్ని అందించేలా పాఠశాలల మధ్యాహ్న భోజన పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలో 20వేల మందికి పైగా పదో తరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

- జిల్లాలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు: 1259
- ఉన్నత పాఠశాలలు: 256
- విద్యార్థులు సుమారు 20 వేల మంది

మంచి అవకాశం..

పదో తరగతి ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పిల్లలకు సెలవు దినాల్లోనూ మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. తల్లిదండ్రులు సహకరించి పిల్లల్ని పంపించాలి. సాధారణ రోజుల కంటే సెలవు దినాల్లో ఉపాధ్యాయులు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వెనకబడిన సబ్జెక్టుల్లో పిల్లల్ని మరింతగా తీర్చిదిద్దేందుకు అవకాశముంటుంది. - పిల్లి రమేష్, డీఈవో, కాకినాడ

చెరువైతే చెర.. కాలువైతే కబ్జా

న్యూస్‌టుడే, గొల్లప్రోలు, పిఠాపురం

ఈనాడు పరిశీలన

ఆయకట్టు పొలాలకు సాగునీరందించేందుకు ఏర్పాటు చేసిన చెరువులు, కాలువలను ఆక్రమిస్తుండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూముల విలువ రోజురోజుకూ పెరిగిపోతుండడంతో కొందరు చెరువు గర్భాలు, కాలువ గట్లను ఆక్రమించి పంటల సాగు, నివాస, వ్యాపార అవసరాలకు భవనాలను నిర్మించేస్తున్నారు. గ్రామాల్లోని మురుగు కాలువలనూ ఆక్రమణదారులు వదలడం లేదు. దీంతో భారీ వర్షాల సమయంలో రోడ్లు, గృహాలు ముంపునకు గురవుతున్నాయి. చెరువులు, కాలువలను నీటి నిల్వకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగించకూడదనే కోర్టు ఉత్తర్వులున్నా.. యథేచ్ఛగా కబ్జాలు కొనసాగుతున్నాయి.

మల్లవరంలో పంట కాలువ గట్టును ఆక్రమించి చేసిన నిర్మాణాలు

● గొల్లప్రోలు మండలం చినజగ్గంపేటలో జలవనరులశాఖ చెరువులు 8 ఉన్నాయి. దస్త్రాల్లో 73 ఎకరాల విస్తీర్ణంతో చెరువులు ఉండగా, 25 ఎకరాలకు పైగా అన్యాక్రాంతమయ్యాయి. చెరువు గర్భాల్లో గతంలో వేసిన పాకలు ఇటీవల భవనాలుగా మారుతున్నాయి. జులైలో అధికారులు బూరవాని, వెంకట్రాజు చెరువుల్లో పోలీసు బందోబస్తు నడుమ సర్వే చేసి ఆక్రమణలు గుర్తించి ఖాళీ చేయాలని నోటీసులిచ్చినా.. కదలిక లేదు. ● మల్లవరం ఆర్ఆర్‌బీ చెరువు గర్భాన్ని అధిక భాగం ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారు. ఇదే గ్రామంలోని పంట కాలువగట్లను ఆక్రమించి నివాస, వ్యాపార భవనాలు నిర్మించినా చర్యలు శూన్యం. తాటిపర్తిలోని మురుగు కాలువ గట్టును ఆక్రమించి తాటాకులతో పాకలు నిర్మించారు. ● గొల్లప్రోలు రంగప్పచెరువు గట్టుపై అధిక సంఖ్యలో నివాస గృహాలు, షెడ్లు నిర్మించినా పట్టించుకునే వారే కరవు. ● యు.కొత్తపల్లిలోని పెద్దచెరువు గట్టుపైనే కాకుండా లోపలి భాగంలోనూ నివాసాలు వెలిశాయి. ● సామర్లకోట పట్టణంలోని నీలమ్మచెరువు గట్టు, గర్భాన్ని ఆక్రమించి వ్యాపారాలకు భవనాలు నిర్మించారు. ● పిఠాపురంలోని కాకినాడ రోడ్డులో పంట కాలువ కబ్జాకు గురవుతున్నా.. అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యల్లేవ్. ● పిఠాపురం పరిధి జాతీయ రహదారిలోని పలు లేఅవుట్ల వెంట పంట కాలువలు కబ్జాకు గురయ్యాయి.

చర్యలు తీసుకుంటాం

చెరువులు, కాలువల ఆక్రమణలపై చర్యలు చేపడతాం. చినజగ్గంపేటలోని రెండు చెరువుల్లో అన్ని శాఖల అధికారులతో పరిశీలించి ఆక్రమణలు గుర్తించాం. మిగిలిన చెరువులు, కాలువల కబ్జాలు తొలగించేందుకు చర్యలు చేపడతాం. - పద్మజ, ఇంజినీరింగ్ అధికారిణి

అంబాజీపేట మార్కెట్‌లో లావాదేవీలు

అరటి ధరహాసం

అంబాజీపేట: కోనసీమ జిల్లాలోని రావులపాలెం, అంబాజీపేట అరటిమార్కెట్‌లో గెలలు మంచి ధర పలుకుతుండటంతో రైతులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా డిసెంబరు మాసంలో అరటిగెలలకు పెద్దగా డిమాండు ఉండదు. కాని ఇటీవల వచ్చిన మొంథా తుపానుకు అరటితోటలు ధ్వంసం కావటంతో వీటికి డిమాండ్ ఏర్పడింది. నాణ్యత, పరిమాణం బాగున్న కర్పూర రకం అరటిగెల ఒక్కటి రూ.200 నుంచి రూ.250 పలుకుతోంది. చక్రకేళి రకం రూ.300 నుంచి రూ.400 వరకు ఉంది. అమృతపాణి గెల ఒక్కటి రూ.250, పచ్చఅరటి రూ.200 ధర పలుకుతున్నాయి.

106 రోడ్లు.. రూ.160.15 కోట్లు
గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణానికి నిధులు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

బాగుపడనున్న పిఠాపురం నియోజకవర్గంలోని పి.రాయవరం - పి.దొంతమూరు రహదారి

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత అధ్వానంగా ఉన్న రహదారులకు మంచిరోజులు రానున్నాయి. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలోని పల్లెల్లో రహదారులు గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక.. వీటి అభివృద్ధిపై దృష్టిసారించింది. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కల్యాణ్‌లు కేంద్రంతో చర్చించారు. ఈ నేపథ్యంలో సాస్కీ పథకం కింద రాష్ట్రానికి రూ.2,122.97 కోట్లు మంజూరు చేశారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లాలో 106 గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.160.15 కోట్లు మంజూరు చేశారు. జిల్లా పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీర్లు రూ.100 కోట్ల వరకు ప్రతిపాదనలు పంపగా, అంతకు మించి నిధులు మంజూరు చేశారు. ఇందులో రూ.2 కోట్లు పైన నిధులు కేటాయించిన రహదారులు 18 ఉన్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో అధికంగా ఆరు రోడ్లు, ఒక వంతెన ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంథనింగ్ ప్రాజెక్టు(ఏపీఆర్ఆర్ఎస్) ప్లాన్ గ్రాంటు కింద ఈ నిధులు మంజూరు చేశారు.

రూ.2 కోట్లకు పైన మంజూరైన పనులిలా..

నియోజకవర్గం	రోడ్లు	కి.మీ.	నిధులు (రూ.కోట్లలో)
జగ్గంపేట	1	5.279	4.49
కాకినాడ గ్రామీణం	1	4.124	2.82
పెద్దాపురం	1	5.157	3.28
పిఠాపురం	6	20.936	21.58
ప్రత్తిపాడు	3	11.294	9.664
తుని	2	15.282	8.42

పాతదైన భవనం.. 'పైపెచ్చు' భయం!



గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్లాబు పెచ్చులూడి పడడంతో అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది హడలిపోయారు. రెండేళ్లుగా ఈ పరిస్థితి నెలకొన్నా.. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టడం లేదని వాపోతున్నారు. స్లాబు బీటలు వారి వర్షం కురిసినప్పుడల్లా నీరు కారుతుండడంతో కంప్యూటర్లు, దస్త్రాలపై పట్టాలు కప్పుతున్నామని పేర్కొన్నారు. నూతన భవనానికి 14 ఏళ్ల క్రితం నిధులు మంజూరైనా స్థల సమస్యతో పనులు చేపట్టలేదు. భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

ఖాతాల ఖతర్నాక్‌లు
సొమ్ముకు ఆశపడితే సైబర్ నేరాల్లో ఇరుక్కున్నట్లే

◗ ఎనిమిది నెలల క్రితం కాకినాడకు చెందిన లోవకృష్ణకు రుణం ఇప్పిస్తామంటూ కర్ణాటక బ్యాంకులో ఖాతా తెరిపించారు ఓ సైబర్ నేరగాడు. బ్యాంకు కిట్ తన దగ్గర దాచిపెట్టుకున్నాడు. ఆ ఖాతా నుంచి రూ.50 లక్షల లావాదేవీలు నిర్వహించాడు. దీంతో లోవకృష్ణ పోలీసులను ఆశ్రయించాడు.

◗ ఇటీవల విశాఖలోని ఎండాడ పోలీస్ స్టేషన్ పరిధిలో డిజిటల్ అరెస్టు పేరుతో ఓ మహిళ నుంచి రూ.8.5 లక్షలు వేరే ఖాతాలోకి జమచేయించారు. ఇందుకు ఉపయోగించిన ఖాతాలను సైబర్ ముఠాలోని నార్ని సతీష్‌చంద్ర(కాకినాడ), సత్యనారాయణ(సామర్లకోట) అందించారని గుర్తించి అరెస్టు చేశారు. ఆరు నెలల క్రితం కాకినాడ పోలీసులు పట్టుకున్న కేసులోనూ సతీష్‌చంద్ర నిందితుడే.

ఈనాడు, కాకినాడ:

గతంలో స్వాధీనం చేసుకున్న ఖాతా పుస్తకాల పరిశీలనలో ఎస్పీ బిందుమాధవ్

సైబర్ నేరగాళ్లు నిరుపేదలకు డబ్బు ఆశ చూపించి ప్రైవేటు బ్యాంకుల్లో ఖాతాలు తెరిపిస్తున్నారు. రూ.5 వేలు చేతిలో పెట్టి ఆ కిట్ పట్టుకుపోతారు. ఆ ఖాతాలతో రూ.కోట్ల లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఈ తరహా మోసాలకు మ్యూల్ అకౌంట్ అగ్రిగేటర్లుగా స్థానికులను నియమించుకుంటున్నారు. అమాయకులతో సేవింగ్, కరెంటు ఖాతాలు తెరిపించి వాటిని అప్పగిస్తే ఒక్కో ఖాతాకు వీరికి రూ.25 వేల నుంచి రూ.30 వేలు ఇస్తున్నారు. ఇదివరకు కాకినాడ, సామర్లకోటకు చెందిన ఆరుగురు పట్టుబడ్డారు. వీరు 55 మందితో ఖాతాలు తెరిపించి విదేశాల్లో ముఠాకు అమ్మేశారు. వారు రూ.8.5 కోట్ల లావాదేవీలు నడిపించారు. అందులో ఒకరు మళ్లీ విశాఖలో దొరికాడు.

కనిపెట్టడం కష్టం..

బ్యాంకులో ఏ లావాదేవీ జరిగినా మన ఫోన్ నెంబర్‌కు సందేశం వస్తుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో ఓటీపీలు వస్తాయి. అందుకే ఈ ఖాతాలు తెరిపించే దొంగలు ముందుగానే ఆ సిమ్ కార్డులను పట్టుకుపోతారు. కొందరు ఖాతాదారుని చరవాణిలో ఏపీకే ఫైల్స్ ఇన్‌స్టాల్ చేసి ఓటీపీలు తమ మెయిళ్లు, చరవాణిలకు వచ్చేలా చేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు అవసరం..

● సైబర్ నేరాలు ఎక్కువగా బ్యాంకు కరెంటు ఖాతాల ద్వారానే జరుగుతాయి.

● ఖాతాలను అమ్ముకోవద్దు, అద్దెకు ఇవ్వవద్దు. వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు.

● తెలిసినవారైనా కరెంటు ఖాతా తెరుద్దామని వస్తే నమ్మకండి. మీ చరవాణి ఎస్ఎంఎస్ ఫార్వర్డ్ ఉందని తెలిస్తే సైబర్ నిపుణులకు చూపించి సరిచేయించుకోండి. సమీపంలో పోలీసులకూ సమాచారం ఇవ్వాలని ఎస్పీ బిందుమాధవ్ సూచించారు.

నేటి నుంచి 5 కేంద్రాల్లో టెట్ నిర్వహణ

- హాజరయ్యే అభ్యర్థులు – 9,659
- కాకినాడ డివిజన్‌లో పరీక్ష కేంద్రాలు – 2
- పెద్దాపురం డివిజన్‌లో కేంద్రాలు – 3

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 10 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. అయిదు కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహణకు అవసరమైన చర్యలపై మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్ష జరుగుతుందని, అన్ని కేంద్రాలు వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అన్నిచోట్ల వైద్య శిబిరాలు విధిగా నిర్వహించాలని సూచించారు. ఆన్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందని, విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8.30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటలకు కేంద్రాల్లో రిపోర్టు చేయాలని సూచించారు. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు విధంగా పరీక్షకు హాజరయ్యే రోజున సెలవు దరఖాస్తు సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు ఫొటో గుర్తింపునకు ఒరిజనల్ ఆధార్‌కార్డు/డ్రైవింగ్ లైసెన్ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. సమావేశంలో డీఈవో పి.రమేశ్, కాకినాడ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎంహెచ్‌వో డి.పృథ్వీచరణ్, ఉప తహసీల్దారు ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న డీఆర్వో వెంకటరావు

మాతృశాఖకు అన్నవరం ఈవో

అన్నవరం: అన్నవరం ఈవో వి.సుబ్బారావును మాతృశాఖకు (జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్.బి) విభాగం)కు పంపుతూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. రాజమహేంద్రవరం ఆర్‌జేసీ వి.త్రినాథరావుకు ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)గా ఉన్న సుబ్బారావు అన్నవరం ఈవోగా గతేడాది డిసెంబరు 14న బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత పాలన గాడితప్పడం, ఈవో, ఉద్యోగులకు అంతరం, తనయుడి పెత్తనం.. ఇలా అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీనిపై ఏడీసీ చంద్రకుమార్ విచారణ చేసి నివేదికను మంత్రి, ఉన్నతాధికారులకు అందజేశారు. ప్రభుత్వం భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయ సేకరణలో కూడా అన్నవరంలో అసంతృప్తి శాతం ఎక్కువగా ఉండటంతో ఉన్నతాధికారులు ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఈవోను మాతృశాఖకు పంపించారు.

12న ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళా

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 12న ఉదయం 10.30కు ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు తెలిపారు. జూనియర్ సూపర్‌వైజర్స్, ఇంజినీర్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పోస్టులకు డిప్లొమా మెకానికల్, ఇంటర్మీడియట్, ఆపైన అర్హతలు గల అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులు కాకినాడ, ఎర్రవరం, ఏలేశ్వరం ప్రాంతాలలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయ పనివేళల్లో 86398 46568 నంబరులో సంప్రదించాలని సూచించారు.

WANTED
Very Attractive Salary
Well Established Exporting Company required below mentioned posts.

1. **SENIOR ACCOUNTANT (1)**: CA intermediate/equivalent/Service Seniority persons. Experience must. Key Skills: experience in GST & ITS filing, TDS, TCS, Independent handling of statutory Tax-internal Audit Preparation of Financial Statements (B/S P/L) proficiency in Tally/Accounting Software, Team co-ordination and responsibility. Work at Chollangi, Kakinada E.G.DT.
2. **Data entry Operator(1)**: Any Degree experience must. Key Skills: Tally, Excel, MS Office Accounting knowledge. Work at Chollangi, Kakinada.
3. **IT Professional(1)**: must have B.Tech/Degree/equivalent. Experience must. Skills: System Management and Control. work at Chollangi Kakinada.

Walk-in Interview: Dt.12-12-2025 from 10.30 am to 5.00 pm
Venue: **Bebo International,** Yanam Road, Chollangi, Kakinada, E.G.Dt.533 461
Send your resume: beboriceprocessingunit@yahoo.com, Contact No.9866435486

ఆస్తుల కొనుగోళ్లు.. చూసుకోకుంటే కన్నీళ్లు

● కాకినాడ గ్రామీణ మండలం తూరంగిలో ఒకరు తమ భూమిని అమ్మకానికి పెట్టారు. దానికి ఇంకొకరు అడ్వాన్సు ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వెళితే ఆ భూమి నిషిద్ధజాబితాలో ఉందని తేలింది. యజమానుల వద్ద అన్ని దస్తావేజులున్నా ఫలితం లేకపోయింది. అడ్వాన్సు ఇచ్చిన వాళ్లు లబోదిబోమంటున్నారు.

● సర్పవరంలో ఓ స్థలాన్ని ఓ వ్యక్తి కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ కూడా అయిపోయింది. తర్వాత చూస్తే అదే స్థలాన్ని మరో ఇద్దరికి కూడా అమ్మినట్లు తేలింది. వివాదం కోర్టుకెళ్లింది. ఇటు డబ్బు పోయి, అటు ఆస్తి దక్కక కొన్న వ్యక్తి కన్నీటిపర్యంతమవుతున్నాడు.

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

- ఉమ్మడి జిల్లాలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు: 36
- రోజుకు సరాసరి రిజిస్ట్రేషన్లు: 1,400 - 1500
- ఏటా ఆదాయం: రూ.1,500 కోట్లు

వ్యవసాయ భూములు, ఇళ్లు, స్థలాల క్రయవిక్రయాలపై అనేక మోసాలు జరుగుతున్నాయి. దీనిపై చాలా మందికి అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారు. జాగ్రత్తలు తెలియకపోతే రూ.లక్షలు, ఒక్కోసారి రూ.కోట్లలో నష్టపోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో క్రయవిక్రయదారులు ఈ అంశాలపై దృష్టిపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ◗ ఎవరైనా కొనుగోలు చేయాలనుకునే భూముల, స్థలాలు నిషిద్ధ జాబితాలో ఉన్నాయా లేదా.. అనేది ముందు తెలుసుకోవాలి. సర్వే నెంబర్లు తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సంప్రదిస్తే చెబుతారు. ఆన్‌లైన్‌లోనూ పరిశీలించకోవచ్చు. ◗ దానికి హక్కుదారులు ఎవరు, దానిపై ఏవైనా బకాయిలు, లావాదేవీలు ఉన్నాయా అనేవి నిర్ధారించుకోవాలి. దస్తావేజుల కాపీలు, ఈసీ ద్వారా ఆస్తిపై హక్కు ఎవరికి ఎలా సంక్రమించిందన్న విషయం తెలుస్తుంది. ◗ మీభూమి వెబ్‌సైట్ ద్వారా భూమి యజమాన్య హక్కు పత్రం , అడంగల్ తనిఖీ చేసుకుని , ఆస్తి అమ్మకందారు పేరున ఉందా లేదా అనేది నిర్ధారించుకోవచ్చు. ◗ నగరాలు, పురపాలికలు, గ్రామ పంచాయతీల్లో ఇళ్ల స్థలాల విషయంలో అసెస్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు ముఖ్యం. ఆ వివరాలు మదింపు రిజిస్టర్‌లో ఆస్తికి సంబంధించిన హక్కులు పరిశీలించుకోవాలి. ◗ ఆస్తిని పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా పొందే సమయంలో సదరు వ్యక్తికి సరైన హక్కులు ఉన్నాయా.. లేదా అనేది తెలుసుకోవాలి. ◗ ఆస్తికి సంబంధించి విద్యుత్తు, నీటి, ఆస్తి పన్నులు, ఇతర బకాయిలు లేకుండా చూసుకోవాలి.

(c) eenadu

13న ఆరో తరగతి ప్రవేశపరీక్ష

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 13న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీతాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 32 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తామన్నారు. కాకినాడ జిల్లాలో 12 కేంద్రాలు, తూర్పుగోదావరిలో 5, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 15 కేంద్రాల్లో 7,140 మంది విద్యార్థులు రాస్తారన్నారు. పరీక్ష ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందన్నారు. కేంద్రాలకు గంట ముందు విద్యార్థులు చేరుకోవాలన్నారు. హాల్‌టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 98499 26565, 97042 48269, 91006 78034, 94405 54832 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII OF 1951 క్రింద ఏర్పాటు చేయబడింది.

విశాఖపట్నం బ్రాంచ్, # 52-14-77/1, కొత్త రేసపువానిపాలెం, బుల్లయ్య కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530013. ఫోన్ : 0891-2747661 & 94908 24955, ఇ-మెయిల్ : vizag@apsfc.com

ISO APSFC

డిమాండ్ నోటీసు

టు,

1. ఋణగ్రహీత : (i) M/s. Averx డ్రగ్స్ Pvt. Ltd, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామినేని నాగేశ్వర్, రిజిస్టర్డ్ ఆఫీస్ & యూనిట్ ఆవరణ చిరునామా : ఫ్లాట్ నెం. 27A31A & 27A32, APIIC ఇండస్ట్రియల్ పార్క్, లాలం కోడూరు గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా-531061.
2. డైరెక్టర్లు/ష్యూరిటీలు/హామీదారులు/చట్టపరమైన వారసులు:

(i) శ్రీమతి బుర్రా ఉమారాణి, భర్త : శ్రీ బి. వెంకటేశ్వరరావు, నివాస ఫ్లాట్ నెం.బి2, శ్రీ నిలయం, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ-533003.

(ii) శ్రీమతి తిరుపతి ధనలక్ష్మి, భర్త : శ్రీ టి. అమృతరావు, నివాస ఫ్లాట్ నెం.302, స్కై ఆదిత్య అపార్ట్‌మెంట్స్, సందీపిని నగర్, గీతం కాలేజ్ రోడ్, ఎండాడ, విశాఖపట్నం-530045.

(iii) శ్రీ KVNS గోపాల రాజు, తండ్రి : శ్రీ వెంకట రామరాజు, డి.నెం.16-48, కొప్పులవారి వీధి, చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా-534460.

(iv) శ్రీ రామినేని నాగేశ్వర్, తండ్రి : శ్రీ ఆర్. సూర్యనారాయణ, హెచ్ నెం.1-71, బ్రాహ్మణ కోడూరు, పొన్నూరు, గుంటూరు జిల్లా-522214.

(v) [illegible]

(vi) [illegible]

[illegible]

మార్టిగేజ్ / హైపోథికేటెడ్ ఆస్తులు యొక్క వివరములు

[illegible]

సలహాలు దిగువ తెలుపబడినవి :

1) మరిన్ని వివరాల కొరకు పోస్టల్ అధికారులు మీకు పంపిన ఒరిజినల్ నోటీసు/కవరును దిగువ సంతకందారు నుండి సేకరించి, పూర్తి వివరాల కొరకు దరఖాస్తు చేసుకోవలెను మరియు

2) SFC చట్టం క్రింద తదుపరి చర్యలను నివారించడానికి పైన పేర్కొన్న నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు వడ్డీ మరియు ఖర్చులు మొదలైన వాటితో సహా మిగిలిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెను.

తేది : 10.12.2025

ప్రదేశం : విశాఖపట్నం

సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

పంజాబ్ & సింధ్ బ్యాంక్

पी.एस.बी

(ఒక భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

బ్రాంచి: కాకినాడ, మెయిన్‌రోడ్, Opp: అపోలో హాస్పిటల్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా-533 001, ఫోన్: 0884-2340486

Eమెయిల్: k1012@psb.co.in

తేదీ: 15-09-2025

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

1) శ్రీ చిన్ని దుర్గా, తండ్రి: శ్రీ చిన్ని వెంకటరమణ (రుణగ్రహీత), డోర్ నెం: 9-11-54/2a, గొల్లపేట, గాంధీనగర్, కాకినాడ-533 004.

2) శ్రీమతి కుందల ఉషారాణి, భర్త: శ్రీ చిన్ని దుర్గ (హామీదారు), డోర్ నెం: 9-11-54/2a, గొల్లపేట, గాంధీనగర్, కాకినాడ-533 004.

3) శ్రీ గింజల రాజశేఖర్, తండ్రి: స్వర్గీయ శ్రీ G.యల్లయ్య (హామీదారు), డోర్ నెం: 8-24-19, సుబ్బారావు వీధి, జనప్రియ నర్సింగ్ హోమ్ దగ్గర, గాంధీనగర్, కాకినాడ-533 004.

4) శ్రీ పీతల శ్రీనివాస్, తండ్రి: P.సత్యనారాయణ (హామీదారు), డోర్ నెం: 9-11-62, గొల్లపేట, గాంధీనగర్, కాకినాడ-533 004.

సంబంధించి: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం, 2002) సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

అయ్యా/అమ్మా,

మీలో నెం.1 చిరునామాదారు బ్యాంకు వారిని ఆర్థిక సహాయం నిమిత్తం అభ్యర్థించియున్నారు. వారి అభ్యర్థన మేరకు బ్యాంకు రుణం మంజూరుచేసినది మరియు దిగువ వివరించిన విధంగా మీకు సౌకర్యం అనుమతించియున్నారు.

క్రమ సంఖ్య	సౌకర్యం రకం మరియు ఖాతా నెం.	వడ్డీ రేటు	మంజూరు తేది	మంజూరు చేసిన మొత్తం
1.	హౌసింగ్ లోన్ (PS) 10121200000258	BR+0%= 10.25%	09-02-2015	రూ. 19,80,000/- (పంతొమ్మిది లక్షల ఎనభైవేల రూపాయలు మాత్రమే)

1) పైన తెలిపిన రుణ సౌకర్యాలు వార్డు నెం: 2, బ్లాక్ నెం. 9, T.S. 43, డోర్ నెం. 9-11-54/2a, ఎసెస్‌మెంట్ నెం. 1060037603, ఎల్విన్‌పేట, గాంధీనగర్, గొల్లపేట, కాకినాడ-533 004 నందుగల విస్తీర్ణం 175 చ॥గ॥లు స్థలం, భవనంతో పాటుగా కూడిన నివాస ఆస్తిని రిజిస్టర్డ్/ సమాన తనఖా ద్వారా సెక్యూర్డ్ చేయబడిన వాటికి హద్దులు:

తూర్పు: 26.0 అ॥లు లేదా **7.92** మీ॥లు A.ఆంజనేయులు ఆస్తి; **పడమర: 26.0** అ॥లు లేదా **7.92** మీ॥లు రోడ్డు; **ఉత్తరం: 60.7** అ॥లు లేదా **18.46** మీ॥లు A.ఆంజనేయులుకి చెందిన దారి; **దక్షిణం: 60.7** అ॥లు లేదా **18.46** మీ॥లు డోర్ నెం. 9-11-55/5 ఆస్తి కర్నూరి సూర్యారావుకు చెందినది.

మీలో నెం. 1 చిరునామాదారు పైన తెలిపిన రుణ సౌకర్యాలకు సంబంధించి, వివిధ లోన్ డాక్యుమెంట్లు నిర్వహించియున్నారు. పైన తెలిపిన సౌకర్యాలకు సంబంధించి ఎప్పటికప్పుడు బ్యాంకు వారు జారీచేయు మార్గదర్శకాలు, ఒక సంవత్సరానికి సంబంధిత వడ్డీ రేటు ప్రకారం వడ్డీని నెలవారి రెస్ట్స్‌తో చెల్లించుటకు కూడా అంగీకరించియున్నారు.

2. [illegible]

3. [illegible]

4. [illegible]

5. [illegible]

6. [illegible]

7. SARFAESI [illegible]

8. [illegible]

9. [illegible]

10. [illegible]

11. [illegible]

12. [illegible]

13. [illegible]

ఈ నోటీసు యొక్క కాపీ మా కార్యాలయంలో ఉంచబడినదని గమనించగలరు.

సం/- అధీకృత అధికారి, పంజాబ్ & సింధ్ బ్యాంక్

పెసా చట్టంపై గిరిజనుల్లో అవగాహన పెంచండి

శిక్షణలో మాట్లాడుతున్న ఈటీసీ ఉప ప్రిన్సిపల్ రమణ

సామర్లకోట, న్యూస్‌టుడే: గిరిజన జిల్లాల్లోని అన్ని మండలాల్లో ప్రజలకు పెసా చట్టంపై అవగాహన పెంచాలని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటీసీ) ఉప ప్రిన్సిపల్ జి.రమణ కోరారు. కాకినాడ జిల్లా సామర్లకోటలోని ఈటీసీలో మంగళవారం ఏజెన్సీ ప్రాంతాల ఎంపీడీవోలకు పెసా చట్టంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ చట్టం ప్రకారం పరిపాలన జరిగేలా అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. త్వరలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంవోటీలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. డిసెంబర్ 24న జాతీయ పెసా దినోత్సవం విశాఖపట్నంలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల, శిక్షణ కోఆర్డినేటర్ చిన్నబ్బులు, ఫ్యాకల్టీ నిహారిక, రాజశ్రీ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు

కాజులూరు, తాళ్లరేవు : ఖరీఫ్ సీజన్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ మంగళవారం సంయుక్తంగా తనిఖీ చేశారు. పల్లిపాలెంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు కనీస మద్దతు ధర అందించాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని సూచించారు. అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పరీక్షలు, తూకం యంత్రాల పనితీరు, గోనె సంచుల లభ్యత తదితర అంశాలపై సమీక్షించారు. ధాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ● ఇంజరంలోని రాజేశ్వరి ఆగ్రో ఫుడ్ రైసు మిల్లులోని ధాన్యం బస్తాలను, కొనుగోలు చేసిన దస్త్రాలను పరిశీలించారు. హమాలీలు, వాహనాల రవాణాకు చెల్లిస్తున్న పలు అంశాలపై చర్చించారు. స్థానిక సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయంలోని మరుగుదొడ్డికి నీటి సదుపాయం, శుభ్రత లేక పోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాడపల్లి దేవస్థాన ట్రస్టుబోర్డు నియామకం

వివిధ నియోజకవర్గాలకు ప్రాధాన్యం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఎప్పటినుంచో ఊరిస్తున్న డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం ట్రస్టుబోర్డు నియామకం ఎట్టకేలకు ఏర్పాటైంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వాడపల్లికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు రావడంతో తెలంగాణ, ఇతర నియోజకవర్గాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. సభ్యులను ప్రకటించకుండా ముందుగా సెప్టెంబరు 18న ఆత్రేయపురానికి చెందిన తెదేపా నేత ముదునూరి వెంకటరాజును ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. సభ్యులను కూడా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కాశా చాముండేశ్వరి, పెండెం కుమారి, సరెళ్ల సరిత, సలాది నాగేశ్వరరావు, ఏపుగంటి విజయ కుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి చంద్రకుమారి, శిష్ట్లా సూర్యకుటుంబరావు, చలుమూరి రాంబాబు(ఉండి), గంగవరపు పద్మావతి(ఒంగోలు), కొల్లబోయిన శ్రీనివాస యాదవ్(పెద్దాపురం), పెద్దింటి భవాని(పాలకొల్లు), కొండపల్లి రామచంద్రరావు(వరంగల్, తెలంగాణ), దలిపర్తి శ్రీలక్ష్మి(పామర్రు), గోళ్ల అప్పలనరస(పాయకరావుపేట), ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవస్థానం అర్చకుడు వాడపల్లి సుందర శేషాచార్యులను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువరించారు. పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎప్పుడు నిర్వహించాలో నేడు కసరత్తు చేస్తున్నారు. సంబంధిత మంత్రి రామనారాయణరెడ్డి సమక్షంలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

పల్లె ప్రగతికి దిక్సూచి.. పీఎంజీఎస్‌వై

● 25 ఏళ్లలో రూ.6,341 కోట్లతో రహదారుల నిర్మాణం ● పంచాయతీరాజ్ శాఖ ఈఎన్‌సీ బాలునాయక్

మాట్లాడుతున్న ఈఎన్‌సీ బాలునాయక్, వేదికపై కలెక్టర్ షాన్‌మోహన్, జేఎన్‌టీయూకే వీసీ సీఆర్‌కే ప్రసాద్ తదితరులు

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, కాకినాడ నగరం: గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం(పీఎంజీఎస్‌వై) కీలకంగా వ్యవహరించిందని పంచాయతీరాజ్‌శాఖ ఈఎన్‌సీ బాలునాయక్ అన్నారు. పీఎంజీఎస్‌వై 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా కాకినాడలోని జేఎన్‌టీయూలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ హయాంలో అమలులోకి వచ్చిన ఈ పథకం ద్వారా రెండున్నర దశాబ్దాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 18,037 కి.మీ మేర రహదారులు, 281 వంతెనలు నిర్మించినట్లు చెప్పారు. ఇందుకు రూ.6,341 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాల మధ్య అనుసంధానం జరిగి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. పీఎంజీఎస్‌వైకు అదనంగా పీఎం జన్‌మన్ పథకం ద్వారా రూ.358 కోట్లతో గిరిజన గ్రామాల్లో వందలాది రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. త్వరలో పీఎంజీఎస్‌వై -4 ద్వారా 482 రోడ్ల నిర్మాణం చేపడతామని.. అందులో 236 డీపీఆర్‌లకు అనుమతులు వచ్చినట్లు చెప్పారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ పీఎంజీఎస్‌వై పథకంలో మార్గదర్శకాలు మారాల్సిన అవసరం ఉందన్నారు. సింగిల్ రోడ్లు కాకుండా ఇంటర్మీడియట్, డబుల్ లేయర్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది.. ఈ విషయాన్ని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రికి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో జెఎన్‌టీయూకే వీసీ సీఆర్‌కే ప్రసాద్, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల పీఆర్ ఎస్ఈలు ఎస్‌వీఎస్ శ్రీనివాస్, పి.రామకృష్ణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం



ఎన్నికైన నూతన సభ్యులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా నూతన కార్యవర్గాన్ని రామారావుపేట ఎస్టీయూ భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పోతు రామకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా గుమ్మడి రామ్‌తేజ, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సంఘ బలోపేతానికి తమ వంతు కృషిచేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సంఘ రాష్ట్ర కౌన్సిలర్లు మోర్త శ్రీనివాస్, కూరెళ్ళ కాశీవిశ్వనాథ్, పీవీ సత్యనారాయణరాజు, యు.శ్రీను, ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, సంపత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పహారా నడుమ భవనం ఖాళీ

తిమ్మాపురంలో చర్యలు చేపడుతున్న అధికారులు

సర్పవరం (కరప), న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ తిమ్మాపురంలో భవనాన్ని పోలీసు పహారా నడుమ మంగళవారం ఖాళీ చేయించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. [illegible] స్వాధీనం చేసుకునే క్రమంలో యూనియన్ బ్యాంకు అధికారులు, రుణగ్రహీత సంబంధిత వ్యక్తుల మధ్య తలెత్తిన వివాదంతో కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు తహసీల్దార్ కుమారి, సీఐ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో 60 మంది పోలీసులు భవనం వద్దకు వచ్చారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపురంలో వెంకటరాయుడు అనే వ్యక్తి ఇంటిని యూనియన్ బ్యాంకులో తాకట్టుపెట్టి రుణం తీసుకున్నారు. సకాలంలో చెల్లించకపోవడంతో 2023లో వేలం నిర్వహించగా ఒక ప్రైవేటు కంపెనీ రూ.1.15 కోట్లకు దక్కించుకుంది. భవనంలో వస్తువులు ఖాళీ చేసి అప్పగించాలని ఏడాది మే 9న హైకోర్టు తీర్పునిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటినుంచి బ్యాంకు అధికారులు రావడం రుణగ్రహీతకు సంబంధించిన వ్యక్తులు అడ్డుకోవడం జరుగుతూవస్తోంది. భవనాన్ని అప్పగించాలని ఉన్నతాధికారులను కోరడంతో కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ చైతన్యకృష్ణ ప్రత్యేక రిజర్వ్ బలగాలతో పహారా ఏర్పాటు చేసి కొంత సామగ్రిని బ్యాంకుకు తరలించారు. అధికారుల చర్యలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి.

తూకం మోసాలపై పట్టు రైతుల ఆందోళన

ఎలక్ట్రానిక్ కాటా సీజ్.. అధికారులపై కేసు

పట్టు రైతులతో చర్చిస్తున్న తహసీల్దార్ రామ్‌కుమార్, ఎస్సై రామకృష్ణ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రంలోని పట్టు గూళ్ల మార్కెట్ కేంద్రం ఎదుట రైతులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఇక్కడి మార్కెట్‌లో ఏళ్లుగా వాడుతున్న ఎలక్ట్రానిక్ కాటాలో తూకం తక్కువగా చూపుతుండడంతో తాము చాలా నష్టపోయామని, న్యాయం చేయాలని కోరారు. రైతులకు పట్టుగూళ్ల ప్రోత్సాహకాల బకాయిలు చెల్లించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రానికి వచ్చిన జిల్లా అధికారిణి రైతుల వద్దకు రాలేదని నిరసనగా ఆవరణలో బైఠాయించారు. రాష్ట్ర పట్టు పరిశ్రమశాఖ ఏడీ అరుణకుమారి, కలెక్టర్ షాన్‌మోహన్ దృష్టికి ఆందోళన గురించి వెళ్లింది. కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ రామ్‌కుమార్, ఎస్సై రామకృష్ణ వచ్చి చర్చించారు. అధికారుల హామీతో రైతులు ఆందోళన విరమించారు. రాతపూర్వకంగా తహసీల్దార్‌కు ఫిర్యాదు ఇచ్చారు. నాలుగేళ్లుగా తూనికలు-కొలతల శాఖకు కాటా చూపించలేదని ఆ శాఖ ఏసీ సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. తమ వెంట తెచ్చిన తూనిక రాళ్లతో పరిశీలించి 100 కేజీలకు 2.680 గ్రాములు తక్కువగా చూపుతున్నట్లు గుర్తించారు. కాటాను సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన పట్టు పరిశ్రమశాఖ అధికారులపై కేసు నమోదు చేస్తున్నట్లు వివరించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్	
కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో	
ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

'యండపల్లిలో విద్యార్థులపై వివక్ష జరగలేదు'

కొత్తపల్లి, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలం యండపల్లి జడ్పీ పాఠశాలలో విద్యార్థులపై ఎలాంటి వివక్ష చూపడం జరగలేదని ఎంఈవో వేణుగోపాల్ తెలిపారు. ఉపాధ్యాయులపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మంగళవారం ఆయన విలేకరులకు ఈ విషయం స్పష్టం చేశారు. గత నెల 28న రెండు సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థుల మధ్య ఘర్షణ జరగడంతో దాడి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారన్నారు. దానిని వివక్షగా కొందరు పేర్కొనడంపై కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేశామన్నారు. తహసీల్దార్ చిన్నారావు, ఎస్సై వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అద్దెకు ఇల్లు కావాలంటూ వచ్చి దోపిడీ

మహిళ కంట్లో రసాయనం చల్లి చోరుల పలాయనం

గాయపడ్డ సుబ్బలక్ష్మి

జగ్గంపేట గ్రామీణం: ఇల్లు అద్దెకు కావాలని వచ్చి కంట్లో రసాయనం స్ప్రే చేసి బంగారు నగలు దోచుకున్న ఘటన జగ్గంపేటలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలివీ.. జగ్గంపేట శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన పైడిపల్లి సుబ్బలక్ష్మి ఇంట్లో గది అద్దెకు కావాలని ముగ్గురు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వచ్చారు. గది తాళం తెరిచి చూపిస్తుండగా జేబులోంచి స్ప్రే సీసా తీసి కంట్లో కొట్టారు. రసాయనం కంట్లోపడగా ఒక్కసారిగా కళ్లు మంటలు రావడంతో కళ్లు మూసుకుని భయంతో కేకలు వేస్తున్న తనను కింద పడేసి మెడలో ఉన్న పుస్తెలతాడు, నల్లపూసలు వెరసి 3 కాసులు అపహరించినట్లు తెలిపారు. పసిడి ఆభరణాలు దోచుకుని తనను ఇంట్లో బంధించి తలుపులు వేసి మోటారు సైకిల్‌పై పరారయ్యారు. కేకలు వేస్తూ బయటకు వచ్చేసరికి అక్కడి నుంచి కనిపించకుండా వెళ్లినట్లు చెబుతున్నారు. ఇదే వ్యక్తులు గత శుక్రవారం వచ్చి ఇల్లు చూసుకున్నారని తన సోదరుడ్ని తీసుకుని వస్తానని చెప్పి వెళ్లారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా వచ్చి పరిశీలన చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాధరావు తెలిపారు.

శుభకార్యం జరగాల్సిన ఇంట విషాదం

విద్యుదాఘాతంతో వివాహిత మృతి..

గనిశెట్టి వీరమణి (పాత చిత్రం)

శంఖవరం, న్యూస్‌టుడే: కూలి (పనులు చేసుకునే చిన వెంకటరమణ, వీరమణి దంపతులకు కుమార్తెలు లేరు. ఒక కుమారుడు ఉన్నాడు. వీరమణి అక్క కుమార్తెనే తన కూతురుగా చూసుకుంటున్నారు. తెల్లారితే ఆ అమ్మాయి పుష్పాలంకరణ వేడుకకు తన ఇంటివద్దే చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. తెల్లారితే శుభకార్యంతో ఇళ్లంతా సందడిగా మారుతుంది అనుకునే సమయంలో విద్యుత్షాక్ ఆ ఇంట తీవ్ర విషాదాన్ని నింపింది. ఇంటి ఆవరణను శుభ్రం చేస్తుండగా టేబుల్ ఫ్యాను వైరు పక్కకు తీసే క్రమంలో గనిశెట్టి వీరమణి (34)కు విద్యుత్తు షాక్ తగిలి ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఈ ఘటనతో ఒక్కసారిగా కుటుంబసభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. పాపం పిన్ని అంటూ ఆ పాప రోదనలు మిన్నంటాయి. ఘటనపై కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రత్తిపాడు ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు.

మద్యం మత్తులో గొడవ.. వ్యక్తి హత్య

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్ తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: తల్లిని దూషించాడని ఓ వ్యక్తిని చాకుతో పొడిచి హత్య చేసిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం కాకినాడలో చోటుచేసుకుంది. దీనిపై కాకినాడ మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం సమీపంలోని గోపాలపురానికి చెందిన కీర్తి సత్యనారాయణ(45) 15 ఏళ్ల కిందట కాకినాడ వచ్చారు. స్థానిక సంతచెరువు(ఎస్‌ఆర్‌కే సెంటర్) వద్ద చెప్పులు కుట్టుకుంటూ జీవిస్తున్నాడు. ఇక్కడే ఓ మహిళతో సహజీవనం చేస్తున్నాడు. దుమ్ములపేటకు చెందిన ఆటోడ్రైవర్ అత్తిలి రంగాతో సత్యనారాయణకు పరిచయం ఉంది. వీరిద్దరూ సోమవారం రాత్రి మద్యం తాగుతూ మత్తులో గొడవ పడ్డారు. ఆ సమయంలో రంగా తల్లిని సత్యనారాయణ దూషించాడు. దీనిని మనస్సులో పెట్టుకుని మంగళవారం మధ్యాహ్నం చెప్పులు కుడుతున్న అతనికి వద్దకు రంగా వచ్చి అక్కడే చాకుతో గుండెల్లో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను స్థానికులు చికిత్సనిమిత్తం జీజీహెచ్‌లో చేర్చగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్, త్రీటౌన్ సీఐ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీ సాయి గోల్డ్: తాకట్టులో ఉన్న బంగారం, ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆరోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 94933 38823

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

FLAT FOR SALE

KAKINADA CITY

W/F 750 Sft. Flat with Wood Work & Ceiling, Cost: 28 L in Vijay Towers, Nr. Sagar Public School, Seven Hills Rd, Kkd, ✆ 88852 00052.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 90-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 90329 88265.

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం మాధవరాయుడు పాలెం పరిధిలో పేపరుమిల్లు వెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయం, పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆ 7702691117.

JOBS

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada, Contact Cell: 79898 79447.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

★ టెలికాలర్స్ M/F ★కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. Opp: దానవాయిపేట మున్సిపల్ స్కూల్, రాజమండ్రి, జీతం: 12,000 to 25,000/-. ✆ 93461 45948.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డెలివరీ బాయ్స్ అర్జెంట్‌గా కావలెను. Exp. 1 year, 2 వీలర్ మస్ట్. Cont: అన్నపూర్ణ మెడికల్ ఏజెన్సీస్, కాకినాడ, ✆ 98494 71587.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 27, వంకాయలు- 26, 35, 40, 44, బెండకాయలు- 54, పచ్చిమిర్చి- 44, 48, కాకరకాయ- 48, బీర- 68, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 34, క్యారెట్- 36, 46, దొండకాయలు- 40, బంగాళాదుంపలు- 23, 26, ఉల్లి- 22, 27, దోసకాయలు- 24, చిక్కుడు- 48, 58, చేమదుంపలు- 32, బీట్‌రూట్- 36, కీరదోస- 32, బీన్సుకాయలు- 80, అల్లం- 74, క్యాప్సికం- 66, బొబ్బర్లు- 50, చిలకడదుంపలు- 34, ఒకటి పొప్పున అనపకాయ- 25, 30, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 6, మునగకాడ- 18, 20, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజను)- 24, 30.

తెరపై ఈనాడు

ఆనంద్ సినిమాస్ 4ప్లెక్స్- ఆంధ్ర కింగ్ తాలూకా, ధురంధర్, డెవిల్ మల్టీప్లెక్స్ 4ప్లెక్స్- ఆంధ్ర కింగ్ తాలూకా, అమరకావ్యం, లక్ష్మి- అమరకావ్యం, సత్యగౌరి- ఆంధ్ర కింగ్ తాలూకా, తిరుమల- ఫైనల్ డెస్టినేషన్ 1- ధురంధర్, నీలాంజన్ 2- బిజినెస్‌మేన్, శ్రీప్రియ - ఆంధ్ర కింగ్ తాలూకా, పద్మప్రియ- రాజు వెడ్స్ రాంబాయి, సూర్య1(వాకలపూడి) - రాజు వెడ్స్ రాంబాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

రాకపోకలకు ఇక్కట్లు

భానుగుడి సెంటర్: కాకినాడ శంకరినగర్ నగరపాలక సంస్థ గ్రీన్ బెల్ట్ రహదారిలో మలుపు వద్ద చెట్ల కొమ్మలు నరికి అలాగే వదిలేశారు. నెలరోజులు పైబడినా ఇంతవరకు వాటిని తొలగించలేదు. అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొమ్మలు తగులుకుని ప్రమాదాలకు గురవుతున్నామని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దీపం వెలిగెందె..

ప్రచురణకు స్పందన

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ శాంతినగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన వీధిదీపం వెలగకపోవడంతో చీకట్లు అలుముకున్నాయని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి వీధిదీపం వెలిగేలా చర్యలు చేపట్టారు.

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1

కాకినాడ నగరం	80085 74157
సాంబమూర్తినగర్	91548 46719
మసీదుసెంటర్	91541 18210
గాంధీనగర్	80085 74159
బాలాజీచెరువు	80085 74154

ఐదో షెడ్యూల్లో చేర్చేందుకు సానుకూలం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా పరిధిలోని 40 గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చేందుకు రెవెన్యూ అధికారులు సానుకూలంగా స్పందించారని ఆదివాసీ మహాసభ రాష్ట్ర న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ తెలిపారు. కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చేందుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని అధికారుల నుంచి డీఆర్‌వో జె.వెంకట్రావు సేకరిస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్తిపాడు మండలంలో 14, రౌతులపూడి మండలంలో 11, శంఖవరం మండలంలో 15 గ్రామాలు చొప్పున ఐదో షెడ్యూల్లో చేర్చాల్సి ఉందన్నారు.

ప్రయోగాలకు వేళాయె..!

పీఎంశ్రీ సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ సిద్ధం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగర నియోజకవర్గం పరిధిలోని స్థానిక గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలకు పీఎంశ్రీ పథకం కింద రూ.46 లక్షలతో కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రూ.41 లక్షలతో ల్యాబ్ భవనం, ప్రయోగాలకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేశారు. రూ.5 లక్షలతో పాఠశాల మైదానం అభివృద్ధికి కేటాయించారు. సమగ్ర శిక్షా ఇంజినీర్ల ఆధ్వర్యంలో వీటికి సంబంధించిన పనులను చేశారు. వచ్చే వారం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ చదువుతున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఆటో మొబైల్, ఐటీ, రిటైల్ కోర్సుల్లో శిక్షణ, ప్రయోగాలకు మ్యూజిక్ టీచర్లను నియమించారు. ఇప్పటికే వీటికి సంబంధించిన తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ఇండస్ట్రియల్ టూర్, ఎగ్జిబిషన్లకు తీసుకువెళుతున్నారు. ఒకేషనల్ కోర్సు కింద ఈ మూడు విభాగాల్లో శిక్షణ ఇస్తున్నారు. సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లో ప్రయోగాలు చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పీఎంశ్రీ ప్రయోగశాల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ఆనక సాంకేతిక అంశాలపై శిక్షణ ఇస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీవీ సత్యనారాయణమూర్తి తెలిపారు. కంప్యూటర్‌పై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. వారం రోజుల్లో ల్యాబ్‌ను ప్రారంభించి, కార్యకలాపాలు మొదలుపెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

గాంధీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన ప్రయోగశాల భవనం

28న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

గాంధీనగర్: సరస్వతీ గానసభ 122 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఈ నెల 28వ తేదీ ఆదివారం త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను నిర్వహించనున్నట్లు సంస్థ గౌరవాధ్యక్షులు పెద్దాడ సూర్యకుమారి, అధ్యక్షుడు డాక్టర్ ముళ్లపూడి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అబ్బరాజు సత్యనారాయణ, కార్యదర్శి పేపకాయల రామకృష్ణ తెలిపారు. ఆనందభారతి మైదానంలో సాయంత్రం 5 గంటలకు 500 మంది కళాకారులు త్యాగరాజస్వామి పంచరత్న సేవ జరుగుతుందన్నారు. ప్రవచనకర్త వాగంటి కోటేశ్వరరావు ప్రవచనం ఉంటుందని పేర్కొన్నారు.

దివ్యాంగుల దినోత్సవం

కాకినాడ నగరం: దివ్యాంగుల సంక్షేమంపై ప్రభుత్వం శ్రద్ధ చూపుతోందని జిల్లా ఉప విద్యాశాఖాధికారి (డీవైఈవో) కేవీవీ సత్యనారాయణ అన్నారు. స్థానిక పగోడ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సహిత విద్య సమన్వయకర్త సీహెచ్ రవి అధ్యక్షత వహించారు. జరిగిన సభలో డీవైఈవో మాట్లాడుతూ దివ్యాంగులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారని వివరించారు. పిల్లలకు భవిత కేంద్రాలకు పంపించి ప్రయోజనాలు పొందాలని సూచించారు. అలయన్స్ క్లబ్ తరఫున దివ్యాంగ పిల్లలకు బహుమతులు అందించారు. మాజీ కార్పొరేటర్ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న, స్థానిక నాయకులు నల్లూరి శ్రీనివాస్, సుంకర సురేష్, అలయన్స్ క్లబ్ జిల్లా కేబినెట్ కార్యదర్శి ఒబ్బిలిశెట్టి, లింగమల్లు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చొల్లంగిలో శిక్షణ ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు

తాళ్లరేవు: కోరింగ అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని శిక్షణ ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు మంగళవారం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ రాజమహేంద్రవరంలో 12, 13 బ్యాచ్ ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు శిక్షణ పొందుతున్నారు. మంగళవారం చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ పలు అంశాలపై సూచనలు చేశారు. మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ, సముద్ర తాబేళ్ల పరిరక్షణ అంశాలపై ఎఫ్‌బీవో కె.మహేష్ అవగాహన కల్పించారు.

స్వయం ఉపాధికి దోహదం

సర్పవరం(కరప): మహిళలకు కుట్టు శిక్షణ స్వయం ఉపాధికి దోహదపడుతుందని లయన్స్‌క్లబ్ గవర్నర్ వల్లూరు కోటేశ్వరరావు అన్నారు. రమణయ్యపేటలో మంగళవారం లయన్స్‌క్లబ్ కాకినాడ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఆయనచేత మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అనంతరం ఏపీఎస్పీసీలకు ఉద్యానానికి క్లబ్ కోశాధికారి కొప్పిశెట్టి సాయికృష్ణ రూ.2 లక్షలతో సమకూర్చిన ఆట వస్తువులను ప్రారంభించారు.

కరదీపిక ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ తదితరులు

పరిశోధనపై ఆసక్తి పెంచేందుకు కృషి

సర్పవరం(కరప): విద్యార్థుల్లో పరిశోధనపై ఆసక్తి పెంపొందించేందుకు సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ సూచించారు. ఆమె పీజీ క్యాంపస్‌లో మంగళవారం ఆమె అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన కరదీపికను ఆవిష్కరించారు. సన్నయ ఉపకులపతి ఎస్.ప్రసన్నశ్రీ, డా.ఎం.పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు సమగ్ర పునరావాసం

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో యాచకులకు, ట్రాన్స్‌జెండర్లకు సమగ్ర పునరావాసం కల్పించాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. వారి జీవనోపాధులపై కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్‌ఎంఐఎల్ఈ పథకంపై ఆయన అసిస్టెంట్ కలెక్టర్ మనీషాతో కలిసి పురపాలక, సాంఘిక సంక్షేమశాఖ అధికారులు, రోటరీ, స్వచ్ఛంద సేవా ప్రతినిధులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పథకాన్ని జిల్లాలో సమగ్రంగా అమలు చేయాలన్నారు. డీపీ నుంచి వచ్చిన రోటరీ ట్రస్టు సెంటర్ ఎడ్విన్ ఆంటోని పథకం లక్ష్యాలను వివరించారు. సాంఘిక సంక్షేమశాఖ జేడీ కోటేశ్వరావు, మెప్మా పీడీ బి.ప్రియంవద, కాకినాడ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, కార్యదర్శి లక్ష్మి, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, చిత్రంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా

ఉద్యానం.. అధ్వానం

మసీదు సెంటర్ (కాకినాడ): నగరంలోని పలు ప్రాంతాల్లో ఆహ్లాదాన్ని పంచాల్సిన నగరపాలక సంస్థ ఉద్యానాలు అధ్వానంగా మారాయి. స్థానిక పద్మనాభ జగన్నాథ్ సెవెన్ హిల్స్ పార్కులో నడవటానికి వీలులేకుండా ట్రాక్‌పై తుప్పలు, పిచ్చిమొక్కలు మొలిచాయి. వ్యాయామ పరికరాలు, ఆట వస్తువులు, విద్యుత్‌దీపాలు, మొక్కలు తదితర కనీస వసతులు కూడా లేకపోవడంతో ఆ ప్రాంత వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కృష్ణనగర్, స్టేట్‌బ్యాంక్ కాలనీ పార్కుల్లో నిరుపయోగంగా క్రీడా పరికరాలు దర్శనమిస్తున్నాయి. ప్రాంగణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన విద్యుత్తుస్తంభాలు వద్ద తీగలు పైకి వేలాడుతూ ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పలు పార్కుల్లో చీకటి పడితే పలు ఆకతాయిలు చేరి మద్యం తాగుతున్నారు.

స్టేట్‌బ్యాంక్ కాలనీ పార్కులో నిరుపయోగంగా క్రీడా పరికరాలు

సౌకర్యాలు కల్పించాలి

సెవెన్ హిల్ ఉద్యానంలో సమస్యలు తిష్ట వేశాయి. ఉద్యానంలో కనీస వసతులు లేక నిరుపయోగంగా ఉంది. నడవటానికి వీలులేకుండా ట్రాక్‌పై పిచ్చిమొక్కలు మొలిచాయి. సంబంధిత అధికారులు స్పందించి పార్కులో వసతులు కల్పించాలి.

\- సుబ్బారావు, స్థానికులు

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

సేవా కార్యక్రమాలు అభినందనీయం

గాంధీనగర్, న్యూస్‌టుడే: గత కొంతకాలంగా రెస్టారెంట్లు నడప డమే లక్ష్యమైనా తరచూ ఆర్థికంగా ప్రతి నెలా వారికొచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని కేటాయిస్తూ పేద, ప్రతిభావంతులైన 17 మంది విద్యార్థులకు సుమారు రూ.3.50 లక్షలు సహాయం చేయడం అభినందనీయమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పేర్కొన్నారు. భానుగుడిసెంటర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా గల అంబికా ఆక్వేరియం రెస్టారెంట్ వారి సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఫిజియోథెరపీ కోర్సు చదువుతున్న సాయి తులసి, ఇంటర్ చదువుతున్న జోషికలకు ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. రెస్టారెంట్ నిర్వాహకులు కోన సతీష్, ప్రశాంతి దంపతులను అభినందించారు. శ్రీయువసేన అధ్యక్షుడు బొల్లం సతీష్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందుకున్న విద్యార్థినులతో పంతం సందీప్, సతీష్, ప్రశాంతి తదితరులు

జేసీ అపూర్వభరత్‌ను అభినందిస్తున్న రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు

రెవెన్యూ సేవలు ప్రజలకు చేరువ కావాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సంయుక్త కలెక్టర్ అపూర్వభరత్ సూచించారు. జేసీగా బాధ్యతలు చేపట్టిన ఆయనను మంగళవారం కలెక్టరేట్‌లో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(ఏపీఆర్ఎస్ఏ) కాకినాడ జిల్లాశాఖ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ప్రజలతో మమేకమై చిత్తశుద్ధితో పనిచేయాలని జేసీ సూచించారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథరావు, కార్యదర్శి సాధనాల రామ్మోహన్, తహసీల్దార్లు వి.జితేంద్ర, కె.చంద్రశేఖరరెడ్డి, ఎస్ఎల్ఎన్ కుమారి, టి.దుర్గాప్రసాద్, ఎన్.నరేశ్, పీవీ సీతాపతిరావు, డీబీ ఛైనులు, ఉప తహసీల్దార్లు దొమ్మేటి కృష్ణ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

పొగతో ఉక్కిరిబిక్కిరి

కాకినాడ గొడారిగుంట బైపాస్ రహదారిలో పెద్ద ఎత్తున వ్యర్థాలు వేరుకుపోయాయి. ఆ ప్రాంతంలో సీసీ కెమేరాలు ఏర్పాటుచేసినా.. తమకేం భయం అంటూ.. బయట ప్రాంతాల నుంచి కొందరు ట్రాక్టర్లు, ఆటోల్లో చెత్తను తీసుకొచ్చి పడేస్తున్నారు. దీంతో పాటు వ్యర్థాలను తగలబెడుతుండడంతో వచ్చే పొగతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పళ్లంరాజునగర్, గొడారిగుంట, లక్ష్మీనగర్ వాసులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

వదిలేశారిలా..!

కాకినాడ దేవాలయం వీధిలోని యూనియన్ బ్యాంకు వద్ద రహదారిపై పైపులైను మరమ్మతులు చేపట్టారు. పనులు పూర్తయ్యాక రహదారికి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టకుండా అసంపూర్తిగా వదిలేశారు. దీంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై అడ్డంకులు తొలగించాలని వాహనచోదకులు విన్నవిస్తున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

వ్యాయామ పరికరాల చెంత.. పేరుకున్న చెత్త

కాకినాడ గాంధీనగర్‌లోని బాలభవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యాయామ సామగ్రి పక్కన చెత్తా చెదారం పేరుకుపోయి అధ్వానంగా ఉంది. దీంతో దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి కూడా చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

ప్రమాదకరంగా స్లాబురాయి..

కాకినాడ టూటౌన్ వెనుక వీధిలో ఓ కూడలి వద్ద కాలువపై ఉన్న స్లాబురాయి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. స్లాబురాయికి రంధ్రం పడి ఇనుప ఊచలు పైకి కనిపిస్తూ ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. గత కొంత కాలంగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వెంకటేశ్వరరావు

వృద్ధుల సంక్షేమానికి చేయూతనివ్వాలి

గాంధీనగర్: వృద్ధుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సేవా హస్తం అందించాలని అలయెన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఇన్నర్‌వీల్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల విముక్తి కాలనీలో అలయెన్స్‌క్లబ్, స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు ఎం.వికాస్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. క్లబ్ గవర్నర్ పెంకే గోవిందరాజు, క్లబ్ సభ్యులు బాలా త్రిపుర సుందరి, ప్రసాద్, కిరణ్‌కుమార్, వి.ఉపేంద్రనాథ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువులు సంచరించకుండా..!

సంరక్షణ కేంద్రానికి తరలింపు.. యజమానులకు జరిమానా

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

ఇష్టారాజ్యంగా సంచరిస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు తెచ్చిపెడుతున్న పశువుల కట్టడికి అధికారులు చర్యలు చేపట్టారు. వీటిని గోశాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. అవి మరలా రోడ్డుపై కనిపిస్తే సదరు యజమానికి జరిమానా విధించడంతో పాటు, కేసులు సైతం పెట్టేందుకు నిర్ణయించారు.

గోసంరక్షణ శాలలో పశువులు

ఉద్దేశపూర్వకంగానే..

పశువులను వాటిని యాజమానులు కావాలనే రోడ్లపైకి వదిలేస్తుంటారు. రైతు బజార్లు, హోటళ్లు, దుకాణాల వద్ద దొరికే ఆకులు, కూరగాయ వ్యర్థాలను తింటూ సాయంత్రం వరకు రోడ్లపై సంచరిస్తాయి. తిరిగి యజమాని వద్దకు చేరుకుంటాయి. అతను పాలు తీసి, తిరిగి రోడ్లపై వదిలేస్తుంటాడు.

వాహనదారులపై దాడులు.. ప్రమాదాలు..

కాకినాడ జిల్లా కేంద్రం కావడంతో నిత్యం జన, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. వివిధ ప్రాంతాల నుంచి 50 వేల మంది వరకు సందర్శకులు వస్తారని అంచనా. వీరికి నగర ప్రజలు అదనం. దీంతో రోడ్లన్నీ ట్రాఫిక్‌తో కిటకిటలాడుతుంటాయి. ఏ రోడ్డులో చూసినా పదుల సంఖ్యలో ఆవులు, గేదెలు సంచరిస్తుంటాయి. ఇవి రోడ్లపై అడ్డంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కొన్ని పశువులు కొమ్ములతో వాహనదారులపై విరుచుకుపడుతుంటాయి. పలువురు గాయపడిన సంఘటనలు ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, పుర మిత్ర యాప్‌లకు పశువుల కట్టడి చేయాలంటూ ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి.

కలెక్టర్ చొరవతో..

నగరంలో రోడ్లపై పశు సంచార కట్టడికి నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, కలెక్టర్ షాన్ మోహన్ చొరవ తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ.. ప్రజారోగ్య సిబ్బందితో రోడ్లపై తిరుగుతున్న పశువులను గుర్తించి రమణయ్యపేటలోని సంరక్షణ కేంద్రానికి తరలిస్తున్నారు. అక్కడ వాటికి పశుగ్రాసం, నీరు, వంటి సదుపాయాలు కల్పించారు. ఇటీవల కాలంలో 50 వరకు పశువులను అక్కడకు తరలించారు. వీటిని యజమానులు తీసుకెళ్లాలని, వాటిని మళ్లీ రోడ్డుపై వదిలితే భారీ జరిమానా తప్పదని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థినులకు అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థినులు ట్రాఫిక్ నియమనిబంధనలు, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక చర్చి స్క్వేర్ సెంటర్ వద్ద గల బచ్చు రామం మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో మత్తుపదార్థాలు, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకంపై, ఈవ్‌టీజింగ్, ఉమెన్స్ సేఫ్టీ, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. జీబ్రా లైన్స్ లేని ప్రదేశాల్లో రోడ్డును ఏ విధంగా దాటాలో, ట్రాఫిక్ గుర్తులు, వాటి ఉపయోగాలు వంటి వాటిపై వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, ట్రాఫిక్ ఎస్సై ఏసుబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రమేష్

న్యాయవాది లాలసను సత్కరించిన ఐఎల్ఏ సభ్యులు

జిల్లా జడ్జిగా ఎంపికైన లాలసకు సత్కారం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాది పెదగాడి లాలస.. జిల్లా జడ్జిగా ఎంపిక కావడంతో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐఎల్ఏ) ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. ఐఎల్ఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.పృథ్వీరాజ్, నాయకులు పిల్లి శ్రీనివాసగౌడ్, జేవీ రమణ, మంగ శివరామకృష్ణ, ప్రేమ్‌నజీర్, సీనియర్ న్యాయవాదులు వసుధ శ్రీనివాస్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకుంటే కఠిన చర్యలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఉప కమిషనర్ కె.శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి రమణయ్యపేట, ఆర్టీసీ కాలనీ, బొందగుంట, శశికాంత్ నగర్, జగన్నాథపురం తదితర ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆస్తి పన్ను బకాయిలను ఈనెల 20 లోపు చెల్లించాలని సూచించారు. లేనిపక్షంలో ఆయా స్థలాలను స్వాధీనం చేసుకుని జప్తు చేస్తామని హెచ్చరించారు. దీర్ఘకాలిక బకాయిలున్న స్థలాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆర్ఐలు అయోధ్యరామ్, ప్రసాద్, జాన్‌పాల్, రమేష్, అశోక్, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

వినియోగదారులూ.. హక్కులు తెలుసుకోండి

పిఠాపురం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి వినియోగదారూ తమ హక్కుల గురించి తెలుసుకోవాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి హెచ్ఎస్ రామకృష్ణ తెలిపారు. మంగళవారం పిఠాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వినియోగదారుల హక్కులపై నిర్వహించనున్న ప్రతిభాపాటవ పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. రామకృష్ణ మాట్లాడుతూ డిసెంబరు 18 నుంచి 24వ తేదీ వరకు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ముఖ్యంగా కాకినాడ జిల్లాలో విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో 'డిజిటల్ న్యాయపాలన సమర్థత-సత్వర పరిష్కారం' అంశంపై వ్యాసరచన పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి.మణికుమార్, అధ్యాపకుడు చిన్నబ్బాయి, ప్రిన్సిపల్ కేశవరావు పాల్గొన్నారు.

చోదకులకు ఏకాగ్రత అవసరం

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఏకాగ్రతతో ఉండాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు హరినాథ్‌రెడ్డి, గౌరీశంకర్ అన్నారు. కాకినాడ ఆర్టీసీ బస్టాండులో హెవీ మోటారు డ్రైవింగ్ శిక్షణ తరగతుల 22వ బ్యాచ్ మంగళవారం ప్రారంభమైంది. అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ అధ్యక్షతన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్, శిక్షకులు కేడీఎం రాజు, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ గౌరీశంకర్

ఆర్టీసీ డ్రైవర్ వినూత్న నిరసన

అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం కాకినాడ ఆర్టీసీ డిపో డ్రైవర్ పీఎల్ రాజు వినూత్న నిరసన చేపట్టారు. 'మన హక్కులను లంచంతో కొనుక్కున్నంత కాలం ప్రశ్నించే అధికారం కోల్పోతాం. సమాజ శ్రేయస్సు కోసం అవినీతిని అరికడదాం'.. అంటూ ప్లకార్డును బస్టాండు వద్ద ప్రదర్శించారు. అనంతరం తన ద్విచక్ర వాహనం ముందు భాగాన తగిలించారు. ఆయన మాట్లాడుతూ కాకినాడ డిపో ఆర్టీసీ డిపోలోని విశాఖపట్నం రిజర్వేషన్ కౌంటర్ వద్ద అవినీతి జరిగిందని, విచారణ జరపాలని నవంబరు 3న కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానని, ఇంత వరకు దానిని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని, చర్యలూ లేవని పేర్కొన్నారు. దీనిపై తన నిరసనను ఇలా తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ప్లకార్డుతో నిరసన తెలుపుతున్న డ్రైవర్ పీఎల్ రాజు

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

వినియోగదారుల హక్కులపై అవగాహన

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న కమిషనర్ తదితరులు

గొల్లప్రోలు: జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ గోడపత్రికను నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వినియోగదారు హక్కులపై అవగాహన కలిగిఉండాలన్నారు. పెరిగిపోతున్న ఆన్‌లైన్ మోసాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మణికుమార్, టీపీవో నీలిమాదీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనం నడిపితే జరిమానా

తాళ్లరేవు, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపితే జరిమానా తప్పదని కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ హెచ్చరించారు. పి.మల్లవరం చెక్ పోస్టు వద్ద మంగళవారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. యానాం నుంచి తాళ్లరేవు వైపు వెళ్లే వాహనదారులను పి.మల్లవరం చెక్ పోస్టు వద్ద తనిఖీ చేశారు. ఏఎస్సై మేడిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పి.మల్లవరంలో వాహనదారులను తనిఖీ చేస్తున్న కోరింగ ఎస్సై సత్యనారాయణ

వారాహిమాతకు పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: జి.మామిడాడ మణికంఠ స్వామి ఆలయంలో వారాహి అమ్మవారికి మంగళవారం పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమ పూజలు అనంతరం నక్షత్ర హారతులను అందించారు. అమ్మవారిని వెండి ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

మాస్టారూ.. H_2O ఎక్కడండీ?

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గొల్లప్రోలు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిరుపయోగంగా ఆర్వో ప్లాంటు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధిజలం అందక అగచాట్లు పడాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో మనబడి నాడు-నేడు పథకంలో రెండు విడతలుగా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసినా అవి పనిచేయకపోవడంతో పథకం నీరుగారింది. ప్లాంట్లు సరఫరా చేసిన ఏజెన్సీలకు నిధులు చెల్లించకపోవడంతో మరమ్మతులకు నోచుకోవడం లేదు. నిత్యం పాఠశాలల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గడిపే విద్యార్థులకు రక్షిత నీరు సరఫరా కాకపోవడంతో సరిగా తాగలేక.. జీవక్రియలు ప్రభావితమై అనారోగ్యం పాలవుతున్నామని వాపోతున్నారు.

సమస్యలు ఇవీ..

- పిఠాపురం, కాకినాడ గ్రామీణం, పెద్దాపురం నియోజకవర్గాల్లోని 67 పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు నిరుపయోగంగా మిగిలాయి.
- ఆర్వో ప్లాంట్లు కేటాయించినా.. ఏర్పాటు గురించి పట్టించుకునేవారు లేక కొన్ని పాఠశాలల్లో ఇంతవరకూ సౌకర్యం చేకూరలేదు.
- అధిక సంఖ్యలో విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల్లో ప్లాంట్లు పనిచేయక విద్యార్థులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.
- చేసేదిలేక విద్యార్థులు ప్రతిరోజూ ఇళ్లనుంచి ప్లాస్టిక్ బాటిళ్లతో తాగునీరు తెచ్చుకుంటున్నారు.
- ఇంటి నుంచి తెచ్చుకున్న కొద్దిపాటి నీళ్లు మధ్యాహ్న భోజనానికే సరిపోతున్నాయి. దాంతో ఆ తరువాత తాగడం లేదు.
- కొన్ని పాఠశాలల్లో రక్షిత నీటి డబ్బాలు కొని విద్యార్థులకు తాగేందుకు అందిస్తున్నారు.
- మరికొన్నిచోట్ల కుళాయి నీటిని నేరుగా విద్యార్థులు తాగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

మూడు నియోజకవర్గాల్లో పాఠశాలలవారీ వివరాలు ఇలా..

మండలం	ఆర్వో ప్లాంట్లున్నవి	పని చేస్తున్నవి	పని చేయనివి
గొల్లప్రోలు	27	13	14
కరప	36	27	9
సామర్లకోట	40	25	15
కాకినాడ గ్రామీణం	45	27	18
పిఠాపురం	52	52	5
యు.కొత్తపల్లి	41	37	2

నివేదిక పంపుతాం..

పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు కొన్ని చోట్ల పనిచేయడం లేదు. మరమ్మతులు చేపట్టాలని హెచ్ఎంలు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేస్తున్నారు. జాబితాను ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– శ్రీనివాసరావు, ఎంఈవో, గొల్లప్రోలు

నాగబాబుకు మూడు పతకాలు

సామర్లకోట, న్యూస్‌టుడే: ఏడవ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్‌లో కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన క్రీడాకారుడు యాతం నాగబాబు మూడు పతకాలు సాధించారు. ఈ నెల 7న తెలంగాణలోని ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియంలో జరిగిన ఏడవ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ నిర్వహించారు. 1500 మీటర్ల పరుగులో రెండో స్థానంతో రజతం, 800, 400 మీటర్లలో రెండో స్థానాల్లో నిలిచి కాంస్య పతకాలు సాధించారు. నాగబాబు ప్రస్తుతం భీమవరంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారిగా పనిచేస్తున్నారు. తాజాగా పతకాలు సాధించడంతో పలువురు అభినందించారు.

రైతన్నకు ఉపకరణం

గొల్లప్రోలు: పట్టు రైతులకు ఉపకరించే ఆధునిక ఉపకరణాల ప్రదర్శనను చేబ్రోలులోని పట్టు పరిశ్రమ కేంద్రంలో మంగళవారం అధికారులు ఏర్పాటు చేశారు. పవర్ స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు, బ్రష్ కట్టర్ల పనితీరును రైతులకు వివరించారు. 50 శాతం రాయితీతో వీటిని 50 మందికి అందించనున్నట్లు పట్టుపరిశ్రమశాఖ జిల్లా అధికారిణి గీతారాణి తెలిపారు.

క్రీడాకారులకు సామగ్రి

పెద్దాపురం: పెద్దాపురం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల సముదాయం పరిధిలోని 15 పాఠశాలలకు క్రీడా సామగ్రిని మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీజే రవీంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణానికి చెందిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తరలివచ్చి స్వీకరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులూ.. హక్కులు తెలుసుకోండి

పిఠాపురం: సమాజంలో ప్రతి వినియోగదారూ తమ హక్కుల గురించి తెలుసుకోవాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి హెచ్ఎస్ రామకృష్ణ తెలిపారు. మంగళవారం పిఠాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వినియోగదారుల హక్కులపై నిర్వహించనున్న ప్రతిభాపాటవ పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. రామకృష్ణ మాట్లాడుతూ డిసెంబరు 18 నుంచి 24వ తేదీ వరకు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ముఖ్యంగా కాకినాడ జిల్లాలో విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో 'డిజిటల్ న్యాయపాలన సమర్థత-సత్వర పరిష్కారం' అంశంపై వ్యాసరచన పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి.మణికుమార్, అధ్యాపకుడు చిన్నబ్బాయి, ప్రిన్సిపల్ కేశవరావు పాల్గొన్నారు.

కరదీపిక ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ తదితరులు

పాఠశాలకు పరికరం వితరణ

గొల్లప్రోలు: చేబ్రోలు మార్కెట్ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టమ్‌ను ఏపీ పద్మశాలి సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ మంగళవారం అందజేశారు. హెచ్ఎం సురేష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న పోలీస్ పికెట్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు కొత్తపేట వీధిలో ఇరువర్గాల మధ్య వివాదం నేపథ్యంలో ఇటీవల ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్‌ను కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 144 సెక్షన్ నడుస్తోంది. ఆర్డీవో మల్లిబాబు ఉత్తర్వులు అమలు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

'సహాయనిధి' పంపిణీ

గొల్లప్రోలు: మండలంలోని కొడవలి, చినజగ్గంపేట, తాటిపర్తి, వన్నెపూడి గ్రామాలకు చెందిన 8 మందికి సీఎం సహాయ నిధి సాయం అందింది. మంగళవారం రూ.3,60,299 చెక్కులను మాజీ ఎమ్మెల్యే వర్మ వారికి అందించారు. నాయకులు సన్యాసిరావు, నాగేశ్వరరావు, మురళి, కృష్ణ, సత్తిబాబు, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం వెంట ఉన్నారు.

భాషల ఔన్నత్యం గుర్తించాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు వివిధ బాషల్లో ఉన్న సౌలభ్యం, ఔన్నత్యం గుర్తించాలని జాతీయ ఉత్తమ పాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం బాషా వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలో భాషా క్లబ్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు బబిత, హరినాథ్, బేబిరాణి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పరిశోధనా ఆసక్తి పెంచేందుకు కృషి

సర్పవరం(కరప): విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తి పెంపొందించేందుకు సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ సూచించారు. ఆక్నూ పీజీ క్యాంపస్‌లో మంగళవారం ఆమె అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి కరదీపికను ఆవిష్కరించారు. నన్నయ ఉపకులపతి ఎస్.ప్రసన్నశ్రీ, డా.ఎం.పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధికి దోహదం

సర్పవరం(కరప): మహిళలకు కుట్టు శిక్షణ స్వయం ఉపాధికి దోహదపడుతుందని లయన్స్‌క్లబ్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు అన్నారు. రమణయ్యపేటలో మంగళవారం లయన్స్‌క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో ఆయన పలువురు పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అనంతరం ఏపీఐఐసీకాలనీ ఉద్యానానికి క్లబ్ కోశాధికారి కొప్పర్తి సాయికృష్ణ రూ.2 లక్షలతో సమకూర్చిన ఆట వస్తువులను ప్రారంభించారు. ప్రసాద్‌నాయుడు, ఈశ్వర్‌కుమార్, రత్నప్రసాద్, ప్రభుదాస్, రామచంద్రన్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కుట్టుమిషన్ అందిస్తున్న ప్రతినిధులు

గర్భిణులకు సేవలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు యూపీహెచ్‌సీలో 55 మంది గర్భిణులకు మంగళవారం డాక్టర్ షారోన్ కీర్తన వైద్యసేవలందించారు. జనసేన నాయకులు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గొల్లప్రోలు, చేబ్రోలు పీహెచ్‌సీల్లోనూ సేవలందించారు. • **కరప:** సర్పంచి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో కరపలో వైద్యులు మౌనిక, అఫ్రోజ్ సేవలందించారు. సామాజికవేత్త నారయ్య పండ్లు పంచారు.

పేదలకు పట్టాలిచ్చి మోసం చేశారు: ఎమ్మెల్యే నల్లమిల్లి

పెదపూడి: గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలిచ్చి మోసం చేశారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. మంగళవారం పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బారు ఫిర్యాదుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందుకు పనికిరాని భూములు ఇచ్చారని, ఇందులో వైకాపా నాయకులు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. అనపర్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థలాలు లేకుండా పట్టాలు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో 90కి పైగా ఫిర్యాదులు వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, ఆత్మ ఛైర్మన్ ఆర్.నాగు, ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, తహసీల్దారు సీతాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు: ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని నల్లమిల్లి పేర్కొన్నారు. పెదపూడి, జి.మామిడాడ మధ్య కాలువ తవ్వకం పనులను ఆయన పరిశీలించారు. రబీకి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామన్నారు.

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న మహిళలు

నిర్మాణం నిలిచిపోయి వెత

కరప మండలంలోని గురజనాపల్లి ఎస్సీపేటలో మంచి నీటి ట్యాంకు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికీ కుళాయి కనెక్షనల భాగంగా మూడేళ్ల క్రితం చేపట్టిన తాగునీటి ట్యాంకు నిర్మాణం నేటికీ కాలేదు. ఏఈ వర్ధన్‌ను అడగ్గా ఉన్నతాధికారులకు తెలిపి పూర్తి చేయిస్తామని వివరించారు.

– న్యూస్‌టుడే, కరప

కల్వర్టు సరిగాలేక కలత

గొల్లప్రోలు కొత్తపేట వీధిలో సిమెంటు రోడ్డు నిర్మించినా కల్వర్టు నిర్మించక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. డ్రెయిన్‌పై స్లాబు వేసి కల్వర్టు ఏర్పాటు చేయకపోవడంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు నిత్యం అగచాట్లు పడాల్సివస్తోంది. దీనిపై అధికారులు కల్వర్టు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్టు ఏఈ అలీషా తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గుంతలతో తప్పనిచింత

పెద్దాపురం మండలం గోరింట నుంచి పులిమేరు వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారి అక్కడక్కడా ఛిద్రం కావడంతో వాహన చోదకులు కష్టాలుపడుతున్నారు. రాత్రిపూట సమస్య మరింత యాతనగా ఉంటోందని, కనిపించక పడిపోతున్నామని వాపోతున్నారు. డీఈఈ రాఘవరావు గుంతలు పూడ్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

ఇదేనా చెప్పండి.. స్వచ్ఛత

ప్రభుత్వం ఆదేశించిందని సర్వాంధ్ర, స్వచ్ఛాంధ్ర ప్రదర్శనలు, ప్రతిజ్ఞ, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా.. క్షేత్ర స్థాయిలో అమలు తీరు బాలేదనేందుకు నిదర్శనమీ చిత్రం. దివిలి, చంద్రమాంపల్లిలను కలిపే ఏలేరు కాలువ వంతెన కింద చెత్తాచెదారంతో నీళ్లు కలుషితం అవుతున్నాయి. ఎంపీడీవో సూర్యనారాయణ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

ఉద్యానంలో సౌకర్యాల కొరత

పిఠాపురం మండలం చిత్రాడలోని ఎస్సీకాలనీలో పార్కు స్థలంలో సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. నాలుగేళ్ల క్రితం ఆ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి వదిలేశారు. వాకింగ్ ట్రాక్, చిన్నారులు ఆడుకునేందుకు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈవోపీఆర్డీ రామకృష్ణకు చెప్పగా పరిశీలిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

సెల్‌ఫోన్ చోరీ కేసులో వ్యక్తికి జైలు

పిఠాపురం: పెద్దాపురం వడ్లమూరుకు చెందిన సూర్యనారాయణ నుంచి 2020లో సెల్‌ఫోన్ చోరీ చేసిన కేసులో విరవకు చెందిన శివ అనే వ్యక్తికి మంగళవారం 15 రోజుల జైలు శిక్ష పడింది. నిందితుడుడికి జైలుశిక్ష విధిస్తూ పిఠాపురం అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వెంకటఅపర్ణ తీర్పు చెప్పారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి

పెద్దాపురం: పెద్దాపురం మండలం కట్టమూరుకు చెందిన కూలీ కాపూరి భీమయ్య(74) ఓ పంట పొలంలో పని చేస్తున్నాడు. ఈ నెల 7న పని ముగిసిన తరవాత నీరు తాగే క్రమంలో బావిలో పడి చనిపోయాడు. బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మౌనిక తెలిపారు.

పురుగు మందు తాగి చికిత్సపొందుతూ మరొకరు..

పెద్దాపురం: మనస్తాపంతో సోమవారం పురుగుమందు తాగిన చదలాడకు చెందిన వీరబాబు కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడని ఎస్సై మౌనిక తెలిపారు.

శిథిల వంతెనలు.. ఎలా ప్రయాణాలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో కాలువలపై వంతెన రక్షణ గోడలు ఛిద్రమై ప్రమాదానికి నిలయాలుగా తయారయ్యాయి. ఏదైనా జరిగితే ప్రజల ప్రాణాలకు ప్రమాదం తప్పదు.

● పెద్దాపురం మండలం ఉలిమేశ్వరం నుంచి కాండ్రకోటకు వెళ్లే ప్రధాన మార్గంలో ఏలేరు కాలువ వంతెనకు రెండు పక్కలా గోడలు శిథిలమయ్యాయి. ఈ దారి కాండ్రకోట, మర్లావ, తూర్పుపాకలు, కిర్లంపూడి మండలం రామచంద్రపురం, గోనేడ, తామరాడ వెళ్లడానికి దగ్గరగా ఉండడంతో నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ● పెద్దాపురం పట్టణం నుంచి గుడివాడ వెళ్లే ఏలేరు కాలువపై వంతెన పరిస్థితీ దారుణంగా ఉంది. పెద్దాపురం, గుడివాడ, సిరివాడ, పులిమేరు, దివిలి, చంద్రమాంపల్లి నుంచి కిర్లంపూడి మండలం రాజుపాలెం, జగపతినగరం, కిర్లంపూడి, ప్రత్తిపాడు, వీరవరం, పిఠాపురం మండలం విరవ, విరవాడ గ్రామాలకు వెళ్లేందుకు సమీప మార్గం కావడంతో వాహన చోదకులు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తారు. అలాంటి ఈ రెండు గ్రామాల్లోని ఏలేరు కాలువపై వంతెన గోడలు పాడైపోవడంతో వాహన చోదకులు భయపడుతున్నారు. ఇకనైనా సంబంధితాధికారులు, ప్రజాప్రతినిధులు కాలువలపై రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ర.భ.శాఖ డీఈఈ రాఘవరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఉలిమేశ్వరం - కాండ్రకోట దారిలో ఛిద్రమైన రక్షణ గోడలు

దృఢమైన భారత్‌ను నిర్మిద్దాం

లోక్‌సభలో ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

సర్పవరం(కరప), న్యూస్‌టుడే: వందేమాతరం స్ఫూర్తిని భావితరాలు కొనసాగించి, దృఢమైన భారత్ నిర్మాణానికి కృషి చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా లోక్‌సభలో మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉప్పాడ, కొత్తపల్లి తీర ప్రాంతాలకు చెందిన వేలాది ప్రజలు ఆంగ్లేయుల చట్టాలను ఉల్లంఘించి ఉప్పు తయారు చేసే క్రమంలో లాఠీ దెబ్బలనూ లెక్క చేయలేదన్నారు. అందుకు వందేమాతర గీతమే స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు.

ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలకు శిక్షణ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కోరింగ అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని శిక్షణ ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు మంగళవారం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ రాజమహేంద్రవరంలో 12, 13 బ్యాచ్ ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు శిక్షణ పొందుతున్నారు. మంగళవారం చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ పలు అంశాలపై సూచనలు చేశారు. మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ, సముద్ర తాబేళ్ల పరిరక్షణ అంశాలపై ఎఫ్‌బీవో కె.మహేష్ అవగాహన కల్పించారు. అకాడమీ డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరెడ్డి, సబ్ డీఎఫ్‌వో శ్రీరామారావు, డి.మహేష్‌బాబు పాల్గొన్నారు.

దివ్యాంగుల దినోత్సవం

కొత్తపల్లి: ఉప్పాడ ఎంపీపీ నంబర్ 1 పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంఈవోలు వేణుగోపాల్, పెద్దిరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. జనసేన నాయకులు విజయ్‌కుమార్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నుంచి నాయకుడి తొలగింపు

కొత్తపల్లి: ఉప్పాడ గ్రామ తెదేపా మాజీ అధ్యక్షుడు చోడిపల్లి ప్రసాద్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు ఆ పార్టీ కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ విధివిధానాలకు ఉల్లంఘించిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశామని ఆయన పేర్కొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై దృష్టి

పిఠాపురం: రైతులు రసాయనాలు మాని.. సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ కోరారు. మంగళవారం విరవలో జరిగిన పొలంబడిలో భాగంగా క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఆదర్శ రైతులు తమ్మనబోయిన నాగేశ్వరరావు, అచ్యుతరామయ్య, కృష్ణలను అధికారులు సత్కరించారు. ఏడీఏ స్వాతి, ఏవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ॥ 10 - మ॥ 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: కొత్తపల్లి గ్రామం ప్రధాన రహదారి వెంట కాలువ పూడికతో నిండిపోయింది. **- స్థానికులు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: చేబ్రోలు చల్లావారి వీధిలో కాలువ వ్యర్థాలతో మూసుకుపోయి మురుగు ప్రవహించడం లేదు. **- స్థానికులు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి రాజు సిబ్బందితో కాలువలో వ్యర్థాలు తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: గొర్రిపూడిలోని మేడిశెట్టి వారికాలనీలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. **- అప్పారావు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వీరబాబుకు చెప్పగా సిబ్బందితో వీధి దీపాలు వెలిగేలా చేశారు.

– న్యూస్‌టుడే, కరప

సమస్య: పిఠాపురంలోని పుల్లయ్యకాలువ వీధిలో చెత్తకుప్పలు పేరుకుని దుర్వాసన వస్తోంది. వెంటనే ఎత్తించాలి. **- రాజేష్**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ ఆయా ప్రాంతాల్లో కార్మికులతో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: స్థానిక కబడ్డీవీధిలో రహదారిపై చెత్త కుప్పలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. **- నాగేశ్వరరావు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా వెంటనే కార్మికులతో తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

కాలువలకు.. కర్షకులకు.. కడ 'గండ్లు'

పిఠాపురం నియోజకవర్గంలో అక్టోబర్ నెలాఖరులో వరదలు, వర్షాలకు పంట కాలువలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా ఏలేరు ప్రాజెక్టు నుంచి 10 వేల క్యూసెక్కుల వరకు నీటిని దిగువకు విడుదల చేయడంతో శివారు ఆయకట్టుగా ఉన్న పిఠాపురం పరిధిలోని పంట కాలువలు బలహీనంగా ఉన్నచోట్ల దెబ్బతిన్నాయి. 2024లో సెప్టెంబర్, అక్టోబర్‌లలో కూడా వరదలకు చాలాచోట్ల గట్లు తెగడంతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అప్పట్లో రైతులకు ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం కూడా అందించారు. ఏడాది క్రితం పడిన గండ్లను కూడా తాత్కాలికంగానే పూడ్చారు. కొన్నింటిని పూడ్చకుండా వదిలేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వరదలకు ఆయా కాలువ గట్లకు మళ్లీ గండ్లు పడ్డాయి. దీంతోపాటు కళింగలాలు, రెగ్యులేటర్లు, బల్లలు కూడా దెబ్బతిన్నాయి. గత నెలలో రబీ సాగుకు నీటి విడుదల కోసం కాకినాడ కలెక్టరేట్‌లో డీఆర్‌సీ సమావేశం జరిగింది. ఏలేరు ప్రాజెక్టులో పుష్కలంగా నీరుందని, దానికి ముందే గండ్లు పూడ్చుతామని అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు.

✦ 15 నుంచి ఏలేరు నీరు విడుదల

ఖరీఫ్ సాగు పూర్తిచేసిన అన్నదాతలు రబీకి సన్నద్ధమవుతున్నారు. మరి కొద్ది రోజుల్లో ఏలేరు ప్రాజెక్టు నుంచి ఇక్కడి ఆయకట్టుకు సాగునీరు విడుదల కానుంది. పంట కాలువలు మాత్రం అస్తవ్యస్తంగా ఉన్నాయి. వరదల కారణంగా పడిన గండ్లు నేటికీ పూడ్చలేదు. దాంతో సాగునీటి సరఫరాపై రైతుల్లో ఆందోళన నెలకొంది.

– న్యూస్‌టుడే, పిఠాపురం



పిండిందొడ్డి వద్ద వరదలకు గండి పడిన ప్రాంతం

ఎక్కడెక్కడ పనులు చేపట్టాలంటే..

పిఠాపురం-గొల్లప్రోలు మధ్యలో పిడిందొడ్డి వద్ద, బల్లకట్టు, నక్కలఖండి, నడిమేరు, కొత్తపల్లి మండలంలోని రమణక్కపేట ప్రాంతాల్లో పది చోట్ల గండ్లు పడ్డాయి. నెలరోజులైనా వాటిని పూడ్చలేదు. ఈ నెల 15 నుంచి కాలువలకు నీటి విడుదల మొదలవుతుంది. గతేడాది గండ్ల పూడ్చివేతకు రూ.2 కోట్లు విడుదలైన పనులు కాలేదు. మళ్లీ వదరలు సంభవించి ఏలేరు నుంచి భారీగా నీటిని విడుదల చేయాల్సివస్తే.. రబీ పంటనూ నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లోని 23 వేల ఎకరాలకు సాగునీరందిస్తామని ఇప్పటికే అధికారులు ప్రకటించారు.

ప్రతిపాదనలు పంపించాం

మొంథా తుపాను ప్రభావం, ఏలేరు వరదల కారణంగా ఈ ఏడాది పిఠాపురం పరిధిలో పది చోట్ల గండ్లు పడ్డాయి. వాటిని పూడ్చేందుకు రూ.70 లక్షలు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. అధికారులు త్వరలోనే ఆమోదించి, నిధులు విడుదల చేస్తారు. రైతులకు ఇబ్బందిలేకుండా సాగునీటిని పొలాలకు మళ్లించేందుకు చర్యలు చేపట్టాం. గతంలో పడిన భారీ గండ్ల పూడ్చివేతకు నిధులు మంజూరయ్యాయి. - ప్రసన్నకుమార్, ఏఈ

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఉద్యమ్ ఆధార్‌తో మేలు

ధ్రువపత్రం అందిస్తున్న అధికారులు

కోటనందూరు : ఉద్యమ్ ఆధార్ నమోదు ద్వారా చిరు వ్యాపారులు, దుకాణదారులకు మేలు జరుగుతుందని ఏపీఎం సూర్యకుమారి తెలిపారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఉద్యమ్ ఆధార్ నమోదుపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. మొదటి విడతలో 100 మందిని, రెండో విడతలో మరో 100 మందిని గుర్తించామన్నారు. బ్యాంకుల నుంచి రుణం పొందాలంటే ఉద్యమ్ ఆధార్ తప్పనిసరన్నారు.

బాధితులకు చేయూత

పెద్దిపాలెంలో బాధితులకు సాయం అందిస్తున్న ఓం ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పెద్దిపాలెంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఓం ఫౌండేషన్ మంగళవారం సాయం చేసింది. ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఆరు కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యం తదితర నిత్యావసరాలను అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, విజయ్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ॥ 10 - మ॥ 1

చెత్తను తొలగించండి..

సమస్య : పెద్దనాపల్లి గ్రామానికి దారి తీసే ర.భ.శాఖ రహదారికి ఇరువైపులా పలు ప్రాంతాల్లో చెత్త ఉంది. రోడ్డు పైకి ఈ చెత్త చేరడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. **- వీరేష్, పెద్దనాపల్లి**

సమాధానం: రోడ్డు వెంబడి ఉన్న చెత్త కుప్పలను తొలగించేందుకు పంచాయతీకి ఆదేశాలిస్తాం.
- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం
– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

కనిపించని హెచ్చరిక బోర్డులు

ఏలేశ్వరం- భద్రవరం మార్గంలో రోడ్డు కోత

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ప్రజలకు మౌలిక సౌకర్యాల్లో రోడ్లు ముఖ్యమైనవి. కొన్ని ప్రాంతాల్లో అవి ఛిద్రమయ్యాయి. మరి కొన్ని గ్రామాల్లో రోడ్లు చక్కగా ఉన్నా... మలుపులతో ప్రమాదకరంగా మారాయి. ఏలేశ్వరం పట్టణం, గ్రామీణం, సమీప మండలాలను అనుసంధానిస్తూ ఉన్న మార్గాలు ప్రయాణాలకు అనువుగా లేవు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. సుమారు లక్ష మందికిపైగా ప్రజలు రోజూ ప్రయాణంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు.

కనిపించని వాహనాలు

పెద్దనాపల్లి, పేరవరం, తిరుమాలి, భద్రవరం, లింగంపర్తి ఇలా పలు గ్రామాలను కలుపుతూ ఉన్న రహదారులు మలుపులతో ఉన్నాయి. మలుపులకు తోడు, రోడ్డుకిరువైపులా దట్టంగా తుప్పలు ఉన్నాయి. సి.రాయవరం - ఏలేశ్వరం చేరే రహదారి తిమ్మరాజు చెరువు వద్ద ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ఇక్కడ గతంలో మలుపు వద్ద ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ప్రత్తిపాడు పరిధిలోని లంపకలోవ, పెద్దిపాలెం, ఏలూరు, చినశంకర్లపూడి తదితర గ్రామాల్లో రహదారి ప్రయాణం ఇబ్బందిగా ఉంది. అసలే ఇరుకు రోడ్లకు తోడు తుప్పలుచ మూలమలుపులతో ఆందోళన నెలకొంది. శంఖవరం, రౌతులపూడి మండలాల్లోనూ ఇవే సమస్యలు తిష్టవేశాయి. అధికారులు రహదారులకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించాలని, మలుపుల వద్ద జాగ్రత్తలు సూచిస్తూ బోర్డులు అమర్చాలని ప్రజలు కోరుతున్నారు.

కోతకు అడ్డుకట్ట వేయరూ..!

నియోజకవర్గంలో అతి పెద్ద సాగు నీటి వనరు ఏలేశ్వరంలోని తిమ్మరాజు చెరువే. ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పది కి.మీ. పరిధిలో పంట కాలువలు ఉన్నాయి. వీటిని ఆనుకుని ఉన్న రహదారులు కోతకు గురవుతున్నాయి ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లోని పలు గ్రామాలకు ఇదే ప్రధాన సమస్య. ఏలూరు, భద్రవరం, లింగంపర్తి, ఏలేశ్వరం, పేరవరం తదితర ప్రాంతాల్లో రహదారి అంచులు ధ్వంసమయ్యాయి. ఎదురెదురు వాహనాలు వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అంచును ఆనుకునే కోతకి రహదారులు గురవుతున్నాయి.

వెతలు తీరుస్తాం.

నియోజకవర్గంలోని ర.భ. శాఖ రహదారులను పరిశీలిస్తాం. రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, తుప్పలను తొలగించేందుకు పనులు చేయిస్తాం. మలుపులు ఉన్న ప్రదేశాలను గుర్తించి ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలను తీసుకుంటాం.
- సాయి కిరణ్, జేఈ, ర.భ.శాఖ, ఏలేశ్వరం.

వరిలో ఆశాజనకంగా దిగుబడి

దొండవాకలో వరి కోతలు చేస్తున్న కూలీలు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది వరిలో ఆశాజనకంగా దిగుబడులు వచ్చే అవకాశం ఉందని ఏడీఏ చంద్రశేఖర్ తెలిపారు. తుని సబ్‌డివిజన్ పరిధిలో సుమారు 32,500 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని ఆయన తెలిపారు. ప్రస్తుతం వరి పంట కోతలకు రావడంతో పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో ప్రస్తుతానికి ఎకరాకు సుమారు 30 నుంచి 35 బస్తాలు దిగుబడి వచ్చే అవకాశం ఉండటంతో రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

డొక్కా సీతమ్మ సేవలు అందరికీ ఆదర్శం

జగ్గంపేట గ్రామీణం: ఆకలితీర్చే సీతమ్మ అందరికి ఆదర్శమని భూపతి చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేట పాతపోలీసు స్టేషన్ ఆవరణలో ప్రతి మంగళవారం సొంత ఖర్చులతో పేదలు, బాటసారులు, చిరు వ్యాపారుల ఆకలితీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జనసైనికులు మాదారపు వీరబాబు, కురుమళ్ల నాగేశ్వరరావు, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాగులోనూ మహిళలు రాణించాలి

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రైతు ఉత్పత్తిదారుల సంఘాలు(ఎఫ్‌పీవో)గానూ మహిళలు వ్యవసాయ రంగంలోనూ రాణించాలని డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రత్తిపాడు మండల మహిళా సమాఖ్య భవనంలో జరిగిన మహిళా రైతు సంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎఫ్‌పీవోలుగా బలోపేతం అవ్వాలన్నారు. పొదుపు సంఘాల మహిళలు సమాజంలో ఆర్థికశక్తిగా నిలిచేందుకు ప్రభుత్వ పథకాలన్నీ చేయూతనిస్తున్నాయన్నారు. డీపీఎం రాయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యాచరణ ప్రణాళిక అమలుపై సూచన

రౌతులపూడి, న్యూస్‌టుడే: ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై ఎంఈవో సతీష్‌బాబు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. రౌతులపూడి చర్చివీధి ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి దస్త్రాలు తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, కార్యచరణ ప్రణాళిక అమలుపై సిబ్బందితో చర్చించారు.

ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

దస్త్రాలు పరిశీలిస్తున్న ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు పి.కాంతారావు ఆకస్మిక తనిఖీలు చేశారు. జగన్నాథగిరి జ్యోతిరావు పులె గురుకుల బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలు, వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. కోడిగుడ్డు చిన్నగా ఉండటం. బియ్యం, పప్పులు తదితర సరుకుల తూకాల్లో తేడాలు ఉంటున్నాయని నిర్వాహకులు తెలపడంతో సంబంధిత దస్త్రాలు పరిశీలించి వాటిని సరిచేస్తామన్నారు. తేటగుంట, ఎస్.అన్నవరం గ్రామాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అందించే ఆహారాన్ని పరిశీలించిన ఆయన మరింత నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. తుని పట్టణంలోని పీలపురం దగ్గర గారి వీధిలో ఉన్న రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

చరవాణిని మంచికే వాడదాం

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

నారాయణ పాఠశాలలో ప్రసంగిస్తున్న విద్యార్థి

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని శ్రీప్రకాష్ విద్యా నికేతన్‌లో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు మంగళవారం జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై పలువురు ప్రసంగాలు ఇచ్చారు. స్కూలు ఉపాధ్యాయులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో సీహెచ్ ద్యుతి, ఎంఎస్‌డీ ప్రణవి, పర్లిక వరుసగా మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. హెచ్‌ఎం బి.సీతారాం, సీబీఎస్‌ఈ ప్రోక్టర్ బి. ప్రసాద మౌళి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ● నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో నిర్వహించిన పోటీల్లో ఎస్.ఆదిత్య (ప్రథమ), వై.కుమార్ కృతిక్ (ద్వితీయ), సీహెచ్ సోహన్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎల్వీ రమణమూర్తి, ఎకడమిక్ డీన్ వై.శాంతి, ఒలింపియాడ్ ఇన్‌ఛార్జి పి.భాను ప్రకాష్, ఉపాధ్యాయులు ఎండీ కెయుబేగం, ఆర్.త్రిమూర్తి చేతులమీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

శ్రీప్రకాష్‌లో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థిని

బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలు

చిరుధాన్యాల సాగుతో అధిక ఉత్పత్తి

శంఖవరం, న్యూస్‌టుడే: చిరుధాన్యాల సాగుతో ఇతర పంటల్లో అధిక ఉత్పత్తిని సాధించవచ్చని వ్యవసాయాధికారి రాణి అన్నారు. ఎర్రవరం గ్రామంలో మంగళవారం 'రాగిపంట క్షేత్ర దినోత్సవం' అనే కార్యక్రమం నిర్వహించారు. రాగి, కొర్రలు, సజ్జలు, మినుము, పెసర వంటి పంటలు వేయడం వలన ఇతర పంటలు వేసినప్పుడు పోషకాహార విలువలు, అధిక ఉత్పత్తి జరుగుతుందని వివరించారు. అనంతరం రాగిపంటలో పంటకోత ప్రయోగం నిర్వహించి దిగుబడి వివరించారు. ఏఈవో శ్రీనివాస్, సహాయకులు సువర్ణ రాజు,ప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

వీరవరం- భూపాలపట్నం రోడ్డు పనుల పరిశీలన

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయని ఎంపీపీ తోట రవి అన్నారు. రూ.1.80 కోట్లతో నిర్మిస్తున్న వీరవరం- భూపాలపట్నం బీటీ రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ డీఈఈ ఉమాశంకర్‌తో కలసి పరిశీలించారు.

ప్రత్యేక మార్గం ఏర్పాటుకు వినతి

రౌతులపూడి: రౌతులపూడి మండలం క్వారీ ప్రాంతం నుంచి జాతీయ రహదారిని కలుపుతూ ప్రత్యేక మార్గం ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను మండలసాథకుడు రెడ్డి బుల్లిఅబ్బాయి కోరారు. ప్రత్యేక మార్గం ఏర్పాటైతే గ్రామాల్లో కాలుష్యం ఉండదన్నారు. సీలేరు జలాలు సీతపల్లి, ఏలేరు, పంపా, తాండవ, వరాహా ద్వారా వంశధారకు కలిపితే రైతులకు మేలు జరుగుతుందని, ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడాలని కోరారు.

ఉపాధ్యాయులతో సమావేశం నేడు

తొండంగి, న్యూస్‌టుడే: ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో బుధవారం సాయంత్రం స్థానిక అక్షర విద్యాలయంలో డీఈవో రమేష్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈవో షేక్ బాబ్జి తెలిపారు.

పదోన్నతిపై బదిలీ అయిన ఉద్యోగులకు సత్కారం

తొండంగి, న్యూస్‌టుడే: బెండపూడి, పెరుమాళ్లపురం పంచాయతీ కార్యదర్శులు కలగాల రాజబాబు, వీరలక్ష్మిలు గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ 1 కార్యదర్శులుగా పదోన్నతి పొంది బదిలీపై ఇతర మండలాలకు వెళ్తున్నారు. వీరిని మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాయినవీన్, డిప్యూటీ ఎంపీడీవోలు శశికుమార్, మూర్తి పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రేమ్‌కుమార్, రాము, శంకర్, విశ్వాస్, అప్పారావు తదితరులతో కలిసి సత్కరించారు.

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఏలేశ్వరం శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎంపికైన గెద్ద అప్పన్న, ధనేడి చిన్న మంగళవారం పట్టణంలోని పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు ఈ సందర్భంగా వీరిని సత్కరించి అభినందించారు. నాయకులు జువ్విన వీర్రాజు, పేకల జాన్, నాగేంద్ర, చక్రం పాల్గొన్నారు.

రత్నావతి మృతికి సంతాపం

తుని, న్యూస్‌టుడే: పురపాలక మాజీ ఛైర్‌పర్సన్ బొండా రత్నావతి (85) మృతికి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఆమె కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు ఆమె అంత్యక్రియలు తుని పట్టణంలో మంగళవారం పూర్తి చేశారు. రత్నావతి 1987-1992లో ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు.

ఫిజియోథెరపీ క్లినిక్‌లో చోరీ

సీసీ కెమెరాలో నిందితుడు

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని దుర్గాదాస్‌గారి వీధిలో ఉన్న ఓ ప్రైవేటు ఫిజియోథెరపీ క్లినిక్‌లో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఇద్దరు దుండగులు తలుపుల తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. వైద్యుడు కూర్చునే టేబుల్‌కు ఉండే డెస్కులు తీసి క్షుణ్నంగా వెతికారు. అక్కడున్న డిబ్బీలోని సొమ్ముతోపాటు పుస్తకాల్లో ఉంచిన నగదు, సెల్‌ఫోన్ వెతికి జేబుల్లో వేసుకున్నారు. ఈ తతంగం అంతా సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. సుమారు రూ.30 వేలు నగదు చోరీ అయినట్లు ఎంపీపీ, వైద్యుడు బొప్పన రాము తెలిపారు. క్లూస్‌టీమ్ సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు. ఇదే సమయంలో ఎదురుగా ఉన్న మరో భవనంలో ద్విచక్ర వాహనం కూడా చోరీ చేశారు. చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జె.విజయబాబు సూచించారు.

ఉరివేసుకుని ఒడిశా వాసి మృతి

తొండంగి, న్యూస్‌టుడే: వేమవరం శివారులో ఒడిశాకు చెందిన యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. వివరాలివీ.. ఒడిశాకు చెందిన అర్జున్ అమనత్య (23) సుమారు రెండు నెలల నుంచి వేమవరం శివారులో ఉన్న సాగి వెంకట సీతారామరాజుకు చెందిన చేపల చెరువుల వద్ద మేత వేసే పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి రెండు గంటల పాటు ఫోన్ మాట్లాడాడు. ఉదయం చూసేసరికి చెరువు సమీపంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు కనిపించాడని సీతారామరాజు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్‌రావు తెలిపారు.

హత్య కేసులో మరో నిందితుడి అరెస్టు

జగ్గంపేట గ్రామీణం: భూపాలపట్నంలో ఈనెల 5న కాకర అప్పారావు హత్యకేసులో ఎ2 నిందితుడు కుళ్ల నాగేశ్వరరావును అరెస్టు చేసినట్లు సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. మోడల్ డిగ్రీ కళాశాల సమీపంలో బస్ షెల్టర్ వద్ద ఉన్న నిందితుడ్ని పట్టుకున్నట్లు తెలిపారు. పాతకక్షల కారణంగా తన సోదరుడు కుళ్ల రాజబాబుతో కలసి వేర్వేరు ఇనుపరాడ్డులతో దాడిచేసి చంపినట్టు స్వచ్ఛందంగా అంగీకరించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు గర్భమే.. డంపింగ్ యార్డుగా..

గ్రామీణ ప్రాంతాల్లో చెత్తను వేసేందుకు స్థలాలు లేక చెరువు గర్భాలే డంపింగ్ యార్డులుగా మారుతుండడం గమనార్హం. తుని గ్రామీణ మండలంలోని దొండవాక, హంసవరం, చామవరం తదితర గ్రామాల పరిధిలోని సాగునీటి చెరువు గట్లపై చెత్తవేయడం ఆపై పెరిగిన గుట్టలను చెరువు గర్భంలోకి తోసివేయడంతో చెరువు సాగునీటి నిల్వ సామర్థ్యం రానురాను తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టిసారించాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

నీటి వృథాను అరికట్టరూ..!

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుంచి గత కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నీటి వృథాను అరికట్టాలని సంబంధిత అధికారులను గ్రామస్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గండేపల్లి

కూటమి ప్రభుత్వంలోనే రోడ్లకు మహర్దశ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

శంఖవరం, రౌతులపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే రహదారులకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. జి.కొత్తపల్లి నుంచి కె.కొత్తూరు వరకు రూ.2.20 కోట్లతో నిర్మించే బీటీ రహదారికి మంగళవారం ఆమె శంకుస్థాపన చేశారు.

ఆరోగ్యం, ప్రసవానంతర సంరక్షణ ప్రభుత్వ లక్ష్యం

ఆరోగ్యం, ప్రసవాంతర సంరక్షణ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. రౌతులపూడి సీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భిణులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ధర్మసత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు బండారు సత్తిబాబు, రెడ్డి చిన్నయ్యానాయుడుతో కలిసి ఆమె గర్భిణులకు భోజనాన్ని వడ్డించారు. శంఖవరం, రౌతులపూడి ఆసుపత్రుల వద్ద గర్భిణులకు ప్రతినెల 9న ఆహారం అందించేందుకు కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ సత్రం ముందుకు రావడం సంతోషకరమన్నారు. వైద్యాధికారులు ఉమామహేశ్వరరెడ్డి, ఎ.సౌమ్య వైద్యబృందం 164 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. ● రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, తెదేపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల సాంబశివరావుకు ఎమ్మెల్యే సత్యప్రభ, తదితర నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, వైద్యులు రాజీవ్, పర్వత సురేష్, నాయకులు వెన్నా ఈశ్వరుడు, మేడిశెట్టి సూర్యకిరణ్, బద్ది రామారావు, పర్వత సురేష్, ఈగల దేవుళ్లు, కరణం సుబ్రహ్మణ్యం, ఎంపీపీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

ఐక్యవేదిక నిర్మాణానికి స్థలం కేటాయింపు

తుని పట్టణం: బీసీ ఐక్యవేదిక భవనానికి స్థలం కేటాయించినందుకు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, కమిషనర్ ఎ.వెంకట్రావు, తహసీలార్ ప్రసాద్‌లను మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని నాయకులు పక్కుర్తి గోవిందరావు, నెల్లిపూడి బ్రహ్మాజీ, కోటిబాబు, ప్రసాద్ పేర్కొన్నారు.

మల్లేపల్లి సర్పంచిగా దొమ్మ శ్రీను

గండేపల్లి: మల్లేపల్లి సర్పంచిగా దొమ్మ శ్రీను బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గ్రామసర్పంచిగా విధులు నిర్వహించిన బలిరెడ్డి వరలక్ష్మి అనారోగ్యంతో గత నెల 17న మృతిచెందిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఉప సర్పంచిగా ఉన్న దొమ్మ శ్రీను సర్పంచిగా బాధ్యతలు చేపట్టారు. నాయకులు పోతుల మోహనరావు, వీరేంద్ర, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రూ.80 లక్షలతో ఆరోగ్యకేంద్రం భవనం

తుని, న్యూస్‌టుడే: పట్టణ ఆరోగ్య కేంద్రం -2 భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు తెలిపారు. కొత్త ఉప్పరిగూడెంలో ఉన్న సుమారు 16 సెంట్ల స్థలంలో రూ.80 లక్షలతో నిర్మాణం చేపడతామన్నారు. ప్రస్తుతం ఈ ఆరోగ్య కేంద్రం వీవరపుపేట వద్ద అద్దె భవనంలో నడుస్తోందన్నారు. ఇప్పటికే కలెక్టర్, డీఎంఅండ్‌హెచ్‌వో ఇతర ఉన్నతాధికారులతో ఈవిషయంపై చర్చించామన్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, పనులు ప్రారంభిస్తామన్నారు.

గ్రామాల్లో ఆత్మనిర్భర్ భారత్

కిర్లంపూడి, న్యూస్‌టుడే: దేశీయ ఉత్పత్తులు, సేవలతో ప్రజలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని భాజపా జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. పాలెంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల కృష్ణవర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. భాజపా నాయకులు ఆనంద భారతిస్వామి, శరకణం రాజబాబు, అనపర్తి వెంకటేశ్వరరావు, అల్లు శివరామకృష్ణ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం సచివాలయం వద్ద ఉద్రిక్తత

జగనన్న కాలనీలో చర్చి నిర్మిస్తున్నారంటూ ఆందోళన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ధర్మవరం గ్రామంలో ఉన్నత పాఠశాలలకు వెళ్లే దారిలోని జగనన్న కాలనీలో చేపడుతున్న చర్చి నిర్మాణం విషయమై సచివాలయం వద్ద మంగళవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనుమతి ఇచ్చింది ఇంటి కోసమా..? చర్చి కట్టడానికా అంటూ కాలనీవాసులు, హిందూధర్మ రక్షా సమితి ప్రతినిధులు సచివాలయ అధికారిని ప్రశ్నించారు. సహ చట్టం కింద వివరాలు కోరగా నెల రోజుల్లో సమాధానం ఇస్తామంటూ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో సిబ్బందితో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. సచివాలయం లోపల ఉన్న ఆందోళనకారులు తలుపులు మూశారు. చర్చి నిర్మాణం ఆపాలంటూ డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న సీఐ బి.సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం ఘటనాస్థలానికి చేరుకుని జరిగే నిర్మాణం, అనుమతులు అధికారులు పరిశీలిస్తున్నారని వివాదం చేయొద్దంటూ వారించారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఎస్సై లక్ష్మీకాంతం

రైళ్లల్లో చోరీలు చేసే దొంగ అరెస్టు

తుని పట్టణం, న్యూస్‌టుడే: రైళ్లల్లో చోరీలు చేస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని నుంచి రూ.52 వేలు నగదు, ఒక ఆండ్రాయిడ్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని జీఆర్పీ ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. పార్వతీపురం మన్యంనకు చెందిన అభిషేక్ ఈ ఏడాది ఫిబ్రవరిలో గుంటూరు- రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో ఛార్జింగ్ పెట్టిన చరవాని చోరీకి పాల్పడ్డాడన్నారు. అనంతరం ఫోన్‌పే ద్వారా ఖాతాలోని సొమ్ములు కాజేయగా, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తూ తునిలో మంగళవారం నిందితుడిని పట్టుకున్నామన్నారు. నిందితుడిపై సైబర్ క్రైమ్ నేరం కింద కూడా కేసు ఉందన్నారు. ఈ కేసు ఛేదించడంలో కృషిచేసిన కాకినాడ లైన్ ఇన్‌స్పెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి, హెచ్‌సీ పి.శ్రీనివాసరావు, రాజమహేంద్రవరం ఆర్పీఎఫ్ క్రైమ్ ఎస్సై సతీష్, తుని ఏఎస్సై గోవిందరావును ఉన్నతాధికారులు అభినందించారు.

ఈనాడు కర్నూలు

బుధవారం డిసెంబరు 10, 2025

13న నవోదయ ప్రవేశపరీక్ష

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జవహర్ నవోదయలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశ పరీక్షను 24 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ పద్మావతి వెల్లడించారు.

- ఉమ్మడి జిల్లాలో 6469 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు.
- ఈనెల 13వ తేదీన ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుంది.
- కర్నూలులో 15, నంద్యాలలో 9 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.
- అభ్యర్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి.
- ప్రవేశ కార్డు తప్పని సరిగా ఉండాలి.
- సమస్యలు ఉంటే 085212-29454 సంప్రదించాలి.

పొరుగున పొందులాభం

- పక్క రాష్ట్రానికి మక్కలు
- దళారుల దందా

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.. రైతులకు వ్యాపారులే దిక్కయ్యారు. దీన్ని ఆసరాగా తీసుకొని ధర అమాంతం తగ్గించారు. రైతుల వద్ద మొక్కజొన్నలు తక్కువ ధరకు కొనుగోలు చేసిన సరిహద్దు దాటిస్తున్నారు. తెలంగాణలో అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకొంటున్నారు.

– న్యూస్‌టుడే, నందికొట్కూరు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొక్కజొన్న సాగు చేశారు. నంద్యాలలో 73,337 హెక్టార్లు, కర్నూలు 6,466 హెక్టార్లలో సాగు చేశారు. నందికొట్కూరు, ఆత్మకూరు ఈ రెండు నియోజకవర్గాల్లోనే సుమారు 60వేల హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగైంది. వర్షాల కారణంగా పంట దెబ్బతిన్నా ఎకరాకు 10 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది.
- క్వింటాకు ప్రభుత్వం మద్దతు ధర రూ.2,400 ప్రకటించింది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దళారులు రూ.1600 నుంచి రూ.1800 వరకు కొనుగోలు చేస్తున్నారు. తెలంగాణలో డిమాండ్ ఉండటం, అక్కడ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో గుట్టుగా తరలిస్తున్నారు. రూ.2,400లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.
- రైతులే స్వయంగా ఇతర ప్రాంతాల్లో ధాన్యాన్ని విక్రయించడానికి తరలిస్తే మార్కెట్ కమిటీలకు ఎలాంటి ఫీజు చెల్లించనక్కర్లేదు. దీంతో రైతు పేరుతో తరలిస్తున్నారు.

వరించిన.. విలువ ఆధారిత ఆలోచన



ప్రకృతి సేద్యంతో సాగు చేసిన వరి

కృష్ణ

నలుగురిలా 'సాగు'తే నష్టాల ఊబిలో చిక్కుకుంటారు. ప్రత్యేకత ఉంటేనే లాభాలు మూటగట్టుకోవచ్చని గుర్తించారు కోసిగి మండలం కోలమాన్‌పేటకు చెందిన కృష్ణ. బీటెక్ చదివిన ఆయన తన 60 ఎకరాల భూమిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఇందుకు 60 దేశవాళీ గోవులు పెంచుతున్నారు. వీటి నుంచి సేకరించిన పేడ, మూత్రాన్ని పొలంలో చల్లి సేద్యం చేస్తున్నారు. పురుగు, తెగుళ్ల నివారణకు కషాయాలు పిచికారీ చేస్తారు. సాధారణ విధానంలో ఎకరానికి రూ.30వేల పెట్టుబడి కాగా.. ప్రకృతి వ్యవసాయంతో ఎకరానికి రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పెట్టుబడి వస్తోంది.

– న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం, ఎమ్మిగనూరు వ్యవసాయం

- పండించిన ధాన్యాన్ని కొన్ని నెలల పాటు నిల్వ ఉంచి కొంత మగ్గిన తర్వాత మర పట్టించి బియ్యం అమ్ముతున్నారు. సాధారణ రకం బియ్యం కంటే మార్కెట్లో క్వింటా రూ.2వేలు అధికంగా ధర పలుకుతోంది.
- 40 ఎకరాల్లో పండించిన బియ్యాన్ని హైదరాబాద్, బెంగళూరు, దిల్లీ, ముంబాయి, చెన్నై వంటి నగరాలతో పాటు ఉభయ రాష్ట్రాల్లోని పట్టణాల్లోని వినియోగదారులు, వ్యాపారులకు విక్రయిస్తున్నారు.
- ఈ ఏడాది ఎకరానికి 21 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మర పట్టించగా.. 14క్వింటాళ్లు బియ్యం అయ్యాయి. క్వింటా రూ.8 వేల లెక్కన బియ్యం అమ్మగా ఎకరానికి రూ.1.20 లక్షల వరకు వచ్చింది.
- పెట్టుబడి, కల్లం ఖర్చు ఎకరానికి రూ.30వేలు తీసేసిన ఎకరానికి రూ.80వేల నుంచి రూ.90వేల వరకు ఆదాయం వస్తుందని ఆయన అంచనా వేస్తున్నారు.

నాన్న ఆశయమే వైద్యుడిని చేసింది

- రాష్ట్రస్థాయిలో డా.మనురాజ్ ప్రతిభ

కర్నూలు వైద్య కళాశాలలోని డీవీఎల్ విభాగంలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న డా.శ్రీరంగం మనురాజ్ రాష్ట్రస్థాయి సదస్సులో పేపర్ ప్రజంటేషన్ విభాగంలో ఉత్తమ అవార్డు అందుకొన్నారు. ఓ కేసు ఆధారంగా పరిశోధనలు చేసి దీనిని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా తన అనుభవాలు వెల్లడించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

ఎన్నో పాఠాలు

ఎందరో చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ కర్నూలు సర్వజన ఆస్పత్రిలో చేరి సేవలు పొందుతున్నారు. నిత్యం చాలా కేసులు చూస్తున్నాం. అవి మాకు ఎన్నో పాఠాలు నేర్పిస్తున్నాయి. కేరళలో చర్మ సంబంధిత వ్యాధులతో ఎక్కువమంది బాధపడుతున్నారు. అక్కడ ఈ విభాగానికి సంబంధించి సరైన వైద్యులు లేరు. అందుకే పీజీలో డెర్మటాలజీలో చేరా. పలు అంశాలపై పరిశోధనలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అవార్డు ఎందుకు వచ్చిందంటే

"30 ఏళ్ల వ్యక్తి మూత్రపిండ సమస్యతోపాటు చర్మంమీద కణితులు రావడంతో ఇబ్బందులు పడుతూ ఈ ఏడాది మార్చిలో కర్నూలు సర్వజన వైద్యశాలలోని డీవీఎల్ విభాగానికొచ్చారు. బయాప్సీ తీసి ప్రయోగశాలకు పంపాం. నివేదికలో క్యాన్సర్ అని వచ్చింది. ఎందుకో అనుమానమొచ్చి మరోసారి జాగ్రత్తగా బయాప్సీ తీసి పంపగా క్యాన్సర్ లేదని తేలింది. దీంతో అవసరమైన వైద్యం అందించి పంపాం. దీన్ని ఆధారంగా తీసుకుని ఇన్‌పేపర్ ఇన్‌కేస్ రిపోర్టింగ్‌లో భాగంగా హెచ్‌వోడీ డా.శ్రీదేవి, డా.గౌతమి తదితరుల ఆధ్వర్యంలో పేపర్ ప్రజంటేషన్ చేశా. దీనికి రాష్ట్రస్థాయిలో అవార్డు లభించినందుకు ఆనందంగా ఉంది.

డాక్టర్ ఎలా అయ్యానంటే..

మాది కేరళ రాష్ట్రం అల్లెప్పి. నాన్న శ్రీనివాసన్ నాయర్ డాక్టర్ కావాలని అనుకున్నారు. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో రైల్వే ఉద్యోగి అయ్యారు. అమ్మ రాజ్యలక్ష్మి గృహిణి. నేను పదో తరగతి చదవే సమయంలో నాన్న తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. డబ్బులు బాగా ఖర్చయ్యాయి. ఆ సమయంలో ఎలాగైనా వైద్యుడు కావాలన్న పట్టుదల వచ్చింది. పదిలో 94 శాతం, ఇంటర్‌లో 95 శాతం మార్కులు తెచ్చుకున్నా.. 2014లో ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్ష రాయగా కొట్టాయం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటొచ్చింది. 2020లో ఎంబీబీఎస్ పూర్తి చేశా. కార్డియో థోరాసిక్ సర్జన్ డా.జయకుమార్ నాకు స్ఫూర్తి. ఆయన నిత్యం 5 నుంచి 6 గంటల పాటు ఆపరేషన్లు చేసి అక్కడే ఉండేవారు. ఆయన్ను చూసి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. 2023లో పీజీ ప్రవేశ పరీక్ష రాయగా 2 వేల ర్యాంకు రాగా కర్నూలు వైద్య కళాశాలలో సీటు లభించింది.

శంకర్.. అండర్-14 సారథి

బ్యాటింగ్‌లో బౌండరీల మోత.. బౌలింగ్‌లో వికెట్ల పతనం.. క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్న వాగి శంకర్ రెడ్డి 2026 జనవరిలో రాజస్థాన్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర జట్టును సారథిగా నడిపించనున్నారు. ఆదోని పట్టణానికి చెందిన ఈ కుర్రాడు ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ కుర్రాడి ఆసక్తిని గమనించి తండ్రి కంబిరెడ్డి ఐదో ఏట నుంచే శిక్షణ ఇప్పిస్తున్నారు. కోచ్ బాలాజీరావు, వెంకటేశ్ పర్యవేక్షణలో బ్యాటింగ్, బౌలింగ్‌లో మెలకువలు నేర్చుకున్నారు. ఇప్పటికే అండర్-12, అండర్-14 క్రికెట్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించారు. 'ఇండియా జట్టుకు ఎంపిక కావడమే తన లక్ష్యమని చెబుతున్నారు''...శంకర్ రెడ్డి. – న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

రైలువన్‌దనం

భారతీయ రైల్వే సేవలన్నీ ఒకచోట లభ్యమయ్యేలా సదరు శాఖ రైల్‌వన్ యాప్‌ను రూపొందించింది. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రైల్వే అధికారులు, సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇందుకోసం స్టేషన్లలో సిబ్బందిని పెట్టి ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు.

- రైల్ మదత్ ఆప్షన్ ద్వారా ఫిర్యాదులు చేయొచ్చు. ఇతరులు యాప్‌ను వాడకుండా బయోమెట్రిక్ లాక్ చేసుకోవచ్చు.
- గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఫోన్ నంబరు, వివరాలు నమోదు చేయాలి. పలురకాల సేవలు కనిపిస్తాయి.
- టికెట్ ఆప్షన్ ఎంచుకొని రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో వివరాలు నమోదు చేస్తే ఛార్జిల వివరాలు తెలుస్తాయి. ప్రయాణం రద్దయితే ఫైల్ రీఫండ్ ద్వారా డబ్బులు వెనక్కి పొందొచ్చు.
- ప్లాట్‌ఫాం ఆప్షన్‌ను సెలెక్ట్ చేసుకొని టికెట్ తీసుకోవచ్చు. ప్రయాణంలో భోజనాన్ని ఆర్డర్ చేసుకోవచ్చు.
- రైళ్ల వివరాలు, పీఎన్ఆర్ స్టేటస్, కోచ్ పొజిషన్, రైలు ఎక్కడుందో ట్రాక్ చేసి తెలుసుకోవచ్చు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

బాలలకు ఆరోగ్యామృతం

చిన్నారి లోకం బక్కచిక్కుతోంది.. ఎత్తుకు తగ్గ బరువు ఉండటం లేదు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపంతో ఉమ్మడి జిల్లాలో నాలుగు వేల మంది పిల్లలు బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి బాలామృతం అందిస్తోంది.. ఏడు నెలల నుంచి మూడేళ్ల వయస్సు ఉన్నవారికి నెలకు 2.5 కిలోల బలవర్ధక ఆహారం అందిస్తున్నారు. 'అమ్మ'లకు అవగాహన లేక పిల్లలకు తినిపించడం లేదని గుర్తించారు. దీంతో మరింత ప్రచారం చేయాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు 3,558
మొత్తం చిన్నారులు 1.33 లక్షలు

బాలామృతం ప్యాకెట్

- వేయించిన గోధుమలు, శనగ పప్పు, పాలపొడి, పల్లీలు, అటుకులు, చక్కెర మిశ్రమాన్ని నూనెతో కలిపి బాలామృతాన్ని తయారు చేస్తారు.
- కాల్షియం, ఐరన్, విటమిన్-ఎ, బీ1, బీ2, బీ12, విటమిన్-సి, పోలిక్ యాసిడ్, నియాసిన్, జింక్ తదితరాలు సమృద్ధిగా ఉంటాయి.
- పిల్లలకు దీనిని తినిపిస్తే శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. –న్యూస్‌టుడే, కర్నూలు విద్య

ఉచితం మాటున వాగుల లూటీ

నమోదు చేసుకోకుండానే రవాణా ■ తనిఖీలు మరిచిన అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : వాగులు.. వంకలు.. నదుల్లో నీటి ప్రవాహం తగ్గింది.. 'వరద'కు కొట్టుకొచ్చిన ఇసుక నిల్వలపై అక్రమార్కులు కన్నేశారు. 'ఉచిత ఇసుక' ఊడ్చేస్తున్నారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లాలంటే ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. 2024 జులై నుంచి ఇప్పటి వరకు కర్నూలు జిల్లా పరిధిలో 1,866 మంది, నంద్యాలలో కేవలం 26 మంది స్థానికులు ఇసుక కోసం దరఖాస్తు చేసుకున్నారు.

తుంగభద్ర నదిలో

రిజిస్ట్రేషన్లు అంతంతే..

- ఉచిత ఇసుక విధానం అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు కర్నూలు జిల్లా పరిధిలో 15,369 మంది వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వ శాఖలు.. అన్ని కలిపి ఇసుక కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఈ లెక్కన రోజుకు 30 రిజిస్ట్రేషన్లు కూడా జరగడం లేదు.
- నంద్యాల జిల్లా పరిధిలో 10,419 మంది, సంస్థలు ఇసుక కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నాయి. ఈ లెక్కన పరిశీలిస్తే రోజుకు 20 రిజిస్ట్రేషన్లు కూడా జరగడం లేదు. కానీ వాగులు, వంకలు, నదుల నుంచి ప్రతిరోజూ వేలాది ట్రాక్టర్లలో ఇసుక తరలిపోతుండటం గమనార్హం.

టాస్క్‌ఫోర్స్ ఏమైనట్లు

- ఉచిత ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో శాండ్ కమిటీ ఏర్పాటుచేశారు. కలెక్టర్ ఛైర్మన్‌గా, జేసీ కన్వీనర్‌గా, పలువురు అధికారులను సభ్యులుగా చేర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశారు. డివిజన్, మండల, గ్రామస్థాయిలోనూ కమిటీలు ఏర్పాటయ్యాయి. ఆయా కమిటీలు అలంకారప్రాయంగా మారాయి. ఏమాత్రం తనిఖీలు చేయడం లేదు.
- మూడుసార్లు పట్టుబడిన వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంది. ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు పరిశీలిస్తే కేవలం 65 వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.

మూడు చోట్ల.. మూడు రకాలుగా దోపిడీ..

- కర్నూలు జిల్లాకు సి.బెళగల్ మండల పరిధిలోని ఐదు డీసిల్టింగ్ పాయింట్లు, నదిచాగి, గుడికంబాలి, మరళి-2 ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక సరఫరా అవుతోంది. డీసిల్టింగ్ పాయింట్లలో టన్ను ఇసుక రూ.202, నదిచాగిలో రూ.40, గుడికంబాలిలో రూ.39, మరళి-2లో రూ.40గా నిర్ణయించారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు, ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఇసుకను వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.
- కర్నూలు నగరానికి ఇటు తుంగభద్ర, అటు హంద్రీ నదులున్నాయి. ఆయా ప్రాంతాల్లో ట్రాక్టర్ ఇసుక రూ.2 వేల నుంచి రూ.3,500, రూ.4 వేల వరకు అమ్ముకుంటున్నారు.
- నంద్యాల జిల్లా కేంద్రానికి వైఎస్సార్ కడప జిల్లా పెన్నా నది నుంచి ఇసుక సరఫరా అవుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంప్ యార్డుల్లో టన్ను ఇసుక రూ.770కు విక్రయించాల్సి ఉండగా రూ.850, రూ.950కు అమ్ముతున్నారు. ఇక్కడ ఒక ట్రాక్టర్ ఇసుక రూ.4,500 పైగా పలుకుతోంది.
- ఆళ్లగడ్డలో ఇసుక డంప్‌యార్డు నామమాత్రంగా ఉంది. జమ్ములమడుగు నుంచి ప్రైవేటు వ్యాపారులు వచ్చి ఇసుక విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ ఇసుకను రూ.7 వేల నుంచి రూ.7,200కు పైగా అమ్ముతుండటం గమనార్హం.

బస్సులో వస్తాడు.. బైకుతో వెళ్తాడు

- అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు
- 42 ద్విచక్ర వాహనాల స్వాధీనం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఐటీఐ చదివాడు.. కొన్నాళ్లు ఎలక్ట్రీషియన్‌గా పనిచేశాడు.. సులువుగా డబ్బు సంపాదించాలన్న ఆశతో మూడేళ్ల నుంచి బైకు చోరీలు చేయడం మొదలుపెట్టాడు.. తన సొంతూరు నుంచి బస్సులో వచ్చి ఎంచక్కా ద్విచక్ర వాహనంపై వెళ్తాడు.. ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.. అదుపులోకి తీసుకుని విచారించి 42 బైకులు స్వాధీనం చేసుకొన్నారు. అనంతపురం జిల్లా రుద్రంపేట కక్కలపల్లెలోని చంద్రబాబునగర్‌కు చెందిన పోతుల జాన్‌ను శుభకార్యాల్లో డెకరేషన్ పని చేసేవాడు. సరిగా పనిచేయకుండా బయట తిరిగేవాడు. తాడిపత్రి తదితర పట్టణాల్లో మారు తాళాలతో బైకులు అపహరించి కొన్ని రోజులపాటు రహస్య ప్రదేశంలో దాచాడు. ఆ తర్వాత తనఖా పెట్టడం.. లేకుంటే రూ.20 వేలు, రూ.30 వేలకు అమ్మేసి సొమ్ము చేసుకోవటం అలవాటుగా చేసుకున్నాడు.

ఇలా పట్టుబడ్డాడు

- అనంతరం జిల్లా పరిధిలో ఎక్కువగా నేరాలు చేయకుండా తెలివిగా బస్సులో కర్నూలు వచ్చి ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశాల్లో మాటేసి అపహరించడం ఆరంభించాడు. కర్నూలు ఆసుపత్రి ఆవరణ అనుకూలంగా ఉండటంతో ఎక్కువ దొంగతనాలు చేశాడు. బాధితుల ఫిర్యాదు తీసుకున్న కర్నూలు మూడో పట్టణ పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి ఇతనే ఎక్కువసార్లు చోరీ చేసినట్లు గుర్తించారు. కర్నూలులో జాన్ అపహరించిన బైకును కొనుగోలు చేసిన వ్యక్తికి పోలీసులు ఇ-చలానా ద్వారా జరిమానా విధించడం.. అసలు యజమానికి సంక్షిప్త సమాచారం రావటంతో పోలీసులకు తీగ దొరికినట్లైంది. అతడిని విచారించటంతో జాన్ నేరచరిత్ర బయటపడినట్లు డీఎస్పీ బాబూ ప్రసాద్, సీఐ శేషయ్య, ఎస్సై ఆశాలు మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

మురుగుతున్న నిధి

■ ప్రజారోగ్య పనులపై ఉదాసీనత

ఉమ్మడి జిల్లాలోని పురపాలక సంఘాల్లో నిధులు 'మురుగు'తున్నాయి. బీపీఎస్ 2019, ఎల్ఆర్ఎస్ 2020 కింద పురపాలికలకు వచ్చిన ఆదాయాన్ని ప్రజారోగ్యానికి ఖర్చు చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించింది. 2024 జులై 7న ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తూ నిధులు విడుదల చేసింది. కాల్వల శుభ్రతకు నిధులిచ్చినా ఇంత వరకు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదు. కాల్వల్లో మురుగు పేరుకుపోయి దోమలు పెరగడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, పురపాలికలు, డోన్ పట్టణం

లెక్కలు పక్కాగా చెప్పాల్సి రావడంతో

ఆదోనిలో మురుగు వంకలో పనులు

- గతంలో మురుగు కాల్వల శుభ్రత పనులంటే గుత్తేదారులకు పండగే. ఎందుకంటే.. కంటికి కనిపించవు, లెక్కకు చిక్కవు. వేసవిలో చేయాల్సిన పనులు అటకెక్కించి, తీరా వర్షాకాలం మొదలయ్యే సమయంలో చేపట్టేవారు. సాధారణ నిధులు కావడంతో స్థానిక పెత్తనం, కమీషన్లు ఇచ్చి పనులు దక్కించుకోవడం, పైపై పూతలతో చేశామనిపించుకొని, వర్షాలు కురిస్తే.. లెక్కకు చిక్కకుండా, నిధులు పక్కదారి పట్టించేవారు.
- ప్రస్తుతం ఇచ్చిన నిధులపై ప్రతి పైసాకు లెక్క ఉంటుంది. దీంతో స్థానికంగా రాజకీయాల కారణంగా పనులు ముందుకెళ్లలేకపోతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఎక్కడ ఎలాంటి పరిస్థితి..

- ఆదోనిలో ఎర్రవంక, ఆవుదూడ వంక 18 కి.మీ. మేర పూడికతీసి రూ.56 లక్షలు ఖర్చు చేశారు. ఇంకా రూ.60 లక్షలు మిగిలాయి. వీటిని ఏటా వార్డులు కలిపి ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసి, ప్రతి గ్రూప్‌కు రూ.10 లక్షల మేర పూడికతీత పనులకు ప్రణాళికలు ఇవ్వాలని సంబంధిత సచివాలయ ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు.
- ఎమ్మిగనూరులో రూ.70 లక్షలిస్తే.. రూ.25 లక్షలతో 36 కి.మీ. మేర మురుగు కాల్వల శుభ్రత పనులు చేపట్టారు. మిగిలిన మొత్తాలకు పనులు చేయాల్సి ఉంది.
- నంద్యాలలో రూ.1.49 కోట్లు కేటాయించగా.. రూ.80 లక్షలు వ్యయం చేశారు. మిగిలిన మొత్తం ఖజనాలో మూలుగుతోంది.
- డోన్‌కు రూ.13 లక్షలు ఇస్తే.. రూ.10 లక్షలతో పనులు చేపట్టారు. మరో రూ.లక్షన్నరకు బిల్లులు రావాల్సి ఉంది. ఇంకా రూ.లక్షన్నర నిధులతో బేతంచెర్ల, బాలికల పాఠశాల రహదారిలో పనులు చేపట్టాల్సి ఉంది.
- ఆళ్లగడ్డకు రూ.30 లక్షలు ఇస్తే, నిధులు మొత్తం ఖర్చు చేశారు. వీటిలో ఆత్మకూరు, గూడూరు పురపాలికలకు ఇచ్చిన నిధులు వెనక్కి తీసుకున్నారు.

ఏడు మైళ్లు.. పాతికేళ్లు.. తొలగని రాళ్లు

దేవనకొండ మండలం పి.కోట కొండ రహదారి ఇది. బేతపల్లి, బండ్లపల్లి, చెల్లెలచెలిమల, బంటుపల్లి, గుడిమిరాళ్ల, గుండ్లకొండ, ఎంకే కొట్టాల, తువ్వదొడ్డి, నల్లచెలిమల తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారిలో కోడుమూరు, కర్నూలుకు రాకపోకలు సాగిస్తుంటారు. 25 ఏళ్లుగా రాళ్లు తేలిన రహదారులపైనే ప్రయాణం సాగిస్తున్నారు.

– న్యూస్‌టుడే, దేవనకొండ

పల్లె బాట

- రూ.156.64 కోట్ల కేటాయింపు

గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న రహదారులకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. 'సాస్కి' పథకం కింద రూ.156 కోట్లు వెచ్చించి పల్లె దారులను బాగు చేయనున్నారు. ఏ ఏ రహదారులను బాగు చేయాలో ఇప్పటికే అధికారులు గుర్తించారు. మొత్తం 293.519 కి.మీ. మేర గ్రామీణ రహదారులను బాగు చేయనున్నారు. పనులకు ఆమోదం రావడంతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు. వేసవి ముగిసేలోగా పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరం, నంద్యాల పట్టణం

అంశం	కర్నూలు	నంద్యాల
పనులు	27	44
కి.మీ	115.409	178.110
నిధులు (రూ.కోట్లు)	62.67	93.97

ఏ నియోజకవర్గంలో ఎన్ని

- ఆదోని నియోజకవర్గంలో ఆరు, ఆలూరు-4, కోడుమూరు-5, మంత్రాలయం-5, పాణ్యం-2, పత్తికొండ-2, ఎమ్మిగనూరులో మూడు రహదారులు అభివృద్ధి చేయనున్నారు.
- ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నాలుగు, బనగానపల్లి-7, డోన్-6, నందికొట్కూరు-6, నంద్యాల-11, పాణ్యం-3, శ్రీశైలం నియోజకవర్గ పరిధిలో ఏడు పనులకు నిధులు మంజూరయ్యాయి.

విద్యుత్తు సమస్యలా అధికారులకు చెప్పండి

- నేడు డయల్ యువర్ ఎస్ఈ

తేదీ : 10.12.2025 (బుధవారం)
సమయం : ఉదయం 10-11 మధ్యలో..
చరవాణి నంబరు: 73826 14308

జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులు వివిధ సమస్యలు ఎదుర్కొంటుంటారు. లోఓల్టేజీ, తీగలు కిందకు వేలాడుతుండటం.. బిల్లులు ఎక్కువగా రావడం.. మీటరులో లోపాలు తదితర వాటితో సతమతమవుతుంటారు. వీటన్నింటినీ విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చేందుకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అవసరమైనవారు కింది తెలిపిన చరవాణి నంబరుకు ఫోన్ చేసి సమస్యలు వివరించొచ్చు.

– న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

నీరింకిన పనులు

- అస్తవ్యస్తంగా జల్‌జీవన్

ప్రతి గ్రామీణ కుటుంబానికి నిత్యం 55 లీటర్ల స్వచ్ఛమైన నీరు అందించేందుకు చేపడుతున్న జల్‌జీవన్ పనులు ముందుకు కదలడం లేదు. బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. మరికొన్ని పనులు నిదానంగా సాగుతున్నాయి. ఆగిన పనుల పరిస్థితిపై నివేదిక రూపంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వేసవి ప్రారంభం నాటికి పనులు పూర్తి చేస్తే గ్రామీణులకు తాగునీటి కష్టాలు తీరుతాయి.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, కర్నూలు నగరం

కర్నూలు	అంశం	నంద్యాల
423	మొత్తం పనులు	473
173.45	విలువ (రూ.కోట్లు)	101.66
318	పూర్తి అయినవి	156
93	పురోగతిలో ఉన్నవి	72
1,38,583	కుళాయి కనెక్షన్లు	1,38,031
49	ఓహెచ్ఎస్ఆర్	54
801	పైపులైన్లు (కి.మీ)	766

కొన్ని రద్దు.. మరికొన్ని ఆగి

- కర్నూలు జిల్లాలో తొలుత 1,491 పనులు ప్రతిపాదించగా అందులో 1,068 రద్దయ్యాయి. నంద్యాల జిల్లాలో 1,556 పనుల్లో 1,135 రద్దయ్యాయి.
- కర్నూలు జిల్లాలో 276 కి.మీ. పొడవునా పైపులైను వేయాల్సి ఉంది. ఓహెచ్ఎస్ఆర్‌లు 8 నిర్మాణంలో ఉండగా మరో నాలుగింటిపై స్పష్టత లేదు.
- నంద్యాలలో 1,077 కి.మీ. పైపులైను పనుల్లో ఇంకనూ 311 కి.మీ.లు పూర్తవ్వాల్సి ఉంది. ఓహెచ్ఎస్ఆర్‌లలో 12 నిర్మాణంలో ఉండగా.. మరో ఆరు పనులు అతీగతీ లేకుండా పోయాయి.

నీరుగార్చిన వైకాపా

- జల్‌జీవన్ పథకాన్ని కేంద్రం 2019లో ప్రవేశపెట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం చొప్పున నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో నాటి వైకాపా ప్రభుత్వం వాటా చెల్లించలేదు. పథకం గడువు పూర్తవుతున్నా స్పందన రాకపోవడంతో చాలాచోట్ల పనులు రద్దయ్యాయి.
- ఉమ్మడి జిల్లాలో జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు అస్తవ్యస్తంగా మారాయి. పనులు చేపట్టిన గుత్తేదారులు అక్రమాలకు పాల్పడ్డారు. దీంతో కూటమి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. చాలా చోట్ల అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

పరిశీలన

మండల కేంద్రానికి రూ.3.80 కోట్లు మంజూరయ్యాయి. రూ.1.76 కోట్లతో రంగప్పగట్టు, తిమ్మప్పగట్టు సమీపంలో రెండు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. రూ.2.4 కోట్ల నిధులతో సాయిబాబా కాలనీ సమీపంలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, 8వేల మీటర్ల పైప్ లైన్ పనులు చేపట్టాల్సి ఉంది. మూడు నెలల క్రితం పనులు మధ్యలో వదిలేసి గుత్తేదారు వెళ్లిపోయారు. – న్యూస్‌టుడే, కోసిగి

(c) eenadu

పంట పండింది

పంట పండించిన రైతే స్వయంగా విక్రయించి లాభాలు గడిస్తున్నారు. ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన రైతు రామలింగస్వ రెండెకరాల్లో వంకాయ పంట సాగు చేశారు. మొదటి కోతలో 8కిలోలతో నింపిన 120 బస్తాల దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో 8 కిలోల బస్తాను రూ.80కు వ్యాపారులు అడగడంతో ఖర్చులు కూడా రావని రెండు రోజులుగా ఆటోను గోనెగండ్లలో నిలిపి కిలో రూ.30 చొప్పున విక్రయానికి పెట్టారు. మధ్యాహ్నానికే వంకాయ బస్తాలు ఖాళీ కావడంతో రైతు సంతోషం వ్యక్తం చేశారు. మార్కెట్లో దళారీ వ్యవస్థ వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నేరుగా విక్రయించడంతో రైతుతో పాటు వినియోగదారులకు మేలు చేకూరింది. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

ఊరిస్తున్న వేరుసెనగ ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం వేరుసెనగ ధరలు రికార్డు స్థాయిలో పలికాయి. క్వింటాలు గరిష్ఠంగా రూ.8162 పలికింది. కేవలం 160 బస్తాలు మాత్రమే అమ్మకానికి వచ్చాయి. కనిష్ఠంగా రూ.4,399, మధ్య ధర రూ.6,899 పలికింది. స్థానికంగా సరకు కొరత ఏర్పడటం, వేరుసెనగ గింజలకు డిమాండ్ ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపార వర్గాలు తెలిపాయి. మేలు రకంగా ఉన్న వేరుసెనగ గింజ కిలో రూ.120-125 పలుకుతోందన్నారు. పంట అంతా అయిపోయాక, ధరలు పెరుగుతుండటంతో రైతులు నిరాశకు గురవుతున్నారు.

యార్డులో టెండర్లకు ఉంచిన వేరుసెనగ దిగుబడులు

స్నేహపూర్వక వాతావరణం అవసరం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ప్రతి పాఠశాలలో పిల్లల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండేలా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది సూచించారు. నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్, దామోదరం సంజీవయ్య స్మారక నగరపాలక పాఠశాలల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'పిల్లల మధ్య స్నేహపూర్వక పథకం' పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బలహీన వర్గాల పిల్లలకు ఉచిత న్యాయసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి, డీఈవో శామ్యూల్‌పాల్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసూతి మరణాలు పూర్తిగా తగ్గించాలి

సమీక్షిస్తున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. ఆమె మంగళవారం కలెక్టరేట్‌లో వైద్యాధికారులతో సమీక్షించారు. గర్భిణులకు యాంటీనేటల్ కేర్ (ఏఎన్‌సీ) సేవలు వంద శాతం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణి వివరాలు నమోదు చేసి అవసరమైన రక్త పరీక్షలు చేయాలన్నారు. మంచి పోషకాహారం అందించాలని చెప్పారు. శిశు మరణాల శాతాన్ని సైతం పూర్తిగా తగ్గించాలని ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ముఖ ఆధారిత హాజరుకు సంబంధించి వంద శాతం ఉండాలని ఆదేశించారు. సీపీవో భారతి, డీఎంహెచ్‌వో డా.భాస్కర్, డీసీహెచ్‌ఎస్ డా.జఫ్రుల్లా, సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నాణెం మింగేసిన బాలిక

తొలగించి ప్రాణాలు కాపాడిన వైద్యులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: తుగ్గలి మండలానికి చెందిన లాస్య అనే చిన్నారి ఆడుకుంటూ నోటిలో రూ.2 నాణెం బిళ్లను పెట్టుకుని పొరపాటున మింగేయడంతో గొంతులో ఇరుక్కుపోయింది. తల్లిదండ్రులు హుటాహుటిన నగరంలోని మెడికవర్ ఆసుపత్రికి తీసుకురాగా గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా.అబ్దుల్ సమ్మద్ పరిశీలించి ఎండోస్కోపి సాయంతో నాణేన్ని బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నాణేలను నోట్లో పెట్టుకోకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పొరపాటున మింగితే ప్రాణాలపైకి వస్తుందని హెచ్చరించారు.



ఎక్స్‌రేలో స్పష్టంగా కనిపిస్తున్న నాణెం

వెల్దుర్తి జ్యోతిబా ఫులె పాఠశాలలో ఏసీబీ తనిఖీలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి మహాత్మ జ్యోతిబా ఫులె బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు మంగళవారం రాత్రి తనిఖీలు చేశారు. ప్రిన్సిపల్ షభానాబేగం పాఠశాలకు సంబంధించిన వంట నూనె తీసుకెళ్తున్నట్లు సమాచారం రావడంతో ఏసీబీ అధికారులు ఆమె కారును తనిఖీ చేశారు. ఆమె కారులో నుంచి నూనె పెట్టెలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనంతరం ఆమెను పాఠశాలకు తీసుకెళ్లి విచారించారు. బాలికల వసతి గృహం కావడంతో స్థానిక పోలీసు స్టేషన్ నుంచి మహిళా కానిస్టేబుల్‌ను ఏసీబీ అధికారులు వెంట తీసుకెళ్లి పాఠశాలలో తనిఖీలు చేపట్టారు. సరకుల వివరాలు, వాటి నిల్వలు, నాణ్యతను పరిశీలించారు. ఇందుకు సంబంధించి అధికారులు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

సహోదరుల సత్తా

ఫుట్‌బాల్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎదుటి క్రీడాకారులకు బంతి దొరకకుండా గోల్స్ చేస్తూ అన్నాదమ్ములు ప్రతిభ చాటుతున్నారు. ఫుట్‌బాల్ పోటీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ పురస్కారాలు అందుకున్నారు. మైదానంలో చిచ్చర పిడుగులా కదిలి గోల్స్ చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అన్నాదమ్ముళ్లు ఫుట్‌బాల్ పోటీల్లో రాణించి అబ్బురపరుస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన నరసింహారాజు, లక్ష్మీ కుమారులు సంజయ్ లక్ష్మణ్‌రాజ్, అభిరామ్ రాజ్‌లు ఫుట్‌బాల్ ఆటలో చిన్నప్పటి నుంచి సాధన చేశారు. తండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు. రాష్ట్రంతో పాటు, జాతీయ స్థాయిలో సత్తాచాటారు.

గోల్స్ చేసి పతకాలు సాధించి - సంజయ్‌లక్ష్మణ్‌రాజ్, ఇంటర్మీడియట్

పదేళ్ల పాటు సాధన చేశాను. ప్రస్తుతం విజయవాడలో ఇంటర్ చదువుతున్నాను. రాష్ట్ర స్థాయి అండర్-19 పోటీలు సెప్టెంబరు 23,24,25వ తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగాయి. వీటిలో కృష్ణా జిల్లా తరపున పాల్గొని అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం జట్లతో తలపడ్డాను. రెండు గోల్స్ సాధించి ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికయ్యాను. అనంతరం జమ్ముకశ్మీర్‌లో అక్టోబర్ 6వ తేదీన జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొని ఉత్తమ క్రీడాకారుడిగా ప్రతిభ పురస్కారం అందుకున్నాను. అంతకుముందు స్కూల్‌గేమ్స్‌లో 2023-24 వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజయవాడ, గుంటూరు, విశాఖ పట్టణం.. జాతీయ స్థాయిలో జమ్ముకశ్మీర్, బెంగళూరు, జార్ఖండ్‌లో జరిగిన పోటీల్లో సత్తా చాటాను. జాతీయ స్థాయి పోటీలకు సాధన చేస్తున్నా.

జట్టు విజయమే లక్ష్యం - అభిరామ్‌రాజ్, ఎమ్మిగనూరు

క్రీడలంటే ఇష్టం. ఇంటర్ పూర్తి కావడంతో ప్రస్తుతం లాంగ్ టర్మ్ కోచింగ్‌తో పాటు ఫుట్‌బాల్ క్రీడలో రాణిస్తున్నా. పదేళ్లుగా సాధన చేశా. నాన్న వద్దనే శిక్షణ తీసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చా. నాలుగేళ్లలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ పురస్కారాలు తీసుకున్నా. అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి, అండర్ 17 విభాగంలో విజయవాడ, గుంటూరులో జరిగిన పోటీల్లో బంగారు పతకం సాధించా. అండర్-17 స్కూల్ గేమ్స్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఏపీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. అండర్-17 స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి పోటీలు అండమాన్ నికోబార్‌లో జరగ్గా.. పశ్చిమ బెంగాల్, కేరళ జట్లపై విజయం సాధించి ప్రతిభ చాటాను. అండర్-19 విభాగంలో స్కూల్‌గేమ్స్ గుంటూరులో జిల్లా స్థాయిలో పోటీల్లో కర్నూలు జట్టు కెప్టెన్‌గా వ్యవహరించి మూడోస్థానం సాధించాం. అండర్-19 విభాగంలో ఏపీ తరపున మణిపూర్ రాష్ట్రంలో జరిగిన వాటిలో జార్ఖండ్, కేరళ, ఇతర జట్లను ఓడించడంతో ప్రతిభ సాధించాం.

నకిలీ మందులను అరికట్టండి

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ ఎ.సిరి తదితరులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో నకిలీ మందులను అరికట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం విజయవాడ నుంచి వర్చువల్‌గా కర్నూలు, విశాఖపట్నం రీజనల్ లేబొరేటరీలు, 9 డిప్యూటీ డైరెక్టర్, ఏడీ కార్యాలయాలను ప్రారంభించారు. నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయ సమీపంలో రూ.2.78 కోట్లతో నిర్మించిన డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్ కంట్రోల్ రీజనల్ లేబొరేటరీ భవనాల ప్రారంభోత్సవానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ డా.సిరి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. పేద ప్రజలకు రూ.25 లక్షల వరకు ఉచిత బీమా సౌకర్యం కల్పించిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లోనే అత్యాధునిక పరికరాలు వస్తాయన్నారు. వీటిద్వారా అన్ని జిల్లాల నుంచి వచ్చే మందులను పరీక్షించి నకిలీవి గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్.. డ్రగ్ కంట్రోల్ నాగకిరణ్‌కుమార్, ఏడీ హరిహరతేజ, డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనకు ప్రజలంతా కదలిరావాలి

బంద్‌పై ఐకాస సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌జైన్

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన ఆదోని డివిజన్‌ను జిల్లాగా సాధించేందుకు ప్రజలంతా కదలిరావాలని ఆదోని జిల్లా సాధన ఐక్య కార్యాచరణ సమితి నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, లలితమ్మ, దేవిశెట్టి ప్రకాశ్, కోదండ, దస్తగిరినాయుడు, నూర్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌జైన్, అశోకానందరెడ్డి తదితరులు పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా సాధన ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 24వ రోజుకు చేరాయి. వారు మాట్లాడుతూ.. ఆదోని జిల్లా సాధన కోసం బుధవారం ఆదోని బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. పుర ప్రజలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, పాఠశాలలు, ఉద్యోగులు, కార్మికులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళలు, విద్యార్థులు తదితర వర్గాల వారు సహకరించి బంద్‌కు మద్దతు తెలపాలన్నారు. ఆదోని ప్రజావాణి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిసేలా చేద్దామన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ఆదోని పట్టణంలో ఆదోని జిల్లా సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 24వ రోజుకు చేరాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదోని నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దిలీప్‌దోకా, వై.సాయినాథ్, దేవిశెట్టి వీరేశ్, ఆనంద్ రాజ్, ఫరూక్, శ్రీనిత్, మారుతిరావు, మద్దిలేటి, కృష్ణ, నిసార్‌అహ్మద్, రమేశ్, కె.ఎం.శ్రీనివాసులు, నాగరాజు, గోపాల్, రామదాసు పాల్గొన్నారు. నాయీబ్రాహ్మణ సంఘం నుంచి గౌడ్ ఈరన్న, మునిస్వామి, రంగస్వామి, వి.ఎం.ఈరన్న, కృష్ణ, సూరి, దేవేంద్ర, గోవిందరాజులు, శాంత, సుధాకర్, వీరస్వామి, కృష్ణ, గోపాల్ తదితరులు దీక్షలో కూర్చొని తమ మద్దతు తెలిపారు.

◆ ఆదోని బంద్‌కు తెదేపా మద్దతు తెలుపుతోందని సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు బంద్ చేస్తున్నట్లు ఆయా పాఠశాలల నిర్వాహకులు ఇప్పటికే విద్యార్థులకు, తల్లిదండ్రులు సమాచారం అందించారు. విద్యార్థి సంఘాలు సైతం బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

మాట్లాడుతున్న జిల్లా గౌరవాధ్యక్షురాలు నిర్మల

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు, సహాయకులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు నిర్మల అన్నారు. ఆదోనిలో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం (సీఐటీయూ అనుబంధ) విస్తృత స్థాయి సమావేశం వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 12న సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముట్టడి ఉంటుందని, జయప్రదం చేయాలన్నారు. అనంతరం విశాఖలో జరగనున్న ఆల్ ఇండియా సీఐటీయూ మహాసభల గోడపత్రాలు ఆవిష్కరించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, తిప్పన్న, నాయకులు రామాంజనేయులు, వీరారెడ్డి, నాయుకురాలు సరోజ, పద్మ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి ఆదోని అంశం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. గత 24 రోజులుగా ఆదోని జిల్లా సాధన ఐకాస ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ అంశంపై ఆదోని డివిజన్ పరిధిలోని ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల బాధ్యులతో చర్చించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడును ఆదేశించారు. దీంతో మంత్రి మంగళవారం విజయవాడలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడుతో పాటు తెదేపా కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు తిక్కారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఆదోని జిల్లా అవసరం, మండలాల ఏర్పాటుపై మంత్రికి వివరించారు. రెవెన్యూ శాఖ మంత్రితో బుధవారం మరోదఫా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు, ఇతర నాయకులెవరూ హాజరుకాకపోవడం గమనార్హం.

కొత్త జిల్లాగా ప్రకటించాలి

కర్నూలు బీక్యాంపు, కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించడంతోపాటు మండలాల విభజన పారదర్శకంగా జరగాలని పెద్దహరివాణం మండల సాధన కమిటీ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి కోరారు. నగరంలోని జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో పెద్దహరివాణం మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయడంతోపాటు అతిపెద్ద మండలంగా ఉన్న ఆదోనిని విభజించి పెద్దహరివాణంను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. కోకన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆదోని మండలంలో వివాద రహితంగా ఉన్న గ్రామాలను విలీనం చేయాలని చెప్పారు. రాయలసీమ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ అరుణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక కార్యవర్గ సభ్యుడు రత్నం ఏసేపు, జేవీవీ నేత శేషాద్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కన్వీనర్ ఆదినారాయణరెడ్డి

జిల్లా విద్యాశాఖ అధికారిగా సుధాకర్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జిల్లా విద్యాశాఖ అధికారిగా సుధాకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన భీమునిపట్నం డైట్ కళాశాలలో సీనియర్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ప్రస్తుత డీఈవో శామ్యూల్‌పాల్‌కు పోస్టింగ్ ఎక్కడ ఇచ్చారన్న అంశం ఉత్తర్వులో పేర్కొనలేదు. సుధాకర్ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

ANDHRA PRADESH SOLAR POWER CORPORATION PVT LTD
(A Joint venture company of Government of A.P and Government of India)

e - Procurement Tender Notice

APSPCL invites tender for the work **"KUMSP (1000 MW) – Providing barbed wire fencing for 270 Kwp solar plant near GLSR at Kurnool Ultra mega solar park (1000 MW), Gani & Sekunala Villages of Nandyala and Kurnool District, A.P."** Approximate Value of Work **Rs. 5.16 Lakh.** Schedule Available Date & Time: **10.12.2025 from 05.00 P.M.** For details visit: **www.apspcl.ap.gov.in** (or) **www.apeprocurement.gov.in**

మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: నెం.302బి, జైన్ సద్గురు ఇమేజ్'స్ క్యాపిటల్ పార్క్, ఇమేజ్ గార్డెన్స్ రోడ్, విఐపి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081, టెలి: 040-49951666, ఇ-మెయిల్: co@maximusarc.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 8(6) ప్రొవిజులతో కలిపి చదువుతూ, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు)లకు నోటీసు ఇచ్చేదేమంటే, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడినవి/ చార్జి చేయబడినవి మరియు అధీకృత అధికారి, **మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్** వారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినవి మరియు మెస్సర్స్ మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్ వారికి (కర్ణాటక బ్యాంక్ వారిచే అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 25-07-2022 ద్వారా మెస్సర్స్ మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్ వారికి అప్పగించబడినది) **30-11-2025** నాటికి గల బకాయి **రూ.5,21,51,230/- (ఐదు కోట్ల ఇరవై ఒక్క లక్షల యాభై ఒక్క వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే)**లను అదనపు వడ్డీ, ఛార్జీలు, వెలలతో సహా మొత్తం బకాయి చెల్లించబడువరకు గల ద్రవ్యముతో సహా మెస్సర్స్ **ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ శ్రీ రాజలక్ష్మి ట్రేడర్స్ మరియు మెస్సర్స్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ట్రేడర్స్ (ఋణగ్రహీతలు) మరియు మెస్సర్స్ గుడిసి శివన్న, శ్రీమతి గుడిసి లక్ష్మి, మరియు శ్రీ గుడిసి మల్లేశప్ప (హామీదారులు)** నుంచి రాబట్టుకొనేందుకు గానూ "ఎక్కడ ఉన్నవి అక్కడే" "ఏదైతే అదే" మరియు "అక్కడ ఏదైతే ఉందో అదే" ప్రాతిపదికన **21-01-2026**న విక్రయించబడను. రిజర్వు ధర: రూ. 125 లక్షలు. ధరావతు: రూ. 12.50 లక్షలు

స్థిరాస్తి సంక్షిప్త వివరణ

క్ర. సం.	ఆస్తి వివరణ
లాట్-1	i). కర్నూల్ జిల్లా, ఆదోని, ఆదోని మున్సిపాలిటీ, పర్వతాపురం గ్రామం, బసాపురం రోడ్డు వద్ద గల, సర్వే నం.95/ఎ లో ఎక.1.00 సెంట్లు విస్తీర్ణపు పారిశ్రామిక భూమి యావత్తు మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** బండి నాగరాజు భూమి, **పడమర:** విక్రయదారుల భూమి, **ఉత్తరం:** విక్రయదారుల భూమి, **దక్షిణం:** బసాపురం రోడ్డు. ii). కర్నూల్ జిల్లా, ఆదోని, ఆదోని మున్సిపాలిటీ, పర్వతాపురం గ్రామం, బసాపురం రోడ్డు వద్ద గల, సర్వే నం.95/ఎ లో ఎక.1.00 సెంట్లు విస్తీర్ణపు పారిశ్రామిక భూమి యావత్తు మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** బండి నాగరాజు భూమి, **పడమర:** విక్రయదారుల భూమి, **ఉత్తరం:** విక్రయదారుల భూమి, **దక్షిణం:** విక్రయదారుల భూమి. మొత్తం భూమి విస్తీర్ణం 2 ఎకరాలు, ఇందులో 31,005 చ.అడుగుల (సుమారు) మొత్తం బిల్టప్ ఏరియాతో ఫ్యాక్టరీ షెడ్లు, కాటన్ స్టోరేజీ గోడౌన్స్ కలిగిన జిన్నింగ్ మిల్ మరియు అట్టి ఇతర బిల్డింగ్స్ నిర్మించబడినవి.
	రిజర్వు ధర: రూ.125 లక్షలు, ధరావతు: రూ. 12.50 లక్షలు

తెలిసిన ఏవేని ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు
ఆస్తుల తనిఖీ చేయు తేది మరియు సమయం: 07.01.2026న ఉ:11.00గం. నుంచి సా.4.00 గం.వరకు
వేలం విధానం: https://auctionbazaar.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం.
ధరావతు చెల్లింపునకు మరియు బిడ్ దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం: 20.01.2026న సా. 5.00 గం.లోపు
ఇ-వేలం తేది: 21.01.2026, ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. మధ్య.
బిడ్ పెంపుదల: రూ.1,00,000/-
వివరంగా ఉన్న విక్రయం నియమ నిబంధనలకు, మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారి వెబ్‌సైట్ అనగా www.maximusarc.com/tenders లో ఉన్న లింకును దయచేసి చూడగలరు.
ఔత్సాహిక కొనుగోలుదార్లు ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 29ఎ క్రింద వారు అనర్హులవ్వలేదని నిర్ధారిస్తూ "నోటరైజ్డ్ అఫిడవిట్" దాఖలు చేయవల్సి ఉంటుంది.
తేది: 09-12-2025 స్థలం: హైదరాబాద్
సం/- (ఆర్‌వి రాజు) అధీకృత అధికారి, మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్ - +91 98481 70245

ఐదుగురికి యావజ్జీవ కారాగార శిక్ష

అలంపూర్, న్యూస్‌టుడే: హత్య కేసులో ఐదుగురికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ మంగళవారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత తీర్పు చెప్పారు. అలంపూర్ పట్టణానికి చెందిన చాకలి శాలు 2019 జూన్ 4న హత్యకు గురయ్యాడు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని శాలు భార్య కృష్ణవేణి కొంత మందితో కలిసి ఈ హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులను 2019 జూన్ 7న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో సీఐ వెంకటరామయ్య 2020 జులై 30న ఛార్జిషీట్ ఫైల్ చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించి, వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి నిందితులు చాకలి కృష్ణవేణి, సాంకటి మహేశ్ (లింగనవాయి), దాదపోగు మహేష్ (ఆటో డ్రైవర్, కర్నూల్), ఈడిగ మహేంద్ర (కర్నూల్ జిల్లా కల్లూరు), హుల్లా రాజు (ఆటో డ్రైవర్, కర్నూల్)లకు పైశిక్ష విధించినట్లు ఎస్సై వెంకటస్వామి తెలిపారు. కేసు విచారణకు సహకరించిన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోదాచారి, అదనపు ఎస్పీ కె.శంకర్, డీఎస్పీ మొగులయ్య, సీఐ రవిబాబు, ఎస్సై వెంకటస్వామి, కోర్టు లైసెన్ ఆఫీసర్ ఎస్సై జిక్కిబాబు, ప్రసాద్, మాబాషాలను ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

రహదారి ప్రమాదంలో యువకుడి దుర్మరణం

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండ సమీపంలోని కర్నూలు-బళ్లారి రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈడిగ జగన్(17) మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లిబండకు చెందిన నరేంద్ర గౌడ్, లత రైతు దంపతుల చిన్నకుమారుడు జగన్ ఈ ఏడాది పదో తరగతి పూర్తిచేశాడు. పని నిమిత్తం ద్విచక్రవాహనంపై దేవనకొండకు వెళ్తుండగా.. కర్నూలు-బళ్లారి రహదారిలోని గద్ద రాళ్ల సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అకడికక్కడే మృతిచెందాడు. సీఐ వంశీనాథ్, ఏఎస్సై ఇంద్రుడు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు తెలుసుకొన్నారు.

విద్యార్థినిపై ఆటో డ్రైవర్ అత్యాచారం

● నిందితుడిపై పోక్సో కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: డబ్బు సాయం చేస్తానని బాలికను నమ్మించి గదిలోకి తీసుకెళ్లిన ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన ఘటన తిరుపతిలో జరిగింది. అలిపిరి పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. 'కర్నూలు జిల్లాకు చెందిన బాలిక (16) తిరుపతిలోని కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సమీపంలోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటోంది. రెండునెలల కిందట హాస్టల్ మారే క్రమంలో లగేజీ తరలించేందుకు దారిలో వెళ్తున్న ర్యాపిడో ఆటోను ఆపింది. అనంతరం ఛార్జీలను ఫోన్‌పే ద్వారా చెల్లించింది. ఆ నంబరు గుర్తు పెట్టుకున్న ఆటోడ్రైవర్ తరచూ బాలికతో మాట్లాడేవాడు. ఎక్కడికైనా వెళ్లాలన్నా.. ఏదైనా సాయం కావాలన్నా ఫోన్ చేయమని నమ్మించాడు. ఈనెల 2వ తేదీన డబ్బు సాయం చేస్తానని చెప్పి సమీప కూడలిలో ఆటోలో ఎక్కించుకుని ఓ గదికి తీసుకెళ్లాడు. అక్కడ అత్యాచారానికి పాల్పడిన అనంతరం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి తిరిగి హాస్టల్ వద్ద వదిలిపెట్టాడు. అనారోగ్యానికి గురైన బాలిక సోమవారం రాత్రి స్నేహితులతో కలసి అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

పత్తి పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

● రూ.2.10 కోట్ల మేర ఆస్తి నష్టం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని పత్తి జిన్నింగ్ పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రూ.2.10 కోట్ల మేర ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు తెలిపారు. బాధితులు, అగ్నిమాపక శాఖ అధికారి రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. ఆదోని పట్టణం బసాపురం రహదారిలోని హరి జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలో పత్తి దిగుబడులను జిన్నింగ్ ఆడిస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో యంత్రం నుంచి మంటలు చెలరేగి పత్తి అంటుకుంది. క్షణాల్లో పత్తికి నిప్పు కమ్మేయడంతో మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా పొగతో కమ్మేసింది. విషయం తెలుసుకున్న పరిశ్రమ సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.

ఆదోని పట్టణంలోని పత్తి జిన్నింగ్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ

విషయం తెలుసుకున్న అగ్నిమాపక దళ అధికారి రామాంజనేయులు సిబ్బందితో కలిసి అగ్నిమాపక శకటంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.1.50 కోట్లు విలువ చేసే పత్తి దిగుబడులు, రూ.60 లక్షలు విలువ చేసే యంత్రాలు కాలి నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు. రూ.లక్షలు విలువ చేసే పత్తి బేళ్లను హమాలీలు సురక్షిత ప్రాంతానికి తరలించారు.

వైకాపా నేతపై అట్రాసిటీ కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలుకు చెందిన వైకాపా నేత తిమ్మారెడ్డి అలియాస్ తిరుమలేశ్వరరెడ్డిపై కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈనెల 4వ తేదీ రాత్రి బుధవారపేటకు చెందిన చంద్రశేఖర్.. తన స్నేహితుడు శ్రీకాంత్‌తో కలిసి సంగల్‌బాగ్ కాలనీలో వెళ్తుండగా నిందితుడు ద్విచక్ర వాహనంపై ఎదురుగా వచ్చి చంద్రశేఖర్‌ను ఢీకొట్టాడు. అక్కడే ఉన్న వీరి స్నేహితుడు ప్రవీణ్ ఎందుకు ఢీకొట్టావని ప్రశ్నించగా నిందితుడు కులం పేరుతో దూషించి కత్తితో దాడి చేసి గాయపరిచాడు. వైకాపాను వీడి తెదేపాలో చేరినందుకు కక్ష కట్టాడని, తిరిగి వైకాపాలో చేరాలని ఒత్తిడి చేయగా నిరాకరించడంతో తిమ్మారెడ్డి హత్యాయత్నానికి పాల్పడ్డాడంటూ చంద్రశేఖర్ మంగళవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

భూత్పూర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కర్నూలులోని బాషాసింగనగర్‌కు చెందిన కిశోర్(35).. ద్విచక్రవాహనంపై హైదరాబాద్ నుంచి స్వగ్రామం వెళ్తున్నారు. భూత్పూర్ మండలం గాజులపేట స్టేజీ వద్ద రోడ్డు దాటుతున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నారు. తీవ్రంగా గాయపడిన అతడిని జిల్లా ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, P.VIJAYA (Old Name) H.No. 45/142-A69-4, Prem Nagar, V.R.Colony Road No.2, Kurnool (Dist.), A.P. Have Changed My Name As PAREDDY VIJAYA NIRMALA REDDY (New Name) W/o. Pareddy Shiva Shankar Reddy.

I, P.SHIVA SHANKAR REDDY (Old Name) H.No.45/142-A69-4, Prem Nagar, V.R. Colony Road No.2, Kurnool (Dist.), A.P. Have Changed My Name As PAREDDY SHIVA SHANKAR REDDY (New Name) S/o. Sada Siva Reddy.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ: 20k. ✆ 89776 39662, 89776 39663.

కర్నూలులోని ప్రముఖ మహిళా కళాశాల హాస్టల్ నందు ఉండి పనిచేయుటకు లేడీ హాస్టల్ వార్డెన్స్ కావలెను. భోజన &వసతి సౌకర్యం కల్పించబడును. అనుభవంగలవారికి ప్రాధాన్యత. ✆ 8919234655.

కర్నూలు నగర మరియు పరిసర ప్రాంత నిరుద్యోగులకు శుభవార్త: కర్నూలు & చుట్టు ప్రక్కల ప్రాంతాలలో AIRTELలో పని చేయుటకు యువత కావలెను. జీతం: 15,000/- నుంచి 40,000/-. స్మార్ట్ ఫోన్ & బైక్ తప్పనిసరి. సంప్ర: 91549 23318, 99661 33188, 99494 45351.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారిగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్ కావలెను. కర్నూలు. సం॥.7075184999, 9059855449.

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher to teach 8th to 10th in CBSE School at Jadcherla. Please Contact ✆ 94904 10009, 99853 46485.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

క్షయ వ్యాధి నిర్మూలనపై సమీక్ష

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని శంకర్‌నగర్, ఇందిరానగర్, హవన్నపేట అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా ఆయా కేంద్రాల పనితీరుపై వైద్యాధికారులు ప్రభుకిరణ్, మేఘనాథం ఆధ్వర్యంలో సమీక్ష జరిగింది. కార్యక్రమంలో పర్యవేక్షకులు బాబూరావు, జ్ఞానేశ్వర్, మేరీలతా, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎల్‌వోలతో ఆర్డీవో సమావేశం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ బీఎల్‌వోలతో తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు, తొలగింపు, మార్పులకు సైతం దరఖాస్తుల స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దారు గురుస్వామిరెడ్డి, ఆర్ఐ మంజుల తదితరులు పాల్గొన్నారు.

పెద్దతుంబళం మండలంగా ప్రకటించాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మండలంలోని పెద్దతుంబళం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గ్రామ పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులు మంగళవారం కర్నూలులో మంత్రి టి.జి.భరత్‌ను కలిసి విన్నవించారు. అనంతరం మాజీ ఎంపీ టి.జి.వెంకటేశ్‌ను సైతం కలిసి గ్రామస్థులు విన్నవించారు.

నూతన ఉపాధ్యాయులకు అభినందన

ఆదోని విద్య, న్యూస్‌టుడే: డీఎస్సీ-2025 నూతన ఉపాధ్యాయులకు ఆదోనిలో ఎస్టీయూ ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనార్దన్, చిన్నసుంకన్న నాయకులు శ్రీధర్, నాగరాజు, వెంకటేశు, నాగరాజు, మహాదేవప్ప, వీరచంద్రయాదవ్, రమేశనాయుడు, రామాంజనేయులు, నాగరాజు, లక్ష్మన్న, రామకృష్ణ, భీమరాజు, గంగానాయక్ పాల్గొన్నారు.

క్రిస్మస్ సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

తెర్నేకల్ (దేవనకొండ) న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ పురస్కరించుకొని మండలంలోని తెర్నేకల్ గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు, నిర్వాహకులు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల వారు తమ జట్ల వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. నిర్వాహకులు వెంకీ, రవి, శ్రీనాథ్ చరవాణులకు 9640975400, 9391194995 సంప్రదించాలని కోరారు.

కవి మిల్టన్‌కు నివాళి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని మిల్టన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆంగ్ల కవి సర్ జాన్‌మిల్టన్ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేశ్‌బాబు, ప్రిన్సిపల్ నాగరాజు, సీతపో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జయసింహ, సునీల్, లావణ్య, వేద అగర్వాల్, సీమ తదితరులు పాల్గొన్నారు.

సమయం లేదు మిత్రమా!
జలమా.. గండమా

■ పూర్తికాని జల్‌జీవన్ పనులు ■ చాలా గ్రామాల్లో రద్దు

పూర్తయినా ప్రారంభించరు

పత్తికొండ, మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర సాయినగర్ కాలనీలో రూ.52 లక్షలతో లక్ష లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించారు. ఏడేళ్లుగా ఈ పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. కాలనీలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయాలి. ట్యాంకు నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. మద్ది

సబ్‌డివిజన్:	పత్తికొండ
మంజూరైన పనులు:	299
చేపట్టినవి:	124
పూర్తయినవి:	105
రద్దయినవి:	175
కేటాయించిన నిధులు:	రూ.103.83 కోట్లు

కెర మండలానికి 19 పనులు మంజూరయ్యాయి. రూ.8 కోట్లతో 8 పనులు మాత్రమే చేపట్టారు. వాటిలో ఆరు పనులు పూర్తయినా ఇంకా మద్దికెరలో- 1, బొజ్జనాయునిపేటలో-1 పనులు సాగుతున్నాయి. మద్దికెరలో మూడు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు.

ప్రతి గ్రామంలో ఇంటింటికీ కుళాయి ద్వారా శుద్ధ జలం అందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జల్‌జీవన్ మిషన్ కింద గ్రామాలకు తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. ఇంటింటికీ కుళాయి (హర్ ఘర్ జల్) పేరుతో పలు గ్రామాల్లో పనులు చేపట్టారు. రూ.లక్షలు వెచ్చించి ట్యాంకులు నిర్మించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. పూర్తయినవి సైతం అందుబాటులోకి రాలేదు. దీంతో మంజూరైన పనులు సైతం రద్దయ్యాయి. వేసవి సమీపిస్తుండటంతో పల్లెల్లో తాగునీటి సమస్య తలెత్తితే పరిష్కారం ఎలా అనే సందేహం తలెత్తుతోంది. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లోని పరిస్థితిని 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

నిధుల మళ్లింపు.. అందని బిల్లులు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేశారు. పనులు చేసేందుకు గుత్తేదారులు గత వైకాపా ప్రభుత్వం టెండర్లు పిలిచింది. గుత్తేదారులు ఎవరూ టెండర్లు వేసేందుకు ముందుకు రాలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం లక్ష్యం నీరుగారిపోయింది. కేంద్రం నిధులివ్వగా వైకాపా ప్రభుత్వం వాటిని మళ్లించడంతో చేసిన పనులకు బిల్లులు ఎప్పుడు వస్తాయోనన్న ఉద్దేశంతో చాలా సార్లు పనులు చేసేందుకు టెండర్లు పిలిచినా.. గుత్తేదారులు ముందుకు రాలేదు. పనులన్నింటినీ అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వెల్లడించారు. ఆలూరుతో పాటు 26 గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది.

పరిశీలన

ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో పూర్తయిన తాగునీటి సంపు నిర్మాణం

పైపులైన్ ఏర్పాటు చేస్తే..

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మండలంలోని నాలుగు గ్రామాల్లో జల్ జీవన్ పనులు చేపట్టారు. బైచిగేరి గ్రామంలో రూ.73 లక్షలతో నీటిసంపు, పైపులైను, డిస్ట్రిబ్యూషన్ పనులు, బసాపురానికి రూ.60 లక్షలు, కడితోట గ్రామానికి రూ.56 లక్షలు నిధులతో నీటి సంపు నిర్మాణం, పైపులైను పనులు మంజూరయ్యాయి. చిన్నహరివాణంలో రూ.57 లక్షలతో ఓహెచ్‌ఆర్ ట్యాంకు, పైపులైను పనులు మంజూరయ్యాయి. మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో నీటి సంపు పనులు పూర్తికాగా.. తాగునీటి పైపులైన్ పనులు జరగాల్సి ఉంది. మిగిలిన మూడు గ్రామాల్లోనూ పైపులైను పనులు పూర్తికాలేదు. గుత్తేదారులకు బిల్లులు రాకపోవడంతో పనులు మధ్యలోనే నిలిపివేశారు. ఫలితంగా గ్రామస్థులకు ఈ వేసవిలో తాగునీటి కష్టాలు తప్పేలాలేవు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని ఎంఐజీ 50 ఇళ్ల సమీపంలో కుక్కల బెడద అధికంగా ఉంది. రాత్రిళ్లు ఒంటరిగా బయటకు రాలేకపోతున్నాం. – మహబుబ్‌బాషా, ఆదోని

✔: త్వరలో కుక్కల పట్టివేత వారికి సూచించి, సమస్య పరిష్కరిస్తాం.
– నాసిర్‌హుసేన్, ఇన్‌ఛార్జి కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: యాటకల్లు- తొగలగల్లు రహదారి గుంతల మయంగా మారింది. ప్రయాణం కష్టంగా మారింది. – ఓబులేసు, యాటకల్లు

✔: రహదారుల మరమ్మతు కోసం ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేయిస్తాం.
– వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ ఆస్పరి

చిప్పగిరి, న్యూస్‌టుడే : ?: కొట్టాల గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి ట్యాంకు నిర్మించాలి. – గోపాల్ నాయుడు, కొట్టాల

✔: ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం.
– వెంకటరమణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, చిప్పగిరి

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని భీమలింగేశ్వరస్వామి ఆలయం ఎదుట ట్యాంకు నీరు వృథాగా పోతోంది. – రామాంజనేయులు, మద్దికెర

✔: పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం.
– విజయ్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

బోయబొంతిరాళ్ల,(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: బోయబొంతిరాళ్ల- ఆలంకొండ దారిలో మురుగు రహదారిపైకి చేరుతోంది. – మాదులు, బోయబొంతిరాళ్ల

✔: అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మురుగు కాల్వలు నిర్మించేలా చూస్తాం. – రవిమోహన్, గ్రామ సర్పంచి

పైపులైన్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని పందుల కుంట సమీపంలో మురుగు కాల్వలో ఉన్న తాగునీటి పథకం పైపులైన్‌కు మంగళవారం మరమ్మతులు చేశారు. పైపులైను లీకేజీ, తాగునీటి కలుషితంపై 'ఈనాడు'లో ప్రచురితమైన 'కలుషితమైతే విషమే' అనే కథనానికి అధికారులు స్పందించారు. డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. నీరు లీకవకుండా చర్యలు చేపట్టారు.

అందుబాటులోకి చేతిపంపు

హొళగుంద, న్యూస్‌టుడే: చేతిపంపును మరమ్మతు చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేశారు. హొళగుంద ప్రధాన రహదారిలోని శ్మశాన వాటికలో చేతిపంపు పనిచేయడం లేదు. దీనిపై 'ఈనాడు'లో గత నెల 28న మేమున్నాం.. మీకుతోడుగాలో సమస్య ప్రచురితమైంది. డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి స్పందించి, సిబ్బందితో చేతిపంపు మరమ్మతు చేయించి, సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభం మార్చారు

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలంలో మరమ్మతులకు గురైన విద్యుత్తు సంభాలు ఎప్పటికప్పుడూ మార్పులు చేపట్టి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ఏఈ జంబన్న అన్నారు. ఈ నెల 7న 'ఈనాడు'లో ప్రచురితమైన 'స్పందించకుంటే తప్పదు ప్రమాదం' అనే కథనానికి విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. కడ్డీలు తేలిన స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు.

మట్టిలో కలిసి పోవాల్సిందేనా!

మద్దికెరలోని సాయినగర్ కాలనీలోని చేతిపంపును ఎవరూ పట్టించుకోకపోవడంతో లక్ష్యం నీరుగారిపోతోంది. ఇంతకాలం గ్రామస్థుల దాహం తీర్చిన ఈ చేతిపంపు పట్టించుకోకపోవడంతో మట్టిలో కలిసి పోతోంది. నిర్వహణ గాలికొదిలేయడంతో నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా దీనికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మద్దికెర

ముసుగు తొలగలేదు.. దాహం తీరలేదు

దేవనకొండ మండలంలోని గుండ్లకొండ ఉన్నత పాఠశాలల్లో 270 మంది విద్యార్థులు చదువుతున్నారు. మూడేళ్ల కిందట రూ. లక్షల వ్యయంతో శుద్ధజల యంత్రం ఏర్పాటు చేయాలని పాఠశాల ఆవరణలో ఉంచారు. అప్పటి నుంచి ముసుగు కూడా తీయలేదు. ఆవరణలో ఇంత పెద్ద యంత్రానికి స్థలం లేకపోవడంతో మూడేళ్లుగా నిరుపయోగంగానే ఉంది. ఇప్పటికైనా యంత్రాన్ని వినియోగంలోకి తెచ్చి విద్యార్థులకు శుద్ధజలం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దేవనకొండ

భావితరం.. ప్రయాణం అపాయం

వాహన చోదకుల అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల రోజు రోజుకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చోదకుల్లో, వాహనదారులు మాత్రం మేల్కోవడం లేదు. ఇలాగే ఆదోని పట్టణ శివారులో బొలెరో వాహనంలో కిక్కిరిసిన జనంతో పాటు టాప్‌పై చిన్నారులు ప్రమాదకర ప్రయాణం చేస్తున్నారు. ఏమాత్రం అదుపు తప్పినా.. ప్రయాణికులు అప్రమత్తంగా లేకపోయిన ముప్పు తప్పదు. ఇలా సరకు రవాణా వాహనాల్లో ప్రజలను తరలించడాన్ని నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

నిబంధనలు.. నిలుపుతాయి ప్రాణాలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించి, క్షేమంగా జీవించాలని పత్తికొండ డీఎస్పీ బి.వెంకట్రామయ్య సూచించారు. రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని పత్తికొండ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రజలకు, వాహనదారులకు మంగళవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గోడపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో పత్తికొండ సీఐ జయన్న, రూరల్ సీఐ పులిశేఖర్, ఆయా పోలీసు స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

మదనంతపురం (మద్దికెర), న్యూస్‌టుడే: బసినేపల్లి పంచాయతీ మజరా గ్రామమైన మదనంతపురాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. మంగళవారం మద్దికెర మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం తెదేపా నాయకులు రాజన్న, లక్ష్మినారాయణ, సుధాకరచౌదరి, బొమ్మనపల్లి సర్పంచి ఆంజనేయులు తదితరులతో కలిసి డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు.

అర్దగేరి(హాలహర్వి), న్యూస్‌టుడే: అర్దగేరి ప్రాథమిక పాఠశాలను ఎంఈవో-1 ఈరన్న ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులతో మట్లాడారు.

పెరవలి (మద్దికెర), న్యూస్‌టుడే: పెరవలి గ్రామానికి చెందిన పారా రవి స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన 95 మంది పదో తరగతి విద్యార్థులకు ఎంఈవో రంగస్వామి, ప్రధానోపాధ్యాయిని ఉమతో కలిసి రూ.10వేలు విలువైన అభ్యసన సామగ్రి అందజేశారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి ఎస్సీ కాలనీలో కొన్ని రోజులుగా విద్యుత్తు వీధి దీపాలు వెలగడం లేదని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీపీయం నాయకులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సర్పంచి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు.

చిన్నారులకు స్వర్ణామృత ఔషధం పంపిణీ

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో చిన్నారులకు ఆవోపా ఆధ్వర్యంలో మంగళవారం స్వర్ణామృత ఔషధం పంపిణీ చేశారు. వికాస తరంగిణి నేతృత్వంలో ఎన్ఆర్ఐ కాకుబాల్ నగేష్‌కుమార్ సౌజన్యంతో ఆరు నెలల నుంచి 16 ఏళ్ల వరకు 218 మంది పిల్లలకు పంపిణీ చేసినట్లు ఆవోపా అధ్యక్షుడు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. చిన్నారులకు రోగ నిరోధక శక్తి పెంచడంతో పాటు మానసిక, శారీరక సమస్యలు దూరం కావడం, జ్ఞాపక శక్తి పెరగడం తదితర ప్రయోజనాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సభ్యులు ప్రతాప్‌ఈరన్నశెట్టి, వెంకటేశ్వర్లు, వెంకటేష్‌బాబు, రాజేష్, శ్రీనివాసులు, రత్నయ్య, మమతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఔషధం వేస్తున్న ఆవోపా నాయకులు

నెట్టెకల్‌లో దేవర

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: నెట్టెకల్ గ్రామంలో పెద్దమ్మ, సుంకులమ్మ అవ్వల దేవర ఉత్సవాలు బుధవారం నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అమ్మవార్లకు కుంభోత్సవం, ప్రత్యేక పూజలు, జరుగుతాయన్నారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

భాజపా చొరవతోనే రహదారులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులో 167వ జాతీయ రహదారి(బైపాస్) పనులు ఎన్డీయే, కూటమి ప్రభుత్వాల కృషితోనే సాధ్యమయ్యాయని భాజపా జిల్లా అధికార ప్రతినిధి, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ విజయ్‌కృష్ణ, నియోజకవర్గ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్ తెలిపారు. పూర్తయిన రహదారిని మంగళవారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు నీలకంఠ, మహాదేవ్, ఉషారాజ్, చంద్ర, మాబాషా, అంజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం అధ్యక్షురాలు బాలరంగమ్మ, పార్వతి, విశాలాక్ష్మమ్మ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఆలూరులోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. పర్యవేక్షకురాలికి వినతి పత్రం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో దస్తగిరయ్య స్వామి ఊరేగింపు

జొన్నగిరి(తుగ్గలి), న్యూస్‌టుడే: జొన్నగిరి గ్రామంలో దస్తగిరయ్య స్వామి ఉరుసులో భాగంగా మంగళవారం స్వామి వెండి ప్రతిమను అశ్వంపై ఊరేగించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. దర్గాను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలిరావడంతో జొన్నగిరి కిటకిటలాడింది. గాజులు, తినుబండరాలు, ఆటవస్తువుల దుకాణాలు వెలిశాయి.

దస్తగిరయ్య స్వామి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

కబడ్డీ విజేత తుగ్గలి జట్టు

ఉరుసు సందర్భంగా జొన్నగిరి గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో తుగ్గలి జట్టు విజేతగా, జొన్నగిరి జట్టు రెండో స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో గెలచిన జట్లకు రూ.5 వేలు, రూ.3వేలు నగదు అందజేశారు. ఆయా జట్లకు గ్రామ సర్పంచి ఓబులేశ్, తెదేపా నాయకులు మిద్దె వెంకటేశ్, రాజా, మల్లి, లక్ష్మణస్వామి చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

వాటర్ షెడ్‌తో రైతులకు లబ్ధి

హాలహర్వి, న్యూస్‌టుడే: వాటర్ షెడ్‌లో చేపట్టే పనులతో రైతులకు లబ్ధి చేకూరుతుందని ఎంపీడీవో వరలక్ష్మి, పీవో వలీబేగ్ అన్నారు. వాటర్ షెడ్ మహోత్సవంలో భాగంగా మంగళవారం హాలహర్వి సర్పంచి మల్లికార్జున అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం గోవిందమ్మవ్వ ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జేఈ పురుషోత్తంరెడ్డి, ఏపీవో చక్రవర్తి, టీవోఐ గోవిందప్ప, టీవో రమేష్, తెదేపా నాయకులు శ్రీధర్, బాబు, రైతులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అధికారులు

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే : చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామానికి చెందిన వ్యక్తి కర్ణాటక మద్యం అమ్ముతుండగా జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారని ఆలూరు ఎక్సైజ్ సీఐ లలితాదేవి తెలిపారు. తలారి పులికొండ అనే వ్యక్తి కర్ణాటక మద్యం అమ్ముతుండగా.. అతని నుంచి 30 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారని సీఐ వెల్లడించారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

పెద్దహుల్తి(పత్తికొండ గ్రామీణం,) న్యూస్‌టుడే: పెద్దహుల్తిలో మంగళవారం సాయంత్రం జరిగిన సీపీఐ శాఖ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.రామచంద్రయ్య మాట్లాడారు. తాగునీరు, రహదారులు, విద్యుత్తు దీపాలు, డ్రైనేజీ కాల్వలు, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రజలతో కలిసి పోరాటాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు కారన్న, హుస్సేని, సిద్ధు, వెంకట్రామిరెడ్డి, నరసప్ప, నాగరాజు, మాదన్న, రాజప్ప, ఉపేంద్రాచారి, వీరేశ్, హుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణపై పోరాటం ఆగదు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు. నియోజకవర్గంలో వైద్య కళాశాలలపై సేకరించిన 60 వేల సంతకాల ప్రతులను పార్టీ కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ లోకేశ్వరి, పార్టీ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, రామలింగేశ్వరయాదవ్, సన్ని, ఆశోక్, రాజేశ్వరరెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతకాల ప్రతులతో మాజీ ఎమ్మెల్యే, పురపాలక ఛైర్‌పర్సన్, తదితరులు

భోజనంలో మెనూ తప్పనిసరి

కంబాలపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రాధిక అన్నారు. కంబాలపాడు ఎస్సీ వసతి గృహాన్ని మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై వైద్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని వసతి గృహ వార్డెన్ వెంకటేశ్వర్లును ఆదేశించారు.

కంబాలపాడులో విద్యార్థులతో మాట్లాడుతున్న బి.రాధిక

బ్యాంక్ ఆఫ్ బరోడా | Bank of Baroda | జోనల్ ఆఫీస్ హైదరాబాద్
3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ ఎంఎల్ఎ క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణా-500029. ఫోన్ : 040-23287211/244/262

లీజుపై ఆవరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా, గుండ్లకొండ నందు తమ బ్రాంచను ఏర్పాటు చేయుటకు గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ॥అ॥లు - 1463 చ॥అ॥లు కార్పెట్ ఏరియా కలిగిఉన్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. అన్ని వసతులు మరియు తగిన విద్యుత్ సరఫరా గల ప్రాంగణం వెంటనే లేదా 3-6 నెలలలోపు స్వాధీనం చేయుటకు సిద్ధంగా ఉండాలి. ఉద్దేశించిన ఆఫర్లు పైన తెలిపిన చిరునామాకు తేది.23-12-2025 లోగా లేదా అంతకు ముందుగా "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" రెండు వేర్వేరు సీల్డు కవరులలో సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వివరముల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్ల విభాగంలో లాగిన్ అవ్వగలరు.
ఎటువంటి కారణాలను చూపకుండానే ఏదైనా ఆఫర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించే హక్కు బ్యాంకు వారికి కలదు.

ఆఫర్లు / బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 23-12-2025 మధ్యాహ్నం 3.00 గం॥ వరకు

సం/-జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

అలారుదిన్నె వంతెన.. మళ్లీ చింతేనా!

దేవనకొండ, న్యూస్‌టుడే: కర్నూలు- బళ్లారి రహదారిలోని దేవనకొండ సమీపంలోని అలారుదిన్నె వంతెనపై ఏర్పడిన పగుళ్లను సిమెంట్, కంకరతో పూడ్చేశారు. వంతెన మరమ్మతుల నేపథ్యంలో భారీ వాహనాల రాకపోకలు ఇటువైపు నిలిపివేసి, దేవనకొండ నుంచి పత్తికొండ వైపు మళ్లించారు. ఆస్పరి దగ్గర సూచిక సైతం ఏర్పాటు చేశారు. ఇది గమనించకుండా సోమవారం సాయంత్రం వచ్చిన భారీ వాహనాలు మంగళవారం సాయంత్రం వరకు అలాగే ఉండిపోయాయి. భారీ వాహనాలు కావడంతో మలుపు తీసుకొనేందుకు సైతం ఇబ్బందులు పడ్డారు. చివరికి ఆస్పరికి తిరిగివెళ్లిపోయాయి. మళ్లీ తాత్కాలిక పనులు చేయడం వల్ల మూన్నాళ్ల ముచ్చటగానే ఉంటుందని వాహనదారులు, రైతులు, ఇతర గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉండటంతో దేవనకొండ-పత్తికొండ రహదారిలో కొన్ని చోట్ల తారురోడ్డు దెబ్బతింటోంది.

వంతెనపై పగుళ్లకు మరమ్మతులు

మరమ్మతుల సంగతి తెలియక వచ్చి ఇరుక్కున భారీ వాహనాలు

అటికెలగుండు వారధి.. దాటేదెలా మరి!

ఆస్పరి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అటికెలగుండు వంతెన ప్రమాదకరంగా మారింది. రక్షణ గోడలు పడిపోయాయి. బెంగళూరు నుంచి గుత్తి, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు మీదుగా మంత్రాలయానికి నిత్యం వందలాది బస్సులు, కార్లు తిరుగుతుంటాయి. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి భారీ వాహనాలు సైతం ఇదే దారిలో రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారి దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ఇక్కడే మలుపు ఉండటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు వంతెనపై మరమ్మతులు చేపట్టాలని వాహనాదారులు కోరుతున్నారు.

అటికెలగుండు వంతెనపై కూలిన రక్షణ గోడలు

M/s. నేత్రా గ్రానైట్స్
Sy No: 848/1, క్రిష్ణగిరి గ్రామం & మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్

ప్రకటన

మా యొక్క కంపెనీ M/s. నేత్రా గ్రానైట్స్ ప్రొప్రైటర్ శ్రీమతి సాదుబగ్గ ఉమామహేశ్వరి గారికి M/s. రాఘవేంద్ర గ్రానైట్స్ మేనేజింగ్ పాట్నర్ సుధాకర్ గౌడ్ గారి నుండి బ్లాక్ గ్రానైట్ ఉత్పత్తిని సంవత్సరానికి 600 క్యూబిక్ మీటర్లు అవసరమగు బదిలీ పర్యావరణ అనుమతి (ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్)ని, రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (SEIAA), ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారు వారి గుర్తింపు సంఖ్య EC25C0108AP5762224T మరియు ఆర్డర్ నంబర్: SEIAA/AP/MIN/TEC/KU/10/2025/1924/275.12
తేది: 25-11-2025 ద్వారా జారీ చేసినారు పర్యావరణ బదిలీ అనుమతి లేఖ కాపీ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వద్ద మరియు పర్యావరణం, అటవీ & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి వెబ్‌సైట్ (www.parivesh.nic.in) లో అందుబాటులో ఉన్నాయి.

శ్రీమతి. సాదుబగ్గ ఉమామహేశ్వరి
Pro. M/s.నేత్రా గ్రానైట్స్
తేది: 09-12-2025

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు స్వాగతం పలుకుతున్న డీఎస్పీ భార్గవి

భక్తులకు ఇబ్బందులు కలగొద్దు: ఎస్పీ

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. మంగళవారం మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు. బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుంగభద్ర నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సీఐ రామానుజులు, ఎస్సై శివాంజల్, సిబ్బంది ఉన్నారు.

కార్యాలయానికి బోర్డు ఏర్పాటు

స్పందనకు వందనం

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై సోమవారం 'ఈనాడు'లో 'ఇల్లు కాదండోయ్.. ప్రభుత్వ కార్యాలయం' అనే చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని నౌలేకల్ గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం. **-రాజు, నౌలేకల్ గ్రామం**

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం.
-ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని తెలుగు వీధిలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. **- సుధాకర్, స్థానికుడు**

?: పట్టణంలోని రాజవీధిలో కుక్కల సంచారం అధికంగా ఉంది. **-వెంకటేష్, స్థానికుడు.**

✔: సిబ్బందితో కాల్వలు శుభ్రం చేయిస్తాం. శునకాల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తరలించే చర్యలు త్వరలో చేపడతాం.
- రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: శాంతినగర్ నుంచి రాజోలికి వెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.
-గుండప్ప, వెంకటరమణ కాలనీ, కర్నూలు టౌన్

✔:సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారికి అవసరమైన చర్యలు తీసుకుంటాం.
-కర్రెన్న, ఆర్అండ్‌బీ డీఈ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సోమప్పనగర్ కాలనీలో మురుగు కాల్వలు అధ్వానంగా ఉన్నాయి.
-శ్రీనివాసులు కాలనీవాసి

?: ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గాంధీనగర్ కాలనీలో మురుగు కాల్వలు అధ్వానంగా ఉన్నాయి.
-శేఖర్, కాలనీవాసి

✔: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం.
- శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.06 కోట్లు

భవనంలో హుండీ లెక్కిస్తున్న భక్తులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3,06,81,661లు సమకూరినట్లు మఠం ఏఏవో మాధవ శెట్టి, మేనేజర్ వెంకటేశ్ జోషి, సురేశ్ కోణాపూర్, ఎస్‌కే శ్రీనివాసరావులు తెలిపారు. 21 రోజుల హుండీ ఆదాయంను శ్రీమఠం రాజ్యాంగణ భవనంలో మంగళవారం లెక్కించారు. 23 గ్రాముల బంగారు నగలు, 490 గ్రాముల వెండి ఆభరణాలు భక్తులు సమర్పించినట్లు చెప్పారు.

580 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

గూడూరులో గర్భిణుల పరీక్షల వివరాలు నమోదు చేస్తున్న వైద్యాధికారిణి షఫీయా బేగం

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కింద 580మంది గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల నుంచి గర్భిణులు స్కానింగ్ కోసం ఆసుపత్రికి వచ్చారు. గైనకాలజిస్టులు ఫాతిమా, సుజిత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు స్కానింగ్ పరీక్ష నిర్వహించారు. గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎక్కువ ప్రమాదం ఉన్న గర్భిణులు ప్రతి నెల తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారిణి షఫీయా బేగం అన్నారు. మంగళవారం గూడూరు పీహెచ్‌సీలో గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో దాదాపు 107 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. గుండెపోటుకు గురైన వారికి ఇచ్చే రూ.40వేల విలువ చేసే సూది మందు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రోషిని పాల్గొన్నారు.

నిధులు నీళ్లపాలు

★ నాసిరకంగా జల్‌జీవన్ పథకం పనులు

ఎమ్మిగనూరు, గోనెగండ్ల, కోడుమూరు, న్యూస్‌టుడే: తాగునీటి పథకం పనుల్లో నిధులు నీళ్లపాలయ్యాయి. వేసిన పైపులకు నీరు సరఫరా కాక కుళాయిలన్నింటినీ దొంగిలించుకెళ్లారు. కొన్నిచోట్ల కుళాయిలకు నిర్మించిన సిమెంట్ దిమ్మెలు విరిగిపోయాయి. పైపులన్నీ ఊడిపోయి అధ్వానంగా తయారయ్యాయి. ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల పరిధిలో జల్‌జీవన్ పథకం పనులపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

గోనెగండ్లలో నిలిచిపోయిన ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణం

గుడేకల్లులో రూ.60 లక్షలకు పైగానే

మండల పరిధిలోని గుడేకల్లు గ్రామ పంచాయతీ పరిధిలో ఐదు గ్రామాల్లో దాదాపు రూ.4కోట్లతో జల్‌జీవన్ పథకం పనులు మంజూరు చేశారు. కొత్త పైపులైన్, ఇంటింటికి కుళాయి వేసేందుకు పనులు చేపట్టారు. నిధులు మంజూరు కాక గుత్తేదారు సగం పనులు చేసి వదిలేశారు. దాదాపు రూ.60లక్షలకు పైగానే నిధులతో ఇంటింటికి కుళాయి వేశారు. సచివాలయం సమీపంలో, ఒకటో వార్డు, మెయిన్ రోడ్డు, ఇతర ప్రాంతాల్లో పనులు చేపట్టారు. ట్యాంకు ద్వారా నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. గుడి వద్ద ఉన్న పైపులైను సరిచేసి, మెయిన్ బజార్ ప్రాంతంలో సగంలో వదిలేసిన పనులు చేపడితే తాగునీటి సమస్య తీరనుంది. పనులు పూర్తి చేస్తే 18వేల మంది ప్రజలకు నీటి కష్టాలు తీరుతాయి.

నాణ్యత లేక

గోనెగండ్ల మండలంలోని 28 గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రూ.29 కోట్లతో 20 పనులు చేపట్టారు. పిల్లిగుండ్ల, కున్నూరు, వేముగోడు, పెద్దనెలటూరు, ఐరన్‌బండ, గుల్లమొరుసు, అగ్రహారం గ్రామాల్లో దాదాపు 90శాతం పనులు ముగిసినట్లు ఏఈ శ్రీనివాసరెడ్డి చెప్పారు. గోనెగండ్లలో రూ.2 కోట్లతో నాలుగు ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణాలు చేపట్టారు. కానీ ఒక్కటే పూర్తి చేశారు. రెండు చోట్ల నిర్మాణ దశలో ఉన్నాయి. పనులు నత్తనడకన సాగుతుండటం గమనార్హం. అలాగే రూ.19 కోట్లతో గాజులదిన్నె తాగునీటి పథకం ద్వారా 14 గ్రామాలకు వేసవి నాటికి తాగునీరు సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు నాణ్యతగా చేపట్టడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

కరెంటు ఉంటేనే సరఫరా

కోడుమూరు మండల పరిధిలోని వర్కూరుకు రూ.58.01 లక్షలు, ప్యాలకుర్తి గ్రామానికి రూ.72లక్షల నిధులు మంజూరు చేశారు. ప్యాలకుర్తి గ్రామంలో ఓహెచ్ఆర్ నిర్మించి వదిలేశారు. గ్రామంలో దాదాపు 7వేల జనాభా నివసిస్తున్నారు. వర్కూరు గ్రామంలో ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేసినా.. కరెంటు ఉంటేనే నీళ్లు వస్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు శాసనసభ సభ్యులు బొగ్గుల దస్తగిరి మంగళవారం విజయవాడలోని అమరావతి అసెంబ్లీ హాల్‌లో జరిగిన ప్రివిలేజ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు, సమస్యల పరిష్కారంపై ముఖ్యనేతలతో చర్చించినట్లు ఎమ్మెల్యే దస్తగిరి తెలిపారు.

సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: సహజ సాగు చేయడం ద్వారా పొలంలో సేంద్రియ కర్బనం పెరిగి దిగుబడులు అధికంగా వస్తాయని జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి అన్నారు. మంగళవారం కోడుమూరు గ్రామంలో నీరు, భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ(వాలంతరి) ఆధ్వర్యంలో రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వరలక్ష్మితో పాటు వాలంతరి డైరెక్టర్ విజయ్ గౌరి, జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సాలు రెడ్డి హాజరయ్యారు. అంతర పంటలు సాగుచేసి నేల సారాన్ని పెంచాలని, నీటి వృథాను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ, రైతులు పాల్గొన్నారు.

రూ.వెయ్యి పెరిగిన వేరుసెనగ ధర

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్లో వేరుసెనగ ధర కొద్ది రోజులుగా పెరగడంతో సాగు చేసిన రైతులకు ఊరటనిస్తోంది. మంగళవారం ఎమ్మిగనూరు మార్కెట్లో క్వింటా గరిష్ఠ ధర రూ.8,203 లకు వ్యాపారులు కొన్నారు. ముందస్తుగా బోర్ల కింద, వర్షాలకు సాగు చేసిన దిగుబడులు ఎకరానికి 25నుంచి 35 బస్తాల వరకు వచ్చాయి. ఎక్కువగా క్వింటా రూ.6వేలకే వ్యాపారులు కొన్నారు. నవంబరులో గరిష్ఠ ధర రూ.7వేల వరకు అమ్ముడుపోగా డిసెంబరులో క్వింటా రూ.8వేలు దాటింది. ఉల్లి తొలగించి వేరుసెనగ వేసిన రైతులు అక్కడక్కడ పంట చేతికొచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి మార్కెట్‌కు దిగుబడులు రాక పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో రబీలో వేరుసెనగ సాధారణ సాగు 39వేల ఎకరాలు కాగా 10వేల ఎకరాల్లో సాగైనట్లు చెబుతున్నారు. ఎల్లెల్సీ కాల్వకు జనవరి 10వ తేదీ వరకే నీటి సరఫరా జరగనున్న నేపథ్యంలో కాల్వ కింద వేరుసెనగ సాగు గణనీయంగా తగ్గింది.

మార్కెట్‌కు తీసుకొచ్చిన దిగుబడులు

రైతులకు సూచనలిస్తున్న ఉద్యానశాఖ అధికారిణి శ్రీవాణి

మిరప పంటలో తెగుళ్ల వ్యాప్తి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: వాతావరణ పరిస్థితుల వల్ల మిరప పంటకు బూడిద, ఆకుముడత తెగుళ్ల వ్యాప్తి అధికంగా ఉందని, నివారణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని ఎమ్మిగనూరు ఉద్యానశాఖ అధికారిణి శ్రీవాణి అన్నారు. మంగళవారం గోనెగండ్లలో రైతులు సాగు చేసిన కొత్తిమీర, పూల తోటలు, మిరప, టమోటా తదితర పంటలను పరిశీలించారు. బూడిద తెగులు నివారణకు గంధకం 3గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని పేర్కొన్నారు. మచ్చ తెగులుకు హెక్సకనాజోల్ 2 మి.లీటరు నీరు లేదా కారబేండాజిమ్, మాంకజబ్ 2.5గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ మహిళా కన్వీనర్లు

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మహిళా కన్వీనర్లు సంగీత, రేఖ, రాజేశ్వరి, మయూరి, శ్రుతి, నీరజ, రేణుక, శారదలు అన్నారు. మంగళవారం కోసిగి ఆదర్శ పాఠశాల ఆవరణంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కోసిగిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన మండలానికి బాలికల హాస్టల్, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

మండలంలోని మేకడోన గ్రామంలో ఉర్దూ పాఠశాల పక్కనే పురాతన బావి ఉంది. పాఠశాల విరామ సమయంలో విద్యార్థులు బావి వద్దకు వెళ్లి అందులో ఉన్న పాములు, కప్పలను తొంగి చూస్తున్నారు. విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామానికి వచ్చిన అధికారులకు ఈ సమస్యను పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బావిని పూడ్చివేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెద్దకడబూరు

ధర లేక.. మగ్గిపోతున్న పొగాకు

మండలంలోని పెసలదిన్నెలో గత ఏడాది సాగు చేసిన పొగాకు ధర లేక కొందరు రైతులు దిగుబడులు నిల్వ ఉంచారు. నిరుడు పొగాకు ధర బాగా తగ్గింది. ఒప్పందం చేసుకున్న కంపెనీలు, వ్యాపారులు రైతుల నుంచి పొగాకు కొనక పోవడంతో సాగు చేసిన రైతులు నష్టపోయారు. కొందరు రైతులు పెట్టెలు, బొరాల్లో నిల్వ చేసి ధర వస్తుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు. ధర రాక రైతులు నిల్వ పెట్టిన పొగాకు దిగుబడులు మగ్గిపోతున్నాయి. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

రైతులకు ఉపయోగపడని జంబో షెడ్డు

ఎండ, వానలకు రైతుల ఉత్పత్తులు పాడు కాకుండా ఉండేందుకు పత్తి మార్కెట్లో ఏడేళ్ల క్రితం రూ.50లక్షలతో జంబోషెడ్డు నిర్మించారు. కరోనా సమయంలో తాత్కాలికంగా కూరగాయలతోకు వ్యాపారం చేపట్టారు. ఐదేళ్లుగా అక్కడే కొనసాగుతోంది. జంబోషెడ్డును కూరగాయల వ్యాపారులు ఆక్రమించి తూనికల యంత్రాలు, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు వంటి కూరగాయలను నిల్వ ఉంచుతున్నారు. గత ఏడాది భారీ వర్షాలకు ఆరుబయట టెండర్‌కు పెట్టిన వేరుసెనగ ఉత్పత్తులు తడిసి రైతులు నష్టపోయారు. జంబోషెడ్డు రైతులకు ఉపయోగకరంగా లేకుండా పోయింది. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం

అసంపూర్తి పనులు... తప్పని పాట్లు

ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదోతరగతి వరకు 550కి పైగానే విద్యార్థులు చదువుతున్నారు. తరగతి గదుల కొరత ఉండటంతో గత వైకాపా ప్రభుత్వం ఐదు గదులను మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. వీటి కోసం దాదాపు రూ.ఆరు లక్షలకు పైగానే నిధులు విడుదల చేసింది. ఐదు తరగతి గదులను నిర్మించి సగంలో వదిలేశారు. గదిలో గోడలకు రంగులు, కింద బండ పరుపు ఇతర పనులు చేపట్టలేదు. దీంతో అసంపూర్తి గదుల్లో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వికలాంగుల సమస్యలపై పోరాటాలు చేసి హక్కులను సాధించుకుందామని దివ్యాంగుల సంఘం నాయకులు గోపి డిమాండు చేశారు. దివ్యాంగుల సభ గోడ పత్రికలను విడుదల చేశారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం తుంకూరుకు చెందిన జయలక్ష్మీ, ప్రహ్లాదరావు శ్రీమఠం అన్నదానానికి రూ.లక్ష విరాళంగా అందజేసినట్లు మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి తెలిపారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: భాజపా ఓబీసీ మోర్చా జోనల్-4 ఇన్‌ఛార్జీగా మేకల బంగారయ్య నియమితులయ్యారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని తెదేపా మండల అధ్యక్షుడు పన్నగ వెంకటేశప్ప స్వామి అన్నారు. మండల కేంద్రంలోని పన్నగ స్వామి వసతి గృహంలో రచ్చుమర్రి గ్రామానికి చెందిన పింజరి చిన్న ఉసేనికి మంజూరు అయిన చెక్కును అందజేశారు.

నందవరం, న్యూస్‌టుడే: మద్యం అమ్మకాలపై ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం 20శాతం మార్జిన్ పెంచి ఆదుకోవాలని నందవరంలోని మంజు వైన్స్ యజమాని మాచాని వెంకటేశ్వర్లు కోరారు.

హాలహర్వి(నందవరం), న్యూస్‌టుడే: సేంద్రియ ఎరువులతో భూమి సారవంతమవుతుందని మండల వ్యవసాయాధికారిణి సరిత సూచించారు. మంగళవారం హాలహర్వి గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటను కోత కోసిన తరువాత పంటల అవశేషాలు పొలంలో కాల్చొద్దని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకుడు మహ్మద్ ఖాద్రి అన్నారు. మంగళవారం తిప్పనూరు గ్రామంలో వ్యవసాయాధికారిణి హేమలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.

కోసిగి, న్యూస్‌టుడే: రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ రైతులకు తెలిపారు. కోసిగి మండలం సజ్జలగూడెం గ్రామంలో ఏవో వరప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రయోజనాలను ప్రభుత్వం కాలయాపన చేయకుండా చెల్లించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీజీ.వెంకట్రాముడు, కిషోర్, గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం డీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వంద రోజుల కార్యక్రమంలో ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించాలని అన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న హిందీ ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా నాయకులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు

కోసిగయ్య ఆలయానికి రూ.1.5 కోట్ల నిధులు

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగి ప్రజల ఆరాధ్య దైవం శ్రీకోసిగయ్య(ఆంజనేయస్వామి) ఆలయ పునఃనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 కోట్లు మంజూరు చేసినట్లు ఆలయ దేవదాయశాఖ అధికారి సాయి కుమార్ తెలిపారు. కోసిగిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. పెచ్చులూడుతున్న ఆలయ గోపురం, ముఖ మండపం, అర్ధ మండపం వంటివి త్వరలోనే పునఃనిర్మాణ చేపడతామని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి సహకారంతో రూ.1.50కోట్లు మంజూరు జరిగినట్లు చెప్పారు.

మాట్లాడుతున్న సాయి కుమార్

నూతన పంటలతో రైతులకు మేలు

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రైతులు సంప్రదాయ పంటలు కాకుండా.. నూతన పంటలు సాగు చేయడం వల్ల మేలు జరుగుతుందని ఉద్యాన అధికారి మదన్ మోహన్ అన్నారు. ఉల్లి పంట బదులు వెల్లుల్లి, అలసందలను ప్రయోగాత్మకంగా పండించాలని తెలిపారు. మండలంలోని ముడుమాల గ్రామంలో పర్యటించి రైతులతో మాట్లాడారు. క్యారెట్‌లను కడిగే యంత్రం పనితీరును పరిశీలించారు.

యంత్రం సాయంతో క్యారెట్‌లను కడుగుతున్న రైతులు

పత్తి రైతులను వెనక్కి పంపవద్దు

ముగతి (నందవరం), న్యూస్‌టుడే: పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉంటే రైతులను వెనక్కి పంపించకుండా మిల్లుల ద్వారా కొనుగోలు చేయించాలని తహసీల్దారు శ్రీనివాసులు సూచించారు. మంగళవారం ముగతి గ్రామంలో మురారి, నటరాజ్ పత్తిమిల్లు, సీసీఐ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పత్తి కొనుగోలు సమస్యపై రైతులను అడిగి తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు వివరించారు. రైతులు వివరించిన సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దారు శ్రీనివాసులు

ఆదోని జిల్లా సాధనకు నిరహార దీక్షలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు ఈ నెల 12వ తేదీ నుంచి రిలే నిరహార దీక్షలు చేపడుతున్నట్లు బహుజన సమైక్య సమితి(బీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రమతీర్థం ఆమ్రేశ్ అన్నారు. మంత్రాలయంలో సీఐ రామానుజులకు వినతిపత్రం అందజేసి అనుమతి కోరారు. ఆదోని జిల్లా సాధిస్తేనే పారిశ్రామికంగా, విద్య, విద్య, సాగునీరు, తాగునీటి సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

సీఐకి వినతి పత్రం అందజేస్తున్న రమతీర్థం ఆమ్రేశ్

నందవరం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధించే వరకు ఉద్యమిస్తామని జిల్లా సాధన కమిటీ ఐకాస నాయకులు ఆఫ్రిది, కృష్ణ, శేఖర్, ఖాజా డిమాండ్ చేశారు. మంగళవారం నందవరం భాజపా కార్యాలయంలో నాయకుడు గురురాజారావు దేశాయ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఎల్సీ కాలువ ఛైర్మన్ రామన్నగౌడ్, ఐకాస సభ్యులు రఘు, ఉదయ్, అజిత్, ఆర్యన్, శివ, డానియల్, వీరేష్ పాల్గొన్నారు.

లెదర్ సొసైటీ కార్మికులకు న్యాయం చేయండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: లెదర్ సొసైటీలో సభ్యులుగా ఉన్న కార్మికులకు న్యాయం చేయాలని దీక్షలు చేపట్టారు. స్థానిక సోమప్ప కూడలిలో రిలే నిరహార దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు షంసోన్ మాట్లాడుతూ కొందరు బడా వ్యక్తులు సొసైటీని నిర్వహించి అమాయకులైన కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. జాన్, జేమ్స్, హనుమంతు, జయన్న, అజయ్, అంబూజీ, నాగప్ప పాల్గొన్నారు.

అందని ప్రాథమిక వైద్యం

★ పీహెచ్‌సీల్లో రోగులను వేధిస్తున్న సమస్యలు



వైద్యశాలలో మూతబడిన కుటుంబ నియంత్రణ వార్డు

గోనెగండ్ల, ఎమ్మిగనూరు,నందవరం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులను పలు సమస్యలు వేధిస్తున్నాయి. నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాల్లో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఇందులో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం సూచిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం సరైన ఫలితాలు కనిపించడం లేదు. ఇవి కేవలం ఓపీకే పరిమితం కావడం గమనార్హం. రాత్రివేళ వైద్యులు విధుల్లో ఉండటంలేదు. పీహెచ్‌సీకి ఇద్దరు చొప్పున వైద్యులను కేటాయించినా ఒకరు 104 సేవలకు వెళ్తున్నారు. ఒక్కరే ఉండటంతో వైద్య సేవలు అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత పద్ధతిలో వైద్యుల సంఖ్య పెంచి పీహెచ్‌సీల్లో కుటుంబ నియంత్రణ(కుని), ఎక్స్‌రే తదితర సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

దూర ప్రాంతాలకు వెళ్లి..

గోనెగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదేళ్ల క్రితం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స సేవలు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం మూతపడింది. గత వైకాపా పాలనలో వైద్య విధానంలో మార్పుల వల్ల వైద్యుల సంఖ్య తగ్గించడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చారు. 30 పడకల వైద్యశాలను పీహెచ్‌సీగా మార్చడం గమనార్హం. ఎక్స్‌రే యంత్రం ఉన్నప్పటికీ సేవలు అందించడం లేదు. సేవలు తగ్గిపోవడంతో రోగులు దూరప్రాంతాలకు వెళ్లి అధిక ఖర్చులతో వైద్యం పొందుతున్నారు.

పాముల బెడద

గోనెగండ్ల ప్రభుత్వ వైద్యశాల పరిసరాలు అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. వారం రోజుల్లో కాన్పుల వార్డు, మందుల పంపిణీ, శస్త్ర చికిత్స గది తదితర ప్రాంతాల్లో పాములు సంచరించినట్లు వైద్య సిబ్బంది చెప్పారు.

సిబ్బంది కొరత

● ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె పీహెచ్‌సీలో ఇద్దరు సూపర్‌వైజర్లు, వైద్యుడి కొరత ఉంది. ● గోనెగండ్లలో మహిళ సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉంది. నైట్ వాచ్‌మెన్ లేరు. ● మంత్రాలయం మండలంలోని కల్లుకుంట పీహెచ్‌సీలో ల్యాబ్ అసిస్టెంట్ లేరు. ● నందవరం పీహెచ్‌సీలో గైనకాలజిస్టు లేరు. కేవలం ప్రసవాలకే పరిమితమైంది. రాత్రివేళ వస్తే సేవలు అందించక ఎమ్మిగనూరుకు తరలిస్తున్నారు.

డెంగీ కేసు నమోదు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో డెంగీ కేసు నమోదైనట్లు జిల్లా మలేరియా వైద్యాధికారి నూకరాజు చెప్పారు. మంగళవారం గ్రామంలో బాధితుడి ఇంటి పరిసరాలతో పాటు కాలనీల్లో ఉన్న మురుగునీటి నిల్వలను పరిశీలించారు. దోమల వృద్ధి తగ్గించడానికి అపరిశుభ్ర పరిసరాలపై రసాయన మందులను పంచాయతీ సిబ్బందితో పిచికారి చేయించారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి జ్వర బాధితులకు రక్త పరీక్షలు చేయించారు. మలేరియా యూనిట్ అధికారి కృష్ణుడు, పరమేశ్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన పత్తి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఇల్లు కూలి బూడిదైంది. మండలంలోని ఎర్రబాడుకు చెందిన కుమ్మరి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో విద్యుదాఘాతంతో అగ్నిప్రమాదం సంభవించిందని బాధితుడు శ్రీనివాసులు తెలిపారు. మంటల్లో 8 క్వింటాళ్ల పత్తి, రూ.50 వేల నగదు, తిండి గింజలు, ఇంటి సామగ్రి కాలి బూడిదైనట్లు చెప్పారు. నష్టపోయిన తన కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అధికారులను కోరారు.



కాలిపోయిన పత్తి దిగుబడి

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : పరీక్షలు సమీపిస్తున్నాయని.. ఇంటర్ విద్యార్థులకు రానున్న రెండు నెలలు ఎంతో కీలకమని నగరంలోని టౌన్ మోడల్ కళాశాల అధ్యాపకులు గంగాధర్, నరసప్ప, మన్సూర్ అన్నారు. కర్నూలు ఇందిరాగాంధీ నగర్‌లోని ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహంలో ఏఎస్‌డబ్ల్యూవో మద్దిలేటి అధ్యక్షతన ఇంటర్ విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని చెప్పారు. అప్పుడే మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుందని వివరించారు. సమయాన్ని వృథా చేస్తే నష్టపోయే అవకాశముందని పేర్కొన్నారు. అందరూ బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జరిమానా విధింపు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగర పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 27 మందిని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు మంగళవారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు సీఐ మన్సురుద్దీన్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

?: ముజఫర్‌నగర్‌లోని పలు వీధుల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు**

?: నిర్మల్‌నగర్, వాసవీనగర్‌లో కాలువలు శుభ్రం చేయాలి. పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయి. - **మనోహర్**

✔ ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. – నగరపాలక సంస్థ అధికారులు

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

అనుమతులు తీసుకోకుంటే చర్యలు

మాట్లాడుతున్న కుడా ఛైర్మన్ వెంకటేశ్వర్లు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: భవనాలు, స్థలాల అనుమతులకు సంబంధించి 3 రోజుల్లో అనుమతులు తీసుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో కుడా పరిధిలోకి వచ్చే 14 నియోజకవర్గాల్లో తిరిగాను.. కొందరు కుడా అనుమతులు లేకుండా భవనాలు నిర్మించుకున్నారని చెప్పారు. మంత్రాలయంలో చాలామంది ఇంటి నిర్మాణాలతోపాటు లాడ్జిలను నిర్మించారని చెప్పారు. అక్రమాలను ప్రభుత్వం ఉపేక్షించదని.. రెండు, మూడు రోజులు సమయం ఇస్తున్నామని.. ఈలోగా కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) కార్యాలయంలో తగిన రుసుం చెల్లించి నిర్మాణాలను కొనసాగించుకోవాలని చెప్పారు. లేకుంటే చర్యలు తప్పవన్నారు.

రూ.కోట్లు ఖర్చు.. మరుగుకు పాట్లు

నగరవాసులకు తప్పని ఇబ్బందులు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న బహిరంగ మరుగుదొడ్లు కనుమరుగయ్యాయి. కొన్నేళ్ల కిందట వివిధ ప్రాంతాల్లో బయో, ఆధునిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఈ పేరుతో రూ.కోట్లు వెచ్చించారు. నిర్వహణను అటకెక్కించారు. చివరికి అవి అధ్వానంగా మారడంతో పాటు దుర్గంధం వెదజల్లుతుండటంతో తొలగించారు. ప్రజాధనాన్ని భారీగా వృథా చేశారు.

భారీగా నిధుల కేటాయింపు

కర్నూలు నగర పరిధిలో 52 వార్డులు ఉన్నాయి. వందలాది కాలనీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమైన ప్రాంతాల్లో కొన్నేళ్ల కిందట మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. నగరానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కాలకృత్యాలు తీర్చుకునే ఉద్దేశంతో ముఖ్య కూడళ్లలో బయో, మొబైల్, సామూహిక, ఆధునిక. . ఇలా రకరకాల పేరుతో మరుగుదొడ్లు నిర్మించారు. శౌచాలయాల పేరుతో 15 ఏళ్ల కాలంలో సుమారు రూ.6 కోట్ల వరకు నిధులు ఖర్చు చేసినట్లు తెలిసింది.

200 వరకు తొలగింపు

● మహావీర్‌చౌక్, కిసాన్‌ఘాట్ రోడ్డు సమీపం, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను తొలగించేశారు. రాజ్‌విహార్ కూడలిలోనూ ఇవి కనుమరుగయ్యాయి. గతంలో మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతను గుత్తేదారులకు అప్పగించారు. అసలు వారు నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారా? లేదా? అని నగరపాలక అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండానే నిధులు చెల్లించారు. చివరికి అధ్వానంగా మారడంతో వివిధ ప్రాంతాల్లో 200 వరకు మరుగుదొడ్లను తొలగించారు.

● మూడేళ్ల కిందట ఆదాయపన్ను శాఖ కార్యాలయ సమీపంలోని కూడలిలో రూ.23 లక్షలు ఖర్చు చేసి నిర్మించగా నిరుపయోగంగా మారాయి.

ఈ చిత్రం.. కర్నూలు వెంకటరమణ కాలనీలోనిది. గత కొన్ని నెలలుగా మరుగుదొడ్డి నిరుపయోగంగా మారాయి. వీటిని ఎనిమిదేళ్ల కిందట ఏర్పాటు చేశారు. నీటి సౌకర్యం కల్పించలేదు. నగరపాలక సిబ్బంది పర్యవేక్షించలేదు. చివరికి పనికిరాకుండా పోయాయి. బుధవారపేట, పెద్దపేట, పాతకంకర, బళ్లారి చౌరస్తా, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ ఇలాంటివి ఏర్పాటైనా సరైన నిర్వహణ కరవవడంతో తొలగించారు.

నగదు చెల్లించాల్సిందే..

కర్నూలు ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలవారు ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం వందల సంఖ్యలో వస్తుంటారు. రాజ్‌విహార్, సి.క్యాంపు, బళ్లారి చౌరస్తా, కొత్త బస్టాండ్, కలెక్టరేట్ తదితర ప్రాంతాల్లో బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. ఆయా ప్రాంతాల్లో మరుగుదొడ్లు అందుబాటులో లేవు. చివరికి అక్కడక్కడా ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్సుల్లో డబ్బులు చెల్లించి కాలకృత్యాలు తీర్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషి

పతకాలు సాధించిన క్రీడాకారులతో మంత్రి టీజీ భరత్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి టీజీ భరత్ తెలిపారు. సిలంబం చాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన క్రీడాకారులను ఆయన మంగళవారం తన స్వగృహం వద్ద అభినందించారు. ఈనెల 6, 7 తేదీల్లో గుంటూరులో జరిగిన రెండో దక్షిణ మండలం సిలంబం పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని 25 స్వర్ణాలు, 22 వెండి పతకాలతో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారని క్రీడా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి మహబూబ్, సంయుక్త కార్యదర్శి బహదూర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాత్రివేళల్లో అప్రమత్తత అవసరం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు అధికారులు తమతమ స్టేషన్ల పరిధిలో స్టాప్.. వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు వాహనాలను ఆపి డ్రైవర్ల చేత ముఖం కడిగించారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు తనిఖీ చేశారు. అతివేగంతో వాహనాలు నడపకూడదని.. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్లకు సూచనలిచ్చారు.

దారి.. వ్యర్థాలు చేరి

నగరంలో మూడో పట్టణ పోలీసుస్టేషన్ సమీపంలోని రహదారిపై పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయి. ఫలితంగా దుర్వాసన వెదజల్లుతుండటంతో ఆ మార్గంలో వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి వెంటనే తొలగించేలా సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

కొమ్మలు తొలగించి.. నిర్లక్ష్యంగా పడేసి

విద్యుత్తు తీగలు అడ్డుగా ఉన్నాయంటూ కలెక్టరేట్ వద్ద చెట్ల కొమ్మలను ఇటీవల పెద్దఎత్తున నరికేశారు. వీటిని దూరప్రాంతాలకు తరలించాల్సి ఉండగా అలానే వదిలేశారు. తగిన చర్యలు తీసుకోవాలంటూ కలెక్టరేట్ కార్యాలయ అధికారులు.. నగరపాలక సిబ్బందికి విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇకనైనా స్పందించి వాటిని తొలగించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

వాహనదారులకు ముప్పు తిప్పలే

కర్నూలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పనులు పూర్తయిన తర్వాత కంకర, ఇసుక కుప్పలను తొలగించడంలో గుత్తేదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ మార్గంలో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. కుప్పలను అలానే వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే వీటిని తొలగించాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

పీపీలుగా నియామకం

యు.వి.లక్ష్మి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : ఏడో అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కర్నూలుకు చెందిన న్యాయవాది యు.వి.లక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 34 ఏళ్ల నుంచి న్యాయవాద వృత్తిలో ఉన్న ఆమె గతంలో జీపీగానూ పనిచేశారు. ప్రస్తుతం ఆమె పీపీ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు.

శ్రీనివాస్‌భట్

☛ నాలుగో అదనపు జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కర్నూలుకు చెందిన న్యాయవాది అచ్చలాడి శ్రీనివాస్‌భట్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1996 నుంచి న్యాయవాద వృత్తిలో ఉన్న ఆయన మొదట డోన్‌లో పనిచేశారు. 2006 నుంచి కర్నూలులోని జిల్లా కోర్టులో కొనసాగుతున్నారు.

పీజీఆర్ఎస్‌ను ఉపయోగించుకోవాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఒక ప్రకటనలో కోరారు. కలెక్టరేట్‌తోపాటు అన్ని డివిజనల్, మండల రెవెన్యూ కార్యాలయాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతూ కలెక్టరేట్‌కు వస్తున్నారని.. అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల్లోనూ పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్న నేపథ్యంలో అక్కడే అధికారులను కలిసి వినతిపత్రాలు అందించాలని కోరారు.

ప్రతిభ చాటి.. విజయాల్లో మేటి

● వివిధ పోటీల్లో క్రీడాకారుల సత్తా

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు వివిధ పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. ఒకరు జిమ్నాస్టిక్స్‌లో రాణిస్తుండగా.. మరొకరు ఫుట్‌బాల్‌లో సత్తా చాటుతున్నారు. ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొని తామేంటో నిరూపిస్తున్నారు. అపజయాలు ఎదురైన సమయంలో లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకుని ముందుకు సాగుతున్నారు.

మయూరి.. జిమ్నాస్టిక్స్‌లో రాణించి

కర్నూలు మండలం మామిదాలపాడుకు చెందిన మయూరి వెల్దుర్తిలోని డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు మాధవి లక్ష్మి, ప్రకాశ్. వీరిద్దరూ వ్యాయామ ఉపాధ్యాయులు. ఈమెకు మొదటి నుంచి క్రీడలంటే మక్కువ. ఈ నేపథ్యంలో డీఎస్ఏ స్టేడియం శిక్షకుడు తోట ప్రవీణ్‌కుమార్ వద్ద 2024 జనవరి నుంచి శిక్షణ పొందుతున్నారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించారు. గతేడాది అక్టోబరులో అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్‌లో రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించారు. ఈ ఏడాది నవంబరులో కాకినాడలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ జిమ్నాస్టిక్స్‌లో రిథమిక్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. వచ్చే ఏడాది జనవరిలో ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు.

విష్ణువర్ధన్.. విజయాలు వరించెన్

నగరంలోని బళ్లారి చౌరస్తా వద్దనున్న గీతా ముఖర్జీ నగర్‌కు చెందిన విష్ణువర్ధన్ కర్నూలు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇతని తల్లిదండ్రులు పద్మావతి, వెంకటేశ్. ఇతనికి మొదటి నుంచి క్రీడలంటే ఎంతో ఇష్టం. ఈ నేపథ్యంలో ఫుట్‌బాల్‌పై దృష్టి సారించారు. 2017 నుంచి 2021 వరకు అండర్-14, 17 రాష్ట్రస్థాయి పోటీల్లో కర్నూలు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించారు. విన్నర్స్ ట్రోఫీ, రెండు రన్నర్స్ ట్రోఫీలు అందుకోవడం విశేషం. ఈ ఏడాది నవంబరులో రాజమండ్రిలో జరిగిన అంతర వైద్య కళాశాలల పోటీల్లో పాల్గొన్నారు. కర్నూలు వైద్య కళాశాల రన్నర్స్ ట్రోఫీ గెలుచుకునేలా కృషి చేయడంలో కీలకపాత్ర పోషించారు. వచ్చే ఏడాది జరిగే వివిధ పోటీల్లో రాణించేందుకు సిద్ధమవుతున్నారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష

అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు భిక్ష వడ్డిస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నగరంలోని పాత అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు, భక్తులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఏటా అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, వర్షాలు బాగా పడాలని దేవుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. దీక్షలో ఎలాంటి నియమాలు పాటిస్తారో దీక్ష తర్వాత దానిని అలాగే కొనసాగించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థికి కప్పు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాయలసీమ జోన్ జేడీవో అనిల్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థికి ఎన్ఆర్‌పేటలోని భాష్యం పాఠశాలలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత నెలలో తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన అండర్-19 ఎస్‌జీఎఫ్ కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి సంతోష్ పాల్గొని బంగారు పతకం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రావణ్, ఛాంప్స్ ప్రిన్సిపల్ మాధవి, జ్యోతి, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరపాలి

మాట్లాడుతున్న ఇరిగినేని పుల్లారెడ్డి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సభ నేపథ్యంలో పెద్దఎత్తున రహదారులు నిర్మించారని.. ఇందులో భారీ అవినీతి జరిగిందని పట్టణ పౌర సంక్షేమం సంఘం నాయకులు పేర్కొన్నారు. రహదారుల పేరుతో దోపిడీ జరిగినా అధికారులు ఈ విషయాన్ని దాచి పెడుతున్నారని సంఘం నాయకుడు ఇరిగినేని పుల్లారెడ్డి, బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యాకోబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి టి.మదిలేటి, కె.షమీర్ ఆరోపించారు. కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన రహదారులు కుంగిపోతున్నాయన్నారు. వెంటనే స్పందించి విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూనుస్, శ్రీనివాసరెడ్డి, అన్వర్‌బాషా, ఎన్.మద్దిలేటి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

కోసిగి, న్యూస్‌టుడే: రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ రైతులకు తెలిపారు. కోసిగి మండలం సజ్జలగూడెం గ్రామంలో ఏవో వరప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయకులు ఆయూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

ఏసీఏ జట్టు ఫీల్డింగ్ శిక్షకుడిగా శ్రీనివాసులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: బీసీసీఐ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి ముంబయిలో జరిగే 2025-26 వన్‌డే సీజన్ ట్రోఫీకి ఆంధ్రా జట్టు ఫీల్డింగ్ శిక్షకుడిగా కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన వాల్మీకి శ్రీనివాసులును నియమించారు. ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.కె.గోవిందరెడ్డి, పరిపాలనా అధ్యక్షుడు రమేష్‌బాబు, కార్యదర్శి దేవేంద్రగౌడ్ తదితరులు ఆయన్ను అభినందించారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విశ్రాంత ప్రిన్సిపల్ పార్వతి సూచించారు. విశ్వహిందూ పరిషత్, మాతృ శక్తి సంయుక్త ఆధ్వర్యంలో వాసవీ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యువత ఏఐ సాంకేతికతను ఉపయోగించుకోవాలని చెప్పారు. కళాశాల అధ్యాపకురాలు సాహిత్య, విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి రాష్ట్ర కో కన్వీనర్ జంపాల రాధిక, వీహెచ్‌పీ దుర్గావాహిని కన్వీనర్ ఈపూరి లక్ష్మి, వీహెచ్‌పీ విభాగ్ కన్వీనర్ మాళిగి పావని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత ప్రిన్సిపల్ పార్వతి

మోసం కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం : కర్నూలులోని సత్య మొబైల్స్ మేనేజరు రాఘవేంద్ర, అసిస్టెంట్ మేనేజరు తులసీరామ నాయక్‌పై రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. దుకాణంలో చరవాణులు విక్రయించి సంస్థకు జమ చేయకుండా రూ.21 లక్షలు మోసగించారంటూ అదే సంస్థ ఆడిటర్ రాము వారిపై ఫిర్యాదు చేశారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని.. అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా 10వ తేదీన నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిర్వహించే నిరసనలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మంగళవారం పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : వ్యవసాయ సహకార సంఘాల్లో పని చేసే ఉద్యోగుల కష్టాలు తొలగించాలని.. ఆరోగ్య బీమా తదితర సమస్యలు పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మంగళవారం డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ డిమాండ్ చేశారు. హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కేవీఆర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సెమినార్‌లో పాల్గొని మాట్లాడారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గుత్తి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో కాటసాని శివనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 'యువత మేలుకో' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో బుధవారం అమరావతిలో నిర్వహించే మాటామంతి కార్యక్రమానికి జిల్లా అధికారులు బయలుదేరారు. జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీపీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, మంత్రాలయం డీఈఈ శ్రీనాథ్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నారు.

పనులు చూస్తే.. నీరుసమే

○ పలు ప్రాంతాల్లో అసంపూర్తిగా నిర్మాణాలు

పరిశీలన

కర్నూలు నగరం, కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : పాణ్యం, కోడుమూరు నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో జల్‌జీవన్ మిషన్ (జేజేఎం) పనులు నిదానంగా సాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఆగిపోయాయి. నీరు లభించక జనం ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం.. గుత్తేదారులకు బిల్లులు ఇవ్వకపోవడంతో పథకం అస్తవ్యస్తంగా మారింది.

నిధులు మంజూరుకాక..

అలంకారప్రాయంగా నీటి ట్యాంకు

మండల పరిధిలోని గుట్టపాడులో తాగునీటి సమస్య పరిష్కరించేందుకుగాను జేజేఎం కింద రూ.41 లక్షలతో 90 వేల లీటర్ల సామర్థ్యంతో ట్యాంకు నిర్మించారు. దీనికి కాల్వ బుగ్గ నుంచి నీటి సరఫరా కావాల్సి ఉంది. ట్యాంకు వద్ద సంపు ఏర్పాటుచేసి.. అక్కడినుంచి మోటార్ల ద్వారా నీటిని ట్యాంకుకు సరఫరా చేయాల్సి ఉంది.. సంపు ఏర్పాటుకు నిధులు మంజూరవలేదు. ఫలితంగా ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ఇది ఉపయోగంలోకి వస్తే సుమారు 2 వేల మందికి తాగునీరు అందుతుంది. – న్యూస్‌టుడే, ఓర్వకల్లు

ముందుకు సాగక..

✦ మండల పరిధిలోని 24 పంచాయతీలకు జల్‌జీవన్ పథకం కింద రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పనులు నత్తనడకన సాగాయి. ప్రస్తుతం 75 శాతం పనులు పూర్తయ్యాయి.

✦ గొందిపర్ల ఇందిరమ్మ కాలనీలో సుమారు 2 వేల మంది నివసిస్తున్నారు. ఈ కాలనీలో జేజేఎం కింద రూ.59.81 లక్షలతో నీటి ట్యాంకు నిర్మించారు. ఈ ట్యాంకు పూర్తైతే కాలనీలో తాగునీటి కష్టాలు తీరుతాయి. పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. నిడ్జూరు గ్రామంలో పైపులైను పనులు నత్తనడకన సాగుతున్నాయి. – న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణం



నిడ్జూరులో ముందుకు సాగని పైపులైను పనులు

కొన్ని రద్దు చేసి..

☛ కల్లూరు మండల పరిధిలో ట్యాంకుల నిర్మాణం, కుళాయి కనెక్షన్లు తదితరాలకు సుమారు రూ.4.50 కోట్లు ఖర్చు చేశారు. 18 నీటి ట్యాంకులు నిర్మించారు. 3,700 కుళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కానీ చాలా ప్రాంతాల్లో పనులు అరకొరగానే సాగాయి. చాలామందికి కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదు.

☛ కర్నూలు గ్రామీణ మండల పరిధిలో గతంలో రూ.52 కోట్ల విలువైన 57 పనులు రద్దు చేశారు. గతేడాది ఈ మండలానికి రూ.3.92 కోట్లతో 13 పనులు మంజూరయ్యాయి. ఇప్పటివరకు కేవలం 3 పనులు మాత్రమే పూర్తి చేశారు.

☛ ఓర్వకల్లు మండలానికి సంబంధించి రూ.15.57 కోట్ల విలువైన 35 పనులు రద్దయ్యాయి. గతేడాది రూ.723 లక్షల విలువతో 15 పనులకు కూటమి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో 9 వరకు పూర్తయ్యాయి. ఎన్.కొంతలపాడు, ఉయ్యాలవాడ, లొద్దిపల్లి, కేతవరం, కాల్వ, కన్నమడకల గ్రామాల్లో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.15,109

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం వివిధ పంట ఉత్పత్తులు వచ్చాయి. ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.15,109 పలికింది. వేరుసెనగ కాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.7,900, పూల విత్తనాలు రూ.6,120, ఆముదాలు రూ.5,909, వాము రూ.14,842, మొక్కజొన్న రూ.1,873, కందులు రూ.7,001, కందులు వడకలు రూ.2,802, శనగలు రూ.4,610, ఉల్లి రూ.1,409, కొర్రలు రూ.2,220, మినుములు రూ.6,869, సోయాబీన్స్ రూ.4,100, సజ్జలు రూ.2,460కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

త్వరితగతిన కేసులు పరిష్కరించండి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఈనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లతో ట్రాఫిక్ చలాన్ల కేసులు పరిష్కరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి, పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి రాజేంద్రప్రసాద్ సూచించారు. స్థానిక మున్సిఫ్ కోర్టు హాలులో జ్యుడీషియల్, పోలీసు అధికారులతో మంగళవారం సమావేశమై మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై విధించిన జరిమానాలు పెండింగ్‌లో ఉంటే వాటిని పరిష్కరించాలని హైకోర్టు ఆదేశించిందని చెప్పారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు అనిల్‌కుమార్, అనూష, అపర్ణ, కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్, సీఐ మన్సురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తులు

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ ఫుట్ & యాంకిల్ వైద్య నిపుణులచే ఇప్పుడు కర్నూలు & నంద్యాలలో
Apollo HOSPITALS HYDERABAD
ఆర్థోపెడిక్ ఫుట్ & యాంకిల్ సర్జరీ క్లినిక్

11 డిసెంబర్ 2025
అపోలో మెడికల్ సెంటర్, ఎన్. ఆర్. పేట, కర్నూలు. 10:30 am - 3 pm
మెడిసేవా డయాగ్నోస్టిక్ సెంటర్, నంద్యాల. 10:30 am - 3 pm
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
డా వరుణ్ కొమ్మాలపాటి
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ ఫుట్ & యాంకిల్ సర్జన్
MBBS, MS (Ortho), MRCS, ECFMG Cert.
• డయాబెటిక్ పాదం • క్లబ్ పాదం
• చార్కోట్ పాదం పునర్నిర్మాణం • MIS పాదం శస్త్రచికిత్స
• చదునైన పాదం • ప్లాంటార్ ఫాసిటిస్
• పాదం, చీలమండ గాయం • అకిలెస్ టెండినోపతి
• చీలమండ లిగమెంట్ గాయాలు • చీలమండ ఆర్థరైటిస్
అపాయింట్మెంట్ కొరకు: +91 9030 213 838

(c) eenadu

ఈనాడు నంద్యాల

బుధవారం డిసెంబరు 10, 2025

పొరుగుకు తరలించి అధిక ధరకు విక్రయించి

■ మొక్కజొన్న వ్యాపారుల దందా

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.. రైతులకు వ్యాపారులే దిక్కయ్యారు. దీన్ని ఆసరాగా తీసుకొని ధర అమాంతం తగ్గించారు. రైతుల వద్ద మొక్కజొన్నలు తక్కువ ధరకు కొనుగోలు చేసి సరిహద్దు దాటిస్తున్నారు. తెలంగాణలో అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకొంటున్నారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొక్కజొన్న సాగు చేశారు. నంద్యాలలో 73,337 హెక్టార్లు, కర్నూలులో 6,466 హెక్టార్లలో సాగు చేశారు. నందికొట్కూరు, ఆత్మకూరు ఈ రెండు నియోజకవర్గాల్లోనే సుమారు 60వేల హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగైంది. వర్షాల కారణంగా పంట దెబ్బతిన్నా ఎకరాకు 10నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. మొంథా తుపాన్ సమయంలో పంట చేతికొచ్చింది. ఆరబెట్టిన మొక్కజొన్న బాగా తడిసిపోయింది.

● క్వింటాకు ప్రభుత్వం మద్దతు ధర రూ.2,400 ప్రకటించింది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దళారులు క్వింటా మేలు రకాన్ని బట్టి రూ.1600 నుంచి రూ.1800 వరకు కొనుగోలు చేస్తున్నారు. తెలంగాణలో డిమాండ్ ఉండటం, అక్కడ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో గుట్టుగా తరలిస్తున్నారు. రూ.2,400లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

● రైతులే స్వయంగా ఇతర ప్రాంతాల్లో ధాన్యాన్ని విక్రయించడానికి తరలిస్తే మార్కెట్ కమిటీలకు ఎలాంటి ఫీజు చెల్లించనక్కర్లేదు. వ్యాపారులైతే రెండు శాతం ఫీజు చెల్లించాల్సి ఉంది. కొందరు వ్యాపారులు రైతుల పేరుతో సరిహద్దు దాటిస్తున్నారు.

వరించిన.. విలువ ఆధారిత ఆలోచన

ప్రకృతి సేద్యంతో సాగు చేసిన వరి

కృష్ణ

నలుగురిలా 'సాగు'తే నష్టాల ఊబిలో చిక్కుకుంటారు. ప్రత్యేకత ఉంటేనే లాభాలు మూటగట్టుకోవచ్చని గుర్తించారు కోసిగి మండలం కోలమాన్‌పేటకు చెందిన కృష్ణ. బీటెక్ చదివిన ఆయన తన 60 ఎకరాల భూమిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఇందుకు 60 దేశవాళీ గోవులు పెంచుతున్నారు. వీటి నుంచి సేకరించిన పేడ, మూత్రాన్ని పొలంలో చల్లి సేద్యం చేస్తున్నారు. పురుగు, తెగుళ్ల నివారణకు కషాయాలు పిచికారీ చేస్తారు. సాధారణ విధానంలో ఎకరానికి రూ.30వేల పెట్టుబడి కాగా.. ప్రకృతి వ్యవసాయంతో ఎకరానికి రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పెట్టుబడి వస్తోంది.

– న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం, ఎమ్మిగనూరు వ్యవసాయం

● పండించిన ధాన్యాన్ని కొన్ని నెలల పాటు నిల్వ ఉంచి కొంత మగ్గిన తర్వాత మర పట్టించి బియ్యం అమ్ముతున్నారు. సాధారణ రకం బియ్యం కంటే మార్కెట్లో క్వింటా రూ.2వేలు అధికంగా ధర పలుకుతోంది.
● 40 ఎకరాల్లో పండించిన బియ్యాన్ని హైదరాబాద్, బెంగళూరు, దిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాలతోపాటు ఉభయ రాష్ట్రాల్లోని పట్టణాల్లోని వినియోగదారులు, వ్యాపారులకు విక్రయిస్తున్నారు.
● ఈ ఏడాది ఎకరానికి 21 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మర పట్టించగా.. 14క్వింటాళ్లు బియ్యం అయ్యాయి. క్వింటా రూ.8 వేల లెక్కన బియ్యం అమ్మగా ఎకరానికి రూ.1.2 లక్షల వరకు వచ్చింది.
● పెట్టుబడి, కల్లం ఖర్చు ఎకరానికి రూ.30వేలు తీసేసిన ఎకరానికి రూ.80వేల నుంచి రూ.90వేల వరకు ఆదాయం వస్తుందని ఆయన అంచనా వేస్తున్నారు.

నాన్న ఆశయమే వైద్యుడిని చేసింది

● రాష్ట్రస్థాయిలో డా.మనురాజ్ ప్రతిభ

కర్నూలు వైద్య కళాశాలలోని డీవీఎల్ విభాగంలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న డా.శ్రీరంగం మనురాజ్ రాష్ట్ర స్థాయి సదస్సులో పేపర్ ప్రజంటేషన్ విభాగంలో ఉత్తమ అవార్డు అందుకొన్నారు. ఓ కేసు ఆధారంగా పరిశోధనలు చేసి దీనిని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా తన అనుభవాలు వెల్లడించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

ఎన్నో పాఠాలు

ఎందరో చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ కర్నూలు సర్వజన ఆస్పత్రిలో చేరి సేవలు పొందుతున్నారు. నిత్యం చాలా కేసులు చూస్తున్నాం. అవి మాకు ఎన్నో పాఠాలు నేర్పిస్తున్నాయి. కేరళలో చర్మ సంబంధిత వ్యాధులతో ఎక్కువమంది బాధపడుతున్నారు. అక్కడ ఈ విభాగానికి సంబంధించి సరైన వైద్యులు లేరు. అందుకే పీజీలో డెర్మటాలజీలో చేరా. పలు అంశాలపై పరిశోధనలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అవార్డు ఎందుకు వచ్చిందంటే

"30 ఏళ్ల వ్యక్తి మూత్రపిండ సమస్యతోపాటు చర్మం మీద కణితులు రావడంతో ఇబ్బందులు పడుతూ ఈ ఏడాది మార్చిలో కర్నూలు సర్వజన వైద్యశాలలోని డీవీఎల్ విభాగానికొచ్చారు. బయాప్సీ తీసి ప్రయోగశాలకు పంపాం. నివేదికలో క్యాన్సర్ అని వచ్చింది. ఎందుకో అనుమానమొచ్చి మరోసారి జాగ్రత్తగా బయాప్సీ తీసి పంపగా క్యాన్సర్ లేదని తేలింది. దీంతో అవసరమైన వైద్యం అందించి పంపాం. దీన్ని ఆధారంగా తీసుకుని ఇన్‌పేపర్ ఇన్‌కేస్ రిపోర్టింగ్‌లో భాగంగా హెచ్‌వోడీ డా.శ్రీదేవి, డా.గౌతమి తదితరుల ఆధ్వర్యంలో పేపర్ ప్రజంటేషన్ చేశా. దీనికి రాష్ట్రస్థాయిలో అవార్డు లభించినందుకు ఆనందంగా ఉంది.

డాక్టర్ ఎలా అయ్యానంటే..

మాది కేరళ రాష్ట్రం అల్లెప్పి. నాన్న శ్రీనివాసన్ నాయర్ డాక్టర్ కావాలని అనుకున్నారు. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో రైల్వే ఉద్యోగి అయ్యారు. అమ్మ రాజ్యలక్ష్మి గృహిణి. నేను పదో తరగతి చదివే సమయంలో నాన్న తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. డబ్బులు బాగా ఖర్చయ్యాయి. ఆ సమయంలో ఎలాగైనా వైద్యుడు కావాలన్న పట్టుదల వచ్చింది. పదిలో 94 శాతం, ఇంటర్‌లో 95 శాతం మార్కులు తెచ్చుకున్నా.. 2014లో ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్ష రాయగా కొట్టాయం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటొచ్చింది. 2020లో ఎంబీబీఎస్ పూర్తి చేశా. కార్డియో థొరాసిక్ సర్జన్ డా.జయకుమార్ నాకు స్ఫూర్తి. ఆయన నిత్యం 5 నుంచి 6 గంటల పాటు ఆపరేషన్లు చేసి అక్కడే ఉండేవారు. ఆయన్ను చూసి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. 2023లో పీజీ ప్రవేశ పరీక్ష రాయగా 2 వేల ర్యాంకు రాగా కర్నూలు వైద్య కళాశాలలో సీటు లభించింది.

శంకర్.. అండర్-14 సారథి

బ్యాటింగ్‌లో బౌండరీల మోత.. బౌలింగ్‌లో వికెట్ల పతనం.. క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్న వాగి శంకర్ రెడ్డి 2026 జనవరిలో రాజస్థాన్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర జట్టును సారథిగా నడిపించనున్నారు. ఆదోని పట్టణానికి చెందిన ఈ కుర్రాడు ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ కుర్రాడి ఆసక్తిని గమనించి తండ్రి కంబిరెడ్డి ఐదో ఏట నుంచే శిక్షణ ఇప్పిస్తున్నారు. కోచ్ బాలాజీరావు, వెంకటేశ్ పర్యవేక్షణలో బ్యాటింగ్, బౌలింగ్‌లో మెలకువలు నేర్చుకున్నారు. ఇప్పటికే అండర్-12, అండర్-14 క్రికెట్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించారు. 'ఇండియా జట్టుకు ఎంపిక కావడమే తన లక్ష్యమని చెబుతున్నారు" శంకర్ రెడ్డి. – న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

రైలువన్‌దనం

భారతీయ రైల్వే సేవలన్నీ ఒకచోట లభ్యమయ్యేలా సదరు శాఖ రైల్‌వన్ యాప్‌ను రూపొందించింది. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రైల్వే అధికారులు, సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇందుకోసం స్టేషన్లలో సిబ్బందిని పెట్టి ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు.

● గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఫోన్ నంబరు, వివరాలు నమోదు చేయాలి. పలురకాల సేవలు కనిపిస్తాయి.
● టికెట్ ఆప్షన్ ఎంచుకొని రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో వివరాలు నమోదు చేస్తే ఛార్జీల వివరాలు తెలుస్తాయి. ప్రయాణం రద్దయితే ఫైల్ రీఫండ్ ద్వారా డబ్బులు వెనక్కి పొందొచ్చు.
● ప్లాట్‌ఫాం ఆప్షన్‌ను సెలెక్ట్ చేసుకొని టికెట్ తీసుకోవచ్చు. ప్రయాణంలో భోజనాన్ని ఆర్డర్ చేసుకోవచ్చు.
● రైళ్ల వివరాలు, పీఎన్‌ఆర్ స్టేటస్, కోచ్ పొజిషన్, రైలు ఎక్కడుందో ట్రాక్ చేసి తెలుసుకోవచ్చు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

● రైల్ మదత్ ఆప్షన్ ద్వారా ఫిర్యాదులు చేయొచ్చు. ఇతరులు యాప్‌ను వాడకుండా బయోమెట్రిక్ లాక్ చేసుకోవచ్చు.

బాలలకు ఆరోగ్యామృతం

చిన్నారి లోకం బక్కచిక్కుతోంది.. ఎత్తుకు తగ్గ బరువు ఉండటం లేదు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపంతో ఉమ్మడి జిల్లాలో నాలుగు వేల మంది పిల్లలు బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి బాలామృతం అందిస్తోంది.. ఏడు నెలల నుంచి మూడేళ్ల వయసు ఉన్నవారికి నెలకు 2.5 కిలోల బలవర్ధక ఆహారం అందిస్తున్నారు. 'అమ్మ'లకు అవగాహన లేక పిల్లలకు తినిపించడం లేదని గుర్తించారు. దీంతో మరింత ప్రచారం చేయాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు 3,558

మొత్తం చిన్నారులు 1.33 లక్షలు

బాలామృతం ప్యాకెట్

● వేయించిన గోధుమలు, శనగ పప్పు, పాలపొడి, పల్లీలు, అటుకులు, చక్కెర మిశ్రమాన్ని నూనెతో కలిపి బాలామృతం తయారు చేస్తారు.

● కాల్షియం, ఐరన్, విటమిన్-ఏ, బీ1, బీ2, బీ12, విటమిన్-సీ, పోలిక్ యాసిడ్, నియాసిన్, జింక్ తదితరాలు సమృద్ధిగా ఉంటాయి.
● పిల్లలకు దీన్ని తినిపిస్తే శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

.– న్యూస్‌టుడే, కర్నూలు విద్య

ఉచితం మాటున వాగుల లూటీ

నమోదు చేసుకోకుండానే రవాణా ■ తనిఖీలు మరిచిన అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : వాగులు.. వంకలు.. నదుల్లో నీటి ప్రవాహం తగ్గింది.. 'వరద'కు కొట్టుకొచ్చిన ఇసుక నిల్వలపై అక్రమార్కులు కన్నేశారు. 'ఉచిత ఇసుక' ఊడ్చేస్తున్నారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లాలంటే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. 2024 జులై నుంచి ఇప్పటి వరకు కర్నూలు జిల్లా పరిధిలో 1,866 మంది, నంద్యాల జిల్లా పరిధిలో కేవలం 26 మంది స్థానికులు ఇసుక కోసం దరఖాస్తు చేసుకున్నారు.



తుంగభద్ర నదిలో

రిజిస్ట్రేషన్లు అంతంతే..

● ఉచిత ఇసుక విధానం అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు కర్నూలు జిల్లా పరిధిలో 15,369 మంది వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వ శాఖలు.. అన్ని కలిపి ఇసుక కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఈ లెక్కన రోజుకు 30 రిజిస్ట్రేషన్లు కూడా జరగడం లేదు.

● నంద్యాల జిల్లా పరిధిలో 10,419 మంది, సంస్థలు ఇసుక కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నాయి. ఈ లెక్కన పరిశీలిస్తే రోజుకు 20 రిజిస్ట్రేషన్లు కూడా జరగడం లేదు. కానీ వాగులు, వంకలు, నదుల నుంచి రోజూ వేలాది ట్రాక్టర్లలో ఇసుక తరలిపోతుండటం గమనార్హం.

టాస్క్‌ఫోర్స్ ఏమైనట్లు

● ఉచిత ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఛైర్మన్‌గా, జేసీ కన్వీనర్‌గా, పలువురు అధికారులను సభ్యులుగా చేర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటయ్యాయి. ఆయా కమిటీలు అలంకారప్రాయంగా మారాయి. ఏమాత్రం తనిఖీలు చేయడం లేదు.

● మూడుసార్లు పట్టుబడిన వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంది. ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు పరిశీలిస్తే కేవలం 65 వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.

మూడు చోట్ల.. మూడు రకాలుగా దోపిడీ..

● కర్నూలు జిల్లాకు సి.బెళగల్ మండల పరిధిలోని ఐదు డీసిల్టింగ్ పాయింట్లు, నదిచాగి, గుడికంబాలి, మరళి-2 ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక సరఫరా అవుతోంది. డీసిల్టింగ్ పాయింట్లలో టన్ను ఇసుక రూ.202, నదిచాగిలో రూ.40, గుడికంబాలిలో రూ.39, మరళి-2లో రూ.40గా నిర్ణయించారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు, ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఇసుకను వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.

● కర్నూలు నగరానికి ఇటు తుంగభద్ర, అటు హంద్రీ నదులున్నాయి. ఆయా ప్రాంతాల్లో ట్రాక్టర్ ఇసుక రూ.2వేల నుంచి రూ.3,500, రూ.4వేల వరకు అమ్ముకుంటున్నారు.

● నంద్యాల జిల్లా కేంద్రానికి వైఎస్సార్ కడప జిల్లా పెన్నా నది నుంచి ఇసుక సరఫరా అవుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంప్ యార్డుల్లో టన్ను ఇసుక రూ.770కు విక్రయించాల్సి ఉండగా రూ.850, రూ.950కు అమ్ముతున్నారు. ఇక్కడ ఒక ట్రాక్టర్ ఇసుక రూ.4,500 పైగా పలుకుతోంది.

● ఆళ్లగడ్డలో ఇసుక డంప్‌యార్డు నామమాత్రంగా ఉంది. జమ్మలమడుగు నుంచి ప్రైవేటు వ్యాపారులు వచ్చి ఇసుక విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ ఇసుకను రూ.7 వేల నుంచి రూ.7,200కు పైగా అమ్ముతుండటం గమనార్హం.

బస్సులో వస్తాడు.. బైకుతో వెళ్తాడు

❒ అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు
❒ 42 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఐటీఐ చదివాడు.. కొన్నాళ్లు ఎలక్ట్రీషియన్‌గా పనిచేశాడు.. సులువుగా డబ్బు సంపాదించాలన్న ఆశతో మూడేళ్ల నుంచి బైకు చోరీలు చేయడం మొదలుపెట్టాడు.. తన సొంతూరు నుంచి బస్సులో వచ్చి ఎంచక్కా ద్విచక్ర వాహనంపై వెళ్తాడు.. ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.. అదుపులోకి తీసుకుని విచారించి 42 బైకులు స్వాధీనం చేసుకొన్నారు. అనంతపురం జిల్లా రుద్రంపేట కక్కలపల్లెలోని చంద్రబాబునగర్‌కు చెందిన పోతుల జాన్‌ను శుభకార్యాల్లో డెకరేషన్ పని చేసేవాడు. సరిగా పనిచేయకుండా బయట తిరిగేవాడు. తాడిపత్రి తదితర పట్టణాల్లో మారు తాళాలతో బైకులు అపహరించి కొన్ని రోజులపాటు రహస్య ప్రదేశంలో దాచాడు. ఆ తర్వాత తనఖా పెట్టడం.. లేకుంటే రూ.20 వేలు, రూ.30 వేలకు అమ్మేసి సొమ్ము చేసుకోవటం అలవాటుగా చేసుకున్నాడు.

ఇలా పట్టుబడ్డాడు...

● బస్సులో కర్నూలు వచ్చి ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశాల్లో మాటేసి అపహరించడం ఆరంభించాడు. కర్నూలు ఆసుపత్రి ఆవరణ అనుకూలంగా ఉండటంతో ఎక్కువ దొంగతనాలు చేశాడు. బాధితుల ఫిర్యాదు తీసుకున్న కర్నూలు మూడో పట్టణ పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి ఇతనే ఎక్కువసార్లు చోరీ చేసినట్లు గుర్తించారు. కర్నూలులో జాన్ అపహరించిన బైకును కొనుగోలు చేసిన వ్యక్తికి పోలీసులు ఈ-చలానా ద్వారా జరిమానా విధించడం.. అసలు యజమానికి సంక్షిప్త సమాచారం రావటంతో పోలీసులకు తీగ దొరికినటైంది. అతడిని విచారించటంతో జాన్ నేరచరిత్ర బయటపడినట్లు డీఎస్పీ బాబూప్రసాద్, సీఐ శేషయ్య, ఎస్సై ఆశాలు మంగళవారం తెలిపారు.

దివ్యమైన ఆలోచన

తనలాంటి దివ్యాంగులకు ఓ స్వచ్ఛంద సంస్థ ట్రై సైకిళ్లు పంపిణీ చేయాలని నంద్యాల పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో మంగళవారం ఓ కార్యక్రమం చేపట్టింది. సదరు సంస్థ సభ్యుడైన ఓ దివ్యాంగుడు వాటిని సభాస్థలికి తీసుకెళ్లే బాధ్యత భుజానెత్తుకున్నారు. నాలుగు ట్రై సైకిళ్లను ఒకదానికొకటి చిన్నపాటి ప్లాస్టిక్ తాడుతో కట్టి, ఇలా ముందు దానిలో కూర్చుని నడుపుతూ.. మిగితా వాటిని లాక్కెళ్లారు. దివ్యాంగుడి సేవాభావాన్ని చూసిన చుట్టుపక్కల వారు కొనియాడారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

మురుగుతున్న నిధి

■ ప్రజారోగ్య పనులపై ఉదాసీనత

ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, పురపాలికలు, డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పురపాలక సంఘాల్లో నిధులు 'మురుగు'తున్నాయి. బీపీఎస్ 2019, ఎల్‌ఆర్‌ఎస్ 2020 కింద పురపాలికలకు వచ్చిన ఆదాయాన్ని ప్రజారోగ్యానికి ఖర్చు చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించింది. 2024 జులై 7న ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తూ నిధులు విడుదల చేసింది. కాల్వల శుభ్రతకు నిధులిచ్చినా ఇంత వరకు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదు. కాల్వల్లో మురుగు పేరుకుపోయి దోమలు పెరగడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతి పైసాకు లెక్కచెప్పాల్సిందే

● గతంలో మురుగు కాల్వల శుభ్రత పనులంటే గుత్తేదారులకు పండగే. ఎందుకంటే.. కంటికి కనిపించవు, లెక్కకు చిక్కవు. వేసవిలో చేయాల్సిన పనులు అటకెక్కించి, తీరా వర్షాకాలం మొదలయ్యే సమయంలో చేపడతారు. అదీ సాధారణ నిధులు కావడంతో స్థానిక పెత్తనం, కమీషన్లు ఇచ్చి పనులు దక్కించుకోవడం, పైపై పూతలతో చేశామనిపించుకొని, వర్షాలు కురిస్తే.. లెక్కకు చిక్కకుండా, నిధులు పక్కదారి పట్టించేవారు.

● ప్రస్తుతం ఇచ్చిన నిధులపై ప్రతి పైసాకు లెక్క ఉంటుంది. దీంతో పనులు కదలడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఆదోనిలో మురుగు వంకలో పనులు

ఎక్కడ ఎలాంటి పరిస్థితి..

⏩ ఆదోనిలో ఎర్రవంక, ఆవుదూడ వంక 18 కి.మీ. మేర పూడికతీసి రూ.56 లక్షలు ఖర్చు చేశారు. ఇంకా రూ.60 లక్షలు మిగిలాయి. వీటిని ఏటా వార్డులు కలిపి ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసి, ప్రతి గ్రూప్‌కు రూ.10 లక్షల మేర పూడికతీత పనులకు ప్రణాళికలు ఇవ్వాలని సంబంధిత సచివాలయ ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు.

⏩ ఎమ్మిగనూరులో రూ.70 లక్షలిస్తే.. రూ.25 లక్షలతో 36 కి.మీ. మేర మురుగు కాల్వల శుభ్రత పనులు చేపట్టారు. మిగిలిన మొత్తాలకు పనులు చేయాల్సి ఉంది.

⏩ నంద్యాలలో రూ.1.49 కోట్లు కేటాయించగా.. రూ.80 లక్షలు వ్యయం చేశారు. మిగిలిన మొత్తం ఖజనాలో మూలుగుతోంది.

⏩ డోన్‌కు రూ.13 లక్షలు ఇస్తే.. రూ.10 లక్షలతో పనులు చేపట్టారు. మరో రూ.లక్షన్నరకు బిల్లులు రావాల్సి ఉంది. ఇంకా రూ.లక్షన్నర నిధులతో బేతంచెర్ల, బాలికల పాఠశాల రహదారిలో పనులు చేపట్టాల్సి ఉంది.

⏩ ఆళ్లగడ్డకు రూ.30 లక్షలు ఇస్తే, నిధులు మొత్తం ఖర్చు చేశారు. వీటిలో ఆత్మకూరు, గూడూరు పురపాలికలకు ఇచ్చిన నిధులు వెనక్కి తీసుకున్నారు.

అక్రమ మైనింగ్‌పై ఆరా

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలో అక్రమ మైనింగ్ జరుగుతుందన్న సమచారం మేరకు మైనింగ్ జరిగే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. కర్నూలు, అనంతపురం జిల్లాల రీజినల్ విజిలెన్స్ స్క్వాడ్ ఏజీ రాజశేఖర్, ఆర్‌ఐలు సాంబశివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బనగానపల్లె ఏడీ కార్యాలయం ఆర్‌ఐ రెడ్డప్ప బేతంచెర్ల చెక్‌పోస్టు తనిఖీ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. మండలంలోని గూటుపల్లె, ఆర్‌ఎస్ రంగాపురం, ముద్దవరం, తవిశికొండ, ముసలాయిచెరువు, వీరాయిపల్లె తదితర ప్రాంతాల్లో గనులను తనిఖీ చేశారు. ఎక్కడా అక్రమ మైనింగ్ జరగడం లేదని అధికారులు వెల్లడించారు.

పల్లె బాట

● రూ.156.64 కోట్ల కేటాయింపు

గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న రహదారులకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. 'సాస్కి' పథకం కింద రూ.156 కోట్లు వెచ్చించి పల్లె దారులను బాగు చేయనున్నారు. ఏ ఏ రహదారులను బాగు చేయాలో ఇప్పటికే అధికారులు గుర్తించారు. మొత్తం 293.519 కి.మీ. మేర గ్రామీణ రహదారులను బాగు చేయనున్నారు. పనులకు ఆమోదం రావడంతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు. వేసవి ముగిసేలోగా పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరం, నంద్యాల పట్టణం

అంశం	కర్నూలు	నంద్యాల
పనులు	27	44
కి.మీ	115.409	178.110
నిధులు (రూ.కోట్లు)	62.67	93.97

ఏ నియోజకవర్గంలో ఎన్ని

● ఆదోని నియోజకవర్గంలో ఆరు, ఆలూరు-4. కోడుమూరు-5, మంత్రాలయం-5, పాణ్యం-2, పత్తికొండ-2, ఎమ్మిగనూరులో మూడు రహదారులు అభివృద్ధి చేయనున్నారు.
● ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నాలుగు, బనగానపల్లి-7, డోన్-6, నందికొట్కూరు-6, నంద్యాల-11, పాణ్యం-3, శ్రీశైలం నియోజకవర్గ పరిధిలో ఏడు పనులకు నిధులు మంజూరయ్యాయి.

13న నవోదయ ప్రవేశపరీక్ష

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జవహర్ నవోదయలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు 24 కేంద్రాలను ఎంపిక చేసినట్లు బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ పద్మావతి వెల్లడించారు. ● ఉమ్మడి జిల్లాలో 6469 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ● ఈనెల 13వ తేదీన ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుంది.

● కర్నూలులో 15, నంద్యాలలో 9 పరీక్ష కేంద్రాలు ఎంపిక చేశారు. ● అభ్యర్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి.
● ప్రవేశ కార్డు తప్పని సరిగా తీసుకెళ్లాలి.
● ఏమైనా సమస్యలు ఉంటే 085212-29454 సంప్రదించాలని కోరారు.

నీరింకిన పనులు

● అస్తవ్యస్తంగా జల్‌జీవన్

ప్రతి గ్రామీణ కుటుంబానికి నిత్యం 55 లీటర్ల స్వచ్ఛమైన నీరు అందించేందుకు చేపడుతున్న జల్‌జీవన్ పనులు ముందుకు కదలడం లేదు. బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. మరికొన్ని పనులు నిదానంగా సాగుతున్నాయి. ఆగిన పనుల పరిస్థితిపై నివేదిక రూపంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వేసవి ప్రారంభం నాటికి పనులు పూర్తి చేస్తే గ్రామీణులకు తాగునీటి కష్టాలు తీరుతాయి.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, కర్నూలు నగరం

కర్నూలు	అంశం	నంద్యాల
423	మొత్తం పనులు	473
173.45	విలువ (రూ.కోట్లు)	101.66
318	పూర్తి అయినవి	156
93	పురోగతిలో ఉన్నవి	72
1,38,583	కుళాయి కనెక్షన్లు	1,38,031
49	ఓహెచ్‌ఎస్‌ఆర్	54
801	పైపులైన్లు (కి.మీ)	766

కొన్ని రద్దు.. మరికొన్ని ఆగి

● కర్నూలు జిల్లాలో తొలుత 1,491 పనులు ప్రతిపాదించగా అందులో 1,068 రద్దయ్యాయి. నంద్యాల జిల్లాలో 1,556 పనుల్లో 1,135 రద్దయ్యాయి.

● కర్నూలు జిల్లాలో 276 కి.మీ. పొడవునా పైపులైను వేయాల్సి ఉంది. ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు 8 నిర్మాణంలో ఉండగా మరో నాలుగింటిపై స్పష్టత లేదు.

● నంద్యాలలో 1,077 కి.మీ. పైపులైను పనుల్లో ఇంకనూ 311 కి.మీ.లు పూర్తవ్వాల్సి ఉంది. ఓహెచ్‌ఎస్‌ఆర్‌లలో 12 నిర్మాణంలో ఉండగా.. మరో ఆరు పనులు అతీగతీ లేకుండా పోయాయి.

నీరుగార్చిన వైకాపా

● జల్‌జీవన్ పథకాన్ని కేంద్రం 2019లో ప్రవేశపెట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం చొప్పున నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో నాటి వైకాపా ప్రభుత్వం వాటా చెల్లించలేదు. పథకం గడువు పూర్తవుతున్నా స్పందన రాకపోవడంతో చాలాచోట్ల పనులు రద్దయ్యాయి.

● ఉమ్మడి జిల్లాలో జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు అస్తవ్యస్తంగా మారాయి. పనులు చేపట్టిన గుత్తేదారులు అక్రమాలకు పాల్పడ్డారు. దీంతో కూటమి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. చాలా చోట్ల అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

దిమ్మెలో దాగిన అక్రమాలు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు గ్రామంలో రూ.20 లక్షలతో జల్‌జీవన్ పథకం కింద ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. 300 కుళాయిలకు నీటి సరఫరాకు ఏర్పాటు కూడా చేశారు. కానీ, కుళాయి ఎత్తుకు తగినట్లు కాకుండా సగం వరకే సిమెంట్ దిమ్మె నిర్మించారు. వాటిలోనూ నాణ్యత పాటించకపోవడంతో కొన్నిచోట్ల దిమ్మెలు కూలిపోతున్నాయి. గృహాలు లేని ప్రదేశంలోనూ ఇష్టానుసారంగా కుళాయిలు ఏర్పాటు చేశారు.

(c) eenadu

పంట పండింది

పంట పండించిన రైతే స్వయంగా విక్రయించి లాభాలు గడిస్తున్నారు. ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన రైతు రామలింగప్ప రెండెకరాల్లో వంకాయ పంట సాగు చేశారు. మొదటి కోతలో 8కిలోలతో నింపిన 120 బస్తాల దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో 8 కిలోల బస్తాను రూ.80లకు వ్యాపారులు అడగడంతో ఖర్చులు కూడా రావని తిరిగి వచ్చారు. ఆటోను గోనెగండ్లలో నిలిపి కిలో రూ.30 చొప్పున విక్రయానికి పెట్టారు. మధ్యాహ్నానికే వంకాయ బస్తాలన్నీ ఖాళీ కావడంతో రైతు సంతోషం వ్యక్తం చేశారు. మార్కెటులో దళారి వ్యవస్థ వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నేరుగా విక్రయించడంతో రైతుతో పాటు వినియోగదారులకు మేలు చేకూరింది. –న్యూస్‌టుడే, గోనెగండ్ల

మహానందీశునికి నిత్య కల్యాణ సేవ

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందిలో మంగళవారం గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు నిత్య కల్యాణ సేవా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితులు నాగేశ్వరశర్మ గణపతి పూజ, పుణ్యహవాచనం, కంకణధారణ, మాంగల్యధారణ, తలంబ్రాలు వంటి కార్యక్రమాలను వేదోక్తంగా చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కల్యాణ సేవలో పండితులు, భక్తులు

సూర్యఘర్ పథకంలో పురోగతి సాధించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో జిల్లా అంచనాల మేరకు పురోగతి సాధించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజకుమారి విద్యుత్తు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం సూర్యఘర్ పథకంపై ఈఈలు, డీఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్షించారు. ఎస్‌ఈ సుధాకర్, ఎల్డీఎం రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో లక్ష్యానికి అనుగుణంగా పురోగతి సాధించాలన్నారు. నంద్యాల, రుద్రవరం, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, అవుకు, సంజామల, బనగానపల్లె రూరల్, ఆత్మకూరు గ్రామీణం, శ్రీశైలం, ప్యాపిలి మండలాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, విద్యుత్తు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమయ్యే రుణ సహాయం బ్యాంకుల ద్వారా సులభంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సింగిల్ డెస్క్ ద్వారా సమర్పించిన దరఖాస్తులను పరిష్కరించి నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ. .కొత్త పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆర్.కృష్ణాపురంలో హస్తకళల స్టోన్ వ్యాపారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నాలుగు కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. పీఎంఈజీపీ కింద కేటాయించిన 137 లక్ష్యాల్లో కేవలం 59 మాత్రమే పూర్తయ్యాయని చెబుతూ. . మిగిలిన వాటిని ప్రాధాన్యంతో పూర్తి చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం అర్హులకు ఆర్థిక సహాయం అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహకానికి పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్తు ఛార్జీ, వాణిజ్య పన్నుల రాయితీలు వంటి పథకాల ద్వారా జిల్లాలో 9 యూనిట్లకు రూ.35.41 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ మహబూబ్ బాషా, ఎల్డీఎం రవీంద్రకుమార్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో కలెక్టర్ రాజకుమారి

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్య, కుటుంబ సంక్షేమంపై నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డా.బైరెడ్డి శబరి పాల్గొన్నారు. దిల్లీలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన 163 డిమాండ్ల (గ్రాంట్స్) నివేదికను పరిశీలించినట్లు తెలిపారు. వివిధ సిఫార్సులు, పరిశీలనకు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై 170వ నివేదికపై చర్చించడం జరిగిందని వివరించారు.

సమావేశంలో శబరి

ANDHRA PRADESH SOLAR POWER CORPORATION PVT LTD
(A Joint venture company of Government of A.P and Government of India)

e - Procurement Tender Notice

APSPCL invites tender for the work "KUMSP (1000 MW) – Providing barbed wire fencing for 270 Kwp solar plant near GLSR at Kurnool Ultra mega solar park (1000 MW), Gani & Sekunala Villages of Nandyala and Kurnool District, A.P." Approximate Value of Work Rs. 5.16 Lakh. Schedule Available Date & Time: 10.12.2025 from 05.00 P.M. For details visit: www.apspcl.ap.gov.in (or) www.apeprocurement.gov.in

సహోదరుల సత్తా

☛ ఫుట్‌బాల్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎదుటి క్రీడాకారుల బంతి దొరకకుండా గోల్స్ చేస్తూ అన్నాదమ్ముళ్లు ప్రతిభ చాటుతున్నారు. ఫుట్‌బాల్ పోటీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారు. స్థానిక మైదానంలో చిచ్చర పిడుగులా కదిలి గోల్స్ చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అన్నాదమ్ముళ్లు ఫుట్‌బాల్ పోటీల్లో రాణించి అబ్బురపరుస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన నరసింహారాజు, లక్ష్మీ కుమారులు సంజయ్ లక్ష్మణ్‌రాజ్, అభిరామ్ రాజ్‌లు ఫుట్‌బాల్ ఆటలో చిన్నప్పటి నుంచి సాధన చేశారు. తండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు. రాష్ట్రంతో పాటు, జాతీయ స్థాయిలో సత్తా చాటారు.

గోల్స్ చేసి పతకాలు సాధించి - సంజయ్ లక్ష్మణ్ రాజ్, ఇంటర్

పదేళ్ల పాటు సాధన చేశాను. ప్రస్తుతం విజయవాడలో ఇంటర్ చదువుతున్నాను. రాష్ట్ర స్థాయి అండర్-19 పోటీలు సెప్టెంబరు 23,24,25వ తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగాయి. వీటిలో కృష్ణా జిల్లా తరపున పాల్గొని అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం జట్లతో తలపడ్డాను. రెండు గోల్స్ సాధించి ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికయ్యాను. అనంతరం జమ్ముకశ్మీర్‌లో అక్టోబర్ 6వ తేదీన జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొని ఉత్తమ క్రీడాకారుడిగా ప్రతిభ పురస్కారం అందుకున్నా. అంతకుముందు స్కూల్‌గేమ్స్‌లో 2023-24 ఏడాది జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజయవాడ, గుంటూరు, విశాఖ పట్టణం.. జాతీయ స్థాయిలో జమ్ముకశ్మీర్, బెంగళూరు, జార్ఖండ్‌లో జరిగిన పోటీల్లో సత్తా చాటాను. జాతీయ స్థాయి పోటీలకు సాధన చేస్తున్నా.

జట్టు విజయమే లక్ష్యం - అభిరామ్‌రాజ్, ఎమ్మిగనూరు

క్రీడలంటే ఇష్టం. ఇంటర్ పూర్తి కావడంతో ప్రస్తుతం లాంగ్ టర్మ్ కోచింగ్‌తో పాటు ఫుట్‌బాల్ క్రీడలో రాణిస్తున్నా. పదేళ్లుగా సాధన చేశా. నాన్న నేర్పిన శిక్షణతో జిల్లా, జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చా. నాలుగేళ్లలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ పురస్కారాలు తీసుకున్నా. అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి, అండర్ 17 విభాగంలో విజయవాడ, గుంటూరులో జరిగిన వాటిలో బంగారు పతకం సాధించా. అండర్-17 స్కూల్ గేమ్స్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఏపీ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించా. అండర్-17 స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి పోటీలు అండమాన్ నికోబార్‌లో జరిగాయి. పశ్చిమ బెంగాల్, కేరళ జట్లపై విజయం సాధించి ప్రతిభ చాటాను. అండర్-19 విభాగంలో స్కూల్‌గేమ్స్ గుంటూరులో జిల్లా స్థాయిలో పోటీల్లో కర్నూలు జట్టు కెప్టెన్‌గా వ్యవహరించి మూడోస్థానం సాధించాం. అండర్-19 విభాగంలో ఏపీ తరఫున మణిపూర్ రాష్ట్రంలో జరిగిన వాటిలో జార్ఖండ్, కేరళ, ఇతర జట్లను ఓడించడంతో ప్రతిభ సాధించాం.

నైపుణ్యాభివృద్ధికి అనుగుణంగా కోర్సులు రూపొందించండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడానికి యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను జనవరి మూడవ వారంలో ప్రారంభించేలా చర్యలు జరుగుతున్నట్లు కలెక్టర్ రాజకుమారి వెల్లడించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాస్థాయి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సలహా కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. యువతలో నైపుణ్యం పెంచి వారు స్వయం ఉపాధి సాధించేలా కోర్సులు రూపొందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజరు నరసింహారావు, ఎల్డీఎం రవీంద్రకుమార్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా గోడపత్రాల ఆవిష్కరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: యువతలో నైపుణ్యాలు పెంచేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో నిర్ణీత లక్ష్యాలు అధిగమించి జాబ్ మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జాబ్ మేళా గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించి, మాట్లాడారు.

వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన డోన్ జాతీయ రహదారిలోని యు.కొత్తపల్లి వంతెన సమీపంలో జరిగింది. జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది. వెనుక నుంచి వచ్చిన వాహనాలు మృతదేహం పైనుంచి వెళ్లడంతో శరీరమంతా ఛిద్రమైంది. గుర్తుపట్టలేని విధంగా ఆ వ్యక్తి శరీర భాగాలు నుజ్జునుజ్జయినట్లు ఎస్సై శరత్‌కుమార్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

లారీల నుంచి డీజిల్ చోరీ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు డీజిల్ చోరీ చేశారు. మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఆత్మకూరు శివారులోని ఆటోనగర్ వద్ద లారీలు నిలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏడు లారీల డీజిల్ ట్యాంకుల మూతలను స్క్రూడ్రైవర్‌తో తెరిచి దాదాపు 250 లీటర్లు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాము తెలిపారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: అదనపు కట్నం కావాలని వేధిస్తున్న భర్త, అత్త, మామలపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై జగన్మోహన్ తెలిపారు. బాధితురాలు, ఎస్సై కథనం ప్రకారం.. బండిఆత్మకూరు గ్రామానికి చెందిన సయ్యద్ ఫర్జానాకు కర్నూలు పట్టణానికి చెందిన అమానుల్లాఖాన్‌తో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలం అన్యోన్యంగా సాగిన వీరి దాంపత్య జీవితంలో సంతానం కలగలేదన్న కారణంతో మనస్పర్ధలు తలెత్తాయి. దీంతో గత ఆరేళ్లుగా భర్త, అత్త రజియా, మామ రసీద్ వేధించడంతోపాటు అదనపు కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేసేవారని బాధితురాలు పేర్కొన్నారు. వేధింపులు తాళలేక ఫర్జానా ఇటీవల పుట్టింటికి వచ్చిందన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు వివరించారు.

మహానందిలో గుడిసె దగ్ధం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది గ్రామంలోని ఈశ్వర్‌నగర్ కాలనీలోగల సుంకులమ్మ ఆలయం వెనకున్న పూరిగుడిసె విద్యుదాఘాతంతో కాలిపోయింది. మంగళవారం రాత్రి నాసరి పొట్టినాగరాజు ఇంట్లో మంటలు చెలరేగాయి. ఇంట్లోని నిత్యావసర వస్తువులతోపాటు కొంత నగదు కాలిపోయినట్లుగా తెలిపారు.

ఆర్డీవో కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లిలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటుకు సన్నహాలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ప్రభుత్వం బనగానపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన నేపథ్యంలో కార్యాలయం కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. పాత తహసీల్దారు కార్యాలయం భవానికి కొత్త హంగులు చేర్చి ఆర్డీవో కార్యాలయం చేసేందుకు పనులు ప్రారంభించారు. మంగళవారం ఆర్అండ్‌బీ ఏఈ హుసేని పాత భవనాన్ని పరిశీలించారు. పాతభవనానికి సుమారు రూ.కోటి రూపాయలు ఖర్చు చేసి భవనం రూపురేఖలు మార్చే ప్రయత్నంలో ఉన్నారు. వచ్చే జనవరిలో ఆర్డీవో కార్యాలయం ప్రారంభించాలని అధికారులు చూస్తున్నారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఏఈ తెలిపారు. బనగానపల్లి, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, సంజామల, అవుకు మండలాలు ఆర్డీవో పరిధిలోకి రానున్నాయి.

ఆర్డీవో కార్యాలయంగా మారనున్న పాత తహసీల్దారు కార్యాలయం

విద్యుత్తు సమస్యలపై రోడ్డెక్కిన రైతన్నలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కరివేన గ్రామంలో విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలంటూ అన్నదాతలు రోడ్డెక్కారు. 25 రోజుల నుంచి విద్యుత్తు సమస్యలు పరిష్కరించకపోవడంతో వందల మంది రైతులు మంగళవారం గ్రామం వద్ద 340-సీ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. దీంతో దాదాపు రెండు గంటల పాటు వాహనరాకపోకలు నిలిచిపోయాయి. ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులకు పడ్డారు. సమాచారం అందుకున్న సీఐ రాము రైతులతో మాట్లాడారు. విద్యుత్తు శాఖ ఈఈకి ఫోన్ చేసి సమస్య వివరించారు. అనంతరం రైతులు విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద మరోసారి ధర్నా చేశారు. ఈఈ జయశంకర్, డీఈ రామ సుబ్రహ్మణ్యాని ఫిర్యాదు చేశారు. గ్రామానికి లైన్‌మెన్ లేరని, నాటిన విత్తనాలకు నీరు పెట్టలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఈఈ గతంలో ఉన్న లైన్‌మెన్ ప్రమాదానికి గురయ్యారని, తాత్కాలిక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.



కరివేన వద్ద జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

యాగంటి ఆలయ పాలకమండలి సభ్యుల నియామక ఉత్తర్వులు

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి పాలకమండలి సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం జీవో విడుదల చేసింది. మౌళీశ్వరరెడ్డి, శ్రీరాములు, రామశేఖర్, సుశీలమ్మ, సురేష్, మంజుల, తిరుమలయ్య, రాజేష్, జయలలిత, సువర్ణలను నియమిస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఆలయ ప్రధాన అర్చకుడు కేయూఎస్‌డీ శర్మను ఎక్స్ అఫీషియో సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది.



యాగంటి ఆలయం

వరి సాగుకు అనుమతి

అవుకు, న్యూస్‌టుడే: అవుకు జలాశయం పరిధిలో వరిసాగుపై నెలకొన్న ఉత్కంఠతకు తెరపడింది. ఈ మేరకు జలాశయం డీఈ మల్లికార్జున సింగ్ మంగళవారం ప్రకటించారు. జలాశయం మరమ్మతులు నేపథ్యంలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలంటూ గత వారంలో అధికారులు చేసిన ప్రకటన రైతును ఆందోళనకు గురిచేసింది. పరిస్థితి గమనించిన మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖరరెడ్డి అధికారులకు సమస్య వివరించడంతో వారు సాగుకు అనుమతిచ్చారు. తిమ్మరాజు చెర్వు, పాలేరు చెరువుల పరిధిలో రెవెన్యూ అధికారులు ప్రకటించిన 16 వందల ఎకరాల్లో మాత్రమే సాగుకు అనుమతిస్తున్నట్లు డీఈ తెలిపారు. ఎస్సార్బీసీ పరిధిలోని మైలవరం కాలువ ఆయకట్టుకు మాత్రం తడుల ప్రకారం నీటిని సమకూర్చనున్నట్లు ప్రకటించారు.

ఆటోలో మరిచిన బ్యాగు అందజేత

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలో ఆటలో వెళుతూ బ్యాగును మరిచిపోయిన ఓ మహిళకు సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి డోన్ డీఎస్పీ శ్రీనివాస్ మంగళవారం బాధితులకు బ్యాగును అందజేశారు. కోట్లవారిపల్లెకు చెందిన బోయ లక్ష్మీదేవితో పాటు నలుగురు కలిసి పని నిమిత్తం రెండు బ్యాగులను తీసుకుని ఆటోలో పాతపేట అంకాలమ్మ గుడి వద్దకు ఎక్కారు. ఓ బ్యాగును తీసుకుని దిగారు. మరో బ్యాగు ఆటోలోనే మరిచిపోవడంతో వారు డోన్ డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వెంటనే వారు ఎక్కిన సమయం, ఆటోను డీఎస్పీ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో చూసి గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను గుర్తించి అతనికి ఫోన్ చేయగా వెంటనే బ్యాగును తీసుకుని వచ్చాడు. డీఎస్పీ శ్రీనివాస్ బాధితులకు బ్యాగును అందజేశారు.



బాధితులకు బ్యాగు అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

యువతి అదృశ్యం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: బండిఆత్మకూరు గ్రామానికి చెందిన 19ఏళ్ల యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. ఈనెల 8వ తేదీన పక్కవీధిలోని కిరాణషాపునకు తన కుమార్తె వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని తండ్రి తెలిపారు. గ్రామంలోని పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

చాగలమర్రి, న్యూస్‌టుడే: మండలంలోని ఎం.తండా గ్రామానికి చెందిన శివరామ్‌నాయక్ అనే వ్యక్తిని మండలంలోని గొడిగనూరుకు చెందిన చరణ్, ఏసయ్యలు కత్తి, డమ్మీ తుపాకితో బెదిరించి కిడ్నాప్ చేసిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ మంగళవారం రాత్రి తెలిపారు. గ్రామానికి చెందిన వెంకటేష్‌నాయక్‌కు చెందిన 4.6 ఎకరాల పొలాన్ని మూడున్నర ఏళ్ల క్రితం రూ.25.8 లక్షలకు రాజునాయక్‌కు విక్రయించాడు. ఆ సమయంలో రాజు నాయక్ రూ.20 లక్షలు ఇచ్చి రూ.5.8 లక్షలు పెండింగ్‌లో పెట్టాడు. 2 నెలల్లోగా పొలం ఆన్‌లైన్ చేయిస్తే మిగిలిన మొత్తం ఇస్తానని తెలిపాడు. అయితే పొలం ఆన్‌లైన్ కాలేదు. వెంకటేష్‌నాయక్ మూడున్నరేళ్లుగా మిగిలిన డబ్బు ఇమ్మని తిరుగుతున్నా.. రాజునాయక్ ఒప్పందం ప్రకారం ఇవ్వనని తేల్చి చెప్పాడు. నగదు ఇవ్వకపోవడంతో వెంకటేష్‌నాయక్ ఆ పొలాన్ని దున్నాడు. దీంతో రాజునాయక్, అతని సోదరి అయిన ఎం.తండా సర్పంచి శంకరమ్మబాయి, బావ లక్ష్మణ్‌నాయక్‌తో కలిసి కిడ్నాప్ పన్నాగం పన్నారు. దీని ప్రకారం గొడిగనూరుకు చెందిన చరణ్, ఏసయ్యలు.. వెంకటేష్‌నాయక్‌కు సోదరుడైన శివరామ్‌నాయక్, మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా సోమవారం కారులో వచ్చి శెట్టివీడు సమీపంలో అడ్డగించి కత్తి, డమ్మీ తుపాకితో బెదిరించి శివరామ్‌నాయక్ కొట్టారన్నారు. ఎవరికైనా చెబితే అంతు చూస్తామని బెదిరించారు. అక్కడి నుంచి శివరామ్‌నాయక్ తప్పించుకుని వచ్చి సోదరుడు వెంకటేష్‌నాయక్‌కు తెలిపి.. స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శివరామ్‌నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చరణ్, ఏసయ్యలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారితో కిడ్నాప్ చేయించినందుకు లక్ష్మణ్ నాయక్, ఎం.తండా సర్పంచి శంకరమ్మ బాయి, సోదరుడు రాజునాయక్‌పై మరో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 8-86-9, 1వ అంతస్తు, ఎల్ఐసి ఆఫీస్ ఎదురు, కె.ఇ. మధన్న నగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందినది మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు మరియు డి. నెం. 8-86-9, 1వ అంతస్తు, ఎల్ఐసి ఆఫీస్ ఎదురు, కె.ఇ. మధన్న నగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222. నందు బ్రాంచి ఆఫీసును కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06 డిసెంబర్ 2025**న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) శ్రీ లలిత మినరల్స్, ప్రొప్రయిటర్ : బి. ముక్కన్న, తండ్రి : బి. బసన్న, హెచ్.నెం. 1-27, బురుజుల (గ్రా), మద్దికెర (మం), కర్నూలు జిల్లా - 518380. **2) బి. లలితమ్మ**, భర్త : బి. ముక్కన్న, హెచ్.నెం. 1-27, బురుజుల (గ్రా), మద్దికెర (మం), కర్నూలు జిల్లా - 518380. **3) బి. వీరేష్**, తండ్రి : బి. కిష్టప్ప, హెచ్.నెం. 1-145, బురుజుల (గ్రా), మద్దికెర (మం), కర్నూలు జిల్లా - 518380.	రుణ ఖాతా నెం. **DHONBTF2212310007** ద్వారా రూ. **27,30,189/-** (అక్షరాలా ఇరవై ఏడు లక్షల ముప్పై వేల నూట ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : **28-06-2025.**

ఆస్తికి యజమాని : బి. ముక్కన్న, డాక్యుమెంట్ నెం. 263/2023.
స్థిరాస్తి వివరములు : కర్నూలు జిల్లా, డోన్ సబ్ డిస్ట్రిక్ట్, డోన్ మండలం, మల్లాపురం, హెచ్/ఓ. చిన్న మల్లాపురం గ్రామ పంచాయితీ మరియు గ్రామ అకౌంట్స్, డ్రై, సర్వే నెం. 297/3 వద్ద మొత్తం ఎకరా 1.33 సెంట్లు మరియు డాక్యుమెంట్ నెం. 1835/2015 ప్రకారం రిజిస్టర్ సేల్ డీడ్ తేది : 19-05-2015 ప్రకారం ఎకరా 1.08 సెంట్ల భూమిని అమ్మిన తర్వాత మిగిలిన 0.25 సెంట్ల భూమి అందలి నిర్మించిన మెస్సర్స్ శ్రీ లత పుల్వరైజెస్‌కి చెందిన మెషినరీ అది చిన్న మల్లాపురం గ్రామం నందు ఉన్నది. **హద్దులు : హెచ్.నెం. 4-158-1 : తూర్పు :** బెస్త ముక్కన్న గారి భూమి, **పడమర :** పెద్ద మల్లాపురం వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** వెంకటేశ్వరరెడ్డి గారి పుల్వరైజెస్ ఫ్యాక్టరీ, **దక్షిణం :** టి. రఘురామయ్య గారి భూమి. పై సరిహద్దుల మధ్య నిర్మించిన జింక్ షీట్ రూఫ్ షెడ్‌కి తూర్పు నుండి పడమరకు 35 అ॥ లేదా 10.64 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 20 అ॥ లేదా 6.08 మీటర్లు మొత్తం కలుపగా 700 చ॥అ॥లు లేదా 77.77 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఫ్యాక్టరీ మరియు దానికి చెందిన అన్ని మెషినరీలు, అన్ని ఫిక్చర్స్ మరియు సౌలభ్య హక్కులతో సహా స్థలము.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ సూచనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగా నైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : డోన్
తేది : 06-12-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 8-86-9, 1వ అంతస్తు, ఎల్ఐసి ఆఫీస్ ఎదురు, కె.ఇ. మధన్న నగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందినది మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు మరియు డి. నెం. 8-86-9, 1వ అంతస్తు, ఎల్ఐసి ఆఫీస్ ఎదురు, కె.ఇ. మధన్న నగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222. నందు బ్రాంచి ఆఫీసును కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06 డిసెంబర్ 2025**న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) వికాస్ రైస్ మిల్, ప్రొప్రయిటర్ : యు. వీర లక్ష్మయ్య, తండ్రి : యు. వీరన్న, హెచ్.నెం. 4-153-17-2, సుందర్ సింగ్ కాలనీ, డోన్, నంద్యాల జిల్లా - 518222. **2) యు. చంద్రకళ**, భర్త : యు. వీర లక్ష్మయ్య, హెచ్.నెం. 4-153 -17-2, సుందర్ సింగ్ కాలనీ, డోన్, నంద్యాల జిల్లా - 518222. **3) ఎస్. మెహబూబ్ వలి**, తండ్రి : ఎస్. అహ్మద్, హెచ్.నెం. 9/155, కొత్తపేట, డోన్, నంద్యాల జిల్లా - 518222.	రుణ ఖాతా నెం. **DHONBTF2309020001** ద్వారా రూ. **66,10,362/-** (అక్షరాలా అరవై ఆరు లక్షల పది వేల మూడు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : **28-06-2025.**

ఆస్తికి యజమాని : యు. వీర లక్ష్మయ్య, యు. చంద్రకళ, డాక్యుమెంట్ నెం. 5680/2023.
స్థిరాస్తి వివరములు : కర్నూలు జిల్లా, డోన్ సబ్ డిస్ట్రిక్ట్, డోన్ మండలం, ధర్మవరం గ్రామ పంచాయితీ, హెచ్/ఓ. డోన్. పెరికీడు గ్రామ అకౌంట్స్ సర్కారు డ్రై సర్వే నెం. 567/3సి2ఎ2 వద్ద ఎకరా 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥లు లేదా 0.405 హెక్టార్లు లేదా 4065.6 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి షీట్ రూఫింగ్‌తో నిర్మించిన రైస్ మిల్. **హద్దులు : తూర్పు :** ఇ. సుంకన్న గారి పంప్, **పడమర :** క్వాలిటీ మినరల్ ఇండస్ట్రీస్ మరియు వర్క్‌షాప్ చెందిన భూమి మరియు చిన్నయ్య గారి భూమి, **ఉత్తరం :** సురేంద్రనాథ్ ట్రేడింగ్ కంపెనీ భూమి మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** శ్రీధర్ రెడ్డి గారి పంపు. పై సరిహద్దుల మధ్య షీట్ రూఫింగ్‌తో నిర్మించిన బిల్డింగ్‌కి తూర్పు నుండి పడమరకు 33 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 52 1/2 అ॥ మొత్తం కలుపగా 1733 చ॥అ॥లు మరియు తూర్పు నుండి పడమరకు 15 అ॥ మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 61 అ॥లు కూడా మొత్తం కలుపగా 915 చ॥అ॥లు మరియు దానిలో పల్వరైజింగ్ మెషీన్ మరియు ఇతర ఉపకరణాలు మొదలైనవి, దానిలో అన్ని సౌకర్యాలు సరైన మార్గంలో అన్ని ఫిక్చర్స్,అనుబంధ స్థలము ఉన్నాయి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ సూచనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగా నైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : డోన్
తేది : 06-12-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 8-86-9, 1వ అంతస్తు, ఎల్ఐసి ఆఫీస్ ఎదురు, కె.ఇ. మధన్న నగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందినది మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు మరియు డి. నెం. 8-86-9, 1వ అంతస్తు, ఎల్ఐసి ఆఫీస్ ఎదురు, కె.ఇ. మధన్న నగర్, డోన్, నంద్యాల జిల్లా - 518222. నందు బ్రాంచి ఆఫీసును కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06 డిసెంబర్ 2025**న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) వికాస్ రైస్ మిల్, ప్రొప్రయిటర్ : యు. వీర లక్ష్మయ్య, తండ్రి : యు. వీరన్న, హెచ్.నెం. 4-153-17-2, సుందర్ సింగ్ కాలనీ, డోన్, నంద్యాల జిల్లా - 518222. **2) యు. చంద్రకళ**, భర్త : యు. వీర లక్ష్మయ్య, హెచ్.నెం. 4-153-17-2, సుందర్ సింగ్ కాలనీ, డోన్, నంద్యాల జిల్లా - 518222. **3) ఎస్. మెహబూబ్ వలి**, తండ్రి : ఎస్. అహ్మద్, హెచ్.నెం. 9/155, కొత్తపేట, డోన్, నంద్యాల జిల్లా - 518222.	రుణ ఖాతా నెం. **DHONBTF2011280001** ద్వారా రూ. **41,08,499/-** (అక్షరాలా నలభై ఒక్క లక్ష ఎనిమిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : **28-06-2025.**

ఆస్తికి యజమాని : యు. వీర లక్ష్మయ్య, యు. చంద్రకళ, డాక్యుమెంట్ నెం. 5692/2020.
స్థిరాస్తి వివరములు : కర్నూలు జిల్లా, డోన్ సబ్ డిస్ట్రిక్ట్, డోన్ మండలం, ధర్మవరం గ్రామ పంచాయితీ, హెచ్/ఓ. డోన్. పెరికీడు గ్రామ అకౌంట్స్ సర్కారు డ్రై సర్వే నెం. 567/3సి2ఎ2 వద్ద ఎకరా 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥లు లేదా 0.405 హెక్టార్లు లేదా 4065.6 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి షీట్ రూఫింగ్‌తో నిర్మించిన రైస్ మిల్. **హద్దులు : తూర్పు :** ఇ. సుంకన్న గారి పంప్, **పడమర :** క్వాలిటీ మినరల్ ఇండస్ట్రీస్ మరియు వర్క్‌షాప్ చెందిన భూమి మరియు చిన్నయ్య గారి భూమి, **ఉత్తరం :** సురేంద్రనాథ్ ట్రేడింగ్ కంపెనీ భూమి మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** శ్రీధర్ రెడ్డి గారి పంపు. పై సరిహద్దుల మధ్య షీట్ రూఫింగ్‌తో నిర్మించిన బిల్డింగ్‌కి తూర్పు నుండి పడమరకు 33 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 52 1/2 అ॥ మొత్తం కలుపగా 1733 చ॥అ॥లు మరియు తూర్పు నుండి పడమరకు 15 అ॥ మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 61 అ॥లు కూడా మొత్తం కలుపగా 915 చ॥అ॥లు మరియు దానిలో పల్వరైజింగ్ మెషీన్ మరియు ఇతర ఉపకరణాలు మొదలైనవి , దానిలో అన్ని సౌకర్యాలు సరైన మార్గంలో అన్ని ఫిక్చర్స్ మరియు అనుబంధ స్థలము ఉన్నాయి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ సూచనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగా నైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : డోన్
తేది : 06-12-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, P.VIJAYA (Old Name) H.No. 45/142-A69-4, Prem Nagar, V.R.Colony Road No.2, Kurnool (Dist.), A.P. Have Changed My Name As PAREDDY VIJAYA NIRMALA REDDY (New Name) W/o. Pareddy Shiva Shankar Reddy.

I, P.SHIVA SHANKAR REDDY (Old Name) H.No.45/142-A69-4, Prem Nagar, V.R. Colony Road No.2, Kurnool (Dist.), A.P. Have Changed My Name As PAREDDY SHIVA SHANKAR REDDY (New Name) S/o. Sada Siva Reddy.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ: 20k. ✆ 89776 39662, 89776 39663.

కర్నూలులోని ప్రముఖ మహిళా కళాశాల హాస్టల్ నందు ఉండి పనిచేయుటకు లేడీ హాస్టల్ వార్డెన్స్ కావలెను. భోజన &వసతి సౌకర్యం కల్పించబడును. అనుభవంగలవారికి ప్రాధాన్యత. ✆ 8919234655.

కర్నూలు నగర మరియు పరిసర ప్రాంత నిరుద్యోగులకు శుభవార్త: కర్నూలు & చుట్టు ప్రక్కల ప్రాంతాలలో AIRTELలో పని చేయుటకు యువత కావలెను. జీతం: 15,000/- నుంచి 40,000/-. స్మార్ట్ ఫోన్ & బైక్ తప్పనిసరి. సంప్ర: 91549 23318, 99661 33188, 99494 45351.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారిగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్ కావలెను. కర్నూలు. సం॥.7075184999, 9059855449.

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher to teach 8th to 10th in CBSE School at Jadcherla. Please Contact ✆ 94904 10009, 99853 46485.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల ఆర్టీసీ డివిజన్ పరిధిలో సమస్యలున్నాయా?

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల ఆర్టీసీ డివిజన్ పరిధిలో సమస్యలున్నాయా.. బస్టాండులో తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యంగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారా.. ఉచిత బస్సు పథకంలో మహిళా ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు.. బస్సుల రాకపోకలకు సంబంధించి, ఇతర సమస్యలను ఆర్టీసీ డీఎం మాధవీలత దృష్టికి తీసుకురావచ్చు. ఇందుకోసం 'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమం ద్వారా ప్రయాణికులకు అవకాశం కల్పిస్తోంది. మీరు ఫోన్ చేసి నేరుగా మీ సమస్యలను డీఎం దృష్టికి తీసుకెళ్లవచ్చు.

తేదీ: 10.12.2025
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నంబరు: 99592 25800

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

పోషకాహారంతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: పోషకాహారం తీసుకుంటే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ సవిత సూచించారు. ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: నంద్యాల పట్టణంలో నౌమన్‌నగర్ అబ్దుల్లా గ్రీన్‌సిటీలో వీధిదీపం వెలగడంలేదు. - **సలాంనాయక్**

✔: నూతన దీపాన్ని ఏర్పాటు చేస్తాం.
- **పవన్‌కుమార్ పురపాలక డీఈ**

?: పట్టణంలో నాగులకుంటరోడ్డు, వివేకానంద కాలనీలో కుక్కల బెడద అధికమైంది. - **ధను, రాంబాబు**

?: దేవనగర్‌లో దోమల బెడద అధికమైంది. - **దస్తగిరి**

✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయించి ఫాగింగ్ చేయిస్తాం. కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. - **లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

ఆత్మకూరు పట్టణం: ?: మార్కెట్‌యార్డు నుంచి సాయిబాబానగర్‌కు వెళ్లే మార్గంలో లీకేజీ కోసం గుంత తవ్వి, పూడ్చలేదు. - **సాంబయ్య, స్థానికుడు**

✔: లీకేజీకి మరమ్మతులు చేయించి గుంత పూడ్చివేయిస్తాం. - **షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.**

?: గౌడు కేంద్రంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. తోపుడుబండ్లు రోడ్డుపైనే నిలపటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - **రఫిక్, వాహనదారుడు.**

✔: కానిస్టేబుళ్లను నియమించి ట్రాఫిక్ నియంత్రిస్తాం.
- **నారాయణరెడ్డి, ఎస్సై**

మిడుతూరు, న్యూస్‌టుడే : ?: మండల కేంద్రం మిడుతూరులోని దూదేకుల కాలనీలో వీధి దీపాలు వెలగక రాత్రిళ్లు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించగలరు. - **మౌలాలి, మిడుతూరు.**

✔: కొత్త వీధి దీపాలు అమర్చేందుకు ఇప్పటికే సర్పంచితో మాట్లాడాం. కొత్తవి రాగానే వెలగని చోట వాటిని అమర్చి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.
- **కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.**

?: మండలంలోని చౌట్కూరు బీసీ కాలనీలో మురుగు రోడ్లపైనే నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. సమస్యను పరిష్కరించాలి. - **రమణమ్మ, చౌట్కూరు.**

✔: రోడ్లపై మురుగు పారకుండా చర్యలు చేపట్టి, సమస్యను పరిష్కరిస్తాం. - **వినయ్, తాత్కాలిక కార్యదర్శి, చౌట్కూరు.**

ప్రతిభ చూపి.. బహుమతులు పొంది

వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న ఆదిత్య కళాశాల విద్యార్థి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సుమిత్ర

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు వక్తృత్వ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపడంతో పోటీతత్వం నెలకొంటుందని ఆదిత్య జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుమిత్ర స్పష్టం చేశారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై ఆదిత్య జూనియర్ కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు చరణ్‌సాయి, శిరీష, విజయ దీపికలకు ధ్రువీకరణ పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆదిత్య కళాశాల అధ్యాపకులు మౌలాలి, సురేఖ, విజయకుమార్ పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన విభిన్న ప్రతిభావంతులు

గడివేముల, న్యూస్‌టుడే: రాష్ట్రమంత్రులు పయ్యావుల కేశవ్, నారాయణను విభిన్న ప్రతిభావంతులు కలిశారు. నంద్యాల జిల్లా తెదేపా విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు రమణారెడ్డికి చెందిన పింఛన్‌ను వైకాపా ప్రభుత్వంలో తొలగించారని అమరావతిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయనకు త్వరలోనే పింఛను పునరుద్ధరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీఆర్‌డీఏ కార్యాలయంలో మంత్రి నారాయణను కలిసి సమస్యలు వెల్లడించారు. తెదేపా విభిన్నప్రతిభావంతుల సంఘం ప్రధాన రాష్ట్ర కార్యదర్శి ఎల్లప్ప, నంద్యాల జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి పాల్గొన్నారు.

కన్నీటి కష్టాలు

❖ జల్‌జీవన్ పనుల్లో జాప్యంతో ఇబ్బందులు

చాపిరేవుల(నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లోని ప్రజలందరికీ తాగునీరు అందించేందుకు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నాయి. కానీ, కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు ఉదాహరణ నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామం.

- చాపిరేవుల గ్రామానికి జల్‌జీవన్ మిషన్ కింద రూ.43 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వాటిలో రూ.33 లక్షలు మాత్రమే ఖర్చు చేసి మమ అనిపించారు. గ్రామంలో పైపులైన్లు సరిగా లేక, పైపులైన్లలో నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- ఫరూక్‌నగర్‌లోని ఓ వీధిలోకి తాగునీటి పైపులైను ద్వారా రావడం లేదు. కాలనీవాసులు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఏడాది నుంచి చేతి పంపు నుంచే నీరు తెచ్చుకొంటున్నారు. చేతి పంపు మరమ్మతుకు గురైతే అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో రూ.మూడు వేలు వసూలు చేసుకొని మరమ్మతు చేయించుకున్నట్లు ఈ వీధిలోని మహిళలు చెబుతున్నారు.

ఫరూక్‌నగర్‌లో చేతి పంపు వద్ద నీటి కోసం ఉన్న మహిళలు

చేతిపంపు నుంచి తెచ్చుకుంటున్నాం - మద్దమ్మ చాపిరేవుల

చాపిరేవుల గ్రామంలోని రైస్ మిల్లుకు ఎదురుగా ఉన్న బోయపేటకు పైపులైనులో తాగునీరు రావడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రధాన రహదారిలో ఉండే చేతిపంపు నుంచి నీరు తీసుకురావాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి నీటి కష్టాలు తొలగించాలి.

శ్రీశైలం ఆనకట్ట ఉన్నా..

పరిశీలన

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం ఆనకట్ట అందుబాటులో ఉన్నా.. సున్నిపెంట గ్రామ ప్రజలకు తాగునీరు సమస్య తీవ్రంగా ఉంది. స్థానికంగా 27వేల జనాభా కలిగిన ప్రాంతం. ఈ ప్రాంతంలోని ప్రజలు తాగునీరు సమస్య తీవ్రంగా ఉండటంతో జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయి పైపులైన్ వేసేందుకు రూ.5 కోట్లు మంజూరు చేశారు. గ్రామంలో ఇప్పటివరకు 30 శాతం వరకు పనులు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పైపులైన్ పనులు దాదాపు 30 కిలోమీటర్ల మేర చేయాలి. కాలనీలో ఇప్పటి వరకు 6 కిలోమీటర్ల మేర పనులు చేపట్టారు. ఇంటింటి కొళాయి పనులు పూర్తయితే 28వేల మంది జనాభాకు తాగునీరు అందుతుంది.

బండ పగిలి.. రాకపోకలకు ఇబ్బంది

నంద్యాల పట్టణంలోని గిరినాథ్ సెంటర్‌లో నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారిలో మ్యాన్‌హోల్‌పై ఉన్న బండరాయి పగిలి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు రాత్రి సమయంలో దూరం నుంచి గమనించక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై కప్పును ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

అల్లుకున్న ప్రమాదం

నంద్యాల పట్టణం సింగ్ కాలనీలో విద్యుత్తు నియంత్రిక, పక్కనే స్తంభానికి పిచ్చిమొక్కలు ప్రమాదకరంగా అల్లుకున్నాయి. దీనితో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి నియంత్రిక, స్తంభానికి పాకిన పిచ్చిమొక్కలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని మోడల్ స్కూల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు అపరిశుభ్రంగా మారడంపై విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇటీవల జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశానికి వచ్చినప్పుడు వీటిని పరిశీలించిన తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు. [illegible] అసంపూర్తి ప్రహరీ నిర్మాణం, ఇతర వసతుల కొరతతో ఉండటంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, తిమ్మాపురం(మహానంది)

వంతెనను త్వరగా పూర్తి చేయాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో మొదలైన బ్రిడ్జి పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదని, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకుడు రమేష్ డిమాండు చేశారు. జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామ సమీపంలో వంతెనను సందర్శించారు. వారు మాట్లాడుతూ.. జూపాడుబంగ్లా, పాములపాడు బ్రిడ్జి పూర్తి చేయించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

బ్రిడ్జిని చూపుతున్న సీపీఐ నాయకులు

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

న్యాయవాదులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు కోర్టు ఆవరణలో ఈనెల 13వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య న్యాయవాదులకు సూచించారు. కోర్టు ఆవరణలో మంగళవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ..ప్రతి కేసును రాజీమార్గంలో పరిష్కరించుకునే విధంగా కక్షిదారులతో మాట్లాడాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శరభయ్య, ఏజీపీ మహేశ్వరుడు, ఏపీపీ సుస్మిత, సీనియర్, జూనియర్ లాయర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మిడుతూరు: రబీలో శనగ పంటను పచ్చ పురుగు ఆశించిందని ఏడీ గిరీష్, ఆర్ఏస్ అధి శాస్త్రవేత్త శివరామకృష్ణ అన్నారు. మిడుతూరు, పీరుసాహెబ్‌పేట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి పీరునాయక్ నిర్వహించారు. ఏడీఏ, శాస్త్రవేత్తలు శనగ, జొన్న పంటలను పరిశీలించారు. శనగలో పచ్చ పురుగు నివారణకు ఇమామెక్టిన్ గ్రాము, లీటర్ నీటిలో కలపాలని, ఎండు తెగులు నివారణకు సాఫ్ అనే మందును పిచికారీ చేయాలని సూచించారు.

పగిడ్యాల: డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి మురళీధర్ హెచ్చరించారు. ఎవరైనా అధిక ధరలకు అమ్మితే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

మిడుతూరు: చిన్న వయసులోనే వివాహం చేసుకుంటే బాలికలు తమ హక్కులు కోల్పోతారని బాల సంరక్షణ అధికారి శ్రీనివాస్ అన్నారు. మిడుతూరులోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

గాజులపల్లె(మహానంది): మహానంది మండలం గాజులపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 'బాల్య వివాహ ముక్త్ భారత్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీవో కోటేశ్వరమ్మ పాఠశాలలో మానవహారంగా ఏర్పడి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

బొల్లవరం (మహానంది): పంటల పెరుగుదల కోసం విచక్షణా రహితంగా ఎరువులు వాడరాదని మండల వ్యవసాయాధికారి బీ. నాగేశ్వరరెడ్డి సూచించారు. తమడపల్లె, ఉల్లిగడ్డల బొల్లవరం గ్రామాల్లో మంగళవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఆత్మకూరు: ఆత్మకూరు సీఎస్ఐ చర్చి వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్నబాల, సంతోష్‌బ్యూల మాతలను ఆత్మకూరు పట్టణంలో ఊరేగింపుగా ఇందిరానగర్ చర్చి వరకు తీసుకెళ్లారు. ప్రార్థనలు నిర్వహించారు.

నందికొట్కూరు: ఆదర్శ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, పోరాట యోధులైన మాదాల నారాయణస్వామి ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు నరసింహులు పిలుపునిచ్చారు. పట్టణంలోని కార్యాలయంలో మాదాల చిత్రపటానికి నివాళి అర్పించారు.

ఆత్మకూరు: తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంఈవోలు, మున్సిపల్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల అపార్ ఐడీల విషయంపై చర్చించారు.

నందికొట్కూరు: అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి ఈనెల 12న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్, సహాయకుల అసోసియేషన్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ తెలిపారు. నందికొట్కూరు సీడీపీవో మంగవల్లికి వినతిపత్రం అందజేశారు.

నంద్యాల పాతపట్టణం: పద్మావతీనగర్ డీఎస్ఏ స్టేడియంలో ఈనెల 11న జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జూడో అసోసియేషన్ ఛైర్మన్ సుధాకర్ తెలిపారు.

ఖాజీ నియామకపత్రం అందజేత

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు గ్రామీణ, పట్టణానికి ప్రభుత్వ ఖాజీగా మౌలానా మహమ్మద్ సైఫుల్లా రహీం నియమితులయ్యారు. అల్లూరు గ్రామంలోని మాండ్ర నివాసంలో మంగళవారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఖాజీ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ముస్లిం ఎమ్మెల్యేలు, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో ఛైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డిని సన్మానించారు. బ్రాహ్మణకొట్కూరు మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఖాజామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సైఫుల్లాకు ఖాజీ నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

దివ్యాంగులకు సైకిళ్ల పంపిణీ

గాజులపల్లె, (మహానంది), న్యూస్‌టుడే: మండలంలోని గాజులపల్లె గ్రామానికి చెందిన దివ్యాంగులు హుస్సేన్, బాల నరసింహులకు మూడు చక్రాల సైకిళ్లను జనసేన నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో మంగళవారం డిజేబుల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్‌వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. నెల క్రితం 'ఈనాడు'లో ప్రచురితమైన ప్రత్యేక కథనంపై జనసేన నాయకులు స్పందించారు. నాయకులు కొండమల చక్రపాణి, దూదేకుల పెద్దమురళి పాల్గొన్నారు.

రోళ్లపాడు అభయారణ్యం పరిరక్షణకు కృషి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రోళ్లపాడు అభయారణ్యం పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు గ్రీన్‌కో జనరల్ మేనేజర్ శరత్‌చంద్ర తెలిపారు. వెలుగోడు రేంజ్ పరిధిలోని రోళ్లపాడు అభయారణ్యంలో మంగళవారం డీడీ విఘ్నేష్ అపావ్, సబ్ డీఎఫ్‌వో పీటీ బబిత, గ్రీన్‌కో సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో పాల్గొన్న శరత్‌చంద్ర

"మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం"

నిరసన తెలుపుతున్న నాయకులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పంటలకు మద్దతు ధర కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షుడు మహబూబ్‌బాషా విమర్శించారు. బస్టాండు ఎదురుగా శిబిరం ఏర్పాటు చేసి మొక్కజొన్న కంకులు, వరి, పత్తి గింజలను టేబుల్‌పై ఉంచి నిరసన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామంటూ రైతులను మోసం చేసిందన్నారు. రైతు సంఘం నాయకులు సుధాకర్, వెంకటేశ్వరరావు, సంజీవరాయుడు, వీరన్న, రాయుడు పాల్గొన్నారు.

'ప్రైవేటు బిల్లుకు వ్యతిరేకం'

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే ప్రైవేటు బిల్లుకు వ్యతిరేకమని ఎన్‌డీబీఏ నాయకులు ఎజాస్ హుస్సేన్, క్రైస్తవ, ముస్లిం ఐకాస నాయకులు జనయ్య, అబులైస్ అన్నారు. పట్టణంలోని బొమ్మలసత్రం కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ పీఠిక నుంచి లౌకికవాదం, సామ్యవాదం పదాలను తొలగించడానికి ప్రైవేటు బిల్లు పెట్టబోతున్నారనే వార్తలను ఖండిస్తున్నామన్నారు. ప్రసాద్, అరుంధతి, రాధమ్మ, తిరుపతి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు

పెరిగిన హుండీ ఆదాయం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని ప్రథమనందీశ్వరస్వామి ఆలయంలో ఈవో చంద్రుడు ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు చేపట్టారు. గతేడాది రూ.1,70,640 ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ.3,49,365 వచ్చినట్లు ఈవో తెలిపారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చలంబాబు, కృష్ణారెడ్డి, నాగరాజు, నారపురెడ్డి, అర్చకులు ప్రవీణ్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన పెంచాలని ప్రకృతి వ్యవసాయం డీపీఎం శ్రీనివాసులు అన్నారు. నంద్యాల పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రబీ సాగులో చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అడిషనల్ డీపీఎం అబ్దుల్‌సలాం, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీఎం శ్రీనివాసులు

జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గతనెలలో సెట్కూరు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సయ్యద్‌బాబు అన్నారు. కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రశంస, ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. నంద్యాల జిల్లా పీజీ కళాశాలలో జానపద, నృత్యం, వ్యాసరచన పోటీల్లో విజయం సాధించారన్నారు. అధ్యాపకులు రమేష్‌కుమార్, నాగేంద్ర, నాగమురళీమోహన్, దాక్షమని తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

నంద్యాల రైతునగరం: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని ఐఎంఏ కార్యదర్శి డా.రఫీ, రాష్ట్ర దూదేకుల ఫెడరేషన్ మాజీ ఛైర్మన్ డా.బాబాన్ అన్నారు. వివేకానంద ఆడిటోరియంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలను ఏపీ డిజేబుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, చంక కర్రలు, కుట్టుయంత్రాలు అందజేశారు. డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అధ్యక్షుడు మస్తాన్ వలి, చైతన్య కళాభారతి అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ పర్ల దస్తగిరి, ప్రజా స్వామ్య పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమల రహీం పాల్గొన్నారు.

పరికరాలు అందుకున్న దివ్యాంగులతో అతిథులు

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

★ 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్‌విత్ శానిటరీ ఇన్‌స్పెక్టరు కార్యక్రమం

వెంగళరెడ్డినగర్‌లో మురుగు కాల్వను పరిశీలిస్తున్న జీవన్ కుమార్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని వార్డులు, కాలనీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రణాళికలు రచించి చర్యలు తీసుకుంటున్నట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవన్ కుమార్ స్పష్టం చేశారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం శానిటరీ ఇన్‌స్పెక్టరుతో 'వాక్‌విత్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన అర్బన్‌కాలనీ, వెంగళరెడ్డినగర్, రహ్మత్‌నగర్, ఇస్లాంపేట, ఎస్పీజీపాలెం, పాత బస్టాండుతోపాటు ఆయా కాలనీల్లో పర్యటించారు. తమ కాలనీకి వచ్చిన అధికారులకు ప్రజలు పారిశుద్ధ్య సమస్యలు వివరించారు. కాల్వల్లో పూడిక, చెత్తాచెదారం తొలగించటం, బ్లీచింగు పౌడరు చల్లించాలంటూ విన్నవించారు. ప్రజల సమస్యలు నమోదు చేసుకున్న శానిటరీ ఇన్‌స్పెక్టరు వార్డు సచివాలయం పారిశుద్ధ్య కార్యదర్శుల సహకారంతో పరిష్కరిస్తామన్నారు.

?: వెంగళరెడ్డినగర్‌లోని శుద్ధజలప్లాంటు వద్ద ఉన్న మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. మురుగు నిల్వ ఉండటంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. - **వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డినగర్.**
✔: కాల్వల్లో పూడిక తొలగిస్తాం.
- **శానిటరీ ఇన్‌స్పెక్టరు జీవన్ కుమార్**

?: సాయిబాబానగర్‌లో ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లే మార్గంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. సాయంత్రం దోమలు దండయాత్ర చేస్తున్నాయి.
- **రమణ, సాయిబాబానగర్.**
✔: అపరిశుభ్ర ప్రాంతంలో బ్లీచింగు పౌడరు చల్లిస్తాం.

?: ఇస్లాంపేటలో పూడిక తొలగించి కాల్వల పైభాగంలో వేశారు. మళ్లీ కాల్వలో పడుతున్నాయి. - **సుభాన్**
✔: వ్యర్థాల కుప్పలు తొలగిస్తాం.

?: కాకులగడ్డ నుంచి శ్మశానం వెళ్లే మార్గాన్ని ఆనుకుని వ్యర్థాలు, చెత్తాచెదారం పడేశారు. గాలి వీచినప్పుడు చెత్తాచెదారం ఇళ్లల్లోకి కొట్టుకువస్తుంది. - **వలి, కాకులగడ్డ.**
✔: చెత్తాచెదారం తొలగిస్తాం.

?: ఎస్పీజీపాలెంలో ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న వంతెనపై వ్యర్థాలు పేరుకుపోయాయి. పక్కనే ఉన్న సామూహిక మరుగుదొడ్డి చుట్టూ పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు సంచరిస్తున్నాయి. - **రమేష్, ఎస్పీజీపాలెం.**
✔: చెత్తాచెదారం తొలగించి, పిచ్చిమొక్కలు నరికివేస్తాం.

?: పురపాలక సంఘంలో వెలువడే వ్యర్థాలన్నీ వడ్లరామాపురం మార్గంలో వేయడంతో గుట్టలుగా పేరుకుపోయాయి. ఈ మార్గంలో వెళ్లే ప్రజలు, వాహనదారులకు ఇబ్బందిగా మారింది.
- **గోపాల్, గొల్లపేట.**
✔: పొక్లెయిన్, ట్రాక్టరు సహాయంతో వ్యర్థాల గుట్టలు తొలగిస్తాం.

?: పెద్ద కమేళా మార్గంలోని కాల్వ మురుగు, వ్యర్థాలతో నిండిపోయింది. మురుగు కాల్వపై భాగంలో ప్రవహించి, దుర్వాసన వెదజల్లుతోంది.
- **జాకీర్, పెద్దకమేళా ప్రాంతం.**
✔: కాల్వలోని వ్యర్థాలు తొలగిస్తాం.

?: ఆర్టీసీ బస్టాండు క్యాంటీన్ నుంచి వచ్చే వ్యర్థాలతో మురుగు కాల్వ పూడుకుపోయింది. సాయంత్రం దోమలతో జనం సతమతమవుతున్నారు. - **ఇంతియాజ్, శివప్రియనగర్.**
✔: కాల్వలో పూడిక తొలగిస్తాం. క్యాంటీన్ యజమానిని హెచ్చరిస్తాం.

?: స్వరాజ్‌నగర్‌లో ఆసుపత్రికి వెళ్లే మార్గంలోని ఖాళీ స్థలంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి.
- **కిరణ్, స్వరాజ్‌నగర్.**
✔: ప్రజలు వ్యర్థాలను తోపుడుబండిలో వేయాలి. వ్యర్థాలు తొలగిస్తాం.

గాలేరు నదిలో గుర్తు తెలియని మృతదేహం

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు మండలంలోని బోయరేవుల గ్రామ శివారులో గాలేరు నదిలో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని ఎస్సై సురేష్ తెలిపారు. నీటి ప్రవాహంలో ఓ మృతదేహం కొట్టుకొచ్చింది. బోయరేవుల వద్ద స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సిబ్బంది గజఈతగాళ్లతో మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొచ్చారు. మృతుడి వయసు 50-55 ఏళ్లలోపు ఉంటుంది. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ ఫుట్ & యాంకిల్ వైద్య నిపుణులచే ఇప్పుడు కర్నూలు & నంద్యాలలో
Apollo HOSPITALS HYDERABAD
ఆర్థోపెడిక్ ఫుట్ & యాంకిల్ సర్జరీ క్లినిక్
11 డిసెంబర్ 2025
అపోలో మెడికల్ సెంటర్, ఎన్. ఆర్. పేట, కర్నూలు. 10:30 am - 3 pm
మెడిసేవా డయాగ్నోస్టిక్ సెంటర్, నంద్యాల. 10:30 am - 3 pm
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
డా వరుణ్ కొమ్మాలపాటి
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ ఫుట్ & యాంకిల్ సర్జన్
MBBS, MS (Ortho), MRCS, ECFMG Cert.
• డయాబెటిక్ పాదం • చార్కోట్ పాదం పునర్నిర్మాణం • చదునైన పాదం • పాదం, చీలమండ గాయం • చీలమండ లిగమెంట్ గాయాలు
• క్లబ్ పాదం • MIS పాదం శస్త్రచికిత్స • ప్లాంటార్ ఫాసిటిస్ • అకిలెస్ టెండినోపతి • చీలమండ ఆర్థరైటిస్
అపాయింట్మెంట్ కొరకు: +91 9030 213 838

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఆహార పొట్లాలు అందజేస్తున్న మంత్రి బీసీ సతీమణి ఇందిరమ్మ

బనగానపల్లి, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షల కోసం వచ్చిన గర్భిణులకు సొంత నిధులతో భోజనం పొట్లాలను ఆమె అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి నెల 9వ తేదీ ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు తాను సొంతంగా ఆహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమాదేవి, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రవచనాలు అమృతతుల్యం

హరివరం(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక ప్రవచనాలు అమృతతుల్యాలని ప్రవచనకర్త వేమ్సల అన్నాజీరావు అన్నారు. హరివరంలోని ఏడు రోజులుగా చేపట్టిన పురాణ ఉపన్యాసాలు మంగళవారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా పల్లె మహేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, ఎం.శేఖర రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిలు ప్రవచనకర్త అన్నాజీరావును ఘనంగా సన్మానించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

సంజామల, న్యూస్‌టుడే: ?: గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రం నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోకపోవటంతో రైతులకు సరియైన సేవలందడం లేదు. - బాషా, ఆకుమల

✔: త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. - సాల్మన్, ఎంపీడీవో

?: గ్రామం వెలుపల బైపాస్ రహదారి అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామంలోని ఇరుకు రహదారి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - వెంకటేశ్వర్లు, సంజామల

✔: బైపాస్ రహదారి నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటాం. - రఘు, తాత్కాలిక పంచాయతీ కార్యదర్శి, సంజామల

బనగానపల్లె, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని రెండో వార్డులో రహదారులపై చెత్త దర్శనమిస్తోంది. చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. - రజాక్, 2వ వార్డు

✔: మేజర్ పంచాయతీ పరిధిలో ఎప్పటికప్పుడు పనులు చేస్తున్నాం. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తాం. - తారకేశ్వర్, ఈవో

కోవెలకుంట్ల (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల- బనగానపల్లె దారిలో ఇటుకల బట్టీ సమీపంలో మురుగు కాలువలు నిర్మించాలి. - బాదుల్లా, సౌదరిన్నె

✔: పరిశీలించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ

ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో కొత్త మసీదు పరిసర ప్రాంతంలో మురుగు నిల్వ ఉండి దోమల బెడద అధికంగా ఉంది. - హుసేని, ఓబులంపల్లె

✔: దోమలమందు పిచికారీ చేయించి సమస్య పరిష్కరిస్తాం. - అశ్విన్, ఈవోపీఆర్డీ

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ?: తారక రామానగర్‌లో ప్రైవేట్ పాఠశాల వద్ద కల్వర్టు నిర్మాణం అసంపూర్తిగా ఉంది. వర్షం వస్తే నీరు రోడ్డుపైకి చేరి మురుగుమయం అవుతోంది. - జనార్దన్, తారకరామానగర్

✔: ఆ కాలనీలోని పాఠశాల వద్ద కల్వర్టు నిర్మాణానికి కృషి చేస్తాం. - సురేష్, మున్సిపల్ ఏఈ

నేల ఆరోగ్యవంతంగా ఉండాలి

విద్యార్థులకు వివరిస్తున్న నంద్యాల వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ మద్దిలేటి

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: పంటల సాగుకు నేల స్వభావం ఆరోగ్యంగా ఉండాలని నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ మద్దిలేటి అన్నారు. ఉయ్యాలవాడ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మంగళవారం 'నేల ఆరోగ్యం' అన్న అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని దూరంగా ఉంచి సేంద్రియ ఎరువులు వాడాలన్నారు.

అరటిలో సస్యరక్షణతో మంచి దిగుబడులు

చిన్నవంగలి(చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామాల్లో రైతులు అరటి సాగులో ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన అధికారి దస్తగిరి తెలిపారు. మండలంలోని చిన్నవంగలిలో అరటి తోటలను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

పథకాన్ని నీరుగార్చారు

పరిశీలన

- పూర్తి కాని జల్‌జీవన్ మిషన్ పనులు
- గత ప్రభుత్వ తీరుతో పలు పనులు రద్దు

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: డోన్ నియోజకవర్గంలో 131 గ్రామాలుండగా పథకం కింద రూ.20 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. కానీ కొన్ని గ్రామాల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. నిధులు లేక చాలా గ్రామాల్లో నిలిచిపోయాయి. నియోజకవర్గంలోని 22 గ్రామాలకు మాత్రమే కుళాయిల ద్వారా నీరందుతోంది.

బేతంచెర్ల మండలంలోని జల్‌జీవన్ మిషన్ కింద ఇచ్చిన కుళాయి

మార్చి నాటికి పనులు పూర్తి చేస్తాం
- రమేశ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

ఇప్పటికే నియోజకవర్గంలో 22 గ్రామాలకు మంచినీటిని అందించాం. మిగిలిన గ్రామాల్లో కూడా కొంతమేర పనులు జరిగాయి. వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి చేసి గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి నీరు అందేలా చర్యలు తీసుకుంటాం.

ఇంటింటికి కుళాయి ద్వారా నీరందించేందుకు ప్రవేశపెట్టిన జల్‌జీవన్ మిషన్ పథకం పనులు నత్త నడకన సాగుతున్నాయి. నిధులు రాకపోవడం, గత ప్రభుత్వంలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోకపోవడంతో పనులు అసంపూర్తిగా ఉన్నాయి. రానున్న వేసవిలో ప్రజలకు నీటి కష్టాలు తప్పేలా లేవు.

బకాయిలు అందక గుత్తేదార్ల ఆవేదన

ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జేజేఎం కింద గత ప్రభుత్వ హయాంలో ఏకంగా రూ.50 కోట్ల నిధులు విడుదలైనా వాటిని సద్వినియోగం చేసుకోలేకపోవడం గమనార్హం. అహోబిలంలో లక్ష లీటర్ల నీటి సామర్థ్యం ఉన్న రెండు, డి.వనిపెంట, పారెనగరం, కోటకొండ చిన్నయ్య గూడెంలో 40 వేల లీటర్ల చొప్పున సామర్థ్యం ఉన్న నీటి ట్యాంక్ నిర్మాణం నత్తనడకన సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.50 కోట్లలో కేవలం రూ.2 కోట్ల పనులు మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన నిధులను ఖర్చు చేయకపోవడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు మొదలు కాకపోవడంతో మిగిలిన రూ.48 కోట్ల పనులు రద్దు చేశారు. గతంలో రూ.2 కోట్ల పనులు చేసిన గుత్తేదారుకు కేవలం రూ.కోటి నిధులు మాత్రం విడుదల చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో కేవలం రూ.1.80 కోట్ల నిధులు అందుబాటులోకి వచ్చాయి.

అసంపూర్తిగా అహోబిలంలోని నీటి ట్యాంకు

పైపులు అమర్చితే..

సంజామల, న్యూస్‌టుడే: మండలంలోని ఆల్వకొండలో గత ప్రభుత్వం జేజేఎం పథకం కింద రూ.64.50 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంక్ రెండేళ్ల క్రితమే నిర్మించింది. అధికారుల నిర్లక్ష్యంతో పాటు గుత్తేదారు అలసత్వంతో ట్యాంకు నిర్మాణం పూర్తయినా.. పైపులైను అమర్చక పోవటంతో నేటికి చుక్క నీరు చేరలేదు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ప్రస్తుతం ట్యాంకుకు గొట్టాలను అమర్చటంతో సంపు ఏర్పాటు చేశామన్నారు. త్వరలో నీరందేలా చర్యలు తీసుకుంటామన్నారు.


ఆల్వకొండలో అందుబాటులోకి రాని ఓవర్‌హెడ్ ట్యాంక్

మురుగు.. రోగాలు ప్రబలు

మండలంలోని ఎస్.లింగందిన్నెలో కొండుపల్లె రహదారిలోని వీధులు మురుగుతో నిండుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా నీరంతా రోడ్లపై చేరుతోంది. కాల్వలు లేక మురుగు పారేందుకు వీలులేక సమస్య తలెత్తుతోంది. దోమల వ్యాప్తితో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే,ఎస్.లింగందిన్నె(ఆళ్లగడ్డ గ్రామీణం)

వంతెనపై రక్షణ ప్రశ్నార్థకమాయె

మండలంలోని ఆర్.నాగులవరం సమీపంలోని కాల్వపై ఉన్న వంతెన రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో వాహనాలు ఎదురెదురుగా వస్తే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రుద్రవరం

నిధులు నిలిచి.. అసంపూర్తిగా మిగిలి

పట్టణంలోని పాతపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో గదుల కొరత వేధిస్తోంది. ఇక్కడ రెండు అదనపు గదుల కోసం నాడు-నేడు కింద రూ. 20 లక్షలకు పైగా నిధులను మంజూరు చేశారు. ఆ గదులతో స్లాబ్ వరకు నిర్మించారు. 69 శాతం పనులను రూ.9 లక్షలు వెచ్చించి చేపట్టారు. ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - డోన్‌పట్టణం, న్యూస్‌టుడే

రాష్ట్రస్థాయి కరాటేలో ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయినులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.జ్యోతి రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభను చాటింది. ఈ నెల 7న బనగానపల్లిలో ఏపీ షిటోరియో కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జ్యోతి పాల్గొని అండర్-14 విభాగంలో కాంస్య పతకం సాధించింది. ప్రధానోపాధ్యాయిని అరుణకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థినితోపాటు శిక్షకుడు సుధీర్‌ను అభినందించారు.

జాతీయస్థాయి పోటీల్లో..

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జాతీయస్థాయి థాంగ్‌టా పోటీల్లో ప్రతిభ చూపి బంగారు, వెండి పతకాలు, ట్రోఫీ, ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు పాఠశాల హెచ్‌ఎం విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పాఠశాల్లో హెచ్‌ఎం మంగళవారం మాట్లాడుతూ.. అనకాపల్లిలోని పరవాడలో ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో జరిగిన జాతీయస్థాయి బాల, బాలికల క్రీడాపోటీల్లో తమ పాఠశాలకు చెందిన 23 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, పీడీలు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

ఆలయాభివృద్ధికి రూ.10 వేలు విరాళం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి తణుకుకు చెందిన రామ కృష్ణమూర్తి రూ.10,116 విరాళాన్ని అందించారు. ఆలయ సిబ్బంది, అర్చకులకు మంగళవారం నగదు అందజేశారు. ఈ సందర్భంగా దాతను అర్చకులు సాంప్రదాయబద్ధంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు దాతలు స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయసిబ్బంది, అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడి పూజ

పూజా కార్యక్రమాలకు హాజరైన కోట్ల రాఘవేంద్రారెడ్డి

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని ఏనుగుమర్రి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు మోపూరి రామకృష్ణ స్వగృహంలో అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి తెదేపా యువనాయకుడు కోట్ల రాఘవేంద్రారెడ్డి హాజరయ్యారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు మెట్టుపల్లి సుదర్శన్, కొంగనపల్లి మధు, నాయకులు నాగేంద్ర, మధుకుమార్, రాంభూపాల్, ఖాజాపీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే గుర్తింపు

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, న్యూస్‌టుడే: చదువు, క్రీడలు ఉపాధ్యాయులు, విద్యార్థులకు రెండు కళ్లలాంటివని, చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సిమెంట్‌నగర్ గ్రామంలోని పాణ్యం సిమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రధానోపాధ్యాయిని ముసరత్ జహా, ఎంఈవో సోమశేఖర్, అబ్రహంల ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జాకీరుల్లాబేగ్, రాముడు, వాసు, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల మెరుగుకు కృషి చేయాలి

బేతంచెర్ల: విద్యా ప్రమాణాల మెరుగునకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి సూచించారు. మండలంలోని గోరుమానుకొండ సమీపంలోని ఎంజేపీ గురుకులాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈవోలు సోమశేఖర్, అబ్రహం ఉన్నారు.

సమస్యలను పరిష్కరించండి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారిని కోరారు. మంగళవారం నంద్యాలలో కలెక్టర్‌ను కలిసి అభివృద్ధి అంశాలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

రైతు జీవితాలతో చెలగాటం సరికాదు

అవుకు, న్యూస్‌టుడే: అవుకు జలాశయం అధికారులు రైతు జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ఏళ్లు గడిచినా సమస్యలు పరిష్కరించలేకపోతున్నారంటూ మండల సభలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల సభలో ప్రధానంగా సాగు నీరు, విద్య, వ్యవసాయం అంశాలపై చర్చ సాగింది. జలాశయం పరిధిలో ఆయకట్టు రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. తిమ్మరాజు చెరువు వద్ద కుంగిన రాతిట్టల మరమ్మతులకు టెండర్లు పిలిచారని, కాలువలు, ఆయకట్టు రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్ల వ్యవయంతో అంచనాలు సిద్ధం చేసినట్లు డీఈ మల్లికార్జునశింగ్ వివరించారు. వేములపాడు చెరువు నుంచి నీరు వృథాగా పోతున్నట్లు ఎంపీటీసీ సభ్యుడు గోపాల్‌రెడ్డి ప్రస్తావించారు. చెవుల మరమ్మతులకు రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఏఈ రామోహన్‌రెడ్డి తెలిపారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

మంటలను ఆర్పే విధానాన్ని చూపుతున్న అధికారులు

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డోన్ అగ్నిమాపక అధికారి రంగస్వామి గౌడ్, లీడింగ్ ఫైర్‌మెన్ ప్రభాకర్ సూచించారు. మంగళవారం డోన్ అగ్నిమాక కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు.

అంకిత భావంతో పనిచేస్తే మన్ననలు

డోన్‌పట్టణం: విధుల్లో అంకితభావంతో పని చేస్తే సమాజంలో గుర్తింపు వస్తుందని ఎంప్లాయీస్ యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు కె.సీతారాం రెడ్డి, ఐవీఆర్ రెడ్డిలు పేర్కొన్నారు. డోన్ ఆర్టీసీ డిపోలో టీఐ-2గా డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఆర్‌ఈఎస్ గౌడ్ డిప్యూటీ ట్రాఫిక్ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందారు. అలాగే డిపోనకు చెందిన జి.అన్నపూర్ణమ్మ డీసీఈ ఎర్నింగ్స్ నుంచి ట్రాఫిక్ డిప్యూటీ సూపర్‌వైజర్‌గా పదోన్నతిపై కర్నూలు-1 డిపోకు బదిలీ అయ్యారు. మంగళవారం వారిద్దరిని స్థానిక డిపోలో సంఘం నాయకులు సత్కరించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బి.రాజ్‌కుమార్, వైకాపా వాలంటీర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాకీర్‌హుస్సేన్‌లు డిమాండు చేశారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో జిల్లా బూత్ కమిటీ కన్వీనర్ వై.రాజేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు.

11న హజరత్ సయ్యద్ హషం అలి ఉరుసు

బనగానపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతబస్టాండు సమీపంలో ఈ నెల 11న హజరత్ సయ్యద్ హషం అలి ఉరుసు నిర్వహించనున్నారు. ఏటా సంప్రదాయబద్ధంగా జరిగే ఉరుసుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఉరుసుకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి రూ.లక్ష రూపాయాల విరాళంగా ఇచ్చినట్లు నిర్వాహకులు అహమ్మద్ తెలిపారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం భార్యను వేధించిన ఘటనపై కేసు నమోదైంది. మండలంలోని కోరుమానుపల్లెకు చెందిన షేక్ షబానా బేగంను భర్త మస్తాన్‌వలి, అత్త, మామలు అదనపు కట్నం కోసం వేధించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మంగళవారం ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోవెలకుంట్ల: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని కర్నూలు విజిలెన్సు, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు దాడులు చేసి మంగళవారం పట్టుకున్నారు. పట్టణంలోని గాంధీనగర్ కాలనీలోని ఓ ఇంట్లో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం బస్తాలను నిల్వ చేసి ఉన్నట్లు అధికారులకు సమాచారం అందడంతో దాడులు జరిపారు. గుల్లదుర్తికి చెందిన సుబ్బరాయుడుపై కేసు నమోదు చేశారు.

నాలుగు పొట్టేళ్లు చోరీ

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని చింతలాయపల్లె సమీపంలో పొట్టేళ్ల మందలో నుంచి నాలుగు పొట్టేళ్లను దుండగులు చోరీ చేసినట్లు సీఐ రమేష్‌బాబు మంగళవారం చెప్పారు. గ్రామానికి చెందిన వెంకట కృష్ణారెడ్డి అబ్దుల్లాపురం వెళ్లే రహదారిలో రేకులషెడ్డు వేసి అందులో 18 పొట్టేళ్లను ఉంచారు. తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు నాలుగు పొట్టేళ్లను చోరీ చేసినట్లు ఆయన తెలిపారు.

భర్తపై భార్య పిర్యాదు

సంజామల: భర్తపై భార్య ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమణయ్య చెప్పారు. పోలీసుల కథనం ప్రకారం.. నొస్సం గ్రామానికి చెందిన మేరీతో కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామానికి చెందిన మధుకుమార్‌తో 2016లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు. భర్త ఆటో డ్రైవరు. కొంతకాలంగా ఆయన మరో మహిళతో సహజీవనం చేస్తూ భార్యా బిడ్డలను పట్టించుకోవటం లేదన్నారు. మధుకుమార్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అప్పుల బాధతో ఆళ్లగడ్డ పురపాలికలోని ఎంవీ నగరానికి చెందిన ఎం.జాన్సన్(60) అనే వ్యక్తి బలవన్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాన్సన్ కుమార్తె వివాహానికి, ఇంటి నిర్మాణానికి అప్పులు చేశారు. వాటిని తీర్చలేక కుంగిపోయి జీవితంపై విరక్తి చెందిన ఈ నెల 2న ఇంట్లో రసాయన ద్రవం తాగారు. వెంటనే ఆయన్ను ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుంచి కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

మహారాజశ్రీ డోను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P.No: 38/2024 in O.S.No: 359/2023.

D.V.సుబ్బారెడ్డి - అర్జీదారుడు/D.Hr
P.సంజీవరెడ్డి, died rep by his L.Rs, P.లక్ష్మీదేవి మరియు ఇతరులు - రెస్పాండెంట్సు/J.Drs

బహిరంగ వేలము ప్రకటన

పైన తెలిపిన అమలు అర్జీలో డి.వి.సుబ్బారెడ్డి అయిన డిక్రీ హోల్డరు తనకు రావలసిన అమలు అర్జీలోని మొత్తమును వసూలు చేసుకొనుటకై జడ్జిమెంటు డెటారు అయిన పి.సంజీవరెడ్డి తాలుకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలంనకు తెచ్చియున్నాడు. కావున వేలంలో పాల్గొనదలచిన వారు వేలం తేది: 26/12/2025న ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టులో హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

Land Situated at Valasala Village, Malkapuram Revenue Village, Dhone S.R.O and Kurnool Dt Limits:-
The land bearing Sy.No: 149/3 B1 AC: 2-60 Pyki AC.0.65 Cents
Boundaries: East: P.Karunakar Land, **West:** P.Dhanunjaya Land, **North:** Rastha, **South:** Voni.
D.Hr Value: Rs.1,20,000
Court Ameena Value: Rs. 3,50,000
Court Value: Rs.3,60,000

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వేలం తేది: 26/12/2025
ఇ.శ్రీనివాసరెడ్డి, Bcom, BL,
అడ్వకేటు, D.Hr పరం వకీలు డోను, నంద్యాల జిల్లా. Cell: 94415 79372

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆళ్లగడ్డ
E.P.29/2020 in O.S.333/2013

పోరెడ్డి భరత్‌కుమార్‌రెడ్డి, S/o రాజగోపాల్‌రెడ్డి, aged 34 years, హిందూ, R/o Door No: 3/290, సాయికుటీర్ రోడ్డు, ప్రొద్దుటూరు Town & కడప (జిల్లా). - D.Hr

-Vs-

1. రామిరెడ్డిగారి రామచంద్రారెడ్డి died by his LRs 2 to 6
2. రామిరెడ్డిగారి భారతమ్మ W/o రామచంద్రా రెడ్డి, aged 75 years.
3. రామిరెడ్డిగారి రవీంద్రనాథ్‌రెడ్డి S/o రామచంద్రా రెడ్డి, aged 54 years.
4. రామిరెడ్డిగారి లక్ష్మీదేవి D/o రామచంద్రారెడ్డి, aged 52 years.
5. రామిరెడ్డిగారి ఉషారాణి D/o రామచంద్రారెడ్డి, aged 50 years.
6. రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి S/o రామచంద్రా రెడ్డి, aged 48 years.

అందరూ పేరయ్యపల్లి గ్రామం, ఆళ్లగడ్డ మండలం, నంద్యాల జిల్లా. - J.Drs

వేలం ప్రకటన

పై అమలు అర్జీ నందు D.Hr, J.Dr పైన డిక్రీ మొత్తం మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు గాను J.Dr తాలూకు ఈక్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులను వేలంనకు తెచ్చియున్నారు. సదరు వేలం 5-1-2026 తేదిన పైకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥ల నుండి సాయంత్రం 5 గం॥ల లోపు బహిరంగ వేలం జరుపబడును. కావున వేలంలో పాల్గొనదలచిన వారు పైకోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్

కర్నూల్ జిల్లా Now present నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆళ్లగడ్డ మండలం G.జంబులదిన్నె గ్రామ పొలిమేరలోని భూముల వివరం
1. Sy.No: 295.2A పైకి విస్తీర్ణం: A.C. 0.32 Cents
2. Sy.No: 296/2A పైకి విస్తీర్ణం: A.C. 1-55 Cents

మొత్తం విస్తీర్ణం: AC. 1-87 Cents ఎక ప్రదేశం

దిశలు : తూర్పు: NH-18 Road, **పడమర:** రామిరెడ్డిగారి రోహిణి భూమి, **ఉత్తరం:** పంకదారి మోహన్‌శెట్టి భూమి, **దక్షిణం:** రామిరెడ్డిగారి ఉషారాణి భూమి.

Market Value of Rs. 5,00,000/-
అమీనా Value of Rs. 8,00,000/-
కోర్టు ఉత్తర్వుల మేరకు
వేలం వాయిదా : 5-1-2026
సం/- పత్తి సుబ్బరామిరెడ్డి
D.Hr తరపు న్యాయవాది
ఆళ్లగడ్డ. Cell: 94930 29829.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

◆ 'ఫోన్ ఇన్'లో ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటాచలపతి

ఫోన్‌లో సమస్యలు వింటున్న ఆర్టీసీ డీఎం వెంకటాచలపతి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఆర్టీసీ సంస్థ కృషి చేస్తోందని డిపో మేనేజర్ వెంకటాచలపతి పేర్కొన్నారు. స్థానిక డిపో కార్యాలయంలోని డీఎం ఛాంబర్‌లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఫోన్ ఇన్' నిర్వహించగా మంచి స్పందన లభించింది. బస్సులు సమయానికి రాకపోవడం, బస్టాండ్లలో ఇష్టారాజ్యంగా ప్రైవేటు వాహనాలు నిలుపుతుండటం వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని తెలిపారు.

?: ప్యాపిలి ఆర్టీసీ బస్టాండులో, దుకాణాలకు ఎదురుగా వాహనాలను నిలుపుతుండటంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. - శ్యామ్‌కుమార్‌రెడ్డి, చంద్ర, ప్యాపిలి

✔: అధికారుల సహకారంతో వాహనాలు బస్టాండ్లలో నిలపకుండా చర్యలు చేపడతాం.

?: సాయంత్రం 5.30 గంటల తర్వాత సూపర్‌లగ్జరీ, అల్ట్రా డీలక్స్ వంటి బస్సులు ప్యాపిలి పట్టణంలోకి రావడం లేదు. - సందీప్, ప్యాపిలి

✔: కర్నూలు, అనంతపురం డిపో మేనేజర్లకు తెలిపి సమస్యను పరిష్కరిస్తాం.

?: వెల్దుర్తికి సాయంత్రం 4.30 గంటల నుంచి ఆర్డినరీ బస్సు సర్వీసులు లేవు. ఏర్పాటు చేయించాలి. - కె.శాన్‌వాజ్, విద్యార్థి, వెల్దుర్తి

✔: ఆ సమయాల్లో బస్సు సర్వీసులు ఉన్నాయి. సమయానికి వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

?: ప్యాపిలి మండలంలోని పీఆర్ పల్లెకి ఉదయం 7 గంటలకు, సాయంత్రం 4.45 గంటలకు బస్సు వస్తుంది. బస్సు వేళలను 7.30, 5 గంటలకు మార్పు చేయండి. - శివకృష్ణ, ఐటీఐ విద్యార్థి

✔: పరిశీలించి సమయాన్ని మార్చేందుకు తగిన చర్యలు తీసుకుంటాం.

?: ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద బస్సులను నిలపకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - సురేంద్రబాబు, డోన్

డీఎం: కళాశాల వద్ద బస్సులను నిలిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఐటీఐకి సమీపంలో ఖాళీ ప్రాంతంలో నిలిపేలా సిబ్బందికి ఆదేశాలిస్తాం.

?: కర్నూలు నుంచి డోన్‌కు ఉదయం 6.30 నుంచి 7 గంటల సమయంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు లేవు. - ప్రతాప్, భారతి, కర్నూలు

డీఎం: ఉన్న ఎక్స్‌ప్రెస్ బస్సులు రద్దీతో తిరుగుతున్నాయి. నూతనంగా బస్సులు వస్తే ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఆ సమయంలో నడుపుతాం.

?: ప్యాపిలి ఆర్టీసీ బస్టాండు వద్ద మహిళల శౌచాలయాలకు రాత్రి 9 గంటలకే తాళాలు వేస్తున్నారు. - రామ్మోహన్, ప్యాపిలి

✔: ఏజెన్సీ వారికి తగు ఆదేశాలిస్తాం.

?: డోన్ మండలంలోని కమలాపురానికి ఉన్న బస్సును కొన్నేళ్ల క్రితం రద్దు చేశారు. దానిని పునరుద్ధరించాలి. - హరిబాబు, కమలాపురం

✔: ఆ మార్గంలో ప్రయాణికుల రద్దీ లేకపోవడంతో బస్సు సర్వీసును రద్దు చేసి ఉంటారు. కొత్తగా బస్సులు వస్తే ఆ రూట్‌లో సర్వీసును నడుపుతాం.

సంక్షిప్త సమాచారం

ప్యాపిలి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4 వరకు జరిగే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి చిన్నరహిమాన్, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని జలదుర్గం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పెంచిన వాహనాల ఫిట్‌నెస్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు శివరాం హెచ్చరించారు. రవాణా వాహన యజమానులు చేపట్టే సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

సంజామల, న్యూస్‌టుడే: పశువులను గర్భకోశ వ్యాధుల బారి నుంచి సులువుగా తప్పించవచ్చని సంజామల ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు కొండారెడ్డి చెప్పారు. మండలంలోని గిద్దలూరులో బుధవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పశువైద్యులు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏడీ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న కస్తూర్బా పాఠశాల ఎదురుగా ఏర్పాటు చేసిన డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ నెల 12న కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: పర్యావరణ పరిక్షణ ప్రజలందరి సామాజిక బాధ్యత అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.ఇంద్రావతి మంగళవారం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో మంగళవారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీగా బాధ్యతలు చేపట్టిన డా.మనజీర్ జిలానీ సామూన్‌ను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని ఐహెచ్‌సీ కార్పొరేట్ భవనంలోని కమిషనరేట్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయంలో ఆయన్ను పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అధికారులు, పాలకులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో నాగరాజు పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని పొదుపు భవనంలో ఎంపీపీ మాసనవీణా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు.

ముత్యాలపాడు(చాగలమర్రి): మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఉన్న అతిపురాతన చర్చి పరిశుద్ధ జన్మోత్సవాలయం 133వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. నంద్యాల సీఎస్ఐ డయాలసిస్ బిషప్ రెవ.సంతోష్‌ప్రసన్నరావు ప్రత్యేక సందేశమిచ్చారు.

(c) eenadu

- న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

ఉప్పొంగిన యువోత్సాహం

నరసరావుపేట ఎంఏఎం ఫార్మసీ అటానమస్ కళాశాలలో మంగళవారం జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించారు. యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొని వివిధ పోటీల్లో ప్రతిభ చాటారు.

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' రేపు

గుంటూరులోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ

KL (DEEMED TO BE UNIVERSITY)

ఈనాడు - అమరావతి: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో గురువారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

పల్లెలకు రవాణా వెలుగులు!

ఈనాడు, అమరావతి

ప్రజావసరాలకు అనుగుణంగా అధికారులు 'పల్లె వెలుగు'లకు ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచడంపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా మరో 40 కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మార్చికల్లా మంజూరయ్యే అవకాశం ఉంటుందని అంచనా. అవి వస్తే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో సేవలు మెరుగుపడనున్నాయి.

గుంటూరు ఆర్టీసీ రీజియన్‌లో 40 కొత్త బస్సులకు ప్రతిపాదన

గుంటూరు ఆర్టీసీ రీజియన్ పరిధిలో 5 డిపోలు ఉన్నాయి. నిత్యం 1.20 లక్షల మంది ప్రయాణిస్తుంటారు. బాపట్ల జిల్లాలోని 4 డిపోల పరిధిలో 75 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. గుంటూరు నుంచి తెనాలి, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, బాపట్ల జిల్లా పర్చూరు మార్గాల్లో వెళ్లే ప్రయాణికుల సంఖ్య అధికం. ఇక్కడ బస్‌పాస్ మీద ప్రయాణించే విద్యార్థులు ఎక్కువగా ఉన్నందున అదనపు సర్వీసుల అవసరం ఉంటోంది. అయితే ఆ మేరకు ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం సరిపడా బస్సులు లేవు.

ఇదీ పరిస్థితి

ప్రస్తుతం గుంటూరు రీజియన్‌లో మొత్తం 394 బస్సులున్నాయి. ఇందులో 299 ఆర్టీసీవి కాగా.. 95 అద్దెవి. వీటిలో 231 పల్లెవెలుగు సర్వీసులు, 53 ఎక్స్‌ప్రెస్‌లు.. మిగతా వాటిలో అల్ట్రా పల్లెవెలుగు, సూపర్ లగ్జరీ తదితరాలున్నాయి. అయితే, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా వినియోగిస్తుంటారు. వీటి పరంగానే ప్రస్తుతం అవసరం అధికం.

అంచనాలు అప్పుడే..

ఆగస్టు 15న ప్రభుత్వం స్త్రీశక్తి పథకం కింద మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. అప్పుడే మహిళా ప్రయాణికుల రద్దీ, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరో 40 బస్సులు కావాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందులో ఎక్కువగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులే ఉన్నాయి. మంగళగిరి, గుంటూరు-2 డిపోలకూ మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు కావాలని ప్రతిపాదించారు. దీనిపై గుంటూరు ఆర్ఎం సామ్రాజ్యం మాట్లాడుతూ రీజియన్ పరిధిలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కొత్త బస్సులు వచ్చాక మరింత మెరుగ్గా సేవలు అందిస్తామని తెలిపారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే, ఈనాడు డిజిటల్, నరసరావుపేట

గ్రామీణ రోడ్లకు ఇక మహర్దశ రానుంది. వైకాపా ప్రభుత్వం అయిదేళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల మరమ్మతులు, అభివృద్ధిని పట్టించుకోలేదు. ఫలితంగా అడుగుకొక గుంత మారి రోజువారీ ప్రయాణాలతోపాటు పంట ఉత్పత్తులు తరలించేందుకు రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పల్లె రోడ్ల రూపురేఖలు మార్చాలని ఎమ్మెల్యేల నుంచి విజ్ఞప్తులు వెల్లువ. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు గ్రామాల పర్యటనలకు వెళ్లినప్పుడు రోడ్లను పట్టించుకోవాలని వినతులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 15,093 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.

జిలాకు రూ.69.91 కోట్లు

తొండపి- మాదల మార్గమిలా..

గ్రామీణ ప్రాంతాల్లోని సిమెంట్, తారు రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చటంతోపాటు సింగిల్ బీటీ రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. రోడ్ల నిర్మాణంలో నూతన పరిజ్ఞానం వినియోగించనున్నారు.

➡ పంచాయతీరాజ్‌శాఖ పర్యవేక్షణలో పనులు చేపట్టనున్నారు. ఏపీ రూరల్ రోడ్స్ (స్టెంథింగ్ ప్రాజెక్టు (ఏపీఆర్ ఆర్‌ఎస్‌పి) పీఆర్‌ఆర్ (ఫ్లాన్) కింద నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా పరిపాలన అనుమతులు మంజూరు చేశారు.

నిధుల మంజూరు ఇలా..

జిల్లా	పనులు	రోడ్లు (కిలోమీటర్లు)	సొమ్ము (రూ.కోట్లలో)
పల్నాడు	32	138.799	69.91
బాపట్ల	52	150.046	82.27

➡ గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కేటాయించిన నిధుల్ని సద్వినియోగం చేస్తామని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

➡ సత్తెనపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో ఆరు రోడ్లకు రూ.9.66 కోట్లు కేటాయించారు. నియోజకవర్గానికి రూ.9 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు విడుదల చేశారు.

డీఈవోగా రామారావు

ఎన్టీఆర్ జిల్లాకు చంద్రకళ బదిలీ

రామారావు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ ఎన్టీఆర్ డీఈవోగా బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 13 మంది డీఈవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణా జిల్లా డీఈవోగా ఉన్న పీవీజే రామారావును బోయపాలెం డైట్ కళాశాల ప్రిన్సిపల్‌గా బదిలీ చేస్తూ, పల్నాడు డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. చంద్రకళ గత ఏడాది అక్టోబరులో జిల్లా విద్యా శాఖాధికారిణిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యార్థి ప్రగతి లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేశారు.

ఆటపాటలతో బోధన

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ పలు మార్పులు తీసుకొచ్చింది. మినీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్పు చేసింది. ఆయా పోస్టుల్ని త్వరలో భర్తీ చేయనుంది. చిన్నారులకు ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పేందుకు ప్రీస్కూల్ కిట్లను ఇటీవల పంపిణీ చేశారు.

❖ తొమ్మిది ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లోని 2031 అంగన్‌వాడీ కేంద్రాల్లో సుమారు 26,457 వేల మంది ప్రీస్కూల్ చిన్నారులు ఉన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఒక్కో కిట్లో 11 రకాల వస్తువులున్నాయి. వీటితో కార్యకర్తలు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారు. ఆటపాటల విద్య అందుబాటులోకి రావడంతో చిన్నారులు కేంద్రాలకు ఉత్సాహంగా వస్తున్నారు. మూడేళ్ల తర్వాత కిట్లు రావడంతో అంగన్‌వాడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భద్రతకు భరోసా.. సంక్షేమానికి ఆసరా

ఈ-శ్రమ్‌లో నమోదుకు ప్రత్యేక డ్రైవ్

నరసరావుపేట, న్యూస్‌టుడే

అసంఘటిత రంగ కార్మికులకు జీవన భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన కార్మికులకు వివిధ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించనున్నాయి. నమోదుతో ప్రయోజనాలను గుర్తిస్తున్న కార్మికులు తమ వివరాల్ని పోర్టల్లో నమోదు చేయించుకునేందుకు ముందుకు వస్తున్నారు. ❖ ఈ-శ్రమ్‌లో నమోదైన కార్మికుడికి రూ.2 లక్షల ఉచిత బీమా సౌకర్యం ఉంది. దేశంలో ఎక్కడైనా రేషన్ సరకులు తీసుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రమాదాల బారినపడి అంగవైకల్యం పొందితే వైకల్య శాతానికి అనుగుణంగా ఆర్థిక సాయం మంజూరు చేస్తారు. విపత్కర పరిస్థితుల్లో అండగా నిలుస్తారు.

నమోదు ఇలా..

జిల్లా	కార్మికులు
పల్నాడు	1,27,820
బాపట్ల	1,87,221

వివరాలు నమోదు చేయించుకుంటున్న కార్మికులు

● భవన నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు, ఆశా కార్యకర్తలు, ఇళ్లలో పనిచేసే కార్మికులు, మత్స్యకారులు, చేతివృత్తుల వారు, ఉపాధి శ్రామికులు, వ్యవసాయ కూలీలు, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు, వస్త్ర దుకాణాలు, కిరాణా, చిల్లర దుకాణాలు, హోటళ్లు, అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులందరూ ఈ-శ్రమ్‌లో తమ వివరాలు నమోదు చేయించుకుని ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చు.

ఎక్కడంటే.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఉచితంగా కార్మికులే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కార్మిక శాఖ కార్యాలయాలు, మీ-సేవ కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్ కోడ్, ఆధార్‌తో లింక్ అయిన చరవాణి నంబరు ఉండాలి.

❖ ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదై ప్రభుత్వ ప్రయోజనాలన్నింటిని కార్మికులు అందుకోవాలని కార్మిక శాఖ డీసీ గాయత్రిదేవి కోరారు. ఏమైనా సందేహాలు, ఇతర సమస్యలేమైనా ఉంటే 9492555157 చరవాణి నంబరులో సంప్రదించాలని సూచించారు.

❖ పల్నాడు జిల్లాలో సుమారు 3.50 లక్షలు, బాపట్ల జిల్లాలో 3 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉంటారని కార్మిక శాఖ అంచనా. ఇంకా నమోదు కావాల్సినవారు చాలామంది ఉండటంతో కార్మిక శాఖాధికారులు వారికి అవగాహన కల్పిస్తున్నారు.

బాలోత్సవ్ భళా

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం-పిల్లల పండగ మంగళవారం ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుంచి బాలలు రావడంతో పీబీ సిద్ధార్థ కళాశాల మైదానం కిటకిటలాడింది. వేదికలపై శాస్త్రీయ, జానపద నృత్యాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు.

తెలుగు రాష్ట్రాల అన్నపూర్ణ.. రైతన్నల అక్షయపాత్ర

సాగర్‌కు శంకుస్థాపన చేసి నేటితో 70 ఏళ్లు

న్యూస్‌టుడే, విజయపురిసౌత్, మాచర్ల: నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి బుధవారానికి 70 ఏళ్లు పూర్తవుతుంది. దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబరు 10న ప్రాజెక్టు పనులకు భూమిపూజ చేశారు.

"నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణానికి పునాది రాయి వేయడాన్ని పవిత్ర కార్యంగా భావిస్తున్నా. ఇది నవభారత మానవతా మందిరానికి పునాది. దేశమంతటా నిర్మించబోయే మరెన్నో ఆధునిక దేవాలయాలకిది సంకేతం" అని నెహ్రూ ప్రకటించారు.

ఇదీ విశిష్టత

❖ రాతి కట్టడాల్లో ప్రపంచంలోనే మొదటి స్థానం ❖ జలాశయ విస్తీర్ణంలో ప్రపంచంలోనే మూడోస్థానం ❖ సాగర్ మొత్తం ఆనకట్ట పొడవు 1.59 కి.మీ. ❖ రాతి కట్టడం మొత్తం పొడవు 4,756 అడుగులు ❖ ఎడమ వైపు మట్టి కట్ట పొడవు 8,400 అడుగులు ❖ కుడి వైపు మట్టి కట్ట పొడవు 2,800 అడుగులు ❖ రేడియల్ క్రస్టుగేట్లు 26 ❖ గరిష్ఠ నీటిమట్టం 590 అడుగులు ❖ రిజర్వాయర్ వైశాల్యం 110 చదరపు మైళ్లు. 1967 ఆగస్టు 4న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కాలువలకు నీరు వదిలి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. 1970 నాటికి డ్యాం పూర్తిస్థాయిలో నిర్మించగా 1974 నాటికి రేడియల్ క్రస్టుగేట్లు అమర్చారు. నాటి నుంచి నేటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 22 లక్షల ఎకరాలకు నీరందిస్తూ సస్యశ్యామలంగా మార్చింది.

టెట్‌కు సర్వం సిద్ధం

నేటి నుంచి నిర్వహణ

సత్తెనపల్లి, నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు సర్వం సిద్ధమైంది. బుధవారం నుంచి ఈ నెల 21 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. గతేడాది అక్టోబరులో చివరిసారిగా టెట్ నిర్వహించగా జిల్లాలో 9,500 మంది హాజరయ్యారు. ఈసారి 7,862 మంది పరీక్ష రాయనున్నారు. తొలిసారి ఉపాధ్యాయ అభ్యర్థులతో పాటు ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులు పరీక్ష రాయబోతున్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించేది లేదని విద్యా శాఖ అధికారులు తెలిపారు.

ఆన్‌లైన్ విధానం.. ఆన్‌లైన్ విధానంలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లుగా పరీక్షలు నిర్వహిస్తారు. హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి. కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు నిషిద్ధం. అరగంట ముందుగానే కేంద్రానికి చేరుకోవడం శ్రేయస్కరం. వీహెచ్, పీహెచ్ అభ్యర్థులకు 50 నిమిషాల అదనపు సమయం ఉంటుంది.

నరసరావుపేట తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు

❖ జిల్లాలో ఏపీ టెట్ పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో మురళి సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అయిదు కేంద్రాల్లో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా తగిన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. బస్టాండ్ నుంచి పరీక్ష కేంద్రాలకు బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఈవో చంద్రకళ, అధికారులు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

ఇక సౌర వెలుగులే..

ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఏర్పాటుకు సన్నద్ధం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సూర్యరశ్మిని ఒడిసిపట్టి విద్యుత్తు అవసరాలు తీర్చడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. పీఎం సూర్యఘర్ పథకం కింద సౌర పలకలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చే వారికి మూడు కిలోవాట్ల వరకు రాయితీ అందజేస్తోంది. పైసా ఖర్చు లేకుండా రూ. లక్షల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల ఇళ్లపై సౌర పలకల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. టెండర్లు పూర్తయి గుత్తేదారులతో ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలో సౌర పలకల ఏర్పాటు ప్రక్రియ జిల్లాలో మొదలుకానుంది.

➡ ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల్లో అల్పాదాయ పరిధిలోని వారిని ఉచిత సౌర పలకల ఏర్పాటుకు అర్హులుగా గుర్తించారు. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడకం ఉండి.. సౌర పలకల ఏర్పాటుకు ఇంటిపై స్థలం అందుబాటులో ఉన్నవారిని ఇంటింటికి సర్వేతో గుర్తించారు. వారి అంగీకారం తీసుకున్నారు. ఇలా జిల్లాలో 27,469 మందిని అర్హులుగా తేల్చారు.

➡ రెండు కిలోవాట్ల విద్యుత్తు ఉత్పాదనకు వీలుగా సౌర పలకల్ని ఇళ్లపై ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో ఇంటిపై వీటి ఏర్పాటుకు రూ.1.20 లక్షల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మిగులు విద్యుత్తు విక్రయించుకునే వెసులుబాటు కల్పించనున్నారు. పలకల ఏర్పాటుకు స్థలం ఇచ్చినందుకు చదరపు అడుగుకు రూపాయి చొప్పున అద్దెగా ప్రతినెలా బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నారు. సౌర పలకల ఏర్పాటు ప్రయోజనకరంగా ఉండనుందని విద్యుత్తు ఎస్ఈ డాక్టర్ విజయ్‌కుమార్, టెక్నికల్ ఈఈ రామసుబ్బారావు తెలిపారు.

వసతి గృహాలకు స్వచ్ఛ సేవకులు

నరసరావుపేట, న్యూస్‌టుడే: బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఆదరవుగా నిలుస్తున్న వసతిగృహాల రూపురేఖలు మార్చడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. మౌలిక వసతుల కల్పనకు గడిచిన ఏడాది నిధులు మంజూరు చేసి పనులు చేపట్టింది. ఇటీవల ఆర్వో ప్లాంట్లు మంజూరుచేసింది. తాజాగా వసతిగృహాలు అద్దంలా మెరిసేలా.. పారిశుద్ధ్య నిర్వహణపరంగా ఉన్న వెతలు తీరేలా పారిశుద్ధ్య సిబ్బంది నియామకానికి పచ్చజెండా ఊపింది. వసతిగృహాల వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలు జరగలేదు. కుక్, అటెండర్, నైట్ వాచ్‌మెన్‌లే సేవలందిస్తున్నారు. వార్డెన్లు పర్యవేక్షిస్తుంటారు.


సత్తెనపల్లిలోని ఎస్సీ కళాశాల విద్యార్థినుల వసతి గృహం

❖ వసతిగృహంలో 100 మంది విద్యార్థులుంటే ఒకరు, అంతకు మించి ఉంటే ఇద్దరు చొప్పున పారిశుద్ధ్య కార్మికుల్ని నియమించనున్నారు. పొరుగు సేవల విధానంలో వీరి నియామకాలు చేపట్టనున్నారు. ❖ ప్రస్తుతం ఎస్టీ వసతిగృహాల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియామకానికి అనుమతులు లభించాయి. బీసీ వసతి గృహాల్లోనూ నియామకాలకు ప్రతిపాదనలు కోరారు.

❖ ఇప్పటివరకు బయట వ్యక్తులతో వసతిగృహాల్లో మరుగుదొడ్లు, స్నానాల గదులు, పరిసరాలు శుభ్రం చేయిస్తున్నారు. వారు అందుబాటులో లేకుంటే విద్యార్థులే ఆ పనులు చేయాల్సిన పరిస్థితి కొన్నిచోట్ల ఉంది. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటే వసతిగృహాలు మెరిసే అవకాశముంది. శుభ్రత చర్యలు మెరుగ్గా ఉన్నాయా లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షకాధికారులు పరిశీలించనున్నారు.

❖ జిల్లాలో ఎస్సీ ప్రీమెట్రిక్ 18, పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలు 11 ఉండగా.. 2,900 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

పత్తివిడుపులతో వ్యవహరించండి

రైతులు వ్యయప్రయాసలకోర్చి పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే తేమశాతం, నిబంధనల పేరిట వెనక్కి పంపడం సరికాదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల మండలం గణపవరంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేసి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పత్తిని పరిశీలించారు. అనంతరం సీసీఐ, వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ కాస్త పట్టువిడుపులతో వ్యవహరించి రైతులను ఆదుకోవాలని కోరారు. - న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

పురుగు మందులు స్వాధీనం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా తెలంగాణ నుంచి నరసరావుపేట ఆర్టీసీ బస్టాండులోని కార్గో కార్యాలయానికి వచ్చిన రూ.12,28,740 విలువ చేసే ఆరు రకాల పురుగు మందులను విజిలెన్స్ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. వాటిని నరసరావుపేట వ్యవసాయ శాఖ అధికారులకు అప్పగించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. జిల్లా రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సూర్యశ్రావణ్‌కుమార్ ఆదేశాల ప్రకారం నరసరావుపేట ఆర్టీసీ బస్టాండులోని కార్గో కార్యాలయంలో ఈ నెల 7న విజిలెన్స్, వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. అనుమతులు లేని బయో ఉత్పత్తులను గుర్తించి తాత్కాలికంగా నిలుపుదల చేశారు. దిగుమతిదారులు అందజేసిన బిల్లులు, అనుమతిపత్రాలు పరిశీలించి వాటిలో అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన వాటిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో విజిలెన్స్ ఏవో ఆదినారాయణ, సీఐ చంద్రశేఖర్, నరసరావుపేట ఏవో శాంతి తదితరులు పాల్గొన్నారు.

బిల్లు, అనుమతి పత్రాలు పరిశీలిస్తున్న విజిలెన్స్, వ్యవసాయ అధికారులు

బియ్యం మిల్లుల్లో తనిఖీలు

ఈనాడు కథనానికి స్పందన

గురజాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు చేయాలని తహసీల్దార్ దుర్గేష్, వ్యవసాయాధికారి పుల్లారెడ్డి మిల్లర్లను ఆదేశించారు. మిల్లర్ల మాయాజాలంపై 'పంట తేమ ఆరదు.. కంట నీరు ఆగదు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం మూడు మిల్లులను తనిఖీ చేశారు. వాటి యజమానులతో మాట్లాడారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండటంపై ఆరా తీశారు. అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి ధరల విషయం అడిగి తెలుసుకున్నారు. మద్దతు ధరకు కొనుగోలు చేయక పోతే ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు.

రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ దుర్గేష్ తదితరులు

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.
స్వాధీనత ప్రకటన
[illegible]
తేదీ: 06-12-2025
ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సందడిగా యువజనోత్సవం

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: యువజన సర్వీసుల శాఖ, సెట్ సంస్థల సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఉత్సాహంగా సాగాయి. ఎస్ఎస్ఎం పార్క్‌సైడ్ ఆటానమస్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఏడు అంశాల్లో పోటీలు పెట్టారు. యువత ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు. అంతకు ముందు కళాశాల వైస్ ఛైర్మన్ శేషగిరిరావు, డైరెక్టర్ దావులూరి శ్రీవు, సెట్ మేనేజర్ రాధిక స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఛైర్మన్ మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో యువత లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. పోటీలు యువతలో చైతన్యాన్ని నింపేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. జానపద నృత్యం, జానపద గీతం, చిత్రలేఖనం, కథారచన, కవిత్వం, కథ విశ్లేషణ, ప్రసంగం అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాదరావు బహుమతులు అందజేశారు. విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని సెట్ అధికారి తెలిపారు.

విజేతల వివరాలు: ★ **జానపద నృత్యం:** కృష్ణవేణి బృందం (ప్రథమ), స్వప్న బృందం (ద్వితీయ) ★ **జానపద గీతం:** నాగజ్యోతి బృందం (ప్రథమ), లిల్లీ బృందం (ద్వితీయ) ★ **కథారచన** సీహెచ్ చందన (ప్రథమ), పూజిత (ద్వితీయ) ★ **కవిత్వం** విజయ్ (ప్రథమ), మనతేజ (ద్వితీయ) ★ **చిత్రలేఖనం** నాగసాయి (ప్రథమ), బిల్లా (ద్వితీయ) ★ **ప్రసంగం** ఎస్‌కే రేష్మ (ప్రథమ), ఎస్. మధుశాలిని (ద్వితీయ) ★ **సాంకేతిక ప్రాజెక్టులు:** ఎం.వెంకట సులోచన బృందం (ప్రథమ), అనిత బృందం (ద్వితీయ)



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్

రాతలో రాజసం

ముత్యాల్లాంటి అక్షరాలతో బహుమతుల పంట

వినుకొండ, న్యూస్‌టుడే

'అచ్చు' వేసినట్లు రాయడంలో ప్రతిభ చూపుతున్నారు.. ముత్యాల్లాంటి అక్షరాలతో ఆకట్టుకుంటున్నారు.. చేతిరాత పోటీల్లో బహుమతులు సాధిస్తున్నారు వినుకొండకు చెందిన ఇద్దరు బాలికలు. చేతిరాత నిపుణుడు సోమేపల్లి వెంకటసీతారామయ్య శిక్షణలో రాటుదేలిన వీరు ఆటలు, చదువుల్లోనూ ముందంజలో ఉన్నారు.



మూడు రకాలైన చేతిరాత

అయిదేళ్లుగా సత్తా చాటుతూ..

వినుకొండకు చెందిన బత్తుల రాజశ్రీ స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. పిన్న వయసులోనే అయిదేళ్లుగా చేతిరాత పోటీల్లో సత్తా చాటుతోంది. ఆంగ్లంలో కర్సివ్, లుసిడా, ప్రింట్, ఫాక్స్ క్యాలిగ్రఫీ పద్ధతుల్లో ప్రావీణ్యం సంపాదించింది. పలు సంస్థలు తాము నిర్వహించే పోటీల్లో విజేతలకు అందించే ధ్రువపత్రాలను ఈమెతో రాయిస్తుండటం గమనార్హం. ✱ 2021లో కేరళకు చెందిన గ్లోబల్ హ్యాండ్ రైటింగ్ స్కూల్ నిర్వహించిన ఆన్‌లైన్ పోటీలో జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి, ✱ 2022లో అద్దంకి వేద అకాడమి ఆఫ్ హ్యాండ్‌రైటింగ్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి. అదే సంవత్సరం ఆగ్రాకు చెందిన స్వస్తిక్ హ్యాండ్ రైటింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన నేషనల్ పెన్‌మన్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం, ✱ 2023లో హైదరాబాద్‌కు చెందిన నేషనల్ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ నిర్వహించిన జాతీయ పోటీల్లో ప్రథమ బహుమతి ✱ 2024లో ఏలూరులోని యూనివర్సిటీ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం.

సాధించిన బహుమతులతో విద్యార్థిని బత్తుల రాజశ్రీ

మధ్యప్రదేశ్‌కు చెందిన మదర్ థెరిస్సా చిల్డ్రన్ డెవలప్‌మెంట్ పోటీలో ద్వితీయ బహుమతి, ✱ ఈ ఏడాది తెలంగాణకు చెందిన అక్షర్ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయ బహుమతి అందుకుంది.

చదువులోనూ ముందంజ

వినుకొండలోని ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదివే **పాట్టి సౌమ్యలత** చేతిరాత పోటీల్లో ఇప్పటి వరకు పది బహుమతులు సొంతం చేసుకుంది. 2023లో నేషనల్ పెన్‌మెన్ ఛాంపియన్‌షిప్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రింట్ చేతిరాతలో ద్వితీయ స్థానం, 2023లో వేద అకాడమి ఆఫ్ హ్యాండ్‌రైటింగ్‌లో 'లూసిడా' జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. ఇంకా పాఠశాల స్థాయిలో అనేక అవార్డులు అందుకుంది. చదువులోనూ అందరికన్నా ముందు వరుసలో నిలబడటం విశేషం.

పశుసంపద వృద్ధికి చర్యలు

ఏకీకృత గొర్రెల సముదాయం నిర్మాణంపై సమీక్షలో కలెక్టర్ కృతికా శుక్లా, వివిధ శాఖల జిల్లా అధికారులు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పశుసంపద వృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. మాచర్లలో ఏకీకృత గొర్రెల సముదాయం నిర్మాణంపై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు సూచించారు. ఇటీవల మాచర్లలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్న సమయంలో మున్సిపాలిటీ పరిధిలో పశువులు ఉంటున్నట్లు గమనించి వాటికి వసతి గృహం ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. దానిలో భాగంగా మాచర్లలో 10వేల గొర్రెలు కోసం 10 నుంచి 12 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని, వసతిగృహ నిర్మాణానికి రూ.10 కోట్ల వ్యయంతో సిద్ధం చేసిన ప్రాజెక్టుకు సంబంధించి స్థల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు ఛైర్మన్‌గా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా జడ్పీ సీఈవో, జిల్లా వ్యవసాయాధికారి, డ్వామా, డీఆర్డీఏ పీడీలు ఉండనున్నారు.

క్రీడలకు కళాశాలల సహకారం అవసరం

ధనలక్ష్మి కళాశాలకు బహుమతి అందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు క్రీడలను ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సూచించారు. ఏఎన్‌యూలో నిర్వహిస్తున్న అంతర కళాశాలల బాస్కెట్‌బాల్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రథమ, ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల రెండో స్థానం, ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ఏఎన్‌యూ కృషి చేస్తోందని తెలిపారు. విజయం సాధించినప్పుడు పొంగిపోవడం, ఓడితే కుంగిపోవడం ఆటలకు వర్తించదని చెప్పారు. గెలుపోటములు సహజమని....వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. ఈ నెల 24 నుంచి 28 వరకు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ విశ్వవిద్యాలయాల పోటీలో పాల్గొనే ఏఎన్‌యూ జట్టును ప్రకటించారు. మొత్తం 12 మందిని ఎంపిక చేసినట్లు ఆర్గనైజర్ వినోద్ వెల్లడించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్ల తామరపై అప్రమత్తంగా ఉందాం

బొల్లాపల్లి, వినుకొండ, నరసరావుపేట వ్యవసాయం,న్యూస్‌టుడే: నల్లతామర, ఆకుముడత తెగుళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యానశాఖాధికారి ఐ.వెంకట్రావు సూచించారు. బొల్లాపల్లి మండలం చక్కావారిపాలెం, బొల్లాపల్లిలో మిరప పైరును ఆయన మంగళవారం పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 44,384 హెక్టార్లలో మిరప సాగు చేశారన్నారు. నల్ల తామర నివారణకు స్పైనటోరమ్ లేదా ఫిప్రోనిల్ 240 మి.లీ లేదా ఇమిడా క్లోప్రిడ్ 40, ఫెప్రోనిల్ 40 శాతం 50 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. తెల్లదోమతో వైరస్ తెగులు సోకుతుందని చెప్పారు. దీని నివారణకు పసుపు, ఎరుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకుని ఎసిటామిప్రిడ్ 20శాతం 0.2గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వీటితో పాటు కాయకుళ్లు, కొమ్మఎండు తెగులు, పోషక లోప నివారణకు సిఫార్సు చేసిన మందులు పిచికారీ చేయాలన్నారు. ఉద్యాన అధికారి నరసింహ ఆయన వెంట ఉన్నారు.

మిరప పైరును పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖాధికారి వెంకట్రావు తదితరులు

ఉద్యోగ మేళాలో 124 మందికి ఉపాధి

అద్దంకి, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో 124 మంది అభ్యర్థులకు ఉపాధి లభించింది. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన మేళాలో మొత్తం 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి 321 మంది అభ్యర్థులు ముఖాముఖికి హాజరవగా.. 124 మందిని ఎంపిక చేసినట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి రాజారావు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యు.కోటేశ్వరమ్మ, అధ్యాపకులు బుజ్జిబాబు, రాష్ట్ర స్వర్ణాంధ్ర విజన్ సంధానకర్త చిన్ని శ్రీనివాసరావు, పూర్వ కౌన్సిలర్ రంగిశెట్టి సాంబశివరావు(లాలు) పాల్గొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మూడు నెలలకోసారి ఉద్యోగ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సేంద్రియ పద్ధతిలో భూసారం పెంపొందించుకోవాలి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ పద్ధతులు పాటించి సాగు భూముల్లో భూసారం పెంపొందించుకోవాలని జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి ఎం.అరుణ తెలిపారు. పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి, దుక్కిలో కలియదున్నాలన్నారు. భూమి ఆరోగ్యం, భూసారం పెంపుపై నీలగంగవరంలో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. దుక్కిలో వేప పిండి వేయడంతో నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లు, నేలలో కోశస్థ దశలో పురుగులు అరికట్టవచ్చన్నారు. పంట అవశేషాలను కాల్చివేయకుండా కుళ్లబెట్టాలని సూచించారు. జీవన ఎరువులు, మందుల వాడకంతో ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని వివరించారు. మిరప, మొక్కజొన్నలో సమగ్ర యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. ఏవో వరలక్ష్మి మాట్లాడుతూ నేలలో సేంద్రియ కర్బనం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఆరిఫ్, వీఏఏ గోపి, రైతులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీల్లో సత్తా చాటండి

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో ఏఎన్‌యూ విశ్వవిద్యాలయ వాలీబాల్ జట్టు సత్తా చాటాలని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఏఎన్‌యూ విశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టుకు ఈనెల 2 నుంచి నిర్వహించిన శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కాలంలో నేర్చుకున్న అంశాలను పోటీల్లో అమలు చేసి విజయం సాధించాలన్నారు. ఈ జట్టు ఈనెల 10నుంచి 14వ తేదీ వరకు కాకినాడ జేఎన్‌టీయూలో జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల్లో పాల్గొంటుందని కోచ్ ఈదర ఆదిబాబు తెలిపారు.

ఫుట్‌బాల్ బాలుర విజేత విశాఖపట్నం

బాలికల విభాగంలో అనంతపురం జిల్లాకు మొదటి స్థానం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాల బాలికల ఫుట్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో నిర్వహించిన పోటీలకు వివిధ జిల్లాల నుంచి బాలుర విభాగంలో 13 జట్లు, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన పోటీలకు వివిధ జిల్లాల నుంచి బాలికల విభాగంలో 13 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. బాలుర విభాగంలో కడప, విశాఖ జట్లు, బాలికల విభాగంలో అనంతపురం, కడప జట్లు తుది పోరులో తలపడ్డాయి. పోటీల ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డీఈవో ఎల్. చంద్రకళ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు ఎన్.సురేష్ కుమార్, పద్మావతి, జిల్లా క్రీడాఅభివృద్ధి అధికారి నరసింహారెడ్డి, పీడీలు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

★ **బాలుర విభాగంలో విజేతలు..** విశాఖపట్నం (ప్రథమ), కడప (ద్వితీయ), విజయనగరం (తృతీయ), కర్నూలు 4వ స్థానం ★ **బాలికల విభాగం** అనంతపురం (ప్రథమ), కడప (ద్వితీయ), విశాఖపట్నం (తృతీయ), నెల్లూరు నాలుగో స్థానం

నాలుగు పళ్ల విభాగం విజేత కేశానుపల్లి ఎడ్లు

గురజాల, న్యూస్‌టుడే: పాతపాటమ్మ తిరునాళ్ల పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు మంగళవారం ముగిశాయి. నాలుగు పళ్ల విభాగంలో జరిగిన పోటీలో దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లజత 3909 దూరం లాగి మొదటి బహుమతి దక్కించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రం మేళ్లచెరువుకు చెందిన కొప్పుల గోవర్ధన్‌రెడ్డి, ప్రవళీష్‌రెడ్డి ఎడ్లజత 3882. 2 దూరం లాగి రెండో బహుమతి, ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఎడ్లజత 3756.9 అడుగులతో మూడో స్థానం, కొల్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన సాయి మనోహర్, పెదకాకానికి చెందిన రాజేష్‌యాదవ్ ఎడ్లజత 3750 అడుగుల దూరం బండను లాగి నాలుగో స్థానంలో నిలిచాయి. పోటీలను రైతు కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, లక్ష్మయ్య, బుచ్చిబాబు, మల్లయ్య, శ్రీరామమూర్తి పర్యవేక్షించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

గుంటూరు JKC కాలేజ్ రోడ్డు, ఓరియన్‌హోటల్ ప్రక్కన "సరయు అపార్ట్‌మెంట్" 2వ ఫ్లోర్-1050SFT W/F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 95811 37952.

మాచర్ల, శ్రీశైలం రోడ్, అఖిల టవర్స్ 3ఫ్లోర్‌లో 1250 చ.అ.ల ఫ్లాట్ SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వు ధర : 25లక్షలు 99663 93649.

PLOT FOR SALE

CHUTTUGUNTA

గుంటూరు, చిలకలూరిపేట రోడ్డు, మిర్చియార్డ్, వినాయక స్వామి గుడి వెనుక, 200 చ" గ" సౌత్- నార్త్ ఫేస్ స్థలం అమ్మకం. 85550 55155.

GENERAL

ఫ్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆ 9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Panini Granites Pvt. Ltd., Guntur - Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts, 2. Marketing & Blocks Marking, 3. Quality Supervisor. Eligibility: Any Graduate, 0-3 years experience. Salary: Rs.15,000 - Rs.25,000. Send CV to: contact@paninigranites.com, Contact: 8008511287

experienced billing and insurance clerks for hospital in Guntur . Fwd ur resume whats up 62815 06491.

Wanted Nursery, Telugu (II-VII) Class) and Biology (X Class) Teacher. Contact immediately. Guntur. Ph : 99123 77669.

గుంటూరు, లక్ష్మీపురం నందు క్రొత్తగా ప్రారంభించిన బోటిక్ నందు పనిచేయుటకు Stitching వర్క్ వచ్చిన లేడీస్ కావలెను. 80192 08772.

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను . 77310 66066

ఒమేగా హాస్పిటల్‌నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం. జీ:20k. ✆ 89776 39662, 89776 39663.

SHO కు MLT, DMLT,BSc - MLT, ANM, GNM లు కావలెను. జీతం 8-10 వేలు. సంప్ర: SHO, 2/1 బ్రాడీపేట, గుంటూరు. ✆: 98483 91212.

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

అనుభవము వున్న సేల్స్ మెన్, హెల్పర్ కావలెను JK జ్యువెలర్స్ ,4/2 బ్రాడీపేట, గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత . 97035 36692.

గుంటూరులోగల కాలేజి నందు పనిచేయుటకు 35సంవత్సరాల పైబడిన లేడీ వార్డెన్ మరియు వంట చేయుటకు హెల్పర్లు కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 81224 61164.

గుంటూరులోని పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంపు బాయ్స్ & స్టాఫ్ కావలెను. Gntలోకల్ వారికి ప్రాధాన్యత ✆ 99495 24208.

మంగళగిరిలో కొత్తగా ప్రారంభించిన భారత పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. ఫోన్ : 98495 82369.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

SECURITY GUARDS

సెక్యూరిటిగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ|| 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758 / 63012 23697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

అంచులు దిగి.. అపాయంలో చిక్కి..

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలో మండలంలోని లింగంగుంట్ల వద్ద మంగళవారం జరిగిన ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. నరసరావుపేట మండలం బసికాపురం నుంచి విద్యుత్తు స్తంభాలతో వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో రోడ్డు అంచులోకి దిగడంతో బోల్తా కొట్టింది. లారీ డ్రైవర్ నందూరి పుల్లారావుకు గాయాలు కావడంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. గ్రామీణ పీఎస్సై గండికోట శ్రీకాంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విపత్తులు ఎదుర్కోవడంలో ఆక్టోపస్ పాత్ర కీలకం

పులిచింతల ప్రాజెక్టు వద్ద పోలీసుల మాక్‌డ్రిల్

అచ్చంపేట, న్యూస్‌టుడే: ఉగ్రవాదం, విపత్తులను ఎదుర్కోవడంలో ఆక్టోపస్ పోలీసుల పాత్ర కీలకమని డీఎస్పీ విశ్వనాథం తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పులిచింతల ప్రాజెక్టు వద్ద మాక్‌డ్రిల్‌లో భాగంగా వివిధ శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007 డిసెంబరు 7న ఏర్పడిన ఆక్టోపస్ విభాగం ఉగ్రవాద చర్యల్ని సమర్థంగా ఎదుర్కొంటోందన్నారు. జలాశయాలను శత్రువుల దాడుల నుంచి ఎలా కాపాడుకోవాలి, పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, నీటిపారుదల శాఖలు చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పులిచింతల ప్రాజెక్టు డీఈఈ వెంకట్, ఏఈ రాజు, ఆక్టోపస్ డీఎస్పీ మధు, ఏఆర్ డీఎస్పీ గాంధీరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రాంబాబు, మధుబాబు, తహసీల్దార్ నాగరాజు, అచ్చంపేట సీఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, డీఎస్పీ మధుసూదనరావు, పీఆర్ ఈఈ ముత్తయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రశేఖర్, ఆర్అండ్‌బీ ఈఈ గీతారాణి, డీఈఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మాక్‌డ్రిల్.. పులిచింతల ప్రాజెక్టు వద్ద మంగళవారం రాత్రి ఆక్టోపస్ పోలీసుల ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు, అత్యవసర పరిస్థితులు ఎలా ఎదుర్కోవాలో ప్రయోగాత్మకంగా చూపారు. ఉగ్రవాదులు ఆయుధాలతో పులిచింతల ప్రాజెక్టు కంట్రోల్ రూం, విద్యుత్తు కేంద్రంలోకి చొరబడటం, అక్కడి సిబ్బందిపై కాల్పులు జరపడం, సిబ్బందిని బంధించారనే సమాచారం రావడంతో ఆక్టోపస్ పోలీసులు ఎదుర్కొన్న తీరును మాక్‌డ్రిల్ ద్వారా ప్రదర్శించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, 152, 163 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక

అచ్చంపేట, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.4.91 కోట్లతో ముందస్తు ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయంలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. బోరింగ్ పంపులు లోతు, ఫ్లషింగ్, హైరింగ్, ఫిట్టింగ్, తాగునీటి ట్యాంకుల మరమ్మతులు, ఎద్దడి గ్రామాలకు ట్యాంకుల ద్వారా నీటి సరఫరాకు అంచనాలు తయారు చేశామన్నారు. జిల్లాలో 49 సీపీడబ్ల్యూ పథకాల మరమ్మతులకు రూ.13.06 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామన్నారు. నాబార్డు తరహాలో కేంద్ర ప్రభుత్వ బ్యాంకు ద్వారా మౌలిక వసతుల కల్పనకు రూ.10 వేల కోట్ల రుణం తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. జల్‌జీవన్ మిషన్ పనులు వచ్చే మార్చిలోపు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించామన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తుశాఖ విజిలెన్స్ తనిఖీలు

అమరావతి, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యం నివారణకు ఆ శాఖ విజిలెన్స్ బృందాలు మంగళవారం మండలంలో తనిఖీలు చేపట్టారు. 38 బృందాలుగా ఏర్పడి 3,195 సర్వీసులను తనిఖీ చేసినట్లు ఏఈ రవికిరణ్ తెలిపారు. అనధికారికంగా విద్యుత్తు వాడుతున్న ఐదు సర్వీసులను గుర్తించి రూ 2,10,000, అధికలోడు వాడుతున్న 43 సర్వీసులకు రూ.1,77,000, గృహ వినియోగం నుంచి వ్యాపారానికి వాడుతున్న ఐదు సర్వీసులకు రూ.38,500, బ్యాక్ బిల్లింగ్ సర్వీసుకు రూ.21,000 చొప్పున అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఈ మూర్తి, డీఈ కరీం, ఏడీఈలు రవికుమార్, మల్లికార్జున ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పొలం విషయంలో ఘర్షణ

వినుకొండ రూరల్: మండలంలో ఉమ్మడివరానికి చెందిన మాజీ సర్పంచి వీరగంధం వెంకట సుబ్బారావు తన పొలాన్ని అదే గ్రామానికి చెందిన వీరగంధం రత్తయ్యకు 2021లో విక్రయించారు. ఆయన ఇటీవల మృతి చెందారు. ఆయన సోదరి మనవడు ముంద్రు వెంకటేశ్వర్లు భూమి తమదంటూ తరచూ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడు. ఈ విషయమై వినుకొండ తహసీల్దారు కార్యాలయానికి రావాలని రత్తయ్యను అధికారులు పిలిచారు. అక్కడ ఘర్షణ జరిగింది. పరస్పర ఫిర్యాదులతో ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

91.9FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఆటో తిరగబడి మహిళ దుర్మరణం

ముగ్గురికి తీవ్ర గాయాలు

వినుకొండ రూరల్: మండలంలో నీలగంగవరానికి చెందిన కొందరు శివాపురంలో చర్చి ప్రతిష్ఠ ప్రార్థనలకు వెళ్లారు. కార్యక్రమం ముగిశాక కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై వినుకొండ వైపు నుంచి ప్రకాశం జిల్లా త్రిపురాంతకం వెళ్తున్న ఆటోను బాడుగకు మాట్లాడుకున్నారు. అందురూ ఆటోలో వెళ్తుండగా గ్రామ సమీపంలో మలుపు వద్ద ఆటో తిరగబడింది. ఈ ప్రమాదంలో ఎనుముల శాయమ్మ (52), పెద్దజాను, మరియమ్మ, యామవరపు ఎస్తేరమ్మకు తీవ్ర గాయాలు కాగా ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే శాయమ్మ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తీవ్ర గాయాలైన ముగ్గురిని గుంటూరు తరలించారు. మృతురాలికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు.

ఆర్టీసీ కండక్టర్‌కు అస్వస్థత

సంతమాగులూరు: బస్సులో విధుల్లో ఉన్న కండక్టర్ అస్వస్థతకు గురైన ఘటన పుట్టావారిపాలెం కూడలి వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వినుకొండ డిపోనకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు రాత్రి 8 గంటల సమయంలో వినుకొండ నుంచి ప్రయాణికులతో విజయవాడ బయలుదేరింది. అందులో విధుల్లో ఉన్న కండక్టర్ యోహాన్ పుట్టావారిపాలెం కూడలి సమీపంలోకి రాగానే టికెట్లు కొడుతూ హఠాత్తుగా పడిపోయారు. ప్రయాణికులు ఆయనకు సపర్యలు చేయగా కొద్దిసేపటికి తేరుకున్నారు. ప్రయాణికులను వెనుక వస్తున్న బస్సుల్లో సర్దుబాటు చేశారు.

ఆర్.ఓ.సి.నెం:87/2022/ఎ1. పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి. తేది: 09-12-2025.

బహిరంగ వేలము నోటీసు

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించిన బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది:17-12-2025 బుధవారం ఉదయం గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	షాపు నెం.	ప్రారంభ ధరావత్తు (రూ.)	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ
1	డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	27	10,000/-	1,00,000/-
2	సూర్యదేవర లక్ష్మీనారాయణ మున్సిపల్ మినీ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ (రావి చెట్టు దగ్గర)	3	10,000/-	1,00,000/-
3	శ్రీ మాధవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	4	10,000/-	1,00,000/-
4	శ్రీ మాధవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	5	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధృవ పత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు, తెనాలి పురపాలక సంఘము

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

11 నుంచి రెవెన్యూ మేళాలు

సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి

అమరావతి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతికి రెండో దశ భూసమీకరణలో భాగంగా యండ్రాయి, కర్లపూడి, పెదమద్దూరు, వైకుంఠపురం గ్రామాల్లో ఈనెల 11 నుంచి 17 వరకు రెవెన్యూ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సిబ్బందితో సమావేశం నిర్వహించి మేళాలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. రైతులతో సామరస్యంగా మాట్లాడాలని, వారి అర్జీలను తీసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తహసీల్దార్ డానియేలు, ఎంపీడీవో శివపార్వతి పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థులతో హెచ్‌ఎం విజయ

సత్తెనపల్లిగ్రామీణ, న్యూస్‌టుడే: సత్తెనపల్లి మండలం కొమెరపూడి జడ్పీ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం బి.విజయ తెలిపారు. బాపట్ల జిల్లాలో ఇటీవల జరిగిన సాఫ్ట్‌బాల్ అండర్- 19 పోటీలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల జట్టు ప్రథమస్థానం సాధించింది. బాల, బాలికల జట్టులో ప్రతిభ కనబరచిన టి.సుధీర్, ఎం.ఆషారాణి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? గోగులపాడులోని కోతుల బెడద తీవ్రంగా ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయి. **- మల్లేశ్, స్థానికుడు**

✔ కోతులను పట్టించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తాం.
- మల్లికార్జునరావు, కార్యదర్శి - న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

? మిట్టపాలెం గ్రామంలో మురుగు కాలువకు అడ్డుగా ఇనుప ముక్కను ఉంచి నీరు వెళ్లకుండా చేస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతోంది. **- రామకృష్ణ, మిట్టపాలెం** ✔ పరిశీలించి మురుగు పారుదలకు అడ్డుగా ఉన్నవాటిని తొలగించేలా చర్యలు తీసుకొంటాం. **- రసూల్, కార్యదర్శి - న్యూస్‌టుడే, అచ్చంపేట**

? మాదినపాడు ఎస్సీ కాలనీలో చెత్తచెదారం, మురుగు కాలువల శుభ్రత సకాలంలో చేపట్టడం లేదు. **- సునీల్, కాలనీవాసి**

✔ కాలనీల్లో ఇంటింటా చెత్తసేకరణ చేపట్టి, పారిశుద్ధ్యం మెరుగుపర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.
- మణికుమారి, కార్యదర్శి - న్యూస్‌టుడే, దాచేపల్లి

పట్టు పడితే.. పతకాలే..

జాతీయ, రాష్ట్ర పోటీల్లో గురుకుల బాలికల సత్తా

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతిలోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ పోటీల్లో సత్తా చాటుతున్నారు. పోటీ ఏదైనా పతకం సాధించే వరకు పట్టు వీడటం లేదు. నిత్య సాధన, వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణతో మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాజాగా సోమవారం జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో అండర్-19 విభాగంలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించారు. సాఫ్ట్‌బాల్, రగ్బీ, బేస్‌బాల్, రెజ్లింగ్, గట్కా పోటీల్లో బంగారు, రజత, కాంస్య పతకాలు అందుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు జయశ్రీ, నిర్మల పుష్పరాణి శిక్షణలో రాటుదేలుతున్నారు.

బంగారు పతకం సాధిస్తా

అంతర్జాతీయ పోటీల్లో రెజ్లింగ్‌లో బంగారు పతకం సాధించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించా. విద్యతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నా. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చుకుంటా. **- మనస్వి, పదో తరగతి**

అందరి ప్రోత్సాహంతోనే..



డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ స్థాయి అండర్-19 విభాగం సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నా. మారుమూల పల్లె నుంచి అంతదూరం వెళ్లానంటే అందరి ప్రోత్సాహంతోనే సాధ్యమైంది. ఎప్పటికప్పుడు ఆటలో మెలకువలు నేర్చుకుంటున్నాను. **- ప్రవల్లిక, ఇంటర్**

చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యం

సాఫ్ట్‌బాల్‌లో బంగారు పతకం సాధించాను. మరింత కష్టపడి ఒలంపిక్ వరకు చేరుకోవాలన్నదే కల. కళాశాలలో చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం బాగుంది. **- లక్ష్మీబాయి, ఇంటర్**

అంతర్జాతీయ క్రీడాకారులే స్ఫూర్తి

అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారుల స్ఫూర్తితో కఠోర సాధన చేస్తున్నా. గట్కాలో రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం అందుకున్నా. వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలు, మెలకువలు గెలుపు బాటలు వేస్తున్నాయి. **- సుస్మిత, ఇంటర్**

102 మందికి ఉద్యోగావకాశాలు

నియామక పత్రం అందజేస్తున్న నైపుణ్యాభివృద్ధి సంస్థ బాధ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నైపుణ్య శిక్షణతో నిరుద్యోగ సమస్య రూపుమాపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొని 233 మంది అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించారు. 102 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జిల్లా ఉద్యోగ కల్పనాధికారి రవీంద్రనాయక్, స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, వీరాంజనేయులు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

అమరావతి, న్యూస్‌టుడే: జనచైతన్యసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అమరావతిలోని సీహెచ్‌సీలో మంగళవారం గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. వివిధ రకాల పరీక్షలకు వచ్చిన గర్భిణులు ఆకలితో తిరిగి వెళ్లకూడదనే ఉద్దేశ్యంతో ప్రతినెలా ఆహారం పంపిణీ చేస్తున్న సమితి సభ్యులను తెలుగు రైతు నాయకుడు భాష్యం ఆంజనేయులు అభినందించారు. డాక్టర్ రవికుమార్, సమితి ప్రతినిధులు సాంబశివరావు, బెన్నిబాబు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ఆరబెట్టిన ధాన్యానికి మద్దతు ధర

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ధాన్యం ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలని ఏవో శ్రీధర్‌రెడ్డి రైతులకు సూచించారు. దమ్మాలపాడులో వరి కోసిన పొలాలను మంగళవారం ఆయన సందర్శించారు. వరి కోసినప్పుడు తేమశాతం 23గా ఉన్నట్లు గుర్తించామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధర పొందేందుకు 17 వరకు తేమ శాతం ఉండేలా చూసుకోవాలన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఎన్నారై గుండవరపు అనిల్‌కుమార్, జయశ్రీ దంపతుల ఆర్థిక సహకారంతో పట్టణంలోని ఫణిదం చేనేత సొసైటీ సమీపంలో మంగళవారం 42 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. సంఘ సేవకుడు వీరాస్వామి, పెద్దలు రామకోటేశ్వరరావు, శివదుర్గారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధి సంతోషదాయకం

ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యులతో మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు తదితరులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: అయ్యప్ప ఆలయం దినదినాభివృద్ధి చెందుతుండటం సంతోషదాయకమని మాజీ ఎమ్మెల్యే, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న అయ్యప్ప ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్లను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఆలయంలో పిల్లల పార్కును పరిశీలించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ డ్యామ్ సందర్శన

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ డ్యామ్‌ను ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం మంగళవారం సందర్శించారు. మెయిన్ కెనాల్, కుడి, ఎడమ కాలువల గురించి అధికారులు వివరించారు. అనంతరం సాగర్ జలాశయ క్యాంపు కాలనీ, డౌన్ మార్కెట్‌లో రూ.2.6 కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను పరిశీలించారు. ఈఈ రమేష్, డీఈలు మురళీధర్, శ్రీకాంత్, స్వరూపరాణి, జేఈలు సుధాకర్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా ఆటల పోటీలు

రెంటచింతల, న్యూస్‌టుడే: విజ్ఞాన్ బాలోత్సవం పేరిట విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆటల పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. పరుగు పందెంలో శివమణి (రొంపిచర్ల), దివ్య (రెంటచింతల), చౌడేశ్వరి (రెంటాల), సహానా (పిడుగురాళ్ల), వెంకటేష్ (గుత్తికొండ), నందానాయక్ (కారంపూడి) ప్రతిభ చాటినట్లు కన్వీనర్ రమేష్‌నాయుడు తెలిపారు.

రెవెన్యూ సమస్యలపై చర్చ

కలెక్టర్ కృతికా శుక్లాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లాను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్‌ను కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న సీఐ నాగమల్లేశ్వరరావు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చెడు అలవాట్లు, స్నేహాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు అన్నారు. పట్టణంలోని నాగార్జున నగర్ బీసీ బాలుర వసతి గృహంలో మంగళవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి అలవాట్లను విద్యార్థి దశలోనే అలవర్చుకోవాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటైతే జీవితం నాశనం అవుతుందన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో ప్లకార్డులను ప్రదర్శించారు.

గూడు గోడు తీర్చండయ్యా

ఇంటి స్థలాలు ఇప్పించాలని ఎమ్మెల్యే ప్రవీణ్‌కు విన్నవిస్తున్న ముస్సాపురం గ్రామస్థులు

ముస్సాపురం (పెదకూరపాడు), న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో ఆవాస యోగ్యం కాని స్థలాలను గ్రామానికి దూరంగా కేటాయించారు. ఎలాంటి వసతులు లేకపోవటంతో ఇళ్లు నిర్మించుకోలేకపోయాం.. తమకు అనువైన స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణాలకు సహకరించాలని ముస్సాపురం గ్రామస్థులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను కోరారు. 'మీకోసం మీ ప్రవీణ్.. 100 రోజులు 100 గ్రామాలు' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మంగళవారం ముస్సాపురంలో పర్యటించారు. సచివాలయం వద్ద ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురు తమ సమస్యలపై ఏకరవు పెట్టారు. రీసర్వేతో భూ సమస్యలు తలెత్తాయన్నారు. మేజర్ కాలువలో పూడిక చేరి శివార భూములకు సాగునీరు అందడం లేదని రైతులు విన్నవించారు. గ్రామ కార్యదర్శి కమల పనితీరుపై పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మాజీ సర్పంచి గంటా ప్రసాద్ 5 సెంట్ల స్థలాన్ని సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

కష్టించే కార్యకర్తలకు ప్రాధాన్యం

పెదకూరపాడు: సమష్టి కృషితో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, పదవులను అలంకరణలా కాకుండా బాధ్యతగా భావించాలని సీఎం చంద్రబాబు సూచించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన అయిదు మండలాల తెదేపా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులతో కలిసి ఎమ్మెల్యే ప్రవీణ్ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కష్టించి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.

నిబంధనలు పాటించని పడవలు సీజ్

అమరావతి, న్యూస్‌టుడే: ధరణికోట, దిడుగు రేవులలో నిబంధనలు పాటించకుండా నడుపుతున్న పడవలను అధికారులు మంగళవారం సీజ్ చేశారు. జిల్లాపరిషత్ సీఈవో ఆదేశాల మేరకు పడవల నిర్వహణపై ఎంపీడీవో శివపార్వతి, తహసీల్దార్ డానియేలు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించకపోవడంతో పడవలను సీజ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

మెనూ పాటించాల్సిందే

వెల్దుర్తి: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని శిరిగిరిపాడు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వార్డెన్‌ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి హెచ్చరించారు. ఆశ్రమ పాఠశాలతోపాటు కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించారు. వేరుసెనగ గుండ్లు నాసిరకంగా ఉండటాన్ని గమనించారు.

మాచర్ల (కారంపూడి): మాచర్లలోని చౌక దుకాణ సరకుల నిల్వ గోదాములను ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి తనిఖీ చేశారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్‌తో కలిసి బియ్యం, పంచదార నిల్వలను చూశారు..

సమస్యలు పరిష్కరించాలని వినతి

సత్తెనపల్లి: పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ ఆనంద్‌కుమార్‌కు మంగళవారం సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. జనాభా దృష్ట్యా కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాజ్‌కుమార్, పెద్దవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా కార్యదర్శిగా రహమాన్

సత్తెనపల్లి: ఎస్టీయూ జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఎస్‌ఎం రహమాన్ ఎన్నికయ్యారు. నరసరావుపేటలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. రహమాన్ సుదీర్ఘకాలం సత్తెనపల్లి మండల అధ్యక్షుడిగా పనిచేశారు.

రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

పిడుగురాళ్ల: మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు ఏవో సంధ్యారాణి తెలిపారు. మంగళవారం కరాలపాడు, జానపాడు, చెన్నాయిపాలెం గ్రామాల్లో వరి కల్లాల్లోని ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

భవిత విద్యార్థులకు బహుమతులు

బెల్లంకొండ: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని బెల్లంకొండ భవిత కేంద్రంలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు మంగళవారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది.

రైలు నుంచి దిగుతూ కిందపడి మృతి

సత్తెనపల్లి గ్రామీణ: సత్తెనపల్లి రైల్వే స్టేషన్‌లో రైలు దిగే క్రమంలో కింద పడి యద్దనపల్లి సింగరయ్య(50) అనే వ్యక్తి మృతి చెందారు. ఫిరంగిపురానికి చెందిన సింగరయ్య రెంటచింతలలోని ఓ పాఠశాలలో ఉద్యోగం చేస్తున్నారు. సాయంత్రం విధులు ముగించుకుని శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో సత్తెనపల్లి వచ్చారు. రైలు ఆగుతుండగా ప్లాట్‌ఫామ్ వైపు కాకుండా వ్యతిరేక దిశలో దిగుతుండగా ప్రమాదవశాత్తు పట్టాలపై పడ్డారు. తీవ్ర గాయాలపాలైన ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు.

సత్తెనపల్లిలో బైకుల చోరీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మైనర్లు బైకులు చోరీ చేస్తూ కలవరం రేపుతున్నారు. పట్టణంలోని కృష్ణవేణి కళాశాల వద్ద ఇంటి బయట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని ఇద్దరు మైనర్లు తీసుకెళ్లినట్లు సీసీ టీవీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఆ ఫుటేజీతో వాహనదారుడు శ్రీనివాస్ పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవల పట్టణంలో బైకుల చోరీలు పెరిగాయి.

లేమల్లెలో పూరిల్లు దగ్ధం

అమరావతి, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో నిప్పంటుకుని పూరిల్లు దగ్ధమైన ఘటన లేమల్లెలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మేకల నాగేశ్వరమ్మ పూరింట్లో నివసిస్తోంది. మంగళవారం మంటలు చెలరేగి నిప్పంటుకుంది. స్థానికులు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేదు. క్రోసూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అప్పటికే ఇంట్లోని సామగ్రి కాలి బూడిదైంది.

ఇద్దరికి గాయాలు

రెంటచింతల: ఎంపీడీవో కార్యాలయ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. మాచర్ల నుంచి గుంటూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. వాహనంపై ఉన్న అనిల్, చిన్న కిందపడటంతో గాయాలయ్యాయి. వారిని మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు.

చలి వణికిస్తోంది

మంచులో బడికి వెళుతున్న విద్యార్థులు

చలి పంజా విసురుతోంది. మంచుకు తోడు చలిగాలులు వీస్తున్నాయి. రాత్రివేళ ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. సాయంత్రం 7 నుంచి ఉదయం 8 వరకు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జనం భయపడుతున్నారు. **- న్యూస్‌టుడే, మాచవరం**

నాలుగు కిలోమీటర్లు.. పది మలుపులు

మండలంలోని తురకపాలెం-వేమవరం రహదారి ప్రమాదకరంగా మారింది. దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న రెండు గ్రామాల మధ్య సుమారు పది మూల మలుపులున్నాయి. మూల మలుపులలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల రెండు ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. కంపచెట్లు పెరగడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- న్యూస్‌టుడే, మాచవరం**

డ్రోన్లతో అటవీ ప్రాంతం పరిశీలన

వెల్దుర్తి, న్యూస్‌టుడే: గ్రామాల సమీప అటవీ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఇన్‌ఛార్జి ఎస్సై అశోక్ తెలిపారు. మంగళవారం డ్రోన్ కెమెరా సహాయంతో శిరిగిరిపాడు, మిట్టమీదపల్లి, లోయపల్లి గ్రామాల సమీప అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. సారా తయారీ, జూదం, గంజాయి సరఫరా వంటి వాటిపై నిఘా పెట్టినట్లు ఎస్సై తెలిపారు.

నిరంతర తనిఖీలతో మెరుగైన ఫలితాలు

అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్ల నాణ్యత పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి

గురజాల, న్యూస్‌టుడే: మండల అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి తెలిపారు. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, రేషన్ దుకాణాల్లో నిల్వలను పరిశీలించారు. తొలుత అధికారులతో ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జంగమహేశ్వరపురంలో పొదుపు మహిళలు నడుపుతున్న రేషన్ దుకాణంలో బియ్యం అధికంగా ఉండటంతో సీజ్ చేసి, 6ఏ కేసు నమోదు చేయాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావును ఆదేశించారు. అక్కడే ప్రాథమిక పాఠశాలలో వండిన పులిహోరా రుచి పులుపు తప్ప, ఏమీ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ బోర్డును మార్పు చేయలేదని ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహించారు. అంగన్‌వాడీల్లో కోడిగుడ్ల బరువు తూకం వేసి, నాణ్యత పరిశీలించారు.

కేసుల పరిష్కారానికి చొరవ చూపండి

మాట్లాడుతున్న న్యాయమూర్తి నాగరాజా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఉభయుల అంగీకారంతో రాజీపడదగిన కేసుల్ని గుర్తించి, అధికసంఖ్యలో పరిష్కారమయ్యేలా న్యాయవాదులు, పోలీసు అధికారులు చొరవ చూపాలని రెండో అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజా అన్నారు. స్థానిక కోర్టులో మంగళవారం ఈనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్తెనపల్లి కోర్టుల నుంచి 200 పెండింగ్ కేసులు పరిష్కారమయ్యేలా శ్రద్ధ చూపాలన్నారు. మూడో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జియావుద్దీన్, స్థానిక కోర్టుల జడ్జిలు విజయ్‌కుమార్‌రెడ్డి, తౌషిద్ హుస్సేన్, ప్రియదర్శిని, సుజన్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

లంచాల వ్యవహారంపై విచారణ

ఈనాడు కథనానికి స్పందన

అమరావతి, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో ఓ అధికారి ప్రతి పనికి అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారు. దీనిపై ఈనెల 8న 'లంచాల షాక్' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితం కాగా.. అధికారులు స్పందిచారు. ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఓ విచారణ అధికారిని నియమించినట్లు ఎస్ఈ శ్రీనివాసరావు తెలిపారు. విచారణ అనంతరం నివేదిక ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు.

మాన్యం భూమి సర్వే

ఆక్రమణలు పరిశీలిస్తున్న రెవెన్యూ, దేవాదాయశాఖల అధికారులు

కారంపూడి, న్యూస్‌టుడే: చెన్నకేశవస్వామి ఆలయానికి చెందిన మాన్యం భూమి కొలతలను రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు నిర్వహించారు. భూముల ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో అధికారులు సర్వే చేపట్టారు. కుడికాలువ పక్కన సర్వే నంబరు 551లోని 4.76 ఎకరాల మాన్యం భూమి ఉంది. పలువురు ఆక్రమించి భవనాలు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్, ఈవో హనుమంతరావు మాట్లాడుతూ ఆక్రమణలపై కోర్టులో కేసులు వేశామన్నారు. ఆక్రమణల తొలగింపు త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు.

ఆటల్లోనూ ముందుండాలి

క్రీడాకారుడికి సూట్‌ట్రాక్ పంపిణీ చేస్తున్న కూన రవికుమార్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధే కాదు ఆటల్లోనూ ముందుండాలని, అంతర్జాతీయ పోటీలకు వెళ్లాలని రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ చెప్పారు. జాతీయస్థాయిలో పశ్చిమబెంగాల్‌లో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు వెళ్లే రాష్ట్ర పురుషుల జట్టుకు స్కాలర్స్ డిగ్రీ కళాశాల మైదానంలో శిక్షణ జరుగుతోంది. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్పోర్ట్స్ కిట్, ట్రాక్ సూట్‌లు క్రీడాకారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పల్నాటి గడ్డపై 15 రోజుల నుంచి శిక్షణ తీసుకుంటున్న జట్టు సభ్యులు ఆటలో సత్తా చాటాలన్నారు. జాతీయ స్థాయిలో గెలిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరకు తీసుకెళతానని హామీ ఇచ్చారు. సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, కళాశాల ఛైర్మన్ కొత్త సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఆవుల జనార్ధనరావు, డైరెక్టరు జి.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కన్వీనర్ ఎం.వెంకట రమణ, కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ప్రెసిడెంట్ వంశీకృష్ణారెడ్డి, కార్యదర్శి పి.సామంత్‌రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు చెన్నారావు తదితరులు పాల్గొన్నారు..

ఓ బాట'సారీ'.. ఇది రాళ్ల దారి

వేమవరం- న్యూగోవిందాపురం మధ్య..

ఇరికేపల్లి రహదారి

మాచవరం మండలం వేమవరం- న్యూగోవిందాపురం మధ్య రహదారి అధ్వానంగా మారింది. రాళ్లు తేలి, అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. దాదాపు పదిహేనేళ్ల కిందట నిర్మించిన దారికి మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు. గ్రామీణులు రాకపోకలకు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. దారి బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ★ దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లికి వెళ్లే ప్రధాన రహదారి దెబ్బతింది. రాళ్లు తేలి, గుంతలు ఏర్పడటంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. పలుమార్లు ఉన్నతాధికారులకు తెలిపినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులను అడగ్గా రహదారులకు మరమ్మతులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, మాచవరం, దాచేపల్లి**

చోదకులు నిబంధనలు పాటించాలి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్సుల్లో ప్రమాద నివారణ పరికరాలు ఉండాలని పట్టణ సీఐ వెంకటరమణ అన్నారు. మంగళవారం పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. చోదకులు లైసెన్సులు, సమదుస్తులు ధరించాలన్నారు. నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. అనంతరం ఏడాది కాలంగా చోరీలకు గురైన రూ.2 లక్షల విలువ చేసే 10 చరవాణులను యజమానులకు అప్పగించారు. ఏఎస్సైలు ప్రభుదాసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

సందడిగా యువజనోత్సవం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: యువజన సర్వీసుల శాఖ, స్టెప్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఉత్సాహంగా సాగాయి. ఎంఏఎం ఫార్మసీ అటానమస్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఏడు అంశాల్లో పోటీలు పెట్టారు. యువత ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు. అంతకు ముందు కళాశాల ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు, డైరెక్టర్ దావులూరి శ్రావ్య, స్టెప్ మేనేజర్ రాధిక స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్ శేషగిరిరావు మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో యువత లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. పోటీలు యువతలో చైతన్యాన్ని నింపేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. జానపద నృత్యం, జానపద గీతం, చిత్రలేఖనం, కథారచన, కవిత్వం, కథా విశ్లేషణ, ప్రసంగం అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాదరావు బహుమతులు అందజేశారు. విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని స్టెప్ అధికారి తెలిపారు.

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

విజేతల వివరాలు: ★ జానపద నృత్యం: కృష్ణవేణి బృందం (ప్రథమ), స్వప్న బృందం (ద్వితీయ) ★ జానపద గీతం: నాగజ్యోతిక బృందం (ప్రథమ), లిస్సీ బృందం(ద్వితీయ) ★ కథారచన సీహెచ్ చందన (ప్రథమ), పూజిత (ద్వితీయ) ★ కవిత్వం దినేష్ (ప్రథమ), ఘనతేజ (ద్వితీయ) ★ చిత్రలేఖనం నాగసాయిఅక్షర (ప్రథమ), బిల్వక (ద్వితీయ) ★ ప్రసంగం ఎస్కే రేష్మా (ప్రథమ), ఎస్.మధుశాలిని (ద్వితీయ) ★ సాంకేతిక ప్రాజెక్టులు: ఎం.వెంకట సులోచన బృందం (ప్రథమ), అనిత బృందం (ద్వితీయ)

రాతలో రాజసం

ముత్యాల్లాంటి అక్షరాలతో బహుమతుల పంట

వినుకొండ, న్యూస్‌టుడే

'అచ్చు' వేసినట్లు రాయడంలో ప్రతిభ చూపుతున్నారు.. ముత్యాల్లాంటి అక్షరాలతో ఆకట్టుకుంటున్నారు.. చేతిరాత పోటీల్లో బహుమతులు సాధిస్తున్నారు వినుకొండకు చెందిన ఇద్దరు బాలికలు. చేతిరాత నిపుణుడు సోమేపల్లి వెంకటసీతారామయ్య శిక్షణలో రాటుదేలిన వీరు ఆటలు, చదువుల్లోనూ ముందంజలో ఉన్నారు.

అయిదేళ్లుగా సత్తా చాటుతూ..

వినుకొండకు చెందిన బత్తుల రాజశ్రీ స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. చిన్న వయసులోనే అయిదేళ్లుగా చేతిరాత పోటీల్లో సత్తా చాటుతోంది. ఆంగ్లంలో కర్సివ్, లుసిడా, ప్రింట్, ఫాక్స్ క్యాలిగ్రఫీ పద్ధతుల్లో ప్రావీణ్యం సంపాదించింది. పలు సంస్థలు తాము నిర్వహించే పోటీల్లో విజేతలకు అందించే ధ్రువపత్రాలను ఈమెతో రాయిస్తుండటం గమనార్హం. ✷ 2021లో కేరళకు చెందిన గ్లోబల్ హ్యాండ్ రైటింగ్ స్కూల్ నిర్వహించిన ఆన్‌లైన్ పోటీలో జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి, ✷ 2022లో అద్దంకి వేద అకాడమి ఆఫ్ హ్యాండ్‌రైటింగ్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి. అదే సంవత్సరం ఆగ్రాకు చెందిన స్వస్తిక్ హ్యాండ్ రైటింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన నేషనల్ పెన్‌మన్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం, ✷ 2023లో హైదరాబాద్‌కు చెందిన నేషనల్ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ నిర్వహించిన జాతీయ పోటీల్లో ప్రథమ బహుమతి ✷ 2024లో ఏలూరులోని యూనివర్సిటీ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం.

మూడు రకాలైన చేతిరాత

సాధించిన బహుమతులతో విద్యార్థిని బత్తుల రాజశ్రీ

మధ్యప్రదేశ్‌కు చెందిన మదర్ థెరిస్సా చిల్డ్రన్ డెవలప్‌మెంట్ పోటీలో ద్వితీయ బహుమతి, ✷ ఈ ఏడాది తెలంగాణకు చెందిన అక్షర్ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయ బహుమతి అందుకుంది.

చదువులోనూ ముందంజ

వినుకొండలోని ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదివే **పొట్టి సౌమ్యలత** చేతిరాత పోటీల్లో ఇప్పటి వరకు పది బహుమతులు సొంతం చేసుకుంది. 2023లో నేషనల్ పెన్‌మెన్ ఛాంపియన్‌షిప్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రింట్ చేతిరాతలో ద్వితీయ స్థానం, 2023లో వేద అకాడమి ఆఫ్ హ్యాండ్‌రైటింగ్‌లో 'లూసిడా' జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. ఇంకా పాఠశాల స్థాయిలో అనేక అవార్డులు అందుకుంది. చదువులోనూ అందరికన్నా ముందు వరుసలో నిలబడటం విశేషం.

పశుసంపద వృద్ధికి చర్యలు

నరసరావుపేట వ్యవసాయం: పశుసంపద వృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. మాచర్లలో ఏకీకృత గొర్రెల సముదాయం నిర్మాణంపై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు సూచించారు. ఇటీవల మాచర్లలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్న సమయంలో మున్సిపాలిటీ పరిధిలో పశువులు ఉండటాన్ని గమనించి వాటికి వసతి గృహం ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. దానిలో భాగంగా మాచర్లలో 10వేల గొర్రెలు కోసం 10 నుంచి 12 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని, వసతిగృహ నిర్మాణానికి రూ.10 కోట్ల వ్యయంతో సిద్ధం చేసిన ప్రాజెక్టుకు సంబంధించి స్థల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఏకీకృత గొర్రెల సముదాయం నిర్మాణంపై సమీక్షలో కలెక్టర్ కృతికా శుక్లా, వివిధ శాఖల జిల్లా అధికారులు

కళాశాలలు క్రీడలను ప్రోత్సహించాలి

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు క్రీడలను ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సూచించారు. ఏఎన్‌యూలో నిర్వహిస్తున్న అంతర కళాశాలల బాస్కెట్‌బాల్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రథమ, ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల రెండో స్థానం, ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల మూడో స్థానంలో నిలిచింది. ఈ నెల 24 నుంచి 28 వరకు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ విశ్వవిద్యాలయాల పోటీలో పాల్గొనే ఏఎన్‌యూ జట్టును ప్రకటించారు. మొత్తం 12 మందిని ఎంపిక చేసినట్లు ఆర్గనైజర్ వినోద్ వెల్లడించారు.

ధనలక్ష్మి కళాశాలకు బహుమతి అందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

నల్ల తామరపై అప్రమత్తత అవసరం

బొల్లాపల్లి, వినుకొండ, నరసరావుపేట వ్యవసాయం,న్యూస్‌టుడే: నల్లతామర, ఆకుముడత తెగుళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యానశాఖాధికారి ఐ. వెంకట్రావు సూచించారు. బొల్లాపల్లి మండలం చక్రాయపాలెం, బొల్లాపల్లిలో మిరప పైరును ఆయన మంగళవారం పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 44,334 హెక్టార్లలో మిరప సాగు చేశారన్నారు. నల్ల తామర నివారణకు సైయాన్ట్రనిలిప్రోల్ 240 మి.లీ లేదా ఇమిడా క్లోప్రిడ్ 40, ఫెప్రోనిల్ 40 శాతం 50 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. తెల్లదోమతో వైరస్ తెగులు సోకుతుందని చెప్పారు. దీని నివారణకు పసుపు, ఎరుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని ఎసిటామిప్రిడ్ 20శాతం 0.2గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వీటితో పాటు కాయకుళ్లు, కొమ్మఎండు తెగులు, పోషక లోప నివారణకు సిఫార్సు చేసిన మందులు పిచికారీ చేయాలన్నారు. ఉద్యానాధికారి నబిరసూల్ ఆయన వెంట ఉన్నారు.

మిరప పైరును పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానాధికారి వెంకట్రావు తదితరులు

ఉద్యోగ మేళాలో 124 మందికి ఉపాధి

అద్దంకి, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో 124 మంది అభ్యర్థులకు ఉపాధి లభించింది. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన మేళాలో మొత్తం 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి 321 మంది అభ్యర్థులు ముఖాముఖికి హాజరవగా.. 124 మందిని ఎంపిక చేసినట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి రాజారావు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యు.కోటేశ్వరమ్మ, అధ్యాపకులు బుజ్జిబాబు, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర మిషన్ సంచాలకుడు చిన్ని శ్రీనివాసరావు, పూర్వ కౌన్సిలర్ రంగిశెట్టి సాంబశివరావు(లహరి) పాల్గొన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మూడు నెలలకొకసారి ఉద్యోగ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సౌత్‌జోన్ పోటీల్లో సత్తా చాటండి

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలో ఏఎన్‌యూ విశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టు సత్తా చాటాలని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఏఎన్‌యూ విశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టుకు ఈనెల 2 నుంచి నిర్వహించిన శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కాలంలో నేర్చుకున్న అంశాలను పోటీల్లో అమలు చేసి విజయం సాధించాలన్నారు. ఈ జట్టు ఈనెల 10నుంచి 14వ తేదీ వరకు కాకినాడ జేఎన్‌టీయూలో జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల్లో పాల్గొంటుందని కోచ్ ఈదర ఆదిబాబు తెలిపారు.



బొల్లా భూదందాపై మాజీ సైనికుడి ఆరోపణ

వినుకొండ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు భూదందాపై మాజీ సైనికుడు బొల్లేపల్లి వెంకట్రావు ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వైకాపా హయాంలో తాము కొనుగోలు చేసిన భూములను ఆయన బెదిరించి లాక్కున్నారని ఆరోపించారు. అంతేకాకుండా వెల్లటూరు రోడ్‌లో సర్వేనెంబరు 212లో 16 సెంట్ల విలువైన వాసిరెడ్డి హనుమంతరావు మరి కొందరు కొనుగోలు చేసిన భూమికి రికార్డులు మార్పించి తన వశం చేసుకున్నాడన్నారు.

సేంద్రియ పద్ధతిలో భూసారం పెంపొందించుకోవాలి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ పద్ధతులు పాటించి సాగు భూముల్లో భూసారం పెంపొందించుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త పీవీ సత్యగోపాల్, జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి ఎం.అరుణ తెలిపారు. పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి, దుక్కిలో కలియదున్నాలన్నారు. భూమి ఆరోగ్యం, భూసారం పెంపుపై నీలగంగవరంలో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. దుక్కిలో వేప పిండి వేయడంతో నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లు, నేలలో కోశస్థ దశలో పురుగును అరికట్టవచ్చన్నారు. పంట అవశేషాలను కాల్చివేయకుండా కుళ్లబెట్టాలని సూచించారు. జీవన ఎరువులు, మందులు వాడకంతో ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని వివరించారు. మిరప, మొక్కజొన్నలో సమగ్ర యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. ఏవో వరలక్ష్మి మాట్లాడుతూ నేలలో సేంద్రియ కర్బనం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఆరిఫ్, వీఏఏ గోపి, రైతులు పాల్గొన్నారు.

అంచులు దిగి.. అపాయంలో చిక్కి..

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలో మండలంలోని లింగంగుంట్ల వద్ద మంగళవారం జరిగిన ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. నరసరావుపేట మండలం బసికాపురం నుంచి విద్యుత్తు స్తంభాలతో వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో రోడ్డు అంచులోకి దిగడంతో బోల్తా కొట్టింది. లారీ డ్రైవర్ నందూరి పుల్లారావుకు గాయాలు కావడంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. గ్రామీణ పీఎస్సై గండికోట శ్రీకాంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విపత్తులు ఎదుర్కోవడంలో ఆక్టోపస్ పాత్ర కీలకం

అచ్చంపేట, న్యూస్‌టుడే: ఉగ్రవాదం, విపత్తులను ఎదుర్కోవడంలో ఆక్టోపస్ పోలీసుల పాత్ర కీలకమని డీఎస్పీ విశ్వనాథం తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పులిచింతల ప్రాజెక్టు వద్ద మాక్‌డ్రిల్‌లో భాగంగా వివిధ శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007 డిసెంబరు 7న ఏర్పడిన ఆక్టోపస్ విభాగం ఉగ్రవాద చర్యల్ని సమర్థంగా ఎదుర్కొంటోందన్నారు. జలాశయాలను శత్రువుల దాడుల నుంచి ఎలా కాపాడుకోవాలి, పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, నీటిపారుదల శాఖలు చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పులిచింతల ప్రాజెక్టు డీఈఈ వెంకట్, ఏఈ రాజు, ఆక్టోపస్ డీఎస్పీ మధు, ఏఆర్ డీఎస్పీ గాంధీరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రాంబాబు, మధుబాబు, తహసీల్దార్ నాగరాజు, అచ్చంపేట సీఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, డీఎస్పీ మధుసూదనరావు, పీఆర్ ఈఈ ముత్తయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రశేఖర్, ఆర్అండ్‌బీ ఈఈ గీతారాణి, డీఈఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పులిచింతల ప్రాజెక్టు వద్ద పోలీసుల మాక్‌డ్రిల్

మాక్‌డ్రిల్.. పులిచింతల ప్రాజెక్టు వద్ద మంగళవారం రాత్రి ఆక్టోపస్ పోలీసుల ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఉగ్రదాడులు, అత్యవసర పరిస్థితులు ఎలా ఎదుర్కోవాలో ప్రయోగాత్మకంగా చూపారు. ఉగ్రవాదులు ఆయుధాలతో పులిచింతల ప్రాజెక్టు కంట్రోల్ రూం, విద్యుత్తు కేంద్రంలోకి చొరబడటం, అక్కడి సిబ్బందిపై కాల్పులు జరపడం, సిబ్బందిని బంధించారనే సమాచారం రావడంతో ఆక్టోపస్ పోలీసులు ఎదుర్కొన్న తీరును మాక్‌డ్రిల్ ద్వారా ప్రదర్శించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, 152, 163 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

ఫుట్‌బాల్ బాలుర విజేత విశాఖపట్నం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాల బాలికల ఫుట్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో నిర్వహించిన పోటీలకు వివిధ జిల్లాల నుంచి బాలుర విభాగంలో 13 జట్లు, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన పోటీలకు వివిధ జిల్లాల నుంచి బాలికల విభాగంలో 13 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. బాలుర విభాగంలో కడప, విశాఖ జట్లు, బాలికల విభాగంలో అనంతపురం, కడప జట్లు తుది పోరులో తలపడ్డాయి. పోటీల ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డీఈవో ఎల్.చంద్రకళ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు ఎన్.సురేష్‌కుమార్, పద్మావతి, జిల్లా క్రీడాఅభివృద్ధి అధికారి నరసింహారెడ్డి, పీడీలు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

★ **బాలుర విభాగంలో విజేతలు..** విశాఖపట్నం (ప్రథమ), కడప (ద్వితీయ), విజయనగరం (తృతీయ), కర్నూలు 4వ స్థానం ★ **బాలికల విభాగం** అనంతపురం (ప్రథమ), కడప (ద్వితీయ), విశాఖపట్నం (తృతీయ), నెల్లూరు నాలుగో స్థానం

పొలం విషయంలో ఘర్షణ

వినుకొండ రూరల్: మండలంలో ఉమ్మడివరానికి చెందిన మాజీ సర్పంచి వీరగంధం వెంకట సుబ్బారావు తన పొలాన్ని అదే గ్రామానికి చెందిన వీరగంధం రత్తయ్యకు 2021లో విక్రయించారు. ఆయన ఇటీవల మృతి చెందారు. ఆయన సోదరి మనవడు ముంద్రు వెంకటేశ్వర్లు భూమి తమదంటూ తరచూ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడు. ఈ విషయమై వినుకొండ తహసీల్దారు కార్యాలయానికి రావాలని రత్తయ్యను అధికారులు పిలిచారు. అక్కడ ఘర్షణ జరిగింది. పరస్పర ఫిర్యాదులతో ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఆటో తిరగబడి మహిళ దుర్మరణం

ముగ్గురికి తీవ్ర గాయాలు

వినుకొండ రూరల్: మండలంలో నీలగంగవరానికి చెందిన కొందరు శివాపురంలో చర్చి ప్రతిష్ఠ ప్రార్థనలకు వెళ్లారు. కార్యక్రమం ముగిశాక కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై వినుకొండ వైపు నుంచి ప్రకాశం జిల్లా త్రిపురాంతకం వెళ్తున్న ఆటోను బాడుగకు మాట్లాడుకున్నారు. అందురూ ఆటోలో వెళ్తుండగా గ్రామ సమీపంలో మలుపు వద్ద ఆటో తిరగబడింది. ఈ ప్రమాదంలో ఎనుముల శాయమ్మ (52), పెద్దజాను, మరియమ్మ, యామవరపు ఎస్తేరమ్మకు తీవ్ర గాయాలు కాగా ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే శాయమ్మ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తీవ్ర గాయాలైన ముగ్గురిని గుంటూరు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు.

ఆర్టీసీ కండక్టర్‌కు అస్వస్థత

సంతమాగులూరు: బస్సులో విధుల్లో ఉన్న కండక్టర్ అస్వస్థతకు గురైన ఘటన పుట్టావారిపాలెం కూడలి వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వినుకొండ డిపోనకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు రాత్రి 8 గంటల సమయంలో వినుకొండ నుంచి ప్రయాణికులతో విజయవాడ బయలుదేరింది. అందులో విధుల్లో ఉన్న కండక్టర్ యోహాన్ పుట్టావారిపాలెం కూడలి సమీపంలోకి రాగానే టికెట్లు కొడుతూ హఠాత్తుగా పడిపోయారు. ప్రయాణికులు ఆయనకు సపర్యలు చేయగా కొద్దిసేపటికి తేరుకున్నారు. ప్రయాణికులను వెనుక వస్తున్న బస్సుల్లో సర్దుబాటు చేశారు.

ఆర్.ఓ.సి.నెం:87/2022/ఎ1. పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి.
తేది: 09-12-2025.

బహిరంగ వేలము నోటీసు

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించిన బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది:17-12-2025 బుధవారం ఉదయం గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	షాపు నెం.	ప్రారంభ ధరావత్తు (రూ.)	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ
1	డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	27	10,000/-	1,00,000/-
2	సూర్యదేవర లక్ష్మీనారాయణ మున్సిపల్ మినీ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ (రావి చెట్టు దగ్గర)	3	10,000/-	1,00,000/-
3	శ్రీ మాధవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	4	10,000/-	1,00,000/-
4	శ్రీ మాధవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	5	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధృవ పత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు, తెనాలి పురపాలక సంఘము

EENADU Classifieds

BUSINESS SERVICES
PEOPLE CARE
OLD AGE HOME
REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
PLOT FOR SALE
CHUTTUGUNTA
GENERAL
JOBS
SECURITY GUARDS

Panini Granites Pvt. Ltd., Guntur Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts, 2. Marketing & Blocks Marking, 3. Quality Supervisor. Eligibility: Any Graduate, 0-3 years experience. Salary: Rs.15,000 - Rs.25,000. Send CV to: contact@paniningranites.com, Contact: 8008511287

గుంటూరులోని పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంపు బాయ్స్ & స్టాఫ్ కావలెను. Gntలోకల్ వారికి ప్రాధాన్యత ✆ 99495 24208.

గమనిక

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

అన్న క్యాంటీన్లకు రూ.లక్ష విరాళం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పందిరిపురం రోటరీ క్లబ్‌కు చెందిన బొగ్గవరపు వెంపు పున్నయ్య తన సతీమణి రాములమ్మ జ్ఞాపకార్థం అన్నక్యాంటీన్ల నిర్వహణకు రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు అందజేశారు. ఆయన సీఎం చంద్రబాబుకు సోమవారం అందజేశారు. పున్నయ్య దాతృత్వాన్ని సీఎం అభినందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు ఫీడర్ లైన్ల మరమ్మతులు, చెట్ల తొలగింపు పనుల నేపథ్యంలో పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్, గాంధీపేట, డైక్ మెన్ కాలనీ, పాత రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్డు, పోలీసు స్టేషన్, కోర్టు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ డీఈఈ ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

డీఆర్ఎంకు చిత్రపటం బహూకరణ

వినుకొండ: వినుకొండ రైల్వేస్టేషన్‌లో గుంటి ఆంజనేయస్వామి చిత్రపటం ఏర్పాటుకు అనుమతించాలని ఆలయ ఛైర్మన్ చిలంకూరి వెంకట కోటేశ్వరరావు తదితరులు రైల్వే డీఆర్ఎం సుధేష్ణసేన్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. గుంటూరులోని రైలు నిలయంలో ఆమెతో భేటీ అయి స్వామి చిత్రపటాన్ని బహూకరించారు.

క్రీడా దుస్తులు అందజేత

నూజండ్ల: క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని జడ్పీటీసీ జడ్డా సుబ్బులు అన్నారు. నూజండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులందరికీ 1997-98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు క్రీడా దుస్తులు అందజేశారు. చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలన్నారు. పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు గంగినేని రాఘవ రావు, ఎంఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో మదర్‌థెరిస్సా కాలనీలోని శివారు ప్రాంతంలో వీధి లైట్లు వెలగడం లేదు. దీంతో రాత్రి సమయంలో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా మారింది. **- వెంకటేశ్వర్లు**

✔ పరిశీలించి వీధి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- అల్తాఫ్, పురపాలక సంఘ ఏఈ – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

ఇరుకు సందులు.. ట్రాఫిక్‌తో చిక్కులు

నరసరావుపేట పట్టణంలోని ఇరుకు సందుల్లో ట్రాఫిక్ సమస్యతో వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. జనంతో రద్దీగా ఉండే సమయంలో లోడుతో వచ్చే వాహనాలు ఇరుకు సందులో నిలిపేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా సమస్య తీరడంలేదు. కోర్టు సెంటర్ రోడ్డు నుంచి చంద్రాషాపింగ్ మాల్ వెళ్లే వీధిలో, కాకుమాను బజార్, శివుని బొమ్మ వీధి తదితర ప్రాంతాల్లో తరచూ ఈ సమస్య తీవ్రంగా ఉంటోందని వాహనచోదకులు వాపోతున్నారు. దీనిపై ట్రాఫిక్ సీఐ లోకనాథంను వివరణ కోరగా రోడ్లపై లోడు వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)**

న్యాయవాదులూ సహకరించండి

మాట్లాడుతున్న రెండో అదనపు జిల్లా న్యాయాధికారి నాగరాజు

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: రాజీ మార్గంలో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని రెండో అదనపు జిల్లా న్యాయాధికారి వై. నాగరాజు (గుంటూరు) తెలిపారు. స్థానిక 13వ అదనపు జిల్లా కోర్టు ఆవరణలో ఈ నెల 13న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌పై న్యాయవాదులు, పోలీసు అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేటలో 200 సివిల్ కేసులు రాజీమార్గంలో పరిష్కారమయ్యేందుకు న్యాయవాదులు సహరించాలన్నారు.

ఎన్ఈసీలో ఏఐ కేంద్రం

రిబ్బన్ కత్తిరిస్తున్న వెక్సెల్ ప్రతినిధులు, కళాశాల వైస్‌ఛైర్మన్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఇంజినీరింగ్ అటానమస్ కళాశాలలో మంగళవారం ఏఐ ఆధారిత కేంద్రాన్ని ప్రారంభించారు. వెక్సెల్ సంస్థతో కలిసి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో నవీన్‌కుమార్ లింగా మాట్లాడుతూ నైపుణ్యాల పెంపు, ప్రాజెక్టు పనులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు అవసరమైన శిక్షణ, సహకారం అందుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

పత్తి రైతులను ఇబ్బంది పెట్టొద్దు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: సీసీఐ కొనుగోళ్లపై పత్తి రైతులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు.. వ్యయ, ప్రయాసలకోర్చి కష్టపడి పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే నిబంధనల పేరిట వెనక్కి పంపడం న్యాయం కాదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాదెండ్ల మండలం గణపవరంలో వెంకటకృష్ణ ఎంటర్ ప్రైజెస్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అక్కడున్న రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సీసీఐ, వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు చేపట్టలేమని వారు ఆయనకు చెప్పారు. దీంతో ఎమ్మెల్యే సమస్య తీవ్రతను, రైతుల ఇబ్బందులను కలెక్టర్ కృతికా శుక్లా దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, మాజీ యార్డు ఛైర్మన్లు నెల్లూరి సదాశివరావు, తేళ్ల సుబ్బారావు, పురపాలక ఛైర్మన్ రఫాని, సొసైటీ ఛైర్మన్ నల్లమోతు హరిబాబు, గణపవరం రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణచంద్రరావు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి.. చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట సి.ఆర్. క్లబ్ రోడ్డులో రైస్‌మిల్లు నుండి వచ్చే దుమ్ము, ధూళితో అనారోగ్యం పాలవుతున్నామని ఆ ప్రాంతవాసులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మంళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మిల్లు యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

చంద్రబాబుతోనే సామాజిక న్యాయం

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, సెంట్రల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సామాజిక న్యాయం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం ఈనెల 15న తలపెట్టిన చలో దిల్లీ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఓబీసీల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచేలా కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టసవరణ చేయాలని కోరేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఓబీసీ సంక్షేమ సంఘం నేతలు ఉన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తల్లిదండ్రులు రామారావు, సుబ్బరత్నం జ్ఞాపకార్థం వైద్యశాలలో గర్భిణులు, బాలింతలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పట్టణంలో 4, 25 వార్డుల్లో రూ.18 లక్షల చొప్పున సైడు డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే అరవిందబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. వచ్చే మే కల్లా పట్టణంలో చేపట్టిన అన్ని నిర్మాణ పనులతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు.

నాణ్యతలో రాజీ తగదు

వంతెన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు, అధికారులు

వినుకొండ రూరల్, వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం, నూజండ్ల మండలం నాగిరెడ్డిపల్లి మధ్యలో రూ. 15.83 కోట్లతో గుండ్లకమ్మ నదిపై నిర్మాణంలో ఉన్న రెండు వంతెనలను నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ వంతెన మార్చి నాటికి అందుబాటులోకి రావాలని, గోకనకొండ, పువ్వాడ మధ్యలో రూ.20 కోట్లతో నిర్మాణం జరుగుతున్న మరో వంతెన జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. తన కార్యాలయంలో పట్టణ, గ్రామీణ సీఐలు ప్రభాకర్, బ్రహ్మయ్యతో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణ నెలకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

చోరీ కేసులో జైలుశిక్ష

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలో మల్లమ్మసెంటర్‌లోని ఓ దుకాణంలో చోరీకి పాల్పడ్డ షేక్ మహ్మద్ ఆరిఫ్ బాషాకు నరసరావుపేట 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సలోమి రెండున్నరేళ్ల సాధారణ జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు. తాళాలు పగలగొట్టి వెళ్లినందుకు 305(ఎ)సెక్షన్ కింద సంవత్సరం సాధారణ జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. చోరీపై అప్పట్లో కేసు నమోదు చేసిన ఒకటో పట్టణ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసును ఏపీపీ కల్పన ప్రాసిక్యూషన్ చేశారు.

డాక్యుమెంట్ పోయినది

1. కర్ణ వెంకటకోటిరెడ్డి S/o ముసలారెడ్డి కుంకలగుంట, నకరికల్లు (మం), పల్నాడు జిల్లా.
2. అన్నపురెడ్డి శివశంకరరెడ్డి S/o సాయిరెడ్డి చాగంటివారిపాలెం, G.ముప్పాళ్ళ (మం), పల్నాడు జిల్లా.
3. గాడిపర్తి ప్రసాద్ S/o వెంకటయ్య, తురుమెళ్ళ శివారు సుబ్బయ్యపాలెం, రొంపిచర్ల (మం), పల్నాడు జిల్లా.

అను వార్ల పేరున ఉన్న 4967/2020 నంబరు గల డాక్యుమెంటు జిరాక్స్ నిమిత్తం బయటకు తీసుకొని రాగా దారి మధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యడల పై అడ్రస్సుల నందు గాని, ఈ క్రింద తెలిపిన సెల్ నెంబరుకు గానీ తెలియపరచగలరు.

Cell: 90007 40677

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన ప్రదర్శన

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థులు మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో పలు కూడళ్లలో వ్యాధి లక్షణాలు, కారకాలను వివరించారు. చిన్న క్రిమి ద్వారా శరీరంలోకి చేరుతుందని తెలిపారు. వ్యవసాయాధారిత పనుల్లో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు గర్భిణులు, పిల్లల్లో వేగంగా వస్తుందన్నారు. క్రిమి కుడితే శరీరంపై ఎర్రటి బొబ్బలు ఏర్పడతాయని వెంటనే చికిత్స చేయించుకోవాలన్నారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ భార్గవ భూషణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోట్లూరు పంచాయతీలో డీఎల్‌పీవో విచారణ

పోట్లూరు (శావల్యాపురం), న్యూస్‌టుడే : పోట్లూరు పంచాయతీలో సర్పంచి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఫ్రాన్సిస్ పరస్పర ఫిర్యాదుల నేపథ్యంలో డీపీవో ఆదేశాల మేరకు నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు మంగళవారం సచివాలయంలో విచారణ చేపట్టారు. ఇద్దరినీ విచారించారు. పంచాయతీ తీర్మానాలు, ఎంబుక్‌లు, ఇతర రికార్డులు అన్నింటిని పరిశీలించి సీజ్ చేశారు. నివేదికను డీపీవో ద్వారా కమిషనరుకు అందజేస్తామన్నారు. గ్రామంలో చెత్త కుప్పలు పేరుకుపోవడంపై డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజుల వ్యవధిలో పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ✦ ఇదిలా ఉంటే డీఎల్‌పీవో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టలేదని సర్పంచి పోపూరి జ్యోతి ఆరోపించారు. నిధులు దుర్వినియోగానికి సంబంధించి వ్యక్తులను విచారణ చేయకుండా రికార్డులు తీసుకెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. తాము ఆరోపించిన అంశాలపై ఏమాత్రం విచారణ చేయలేదన్నారు.

HONDA

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానము

సంతోష్ హోండా వారి నూతన షోరూమ్ శుభారంభం!!!

నరసరావుపేటలో మా నూతన షోరూమ్...
నేడే శుభారంభం ది.10-12-2025,
బుధవారం, ఉ॥గం॥ 10-30 ని॥లకు

షోరూం ప్రారంభకులు:
డా. చదలవాడ అరవింద బాబు గారు
శాసనసభ్యులు, నరసరావుపేట

స్మార్ట్ వర్క్‌షాప్ ప్రారంభకులు:
శ్రీ M.S.శ్రీవాత్సవ గారు
జనరల్ మేనేజర్, రీజనల్ బిజినెస్ సౌత్ సియన్,
హోండా మోటార్ సైకిల్ మరియు స్కూటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ముఖ్యఅతిథులు:
శ్రీ శరత్ ఉంద్రే గారు, జోనల్ ఇన్‌ఛార్జ్ – ఎపి సేల్స్
హోండా మోటార్ సైకిల్ మరియు స్కూటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
శ్రీ యస్.గణేష్ ప్రసాద్ గారు, జోనల్ ఇన్‌ఛార్జ్ – ఎపి సియస్
హోండా మోటార్ సైకిల్ మరియు స్కూటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
శ్రీ రోహిత్ సింగ్ గారు, ఏరియా ఇన్‌ఛార్జ్ – ఎపి సేల్స్
హోండా మోటార్ సైకిల్ మరియు స్కూటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
శ్రీ సుభాని పఠాన్ గారు, ఏరియా ఇన్‌ఛార్జ్ – సేల్స్
హోండా మోటార్ సైకిల్ మరియు స్కూటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

గౌరవనీయ అతిథులకు, ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ఆహ్వానం

SV ADS @ 98485 03336

సంతోష్ హోండా
సేల్స్ | సర్వీస్ | స్పేర్ పార్ట్స్

రావిపాడు రోడ్డు, హోటల్ H6 ప్రక్కన,
నరసరావుపేట. పల్నాడు జిల్లా-522603 ✆ 8886294666

పది నెలలైంది.. ప్రారంభానికి సమయమే లేదా?

పార్వతీపురం మండలం నర్సిపురంలో అధునాతనంగా సిద్ధం చేసిన కంటెయినర్ అంగన్‌వాడీ కేంద్రమిది. జిల్లాలో మొదటిసారిగా పార్వతీపురం, భామిని మండలాల్లో ఐసీడీఎస్ వీటికి శ్రీకారం చుట్టింది. 2025 ఫిబ్రవరిలో కంటెయినర్‌ను తెచ్చి పార్వతీపురం ప్రధాన మార్గంలో ఉంచి.. అందమైన బొమ్మలు, రంగులతో వరండా, లోపల రెండు గదులతో ఆకర్షణీయంగా మార్చారు. పక్కన మరో ప్రత్యేక గదిలో మరుగుదొడ్డి ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ప్రారంభించకపోవడంతో దుమ్ము, ధూళి, చెత్త చేరి కళ తప్పుతోంది. ఇనుప గజాల ఫ్రేమ్‌లు తుప్పు పడుతున్నాయి. నిర్వహణలేక ఆకతాయిలు ఇనుప కంచె తొలగించారు. విషయాన్ని ఐసీడీఎస్ పీవో రేఖారాణి వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులతో చర్చించి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

11న గోవా గవర్నర్ అశోక్ రాక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఈనెల 11న సాయంత్రం 6.45 గంటలకు నగరంలోని తన బంగ్లాకు చేరుకుంటారు. 12న ఉదయం కోటలో సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారితో సమావేశమవుతారు. సాయంత్రం బంగ్లాలో ఫోర్ట్ హెరిటేజ్ భవనం పునరుద్ధరణపై సంబంధిత ప్రతినిధులతో చర్చిస్తారు. 13న విశాఖపట్నం వెళ్లనున్నారు. 14న పీవీజీ కల్యాణ మండపంలో, క్షత్రియ పరిషత్తు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. 15న కోటలో మాన్సాస్ ట్రస్టు బడ్జెట్ సమావేశం, 16న విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌తో విందులో పాల్గొననున్నారు. 17న గోవాకు వెళ్లనున్నట్లు సమాచార పౌరసంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

ర.భ.శాఖ ఈఎన్సీ రాక నేడు

పార్వతీపురం, న్యూస్‌టుడే: రహదారుల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు ఆ శాఖ ముఖ్య ప్రధాన ఇంజినీరు వి.రామచంద్ర ఉమ్మడి జిల్లాకు రానున్నారు. బుధవారం ఆయన మన్యం జిల్లాలో రహదారులను పరిశీలిస్తారని ఆ శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్.రామచంద్రరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ప్రస్తుతం గుంతలు పూడ్చే పనులు జరుగుతున్న నేపథ్యంలో పర్యవేక్షించే వీలుందని చెప్పారు. అసంపూర్తి రహదారుల పరిస్థితి తెలుసుకుని.. గుత్తేదారులతో మాట్లాడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

స్వాములూ.. శబరిమల వెళ్తున్నారా..

న్యూస్‌టుడే, పార్వతీపురం

- ఉమ్మడి జిల్లా నుంచి శబరిమలకు దూరం: సుమారు 2 వేల కి.మీ
- ఏటా దీక్ష తీసుకుంటున్న వారు: లక్షకుపైగా..
- నవంబరు 16 నుంచి డిసెంబరు 26లోగా స్వామిని దర్శనం చేసుకునేందుకు 'మండలవిరక్కు' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సమయంలో ఎక్కువ మంది భక్తులు ఆసక్తి చూపిస్తున్నారు.

అయ్యప్పస్వామి మాలధారణ చేసి, శబరిమల వెళ్లే భక్తుల సంఖ్య ఉమ్మడి జిల్లా నుంచి ఏటా పెరుగుతోంది. తొలినాళ్లలో కేవలం రైలుమార్గంలోనే ప్రయాణించేవారు. క్రమంగా తక్కువ వ్యవధిలో గమ్యం చేరుకునేందుకు ప్రైవేటు బస్సులు, సొంత కార్లు, ప్రైవేటు వాహనాల్లో వెళ్లి వస్తున్నారు. ఇలా మణికంఠుడిని దర్శించుకుని వస్తుండగా విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గానికి చెందిన నలుగురు భక్తులు రెండు రోజుల క్రితం మరణించారు. తాము ప్రయాణిస్తున్న కారు ఆపి, రహదారి పక్కన నిద్రిస్తుండగా మరో వాహనం ఢీకొని ఆ కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ నేపథ్యంలో కొండకెళ్లే స్వాములు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పలువురు గురుస్వాములు ఇలా చెబుతున్నారు.

ఇక్కడ బస చేయొచ్చు?

★ విజయవాడలో విశ్రమించొచ్చు. ఇక్కడ ఉచిత సత్రాలతోపాటు నగదు చెల్లించి ఉండేందుకు వీలుగా గదులున్నాయి. ప్రైవేటు లాడ్జీలున్నాయి.

★ శ్రీశైలం, కాణిపాకంలో ఉచిత సత్రాలు, లాడ్జీలు అందుబాటులో ఉంటాయి.

★ తమిళనాడులోని అరుణాచలం, పళని, కన్యాకుమారి, రామేశ్వరం, మధురై, శ్రీరంగం క్షేత్రాల్లో కూడా విశ్రమించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. చాలాచోట్ల దాతలు, దేవాదాయశాఖ, కుల సంఘాల ఆధ్వర్యంలో సత్రాలు నడుస్తున్నాయి.

★ ప్రైవేటు వాహనాల్లో వెళ్లేవారు మధ్యలోని పట్టణ ప్రధాన కేంద్రాల్లో బండి నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలున్నాయి. రహదారి పక్కన కాకుండా, ఈ స్థలాలను వినియోగించుకోవాలి.

★ ఇద్దరు చోదకులు ఉంటే వంతులవారీగా వాహనం నడిపి, సురక్షితంగా గమ్యం చేరే వీలుంటుంది.

శబరిమల వెళ్లేందుకు రహదారి మార్గం ఎంచుకున్న ప్రయాణికులకు మార్గమధ్యలో విశ్రాంతి భవనాలు, సత్రాలు అందుబాటులో ఉన్నాయి. రహదారి పక్కనే విశ్రమించాల్సిన పనిలేదు.

ఈ మార్గాల్లో ప్రయాణం

■ మన ప్రాంతం నుంచి ఉదయం బయలుదేరితే సాయంత్రానికి విజయవాడలో దుర్గమ్మను దర్శించుకుని.. రాత్రి బస అక్కడే చేయవచ్చు.

■ తర్వాత శ్రీశైలం, మహానంది, మీదుగా కాణిపాకం చేరుకుంటారు. శ్రీచక్రం (కాట్పాడి), అరుణాచలం, పళని, ఎరుమేళి మీదుగా పంబ చేరుకొని స్వామి దర్శనం చేసుకుంటారు.

■ మరికొందరు విజయవాడ నుంచి నేరుగా కాణిపాకం వెళ్తుంటారు. అక్కడి నుంచి గురువాయురు, ఎర్నాకులం ఎరుమేళి పంబ మార్గంలోని ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించుకుని స్వామి దర్శనం చేసుకుంటారు.

■ తిరుగు ప్రయాణంలో.. మధురై, రామేశ్వరం, శ్రీరంగం మీదుగా తిరుపతి చుట్టుపక్కల దేవస్థానాల్లో దర్శనం చేసుకుని విజయవాడ చేరుకుంటారు. అక్కడి నుంచి ఇంటిదారి పడతారు.

■ పందలం, పతనంతిట్ట, త్రివేండ్రం, కన్యాకుమారి మధురై రామేశ్వరం, మీదుగా మరికొందరు తిరుపతి చేరుకుంటారు.

రేపు మౌఖిక పరీక్షలు

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం ఏకలవ్య పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగ నియామకాలకు ఈనెల 11న మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ వీర్‌సింగ్ తెలిపారు. పీజీటీ ఫిజిక్స్, పీజీటీ బయాలజీ పోస్టులు ఖాళీ ఉన్నాయని, ఆసక్తిగల అభ్యర్థులు **94939 24634** నంబరును సంప్రదించాలన్నారు.

గ్రామీణ దారులకు మహర్దశ

చీపురుపల్లి గ్రామీణం: గ్రామీణ ప్రాంతాల రహదారులను బలోపేతం చేసేలా అవసరమైన నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణాభివృద్ధి విభాగం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని పలు రహదారులను ఈ ప్రాజెక్టులో చేర్చారు.

జిల్లా	మంజూరైన పనులు	మొత్తం పొడవు (కి.మీ.)	మంజూరైన నిధులు (రూ.కోట్లలో)
విజయనగరం	67	133.753	84.62
మన్యం	23	107.241	56.78

మాటల్లో తీపి.. చేతల్లో చేదు

ఈనాడు, పార్వతీపురం, న్యూస్‌టుడే, బొబ్బిలి

హామీలు అమలుకాక.. ఎనిమిది దశాబ్దాల పాటు భీమసింగిలోని శ్రీవిజయరామ గజపతి సహకార చక్కెర కర్మాగారం రైతులకు సేవలందించింది. అంచెలంచెలుగా చెరకు సరఫరా తగ్గడం, ఆర్థిక సమస్యల కారణంగా 2021లో మూతపడింది. పునః ప్రారంభిస్తామని నాయకులు ఎన్నికల్లో హామీలిచ్చారు. ఆ తర్వాత దీని ఊసెత్తేవారే కరవయ్యారు.

పీఎఫ్ డబ్బులు రాక.. సీతానగరంలోని ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారం ఉమ్మడి జిల్లా రైతులకు జీవనాధారం. నష్టాల బాట పట్టడంతో చెల్లింపులు, కార్మికులకు జీతాలు బకాయిపడింది. కర్మాగారం భూములమ్మి కొంతమేర చెల్లించినా.. కార్మికులకు న్యాయం జరగలేదు. పీఎఫ్, గ్రాట్యుటీ, ఇతర అలవెన్సుల కింద సుమారు రూ.3 కోట్లు రావాల్సి ఉంది.





రెండు దశాబ్దాల క్రితం చెరకు సాగులో ఉమ్మడి జిల్లా ముందుండేది. కొత్త రకం విత్తనం అందకపోవడం, చక్కెర కర్మాగారాల మూతతో ఏటా విస్తీర్ణం తగ్గుతోంది. ప్రస్తుతం కొద్దిపాటి పంటను రైతులు సంకిలిలోని ప్రైవేటు కర్మాగారానికి తరలిస్తున్నారు. ఇది దూరంగా ఉండటంతో రవాణా భారం తడిసిమోపెడవుతోంది. పెరిగిన పెట్టుబడి. . అమ్మకానికి కష్టాలు.. ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితుల్లో నష్టాలు మూటగట్టుకోలేక రైతులు క్రమంగా వెనకడుగు వేస్తున్నారు.

మూతపడిన కర్మాగారాలు తెరవక తిప్పలు

ఏటా తగ్గుతున్న చెరకు సాగు విస్తీర్ణం

గిట్టుబాటు కాక.. ప్రభుత్వం ప్రకటించిన ధర గిట్టుబాటు కావడం లేదు. గతేడాది టన్ను రూ.3,151 కాగా.. ఈ ఏడాది రూ.3,360 ప్రకటించారు. ఎకరాకు 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తోంది. పెట్టుబడి వ్యయం రూ.35 వేలు దాటుతోంది. ఈ లెక్కన కనీసం చేతికందడం లేదని అన్నదాతలు చెబుతున్నారు.

మూత దిశగా సంకిలి? సాగు విస్తీర్ణం తగ్గడం, సామర్థ్యానికి అవసరమైన మేరకు పంట అందకపోవడంతో సంకిలి కర్మాగారం సైతం మూతపడే దిశగా పయనిస్తోంది. ఇటీవల విజయనగరం డీఆర్సీలో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఈ ఏడాది కనీసం మూడు లక్షల టన్నులైనా సరఫరా జరగకపోతే కర్మాగారం పరిస్థితి ప్రశ్నార్థకమేనని ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24లో 3.92 లక్షల టన్నుల మేర గానుగ జరగ్గా.. గతేడాది 3.50 లక్షల టన్నులకు పడిపోయింది. ఈసారి మరింత తగ్గిపోతుందని భావించారు. ఈ నెల 6న గానుగ ప్రారంభమైందని, విస్తీర్ణం పెంపునకు కృషి చేస్తున్నట్లు కేన్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. రాయితీలిచ్చి ప్రోత్సహిస్తామన్నారు.

అంతర్జాతీయస్థాయిలో రాణించేలా ప్రణాళిక

క్రీడా పాఠశాలల ఏర్పాటుపై కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి. చిత్రంలో జేసీ, సబ్‌కలెక్టరు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన క్రీడాకారులు అంతర్జాతీయస్థాయిలో రాణించేలా శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో పాఠశాలల్లో క్రీడాభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి మంగళవారం తెలిపారు. కలెక్టరేట్‌లో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టరు వైశాలితో కలిసి విలేకరులకు ఆ వివరాలు వెల్లడించారు. 2030లో మన దేశ ఆతిథ్యంతో నిర్వహించబోయే కామన్వెల్త్ క్రీడల్లో మన్యం జిల్లా క్రీడాకారులు పతాకాన్ని ఎగురవేసేలా వారిని సిద్ధం చేస్తామని చెప్పారు.

కమిటీలో వీరు..

◆ పాఠశాల స్థాయి ఎంపిక కమిటీలో ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు ఉపాధ్యాయులు/పీడీ, గ్రామవార్డు సచివాలయంలో విద్యా సహాయకులు సభ్యులుగా ఉంటారు. ఎంఈవో ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

◆ జిల్లా ఎంపిక కమిటీలో క్రీడకు సంబంధించిన శిక్షకుడు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా క్రీడాధికారి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సభ్యులుగా ఉంటారు. జిల్లా విద్యాశాఖాధికారి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

ఎంపిక ఇలా..

- విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంచేందుకు ఈనెల 12 నుంచి 14 వరకు పాఠశాల స్థాయి ఎంపిక
- ఈనెల 15 నుంచి 17 వరకు జిల్లాస్థాయి పోటీలు
- నైపుణ్యం ఆధారంగా క్రీడా పాఠశాలలో ప్రవేశాలు

ఈ క్రీడల్లో..: విలువిద్య, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బేస్‌బాల్, బాస్కెట్‌బాల్, చదరంగం, క్రికెట్, హ్యాండ్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, స్విమ్మింగ్, తైక్వాండో, కరాటే, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్,యోగా, బీచ్‌వాలీబాల్, ఫెన్సింగ్.

జలక్రీడలు: జిల్లాలో జలక్రీడలను కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. విజయనగరం జిల్లా తాటిపూడి జలాశయంలోని క్రీడా సామగ్రి, విశాఖలో అందుబాటులో ఉన్న సామగ్రిని తీసుకువచ్చి, జిల్లాకు ఈ క్రీడ పరిచయం చేయనున్నారు.

న్యాయ నైపుణ్యాలు పెంచుకుందాం రండి..

జేఎన్‌టీయూలో జనవరి నుంచి ఏఐ ఆధారిత కోర్సు

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

కోర్సుకు సంబంధించిన కరపత్రం

ప్రస్తుతం అన్ని రంగాల్లో కృత్రిమ మేధ హవా నడుస్తోంది. ఈ నేపథ్యంలో సంబంధిత తరగతులను విద్యార్థులకు చేరువ చేసేందుకు జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం దృష్టిసారించింది. ఏఐతో కూడిన సాంకేతికత, చట్టం (పీజీసీపీఏఐటీఎల్)పై సర్టిఫికెట్ కోర్సును పరిచయం చేస్తోంది. డిజిటల్ యుగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో న్యాయ, ఆదాయ, పోలీసు శాఖలు, ప్రజాపరిపాలన రంగాల్లో రాణించేందుకు ఈ తరగతులు ఉపయోగపడతాయని భావిస్తున్నారు. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ కోర్సు సాగనుంది. ఇటీవల ప్రవేశాలు ప్రారంభమయ్యాయి.

- కోర్సు ప్రారంభం: జనవరి 2026
- దరఖాస్తు ఫీజు: రూ.1000(నాన్ రిఫండబుల్)
- ప్రోగ్రాం ఫీజు: రూ.30 వేలు

ప్రత్యేకతలు

◆ వ్యవధి: ఒక సంవత్సరం(రెండు సెమిస్టర్లు)
◆ మొత్తం క్రెడిట్లు: 34.5 ◆ బోధన: హైబ్రిడ్ మోడ్
◆ ఎవరికి అవకాశం: కోర్సుపై అవగాహన ఉన్నవారు
◆ సౌకర్యాలు: సెల్ఫ్-పేస్డ్ లెర్నింగ్, సౌకర్యవంతమైన తరగతి సమయాలు
◆ ఆన్‌లైన్ తరగతులు: సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు
◆ ల్యాబ్ సెషన్లు: ప్రతి శనివారం(ఉదయం 10 నుంచి ఒంటి గంట, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు)

నమోదు ఇలా..
ఈ-మెయిల్: pgcpaitl@jntuqv.edu.in
వెబ్‌సైట్: https://pgcpaitl.jntugv.edu.in
రిజిస్ట్రేషన్ లింకు: https://sl1nk.com/kf7RP

పట్టెడన్నం తినడానికి.. పడిన గోడే గతి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వీరంతా ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన కార్యక్రమంలో భాగంగా మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పరీక్షలు చేయించుకునేందుకు బుధవారం వచ్చిన గర్భిణులు. దూరప్రాంతాల నుంచి రావడంతో సత్యసాయి భజన మండలి వారు వీరికి మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. ఆ భోజనం తినడానికి ఆసుపత్రిలో సరైన వసతి కరవైంది. వేరే దారి లేక చెట్ల కింద, తుపాను సమయంలో పడిపోయిన ప్రహరీ గోడల మీద ఇలా కూర్చొని తమ ఆకలి తీర్చుకుంటున్నారు.

పడిపోయిన ప్రహరీ మీద కూర్చొని భోజనాలు చేస్తున్న గర్భిణులు, సహాయకులు

జిల్లా విద్యాశాఖాధికారిగా బ్రహ్మాజీరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ ఎడ్యుకేషనల్(డీఎస్ఈవో) అధికారిగా పి.బ్రహ్మాజీరావును నియమిస్తూ విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఏడీగా పనిచేస్తున్నారు. గతంలో ఇక్కడ డీఈవోగా పని చేసిన నల్ల తిరుపతినాయుడు ఉద్యోగ విరమణ చేశారు. కొన్ని నెలలుగా పూర్తిస్థాయి డీఈవో పోస్టు ఖాళీగా ఉంది. కొన్ని నెలల క్రితం సాలూరు ఎంఈవో రాజ్‌కుమార్ ఇన్‌ఛార్జి డీఈవోగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పుడు బ్రహ్మాజీరావును పూర్తిస్థాయి బాధ్యతలతో డీఎస్ఈవోగా నియమించారు. గతంలో ఆయన బొబ్బిలి డిప్యూటీ డీఈవోగా పనిచేశారు. 2023లో కొన్నాళ్లపాటు ఇన్‌ఛార్జి డీఈవోగా పనిచేసిన అనుభవం ఉంది. జిల్లాతో పరిచయాలు, అనుభవం ఉండటంతో విద్యాశాఖకు పూర్వ వైభవం రానుందని ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

ఆసుపత్రికి సుస్తీ.. అభివృద్ధి నాస్తి

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

పాలకొండలో అభివృద్ధి కమిటీ సమావేశం నేడు

పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రి.. మూడు జిల్లాల పరిధి రోగులకు ఆరోగ్య దాయిని. వంద పడకలున్న ఈ ఆసుపత్రికి సుస్తీ చేసింది. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అధ్యక్షతన బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరగనుంది. సమస్యలపై చర్చించి.. పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.

లిఫ్ట్‌లేక రక్తపరీక్షల విభాగానికి మెట్ల మార్గంలో వెళ్తున్న రోగులు

వైద్య నిపుణుల కొరత

నిత్యం 500లకు పైన ఓపీ నమోదవుతున్న ఈ ఆసుపత్రిలో 23 మందికి 19 మందే వైద్యులున్నారు. కీలకమైన జనరల్ మెడిసిన్‌తో పాటు సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 3 ఖాళీగా ఉన్నాయి.

మురుగుతో తంటా..

ఆసుపత్రిలో మురుగు వ్యవస్థ అధ్వానంగా మారింది. ఆధునికీకరణలో భాగంగా మురుగు వ్యవస్థను బాగు చేయాల్సి ఉన్నప్పటికీ గుత్తేదారు పనులను మధ్యలో వదిలేశారు. దీంతో దోమలు, దుర్వాసన వ్యాపించడంతో రోగులు అవస్థలు పడుతున్నారు.

లిఫ్ట్‌లేక యాతన

ఈ ఆసుపత్రిలో చిన్నపిల్లలు, రక్త పరీక్షల విభాగాలు పై అంతస్తులో ఉన్నాయి. రక్తపరీక్షలు చేయించుకోవాలంటే పైకి వెళ్లాల్సిందే. వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారింది. పిల్లల వైద్యుల వద్దకు వెళ్లాలంటే చిన్నారులను ఎత్తుకుని మెట్లు ఎక్కాల్సి వస్తోంది. ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఆసుపత్రిలో లిఫ్ట్ నిర్మాణ పనులు ప్రారంభించి గుత్తేదారు మధ్యలో వదిలేయడంతో వందలాది మంది ఇబ్బందులు పడుతున్నారు.

అంతా రక్షణ విభాగ సిబ్బందే

సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న 15 మంది సిబ్బందే రోగులకు సేవలందించడం, మందులు తీసుకెళ్లడంతోపాటు ఇతర విధులు చేపడుతున్నారు. వాస్తవానికి ఈ విధులు జనరల్ డ్యూటీ సిబ్బంది చేయాలి. జీడీ విభాగంలో 14 మంది వరకు ఉన్నా పాలనా విధులకే ఎక్కువ మంది పరిమితం అవుతున్నారు.

ఖాళీలపై నివేదించాం..: ఆసుపత్రిలో సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు నివేదించాం. బుధవారం జరగనున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు సమస్యలపై చర్చిస్తాం. - **కె.చిరంజీవి, సూపరింటెండెంట్**

మంజూరు 78.. పూర్తయినవి 0!

నత్తనడకన పంచాయతీ భవనాల నిర్మాణం

న్యూస్‌టుడే, పార్వతీపురం

జనాభా ప్రాతిపదికన కొత్తగా పంచాయతీలు ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణకు భవనాలు లేవు. ఆధునిక సేవలు అందుబాటులోకి తేవాలనే తలంపుతో అన్ని పంచాయతీల్లో సొంత భవనాలు ఉండాలని భావించారు. జాతీయ గ్రామీణ సడక్ అభియాన్(ఆర్జీఎస్ఏ), ఉపాధిహామీ(ఎన్ఆర్ఈజీఎస్) నిధులను అనుసంధానించి 2024-25, 2025-26లో సుమారు రూ.25 కోట్లు భవన నిర్మాణాలకు కేటాయించారు. జిల్లాలో రెండు విడతల్లో 78 పంచాయతీ భవనాలను మంజూరు చేసినప్పటికీ నిర్మాణం నత్తతో పోటీపడుతోంది. ఒక్కటీ పూర్తికాలేదు.

చెల్లింపులు లేక..

ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు ఈ ఏడాది మార్చి తర్వాత ఎటువంటి చెల్లింపులు చేయలేదు. దీంతో ఇవి ముందుకు సాగడంలేదు. వీటిపై అధికారులు సమావేశాల్లోనూ కనీసం సమీక్షించడం లేదు. ప్రగతిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదన్న విమర్శలున్నాయి.

ఎం.రాజపురంలో స్లాబు స్థాయిలోనే నిలిచిన భవనం

మంజూరు ఇలా..

◆ మొదటి దశలో 2024లో ఆర్జీఎస్ఏ కింద రూ.20 లక్షలు, ఉపాధి పథకం కింద రూ.12 లక్షలు కలిపి ఒక్కోదానికి రూ.32 లక్షలు ఖర్చు చేసేలా జిల్లాలో 71 భవనాలు మంజూరు చేశారు.

◆ పార్వతీపురం పీఆర్ డివిజను పరిధిలో 36, పాలకొండ పీఆర్ డివిజను పరిధిలో 35 మంజూరు కాగా, పాలకొండ డివిజనులో కొంత మేర పనులు ప్రారంభమయ్యాయి.

◆ నాలుగుచోట్ల శ్లాబులు పూర్తి చేశారు. 41 పంచాయతీల్లో పనులు ప్రారంభం కాలేదు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి.

◆ 2025లో రెండో దశలో ఏడు భవనాలు మంజూరు చేశారు. పార్వతీపురం, సాలూరు మండలాల్లో ఒక్కొక్కటి, సీతంపేట మండలంలో అయిదు భవనాలు కేటాయించారు.

◆ వీటికి ఆర్జీఎస్ఏ కింద రూ.25 లక్షలు, ఉపాధి పథకం కింద రూ.7 లక్షలు వెచ్చించేలా నిధులు కేటాయించారు. ఈ పనుల్లో కదలిక లేదు.

దృష్టి పెట్టాం: పంచాయతీ భవనాలపై దృష్టి పెట్టాం. త్వరితగతిన పూర్తి చేసే దిశగా సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. ప్రారంభం కాని పనులను పట్టాలెక్కించాలని ఇంజినీర్లను ఆదేశించాం. – వీఎస్ నగేష్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి



(c) eenadu

విజయనగరంలో ఏర్పాటయ్యే స్టాల్ నమూనా

ఇదిగో మొక్క.. ఇచ్చుకో కానుక

క్రిస్మస్‌తో పాటు సంక్రాంతి పండగలు సమీపిస్తున్నాయి. దీంతో శుభాకాంక్షలు తెలిపేందుకు యువతీ, యువకులు, ఉద్యోగులు, విద్యార్థులు సిద్ధమవుతున్నారు. అయితే పర్యావరణ హితంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఏటా డీఆర్డీఏ మొక్కలను అందిస్తోంది. ప్లాస్టిక్ పుష్పగుచ్ఛాల బదులు మొక్కలనే ఇవ్వాలని సూచిస్తోంది. 2022 నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించింది. ఈ ఏడాదికి సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసింది. విజయనగరంతో పాటు పలు మండల కేంద్రాల్లో స్టాళ్లను పెట్టి, అమ్మకాలు చేపట్టనుంది. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన ఓఎన్‌డీసీ(ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) విధానంలో సైతం విక్రయించనున్నారు.

అందుబాటులో ఇలా..

అందుబాటులో ఉన్నవి..

కడియం నుంచి వివిధ రకాల మొక్కలను తీసుకొచ్చారు. స్నేక్ ప్లాంట్, రబ్బర్ ప్లాంట్, అగ్లోనెమా, చైనా రెడ్, చైనా పింక్, ఆంతూరియం, లక్కీ బ్యాంబూ, ర్యాపిస్ పామ్, ఫెర్న్, యారో హెడ్, అరేకా పామ్, పర్పుల్ హార్ట్, క్రోటన్స్ తదితరాలను కుండీల్లో పెట్టి అందజేయనున్నారు. రూ.70 నుంచి రూ.700 విలువైన 27 రకాలు ఉన్నాయని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. – న్యూస్‌టుడే, మయూరి కూడలి

'టెట్'ను మినహాయించాలని డిమాండు

నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు 'టెట్'(ఉపాధ్యాయ అర్హత పరీక్ష)ను మినహాయించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళిక నుంచి సెలవు దినాలు, ఆదివారాలు మినహాయించాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, జేఏవీఆర్‌కే.ఈశ్వరరావు, తిరుపతి నాయుడు, జి.రాజారావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల దోపిడీపై రైతుల ఆందోళన

ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: మిల్లర్ల దోపిడీపై పాలకొండ మండలంలో రైతులు రోడ్డెక్కారు. భాసూరు గ్రామానికి చెందిన అన్నదాతలు ధాన్యం విక్రయించేందుకు అన్నవరం గ్రామ పరిధిలో ఉన్న ఎన్ఎస్ఎన్ మిల్లుకు వెళ్లగా 80 కిలోలకు అయిదు కిలోలు అదనంగా ఇవ్వాలని డిమాండు చేశారు. దీంతో రైతు సంఘం నాయకులతో కలిసి మంగళవారం తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఇంత జరుగుతున్నా అధికారులకు పట్టడం లేదంటూ నినాదాలు చేశారు. అనంతరం మిల్లు వద్దకు చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. ధాన్యం బస్తాలతో కార్గిల్ కూడలి వద్ద ఆందోళన చేసేందుకు సిద్ధమవగా ఎస్సై ప్రయోగమూర్తి సిబ్బందితో చేరుకుని అడ్డుకున్నారు. చివరకు మిల్లు యాజమాన్యం దిగిరావడంతో వివాదం సద్దుమణిగింది. సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్‌కు ఈ నెల 11న వినతిపత్రం ఇస్తామని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎం.త్రినాథరావు, సంఘ ఉపాధ్యక్షుడు రమణమూర్తి, నీటి సంఘం అధ్యక్షుడు కె.రామకృష్ణ, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిమిడి రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	147	264	274

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc.short NIT No.1269/42/E/TO/2025-26, Dt.09-12-2025.
Construction of CC Drains under General Funds, Est. Rs.18.02 Lakhs.

Download Start Date & Time	Dt.10-12-2025 from 3.30 P.M.
Download end Date & Time	Dt.18-12-2025 upto 3.30 P.M.
Bid Submission Closing Date&Time	Dt.18-12-2025 upto 4.00 P.M.
Bid Opening Date & Time	Dt.18-12-2025 after 4.30 P.M.

Contact Nos. 9849908295, 9849907020. Further details can be seen at www.apeprocurement.gov.in .
Sd/- COMMISSIONER

మహిళల భద్రతకే తొలి ప్రాధాన్యం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రజలంతా రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని విజయనగరం ఎస్పీ దామోదర్ కోరారు. మంగళవారం నగరంలోని తన కార్యాలయంలో మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. మహిళల భద్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తామని, సైబర్ నేరాలు, గంజాయి నియంత్రణపై దృష్టిసారిస్తున్నట్లు చెప్పారు.

ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ దామోదర్

ఆకస్మిక తనిఖీలు..

'రహదారి భద్రతలో భాగంగా ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నాం. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎంవీ నిబంధనలు అతిక్రమించిన వారికి ఈ-చలానాలను విధిస్తున్నాం. ● ప్రధాన కూడళ్లలో ఆటోలను ఎక్కడికక్కడే నిలిపే వారిపై చర్యలు తప్పవు' అని హెచ్చరించారు.

పోక్సో చట్టంపై అవగాహన..

మైనర్లకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించేందుకు శక్తి బృందాలను ఏర్పాటు చేశాం. ఈ బృందాలు అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరిస్తాయి. పోక్సో కేసుల నిందితులకు కఠినంగా శిక్షపడే విధంగా చర్యలు చేపడుతున్నాం. ఇప్పటి వరకు పట్టుబడిన 25 మందికి 20 ఏళ్లకు పైగా కఠిన కారాగార శిక్షలు పడ్డాయన్నారు.

పశువులను తరలిస్తాం..

జిల్లా కేంద్రలోని ప్రధాన రహదారుల్లో పశువుల సంచారం ఎక్కువగా ఉందని మా దృష్టికి వచ్చింది. వాటి యాజమానుల వివరాలను సేకరించి, వారిని గుర్తించి అపరాధ రుసుము విధిస్తాం. అప్పటికీ తీరు మారకపోతే వాహన సంచారం లేని వేరే ప్రాంతాలకు పశువులను తరలిస్తాం. ● రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అవసరమైన చోట కానిస్టేబుళ్లను పెడుతున్నాం. ఆటో చోదకులు, ఇతర వాహనదారులు సహకరించాలి.

అప్రమత్తత అవసరం..

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం. అవగాహన రాహిత్యం వల్ల కొందరు పెద్దమొత్తంలో నగదు కోల్పోతున్నారు. గుర్తుతెలియని నంబర్లను నుంచి ఫోన్లు వచ్చినా, సందేశాలు పంపినా స్పందించవద్దు. ఏపీకే ఫైళ్లు, లింకులతో జాగ్రత్త. డిజిటల్ అరెస్టు, ఆధార్ నంబరు దుర్వినియోగం చేశారని, మాదక ద్రవ్యాల కేసుల్లో మీ పిల్లలు పట్టుబడ్డారంటూ వచ్చే ఫోన్‌లను నమ్మవద్దు. ఇబ్బందులుంటే 1930ను సంప్రదించవచ్చు.

ఆ ప్రభావం తగ్గింది..

జిల్లాలో గంజాయి ప్రభావం చాలా వరకు తగ్గింది. ఎవరైనా విక్రయిస్తున్నా.. కొనుగోలు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. గంజాయి తాగి ఆకతాయిలు అల్లర్లు చేస్తే వారి ఆట కట్టిస్తాం.

శక్తి బృందాలు..

కళాశాలలు, పాఠశాలల ప్రారంభం, విడిచిపెట్టే సమయాల్లో ఆకతాయిలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. అటువంటి ప్రాంతాలను గుర్తించి మఫ్టీలో శక్తి బృందాలను పంపించి వివరాలను సేకరిస్తాం.

విజయనగరానికి 'సౌర' గొడుగు

1400 ప్లాంట్లు ఏర్పాటు

4.6 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి

- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరంలో రానురానూ కాలుష్యం పెరుగుతోంది. వాహనాల అధిక వినియోగం, పచ్చదనం కరవవడం, పరిశ్రమల నుంచి ఉద్గారాలు పెరగడం తదితర కారణాలతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే 50 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక వేశారు. మరోవైపు సౌర విద్యుత్తు వినియోగాన్ని పెంచుతున్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా ఇప్పటికే నగరపాలిక, గ్రామీణ మండలం పరిధిలో పెద్దఎత్తున ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. సబ్ స్టేషన్ స్థాయిలో సౌర విద్యుత్తును అందిస్తున్నాయి.

10 వేల యూనిట్లు..

ప్రతి నియోజకవర్గంలో 10 వేల వరకు యూనిట్లు ఏర్పాటు చేయించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. ఈమేరకు రాయితీలు సైతం ప్రకటించింది. దీంతో విజయనగరం పరిధిలో ఆసక్తి గలవారు ముందుకొస్తున్నారు. అధికారులు పెద్దఎత్తున ప్రచారం చేస్తుండడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్పందిస్తున్నారు.

నగరంలో ఏర్పాటైన సోలార్ ప్లాంటు

సౌకర్యాలు ఇలా..

● ప్రభుత్వం మూడు కిలో వాట్ల వరకు రాయితీ ఇస్తోంది. బ్యాంకులు ఆరు శాతం వడ్డీతో 80 శాతం వరకు రుణం అందిస్తున్నాయి ● ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, 2కేవీ యూనిట్ అయితే రూ.60 వేలు, 3కేవీ అయితే రూ.78 వేల వరకు సబ్సిడీ అందనుంది ● విద్యుత్తు బిల్లుల భారం తగ్గుతుంది ● మిగిలిన యూనిట్లను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా అదనంగా నగదు పొందొచ్చు ● యూనిట్‌ను రూ.2.50 చొప్పున అమ్ముకోవచ్చు.

ముందుకు వస్తున్నారు..

పలకల ఏర్పాటుకు కనీసం 10 చ.మీ లేదా 100 చ.అడుగుల విస్తీర్ణం ఉండాలి. ఆసక్తి ఉంటే ఈపీడీసీఎల్ సిబ్బందిని సంప్రదించాలి. ప్రస్తుతం నగరంలో 33/11 కేవీ సామర్థ్యంతో కూడిన సబ్ స్టేషన్ స్థాయిలో సౌర విద్యుత్తు అందుతోంది. జీఎస్టీ స్లాబ్ రేట్ల మార్పుతో ప్లాంట్ ధరలు సైతం తగ్గాయి. గ్రీన్ ఎనర్జీ పరిశ్రమలు ఏర్పాటు గానూ ఔత్సాహికులకు అదనపు సౌకర్యాలుంటాయి.

- పి.త్రినాథరావు, విజయనగరం టౌన్ డివిజన్ ఈఈ, ఏపీఈపీడీసీఎల్

దరఖాస్తులు ఇలా.. వచ్చినవి: 1850, ఏర్పాటైన ప్లాంట్లు: 1400
రిజిస్ట్రేషన్ పూర్తి: 28, చివరి దశలో ఉన్నవి: 31, ఉత్పత్తి: 4.6 మెగావాట్లు

రూ.84.62 కోట్లతో రోడ్లు, వంతెనల నిర్మాణం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సాస్కి పథకం కింద జిల్లాలో గ్రామీణ రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.84.62 కోట్ల విలువైన 67 పనులు మంజూరైనట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పరిపాలనా పరమైన ఉత్తర్వులు సైతం వెలువడ్డాయన్నారు. గజపతినగరం నియోజకవర్గం పరిధిలోని శాసనపల్లి, పెదవేమలి మధ్య హైలెవల్ వంతెన, ఆంధ్ర నుంచి మర్రివలస మధ్య రహదారితో పాటు వంతెన నిర్మాణానికి అనుమతి రావడం పట్ల సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

రైస్ మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లు నిలుపుదల

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని కేవీఆర్ వరలక్ష్మి రైస్ మిల్లుపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మిల్లును డీ ట్యాగ్ చేసేందుకు జేసీ ఆదేశించారు. ఇటీవల కొందరు రైతులు సదరు మిల్లుకు వెళ్లి అదనంగా అయిదు కిలోల చొప్పున ఎందుకు తీసుకుంటున్నారంటూ యజమానిని నిలదీశారు. దీనిపై వీడియోలు తీసి తహసీల్దారు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు విచారణ చేపట్టి, నివేదికను జేసీకి పంపారు. ఆయన పరిశీలించి, ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ఉండకూడదని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో మిల్లు పేరును తొలగించారని తహసీల్దారు తెలిపారు.

విమానాశ్రయ అనుసంధాన రహదారుల పరిశీలన

పనులపై ఆరా తీస్తున్న ఆర్డీవో దాట్ల కీర్తి

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే అనుసంధాన రహదారులను ఆర్డీవో దాట్ల కీర్తి మంగళవారం పరిశీలించారు. వీటి నిర్మాణంపై జాతీయ రహదారులు, విమానాశ్రయ నిర్మాణ సంస్థల అధికారులతో కలిసి సమీక్షించారు. అనంతరం భోగాపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. జాతీయ రహదారి సమీపంలోని పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం స్థలాన్ని చూశారు. వారి వెంట తహసీల్దారు రమణమ్మ, డీటీ మురళీ తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను వెంటనే అప్పగించండి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కోసం సేకరించిన ప్రభుత్వ భూమిని వెంటనే ఆయా శాఖల అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షించారు. పరిహారం చెల్లింపుపై ఆరా తీశారు. * మహిళా శిశు సంక్షేమశాఖ ప్రగతిపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. ఏడు రకాల ప్రగతి సూచికలపై దృష్టి పెట్టాలన్నారు. జేసీ సేధు మాధవన్, ఆర్డీవోలు కీర్తి, సత్యవాణి, రామ్మోహనరావు, ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి, డీఈవో యు.మాణిక్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

11న దివ్యాంగులకు క్రీడా పోటీలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఈనెల 11న జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ సహాయ సంచాలకురాలు శైలజ చెప్పారు. పార్వతీపురం జూనియర్ కళాశాల మైదానంలో ఉంటాయని, ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

సులభ పద్ధతుల్లో విద్యార్థులకు బోధన

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించాలని విద్యాశాఖ ప్రాంతీయ సహాయ సంచాలకుడు కె.విజయభాస్కర్ సూచించారు. మంగళవారం నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ శిక్షణ సమావేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ అన్ని సబ్జెక్టుల్లో ప్రావీణ్యం కల్గి ఉండేలా బోధించాలన్నారు. అనంతరం రెండో రోజు శిక్షణ సమావేశంలో ప్రాధాన్యత విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంఈవో సూర్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న విద్యాశాఖ ప్రాంతీయ సహాయ సంచాలకుడు విజయభాస్కర్

వైద్య సదుపాయాలు మెరుగుపడాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: మహారాజా, ఘోష ఆసుపత్రుల్లో వైద్యసదుపాయాలను మెరుగుపర్చాలని కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి మంగళవారం మహారాజా ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడారు. అదనపు వసతులు కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న నిధులతో అత్యవసర వైద్య పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. భవనాల నిర్మాణం, క్షయ ఆసుపత్రి, ఆవరణ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. కొన్ని విభాగాలను గాజులరేగ సమీపంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోకి తరలించే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. లైఫ్ సపోర్టు అంబులెన్సు, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం, నెఫ్రాలజీ విభాగంలో డయాలసిస్ యూనిట్, దానికి అనుబంధంగా ఆర్వో ప్లాంటు, దినసరి వేతనంపై ఇద్దరు క్షురకుల నియామకం, జనరిక్ మందుల షాపు ఏర్పాటు, ఘోషాసుపత్రిలో పలు భవనాల నిర్మాణం, 15 సీసీ కెమెరాలు, డయోథెర్మి పరికరం కొనుగోలు, వివిధ ధ్రువపత్రాలకు ఛార్జీల పెంపు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం తదితరాలను ఆమోదించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, సొసైటీ కన్వీనర్ అల్లు పద్మజ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా.బి.దేవి మాధవి, ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో పద్మశ్రీరాణి, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ ఎన్.భారతి, నగరపాలిక కమిషనర్ పి.నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో చర్చిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే అదితి తదితరులు

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన(1.0) కింద మంజూరైన గృహనిర్మాణాలను వచ్చే ఉగాది నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండీ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. విజయనగరం మండలంలోని గొల్లలపేట, గుంకలాంలో నిర్మిస్తున్న ఇళ్లను మంగళవారం పరిశీలించారు. 1, 2, 3 కేటగిరీల ఇళ్లను ఎప్పుడు ప్రారంభించారు.. ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారు.. బిల్లు చెల్లింపులు, గుత్తేదారుల పరిస్థితి.. తదితర అంశాలపై ఆరా తీశారు. ఇంజినీరింగ్ అధికారులు, పట్టాదారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక ఉన్న గోదామును పరిశీలించి నిర్మాణ సామగ్రికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.

క్రీ'ఢల్'

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని హెచ్‌జీ క్రీడా మైదానం అభివృద్ధి పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. 9.60 ఎకరాల్లో స్టేడియం అభివృద్ధికి అయిదేళ్ల కిందట రూ.2.30 కోట్ల నిధులు మంజూరయ్యాయి. సకాలంలో విడుదల కాకపోవడంతో పనులు ప్రారంభించినా ఫలితం లేకపోయింది. మధ్యలో నిలిచిపోవడంతో నిర్మాణాల చుట్టూ తుప్పలు పెరిగాయి. గిరిజన ప్రాంతంలో ఎంతోమంది ప్రతిభవంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ.. సాధన చేసేందుకు మైదానాలు కరవవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తికి చర్యలు చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

పార్వతీపురం గ్రామీణం/పట్టణం, న్యూస్‌టుడే: పారిశుధ్యం, తాగునీరు నిర్వహణలో మన్యం జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేలా సంబంధిత అధికారులు ముందుకెళ్లాలని జిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి టి.కొండలరావు సూచించారు. మంగళవారం పార్వతీపురంలో నిర్వహించిన జిల్లా ప్రత్యేక సమీక్ష సమావేశంలో మాట్లాడారు. అధికారులు ఆయా శాఖల్లో వెనుకబాటును గుర్తించి, అధిగమించేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. 'మా ఊరికి మలేరియా వచ్చింది' కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి, మలేరియా రహిత జిల్లాగా చేయాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి సూచించారు. డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, జిల్లా మలేరియా నివారణాధికారిణి మణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు, డీఎల్‌డీవోలు, డీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీవో కొండలరావు

విగ్రహాల ఆవిష్కరణ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 13 మంది మహనీయుల విగ్రహాలను ఎమ్మెల్సీ రఘురాజు, ఎమ్మెల్యే లలితకుమారి, కలెక్టర్ రాంసుందరరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఆరు నెలల కిందట తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్, అల్లూరి సీతారామరాజు, గిడుగు రామ్మూర్తి, గాంధీజీ, గురజాడ అప్పారావు, భగత్‌సింగ్, మదర్ థెరెసా, అబ్దుల్ కలాం, జ్యోతిబాపులే, పొట్టి శ్రీరాములు, సావిత్రీబాయి పులే, నేతాజీ, వివేకానందుడు విగ్రహాలను ఏర్పాటు చేశారు. అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహం పెట్టారు. సమస్యలు విన్నవించేందుకు కార్యాలయానికి వచ్చేవారి కోసం షెడ్లు కుర్చీలు ఏర్పాటు చేశారు. ఆర్డీవో కీర్తి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి

అప్పారావు (పాతచిత్రం)

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: వెనుక నుంచి వచ్చి ఓ ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి రంగరాయపురం సమీపంలో చోటుచేసుకుంది. హెచ్‌సీ అప్పారావు వివరాల ప్రకారం.. ఎల్.కోట మండలంలోని రంగరాయపురం సమీపంలో వంతెన వద్ద పూర్తి పితాని అప్పారావు(65) నడుచుకుని వెళ్తుండగా, కోనమసివానిపాలేనికి చెందిన శ్రీకాకుళపు వెంకటరమణ బొద్దాం వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తూ అతన్ని ఢీకొట్టాడు. తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. అతని జేబులో విజయవాడ-అనకాపల్లికి రైలు టిక్కెట్టు ఉంది. గడుల షర్టు, లుంగీ ధరించి ఉన్నాడు. ఆధార్ కార్డులో విజయవాడ చిరునామాతో ఉందని, మృతదేహాన్ని ఎస్.కోట ఆసుపత్రికి తరలించామని, వివరాలు సేకరిస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

రైళ్లలో చోరీలు: నిందితుడి అరెస్టు

తుని పట్టణం, న్యూస్‌టుడే: రైళ్లలో చోరీలు చేస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని నుంచి రూ.52 వేలు నగదు, ఒక ఆండ్రాయిడ్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని జీఆర్పీ ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. పార్వతీపురం మన్యం ప్రాంతానికి చెందిన అభిషేక్ ఈ ఏడాది ఫిబ్రవరిలో గుంటూరు- రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో ఛార్జింగ్ పెట్టిన చరవాణి చోరీకి పాల్పడ్డాడన్నారు. అనంతరం ఫోన్‌పే ద్వారా ఖాతాలోని సొమ్ము కాజేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తూ కాకినాడ జిల్లా తునిలో మంగళవారం నిందితుడిని పట్టుకున్నామన్నారు. నిందితుడిపై సైబర్ నేరం కేసు కూడా ఉందన్నారు. ఈ కేసు ఛేదించడంలో కృషిచేసిన కాకినాడ లైన్ ఇన్‌స్పెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, రాజమహేంద్రవరం ఆర్పీఎఫ్ క్రైమ్ ఎస్సై సతీష్, తుని ఏఎస్సై గోవిందరావును ఉన్నతాధికారులు అభినందించారు.

గోపీనాథ రాధారాణి ఆలయంలో చోరీ

56 తులాల వెండి, అర తులం బంగారం, నగదు అపహరణ

భామిని, న్యూస్‌టుడే: భామిని మండలంలోని లివిరి గ్రామంలో ఉన్న గోపీనాథ రాధారాణి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు చోరీకి పాల్పడ్డారు. ప్రధాన ద్వారం, దేవాలయానికి ఉన్న తాళాలు పగులగొట్టి వెండి, బంగారం, నగదును దొంగిలించారు. మంగళవారం ఆలయ ప్రధాన అర్చకుడు గోపీనాథ్ చౌదరి వచ్చే సరికి తలుపులు తెరచి ఉండడాన్ని చూసి గ్రామస్థులతో కలిసి బత్తిలి పోలీసులకు సమాచారం అందించారు. సీసీ కెమెరాలకు ఉన్న వైర్లు కత్తిరించి ఉండడాన్ని గుర్తించారు. మొత్తంగా 56 తులాల వెండి, అర తులం బంగారం, రూ.15 వేల నగదు, సీసీ కెమెరా డ్రైవ్ బాక్స్ ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఇప్పటికే కొంతమేర ఆధారాలు సేకరించామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని బత్తిలి ఎస్సై అప్పారావు తెలిపారు.

వివరాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

EENADU e Classifieds

BUSINESS SERVICES
ఎటువంటి పెట్టుబడి లేకుండా మీఖాళీ సమయంలో మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయించుట ద్వారా ప్రతినెల అద్భుతమైన ఆదాయం పొందే వ్యాపార అవకాశం. ✆8317528192

REAL ESTATE

PLOT FOR SALE
Vizag "G" VMRDA Apvd, Well Developed. Spot Reg. / Bank Loan Avble. Plots 167, 200, 400, 600 Sqyds Nr. Google Data Centre / IT Hub Tarluwada @ Bakurpalem 150 ft. Rd. Padmanabham - NKU - NH-16. Cont : 9346516388.

JOBS
విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్ M/F (200) కావలెను. జీ॥ 18-40K + Inc. ✆ 9804454445, 9989360902.

ఒమేగా హోంకేర్‌సందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

FACULTY/ TEACHERS
Required Social, Physics Teachers for 6th to 10th (Experienced & English Spoken skills must) Vizianagaram. C: 8341356488.

SECURITY GUARDS
జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

తారు ఊడి.. గోతులు ఏర్పడి

రావుపల్లి నుంచి కొత్తూరు గ్రామానికి సుమారు 3 కి.మీ రహదారి ఉంది. అడుగడుగునా గోతులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తూరు వాసులు ఏ చిన్న వస్తువు కొనుగోలు చేయాలన్నా ఇటువైపు నుంచే రావుపల్లి, గరుగుబిల్లికి వెళ్లాలి. రోడ్డును బాగు చేయాలని ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించామని మాజీ ఎంపీపీ ధనుంజయరావు తెలిపారు. ప్రతిపాదనలు చేశామని జేఈ గౌరీశంకరరావు అన్నారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి

మలుపులో భయం భయం

కురుపాం మండలంలోని నీలకంఠాపురం నుంచి దండుసూర గూడ, పాలకొండ వెళ్లే ఘాట్ రోడ్డు ప్రమాదకరంగా మారింది. మలుపుల వద్ద తరచూ వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి అంచుల్లో రాళ్ల ఏర్పాటు చేసి, రక్షణగోడ నిర్మించాలని చోదకులు కోరుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ర.భ.శాఖ జేఈ సుశీల 'న్యూస్‌టుడే'కు చెప్పారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

నిర్మించి.. వదిలేశారు!

గ్రామీణ ప్రాంతాల్లోని మూగజీవులకు మెరుగైన వైద్యం అందించేందుకు వంతరాంలోని వేగావతి వంతెనకు ఆనుకొని ఆరేళ్ల క్రితం నిర్మించిన గోపాలమిత్ర భవనం నిరుపయోగంగా ఉంది. సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇక్కడ చేపట్టాల్సిన పశువైద్య సేవలను ఆర్ఎస్‌కేలకు బదలాయించారు. అప్పటినుంచి సేవలు నిలిచిపోయాయి. దీంతో రూ.8 లక్షలతో నిర్మించిన భవనం వృథాగా ఉంది. గ్రామంలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఇక్కడికి మారిస్తే మేలని గ్రామస్థులు అంటున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పశువైద్యాధికారి గణేష్ అన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

పాలకొండలో తాగునీటి తిప్పలు

పట్టణ పరిధిలోని వడమ, ఎన్‌కే రాజపురం గ్రామాల్లో రక్షిత పథకాల ద్వారా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. నాగావళి నది తీరంలోని అంపిలి వద్ద పథకాలకు నీరందించే మోటార్లు మరమ్మతులకు గురికావడంతో రెండు రోజులుగా సమస్య ఏర్పడింది. దీంతో 3, 4, 5, 6, 7, 8వ వార్డుల పరిధిలో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారని, గురువారం తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

విసిగిపోయారు.. విరాళాలతో బాగు చేశారు

జియ్యమ్మవలస మండలం చింతల బెలగాం జంక్షన్ నుంచి పరజపాడు వరకు గతంలో నిర్మించిన బీటీ రహదారి పూర్తిగా పాడైంది. కొన్నేళ్లుగా చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టాలని అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదు. దీంతో దత్తివలస, పరజపాడు గ్రామస్థులు రూ.లక్ష పోగేసి గోతులు పూడ్చారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో రహదారి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? నర్సిపురం పంచాయతీ ఓలేటిపారం కాలనీ వద్ద చేతిపంపు పాడైంది. - **శ్రీరాములు, స్థానికుడు** ★ కార్యదర్శిని అప్రమత్తం చేస్తాం. - **పాపారావు, ఉప ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? బూర్జ గీతామందిరం నుంచి వసతిగృహం వరకు రహదారి అధ్వానంగా ఉంది. - **శ్రీనివాసరావు, స్థానికుడు** ★ రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. - **ప్రసాద్, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, సీతానగరం

? గుంజరాడ నుంచి ఉరిడి పంచాయతీ కేంద్రానికి వెళ్లే రహదారి రాళ్లు తేలి అధ్వానంగా మారింది. - **రామకృష్ణ, స్థానికుడు** ★ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **జె.ఉమామహేశ్వరి, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? అంపావల్లి-జనార్దనవలస మార్గంలో నిర్మించిన కల్వర్టుకు రంధ్రం పడింది. - **వి.రవికుమార్, వెంగళరాయపురం** ★ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాను. - **ఎ.అంబేద్కర్, పంచాయతీరాజ్‌శాఖ జేఈ** – న్యూస్‌టుడే, బలిజిపేట

హామీలు గంపెడు.. అమలు గుప్పెడు

శివారు కాలనీల్లో సమస్యలు

పార్వతీపురం శివారులోని వైకేఎం, వసుంధర, సాయి నగర్లు, బంగారమ్మ తదితర కాలనీల్లో ఏళ్లుగా సమస్యలు తిష్ఠ వేశాయి. నేతల హామీలు మాటలకే పరిమితం అవుతున్నాయి. ఆయా కాలనీలు ఏర్పడి రెండు దశాబ్దాలైనా.. రహదారులు, కాలువలు వంటి సౌకర్యాలు లేవు. ఇక్కడ ప్రైవేటు ఉద్యోగులు, రోజువారీ పనివారు ఎక్కువ. ఎన్నికల సమయంలో పలకరించి.. హామీలు ఇస్తున్న నాయకులు.. ఆపై పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం/పట్టణం

రోడ్డు నిర్మాణానికి నోచుకోని వైకేఎం నగర్

శక్తినగర్ సమీప శిథిల వంతెన వద్ద నిర్మించిన తాత్కాలిక గోడ

పదేళ్లుగా విన్నవిస్తున్నా..

వైకేఎం నగర్‌లో సుమారు 1,000 గృహాలున్నాయి. పురపాలిక 19వ వార్డు పరిధిలోని ఈ ప్రాంతం నుంచే బెలగాంలోని పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, కార్యాలయాలకు ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. ఈ కాలనీ పక్కనే ప్రధాన రహదారి ఉండటంతో వాహనాలు ఎక్కువగా తిరుగుతుంటాయి. పట్టణంలోకి వెళ్లేందుకు విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు అధికంగా ఈ మార్గాన్నే వినియోగిస్తారు. పదేళ్లుగా పక్కా రోడ్డు నిర్మించాలని వినతులు ఇస్తున్నా పట్టించుకోవడం లేదు. వైకేఎం నగర్-బెలగాం మధ్యలో కొత్తగా కాలనీలు, ఇళ్లు వస్తున్నాయి. ఇకనైనా దృష్టి పెట్టాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామని పురపాలిక డీఈఈ శ్రీనివాసరాజు 'న్యూస్‌టుడే'తో అన్నారు.

కాలువల నిర్వహణ అధ్వానం

వసుంధర నగర్ ఏర్పడి 20 ఏళ్లయింది. ఇక్కడ ప్రధాన రహదారి తప్పా మిగిలినవి మట్టి మార్గాలే. నిర్వహణ లేక మురుగు కాలువల్లో దట్టంగా మొక్కలు పెరిగాయి. కొన్ని నెలలుగా వాటిని శుభ్రం చేసేందుకు చర్యలు లేవు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సత్యం అన్నారు.

ప్రమాదకరంగా వంతెన

పార్వతీపురం నుంచి బొబ్బిలి, ఒడిశాకు వెళ్లే మార్గంలో వైకేఎం, శక్తినగర్‌ల మధ్య ఉన్న ఖానాపై వంతెన బలహీనంగా ఉంది. గతేడాది వరదలకు సగం శిథిలం కాగా.. రోడ్డుపై చిన్నగోడ కట్టి వదిలేశారు. పక్కన అప్రోచ్ రోడ్డు కోసం పనులు మొదలెట్టి వదిలేశారు. అప్రోచ్ రోడ్డు పనుల సమయంలో వర్షాలు పడటంతో పనులు ఆగాయని, నూతన వంతెన నిర్మిస్తామని ర.భ.శాఖ డీఈఈ అప్పాజీ చెప్పారు.

రూ.100 కోట్లతో ఇంటింటికీ నీరు

నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు మరో 20 ఏళ్ల వరకు తాగునీటి కష్టాలు రానీయమని, అమృత్ పథకంలో భాగంగా రూ.100 కోట్లతో పథకం నిర్మించి ఇంటింటికీ అందిస్తామని గిరిజన శాఖ మంత్రి జి.సంధ్యారాణి అన్నారు. మంగళవారం సాలూరు పురపాలికలోని 1, 4, 5, 10, 20, 23 వార్డుల్లో రూ.14.40 లక్షలతో నిర్మించిన నీటి పథకాలను మంత్రి ప్రారంభించారు. పట్టణ అధ్యక్షుడు చిట్టి, ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ, కమిషనర్ రత్నకుమార్, డీఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రసంగానికి ప్రశంసలు

పార్వతీపురం జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ-భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు' అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కె.పూర్ణచందు (మొదటి ఏడాది) ప్రథమ, జి.ధనలక్ష్మి, కె.పవిత్ర (ద్వితీయ ఏడాది) ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎ.రాజు, అధ్యాపకుడు పి.చక్రవర్తిశర్మ బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

గర్భిణులకు మెరుగైన సేవలు

గర్భిణులతో మాట్లాడుతున్న జగన్మోహనరావు

కొమరాడ, న్యూస్‌టుడే: సురక్షిత ప్రసవమే లక్ష్యంగా గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎస్‌డీపీవో జగన్మోహనరావు అన్నారు. మంగళవారం పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా కొమరాడ, రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. తల్లి, శిశు సంరక్షణ కార్డుల్లో తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలను పరిశీలించారు. గిరిశిఖర గ్రామాల్లోని గర్భిణులు ముందుగా మైదాన ప్రాంతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. వైద్యాధికారులు శామ్యూల్, జి.దేవేంద్ర, ఆరోగ్య పర్యవేక్షకులు బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

గట్టు చేరే వరకూ గండమే..!

గరుగుబిల్లి మండలంలోని నాగూరు వద్ద నాగావళి నది అవతల గ్రామాల ప్రజలు ఏళ్లుగా అవస్థలు పడుతున్నారు. నది దాటేందుకు వంతెన లేక నీటిలోనే ప్రయాణం సాగిస్తున్నారు. ప్రమాదాలు సంభవించకముందే జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రమాద సూచికలు ఏర్పాటుచేసి చైతన్య పరుస్తామని, వంతెన నిర్మాణ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పంచాయతీ కార్యదర్శి సంధ్య అన్నారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

జిల్లాస్థాయి జట్టు ఎంపిక

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

పార్వతీపురం పట్టణం, పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం శాప్ ఆధ్వర్యంలో షెడ్యూల్ ప్రాంతం(పీసా)లోని గిరిజన క్రీడాకారులకు జిల్లాస్థాయి జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. డీఎస్‌డీవో శ్రీధర్, (ట్రైబల్ ఏఎస్పీ) పాపారావు పోటీలు ప్రారంభించారు. విలువిద్య, పరుగు, కబడ్డీ పోటీలు జరిగాయి. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వారు బుధ, గురువారాల్లో విశాఖలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని డీఎస్‌డీవో తెలిపారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిబ్బంది, పీటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బొడ్డవలస గురుకుల పాఠశాలలోని విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు గుంటూరులో జరిగిన అంతర జిల్లాల సాఫ్ట్‌బాల్ టోర్నమెంటు అండర్-19 విభాగంలో పి.జనార్దన్‌సాయి, కె.సంతోష్ స్వర్ణ పతకాలు సాధించారు. ప్రిన్సిపల్ పీఎస్ఎన్ మూర్తి, పీడీ బి.సింహాద్రి, పీఈటీ అప్పలనాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. వీరిలో పి.జనార్దన్‌సాయి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ తెలిపారు.

విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాధ్యతల స్వీకరణ

పి.శ్రీనివాసరావు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండల కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవోగా (సచివాలయాలు) పి.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా గార మండల కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేసిన ఆయన ఉద్యోగోన్నతిపై వచ్చారు.

మండల పరిషత్తు బడ్జెట్ ఆమోదం

వీరఘట్టం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు బడ్జెట్‌ను ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంగళవారం ప్రవేశపెట్టారు. 2025-26 సవరణ, 2026-27 అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. జడ్పీటీసీ జంపు కన్నతల్లి, ఉప ఎంపీపీ పద్రి విజయకుమారి, ఎంపీడీవో బి.వెంకటరమణ తదితరులు ఉన్నారు.

పాఠశాల స్థలం స్వాధీనం

భామిని, న్యూస్‌టుడే: కోసలి జడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు సంబంధించిన క్రీడా మైదానాన్ని ఆ గ్రామంలోని కొంతమంది అన్యాక్రాంతం చేయడంతో విద్యార్థులకు ఆట స్థలం లేకుండా పోయింది. సుమారు మూడు ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని రెవెన్యూ అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు వచ్చి హద్దులు నిర్ణయించి పాఠశాలకు అప్పగించారు. ఇదే గ్రామానికి చెందిన నెయిగాపుల వైకుంఠరావు తన సొంత సొమ్ముతో మైదానాన్ని చదును చేయించారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ కొత్తూరు మధు, గ్రామ పెద్దలు నారాయణరావు, ఎన్.అప్పలస్వామి తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మండలంలోని చోటుచేసుకుంది. ఈనెల 7న గుమ్మలక్ష్మీపురం మండలం బుడ్డిమ్మఖర్జ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కిచ్చాడ పంచాయతీ పట్టాయిదొరవలస గ్రామానికి చెందిన గౌరీశంకర్(43) తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలించారు. విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు ఉపాధిహామీ పథకంలో క్షేత్ర సహాయకుడిగా పని చేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

విచారణకు హాజరవ్వాలి

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గరుగుబిల్లి సహకార పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులకు ఏమైనా సందేహాలు, అనుమానాలు ఉంటే ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు జరిగే విచారణ, దస్త్రాల పరిశీలన కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా సహకారశాఖాధికారి ఆర్.రమణమూర్తి కోరారు. గరుగుబిల్లి బ్యాంకులో అవకతవకలు జరిగాయన్న అనుమానంతో నిజ నిర్ధారణ చేయడానికి పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు.

800 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

కొమరాడ: రెబ్బ అటవీ ప్రదేశాల్లో 4 డ్రమ్ముల్లో నిల్వ ఉన్న 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అబ్కారీ సీఐలు వీవీఎస్ శేఖర్‌బాబు, శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సైలు రాజశేఖర్, చంద్రకాంత్, సిబ్బంది ఉన్నారు.

టెండర్ల నిర్వహణ



సీతంపేటలో టెండర్ బాక్సును తెరిపిస్తున్న అధికారులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, పోస్టుమెట్రిక్ వసతి గృహాలకు గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ద్వారా వివిధ రకాల సరకుల సరఫరాకు మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో టెండర్ ప్రక్రియ నిర్వహించారు. డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు 25 రకాల నిత్యావసర వస్తువులు, వచ్చే ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు పది రకాల కాస్మోటిక్స్ సరఫరాలకు టెండర్లు జరిపారు. పది మంది దరఖాస్తులు చేయగా, ఒకరు గైర్హాజరయ్యారు. నాణ్యత కలిగిన సరకులను మాత్రమే సరఫరా చేయాలని అధికారులు వారిని ఆదేశించారు. ఇన్‌ఛార్జి ఏపీవో ఎస్.వి.గణేష్, డీడీ ఎం.అన్నాదొర, జీసీసీ డీఎం జి.సంధ్యారాణి, మేనేజర్లు దాసరి కృష్ణ, జి.నర్సింహులు, ఏటీడబ్ల్యూవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

సీతానగరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. సీతానగరం- అజ్జాడ రహదారి నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామ సమీపంలో సువర్ణముఖి నదిపై వంతెన నిర్మాణానికి రూ.7 కోట్లు, సీసీ రోడ్లు, కాలువలకు రూ.20 లక్షలు, రక్షిత పథకానికి రూ.89 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలో వాటి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాయకులు వేణుగోపాలనాయుడు, సత్యంనాయుడు, కె.బలరాం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే విజయచంద్ర, నాయకులు

తేమశాతం తక్కువగా ఉండాలి

సీతానగరం, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రాలకు తరలించే రైతులు ధాన్యంలో తేమ శాతం 17 కంటే తక్కువగా ఉండేలా చూడాలని పౌరసరఫరాల జిల్లా మేనేజరు కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ కోరారు. అంటిపేట, రామవరం ఆర్ఎస్‌కేలను మంగళవారం సందర్శించి, రైతులతో మాట్లాడారు. ధాన్యం సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం కాశాపేటలోని ధాన్యం మిల్లును పరిశీలించారు. తహసీల్దారు ప్రసన్నకుమార్, సీఎస్‌డీటీ ఉమామహేశ్వరరావు, ఏవో అవినాష్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం

సైకిల్ యాత్ర బృందంతో ఎమ్మెల్యే జగదీశ్వరి, పోలీసు అధికారులు

గరుగుబిల్లి గ్రామీణం, పార్వతీపురం గ్రామీణం, వీరఘట్టం, న్యూస్‌టుడే: యువత చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. గరుగుబిల్లి మండలం ఖడ్గవలస కూడలికి చేరుకున్న అభ్యుదయ సైకిల్ యాత్రకు బుధవారం స్వాగతం పలికారు. పాయకరావుపేట నుంచి డ్రగ్స్ నిర్మూలనకు సైకిల్‌పై చైతన్య ర్యాలీ చేస్తున్న బృందాన్ని సన్మానించారు. డీఎస్పీ రాంబాబు, నాయకులు, పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ★ ఉత్తరాంధ్రలో పోలీసులు చేపట్టిన అభ్యుదయ సైకిల్ యాత్ర దిగ్విజయం కావాలని గ్రామీణ సీఐ గంగాధర్ కోరారు. అడ్డాపుశీల వద్ద ర్యాలీ బృందానికి వీడ్కోలు పలికారు. ★ వీరఘట్టం మండలంలోని నడిమికెల్ల గ్రామానికి చేరుకున్న సైకిల్ యాత్రికులకు డీఎస్పీ రాంబాబు, పోలీసు సిబ్బంది కోలాటం, నృత్యాలు, తీన్‌మార్‌తో ఆహ్వానం పలికారు.

వీరఘట్టంలో యాత్రికులకు కోలాటంతో ఆహ్వానం పలుకుతున్న మహిళలు

ఎన్ఎస్ఎస్‌తో సామాజిక చైతన్యం

ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ శ్యాంబాబ్

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థులకు సామాజిక చైతన్యం అలవడుతుందని పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్యాంబాబ్ అన్నారు. ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం 1, 2 విభాగాల ముగింపు సమావేశం మంగళవారం పాలకొండ యోగా కేంద్ర ఆవరణలో జరిగింది. వాలంటీర్లకు ధ్రువపత్రాలు అందజేశారు. తెదేపా అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొండలరావు తదితరులు మాట్లాడారు. ★ **బలిజిపేట:** బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు యాదవవీధిలో శ్రమదానం చేశారు. ఎంపీ పాఠశాల ఆవరణ వద్ద తుప్పలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ★ **జియ్యమ్మవలస:** చంద్రశేఖరరాజపురంలో చినమేరంగి జీజే కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, సేవలు అందించారు. ప్రిన్సిపల్ రవణ, ప్రోగ్రాం అధికారి సంజయ్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

పారదర్శకంగా విక్రయాలు

సిబ్బందికి సూచనలు ఇస్తున్న సబ్‌కలెక్టర్

వీరఘట్టం, న్యూస్‌టుడే: చిదిమి రైతు సేవా కేంద్రాన్ని సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్ మంగళవారం తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. పారదర్శకంగా ధాన్యం విక్రయాలు జరగాలని ఆదేశించారు. రైతులకు పలు సూచనలు చేశారు. మిల్లుల యజమానులు అదనంగా ధాన్యం డిమాండు చేస్తే వెంటనే తనకు ఫిర్యాదు చేయాలని కోరారు. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నూతన పద్ధతులతో అధిక దిగుబడులు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో నూతన పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారిణి ఆర్.అన్నపూర్ణ అన్నారు. మంగళవారం ఎన్జీవో భవనంలో ప్రకృతి వ్యవసాయం కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అంతా అటువైపు అడుగులు వేయాలని సూచించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రబంధకుడు ఎం.శ్రావణ్‌కుమార్ నాయుడు, ఎన్ఎఫ్ఎలు, మాస్టర్ ట్రైనీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం పురపాలక: కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నాయకులు నిర్వహించారు. కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అడ్డాకుల చిన్నారావు ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేట కూడలిలో కేకు కోసి, మిఠాయిలు పంచారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు జయరాం, సంపత్‌కుమార్, శ్రీధర్, రాహుల్ తదితరులు ఉన్నారు. పార్వతీపురం పట్టణంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.మోహనరావు, నాయకులు వి.దాలినాయుడు, కె.కిరణ్ కుమార్, టి.గౌరీశంకరరావు కేకు కోసి, శుభాకాంక్షలు తెలిపారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే, వైకాపా నాయకులు

పాలకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసి పేదలకు వైద్యం దూరం చేయడం సరికాదని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి పేర్కొన్నారు. తమపార్టీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు నియోజకవర్గంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు సంబంధించిన పత్రాలను మంగళవారం జిల్లా కేంద్రానికి తరలించారు. వైకాపా నాయకులు పాల్గొన్నారు. ★ **సాలూరు:** కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో అదనపు మెడికల్ సీట్లు విద్యార్థులు కోల్పోయారని మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు. ఆయన తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. కోటి సంతకాల సేకరణ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని డిమాండు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జి.ఈశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. రాత్రి కాపలా డ్యూటీని రద్దు చేయాలని, జీతం పెంచాలని కోరారు. తెలంగాణాలో అమలవుతున్న పేస్కేల్ వర్తింపజేయాలని, తహసీల్దారు కార్యాలయంలో ఖాళీగా ఉన్న వాచ్‌మెన్, అటెండర్, రికార్డు అసిస్టెంట్ పోస్టులను అర్హులైన వీఆర్ఏలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిటు నాయకులు మన్మథరావు, రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద వీఆర్ఏల ధర్నా

(c) eenadu

స్క్రబ్‌టైఫస్ కలకలం!

మహిళ మృతి... మరో ఇద్దరికి పాజిటివ్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్క్రబ్‌టైఫస్ జ్వరంతో సంతనూతలపాడు మండలం రుద్రవరానికి చెందిన కె.నాగేంద్రం (54) మృతిచెందారు. ఈమె కొన్ని రోజుల కిందట పొలంలో పనిచేస్తుండగా పురుగు కుట్టింది. అనంతరం మూడు రోజులపాటు జ్వరం రావడంతో ఒంగోలు నగరంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నారు. అయినా తగ్గకపోవడంతో గుంటూరు ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చేరారు. అక్కడ నుంచి గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. ఆమెకు వైద్యులు రక్త పరీక్షలు చేసి స్క్రబ్‌టైఫస్ పాజిటివ్‌గా గుర్తించారు. ఇదే నెలలో యర్రగొండ పాలెం ప్రాంతానికి చెందిన మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరికి రక్తపరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఒకరు అనుమానిత లక్షణాలతో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్క్రబ్‌టైఫస్‌పై ఆందోళన చెందనవసరం లేదన్నారు. రెండు, మూడు రోజులపాటు జ్వరం ఉంటే తక్షణం వైద్యులను సంప్రదించాలన్నారు.

గత మూడేళ్లలో కేసులు

సంవత్సరం	పాజిటివ్	మరణాలు
2023	08	00
2024	31	00
2025	19	02

గుండ్లకమ్మకు గుండె కోత!

- ట్యాంకర్లతో నీటిని తోడేస్తూ కంపెనీలకు విక్రయాలు
- మామూళ్ల మత్తులో చోద్యం చూస్తున్న యంత్రాంగం

బోరు తవ్వాల్సిన పనిలేదు. ఎవరికి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదు.. ట్యాంకరు ఉంటే చాలు నెలకు రూ.లక్షలు వెనకేసుకోవచ్చు. గుండ్లకమ్మ జలాశయం కొంతమందికి కాసులు కురిపించే కల్పవృక్షంగా మారింది.. బాహాటంగా జలాశయం నుంచి నీటిని తోడేస్తూ జేబులు నింపుకొంటున్నారు. మామూళ్ల మత్తులో జిల్లా అధికార యంత్రాంగం కిమ్మనకుండా చోద్యం చూస్తోంది.

–ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మద్దిపాడు

మద్దిపాడులోని పోలీసు బెటాలియన్ వెనుక గుండ్లకమ్మ నది నుంచి నీటిని తోడేస్తున్న ట్యాంకర్లు

మోటార్లతో తోడేస్తూ...

లక్షలాది మంది ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీరుస్తున్న ఈ జలాశయంలోని నీటిని కొంతమంది దొడ్డిదారిన కొందరు తోడేస్తున్నారు. మద్దిపాడు మండలం మల్లవరంలో జలాశయం ఉండగా, నదీ జలాలు వెనక్కి వచ్చి బూరేపల్లి, అన్నంగి గ్రామాలను తాకుతాయి. ఇక్కడ డీజిల్ మోటార్లు పెట్టి నది నుంచి నీటిని ట్యాంకర్లకు నింపుతున్నారు. పట్టపగలే బాహాటంగా పని కానిస్తున్నా, విలువైన నదీ జలాలతో అక్రమార్కులు వ్యాపారం సాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

ఖరీఫ్‌లో 62 వేలు, రబీలో 80 వేల ఎకరాలకు సాగునీరందించేవిధంగా గుండ్లకమ్మ జలాశయం నిర్మించారు. ఇక్కడ నీటి పథకం ద్వారా 69 గ్రామాల ప్రజలకు తాగునీరందిస్తున్నారు. రెండు ప్రధాన కాలువల ద్వారా గ్రామాల్లోని కొన్ని చెరువులు నింపుతున్నారు. తాగునీటి అవసరాలు తీర్చడమే తొలి ప్రాధాన్యంగా నిర్వహణ సాగుతోంది. ఈ ఏడాది భారీ వర్షాలు కురవడంతో జలాశయంలో 3 టీఎంసీల మేర నీళ్లు చేరడంతో పూర్తిస్థాయిలో నిండింది.

రూ.లక్షలు ఆర్జిస్తూ...

స్థానికంగా కొంతమంది పెద్దలు నీటి వ్యాపారం సాగిస్తున్నారు. ఒక్కో ట్యాంకరుకు రూ.1,200 నుంచి రూ.1,500 వరకు వసూలు చేస్తున్నారు. వేసవి కాలంలో నీళ్లు బాగా వెనక్కి వెళ్లినప్పుడు ఒక్కో ట్యాంకరుకు రూ.2 వేలు చొప్పున రాబడుతున్నారు. సగటున రోజుకు 50 ట్యాంకర్ల వరకు నీటిని గ్రోత్ సెంటరులోని పరిశ్రమలకు తరలిస్తున్నారు. నిర్వహణ ఖర్చులు సగం మేర పోయినా నెలకు రూ.లక్షలు వెనకేసుకుంటున్నారు. పరిశ్రమల నిర్వాహకులు నీటికి చెల్లించే డబ్బులను వీరు వెనకేసుకుంటున్నారు. జల సంపదపై వచ్చే సొమ్ములను ఖజానాకు జమయ్యేవిధంగా చూస్తే ఏడాది పొడవునా ఆదాయం సమకూరేది. మరోవైపు ప్రజల గొంతు తడపాల్సిన నీటిని చౌర్యం చేసి అమ్ముకోవడంపై సమీప గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారంతా వాపోతున్నారు.

పకడ్బందీగా ధాన్యం సేకరణ

- రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు
- కొనుగోలు చేసిన 24 గంటల్లోగా నగదు జమ

ఆరుగాలం శ్రమించి పంట పండిస్తే గిట్టుబాటు కాక రైతులు అప్పులపాలవుతున్నారు. ప్రధానంగా పంట చేతికందే సమయంలో దళారులు ధరలను అమాంతం తగ్గించడం కారణంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ధాన్యం రైతులు నష్టపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంది. రైతు వాట్సప్ ద్వారా సందేశం పంపించి ధాన్యాన్ని అమ్ముకునే అవకాశం కల్పించారు. –ఈనాడు, ఒంగోలు

ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

జిల్లాలో పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 45 చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు రోజుల వ్యవధిలో 20 మంది రైతుల నుంచి 169 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఈ-క్రాప్‌లో పంట నమోదు చేసుకున్న రైతులు తమ సమీప కేంద్రానికి ధాన్యం నమూనాలు తీసుకెళితే, తేమ శాతం ఆధారంగా ధర నిర్ణయించి కొనుగోలు చేస్తారు. ఏ-గ్రేడ్ రకం క్వింటాకు రూ.2,389 చెల్లిస్తున్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన సంచులు అందుబాటులో ఉంచారు. వీటి తరలింపునకు జీపీఎస్ ఆధారిత వాహనాలు 150 సిద్ధం చేశారు. ప్రస్తుతం జిల్లాలో కోతలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. పంట ఆలస్యంగా వేయడంతో వచ్చే వారంనాటికి నూర్పిళ్లు ముమ్మరం కానున్నాయి. రైతులకు తెలియజేయడం కోసం ముందస్తుగా తెరిచి ఉంచారు. ధాన్యం కొనుగోలు విషయమై ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులు మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

రైతుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తాం. ఎవరూ కూడా దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. రైతులకు ఏ ఇబ్బందులు ఉన్నా, ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తాం. – రోణంకి గోపాలకృష్ణ, సంయుక్త కలెక్టర్

వాట్సాప్‌లో సందేశం పంపించి..

వాట్సాప్ నంబరు 7337359375కు హాయ్ అని సందేశం పంపిస్తే ప్రభుత్వ సిబ్బంది లైన్‌లోకి వస్తారు. రైతులు తేదీని ఎంపిక చేసుకుని ఆ రోజున అమ్ముకునే అవకాశం కల్పించారు. ఒకవేళ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తినట్లయితే కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రంలో 8008901457 నంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. ఇప్పటికే రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొనుగోలులో నిబంధనలు పక్కాగా అమలయ్యేవిధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఆయా మండల అధికారులను బాధ్యులను చేస్తూ కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించేవిధంగా ఏర్పాట్లు చేశారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లో రైతు బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు.

రహదారులకు మహర్దశ

ఒంగోలు గ్రామీణం, గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలోని 37 గ్రామీణ రహదారులను 210.789 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.95.55 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గాల వారీగా... దర్శిలో 3, గిద్దలూరులో 4, కనిగిరిలో 4, కొండపిలో 9, మార్కాపురంలో 4, ఒంగోలులో 3, సంతనూతలపాడులో 7, యర్రగొండపాలెంలో 3 రహదారుల అభివృద్ధికి నిధులిస్తూ పరిపాలన ఆమోదం తెలిపింది. కొమరోలు మండలం గోపానిపల్లె-సూరవారిపల్లె రహదారి నిర్మాణానికి రూ.1,17 కోట్లు, కొమరోలు మండలం తాటిచెర్లలో ఒంగోలు-నంద్యాల మార్గం నుంచి వెళ్లే రహదారి నిర్మాణానికి రూ.0.69 కోట్లు, గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె-దూర్‌చింతల్‌తండా రహదారికి రూ.3.69 కోట్లు, కంభం మండలం కందులాపురం, ఎల్.కోట, లింగోజిపల్లె రహదారిని రూ.4.69 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.

పక్కనుంచే గ్రానైట్ బండలు...

జారిపోతున్నాయ్ గుండెలు

చీమకుర్తి నుంచి గ్రానైట్ బండలను ప్రమాదకరంగా తరలిస్తున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఒంగోలు-కర్నూలు రహదారిపై ఇష్టానుసారంగా కనీసం రక్షణ చర్యలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇలా బండలను రవాణా చేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతూ మరణాలు సంభవిస్తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. –న్యూస్‌టుడే, సంతనూతలపాడు

నేటి నుంచి టెట్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న ఏపీ టెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. టెట్ నిర్వహణపై స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరీక్షకు మొత్తం 810 మంది అభ్యర్థులు హాజరు కానుండగా; ఇందుకు 8 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; తిరిగి మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. సమావేశంలో డైట్ ప్రధానాచార్యులు సుబ్బారావు, డిప్యూటీ డీఈవో చంద్రమౌళి, ఏడీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

17న రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ పర్యటన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలులో ఈ నెల 17వ తేదీన రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ పర్యటించనున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ప్రకాశం భవన్‌లో అధికారులతో సమావేశమవుతారన్నారు. అనంతరం గుంటూరుకు బయలుదేరి వెళ్లనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రిమ్స్‌లో ఇకపై డిజిటల్ చెల్లింపులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో ఇకపై డిజిటల్ చెల్లింపులు జరపాలని నిర్ణయించారు. దీని కోసం క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తెచ్చారు. ఆసుపత్రిలో రోజువారి జరిగే చెల్లింపుల్లో అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా ఉండేందుకు ఏర్పాట్లు చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు పేర్కొన్నారు. సదరం రిజిస్ట్రేషన్ ఫీజు, అప్రెంటీస్ శిక్షణ, నర్సింగ్ శిక్షణ, వైద్య ధ్రువపత్రాలు, యూజర్ ఛార్జీలు, విరాళాలు తదితర చెల్లింపులను డిజిటల్ రూపంలో చెల్లించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ రూపాల్లో జరుగుతున్న చెల్లింపుల ద్వారా ఆసుపత్రి ఖజానాకు ఏడాదికి రూ.5 లక్షల వరకు వస్తోందని, కొత్త విధానంతో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

కొత్త డీఈవోగా సీవీ రేణుక నియామకం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ అధికారిగా గుంటూరు జిల్లా డీఈవో సీవీ రేణుక నియమితులయ్యారు. ఈ మేరకు పలు జిల్లాల డీఈవోలను బదిలీ చేస్తూ మంగళవారం డైరెక్టర్ ఉత్తర్వులిచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ డీఈవోగా పనిచేస్తున్న ఎ.కిరణ్‌కుమార్‌ను గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ సీనియర్ అధ్యాపకుడిగా బదిలీ చేశారు. ఈయన ఏడాది పాటు డీఈవోగా బాధ్యతలు నిర్వర్తించారు. నూతన డీఈవో రేణుక బుధవారం విధుల్లో చేరనున్నట్లు సమాచారం.

మంత్రి నిమ్మల పర్యటన రద్దు

పెద్దారవీడు పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగం లైనింగ్ పనులను పరిశీలించేందుకు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం దోర్నాలకు రావాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాలతో పర్యటన రద్దయింది. ఈ మేరకు మంత్రి కార్యాలయ సిబ్బంది మంగళవారం సమాచారమిచ్చారు.

క్రమబద్ధీకరించుకోని భవనాలపై చర్యలు: జేసీ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్రమబద్ధీకరించుకోని భవనాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జేసీ, ఒడా వైస్ ఛైర్మన్ రోణంకి గోపాలకృష్ణ హెచ్చరించారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌పై స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం ఒడా పరిధిలోని కమిషనర్లు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. అనుమతుల్లేని లేఅవుట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్‌లో కనీస రుసుం రూ.10 వేలు లేదా అపరాధ రుసుంలో సగం చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు. అనుమతుల్లేని భవనాలకు సంబంధించి బీపీఎస్ కింద అనుమతి పొందేందుకు 2026, మార్చి 12వ తేదీలోగా కనీస ఫీజు రూ.1,000 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. దరఖాస్తు చేయని లేఅవుట్ ప్లాట్ల వివరాలను క్రయవిక్రయాలకు వీల్లేకుండా అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిషేధిత భూముల రిజిస్టరులో నమోదు చేస్తామన్నారు. సమావేశంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ప్రణాళిక విభాగం అధికారి బాబూరావు, కార్యదర్శి దేవసేన తదితరులు పాల్గొన్నారు.

చిత్రంలో కనిపిస్తోంది జాతీయ రహదారి-16 నుంచి సూరారెడ్డిపాలెం మీదుగా ఈతముక్కల వెళ్లే దారిలో బకింగ్‌హాం కాలువపై నిర్మించిన వంతెన. దీని మీదుగా నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది పర్యాటకులు ఈతముక్కల, కొత్తపట్నం సముద్రతీరాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వంతెన రక్షణ గోడలు శిథిలమైపోవడంతో ప్రమాదకరంగా మారింది..–ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కొత్తపట్నం

ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర సమీపంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ గ్రాండ్ ఫినాలే మంగళవారంతో ముగిసింది. దేశవ్యాప్తంగా 18 బృందాలు పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ ఇన్నోవేషన్ సెల్, ఏఐసీటీఈ జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొత్తం 126 మంది విద్యార్థులు ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్లకు కనుగొన్న పరిష్కారాలను జ్యూరీ సభ్యులు ఎవాల్యుయేట్ చేసి ఒక్కో ప్రాబ్లం స్టేట్‌మెంట్‌లో ఒక్కొక్కరిని విజేతగా ప్రకటించారు. మెడ్ హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్‌లీనియస్, ఎనర్జీ రెన్యువల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టం స్టేట్‌మెంట్స్‌లో ఒక్కొక్కరికి బహుమతి రాగా, ఇండియన్ హెరిటేజ్ కల్చర్ విభాగంలో రెండు బృందాలు బహుమతులు గెలుచుకున్నాయి. వీరికి ఏకేయూ వీసీ డీవీఆర్ మూర్తి చేతులమీదుగా రూ.1.50 లక్షల చొప్పున బహుమతులు అందజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల అధినేత నిడమానూరి కళ్యాణచక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రీదేవి అభినందనలు తెలిపారు.



విజేతలకు చెక్కులు అందజేస్తున్న నిర్వాహకులు

రూర్బన్‌గా రూపాంతరం.. పౌర సేవలు సులభతరం

జిల్లాలో 11 గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు

గ్రామ పంచాయతీలకు పురపాలక సంఘాల తరహాలో సేవలు అందుబాటులోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెల అభివృద్ధితోపాటు పౌరసేవలపై దృష్టిసారించింది. నూతన వనరులతోపాటు యంత్రాంగం ద్వారా స్థానికులకు సేవలను మరింత సులభతరం చేసేందుకు కార్యాచరణ సిద్ధమైంది. ఇందులో భాగంగా రూర్బన్ కింద జిల్లాలోని 11 గ్రామ పంచాయతీలను ప్రతిపాదించారు. వీటికి డిప్యూటీ ఎంపీడీవో (ఈవోపీఆర్డీ)లను నియమించనుంది. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై పర్యవేక్షణకు అదనపు సిబ్బందిని నియమించనుంది. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

పంచాయతీలివే...

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రూర్బన్‌లుగా మార్చేందుకు రూ.కోటి కంటే ఎక్కువ వార్షిక ఆదాయం గల 11 గ్రామ పంచాయతీలను ప్రతిపాదించారు. వీటిలో టంగుటూరు, సింగరాయకొండ, ఆర్ఆర్‌పురం, కంభం, బేస్తవారపేట, కందులాపురం, పెదదోర్నాల, కొమరోలు, పామూరు, త్రిపురాంతకం, యర్రగొండపాలెం పంచాయతీలను ప్రతిపాదించారు.

నాలుగు విభాగాల ఏర్పాటు :కొత్తగా ఏర్పాటు చేయనున్న రూర్బన్ పంచాయతీల్లో నాలుగు విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేకించి పారిశుద్ధ్య పనులకు ప్రజారోగ్య విభాగం అందుబాటులోకి రానుంది. 10 నుంచి 25 మంది వరకు కార్మికుల సేవలు వినియోగించనున్నారు. ఇంటింటా చెత్త సేకరణతోపాటు మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో ఆర్థిక సంఘం, ఉపాధిహామీ నిధుల అనుసంధానంతో అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తారు. తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ బాధ్యత కూడా వీరిదే. గ్రామీణ ప్రణాళిక విభాగం కింద కొత్తగా చేపట్టనున్న నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తారు. రెవెన్యూ విభాగంలో ప్రజల నుంచి ఆస్తి పన్ను వసూలు, కొత్త నిర్మాణాలకు విధిగా పన్ను విధించనున్నారు.

మాస్టారు రాకుంటే మూతబడిపోవాల్సిందే

చిత్రంలో కనిపిస్తోంది టంగుటూరు మండలం పొందూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(హెచ్). ఇక్కడ ఒకే ఒక్క ఉపాధ్యాయుడు పనిచేస్తుండగా, ఒకే ఒక విద్యార్థి చదువుతున్నాడు. మంగళవారం ఉపాధ్యాయుడు రాకపోవడంతో బడి తలుపులు తెరుచుకోలేదు. ఈ విషయమై ఎంఈవో ఆనందరావు మాట్లాడుతూ పాఠశాలకు ఉపాధ్యాయుడు హాజరుకాకపోవడంపై తమకు తెలియలేదని, నోటీసులు జారీ చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, టంగుటూరు

(c) eenadu

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులా..?

'ఈనాడు' ఆధ్వర్యంలో రేపు 'జేసీతో ఫోన్‌ఇన్'

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే రైతు సేవా కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక చేశారు. ఈ నేపథ్యంలో ఆర్‌ఎస్‌కేల్లో పేర్ల నమోదు నుంచి ధాన్యం కొనుగోలు సిబ్బందితో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా..? గోతాలు అందుబాటులో ఉన్నాయా..? తేమ శాతంపై ఏమైనా సందేహాలు న్నాయా..? తదితర సమస్యలపై సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణతో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్ కార్యక్రమం జరగనుంది. మీరు చేయాల్సిందల్లా పేరు, గ్రామం, సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కార మార్గం చూపనున్నారు.

తేదీ: 11-12-2025 (గురువారం) | సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు | ఫోన్ చేయాల్సిన నంబరు: 08592-232815

ఉద్యోగ మేళాలో 124 మంది ఎంపిక

అద్దంకి, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో 124 మంది అభ్యర్థులకు ఉపాధి లభించింది. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన మేళాలో మొత్తం 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి 321 మంది అభ్యర్థులు ముఖాముఖికి హాజరయ్యారు. 124 మంది ఎంపికయ్యారని నైపుణ్యాభివృద్ధి సంస్థ జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి రాజారావు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యు.కోటేశ్వరమ్మ, అధ్యాపకులు బుజ్జిబాబు, రాష్ట్ర స్వర్ణాంధ్ర మిషన్ సంచాలకుడు చిన్ని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు.

12వ పీఆర్సీ ఏర్పాటుకు డిమాండు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వెంటనే పీఆర్సీని నియమించాలని ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఎన్జీవో భవన్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక, ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. [illegible]

మాట్లాడుతున్న ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా ఔషధ నియంత్రణ విభాగం ఏడీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. రూ.46 లక్షలతో ఈ భవనం నిర్మించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రంలో తొమ్మిది కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ఏడీ ఎస్.జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ సూర్యనారాయణ, కార్పొరేటర్ శాండిల్య, కృష్ణారెడ్డి, మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు సాయిప్రణీత్, వేమూరి సుబ్బారావు, యక్కలి బాలు, కొల్లా మధు, వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానుకలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది, పర్యవేక్షిస్తున్న అధికారులు

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.17.47లక్షలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.17,47,923 సమకూరింది. ఆలయ ప్రాంగణంలో మంగళవారం దేవాదాయ శాఖ జిల్లా అధికారి ఎం.పానకాలరావు, కందుకూరు ఇన్‌స్పెక్టర్ జీఏ సత్యనారాయణల పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలల తొమ్మిది రోజులకు గాను ఆలయంలో ఉన్న ప్రధాన హుండీల ద్వారా 16,91,950, అన్నదాన హుండీల ద్వారా రూ.55,973 మొత్తం రూ.17,47,923 వచ్చింది. బంగారం 94 గ్రాములు, వెండి 6 కేజీల 233 గ్రాములు లభించింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.చినఆదినారాయణ, సిబ్బంది, అర్చకులు, కెనరా బ్యాంక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధికి చోదక శక్తి అవుతుందా..?

● సీఎం ఆదేశాలతో దర్శిలో డ్రైవింగ్ స్కూల్‌పై చిగురించిన ఆశలు

దర్శి ప్రాంత అభివృద్ధికి, ఉపాధికి ఊతమిచ్చే జాతీయ చోదక పాఠశాల నిర్మాణానికి 2016లో శంకుస్థాపన జరిగింది. పలు కారణాలతో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పిల్లర్ల దశలోనే నిలిచిపోయింది. ఇటీవల రోడ్డు ప్రమాదాల నివారణపై అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు దర్శిలో నిలిచి పోయిన చోదక పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణంపై స్థానిక యువతలో ఆశలు చిగురించాయి. - న్యూస్‌టుడే, దర్శి

పిల్లర్ల దశలోనే నిలిచి పోయిన జాతీయ చోదక పాఠశాల నిర్మాణం

2016లోనే శంకుస్థాపన..

దేశంలోనే రెండోదైన డ్రైవింగ్, ట్రైనింగ్, రీసెర్చ్ పాఠశాల ఏర్పాటుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో దర్శి మండలం వెంకటాచలంపల్లి పంచాయతీలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. సర్వే నంబరు 251/2లో ఐదు ఎకరాల స్థలం కేటాయించారు. రూ.18.50 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టడానికి 2016లో అప్పటి మంత్రి శిద్దా రాఘవరావు శంకుస్థాపన చేశారు. ఏటా వెయ్యి మందికి భారీ, తేలికపాటి వాహనాల డ్రైవింగ్ శిక్షణ, 14,500 మంది చోదకులకు పునశ్చరణ తరగతులతో పాటు 4 వేల మందికి ప్రమాద రహిత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్మాణం ప్రారంభమైంది. పురుష, మహిళా డ్రైవర్లకు విడివిడిగా వసతి సౌకర్యం, స్థానికులకే ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవడం దీని లక్ష్యం. ఈ ప్రాజెక్టుకు కేంద్రం 70, రాష్ట్రం 30 శాతం నిధులు సమకూర్చుతారు. మారుతీ సుజుకి సంస్థ లాభాపేక్ష లేని ప్రాజెక్టుగా దీనిని నిర్మించాలనేది ఒప్పందం. రెండేళ్ల కాలవ్యవధిలో పూర్తిచేయాలనే లక్ష్యంతో అప్పట్లో ప్రారంభించారు. ఆర్‌అండ్‌బీ, రవాణా శాఖ పర్యవేక్షణలో పనులు చేపట్టారు.

వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో..

గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.2.5 కోట్లతో పనులు చేశారు. ట్రాక్ నిర్మాణం కోసం కొండ ప్రాంతాన్ని చదును చేసి, పరిపాలనా భవనం పిల్లర్ల వరకు నిర్మాణం జరిగింది. వైకాపా అధికారంలోకి వచ్చిన అనంతరం పనులు తిరిగి ప్రారంభించినా కేవలం రూ.50 లక్షల మేరకే జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఈ ప్రాజెక్టుపై ఇక్కడి ప్రజల్లో ఆశలు రేగాయి. ఈ క్రమంలో ఇటీవల అధికారులకు సీఎం ఆదేశాలతో కదలిక వస్తుందని అంతా భావిస్తున్నారు.

వైద్యాధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

మాతృ మరణాలు అరికట్టాలి: కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అన్ని రకాల వైద్య సేవలు, చికిత్సలు సకాలంలో అందించి మాతృ మరణాలను అరికట్టాలని కలెక్టర్ పి.రాజాబాబు వైద్యాధికారులకు సూచించారు. జిల్లా వైద్యాధికారులతో ప్రకాశం భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. మహిళ గర్భం దాల్చిన నుంచి ప్రసవం అయ్యే వరకు ప్రతి దశలో సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, పోషకాలు అందించాలన్నారు. హైరిస్క్ కేసులను పెద్దాసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, డీఐవో కమలశ్రీ, వైద్యాధికారులు సంధ్యారాణి, జయ సుందరం, హేమంత్ పాల్గొన్నారు.

తాగునీటి పనుల పురోగతిపై సమీక్ష

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లావాసులకు సురక్షిత జలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో మంగళవారం నిర్వహించిన వీక్షణ సమావేశంలో మాట్లాడారు. రక్షిత పథకాల ట్యాంకులను ఈ నెలాఖరులోగా శుభ్రం చేయాలన్నారు. మండల అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. సూర్యఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. పక్కాగృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలన్నారు. డీఆర్వో ఓబులేసు, డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాకల జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడిని మంగళవారం డీఈవో కిరణ్‌కుమార్ సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. నాలుగు నెలల క్రితం తెలుగు ఉపాధ్యాయుడు చిరుమళ్ల మాధవరావు విద్యార్థినులను వేధింపులకు గురిచేసినట్లు బాలికలు జిల్లా అధికారులకు తెలియజేశారు. గతంలో ఇదే పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన హజరత్తయ్య విద్యార్థినులను వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు రావడంతో జిల్లా అధికారులు త్రిసభ్య కమిటీతో విచారణ చేపట్టారు. విచారణలో మాధవరావు సైతం బాలికలను వేధింపులకు గురి చేస్తున్నట్లు రుజువైంది. దీంతో వారిరువురిపై సింగరాయకొండ పోలీసు స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. రెండు నెలల క్రితం జిల్లా అధికారులు హజరత్తయ్యను విధుల నుంచి తొలగించారు. మాధవరావుపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జిల్లా కలెక్టర్ రాజాబాబు సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రాష్ట్ర ఖోఖో సంఘంలో చోటు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఖోఖో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్ఎల్‌పురం జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కరిచేటి హనుమంతరావు ఎన్నికయ్యారు. ఏలూరులో సోమవారం ఈ ఎన్నికలు నిర్వహించారు. కృష్ణా జిల్లాకు చెందిన ఎంవీవీఎస్ఎస్ ప్రసాద్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హనుమంతరావును మాజీ ఎమ్మెల్యే, ఖోఖో సంఘం పూర్వ అధ్యక్షుడు బాచిన చెంచుగరటయ్య, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

ఫిట్‌నెస్ ఛార్జీలు తగ్గిస్తేనే మనుగడ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: లారీలపై కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన ఫిట్‌నెస్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని లారీ ఓనర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిగురుపాటి శేషగిరిరావు డిమాండ్ చేశారు. సింగరాయకొండలోని లారీ యూనియన్ కార్యాలయం వద్ద మంగళవారం యాజమాన్య సంఘం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 12 ఏళ్లు గడచిన వాహనాలను అధిక శాతం మంది చోదకులే ఓనర్లుగా కొనుగోలు చేసి బాడుగలకు తిప్పుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. పెంచిన ఛార్జీలతో వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పెంచిన పన్నులను ఉపసంహరించుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా వాహనాల చలానాలను జిల్లా కేంద్రంలో చెల్లిస్తున్నామని, ప్రస్తుతం పొరుగు జిల్లాల్లో చెల్లించాలని అధికారులు ఆదేశిస్తున్నారని.. పాత పద్ధతినే కొనసాగించాలని విన్నవించారు. తద్వారా లారీ చోదకులకు వ్యయప్రయాసలు తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి అబ్దుల్‌రహీమ్, వెంకటేశ్వర్లు, సయ్యద్‌హుస్సేన్, మాధవరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లారీ ఓనర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేషగిరిరావు, పాల్గొన్న ప్రతినిధులు

భార్యపై అనుమానంతో ఉరేసుకుని భర్త ఆత్మహత్య

బేస్తవారపేట, న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో ఉరేసుకుని భర్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని చింతలపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపిన వివరాల మేరకు అర్ధవీడు మండలం వెలగలపాయకు చెందిన దున్న పెద్ద మూగన్న (36) భార్యతో కలిసి మూడేళ్లుగా చింతలపాలెంలోని అత్తగారి ఇంట్లోనే నివసిస్తున్నాడు. ఇతను పుట్టు మూగవాడు. వీరికి ముగ్గురు పిల్లలున్నారు. అదే గ్రామంలో ఓ వాటర్ ప్లాంట్‌లో ఆటో చోదకుడిగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొన్నాళ్లుగా భార్యపై అనుమానం పెంచుకున్న పెద్ద మూగన్న ఆమెకు దూరంగా ఆ ఇంటి పక్కనే గల పూరిగుడిసెలో ఒక్కడే నివాసముంటున్నాడు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురై సోమవారం రాత్రి గుడిసెలోకి వెళ్లి అక్కడి కర్రకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పర్యావరణహిత జీవనశైలి అవసరం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవాలని ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర డైరెక్టర్ పి.స్రవంతి అన్నారు. మంగళవారం స్థానిక కస్తూర్బా, గిరిజన గురుకులం, నలంద, చైతన్య పాఠశాలల్లో పర్యావరణ విద్యపై 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థి దశనుంచి పర్యావరణాన్ని రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తిరుమలా దేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ గ్రీన్‌కోర్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి

విద్యార్థులకు బస్సులు అందుబాటులో ఉంచాలి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: పాఠశాలలు ముగిసే సమయానికి విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మార్కాపురం సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కొన్నాళ్లుగా బస్సులు వేళకు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక జడ్పీ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు సోమవారం రాత్రి బేస్తవారపేట బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను తహసీల్దార్ జితేంద్రకుమార్, ఎంఈవో-1 మధుసూదన్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కంభం ఆర్టీసీ కంట్రోలర్ కృష్ణ, గిద్దలూరు డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామనాయక్‌లను అక్కడికి పిలిపించి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గొల్లపల్లి రూటు బస్సును నిత్యం 05:30 గంటల లోగా బేస్తవారపేటకు చేరుకునేలా చూడాలని సమయపాలన పాటించాలని వారికి సూచించారు. బస్సుల కోసం ఇకపై విద్యార్థులు రోడ్లపైకి వెళ్లి ఆందోళన చేపట్టరాదన్నారు. బస్సు వచ్చేంత వరకు వారిని సురక్షితంగా పాఠశాలల్లో ఉంచే బాధ్యత బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు.

చెరువులు కళకళ.. మెరవాలి మీనం మిలమిల

న్యూస్‌టుడే, కంభం

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు జిల్లాలోని చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. వాటిల్లో చేపపిల్లలు వదిలితే మత్స్యకార సొసైటీ సభ్యులకు ప్రయోజనం చేకూరుతుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం దర్శిలో ఉంది. గతేడాది ఇక్కడ సుమారు 6.50 లక్షల చేపపిల్లలను ఉత్పత్తి చేశారు.



నీటితో నిండుగా తురిమెళ్ల చెరువు

చేపపిల్లలు వదిలితే మేలు

- జిల్లాలో మత్స్యకార సొసైటీలు.. 41
- వాటిలో సభ్యులు.. 3,998
- చేపలు పెంచే చెరువులు.. 263
- రిజర్వాయర్లు..9

40 శాతం రాయితీపై అందజేత

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథకం ద్వారా 40 శాతం రాయితీపై మత్స్యకార సొసైటీ సభ్యులకు వాటిని అందజేస్తోంది. ఇప్పటికే సంఘాల నుంచి ప్రతిపాదనలు పంపించాలని అధికారులు కోరుతున్నారు. వారు పంపించే ప్రతిపాదనల ఆధారంగానే చేపపిల్లలను తటాకాల్లో విడిచిపెట్టనున్నారు.

వేటకు వెళ్లేందుకు వలలు, బోట్లు

రాయితీపై ఇచ్చే వాటితో పాటుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లే ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం, బీసీలకు 40 శాతం రాయితీపై వలలు, బోట్లు, ఇతర సామగ్రి అందించనున్నారు. గత తెదేపా రాయితీపై సైకిళ్లు, బోట్లు, వలలు, ఆటోలు పంపిణీ చేశారు. వైకాపా హయాంలో లబ్ధిదారులకు రాయితీలు తగ్గించడంతో నష్టపోయారు. వైకాపా పాలనలో రూ.3 లక్షలు చేసే ఆటోను 40 శాతం సబ్సిడీతో ఇచ్చారు. అప్పట్లో చేపపిల్లల సరఫరా అంతంత మాత్రంగానే జరిగింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వారికి రాయితీలు కల్పిస్తోంది.

ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం

మత్స్యకారుల సొసైటీ సభ్యుల ప్రతిపాదనలు పూర్తి అయిన తర్వాత ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. వారి ఆదేశాల మేరకు మత్స్యకార సొసైటీలకు చేపపిల్లలను సరఫరా చేయనున్నట్లు ఆయన చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

ఆటో అదుపు తప్పి చోదకుడి మృతి

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఆటో అదుపు తప్పి చోదకుడు మృతి చెందాడు. మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం రావినూతలకు చెందిన ఆటోడ్రైవర్ దొప్పలపూడి నాగేశ్వరావు (55)... సోమవారం అర్ధరాత్రి దాటాక ఆటోలో ఒంగోలు బయలుదేరారు. ఏడుగుండ్లపాడు వంతెనపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడి వారు స్పందించి 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన సోదరుడు సుబ్బారావు ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

అటవీ చట్టాలపై అవగాహన కల్పించండి

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కఠినమైన అటవీ చట్టాలపై సమీప అటవీ గ్రామాల ప్రజలకు అధికారులు అవగాహన కల్పించడం ద్వారా అటవీ రక్షణ సాధ్యమవుతుందని నంద్యాల వైల్డ్‌లైఫ్ కన్జర్వేటివ్ అధికారి బి.విజయ్ కుమార్ తెలిపారు. కొమరోలులోని అటవీ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. బేస్తవారిపేట అటవీ క్షేత్ర కార్యాలయ పరిధిలోని అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల వైల్డ్‌లైఫ్ కార్యాలయ పరిధిలో గత పులుల గణన సమయంలో 87 పులులు, 360 చిరుతలు ఉన్నట్లు గుర్తించగా, ఇటీవల దేశవ్యాప్త పులుల గణన చేపడుతున్నట్లు తెలిపారు. 5.95 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో నంద్యాల కార్యాలయ పరిధిలో అటవీ భూమి కలిగి ఉందన్నారు. అనంతరం అటవీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఫ్ఆర్‌వో సత్యనారాయణ, డీఆర్‌వో ఆనందరావు, ఎఫ్‌బీవో ఉమాదేవి, రాజేష్, రేంజర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది ఉన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న విజయ్‌కుమార్

లభించని మిర్చి వ్యాపారి ఆచూకీ..

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం మండలం దూపాడు సమీపంలోని సాగర్ కాలువలో గల్లంతైన మిర్చి వ్యాపారి కోసం మంగళవారం చేపట్టిన గాలింపు చర్యల్లో ఆచూకీ లభించలేదు. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా నల్లపాడుకు చెందిన శ్రీనివాసరావు దూపాడు వద్ద సాగర్ కాలువలో గల్లంతైనట్లు అనుమానిస్తున్న విషయం తెలిసిందే. ఎస్సై శివ బసవరాజు, తహసీల్దార్ కృష్ణమోహన్ చొరవతో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించారు. దూపాడు నుంచి దర్శి వరకు సాగర్ కాలువలో గాలించినా ఫలితం లేకుండా పోయింది. అయితే.. సాగర్ కాలువపై ద్విచక్ర వాహనం, చెప్పులు ఉన్నప్పటికీ వ్యక్తి కాలువలో గల్లంతయ్యాడా.. లేక మరేదైనా అన్న కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించారు.

సాగర్ కాలువలో గాలిస్తున్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది

విద్యుదాఘాతంతో కార్మికుడి దుర్మరణం

చీమకుర్తి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై ఓ గ్రానైట్ కార్మికుడు దుర్మరణం పాలయ్యాడు. చీమకుర్తి సీఐ డి.ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బిహార్ రాష్ట్రం మొఫజార్‌పూర్ జిల్లా కరార్‌మార్ట్ గ్రామానికి చెందిన చందన్‌కుమార్ (23)... చీమకుర్తి బైపాస్ కూడలిలోని గ్రానైట్ ఎడ్జికటింగ్ యూనిట్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం విధులకు హాజరైన ఆయన... కరెంట్ స్విచ్ వేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో సహచర కార్మికులు విషాదంలో మునిగిపోయారు. పరిశ్రమ యజమాని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి మృతి : పెద్దారవీడు, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని వృద్ధుడు అపస్మారక స్థితిలో మృతి చెందిన సంఘటన హనుమాన్ జంక్షన్‌కుంటలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామానికి చెందిన శనగ వెంకటరెడ్డి (78) ఆదివారం ఇంటి నుంచి బయటకు వచ్చాడని, మంగళవారం అపస్మారక స్థితిలో మృతి చెంది ఉన్నారని ఎస్సై సాంబశివయ్య తెలిపారు. పూర్తి వివరాలు సేకరిస్తున్నామన్నారు.

ఉప్పలపాడులో మట్టి తవ్వకాలపై అభ్యంతరం

పొదిలి, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పలపాడు వద్ద జరుగుతున్న బెంగుళూరు - విజయవాడ హైవే పనులకు పొలాలకు వెళ్లేదారిలో మట్టి తవ్వడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో మట్టి తవ్వడం వల్ల తమ పొలాలకు వెళ్లేందుకు సరైన దారి ఉండటం లేదని వారు సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి తవ్వకాలు ఆపాలని కోరారు.

ప్రయాణికుడిపై ట్రావెల్స్ సిబ్బంది దాడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ట్రావెల్స్ బస్సు సిబ్బంది మూకుమ్మడిగా దాడి చేయడంతో ఓ ప్రయాణికుడికి గాయాలయ్యాయి. ఒంగోలులో సోమవారం రాత్రి చోటుచేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. టి.తవీన్‌చంద్ర అనే యువకుడు టంగుటూరు నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు ట్రావెల్స్ బస్సులో టిక్కెట్ బుక్ చేసుకున్నారు. బస్సు టంగుటూరు చేరుకున్నాక సిబ్బంది ఆయనకు ఫోన్ చేసి త్వరగా రావాలని హడావుడి చేశారు. బస్సు ఎక్కాక సిబ్బందికి, ఆయనకు మధ్య వాగ్వివాదం జరిగింది. ముందుగా ఫోన్ చేసి ఉంటే సకాలంలో చేరుకునేవాడినని తవీన్‌చంద్ర పేర్కొన్నాడు. ఒంగోలు వచ్చాక బస్సు దిగాలని సిబ్బంది చెప్పడంతో... టికెట్ బుక్ చేసుకున్నాక మార్గం మధ్యలో ఎలా దింపేస్తారని తవీన్‌చంద్ర ప్రశ్నించారు. ఆ క్రమంలో ట్రావెల్స్ సిబ్బంది, మరికొందరు కలిసి ఆయనను బలవంతంగా కిందకు దించి మూకుమ్మడిగా దాడి చేశారు. గాయాలు కావడంతో బాధితుడు జీజీహెచ్‌లో చేరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు విచారణ జరుపుతున్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 135, రిటైల్ లైవ్ - 162, చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్- 267

EENADU
Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE
PLOT FOR SALE

ఒంగోలు మంగమూరు రోడ్డు, మిలటరీ కాలనీ ఎక్స్టెన్షన్‌లో ఈస్ట్ ఫేస్ 13 గదులు. 16 వెడల్పు 61 లోతు స్థలం అమ్మబడును. సెల్: 92478 46496.

JOBS

ఒంగోలు చైతన్య హైస్కూల్ (E.M) లో నర్సరీ to X వరకు బోధించుటకు టీచర్లు, ఆయాలు, డ్రైవర్లు, వాచ్‌మెన్స్ కావలెను. ✆ 91770 14253, 77807 79680.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ ఫీల్డ్‌లో ఒంగోలు టౌన్‌లో పనిచేయుటకు అనుభవం/ఫ్రెషర్స్ గల అభ్యర్థులు కావలెను. Q: Any Degree. Attractive Salary. ✆ 9703402722

ఒంగోలు కర్నూలురోడ్డులోని న్యూ గ్రానైట్ ఆఫీసు నందు పనిచేయుటకు డిగ్రీ అర్హతగల వివాహమైన లేడీ అకౌంటెంట్ కావలెను. ఒంగోలు వారు మాత్రమే సంప్ర|| 98664 18899

శుభమస్తు షాపింగ్ మాల్ (ఒంగోలు) కిడ్స్ వేర్ & మెన్స్‌వేర్, చుడిదార్ సెక్షన్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌గర్ల్స్, సేల్స్ మెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ఆసక్తి కరమైన జీతం కలదు. (H.R) 7207216523 (మేనేజర్)9014216808(మేనేజర్) 6301959311

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ JLs కావలెను. అర్హత: M.Sc ఆకర్షణీయమైన జీతం. సంప్ర|| ✆ 87126 95615

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

వ్యవసాయ విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో నేటి నుంచి 5 రోజులపాటు వ్యవసాయ విద్యుత్తు సరఫరా సమయాల్లో మార్పులుంటాయని విద్యుత్‌శాఖ ఏఈ నాగేంద్రరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33.11 కేవీ ఫీడర్, కొండేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని చింతకుంట 11 కేవీ ఫీడరు, కోమటికుంట సబ్‌స్టేషన్ పరిధిలోని ఎల్బీ ఎస్ నగర్ 11కేవీ ఫీడర్లలో ఆర్‌డీఎస్‌ఎస్ పనులు చేపడుతున్నారు. ఈ కారణంగా వ్యవసాయ విద్యుత్తు బుధవారం తెల్లవారుజాము 4 గంటల నుంచి ఉదయం 9 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 7 గంటల వరకు సరఫరా అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ఈ సమయాలు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. రానున్న 5 రోజుల పాటు ఇదేవిధంగా విద్యుత్తు సరఫరా ఉంటుందని, గ్రామస్థులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

మెప్మా ఆఫీసులో సఖీ సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్న అధికారులు

మార్కాపురం గ్రామీణం: పట్టణ పురపాలక శాఖ పరిధిలోని మెప్మా కార్యాలయంలో మంగళవారం సఖీ సురక్ష స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు థైరాయిడ్, షుగర్, విటమిన్‌లోపం, సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అనీమియా, ప్రోటీన్ లోపం తదితర పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పట్టణ మెప్మా అధ్యక్షురాలు దొడ్డ రమణ, సీఎంఎం ఎలీషాబాబు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్పీలు, పొదుపు సంఘ మహిళలు పాల్గొన్నారు.

పంట కోసం రోడ్డునే తవ్వేశారు!

పంటలను కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. నీటి సౌలభ్యం ఉన్న చోట్ల నుంచి పైపుల ద్వారా పంటలకు నీటితడులు ఇస్తున్నారు. బోర్ల నుంచి పంటలకు నీటిని పెట్టుకునేందుకు తారురోడ్డును సైతం తవ్వేస్తున్నారు. పొదిలి -మార్కాపురం మార్గంలో సలకనూతల సమీపంలో తారురోడ్డును మధ్యలో తవ్వేసి పైపులు అమర్చారు. రోడ్డుకు అవతల వైపున ఉన్న బోరు నుంచి ఇవతల వైపు ఉన్న పొలాలకు నీటితడులు పెట్టేందుకు తవ్వడం ప్రమాదకరంగా మారింది. రాత్రివేళ గుంతలను గమనించపోతే ద్విచక్ర వాహనాలు పడే ప్రమాదం ఉంది. రోడ్డుపైన మట్టి పోయాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదిలి

అల్లుకున్న ప్రమాదం

పొదిలి మండలం రామాయణకండ్రికలోని విద్యుత్తు నియంత్రిక పనిచేయడంలేదని వదిలేశారు. దాన్ని వేరే చోటకు తరలించకపోవడంతో పరివర్తకం కనపడనంత దట్టంగా తీగజాతి మొక్కలు చుట్టేశాయి. అంతేకాదు పక్కనే విద్యుత్ తీగలు వెళ్తున్నాయి. తీగజాతి మొక్కలు దానిపైకి విస్తరిస్తున్నాయి. దీంతో గాలులు వీచి ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరివర్తకాల వద్ద ఎప్పటికప్పుడు జంగిల్ క్లియరెన్స్ చేయించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తీగలు తొలగించి ప్రమాదం జరగకుండా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదిలి

ఇక్కడ ఇంతే.. వీరు మారరంతే..!

గిద్దలూరు పురపాలకంలోని పలు వీధుల్లో వాహన చోదకులు రహదారులపై వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేస్తున్నారు. అడ్డుకోవాల్సిన పురపాలక అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంతో ప్రజలు నడిచి వెళ్లేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారు. పురపాలకంలోని పెద్ద పోస్టాఫీసు వీధి, పొట్టిశ్రీరాములు విగ్రహం, రైల్వేస్టేషన్ రహదారి, వైశ్యాబ్యాంకు రహదారుల్లో నిత్యం వివిధ పనుల కోసం వచ్చిన వారు వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు, పురపాలక అధికారులు వాహన చోదకులకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

దారిపైనే మడుగు .. వేసేదెలా అడుగు?

కంభం మండలంలోని దరగా గ్రామంలో ప్రధాన రోడ్డుపై నిరంతరం మురుగు పారుతుండడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊళ్లోని మరికొన్ని అంతర్గత రోడ్లపైనా ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఇక్కడ సుమారు 1500 జనాభా ఉంటున్నారు. సైడు కాలువలు లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడుతోంది. గ్రామంలో సైడు కాలువలు ఏర్పాటు చేయించేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో ప్రతిపాదనలు పంపించినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసన్న తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే కాలువల నిర్మాణం చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంభం

విజేతలతో డైరెక్టర్ కల్పన, ప్రధానోపాధ్యాయుడు కిరణ్‌వర్మ

ఉపన్యాసం మెచ్చారు.. బహుమతులు ఇచ్చారు

కంభం, న్యూస్‌టుడే: స్థానిక వాసవి పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. 'విద్యార్థులపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభ ప్రదర్శించారు. పోటీల్లో పి.మహేష్‌రెడ్డి (8వ తరగతి), బి.వి.శశిధర్ (6వ తరగతి), టి.మహేశ్వర్‌రెడ్డి (7వ తరగతి) ప్రథమ, మొదటి మూడు బహుమతులు సాధించారు. వారికి పాఠశాల డైరెక్టర్ జి.కల్పన, ప్రధానోపాధ్యాయుడు కిరణ్‌వర్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజన్ మాడ్యూల్‌పై శిక్షణ

బేస్తవారపేట: బేస్తవారపేటలోని స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మండల ఈసీ మహిళా సభ్యులకు విజన్ మాడ్యూల్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏపీఎం రఘునాథబాబు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌సీ రంగనాయకులు, సీసీలు గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలల తనిఖీ

కంభం: పట్టణంలోని రంగరాజు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంఈవోల బృందం మంగళవారం తనిఖీ చేసింది. కంభం, బేస్తవారపేట ఎంఈవోలు అబ్దుల్‌సత్తార్, శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

❖ రాచర్ల: మండలంలోని అచ్చంపేట, చోళ్లవీడు ప్రాథమిక పాఠశాలలను క్లస్టర్ ఛైర్మన్ ఎం.వి.భాస్కర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు.

న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

మిర్చి రైతులను ఎటూ చూసినా..కష్టాలు వెంటాడుతున్నాయి. ఒక సంవత్సరం ధరలు, మరో సంవత్సరం వాతావరణ పరిస్థితులు, తెగుళ్లతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 10రోజుల క్రితం వరకు వర్షాలతో కళకళాడిన మిర్చి తరువాత నల్లి, ముడుత తెగుళ్లతో పంట స్వరూపం మారిపోతోంది. దీంతో ఏ మందులు పిచికారీ చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

'నల్లి' తెగులు.. రైతుకు దిగులు

❖ దెబ్బతింటున్న మిర్చిపంట

❖ సబ్ డివిజన్ పరిధిలో 3,777 ఎకరాలు..

మార్కాపురం ఉద్యానశాఖ సబ్‌డివిజన్ పరిధిలోని మార్కాపురం, కొనకనమిట్ల, దొనకొండ, తర్లుపాడు మండలాల పరిధిలో ఈ ఏడాది 3,777 ఎకరాలు రైతులు మిర్చి పంటను సాగు చేసినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత సంవత్సరం నష్టాలను పూడ్చుకునేందుకు ఎంతో ఆశగా మిర్చి సాగు చేపట్టిన రైతులకు తెగుళ్ల రూపంలో ఆదిలోనే కష్టాలు మొదలవుతున్నాయి. దీంతో పంటను కాపాడుకునేందుకు మార్కెట్‌లో దొరికే వివిధ రకాల మందులు పిచికారీ చేస్తూ నష్టపోతున్నారు. తెగుళ్లతో ఆకులు పూర్తిగా ముడుచుకుపోవడం, ఎదుగుదల లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు.

మందులు పిచికారీ చేసినా మార్పులేదు

నల్లి, ముడుత తెగులు నివారణకు నెలలోనే 6సార్లు మందులు పిచికారీ చేయాల్సి వచ్చింది. ప్రతిసారి ఎకరానికి రూ.6వేల చొప్పున మందుల ఖర్చులు అయ్యాయి. నెలలోనే రూ.30వేలు మందుల పిచికారికే వెచ్చించాల్సి వచ్చింది. అయినా తెగుళ్లు తగ్గడం లేదు.

– ఆర్.శ్రీనివాసులు, రైతు, తర్లుపాడు

రెండు రకాలుగా నియంత్రించుకోవచ్చు

తెగుళ్లను రైతులు రెండు రకాలుగా నియంత్రించుకోవచ్చు. వేప నూనె పిచికారీ చేయడం. రంగు అట్టలు పొలంలో ఏర్పాటు చేయడం. పంటశుభ్రత చేసుకోవడం. అదే విధంగా ఇమిడాక్లోప్రిడ్, ఫిప్రోనిల్, అబామెక్టిన్ వంటి రసాయన మందులను పిచికారీ చేయాలి. వీటితో తెగుళ్లను కొంత వరకు అరికట్టుకోవచ్చు.

– డి.రమేష్, ఉద్యానశాఖ అధికారి, మార్కాపురం

వై.పాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టుకు బంగారు పతకం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: సంపూర్ణ అభియాన్ కింద యాస్ పర్లేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు బంగారు పతకం దక్కించుకుంది. ఒంగోలులో రిమ్స్ వైద్యశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి, కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, వై.పాలెం తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, పీడీ సువర్ణ చేతుల మీదుగా యర్రగొండపాలెం ప్రాజెక్టు సీడీపీవో హేలమతభాస్కర్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు బంగారు పతకాలు, ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ ప్రాజెక్టు 2023 నుంచి ఇండికేటర్ న్యూట్రిషన్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఈ సత్కారం అందుకున్నట్లు సీడీపీవో హేమలత భాస్కర్ మంగళవారం తెలిపారు.

అర్చకుడి తీరుపై అభ్యంతరాలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి శివాలయంలో గర్భగుడి ముందు అర్చకుడు కుర్చీలో కాలుపై కాలు వేసుకుని చరవాణి చూస్తూ కూర్చొన్న చిత్రం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ విషయమై పొదిలి దేవాదాయశాఖ ఈవో ఎన్.నారాయణరెడ్డి మాట్లాడుతూ అతనికి నోటీసు జారీ చేయనున్నట్లు చెప్పారు.

సంఘాలు.. కార్యవర్గాలు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికల్లో మార్కాపురానికి చెందిన ఎం.కామేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన ఎర్రగొండపాలెం అటవీశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు.

దుకాణదారుడికి బ్యాంకు సేవలను వివరిస్తున్న అధికారులు

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: క్షేత్ర స్థాయిలో బ్యాంకుల ద్వారా అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు త్రిపురాంతకం శాఖ మేనేజర్ కోటేశ్వరరావు తెలిపారు. గ్రామీణ బ్యాంకుల విలీనం తరువాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ప్రజలకు అందించే సేవలపై మంగళవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి యర్రగొండపాలెం బస్టాండ్ వరకు ఉన్న దుకాణాల్లో బ్యాంకులు అందించే రుణాలు, సేవలను వివరించారు. బ్యాంకు రీజనల్ అధికారి వెంకన్న, దూపాడు, యర్రగొండపాలెం బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లాలో దర్శిని కలపాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం కేంద్రంగా ఏర్పాటయ్యే జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కలిపితేనే వెనుకబడిన ఈ ప్రాంతానికి సమష్టి ప్రయోజనం చేకూరుతుందని వక్తలు తెలియజేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో పశ్చిమ ప్రకాశం మేధావులు, విద్యావేత్తల కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈద చెన్నయ్య, ఓరుగంటి మల్లిక్, అన్నపురెడ్డి వీరారెడ్డి, నాగేంద్రుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ, శ్రీశైలాన్ని కూడా..

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటు కాబోయే మార్కాపురం జిల్లాలో దొనకొండ, శ్రీశైలాన్ని కలపాలని వై.పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. తన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మూర్తిరెడ్డి, ముసలారెడ్డి, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత.. చెన్నుపాటి

పొదిలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య అని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.బాలవెంకటేశ్వర్లు అన్నారు. లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం పొదిలి యూటీఎఫ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కరిముల్లాబేగ్, బుజ్జిబాబు, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే:

?: పెద్దదోర్నాలలోని విజయగణపతి దేవాలయం సమీపంలో నీటి సరఫరా చేసే పైపు లీకేజీ ఉండటంతో గుంత తీసి వదిలేశారు. గుంతతో ప్రమాదం పొంచి ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

– ఖాసింసా, పెద్దదోర్నాల.

✓: సిబ్బందిని పంపి పరిశీలిస్తాం. గుంతను పూడ్చి సమస్య పరిష్కరిస్తాం.

– శివకోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, పెద్దదోర్నాల.

త్రిపురాంతకం, న్యూస్‌టుడే:

?: దూపాడు చెత్త సంపద కేంద్రం వద్ద నీరు చేరడంతో చెత్త రోడ్డుపై వేస్తున్నారు. దీంతో జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నవారికి ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోగలరు.

– కృష్ణ, రామయ్య, దూపాడు.

✓: సిబ్బందిని పంపించి పరిశీలిస్తాం. చెత్త రోడ్డుపైకి రాకుండా త్వరలో సమస్యకు పరిష్కారం చూపుతాం.

– వెంకిరెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారి, దూపాడు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: యర్రగొండపాలెం పట్టణంలో డివైడర్‌పై చెట్లు కొట్టేశారు. మొద్దులు అలాగే ఉన్నాయి. అపరిశుభ్రత ఏర్పడుతోంది. వెంటనే చర్యలు తీసుకోండి

– రవి, కుమార్, వై.పాలెం.

✓: డివైడర్‌పై వీధిలైట్లు ఏర్పాటుకు చెట్లు కొట్టాం. జేసీబీతో వాటి మొద్దులు తొలగిస్తున్నాం. త్వరలో అన్నీ శుభ్రం చేయిస్తాం.

– రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి, వై.పాలెం.

జిల్లా కలను సాకారం చేసిన కూటమి ప్రభుత్వం

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా నాయకులు

పొదిలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ప్రకటించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను సాకారం చేసిందని తెదేపా నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని సూదనగుంటలో తెదేపా ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కె.నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు డి.అంజిరెడ్డి, నాయకులు వి.అనిల్, ఎస్.నాగేశ్వరరావు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చొరవతో జిల్లా ఏర్పాటు: కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు అవుతోందని వక్తలు అన్నారు. కొనకనమిట్ల మండలం మునగపాడు పంచాయతీ బసాపురం గ్రామంలో మంగళవారం తెదేపా మండల అధ్యక్షుడు బాబురావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాశిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, భాషపతినాయుడు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించండి

మంత్రి స్వామిని కలిసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి.. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కలిసి విన్నవించారు. ఎడవల్లి లెదర్ పార్క్ వద్ద రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

ధాన్యం రైతులూ.. దళారుల చేతిలో మోసపోవద్దు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం నెలకొల్పిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్ఎస్కేలో ఆయన మాట్లాడుతూ దూపాడు, వెల్లంపల్లి, విశ్వనాథపురం, కంకణాపల్లి, త్రిపురాంతకం, ఎండూరివారిపాలెం, పాత అన్నసముద్రం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కొనుగోళ్లలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ఫోన్ నం.8008901457కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణమోహన్, ఏవో సంగమేశ్వరరెడ్డి ఉన్నారు.

కంభం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవాలని మహమ్మద్ తెలిపారు. మండలంలోని కందులాపురం, రావిపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడారు.

❖ రాచర్ల: మండలంలోని శనగ పంటకు తుప్పు తెగులు సోకినట్లు వ్యవసాయాధికారి మహబూబ్‌బాష తెలిపారు. మండలంలోని గంగంపల్లి, అనుమలవీడు గ్రామాల్లో తెగులు నివారణకు పలు సూచనలు చేశారు.

450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

పెద్దారవీడు: మండలంలోని కలనూతల సమీపంలో నాటుసారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన 450లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై సాంబశివయ్య తెలిపారు.

విద్యుత్తు తీగల చోరీ.. ముగ్గురి అరెస్ట్

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసలైన ముగ్గురు వ్యక్తులు విద్యుత్తు తీగల చోరీలకు పాల్పడుతూ పట్టుబడినట్లు గిద్దలూరు గ్రామీణ సీఐ జె.రామకోటయ్య తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా మారేపల్లె గ్రామానికి చెందిన గద్దల శివకోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల జిల్లా మహానంది మండలం కొట్టాల గ్రామానికి చెందిన నిశినం ఇర్మియ, చిగుర్ల ఆంజనేయులు, మహానంది గారి శ్రీనివాసులు కలిసి సమీప అటవీ ప్రాంతంలో వెదురు కర్రల కొట్టి వాటిని విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. నిత్యం మద్యం సేవిస్తూ వ్యసనాలకు బానిస అయ్యారు. దీంతో నగదు కోసం దొంగతనాలు చేస్తుండగా, 2022లో నంద్యాల, శిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వీరిపై పలు కేసులు నమోదు కాగా, జైలు జీవితం గడిపారు.

● **విద్యుత్తు లైన్ల పనులు చేస్తుండగా.. :** మూడు నెలల నుంచి కొమరోలు, రాచర్ల, పెద్దారవీడు పోలీస్ స్టేషన్ పరిధిలోని 11 కె.వీ కరెంటు లైన్లు ఏర్పాటు చేస్తుండగా, ఈ ముగ్గురూ 202 స్తంభాల కరెంటు తీగలను, విద్యుత్తు పరివర్తకాల నుంచి రాగి తీగలను చోరీ చేశారు. వీటిని మార్కాపురంలో విక్రయించేందుకు ఆటోలో తరలిస్తుండగా, నారాయణంపల్లె వద్ద పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 15,100 మీటర్ల 11 కె.వీ విద్యుత్తు తీగలు, 45 కిలోల రాగి తీగలను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురినీ అరెస్ట్ చేసి గిద్దలూరు కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

అర్ధవీడు : మండలంలోని యాచవరం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు రాచర్ల మండలం ఆరవీటికోట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వి.కృష్ణయ్య తన సొంత నిధులతో మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

బాగుపడిన మంచినీటి ట్యాంకులు

ఈనాడు కథనానికి స్పందన

కంభం, న్యూస్‌టుడే: కంభం మండలంలోని నడిం పల్లి గ్రామంలోని మంచినీటి ట్యాంకులు బాగు పడ్డాయి. ఈ పథకాలు పాచిపట్టి అధ్వానంగా ఉండడంపై ఈ నెల 3న 'ఈనాడు'లో 'అపరిశుభ్ర ట్యాంకు.. రోగాల బ్యాంకు' శీర్షికతో ఫొటో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో వీరభద్రాచారి, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి ఊళ్లోని రెండు ట్యాంకులను శుభ్రం చేయించారు. రెండింటికీ రంగులు వేయించి బాగు చేయించారు.

పల్లెల్లో పారిశుద్ధ్యం.. తూతూమంత్రం

❖ పెరుగుతున్న దోమలతో వ్యాధులు

న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం: పల్లెల్లో పారిశుద్ధ్యం కూటమి ప్రభుత్వం దృష్టి పెడుతున్నా అధికారులు ఆ దిశగా పనులు వేగవంతం చేయడం లేదు. దీంతో డివిజన్లోని పలు గ్రామాల్లో ఎక్కడికక్కడే చెత్త, మురుగు పేరుకుని దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇటీవలి కాలంలో డివిజన్లో ఆసుపత్రులకు జలుబు, జ్వరం, దగ్గు తదితర సమస్యలతో నిత్యం వచ్చే వారి సంఖ్య పదుల నుంచి వందలకు చేరడం ఆందోళన కలిగిస్తోంది.

దరిమడుగు బీసీకాలనీలో ఇళ్లమధ్య తొలగని మురుగు

పనులు స్తంభించి పోతున్నాయి

అధికారుల నిర్లక్ష్యంతో చెత్త సేకరణ, మురుగునీటి నిర్వహణ వంటి పనులు చాలావరకు స్తంభించిపోతున్నాయి. అధికారుల సమావేశాలు, ప్రజాప్రతినిధుల సందర్శనల ముందు గ్రామస్థాయి సిబ్బంది చేసే హడావిడి అంతా ఇంతా కాదు.

❖ డివిజన్లోని పలు మండలాల్లోని గ్రామాల్లో బ్లీచింగ్ చల్లుతున్న దాఖలాలు లేవు. దరిమడుగు, రాజుపాలెం, చింతకుంట, తిప్పాయపాలెం, రాయవరం, తదితర గ్రామాల్లో మురుగునీరు రహదారులపై పారి ప్రజలు అవస్థలు పడుతున్నారు.

❖ నీరు రోడ్ల మీదకు రావడంతో దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

చెత్త సేకరణ వాహనాలేవీ..

చెత్త సేకరణ వాహనాలు సక్రమంగా తిరగకపోవడంతో ఎక్కడికక్కడే రోజులపాటు చెత్త పేరుకుపోయి పర్యావరణం దెబ్బతింటోంది. చాలావరకు గ్రామాల్లోని శివారు కాలనీల్లో సైడుకాలువల నిర్మాణం చేయకపోవడం, ఉన్నచోట కాలువల్లో చెత్తాచెదారం తీయక, మురుగు పారక, అధ్వానంగా ఉంటున్నాయి. విష జ్వరాలు ప్రబలేందుకు కారణాలుగా నిలుస్తున్నాయి. అధికారులు వెంటనే చెత్త తొలగింపు, కాలువల శుభ్రత, దోమల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఫ్లెక్సీపై గొడవ.. కేసు నమోదు

కంభం, న్యూస్‌టుడే: ఫ్లెక్సీ విషయంలో తెదేపా, వైకాపా నాయకుల మధ్య కందులాపురం కూడలిలో గొడవ చోటుచేసుకుంది. ఎస్సై నరసింహారావు కథనం మేరకు.. స్థానిక కందులాపురం కూడలిలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, తెదేపా నాయకుల ఫ్లెక్సీలున్నాయి. కూడలిలోని ఓ టీ స్టాల్ వద్ద వైకాపా నాయకుడు నెమలిదిన్నె చెన్నారెడ్డి, తెదేపా నాయకుడు, రాష్ట్ర విద్య, వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గోన చెన్నకేశవుల మధ్య ఫ్లెక్సీ విషయం చర్చకు వచ్చింది. మాటామాట పెరిగి గొడవకు దారి తీసింది. వైకాపా నాయకుడు తనను దూషించి, కుర్చీ విసరడంతో గాయాలయ్యాయని తెదేపా నాయకుడు చెన్నకేశవులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'సొంత పార్టీలోనే శత్రువులు'

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్: మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడాన్ని ఆపేందుకు పోరాడతామని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత పార్టీలోనే తనకు శత్రువులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సలీం, బాలకృష్ణ, ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SYED MOHAMMED ISMAIL, S/o Syed Khursheed** (Old Name) doing Self Employee Resident of D.No. 1-147E, Behind RTC Bus stand, Near Noorani Masjid, Markapur, Prakasam Dist. A.P. I has changed my name to **SYED MAHAMMAD ISMAIL, S/o Syed Khursheed** (New Name). Here after my name is known as **SYED MAHAMMAD ISMAIL, S/o Syed Khursheed**

(c) eenadu

కనిగిరి

● కనిగిరి ● దర్శి ● కొండపి

పీసీపల్లి... రాళ్ల రహదారితో తల్లడిల్లి!

మండల కేంద్రం పీసీపల్లికి పలు గ్రామాల ప్రజలు రావాలంటే రాళ్లు తేలిన రహదారుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల గుంతలు ఏర్పడినందువల్ల వాహనాలు సైతం వెళ్ల లేనిన పరిస్థితి. పాలేటిపల్లి, మురుగుమ్మి, మెట్లవారి పాలెం, చినవరిమడుగు, వడ్డెపాలెం, తురకపల్లి గ్రామాల రహదారులు రాళ్లతేలి అధ్వానంగా ఉన్నాయి. చినవరిమడుగు నుంచి పీసీపల్లికు వచ్చే రోడ్డు దుస్థితిని చిత్రంలో చూడవచ్చు. దీనిపై పీఆర్ ప్రాజెక్టు జేఈ ఎలీషాను వివరణ కోరగా ప్రభుత్వానికి అంచనాలు పంపించామన్నారు. అనుమతులు రాగానే పనులు చేపడతామని తెలిపారు. **-న్యూస్‌టుడే, పీసీపల్లి**

తాగునీరు వృథా.. కన్నీటి వ్యథ

గత తెదేపా ప్రభుత్వంలో రామతీర్థం జలాలను కొండపి నియోజకవర్గానికి తీసుకువచ్చారు. మర్రిపూడి, కొండపి, టంగుటూరు, సింగరాయకొండ మండలాల్లోని సుమారు 40 గ్రామాలకు ప్రస్తుతం అందిస్తున్నారు. పైపులకు అమర్చిన ఎయిర్ వాల్వుల వద్ద లీకేజీ కారణంగా తాగునీరంతా వృథా అవుతుంది. ప్రస్తుతం నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే ఇస్తున్న పరిస్థితి. టంగుటూరు నుంచి రావివారిపాలెం వెళ్లే మార్గంలోని బీసీ వసతి గృహం ఎదుట నీరు వృథా అవుతున్న చిత్రమిది. దీనిపై

కొండపి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్‌ను వివరణ కోరగా సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, టంగుటూరు**

కాలువ ఇలా.. మరి దోమలు రావా?

సీజనల్ వ్యాధులతోపాటు, జ్వరాలు వ్యాపిస్తున్నా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు తూతూమంత్రంగానే సాగుతున్నాయి. ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించి పదేపదే చెబుతున్నా పంచాయతీల్లో పెద్దగా పట్టించుకోవడం లేదు. మండల కేంద్రమైన మర్రిపూడి పంచాయతీలోని నడిగడ్డ వీధిలోని కాలువ మురుగు, చెత్తాచెదారంతో నిండిపోయింది. నీరు కదలక దోమలకు నిలయంగా మారి రాత్రి పూట కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై పంచాయతీ

కార్యదర్శి బీవీ. నాయుడును సంప్రదించగా రెండు రోజుల్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, మర్రిపూడి**

ఏడాదికే మళ్లీ గుంతలు

దర్శి పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. స్థానిక అద్దంకి రోడ్డులో సీఐ కార్యాలయం ముందు రహదారిపై గుంతలు ఎక్కువ కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతం మూడు రోడ్ల కూడలిలో ఉండటంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ఇక్కడ గుంతలను పూడ్చారు. నాణ్యతా లోపంతో ఏడాదికే మళ్లీ ఏర్పడ్డాయి. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా చర్యలు చేపడతామని తెలిపారు. **-న్యూస్‌టుడే, దర్శి**

తుప్పలు.. తొలగేదెప్పుడు?

కనిగిరి మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో మంచినీటి పథకాల వద్ద నిర్లక్ష్యం వెంటాడుతుంది. ఓ పక్క జల సురక్ష మాసం అంటూ పథకాల వద్ద పరిశుభ్రం చేయిస్తున్నా.. కొన్ని చోట్ల పరిస్థితి అలాగే ఉంది. కనిగిరి మున్సిపాలిటీలోని కాశీపురం ప్రాంతానికి తాగునీటిని సరఫరా చేసే మంచి నీటి పథకం వద్ద లీకులు ఏర్పడి కుళాయిల వద్ద నీరు వృథాగా పోతుంది. దీంతో పాటు చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి, పాచి పట్టి అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా మున్సిపల్ అధికా

ర్లతో మాట్లాడి శుభ్రం చేయిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, కనిగిరి**

మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కె.కమలాకర్ సూచించారు. మండలంలోని మారెళ్లలో మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఎస్సై మాట్లాడుతూ.. మహిళా సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎస్సై దృష్టికి తీసుకువచ్చారు. ● **పీసీపల్లి:** రాత్రి వేళల్లో బంగారు నగలు ధరించి ఆరుబయట నిద్రించే మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కోటయ్య సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రైతులు, గొర్రెల కాపరులు, పొలాల్లో పంట ఉత్పత్తులు ఉన్న సమయంలో ఎక్కువమంది కాపలాగా ఉండాలన్నారు.

మారెళ్ల గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్సై కమలాకర్

ఉప ముఖ్యమంత్రితో భేటీకి ఆహ్వానం

తాళ్లూరు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా మంగళగిరిలో బుధవారం ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కె.పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాటా-మంతీ కార్యక్రమంలో పాల్గొనేందుకు దర్శి నియోజకవర్గం నుంచి ఇద్దరు ఎంపీడీవోలకు అవకాశం కల్పించారు. తాళ్లూరు, దర్శి ఎంపీడీవోలు పి.అజిత, కల్పనలను సమావేశానికి హాజరు కావాలని ఉన్నతాధికారులు నుంచి సమాచారం అందింది.

పది విద్యార్థులకు ఉపయుక్తం

సి.ఎస్.పురం: పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ మాదిరి టెస్ట్‌పేపర్ల పుస్తకాలు ఎంతో ఉప యుక్తమని అంబవరం, డీజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు షరీఫ్, రసూల్ తెలిపారు. ఆయా పాఠశాలల్లో దాతలు గుండిమడుగు సతీష్ వర్మ, కటకం వెంకట సత్యనారాయణ సహకారంతో మంగళవారం ఈ పుస్తకాలను పంపిణీచేశారు. ఎన్. వెంకటరామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్షిత జలం... పథకాల నిర్వహణతోనే సాధ్యం

● కనిగిరి మండలం బడుగులేరులో గత నెలలో కలుషిత జలాలు తాగి ఎనిమిది మంది వరకు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

● కురిచేడు మండలం బోధనంపాడులోని ఓవర్ హెడ్ ట్యాంకు అక్టోబర్‌లో ఉన్నపళంగా నేలకూలింది. ఆ సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రామానికి తాగునీరు అందించే ట్యాంకు కూడా అదే కావడం గమనార్హం. పల్లెల్లో మంచినీటి సరఫరా తీరుకు నిదర్శనం ఈ సంఘటనలు.

న్యూస్‌టుడే, టంగుటూరు

చాలా గ్రామాల్లో పాచిపట్టిన మినీ ట్యాంకులు, శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంకులు, మురుగునీటి మధ్య ఉన్న కుళాయిలే కనిపిస్తుంటాయి. పట్టణాల్లో అయితే ఇళ్లకు నీరు సరఫరా చేసే పదులకొద్దీ పైపులైన్లు మురుగు కాలువల్లో నుంచే వెళ్తుంటాయి. ఈ పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలతో డిసెంబర్‌ను జల సురక్ష మాసంగా ప్రకటించి ట్యాంకుల శుభ్రతకు శ్రీకారం చుట్టారు. అయితే ఇది కేవలం మొక్కుబడి కార్యక్రమంగా కాకుండా చిత్తశుద్ధితో చేస్తేనే ప్రజలు రక్షిత నీరు అందుతుంది.

ఎందుకీ కార్యక్రమం అంటే..

జల సురక్ష మాసంలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులు(ఓహెచ్ఎస్ఆర్), నీటి నిల్వ సంపులు, సిస్టంపాయింట్లు, వాల్వు ఛాంబర్లు, ఇతర మంచినీటి

ఎం.నిడమానూరులో ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద సంపును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు, సిబ్బంది

పథకాలను శుభ్రపరిచి స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించడం. అయితే ఇది ఈ ఒక్క నెలకే పరిమితం చేయకుండా ప్రతి పదిహేను రోజులకు ఒకసారి కొనసాగిస్తేనే ఫలితం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

చేపట్టే పనులు ఇవీ...

నిత్యం నీటితో నిండి, పాచిపట్టి తీవ్ర దుర్వాసన వచ్చే ట్యాంకులను ముందుగా శుభ్రపరుస్తారు. ఇప్పటి వరకు కొన్ని ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణంలో నీటిని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు నింపి ప్రజలకు అందిస్తున్నారు దీని ద్వారా రోగాలు, చర్మవ్యాధులు తలెత్తుతున్నాయి. వీటిని అరికట్టేందుకు మండలంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణాలను పంచాయతీ వారీగా విభజిస్తారు. వాటిని రోజు వారీగా షెడ్యూల్‌గా మార్చనున్నారు. ప్యానెల్ బోర్డు, మోటార్ల మరమ్మతులు, పైపుల లీకేజీ, వాల్వ్‌లకు మరమ్మతులు చేయిస్తారు. దీనికి ఆయా గ్రామ పంచాయతీల నుంచి నిధులను వినియోగించుకోనున్నారు. కొండపి నియోజకవర్గంలో ఓహెచ్ఎస్ఆర్‌లు 215 ఉండగా ఇప్పటికే 78 ట్యాంకులను పరిశుభ్రపరిచారు. 5 లీకేజీలను గుర్తించి పైపులను బాగుచేయించారు. 57 ఓహెచ్ఎస్ఆర్‌లకు ల్యాటర్ పెయింట్ వేయించడం, ఒక సంపు రిపేరు చేయించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: మర్రిపూడి మండలం చిలంకూరు ఎస్సీ కాలనీలో వీధి దీపాలు మరమ్మతులకు గురికావడంతో రాత్రి పూట చీకట్లో తిరగాల్సి వస్తోంది. అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలి. -శ్రీనువాసులు, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వీధి దీపాలు వెలిగేలా చూస్తాము. -నాగూర్‌వలీ, ఎంపీడీవో

?:తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం ఎస్సీ కాలనీలో విద్యుత్తు దీపాలు వెలగక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. కాలనీ ప్రధాన వీధితోపాటు ఇతర వీధుల్లోని అధిక స్తంభాలకు ఏర్పాటు చేసిన దీపాలు దెబ్బతిన్నాయి. -స్థానికులు

✓: త్వరితగతిన కొత్త విద్యుత్తు దీపాలు వేయించి సమస్యను పరిష్కరిస్తాం. – సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి

?:హెచ్‌ఎంపాడులో డీప్‌బోర్లు మరమ్మతులకు గురవడంతో ఓవర్‌హెడ్ ట్యాంకుతోపాటు, గ్రామంలోని మినీ ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. – ఎ.కేశవ, హెచ్‌ఎంపాడు

✓:ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి మరమ్మతులు చేయించేలా చూస్తాం. -శ్రీకాంత్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

?: కురిచేడు పంచాయతీ కాటంవారిపల్లెలో కొన్ని రోజులుగా చెత్త సేకరణ బండి రావడం లేదు. దీంతో నివాసాల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – రమణారెడ్డి, స్థానికుడు

✓: చెత్త సేకరణ బండి మరమ్మతులకు గురైంది. నాలుగు రోజుల్లో మరొకటి ఏర్పాటు చేయిస్తాం. ఇంటింటా చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటాం. – క్రిష్ణయ్య, సర్పంచి

-న్యూస్‌టుడే, మర్రిపూడి, తాళ్లూరు, హనుమంతునిపాడు, కురిచేడు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

వారికి టెట్ మినహాయించండి

దర్శి, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల లోపు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రివ్యూ పిటీషన్లు వేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు మీనగ శ్రీను, రాజశేఖర్ కోరారు. రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడిందని, వెంటనే స్పందించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆ సంఘం నాయకులు శ్రీనివాసరావు, ఖాసీం, రామారావు, విజయకుమార్, స్రవంతి పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

కనిగిరి, న్యూస్‌టుడే: అన్నిరకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏడీఏ షేక్ జైనులబ్దీన్ తెలిపారు. మంగళవారం చాకిరాల, ఎన్.గొల్లపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు ఆర్ఎస్‌కే సిబ్బంది వద్దకు వెళ్లి పంట నమోదు చేయించుకోవాలన్నారు.

646 పొగాకు బేళ్ల కొనుగోలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం 646 బేళ్లను కొనుగోలు చేసినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని చోడవరం, ముప్పవరం, వెన్నూరు, చిన్న వెంకన్నపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,097 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 646 కొనుగోలు చేశారు. మిగిలిన 451 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.306, కనిష్ఠ ధర రూ.50 పలికిందన్నారు.

మదర్‌కేర్ సెంటర్ పరిశీలన

కనిగిరి, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు తెనాలిలోని జిల్లా ఆసుపత్రి బృందం మంగళవారం కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలోని కంగారు మదర్ కేర్ సెంటర్‌ను సందర్శించారు. సూపరింటెండెంట్ డాక్టర్ వి. సుబ్బయ్యను ప్రతి నెల ఎన్ని ఆపరేషన్లు, కాన్పులు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు ఎలాంటి వసతులున్నాయని, ప్రభుత్వం ద్వారా నిధులు ఏమైనా వచ్చాయా అని ఆరా తీశారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో ఇక్కడ సౌకర్యాలు కల్పించినట్లు సూపరింటెండెంట్ వివరించారు.

37 మందికి సీఎం సహాయ నిధి పంపిణీ

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని అమరావతి మైదానంలో మంగళవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గంలోని 37 మందికి రూ.21.36 లక్షలకు పైగా విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉన్నారన్నారు. అనంతరం కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో నిర్మాణంలో ఉన్న డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మండలంలోని కలగట్లను ప్రత్యేక పంచాయతీ చేయాలని స్థానికులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తం

తాళ్లూరు: జిల్లాలో స్క్రబ్ టైఫస్ చాపకింద నీరులా వ్యాపిస్తుందని, అప్రమత్తంగా ఉంటే ఇబ్బందులు రావని ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు, మండల ప్రత్యేకాధికారి ఎ.కుమార్ తెలిపారు. తాళ్లూరులోని పార్వేట బజారులో మంగళవారం అధికారులు, సిబ్బందితో కలిసి ప్రజలను అప్రమత్తం చేశారు. పొలాలు, ఇళ్ల వద్ద నీటి మడుగులకు తావులేకుండా చూసుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తహసీల్దారు బీవీ.రమణారావు, ఆర్ఐ సుధీర్, వైద్యులు మౌనిక, రాజేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు

దర్శి: పల్లె పండగ 2.0లో భాగంగా దర్శి నియోజవర్గంలో 20.92 కి.మీ.మేర పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణానికి రూ.10.17 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ముండ్లమూరు మండలంలో మారెళ్ల నుంచి బట్లపల్లి వయా నూజెళ్లపల్లి రోడ్డుకు రూ.4.14 కోట్లు, పెద్దఉల్లగల్లు నుంచి సింగనపాలెం రహదారికి రూ.4.05 కోట్లు, దొనకొండ నుంచి గజ్జలకొండ వయా ఇండ్లచెరువు రోడ్డుకు రూ.1.98 కోట్ల నిధులు మంజూరు చేశారు. పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఎస్ఏఎస్‌సీఐ నిధుల కింద మంజూరైనట్లు, త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు మొదలు పెడతామని పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు.

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం. 74/2019 ఇన్ ఓ.యస్.నెం. 110/2018

విప్పర్ల పెద్ద సుబ్బయ్య @ సుబ్బయ్య .. డి.హెచ్.ఆర్

వర్సెస్

డోలా నరసయ్య వగైరాలు .. జె.డి.ఆర్స్

వేలం ప్రకటన

పైన తెలిపిన డి.హెచ్.ఆర్. అయిన విప్పర్ల పెద్ద సుబ్బయ్య @ సుబ్బయ్య పై నెంబరు దావా డిక్రీ ప్రకారం వారికి రావలసిన డిక్రీ ధనము మరియు ఇతర పరిహారములు రాబట్టుకొను నిమిత్తం పైన తెలిపిన Ist JDR అయిన డోలా నరసయ్యగారి ఆస్థియైన ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ఆస్థిని గౌరవనీయులైన హైకోర్టు వారి ద్వారా వేలం జరిపించుటకు పైనెంబరు ఇ.పి. దాఖలు చేయగా తేది: 26.12.2025న సదరు ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలం వేయుటకు వాయిదా అయివున్నది. కావున సదరు వేలంలో పాల్గొనదలచినవారు తేది 26.12.2025న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమిషముల నుండి హాజరై దిగువ చూపబడిన షెడ్యూలు దాఖలా ఆస్థిని గౌరవనీయులైన హైకోర్టువారి షరతుల ప్రకారము సదరు వేలములో పాల్గొనవచ్చునని యావన్మంది ప్రజానీకానికి ఇందు మూలముగా ఈ వేలం ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

E.P. షెడ్యూలు: ప్రకాశం జిల్లా, పూర్వ మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా - ప్రస్తుతం ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, దరిశి సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు - దొనకొండ మండలం, పడమటి వెంకటాపురం రెవిన్యూ గ్రామం, పాత స.నెం. 287/2ఎ, న్యూసర్వే నెంబరు 187/2ఎ-1ఎ విస్తీర్ణం ఎ.0-62 సెంట్లు మెట్ట భూమికి హద్దులు **తూ:** డోలా కాశమ్మ భూమి, **ద:** అంబడిపూడి నరసమ్మ భూమి, **ప:** కమ్మా వెంకటేశ్వర్లు భూమి, **ఉ:** అంబడిపూడి తిరుమలయ్య భూమి.

డి.హెచ్.ఆర్: విలువ రూ.1,50,000/-
అమీనా విలువ: రూ.2,00,000/-
మార్కెట్ విలువ: రూ. 3,16,200/-
వేలం తేది: 26-12-2025
ఫర్‌ధర్ హియరింగ్ తేది: 21.01.2026

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

దర్శి 10-12-2025. ఇట్లు/- యం. రవీంద్రబాబు, అడ్వకేట్, దర్శి, ప్రకాశం జిల్లా ఫోన్: 73965 78645

ప్రమాదాల నివారణకు ప్రత్యేక బృందం

కనిగిరి, న్యూస్‌టుడే: ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ వారియర్స్ టీంను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. మంగళవారం స్థానిక సీఐ కార్యాలయంలోని జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక సేవలు చేస్తున్న సోషల్ వర్కర్స్‌ను వారియర్స్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీరు పనిచేస్తారని తెలిపారు. ఈ టీములో కనిగిరి పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది, సామాజిక కార్యకర్తలతో కలిసి పని చేస్తారన్నారు. కనిగిరి పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఏఎస్సై శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీ వారియర్స్ టీంతో డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐ శ్రీనివాసరావు

సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

దర్శి, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యమని కన్స్యూమర్ గ్రీవెన్సెస్ ఫోరం(సీజీఆర్ఎఫ్) ఛైర్‌పర్సన్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. దర్శి పీటీఎస్ కల్యాణమండపంలో మంగళవారం విద్యుత్తు అదాలత్ నిర్వహించారు. ఛైర్మన్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల లోపు ఉన్న ఫిర్యాదులను పరిష్కరించుకోవాలని కోరారు. అదాలత్‌కు వినియోగదారుల నుంచి స్పందన కరువయింది. కేవలం 7 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. వాటిలో 6 తక్షణమే పరిష్కరించారు. ఎస్ఈకె.వెంకటేశ్వర్లు, సీనియర్ అకౌంట్స్ అధికారి సుబ్బారావు, ఈఈ శ్రీనివాసులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మాన్యుయేల్

అవకతవకలకు పాల్పడితే చర్యలు

కొండపి గ్రామీణం: విద్యుత్తు కార్యాలయంలో విధులు సిబ్బంది అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కందుకూరు ఈఈ వీరయ్య హెచ్చరించారు. మంగళవారం కొండపి విద్యుత్ కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. డీఈ యుగంధర్, ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని మాజీ మంత్రి సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక వైకాపా కార్యాలయం వద్ద మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

వసతుల లేమి.. సమస్యలతోనే చెలిమి

☛ అవస్థలు పడుతున్న నందనమారెళ్ల గ్రామస్థులు

న్యూస్‌టుడే, కనిగిరి

కనిగిరి మండలంలోని నందనమారెళ్ల దైవభక్తికి, ప్రశాంతతకు మారుపేరు. ఎందుకంటే ఇక్కడ పురాతన బాలకోటేశ్వర స్వామి దేవస్థానం ఉంది. ఇలాంటి గ్రామంలో సమస్యలు ఏళ్లతరబడి వేధిస్తున్నాయి. మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

నందనమారెళ్లలో మొత్తం 150 వరకు కుటుంబాలు నివసిస్తున్నాయి. 60 శాతం రైతువారీ కుటుంబాలే. మిగతావారు చేనేత, వ్యవసాయ కూలీలు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో వేసిన సీసీ రోడ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. వైకాపా అయిదేళ్ల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అటకెక్కింది. ఏ వీధిలో చూసినా కాలువలు కానరావడం లేదు. ఎక్కడికక్కడే మురుగునీరు రోడ్డుపై పారుతుంది. గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం ఉన్నా.. అది చిల్ల చెట్లమధ్య మురుగు మయంగా మారిపోయింది. మరోవైపు సగానికి పైగా వీధి లైట్లు రాత్రి, పగలు తేడాలేకుండా వెలుగుతున్నాయి. మట్టి రోడ్లు అధికంగా కనిపిస్తున్నాయి. వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు తెలిపారు. పొలాలకు వెళ్లాలన్నా లింకు రోడ్లు సరిగా లేవని ప్రజలు తెలిపారు. గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు ఉన్నా.. దాన్ని ఏడాదిగా శుభ్రం చేయలేదని, సరఫరా అవుతున్న నీరు దుర్వాసన వస్తుందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయమై డీడీవో శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా.. కాలువలు, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరుకాగానే పనులు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.

ఆరోగ్య ఉపకేంద్ర వద్ద నిలిచిన మురుగునీరు

ఉపాధి అవకాశాలపై అవగాహన

దర్శి వ్యవసాయ రంగంలో అధునాతన విధానాలను అవలంబించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని దర్శి కేవీకే శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మెరుగైన విధానాలతో పాటు వర్మీ కంపోస్టు తయారీపై కేవీకే సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై జిల్లా సదస్సు నిర్వహించారు. రూడ్‌సెట్ సంస్థ ప్రతినిధి బాపూజీ మాట్లాడుతూ.. ఒంగోలు కేంద్రంగా టైలరింగ్, డేటా ఎంట్రీ వంటి విభాగాల్లో ఇస్తున్న శిక్షణతో యువత ఉపాధి అవకాశాలు పొందుతున్నారని వివరించారు. కార్యక్రమంలో మానస, జగదీష్, అశోక్, కోటేశ్వరరావు, భగవాన్‌దాస్, నాగమణి పాల్గొన్నారు.

ప్రధాన దారి.. అభివృద్ధి ఏదీ?

❐ పారిశ్రామిక కారిడార్, మార్కాపురానికి వెళ్లేది ఇలానే

❐ అతుకులబొంతను తలపిస్తున్న రోడ్డుతో అవస్థలు

న్యూస్‌టుడే తాళ్లూరు, దొనకొండ

కొత్త జిల్లాగా ఏర్పాటు కానున్న మార్కాపురానికి వెళ్లేందుకు అది అత్యంత ప్రధాన మార్గం. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన దొనకొండలోని పారిశ్రామిక కారిడార్‌కు వెళ్లేందుకు కూడా ఇదే ముఖ్యమైన దారి. అంతటి ప్రాధాన్యం ఉన్నా దీని అభివృద్ధిని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దొనకొండ నుంచి మార్కాపురం మండలం గజ్జలకొండ రహదారిని అభివృద్ధి చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

12 కిలోమీటర్ల మేర నరకమే..

దొనకొండ మండలంలోని రాగమక్కపల్లి, భూమనపల్లి, మంగినపూడి గ్రామాల వద్ద పారిశ్రామిక కారిడార్‌కు కేటాయించిన భూముల వద్దకు చేరుకోవాలన్నా ఇదే ముఖ్యమైన రహదారి. ఇంతటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ దీనిని అభివృద్ధి చేయక పోవడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. నిత్యం దర్శి, దొనకొండ మండలాల్లోని దాదాపు ఇరవై గ్రామాల ప్రజలు ఇటువైపుగా మార్కాపురం వెళ్లి వస్తుంటారు. మొత్తం 15 కిలోమీటర్ల మేర కేవలం 3 కి.మీలు మినహా మిగతా 12 కిలోమీటర్ల అధ్వానంగా తయారైంది. తారు ఆనవాళ్లు పూర్తిగా లేకుండా పోయింది. 'అడుగుకో గుంత, గజానికో గొయ్యిలా' అధ్వానంగా తయారైంది. దీంతో వాహనాలు గమ్యస్థానాలకు చేరే వరకు ప్రయాణికులకు నమ్మకం లేకపోతోంది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవడంతో నగదు ఖర్చు చేయలేకపోతున్నామని చోదకులు వాపోతున్నారు. రాత్రి పూట భారీ గుంతలు కనిపించక అదుపుతప్పి కొందరు ద్విచక్ర వాహన చోదకులు గాయాలపాలవుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై తాళ్లూరు పీఐయూ సబ్‌డివిజన్ డీఈ డి.వెంకటేశ్వరరెడ్డిని సంప్రదించగా రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించామన్నారు. నిధులు మంజూరు కాగానే త్వరితగతిన పనులు పూర్తయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు.

దొనకొండ మండలం ఇండ్లచెరువు సమీపంలో గుంతలమయమైన రోడ్డు

దేవదాయ ధర్మదాయ శాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము



శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానము

మిట్టపాలెం గ్రామం, కోవిలంపాడు పోస్టు, సి.యస్.పురం మండలం, ప్రకాశం జిల్లా.

ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం, కోవిలంపాడు పోస్టు, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానములో ఈ క్రింది పేర్కొనబడిన ఐటెములు **తేది. 01.02.2026 నుండి తేది 31.03.2026 వరకు** అనగా రెండు నెలలకు మాత్రమే లీజు హక్కులకు **సీల్డు టెండరు కం- బహిరంగ పాటలు తేది. 16.12.2025 మంగళవారం ఉదయం 10.00** గం.లకు సదరు దేవస్థానము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వహణాధికారి వారిచే పాటలు నిర్వహించబడును.

వ.నెం.	ఐటెము పేరు	డిపాజిట్
1.	తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు	రూ. 2,00,000/-
2.	కొబ్బరికాయలు, పూజాద్రవ్యములు అమ్ముకొను హక్కు (అనగా, టెంకాయ, కర్పూరము, కడ్డీలు మాత్రమే)	రూ. 1,00,000/-
3.	ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముకొను హక్కు	రూ. 1,00,000/-
4.	వాహన పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు	రూ. 1,00,000/-
5.	కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొను హక్కు	రూ. 1,00,000/-
6.	కూల్ డ్రింక్స్ అమ్ముకొను హక్కు	రూ. 50,000/-
7.	గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చుకొను లైసెన్సు హక్కు	రూ. 50,000/-
8.	ఫలహారశాల నడుపుకొను హక్కు	రూ. 50,000/-
9.	గాజులు అమ్ముకొను హక్కు	రూ. 50,000/-
10.	చిల్లర సరుకులు అమ్ముకొను హక్కు	రూ. 50,000/-
11.	మిఠాయిలు అమ్ముకొను హక్కు	రూ. 25,000/-
12.	పండ్లు, పూలు అమ్ముకొను హక్కు	రూ. 25,000/-
13.	పడి బియ్యం ప్రోగు చేసుకొను హక్కు	రూ. 25,000/-
14.	భక్తుల పాదరక్షలు భద్రపరుచుకొను హక్కు	రూ. 2,000/-

మిగిలిన వేలంపాట షరతులు కార్యనిర్వహణాధికారి కార్యాలయములో అడిగి తెలుసుకొనవచ్చును.

శ్రీస్వామివారిసేవలో వ్యవస్థాపక ధర్మకర్త | మిట్టపాలెం, తేది.06.12.2025 | శ్రీస్వామివారి సేవలో కార్యనిర్వహణాధికారి

(c) eenadu

చురుగ్గా సుందరీకరణ పనులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మంగళవారం పరిశీలించారు. కర్నూలు రోడ్డు పైవంతెన వద్ద రూ.80 లక్షలతో చేపడుతున్న సర్వీసు రోడ్డు, కాలువలు, ఫౌంటెయిన్ నిర్మాణం, గ్రీనరీ, పెయింటింగ్ పనులను పరిశీలించారు... కమిషనర్ కె.వెంకటేశ్వరరావుకు కొన్ని సూచనలు చేశారు. పాత బైపాస్‌లో డివైడర్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. వంతెన దిగువన తరచూ గుంతలు పడుతున్నందున సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలన్నారు. కొప్పోలు రోడ్డు వంతెన కింద రూ.40 లక్షలతో నిర్మిస్తున్న ఆర్వోబీ కల్వర్టు పనులు పరిశీలించారు. వంతెన నుంచి కొప్పోలు వరకు రోడ్డుకు ఇరువైపులా సీసీ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పాత బైపాస్‌లోని వెంగముక్కపాలెం కూడలిలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. భాజపా, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలు

• ఒంగోలు • సంతనూతలపాడు

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న డీఆర్వో ఓబులేసు

బాలికల వసతిగృహం తనిఖీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: భాగ్యనగర్‌లోని జెడ్పీ పరిపాలన భవనంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతిగృహం-2ను డీఆర్వో ఓబులేసు... మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, తాగునీటి వసతి, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి... మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ప్రతి నెలా వైద్యులు వస్తున్నారా..లేదా అన్న వివరాలు ఆరా తీశారు. వారితో కలిసి భోజనం చేశారు. వసతుల మెరుగుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్. లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

లీకేజీకి అడ్డుకట్ట వేయరూ..

నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ నుంచి మిరియాలపాలెం కూడలికి వెళ్లే దారిలో కబాడీపాలెం కూడలి వద్ద పరిస్థితి ఇది. పాట్‌హోల్ లీకేజీతో విలువైన తాగునీరు వృథాగా పోతోంది. గత కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది... సంబంధిత అధికారులు స్పందించి వృథాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

అసంపూర్తి పనులతో అవస్థలు

చీమకుర్తి పట్టణం గాంధీనగర్ రెండో వీధి శివారులో అసంపూర్తిగా నిలిచిన సిమెంట్ రోడ్డు పనులతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్ చొరవతో మంజూరైన నిధులతో పలుచోట్ల అసంపూర్తిగా ఉన్న దారులను పూర్తి చేస్తున్నారు. ఇక్కడి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య స్పందిస్తూ... అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, చీమకుర్తి

పరివర్తకం... ప్రమాదకరం

మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు ప్రధాన వీధిలోని విద్యుత్తు పరివర్తకమిది. ఏళ్ల క్రితం వేసినది కావడంతో తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. కొద్ది రోజుల క్రితం ఇక్కడి తీగలు తగిలి ఓ పాడిగేదె మృతి చెందింది. పిల్లలు సైతం ఆడుకునేందుకు అటుగా వెళ్తున్నందున ఎప్పుడేం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మద్దిపాడు

మురుగు పోయే దారిలేక...!

త్రోవగుంట సమీపంలోని ఒబ్బన్నపాలెం వద్ద పరిస్థితి ఇది. కాలువను ఆక్రమించి కప్పేయడంతో.. ప్రధాన రహదారిలోని మలుపు వద్ద మురుగంతా పేరుకుపోతోంది. నిత్యం రద్దీగా ఉండే మార్గం కావడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నందున... తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, మంగమూరు డొంక, రామాలయం వీధి, డోరు నెం. 7-5-114 నివాసి అయిన **రాచపూడి కోటేశ్వరరావు** గారి కుమారుడు **శివప్రసాద్** అనువారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది ప్రకటన ఇవ్వడమైనది.

మా క్లయింటు మరియు **తిమ్మరాజు వెంకట రమణమూర్తి** గారి భార్య **అనురాధ** అనువారు కలిసి సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామ కాపురస్తుడు **మన్నెం కోటేశ్వరరావు** గారి కుమారుడు **రామకృష్ణ** గారి ద్వారా తేది: 13-02-2009న సంతనూతలపాడు యస్.ఆర్.ఓ. గారి ఆఫీసులో డాక్యుమెంటు నెం. 234/2009న రిజిష్టరు చేయించుకొని విక్రయ పత్రం పొందివున్నారు. సదరు రిజిష్టరు విక్రయ పత్రం మరియు మరికొన్ని కాగితములు కలిపి ఒక కవరులో వుంచుకుని సంతనూతలపాడు గ్రామం నుండి మంగమూరు మీదుగా ఒంగోలునకు మోటరు బండిపై తేది. 29-11-2025న వచ్చుచుండగా డాక్యుమెంటు వున్న కవరు జారిపోయినది. ఒంగోలులో మా క్లయింటు ఇంటికి వచ్చి చూచుకొనగా బండిలో కవరు కనపడలేదు. కావున పై పేర్కొన్న డాక్యుమెంటు వున్న కవరు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు గానీ, మా క్లయింటుకు గానీ తెలియచేయగలరు. సదరు డాక్యుమెంటును ఉపయోగించి ఎవరికైనా ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల అవి మా క్లయింటును బద్ధపరచజాలవు అని యావన్మంది ప్రజానీకానికి తెలియచేయడమైనది.

ఇట్లు/- **గుంటూరు రామమూర్తి,**
నూతలపాటి ఇన్నయ్య బాబు,
న్యాయవాదులు, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. సెల్: 9948404010.
స్థలం: ఒంగోలు
తేది: 09-12-2025.

మండువవారిపాలెంలో సమావేశమైన స్వయం సహాయక సంఘ సభ్యులు

అతివకు ఆర్థిక ఆసరా

• స్త్రీనిధి రుణ లక్ష్యం రూ.49.19 కోట్లు

న్యూస్‌టుడే - ఒంగోలు గ్రామీణం

మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసి ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా స్త్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేస్తోంది. సులభ వాయిదాల్లో నెలవారీగా తిరిగి చెల్లించే వెసులుబాటు కల్పిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలోని 4,921 మందికి రూ. 49.19 కోట్లు రుణంగా ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించింది.

సంఘానికి రూ.5 లక్షలు

వాణిజ్య బ్యాంకుల ద్వారా సంఘానికి గరిష్ఠంగా రూ. 20 లక్షల వరకు రుణం మంజూరు చేస్తున్నారు. ఇది కాకుండా సంఘంలోని సభ్యులెవరికైనా ఉపాధి యూనిట్ విస్తరణ, ఇతర అవసరాలకు అదనంగా నగదు అవసరమైతే... సదరు సంఘం సభ్యులు తీర్మానం చేసి ఆ కాపీతో మండల డీఆర్డీఏ-వెలుగు కార్యాలయం ద్వారా దరఖాస్తు చేస్తే రెండు రోజుల్లోనే రుణం ఇస్తున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి కింద ఒక్కో సంఘానికి గరిష్ఠంగా రూ.5 లక్షల వరకు రుణం ఇస్తారు. లేదంటే ఓ మహిళకు రూ.లక్ష చొప్పున ఇవ్వనున్నారు. గ్రామ సమాఖ్య సంఘం ప్రాతిపదికన అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రాంతాల వారీగా రుణ లక్ష్యం వివరాలు...

మండలం	లబ్ధిదారులు	ఇచ్చే మొత్తం (రూ.కోట్లలో)
చీమకుర్తి	500	5.00
కొత్తపట్నం	1392	13.92
మద్దిపాడు	1173	11.73
నాగులుప్పలపాడు	436	4.36
ఒంగోలు	771	7.70
సంతనూతలపాడు	649	6.48

మంజూరులో పారదర్శకత

గతంలో సభ్యులకు తెలియకుండానే రుణాలు వాడుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ సమస్య లేకుండా సభ్యురాలు, గ్రామ సమాఖ్య సంఘం అథంటికేషన్ తప్పనిసరి చేశారు. రుణం పొందిన సభ్యురాలు లేదా కుటుంబ సభ్యులకు స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు. ఆ ఫోన్ నంబరుతో సంఘం పేరు, ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. డాక్యుమెంటేషన్ పూర్తి చేసిన 48 గంటల్లోనే సభ్యురాలికి రుణం మంజూరవుతుంది. తొలుత సంఘానికి జమ చేసి... ఆ తర్వాత వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. రూ.50 వేల రుణమైతే తిరిగి చెల్లించేందుకు రెండేళ్లు, రూ.లక్ష తీసుకుంటే మూడేళ్ల గడువు విధించారు. 11 శాతం వడ్డీ ఉంటుంది. రుణ వాయిదాలను గ్రామ సమాఖ్య సంఘానికైనా చెల్లించొచ్చు.

అనధికార సర్వీసులపై కొరడా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అక్రమ విద్యుత్తు వాడకందారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఈఈ ఎం. హరిబాబు హెచ్చరించారు. ఒంగోలు మండలంలోని గ్రామాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మొత్తం 40 బృందాలుగా ఏర్పడి 3,018 సర్వీసులను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 74 సర్వీసులను గుర్తించి రూ.4.60 లక్షల మేర అపరాధరుసుము విధించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత రుసుము చెల్లించి అధిక విద్యుత్తు వినియోగ సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. విజిలెన్స్ ఈఈ టి. హైమావతి, డీఈలు టి.శ్రీకాంత్, పాండురంగారావు, ఏఈ డి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

నేడు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని జడ్పీ కాలనీ, శివప్రసాద్ కాలనీ, జర్నలిస్టు కాలనీ, మంగమూరురోడ్డు, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ తదితర ప్రాంతాలకు... బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

అయ్యప్ప స్వామి నగరోత్సవం

చీమకుర్తి: హరిహర క్షేత్రంలో కొలువుదీరిన హరిహర సుత అయ్యప్ప స్వామి నగరోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. రాత్రి... పడి భజన ఉంటుందన్నారు.

5కే రన్ : నాగులుప్పలపాడు: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఏడు గంటలకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తేళ్ల రవికుమార్ తెలిపారు. చదలవాడ నుంచి నాగులుప్పలపాడు వరకు ఇది కొనసాగుతుందన్నారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని... ఔత్సాహికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

12న మండల సమావేశం

కొత్తపట్నం న్యూస్‌టుడే: ఈ నెల 12న మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీపీ అంజిరెడ్డి అధ్యక్షతన కొత్తపట్నం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీకృష్ణ తెలిపారు. స్థానిక సంస్థల ప్రతినిధులతో పాటు మండల స్థాయి అధికారులు తగిన సమాచారంతో హాజరుకావాలని కోరారు.

ఆర్థిక ప్రగతికి ప్రణాళికలు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండల మహిళా సమాఖ్యను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంగళవారం నుంచి ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏపీడీ నీలకంఠారెడ్డి తెలిపారు. అన్ని గ్రామైక్య సంఘాల నుంచి ఒక్కో ప్రతినిధి హాజరయ్యారు. వ్యక్తిగత, కుటుంబ, సంఘాల ఆర్థిక ప్రగతికి అవసరమైన ప్రణాళికల తయారీపై అవగాహన కల్పించారు. డీపీఎం లక్ష్మీరెడ్డి, ఏపీఎం బలగాని శ్రీనివాస ప్రసాద్, మండల అధ్యక్షురాలు వంగివరపు ఏసమ్మ, రామారావు, సుధాకర్, ఝాన్సీ పాల్గొన్నారు.

వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం తగదు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పీపీపీ విధానంలో వైద్య కళాశాలల ఏర్పాటు తగదని మాజీ మంత్రి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. ఈ మేరకు సంతనూతలపాడు నియోజకవర్గంలో చేపట్టిన సంతకాల సేకరణ ప్రతులను... మద్దిపాడులో మంగళవారం ప్రదర్శించారు. వీటిని వైకాపా కార్యాలయానికి తరలించనున్నట్లు తెలిపారు. వాకా కోటిరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ చెంచిరెడ్డి, చీమకుర్తి ఎంపీపీ శ్రీనివాసరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి విద్యాకేంద్రంలో ఆర్వో ప్లాంట్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మంగమూరు రోడ్డులోని సత్యసాయి సమగ్ర విద్యాకేంద్రంలో క్రాంతి ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంటును ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మంగళవారం ప్రారంభించారు. పేద పిల్లల కోసం నిర్వహిస్తున్న విద్యాలయం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కరస్పాండెంట్ పూసపాటి చంద్రశేఖరరెడ్డి, సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మండవ మురళీకృష్ణ, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, విద్యాకేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

ఎన్నాళ్లకెన్నాళ్లకు..!

● జీజీహెచ్ కాలువల్లో పూడికతీత

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో మురుగు సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. నిర్మాణ సమయంలో వాటం లేకుండా కాలువలు నిర్మించడంతో లోపలి మురుగు బయటకు వెళ్లక ఏళ్లుగా సమస్య కొనసాగుతోంది. ముఖ్యంగా ఆసుపత్రి ప్రధాన ద్వారం నుంచి మార్చురీ పక్కనున్న సులభ్ కాంప్లెక్స్ వరకు కాలువ పూడిపోయి... వర్షం పడిన ప్రతిసారీ రహదారిపై నీళ్లు నిలిచిపోతున్నాయి. వైద్య విద్యార్థుల వసతి గృహాలు, వైద్యాధికారుల క్వార్టర్లు, నర్సింగ్ స్కూల్, కళాశాలల నుంచి వచ్చే వాడుక నీరు.. . ట్రంకు రోడ్డు పక్క నుంచి ప్రధాన కాలువలో కలవాల్సి ఉన్నా నిర్మాణాలు సరిగా లేక ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. దీంతో దుర్వాసన, దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల కలెక్టర్ రాజాబాబు ఆసుపత్రి సందర్శనకు రాగా... సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పూడిక తీయించాలని ఆదేశించడంతో మంగళవారం ఆ పనులు చేపట్టారు. ఇవి పూర్తయ్యాక కాలువల్లో ఎత్తుపల్లాలు సరిచేసి మురుగు బయటకు పోయేలా చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ తెలిపారు.

జేసీబీతో కాలువలో పూడిక తొలగింపు

లోక్ అదాలత్ శాశ్వత సభ్యుడి నియామకం

ఒంగోలు అంజయ్యరోడ్డు: లోక్ అదాలత్ జిల్లా శాశ్వత సభ్యుడిగా (పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్) ఒంగోలుకు చెందిన ఎస్‌బీఐ విశ్రాంత మేనేజర్ **సామంతపూడి సుబ్బారావు**ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

సమష్టి కృషితోనే అకృత్యాలకు అడ్డుకట్ట

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: మహిళలపై అకృత్యాలను అరికట్టేందుకు సమష్టి కృషి అవసరమని నరసం అధ్యక్షురాలు తేళ్ల అరుణ పేర్కొన్నారు. వరల్డ్ ఆరెంజ్ డేలో భాగంగా ఒంగోలులోని శక్తిసదన్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. బాలికలు, మహిళలపై హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు ఐక్య రాజ్య సమితి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఆ మేరకు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. బీరం అరుణ, సదన్ సిబ్బంది కనకదుర్గ, శ్రీదేవి, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **కొత్తపట్నం:** పాదర్తిలోని పోలేరమ్మ ఆలయ కూడలిలో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి. **- శ్రీనివాసరావు**

✓: ఆ రోడ్డు ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్నందున వారి దృష్టికి విషయం తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. **- హుస్నారా బేగం, పంచాయతీ కార్యదర్శి**

?: **కొత్తపట్నం:** ఆలూరులో చాన్నాళ్లుగా కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- వినోద్**

✓: పరిశీలించి... అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేస్తాం. **- వేణుగోపాల కృష్ణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో**

దుర్గమ్మ వేడుక

పట్టణంలోని సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి... భవానీ మాత కుంకుమార్చన వేడుక వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, సర్వ మాలధారణ భక్తులు హాజరయ్యారు. - న్యూస్‌టుడే, చీమకుర్తి

హైవే ప్రమాదాల నివారణకు చర్యలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పదహారో నంబరు జాతీయ రహదారిలో భద్రతా పరిస్థితులను ఎన్‌హెచ్ఏఐ అధికారి అనిల్‌తో కలిసి డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. అపసవ్య దిశలో ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించారు. రహదారి మరమ్మతులు చేపడుతున్న చోట హెచ్చరిక బోర్డులు, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. ఎస్సై వెంకటసూర్య, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అధికారులతో చర్చిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఏడాదిగా వీడని చిక్కులు!

నగరంలోని రెవెన్యూకాలనీ - శివాజీనగర్ రహదారి దుస్థితి ఇది. ఎన్నికలకు నెలన్నర రోజుల ముందు సీసీరోడ్డు, కాలువ ఏర్పాటు చేస్తామంటూ అక్కడి నివాసాల మెట్లు తొలగించారు. తరువాత పనులు చేయకుండా వదిలేశారు. దీంతో గత ఏడాది కాలంగా అక్కడి వారు రోడ్డుపైకి వచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నారు. మరొకరి సాయం లేనిదే వృద్ధులు, చిన్నపిల్లలు బయటకు రాలేని పరిస్థితి. వర్షం పడితే దారంతా బురదగా మారి వాహనాలు కూరుకుపోతున్నాయి. రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టిన ఓ వ్యక్తి అభ్యంతరం కారణంగానే పనులు చేపట్టడం లేదన్న విమర్శలున్నాయి. విషయాన్ని మున్సిపల్ ఇంజినీర్ ఏసయ్య దృష్టికి తీసుకువెళ్లగా... రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు



ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఫెన్సింగ్.. భలే యుద్ధకళ

బుచ్చిరెడ్డిపాళెంలో మంగళవారం 69వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 బాల బాలికల ఫెన్సింగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వెంకటరమణయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలను ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని సూచించారు. - న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

ప్రకటన వచ్చేవరకు దీక్ష

కలువాయిని జిల్లాలోనే కొనసాగించాలన్న డిమాండ్‌తో చేస్తున్న నిరసనలు రోజు రోజుకూ ఉద్ధృతమవుతున్నాయి. మంగళవారం కలువాయి బస్టాండ్ కూడలిలో రిలే దీక్షలు ప్రారంభించారు. నెల్లూరు జిల్లాలోనే ఉంచుతామని ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చే వరకు దీక్షలు కొనసాగిస్తామని ఐకాస సభ్యులు స్పష్టం చేశారు. వివిధ గ్రామాల ప్రజలు వీరికి సంఘీభావం తెలిపారు. - న్యూస్‌టుడే, కలువాయి

జిల్లా జడ్జిగా ప్రతిమ ఎంపిక

నెల్లూరు (లీగల్), న్యూస్‌టుడే: నెల్లూరు మొబైల్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న టి.ప్రతిమ జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. సోమవారం హైకోర్టు ప్రకటించిన జిల్లా జడ్జిల పరీక్ష ఫలితాల్లో ఈమె పేరుంది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులిమి అయ్యప్పరెడ్డి, జిల్లా న్యాయవాదులు మంగళవారం అభినందనలు తెలిపారు.

రైతేరాజు 12లో..
బీర.. కాసిందిగా..

అడిగినంత ఇచ్చుకో.. అనుమతులు మరిచిపో!

సీనరేజ్ పేరుతో అక్రమ వసూళ్లు

ఈనాడు, నెల్లూరు

జిల్లాలో మైనింగ్ దోపిడీ ఆగడం లేదు. సీనరేజీ వసూళ్ల బాధ్యతను ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించినా.. అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. పైగా సదరు గుత్తేదారులే వాటిని ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు.. సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

210 మైనింగ్ లీజులు

జిల్లాలో 210 మైనింగ్ లీజులు ఉండగా- వీటిలో క్వార్ట్జ్, మైకా, ఫెల్డ్‌ఫర్, రోడ్డు మెటల్, గ్రావెల్, కలర్ గ్రావెల్ తదితర ఖనిజాలు ఉన్నాయి. ఇందులో 114 మాత్రమే పని చేస్తుండగా- ఏడాదికి రూ. 50 కోట్లపైనే ఆదాయం ఉంటోంది. 2024-25లో రూ. 95.03 కోట్ల వసూళ్ల లక్ష్యం పెట్టుకోగా.. రూ. 57.04 కోట్లు, 2025-26 ఆగస్టు వరకు రూ.14.76 కోట్లు వసూలు చేశారు. తర్వాత ప్రభుత్వం ఈ బాధ్యతను ప్రైవేటుకు అప్పగించింది. అక్టోబరు 8వ తేదీ నుంచి బాధ్యతలు తీసుకున్న సదరు సంస్థ నెలకు రూ. 14 కోట్లు ప్రభుత్వానికి చెల్లించేలా ఒప్పందం చేసుకుంది. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. వసూళ్లు చేస్తోంది.

అంతా మా ఇష్టమన్నట్లు..

రుద్రకోటలోని లాటరైట్ మైన్‌లో అనధికార తవ్వకాలు

రుద్రకోట సమీపంలో మూడు భారీ యంత్రాలతో గ్రావెల్ తవ్వి.. తరలిస్తున్నారు. ఇక్కడ అనధికారికంగా సదరు గుత్తేదారు సంస్థ నిర్వాహకులే అనుమతి ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. నాగంబొట్ల వారి కండ్రిక దగ్గర ఎలాంటి అనుమతి లేదు. గత ప్రభుత్వంలో అక్రమ గ్రావెల్ తవ్వకాల కేసులో కీలకంగా ఉన్న ఓ వ్యక్తి.. నెల్లూరులోని లేఅవుట్లకు తరలిస్తున్నారు. ఇతడినీ వారే ప్రోత్సహిస్తున్నారని. అలా వెళుతున్న ట్రాక్టర్ల దగ్గర ట్రక్కుకు రూ. 700, టిప్పర్ల వద్ద రూ. 2,500 నుంచి రూ.మూడు వేల వరకు వసూలు చేస్తున్నారని సమాచారం. పైగా కాంట్రాక్ట్ పొందిన సంస్థ సరైన బిల్లులు ఇవ్వడం లేదు.

● దీనిపై జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అనుమతి ఉన్న లీజుల్లో జరిగే తవ్వకాల నుంచి మాత్రమే సీనరేజీ వసూలు చేయాలన్నారు. అక్రమ తవ్వకాలు చేయకూడదని, వాటికి అనుమతి ఇచ్చే అధికారం కూడా ప్రైవేటు సంస్థకు లేదన్నారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కోనారెడ్డిగుంట కన్నీరు

మొత్తంగా ఊరు ఖాళీ

అల్లూరు, న్యూస్‌టుడే: ఆ పల్లెలో ఎద్దుల గంటలు మూగబోయాయి. పశువుల రంకెలు మాయమయ్యాయి. పచ్చని పొలాలు బీడుగా మారాయి. అంతేకాదు.. పిల్లల జాడ.. కూడళ్లలో పెద్దలు ముచ్చట్లు లేక వీధులన్నీ నిర్మానుష్యమయ్యాయి. ఒక్క మాటలో చెప్పాలంటే మొత్తంగా పల్లె ఖాళీ అయింది. ఇదీ అల్లూరు నగర పంచాయతీలోని కోనారెడ్డి గుంట కథ.

నాడు వంద కుటుంబాలతో..

కోనారెడ్డి గుంటలో సుమారు వంద కుటుంబాలు ఉండేవి. ఇక్కడి వారికి వ్యవసాయం, కూలి పనులే జీవనాధారం. కల్లుగీత కార్మికులు ఎక్కువే. కాలక్రమంలో పనులు తగ్గిపోయి.. జీవనం భారమైంది. పైగా గ్రామంలో సౌకర్యాలు కూడా లేవు. కనీసం రహదారులు కూడా లేవు. ఏ చిన్న అవసరానికైనా అల్లూరు రావాల్సిందే. దాంతో ఒక్కో కుటుంబం ఊరొదిలిపోయింది. మొత్తంగా ఖాళీ అయింది. దీంతో ఇక్కడ నివాసాలు కబ్జాకు గురికాకుండా నగర పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఎంతో సందడిగా ఉన్న ప్రాంతం.. నేడు నిర్మానుష్యంగా మారడం చూస్తే బాధ వేస్తోందని ఓ గీత కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు.

సర్వీసు ఇనాం.. సవాళ్లు అనేకం!

న్యూస్‌టుడే, సంగం

చేజర్లలో దేవాదాయశాఖ అధికారుల పరిశీలన

జిల్లాలో సర్వీసు ఇనాం భూముల స్థితిగతుల లెక్క తేల్చడంపై యంత్రాంగం దృష్టిసారించింది. ఇప్పటికే ఆ మేరకు పరిశీలన మొదలు పెట్టింది. జిల్లాలో చిన్నవి, పెద్దవి కలిపి 1818 ఆలయాలు ఉండగా- వీటిలో 12 మండలాల్లోని దేవస్థానాల్లో సేవలందించే(పనిబాటల) వారికి గతంలో దేవాదాయశాఖ 755.81 ఎకరాలు అందించింది. ఇందులో అత్యధికం అన్యాక్రాంతం కాగా- కొన్నింటిపై పట్టాలు కూడా పుట్టుకొచ్చాయి. ప్రస్తుతం వీటిని గాడిలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించి.. రెవెన్యూ, దేవాదాయశాఖలతో సంయుక్త పరిశీలన చేయిస్తోంది.

ఇదీ సంగతి
- సర్వీసు ఇనాం భూములు ఉన్న మండలాలు: 12
- మండలాలు: సంగం, చేజర్ల, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, అల్లూరు, నెల్లూరు నగరం, ఇందుకూరుపేట, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, జలదంకి, లింగసముద్రం, కందుకూరు
- విస్తీర్ణం(సుమారుగా): 755.81 ఎకరాలు
- విలువ అంచనా: రూ.కోట్లలోనే..

ఈ భూములను విక్రయించేందుకు, ఇతరుల పేర్లపైకి బదలాయించేందుకు వీలులేదు. ఉచితంగా సాగు చేసుకుని.. జీవనోపాధి పొందుతూ.. ఆలయంలో సేవలందించాలి. అప్పట్లో మెట్టగా ఉన్నా.. కాలక్రమంలో విద్యుత్తు, సాగునీటి సదుపాయం లభించడంతో.. అత్యధికం మాగాణిగా మారాయి. చాలా వరకు అన్యాక్రాంతం కావడంతో పాటు ఏకంగా క్రయ విక్రయాలు కూడా జరిగిపోయాయి.

కాలక్రమంలో...

ఆలయాల్లో పలు రకాల పనులు చేసేవారికి దశాబ్దాల కిందట వేతనాలు నామమాత్రంగానే ఉండేవి. దాంతో వారి జీవనం సాఫీగా సాగేందుకు మెట్ట, మాగాణి భూములను అందించింది. వీటిని సర్వీసు ఇనాంగా గుర్తించింది.

ఇప్పటి వరకు చర్యలు లేవు..

ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు. మరోవైపు ఈ లావాదేవీల్లో వివాదాలు ఏర్పడి.. వ్యవహారాలు సుప్రీంకోర్టు వరకు వెళ్లాయి. అక్కడా దేవాదాయశాఖకు అనుకూలంగా తీర్పురావడంతో.. ప్రభుత్వం వీటి స్థితిగతులపై పరిశీలనకు ఆదేశాలు ఇచ్చింది. మంత్రులతో ప్రత్యేకంగా కమిటీ వేసి.. నిర్ణయం తీసుకోనుంది. దీనిపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆ వివరాలు సేకరిస్తున్నామని.. ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

లోపం.. అక్కడా? ఇక్కడా!

ప్రహసనంగా గృహ లబ్ధిదారుల సర్వే!

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

జిల్లాలో ఇల్లు లేని వారి గుర్తింపునకు నిర్వహించిన సర్వేలో లోపాలు ఉన్నాయని.. కొన్ని గ్రామాల్లో తిరిగి చేయాలని రాష్ట్ర అధికారులు ఆదేశించగా- పాతవారికే తిరిగి ఆ బాధ్యతలు అప్పగించడంపై తీవ్ర విమర్శలు నెలకొన్నాయి. 37 మండలాల పరిధిలోని 722 పంచాయతీల్లో నిరుపేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ కల్పన పథకం కింద ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించి.. సర్వే చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. ఆ బాధ్యతను పంచాయతీరాజ్ పరిధిలో.. గ్రామ సచివాలయాల్లో పనిచేసే 450 సహాయ ఇంజినీర్లకు అప్పగించారు. వీరంతా గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు పంపించారు.

పొదలకూరులో సర్వే చేస్తున్న సహాయ ఇంజినీర్లు

47,036 మందిపై అభ్యంతరం

సర్వేలో భాగంగా 60,382 మంది వివరాలను రాష్ట్ర అధికారులకు పంపగా.. 47,036 మందిపై సందేహాలు వ్యక్తం చేస్తూ.. తిరిగి వారి వద్దకు వెళ్లి తనిఖీలు చేయమని ఉన్నతాధికారులు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ ఏఈలు, వారి సిబ్బంది తొలుత జరిగిన సర్వేపై తనిఖీ చేయాల్సి ఉండగా.. ముందుగా సర్వే చేసి లోపాలకు కారణమైన సహాయ ఇంజినీర్లకే ఆ బాధ్యతలు అప్పగించడం గమనార్హం.

ఉన్నతాధికారులకు వివరిస్తాం

- వై.కోటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ

ఇల్లు లేని వారిపై సర్వే పూర్తయింది. అందులో జరిగిన లోపాల సవరణకు హౌసింగ్ అధికారులు పరిశీలన చేయాల్సి ఉంది. కానీ, మొదట సర్వే చేసిన వారే తిరిగి తనిఖీ చేయిస్తున్నట్లు మా దృష్టికి తెచ్చారు. కలెక్టర్, ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరిస్తాం.

గ్యాస్ దందా.. ఆపేదుందా!

హోటళ్లలో రాయితీ సిలిండర్ల వినియోగం

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

దుకాణంలో గృహ అవసరాల సిలిండరు

జిల్లాలో గ్యాస్ దందాకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. నిబంధనలకు విరుద్ధంగా సిలిండర్లను విక్రయిస్తున్నారు. గృహ వినియోగదారుల సిలిండర్లు దారిమళ్లుతున్నాయి. నగరం, పట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా హోటళ్లు, వెల్డింగ్ షాపులు, స్వీట్లు, ఆహార పదార్థాలు తయారు చేసే దుకాణాల్లో యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్‌లు నేరుగా వారికి అవసరమైన మేర విక్రయిస్తున్నారు. సిలిండరు ధరల రూ. 890 ఉండగా.. వ్యాపారులకు రూ. 1100కు అమ్ముతున్నారు. కొన్నిచోట్ల అయిదు కిలోల గ్యాస్ సిలిండర్లలో నింపి కొందరు సొమ్ము చేసుకుంటున్నాయి.

● గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల గ్యాస్ బండ ధర రూ.890 కాగా.. వాణిజ్య అవసరాలకు వాడే 19కిలోల సిలిండరు ధర రూ.1800 వరకు ఉంది. భారీ వ్యత్యాసం ఉండటం వల్ల వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ ఏజెన్సీల నుంచి గృహ వినియోగ సిలిండర్లను రూ.1100 నుంచి రూ.1200కు కొనుగోలు చేస్తున్నారు. వీధుల్లో తోపుడు బండ్లపై టిఫిన్ విక్రయించే దుకాణాల నుంచి పెద్దపెద్ద హోటళ్ల వరకు గృహ అవసరాల సిలిండర్లనే వినియోగిస్తుండటం గమనార్హం. జిల్లాలో కేవలం వాణిజ్య గ్యాస్ కనెక్షన్లు 2,616 ఉన్నాయి.

● జిల్లా వ్యాప్తంగా దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నామని పౌరసరఫరాలశాఖ ఇన్‌ఛార్జి అధికారిణి లీలారాణి తెలిపారు. మరింత నిఘా పెట్టి తనిఖీలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇదీ సంగతి..

సాధారణ గ్యాస్ కనెక్షన్లు	4,64,871
దీపం	2,67.421
ఉజ్వల	18,986
సీఎస్ఆర్	33,589
వాణిజ్య	2,616

మరో భారీ వర్ష సూచనతో అప్రమత్తం

దెబ్బతిన్న పొర్లుకట్టను పరిశీలిస్తున్న దేశినాయక్ తదితరులు

సంగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికతో అప్రమత్తంగా ఉన్నామని జల వనరులశాఖ ఎస్ఈ దేశినాయక్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన సంగం బ్యారేజీ దిగువన ఇటీవలి వర్షాలు, పెన్నా వరదలకు దెబ్బతిన్న పొర్లుకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పొర్లుకట్ట పటిష్ఠతకు తెలుగుగంగ విభాగం ఆధ్వర్యంలో రూ. 4 కోట్లతో ప్రతిపాదనలు చేశారని, మంజూరైతే వెంటనే పనులు చేస్తారన్నారు. లేనిపక్షంలో తాము తిరిగి ప్రతిపాదనలు పంపుతామన్నారు. పెన్నానదికి ఇరువైపులా పలుచోట్ల దెబ్బతిన్న పొర్లుకట్టల మరమ్మతుల కోసం రూ. 530 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఇటీవల వరద నష్టం పనులకు కలెక్టర్ అనుమతులు మంజూరు చేశారని.. కాలువల్లో నీటి సరఫరా ఆగిన తర్వాత చేస్తామన్నారు. చెరువుల రక్షణకు ముందుగా యంత్రాలు, ఇసుక బస్తాలు సిద్ధం చేస్తామని, కలుజుల ద్వారా నీరు సులువుగా దిగువకు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సాగునీటి నిర్వహణకు పొరుగుసేవల సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పల్లె రోడ్లకు మహర్దశ

బోగోలు మండలం సాంబశివపురానికి ఎంసీ రోడ్డు నుంచి వెళ్లే రహదారి ఇది. కొన్నేళ్లుగా మరమ్మతులు లేక ఇలా అధ్వానంగా మారింది. అంచులు మట్టి కోసుకుని పోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం 2.596 కి.మీ. మేర అభివృద్ధికి రూ. 1.43 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

అన్నగారిపాళెం రోడ్డు నుంచి అన్నగారిపాళెం నిడింపల్లి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు ఇది. వర్షం పడితే చాలు.. అటువైపు వెళ్లేందుకు గ్రామస్థులు అల్లాడిపోతున్నారు. దీని బాగుకు రూ. 2.93 కోట్లు మంజూరు చేసింది. సుమారు 5.32 కి.మీ. మేర చక్కదిద్దనున్నారు.

ఈనాడు, నెల్లూరు

జిల్లాలో అధ్వానంగా మారిన పంచాయతీరాజ్ రోడ్లకు మహర్దశ పట్టింది. వాటికి మరమ్మతులు చేయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ పథకం స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(సాస్కి) నిధులు రూ. 76.34 కోట్లతో 155.28 కి.మీ. పొడవైన 38 రహదారులను అభివృద్ధి చేయనుంది. జియో రూరల్ రోడ్స్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా దెబ్బతిన్న వాటి సమాచారాన్ని క్రోడీకరించి.. పనులు మంజూరు చేశారు. మరమ్మతులు చేయడం ద్వారా ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్న వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. దీనిపై గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మొత్తంగా ఇలా..

నియోజకవర్గం	పనులు	పొడవు	నిధులు (రూ.కోట్లలో)
ఆత్మకూరు	8	44.56	20.59
కందుకూరు	5	29.22	11.43
కావలి	6	19.14	10.06
కోవూరు	6	17.55	10.24
నెల్లూరు రూరల్	2	2.51	0.95
సర్వేపల్లి	5	21.35	11.45
ఉదయగిరి	4	15.7	8.73
వెంకటగిరి	3	5.25	2.89

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోండి: ఐజీ

నెల్లూరు(నేర విభాగం), పొదలకూరు, రాపూరు, న్యూస్‌టుడే: జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. నగరంలోని వేదాయపాలెం, నెల్లూరుగ్రామీణం, పొదలకూరు, రాపూరు పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు. రౌడీ, సస్పెక్ట్ షీటర్లు, భూ ఆక్రమణదారులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. గంజాయి విక్రయాలపై కేసులు నమోదు చేసి నెట్‌వర్క్‌ను పూర్తిగా రద్దు చేయాలన్నారు. తనిఖీల్లో ఎస్పీ అజిత వేజెండ్ల, స్పెషల్ బ్రాంచ్ సీఐలు, స్థానిక సీఐలు పాల్గొన్నారు. అంతకుముందు ఎస్పీతో కలిసి పెంచలకోన పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు.

వేదాయపాలెంలో పోలీసులతో మాట్లాడుతున్న ఐజీ

వన్యప్రాణుల గణన ప్రారంభం

నెల్లూరు(అటవీ విభాగం), న్యూస్‌టుడే: జిల్లా అటవీశాఖలో వన్యప్రాణుల లెక్కింపు మంగళవారం ప్రారంభమైంది. తొలి మూడు రోజులు మాంసాహార జంతువుల లెక్కింపు జరగనుంది. జిల్లాలోని అన్ని రేంజర్ల పరిధిలో కార్యక్రమం ప్రారంభమైంది. ఆయా ప్రాంతాల ఎఫ్‌బీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి జంతువుల పాద ముద్రలు, ఇతర గుర్తులు సేకరించారు. పరిశీలించిన ప్రాంతాన్ని, ఆధారాలను యాప్ ద్వారా ఉన్నతాధికారులకు నివేదించారు.

రైతన్నకు దన్నుగా..

వరి విత్తనాల అందజేత

న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మనుబోలు

మనుబోలులో రైతులకు రాయితీ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

దిత్వా తుపాను కారణంగా నష్టపోయిన రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం దన్నుగా నిలిచి.. రాయితీపై విత్తనాలు అందించేందుకు చర్యలు చేపట్టింది. తుపాను కారణంగా 21 మండలాల్లోని 215 గ్రామాల్లో పలు పంటలు, నారుమడులు దెబ్బతిన్నాయి. జిల్లా వ్యవసాయశాఖ నష్ట వివరాలను సేకరించింది. మొత్తంగా 11,484 ఎకరాల్లో వరి పైరు, సెనగ, మినుము, వేరుసెనగ, మొక్కజొన్న పంటలు దెబ్బతినగా, 5,087.5 ఎకరాల్లో నారుమడులు నీటమునిగినట్లు ప్రాథమిక నివేదికలు తయారు చేసింది.

80శాతం రాయితీపై..

రైతులు మళ్లీ నారు పోసేందుకు వారికి రాయితీపై విత్తనాలను అందజేయాలని జిల్లా వ్యవసాయశాఖ పంపిన నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 80శాతం రాయితీపై విత్తనాలను అందించాలని నిర్ణయించింది. ఈ సీజన్‌లో రైతాంగం ఎక్కువగా సాగుకు ఎంచుకున్న రకాలు ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం-1638 వరి విత్తనాలు 14,940.5 క్వింటాళ్లు, వేరుసెనగ(టీసీజీఎస్-1694) 150 క్వింటాళ్లు విత్తనాలను తుపాను ప్రభావిత గ్రామాల రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేశారు. బాధిత రైతులకు రాయితీపై విత్తనాలను అందిస్తామని వ్యవసాయశాఖ జేడీ పి.సత్యవాణి తెలిపారు.

నిబంధనలు.. క్వారీల్లో కప్పెట్టి!

న్యూస్‌టుడే, దుత్తలూరు

బండకిందపల్లి- నర్రవాడ రహదారి దుస్థితి

క్వారీల నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. ఒప్పందాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో పర్యావరణం దెబ్బతినడంతో పాటు వాహనాల రాకపోకల సమయంలో రహదారులు ఛిద్రమై.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

కంకర తవ్వకాలకు..

దుత్తలూరు మండలం బండకిందపల్లిలో కంకర తవ్వకాలకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఇక్కడ మూడు క్వారీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. గ్రామసభల్లో క్వారీ ప్రాంతాల్లోని గ్రామస్థులకు రోడ్లు, తాగునీటి వసతులు కల్పిస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. కాలుష్య రహితంగా కార్యకలాపాలు నిర్వహిస్తామని, సమీప పొలాలపై దుమ్ము, ధూళి పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఒప్పందం చేసుకున్నారు. ఆచరణ విషయానికి వచ్చేసరికి అవన్నీ.. నీటిమీద రాతలే అయ్యాయి. బండకిందపల్లి- నర్రవాడ, దుత్తలూరు- వింజమూరు వైపు నిత్యం పదుల సంఖ్యలో లారీలు తిరుగుతుండగా.. వాటి ధాటికి రహదారులు రూపుకోల్పోయాయి.

పంటలకు నష్టం

మరోవైపు దుమ్ము, ధూళి కారణంగా పంటలు దెబ్బతిని.. రైతులు నష్టపోతున్నారు. కంకర లారీలు వెళ్లే రహదారుల వెంట వరితో పాటు మిరప, సెనగ, మినుము తదితర పంటలు సాగు చేస్తున్నారు. దుమ్ము కారణంగా పంటలు రంగు మారడంతో.. వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు.

నిత్యం అవస్థలు

కంకర లారీలతో నిత్యం యాతన అనుభవిస్తున్నాం. లారీల రాకపోకల సమయంలో రేగుతున్న దుమ్ముతో శ్వాసకోశ వ్యాధులకూ గురవుతున్నాం.
- రమణయ్య, స్థానికుడు

చర్యలు తీసుకుంటాం

క్వారీల యజమానులు నిబంధనలు పాటించాల్సిందే. గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిందే. దెబ్బతిన్న రహదారులనూ వారు బాగు చేయించాలి. ఆ మేరకు చర్యలు తీసుకుంటాం.
- శ్రీనివాసరావు, ఏడీ గనులశాఖ

ఉత్తరక్రియలు

మా ఇంటి దైవం,
ఎంతో మంది విద్యార్థులకువరం..
మా అభివృద్ధికి మార్గదర్శకం
మా గుండెల్లో నిలిచిపోయావు కలకాలం..
భర్త: పసుమర్తి రామదాసు
మరియు కుటుంబ సభ్యులు
పెద్దకర్మ
తేది: 11-12-2025 గురువారం
శ్రీమతి పసుమర్తి లక్ష్మీకాంతమ్మ గారు
Rtd. Head Mistress
జననం: 24-03-1943 మరణం: 05-12-2025

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పుట్టినరోజు శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, సంస్మరణ
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

కాలువలు.. కన్నీళ్లు!

పూడికతో పారని నీరు

పంటల సీజను ప్రారంభమైంది. రైతులు నార్లు పోస్తున్నారు. మరోవైపు నాట్లకు సిద్ధమవుతున్నారు. వీరిని నీటి సమస్య వెంటాడుతోంది. చెరువుల నుంచి పొలాలకు వచ్చే దారి కనిపించడం లేదు. ఇవి పూడుకుపోవడంతో ప్రవాహం సాగని పరిస్థితి నెలకొంది. కొన్నింటిని బాగు చేయాలని పనులు ప్రారంభించి అర్ధాంతరంగా ఆపేశారు. దీంతో పంటలు పండుతాయా లేదా అని రైతన్నలు నిర్వేదానికి గురవుతున్నారు.

– న్యూస్‌టుడే, వరికుంటపాడు, అల్లూరు, కలిగిరి, జలదంకి

నీరు వచ్చేదెప్పుడో!

గండిపాలెం జలాశయం ద్వారా చివరి ఆయకట్టుకు నీరు అందడం కష్టంగా మారింది. జలాశయం కుడి, ఎడమ కాలువల పరిధిలో 17 డిస్ట్రిబ్యూటరీల ద్వారా వరికుంటపాడు, ఉదయగిరి మండలాలకు చెందిన 16 వేల ఎకరాలకు సాగు నీరందించాల్సి ఉంది. నాలుగో నంబరు కాలువ ఎక్కడికక్కడే పగిలిపోయి అధ్వానంగా ఉంది. అయిదో నంబరు కాలువ నుంచి వరికుంటపాడు, కనియంపాడు, జడదేవి చెరువులకు నీరందించాల్సిన లింకు కాలువలు కంపచెట్లు, పూడికతో నిండిపోయాయి. వీటిలో నీరంతా వృథాగా పోతుంది. మరమ్మతులకు గురైన చోట చేయిస్తున్నామని ప్రాజెక్టు డీఈఈ కందుకూరి చంద్రమౌళి తెలిపారు. అయిదో నంబరు కాలువ వద్ద ఉండే లింకు కెనాల్‌లో పేరుకుపోయిన పూడికను తొలగించి చివరి ఆయకట్టుకు త్వరలో నీరు అందిస్తామని వివరించారు.

కంపచెట్లతో నిండిన వరికుంటపాడు చెరువు కాలువ

ప్రవాహనికి అడ్డుగా పెరిగిన ఆకు

సాగని ప్రవాహం

అల్లూరు డెల్టాలో సాగునీటి కాలువల్లో గుర్రపు డెక్క ప్రవాహానికి అడ్డుగా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న పొలాలకు నీరు సరఫరా కావాల్సి ఉంది. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం నాట్లు వేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. నీటి అవసరాలు పెరిగాయి. రాబోయే కాలంలో ఎక్కువగా ఉంటాయి. కాలువల్లో పూడిక తొలగిస్తే సమస్యలు ఉండవని రైతులు కోరుతున్నారు.

ఎక్కడ చూసినా..

కలిగిరి మండలంలోని 48 చెరువుల్లోకి నిండుగా నీరు చేరింది. వాటి పరిధిలో సుమారు తొమ్మిది వేల ఎకరాల్లో వరి సాగుకు రైతులు సిద్ధమయ్యారు. కాలువలు దారుణంగా ఉన్నాయి. పూడిక, గడ్డితో తూముల నుంచి వచ్చిన నీరు ముందుకు పోవడం లేదు. దీంతో నాట్లు వేస్తున్న రైతులు పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. తప్పని పరిస్థితుల్లో రైతులు చందాలు వేసుకుని పూడి కతీత పనులు చేయిస్తున్నారు. వారు శ్రమదానం కూడా చేస్తున్నారు.

అధ్వానంగా పంట కాలువ

ఏళ్లుగా తీయక..

కొన్నేళ్లుగా పూడికతీత పనులు చేపట్టకపోవడంతో పూడిక, పిచ్చిమొక్కలతో పూడుకుపోయి కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. వీటిని చూసిన రైతుల గుండె చెరువవుతోంది. జలదంకి పెద్ద చెరువు కాలువలు పిచ్చి మొక్కలు, పూడికతో నిండిపోయాయి. ఎకరాకు కొంత మేరకు నగదు వసూలు చేసుకొని, పూడికతీత పనులు చేపట్టాలంటే పెను భారంగా మారిందని రైతులు వాపోతున్నారు.

జలదంకి చెరువు దిగువన ఇలా..

ప్రభుత్వ భవనాలు 99 ఏళ్ల లీజుకివ్వొద్దు

కలెక్టర్‌కు విన్నవించిన వెంకన్నపురం గ్రామస్థులు

కొడవలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిధుల ద్వారా వెంకన్నపురంలో నిర్మించిన ఎస్సీ, బీసీ కమ్యూనిటీ భవనాలు, తితిదే కల్యాణ మండపం, డైనింగ్ హాల్, మహిళా భవనాలు అయిదు భవనాలను లీజుకివ్వడం ఆపాలని సర్పంచి బండి పెంచలయ్య, గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు. వెంకన్నపురంలో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి హాజరైన కలెక్టర్‌కు సర్పంచి పెంచలయ్య, గ్రామస్థులు కొన్ని అభ్యంతరాలు తెలిపారు. కేవలం ఏడాదికి వెయ్యి రూపాయల చొప్పున 33 ఏళ్లకు లీజుకు కావాలని, మరో రెండు పర్యాయాలు పొడిగించేలా కృష్ణయ్య బావమరిది ప్రసాద్ ప్రభుత్వానికి కోరడంతో దానిని పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, కలెక్టర్, డీపీవోలకు పంపించారన్నారు. అక్కడి నుంచి పంచాయతీ తీర్మానం కోసం తమ వద్దకు వచ్చిందని, ఇలా చేయడం తగదని సోమవారం గ్రీవెన్స్‌లో కూడా తెలియజేశామని వివరించారు. వర్షం పడితే అరుంధతీవాడ మునిగిపోతుందని, వారికి ఈ భవనాలు ఉపయోగపడుతుందని చెప్పారు. చుట్టుపక్కల గ్రామస్థులు సైతం వీటిపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న ఇబ్బందులు తప్పుతాయని వివరించారు. ఈ ప్రాంత సమీపంలో దగదర్తి విమానాశ్రయం, కొడవలూరులో ఏపీఐఐసీ పార్కు ఉన్నాయని పేర్కొన్నారు. ఏపీపీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. అత్యుత్తమైన బోధన ప్రభుత్వ పాఠశాలలో ఉందని పేర్కొన్నారు.

కలెక్టర్ హిమాన్షుశుక్లాతో మాట్లాడుతున్న గ్రామస్థులు

బీర.. కాసిందిగా..

న్యూస్‌టుడే, వింజమూరు

గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన మహిళా రైతు అచ్చేలు పద్మ బీర సాగులో లాభాలు పండిస్తున్నారు. మూడెకరాల్లో సేద్యం పనుల అనంతరం బోదెలు తీయించారు. మల్చింగ్ షీట్ పరిచారు. నీరు పెట్టేందుకు డ్రిప్ విధానాన్ని ఏర్పాటుచేశారు. నేచీ రకం బీర విత్తనాలు తెచ్చి అక్టోబరు మొదటి వారంలో నాటారు. 35 రోజులకు పంట కాపు వస్తోంది. ఒక్కో కోతకు సగటున టన్ను వరకు దిగుబడి వస్తోంది. కేజీ రూ.30 వరకు విక్రయిస్తున్నారు. 10టన్నులు దిగుబడి వస్తుందని అంచనా. ఇంతకు ముందు చేసిన సాగులో ఎకరాకు 10 టన్నులు రాగా అన్ని ఖర్చులు పోను ఎకరాకు రూ.లక్ష ఆదాయం వచ్చింది. పద్మ మాట్లాడుతూ చీడపీడలు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. కోసిన కాయలు బాక్సుల్లో కలిగిరి మండలం నాగిరెడ్డిపాలెం పంపిస్తే అక్కడి నుంచి నెల్లూరు మార్కెట్‌కు పంపామన్నారు.

తోటలో అచ్చేలు పద్మ

వర్షాకాలం.. సంరక్షణ అవశ్యం

చేజర్ల, న్యూస్‌టుడే: వర్షాల నేపథ్యంలో పంటల సంరక్షణకు యాజమాన్య పద్ధతులు పాటించాలని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ లలితాశివజ్యోతి సూచించారు. వరి, వేరుసెనగ, నిమ్మ, అపరాల్లో తీసుకోవాల్సిన చర్యలను ఆమె వివరించారు.

వరి: నారుమడిలో నీరునిల్వ లేకుండా సెంటుకు కిలో చొప్పున యూరియా, పొటాష్ వేయాలి. కుళ్లు తెగులు రాకుండా లీటరు నీటికి రెండు గ్రాముల కార్బండిజం+ మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలి.

మినుము, పెసర: సూక్ష్మపోషక లోపాల సమస్య రాకుండా పొలంలో నీరు తొలగించి లీటరు నీటిలో ఐదు గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్, గ్రాము నిమ్మ ఉప్పు, 10 గ్రాముల యూరియా కలిపి పిచికారీ చేయాలి. వారం తరువాత లీటరు నీటిలో 10 గ్రాముల 19:19:19 కలిపి పంట మొత్తానికి కొట్టాలి. మచ్చ తెగులు రాకుండా లీటరు నీటికి రెండు గ్రాముల హెక్సాకొనజోల్, లేదా గ్రాము ప్రోపికొనజోల్ కలిపి చల్లాలి. పూత పిందెకు పురుగులు ఆశించకుండా తగిన రసాయనాలు చల్లాలి. సెనగ విత్తే రైతులు వైట్‌వాక్స్ పవర్ రసాయనంతో విత్తనశుద్ధి చేసి నాటాలి.

నిమ్మ: గజ్జి, వేరుకుళ్లు వ్యాపించే అవకాశాలు ఉన్నందున లీటరు నీటికి రెండు గ్రాముల కార్బండిజం మందు కలిపిన ద్రావణాన్ని చెట్టుకు 20 లీటర్ల వంతున పోయాలి. గజ్జి నివారణకు పది లీటర్ల నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు+ స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము కలిపిన నీటిని చెట్టు తడిచేలా చల్లాలి.

లలితా శివజ్యోతి

ఆకు కూరలు కాసుల పంటలు

అల్లూరు, న్యూస్‌టుడే : ఆకు కూరల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు మండలంలోని పల్లిపాడు ప్రాంతానికి చెందిన హజరత్తయ్య. ఆయనకున్న ఎకరంలో సాగుచేసి నెలకు రూ.20 వేలు సంపాదిస్తున్నారు. సాగుకు ముందుగా పొలాన్ని రెండుసార్లు సేద్యం చేయించారు. అనంతరం మడులుగా ఏర్పాటు చేసుకున్నారు. తోటకూర, గోంగూర, మెంతికూర, పాలకూర విత్తనాలు తీసుకొచ్చారు. ఇందుకు రూ. రెండు వేలయ్యాయి. మడుల్లో విత్తనాలు చల్లి రోజూ నీరు పెట్టారు. దశల వారీగా ఆకు కూరలు అమ్మకాలకు వచ్చాయి. రోజుకి రూ. వెయ్యి వరకు రాబడి వచ్చింది. ఇలా నెలకు రూ.30 వేలు వరకు వచ్చాయి. ఖర్చులు రూ.10 వేలు పోగా ఆదాయంగా రూ.20 వేల వరకు మిగిలాయి. ఆకు కూరలకు సంవత్సరమంతా డిమాండ్ ఉండడంతో ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు వివరించారు.

రైతేరాజు

బొప్పాయి సిరులోయి!

బొప్పాయి సాగులో లాభాలు సాధించారు కలిగిరికి చెందిన మేదరమెట్ల వెంకటేశ్వర్లు. రెండు దశాబ్దాలుగా వేస్తున్నారు. ఏడాదికి ఎకరాకు రూ. రెండు లక్షల వరకు ఆదాయం సాధిస్తున్నారు. ముందుగా సేద్యం చేశారు. మల్చింగ్ షీటు వేశారు. మార్కెట్లో డిమాండ్ ఉండే రకం తైవాన్ 786 రకం మొక్కలను అనంతపురం ప్రాంతం నుంచి ఒక్కొక్కటి రూ.18 లెక్కన కొనుగోలు చేసి.. ఎకరాకు 1200 నాటాడు. దుక్కిలో ముందుగా ఐదు బస్తాలు డీఏపీ, పొటాష్ ఎరువులు చల్లారు. రెండు నెలల వరకు పోషకాలు, రసాయన మందులను వాడారు. నాటిన 45 రోజులకు పూత దశకు వచ్చింది. ఏడు నెలలకు మొదటి కోతకు వచ్చింది. సుమారు 30 టన్నుల వరకు దిగుబడి వచ్చింది. టన్ను రూ.9 వేల చొప్పున అమ్మకాలు చేయగా.. రూ.2.7 లక్షల రాబడి సమకూరింది. ఇందులో పెట్టుబడి రూపంలో రూ.70 వేలు పోను ఆదాయంగా రూ. రెండు లక్షల వరకు మిగిలాయి. – న్యూస్‌టుడే, కలిగిరి

వెంకటేశ్వర్లు

చేపల పెంపకం.. ఎలా చేయాలంటే!

న్యూస్‌టుడే, వరికుంటపాడు

చేపల పెంపకం ప్రధానంగా మంచినీటి చెరువుల్లో చేసుకోవచ్చు. మంచి దిగుబడి పొందాలంటే రైతులు నీటి నాణ్యత నిర్వహణ మేత యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఆదాయం వస్తోంది. చెరువులో ప్లాంక్టాన్ అభివృద్ధికి సేంద్రియ ఎరువుల వినియోగంతో సహజ మేతను పెంపొందించి వేస్తే చేపల ఎదుగుదల బాగుంటుంది. అధిక దిగుబడులు. లాభాలు వస్తాయని కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త హరిసాదు తెలిపారు.

నీటి యాజమాన్యం

చెరువు నీటి పీహెచ్ విలువ 7.8- 8.5 మధ్య ఉండాలి. నిత్యం ఉదయం సాయంత్రం పీహెచ్ మార్పు 0.4 కంటె ఎక్కువ కాకుండా చూసుకోవాలి. నీటిలో కరిగే ఆక్సిజన్ కనీసం 5 పీపీఎం కంటె తక్కువ కాకూడదు. అల్కలినిటీ 100-200 మధ్య ఉంటే మేలు. చెరువులో అయనీకరణ చెందని అమ్మోనియా 0.1 పీపీఎం మించకుండా చూసుకోవాలి. హైడ్రోజన్ సల్ఫేట్ వంటి విషవాయువులు ఏర్పడకుండా చెరువులు శుభ్రంగా నీటి నాణ్యతా ప్రమాణాలు సక్రమంగా ఉండాలి.

మేత నాణ్యతగా ఉంటే..

రైతులు ప్రధానంగా మేత నాణ్యత విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ముఖ్యంగా నూనె తీసిన తౌడులో సెల్యులోజ్ 5 శాతం మించకుండా చూసుకోవాలి. తరక, పొట్టు వంటి వ్యర్థాలను కలిపే కారణంగా సెల్యులోజ్ 20 శాతం వరకు పెరిగితే చేపల ఎదుగుదలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. 15 రోజులకో సారి ఫెర్మెంటెడ్ మేత మిశ్రమం వంటివి వేస్తే ఎదుగుదల వస్తోంది.

పేను సమస్య నివారణ

చెరువు గట్ల వెంబడి గడ్డిని తొలగించడం ద్వారా పేను గుడ్లు పెట్టే ప్రదేశాలు తగ్గుతాయి. గుడ్లు పెట్టేలా ఉండే వస్తువులను ఉంచి పెట్టిన వెంటనే తొలగించాలి. పేను సమస్య అధికంగా ఉన్నప్పుడు నాణ్యమైన రసాయనాల ద్వారా నీటిలో ఒకసారి, నెల తరువాత మేతలో కలిపి మరోసారి మందులు వేస్తే సమస్యను పూర్తిగా అరికట్టవచ్చు. అర్గ్యులస్ (పేను) సమస్యను సమర్థంగా నియంత్రించడానికి ఎక్టోరిడ్ ఫ్లస్‌ను ఎకరానికి 400 మి.లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఐవర్‌మెక్టిన్ టన్ను మేతకు 300 - 450 గ్రాముల మోతాదులో కలిపి వేయాలి.

పొదుపు ఉద్యమం పుట్టింది జిల్లాలోనే..

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పొదుపు ఉద్యమం పుట్టింది జిల్లాలోనే అని.. పొదుపు అనే మహా వృక్షాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణంలోని డీఆర్‌డీఏ కార్యాలయం సమావేశమందిరంలో జిల్లా సమాఖ్య కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకుని అప్రమత్తంగా ఉండి, నిధులు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల జీవనోపాధుల పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆదాయం పెంచుకోవాలని తెలిపారు. వెంకటాచలంలో మగ్గం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని, 30 మంది సభ్యులు కలిసి శిక్షణ తీసుకుని ముందుకొస్తే వారు కోరిన అంశంలో ఇతర మండలాల్లో శిక్షణ ప్రారంభించవచ్చని తెలిపారు. సమావేశంలో 37 మండలాల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి

అక్విడెక్టుకు రూ. పది లక్షల మంజూరు

స్పందనకు వందనం

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని తాళ్లూరు సమీపంలో దగదర్తి- ముంగమూరు కాలువకు అనుబంధంగా ఉన్న ఎస్వీపీఎం ఛానల్‌పై శిథిలమైన అక్విడెక్టు స్థానంలో కొత్తది నిర్మించేందుకు రూ.10 లక్షలు కేటాయిస్తూ మంగళవారం ఉత్తర్వులు వచ్చాయి. ఈ విషయాన్ని సోమశిల బిట్రగుంట సబ్‌డివిజన్ డీఈఈ సత్యప్రసాద్ ధ్రువీకరించారు. సోమవారం 'ఈనాడు'లో 'సమస్యకు పాతికేళ్లు.. పరిష్కారానికి ఇంకెన్నేళ్లు?' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది.

లక్ష్యం గొప్పదై.. దానికి సంకల్ప బలం.. కృషి తోడైతే వయసుతో సంబంధం లేకుండా ఏ రంగంలోనైనా రాణించొచ్చని నిరూపించారు.. ఆ మహిళ. ప్రతిభతో అధ్యాపకురాలిగా.. క్రీడాకారిణిగా, కళాకారిణిగా, రచయిత్రిగా పేరు గాంచారు. అంతేకాదు.. చెట్ల ఆకులతో కళాఖండాలు తయారు చేసి జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారు. ఇలా వివిధ రంగాల్లో రాణిస్తున్న ఆ వనితే.. విశ్రాంత అధ్యాపకురాలు.. లక్ష్మీ సుహాసిని.

–న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

ఇంతి.. కళాకాంతి

క్రీడాకారిణిగా.. రచయిత్రిగా లక్ష్మీ సుహాసిని ఖ్యాతి

తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జన్మించిన లక్ష్మీ సుహాసిని గూడూరులోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం నెల్లూరు నగరం బీవీ నగర్‌లో స్థిరపడ్డారు. అధ్యాపకురాలిగా తెలుగు విభాగాధిపతిగా సేవలందించారు. సామాజిక, రాజకీయ దృక్పథంపై పీజీ పూర్తిచేశారు. అరుణధార అనే ప్రత్యేక గ్రంథం రాశారు. ఏడు పదుల వయసులోనూ పరిశోధనాత్మక వ్యాసాలు రాస్తుండటం విశేషం. ఆకులపై పరిశోధన గ్రంథాన్ని రాశారు. జానపద స్త్రీల పాటలు, పొదుపు, సారా నిషేధంపై రాసిన ఉద్యమ గీతాలు విశేష ఆదరణ పొందాయి. ఆమె రాసిన గ్రంథాలకు కస్తూర్బా, మొల్ల జాతీయ పురస్కారాలు అందుకున్నారు.

చిత్రం.. వినూత్నం.. అనుసరించే మార్గం వినూత్నంగా, ఆచరణీయంగా ఉండాలంటారు ఆమె. చెట్ల ఆకులను సేకరించి వాటిపై అందంగా చిత్రాలు గీస్తారు. అలాంటి చిత్రాల ఆకులే ఆకాశంలో సగభాగమనే నినాదంతో ప్రదర్శనలిచ్చారు. ఇందుకు 2004లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. నూతన ఆలోచనతో రాళ్లు, రంగు రాళ్లు, వేరుసెనగ, పిస్తా, ఎండుగడ్డి ఇలా వస్తువులు సేకరించి గొప్ప కళాఖండాలను సృష్టించారు. వివిధ అంశాల్లో 56 అవార్డులు సొంతం అయ్యాయి.

అవార్డులతో నెల్లూరు మహిళా కవులతో లక్ష్మీ సుహాసిని

ఎల్లలుదాటిన క్రీడా ప్రతిభ

ఒకవైపు వృద్ధాప్యం మీదపడగా.. మరోవైపు రెండు మోకీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. అయినా త్రోబాల్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో, షాట్‌పుట్‌లో రాణిస్తున్నారు. ఆసియా ఖండంలోని పలు దేశాలు, స్వీడన్, ఫిలిప్పీన్స్ తదితర దేశాలకు వెళ్లి భారత్ తరపున క్రీడల్లో పాల్గొన్నారు. గతనెల చెన్నైలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించింది.

మెగా జాబ్‌మేళాలో 96 మంది ఎంపిక

నెల్లూరు(నవాబుపేట) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి మెగా జాబ్‌మేళా-2025 నగరంలోని వీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో మంగళవారం జరిగింది. పెద్దఎత్తున నిరుద్యోగ యువత పాల్గొన్నారు. వివిధ కంపెనీల్లో 96 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పలువురు ఆ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

సదరన్ ఛానల్ గండి పూడ్చివేత

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి, కాగులపాడు మధ్య సదరన్ ఛానల్ గండి పడి పొలాల్లోకి నీరు ప్రవహించడంతో నార్లు దెబ్బతిని, నాట్లు వేయలేక రైతులు ఇబ్బందులు పడుతున్న వైనంపై 'ఈనాడు'లో సోమవారం 'పూడ్చని గండి సాగుదారుల సతమతం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, నీటి పారుదలశాఖ అధికారులతో చర్చించారు. మంగళవారం గండి పూడ్చివేత పనులు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా ప్రజల భద్రతకే ప్రత్యేక డ్రైవ్: ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రౌడీ షీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల చర్యల నేపథ్యంలో గత కొన్ని రోజుల నుంచి పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. సోమవారం రాత్రి పది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కూడళ్లు, ప్రధాన సెంటర్లు, జాతీయ రహదారి నిష్క్రమణ, ప్రవేశ ప్రాంతాల్లో డ్రైవ్ నిర్వహించి విస్తృతంగా తనిఖీ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ 59 కేసులు, డ్రంకెన్ అండ్ డ్రైవ్ 45 కేసులు, ఈ-చలానా కేసులు 231 నమోదు చేసి రూ.1,42,035 అపరాధ రుసుం విధించారు. జిల్లా ప్రజలకు భద్రత, భరోసా కల్పించడం, రాత్రుల్లో రోడ్లపై శాంతి భద్రతలు నెలకొల్పడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

ముత్తుకూరు, న్యూస్‌టుడే: ముత్తుకూరు మండలం బ్రహ్మదేవి సమీపంలోని బుడ్డి డ్రెయిన్‌లో గుర్తుతెలియని వ్యక్తి(45) మృతి చెందారని స్థానికులు గుర్తించి మంగళవారం పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహం పైకాలువలో నుంచి కొట్టుకొచ్చి ఉంటుందని.. ఉబ్బి దుర్వాసన వస్తుండడంతో అయిదు రోజుల క్రితం మృతిచెంది ఉంటారని భావిస్తున్నారు. పంచనామా నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు మృతుడి వివరాల కోసం ఆరాతీస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

వెంకటాచలం: వీఎస్‌యూ వసతి గృహంలో ఉండే విద్యార్థులకు శుభ్రమైన, నాణ్యమైన భోజనం అందించేందుకు మొదటి ప్రాధాన్యమిస్తున్నట్లు వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలోని వంటశాలలకు మంగళవారం వీసీ కొత్త వంట పాత్రలు అందజేసి వారితో మాట్లాడారు. వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో భోజనశాలకు అవసరమైన నూతన సామగ్రి అందజేయడం, పరికరాలు కొనుగోలు చేయడం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ, వార్డెన్లు త్యాగరాజు, నీలమణికంత, ఉదయ్‌శంకర్ పాల్గొన్నారు.

భోజనశాల సిబ్బందితో మాట్లాడుతున్న వీసీ

విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం 11న

నెల్లూరు (మార్కెట్ సెంటర్) : జిల్లాలో పీఓఏ చట్టం అమలుకు ఏర్పాటైన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ, మ్యాన్యువల్ స్కావెంజర్స్ కమిటీ సమావేశం ఈ నెల 11న కలెక్టరేట్‌లో జరగనుందని ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి శోభారాణి ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి అధికారులు, విజిలెన్స్ స్కావెంజర్స్ కమిటీల సభ్యులు హాజరుకావాలని కోరారు.

పట్టుతప్పితే.. ప్రమాదమే!

నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాళెం సమీపంలో ఆటోలో యువకులు, కొందరు వ్యక్తులు ప్రమాదకరంగా ప్రయాణించారు. ఆటో వెనుక ఇనుప డోరుపై కొందరు, చెక్కపై పక్కకు ఇంకొందరు కూర్చొన్నారు. ఏ మాత్రం పట్టు తప్పినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నెల్లూరుగ్రామీణం

నెల్లూరుపాలెంలో నగరవనం

ఆత్మకూరు: ఆత్మకూరు పురపాలక పరిధిలో నెల్లూరుపాలెంలో సీఎం చంద్రబాబు అనుమతితో నగర వనం మంజూరైనట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రూ.1.4 కోట్లు మంజూరు చేశారని, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన ఉద్యానవనం అటవీశాఖ ఆధ్వర్యంలో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

మహిళలకు 16 రకాల వైద్య పరీక్షలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో మెప్మా ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు నిర్వహిస్తున్న సఖి సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పెద్దఎత్తున మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. మంగళవారం నగరంలోని పడారుపల్లి, కపాడిపాలెం అర్బన్ హెల్త్ సెంటర్లలో శిబిరాలను నిర్వహించారు. శిబిరాలను కమిషనర్ వైవో నందన్, తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సందర్శించి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆరోగ్యం బాగుండాలని 16 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుందరయ్యకాలనీ, బాబూజగ్జీవన్‌రామ్ కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, బుజబుజనెల్లూరు, కల్లూరుపల్లి, కనుపర్తిపాడు, కోటమిట్ట, పొర్లుకట్ట, కపాడిపాలెం ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేలా శిబిరాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ లీలారాణి, అధికారులు బి.కాంతయ్య, జరీనా, కవిత, సురేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలకు వచ్చిన మహిళలు

బాలికపై లైంగిక దాడి కేసులో 20 ఏళ్ల జైలు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: బాలిక(5)పై లైంగిక దాడికి పాల్పడినట్లు నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు రాయదుర్గం వెంకటేశ్వర్లు(65)కు 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు, రూ.25వేలు జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. కోవూరు మండలం పాటూరులోని ఓ కాలనీలో నిందితుడు వెంకటేశ్వర్లు నివాసం ఉండేవాడు. అదే ప్రాంతంలో బాధిత బాలిక కుటుంబం నివసించేది. 2021 ఏప్రిల్ 21న బాలిక తండ్రి కూలీ పనులకు వెళ్లగా.. తల్లి ఇంటి పనుల్లో నిమగ్నమైంది. బాలిక ఇంటి బయట వీధిలో ఆడుకుంటుండగా నిందితుడు సమీపంలోని తన ఇంటిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. చిన్నారి భయపడి జరిగిన విషయాన్ని తల్లికి తెలపగా.. ఆమె దిశా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడు వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసి.. విచారణ అనంతరం సాక్ష్యాధారాలతో కోర్టులో ఛార్జిషీటు దాఖలా చేశారు. సమగ్ర విచారణ అనంతరం న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్ వాదించారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ. 12,288
సవర ధర:	రూ. 98,264
వెండి గ్రాము :	రూ. 189.50

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	150
లేయర్	125
బ్రాయిలర్స్	270
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	294
లేయర్ మాంసం	212

EENADU Classifieds

REAL ESTATE | JOBS

PLOT FOR SALE

నెల్లూరు, మూలాపేట ... రూ. 3,25,000/- ... 91008 26595, 98666 92102

LEASE / RENT

ముత్తుకూరు రోడ్, నారాయణ మెడికల్ కాలేజ్ ... Contact ✆9490247906

TO LET

నెల్లూరు మాగుంటలేఅవుట్ HDFC బ్యాంక్ పైన 1st Floor, 4500 Sft ... Rent. Contact ✆ 9489080646, 8610093509

Wanted Male Marketing Staff (Incharges and Executives), Administrative staff and Female Telecallers. Salary: 10000/- to 25000/-. Qualification any Degree. Age limit: 25 to 45 years. Working location: Master Minds College, Nellore. Contact Number: 89784 80430.

... 72072 16513, 78159 60843

E-Kart ... M/F ... Qly: Inter, Any Degree. Salary: 15,000/-. online Available. Contact Number : 7702237945.

... 89776 39662,89776 39663.

... 90545, 70951 99909

... 15,000. Contact Number : 79693 11973, 63024 51781.

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తదితరులు

కల్తీ మందులు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే

కావలి, న్యూస్‌టుడే: ఔషధాల్లో కల్తీకి తావు లేకుండా అధికారులు చూడాలని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సుల జారీతోపాటు వివిధ ఫిర్యాదుల అంశంలో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక గ్రీవెన్స్ డే

వింజమూరు, న్యూస్‌టుడే : కావలి ఆర్డీవో సన్నీవంశీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం వింజమూరు తహసీల్దారు కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు హమీద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని వివరించారు. సమస్యలు ఉన్న వారు వచ్చి అర్జీలు ఇవ్వవచ్చని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మా కాలనీలోని శివారు ప్రాంతాలకు నీరు సక్రమంగా రావడం లేదు.

- తలమంచి కామాక్షమ్మ, వైకుంఠపురం

సమాధానం: ప్రస్తుతం ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నాం. వీలున్నంత వరకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నాం.- **సాయిరాం, పుర పాలక డీఈఈ -కావలి, న్యూస్‌టుడే**

? మా గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. రాత్రిళ్లు అంధకారంతో ఇబ్బందులు పడుతున్నాం.

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

- మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, పెంట్రాల - లింగసముద్రం, న్యూస్‌టుడే

పీఆర్‌సీ ఏర్పాటుచేయాలి

ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

వింజమూరు, న్యూస్‌టుడే : నూతన పీఆర్‌సీ ఏర్పాటు చేయాలని అల్లంపాటి సురేంద్రరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని కోరారు. జిల్లా గౌరవాధ్యక్షులు వి. శివకోటారెడ్డి మాట్లాడుతూ 2010కి ముందు ఉపాధ్యాయులుగా నియమించిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఒ. శ్రీనివాసరాజు, అధ్యక్షుడిగా జడ్. మోహన్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా కె. తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షుడిగా షేక్ మదార్, ప్రధాన కార్యదర్శిగా పి. మాలకొండయ్యతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గంతో అల్లంపాటి సురేంద్రరెడ్డి

యూటీఎఫ్ మండల కమిటీ ఎంపిక

సీతారామపురం : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎంపిక మండల శాఖ అధ్యక్షుడు భోగ్యం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య వ్యవహరించారు. ముఖ్యఅతిథులుగా ఎంఈవో-2 ప్రవీణ, గౌరవాధ్యక్షుడు రంతుజానీ హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎం. మహేష్, ప్రధాన కార్యదర్శిగా జి. వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎస్. సురేష్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కార్యదర్శిగా నరసింహరాజు, జిల్లా కౌన్సిలర్లుగా పి. శ్రీనివాసులు, డి. వెంకటేశ్వర్లు, ప్రసాద్‌ను ఎంపిక చేశారు.

పద్ధతిగా అధ్యయనం

ఫలితాలే లక్ష్యం

పది విద్యార్థులకు పకడ్బందీగా 100 రోజుల ప్రణాళిక

అదనపు తరగతుల్లో విద్యార్థులు

న్యూస్‌టుడే, దుత్తలూరు, కలిగిరి

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికను ఉపాధ్యాయులు పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలుండగా 51 ఉన్నత పాఠశాలలతోపాటు నాలుగేసి చొప్పున కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 2,385 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

నేర్చుకున్న వాటిపై పరీక్షలు

నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 100 రోజుల ప్రణాళిక అమలవుతోంది. ఇప్పటికే సిలబస్ పూర్తి చేశారు. 100 రోజులపాటు అమలయ్యే ప్రణాళికలో ప్రతి రోజూ రెండు సబ్జెక్టుల్లో పునశ్చరణ చేస్తున్నారు. వాటిని విద్యార్థులు ఎంతవరకు నేర్చుకున్నారో తెలుసుకోవడానికి పరీక్షలు పెడుతున్నారు. వారంలో ఒకరోజు అన్ని సబ్జెక్టులకు నిర్వహిస్తున్నారు. వీటిలో వచ్చిన మార్కుల ఆధారంగా వెనుకబడిన వారికి తర్ఫీదు ఇస్తున్నారు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

ఎంతో ఉపయోగం

వంద రోజుల ప్రణాళిక ఎంతో ఉపయోగపడుతోంది. తోటి విద్యార్థులతో కలిసి తరగతులకు హాజరవడంతో వార్షిక పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించాలన్న పోటీతత్వం పెరుగుతుంది. ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి చదివిస్తున్నారు. మంచి మార్కులు సాధిస్తామని నమ్మకం కలుగుతోంది. **– మేధ, సన్నిహిత, విద్యార్థినులు**

ఎప్పటికప్పుడు సందేహాల నివృత్తి

ప్రత్యేక తరగతులతో చదువుపై ఏకాగ్రత పెరుగుతుంది. సబ్జెక్టుల్లో ఉన్న సందేహాలను ఉపాధ్యాయుల సమక్షంలోనే నివృత్తి చేసుకునే అవకాశం ఉంది. కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తాం. **– మహిత్, నవీన్, విద్యార్థులు**

ఐఎంఏ ప్రతినిధులకు సత్కారం

కావలి, న్యూస్‌టుడే: ఐఎంఏ మరిన్ని సేవలు చేయాలని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు ఆకాంక్షించారు. ఇటీవల ఎన్నికైన ఐఎంఏ కావలి కమిటీ అధ్యక్షులు మంచికంటి రామస్వామి, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి వెంకేష్‌ను మంగళవారం సత్కరించారు. జనవిజ్ఞాన వేదిక పట్టణాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి హరనాథ్, కోశాధికారి సుబ్బరామశర్మ, జానకిరాం, ఖాదర్‌బాషా, కల్లయ్య, శారద, రాయపాటి దిలీప్‌కుమార్, మురళీకృష్ణ, వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజన చేయొద్దు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పరకొండపాడు పంచాయతీని విభజన చేయొద్దంటూ సర్పంచి కొండయ్య ఆధ్వర్యంలో సభ్యులు తీర్మానం చేశారు. మంగళవారం గ్రామ సచివాలయం వద్ద ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ పరకొండపాడు, అగ్రహారం, వడ్లమూడివారిపాలెం, కొండారెడ్డిపాలెం ఆవాసాలను కలిపి ఉంచాలన్నారు. అభిప్రాయాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

పారిశుద్ధ్య నిర్వహణపై శిక్షణ

కావలి, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణపై పురపాలక సిబ్బందికి ఒక రోజు శిక్షణ సదస్సు నిర్వహించారు. మంగళవారం పురపాలక సభామందిరంలో కమిషనర్ శ్రావణ్ కుమార్ దీన్ని ప్రారంభించారు.

ఉప్పు చెరువులో కబ్జా యత్నం స్థానికుల అడ్డగింత

కందుకూరు పట్టణం : పట్టణంలోని ఉప్పుచెరువు ప్రాంతంలో ఆక్రమణలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం కొందరు మట్టి తోలి చదును చేసేందుకు యత్నించడంతో అడ్డుకోగా.. వాగ్వాదం జరిగింది. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

పన్నుల చెల్లింపుతో గ్రామాభివృద్ధి

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఇల్లు, కుళాయి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌రావు సూచించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి పట్టణంలో మంగళవారం పన్ను బకాయిలు ఉన్న ఇళ్లకు వెళ్లి యజమానులతో చర్చించి పన్నులు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో రూ. 19 లక్షల పన్ను బకాయిలు ఉన్నాయన్నారు. రెండు రోజుల్లో చెల్లించకపోతే కుళాయి కనెక్షను నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో కరిముల్లా, డీఈవో బాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

సచివాలయం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

భూములకు పరిహారం చెల్లించాలని ఆందోళన

గుడ్లూరు, న్యూస్‌టుడే: రామాయపట్నం ఓడరేవు నిర్మాణ సమయంలో రహదారి కోసం చేవూరులో తీసుకున్న భూములకు పరిహారం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలోని సచివాలయం వద్ద భూమిలిచ్చిన రైతులతో కలిసి నిరసన చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వారం రోజుల్లో పరిహారం ఇవ్వకపోతే ఈ నెల 16న గుడ్లూరు తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో సాగు ఎంతో మేలు

దుత్తలూరు, న్యూస్‌టుడే : రైతులు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తే ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయాధికారి మదన్‌మోహన్ పేర్కొన్నారు. మండలంలోని దుత్తలూరు-2, తెడ్డుపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించారు. జొన్న పంట పరిశీలించి రైతులకు సూచనలు ఇచ్చారు.

డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

రెడ్‌క్రాస్‌కు రూ.లక్ష విరాళం

దాతలను సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

కావలి, న్యూస్‌టుడే: ప్రముఖ వైద్యులు బెజవాడ రవికుమార్, విజయ దంపతులు కావలి రెడ్‌క్రాస్ భవన్‌కు రూ.లక్ష విరాళం అందజేశారు. వారి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఈ నగదు ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కావలి బ్రాంచి అధ్యక్షుడు డాకారపు రవిప్రకాశ్, ముద్దుల నరసింహారావు, శ్రీధర్, వసీం, సుబ్రహ్మణ్యం, గాదిరెడ్డి హరనాథ్, కలికి శ్రీహరిరెడ్డి, రమ్య, హరినారప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బావి.. వ్యర్థాలకు నిలయం

గ్రామంలోని నడిమూరు పాత భారతీయ స్టేట్ బ్యాంకు భవనం వీధిలో బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో నిరుపయోగంగా ఉన్న బావిలో సమీప గృహాల వారు చెత్త తెచ్చి వేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కె. రామారావు మాట్లాడుతూ పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- వింజమూరు, న్యూస్‌టుడే**

రాకపోకలకు ఇబ్బందులే!

మండలంలోని జంగాపల్లి నుంచి భైరవరం వెళ్లే రహదారి కంకర లేచి అధ్వానంగా ఉంది. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈవిషయమై పీఆర్ ఏఈ హజరత్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారులకు నివేదిక పంపించామన్నారు. **- దుత్తలూరు, న్యూస్‌టుడే**

నీటి వృథా.. కనరా!

గ్రామంలోని రామకృష్ణ కళాశాల వద్ద తాగు నీరు వృథాగా పోతున్నా అధికారులు నియంత్రించడం లేదు. పైపులైనుకు లీకు పడి కొద్దిరోజులుగా ఈ పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా తాగునీరు కలుషితమవుతోంది. ఈవిషయమై కమిషనర్ ఉమామహేశ్వరరావును అడగ్గా.. బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- అల్లూరు, న్యూస్‌టుడే**

తెల్లరాయికి కాళ్లొచ్చాయి!

మండలంలోని పోలినేనిచెరువు నుంచి తెల్ల రాయిని తవ్వి కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామ సమీపంలోని కొండ దిగువ, అటవీ ప్రాంతంలో తవ్వి రాత్రి సమయంలో మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. గుంతలను పూడ్చి వేస్తున్నారు. కందుకూరు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఈ వ్యాపారం చేస్తున్నట్లు ఈప్రాంత ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- వలేటివారిపాలెం, న్యూస్‌టుడే**

రహదారి మాదే!

ఇవి పట్టణంలోని ట్రంకురోడ్డులో ఉన్న ఆవులు. వీటితో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కోసారి వాహనాలపైకి పరుగులు పెడుతున్నాయి. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. **- కావలి, న్యూస్‌టుడే**

విశ్రాంత ఉద్యోగులకు క్రీడా పోటీలు

కావలి, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల్లో షాట్‌పుట్, ఇతర పోటీలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘ కావలి తాలుకా అధ్యక్షులు ఆకుల రమణయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

షాట్‌పుట్ పోటీల్లో విశ్రాంత ఉద్యోగులు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాల సమీపంలో లైన్ వర్క్ ఉన్నందున 11 కేవీ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఏఈ టి.వి.నరసింహం తెలిపారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంతం, తపాలా కూడలి, ఓవీ రోడ్డు ప్రాంతాల్లో సరఫరా నిలిపేస్తున్నట్లు వివరించారు.

క్యాన్సర్ బాధితుడికి రూ.10 లక్షల సీఎమ్మార్ఎఫ్

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన చుంచు రాంబాబు రెండు నెలల క్రితం బోన్ క్యాన్సర్ బారిన పడ్డారు. చికిత్సకు ఇప్పటికే రూ.6 లక్షలు ఖర్చు చేశారు. ఇంకా డబ్బులు కావాల్సి రావడంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు రూ.10 లక్షలకు ఎల్‌వోసీ మంజూరైంది.

ఆర్టీసీ బస్సులకు ప్రథమ చికిత్స కిట్లు అందజేత

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ డిపో పరిధిలోని 130 బస్సులకు ప్రథమ చికిత్స కిట్లను పట్టణంలోని ప్రణవి చిన్నపిల్లలు, కంటి వైద్యశాల డాక్టర్ నవీన్ మంగళవారం డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులుకు అందజేశారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న వారికి అత్యవసర సమయంలో ఇవి ఉపయోగపడతాయని నవీన్ తెలిపారు.

ఉన్నతి సరే..సౌకర్యాలేవీ?

బిట్రగుంట, న్యూస్‌టుడే

ప్రాథమిక పాఠశాలను మోడల్ స్కూల్‌గా.. ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చారు. గ్రామస్థులు సంతోషించారు. కానీ సౌకర్యాలు కల్పించడంలో జాప్యంతో విద్యార్థులు, అధ్యాపకులకు నరకం కనిపిస్తుంది. చెట్ల కింద వరండాలో విద్యాభ్యాసం చేస్తున్నారు. బోగోలు మండలం నాగులవరం ప్రాథమిక పాఠశాలను మోడల్ స్కూల్‌గా మార్చారు. ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించారు. ఈరెండింటినీ గతంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల గదుల్లోనే నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 216 మంది విద్యార్థులు, 13 మంది టీచర్లు పడుతున్న బాధలు వర్ణనాతీతం.

ఆగిన పాఠశాల భవన సముదాయం

అసంపూర్తి పనులతో కష్టాలు

గత ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఏర్పాటు చేశాక, నాడు- నేడు పథకంలో రూ.1.91 కోట్లతో చేపట్టిన 12 గదుల భవన సముదాయం మూడేళ్ల కిందట వివిధ దశల్లో ఆగిపోయింది. రూ.77 లక్షలు గుత్తేదారుకు చెల్లించారు. మిగతా నిధులు మంజూరుకాక పనులు ఆగిపోయాయి. 200లకు పైగా సిమెంట్ బస్తాలు గడ్డలు కట్టాయి. ఇనుప కమ్ములకు తుప్పు పట్టింది. చాలీచాలని గదులు, ప్రాంగణంలో మగ్గుతున్న విద్యార్థులకు విముక్తి లేకుండా పోయింది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ఎంఈవో జయమ్మను వివరణ కోరగా కూటమి ప్రభుత్వం వచ్చాక భవన సముదాయాన్ని వినియోగంలోకి తేవాలని రూ.10 లక్షలు కేటాయించిందన్నారు. ఇవి రాగానే పనులు చేపడతామని వెల్లడించారు.

పత్తిలో గులాబీ పురుగు నివారణకు చర్యలు

గుడ్లూరు : గుడ్లూరు మండలంలోని దారకానిపాడులో పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణపై కేవీకే శాస్త్రవేత్త వెంకటేష్ రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి రవికుమార్, రమణయ్య, మయాంక్ పాల్గొన్నారు.

ఉదయగిరిలో వీపీఆర్ నేత్ర వైద్య శిబిరం

ఉదయగిరి, న్యూస్‌టుడే : స్థానిక యాదవ వీధిలో మంగళవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర బస్సు శిబిరాన్ని నిర్వహించారు. 300 మందికి పరీక్షలు నిర్వహించి 161 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీపీఆర్ ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ శంకర్, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గుంతల దారి.. ప్రమాదాలే మరి!

మండలంలోని తడకలూరు - చవటపుత్తేడు రహదారి గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు మరింత అధ్వానంగా మారింది. గుంతలతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా రహదారి దుస్థితిపై ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. **- దగదర్తి, న్యూస్‌టుడే**

13న జగన్నాథ రథయాత్ర

కావలి, న్యూస్‌టుడే: జగన్నాథ (శ్రీగౌర-నితాయ్) రథయాత్ర ఈనెల 13వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ కావలి బాధ్యులు చంద్రశేఖర్ వెల్లడించారు. మంగళవారం కావలిలో నమూనా రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సత్యనారాయణ ఆలయం నుంచి ట్రంకురోడ్డు మీదుగా ఫైర్ ఆఫీస్, క్రిస్టియన్‌పేట, రైల్వే రోడ్డు మీదుగా విష్ణాలయం వీధికి వెళుతుందన్నారు. అనంతరం పాతూరు నుంచి తిరిగి ట్రంకురోడ్డు మీదుగా సంకులవారితోటలోని కల్యాణమండపం వద్దకు చేరుతుందన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ కావలి కమిటీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

కళాశాలకు ఆర్వో యంత్రాల వితరణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : స్థానిక ఏఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అమెరికాలో స్థిరపడిన కళాశాల పూర్వ విద్యార్థి జి.కొండారెడ్డి రెండు ఆర్వో తాగునీటి యంత్రాలను మంగళవారం వితరణ చేశారు. కొండారెడ్డి రూ. 35 వేల విలువైన రెండు ఆర్వో యంత్రాలను అందజేయడం అభినందనీయమని ప్రిన్సిపల్ ఉసర్తి శ్రీనివాసరావు ప్రశంసించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అర్షద్, తాహెర్, గౌస్‌బాషా, సురేష్, ఇస్మాయిల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆముదాలదిన్నెలో ఎన్ఎస్ఎస్ శిబిరం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని విట్స్ కళాశాల జాతీయ సేవా పథకం బృందం ఆధ్వర్యంలో మండలంలోని ఆముదాలదిన్నెలో మంగళవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

రెండు కార్లు ఢీ.. నలుగురికి గాయాలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొనగా.. నలుగురికి గాయాలయ్యాయి. కందుకూరు నుంచి వలేటివారిపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు విధులకు కారులో మంగళవారం వస్తున్నారు. అదే సమయంలో నూకవరం నుంచి ముగ్గురు యువకులు కారులో కందుకూరు వైపు వెళుతున్నారు. బొంతవారిపాలెం సమీపంలోని మలుపులో ఇవి రెండు ఢీకొన్నాయి. ఈఘటనలో ఉపాధ్యాయులు చిన్నబ్రహ్మయ్య, కుమార్‌కు తీవ్రంగా.. ఐజాక్, కమల్‌కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరం

కందుకూరు గ్రామీణం : వాహనచోదకులు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని కందుకూరు సీఐ అన్వర్‌బాషా సూచించారు. మండలంలోని పలుకూరులో మంగళవారం ఎస్సై బాలమహేంద్రనాయక్‌తో కలిసి సందర్శించారు. ప్రమాదాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

పెద్ద పంచాయతీ

సమస్యల్లో ఘనం

కావలి, న్యూస్‌టుడే: మండలంలోని పెద్ద పంచాయతీల్లో ఒకటైన కొత్తపల్లిలో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధాన గ్రామంతోపాటు దళిత, గిరిజనవాడల్లో చాలా చోట్ల కాలువల ఊసే లేదు. దీంతో ఇళ్ల ముందు గుంతలు తవ్వుకుని వాటిలో మురుగునీరు నింపుతున్నారు. ఈక్రమంలో పారిశుద్ధ్య సమస్య తీవ్రమవుతోంది. వర్షాలొస్తే పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. దోమలతో ప్రజలకు రాత్రిళ్లు కంటి మీద కునుకు కరవవుతోంది. వీటికాటుతో వ్యాధులు ప్రబలుతున్నాయి.

మురుగుకాలువల్లేక ఇళ్ల ముందే గుంత తవ్వుకున్న కొత్తపల్లి వాసులు

కాలువలు లేకుండా రహదారులు

ఎక్కడైనా ముందుగా మురుగు కాలువలు నిర్మించి ఆ తరువాత అంతర్గత రహదారులు నిర్మిస్తుంటారు. కానీ ఆదాయం వస్తుందని పాలకులు రహదారులు చేపట్టేందుకే మొగ్గుచూపుతున్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికతోపాటుఇతర నిధులతో పలుచోట్ల రోడ్లు వేసి చేతులు దులుపుకొంటున్నారు. సురక్షిత జలాల ఊసే లేదు. పంచాయతీ తరఫున పైపులైన్లలో నీరు వస్తున్నా ఆశించిన ప్రయోజనాలు ఒనగూరడం లేదు. దీంతో దాహం తీర్చుకోవడానికి క్యాన్ల నీరుకొనుగోలు చేస్తున్నారు. వీధిదీపాలు కొన్ని చోట్ల వెలగడం లేదు. కొత్త దీపాలు వేసినా వెంటనే మాడిపోతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. దళిత కాలనీలో పగలు కూడా వెలుగుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల విద్యుత్తు లైన్లపై కర్రలు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

చెరువులో మట్టి తరలింపు

కొత్తపల్లి చెరువులో కొందరు మట్టిని యథేచ్ఛగా తవ్వి తరలిస్తున్నారు. ఇక్కడ లభించే మట్టిని ఇటుకబట్టీల నిర్వాహకులకు విక్రయిస్తున్నారు. ఇందుకోసం గతంలో చాలాసార్లు చెరువులో నీటిని వదిలేసిన దాఖలాలున్నాయి. గ్రామ సమీపంలో దాదాపు 45 వరకు ఇటుకబట్టీలున్నాయి. వారెవరూ మట్టికి సీనరేజి చెల్లించడం లేదు. దీంతో గ్రామానికి ఆదాయం రావడం లేదు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

గ్రామంలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం. వీధిదీపాలన్నీ వెలిగేలా చూస్తాం. నీటి సరఫరా మెరుగుపరుస్తాం. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. **– చేవూరి శ్రీదేవి, ఎంపీడీవో**

సమయపాలన పాటించకుంటే చర్యలు

లింగసముద్రం, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని డిప్యూటీ ఎంపీడీవో పూర్ణచంద్రరావు అన్నారు. లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం లింగసముద్రం-2, పెంట్రాల సచివాలయాలను పరిశీలించారు. దస్త్రాలను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు.

భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తుల స్వీకరణ

కలిగిరి, న్యూస్‌టుడే: అగ్రిమెంట్ల ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, వాటి యజమానులు సచివాలయం, మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దారు గిరీష్ తెలిపారు. 90 రోజుల వ్యవధిలో దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

కలుజు రాళ్లు ధ్వంసం.. ఆందోళనలో రైతులు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు చెరువు దక్షిణ కలుజు రాళ్లను మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో నీరు వృథాగా పోతుంది. కట్టడికి ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆక్రమణలదారుల పనేనని రైతులు ఆరోపిస్తున్నారు. అనుమానితులపై కేసు పెట్టాలని జలవనరుల శాఖ ఏఈ జితేంద్రరెడ్డిని మండల తెదేపా అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ కోరారు. వారితో కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తాత్కాలిక చర్యలకు సూచనలు చేశారు. వేసవిలో కాంక్రీట్ వాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడించారు.

పరిశీలిస్తున్న ఏఈ జితేంద్రరెడ్డి, తెదేపా నాయకులు నాగేశ్వరరావు

(c) eenadu

రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

సైదాపురం, న్యూస్‌టుడే: సైదాపురం మండల పరిధిలోని రోడ్ల నిర్మాణానికి రూ.10.40 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెదేపా మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యంరాజు అన్నారు. సహకార కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సైదాపురం నుంచి దేగపూడి వరకు రెండు వరుసల రోడ్డును ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరైనా సకాలంలో పనులు చేపట్టకపోవడంతో వెనక్కి వెళ్లాయని వివరించారు. గత పాలనలో పనులు చేయకుండా జాప్యం చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సహకారంతో రూ.ఎనిమిది కోట్లు, మండల పరిధిలోని పెరుమాళ్లపాడు రోడ్డుకు మరో రూ.2.40 కోట్లు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు.

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

మాదిరి ప్రశ్నపత్రాలతో ఉత్తమ ఫలితాలు

చేజర్ల: పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటానికి మాదిరి ప్రశ్నపత్రాలు ప్రయోజనకరంగా ఉంటాయని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమణయ్య తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్ పుస్తకాన్ని సంఘం నాయకులు అందజేశారు. దాతల సాయంతో విద్యార్థులకు ఈ పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు వెంకటకృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, రవిబాబు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు: 79950 67034, సర్వేపల్లి: 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: మర్రిపాడు మండలం ఏపిలగుంటలో సుజల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మినీ ప్లాంట్‌లో శుద్ధజలాలు నిలిపివేశారు. – సుధాకర్, స్థానికుడు

సమాధానం: నిధుల కొరత కారణంగా సరఫరా చేయడం లేదు.– కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

? సంగం మండలం వడమడపాలెం పంచాయతీ అనుబంధ గ్రామమైన శంకర వీరరాజుపురం వద్ద రహదారి మార్జిన్ దెబ్బతినడంతో వాహనాలు పక్కకు దిగితే ఇరుక్కోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. –రాము, వడమడపాలెం

✓ చర్యలు తీసుకుంటాం. – అన్వేష్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ

? ఏఎస్‌పేట మండలం చిరమనలోని శివాలయం వీధిలోని బస్‌స్టాప్ ప్రాంతాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలి. ఇటీవల శివాలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. చోరీల నివారణకు నిఘానేత్రాలు ఏర్పాటు చేయాలి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ పంచాయతీ కార్యవర్గంతో, అధికారులతో మాట్లాడి నిఘానేత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. –రమేష్, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం కొత్తపాలెంలో మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దోమల బెడద తీవ్రంగా ఉంది. కాలువలు శుభ్రం చేయించాలి. – చంద్రశేఖర్, స్థానికుడు

✓ మురుగు కాలువలు శుభ్రం చేయిస్తాం. పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.– పద్మావతి, సర్పంచి

? తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం గ్రామం వద్ద దారువు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. దీనివల్ల దుర్గంధం వెదజల్లుతోంది. – మోహన్, స్థానికుడు

✓ పరిశీలించి చెత్త నిల్వ చేరకుండా చూస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. – చైతన్య, సర్పంచి

? విడవలూరు మండలం పార్లపల్లిలో చెత్త, వ్యర్థాలు రోడ్డుపై పేరుకుపోతున్నాయి. దోమలతో సతమతమవుతున్నాం.– స్థానికులు

✓ పరిశీలించి చెత్త తొలగించి శుభ్రం చేయిస్తాం.– తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

? కోవూరు బజారు కూడలి సమీపంలో ట్యాంకు వద్ద చెత్త పేరుకుపోయింది. – స్థానికులు

✓ తొలగిస్తాం.– శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

? పొదలకూరు మండల పరిధిలో కండలేరు జలాశయం నుంచి బ్రాంచి కాలువలకు ఇటీవల నీటిని విడుదల చేశారు. కొన్నేళ్లుగా కాలువలు మరమ్మతులు చేయకపోవడంతో నీరు లీకవుతున్నాయి. –శ్రీనివాసులు, స్థానికుడు

✓ అంచనాలు రూపొందించి పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేయిస్తాం. – అనిల్‌కుమార్‌రెడ్డి, గంగ ఈఈ

? మనుబోలులోని కోదండరామపురంలోని ప్రాథమిక పాఠశాల వీధిలోని వీధిదీపాలు వెలగడం లేదు. –వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ పరిశీలించి మరమ్మతులు చేస్తాం. – శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో

నష్టపోయిన రైతులకు రాయితీ విత్తనాలు

మనుబోలు, న్యూస్‌టుడే: రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, తుపాను ప్రభావంతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేసే కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం వద్ద మంగళవారం రైతులకు రాయితీ విత్తనాలను అందజేశారు. జిల్లాలో సుమారు 2,175 హెక్టార్ల నారు మడులు, 4,095 హెక్టార్లలో వరి నాట్లు దెబ్బతిన్నాయన్నారు. సర్వేపల్లి, కోవూరు, కావలి నియోజకవర్గాల్లోని రైతులు ఎక్కువగా నష్టపోయారని తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించి రాయితీపై విత్తనాలు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, కరణం మార్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో సీజనల్ వ్యాధులు దూరం

మాట్లాడుతున్న క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి

మర్రిపాడు, ఆత్మకూరు, న్యూస్‌టుడే: వాతావరణ పరిస్థితులు మారినందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. మంగళవారం ఆశా డే సందర్భంగా మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తల్లీబిడ్డ సంరక్షణ, టీబీ, లెప్రసీపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జ్వరాలపై సర్వే చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి గోపీనాథ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ● ఆత్మకూరు అర్బన్ పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించారు. డిసెంబరు 21, 23 తేదీల్లో నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంలో అర్బన్ పీహెచ్‌సీ పరిధిలోని 2842 మంది పిల్లలకు నూరుశాతం పోలియో చుక్కలు వేయాలని సూచించారు.

రాపూరులో ట్రాఫిక్ సమస్య పట్టదా..!

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు పట్టణ పరిధిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామీణ ప్రాంత ప్రజల వలసలతో గత పదేళ్లలో శివారు ప్రాంతాలు గణనీయంగా పెరిగాయి. ప్రధాన రోడ్డు, కాలువలు ఆక్రమించి దుకాణాలు నిర్మించడంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. బస్టాండ్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఇక్కడ ఆర్టీసీ బస్సు వెళ్లాలంటే డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఎటునుంచి ఏ వాహనం వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు. పశు వైద్యశాల నుంచి పాత బస్టాండ్ వరకు కనీసం పాదచారులు నడవాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆక్రమణలతో జరుగు మారినా పంచాయతీ, రెవెన్యూ, పోలీసులు ఎవరూ పట్టించుకోవడం లేదు. దుకాణాల ఎదుట కార్లు, ద్విచక్రవాహనాలు నిలిపేస్తున్నారు. పెంచలకోన, కలువాయి, బద్వేలు, నెల్లూరు బస్సులు వెళ్లాలంటే పది హేను నిమిషాలు పడుతోంది. రాత్రి సమయాల్లో ప్రైవేట్ వాహనదారులు తొలగించకపోవడంతో వివాదాలు జరుగుతున్నాయి. పలుమార్లు అధికారులకు విన్నవించినా తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

ప్రధాన రోడ్డులో నిలిచిన వాహనాలు

కలగానే ఆనకట్టల నిర్మాణం

సముద్రం పాలవుతున్న కైవల్య నీరు

న్యూస్‌టుడే, సైదాపురం, మనుబోలు

జిల్లాలో పలు ప్రాంతాల్లో వరద ప్రవాహంపై ఆనకట్టలు లేక నిరంతరం సముద్రంలో కలుస్తోంది. వర్షాకాలంలో దాదాపు నాలుగు నెలల పాటు కైవల్యానదిలో నీరు ప్రవహిస్తోంది. అక్కడక్కడా ఆనకట్టలు నిర్మిస్తే ఒడిసి పట్టుకునే అవకాశముంది. కళ్లెదుట నిరంతరం సముద్రం పాలవుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి నెలకొందని సాగుదారులు వాపోతున్నారు.

ఆ దిశగా అడుగులు పడితేనే..

నియోజకవర్గ కేంద్రమైన వెంకటగిరికి పైభాగాన కొండల్లో కైవల్యానది పుట్టి బాలాయపల్లి, సైదాపురం, గూడూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల మీదుగా ప్రవహిస్తోంది. ఏటా నీటి ఆధారంతో ఆయా గ్రామాల్లో దాదాపు పదివేల ఎకరాలకుపైగా స్వల్ప, దీర్ఘకాలిక పంటలను రైతులు సాగుచేస్తున్నారు. వర్షాకాలంలో దాదాపు నాలుగు నెలల పాటు వరద ప్రవహిస్తున్నప్పటికి అడ్డుకట్ట వేసేందుకు ఎక్కడా ఆనకట్టలు లేవు.

సైదాపురం మీదుగా ప్రవహిస్తున్న కైవల్యానది

కైవల్యా నదిలోని వరదనీటిని కట్టడి చేసేందుకు బాలాయపల్లి మండల పరిధిలోని నిండలి, సైదాపురం మండలంలోని పాలూరు, సైదాపురం, గూడూరు మండలంలోని విందూరు ప్రాంతాల్లో ఆనకట్టలను ఏర్పాటు చేస్తే నీటిని నిల్వచేసుకునే అవకాశముంది. ఆదిశగా పాలకులు తగిన శ్రద్ధచూపడం లేదని ఆయా గ్రామాల్లోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతిపాదనల దశదాటని పనులు

పాలూరు, సైదాపురం వద్ద ఆనకట్టల నిర్మాణాలకు గతంలో దాదాపు రెండు కోట్ల రూపాయల అంచనాలతో అధికారులు ఆనకట్టలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాని పనులు మాత్రం ప్రతిపాదన దశ దాటలేదు. ఎన్నికల వేళ ప్రచారానికి వచ్చే నాయకులు ఆనకట్టలు నిర్మిస్తామని హామీ ఇవ్వడమే తప్ప కార్యరూపం దాల్చడం లేదని నదీ పరివాహక గ్రామాలైన వేములచేడు, పాతాళపల్లి, పాలూరు, రాజుపాళెం, అనంతమడుగు, సైదాపురం, రామసాగరం, తూర్పుపూండ్ల గ్రామాల రైతులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా పాలకులు దృష్టిసారించి సాగునీటి ఇబ్బందులను నివారించాలని ఆయా గ్రామాల్లోని కర్షకులు కోరుతున్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా కార్యక్రమాలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండలంలోని గొలగమూడిలో జీవీఆర్ఆర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం మంగళవారంతో ముగిసింది. చివరి రోజు విద్యార్థులతో మొక్కలు నాటించి వాటిని సంరక్షించేందుకు ఒక్కో మొక్క దత్తత ఇచ్చారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వాలంటీర్లు చేసిన సేవలను కొనియాడి, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

మొక్క నాటుతున్న విద్యార్థులు

జిల్లాలోనే కొనసాగించాలని ఎమ్మెల్యేకు వినతి

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయిని నెల్లూరులోనే ఉంచాలని కోరుతూ కూటమి నాయకులు, ఐకాస సభ్యులు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. సేవ్ కలువాయి అంటూ మండల వాసులు మంగళవారం పలు వాహనాల్లో వెంకటగిరికి తరలి వెళ్లారు. కలువాయి మండలాన్ని తిరుపతిలో కలపడంతో కలిగే ఇబ్బందుల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఐకాస సభ్యులు

452 ఎకరాల దేవాదాయ భూముల పరిశీలన

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి పురపాలక పరిధిలోని కోదండరామస్వామి ఆలయానికి సంబంధించిన మండలంలోని 452 ఎకరాల ఇనాం భూములను జిల్లా దేవాదాయ శాఖ అధికారి జనార్దన్, ఇతర అధికారులు పరిశీలించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి ఆలయ భూములు ఎవరు సాగుచేస్తున్నారో వారి వివరాలను మంత్రి వర్గ కమిటీకి తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మురళీకృష్ణారెడ్డి, నాయకులు కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తయ్యేనా..!

పొదలకూరు రూరల్, ముత్తుకూరు న్యూస్‌టుడే: ముత్తుకూరు పరిధిలోని కోస్ట్‌గార్డు కార్యాలయానికి వెళ్లే రోడ్డు అసంపూర్తిగా ఉంది. నిత్యం ఈ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి పూట వాహనాలు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. అసంపూర్తి ఉన్న చోట త్వరగా పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు ఆర్టీసీ డిపోలోట బుధవారం మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట దాకా డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డీఎం అనిల్‌కుమార్ తెలిపారు. గ్రామాల్లోని ప్రయాణికులు సమస్యలు చెప్పాలనుకుంటే 99592 25651 చరవాణి నంబరుకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

అసంపూర్తిగా వదిలేశారు

తోటపల్లిగూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేయడంతో పాటు సరకులు, వంట సామగ్రి భద్రపరిచేందుకు ఏడేళ్ల క్రితం వంట గది నిర్మాణం చేపట్టారు. పర్యవేక్షణ లోపంతో నిర్మాణం అసంపూర్తిగా మారింది. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసే పరిస్థితి లేదు. నిర్వాహకులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి వంట గది నిర్మాణం పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

ప్లాస్టిక్ వ్యర్థాలు.. రోగాలకు ఆవాసాలు

పొదలకూరు రజక వీధిలోని నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో చెత్తతో కూడిన ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. స్థానికులు వాటిని పారవేయడంతో నిల్వ ఉన్న వ్యర్థాలపై కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి సమయాల్లో దోమల వ్యాప్తితో సతమతమవుతున్నారు. వ్యాధులు ప్రబలక ముందే అధికారులు స్పందించి నిల్వ ఉన్న చెత్తను అక్కడి నుంచి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

తుప్పుపట్టి.. మూలకు చేరి

విడవలూరు పంచాయతీకి చెందిన చెత్త తరలించే రిక్షాలు మరమ్మతులకు గురి కావడంతో వాటిని పక్కన పడేశారు. ఇప్పుడు అవి తుప్పుపట్టి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

లీకేజీ బాగు చేయరూ

తరుణవాయి గ్రామానికి తాగు నీటిని అమరప నాయుడి కండ్రిక వద్ద నుంచి గొట్టాల ద్వారా తరలిస్తారు. వాటిని సక్రమంగా అమర్చనందున లీకేజీ ఏర్పడింది. దువ్వూరు కాలువ నీరు కలిస్తే కలుషితమవుతుందని, సత్వరమే బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ మాట్లాడుతూ వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సంగం

పాఠశాల ఆవరణ దుర్గంధమయం

చవటపాళెంలోని దళితవాడలో ప్రాథమిక పాఠశాల పశువుల దొడ్డిని తలపిస్తోంది. ఒకే ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలోనే ట్రాక్టర్లు ఉంచుతున్నారు. ప్రహరీ దగ్గర గేదెలని కట్టి ఉంచడంతో ఆ ప్రదేశం మురికి కూపంలా తయారైంది. స్థానిక అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, వెంకటాచలం

అదుపుతప్పి వ్యాను బోల్తా

సాలిపేట వద్ద కాలువలో పడిన వ్యాను

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని సాలిపేట వద్ద మంగళవారం చేపల లోడుతో వెళ్తున్న వ్యాను సమీపంలోని కాలువకు సరిహద్దు గోడ లేక అదుపుతప్పి కాలువలో పడింది. డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. వంతెనకు సరిహద్దు గోడ లేకపోవడంతో ప్రమాదం సంభవించింది. అధికారులు స్పందించి గోడ నిర్మించడంతో పాటు మరమ్మతులు చేయకుంటే ప్రమాదాలు తప్పవని స్థానికులు వాపోతున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతిచెందిన ఘటన కొత్తూరులో జరిగింది. ఎస్సై నాగార్జున్‌రెడ్డి వివరాల మేరకు.. కొత్తూరు గొల్ల వీధికి చెందిన యనమల మస్తానమ్మ(70) ఈనెల 5న ఇంట్లో వంట చేసుకుంటుండగా చీరకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని తీవ్రంగా గాయపడింది. బంధువులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వారు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో తిరుపతిలోని రుయాలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మర్రిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని డీసీపల్లి టోల్ ప్లాజా వద్ద మంగళవారం ద్విచక్రవాహనాలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాలమేరకు డీసీపల్లి వైపు నుంచి ఆత్మకూరు వైపు ఇద్దరు వ్యక్తులు వేర్వేరు ద్విచక్రవాహనాల్లో వెళుతున్నారు. ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని వెనుక వస్తున్న వ్యక్తి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పీటర్ కాలువ వంతెన పనులు పూర్తి

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు పట్టణ పరిధిలో కొన్నేళ్లుగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. బజారు కూడలి నుంచి మటన్ మార్కెట్‌కు వెళ్లే సమీపంలో ఉన్న మలుపు వద్ద పీటర్ కాలువ కల్వర్టు శిథిలమైంది. గత వైకాపా పాలనలో పలు ప్రమాదాలు జరగడంతో కొందరు తీవ్రంగా గాయపడ్డారు. పలుమార్లు అప్పటి ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదు. కోవూరు పరిధిలో కనీస వసతులు కల్పించకపోవడంతో ప్రజలు నరకయాతన పడ్డారు. సైడు గోడలు ధ్వంసమై అధ్వానంగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పట్టణ పరిధిలో ప్రధాన సమస్యలపై దృష్టి సారించారు. స్వయంగా పరిశీలించి ఇక్కడ ఏం చేస్తే ప్రమాదాల నివారణకు ఏం చేయాలో నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదనుగుణంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. నెలరోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ప్రధాన రోడ్డు కావడంతో వాహనాలను పడుగుపాడు, ఇనమడుగు రైల్వే గేట్ల మీదుగా రాకపోకలు మళ్లించారు. ప్రజలకు ఇబ్బందులు పడకుండా పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించారు. ఎట్టకేలకు పనులు పూర్తవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పడుగుపాడు లాగా ఇక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు చేసి, సెంట్రల్ లైటింగ్ పనులు చేపడితే శాశ్వతంగా ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని ప్రజలు సూచిస్తున్నారు.

బజారు కూడలి సమీపంలో పనులు పూర్తయిన వంతెన

పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలి

మనుబోలు, న్యూస్‌టుడే : పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలని డిస్కం డీఈ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం కన్వర్షన్ ఆఫ్ ఎనర్జీ(శక్తి పరివర్తన) వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

మరుపూరు సమీపంలో గుంతల పూడ్చివేత పరిశీలిస్తున్న సీఐ

పొదలకూరు, న్యూస్‌టుడే : ఇటీవల తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో పొదలకూరు-నెల్లూరు ప్రధాన రహదారిపై భారీ గుంతలు పడి వాహన దారులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. పొదలకూరు సీఐ శివరామకృష్ణారెడ్డి మంగళవారం స్పందించి సొంత నిధులతో యంత్రాలు సమకూర్చి గుంతలను పూడ్పించారు. మరుపూరు గ్రామ చెరువు వంతెనకు ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతుండటంతో వాటిని తొలగించారు. హెచ్చరిక బోర్డులకు రేడియం స్టిక్కర్లు అతికించారు.

అడిగేదెవరు.. ఆపేదెవరు..!

విడవలూరు, న్యూస్‌టుడే: రహదారులపై కొందరు దమ్ము చక్రాలతో యథేచ్ఛగా ట్రాక్టర్లు నడుపుతున్నారు. ప్రమాదాలు జరిగినా, రోడ్లు ధ్వంసమైనా ఎవరూ పట్టించుకోరు. అధికారుల కార్యాలయాల ముందు నుంచే వీటిని తీసుకెళుతున్నారు. పలు ప్రాంతాల్లో వేసిన రోడ్లు ధ్వంసమవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని పలువురు వాపోతున్నారు. విడవలూరు మండలం వావిళ్ల రోడ్డు రెండు నెలల క్రితం రూ.90 లక్షలు, వరిణి నుంచి అన్నారెడ్డిపాలెం వరకు రూ.1.90 కోట్ల వ్యయంతో వేశారు. కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు నడపడంతో కొద్దిరోజులకే రోడ్లు దెబ్బతిన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా దమ్ము చక్రాలతో ఇష్టానుసారంగా నడిపి ప్రజా ధనంతో వేసిన రోడ్లు ధ్వంసమవుతున్నా పట్టించుకునేవారు లేరు. ● రెండేళ్ల క్రితం పార్లపల్లి గమళ్లపాలెం వద్ద రాత్రి సమయంలో దమ్ము చక్రాలతో ట్రాక్టరు ఆటోను ఢీ కొట్టడంతో పలువురికి గాయాలై, ఒకరు మృత్యువాత పడ్డారు. ప్రమాదాలు జరుగుతున్నా ఇనుప చక్రాలతో నడుపుతున్న ట్రాక్టర్లను ఎలా అనుమతిస్తారంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన రహదారిపై దమ్ము చక్రాలతో వెళుతున్న ట్రాక్టర్

వంద శాతం పన్ను వసూలు చేయాలి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి పురపాలక పరిధిలో ట్యాక్స్ రివిజన్ డేటా ఆధారంగా పాత, కొత్త భవనాలకు పన్నులు వేయాలని కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఖాళీస్థలాల్లో శుభ్రం చేయకుండా వదిలేసిన వాటిని గుర్తించి వందశాతం పన్ను వసూలు చేయాలని పేర్కొన్నారు.

భవనం శిథిలం.. చదువులెలా పదిలం

శిథిలావస్థలో పాఠశాల భవనం (అంతరచిత్రంలో) కూలిన పైకప్పు

మర్రిపాడు మండలంలోని డీసీపల్లి పంచాయతీ ఖాన్‌సాహెబ్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులు శిథిల భవనంలో చదువులు కొనసాగిస్తున్నారు. నాడు-నేడు కింద రూ.14 లక్షలు మంజూరైనా అప్పుడు పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నిధులు స్వాహా చేయడంతో ఈ దుస్థితి నెలకొందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సమీపంలో మరో భవనం లేక అసంపూర్తిగా దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా నూతన భవనం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

చెరువులను తలపిస్తున్న పంట పొలాలు

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

దిత్వా తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో జిల్లా వ్యాప్తంగా రైతులకు భారీ నష్టం వాటిల్లింది. పంట పొలాల్లో నీరు చేరి నారుమడులు దెబ్బతిన్నాయి. పొదలకూరు మండలంలోని తాటిపర్తి, మహమ్మదాపురం, నల్లపాలెం, డేగపూడి, కనపర్తి, మొగళ్లూరు బిరదవోలు, తోడేరు, మరుపూరు, విరువూరు, సురాయపాలెం, మనుబోలు మండల పరిధిలోని వెంకన్నపాళెం తదితర గ్రామాల్లో పంట నీట మునిగింది. కోవూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లోని పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ● నియోజకవర్గంలో 60 వేల ఎకరాల్లో నాట్లు వేయగా, పది వేల ఎకరాల్లో పంట దెబ్బతిందని, ఎకరాకు రూ.20 వేల నుంచి 25 వేల వరకు ఖర్చుచేశారని అధికారులు చెబుతున్నారు. ఏవో ప్రతాప్ మాట్లాడుతూ... ప్రస్తుతం పంట ముంపులో ఉందని, నీటి ప్రవాహం తగ్గిన తరువాత పరిశీలించి పంట నష్టం అంచనా వేసి నివేదిక తయారు చేస్తామన్నారు.

మహమ్మదాపురంలో దెబ్బతిన్న నారుమడులను పరిశీలిస్తున్న అధికారులు

● ఎకరాకు పది వేలు చొప్పున మూడు వేల ఎకరాలకు సుమారు మూడు కోట్ల రూపాయలకుపైగా నష్టం వాటిల్లిందని సాగుదారులు చెబుతున్నారు. పొదలకూరు మండల పరిధిలో పదిహేను వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో మూడు వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. ఇప్పటికీ పొలాల్లో నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేదు.

In The Court of the I Addl. Senior Civil Judge, Nellore.
E.P.No. 62 / 2024
O.S.No. 126 / 2016
Canara Bank, Main Branch, J.V. Street Nellore. rep.by its Senior Manager ..D.H.R./ Plaintiff
Vs
1. Bynaboina Audilakshmi and another ...J.D.Rs/ Defendants
Notice to 1st J.D.R.
Bynaboina Audilakshmi, W/o B.Srinivasulu, Residing at M.L.Puram, Kodur-1, Thotapalli Gudur Mandal, SPSR Nellore District.
పై నెంబరున డిక్రీ హోల్డర్ 1వ జె.డి.ఆర్. తాలూకు స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.P.లో మీకు ఆర్డరు 21, రూల్ 54 (1A) నోటీసు నిమిత్తం తే: 11-12-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., LLB., వాది తరఫు అడ్వకేట్, నెల్లూరు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

నరసింహకొండపై రామానంద భారతి స్వామి పూజలు

స్వామికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వెలిసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామిని మంగళవారం శ్రీ రామానంద భారతి స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామిజీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను అర్చకులు స్వామిజీకి తెలియజేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అచ్యుత్ శంకరరెడ్డి, ఈవో గోపి తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటిస్తాం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం(పీఎంజీఎస్‌వై) ప్రారంభించి పాతికేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం నెల్లూరు పీఆర్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేపట్టారు. ఎస్‌ఈ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక బుక్‌లెట్లు విడుదల చేశారు. పలువురు సీనియర్ ఇంజినీర్లను సత్కరించారు. ఎస్‌ఈ మాట్లాడుతూ 2000 సంవత్సరం డిసెంబరులో పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు జిల్లాకు రూ.వందల కోట్లు విడుదల చేశారన్నారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు, రోడ్ల పనులు సాగాయని వివరించారు. ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఇంజినీర్లు అధికారులు ప్రతిజ్ఞచేశారు. సీనియర్ ఇంజినీర్లు శ్రీధర్, రామ్మోహనరెడ్డి, ఈఈ స్థాయి అధికారులు సత్యనారాయణరెడ్డి, రమణయ్య, సుమన, చంద్రారెడ్డి, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు

అరికడితేనే.. అందరికీ నీరు

నగరవ్యాప్తంగా పైపులైన్ల లీకేజీ

నెల్లూరు నగరంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో తాగునీరు రంగు మారి.. దుర్వాసనతో సరఫరా అవుతోంది. పైపులైన్ల లీకేజీ కారణంగా నీరు కలుషితమవుతున్నట్లు నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం వేల లీటర్ల నీరు నేలపాలవుతోంది. ఫలితంగా ప్రజలకు సరిపడా నీరు అందడం లేదు. కళ్ల ముందే వృథా కనబడుతున్నా.. కార్పొరేషన్ అధికారులు అరికట్టడం లేదు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

పొదలకూరు రోడ్డులో లీకవుతున్న తాగునీటి పైపులైను

నగరంలోని కుటుంబాలు:	1.50 లక్షలు
తాగునీటి బావులు:	21
పంపింగ్ కేంద్రాలు:	3
ప్రతిరోజూ పంపిణీ:	82 ఎంఎల్‌డీ
సరఫరా సమయం:	ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు

నగరంలో మొత్తం 54 డివిజన్లలో జనావాసాలు విస్తరించి ఉన్నాయి. 10 లక్షల మంది జనాభా ఉన్నారు. దినదినాభివృద్ధి చెందుతుండటంతో ప్రజల నీటి అవసరాలు పెరిగాయి. తాగునీటి విషయంలో పరిస్థితి దారుణంగా ఉంది. రోజూ ఏదోఒక ప్రాంతంలో 30 చోట్ల పైపులైన్ లీకేజీలు ఉంటున్నాయి. సిబ్బంది సకాలంలో మరమ్మతులు చేయడం లేదు. చేసినా.. నాణ్యతా లోపంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయి. నగరపాలకసంస్థ ఇంజినీరింగ్ విభాగం నిర్లక్ష్యం వహిస్తోంది. ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకుని ప్రత్యామ్నాయ మార్గాలు వెతకాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు ఉన్నారు. కాగా సంగం ప్రాజెక్టు పథకం కింద ఏర్పాటు చేసిన పైపుల నుంచి కూడా నీరు వృథాగా పోతోంది. కాగా ఇరుగాళమ్మ సంఘం వంటి కొన్ని చోట్ల పైపులు మురుగుకాలువల్లో ఉన్నాయి. వాటిని మార్చాల్సిన అవసరం ఉంది. అలాగే నగరానికి నీటి సరఫరా చేసే పెద్దపైపులు పలుచోట్ల తుప్పుతోపాటు పాచి పడుతున్నాయి. వాటిని మార్చాల్సిన అవసరం ఉంది.

ఇక్కడే సమస్య

పొదలకూరురోడ్డు, నిప్పో సెంటరు, బారా షహీద్ దర్గా ఎదురు, టెక్కేమిట్ట, ఎస్పీ బంగ్లా ఎదురు, బాలాజీ నగర్, నవాబుపేటతోపాటు పలు ప్రాంతాల్లో లీకేజీలు ఉన్నాయి. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

నగరపాలకసంస్థ ఎస్ఈ రామమోహనరావు మాట్లాడుతూ తాగునీటి పైపుల లీకేజీలను అరికడతామని సమాధానమిచ్చారు. ఫిర్యాదులు రాగానే సిబ్బందిని పంపి నీటి వృథాను అరికడుతున్నాం. మరిన్ని జాగ్రత్తలు తీసుకొంటాం.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

సమావేశంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో సుజాత, అధికారులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో సుజాత హెచ్చరించారు. నెల్లూరులోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై విస్తృతంగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. వైద్యుల రెఫరల్ స్లిప్ లేకుండా స్కానింగ్ నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో సలహా సంఘం ఛైర్మన్ కిరణ్, కమిటీ సభ్యులు స్వర్ణలత రెడ్డి, నానాజీరావు, ఉమామహేశ్వరి, కనకరత్నం, కవిత రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై నిరంతర పర్యవేక్షణ అవసరం

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ): ప్రతి బూత్‌లెవల్ అధికారి ఇంటింటి సర్వే నిర్వహించి మ్యాపింగ్ చేయాలని, కొందరు అశ్రద్ధ కనబరుస్తున్నారని నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో నగర నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ శాతం పూర్తిచేసిన బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లను ప్రతి రోజూ విధిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, అర్బన్ తహసీల్దారు షఫిమాలిక్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఆనంద్, సూపరింటెండెంట్ పద్మావతి పాల్గొన్నారు.

పన్నులతో మౌలిక వసతులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆస్తిని పన్ను పరిధిలోకి తీసుకురావాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా ధనలక్ష్మీపురం, వావిలేటిపాడు ప్రాంతాల్లో పర్యటించారు. కొన్ని భవనాల అసెస్‌మెంట్ డిమాండ్లను తనిఖీ చేసి, పట్టణ ప్రణాళిక అనుమతులు, కొలతలు వేసి సరిపోల్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌరులు బాధ్యతగా చెల్లించే పన్నులతోనే నగరవ్యాప్తంగా మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాసులు, ఆర్ఐ రవి పాల్గొన్నారు.

In the Court of the VII Addl. District Judge - Gudur
O.S.No. 11 / 2018
Rajaneni Srinivasulu - Plaintiff
Vs
1. Seelamsetty Suresh (Died)
2. Seelamsetty Ramesh
3. Seelamsetty Suneetha
4. Seelamsetty Babitha
5. Seelamsetty Akhil - Defendants
NOTICE
To
D4, Seelamsetty Babitha W/o Late Suresh
D5, Seelamsetty Akhil S/o Late Suresh
D4, D5 are residing at D.No. 28-3-29, Near H.P. Petrol Pump, Ram Nagar, Mypadu Road, Nellore City, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీపైన వేసిన దావా ... 12-12-2025న ... ఉదయం 10-30 గంటలకు ... [illegible]
బొమ్మిడి సంజీవయ్య, B.A., B.L., అడ్వకేట్, గూడూరు.

పేరు మార్పు
నేను, అనగా ఎం.రోసయ్య (పాతపేరు), నివాసం దిగువపూరు, అనంతసాగరం (గ్రామం, మండలం), ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, ఆంధ్ర-524302. ఇందుమూలముగా తెలుపడమేమనగా నా పేరును **మన్నె రోసిరెడ్డి** (కొత్తపేరు) తండ్రి స్వర్గీయ **మన్నె వెంకటరెడ్డిగా** మార్చడమైనది.

శునకాల పట్టివేత

నగర వీధుల్లో సంచరించే శునకాలను నియంత్రించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మంగళవారం మూలాపేట, క్రాంతినగర్, రాజీవ్ గృహకల్ప, మనుమసిద్ధినగర్ ప్రాంతాల్లో 12 శునకాలను పట్టుకుని పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటరుకు తరలించారు. నగరంలోని రోడ్లపై సంచరించే పశువులను గోశాలకు తరలిస్తామని నగరపాలకసంస్థ వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ఆదమరిస్తే ప్రమాదమే

నెల్లూరు ఇరుగాళమ్మ దేవాలయం సమీపం నుంచి వెళ్లే జొన్నవాడ రోడ్డు గుంతలు పడి.. ప్రమాదాలకు నిలయంగా మారింది. అసలే గుంతలతో ఉన్న రోడ్డు ఇటీవలి దిత్వా తుపాను కారణంగా మరింత దెబ్బతినింది. ఇటీవల క్రితం నిర్మించిన రోడ్డు ఇలా గుంతలు పడటం ఏమిటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(గ్రామీణం)

పొంగుతున్నా.. పట్టదే!

నగరంలోని మాగుంట లేఅవుట్‌కు వెళ్లే రైల్వే వంతెన వద్ద అయిదు రోజులుగా భూగర్భ డ్రైనేజీ పొంగుతోంది. ప్రయాణికులు, స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా బహుళ అంతస్తుల నుంచి వచ్చే మురుగునీరు భూగర్భ మ్యాన్‌హోళ్ల నుంచి వంతెన కిందిగా ప్రవహిస్తుండటంతో సమస్య తలెత్తింది. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(బారకాస్)

ముందుచూపులేని పనులు

నెల్లూరు నగరంలోని ఎ.కె.నగర్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఆవరణంలో ఇటీవల నూతనంగా తారు రోడ్డు నిర్మించారు. డ్రైనేజీ కాలువ ఉన్న చోట రోడ్డు వేసే సమయంలో పూడ్చివేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ భాగం నుంచి వచ్చిన నీరు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. చేసేది లేక రోడ్డు పగలగొట్టారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

ముగిసిన శిబిరం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని కొత్తూరు కేంద్రీయ విద్యాలయం పరిసర ప్రాంతాల్లో డీకే ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో తరచూ పాల్గొన్నారు. డీకే కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమణరావు, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ శంకరయ్య, వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ అధికారిణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు:: కావలి
ఎ.ఎస్.నెం. 12 / 2021
బిట్వీన్ :
జంపాని వెంకటేశ్వర్లు - అప్పిలెంట్ / 6వ రెస్పాండెంట్ / 6వ డిఫెండెంట్
వర్సెస్
1) మొఘల్ రిజ్వానా బేగ్ మరియు 18 మంది - రెస్పాండెంట్స్
నోటీసు
టు:
ఆర్.16 షేక్ ఖలీల్ అలియాస్ షేక్ ఖలీలా H/o (లేట్) షేక్ ఖలీల్, ముస్లిం, వయస్సు 63 సం॥లు.
ఆర్.17 షేక్ షాకిరా, D/o (లేట్) షేక్ ఖలీల్, ముస్లిం, వయస్సు 46 సం॥లు,
ఆర్.18 షేక్ రియాజ్, S/o (లేట్) షేక్ ఖలీల్
ఆర్.19 షేక్ హఫీజ్, S/o (లేట్) షేక్ ఖలీల్
పై వారందరూ వెంకటేశ్వరపురం నివాసితులు, నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
ఈ నెంబరు అప్పీలు దావాలో పిటిషనర్ / ప్రతివాది అయివున్నారు. మీమీద పై కనపరచిన కోర్టులో అప్పీలు పిటిషన్ దాఖలు చేసుకొని ఉండి ఉన్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం వాయిదా తేది 12-12-2025 నాడు వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు నందు స్వయముగా గానీ లేక మీ తరపు వకీలు ద్వారాగానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై తెలిపిన కేసు మీపైన పరోక్షమున తీర్మానము శ్రీ కోర్టు వారు చేయగలరు.
వాయిదా తేది : 12-12-2025
ఇట్లు: జి.రాజేంద్రవరప్రసాద్
పి.వి.రమణారెడ్డి
న్యాయవాదులు, కావలి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

మనసారా కొలిస్తే కృష్ణుడి కరుణ

శ్రీకృష్ణలీలలు వివరిస్తున్న చాగంటి

నెల్లూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: శ్రీకృష్ణ పరమాత్ముడు దయార్ద్ర హృదయం కలవాడని మనసారా కొలిచినా, ఆత్మతో స్మరించినా ఆయన దయను అందుకోవచ్చని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు వివరించారు. నగరంలోని టౌన్‌హాలులో మంగళవారం ఆయన ప్రవచనం కొనసాగింది. ముందుగా భక్తులు ఆయన్ని సత్కరించారు. పూరి జగన్నాథుని రథోత్సవంలో జరిగే అనేక సంప్రదాయాలను, మహిమలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఈ యుగంలో మనస్సును ఎప్పుడూ పరమాత్ముని వైపునకు మరల్చాలని వివరించారు. కార్యక్రమంలో శ్రీ భరద్వాజ రుద్రాభిషేక సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్పకు కలశ పూజలు

కేరళ వాయిద్యాలు, హారతులతో స్వామి వారి పూజకు వెళుతున్న అర్చకులు

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని వేదాయపాలెంలో కొలువుదీరిన అయ్యప్పస్వామి ఆలయంలో కేరళ సంప్రదాయం ప్రకారం మండలపూజలు చేస్తున్నారు. మంగళవారం విశేషంగా కలశపూజలు చేపట్టారు. ఉదయం నుంచి గణపతి పూజలు, స్వామివారికి అభిషేకాలు జరిగాయి. సాయంత్రం మహాపుష్పాభిషేకం, పూలంగి సేవ, మహాదీపారాధన, తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి భిక్ష కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, ఉభయకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు కానిస్టేబుళ్ల బదిలీ

నెల్లూరు(నేరవిభాగం), న్యూస్‌టుడే: వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో దీర్ఘకాలికంగా అటాచ్‌మెంట్‌పై విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి పోలీస్ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఒకరిని డీసీఆర్‌బీకి, మరొకరిని మనుబోలు స్టేషన్‌కు బదిలీ చేశారు.

ప్రయాణం భయం.. భయం..

మినీ బైపాస్‌లో అధిక కట్టెల లోడుతో వేగంగా వెళుతున్న ఆటో

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నెల్లూరు నగరంలోని పలు ప్రధాన రహదారుల్లో ఆటోలు, ఇతర వాహనాలతో ప్రమాదం పొంచి ఉంది. కొందరు ఆటో డ్రైవర్లు, మినీ వాహనచోదకులు సంపాదనే లక్ష్యంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. కొన్ని వాహనాల్లో భారీ ఇనుపకమ్ములు, భవన నిర్మాణ సామగ్రిని బరువుకు మించి తీసుకెళుతున్నారు. పైగా డ్రైవర్‌కు పక్కన ఇద్దరిని కూర్చోబెట్టి ఇనుపకమ్ములతో రాకపోకలు సాగించడంపై పలువురు ఆందోళన చెందుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం, ఇష్టానుసారంగా ఆటోల్లో కట్టెలు, పెద్ద కర్రలు, ఇనుపరాడ్లు ఆటోకు ముందూ వెనుక పొడుగ్గా ఉంచి వేగంగా వెళ్లడంతో తోటి ప్రయాణికులు భయంతో వణికిపోతున్నారు. ఇలాంటి ఘటనలపై స్థానిక పోలీసు, ట్రాఫిక్ అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పోటీతత్వంతో ప్రతిభకు గుర్తింపు

కౌశల్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో అధికారులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు ఉంటుందని సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఏపీసీ డాక్టర్ డి.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన కౌశల్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మంగళవారం నగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైన్స్‌లో రాణించేందుకు కౌశల్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ భక్తవత్సల బాబు, ఏఎంవో సుధీర్‌బాబు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం: కాకాణి

నెల్లూరు(మార్కెట్ సెంటర్): మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం అయిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కోటి సంతకాల సేకరణకు మంచి స్పందన వచ్చిందన్నారు. సేకరించిన సంతకాలను ఈనెల 10న అన్ని నియోజకవర్గాల నుంచి ఊరేగింపుగా జిల్లా వైకాపా కార్యాలయానికి తీసుకొస్తారని, 15న సంతకాల ప్రతులతో గాంధీబొమ్మ నుంచి వీఆర్సీ సెంటర్ వరకు ఊరేగించి, ముగింపు సభ నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కలివేటి సంజీవయ్య, రూరల్ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడారు.

తెరపై ఈనాడు

ఎం.1 సినిమాస్.: స్క్రీన్ .3 ఆంధ్ర కింగ్ తాలుకా (తెలుగు)
స్పైస్.సినిమాస్: స్క్రీన్.1 ఆంధ్ర కింగ్ తాలుకా (తెలుగు) స్క్రీన్ 2. ఆంధ్ర కింగ్ తాలుకా (తెలుగు), తేరే ఇష్క్ మె (హిందీ) స్క్రీన్ 3 దురంధర్ (హిందీ) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1. దురంధర్ (హిందీ) స్క్రీన్. .3. ఆంధ్ర కింగ్ తాలుకా (తెలుగు)

రూ.17 కోట్లతో అభివృద్ధి పనులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాదిలోనే 17వ డివిజన్‌లో రూ.4కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరురూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్‌లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు, నాయకులు ఊటుకూరు దత్తాత్రేయ, అబ్రహం, చింతా ప్రభాకర్‌రెడ్డి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమల లార్వా లేకుండా చూడాలి

నెల్లూరు(నవాబుపేట): ఆశాలు ప్రతి రోజూ ఇంటింటి సర్వేలో నీటిలో దోమల లార్వా లేకుండా చూడాలని జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ తెలిపారు. నగరంలోని కోటమిట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలతో సమావేశం మంగళవారం జరిగింది. కీటక జనిత వ్యాధులు గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ.. జ్వరాలపై సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: NELLORE
E.P. No.20/2023
O.S. No. 15/2015
Varadaraj Sreedhar - D.Hr/Plaintiff
Vs.
1. Katuru Raghava Reddy (died),
2. Katuru Prabhavathamma,
3. Katuru Himabindu @ Nallapareddy Himabindu
4. Katuru Pradeep Reddy
J.Drs/ Defendants
వేలం ప్రకటన
పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే: 24-12-2025దిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.
SCHEDULE
SPSR Nellore District Registration-Buja Buja Nellore Sub Registration-Nellore Rural Mandal-Ambapuram Village Panchayath-Ogurupadu Village-Sy.No. 16-in an extent of Ac.2-00 cents of wet land, within the following boundaries:-
East: Land of Valluru Raghurami Reddy, South: Akkacheruvupadu Village Road, West: Kicharagunta Colony, North: Land of Katuru Raghava Reddy and others.
D.Hr value of Rs. 20,00,000/-
Amin Value of Rs. 25,00,000/-
Market value of Rs. 13,86,000/-
మలిరెడ్డి శ్రీనివాసులు, B.Com., B.L.,
తుమ్మా చిట్టిబాబు, B.A., LL.B.,
డిక్రీహోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: ఉమ్మారెడ్డిగుంటలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతున్నాయి. రాత్రి పూట బయటకు రావాలంటే భయమేస్తోంది. – సరస్వతమ్మ, స్థానికురాలు

? నెల్లూరు నగరం గుప్తాపార్కు సమీపంలో రోడ్లపై పదుల సంఖ్యలో పశువులు సంచరిస్తున్నాయి. – కిషోర్, స్థానికుడు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. పశువులను గోశాలకు తరలిస్తాం – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నెల్లూరు నగరం నీలగిరి సంఘంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – నజ్మా, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి
– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

పొట్టేపాలెంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెంలో డీకేడబ్ల్యూ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 6న ప్రారంభమైన కార్యక్రమాలు మంగళవారం నాలుగో రోజుకు చేరాయి. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులు దాదాపు 50 మంది గ్రామానికి వచ్చి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యాయవాదులు హిమబిందు, లక్ష్మీ ప్రియ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా విభజనతో జలవివాదం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లా విభజనతో జల వివాదం తీసుకురావద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. మంగళవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా విభజనలో ఆనాడు వైకాపా ప్రభుత్వం జిల్లాకు తీవ్రమైన అన్యాయం చేసిందని తెలిపారు. నేడు మూడు మండలాలు తిరుపతిలో కలిపితే.. జిల్లాకు ప్రధాన నీటివనరులు సోమశిల దక్షిణకాలువ, కండలేరు జలాశయం మొత్తం తిరుపతి జిల్లాకు పోతే జలవివాదం ఏర్పడే ప్రమాదం వస్తుందన్నారు.

బీరువాలో నగలు మాయం..

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: బీరువాలోని నగలు మాయమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. మూలాపేట ఈఎస్ఆర్ స్కూలు సమీపంలో గుజరాతి నిషాద్ కుటుంబం నివాసం ఉంటోంది. బీరువాలో ఉన్న ఎనిమిది సవర్ల బంగారు ఆభరణాలు కనిపించలేదు. మంగళవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంటి సమీపంలో నివసిస్తున్న మహిళపై అనుమానం ఉందని, ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IMAGE EYE CARE ఇమేజ్ ఐ కేర్
Dr. Kamatham Prasanth MBBS, MS (Ophthal) EYE SPECIALIST
డా॥ కమతం ప్రసాంత్ MBBS, MS (Ophthal) కంటివైద్య నిపుణులు
10 YEARS ANNIVERSARY On December 10th 2025
వై.ఎస్.ఆర్. హాస్పిటల్ ప్రక్కన, క్లారిటీ స్కాన్‌వీధి, పొగతోట, నెల్లూరు.
94939 17552
ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైనందుకు మా పేషంట్ మరియు శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.
Best Wishes.. సయ్యద్ ఇమ్రాన్
Image Opticals, Cell: 93810 49858

రహదారి ఛిద్రం.. రాకపోకలు కష్టం

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నెల్లూరు నగరంలో నిత్యం రద్దీగా ఉండే జీఎన్‌టీ రోడ్డు ప్రయాణికులకు నరకం చూపుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి ఛిద్రం కాగా, పలు ప్రాంతాల్లో తవ్వేయడంతో దారుణంగా తయారైంది. నగరానికి ఎంతో ప్రధానమైన రహదారి.. గోతులు, బండరాళ్లతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తోంది. పైపులైన్ల నిర్మాణం కోసం ఇటీవల రోడ్డుపై ఇష్టానుసారంగా గుంటలు తవ్వారు. పని పూర్తి అయిన తర్వాత అక్కడ ఎలాంటి ప్యాచ్ వర్కు చేయకుండా బండరాళ్లు వేసి కప్పేశారు. నిప్పో సెంటర్, కస్తూరిదేవి స్కూల్, ఫత్తేఖాన్‌పేట, అరవింద్‌నగర్ ఇలా పలు ప్రాంతాల్లో రహదారి బండరాళ్లతో దర్శనమిస్తోంది.

తవ్వుతారు.. పట్టించుకోరు

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రోడ్డు మార్జిన్‌లో తవ్వగా, మరికొన్నిచోట్ల నడిరోడ్డుపైన తవ్వి వదిలేశారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా.. వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వేగంగా వచ్చే వాహనాలను తప్పించుకునే క్రమంలో రోడ్డు మార్జిన్‌కు వెళ్లాలన్నా అవకాశం కూడా లేకుండా పోతోంది. వాహనాల వెనుక వెళ్లే ద్విచక్రవాహనదారులు బండరాళ్లను గుర్తించలేక పడి గాయలపాలవుతున్నారు. శబరి క్షేత్రం, కొండాయపాలెం గేట్ సమీపంలోనూ ప్రధాన రహదారి దారుణంగా మారింది. ఇక్కడ కల్వర్టు దెబ్బతిని రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. వర్షాలతో ఏర్పడిన గోతులతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రహదారులతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రోడ్డే కాదు.. నగరంలోని పలు ఇతర రహదారులు పరిస్థితి ఇలాగే మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.


ఫత్తేఖాన్‌పేట వద్ద జీఎన్‌టీ రోడ్డుపై బండరాళ్లు

ఉత్తరక్రియలు

మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం
శ్రీమతి మల్లినేని పుల్లమ్మ గారు
తేది: 27-11-2025 న స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీమతి మల్లినేని పుల్లమ్మ గారు
భర్త : మల్లినేని పెంచలనాయుడు
కుమారుడు - కోడలు : మల్లినేని రవిబాబు - పద్మ
తమ్ముళ్లు : పోతుగుంట వెంకటరమణయ్యనాయుడు
పోతుగుంట చిన్న పెంచలనాయుడు
పోతుగుంట మోహన్‌నాయుడు
పెద్దకర్మ : తేది: 11-12-2025 గురువారం ఉ॥ 10 గం॥లకు నెల్లూరు-4 పొదలకూరు రోడ్డు, Vowel-14 స్కూల్ లైన్, నిర్మలనగర్ 2వ వీధిలో లక్ష్మీ చెన్నకేశవ అపార్ట్‌మెంట్ నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

మురిసిన నిమ్మలకుంట తోలుబొమ్మ

శివమ్మ రూపొందించిన విష్ణుచరితం

జాతీయ అవార్డు అందుకున్న కళాకారిణి శివమ్మ

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం నిమ్మలకుంట తోలుబొమ్మల కళాకారిణి దళవాయి శివమ్మ మంగళవారం దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక శిల్పగురు జాతీయ అవార్డు అందుకున్నారు. 2023 ఏడాదికిగాను శిల్పగురు అవార్డుకు ఆమె తోలుపై వేసిన విష్ణుచరితం పెయింటింగ్, రూపొందించిన విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మ ఎంపికైన విషయం తెలిసిందే. అయిదు దశాబ్దాలుగా తోలుబొమ్మల కళాకారిణిగా ఖ్యాతి పొందిన శివమ్మ ఎన్నో గొప్ప చిత్రాలు రూపొందించింది. గతంలో సూరజ్‌కుండ్ అంతర్జాతీయ క్రాఫ్ట్ మేళాలో 1300 మంది కళాకారులు పోటీపడగా ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ ఏడాది ఫిబ్రవరి 23న పరంపరాగత్ అవార్డును కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. శిల్పగురు జాతీయ అవార్డు రావడం నిమ్మలకుంట తోలుబొమ్మల కళాకారులకు దక్కిన గౌరవమని శివమ్మ పేర్కొన్నారు.

స్క్రబ్ టైఫస్ కలకలం

➠ సర్వజన ఆస్పత్రిలో ఇద్దరు బాధితులు
➠ అప్రమత్తమైన యంత్రాంగం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంత జిల్లాలో 'స్క్రబ్ టైఫస్' వ్యాధి కలకలం రేపుతోంది. ఇద్దరికి ఈ మహమ్మారి సోకినట్లు నిర్ధారణ అయింది. వీరిద్దరూ ప్రస్తుతం అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు ధ్రువీకరించారు. శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలానికి చెందిన ఓ గర్భిణి ప్రసవం నిమిత్తం రెండు రోజుల కిందట ఆస్పత్రి ప్రసూతి విభాగంలో చేరింది. జ్వర లక్షణాలు ఉండటంతో పరీక్షల తర్వాత పాజిటివ్ తేలింది. మరో వైపు.. రాయదుర్గం సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని తళ్లికెరకు చెందిన బాలిక జ్వర లక్షణాలతో ఆస్పత్రి మెడిసిన్ విభాగంలో చేర్పించారు. ఈ బాలిక రక్త నమూనాలు సేకరించి వైద్య కళాశాలలో పరీక్షించడంతో పాజిటివ్ ఉన్నట్లు ధ్రువీకరించారు. ఇద్దర్నీ ఈఎన్‌టీ విభాగంలోని ప్రత్యేక గదిలో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

కీలక వైద్యశాలల్లో హడావుడి..

రెండు రోజుల కిందట హిందూపురంలో ఓ మహిళ స్క్రబ్ టైఫస్ జ్వరం సోకినట్లు తేలింది. అక్కడ 13 మంది నమూనాలను పరీక్షించగా.. ఒకరికి పాజిటివ్ తేలింది. తాజాగా అనంత ఆస్పత్రిలో మరో ఇద్దరికి పాజిటివ్ తేలడంతో ఒక్కసారిగా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సర్వజన ఆస్పత్రిలో జ్వర బాధితులకు రక్త నమూనాలు తీసి వైద్యకళాశాల ప్రయోగశాలకు పంపారు. ఇదే క్రమంలో జిల్లాలోని కీలక ఆస్పత్రుల్లోనూ జ్వరపీడితులకు నమూనాలు తీసి పరీక్షించేందుకు సమాయత్తమయ్యారు. వ్యాధి లక్షణాలు ఎక్కడా ఉన్నా సత్వరమే సంబంధిత బాధితులను అనంత ఆస్పత్రికి సిఫార్సు చేయాలని ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. మరో వైపు.. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇస్తున్నారు.

నేటి నుంచి టెట్ నిర్వహణ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే:: ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) ఈ నెల 10 నుంచి జరగనున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఏడు కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తం 17,100 మంది పరీక్షలు రాయనున్నారు. అనంతపురం సమీపంలోని అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో 3221 మంది, ఎస్ఆర్ఐటీలో 2371 మంది, ఎస్వీఐటీలో 1495, నేషనల్ కౌన్సిల్ పరీక్ష కేంద్రంలో 3400, గుత్తి గేట్స్ కళాశాలలో 1088, తాడిపత్రి సీవీ రామన్ కళాశాలలో 4321, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలలో 1204 మంది పరీక్షలు రాయనున్నారు.

అడుగడుగునా అతుకులు

దుస్థితిలో రూ.కోట్లు వెచ్చించిన జాతీయ రహదారి

తలుపుల, న్యూస్‌టుడే: కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న జాతీయ రహదారిపై అడుగడుగునా అతుకులు పడుతుండటంతో పాటు లేచిపోవడంతో వాహనచోదకులు అవాక్కవుతున్నారు. మరోవైపు గతుకుల ప్రయాణంతో తమ ప్రాణాలకు భద్రత ఏదని వాపోతున్నారు. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం బి. కొత్తపల్లి నుంచి కొడికొండ చెక్ పోస్టు వరకున్న రెండు వరుసల రోడ్డును ఇటీవల రూ. 432 కోట్లతో నాలుగు వరుసల రహదారిగా విస్తరించారు. ఈ మార్గం కదిరి పురపాలిక పరిధి నుంచి తలుపుల మండలం బి. కొత్తపల్లి వరకు అతుకుల బొంతను తలపిస్తోంది.

బట్రేపల్లి సమీపంలో జాతీయ రహదారి దుస్థితి

జలపాతం సమీపంలో..

బట్రేపల్లి జలపాతం సమీపంలో వేసిన తారురోడ్డు దెబ్బతింది. తారు మొత్తం లేచిపోయి వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. అక్కడే మలుపు ఉండడంతో మరింత ప్రమాదకరంగా మారింది. బట్రేపల్లి గ్రామ సమీపంలో భూకంపం వచ్చిందా అన్నరీతిలో తారురోడ్డు చీలింది. అలంపూర్, కుంట్లపల్లి సమీపంలో తారు లేచిపోయి గుంతలు పడడంతో అధికారులు అతుకులేశారు. దాన్ని ఎవరూ గుర్తించకుండా తెల్లపొడి చల్లారు.

* బట్రేపల్లి అడవి చెరువు సమీపంలో రోడ్డు దారుణంగా దెబ్బతింది. గుర్తించిన గుత్తేదారు అక్కడ ప్యాచ్‌వర్క్ చేయడానికి తారుపలకలు తొలగించారు.

మరమ్మతులకు నోచని వైనం

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

నేను ఇటీవల బాధ్యతలు చేపట్టా. ఆ రహదారిని పరిశీలిస్తాం. వాహనచోదకులకు ఇబ్బంది లేకుండా రోడ్డును నాణ్యంగా నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. దెబ్బతిన్నచోట మరమ్మతులు చేపట్టి మరింత పటిష్ఠంగా నిర్మించేలా చూస్తాం.
- సంజీవరాయుడు, ఈఈ, ఎన్‌హెచ్ఐఏ

బకాయిలకు నిరీక్షణ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో కూలీలకు సకాలంలో వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అధికారులు సైతం ఏమీ చేయలేక క్షేత్రస్థాయి సిబ్బందికి సర్దిచెప్పుకోవాల్సి వస్తోంది. కేంద్రం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని అధికారులు చెబుతున్నారు. బకాయిల కోసం కూలీలు నిరీక్షిస్తున్నారు. సుమారు రూ. 64.17 కోట్లు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వాటిలో కూలీల పద్దు కింద రూ. 26.90 కోట్లు, మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ. 37.17 కోట్లు రావాల్సి ఉంది. బిల్లులు సకాలంలో అందకపోవడంతో పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. దశల వారీగా కూలీల ఖాతాల్లో నగదు జమ చేస్తామని డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్ తెలిపారు.

జిల్లాలో ఇలా..	
జాబ్‌కార్డులు	2,43,742
ఉపాధి కూలీలు	4,38,525
ప్రస్తుతం పని చేస్తున్నవారు	22,832

పెద్దగువ్వలపల్లి వద్ద నరికేసిన చెట్లు

నీలగిరి వనంపై..

గొడ్డలివేటు

✦ కనుమరుగవుతున్న వైనం

పెనుకొండ, రొద్దం, న్యూస్‌టుడే: రెండు దశాబ్దాల క్రితం అగ్రిగోల్డ్‌కు సంబంధించిన భూముల్లో సాగు చేసిన నీలగిరి కనుమరుగు అవుతోంది. అక్రమార్కులు చెట్లు నరికించి సొమ్ము చేసుకుంటున్నారు. వనానికి రక్షణ కల్పించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఆంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు పర్యావరణానికి తూట్లు పొడుస్తూ పచ్చని వనంపై గొడ్డలివేటు వేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన చోటా నాయకులు కలప వ్యాపారులతో కుమ్మక్కై చెట్లను నరికేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు.

✦ గతంలో అగ్రిగోల్డ్ సంస్థ రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి శివారులో 103 ఎకరాలు, రెడ్డిపల్లి వద్ద ఆరు ఎకరాలు కొనుగోలు చేసింది. సంస్థ యాజమాన్యం అప్పట్లో నీలగిరి సాగు చేసింది. ఈక్రమంలో సంస్థ మూతపడి వివాదాల్లో చిక్కుకుంది. బాధితులు కోర్టుకు వెళ్లారు. తరువాత నీలగిరి వనానికి ఎటువంటి రక్షణ లేకుండా పోయింది. గత ఐదేళ్ల వైకాపా పాలనలో సైతం కొందరు పార్టీ పేరుకు చెప్పుకొని చెట్లు నరికి సొమ్ము చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొందరు అదే పని చేస్తున్నారు. ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతాం

-ఉదయశంకర్‌రాజు, తహసీల్దార్, రొద్దం

ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు చేపడతాం. అగ్రిగోల్డ్ సంస్థనే వనానికి రక్షణ కల్పించాల్సి ఉంది. ఇటీవల చెట్లు నరికేసిన ఘటన చోటు చేసుకోవడంతో అటవీశాఖకు ఫిర్యాదు చేశాం.

బోల్తా కొట్టించబోయి..

నకిలీ బంగారంతో రుణానికి యత్నించి దొరికిపోయిన ముఠా

బోనులో చిక్కారు

ఈనాడు, పుట్టపర్తి, గోరంట్ల, ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: ఖరీదైన కారొకటి బెంగళూరు నుంచి గోరంట్లలోకి ప్రవేశించింది. ముగ్గురు వ్యక్తులు అందులో నుంచి దిగి ఒక బ్యాంకు వద్దకు వెళ్లారు. మరో ముగ్గురు అదే కారులో ఓబుళదేవరచెరువుకు చేరుకున్నారు. పథకం ప్రకారం తమతో తెచ్చుకున్న నకిలీ బంగారంతో రుణం పొందేందుకు బ్యాంకులోకి ప్రవేశించారు. అనుమానం వచ్చిన బ్యాంకుల అధికారులు అప్రమత్తమై గేట్లు మూసేశారు.. ఇదేదో సినిమా కథ కాదు.. మంగళవారం జిల్లాలో జరిగిన సంఘటన. విశ్వసనీయ సమాచారం మేరకు.. బెంగళూరుకు చెందిన ఆరుగురు సభ్యులున్న ముఠా.. కారులో మంగళవారం ఉదయం గోరంట్లకు వచ్చింది. పథకం ప్రకారం నకిలీ బంగారం కుదువ పెట్టి రుణం తీసుకునేందుకు ఓ బ్యాంకు వద్దకు చేరుకుంది. మరో ముగ్గురు ఓబుళదేవరచెరువులోని ఓ బ్యాంకు వద్దకు వెళ్లారు. సాయంత్రం వేళ ఖాతాదారులు ఉండరని భావించి లోపలికి వెళ్లారు.

ఖాతాలు లేకపోయినా..

బ్యాంకులో రుణం తీసుకోవాలంటే ఇక్కడే ఖాతాలు ఉండాలి. అందువల్ల ఇద్దరు స్థానికులతో మాట్లాడి వారి పేరుతో రుణం తీసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. గోరంట్లలో తాము తీసుకొచ్చిన 16 తులాల బంగారం బ్యాంకు సిబ్బందికి చూపించారు. అది నకిలీదిగా గుర్తించిన సిబ్బంది అప్రమత్తమై.. గేట్లు వేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఓబుళదేవరచెరువులోనూ అక్కడి బ్యాంకు సిబ్బంది అప్రమత్తమై గేట్లు వేసేలోపు ఇద్దరు పరారయ్యారు. ఒకరు మాత్రం చిక్కారు. పోలీసులకు సమాచారం అందడంతో విచారణ చేస్తున్నట్లు సమాచారం. రెండుచోట్ల బ్యాంకు అధికారులు ఒకేసారి అప్రమత్తం కావడానికి కారణం.. గతంలోనూ ఇదే మాదిరి నకిలీ బంగారం కుదువపెట్టి మోసంచేసినట్లు గుర్తించడమేనని తెలిసింది.

గతంలోనూ ఇదే తరహాలో..

ఓబుళదేవరచెరువులో గతనెల బెంగళూరుకు చెందిన కొందరు వ్యక్తులు మండలంలోని డబురువారిపల్లికి చెందిన ఓ రైతు ద్వారా వడ్డాణం కుదువ పెట్టించి రూ. 30 లక్షలు రుణం పొందినట్లు తెలిసింది. మంగళవారం ఇదేమాదరి 20 తులాల బంగారు ఆభరణాలు తీసుకొచ్చి రుణం కావాలని అడిగారు. గతంలో కుదువ పెట్టిన వడ్డాణంలో కొంత బంగారం.. ఎక్కువశాతం గిల్టు ఉండటంతో ఆలస్యంగా గుర్తించిన అధికారులు ఈసారి ముందుగానే అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గోరంట్లలో ముగ్గురు, ఓబుళదేవరచెరువులో ఒకరు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. గతంలో చేసినవారు, ప్రస్తుతం వచ్చినవారు ఒకరేనా.. ఇంతకు ముందు ఇలాంటివి చేశారా? వీరికి సహకరిస్తున్న స్థానికులెవరు? అన్న విషయాలపై పోలీసులు కూపీలాగుతున్నట్లు సమాచారం.

గుంతలతో గొడవలు!

గుత్తి నుంచి గుంతకల్లుకు వెళ్లే రహదారి దారుణంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ భారీగా గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈక్రమంలో మంగళవారం గుత్తి చెరువు వద్ద ఓ లారీ గుంతలో ఇరుక్కుని వెనుక చక్రాల కట్టలు విరిగిపోయాయి. దీంతో రోడ్డు పక్కన ఉండిపోయింది. ఈ క్రమంలో రాకపోకలకు ఆటంకం కలిగింది. దీంతో అటు ఇటు వెళ్లే లారీలు ఎదురెదురగా వచ్చి ఆగిపోయాయి. నువ్వు వెనక్కు వెళ్లు.. నువ్వే పక్కకు తప్పుకో అంటూ లారీల చోదకులు గొడవపడ్డారు. దీంతో అరగంట పాటు రాకపోకలు స్తంభించిపోయాయి. చివరకు కొంతమంది వాహనదారులు సర్దిచెప్పడంతో లారీ చోదకులు శాంతించారు. వాహనాలు మెల్లగా కదిలాయి. ఈ పరిస్థితి నిత్యకృత్యంగా మారింది. ప్రయాణం నరకప్రాయంగా మారడంతో పాటు ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా రహదారిని బాగు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

-ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

సిమెంటు గోల్‌మాల్ కేసులో

అధికారులపై క్రమశిక్షణ చర్యలు

మడకశిర, పుట్టపర్తి, న్యూస్‌టుడే : మడకశిర నియోజకవర్గంలో గత వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి సిమెంటు బస్తాల గోల్‌మాల్ జరిగిన విషయంలో సంబంధిత పంచాయతీరాజ్ శాఖలో అయిదుగురి అధికారులపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు ప్రారంభించినట్లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. గతంలో సిమెంటు సరఫరాలను దుర్వినియోగం చేయడంలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విచారణ జరిపి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. ఇందులో అప్పటి పీఆర్ ఈఈ, ప్రస్తుతం పదవీ విరమణ చేసిన ఎ. గోపాల్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ జి. మల్లికార్జునతో పాటు అప్పట్లో అగళి, రొళ్ల మండలాల ఏఈ, ప్రస్తుత అన్నమయ్య జిల్లా రాయచోటి ఏఈ బి. నాగన్న, గత గుడిబండ, అమరాపురం మండలాల ఏఈ, ఇప్పటి ఆదోని ఏఈ కె. మద్దిలేటి, మడకశిర ఏఈ, ప్రస్తుత బద్వేల్ ఏఈగా పనిచేస్తున్న పీఎస్ఎస్‌రవికుమార్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ప్రధానంగా గ్రౌండింగ్ చేయని పనులకు సిమెంటు సరఫరాకు ఈ అధికారులు సిఫార్సు చేయడంతో ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందని ప్రకటనలో పేర్కొంది. సిమెంటు సరఫరా, వినియోగం, బకాయి నిల్వలను పర్యవేక్షించడంలో విఫలమైనట్లు పేర్కొంది. దీనిపై మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

పట్టుబడిన నిందితులను చూపుతున్న సీఐ ప్రభాకర్, ఎస్సై సోమశేఖర్

రూ.లక్ష అసలుకు.. 3 లక్షల నకిలీ నోట్లు

మార్పిడి ముఠా అరెస్ట్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: నకిలీనోట్ల ముఠాను అరెస్టు చేసినట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు తెలిపారు. కడప జిల్లాలోని తాళ్ల ప్రొద్దుటూరు, దామలూరుకు చెందిన బోడేపల్లి అంజి, ఓబులేసు మిత్రులు. నకిలీనోట్ల మార్పిడి గురించి రాజు ఓబులేసుకు తెలిపాడు. ఎవరైనా తెలిసిన వారుంటే రూ.లక్ష అసలు నోట్లు ఇస్తే, రూ.3 లక్షల నకిలీ నోట్లు ఇస్తానని చెప్పాడు. ఈ నేపథ్యంలో ఓబులేసు తనకు తెలిసిన తాడిపత్రి మండలం బోడయపల్లికి చెందిన రాజకుళ్లాయప్ప, కడప జిల్లా కమలాపురం వాసి వీరాంజనేయరెడ్డిలను సంప్రదించాడు. గత నెల 18న బత్తలపల్లి మండలం సంజీవపురం సమీపంలోని కాటమయ్య కొండ వద్ద అందరూ కలిసి చర్చించుకున్నారు. అంజి, ఓబులేసు, రాజకుళ్లాయప్ప రూ. 500 నకిలీనోట్లను వీరాంజనేయ రెడ్డికి చూపించారు. వీటిని సులభంగా చలామణి చేయవచ్చని భావించిన వీరాంజనేయరెడ్డి రూ. 3లక్షలు అసలు నోట్లు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. మరుసటి రోజు అదే ప్రాంతానికి అంజి తనకు తెలిసిన ఉప్పాలపాడు గ్రామవాసులు బాలు, హరితో రూ. 9లక్షలు నకిలీనోట్లు పంపారు. వారు వీరాంజనేయరెడ్డికి అవి ఇచ్చి, అసలు నోట్లు రూ. 3లక్షలు తీసుకొని వెళ్లిపోయారు. కొన్నిరోజుల తర్వాత వీరాంజనేయరెడ్డి నకిలీనోట్లు పరిశీలించి సరిగ్గా లేవంటూ అంజి, ఓబులేసు, రాజకుళ్లాయప్పకు ఫోన్ చేశాడు. తిరిగి అందరూ కలిసి బత్తలపల్లి మండలం వెంకటగారిపల్లి వద్ద 8వ తేదీన కలిశారు. నోట్ల విషయంగా గొడవపడ్డారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నకిలీనోట్ల ముఠా సభ్యులుగా తేల్చారు. మంగళవారం నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్దనున్న రూ. 3లక్షల విలువైన నకిలీనోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని, మిగిలిన రూ. 6లక్షల నకిలీనోట్లు ఏమయ్యాయో విచారిస్తామని సీఐ వివరించారు. సమావేశంలో ఎస్సై సోమశేఖర్, శిక్షణ ఎస్సై నాగప్రసన్న, పోలీసులు పాల్గొన్నారు.


కన్నీటి వీడ్కోలు
అంతులేని ప్రేమానురాగాలను మాకు పంచి మా ఉన్నతికై నిరంతరం శ్రమిస్తూ అకస్మాత్తుగా మమ్మువీడి దైవసన్నిధికి చేరిన శ్రీ దేవాంగం రంగస్వామి గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో..
కీ॥శే॥ దేవాంగం రంగస్వామి గారు
Rtd Foremen, లక్ష్మీనగర్, ముద్దిరెడ్డిపల్లి, హిందూపురం
జననం: 02-03-1942 మరణం: 09-12-2025
భార్య: శ్రీమతి సావిత్రమ్మ
కుమార్తె: డి.లక్ష్మీకాంతమ్మ అల్లుడు: డి.అశ్వర్థప్ప
కుమారులు: డి.నంజుండేశ్వర, డి.రమేష్ కోడళ్లు: డి.లక్ష్మి, డి.పుష్పలత
మనుమళ్లు: డి.రాంకుమార్, డి.పవన్ కుమార్, డి.ఓంకార్, డి.దివాకర్, డి.గిరీష్
మనుమరాలు: డి.రూపాశ్రీ
అంత్యక్రియలు: 10-12-2025వ తేది బుధవారం ఉదయం 10.00 గంటలకు లక్ష్మీనగర్, ముద్దిరెడ్డిపల్లిలోని మా స్వగృహం నుండి ప్రారంభమగును. Mobile No.9440798199

బాలికా..ఆత్మరక్షణ తెలుసుకో!

ప్రభుత్వ బడుల్లో కరాటేపై తర్ఫీదు

రాయదుర్గం కేజీబీవీలో కరాటేపై విద్యార్థినులకు శిక్షణ

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

ధైర్యం కోల్పోవద్దు.. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కొనే శక్తి మీలోనే ఉంది... ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.. సమస్యలను సవాళ్లుగా స్వీకరించి, విజయాన్ని సాధించాలి'. స్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో శిక్షకులు ఉమ్మడి అనంత జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు ధైర్యాన్ని నూరి పోస్తున్నారు. ఆత్మరక్షణ విద్య నేర్చుకోవడంతోపాటు చదువులోనూ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు ఎల్లవేళలా వెన్నంటి ఉండాలంటే వీలు కాదు. కనుక స్వీయ రక్షణకు చిన్నపాటి మెలకువలు నేర్చుకుంటే ప్రయోజనం ఉంటుంది. ఇందుకు 'రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ' పేరిట ఉమ్మడి జిల్లాలోని పాఠశాలల్లో కార్యక్రమాన్ని చేపట్టారు

ఉమ్మడి జిల్లాలో..
ఉన్నత పాఠశాలలు: 668
విద్యార్థినులు: 81,886

స్వీయ రక్షణే ధ్యేయం..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ, కేజీబీవీలు, గురుకులాల్లో చదివే బాలికలకు సాయంత్రం పూట ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. తొలుత వ్యాయామంతో పాటు ఆపదలో ఉన్న సమయంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు, తమను తాము ఎలా రక్షించుకోవాలి.? సమయస్ఫూర్తితో భయపడకుండా ధైర్యంగా ప్రతిస్పందించడం ఎలా? దాడులను ప్రతిదాడితో అడ్డుకోవడం, ఎదుర్కోవడం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం తదితరాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

అందరికీ శిక్షణ ఇస్తున్నాం

- దేవరాజు, ఏపీసీ, జిల్లా సమగ్రశిక్షా అభియాన్, శ్రీసత్యసాయి

స్వీయ రక్షణతోపాటు యోగాసనాలపై అవగాహన కల్పిస్తున్నాం. నవంబరు నుంచి ఉమ్మడి జిల్లాలోని విద్యాలయాల్లో ప్రారంభించాం. సంక్రాంతి సెలవుల్లోగా ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం.

పశువులకూ వసతిగృహాలు

నియోజకవర్గానికి ఒకటి నిర్మాణం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కరవు ప్రాంతమైన శ్రీసత్యసాయి జిల్లాలో వ్యవసాయం తర్వాత పాడిపరిశ్రమపై ఆధారపడి ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం పాడిపరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారిచింది. రైతుల సొంత స్థలాల్లో మినీ గోకులాలు మంజూరు చేసింది. దీంతో అవసరం మేరకు నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు ఉపాధి హామీ పథకం నిధులను ప్రభుత్వం కేటాయించింది. ఈక్రమంలో స్థలాలు లేని పాడిరైతుల కోసం పశువుల వసతిగృహాలు ఏర్పాటు చేయనుంది. ఆరు నెలల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో వసతిగృహాలు నిర్మించనున్నారు.

ఐదు ఎకరాల్లో..

జిల్లాలో గేదెలు 95,246, ఆవులు 2,82,428 ఉన్నాయి. ఒక్కో వసతిగృహంలో 30 పశువులు ఉండేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. వసతిగృహం నిర్మాణానికి సుమారు 3 నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం అవసరం. అందుకు అనుగుణంగా భూమిని రెవెన్యూ శాఖ కేటాయించాల్సి ఉంది. షెడ్డుతో పాటు దాణా నిల్వ ఉంచేందుకు గదులు నిర్మించనున్నారు. ఉపాధి హామీ పథకం నుంచి రూ. 10 లక్షలు కేటాయించనున్నారు. నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక మహిళలకు అప్పగించే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.


అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం రూ.21 లక్షలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: భక్తరపల్లి లక్ష్మీనరసింహ స్వామి, జల్లిగనుంచ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు కానుకల ద్వారా హుండీలో ఆదాయం రూ.21,64,958 వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈవో నరసింహరాజు, ఛైర్మన్ నర్సేగౌడులు తెలిపారు. గత ఏడాది రూ.21,01,652 రాగా ఈ ఏడాది రూ.63,306లు ఎక్కువ వచ్చినట్లు వివరించారు.

CHANGE OF NAME

I, D SIRISHA (Old Name) W/o SANDA RAGHAVENDRA, D.No 30-871, Balaji Nagar, Dharmavaram (M), Sri SathyaSai (Dist), Andhra Pradesh-515671. Changing my name from D SIRISHA (Old Name) to SANDA SAI SIREESHA (New Name), Henceforth, I am being called as **SANDA SAI SIREESHA** for all purposes.

పర్యాటకుల భద్రత ప్రశ్నార్థకం?

నిరుపయోగంగా పోలీస్ కేంద్రం

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షిలో పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి భద్రతే ప్రధాన లక్ష్యంగా గతంలో ఏర్పాటు చేసిన పర్యాటక పోలీస్ కేంద్రం నేడు ఆకతాయిలకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా.. నిరుపయోగంగా మిగిలింది. ఏకశిలా నంది విగ్రహానికి 10 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభించిన తర్వాత ఎనిమిది నెలలు మాత్రమే సేవలందించింది. నాటి నుంచి దీన్ని వాడుకలోకి తీసుకు రాకపోవడమే గాక సిబ్బందిని కేటాయించకపోవడంతో లక్ష్యం నీరుగారినట్లైంది.

పర్యాటకుల భద్రతే లక్ష్యంగా గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 21 పర్యాటక కేంద్రాల్లో ఈ పోలీస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే లేపాక్షిలో 2023 ఫిబ్రవరి 14న అప్పటి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రంలో ఏఎస్సైతో పాటు నలుగురు పోలీసుల రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తూ భద్రత, సేవా భావంతో పనిచేసేవారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా క్షణాల్లో అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరించేవారు. ఇటువంటి సేవలందించిన కేంద్రం ఆకతాయిలకు అడ్డాగా మారిపోయింది. అంతేగాక కేంద్రం చుట్టూ మద్యం



లేపాక్షిలోని పర్యాటక పోలీస్ కేంద్రం

బాటిళ్లు తినుబండారాలతో పాటు చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వెదజల్లుతోంది. సుదూర ప్రాంతాల నుంచి ఆలయ సందర్శనకు వచ్చే పర్యాటకులకు నంది విగ్రహం చెంత ఉన్న పోలీస్ కేంద్రం దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. కూటమి ప్రభుత్వం దీన్ని పునః ప్రారంభించి పర్యాటకులకు మెరుగైన సేవలు అందించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై హిందూపురం గ్రామీణ సీఐ జనార్దన్ మాట్లాడుతూ లేపాక్షి నంది విగ్రహం సమీపంలో నిరుపయోగంగా ఉన్న పర్యాటక పోలీస్ కేంద్రానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

13న జాతీయ మెగా లోక్‌అదాలత్

అనంతపురం (మూడో రోడ్డు), న్యూస్‌టుడే: జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సమావేశ మందిరంలో ఆయన పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఆయా కోర్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరిస్తామన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు

పోలీసు అధికారులు తమ పరిధిలోని కేసులను కక్షిదారులతో మాట్లాడి లోక్ అదాలత్‌లో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాజీ కాదగిన క్రిమినల్ కేసులతో పాటు అన్ని సివిల్ కేసులు, మోటారు ప్రమాద భరిత కేసులు, ఎక్సైజ్ కేసులను కక్షిదారులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్, జూనియర్ సివిల్ జడ్జిలు రాధ, హరిత, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ శ్రీనివాసరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు (బుధవారం) ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవం. ఉదయం 6 గంటలకు సాధారణ దర్శనం. 7 నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు. 9 నుంచి మధ్యాహ్నం 1.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం.

ఇద్దరు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ: ఎస్కేయూ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నిర్వహిస్తున్న 3, 5 సెమిస్టర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు. గుత్తి ఎం.ఎస్ కళాశాల, హిందీపురం బాలాజీ కళాశాలలో ఒక్కొకరిని డిబార్ చేశారు.

విద్యార్థుల ఆహార నాణ్యతాలోపాలపై ఆగ్రహం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, వారి సంక్షేమం కోసం రూ.కోట్లు వెచ్చిస్తోందని, అమలులో నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి గంజిమల పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ఎస్సీ బాలుర, ఎంపీడీఓ కార్యాలయంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఉన్నత పాఠశాల, కస్తూర్బా విద్యాలయం, నాగసముద్రం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం తనిఖీ చేశారు. కస్తూర్బా విద్యాలయంలో చింతపండు నాణ్యత పరిశీలించి గింజలు ఉండటంపై గుత్తేదారులపై అసహనం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు గింజల్లేని చింతపండు తీసుకోవాల్సి ఉండగా ఎందుకు ఇలాంటి పండు

ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దేవి గంజిమల

తీసుకుంటున్నారంటూ స్టోర్ ఇన్‌ఛార్జిని ప్రశ్నించారు. నాగసముద్రం ప్రాథమిక పాఠశాలలో కాలం తీరిన చిక్కీలు ఉండటమేగాక వంటగదిలో పాత డబ్బాల్లో వంట సామగ్రి నిల్వ చేయడంపై ప్రధానోపాధ్యాయుడిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడికి తాఖీదులు జారీ చేయాలని ఎంఈఓని ఆదేశించారు. ఉన్నత పాఠశాలలో భోజన నాణ్యతను రుచి చూశారు. పిల్లల ఆహార విషయంలో అవకతవకలకు పాల్పడినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవన్నారు. డీఈఓ కిష్టప్ప, ఏడీఎం సాయి, ఏఎస్ఓ సింధుబాయి, ఐసీడీఎస్ పీడీ ప్రమీళ, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ బాలకృష్ణుడు, ఎంఈఓ ప్రసూన్‌కుమార్‌నాయుడు, సీడీపీఓ కవితాదేవి పాల్గొన్నారు.

పెనుకొండకు పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ పట్టణాభివృద్ధికి సంబంధించి మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎండోమెంట్, అటవీశాఖ, పర్యాటకశాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. మొదట అటవీశాఖ ఎఫ్ఆర్వో శ్రీనివాసరెడ్డితో పట్టణ, పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అటవీశాఖ పనులు, పర్యావరణ పరిరక్షణ చర్యల గురించి ఆరా తీశారు. చారిత్రక ప్రాధాన్యం, ప్రకృతి సౌందర్యం, అధ్యాత్మిక వైభవం కలిసిన ప్రత్యేక ప్రాంతమైన పెనుకొండ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొండపై నిర్మించాల్సిన అటవీశాఖ, పర్యాటకుల అతిథిగృహాలపై ఆరా తీశారు. పెనుకొండను పర్యాటకేంద్రంగా రూపుదిద్దే కార్యచరణ వేగవంతం చేయాలన్నారు. పర్యాటకశాఖ గొల్లపల్లి జలాశయంలో బోటింగ్, ఆధునిక రిసార్ట్స్, అతిథి గృహం నిర్మాణంపై దృష్టి సారించాలని ఆదేశించారు.

పర్యాటక అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

నియోజకవర్గంలోని ప్రాచీన ఆలయాల అభివృద్ధి, భూముల రక్షణ, నిర్వహణపై ఎండోమెంట్ అధికారులతో సమీక్షించారు. చారిత్రక ఆలయాల పునరుద్ధరణకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

దివ్య ఎలక్ట్రానిక్స్ వారి 40వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఈ సందర్భంగా దివ్య కూలర్స్ వారి ప్రత్యేక తగ్గింపు
ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే
A Place that fulfills your wishes at best price
గత 40 సంవత్సరాలుగా మమ్ములను ఆదరించి, మా వ్యాపారాభివృద్ధికి సహకరిస్తున్న మా కస్టమర్లకు, సబ్ డీలర్లకు, ప్రజలకు, బంధుమిత్ర శ్రేయోభిలాషులకు మా ధన్యవాదములు.

ఎక్స్ఛేంజ్ ఆఫర్ కలదు
0% వడ్డీ సౌకర్యం కలదు
BAJAJ FINSERV
LLOYD McCoy orient HAVELLS LG Haier IFB
మినీ కూలర్ రూ॥ 2,590/-
మీడియం కూలర్ రూ॥ 2,990/-
Big కూలర్ రూ॥ 4,990/-
LLOYD AC పై 35% డిస్కౌంట్
అన్ని రకాల కంపెనీ కూలర్ల పై 30% వరకు డిస్కౌంట్
దివ్య ఎలక్ట్రానిక్స్
సామ్రాట్ కాంప్లెక్స్, శ్రీకంఠం సర్కిల్, అనంతపురము
సెల్: 9885341216, 9515777751

బి.ఫార్మసీ పరీక్ష ఫలితాల విడుదల

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : జేఎన్‌టీయూ పరిధిలో నవంబరు మాసంలో నిర్వహించిన బి.ఫార్మసీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పరీక్ష విభాగం సంచాలకులు నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శివకుమార్ ఫలితాలు విడుదల చేశారు. నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్, రెండోసెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలు జేఎన్‌టీయూఏ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చన్నారు. పరీక్షల విభాగం అధికారులు శంకర్‌శేఖర్‌రాజు, శ్రీధర్, అంకారావు పాల్గొన్నారు.

యూరియా అందక అగచాట్లు

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దం ప్రాథమిక పరపతి సహకార కార్యాలయ గోదాములో చేపడుతున్న యూరియా బస్తాల కోసం పలు గ్రామాలకు చెందిన రైతులు అగచాట్లు పడుతున్నారు. మూడు రోజుల కిందట స్థానిక గోదాముకు యూరియా బస్తాలు వచ్చాయి. అవి తీసుకునేందుకు ఎంకొత్తపల్లి, గౌరాజుపల్లి, బూచెర్ల, రొద్దం, చిన్నకోడిపల్లి, పాతర్లపల్లి, పెద్దకోడిపల్లి, తాడింగిపల్లి, తదితర పంచాయతీల నుంచి రైతులు మంగళవారం వచ్చారు. ఒకేసారి ఐదు పంచాయతీల నుంచి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆయా పంచాయతీలకు సంబంధించిన రైతు సేవా కేంద్రంలోనే ఎరువులు ఇస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై సింగల్ విండో అధ్యక్షుడు వీరాంజనేయులును వివరణ కోరగా వచ్చిన రైతులు ఇబ్బందులు పడకుండా ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున సిబ్బంది ద్వారా పంపిణీ చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

రొద్దం ప్రాథమిక సహకార పరపతి కార్యాలయ గోదాము వద్ద రైతులు ఇలా..

బాలిక ప్రసవం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: 15 ఏళ్ల బాలిక ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం... తాడిపత్రిలోని కిరాణా దుకాణంలో పని చేస్తున్న యువకుడు అదే ప్రాంతంలో ఉన్న మైనర్‌ను లోబరుచుకున్నాడు. మాయమాటలతో ఆ బాలికను మోసం చేశాడు. సదరు బాలిక గర్భం దాల్చింది. ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా స్థానికంగా పెద్దలు పంచాయితీ చేసినట్లు తెలిసింది. మొన్నీమధ్యనే ఆ బాలికకు పురిటి నొప్పులు మొదలు కావడంతో స్థానిక ఆస్పత్రిలో చేర్పిస్తే విషయం బయటకు వస్తుందన్న ఉద్దేశంతో కళ్యాణదుర్గంలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. ఈనెల 2న బాలిక ప్రసవం అయింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో ఈనెల 5వ తేదీన అనంత సర్వజన ఆస్పత్రి ఆవరణలో ఉన్న సఖీ కేంద్ర సంరక్షణలో ఉంచారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బస్సు కిందపడి వృద్ధుడి దుర్మరణం

మరో ఏడుగురికి గాయాలు

హిందూపురం, న్యూస్‌టుడే: కర్ణాటక సరిహద్దు బాగేపల్లి సమీపంలోని సుంకులమ్మ దర్శనానికి వెళ్లిన హిందూపురం గ్రామీణ మండలం చలివెందులకు చెందిన డి.మూర్తి(70) ప్రమాదవశాత్తు బస్సు కిందపడి దుర్మరణం చెందాడు. మంగళవారం ఉదయం సుంకులమ్మ ఆలయంలో పూజలు ముగించుకొని స్వగ్రామానికి ఆటోలో ఎనిమిది మంది బయలుదేరారు. జాతీయ రహదారి దాటేందుకు ఆటో యూటర్న్ తీసుకొనే సమయంలో లారీ తాకడంతో బోల్తాపడింది. అందులో ఉన్న వృద్ధుడు రహదారిపై పడిపోవడంతో ఆ మార్గంలో వేగంగా వస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సు అతడిపై వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఆటోలో ఉన్న ఏడుగురికి స్వల్పగాయాలు కావడంతో వారిని బాగేపల్లి ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించారు. ఈ సంఘటనపై బాగేపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో పడి..

రూ.84 వేలు మోసపోయిన సంస్థ ఉద్యోగి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: ఈదులబళాపురం గ్రామానికి చెందిన సాయి అనే ఒక సంస్థ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఏకంగా రూ.84 వేలు పోగొట్టుకొన్నారు. ఆదివారం జరిగిన ఈ మోసపూరిత ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సాయి తన బ్యాంకు ఖాతాలో రూ.85 వేలకు పైగా నగదు ఉన్నట్లు సైబర్ నేరగాళ్లు గుర్తించారు. తన కుమార్తె చిత్రాన్ని చరవాణిలో డీపీగా పెట్టుకొన్న ఫొటోను స్క్రీన్‌షాట్ తీసుకొన్న సైబర్ నేరగాళ్లు వాటిని మళ్లీ అతనికే పంపించి.. తెరిచి చూడాలని ఫోన్ చేసి చెప్పారు. ఇదేదో మోసపూరితంగా ఉందనే విషయాన్ని మొదట గమనించిన సాయి పట్టించుకోలేదు. అనంతరం కొంతసేపటికి మర్చిపోయి వారు పంపించిన ఫొటోలను చూడగా..చరవాణి సిమ్‌ను హ్యాక్ చేశారు. ఇతరులకు రూ.43 వేలు సొమ్మును పంపించడానికి ప్రయత్నించినా పనిచేయకపోవడంతో సర్వర్ సమస్య అనుకొని మిన్నకుండిపోయారు. చివరకు సాయంత్రం పరిశీలించగా బ్యాంకు ఖాతా నుంచి వరుసగా రూ.49 వేలు, రూ.24,789, రూ.10 వేలు ఇలా మొత్తం రూ.84 వేలు నగదును కాజేసినట్లు గుర్తించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పుట్టపర్తికి చేరుకొని సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులకు తను మోసపోయిన విధానాన్ని వివరించి, ఫిర్యాదు చేశారు.

అనుమానంతో కార్మికుడి దారుణ హత్య

నల్లచెరువు, కదిరిపట్టణం, న్యూస్‌టుడే: అనుమానం ఓ వ్యక్తి దారుణ హత్యకు దారితీసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఓరువాయి గ్రామంలోని ఓ ఇంట్లో పనులు చేస్తున్న చలపతి(38) అనే కార్మికుడిని మల్లిరెడ్డిపల్లికి చెందిన వెంకటరమణ వేటకొడవలితో నరికి చంపాడు. స్థానికులు కేకలు వేయడంతో నిందితుడు పారిపోయాడు. పోలీసులు, హతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... నల్లచెరువు మండలం కుమ్మరవాండ్లపల్లికి చెందిన చలపతి భవన నిర్మాణ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గతంలో వెంకటరమణ భార్య అశ్వనితో చలపతి చనువుగా ఉండేవాడు. వారిపై అనుమానంతో వెంకటరమణ పలుమార్లు ఇద్దరిని హెచ్చరించాడు. అనంతరం గ్రామ పెద్దలతో

హతుడు చలపతి

పంచాయితీ పెట్టించాడు. వారు చలపతి, అశ్వనిని మందలించారు. ఈ విషయంగా వెంకటరమణ దంపతులు తరచూ గొడవపడేవారు. విసిగిపోయిన అశ్వని రెండేళ్ల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. కాపురానికి రావాలని కోరినా పట్టించుకోలేదు. దీనికి చలపతి కారణమని కోపం పెంచుకున్న వెంకటరమణ అతడిని చంపాలని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఓరువాయి వద్ద ఒక్కడే ఉన్నాడని తెలుసుకుని అక్కడికి వెళ్లి వేటకొడవలితో చలపతి మెడపై నరికి హత్య చేశాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. హతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కదిరి గ్రామీణ సర్కిల్ సీఐ నాగేంద్ర, నల్లచెరువు ఎస్సై మక్బూల్‌బాషా వివరించారు.

11న సీపీఐ యోధులకు సత్కారం

ఆజాద్‌నగర్: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కోసం కష్టపడి ప్రాణాలు అర్పించిన, సేవలు అందించిన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఈ నెల 11న నిర్వహిస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున వెల్లడించారు. మంగళవారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో నిర్వహించిన అనంతపురం గ్రామీణ మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 11న నగరంలోని లలిత కళాపరిషత్తులో వందేళ్ల సీపీఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు.

'వైకాపా విధానాలు నచ్చకనే తెదేపాలో చేరాం'

రాంనగర్ (అనంతపురం), కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : ఐదేళ్లుగా వైకాపాలో విసుగు చెంది ఆ పార్టీకి రాజీనామా చేసి తెదేపాలో చేరానని మున్సిపల్ వైస్ ఛైర్మన్ జయం ఫణీంద్ర తెలిపారు. మంగళవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ తొలిసారి కౌన్సిల్ సమావేశానికి రావడంతో శాలువా వేసి గౌరవించినందుకు తనను రంగయ్య పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, ఇప్పుడు ఛైర్మన్ ఎన్నిక కావడంతో వేటు ఎత్తేసి మళ్లీ పార్టీలోకి ఆహ్వానించారన్నారు. రంగయ్యపై ఉన్న వ్యతిరేకతతోనే పార్టీ వీడానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కండువా వేసి తెదేపాలోకి ఆహ్వానించారు.

కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యుడు..

రామగిరి, న్యూస్‌టుడే : రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికల నేపథ్యంలో కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల తెదేపాలో చేరనున్నట్లు ప్రకటన విడుదల చేశారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికకు పలుమార్లు ప్రకటన విడుదల కావడం వాయిదా పడటం తెలిసిందే. ఈ నెల 11న ఎంపీపీ ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కుంటిమద్ది వైకాపా ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల ఆ పార్టీకి షాక్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే పరిటాల సునీత నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అందుకే వైకాపాను వీడి తెదేపాలోకి చేరుతున్నట్లు సాయిలీల తెలిపారు.

AXIS BANK LIMITED రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/శాఖ): యాక్సిస్ బ్యాంక్, డి.నెం.40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు-518003, ఆంధ్రప్రదేశ్.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ... డిమాండ్ నోటీసు తేది 13-12-2024 నాటికి ...

తెల్పిన ఎకౌంట్ల(ల) (ఫ్లాట్ వలే)	లేదు
రిజర్వు ధర (రూ.లలో)	రూ.1,30,14,398/-
ధరావతు (రూ.లలో)	రూ. 13,01,440/-
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావతు బిడ్, బిడర్లు దాఖలు చేసేది చివరి తేది, సమయం	12-1-2026 సా.5.00 గం.లలోగా
ఆస్తి(ల) ప్రదర్శన	లేదు
ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	13-1-2026 ఉ. 11.00 గం.ల నుండి మ. 12.00 గం.ల వరకు https://axisbank.auctiontiger.net

షెడ్యూలు ...

తేది: 09-12-2025 ప్రదేశం: అనంతపురం
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/శాఖ): యాక్సిస్ బ్యాంక్, డి.నెం.40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు-518003, ఆంధ్రప్రదేశ్.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన

... రూ. 43,44,634/- ...

తెల్పిన ఎకౌంట్ల(ల) (ఫ్లాట్ వలే)	లేదు
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 80,57,375/-
ధరావతు (రూ.లలో)	రూ. 8,05,738/-
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)
ధరావతు బిడ్, బిడర్లు దాఖలు చేసేది చివరి తేది, సమయం	12.01.2026 సా.5.00 గం.లలోగా
ఆస్తి(ల) ప్రదర్శన	...
ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	13-01-2026 ఉ.11.00 గం.ల నుండి ... https://axisbank.auctiontiger.net

షెడ్యూలు ...

తేది: 09-12-2025 ప్రదేశం: అనంతపురం
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

GOVT. MEDICAL COLLEGE :: ANANTHAPURAMU
TENDER NOTIFICATION NO. 01/2025

Sealed Tenders are invited form the reputed firms/ Authorized distributors for supply of the following items to the Govt. Medical College, Ananthapuramu.

Cate gory.	Name of the Component	No. of items required	To be utilized in the Departments of
01	Chemicals & Re- Agents	355 (Items list enclosed in district website) or get from Govt. Medical College, Ananthapuramu office on working days as per Tender Schedule	All Non - Clinical Department at Govt., Medical College, Ananthapuramu

The Tender forms can be obtained from the office of the principal, Govt. Medical College, Ananthapuramu from **11-12-2025 from 10.30 AM to 22-12-2025 up to 03.00 PM** on payment of Rs. 5000/- for each category by way of cash/ Demand Draft in favor'of Principal, Govt. Medical College Ananthapuramu. The tender details and other Terms and Conditions have been uploaded in the District office website www.ananthapuramu.ap.gov.in (Notices - Tenders).

Sd/ - Dr. M.Vijayasree, M.D., Addl. DME/Principal, Govt. Medical College, Ananthapuramu

Sd/ - Sri Shiv Narayan Sharma, I.A.S joint Collector & Chairman, District Purchase Committee, Ananthapuramu

కెనరా బ్యాంక్ Canara Bank
నాగసముద్రం బ్రాంచ్ (3734) హెచ్ నెం.2/85, మెయిన్ రోడ్డు, నాగసముద్రం. ఫోన్: 88611 02339

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: శ్రీ దాదులూరు మంజునాథ్, తండ్రి: డి. ఆంజనేయులు, 3-102, నాగసముద్రం, చెన్నేకొత్తపల్లె, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 515101.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, నాగసముద్రం (03734)బ్రాంచ్ నుండి శ్రీ దాదులూరు మంజునాథ్, తండ్రి: డి. అంజనేయులు గార్లు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం & లోన్ తేది	వడ్డీతో కలిపి మొత్తం బకాయి	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 3734666000001	రూ. 20,00,000/- తేది: 29.06.2019	రూ. 7,82,174.12	7.5% (5.5% plus 2% pen. Int.)
హౌసింగ్ లోన్ - పునరుద్ధరణ / మరమ్మత్తు / విస్తరణ అకౌంట్ నెం. 171000173940	రూ. 4,05,000/- తేది: 21.12.2021	రూ. 2,46,230.65	7.5% (5.5% plus 2% pen. Int.)

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 29.11.2025 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 10,28,404.77/- (అక్షరాల పది లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల నాలుగు రూపాయలు మరియు డెబ్బై ఏడు పైసలు మాత్రమే), + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్‌సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

హిందూపూర్ ఆర్‌డి మరియు ధర్మవరం యస్ఆర్‌డి, ధర్మవరం మున్సిపల్ ఏరియా, రేగటిపల్లి రోడ్డు, సర్వే నెంబర్ 557-1, ప్లాట్ నెంబర్ 64 సందు ఎ. 0.02 సెంట్లు లేదా 96.8 చ॥గ॥ల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ ఇల్లు మరియు యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** కమిశెట్టి లక్ష్మమ్మ యొక్క భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం 60, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** పి అశ్వర్థనారాయణ యొక్క ప్లాట్ నెం 68.
సేల్ డీడ్ ప్రకారం వైశాల్యం: 2 సెంట్లు లేదా 96.8 చ॥గ॥లు, రోడ్డు విస్తరణ తర్వాత నికర వైశాల్యం: 1.53 సెంట్లు లేదా 74.24 చ॥గ॥లు. టైటిల్ హోల్డర్: శ్రీ దాదులూరు మంజునాథ్.

తేది: 03-12-2025, ప్రదేశం: కడప
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES
ఎటువంటి పెట్టుబడి లేకుండా మీఖాళీ సమయంలో మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయించుట ద్వారా ప్రతినెల అద్భుతమైన ఆదాయం పొందే వ్యాపార అవకాశం. ✆ 8317528192

REAL ESTATE
HOUSE FOR SALE
అనంతపురం సాక్షి Office Opposite ఉన్న రాజహంస స్వీట్‌హోమ్స్ నందు House No.28. స్థలం 3.85 Cents 1750 Sqft Construction 3 BHK Duplex House అమ్మబడును. ✆ : 9948266888

LAND FOR SALE
ATP జిల్లా ఆత్మకూరు హైవేకి దగ్గర 3 బోర్లుగల 11 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మబడును. Cell: 94408 23006/ 80085 38019.

WANTED
హిందూపూర్ చుట్టూ లేఅవుట్‌కు అనువైన 10 నుండి 15 ఎకరాల భూమి అవసరం. ✆ 9663614614

JOBS
Wanted Staff: Wanted Ex-Service Man at Kasepalli Toll Plaza. Contact: Sri Sai Enterprises, Anantapur Dist.,Cell: 9491449827

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనంతపురం. ✆ 7075183999, 7075184999

MARKETING/ SALES
Urgent job for sales experience in Rice. Broker also. ✆ 9866180977

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అయ్యప్పస్వామి ఆలయంలో ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని మంత్రికి విన్నవించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మంత్రి స్వంత నిధులతో ఆలయానికి ఆర్చి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. అనంతరం ఊరివాకిలి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ఉపన్యసించారు.. బహుమతులు పట్టారు

విజేతలతో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఉపాధ్యాయులు

మడకశిర, న్యూస్‌టుడే: ప్రజలకు అవసరమైన చక్కటి అంశంపై విద్యార్థులు గొప్పగా ఉపన్యసించి బహుమతులు అందుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థులపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపన్యసించారు. ఈ పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు జీజర్ మనుశ్రీ ప్రథమ, ఎన్.సంధ్య ద్వితీయ, ఎస్.సుహానా తృతీయ బహుమతులు సాధించారు. గెలిచిన విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఉపాధ్యాయులు సత్యవతి, నాగలక్ష్మీదేవిలు బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: బళ్లేకల్లులో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. -పుట్టారెడ్డి

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. -రంగస్వామి, సర్పంచి, తాళికెర

సమస్య: ఎన్.రాయపురం ఎస్సీ కాలనీలో మురుగు ప్రవహిస్తోంది. -హనుమంతరాయప్ప

సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం. -రాధమ్మ, సర్పంచి, ఎన్.రాయపురం -న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: బైరాపురంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. -హరీష్

సమాధానం: మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. -వసుంధర, సర్పంచి, కల్లూరు.

సమస్య: నాగసముద్రంలో బ్రిడ్జి వద్ద మురుగు నీరు రహదారిపై పారుతోంది. -సుశీలమ్మ

సమాధానం: మురుగు రహదారిపైకి రాకుండా చర్యలు చేపడతాం. -మంజునాథ్, సర్పంచి, కోడిపల్లి. -న్యూస్‌టుడే, లేపాక్షి

సమస్యల పరిష్కారం

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత బాధ్యులు స్పందించి పరిష్కరించారు. మండలంలోని మల్లిరెడ్డిపల్లిలో మురుగు రహదారిపైకి రాకుండా సర్పంచి వసుంధర నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. కంచిసముద్రం పంచాయతీ మద్దిపిలో పంచాయతీ కార్యదర్శి పోలమ్మ ప్రత్యేక చొరవ తీసుకుని వీధి దీపాలు ఏర్పాటు చేయించి అంధకారాన్ని తొలగించారు.

బువ్వమాది.. నీళ్లు మీవే

21 పాఠశాలల్లో మరమ్మతులకు నోచుకోని శుద్ధజల యంత్రాలు

దుద్దేబండలోని ప్రాథమిక పాఠశాలలో భోజనం ఆరగిస్తున్న విద్యార్థులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో బువ్వమాది.. నీళ్లు మీవే అన్నచందంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నప్పటికీ తాగునీటి సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు. మండలంలోని మొత్తం 46పాఠశాలలున్నాయి. గత వైకాపా పాలనలో నాడునేడు పథకంలో 30పాఠశాలలకు శుద్ధజల యంత్రాలు మంజూరు చేశారు. యంత్రాల నిర్వహణ చేపట్టాల్సిన గుత్తేదారు పట్టించుకోకపోవడంతో రెండేళ్లుగా మండలంలో 21పాఠశాలల్లో పనిచేయని శుద్ధజల యంత్రాలను మరమ్మతు చేయకపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచే నీళ్ల సీసాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శుద్ధజల యంత్రాలకు బయటి వ్యక్తుల నుంచి మరమ్మతులు చేయిస్తే అధికమొత్తం చెల్లించాల్సి వస్తోందని వెనకడుగు వేస్తున్నారు.

వెంకటగిరిపాళ్యంలో ఇంటి నుంచే నీళ్లు

మండలంలోని వెంకటగిరి పాళ్యం జడ్పీ ఉన్నత పాఠశాలలో 197మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఇక్కడి శుద్ధజల యంత్రాలు ఏడాదిక్రితం మరమ్మతులకు గురయ్యాయి. అప్పటి నుంచి స్టోర్‌రూంలో మూలనపడేశారు. ప్రస్తుతం విద్యార్థులు ఇళ్లవద్ద నుంచే నీళ్లసీసాలు తెచ్చుకుని దాహం తీర్చుకుంటున్నారు.

- దుద్దేబండలోని ప్రాథమిక పాఠశాలలో 39మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఏడాదిక్రితం శుద్ధజల యంత్రం పాడయింది. మరమ్మతులకు నోచుకోకపోవడంతో విద్యార్థులు ఇంటినుంచి నీళ్లసీసాలు తెచ్చుకుంటున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

విద్యార్థులు తాగునీటి కోసం పలు పాఠశాలల్లో ప్రైవేటు వాహనాల ద్వారా శుద్ధజలం కొనుగోలు చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో విద్యార్థులు ఇళ్ల నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం.

-సుధాకర్, ఎంఈవో-2, పెనుకొండ

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

శ్రీనివాసనగర్‌లో ప్రజలనుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీనివాసనగర్‌లో కమిషనర్ మల్లికార్జునతో కలిసి పర్యటించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహమత్‌పూర్ సర్కిల్ నుంచి శ్రీనివాసనగర్ వెళ్లే రహదారి అధ్వానంగా మారిందన్నారు. కాలనీలో రోజురోజుకూ గృహాలు పెరిగిపోయిన అందుకు తగినట్టు రహదారులు లేవన్నారు. ఎంజీఎం పాఠశాల ప్రహరీ ఆనుకుని బైపాస్‌రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్‌లో 40 అడుగుల రోడ్డును పునరుద్ధరించాలని, రహదారులు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి : మంత్రి

బూత్ ఇన్‌ఛార్జులతో మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్ ఇన్‌ఛార్జులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో పెనుకొండ, రొద్దం మండలాల బూత్ ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా వ్యవహరించాలన్నారు. బాధ్యతగా పనిచేస్తే పార్టీపై నమ్మకం, ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బూత్ ఇన్‌ఛార్జులను శాలువ, పూలహారంతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గుడిగడపపై కన్నడ శాసనం గుర్తింపు

శాసనాన్ని చూపుతున్న చరిత్రకారుడు మైనాస్వామి

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం మండలం హేమావతిలోని దక్షిణాన చెరువు కట్ట కింద ఉన్న పాత శివాలయం గడపపై హోయసల ప్రభువు రెండో వీరబల్లాల వేయించిన కన్నడ శాసనాన్ని గుర్తించినట్లు చరిత్ర కారుడు మైనాస్వామి తెలిపారు. నోలంబ, పల్లవ ఆలయాల శిల్ప శైలిపై పరిశోధనలో భాగంగా హేమావతి పరిసరాల్లోని ఆలయాలను పరిశీలిస్తున్నట్లు ఆయన వివరించారు. శిలా శాసనం ఉన్న స్తంభాన్ని శివాలయం గుడి గడపగా వేసినట్లు తెలిపారు. క్రీ.శ. 1189 వీరభల్లాలుడు ఈ ఆలయానికి భూదానం చేసినట్లు కనిపిస్తుందని, సగం స్తంభం గుడిమెట్ల కింద ఉన్నట్లు తెలిపారు. సిద్దేశ్వరస్వామి ఆలయ ప్రాంగాణంలోను, మల్లేశ్వరస్వామి ఆలయం ద్వార బంధాల పైభాగంలో పలు శాసనాలు ఉన్నాయన్నారు. వీటిని సంరక్షించి రాబోవు తరాలకు చరిత్ర తెలిసేలా రక్షణ కల్పించాలని కోరారు.

శ్రీరంగరాజుపల్లి దర్గాలో హుండీ లెక్కింపు

పరిగి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శ్రీరంగరాజుపల్లి తాతయ్య దర్గాలో నాలుగేళ్లుగా హుండీ లెక్కింపు వివాదం నడుస్తోంది. మంత్రి సవిత ఆదేశం మేరకు తెదేపా మండల కమిటీ సభ్యులు, తాతయ్య దర్గా కమిటీ సభ్యులు, పీఠాధిపతి, పార్టీ పరిశీలకులు మాధవనాయుడు, రెవెన్యూ, పోలీసు ఆధ్వర్యంలో మంగళవారం లెక్కింపు చేపట్టారు. రూ.4.28లక్షలు నగదు ఉన్నట్లు తేలింది. ఆ మొత్తాన్ని మండల తెదేపా పెద్దలైన సోమప్ప, సూర్యనారాయణల పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు కమిటీ సభ్యులు తీర్మానించారు. తహసీల్దార్ హసీనాసుల్తానా, ఎస్సై రంగడుయాదవ్ , పలువురు తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన ఏపీసీ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుండుమల కేజీబీవీ పాఠశాలను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్(ఎస్ఎస్ఏ ఏపీసీ) దేవరాజు మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. మరుగుదొడ్ల సమస్య ఉండడంతో సంబంధిత ఇంజినీరుతో మరమ్మతులకు అచనాలు సిద్ధం చేయించారు. సత్వరమే మరమ్మతులు చేయించి విద్యార్థినులకు ఇబ్బందులేకుండా చూస్తామని తెలిపారు.

సీఐటీయూ మహాసభలపై ప్రచారం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: డిసెంబరు 31నుంచి జనవరి 4వరకు విజయవాడలో జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు, కార్యకర్తలు మంగళవారం విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి గోడలకు పత్రాలను అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి వి.ఆర్.రాము, కార్మిక నాయకులు కదిరప్ప, కిరణ్, మాట్లాడుతూ ఈ సభలు అన్నివర్గాల ప్రజలు సహకారాలు అందించడానికి వేదికగా మారుతున్నాయన్నారు.

11న ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 11వ తేదీ గురువారం హిందూపురం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు స్థానిక ఎన్జీవో హోంలో కొనసాగుతాయని సంఘం అధ్యక్షుడు బి.నరసింహులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అందువలన హిందూపురం మున్సిపాలిటీ, హిందూపురం గ్రామీణమండలం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి, గోరంట్ల మండలాల్లోని ఉద్యోగులు ఈ ఎన్నికల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంఘం కార్యదర్శి కె.వేణుగోపాల్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాయితీ విత్తన వేరుసెనగ పంపిణీ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: రబీలో బోరుబావుల కింద సాగుచేసుకునే రైతులకు 40 శాతం రాయితీతో విత్తన వేరుసెనగ పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి తిమ్మప్ప తెలిపారు. మంగళవారం వైబీహళ్లి పంచాయతీ కేంద్రంలో వేరుసెనగ కాయలు అందజేశారు. మండలానికి 500 క్వింటాళ్ల వేరుసెనగ కేటాయించినట్లు తెలిపారు.

పూడిక తీయండి.. కాలువ బాగు చేయండి

హిందూపురం పురపాలక సంఘం పరిధిలోని 38వ వార్డులో సింగిరెడ్డిపల్లిలో ప్రాథమిక పాఠశాల పక్కనున్న మురుగుకాలువ కొన్ని నెలలుగా శుభ్రతకు నోచుకోలేదు. ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి కాలువ ఉందా, లేదా అనుమానంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బందిచే వెంటనే శుభ్రం చేసేలా చూస్తామన్నారు. –న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

ఆరు నెలలుగా వృథాగా ట్యాంకు

సున్నకళ్లరహట్టి గ్రామంలో నిర్మించిన ఓవర్ హెడ్‌ట్యాంకుకు ఆరు నెలలుగా నీరు నింపకపోవడంతో వృథాగా ఉంది. విద్యుత్తు సరఫరా ఉన్న సమయంలోనే పంచాయతీ బోరు నుంచి కుళాయిలకు నీరు వస్తున్నాయి. ఈ విషయమై ఎంపీడీవో రామారావును వివరణ కోరగా స్థానికుల పంచాయతీ అధికారులతో మాట్లాడి ట్యాంకుకు నీరు నింపుతామన్నారు.

–న్యూస్‌టుడే, అమరాపురం

రోడ్డును విస్తరిస్తే ఉపయోగం

బీటీపల్లి నుంచి మోరుబాగల్ ఇందిరమ్మ కాలనీ వరకు మట్టి రోడ్డు ఉండి ఇరుకుగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును విస్తరింపజేసి బీటీ వేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయికుమార్ మాట్లాడుతూ బీటీ రోడ్డుగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. –న్యూస్‌టుడే, గుడిబండ

కూల్చకుంటే తప్పదు ప్రమాదం

కొత్తపాళ్యం పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉంది. ఈ గది పక్కనే కొత్తది నిర్మించి పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థులు ఆడుకుంటూ ఇటువైపు వస్తే అనుకోకుండా ప్రమాదం జరిగితే ఎలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎంఈవో శ్రీధర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి భవనాన్ని కూల్చి సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, రొళ్ల

సమస్యలు పరిష్కరించాలని వినతి

పెనుకొండ : బీసీ సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్ఏ(ఆల్‌ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు శివకుమార్ సహాయ బీసీ సంక్షేమాధికారి గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పెనుకొండ, మడకశిర వసతిగృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు, వార్డెన్లు, వాచ్‌మెన్ పోస్టులు భర్తీచేయాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రికి సోలార్ దీపాలు

సోలార్‌లైట్స్‌ను ప్రారంభిస్తున్న ఎన్.రఘువీరారెడ్డి, తదితరులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ శాంతజయరామ్ కంటి ఆసుపత్రికి తమిళనాడుకు చెందిన సోలార్ యజమాని టి.వేలు రూ.6 లక్షల విలువచేసే సోలార్ దీపాలను వితరణ చేశారు. నీలకంఠాపురం దేవస్థానముల ఛైర్మన్ ఎన్.రఘువీరారెడ్డి, గ్రామస్థులు ప్రారంభించారు.

హంద్రీనీవా అనుసంధాన రహదారులకు మహర్దశ

ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంతో కదలిక

రోడ్డు తవ్వి సమాంతరం చేస్తూ..

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హంద్రీనీవా అనుసంధాన రహదారులకు మోక్షం కలిగింది. దాదాపు 14 ఏళ్ల కిందట హంద్రీనీవా కాలువపై వంతెనలు నిర్మించి రెండు వైపులా రహదారులను తూతూమంత్రంగా కంకరమట్టి వేసి పూడ్చారు. వర్షం వచ్చినప్పుడల్లా మట్టి రహదారులు కోతకు గురై వాహనాల రాకపోలకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పలు మార్లు 'ఈనాడు'లో హంద్రీనీవా కాలువ అనుసంధాన రహదారులపై కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం కల్వర్ట్ క్రాసింగ్ పనులకు శ్రీకారం చుట్టి శరవేగంగా చేపడుతుండడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.2 కోట్లతో కల్వర్ట్ క్రాసింగ్ పనులు

నియోజకవర్గ వ్యాప్తంగా హంద్రీనీవా 56, 57, 58వ ప్యాకేజీలో కదిరేపల్లి, జమ్మలబండ, బసవనపల్లి, ఆలదపల్లి, చిట్నడుకు వద్ద హంద్రీనీవా కాలువలకు అనుసంధానంగా ఉన్న రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం బ్రిడ్జికి ఇరువైపులా ఎగుడుదిగుడుగా ఉన్న రహదారులను బ్రిడ్జి రోడ్డుకు సమాంతరంగా నిర్మిస్తున్నారు.

వందకు పైగా ప్రమాదాలు:

హంద్రీనీవా కాలువ బ్రిడ్జిల వద్ద ఎగుడుదిగుడుగా, కోతకు గురైన అనుసంధాన రహదారులలో ఐదేళ్ల కాలంలో వందకు పైగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఐదు మందికి పైగా మృత్యువాతపడ్డారు. ఈ అధ్వాన రహదారుల్లో దాదాపు 80 మందికి పైగా ప్రమాదాలకు గురై క్షతగాత్రులై ఆసుపత్రుల పాలయ్యారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం చొరవతో ఈ రోడ్లను బాగు చేస్తుండడంతో ప్రజలు స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలను ప్రశంసిస్తున్నారు.

త్వరలో పనులు పూర్తి చేస్తాం

హంద్రీనీవా కాలువ వద్ద ఇరువైపులా కెనల్ క్రాసింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. త్వరలో పనులు పూర్తి చేస్తాం. -నరసింహామూర్తి, ఆర్అండ్‌బీ ఏఈ, మడకశిర

బాలుర ఉన్నత పాఠశాలకు క్రీడా సామగ్రి

గోరంట్ల, న్యూస్‌టుడే: కొత్తచెరువుకు చెందిన ప్రభాత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు రూ.15వేలు విలువ చేసే క్రీడాసామగ్రి మంగళవారం హెచ్ఎం ఈశ్వరప్రసాద్‌కు అందజేశారు. వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

కళాశాల ప్రిన్సిపల్‌తో విద్యార్థిని

హిందూపురం, న్యూస్‌టుడే: డీవోజెవో ఎస్కే అకాడమి కరాటే అంతర్రాష్ట్ర ఛాంపియన్ షిప్- 2025 పోటీల్లో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ సీఈసీ చదువుతున్న బి.జీవదర్శిని పాల్గొని ప్రథమ స్థానంలో రాణించినట్లు ప్రిన్సిపల్ అనూరాధ తెలిపారు. ఈనెల 7వ తేదీన బెంగళూరులోని ఎలక్ట్రాన్ సిటీలో అంతర్రాష్ట్ర కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని కుమతి, కట పోటీల్లో ప్రతిభ కనబరచటంతో ప్రథమంలో రాణించిందని దీనికి వారు షీల్డ్, మెడల్ అందించారన్నారు.

మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డికి ఘననివాళి

పెనుకొండ : రాంపురంలోగల మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమశాఖమంత్రి సవిత ఆయన ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తన తండ్రి, మాజీమంత్రి ఎస్.రామచంద్రారెడ్డి ఆశయాల సాధనకు కృషి చేస్తానన్నారు.

విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించండి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు వీరయ్య ప్రిన్సిపల్ శోభారాణికి ఆదేశించారు. మంగళవారం టేకులోడు క్రాస్‌లోని గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నీటి వసతి, స్టోర్‌రూమ్‌లో సరుకులు, వంటశాలలో నాణ్యతను పరిశీలించారు.

స్థలం ఇవ్వాలని మంత్రికి యాదవుల వినతి

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలంలోని యాదవ కులస్తులకు కల్యాణ మండపం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ పెనుకొండలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి సవితకు మండల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులతో మాట్లాడతానని సమాధానం ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఇందులో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మడకశిర: పర్యావరణాన్ని పరిక్షించుకోవడం మనందరి బాధ్యత అని పాఠశాల కమిటీ సభ్యులు లక్ష్మీ, శిల్ప పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరంలో మంగళవారం సప్త శక్తి సంఘం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భారతీయ వకాసంలో మహిళల పాత్ర, కుటుంబ ప్రబోధన, పర్యావరణ పరిక్షణ పై విద్యార్థులకు తెలియజేశారు.

జూడో జిల్లా జట్టు ఎంపిక

ధర్మవరం పట్టణం : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడే జిల్లా జూడో క్యాడెట్, జూనియర్ జట్ల ఎంపిక పోటీలు ముగిసినట్లు జూడో సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్‌నాయుడు తెలిపారు. మంగళవారం జరిగిన ఎంపిక పోటీలకు సోమందేపల్లి, ధర్మవరం, చెన్నేకొత్తపల్లి కేంద్రాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. పలు విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలను జట్టుకు ఎంపిక చేశారు. 44, 48 కేజీల విభాగంలో జాహ్నవి, జనశ్రీ (సోమందేపల్లి) ఎంపికైంది.

వీధుల్లో అంధకారం.. ప్రజలకు అసౌకర్యం

టీచర్స్‌కాలనీలోని వీధుల్లో ఆవరించిన చీకటి

హిందూపురం గ్రామీణం, సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూపురం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీల్లోని శివారు ప్రాంతాల్లోని వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగక పోవడంతో రాత్రిళ్ల సమయంలో ప్రజలకు అసౌకర్యాలు కలుగుతున్నాయి. చాలాచోట్ల మట్టిరోడ్లే ఉండటం, చుట్టూ ముళ్లకంపలు ఉండటంతో రాత్రి వేళల్లో నడవలేని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఆ పన్ను, ఈ పన్నూ అంటూ నివాసితులు చెల్లిస్తుంటే కనీస సదుపాయాలు కల్పించకపోతే ఎలా అంటూ మహిళలు ప్రశ్నిస్తున్నారు.

ఎక్కువ సమస్యలు ఇక్కడే..

- బెంగుళూరు రోడ్డులోని టీచర్స్‌కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, ప్రశాంత్‌నగర్, సూగూరు, పోచనపల్లి, ఫళనీనగర్, ఇందిరానగర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లోని శివారులో కొన్ని చోట్ల దీపాలు లేవు, కొన్ని ఉన్నా వెలగడంలేదు. పనిచేయని వాటిని సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది.
- శివారుతో పాటు ప్రధాన రోడ్ల పక్కన ఉన్న దేవాలయాలు, పార్కులకు, రోడ్లపై నడక వచ్చే పాదచారులకు ఇబ్బందిగా ఉంది.
- వాహనాల్లో వెళ్లేవారు అతి వేగంగా వెళ్లడంతో రోడ్లు దాటే పిల్లలే కాదు పెద్దలు సైతం ప్రమాదాలకు గురికావాల్సిందే.
- చోరీలకు పాల్పడే వారికి చీకటి వీధులు అనుకూలంగా ఏర్పడే ఆస్కారముంది.
- ఆకతాయిల చేష్టలకు కాలనీలవాసులు ఇబ్బంది ఎదుర్కొనే అవకాశముంది.
- రాత్రిళ్ల సమయంలో మున్సిపల్ కుళాయిల్లో నీరు వదిలితే పట్టుకోవాలంటే మహిళలకు ఇబ్బందికరంగా ఉంది.

పరిశీలించి విద్యుత్తు సౌకర్యం కల్పిస్తాం

విద్యుత్తుశాఖ అధికారులతో మాట్లాడి, కాలనీల పరిస్థితిని పరిశీలించి విద్యుత్తు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటాం. పనిచేయని దీపాలను సకాలంలో మరమ్మతులు చేయించేలా చూస్తాం. అసలే దీపాలు లేని వీధులను గుర్తించి కొత్తగా ఏర్పాటుచేస్తాం.

- మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్

అనాథలైన ఆడబిడ్డలకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఆడబిడ్డలకు మంత్రి సవిత ఆదేశం మేరకు మంగళవారం తెలుగు తమ్ముళ్లు రూ.56వేలు ఆర్థిక సాయం అందించారు. పరిగికి చెందిన భజంత్రీ గోపాల్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఎనిమిదేళ్ల క్రితం ఆయన భార్య అనిత అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వారి కుమార్తెలు అనాథలుగా మిగిలారు. వీరిని ఆదుకునేందుకు పలువురు దాతలు తమ దాతృత్వం చాటుతున్నారు. కాంట్రాక్టర్ మహేశ్వరరావు రూ.10 వేలు, వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు వి.హనుమయ్య రూ.10వేలు, తెదేపా మండల కన్వీనర్ ఎస్ఎన్ గోవిందరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి, రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ వెంకటేశులు, మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ, నాగరాజు ఒక్కొక్కరూ రూ.2వేలు, సర్పంచి బాలాజీ, మాజీ ఎంపీటీసీ సోమప్ప, మోదా పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర, శివలు రూ.5వేలు చొప్పున, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, బూత్ ఇన్‌ఛార్జి రాములు, ఫైవ్ కమిటీ సభ్యులు సంజీవరావులు రూ.1000ల చొప్పున, అంజి రూ.2500లు, డీలర్ నరసింహులు రూ.500 ఆర్థిక సాయం చేశారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

భద్రతా ఏర్పాట్ల పరిశీలన

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలో 11న దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ రానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సభాస్థలిని సందర్శించి డీఎస్పీలు, సీఐలకు పలు సూచనలు చేశారు. విగ్రహావిష్కరణకు మధ్యప్రదేశ్ సీఎంతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, భాజపా ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు భాజపా నాయకులు ఎస్పీకి వివరించారు. కార్యక్రమంలో మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్‌బాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సి.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు, విత్తన బిల్లులు వద్దు

కేంద్రం తేనున్న విద్యుత్తు, విత్తన బిల్లుల ప్రతులను రైతులు మంగళవారం ఇక్కడి అంబేడ్కర్ కూడలిలో కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తెచ్చే ఈ బిల్లులతో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణతో రైతులకు, దళితులకు, గిరిజనులకు ఉచిత విద్యుత్తు దక్కదని, విత్తన బిల్లుతో కార్పొరేట్ విత్తన కంపెనీలకు ప్రయోజనం చేకూరుతుందని వాపోయారు. నిరసన తెలిపిన వారిలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు శివన్న, నాయకుడు వేమన్న, రైతులున్నారు. -న్యూస్‌టుడే, తనకల్లు

ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా కదిరి

కదిరి, న్యూస్‌టుడే: కదిరి ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరి, సమీప చారిత్రక ప్రాంతాలను సందర్శనీయ స్థలాలుగా 'ప్రసాద్' పథకం కింద అభివృద్ధి చేయడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై పురపాలిక కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ తిరువీధుల విస్తరణ, కోనేరు సుందరీకరణకు కేవీఎంజీ సంస్థ వినూత్నంగా రూపకల్పన చేస్తుందన్నారు. పర్యాటకంతో కదిరి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దీనిపై సీఎం దృష్టికి తెచ్చినట్లు వెల్లడించారు. సమావేశంలో పురపాలిక వైస్‌ఛైర్మన్ రాజశేఖరాచారి, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.పార్థసారథి, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఎమ్మెల్యే కందికుంట, కౌన్సిలర్లు తదితరులు

'వారికి విమర్శించే స్థాయి లేదు'

కదిరి, న్యూస్‌టుడే: తనపై విమర్శలు చేసే స్థాయి మీకు లేదంటూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వైకాపా నాయకులను హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి, ప్రజాసేవలపై ఒకరు చెబితే తెలుసుకునే దీనస్థితిలో తాను లేనన్నారు. చోరీ చేస్తూ దొరికిన యరదొడ్డి గంగమ్మ ఆలయ ఈఓతో కలిసి ఓ వైకాపా నాయకుడు విరాళాన్ని కాజేశారని ఆరోపించారు. తప్పు చేయని తాము ఎవరికీ భయపడాల్సిన పనిలేదన్నారు. మీ నాయకుడికే కదిరి గొడ్డలంటే ఉలికిపాటని విమర్శించారు. భవిష్యత్తులో కదిరి అంటేనే భయపడే పరిస్థితి మీ నాయకుడికి వస్తుందని హెచ్చరించారు. 'బాబాయ్‌ను చంపేశాం, కందికుంటను వేసేస్తామని అనుకోవచ్చు, గొడ్డలి మాత్రం విడవదని, జనంలోనే గుర్తుంటుందన్నారు'. కదిరిలో ఏ ఎన్నికలు జరిగినా వైకాపాను గెలవనివ్వనని స్పష్టం చేశారు. సమావేశంలో పురపాలిక కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గేటుపడితే...చుక్కలు కనబడాల్సిందే!

రైల్వే వంతెనలు లేక అవస్థలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: రైల్వే రాకపోకల సమయాల్లో రైల్వేగేట్లు పడితే నిమిషాలు యుగాలుగా గడపాల్సిందేనని స్థానికులు, వాహనచోదకులు వాపోతున్నారు. ఒకసారి గేటుపడితే కనీసం పావుగంట ఇరువైపులా వాహనాలు నిలిచి పోవాల్సిందే. డబుల్‌లైన్ ఉన్నచోట రెండు రైళ్లు వచ్చేవరకు అరగంటపైనే ఆగాల్సిందే. ప్రధానంగా ధర్మవరం నుంచి కదిరి, పెనుకొండకు వెళ్లే మార్గాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని వాహనచోదకులు ఆవేదన చెందుతున్నారు. రైళ్లు, వాహనాల రాకపోకలు ఎక్కువున్న ప్రాంతాల్లో రైల్వే ఉపరితల, కింది వంతెనలు నిర్మించాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎక్కడెక్కడ గేట్ల సమస్యలంటే..

● ధర్మవరంలో కదిరి రైల్వేగేటు పడితే అరగంట ఆగాల్సిందే. ఒక్కోసారి రెండు రైళ్లు వస్తున్నాయంటే గేటుకిరువైపులా కిలోమీటరు మేర వాహనాలు బారులు తీరాల్సిందే. గేటు తీసిన తర్వాత వాహనాల రద్దీ తగ్గాలంటే మరో అరగంట నరకం చూడాల్సిందే. ఈ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వంలో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టినా అర్ధంతరంగా నిలిచిపోవడంతో తిప్పలు తప్పడం లేదు.

● ముదిగుబ్బ మండలంలో క్రిష్ణాపురం, పాతూరు, కదిరి రోడ్డు, మలకవేములక్రాస్ వద్ద గేట్లతో అవస్థలు తప్పడం లేదు. 42వ జాతీయ రహదారి నుంచి అటు బుక్కపట్నం, పుట్టపర్తి, కదిరి, నల్లమాడ వైపు వెళ్లే వాహనచోదకులు నిత్యం నరకం చూస్తున్నారు. ఈ మార్గాల్లో ఎన్342 బైపాస్ నిర్మాణం పూర్తయితే కొంతవరకు సమస్య తీరుతుంది.

ముదిగుబ్బలోని కదిరి రోడ్డులో గేటు పడటంతో నిలిచిన వాహనాలు

● కదిరి మండలం కాళసముద్రం వద్ద గేటుపడితే పెద్ద సంఖ్యలో వాహనాల రాకపోకలు స్తంభిస్తాయి. ఈ మార్గంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. అంబులెన్స్‌లు వేచి ఉండాల్సి వస్తోంది. రైల్వే ఉపరితల లేదా కింది వంతెనలు నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

● 44వ జాతీయ రహదారి నుంచి ఎన్ఎస్ గేటు, అటు ధర్మవరం, ఇటు రామగిరి వైపు వెళ్లే మార్గాల్లోనూ తీవ్ర సమస్య నెలకొంది. పెనుకొండలోకి ఎన్‌హెచ్ 44 నుంచి వచ్చే మార్గంలో గేటుపడితే అంతే సంగతులు. ఒక్కోసారి గంట పాటు వేచి ఉండాల్సి వస్తుంది.

ఉన్నతాధికారుల దృష్టికి తెస్తాం

ధర్మవరం, కదిరి నియోజకవర్గాల్లో రైల్వేగేట్లతో సమస్యలున్న మాట నిజమే. క్రిష్ణాపురం రైల్వేగేటు దగ్గర అండర్‌పాస్ నిర్మాణం కోసం ప్రతిపాదించాం. ఇంకా అనుమతులు రాలేదు. ఎక్కడెక్కడ రైల్వే ఉపరితల, కింది వంతెనల నిర్మాణాల అవసరం ఉందో ఉన్నతాధికారుల దృష్టికి తెస్తాం.

-వేణు, రైల్వే జూనియర్ ఇంజినీర్

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య : మండలకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో వీధిలో తాగు నీటి కుళాయి నుంచి నీరు వృథాగా పోతోంది. **-తిరుపాలు, స్థానికుడు**

సమాధానం : కుళాయిల నుంచి నీరు వృథాగా పోకుండా చర్యలు చేపడతాం. **-జయచంద్ర, పంచాయతీ కార్యదర్శి**

సమస్య : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న క్రీడా మైదానంలో ఎత్తు పల్లాలు ఉండడం వల్ల విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి ఇబ్బందిగా ఉంది. **-సంజీవ, స్థానికుడు**

సమాధానం : మైదానంలో ఎత్తు పల్లాలు లేకుండా చదును చేస్తాం. **-అరుణమ్మ, ఎంఈఓ**

- న్యూస్‌టుడే, కనగానపల్లి

గుంత పూడ్చించిన అధికారులు

తలుపుల, న్యూస్‌టుడే: హంద్రీనీవా కాలువ కొత్త వంతెనపై పడిన గుంతను పూడ్చి చదును చేసినట్లు ఇన్‌ఛార్జి పీఆర్ జేఈ షేక్ అఖిలాభాను తెలిపారు. గత నెల 27న 'రోడ్డుపై గుంత..కనబడదంటా?' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన చిత్ర కథనానికి ఆమె స్పందించారు. గుంతకు మట్టిని తోలి చదును చేయించడంతో రాకపోకలకు అనువుగా ఉందంటూ స్థానికులు, వాహనచోదకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల సత్తా

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత, నారాయణ పాఠశాలల్లో మంగళవారం ఈనాడు-ఈటీవీ ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించింది. ఇందులో భాగంగా 'కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పు' అనే అంశంపై జరిపిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు చక్కగా రాణించారు. బాలికల ఉన్నత పాఠశాలలో ధరణి, లిఖిత, అయేషా సిద్ధిఖి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం బహుమతులు అందజేశారు. నారాయణ పాఠశాల నుంచి చేతన్ స్వరూప్ ప్రథమ, హర్షచందన్‌రెడ్డి ద్వితీయ, మోక్షిత్ తృతీయ స్థానాలు సాధించారు. వారికి పాఠశాల డీన్ విష్ణువర్ధన్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ సర్ఫరాజ్‌ఖాన్, ఉపాధ్యాయులు హరిత, అనిల్, కుమార్ విజేతలను అభినందించారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం, ఉపాధ్యాయులు

నారాయణ పాఠశాల విద్యార్థులతో డీన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు

శ్రీరామ్ చొరవతో బాధితులకు ఇళ్ల పట్టాలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని పొడరాళ్లపల్లిలో 50 ఏళ్లుగా దళితులు ఎదుర్కొంటున్న భూసమస్య తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌తో పరిష్కారమైంది. మంగళవారం అనంతపురంలోని శ్రీరామ్ ఇంటి దగ్గర బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పొడరాళ్లపల్లిలో ఉన్న 60 సెంట్ల పట్టా భూమిని 1976లో ప్రభుత్వం కొని ఒక్కొక్కరికి 3సెంట్లు చొప్పున 20మంది దళితులకు ఇళ్ల పట్టాలిచ్చింది. వారు గుడిసెలు వేసుకోగా భూ యజమానులు అభ్యంతరం తెలిపి కోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి సమస్య పరిష్కారం కాలేదు. ఈలోపు కొంతమంది చనిపోగా, మరికొందరు వలస వెళ్లారు. గ్రామంలో ఉంటున్న 14మంది బాధితులు పరిటాల శ్రీరామ్ దృష్టికి సమస్య తెచ్చారు. ఆయన పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, సర్పంచి నాగభూషణంతో కలిసి భూ యజమానులతో చర్చించి 31 సెంట్లు బాధితులకు కేటాయించారు. రస్తా, డ్రైనేజీకి కొంత భూమి వదిలేసి ఒక్కొక్కరికి 1.5 సెంట్ల చొప్పున ఇళ్ల పట్టాలు అందించడంతో వారంతా సంతోషించారు.

పరిటాల శ్రీరామ్‌తో కలిసి పట్టాలు చూపుతున్న బాధితులు

వైకాపా నాయకులపై చర్యలకు వినతి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను అవమానించేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు చేసిన వైకాపా కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామిని కోరారు. సామాజిక మాధ్యమాల్లో తమ అధినేతపై అసభ్య వ్యాఖ్యలతో పోస్టింగ్ పెట్టిన వారిని గుర్తించాలంటూ వినతిపత్రం అందచేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జనసేన నాయకులు కిన్నెర మహేశ్, లోకేశ్వర్, రవీంద్రనాయక్, రాజారాం, అశ్వర్థకుమార్, నాగరాజు, ఇర్ఫాన్, సత్యనారాయణ తదితరులున్నారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

కనగానపల్లి: మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కనగానపల్లి మండలంలోని తల్లిమడుగుల గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన శివ(30) కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. మద్యానికి, వ్యసనాలకు బానిసై పనులకు వెళ్లకుండా మిత్రులతో కలిసి జల్సాగా తిరిగేవాడు. కుటుంబ సభ్యులు గట్టిగా మందలించడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదైంది.

పోతులనాగేపల్లిలో పట్టపగలు చోరీ

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని పోతులనాగేపల్లిలో మంగళవారం పట్టపగలు బండి పెద్ద నరసింహులు అనే వ్యకి ఇంట్లో చోరీ జరిగింది. తలుపులకు వేసిన తాళం పగలగొట్టి లోపలకు ప్రవేశించిన దొంగలు బీరువా తెరిచి 9 తులాల బంగారు నగలు, బియ్యం బస్తాల కింద దాచిన రూ.5లక్షలు ఎత్తుకెళ్లారని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు, పోలీసులు బాధితుడి ఇంటిని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.

చౌక దుకాణాల్లో ధరల పట్టికేదీ?

ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలో మంగళవారం ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమలదేవి పర్యటించారు. సిద్ధయ్యగుట్ట, కొత్తపేట చౌక దుకాణాలను తనిఖీ చేశారు. కార్డుదారులతో మాట్లాడి అరకిలో చక్కెర ఎంత ధరకు డీలర్లు ఇస్తున్నారని ప్రశ్నించారు. రూ.20 తీసుకుంటున్నారని కార్డుదారులు చెప్పగా, రూ.17 బదులు రూ.20 ఎందుకు వసూలు చేస్తున్నారని కొత్తపేట డీలర్‌ను నిలదీశారు. దుకాణాల్లో ధరల పట్టిక అందరికీ కనిపించేలా పెట్టాలన్నారు. బియ్యం తూకం వేసేటప్పుడు డబ్బాలు పెడుతున్నారని, దీనివల్ల కార్డుదారులు నష్టపోతున్నారన్నారు. తూకాలు కరెక్ట్‌గా ఉండాలన్నారు. అక్కడి నుంచి పౌరసరఫరాల గోదాము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లు తమకు కమీషన్ సక్రమంగా రావడం లేదని ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఆమె వెంట తహసీల్దారు సురేష్‌బాబు, సీఎస్‌డీటీ చెన్నకేశవనాయుడు తదితరులున్నారు.

ముదిగుబ్బ: కస్తూర్బా పాఠశాలలో కూరగాయల నాణ్యతపై సిబ్బందిని ప్రశ్నిస్తున్న గంజిమల దేవి

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పేద విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి కోరారు. ఆమె మండలంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. వంటగది, భోజనాన్ని పరిశీలించారు. ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఆమె వెంట ఉన్నారు.

కూరగాయలు బాగాలేవు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: విద్యార్థులకు వండిపెట్టే ఆహారంతో వినియోగించే కూరగాయలు నాణ్యతగా లేవని, ఇంకోసారి ఇలాంటివే తెస్తే వంటవారిని తొలగించాలని ఆహార కమిషన్ సభ్యురాలు జి.దేవి సూచించారు. ఆమె ఇక్కడి కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుపట్టిక, బియ్యం నిల్వలు, మధ్యాహ్న భోజనం మెనూ, వంట గదిని పరిశీలించారు. బాగాలేని కూరగాయలను వంటకు ఎలా వాడతారని పాఠశాల సిబ్బందిని మందలించారు. భోజనం చక్కగా ఉండాలని ఎస్ఓ షకృబీకి సూచించారు.

సమష్టి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు సమష్టిగా వ్యవసాయం చేస్తే ఆర్థికంగా వృద్ధి చెందుతారన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని (ఎఫ్‌పీవో) ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. వారు మంగళవారం ఎగువపల్లి పంచాయతీ బత్తలపల్లి సమీపంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన అతియా ఎఫ్‌పీవో ప్రథమ వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. తక్కువ భూమి కలిగిన రైతులు సంఘంగా ఏర్పడి పెద్ద కమతాల్లో పంటలు సాగుచేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు చేసుకుని పంటలను అమ్ముకోవడం ద్వారా ఆర్థికంగా లాభం వస్తుందన్నారు. ఇలాంటి సంఘాలకు ప్రభుత్వం రాయితీ పథకాలు అమలు చేస్తోందన్నారు. పంట నూర్పిడి, తరలింపు వాహనాలు, గోదాముల నిర్మాణానికి 40 శాతం రాయితీతో నాబార్డు రుణాలు ఇస్తుందని చెప్పారు. అన్నదాతలు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, చిరు ధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, ఆర్డీఓ వీవీఎస్ శర్మ, ఏడీఏ సనావుల్లా, అతియా ఎఫ్‌పీవో సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఎఫ్‌పీవో సభ్యులతో కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు

గొర్రెల పెంపకం లాభదాయకం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గొర్రెలు, మేకలు, పాడి ఆవులు పెంపకంతో మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వెలుగు పీడీ నరసయ్య, జిల్లా పశుసంవర్ధక జేడీ సుబదాస్ అన్నారు. మంగళవారం గాండ్లపెంటలోని వెలుగు కార్యాలయంలో డీఆర్‌డీఏ, సెర్ప్, విజయవాణి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జేడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. నెల్లూరు రకం గొర్రెల పెంపకంతో మార్కెటింగ్ లాభదాయకంగా ఉంటుందన్నారు. పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో టాటా సంస్థ ప్రతినిధులు రామచంద్రుడు, శంకర్‌నాయక్, ఏపీఓ చంద్రశేఖర్, ఏపీఎంలు సూర్యనారాయణ, వెంకటనారాయణ, రమణప్ప, పశువైద్యాధికారి చెన్నకేశవులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా | జోనల్ ఆఫీస్ హైదరాబాద్
Bank of Baroda
3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ ఎంఎల్ఎ క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణా-500029, ఫోన్ : 040-23287211/244/262

లీజుపై ఆవరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ సత్య సాయి జిల్లా, పెద్దన్నవారిపల్లి నందు తమ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయుటకు గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ॥అ॥లు - 1463 చ॥అ॥లు కార్పెట్ ఏరియా కలిగిఉన్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. అన్ని వసతులు మరియు తగిన విద్యుత్ సరఫరా గల ప్రాంగణం వెంటనే లేదా 3-6 నెలలలోపు స్వాధీనం చేయుటకు సిద్ధంగా ఉండాలి. ఉద్దేశించిన ఆఫర్లు పైన తెలిపిన చిరునామాకు తేది.23-12-2025 లోగా లేదా అంతకు ముందుగా "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" రెండు వేర్వేరు సీల్డు కవరులలో సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వివరముల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్ల విభాగంలో లాగిన్ అవ్వగలరు.
ఎటువంటి కారణాలను చూపకుండానే ఏదైనా ఆఫర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించే హక్కు బ్యాంకు వారికి కలదు.

ఆఫర్లు / బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేదీ & సమయం : 23-12-2025 మధ్యాహ్నం 3.00 గం॥ వరకు

సం/-జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

'రామగిరి ఎంపీపీ ఎన్నికను బహిష్కరిస్తున్నాం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : రామగిరి ఎంపీపీ ఎన్నికను బహిష్కరిస్తున్నామని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైకాపా జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు వైకాపా వైపు ఉన్నారన్నారు. ప్రజలకు ఏదో మేలు చేస్తారని పరిటాల సునీతను ప్రజలు గెలిపిస్తే ఏమి చేయలేదని విమర్శించారు. నియోజకవర్గంలో చేస్తున్న దాష్టికాలన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు.

జూడో జిల్లా జట్టు ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడే జిల్లా జూడో క్యాడెట్, జూనియర్ జట్ల ఎంపిక పోటీలు ముగిసినట్లు జూడో సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్‌నాయుడు తెలిపారు. మంగళవారం జరిగిన ఎంపిక పోటీలకు సోమందేపల్లి, ధర్మవరం, చెన్నేకొత్తపల్లి కేంద్రాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. పలు విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలను జట్టుకు ఎంపిక చేశారు. బాలికల 40, 48, 52 కేజీల విభాగంలో సంధ్య, సుస్మిత, అర్చన(ధర్మవరం), 44, 48 కేజీల విభాగంలో జాహ్నవి, జనశ్రీ (సోమందేపల్లి) ఎంపికైన వారిలో ఉన్నారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు తలపడతారని చెప్పారు. విజేతలను ప్రధానోపాధ్యాయిని సుమన, పీడీలు స్వరూప, సరళ, తెదేపా నాయకులు అభినందించారు.

ఎంపికైన క్రీడాకారులతో సంఘం సభ్యులు

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లి సమీప రింగ్‌రోడ్డు మలుపు వద్ద జాతీయ రహదారిపై వెళుతున్న బొలెరో వాహనం బోల్తాపడిన ఘటనలో పెనుప్రమాదం తప్పింది. మంగళవారం రాయచోటిలో బొప్పాయి మొక్కలు దింపిన బొలెరో రాయదుర్గం వెళుతూ బత్తలపల్లి వద్దకు వచ్చింది. వెనుకవైపు రెండు చక్రాలూడి బోల్తా పడింది. డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు. ఆ సమయంలో ఇతర వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బదిలీ

బుక్కపట్నం, న్యూస్‌టుడే: బుక్కపట్నం డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ బదలీ అయ్యారు. ఆయన చిత్తూరు ఎఫ్ఏసీ డీఈఓగా నియమితులయ్యారు.

విద్యుత్తు అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సచివాలయాల సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. తొలుత వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధిపై నివేదికలు చదివి వినిపించారు. మండలంలో నెలకొన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని పలువురు సర్పంచులు కోరారు. ఆ సమయంలో విద్యుత్తు శాఖ అధికారులు ఎవరూ లేకపోవడంతో ఎంపీపీ విద్యుత్తు డీఈని చరవాణిలో సంప్రదించారు. ఆయన పొంతలేని సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీవో ఆశోక్‌కుమార్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదిక అర్జీల పరిష్కారమే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహించిన ప్రజావేదికల ద్వారా వచ్చిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం పీజీఆర్ఎస్, రీసర్వే, ఓటర్ల జాబితా మ్యాపింగ్, హౌసింగ్ భూసేకరణ తదితర అంశాలపై జేసీ మౌర్య భరద్వాజ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను తీర్చాలన్నారు. రీసర్వే పనులను వేగవంతం చేయాలన్నారు. రెండో దశలో పెండింగ్ ఉన్న గ్రామాల్లో డీఎల్ఆర్ పనులు తక్షణం పూర్తి చేయాలని, సంబంధిత డివిజన్ ఆర్డీఓలు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓలు సువర్ణ, మహేష్, ఆనంద్, శర్మ, సర్వే శాఖ ఏడీ విజయశాంతి, నోడల్ అధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జేసీ మౌర్యభరద్వాజ్

యువతకు నైపుణ్యాలపై శిక్షణ

ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య కళాశాలలు ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇవ్వడతో పాటు మూడు నెలలకొకసారి మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తామని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎంకేవీవై కింద యువతకు పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో బుక్కపట్నం డిగ్రీ, హిందూపురంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, పెనుకొండ, కదిరి, మడకశిరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నైపుణ్య శిక్షణ తరగతులుంటాయని చెప్పారు. కోర్సునుబట్టి 45 రోజుల పాటు శిక్షణ ఇస్తారన్నారు. ఆసక్తి కలిగిన యువత చరవాణుల సంఖ్య 9390176421, 9398643930, 9966682246లను సంప్రదించాలన్నారు.

రోగులకు మెరుగైన సేవలందాలి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను మెరుగైన వైద్య సేవలందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని డీపీఎంఓ నాగేంద్రనాయక్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణను తిలకించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పలు రికార్డులు, ఔషధాలు, సిబ్బంది హాజరుపట్టీలను పరిశీలించి పలు సూచనలు చేశారు.



వైకుంఠ సమారాధన

నిరంతరం దైవభక్తి చింతనతో పేద విద్యార్థుల చదువు కోసం, ఉద్యోగ అవకాశాల కోసం సహకరించి ఇంకా ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ధ్యేయంగా పనిచేసే శ్రీ చెరుకూరి చంద్రశేఖర్ గారు హఠాత్తుగా మమ్ములను వీడి వైకుంఠవాసుని చెంతకు చేరినారని తెలుపుటకు చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు చిరశాంతి లభించాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీ చెరుకూరి చంద్రశేఖర్ గారు
S/o చెరుకూరి చిన్న నారాయణప్ప గారు
CXO - EATEAM, (USA)
జననం: 15-06-1980 మరణం: 27-11-2025
పుట్టపర్తి

తడి ఆరని కన్నులతో..
అమ్మ: శ్రీమతి చెరుకూరి తిరుపాలమ్మ
నాన్న: శ్రీ చెరుకూరి చిన్న నారాయణప్ప
భార్య: శ్రీమతి చెరుకూరి శిరీష
: కుమారులు :
ప్రణవ్ ఆదిత్య, అంజన్ అరవిన్
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పుట్టపర్తి.

గమనిక: 11-12-2025 గురువారం ఉదయం 10 గం॥లకు పుట్టపర్తి గోవిందపేటలోని మా స్వగృహం నందు పెద్దకర్మ మరియు వైకుంఠ సమారాధన జరుగును.
మనవి: ఇదే మాసమాచారముగా భావించి రాగలరు.

(c) eenadu

ఈనాడు
శ్రీకాకుళం

బుధవారం డిసెంబరు 10, 2025

జిల్లా వ్యాప్తంగా చర్చిలు, ప్రార్థనా మందిరాలు క్రిస్మస్ శోభను సంతరించుకున్నాయి. విద్యుద్దీప కాంతులతో వెలిగిపోతున్నాయి. క్రిస్మస్ ట్రీలు, శాంతాక్లాజ్‌లు ఆకట్టుకుంటున్నాయి. శ్రీకాకుళం నగరంలోని ప్రసిద్ధ లూథరిన్ చర్చి, సహాయ మాతాలయం, క్రీస్తు ఆరాధన కేంద్రం, చిన్నబజారులో తెలుగు బాప్టిస్టు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. మందిర ప్రాంగణాల్లో సందడి వాతావరణం కనిపిస్తోంది. విద్యుత్తు వెలుగుల్లో శ్రీకాకుళం క్రీస్తు ఆరాధన కేంద్రాన్ని చిత్రంలో చూడొచ్చు. –న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

పల్లెదారులకు పండగ

అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత అధ్వానంగా ఉన్న రహదారులకు మంచి రోజులు రానున్నాయి. కొన్నేళ్లుగా రోడ్లు లేని, మరమ్మతులకు నోచుకోని వాటిని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ల నివేదిక ఆధారంగా జిల్లాలో 213.122 కి.మీ. మేర 67 రహదారులను అభివృద్ధి చేసేందుకు రూ.100.28 కోట్లు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే వర్షాలు పడేటప్పుడు ఆయా ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజా ప్రకటనతో తమ కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. టెండర్లు పిలిచి ఆయా పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ కె.వీరన్నాయుడు తెలిపారు.

ఆర్భాటం.. అలంకారప్రాయం

నిరుపయోగంగా బియ్యం ప్యాకింగ్ యంత్రాలు

– న్యూస్‌టుడే, నరసన్నపేట

వైకాపా హయాంలో సన్నబియ్యం పంపిణీకి చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. 5, 10, 15, 20 కిలోల చొప్పున బియ్యం సంచుల్ని ప్రజలకు అందించేందుకు ఆర్భాటం చేశారు. ఇది కేవలం రెండు, మూడేళ్లకే పరిమితమైంది. అనంతరం వాటిని గాలికొదిలేశారు. సన్నబియ్యాన్ని ప్యాకింగ్ చేసేందుకు తీసుకొచ్చిన యంత్రాలు అలంకారప్రాయంగా మారాయి. గోదాముల్లో వీటిని వదిలేయడంతో స్థలాభావ సమస్య ఎదురవుతోందని సిబ్బంది వాపోతున్నారు.

నిధుల దుబారా

రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం సరఫరా ప్రక్రియను జగన్ సర్కారు 2020 ఏప్రిల్‌లో ప్రారంభించింది. అప్పటి వరకు తూర్పుగోదావరి జిల్లా నుంచి సంచులు దిగుమతి చేసుకోగా, సన్నబియ్యం పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు సంచుల ప్యాకింగ్ యంత్రాలను జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేశారు. ఒక్కో యంత్రం కోసం దాదాపు రూ. 50 లక్షల వరకు ఖర్చు చేశారు. 2019 డిసెంబరు 19న జిల్లాలో నరసన్నపేట, పొందూరు, కంచిలి, పలాస, బుడుమూరులో ప్యాకింగ్ యంత్రాలను సమకూర్చారు. అన్నీ వినియోగంలో లేకుండా పోయాయి. కంచిలి పరిధిలో తయారయ్యే సంచులను మాత్రమే ఐసీడీఎస్‌కు సరఫరా చేస్తున్నారు. జిల్లాలో ఐసీడీఎస్‌కు ప్రతినెలా 115 టన్నుల బియ్యం అందిస్తున్నారు.

నరసన్నపేట మార్కెట్ కమిటీ గోదాంలో దిష్టిబొమ్మలా మిగిలిన యంత్రం

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం: ప్రస్తుతం ప్యాకింగ్ యంత్రాలు వినియోగంలో లేవు. వీటిని గోదాం నుంచి తొలగిస్తే జిల్లాలో అదనంగా 10 వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వ చేసుకోగలం. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. – టి.వేణుగోపాల్, డీఎం, పౌరసరఫరాల శాఖ

ఆపద్బాంధవులకే ఆపద..!

ఒక్క ఫోన్‌కాల్‌తో కుయ్‌కుయ్‌మంటూ ప్రమాదస్థలికి చేరుకుని క్షతగాత్రులు, ప్రసవ వేదన పడుతున్న గర్భిణులు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎంతోమందిని ఆసుపత్రులకు చేర్చి కాపాడిన 108 వాహనాలు మూలకు చేరాయి.. వీటిని పర్యవేక్షించకపోవడంతో విడి భాగాల్ని గుర్తు తెలియని వ్యక్తులు కాజేస్తున్నారు. శ్రీకాకుళం నగర పరిధి పాత్రునివలస వద్ద, కలెక్టరేట్ సమీపంలో, సుమారు 15 వాహనాలు తుప్పల్లోనే దర్శనమిస్తున్నాయి. బొందిలీపురం వద్ద వంశధార క్వార్టర్స్‌లో నిరుపయోగంగా ఉన్న వాహనాల్ని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

అన్నం రాలేదు.. ఆగండి..

కంచాలతో నిరీక్షిస్తున్న వీరంతా మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు.. మధ్యాహ్న భోజనాల కోసం ఎదురుచూస్తున్నారు. కళాశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలో ఇక్కడివారికి వండుతారు. అక్కడి నుంచి రోజుకు రూ.200 అద్దె చెల్లించి ఆటోలో తీసుకొస్తారు. చాలాసార్లు ఆటో రావడం ఆలస్యమవుతుండటంతో విద్యార్థులంతా ఇలా కంచాలు పట్టుకుని నిరీక్షిస్తున్నారు. మళ్లీ తరగతులకు వెళ్లాల్సి ఉండటంతో ఆదరాబాదరాగా భోజనాలు చేస్తుంటారు. వంట గది లేక పోవడంతో ఇక్కడ వండలేకపోతున్నామని ప్రిన్సిపల్ తేజేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

పైసల అస్త్రం.. ఇదిగో దస్త్రం..!

రీసర్వేలో కొర్రీలతో రైతుల నుంచి అక్రమ వసూళ్లు

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల, జి.సిగడాం

ప్రభుత్వం రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో చేపడుతున్న రీసర్వేలో వసూళ్ల పర్వం సాగుతోంది. క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బంది రైతు నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనిపై ఫిర్యాదులు వస్తున్నా ఎవరూ పట్టించుకోలేని పరిస్థితి.

★ రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అందరి ఆమోదంతో భూ సమస్య పరిష్కరించేలా సర్వే చేయాలి. నివేదిక సచివాలయంలో రైతులందరికీ అందుబాటులో ఉంచి ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు, ఇబ్బందులు, సమస్యలు ఉన్నా స్వీకరించి స్పష్టమైన రెవెన్యూ దస్త్రం తయారు చేయాలి. కానీ భూమికి సంబంధించిన ధ్రువపత్రాలు లేకపోయినా.. పేర్లు తప్పుగా ఉన్నా.. ఇతర పొరపాట్లకు డబ్బులు చెల్లించిన వారి పేరిట వివరాలు నమోదు చేస్తున్నారు.

★ జిల్లాలో 30 మండలాల్లో 1465 రెవెన్యూ గ్రామాలు ఉండగా 805 గ్రామాల్లో సర్వే పూర్తయింది. ప్రస్తుతం 85 గ్రామాల్లో 43,685 రైతులకు సంబంధించిన 48,634 ఎకరాలకు సంబంధించి సర్వే జరుగుతోంది.

★ జి.సిగడాం మండలంలో రూ.3 వేల నుంచి రూ.10వేల వరకు తీసుకుంటున్నారు.

★ సంతబొమ్మాళి మండలం సందిపేట, భావనపాడు గ్రామాల్లో ప్రస్తుతం రీసర్వే జరుగుతోంది. ఇక్కడవి జిరాయితీ భూములు కావడంతో 1(బీ)లో చేర్చేందుకు ఎంతకొంత ముట్టజెప్పాల్సిన పరిస్థితి నెలకొంది.

తమ్మినాయుడు పేటలో రీసర్వే చేస్తున్న సిబ్బంది

‘అవినీతికి తావు లేకుండా సాగులో పత్రాల ఆధారంగా వివరాలు నమోదు చేయాలి. క్షేత్ర స్థాయిలో రైతుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్న అంశంపై విచారించి చర్యలు తీసుకుంటాం.’ అని సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు.

★ ఒకే సర్వే నంబరులో భూమి ఉన్న సోదరులు, రైతులకు జాయింట్ ఎల్‌పీఎంలు ఇస్తున్నారు. వీటిని మళ్లీ విభజించేందుకు రూ. 2 వేల నుంచి 3 వేల వరకు వసూలు చేస్తున్నారు.

★ కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక అధికార, ప్రతిపక్ష గ్రామస్థాయి నాయకులు సిండికేటుగా ఏర్పడి వసూళ్లకు పాల్పడుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ప్రభుత్వం చేసిన సర్వేలో సైతం రెవెన్యూ శాఖపై ప్రజలు అధిక శాతం అసంతృప్తితో ఉన్నట్లు నివేదికలు వచ్చాయి. అక్రమ వసూళ్లపై రైతులు బయటకు చెప్పుకోలేక భయపడుతూ అడిగినంత సిబ్బందికి ముట్టచెబుతున్నారు.

★ తాతల కాలం నాటి స్థలంలో కొన్ని దశాబ్దాల నుంచి సాగు చేస్తున్న రైతుకు పాస్‌బుక్ లేకపోతే చేతులు తడిపితే కానీ పని జరిగే పరిస్థితి కనిపించడం లేదు.

★ ఎచ్చెర్ల మండలంలో మొత్తం 31 రెవెన్యూ గ్రామాలు ఉండగా వీటిలో ఇప్పటి వరకూ 15 గ్రామాల్లో సర్వే పూర్తయింది. ఈ సర్వే చేసిన గ్రామాల్లో సైతం పలు భూ సమస్యలతో నిత్యం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

కన్నోళ్లకు కన్నీళ్లే మిగిలాయ్..!

– న్యూస్‌టుడే, కంచిలి

ఆ దంపతుల అన్యోన్య దాంపత్యానికి గుర్తు ఆ ఇద్దరు మగబిడ్డలు.. పేదలైనా తమ రెక్కల కష్టంతో ఇద్దరినీ అల్లారుముద్దుగా పెంచారు.. చదివించారు.. చేతికందొచ్చారు.. ఇక తమ కష్టాలు తీరుతాయని ఆశపడ్డారు.. ఇంతలోనే చిన్న కుమారుడు రైలు ప్రమాదంలో మృతి చెందాడనే చేదువార్త వారి గుండెలు పగిలేలా చేసింది. కన్నీళ్లు దిగమింగి దూరమైన బిడ్డను పెద్దకుమారుడిలో చూసుకుంటూ జీవిస్తున్నారు. కానీ మృత్యువు మాత్రం వీరిపై జాలి చూపలేదు.. పెద్ద కొడుకునూ మంగళవారం రోడ్డు ప్రమాదంలో తీసుకెళ్లిపోయింది.. ఆ కన్నోళ్లకు కడుపుకోత మిగిలింది. ఈ హృదయవిదారక ఘటన కంచిలి మండలం గోకర్ణపురంలో చోటుచేసుకుంది.

సాయికుమార్ (పాత చిత్రం)

సీర శ్యామ్, చంద్రమ్మ దంపతులకు సాయికుమార్(25), రామకృష్ణ సంతానం. ఐటీఐ చదువుతున్న చిన్న కుమారుడు రామకృష్ణ కళాశాల నుంచి గ్రామానికి వస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మృతి చెందాడు. పెద్ద కుమారుడు సాయికుమార్ పదో తరగతి వరకు చదువుకుని కొన్నాళ్లపాటు దుబాయిలో పనిచేశాడు. తమ్ముడి మరణంతో తల్లిదండ్రులకు తోడుగా ఉండాలని భావించి మూడు నెలల కిందటే స్వగ్రామానికి వచ్చి వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. ఇతనికి పెళ్లి చేయాలనే ఆలోచనతో సంబంధాలు చూస్తున్నారు. మంగళవారం పనిమీద ద్విచక్రవాహనంపై సోంపేటకు వెళ్తుండగా జలంత్రకోట వద్ద రైలు వంతెన సమీపంలో ఇచ్ఛాపురం వైపు వెళ్తున్న ఓ లారీ ఢీకొంది. ఘటనలో అతను అక్కడికక్కడే మృతిచెందాడు.

విగతజీవిగా మారిన బిడ్డను చూసిన తల్లిదండ్రుల రోదన ఆపడం ఎవరితరం కాలేదు. ఇద్దరి బిడ్డలను కోల్పోయి అనాథలమయ్యామంటూ కన్నీరు మున్నీరయ్యారు. ఎస్సై పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

జాలి చూపండయ్యా..!

సోంపేట మండలం మండపల్లి వద్ద వానప్రస్థ ఆశ్రమంలో 31 మంది వృద్ధులు, అనాథలు, దివ్యాంగులు ఆశ్రయం పొందుతున్నారు. వీరిలో పదిమందికి ఆధార్ నమోదు లేకపోవడంతో వైద్యంతోపాటు ఇతర ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. వృద్ధులంతా వివిధ వ్యాధులతో ఇబ్బందులు పడుతుండటంతో వీరిని ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్స కోసం తీసుకెళ్లేటప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయి. వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న పింఛను, రేషన్, ఇతర సదుపాయాలు అందడం లేదు. వీరంతా నియోజకవర్గానికి చెందినవారే. ఆధార్ నమోదు సదుపాయం కల్పించాలని పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకుడు మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, సోంపేట

సిక్కోలు హరిత మహోత్సవం ప్రారంభం

శ్రీకాకుళం నగరం 80 అడుగుల రహదారిలోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం సిక్కోలు హరిత మహోత్సవాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్స్ ప్రతినిధులు డా.విజయ్‌కుమార్, దార్లపూడి భాస్కర రవి ఆధ్వర్యంలో ఖాదీ, ఇత్తడి ఉత్పత్తులు, మొక్కలు, చిరుధాన్యాలు, విత్తనాలు, వివిధ ఆహార పదార్థాలు, వస్తువుల ప్రదర్శన శాలలు ఏర్పాటు చేశారు. చిరుధాన్యాల విశిష్టతపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ నెల 11 వరకు ఉత్సవం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. నటుకుల మోహన్, డా.గీత శ్రీకాంత్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా.సనపల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

తవ్వేయ్.. తరలించేయ్..!

ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో కొండ కనిపిస్తే అక్రమార్కులు వదలడం లేదు. ఇష్టానుసారంగా తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు.

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస సంగమేశ్వరస్వామి ఎర్రమట్టి కొండ అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. చిట్టివలసలో దందా ఎక్కువగా సాగుతోంది. అధికారులు కళ్లెదుటే తరలిస్తున్నారు. బూర్జ మండలంలో ఉప్పినివలసలో కంది కొండ, కొరగాం వద్ద దొంతి కొండ, ముంగెన్న కొండ, తొర్రన్న కొండ, కటకమయ్యపేటలో నెలమ కొండ, తోటాడ వద్ద జేగురు ఎర్రమట్టి కొండకు గాయం చేస్తున్నారు. పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు. సరుబుజ్జిలి మండలం సమీపంలో ఉన్న నంది కొండపై కన్నేసిన ఘనులు ఎలాంటి బెదురు లేకుండా వ్యాపారం సాగిస్తున్నారు.

● ప్రస్తుతం రహదారులు, లేఅవుట్లు, ఇంటి నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా బెర్మలు నిర్మిస్తున్నారు. దీంతో మెటల్‌కు మంచి గిరాకీ ఉండటంతో గుత్తేదారులు అదను చూసుకుని అధిక మొత్తంలో కొండలు తొలిచేసి రోజుకు సుమారు 50 నుంచి 100 ట్రాక్టర్ల వరకూ తరలిస్తున్నారు. రూ.1000 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారు.

‘నిఘా ఉంచాం, అక్రమంగా ట్రాక్టర్లలో తరలిస్తున్న వారిని పట్టుకున్నాం. కొండలు తవ్వే ప్రాంతాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.’ అని ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలాల తహసీల్దార్లు తెలిపారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, బూర్జ, సరుబుజ్జిలి

ఆస్తులకు హక్కుదారు మీరేనా..?

– న్యూస్‌టుడే, రణస్థలం

● రణస్థలానికి చెందిన ఓ వ్యక్తి గరికిపాలెం రెవెన్యూ పరిధిలో కొంత స్థలాన్ని కొనుగోలు చేశారు. యజమానికి కొంత మొత్తం ముందస్తుగా చెల్లించారు. రిజిస్ట్రేషన్ సమయంలో 1బీ పరిశీలిస్తే ఆ సర్వే నంబరు గల భూమి పక్కనే ఉన్న రైతు సేవా సహకార సంఘానికి చెందిన స్థలంగా తేలింది. కొనుగోలుదారు ఇచ్చిన డబ్బు రాబట్టుకోలేక తంటాలు పడ్డారు.

వ్యవసాయ భూములు, ఇళ్లు, స్థలాలు, కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా రిజిస్ట్రేషన్ తప్పనిసరి. రిజిస్టర్ అయితేనే హక్కుదారుగా చట్టం పరిగణిస్తుంది. క్రయవిక్రయాల సమయంలో అనుసరించాల్సిన విధానంపై చాలామందికి అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారు. వివాదం తలెత్తితే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొనుగోలు చేసే ఆస్తిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచిస్తున్నారు.

ఇవి పరిశీలించుకోవాలి..

★ భూమి కొనుగోలు చేసేటప్పుడు సర్వేయర్‌ను తీసుకెళ్లి సర్వే నంబరు ఏ సబ్‌డివిజన్‌లో ఉంది.. ఎంత విస్తీర్ణంలో ఉందో చూసుకోవాలి.

★ కొనుగోలు చేసిన భూమి సర్వే నంబరు విక్రయించిన వారి పేరిట 1బీ వస్తుందో లేదో పరిశీలించుకోవాలి.

★ మీభూమి వెబ్‌సైట్‌లో భూమి యాజమాన్య హక్కు పత్రం, అడంగల్ తనిఖీ చేసుకుని ఆస్తి అమ్మకందారు పేరిట ఉందా అనే విషయం తెలుసుకోవచ్చు. క్రయ దస్తావేజు రాసుకునే సమయానికి విద్యుత్తు, నీటి, ఆస్తి, పన్నులు, ఇతర బకాయిలు లేకుండా చూసుకోవాలి. నిషిద్ధ జాబితాలో ఉన్నాయా? పరిశీలించుకోవాలి.

★ 1బీ వివరాలు సరిపోయినా జిరాయితీ, ఏ రకానికి చెందిన భూమి అనే విషయాన్ని తహసీల్దారు కార్యాలయంలో సెటిల్‌మెంట్ ల్యాండ్ రికార్డు (ఎస్ఎల్ఆర్), సెటిల్‌మెంట్ ఫెయిర్ అడంగల్ (ఎస్ఎఫ్ఏ) పరిశీలించుకోవాలి. జిరాయితీ అయితే విక్రయించిన వ్యక్తికి ఎలా దఖలు పడింది (వారసత్వమా, కొనుగోలు చేశారా), ఇంకెవరికైనా విక్రయించారా, రిజిస్టరు అగ్రిమెంటు రాశారా.. జీపీఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) చేశారా అని ఈసీ తనిఖీ చేసి పరిశీలించుకోవాలి. ఏమైనా వివాదాలున్నాయా సమగ్రంగా తెలుసుకోవాలి.

★ భూమి కొనుగోలు చేసినపుడు దస్త్రాల్లో హద్దులు సక్రమంగా ఉండాలి. తేడా ఉంటే ఈసీలో కనిపించదు. అలాంటప్పుడు కొనుగోలు చేసిన భూమిని వేరొకరికి ఆ వ్యక్తి విక్రయించుకునే అవకాశం ఉంది.

★ అమ్మకందారు వద్ద పూర్వపు ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకుని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని దస్త్రాలతో సరి చూసుకోవాలి. ఆ ఆస్తి కలిగి ఉన్నారా అని సమీపంలో ఉండే వారిని వాకబు చేయాలి. అమ్మకందారుకు ఇచ్చే మొత్తం చెక్కు లేదా డిజిటల్ రూపంలో చెల్లించాలి. ఆస్తిపై వివాదాలు, న్యాయస్థానంలో కేసులున్నాయా పరిశీలించాలి.

అవగాహన అవసరం

కొనుగోలుదారులు సమగ్ర పరిశీలన చేయకుండానే కార్యాలయాలకు వచ్చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ అయిన తర్వాత సమస్యలు తలెత్తుతున్నాయి. రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన స్థిరాస్తులపై సరైన అవగాహన కలిగి ఉండాలి.

– నాగలక్ష్మి, డీఐజీ, రిజిస్ట్రేషన్ విభాగం

పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా. బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, అనుబంధ పీజీ కళాశాలల్లోని విద్యార్థులకు మూడో సెమిస్టర్ పరీక్షలు వర్సిటీ కేంద్రంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుండగా, 17 వరకు కొనసాగుతాయి. డీపీఈడీ, బీపీఈడీ పరీక్షలు ప్రారంభం కాగా, ఈనెల 12 వరకు జరగనున్నాయి.

దిశ మారినా.. ఆగని దందా

గొట్టాబ్యారేజీ దిగువున ఒక వైపునే ప్రవహిస్తున్న నీరు



భగీరథపురం సమీపంలో పొక్లెయిన్లతో ఇసుక తవ్వకాలు

హిరమండలం సమీపంలో భగీరథపురం వద్ద వంశధార నదిలో అధికారులు ఇసుక తవ్వకాలకు అనుమతి ఇచ్చారు. అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా పొక్లెయిన్లతో తవ్వేస్తున్నారు. ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తున్నారు. ఇప్పటికే భగీరథపురం కాలనీ, ముగడపేట, పిండ్రువాడ, అంబావల్లి, రెల్లివలస, అక్కరాపల్లి గ్రామాల వరకు నది కరకట్ట కోతకు గురైంది. జిరాయితీ భూములు రూపు కోల్పోయాయి. నది ప్రవాహ దిశ మారిపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై తహసీల్దారు ఎన్ని జోగారావు మాట్లాడుతూ.. పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, హిరమండలం

ఎరువు.. మళ్లీ కరవు..!

జిల్లాలో మొక్కజొన్న పంట సాగు: **దాదాపు 40 వేల ఎకరాలు**

పెసర, మినుము, రాగులు: **10వేల ఎకరాలు**

రైతన్నకు రబీలోనూ తప్పని పాట్లు

● ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజకవర్గాల పరిధిలో మొక్కజొన్న సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక్కడ ఎరువులు సరిపడా అందక రైతులకు అవస్థలు తప్పలేదు. ఒడిశా నుంచి బస్తా రూ.600 వరకు కొనుగోలు చేసి కొందరు తెచ్చుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం, లావేరు

అన్నదాతలకు విత్తనాలు, ఎరువుల కోసం ఏడాది పొడవునా ఇబ్బందులు పడాల్సిందే. కాలాలు మారినా వెతలు మాత్రం మారడం లేదు. రైతు సేవా కేంద్రాల వద్ద నిరీక్షణ తప్పడం లేదు. జిల్లాలో వరి తర్వాత మొక్కజొన్న సాగుపై మక్కువ చూపుతున్నారు.. తక్కువ పెట్టుబడితో ఆదాయం సమకూరుతుందనే ఆశతో సాగుకు ఉపక్రమిస్తున్నారు. తీరా అవసరమైన ఎరువు దొరక్క నల్లబజారులో కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

నిల్వలే కారణమా..

మొక్కజొన్న, ఇతర పంటల కోసం రైతులు ముందస్తుగా ఎరువులు నిల్వ చేస్తున్నారు. ప్రజాప్రతినిధుల సిఫార్సుతో మరికొందరు ఎక్కువ తీసుకుని నిల్వలు చేయడంతో అవసరమైన వారికి కొరత ఏర్పడుతోంది. అధికారులు విడతల వారీగా ఎరువులు పంపిణీ చేయడంతో ఈ పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు.

జి.సిగడాం రైతు సేవా కేంద్రం వద్ద రైతులు పడిగాపులు

అందరికీ అందేలా చర్యలు..

మండలాల వారీగా విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు అందిస్తున్నాం. ప్రస్తుతం మొలకలు పెరుగుతున్న తరుణంలో విడతల వారీగా అందిస్తున్నాం. కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రైతుకు అందేలా చూస్తాం.

– మనోహర్, జేడీ, వ్యవసాయశాఖ, శ్రీకాకుళం

★ జిల్లా వ్యాప్తంగా రబీసాగులో భాగంగా 14 మండలాల్లో మొక్కజొన్న పంట వేస్తున్నారు. విత్తనాలు వేసినప్పుడు నుంచి ఎరువులు అవసరం ఉంటుంది.

★ మొక్కజొన్న, ఇతర పంటల కోసం 27 వేల మెట్రిక్ టన్నుల ఎరువు అవసరం కాగా ప్రస్తుతం జిల్లాలో 6,661 మెట్రిక్ టన్నుల ఎరువు పంపిణీ జరుగుతోంది.

★ ప్రస్తుతం రెండోసారి మొక్కజొన్న పంటకు ఎరువులు అధికంగా వినియోగించాల్సి ఉంది. ఇతర పంటలు పెసర, మినుము, రాగులు ఇతర పంటల సాగుకు అంత అవసరం ఉండదు.



(c) eenadu

ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయ భవనం ప్రారంభం

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ సర్వజనాసుపత్రి ఆవరణలో రూ.92.22 లక్షలతో నిర్మించిన ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయ భవనాన్ని మంగళవారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. వంశధార ఛైర్మన్ అరవల రవీంద్రబాబు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్.అప్పలనాయుడు, ఔషధ నియంత్రణ జిల్లా అధికారి చంద్రరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శివప్రసాద్, ఔషధ నియంత్రణ అధికారి ఎస్.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ఆరుగాలం కష్టం కల్లాల్లో నిరీక్షిస్తోంది..

అన్నదాత ఆరుగాలం కష్టం కల్లాలు, పొలాలు, రోడ్లపై నిరీక్షిస్తోంది. ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. యంత్రాలతో కోత, నూర్పు ఒకేసారి కావడం, ధాన్యం కొనుగోలు ప్రక్రియ జోరందుకోకపోవడంతో ఎక్కడికక్కడ రైతులు ధాన్యాన్ని నిల్వ చేస్తున్నారు. కొందరు బస్తాల్లో ఎత్తి ఉంచగా, మరికొందరు పోగులుగా భద్రపరుస్తున్నారు. అధికారుల హడావుడి తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించడంలో విఫలమవడంతో అవస్థలు తప్పడం లేదు. వజ్రపుకొత్తూరు మండలం సీతాపురం, పాతటెక్కలి, మహదేవపురం, నారాయణపురం ప్రాంతాల్లో పరదాలు కప్పి ఉంచిన ధాన్యపు రాసులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా ప్రసన్నకుమార్

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ సర్వజనాసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా ఆర్థోపెడిక్ విభాగాధిపతి ప్రొ.ఉలవల ప్రసన్నకుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వ వైద్య విద్య సంచాలకులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీజీహెచ్‌ను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్.అప్పలనాయుడు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.రామకృష్ణ, జేడీ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఎంవో సుభాషిణి తదితరులు అభినందించారు. - న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

సత్వర న్యాయానికి లోక్ అదాలత్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: సత్వర న్యాయానికి రాజీ మార్గం మేలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. ఈ నెల 13న జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా న్యాయసేవ సదన్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. ఇరువర్గాలు ముందుకొస్తే అనేక కేసులు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

పంట భూములు వదులుకునే ప్రసక్తే లేదు

గ్రామస్థుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీవో వెంకటేష్, తహసీల్దారు సీతారామయ్య

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: తరతరాలుగా తమ జీవనాధారమైన ఉద్దాన పంట భూములను వదులుకునే ప్రసక్తే లేదని రైతులు, గ్రామస్థులు స్పష్టం చేశారు. వజ్రపుకొత్తూరు మండలం గుణుపల్లి సచివాలయంలో కార్గో విమానాశ్రయం ఏర్పాటు ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, పలాస ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ సీతారామయ్య మంగళవారం రైతులతో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఆర్డీవో మాట్లాడుతూ.. విమానాశ్రయం కోసం భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయి న్యాయం చేస్తామన్నారు. రెండింతల పరిహారంతోపాటు నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఏ చిన్న గ్రామం కూడా తొలగించే అవసరం లేదని, ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. అనంతరం కొంత మంది రైతులు మాట్లాడుతూ జీడిమామిడి, కొబ్బరి తోటల ఆదాయంతో బతుకుతున్నామని, జీవనోపాధి లేకుండా ఏం చేయగలమని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ సంబంధించి ఎలాంటి భూములు ఇవ్వమని, గ్రామస్థులందరం ఏక తీర్మానం మీదే ఉన్నామని స్పష్టం చేశారు. ఈ మేరకు వినతిపత్రం అందించారు. సర్పంచి తిర్రి కామేశ్వరి, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, రాజారావు, తిరుపతిరావు, రామన్న, మహేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాత బండి కొంటున్నారా..?

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కొత్త ద్విచక్ర వాహనం ధర రూ.లక్షకు చేరువ కావడంతో కొందరు అందులో సగం మొత్తానికే రెండు, మూడేళ్లు తిరిగిన బండ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. కళాశాల స్థాయి విద్యార్థులు, చిరుద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు, మధ్య తరగతి యువత ఎక్కువగా వీటిపై ఆధారపడుతున్నారు. జిల్లాలో రోజు వందల సంఖ్యలో సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోళ్లు, విక్రయాలు జరుగుతున్నాయి. వీటిని కొనేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోకుంటే ఇబ్బందులు తప్పవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ఇంజిన్ తనిఖీ ప్రధానం

ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలి. తెలిసిన, నమ్మకమైన మెకానిక్ వద్దకు తీసుకెళ్లి ఇంజిన్ పని తీరు చూడమని కోరాలి. మైలేజీ, గేర్ బాక్సు, విడి భాగాల స్థితి, టైర్లు, దీపాలు తనిఖీ చేయాలి. బండిని కొద్ది దూరం నడిపితే లోపాలు గుర్తించొచ్చు.

అప్రమత్తత అవసరం

జిల్లాలో, ఒడిశాలోనూ ద్విచక్ర వాహనాల చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. చోరులు పోలీసులకు చిక్కితే 5 నుంచి 10 బండ్లు స్వాధీనం చేసుకుంటున్నారు. చోరీ చేసిన వెంటనే విడి భాగాలు, రంగులు మార్చేయడం, నంబరు ప్లేట్లు, చాసిస్‌పై పదునైన వస్తువులతో గోకి నంబరు చెరిపేస్తున్నారు. ఈ నేపథ్యంలో బండి కొనే ముందు ఇవన్నీ చూసుకోవాలి.

- వాహనంపై పోలీసు కేసులు నమోదయ్యాయా నిర్ధారించుకోవాలి. ట్రాఫిక్ చలానాలు పెండింగ్‌లో ఉన్నాయా అని తెలుసుకోవాలి.
- బండిపై రుణాలు, ఫైనాన్స్ క్లియర్ అయిందో చూడాలి. ఇందుకు సంబంధించిన నిరభ్యంతర పత్రాలు, ఒరిజినల్ ఆర్సీ తీసుకోవాలి. అన్ని పత్రాలు పరిశీలించడం, ఆర్సీ కార్డుపై, వాహనంపై చాసిస్ నంబరు పరిశీలించాలి. రెండు చోట్ల ఒకే సంఖ్య ఉండాలి.
- బండి రిజిస్ట్రేషన్ కొనుగోలుదారు పేరిట చేయించుకోవాలి. ఈ విషయమై రవాణా శాఖ కార్యాలయంలో సంప్రదించాలి. బండి ఇతర రాష్ట్రాలకు చెందినదైతే రిజిస్ట్రేషన్‌కు అదనంగా ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకోవాలి. ఇవన్నీ పూర్వాపరాల సంతృప్తి చెందిన తర్వాతే బండి కొనుగోలు చేయడం ఉత్తమం.

అధికారులను సంప్రదించడం మేలు

సెకెండ్ హ్యాండ్ వాహనం కొనుగోలు చేసే ముందు అన్ని పత్రాలు పరిశీలించుకోవాలి. చోరీకి గురైన బండ్ల జోలికి వెళ్లకూడదు. ఈ విషయమై ఎలాంటి సందేహం ఉన్నా ఆర్టీవో కార్యాలయంలో, పోలీసులను సంప్రదించడం మేలు.

–గోవిందరాజు, ప్రాంతీయ రవాణా శాఖాధికారి, ఇచ్ఛాపురం

జిల్లాలో మొత్తం వాహనాలు : 5,00,797 | ద్విచక్ర : 4,28,472 | కార్లు : 28,545 | ప్రయాణికులు, సరకు రవాణా ఆటోలు: 13,614 | ట్రాక్టర్లు : 10,353

టీకాలు వేయాలా..కలెక్టరేట్‌కు వెళ్లాలా?

తలలు పట్టుకుట్టుకుంటున్న సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: చిన్నారులకు టీకాలు వేయాలా? ఉద్యోగోన్నతికి సంబంధించి రోస్టర్ ప్రక్రియ పరిశీలనకు హాజరు కావాలా? అనే సందిగ్ధంలో సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు (గ్రేడ్-3 ఏఎన్ఎంలు) ఉన్నారు. ప్రతి నెల 1, 2వ బుధ, శనివారాల్లో చిన్న పిల్లలకు తప్పనిసరిగా వారు టీకాలు వేయాలి. ఆయా వివరాలను దస్త్రాల్లో నమోదు చేసి యు-విన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు సాగుతుంది. జిల్లాలోని 87 మంది సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు రోస్టర్ పరిశీలనకు బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి రావాలని పీహెచ్‌సీ, ఏఎన్ఎం సంఘాల వాట్సప్ గ్రూపుల్లో ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులు ఉద్దేశపూర్వకంగానే ఇబ్బంది పెట్టాలని ఈ నిర్ణయం తీసుకున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయమై డీఎంహెచ్‌వో డా.కె.అనితను 'న్యూస్‌టుడే' సంప్రదించగా టీకాల కార్యక్రమం కారణంగా రోస్టర్ పరిశీలనకు రావడం ఇబ్బంది అవుతుందని ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్పష్టం చేశారు. డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందాల్సిందే

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో ఎమ్మెల్యే గొండు శంకర్, వైద్యాధికారులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రోగుల్ని విశాఖకు రిఫర్ చేయకుండా జీజీహెచ్‌లోనే నాణ్యమైన వైద్యం అందించాలని స్పష్టం చేశారు. అన్ని షిఫ్టుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. రూ.62 లక్షల విలువైన వివిధ ఉపకరణాలను కలెక్టర్ ప్రారంభించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.ఎస్.అప్పలనాయుడు, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రొ.ఎల్.ప్రసన్నకుమార్, ఆర్ఎంవో సుభాషిణి, జేడీ రాజశేఖర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో కె.అనిత, డీసీహెచ్ఎస్ కల్యాణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో లక్ష్యాలు పూర్తి చేయాలి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అధికారులు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. శాఖల వారీగా వారం రోజుల్లో చేపట్టిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పని తీరులో నిర్లక్ష్యం ఉంటే ఊరుకోబోమని స్పష్టం చేశారు. పథకాల అమలుపై ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ పని తీరు రాష్ట్రంలో మొదట స్థానంలో ఉండటంతో సంతోషం వ్యక్తం చేసి ఆ శాఖ అధికారులను అభినందించారు. బస్టాండ్‌ల్లో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో సమస్యల్ని అధిగమించాలని ఆదేశించారు. శ్రీకాకుళంలో కాంప్లెక్స్ వద్ద దుకాణాల పక్కన చెత్త పేరుకుపోయిన విషయాన్ని స్వయంగా గమనించినట్లు తెలిపారు. యజమానులు చెత్త వేస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ డి.పృథ్వీరాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మగ్గం కంపెనీ మాకొద్దు..

కంపెనీ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం అలికాం సమీపంలో చేనేత (మగ్గం) పనులు స్థానికులకే ఇవ్వాలని గ్రామస్థులు స్పష్టం చేశారు. గ్రామంలో మంగళవారం స్వయం సహాయక సంఘ సభ్యులతో ఐఏఎస్ అధికారిణి వాకటి కరుణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు మగ్గం కంపెనీ, కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంతో స్థానికులు వ్యతిరేకించారు. తమ ఉపాధి దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆమె వెంట సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, తాహసీల్దారు శిర్ల గణపతి తదితరులు ఉన్నారు.

ఏజీపీల నియామకం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలోని రెండు న్యాయస్థానాలకు ఇద్దరు ఏజీపీలను నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి జి.ప్రభావతిదేవి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నాగరాజు పాత్ర్, శ్రీకాకుళం 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు కల్లా రాజేశ్వరరావును నియమించారు. మూడేళ్ల పాటు ప్రభుత్వం తరపున కేసులు వాదించనున్నారు.

డీఈవోగా రవిబాబు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా విద్యా శాఖాధికారిగా ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.రవిబాబుకు పూర్తి అదనపు బాధ్యతల్ని ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి డీఈవోగా వ్యవహరిస్తున్న ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ
ప్లాట్ నెం. ౦౯, విశాఖ బి కోలని,
షిర్డీ సాయిబాబా మందిరం వద్ద, శ్రీకాకుళం.

ఇ-ప్రొక్యూర్‌మెంట్/ఇ-టెండర్ కొరకు ప్రకటన

PDS/3/Movt./FG/Stage-II Tenders/2025, Dated: 09.12.2025

శ్రీకాకుళం జిల్లాలో గల పౌరసరఫరాల సంస్థకు చెందిన సరుబుజ్జిలి మండల స్థాయి గోదాము నుండి అన్ని చౌక ధరల దుకాణములకు, మరియు ఇతర సంస్థలకు నిత్యావసర సరుకులు రవాణా చేయు నిమిత్తం అనగా రెండొవ దశ రవాణా కాంట్రాక్టర్లులను నియామకపు తేది నుండి తే. 31.03.2027వ వరకు నియమించుటకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.apeprocurement.gov.in నందు తే. 10.12.2025 సాయంత్రం 06.00 నుండి బిడ్ డాక్యుమెంట్ ఉంచడమైనది. బిడ్ దాఖలు చేయుటకు చివరి తేది మరియు సమయం 17.12.2025 సాయంత్రం 04.30. ఇతర వివరముల కొరకు జిల్లా పౌరసరఫరాల మేనేజరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ, శ్రీకాకుళంలో గల సహాయ మేనేజరు వారికి సంప్రదించగలరు. సెల్ నెం: 9110589231, 9963479141.

సం/- ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, IAS
సంయుక్త కలెక్టరు మరియు వృత్తి రీత్యా కార్యనిర్వహణాధికారి, శ్రీకాకుళం

ఉపాధ్యాయుల హక్కులు కాలరాయడం తగదు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: వంద రోజుల ప్రణాళిక పేరిట క్రిస్మస్, సంక్రాంతి, ఆదివారం, సెలవు రోజుల్లో పదో తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు, పాఠశాలల నిర్వాహణ పేరిట ఉపాధ్యాయులకు సెలవులు లేకుండా వారి హక్కులు కాలరాయడం తగదని ఏపీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, బి.రవి మంగళవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. సెలవు రోజుల్లో ఉపాధ్యాయులతో పని చేయించిన ప్రభుత్వం ఆ తర్వాత పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

ఉద్యోగోన్నతుల్లో న్యాయం చేయండి

ఏవో బాబూరావుకు వినతిపత్రం అందజేస్తున్న దళిత, ఆదివాసీ ఐకాస ప్రతినిధులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు (గ్రేడ్ 3 ఏఎన్ఎంలు) ఉద్యోగోన్నతుల్లో దళిత, ఆదివాసీలకు న్యాయం చేయాలని ఐకాస ప్రతినిధులు వాబ యోగి, డి.గణేశ్, మిస్కా కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఉద్యోగోన్నతుల్లో దళిత, ఆదివాసీలకు రోస్టర్ ప్రకారం రావాల్సిన ఉద్యోగోన్నతులు బీసీలకు కేటాయించారని వారు ఆరోపించారు. ఈ విషయమై సమగ్ర విచారణ చేయాలని కోరుతూ డీఎంహెచ్‌వో కార్యాలయ ఏవో బాబూరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు జన్ని ఆరుద్ర, ఐల కుమారి, సవర కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

18న తపాలా అదాలత్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: విశాఖపట్నం రీజియన్ పరిధిలో తపాలా వినియోగదారులకు సంబంధించి ఈ నెల 18న అదాలత్ నిర్వహించనున్నట్లు ఏడీ కేవీడీ సాగర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి విశాఖ నగరం ఎంవీపీ బస్ కాంప్లెక్స్ సమీపంలోని పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదులను ఈ నెల 15 లోగా కె.వి.డి.సాగర్, సహాయ సంచాలకులు, పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్నం-530 017 చిరునామాకు పంపవచ్చని.. కవరుపై 120వ తపాలా అదాలత్ అని రాయాలని సూచించారు.

సెలవు రోజుల్లోనూ మధ్యాహ్న భోజనం

జిల్లాలో 28,929 మందికి ప్రయోజనం

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా సెలవు రోజులైన రెండో శనివారం, ప్రతి ఆదివారం మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంతో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

జిల్లాలో అన్ని రకాల ఉన్నత పాఠశాలలు 634 ఉండగా.. అందులో 28,929 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షల్లో వంద శాతం ఫలితాల సాధనకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీనికి ఆదివారం నుంచి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు.

❖ రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు అదనపు తరగతులు నిర్వహించనున్నారు. రెండో శనివారం, ప్రతి ఆదివారం, సెలవు రోజుల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెండు సబ్జెక్టులపై విద్యార్థులకు అదనపు తరగతులు జరుగుతాయి. తరగతుల అనంతరం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశాక ఇళ్లకు పంపిస్తారు.

పక్కాగా అమలు చేస్తాం..

వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థులు పాఠశాలకు అన్ని రోజులు హాజరు కావాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. వీరికి సెలవు రోజుల్లో కూడా మధ్యాహ్న భోజనం అందిస్తాం. దీన్ని పక్కాగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటాం.

– పి.విలియం, ఉప విద్యాశాఖాధికారి, టెక్కలి

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

శ్రీకాకుళం DEO ఆఫీస్ వెనుక శ్రీచైతన్య స్కూల్ దగ్గర, లక్ష్మీనగర్ 3వ లైన్‌లో A.A.ప్లాజా 2nd ఫ్లోర్, 1070 Sft. గల 2 BHK ఫ్లాట్ నెం.301 అమ్మకమునకు కలదు. సంప్ర|| విశ్వ ప్రభాకరరావు, సోంపేట ✆ 9490489471, 9182423492.

HOUSE FOR SALE

సోంపేట టౌన్ కొత్తపేట వీధి నందు సు|| 8 మూరలు వెడల్పు, సు|| 60 మూరలు పొడవుగల పెంకుటిల్లు అమ్మకం కలదు. ✆ 8008621115, 9550505656

LEASE/ RENT

శ్రీకాకుళం డేఅండ్‌నైట్ జంక్షన్ సింధూర హాస్పిటల్ ఎదురుగా శ్రీ శివాని డిగ్రీ కాలేజ్ బిల్డింగ్ (40'x77' కొలతలు గల G+3 బిల్డింగ్) అద్దెకు / లీజుకు ఇవ్వబడును. ✆ 9985344242.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

JOBS

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్ M/F (200) కావలెను. జీ|| 18-40K + Inc. ✆ 9804454445, 9989360902.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:20k. ✆ 89776 39662, 89776 39663.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతీ యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

APSACS సహకారంతో శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళ నెట్‌వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్ సొసైటీ నిర్వహిస్తున్న కేర్ అండ్ సపోర్ట్ సెంటర్‌లో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా పనిచేయుటకు MA (Social Work) లేదా సోషియాలజీ లేదా సైకాలజీ విద్యార్హత : కంప్యూటర్ నాలెడ్జ్‌తో పాటు 3సం||లు సంబంధిత ప్రాజెక్టుతో అనుభవం కలవారు దరఖాస్తు పంపవచ్చు ఈ నెల 15వతేదీ లోగా sklmcscapsacs@gmail.com కు గాని 7989363597గాని పంపవచ్చును.

Royal App నందు పనిచేయుటకు టెలికాలర్స్, కం|| ఆపరేటర్స్, అకౌంటెంట్స్, రిసెప్షనిస్ట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శ్రీకాకుళం, 7416567719.

MEDICAL

ఫార్మసిస్ట్ (M/F) కావలెను. 2-3 సం||లు అనుభవం ఉండవలెను. జీతం: 18వేలు, సంప్ర|| Medplus, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా ✆ 9959991783.

SECURITY GUARDS

క్రైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం|| డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గడువు లోగా అర్జీలు పరిష్కరించండి

పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: మీకోసంలో వచ్చే అర్జీలను గడువులోగా పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి మంగళవారం సబ్ డివిజన్, సర్కిల్, స్టేషన్ స్థాయి అధికారులతో దూరదృశ్య సమీక్షలో మాట్లాడారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని సూచించారు. అపరిష్కృత కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్ చోరీ కేసుల్లో సాంకేతిక అంశాల ఆధారంగా నిందితులను గుర్తించి బాధితులకు అందజేయాలన్నారు. అదనపు ఎస్పీ కేవీ రమణ, డీసీఆర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గుజరాత్‌లో మత్స్యకారుడి గల్లంతు

రణస్థలం, న్యూస్‌టుడే : రణస్థలం మండలం అల్లివలసకు చెందిన కొమర మహేశ్ గుజరాత్‌లోని వీరావళి వద్ద సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. ఉపాధి నిమిత్తం అక్కడికి వెళ్లిన యువకుడు ఆదివారం బోటు నుంచి కిందకు జారిపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అతని కోసం గాలిస్తున్నారని..ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

నక్క దాడిలో ఎనిమిది మందికి గాయాలు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండలం డొంకూరులో నక్క దాడిలో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మంగళవారం ఉదయం గ్రామ కూడలి వద్దకు వచ్చిన ఓ నక్క అక్కడే ఉన్న స్థానికులపై దాడి చేసింది. ఈ ఘటనలో శివంగి గణపతి, పుక్కళ్ల రామారావు, ఎరిపల్లి జోగారావు, మాగుపల్లి కుండయ్య, దున్న లక్ష్మి, చిన్నారావు, దున్న హేమసుందర్, దున్న శంకర్ గాయపడ్డారు. దీంతో కొంతమంది స్థానికులు నక్కపై దాడి చేసి దాన్ని హతమార్చారు. గాయాలపాలైన వారిని వెంటనే ఒడిశా బ్రహ్మపుర ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

16న జిల్లాలోకి అభ్యుదయం సైకిల్ యాత్ర

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అందరి భాగస్వామ్యంతోనే 'అభ్యుదయం' కార్యక్రమం విజయవంతమవుతుందని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలను నిర్మూలించాలనే లక్ష్యంతో చేపట్టిన సైకిల్ యాత్ర ఈ నెల 16న ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం నగరంలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. ప్రజలు, స్వచ్ఛంద, సేవా సంస్థలు, యువత పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. సింహద్వారం నుంచి డే అండ్ నైట్, రామలక్ష్మణ, సూర్యమహల్, అరసవల్లి మిల్లు, ఏడు రోడ్ల కూడళ్ల వరకు యాత్ర సాగుతుందన్నారు. ఎన్టీఆర్ నగరపాలక సంస్థ మైదానంలో 'డ్రగ్స్ ఫ్రీ సొసైటీ-డ్రగ్స్ ఫ్రీ శ్రీకాకుళం' అనే అంశంపై సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఇచ్ఛాపురం వరకు యాత్ర సాగుతుందన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

నిధులు దూరం.. అభివృద్ధికి భారం

పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు ఇక్కట్లు

న్యూస్‌టుడే, పోలాకి, సారవకోట, జలుమూరు, నరసన్నపేట

జిల్లాలో భూముల రిజిస్ట్రేషన్‌కు వసూలు చేసిన సర్‌ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ వాటా నిధులు 2022 జూన్ నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉండిపోయాయి. రూ.కోట్లలో బకాయిలు పేరుకుపోవడంతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలు పడటం లేదని సర్పంచులు, ఎంపీపీలు జడ్పీటీసీ సభ్యులు, వాపోతున్నారు. మండల, జడ్పీ సమావేశాల్లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి పంచాయతీలకు రావాల్సిన వాటా నిధుల విషయమై ప్రస్తావించినా ప్రయోజనం లేదని చెబుతున్నారు. ఈ పరిస్థితి సుమారు మూడేళ్లుగా నెలకొంది. ఇదిలా ఉండగా వైకాపా ప్రభుత్వం ఆయా నిధుల్ని ఇతర అవసరాలకు దారి మళ్లించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కేటాయింపు ఇలా..: సర్‌ఛార్జీ, స్టాంపు డ్యూటీ పేరిట వసూలైన మొత్తంలో పంచాయతీలకు 3.5, ఎంపీపీలకు 1.5, జడ్పీటీసీ సభ్యులకు 1.5 శాతం చొప్పున కేటాయిస్తారు. 5 శాతం సొమ్ము శాఖ వద్ద ఉంటుంది.

పరిధి	సొమ్ము (రూ.ల్లో..)
ఆమదాలవలస	2,37,81,252
హిరమండలం	20,45,078
ఇచ్ఛాపురం	2,37,55,115
కాశీబుగ్గ	3,52,50,416
కోటబొమ్మాళి	3,72,16,557
మందస	1,66,98,530
నరసన్నపేట	4,08,56,890
పాతపట్నం	3,38,61,271
పొందూరు	7,14,09,793
సోంపేట	3,22,29,600
టెక్కలి	3,32,30,214
శ్రీకాకుళం	20,20,26,572

మూడేళ్ల కిందట గొల్లలవలస నుంచి దీర్ఘాశికి రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించినా నిధులు లేక పనులు చేపట్టలేదు. రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.

బల్బులు మార్చాలన్నా ఎదురుచూపులే..

రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీ బకాయిల కారణంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేని దుస్థితి నెలకొంది. వీధుల్లో స్తంభాలకు బల్బులు మార్చాలన్నా నిధుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, నిర్మాణాలకు సొమ్ము సర్దుబాటు చేయలేకపోతున్నాం. నిధులు మంజూరైతే ప్రతిపాదించిన వాటిలో చిన్న పనులైనా చేయించగలం.

– ముద్దాడ దమయంతి, ఎంపీపీ, పోలాకి

ఉన్నతాధికారులకు నివేదించాం..

వివిధ శాఖలకు నిధులు బదిలీ చేయడానికి ప్రభుత్వం నుంచి సూచనలు రావాలి. ఇక్కడి పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపాం.

– జి.నాగలక్ష్మి, డీఐజీ, రిజిస్ట్రేషన్ విభాగం

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

వ్యర్థాలతో వ్యధ

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

కాశీబుగ్గ పాత జాతీయ రహదారి కాలువ

కాశీబుగ్గ పాత జాతీయ రహదారి కాలువ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రైల్వే పైవంతెన నిర్మాణం కోసం మూడు రహదారుల కూడలి వరకు కట్టడాలు కూలకుండా అనుసంధానంగా తొలగించారు. ఈ ప్రక్రియ జరిగి నాలుగు నెలలు కావస్తోంది. రహదారికి ఇరువైపులా కట్టడాలు తొలగించి, కాలువలు అందుకు సంబంధించి వ్యర్థాలను అరకొరగా తరలించారు. మిగిలిన మూడు రహదారుల కూడలి నుంచి తపాలా కార్యాలయం వరకు నేటికీ దర్శనమిస్తున్నాయి. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

* పాతజాతీయ రహదారి మీదుగా కాలువలో వ్యర్థాలు తరచూ పడుతుండటంతో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న వారితోపాటు రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రహదారికి ఇరువైపుల కట్టడాలు తొలగించడంతో మిగిలిన భవనాల మరమ్మతు పనులు చేసుకునేందుకు వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు నిల్వ ఉంటోంది. దీంతో సమీప బావుల నీరు కలుషితమవుతోందని ఆయా ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం పడితే పరిస్థితి ఇబ్బందికరంగా తయారవుతుందని వాపోతున్నారు. దీనిపై తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ వ్యర్థాల తొలగింపు ఇప్పటికే జరిగిందని, గుత్తేదారుతో మిగిలినవి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పచ్చిక మైదానమను కోనేరు

ఇక్కడ కనిపిస్తున్న చిత్రం పచ్చిక మైదానం అనుకుంటే పొరబడినట్లే. ఉదయపురం, పుర్షోత్తం సమీపంలోని బడు ఏక రాల చెరువు ఇది. ఈ చెరువులో గుర్రపు డెక్క తొలగించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆయా గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఏఈ కె.రామారావును వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

మెప్పించడానికా... నొప్పించడానికా?

మరమ్మతులతో అవస్థలు పడుతున్న ప్రజలు

తారు పోయడంతో ఎత్తు పల్లాలుగా మారిన రోడ్డు

– న్యూస్‌టుడే, సోంపేట, ఇచ్ఛాపురం/గ్రామీణం, మందస

రహదారులు అభివృద్ధి పనుల్లో భాగంగా పలు ప్రాంతాల్లో కొత్తవి నిర్మిస్తుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టి వదిలేస్తున్నారు. రోడ్డు గుంతలతో అధ్వానంగా తయారైతే వాస్తవంగా వాటిని సరిచేసి పాత రోడ్డుతో సమానంగా మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ప్రజాప్రతినిధుల ఒత్తిడి, ఇతర కారణాల వల్ల అధికారులు, గుత్తేదారులు రాళ్లు, మిశ్రమ పొడి, తారు వేసి గోతులు కప్పి చేతులు దులుపేసుకుంటున్నారు. ఈ క్రమంలో మార్గం ఎత్తు పల్లాలుగా తయారై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

నగరం నగరం.. పనులు

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిధిలో ఇలాంటి రహదారులే దర్శనమిస్తున్నాయి. ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధిలో బెల్లుపద పాతబజారువీధి, చిన్నకొండవీధి రోడ్డు అతుకుల బొంతలా మారాయి. ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు నుంచి మండపల్లి, బుడ్డేపేట, మునికొర రహదారి మూడు కిలోమీటర్ల మేర అధ్వానంగానే ఉంది.

❖ మందస మండలం మందస–హరిపురం, మందస–సోంపేట, వజ్రపుకొత్తూరు మండలం శివరామపురం రహదారి పనిలో మెటల్‌తో ఉంది. హరిపురం నుంచి రెయ్యిపాడు వరకు ఉన్న రోడ్డుపై మెటల్ వేసి తారు వేయకుండా ఆపేశారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. గతంలో కంటే ఇప్పుడే ఎక్కువ నరకం చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రహదారి మరమ్మతుల పనులు చేపట్టిన పనుల నాణ్యతను విస్మరించి ఏదో గోతులు పూడ్చి కార్యక్రమంగా చేపడితే ప్రయోజనం ఉండదని ప్రజలు పేర్కొంటున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ జేఈ విక్రమ్‌తో మాట్లాడగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సోంపేట ప్రధాన రోడ్డు పరిస్థితి..

సోంపేట ప్రధాన రోడ్డులో కంచిలి రైల్వే వైవంతెన నుంచి జింకిభద్ర వరకు పలుచోట్ల గోతులు ఏర్పడటంతో రెండు నెలల కిందట తవ్వకాలు జరిపి వదిలేశారు. దీనిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. పనుల్లో జాప్యం, సమస్య తీవ్రత పెరుగుతుండటంతో అధికారులు గుత్తేదారుపై ఒత్తిడి పెంచారు. దీంతో నిబంధనలు విస్మరించి తారు పూసి, గోతులు కప్పి చేతులు దులుపేసుకున్నారు. ప్రస్తుతం మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)
8008574279
9063144707

?: ఎర్రచెరువు ప్రాంతానికి వెళ్లే మెట్ల ప్రాంతమంతా చెత్తతో నిండిపోయింది. – కె.శ్రీనివాస్, ఇచ్ఛాపురం ★ శుభ్రం చేయిస్తాం. మళ్లీ చెత్త అక్కడ వేయకుండా సహకరించాలి. – పి.ఉపేంద్రకుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: మకరాంపురంలో శుద్ధజల ట్యాంకు నిరుపయోగంగా మారింది. –ఎల్.వసంతరావు, మకరాంపురం ★ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – మోహన్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్, కంచిలి – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

వీధి దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పుర పరిధి గొర్లి, బజానవీధిల్లో వీధి దీపాలు మరమ్మతు చేశారు. ఇక్కడి సమస్యలపై స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా పురపాలక అధికారులకు నివేదించగా, కమిషనర్ నల్లి రమేష్ స్పందించారు. ఏఈ ఐ.కిశోర్ పర్యవేక్షణలో సిబ్బంది వీధి దీపాలు వెలిగించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

లేగ దూడలతో ఆర్థిక స్థిరత్వం

ప్రదర్శనను ప్రారంభిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి ఉప సంచాలకుడు సత్యప్రకాశ్

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: లేగ దూడల పెంపకంతో రైతులకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని జిల్లా పశుగణాభివృద్ధి ఉప సంచాలకుడు సీహెచ్ సత్యప్రకాశ్ అన్నారు. మండలంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణలో మెలకువలు పాటించాలని సూచించారు. నట్టల నివారణ మందులు, కాల్షియం టానిక్‌లు అందించారు. పాత్రో చంద్రశేఖర్ రెడ్డి, నూకరాజు, పరమేశు, వల్లభరావు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మందస పోలీసులు పలు రహదారుల్లో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేశారు. అనంతరం సోంపేట కోర్టుకు తరలించారు. వీరికి ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించినట్లు మందస ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

చెత్తతో ఇక్కట్లు...

జాడుపూడి కాలనీ వద్ద రహదారి పక్కనే చెత్త నిల్వలు పేరుకుపోయాయి. గాలి వీచే సమయంలో దుర్వాసనతోపాటు చెత్త ఎగిరి కళ్లలో పడుతోందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ సమయంలో ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు వద్ద ప్రస్తావించగా చెత్తను తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

శిథిలం.. విషసర్పాలకు కేంద్రం

పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ 40 ఏళ్ల నాటి భవనాలు ప్రస్తుతం శిథిలమై నిరుపయోగంగా, ప్రమాదకరంగా మారాయి. వర్షం పడితే గదుల్లో నీరు నిల్వ ఉండి దోమలు, విషసర్పాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌ను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ప్రారంభించారు.. వృథాగా వదిలేశారు

రాజపురంలో వైకాపా హయాంలో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి అనంతరం తాళాలు వేశారు. పనులు పూర్తి చేసినట్లు చూపించి బిల్లులు తీసుకున్నారు. ఆయినా సేవలు ప్రారంభం కాకపోవడంతో ఎరువులు, విత్తనాలు పంపిణీ, ఇతర సమాచారం పొల్లోవడానికి సిబ్బంది, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పీఆర్ ఏఈ బి.హిమసాగర్‌ను వివరణ కోరగా కాంట్రాక్టర్‌తో మాట్లాడి మిగతా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కీలక మార్గం.. అవస్థలమయం

ఇచ్ఛాపురం పట్టణం నుంచి భారీ వాహనాల జాతీయ రహదారికి వెళ్లేందుకు వినియోగించే కీలక రహదారి ఇది. బందరోడ్డుకు, పాత జాతీయరహదారికి మధ్యలో కల్వర్టు ఉంది. దీనిని పూర్తిచేయలేక, మట్టితో పూడ్చివేశారు. దీంతో వర్షం, వాడుక నీరు కాలువల్లోనే నిల్వ ఉంటోంది. దీంతో పాటు గుంతలు మారిన కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. సమస్యను ఆర్అండ్‌బీ జేఈ డి.రమేష్ దృష్టికి తీసుకెళ్లగా.. ఉన్నతాధికారులకు నివేదించామని, అనుమతి రాగానే పనులు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మురుగు ఇలా.. రాకపోకలెలా

గొర్లెపాడులో మురుగు, చెత్త తిష్ట వేస్తున్నాయి. దీంతో దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నామని, రాకపోకలకు ఇక్కట్లు తప్పడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు, చెత్త తొలగించాలని కోరుతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో వై.వరప్రసాద్‌ను వివరణ కోరగా రెండు రోజుల కిందటే శుభ్రం చేయించామని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

క్రీడల్లో రాణించి.. విజేతలుగా నిలిచి..

హైజంప్ చేస్తున్న బాలిక

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నియోజకవర్గ అంతర్ మండలాల స్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలు మంగళవారం ముగిశాయి. రెండు రోజులపాటు జరిగిన పోటీల్లో విజేతలను ఎంఈవోలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం, జోన్ 1 వ్యాయామోపాధ్యాయులు కె.పద్మనాభరెడ్డి ప్రకటించారు. వారికి ఎమ్మెల్సీ నర్తు రామారావు, పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి, కౌన్సిలర్ జగన్నాథరెడ్డి తదితరులు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అతిథులుగా రాష్ట్ర అథ్లెటిక్స్ సాంకేతిక కమిటీ అధ్యక్షుడు కె.హరిబాబు, జిల్లా పీఈటీల సంఘ అధ్యక్షుడు పి.తవిటయ్య, సీహెచ్ పద్మలోచన, ఎస్.రామారావు, ప్రధానోపాధ్యాయులు కె.సూర్యారావు, బి.శ్రీనివాస్, జె.ప్రకాష్, ఎంఎస్‌వో కృష్ణ పుడియా, వ్యాయామోపాధ్యాయులు గణేష్, శారద, శ్రీనివాస్, పూండి, వజీర్, సుధాకర్, షాజన్, యాదవ్, రమేష్, ఆనంద్, రంగారావు, మోహన్, వెంకటేష్, శ్రీనివాస్, శైలజ, పద్మశ్రీ, ఊర్మిళ, రోజారమణి, భారతి, బత్తుల రామారావు పాల్గొన్నారు.

పరుగు పందెంలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ రామారావు, పురాధ్యక్షురాలు రాజలక్ష్మి

మానవ హక్కులపై వ్యాసరచన పోటీలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇచ్ఛాపురం మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ఆదిత్య, స్వర్ణభారతి కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. 'మానవ హక్కుల గురించి వివరించండి..' 'విద్యార్థులపై చరవాణుల ప్రభావం' అంశాలపై పోటీలు నిర్వహించారు. 200 మంది విద్యార్థులు పోటీ పడగా, ప్రభుత్వ డిగ్రీకళాశాల నుంచి పి.లావణ్య, ఆశి పుష్పవతి, ఊర్మిళ బెహర, కె.రేణుక, స్వర్ణభారతి నుంచి దుర్గాశి అఖిల, అన్వేష త్రిపాఠి, స్వాతి బెహర, ఆదిత్య డిగ్రీ కళాశాల నుంచి డి.రేవతిరెడ్డి, బి.స్వప్న, సాడి ఇందు విజేతలుగా నిలిచారు. వీరికి బుధవారం జరిగే వేడుకల్లో బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. దక్కత కృష్ణమూర్తిరెడ్డి, రాజేంద్రప్రసాద్, కేసీ పూరి, శేఖర్, సందీప్, శ్రీనివాసరావు, సంతోష్‌కుమార్, శివకుమార్ పాల్గొన్నారు.


పోటీలో పాల్గొన్న కళాశాలల విద్యార్థినులు

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తత తప్పనిసరి

పలాస, న్యూస్‌టుడే: గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరించే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని కాశీబుగ్గ ఎస్సై నర్సింహమూర్తి అన్నారు. లొద్దభద్రలో మంగళవారం రాత్రి నారీశక్తి, సైబర్‌క్రైమ్, సంకల్పం, మైనర్ల డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. రాత్రివేళ ఇంటికి చేరుకునే సమయంలో ఒంటరిగా వచ్చే మహిళలంతా పోలీసుల నంబర్లు ఉంచుకోవాలని, ఆపద సమయాల్లో వారికి ఫోన్ చేయాలని కోరారు. 18 ఏళ్లు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.

లొద్దభద్రలో అవగాహన కల్పిస్తున్న కాశీబుగ్గ ఎస్సై నర్సింహమూర్తి

సమాచారమివ్వండి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో కొత్త వ్యక్తులొచ్చి నివాసముంటే సమాచారమివ్వాలని ఎస్సై నిహార్ తెలిపారు. బాతుపురంలో మంగళవారం వ్యవసాయ పరికరాలు చేస్తూ కుటుంబాలతో ఉంటున్న వారి నుంచి వివరాలు సేకరించారు. ఆధార్ కార్డులు పరిశీలించి చిరునామా నమోదు చేసుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి పనుల నిమిత్తం వచ్చినట్లు ఎస్సై చెప్పారు. ఉద్దాన, తీర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు తారసపడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

గొలుసు దుకాణాల నిరోధానికి బైండోవర్లు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ఎక్సైజ్ పోలీస్ ఠాణా పరిధిలో గొలుసు దుకాణాలను నిరోధించేందుకు, సారా, అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు పాత ముద్దాయిలకు బైండోవర్ చేస్తున్నామని ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఇచ్ఛాపురం పరిధిలోని ఏడుగురు నిందితులను తహసీల్దారు ఎన్.వెంకటరావు వద్ద మంగళవారం హాజరు పరిచారు. వీరికి బైండోవర్ ఇచ్చారు. ఇది ఏడాదిపాటు ఉంటుందని, తప్పుచేస్తే, రూ.లక్ష జరిమానాతోపాటు కేసు నమోదు చేస్తామని సీఐ వివరించారు.

పంచాయతీ అంచనా బడ్జెట్ ఆమోదం

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట మేజర్ పంచాయతీ 2026-27 సంవత్సరానికి రూ.3.42 కోట్లతో అంచనా బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదించారు. మంగళవారం ఉపసర్పంచి ఎం.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పి.శ్రీధర్ వాస్తవ, సవరణ, అంచనా బడ్జెట్లను ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.

విజేతలకు అభినందన

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయిలో సోమవారం జరిగిన గ్రిగ్స్ పోటీల్లో కవిటి మండలం ఇద్దివానిపాలేనికి చెందిన జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు కబడ్డీ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయురాలు యు.సంతోషి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విజేతలను అభినందించారు. ఉపాధ్యాయులు బి.లక్ష్మణమూర్తి, విద్యాకమిటీ ఛైర్మన్ బి.శాంతమూర్తి పాల్గొన్నారు.

ఉద్యమ వీరుడు చెన్నుపాటి

కంచిలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసిన ఉద్యమ వీరుడు చెన్నపాటి లక్ష్మయ్య అని యూటీఎఫ్ కంచిలి మండల నాయకులు నల్లాన రవి, లక్ష్మణరావు, మోహనరావు, సురేష్ పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

స్వచ్ఛ పోలీసు నిలయం

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు మండల పోలీసు ఠాణా స్వచ్ఛతకు నిలయంగా దర్శనమిస్తోంది. స్టేషన్ పరిసరాలు పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉన్నాయి. కేసులు, ఫిర్యాదులతో ఎప్పుడూ గజిబిజీగా ఉండటమే కాదు. అక్కడికి వచ్చే వారిని కాస్తంత ప్రశాంతంగా ఉంచేలా తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సై నిహార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పనులు చేపడుతున్నారు.

పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరంగా కనిపిస్తున్న వజ్రపుకొత్తూరు పోలీసు ఠాణా

మొక్కల పెంపకంతో ఆహ్లాదం

ప్రహరీ చుట్టూ కొబ్బరి, నీడనిచ్చే వేప, టేకు, తురాయి, కాము, నీలగిరి వంటి చెట్లను సంరక్షిస్తున్నారు. పందూరి, కేసరి, చెరకురసం, బంగినపల్లి వంటి 20 రకాల మామిడి చెట్లు, థాయ్‌లాండ్ తదితర రకాలైన జామ చెట్లు, వీటితో పాటు అరటి, నేరేడు, మారేడు (బిల్వా), బాదం, ఉసరి, సపోటా, ఆపిల్, నిమ్మ, దానిమ్మ వంటి పండ్ల చెట్లను పెంచుతూ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తున్నారు. సువాసనలు వెదజల్లే వివిధ రకాల పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దారు.

గోడప్రతులతో చైతన్యం

నిత్యం ఆవరణ పరిసరాలను శుభ్ర పరుస్తున్నారు. కార్యాలయానికి రక్షణ కంచెతోపాటు రంగులద్ది సుందరంగా తయారు చేశారు. నారీశక్తి, క్యూఆర్ కోడ్ స్కామ్, పరిచయం లేని వ్యక్తుల వీడియో కాల్స్‌తో జాగ్రత్త, మత్తుకు బానిసైతే కలిగే అనర్థాలు, డ్రోన్‌తో నిఘా సంబంధించిన గోడ ప్రతులను అతికించి చైతన్య పరుస్తున్నారు.

✶ ఎస్సై నిహార్ మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాలతో స్వచ్ఛ కార్యాలయంగా తీర్చిదిద్దేందుకు రోజూ అందరం కలిసి కొంత సమయం కేటాయిస్తున్నామని, సమస్యలు, గొడవలు, కొట్లాట కేసులతో గడపడమే కాకుండా మైత్రీ పోలీసుగా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తుపాను గాలులకు నేలకూలిన పలు చెట్ల స్థానంలో పెద్ద సంఖ్యలో మొక్కల నాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

'భూ సమస్యలు పరిష్కరించకుండా తిప్పుతున్నారు'

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: గతంలో చేసిన రీసర్వేలో భూ వివరాలు తప్పులతడకలుగా వచ్చాయని, వీటిని సరి చేసి సమస్యను పరిష్కరించాలని వెళ్తే గ్రామ రెవెన్యూ అధికారులు తిప్పుతున్నారని, లేదంటే డబ్బులు ముట్టజెప్పాలని డిమాండు చేస్తున్నట్లు రైతు జోగి తిరుపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. గుణుపల్లి సచివాలయంలో విమానాశ్రయం ఏర్పాటుపై రెవెన్యూ అధికారులు నిర్వహించిన రైతుల అభిప్రాయ సేకరణ సందర్భంగా వీఆర్వోలు చేస్తున్న దందాపై పలువురు రైతులు ధ్వజమెత్తారు. సభ అనంతరం తహసీల్దార్ సీతారామయ్యతో కలిసి పలాస ఆర్డీవో వెంకటేష్, ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు సచివాలయంలో రైతుల ఆరోపణలపై వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. వారి నుంచి వివరణ తీసుకుని సమర్పించాలని తహసీల్దార్‌ను ఆర్డీవో ఆదేశించారు. రుజువైతే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

నాడు అధ్వానం.. నేడు అభివృద్ధి

సుంకరజగన్నాథపురం పంచాయతీలోని ఉద్దానం రాయపాడుకు వెళ్లే రహదారి దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ వచ్చారు. వైకాపా హయాంలో నేతలకు ఎన్ని వినతులు ఇచ్చినా స్పందించలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ కష్టాలు గుర్తించి 1.2 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.85 లక్షల నిధులు మంజూరు చేసింది. ఇటీవల బీటీ రోడ్డుగా రూపు సంతరించుకుంది. దీంతో గ్రామస్థులు ఎమ్మెల్యే శిరీషకు కృతజ్ఞతలు తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించొద్దు

కాశీబుగ్గ, పలాస, న్యూస్‌టుడే: ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే విధంగా చిరు వ్యాపారులు వ్యవహరించొద్దని సీఐ వై.రామకృష్ణ అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు కాశీబుగ్గ కేటీ రహదారిని మంగళవారం పరిశీలించారు. రహదారిపై తోపుడు బళ్లు పెట్టిన చిరు వ్యాపారులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని సూచించారు. సాయంత్రం సీఐ పలాస తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎమ్మెల్యే శిరీషకు మొక్క అందజేస్తున్న సీఐ రామకృష్ణ

పోటీతత్వంతో ఉన్నత లక్ష్యాలు

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పోటీతత్వంతో ముందుకు సాగిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని విశ్రాంత డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.లీల అన్నారు. కళింగపట్నం వేదం ఇంటర్నేషనల్ ఏ1 అకాడమీ 2025-26 ఆధ్వర్యంలో 4 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన స్పెల్‌బీ జిల్లాస్థాయి పోటీల్లో పూండికి చెందిన సాయివినీత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి 5 బహుమతులు సొంతం చేసుకున్నారు. ఈమేరకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ కోదండరావు జ్ఞాపికలతో అభినందించారు. ప్రిన్సిపల్ కైలాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

కవిటి గ్రామీణం: కవిటిలోని బీచ్ రోడ్డులో దాతల సహకారంతో నిర్మిస్తున్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి పలువురు ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం విశాఖకు చెందిన కుందల రామ్‌ప్రసాద్, కల్యాణి దంపతులు రూ.21 వేలు, కవిటికి చెందిన నాగల కాంతమ్మ కుటుంబ సభ్యులు రూ.10 వేలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బీపీ రెడ్డి, మధు, చంద్రశేఖర్, రాజు, సీతారాం, వెంకటరమణ, జగన్, రుద్రయ్య, దుర్యోధన, రాంబాబు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

కంచిలి: చొట్రాయిపురం ప్రాథమిక పాఠశాలకు బూరగాం గ్రామానికి చెందిన ప్రస్తుతం భీమవరంలో కెనరా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజరుగా విధులు నిర్వహిస్తున్న మడ్డు మాధవరావు రూ.15వేలు విలువ చేసే ప్రింటర్‌ను అందజేశారు. దీన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడ్డు తిరుపతిరావుకు మంగళవారం అందజేశారు. వాసు, నవీన్, సీహెచ్.లింగమూర్తి, రామారావు పాల్గొన్నారు.

మండలాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఏపీఎం గోవింద్ అన్నారు. ఎన్ఆర్ఎల్ఎం ద్వారా మండలం మూడో సారి మోడల్ మండలంగా ఎంపిక కావడంతో వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ నాలుగు రోజులపాటు జరుగుతుందని, ఇందులో మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యాలయ సిబ్బంది, వీవోఏలు, వీవో అధ్యక్షులు, ఎఫ్‌పీవో సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మంగళవారం కోశాధికారి పూడి సుహాసిని తర్ఫీదు ఇచ్చారు.

వెలుగు కార్యాలయంలో శిక్షణ ఇస్తున్న సుహాసిని

సేవలతోనే గుర్తింపు

సచివాలయ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా వారి సేవలే గుర్తింపునిస్తాయని వక్తలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మకరాంపురం సచివాలయంలో విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లిన రంగారావు, విశ్వనాథం, సుగుణరాణి, రాములమ్మ, త్రివేణిలను ఘనంగా సత్కరించారు. సర్పంచి ప్రతినిధి టి.శోభన్‌బాబు, బి.బోగేశ్వరరావు, టి.అప్పారావు, టి.కృష్ణారావు, జగ్గారావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

పుస్తక పఠనంతో విజ్ఞానం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని టెక్కలి సీఐ అంబటి విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు వాహనం అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఆటోను ఢీకొన్న కారు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పరశురాంపురం కూడలిలో మంగళవారం ఆటోను ఓ కారు వెనక నుంచి ఢీకొట్టింది. కూరగాయలతో శ్రీకాకుళం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో ఆటో బోల్తా పడగా, కారు ముందు భాగం దెబ్బతింది. ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

సహిత విద్యపై అభిప్రాయ సేకరణ

టెక్కలి, న్యూస్‌టుడే: మండలంలో సహిత విద్యపై అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారు. బూరగాం ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా సూపర్‌వైజర్ సనపల రాంబాబు వివరాలు సేకరించారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ప్రత్యేక బోధన పద్ధతులు, ఉపకరణాల వినియోగం, ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సమస్యలు తెలుసుకున్నారు. హెచ్‌ఎం హరిప్రసన్న ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: గొర్రిబందలో జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా కుళాయిలు అమర్చి నీరు సరఫరా చేశారు. అనంతరం సీసీ రోడ్డు పనులు చేపట్టిన గుత్తేదారుడు కుళాయిలు, ట్యాప్‌లు తొలగించారు. ఇప్పటికీ తిరిగి అమర్చక పోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. - **గ్రామస్థులు**

● క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- మధుబాబు, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, సారవకోట

– న్యూస్‌టుడే, సారవకోట

ఉపన్యసించారు.. ప్రశంసలు పొందారు

టెక్కలిలోని మదర్ థెరిసా జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సాధించొచ్చని ప్రిన్సిపల్ కేవీ రమణమూర్తి సూచించారు. పి.జ్యోతిష్మతి (ద్వితీయ ఎంపీసీ), ఎస్.ప్రియాంక (ప్రథమ ఎంపీసీ), జి.బోస్ (ప్రథమ ఎంపీసీ) మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

నిధులున్నా నిర్లక్ష్యం.. రహదారే సాక్ష్యం

– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే రవాణా వ్యవస్థే కీలకం. సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు మండల కేంద్రాల మధ్య నౌపడ- వెంకటాపురం రహదారిని రెండు వరుసలుగా విస్తరిస్తామని ఏళ్లుగా పాలకులు హామీ ఇస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టింది. రూ.65 కోట్లు నిధులు మంజూరైనప్పటికీ పనులు చేపట్టక పోవడంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మర్రిపాడు వద్ద అధ్వానంగా నౌపడ- వెంకటాపురం రోడ్డు

తరచూ ప్రమాదాలు

టెక్కలి, నౌపడ, పూండి, పలాస మార్గంలో రోజు వందల సంఖ్యలో వాహనచోదకులు ప్రయాణిస్తుంటారు. ప్రధాన రోడ్డు ఒకే వరుసలో ఉండటంతో పాటు అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మర్రిపాడు- దేవునాల్తాడ కూడలి సమీపంలో రెండేళ్ల వ్యవధిలో 10కి పైగా ప్రమాదాలు జరిగాయి. ముగ్గురు యువకులు మృతి చెందగా.. 25 మంది వరకు గాయాల పాలయ్యారు.

అధికారుల అనాసక్తి

నౌపడ నుంచి వెంకటాపురం వరకు 22 కి.మీ.మేర రెండు వరుసల రోడ్లు నిర్మించాల్సి ఉంది. సమస్యను కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో రూ.65 కోట్ల నిధులు మంజూరు చేశారు. డీపీఎన్ రహదారి విస్తరణకు రూ.44 కోట్లు కేటాయించారు. వీటి కోసం టెండర్లు పిలిచి పనులు పూర్తిచేయాల్సి ఉంది. ప్రమాదాలు జరిగిన ప్రతిసారి గోతులు పూడ్చుతున్నారే తప్ప.. విస్తరణ పనులు చేపట్టడానికి అధికారులు ఆసక్తి చూపడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూటమిపైనే ఆశలు

నౌపడ- వెంకటాపురం రహదారి అభివృద్ధి చేస్తే వాణిజ్య, రవాణా పరంగా నౌపడ, పూండి, పొల్లాడ, పాత టెక్కలి ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నౌపడ నుంచి సీతానగరం వరకు 80 అడుగుల రహదారి నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పనులు ప్రారంభిస్తాం: నౌపడ- వెంకటాపురం రోడ్డు విస్తరణకు గతంలో రూ.65 కోట్ల నిధులు మంజూరయ్యాయి. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- రవికాంత్, డీఈఈ, ఆర్‌అండ్‌బీ, టెక్కలి

నౌపడా-గుణుపురం మధ్య రెండో రైల్వే లైను

గుణుపురం, న్యూస్‌టుడే: నౌపడా- గుణుపురం రైల్వే లైనుకు మంచిరోజులు రానున్నాయి. దీన్ని తెరువలి వరకు పొడిగించేందుకు భూసేకరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం నౌపడా- గుణుపురం లైనులో కేవలం పర్లాఖెముండి, గుణుపురంలో మాత్రమే సైడ్ క్రాసింగ్ లైను ఉండటంతో కొత్త రైళ్లు నడపడంలో సమస్యలు వస్తున్నాయి. ఆరు స్టేషన్లో సైడ్ క్రాసింగ్ లైన్లు వేస్తున్నట్లు విశాఖ డీఆర్‌ఎం కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. వంశధార, కాశీనగర్, సీతాపూర్, పాతపట్నం, తెంబూరు, టెక్కలిలో రెండో లైను ఏర్పాటు కావడంతో పాటు కొన్ని స్టేషన్లో కాలినడక వంతెనలు నిర్మించనున్నారు. దీంతో ఆంధ్రా- ఒడిశా ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. కొత్త రైళ్లు నడిచే అవకాశం ఉంటుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

రైతుకు కష్టం.. మాకేంటి నష్టం

కోటబొమ్మాళి మండలం జర్జంగి గ్రామంలో ఉన్నత పాఠశాల, సచివాలయం మధ్యలో వంశధార ప్రధాన కాలవలో వ్యర్థాలు వేస్తుండటంతో సాగునీటి వనరు అధ్వానంగా మారుతోంది. దీంతో శివారు నీరు చేరడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. సమస్యను వంశధార ప్రాజెక్టు డీఈఈ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

శుభ్రత కరవు.. మురుగుకు నెలవు

సారవకోట మండల కేంద్రంలోని మేదరివీధిలో పారిశుద్ధ్యం పడకేసింది. కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు దిగువకు ప్రవహించడానికి దారి లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. రోగాలు ప్రబలక ముందే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ.. సిబ్బందికి తెలియజేసి, పారిశుద్ధ్య పనులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

వీధి దీపం.. నిర్వహణ లోపం

నందిగాం మండలం పెద్దతామరాపల్లిలోని రెల్లి వీధిలో 18 వీధి దీపాల్లో 12 రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం వెలుగుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో బల్బులు తొందరగా కాలిపోవడంతో పాటు పంచాయతీకి అధికంగా విద్యుత్తు బిల్లులు వచ్చే అవకాశముందని వాపోతున్నారు. దీపాలు రాత్రి మాత్రమే వెలిగేలా చూడాలని కోరుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరేఖ వద్ద ప్రస్తావించగా.. తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు

– న్యూస్‌టుడే, నందిగాం

పొదలు.. వాహనదారుల్లో గుబులు

నరసన్నపేట మండలం కొల్లవానిపేట- కామేశ్వరపేట రహదారికి ఇరువైపులా పొదలు ఏపుగా పెరిగిపోవడంతో మార్గం కుచించుకుపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆర్.ఆర్.శాఖ ఏఈ ఎ.శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి పనికిరాని మొక్కలు తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

తాగునీటి సమస్యకు పరిష్కారం

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం, తెనిగిపెంట, అంట్లవరం గ్రామాల్లో తాగునీటి బోర్లు పనిచేయక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను మేమున్నాం.. మీకు తోడుగా దృష్టికి తీసుకురావడంతో సంతబొమ్మాళి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచి కొలిగట్లుం లక్ష్మి స్పందించారు. బోర్లను బాగుచేసి ఇబ్బందులు తీర్చారు.

నాడు ఒక్కరు.. నేడు ఏడుగురు

స్పందనకు వందనం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: గంగపేట ప్రాథమిక పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి మాత్రమే చదివే వాడు. ఐదో తరగతి బాలుడికి ఉపాధ్యాయుడు పైల వెంకటరమణ పాఠాలు బోధించేవారు. సదరు విద్యార్థి ఆరో తరగతికి వెళ్లిన నేపథ్యంలో పాఠశాలను మూసేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయుడి కృషి, గ్రామస్థుల సహకారంతో ప్రస్తుతం ఏడుగురు పిల్లలు బడిలో చదువుతున్నారు. సమస్యపై ఈనాడులో పలుమార్లు కథనాలు వచ్చాయి.

తప్పనిసరిగా రసీదులు అందజేయాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసే రైతులకు దుకాణాల నిర్వాహకులు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని ఏడీ వి.శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం కొత్తూరు కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఆయన తనిఖీలు చేశారు. ఏవో స్వర్ణలత పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న ఏడీ శ్రీనివాస్, ఏవో స్వర్ణలత

ప్రైవేటీకరణతో తీవ్ర నష్టాలు

పాతపట్నం, ఎల్‌ఎన్‌పేట, టెక్కలి పట్టణం, నరసన్నపేట, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో తీవ్ర నష్టాలు ఎదురవుతాయని దీన్ని వ్యతిరేకించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వైకాపా నాయకులు పేర్కొన్నారు. టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కరపత్రాలు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, నాయకులు రవిబాబు, పాలవలస విక్రాంత్, రెడ్డి శాంతి, పేరాడ తిలక్ పాల్గొన్నారు.

చిన్నకొల్లివలస పునరావాస కాలనీలో మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్

అక్రమాలపై విచారణకు ఆదేశం

జలుమూరు, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జరిగిన అక్రమాలపై విచారణకు అధికారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. 2023 ఏప్రిల్‌లో తహసీల్దారు కార్యాలయంలో ఏసీబీ దాడులు చేసింది. విచారణాధికారిగా జేసీ వ్యవహరించనున్నారు.

కార్మికుడికి గాయాలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడు పడాల తులసీరావు మరో కార్మికుడు చేతిలో గాయాలపాలయ్యారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికుడు చిరంజీవి మద్యం తాగి తులసీరావును డబ్బులు అడిగాడు. అందుకు ఆయన టీ తాగడానికి మాత్రమే ఉన్నాయని చెప్పారు. దీంతో చిరంజీవి పారతో తలపై కొట్టాడు. బాధితుడు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

సీఎం సహాయ నిధితో పేదలకు మేలు

పాతపట్నం, హిరమండలం, న్యూస్‌టుడే: అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న పేదవారికి ముఖ్యమంత్రి సహాయ నిధితో మేలు జరుగుతుందని, అర్హులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. రెండు బాధిత కుటుంబాలకు పాతపట్నంలోని తెదేపా కార్యాలయంలో సాయం అందించారు. పెద్దకొల్లివలసకు చెందిన పి.రామారావు అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి రూ.లక్ష చెక్కును ఇచ్చారు. గొట్ట గ్రామానికి చెందిన పొట్నూరు రమణయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చులకు రూ.45,047 మంజూరవడంతో అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు బుచ్చిబాబు, తెదేపా మండలాధ్యక్షుడు డిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, చిత్రంలో కూటమి నాయకులు

వెనుకబడిన పిల్లల కోసం 'విద్యాశక్తి'

జలుమూరు, న్యూస్‌టుడే: వెనుకబడిన పిల్లల కోసం ప్రభుత్వం విద్యాశక్తి కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని ఎంఈవోలు మాధవరావు, ప్రసాదరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. పిల్లలు ఆయా పాఠాలను టీవీల ద్వారా వీక్షించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలోని శ్రీముఖలింగం, యలమంచిలి, చల్లవానిపేట, జలుమూరు కేజీబీవీ, కరవంజ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేశామని, ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రసారాలు ఉంటాయని చెప్పారు.

ప్రతి రైతుకు ఎరువు అందిస్తాం

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: రబీ పంటలు సాగు చేసే ప్రతి రైతుకు ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎల్‌ఎన్‌పేట పీఏసీఎస్ అధ్యక్షుడు కాగాన మన్మథరావు పేర్కొన్నారు. మండలంలో పెద్దకోట-1, 2 సచివాలయం పరిధిలో 888 యూరియా బస్తాలను ఆయన పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారిణి కిరణ్‌వాణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పాతపట్నం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయ ఆవరణలో వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు అర్జీలు అందించారు.

నేడు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

కొత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పాతపట్నం నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఎ.గోవిందరావు మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే గోవిందరావు హాజరవుతారని చెప్పారు.

పంచాయతీ ఏర్పాటు చేయండి

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: చింతలబడవంజ పంచాయతీ నుంచి డొంకలబడవంజను వేరు చేసి కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు ఎంపీడీవో పైడి శ్రీనివాసరావును కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చింతలబడవంజ పెద్ద పంచాయతీగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు.

బాడాంలో పంటకోత ప్రయోగం

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బాడాం గ్రామంలో వరి పంట దిగుబడులు అంచనాల్లో భాగంగా మంగళవారం పంట కోత ప్రయోగం చేపట్టారు. ఈ సందర్భంగా పొలంలో పంటను కోసి తూకం వేశారు. ఎకరాకు 30 బస్తాల దిగుబడి వచ్చినట్లు గుర్తించారు. వ్యవసాయాధికారిణి సూర్యకుమారి, ఏఎస్‌వో వై.జోగారావు, వీఏఏ నరేశ్ పాల్గొన్నారు.

సందడిగా ఫ్యామిలీ క్రిస్మస్

టెక్కలి, న్యూస్‌టుడే: పాస్టర్స్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం సందడిగా జరిగాయి. కోటబొమ్మాళి మండలం కురుడులో నిర్వహించిన వేడుకలో నాలుగు మండలాల పాస్టర్లు కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా బిషప్ రెవరెండ్ డీఎస్ వీఎస్ కుమార్ హాజరయ్యారు.

ర్యాలీ విజయవంతం చేయండి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పాతపట్నంలో బుధవారం నిర్వహించనున్న ర్యాలీ విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మంగళవారం కొసమాల గ్రామంలో వైకాపా కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రదర్శన చేపడుతున్నట్లు చెప్పారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, బైపోతు ఉదయ్, పోలాకి జయముని, గణేష్ ప్రధాన్, కన్నబాబు పాల్గొన్నారు.

ప్రవేశాలకు ఆహ్వానం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ కంప్యూటర్ సైన్స్ గ్రూపులో చేరడానికి స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు పీజీ ప్రవేశ పరీక్షకు హాజరుకాని అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. డిగ్రీలో కంప్యూటర్ సైన్స్ కోర్సు పూర్తిచేసిన వారు, ఇదివరకు ఏ కళాశాలలో ప్రవేశం పొందనివారు అర్హులని చెప్పారు.

సంక్షిప్త సమాచారం

11 నుంచి నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

పోలాకి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మబగాం జడ్పీ ఉన్నత పాఠశాల్లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు జరగనున్నాయి. వీటిని ఈనెల 11 నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తామని ఎంఈవో-2 శ్రీనివాసరావు తెలిపారు. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల నుంచి విద్యార్థులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

డీఎల్‌పురంలో 'పొలం పిలుస్తోంది'

పోలాకి, న్యూస్‌టుడే: రబీలో అవసరమైన విత్తనాల కోసం రైతులు అధికారులకు ముందే వివరాలు తెలియజేయాలని గ్రామ వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం డీఎల్‌పురం, ఈదులవలస గ్రామాల్లో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇబ్బందులుంటే వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు.

సమయపాలన ముఖ్యం

జలుమూరు, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ ఉద్యోగులు సమయపాలన ముఖ్యమని, విధిగా అంతర్జాలంలో హాజరు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో చిన్నమ్మడు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సంక్షేమ సహాయకులతో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలని వారికి సూచించారు. డిప్యూటీ ఎంపీడీవోలు ఉమామహేశ్వరరావు, పి.వి.నర్సింహమూర్తి పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎల్‌ఎన్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకంతో పాటు కళాశాలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. ప్రధానాచార్యులు అప్పలరామ్ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

భవనాల మంజూరు

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలకు కార్యాలయ భవనాలు మంజూరైనట్లు పీఆర్ ఏఈ బి.దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మెట్టూరు బిట్-1, గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీ, కౌసల్యాపురం, అడ్డంగి, కలిగాం పంచాయతీలకు ఒక్కో భవనానికి రూ.32 లక్షల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఆరోగ్యంపై బాలికలు, గర్భిణులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొత్తూరు ఐసీడీఎస్ పీవో ఉమాజానకి సూచించారు. మండలంలోని కేజీబీవీలో 'బేటీ బచావో- బేటీ పఢావో' కార్యక్రమం నిర్వహించారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై అవగాహన కల్పించారు. పర్యవేక్షకురాలు నవభారతి, వైద్యులు ఉన్నారు.

ఆటలు.. మాటలకే పరిమితం

– న్యూస్‌టుడే, నందిగాం

విద్యార్థి దశలో పిల్లలు ఆటలపై ఆసక్తి చూపుతారు. క్రీడలతో పిల్లల్లో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుంది. చాలా పాఠశాలల్లో మైదానాలు లేకపోవడంతో చిన్నారులు ఆటలకు దూరమవుతున్నారు. పుస్తకాలకే పరిమితమవుతున్నారు.

క్రీడాస్థలం లేని రాంపురం ప్రాథమిక పాఠశాల

ఇదీ పరిస్థితి..

నందిగాం మండలంలో 78 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 14 జడ్పీ ఉన్నత, 2 గిరిజన ఆశ్రమోన్నత, కేజీబీవీ, అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలున్నాయి. ఆయా విద్యాలయాల్లో సుమారు 6,200 మందికి పైగా చదువుతున్నారు. వీటిల్లో సగానికి పైగా బడుల్లో మైదానాలు లేవు. చిన్నారుల్లో ప్రతిభ ఉన్నా సాధన చేయడానికి చోటు లేకుండా పోయింది. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు వంటి జాతీయ పండగల సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించాలన్నా.. అవకాశం లేకుండా పోయిందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

ఇతర పాఠశాలల మైదానాల్లో ఆటలు

◆ నందిగాంలోని ప్రాథమిక పాఠశాలకు మూడువైపులా సీతసాగరం ఉంది. ఈ చెరువు ఏడాదిలో 9 నెలల నీటితో నిండి ఉంటుంది. ముందు భాగంలో స్థలం లేకపోవడంతో పిల్లలు ఆడుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. నెలకు ఒకసారి సెలవు రోజుల్లో పక్కనే ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలోకి తీసుకెళ్లి ఆడిస్తున్నామని వాపోతున్నారు.

రాంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సుమారు 1.5 కి.మీ. దూరంలో ఉన్న జయపురం బాలుర గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల మైదానానికి తీసుకెళ్తున్నారు.

◆ క్రీడా స్థలాలు లేకపోవడంతో 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేస్తున్నారు. కథలు చెప్పి కాలక్షేపం చేయాల్సి వస్తోంది.

రెవెన్యూ సిబ్బందిని సంప్రదిస్తాం: మండలంలో సగానికి పైగా ప్రాథమిక పాఠశాలలకు క్రీడా మైదానాలు లేవు. రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి ఆయా గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను మైదానాల ఏర్పాటుకు కేటాయించాలని కోరుతాం.

- జి.నరసింహులు, ఎంఈవో, నందిగాం

వైకాపా నాయకుల విమర్శలు అర్థరహితం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: ఇండిగో విమానయాన సంస్థ వ్యవహారంపై క్షేత్రస్థాయిలో ఏం జరిగిందో తెలుసుకోకుండా వైకాపా నాయకులు విమర్శలు చేయడం అర్థరహితమని రాష్ట్ర కళింగ కోమట్ల కార్పొరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. కోటబొమ్మాళిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్త విమానయాన సంస్థలకు అవకాశం కల్పించడంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న వ్యవహారంపై విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని ఉభయ సభల్లో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రకటించడం హర్షణీయమన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: జ్వరాల తీవ్రత ఉన్న భగవాన్‌పురంలో వైద్య శిబిరం కొనసాగుతోంది. కె.కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు గాయత్రి ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. జ్వరాలతో పాటు కీళ్లనొప్పుల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు.

డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆందోళన

సారవకోట, న్యూస్‌టుడే: డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈనెల 12న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతున్నట్లు సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలు పేర్కొన్నారు. సారవకోటలో సంఘ నాయకులు మంగళవారం మాట్లాడుతూ.. వేతనాలు పెంచాలని, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని కోరారు. అనంతరం సీడీపీవో వంశీప్రియకు వినతిపత్రం సమర్పించారు. సూర్యం, మీనాక్షి పాల్గొన్నారు.

సీడీపీవో వంశీప్రియకు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

(c) eenadu

శ్రీకాకుళం
•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే:
?: పట్టణంలోని పారిశ్రామిక వాడలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. **- రాము, స్థానికుడు** ● విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **-జన్నన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస**
?: మెట్టక్కివలస ప్రధాన రహదారిపై చెత్త పోగులు సకాలంలో తరలించడం లేదు. **- వద్దేశ్వరావు, స్థానికుడు** ● వ్యర్థాలు తొలగిస్తాం. **- టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస.**

రహదారులకు నిధులు మంజూరు చేయండి

నియోజకవర్గంలోని అధ్వాన రోడ్లకు రూ.17 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు సీఎం చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి శ్రీకాకుళం నగరపాలక సంస్థలో విలీనం చేసిన కుశాలపురం, తోటపాలెం గ్రామాలను పంచాయతీలుగా పునరుద్ధరించాలని కోరారు. - రణస్థలం, ఎచ్చెర్ల, న్యూస్‌టుడే

ఫ్లాష్ ఫ్లాష్ పెద్దపాడు రోడ్డులో ప్రమాదం యువకుడి దుర్మరణం

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన ఘటన శ్రీకాకుళం నగర పరిధి పెద్దపాడు రోడ్డులో వీర్నాన్న పెద్ద వద్ద మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. శ్రీకాకుళం గ్రామీణ మండలం ముద్దాడపేటకు చెందిన ముద్దాడ జ్యోతిబాబు (33) డే అండ్ నైట్ కూడలిలోని ఓ ప్రైవేటు ల్యాబ్‌లో పని చేస్తున్నారు. ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటన ఎలా చోటుచేసుకుందనే వివరాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా రోదించారు. ఆయనకు ఏడాది కిందటే వివాహమైందని తెలిపారు. శ్రీకాకుళం గ్రామీణ పోలీసులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు.

ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు

ఎరువుల కోసం వాగ్వాదం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: రబీ మొక్కజొన్న పంటల కోసం వినియోగించే ఎరువుల కోసం తెలికిపెంట గ్రామ సచివాలయంలో మంగళవారం ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. 444 ఎరువు బస్తాలను వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేయగా సక్రమంగా పంపిణీ చేయాలని ఒకరు.. మాకు నచ్చినట్లు చేస్తామని మరొకరు వ్యాఖ్యానాలు చేయడంతో వాగ్వాదం మొదలైంది. విషయం తెలుసుకున్న సరుబుజ్జిలి పోలీసులు అక్కడకు చేరుకుని ఇరు వర్గాలను శాంతింపజేసి రైతులకు పంపిణీ చేశారు.

తెలికిపెంట గ్రామ సచివాలయంలో ఎరువుల కోసం వచ్చిన రైతులు

ఆపదలో అండగా శక్తియాప్

జి.సిగడాం: శక్తి యాప్‌పై బాలికలు అవగాహన కలిగి ఉండాలని శ్రీకాకుళం శక్తిటీమ్ హెచ్‌సీ బల్లా ఉమారాణి అన్నారు. జి.సిగడాం మండలం పాలకుర్తాల ప్రాథమికోన్నత పాఠశాలలో శక్తియాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపద సమయంలో యాప్ వినియోగించుకోవాలన్నారు.

వేలాడుతున్న తీగలు.. అరచేతిలో ప్రాణాలు

● విద్యుత్తు శాఖ అధికారుల పర్యవేక్షణ కరవు ● ఆందోళనలో గ్రామీణ ప్రజలు

న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

గ్రామాల్లో విద్యుత్తు తీగలు యమపాశాలుగా మారాయి. విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం లోపంతో వేలాడుతూ కనిపిస్తున్నాయి. ఇళ్లపైకి వెళ్లే చేతికి అందే ఎత్తులో ఉండటంతో ఏమరుపాటుగా ఉన్న వారి ప్రాణాలు పోతున్నాయి.

● పొందూరు మండలంలో ఇల్యగాంపేట, బురిడికంచరాం, లోలుగు, కొల్లిపేట, పొందూరు పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో చేతికి అందే ఎత్తులో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. పలువురు విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి.

అసిరి తల్లి ఆలయ దారిలో చేతికందే ఎత్తులో వేలాడుతున్న తీగలు

● ఆమదాలవలస మండలంలో వంజంగి, వంజంగిపేట, తురకపేట, వెదుళ్లవలస, గాజుకొల్లివలస, రామచంద్రపురం, అక్కులపేట, జొన్నవలస, కుమ్మరిపేట గ్రామాల్లో ప్రజలు ఇంటిపైకి వెళ్లాలంటే భయపడుతున్నారు. చిన్నారులు కర్రలు, ఇతర వస్తువులతో తాకితే ఊహించని ప్రమాదం జరుగుతుందని, ఎత్తులో తీగలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

● సరుబుజ్జిలి మండలంలో పురుషోత్తపురం, మతలబుపేట, గొనెపాడు, పెద్దపాలపేట, యరగాం, బూర్జ మండలంలో పి.ఎల్.దేవిపేట, తోటవాడ, దిబ్బవలస, గుత్తావల్లి, బూర్జ, కొల్లివలస గ్రామాల్లోనే సమస్య ఉంది.

● 'విద్యుత్తు తీగలు పరిశీలించి, ఎత్తులో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు ఇచ్చాం.' అని నాలుగు మండలాల విద్యుత్తు ఏఈలు సుధీర్, శ్రీనివాసరావు, మహేశ్వరరావు, అప్పన్న తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

పొందూరు గ్రామీణం, జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం చంద్రయ్యపేట గ్రామానికి చెందిన నక్కా సంతోష్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని, సమగ్ర విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవాలని తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమిలి రాజేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బూర్జ సెక్టార్ ఐసీడీఎస్ సీడీపీవో ఎస్.గీత అన్నారు. సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, వెన్నెలవలస నవోదయ విద్యాలయం, సరుబుజ్జిలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ర్యాలీలు నిర్వహించారు.

వెన్నెలవలస ఆశ్రమ పాఠశాలలో బాలికల మానవహారం

వ్యర్థాల నిల్వలు.. ఇబ్బందులు

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస జగన్నకాలనీకి వెళ్లే రహదారిలో విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదురుగా రహదారి పక్కనే చెత్త నిల్వలు వేయడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గాజులకొల్లివలస, అరిణామ్ కాలనీల్లో సేకరించిన చెత్తను ఇక్కడ పడేస్తున్నారు. వ్యర్థాలను తొలగిస్తామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు. -న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

మిగతా పనులకు మంగళం

ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామంలో ప్రధాన రహదారిలో సీసీ రోడ్డు కొంత వరకు నిర్మించి మిగతా పనులు చేయలేదు. దీంతో ఇళ్ల ఎదుట మురుగు ఉండిపోతోంది. రాకపోకలు చేయలేకపోతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. మిగతా రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. ఎంపీడీవో వెంకటరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

కాలువ అధ్వానం

పొందూరు మండలం దళ్లవలస గ్రామంలో ఆరోగ్యకేంద్రం పక్క నుంచి వెళుతున్న మురుగుకాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేసేయడంతో మురుగు నిలిచిపోయి దుర్వాసన, దోమల బెడద తప్పడం లేదు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

శిథిలం.. నివాసితులకు భయం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని డాబాలవారివీధిలోని శిథిల గృహంతో పరిసర నివాసితులు ఆందోళన చెందుతున్నారు. పనికిరాని మొక్కలు, ముళ్ల పొదలు ఉండటంతో పాములు, విష కీటకాలు సంచరిస్తున్నాయన్నారు. మున్సిపల్ అధికారులకు తెలియజేసినా.. పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

కొట్టుకుపోయింది

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలోని సీతారాంపురం నుంచి పాతర్లపల్లి వెళ్లే రహదారి కొట్టుకు పోవడంతో ఆయా గ్రామాల పరిధిలో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెలలు గడుస్తున్నా పూడ్చలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏఈ అప్పన్న వద్ద ప్రస్తావించగా నిధులు మంజూరైతే మరమ్మతులు చేస్తామన్నారు.

ప్రజాధనం వృథా

పశువుల తాగునీటి దాహర్తిని తీర్చేందుకు మండలంలోని సరుబుజ్జిలి గ్రామానికి సమీపంలో కొమనాపల్లి రహదారి పక్కన ఉపాధిహామీ పథకం పనుల్లో భాగంగా చెత్తసంపద కేంద్రం పక్కన నీటి తొట్టెను నిర్మించారు. ఆరు నెలలు కావస్తున్నా ఇందులో నీటిని నిల్వ చేయకపోవడంతో తొట్టె నిరుపయోగంగా పడి ఉంది. ఎంపీడీవో ఎం.పావని వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా తాగునీటి కుండీని పరిశీలించి నీటిని నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
–న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

రైతు బజారు రోడ్డులో ఆక్రమణల తొలగింపు

శ్రీకాకుళం నగరం రైతు బజారు రోడ్డులో ఆక్రమణలను మంగళవారం తొలగించారు. వాహనాల రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్ స్తంభిస్తుండటంతోసమస్యలు తలెత్తుతున్నాయి. ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది తోపుడు బండ్ల యజమానులు, దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఇల్లీసుపురం, రైతు బజారు ప్రాంతాల్లో రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ప్రారంభించకుండానే పాడైంది

మండలంలోని మూలసవలాపురం గ్రామంలో జలజీవన్‌మిషన్ పథకం కింద బోరు, పైపులు వేశారు. పనులు నత్తనడకన సాగడంతో పథకాన్ని ఇంకా ప్రారంభించలేదు. ఇంతలోనే బోరు వద్ద బిగించిన ప్రధాన లైను పైపులు పాడై విరిగిపోయాయి. గ్రామానికి నీటి సరఫరా ఎలా జరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎం.డి.అబ్బాస్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి పైపులు సరి చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

నీటి పరీక్షలు

బూర్జ మండలంలోని డొంకలపర్తలో మంగళవారం వైద్య సిబ్బంది బోర్లు, వీధి కుళాయిల నీటిని వినియోగిస్తున్న స్థానికుల ఇళ్లకు వెళ్లి పరీక్ష చేశారు. రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏఎన్ఎం జగదాంబ, ఎంఎల్‌హెచ్‌పీ రాధిక, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

లక్ష్యం నీరుగారింది..!

జి.సిగడాం మండలం ఆనందపురం గ్రామంలో సచివాలయ సిబ్బంది నీటి పరీక్షలు చేయకపోవడంతో గతంలో అందించిన పరీక్షల కిట్ వృథాగా మారింది. గ్రామంలో ఏనాడు పరీక్షలు చేసిన దాఖలాలు లేవని గ్రామస్థులు వాపోతున్నారు. ఎంపీడీవో రామకృష్ణతో ప్రస్తావించగా పరిశీలిస్తామన్నారు. –న్యూస్‌టుడే, జి.సిగడాం

చదువుతో పాటు క్రీడలూ అవసరమే

బూర్జ, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు క్రీడలు అవసరమేనని, క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని కొల్లివలస గురుకులం ప్రధానాచార్యులు నూక రామకృష్ణ పేర్కొన్నారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలలో జరిగిన పోటీల్లో సీనియర్,జూనియర్ విభాగాల నుంచి వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం ఆయన అభినందించారు.

పార్టీ బలోపేతానికి కార్యాచరణ

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: మాజీ సభాపతి తమ్మినేని సీతారాం ఇంటి వద్ద మంగళవారం వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, జిల్లా పరిశీలకులు కుంభ రవిబాబు పలు రాజకీయ అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కార్యాచరణ రూపొందించారు.

ప్రజలకు అండగా వైకాపా

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు అండగా వైకాపా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ పత్రాలను స్వీకరించి, జిల్లా కేంద్రానికి తరలించారు. కూటమి చేస్తున్న గారడీలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.

కోటి సంతకాల సేకరణ పూర్తి

రణస్థలం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ.. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తయిందని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. విలేకరులతో మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడికి అందజేస్తామన్నారు.

కుర్చీలు, పుస్తకాల వితరణ

బూర్జ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని శాఖాగ్రంథాలయానికి మంగళవారం ఉపాధ్యాయుడు కుమిలి దిలీప్‌కుమార్, ప్రత్యూష దంపతులు రూ.10వేలతో పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలు 8 కుర్చీలు అందించారు. గ్రంథాలయ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో అదనపు ఆదాయం

రణస్థలం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో అదనపు ఆదాయం వస్తుందని ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ సాంకేతిక అధికారి హేమసుందర్ అన్నారు. రణస్థలంలో అంతరపంటగా సాగు చేస్తున్న తోటకూర, గోంగూర, కూరగాయల పంటలను పరిశీలించారు. మొక్కజొన్న చుట్టూ జొన్నలు మూడు వరుసలు, బెండ ఒక వరుస వాటి చుట్టూ బీర, కాకర, ఆనప పండించడం వల్ల ఆదాయం పొందవచ్చన్నారు.

బాధిత విద్యార్థినికి ఎమ్మెల్యే పరామర్శ

పొందూరు మండలం లోలుగు కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న చిత్తరపు వందన భవనంపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. ఆమె చికిత్స పొంది, ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం ఎమ్మెల్యే ఆమెను పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణ సాయం కింద రూ. 50 వేలు అందజేశారు.
-న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

అంతర పంటల సాగుపై దృష్టి సారించండి

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం కొత్తకుంకాం గ్రామంలో కె.జగన్నాథం అనే రైతు 60 సెంట్ల పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రధానంగా సాగు చేస్తున్న మొక్కజొన్నలో పెసర, గోంగూర, తోటకూర, ముల్లంగి తదితర అంతర పంటల సాగు విధానాన్ని పరిశీలించి ప్రశంసించారు. మొక్కజొన్న పంట బోదుల విధానం ద్వారా సాగు చేస్తే మేలన్నారు.

కాలువలు లేక అవస్థలు

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు మండలం లైదాం పంచాయతీ పరిధిలోని కొల్లిపేట గ్రామంలో దిగువ వీధిలో మురుగు కాలువలు లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల వాడుకనీరు నిలిచి పోవడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఈత పోటీల్లో పాల్గొనేందుకు పయనం

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండలంలోని పీఎల్‌దేవిపేటకు చెందిన సీహెచ్ వరలక్ష్మి జాతీయస్థాయి ఈత పోటీలకు ఎంపికైంది. ఈ నెల 12 నుంచి 17 వరకు దిల్లీలో జరగనున్న పోటీలకు పయనమైంది. కుటుంబం, గ్రామస్థులు ఆమె విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

వరలక్ష్మితో వ్యాయామ ఉపాధ్యాయుడు అప్పన్న

శిథిల భవనాలు...
భయం గుప్పిట్లో చదువులు..!

-న్యూస్‌టుడే, లావేరు

ఎచ్చెర్ల నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నాడు-నేడు కార్యక్రమంలో వీటిపై దృష్టి పెట్టలేదని, కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● లావేరు మండలంలో కొత్తరౌతుపేట, యాతపేట, సూర్యనారాయణపురం, చెల్లయ్యమ్మఅగ్రహారం గ్రామాల్లోని పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొత్తరౌతుపేట, చెల్లయ్యమ్మఅగ్రహార పాఠశాలలు ఓ చిన గది అద్దెకు తీసుకుని నడిపిస్తున్నారు. తామాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుబయట కూర్చుని పాఠాలు వింటున్నారు.

● జి.సిగడాం మండలం పరిధిలోని గదపుపేట, నడిమివలస, పున్నాం తదితర పాఠశాలల భవనాలు పూర్తిగా శిథిలమయ్యాయి.

కొత్తరౌతుపేటలో శిథిలమైన బడిలో బిక్కు బిక్కుమంటూ చదువుతున్న విద్యార్థులు

మండలాలు : లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల, జి.సిగడాం
శిథిలమైన పాఠశాలలు : సుమారు 45

● ఎచ్చెర్ల మండలంలోని సాకివానిపేట, మూసవానిపేట, బమ్మిడివానిపేట, ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతోపాటు వినియోగానికి పనికిరావని ఇంజినీరింగ్ అధికారులు సైతం ధ్రువీకరించినా.. అక్కడే తరగతులు నిర్వహిస్తున్నారు.

● రణస్థలం మండలంలోని పాతర్లపల్లి దళితకాలనీలోని ప్రాథమిక పాఠశాల, కుమ్మరిపేట, గిరివానిపాలెం, బండిపాలెం, పలు మత్స్యకార గ్రామాల్లో ఉన్న పాఠశాలలు అధ్వానంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

● నిధుల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికలు తయారు చేసి పంపించాం. మంజూరైతే కొత్త భవనాలు నిర్మిస్తాం. శిథిలమైన పాఠశాలల్లో తరగతులు నిర్వహించొద్దని ఉపాధ్యాయులకు తెలియజేశాం.' అని నాలుగు మండలాల ఎంఈవోలు తెలిపారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

శ్రీకాకుళం నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి, మిఠాయిలు పంచారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పాత శ్రీకాకుళం

ఉచిత నేత్ర పరీక్షలు

ఆమదాలవలస గ్రామీణం, ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం వెదుళ్లవలసలో మంగళవారం జెమ్స్ వైద్యాధికారులు ఉచిత నేత్ర వైద్య శిబిరం సర్పంచి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తనిఖీలు నిర్వహించి పలువురిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు.

★ పట్టణ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెడికవర్ సిబ్బంది ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు వీటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మురుగు నిలిచి.. ఇక్కట్లు

సరుబుజ్జిలి సమీపంలోని సింతోడుపేట గ్రామంలో వీధి కాలువలో మురుగునీరు నిలిచిపోతోంది. దీంతో గ్రామస్థులు రాత్రి, పగలు దోమల బెడద తట్టుకోలేకపోతున్నారు. ఈవోపీఆర్డీ రామారావు వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

నిత్యం వెలుగులు

పొందూరు మండలం నందివాడ గ్రామంలో విద్యుత్తు దీపాలు రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. విద్యుత్తు వృథాతోపాటు దీపాలు పాడైపోతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

విజేతలకు బహుమతుల ప్రదానం

సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. సోడవరపు ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను అభినందించారు. తెరవే కార్యదర్శి ఆర్‌వీ రమణమూర్తి, మణిశర్మ బహుమతులు అందజేశారు – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

దుర్వాసన.. దోమల బెడద

పొందూరు మండలం లక్ష్మీపేట గ్రామంలోని ప్రధాన మార్గంలో వ్యర్థాలు పడేస్తుండటంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని గ్రామస్థులు వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణ చేపట్టకపోవడంతో అవస్థలు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కంపు కొడుతోంది

పొందూరు పట్టణంలో సామాజిక ఆసుపత్రి ఎదురుగా ఉన్న కాలువలో మురుగు నిల్వలతో పాటు చెత్త నిల్వలు కంపు కొడుతున్నాయి. నెలల తరబడి పారిశుద్ధ్య పనులు చేపట్టలేదని వాపోయారు. ఎంపీడీవో వాసుదేవరావుతో ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి కాలువ శుభ్రం చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, పొందూరు

(c) eenadu

హస్త కళ.. విజయం

▸ అక్క స్ఫూర్తి.. సోదరి కీర్తి ▸ కలంకారీలో జాతీయ అవార్డు సొంతం

విజయలక్ష్మి వేసిన సంపూర్ణ రామాయణం కలంకారీ చిత్రం

శ్రీకాళహస్తి, వెంకటగిరి, న్యూస్‌టుడే: హస్తకళలకు కాణాచిగా శ్రీకాళహస్తి ఘన కీర్తిని పొందుతోంది. ఇక్కడి కళాకారులు జాతీయ స్థాయి అవార్డులతో కళకు మరింత ఖ్యాతిని తీసుకువస్తున్నారు. కేంద్ర జౌళిశాఖ, హస్తకళాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన పోటీల్లో శ్రీకాళహస్తిలో పుట్టి పెరిగిన విజయలక్ష్మి అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం వెంకటగిరికి చెందిన జగన్నాథంను వివాహం చేసుకుని అక్కడే ఉంటున్నారు. ఈమె కుంచె నుంచి జాలువారిన సంపూర్ణ రామాయణం హస్తకళా చిత్రానికి భారత ప్రభుత్వం జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. దిల్లీలో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

సోదరి సైతం..: కలంకారీ కళలో విజయలక్ష్మి సోదరి మునిరత్నమ్మ 2008లో జాతీయ అవార్డును అందుకున్నారు. సోదరి ఎలాగైనా జాతీయ స్థాయి అవార్డును అందుకోవాలన్న పట్టుదలతో ఆమె చేత సంపూర్ణ రామాయణం కలంకారీ చిత్రానికి జీవం పోయించింది. అవార్డు అందుకునేలోపు అనారోగ్యానికి గురైన మునిరత్నమ్మ వీరి కుటుంబానికి దూరమయ్యారు. అక్క ఇచ్చిన స్ఫూర్తితోనే ఈ అవార్డును దక్కించుకోగల్గినట్లు ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

మహిళ

తరతరాలుగా నమ్ముకున్నారు

విజయలక్ష్మి తండ్రి మునిరెడ్డి కలంకారీ కళను నమ్ముకున్నారు. ఈ వస్త్రాలకు ఆదరణలేని సమయంలోనే తమిళనాడు, హైదరాబాదు, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించారు. తండ్రి వారసత్వాన్ని కుమార్తెలతో పాటు కుమారుడు అదే రంగంలో తమకంటూ గుర్తింపును పొందారు. రామాయణ, మహాభారత, భాగవతాది ఇతిహాస ఘట్టాలకు కలంకారీ వస్త్రంపై చిత్రరూపంతో జీవం పోయడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.

గంగల ప్రశస్తి.. శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో ఏడు గంగల జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమ్మవారికి ముక్కంటి ఆలయం తరపున సారె సమర్పించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్, సారెతో ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు.

పల్లె ప్రగతికి.. కూటమి బాటలు

■ రూ.23.52 కోట్లతో ఆదర్శ గ్రామాల అభివృద్ధి
■ వైకాపా హయాంలో రూ.50 లక్షలే ఖర్చు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: వైకాపా సర్కార్ పల్లెల ప్రగతి గాలికొదిలేసింది. ఆర్థిక సంఘ నిధులనూ దారి మళ్లించింది.. చివరకు గ్రామాల్లో బ్లీచింగ్‌కూ చిల్లిగవ్వ లేని దుస్థితి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు గాడిలో పెట్టింది.. ఆర్థిక సంఘ నిధులు సమర్థంగా వినియోగిస్తూనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన(పీఎంఏజీవై) కింద ఇస్తున్న నిధులు గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తోంది.. తదనుగుణంగా పల్లె ప్రగతి పరుగిడుతోంది.

తిరుపతి జిల్లాలో ఎంపికైన
మండలాలు: 13
పంచాయతీలు: 52
పనులు: 283 పూర్తయినవి: 62
అంచనా వ్యయం: రూ.10.33 కోట్లు
ఇప్పటివరకు ఖర్చు: రూ.1.56 కోట్లు

ప్రతి గ్రామానికీ రూ.20 లక్షలు..

50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల జనాభా ఉన్న గ్రామాల్లో పీఎంఏజీవై నిధులు వెచ్చిస్తున్నారు. ఒక్కో పల్లెకు రూ.20 లక్షలు కేటాయించారు. ఇవి చాలకుంటే పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, జడ్పీ నిధుల నుంచీ విడుదల చేస్తున్నారు. సీసీరోడ్లు, తాగునీటి పైప్ లైన్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పంచాయతీ భవనాల నిర్మాణం, విద్యుదీపాలు, ఆర్వో ప్లాంట్లు, శ్మశానవాటికల ఏర్పాటు, పాఠశాల, అంగన్‌వాడీలకు ప్రహరీలు నిర్మిస్తున్నారు. పల్లెల అవసరాలు ప్రాథమికంగా గుర్తించి ఆయా శాఖల ద్వారా పనులు చేయిస్తున్నారు.

నాగలాపురం నీరువాయి గ్రామంలో జరుగుతోన్న పైప్ లైన్ పనులు

తరచూ సమీక్షలు..

రెండు జిల్లాల్లో రూ.23.52 కోట్లతో 118 ఆదర్శ గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. ఇద్దరు కలెక్టర్లు తరచూ సమీక్షిస్తూ తొలి విడత పనులు వేగంగా పూర్తిచేసి రెండు, మూడో విడతపై దృష్టి సారిస్తున్నారు. ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే జడ్పీ సీఈవో వెంటనే తెలియజేయాలని సూచించారు. మరోవైపు బిల్లులకూ ఇబ్బంది లేనందున గుత్తేదారులు సైతం వేగంగా పనులు చేపట్టారు.

జగన్ పాలనలో తొలి విడతా పూర్తికాక..

జగన్ పాలనలో తొలి విడతలో ఎంపికైన ఆదర్శ గ్రామాల్లోనూ అసంపూర్తి నిర్మాణాలు వెక్కిరిస్తున్నాయి. గతంలో చిత్తూరు జిల్లాలో కేవలం రూ.34 లక్షలు, తిరుపతిలో రూ.16 లక్షలు ఖర్చు చేశారు. ఎన్డీయే హయాంలో ఏడాదిన్నరలోనే చిత్తూరులో రూ.2.57 కోట్లు, తిరుపతిలో 1.40 కోట్లు వెచ్చించారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక కేంద్ర నిధులు గరిష్ఠంగా వినియోగిస్తున్నారు.

విల్లు ఎక్కుపెట్టి.. పతకాలు కొల్లగొట్టి

■ చైనాలో జరిగిన ఆర్చరీ పోటీల్లో స్వర్ణం కైవసం
■ లక్ష్యసాధనలో గణేష్ యువతకు ఆదర్శం

యువ

నాయుడుపేట, న్యూస్‌టుడే: విలు విద్యలో పలు అంతర్జాతీయ పతకాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు నాయుడుపేట పట్టణానికి చెందిన తిరుమూరు గణేష్ మణిరత్నం.

చదువు.. సాధన

ప్రస్తుతం చెన్నైలో డిగ్రీ చదువుతున్న గణేష్ తాత తిరుమూరు సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో బాల్యంలో విలు విద్య పట్ల ఆసక్తి చూపాడు. చదువుతోపాటు ఖాళీ సమయంలో విల్లుతో సాధన చేసేవాడు. జిల్లా, మండల, రాష్ట్ర స్థాయిలో ఎక్కడ పోటీలు జరిగినా ప్రతిభ చూపేవాడు. పలువురి ప్రశంసలందుకున్నాడు.

చంద్రబాబు ప్రోత్సాహంతో..

2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ఆర్చరీ పాఠశాలలో చదువుకునే అవకాశం వచ్చింది. అప్పటి నుంచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. మూడు నెలల క్రితం కెనడాలో జరిగిన ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్ పోటీల్లో బంగారు పతకాన్ని కైవశం చేసుకున్నాడు. ఈ నెల 5 నుంచి 7 వరకు చైనాలోని తైపీలో జరిగిన ఆర్చరీ ఓపెన్ పోటీల్లో పాల్గొని పసిడి పతకం సాధించాడు. ఇప్పటివరకు అంతర్జాతీయ వేదికలపై 20 పతకాలు తన ఖాతాలో వేసుకున్నాడు.

ఒలింపిక్స్‌లో పసిడి సాధించడమే లక్ష్యం

రానున్న ఒలంపిక్ క్రీడల్లో పాల్గొని భారత్ తరపున పసిడి సాధించే దిశగా తర్ఫీదు పొందుతున్నా. చిన్నతనంలో నేర్చుకున్న విద్య అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్తుందని అనుకోలేదు. తాత, తల్లిదండ్రులు సుప్రియ, హరి ప్రసాద్‌ల సహకారంతో పోటీల్లో పాల్గొంటున్నాను. ప్రభుత్వం చేయూతనందిస్తే ఒలంపిక్స్‌లో పసిడి సాధిస్తాను.

సాధించిన పతకాలు	
పసిడి:	10
రజతం:	5
కాంస్య:	5

☛ తిరుపతి నగరంలో ఓ దివ్యాంగుడు ఇనుప తుక్కు వ్యాపారం చేస్తున్నాడు. సరకు తమకే ఇవ్వాలని తుక్కు మాఫియా నుంచి ఒత్తిడి పెరిగింది. ఇతరులకు విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చేసేది లేక వారికే రూ.1.23 కోట్ల విలువైన తుక్కును విడతల వారీగా ఇచ్చారు. ఆ మొత్తం ఇప్పటివరకు అతడికి అందలేదు. తనలాంటి వారు చాలామంది ఉన్నారని, ఎవరికైనా చెబితే రావల్సిన మొత్తాన్ని ఇవ్వమని బెదిరిస్తున్నారని బాధితుడు వాపోయారు.

సరకు ఇస్తే సరి.. లేకుంటే గురి

☛ రూ.300 కోట్ల సీజీఎస్టీ రిటర్న్స్ స్వాహా

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఇనుప తుక్కు(స్క్రాప్) మాఫియా ఆగడాలకు అంతే లేకుండాపోయింది. వైకాపా పాలనలో రూ.300 కోట్లకు పైగా చేయని వ్యాపారాన్ని చేసినట్లు కాకి లెక్కలు చూపి సీజీఎస్టీ రిటర్న్స్‌ను స్వాహా చేసిన కుంభకోణం ఇటీవల వెలుగు చూసింది. అమాయకులకు రూ.10 వేలు ఇచ్చి వారి ధ్రువపత్రాలతో బోగస్ సంస్థలు సృష్టించి సీజీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేయించుకుని, వారికే తెలియకుండా పెద్దమొత్తంలో వ్యాపార లావాదేవీలు జరిగినట్లు చూపారు. రూ.కోట్లలో పన్ను చెల్లించాలని తాఖీదులు అందుకున్న వీధి వ్యాపారాలకు అప్పటిదాకా తమ పేరుతో ఓ సంస్థ ఉందని తెలియదు. ఈ దందా నాడు వైకాపా అండతో, నేడు అధికార పార్టీలోని కొందరి అండదండలతో సాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.

ఫిర్యాదు చేయని వైనం

తుక్కు వ్యాపార అక్రమాలు చిత్తూరు, తిరుపతి, పలమనేరు, శ్రీకాళహస్తి, గూడూరు, శ్రీసిటీ సర్కిళ్ల పరిధిలోనూ చోటుచేసుకున్నట్లు గుర్తించారు. చిత్తూరుకు చెందిన తుక్కు మాఫియా డాన్ పర్యవేక్షణలో ప్రత్యక్షంగా 30 మంది వరకూ ఈ తంతు నడిపారని, పరోక్షంగా 50 మందికి పైగా వారికి సహకరించినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

ఇతరులకు విక్రయిస్తే వాహనం సీజ్

ఈ మాఫియా ప్రభుత్వం ఏర్డైనా ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకుని, ఇనుము వ్యాపారం చేసే వారందరి నుంచి స్క్రాప్ కొనుగోలు చేస్తుంది. కొంత మొత్తాన్ని ఇచ్చి, మిగిలినది వారికి తోచినప్పుడు ఇస్తారు. అలా కాదని వేరెవరికైనా సరకు ఇస్తే వారి పలుకుబడితో ఆ వాహనాన్ని సీజ్ చేయించి జరిమానా వేయిస్తారు. ఏజెంట్లను నియమించి నిఘా పెడుతున్నారు. ఈ విషయమై జీఎస్టీ, సీజీఎస్టీ అధికారులను సంప్రదిస్తే సమాధానం దాటవేస్తున్నారే తప్ప, ఏం జరిగిందో నోరు విప్పడం లేదు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

వారమైంది.. ఊరు దాటలే

వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతీ పరిధిలోని కాకివాకం గ్రామం వారం రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పువాగు పొంగి రహదారి కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి పడవ ద్వారా నిత్యావసర సరకులు తీసుకెళ్లి పంపిణీ చేశామని తహసీల్దారు ఇక్బాల్ తెలిపారు.
- న్యూస్‌టుడే, వాకాడు

విద్యార్థినిపై ఆటో డ్రైవర్ అత్యాచారం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఓ ఆటో డ్రైవర్ డబ్బు సాయం చేస్తానని బాలికను నమ్మించి గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన ఘటన తిరుపతిలో జరిగింది. అలిపిరి పోలీసులు, కుటుంబసభ్యుల వివరాల మేరకు.. 'కర్నూలు జిల్లాకు చెందిన బాలిక (16) తిరుపతిలోని కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సమీపంలోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటోంది. రెండునెలల కిందట హాస్టల్ మారే క్రమంలో లగేజీ తరలించేందుకు దారిలో వెళ్తున్న ర్యాపిడో ఆటోను ఆపింది. ఛార్జీలను ఫోన్‌పే ద్వారా చెల్లించింది. ఆ నంబరు గుర్తు పెట్టుకున్న ఆటోడ్రైవర్ తరచూ బాలికతో మాట్లాడేవాడు. ఎక్కడికైనా వెళ్లాలన్నా.. ఏదైనా సాయం కావాలన్నా ఫోన్ చేయమని నమ్మించాడు. ఈనెల 2వ తేదీన డబ్బు సాయం చేస్తానని చెప్పి సమీప కూడలిలో ఆటోలో ఎక్కించుకుని ఓ గదికి తీసుకెళ్లాడు. అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి తిరిగి హాస్టల్ వద్ద వదిలిపెట్టాడు. అనారోగ్యానికి గురైన బాలిక సోమవారం రాత్రి స్నేహితులతో కలిసి అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

సంక్లిష్టమైనా.. సంశయం లేకుండా

■ రుయాలో పెరిగిన అరుదైన శస్త్రచికిత్సలు ■ ప్రాణాలకు భరోసా ఇస్తున్న వైద్యులు

☛ అన్నమయ్య జిల్లాకు చెందిన ఐదేళ్ల అక్షర పుట్టుక నుంచి మూత్రం నిరంతరం కారుతుండటంతో గత ఏప్రిల్‌లో కుటుంబ సభ్యులు రుయాను ఆశ్రయించారు. అదనంగా ఏర్పడ్డ మూత్ర నాళాలు యోనిలోకి వెళ్లడంతో బాలిక బాధపడుతున్నట్లు చిన్నపిల్లల వైద్యులు గుర్తించారు. అనస్థీషియా, పీడియాట్రిక్ విభాగం సహకారంతో అరుదైన సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. మూత్ర నాళాలు మూత్ర పిండాలకు అనుసంధానించడంతో బాలిక కోలుకుంది.

☛ శ్రీకాళహస్తికి చెందిన వ్యాపారి షేక్‌వలీ రోడ్డు ప్రమాదాన్ని తప్పించుకునే క్రమంలో రోడ్డు దిగువన ఉన్న ఇనుప చువ్వపై పడ్డారు. శరీరంలో ఒకవైపు నుంచి గుండె, ఊపిరితిత్తుల మీదుగా మరో వైపునకు రెండు మీటర్ల చువ్వ చొచ్చుకెళ్లింది. రుయాకు రాగా.. విజయవంతంగా సర్జరీ పూర్తి చేశారు. చువ్వను గుండెకు తగలకుండా బయటకు తీశారు.

☛ పులివెందులకు చెందిన మూడేళ్ల మహి మింగేసిన ప్లాస్టిక్ మూత ఊపిరితిత్తుల్లోకి వెళ్లింది. వైద్యులు పరీక్షించి బ్రాంకోస్కోపీ ఆపరేషన్ అవసరమని గుర్తించారు. ఈ నెల 1న పీడియాట్రిక్ సర్జరీ, అనస్థీషియా విభాగం వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి ఊపిరితిత్తుల్లోని ప్లాస్టిక్ మూతను బయటకు తీశారు.

- న్యూస్‌టుడే, తిరుపతి(వైద్యవిభాగం)

ఊపిరితిత్తుల నుంచి ప్లాస్టిక్ మూత తీసిన వైద్యుల బృందం

ఇలా అరుదైన సమస్యలతో వస్తున్న బాధితులకు రుయా వైద్యులు భరోసా ఇస్తున్నారు. సంక్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా చేస్తూ.. అందరి మెప్పు పొందుతున్నారు. గత రెండేళ్లలో 9 అరుదైన శస్త్రచికిత్సలు చేయడం గమనార్హం.

పూర్తిస్థాయిలో వైద్యులు.. ఓటీలు

రుయాలో స్పెషాలిటీతోపాటు సూపర్ స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఇది వరకు లేని కార్డియోథొరాసిక్ విభాగంతోపాటు జనరల్ సర్జరీ, అనస్థీషియా విభాగంలో 22 మంది వైద్యులు ఉన్నారు. చిన్న పిల్లల విభాగం, ప్రసూతి వైద్యశాలలో వైద్యులు పూర్తిస్థాయిలో ఉన్నారు. పీజీ వైద్యులు, వైద్య విద్యార్థుల సహకారం ఉంది. 36 ఆపరేషన్ థియేటర్లు (ఓటీ)అందుబాటులో ఉన్నాయి.

సీఆర్ఎస్ నిధులతో పరికరాలు

కలెక్టర్, రుయా హెచ్‌డీఎస్ ఛైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ రుయా ప్రభుత్వ ఆస్పత్రికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఆర్ఎస్) నిధులు ఇచ్చేవారికి పన్ను మినహాయింపు కల్పించారు. ఈ ఏడాది మార్చిలో గుర్గావ్‌కు చెందిన ఆర్ఈసీ సంస్థ రూ.5.25 కోట్లు విరాళంగా అందజేసింది. ఆ నిధులతో అనేక విలువైన పరికరాలను కొనుగోలు చేశారు. హెచ్‌డీఎస్, ఆరోగ్యశ్రీ నిధులు మంజూరు చేశారు. వీటితో ప్రతి విభాగానికి కావాల్సిన పరికరాలు.. ఆపరేషన్ థియేటర్లలో వసతులు సమకూర్చుకున్నారు.

ఇండిగో విమానం రద్దు

రేణిగుంట, న్యూస్‌టుడే: ముంబై నుంచి హైదరాబాదు మీదగా రేణిగుంటకు ప్రతి రోజు రాత్రి రాకపోకలు సాగించే ఇండిగో విమానాన్ని సంస్థ అధికారులు మంగళవారం రద్దు చేశారు.

104 FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

శుభస్వీకరణ
మంచికి మారుపేరుగా నిలిచి చెదరని చిరునవ్వులతో పలకరిస్తూ... మాకుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇలవేల్పు గురవరాజుపేట మల్లీశ్వరి గారు తేది. 28.11.2025 శుక్రవారం స్వర్గస్తులైనారు. తదుపరి కర్మక్రియలు తేది. 10.12.2025 బుధవారం ఉ॥ 10 గం॥లకు తిరుపతి, కరకంబాడి రోడ్డులోని గోవిందధామం నందు జరుగును. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
కీ॥శే॥ జి.మల్లీశ్వరి గారు
జననం: 01.01.1972 - మరణం: 28.11.2025
భర్త: గురవరాజుపేట మనోహర్‌రెడ్డి
కుమారులు: జి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి
జి. వినోద్‌కుమార్ రెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

గోవిందా.. మురుగా.. అనకనే

■ మృత్యుఒడికి ముగ్గురు ■ అతివేగానికి తోడైన మంచు ■ మూడు కుటుంబాల్లో తీరని విషాదం

అరుణ్ కుమార్, సంతానం, శంకర సుబ్రహ్మణ్యం

నగరి, పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుమల వెళ్లి గోవిందా అని.. తిరుత్తణి చేరి మురుగా.. అని ఆయా దేవుళ్లను స్తుతించక ముందే వేర్వేరు కుటుంబాలకు చెందిన ముగ్గురు మృత్యుఒడికి చేరుకున్నారు. అప్పటిదాకా ఆనందంగా గడిపిన వారు క్షణాల్లో హైవేపై విగతజీవులుగా పడి ఉండటం తీవ్రంగా కలచివేసింది.

ప్రతి మంగళవారం తిరుత్తణికి..

తిరుత్తణిలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకోవడానికి తిరుచానూరుకు చెందిన మిత్రులు, శ్రీ పద్మావతీ దేవి ఆలయ పోటు కార్మికులు శంకర సుబ్రహ్మణ్యం, సంతానం తమ కారులో బయల్దేరారు. వీరిరువురు స్నేహితులు. ప్రతి మంగళవారం తిరుత్తణికి వెళ్తుంటారు. అదే క్రమంలో అభిషేకంలో పాల్గొనేందుకు బయల్దేరారు. అదే సమయంలో తమిళనాడులోని చెంగల్పట్టు సమీప మధుబాకానికి చెందిన అరుణ్‌కుమార్ తన భార్య తమిళసెల్వి, మేనల్లుడు యశ్వంత్‌తో కలిసి కారులో తిరుమలకు వస్తున్నారు. నగరి పరిధిలో హైవే విస్తరణ పనులు జరుగుతుండటంతో ఒకే మార్గంలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. తడుకుపేట కేవీఆర్‌పురం వద్దకు రాగానే.. సుబ్రహ్మణ్యం, సంతానం ప్రయాణిస్తున్న కారు అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొనడంతో ఆ రెండూ నుజ్జునుజ్జయ్యాయి. వీరి కార్లు అతివేగంగా ఢీకొనడంతో అటు అరుణ్.. ఇటు సంతానం, సుబ్రహ్మణ్యం మృతి చెందారు.

భర్త చనిపోయిన విషయం తెలియక..

అరుణ్‌కుమార్ భార్య తమిళసెల్వి హృద్రోగ సమస్యలతో బాధపడుతుండటంతో భర్త మృతి విషయం ఆమెకు ఇంకా చెప్పలేదు. 'ఏమ్మా ఏ ఊరు నుంచి వస్తున్నారు? మీ చిరునామా ఏంటి?' అనే ప్రశ్నలకు ఆమె సమాధానం 'మా ఆయనకు ఫోన్ చేయండి చెబుతారంటూ' ఆమె చెప్పిన మాటలు ప్రతిఒక్కరి కళ్లు చెమర్చాయి. ముగ్గురి మృతిపట్ల రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

ఘటనా స్థలానికి ఎస్పీ

ప్రమాదం జరిగిన వెంటనే ఎస్పీ తుషార్ డూడి, డీఎస్పీ అజీజ్ వచ్చి పరిశీలించారు. అతివేగం వల్లే ఇలా జరిగి ఉండొచ్చని, ఆ సమయంలో మంచు అధికంగా ఉండటమూ మరో కారణం కావొచ్చని పోలీసులు నిర్ధారించారు. ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించే క్రమంలోనూ ప్రమాదం జరిగి ఉండొచ్చనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 71,142 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.13 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

MIOT HOSPITALS
OUTREACH CLINIC
TIRUPATI

MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి
స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి

డయాబెటిస్ & ఎండోక్రినాలజీ
రోగలక్షణాలు మరియు రుగ్మతలు: • మధుమేహ సమస్యలు
• థైరాయిడ్ సమస్యలు • లిపిడ్ రుగ్మతలు • హైపర్ టెన్షన్ సమస్యలు
• ఎదుగుదలకు సంబంధించిన రుగ్మతలు • ఇన్‌ఫెర్టిలిటీ (సంతానలేమి)
• పాలీసిస్టిక్ ఒవారీ వ్యాధి (PCOD) • ఇతర సెలసరి రుగ్మతలు
Prof. Dr. S. Sridhar MD (Medicine), DM (Endocrinology), FRCP
HOD - Department of Diabetology & Endocrinology

ఆర్థోపెడిక్స్
మాక్లినిక్ దిగువ స్పెషాలిటీస్‌ని కవర్ చేస్తుంది:
• రూపవికృతిని సరి చేయడం (పీడియాట్రిక్ & యాక్సిడెంట్‌లు)
• జాయింట్ రీప్లేస్‌మెంట్ (భుజాలు) • మోచేయి
• తుంటి మరియు మోకాలు • వెన్ను మరియు స్పోర్ట్స్ మెడిసిన్
Dr. N. Akilesh Kumar MBBS, D.Ortho
Orthopaedic Surgeon

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
తేదీ మరియు సమయం: 13 డిసెంబర్ 2025 శనివారం (10am - 4pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111 +91 70953 85333
*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

(c) eenadu

ఐఐటీలో క్రీడోత్సవ కాంతులు

ఏర్పేడు వద్ద ఉన్న ఐఐటీ ఆవరణలోని కొలనులో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ మంగళవారం సాయంత్రం విద్యుదీపాల వెలుగులో కనువిందు చేస్తోంది. ఐఐటీలో త్వరలో జరిగే క్రీడా పోటీల నేపథ్యంలో ఇలా ఏర్పాటు చేసినట్లు సిబ్బంది తెలిపారు. -ఈనాడు, తిరుపతి

శాస్త్ర, సాంకేతిక రంగాల పరిశోధనలపై దృష్టి

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూను శాస్త్ర, సాంకేతిక, పరిశోధనాత్మక రంగాల్లో జాతీయస్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు దేశంలోని మేధావులు, విద్యావేత్తలు, పరిశోధకులు సహకరించాలని వర్సిటీ ఉపకులపతి ఆచార్య నరసింగరావు కోరారు. పలు అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో ఆయన పాల్గొని ముఖ్య ఉపన్యాసం చేశారు. హైదరాబాద్‌లో అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ క్రిటికల్ మినరల్స్‌పై జరిగిన సదస్సులో ఏపీ మాట్లాడుతూ క్రిటికల్ మినరల్స్ సంబంధిత టెక్నాలజీలో కొత్తగా టీటీకేలో ప్రోగ్రామ్ ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. సర్క్యులర్లపై పాశ్చాత్య దేశాలు రూపకల్పనలో సహకరించాలని జాతీయ, అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించారు. బెంగళూరులో జరిగిన బ్యాటరీ రీసెర్చ్ సొసైటీ (బీఆర్ఎస్) మొదటి వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. 2024లో స్థాపించిన ఈ సంస్థకు నరసింగరావు వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. రెండు సదస్సుల్లో ఎస్వీయూకు, విద్యార్థులకు ఉపయోగపడే పలు ప్రతిపాదనలు చేసినట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/శాఖ): యాక్సిస్ బ్యాంక్, డి.నెం.24-16, 17 & 18, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు, కడప - 516360

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పీసీ-1, టీటీసీ ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఐరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఏసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ- వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ వార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువనీయబడిన స్థిరాస్తి, **శ్రీ Ch మధుసూదన్ & శ్రీమతి Ch హేమలత, రుణ రిఫరెన్స్ నెం.4210/0339** నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు **23.09.2024 నాటికి రావల్సిన బకాయిలు రూ. 3,53,87,643/- (మూడు కోట్ల యాభై మూడు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) (ఈ మొత్తం 23.09.2024 వరకు వర్తించిన వడ్డీతో కలిపి ఉంది)**లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టు కొనుటకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక" 13.01.2026 న విక్రయించబడుతుంది.** అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 3,19,58,147/- (మూడు కోట్ల పందొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఒక వంద నలభై ఏడు రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ. 31,95,815/- (ముప్పై ఒక్క లక్షల తొంభై ఐదు వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు మాత్రమే) కడపలో చెల్లుబాటయ్యేలా 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరున డీడీ/ పీఓ ద్వారా.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	12.01.2026 సా.5.00 గం.లోగా. శ్రీ కె. రాజేష్‌ని ఉద్దేశించి యాక్సిస్ బ్యాంక్, డి.నెం.24-16, 17 & 18, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు, కడప - 516360 వద్ద.
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం	13.01.2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం. మధ్య ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ https://axisbank.auctiontiger.net వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైనతెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

షెడ్యూలు

ఎస్ ఆర్ ఓ చిత్తూరు యొక్క డాక్యుమెంట్ నెం.5729/2013, తేది: 28.11.2013 ప్రకారం శ్రీ Ch మధుసూదన్ & శ్రీమతి Ch హేమలత పేరున గల, చిత్తూరు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, చిత్తూరు జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 4627.75 చ.అడుగులు లేదా 514.19 చ.గజాల మొత్తం విస్తీర్ణంలో నెం.72 యొక్క సర్వే నెం.563-1లో ఎక.065 సెంట్లు మరియు సర్వే నెం.564లో ఎక.0.16 సెంట్ల విస్తీర్ణం, గాంధీరోడ్ ఎక్స్‌టెన్షన్ వద్ద గల డోర్ నెం.10-114 గల వాణిజ్య ఆస్తి యావత్తు. **పరిహద్దులు: తూర్పు:** 4 అడుగుల వెడల్పు ఉమ్మడి స్కావెంజర్ రోడ్, **పడమర:** గాంధీ రోడ్ ఎక్స్‌టెన్షన్, **ఉత్తరం:** ఎల్ వెంకటాద్రి నాయుడు ఇల్లు, **దక్షిణం:** మురుగప్ప మురళీధర్ ఇల్లు. అందులోని అన్ని వసతులు మరియు అనుభోగ హక్కులతో మొత్తం అమ్మదగిన విస్తీర్ణం 12192.15 చ.అడుగులు మరియు మొత్తం కార్పెట్ ఏరియా 9000 చ.అడుగులు, మొత్తం నిర్మిత విస్తీర్ణం 12192.15 చ.అడుగులతో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు మూడవ అంతస్తు కలిగిన దానిలో ఆర్‌సీసీ కట్టడాలతో 4627.75 చ.అడుగులు లేదా 514.19 చ.గజాల విస్తీర్ణం పై సరిహద్దులలో ఉంది.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **https://www.axisbank.com/auction -retail** నందు ఇవ్వబడిన లింకును మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ **https://axisbank.auctiontiger.net** ను చూడండి.
వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ **https://axisbank.auctiontiger.net** ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును. ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు **శ్రీ ఆర్.కార్తీక్-9080589635 మరియు కె.రాజేష్: 9014055599 అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం.నుండి సా. 4.00 గం.మధ్య సంప్రదించవచ్చును.**
ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను.

తేది: 09-12-2025
ప్రదేశం: చిత్తూరు
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్. ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ డి.నెం.54-18/37/3-1, మొదటి అంతస్తు, రేడియో కాలనీ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008, ఇమెయిల్ ఐడి - ro1021@sib.co.in

Ref:- RO/9021/REC/GEN/113/25-26 తేది: 08.12.2025

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ- వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

రిజర్వు ధర	రూ.6,93,00,000/- [illegible]
ధరావతు (EMD)	రూ.69,30,000/- [illegible]
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)
ఇ-వేలం తేదీ మరియు సమయం	31.12.2025 ఉ.11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు [illegible]
[illegible]	30.12.2025 సా.4.00 గం. [illegible]
[illegible]	లేవు

[illegible] www.southindianbank.com [illegible] https://bankauctions.in [illegible] 090002 97130/ 092906 16886.

తేది: 08-12-2025, ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి, (ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్)

రాజీమార్గం.. సత్వర న్యాయం

13న జాతీయ లోక్‌అదాలత్

న్యూస్‌టుడే, చిత్తూరు(న్యాయవిభాగం)

చిన్నచిన్న వివాదాలతో పలువురు నిత్యం కోర్టుల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతుంటారు.. డబ్బు, సమయం వృథాతో పాటు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతుంటారు.. ప్రజలకు న్యాయసేవలు సులభంగా అందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోంది.. అందులో ప్రధానమైనవి రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారం.. వీరికి జాతీయ లోక్‌అదాలత్ అండగా నిలుస్తోంది.. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కక్షిదారుల పరస్పర అంగీకారంతో వేలాది కేసులు పరిష్కారమవుతున్నాయి.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన మూడు జాతీయ లోక్ అదాలత్ ద్వారా 22,482 కేసులు పరిష్కరించారు.

ఎలాంటి కేసులంటే..

కుటుంబ తగాదాలు, భార్యాభర్తల గొడవలు, చెక్‌బౌన్స్, ఆస్తి గొడవలు, రహదారి ప్రమాదాలు, బీమా వివాదాలు, విద్యుత్తు చౌర్యం, ట్రాఫిక్ ఉల్లంఘనలు, బ్యాంకు రుణాల వివాదాలు, పెట్టీ కేసులు, పారిశ్రామిక యాజమాన్య వివాదాలతో పాటు రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులను ఈ అదాలత్‌లో పరిష్కరించనున్నారు.

● పోలీసు, రెవెన్యూ, బీమా సంస్థలు, బ్యాంకుల అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, ఇతర న్యాయమూర్తులు సమావేశాలు నిర్వహిస్తూ కేసులు పరిష్కరించేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రతి రోజు ప్రీ- లోక్ అదాలత్ నిర్వహిస్తూ పలు కేసులు పరిష్కరిస్తున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది పరిష్కరించిన కేసుల వివరాలిలా..

అదాలత్ జరిగినది	పరిష్కరించినవి
మార్చి 08	8,317
జులై 05	6,582
సెప్టెంబరు 13	7,583

విస్తృత ప్రచారం..

ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులు పరిష్కరించుకునేలా విస్తృత ప్రచారంతో పాటు పోలీసు అధికారులు, కక్షిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కేసులు రాజీమార్గంలో పరిష్కరించుకుంటే ఒనగూరే ప్రయోజనాలు తెలియజేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

కేసులను రాజీమార్గంలో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుంది. కక్షిదారులు రాజీ ధోరణి అవలంబిస్తే కేసుల నుంచి విముక్తి లభించి ఉపశమనం కలుగుతుంది. లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానం. మరో అప్పీలు ఉండదు. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి. **-అరుణ సారిక, ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చిత్తూరు**

అంధ స్కేటర్‌కు అవార్డు అందజేత

వడమాలపేట, తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: ఏర్పేడు మండలం ఎండీ పుత్తూరుకు చెందిన హర్షవర్ధన్ మురారి హైవేపై తన 220 కి.మీ మేర స్కేటింగ్ పూర్తిచేయడంతో పలు సంస్థల ప్రతినిధులు అతడిని అభినందించి ప్రశంసాపత్రాలు, రికార్డు పత్రాలు అందజేశారు. పుట్టుకతో అంధుడైన ఈ బాలుడు సోమవారం కర్ణాటక సరిహద్దు నంగిలి నుంచి స్కేటింగ్ ప్రారంభించి అర్ధరాత్రి 2.30 గంటలకు వడమాలపేట మండలంలోని ఎస్వీపురం టోల్‌ప్లాజా వద్ద ముగించాడు. ఈ సందర్భంగా జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వజ్ర వరల్డ్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు నరేంద్రరావు, అర్జున్‌కుమార్, హరిత.. హర్షవర్ధన్‌ను అభినందించి అవార్డులు అందజేశారు. కోచ్ ప్రతాప్, ప్రేమనాథ్ తదితరులు పాల్గొన్నారు. ● తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.

హర్షవర్ధన్‌కు అవార్డు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

స్క్రబ్ టైఫస్ జ్వరాలతో ఆందోళన వద్దు: కలెక్టర్

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ జ్వరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం వ్యాధి నివారణ, చికిత్సలు, ముందస్తు ఏర్పాట్లపై ఆరోగ్యశాఖ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చిగ్గర్ మైట్ అనే చిన్న పురుగు కాటువేసిన చోట నల్లమచ్చ ఏర్పడటంతోపాటు తీవ్రమైన జ్వరం వస్తుందన్నారు. ఐదురోజులకు మించి జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో అనుమానిత కేసులు నమోదైన వెంటనే ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ వేగంగా స్పందించాలని ఆదేశించారు. స్విమ్స్, రుయా ఆసుపత్రుల్లోని మైక్రో బయాలజీ విభాగాలలో అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డీఎంహెచ్‌వో డా.బాలకృష్ణనాయక్, వైద్యాధికారులు ఆనంద్, రవిప్రభు, రాధ, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.2.50 కోట్లు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సోదరిగా, తిరుపతివాసుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి ఆలయ అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తితిదే నుంచి రూ.2.50 కోట్ల విడుదలకు అనుమతిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తితిదే ఈవో పంపిన ప్రతిపాదనలు, వినతిని రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించడంతో దేవాదాయ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి ఎం.హరి జవహర్‌లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ ముఖమండపం, ప్రాకారం సహా పలు నిర్మాణాలకు నిధులు వెచ్చించాలని ఆదేశించారు.

నేటి నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ప్రారంభం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు 3, 5 సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మరోవైపు ఈ ఏడాది ఏప్రిల్ 23 నుంచి 30 వరకు నిర్వహించిన రెండు, నాలుగు సెమిస్టర్ల ఫలితాలు ఇంతవరకు ప్రకటించకపోవడంపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైకుంఠ ద్వార దర్శనాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

తిరుమల, న్యూస్‌టుడే: వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు, విజిలెన్స్ అధికారులను ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ ఆదేశించారు. భక్తుల రద్దీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, సేవా ఏర్పాట్లపై స్థానిక అన్నమయ్య భవనంలో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. అంతకుముందు తిరుమలలో పర్యటించి అధికారులకు సూచనలు చేశారు.

ఎస్వీయూ పరీక్షా ఫలితాల వెల్లడి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరీక్షల విభాగం అధికారులు మంగళవారం పలు పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జనవరిలో నిర్వహించిన ఎంఏ, ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ ఫలితాలు వెల్లడించారు. ఇందులో ఎంఏ ఎకనామిక్స్ ఫిలాసఫీ, సోషియాలజీ, ఎమ్మెస్సీలో జియోగ్రఫీ, అప్లైడ్ స్టాటిస్టిక్స్, ఆంత్రోపాలజీ, సైకాలజీ, కౌన్సెలింగ్ సైకాలజీ ఉన్నాయి. పీజీ ఎం.ఎల్.ఐ.ఎస్.సి. మొదటి సెమిస్టర్, రెండో సెమిస్టర్ ఫలితాలు వెల్లడించారు. దూరవిద్య విభాగంలో పీజీ డిప్లొమా ఇన్ ఐఆర్‌పీఎం పరీక్షలు ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించగా ఆ ఫలితాలతో పాటు బీఏ, బీకాం, బీఎస్సీ ఫలితాలు వెల్లడించారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ చూడాలని పేర్కొన్నారు.

పలు రైళ్లు పొడిగించాలంటూ జీఎంకు వినతి

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యుల విజ్ఞప్తులను రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ద.మ.రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్, సభ్యులతో కలిసి రైల్వే జీఎంకు వివరించారు. తిరుపతి నుంచి కాకినాడకు వెళ్లే ఒకరైలు కటక్ వరకు పొడిగించాలని, ఉదయం వెళ్లే వీలున్న గూడూరు- విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి వరకు నడపాలని, తిరుపతి- విశాఖపట్నం మధ్య వందేభారత్ రైలు వేయాలని జీఎంను కోరారు. సమితి సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, బుల్లికాల నాయుడు, అనిల్ కుమార్, సి.ఆర్.కే.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎంకు వివరిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సమితి సభ్యులు

మారనున్న గ్రామాల రూపురేఖలు

ఈనాడు డిజిటల్, తిరుపతి: జిల్లాలోని గ్రామీణ రహదారుల రూపురేఖలు మారనున్నాయి. జనావాసాల నుంచి త్వరితంగా రాకపోకలు సాగేలా కొత్తగా గుర్తించిన, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. జిల్లాలోని 46 గ్రామీణ రోడ్ల పునరుద్ధరణ, బలోపేతానికిగాను ఏపీ గ్రామీణ రహదారుల బలోపేత ప్రాజెక్టు(ఏపీఆర్ఆర్‌పీ) ఫేజ్-1 కింద రూ.66.75 కోట్లను కేటాయిస్తూ.. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో మొత్తం 137.248 కి.మీ. మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. పనులు పూర్తయితే గ్రామీణ ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగవడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు, విద్య, వైద్య సేవలకు మార్గం సుగమం కానుంది. ఈమేరకు పనులు వేగంగా చేసేందుకు పంచాయతీరాజ్ ఇంజినీర్-ఇన్-చీఫ్‌ను ఆదేశించింది. గతంలో జిల్లా వ్యాప్తంగా 31.20 కి.మీ.కు రూ.1.18 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

46 రోడ్లకు రూ.66.75 కోట్లు మంజూరు

ముఖ్యమైన రహదారులు

❖ **యర్రావారిపాలెం** : నెరబైలు-బోడేవాండ్లపల్లె వరకు రూ.4.77 కోట్లు
❖ **రామచంద్రాపురం** : తిరుపతి-పచ్చికాపల్లం-తిమ్మరాజుపల్లి వరకు రూ.2.59 కోట్లు
❖ **కోట** : ఆర్‌బీ రోడ్డు-పెద్దపాలెం వరకు రూ.1.93 కోట్లు; ఆర్‌బీరోడ్డు-ఎల్లాయపాలెం రూ.1.38 కోట్లు
❖ **గూడూరు** : ఎంసీ రోడ్డు-పోతుపాలెం వరకు రూ.2.13 కోట్లు

అమ్మో.. ఇవేం ఫీజులు

❖ విద్యార్థులపై పెనుభారం ❖ మసకబారుతున్న ఎస్వీయూ ప్రతిష్ఠ

❖ పుత్తూరులోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో వంద మంది విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు రెండ్రోజులు ఆలస్యమైంది. వాస్తవానికి యూనివర్సిటీ పరీక్ష ఫీజు రూ.1,100. రెండ్రోజుల ఆలస్యానికి ఒక్కో విద్యార్థికి రూ.3 వేలు అపరాధంతో రూ.3 లక్షలు చెల్లించాల్సి వచ్చింది. ఇదంతా విద్యార్థులపై భారం పడుతుందని ఎస్వీయూ అధికారులకు కళాశాల యాజమాన్యం విన్నవించినా తాము చేసేదేమీ లేదని స్పష్టం చేయడం గమనార్హం.

❖ శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు కళాశాలలో 350 మంది డిగ్రీ చదువుతున్నారు. వారు పరీక్ష ఫీజు యూనివర్సిటీ నిర్ణయించిన సమయానికి కట్టలేదు. దీంతో వారి వద్ద యూనివర్సిటీ అధికారులు ముక్కుపిండి ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 వేలు చొప్పున రూ.10.50 లక్షలు వసూలు చేశారు.

పుత్తూరు, న్యూస్‌టుడే: ఫీజుల వ్యవహారంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అనుసరిస్తోన్న తీరు పలు కళాశాలలకు ఇబ్బందిగా మారింది. ఫీజులపై ప్రశ్నిస్తే వర్సిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు ప్రభుత్వం ఇవ్వడం లేదని, ఈ ఫీజుల ద్వారా వేతనాలు ఇస్తున్నట్లు అధికారులు సెలవిస్తున్నారు. ఇక్కడ కొనసాగలేమంటూ వర్సిటీ పరిధిలోని పలు కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజుల క్రితం వీసీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫీజులు ఇలా వసూలు చేస్తే తాము జేఎన్‌టీయూకు వెళ్తామని, తమకు ఎన్‌వోసీ ఇవ్వాలని కోరారు. దీంతో తేరుకున్న వీసీ హడావుడిగా బుధవారం సమావేశం ఏర్పాటు చేసి ఆయా కళాశాలల యాజమాన్యాలు రావాలని కోరారు.

జేఎన్‌టీయూలో నెలకే ఫలితాలు

జేఎన్‌టీయూ పరిధిలో పరీక్షలు ఫలితాలు నెల రోజుల్లోనే వెలువడతాయి. అదే ఎస్వీయూ పరిధిలో ఏడాదైనా విడుదలవవు. విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు గొడవ చేస్తే గానీ ప్రకటించలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో అధికారులు ఎస్వీయూ ప్రతిష్ఠ మసకబారక ముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉమ్మడి జిల్లాలో ఎస్వీయూ పరిధిలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలు 18

ఫీజు	ఎస్వీయూ	జేఎన్‌టీయూ
అఫిలియేషన్	రూ.86 వేలు	రూ.25 వేలు
సెమిస్టర్ పరీక్షలు	రూ.4,200	రూ.750

✷ వీటికి తోడు ఎస్వీయూలో ఏటా 10 శాతం చొప్పున ఫీజు పెంచుతున్నారు.

బంగారు గొలుసు కాజేసిన ముగ్గురి అరెస్టు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: షేర్ ఆటో ఎక్కిన ఎస్వీ వ్యవసాయ కళాశాల సిబ్బంది మెడలోని బంగారు గొలుసు కాజేసిన నిందితులను అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ చిన్న గోవిందు మంగళవారం తెలిపారు. నిందితులు రైల్వే కోడూరు పట్టణం శ్రీరామ్‌నగర్‌కు చెందిన కస్తూరి జయకృష్ణ, శిరీష, పుల్లంపేట మండలం కొట్టాలపల్లికి చెందిన ఎల్. వెన్నెలగా గుర్తించారు. వారి నుంచి 24 గ్రాముల బంగారు గొలుసు, ఆటో స్వాధీనం చేసుకున్నారు.

తాకట్టు పెట్టిన బంగారం కోసం చోరీ: జయకృష్ణ ఆటో డ్రైవర్‌గా జీవిస్తుండగా.. అతని అక్క శిరీష కుమార్తె వెన్నెలకు రెండేళ్ల కిందట వివాహమైంది. ఈమెకు పుట్టిన బిడ్డ అనారోగ్యానికి గురికావడంతో తాళిబొట్టు గొలుసు కుదువపెట్టి చికిత్స చేయించారు. కోలుకున్న బిడ్డతో వెన్నెలను అత్తారింటికి పంపాల్సి ఉండటంతో మెట్టింటి వాళ్లు గొలుసు ఎక్కడని అడుగుతారని మరొకరి గొలుసు కాజేశారు.

డిప్యూటీ సీఎం ఫొటో మార్ఫింగ్‌పై ఫిర్యాదు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటో మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసిన వైకాపా అనుచరులపై చర్యలు తీసుకోవాలని జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ కోరారు. మంగళవారం శాంతి భద్రతల అదనపు ఎస్పీ రవి మనోహరాచారికి ఫిర్యాదుపత్రం అందజేశారు. పవన్ కల్యాణ్‌పై ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోమని, వైకాపా సోషల్ మీడియా విభాగం హద్దులు దాటుతోందని మండిపడ్డారు. అనంతరం తూర్పు పోలీసులు కేసు నమోదు చేశారు.

భార్య మృతి.. కోమాలో భర్త

లావణ్య (పాతచిత్రం)

కోట, న్యూస్‌టుడే: మండలంలోని చిట్టేడు సమీపంలో మంగళవారం ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గూడలికి చెందిన లావణ్య(28) మృతిచెందారు. ఆమె భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. డీఎస్పీ గీతాకుమారి, సీఐ హుసేన్‌బాషా, ఎస్సై పవన్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గూడలికి చెందిన మల్లికార్జున, లావణ్య దంపతులు. మంగళవారం ద్విచక్రవాహనంపై గూడూరుకు ఆసుపత్రికి వెళ్తున్నారు. చిట్టేడు సమీపంలో గూడూరు నుంచి విద్యానగర్‌కు వస్తున్న ఆటో ఢీకొంది. ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలతో ఉన్న మల్లికార్జునను గూడూరులోని ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరుకు తరలించారు. ప్రస్తుతం కోమాలో ఉన్నాడు.

వృద్ధురాలిని కాపాడబోయి మృత్యుఒడిలోకి

గుణశేఖర్

నారాయణవనం: అరుణానదిలో కొట్టుకుపోతున్న వృద్ధురాలిని కాపాడబోయిన వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటనలో ఇద్దరూ మృతి చెందారు. నారాయణవనం మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. తిరువట్యం ఎస్సీ కాలనీలో నాగరాణి మృతి చెందింది. మంగళవారం ఆమె అంత్యక్రియలకు నగరి మండలం గుండ్రాజుకుప్పముకు చెందిన గుణశేఖర్(37) కుటుంబ సభ్యులు, బంధువులతో హాజరయ్యాడు. ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. అదే సమయంలో నారాయణవనం రజకకాలనీకి చెందిన వృద్ధురాలు అంకమ్మ(72) తిరువట్యం కాజ్‌వే అరుణానది వద్ద దుస్తులు ఉతుకుతూ నదిలో పడిపోయింది. ఆమెను కాపాడేందుకు నదిలోకి దూకిన గుణశేఖర్ ప్రవాహంలో ఈదలేకపోయాడు. దీంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు. గుణశేఖర్ ప్రైవేట్ కంపెనీలో దినసరి కూలీగా పని చేస్తున్నాడు. భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్రతీకారంతోనే హరి హత్య

నిందితుల అరెస్టు

నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలో ఇటీవల జరిగిన పోలూరు హరి(33) హత్యకేసులో పాత గొడవల నేపథ్యంలో ప్రతీకారంగానే మట్టుబెట్టినట్లు సీఐ మురళి తెలిపారు. మిట్టఎస్సీకాలనీకి చెందిన పోలూరు హరితో అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు గౌతమ్, ప్రేమ్‌కుమార్‌లు రెండు నెలల కిందట గొడవ పడ్డారు. దీంతో హరి తన కుటుంబ సభ్యులతో కలిసి సోదరులను మందలిస్తూ, మీ అంతు చూస్తా అంటూ గ్రామస్థుల సమక్షంలో సోదరులను బెదిరించాడు. దీన్ని అవమానంగా భావించిన సోదరులు హరిపై పగబట్టి, ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. కొన్ని రోజులుగా సోదరులు హరితో స్నేహంగా నటిస్తూ గత నవంబరు 30వ తేదీన మద్యం తాగేందుకు ఇంటికి రావాలని పిలిచారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం తమిళనాడుకు చెందిన వారి స్నేహితులు జాన్‌పాల్, పెలిస్టియన్(బెంచిన్)లతో కలిసి మద్యం మత్తులోని హరిని గౌతమ్ రాయితో తలపై దాడి చేయగా, తమిళనాడుకు చెందిన స్నేహితులతో కలిసి ప్రేమ్‌కుమార్ ఇనుపరాడ్డుతో తల, ముఖంపై దాడి చేయడంతో మృతి చెందాడు. ఆధారాలు లేకుండా మృతదేహాన్ని తమిళనాడుకు తరలించి దహనం చేయాలని ముందుగా నిర్ణయించుకున్నప్పటికీ మద్యం మత్తులో సాధ్యం కాకపోవడంతో మృతదేహాన్ని పక్కింటిలో పడేసి ఉడాయించారు. దర్యాప్తులో నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ఎస్సై మల్లికార్జున్, లావణ్య(సత్యవేడు), పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆93812 87629.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి మోగాసిటీలో తక్కువ బడ్జెట్‌కే తూర్పుముఖం గల తుడా అప్రూవల్ ప్లాట్ తక్కువ ధరకు అందుబాటులో కలవు. ✆ 82470 75857, 94943 92069.

JOBS

Immediate Joining: Wanted 3 x Accountants (M Com/CA), 5 x Computer Operator (Any Degree), 4 x Hindi Voice (Any Degree), for YV Accounting Solutions at Tirupati. Call: 8019670067.

Wanted Managers/ Marketing Executives/ Receptionist/ Telecallers for a Reputed Company @ Tirupati. ✆ 9949622043.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

తిరుపతిలోని బిస్కెట్ కంపెనీలో పనిచేయుటకు క్యాషియర్స్ అర్హత: ఇంటర్/ డిగ్రీ & డెలివరీ బాయ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌కి లేడీస్ కావలెను. Age:25సం|| లోపల, అర్హత:10th క్లాస్ చదువులేకున్నా పర్వాలేదు. ✆ 99660 84429.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషంట్స్‌ని, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

తిరుపతిలో గవర్నమెంట్ సెక్టార్‌లో నడుపు ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ వర్క్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. Con: 95421 94369.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

స్థానిక సంస్థల్లో విజయం దిశగా పనిచేయాలి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి నాయకులు స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని తెదేపా మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. దుర్గసముద్రం గ్రామంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ మౌనిక ఆధ్వర్యంలో బూత్‌కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని, అన్ని పంచాయతీల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేదిశగా కృషిచేయాలన్నారు. అనంతరం గ్రామ సమస్యలపై ఆరాతీశారు. రాయలచెరువు రోడ్డు నుంచి గ్రామానికి రెండు వరుసల సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునిశేఖర్, మాజీ సర్పంచి చిన్న, చెంగల్రాయులు, మోహన్, సుధాకర్, మోహన్, సురేంద్రరెడ్డి, శంకర్, ఢిల్లి, చెంగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మెల్యే జనవాణి కార్యక్రమం

తిరుపతి (బైరాగిపట్టెడ): ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం గురువారం జనవాణి కార్యక్రమాన్ని పునఃప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్జీవోకాలనీలోని కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం ఉంటుందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

మేమున్నాం... మీకు తోడుగా.. (10 AM TO 1 PM) తిరుపతి : 80080 20003 చంద్రగిరి: 80085 74561 పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే

సమస్య: నగరపాలిక కార్యాలయం నుంచి కె.బి.లేఅవుట్‌లోని హోసన్నా మందిరానికి వెళ్లే దారిలో రోడ్డుపై 15 రోజుల కిందట చిన్న మరమ్మతు చేశారు. అనంతరం వ్యర్థాలను రోడ్డుపైనే వదిలేయడంతో రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. వ్యర్థాలను తొలగించకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

- పి.వి.నాయుడు, కె.బి.లేఅవుట్

సమాధానం: రోడ్డు పైన ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించేలా చర్యలు చేపడతాం.

- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ

చెత్తకుప్పల తొలగింపు

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఆర్ఎంసీ రోడ్డులోని చెత్తకుప్పలను శుభ్రం చేసి దోమల నివారణకు బ్లీచింగ్ పౌడి చల్లారు. సమస్య 'మేమున్నాం... మీకు తోడుగా' శీర్షికన సోమవారం రాగా పంచాయతీ ఈవో చంద్రశేఖరరెడ్డి స్పందించి మంగళవారం కార్మికుల సహకారంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

స్పందనకు వందనం

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

రాజేంద్రబాబు ధనంజయ

చంద్రగిరి: మండల యూటీఎఫ్ ఎన్నికలు శ్రీపద్మావతి బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా పద్మజ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి, గౌరవ అధ్యక్షులు దండు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాజేంద్రబాబు, ఉపాధ్యక్షులుగా పి.లక్ష్మి, కె.చెంచయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్.ధనంజయ, కోశాధికారిగా శ్రీరాములు, గౌరవ అధ్యక్షులుగా రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మెరుగైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం

డ్రగ్ కార్యాలయ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఔషధ నియంత్రణ కార్యాలయ భవనాలు, రెండు రీజినల్ డ్రగ్ టెస్టింగ్ లేబొరేటరీలను అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా మంగళవారం ప్రారంభించారు. రుయా ప్రాంగణంలో రూ.81.60 లక్షలతో నిర్మించిన నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ డా.సిపాయి సుబ్రహ్మణ్యం, మేయర్ డా.శిరీష, ఉపమేయర్ ఆర్సీ మునికృష్ణ, కూటమి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, సదాశివం, భాజపా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

రామచంద్రాపురం: పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి జయకిషోర్ అన్నారు. మంగళవారం మండలంలోని సి.రామాపురంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి సుమారు వందకు పైగా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చినబాబు, నరసింహారెడ్డి, మునిరామిరెడ్డి, రంజిత్, వైద్య బృందం, పాడి రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

అధ్యాపకులను సత్కరిస్తున్న చదలవాడ కృష్ణమూర్తి

తిరుపతి (మంగళం): సీవీఎస్ కృష్ణమూర్తి తేజ ఛారిటీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కృష్ణతేజ విద్యాసంస్థల ద్వారా విద్యాభివృద్ధిని కొనసాగిస్తామని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి తెలిపారు. నగర సమీపంలోని విద్యాసంస్థల ప్రాంగణంలో మంగళవారం ఛారిటీస్ ఫౌండేషన్ డే నిర్వహించారు. అధ్యాపకులను, పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కోఛైర్మన్ వరుణ్‌సాయి, ట్రస్టీలు సుమలత, కవిత, సాహితీ, రంగనాథం పాల్గొన్నారు

మరో జేఈవో వస్తేనే..!

- తితిదేలో 11 నెలలుగా ఖాళీ ఉన్న పోస్టు
- కీలక విభాగాల పర్యవేక్షణలో సమస్యలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో విద్య, వైద్య, ధార్మిక విభాగాలకు సంబంధించిన అంశాలను పర్యవేక్షించే ఉన్నతాధికారి కరవయ్యారు. దీంతో ఇటు దేవస్థానం ఉద్యోగులు, అటు విద్యార్థులు, భక్తులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. జేఈవో-2 పోస్టులో ఐఏఎస్ స్థాయి అధికారిని ప్రభుత్వం తక్షణమే నియమించాల్సి ఉంది. గతంలో సదాభార్గవి జేఈవోగా పనిచేశారు. తితిదే విద్యాసంస్థలైన ఎస్వీ, ఎస్‌జీఎస్, ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాలలు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించడమే కాక, సొంతంగా అటానమస్ స్థాయికి ఎదిగి గుర్తింపు పొందాయి. దీంతో విద్యార్థులు ఆనందించారు. ఆమె బదిలీ అనంతరం ఐఏఎస్ గౌతమి పనిచేశారు. ఈ ఏడాది జనవరి 8న బైరాగిపట్టెడలో జరిగిన భక్తుల తొక్కిసలాట అనంతరం ఆమెను బదిలీ చేశారు. ఇప్పటికి దాదాపు 11 మాసాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఆ స్థానంలో ఎవరినీ నియమించలేదు. ప్రస్తుతం పరిపాలనా విధులు నిర్వహిస్తున్న జేఈవో వీరబ్రహ్మంపైనే అదనపు భారం పడుతున్నట్లు సమాచారం.

కీలక విధులు ఇలా..

జేఈవో-2 విద్య, వైద్య, ధర్మప్రచార పరిషత్ కార్యక్రమాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. డిప్యూటీ ఈవో, ఏఈవో స్థాయి అధికారులకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ లోటుపాట్లను సమీక్షించాల్సి ఉంది. తితిదే కింద దేశవ్యాప్తంగా దాదాపు 64 ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాలతోపాటు తిరుపతిలో కీలకమైన అనుబంధ ఆలయాలు ఉన్నాయి. వాటిలో నిత్యం కార్యక్రమాలు జరుగుతుంటాయి. వీటి పర్యవేక్షణ పైనా సమీక్ష, సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది.

సమస్యల కేంద్రంగా విద్యాసంస్థలు

తితిదేకు అనుబంధంగా 35 విద్యాసంస్థలు ఉన్నాయి. ఈ విద్యాసంస్థల్లో సీట్ల కేటాయింపు, వసతిగృహాల సీట్లు, లోటుపాట్లు విద్యార్థుల ఫలితాల సాధనలో ముందడుగు వేయడం వంటి అంశాలు సమీక్షించాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇటీవల ఇంటర్, డిగ్రీకి సంబంధించిన సీట్ల కేటాయింపు, వసతిగృహాల అంశంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. డీఈవో స్థాయి అధికారి ఉన్నప్పటికీ జేఈవో లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల వసతిగృహాల్లో అనేక సమస్యలు తిష్టవేశాయి. అబ్బాయిల డిగ్రీ హాస్టల్లో చదువుకునే వాతావరణం లేకుండాపోయినట్లు పలువురు వాపోతున్నారు.

వైద్య విభాగంలోనూ..

తితిదేకు అనుబంధంగా స్విమ్స్, బర్డ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతోపాటు కేంద్రీయ వైద్యశాల, తిరుమలలో అశ్విని ఆసుపత్రి, తిరుపతి పరిసరాల్లో 12 డిస్పెన్సరీలు ఉన్నాయి. ఇందులో వైద్యులు, సిబ్బంది పనితీరు, మందుల కొనుగోలు, ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణతో పాటు యాత్రికులకు వైద్యసేవలు అందించే విషయంలో ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇటీవల మందుల కొనుగోళ్లు, దుకాణాల కేటాయింపు వంటి వాటికి సంబంధించి అనేక సమస్యలు ఎదురయ్యాయి. తితిదేనే ఈ దుకాణాలను నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉంది. మరోవైపు ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పలు ప్రాజెక్టులు పనిచేస్తూ ఉన్నాయి. వీటికి సంబంధించి తరచూ సమీక్షలు నిర్వహించాల్సి ఉండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి.

స్థానికులకు వైకుంఠ ద్వార దర్శనం ఆన్‌లైన్ టోకెన్ల జారీ వాయిదా?

తిరుమల, న్యూస్‌టుడే: వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి స్థానికులకు బుధవారం జారీ చేయాల్సిన ఆన్‌లైన్ టోకెన్ల జారీ వాయిదా వేసినట్లు సమాచారం. జనవరి 6, 7, 8 తేదీలకు సంబంధించి రోజుకు ఐదువేల టోకెన్ల చొప్పున ఆన్‌లైన్‌లో జారీచేయనున్నట్లు తితిదే ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వెబ్‌సైట్‌లో కొన్ని మార్పులు చేయాల్సి ఉన్నందున త్వరలో మరో తేదీ ప్రకటించే అవకాశం ఉంది. అయితే దీనిపై తితిదే అధికారికంగా ఎటువంటి ప్రకటన జారీచేయలేదు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మంగళవారం భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఆర్టీసీ ఛైర్మన్ ఎన్.నారాయణరావు, తమిళ సినీనటుడు విక్రం ప్రభు, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దర్శించుకున్నారు.

చదవడం, రాయడం కచ్చితంగా రావాలి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కింద 75 రోజుల కార్యాచరణ ప్రణాళికను విద్యాశాఖ ప్రారంభించిందని, ప్రతిరోజూ ఉదయం సాధారణ సిలబస్, మధ్యాహ్నం గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జీఎఫ్ఎల్ఎన్) ప్రోగ్రామ్ బోధించాలని డీఈవో కేవీఎన్ కుమార్ ఆదేశించారు. పిల్లలు ప్రాథమిక స్థాయిలోనే తెలుగు, ఆంగ్లంలో ధారాళంగా చదవడం, రాయడం, అవగాహన చేసుకోవడం, గణితంలో ప్రాథమిక స్థాయి లెక్కలు చేయడం వంటి ప్రాథమిక భావనలు నేర్చుకొనేలా 1-2, 3-5 తరగతులకు వేర్వేరుగా ప్రణాళిక రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 8 నుంచి మార్చి 24 వరకు మండల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పటిష్ఠంగా అమలయ్యేలా చూడాలని సూచించారు.

అక్రమ నిర్మాణాలు తొలగించండి

కాలువలు, రోడ్లపై ఆక్రమణలను పరిశీలిస్తున్న కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, రోడ్లను ఆక్రమించి దుకాణాలు, ర్యాంపులు, మెట్లు నిర్మిస్తుండటంపై ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం అధికారులతో కలిసి నగరంలో పర్యటించారు. లక్ష్మీపురం, జయనగర్, పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రాంతాలను పరిశీలించారు. రాత్రికిరాత్రే మురుగునీటి కాలువలు, రోడ్లను ఆక్రమించుకొంటున్నారని, విశాలమైన వీధుల్లో సైతం ఆటోలు, అంబులెన్సులు తిరిగేందుకు అవకాశం లేకుండా నిర్మాణాలు చేస్తున్నట్లు, వాటిని తొలగించాలని ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతులు అందుతున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలని ఆమె పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఎంఈ తులసికుమార్, ఆరోగ్యాధికారి డా.యువ అన్వేష్, డీఈలు రాజు, లలిత, శిల్ప, ఏసీపీ మధు, పార్వతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

మహాధర్నాలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి బి.ఎస్.బాబు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల్లో ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఎన్ఎంయూఏ జిల్లా కార్యదర్శి బి.ఎస్.బాబు హెచ్చరించారు. సంఘం దశలవారీ పోరాటంలో భాగంగా మంగళవారం తిరుపతిలోని జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయం ముట్టడి, మహాధర్నా చేపట్టారు. 1/2019 సర్క్యులర్‌ను జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అన్ని డిపోల్లో నూతన చార్టులు వేయాలని, రేణిగుంట బుకింగ్ పాయింట్ వద్ద షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సన్యాసిరావు, టి.వి.లక్ష్మి, గుణశేఖర్, సతీష్, అర్ముగం, మోహన్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కూటమి సర్కారు ప్రాధాన్యం

పాకాల, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి సర్కారు ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులందరికీ ప్రయోజనం దక్కేలా పారదర్శకంగా పథకాలను అమలు చేస్తోందని ఏఎంసీ అధ్యక్షుడు కె.సుధాకరయ్య, సింగిల్ విండో ఛైర్‌పర్సన్ కె.సావిత్రి పేర్కొన్నారు. మండలంలోని కె.వడ్డేపల్లిలో రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దురుద్దేశంతోనే రైతుల్లో అయోమయం తలెత్తేలా వైకాపా కుట్రలకు పాల్పడుతూ సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ నాగరాజనాయుడు, కార్యదర్శి ఫల్గుణ, ఆనందగిరి ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు, సర్పంచి వరలక్ష్మి, తెదేపా నేతలు మహేష్‌నాయుడు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ సమాఖ్యలుగా ఎదగాలి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రతి గ్రామ సమాఖ్య ఆదర్శ సమాఖ్యలుగా ఎదగాలని డీఆర్డీఏ పీడీ శోభన్‌బాబు అన్నారు. మంగళవారం మండల వెలుగు కార్యాలయం ఆవరణలో ఆదర్శ గ్రామం, మండల సమాఖ్యలు ఎలా ఉండాలి అన్న అంశంపై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతివ్యక్తి గమ్యాన్ని ఏర్పాటు చేసుకుని దానికి అనుగుణంగా కల సాకారం చేసుకోవడానికి ఎలా ముందుకు సాగాలి అనే విషయాలపై శిక్షణ కొనసాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎం గురుమూర్తి, సీసీలు, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న కూటమి నాయకులు

నడివీధి గంగమ్మ పూజలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: స్థానిక ఆకుతోట వీధిలోని నడివీధి గంగమ్మకు మంగళవారం కూటమి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా అమ్మవారికి పెట్టిన అంబలిని ఇంటింటా అందించారు. నవీన్‌కుమార్‌రెడ్డి, భుమన్‌కుమార్‌రెడ్డి, పొన్నాల చంద్ర, రవి, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న నిర్వాహకులు, భక్తులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

తిరుపతి (బైరాగిపట్టెడ): స్థానిక కొంకావీధిలోని శ్రీద్వారకామయి శిర్డీ సాయిబాబా ఆలయంలో మంగళవారం 24వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం సాయిబాబా చిత్రపటం ఊరేగింపు, పల్లకి సేవ చేపట్టారు. ఆలయ అధ్యక్షుడు మబ్బు దేవనారాయణరెడ్డి, కుడితి సుబ్రహ్మణ్యం, సింగంశెట్టి సుబ్బరామయ్య, గోపీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్‌కు ఎంపీ నిధులు

తిరుపతి(మంగళం): కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు ప్రధాన అనుసంధాన కేంద్రంగా ఉన్న కోట క్రాస్‌రోడ్ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి ఎంపీ మద్దిల గురుమూర్తి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తిరుపతిలోని ఎంపీ కార్యాలయ ప్రతినిధులు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

పల్లె దారులకు నిధుల ధార

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు రహదారుల కష్టాలు త్వరలో తప్పనున్నాయి. మొంథా, దిత్వా తుపాన్లకు వాయుగుండాలు తోడవ్వడంతో గ్రామీణ రోడ్లు దుస్థితికి చేరాయి. దీంతో వాహన చోదకులు, ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితిని గుర్తించిన కూటమి ప్రభుత్వం వర్షాలు తెరపినివ్వడంతో నిధులు మంజూరు చేసింది. మొదటి దశలో బాగా దెబ్బతిన్న గ్రామీణ రోడ్లను ఎంపిక చేసి నిధుల విడుదలకు ఆమోదం తెలుపుతూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది.

చంద్రగిరి నియోజకవర్గంలో..

- యర్రావారిపాలెం మండలంలోని నెరబైలు నుంచి పోలిగొనుపల్లి మీదుగా బోడెవాండ్లపల్లె వరకు 8.524 కి.మీ. రోడ్డు అభివృద్ధికి రూ.4.77 కోట్లు వెచ్చించనున్నారు. నెరబైలు నుంచి బి.టి.పల్లి మీదుగా పెద్దకండ్ల వరకు 1.996 కి.మీ. రోడ్డు అభివృద్ధికి రూ.0.76 కోట్లు కేటాయించారు.
- రామచంద్రాపురం మండలంలోని తిరుపతి నుంచి తిమ్మరాజుపల్లె వరకు 5.253 కి.మీ. రోడ్డుకు రూ.2.59 కోట్లు, వి.వి.కండ్రిగ మీదుగా వేదుళ్లచెరువుకు వరకు 1.821 కి.మీ. రోడ్డు అభివృద్ధికి రూ.0.59 కోట్లు, పి.ఎన్.రోడ్డు నుంచి ఎస్.ఎం.పల్లి ఎస్.సి.కాలనీ వరకు 2.017 కి.మీ. రోడ్డుకు రూ.0.42 కోట్లు ఖర్చు చేయనున్నారు. కొత్తనెన్నూరు నుంచి లక్ష్మీపురం (హెచ్‌డబ్ల్యూ) వరకు 0.961 కి.మీ.కు 0.42 కోట్లు, నెన్నూరు-కమ్మపల్లి రోడ్డు కందులవారిపల్లి కొత్తనెన్నూరు వరకు 2.877 కి.మీ.కు రూ.1.68 కోట్లు ఖర్చు చేయనున్నారు.
- పాకాల మండలంలోని డీఎన్‌రోడ్డు నుంచి తోటపల్లె వరకు యల్లంపల్లె మీదుగా 4.885 కి.మీ. రహదారికి రూ.2.34 కోట్లు, చంద్రగిరి పరిధిలో భీమవరం నుంచి యల్లంపల్లె వరకు 2.34 కి.మీ.కు రూ.0.57 లక్షలు కేటాయించారు.

దివ్యాంగుల అభివృద్ధికి సహకరించండి

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న శంకర్‌రావు తదితరులు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: దివ్యాంగుల పట్ల జాలితో కాకుండా వారి ఎదుగుదలకు సహకరించాలని సర్వశిక్షా జిల్లా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శంకర్‌రావు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ మండల భవిత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సహితవిద్య సమన్వయకర్త చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిబిరాలను ప్రత్యేక అవసరాల పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 75 మంది విద్యార్థులకు భత్యం, ఉచిత ఉపకరణాలు అందించామని తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మానవత స్వచ్ఛంద సేవాసంస్థ తిరుపతి శాఖ భవిత కేంద్రానికి రూ.19వేల విలువచేసే పరికరాలను తెదేపా నాయకులు శ్రీధర్‌నాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ మధుశేఖర్, శ్రీనివాసులు, సౌజన్యలు అందించారు.

సాంకేతిక విద్యపై శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారులు

చంద్రగిరి : సాంకేతికను ఉపయోగించి సులభతరమైన విద్యా బోధన చేయడంపై రెండురోజుల శిక్షణ మంగళవారం ముగిసింది. శ్రీపద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో చంద్రగిరి, యర్రావారిపాలెం, పాకాల, చిన్నగొట్టిగల్లు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. కోర్స్ డైరెక్టర్ కె.భాస్కర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఎంఈవో లలితకుమారి, హెచ్ఎం వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సోనియాగాంధీ కృషి

తిరుపతి (గాంధీరోడ్డు): ప్రజాస్వామ్య పరిరక్షణకు, పేదల సంక్షేమానికి సోనియాగాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం పాత నగరపాలిక కార్యాలయం వద్ద నిర్వహించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, నాయకులు కృష్ణమూర్తి, బాబు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ వైద్యంతో ఆరోగ్య సమతౌల్యం

డా.రవిచంద్రారెడ్డి

తిరుపతి (వైద్యవిభాగం, భవానీనగర్), న్యూస్‌టుడే: భారతీయ సంప్రదాయ వైద్యం ప్రపంచ దేశాలకు పరిచయం అయితేనే ఆరోగ్య సమతౌల్యం సాధ్యమని క్లినికల్ రీసెర్చ్ యూనిట్ ఫర్ హోమియోపతి తిరుపతి ఇన్‌ఛార్జి డా.రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాత ప్రసూతి ఆస్పత్రి ప్రాంగణంలోని హోమియోపతి వైద్యశాలలో ఆయన మాట్లాడారు. ఆయుష్ మంత్రిత్వశాఖ, డబ్ల్యూహెచ్‌వో సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17-19 వరకు న్యూఢిల్లీలో సంప్రదాయ వైద్యంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోమియోపతి తిరుపతి యూనిట్‌లో పలు వ్యాధులకు ఉచితంగా చికిత్స అందిస్తామని తెలిపారు. పలు రకాల పరిశోధనలు చేస్తున్నట్లు చెప్పారు. ఇదే అంశంపై స్విమ్స్ ఆయుష్ విభాగం ఇన్‌ఛార్జి డా.కె.సామ్రాజ్ తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. తమిళ్ సెల్వం, సుందర వదనన్, అనిల్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) :TIRUPATI

O.S.NO. 1016 / 2024

UCO Bank, represented by its Senior Branch Manager, T.P.Area, Tirupati ...Plaintiff

Vs.

1) M/S ANNAFI MARKETERS Rep. by its Proprietor M.Babamalik
2) M.Babamalik ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.1 and 2

D1) M/S. ANNAFI MARKETERS Rep. by its Proprietor M.Babamalik Shop No.3, Srinivas complex, Thummalagunta Road, Tirupati Rural Mandal, Tirupati District-517502 residing at D.No: 2-1-59/A Kola street, Tirupati Town
D2) M.Babamalik son of Mahammad Maqbul, residing at Door NO-2-1-59/A Kola street, Tirupati Town & urban Mandal, Tirupati District-517502, Mobile No: 9000066046

Please take suit summons that the above suit filed by the plaintiff Bank for recovery of money and matter is posted to 22.12.2025 for your appearance either in person or through your Counsel at about 10.30AM before the above mentioned court without fail. Failing which the matter will be decided exparte

Hearing Date: 22.12.2025

KATTAMANCHI RAMANAIAH
ADVOCATE FOR PLAINTIFF, TIRUPATI

అంగన్వాడీ కేంద్రానికి చేయూత

తిరుపతి (గాంధీరోడ్డు) : లక్ష్మీపురంలోని అంగన్వాడీ కేంద్రానికి టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేయూతను అందించారు. చిన్నారుల భోజన సౌకర్యార్థం గ్యాస్ పొయ్యిని సంఘం అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి చొరవతో నిర్వాహకురాలు గీత, చెంచమ్మలకు అందజేశారు. చిన్నారులకు మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సంఘం గౌరవాధ్యక్షుడు జలంధర్, కార్యదర్శి గురుఆచారి పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రపై అవగాహన

చంద్రగిరి గ్రామీణ : స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా అంటువ్యాధులపై రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఎ.రంగంపేట ప్రధాన కూడలిలో వి.రమణబాబు కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించింది. కార్యదర్శి సురేష్‌బాబు, దేవీలాల్, వెంకటపతి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

క్రైం కార్నర్

దొంగతనం కేసులో ఇద్దరి అరెస్టు

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: చట్టేవారిపాలెం పంచాయతీ నల్లపురెడ్డిగారిపల్లిలో ఈనెల 6వ తేదీన ఆలయాల హుండీ చోరీ చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. చట్టేవారిపాలెం చెందిన మనోహర్, చిత్తూరు జిల్లా పెనుమూరుకు చెందిన వెంకటేష్‌ని అరెస్టు చేసి రూ.16,475 రికవరీ చేసినట్లు భాకరాపేట ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 16 మందికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 16 మంది వాహన చోదకులకు రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ మూడో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సంధ్యారాణి మంగళవారం తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణాచారి పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో పదిమందికి జరిమానా విధించారు.

వరి ధాన్యం చోరీ

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే : వరి ధాన్యం చోరీకి గురైనట్లు మంగళవారం పలువురు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చట్టేవారిపాలెం గ్రామం కటరువాండ్లపల్లికి చెందిన రాజారెడ్డి, బాలిరెడ్డిగారిపల్లికి చెందిన సదాశివ, దామోదర, గణేష్ కుమార్‌లకు చెందిన వరి ధాన్యాన్ని నూర్పిడి తరువాత సోమవారం ఆరబెట్టి రాత్రి పట్టలు కప్పి ఇంటికి రాగా చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తితిదే అధికారుల సంతాపం

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలోని పోటులో పనిచేసే శంకర్ (50), సంతానం (38) రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో సన్నిహితులు, ఆలయ ఉద్యోగులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, సురేష్‌బాబు, అర్జితం, ప్రసాదాల ఇన్‌స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు, ఉగ్రాణం ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఎర్ర చందనం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: రేణిగుంట మండలం మామండూరు వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఏపీ టాస్క్‌ఫోర్సు పోలీసులు ఎనిమిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి కారును సీజ్ చేశారు. దాడుల్లో ఆర్ఐ సాయి గిరిధర్, ఆర్ఎస్సై సి.వినోద్ కుమార్, ఏఆర్ఎస్సై ఎన్.ఈశ్వర్‌రెడ్డి బృందాలు పాల్గొన్నాయి.

నియంత్రికను ఢీకొన్న కారు.. ఇద్దరికి గాయాలు

పాకాల, న్యూస్‌టుడే: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై మండలంలోని తోటపల్లి వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. చిత్తూరు నుంచి తిరుపతికి వెళుతున్న కారు ఎదురుగా వస్తున్న వ్యక్తిని తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొంది. ప్రమాదంలో కారు ముందుభాగం దెబ్బతినగా ట్రాన్స్‌ఫార్మర్ కిందపడింది. కారులో ప్రయాణిస్తున్న భరత్, తేజ గాయాలతో బయటపడ్డారు.

బహిరంగ వేలం ప్రకటన

ఫారం 7, 7A - గజిట్ నం: 216/2025 తేది: 19/11/2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా M/s క్రిష్ణా సా ఫ్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, గాజులమండ్యం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా వారు చెల్లించవలసిన VAT, CST, APGST బకాయిలు, టాక్సుమరియు వడ్డీ మొత్తం Rs.12,12,38,779/-.వసూలు చర్యలో భాగంగా, వారికి చెందినప్లాట్ నం. 17 & 18, సర్వే నం. 790, 791, 792, 797 పాత ఆఫీస్ & పాత ఫ్యాక్టరీ బిల్డింగ్, ఐ.డీ.ఏ గాజులమండ్యం గ్రామం, మార్కెట్ విలువ Rs.10,28,40,000/- ఉన్న ప్రాపర్టీని 22/12/2025 ఉదయం 11:00 AM కు M/s క్రిష్ణా సా ఫ్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎదుట వేలం ద్వారా అమ్మబడును. వేలంలో పాల్గొనదలచిన వారు, పూర్తి వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

ఉపసహాయ కమీషనర్-II
ఆఫీస్ అఫ్ సహాయ కమీషనర్-III తిరుపతి
ఫోన్: 9949994162

(c) eenadu

శ్రీకాళహస్తి
•శ్రీకాళహస్తి •సత్యవేడు

● అపసవ్య దిశలో ప్రయాణిస్తున్న వాహన చోదకులు

అడ్డదారులే అధికం

● వాహన చోదకుల్లో మారని తీరు

ప్రధాన రహదారి పక్కన నిలిపిన వాహనాలు

శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రధాన రహదారులపై అడ్డదారుల రాకపోకలు అధికం కావడంతో ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. తక్కువ దూరంతో వేగంగా గమ్యస్థానాన్ని చేరుకునేందుకు అధిక సంఖ్యలో వాహన చోదకులు వ్యతిరేకదిశలో ప్రయాణాలు సాగిస్తూ అడుగడుగునా నిబంధనలు అతిక్రమిస్తున్నారు. దీంతో దూరపు ప్రాంతాలకు చేరుకునే వాహన చోదకులు వేగాన్ని నియంత్రించలేక ఎదురుగా వచ్చే వాహనాలను ఢీ కొట్టడమే కాకుండా బోల్తా పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక వాహన చోదకులు చేపట్టే చిన్న పాటి తప్పిదానికి బయటి ప్రాంతాలకు చెందిన ఎందరో అభాగ్యులు ప్రమాదాల భారీన పడుతున్నారు.

ఈ ప్రాంతాల్లోనే అధికం

శ్రీకాళహస్తి నుంచి ఏర్పేడుకు వెళ్లేందుకు కోబాక రహదారి నుంచి వెళ్లాల్సి ఉంది. అయితే కొంత దూరం ప్రయాణించాల్సి ఉండటంతో పాతరహదారైన మేల్పాక టోల్ ప్లాజా నుంచి వ్యతిరేక దిశలో రాకపోకలు సాగిస్తున్నారు. అదేవిధంగా మేల్పాక, మన్నసముద్రం, సీతారాంపేట, అంజిమేడు, శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నేరి, ఇసుకగుంట, తొట్టంబేడు మండలంలోని బసవయ్యపాళెం, పొయ్య, రేణిగుంట మండలంలోని వెడల్లచెరువు ప్రాంతాల్లో వ్యతిరేకదిశలో ప్రయాణాలు సాగిస్తూ ప్రమాదాల భారీన పడుతున్నారు.

అవగాహన అంతంత మాత్రమే

రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో మాత్రమే ఇక్కడి పోలీసులు రహదారి నియమాలపై అవగాహన కల్పిస్తున్నారు. మిగిలిన సమయంలో కఠిన చర్యలు చేపట్టక పోవడంతో వాహన చోదకులు విచ్చలవిడిగా నిబంధనలను అతిక్రమిస్తున్నారు. ఏర్పేడు-వెంకటగిరి, రేణిగుంట-నాయుడుపేట ప్రధాన రహదారులపై పరిశ్రమల వద్ద నిత్యం పెద్దఎత్తున కంటైనర్లను నిలుపుతుండటంతో మిగిలిన వాహనాలు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. నిత్యం ఇలాంటి సమస్య ఎదురవుతున్నా కఠిన చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి.

కేసుల నమోదు

పోలీసులు చేపట్టే వాహనాల తనిఖీల్లో అత్యధికంగా వ్యతిరేక దిశలో రాకపోకలు సాగించే వాహన చోదకులపైనే అధికంగా ఉన్నాయి. ఈ క్రమంలోనే మేల్పాక టోల్‌ప్లాజా వద్ద నుంచి రోజుకు ఐదు కేసులు నమోదుకావడం గమనార్హం. అయితే గ్రామాల వద్ద దారులు లేక పోవడంతో విధి లేని పక్షంలో వ్యతిరేకదిశలో రాకపోకలు సాగించాల్సి వస్తుందని పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్రీడలతో ఆరోగ్యం, ఉల్లాసం

బీఎన్‌కండ్రిగ: క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలిపారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఎంఈవోలు రవీంద్రనాథ్, సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సమస్య: నాగలాపురం బ్రాహ్మణ వీధిలో వీధి దీపాలు వెలగటం లేదు. రాత్రులు ఇబ్బందులు పడుతున్నాం. వీధి దీపాలను పునరుద్ధరించాలి. - **నరసింహ**

సమాధానం: రెండు రోజుల్లో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - **చిన్నదొరసామి, సర్పంచి**

రాయలచెరువు బాధిత గ్రామాలకు పూర్వవైభవం

కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆదిమూలంకు సమస్యలను వివరిస్తున్న గ్రామస్థుడు

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు వరద ప్రమాద బాధిత గ్రామాలకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం మండలంలోని కత్తూరులో వరద ముంపు గ్రామాల ప్రజలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో 490 మంది వరద బాధితులను రెవెన్యూ అధికారులు గుర్తించారని, ఇందులో 422 మంది లబ్ధిదారులకు రూ.10వేలు చొప్పున వారి వ్యక్తిగత ఖాతాల్లో మంగళవారం జమ చేశామన్నారు. మిగిలిన 50 మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతా సమస్యలవల్ల పరిశీలిస్తున్నామని త్వరలోనే వీరికి ఈసొమ్మును జమ చేస్తామని తెలిపారు. చనిపోయిన పశువులకు రూ.1.21 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. 120 మంది లబ్ధిదారులకు చెందిన 650 పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల మృతి చెందినట్లు గుర్తించి అందజేస్తామన్నారు. గ్రామస్థుల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువన్షీ, నియోజకవర్గ సమన్వయకర్త కొరపాటి శంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆదిమూలం, జేడీఏ రవికుమార్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, మునస్వామియాదవ్, గోపీనాథరెడ్డి, రామాజులనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశం.. వెలుగుల ఆనందం

స్పందనకు వందనం

శ్రీకాళహస్తి: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నివాసమున్న ఊరందూరులోని వీధుల్లో వీధి దీపాలు అందుబాటులోకి వచ్చాయి. నూతన విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్నా దీపాలు అమర్చక పోవడం, వీధులన్నీ అంధకారంతో ఉండటంతో 'ఎన్నాళ్లీ అంధకారం' శీర్షిక 7వ తేదీన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు ఆఘమేఘాలపై ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని అందుబాటులోకి తీసుకు వచ్చి సుమారు 120 వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో అక్కడి నివాస గృహస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆదర్శ సమాఖ్యలుగా రూపొందాలి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మహిళా సమాఖ్యలు డ్వాక్రా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఏపీఎం మునెయ్య సూచించారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సభ్యులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీసీలు వెంకటరత్నం, జీవ, వీరజిన్న, సిబ్బంది హిమగిరిజ, శిరీష పాల్గొన్నారు.

ఆహార పటిష్టతపై అవగాహన

నారాయణవనం, న్యూస్‌టుడే: మండలంలోని అంగన్వాడీ సహాయకులకు ఆహార పటిష్టతపై మంగళవారం అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాహిని ఛారిటబుల్ ట్రస్ట్-టాటా ట్రస్ట్ ప్రోగ్రామ్ అసోసియేట్ రామకృష్ణ బలవర్ధక ఆహార ప్రాముఖ్యతను వివరించారు. మండల అంగన్వాడీ పర్యవేక్షకురాలు బేబీరాణి, సహాయకులు పాల్గొన్నారు.

భవిత కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోండి

రేణిగుంట, న్యూస్‌టుడే: భవిత కేంద్రం అందిస్తున్న సేవలు, పిల్లల అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని డీవైఈవో ఇందిరాదేవి కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు బహుమతులను అందజేశారు. ఎంఈవో రంగనాథయ్య, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శంకరి, ఐఈఆర్‌పీఎస్ జేష్మ, బిందు తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలమాన పట్టికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, జాతర నిర్వాహక కమిటీ సభ్యులు

కాలమాన పట్టికల ఆవిష్కరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏడుగంగల జాతర అమ్మవార్ల చిత్రాలతో పెళ్లిమండపం జాతర నిర్వాహక కమిటీ సభ్యులు నూతన కాలమాన పట్టికలను సిద్ధం చేశారు. పట్టణంలోని ఏడు గంగల అమ్మవారికి సారె సమర్పణ మహోత్సవం పూర్తయ్యాక కమిటీ సభ్యులు తయారు చేయించిన నూతన కాలమాన పట్టికలను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు కౌసల్యమ్మ, గుర్రప్పశెట్టి, విశాల, గోపీనాథ్, లక్ష్మీనారాయణ, మురళి, ఏడుగంగల జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ఉన్నత స్థాయిలో విద్యావ్యవస్థ

కేవీబీపురం, న్యూస్‌టుడే: కళత్తూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పర్యటనలో ఉన్న ఆయన పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యావ్యవస్థను ఉన్నత స్థానానికి తీసుకెళుతున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికతో మెరుగైన ఉత్తీర్ణత

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌నాయుడు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పకడ్బందీ ప్రణాళిక ద్వారా పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని జిల్లా మానిటరింగ్ అకడమిక్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ సమావేశాన్ని సందర్శించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని, తద్వారా వంద శాతం ఉత్తీర్ణత సులభంగా సాధించే అవకాశముంటుందన్నారు. ఎంఈవో బాలయ్య, సమగ్రశిక్ష ఏపీవో డాక్టర్ సుధాకర్, సీఆర్‌ఎంటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షం తెచ్చిన నష్టం

తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వరినాట్లు దెబ్బతిన్నాయి. వరదనీరు వరి నాట్లుపై ప్రవహించడంతో బురదలో కూరుకుపోయాయి. మరికొన్ని చోట్ల నీటిలో మునిగి పోవడంతో రైతులకు నష్టాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి సమీపంలో వరి నాట్లు ఇలా బురదలో కూరుకుపోవడం కనిపించింది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు)

వ్యర్థాలతో బేజారు

స్థానిక విద్యుత్తు కార్యాలయం, సత్యవేడు-చెన్నై రహదారి పొడవునా వ్యర్థాలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. హోటళ్ల నిర్వాహకులు మిగిలిన పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్డు వెంబడి పడేస్తున్నారు. దీంతో రోజూ ఉదయం వాకింగ్‌కు వెళ్లే యువకులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు పాల్పడుతున్నారు. క్లాక్ టవర్ నుంచి చెన్నై రహదారి పొడవునా ఇరువైపులా ఉన్న చెత్త, చెదారాలను తొలగించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సిద్ధిరాజుకండ్రిగ ఉన్నత పాఠశాల విద్యార్థి రాహుల్ ఎంపికైనట్లు పీడీ దశరథ తెలిపారు. నవంబరు నెలాఖరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలువగా.. అందులో పాల్గొన్న రాహుల్ ప్రతిభతో జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయులు సన్మానించారు.

రాహుల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అసంపూర్తితో అవస్థ.. గదుల కొరత

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కింద నిర్మించిన భవనం అసంపూర్తిగా నిలిచి పోవడంతో గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదనపు తరగతి గదులకు నాడు-నేడు నిధులు మంజూరు కావడంతో, స్థలం లేని కారణంగా కూలడానికి సిద్ధంగా ఉన్న శిథిల గదులను కూల్చివేశారు. ఆ స్థానంలో నూతన భవనాన్ని నిర్మించగా, నిధులు సకాలంలో అందక పనులు మూడేళ్లుగా నిలిచిపోయాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, వరదయ్యపాళెం**

ప్రత్యేకం.. సహస్రలింగ ప్రాభవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి ఏడు కిలోమీటర్ల దూరంలో వెలసిన వేయిలింగాలకోన ప్రకృతి పరంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ఆదరణ పొందుతోంది. ఇక్కడున్న శివలింగంపై వెయ్యి లింగాలు కొలువుదీరడం ప్రత్యేకత. ఈ లింగాలు ఒక్కో దేవతకు సూచిక అని స్థానికులు చెబుతుంటారు. అందుకే ఇక్కడ కొలువుదీరిన శివయ్యను సహస్రలింగేశ్వరునిగా పిలుస్తుంటారు.

సత్తా చాటిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపల్ మహేష్

నేర్పు ప్రదర్శించి.. పతకాలు గెలిచి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని బాష్యం ఇంగ్లిషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు వకృత్వ పోటీల్లో తమదైన నేర్పును ప్రదర్శించి పతకాలు గెలుచుకున్నారు. పాఠశాల ఆవరణలో మంగళవారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశానికి సంబంధించి పోటీలు జరిగాయి. పాఠశాలకు చెందిన వర్షిత, సాకేత్, సర్వారిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ మహేష్ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమీమ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రహదారి అభివృద్ధికి శ్రీకారం

వికృతమాలలో జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలంలోని వికృతమాలలో 200 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. రహదారి పూర్తి స్థాయిలో గుంతలమయంగా మారడంతో సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వికృతమాలలో రోడ్డును అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో టీసీఎల్ రహదారి నుంచి వికృతమాలలోని శ్రీసంతన, సంపద శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు సుమారు రూ.25లక్షల వ్యయంతో రహదారిని విస్తరించి రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి విద్యుత్తు దీపాలు, పక్కన అందమైన పూల మొక్కలు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనికి సంబంధించిన పనులు మంగళవారం ప్రారంభం కావడంతో గ్రామీణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

హెల్మెట్లు తప్పనిసరి

రేణిగుంట, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని రేణిగుంట గ్రామీణ సీఐ మంజునాథ్ తెలిపారు. ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు... తూకివాకం కూడలి వద్ద ద్విచక్రవాహన చోదకులకు అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకుల్లో హెల్మెట్లు లేకుంటే పెట్రోల్ పట్టవద్దని ఆదేశించినట్లు తెలిపారు. ఎస్సై నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

దాసుకుప్పం పంచాయతీ విభజనకు వ్యతిరేకం

సత్యవేడు, న్యూస్‌టుడే: దాసుకుప్పం పంచాయతీని విభజించాలని ఇటీవల చెన్నేరి గ్రామానికి చెందిన పలువురు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని దాసుకుప్పం సచివాలయ ఆవరణలో సర్పంచి రవిరెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. 12 వార్డు సభ్యులు తొమ్మిది మందితో పాటు స్థానికులు విభజనను వ్యతిరేకించారు. మరో ముగ్గురు సభ్యులు గైర్హాజరయ్యారు. దాసుకుప్పం, చెన్నేరి గ్రామాలు ఎప్పటిలాగే ఒకే పంచాయతీలో కొనసాగాలని తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని జిల్లా అధికారులకు పంపనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో షణ్ముగం తెలిపారు. సుందరరామిరెడ్డి, లోకయ్యరెడ్డి, బాలాజీరెడ్డి, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యమంలా సంతకాల సేకరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలా చేపట్టినట్లు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల సంతకాలతో సేకరించిన పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయానికి పంపుతున్నట్లు వివరించారు. అంజూరు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, సిరాజ్‌బాషా, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. జగన్ సతీమణి భారతీరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆటో కార్మికులకు యూనిఫారంను అందజేశారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దామోదరంరెడ్డి నేతృత్వంలో వేడుకలు జరిగాయి. పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. సురేంద్రరెడ్డి, రాహుల్, గోపాలరావు, నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారథి, బాబు, చరణ్‌లు పాల్గొన్నారు.

వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు

కంటి పరీక్షలను వినియోగించుకోవాలి

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి పరీక్షలను వినియోగించుకోవాలని బ్యాంకు రీజనల్ మేనేజరు ప్రకాష్ రత్నబాబు తెలిపారు. తిరుపతికి చెందిన అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని ఎగువవీధి గ్రామీణ బ్యాంకులో వైద్య శిబిరం నిర్వహించారు. బాల నరసింహం, సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధార్థలో ఫౌండర్స్ ఫోరమ్స్ 2కె25

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో అచీవర్స్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఫౌండర్స్ ఫోరమ్స్ 2కె25 నిర్వహించారు. విద్యార్థుల్లో స్టార్టప్‌పై అవగాహన పెంపు లక్ష్యంగా అంతర్జాతీయ స్థాయిలో మారుతున్న ఆవిష్కరణలపట్ల అవగాహన పెంచి, స్టార్టప్ ఆలోచనలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపల్ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఇన్నోవేటివ్, స్టార్టప్ ఆలోచనలు, ఏఐ, సైబర్ సెక్యూరిటీ ఎమర్జెన్సీ టెక్నాలజీ రంగాల్లో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అవగాహన అందించడంతో పాటు, గైడెన్స్, మెంటార్‌షిప్ ద్వారా భవిష్యత్‌లో స్టార్టప్‌లుగా ఎదిగే అవకాశాలపై నిపుణులు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ జనార్దన్‌రాజు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి

ఎర్రచందనం స్వాధీనం.. తిరుపతి (మంగళం) : రేణిగుంట మండలం మామండూరు వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఏపీ టాస్క్‌ఫోర్సు పోలీసులు ఎనిమిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి కారును సీజ్ చేశారు. దాడుల్లో ఆర్ఐ సాయి గిరిధర్, ఆర్ఎస్సై సి.వినోద్ కుమార్, ఏఆర్ఎస్సై ఎన్.ఈశ్వర్‌రెడ్డి బృందాలు పాల్గొన్నాయి.

కోడి పందేల స్థావరంపై దాడి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: కోడిపందేల స్థావరంపై దాడిచేసి 10 మందిని అరెస్టు చేసినట్లు సీఐ తిమ్మయ్య పేర్కొన్నారు. తొట్టంబేడు మండలం పిల్లమేడు గ్రామ అటవీ ప్రాంతంలో మంగళవారం కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో దాడి చేసినట్లు తెలిపారు. పది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.10,700 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఆర్టీసీకి ప్రథమ చికిత్స కిట్ల వితరణ

తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోకు ప్రథమ చికిత్స కిట్లు వితరణగా అందాయి. తిరుపతికి చెందిన డీబీఆర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వారి సిబ్బంది 108 బస్సులకు ప్రథమ చికిత్స కిట్లను మంగళవారం డిపో మేనేజర్ రేవతికి అందజేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వీటిని అందజేసినట్లు ఆస్పత్రి నిర్వాహకులు పేర్కొన్నారు. అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ, అసిస్టెంట్ ఇంజినీర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కిట్లను చూపుతున్న ఆర్టీసీ అధికారులు, ఆస్పత్రి సిబ్బంది

అతివల సంకల్పం.. భవితకు ఆభరణం

వెలుగు పథకంలో విరివిగా అందుతున్న రుణాలనే పెట్టుబడులుగా మలుచుకుంటున్నారు స్వయం సహాయక సంఘ మహిళలు. తమలోని ఆలోచనలకు రుణాలతో పెట్టుబడులను సమకూర్చుకుని ప్రగతి పయనాన్ని సాగిస్తున్నారు. తమ సంకల్పానికి శ్రమను జతచేసి ఆర్థికాభివృద్ధితో వంటింటితో పాటు అన్నింటిలోనూ మహారాణులుగా నిలుస్తున్నారు.

- న్యూస్‌టుడే, నాగలాపురం, నారాయణవనం,

పెరటితోటలతో గౌరమ్మకు ప్రశంస

నాగలాపురానికి చెందిన గౌరమ్మ ఇంటి పెరటిలో ఇరవై సెంట్ల స్థలం ఉంది. ఇంటిపట్టునే ఖాళీగా ఉండటం ఇష్టంలేక పెరటిలో తీగజాతి మొక్కలు, ఆకుకూరలు, అరటి సాగు చేపట్టింది. కూరగాయలను స్థానికంగానే విక్రయించసాగింది. దీంతో పాటు ఇంటి ఆవరణలో వెలుగులో అందించిన గిరిరాజా కోళ్లను పెంచుతోంది. కోళ్లు, కూరగాయల విక్రయాలతో నెలకు రూ.15 వేలకు పైగా సంపాదిస్తోంది. జిల్లా స్థాయిలో అవార్డును సాధించి వెలుగు సిబ్బందితో ప్రశంసలు అందుకుంది.

వెలుగు రుణాలతో ప్రగతి పయనం

అలంకార వస్తువులతో నసీమా ..

టీపీకోటకు చెందిన నసీమా భర్త ఆటో చోదకుడిగా పని చేస్తున్నారు. ఆటో నడుపుతూ చాలీచాలని ఆదాయంతో కుటుంబంలో ఎదురైన ఆర్థిక కష్టాలను అధిగమించడానికి ఇంటిపట్టునే ఆమె చిల్లరకొట్టు, ఫ్యాన్సీ దుకాణాన్ని ఏర్పాటు చేసుకుంది. వెలుగు పథకంలో రూ.రెండు లక్షల రుణంతో వస్తువులను పెంచడంతో అనతికాలంలోనే మెరుగైన ఆదాయాన్ని సాధించింది. నెలకు రూ.15 వేలకు పైగా సంపాదిస్తూ భర్తతో కలసి కుటుంబాన్ని సవ్యదిశలో నడిపించుకుంటూ పిల్లలను చదివించుకుంటోంది.

చిల్లరకొట్టుతో వేదమ్మ విజయం

వేంబాకానికి చెందిన వేదమ్మ భర్తతో కలసి వ్యవసాయ కూలీ పనులకు వెళుతున్నా ఆదాయం అంతంతమాత్రంగానే ఉండేది. దీంతో ఆమె వెలుగులో రూ.1.6 లక్షలను రుణంగా తీసుకుని గ్రామంలో చిల్లరకొట్టును ఏర్పాటు చేసుకుంది. వ్యాపారం లాభాల బాట పట్టి నెలకు రూ.20 వేలను సులువుగా ఆర్జిస్తూ భర్తకు కుటుంబపోషణలో తోడుగా నిలిచింది.

ప్రకృతి వ్యవసాయంతో సింధూజ పరిమళం

ఎస్ఎస్‌పురానికి చెందిన సింధూజ తనకున్న ఎకరా పొలంలో సంప్రదాయ పంటల స్థానంలో కూరగాయల సాగును ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపట్టింది. ఇంటిపట్టునే కషాయాలు, జీవామృతాలను తయారు చేసుకుంటూ సేంద్రియ విధానంలో పంటల సాగు చేస్తోంది. స్థానికంగానూ, నాగలాపురంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రతి సోమవారం విక్రయిస్తూ నలుగురికి ఉపాధిని కల్పించడంతో పాటు రూ.20 వేలను సంపాదిస్తోంది.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 16 నుంచి రూ. 20 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 15 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	150
లేయర్	125
బ్రాయిలర్స్	270
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	294
లేయర్ మాంసం	212

శిక్షణ పొంది.. అభ్యున్నతి చెంది

కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: అంతా నిరుపేద మహిళలు, యువతులే. తమ కాళ్లపై తాము నిలబడాలని తలిచారు. ఇంట్లో పనులు చూసుకుంటూనే కుట్టు, కంప్యూటర్, బ్యూటీషియన్, మగ్గం వర్కులో 45 రోజులు శిక్షణ పొందారు. తాము నేర్చుకున్న వృత్తిలో రాణిస్తూ పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు. నాయుడుపేట-శ్రీకాళహస్తి రోడ్డులోని చాగణం లలితమ్మ, భాస్కరయ్య మెమోరియల్ ట్రస్టులో వందల మంది ఉచిత శిక్షణ పొంది ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారు.

● కేంద్రం ఏర్పాటు: 2024
● ఏయే మండలాల నుంచి: నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, కోట, వాకాడు, చిట్టమూరు, దొరవారిసత్రం, పరిసర మండలాలు
● తర్ఫీదు పొందిన మహిళల సంఖ్య
కంప్యూటర్: 446, మగ్గం వర్కు: 431
కుట్టు: 380, బ్యూటీషియన్: 200

కుట్టులో రాణింపు:

ఉచితంగా శిక్షణ పొందాను. జాకెట్లు, డ్రస్సులు, యూనిఫాంలు, పట్టు పావడాలు, లెహంగాలు కుట్టడంలో మెలకువలు నేర్చుకున్నా. సొంతంగా దుకాణం పెట్టి నలుగురికి పని కల్పిస్తున్నా. దుస్తులు కుట్టడంతో పాటు దారాలు, ఇతర వస్తుసామగ్రి విక్రయిస్తున్నా. - రాజ్యలక్ష్మి, నాయుడుపేట

బ్యూటీషియన్‌తో ఆసరా:

చాగణం ట్రస్టులో బ్యూటీషియన్‌లో శిక్షణ పొందా. ఇంట్లో ఖాళీగా ఉండకుండా పెళ్లిళ్లు, ఇతర ముఖ్యమైన రోజుల్లో బ్యూటీషియన్ చేస్తున్నాను. నెలకు వేల రుపాయలు సంపాదిస్తున్నా. కుటుంబ జీవనానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంది. సారిక, నాయుడుపేట

ఇంట్లోనే మగ్గం వర్కు

మగ్గం వర్కు అంటే నాకు ఇష్టం. రకరకాల డిజైన్లు చీరలు, జాకెట్లపై వేయచ్చు. వర్కును బట్టి నగదు సంపాదించుకోవచ్చు. శిక్షణ పూర్తయ్యాక ఇంట్లోనే సొంతంగా పని చేసుకుంటున్నా. నెలకు రూ.15 వేలు పైగానే సంపాదిస్తున్నా. - స్రవంతి, నాయుడుపేట

రైల్వే ఉద్యోగం సాధించా

ట్రస్టులో కంప్యూటర్‌లో అన్ని రకాల శిక్షణ పొందాను. ఖాళీగా ఉండకూడదనే కంప్యూటర్‌లో మెలకువలు నేర్చుకున్నా. రైల్వేలో ఉద్యోగం పొందేందుకు ఈ తర్ఫీదు ఎంతో దోహదపడింది. ప్రస్తుతం ఉద్యోగంలో స్థిరపడ్డాను. - బిందు, బిరదవాడ

ఆగిన లారీ.. కడుతోంది గోరీ

మితిమీరిన వేగంతో ప్రమాదాలు

బూదనం సమీపాన జాతీయ రహదారిపై నిలిపిన లారీలు

చిల్లకూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రోడ్డుపైన లారీలను నిలపడం, వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకెళ్లడంతోనే అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. నివారణకు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయి. దీంతో ప్రమాదాల బారిన పడి కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవల గుర్తించింది. ప్రమాదాలు తగ్గించేలా వెంటనే చొరవ చూపాలని సూచించింది.

ప్రమాద కారణాలు విశ్లేషిస్తే..

జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలకు సంబంధించి కారణాలను విశ్లేషిస్తే అనేకం ఉన్నాయి. వాటిలో రోడ్డుపైన వాహనాలను నిలపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, శిరస్త్రాణం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడంపై పోలీసులు ముమ్మరంగా తనిఖీలు లేకపోవడమేనని తెలుస్తోంది.

మూడేళ్ల లెక్కలు పరిశీలిస్తే..

● చిల్లకూరు మండలంలో జాతీయ రహదారి: 12 కి.మీ. ● ప్రమాదాలు జరిగే ప్రాంతాలు: పోలీసుస్టేషన్, వరగలి అడ్డరోడ్డు, కోట అడ్డరోడ్డు, పట్రగుంట తదితర ప్రాంతాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృత్యువాత	క్షతగాత్రులు
2023	23	14	34
2024	25	20	34
2025	11	06	16

● వాహనాల ఫిట్‌నెస్ సరిగా లేకపోవడం, ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలపై రవాణాశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం, సరకు, ప్రజా రవాణా వాహనాల డ్రైవర్లకు సరైన శిక్షణ లేకపోవడం ప్రమాదాలకు కారణమవుతోంది.

● రహదారులపై తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి సూచికబోర్డులు ఏర్పాటు చేస్తే కొంతమేర నివారణ సాధ్యమవుతుంది. మరమ్మతులకు గురైన వాహనాలను వెంటనే రహదారిపై నుంచి తొలగించగలిగితే ప్రయోజనం ఉంటుంది.

● జాతీయ రహదారులకు ఆనుకుని మద్యం దుకాణాలు లేకుండా సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకుంటే ఫలితం ఉంటుంది.

క్రీడా దుస్తుల పంపిణీ

చిల్లకూరు, న్యూస్‌టుడే: తిక్కవరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచి ఓడూరు సత్యనారాయణరెడ్డి దాతృత్వంతో మంగళవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో ఎమ్మెల్యే తనిఖీ

బాలాయపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తామన్నారు. సంక్రాంతి తరువాత పాత హాస్టల్ భవనంలో పీహెచ్‌సీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాలాయపల్లి నూతన భవన పనుల్లో జాప్యంపై గుత్తేదారును ఫోన్లో ప్రశ్నించారు. వైద్యాధికారిణి లిఖిత, తెదేపా నేతలు సత్యనారాయణ, మస్తానయ్య నాయుడు, సీసీ నాయుడు పాల్గొన్నారు. ● వెంకటగిరి, న్యూస్‌టుడే: బంగారుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేపట్టారు. ఓపీ, మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేతలు ఆనంద్, శ్రీనివాసులు, ప్రహ్లాద, నాగభూషణం పాల్గొన్నారు.

పెచ్చులూడిన శ్లాబు వైపు చూస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ, వైద్యాధికారిణి

తాడుపై నడిచినట్లు.. తారుపై వెళ్లాలి

దొరవారిసత్రం-పులిఓటేరు ఆర్‌అండ్‌బీ రహదారిపై ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ రహదారిపై 10 గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చించాల్సి ఉంది. - న్యూస్‌టుడే, దొరవారిసత్రం

చినుకు పడితే తడవాల్సిందే

ఇరకం దీవి ప్రజల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. కనీసం చినుకు పడితే తల దాచుకునేందుకు సరైన సౌకర్యం లేదు. భీములవారిపాలెం రేవులో పడవల కోసం వేచి ఉండేందుకు దీవి ప్రయాణికుల కోసం రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు. చినుకు పడితే జల్లులు పడి మొత్తం తడిసి ముద్దవుతున్నారు. షెడ్డు ఉండి కూడా ఉపయోగం లేదని దీవి ప్రజలు వాపోతున్నారు. షెడ్డు పైకప్పు రేకులు కూడా దెబ్బతిని ఉరుస్తోంది. - న్యూస్‌టుడే, తడ

గుంతల దారి.. ప్రయాణానికి వేసారి

చిట్టమూరు మండలం రంగనాథపురం కొయ్యల కాలువ వద్ద రహదారి దుస్థితి. ఇటీవల వర్షాలకు రహదారి రాళ్లు తేలి.. గుంతలమయమైంది. వాహనచోదకులు, రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే పరిస్థితి తూపిలిపాళెంకు వెళ్లే మార్గంలో ఆర్‌అండ్‌బీ రహదారిలో నెలకొంది. సంబంధిత అధికారులు పర్యవేక్షించి తక్షణమే మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చిట్టమూరు

ఆదమరిస్తే కాలువలోకే

కోట పంచాయతీ పరిధిలోని రవినగర్ పీఆర్ రోడ్డు మార్గంలోని పంట కాలువపై కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడలు లేకుండా ప్రమాదకరంగా ఉంది. ఆదమరిస్తే వాహనాలు కాలువలో పడిపోతాయి. ఈ రోడ్డుపై అన్ని సమయాల్లో వాహనాలు రద్దీగా రాకపోకలు సాగిస్తాయి. ఈ విషయమై పీఆర్ ఇన్‌ఛార్జి ఏఈ కిరణ్‌ను వివరణ కోరగా రక్షణ గోడల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. -న్యూస్‌టుడే, కోట

స్తంభం వాలి.. ప్రమాదం పొంచి

దామానెల్లూరు నుంచి వెలగపొన్నూరు వెళ్లే మార్గంలో రహదారి పక్కనే విద్యుత్తు స్తంభం వాలింది. దీంతో ప్రమాదం పొంచి ఉండటంతో ఎప్పుడు కూలుతుందో ఏమో అని పొలాలకు వెళ్లే రైతులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్తంభాన్ని మార్పు చేయాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణ

రైతులకు యూరియా కష్టాలు

సూళ్లూరుపేట మండలంలోని రైతులు యూరియా కోసం రోజూ కష్టాలు పడుతున్నారు. రైతులందరికీ యూరియా పర్మిట్ కార్డులు ఇచ్చినప్పటికీ కొంతమందికి [illegible] రుతోందని రైతులు వాపోతున్నారు. మంగళవారం దామానెల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద రైతులు పడిగాపులు కాశారు. పర్మిట్ కార్డు ఉన్నా ఒక బస్తా కూడా ఇవ్వలేదన్నారు. - న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: **సమస్య:** జువ్వలపాళెం క్రాస్ రోడ్డు వద్ద స్పీడ్ బ్రేకర్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. -సురేష్, మేనకూరు

సమస్య: పిచ్చిరెడ్డితోపు వద్ద గ్యాస్ పైపులైన్ల కోసం తవ్విన గోతులను అలాగే వదిలేశారు. -హనుమంతరావు

సమస్య: ఎల్ఏసాగరం వద్ద రెండుచోట్ల రోడ్డు మధ్యలో గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. -మహేష్, స్థానికుడు

సమాధానం: సిబ్బందితో పరిశీలిస్తాం. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - పరమేశ్వరి, డీఈ

సమస్య: పురపాలక కార్యాలయం వెనుక వీధిలోని మలుపులో వీధి దీపం రెండురోజులకే దెబ్బతింటోంది. - దాము

● కొత్తది ఏర్పాటు చేస్తాం. - ఫజులుల్లా, కమిషనర్

రింగురోడ్డు పరిసరాలు శుభ్రం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని విన్నమాల వద్ద జాతీయ రహదారి రింగు రోడ్డు, పరిసర ప్రాంతాలను మంగళవారం పురపాలక సిబ్బంది శుభ్రం చేశారు. ఇటీవల ఈనాడులో ప్రచురితమైన కథనాలతో జాతీయ రహదారి నిర్వహణ అధికారులు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తను తొలగించారు. గుంతల్ని పూడ్చారు. పిచ్చిమొక్కల్ని తొలగించారు. ● నాయుడుపేట పాత బస్టాండు వద్ద గాడులు పడిన చోట గ్రావెల్‌తో పూడ్చారు. ● బజారువీధులు, పిచ్చిరెడ్డితోపులలో పలుచోట్ల వర్షాలకు దెబ్బతిన్న గుంతల్ని పూడ్చారు. ● అగ్రహారపేట, దర్గా సెంటర్లలో స్థానికులు గుంతల్ని పూడ్చారు. ● బజారువీధుల నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు డ్రైనేజీ కాల్వల పూడిక తీశారు. ● అపరిశుభ్రంగా ఉన్న కాలనీలు, కూడళ్లలో బ్లీచింగ్ చల్లారు.

మిర్చి.. ఆదిలోనే ముంచి

జిల్లాలో మిరప సాగు: 900 ఎకరాల్లో
సాగు: సూళ్లూరుపేట, గూడూరు, సత్యవేడు నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో

వర్షానికి దెబ్బతిన్న పంటను సిద్ధం చేస్తున్న రైతులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: భారీ వర్షాలతో మిరప రైతుల ఆశలు అడియాసలయ్యాయి. పొలాలలో నీరు నిల్వడంతో సగం మొలకలు చనిపోయాయి. మిగిలిన మొక్కలు కూడా పెరిగేలా లేవు. సాగు ప్రారంభంలోనే నష్టపోవాల్సి వస్తోందని రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటడానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఉద్యానశాఖ అధికారులు మాత్రం మొక్క దశలోని పంటకు నష్టపరిహారం రాదని పేర్కొంటున్నారు.

మొక్కలన్నీ చనిపోయాయి

3 ఎకరాల్లో మిరప సాగు చేశా. భారీ వర్షాల వల్ల నాటిన మొక్కలు సగానికి పైగా చనిపోయాయి. ఇప్పటికే ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి పెట్టాం. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు పెట్టడానికి అదనంగా ఎకరానికి రూ.10 వేలు ఖర్చవుతుంది. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాం. - తోట శంకరరెడ్డి, మతకాముడి

ఇప్పటికే నష్టాల ఊబిలో

రెండు ఎకరాల్లో పంట వేశా. వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బతింది. ఎకరాకు రూ.లక్షకు పైగా ఖర్చు చేశాను. సాధారణంగా క్వింటా రూ.20-25 వేలు ఉంటుంది. కానీ గతేడాది క్వింటా రూ.8-10 వేలు అమ్మడంతో తీవ్రంగా నష్టపోయాను. రెండేళ్లుగా రూ.5 లక్షలు నష్టపోయాను.
- ఎం.యుగంధర్, ఉచ్చూరు

కౌలుకు సాగు చేస్తున్నా

3 ఎకరాల్లో నాటిన మొక్కలు సగానికి పైగా చనిపోయాయి. కొత్తగా ఈ సంవత్సరమే కౌలుకి తీసుకొని సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టాం. ఎకరాకు రూ.20 వేలు కౌలు చెల్లించాలి. ఇప్పటికే అదనపు భారమైంది. ప్రభుత్వం సాయం చేయాలని కోరుతున్నాను. -శేఖర్, మతకాముడి

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి.. తడ: తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని చైతన్య మెస్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని ఎస్సై కొండప నాయుడు తెలిపారు. మృతుని వయస్సు 35-40 ఏళ్లు ఉంటుందని చెప్పారు. మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు.. చిట్టమూరు, న్యూస్‌టుడే: పిట్టివానిపల్లె సమీపంలో సోమవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఆమె మనవడు నీలాద్రితో కలిసి పిట్టివానిపల్లెకు చెందిన మునెమ్మ(65) మోటార్‌సైకిల్‌పై సూళ్లూరుపేటకు వెళ్తుండగా.. చైన్‌కు చీర చుట్టుకొని కింద పడి తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై చినబలరామయ్య తెలిపారు.

పాఠశాల బస్సు డ్రైవరు, మరొకరి అరెస్టు .. నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో 30 మంది విద్యార్థులున్న పాఠశాల బస్సు నడుపుతున్న డ్రైవరు, మరో వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. నాయుడుపేట సీఐ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల బస్సును 30 మంది విద్యార్థులతో సోమవారం సాయంత్రం డ్రైవరు హుమయూన్ నడుపుకొని వెళ్తున్నాడు. పోలీసులు తనిఖీల్లో బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేయగా మద్యం పూటుగా తాగి ఉన్నాడని గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులు సురక్షితంగా ఇళ్లకు చేరేలా చర్యలు తీసుకున్నారు. పాఠశాల బస్సు ఇన్‌ఛార్జి సుధీర్‌పై కేసు నమోదు చేశారు. సీఐ బాబి, సిబ్బంది ఉన్నారు.

12న కలెక్టరేట్ వద్ద ధర్నా

వెంకటగిరి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచాలంటూ ఈ నెల 12న తిరుపతిలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చెంగయ్య అన్నారు. మంగళవారం సీడీపీవోకు సమ్మె నోటీస్ పత్రం అందించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రసన్న, కార్యదర్శి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం

తడ, న్యూస్‌టుడే: తడ భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు చెంగయ్య దాతగా వ్యవహరించి విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు సమకూర్చారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఎంఈవోలు వేములు, మల్లికార్జున్‌రావు అందజేశారు. జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిత, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కల్పన తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, నాయకులు

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

నాయుడుపేట, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. మంగళవారం నాయుడుపేట జాతీయ రహదారి సమీపంలో శ్రీనివాస కల్యాణ మండపంలో నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో వైద్య సేవలు పొందిన 63 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.42,71,560 చెక్కులు అందజేశారు. నేతలు నెలవల సుబ్రహ్మణ్యం, ఉయ్యాల ప్రవీణ్, రఫీ, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుషెల్టరు నిర్మాణానికి రూ.5 లక్షలు

కోట, న్యూస్‌టుడే: కోట-అడ్డరోడ్డులో బస్సుషెల్టరు నిర్మాణానికి ఎంపీ గురుమూర్తి గ్రాంటు నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారని వైకాపా మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో ఉన్న దాన్ని రోడ్డు విస్తరణ పేరుతో కూల్చేశారన్నారు. ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా ఛైర్మన్ సురేష్‌బాబు అన్నారు. మంగళవారం వెంకటగిరిలో ఏపీ ఎన్‌జీవో సంఘం ఎన్నికల ప్రక్రియ, నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. వెంకటగిరి తాలూకా అధ్యక్షుడిగా దుప్పటి ఫణీంద్రకుమార్, సహ అధ్యక్షులుగా ఫకీర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సాయి శబరి, శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, సభ్యులను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు సామూహిక పుట్టినరోజు వేడుకలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని గాంధీనగర్‌లో ఉన్న గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాలలో మంగళవారం ఈ నెలలో పుట్టినరోజు జరుపుకొనే విద్యార్థినులకు సామూహిక జన్మదిన వేడకలను నిర్వహించారు. శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతినెలా జన్మదిన వేడుకలు చేస్తున్నట్లు దాత శ్యామ్‌యాదవ్ తెలిపారు.

మూడో రోజుకు రిలే దీక్షలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరును జిల్లా చేయాలి.. లేకుంటే నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని గూడూరు ఐక్య కార్యాచరణ సమితి(ఐకాస) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం 3వ రోజుకు చేరుకున్నాయి. ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్లు, భాజపా నాయకులు దీక్షలో పాల్గొని మద్దతిచ్చారు. నాయకులు దశరథరామిరెడ్డి, జమాలుల్లా, బాబుమోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

● సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద భాజపా నాయకులు ధర్నా చేసి, ఏవో శిరీషాకు వినతిపత్రం అందజేశారు. నాయకులు బాలకృష్ణంనాయుడు, కోటారెడ్డి, దయాకర్, కోటేశ్వరరావు, బాలకృష్ణగౌడ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలోని ఐకాస నాయకులు

శివ శివా.. మన్నించు

తడ, న్యూస్‌టుడే: గుడికెళ్లే ముందు కాళ్లు శుభ్రంగా కడుక్కుని దర్శనానికి వెళ్లడం ఆనవాయితీ. కానీ తడ కండ్రిగ భువనేశ్వరాలయంలో మాత్రం మురుగునీరు తొక్కుకుంటూ దర్శనానికి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక్కడి సమీపంలోని లేఅవుట్‌లో ఏర్పాటైన ప్రైవేటు హోటళ్ల డ్రైనేజీ నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడంతో మురుగు ఏకంగా శివాలయం ఆవరణలోకి చేరుతోంది. దాంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. మురుగు పారడంతో గర్భగుడి చుట్టూ పాచి పట్టింది. ఒకరిద్దరు జారి పడి ఆసుపత్రి పాలయ్యారు. దాంతో భక్తులు ఆలయ ప్రదక్షిణ చేయడం మానుకున్నారు. శివుడి దర్శనం కోసం వచ్చే భక్తులంతా మురుగు నీరు రావడం చూసి శివ శివా.. ఇదేం అపచారమయ్యా అంటూ ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యను సర్పంచి తుమ్మ జయప్రద వద్ద ప్రస్తావించగా రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

మనోహర్

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక బేరిపేటకు చెందిన ఇందుకూరు మనోహర్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. పల్నాడు జిల్లా నరసారావుపేటలో జరుగుతున్న అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చూపాడు. జనవరి 11న హరియాణాలో జరిగే పోటీల్లో పాల్గొననున్నాడు.

కోటి సంతకాల సేకరణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉద్యమంలా సాగుతోందని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం నేదురుమల్లి నివాసంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో 70 సంతకాలు సేకరణ చేపట్టామని, ఈ ప్రతులను బుధవారం తాడేపల్లికి పంపనున్నట్లు వివరించారు.

వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించండి

గూడూరు పట్టణం : వీధి వ్యాపారులు సమస్యలు పరిష్కరించి, భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకుడు శశికుమార్ తెలిపారు. పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద మంగళవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ నెల 15వ తేదీ తిరుపతిలో జరిగే సదస్సుకు వీధి వ్యాపారులు హాజరు కావాలని కోరారు. నాయకులు నారాయణ, నాగేంద్ర, మీరాబాయి, పుల్లయ్య, చాన్‌బాషా, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మన్నారుపోలూరులో ఉచిత వైద్య శిబిరం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మన్నారుపోలూరు గ్రామంలో మంగళవారం నెల్లూరు నారాయణ ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కీళ్లు, ఎముకల వ్యాధులు, కంటి సమస్యలు, చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలపై నిపుణులు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

విజేతకు బహుమతి ఇస్తున్న ఈఈ శ్రీనివాసులు, అధికారులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మంగళవారం ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఇతర పోటీలు నిర్వహించారు. నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. విద్యుత్తు శాఖ ఈఈ శ్రీనివాసులు, డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నరసింహులు, డీఈ వరప్రసాద్‌రెడ్డి, ఏఈలు శివశంకర్, హరికృష్ణ, అనీల్ పాల్గొన్నారు.

(c) eenadu

12న సీఎం చంద్రబాబు రాక

ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 12న విశాఖ రానున్నారు. ఆ రోజు ఉదయం 11.10 గంటలకు ఐటీహిల్స్-3 వద్ద హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ప్రజాప్రతినిధుల స్వాగత కార్యక్రమం తర్వాత 11.20 గంటలకు మధురవాడలో కాగ్నిజెంట్ భవన సముదాయం శంకుస్థాపనలో పాల్గొంటారు. అక్కడ కార్యక్రమాలు ముగిసిన తర్వాత విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)పై అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 5 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, ప్రత్యేక విమానంలో తిరుగు పయనమవుతారు. సీఎం పర్యటన ఖరారైన నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్‌అశోక్, ఇతర అధికారులు మధురవాడ ఐటీహిల్స్‌ను సందర్శించి ఏర్పాట్లపై సూచనలు చేశారు.

14న నేవీ మారథాన్

17 దేశాల నుంచి హాజరుకానున్న ఔత్సాహికులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో ఈనెల 14న విశాఖ బీచ్‌రోడ్డులో నేవీ మారథాన్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లో నౌకాదళం, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మారథాన్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమానికి 17 దేశాల నుంచి 17,500 మంది ఔత్సాహికులు హాజరవుతారని, ఆసక్తి ఉన్నవారంతా పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆర్కేబీచ్ వద్ద ప్రారంభమై, తీరం వెంబడి రహదారిలో సాగే మారథాన్ 42, 21, 10, 5 కిలోమీటర్ల విభాగాల్లో ఉంటుందన్నారు. వెయ్యి మంది ప్రభుత్వ సిబ్బంది, 2 వేల మంది వాలంటీర్లు సేవలు అందిస్తారన్నారు. సమావేశంలో నౌకాదళం అధికారులు టీఆర్ఎస్.కుమార్, వినోద్‌తివారీ, కిశోర్, నరేష్, ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి పూజా సమయం కుదింపు

భక్తుల రద్దీ నేపథ్యంలో నిర్ణయం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం తొలి గంటలో (బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత), సాయంత్రం వేళల్లో నిర్వహించే పూజా సమయాన్ని కుదించనున్నారు. కలెక్టర్, సీపీ ఆదేశాల మేరకు వచ్చే గురువారం నుంచి 30 నిమిషాల చొప్పున తగ్గించనున్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాల దృష్ట్యా నూతన విధానం అమల్లోకి తీసుకొస్తున్నామని ఈఓ కె.శోభారాణి మంగళవారం తెలిపారు.

అనుమతి లేని నిర్మాణాల తొలగింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో అనుమతులు లేని నిర్మాణాల తొలగింపునకు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం చర్యలు ప్రారంభించింది. ఈ ఏడాది ఆగస్టు 30 తర్వాత నిర్మించిన అదనపు అంతస్తులను, అక్రమ నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రణాళికాధికారులు తొలగిస్తున్నారు. మంగళవారం జోన్-2 పరిధిలో 3 నిర్మాణాలు, జోన్-3లోని శివాజీపాలెం, సీతమ్మధార ప్రాంతాల్లో 2 నిర్మాణాలు, జోన్-4లోని అల్లిపురం, మహారాణిపేటలో 3, జోన్-5లోని దొండపర్తి, బర్మాకాలనీ పరిసరాల్లో 4, జోన్-6లోని గాజువాక, జగ్గరాజుపేటలో 3, జోన్-8లోని బుచ్చిరాజుపాలెంలో ఓ నిర్మాణం తొలగించినట్టు ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు తెలిపారు.

బర్మాకాలనీలో నిర్మాణం తొలగిస్తున్న సిబ్బంది

మురుగు బాధ తప్పించేలా మహా ప్రణాళిక

రూ.553 కోట్లతో మధురవాడలో యూజీడీ ప్రాజెక్టు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్-2 పరిధిలో 5, 6, 7, 8 వార్డుల్లో 40 చదరపు కిలోమీటర్ల మేర భూగర్భ మురుగునీటి వ్యవస్థ (యూజీడీ) ప్రాజెక్టు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ప్రభుత్వ ప్రతిపాదనకు ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) రూ. 553 కోట్లను సమకూర్చనుంది.

కీలక ప్రాంతంగా గుర్తింపు: జీవీఎంసీ పరిధిలో మధురవాడ సమీప ప్రాంతాలు విద్య, ఐటీ, ఇతర వ్యాపార రంగాలకు అనుకూలంగా ఉండటంతో ఇప్పటికే అనేక విద్యా సంస్థలు ఏర్పాటయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ కంపెనీలు ఒక్కొక్కటిగా తరలివస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో యూజీడీ, మంచినీటి సరఫరా, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది.

పర్యావరణ పరిరక్షణకు...

ప్రపంచ బ్యాంకు అనుబంధ ఐఎఫ్‌సీ ద్వారా రుణం సమకూరుతుంది. ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని విక్రయించి, రుణం తీర్చేలా ప్రణాళికలు రూపొందించారు. మధురవాడ, పరిసర ప్రాంతాల్లో వినియోగించిన నీరు నేరుగా సముద్రంలో కలుస్తుండటంతో సముద్ర జీవులకు ప్రమాదకరంగా మారింది. భవిష్యత్తులో జనాభా పెరిగితే, ఈ సమస్య మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉంది. దీంతో పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందని, సకాలంలో పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకొస్తారని జీవీఎంసీ విశ్రాంత పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎన్ రవి పేర్కొన్నారు.

ముందుచూపుతో...

- ఆయా వార్డుల్లో జనాభా సంఖ్య 2058 నాటికి 5.10 లక్షలకు చేరుతుందని అంచనా.
- కాపులుప్పాడలోని 30 ఎకరాల్లో 64 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే) సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని (ఎస్టీపీ) ఏర్పాటు చేస్తున్నారు.
- మొత్తం 410 కిలోమీటర్ల మేర పైపు లైన్ నిర్మాణం చేపట్టి, 1400 మిషన్ హోల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.
- ఈ ప్రాజెక్టును మూడేళ్లలో అందుబాటులోకి తీసుకురానున్నారు.
- నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారు సంస్థ 15 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చూడాల్సి ఉంటుంది.

రైళ్ల దారి మళ్లింపు.. గమ్యాల కుదింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూర్పు కోస్తా రైల్వే పరిధి రజత్‌గడ్ - జోరాండా రోడ్ సెక్షన్‌లో 3వ లైన్‌కు సంబంధించిన పనుల కారణంగా పలు రైళ్లను ఖుర్దారోడ్‌కు బదులుగా వయా విజయనగరం, రాయగడ, టిట్లాఘడ్ మార్గంలో మళ్లించనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

★ ఈనెల 12, 13, 16 తేదీల్లో విశాఖ- అమృత్‌సర్ (20807), 10, 13, 14, 17న హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్, 12 నుంచి 19 వరకు రవూర్కెలా - గుణుపూర్(18117), 12 నుంచి 20 వరకు గుణుపూర్- రవూర్కెలా (18118) రైళ్లు మళ్లింపు మార్గంలో ప్రయాణిస్తాయి.

★ ఈనెల 11, 14, 15, 16, 18, 21, 22, 23, 25, 28, 29, 30 తేదీల్లో విశాఖ- బ్రహ్మపుర(58532), 10, 12, 15, 16, 17, 19, 22, 23, 24, 26, 29, 30, 31 తేదీల్లో బ్రహ్మపుర- విశాఖ (58531) రైళ్లు పలాస నుంచి రాకపోకలు సాగిస్తాయన్నారు.

★ ఈనెల 11, 18, 22, 25 తేదీల్లో హావ్‌డా- సికింద్రాబాద్ (12703) ఫలక్‌నుమా 1.30 గంటలు, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- హావ్‌డా (12840) మెయిల్ 2 గంటలు ఆలస్యంగా బయలుదేరేలా మార్పు చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి 'టెట్' నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

వివరాలు వెల్లడిస్తున్న డీఈఓ ప్రేమకుమార్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో బుధవారం నుంచి 21వ తేదీ వరకు జరిగే ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు 12 కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్టు డీఈఓ ప్రేమకుమార్ తెలిపారు. జిల్లాలో 11 కేంద్రాలు, అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో ఓ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం ఆయన టెట్ నిర్వహణపై కలెక్టరేట్‌లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ...' ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులతో కలిపి 26,248 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. డీఈఓ కార్యాలయంలో హెల్ప్‌డెస్కు (ఫోన్ నెంబర్లు 91772 92969, 96185 84051, 83285 24861) ఏర్పాటు చేశాం' అన్నారు. సమావేశంలో ఏడీ జి.గోపికృష్ణ, ఆర్ఐఓ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈఓ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఏయూలో 'జెన్-జెడ్' తపాలా కార్యాలయం ప్రారంభం

రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే తొలిసారి జెన్-జెడ్ తపాలా కార్యాలయాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, తపాలాశాఖ పోస్ట్‌మాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్ ఈ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఇందులో ఆధునిక, సంప్రదాయ తపాలా సేవలను సమన్వయం చేస్తూ డిజిటల్-ఫ్రెండ్లీ కౌంటర్లు, వేగవంతమైన పార్సిల్ సేవలు, విద్యార్థి కేంద్రిత పరిష్కారాలు, మెరుగైన సేవలు అందిస్తారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో రకాలుగా ఇది ఉపయోగపడుతుందని, కెరీర్ అభివృద్ధికి ఆలోచనలను పంచుకునేవారికి ఎంతో మేలు చేస్తుందన్నారు. తపాలాశాఖ పోస్ట్‌మాస్టర్ జనరల్ మాట్లాడుతూ భారత తపాల వ్యవస్థ ఆవిష్కరణలకు కట్టుబడి ఉందని, విద్యార్థులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఏయూలో ఎం.బి.ఎ. చదువుతున్న 20మంది విద్యార్థులకు ఇక్కడ అప్రెంటిస్‌షిప్ ఇవ్వనున్నట్లు ఏయూ వర్గాలు తెలిపాయి.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనటున్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే | ప్రతీ ఆదివారం శెలవు

SIMS SRINIVASA INSTITUTE OF MANAGEMENT STUDIES (Affiliated to Andhra University, Approved by AICTE, Govt. of India)
Law College Campus, Law College Junction, Opp. International Cricket Stadium, PM Palem, Vizag
12-Acre Lush-green Campus
SPOT ADMISSIONS (M.A. Eng) & (M.Com)
97010 06001, 97012 00024, 97012 00050
Highlights of M.A. (English): Toastmasters Club (USA), English Language Lab Phonetics, Voice Modulation, Written & Oral Communication
Highlights of M.Com: Training for Industry requirements, Hands-on Projects & Internships, Taxation Software, Auditing, Tally, CA, CFA, CMA, CS, CPA

35 సంవత్సరాల అపార అనుభవం, 25 దేశాలలో వేలమంది వాస్తు ఖాతాదారులు కలిగిన ప్రపంచ ప్రఖ్యాత వాస్తు,
జ్యోతిష్య నిపుణులు, వాస్తు ఋషి, అభినవ వాస్తు విధాత
Dr. K.V. Reddy గారు
విశాఖపట్నం ప్రజలకు ఈ నెల 10, 11, 12 తేదీలలో అందుబాటులో ఉంటారు
అపాయింట్‌మెంట్ కోసం వెంటనే సంప్రదించండి.
9849355588, 9912355588

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
వివాహ సీజన్ ప్రత్యేకం
డిసెంబర్ 11 నుండి 16 వరకు
హోటల్ గ్రీన్ పార్క్
వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం
భారతదేశం నలుమూలల గల 150+ సిల్క్‌షైడ్ వీవర్స్ & బెస్ట్ డిజైనర్స్ నుండి
భారతదేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే
అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
సిల్క్ & కాటన్ శారీ | డిజైనర్ వేర్ | ఎథ్నిక్ వేర్ | కుర్తీ & డ్రెస్సెస్ | ఫ్యాషన్ జ్యూయలరీ | హ్యాండ్ క్రాఫ్టెడ్ టెక్స్‌టైల్స్
UP TO 50% DISCOUNT
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

LIC HFL LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.
కార్యాలయ ఆవరణ తరలింపు
మా ఏరియా ఆఫీసును తేది.01.03.2026 నుండి ఈ క్రింది చిరునామాకు మారుస్తున్నామని మా విలువైన కస్టమర్లకు తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.
ఈ చిరునామా నుండి: డి నెం.47-10-21/10, షాప్ నెం.2C, 2వ అంతస్తు, ఇస్నార్ ప్లాజా, ద్వారకా నగర్, విశాఖపట్నం-530016.
ఈ చిరునామాకు: 1వ అంతస్తు, లెఫ్ట్ వింగ్, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన రోడ్డు, విశాఖపట్నం-530004.
ప్రదేశం : 10.12.2025
తేది : విశాఖపట్నం
సం/- ఏరియా మేనేజర్ విశాఖపట్నం

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 21-10-1950
స్వర్గప్రాప్తి: 29-11-2025
కీ॥శే॥ శ్రీమతి పోతిన వెంకటరత్నం గారు
W/o పోతిన నాయుడుబాబు గారు (లేటు)
విశాఖపట్నం జిల్లా, మధురవాడ దరి, పాత పోతినమల్లయ్యపాలెం గ్రామం
మంచి మనసుకి ప్రతిరూపం... మమతానురాగాలకు మణిదీపం... మరువలేము నీ రూపం... ఆత్మీయతను పంచిన అమృతమూర్తీ...! మీరు మీ జీవిత కాలంలో చేసిన పుణ్యఫలాలే మాకు శ్రీరామరక్ష... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సదా దేవుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
పెద్దకుమారుడు - కోడలు: పోతిన నరసింహ నాయుడు - రమణిప్రియ
మనుమలు, మనుమరాళ్ళు: రియాన్షి, స్కంద పూర్వజ్ నాయుడుబాబు
చిన్నకుమారుడు - కోడలు: పోతిన నగేష్-హాసిని
కుమార్తెలు - అల్లుళ్ళు:
కొరగంజి వరలక్ష్మి - కొరగంజి ఇంద్రనాథ్
దివంగత పిల్లా కృష్ణకుమారి - పిల్లా చలపతిరావు
మాకెన పార్వతి - మాకెన పార్వతీశం పాత్రుడు
అడ్డూరి శేషుమాంబ - అడ్డూరి వెంకటేశ్వరరావు
తమ్మిన పద్మావతి - తమ్మిన శివరామకృష్ణ
మనుమలు-మనుమరాళ్ళు: విష్ణుప్రియ, పద్మజ, బాలాజీ, మొనీష్ రామ్, భువన తేజ, సౌందర్య మాధురి, వెంకట పృథ్వీ, వైష్ణవి, వాగ్దేవి
పెద్దకర్మ: తేది. 10-12-2025 బుధవారం
మా పాత స్వగృహం మిథిలాపురం ఉడా కాలనీ, విశాఖపట్నం నందు జరుపబడును. సెల్: 9866771116, 9948545522

(c) eenadu

సరకుల నాణ్యతకు ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రేషన్ డిపోల ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన సరకులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి (డీఎస్‌ఓ) వి.భాస్కరరావు తెలిపారు. మంగళవారం ఆయన మద్దిలపాలెం, రేసపువానిపాలెం తదితర ప్రాంతాల్లో ఉన్న రేషన్ డిపోలను సందర్శించారు. కార్డుదారులకు పంపిణీ చేస్తున్న రాగులు, బియ్యం, పంచదార నాణ్యతను పరిశీలించారు. లబ్ధిదారులు తమ అభిప్రాయాలు తెలిపేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌లు అందుబాటులో ఉంచాలని డీలర్లను ఆదేశించారు. కొంతమంది డీలర్లు క్యూఆర్ కోడ్ బోర్డులను ప్రదర్శించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిపో నిర్వాహకులు సమయపాలన పాటించాలని సూచించారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our SEETHAMPET Branch.

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT CC	50	60,000	30,00,000
LT D	50	50,000	25,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT B	50	5,000	2,50,000
FT WA	40	2,50,000	1,00,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
TT V	30	1,00,000	30,00,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000
ST VV	25	2,00,000	50,00,000
ST V	25	1,00,000	25,00,000
ST I	25	40,000	10,00,000

Please Contact Branch Manager **Mr. K.RAMA KRISHNA** for further details. Mobile Nos. **8008771312, 9848171312** Landline: **0891 - 2575562, 2573669, 2552345, 2703634.**

13న ఏయూ పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం (వేవ్స్)-2025 ఈనెల 13న నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కె.వి.వి. రావు తెలిపారు. ఏయూ అలుమ్ని జీఎంఆర్ సెమినార్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం మహిళా సాధికారిత థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యురాలు, ఇన్ఫోసిస్ వ్యవస్థాపక సభ్యులు సుధా నారాయణమూర్తి హాజరవుతారన్నారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఏయూ అలుమ్ని వ్యవస్థాపక అధ్యక్షులు గంధి మల్లికార్జునరావు తదితరులు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి 10వేల మంది పూర్వ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ ఆరోజు ఉదయం ఏయూలోని ప్రతి విభాగంలో పూర్వవిద్యార్థులతో ఆత్మీయ సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా వేవ్స్-2025 వివరాలతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ కె.కుమార్ రాజు, జనరల్ కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్, సభ్యులు డాక్టర్ ఎస్.కె.ఇ.అప్పారావు, ఆచార్య వి. మోహన్ వెంకటరామ్, వై.వి.అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కేవీవీరావు, ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

ఔషధ నియంత్రణ పరిపాలన భవనం ప్రారంభం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విమ్స్ ఆసుపత్రి ఆవరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖల రూ.352.81 లక్షల నిధులతో నిర్మించిన ఔషధ నియంత్రణ పరిపాలన, సంయుక్త సంచాలకుల కార్యాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మంగళవారం విజయవాడ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఇక్కడ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మూడు అంతస్తుల్లో నిర్మించిన ఈ భవనంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఔషధ నియంత్రణ సంయుక్త సంచాలకులు, ఉప సంచాలకులతోపాటు విశాఖపట్నం జిల్లా సహాయ సంచాలకులు, ఔషధ తనిఖీ అధికారుల కార్యాలయాలు, ప్రాంతీయ ఔషధ పరీక్ష ప్రయోగశాల ఉంటాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, కార్పొరేటర్ కెల్ల సునీత, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి, తదితరులు

ఎట్టకేలకు రోడ్డు పనులు ఆరంభం

ఆర్కే బీచ్ మార్గంలో ఓ చోట రహదారి కుంగిపోయింది. కొన్ని రోజులుగా అలాగే వదిలేశారు. స్టాపర్లు అడ్డుపెట్టి మమ అనిపించారు. కీలక ప్రాంతంలో ఇలా వదిలేయడంపై జనం నుంచి విమర్శలు రావడంతో అధికారులు స్పందించారు. ట్రాఫిక్ పరంగానూ ఇబ్బంది తప్పలేదు. దీంతో అక్కడ పనులను ఆరంభించారు. కుంగిన చోట యంత్రాలతో తవ్వి చకచకా చేస్తున్నారు.

-ఈనాడు, విశాఖపట్నం

గీతంలో టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

బెలూన్లను గాల్లోకి ఎగరేసి పోటీలు ప్రారంభిస్తున్న అసోసియేట్ డీన్ అరుణ్‌కార్క్ తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా మంగళవారం దక్షిణమండల (సౌత్‌జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్‌టెన్నిస్ (టీటీ) పోటీలు ప్రారంభమయ్యాయి. విశాఖపట్నం టీటీ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో జరుగుతున్న ఈ పోటీలకు దక్షిణ భారతదేశంలోని 84 యూనివర్సిటీల నుంచి 400 మంది క్రీడాకారిణులు హాజరయ్యారు. గీతం క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్క్, సెక్యూరిటీ విభాగాధిపతి కె.మధు, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్, సీనియర్ అధికారి హేమంత్‌బిజ్జా, మేనేజర్ కె.తమ్మి క్రీడాకారిణులను పరిచయం చేసుకున్నారు.

★ కర్ణాటక నుంచి 28 జట్లు, తమిళనాడు (22), ఆంధ్రప్రదేశ్ (18), తెలంగాణ, కేరళ (14), పుదుచ్చేరి (2) పాల్గొన్నాయి. ఈ నెల 11వ తేదీ వరకు నాకౌట్ పద్ధతిలో పోటీలు జరుగుతాయి. ఇక్కడ విజేతలు ఉస్మానియా విశ్వవిద్యాలయం (తెలంగాణ)లో త్వరలో జరగనున్న ఫైనల్ పోటీల్లో తలపడతాయి.

★ **జేఎన్‌టీయూపై గీతం విజయం..:** తొలి రోజు జరిగిన పోటీల్లో ఆతిథ్య గీతం జట్టు జేఎన్‌టీయూపై విజయం సాధించింది. అలాగే మరో 15 జట్లు గెలుపొందాయి. గీతం క్రీడాకారిణులు పి.హాసిని, మోహితా గాయత్రి, అనన్యపాండే బి.హాసిని అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని కోచ్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కర్ణాటక కేంద్రీయ, అన్నామలై విశ్వవిద్యాలయాలు.. విజ్ఞాన్, ఎమేట్ వర్సిటీల మధ్య ఎలాంటి ఫలితం తేలలేదని వెల్లడించారు.

పోటీలో తలపడుతున్న క్రీడాకారిణులు

సీపీఎస్ రద్దుకు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : 'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)'ను రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం కోరింది. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, కలెక్టరేట్ పరిపాలన అధికారి బీవీ.రాణికి వినతిపత్రం అందజేశారు. ఓపీఎస్ అమలుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, 2018 నుంచి రావాల్సిన డీఏ బకాయిలు చెల్లించాలని, జీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన కేసులు తొలగించాలని, తక్షణమే ఐఆర్ ప్రకటించాలని, హైకోర్టు విశ్రాంత జడ్జి ఆధ్వర్యంలో పీఆర్‌సీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.బాజీ, ఇతర నాయకులు పి.రామాంజనేయులు, కె.రాజేశ్వరరావు, సీహెచ్.కిరణ్, ఎం.ఉమామహేశ్వరరావు, డి.రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII OF 1951 క్రింద ఏర్పాటు చేయబడింది.

విశాఖపట్నం బ్రాంచ్, # 52-14-77/1, కొత్త రేసపువానిపాలెం, బుల్లయ్య కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530013. ఫోన్ : 0891-2747661 & 94908 24955, ఇ-మెయిల్ : vizag@apsfc.com

ISO APSFC

డిమాండ్ నోటీసు

టు,

1. **ఋణగ్రహీత :** (i) M/s. Averx డ్రగ్స్ Pvt. Ltd, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామినేని నాగేశ్వర్, రిజిస్టర్డ్ ఆఫీస్ & యూనిట్ ఆవరణ చిరునామా : ప్లాట్ నెం. 27A31A & 27A32, APIIC ఇండస్ట్రియల్ పార్క్, లాలం కోడూరు గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా-531061.
2. డైరెక్టర్లు/ష్యూరిటీలు/హామీదారులు/చట్టపరమైన వారసులు:

(i) శ్రీమతి బుర్రా ఉమారాణి, భర్త : శ్రీ బి. వెంకటేశ్వరరావు, నివాస ఫ్లాట్ నెం.జి2, శ్రీ నిలయం, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ-533003.

(ii) శ్రీమతి తిరుపతి ధనలక్ష్మి, భర్త : శ్రీ టి. అమృతరావు, నివాస ఫ్లాట్ నెం.302, సై ఆదిత్య అపార్ట్‌మెంట్స్, సందీపిని నగర్, గీతం కాలేజ్ రోడ్, ఎండాడ, విశాఖపట్నం-530045.

(iii) శ్రీ KVNS గోపాల రాజు, తండ్రి : శ్రీ వెంకట రామరాజు, డి.నెం.16-48, కొప్పులవారి వీధి, చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా-534460.

(iv) శ్రీ రామినేని నాగేశ్వర్, తండ్రి : శ్రీ ఆర్. సూర్యనారాయణ, హెచ్ నెం.1-71, బ్రాహ్మణ కోడూరు, పొన్నూరు, గుంటూరు జిల్లా-522214.

(v) శ్రీమతి నాగిరెడ్డి ఆదిలక్ష్మి, భర్త : శ్రీ ఎస్. రామ కృష్ణారావు (లేటు), నివాస డి.నెం.70-3-48/4, ఫ్లాట్ నెం.1A, శ్రీ హ్యాపీ హైట్స్, విద్యానగర్-1, రమణయ్యపేట, కాకినాడ-533005.

(vi) శ్రీమతి N.S.S.R. ధనలక్ష్మి, భర్త : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), కుమారి ఎన్. మణి భావన, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), శ్రీ N.V.V.సత్య సాయి, తండ్రి : శ్రీ N.R.V.V. శివ ప్రసాద్ (లేటు), ఫ్లాట్ నెం.24, ప్రతిభ స్కూల్ దగ్గర, సాయి అభిలాష్ నగర్, సామర్లకోట, కాకినాడ జిల్లా-533440.

డియర్ సర్/మేడమ్,

మీకు, M/s. Averx డ్రగ్స్ Pvt.Ltd కు మంజూరు చేసిన **టర్మ్ లోన్ రూ.535.00 లక్షలు & అదనపు టర్మ్ లోన్ రూ.213.00 లక్షలు (మొత్తం రూ.748.00 లక్షలు)** టర్మ్ లోన్ ను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు APSFC తో ఋణ ఒప్పందం యొక్క నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారు మరియు **తేది.30.11.2024 న** ఖాతా NPA గా పేర్కొనబడినది. **తేది.30.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,97,89,541/- (మూడు కోట్ల తొంభై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే).** SFC చట్టం, 1951 లోని సెక్షన్ 29 ప్రకారం APSFC **తేది.23.10.2025** న డిమాండ్ నోటీసును జారీ చేయబడినది. కొరియర్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఎక్‌నాలెడ్జ్‌మెంట్‌తో పంపిన నోటీసు ఈ క్రింది వ్యాఖ్యలతో డెలివరీ కాకుండా తిరిగి వచ్చినది. **"చిరునామాలో వ్యక్తి లేనందున".**

SFCs చట్టం 1951 యొక్క సెక్షన్ 29 ప్రకారం పైన పేర్కొన్న యూనిట్ మీద చర్యలు తీసుకుంటుందని APSFC తెలియపరచడమైనది మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన మొత్తం ఋణం, తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలెను, లేని యెడల SFCs చట్టం 1951లోని సెక్షన్ 29 ప్రకారం APSFC దిగువ పేర్కొన్న యూనిట్ యొక్క ఆస్తులపై తగిన చర్యలు తీసుకోబడుతుంది.

మార్ట్‌గేజ్ / హైపోథికేటెడ్ ఆస్తులు యొక్క వివరములు

1) అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, లాలం కోడూరు గ్రామం, APIIC ఇండస్ట్రియల్ పార్క్, సర్వే నెం. 77P, ప్లాట్ నెం.27A31A & 27A32 వద్ద సర్వే నెం.77P నందు విస్తీర్ణం 4050 చ॥మీ॥లు లేదా 4843.80 చ॥గ॥లలోని యూనిట్ భూమి మరియు భవనములు కలవు. **ఛార్జ్ యొక్క స్వభావం : ఫ్రీహోల్డ్ మార్ట్‌గేజ్**

2) **ప్లాంట్ అండ్ మెషినరీ :** ప్లాంట్ అండ్ మెషినరీ. **ఛార్జ్ యొక్క స్వభావం : హైపోథికేషన్**

సలహాలు దిగువ తెలుపబడినవి :

1) మరిన్ని వివరాల కొరకు పోస్టల్ అధికారులు మీకు పంపిన ఒరిజినల్ నోటీసు/కవర్‌ను దిగువ సంతకందారు నుండి సేకరించి, పూర్తి వివరాల కొరకు దరఖాస్తు చేసుకోవలెను మరియు

2) SFC చట్టం క్రింద తదుపరి చర్యలను నివారించడానికి పైన పేర్కొన్న నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు వడ్డీ మరియు ఖర్చులు మొదలైన వాటితో సహా మిగిలిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెను.

తేది : 10.12.2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

ఉత్సాహంగా 'రోలర్ స్కేటింగ్' పోటీలు

ప్రారంభోత్సవంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లు కేతన్‌గార్గ్, తేజ్‌భరత్, ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, తదితరులు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని వుడాపార్కు, శివాజీపార్కు స్కేటింగ్ రింక్‌ల వద్ద గత కొద్దిరోజుల నుంచి జరుగుతున్న జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం స్పీడ్ విభాగంలో పలువురు క్రీడాకారులు సత్తా చాటారు. అలాగే తొట్లకొండ వద్ద డౌన్‌హిల్ విభాగంలో పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారులు కొండ పైనుంచి కిందకు స్కేటింగ్ చేసి, ఔరా అనిపించారు. శివాజీపార్కు రింక్ వద్ద ఆర్టిస్టిక్ విభాగంలో పెయిర్ స్కేటింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

డౌన్‌హిల్ విభాగంలో పాల్గొన్న క్రీడాకారులు

పెయిర్ స్కేటింగ్‌లో..

★ వుడా పార్కులో జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలను మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ... క్రీడాకారులంతా ఒలింపిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ మాట్లాడుతూ... క్రీడలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడారు. కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు జె.సుధాకర్‌రెడ్డి, డి.భగీరథ్, థామస్‌చౌదరి, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈనెల 4 నుంచి 7 వరకు భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో విశాఖ క్రీడాకారులు ప్రతిభ చూపి, బహుమతులు గెలుచుకున్నారని విశాఖ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలాపు శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి కె.సంతోష్‌కుమార్ తెలిపారు. 50 కిలోల విభాగంలో కె.చంద్రశేఖర్(బంగారు), 56 కిలోలు - పి.హేమంత్‌కుమార్(బంగారు), 69 కిలోలు- బి.మణికుమార్(రజతం), 46 కిలోలు- ఎస్.తరుణ్‌తేజ్ (రజతం), 60 కిలోలు- కె.అశోక్‌కుమార్(రజతం), 74 కిలోలు- అనంత్(రజతం), 30 కిలోలు- మృదుల్(రజతం), 73 కిలోలు- జి.సత్తిబాబు (రజతం) ప్రతిభ చూపడంతో, మంగళవారం వారిని అభినందించారు.

విజేతలతో సంఘం సభ్యులు

విచారణ నివేదిక అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) ప్రసూతి విభాగంలో ఇటీవల చోటు చేసుకున్న శిశువు మృతి ఘటనపై వైద్యుల కమిటీ విచారణ పూర్తయింది. ఆ నివేదికను మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి కలెక్టర్‌కు పంపారు. తన బిడ్డ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకునే వరకు ఆసుపత్రిలోనే ఉంటానని బాధితురాలు ఉమాదేవి స్పష్టం చేశారు.

మహిళా పోలీసుల విధులపై దృష్టి

మాట్లాడుతున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహిళా పోలీసులకు పురుష పోలీసులతో సమానంగా విధులు కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నామని సీపీ శంఖబ్రతబాగ్చీ స్పష్టం చేశారు. మంగళవారం సూర్యాబాగ్ సమీప పోలీస్ బ్యారెక్స్ మైదానంలో మహిళా సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో సీపీ మాట్లాడారు. ఇన్నాళ్లు మహిళా పోలీసులు ఒకే రకమైన విధుల్లో ఉంటున్నారని, ఇకపై కంప్యూటర్ ఆపరేటర్లుగా, కేసుల దర్యాప్తులో ఉన్నతాధికారులకు సహాయకులుగా, సైబర్‌నేరాలు, డ్రగ్స్ నివారణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా, ఫిర్యాదుదారులకు కౌన్సెలింగ్ ఇచ్చేలా... తదితర విధులు అప్పగిస్తామన్నారు.

మెరైన్ పోలీసులకు నైపుణ్యాలపై శిక్షణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: మెరైన్ పోలీసుస్టేషన్‌ల ఆధునికీకరణలో భాగంగా రుషికొండ కోస్టల్ సెక్యూరిటీ పోలీసుస్టేషన్‌లో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పర్యవేక్షణలో 33 మంది పోలీసు సిబ్బందికి కమ్యూనికేషన్ నైపుణ్యాలపై మొదటి విడతగా మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోస్టల్ పోలీస్‌స్టేషన్లకు అందజేసిన నూతన కమ్యూనికేషన్ సెట్లను ప్రత్యేకంగా ప్రదర్శించి పనితీరు, సాంకేతిక సామర్థ్యాలను వివరించారు. డీఐజీ గోపీనాథ్‌జెట్టి మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాల్లో అత్యవసర సమయాలు, విపత్తులు, నిఘా కార్యకలాపాల్లో సత్వర సమాచార మార్పిడి వంటి ముఖ్యాంశాల ఆవశ్యకతను తెలియజేశారు. మెరుగైన సమాచార వ్యవస్థ ద్వారా తీరాల భద్రతను పటిష్ఠం చేయడంలో మెరైన్ పోలీసులు కీలకపాత్ర వహించాలన్నారు. ఆయా విభాగాల ఎస్పీ జి.సూర్యకుమార్, అదనపు ఎస్పీ మధుసూదన్‌రావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి

భర్త కళ్లెదుటే భార్య దుర్మరణం

గురుద్వారా, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం అక్కయ్యపాలెం కూడలి వద్ద చోటుచేసుకుంది. ఆ వివరాలిలా ఉన్నాయి. భార్యభర్తలు ఎం.రత్నాకర్, ఎం.జయశ్రీ(64) అక్కయ్యపాలెం నరసింహనగర్‌లో నివాసముంటున్నారు. భర్త ప్రైవేటు సెక్యూరిటీ విభాగంలో, భార్య డాక్‌యార్డులో విశ్రాంత ఉద్యోగులు. వైద్య పరీక్షల నిమిత్తం ఉదయం వీరిద్దరూ ద్విచక్రవాహనంపై శాంతిపురంలో ల్యాబ్‌కు వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వస్తుండగా అక్కయ్యపాలెం సిగ్నల్ కూడలి దాటి కుడి చేతి వైపు తిరుగుతుండగా వెనుక నుంచి లారీ ఢీకొంది. దీంతో వీరిద్దరూ రోడ్డుపై పడిపోయారు. జయశ్రీ తలకు తీవ్రగాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రత్నాకర్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. ఆయన కళ్లెదుటే భార్య మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. నాలుగోపట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వాణిశ్రీ లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జయశ్రీ (పాతచిత్రం)

'క్లాసిక్ గోల్ఫ్'లో సత్తా

ఆదిత్‌కు జ్ఞాపిక అందిస్తున్న నిర్వాహకులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖకు చెందిన క్రీడాకారుడు వీరమాచినేని ఆదిత్ ఐటీసీ క్లాసిక్ గోల్ఫ్ కోర్స్‌లో ఇండియా జూనియర్ బాయ్స్ ఛాంపియన్ షిప్-2025ను సొంతం చేసుకున్నాడు. ఇటీవల హరియాణా రాష్ట్రంలో పోటీలు ముగిశాయి. మంగళవారం ఆదిత్‌ను సింహాద్రి టీఎంటీ ఎండీ బండి సురేష్‌కుమార్, డైరెక్టర్ వీవీ కృష్ణారావు అభినందించారు.

అదుపుతప్పి బస్‌స్టాప్‌ను ఢీకొట్టిన జీవీఎంసీ వాహనం

మాధవధార, న్యూస్‌టుడే: జాతీయ రహదారి కంచరపాలెం వద్ద మంగళవారం తెల్లవారుజామున వ్యర్థాలను తరలించే జీవీఎంసీ వాహనం అదుపు తప్పి బస్‌స్టాప్‌ను ఢీకొట్టడంతో ఒకరు దుర్మరణం చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం తెల్లవారుజామున జీవీఎంసీకి చెందిన వ్యర్థాలను తరలించే వాహనం తాటిచెట్లపాలెం నుంచి ఎన్ఏడీకి వెళ్తుండగా, కంచరపాలెం వద్దకు రాగానే అదుపు తప్పి పక్కనే ఉన్న బస్‌స్టాప్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బస్‌స్టాప్ వద్ద దిమ్మెపై నిద్రిస్తున్న షేక్ బకారి (34) అక్కడికక్కడే మృతి చెందగా, పక్కనే ఉన్న అతని స్నేహితుడు రాకేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో బస్‌స్టాప్‌లో ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. అతి వేగం, నిద్రమత్తుతోనే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కుమార్‌ను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

★ మృతుడు షేక్ బకారి కంచరపాలెం వద్ద ఉన్న వాడపేటలో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య వెంకటలక్ష్మి, 8 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. బకారి రోడ్డు పక్కనున్న కాగితాలు, ప్లాస్టిక్ సీసాలు సేకరించి విక్రయిస్తూ జీవనం సాగిస్తుంటాడు.

బస్‌స్టాప్ వద్ద ప్రమాద దృశ్యం

షేక్ బకారి (పాతచిత్రం)

ఆర్థిక లావాదేవీల వల్లే మహిళ హత్య

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 6వ తేదీన జరిగిన మహిళ హత్యకు ఆర్థిక లావాదేవీలు, బెదిరింపులే కారణమని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ వెల్లడించారు. ఆ వివరాలిలా.. జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ లక్ష్మీనగర్‌కు చెందిన వనుము శ్రీనివాసరావు(42)కు ఎనిమిది నెలల క్రితం విజయనగరానికి చెందిన ఆళ్ల దేవి(35)తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో వారిద్దరూ పాత గోశాల సమీప సూర్యకాంతం లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్‌లో భార్యాభర్తలమని చెప్పుకొని అద్దెకు దిగారు. అంతకు ముందు దేవి.. అందంగా కనిపించాలని విగ్, ఐబ్రోస్ కోసం రూ.3లక్షలు, స్మార్ట్‌ఫోన్‌కు రూ.50వేలు, బంగారానికి రూ.4.50 లక్షలు, స్థలం కొనుగోలుకు రూ.27లక్షలు శ్రీనివాసరావు ఖర్చు చేశారు. ఇదిలా ఉండగా శ్రీనివాసరావు తన స్నేహితులతో కలిసి రైస్ పుల్లింగ్ నాణేల వ్యాపారం పేరిట నగరానికి చెందిన డాక్టర్ ప్రియాంకను మోసం చేయగా ఆమె ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసులో అతడు జైలుకెళ్లాడు. సంబంధిత కేసులో డాక్టర్ ప్రియాంకకు దేవి సాయం చేసిందని శ్రీనివాసరావు ఆమెపై కక్ష పెంచుకున్నాడు. అతడు జైలు నుంచి వచ్చాక.. తనకు రూ.30లక్షలు ఇవ్వాలని, లేకుంటే ఇద్దరమూ సన్నిహితంగా ఉన్న ఫొటోలు మీడియాకు విడుదల చేస్తానని దేవి బెదిరించింది. ఈ క్రమంలోనే ఈ నెల 6వ తేదీన ఇద్దరి మధ్య తగాదా జరిగింది. ఆ కోపంలో శ్రీనివాసరావు దేవిని ఇనుప కుర్చీతో తలపై గట్టిగా మోదాడు. తర్వాత చాకుతో మెడపై పొడిచి పారిపోయాడు. పోలీసులు ఆమెను కేజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించింది. మృతురాలి సోదరి కుమార్తె గంతకోరు అశ్విని ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసి పరారైన నిందితుడిని 24గంటల్లో పట్టుకుని కోర్టులో హాజరుపర్చారు. ఆ మేరకు న్యాయమూర్తి నిందితుడికి రిమాండ్ విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

వనుము శ్రీనివాసరావు (పాతచిత్రం)

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక ఋణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

Running Ladies Hostel for Rent with Furniture. Sankaramatham Area, Nr. GVMC High School, Vizag. Cont.: 9393454558.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

LAND FOR SALE
M/S. ANNADATA AGRO FARMS (P) LTD, # 8-2-293, 3rd Floor, Road No. 55, Jubilee Hills, Shaikpet, Hyderabad, Telangana - 500033 offered for sale at Visakhapatnam District, Seethammadhara Mandal, Visakhapatnam Village, TS. No. 78 Part approximately 1767 Sq.Yds @ BEST PRICE.
9642751129

PLOT FOR SALE

MADHURAWADA

275 Sq.Yds. West Facing VUDA Plot for Sale at Kommadi, Madhurawada. Contact Phone Number: 9966377799.

LEASE/ RENT

GENERAL

Rent / Lease 2000 Sft Commercial Space on 3rd Floor MVP Double Road, Close to Isukathota (Jn.) Genuine Parties. 9818509465.

JOBS

Wanted Chartered Certified Accountant or Chartered Accountant for BVK With 2Years Experience in Financial Accounting. Apply on or Before 14-12-2025. Mail: bvkvsp@gmail.com. Contact Phone Number: 90146 46936.

Urgently Required Marketing Staff for Fixed Salary. Age: 35-. Contact Phone Number: 9966145139.

Experienced Well Estd. Corporate Company for their Vizag Branch Ex-Serviceman. Best Opportunity for Manager Customer Care-2, Assistant Manager-2, Age: 35+, Exp. Ex-Service/Retd. Pvt. or Govt. Package: 6-8 Lack P.A. Contact: 8555968393, 7207744599.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు
NIFS-PM PALEM, VIZAG
✆ 88855 14355
92997 52543

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్ M/F (200) కావలెను. జీ॥ 18-40K + Inc. Contact Ph: 9804454445, 9989360902.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ: 20k. ✆ 89776 39662,89776 39663.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు అపార్ట్‌మెంట్ హౌస్ ప్లాట్ సేల్స్ ప్రమోషన్ చేయుటకు అనుభవం గల యువకులు కావలెను. అమృతపురం వైజాగ్. ✆ 9347756501.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

మా ఆఫీసులో పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ, టెలీకాలింగ్, రిసెప్షనిస్టు, సిస్టం ఆపరేటర్, సూపర్‌వైజర్స్ లాజిస్టిక్స్. ✆ 8341177761, 9063222817.

మీ ఆఫీస్/ఫ్యాక్టరీ కొరకు సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ స్టాఫ్ or కాంట్రాక్ట్ లేబర్ కొరకు. Contact Phone: 9603722786. www.arabia consultancyservices.com

కళాసీలు & కౌంటర్ సేల్స్ మెన్స్ (Q: ఇంటర్/ డిగ్రీ వ॥ 30 సం॥లోప) కావలెను. భువనేశ్వరి పెయింట్స్ & హార్డ్‌వేర్ మర్రిపాలెం, వైజాగ్. ✆ 9703009555.

మణిరాజ్ ఎలక్ట్రోమొబైల్స్ షోరూం కొరకు సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్, వెల్డర్స్, ఎలక్ట్రికల్ వెహికల్ టెక్నీషియన్స్/పెట్రోల్ మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. 7780234274, 7997638005.

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ కావలెను. Qul: ఇంటర్/ డిగ్రీ. జీ॥ 8K, 9AM-6PM. Contact: 9848577745 / 9666694545.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. Contact Ph: 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 రాజు వెడ్స్ రాంబాయి
స్క్రీన్-2 - ఆంధ్ర కింగ్ తాలూకా

రేపు కలపాకలో ఉచిత కంటి వైద్య శిబిరం

కలపాక(పరవాడ), న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం కలపాక రామాలయం వద్ద గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సీఎస్ఆర్ అధికారులు ప్రకటనలో, శివమోగిని మంగళవారం తెలిపారు. శంకర్ ఫౌండేషన్‌కు చెందిన కంటి వైద్య నిపుణులు రోగులకు కంటి వైద్య పరీక్షలు చేస్తారని, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కొమటి వీధిలో వారం రోజులుగా చెత్త పేరుకుపోయి దోమల బెడద పెరుగుతోంది. -పి.వెంకటేష్, సబ్బవరం ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.అనంతరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: మల్లునాయుడుపాలెం ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. -కోటన రామునాయుడు, మల్లునాయుడుపాలెం ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. -వి.ఆనందరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: నాయుడుతోట-వేపగుంట రిజర్వాయరు రహదారిలో గోతులతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. -రాజేశ్వరరావు, నాయుడుతోట ✓: ఈ రహదారి విస్తరణ విషయమై ప్రతిపాదనలున్నాయి. కొద్దిరోజుల్లో అభివృద్ధి చేస్తాం. -శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం లంకెలపాలెం నుంచి అసకపల్లి వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. గుంతల వల్ల తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాం. -నాగేశ్వరరావు, లంకెలపాలెం ✓: మీ ప్రాంత రహదారిని త్వరలో అభివృద్ధి చేస్తాం. -లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బీ

ప్రతిభకు ఎన్టీపీసీ ప్రోత్సాహం...

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం ఏటా చదువులో రాణించే విద్యార్థులకు ఉపకారవేతనం, ప్రశంసాపత్రాలు అందించి ప్రోత్సహిస్తోంది. గతేడాది 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పది, ఇంటరు చదివి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి బాలికలు, దివ్యాంగులు తదితర కేటగిరీల్లో 61మందికి ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున మొత్తం రూ.1.83 లక్షలు సమకూర్చింది. ఈనెల 6వ తేదీన ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ సంబంధిత ఉపకారవేతనాలను అందించారు. ఈ సందర్భంగా పలువురి మనోగతం వారి మాటల్లోనే...

పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతేడాది ఇంటర్ బైపీసీ చదివి 959 మార్కులు సాధించా. పరవాడలో నివాసం ఉంటున్నాం. తండ్రి ఆనంద్ దువ్వాడలోని రెడ్డీస్ కంపెనీలో ఉద్యోగి. తల్లి దుర్గాదేవి గృహిణి. ఎన్టీపీసీ ఉన్నత్ ఉపకారవేతనం పొందడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. అధ్యాపకుల ప్రోత్సాహం వల్ల గీతం కళాశాలలో బి.ఫార్మసీలో ఉచిత సీటు వచ్చింది. ప్రస్తుతం అక్కడ తొలి ఏడాది చదువుతున్నా. ఎన్టీపీసీ యాజమాన్యం పరవాడ కళాశాలకు భవనాలు, ల్యాబ్, ఫర్నిచర్ తదితర వసతులు సమకూర్చడం నా లాంటి విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం. -మల్లెల తేజస్వి

స్వగ్రామం చీమలాపల్లి. తండ్రి లక్ష్మణరావు తాపీమేస్త్రి. తల్లి లక్ష్మి బ్రాండిక్స్‌లో పని చేస్తున్నారు. పరవాడ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్య అభ్యసించి గతేడాది పదోతరగతి పరీక్షల్లో 585 మార్కులు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఎంపికయ్యా. ఎన్టీపీసీ యాజమాన్యం అందించిన ప్రోత్సాహంతో మున్ముందు చదువులో మరింత రాణిస్తా. -మామిడి శివరంజనిదేవి

మాది లంకెలపాలెం. తండ్రి భూపతిరెడ్డి వెల్డర్. తల్లి తేజశ్విని కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో విద్య అభ్యసించి గతేడాది పది పరీక్షల్లో 586 మార్కులు సాధించా. ప్రస్తుతం నూజివీడు ట్రిపుల్ ఐటీలో చదువుతున్నా. ఎన్టీపీసీ ఉపకార వేతనం రూ.3వేలు అందుకోవడం ఆనందంగా ఉంది. ప్రతిభ గల పేద విద్యార్థులను ఎన్టీపీసీ ప్రోత్సహించడం వల్ల మున్ముందు మరింత కష్టపడి చదివి మరిన్ని ఉపకారవేతనాలు సాధిస్తా. ఈ ఉపకారవేతనాన్ని పుస్తకాలు తదితర విద్యా సామగ్రి కొనడానికి వినియోగిస్తా. -కె.ప్రవీణ్‌కుమార్

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

ప్రచార గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో గుండు అప్పలరాజు, నిర్వాహకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు పేర్కొన్నారు. వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక మానసిక ఆరోగ్యంపై ప్రచార గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బాబిన్యుక్ నెట్ డీసీఏ పరిధిలోకెళ్లి చెందిన లివ్ లవ్ లాఫ్ ఫౌండేషన్, హెచ్ఎస్‌బీసీ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో పెందుర్తి, ఆనందపురం, సింహాచలం ప్రాంతాల్లో మానసిక ఆరోగ్యంపై విస్తృత అవగాహన, ప్రచారం కల్పించేందుకు సన్నాహాలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, వాసవ్య మహిళా మండలి తరఫున ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.రామారావు, కో-ఆర్డినేటర్ వై.గోవింద్, కౌన్సిలర్ మూర్తి, సూపర్‌వైజర్ హేమ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో శ్రీనివాసుడిని దర్శించుకున్న ఆయనకు రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అధికారులు ప్రసాదం అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ అయితి సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర ప్రయాణం

దర్పణం

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ పారిశ్రామిక ప్రాంతంలో వ్యాన్లపై నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులతో పాటు కూలీలను తరలిస్తున్నారు. నిత్యం ఎన్టీపీసీ, ఫార్మాసిటీ తదితర వాటికి కార్మికులను పదుల సంఖ్యలో ఇలా ప్రమాదకరంగా తీసుకెళ్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఫుట్‌బాల్ పోటీల విజేత విశాఖ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో వైఎస్ఆర్ కడప జట్టుపై సత్తా చాటి విశాఖ జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డీఈవో ఎల్.చంద్రకళ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు.★ బాలికల విభాగంలో విశాఖ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.

బాలుర విభాగంలో విజేతగా నిలిచిన విశాఖ జట్టుకు కప్పు అందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

క్రీడోత్సాహం

పోటీలను ప్రారంభిస్తున్న ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానం వేదికగా సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మండలస్థాయి గ్రామీణ క్రీడా పోటీలు మంగళవారం జరిగాయి. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ ఈ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికి తీయడానికి ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులంతా చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం బాలుర, బాలికల విభాగాల్లో ఈ పోటీలు రసవత్తరంగా సాగాయి. సాయంత్రం విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు, హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎం.నాయుడు, పరిశీలకులు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే

★ ఖోఖో బాలికల విభాగంలో తానాం గురుకులం, లంకెలపాలెం; బాలుర విభాగంలో లంకెలపాలెం, లేమర్తి పాఠశాలలు ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచాయి.

★ కబడ్డీ బాలికల విభాగంలో లంకెలపాలెం, తానాం గురుకులం; బాలుర విభాగంలో పెదముషిడివాడ, లంకెలపాలెం వరుస స్థానాల్లో విజయం సాధించాయి.

★ త్రోబాల్ బాలికల విభాగంలో పినమడక, పరవాడ పాఠశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.

★ వాలీబాల్ బాలుర విభాగంలో లంకెలపాలెం, పెదముషిడివాడ పాఠశాలలు వరుస స్థానాల్లో విజయం సాధించాయి

★ షాట్‌పుట్ బాలుర విభాగంలో కె.కార్తీక్ (పరవాడ), బాలికల విభాగంలో కె.దివ్య (తానాం గురుకులం), లాంగ్ జంప్ బాలుర విభాగంలో కె.కార్తీక్ (పరవాడ), బాలికల విభాగంలో జె.సంధ్య (లంకెలపాలెం), 800 మీటర్ల బాలుర పరుగు పోటీలో ఆర్.అఖిల్ (లంకెలపాలెం), బాలికల పోటీలో లలిత బోద్రా (ఇస్లాంపేట), 200 మీటర్ల బాలుర పరుగు పోటీలో సీహెచ్ చరణ్ తేజ (లంకెలపాలెం), బాలికల పోటీలో జె.సంధ్య (లంకెలపాలెం) ప్రథమ స్థానాల్లో నిలిచారు.

బాలికల కబడ్డీ పోటీలో...

★ 400 ఇంట్ 100 రిలే బాలికల విభాగంలో తానాం; బాలుర విభాగంలో లంకెలపాలెం ప్రథమస్థానాల్లో నిలిచాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో సత్ఫలితాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని అనకాపల్లి జిల్లా వ్యవసాయాధికారి ఎం.ఆశాదేవి అన్నారు. ఆమె పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం సబ్బవరం మండలం అమృతపురం గ్రామంలో పొలాలను పరిశీలించి మాట్లాడారు. రబీ సీజన్‌కు అవసరమైన విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం సేకరిస్తామని ఆమె తెలిపారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి సంబంధించిన ఫిర్యాదులుంటే మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలన్నారు. సబ్బవరం మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమృతపురంలో కూరగాయల సాగును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి తదితరులు

మహాసభల విజయవంతానికి పిలుపు

పరవాడ, న్యూస్‌టుడే: ఈనెల 31వ తేదీన జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు గనిశెట్టి సత్యనారాయణ తదితరులు కోరారు. ఈమేరకు పరవాడలో మంగళవారం సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు, ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ ప్రతినిధులు వెంకటలక్ష్మి, వరలక్ష్మి, ఉమా, రమాదేవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గుత్తేదారుల ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ గుత్తేదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ బుధవారం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జీవీఎంసీ గుత్తేదారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సంజీవరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.400కోట్లకుపైగా బకాయిలు ఉన్నా... అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆందోళనలకు నిర్ణయించామని, అవసరమైతే టూల్ డౌన్ చేస్తామని పేర్కొన్నారు.

ప్రజల్లో అవగాహనతోనే నేరాల నియంత్రణ

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

పరవాడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ అన్నారు. స్థానిక జేఎన్ ఫార్మాసిటీలోని వసుధ ఫార్మా కంపెనీలో మంగళవారం సైబర్‌నేరాలు, రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరస్థులు ఎప్పటికప్పుడు మోస పద్ధతులు మార్చుకుంటున్నారని ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారానే నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకరించాలన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు తప్పకుండా వినియోగించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. సీఐ మల్లికార్జునరావు, వసుధ కంపెనీ ప్రతినిధులు కె.వి.ఎస్.ఎన్.రాజు, దీప్‌సింగ్ ఉపాధ్యాయ, శ్రీనివాసరాజు, హర్ష, శర్మ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపై కన్నేశారు..

సబ్బవరం న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురం సచివాలయం పక్కనే ఉన్న కొండను కొంతమంది నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడి కొండను తవ్వేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రోడ్డుకు పడిన గుంతల పూడ్చివేత పేరిట భారీగా తవ్వేస్తూ రూ. లక్షల్లో ఆర్జిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతోనే ఇదంతా జరుగుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుని అక్రమ తవ్వకాలను నియంత్రించాలని కోరుతున్నారు.

అమృతపురంలో తవ్వేసిన చోట ఇలా..

లోపల వాహనాల పార్కింగ్ వల్ల ఎండలో వేచి ఉన్న ప్రయాణికులు

బస్‌షెల్టర్ ఉన్నా లేనట్లే..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఊటగెడ్డ కూడలిలోని బస్‌షెల్టర్ ద్విచక్ర వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారింది. ఇతర ప్రాంతాలకు, కంపెనీలకు బస్సులపై వెళ్లేవారు తమ ద్విచక్రవాహనాలను షెల్టరులోపల పార్కింగ్ చేయడంతో ప్రయాణికులు షెల్టర్ బయట ఎండలో వేచి ఉండాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అంగన్‌వాడీలకు, ఏఎన్ఎంలకు అవగాహన

మాట్లాడుతున్న ఎంపీడీవో పద్మజ

సబ్బవరం, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా ప్రజలను హడలెత్తిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని సబ్బవరం ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. ఈ మేరకు సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంబంధిత వ్యాధి లక్షణాలు వివరించి అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికైనా ఈ వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. సీడీపీవో లలితకుమారి, గుల్లేపల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తనయుడు రంగనాథ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులు మంగళవారం పరవాడ బీసీ కాలనీ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. మండల జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పంచకర్ల ప్రసాదు, సర్పంచి సిరపురపు అప్పలనాయుడు వీటిని విద్యార్థులకు అందజేశారు. అనంతరం పరవాడ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చింతకాయల ముత్యాలు, బొద్దపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

పుస్తకాలు అందజేస్తున్న కూటమి నాయకులు

బాల్య వివాహాలను అరికడదాం

సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో లలితకుమారి

సబ్బవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టి చిన్నారులకు బంగారు భవిష్యత్తు అందించాలని సబ్బవరం సీడీపీవో వి.లలితకుమారి అన్నారు. బాల్యవివాహాలపై ఈనెల 4 నుంచి ప్రారంభమైన అవగాహన కార్యక్రమాలు 100రోజులపాటు కొనసాగుతాయని అన్నారు. ఇందులో భాగంగా రావులమ్మపాలెం జెడ్పీహైస్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షకురాలు వై.ఇందిర, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీపురంలో శ్రీవిద్యా ఉపాసన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం దేవీపురంలో గడచిన నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీవిద్యా ఉపాసన శిక్షణ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన 22 మంది భక్తులు హాజరై శ్రీవిద్యా ఉపాసన సాధన చేస్తున్నారు. కళావాహన, కార్యసిద్ధి గణపతికి పంచామృతాభిషేకాలు, శ్రీసూక్త మహాలక్ష్మీ హోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీచక్రాన్ని పుష్పాలతో అలంకరించి జ్యోతులు వెలిగించారు. గురుమాత అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.రాధ, కందర్ప రమ భక్తులకు శిక్షణ ఇచ్చారు.

పూజల్లో పాల్గొన్న విదేశీ భక్తులు

చిన్నారి వైద్యానికి చేయూత

ఆర్థిక సాయం అందిస్తున్న బంగారమ్మతల్లి సేవా సమితి నిర్వాహకులు వెంకట్రావు తదితరులు

సబ్బవరం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం ఖండివరం గ్రామానికి చెందిన గేదెల రామునాయుడు కుమార్తె 18 నెలల వయసు గల లావణ్య అనారోగ్యంతో బాధపడుతోంది. వ్యాధి నయం కావడానికి రూ. లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో పేద కుటుంబం తల్లడిల్లింది. ఈ విషయం తెలుసుకున్న సబ్బవరం మండలం పెదనాయుడుపాలేనికి చెందిన బంగారుతల్లి సేవా సమితి ప్రతినిధి సింగంపల్లి వెంకటరావు, గాజువాక దయాల్‌నగర్‌కు చెందిన ఆర్క ఫౌండేషన్ ట్రస్టుకు చెందిన జయేంద్ర, రాము స్పందించారు. రూ.1,85,289 మొత్తాన్ని కారుణ్య తల్లిదండ్రులకు అందించారు. ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులు సత్యనారాయణ, నగేష్, ప్రవీణ్‌కుమార్, రవికుమార్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

సిరుల స్వామికి వైభవంగా సహస్రనామార్చన

పూజలందుకున్న స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి మంగళవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

సంప్రదాయబద్ధంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు బి.సత్య శ్రీనివాస్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో అర్చకులు, సిబ్బంది అప్పన్న స్వామి ఆలయాన్ని నీటితో శుభ్రం చేశారు. పూజా సామగ్రి, పాత్రలను పరిశుభ్రం చేశారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నేపథ్యంలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు. కార్యక్రమం అనంతరం యథావిధిగా దర్శనాలు కల్పించారు.

ఎట్టకేలకు రహదారి పనులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం-వెంకన్నపాలెం మార్గం నుంచి సబ్బవరం-కొత్తవలస రోడ్డును కలుపుతూ గొట్టివాడ, అంతకాపల్లి, రావులమ్మపాలెం మీదుగా వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమైంది. ఈ రోడ్డు దుస్థితిపై గతంలో 'ఈనాడు'లో వెలువడిన కథనాలకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్పందించారు. రూ.1.96 కోట్లు మంజూరు చేయించి ఇటీవల రావులమ్మపాలెంలో జరిగిన 'మన పల్లె మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఈ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సకాలంలో పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఆ నిర్మాణ పనుల్లో భాగంగా తుప్పలు, ముళ్ల చెట్లు తొలగించే ప్రక్రియ ఆరంభించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రావులమ్మపాలెం మార్గంలో తుప్పలు తొలగిస్తున్న దృశ్యం

ఉరేసుకుని ఆటో డ్రైవర్ మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధురవాడ ఎన్టీఆర్ కాలనీలో ఓ ఆటోడ్రైవర్ ఉరి వేసుకుని మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. మిధిలాపురి వుడా కాలనీ దరి ఎన్టీఆర్ కాలనీలో ఆటో డ్రైవర్ కిల్లాన జయరాజ్ (29), భార్య సంధ్యారాణి, కుమారుడితో కలిసి నివాసముంటున్నాడు. చాలా కాలంగా వుడా కాలనీ ప్రధాన రహదారి పక్కన బడ్డీ పెట్టుకుని చికెన్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల జీవీఎంసీ యంత్రాంగం వుడా కాలనీలో బడ్డీలు తొలగించడంతో ఉపాధి కోల్పోయాడు. దీంతో కొద్ది రోజులుగా అద్దె ఆటో నడుపుతున్నా కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం వచ్చేది కాదు. ఇల్లు గడవడం కష్టతరంగా మారింది. డిగ్రీ పరీక్షలు రాసే నిమిత్తం అతని భార్య కొంత కాలంగా అక్కయ్యపాలెంలోని పుట్టింట్లో ఉంటోంది. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని జయరాజ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

21వ వర్ధంతి

పరవాడ పులిబిడ్డ, నియోజకవర్గ ప్రియతమనేత, అలుపెరగని రాజకీయ దురంధరులు, పరవాడ ప్రాంత చరితార్థ విశిష్ట నాయకులు, మాజీ శాసనసభ్యులు, మా భవితకు బంగారు బాటలు వేసిన శ్రీ పయిల అప్పలనాయుడు గారు పరమపదించి 21 సం॥లు గడిచిననూ మీ మధుర స్మృతులు మరువలేనివి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

స్వర్గీయ కీ॥శే॥ పయిల అప్పలనాయుడు గారు
(నాయుడుబాబు)
Ex. M.L.A., పరవాడ
జననం 31-3-1946
మరణం 10-12-2004

భార్య: పయిల జయలక్ష్మి
మాజీ మండలాధ్యక్షురాలు

కుమారులు - కోడళ్లు: పయిల అప్పారావు B.E., EX. సర్పంచ్, పరవాడ - నీలిమ
పయిల శ్రీనివాసరావు B.Sc., B.L., - వెంకట పద్మలక్ష్మి
YSRCP రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల, పాయకరావుపేట పరిశీలకులు & MPTC, పరవాడ MPP., పరవాడ

కుమార్తె: రాజాన ప్రభావతి అల్లుడు: రాజాన రామారావు Dy. E.E. VMRDA (Rtd.)

మనుమలు, మనుమరాండ్రు : సాత్విక అక్షిత, యామిని జయసింధు, సాయి అప్పలనాయుడు, వినమ్ర వర్షిత, వినోద్ కుమార్, శ్వేత, హరీష్‌కుమార్, జ్యోతి
మునిమనుమలు : నిహాన్స్‌రామ్, హిమాన్స్ రామ్, దక్షిత్‌రామ్
మునిమనుమరాలు : దర్శిక శివాన్విప్రభ

మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

(c) eenadu

భీమిలి

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- మఫ్టీ పోలీస్
రామబ్రహ్మ- అమర కావ్యం
తాతా- రాజు వెడ్స్ రాంబాయి
సప్తగిరి- ఆంధ్ర కింగ్ తాలూకా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పద్మనాభం, న్యూస్‌టుడే: ఆర్‌డీఎస్‌ఎస్ వ్యవసాయ ఫీడర్ పనుల నిమిత్తం రేవిడి సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఎ.జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపురం, మజ్జిపేట, కోరాడ, అన్నంపేట, గెద్దపేట, భద్రయ్యపేట, సుంకరిపేట, లింగన్నపేట, బొత్తపేట, బుద్ధిపేట, బీటర్, తాళ్లవలస గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

బోని రోడ్డులో లారీ, ద్విచక్రవాహనం ఢీ: ఇద్దరికి గాయాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం-బోని రోడ్డులో పొడుగుపాలెం దొంతల వారి కళ్లాలు సమీపంలో మంగళవారం సాయంత్రం లారీ-ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల వివరాల ఇలా.. మధురవాడ బక్కన్నపాలెం ప్రాంతానికి చెందిన శ్యామలరావు ద్విచక్రవాహనంపై పద్మనాభం వెళ్లారు. తిరిగి వస్తుండగా పొడుగుపాలెం దొంతలవారి కళ్లాలుకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో వాహనం నడుతున్న శ్యామలరావుకి, వెనుక కూర్చొన్న హరిబాబుకి తీవ్రగాయాలయ్యాయి. ఇరువురిని 108 వాహనంలో మారికవలసలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు రాకపోకలను క్రమబద్ధీకరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, పీఎంపాలెం, న్యూస్‌టుడే: ?: బక్కన్నపాలెం(మధురవాడ)లో కొన్ని వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. – స్థానికులు ✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – గాయత్రి, విద్యుత్ ఏఈ

?: పీఎంపాలెం పరిధి జీవీఎంసీ లేఅవుట్ దగ్గర కాలువలు అధ్వానంగా ఉన్నాయి. – లేఅవుట్ వాసులు ✓: కాలువల శుభ్రత చర్యలు తీసుకుంటాం. – సాయికుమార్, శానిటరీ అధికారి

?: వైఎస్సార్‌లేఅవుట్ (ఎండాడ) దారిలో విద్యుద్దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. – పోలరాజు. ✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం. – సాయిరాం, విద్యుత్ ఏఈ.

?: సాగర్‌నగర్ కూడలిలో ట్రాఫిక్ పోలీసులు లేక వాహనాలు నిలిచిపోతున్నాయి. – చిన్నారావు, స్థానికుడు. ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. – ప్రభాకర్, ట్రాఫిక్ సీఐ

?: బక్కన్నపాలెం (మధురవాడ) నుంచి రేవళ్లపాలెంకి వెళ్లే దారి గతుకులమయంగా ఉంది. – రేవళ్లపాలెం వాసులు. ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

?: ఓజోన్ వ్యాలీ (మధురవాడ) రోడ్డు గుంతలమయంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – శ్రీకాంత్ వర్మ ✓: నెల రోజుల్లో తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ.

గతమెంతో ఘనం.. నేడు దయనీయం..

పద్మనాభం, న్యూస్‌టుడే: ఎందరో బ్రిటిష్ పాలకులు, మంత్రులు, అధికారులకు ఆతిథ్యమిచ్చిన పద్మనాభంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం నేడు దయనీయ స్థితిలో దర్శనమిస్తోంది. బ్రిటిష్ కాలం నాటిది కావడంతో దీనికి ఎంతో ఘన చరిత్ర ఉంది. అప్పట్లో బ్రిటిష్ అధికారులు భీమునిపట్నం ఓడరేవులో వ్యాపార కార్యకలాపాలు సాగించే సమయంలో ఇక్కడి అతిథి గృహాన్ని విడిది కేంద్రంగా వినియోగించే వారని పెద్దలు చెబుతారు. పద్మనాభం-విజయనగరం మార్గంలో సుమారు రెండు ఎకరాల సువిశాల ప్రాంగణంలో రెండు గదులతో ఉండేది. మొదట్లో రోడ్లు భవనాల శాఖ నిర్వహించగా ప్రస్తుతం స్థానిక మండల పరిషత్ ఆధీనంలో ఉంది.

నిర్మానుష్యంగా పద్మనాభం జిల్లా పరిషత్ అతిథి గృహం

ఒకప్పుడు సందడే.. సందడి..: ఒకప్పుడు ఈ అతిథి గృహం ప్రాంగణం సభలు, సమావేశాలు, వన భోజనాలు వంటి కార్యక్రమాలతో నిత్యం సందడిగా ఉండేది. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ అతిథి గృహాన్ని పూర్తిగా తొలగించి నూతన భవనం నిర్మించింది. తర్వాత కాలంలో నిర్వహణను పట్టించుకోకపోవడంతో ఇక్కడ కార్యక్రమాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. ఎప్పుడో రాజకీయ పార్టీల సమావేశాలు తప్పితే పూర్వపు సందడి కరవైంది. ఒక ఉద్యోగి సైతం అప్పట్లో అతిథి గృహంలో నిరంతరం అందుబాటులో ఉండేవారు.

ఆదర్శంగా తీర్చిదిద్దాలని..: 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన తెదేపా హయాంలో పద్మనాభం అతిథి గృహాన్ని జిల్లాలోనే ఆదర్శ అతిథి గృహంగా తీర్చిదిద్దుతామని నాటి విద్యాశాఖ మంత్రిగా గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ మేరకు కొంతమేర నిధులు మంజూరు కావడంతో చుట్టూ రక్షణ గోడ నిర్మించారు. అతిథి గృహం ముందు ఫౌంటెయిన్ పెట్టడానికి ఏర్పాట్లు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రవేశ ద్వారానికి పార్టీ రంగులు తప్ప కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. 2022 డిసెంబరులో సీఎండీఎఫ్ నిధులు రూ.46 లక్షలతో సామాజిక భవనం నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఆ భవనం పిల్లర్ల నిర్మాణ దశలో నిలిచిపోయింది. కూటమి హయాంలో ఆ భవనానికి స్లాబు వేసి వదిలేశారు. దీంతో అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ఇప్పటికైనా ఎంతో ఘన చరిత్ర కలిగిన అతిథి గృహానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా నాయకులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అసంపూర్తిగా సామాజిక భవనం

సిరుల స్వామికి వైభవంగా సహస్రనామార్చన

స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి మంగళవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

సంప్రదాయబద్ధంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు బి.సత్య శ్రీనివాస్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో అర్చకులు, సిబ్బంది అప్పన్న స్వామి ఆలయాన్ని నీటితో శుభ్రం చేశారు. పూజా సామగ్రి, పాత్రలను పరిశుభ్రం చేశారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నేపథ్యంలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు. కార్యక్రమం అనంతరం యథావిధిగా దర్శనాలు కల్పించారు.

ఆలయాన్ని శుభ్రం చేస్తున్న అధికారులు, అర్చకులు

మాట్లాడుతున్న వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి.వైదేహి

డ్వాక్రా సంఘాల భవిష్యత్తు లక్ష్యాలపై శిక్షణ

ఆనందపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల భవిష్యత్తు లక్ష్యాలపై నాలుగు రోజుల పాటు జరగనున్న అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని డీఆర్‌డీఏ అధికారులు మంగళవారం వెలుగు మహిళా సమాఖ్య భవనంలో ప్రారంభించారు. వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వైదేహి పాల్గొన్నారు. రాబోయే ఐదేళ్లలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళిక తీరును వివరించారు. నాలుగు రోజుల పాటు చేపట్టనున్న అంశాలను మండల, గ్రామ సమాఖ్యల అధ్యక్ష, ఉపాధ్యక్షులకు తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు అధికారులు ఆర్.కృష్ణమూర్తి నాయుడు, అప్పలనాయుడు, జానకి, రమణమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం మజ్జివలస గ్రామదేవత రాసపోలమ్మను గ్రామస్థులు మంగళవారం ప్రత్యేకంగా అలంకరించారు. లిల్లీపూలు, కారంబంతితో ముస్తాబుచేసి పూజలు నిర్వహించారు.

ట్రాఫిక్ స్టేషన్ ఎక్కడో వెతకాల్సిందే

పీఎంపాలెం ట్రాఫిక్ స్టేషన్ వద్ద అనధికారిక దుకాణాలు, ప్రచార బోర్డులు

పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసుస్టేషన్ భవనం కనిపించకుండా కొన్ని అడ్డంకులు చుట్టుముట్టాయి. పేరుకు జాతీయరహదారికి పక్కనే ఉన్నా ప్రజలకు వెతుకులాట తప్పడం లేదు. స్టేషన్ ముందు అనధికారికంగా ఏర్పాటు చేసిన చిల్లర దుకాణాలు, ప్రైవేటు పాఠశాల ప్రచార బోర్డు, కొమ్మలు సైతం కత్తిరించని భారీ వృక్షం స్టేషన్ భవనం కానరాకుండా కప్పేశాయి. మరోవైపు స్టేషన్ ప్రాంగణం చిన్నది కావడంతో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం కరవైంది. ఈ ప్రాంతంపై అవగాహన లేని వారు స్టేషన్ వద్దకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలపై ట్రాఫిక్ ఏసీపీ దృష్టి సారించి స్టేషన్ ముందు అనధికారికంగా ఏర్పాటు చేసిన అడ్డంకులను తొలగించాలని పలువురు కోరుతున్నారు. – పీఎంపాలెం, న్యూస్‌టుడే

అసంపూర్తి భవనం.. ఎప్పటికో మోక్షం

గత ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో ఆనందపురం ఎన్టీఆర్ కాలనీ వద్ద రైతు సేవా కేంద్రం నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం ఆనందపురం గ్రామంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కోసం నిర్మించిన భవనం నుంచి రైతులకు సేవలు అందిస్తున్నారు. ఈ ప్రాంతమైతే రైతులకు అనువుగా ఉండటంతో ఇక్కడే శాశ్వతంగా రైతు సేవా కేంద్రాన్ని అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు. అరకొరగా విడిచిపెట్టిన ఆ భవనాన్ని సామాజిక భవనంగా మార్పు చేసి ఎన్టీఆర్ కాలనీవాసులకు వినియోగించాలని విన్నవిస్తున్నారు. – ఆనందపురం, న్యూస్‌టుడే

అరకొర పనులతో నిలిచిన భవన నిర్మాణం

పచ్చదనం పెంపుదలకు కృషి

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ఎండాడ, న్యూస్‌టుడే: శ్రీనివాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజమెంట్ స్టడీస్ (సిమ్స్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరం గొల్లల ఎండాడ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ప్రాంగణంలో వ్యర్థాలను తొలగించి మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జి.సుధాకర్, సిమ్స్ డైరెక్టర్ డాకర్ వి.సాయి ప్రశాంత్, ప్రిన్సిపల్ డాక్టర్ లారెన్స్, గొల్లల ఎండాడ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తేజేశ్వరిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు జగన్నాథస్వామి, తదితరులు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు ఎంపికైన చిట్టివలస సంతపేట బీఆర్ అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొప్పల తేజేశ్వరిని ప్రధానోపాధ్యాయులు ఎచ్చెర్ల జగన్నాథ స్వామి, తదితరులు మంగళవారం అభినందించారు. జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిన ఈమె ఈనెల 27న తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ప్రతిభాన్వేషణ, శాస్త్ర విజ్ఞానంపై అవగాహనకు భారతీయ విజ్ఞాన మండలి ఏటా ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం-శ్రీకాకుళం 16వ జాతీయ రహదారిలో వెల్లంకి వద్ద ఆర్టీసీ బస్సు.. కారును ఢీకొన్న ఘటన ఇది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా.. చీపురుపల్లికి చెందిన జి.గోవింద మరో వ్యక్తితో విశాఖ వెళ్లేందుకు సోమవారం సాయంత్రం కారులో బయలుదేరారు. ఆనందపురం మండలం వెల్లంకి వద్ద ఆనందపురం కూడలికి వచ్చేందుకు తిరుగుతున్న సమయంలో తగరపువలస నుంచి సర్వీసు రోడ్డులో వస్తున్న విజయనగరం 411 బస్సు బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జయింది. కారులో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారు డ్రైవర్ ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో నుజ్జయిన కారు

ఉరేసుకుని ఆటో డ్రైవర్ మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధురవాడ ఎన్టీఆర్ కాలనీలో ఓ ఆటోడ్రైవర్ ఉరి వేసుకుని మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. మిధిలాపురి వుడా కాలనీ దరి ఎన్టీఆర్ కాలనీలో ఆటో డ్రైవర్ కిల్లాన జయరాజ్ (29), భార్య సంధ్యారాణి, కుమారుడితో కలిసి నివాసముంటున్నాడు. చాలా కాలంగా వుడా కాలనీ ప్రధాన రహదారి పక్కన బడ్డీ పెట్టుకుని చికెన్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల జీవీఎంసీ యంత్రాంగం వుడా కాలనీలో బడ్డీలు తొలగించడంతో ఉపాధి కోల్పోయాడు. దీంతో కొద్ది రోజులుగా అద్దె ఆటో నడుపుతున్నా కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం వచ్చేది కాదు. ఇల్లు గడవడం కష్టతరంగా మారింది. డిగ్రీ పరీక్షలు రాసే నిమిత్తం అతని భార్య కొంత కాలంగా అక్కయ్యపాలెంలోని పుట్టింట్లో ఉంటోంది. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని జయరాజ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం భీమిలి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ మేరకు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్.అంబేడ్కర్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఎ.పైడిరాజు ఆధ్వర్యంలో ఆర్డీఓ కె.సంగీత్ మాథుర్‌కు వినతిపత్రం అందించారు. యూటీఎఫ్ భీమిలి శాఖ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రామకృష్ణ, సంతోష్, మహేష్, రమణ పాల్గొన్నారు.

ఆర్డీఓ సంగీత్‌మాథుర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

అప్రమత్తతతోనే.. ఆరోగ్య రక్షణ

శీతా కాలంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమంటున్న వైద్యులు

మధురవాడ, న్యూస్‌టుడే: శీతాకాలం వచ్చిందంటే చాలు వ్యాధుల ముప్పు తప్పదు. వాతావరణంలో మార్పులు, చలి తీవ్రత కారణంగా ఎక్కువగా రోగ సమస్యలు తలెత్తుతుంటాయి. ప్రస్తుతం చలి తీవ్రత రోజురోజుకీ పెరుగుతోంది. ఈ ప్రభావం పిల్లలు, వృద్ధులపై అధికంగా ఉంటుంది. చలి కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురు కావడం, పలువురికి ఊపిరితిత్తుల్లో సమస్యలు తలెత్తి న్యూమోనియా వ్యాపించే అవకాశం ఉంటుంది. అలాగే జలుబు, దగ్గు, ఆస్తమా, ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్లు, గుండె సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులు, శరీరంలో అవయవాలకు రక్త ప్రసరణ తగ్గడం లాంటి ఇబ్బందులు ఎదురవుతాయి. దీంతో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

జోన్-2 పరిధిలో పెరుగుతున్న రోగుల సంఖ్య.. జీవీఎంసీ జోన్-2 పరిధిలోని 5, 6, 7, 8 వార్డుల్లో చలి తీవ్రత కారణంగా కొద్ది రోజులుగా పీహెచ్‌సీతో పాటు యూపీహెచ్‌సీల వద్ద రోగుల సంఖ్య పెరుగుతోంది. జలుబు, దగ్గుతో పాటు శ్వాసకోస సమస్యలతో వైద్యుల వద్ద వరుస కడుతున్నారు. మధురవాడ పీహెచ్‌సీలో ప్రతి రోజూ సుమారు 150 నుంచి 200 వరకు ఓపీకి వస్తున్నారు. యూపీహెచ్‌సీల్లో సైతం దాదాపు 100 మంది రోగులు నిత్యం వైద్య చికిత్స కోసం వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొన్ని..: రోగ నిరోధకశక్తి పెరుగుదల కోసం వ్యాయామం, నడక తప్పనిసరి ✦ గోరు వెచ్చని నీటిని తాగాలి ✦ ఆవిరి పడుతూ శ్వాస నాళాలను శుభ్రం చేసుకోవాలి ✦ విటమిన్-సి తో కూడిన పండ్లు, ఇతర ఆహార పదార్థాలను తీసుకోవాలి ✦ పాలు, పప్పులు, కూరగాయల వినియోగం పెంచాలి ✦ ఉన్ని దుస్తులు ధరించాలి.

✦ చలి తీవ్రత పెరుగుతున్న క్రమంలో పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి. చలి ఎక్కువగా ఉంటే ప్రదేశాల్లో తిరగనివ్వకూడదు. శ్వాస సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. జలుబు, తీవ్ర జ్వరంతో పాటు ఆయాసం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. కుటుంబంలో ఎవరికైనా ఆస్తమా సమస్య ఉన్నట్లయితే పిల్లలకు సంక్రమించే అవకాశం ఉంటుంది.

– పల్లా సుజాన్ (వైద్యాధికారిణి, యూపీహెచ్‌సీ, పీఎంపాలెం)

సీఈవో క్షేత్రస్థాయి పర్యటన

వృద్ధురాలితో మాట్లాడుతున్న సీఈవో నారాయణమూర్తి

పద్మనాభం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణ మూర్తి పద్మనాభం మండలం విలాస్‌ఖాన్ పాలెం గ్రామంలో మంగళవారం పర్యటించారు. పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. నీళ్ల ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామస్థులతో మాట్లాడి పారిశుద్ధ్యం నిర్వహణ, తాగునీటి సరఫరా ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.

ఉత్సాహంగా 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, ఏఐసీటీఈ జాతీయస్థాయిలో గీతం డీమ్డ్ వర్సిటీలో నిర్వహిస్తున్న 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' ఫైనల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఏఐసీటీఈ, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు సిద్ధార్థశర్మ, రంగనాథ్ ఓజా, సుకేంద్ దత్తా, రిషి మహజన్, రంజిత్‌కుమార్ మిశ్ర, అరవింద్‌కుమార్, ఇండోటిబెటిన్ బోర్డర్ పోలీస్ డీఐజీ పవన్‌మాలిక్, డిప్యూటీ కమాండెంట్ గౌతమ్‌కుమార్, ట్రైనీటెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈడీ వి.సత్యేంద్ర, కృత్రిమ మేధ నిపుణుడు సూరజ్ వంక, గీతం ప్రొఫెసర్లు ఆర్.రాజేశ్వరరెడ్డి, క్రాంతికిరణ్ మంగళవారం జరిగిన పోటీలను పర్యవేక్షించారు.

పోటీల పర్యవేక్షణకు విచ్చేసిన పలు విభాగాల అధికారులు

డీఈవోగా డైట్ ప్రధానాచార్యులు

ఎల్.సుధాకర్

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) ప్రధానాచార్యులు ఎల్.సుధాకర్‌ను పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్.ఎ.సి) కింద కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి(డి.ఇ.ఓ)గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సత్వరమే విధుల్లో చేరాలని కోరుతూ పాఠశాల విద్యా విభాగం కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. విశాఖ జిల్లాకు చెందిన సుధాకర్ తొలుత 1997లో పెదగంట్యాడ మండలం నడూపూరు జెడ్పీ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌గా చేరారు. అధ్యాపకునిగా ఉద్యోగోన్నతి లభించిన తర్వాత శ్రీకాకుళం జిల్లా ఒమరవిల్లి, విశాఖ జిల్లా భీమునిపట్నం డైట్‌లలో పనిచేశారు. ప్రస్తుతం పాఠశాల విద్యా విభాగం పరిపాలనా నిర్ణయాల్లో భాగంగా ఇప్పటి వరకు కర్నూల్ డి.ఇ.ఓగా పనిచేస్తున్న ఎస్.శామ్యూల్ పాల్‌ను విధులను నుంచి రిలీవ్ చేస్తూ భీమిలి డైట్ ప్రధానాచార్యులు సుధాకర్‌ను నియమించారు.

గీతకార్మిక సహ కులాల అభ్యున్నతికి కృషి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: గీతకార్మిక సహ కులాల అభ్యున్నతి కోసం అందరూ ఒకే తాటిపైకి వచ్చి కలసికట్టుగా పని చేయాలని రాష్ట్ర గీతకార్మిక సహ కులాల సమాఖ్య అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. భీమిలి నేరెళ్లవలస కాలనీ వద్ద మంగళవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గీత కార్మిక వృత్తిలో ఉన్న శెట్టిబలిజ, యాత, ఈడిగ, శ్రీశైన, గౌడ వంటి కులాలు సమైక్యంగా పని చేసి ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ముందుకు రావాలని కోరారు. జనవరి 4న విశాఖలో జరగనున్న గీత కార్మిక సహకులాల వన సమారాధన గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రత్యేక అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగటి రాము మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని సభ్యులు కేకు కోసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చిట్టిబోయిన రాము అధ్యక్షత వహించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి మధుసూదనరావు, యాత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బాడిదబోయిన రాములప్పడు, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

గ్రామాల్లో సేవా శిబిరాలు

కె.నగరపాలెం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: గాయత్రీ విద్యాపరిషత్తు ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో పాత పరిదేశిపాలెంలోనూ, యూనిట్-2 ఆధ్వర్యంలో సోమన్నపాలెం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలను మంగళవారం నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయ ప్రయోజనాలపై స్థానిక రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు యోగ, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏబీ కోటేశ్వరరావు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు వంశీ, సతీశ్, నాయకులు నారు ఎల్లాజీ, శీరపు రమణ, దేవాడ బుజ్జి పాల్గొన్నారు.

ర్యాలీలో గాయత్రీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

14న రక్తదాన శిబిరం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న స్థానిక సన్ స్కూలు ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి ఉచితంగా రక్తాన్ని అందించేందుకు ఈ సంస్థ తరపున 26వ శిబిరం పెట్టినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన యువత ఈనెల 14న ఉదయం 8 నుంచి 12 గంటల మధ్య జరిగే ఈ శిబిరంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న హెచ్‌ఎం డి.పుణ్యవతి

ముగిసిన 'ఎన్ఎస్ఎస్' ప్రత్యేక శిబిరం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ పరిసర ప్రాంతాల్లో గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం మంగళవారంతో ముగిసింది. ఎన్ఎస్ఎస్ విభాగాధికారి డాక్టర్ జి.లక్ష్మీనారాయణ నేతృత్వంలో రుషికొండ, స్వర్ణభారతీనగర్ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నివారణ వంటి అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం డి.పుణ్యవతి మాట్లాడుతూ విద్యార్థుల సామాజిక సేవా భావాన్ని కొనియాడారు. వ్యాచరచన, చిత్రలేఖనం పోటీల విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేశారు. జీవీపీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.సంతోష్‌కుమార్, డాక్టర్ ఎస్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన విశాఖపట్నం బస్తీ, దిబ్బలపాలెం, మహారాణిపేట, డోర్‌నెం. 13-22-7/1 కాపురస్తులు కె.శ్రీరాములు గారి కుమారుడు త్రినాధ ఈక్రింది ఆస్తి యొక్క లింకు డాక్యుమెంటు అనగా రిజిస్టర్డ్ Doc. No. 1017/1961, Dt. 14-04-1961 నా క్లయింట్ RTC కాంప్లెక్స్ నుండి ఇంటికి వెళ్తుండగా పోయినది. కావున పై దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామా వారికి అందజేయవలసినదిగా కోరుచున్నాము. అలా అందజేసినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

SCHEDULE

A Site of an extent of 96 Sq.yds together with bearing Door No. 13-17-14, covered by S.No. 309, Block No.6, Ward No. 20 Siluled in Maharanipeta, Visakhapatnam.
Boundaries:
East: Chinnamma House bearing D.No.13-17-13(Previous House of B.Chinnayya), **South:** House of Venu (Previous B.Kotayya House), **West:** Rajamma House bearing D.No. 13-17-15, **North:** 8 Feet Road(Raja Margam).

SUNKARA GANDHI, Advocate
50-50-26/4, Balaji Hills, B.S.Layout, Seethammadhara, Visakhapatnam-530013.
Mobile No: 9440643227

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచికి మారుపేరుగా
మమతానురాగాలకు నిలయమై
అందరిపట్ల ప్రేమ ఆప్యాయతలు
చూపించి, మా అందరి హృదయాలలో
సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారు.
మీ మరణానికి చింతిస్తూ... మీ పవిత్ర
ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని
ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి పోతిన వెంకటరత్నం గారు
జననం: 21-10-1950 స్వర్గప్రాప్తి: 29-11-2025
W/o పోతిన నాయుడుబాబు గారు (లేట్)

పిలకవానిపాలెం గ్రామ పెద్దలు, రామాలయ కమిటీ, మరియు గ్రామ ప్రజలు

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో లక్ష్మీహోమం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చారు. త్రికాల సమయంలో పంచామృతాభిషేకం, లక్ష్మీహోమం, శ్రీచక్ర నవ వేద, శప్తశతీ పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎంవీ రాజశేఖర్ ఆధ్వర్యంలో మ్యూజిక్, ఎ.ప్రసన్న ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు జరిగాయి.

విశాఖ తూర్పు

ఫుట్‌బాల్ పోటీల విజేత.. విశాఖపట్నం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో వైఎస్సార్ కడప జట్టుపై సత్తా చాటి విశాఖ జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డీఈవో ఎల్. చంద్రకళ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు. ★ బాలికల విభాగంలో విశాఖ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.

బాలుర విభాగంలో విజేతగా నిలిచిన విశాఖ జట్టుకు కప్పు అందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ 12 గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: విశాలాక్షినగర్ రెవెన్యూ పార్కు పక్కన వీధిలో వారం రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. – రాజా రమేష్, విశాలాక్షినగర్. ✓: మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – రామశంకర్, పర్యవేక్షకుడు.

ఇందిరానగర్, (విశాలాక్షినగర్) న్యూస్‌టుడే: ?: పాతడెయిరీఫారం పోస్టాఫీసు వీధిలో కుళాయిలు రోజు విడిరోజు ఇస్తున్నారు. దార కూడా తక్కువగా వస్తోంది. – వసంత, స్థానికురాలు ✓: కుళాయిలు పరిశీలించి దార పెరిగేలా చూస్తాం. – శ్రీనివాస్, ఏఈ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: ఆంధ్రయూనివర్సిటీ అవుట్‌గేట్ డౌన్ పశువులు కల్లయడంతో రోడ్డుపై పేడ వేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు జారిపడి అదుపు తప్పడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. –కిరణ్, కిర్లంపూడి లేఅవుట్ ✓: రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. – గోవింద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: 20వ వార్డు మునసబువారివీధిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. పరిసరాలు అధ్వానంగా మారి దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. – మాధవి, స్థానికురాలు ✓: వెంటనే సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. – ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు రామకృష్ణాపురంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వారం రోజుల నుంచి వెలగడం లేదు. – గోవిందరావు, రామకృష్ణాపురం ✓: సిబ్బందిని పంపించి కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం. –ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకుడు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 23వ వార్డు పాత ఈనాడు కార్యాలయం వెనుకభాగంలో ఏడు ఆకుల చెట్టు వేపుగా పెరిగింది. ఊపిరి తిత్తుల సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. – పద్మావతి, పాత ఈనాడు కార్యాలయం వెనుకభాగం ✓: తక్షణమే సిబ్బందిని పంపించి చెట్టు కొమ్మలను తొలగిస్తాం. – దామోదరరావు, ఉద్యాన విభాగ అధికారి

స్పందనకు వందన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షినగర్ పరిధి చలపతినగర్, కనకమహాలక్ష్మి కాలనీల్లో దోమలు అధికంగా వృద్ధి చెందాయని, మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మలేరియా అధికారి మంగరాజు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది వీధుల్లో ఫాగింగ్ చేశారు.
మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 16వ వార్డు భానునగర్ ప్రాంతంలో రహదారిపై వ్యర్థాల పోగులు పేరుకుపోతున్నాయని మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూరిబాబు స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

వీధి రోడ్లు ఛిద్రం.. ఇక్కట్ల జీవనం..!

టీఐసీ పాయింట్(ఆరిలోవ), న్యూస్‌టుడే

ఆరిలోవ ప్రాంతంలో వీధి రోడ్లు, కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. పలు ప్రాంతాల్లో యూజీడీ మ్యాన్‌హోల్స్ వద్ద గుంతలు పడ్డాయి. తెగిన కాలువ గట్లు, కుంగిన కల్వర్టులు కనిపిస్తున్నాయి. 11వ వార్డు బాలాజీనగర్, ముస్తఫా కాలనీ, 12వ వార్డు అంబేడ్కర్‌నగర్, టీఐసీ పాయింట్, భరత్‌నగర్, 13వ వార్డు పాండురంగాపురం, ఎస్‌కేఎం ఎల్ నగర్, శివాజీనగర్, పైనాపిల్ కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 8 ఏళ్ల క్రితం రోడ్లు వేశారు. పలు పనుల నిమిత్తం తవ్వేయడంతో ఎక్కడికక్కడ గుంతలు పడి ఉన్నాయని స్థానికులు తెలిపారు.

★ గత వైకాపా ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఆయా సమస్యలు పరిష్కరిస్తామని నాయకులు హామీలు ఇచ్చారు. కౌన్సిల్ కాల పరిమితి ముగుస్తున్నా ఆ హామీలు నెరవేరలేదని స్థానికులు వాపోతున్నారు.

ఆరిలోవ కాలనీల్లో శిథిలమైన రోడ్డు

ఎలుకలు, పందికొక్కులు శిథిల కాలువలకు రంధ్రాలు పెట్టి పాడు చేశాయని, మట్టిని తొలిచి కాలువలకు అడ్డంగా వేస్తుండటంతో ఎవరు ఇంటి ముందు వారు బాగు చేసుకుంటున్నారని టీఐసీపాయింట్ కూడలిలోని ఆటో డ్రైవర్లు తెలిపారు.

★ తోటగరువు నుంచి ఆరిలోవ ఆఖరు బస్టాండు వరకు పలుచోట్ల రోడ్డుపై గోతులు పడ్డాయి. ఆటోలు, ద్విచక్ర వాహనదారులు గోతుల్లో అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక కార్పొరేటర్లకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా సమస్యలు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ప్రతి నెలా పింఛన్లు ఇవ్వడానికి వచ్చే కూటమి నాయకులు సమస్యలు అడుగుతారని, తర్వాత పట్టించుకోవడం లేదని ఓ మహిళ ఆవేదన చెందారు. ★ తన కుమారుడు నడుపుతున్న ద్విచక్ర వాహనం గుంతలో పడి అదుపు తప్పడంతో కాలు విరిగిందని అంబేడ్కర్ కాలనీకి చెందిన జయమ్మ వాపోయారు.

★ దీనిపై ఎమ్మెల్యే రామకృష్ణబాబును వివరణ కోరగా స్థానిక తెదేపా కార్యకర్తలు పంపిన నివేదికల్లో వీధి రోడ్లు, కాలువలు బాగు చేయాలని కోరారన్నారు. ఈ విషయమై మేయరు పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్‌తో మాట్లాడానన్నారు. కౌన్సిల్ సమావేశంలో నిధులకు ఆమోదం వచ్చిందన్నారు. ఆయా నిధులతో ఆరిలోవ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్ల స్థానంలో సిమెంటు రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఆరిలోవ దుర్గాబజారు దగ్గర రహదార్లకు నవంబరులో శంకుస్థాపన చేశామని, ఈ ప్రాంతంలో రూ.20 లక్షలతో పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

వైద్య సిబ్బందికి పదోన్నతులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో సేవలు అందిస్తున్న ఇద్దరు హెడ్‌నర్సులకు మంగళవారం గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్లుగా పదోన్నతి లభించింది. వారిలో విజయభారతిని నగరంలోని ఈఎన్టీ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, విజయలక్ష్మిని విజయనగరం జీజీహెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా నియమించారు. పదోన్నతులు పొందిన వారిని ఏపీ నర్సుల సంఘం విశాఖ జిల్లా యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీజీ. భవానీ, జీవీఎస్. వరలక్ష్మి ఆధ్వర్యంలో సత్కరించి అభినందనలు తెలిపారు.

విజయభారతిని సత్కరిస్తున్న నర్సుల సంఘం ప్రతినిధులు

నేటి నుంచి గుత్తేదారుల ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ గుత్తేదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ బుధవారం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జీవీఎంసీ గుత్తేదారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సంజీవరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.400కోట్లకుపైగా బకాయిలు ఉన్నా... అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆందోళనలకు నిర్ణయించామని, అవసరమైతే టూల్ డౌన్ చేస్తామని పేర్కొన్నారు.

మరుగుదొడ్ల ప్రారంభానికి మీనమేషాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా భవనం సమీపంలోని క్యాంటీన్ వద్ద రెండు మరుగుదొడ్లు ఉన్నాయి. అందులో ఒకటి మహిళలకు, రెండోది పురుషులకు కేటాయించారు. కొన్నేళ్లుగా నిర్వహణలేక అవి పాడయ్యాయి. విద్యార్థులు, సందర్శకులు, ఉద్యోగులు పాడైన మరుగుదొడ్లనే వినియోగిస్తుండేవారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు. ఈ పనులు జరిగి సుమారు రెండు నెలలైంది. ఇప్పటి వరకు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురాలేదు. ప్రస్తుతం వాటికి తాళం వేసి ఉంచారు. దీంతో సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఏయూలో తాళం వేసి ఉన్న మరుగుదొడ్లు

మానవ హక్కులపై అవగాహన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తొమ్మిదో వార్డు పరిధి హనుమంతువాక భక్తతుకారాం రామాలయం వీధిలోని సామాజిక భవనం వద్ద మంగళవారం కుశల్ మెటర్నటీ మెంటల్ హెల్త్ ప్రాజెక్ట్, వాసవ్య మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు. సమన్వయకర్త కుంచం పార్వతి పాల్గొని పొదుపు సంఘాల మహిళలకు, స్థానికులకు మానవహక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు వేజేళ్ల సుబ్బరాజు, నాయకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ సభ్యులు

దీర్ఘకాలిక వ్యాధులపై సర్వే

వివరాలు సేకరిస్తున్న ఆరోగ్య కేంద్రం సిబ్బంది

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదజాలరిపేటలో మంగళవారం దీర్ఘకాలిక వ్యాధుల (ఎన్.సి.డి.సి.డి)పై వైద్య సిబ్బంది సర్వే ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి బీపీ, మధుమేహం, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ తదితర వ్యాధిగ్రస్తులపై ఆరా తీశారు. వ్యాధులతో బాధపడుతున్న వారిని ఆసుపత్రికి తీసుకొచ్చి పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తామని చినవాల్తేరు పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యులు శ్రీరమ్య తెలిపారు. సర్వేకు కొంత మంది సహకరించడం లేదని తెలిపారు. మరో ఆరు నెలలపాటు సర్వే కొనసాగుతుందని, నివాసితులు ప్రతి ఒక్కరు సిబ్బందికి సహకరించాలని కోరారు.

రక్ష కాదు.. శిక్ష

ఆరిలోవ, న్యూస్‌టుడే: పెదగదిలి కూడలి బీఆర్టీఎస్ విభాగినిపై ఏళ్ల కిందట జీవీఎంసీ ఉద్యాన విభాగ అధికారులు మొక్కలు నాటారు. వాటికి రక్షణగా ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. తర్వాత కాలంలో ఆయా మొక్కలు చెట్లుగా ఎదిగాయి. అయితే ట్రీగార్డులు తొలగించకపోవడంతో చెట్ల పెరుగుదలకు అడ్డంకిగా మారాయి. నడకదారి పక్కన సుమారు 20 చెట్లు ఉన్నాయి. ఉద్యాన విభాగ అధికారులు స్పందించి ట్రీగార్డులు తొలగించాలని వృక్ష ప్రేమికులు కోరుతున్నారు.

చెట్టుకు వదిలేసిన ట్రీగార్డు

అపు'రూపం'.. ఆదుకుంది!

గాంధీజీ వేషధారణలో వీరయ్య

ఏయూ ప్రాంగణం(సిరిపురం), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన వీరయ్య చిన్నతనంలో కానిస్టేబుల్ కావాలని కలలు కన్నాడు. స్తోమత లేకపోవడంతో కేవలం మూడో తరగతితోనే చదువు ఆగిపోయింది. సిమెంట్ బస్తాలు మోసేపని చేస్తూ కుటుంబాన్ని పోషించాడు. వయసు పెరిగే కొద్దీ వంట్లో శక్తి సన్నగిల్లడంతో బరువులు ఎత్తలేక ఇంటికే పరిమితమయ్యాడు. కుటుంబ సభ్యుల నిరాదరణతో ఇంటి నుంచి వచ్చేశాడు. మూడు నెలల క్రితం విశాఖ చేరుకున్నాడు. ఏ పనిచేయలేని పరిస్థితుల్లో తనకు ఇష్టమైన మహాత్మాగాంధీ వేషధారణ వేయాలని నిర్ణయించుకున్నాడు. రాత్రుళ్లు ఆర్కేబీచ్‌లోని బస్ షెల్టర్‌లో బస చేస్తూ ఉదయం వంటికి రంగు పూసుకొని పలుకూడళ్లలో గాంధీజీ వేషంతో నిల్చుంటాడు. సందర్శకులు ఇచ్చే డబ్బుతో జీవనం సాగిస్తున్నాడు.

విభిన్న ప్రతిభావంతులు.. క్రీడల్లో మెరికలు

రాష్ట్ర, జాతీయస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

విభిన్న ప్రతిభావంతులు వీరు.. పుట్టుకతోనే దివ్యాంగులు..తమకే ఇలా ఎందుకైందని బాధపడలేదు. తల్లిదండ్రుల తోడ్పాటు, పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడా సాధన ప్రారంభించారు. ఒక పక్క చదువుకుంటూ.. ఖాళీ సమయంలో ఆటలు నేర్చుకుంటున్నారు. ప్రారంభంలో కష్టమనిపించినా వెనుకడుగు వేయలేదు. పట్టుదలతో ముందుకు సాగి..నిత్య సాధనతో మెలకువలు పెంచుకుని పారా క్రీడల్లో పాల్గొనే స్థాయికి చేరుకున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

రాష్ట్ర స్థాయిలో నాలుగు స్వర్ణాలు: అక్కయ్యపాలేనికి చెందిన ప్రణయ్ ప్రత్యేక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. పుట్టినప్పటి నుంచి మానసిక దివ్యాంగుడు. పాఠశాలలో అథ్లెటిక్స్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. నిత్యం నాలుగు గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. క్రమేణా పారా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే స్థాయికి చేరుకున్నాడు. ఇటీవల జరిగిన 14వ జాతీయ పారా అథ్లెటిక్స్ జూనియర్స్, సబ్ జూనియర్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 1500 మీటర్ల పరుగులో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో నాలుగు బంగారు పతకాలు సాధించాడు. ప్రస్తుతం అంతర్జాయస్థాయి పోటీల్లో పతకం సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని..: ఎంవీపీ కాలనీకి చెందిన ఎం.సాయి నిఖిల్ పుట్టుకతో మానసిక దివ్యాంగుడు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పరుగు నేర్చుకున్నాడు. నిత్యం నాలుగు గంటలపాటు సాధన చేసి పరుగులో పట్టు సాధించాడు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి 1500 మీటర్ల పారా అథ్లెటిక్స్ పోటీల్లో బరిలోకి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. అంతేకాదు గతంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరిగిన పోటీల్లో పతకాలు సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించాలనే లక్ష్యంతో పరుగు సాధన చేస్తున్నాడు.

వీల్‌ఛైర్‌ను ఆసరా చేసుకుని..: అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన షేక్ కౌసర్‌సాహిల్‌కు రెండు కాళ్లు లేవు. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నాడు. కాళ్లు లేకపోయినా కలత చెందలేదు. వీల్‌ఛైర్‌లోనే కూర్చుని అథ్లెటిక్స్ సాధన చేశాడు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా కుంగిపోలేదు. పట్టుదలతో ముందుకు సాగి పట్టుసాధించాడు. ఇటీవల జరిగిన పారా అథ్లెటిక్స్‌లో జావెలిన్ త్రో, డిస్కస్‌త్రో పోటీల్లో పాల్గొని రజత పతకాలు సాధించాడు. అంతర్జాతీయ పోటీల్లో జావెలిన్‌త్రోలో పతకం సాధించాలని అలుపెరగకుండా శ్రమిస్తున్నాడు.

ఉరేసుకుని ఆటో డ్రైవర్ మృతి

జయరాజ్ (పాతచిత్రం)

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధురవాడ ఎన్టీఆర్ కాలనీలో ఓ ఆటోడ్రైవర్ ఉరి వేసుకుని మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. మిధిలాపురి వుడా కాలనీ దరి ఎన్టీఆర్ కాలనీలో ఆటో డ్రైవర్ కిల్లాన జయరాజ్ (29), భార్య సంధ్యారాణి, కుమారుడితో కలిసి నివాసముంటున్నాడు. చాలా కాలంగా వుడా కాలనీ ప్రధాన రహదారి పక్కన బడ్డీ పెట్టుకుని చికెన్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల జీవీఎంసీ యంత్రాంగం వుడా కాలనీలో బడ్డీలు తొలగించడంతో ఉపాధి కోల్పోయాడు. దీంతో కొద్ది రోజులుగా అద్దె ఆటో నడుపుతున్నా కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం వచ్చేది కాదు. ఇల్లు గడవడం కష్టతరంగా మారింది. డిగ్రీ పరీక్షలు రాసే నిమిత్తం అతని భార్య కొంత కాలంగా అక్కయ్యపాలెంలోని పుట్టింట్లో ఉంటోంది. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని జయరాజ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నేటి నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి వైభవంపై ప్రవచనాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రుషి పీఠం సత్సంగంశాఖ ఆధ్వర్యంలో బుధవారం నుంచి శనివారం వరకు శ్రీవేంకటేశ్వరస్వామి వైభవంపై ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కందాళ అరుణగాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంవీపీకాలనీ భద్రం సామాజిక భవనంలో నాలుగు రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, బ్రహ్మశ్రీ ఆకెళ్ల విభీషణశర్మ ప్రవచనాలు చేస్తారన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, తిరువీధి ఉత్సవం, సహస్ర దీపాలంకరణ, నాద నీరాజనం, ఏకాంత సేవ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

బోగీల కూర్పులో మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ప్రయాణికుల సౌకర్యార్థం గుంటూరు- రాయగడ- గుంటూరు (17243/44) రైలు బోగీల కూర్పులో మార్పు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె. పవన్‌కుమార్ తెలిపారు. ఒక సెకండ్ ఏసీ, ఒక 3 థర్డ్ ఏసీ, 14 స్లీపర్, 4 సాధారణ రెండో తరగతి, 2 లగేజి కమ్ దివ్యాంగుల బోగీలతో ఈనెల 20 నుంచి గుంటూరు- రాయగడ మధ్య, 21 నుంచి రాయగడ -గుంటూరు మధ్య ప్రయాణం సాగించనున్నట్లు తెలిపారు.

కొరాపుట్ వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కేకేలైన్‌లో పలు చోట్ల భద్రతాపరమైన ఆధునికీకరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో మంగళవారం పలు రైళ్ల గమ్యాలను కుదించారు. బుధవారం ఉదయం విశాఖ నుంచి బయలుదేరాల్సిన విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు కొరాపుట్ వరకే రాకపోకలు సాగించనున్నట్లు తెలిపారు.

సిద్ధాంజనేయునికి ప్రత్యేక పూజలు

మురళీనగర్, న్యూస్‌టుడే: జాతీయరహదారి సూర్యానగర్-2లో వెలసిన యోగ సిద్ధాంజనేయ స్వామికి మంగళవారం పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీకాంత్ ఆచార్యులు సిందూర అర్చన చేశారు. అనంతరం జరిగిన సామూహిక సుందరకాండ పారాయణంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు పెన్మత్స సుబ్బరాజు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా అన్నారు. తూ.కో.రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్ఎం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, తరచూ ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. మెడికొవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం కొనసాగింది. ఏడీఆర్ఎం కె.రామారావు, సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త కళ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రాలు కొత్త కళను సంతరించుకున్నాయి. ఆ ప్రాంతంలో మొత్తం 21 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా సొంత భవనం కలిగి ఉన్న కేంద్రాలకు వేదాంత ఫౌండేషన్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా రంగులు వేశారు. పిల్లలను ఆకర్షించేలా జంతువులు, చెట్లు, తదితర బొమ్మలు వేశారు. సుమారు 11 కేంద్రాలకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో కొంత మంది పిల్లలను పంపడానికి ఇష్టపడటం లేదు. పెదగదిలి కొండ ప్రాంతం, చినగదిలి, నేతాజీ నగర్, సంతపాలెం తదితర కేంద్రాలు అద్దె భవనాల్లో ఉంటున్నాయి. వాటికి సొంత భవనాలు నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఆధునికంగా సింహగిరికాలనీ అంగన్‌వాడీ కేంద్రం, బయట వేసిన రంగులు

సిరుల స్వామికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి మంగళవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

ఎట్టకేలకు గుంతలు పూడ్చివేత

ఈనాడు కథనానికి స్పందన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సెక్టర్-3లో రహదారిపై గుంతల కారణంగా తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగ అధికారులు స్పందించారు. మంగళవారం ఉదయం సిబ్బంది చేత గుంతలను పూడ్చారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

21న క్రిస్మస్ మహాసభ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : నగరంలోని మహారాణి పార్లర్ ఎదురుగా 80 అడుగుల రోడ్డులో ఉన్న గాడ్ మెస్సీయ్య సంఘం ఆధ్వర్యంలో 21న క్రిస్మస్ మహాసభ నిర్వహిస్తామని నిర్వాహకులు జీకే.నాయుడు తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు సభ జరుగుతుందన్నారు.

ముగిసిన ఏఎంసీ క్రీడా దినోత్సవం

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కిమ్స్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ పి.సతీష్‌కుమార్, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) వార్షిక క్రీడా వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, కిమ్స్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ పి.సతీష్, ఉప ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎ.కృష్ణవేణి, డాక్టర్ వి.మన్మథరావు, క్రీడల విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్‌కుమార్, పీడీ డాక్టర్ ఎం.ఎస్.ఎన్. పాత్రుడు తదితరులు పాల్గొన్నారు. లక్ష్య-2025 పేరుతో ఎంబీబీఎస్ 2021 బ్యాచ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. అథ్లెటిక్స్ వ్యక్తిగత విభాగంలో బి.కిరణ్‌కుమార్, బి.సంజన సత్తా చాటారు. ఓవరాల్ అథ్లెటిక్స్ విభాగంలో 2021 బ్యాచ్ క్రీడాకారులు ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో క్రీడల విభాగం కార్యదర్శి ఐ.శ్యామల పాల్గొన్నారు.

అసంపూర్తి విభాగిని.. ఆపదలో చోదకులు

ఆరిలోవ, న్యూస్‌టుడే

అధికారుల అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోటగరువు ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన విభాగిని ఉదాహరణ. ఎన్నికల ముందు ఇక్కడ రహదారిని విస్తరించకుండా హడావిడిగా పాత ఆరిలోవ వరకు విభాగిని నిర్మించారు. స్థానిక వ్యాపారులు, ప్రజలు వ్యతిరేకించడంతో ఆరిలోవ వరకు వేసిన విభాగిని తొలగించారు. ఫలితంగా రూ.లక్షల ప్రజాధనం వృథా అయింది.

★ తోటగరువు ఉన్నత పాఠశాల నుంచి రైతుబజారు వరకు సుమారు 500 మీటర్ల మేర విభాగిని పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ద్విచక్రవాహనదారులు రాత్రి సమయంలో విభాగినిని ఢీకొట్టి గాయపడుతున్నారు. గత వారం ఓ విశ్రాంతి ఉద్యోగి చీకట్లో విభాగిని కనిపించక పడిపోయారు. కాలు విరిగి, బలమైన దెబ్బలు తగిలాయని ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని స్థానిక తోటగరువు నివాసి తెలిపారు. ★ రెండేళ్లలో సుమారు 10మంది ద్విచక్రవాహనదారులు గాయపడ్డారు. రెండు కార్లు విభాగినిపైకెక్కి, మరమ్మతులకు గురయ్యాయి. సమస్య తీవ్రంగా ఉన్నా నాయకులు, అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.


తోటగరువు ప్రధాన రోడ్డులో విభాగిని

ఏమి చేయాలంటే..: ఈ రోడ్డులో తోటగరువు ఉన్నత పాఠశాల ఉంది. వందల సంఖ్యలో విద్యార్థులు కాలినడకన పాఠశాలకు వెళ్తున్నారు. కొత్తగా రైతుబజారు ప్రారంభమైంది. తోటగరువు, రవీంద్రనగర్, అన్నానగర్ ప్రాంతాల నుంచి మహిళలు ఇక్కడికి నడుచుకుంటూ వస్తున్నారు. ఈ మార్గంలో సిటీ బస్సులు, భారీ వాహనాలు వెళ్తున్నాయి. రద్దీ దృష్ట్యా రోడ్డు వెడల్పు చేసి కాలినడక మార్గం నిర్మించడంతో పాటు విభాగినిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. మరిన్ని ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో లక్ష్మీహోమం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రాతఃకాల సమయంలో పంచామృతాభిషేకం, లక్ష్మీహోమం, శ్రీచక్ర నవవర్ణార్చన, వేద, శప్తశతీ పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎంవీ రాజశేఖర్ ఆధ్వర్యంలో మ్యూజిక్, ఎ.ప్రసన్న ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు జరిగాయి.

సిద్ధాంజనేయునికి ప్రత్యేక పూజలు

మురళీనగర్, న్యూస్‌టుడే: జాతీయరహదారి సూర్యానగర్-పిలో వెలసిన యోగ సిద్ధాంజనేయ స్వామికి మంగళవారం పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీకాంత్ ఆచార్యులు సిందూర అర్చన చేశారు. అనంతరం జరిగిన సామూహిక సుందరకాండ పారాయణంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు పెన్మెత్స సుబ్బరాజు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్యచక్రధరునిగా పవనసుతుడు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: 24వ వార్డు టీపీటీ కాలనీ రహదారిలో ఏర్పడిన గొయ్యితో ఇక్కట్లు తప్పడంలేదు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా. - కృష్ణమూర్తి(స్థానికుడు) ✓: గొయ్యి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్(వార్డు ఇంజినీరింగ్ విభాగం ఏఈ)

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్ గెడ్డలో కొద్ది రోజులుగా వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. -ఆర్.రామారావు, స్థానికుడు. ✓: సిబ్బందిని పంపించి గెడ్డను శుభ్రం చేయిస్తా. - వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 31వ వార్డు అల్లిపురం అమ్మవారి వీధిలో తాగునీటి పైపులైన్ పగిలిపోయి నీరంతా వృథా అవుతోంది. -నరేష్, స్థానికుడు ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - వెల్చన్, మంచినీటి విభాగం ఏఈ

ఆగని 'ప్రైవేటు' దందా..!

ఆర్టీసీ ఆదాయానికి గండి


కాంప్లెక్స్ పరిసరాల్లో నిలిపి ఉంచిన ప్రైవేటు వాహనాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో 250 మీటర్ల వరకు ఎటువంటి ప్రైవేటు వాహనాలను నిలపకూడదు. ప్రయాణికులను పిలిచి వాహనాల్లోకి ఎక్కించుకోకూడదు. అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు నిత్యం ద్వారకా బస్‌స్టేషన్ వద్ద ఆయా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు, సిబ్బంది రోజువారీ మామూళ్లు తీసుకుంటూ చూసీచూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

అక్కడే నిలిపేస్తూ...

★ ఆర్టీసీ కాంప్లెక్స్‌ను ఆనుకుని వీఎంఆర్‌డీఏ సిటీ సెంట్రల్ పార్కు ఉంది. ఆ పార్కుకు నాలుగు వైపులా ఖాళీ స్థలంతో పాటు, సర్వీసు రహదారులు ఉన్నాయి. ఆయా చోట్ల నిత్యం వందలాది ప్రైవేటు వాహనాలను నిలిచి ఉంచుతున్నారు.

★ ఎక్కడికక్కడ వాహనాల పార్కింగ్‌తో రాకపోకలు సాగించే ఇతర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రయాణికులతో బేరాలు

శ్రీకాకుళం, విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలి, రాజాం, సాలూరు, నర్సీపట్నం, పాడేరు, తదితర ప్రాంతాలకు ప్రైవేటు క్యాబ్‌లు నడుపుతుంటారు. ఆయా క్యాబ్ డ్రైవర్లు నేరుగా ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి వెళ్లి, అక్కడే ప్రయాణికులతో బేరాలు కుదుర్చుకుంటున్నారు. బస్సులు ఆలస్యమవుతాయన్న ఉద్దేశంతో చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

ఉచిత బస్సులు ఉన్నా..

» మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత, రాష్ట్రంలోనే మహిళా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో విశాఖ జిల్లా మొదటి స్థానంలో కొనసాగుతోంది.

» నగరంలో సిటీ బస్సులు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లెవెలుగు, పల్లెవెలుగు బస్సులకు మంచి ఆదరణ ఉంది. అయితే డిమాండ్‌కు తగ్గట్టుగా ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండకపోవడంతో, మహిళా ప్రయాణికులు సైతం క్యాబ్‌లు, ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు.

అదనపు బస్సులొస్తేనే..

» నగరం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి వీలుగా 50 చొప్పున పల్లె వెలుగు బస్సుల్ని, ఎక్స్‌ప్రెస్‌లను అదనంగా ఏర్పాటు చేస్తే కొంత వరకు సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంటుంది.

» ప్రస్తుత పరిస్థితుల్లో నగరానికి మరో 200 సిటీ బస్సులు అవసరమవుతాయి. అయితే ఎప్పటి నుంచో విద్యుత్తు బస్సులు వస్తాయని అధికారులు చెబుతున్నా... వాటి జాడ ఎక్కడా కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. ఆర్టీసీ సేవల్ని విస్తృతం చేయడంతో పాటు, ప్రైవేటు దందాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

బోగీల కూర్పులో మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ప్రయాణికుల సౌకర్యార్థం గుంటూరు- రాయగడ- గుంటూరు (17243/44) రైలు బోగీల కూర్పులో మార్పు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఓ సెకండ్ ఏసీ, ఓ 3 థర్డ్ ఏసీ, 14 స్లీపర్, 4 సాధారణ రెండో తరగతి, 2 లగేజ్ కమ్ దివ్యాంగుల బోగీలతో ఈనెల 20 నుంచి గుంటూరు- రాయగడ మధ్య, 21 నుంచి రాయగడ -గుంటూరు మధ్య ప్రయాణం సాగించనున్నట్లు తెలిపారు.

కోరాపుట్ వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కేకేలైన్‌లో పలుచోట్ల భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల చేపడుతున్న నేపథ్యంలో మంగళవారం పలు రైళ్ల గమ్యాలను కుదించారు. బుధవారం ఉదయం విశాఖ నుంచి బయలుదేరాల్సిన విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు కోరాపుట్ వరకే రాకపోకలు సాగించనున్నట్లు తెలిపారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

కార్యక్రమంలో డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. తూ.కో.రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్ఎం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, తరచూ ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. మెడికోవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం కొనసాగింది. ఏడీఆర్ఎం కె.రామారావు, సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

సమస్యలు పరిష్కరించారు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 39వ వార్డు కోటవీధి ప్రాంతంలో రోడ్లన్నీ గోతులతో అధ్వానంగా మారడంతో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో రహదారికి మరమ్మతులు చేయించారు.

మురళీనగర్, న్యూస్‌టుడే : సెక్టార్-9 తెన్నేటినగర్ కాలువలో వ్యర్థాలు తొలగించకపోవడంతో మురుగు నిలిచిపోయింది. దీనిపై ఈనెల 7న 'వీడని మురుగు.. వదలని వాసన' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. సిబ్బంది చేత కాలువల్లో పూడిక తొలగించి మురుగు పారుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

న్యూస్‌టుడే, జ్ఞానాపురం: జీవీఎంసీ 41వ వార్డు బాబూకాలనీలోని విద్యుత్తు స్తంభాలపై దీపాలు పగలు, రాత్రి వెలుగుతూనే ఉంటున్నాయి. ఈ అంశంపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో పనులు చేసి, సమస్య పరిష్కరించారు.

భాజపా కార్యాలయంలో 'ప్రజాదర్బార్'

దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

గురుద్వారా, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషిచేస్తానని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సీతమ్మధార భాజపా కార్యాలయంలో మంగళవారం ఉదయం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పబ్లిక్ వర్క్స్, శానిటేషన్, విద్యుత్ శాఖ, పట్టణ ప్రణాళిక విభాగం వంటి సమస్యలపై వినతులు అందజేశారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొన్నింటిని పరిష్కరించగా మరికొన్నింటిని త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్వర్ణాంధ్ర స్టాఫ్ సభ్యులు అక్షయపాండ, దివ్య, రామకృష్ణ, కూటమి నాయకులు, ఈతలపాక సుజాత, 14వ వార్డు తెదేపా అధ్యక్షుడు గొంప ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఏఎంసీ క్రీడా దినోత్సవం

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఏఎంసీ ప్రిన్సిపల్ సంధ్యాదేవి, కిమ్స్ ఆసుపత్రి ఎండీ పి.సతీష్‌కుమార్, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) వార్షిక క్రీడా వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, కిమ్స్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ పి.సతీష్, ఉప ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎ.కృష్ణవేణి, డాక్టర్ వి.మన్మథరావు, క్రీడల విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్‌కుమార్, పీడీ డాక్టర్ ఎం.ఎస్.ఎన్.పాత్రుడు తదితరులు పాల్గొన్నారు. లక్ష్య-2025 పేరుతో ఎంబీబీఎస్ 2021 బ్యాచ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. అథ్లెటిక్స్ వ్యక్తిగత విభాగంలో బి.కిరణ్‌కుమార్, బి.సంజన సత్తా చాటారు. ఓవరాల్ అథ్లెటిక్స్ విభాగంలో 2021 బ్యాచ్ క్రీడాకారులు ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో క్రీడల విభాగం కార్యదర్శి ఐ.శ్యామల పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీల విజేత.. విశాఖపట్నం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో వైఎస్సార్ కడప జట్టుపై సత్తా చాటి విశాఖ జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డీఈవో ఎల్.చంద్రకళ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు. ★ బాలికల విభాగంలో విశాఖ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.

బాలుర విభాగంలో విజేతగా నిలిచిన విశాఖ జట్టుకు కప్పు అందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

ఆలయ నిర్మాణానికి చేయూత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ వార్డు బాయ్స్ కాలనీ సమీప శ్రీ వడ్డిపోలమాంబ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణ పనులకు ఇప్పటికే తన సొంత నిధులు రూ.10 లక్షల విరాళం అందించానని, మిగిలిన పనులు పూర్తి చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్పొరేటర్ కొండమ్మ, కూటమి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, స్థానికులు

కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారని పలువురు నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగర పార్టీ కార్యాలయం సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. పార్టీ నాయకులు వర్మ, మహేష్, త్రినాథ్, కమలాకర్, గాయత్రి, ఆనంద్‌కుమార్, ప్రియాంక పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి పదోన్నతులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో సేవలు అందిస్తున్న ఇద్దరు హెడ్‌నర్సులకు మంగళవారం గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్లుగా పదోన్నతి లభించింది. వారిలో విజయభారతిని నగరంలోని ఈఎన్‌టీ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, విజయలక్ష్మిని విజయనగరం జీజీహెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా నియమించారు. పదోన్నతులు పొందిన వారిని ఏపీ నర్సుల సంఘం విశాఖ జిల్లా యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీజీ.భవానీ, జీవీఎస్.వరలక్ష్మి ఆధ్వర్యంలో సత్కరించి అభినందనలు తెలిపారు.

విజయభారతిని సత్కరిస్తున్న నర్సుల సంఘం ప్రతినిధులు

సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

కార్యక్రమంలో పాల్గొన్న మహిళా న్యాయవాదులు

సీతంపేట, న్యూస్‌టుడే : బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళ న్యాయవాదులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని ఉమెన్ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ విశాఖపట్నం అధ్యక్షురాలు పప్పు అనురాధ అన్నారు. మంగళవారం విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇన్నాళ్లు మహిళా న్యాయవాదులకు సరైన ప్రాతినిధ్యం లేక ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. కోర్టు తీర్పుతో మహిళా న్యాయవాదులకు స్టేట్ బార్ కౌన్సిల్‌లో సేవలు అందించే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కె.లక్ష్మీదుర్గ నాగశ్రీ, పి.హేమమాలిని, బి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

● **21న క్రిస్మస్ మహాసభ**

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : నగరంలోని మహారాణి పార్లర్ ఎదురుగా 80 అడుగుల రోడ్డులో ఉన్న గాడ్ మెస్సీయ్య సంఘం ఆధ్వర్యంలో 21న క్రిస్మస్ మహాసభ నిర్వహిస్తామని నిర్వాహకులు జీకే.నాయుడు తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు సభ జరుగుతుందన్నారు.

● **14న నూతన కార్యవర్గం ఎన్నికలు**

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : విశాఖ సొండి కుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలను 14న నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు సింహాచలం ఆర్టీసీ బస్‌స్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీనివాస కల్యాణ మండపంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.

● **ఆలయంలో వాగ్వాదం**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 30వ వార్డు కుమ్మరివీధిలోని శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం భక్తులకు, ఆలయ నిర్వాహకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ వివరాలు.. సంప్రదాయం ప్రకారం భక్తులు నేరుగా అమ్మవారికి నీళ్లతో, పాలతో అభిషేకాలు చేస్తుంటారు. అయితే త్వరలో రాబోయే అమ్మవారి పరస దృష్ట్యా నేరుగా అభిషేకాలు చేసే విధానాన్ని నిలిపేశామని నిర్వాహకులు చెప్పడంతో భక్తులు వాగ్వాదానికి దిగారు. ఇరువర్గాలకు గ్రామపెద్దలు సర్దిచెప్పడంతో శాంతించారు.

● **భక్తులకు అన్నసమారాధన**

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులోని పుట్టబంగారమ్మ ఆలయం వద్ద మంగళవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

● **నేటి నుంచి గుత్తేదారుల ఆందోళన**

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ గుత్తేదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ బుధవారం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జీవీఎంసీ గుత్తేదారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సంజీవరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.400కోట్లకు పైగా బకాయిలు ఉన్నా... అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆందోళనలకు నిర్ణయించామని, అవసరమైతే టూల్ డౌన్ చేస్తామని పేర్కొన్నారు.

● **నూతన కమిటీ ఎన్నిక**

సీతంపేట, న్యూస్‌టుడే : ఏపీఈపీడీసీఎల్ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఎన్నికలు మంగళవారం రామాటాకీస్ దరి అంబేడ్కర్ భవన్‌లో జరిగాయి. విశాఖపట్నం (డిస్కం) సంఘం గౌరవ అధ్యక్షునిగా సీహెచ్.సాయిబాబు, అధ్యక్షునిగా నిరంజన్‌బాబు, ఉపాధ్యక్షునిగా వి.అప్పారావు, కార్యదర్శులుగా ఎన్.వెంకటరావు, శ్రీనివాసరావు, రాజేష్, శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విభిన్న ప్రతిభావంతులు.. క్రీడల్లో మెరికలు

రాష్ట్ర, జాతీయస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

విభిన్న ప్రతిభావంతులు వీరు.. పుట్టుకతోనే దివ్యాంగులు.. తమకే ఇలా ఎందుకైందని బాధపడలేదు. తల్లిదండ్రుల తోడ్పాటు, పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడా సాధన ప్రారంభించారు. ఒక పక్క చదువుకుంటూ.. ఖాళీ సమయంలో ఆటలు నేర్చుకుంటున్నారు. ప్రారంభంలో కష్టమనిపించినా వెనుకడుగు వేయలేదు. పట్టుదలతో ముందుకు సాగి..నిత్య సాధనతో మెలకువలు పెంచుకుని పారా క్రీడల్లో పాల్గొనే స్థాయికి చేరుకున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

రాష్ట్ర స్థాయిలో నాలుగు స్వర్ణాలు: అక్కయ్యపాలేనికి చెందిన **ప్రణయ్** ప్రత్యేక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. పుట్టినప్పటి నుంచి మానసిక దివ్యాంగుడు. పాఠశాలలో అథ్లెటిక్స్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. నిత్యం నాలుగు గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. క్రమేణా పారా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే స్థాయికి చేరుకున్నాడు. ఇటీవల జరిగిన 14వ జాతీయ పారా అథ్లెటిక్స్ జూనియర్స్, సబ్ జూనియర్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 1500 మీటర్ల పరుగులో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో నాలుగు బంగారు పతకాలు సాధించాడు. ప్రస్తుతం అంతర్జాయస్థాయి పోటీల్లో పతకం సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నాడు.

»» **అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని..:** ఎంవీపీకాలనీకి చెందిన **ఎం.సాయి నిఖిల్** పుట్టుకతో మానసిక దివ్యాంగుడు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పరుగు నేర్చుకున్నాడు. నిత్యం నాలుగు గంటలపాటు సాధన చేసి పరుగులో పట్టు సాధించాడు. ఇటీవల జరిగిన జాతీయస్థాయి 1500 మీటర్ల పారా అథ్లెటిక్స్ పోటీల్లో బరిలోకి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. అంతేకాదు గతంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరిగిన పోటీల్లో పతకాలు సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించాలనే లక్ష్యంతో పరుగు సాధన చేస్తున్నాడు.

»» **వీల్‌ఛైర్‌ను ఆసరా చేసుకుని..:** అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన **షేక్ కాసర్‌సాహిల్**కు రెండు కాళ్లు లేవు. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నాడు. కాళ్లు లేకపోయినా కలత చెందలేదు. వీల్‌ఛైర్‌లోనే కూర్చుని అథ్లెటిక్స్ సాధన చేశాడు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా కుంగిపోలేదు. పట్టుదలతో ముందుకు సాగి పట్టుసాధించాడు. ఇటీవల జరిగిన పారా అథ్లెటిక్స్‌లో జావెలిన్ త్రో, డిస్కస్‌త్రో పోటీల్లో పాల్గొని రజత పతకాలు సాధించాడు. అంతర్జాతీయ పోటీల్లో జావెలిన్‌త్రోలో పతకం సాధించాలని అలుపెరగకుండా శ్రమిస్తున్నాడు.

శిథిల రహదారుల నిర్మాణానికి చర్యలు

కంచరపాలెం, న్యూస్‌టుడే: స్థానిక కొండవాలు ప్రాంతాల్లో, 48వ వార్డులోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గంకల అప్పారావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పలు రోడ్లను పరిశీలించారు. శిథిల రహదారుల స్థానంలో కొత్తగా నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఇక్కడి సమస్యలను కార్పొరేటర్ గంకల కవిత జీవీఎంసీ కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్తారన్నారు. ప్రజలు స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని గంకల పేర్కొన్నారు. అంతకుముందు వార్డు పరిధిలో ఇటీవల వేసిన విద్యుత్తు దీపాలు, స్తంభాలను ఆయన పరిశీలించారు.

శిథిల రోడ్డును పరిశీలిస్తున్న అప్పారావు తదితరులు

ఉరేసుకుని ఆటో డ్రైవర్ మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధురవాడ ఎన్టీఆర్ కాలనీలో ఓ ఆటోడ్రైవర్ ఉరి వేసుకుని మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. మిథిలాపురి వుడా కాలనీ దరి ఎన్టీఆర్ కాలనీలో ఆటో డ్రైవర్ **కిల్లాన జయరాజ్** (29), భార్య సంధ్యారాణి, కుమారుడితో కలిసి నివాసముంటున్నాడు. చాలా కాలంగా వుడా కాలనీ ప్రధాన రహదారి పక్కన బడ్డీ పెట్టుకుని చికెన్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల జీవీఎంసీ యంత్రాంగం వుడా కాలనీలో బడ్డీలు తొలగించడంతో ఉపాధి కోల్పోయాడు. దీంతో కొద్ది రోజులుగా అద్దె ఆటో నడుపుతున్నా కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం వచ్చేది కాదు. ఇల్లు గడవడం కష్టతరంగా మారింది. డిగ్రీ పరీక్షలు రాసే నిమిత్తం అతని భార్య కొంత కాలంగా అక్కయ్యపాలెంలోని పుట్టింట్లో ఉంటోంది. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని జయరాజ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

మాధవధార, న్యూస్‌టుడే: కడుపునొప్పి తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డి కంచర పాలెంలో నివాసం ఉంటున్న గుజ్జి కాశీవిశ్వేశ్వరరెడ్డి(61) డాబాగార్డెన్స్‌లోని ఓ బుక్‌స్టోర్‌లో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. రెండు రోజులుగా నొప్పి ఎక్కువ కావడంతో తట్టుకోలేక మద్యం తాగుతున్నాడు. మంగళవారం ఉదయం భార్య బయటకు వెళ్లిన సమయంలో మరోసారి కడుపునొప్పి రావడంతో ఫ్యాన్ హుక్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి వచ్చిన భార్య తలుపు కొట్టగా ఎంతకీ తెరవకపోవడంతో కిటికీ లోనుంచి చూడగా ఉరేసుకొని కనిపించాడు. భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక కోర్టు కాంప్లెక్సు వద్ద ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని 13వ అదనపు జిల్లాజడ్జి షణ్ముఖరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

సభ్యుల ఐక్యతతో సంఘాలు బలోపేతం

గోడపత్రిక విడుదల చేస్తున్న సంఘం సభ్యులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సభ్యుల ఐక్యతతో సంఘాలు బలోపేతమవుతాయని ఉత్తరాంధ్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు అన్నారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం డాబాగార్డెన్స్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన నూకరాజు, దక్షిణ నియోజకవర్గం భాజపా ఇన్‌ఛార్జి అత్తిలి శంకర్రావు కేక్ కట్ చేశారు. అనంతరం మాజీ మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ముద్రించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రమణ, డి.రాజు, సూరిబాబు, పి.శ్రీను, నెల్లి రాజు, రాజుగౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

అల్లిపురం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సూర్యాబాగ్ జోన్-4 కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'విజన్ యూనిట్ యాక్షన్ ప్లాన్' కార్యాలయంలో మంగళవారం ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

మురళీనగర్, న్యూస్‌టుడే: ఉత్తరనియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైంది. మంగళవారం భాజపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొని 50వ వార్డుకు చెందిన నాగరాజుకు రూ.1,53,649, హైమా రామిరెడ్డికి రూ.30,028ల చెక్కులు అందజేశారు. తెదేపా, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులు

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విజయవాడ
F.C.O.P. 1727/2024
Between
Padala Siva - Petitioner
and
1. Padala Lavanya
2. Pedagadi Madhu - Respondents
To
Pedagadi Madhu, R/o D.No.45-1-1/5, Ramachandra Nagar, Thatichetla Palem, Vishakapatnam - 530016
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము ది. 16-12-2025 వాయిదా అయివున్నది. కావున పైన తెలిపిన 2వ ప్రతివాది అయిన మీరు కోర్టు వారి ముందు ఉదయం 10.30 నిు॥కు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీకు గల అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనియెడల మీరు పై దావా నందు ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా భావించి దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 16-12-2025
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
M.AJAY KUMAR, Advocate
Bhagat Singh Road, Above Apollo Pharmacy, Mutyalampadu, VIJAYAWADA-11. Cell: 89777 28892

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

భక్తిశ్రద్ధలతో పడిపూజ

ప్రత్యేక పూలు, దీపాలంకరణలో అయ్యప్పస్వామి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: శ్రీనగర్ అయ్యప్పస్వామి ఆలయంలో పడి(మెట్ల) పూజ ఘనంగా జరిగింది. అయ్యప్పస్వామికి విశిష్ట అభిషేకం నిర్వహించి పూలతో, దీపాలతో సుందరంగా అలంకరించారు. 18 మెట్లను సుందరంగా అలంకరించారు. ప్రధాన అర్చకులు కృష్ణన్ నంబూద్రి కేరళీయుల సంప్రదాయంలో పడి(మెట్ల)పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి ప్రత్యేక విద్యుత్తు దీపాలంకరణ చేశారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అయ్యప్ప, భవానీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మానవ హక్కులతో స్వేచ్ఛా జీవితం

మాట్లాడుతున్న జిల్లా నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి

సింధియా, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణతో దైనందిన జీవితం స్వేచ్ఛాయుతంగా ఉంటుందని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం సెయింట్ ఆన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన 'మానవ హక్కుల సదస్సు'లో ఆమె ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఆహారం, ప్రకృతి వనరులు, సామాజిక భద్రత, సామాజిక న్యాయం వంటి అంశాలు మానవ హక్కుల పరిగణనలోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో వై. అనూరాధాదేవి,ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమకుమారి పాల్గొన్నారు.

స్టేషన్ ఒకటే.. ఫీజులు వేరు..

దువ్వాడ రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ బాదుడు

రైల్వేస్టేషన్ నాల్గో ప్లాట్‌ఫాం వైపు రుసుముల వివరాలతో ఏర్పాటు చేసిన పార్కింగ్ బోర్డు

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: ఒకే రైల్వే స్టేషన్.. కానీ ఒక్కో ప్లాట్‌ఫాంకు ఒక్కోరకంగా పార్కింగ్ ఫీజు వసూలు. ఇదీ దువ్వాడ రైల్వేస్టేషన్‌లో పరిస్థితి. దీనిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రద్దీ పెరుగుతుండడంతో..: దువ్వాడ రైల్వేస్టేషన్‌ను వినియోగించుకునే ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇక్కడ 48 జతల రెగ్యులర్ రైళ్లతోపాటు మరో 18 జతల ప్రత్యేక రైళ్లు హాల్టు ఉన్నాయి. దీంతో నిత్యం ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా మారుతోంది. దీంతో వాహనాలు నిలిపేవారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే వాహనాలు నిలిపేందుకు మొదటి, నాలుగో ప్లాట్‌ఫాం పార్కింగ్ ఉంది. అయితే స్టేషన్ ఒకటే అయినా మొదటి, నాలుగో ప్లాట్‌ఫాంకు వేర్వేరుగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు.

ఇతర రైల్వేస్టేషన్లలో కంటే ఎక్కువ..: ఎక్కువ ఆదాయం సమకూరుస్తున్న ఎన్ఎస్‌జీ-3 కంటే తక్కువ ఆదాయం వస్తున్న ఎన్ఎస్‌జీ-5 పరిధిలోని దువ్వాడ రైల్వేస్టేషన్‌లో ఎక్కువ పార్కింగ్ ఫీజు నిర్ణయించడాన్ని ప్రయాణికులు తప్పుపడుతున్నారు. ఎన్ఎస్‌జీ-3 పరిధిలో ఉన్న భువనేశ్వర్, కటక్, ఖుర్దారోడ్డు, శంబల్పూర్, రాయగడలో తక్కువ పార్కింగ్ రుసుము వసూలు చేస్తున్నారు.

వ్యత్యాసం ఇలా..

ప్లాట్‌ఫాం సంఖ్య	పార్కింగ్ సమయం (గంటల్లో)	ద్విచక్ర వాహనాలు (రూపాయల్లో)	కారు
1	0–6	12	18
	6–12	24	36
	12–24	36	54
4	0–2	10	30
	2–6	20	40
	6–12	30	50
	12–24	40	60

★ మొదటి ప్లాట్‌ఫాంలో కన్నా నాలుగో ప్లాట్‌ఫాంలో ఛార్జీలు అధికంగా ఉన్నాయి. ద్విచక్ర వాహనాలకు 6–12 గంటలకు రూ.6 వ్యత్యాసం ఉంది. కార్లకు ఇదే సమయానికి రూ.14 వ్యత్యాసం ఉంది. ఒకే స్టేషన్‌లో ఈ తరహా తేడా ఏంటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ★ మొదటి ప్లాట్‌ఫాం వైపు కార్ల పార్కింగ్ ఫీజు 6 గంటలకు రూ.18 ఉండగా.. నాల్గో ప్లాట్‌ఫామ్ వైపు 2 గంటలకే రూ.30 రుసుము వసూలు చేస్తున్నారు.

రైల్వే అధికారులకు విన్నవించినా..:

పార్కింగ్ ఫీజులు తగ్గించాలని గతంలో వాల్తేరు డివిజనల్ రైల్వే అధికారులకు విన్నవించినా స్పందించలేదు. భువనేశ్వర్‌లోని తూర్పుకోస్తా రైల్వే కార్యాలయ అధికారులకు లేఖలు పంపాం. అయినా ప్రయోజనం లేదు. విశాఖ ఎంపీ భరత్ దృష్టికి కూడా సమస్య తీసుకు వెళ్లాం. తూర్పుకోస్తా జీఎం కూడా వివరించాం. –కె.ఈశ్వరరావు, రైల్వే వినియోగదారుల సంఘం కార్యదర్శి

రుసుములు ఒకే విధంగా ఉండాలి:

ఒకే స్టేషన్‌లో భిన్న రుసుములు ఏమిటో అర్థం కావడం లేదు. ఆదాయం ఉన్న స్టేషన్ కన్నా ఇక్కడే అధికంగా వసూలు చేయడం విస్మయం కలిగిస్తోంది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలి. – మురళీధర రెడ్డి, ప్రయాణికుడు

ఉత్సాహంగా క్రీడా దినోత్సవం

మల్కాపురం: విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎబిఎస్ సర్కార్ కమాండర్ హేమ్నీ మోహన్ అన్నారు. మల్కాపురం పరిధి నౌసేనబాగ్ పీఎంశ్రీ కేవీ-1లో మంగళవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడలను హేమ్నీ మోహన్ ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ఎస్ సర్కార్ కమాండర్ సురిభి గౌర్, కేవీ ఉపాధ్యాయుల బృందం పాల్గొంది.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య విన్యాసం

13న జాతీయ లోక్ అదాలత్

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక కోర్టు కాంప్లెక్సు వద్ద ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని 13వ అదనపు జిల్లా జడ్జి షణ్ముఖరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అదాలత్ జరుగుతుందని వివరించారు.

తుప్పు పట్టి 'పోతున్నా..'

నిర్వహణ లేని ఓపెన్‌జిమ్ పరికరాలు

సూన్‌టౌడే, సింధియా: నాలుగేళ్ల కిందట 61వ వార్డు ఇందిరాకాలనీ కొండపై మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి. ఇక్కడ ఏ వేదిక జరిగినా స్థానికులు వీటిని తొలగించి మళ్లీ బిగిస్తుంటారు. ఈ సమయంలో కొన్ని పరికరాలు పాడవడం, మరమ్మతులకు రావడం జరుగుతుందని వ్యాయామానికి వచ్చిన వారు వాపోతున్నారు. కొన్ని పరికరాలైతే ఏకంగా మాయమైపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ జిమ్‌ల నిర్వహణపై పర్యవేక్షణ సరిగా లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. తక్షణం బాగు చేయాలని కోరుతున్నారు.

మాయమైన ఇనుప బల్లలు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే:

సమస్య: గాజువాక 70వ వార్డు శ్రీనివాసనగర్‌లోని గోశాల రోడ్డులో వీధి దీపం వెలగడం లేదు. 65వ వార్డు సంజీవగిరికాలనీ, బాపూజీకాలనీలోనూ అప్పుడప్పుడు మాత్రమే వెలుగుతున్నాయి. –శ్యామ్, 70వ వార్డు, –నిరంజనరావు, బీసీరోడ్డు. **సమాధానం:** సిబ్బందిని పంపి దీపాలు వెలిగేలా చూస్తాం. – శివ, వీధి దీపాల నిర్వాహకుడు.

ఎట్టకేలకు దీపాలు వెలిగే.. స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పడకేసిన వీధి దీపాలను జీవీఎంసీ సిబ్బంది పునరుద్ధరించారు. 'ఈనాడు'లో చీకటి కష్టాలపై వరుసగా వచ్చిన వార్తా కథనాలకు సంబంధిత అధికారులు స్పందించారు. జోగవానిపాలెం, పంతులుగారిమేడ, సీతారామ్‌నగర్‌లో ఎల్ఈడీ దీపాలను మార్చారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాకలోని సన్‌రైజ్ పిల్లల ఆసుపత్రి 11వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండీ డి.తిరుపతి కేక్ కోసి వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల చిన్నారుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గాజువాక, న్యూ కరాస, అగనంపూడిలోని సన్‌రైజ్ ఆసుపత్రుల్లో వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు.

వేడుకలు ప్రారంభిస్తున్న సన్‌రైజ్ ఆసుపత్రి వైద్య బృందం

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

లీ ఫార్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: నాతయ్యపాలెం శ్రీ సాయి శారదా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం లీ ఫార్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో ఉచితంగా పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో లీ ఫార్మా డైరెక్టర్ లీలారాణి, వైద్యులు రాధిక కిరణ్, మాధురి, పాఠశాల డైరెక్టర్ బి.చంద్రమౌళి, ప్రిన్సిపల్ భార్గవి, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులకు అడ్డంకులు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలోని జాతీయ రహదారి నుంచి ఫార్మాసిటీ పునరావాస కాలనీకి వెళ్లే రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు జీవీఎంసీ తవ్వకాలు జరిపి సకాలంలో పూర్తి చేయకపోవడంతో రహదారి పనులకు అడ్డంకులు ఏర్పడ్డాయి. సుమారు రూ. కోటి వ్యయంతో ఈ మార్గాన్ని విస్తరిస్తున్నారు. రహదారికి ఆనుకుని భూగర్భంలో అమర్చిన గొట్టాలకు నీటి సరఫరా విభాగం అధికారులు మరమ్మతులు చేపట్టారు. ★ గొన్నవానిపాలెం, ఫార్మా పునరావాసకాలనీ కూడళ్ల వద్ద గోతులు తవ్వి వదిలేశారు. ఈ పనులను వెంటనే పూర్తిచేయక పోవడంతో ఆయా కూడళ్లలో రహదారి విస్తరణ పనులకు బ్రేక్ పడింది. గోతుల వద్ద వదిలేసిన మిగతా రహదారిని విస్తరించారు. దీంతో అసంపూర్తిగా మిగిలిన మార్గంలో రాకపోకలు సాగించడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు తక్షణం స్పందించి పనులు పూర్తిచేసి సాఫీ ప్రయాణాలకు వీలు కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గొన్నవానిపాలెం కూడలిలో గోతులు తవ్వేసి వదిలేశారిలా..

ఫార్మాసిటీ కాలనీలో అసంపూర్తిగా రహదారి పనులు

కోరాపుట్ వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: కేకే లైన్‌లో పలుచోట్ల భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల కారణంగా మంగళవారం పలు రైళ్ల గమ్యాలను కుదించారు. బుధవారం ఉదయం విశాఖ నుంచి బయలుదేరాల్సిన విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు కోరాపుట్ వరకే రాకపోకలు సాగించనున్నట్లు తెలిపారు.

శిథిల బావితో సమస్యలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జనావాసాల మధ్య గాజువాక 76వ వార్డు పెదకోరాడ శెట్టిబలిజ వీధిలో శిథిలమైన నుయ్యి నివాసితులకు ఇబ్బందికరంగా మారింది. నూతిని పునరుద్ధరించకుండా గాలికి వదిలేయడంతో అది మురికి కూపంగా తయారైంది. నీరంతా కలుషితమై దుర్గంధం వెలువడడంతో దోమల బెడదతో సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన రక్షణగోడ లేక పోవడం వల్ల చిన్నారులు అటువైపు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నుయ్యి గట్టు ఎత్తు పెంచి వినియోగంలోకి తేవాలని, తగిన రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

పెదకోరాడలో బావి

బావిలో నీరు

క్లిక్ క్లిక్

గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గాజువాక, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, పింఛనుదారులకు 010 పద్దు కింద జీతాలు, పింఛన్లు అందజేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థల పింఛనుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.మల్లేశ్వరరావు, కోశాధికారి కాకి అప్పారావులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కొన్నేళ్లుగా ఉద్యోగులకు జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు పింఛన్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద ఇస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వ గ్రాంటు తగ్గించడం వల్ల ప్రతినెలా సక్రమంగా అందుకోలేకపోతున్నామన్నారు. 010 పద్దు కింద జీతాలు, పింఛన్లు ఇప్పించాలన్నారు.

మురుగు సమస్యల నుంచి.. మోక్షమెప్పుడో?

ఫోకస్

గాజువాక, న్యూస్‌టుడే: మురుగు ప్రవహించాల్సిన డ్రైనేజీ ఎక్కడికక్కడ మూసుకుపోవడంతో పట్టణ శివారు కాలనీవాసులు మురుగు సమస్యలను ఎదుర్కొంటున్నారు. గాజువాక గోపాలరెడ్డినగర్, విద్యానగర్, శీరంవానిపాలెంలోని డ్రైన్ల పరిస్థితి నానాటికీ తీసికట్టుగా తయారైంది. కాలువలు చెత్త, ముళ్లతుప్పలు, ఇతర వ్యర్థాలతో మూసుకుపోయి ఎగువ నుంచి వచ్చే వాడుక నీరు ఎటూ వెళ్లక నిలిచిపోతోంది. ఆయా చోట్ల పక్కా డ్రైన్లను అభివృద్ధి చేయలని పలువురు కోరుతున్నారు.

డ్రైనేజీ దుస్థితి

పూడికతీత కరవు

దర్పణం

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం సెయింట్ ఆన్స్ ఆసుపత్రి ప్రహరీ చెంత ఉన్న గెడ్డలో పూడికతీత కొరవడింది. దీంతో ఎగువ నుంచి పారుతున్న మురుగుకు ఆటంకం ఏర్పడింది. గెడ్డ పూర్తిగా వ్యర్థాలతో నిండిపోవడం వల్లే ఈ దుస్థితికి కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా వార్డు శానిటరీ సిబ్బంది మాత్రం గెడ్డలో వ్యర్థాలను పోయడం వల్లే మురుగు పారుదల అస్తవ్యస్తంగా తయారైందని చెబుతున్నారు.

సెయింట్ ఆన్స్ ఆసుపత్రి ప్రహరీ చెంత గెడ్డలో వ్యర్థాలు

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు, అధ్యాపకులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: చైతన్య మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రత్యేక సేవా శిబిరాలు మంగళవారంతో ముగిశాయి. వారం రోజులుగా వివిధ సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కామేశ్వరి, ప్రిన్సిపల్ చంద్రమహాలక్ష్మి, పీఓలు సంతోషి, లక్ష్మిలు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఇలాంటి శిబిరాలు స్ఫూర్తిని నింపుతాయన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు.

స్పందించి.. మరమ్మతులు చేసి

ఈనాడు కథనానికి స్పందన

మల్కాపురం, న్యూస్‌టుడే: మల్కాపురం ఏరియా ప్రకాష్‌నగర్ కూడలిలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్‌బాక్స్‌కు తలుపులు లేని వైనంపై సోమవారం 'ఈనాడు' దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. కొత్త బాక్స్‌ను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

బోగీల కూర్పులో మార్పు

రైల్వేస్టేషన్: ప్రయాణికుల సౌకర్యార్థం గుంటూరు- రాయగడ- గుంటూరు (17243/44) రైలు బోగీల కూర్పులో మార్పు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఓ సెకండ్ ఏసీ, ఓ 3 థర్డ్ ఏసీ, 14 స్లీపర్, 4 సాధారణ రెండో తరగతి, 2 లగేజి కమ్ దివ్యాంగుల బోగీలతో ఈనెల 20 నుంచి గుంటూరు- రాయగడ మధ్య, 21 నుంచి రాయగడ -గుంటూరు మధ్య ప్రయాణం సాగించనున్నట్లు తెలిపారు.

బహుముఖ ప్రతిభ

చందు లౌక్య

గోపాలపట్నం, న్యూస్‌టుడే: నగరంలోని పాత కరాసకు చెందిన చందు లౌక్య అటు నాట్యంతో పాటు.. ఇటు క్రీడల్లోనూ రాణిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది. తల్లిదండ్రులు రవిప్రకాశ్, పద్మావతి ప్రోత్సాహంతో చిన్నప్పటి నుంచి సంప్రదాయ నృత్యంలో సాధన చేసిన లౌక్య క్రమంగా ఆసక్తి పెంచుకుని పలు వేదికలపై ప్రదర్శనలు ఇచ్చే స్థాయికి ఎదిగింది. ప్రస్తుతం డిప్లమో చేస్తోంది.

★ 2024లో దిల్లీలో రిపబ్లిక్‌డే పరేడ్‌లో 25 రాష్ట్రాలకు చెందిన నృత్య కళాకారులతో పోటీపడి తృతీయ స్థానంలో నిలిచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి మోదీ సమక్షంలో బహుమతులు తీసుకుంది. దేశవ్యాప్తంగా దాదాపు 50పైగా ప్రదర్శనలు ఇచ్చింది.

ఆటల్లోనూ..: గోపాలపట్నం హైస్కూల్‌లో చదువుకున్నప్పుడు ఆటల్లోనూ లౌక్య సత్తా చాటింది. కబడ్డీ, ఖోఖో పోటీల్లో డివిజన్, జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచింది. అటు నృత్యంతో పాటు తీరిక వేళల్లో మైదానంలో క్రీడా సాధన చేస్తున్నట్లు చెబుతోంది. భవిష్యత్తులో నృత్య కళాశాల స్థాపించటమే తన లక్ష్యమని లౌక్య చెప్తోంది.

గత ఏడాది దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో.. (వృత్తంలో)

నేటి నుంచి గుత్తేదారుల ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ గుత్తేదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ బుధవారం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జీవీఎంసీ గుత్తేదారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సంజీవరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.400 కోట్లకుపైగా బకాయిలు ఉన్నా... అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆందోళనలకు నిర్ణయించామని, అవసరమైతే టూల్ డౌన్ చేస్తామని పేర్కొన్నారు.

ఆరుగురు పదో తరగతి విద్యార్థుల అదృశ్యం

గాలిస్తున్న పోలీసు బృందాలు

ఈనాడు డిజిటల్ అనకాపల్లి, న్యూస్‌టుడే, ఎలమంచిలి, రాంబిల్లి: వసతి గృహంలో ఉంటూ.. ఓ ఛారిటబుల్ ట్రస్ట్‌లో విద్యాభ్యాసం చేస్తున్న ఆరుగురు పదో తరగతి విద్యార్థులు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన అనకాపల్లి జిల్లా రాంబిల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాంబిల్లి మండంలోని భాగవతుల ఛారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ) ఆశ్రమ పాఠశాలలో దేశంశెట్టి జశ్వంత్ (అచ్యుతాపురం మండలం మడుతూరు, మడగల హిమతేజ (రాంబిల్లి మండలం మర్రిపాలెం), శిరిశెట్టి భరత్ (కూర్మన్నపాలెం, విశాఖపట్నం) లక్ష్మణరావు (రోలుగుంట మండలం బలిజపాలెం, వరుణ్ (మాకవరపాలెం మండలం జి.కోడూరు), ఉమ్మిడి రాజారావు (ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం) చదువుతున్నారు. వీరు సరిగా చదవడం లేదని.. వీరికి కౌన్సెలింగ్ ఇవ్వాలని పాఠశాల యాజమాన్యం భావించింది. కుటుంబ సభ్యులను పిలిపించి మందలిస్తారని భయపడి ఆరుగురు విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం భోజన సమయం తరవాత పాఠశాల నుంచి పారిపోయారు. సాయంత్రానికి కూడా రాలేదు. దీంతో బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ రాత్రి 9 గంటల సమయంలో రాంబిల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల అదృశ్యంపై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. విద్యార్థుల్లో కొందరు అనకాపల్లి రైల్వేస్టేషన్ నుంచి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్లు సమాచారం. ఎస్పీ ఆదేశాల మేరకు నాలుగు పోలీసు బృందాలు వీరి కోసం గాలిస్తున్నాయి. అనకాపల్లి, ఎలమంచిలి రైల్వేస్టేషన్లలో తనిఖీలు చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం తెలియడంతో రాంబిల్లి పోలీస్ స్టేషన్‌కు భారీగా చేరుకుని ఆందోళన చేస్తున్నారు.

పారదర్శకంగా బంగారు కుటుంబాల ఎంపిక : పల్లా

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ అధికారులు

గాజువాక, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన పీ-4 విధానం ద్వారా బంగారు కుటుంబాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం జోనల్ కార్యాలయంలో పీ4పై జోనల్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. విజన్-2047 ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరి భాగస్వామ్యం అవసరమన్నారు. జెడ్సీ శేషాద్రి, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమస్యలు తెలుసుకుంటున్నా..

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక తెదేపా కార్యాలయంలో మంగళవారం నాటికి 'నా కార్యకర్త' కార్యక్రమం ద్వారా 650 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉదయం కార్యాలయంలో సీనియర్ కార్యకర్త బలివాడ సత్యారావుతో మాట్లాడారు. గత 18 రోజులుగా స్వయంగా కార్యకర్తలను కలుసుకుని వ్యక్తిగతంగా సమస్యలను తెలుసుకుంటున్నానని, పార్టీ కేడర్ అభిప్రాయాలు, ప్రజా సమస్యలు అనేకం తనదృష్టికి వచ్చాయన్నారు. 2 వేల మంది కార్యకర్తలతో కార్యక్రమం కొనసాగిస్తానని పల్లా పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీహోమం

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాత నగరం బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలకు మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చారు. త్రికాల సమయంలో పంచామృతాభిషేకం, లక్ష్మీ హోమం, శ్రీచక్ర నవ వర్ణార్చన, వేద, శప్తశతీ పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎంవీ రాజశేఖర్ ఆధ్వర్యంలో మ్యూజిక్, ఎ.ప్రసన్న ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు జరిగాయి.

ఫుట్‌బాల్ పోటీల విజేత విశాఖపట్నం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాల బాలికల ఫుట్‌బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో వైఎస్సార్ కడప జట్టుపై సత్తా చాటి విశాఖ జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డీఈవో ఎల్.చంద్రకళ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు. ★ బాలికల విభాగంలో విశాఖ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.

బాలుర విభాగంలో విజేతగా నిలిచిన విశాఖ జట్టుకు కప్పు అందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

రైతుబజారు ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న కూటమి నాయకులు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలో ప్రతిపాదిత రైతుబజారును సత్వరమే ఏర్పాటు చేయించాలని జీవీఎంసీ 85వ వార్డు కూటమి నాయకులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక రెవెన్యూ మండలం ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. స్థానిక జోనల్ కార్యాలయానికి సొంత భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, శ్మశానవాటికలను అభివృద్ధి చేయాలని విన్నవించారు. జీవీఎంసీ 85వ వార్డు కూటమి నాయకులు కర్రి దశేంద్ర, ఇల్లపు ప్రసాదు, బి.సత్యనారాయణ, చందూ రమేష్, వసంత్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనతో ప్రశాంతత

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన ఉంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పశ్చిమ తెదేపా యువసేన నాయకులు పెతకంశెట్టి మౌర్యసింహా అన్నారు. మంగళవారం స్థానిక శ్రీహరిపురం పాత రామాలయం వద్ద స్థానికులు నిర్వహించిన భవానీ పీఠం పూజలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు.

పీఠం పూజల్లో పాల్గొన్న పశ్చిమ తెదేపా యువసేన నాయకులు మౌర్యసింహా

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధనను ప్రారంభిస్తున్న వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా, గ్రామపెద్దలు

(c) eenadu

మా చరవాణి దొరికిందోచ్!!

చరవాణులు పొందిన వారితో ఎస్పీ దామోదర్ తదితరులు

జిల్లాలో ఈ ఏడాది మాయమైన చరవాణులు సంబంధిత యజమానులకు చేరాయి. వివిధ చోట్ల జరిగిన చోరీల్లో పెద్దఎత్తున సెల్‌ఫోన్లు పోగా.. వాటిల్లో కొన్నింటిని గుర్తించి, వినియోగదారులకు అందించినట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. సోషల్ మీడియా- సైబర్ సెల్ బృందం ఆధ్వర్యంలో రూ.26.78 లక్షల విలువైన 163 మొబైళ్లను చోరుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బృందం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు రూ.6.26 కోట్ల విలువైన 3,463 చరవాణులను గుర్తించారన్నారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.
– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

11న గోవా గవర్నర్ అశోక్ రాక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఈనెల 11న జిల్లాకు రానున్నారు. గురువారం సాయంత్రం 6.45 గంటలకు నగరంలోని బంగ్లాకు చేరుకుంటారు. 12న ఉదయం కోటలో సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారితో సమావేశమవుతారు. సాయంత్రం బంగ్లాలో ఫోర్ట్ హెరిటేజ్ భవనం పునరుద్ధరణపై సంబంధిత ప్రతినిధులతో చర్చిస్తారు. 13న విశాఖపట్నం వెళ్లనున్నారు. 14న పీవీజీ కల్యాణ మండపంలో, క్షత్రియ పరిషత్తు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. 15న కోటలో మాన్సాస్ ట్రస్టు బడ్జెట్ సమావేశం, 16న విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌తో విందులో పాల్గొననున్నారు. 17న ఉదయం 10.15 గంటలకు విశాఖకు చేరుకుని, విమానంలో గోవాకు వెళ్లనున్నట్లు సమాచార పౌరసంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

చట్టాలపై పట్టు.. సాంకేతికత అందేట్టు

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ప్రస్తుతం అన్ని రంగాల్లో కృత్రిమ మేధ హవా నడుస్తోంది. ఈ నేపథ్యంలో సంబంధిత తరగతులను విద్యార్థులకు చేరువ చేసేందుకు జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం దృష్టిసారించింది. ఏఐతో కూడిన సాంకేతికత, చట్టం(పీజీసీపీఏఐటీఎల్)పై సర్టిఫికెట్ కోర్సును పరిచయం చేస్తోంది. డిజిటల్ యుగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో న్యాయ, ఆదాయ, పోలీసు శాఖలు, ప్రజాపరిపాలన రంగాల్లో రాణించేందుకు ఈ తరగతులు ఉపయోగపడతాయని భావిస్తున్నారు. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ కోర్సు సాగనుంది. ఇటీవల ప్రవేశాలు ప్రారంభమయ్యాయి.

నమోదు ఇలా.. **ఈమెయిల్:** pgcpaitl@jntuqv.edu.in
వెబ్‌సైట్: https://pgcpaitl.jntugv.edu.in
రిజిస్ట్రేషన్ లింకు: https://sl1nk.com/kf7RP

కోర్సుకు సంబంధించిన కరపత్రం

ప్రత్యేకతలు
- **వ్యవధి:** ఒక సంవత్సరం (రెండు సెమిస్టర్లు)
- **మొత్తం క్రెడిట్లు:** 34.5
- **బోధన:** హైబ్రిడ్ మోడ్
- **ఎవరికి అవకాశం:** కోర్సుపై అవగాహన ఉన్నవారు
- **సౌకర్యాలు:** సెల్ఫ్-పేస్డ్ లెర్నింగ్, సౌకర్యవంతమైన తరగతి సమయాలు
- **ఆన్‌లైన్ తరగతులు:** సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు
- **ల్యాబ్ సెషన్లు:** ప్రతి శనివారం(ఉదయం 10 నుంచి ఒంటి గంట, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు)

జేఎన్‌టీయూలో జనవరి నుంచి ఏఐ ఆధారిత కోర్సు

మంచి అవకాశం.. భవిష్యత్తు అంతా ఏఐపై నడుస్తుంది. దీంతో డిజిటల్ పరిపాలనకు అవసరమైన ఏఐ టెక్నాలజీ, న్యాయ నైపుణ్యాలను సంపాదించుకునేందుకు ఇదో అరుదైన అవకాశం. విద్యార్థులు, న్యాయవాదులు, ఐటీ నిపుణులు, ప్రభుత్వ ఉద్యోగులు చేరవచ్చు.
– వి.వి.సుబ్బారావు, ఉపకులపతి, జేఎన్‌టీయూజీవీ

- కోర్సు ప్రారంభం: జనవరి 2026
- దరఖాస్తు ఫీజు: రూ.1000 (నాన్ రిఫండబుల్)
- ప్రోగ్రాం ఫీజు: రూ.30 వేలు

శాసనాపల్లి గెడ్డపై వంతెన వస్తోందోచ్!

● పీఆర్ నుంచి రూ.6.12 కోట్లు మంజూరు

ఫిబ్రవరి 20న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

న్యూస్‌టుడే, జామి

జామి మండలంలోని శాసనాపల్లి, గంట్యాడ మండలంలోని పెదవేమలి గ్రామాల మధ్య ఉన్న గెడ్డపై ఎట్టకేలకు వంతెన నిర్మాణానికి రూ.6.12 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అటు గంట్యాడ, బొండపల్లి, గజపతినగరం మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు జామి, కొత్తవలస, విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్లాలంటే ఇదే దగ్గర మార్గం. వర్షాకాలం వచ్చిందంటే గెడ్డలో ప్రవాహం పెరగడంతో వంతెన లేక రాకపోకలకు ఆయా గ్రామాల ప్రజలకు కష్టమయ్యేది. అత్యవసర సమయంలో 108 వాహనం చుట్టూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి. 30 ఏళ్లుగా గ్రామస్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై పలుమార్లు 'ఈనాడు-ఈటీవీ'లో కథనాలు వచ్చాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 20న 'ఈనాడు'లో 'ఇప్పటికైనా సమస్య తీరేనా!' శీర్షికతో కథనం ప్రచురితమైంది. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీరాజ్ గ్రాంటు కింద రూ.6.12. కోట్లు మంజూరు చేసినట్లు పీఆర్ డీఈ స్వామినాయుడు తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

'ఈనాడు'లో 'నాకు గాట్లు.. మీకు పాట్లు' శీర్షికతో ప్రచురితమైన కథనం

రూ.1.46 కోట్లతో భీమసింగి-అన్నమరాజుపేట రోడ్డు

జామి, న్యూస్‌టుడే

జామి మండలంలోని భీమసింగి-అన్నమరాజుపేట మధ్య రహదారిని నిర్మాణానికి మార్గం సుగమం అయ్యింది. పుష్పగిరి ఆలయం, చక్కెర కర్మాగారం, పలు పరిశ్రమలు, విశాఖ, పద్మనాభం, ఆనందపురం, సింహాచలం, జామి, కొత్తవలస ప్రాంతాల ప్రజల రాకపోకలకు ఇది ప్రధాన మార్గం. దీనిపై 3.16 కి.మీ. పరిధిలో మొత్తం 260 గుంతలు ఉన్నట్లు 'న్యూస్‌టుడే' గుర్తించింది. ఈ ప్రాంత ప్రజల సమస్యపై నవంబరు 25న 'నాకు గాట్లు.. మీకు పాట్లు' శీర్షికతో కథనంతో పాటు పలు వార్తలు ప్రచురితమయ్యాయి. గ్రామసభల్లో ప్రజలు ఎమ్మెల్యే లలితకు మొర పెట్టుకోగా.. మారి, మంత్రి కొండపల్లి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ప్రభుత్వం పీఆర్ నిధుల నుంచి రూ.1.46 కోట్లు మంజూరు చేసినట్లు పీఆర్ డీఈ స్వామినాయుడు తెలిపారు.


కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థి

కదల్లేని బాధ.. కదిలించే గాథ

ఒక చిన్న పొరపాటు ఆ యువకుడిని ప్రమాదంలోకి నెట్టేసింది..
ఊపిరితిత్తుల దగ్గర ఎముకలు విరిగిపోయాయి..
తొడ వద్ద జాయింట్ తప్పిపోయింది
కాలేయం, మల విసర్జన చేసే చోట అవయవాలు దెబ్బతిన్నాయి
మూడున్నర గంటలపాటు శ్రమించిన వైద్యులు
అయిదు శస్త్రచికిత్సలు చేసినా ఐసీయూ గది దాటి రాలేని పరిస్థితి
కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కుమారుడు
కదల్లేక.. మెదల్లేక.. ఉంటే ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు
కాపాడమంటూ వైద్యనారాయణులను వేడుకుంటున్నారు

జామి మండలం అలమండకు చెందిన గంధవరపు బంగారుబాబు, సుమతి దంపతులకు కుమార్తె, కుమారుడు. బంగారుబాబు వెల్డింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. కుమారుడు ఆకాష్ చీపురుపల్లిలోని జీబీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో(ఎలక్ట్రికల్ బ్రాంచి రెండో ఏడాది) చదువుతున్నాడు. సోమవారం తరగతులు ముగించుకుని, చీపురుపల్లి వైపు వచ్చేందుకు స్నేహితులతో కలిసి ఓ ట్రాక్టర్‌ను ఆపి లిఫ్ట్ అడిగాడు. అయిదుగురు తొట్టెలో ఎక్కారు. ట్రాక్టర్ కదిలేసరికి ఆకాష్ ప్రమాదవశాత్తు జారి తొట్టె, ఇంజిన్ మధ్యలో పడిపోయాడు. నడుం మీద నుంచి ట్రాక్టర్ వెనుక చక్రం వెళ్లిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి ప్రమాదకరంగా మారి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. అక్కడి వైద్యుల బృందం అర్ధరాత్రి 2 గంటల నుంచి తెల్లవారుజాము 5.30 వరకు శ్రమించి అయిదు రకాల శస్త్రచికిత్సలు చేశారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని వైద్యులు చెప్పారని తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు.
– న్యూస్‌టుడే, చీపురుపల్లి

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి

గుంకలాంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అరుణ్‌బాబు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన(1.0) కింద మంజూరైన గృహనిర్మాణాలను వచ్చే ఉగాది నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండీ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. విజయనగరం మండలంలోని గొల్లలపేట, గుంకలాంలో నగరపాలకసంస్థకు చెందిన పలువురు పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్లను మంగళవారం ఆయన పరిశీలించారు. స్థానికంగా 1, 2, 3 కేటగిరీల ఇళ్లను ఎప్పుడు ప్రారంభించారు.. ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారు.. బిల్లు చెల్లింపులు, గుత్తేదారుల పరిస్థితి.. తదితర అంశాలపై ఆరా తీశారు. ఇంజినీరింగ్ అధికారులు, పట్టాదారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న గోదాము నిర్మాణ సామగ్రికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. పీడీ మురళీమోహన్, డీఈ రంగారావు, ఏఈలు పాల్గొన్నారు.

మాటల్లో తీపి.. చేతల్లో చేదు

హామీలు అమలుకాక.. ఎనిమిది దశాబ్దాల పాటు భీమసింగిలోని శ్రీవిజయరామ గజపతి సహకార చక్కెర కర్మాగారం రైతులకు సేవలందించింది. అంచెలంచెలుగా చెరకు సరఫరా తగ్గడం, ఆర్థిక సమస్యల కారణంగా 2021లో మూతపడింది. పునః ప్రారంభిస్తామని నాయకులు ఎన్నికల్లో హామీలిచ్చారు. ఆ తర్వాత దీని ఊసెత్తేవారే కరవయ్యారు.

పీఎఫ్ డబ్బులు రాక.. సీతానగరంలోని ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారం ఉమ్మడి జిల్లా రైతులకు జీవనాధారం. నష్టాల బాట పట్టడంతో చెల్లింపులు, కార్మికులకు జీతాలు బకాయిపడింది. కర్మాగారం భూములమ్మి కొంతమేర చెల్లించినా.. కార్మికులకు న్యాయం జరగలేదు. పీఎఫ్, గ్రాట్యూటీ, ఇతర అలవెన్సుల కింద సుమారు రూ.3 కోట్లు రావాల్సి ఉంది.





ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, బొబ్బిలి

రెండు దశాబ్దాల క్రితం చెరకు సాగులో ఉమ్మడి జిల్లా ముందుండేది. కొత్త రకం విత్తనం అందకపోవడం, చక్కెర కర్మాగారాల మూతతో ఏటా విస్తీర్ణం తగ్గుతోంది. ప్రస్తుతం కొద్దిపాటి పంటను రైతులు సంకిలిలోని ప్రైవేటు కర్మాగారానికి తరలిస్తున్నారు. ఇది దూరంగా ఉండటంతో రవాణా భారం తడిసిమోపెడవుతోంది. పెరిగిన పెట్టుబడి. అమ్మకానికి కష్టాలు.. ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితుల్లో నష్టాలు మూటగట్టుకోలేక రైతులు క్రమంగా వెనకడుగు వేస్తున్నారు.

మూతపడిన కర్మాగారాలు తెరవక తిప్పలు

ఏటా తగ్గుతున్న చెరకు సాగు విస్తీర్ణం

గిట్టుబాటు కాక..
ప్రభుత్వం ప్రకటించిన ధర గిట్టుబాటు కావడం లేదు. గతేడాది టన్ను రూ.3,151 కాగా.. ఈ ఏడాది రూ.3,360 ప్రకటించారు. ఎకరాకు 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తోంది. పెట్టుబడి వ్యయం రూ.35 వేలు దాటుతోంది. ఈ లెక్కన కనీసం చేతికందడం లేదని అన్నదాతలు చెబుతున్నారు.

మూత దిశగా సంకిలి?
సాగు విస్తీర్ణం తగ్గడం, సామర్థ్యానికి అవసరమైన మేరకు పంట అందకపోవడంతో సంకిలి కర్మాగారం సైతం మూతపడే దిశగా పయనిస్తోంది. ఇటీవల విజయనగరం డీఆర్సీలో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఈ ఏడాది కనీసం మూడు లక్షల టన్నులైనా సరఫరా జరగకపోతే కర్మాగారం పరిస్థితి ప్రశ్నార్థకమేనని ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24లో 3.92 లక్షల టన్నుల మేర గానుగ జరగ్గా.. గతేడాది 3.50 లక్షల టన్నులకు పడిపోయింది. ఈసారి మరింత తగ్గిపోతుందని భావించారు. ఈ నెల 6న గానుగ ప్రారంభమైందని, విస్తీర్ణం పెంపునకు కృషి చేస్తున్నట్లు కేన్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. రాయితీలిచ్చి ప్రోత్సహిస్తామన్నారు.

సంక్రాంతిలోగా పనులు పూర్తిచేయాలి

రాజాం-చిలకపాలెం రహదారిని పరిశీలిస్తున్న ఇంజినీరు ఇన్ చీఫ్ వి.రామచంద్ర

రాజాం, న్యూస్‌టుడే: గుంతలు లేని రహదారులే ప్రభుత్వ లక్ష్యమని రహదారులు భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వి.రామచంద్ర పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని పలు రహదారులను పరిశీలించారు. చిలకపాలెం-రాజాం రహదారిలో ఇంకా పలుచోట్ల గోతులు ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పూడ్చివేయాలని ఆదేశించారు. ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తోందని, ఇప్పటికే చాలా రహదారుల రూపు మారిందన్నారు. వంగర మండలం అరసాడ నుంచి మరువాడ వరకు చేపడుతున్న పనులను చూశారు. పొనుగుటివలస- గుళ్లసీతారాంపురం రహదారులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సంక్రాంతిలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఈ కె.కాంతిమతి, ఈఈ ఎన్.జేమ్స్, డీఈ కేవీ ప్రసాదరావు, జేఈ నాగభూషణరావు పాల్గొన్నారు.

గ్రామీణ దారులకు మహర్దశ

ఇది చీపురుపల్లి మండలం పత్తికాయవలస కూడలి నుంచి ముగిదిపేటకు వెళ్లే 1.8 కి.మీల రోడ్డు. కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ దారిలో రాకపోకలంటే హడలే. తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో రూ.1.05 కోట్లు కేటాయించారు.

జిల్లా పేరు	మంజూరైన పనులు	మొత్తం పొడవు (కి.మీ.)	నిధులు (రూ.కోట్లలో)
విజయనగరం	67	133.753	84.62
పార్వతీపురం మన్యం	23	107.241	56.78

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల రహదారులను బలోపేతం చేసేలా అవసరమైన నిధులు మంజూరు చేస్తూ సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ గ్రామీణాభివృద్ధి విభాగం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని పలు రహదారులను ఈ ప్రాజెక్టులో చేర్చారు. దీంతో చోదకులు, ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. మొదటి దశలో ప్రాధాన్యమున్న రహదారులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లకు చోటు కల్పించారు.

తొమ్మిదేళ్ల బాలికకు స్క్రబ్ టైఫస్?

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పట్టణంలోని ఓ కాలనీకి చెందిన తొమ్మిదేళ్ల బాలిక స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ప్రస్తుతం విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కొద్ది రోజుల క్రితం బాధిత బాలిక కాలుపై ఓ పురుగు కుట్టడంతో ఆ భాగంలో నల్లని మచ్చ ఏర్పడింది. తరువాత తీవ్రమైన జ్వరంతో, శ్వాసకోశ ఇబ్బందులతో కొద్ది రోజుల నుంచి బాధపడుతోంది. చికిత్స నిమిత్తం విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా.. ఈనెల 6న స్క్రబ్ టైఫస్ లక్షణాలున్నట్లు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం విశాఖ తీసుకెళ్లారు. గరివిడి పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్యలక్ష్మి మంగళవారం విశాఖ వెళ్లి బాలిక ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రి నివేదిక పరిశీలించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

13న పారా పవర్‌లిఫ్టింగ్ పోటీలు

పోస్టర్లను విడుదల చేస్తున్న డీఎస్‌వో వెంకటేశ్వరరావు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో ఈనెల 13న రాష్ట్రస్థాయి పారా పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌వో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. నగరంలోని తన కార్యాలయంలో మంగళవారం సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో తలపడేందుకు అవకాశం ఉందని చెప్పారు. ప్రతిభ చూపిన వారిని త్వరలో ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయస్థాయి మీట్‌కు ఎంపిక చేస్తారన్నారు. వివరాలకు 98493 77577ను సంప్రదించాలని సూచించారు. అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కె.దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క కాల్ చేయండి.. వాహనం వచ్చి వాలుతుంది

మహిళలు, బాలికల అత్యవసర సేవల కోసం వన్ స్టాప్(సఖి) కేంద్రం చర్యలు తీసుకుంటోంది. తక్షణమే అందుబాటులో ఉండడం, వైద్యం, న్యాయం, పోలీసు సాయం, కౌన్సెలింగ్, తాత్కాలిక ఆశ్రయం తదితర విషయాల్లో అండగా నిలిచేందుకు ప్రత్యేక వాహనాన్ని సిద్ధం చేసింది. 181 విమెన్ హెల్ప్‌లైన్ కింద నడపనుంది. మంగళవారం విజయనగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ ఎం.రాంసుందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం 24 గంటల పాటు తిరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ పీడీ విమలారాణి, డీఎంసీ సుజాత తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

స్వాములూ.. శబరిమల వెళ్తున్నారా..

న్యూస్‌టుడే, పార్వతీపురం

అయ్యప్పస్వామి మాలధారణ చేసి, శబరిమల వెళ్లే భక్తుల సంఖ్య ఉమ్మడి జిల్లా నుంచి ఏటా పెరుగుతోంది. ఏటా లక్షమందికి పైగా వెళ్తున్నారు. ఇలా మణికంఠుడిని దర్శించుకుని వస్తుండగా గజపతినగరం నియోజకవర్గానికి చెందిన నలుగురు భక్తులు రెండు రోజుల క్రితం మరణించారు. ఈ నేపథ్యంలో కొండకెళ్లే స్వాములు తీసుకోవాల్సిన చిరు జాగ్రత్తలను పలువురు గురుస్వాములు ఇలా చెబుతున్నారు.

ఈ మార్గాల్లో ప్రయాణం
శబరిమల వెళ్లేందుకు రహదారి మార్గం ఎంచుకున్న ప్రయాణికులకు మార్గమధ్యలో విశ్రాంతి భవనాలు, సత్రాలు అందుబాటులో ఉన్నాయి. ■ మన ప్రాంతం నుంచి ఉదయం బయలుదేరితే సాయంత్రానికి విజయవాడలో దుర్గమ్మను దర్శించుకుని.. రాత్రి బస అక్కడే చేయవచ్చు. ■ తర్వాత శ్రీశైలం, మహానంది, మీదుగా కాణిపాకం చేరుకుంటారు. శ్రీచక్రం (కాట్పాడి), అరుణాచలం, పళని, ఎరుమేళి మీదుగా పంబ చేరుకొని స్వామి దర్శనం చేసుకుంటారు. ■ మరికొందరు విజయవాడ నుంచి నేరుగా కాణిపాకం అక్కడి నుంచి గురువాయురు, ఎర్నాకులం ఎరుమేళి పంబ మార్గంలోని ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించుకుని స్వామి దర్శనం చేసుకుంటారు.

ఇక్కడ బస చేయొచ్చు?
- ★ విజయవాడలో ఉచిత సత్రాలున్నాయి.
- ★ శ్రీశైలం, కాణిపాకంలో ఉచిత సత్రాలు, లాడ్జీలు అందుబాటులో ఉంటాయి.
- ★ అరుణాచలం, పళని, కన్యాకుమారి, రామేశ్వరం, మధురై, శ్రీరంగం క్షేత్రాల్లో కూడా విశ్రమించేందుకు దాతలు, దేవాదాయశాఖ, కుల సంఘాల ఆధ్వర్యంలో సత్రాలు నడుస్తున్నాయి.
- ★ ప్రైవేటు వాహనాల్లో వెళ్లేవారు మధ్యలోని పట్టణ ప్రధాన కేంద్రాల్లో బండి నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలున్నాయి.
- ★ ఇద్దరు చోదకులు ఉంటే వంతులు వారీగా వాహనం నడిపి, సురక్షితంగా సాగొచ్చు.

శ్రద్ధాంజలి

దైవసాన్నిధ్యానికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కుప్పిలి రామారావు గారు
రిటైర్డ్ రెవిన్యూ డిపార్ట్‌మెంట్, విజయనగరం
మరణం: 29-11-2025

తమ్ముళ్లు - మరదళ్లు
కుప్పిలి వెంకటరమణారావు - నాగమణి
కుప్పిలి శ్రీనివాసరావు - ప్రియ
కుప్పిలి వెంకటేశ్వరరావు- విజయభారతి

చెల్లెళ్లు
ఆరికతోట కమలాదేవి - W/o (లేటు) సత్యరావు
ఉరిటి విజయకుమారి - W/o లక్ష్మీనరసింహారావు

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట..
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది..
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై ఇప్పుడు 5% తగ్గింపు

నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు
యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

(c) eenadu

విజయనగరంలో ఏర్పాటైన స్టాల్ నమూనా

ఇదిగో మొక్క.. ఇచ్చుకో కానుక

క్రిస్మస్‌తో పాటు సంక్రాంతి పండగలు సమీపిస్తున్నాయి. దీంతో శుభాకాంక్షలు తెలిపేందుకు యువతీ, యువకులు, ఉద్యోగులు, వ్యాపారులు సిద్ధమవుతున్నారు. అయితే పర్యావరణ హితంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఏటా డీఆర్డీఏ మొక్కలను అందిస్తోంది. ప్లాస్టిక్ పుష్పగుచ్ఛం బదులు మొక్కలనే ఇవ్వాలని సూచిస్తోంది. 2022 నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించింది. ఈ ఏడాదికి సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసింది. విజయనగరంలోని పాటు పలు మండల కేంద్రాల్లో స్టాళ్లను పెట్టి, అమ్మకాలు చేపట్టనుంది. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన ఓఎన్‌డీసీ(ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) విధానంలో సైతం విక్రయించనున్నారు.

అందుబాటులో ఇలా..

అందుబాటులో ఉన్నవి..

కడియం నుంచి వివిధ రకాల మొక్కలను తీసుకొచ్చారు. స్నేక్ ప్లాంట్, రబ్బర్ ప్లాంట్, అగ్లోనెమా, చైనా రెడ్, చైనా పింక్, ఆంతూరియం, లక్కీ బ్యాంబూ, రాఫిస్ పామ్, ఫెర్న్, యూరో ఫెర్న్, అరేకా పామ్, పర్పుల్ హార్ట్, క్రోటన్స్ తదితరాలను కుండీల్లో పెట్టి అందజేయనున్నారు. రూ.70 నుంచి రూ.700 విలువైన 27 రకాలు అందుబాటులో ఉన్నాయని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. – న్యూస్‌టుడే, మయూరి కూడలి

‘టెట్’ను మినహాయించాలని డిమాండు

నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు ‘టెట్’(ఉపాధ్యాయ అర్హత పరీక్ష)ను మినహాయించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళిక నుంచి సెలవు దినాలు, ఆదివారాలు మినహాయించాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, జేఏ వీఆర్‌కే.ఈశ్వరరావు, తిరుపతి నాయుడు, జి.రాజారావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గోపీనాథ రాధారాణి ఆలయంలో చోరీ

భామిని, న్యూస్‌టుడే: భామిని మండలంలోని లివిరి గ్రామంలో ఉన్న గోపీనాథ రాధారాణి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు చోరీకి పాల్పడ్డారు. ప్రధాన ద్వారం, దేవాలయానికి ఉన్న తాళాలు పగులగొట్టి వెండి, బంగారం, నగదును దొంగిలించారు. 56 తులాల వెండి, అర తులం బంగారం, రూ.15 వేల నగదు, సీసీ కెమెరా డ్రైవ్ బాక్స్ ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఇప్పటికే కొంతమేర ఆధారాలు సేకరించామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్సై అప్పారావు చెప్పారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.short NIT No.1269/42/E/TO/2025-26, Dt.09-12-2025.

Construction of CC Drains under General Funds, Est. Rs.18.02 Lakhs.

Download Start Date & Time	Dt.10-12-2025 from 3.30 P.M.
Download end Date & Time	Dt.18-12-2025 upto 3.30 P.M.
Bid Submission Closing Date&Time	Dt.18-12-2025 upto 4.00 P.M.
Bid Opening Date & Time	Dt.18-12-2025 after 4.30 P.M.

Contact Nos. 9849908295, 9849907020. Further details can be seen at www.apeprocurement.gov.in .

Sd/- COMMISSIONER

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	147	264	274

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్, నెం. 43-9-141, 4వ అంతస్తు, శ్రీ గాయత్రీ టవర్స్, శ్రీ కన్య మెయిన్ రోడ్, దొండపర్తి, విశాఖపట్నం, ఆం.ప్ర- 530016.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగస్లాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: ‘త్రిషూల్’, 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (అమెండ్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువనీయబడిన స్థిరాస్తి, శ్రీ సదా నాగ్ మరియు శ్రీ కమల్ లోచన్ నాగ్ రుణ రిఫ నెం. 1191 నుండి సెక్యూర్ క్రెడిటార్‌కు 22-6-2024 (22-6-2024 వరకు వర్తించిన వడ్డీ ఈ మొత్తంలో చేరియున్నది) నాటికి రావల్సిన బకాయిలు రూ. 9,38,904/- (తొమ్మిది లక్షల ముప్పైఎనిమిది వేల తొమ్మిది వందల నాలుగు రూపాయలు మాత్రమే)లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టు కొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక " 13-1-2026 న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్పిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లలో) :	రూ. 22,88,000/- (ఇరవై రెండులక్షల ఎనభైఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ. 2,28,800/- (రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) ఆంధ్రప్రదేశ్ వద్ద చెల్లింపయ్యేలా ‘ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ’ పేరిట డిడి/ పిఒ ద్వారా.
బిడ్ పెంపుదల సొమ్ము:	రూ. 10,000/- (పదివేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేది, సమయం మరియు ప్రదేశం:	12-1-2026 సా. 5.00 గం.లోగా . శ్రీ యు.రాంబాబును ఉద్దేశించి, నెం. 43-9-141, శ్రీ గాయత్రీ టవర్స్, 4వ అంతస్తు, శ్రీ కన్య మెయిన్ రోడ్, దొండపర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530016 వద్ద.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం:	13-1-2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం.మధ్య ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ https://axisbank.auctiontiger.net వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైనతెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

షెడ్యూల్

స్థలం మొత్తం, విస్తీర్ణం 46.84 చ.గ.లు లేదా 39.16 చ.మీ.లు., అవిభక్త మరియు సూచించని వాటా, మొత్తం విస్తీర్ణం 11712 చ.గ.లులలోది, ఫ్లాటు ఫౌండేషన్‌తో నెం. 503 & 504 (1 BHK ఫ్లాట్లు 503 & 504(అన్ని వ్యవహారాలకు ఒకే 2 BHK గా భావించిన దానితో 1 BHK ఫ్లాట్లు 503 & 504) నాల్గవ అంతస్తు, విస్తీర్ణం 1040 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో) మరియు కారు పార్కింగ్ స్థలం విస్తీర్ణం 80 చ.అ.లు, స్టిల్ట్‌ఫ్లోర్‌లో, "బి-బ్లాకు"లో, "శాంతి" పేరిట, యూనికోడ్ డెస్టినీలోది, సర్వే నెం. 42/1బి లోది, గైతుల చోడవరం గ్రామం, చోడవరం అగ్రహారం, పంచాయతీ, పూసపాటిరేగ రెవిన్యూ మండలం, భోగాపురం ఉప జిల్లా రిజిస్ట్రేషన్, విజయనగరం జిల్లాలోది మరియు దీని హద్దులు: స్థలం హద్దులు: తూర్పు: ఎన్.హెచ్5 రోడ్, దక్షిణ: పూసపాటి రామచంద్రరాజు గారి ఆస్తి, పడమర: మామిడి తోపు దాట్ల బంగారయ్య గారిది, ఉత్తర: మామిడితోపు దాట్ల అన్నపూర్ణమ్మ గారిది "బి" బ్లాకు "శాంతి పేరిట, హద్దులు: తూర్పు: అంతర్గత రోడ్ దాని తర్వాత "సి"-బ్లాకు, దక్షిణ: అంతర్గత నిరోధం(సెట్ బ్యాక్) తర్వాత పూసపాటి రామచంద్రరాజు గారి మామిడి తోపు, పడమర: అంతర్గత రోడ్, దాని తర్వాత "ఎ" బ్లాకు, ఉత్తర: అంతర్గత రోడ్ TOT-LOT. ఫ్లాట్ నెం. 503 & 504 హద్దులు నాల్గవ అంతస్తులో (1 BHK ఫ్లాట్లు 503 & 504 మొత్తంగా ఒకే బ్లాకుగా భావించిన 2 BHK ఫ్లాట్లు, అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలలో) తూర్పు: అందరి కారిడార్, పడమర: నిరోధించు (సెట్‌బ్యాక్) బహిరంగ స్థలం, ఉత్తర: లిఫ్ట్, బహిరంగ డక్ట్ & ఫ్లాట్ నెం 505 & 506, దక్షిణ: లిఫ్ట్, బహిరంగ డక్ట్ & ఫ్లాటు నెం. 501 & 502.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail నందు ఇవ్వబడిన లింక్‌ను మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://axisbank.auctiontiger.net ను చూడండి.

వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://axisbank.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును.

ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ ఆర్.కార్తీక్- 9080589635 మరియు శ్రీ యు.రాంబాబు: 7382922383, బ్యాంక్ యొక్క అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం.నుండి సా. 4.00 గం.మధ్య సంప్రదించవచ్చును. ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 సబ్ రూల్(1) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను.

తేదీ: 09-12-2025
ప్రదేశం: విజయనగరం

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్, 10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర)

స్కాన్ చేయగలరు – నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 6 (2) & 8 (6)])

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (Property ID - BARBVJBHPU04)	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
ఋణగ్రహీత: శ్రీమతి లింగం పార్వతీ దేవి, భర్త: బివిఎస్ఎస్ రమేష్, ఫ్లాట్ నెం.502, 4వ అంతస్తు, వి.కె. టవర్స్, నాయుడు కాలనీ, తోటపాలెం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535003. ప్రస్తుత నివాసం: ఫ్లాట్ నెం.72, పద్మావతి నగర్, 2వ లైన్, మహిళా పోలీస్ స్టేషన్ లైన్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535002.	విజయనగరం, నాయుడు కాలనీ, డి.నెం.20-21-18 లేన్, ప్లాట్ నెం.34 మరియు 160, ఎస్.నెం. 89/21 పార్ట్ లోని 600 చ॥గ॥ల మొత్తంలో 20 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల వి.కె. టవర్స్ నాల్గవ అంతస్తు నందు కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో కలిపి 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి స్లాబ్ భవనం నందు గల నివాస ఫ్లాట్ నెం.502 యావత్తు ఆస్తి. భవనమునకు హద్దులు: తూర్పు : మెస్సర్స్ పాస్‌వర్డ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన 700 చ॥గ॥ల ఖాళీ స్థలం, పడమర : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, ఉత్తరం : శ్రీ రామ నారాయణ రెసిడెన్సీ, దక్షిణం : ప్లాట్ నెం.161 యొక్క ఖాళీ స్థలం. వి.కె. టవర్స్ లోని నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు : వరండా, దక్షిణం : ఫ్లాట్ నెం.503, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.	తేది.09.06.2024 నాటికి రూ.33,29,570/- + తేది.10-06-2024 నుండి అన్‌సర్వీస్డ్ వడ్డీ మరియు వర్తించని వడ్డీ, ఖర్చులు మరియు అమలు చేయు తేదీ వరకు లీగల్ మరియు ఇతర ఖర్చులు ఏమైనా ఉంటే వాటితో సహా.,	08-01-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) స్వాధీనత స్వభావం: భౌతిక. ఆస్తులను తేది.03-01-2026 న ఉ॥11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ.35,10,000/- ధరావతు : రూ.3,51,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://bankofbaroda.bank.in/e-auction నందలి చూచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం.0891-2576001, మొబైల్ నెం. 8790448777ను సంప్రదించగలరు.

తేది : 09-12-2025, ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, ROSAR BRANCH, బ్యాంక్ ఆఫ్ బరోడా

మహిళల భద్రతకే తొలి ప్రాధాన్యం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రజలంతా రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని విజయనగరం ఎస్పీ దామోదర్ కోరారు. మంగళవారం పోలీసు కార్యాలయంలో మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. మహిళల భద్రతకే తొలి ప్రాధాన్యం ఇస్తామని, సైబర్ నేరాలు, గంజాయి నియంత్రణపై దృష్టిసారిస్తున్నట్లు చెప్పారు.

ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ దామోదర్

ఆకస్మిక తనిఖీలు..

రహదారి భద్రతలో భాగంగా ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నాం. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎంవీ నిబంధనలు అతిక్రమించిన వారికి ఈ-చలానాలు విధిస్తున్నాం. ● ప్రధాన కూడళ్లలో ఆటోలను ఎక్కడ పడితే అక్కడ నిలిపితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

పోక్సో చట్టంపై అవగాహన..

మైనర్లపై పోక్సో చట్టంపై అవగాహన కల్పించేందుకు శక్తి బృందాలను ఏర్పాటు చేశాం. ఈ బృందాలు అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరిస్తాయి. పోక్సో కేసుల నిందితులకు కఠినంగా శిక్షపడే విధంగా చర్యలు చేపడుతున్నాం. ఇప్పటి వరకు పట్టుబడిన 25 మందికి 20 ఏళ్లకు పైగా కఠిన కారాగార శిక్షలు పడ్డాయి.

అప్రమత్తత అవసరం..

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం. అవగాహన రాహిత్యం వల్ల కొందరు పెద్దమొత్తంలో నగదు కోల్పోతున్నారు. గుర్తుతెలియని నంబర్లను నుంచి ఫోన్లు వచ్చినా, సందేశాలు పంపినా స్పందించవద్దు. ఏపీకే ఫైళ్లు, లింకులతో జాగ్రత్త. డిజిటల్ అరెస్టు, ఆధార్ నంబరు దుర్వినియోగం చేశారని, మాదక ద్రవ్యాల కేసుల్లో మీ పిల్లలు పట్టుబడ్డారంటూ వచ్చే ఫోన్లను నమ్మవద్దు. ఇబ్బందులుంటే 1930ను సంప్రదించవచ్చు.

పశువులను తరలిస్తాం..

జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో పశువుల సంచారం ఎక్కువగా ఉండటం మా దృష్టికి వచ్చింది. వాటి యజమానులు వివరాలను సేకరించి, వారిని గుర్తించి అపరాధ రుసుము విధిస్తాం. అప్పటికీ తీరు మారకపోతే వాహన సంచారం లేని వేరే ప్రాంతాలకు పశువులను తరలిస్తాం. ● రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అవసరమైన చోట కాని స్టేబుళ్లను పెడుతున్నాం. ఆటో చోదకులు, ఇతర వాహనదారులు సహకరించాలి.

ఆ ప్రభావం తగ్గింది..

జిల్లాలో గంజాయి ప్రభావం చాలా వరకు తగ్గింది. ఎవరైనా విక్రయిస్తున్నా, కొనుగోలు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. గంజాయి తాగి ఆకతాయిలు అల్లర్లు చేస్తే వారి ఆట కట్టిస్తాం.

శక్తి బృందాలు..

కళాశాలలు, పాఠశాలలు ప్రారంభం, విడిచిపెట్టే సమయాల్లో ఆకతాయిలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆయా ప్రాంతాలను గుర్తించి మఫ్టీలో శక్తి బృందాలను పంపించి వివరాలను సేకరిస్తాం.

విజయనగరానికి ‘సౌర’ గొడుగు

\- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరంలో రానురాను కాలుష్యం పెరుగుతోంది. వాహనాల అధిక వినియోగం, పచ్చదనం కరవవడం, పరిశ్రమల నుంచి ఉద్గారాలు పెరగడం తదితర కారణాలతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే 50 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక వేశారు. మరోవైపు సౌర విద్యుత్తు వినియోగాన్ని పెంచుతున్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా ఇప్పటికే నగరపాలిక, గ్రామీణ మండల పరిధిలో పెద్దఎత్తున ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. సబ్‌స్టేషన్ స్థాయిలో సౌర విద్యుత్తును అందిస్తున్నారు.

10 వేల యూనిట్లు..

ప్రతి నియోజకవర్గంలో 10 వేల వరకు యూనిట్లు ఏర్పాటు చేయించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. ఈమేరకు రాయితీలు సైతం ప్రకటించింది. దీంతో విజయనగరం పరిధిలో ఆసక్తి గలవారు ముందుకొస్తున్నారు. అధికారులు పెద్దఎత్తున ప్రచారం చేస్తుండడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్పందిస్తున్నారు.

1400 ప్లాంట్లు ఏర్పాటు

4.6 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి

నగరంలో ఏర్పాటైన సోలార్ ప్లాంటు

దరఖాస్తులు ఇలా.. వచ్చినవి: 1850, ఏర్పాటైన ప్లాంట్లు: 1400
రిజిస్ట్రేషన్ పూర్తి: 28, చివరి దశలో ఉన్నవి: 31, ఉత్పత్తి: 4.6 మెగావాట్లు

సౌకర్యాలు ఇలా.. ● ప్రభుత్వం మూడు కిలో వాట్ల వరకు రాయితీ ఇస్తోంది. బ్యాంకులు ఆరు శాతం వడ్డీతో 80 శాతం వరకు రుణం అందజేస్తున్నాయి ● ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, 2కేవీ యూనిట్ అయితే రూ.60 వేలు, 3కేవీ అయితే రూ.78 వేల వరకు సబ్సిడీ అందనుంది ● విద్యుత్తు బిల్లుల భారం తగ్గుతుంది ● మిగిలిన యూనిట్లను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా అదనంగా నగదు పొందొచ్చు ● యూనిట్‌ను రూ.2.50 చొప్పున అమ్ముకోవచ్చు.

ముందుకు వస్తున్నారు..

ఏపీలు ఏర్పాటుకు జనం 10 చ.మీ లేదా 100 చ.అడుగుల విస్తీర్ణం ఉండాలి. ఆసక్తి ఉంటే ఈపీడీసీఎల్ సిబ్బందిని సంప్రదించాలి. ప్రస్తుతం నగరంలో 33/11 కేవీ సామర్థ్యంతో కూడిన సబ్‌స్టేషన్ స్థాయిలో సౌర విద్యుత్తు అందుతోంది. జీఎస్టీ స్లాబ్ రేట్ల మార్పుతో ప్యానెళ్ల ధరలు సైతం తగ్గాయి. గ్రీన్ ఎనర్జీ పరిశ్రమల ఏర్పాటుకు గానూ ఔత్సాహికులకు అదనపు సౌకర్యాలుంటాయి.
\- పి.త్రినాథరావు, విజయనగరం టౌన్ డివిజన్ ఈఈ, ఏపీఈపీడీసీఎల్

సులభ పద్ధతుల్లో విద్యార్థులకు బోధన



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న విద్యాశాఖ ప్రాంతీయ సహాయ సంచాలకుడు విజయభాస్కర్

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించాలని విద్యాశాఖ ప్రాంతీయ సహాయ సంచాలకుడు కె.విజయభాస్కర్ సూచించారు. మంగళవారం నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ శిక్షణ సమావేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ అన్ని సబ్జెక్టుల్లో ప్రావీణ్యం కల్గి ఉండేలా బోధించాలన్నారు. అనంతరం రెండో రోజు శిక్షణ సమావేశంలో ప్రాధాన్యత విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంఈవో సూర్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య సదుపాయాలు మెరుగుపడాలి

సమావేశంలో చర్చిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే అదితి తదితరులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: మహారాజా, ఘోష ఆసుపత్రుల్లో వైద్యసదుపాయాలను మెరుగుపర్చాలని కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి మంగళవారం మహారాజా ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మట్లాడారు. అదనపు వసతులు కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న నిధులతో అత్యవసర వైద్య పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. భవనాల నిర్మాణం, క్షయ ఆసుపత్రి, ఆవరణ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. కొన్ని విభాగాలను గాజులరేగ సమీపంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోకి తరలించే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. లైఫ్ సపోర్టు అంబులెన్సు, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం, నెఫ్రాలజీ విభాగంలో డయాలసిస్ యూనిట్, దానికి అనుబంధంగా ఆర్వో ప్లాంటు, దినసరి వేతనంపై ఇద్దరు క్షురకుల నియామకం, జనరిక్ మందుల షాపు ఏర్పాటు, ఘోషాసుపత్రిలో పలు భవనాల నిర్మాణం, 15 సీసీ కెమెరాలు, డయోథెర్మి పరికరం కొనుగోలు, వివిధ ధ్రువపత్రాలకు ఛార్జీల పెంపు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం తదితరాలను ఆమోదించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, సొసైటీ కన్వీనర్ అల్లు పద్మజ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా.బి.దేవి మాధవి, ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో పద్మశ్రీరాణి, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ ఎన్.భారతి, నగరపాలిక కమిషనర్ పి.నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

పార్వతీపురం గ్రామీణం/పట్టణం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం, తాగునీరు నిర్వహణలో మన్యం జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేలా సంబంధిత అధికారులు ముందుకెళ్లాలని జిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి టి.కొండలరావు సూచించారు. మంగళవారం పార్వతీపురంలో నిర్వహించిన జిల్లా ప్రత్యేక సమీక్ష సమావేశంలో మాట్లాడారు. అధికారులు ఆయా శాఖల్లో వెనుకబాటును గుర్తించి, అధిగమించేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ‘మా ఊరికి మలేరియా వచ్చింది’ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి, మలేరియా రహిత జిల్లాగా చేయాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి సూచించారు. డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, జిల్లా మలేరియా నివారణాధికారిణి మణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు, డీఎల్‌డీవోలు, డీఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం కాలువకు భూసేకరణపై గ్రామసభ

వివరాలు వెల్లడిస్తున్న డీటీ, పక్కన ప్రత్యేక ఉప కలెక్టరు, తహసీల్దార్లు

ఎస్.కోట, వేపాడ, న్యూస్‌టుడే: బహిరంగ మార్కెట్‌ను అనుసరించి సేకరించిన భూములకు పరిహారం చెల్లించాలని, లేదా స్థలం ఇవ్వాలని రైతులు డిమాండు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో భాగంగా పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై ప్రత్యేక ఉప కలెక్టరు ఎం.ఎస్.కళావతి ఎస్.కోట మండలంలోని వీరనారాయణం, దాంపురం, వేపాడ మండలంలోని పెదకృష్ణరాజపురం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఉప కలెక్టరు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఫేజ్-2లో ఉన్న వీరనారాయణం, దాంపురాల్లో గ్రామ సభలు పెట్టామన్నారు. రైతులు మాట్లాడుతూ వీరనారాయణంలో ఎకరాకు రూ.50లక్షలు, దాంపురంలో రూ.80లక్షలు చొప్పున పరిహారం ఇస్తే భూములిస్తామన్నారు. పెదకృష్ణరాజపురంలో సర్పంచి జగ్గుబాబు మాట్లాడుతూ భూమిని కోల్పోయిన వారికి వేరేచోట స్థలం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఎకరాకు రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. నిర్వాసితుల కుటుంబానికో ఉద్యోగం ఇప్పించాలని డిమాండు చేశారు. అనంతరం మాట్లాడిన ఉప కలెక్టర్ వీటిపై ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, ఉప తహసీల్దార్లు లావణ్య, కొటాన శ్రీనివాసరావు, నీటిపారుదల శాఖ డీఈ ఆశాలత హాజరయ్యారు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి



అప్పారావు (పాతచిత్రం)

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: వెనుక నుంచి వచ్చి ఓ ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం రాత్రి రంగరాయపురం సమీపంలో చోటుచేసుకుంది. హెచ్‌సీ అప్పారావు వివరాల ప్రకారం.. ఎల్.కోట మండలంలోని రంగరాయపురం సమీపంలో వంతెన వద్ద పూర్తి పితాని అప్పారావు(65) నడుచుకుని వెళ్తుండగా, కోనమసివానిపాలేనికి చెందిన శ్రీకాకుళపు వెంకటరమణ బొద్దాం వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తూ అతన్ని ఢీకొట్టాడు. తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. అతని జేబులో విజయవాడ-అనకాపల్లికి రైలు టిక్కెట్టు ఉంది. గడుల షర్టు, లుంగీ ధరించి ఉన్నాడు. ఆధార్ కార్డులో విజయవాడ చిరునామాతో ఉందని, మృతదేహాన్ని ఎస్.కోట ఆసుపత్రికి తరలించామని, వివరాలు సేకరిస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

రూ.84.62 కోట్లతో రోడ్లు, వంతెనల నిర్మాణం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సాస్కి పథకం కింద జిల్లాలో గ్రామీణ రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.84.62 కోట్ల విలువైన 67 పనులు మంజూరైనట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పరిపాలనా పరమైన ఉత్తర్వులు సైతం వెలువడ్డాయన్నారు. గజపతినగరం నియోజకవర్గం పరిధిలోని శనపాలి, పెదపేమలి మధ్య హైలెవెల్ వంతెన, ఆంధ్ర నుంచి మరిపివలస మధ్య రహదారితో పాటు వంతెన నిర్మాణానికి అనుమతి రావడం పట్ల సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

రైస్ మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లు నిలుపుదల

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని కేవీఆర్ వరలక్ష్మి రైస్ మిల్లుపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మిల్లును డీ ట్యాగ్ చేసేందుకు జేసీ ఆదేశించారు. ఇటీవల కొందరు రైతులు కొన్ని మిల్లుల వెళ్లి అదనంగా అయిదు కిలోల చొప్పున ఎందుకు తీసుకుంటున్నారంటూ యజమానిని నిలదీశారు. దీనిపై వీడియోలు తీసి తహసీల్దారు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు విచారణ చేపట్టి, నివేదికను జేసీకి పంపారు. ఆయన పరిశీలించి, ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోలు అవకాశం లేకుండా ఈ-క్రాప్‌లో మిల్లు పేరును తొలగించారని తహసీల్దారు తెలిపారు.

విమానాశ్రయ అనుసంధాన రహదారుల పరిశీలన

పనులపై ఆరా తీస్తున్న ఆర్డీవో దాట్ల కీర్తి

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే అనుసంధాన రహదారులను ఆర్డీవో దాట్ల కీర్తి మంగళవారం పరిశీలించారు. వీటి నిర్మాణంపై జాతీయ రహదారులు, విమానాశ్రయ నిర్మాణ సంస్థల అధికారులతో కలిసి సమీక్షించారు. అనంతరం భోగాపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. జాతీయ రహదారి సమీపంలోని పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం స్థలాన్ని చూశారు. వారి వెంట తహసీల్దారు రమణమ్మ, డీటీ మురళీ తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను వెంటనే అప్పగించండి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కోసం సేకరించిన ప్రభుత్వ భూమిని వెంటనే ఆయా శాఖల అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షించారు. పరిహారం చెల్లింపుపై ఆరా తీశారు. * మహిళా శిశు సంక్షేమశాఖ ప్రగతిపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. ఏడు రకాల ప్రగతి సూచికలపై దృష్టి పెట్టాలన్నారు. జేసీ సేధు మాధవన్, ఆర్డీవోలు కీర్తి, సత్యవాణి, రామ్మోహనరావు, ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి, డీఈవో యు.మాణిక్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

11న దివ్యాంగులకు క్రీడా పోటీలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఈనెల 11న జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ సహాయ సంచాలకురాలు శైలజ చెప్పారు. పార్వతీపురం జూనియర్ కళాశాల మైదానంలో ఉంటాయని, ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

ఎటువంటి పెట్టుబడి లేకుండా మీఖాళీ సమయంలో మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయుంచుట ద్వారా ప్రతినెల అద్భుతమైన ఆదాయం పొందే వ్యాపార అవకాశం. ✆8317528192

REAL ESTATE

PLOT FOR SALE

Vizag "G" VMRDA Apvd, Well Developed. Spot Reg. / Bank Loan Avble. Plots 167, 200, 400, 600 Sqyds Nr. Google Data Centre / IT Hub Tarluwada @ Bakurpalem 150 ft. Rd. Padmanabham - NKU - NH-16. Cont : 9346516388.

JOBS

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్ M/F (200) కావలెను. జీ॥ 18-40K + Inc. ✆ 9804454445, 9989360902.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతీ యువకులు కావలెను. జీతం 10000-13500 పుడ్‌రూము 9704637370, 9949904532.

FACULTY/ TEACHERS

Required Social, Physics Teachers for 6th to 10th (Experienced & English Spoken skills must) Vizianagaram. C: 8341356488.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం|| డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

(c) eenadu

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? భైరిపురంలో కొంత కాలంగా పారిశుద్ధ్య పనులు చేయించలేదు. గ్రామంలో అపరిశుభ్రత నెలకొంది. - యువత ★ గ్రామంలో పరిశుభ్రత పనులు చేయించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశిస్తాం. - శ్రీరాముల నాయుడు, ఈవోపీఆర్డీ – మెరకముడిదాం

? పెదమజ్జిపాలెం పాఠశాలలో కుళాయిలు పనిచేయడంలేదు. తాగునీటికి అవస్థలు పడుతున్నాం. - విద్యార్థులు ★ చర్యలు చేపడతాం. - సునీత, హెచ్‌ఎం – గంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణం పరిధి సారథిలోని ఇందిరమ్మకాలనీకి వెళ్లే రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి పనికిరాని మొక్కలు అల్లుకున్నాయి. ప్రమాదకరంగా ఉంది. - కాలనీవాసులు ★ వెంటనే మొక్కలు తొలగింపజేస్తాం. - కుమార్, ఏఈ – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? తారాపురంలో కల్వర్టు పాడైంది. ప్రమాదాల బారిన పడుతున్నాం. - స్థానికులు ★ కల్వర్టు నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. చర్యలు తీసుకుంటాం. - రమేష్, ఏఈ – న్యూస్‌టుడే, రామభద్రపురం

సంఘాల బలోపేతమే లక్ష్యం

రేగిడి, న్యూస్‌టుడే: స్వయం శక్తి సంఘాల బలోపేతమే లక్ష్యంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ పాణి పేర్కొన్నారు. మంగళవారం రేగిడిలో మహిళా సమాఖ్య సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అయిదేళ్లలో సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. లక్ష్యాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో మంగళవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో) ★ టమాటా: 53 ★ వంకాయలు: 42 ★ దొండ: 32 ★ బీర: 58 ★ బెండ: 65 ★ కాకర: 50 ★ చిక్కుడు: 40 ★ ఆనపకాయ (ఒకటి): 25 ★ అరటి (జత): 20 ★ మునగ: 70 ★ ఉల్లి: 30 ★ బంగాళదుంపలు: 30 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 80 ★ పచ్చిమిర్చి: 62 ★ క్యాబేజీ: 32 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

● ఎస్‌వీసీ సీతారామా: ఆంధ్రా కింగ్ తాలూకా ● ఎస్‌వీసీ సీతారామా మినీ: రాజు వెడ్స్ రాంబాయి ● ఎస్‌వీసీ అప్సర: అమరకావ్యం – న్యూస్‌టుడే, రాజాం ● లక్ష్మీ: ఆంధ్రా కింగ్ తాలూకా ● వాసవి: రాజు వెడ్స్ రాంబాయి – న్యూస్‌టుడే, బొబ్బిలి

మురుగు శుద్ధి.. ఏదీ చిత్తశుద్ధి?

పడకేసిన ప్లాంట్ల నిర్మాణం

న్యూస్‌టుడే– బొబ్బిలి

బొబ్బిలి పురపాలిక పరిధిలోని ఆరు చోట్ల మురుగునీటిని శుద్ధి చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రూ.8 కోట్లు కేటాయించింది. అయిదు చోట్ల మినీ, ఒక చోట భారీ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. కానీ ఇంతవరకు పనులు జరగలేదు. గతంలో చోటుచేసుకున్న తప్పిదాలతో ముందుకు కదలడంలేదు. దీంతో పట్టణంలోని మురుగంతా ఎక్కడికక్కడే నిల్వ ఉంటోంది. వర్షాలు వచ్చే సమయంలో రహదారులపైకి చేరుతోంది.

ఎరుకుల వీధిలో చెరువులోకి వదులుతున్న మురుగు

బిల్లులు అందకపోవడంతోనే..

అయిదు చోట్ల మినీ శుద్ధి ప్లాంట్లు నిర్మించ తలపెట్టారు. ఒక్కో చోట 30 వేల లీటర్ల మురుగు శుద్ధి చేసేలా టెండర్లు పిలిచారు. ఐటీఐ కాలనీ, పాతబొబ్బిలి, మల్లంపేట, తారకరామకాలనీ, గొల్లపల్లిలో నిర్మించేందుకు టెండర్లు పిలిచి, గుత్తేదారుకు అప్పగించారు. ఐటీఐ కాలనీ, పాతబొబ్బిలిలో పనులు ప్రారంభమయ్యాయి. మిగిలినచోట ప్రారంభం కావాల్సిఉంది. కొన్నిచోట్ల స్థల సమస్యతో ముందడుగు పడలేదు. చేసిన చోట్ల బిల్లులు రాకపోవడంతో నిలిపేసినట్లు సమాచారం. ప్లాంట్లు అందుబాటులోకి వస్తే పట్టణం మురుగు సమస్య నుంచి బయటపడుతుంది.

ఇక్కడ స్థల సమస్య..: పాకివీధిలో సుమారు మూడు లక్షల లీటర్ల మురుగు శుద్ధి చేసే భారీ ప్లాంటు ఏర్పాటు చేసేందుకు పురపాలక స్థలంలో పనులు ప్రారంభించారు. సదరు స్థలాన్ని ఇళ్ల పట్టాల కోసం కేటాయించాలని పారిశుద్ధ్య కార్మికులు పనులు అడ్డుకోవడంతో నిలిచిపోయింది. వేరేచోట స్థలాన్ని గుర్తించి నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు.

త్వరితగతిన పూర్తి చేస్తాం..

నిర్దేశిత వ్యవధి పూర్తవడంతో మరో రెండేళ్ల గడువు పెంచారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ పనులను ప్రజారోగ్యశాఖ పర్యవేక్షిస్తోంది. వారికి కూడా ఆదేశాలు జారీ చేశాం. పాకివీధిలో స్థల సమస్య ఉంది. ఉన్నతాధికారులతో సంప్రదింపులు చేస్తున్నాం. పూర్తయితే పట్టణంలో మురుగు సమస్య ఉండదు.

– ఎల్.రామలక్ష్మి, పురపాలక కమిషనర్, బొబ్బిలి

ప్రధాన కాలువల పొడవు: 11.03 కి.మీ	మీడియం: 47 కి.మీ	చిన్నవి: 61 కి.మీ	కచ్చా: 2.2 కి.మీ	మొత్తం: 121.23 కి.మీ

భద్రతా నిబంధనలు పాటించాలి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి మంగళవారం పెదమానాపురం పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. దస్త్రాలను పరిశీలించారు. కేసుల వివరాలు తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహన చోదకుల జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ఆర్టీసీ డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. సీఐ రమణ, ఎస్సై జయంతి పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

ధాన్యం మిల్లుల తనిఖీ

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలంలోని పిరిడి, శివడవలస, జగన్నాథపురం, కోమటిపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ధాన్యం మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శాంతి మంగళవారం తనిఖీ చేశారు. మరపట్టిన బియ్యాన్ని పరిశీలించారు. నూకలు ఎక్కువగా వస్తున్నాయని మిల్లర్లు తెలియజేయడంతో ఎంతమేరకు దిగుబడి వస్తుందో చూశారు. విజయనగరం నుంచి టెక్నికల్ సిబ్బందిని రప్పించి, మర పట్టిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. తహసీల్దారు శ్రీను, సీఎస్ డీటీ సాయికృష్ణ ఉన్నారు.

కోమటిపల్లిలో బియ్యం పరిశీలిస్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శాంతి

తుప్పల తొలగింపు

రామభద్రపురం: రామభద్రపురం రహదారికి ఇరువైపులా తుప్పలు పెరిగి, ప్రమాదాలు చోటుచేసుకునేవి. దీనిపై ఈనెల 10న 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురించడంతో అధికారులు స్పందించారు. ఈవో సారిబాయి, సర్పంచి ఈశ్వరరావు, ఉపసర్పంచి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం తుప్పలు తొలగింపజేశారు.

స్పందనకు వందనం

ప్రమాదం తప్పింది

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: కొండతామరాపల్లి గ్రామంలోని ఆరోగ్య కేంద్రం భవనంపై విద్యుత్తు తీగలు ఉన్నాయి. వర్షం పడే సమయంలో విద్యుదాఘాతం అయ్యేది. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. తీగలు తొలగింపజేశారు.

యూరియా పంపిణీ.. చీపురుపల్లి గ్రామీణం: అలజంగి, గొల్లలములగాం, పెదనడిపల్లి, చీపురుపల్లి రైతుసేవా కేంద్రాల్లో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం యూరియా పంపిణీ జరిగింది. మొత్తం 49 మెట్రిక్ టన్నులు రైతులకు అందించినట్లు ఏవో సూర్యకళ తెలిపారు.

మైదానం కాదు.. కోనేరు

గంట్యాడ మండలం రామవరంలో కోనేరు నాచు, గుర్రపు డెక్కతో నిండి మైదానంలా దర్శనమిస్తోంది. దోమలు వ్యాపిస్తున్నాయని, రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. కోనేరు నిండా నీరున్నా నిరుపయోగంగా ఉందని చెబుతున్నారు. విషయం తాటిపూడి జలవనరుల శాఖ ఏఈ శంకర్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని, కోనేరును బాగు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

నీరు లేక.. వినియోగించక

రేగిడి మండలం తాటిపాడులో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగి అధ్వానంగా తయారయ్యాయి. అప్పట్లో ఒక్కో దానికి రూ.12 వేలు వెచ్చించి 70 మరుగుదొడ్లు నిర్మించారు. నీటి సౌకర్యం లేకపోవడంతో వినియోగంలోకి రాలేదు. సమస్యను పరిష్కరించి, వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంపీడీవో శ్యామలకుమారి వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రేగిడి

ఇదే వంటశాల..!

రాజాం పట్టణ పరిధి సారథి మండల పరిషత్తు పాఠశాలలో వంటశాలకు పైకప్పు లేదు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరుబయట వంటలు చేయడం వల్ల పాత్రల్లో దుమ్ము పడుతోందని, విద్యార్థులకు పెట్టే సమయంలో ఇబ్బంది అవుతోందన్నారు. వర్షం వచ్చినప్పుడు నీరు చేరుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విషయాన్ని ఎంఈవో ప్రవీణ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

CHANGE OF NAME

I, CHINNI RAMU, S/o Late Appanna, R/o Penasam Village, Gantyada Mandal, Vizianagaram Dt.-535215 hereby declares that my Son's (Old) Name: CHINNI APPALANAIDU Changed as CHINNI GANESH (New Name). Hereafter my Son's Name as "CHINNI GANESH" for all purposes without any fraudulent intention. *By* CHINNI RAMU

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

బొండపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వెలుగు డీపీఎం రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం బొండపల్లిలోని కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. మునగ ఆకులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, దీన్ని పండించే రైతులకు ప్రభుత్వం రాయితీ అందిస్తోందన్నారు. పూర్తి వివరాల కోసం ఉద్యాన, ఉపాధిహామీ పథకం, వెలుగు అధికారులను సంప్రదించాలన్నారు.

ధర్మ పరిరక్షణకు ముందుకురావాలి

సంతకవిటి, న్యూస్‌టుడే: హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఉత్తరాంధ్ర సాధు పరిషత్తు అధ్యక్షుడు, ఆనందాశ్రమం పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. సంతకవిటిలో ఎనిమిది రోజుల పాటు నిర్వహించిన మహా సప్తాహం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించి, హిందూ ధర్మం గొప్పతనం ప్రజలకు తెలియజేయాలన్నారు

మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి

21న విద్యార్థులకు ఆంగ్ల భాషపై పరీక్ష

బొబ్బిలి, న్యూస్‌టుడే: జిల్లా ఆంగ్ల భాషోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21న పదో తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాషపై పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు విజయమోహనరావు తెలిపారు. మంగళవారం బొబ్బిలిలో మాట్లాడారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో భయాన్ని పోగొట్టేందుకు ముందుగా పరీక్షను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 15లోగా విద్యార్థులు 94407 44741 నంబరుకు ఫోన్ చేసి, పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

బాడంగి, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. మంగళవారం బాడంగి వెలుగు కార్యాలయంలో ఏపీఎం రత్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. జండర్ సమానత్వంపై ప్రతిజ్ఞ చేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, మహిళలు

ఉచిత నేత్ర వైద్య శిబిరం.. రాజాం: పట్టణంలోని డోలపేట యూపీహెచ్‌సీలో మంగళవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 42 మందికి పరీక్షలు చేశారు. నిపుణుడు వసంతరావు, రోటరీ అధ్యక్షుడు గట్టి పాపారావు, మక్క అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పైపుల లీకులు సరిచేయండి

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ కూడలి, ఆసుపత్రి రోడ్డు, చర్చి సెంటర్, రాణిమల్లమ్మదేవి పార్కు ప్రాంతాల్లో మంగళవారం పుర కమిషనర్ రామలక్ష్మి పర్యటించారు. ప్రధాన పైపులైనులకు లీకులు పడడంతో రహదారులు పాడవుతున్నాయని, తక్షణమే సరిచేయాలని సూచించారు. ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలు గుర్తించాలన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలోని 33 కేవీ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11 కేవీ పరిధిలో బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని డీఈ రఘు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మెట్టవలస, పారాది, ఎన్ఏవలస ఫీడర్ల పరిధిలో సరఫరా ఉండదన్నారు.

శునకం దాడిలో ఆరుగురికి గాయాలు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుడతనాపల్లి గ్రామంలో సోమవారం నలుగురు, మంగళవారం ఇద్దరు కుక్కకాటుకు గురయ్యారు. గంట్యాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం ఒకరిని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించామని వైద్యాధికారిణి వందన తెలిపారు.

ఆంధ్ర పాఠశాల పరిశీలన

మెంటాడ, న్యూస్‌టుడే: ఆంధ్ర జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం తరగతి గదిపై విద్యుదాఘాతానికి గురై విద్యార్థి గాయపడ్డాడు. తహసీల్దారు అరుణకుమారి మంగళవారం పాఠశాలను పరిశీలించారు. పలు విషయాలను సిబ్బందిని, గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు తీగలను మరో పక్క మళ్లించేందుకు చర్యలు తీసుకున్నామని, పనులు జరుగుతున్నాయని ఆ శాఖ ఏడీ శివకుమార్, ఏఈ రమేష్ తెలిపారు. గాయపడిన విద్యార్థి జిల్లా కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, పరిస్థితి నిలకడగా ఉందని బాలుడి తండ్రి సత్యం తెలిపారు.

శిక్షణతో ఉత్తమ బోధన

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ మంగళవారంతో ముగిసింది. సమగ్ర శిక్షా అభియాన్ ఏపీసీ ఎ.రామారావు శిక్షణను పరిశీలించారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించవచ్చన్నారు. ఎంఈవోలు జె.త్రినాథరావు, జె.పాపారావు, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, రమేష్, సత్యనారాయణ, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి నమూనా పేపర్ల పంపిణీ

రామభద్రపురం: రామభద్రపురం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మోడల్ పేపర్లను అందజేశారు. విద్యార్థులంతా చక్కగా చదువుకుని, శతశాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఎంఈవో తిరుమల ప్రసాద్, యూటీఎఫ్ జిల్లా నాయకుడు ప్రసన్నకుమార్, హెచ్‌ఎం వి.గోపాల్‌నాయుడు పాల్గొన్నారు.

మెరుగైన సేవలే లక్ష్యం

వంగర, న్యూస్‌టుడే: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ఎస్‌బీఐ లక్ష్యమని బొబ్బిలి రీజనల్ మేనేజర్ బి.బి.సాహు అన్నారు. మంగళవారం వంగర బ్రాంచిలో ఖాతాదారులతో మాట్లాడారు. అందిస్తున్న బీమా పథకాల గురించి వివరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన ఖాతాదారులకు మంజూరైన బీమా చెక్కులను రూ.2 లక్షల చొప్పున అందజేశారు. వంగర బ్రాంచి మేనేజర్ ఎల్.దేవీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశం వినియోగించుకోవాలి.. కొటారుబిల్లి కూడలి (గంట్యాడ): జీఎల్ఎఫ్ శిక్షణను ప్రతి సభ్యురాలు వినియోగించుకోవాలని ఏపీడీ కె.సావిత్రి అన్నారు. మహిళా సమాఖ్య భవనంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 222 / 2014 OS 207 / 2009
Between
ముచ్చర్ల నరసింహమూర్తి (died) & others .... DHRs
And
ముజ్జి సూర్య జగన్నాథం (died) & others .... JDRs

వేలం ప్రకటన

పై నెంబరు అమలులో JDRs నుండి డిక్రీ పైకం రాబట్టే నిమిత్తం ఈ దిగువనుదహరించిన EP షెడ్యూలు దాఖలా కాళీ నివేశనముతో కూడిన నివాసగృహమును తే 24-12-2025 ది ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య వేలం వేయుదురు గాన ఆశక్తి గలవారు పై కోర్టులో పై తేదిని పాల్గొనవలసినదిగా యువన్మందికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు: విజయనగరం జిల్లా, జామి మండలం, కుమరాం గ్రామం, కళ్యాణీనగర్ సర్వే నెంబర్లు 71/1, 72/2, 72/3, 71/16, 71/17పి, 72/2 మరియు ప్లాట్ నెంబర్లు 71 మరియు 72 లో నిర్మాణం గావించిన అసెస్‌మెంట్ నెం. 369 గల కాళీస్థలముతో కూడిన ఆర్‌సిసి ప్లాటు ఇంటికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 73, పడమర: ప్లాట్ నెం. 70 అప్పాజీ, ఉత్తరం: ఎస్. పైడిరాజు మహంతి పకీరు ప్లాట్ నెం. 60, దక్షిణం: కాలనీ రోడ్డు,

DHR Value	Rs. 6,00,000/-
Ameen Value	Rs. 8,00,000/-
Market Value	Rs. 3,97,968/-

JDRs Value not furnished

పి. వేణుగోపాలరావు. న్యాయవాది,
డి.నెం. 8-15-27, బాలాజీ నగర్ మొదటి వీధి, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురు రోడ్, విజయనగరం - 533003. ఎ.పి., సెల్: 9440345161

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు, శ్రీకాకుళం
TOP 11/2025.
BETWEEN:
పల్లి లక్ష్మనాయుడు.... పిటీషనరు
AND
పక్కి మమత వగైరాలు.... రెస్పాండెంట్లు

నోటీసు

1. పక్కి మమత W/o పక్కి వెంకన్న దొర, నిర్మల ఆయిల్ మిల్లు ఎదురుగా, చీపురుపల్లి రోడ్డు, రాజాం పట్టణం మరియు మండలం, విజయనగరం జిల్లా.
2. రుట్టల వెంకటరమణ S/o సత్యం నాయుడు అయ్యప్ప రెడీమేడ్ షాపు, శెగిడీవీధి రాజాం పట్టణం మరియు విజయనగరం జిల్లా.

పై నెంబరు ట్రాన్స్‌ఫర్ పిటీషన్ లో పిటిషనర్ వేసిన ట్రాన్స్‌ఫర్ పిటీషన్ లో మీ హాజరు నిమిత్తం తేది: 30.12.2025 న వాయిదా అయి ఉన్నది అందు విషయమై మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తేది : 30-12-2025 న ఉ॥ గం॥ 10-30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమునందు పిటీషన్ను తీర్మానించడం మగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

పాడి శీతన్నాయుడు
పిటిషనర్ తరపున న్యాయవాది
శ్రీకాకుళం 8332967399

దుకాణంలో అగ్ని ప్రమాదం

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని డోలపేటలో రిఫ్రిజరేటర్, ఏసీ మరమ్మతుల దుకాణంలో మంగళవారం విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో స్థానికులు ఆపే ప్రయత్నం చేశారు. అదుపులోకి రాకపోవడతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఫ్రిజ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోవడంతో దుకాణ నిర్వాహకుడు ఉపేంద్ర లబోదిబోమన్నారు. రూ.లక్ష విలువైన వస్తువులతో పాటు, భవనానికి రూ.లక్ష వరకు నష్టం జరిగినట్లు అంచనా వేశామని అగ్నిమాపకాధికారి పి.అశోక్ తెలిపారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాల గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు సూచించారు. సత్యరామ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రావివలస పంచాయతీలో రెండో రోజు శిబిరం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ పీవో టి.ముకుంద, స్వచ్ఛ భారత్ సమన్వయకర్త లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి, ఫోన్ : 08944-254242

సీల్డ్ టెండర్లు మరియు వేలం
(SARFAESI చట్టం రూల్ 9(1) క్రింద నోటీసు)

SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తేది 13-09-2024 న రూ. 23,31,002/- (అక్షరములా ఇరవై మూడు లక్షల ముప్పయి ఒక్క వెయ్యి రెండు రూపాయిలు మాత్రమే) తేది 31-08-2024 నాటికి దర్మిలా వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసినదిగా 1) శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు, S/o. రామినాయుడు, 2) శ్రీమతి గొట్టాపు తిరుమల, W/o. శ్రీనివాసరావు వారికి నోటీసులు ఇచ్చియున్నారు. మరియు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తే 28-01-2025 దీన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి వారికి తనఖా పెట్టిన ఈ దిగువ నుదహరించిన స్థిరాస్తిని SARFAESI చట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ స్వాధీనం చేసుకున్నారు. మరియు "ఎక్కడ వున్నది అక్కడ, ఎలా వున్నది అలాగా" వేలం వేయుటకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి, ఫోన్ నెం. 08944-254242 వద్ద తేది 12-01-2026 ఉదయం 10-00 గంటలకు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఈ దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి నిర్ణయించినారు.

సీల్డు టెండర్లు ఓపెన్ చేయు తేది : 12-01-2026 సోమవారం ఉదయం 10-00 గంటలకు
సీల్డు టెండర్లు మరియు వేలం వేయు స్థలం : ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి

బకాయి మొత్తం (రూ.) 30-11-2025 తేది నాటికి	రిజర్వు ధర రూ.	బయానా రూ. (EMD 10%)
26,57,956/-	27,68,000/-	2,76,800/-

1) శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్థి వివరములు : విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, కోమటిపల్లి గ్రామంలోని డోర్ నెం. 5-68, సర్వే నెం. 211/2పార్టులో "మహాలక్ష్మి నిలయం" పేరుతో ఉన్న ఉత్తరం వైపున పోర్షన్ అయిన కామన్ ఏరియా కలిపి 702 చ॥అడుగుల విస్తీర్ణంలో 4 రూములు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొత్తం ప్లింత్ ఏరియా 1,404 చ॥అడుగుల విస్తీర్ణంలో 10 రూములు కలిగిన 2వ అంతస్తు.
హద్దులు (టైటిల్ డీడ్ ప్రకారం) : తూర్పు : బొబ్బిలి నుండి బలిజిపేట ఆర్&బి రోడ్డు మరియు ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం : మల్లేటి అప్పలస్వామి గారి ఖాళీ స్థలం, పడమర : గొట్టాపు తవిటినాయుడు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : రోడ్డుకు వెళ్ళు జాయింట్ రస్తా (15 అడుగుల వెడల్పు).
అప్రూవ్డ్ ప్లాన్ వివరముల ప్రకారం స్థలం మొత్తం ఏరియా 331.78 చ॥ గజములు. మొదటి అంతస్తు అమ్మినప్పుడు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఒక ఫ్లాట్ బహుమతిగా ఇచ్చినందున అవిభాజ్యపు & విడదీయరాని మిగిలిన ఏరియా 199.07 చ॥గజములు.
శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు గారి టైటిల్ డీడ్ ప్రకారం మొత్తం స్థలం ఏరియా :
1) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1111/2009, తేది 21-04-2009 : 163.60 చ॥గజములు
2) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 834/2009, తేది 19-03-2009& రిజిష్టర్డ్ రెక్టిఫికేషన్ నెం. 1112/2009, తేది 21-04-2009 : 293.33చ॥గజములు
మొత్తం విస్తీర్ణం : 456.93 చ॥గజములు

2) శ్రీమతి గొట్టాపు తిరుమల గారికి చెందిన ఆస్థి వివరములు : విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, కోమటిపల్లి గ్రామంలోని డోర్ నెం. 5-68, సర్వే నెం. 211/2పార్టులో "మహాలక్ష్మి నిలయం" పేరుతో ఉన్న ప్లింత్ ఏరియా 702 చ॥అడుగుల విస్తీర్ణంలో ఫ్లాట్ నెం. 101 మరియు కామన్ ఏరియా కాకుండా 4 రూములు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్.
★ ఆనందపురం ఎస్.ఆర్.ఓ. పరిధిలో శ్రీమతి గొట్టాపు తిరుమల, W/o.శ్రీనివాసరావు గారి పేరున గిఫ్ట్ డీడ్ నెం. 1890/2018, తేది 10-4-2018 గా రిజిష్టర్డ్ కాబడినది.
హద్దులు (టైటిల్ డీడ్ ప్రకారం) : తూర్పు : బొబ్బిలి నుండి బలిజిపేట ఆర్&బి రోడ్డు మరియు ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం : మల్లేటి అప్పలస్వామి గారి ఖాళీ స్థలం, పడమర : గొట్టాపు తవిటినాయుడు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : రోడ్డుకు వెళ్ళు జాయింట్ రస్తా (15 అడుగుల వెడల్పు).
ఫ్లాట్ నెం. 101 హద్దులు (టైటిల్ డీడ్ ప్రకారం) : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : మల్లేదు అప్పలస్వామి గారి ఖాళీ స్థలం, పడమర : గొట్టాపు తవిటినాయుడు ఖాళీ స్థలం, ఉత్తరం : ఫ్లాట్ నెం. 102 (ఉత్తరం వైపు పోర్షన్). మొత్తం విస్తీర్ణం : అవిభాజ్యపు & విడదీయరాని 36.11 చ॥గజములు.
టైటిల్ డీడ్ ప్రకారం మొత్తం స్థలం ఏరియా :
రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1111/2009, తేది 21-04-2009 : 163.60 చ॥గజములు
రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 834/2009, తేది 19-03-2009&రిజిష్టర్డ్ రెక్టిఫికేషన్ నెం.1112/2009,తేది 21-04-2009 : 293.33చ॥గజములు
మొత్తం విస్తీర్ణం : 456.93 చ॥గజములు

ప్లాన్ అప్రూవల్ ప్రకారం :
గ్రామ పంచాయితీ ఆఫీసు, కోమటిపల్లి, బొబ్బిలి మండలం వారి ఇచ్చిన ప్రొసీడింగ్స్ నెం. 3, తేది 27-01-2011
మొత్తం స్థలం విస్తీర్ణం : 277.51 చ॥మీటర్లు (331.78 చ॥గజములు), ఓపెన్ స్థలం విస్తీర్ణం : 111.36 చ॥మీటర్లు

గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం. 101 తనఖా ఆస్థి యొక్క నిర్ణయించబడిన విలువ	రూ.	6,92,000-00
గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం. 102 తనఖా ఆస్థి యొక్క నిర్ణయించబడిన విలువ	రూ.	6,92,000-00
మరియు రెండవ అంతస్తు మొత్తం తనఖా ఆస్థి యొక్క నిర్ణయించబడిన విలువ	రూ.	13,84,000-00
మొత్తం	రూ.	27,68,000-00

మరిన్ని వివరములకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ www.vcbl.bank.in లింక్ నందు చూడవచ్చును లేదా అధీకృత అధికారి, బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి నందు బ్యాంకు పని వేళలలో సంప్రదించవచ్చును.
రిజర్వు ధరలో 10% బయానా మొత్తంగా ఆర్.టి.జి.ఎస్./నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి నకు తేది 11-01-2026 సాయంత్రం 6-00 గంటల లోపు చెల్లించవలెను.
బ్యాంకుకు తెలిసిన/తెలియనటువంటి బాకీ/టాక్స్‌లు ఏమైనా ఉన్నట్లయితే వేలం ద్వారా కొనుగోలు చేసినవారు చెల్లించవలసి వుంటుంది. ఆ మొత్తాన్ని ఫైనల్ బిడ్‌కు జతచేయబడుతుంది.
వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు అధీకృత అధికారి వారిని గానీ మరియు బ్యాంక్ వెబ్‌సైట్ www.vcbl.bank.in నందు గానీ సంప్రదించగలరు.
తేది : 09-12-2025, బొబ్బిలి అధీకృత అధికారి, బొబ్బిలి బ్రాంచి

అమృతమూర్తికి అశ్రునివాళి

మీరు మా పై చూపిన ప్రేమ, ఆప్యాయతలు మా మనస్సులలో ఎప్పటికీ నిలిచే వుంటాయి. కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవితకు బంగారు బాటలు వేసి మమ్ములను వీడి దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాము.

కీ॥శే॥ పోల పార్వతమ్మ (చిన్నమ్మి) గారు
W/o. లేటు పోలజగన్నాథం మాస్టారు గారు
మల్లంపేట, బొబ్బిలి
జననం: 27-02-1934 మరణం: 29-11-2025

కుమారులు	- కోడళ్లు
కీ॥శే॥ పోల చిన్నికృష్ణమూర్తినాయుడు	- సరోజనమ్మ
పోల వెంకటఅప్పలనాయుడు (తిరుపతిరావు)	- మహాలక్ష్మి
పోల వాసుదేవరావు	- భాగ్యలక్ష్మి రాజకుమారి
పోల గోపిజగన్నాథం	- స్వర్ణలత

మరియు బంధుమిత్రులు
మనుమలు -
మనుమరాండ్రు -
మునిమనవలు -
మునిమనుమరాండ్రు

కుమార్తెలు	- అల్లుళ్లు
తెర్లి లక్ష్మి	- నారాయణస్వామి
కర్రి గౌరీమణి	- సత్యంనాయుడు
మత్స సుమతి	- మురళీమోహన్
మరిశర్ల భారతి	- రామమూర్తి

పెద్దకర్మ:
తేది 10-12-2025 (బుధవారం) నాడు బొబ్బిలి మల్లంపేటలో మా స్వగృహమునందు జరుపబడును

నాణ్యమైన విత్తనాలు అందజేయాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు సంబంధించి నాణ్యమైన వరి విత్తనాలు సరఫరా చేయాలని ఏడీఏ మధుసూదనరావు డీలర్లకు సూచించారు. బొబ్బిలి వ్యవసాయశాఖ కార్యాలయంలో మంగళవారం డీలర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి రైతుకూ ఎరువులు అందేలా చూడాలన్నారు. స్టాక్ వివరాలు రికార్డుల్లో పొందుపరిచి, మండల వ్యవసాయశాఖ అధికారికి తెలియజేయాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవో శ్యామ్‌సుందర్, ఏఈవో సూర్యనారాయణ హాజరయ్యారు.

పంచాయతీల విభజనకు తీర్మానం

బొబ్బిలి గ్రామీణం: కమ్మవలస పంచాయతీలోని ముత్తాయవలస గ్రామాన్ని విభజించి కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలని సర్పంచి పిల్లా వసుంధర అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించారు. కార్యదర్శి పద్మావతికి తీర్మానాన్ని అందజేశారు. ★ దత్తిరాజేరు: మరడాం గ్రామ పంచాయతీ పరిధిలోని మర్రివలసను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు గ్రామ సభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ తెలిపారు. సర్పంచి పోతల రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమోదం తెలిపారు.

'పీపీపీ విధానంతో నష్టం'

గరివిడి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంస్థల నిర్వహణను ప్రైవేటు గుత్తాధిపత్యానికి అప్పగిస్తే ఏం జరుగుతుందో ఇండిగో సమస్యతోనే తెలుస్తోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గరివిడి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల పీపీపీ విధానం తీసుకొస్తే అదే పరిస్థితి వస్తుందన్నారు. కోటి సంతకాల సేకరణలో చీపురుపల్లి నియోజకవర్గంలో 50 వేల మందికి పైగా సంతకాలు చేశారన్నారు. ఏడు నియోజకవర్గాల నుంచి వచ్చిన సంతకాల సేకరణ పత్రాలను ఈనెల 15న రాష్ట్ర కార్యాలయానికి, అక్కడ నుంచి 17న గవర్నర్‌కు అందిస్తామని తెలిపారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, బొత్స అనూష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టరు రాంసుందరరెడ్డి, ఎమ్మెల్యే లలితకుమారి, ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు

ఎల్.కోట: తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 13 మంది మహనీయుల విగ్రహాలను ఎమ్మెల్సీ రఘురాజు, ఎమ్మెల్యే లలితకుమారి, కలెక్టర్ రాంసుందరరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఆరు నెలల కిందట తహసీల్దారు శ్రీనివాసరావు కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్, అల్లూరి సీతారామరాజు, గిడుగు రామమూర్తి, గాంధీజీ, గురజాడ అప్పారావు, భగత్‌సింగ్, మదర్ థెరెసా, అబ్దుల్ కలాం, జ్యోతిబా పులే, పొట్టి శ్రీరాములు, సావిత్రీబాయిపులే, నేతాజీ, వివేకానందుడు విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆవరణలో షెడ్డులు, కుర్చీలు ఏర్పాటుచేశారు. తొలుత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో కీర్తి, విశ్రాంత డీఆర్వో శ్రీనివాసమూర్తి, డీటీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: సతివాడ, రామతీర్థం విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో నిర్వహణలో భాగంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ పి.త్రినాథరావు మంగళవారం తెలిపారు.

తెరపై ఈనాడు

★ ఎస్వీఎస్: ఆంధ్రాకింగ్ తాలూకా ★ శ్రీకృష్ణ: రాజు వెడ్స్ రాంబాయి ★ ఆదిత్య: మాస్ జాతర ★ లీలామహల్: రివాల్వర్ రీటా ★ రంజనీ స్క్రీన్- 1: ఆంధ్రాకింగ్ తాలూకా ★ శివరంజనీ స్క్రీన్-2: అమర కావ్యం ★ హిమగిరి: 12ఎ రైల్వే కాలనీ ★ సప్తగిరి: 12ఎ రైల్వే కాలనీ - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

నగర దారుల్లో పనుల పరుగు

జోరందుకున్న రహదారుల నిర్మాణాలు

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

జొన్నగుడ్డి ప్రాంతంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని రహదారులకు మంచిరోజులొచ్చాయి. ఇటీవల అభివృద్ధి పనులు జోరందుకోవడంతో ఎన్నాళ్ల నుంచో గతుకులు, పైపులైను కోసం తవ్వి వదిలేసిన రోడ్లు, మట్టిదారుల్లో బీటీ, సీసీ రహదారులు వేస్తుండడంతో వాహన చోదకులు, పాదచారుల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. రెండేళ్ల బకాయిలు చెల్లించాలని ఇటీవల గుత్తేదారులు 13 రోజుల పాటు సమ్మె చేశారు. అధికారుల హామీతో విరమించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిధి పోర్టల్ ద్వారా రూ.3.50 కోట్లు గుత్తేదారులకు చెల్లించారు. ఎక్కడి నిధులక్కడే ఖర్చుచేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులతో గత అయిదేళ్లతో పోల్చితే ఈ ఏడాదిలో చెల్లింపులు, ప్రగతి కనిపిస్తోంది.

సానుకూల స్పందన

ట్రెడ్స్ విధానం ద్వారా థర్డ్ పార్టీకి అవకాశం కల్పించాలని గుత్తేదారులు ఇటీవల డిమాండు చేయడంతో అధికారులు సానుకూలంగా స్పందించి సీడీఎంఏకు పంపించారు. ఇటీవల నిధి పోర్టల్ ద్వారా తొలుత రూ.8.50 కోట్లు, తర్వాత రూ.2.50 కోట్ల పనులు అప్‌లోడ్ చేశారు. ఆ తర్వాత పేఅండ్ అకౌంట్స్ ద్వారా ప్రభుత్వానికి పంపించనున్నారు. అక్కడ నగర పాలక సంస్థ ఖాతాలో నిధుల లభ్యత మేరకు బిల్లులు చెల్లిస్తారు.

అభివృద్ధి పనుల తీరిది..

నగరంలో రూ.35.25 కోట్లతో మొత్తం 316 పనులు ప్రతిపాదించారు. ★ రూ.6.28 కోట్లతో 75 పనులు పూర్తయ్యాయి. ★ రూ.15.09 కోట్ల విలువ చేసే 106 పనులు కొనసాగుతున్నాయి. ★ రూ.11.19 కోట్లు విలువజేసే 109 పనులు ప్రారంభించాల్సి ఉంది. ★ రూ.1.39 కోట్ల విలువైన 11 అగ్రిమెంట్ స్థాయిలో ఉన్నాయి. ★ రూ.1.30 కోట్లతో 15 పనులు టెండర్ల దశలో ఉన్నాయి.

వేగంగా సాగుతున్నాయి..

నగరంలో రోడ్ల అభివృద్ధి పనులు త్వరితగతిన చేస్తున్నాం. అన్ని రకాల పనులతోపాటు సీసీ, బీటీ దారుల నిర్మాణాలు జోరుగానే సాగుతున్నాయి. జొన్నగుడ్డిలో రూ.29 లక్షలతో బీటీ దారి పూర్తయింది. గాయత్రినగర్, నరసింహానగర్, చాకలివీధుల్లో వేశాం. ఇటీవల నిధి పోర్టల్ ద్వారా రూ.3.50 కోట్ల బిల్లులు గుత్తేదారులకు చెల్లించాం. ట్రెడ్స్ విధానం అమలుకు ఉన్నతాధికారులకు లేఖ రాశాం. 316 పనులు ప్రతిపాదించగా, 75 పూర్తయ్యాయి.

- పి.నల్లనయ్య, కమిషనరు, నగర పాలక సంస్థ

ధాన్యం తరలింపులో ఇబ్బందులా?

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

రైతులారా.. ధాన్యం తరలింపులో ఇబ్బందులున్నాయా..? మిల్లర్లు అదనపు కిలోలు డిమాండు చేస్తున్నారా..? పంట అమ్మినా నగదు జమ కాలేదా..? పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల నిధులు రాలేదా..? వ్యవసాయ యంత్రాల కొనుగోలు విషయంలో ఇక్కట్లు పడుతున్నారా..? ఇలాంటి సమస్యలను నేరుగా వ్యవసాయాధికారులు ఎ.నాగభూషణరావు, ఎ.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఒక్క ఫోన్ కాల్ మాత్రమే.

నిర్వహణ తేదీ: 10.12.2025 (బుధవారం) సమయం: ఉదయం 11 నుంచి 12 వరకు సంప్రదించాల్సిన నంబర్లు: 83310 56259, 83310 56287 - న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

బ్రెయిన్ యోగాతో మెదడుకు ఆరోగ్యం

విజయనగరం అర్బన్: బ్రెయిన్ యోగా ఆరోగ్యానికి అద్భుత ఔషధమని బెంగళూరుకు చెందిన ప్రముఖ యోగా గురువు, అంతర్జాతీయ శిక్షకుడు పిడుగు శ్రీనివాసులు పేర్కొన్నారు. నగరంలోని గురజాడ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం ఏపీ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. రోటరీ లీడ్ ఇండియా ఛైర్మన్ దుర్గా బాలాజీ, ప్రాజెక్టు సమన్వయకర్త డా.చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో 100 కుటుంబాల చేరిక

పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే అదితి, నాయకులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్‌కు చెందిన వైకాపా నాయకులు పాకలపాటి వేణురాజు, బలివాడ ఆదినారాయణ, ఇట్ల రమేష్ ఆధ్వర్యంలో సుమారు వంద కుటుంబాల వారు మంగళవారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. అశోక్ బంగ్లాలో ఆమె పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఐవీపీరాజు, గంటా రవి, కోదండరాం, అవనాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై అవగాహన

వేపాడలో మాట్లాడుతున్న వైద్యాధికారి వేణు

కొత్తవలస, వేపాడ, న్యూస్‌టుడే: చిన్నారులు లైంగిక వేధింపులను గుర్తించి ఎదుర్కొనేలా అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి కార్యాలయ మానసిక వైద్యురాలు(సైకియాట్రిస్ట్), జిల్లా సమన్వయకర్త దీపికండ్ అన్నారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఆయన వైద్య ఆరోగ్య సిబ్బంది, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలకు మంగళవారం అవగాహన కల్పించారు. డీఈఐసీ సామాజిక కార్యకర్త వై.శ్రీనివాసరావు, ఎంఈవో బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. వేపాడ ఎంపీడీవో కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యాధికారి వేణు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు.

పందుల స్వైరవిహారం..!

నెల్లిమర్ల, జరజాపుపేట ప్రాంతాల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇంటి పరిసరాలను ధ్వంసం చేయడంతోపాటు పలువురిపై దాడులకు పాల్పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమీప పొలాల్లో దిగి పంట నాశనం చేస్తున్నాయని కొందరు రైతులు వాపోతున్నారు. దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్ వద్ద ప్రస్తావిస్తే గతంలో పందుల సంచారాన్ని పూర్తిగా నియంత్రించాం. ప్రస్తుతం కొందరు పెంపకందారులు రాత్రి వేళల్లో విడిచిపెడుతుండడంతో ఈసమస్య వస్తోంది. వారికి సూచిస్తాం. - న్యూస్‌టుడే, (జరజాపుపేట)నెల్లిమర్ల

'బోరు'మంటోంది!

కొత్తవలస మండలం తుమ్మికాపల్లి సచివాలయానికి కూతవేటు దూరంలో చేతిపంపు వద్ద చెత్త పేరుకుపోయింది. వీధి కుళాయిలు ఉండడంతో ఈ చేతిపంపు నిర్వహణను విస్మరించారు. దీని నుంచి ఉప్పునీరు వస్తుండడంతో వినియోగించడం లేదని, ఇక్కడ వ్యర్థాలు పేరుకుపోవడంతో అప్పుడప్పుడూ వచ్చినా ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం సహాయ ఇంజినీరు కిశోర్ దృష్టికి తీసుకెళ్లగా మెకానిక్‌ను పంపి బాగు చేయించి, పరిసరాలు శుభ్రం చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తవలస

నాడు మొదలైంది.. నేడు కదలకుంది

వేపాడ మండలంలోని నీలకంఠరాజపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పేరుతో చేపట్టిన పనులు ఎక్కడికక్కడ నిలిచాయి. రూ.94 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం గతంలో చేపట్టారు. రూ.32.71 లక్షలు ఖర్చు చేశారు. రూ.5.88 లక్షలు పాఠశాల నిర్వహణ కమిటీ బ్యాంకు ఖాతాలో ఉంది. పనులు నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న 8 గదుల్లో ఒకటి నిర్మాణ సామగ్రితో నిండిపోయింది. ఒక్కో గదిలో రెండేసి తరగతులు చెప్పాల్సి వస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పనులు చేపడుతున్నామని ఎంఈవో-2 బాల భాస్కరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, వేపాడ

చీకట్లో మూడు లాంతర్లు

నగరపాలక సంస్థ పరిధిలోని మూడు లాంతర్లు, పరిసర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు చీకట్లు అలుముకున్నాయి. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇటుగా వచ్చే చోదకులు, కోరాడవీధి, పాత మినర్వ థియేటర్ తదితర ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బంది పడ్డారు. పరిస్థితిని గమనించే, సమస్యను పరిష్కరించామని, వెంటనే పునరుద్ధరించినట్లు ఏఈ అప్పారావు తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

నలుగురికి జైలు శిక్ష

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: నగరంలో ఇటీవల జరిగిన దాడుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన నలుగురికి జైలుశిక్ష పడినట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు.

అసభ్య ప్రవర్తనపై చర్యలు తీసుకోండి

ఎస్.కోట: హిందూ మతాన్ని, దేవుళ్ల చిత్రపటాలు ప్రదర్శిస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడిన వీడియోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన పట్టణానికి చెందిన వ్యక్తిపై అర్చకులు, భక్తులు సీఐ నారాయణకు ఫిర్యాదు చేశారు.

ప్రమాద హెచ్చరికల ఏర్పాటు

విజయనగరం పట్టణం: ప్రధాన కూడళ్లల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనరు నల్లనయ్య తెలిపారు. అంబేడ్కర్ కూడలి నుంచి మయూరి కూడలి వరకు పెడతామని చెప్పారు. ★ 11, 12 నంబర్ల సచివాలయాలను కమిషనరు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.

సీబీఐతో విచారణ జరిపించాలి

ఎస్.కోట: జిందాల్ వ్యవహారంలో ప్రభుత్వానికి, అధికారులకు ఉన్న లోపాయికారీ ఒప్పందాలేమిటని ఎమ్మెల్సీ రఘురాజు ప్రశ్నించారు. మంగళవారం స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ మొత్తం వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు అనుమానాలున్నాయన్నారు. సీబీఐతో విచారణ జరిపించాలన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

కొత్తవలస: జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి, ప్రస్తుతం క్యాన్సర్ వైద్యుడిగా విశాఖలో ఉన్న డా.బెల్లాల రవిశంకర్ రూ.30 వేలు విలువజేసే మైక్‌సెట్‌ను వితరణగా సమకూర్చారు. ప్రిన్సిపల్ ఈశ్వరరావు, ఉపాధ్యాయులకు అందజేశారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

మయూరి కూడలి: నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకను మంగళవారం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు విద్యాసాగర్ కేకు కోసి, పంచిపెట్టారు. బంగారు నాయుడు, మోహన్, ఐశ్వర్య పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

మయూరి కూడలి: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ డిమాండు చేశారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయనగరంలోని 45, 46 డివిజన్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించండి

ఎల్.కోట: పేదల ఇళ్ల స్థలాలు, పట్టాల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టరు రాంసుందరరెడ్డికి ఎమ్మెల్యే లలితకుమారి విన్నవించారు. గతంలో ఆన్‌లైన్ చేసుకున్న వారికి ఇంటి స్థలం రాకపోయినా, ప్రస్తుతం దరఖాస్తుకు అనుమతించడం లేదని చెప్పారు.

క్షేత్రస్థాయిలో ప్రణాళికల అమలు

డెంకాడ: గ్రామ, మండలస్థాయి సమాఖ్యలను అభివృద్ధిపథంలో నడిపించాలని ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. డెంకాడలో సీఎల్ఎఫ్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. సమాఖ్య అధ్యక్షురాలు లలిత, ఎల్సీసీ నర్సింగరావు, సూరిబాబు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

దేవస్థానం ఆవరణలో వ్యర్థాల తొలగింపు

నెల్లిమర్ల: విజయనగరం వెంకటరమణ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రామతీర్థం దేవస్థానం పరిసరాల్లో చెత్త తొలగించి శుభ్రం చేశారు.

పేద కుటుంబాలకు సాయం

ఎల్.కోట: పేదలకు సాయం చేసేందుకు అందరూ ముందుకురావాలని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. పీ4లో భాగంగా భర్త రామ్‌ప్రసాద్‌తో కలిసి ఆమె కళ్లేపల్లికి చెందిన మండల దేముడ బాబు కుమార్తె అంజలి, లచ్చంపేటకి చెందిన చప్ప సూరిబాబు కుమార్తె సౌజన్య వివాహాలకు ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మంగళవారం అందజేశారు.

తాగునీటి ఇక్కట్లు.. స్థలాల ఆక్రమణలు

ఝాన్సీనగర్ ప్రాంతంలో పలకల్లేని మురుగు కాలువ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 35వ డివిజన్ ఝాన్సీనగర్‌లో తాగునీటి ఇక్కట్లు కనిపిస్తున్నాయి. మూడేళ్ల నుంచి కుళాయిల ద్వారా నీరు రాకపోయినా పన్ను చెల్లిస్తున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఝాన్సీనగర్ ప్రధానదారిలో కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. ఎక్కడికక్కడే స్లాబులు వేయడంతో మురుగు పారడం లేదు. ప్రధాన డ్రైన్‌పై పలకలు వేయలేదు. వీటీ అగ్రహారంలోని సామాజిక మరుగుదొడ్డి నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ఇక్కడి శ్మశాన వాటిక అభివృద్ధికి దూరంగా ఉంది. గాంధీ నగర్ పార్కులో అసౌకర్యాలు వేధిస్తున్నాయి. సమీపంలోని దేవాదాయ శాఖ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయనే ఫిర్యాదు ఉంది. ఆయా సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ నల్లనయ్య తెలిపారు.

గాంధీ మార్గంలో నడవాలి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: గాంధీ ఆశయాలు ఎంతో గొప్పవని, ప్రజలంతా ఆయన మార్గంలో నడవాలని జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు ఎం.వి.ఎన్.వెంకటరావు అన్నారు. ఏపీ గాంధీ స్మారక నిధి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పింఛనర్ల అసోసియేషన్ భవనంలో 'గాంధీ ఆశయాలు- నేటి సమాజం' అన్న అంశంపై జరిగిన సదస్సులో మాట్లాడారు. ఏ ఉద్యమమైనా ఒక్క అడుగుతో మొదలవుతుందన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రొంగలి పోతన్న, కర్రోతు సత్యం, పెద్దింటి అప్పారావు, మజ్జి కాంతారావు, జి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటరావు

జేసీ ఆకస్మిక తనిఖీ

రైతుల సమస్యలు తెలుసుకుంటున్న జేసీ

వేపాడ: బల్లంకి ధాన్యం కొనుగోలు కేంద్రంపై వచ్చిన ఫిర్యాదులపై జేసీ సేధు మాధవన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో ధాన్యం కొనుగోలు చేసే సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకుల పనితీరు, రైతుల సమస్యలపై ఎంపీటీసీ సభ్యురాలు తులసిని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు రాములమ్మ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో మహేష్, వ్యవసాయాధికారిణి స్వాతి పాల్గొన్నారు.

ఏపీఎన్జీజీవో తాలూకా ఎన్నిక ఏకగ్రీవం

కార్యవర్గంతో ప్రమాణం చేయిస్తున్న ఎన్నికల అధికారి

ఎస్.కోట: ఏపీఎన్జీజీవో ఎస్.కోట తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్షుడిగా ఎస్వీ సుధాకరరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా సంధ్యాకళ్యాణి, ఉపాధ్యక్షులుగా కృష్ణ, వై.రామచంద్రరావు, ఎస్.చంద్రరావు, బంగారునాయుడు, కె.దేవీ, కార్యదర్శిగా జి.వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.అనూష, సంయుక్త కార్యదర్శులుగా చిన్నారావు, హరి, హరనాథ్, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఉదయలక్ష్మి ఎన్నికయ్యారు.

రూ.9వేలు పింఛను ఇవ్వాలి

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న వామపక్షాల నాయకులు

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: విశ్రాంత కార్మికులకు కేంద్రప్రభుత్వం రూ.9 వేలు మంజూరు చేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జరజాపుపేటలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం వద్ద ఈపీఎఫ్ నిల్వలు రూ.9.36 లక్షల కోట్ల నిధులు ఉన్నాయని తెలిపారు. 9, 10 తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. వామపక్షాల నాయకులు ఎం.పాపారావు, కె.రామారావు, కె.పద్మనాభం, విశ్రాంత కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్ణాహుతి పూజలు

నెల్లిమర్ల: రామతీర్థం దేవస్థానంలో యాగశాలలో పూర్ణాహుతి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామికి ప్రాతఃకాలార్చన, బాలభోగం చేపట్టారు. పుష్యమి నక్షత్రం పురస్కరించుకొని రామాయణంలో పట్టాభిషేకం సర్గ హవనం చేసి పూర్ణాహుతి చేశారు.

నియోజకవర్గంలో రోడ్లుకు రూ.9.28కోట్లు మంజూరు

జామిలో తెదేపా నాయకులు రమణ, స్వామినాయుడు ఆధ్వర్యంలో సంబరాలు

ఎస్.కోట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రూ.9.28 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే లలితకుమారి తెలిపారు. ఎస్.కోట, వేపాడ, కొత్తవలస మండలాల్లో 16.71కి.మీ మేర నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. వేపాడ మండలంలో వేపాడ నుంచి కడకొండ వరకు 4.92కి.మీ రోడ్డుకు రూ.2.75కోట్లు, వీఏఏ రోడ్డు నుంచి కళ్లెంపూడి వరకు 3.16కి.మీ రోడ్డుకు రూ.1.74కోట్లు, కేజీ పూడి నుంచి కోటయ్య గరవుకు 2.39కి.మీ రోడ్డుకు రూ.1.32కోట్లు, ఎస్.కోట మండలంలో వీఏఏ రోడ్డు నుంచి బీకే ఆర్‌పురం గ్రామం వరకు 2కి.మీ రోడ్డుకు రూ.1.10కోట్లు, కొత్తవలస మండలం వీకే రోడ్డు నుంచి వీఏఏ రోడ్డు వయా ఎర్రవానిపాలెం, రాయపురాజుపేట వరకు 2.29కి.మీ రోడ్డుకు రూ.1.18కోట్లు, వీఏఏ రోడ్డు నుంచి రాజవానిపాలెం 1.32కి.మీ రోడ్డుకు రూ.92లక్షలు, వీఏఏ రోడ్డు నుంచి మంగళపాలెం సెయింట్ ఆన్ కాన్వెంటు వరకు 0.61కి.మీ రూ.27లక్షలు నిధులు వచ్చాయన్నారు. జామిలో తెదేపా నాయకులు సంబరాలు చేసుకున్నారు.



సీపీఎస్ రద్దుకు వినతి

విజయనగరం అర్బన్: సీపీఎస్‌ను రద్దు చేయాలని, డీఏ బకాయిలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం(ఏపీసీపీఎస్ఈఏ) నాయకులు కలెక్టరేట్ ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉడాకాలనీ: జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులకు ఒక రోజు అవగాహన కార్యక్రమం జరిగింది. ఎంఎస్ఎంఈ ఏడీ ఎ.శ్రీను, ఎల్‌డీఎం వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ జీవనోపాధి కోసం ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమ కేంద్రం ఏడీ బి.రామకృష్ణ, శిక్షకుడు రాజాబాబు పాల్గొన్నారు.

శ్మశానవాటిక షెడ్డు తొలగింపుపై విచారణ

కొవ్వాడలో విచారణ చేపట్టిన డీపీవో శిరీష

పూసపాటిరేగ: ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని కొవ్వాడ అగ్రహారంలో శ్మశాన వాటికలో షెడ్డు తొలగించారంటూ గ్రీవెన్స్‌లో అదే గ్రామానికి చెందిన హరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం డీపీవో శిరీష విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారు, సర్పంచి రఘు అభిప్రాయాలను డీఎల్‌పీవో నమోదు చేశారు. దీనిపై గ్రామసభ తీర్మానం కూడా చేశామని, నిధుల్లేక మరోచోట షెడ్డు నిర్మించలేకపోయామని సర్పంచి తెలిపారు. అనంతరం ఆమె శ్మశాన వాటికను పరిశీలించారు. ఎంపీడీవో రాధిక, ఈవోపీఆర్డీ జ్ఞానేశ్వరరావు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని చాకివలస పంచాయతీలో ఏళ్లుగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. మంగళవారం మన ప్రజలతో-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆమె గ్రామంలో పర్యటించారు. తాగునీరు, ఉపాధి కార్డులు, విద్యుత్తు సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు రమణ, నాయకులు అయ్యప్ప, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం మాధవి

పాత పథకాలను అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కోలగట్ల

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: అధికారంలో ఏ పార్టీ ఉన్నా గతంలో ప్రజలకు అండగా నిలిచిన పథకాలను అమలు చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం తన నివాసంలో మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదన్నారు. నియోజకవర్గంలో 54 వేల సంతకాలు సేకరించామన్నారు. మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయరు శ్రావణి పాల్గొన్నారు. ★ 50వ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు వైకాపాలో చేరినట్లు కోలగట్ల తెలిపారు.

(c) eenadu

ఎండలేను.. ఎండగట్టలేను

పంట కల్లాలు లేక అవస్థలు

ఉండిలో పుంత గట్టుపై ధాన్యం ఆరబోత

ఉండి, భీమవరం గ్రామీణ, వీరవాసరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ వరిపంట చేతికొచ్చింది. ఇటీవల వర్షాలకు ధాన్యంలో తేమ శాతం పెరగడంతో ఆరబోస్తేనే కొనుగోలు కేంద్రాల్లో తీసుకునేది. ఇందుకు రైతులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎక్కడా చోటు లేక పొలంలో, కాలువ గట్లపై, పుంత రోడ్లపై ఎండబెట్టుకోవాల్సి వస్తోంది.

వ్యవసాయ పంటల ద్వారా ఏఎంసీలకు వస్తున్న ఆదాయం రైతు అవసరాలకే ఖర్చు చేయాలి. సామూహిక పంట కల్లాలు, పుంత మార్గాలను అభివృద్ధి చేయాలి. కానీ, ఆ పనులు లేవు. జిల్లాలో పది ఏఎంసీలు ఉన్నాయి. ఆచంట మినహా అన్ని చోట్లా పాలకవర్గాలు ఉన్నాయి. ధాన్యంపై రూ.2, కొబ్బరిపై రూ.1, చేపలపై 0.50 పైసలు, రొయ్యలపై రూ.0.25 పైసలు సెస్సు వసూలవుతోంది. ఆ నిధుల్లో 50 శాతం, ఉపాధి నిధుల్లో 50 శాతం చొప్పున పుంత మార్గాలు, పంట కల్లాలకు ఇవ్వాలని రైతులు కోరుతున్నాయి. 2015-16లో వచ్చిన ఆదాయంలో 20 శాతంతో 2017-18 ఏడాదిలో తెదేపా ప్రభుత్వం పుంత మార్గాలను అభివృద్ధి చేసింది. నేడు అవి ధంగానే కేటాయించాలని, వాటితో కల్లాలు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ ఏడాది సెస్సు లక్ష్యం రూ.68.09 కోట్లకు నవంబరు నెలకే రూ.39.92 కోట్లు వసూలు అయింది.

రూ.6 వేలు పెట్టుబడి అయింది.. అడ్డపర్రు పుంతలో తొమ్మిదెకరాలు ఉంది. దమ్ము దగ్గర నుంచి పంట విక్రయించే వరకూ పొలంలోకి వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నాం. యంత్రంతో కోసిన ధాన్యాన్ని గట్టుపై ట్రాక్టర్‌లో తెచ్చేందుకు ఎకరానికి రూ.2 వేల చొప్పున ఖర్చైంది. దానిని వారం రోజులుగా ఆరబెట్టేందుకు రోజుకు రూ.900 చొప్పున కూలీలకు ఇవ్వాలి. అయినా గింజలో తేమ తగ్గడం లేదు. ఇప్పటికే ఎకరానికి రూ.6 వేలు అదనపు పెట్టుబడి పెట్టా. **- దాకి సత్యనారాయణ, రైతు, ఉండి**

నిధులు కేటాయించాలి
ఎనిమిదేళ్ల కిందట కొన్ని పుంత మార్గాలను అభివృద్ధి చేశారు. పుంతమార్గాలు, పంటకల్లాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి.
- సునీల్, అసిస్టెంట్ డైరెక్టర్, మార్కెటింగ్ శాఖ, భీమవరం

తేమ శాతంలో తేడాలొస్తే చర్యలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయి. తేమ శాతంలో తేడాలు చూపించి ఎవరైనా తక్కువ ధరకు కొనుగోలు చేస్తే చర్యలు తప్పవు.' అని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. రైతులకు ఇబ్బందులెదురైతే పరిష్కరించేందుకు క్విక్ రెస్పాన్స్ టీములను ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం ఆయన ప్రకటించారు. బస్తాకు 40 కిలోల ఆరు వందల గ్రాములు మాత్రమే పట్టాలని స్పష్టం చేశారు. రైతు సేవా కేంద్రాల్లో 90 వేల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయన్నారు. సమస్య ఎదురైతే వెంటనే కంట్రోల్ కేంద్రం నంబరు 81216 76653కి ఫోన్ చేయాలని సూచించారు.

12, 13 తేదీల్లో భీమవరం బాలోత్సవం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరం బాలోత్సవాన్ని ఈ నెల 12, 13 తేదీల్లో ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు 16 అకడమిక్, 20 సాంస్కృతిక అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు బాలోత్సవ సంఘ అధ్యక్షుడు ఇందుకూరి ప్రసాదరాజు, గౌరవాధ్యక్షుడు సాగి రామకృష్ణ నిశాంత్‌వర్మ తెలిపారు. బాలల సృజనాత్మక నైపుణ్యాలు, శాస్త్రీయ ఆలోచనలు, దేశ భక్తి పెంపొందించే లక్ష్యంగా పోటీ అంశాలు రూపొందించామన్నారు.

తిప్పించుకుంటారు.. తప్పించుకుంటారు

రెవెన్యూ సమస్యలకు మోక్షమెప్పుడో

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, మొగల్తూరు, పాలకోడేరు, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: వచ్చే సమస్యలు కొత్తవి కాదు.. పరిష్కరించ లేనంత పెద్దవి కావు. కానీ అర్జీదారుడు గ్రామ, మండల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పరిష్కారానికి నోచుకోవడం లేదు. గ్రామస్థాయిలో పరిష్కరించే అవకాశమున్నా కొందరు సిబ్బంది నిర్లక్ష్యం చేయడం, పైస్థాయిలో ఉందని చెప్పడం, మామూళ్లకు అలవాటు పడటంతో ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ సమస్యలకు చిక్కుముడులు వీడటం లేదు. ఫలితంగా కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

మ్యుటేషన్ కావడం లేదు
● ఆస్తుల పంపకంలో భాగంగా ఏడేళ్ల కిందట ఎనిమిదెకరాలు మా అబ్బాయికి రాశా. నాటి నుంచి మ్యుటేషన్ కోసం తిరుగుతూనే ఉన్నా. గ్రామ సభల్లో అర్జీ పెట్టుకోవడంతో రెండున్నర ఎకరాలు మ్యుటేషన్ కాగా మిగిలింది కాలేదు. అధికారులను కలుస్తున్నా పట్టించుకోవడం లేదు. **- ఏ. కాశీ, దువ్వ**

పశ్చిమ గోదావరిలో 2023 నుంచి పీజీఆర్ఎస్‌కు 11,330 అర్జీలు రాగా 8710, ఏలూరులో సుమారు 13 వేల అర్జీలకు 7900 పరిష్కారమైనట్లు అధికారులు చూపుతున్నారు. రీసర్వే, భూ సమస్యలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఇతర రెవెన్యూ సమస్యలు కొన్ని పరిష్కారం కాకపోయినా అయిపోయినట్లు సంక్షిప్త సమాచారం పంపి చేతులు దులుపుకొంటున్నారు.

కలెక్టరేట్‌లో అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలు

గ్రామస్థాయిలో అవకాశమున్నా..
ఉమ్మడి జిల్లాలో గ్రామస్థాయిలో పరిష్కరించే అవకాశమున్న సమస్యలను సైతం సిబ్బంది చేయడం లేదు. దీనిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. గ్రామస్థాయిలో వచ్చిన సమస్యలను వీఆర్వో పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయికెళ్లి పరిష్కరించాలి. కానీ.. చాలా వరకు జరగడం లేదు. సమస్యలను పట్టించుకోకపోవడం, ఉమ్మడి కుటుంబానికి చెందిన ఆస్తిని ఒకరిద్దరికి అనుకూలంగా పట్టాదారు పుస్తకాలు మంజూరు చేయడంతో ఇటీవల ఓ వీఆర్వోను సస్పెండ్ చేశారు.

● తమ పాస్ పుస్తకంలో దొర్లిన తప్పులను సరిచేయాలని రెండు నెలలుగా వీఆర్వో చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని దువ్వకు చెందిన ఉండ్రాజవరపు మరియమ్మ, భీమవరం మండలంలోని ఓ గ్రామంలో తన పొలాన్ని మ్యుటేషన్ చేయాలని ఆర్నెళ్లుగా తిరుగుతున్నా వీఆర్వో ఖాళీ లేదంటున్నారని సత్యనారాయణ వాపోయారు.

17 ఎకరాలు ఉందని వచ్చింది
● కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే మాకు 17 ఎకరాల భూమి ఉందంటూ ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సమస్య పరిష్కరించాలని గ్రామ, మండల కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం కాకపోవడంతో ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం పడలేదు.
- ముక్కు రాధ, కొప్పర్రు, నరసాపురం మండలం

సేవా వనిత.. డిజి లక్ష్మి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ ఆర్థికంగా ఎదగాలనేది సీఎం చంద్రబాబు సంకల్పం. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రజలకు డిజిటల్ సేవలు అందించి తద్వారా.. ఎంతో కొంత సంపాదించాలనే ఉద్దేశంతో 'డిజి లక్ష్మి' పథకానికి శ్రీకారం చుట్టారు. జనవరి నుంచి సేవలు విస్తృతం కానున్నాయి.

జిల్లాకు ఒకటి చొప్పున ప్రయోగాత్మకంగా కామన్ సర్వీస్ సెంటర్ (కియోస్క్)ను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఏలూరు, తణుకులో నెలకొల్పారు.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 353 మంది సభ్యులు సీఎస్‌సీ ఐడీలో జనరేట్ అయ్యారు. ఒక స్లమ్ లెవల్ ఫెడరేషన్ (ఎస్‌ఎల్‌ఎఫ్)లో 30 వరకు స్వయం సహాయక సంఘాలు ఉంటాయి. ఒక ఎస్‌ఎల్‌ఎఫ్‌కు ఒక డిజి లక్ష్మిని ఎంపిక చేస్తారు. వీరు 250-300 ఇళ్ల పరిధిలో మీ-సేవ కేంద్రాల తరహాలో సేవలు అందిస్తారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 170, ఏలూరు జిల్లాలో 183 కియోస్కో కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.

సేవలు ఇవీ..
● విద్యుత్తు బిల్లు, ఆస్తి, నీటి పన్ను, రైలు, బస్సు సినిమా టికెట్లు, టెలిఫోన్ బిల్లు, ఈ-క్రాప్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు, బీమా, పెట్టుబడులు, చెల్లింపులు, వ్యవసాయం, ఆరోగ్యం తదితర 250 రకాల సేవలు పొందే అవకాశం ఉంది. తద్వారా ప్రతి నెలా రూ.30 వేల వరకు ఆదాయం ఆర్జించే అవకాశం ఉంది. కియోస్క్, ప్రింటర్, పరికరాల కొనుగోలుకు రూ.2.92 లక్షలు బ్యాంకు రుణం ఇస్తారు. దాన్ని వాయిదాల్లో చెల్లించాలి.

స్వాహామేటర్

డ్వాక్రా మహిళల సొమ్ము యానిమేటర్ల పాలు
రూ.కోట్లలో పక్కదారి పట్టిస్తున్నా.. చర్యలు శూన్యం

● ఆకివీడుకు చెందిన పెద్దింట్లమ్మ డ్వాక్రా సంఘం సభ్యులకు తెలియకుండానే రూ.10.38 లక్షలు సంఘ యానిమేటర్ స్వాహా చేసినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ యానిమేటర్ పరిధిలో ఉన్న 34 డ్వాక్రా సంఘాల బ్యాంకు లావాదేవీలను తనిఖీ చేస్తున్నారు. ఇప్పటికే సుమారు రూ.80 లక్షలకు పైగా అవకతవకలకు పాల్పడినట్లు, విచారణ పూర్తయితే స్వాహా చేసిన సొమ్ము మరింత పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

● ఆకివీడు సమతానగర్ ప్రాంతానికి చెందిన 16 డ్వాక్రా సంఘాలకు యానిమేటర్‌గా ఉన్న మరో మహిళ కూడా నగదు స్వాహా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికి 4 సంఘాల్లో బ్యాంకు లావాదేవీలు పరిశీలిస్తే రూ.40 లక్షలకు పైగా అవకతవకలు జరిగినట్లు తేల్చారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: అనేక మంది డ్వాక్రా మహిళల నిరక్షరాస్యత, నమ్మకం, అమాయకత్వాన్ని అవకాశంగా మార్చుకుని కొందరు యానిమేటర్లు రూ.లక్షల్లో స్వాహా చేస్తున్నారు. ఇలా ఏళ్ల తరబడి కొనసాగుతున్నా.. బయట పడినప్పుడే వెలుగులోకి వస్తుందే తప్ప బయటకు రానివి చాలా ఉంటున్నాయి.

బ్యాంకు వద్ద డ్వాక్రా మహిళలు

అన్నీ వారి వద్దే.. నిబంధనల మేరకు డ్వాక్రా సంఘాల సభ్యులతో యానిమేటర్లు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించడం లేదు. సభ్యులు తీసుకున్న బ్యాంకు రుణాలు, వాయిదాల చెల్లింపులు తదితర విషయాలు చర్చించడం లేదు. ప్రభుత్వ పథకాలు గురించి వివరించడం లేదు. పలు డ్వాక్రా సంఘాల సభ్యులకు సంబంధించి బ్యాంకు ఖాతా పుస్తకాలు, సంఘం పేరుతో ఉండే స్టాంప్‌లు, తీర్మానం పుస్తకం అన్నీ వారి వద్దే ఉంటున్నాయి. ఇదే అదనుగా సంఘం ఖాతాల్లోని రూ.లక్షల నగదును స్వాహా చేసేస్తున్నారు. 'ఆకివీడులో అవినీతికి పాల్పడిన ఇద్దరు యానిమేటర్లపై విచారణ పూర్తయిన వెంటనే చర్యలు తీసుకుంటాం. బాధితులకు న్యాయం చేస్తాం.' అని మెప్మా జిల్లా అధికారులు నానిబాబు, మోహన్ తెలిపారు.

మాకు తెలియకుండానే రుణం తీసుకున్నారు.. ఆకివీడు సమతానగర్ ప్రాంతానికి చెందిన మహిళలం నిహశ్వి పేరుతో సంఘం పెట్టుకుని.. 2022 డిసెంబరులో రూ.15 లక్షల రుణం తీసుకున్నాం. ప్రతి నెలా రూ.30 వేల చొప్పున చెల్లిస్తున్నాం. 2024 ఆగస్టులో సీసీఎల్ కింద రూ.6 లక్షలు మంజూరైనట్లు, ఆ నగదు మా సంఘంలో లేని మరో నలుగురు సభ్యుల ఖాతాలకు జమ చేసినట్లు స్టేట్‌మెంట్‌లో ఉంది. దీనిపై బ్యాంకు అధికారులను అడిగితే మీ యానిమేటర్‌ను తీసుకురండి అంటున్నారు. **- హెచ్.శాంతి, సభ్యురాలు**

మ్యాజిక్ డ్రెయిన్లు.. ముందుకెళ్లని పనులు!

నిధులు సరిపోవంటూ గుత్తేదారులు వెనుకంజ

దండగర్రలో పనులు పరిశీలిస్తున్న అధికారులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి జిల్లాలో తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామాన్ని నమూనా ప్రాజెక్టుగా ఆరు నెలల కిందట ఎంపిక చేశారు. దాదాపు 1,650 గృహాలు ఉన్న ఈ గ్రామంలో కొన్ని చోట్ల గతంలోనే పనులు ప్రారంభమయ్యాయి. కానీ మంజూరు చేసిన మొత్తాలు లాభసాటిగా లేక గుత్తేదారులు వెనుకంజ వేయడంతో పనులు నేటికీ పూర్తికాలేదు.

జిల్లాలో దాదాపు అన్ని గ్రామాల్లోనూ మురుగు సమస్య ఉంది. పక్కా డ్రెయినేజీ వ్యవస్థ ఎక్కడోగానీ అందుబాటులో లేదు. డ్రెయిన్లు నిర్మించాలంటే రూ. కోట్లలో నిధులు కావాలి. పంచాయతీలకు వచ్చే అరకొర ఆదాయంతో ఇలాంటి పనులు చేపట్టే అవకాశం లేదు. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వానికి తట్టిన ఆలోచన మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం. ఇంకుడు గుంతల తరహాలో పనిచేసే వీటిని తక్కువ వ్యయంతో అది కూడా జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించుకునే అవకాశం ఉండటంతో అన్నిచోట్లా నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతిపాదనలు, ప్రారంభోత్సవాలు చేశారు గానీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు.

అన్ని చోట్లా జాప్యం.. జిల్లాలో తాడేపల్లిగూడెం మండల పరిధిలో కుంచనపల్లి, దండగర్ర, ఆరుగొలను, పెదతాడేపల్లి గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇక్కడ పూర్తయితే మిగిలిన మండలాల్లోనూ పనులు చేయవచ్చని భావించారు. దండగర్రలో 1200 మీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదించగా ఇప్పటివరకు 300 మీటర్లు మాత్రమే పూర్తయింది. మిగిలిన చోట్లా పనుల్లో జాప్యం జరుగుతోంది. ఈ పనులకు నిర్దేశించిన మొత్తాలు ఏమాత్రం సరిపోవంటూ గుత్తేదారులు గగ్గోలు పెడుతున్న తరుణంలో ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. ఈ అంశంపై డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు స్పందిస్తూ గుత్తేదారులతో మాట్లాడి పనులు పూర్తి చేయించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కావాలా.. రేషన్ కార్డు

మండవల్లి, న్యూస్‌టుడే: ఒకప్పుడు కొత్త రేషన్‌కార్డు కావాలన్నా.. పిల్లల పేర్లు కలపాలన్నా.. కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరగాలి. ఈ ఇబ్బందులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది. డిజిటల్ సహాయకులకు బాధ్యతలను అప్పగించారు. జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో, జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్నవారికి జనవరిలో కొత్త రేషన్ కార్డులు అందిస్తారు.

కొత్తగా వివాహమైతే ఇలా..
కొత్తగా పెళ్లైన దంపతులు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో పెద్ద ప్రక్రియ ఉండేది. ముందుగా మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ వ్యవధిలో లబ్ధిని కోల్పోయేవారు. ఇకపై అటువంటి ఇబ్బందులు ఉండవు. భార్యాభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత రేషన్‌కార్డు, పెళ్లి ధ్రువపత్రం తీసుకుని సచివాలయానికి వెళ్తే ప్రభుత్వ వెబ్‌సైటులో మ్యారేజీ స్ప్లిట్ ఆప్షన్‌లో నమోదు చేస్తారు. వారికో నంబర్ కేటాయించి దాని ఆధారంగా ఈకేవైసీ చేస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడ నుంచి అనుమతి పొందగానే కార్డును మంజూరు చేస్తారు. ఇంతలో అత్త వారింట్లో రేషన్ అందజేస్తారు.

పిల్లల పేర్లు కలపాలంటే..
పిల్లల ఆధార్, జనన ధ్రువపత్రాలు, తల్లిదండ్రుల రేషన్ కార్డు వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపిస్తారు. వారు అనుమతించగానే కార్డులో పేర్లు కలుస్తాయి. పూర్తి వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తెలిపారు. కార్డులో చిరునామా మార్పులకు కూడా అవకాశం ఉందని చెప్పారు.

కట్టం.. కట్టేస్తాం

ఎల్ఆర్ఎస్ ఉన్నా అడ్డగోలుగా నిర్మాణాలు

☛ పాలకోడేరు మండలం మోగల్లు పంచాయతీ పరిధిలో ఒక నాన్ లేఅవుట్‌లో మూడు అంతస్తుల భవనం పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. ఫిర్యాదు రాగా స్థానిక కార్యదర్శి సదరు యజమానికి నోటీసు జారీ చేశారు. అయినా పనులు చేసేస్తున్నారు.

☛ గొల్లలకోడేరు పంచాయతీ పరిధిలోని నాన్ లేఅవుట్లలో ఇటీవల కాలంలో అనధికార నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కనీసం నోటీసులు కూడా ఇవ్వడం లేదు. దీంతో పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది.

గొల్లలకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: అనుమతులు లేని లేఅవుట్లు, స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం తీసుకొచ్చిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)కు స్పందన కరవైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ స్కీంతో తమకేంటి పని అన్నట్లు యాజమానులు ఉండగా, అధికారులు తమకు ఏం లాభమని వ్యవహరిస్తూ అనధికార నిర్మాణాలకు పరోక్షంగా సహకరిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వం మరో మూడు నెలలు గడువు పెంచినా ఆశించిన మేర దరఖాస్తుల సంఖ్య పెరగలేదు.

నోటీసులతో సరి.. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పంచాయతీల్లో అనుమతులు లేని స్థలాలు, లేఅవుట్ల యాజమానులు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ నుంచి నోటీసులు జారీ చేశారు. అయినా కనీసం 10 శాతం మంది నుంచి కూడా దరఖాస్తులు వచ్చిన దాఖలాలు లేవు. పాలకోడేరు, మోగల్లు, గొల్లలకోడేరు పంచాయతీ పరిధిలో వందల సంఖ్యలో నోటీసులు జారీ చేసినా కేవలం పదుల సంఖ్యలోనే దరఖాస్తులు వచ్చాయి.

ఆగని నిర్మాణాలు.. ఎల్ఆర్ఎస్ స్కీమ్ అమలులో ఉన్న నేపథ్యంలో నాన్‌లేఅవుట్లలో ఎటువంటి అనుమతులు జారీ చేయవద్దని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అయినా జిల్లాలో అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు. ఇటు ఎల్ఆర్ఎస్‌కు వెళ్లకుండా అటు పంచాయతీకి బెటర్‌మెంట్ ఛార్జీలు చెల్లించకుండానే నిర్మాణాలు జరిగిపోతున్నాయి. ప్రత్యేక డ్రైవ్ ద్వారా అనధికార నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

జిల్లాలో అనధికార లేఅవుట్లు - 247
ప్లాట్ల సంఖ్య - 14,500 (సుమారు)

నేటి నుంచి టెట్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ టెట్-2025 పరీక్షలు జిల్లాలోని 8 పరీక్షా కేంద్రాల్లో బుధవారం నుంచి ప్రారంభమవుతాయని డీఈవో ఇ.నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు డిసెంబరు 21 వరకు జరుగుతాయన్నారు. పరీక్షలకు సంబంధించిన సలహాలు, సూచనలు, ఫిర్యాదులకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ 08816 297200 నంబరుతో ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7 నుంచి రాత్రి 7 వరకు కంట్రోల్ రూమ్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

రుణాల మంజూరులో అండగా నిలవాలి

మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతనంగా పరిశ్రమలు స్థాపించాలనుకునే పారిశ్రామికవేత్తలకు రుణాల మంజూరులో అండగా నిలవాలని కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఆమె క్యాంపు కార్యాలయంలో మంగళవారం పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఆక్వా, వ్యవసాయ రంగాలు సంతృప్తికరంగా ఉన్నాయని, పరిశ్రమల విషయంలో ప్రగతి అవసరమన్నారు. బ్యాంకు రుణాల మంజూరు, మౌలిక వసతుల కల్పనలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ ప్రగతిపై సమీక్ష జరిపారు.

WANTED
పాలకొల్లులో ప్రముఖ బ్యాంకింగ్ సంస్థనందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతి/యువకులు కావలెను.
Age: 18 సం॥ నుండి 50 సం॥లోపు
❖ సేల్స్ ఆఫీసర్స్ - 10 (M/F)
❖ సేల్స్ మేనేజర్స్ - 50 (M/F)
❖ బ్రాంచ్ మేనేజర్స్ - 2 (Any Financial Sector 3 Yrs. Exp.)
❖ కంప్యూటర్ ఆపరేటర్స్ - 5 (M/F)
Qul: 10th to డిగ్రీ
ఇంటర్వ్యూ: 12-12-2025 శుక్రవారం
SVB Quasi Banking..
D.No.37-4-11/A, కరణాల వారి వీధి, అబ్బాయి గారి హాస్పిటల్ దగ్గర, SBI ATM పాలకొల్లు W.G.Dt.
99668 62649

మీరూ మాట్లాడొచ్చు.. మోదీతో!

జనవరిలో 'పరీక్షా పే' 9వ విడత కార్యక్రమం

నరసాపురం, మొగల్తూరు, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధాని నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం 'పరీక్షా పే' కార్యక్రమం కల్పించనుంది. విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయం, ఒత్తిడి తగ్గించి ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు కేంద్రం జాతీయ స్థాయిలో 'పరీక్షా పే' కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తోంది. తొమ్మిదో విడత కార్యక్రమం వచ్చే ఏడాది జనవరిలో జరగనుంది.

అర్హులు వీరే.. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ లేదా పన్నెండో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి అర్హులు.

రిజిస్ట్రేషన్ ఇలా.. రిజిస్ట్రేషన్‌కు వచ్చే ఏడాది జనవరి 11 వరకు గడువు ఉంది. innovativeindia1.mygov.in వెబ్‌సైట్‌లో పార్టిసిపేట్ ఆప్షన్ క్లిక్ చేసి తొలుత ప్రాధాన్యతలను ఎంపిక చేయాలి. అక్కడ వచ్చే బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాలి. ఈ పరీక్షలో పాల్గొన్న వారందరికీ ప్రధాని పేరుతో ప్రశంసాపత్రాలు పంపిస్తారు. విజేతలతో ప్రధాని మోదీ నేరుగా సంభాషిస్తారు.

పాఠం అర్థమైందా.. అడుగుతోంది క్లికర్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలనకు పరీక్షలు నిర్వహించే వరకు వేచి ఉండాల్సిన పనిలేకుండా ఎప్పటికప్పుడే తెలుసుకునేందుకు ప్రభుత్వం సరికొత్త విధానం అమల్లోకి తెచ్చింది. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని ఎంతమంది విద్యార్థులు అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి 'క్లికర్' విధానం ఇటీవల ప్రవేశపెట్టింది.

ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్, ఎంఐటీ విశ్వవిద్యాలయాలు, సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాల్లో అమలవుతున్న క్లికర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్ రెస్పాన్స్ విధానాన్ని సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టారు. పాఠం చెప్పి, దానిపై వీడియో చూపించి పిల్లల్ని ప్రశ్నలు అడుగుతారు. ప్రతి విద్యార్థీ తమ చేతిలో ఉన్న క్లికర్ పరికరంతో సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

ఒక్కో జిల్లాకు రెండేసి ఎంపిక.. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో జిల్లాకు రెండేసి బడులు చొప్పున 52 పాఠశాలలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఆయా బడుల్లో 9వ తరగతి విద్యార్థులకు 'క్లికర్' సాంకేతిక పరికరాలను అందించారు. ఏలూరు జిల్లాలో లింగపాలెం మండలం ధర్మాజీగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల, దెందులూరు మండలం కొవ్వలి జడ్పీ ఉన్నత పాఠశాల ఉన్నాయి. ఒక్కో బడిలో 60 మందికి క్లికర్‌లు అందించారు.

సాంకేతిక పరికరాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పశ్చిమగోదావరి జిల్లా: భీమవరం పీఎంఎస్‌ఎం బాలికల ఉన్నత పాఠశాల. వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాల. భీమవరం బడికి 90, వీరవాసరం పాఠశాలకు 60 క్లికర్ డివైజ్‌లు అందజేశారు.

విజయవంతమైతే అన్నింటా.. ఆయా పాఠశాలల్లో ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు సేకరించిన క్లికర్ ఆధారిత డేటా అంతా విశ్లేషిస్తారు. విద్యార్థులు తరచూ ఏ అంశంలో ఇబ్బంది పడుతున్నారో గుర్తిస్తారు. వెనుకబడిన వారికి హోమ్‌వర్క్ ఇస్తారు. లీప్ యాప్ ద్వారా దానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను తల్లిదండ్రులకు పంపిస్తారు. ఈ విధానం విజయవంతమైతే అన్ని ఉన్నత పాఠశాలల్లోనూ అమలు చేస్తామని సమగ్ర శిక్షా ఏపీవో స్వామి తెలిపారు.

(c) eenadu

సంఘ ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న విశ్వనాథరాజు

భవన నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరంలో వీరశైవ సంఘం జిల్లా భవన నిర్మాణానికి ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ రూ.25లక్షల విరాళం ప్రకటించినట్లు వీరశైవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు మంగళవారం తెలిపారు. ఫౌండేషన్ ఛైర్మన్ యూకే విశ్వనాథరాజు మొదటిగా రూ.10 లక్షల చెక్కును అందజేశారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన, సంఘ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆ భారం మోయలేం

లారీల ఫిట్‌నెస్ ఫీజు పెంపుపై యజమానుల ఆవేదన

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏటా లారీ సామర్థ్య పరీక్షలు నిర్వహించేటప్పుడు చెల్లించాల్సిన మొత్తాన్ని కేంద్రం భారీగా పెంచేసింది. అందులోనూ 12 ఏళ్లు దాటిన వాహనాలపై మరింత భారం మోపింది. దాని వల్ల ఏటా రూ. లక్షల అదనపు వ్యయ భారం పడుతోందని లారీల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అండగా నిలవాల్సిన ప్రభుత్వమే ఇంత అన్యాయం చేయడం దారుణమని వాపోతున్నారు.

లారీ ఫిట్‌నెస్ ఫీజు పెంపు వివరాలు (రూ.లలో)

వాహనం రకం	పాత	కొత్తగా	ప్రస్తుతం
13-15 ఏళ్లు	1000	5,000	6,000
16-20 ఏళ్లు	1500	12,500	14,000
20 ఏళ్లు +	3000	25,000	28,000

కష్టంగా మారింది..



లారీల నిర్వహణ గతంలో బాగుండేది. రాను రాను కష్టంగా మారిపోయింది. కేంద్రం పెంచిన ఫీజులతో ఒక లారీకి ఏడాదికి రూ.35వేల భారం పడుతుంది. ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఉన్న లారీలు అమ్ముకుని ఇంటి వద్ద కూర్చోవాల్సిందే. - జి.నాగేశ్వరరావు, లారీల యజమాని, భీమవరం

కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి..



లక్షల మంది ఆధారపడి బతుకుతున్న రంగం ఇది. కనీస ఆలోచన [illegible] ప్రభుత్వం ఇలా వ్యవహరించడం సరైంది కాదు. ఇబ్బందులు తట్టుకోలేక నిర్వహణ కష్టమై గతం కంటే లారీల సంఖ్య బాగా తగ్గించేశాం. మా కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. - కె.వెంకటేశ్వరరావు, లారీల యజమాని, భీమవరం

ఉభయ జిల్లాల్లో లారీలు- 30,150 | వాటిలో 12 ఏళ్లు పైబడినవి- 8,966 | ఏటా పెరగనున్న ఆర్థిక భారం సుమారుగా- రూ.20.44 కోట్లు

చందాలు వేసుకుని.. సమస్యను సాగనంపి

కాలనీలో డ్రెయినేజీ, రోడ్డు నిర్మాణం

శృంగవృక్షం(పాలకోడేరు), న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి మురుగు సమస్యతో సతమతమవుతున్న పల్లెవాసులు ఉన్న నాయుడు వీధి.. సొంతంగా సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. శృంగవృక్షం శివారు సుందరయ్య కాలనీ వాసులు. కాలనీ పక్క నుంచి వెళ్లిన డ్రెయినేజీ దిగువ భాగంలో ఆక్రమణకు గురవడంతో తరచూ కాలనీ ముంపు బారిన పడుతోంది. కొద్దిపాటి వర్షం కురిసినా.. రోడ్లు, నివాసాల నడుమ రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండటం పరిపాటిగా మారింది. అంతర్గత డ్రెయినేజీ పూడిపోవడం, రోడ్డు పల్లంగా ఉండటంతో వర్షం కురిసిన ప్రతిసారి రోడ్డు స్వరూపం కోల్పోయేది. దీంతో సుమారు అడుగు మేర నీరు నిలుస్తోంది. దీంతో నీటిలోనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. పలుమార్లు పంచాయతీ దృష్టికి తీసుకెళ్లినా.. సమస్య పరిష్కారం కాలేదు. దీంతో కాలనీ వాసులు ఇంటికి రూ.3 వేల చొప్పున చందాలు వేసుకుని డ్రెయినేజీ బాగు చేసుకోవడంతో పాటు పల్లంగా ఉన్న రహదారి ఎత్తు పెంచే విధంగా మెటల్‌తో చదును చేసే పనులు చేపట్టారు.

నిర్మించుకుంటున్న రోడ్డు

వ్యాయామ కళాశాల పరిశీలన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు వెంకట కృష్ణ మంగళవారం పరిశీలించారు. కళాశాల హాస్టల్ కోసం భవనాలు నిర్మించాలని ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే ప్రభాకర్ సాంఘిక సంక్షేమశాఖ అధికారులను సూచించారు. ఈ క్రమంలో వెంకటకృష్ణ ఇక్కడి భవనాలు పరిశీలించారు.

రహదారి పనులు ప్రారంభం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో కొన్నేళ్లుగా అస్తవ్యస్తంగా ఉన్న రహదారి నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. రహదారులు, అసంపూర్తి పనులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఆదేశాలతో కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అధికారులు గుత్తేదారులతో సమీక్షించారు. జువ్వలపాలెం రోడ్డు నుంచి బలుసుమూడి వరకు శ్రీరామపురం రహదారిని రూ.1.70 కోట్లతో సిమెంటు రహదారి పనులు పూర్తి చేశారు. లోసరి- గుట్టపాడు పంట కాలువ గట్టుపై డీఎన్నార్ కళాశాల వరకు రూ.కోటి నిధులతో సిమెంటు రహదారి పనులు ప్రారంభించారు.

లోసరి-గుట్టపాడు కాలువ గట్టు రహదారి పనులు

ఈనాడు స్పందన

NOTICE

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL

O.S.No. 207 of 2022

Between:
Sunkireddy Madhu Latha Rep. by her General Power of Attorney Holder, S. Pandu Ranga Reddy ...Plaintiff

And

P. Chitta Reddy and others ...Defendants

1.Gannamaneedi Srisha, Wo. Gopala Krishna, Aged about 44 years, Occ: House Wife. R/o: 3-801, Bank Street, Near SBI, Rayakuduru, Veeravasaram mandalam, West Godavari District. (Defendant No.26)

2.Gannamaneedi Gopala Krishna Kishore, S/o. Sree Rama Murthy, Aged about 56 years, Occ: Employee. R/o: 3-801, Bank Street, Near SBI, Rayakuduru, Veeravasaram mandalam, West Godavari District. (Defendant No.27)

...Defendants No.'s 26 and 27

Please take notice that, Plaintiff filed the above suit for Declaration of title, recovery of possession against P.Chitta Reddy and 73 others, directing them (Defendants) to deliver the physical possession of suit schedule 'B' property to the plaintiff by demolishing the structures raised in the same and also for declaration to declare the registered sale deeds all at S.R.O. Quthbullapur in respect of Flats in "Silver Heights Apartments" situated at Sy.No.238 of Mallampet Village, Dundigal Gandi maisamma Mandal, Medchal- Malkajgiri District, Telangana State as null and void and not binding on the plaintiff and direct the concerned S.R.O to record the same. And you are the above mentioned Defendants No.'s 26 and 27 are required to appearance personally or through Advocate/ Advocates on 24-12-2025 at 10:30 A.M. in the above O.S No. 207 of 2022 before the Hon'ble Additional Senior Judge, M.M. District at Medchal failing which the matter will be decided on merits.

//By order of the court//

K.NAGA PRASAD. Advocate & Associates, O/o: Plot No.7 N/P, H. No. 11-11-189, Road No.2, Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad-102. Cell No.9866750710

హమ్మయ్య.. అవస్థలు తొలగనున్నాయి

ఏలూరురూరు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఎట్టకేలకు రహదారి సమస్య తీరనుంది. బాదంపూడి నుంచి ప్రత్తిపాడు వై.జంక్షన్ వరకు సుమారు 12 కి.మీ మేర రహదారి అధ్వానంగా మారింది. ఇది నిత్యం ప్రమాదాలకు నిలయమైందని అక్టోబరు 31న 'ఈనాడు'లో 'తాడేపల్లిగూడెం దారిద్య్రమే ఇది' శీర్షిక కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్‌అండ్‌బీ యంత్రాంగం మరమ్మతు పనులు ప్రారంభించింది. దీనిలో భాగంగా తొలి దశలో ర్లపల్లి పైవంతెన నుంచి బాదంపూడి పెట్రోలు బంకు వరకు ప్రధాన గుంతలు పూడ్చుతున్నారు. అనంతరం రహదారి నిర్మాణాన్ని రూ.4.9 కోట్లతో పూర్తి చేయనున్నామని ఆర్‌అండ్‌బీ ఏఈ రవిబాబు తెలిపారు.

ANDHRA PRADESH STATE WAREHOUSING CORPORATION
(A GOVT. OF A.P.UNDERTAKING)
REGIONAL OFFICE::RAJAHMUNDRY

H.No.86-8-10/4, Flat No. F3 & F4, First Floor, Grandhi Plaza, Tilak Road, Rajahmundry - 533103
Email ID : rmapswcrjy@gmail.com
Tender No. SWC/B4/ H&T/KTK-IG & PRTP-IG/2025-26 Dated: 09-12-2025.

NOTICE INVITING TENDERS ON AD-HOC BASIS

Ad-hoc tenders are invited from the interested parties for appointment of Ad-hoc Handling & Transport Contractor at State Warehouse godown at **Prathipadu (IG).**
Sale of Tenders: APSWC, Regional Office, Rajahmundry from 10-12-25 to 12-12-25. For further details contact at the above office or by over Mobile No: 9849059571.

REGIONAL MANAGER

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
DISTRICT OFFICE: WEST GODAVARI, BHIMAVARAM

TENDER NOTIFICATION

Lr. No.02/Gunnies/ 2022. Dt.: 09.12.2025.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ పశ్చిమగోదావరి జిల్లాలో CSC బఫర్ గోడౌన్ NRP అగ్రహారం, ఉండిలో గల 13,94,136 వాడిన పాత గోనె సంచులు ఒక సంచికి గిట్టుబాటు ధర నిర్ణయించి e- టెండరు ద్వారా అమ్ముటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది.

ఆసక్తిగలవారు www.neml.in లేదా https://westgodavari.ap.gov.in/notice_category/tenders/ వెబ్‌సైట్‌ను సందర్శించి టెండర్ పత్రాలను ఉచితంగా వీక్షించవచ్చు మరియు డౌన్లోడ్ చేసుకోవచ్చు.

టెండర్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు కస్టమర్ సర్వీస్ గ్రూప్‌ను ఫోన్ నంబర్లు (+91-22) -48810500/ 9962059599/ 9032429420 లేదా ఇమెయిల్: askus@neml.in ద్వారా సంప్రదించవచ్చు. ఆన్‌లైన్ టెండర్లను సమర్పించడానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మరియు ఫార్మాలిటీలను పూర్తి చేయడానికి చివరి తేది 16.12.2025 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుంది.

సం/- శ్రీ రాహుల్ కుమార్ రెడ్డి., IAS. జాయింట్ కలెక్టర్ & EOED
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, పశ్చిమ గోదావరి జిల్లా

ఆశ్రమ పాఠశాలల్లో సంరక్షణ గాలికేనా!

● కె.ఆర్.పురం ఐటీడీఏ పరిధి జీలుగుమిల్లి మండలంలోని ఓ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గర్భం దాల్చిన విషయం తాజాగా బయట పడింది. అధికారులు దానిని కప్పిపుచ్చేందుకు నానా తిప్పలు పడుతున్నారు. ఆ విద్యార్థినికి ఏడో నెల వచ్చే వరకూ గుర్తించ లేకపోవడం ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితికి అద్దం పడుతోంది.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే

జిల్లా మన్యంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల రక్షణ గాలికి వదిలేశారనేందుకు ఇటీవల జరుగుతున్న ఘటనలే నిదర్శనం. కూటమి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. వసతి గృహాల సంరక్షకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యంతో కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. అనుకోని ఘటనలు జరిగిన సందర్భంలో కూడా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా కప్పిపుచ్చేందుకు యత్నిస్తున్నారు.

డొల్లతనం తేటతెల్లం..

ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చాలా చోట్ల పనిచేయటం లేదు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక వైద్య సేవల కోసం తెదేపా ప్రభుత్వంలో నియమించిన రెసిడెన్స్ ఏఎన్ఎంలను గత వైకాపా ప్రభుత్వం తిరిగి పునర్నియామకం చేయకుండా వదిలేసింది. దీంతో సమీప పీహెచ్‌సీలు, గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ప్రతి గురువారం ఆశ్రమ పాఠశాలలను సందర్శించి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాలు కూడా మొక్కుబడి తంతుగా మారాయి.

అడిగే వారు లేకనే..

రెండేళ్ల కిందట ఆశ్రమ పాఠశాలల ఆవరణల్లోకి ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా ఇతరులను ఎవరినీ అనుమతించకుండా జువైనెల్ జస్టిస్ హైకోర్టు ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడి పోస్టు 2022 జూన్ నుంచి ఖాళీగా ఉండటంతో ఇన్‌ఛార్జులతో నెట్టుకొస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో డీడీగా జగన్నాథరావు బాధ్యతలు చేపట్టారు. బుట్టాయగూడెం ఏటీడబ్ల్యూవో పోస్టులో మూడు నెలలుగా ఇన్‌ఛార్జి కొనసాగుతున్నారు. ఇక్కడ పనిచేసిన ఏటీడబ్ల్యూవో జీలుగుమిల్లి మండలానికి బదిలీ కావడంతో జీలుగుమిల్లి వసతిగృహం సంరక్షణాధికారి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ● 'సీసీ కెమెరాల మరమ్మతులు చేయిస్తున్నాం. సదుపాయాల మెరుగు చర్యలు తీసుకుంటున్నాం' అని డీడీ జగన్నాథరావు తెలిపారు.

మండలాలు: బుట్టాయగూడెం, పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి

	ఆశ్రమ పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
బాలురు	16	2,279
బాలికలు	13	3,007

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్త్రాలు పరిశీలిస్తున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

జేసీ ఆకస్మిక తనిఖీలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరంలోని పలుచోట్ల ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రిజిష్టర్ ప్రకారమే నిల్వలు ఉన్నాయో లేదో పరిశీలించారు. నిబంధనల ప్రకారమే విక్రయాలు జరపాలని వ్యాపారులకు స్పష్టం చేశారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు తదితరులున్నారు. ★ భీమవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జేసీ ఆకస్మికంగా సందర్శించారు. రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. సేవలు ఎలా అందుతున్నాయంటూ పలువురు క్రయవిక్రయదారులను అడిగి తెలుసుకున్నారు. సమీపంలో ఉన్న మీసేవా కేంద్రాన్ని సైతం పరిశీలించారు. ఏ సేవకు ఎంత వసూలు చేస్తున్నారంటూ ఆరా తీశారు. ఆయన వెంట ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.

వాడపల్లి దేవస్థాన ట్రస్టుబోర్డు నియామకం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఎప్పటినుంచో ఊరిస్తున్న డా.బీఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం ట్రస్టుబోర్డు నియామకం ఎట్టకేలకు ఏర్పాటైంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు రావడంతో తెలంగాణకు, ఇతర నియోజకవర్గాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. సభ్యులను ప్రకటించకుండా ముందుగా సెప్టెంబరు 18న ఆత్రేయపురానికి చెందిన తెదేపా నేత ముదునూరి వెంకటరాజును ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. సభ్యులను కూడా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కాశా చాముండేశ్వరి, పెండెం కుమారి, సరెళ్ల సరిత, సలాది నాగేశ్వరరావు, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి చంద్రకుమారి, శిష్టా సూర్యకుటుంబరావు, చలుమూరి రాంబాబు(ఆచంట), గంగవరపు పద్మావతి(ఒంగోలు), కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్(పెద్దాపురం), పెండ్యాల భవాని(పాలకొల్లు), కొండపల్లి రామచంద్రరావు(వరంగల్, తెలంగాణ), దలిపర్తి శ్రీలక్ష్మి(పామర్రు), గోశాల అప్పలనరస(పాయకరావుపేట), ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా దేవస్థానం అర్చకుడు వాడపల్లి సుందర శేషావతారంను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువరించారు.

ఉద్యాన రంగంలో కొత్త అధ్యాయానికి నాంది

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్టీఐహెచ్) సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిపై అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకున్నాయి. ఈ మేరకు స్థానిక వర్సిటీలో కలెక్టర్, వర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మంగళవారం ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన వర్సిటీతో అవగాహన ఒప్పందం ద్వారా తూర్పు గోదావరి జిల్లా ఉద్యాన రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు. ఉద్యాన ఉత్పత్తులను వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేందుకు, వినియోగదారులకు అందించే విధానాలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విలువ ఆధారిత ఉత్పత్తులు రైతుల ఆదాయాన్ని పెంచి పెట్టుబడులు ఆకర్షిస్తాయన్నారు. అనంతరం ఉద్యాన కళాశాలలోని పంట కోత యాజమాన్య పరిశోధన స్థానం, విద్యార్థుల అభ్యాస పూర్వక విద్యాప్రమాణాలు, జీవన ఎరువులు తయారీ, కృషి విజ్ఞాన కేంద్రం, ఇంకుబేషన్ సెంటర్‌లను సందర్శించారు. వర్సిటీ డీఐపీ ధనుంజయరావు, ఆర్టీఐహెచ్ నోడల్ అధికారి సూర్య ప్రకాశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు ప్రదర్శిస్తున్న తూర్పు గోదావరి కలెక్టర్, రిజిస్ట్రార్ తదితరులు

అధికారాలిస్తేనే.. పూర్వ వైభవం

ఆచంట, న్యూస్‌టుడే

ఒకప్పుడు మార్కెట్ యార్డుల ద్వారా ద్వారా రైతులకు అవసరమయ్యే సదుపాయాలు కల్పించేవారు. ఆదాయంలో కొంత భాగాన్ని పుంత మార్గాలు, ఇతర అభివృద్ధి, నిర్వహణ పనులకు వెచ్చించేవారు. వైకాపా సర్కారు హయాంలో గాడితప్పిన ఈ వ్యవస్థను చక్కదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం పంచసూత్రాలతో కొత్త విధానాలకు శ్రీకారం చుట్టింది. మార్కెట్ యార్డులకు కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. తగిన అధికారాలు ఇవ్వడంతో పాటు నిధుల కేటాయింపు విషయంలో భరోసా కల్పిస్తేనే మార్కెట్ యార్డులకు పూర్వ వైభవం వస్తుందని ఏఎంసీల ఛైర్మన్లు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల మంగళగిరిలో జరిగిన ఏఎంసీ ఛైర్మన్ల రాష్ట్ర సదస్సుల్లో పలు అంశాలపై చర్చించి కీలక తీర్మానాలు చేశారు.

వసూళ్లే.. పనులు లేవు..

2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో అమలైన విధానాలతో ఉమ్మడి జిల్లాలో 19 మార్కెట్ యార్డుల పరిధిలో రైతులకు మేలు చేకూరే పనులు జరిగాయి. తరువాత వచ్చిన వైకాపా పాలన కాలంలో మార్కెట్ యార్డులకు రూ.300 కోట్లకు పైగా ఆదాయం లభించినా ఒక్క పుంత రోడ్డు కూడా నిర్మించలేదు. ● ఆదాయంలో అగ్రస్థానంలో ఉన్న పాలకొల్లు మార్కెట్ యార్డులో కూలిపోయిన ప్రహరీని సైతం వైకాపా పాలన కాలంలో పునర్నిర్మించలేకపోయారు. ● ఆచంట యార్డులో రైతులు ధాన్యం ఆరబెట్టుకుంటారు. ఈ ప్రాంగణం పల్లంగా ఉండటంతో వాననీరు నిలిచిపోతోంది. ఇక్కడ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.15 లక్షలు కేటాయించినా వైకాపా వచ్చాక వాటిని వినియోగించలేదు. ● నరసాపురం మార్కెట్ యార్డులో గోదాముల చుట్టూ నీరు నిలిచిపోతోంది. పెనుగొండతో పాటు పలు చోట్ల యార్డు ప్రాంతాలు నిర్వహణ లేక చిట్టడవుల్లా తయారయ్యాయి. కొన్ని చోట్ల గోదాములు శిథిలావస్థకు చేరుతున్నాయి.

పునరుద్ధరిస్తేనే రైతులకు మేలు

మార్కెట్ యార్డులకు పూర్వవైభవం రావాలంటే ఛైర్మన్లకు చెక్‌పవర్ ఇవ్వడంతో పాటు పదవీకాలాన్ని మూడేళ్లకు పెంచాలని రాష్ట్ర సదస్సులో తీర్మానాలు చేశారు. రైతులకు మేలు జరగాలంటే పాత విధానాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఛైర్మన్లు అభిప్రాయ పడుతున్నారు.

తీరంలో ఆలివ్‌రిడ్లే తాబేలు కళేబరం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు మండలం కేపీపాలెంసౌత్‌లోని సముద్ర తీరానికి మంగళవారం ఆలివ్‌రిడ్లే తాబేలు కళేబరం కొట్టుకు వచ్చింది. దీని బరువు 25 కిలోల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. పునరుత్పత్తి కాలంలో ఈ తాబేళ్లు సుదూర ప్రాంతాల నుంచి తీరానికి తరలివస్తుంటాయి. ఈ క్రమంలో కొన్ని సముద్రంలో చేపల వేటకు వినియోగించే సామగ్రి ప్రభావంతో గాయపడి, వలల్లో చిక్కుకుని మృత్యువాత పడుతుంటాయి.

గోదావరి జిల్లాల ముంపు నివారణకు లైడార్ సర్వే

మంత్రి రామానాయుడు

ఈనాడు, అమరావతి: గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతో పాటు డెల్టా ప్రాంతంలో ముంపు నివారణకు లైడార్ సర్వే చేపడుతున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇందుకోసం రూ.13.4 కోట్లు మంజూరు చేశామని, గోదావరి ఆయకట్టు ప్రాంతంలో సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. మంగళవారం ఆయన సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. గోదావరి జిల్లాల్లో ముంపు నివారణతో పాటు లాకులు, గేట్ల మరమ్మతులకు సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని ఆదేశించారు. ''గోదావరి డెల్టాకు నాటి ముఖ్యమంత్రి జగన్ ఎన్నడూ ఎవరూ చేయని ద్రోహం చేశారు. డెల్టా ఆధునికీకరణకు నిధులున్నా పనులు చేయకపోగా, సగంలో ఆగిన పనులను ముందుగా రద్దు చేసేసి ఆధునికీకరణ పనులకు సైంధవుడిలా అడ్డుపడ్డారు. ఇలా మధ్యలో పనులు ఆగిపోవడంతో ముంపు సమస్య వచ్చింది. లాకులు, గేట్ల మరమ్మతులు, ఏటిగట్లను బలోపేతం చేసే పనులు, పూడిక తీత పనులు నిలిచిపోయాయి. దీంతో ఒకప్పుడు రాష్ట్రానికి ధాన్యాగారంగా ఉన్న గోదావరి జిల్లాల్లో ఇప్పుడు మొదట పంట వేయలేని పరిస్థితులు వచ్చాయి. రెండో పంట మాత్రమే వేయాల్సి వస్తోంది'' అని మంత్రి పేర్కొన్నారు. వెంటనే లైడార్ సర్వే పూర్తి చేసి డెల్టా ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా వ్యవస్థ అధికారులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ శ్రీ బాలాజీ ఆక్వా ఫార్మ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ వర్దనపు రాజశేఖర, డోర్ నెం.8-76/1, రుద్ర కాలనీ, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 501218. శ్రీ వర్దనపు రాజశేఖర, తండ్రి : జోసెఫ్, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260. శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260. డిమాండ్ నోటీసు తేది: 09-11-2022

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.09.11.2022 నాటికి రూ.1,45,10,949/- + తేది.10.11.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-12-2025 నాటికి రూ.1,57,53,495/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు, సుబ్బారాయుడు గుడి దగ్గర, డి.నెం.29-1-1, 2,4 వద్ద ఆర్.ఎస్. నెం.43/13లోని 252.07 చ॥గ॥ల స్థలం అందుగల క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్ భవనం యావత్తు ఆస్తి శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: సత్యనారాయణ గారికి చెందినది. (రిజిస్టర్డ్ సేల్ డాక్యుమెంట్ నెం.170/1983, తేది:19-01-1983 ప్రకారం) హద్దులు: తూర్పు: అన్నంనీడి వెంకన్న నాయుడు గారి స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ సిమెంట్ వీధి రోడ్డు, దక్షిణం : మున్సిపల్ మెయిన్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.1,09,00,000/- ధరావత్తు : రూ.10,90,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 30-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:10-12-2025 నుండి 29-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎం.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:06-12-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిట్ ఆచార్యులకు పురస్కారాలు

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: నిట్‌కు చెందిన ఇద్దరు ఆచార్యులు, ఒక విద్యార్థి వివిధ విభాగాల్లో చూపిన ప్రతిభ ఆధారంగా పురస్కారాలు అందుకున్నట్లు నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆచార్య ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ పి.దినేష్‌శంకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. స్టూడెంట్స్ చాప్టర్ యాక్టివిటీస్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు మెటలార్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ ఆచార్యులు రఫీ మొహమ్మద్ బెస్ట్ స్టూడెంటిక్స్ అఫ్లియేట్ చాప్టర్ అవార్డును పొందారు. దేశంలోని ఎన్ఐటీల్లో ఈ ఏడాది అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ విద్యార్థిగా జయస్మిత కె.ప్రతాన్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ మెటల్స్(ఐఐఎం)హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన సాంకేతిక సమావేశంలో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. విద్యుత్తు వాహనాల బ్యాటరీ నాణ్యతా ప్రమాణాలు, వాటి కాలపరిమితి పెంచడం వంటి అంశాలపై చేస్తున్న పరిశోధనలకు ఎం.ఎస్.స్వామినాథన్ గ్రీన్ ఎక్సలెన్స్ అవార్డును మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి గుగులోతు సంతోష్‌కుమార్ చంద్రదీప్ సోలార్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(సీడీఎస్ఆర్ఐ), తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టీఏఎస్‌కే) ఆధ్వర్యంలో ఈనెల 5న నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డుగ్రహీతలను నిట్ విభాగాధిపతులు సందీప్, జి.రవికిరణ్‌శాస్త్రి, ఎన్.జయరామ్, కార్తిక్, వీరేశ్‌కుమార్, హిమబిందు తదితరులు అభినందించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 158, 169 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

దాటితే ఏలూరు పడితే కొల్లేరు

మండవల్లి మండలం కాకతీయనగర్ సమీపంలోని వంతెన రక్షణగోడలు శిథిలమయ్యాయి. ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఏలూరు నుంచి కైకలూరు వెళ్లే ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏమాత్రం అదుపుతప్పినా కొల్లేరులో పడిపోయే ప్రమాదం ఉంది. -ఈనాడు, మండవల్లి

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

ప్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ॥ 21500/- Hyma Prasad ✆9959645468

LEASE

ఏలూరు GNT రోడ్ పవరుపేట స్టేషన్‌రోడ్ ఈస్ట్‌ఫేస్ G+1 2200 SFT బిల్డింగ్ ఏకంగా, విడిగా గానీ లీజుకు ఇవ్వబడును. ✆ 98484 88055.

JOBS

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ:20k. ✆ 89776 39662,89776 39663.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.50 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

నాలుగో విడత సర్వేకి సిద్ధంకండి: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగో విడత భూముల సర్వేకు రోవర్లను సిద్ధం చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన వాటిని పరిశీలించారు. జిల్లాలో 114 అందుబాటులో ఉండగా.. 42 మాత్రమే పని చేస్తున్నాయన్నారు. మిగిలిన వాటికి మరమ్మతులు చేయించి వెంటనే అందుబాటులోకి తేవాలని సర్వే శాఖ ఏడీ జోషువాను ఆదేశించారు. విలువైన రోవర్లను భద్రంగా ఉంచాలన్నారు. ★ రబీ సాగుకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి తెలిపారు. డిసెంబరు మాసానికి 8,300 మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. 8,900 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచినట్లు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. సమస్య తలెత్తితే జిల్లా స్థాయి కంట్రోల్ నంబరు 83310 56742కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

భీమవరం

•భీమవరం •ఉండి

గర్భిణులకు వితరణ

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన 35 మంది గర్భిణులకు గ్రామానికి చెందిన శ్రీమతి కొల్లా భాగ్యలక్ష్మి, శ్రీవీర రాఘవులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు, పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు శిరీష, ట్రస్ట్ సభ్యుడు కొండ్రెడ్డి నారాయణ గిరీశ్ పాల్గొన్నారు.

స.హ. చట్టంపై అవగాహన

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో మంగళవారం వ్యవసాయ శాఖ సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది బి.కృష్ణ అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకొల్లు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? ఒకటో పట్టణంలోని పార్కింగ్‌యార్డు డ్రెయిన్లలో ప్లాస్టిక్, వ్యర్థాలు అడ్డుపడి మురుగు నిలిచింది. దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. - పి.రామసత్యనారాయణ, స్థానికుడు

? దిరుసుమర్రులోని చెత్త సేకరణ సరిగ్గా లేదు. ఎప్పటి చెత్తను అప్పుడు తీసుకెళ్లేలా సిబ్బందిని ఆదేశించాలి. - కె.కుమారి, గృహిణి

✔ డ్రెయిన్లను వెంటనే శుభ్రం చేయిస్తాం. చెత్తను ఎప్పటికప్పుడు తీసుకెళ్లేలా సిబ్బందికి చెబుతా. - సూర్యనారాయణరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే:

? నల్లంవారి వీధి, తోటకు వెళ్లే ప్రధాన రహదారి మురుగు కాలువ వెంబడి ఉన్న పరివర్తకాలకు తీగజాతి మొక్కలు అల్లుకుపోయాయి. చిన్నపాటి గాలి వచ్చినా.. సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. - కె.రామారావు

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ఎ.సునీత, విద్యుత్తు ఏఈ

స్పందనకు వందనం

కచ్చా డ్రెయిన్ల తవ్వకం.. ఉండి, న్యూస్‌టుడే: వెలివర్రులోని ఎస్సీ కాలనీలో మురుగు నీటి పారుదల వ్యవస్థకు అవరోధాలు ఎదురవ్వకుండా కచ్చా డ్రెయిన్ల తవ్వకం పనులు చేపట్టారు. ఈనెల ఆరో తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన సమస్యకు ఆ గ్రామ ఇన్‌ఛార్జి అభివృద్ధి అధికారి కె.రవికుమార్ స్పందించి తగు చర్యలు చేపట్టారు.

చెరువు గట్టుపై చెత్త ప్రక్షాళన.. ఉండి, న్యూస్‌టుడే: ఉండిలోని మహంకాళమ్మ మంచినీటి చెరువు గట్టుపై చెత్త ప్రక్షాళన పనులు ఎట్టకేలకు చేపట్టారు. ఈనెల ఏడో తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన సమస్యకు ఉండి గ్రామ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ స్పందించి కూలీలతో పనులు చేయిస్తున్నారు.

చెత్త తొలగింపు.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని మల్లింపు రహదారి వెంబడి పలు చోట్ల చెత్త పారబోస్తూ తగలబెటడంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై ఈ నెల 9న ప్రచురితమైన వార్తకు ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకేత్‌బాబు స్పందించి మంగళవారం చెత్త తొలగింపు పనులు చేయించారు. తగలబెట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.

తెచ్చుకుంటే నీటి గంట.. లేదంటే దప్పికంట..

వీరవాసరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం కోసం ఉద్దేశించిన నీటి గంట కార్యక్రమం అమలులో లోపాలు దర్శనమిస్తున్నాయి. విద్యార్థి దశ నుంచి పిల్లలు తగినంత నీరు తీసుకోకపోతే వివిధ రకాల రుగ్మతలు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. 2019లో పాఠశాలల్లో నీటి గంట కార్యక్రమం ప్రారంభించారు. కొవిడ్ నేపథ్యంలో నీటి గంట కార్యక్రమం మరుగునపడింది. ప్రస్తుతం విద్యార్థులు నీరు తాగేలా ప్రోత్సహించడానికి నీటి గంటను అమలు చేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో లోపాలు వెక్కిరిస్తున్నాయి.

నియోజకవర్గంలో ఇలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
వీరవాసరం	69	3,645
భీమవరం	115	9,102

రాయకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో మూలకు చేరిన యంత్రం

ఉత్తరపుగరువు ఎంపీపీ పాఠశాలలో మొత్తం 26 మంది విద్యార్థులు చదువుతున్నారు. మంగళవారం పాఠశాలలో 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. అక్కడ ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రం పని చేయడం లేదు. ఫలితంగా విద్యార్థులు ఇంటి నుంచి డబ్బాల్లో నీటిని తెచ్చుకుని తాగుతున్నారు. డబ్బాలు వెంట తెచ్చుకోని విద్యార్థులు మాత్రం నీటి గంట సమయంలో తాగునీరు తీసుకోలేదు. ఉపాధ్యాయులు పాఠశాలలో మినరల్ వాటర్ క్యాన్లలో నీరు పెడుతున్నారు.. అవి సాయంత్రం వరకు ఉండని పరిస్థితి. దీంతో అయిపోయిన సమయం నుంచి ఆ రోజు ఇంటి నుంచి డబ్బాలు తెచ్చుకోని విద్యార్థులు దప్పికతో ఉండాల్సిందే. ఇదే పరిస్థితి పలు పాఠశాలల్లో ఉంది.

నీటి గంట సమయంలో డబ్బాలు ఉన్నవారు మాత్రమే నీరు తాగుతూ..

మూలకు చేరడంతో.. నీటి గంట సక్రమంగా అమలు కాకపోవడానికి అనేక లోపాలు ఉన్నాయి. చాలా పాఠశాలల్లో నాడు- నేడు పథకంలో భాగంగా ఏర్పాటు చేసి నీటి శుద్ధి యంత్రాలు దెబ్బతిన్నాయి. ఫలితంగా విద్యార్థులు ఇళ్ల నుంచి డబ్బాల్లో నీరు తెచ్చుకుంటున్నారు. తెచ్చుకోని విద్యార్థులు దప్పికతో ఉంటున్నారు. వాటిని బాగు చేయించి వినియోగంలోకి

బడుల్లో పని చేయని నీటి శుద్ధి పరికరాలు

తెస్తే తప్ప.. ఈ సమస్యకు పరిష్కారం లభించేలా లేదు.

అమలయ్యేలా చర్యలు.. 'పాఠశాలల్లో నీటి గంట తప్పనిసరిగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచిస్తున్నాం. తాగునీటి శుద్ధి యంత్రాలు పనిచేయని పాఠశాలల్లో డబ్బాల్లో నీటిని అందుబాటులో ఉంచుతున్నాం.' అని వీరవాసరం ఎంఈవో-2 శ్రీమన్నారాయణ తెలిపారు.

ముగిసిన మహోత్సవాలు

దాసాంజనేయస్వామి

కుంభం వద్ద పూజ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, సీతారామలక్ష్మి

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: హనుమద్ వ్రత మహోత్సవాలు ముగింపు సందర్భంగా కొత్తబస్టాండ్ వెనుక ఉన్న దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి స్వామిని దర్శించి అన్నప్రసాదం కుంభానికి పూజలు చేసి ప్రారంభించి మాట్లాడారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, ఆలయ ఛైర్మన్ దారపురెడ్డి త్రివిక్రమరావు తదితరులు పాల్గొన్నారు.

క్షీరారామంలో శివ సహస్రనామార్చనలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని అభిషేక మండపంలో మంగళవారం గణపతి పూజలు, శివ సహస్రనామార్చనలు జరిపించారు. సప్త ప్రదక్షిణ దీక్ష పూర్తి చేసిన భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు.

12న కలెక్టరేట్ వద్ద ధర్నా

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపులో భాగంగా ఈ నెల 12న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కల్యాణి తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఎండీ.హసీనా బేగం అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వేతన పెంపు హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీహెచ్.ఉషారాణి, కె.తులసి, సీహెచ్.మహాలక్ష్మి, పైడిశ్వరి, మధుశీల, విజయలక్ష్మి, శ్యామల కుమారి తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయ పునర్నిర్మాణానికి సన్నాహాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పిల్లలమర్రి అగ్రహారం వీధిలోని పురాతన పార్వతీ సమేత వెంకటలింగేశ్వరస్వామి ఆలయం జీర్ణావస్థకు చేరింది. దీంతో ఆ ఆలయ పునర్నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ వివరాలను మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు, భక్తులు వెల్లడించారు. పునర్నిర్మాణానికి రూ.1.65 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపామన్నారు. అయితే దేవాదాయశాఖ సీజీఎఫ్ నిధులు కింద రూ.1.10 కోట్ల మంజూరు చేస్తూ మిగిలిన రూ.55 లక్షలు మేచింగ్ గ్రాంట్‌గా సమకూర్చాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈవో అల్లూరి సత్యనారాయణరాజు, ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు తెలియజేశారు. దాతలు, భక్తుల నుంచి విరాళాలు సేకరించి త్వరలో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించి, వేగవంతంగా పూర్తి చేయించేలా సమష్టిగా కృషి చేస్తామన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ వెంకట్రావు తదితరులు

లైసెన్సుల జారీ, నవీకరణకు అవకాశం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: లేఅవుట్లు, భవన నిర్మాణ ప్లాను తయారు చేసే ఆర్కిటెక్ట్, ఇంజినీర్, సర్వేయర్లకు లైసెన్సుల మంజూరు, పాత లైసెన్సుల నవీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు ఉచితంగా పొంది.. పూరించిన వాటిని ఈనెల 28వ తేదీ లోపు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

చెత్త, ఆరోగ్యం.. రెండూ దహనం

మొగల్లు గోస్తని నది వంతెన సమీపంలో రోడ్డు పక్కన ఉన్న చెత్త, వ్యర్థాలను తరచూ దహనం చేస్తుండటంతో అటుగా ప్రయాణించే వాళ్లు తీవ్ర పొగతో ఇక్కట్లు పడుతున్నారు. పాలకోడేరు పంచాయతీ పరిధిలో సేకరించిన చెత్తను రోడ్డు పక్కన నిల్వ చేస్తున్నారు. వీటికి నిప్పు పెడుతుండటంతో రోజుల తరబడి కాలుతూ ఆ ప్రాంతమంతా పొగ ఆవరిస్తోందని స్థానికులు వాపోతున్నారు. దహనం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కార్యదర్శి బి.గోపి తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకోడేరు

గోతులు పడి.. వాన నీరు నిలిచి

భవ్య భీమవరంలో భాగంగా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ కృషి వల్ల ఓ దాత ముందుకొచ్చి రూ.40లక్షల వ్యయంతో పాతబస్టాండ్‌లో నూతన భవనం నిర్మించారు. దీంతో అప్పటి వరకు ఎండలో ఎండుతూ.. వానలో తడుస్తూ బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికుల కష్టాలు తీరాయి. కానీ ఇటీవల కురిసిన వర్షాలకు ఆవరణ పలు చోట్ల గుంతలమయమైంది. మొదటి నుంచి ఇక్కడున్న డ్రెయినేజీ సమస్య మరింత పెరిగింది. మురుగు, వాననీరు కలిసి నిలుస్తోంది. దీంతో మరింత అధ్వానంగా దర్శనమిస్తోంది. దీనిపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, భీమవరం అర్బన్

బాధలు చూసి.. అభివృద్ధి పనులు చేపట్టి

చాలాకాలం తరువాత ఉండి మండలంలోని రెండు రహదారుల అభివృద్ధి పనులు ఎట్టకేలకు చేపట్టారు. ప్రధానంగా పిప్పర మార్గం నుంచి ఉప్పులూరు వెళ్లే ప్రాంతంలో యండగండి గ్రామ శివారు వరకూ రెండు కిలోమీటర్ల పరిధిలో అధ్వాన స్థితికి చేరిన రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. పూర్తిగా దెబ్బతిన్న ఈ మార్గంలో వివిధ చోట్ల భారీ గుంతలు పడ్డాయి. కనీసం ద్విచక్ర వాహనదారులు కూడా సాఫీగా ముందుకెళ్లే పరిస్థితి లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రీతిలో దయనీయస్థితికి చేరిన ఉణుదుర్రు- పాందువ్వఖండ్రిక మార్గంలో 1.80 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రెండు చోట్లా తారు రోడ్డు నిర్మాణ పనులు వారం.. పది రోజుల్లోపు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకున్నామని ఆర్అండ్‌బీ ఏఈ కె.శ్రీహరిరాజు తెలిపారు. - న్యూస్‌టుడే, ఉణుదుర్రు (ఉండి)

చదును చేసిన పాందువ్వఖండ్రిక- ఉణుదుర్రు రహదారి

వేలుపు ప్రకటన

మహా రాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జ్ కోర్టు (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E. P. No: 5/2019 in O. S. No: 191/2016

D.Hr / వాది : బురదా శ్రీనివాసు.

J.Dr / ప్రతివాది : గంగుల సోమశేఖర్

ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట, కోర్టు వారు నిర్ణయించిన షరతుల ప్రకారం ది.వి : 29-12-2025 వ సం.రం ఉదయం 10.30 గం.ల లగాయతు వేలము వేయబడును. కావలసిన వారు పై కోర్టు వారి ఎదుట స్వయంగా పాల్గొని పాడుకోవాలసిందిగా తెలియచేయడమైనది.

షెడ్యూల్ : An extent of 858 Sq. Yards of pacca House. Do.No: 5-99 in R.S.No:626 of Mogallau Village, Palakoderu Mandal, Bhimavaram Sub Registry, W.G.Dist.

Asper D.Hr : Rs.5,00,000/-

Amin Value : Rs.44,00,000/-

Bhimavaram, Dt: 09-12-2025

SANINENI SIREESHA ADVOCATE FOR DHR. Ph No. : 63052 94944

బోధన తీరును పరిశీలిస్తున్న డీవైఈవో రమేశ్

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

వీరవాసరం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా 100 రోజుల ప్రణాళిక పాటించాలని భీమవరం డీవైఈవో ఎన్.రమేశ్ అన్నారు. రాయకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. లెక్కల ల్యాబ్‌ను పరిశీలించి విద్యార్థుల ప్రగతిపై ఆరా తీశారు. తరగతి గదిలో బోధన, మధ్యాహ్న భోజన పథకం తీరును పరిశీలించారు.

కరాటేలో ప్రతిభ

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఆర్.వేణు అనపర్తిలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రినాథులు తెలిపారు. డివిజన్, జిల్లా స్థాయి పోటీల్లో మెరుగైన ప్రతిభ చూపడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరై సత్తా చూపారని పీడీ కె.సూర్య పేర్కొన్నారు.

వేణును అభినందిస్తున్న హెచ్ఎం త్రినాథులు

కనీస వేతనం చెల్లించాలి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని.. ఇతర పనులు అప్పగించరాదంటూ మంగళవారం ఆకివీడు పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిసెంబర్ 31 నుంచి జనవరి 4 (2026) తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐటీయూ మహాసభలకు సంబంధించి గోడపత్రిక ఆవిష్కరించారు. కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, వై.రామలక్ష్మి, బి.అరుణ, జి.రమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు.. గొల్లవానితిప్ప(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జరిగే అఖిల భారత సీఐటీయూ మహాసభల్లో అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఇంజేటి శ్రీనివాస్ కోరారు. భీమవరం మండలం గొల్లవానితిప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో కలిసి ఆయన మంగళవారం గోడపత్రాన్ని ఆవిష్కరించారు. కల్యాణి, వరలక్ష్మి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశా కార్యకర్తలు

చదువుతో పాటు ఆట, పాటలూ ముఖ్యమే

పాలకోడేరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు ఆట, పాటలు ముఖ్యమని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏబీఎస్ఆర్ మనోహర్ తెలిపారు. పెన్నాడలో ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఛారిటబుల్ ట్రస్టు సమన్వయకర్త మౌనిక, హెచ్ఎం అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలో తలపడుతున్న విద్యార్థులు

ఆరుగాలం పంట.. 'కిక్కిస' పాలు

యనమదుర్రు మేజర్ డ్రెయిన్‌లో మురుగునీటి పారుదల వ్యవస్థకు వివిధ చోట్ల తీవ్ర అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్రధానంగా గణపవరం మండలం కేశవరం, ఎస్.కొండేపాడు, ఉండి మండలం ఉణుదుర్రు, యండగండి, పాలకోడేరు మండలం గరగపర్రు, గొల్లలకోడేరు తదితర ప్రాంతాల్లో కిక్కిస, ఇతర వ్యర్థాలు మేట వేసుకొని ఉన్నాయి. కొన్నేళ్ల నుంచి వీటి తొలగింపు పనులు చేపట్టలేదు. దీంతో డ్రెయిన్‌లో మురుగునీటి పారుదల వ్యవస్థకు అవరోధాలు ఎదురవుతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. వరదలు, భారీ వర్షాల సమయంలో మురుగునీరు ఎగదన్ని పల్లపు ప్రాంతాల్లో పంట చేలు ముంపు బారిన పడుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై జలవనరులశాఖ ఉండి డీఈఈ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, యండగండి (ఉండి)

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని 1, 2, 3, 4 వార్డుల్లోని సమస్యను తెలియజేస్తూ 'వార్డు నివేదన' పేరుతో 'ఈనాడు'లో ప్రచురితమైన వరస కథనాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించారు. మంగళవారం ఆయా వార్డుల పరిధిలో కమిషనర్ కృష్ణమోహన్, ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గంధం ఉమా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకేత్‌బాబు, పలువురు వార్డు కౌన్సిలర్లు పర్యటించారు. అందేవారిబోదె ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించి, మట్టి పూడికతీత పనులు పూర్తి చేయించాలని నిర్ణయించారు. పైప్‌లైన్ లీకేజీ, మురుగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. దశలవారీగా రహదారులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు.

అందేవారిబోదెను పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణమోహన్ తదితరులు

జూద శిబిరంపై దాడి

ఆకివీడు, న్యూస్‌టుడే: కుప్పనపూడి గ్రామ శివారులో నిర్వహిస్తున్న జూద శిబిరంపై మంగళవారం పోలీసులు దాడి చేశారు. ముగ్గుర్ని అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి రూ.2,370 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

పత్రికా ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, పెదపుల్లేరు గ్రామ కాపురస్తులు, అడ్డూరి పుల్లంరాజు, సూర్యకాంతం గార్ల కుమారుడు రవికుమార్ రాజు గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియచేయునది ఏమనగా,

ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు ఆస్తులు ఎ మరియు బి దాఖలా ఐటమ్ స్థిరాస్తులు అడ్డూరి పుల్లంరాజు గారు మరియు నా క్లయింటు జాయింటు కుటుంబ ఆస్తులు అయి ఉన్నవి. సదరు ఆస్తులుపై నా క్లయింటు విభాగ హక్కులు కోరుతూ భీమవరంలోని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి వారి కోర్టులో ఓ.ఎస్.నెం. 16/2019 నంబరున దావా దాఖలు చేసుకొనియున్నారు. సదరు దావాలోని ప్రొసీడింగ్స్ ప్రస్తుతం విచారణలో ఉండియున్నవి.

ఇట్లుండగా, షెడ్యూలు దాఖలా ఆస్తులపై తమకు ఏవో హక్కులు ఉన్నట్లుగా ప్రచారం చేసుకుంటూ కొంతమంది వ్యక్తులు షెడ్యూలు ఆస్తులకు దొంగ దస్తావేజులు సృష్టించి అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నములు చేయుచున్నట్లు నా క్లయింటుకు తెలియవచ్చినది.

కాబట్టి యావన్మందికి తెలియచేయునది ఏమనగా, షెడ్యూలు ఆస్తులకు సంబంధించి నా క్లయింటు ప్రమేయం లేకుండా జరిపే ఎట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవనియు అట్టి అన్యాక్రాంతములు నా క్లయింటును బైండ్ చేయజాలవనియు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

షెడ్యూలు

ఐటం–1: పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు సబ్ రిజిస్ట్రీ, కాళ్ళ మండలం, కాళ్ళ గ్రామం తాలూకు జిరాయితీ పల్లం, ఆర్.ఎస్.నెం. 738లోని పూరా య. 2-51 ట్లు భూమి

ఐటం–2: పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు సబ్‌రిజిస్ట్రీ, కాళ్ళ మండలం, కాళ్ళ గ్రామం తాలూకు జిరాయితీ పల్లం, ఆర్.యస్.నెం. 740/2లో య. 4-58 ట్లులో దక్షిణం వైపు య. 0-60ట్లు భూమికి హద్దులు: తూ: రుద్రరాజు అనంతలక్ష్మి గారి భూమి, ప: అడ్డూరి సీతారామరాజు గారి భూమి, ఉ: అడ్డూరి సత్యనారాయణరాజు గారి భూమి, ద: అడ్డూరి పల్లంరాజు గారి జాయింటు కుటుంబ ఆస్తి తాలూకు భూమి.

ఐటం–3:

సబ్ ఐటం–1: పశ్చిమగోదావరి జిల్లా, గునుపూడి సబ్ రిజిస్ట్రీ, భీమవరం మునిసిపాలిటీలోని గునుపూడి గ్రామం తాలూకు ఆర్.ఎస్.నెం. 246/2లోని ఎసి. 4.26ట్లులోని పడమరవైపు చ.గ. 388 లు భూమికి హద్దులు: తూర్పు: ఐటం1 తాలూకు భూమి, ప: క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు, నేతల బెన్నిపాల్, ఉ: అడ్డూరి గోపాలకృష్ణ గారి భూమి, ద: రోడ్డు.

సబ్ ఐటం–2: పశ్చిమగోదావరి జిల్లా గునుపూడి సబ్‌రిజిస్ట్రీ భీమవరం మున్సిపాలిటీ లోని గునుపూడి గ్రామం తాలూకు ఆర్.ఎస్.నెం.246/2లోని య. 4-26 ట్లు లోని పడమర వైపు చ.గ. 361లు భూమికి హద్దులు: తూ: అడ్డూరి సత్యనారాయణరాజు, ఏడిది ఏలియ స్థలం, ప: ఐటం-1 తాలూకు భూమి, ఉ: 33 అడుగుల రోడ్డు, ద: రోడ్డు

ఐటం–4: పశ్చిమగోదావరి జిల్లా, గునుపూడి సబ్ రిజిస్ట్రీ, భీమవరం మున్సిపాలిటీ గునుపూడి గ్రామం తాలూకు ఆర్.ఎస్.నెం.234/3లోని ఎసి.0-32 ట్లులోని జిరాయితీ 847 చ.గ.లుకు హద్దులు: తూ: వేల్పూరు కాలువ రోడ్డు, ప: కడలి భాస్కరరావు గారి స్థలం, ఉ: బోది, ద: బొక్కా శ్రీరామమూర్తి గారి స్థలం.

షెడ్యూలు – బి:

ఐటం–1: పశ్చిమగోదావరి జిల్లా గునుపూడి సబ్ రిజిస్ట్రీ, భీమవరం మున్సిపాలిటీ గునుపూడి గ్రామం తాలూకు ఆర్.ఎస్.నెం. 251/7లోని జిరాయితీ చ॥గ॥ 2342 లోని అనిర్దిష్టపు 1/4 వంతు జాయింటు భాగం చ.గ. 585.64లుకు హద్దులు: తూ: ఉమ్మడి సందు, ప: తెన్నేటి శివరామవర్మ భూమి, ఉ: మున్సిపాలిటీ భూమి, ద: అడ్డూరి నరసింహరాజు వగైరాల భూమి.

ఐటం–2: పశ్చిమగోదావరి జిల్లా, గునుపూడి సబ్ రిజిస్ట్రీ, భీమవరం మున్సిపాలిటీ గునుపూడి గ్రామం తాలూకు ఆర్.ఎస్.నెం. 251/8లోని చ॥గ॥ 2342 లోని 1/4 వంతు అనిర్దిష్టపు జాయింటు భూమి 87725 చ॥గ॥లుకు హద్దులు. తూ: రాజు వీధి, ప: ఉమ్మడి సందు, ఉ: జుత్తిగ అన్నపూర్ణ గారి స్థలం, ద: శీలబోయిన వీరంశెట్టి వగైరాల స్థలం

సం/- **ఆరేపల్లి నటరాజ్**

9-12-2025 భీమవరం

అడ్వకేటు, I టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట భీమవరం-1, సెల్: 94404 57229

ఎప్పుడో వస్తారు.. వాడొద్దంటారు..

● ప్లాస్టిక్ నిషేధం కాగితాలకే పరిమితం ● నేటికీ విచ్చలవిడిగా వినియోగం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలో ప్లాస్టిక్ నిషేధాన్ని గాలికొదిలేశారు. ప్లాస్టిక్ భూతాన్ని అరికట్టేందుకు సమగ్ర ప్రణాళికే కరవైంది. కేవలం తనిఖీలతో సరిపెడుతున్నారు. పూర్తిగా అరికట్టాలని ప్రభుత్వాలు జారీ చేస్తున్న ఆదేశాలు కార్యరూపం దాల్చడంలేదు. దీంతో పట్టణంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ సంచులు కనిపిస్తున్నాయి.

నామమాత్రమే.. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు కనిపిస్తే సంబంధిత శానిటరీ సెక్రటరీలపై చర్యలు తప్పవని జిల్లా ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పుడల్లా హడావుడిగా తనిఖీలు చేస్తారు.. పాలిథిన్ నియంత్రణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.. అవి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలేదు. వినియోగానికి అడ్డుకట్ట వేయకుండా కేవలం అపరాధ రుసుం వసూలు చేయడానికే తనిఖీలు పరిమితమవుతున్నాయి. పురపాలక కార్యాలయానికి ప్లాస్టిక్ తీసుకురావద్దనే అధికారిక ఆదేశాలు గాలికొదిలేశారు.

రెండో పట్టణంలోని శ్రీరామపురం- బలుసుమూడి డ్రెయిన్‌లో వ్యర్థాలు

ఎగిరిపోయిన హెచ్చరిక బోర్డులు.. పట్టణంలో ప్లాస్టిక్ సంచులు ఉపయోగించరాదని, ఇతర ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చేవారు కూడా వస్త్ర, ఇతర సంచులు వెంట తెచ్చుకోవాలంటూ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన భారీ బ్యానర్లు, హెచ్చరిక బోర్డులు ఏమైపోయాయో అధికారులకే తెలియదు. వస్త్ర సంచుల పంపిణీ కూడా మొక్కుబడి తంతుగా మారింది. రోజూ సేకరించే చెత్తలో దాదాపు 70 టన్నుల్లో 15 శాతానికి పైగా ప్లాస్టిక్ ఇంకా ఉండటం చూస్తే ప్లాస్టిక్ నిషేధం భీమవరంలో అమలు తీరుకు అద్దం పడుతుంది. 'ప్లాస్టిక్ సంచులు విక్రయాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. మంగళవారం ఆకస్మిక తనిఖీలతో ప్లాస్టిక్ స్వాధీనం చేసుకుని వ్యాపారులకు జరిమానా విధించాం.' అని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.

ఆ సంచులే శరణ్యం.. పాలిథిన్‌కు ప్రత్యామ్నాయ బయో ఎలైట్ ఉత్పత్తులు ఉపయోగించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. మంచినీటి డబ్బా, గ్లాసులు, స్ట్రా, క్యారీ బ్యాగులు, డస్ట్‌బిన్ సంచులు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లలో వినియోగించే ఆహార పదార్థాల ప్యాకింగ్ డబ్బాలు, భోజనం ప్లేట్లు వంటి వాటిని మొక్కజొన్న కండి లోపలి భాగంతో తయారు చేసిన వస్తువులను ఉపయోగించాలని సూచించారు. అవి భూమిలో డీ కంపోస్టు అవుతాయన్నారు. వీటిని ఎక్కడా ఉపయోగించడంలేదు. సాంబారు, టీ, కూరలు ఇతరత్రా పదార్థాలకు ప్లాస్టిక్ సంచులనే నేటికీ ఉపయోగిస్తున్నారు.

బకాయిలు చెల్లించాలని డిమాండ్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం యూనిట్ భవనంలో నెలవారీ సాధారణ సమావేశం మంగళవారం జరిగింది. సంఘ అధ్యక్షుడు బి.హరికుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం పింఛనుదార్లకు మూడు డీఏ, డీఆర్, 11 పీఆర్‌సీ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈహెచ్ఎస్ కార్డుపై వైద్యసేవలు సరిగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంఘ ఆర్థిక వేదికను సంఘ కోశాధికారి ముస్తఫా ప్రవేశపెట్టగా కార్యదర్శి వై.వి.ఎస్.మూర్తి ఆమోదింపజేశారు. సమావేశంలో సహాధ్యక్షుడు కె.బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు దానం నాగేశ్వరరావు, సంఘ సలహాదారు వి.కె.వీరారావు, ఉపాధ్యక్షులు కె.సూర్రెడ్డి, సహాయ కార్యదర్శి బాషా, కార్యవర్గ సభ్యులు దాసం వెంకట రమణ, గాజుల మురళీకృష్ణ, బి.మహాలక్ష్మి పాల్గొన్నారు. భీమవరం మాక్సీవిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి

న్యాయమూర్తి వాసంతి

నరసాపురం, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులను పరిష్కరించేలా కృషిచేయాలని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, పదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ. వాసంతి వివిధ శాఖల అధికారులను సూచించారు. లోక్ అదాలత్ ద్వారా ఇరు పక్షాలకు సమ న్యాయం అందుతుందన్నారు. రాజీ చేసుకునే వెసులుబాటు ఉన్న క్రిమినల్, ఆర్థిక సంబంధిత కేసులను పరిష్కరించుకునేలా కక్షిదారులను చైతన్య పరచాలని న్యాయవాదులు, పోలీసు అధికారులను సూచించారు.

జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలు

పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు, సిబ్బంది కృషిచేయాలని జిల్లా వైద్యాధికారి జి.గీతాబాయి సూచించారు. సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. దస్త్రాలను పరిశీలించారు. ఎన్‌సీడీ, ఎన్‌సీపీ, సాస్ సర్వేల్లో పురోగతిపై ఆరా తీశారు. అనంతరం ఆశా దినోత్సవంలో పాల్గొన్నారు. వైద్యాధికారులు డి.సుప్రియ, ఎంపీహెచ్ఈవో భుంగేశ్వరరావు పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న గీతాబాయి

క్షీరారామంలో శివ సహస్రనామార్చనలు

పూజల్లో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం పాలకొల్లు శ్రీక్షీరారామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని అభిషేక మండపంలో మంగళవారం గణపతి పూజలు, శివ సహస్రనామార్చనలు జరిపించారు. సప్త ప్రదక్షిణ దీక్ష పూర్తి చేసిన భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: రుస్తుంబాదలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం క్షీర, పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు.

ముగిసిన హనుమద్ర్వత మహోత్సవాలు

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం అడవిపాలెంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమద్ర్వత మహోత్సవాలు మంగళవారం అఖండ అన్నసమారాధనతో ముగిశాయి. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. అర్చకుడు వీరిద ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. **పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** పాలకొల్లు కెనాల్ రోడ్డులో ఉన్న దాసాంజనేయస్వామి, యడ్ల బజారులోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం తమలపాకుల పూజలు చేసి హారతులు ఇచ్చారు.

పవన్‌కల్యాణ్ అభిమానుల సందడి

ఆచంట, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటానికి వల్లూరులో అభిమానులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. తమ నాయకుడ్ని అభినవ శ్రీకృష్ణదేవరాయలు బిరుదుతో పీఠాధిపతులు సత్కరించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచారు.

రంగంలోకి శక్తి బృందాలు!

● 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో డీఎస్పీ వెల్లడి ● ఆకతాయిల ఆగడాల కట్టడికి చర్యలు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం సబ్ డివిజన్ పోలీసు కార్యాలయ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టామని డీఎస్పీ జి. శ్రీవేదరవింద్ స్పష్టం చేశారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్‌లో ఆమె పాల్గొని పలువురి ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ ఎస్‌హెచ్‌వోలను ఆదేశించారు. వివరాలు ఇవీ..

? **సమస్య:** బాలికలు పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు కొందరు యువకులు ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నారు. - **ప్రధానోపాధ్యాయుడు, జడ్పీ ఉన్నత పాఠశాల, నీటిప్పు, కోమటితిప్ప పంచాయతీ**

✔ **సమాధానం:** ఆకతాయిల ఆగడాలను అడ్డుకట్ట వేసేందుకు ఇప్పటికే శక్తి బృందాలు పనిచేస్తున్నాయి. ఈ పాఠశాల వద్దకు ఈ బృందాన్ని పంపించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే తక్షణం మా సిబ్బంది అక్కడకు రక్షణ చర్యలు చేపడతారు.

? నరసాపురం వైఎన్ కళాశాల సమీపంలో కొందరు యువకులు ద్విచక్ర వాహనాలు సైలెన్సర్లను తొలగించి రణగొణ ధ్వనులతో హల్‌చల్ చేస్తున్నారు. - **స్థానికుడు**

✔ ఆ ప్రాంతంలో పోలీసు సిబ్బందిని నియమించి వాహన తనిఖీలు చేయిస్తాం.

? నా చెరువు వద్ద సామగ్రి అపహరణకు గురైంది. దీనిపై అక్టోబరు 31న మొగల్తూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదు.

✔ సంబంధిత అధికారులతో మాట్లాడి కేసు నమోదు చేయిస్తాం.

? గ్రామంలోని తోటల్లో జూద శిబిరాలు నిర్వహిస్తున్నారు. దీంతో యువత పెడదారి పట్టే ప్రమాదం ఉంది. - **సంకరపు వెంకటేశ్వర్లు, పీఎం లంక**

✔ పూర్తి సమాచారం ఇస్తే వెంటనే దాడులు నిర్వహించి బాధ్యులను పట్టుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

? ముత్యాలపల్లి- వారతిప్ప రోడ్డు వెంబడి ఉన్న మార్కెట్ వద్ద, 216ఎ నంబరు జాతీయ రహదారి పక్కన వాహనాలను ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా నిలుపుతున్నారు. - **స్థానికులు**

? బీఎస్, పరసర గ్రామాల్లో మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. - **మేతం అశ్వతి, పేరుపాలెం సౌత్**

✔ తనిఖీలు చేసి మైనర్లు వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

సమస్యలు తెలుసుకుంటున్న శ్రీవేదరవింద్

? గ్రామంలో పశువులు రహదారులపై సంచరిస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - **నాగేశ్వరరావు, ముత్యాలపల్లి**

✔ ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేయించి రహదారిపై వాహనాలు నిలపకుండా చర్యలు చేపడతాను. పశువుల సంచారంపై సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ బస్టాండ్ వద్ద డ్రెయిన్ పూడిపోయి మురుగు రహదారిపై చేరుతోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - **డి.శ్రీనివాస్, స్థానికుడు**

సమస్య పెనుగొండ సంత మార్కెట్ ఆవరణలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - **ఎం.నాగేశ్వరరావు, స్థానికుడు**

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? రాయపేటలో డ్రెయిన్లను సక్రమంగా శుభ్రం చేయడం లేదు. మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - **పి. నరసింహారావు, నరసాపురం**

సమస్య: ఎన్టీఆర్ కాలనీ రోడ్డు వెంబడి చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. - **జె. సూర్యనారాయణ, నరసాపురం**

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **పాతుకు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని ... రుగా ఉన్న స్తంభాలకు పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. - **వరప్రసాద్, నరసాపురం**

✔ చర్యలు తీసుకుంటాం. - **ప్రభాకరరావు, విద్యుత్తు ఏఈ**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కొండావారిపాలెంలో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. - **రాంబాబు, మొగల్తూరు**

✔ మరమ్మతులు చేయిస్తాం. - **నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో**

సాంకేతికపై పట్టు సాధిస్తే ఉన్నతి

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే ఉన్నత అవకాశాలు సొంతం చేసుకోవచ్చని తూర్పుతాళ్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఆ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను మంగళవారం నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు గుత్తుల ధనశ్రీ, కందులపాటి హర్షిత ఫణిశ్రీ, కవురు యోగేంద్ర సాయి మణికంఠ వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.అనిల్ కుమార్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

రైతులకు అండగా ప్రభుత్వం

దాణా అందజేస్తున్న రత్నంరాజు, నాయకులు

పోడూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఏఎంసీ వైస్ ఛైర్మన్ దాసరి రత్నంరాజు అన్నారు. జిన్నూరులో 55 మంది పాడి రైతులకు 50 శాతం రాయితీపై పశువుల దాణాను ఆయన మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, సమన్వయ కమిటీ సభ్యుడు పాలవలస తులసీరావు, నీటి సంఘం అధ్యక్షుడు కుక్కల సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయండి: ఎమ్మెల్యే

పురపాలక కమిషనర్‌ను ప్రశ్నిస్తున్న నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది అంకిభావంతో పనిచేయాలని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సూచించారు. పట్టణంలో ప్రాంతీయ ఆసుపత్రిని ఆయన మంగళవారం సందర్శించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు.

సెలవుపై వెళ్లండి: పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుపరచలేకుంటే సెలవు పెట్టి వెళ్లాలని పురపాలక కమిషనర్‌కు నాయకర్ సూచించారు. పురపాలక కార్యాలయానికి వెళ్లిన ఆయన అధికారులు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచాలని ఆదేశించారు. ఆర్డీవో దాసి రాజు, డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ, వైద్యులు, సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సూచించారు. నరసాపురం మండల పరిషత్తు కార్యాలయాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీవో నాసరురెడ్డి, ఎంఈవో పుష్పరాజ్యం, ఎన్ఆర్‌జీఏస్ ఏవో శ్రీనివాస్, నియోజవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ బృందంతో సమీక్షించారు.

వ్యర్థాలతో అధ్వానం

రహదారి వెంబడి చెత్తను తింటున్న మూగజీవాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు 20వ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. రహదారి వెంబడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. వెలమగూడెం చర్చిరోడ్డులో పరిస్థితి దారుణంగా ఉంది. నిత్యం ఇళ్ల వద్దకు చెత్త సేకరణ వాహనాలు వెళ్తున్నా.. కొందరు వ్యర్థాలను తీసుకువచ్చి రోడ్ల పక్కన వేస్తున్నారు. ● వార్డులో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. అవి ఎప్పుడు ఎవరిపై దాడి చేసి గాయపరుస్తున్నాయోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ● వెలమగూడెంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద డ్రెయిను వ్యర్థాలతో నిండిపోయి మురుగు రహదారి పైకి చేరుతోంది.

20 వార్డు నివేదన

జనాభా : 2400

ప్రాంతాలు: సలాదివారి తోట, వెలమగూడెం, శ్రీనివాస డీలక్స్ రోడ్డు.

అవగాహన కల్పిస్తాం: వార్డులోని పారిశుద్ధ్య సమస్యపై స్థానికులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపడతాం. మిగిలిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.
- **బి.విజయసారథి, పురపాలక కమిషనర్**

కేకు కోస్తున్న ఎమ్మెల్యే పితాని దంపతులు

ఉత్తమ వైద్య సేవలే లక్ష్యం

పోడూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు సహజ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సూచించారు. పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పీఎం మాతృత్వ సమృద్ధి యోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని 108 మంది గర్భిణులకు దాతలు సమకూర్చిన పోషకాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం పితాని దంపతులు గర్భిణులకు సామూహికంగా సీమంతాలు చేసి పసుపు, కుంకుమ, గాజులు, చీరలు అందించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ వైద్యులు నిస్వార్థంగా సేవలు అందించాలని, ఆసుపత్రులకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తానని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకుంటే తన సొంత సొమ్ముతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐ సహకారంతో దివ్యాంగ విద్యార్థికి రూ.65 వేల విలువైన కృత్రిమ కాళ్లు అందజేశారు. అనంతరం వైద్యులు సిబ్బంది కేకు కోసి ఎమ్మెల్యే పితాని పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ● కొమ్ముచిక్కాలలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ● కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ పితానికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పితానికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుక

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు గోగులమండ భాస్కరరావు, సమన్వయకర్త కె.హరికిరణ్, నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆచంటలో ఉద్యోగ మేళా

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో బుధవారం ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఐవీ సత్యనారాయణరాజు తెలిపారు. 18- 28 ఏళ్ల మధ్య వయసున్న యువత విద్యార్హత ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

పాలకొల్లు రైల్వే గేటు మూసివేత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ట్రాక్ మరమ్మతుల నిమిత్తం పాలకొల్లు రైల్వే గేటును మంగళవారం మూసివేశారు. ఈ నెల 14వ తేదీ వరకు పనులు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. వాహనాలను నరసాపురం రహదారిలో అయ్యప్పస్వామి గుడి వద్ద నుంచి బైపాస్ మీదుగా మళ్లించినట్లు పేర్కొన్నారు.

అలనాటి భవనం కూల్చివేత

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో సుమారు 95 ఏళ్ల కిందట రాజస్థాన్ శైలిలో నిర్మించిన భవనాన్ని కూల్చివేశారు. ఆచంట-మార్టేరు రోడ్డు వెంబడి ఈ భవనాన్ని వ్యాపారి నంబూరి ముత్యం అద్భుతంగా నిర్మించారు. ఇటీవలి వరకు ఆ కుటుంబానికి చెందిన మూడో తరం వారసులు దీనిలో నివసించారు.

రూ.లక్షలు పోసి.. గాలికొదిలేసి!

నిరుపయోగంగా లేసు భవనాలు

వృథాగా మారిన విలువైన కుట్టు మిషన్లు

పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో గతంలో రూ. లక్షల వ్యయంతో నిర్మించిన లేసు భవనాలు నిరూపయోగంగ మారాయి. పెనుగొండ మండలంలో చినమల్లం, రామన్నపాలెం గ్రామాల్లో 2017లో మినీ లేసు భవనాలను రూ.25 లక్షలతో నిర్మించారు. వీటిలో రూ.లక్షల విలువైన ఆధునిక కుట్టుమిషన్లు, ఇతర పరికరాలను ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన మహిళలు తయారు చేసిన లేసు అల్లికలు, ఉత్పత్తులను ఈ కేంద్రంలో మరింత ఆధునికంగా తీర్చిదిద్ది ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా ఏర్పాట్లు చేశారు. గత కొన్నేళ్లుగా వీటిని నిర్వహణను పట్టించుకోకపోవడంతో పరికరాలు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. కరోనా వ్యాప్తి సమయంలో ఈ భవనాలను మాస్కుల తయారీకి వినియోగించారని, తరువాత మూసి వేయడంతో తమకు ఉపాధి లేకుండా పోయిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఏపీఎం టి.పుష్పవతి స్పందిస్తూ లేసు భవనాల పరిస్థితిని స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే వీటిని వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

క్రీడల్లో దివ్యమైన ప్రతిభ

సాధించిన పతకాలతో విద్యార్థులు

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలిలోని భవిత కేంద్రంలో విద్యాభ్యాసం చేస్తున్న దివ్యాంగులు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. ఈ నెల 6న భీమవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగ క్రీడా పోటీల్లో ఉన్నమట్ల ధనుశ్ (కొంతేరు) షార్ట్‌పుట్‌లో స్వర్ణ పతకం, పరుగు పోటీలో రజతం సాధించాడు. ఇదే కేంద్రానికి చెందిన విద్యార్థిని ముత్యాల కరుణ (అడవిపాలెం- గాంధీనగర్) త్రోబాల్‌లో రజతం సాధించింది. స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఎంఈవో శ్రీవాణి, కాంప్లెక్స్ ఛైర్మన్ సురేశ్‌కుమార్ పాల్గొని వీరిని అభినందించారు. ఐఈఆర్టీ కె.భవాని, కేర్‌టేకర్ ఎన్.దుర్గాభవాని, పాఠశాల-1 ప్రధానోపాధ్యాయిని సీహెచ్ పద్మశ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

నమూనాలతో విద్యార్థులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం లంకలకోడేరులో జడ్పీ ఉన్నత పాఠశాల మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల నుంచి 32 మంది ఉపాధ్యాయులు, 111 మంది విద్యార్థులు పాల్గొని నమూనాలను ప్రదర్శించారు. బీవీఆర్ఎం బాలికల ఉన్నత పాఠశాల, లంకలకోడేరు జడ్పీ పాఠశాల, ఏవీఎస్ఎన్ఎం హైస్కూల్ విద్యార్థుల బృందాలు ప్రదర్శనలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవోలు జి. శర్మ, వీరాస్వామి తెలిపారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో తలెత్తే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి కేబీ నెహెమ్యా సూచించారు. వేములదీవి తూర్పులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో నెహెమ్యా మాట్లాడారు. బాల్య వివాహాలను అడ్డుకునేందుకు ప్రజలు, సమాజం ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

పోషకాహారం పంపిణీ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణులకు రోటరీ క్లబ్ పాలకొల్లు శాఖ ఆధ్వర్యంలో పోషకాహార కిట్లు అందించారు.

మహాసభల గోడపత్రాల ఆవిష్కరణ

పెనుమంట్ర, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు సూర్నీడు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పెనుమంట్రలోని ఆ సంఘ కార్యాలయంలో మహాసభల గోడ పత్రాలను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలక పక్షాలు నిర్లక్ష్యం చూపుతున్నాయన్నారు.

అప్రమత్తతే సైబర్ నేరాలకు విరుగుడు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: అప్రమత్తతతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పేర్కొన్నారు. చిట్టవరంలో నిర్వహిస్తున్న సేవా శిబిరంలో భాగంగా మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సందర్భంగా విద్యార్థులకు ఖోఖో, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు.

నాలుగో విడత సర్వేకు సిద్ధంకండి: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగో విడత భూముల సర్వేకి రోవర్లను సిద్ధం చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన వాటిని పరిశీలించారు. జిల్లాలో 114 అందుబాటులో ఉండగా.. 42 మాత్రమే పని చేస్తున్నాయన్నారు. మిగిలిన వాటికి మరమ్మతులు చేయించి వెంటనే అందుబాటులోకి తేవాలని సర్వే శాఖ ఏడీ జాషువాను ఆదేశించారు. విలువైన రోవర్లను భద్రంగా ఉంచాలన్నారు. ● రబీ సాగుకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. డిసెంబరు మాసానికి 8,300 మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. 8,900 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు..

కొత్త నవరసపురం రహదారి అభివృద్ధికి నిధులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్త నవరసపురం- మేడపాడు ప్రధాన రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5.30 కోట్లు మంజూరు చేసింది. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఈ మార్గం అభివృద్ధికి ఏడీబీ నిధులు రూ. 40 కోట్లు కేటాయించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు నిర్లక్ష్యం కారణంగా ఈ పనులు నిలిచిపోవడంతో పాటు ఏడీబీ నిధులు వెనక్కి మళ్లాయి. వర్షాకాలంలో ఈ రహదారి పరిస్థితి అధ్వానంగా మారడంతో పాత నవరసపురం, బాడవ, వైవీలంక తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తాజాగా రూ.5.30 కోట్లు మంజూరు చేసింది. సుమారు 15 కిలోమీటర్ల మేర 12 అడుగుల వెడల్పుతో బీటీ రహదారి నిర్మాణం చేపడతామని ఆర్అండ్‌బీ డీఈ జీవీఎస్ కిరణ్ కుమార్ తెలిపారు.

దారికాసి దాడి

మొగల్తూరు, న్యూస్‌టుడే: వైకాపా నుంచి జనసేనలో చేరిన ముగ్గురు వ్యక్తులు దారికాసి తనపై దాడిచేశారని.. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కాళీపట్నంతూర్పు గ్రామానికి చెందిన బాలం సాయిబాబు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఆ ముగ్గురూ గతంలో వైకాపాలో ఉంటూ అక్రమాలకు పాల్పడటంతో ఆ విషయాన్ని తాను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లాలని.. దీంతో వారిని పార్టీ నుంచి బహిష్కరించారన్నారు. వారు కులాన్ని అడ్డుపెట్టుకుని దందాలకు పాల్పడుతుండటంపై ప్రశ్నించినందుకు తనపై కత్తులతో దాడికి పాల్పడ్డారని, తీవ్ర గాయాలతో నాలుగు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు తెలిపారు.

పంటు నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

నిరసన తెలుపుతున్న నాయకులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉభయ గోదావరి జిల్లాల మధ్య వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగించే పంటు నిర్వహణ, భద్రతా ప్రమాణాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు విమర్శించారు. నరసాపురం పంటు రేవులో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్లే ఇటీవల నది మధ్యలో పంటు ఇంజిన్‌లో సమస్య తలెత్తిందన్నారు. నాయకులు కవురు పెద్దిరాజు, నోములకొండ, కోడి లక్ష్మణ్, గుత్తుల శ్రీరామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

పెనుగొండ, న్యూస్‌టుడే: సాంకేతిక దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంలో బాలికలు, మహిళలు తగు జాగ్రత్తలు పాటించాలని పెనుగొండలోని ఎస్‌వీకేపీ పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొల్లి వెంకటరామ సూర్యనారాయణ సూచించారు. 'డిజిటల్ హింసను ముగిద్దాం-ఐక్యంగా ముందుకు సాగుదాం' అంశంపై ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళలు, బాలికలు వ్యక్తిగత సమాచారం, చిత్రాలను ఎవరితో పంచుకోవద్దన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.పూర్ణ మాట్లాడుతూ సమస్యలు, వేధింపులను బాలికలు, మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా కోశాధికారి ఎస్. జయప్రద, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

బొక్కా నరసింహా S/o బొక్కా అన్నవరం అనునేను తెలియజేయునది ఏమనగా నా పాస్‌పోర్టు నెం. C8439573 నంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్ట్ ది. 05-10-2025 తేదీన పెనుమంట్ర గ్రామం నుండి మోటర్ సైకిల్‌పై మార్టేరు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

బొక్కా నరసింహా S/o అన్నవరం
D. No: 2-170/B, పెనుమంట్ర గ్రామం,
పెనుమంట్ర మండలం, ప॥గో॥ జిల్లా
సెల్: 93461 18790

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

నేడు డయల్ యువర్ డీఎం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రజల రవాణా సమస్యలను వివరించేందుకు బుధవారం ఉదయం 12 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజరు వి.దాసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు సమస్యలు ఉంటే 99592 25488 నెంబరుకు ఫోన్‌చేసి చెప్పాల్సిన తెలిపారు.

సర్వమంగళ అమ్మవారికి పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక విస్సావజ్ఝల వద్ద ఉన్న శంకరమఠంలోని సర్వమంగళ అమ్మ వారికి మంగళవారం సాయంత్రం శ్రీచక్రార్చన వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అందరి సహకారంతో పరిసరాల శుభ్రత

ఇరగవరం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు అన్నారు. ఇరగవరం మండల పరిషత్తు కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా వచ్చిన మూడు ట్రాక్టర్లు, ట్రక్కులను కూటమి నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. అనంతరం పేకేరు, అర్జునుడు పాలెం, కె.ఇల్లిందలపర్రు గ్రామ పంచాయతీలకు వీటిని పంపిణీ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చెత్త సేకరణ విషయంలో ప్రజలు మెరుగైన సేవలందించాలని కోరారు.

పవనసుతుడికి తమలపాకుల అర్చన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి పెద్దవంతెన వద్ద ప్రధాన మార్గం వద్ద కొలువైన పంచముఖ ఆంజనేయుడికి మంగళవారం ఆలయ అర్చకులు వాడపల్లి రామచార్యులు తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పండ్లతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి పల్లకీ సేవ

వెస్ట్‌విప్పర్రు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పడమర విప్పర్రులోని వల్లీ దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి పల్లకీ సేవ మనంగా సాగింది. ఆలయ నిర్వాహకులు పసల చంటి తెలిపారు. మంగళవారం స్వామి వారికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందరరావు, పసల అమృతం, పసల గంగన్న, దినగొండ్రావు, పసల శ్రీకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి పల్లకీ సేవలో ఆలయ నిర్వాహకులు, భక్తులు

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

తాలూకాఫీసుసెంటర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఈ నెల 13న జరగబోయే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని లోక్ అదాలత్ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ సికిందర్ బాషా సూచించారు. ఈ మేరకు మంగళవారం బార్ అసోసియేషన్ హాలులో పోలీసు అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కువ కేసులు రాజీ పడు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.సూర్యకిరణ్‌శ్రీ, 2వ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఇ.అన్నామణి, తాడేపల్లిగూడెం టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లు, గణపవరం, పెంటపాడు, నిడమర్రు, ఎక్సైజ్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి సికిందర్ బాషా

ఎరువుల గోదాముల్లో తనిఖీ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెంటపాడు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను, సొసైటీలను తణుకు వ్యవసాయ సహాయ సంచాలకుడు జి.నరేంద్ర మంగళవారం తనిఖీ చేశారు. సరకు నిల్వలు, నిర్వహణ దస్త్రాలను పరిశీలించారు. వ్యవసాయ అధికారి రవికుమార్, సచివాలయ వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ బాలలకు బహుమతి ప్రదానం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సుబ్బారావుపేటలోని భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో పలు పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా సమగ్ర శిక్షా సహిత విద్యా సమన్వయకర్త టి.శ్రీనివాసరావు బహుమతి ప్రదానం చేశారు. పిల్లల్లో లోపాన్ని చూడొద్దని వారి సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించి మనోధైర్యాన్ని కల్పించాలని తల్లిదండ్రులను కోరారు. జిల్లా సమగ్ర శిక్షా ఏఎస్‌ఓ నారాయణరాజు, న్యాయవాది కె.కన్నయ్య, భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.కె.బాల ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, ప్రధానోపాధ్యాయులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగని చౌక బియ్యం దందా

తణుకు, న్యూస్‌టుడే: తణుకు నియోజకవర్గంలో చౌక బియ్యం అక్రమ రవాణా అడ్డూఅదుపూ లేకుండా సాగిపోతోంది. పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమ మార్గాల్లో పెద్ద ఎత్తున తరలించేస్తున్నారు. స్థానికంగా ఉండే కొందరు దీన్నే జీవనోపాధిగా మలచుకొని ఏలూరు, హనుమాన్‌జంక్షన్ తదితర ప్రాంతాల నుంచి సేకరిస్తున్నారు. వాటిని నేరుగా ప్రధాన రహదారుల గుండా ద్విచక్ర వాహనాలపై తీసుకొచ్చి స్థానికంగా ఆయా ప్రాంతాల్లో నిల్వ చేసి పెద్ద మొత్తంలో అయిన తర్వాత జిల్లాలు దాటిస్తున్నారు. మరి కొందరు నేరుగా రావులపాలెం తరలించేస్తున్నారు. వీరితో పాటు పలువురు రేషన్ దుకాణదారులు సైతం కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి నేరుగా ఎగుమతి చేసేస్తున్నారు. సాధారణంగా కార్డుదారులకు అవసరం మిగిలిన బియ్యాన్ని స్టాక్ పాయింట్‌కు పంపించాల్సి ఉండగా అవేమి చేయకుండా నిల్వ ఉంచి దారి మళ్లించేస్తున్నారు.

తణుకు రోడ్డులో ద్విచక్రవాహనంపై తరలిస్తున్న చౌక బియ్యం

మచ్చుకు కొన్ని

- అత్తిలి గ్రామానికి చెందిన గౌరి శంకర్ అనే వ్యక్తి గత నెల అత్తిలి మండలం పాలూరులో నిల్వ ఉంచిన 5 వేల కేజీల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇదే వ్యక్తి గతంలో అనేక సార్లు పట్టుబడినా తీరు మార్చుకోలేదు.
- గతేడాది పట్టణంలోని ఎన్జీఓ కాలనీ సమీపంలోని ఒక రేషన్ దుకాణం నుంచి వ్యాన్‌లో తరలిస్తున్న బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేశారు.

నెలవారీ వసూళ్లు: పీడీఎస్ బియ్యం నిల్వలు ఎక్కడ చేస్తున్నారు, ఎవరు రవాణా చేస్తున్నారో అనే విషయాలు తెలిసినా సంబంధిత అధికారులు మాత్రం వారివైపు కన్నెత్తి చూడటంలేదు. నెలనెలా కొంత సొమ్ములు వసూలు చేస్తున్నారు. ఇరగవరం మండలానికి చెందిన అధికారులపై పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. వారి ఎదుటనే తరలిస్తున్నా పట్టించుకోవడంలేదని పలువురు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో ఎక్కువగా..: తణుకు పట్టణంలోని పాతవూరు, సజ్జాపురం, తణుకు మండలంలో వేల్పూరు, ఇరగవరం మండలం తూర్పువిప్పర్రు, ఆర్.ఇల్లిందలపర్రు, అత్తిలి మండలం అత్తిలి, ఉరదాళ్లపాలెం, పాలి, పాలూరు గ్రామాల్లో పలువురు ఈ దందా నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల నుంచి నిత్యం చిన బియ్యాన్ని అర్ధరాత్రుల్లు, తెల్లవారుజాము సమయాల్లో చడీచప్పుడు లేకుండా జిల్లాలు దాటించేస్తున్నారు. ఈ దందా ప్రతి నెల మొదటి వారం నుంచి మూడో వారం వరకు ఎక్కువగా సాగుతుంది. ఆయా ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌ఓ రవిశంకర్ పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం మహాలక్ష్మీనగర్ ఒకటో రోడ్డులో మురుగునీరు చెరువును తలపించే దవంతో దోమల వృద్ధి చెంది కుటుంబీకులు కుసుకు లేకుండా చేస్తున్నాయి. **-రవీంద్ర, స్థానికుడు.**

✓ మురుగునీరు నిల్వ లేకుండా చేసి దోమల నివారణ చర్యలు చేపడతాం **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? తాడేపల్లిగూడెం తిరిడి కల్యాణ మండపం రోడ్డులో చెత్తపేరుకుని రహదారిలోకి వస్తోంది **- శ్రీనివాస్, స్థానికుడు.**

✓ రహదారిలో చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

వైజ్ఞానిక ప్రదర్శనలతో గుర్తింపు

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని డీఈవో డి.మురళి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించి ఆయన మాట్లాడారు. 14 పాఠశాలల నుంచి 33 ప్రాజెక్టులను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్రదర్శించగా 11 జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. గ్రూప్ విభాగంలో తణుకు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, మున్సిపల్ హైస్కూల్ నెం.14, దువ్వ హైస్కూలు, తేతలి జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రదర్శనలు ఎంపికయ్యాయి. వ్యక్తిగత విభాగంలో స్థానిక జడ్పీ బాలుర, వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ఉపాధ్యాయుల విభాగంలో జడ్పీ దువ్వకు చెందిన ఎ.వీరభద్రరావు, జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎండీ షర్మిలా సుల్తానా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో ఎంఈవో-2 బండి అంజనేయులు, ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి, ఎం.వెంకటేశం, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన తిలకిస్తున్న డీఈవో సత్యనారాయణ

ఉపాధ్యాయుల సమావేశం

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..... 64 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జీఎస్ ఎలిమెంట్స్ సమీక్ష సమావేశం జిల్లా విద్యాధికారి నారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి కేంద్రం, సామర్థ్యాల ఆధారంగా బోధన జరగాలని సూచించారు. ఉప విద్యాధికారి రామాంజనేయులు, మండల విద్యాశాఖ అధికారులు వి.హనుమ, పీఎంకే జ్యోతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గురువే దైవం

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: గురువు ప్రతి ఒక్కరి జీవితంలో దైవమని స్క్రిబుక్ సీఈవో జూపల్లి అనిల్ కుమార్ అన్నారు. తన స్వగ్రామం గణపవరం మండలం వెంగిపల్లికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో స్క్రిబుక్ పరిచయ, గురుసత్కార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను చదువుకునేటప్పుడు కాకుండా పలువురు ఎదగడానికి చేయూతనిస్తు, శెలర్ గ్రైనర్స్ ఉన్నట్టు అనిల్‌కు అభినందనలు తెలిపారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ చదువులతో కాకుండా విద్యార్థులలో ప్రతిభ ఉన్నవారిని గుర్తించి తమ సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యం అన్నారు. అనంతరం గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ప్యాప్టో ఛైర్మన్ ఎల్.సాయిశ్రీనివాస్, జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి రామాంజనేయులు, ఎంఈవోలు ఎన్.రాజేష్, ఎం.శ్రీనివాస్, టీవీ రామకృష్ణ, మానవత సంస్థ విద్యా విభాగ జిల్లా నాయకుడు తాడేపల్లి మోహనరావు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు సాయివర్మ, కేవీ రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి పుప్పాల సూర్యప్రకాష్‌రావులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనిల్, పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్

క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరవల్లిలో అత్తిలి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శరగాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జనవ తారం ఇండో అమెరికన్ క్యాన్సర్ పరిశోధన ఆసుపత్రి వైద్యులు 158 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో బళ్లపాడు జనసేన నాయకుడు ఆకుల రామచంద్రరావు, మండలి సొసైటీ ఛైర్‌పర్సన్ ఐందుకూరి సుబ్బరాజు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, వర్సినీడి వెంకట శివ, దాసం బాబ్జీ, లయన్స్‌క్లబ్ సభ్యులు, ఆరవల్లి గ్రామ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరవల్లిలో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, కూటమి నాయకులు

పరిశ్రమ కాలుష్యంపై పరిశీలన

తణుకు, న్యూస్‌టుడే: తేతలి గ్రామ పరిధిలోని లేపాం ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థను మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సందర్శించారు. పట్టణంలోని సజ్జాపురానికి చెందిన రేపాక సూర్యనారాయణ ముఖ్యమంత్రి కార్యాలయానికి చేసిన ఫిర్యాదుతో ఏలూరు నుంచి కాలుష్య నియంత్రణ మండలి శాఖకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ అధికారి ఎస్.వెంకటరమణ వచ్చారు. ఫిర్యాదుదారుతో పాటు స్థానిక నివాసులు నుంచి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిశ్రమ వెనుక భాగంలోని పొలాలు, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పరిశ్రమ యజమానులతో మాట్లాడి 15 రోజులలో పరిష్కరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

తణుకు, న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తే ముఖ్యమని భావించి ప్రధానమంత్రి పదవిని రెండుసార్లు వదులుకొని మన్మోహన్‌సింగ్‌ను ప్రధాని చేసిన మహోన్నత వ్యక్తి సోనియా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్, తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామకృష్ణ అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు వరలక్ష్మి, రామకృష్ణంరాజు, అన్నవరం, శ్రీను, సాయి, శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని పింఛనుదారుల డిమాండ్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం యూనిట్ భవనంలో నెలవారీ సాధారణ సమావేశం మంగళవారం జరిగింది. సంఘ అధ్యక్షుడు బి.హరికుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం పింఛనుదార్లకు మూడు డీఏ, డీఆర్, 11 పీఆర్‌సీ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈహెచ్‌ఎస్ కార్డుపై వైద్యసేవలు సరిగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంఘ ఆర్థిక వేదికను సంఘ కోశాధికారి ముస్తఫా ప్రవేశపెట్టగా కార్యదర్శి వై.వి.ఎస్.మూర్తి ఆమోదింపచేశారు. సమావేశంలో సహాధ్యక్షుడు కె.బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు దానం నాగేశ్వరరావు, సంఘ సలహాదారు వి.కె.వీరారావు, ఉపాధ్యక్షులు కె.సూర్రెడ్డి, సహాయ కార్యదర్శి బాషా, కార్యవర్గ సభ్యులు దాసం వెంకట రమణ, గాజుల మురళీకృష్ణ, బి.మహాలక్ష్మి పాల్గొన్నారు. భీమవరం మాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.

అపరిశుభ్రతే అసలు సమస్య

9 వార్డు నివేదన — జనాభా: 2447 మంది

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణం తొమ్మిదో వార్డులో పారిశుద్ధ్య సమస్య వేధిస్తోంది. ముఖ్యంగా పోలీసు లేన్ వీధిలో బహిరంగ మూత్ర విసర్జన, ఉండ్రాజవరం బండ్ కెనాల్‌లో వ్యర్థాలు వెయ్యడంతో మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. నెలల తరబడి మురుగు నిలిచి ఉండటంతో దోమలు విజృంభించి తరచూ విష జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శివాలయం రోడ్డులోని ప్రజా మరుగు దొడ్ల నిర్వహణకు నోచుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీనికి తోడు వార్డులో రోడ్లు, డ్రెయిన్ల అంచుల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు వెలగక రాత్రి సమయాల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు.

నిరుపయోగంగా ప్రజా మరుగు దొడ్లు

✪ ఉండ్రాజవరం బండ్ కెనాల్‌లో వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపట్టాం, ప్రజా మరుగు దొడ్ల ఆధునికీకరణ చేపడతాం.
- టి.రామ్‌కుమార్, తణుకు మున్సిపల్ కమిషనర్

వైద్యాలయాలు కాదు.. ఆర్జన నిలయాలు

వేల్పూరు(తణుకు గ్రామీణం),న్యూస్‌టుడే: ప్రజలకు వేసవికాలం, వర్షాకాలం, శీతాకాలం ఉన్నట్లే ప్రైవేటు ఆసుపత్రులకూ ఓ సీజన్ ఉంది. అదే జ్వరాలు వచ్చేకాలం. ఆ సమయంలో ప్రైవేటు వైద్యాలయాలకు పండగే పండగ. టాబ్లెట్‌తో తగ్గిపోయే జ్వరాన్ని వైద్య పరీక్షలు, ఇంజెక్షన్లు, సెలైన్లు అంటూ వేలకువేలు బిల్లులు వసూలు చేస్తున్నారు. కొందరు ఆర్‌ఎంపీలతో కుమ్మక్కై లేని వ్యాధిని ఉన్నట్లు చూపించి ఇష్టారీతిన డబ్బులు కట్టించుకుంటున్నారు.

☛ తణుకు పట్టణం సజ్జాపురంకి చెందిన వ్యక్తి జ్వరంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాడు. రక్త పరీక్షలు, ఔషధాలు, ఐసీయూ అన్నీ కలిపి రూ.60 వేలు ఆసుపత్రి యాజమాన్యం వసూలు చేసింది.

చికిత్స పొందుతున్న జ్వర బాధితులు

☛ వేల్పూరు గ్రామానికి చెందిన వ్యక్తి జ్వరంతో బాధపడుతూ తణుకులోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. ప్లేట్‌లెట్లు పడిపోయాయని రెండు రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచి రూ.14 వేలు వసూలు చేశారు. ఇది కేవలం ఐసీయూ, ఆసుపత్రిలో రూమ్ అద్దెలు మాత్రమే. ఔషధాల ఖర్చు దీనికి అదనం.

☆ తణుకు పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో డెంగీ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇదే అదనుగా ప్రైవేటు ఆసుపత్రులు చెలరేగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీలు.. డెంగీ అని రోగుల్లో భయాన్ని కల్పించి ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారు. అక్కడ డెంగీ పేరుతో అనవసరమైన రక్త పరీక్షలు చేసి బిల్లులు అమాంతం పెంచేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కొరవడడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించక తప్పడం లేదు.

అన్ని పరీక్షలు ఉచితం.. తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో డెంగీకి సంబంధించిన ఎలీసా పరీక్షలను, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ పరీక్షలు, ప్లేట్‌లెట్స్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. అన్ని రకాల జ్వరాలకు కేంద్ర ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందిస్తున్నాం. **- సాయి కిరణ్, సూపరింటెండెంటు.తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రి.**

జూద శిబిరంపై దాడి

తణుకు, న్యూస్‌టుడే: దువ్వ శివారులో జూదం ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు తణుకు గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం దువ్వలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి వారి నుంచి రూ.16,380 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళిక

ఇరగవరం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కార్యాచరణ చేయాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. పదోతరగతి విద్యార్థులకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని మండలంలోని కంతేరు ఉన్నత పాఠశాలలో మంగళవారం పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడుతున్నారనే అంశాలను పరిశీలించారు. విజయకేతనం పుస్తకాల ద్వారా సులభంగా మార్కులు పొందే అవకాశం ఉందని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయిని సూర్యకుమారి పాల్గొన్నారు.

విద్యార్థి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాసరావు

విద్యతోనే ఉన్నతి

తణుకు, న్యూస్‌టుడే: విద్యతోనే ఆడపిల్లలకు భవిష్యత్తు అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి, డీసీపీవో సభ్యులు సత్యనారాయణ పేర్కొన్నారు. బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, హక్కులు, మహిళా చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు జి.రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి : మంత్రి

భాగ్యలక్ష్మిపేట,గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ దేశంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ముందుగా అయన భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమబోర్డు ఛైర్మన్‌ని పట్టణంలోని భాగ్యలక్ష్మి పేటలోని విడిది కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుభాష్‌ను బాబ్జీ ఆధ్వర్యంలో తేదేపా శ్రేణులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌ని మంత్రి మర్యాదపూర్వకంగా ఆయన విడిది కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన పీ4లో భాగంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ముందుగా ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో పట్టణానికి చెందిన జిల్లా వైకాపా మాజీ ఉపాధ్యక్షుడు తెన్నేటి జగ్జీవన్ సుమారు వంద మందితో జనసేనలో చేరారు. వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

సుభాష్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

తణుకు, న్యూస్‌టుడే: తణుకు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి జోరుగా అడుగులు పడుతున్నాయి. మార్టేరు ప్రక్కిలంక ర.భ శాఖ రోడ్డుకు సంబంధించి ఇరగవరం మండలంలోని తూర్పువిప్పర్రు, రాపాక, నారాయణపురం గ్రామాల పరిధిలో సీసీ రహదారి నిర్మాణానికి మంగళవారం అధికారులు శంకుస్థాపన చేశారు. రూ.3 కోట్లతో వ్యయంతో నిర్మిస్తున్నట్లు ర.భ శాఖ డీఈ జి.వరలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ర.భ శాఖ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సంతకం ఎంతో విలువైంది : కారుమూరి

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నవారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తణుకు నియోజకవర్గంలో 78325 సంతకాలు సేకరించామన్నారు. ప్రతీ సంతకం ఎంతో విలువైందని, చంద్రబాబు ప్రభుత్వం తప్పనిసరిగా ఈ ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గి జీవోను ఉపసంహరించుకోవాలని కోరారు.

స్వచ్ఛత కాపాడుకునేలా పనిచేద్దాం

మారంపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పచ్చదనంతో ఉండే పల్లెలు స్వచ్ఛదనంగా ఉండాలంటే ప్రజల సహకారం అవసరమని జిల్లా పంచాయతీ వనరుల కేంద్ర సమన్వయకర్త గుర్రాల ప్రసంగి రాజు అన్నారు. మంగళవారం మారంపల్లిలోని సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి స్థానికులకు తడి, పొడి చెత్తలను వేరు చేయడంపై అవగాహన కల్పించారు. మండల విస్తరణ అధికారి ఎం.వెంకటేశు, సర్పంచి సరిపల్లి పద్మ, డీపీఆర్సీ సమన్వయకర్త విశ్వనాధ్, కార్యదర్శి పార్థసారథి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ లేక ఇక్కట్లు

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : పడమర విప్పర్రు ప్రధాన రహదారి పక్కనే ఉన్న అంగన్‌వాడీ ప్రీస్కూల్ కేంద్రానికి ప్రహరీ లేదు. వాహన రద్దీ ఉండే వీధిలో ఉన్న ఈ కేంద్రం ముందు చిన్నారులు ఆటలు ఆడుకునే పరిస్థితి లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కేంద్రానికి ప్రహరీ నిర్మించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

గుంతలతో అవస్థలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెంటపాడు నుంచి అలంపురం వెళ్లే రహదారి గుంతలతో వాహన చోదకులకు అవస్థలు తప్పడం లేదు. అలంపురం, రాచర్ల, వల్లూరుపల్లి, రావిపాడు గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, నాయకులు చర్యలు చేపట్టాలని దర్శిపర్రు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు కోరారు.

దర్శిపర్రు గ్రామంలో ప్రమాదకరంగా గుంత

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్ : ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.
ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో-ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఆర్.ఆర్. పేట, ఏలూరు వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 30-12-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం : 30-12-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 29-12-2025 (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

తాడేపల్లిగూడెం బ్రాంచి (46470). ఫోన్ నెం. 9137546470. ఇ-మెయిల్ : ubin0546470@unionbankofindia.bank

1 **ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1 ఎ) శ్రీ వేములమంద వెంకట రామకృష్ణంరాజు,** తండ్రి : వేములమంద వెంకటరాజు, ఫ్లాట్ నెం. 404, సూర్య చంద్ర టవర్స్, డి.నెం. 7-40-1, 7వ బ్లాక్, సత్యవతి నగర్, తాడేపల్లిగూడెం - 534101 & **1 బి) శ్రీ వేములమంద వెంకట కృష్ణంరాజు,** తండ్రి : వేములమంద వెంకటరాజు, వెలమ వారి వీధి, డి.నెం. 382, వీధి నెం. 100, బొబ్బిలి, విజయనగరం - 535558 & **1 సి) శ్రీ వేములమంద వెంకట కృష్ణంరాజు,** తండ్రి : వేములమంద వెంకటరాజు, కేరాఫ్ అచ్యుత రామయ్య, రామాలయం దగ్గర, రాళ్ళకుంట, ద్వారక తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. **2 ఎ) శ్రీ వేములమంద వెంకట రాజు,** తండ్రి : వేములమంద నారాయణరాజు, ఫ్లాట్ నెం. 304, సూర్య చంద్ర టవర్స్, డి.నెం. 7-40-1, 7వ బ్లాక్, సత్యవతి నగర్, తాడేపల్లిగూడెం - 534101. **2 బి) శ్రీ వేములమంద వెంకటరాజు,** తండ్రి : వేములమంద నారాయణరాజు, వెలమ వారి వీధి, డి.నెం. 382, వీధి నెం. 100, బొబ్బిలి, విజయనగరం - 535558. & **2 సి) శ్రీ వేములమంద వెంకటరాజు,** తండ్రి : వేములమంద నారాయణరాజు, కేరాఫ్ అచ్యుత రామయ్య, రామాలయం దగ్గర, రాళ్ళకుంట, ద్వారక తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426.

బకాయి మొత్తం : ది. 31-01-2025 నాటికి రూ. 27,43,388.64 (అక్షరాలా ఇరవై ఏడు లక్షల నలభై మూడు వేల మూడు వందల ఎనభై ఎనిమిది రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్టులు మరియు ఇతర ఖర్చులు

ఆస్తి వివరములు : శ్రీ వేములమంద వెంకట కృష్ణంరాజు, తండ్రి : వేములమంద వెంకటరాజు గారి పేరిట తాడేపల్లిగూడెం, సత్యవతి నగర్, వార్డు నెం. 11, చెట్ల ఏరియా, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, 7వ బ్లాక్, డోర్ నెం. 7-40-1, ఆర్.ఎస్.నెం. 334/2సి వద్ద మొత్తం 844 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త వాటా 41 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన సూర్య చంద్ర టవర్స్ నందు ఫ్లాట్ నెం. 404కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్. **ఆస్తికి హద్దులు : తూర్పు :** నల్లమోలు ఉదయకృష్ణ & తోట సుజిత గార్ల స్థలము, **దక్షిణం :** కోడె గంగారావు గారి భూమి, **పడమర :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 40 అ॥ రోడ్డు. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఖాళీ స్థలం

(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి భౌతిక (Physical) స్వాధీనంలో ఉన్నది)

రిజర్వు ధర : రూ. 14,90,000/- ధరావత్తు (10%) : రూ. 1,49,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 15,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం సంప్రదించవచ్చు.

తేది : 09-12-2025
ప్రదేశం : ఏలూరు

అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
బుధవారం డిసెంబరు 10, 2025

హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

కడప మేయర్ ఎన్నికపై నేడు నిర్ణయం

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగర మేయర్ ఎన్నికపై హైకోర్టు బుధవారం తీర్పు వెల్లడించనుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మేయర్ ఎన్నికపై ఈ నెల 4న నోటిఫికేషన్ జారీ చేసింది. 7వ తేదీలోపు ఓటు హక్కు కలిగిన సభ్యులకు నోటీసులు అందజేయాలని, 11న ఎన్నిక నిర్వహించాలని ఆదేశించింది. మేయర్‌గా తనను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల విరుద్ధమంటూ సురేశ్‌బాబు హైకోర్టులో 5న వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ కేసును 9వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ బుధవారం నిర్ణయాన్ని ప్రకటిస్తామని తెలిపారు. దీంతో ఏ తీర్పు రానుందోనని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

నేటి నుంచి 144 సెక్షన్ అమలు

11న మేయర్ ఎన్నిక నిర్వహించాల్సిన నేపథ్యంలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు కార్పొరేషన్ కార్యాలయ పరిధిలో 200 మీటర్ల వరకు 144 సెక్షన్(బీఎన్ఎస్ఎస్ 163) అమలు చేస్తున్నట్టు కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ ఉత్తర్వులు జారీ చేశారు.

మైలవరంలో తిమింగలం

నీటిలో తిమింగలంలా కనిపిస్తున్న ఈ దృశ్యం మైలవరం జలాశయంలోనిది. ఈ ఏడాది సమృద్ధిగా నీరు చేరింది. దీంతో ప్రాజెక్ట్ మధ్యలోని ద్వీపం తిమింగలం ఆకృతిలో కనిపిస్తోంది. సూర్యోదయం, సూర్యాస్తమయ వేళల్లో ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటోంది. ఇటుగా బోటింగ్ చేస్తున్న వారిని అమితంగా ఆకర్షిస్తోంది. - ఈనాడు, కడప

బాబాయ్... బరితెగింపు!

రూ.5 కోట్ల ప్రభుత్వ స్థలానికి ఎసరు

ఈనాడు, కడప: పులివెందుల నియోజకవర్గానికి చెందిన కీలక నేతకు ఆతను బాబాయ్. వేంపల్లె మండలంలో ఓ పార్టీకి తానే బాధ్యుడిగా వ్యవహరిస్తున్నారు. బాధ్యత మరిచి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అడ్డు చెప్పబోయిన రెవెన్యూ అధికారులపై బెదిరింపులకు దిగారు. ఈ విషయం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది.

● **బినామీ పేర్లతో బొక్కే యత్నం!:** వేంపల్లె- గండి క్షేత్రం మార్గంలో రహదారి వెంట సర్వే నంబరు 1147/2డీ1లో 20 సెంట్లు, 1147/2డీ2లో 30 సెంట్ల మేర మొత్తం అర ఎకరా స్థలం ఉంది. దాగమద్రి- రాయచోటి జాతీయ రహదారి పక్కనే ఉండటంతో విలువ దాదాపు రూ.5 కోట్ల వరకు ఉంది. రెవెన్యూ శాఖ పెట్రోల్ బంకు కోసం కేటాయించింది. ఆ మేరకు 2023 డిసెంబర్ 29న అప్పటి కలెక్టర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. పెట్రోల్ బంకు ఏర్పాటు ప్రయత్నాలు ఆలస్యం కావడంతో భూమిపై బాబాయ్ కన్నుపడింది. కొందరి పేర్లతో ఇక్కడ పట్టాల కోసమంటూ ప్రచారం చేస్తూ కంచె ఏర్పాటు చేశారు. బినామీల పేర్లతో కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థల పరిరక్షణకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

మన్ను తింటున్నా.. మిన్నకుంటున్నారు

మంటపంపల్లెలో మట్టి అక్రమ తవ్వకాలు

ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వుతున్న పొక్లెయిన్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలంలోని మంటపంపల్లె శివారు వన్నెలబోడులో ఇష్టారీతిన మట్టి అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో పట్టపగలే యంత్రాలతో దర్జాగా తవ్వి తరలించుకుపోతున్నారు. ఈ భూమి రెవెన్యూ శాఖ ఆర్ఎస్ఆర్ ప్రకారం సర్వే సంఖ్య 336లో 43.26 ఎకరాలు ఉన్నట్లు నమోదైంది. కడప- రేణిగుంట జాతీయ రహదారికి సమీపంలోనే ఉంటుంది. నాలుగేళ్ల కిందట వైకాపా పాలనలో మంటపంపల్లె పంచాయతీకి చెందిన ఓ నాయకుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆక్రమించేందుకు యంత్రాలతో చదును చేయించారు. నాడు రెవెన్యూ అధికారులు స్పందించి ఎవరూ ఆక్రమణ ప్రవేశించకుండా హెచ్చరిక సూచిక ఏర్పాటు చేశారు. అయినా అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదు. ఎవరికైనా మట్టి అవసరమైతే గుట్టుచప్పుడు కాకుండా తవ్వి తరలించి జేబులు నింపుకొంటూనే ఉన్నారు. తాజాగా ఓ గుత్తేదారు సంస్థ ప్రతినిధులు యంత్రాలతో మంగళవారం ఇక్కడికి వచ్చారు. పగటి పూటే తవ్వకాలు చేపట్టి టిప్పర్లలో నింపి తీసుకెళ్తున్నారు. మట్టి తవ్వకాల విషయాన్ని తహసీల్దార్ డి.దామోదర్‌రెడ్డి దృష్టికి 'న్యూస్‌టుడే' చరవాణిలో తీసుకెళ్లింది. మన్ను కావాలని తమకు ఎవరూ దరఖాస్తు చేయలేదని, తామెవరికీ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. అనధికారికంగా తవ్వకాలు సాగిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మట్టి రవాణాకు సిద్ధంగా ఉంచిన టిప్పర్లు

నేటి నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్ష

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(ఏపీ టెట్- 2025)ను బుధవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఈవో షంషుద్దీన్ తెలిపారు. మొత్తం ఎనిమిది కేంద్రాల్లో 15,062 మంది పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పరీక్ష ఉంటుందని వివరించారు. ఉపాధ్యాయులు హాల్ టికెట్, అసలు గుర్తింపు కార్డుతో గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. సందేహాలుంటే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన హెల్ప్‌డెస్క్ నంబర్ల (99593 22209, 99481 21966, 98499 00614)లో ఉదయం 7 నుంచి సాయంత్రం 7 గంటల వరకు సంప్రదించాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్తు సేవలకూ ఉందో నిర్ణీత గడువు

కమలాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఏపీ సీపీడీసీఎల్) వినియోగదారులకు అందించే సేవల విషయంలో జవాబుదారీతనంతో పనిచేసేందుకు నియమిత గడువు విధించుకుంది. అందుకు సిటిజన్ ఛార్టర్(పౌర సేవల సమయ పాలన పట్టిక)ను ఏర్పాటు చేసుకుంది. ఇందులో పేర్కొన్న గడువు ప్రకారం సేవలం దించాల్సి ఉంటుంది. లేకుంటే సదరు వినియోగదారునికి పరిహారం కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఏయే రకాల సేవలకు ఎంతెంత గడువో తెలుసుకుందాం...

మీకోసం

సేవ పేరు	నిర్ణీత గడువు (పట్టణాలు)	(గ్రామాలు)
సాధారణ ఫ్యూజ్ ఆఫ్ కాల్స్	04	12
ఓవర్ హెడ్ లైన్ బ్రేక్ డౌన్	06	24
ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యం	24	48
మీటరు ఫిర్యాదులు	07	15
కాలిపోయిన మీటరు మార్పిడి	07	07
వినియోగదారుడి కారణంగా మీటరు కాలిపోతే.. రుసుం చెల్లించాక	ఏడు రోజుల్లోపు	
11 కేవీ నుంచి	15 రోజుల్లోపు	
33 కేవీ నుంచి	30 రోజుల్లోపు	
యాజమాన్యం టైటిల్ బదిలీ.. సూచించిన ఛార్జీలు అందిన	ఏడు రోజుల్లోపు	
కేటగిరీ మార్పు	ఏడు రోజుల్లోపు	
ఎల్‌టీ ఫేజ్ 1 నుంచి 3 పేజ్	30 రోజుల్లోపు	
ఎల్‌టీ నుంచి హెచ్‌టీకి..	60 రోజుల్లోపు	

పెన్నా ఒడి.. ఖనిజ సంపదకు పెన్నిధి

కేవలం పది శాతమే వెలికితీత

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు నియోజకవర్గంలో అపారమైన ఖనిజ సంపద నిక్షిప్తమై ఉంది. నాపరాయి(కడప స్లాబ్)ని గృహోపకరణాలకు, సున్నపు రాయి సిమెంట్ పరిశ్రమలకు ఉపయోగిస్తున్నారు. ఎర్రగుంట్ల మండలంలో మూడు, మైలవరం మండలంలో ఒకటి సిమెంటు పరిశ్రమ ఉన్నా, మరో నాలుగైదు పరిశ్రమలకు సరిపడా సున్నపు రాయి నిక్షేపాలు ఈ ప్రాంతంలో ఉండడం గమనార్హం. సద్వినియోగం చేసుకుంటే పరిశ్రమల ఏర్పాటుతో వేల మందికి ఉపాధి లభిస్తుంది.

విస్తారంగా నాపరాయి, సున్నపు రాయి నిక్షేపాలు

జమ్మలమడుగు ప్రాంతంలో నాపరాయి గనులు

జమ్మలమడుగు మండలంలోని పెన్నా పరివాహక ప్రాంతంలో సున్నపురాయి నిక్షేపాలున్నాయి. లైమ్‌స్టోన్ సుమారు మూడు వేల ఎకరాల్లో ఉన్నట్లు అంచనా. ● మైలవరంలోని గొల్లపల్లె, మాధవాపురం, నవాబుపేట, చిన్నకొమ్మెర్ల పెద్దకొమ్మెర్ల, జి.ఉప్పలపాడు, పెద్దముడియం మండలం చిన్న పసుపుల తదితర గ్రామాల్లో మూడు వేల ఎకరాలకు పైగా నాపరాయి, సున్నపురాయి నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. ● ఇంత వరకు కేవలం పది శాతం మాత్రమే నాపరాయిని వెలికి తీసి ఉంటారని మైనింగ్ అధికారుల అంచనా.

ఇతర ప్రాంతాలకు కడప బండలు

● ఒక్క ఎర్రగుంట్ల ప్రాంతంలోనే సుమారు 150 వరకు నాపరాయి గనులున్నాయి. నిడిజివ్వి, కదిరేవారిపల్లె, చిలంకూరు తదితర ప్రాంతాల్లోనూ విస్తరించాయి. ● జమ్మలమడుగు ప్రాంతంలో లభించే నాపరాయికి తమిళనాడులో గిరాకీ ఎక్కువ. స్థానికంగా కడప బండలు అని పిలుచుకునే పాలిష్ చేసిన వాటిని ఆ రాష్ట్రంలోని సేలం, ఈరోడ్, చెన్నై, చెంగల్‌పట్టు, పుదుచ్చేరి ప్రాంతాలకు తరలిస్తుంటారు. ● పాలిష్ చేసిన బండలు ప్రతి రోజూ 10 నుంచి 20 లోడ్ల వరకు తరలి వెళ్తుంటాయి. ● తమిళనాడు తర్వాత నెల్లూరు జిల్లాకు ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. ● ఒక చదరపు అడుగు తమిళనాడులో రూ. 30, మన ప్రాంతంలో అయితే రూ. 20కు విక్రయిస్తున్నారు. ● ఇల్లు కట్టేందుకు, చప్పట, ప్రహరీ, పాలిష్ చేసిన వాటిని కిచెన్, అల్మారాలకు ఎక్కువగా వినియోగిస్తుంటారు.

ఫ్చ్.. మళ్లీ కందిపప్పు లేదు

కమలాపురం, జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: చౌక దుకాణాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేసే రేషన్‌లో ఈ నెలా బియ్యం, రాగులు, చక్కెర, జొన్నలతో సరిపెడుతున్నారు. కూటమి సర్కారు అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచినా రెండు నెలలు మినహా మిగిలిన నెలల్లో కంది పప్పు ఊసే లేకపోవడంపై కార్డుదారులు పెదవి విరుస్తున్నారు. ఆర్థికంగా భారం పడుతోందని పేదలు వాపోతున్నారు.

● **పేదలకు తప్పని భారం:** గత తెదేపా పాలనలో ప్రతి నెలా బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు, వంట నూనె, చింతపండు, రాగి పిండి ఇలా చాలా వస్తువులు సరఫరా చేసేవారు. వైకాపా హయాంలో ఈ విధానాన్ని పూర్తిగా నీరుగార్చారు. కూటమి సర్కారు వచ్చాక తిరిగి ప్రారంభించలేదు. రేషన్‌లో ఇచ్చే బియ్యం, కందిపప్పు, పంచదారపై ఆధారపడి కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీరందరూ అధిక మొత్తానికి బయట కందిపప్పు కొనుగోలు చేస్తున్నారు. చౌకదుకాణాల్లో సరఫరా చేసే కందిపప్పు కిలో రూ. 60కి మించి ఉండదు. బయట మార్కెట్‌లో రూ. 120పై మాటే. కార్డుదారులకు రెట్టింపు భారం పడుతోంది. కందిపప్పు సరఫరా చేసే విషయంపై చాలా కాలంగా కసరత్తు చేస్తున్నా కొలిక్కి రాలేదు. ఈ విషయమై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉప తహసీల్దార్ మనోజ్‌ను వివరణ కోరగా కందిపప్పు సరఫరా రాలేదన్నారు. ప్రభుత్వం నుంచి వస్తే పంపిణీ చేస్తామన్నారు.

● జిల్లాలో మండలాలు: 36
● కుటుంబాలు: 6,78,841
● చౌక ధరల దుకాణాలు 1,238
● లబ్ధిదారులు 17.61 లక్షలు
● ప్రతి నెలా కావాల్సిన కందిపప్పు 578.84 టన్నులు

మగువ.. ఓర్పు.. నేర్పుల కలబోత

చేనేత రంగంలో రాణిస్తున్న మహిళలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: చేనేత రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. మగ్గంతో మమేకమై.. ఓర్పు, నేర్పుల కలబోతగా రాణిస్తున్నారు. నైపుణ్యంతో వస్త్ర రూప శిల్పులుగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అబ్బురపరిచే కళాకృతులతో మెప్పిస్తున్నారు. వస్త్ర ప్రపంచంలో తమకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుంటున్నారు. ఇంటి నిర్వహణలో మేము సైతమంటూ ఆర్థికంగా ఊతంగా నిలుస్తున్నారు.

● ఒంటిమిట్ట మండలంలో కొత్త మాధవరం, కొండమాచపల్లెలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. సిద్దవటం మండలంలో మాధవరం-1, పార్వతీపురం, బంగారుపేట, ఎస్‌కేఆర్ నగర్, వెంకటేశ్వరపేట, ఉప్పరపల్లి, మాధవరం 123 వార్డుల్లో నేత పని ఎంతోమందికి ప్రధాన జీవనాధారం.

● ఈ రెండు మండలాల్లో 2,500కి పైగా మగ్గాలున్నాయి. ● వారసత్వంగా వచ్చిన వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. పిల్లలను ఉన్నతంగా చదివించుకుంటున్నారు. ● వినియోగదారుల అభిరుచి మేరకు విభిన్నంగా, వైవిధ్యంగా వస్త్రాలు తయారు చేస్తూ ఔరా అనేలా మెప్పిస్తున్నారు.

● ఒక్కో అతివ నెలకు సగటున రూ. 10 వేల నుంచి రూ. 14 వేల వరకు ఆర్జిస్తున్నారు. ● ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనందిస్తే మరింతగా రాణిస్తామని చెబుతున్నారు. ముడి సామగ్రి రాయితీలో ఇచ్చి, బ్యాంకు రుణాలు అందించాలని, సాంకేతిక శిక్షణ ఇవ్వాలని కోరుతున్నారు. తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్, గిట్టుబాటు కల్పించాలని విన్నవిస్తున్నారు.

చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు **భీమిశెట్టి లక్ష్మీదేవి.** భర్త వెంకటయ్య. నలుగురు సంతానం. రెండు దశాబ్దాలుగా మగ్గంతో మమేకమై శ్రమిస్తున్నారు. పిల్లలందరినీ చదివించుకుంటున్నారు. రెక్కల కష్టాన్ని నమ్ముకుని తరతరాలుగా వారసత్వంగా వచ్చిన వృత్తిని గౌరవించి కొనసాగిస్తూ ఆర్థికంగా ఆసరాగా నిలుస్తున్నారు.

రాట్నం తిప్పుతున్న నేత కార్మికురాలి పేరు **చింతగింజల సంగీత.** కొత్తమాధవరంలో నివాసం. రాట్నం పనులు సొంతంగా చేస్తున్నారు. నెలకు ఎనిమిది పట్టు చీరలు సిద్ధం చేస్తున్నారు. కుటుంబ నిర్వహణలో భర్త సుబ్బరాయుడుకు తన వంతు తోడ్పాటు అందిస్తూ.. పిల్లలను చదివించుకుంటున్నారు.

చిత్రంలోని కార్మికురాలి పేరు **సునీత.** నివాసం కొత్తమాధవరం. భర్త సుధాకర్‌కు చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. ముగ్గురు పిల్లలు. పెద్ద కుమార్తె పూజిత ఇంజినీరింగ్ చివరి సంవత్సరం. రెండో కుమార్తె తేజస్విని పాలిటెక్నిక్ చదువుతున్నారు. కుమారుడు అస్మత్ సాయి ఎనిమిదో తరగతి.

సూర్య శక్తికి మోకాలడ్డు

పీఎం సూర్యఘర్‌కు దరఖాస్తులు ◆ ఏర్పాటుకు నోచని సౌర ఫలకలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: హరిత ఇంధన ఉత్పాదనలో భాగంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన(పీఎం ఎస్‌జీవై) అమలుకు కేంద్రం ప్రాధాన్యమిస్తోంది. గృహాలు, భవంతులపై సౌర ఫలకల ఏర్పాటుకు కిలోవాట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ. 60 వేలు, మూడో కిలోవాట్‌కు రూ. 78 వేలు చొప్పున రాయితీలు కూడా అందిస్తోంది. దీంతో పలువురు మొగ్గు చూపుతున్నారు. గతేడాది జిల్లాలో 70,261 మంది ఔత్సాహికులు దరఖాస్తులు అందించగా.. అధికారులు ఆమోదించారు. 2,963 మంది లబ్ధిదారులను సంస్థలకు కేటాయించారు. వీరిలో 1,307 మందికి మాత్రమే సౌర ఫలకలు అమర్చారు.

సమన్వయ లోపమే సమస్య

వెండర్స్ ఎంపిక, బ్యాంకు రుణాల మంజూరులో సమన్వయ లోపం, సాంకేతిక సమస్యలు సౌర ఫలకల ఏర్పాటుకు అడ్డంకులవుతున్నాయి. రాయితీలతో సంబంధం లేకుండా కిలోవాట్‌కు రూ. 70 వేలు, రెండు కిలోవాట్‌కు రూ. 1.40 లక్షలు, మూడు కిలోవాట్‌కు రూ. 2.10 లక్షల చొప్పున ముందస్తుగా గుత్తేదారులకు నగదు లేదా బ్యాంకు రుణం రూపేణా వినియోగదారులు జమ చేయాలి. తర్వాత సౌర ఫలకల నుంచి విద్యుత్తు నెట్ మీటరు ద్వారా గ్రిడ్‌కి అనుసంధానం చేసిన లబ్ధిదారుల వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక్కడ ఆమోదించడంలో జాప్యం చోటుచేసుకుంటోంది. ఈ విషయమై ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. అర్హత కలిగిన వినియోగదారులకు వెండర్స్ ద్వారా వేగవంతంగా సౌర ఫలకలు ఏర్పాటు చేయిస్తామన్నారు.

జిల్లా పరిధిలోని నాలుగు డివిజన్ల వారీగా..

డివిజన్	దరఖాస్తులు	వెండర్స్ పరిధిలో	బిగింపు
ప్రొద్దుటూరు	20,468	884	412
కడప	20,371	1,337	613
మైదుకూరు	19,844	529	183
పులివెందుల	9,578	213	99

హాకీ స్టిక్ పట్టి పోటీలను ప్రారంభిస్తున్న పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి

ఆట మొదలు

పులివెందుల, న్యూస్‌టుడే: అండర్-17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో పులివెందులలోని డాక్టర్ వైఎస్సార్ క్రీడా ప్రాంగణంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు(తెదేపా) మారెడ్డి లతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తోందని.. నైపుణ్యంతో రాణించి రాష్ట్రానికి, పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ అమర్నాథ్ యాదవ్, క్రీడాధికారులు, మానవతా స్వచ్ఛంద ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలిక స్మార్ట్

◆ కేంద్రాలకు 2,494 5జీ ఫోన్లు

జిల్లా సచివాలయం, జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: బాలింతలు, గర్భిణులు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేలా వారికి పోషకాహారం అందించి, ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇందుకుగాను పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్‌లలో పలు వివరాలు ప్రతి రోజూ నమోదు చేయాల్సి ఉంటుంది. గత వైకాపా ప్రభుత్వం ఇచ్చిన 4జీ చరవాణుల్లో వివరాల నమోదుకు ఫోన్ల వేగం సరిపోక తరచూ మొరాయించేవి. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తల విధులకు ఆటంకాలు ఏర్పడేవి. మరోవైపు ఇంటింటా సరకుల పంపిణీ(టీహెచ్ఆర్), పిల్లల హాజరు, బరువు, ఎత్తు కొలతల నమోదు.. తదితర రోజువారీ ప్రక్రియ ఆగిపోయేది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఖరీదైన 5జీ చరవాణులు అందించనుంది. జిల్లాలో 13 ప్రాజెక్ట్ పరిధిలో 2,389 అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. అందులోని కార్యకర్తలు, పర్యవేక్షకులు, బ్లాక్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లకు 2,494 చరవాణులు అందించనున్నట్లు ఐసీడీఎస్ పీడీ రమాదేవి తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్ట్ కార్యాలయాలకు చేరాయని, ఈ నెల 11 నుంచి పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

హతవిధీ.. కడప పేరే లేదేమి!

ఫసల్ బీమా యోజనలో వైచిత్రి

జమ్మలమడుగు, ముద్దనూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతింటే ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రవేశపెట్టింది. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మేరకు ఏ ఏ పంటలకు ఎంత ప్రీమియం చెల్లించాలో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఒక్క కడప మినహా మిగిలిన జిల్లాల పేర్లు వెబ్‌సైట్‌లో ఉంచారు. దీంతో ప్రీమియం చెల్లించేందుకు కామన్ సర్వీసెస్ సెంటర్లకు వెళ్తున్న రైతులు జిల్లా పేరే కనిపించక పోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు.

జమ్మలమడుగు మండలంలో సాగవుతున్న శనగ పంట

గడువు సమీపించడంతో ఆందోళన

అనుకోని పరిస్థితుల్లో పంట దెబ్బతింటే రైతులు నష్టపోకుండా ఫసల్ బీమా యోజన ఆదుకుంటుంది. అలా లబ్ధి పొందాలంటే రైతు భరోసా కేంద్రాల్లో పంట ధ్రువీకరణ పత్రాన్ని తీసుకెళ్లాలి. ఆర్‌బీకేల్లో ఆ పోర్టల్ పనిచేయక ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోలేక పోతున్నారు. వారం రోజులుగా ప్రీమియం చెల్లించేందుకు మీ సేవా కేంద్రాలు, సీఈసీ చుట్టూ రైతులు తిరుగుతున్నారు. వైఎస్సార్ కడప పేరు కనిపించకపోవడంతో అసహనానికి గురవుతున్నారు. మరోవైపు ఈ నెల 15వ తేదీ వరకు మాత్రమే ప్రీమియం చెల్లించాలని గడువు విధించడంతో మరింత ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ప్రొద్దుటూరు వ్యవసాయ శాఖ ఏడీఏ అనిత మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. తుది గడువు ప్రాథమికంగా నిర్ణయించిందేనని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.



గ్రామీణ దారులకు సరికొత్త రూపు

50 పనులకు సాస్కీ నిధుల మంజూరు

ఈనాడు, కడప: గ్రామీణ రహదారులకు మోక్షం కలుగుతోంది. పల్లె పండగ-2.0 పేరిట రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయం(సాస్కీ) పథకం కింద నిధులు కేటాయించింది. వీటితో జిల్లాలోని గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 128 కి.మీ పొడవున 50 పనులకు రూ. 55.85 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటితో తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. సాస్కీ నిధులతో పాటు ఈ ఏడాది, వచ్చే సంవత్సరం నాబార్డ్ రుణాలు, పూర్వోదయం, రాయలసీమ ప్యాకేజీ నిధులను ఈ పనులకు అనుసంధానం చేయనున్నట్లు మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. డాష్ బోర్డ్ వ్యవస్థ ద్వారా ఈ పనుల ప్రగతిని తరచూ సమీక్షించనున్నట్లు తెలిపింది. దెబ్బతిన్న రహదారులను జియో పోర్టల్ ద్వారా గుర్తించి అభివృద్ధికి ఎంపిక చేశామని, త్వరలోనే టెండర్లు నిర్వహించి పనులు చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

రిమ్స్‌కు స్క్రబ్ టైఫస్ బాధితులు

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: కడప సర్వజన ఆసుపత్రిలో స్క్రబ్ టైఫస్ బాధితులు ముగ్గురు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరు చిన్నారులు, ఒక వృద్ధుడు ఉన్నారు. రిమ్స్ ఐపీ విభాగంలోని జనరల్ మెడిసిన్ వార్డులో ఎనిమిది పడకలతో ప్రత్యేక వార్డును చికిత్సకు కేటాయించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : 99899 97626

(c) eenadu

కన్యకా పరమేశ్వరి సేవలో హంపీ పీఠాధిపతి

దువ్వూరు ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతి విరూపాక్ష వేద నారాయణ స్వామి

దువ్వూరు, న్యూస్‌టుడే: దువ్వూరు మరకత వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని మంగళవారం హంపీ పీఠాధిపతి విరూపాక్ష వేద నారాయణ స్వామి సందర్శించారు. పీఠాధిపతికి దువ్వూరు ఆర్యవైశ్యులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. మరకత సహిత కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు లింగం పట్టాభిరామయ్య, అరవేటి సుబ్బారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

హిందీ సలహాదారుడిగా గైబువల్లి

కొండాపురం, న్యూస్‌టుడే: కేంద్ర మంత్రి అమిత్‌షా నిర్వహించే సహకార శాఖకు హిందీ సలహాదారుడుగా కొండాపురం వాసి, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లిని నియమించినట్లు మంగళవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసినట్లు తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుంచి హిందీ భాషా ప్రచారంలో విశేష కృషి చేయడం, హిందీ భాషాభివృద్ధికి సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. కేంద్రంలో మంత్రిత్వశాఖలో కొండాపురం వ్యక్తికి అరుదైన స్థానం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

యరమలపల్లెలో వైద్యశిబిరం

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని యరమలపల్లెలో వైద్యాధికారి మహమ్మద్‌తహార్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిగ్రీశాఖల ప్రధానాచార్యులు సుధీర్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ వేమనారాయణరెడ్డి, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

వల్లూరు: ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందొచ్చని ఏడీఏ నరసింహారెడ్డి రైతులకు సూచించారు. పైడికాలువలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రబీసీజన్‌లో సాగుచేసిన సెనగ, మినుము పంటలను ఆశించిన తెగుళ్లను నివారించే పద్ధతులను రైతులకు వివరించారు. స్థానిక ఏవో కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

11న మండల సర్వసభ్య సమావేశం

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే: మండల సర్వసభ్యసమావేశం ఎంపీపీ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో డిసెంబరు 11న నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వెంకట శేషా చలపతి మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ నివేదికలతో రావాలన్నారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు తప్పక హాజరుకావాలన్నారు.

వంతెన పనుల పరిశీలన

లింగాల, న్యూస్‌టుడే: కుడికాలువ పరిధిలోని బోనాల-లింగాల వంతెన పనులు వేగవంతం చేయాలని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. లింగాల వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. నీటిపారుదల శాఖ అధికారులు, గుత్తేదార్లు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల సభ్యుల తమ లక్ష్యాలను సాధించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సభ్యులకు విజన్-1పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పీడీ హాజరై మాట్లాడారు.. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేడు బాక్సింగ్ జిల్లా స్థాయి ఎంపికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప డీఎస్‌ఏ స్టేడియంలో సీనియర్ పురుషులు, యూత్ మహిళలు, సీనియర్ మహిళలకు జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలను బుధవారం నిర్వహించనున్నట్లు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వారి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు ఆటకు సంబంధించిన పరికరాలు తీసుకుని రావాలన్నారు.

దక్షిణ ద్వారం.. అభివృద్ధికి దూరం

- జ్యోతి క్షేత్రంలో శిథిలావస్థకు ఆలయాల నిర్మాణాలు
- శ్రీశైలం బోర్డ్ ఛైర్మన్ చొరవతోనే మహర్దశ

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి శైవ క్షేత్రానికి దక్షిణ ద్వారంగా విలసిల్లుతున్న సిద్దవటం మండలం జ్యోతి గ్రామంలోని సిద్దవటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి ఆమడ దూరంలోనే ఆగిపోయింది. పెన్నానది ఒడ్డున కొలువైన ప్రధాన శివాలయం, కామాక్షీదేవి, జ్యోతిలింగేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి ఉప ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట, సిద్దవటం**

ఆలయ వృత్తాంతం ఇదీ..

క్రీస్తు శకం 7-8వ శతాబ్దం మధ్య కాలంలో జ్యోతి గ్రామ శివారులోని పెన్నానది ఒడ్డున సిద్దవటేశ్వరస్వామి ఆలయం ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. పూర్వ కాలంలో రాష్ట్ర కూట చక్రవర్తి నరేంద్ర మృగ రాజు సిద్దవటం పరిధిలో 108 శిలా విగ్రహాలు నిర్మించినట్లు ఇక్కడి శాసనంలో ఉంది. ఇక్కడ 108 శివలింగాలు ఉన్నట్లు ఇసుకతిన్నెల తవ్వకాల్లో బయటపడ్డాయి. రుద్రమదేవి ఆలయానికి దూపదీప నైవేద్యాలకు, తిరునాలకు అయ్యే ఖర్చులకు సంపద, మూలవిరాట్‌లను అందించారని తెలుస్తోంది. అయిదు దశాబ్దాల కిందట వరకు ఇసుకలో పూడి ఉండగా 1962లో స్థానికులు గుర్తించి వెలుగులోకి తెచ్చారు. 2005లో శ్రీశైల దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో ఇక్కడ ఇసుక తొలగింపు పనులు చేపట్టడంతో ఆలయాలు బయటపడ్డాయి.

ఆలనాపాలన కరవు

జ్యోతి క్షేత్రంలో దెబ్బతిన్న దివ్య మందిరాల మరమ్మతులు, పునర్నిర్మాణం పనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. కూలిపోయే దశలో ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకునే వారే కరవయ్యారు. ప్రధాన గోపురం నిర్వహణ అధ్వానంగా మారింది. కలుపు, గడ్డి మొక్కలు, ఆకుజాతి తీగలు పెరిగాయి. ఈ ఆలయంపై అలసత్వం ప్రదర్శిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోతుగుంటపైనే ఆశలు

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్‌గా పోతుగుంట రమేష్‌నాయుడు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. రాజంపేట నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఈ ప్రాంత వాసులు ఆయనపై ఆశలు పెట్టుకున్నారు. అధ్వానంగా ఉన్న జ్యోతి క్షేత్రం బాగోగులపై ఆయన దృష్టి సారిస్తే ఎంతో మేలు. ఆయన చొరవ తీసుకొని మరమ్మతులు, పునర్నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు నిధులివ్వాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

అధ్వానంగా రాజగోపురం

పల్స్ పోలియో విజయవంతం చేద్దాం

మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉమామహేశ్‌కుమార్

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉమామహేశ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సభా భవనంలో రూట్ సూపర్‌వైజర్లకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్ల వయసున్న ప్రతి శిశువుకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. 21న చుక్కలు వేసుకోని పిల్లలకు 22, 23వ తేదీల్లో ఇంటింటికీ వెళ్లి తప్పనిసరిగా వేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో గీత, వైద్యురాలు సుజాత, రూట్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సమయపాలన పాటింపు తప్పనిసరి

ఉపాధ్యాయినులతో మాట్లాడుతున్న డీఈవో షంషుద్దీన్

కడప విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా సమయపాలన పాటించాలని డీఈవో షంషుద్దీన్ ఆదేశించారు. స్థానిక జయనగర్‌కాలనీ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, నగరపాలక ఉర్దూ బాలుర, నగరపాలక ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు అందజేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. డీఈవో వెంట జిల్లా సమగ్రశిక్షా సీఎంవో విజయభాస్కర్, ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి, విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మునీర తదితరులున్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు కానిస్టేబుల్ ఎంపిక

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మహబూబ్ బాషా గత నెల కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి ఎంపికయ్యారు. ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకూ హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొననున్నారు. దీంతో డీఎస్పీ భావన, ట్రాఫిక్ సీఐ రాజగోపాల్ కానిస్టేబుల్‌ను అభినందించారు.

అకడమిక్ కన్సల్టెంట్ల భాగస్వామ్యం అవసరం

వైవీయూ, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో ర్యాంకింగ్‌లు సాధించాలంటే ఇందులో అకడమిక్ కన్సల్టెంట్ల పాత్ర ఎంతో కీలకమని వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. స్థానిక విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సెనెట్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌తో కలిసి అకడమిక్ కన్సల్టెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సబ్జెక్టుల్లో విస్తృత జ్ఞానాన్ని పొందడమే కాకుండా పరిశోధనా పత్రాలు ఎక్కువగా రాసి విశ్వవిద్యాలయ పేరుతో వాటిని ప్రచురించాలన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచడంలో మీ పాత్ర కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్‌లు హరినాథరెడ్డి, వీరప్ప, వెంకటేష్, రమణ, దామోదర్, మానస పాల్గొని పలు సమస్యలను వీసీ దృష్టికి తీసుకొచ్చారు.

జనవరిలో వైజ్ఞానిక ప్రదర్శన

మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి వేపరాల ఎబినేజర్

కడప విద్య, న్యూస్‌టుడే: పాఠశాలల్లో జనవరి నెలలో విద్యార్థుల సైన్స్ ఫేర్ నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సైన్స్ ఉపాధ్యాయులు అందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా సైన్స్ అధికారి వేపరాల ఎబినేజర్ అన్నారు. స్థానిక జయనగర్ కాలనీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోతరగతి బోధించే ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు సైన్స్ సబ్జెక్టులో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అన్ని విధాలా కృషి చేయాలన్నారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టు పరీక్షల్లో వారు మంచి మార్కులు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనపై దృష్టిసారించి అన్ని విభాగాలలో విద్యార్థులు ముందుండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు గంగాధర్, నిత్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జలాశయానికి చిల్లు.. అన్నదాతలు దిగాలు

ఇటీవల అధికంగా కురిసిన వర్షాలకు జిల్లాలోని బ్రహ్మంసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17.74 టీఎంసీలు కాగా ప్రస్తుతం 16 టీఎంసీలతో కళకళలాడుతోంది. అయితే డ్యాం నిండా నీళ్లు నింపడంతో ప్రాజెక్టు కట్ట నుంచి లీకేజీ అవుతున్నాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో లీకేజీలను అరికట్టేందుకు చేపట్టిన పనుల్లో నాణ్యత లేకపోవడంతో రాతికట్టడం నుంచి ధారలా జలం కిందికి పరుగులు తీస్తున్నాయి. దీంతో పాటు జలాశయం సీపేజ్ నీళ్లు కలిపి ఉద్ధృతంగా పారుతోంది. ఈ లీకేజీలను అరికట్టేందుకు త్వరలోనే రాష్ట్రస్థాయి నిపుణుల బృందం రానుందని ప్రాజెక్టు సిబ్బంది తెలిపారు.

- ఈనాడు, కడప, -న్యూస్‌టుడే, బ్రహ్మంగారిమఠం

బీసీ భవన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల మంజూరు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగరం పాత రిమ్స్‌లో ఏర్పాటు చేసిన బీసీ భవన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.25 లక్షల నిధులు మంజూరయ్యాయి. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజుతో పాటు పలువురు బీసీ నాయకులు ఇటీవల మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌ను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయన తన కుమారుడు అయిన ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్‌యాదవ్‌కు చెప్పి ఎంపీ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు తన ఎంపీ నిధుల నుంచి రూ.25 లక్షల నిధులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులను ఆయన కడప కలెక్టర్‌కు పంపించారు. నిధుల మంజూరుపై బీసీ సంక్షేమ సంఘం నాయకులు లింగమూర్తి, గోవిందు నాగరాజు, గురుస్వామి, త్రివిక్రమ్, మునిరత్నంగౌడ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

స్నేహితుడు దూషించాడని కత్తితో దాడి

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: తన స్నేహితుడిపై ఓ యువకుడు కత్తితో దాడి చేసిన ఘటన ప్రొద్దుటూరు పట్టణం పెన్నానగర్‌లో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన ఇద్దరు స్నేహితులు సోమవారం మధ్యాహ్నం ఓ ఫంక్షన్‌కు వెళ్లగా అక్కడ వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో పరస్పరం దూషించుకున్నారు. అది మనసులో పెట్టుకున్న యువకుడు రాత్రి సమయంలో తన స్నేహితుడిపై కత్తితో దాడి చేసేందుకు అతని ఇంటి వద్దకు వెళ్లాడు. అతను ఇంట్లో లేడని కుటుంబ సభ్యులు చెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో పెన్నానగర్‌లో ఇద్దరూ ఎదురుపడటంతో మరోసారి గొడవపడ్డారు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో స్నేహితుడిపై దాడి చేయడంతో తల, పొట్ట, ముఖానికి గాయాలయ్యాయి. ఇద్దరి మధ్య తోపులాట జరగడంతో దాడి చేసిన యువకుడికి సైతం గాయాలయ్యాయి. ఇద్దరిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ఆరా తీశారు. జరిగిన ఘటనపై తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు చెబుతున్నారు. కాగా గొడవకు దిగిన ఇద్దరి స్నేహితులపై గతంలో కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.

15 నుంచి సీఎల్ఐఎస్‌సీ పరీక్షలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఈ నెల 15వ తేదీ నుంచి జరిగే సీఎల్ఐఎస్‌సీ పరీక్షలు కడప నగరంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డా.కేవీ శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలుంటాయన్నారు. హాజరయ్యే అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావాలని ఆయన సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

అట్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని గ్రామాల్లో ఇళ్ల వద్ద కొనుగోలు చేసిన రేషన్ బియ్యం సోమవారం రాత్రి బద్వేలుకు తరలిస్తుండగా పోలీస్‌స్టేషన్ సమీపంలో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగకీర్తన తెలిపారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న వనం సుబ్బరాయుడుపై కేసు నమోదు చేసి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. 10 బస్తాల్లో 500 కిలోల బియ్యంను గుర్తించామని తెలిపారు. పేదల బియ్యం తరలిస్తే కఠిన చర్యలుంటాయని ఎస్సై హెచ్చరించారు.

మొక్క సంరక్షణకు కృషి చేయాలి

మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం ఇందిరా నగర్‌లోని మండల పరిషత్తు ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మను) పాలిటెక్నిక్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకులు మాట్లాడుతూ జీవకోటి మనుగుడకు చెట్లు ఆధారమనీ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఒమర్ ఫరూక్, మొహమ్మద్ సికందర్ హుస్సేన్, ఇమామ్ ఉల్ హక్, అయాజుద్దీన్, మస్తాన్‌వలి, ప్రధానోపాధ్యాయులు మహబూబ్‌ఖాన్‌యూనుస్ పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తికి చర్యలు

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరమేష్

మారుతీనగర్, న్యూస్‌టుడే: గతంలో నిలిచిపోయిన జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసిందన్నారు. అనంతరం కొండాయపల్లెలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని పరిశీలించారు.

లోక్ అదాలత్‌లో ట్రాఫిక్ ఉల్లంఘన కేసుల పరిష్కారం

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్ట్ ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇలాంటి కేసులను జిల్లాలోని ఆయా కోర్టుల్లో కాంపౌండ్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ట్రాఫిక్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా కోర్టులోని న్యాయసేవా సదన్ భవనంలో జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మంగళవారం న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్ ముందస్తు సమాచారం నిర్వహించారు.

పీజీ సెట్ అర్హత మినహాయింపు

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని ఎస్‌కేఆర్, ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఈ ఏడాది పీజీ సెట్ అర్హతను మినహాయించిందని ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సలీంబాషా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పీజీ సెట్ అర్హత సాధించకపోయినా, సెట్ రాయకపోయినా స్పాట్ కోటా కింద అడ్మిషన్లు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కోటా లో చేరే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదన్నారు. వివరాలకు 9000115710 ఫోన్‌నెంబర్, కళాశాలలోని ఇంగ్లిష్ విభాగంలో సంప్రదించాలన్నారు.

ప్రమాదపుటంచున డీజిల్ బంక్

– న్యూస్‌టుడే, బద్వేలు

- గ్యారేజీలో విస్తరిస్తున్న మురుగు ఊట
- ప్రమాదాలబారిన పడుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే అప్రమత్తంకావాలి. ఏమాత్రం ఆలస్యం చేసినా మూల్యం చెల్లించుకోకతప్పదు. ఇటీవల వరుస వర్షాల కారణంగా బద్వేలు ఆర్టీసీ ప్రాంగణంలో కాలువల్లో మురుగు పేరుకుపోయి పూడికలు పెరిగాయి. పర్యవసనంగా భూగర్భం నుంచి మురుగు ఊట క్రమంగా విస్తరిస్తోంది. ఇక్కడ లక్షలాది రూపాయల విలువకల 50కిపైగా బస్సులున్నాయి. దీంతోపాటుగా అతిముఖ్యమైన డీజిల్ బంక్ ఉంది. రవాణా సంస్థకు చెందిన వాహనాలకు ఇక్కడి నుంచే డీజిల్‌ను నింపుతున్నారు. ఇక్కడ చుట్టూ నీరు నిల్వ ఉండటం వల్ల డీజిల్ బంక్‌లోకి ఊట దిగే ప్రమాదం పొంచి ఉంది. దీంతో అధికారులు, ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ దుస్థితిని నివారించడంలో అధికారులు విఫలమవుతున్నారు. దీంతో అటు ఉద్యోగులకు.. ఇటు లక్షలాది రూపాయల విలువైన బస్సుల రక్షణ కరవవుతోంది. ఎగువన నిలబడిన నీరు, పూడికతో నిండిన మురుగు కాలువతో ఆర్టీసీ గ్యారేజీని ఊట ఎత్తేలా చేసింది. అడపాదడపా కురిసిన వర్షాలకు మురుగు, వర్షపు నీరు గత నెలరోజులుగా నిల్వ చేరడంతో ఇక్కడి సిబ్బంది విధులకు ఆటంకంగా మారింది.

చిత్తశుద్ధి కరవు

ఎగువనున్న నీటిని తొలగించి కాలువలో పూడిక తీస్తే ఈ సమస్యకు కొంత ఉపశమనం కలుగనుంది. ఆ దిశగా పురపాలక, ఆర్టీసీ అధికారులు అడుగులు వేయకపోవడంతో గ్యారేజీ పరిస్థితి దారుణంగా తయారైంది. ఊట నీరు పారి ఆవరణ అంతా పాచి పట్టింది. దీంతో డ్రైవర్లు, కండెక్టర్లు ఉద్యోగులు తరచూ జారి కిందపడి ఒళ్లు హూనం చేసుకుంటున్నారు.

వ్యాధులతో ఆందోళన

దోమలు కూడా వ్యాప్తి చెందుతుండడంతో ప్రమాదకర జబ్బులు వ్యాపిస్తున్నాయి. మలేరియా, డెంగీ, చికున్‌గన్యా లాంటి వ్యాధులను కలుగ జేస్తున్నాయి. ఎప్పుడూ నీరు నిల్వ వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. బస్సుల మరమ్మతులు చేసే పిట్లలోను నీట ఊట పోటెత్తడంతో మెకానిక్‌లు బస్సులను రిపేరు చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ విభాగాల ఉద్యోగులు మొత్తం 250 మందికి పైగా విధులను నిర్వహిస్తున్నారు. ఈ సమస్యను బద్వేలు ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్‌తో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పురపాలక అధికారులకు ఈ సమస్యను తెలిపామన్నారు.

పూడికతో నిండిన మురుగు కాలువ

ఎస్టీయూ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

ఎంఈవో, ఉపాధ్యాయులకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

కలసపాడు, న్యూస్‌టుడే: కడపలోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఈ నెల 13, 14వ తేదీల్లో ఎస్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్టీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, నాయకులు ఎస్.వి. సత్యనారాయణ, శేఖర్‌బాబు, ఎన్.శివారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కేంద్రం వద్ద ఎంఈవో మస్తాన్‌వలి, పలువురు ఉపాధ్యాయులకు వారు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు బాలరాజునాయక్, గురుప్రసాద్, జి.రమణారెడ్డి, ఎం.రామకృష్ణారెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ సెట్‌పై విద్యార్థులకు అవగాహన

వైవీయూ, న్యూస్‌టుడే: వైవీయూలోని ప్రతి స్కాలర్ విశ్వవిద్యాలయం గ్రాంట్ కమిషన్ నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ అర్హత సాధించాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తెలిపారు. వైవీయూ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచ్చరత శిక్షా అభియాన్ సహకారంతో జరుగుతున్న యూజీసీ, సీఎస్ఐఆర్‌సెట్ శిక్షణ తరగతులకు ఆయన హాజరై బోధనా వైఖరులు(టీచింగ్ అప్టిట్యూడ్) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయభారతి, స్కాలర్లు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

ఎటువంటి పెట్టుబడి లేకుండా మీఖాళీ సమయంలో మా ప్రొడక్ట్స్ సేల్స్ చేయించుట ద్వారా ప్రతినెల అద్భుతమైన ఆదాయం పొందే వ్యాపార అవకాశం. ✆8317528192

MARRIAGE SERVICES

పద్మశాలి 40సం॥ డైవర్స్, G.జాబ్, ఫెయిర్, 5' 10'', నోచిల్డ్రన్స్ & సిబ్లింగ్స్, వెల్‌సెటిల్డ్‌కి తగిన వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్: 9440339516.

REAL ESTATE

HOUSE FOR SALE

ఇల్లు అమ్మబడును, ఇండిపెండెంట్ ఇల్లు (గ్రౌండ్‌ఫ్లోర్ & ఫస్ట్‌ఫ్లోర్), కడప, ఎర్రముక్కపల్లి, పి.ఎఫ్.ఆఫీసు డౌన్, గరుడాద్రి అపార్ట్‌మెంట్ దగ్గర. సంప్ర: 9963451132.

JOBS

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను పేషంట్స్ని, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం, జీ: 20k. ✆ 89776 39662,89776 39663.

ప్రముఖ SML **షోరూం** నందు మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కడప. Cont: 7075183999, 7075184999.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

విద్యార్థినికి డీఈవో ప్రశంసలు

విద్యార్థిని అందె వంశికకు ప్రశంస పత్రం అందజేస్తున్న డీఈవో షంషుద్దీన్

దువ్వూరు, న్యూస్‌టుడే : కౌశల్-2025 సైన్స్ పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దువ్వూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అందె వంశిక అనే విద్యార్థినిని సోమవారం డీఈవో కార్యాలయంలో డీఈవో షంషుద్దీన్ అభినందించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి నగదు రూ.1500, ప్రశంస పత్రం, జ్ఞాపికను అందజేసినట్లు తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

రైతన్నా.. పట్టుజారితే ప్రమాదమన్నా

నిర్లక్ష్య ప్రమాదాలు ప్రాణాలు తీస్తున్నా ప్రజలు పాఠాలు నేర్వడం లేదు. తెలిసి కూడా చాలా మంది వాహనాల్లో ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తూ ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు. జమ్మలమడుగు పాతబస్టాండ్ సర్కిల్‌లోని ప్రధాన రహదారిలో ఓ రైతు ట్రాక్టర్ చివర అంచులో నిల్చుని వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న దృశ్యం 'న్యూస్‌టుడే' కంట పడింది. ఏమాత్రం అదుపు తప్పినా కిందపడిపోయే పరిస్థితి ఉంది. -న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

కొండాపురం, న్యూస్‌టుడే: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ముద్దనూరు శాఖ అసిస్టెంట్ మేనేజర్ రామాంజులరెడ్డి తెలిపారు. మంగళవారం కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు సొసైటీ పరిధిలోని పొట్టిపాడు, చామలూరు గ్రామాల్లో ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సుపై కళాజాత నిర్వహించారు. రైతు నేస్తం పథకం కింద రైతులకు వ్యక్తిగత, దీర్ఘకాలిక, పంట, బంగారంపై రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గురుప్రసాద్, భూషణం, విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ రామాంజులరెడ్డి

అభివృద్ధికి దూరం.. ఆదాయం పూజ్యం

• విక్రయంకాని ప్లాట్లు 518
• ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

అధ్వానంగా ప్రొద్దుటూరు పురపాలక ప్లాట్ల రహదారి

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు - జమ్మలమడుగు రోడ్డులో బొల్లవరం పురపాలక సంఘం లే అవుట్ కాలనీ ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదు. 83.38 ఎకరాల విస్తీర్ణంలో 760 ప్లాట్లుగా విభజించారు. ఇందులో 242 ప్లాట్లను 2007-08లో వేలం పాట ద్వారా విక్రయించగా పురపాలక ఖజానాకు రూ.14 కోట్లు రాబడి వచ్చింది. మిగతా 518 ప్లాట్లను ఇంతవరకు విక్రయించలేదు. వీటికి వేలం పాటలో విక్రయిస్తే కోట్ల రూపాయలు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. కాలనీ ఏర్పాటు చేసి 17 ఏళ్లవుతున్నా అభివృద్ధికి నోచుకోలేదు. మౌలిక వసతులు లేక పోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్లాట్ల సంఖ్య తెలిపే రాళ్లు కూడా తొలగిపోయాయి. ఇళ్లు నిర్మించుకోవాలన్నా, విద్య, పెళ్లి వంటి అవసరాల నిమిత్తం విక్రయించుకోవాలన్నా సరిహద్దుల సమస్య వెంటాడుతోంది. ఏ ప్లాటు ఎక్కడుందో తెలియక కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు ఉండడం లేదు. ఈ సమస్యపై పురపాలక సంఘం ఏసీపీ నాగరాజు, డీఈఈ రాజేష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. విక్రయంకాని ప్లాట్లను వేలం ద్వారా విక్రయించేందుకు ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదన పంపామన్నారు. పురపాలక పొక్లెయిన్‌తో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నామని, 2,333 సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసేందుకు రూ.14 లక్షలు, గ్రావెల్ రోడ్లకు రూ.54 లక్షలు కేటాయించామని, త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు.

నేత్రపర్వం.. అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

బద్వేలు గ్రామీణ: పట్టణంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం మంగళవారం నేత్రపర్వంగా జరిగింది. సిద్దవటంరోడ్డులో తెలుగు గంగ కాలనీ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం నుంచి గ్రామోత్సవం బద్వేలు పురవీధుల్లో సాగింది. కళాకారులు పాల్గొని భక్తులను అలరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బద్వేలులో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

ఎస్ఐకు సన్మానం

ఖాజీపేట: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన నాగరాజు ఉద్యోగోన్నతిపై ఇటీవల ఎస్ఐగా బదిలీపై వెళ్లిన సందర్భంగా మంగళవారం సీఐ వంశీధర్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని నాగరాజు ఖాజీపేటలో విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు.

కలసపాడులో..

కలసపాడు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సుబహాన్‌ను మంగళవారం తెదేపా పట్టణ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు వి.రోషిరెడ్డి, పట్టారెడ్డి కలిశారు. ఆయనకు శాలువాకప్పి, పూలమాలవేసి సన్మానించారు.

ఖాజీపేట: నాగరాజుకు సన్మానం చేస్తున్న సీఐ వంశీధర్, పక్కన సిబ్బంది

గత వైకాపా పాలనలో అంతా అవినీతే

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో ప్రొద్దుటూరులో అన్నీ అక్రమాలే జరిగాయని వాల్మీకి కార్పొరేషన్ ప్రస్తుత డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, తెదేపా పట్టణాధ్యక్షుడు చల్లా రాజగోపాల్‌యాదవ్, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయ వ్యాపార గదుల అద్దె వేలంలో ఎవరూ పాల్గొనకుండా చేసి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, పురపాలక ప్రస్తుత ఛైర్మన్ బంగారురెడ్డి తమ వారికి దక్కేలా చేసి లంచాలు తిన్నారని ఆరోపించారు. పురపాలక పెట్రోల్‌బంక్ రాజులో రూ.1.30 కోట్లు తేడా ఉన్నా పురపాలకను నడుపుతున్న వైకాపా నాయకులు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. ఎన్నికల్లో నష్టపోయిన కాంట్రాక్టర్ బకాయిలపై ధర్నా చేపట్టిన రాచమల్లు, బంగారురెడ్డి పెట్రోల్ బంక్‌లో నగదు తేడాపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బీసీ నేత నందం సుబ్బయ్య హత్యపై ప్రమాణం చేయాలన్నారు. వైకాపా పాపాలన్నీ ప్రజలు గమనించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి బుద్ధిచెప్పాలని కోరారు.

మాట్లాడుతున్న నాగరాజు, పక్కన రాజగోపాల్‌యాదవ్, మురళీధర్‌రెడ్డి

ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను జమ్మలమడుగులో ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకుడు పాముల బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి తెచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. సమాచార చట్టం, భూ సేకరణ చట్టం, ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత చట్టం, విద్యా హక్కు చట్టం తదితర పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు పీసీ వెంకటసుబ్బారెడ్డి, రషీద్, ఓబయ్య, మల్లి ఖార్జున తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో కేకు కోస్తున్న కాంగ్రెస్ నాయకుడు పాముల బ్రహ్మానందరెడ్డి తదితరులు

సీపీఐ శతాబ్ది ఉత్సవాల జయప్రదానికి వినతి

బద్వేలు గ్రామీణ: ప్రొద్దుటూరు పట్టణంలో ఈ నెల 12వ తేదీ జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గమ్మయ్య వీరశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం బద్వేలులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముగింపు ఉత్సవాలకు పార్టీ, జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు చెప్పారు.

'మెడికల్ కళాశాలలకూ ఇండిగో పరిస్థితే'

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే ఇండిగో విమానాల పరిస్థితే పట్టనుందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరులో విలేకరులతో మాట్లాడారు. వైద్య విద్యా వ్యవస్థను ప్రైవేటు వారి చేతుల్లోకి పోనిస్తే విద్యార్థులకు, రోగులకు కష్టాలు తప్పవన్నారు.

[illegible]

IA No. 1253/2025/ O.S.No. /2025

1 బద్వేలి వెంకటసుబ్బారెడ్డి, తండ్రి వెంకటసుబ్బారెడ్డి, హిందూ, 60 సం॥లు, ఆర్ట్స్ కాలేజి రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా & వగైరాలు ..పిటీషనర్లు/వాదులు

Vs

ఉండేల గురివిరెడ్డి @ షేక్ గురివిరెడ్డి, తండ్రి లేట్ ఓబుళరెడ్డి, డి.నెం. 2/759, బొకారా పేట వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ..రెస్పాండెంటు/ప్రతివాది

జనరల్ నోటీసు

పై నెంబరు దావాలో IANo. 1253/2025 నెంబరు పిటీషన్‌లో కనబరచిన వాదులు మరియు వాదులకు సంబంధించిన వారసులు కాకుండా ఇంకా ఎవరైనా సదరు ఆస్తికి సంబంధించి హక్కుదారులు ఉన్నచో పై కోర్టులో ఉదయం 10.30 ని॥ 31.12.2025వ తేదీన ఆక్షేపణలు ఉన్నయెడల ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ తెలుపుకోవలెను అని యాచిస్తున్నదీ ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

SCHEDULE

Kadapa District, Proddatur Sub-district, Proddatur Town and Mandal, Proddatur Municipality, Proddatur Village fields, the vacant house site situated in Sy. No.315/1 to the extent of Ac.0-19 cents or 0.076 hectors out of total extent of Ac.1-19 cents as shown in the plaint plan as ABCD bounded as follows: East : Residential Area, West : Residential Area, North : Road, South: Site of Vundela Gurivi Reddy

Within these boundaries, the above site measured from east to west 33.10 meters or 119.16 feet and north to south 19.23 meters or 69.228 feet on eastern side and 19.10 meters or 68.76 feet on western side measuring to the total extent of Ac.0.19 cents situated with all easement rights.

వాయిదా తేదీ : 31.12.2025

By Order of the Court

శ్రీ జి. శ్రీనివాసులు, B.Com., B.L., Advocate, Proddatur, Kadapa Dist.

వాసవి కూడలి.. ప్రమాదాల లోగిలి

ప్రొద్దుటూరు శివారులోని వాసవి కూడలి నుంచి ఎర్రగుంట్ల రహదారి వైపునకు వెళ్లే ఇరుకైన మలుపు వద్ద వాహనాలు ఆగి ఉండటంతో వాహనదారులు, పాదచారులకు ముప్పు ఏర్పడుతోంది. ద్విచక్రవాహన చోదకులతోపాటు ఆటో డ్రైవర్లు ప్రయాణికుల కోసం రాకపోకలకు రోడ్డు ప్రమాదాలు ఉంటున్నాయి. ఈ విషయమై రోడ్డు భవనాల శాఖ డీఈ లక్ష్మీనరసింహులును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఆటో స్టాండ్ కారణంగా విస్తరణ పనులకు వీలుపడలేదన్నారు. సమస్య తీవ్రత గుర్తించిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్లినట్లు తెలిపారు. -న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

నిరుపయోగం.. పాల శీతలీకరణ కేంద్రం

జమ్మలమడుగు ఎస్సీపేట కార్యాలయం ఎదురుగా ఉన్న పాల శీతలీకరణ కేంద్రం నిరుపయోగంగా మారింది. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సంస్థ ఆధ్వర్యంలో 2019 జనవరి 9న అప్పటి మంత్రి ఆదినారాయణరెడ్డి ప్రారంభించారు. సుమారు రూ.30 లక్షలతో 5 వేల లీటర్ల సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభించిన కొంత కాలానికే మూతపడడంతో రైతులు ప్రైవేటు వ్యక్తులకు పాలను విక్రయిస్తున్నారు. స్టోరేజీ ట్యాంకుతోపాటు విలువైన పరికరాలు వృథాగా మారాయి. గతంలో మైలవరం, పెద్దముడియం మండలాల నుంచి రైతులు ఇక్కడికి వచ్చి పాలను విక్రయించేవారు. సుమారు 600 కుటుంబాలు ఆధారపడి జీవించేవి. రోజూ 3 వేల లీటర్ల వరకు ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. -న్యూస్‌టుడే, జమ్మలమడుగు

పచ్చదనం మాటున పొంచి ఉన్న ప్రమాదం

రాయప్పగారిపల్లె వద్ద జాతీయ రహదారి సర్వీస్‌రోడ్డు పక్కన విద్యుత్తు నియంత్రికను పిచ్చిమొక్కలు కప్పేస్తున్నాయి. పచ్చగా ఉండటంతో మేత కోసం పశువులు వెళ్తే ప్రమాదానికి గురికావచ్చు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం లేకపోలేదు. రక్షణ కంచె ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. -న్యూస్‌టుడే, మైదుకూరు

ఆయిల్ పామ్ పంట సాగుపై అధ్యయనం

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మహానందిపల్లెలో మంగళవారం ఏలూరు జిల్లా పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త తిరుపతిరెడ్డి పర్యటించి ఆయిల్‌పామ్ సాగుపై అధ్యయనం చేశారు. పామాయిల్ పంట ఎకరాల్లో అధిక నూనె దిగుబడిని ఇచ్చే ఒక బహువార్షిక పంట అన్నారు. ఉష్ణోగ్రత, నేలస్వభావం, నీటిలభ్యత తదితర అంశాలపై పంట సాగు, దిగుబడి ఆధారపడి ఉంటుందన్నారు. ఉద్యాన అధికారులు శ్రీనివాసరెడ్డి, జయభారత్‌రెడ్డి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

మైదుకూరు, న్యూస్‌టుడే : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం అవసరమని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మైదుకూరు తాలూకా అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు, డీఏ బకాయి సాధనకు పోరాటం అవసరమన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఆర్.నరసింహప్రతాప్, కె.వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎగువరామాపురం ఎస్సీ కాలనీ మార్పు తగదు

కలసపాడు: ఎగువరామాపురం ఎస్సీ కాలనీని కొత్తగా ఏర్పాటు చేసే రెడ్డిపల్లె పంచాయతీ పోలింగ్ కేంద్రంలో కలపొద్దని గ్రామస్థులు, కాలనీ వాసులు ఎంపీడీవో మహబూబ్‌బీ, తహసీల్దారు మధురవాణికి వినతిపత్రం అందజేశారు. తమ కాలనీకి ఆ కేంద్రం మూడు కిలోమీటర్లకు పైగా దూరం ఉంటుందన్నారు. ఒక వేళ రెడ్డిపల్లె పంచాయతీ ఏర్పాటు చేస్తే తమ కాలనీని ఎగువరామాపురం పంచాయతీలోనే ఉంచాలని కోరారు.

ఎంపీడీవో మహబూబ్‌బీకి వినతిపత్రం ఇస్తున్న ఎగువరామాపురం గ్రామస్థులు

వెలుగు ప్రాజెక్ట్ సీసీ మృతి

పోరుమామిళ్ల: వెలుగు ప్రాజెక్టు కాశినాయన మండలం వంకమర్రి గ్రామానికి చెందిన సీసీ శివరామకృష్ణయ్య (46) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి ప్రగాఢ సంతాపం తెలిపారు. వంకమర్రిలో శివరామకృష్ణయ్య మృతదేహాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రాజెక్టు తరపున అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. దహన కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ.25,000 నగదును అందజేశారు. ఆమె వెంట డీపీఎం ధనుంజయ, ఏపీఎం వీరాంజనేయులు పాల్గొన్నారు.

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ఏసు ప్రభువు కరుణామయుడు లోక రక్షకుడని, క్రిస్మస్ ప్రాముఖ్యతను పాస్టర్లు జాన్, నవీన్ బోధించారు. మంగళవారం స్థానిక ఈశ్వర్‌రెడ్డినగర్ పెన్నానది తీరంలో ఉన్న అమ్మానాన్న మదర్ థెరెసా వృద్ధాశ్రమంలో సెమీ క్రిస్మస్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు దేవుని పాటలు పాడారు. అందరూ ఆరోగ్యంగా శాంతంగా జీవించాలని ప్రార్థనలు చేశారు. అనంతరం కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం 100 మంది వృద్ధులకు దుప్పట్లు, తువాళ్లు, బైబిల్ పుస్తకాలు పంపిణీ చేసి పోషకాహారాన్ని వృద్ధులకు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీల్, మాజీ కౌన్సిలర్, తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డేవిడ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డేవిడ్, పాస్టర్లు జాన్, నవీన్

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వినతి

ప్రొద్దుటూరు పట్టణం: పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితి అధ్వానంగా ఉందని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ (ఎంపీజే) రాయలసీమ బాధ్యుడు ఎండీ. అయూబ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఎస్ఐ భాస్కర్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందచేశారు. బీవీఎన్ థియేటర్, పాతబస్టాండు, అన్వర్ థియేటర్, పాతమార్కెట్ ప్రాంతాల్లో వాహనాల రద్దీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొర్రపాడు రోడ్డు నుంచి మదూరు రోడ్డుకు వెళ్లే మార్గంలో వాహనాల రద్దీతో అధికంగా ఉందన్నారు. ఈ ప్రాంతాల్లో కానిస్టేబుళ్లను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.

ట్రాఫిక్ ఎస్ఐ భాస్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీజే సంస్థ ప్రతినిధులు

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

కలసపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకుంటే తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారని వైద్యాధికారి శైలజ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పీఎంఎస్ఎంఏ (ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత మాతృత్వ అభియాన్) కార్యక్రమంలో భాగంగా 27 మంది గర్భిణులకు హిమోగ్లోబిన్, బీపీ, షుగర్, హెచ్ఐవీ, యూరిన్, స్కానింగ్ పరీక్షలు చేశారు. అవసరమైన మందులు పంపిణీచేసి పలు సూచనలిచ్చారు. కాన్పు మొదటిదైతే రూ.5 వేలు, రెండోసారి ఆడపిల్ల పుడితే రూ.6 వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ల్యాబ్‌టెక్నీషియన్ స్వాతి, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు సేవలు అందించారు.

గర్భిణులకు సూచనలిస్తున్న వైద్యాధికారి శైలజ

బ్రాహ్మణ సేవా సంఘం ρ.నెం.52/2005, నూతన అధ్యక్ష ఎన్నిక మార్చి 1వ తేదీ

పోటీదారు అర్హతలు- ఈరోజుకు బ్రాహ్మణ సేవా సంఘ సభ్యుడై ఉండవలెను. నామినేషన్‌తో బాటు ధరావతు రూ. 5,000/-లు చెల్లించవలెను.

డిసెంబరు 28, 2026 జనవరి 25, ఫిబ్రవరి 22 తారీఖులలో సంఘం నిర్వహించు సర్వసభ్య సమావేశములకు హాజరయి ఉండవలెను.

- నామినేషన్ వేయుటకు ఫిబ్రవరి 24,
- ఉపసంహరణ ఫిబ్రవరి 26,

అధ్యక్ష ఎన్నిక మార్చి 1, ఉదయం 10-00 గం॥ల నుండి 1-00 గం॥ల వరకు. పోటీదారులకు డిపాజిట్ వాపసు చెల్లించబడదు. ఉపసంహరించుకొన్నవారికి మాత్రం డిపాజిట్ వాపసు చేయబడును.

మైదుకూరు రమేష్ బాబు (అడ్వకేట్)
Election Officer, తేదీ: 10/12/2025

12న వాలీబాల్ నియోజకవర్గ స్థాయి పోటీ

మైదుకూరు, న్యూస్‌టుడే : క్రీడా మంత్రిత్వ శాఖ, మైభారత్ ఆధ్వర్యంలో ఈనెల 12న మైదుకూరులోని మేధ డిఫెన్స్ అకాడమీలో వాలీబాల్ పోటీ [illegible] నిర్వహిస్తున్నట్లు మైభారత్ యువ అధికారి పి.ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గస్థాయిలో నిర్వహించే పోటీకి 16 నుంచి 28ఏళ్లలోపు యువకులు అర్హులని సూచించారు. గెలుపొందిన జట్టుకు నగదు బహుమతి అందజేస్తారని పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లు జిల్లా స్థాయి పోటీకి ఎంపిక చేస్తారని వివరించారు. పోటీలో పాల్గొనే జట్లు 85200 01065 నెంబరుకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణయ్య తెలిపారు. పట్టణంలోని మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి సమావేశం జరగనున్నట్లు వివరించారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు వివిధ శాఖలు అధికారులు హాజరు కావాలని మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.

ఎత్తు వేస్తే.. ప్రత్యర్థులు చిత్తే

చదరంగంలో రాణిస్తున్న పురపాలక పాఠశాల బాలికలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న వి.వర్షిణి, ఎస్.అఫ్సానాలు చదరంగం ఆటలో ప్రతిభను చాటుతున్నారు. చదువుతో పాటు ఆటలు అవసరమని వారు గుర్తించారు. పాఠశాలలో సహచర విద్యార్థినులు ఖోఖో, కబడ్డీవంటి ఆటలు ఆడుతుండడంతో వీరు చదరంగంపై దృష్టి నిలిపారు. వీరికి పీఈటీ లక్ష్మీదేవి మెలకువలు నేర్పించారు. దీంతో వీరిద్దరూ దృష్టి సారించారు. దీంతో పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారు.

అఫ్సానా, వర్షిణిలకు జ్ఞాపికలు అందజేస్తున్న హెచ్ఎం విజయభాస్కర్, పీఈటీలు లక్ష్మీదేవి, ప్రతాప్

గుర్తింపుతోపాటు ఉద్యోగ సాధన ధ్యేయం

మత్స్యకాలనీకి చెందిన వర్షిణి తండ్రి లారీ డ్రైవర్‌గా ఉంటూ కొన్నేళ్ల కిందట మరణించారు. తల్లి లలిత కూలి పని చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థినులందరూ ఏదో ఒక ఆటలో ప్రావీణ్యం సాధిస్తున్నారు. ఈక్రమంలో చదరంగం ఆటపై దృష్టిసారించింది. అసోసియేషన్ ఓపెన్ బాలికల చెస్ ఛాంపియన్ సంస్థ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోటీల్లో రెండో స్థానం సాధించి పతకాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయిలో కర్నూలులో జరిగిన పోటీల్లో ప్రతిభ చాటింది. క్రీడల్లో విజేతలుగా నిలవడం వల్ల గుర్తింపు రావడంతో పాటు వీటి ధ్రువీకరణ పత్రాల వల్ల ఉద్యోగావకాశాలు వస్తాయని పోటీలపై మరింత దృష్టి సారించినట్లు వర్షిణి అన్నారు.

జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం

అఫ్సనా తండ్రి అస్లాంబాషా ఆన్‌లైన్ సర్వీసు చేస్తున్నారు. తల్లి షాజిదా గృహిణి. పాఠశాల ప్రారంభం నుంచి చదరంగంపై దృష్టిసారించడంతో జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటారు. కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రత్యర్థులతో తలపడింది. చదరంగం ఆట వల్ల ఏకాగ్రత పెరుగుతుందన్నారు. భారతదేశం తరపున పోటీల్లో పాల్గొనడమే తన లక్ష్యమన్నారు.

కడప డీఎస్ఏ స్టేడియంలో జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలను ఈ నెల 10న నిర్వహించనున్నట్లు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మంగళవారం తెలిపారు.

CHANGE OF NAME
I, AADI LOKESH NANDA, S/o AADI PUSHPA RAJU, residing at D.No.2/3, Mammusiddupalli, Rampathodu, Diguvapalli Post, Pendlimarri (M), Y.S.R. Kadapa Dist, A.P. - 516216, previously known as AADI LOKESH, have changed my name to AADI LOKESH NANDA. Henceforth, I shall be known as AADI LOKESH NANDA for all purposes.

CHANGE OF NAME
I, AADI BASAVA RAJU, S/o AADI NARAYANA, R/at D.No.2/3, Mammusiddupalli, Rampathodu, Diguvapalli Post, Pendlimarri (M), Y.S.R. Kadapa District, A.P. - 516216, previously known as AADI PUSHPA RAJU, have changed my name to AADI BASAVA RAJU. Henceforth, I shall be known as AADI BASAVA RAJU for all purposes.

CHANGE OF NAME
I, AADI SADA NANDA, S/o AADI PUSHPA RAJU, R/at D.No.2/3, Mammusiddupalli, Rampathodu, Diguvapalli Post, Pendlimarri (M), Y.S.R. Kadapa Dist, A.P. - 516216, formerly known as AADI SATISH (Old Name), have changed my name to AADI SADA NANDA (New Name) Henceforth, I shall be known as AADI SADA NANDA for all purposes.

CHANGE OF NAME
My Son, TULASIGARI HARSHAVARDHAN, S/o TULASIGARI SUBRAMANYAM, residing at D.No.5/76-3, Jangam Street, Diguvapeta, Sidhout Mandal, Y.S.R. Kadapa District, A.P., was previously recorded as THULASIGARI HARSHAVARDHAN in his Passport (No. T4184445, issued on 11-06-2019). His correct name is TULASIGARI HARSHAVARDHAN as per Aadhaar, school records, and birth certificate. Henceforth, he shall be known as TULASIGARI HARSHAVARDHAN for all official purposes.

PUBLIC NOTICE
It is hereby informed to the public that my client's bank rep. by Branch Manager, REPCO Home Finance Ltd., Kadapa intended to sanction for below mentioned schedule property in favour of M. Thulasi Ram, S/o M. Hari Krishna. He lost his original link Doc. No. 1772/1968, 21.06.1968 Somewhere and not traced out as per Police certificate issued by C.I. Chinnachowk P.S. Kadapa. So if anyone having objection against the property and the same may be intimated to Branch Manager, REPCO Home Finance Ltd., Kadapa within 7 days for compliance.
SCHEDULE
The property is situated in YSR District, Kadapa Urban Sub District, Kadapa Municipal Corporation area limits, Nagarajupalli Village fields in Sy. No. 35 to an extent of Ac. 0-38 cents in this to an extent of Ac.0-02 cents or 102.5 Sq. yards of residential building in door no. 4/146 within the following boundaries: East : College compound wall, West : Road, North : door No.4/145 house, South: house of Muslims.
In this site measurements: East-West on both sides 45 feet or 13.71 meters, North South on both sides 20 1/2 feet or 6.40 meters
In this Building measurements: East-West on both sides 8 feet or 2.43 meters North South on both sides 19 feet or 5.78 meters
Abutting to this Old rafter house measurement: East-West on both sides 29 feet or 8.83 meters, North South on both sides 19 feet or 5.78 meters
Sd/- G. VENKATESWARA REDDY
ADVOCATE, KADAPA Cell: 99480 92702

అమ్మను దూరం చేసిన ప్లాస్టిక్ భూతం

ఆవుకు సెలైన్ ఎక్కించి చికిత్స చేస్తున్న పశువైద్య సిబ్బంది

చనిపోయిన ఆవు వద్ద పాలు తాగేందుకు ప్రయత్నిస్తున్న దూడ

వేంపల్లె, న్యూస్‌టుడే: వాడి పడేసిన ప్లాస్టిక్ సంచులను తిన్న ఓ ఆవు దూడకు జన్మనిచ్చి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందిన సంఘటన వేంపల్లె గరుగువీధిలోని చింతలమడుగుపల్లెలో మంగళవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన కొందరు యజమానులు ఆవులకు మేత వేయకుండా రోడ్లపై వదిలేస్తున్నారు. ఈ క్రమంలో ఓ చూడి ఆవు చెత్త కుండీల వద్ద ఉన్న ప్లాస్టిక్ సంచులు తింటూ తిరిగింది. సాయంత్రానికి రహదారిపైనే దూడకు జన్మనిచ్చింది. కొద్దిసేపటికే తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో గోసంరక్షణ సేవ ప్రతినిధులు పశువైద్య శాఖ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. వారు సత్వరం అక్కడికి చేరుకొని ఇంజెక్షన్, సెలైన్ ఎక్కించి చికిత్స అందించినా ఫలితం లేక పోయింది. ప్లాస్టిక్ కవర్లు అధికంగా తినడంతోనే మృతి చెందిందని వారు తెలిపారు. అప్పుడే పుట్టిన దూడ పాల కోసం చాలాసేపు ఆవు వద్ద వెంపర్లాడుతూ అక్కడే ఉండటం కన్నీళ్లు పెట్టించింది.

దక్షిణ ద్వారం.. అభివృద్ధికి దూరం

- జ్యోతి క్షేత్రంలో శిథిలావస్థకు ఆలయాల నిర్మాణాలు
- శ్రీశైలం బోర్డ్ ఛైర్మన్ చొరవతోనే మహర్దశ

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి శైవ క్షేత్రానికి దక్షిణ ద్వారంగా విలసిల్లుతున్న సిద్దవటం మండలం జ్యోతి గ్రామంలోని సిద్దవటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి ఆమడ దూరంలోనే ఆగిపోయింది. పెన్నానది ఒడ్డున కొలువైన ప్రధాన శివాలయం, కామాక్షీదేవి, జ్యోతిలింగేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి ఉప ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. - న్యూస్‌టుడే, ఒంటిమిట్ట, సిద్దవటం

ఆలయ వృత్తాంతం ఇదీ.. క్రీస్తు శకం 7-8వ శతాబ్దం మధ్య కాలంలో జ్యోతి గ్రామ శివారులోని పెన్నానది ఒడ్డున సిద్దవటేశ్వరస్వామి ఆలయం ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. పూర్వ కాలంలో రాష్ట్ర కూట చక్రవర్తి నరేంద్ర మృగ రాజు సిద్దవటం పరిధిలో 108 శిలా విగ్రహాలు నిర్మించినట్లు ఇక్కడి శాసనంలో ఉంది. ఇక్కడ 108 శివలింగాలు ఉన్నట్లు ఇసుకతిన్నెల తవ్వకాల్లో బయటపడ్డాయి. రుద్రమదేవి ఆలయానికి దూపదీప నైవేద్యాలకు, తిరునాలకు అయ్యే ఖర్చులకు సంపద, మూలవిరాట్‌లను అందించారని తెలుస్తోంది. అయిదు దశాబ్దాల కిందట వరకు ఇసుకలో పూడి ఉండగా 1962లో స్థానికులు గుర్తించి వెలుగులోకి తెచ్చారు. 2005లో శ్రీశైల దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో ఇక్కడ ఇసుక తొలగింపు పనులు చేపట్టడంతో ఆలయాలు బయటపడ్డాయి.

ఆలనాపాలన కరవు జ్యోతి క్షేత్రంలో దెబ్బతిన్న దివ్య మందిరాల మరమ్మతులు, పునర్నిర్మాణం పనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. కూలిపోయే దశలో ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకునే వారే కరవయ్యారు. ప్రధాన గోపురం నిర్వహణ అధ్వానంగా మారింది. కలుపు, గడ్డి మొక్కలు, ఆకుజాతి తీగలు పెరిగాయి. ఈ ఆలయంపై అలసత్వం ప్రదర్శిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోతుగుంటపైనే ఆశలు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్‌గా పోతుగుంట రమేష్‌నాయుడు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. రాజంపేట నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఈ ప్రాంత వాసులు ఆయనపై ఆశలు పెట్టుకున్నారు. అధ్వానంగా ఉన్న జ్యోతి క్షేత్రం బాగోగులపై ఆయన దృష్టి సారిస్తే ఎంతో మేలు. ఆయన చొరవ తీసుకొని మరమ్మతులు, పునర్నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు నిధులివ్వాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

అధ్వానంగా రాజగోపురం

అన్నమయ్యలో విలీనంపై మండల వాసుల అభ్యంతరం

మాధవరంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న స్థానికులు

సిద్దవటం, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లాలో సిద్దవటం మండలాన్ని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం మండలంలోని అన్ని వర్గాల ప్రజలు బంద్ నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు కదం తొక్కుతూ నిరసన వ్యక్తం చేశారు. సిద్దవటం, మాధవరం, ఉప్పరపల్లె, భాకరాపేట, మరికొన్ని గ్రామాల్లోని వ్యాపారులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రైవేట్ పాఠశాలలను సంబంధిత ప్రతినిధులు మూసివేశారు. సిద్దవటంలోని ప్రభుత్వ కార్యాలయాలను జేఏసీ నాయకులు, ప్రజలు వెళ్లి మూత వేయించారు. సిద్దవటం, మాధవరం-1లోని పార్వతీపురంలో గంగమ్మ అమ్మవారికి పూజలు చేశారు. సిద్దవటాన్ని కడప జిల్లాలోనే కొనసాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మనసు మార్చాలంటూ అమ్మవారికి వినతులు సమర్పించారు. రాయచోటి వద్దు-కడప ముద్దు అంటూ మాధవరం-1లోని పాఠశాలల విద్యార్థులు నినాదాలు పలికారు. మాధవరం-1లోని జాతీయ రహదారిపై, సిద్దవటంలోని ప్రధాన రహదారిపై రాజకీయ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, మరికొన్ని వర్గాల ప్రజలు ర్యాలీలు నిర్వహించారు. జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మ్యూజియం సందర్శన

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం చెన్నూరు బస్టాండ్ సమీపంలోని జిల్లా సైన్స్ కేంద్రాన్ని మంగళవారం సర్ సీవీ రామన్ సైన్స్ క్లబ్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా క్లబ్ కడప డివిజన్ గౌరవాధ్యక్షుడు గంగిరెడ్డి శ్రీనివాసులు క్యూరేటర్ రెహమాన్‌ను సభ్యులు సత్కరించి అభినందనలు తెలియజేశారు. క్లబ్ కడప డివిజన్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి వేమారెడ్డి, పూర్వ జిల్లా సైన్స్ అధికారి నిత్యానందరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

అకడమిక్ కన్సల్టెంట్ల భాగస్వామ్యం అవసరం

వైవీయూ, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో ర్యాంకింగ్‌లు సాధించాలంటే ఇందులో అకడమిక్ కన్సల్టెంట్ల పాత్ర ఎంతో కీలకమని వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. స్థానిక విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సెనేట్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌తో కలిసి అకడమిక్ కన్సల్టెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సబ్జెక్టుల్లో విస్తృత జ్ఞానాన్ని పొందడమే కాకుండా పరిశోధన పత్రాలు ఎక్కువగా రాసి విశ్వవిద్యాలయం పేరుతో వాటిని ప్రచురించాలన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచడంలో మీ పాత్ర కూడా ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్లు హరినాథరెడ్డి, దిలీప్, వెంకటేష్, రమణ, దామోదర్, మానస పాల్గొని పలు సమస్యలను వీసీ దృష్టికి తీసుకొచ్చారు.

సోనియాగాంధీ సేవలు ఎనలేనివి

వేంపల్లె : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ త్యాగానికి మారుపేరని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి తన సతీమణి అలివేలమ్మతో కలిసి కేకు కత్తిరించి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

ఆదర్శంగా స్మార్ట్ కిచెన్‌లు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో జేసీ అదితిసింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో చేపడుతున్న స్మార్ట్ కిచెన్‌లు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయని.. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్న నేపథ్యంలో మిగిలిన ప్రాంతాల్లో నిర్మించే స్మార్ట్ కిచెన్‌లు నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. కడప కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 33 స్మార్ట్ కిచెన్ షెడ్‌ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నాయన్నారు. మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి వంద శాతం విద్యార్థులు తింటున్నారో లేదో అభిప్రాయాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో షంషుద్దీన్, పర్యవేక్షకులు జోయల్ విజయ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, వివిధ ఇంజినీరింగ్‌శాఖ ఎస్ఈలు మద్దన్న, ఏడుకొండలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్ / 18 ద్విచక్ర వాహనాల స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, ఒకటో పట్టణ సీఐ చిన్నపెద్దయ్య

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో వివిధ ఠాణాల పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను కడప ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.10 లక్షల విలువైన 18 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలో పలు ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన, తాళాలు వేసిన ద్విచక్ర వాహనాలు చోరీ గురవుతున్నట్లు ఆయా ఠాణాల్లో ఫిర్యాదులందాయి. ఈ మేరకు దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఒకటో పట్టణ సీఐ చిన్న పెద్దయ్య తన సిబ్బందితో వెళ్లి మోచంపేటలో రవీంద్రనగర్‌కు చెందిన సయ్యద్ గౌస్‌బాషా, షేక్ మహబూబ్‌బాషాలను అదుపులోకి తీసుకున్నారు. రవీంద్రనగర్‌కు చెందిన కీలక నిందితుడు వెల్లూరు నరేంద్ర పరారీలో ఉన్నట్లు ఎస్పీ వివరించారు.

మత్తుకు దూరంగా ఉంటేనే భవిత

పులివెందుల, న్యూస్‌టుడే: యువత మత్తు జోలికి వెళ్లొద్దని.. దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.జోజిరెడ్డి, పోలీసు కళా జాగృతి బృందం బాధ్యుడు నరసరామ్ అన్నారు. పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం ఓ యువతా మేలుకో కార్యక్రమాన్ని పోలీసు కళా జాగృతి బృందం చేపట్టింది. ఏఎస్ఐ వర్మ, నార్కోటిక్ ఏఎస్ఐ మల్లయ్య, ఎస్బీ హెడ్‌కానిస్టేబుల్ మస్తాన్, బృందం సభ్యులు పాల్గొన్నారు.

పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకుందాం

కమలాపురం, న్యూస్‌టుడే: నగర పంచాయతీ అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పని చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఛైర్‌పర్సన్ మేరి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు వారి వార్డుల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. వీటిని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కమిషనర్ ప్రహ్లాద్, ఏఈ తిరువెంగలప్ప, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీజీ సెట్ అర్హత మినహాయింపు

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని ఎస్‌కేఆర్, ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఈ ఏడాది పీజీ సెట్ అర్హతను మినహాయించిందని ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సలీంబాషా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పీజీ సెట్ అర్హత సాధించకపోయినా, సెట్ రాయకపోయినా స్పాట్ కోటా కింద అడ్మిషన్లు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కోటా లో చేరే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదన్నారు. వివరాలకు 9000115710 ఫోన్‌నెంబర్, కళాశాలలోని ఇంగ్లిష్ విభాగంలో సంప్రదించాలన్నారు.

15 నుంచి సీఎల్ఐఎస్‌సీ పరీక్షలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఈ నెల 15వ తేదీ నుంచి జరిగే సీఎల్ఐఎస్‌సీ పరీక్షలు కడప నగరంలోని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డా.కే శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలుంటాయన్నారు. హాజరయ్యే అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావాలని ఆయన సూచించారు.

లోక్ అదాలత్‌లో ట్రాఫిక్ ఉల్లంఘన కేసులకు పరిష్కారం

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్ట్ ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇలాంటి కేసులను జిల్లాలోని ఆయా కోర్టుల్లో కాంపౌండ్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ట్రాఫిక్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా కోర్టులోని న్యాయసేవా సదన్ భవనంలో జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మంగళవారం న్యాయమూర్తి బాబా ఫకృద్దీన్ ముందస్తు సమాచారం నిర్వహించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పులివెందుల: పులివెందులలోని తెదేపా కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి, తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ జోగిరెడ్డిలు మంగళవారం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.

వంతెన పనుల పరిశీలన

లింగాల, న్యూస్‌టుడే: కుడికాలువ పరిధిలోని బోనాల-లింగాల వంతెన పనులు వేగవంతం చేయాలని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. లింగాల వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. నీటిపారుదల శాఖ అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు

శ్రీ రాజు వెంకటసుబ్బారెడ్డి గారు
వైస్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, కడప

శ్రీ రాజు వెంకటసుబ్బారెడ్డి గారు కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయు శుభ సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వీరు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

DUGGARAJU ARAVIND
T.MOHAN KRISHNA
R.SREEKANTH, Y.KISHORE
Advocates
& D.SIVAIAH

గుండెపోటుతో వెల్ఫేర్ అసిస్టెంట్ మృతి

వేముల, న్యూస్‌టుడే: పెద్దజూటూరు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంటు **రామాంజనేయులు(47)** మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. పులివెందులకు చెందిన ఈయన ఉద్యోగరీత్యా పెద్దజూటూరులో విధులు నిర్వహించేవారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇంటి వద్ద ఆయన ఉండగా గుండెనొప్పి రావడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు.

పెద్దకొత్తపల్లిలో ఒకరిపై కత్తితో దాడి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పెద్దకొత్తపల్లిలో పిడుగు రాధాకృష్ణారెడ్డిపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మంగళవారం కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఒంటిమిట్ట నుంచి ఇంటికి కారులో వెళ్తుండగా ముందు వైపు కూరగాయల వాహనం ఉండటంతో పక్కకు తీయాలని మాట్లాడుతుండగా.. వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనంలో వచ్చిన ఓ వ్యక్తి రాధాకృష్ణారెడ్డితో వాదనకు దిగారు. ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో రాధాకృష్ణారెడ్డిపై కత్తితో దాడి చేయడంతో ఆయన గాయపడ్డారు. మెరుగైన చికిత్స కోసం కడప సర్వజన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

లిఫ్ట్‌లో చిక్కుకున్న వైద్య విద్యార్థిని

సర్వజన ఆసుపత్రి : ప్రభుత్వ వైద్య కళాశాలలోని లిఫ్ట్‌లో మంగళవారం ఎంబీబీఎస్ కంపార్ట్‌మెంట్ పరీక్షలు రాసేందుకు వెళుతున్న ఓ వైద్య విద్యార్థిని ప్రమాదవశాత్తు అందులో చిక్కుకున్నారు. వెంటనే భయంతో కేకలు వేయడంతో సిబ్బంది అప్రమత్తమై అతి కష్టం మీద లిఫ్ట్ డోర్ తెరవడంతో ఆమె సురక్షితంగా బయటపడ్డారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గం ఎన్నిక

మారుతీనగర్, న్యూస్‌టుడే: గంజాయి వాడకంతో యువత జీవితాలు నాశనమవుతున్నాయని.. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓతూరు పరమేష్ అన్నారు. నగరంలోని యూటీఎఫ్ భవనంలో రెండు రోజులుగా జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా కార్యదర్శిగా వీరపోగు రవి, జిల్లా అధ్యక్షుడుగా జాలా సుమంత్‌ను ఆఫీసు బ్యారర్‌లుగా రాహుల్, అభినయ్, మోహన్, సుశాంత్, హరి, జిల్లా కమిటీ సభ్యులుగా కౌసిక్, చారీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ కళాశాలల ఆర్జేడీగా రవీంద్రనాథ్

కడప విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల విద్యా విభాగం (డిగ్రీ) కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా మంగళవారం కడప నగరంలోని ఆర్జేడీ కార్యాలయంలో డాక్టర్ రవీంద్రనాథ్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ప్రధానాచార్యులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. డాక్టర్ నాగలింగారెడ్డి ఆర్జేడీగా ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానంలో ఈయన ఎఫ్ఏసీ బాధ్యతలు స్వీకరించారు.

సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్స్‌కు ఎంపిక

వేంపల్లె, న్యూస్‌టుడే: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి చెందిన పలువురు విద్యార్థులు సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్స్‌కు ఎంపికయ్యారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో సోమవారం నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ యూత్‌ఫెస్టివల్ కల్చరల్ పోటీల్లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి చెందిన పలువురు విద్యార్థులు వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచారు. కూచిపూడి, జానపద బృంద నృత్యం, ఇండియన్ బృంద గానం, క్రియేటివిటీ, కొరియోగ్రఫీ, వెస్ట్రన్ ఇన్‌స్ట్రుమెంట్ సోలో పోటీల్లో కళాశాలకు చెందిన 32 మంది విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. వీరి ఎంపికపై డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, ఫైన్‌ఆర్ట్స్ విభాగాధిపతి మొహిద్దీన్‌ఖాన్ హర్షం వ్యక్తం చేశారు.

సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్స్‌కు ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, తదితరులు

దివ్యాంగుల సంక్షేమానికి కూటమి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, చిత్రంలో దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి, గ్రంథాలయ ఛైర్మన్ కోటేశ్వరరావు తదితరులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: దివ్యాంగులకు నివాస స్థలాలు.. ఇళ్లు మంజూరు చేయించేలా కృషి చేస్తానని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప ప్రెస్‌క్లబ్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి, గ్రంథాలయ ఛైర్మన్ కోటేశ్వరరావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిన్నసుబ్బయ్య పాల్గొన్నారు.

ఘనంగా రాకపా ఆవిర్భావ దినోత్సవం

మారుతీనగర్, న్యూస్‌టుడే: రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పదేళ్లుగా రాయలసీమ అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని.. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. రాకపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక రాష్ట్ర కార్యాలయంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం జెండా ఆవిష్కరణ చేపట్టారు. కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్య, నగర కార్యదర్శి మగ్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించండి

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపేలా చేయాలని సదరు విభాగం జిల్లా అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పూర్వపు పద్ధతులకు నేటి ఆధునిక అంశాలను జోడించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేయించాలన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే: యరమలపల్లెలో వైద్యాధికారి మహమ్మద్‌తాహా ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. డిగ్రీకళాశాల ప్రధానాచార్యులు సుధీర్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ వేమనారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంతర్ క్యాంపస్ పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ

విజేతలతో డైరెక్టర్, వ్యాయామ అధ్యాపకులు

వేంపల్లె, న్యూస్‌టుడే: అంతర్ క్యాంపస్ క్రీడా పోటీల్లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సత్తాచాటి పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఈ నెల 4 నుంచి 6 వరకు నిర్వహించిన అంతర్ క్యాంపస్ పోటీల్లో బాస్కెట్‌బాల్ బాలుర విభాగంలోనూ, బ్యాడ్మింటన్ బాలికల, బాలుర విభాగంలోనూ విజేతలుగా నిలిచారు. వాలీబాల్, చెస్ పోటీల్లోనూ బాలుర, బాలికల విభాగంలోనూ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, చెస్ విభాగం కింద 21 మంది విద్యార్థులు అంతర్ విశ్వవిద్యాలయ దక్షిణ మండల క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. అంతర్ క్యాంపస్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలవడంపై డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, ఫిజికల్ డైరెక్టర్లు రమణారెడ్డి, బాల ఓబయ్య, షంషాద్‌బేగం హర్షం వ్యక్తం చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

MARRIAGE SERVICES

REAL ESTATE

HOUSE FOR SALE

JOBS

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

ప్రముఖ SML షోరూం ... Cont: 7075183999, 7075184999.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ. 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జీఎస్‌టీ 5% అదనం

గమనిక

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

రిలే దీక్షలు చేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట గత 22 రోజుల నుంచి ఆర్టీసీ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు ఎందుకు చేస్తున్నారనే విషయాన్ని ఆర్టీసీ అధికారులు ఇప్పటికీ గుర్తించకపోవడం బాధాకరమని ఆర్టీసీ ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. కనీసం అధికారులు చర్చలకు పిలవకపోవడం దారుణమని ఖండించారు. సమస్యల పరిష్కారానికి కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 22 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న తప్పిదాలకు ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి విచారణ చేయకుండా ఉద్యోగులను బదిలీ చేయడం సరైంది కాదన్నారు. కడప డిపోలో ఏర్పాటు చేసిన సెలవు చీటీల పెట్టెలను తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులున్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ఒంటిమిట్ట: రామాలయంలో హుండీల ఆదాయం రూ.5.91 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. గత నెల 11 నుంచి మంగళవారం వరకు రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులు హుండీల్లో కానుకలను సమర్పించగా శ్రీవారి సేవకులు లెక్కించారు.

పులివెందులపై ప్రత్యేక నిఘా తప్పనిసరి

మాట్లాడుతున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో పోలీసులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పోలీసులు పులివెందులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పోలీసులను సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్పీ ఆధ్వర్యంలో పులివెందుల పోలీస్ సబ్ డివిజన్‌కు సంబంధించి నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో గొడవలు సృష్టించిన వారిని గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దొంగతనాలు, నేరచరిత్ర కలిగిన వారిపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌తో పాటు సీఐలు, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

❖ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తిస్తే ఉన్నత స్థాయికి వెళ్తారని ఎస్పీ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన 18 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, ఆర్ఐ శివరాముడు, ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎస్పీని కలిసి వైకాపా నాయకులు

ప్రజాస్వామ్య పద్ధతిలో ముద్దనూరు ఎంపీపీ ఎన్నిక జరగాలని జిల్లా వైకాపా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిలు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వారి వెంట పలువురు వైకాపా నాయకులున్నారు.

భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు

ప్రత్యేక అలంకరణలో విజయదుర్గాదేవి

మారుతీనగర్, న్యూస్‌టుడే: స్థానిక బిల్టప్ సమీపంలో వెలసిన విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకాల పూజలు ఘనంగా నిర్వహించారు. మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి స్వరూపిణి అయిన విజయదుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వేదమంత్రాల నడుమ పంచామృతాభిషేకం నిర్వహించారు.

నాలుగో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ఒంటిమిట్ట రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఐకాస నాయకులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని, రాయచోటిలో ఉన్న అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాజంపేటకు తరలించాలని డిమాండ్ చేస్తూ ఐకాస నాయకులు నాలుగో రోజు మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నూర్‌బాషా సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకేసుల బాషా, మురళీమోహన్, పీరయ్య, బాబుసాహెబ్, చిన్నబాబు, వెంకటసుబ్బయ్య, మహమ్మద్ హుస్సేన్, శీతల నాయక్‌లు నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను నెరవేర్చేదాకా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

(c) eenadu